ఈఎస్ఎల్ క్రికెట్ సంబరం ఆరంభం

'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్) క్రికెట్ పోటీల కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ మాట్లాడారు (చిత్రంలో). వేదికపై ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విశాఖ బ్రాంచిల అకడమిక్ డైరెక్టర్ పి.మస్తాన్‌రావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ బ్రాంచ్ హెడ్ వి.రాఘవేంద్ర ఉన్నారు.

–న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

6 లో

ఈనాడు అల్లూరి సీతారామరాజు
మంగళవారం 23 డిసెంబరు 2025
5

భూబకాసురుల్లో భయం

- ఫ్రీహోల్డ్ భూములపై ప్రభుత్వ ఆరా
- నిషేధిత జాబితా నుంచి తొలగించుకునేందుకు ప్రయత్నాలు

అనంతగిరి, న్యూస్‌టుడే

అనంతగిరి మండలంలోని ఐదు గిరిజనేతర పంచాయతీల్లో భూ సమస్యలు కోకొల్లలు. పేరుకు గిరిజనేతర పంచాయతీలే అయినా 90 శాతం మంది గిరిజనులే ఇక్కడ నివాసం ఉన్నారు. నాన్ షెడ్యూల్డ్ ఏరియాగా పరిగణించే ఈ ప్రాంతంలో అనేక భూ వివాదాలు ఉన్నాయి. ఒకే భూమి పలువురి పేరుపై రిజిస్ట్రేషన్ చేయడం.. ప్రభుత్వ భూములకు నకిలీ పత్రాలు సృష్టించి క్రయ విక్రయాలు జరపటం లాంటివి ఇక్కడ నిత్యం జరుగుతున్నాయి. తాజాగా నిషేధిత (22ఏ) భూముల జాబితాలోంచి తమ భూములను బయటకు తీయించుకునేందుకు పలువురు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు ఏ మాత్రం ఏమరపాటుగా వ్యవహరించినా ఈ వ్యవహారం జరిగేందుకు అవకాశం ఉంది. మరోవైపు ఫ్రీహోల్డ్ భూములపై ప్రభుత్వం ఆరా తీస్తుండటంతో.. ఇటువంటి స్థలాలు కొనుగోలు చేసిన వారిలో ఆందోళన మొదలైంది.

ప్రభుత్వం, అటవీ, దేవాదాయ శాఖలకు చెందిన భూములు, కోర్టు వివాదాలు ఉన్నవాటిని నిషేధిత భూముల (22ఏ) జాబితాలో చేర్చారు. అనంతగిరి మండల పరిధిలోని బీంపోలు, గుమ్మకోట, గరుగుబిల్లి, ఎన్.ఆర్.పురం, రొంపల్లి పంచాయతీల్లో చాలావరకు భూములు ఈ జాబితాలో ఉన్నాయి. పలువురు కొనుగోలు చేసినవాటిని సైతం ఈ జాబితాలో చేర్చారు. అవి జిరాయితీ అని, తాము కొనుగోలు చేశామని.. ఈజాబితా నుంచి విముక్తి కల్పించాలని పలువురు రెవెన్యూ శాఖకు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిపై ఇప్పటికే రెవెన్యూ శాఖ విచారణ చేపడుతోంది. ఈ సమయంలోనే అసలైన నిషేధిత భూములకు పట్టాలు సృష్టించి కొనుగోలు చేసిన వారు సైతం వాటిని జాబితాను మినహాయించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరి భూములు రెవెన్యూశాఖ తప్పిదం వల్ల నిషేధిత జాబితాలో చేరాయి... ఇటువంటి వాటిని అందులోంచి మినహాయించుకునేందుకు రెవెన్యూ శాఖ పలు సూచనలు ఇవ్వగా.. దీనిని అడ్డం పెట్టుకుని పలువురు తమ పని చక్కదిద్దుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

22ఏలో భూములపై విచారణ చేపడుతున్న ఆర్డీఓ తదితరులు

సమగ్ర విచారణ చేస్తున్నాం: 22ఏ జాబితాలో భూములు సక్రమంగా ఉన్నట్లుగా ఇంకా గుర్తించలేదు. సక్రమంగా లేనివి తిరస్కరించాం. ప్రస్తుతం ఒకటి మాత్రమే విచారణ దశలో ఉంది. దానిని పూర్తిస్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి పరిశీలిస్తున్నారు. ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రభుత్వం నిషేధించింది. గతంలో తయారు చేసిన జాబితా వివరాలను ప్రభుత్వం పునః పరిశీలించనుంది.

- వీరభద్రాచారి, తహసీల్దార్, అనంతగిరి

రైతుల నుంచి భూస్వాములకు..

పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములు (డీఫారం) కేవలం సాగు కోసం మాత్రమే. ప్రభుత్వం అందించి 20 ఏళ్లు దాటిన వాటికి యాజమాన్య హక్కులు (ఫ్రీహోల్డ్) కల్పిస్తామని గత వైకాపా ప్రభుత్వం ప్రకటించటంతో.. అప్పట్లో ఈ ఐదు పంచాయతీల్లో చాలావరకు అనధికారిక లావాదేవీలు జరిగాయి. చాలామంది రైతుల వద్ద నుంచి భూస్వాములు వీటిని కొనుగోలు చేశారు. రెవెన్యూ శాఖ సైతం ఫ్రీహోల్డ్‌కు అవకాశం ఉన్న భూముల జాబితాను సిద్ధం చేసింది. వీటిలో తాము కొనుగోలు చేసిన భూములు ఉండేలా భూస్వాములు పలు ప్రయత్నాలు చేశారు. అప్పట్లో తయారు చేసిన జాబితాలపై ప్రభుత్వం ఆరా తీస్తుండటంతో.. అక్రమార్కుల గుండెల్లో గుబులు పట్టుకుంది.

చదివేద్దాం.. 'స్వయం' సాయంతో!

అనంతగిరి, న్యూస్‌టుడే

డిజిటల్ శకంలో విద్యార్థులకు విజ్ఞానం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వయం యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తొమ్మిదో తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ వరకు తరగతి గదిలో నిర్వహించే అన్ని కోర్సులు అందుబాటులో ఉంటాయి. స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్ లెర్న్ ఫర్ ఇన్‌యాస్పిరింగ్ మైండ్స్‌కు సంక్షిప్త రూపమే ఈ స్వయం.

ఎవరు అర్హులు.. బడికి వెళ్లలేని విద్యార్థుల నుంచి ఇంజినీరింగ్, ఎంబీఏ, లా, పీజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఈ యాప్ ద్వారా శిక్షణ పొందవచ్చు.

అందుబాటులో ఉన్న కోర్సులు.. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ). వీటితోపాటు నాన్ టెక్నికల్ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులైన కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ (సీఈసీ) అండర్ గ్రాడ్యుయేషన్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్), పాఠశాల విద్యా కోర్సులున్నాయి. పాఠశాలకు వెళ్లలేని విద్యార్థులకు ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ద్వారా బోధన, అభ్యసన నిర్వహిస్తున్నారు. ఐఐఎంబీ మేనేజ్‌మెంట్ విద్యను, ఎన్ఐటీటీఆర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నాయి.

★ గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ★ ఐఐటీ, ఐఐఎం విద్యాసంస్థల్లోని ఆచార్యులు ఆన్‌లైన్‌లో బోధిస్తారు.

★ స్వల్పకాలిక కోర్సులు పూర్తి చేసిన వారికి ఆన్‌లైన్‌లోనే పరీక్షలు రాసే వెసులుబాటు ఉంటుంది. ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారు.

★ యాప్‌లో అన్ని కోర్సులు ప్రస్తుతానికి ఉచితంగానే లభ్యమవుతున్నాయి. ప్రత్యేకంగా అర్హత ప్రమాణాలు లేకపోవడం, చేరేందుకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకపోవడం విశేషం.

★ అల్లూరి జిల్లాలో పాఠశాల విద్యార్థులు సుమారు 1.60 లక్షల మంది, ఇంటర్ విద్యార్థులు 15 వేల మంది వరకు ఉన్నారు. పాడేరు డివిజన్‌లో 3,500 మంది వరకు డిగ్రీ చదువుతున్నారు.

వాట్సాప్‌లో ఈ-చలానా!

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

ప్రభుత్వ సేవలన్నీ ఒక్క క్లిక్‌తో చరవాణిలోనే పొందవచ్చు. దీని కోసం వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చింది. తాజాగా పోలీస్ సేవలను చేర్చారు. మీ వాహనంపై ఉన్న ఈ-చలాన్ వివరాలు తెలుసుకోవచ్చు. అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లోనే చెల్లింపులే చేయవచ్చు.

★ వాట్సాప్ సేవల కోసం ప్రభుత్వం 95523 00009 నంబరును అందుబాటులోకి తెచ్చింది. ముందుగా ఈ నంబరు ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ చేస్తే.. 'మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్' వస్తుంది. 'తెలు' అని టైప్ చేస్తే తెలుగు భాషలోకి మారుతుంది. కింది భాగంలో ఉన్న 'సేవను ఎంచుకోండి'. అనే దాన్ని క్లిక్ చేయండి. వచ్చిన సేవల్లో 'పోలీస్ శాఖ సేవలు' ఎంపిక చేసుకుంటే.. అందులో ఎఫ్ఐఆర్, ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలాన్ మూడు ఆప్షన్లు కనిపిస్తాయి. ఈ-చలాన్‌ను ఎంచుకుని వాహనం నంబరు నమోదు చేసి క్లిక్ చేయాలి. మీ వాహనం రిజిస్ట్రేషన్ నంబరుపై ఉన్న ఈ-చలాన్‌లు కనిపిస్తాయి. ఆ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో చెల్లించి రసీదు పొందవచ్చు. ఒకవేళ చలాన్‌లు లేకపోతే.. 'నో చలానాస్ ఫౌండ్' అని వస్తుంది.

రవాణా శాఖ చలానాలు

నిబంధనలను ఉల్లంఘించిన వాహన చోదకులపై రవాణా శాఖ కూడా చలాన్‌లు విధిస్తోంది. వీటిని ప్రత్యేకంగా 'పరివాహన్ సేవ' అనే వెబ్‌సైట్‌లో చూడొచ్చు. దీని కోసం http:///parivahan.gov.in సైట్లోకి వెళ్లి 'ఈ-చలాన్' పేమెంట్‌ను క్లిక్ చేయండి. దానిలో మీ వాహనం నంబరు నమోదు చేసి.. క్లిక్ చేస్తే మీ వాహనంపై ఉన్న ఈ-చలాన్‌లు వరుసగా కనిపిస్తాయి. ఇక్కడ రవాణా శాఖ చలాన్లతోపాటు పోలీస్ శాఖ నమోదుచేసిన చలాన్లూ కనిపిస్తాయి. అక్కడ పేమెంట్ ఆప్షన్ కూడా ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి ఆన్‌లైన్‌లో చెల్లించొచ్చు.

వేలాడుతూ ప్రయాణం.. వెంటాడే ప్రమాదం

ముంచంగిపుట్టులో ప్రతి శనివారం జరిగే సంతకు వచ్చే రైతులు, మహిళలు ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో ప్రమాదకరంగా వేలాడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. దుదుమ, బూసిపుట్టు, జామిగుడ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పూర్తిస్థాయిలో నడపడం లేదు. లక్ష్మీపురం, బరడ, సుజనకోట, రంగబయలు ప్రాంతాలకు బస్సు సర్వీసులు లేకపోవడంతో అక్కడి ప్రజలకు ఆటోలు, జీపులే దిక్కవుతున్నాయి. దోడిపుట్టు, గూడమాలిపుట్టు, పేటమాలిపుట్టు, గత్తురమండ గ్రామాల్లో కూరగాయలు సాగు చేసిన రైతులు, మహిళలు వారపు సంతలో విక్రయించేందుకు వాహనాలపై వేలాడుతూ ప్రమాదకరంగా వస్తున్నారు. రహదారులు ఉన్న గ్రామాలకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తే ప్రమాదకర ప్రయాణాలు తగ్గుతాయని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే



గోదావరి వరద తగ్గుముఖం
బయటపడుతున్న పోశమ్మగండి

దేవీపట్నం, న్యూస్‌టుడే: పది రోజులకుపైగా పోశమ్మగండిని ముంచెత్తిన గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. గోకవరం సాయంత్రానికి గండిపోశమ్మ అమ్మవారి ఆలయ సమీపంలోని దుకాణాలు, ఇళ్లు బయటకు కనిపించాయి. అమ్మవారి ఆలయం నుంచి డి.రావిలంక వరకు గోదావరిలో నీటిమట్టం తగ్గడంతో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. గోకవరం నుంచి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల గంగంపాలెం నుంచి డి.రావిలంక మీదుగా పోశమ్మగండి చేరుకుంటున్నారు. సీతపల్లి వాగుకు వరద ఉద్ధృతి తగ్గడంతో సీతారం వద్ద దామనపల్లి పరిసర ప్రాంతాల గిరిజనులు మండల కేంద్రమైన ఇందుకూరుపేట వైపు రాకపోకలు సాగిస్తున్నారు. అమ్మవారి ఆలయం నుంచి నాలుగు బోట్లలో 262 మంది సందర్శకులు పాపికొండల విహారయాత్రకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు.

వరద తగ్గడంతో పోశమ్మగండి వద్ద బయటకు కనిపిస్తున్న ఇళ్లు, దుకాణాలు

నేడు జిల్లాస్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రామకృష్ణారావు తెలిపారు. తొలిసారి ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు జరుగుతున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు మండల, డివిజన్ స్థాయిలో పోటీలు జరిగాయన్నారు. డివిజన్ స్థాయిలో రాణించినవారు జిల్లాస్థాయిలో పాల్గొంటారని పేర్కొన్నారు. పురుషులకు క్రికెట్, మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వీటిని విజయవంతం చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సూరిబాబు కోరారు.

అరకు వరకే కిరండూల్ రైలు

విశాఖపట్నం: కేకే లైన్‌లో భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో పలు రైళ్ల గమ్యాలు కుదించినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ నెల 23, 27, జనవరి 3, 5 తేదీల్లో విశాఖ-కిరండూల్ (58501) రైలు అరకులో నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో తిరుగు ప్రయాణం అరకు నుంచి బయలుదేరేలా మార్పు చేసినట్లు వెల్లడించారు.

అందంగా.. ఆకట్టుకుంటూ!

ఇవేవో సువాసన వెదజల్లే పూలు అనుకుంటే పొరబడినట్లే. ఎంతో అందంగా.. పసుపువర్ణ పూలతో ఏపుగా పెరిగిన ఇది శాశ్వత పొద మొక్క. అమెరికాలోని బిగ్నోనియాసి (ట్రంపెట్ వైన్) కుటుంబానికి చెందిన మొక్క ఇది. పరపరాగ సంపర్కం ద్వారా ఆకర్షించే ప్రకాశవంతమైన పసుపువర్ణ పూల మొక్క అని.. కరవును తట్టుకొని ఎదిగే ప్రభావం ఉందని ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకుడు వంశీకృష్ణ తెలిపారు. వీటిని టెకోమా స్టాన్స్, ఎల్లో బెల్స్, ఎల్లో ట్రంపెట్ బుష్ లేదా ఎల్లో ఎల్డర్ అని పిలుస్తారని పేర్కొన్నారు.

– పెదబయలు, న్యూస్‌టుడే

శిక్షణ.. ప్రత్యేక పర్యవేక్షణ

రంపచోడవరం, న్యూస్‌టుడే

ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాఠశాలల్లో ప్రత్యేక పర్యవేక్షణ, శిక్షణతోపాటు విద్యాపరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పక్కాగా అందించేందుకు స్థానిక పీఎంఆర్సీలో అకడమిక్ ట్రైనింగ్ అధికారి (ఏటీవో), కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎంవో), బాలికా విద్యాభివృద్ధి అధికారులుగా (జీసీడీవో) ఉపాధ్యాయులు చినబాబు, మంగిరెడ్డి, శాంతిమతి నియమితులయ్యారు.

★ గతంలో 2014 -19 వరకు ఈ వ్యవస్థ కొనసాగింది. వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది. అప్పట్నుంచి ఏజెన్సీలో ఐటీడీఏ పీవో, డీడీల పర్యవేక్షణ మాత్రమే కొనసాగింది. కూటమి ప్రభుత్వం తాజాగా ఏటీవో, సీఎంవో, జీసీడీవోలను పునరుద్ధరించింది.

★ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనకు ఏటీవో, సీఎంవోలు చర్యలు చేపడతారు. విద్యాపరంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారు. ఆయా కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు పాఠశాలల్లో పక్కాగా అమలయ్యేలా చూస్తారు. విద్యార్థులు రోజూ పాఠశాలలకు వచ్చేందుకు ఆసక్తి కనబరిచేలా తీర్చిదిద్దుతారు.

★ బాలికల సంరక్షణ, ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలల్లో బాలికల సంక్షేమంపై జీసీడీవోను నియమించింది. ప్రతి పాఠశాలలోనూ మెరుగైన విద్యతోపాటు ఆరోగ్యంపై క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తారు. బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతారు.

అరకు కాఫీ నాణ్యత మరింత పెంచుతాం

పాడేరు, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అరకు కాఫీ నాణ్యతను మరింత పెంచేందుకు కృషి చేస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కర్ణాటకలోని చిక్‌మగళూరు కేంద్ర కాఫీ పరిశోధనా కేంద్రం శతాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అరకు కాఫీ అభివృద్ధి, సాగులో ఆధునిక పోకడలు, సాంకేతికత వివరించారు. కాఫీ గింజల ప్రాసెసింగ్ కోసం అత్యాధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. చిక్‌మగళూరు పరిశోధన కేంద్రంలో నేర్చుకున్న కొత్త పద్ధతులను అరకు ప్రాంతంలో అమలు చేయడంపై దృష్టి పెడతామని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

మట్టిలో మాణిక్యాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలో కొందరు గిరిబాలలు మట్టిలో మాణిక్యాలని నిరూపిస్తున్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ క్రీడాపోటీల్లో రాణించి గిరిజన ప్రాంతానికి గుర్తింపు తీసుకొస్తున్నారు. ముంచంగిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-2లో ఆరో తరగతి చదువుతున్న సతీష్‌కుమార్.. పిన్నవయస్సులోనే జాతీయస్థాయి పోటీల్లో మెరిసి బంగారు పతకం సాధించాడు. పెదబయలు మండలంలోని జామిగుడ గ్రామానికి చెందిన సతీష్‌కుమార్ ముంచంగిపుట్టులో చదువుతున్నారు. కరాటే, కుంగ్‌ఫూపై చిన్నప్పటి నుంచి ఆసక్తి. శిక్షకుడు సురేష్ ప్రోత్సాహంతో కరాటేలో రాటుదేలాడు. జిల్లాస్థాయిలో నిర్వహించిన బెల్ట్‌గ్రేడింగ్ పరీక్షలో పసుపు బెల్ట్ సాధించాడు. ఇటీవల చిలకలూరిపేటలో నిర్వహించిన అంబేడ్కర్ మెమోరియల్ కరాటే, కుంగ్‌ఫూ జాతీయస్థాయి పోటీల్లో 35 కిలోల జూనియర్ విభాగంలో స్ప్రింగ్‌లో బంగారు, కటాలో వెండి పతకం సాధించాడు. బాలుడిని ఎస్సై రామకృష్ణ, ఉపాధ్యాయులు, జామిగుడ గ్రామస్థులు అభినందించారు. రైతు కుటుంబంలో జన్మించిన సతీష్ మరిన్ని పతకాలు సాధించేందుకు సహకారం అందిస్తామని గ్రామస్థులు తెలిపారు.

జాతీయ స్థాయిలో రాణింపు

ముంచంగిపుట్టు మండలంలోని ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్టు గ్రామానికి చెందిన రుంజల సూర్యప్రకాష్ కరాటేలో జాతీయ స్థాయి పోటీల్లో బంగారుపతకం కైవసం చేసుకున్నాడు. జిల్లాస్థాయిలో నిర్వహించిన గ్రేడింగ్‌లో బ్లాక్‌బెల్టు పొందాడు. ఇటీవల గుంటూరులో నిర్వహించిన అంబేడ్కర్ మెమోరియల్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో 55 కిలోల సీనియర్ విభాగంలో కటా, స్ప్రింగ్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు గెలుచుకున్నాడు. పాఠశాల స్థాయి నుంచి కరాటేపై ఆసక్తి ఉన్న సూర్యప్రకాష్.. సీలేరులో పదో తరగతి వరకు చదివాడు. పాడేరులోని పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో పూర్తి చేశాడు. పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇస్తానని.. కరాటేతో క్రమశిక్షణతోపాటు శారీరక దృఢత్వం, ఆరోగ్యం మెరుగుపడుతుందని సూర్యప్రకాష్ చెప్పారు.

★ వనబసింగి పంచాయతీలోని లుంగాపుట్టు గ్రామానికి చెందిన పెటియా ఆనందరావు కరాటేలో పతకాలు సాధించి అందరి మన్ననలు పొందుతున్నాడు. పాడేరు, మత్స్యపాలెం, చింతపల్లిలోని ప్రభుత్వ కళాశాలల్లో స్వీయరక్షణపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

పోలవరం జిల్లాలో కలపాలని వినతి

పాడేరు, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో.. పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్డ్ ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం మండలాలను కలపాలని అక్కడి గిరిజనులు కోరారు. అల్లూరి జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు సోమవారం పాడేరు వచ్చారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారి అంబేడ్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. అక్కడి సర్పంచులు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతం మొత్తాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తే పరిపాలన సులభతరంగా ఉంటుందని పేర్కొన్నారు.

డీఆర్ఓ అంబేడ్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

విశాఖ వేదికగా 'పెసా' మహోత్సవం!
పది రాష్ట్రాల నుంచి గిరిజనుల రాక

ఈనాడు–విశాఖపట్నం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఈసారి విశాఖ వేదికైంది. పోర్టు స్టేడియంలో మంగళ, బుధవారం జరిగే 'పెసా మహోత్సవ్' అట్టహాసంగా ప్రారంభం కానుంది. పది రాష్ట్రాల నుంచి 1,500 మంది గిరిజన క్రీడాకారులు హాజరుకానున్నారు. ఈ రెండు రోజులపాటు గిరిజనులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులతో 200పైగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.

పెసా వేడుకల లక్ష్యం ఏంటంటే?

షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ (పెసా) చట్టం 1996లో తీసుకొచ్చారు. గిరిజన షెడ్యూల్డ్ భూములకు పంచాయతీ రాజ్ నిబంధనలు విస్తరించి, ఆ భూములను సంరక్షించుకునే అధికారాన్ని ఈ చట్టం కల్పిస్తోంది. ప్రతి ఏటా పంచాయతీరాజ్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖలు సంయుక్తంగా డిసెంబరు 23, 24 తేదీల్లో పెసా మహోత్సవం నిర్వహిస్తారు. పెసా చట్టంపై అవగాహన పెంచడం, భూమి, సహజ వనరులపై గిరిజనుల హక్కులను కాపాడటం, వారి సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షించడమే ఈ వేడుకల లక్ష్యం.

లక్ష మందికి శిక్షణ

పెసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. విధాన సంస్కరణలు, సామర్థ్య నిర్మాణం, సాంస్కృతిక డాక్యుమెంటేషన్, డిజిటల్ సహాయం, కమ్యూనిటీ నేతృత్వంలోని పాలనా ప్రయత్నాలు, గ్రామ సభలను బలోపేతం వంటివి చేపడుతున్నారు. గతేడాది (2024-25)లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఏడు రాష్ట్రాల్లో రెండుసార్లు రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ శిక్షణ నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిలలో లక్ష మందికి శిక్షణ ఇచ్చారు.

సంప్రదాయ ప్రదర్శనలు

పెసా వేడుకలు గత ఏడాది డిసెంబరులో మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా, నందోర్ గ్రామంలో నిర్వహించారు. అంతకంటే ముందు సెప్టెంబర్ నెలలో ఓ జాతీయ సమావేశం నిర్వహించి 'పెసా-గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక' పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ పోర్టల్‌లో పెసా గ్రామ పంచాయతీల్లో కేంద్ర ఆర్థిక కమిషన్ గ్రాంట్లు, రాష్ట్ర ఆర్థిక నిధులు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, రాష్ట్ర పథకాలు, ఇతర వనరుల కేటాయింపు ఇందులో సులువుగా తెలుసుకునేలా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది పెసా వేడుకలకు విశాఖ వేదికగా నిలిచింది. రెండు రోజులపాటు సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక వారసత్వం, గిరిజన వంటకాలను ప్రదర్శించనున్నారు.

గిరిజన సమస్యల పరిష్కారమే లక్ష్యం

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో గిరిజనుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ చెప్పారు. ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం సహాయ కలెక్టర్ సాహిత్, ఉప సంచాలకులు రుక్మాంగదయ్య, ఏపీఓ రమణతో కలిసి పీజీఆర్ఎస్‌లో వినతులు స్వీకరించారు. వేర్వేరు సమస్యలపై 71 వినతులు వచ్చాయి. భూపతిపాలెం జలాశయం ముంపు బాధితులైన గాంధీనగరం నిర్వాసితులకు అంత్యోదయ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు కోరారు. కాకవాడ నుంచి వెట్టిచెలకలు, చెలకవీధి, దబ్బవలస గ్రామాలకు మంజూరైన నాలుగు కల్వర్టుల్లో ప్రధాన కల్వర్టు పనులు చేపట్టలేదని బాపన్నదొర, వెంకటరెడ్డి, పండురెడ్డి తదితరులు పీఓ దృష్టికి తీసుకువచ్చారు. గంగవరం నుంచి ఎండపల్లి వరకు, బర్రిమామిడి నుంచి మర్రిపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ఎంపీపీ కృష్ణారెడ్డితో కలిసి స్థానికులు వినతిపత్రం అందజేశారు. లక్కొండ పంచాయతీలో 30 ఏళ్లుగా భూములను సాగు చేస్తున్న 14 మందికి అటవీ హక్కు పట్టాలు మంజూరు చేయాలని సరస్వతి, సోమాలమ్మ, సూర్యకుమారి విన్నవించారు. పశుసంవర్ధక ఉప సంచాలకులు షరీఫ్, ఏజెన్సీ డీఈఓ మల్లేశ్వరరావు, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ డీఈలు వెంకటరమణ, చైతన్య, డీఎల్‌డీఓ కోటేశ్వరరావు, తహసీల్దారు బాలాజీ, ఎంపీడీఓ ప్రసాద్, వెలుగు ఏపీడీ డేగలయ్య, వైద్యాధికారులు డేవిడ్, శ్వేత, ఉప తహసీల్దారు జిలాని, సబ్ రిజిస్ట్రార్ ఉపేంద్ర, ఉపాధి హామీ ఏపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యపై వినతులు ఇచ్చేందుకు వచ్చిన వారితో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ స్మరణ్‌రాజ్

(c) eenadu

క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' ప్రారంభోత్సవంలో వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

టాస్ వేస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

ఏఎంసీ మైదానంలో జరుగుతున్న మ్యాచ్

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే ఉత్తమంగా ఎదుగుతారని వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ అన్నారు. 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్ర వైద్య కళాశాల మైదానంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో 1050 జట్లు తెలుగు రాష్ట్రాల్లో పాల్గొంటున్నాయంటే టోర్నీకి ఉన్న క్రేజ్ ఎటువంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. క్రీడాకారులు ఆడేందుకు సమయం, శక్తి ఉన్నప్పుడు చక్కగా వినియోగించుకోవాలని అన్నారు. అప్పుడే అద్భుతమైన క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. తాను కూడా స్వతహాగా క్రికెట్ క్రీడాకారుడినేనని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో క్రికెట్ బాగా ఆడేవాడినన్నారు. అయితే ఉద్యోగ రీత్యా ప్రస్తుతం ఆడేందుకు సమయం దొరకడం లేదన్నారు. క్రికెట్‌లో గతం కన్నా ఇప్పుడు క్రీడాకారులకు అవకాశాలు మెరుగయ్యాయని, ఇక్కడ ఆడే క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు.

■ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ప్రత్యేకతను చాటుతాయన్నారు. తాము సామాజిక బాధ్యతలో భాగంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ సంస్థల్లో విద్యార్థులకు చదువు కన్నా ముందుగా యోగాతో ప్రారంభిస్తామన్నారు. క్రీడలు ఆడేవారు జీవితాన్ని అర్థం చేసుకోగలుగుతారని, తద్వారా ఆటుపోట్లను ఎదుర్కోగలరన్నారు.

■ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ బ్రాంచ్ హెడ్ వి.రాఘవేంద్ర మాట్లాడుతూ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలని, అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలన్నారు.

■ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విశాఖ బ్రాంచిల అకడమిక్ డైరెక్టర్ పి.మస్తాన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు అనువుగా 'ఈనాడు' నిర్వహిస్తున్న ఈ పోటీలు అభినందనీయమన్నారు. క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యం, ఆనందం కలుగుతుందన్నారు. పోటీల నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

బౌలింగ్ చేస్తున్న తేజ్‌భరత్

■ 'ఈనాడు' విశాఖ యూనిట్ మేనేజరు కె.వి.రామారావు మాట్లాడుతూ ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు 15వ ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ పోటీలు లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యాయన్నారు. ఇదే టోర్నీలో విశాఖ నుంచి ఆడిన నితీష్‌కుమార్‌రెడ్డి, కె.ఎస్.భరత్‌లు దేశానికి ప్రాతినిధ్యం వహించారన్నారు. వారితో పాటు అవినాష్, సత్యనారాయణరాజు, అయ్యప్ప వంటి క్రీడాకారులు ఐపీఎల్‌లో ఆడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆడుతున్న వారంతా ఆ స్థాయికి ఎదగాలని కోరారు. ప్రస్తుత టోర్నీలో తెలుగు రాష్ట్రాల్లో 1050 జట్లకుపైగా పాల్గొంటున్నాయని, సీనియర్, జూనియర్ విభాగాల్లో పోటీలు చేపడుతున్నామన్నారు. ఈసారి మహిళలకు కూడా ప్రత్యేకంగా పోటీలు ఏర్పాటు చేశామన్నారు. **టోర్నీ విజేతకు రూ.లక్ష, రన్నరప్‌కు రూ.50వేల నగదు బహుమతులతో పాటు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌కు ద్విచక్ర వాహనాలు అందజేయనున్నామన్నారు. జిల్లా స్థాయి విజేతలకు నగదు బహుమతులు సైతం ఉంటాయన్నారు.** టోర్నీకి స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్న ధనిక్ భారత్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ, సీఎంఆర్ గ్రూప్స్, కేఎల్ యూనివర్సిటీ, నెక్, డాల్ఫిన్ డయాగ్నోస్టిక్స్, మైదానం సమకూర్చిన ఆంధ్ర వైద్య కళాశాల, అంపైర్లు, స్కోరర్లను పంపిన జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులకు, యాజమాన్యాలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

■ సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ 'ఈనాడు'తో తమ సంస్థ అనుబంధం నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోందన్నారు. ఈ పోటీల నిర్వహణతో 'ఈనాడు' క్రీడాకారుల్లో ఉత్సాహం కలిగిస్తోందన్నారు. ఇక్కడ ఆడిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నారంటే ఈ పోటీలకు క్రీడాకారుల నుంచి ఎంత ఆదరణుందో అర్థమవుతోందన్నారు.

ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

సాహిద్ (4 వికెట్లు, 36 పరుగులు నాటౌట్)

■ 7 వికెట్ల తేడాతో గెలుపొందిన అవంతి ఇంజినీరింగ్ జట్టు ...

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా (ఏయూ) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా జట్టు బ్యాటింగ్ చేసింది. 9.4 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 7.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. ఈ జట్టులో **ఎండీ సాహిద్ 36 (4×4) పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.**

■ సాంకేతిక విద్యాపరిషత్ జట్టు గెలుపు

సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్, టి.సుబ్బరామిరెడ్డి అండ్ టి.బలరామకృష్ణ డిగ్రీ కాలేజ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సాంకేతిక విద్యాపరిషత్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది. ఈ జట్టులో సుమంత్ 39, ఉదయ్ 26 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్‌కు దిగిన టి.సుబ్బరామిరెడ్డి అండ్ టి.బలరామకృష్ణ డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 64 పరుగులే చేసింది. సాంకేతిక విద్యాపరిషత్ జట్టు బౌలరు దుర్గాప్రసాద్ 3 వికెట్లు తీశాడు.

విజయం సాధించిన అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

గెలుపొందిన సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

★ **నేటి మ్యాచ్‌లు (23-12-25):** ★ **ఉదయం 8 గంటలకు:** గీతం కాలేజ్ (రుషికొండ) × ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గోపాలపట్నం). ★ **ఉదయం 10 గంటలకు:** ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (విశాఖ) × బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (దువ్వాడ) × గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ)

★ **రేపటి మ్యాచ్‌లు (24-12-25):** ★ **ఉదయం 8 గంటలకు:** విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ) × శ్రీకశ్యప్ డిగ్రీ కళాశాల (విశాఖ). ★ **ఉదయం 10 గంటలకు:** ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్(విశాఖ) × వీడీఏ డిగ్రీ కాలేజ్ (న్యూ గాజువాక). ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × ఆదిత్య డిగ్రీ కాలేజ్ (అనకాపల్లి).

పాడిగేదెల కొనుగోలుకు రాయితీలు

మంపలో అల్లూరి స్మారక ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పీవో శ్రీపూజ

కొయ్యూరు, న్యూస్‌టుడే: పాడిగేదెలు కొనుక్కోవడానికి రాయితీలు కల్పిస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ తెలిపారు. ఒక్కో గేదె కొనుగోలుకు ఐటీడీఏ రూ. 49,500 అందిస్తుందన్నారు. జనవరిలోగా ఈ నిధులు వినియోగించాల్సి ఉందని పేర్కొన్నారు. కొయ్యూరు, మంప పంచాయతీల్లో వాటర్ షెడ్ పథకంలో నిర్మించిన నీటి కుంటలను పీవో సోమవారం పరిశీలించారు. వాటర్‌షెడ్ పీడీ శంకరరావుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మంపలోని అల్లూరి స్మారక ప్రదేశాన్ని సందర్శించారు. మంప పంచాయతీ గంగవరం గ్రామంలో తాగునీటి పథకం బోరు సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంపీపీ రమేష్‌బాబు పీఓ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే బోరు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గంగవరం నుంచి కొయ్యూరుకు రహదారి నిర్మించాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివరామరాజు పీఓకు విన్నవించారు. మంప సమీపంలో ఉర్లకొండ గుహ, కించెవాని పాలెం జలాశయాన్ని అభివృద్ధి చేసి, బోట్ షికార్ ఏర్పాటు చేయాలని నేతలు కోరారు. వీఆర్వో సత్యనారాయణ, వాటర్‌షెడ్ సిబ్బంది, తెదేపా నేతలు శివరామరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బడి భవనాల నిర్మాణానికి చర్యలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోట పంచాయతీలోని గొడుగులపుట్టులో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం భవనాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని అన్నారు. గ్రామంలో రూ.5 లక్షల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సర్పంచులు రమేష్, బాబూరావు, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, నాయకులు జగబంధు, మూర్తి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

గొడుగులపుట్టులో విద్యార్థులతో మాట్లాడుతున్న సుభద్ర

కరాటే పోటీల్లో సత్తా

పాడేరు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మన్యం బాలలు సత్తా చాటారు. ఈనెల 21 కాకినాడ జిల్లా సామర్లకోటలో జరిగిన విక్టరీ షొటోకన్ కరాటే పోటీల్లో అల్లూరి జిల్లా నుంచి 15 మంది గిరిజన విద్యార్థులు పాల్గొని 20 పతకాలు సాధించారు. వీరంతా సోమవారం పాడేరు డీఎస్పీ షహబాజ్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. తర్ఫీదు ఇచ్చిన శిక్షకుడు బాకూరు పాండు రాజును అభినందించారు. ముంచంగిపుట్టు బాలుర ఆశ్రమ, పాడేరు సెయింటాన్స్ పాఠశాలల విద్యార్థులు ఏడు బంగారు, ఐదు వెండి, ఎనిమిది కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డీఎస్పీ షహబాజ్ అహ్మద్

పేరు మార్పు
నేను మహమ్మద్ యాసిన్, తండ్రి పేరు మహమ్మద్ సిరాజ్, చిరునామా: డోర్.నెం. 1-107, మెయిన్ రోడ్, పలుకుంపేట (V) (P) (M), అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531077. నేను నా పేరు మరియు నా తండ్రి పేరును మహమ్మద్ యాసిన్, తండ్రి పేరు మహమ్మద్ సిరాజ్ బాబ్జీ (పాత పేరు) నుండి మహమ్మద్ యాసిన్, తండ్రి పేరు మహమ్మద్ సిరాజ్ (కొత్త పేరు)గా మార్చుకున్నాను.
ఇకముందు నుండి అన్ని అధికారిక మరియు వ్యక్తిగత అవసరాల కోసం నేను మహమ్మద్ యాసిన్, తండ్రి పేరు మహమ్మద్ సిరాజ్ (కొత్త పేరు)గా పిలవబడతాను.

APSRTC పల్లె వెలుగు
TENDER NOTICE
Tenders are invited from eligible contractors for 1) Providing CC Pavement in Bus Station at Kunavaram, ASR district. 2) Urgent Structural repairs to Tyre section T&P section, Electrical room and rear side of annexure rooms in Bus Depot Waltair, VSP Dist. 3) Improvements to staff Rest Room No.6 FF of Bus Station DBSC, Visakhapatnam. Last date of receipt of applications for issue of tender schedules **05.01.2026 up to 17.00 hrs.** Tender Documents will be issued in EE-VZM Office on **07.01.2026** during working hours 10.30 AM to 5.00 PM and on 08.01.2026 up to 12.00 hrs. Tenders will be received on **08.01.2026 up to 14.00 hrs.** Box Tenders will be opened on **08.01.2026 at 15.00 Hrs.** Further full Tender Notice details can be had from the Office of Executive Engineer @/APSRTC/ZWS/Vizianagaram. APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage. Contact No.9959002702.
NIT No.20/2025-26/EE-VZM, Dt.18.12.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

పారిశుద్ధ్య తీరుపై ఆగ్రహం

అడ్డతీగల, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సదుపాయాలు కల్పించడంతోపాటు మెరుగైన బోధన చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి అన్నారు. అడ్డతీగల సీతారామరాజు కాలనీలోని ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సోమవారం సందర్శించారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, వాటికి తలుపులు లేకపోవడం, సెప్టిక్ ట్యాంకు నిండి దుర్వాసన వస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఇన్‌ఛార్జి హెచ్‌ఎంగా, డిప్యూటీ వార్డెన్‌గా పీడీ బాధ్యతలు చూడాల్సి రావడం సరికాదన్నారు. సంబంధిత ఏటీడబ్ల్యూవోకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయిని నియమించడంతో పాటు చర్మ సంబంధ సమస్యలతో బాధపడుతున్న విద్యార్థినులను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలని సూచించారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు రమణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న బొజ్జిరెడ్డి

నిరుద్యోగులకు ఎలక్ట్రీషియన్ కోర్సు

మోతుగూడెం, న్యూస్‌టుడే: సీఆర్‌పీఎఫ్ 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఎలక్ట్రీషియన్ కోర్సు ప్రారంభించినట్లు కమాండెంట్ ధర్మప్రకాష్ చెప్పారు. 25 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. కోర్సు పూర్తి చేసుకున్న వారికి ఎలక్ట్రికల్ కిట్‌తోపాటు ధ్రువపత్రం అందజేస్తామన్నారు.

మాట్లాడుతున్న కమాండెంట్ ధర్మప్రకాష్

ఆర్థిక ఇబ్బందులతో కౌలురైతు ఆత్మహత్య

మునగపాక, న్యూస్‌టుడే: చూచుకొండకు చెందిన కౌలురైతు పెంటకోట వెంకట స్వామినాయుడు (49) ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై ప్రసాదరావు కథనం ప్రకారం.. ఇతనికి భార్య రాధ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన బస్సు డ్రైవరుగా విధులు నిర్వహించేవాడు. ఆరు నెలల క్రితం డ్రైవరు ఉద్యోగాన్ని విడిచిపెట్టి కౌలుకు వ్యవసాయం చేపట్టాడు. ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అనకాపల్లి ఆసుపత్రికి, అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

గొందిపాడు పంచాయతీ ఏర్పాటుకు తీర్మానం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సొలభం పంచాయతీ గొందిపాడును నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని సర్పంచి హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటైన గ్రామసభలో తీర్మానించారు. గొందిపాడు కేంద్రంగా 9 రెవెన్యూ గ్రామాలు, 14 శివారు గ్రామాలతో పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. 2,200 మంది జనాభా ఉన్నారని పేర్కొన్నారు. తీర్మాన ప్రతిని కార్యదర్శి చిన్నంనాయుడుకు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు చిన్నారావు, కూటమి నాయకులు పిన్నయ్య, కొండలరావు, రాంబాబు, సన్యాసయ్య, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: పంచాయతీల విభజనకు సంబంధించి గ్రామసభ నిర్వహించకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని దామనాపల్లి పంచాయతీ పరిధిలోని పెసా కమిటీల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సచివాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఆదివారంతో గడువు ముగిసిందని, ఎందుకు ముందుగా సభ ఏర్పాటు చేయలేదని పంచాయతీ కార్యదర్శి లక్ష్మిని ప్రశ్నించారు. కట్టుపల్లి కేంద్రంగా పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు. ఉప సర్పంచి చిలకమ్మ, పెసా కమిటీల ప్రతినిధులు బాలరాజు, రాధాకృష్ణ, గౌరీశంకర్, మాజీ ఎంపీపీ బాలరాజు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై.. సౌర దీపం

లోకానికి వెలుగులు పంచే సూర్యుడు తాటి చెట్టుపై విద్యుద్దీపంలా కనిపించాడు.. అడ్డతీగల మండలం అనుకులపాలెంలో స్థానికులు సోమవారం ఉదయం చలిమంట కాగుతూ ఈ దృశ్యాన్ని క్లిక్‌మనిపించారు. – న్యూస్‌టుడే, అడ్డతీగల

పీఎంశ్రీ నిధులు సద్వినియోగం చేసుకోండి

అనకాపల్లి, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పథకం నిధులను ప్రధానోపాధ్యాయులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు కోరారు. పట్టణంలోని జీవీఎంసీ పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఈ పథకానికి ఎంపికైన పాఠశాలల హెచ్‌ఎంలకు వర్క్‌షాప్ నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుకు పీఎంశ్రీ ఉపయోగ పడుతుందన్నారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక సమర్థంగా అమలు చేసి శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు.

గాంధీ పేరు తొలగింపు దారుణం

కొయ్యూరు, సీలేరు, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి.. బలవంతంగా వీబీ రామ్ జీ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని సీపీఐ జిల్లా నేత ఐ.దేముడు ఆరోపించారు. అంతాడ పంచాయతీ మునసలి గ్రామంలో సోమవారం నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. పథకానికి గాంధీ పేరును తొలగించడం దారుణమన్నారు. సీపీఐ మండల కార్యదర్శి సూరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నేత నానాజీ, మాజీ సర్పంచి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ★ సీపీఐ మండల కార్యదర్శి కవర్ల భగవాన్ ఆధ్వర్యంలో ధారకొండ పంచాయతీ చిన గంగవరంలో నిరసన చేపట్టారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం బాధాకరమన్నారు. జిల్లా సమితి సభ్యుడు సోమ్రా, నాయకులు త్రినాథ్, నారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

చిన గంగవరంలో సీపీఐ నేతలు, గ్రామస్థుల నిరసన

ఉపాధి శ్రామికులకు నష్టం

రంపచోడవరం: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టంతో ఉపాధి శ్రామికులకు నష్టం వాటిల్లుతుందని రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి దూలయ్య, డివిజన్ కార్యదర్శి లచ్చిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ సోమవారం ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. అనంతరం పీవోకు వినతిపత్రం అందజేశారు. జోగమ్మ, రమణ, బాలురెడ్డి, లింగారెడ్డి, ధర్మారెడ్డి, బాలుదొర పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనంలో ఆసుపత్రికి తరలింపు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు. డౌనూరు నుంచి చింతపల్లి వెళ్లే మధ్యలో ఘాట్‌రోడ్డులో చింతపల్లి మండలం జాజుపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే క్షతగాత్రుడిని తన వాహనంలోనే డౌనూరు పీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యసేవలందించాలని సిబ్బందికి సూచించారు.

ఆసుపత్రిలో క్షతగాత్రుడితో ఎమ్మెల్యే

అంగన్‌వాడీలకు చరవాణుల పంపిణీ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల్లో సేవల మెరుగుదలకు ప్రభుత్వం సమకూర్చిన 5జీ చరవాణులను సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని నిర్వాహకులకు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి చిన్నబాబు చేతులమీదుగా 9 అంగన్‌వాడీ కేంద్రాలకు వీటిని అందజేశారు. సూపర్‌వైజర్ రామకృష్ణమ్మ, తెదేపా నాయకులు సంజీవ్, మహిళా పోలీసు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

జూలో సింహం పిల్ల మృతి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ జంతు ప్రదర్శనశాలలో 83 రోజుల వయసు గల ఆడసింహం పిల్ల సోమవారం అనారోగ్యం కారణంగా మృతి చెందినట్లు క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. మూడునెలల క్రితం ఆడ, మగ కూనలకు ఓ సింహం జన్మనిచ్చింది. అయితే కొద్ది రోజులుగా ఆడ సింహం పిల్లకు పేగు ఓ పక్కకు జారిపోవడంతో పాటు రక్త సరఫరాకు అంతరాయం సమస్యలతో ఆరోగ్యం క్షీణించిందని జూ వైద్యులు పేర్కొన్నారు. ఈ కూన మరణం సందర్శకులకు తీరని లోటు అని క్యూరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు.

వస్త్ర దుకాణంలోకి దూసుకెళ్లిన వాహనం

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు సతకంపట్టు సమీపంలోని ప్రధాన రహదారి పక్కన వస్త్ర దుకాణంలోకి వ్యాన్ సోమవారం అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వస్త్ర దుకాణం ఎదుట టైలరింగ్ పనులు చేస్తున్న ఖాదర్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతడిని 108 వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోరాపుర్‌లో గుర్తుతెలియని మృతదేహం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: గోరాపుర్ రైల్వేస్టేషన్ సమీపంలోని ఆంధ్రా, ఒడిశా రహదారిలో తుప్పలచాటున గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. మృతుడు ప్యాంటు, బ్రౌన్ రంగు బెల్టు, కుడి చేతిపై ఆంజనేయస్వామి పచ్చబొట్టు ఉందన్నారు. మృతుడి వయసు సుమారు 25 ఏళ్లు ఉండవచ్చని పేర్కొన్నారు. గోరాపుర్, గొడ్డిగుడ గ్రామస్థులను విచారించగా.. మతిస్థిమితం లేకుండా గత అయిదు రోజులుగా ఇక్కడ తిరుగుతున్నారని తెలిపారన్నారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

అనారోగ్యంతో విద్యార్థి మృతి

ఎటపాక, న్యూస్‌టుడే: కొత్తూరు నారాయణపురం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి తెల్లం గౌతమ్ (16) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. క్రిష్ణవరం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు సత్యనారాయణ, సుశీల తెలిపిన వివరాల ప్రకారం.. కొద్దిరోజుల కిందట అనారోగ్యానికి గురవడంతో వసతిగృహ వార్డెన్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. రక్తంలో ఇన్ఫెక్షన్, కిడ్నీ సంబంధ సమస్యతో బాధపడుతున్నాడని వైద్య పరీక్షల్లో తేలింది. ఈ నెల 11న మరోసారి అస్వస్థతకు గురవడంతో హుటాహుటిన వార్డెన్, కుటుంబ సభ్యులు భద్రాచలంలోని ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి ప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోవడంతో ఈ నెల 21న ఖమ్మంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతిచెందాడు.

నేడు పెసా మహోత్సవాలు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో మూడు పంచాయతీల్లో మంగళవారం పెసా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రభాకర్‌రావు తెలిపారు. కొండిబ, కాశీపట్నం, చిలకలగెడ్డ పంచాయతీల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

అడ్డతీగల, న్యూస్‌టుడే: పెసా కమిటీ సభ్యులు తమ పరిధిలోని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీడీవో కుమార్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో పెసా కమిటీ ఉపాధ్యక్షుడు, కార్యదర్శులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పెసా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం చొంపి, సుంకరమెట్ట పంచాయతీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నట్లు చెప్పారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	118
లైవ్	148	138
డ్రెస్‌డ్	215	246
స్కిన్‌లెస్	244	256

(c) eenadu

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్టు గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లు తేలి ప్రమాదకరంగా ఉంది. తారురోడ్డు నిర్మించాలి.
– రాజన్న, స్థానికుడు ✓: బొండాపుట్టు రోడ్డు నిర్మాణానికి సర్వే నిర్వహించాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

రంపచోడవరం, న్యూస్‌టుడే: భూపతిపాలెం జలాశయం నుంచి పాత గాంధీనగరం రహదారి మలుపులో గోతులు పడ్డాయి. రాకపోకలు సాగించే క్రమంలో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – వెంకన్న, పాత గాంధీనగరం ✓: గోతులు పూడ్చి రహదారి మరమ్మతు చేయిస్తాం. – ప్రదీప్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

విచారణ నివేదిక బహిర్గతం చేయాలి

చింతూరు: అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి పుల్లయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు సోమవారం డిమాండ్ చేశారు. పుల్లయ్యపై ఇటీవల నిర్వహించిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలన్నారు. చింతూరు డివిజన్ పరిధిలోని పీహెచ్‌సీల్లో పని చేసే వైద్యులను భద్రాచలంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు కేసులను రిఫర్ చేయాలని ఒత్తిడి చేశారని ఆరోపించారు.

లెక్క తేలింది.. లక్ష్యం తెలిసింది

కూనవరం, న్యూస్‌టుడే

పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. పీఎం ఆవాస్ యోజన 2.0లో భాగంగా ఏపీ ప్రభుత్వానికి కేంద్రం పక్కా గృహాల మంజూరు నమోదుకు ప్రత్యేక అనుమతిచ్చింది. గడువు ఈ నెల 14తో ముగియడంతో లబ్ధిదారుల లెక్క పక్కాగా తేలింది. రానున్న అయిదేళ్లలో లక్ష్యాన్ని ఎలా పూర్తి చేయాలన్నది అధికారులు ప్రణాళిక రూపంలో ఇవ్వనున్నారు. నమోదు చేసిన లబ్ధిదారులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో ఇళ్లు మంజూరవుతాయని గృహనిర్మాణ సంస్థ అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు జరుగుతున్న పీఎం ఆవాస్ యోజన 1లోని నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని, ఉగాది నాటికి అయిదు లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. అందులో భాగంగా నిర్మాణాలను వేగవంతం చేశారు.

రాష్ట్రస్థాయిలో మనదే మొదటి స్థానం

పీఎం ఆవాస్ యోజన 2.0 లబ్ధిదారుల నమోదులో అల్లూరి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 10,42,199మంది లబ్ధిదారులు నమోదవ్వగా అల్లూరి జిల్లా నుంచి 77,353 మంది నమోదు అయ్యారు. జిల్లాలో జి.మాడుగులలో 7640, ముంచంగిపుట్టు 6130, పెదబయలు 6013, అరకులోయ 5707, అనంతగిరి 5610 నమోదులతో ఆయా మండలాలు మొదటి అయిదు స్థానాల్లో ఉన్నాయి. పోలవరం ప్రభావం ఉన్న విలీన మండలాల్లో చింతూరు 2078, ఎటపాక 1820, వీఆర్‌పురం 423, కూనవరం 407 మంది దరఖాస్తు చేసుకున్నారు.

లబ్ధిదారుల వివరాల సేకరణలో అధికారులు

పెరిగిన ఇళ్లు

దేశ వ్యాప్తంగా పీఎం ఆవాస్ యోజన 2.0 గడువు మార్చి నాటికి ముగిసినప్పటికి రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కేంద్రం రెండు విడతలుగా నమోదుకు అనుమతులు ఇచ్చింది. దీంతో మొదటి గడువు ముగిసే నాటికి 56,503మంది లబ్ధిదారులు నమోదు అవ్వగా ఈ నెల 14తో ముగిసిన గడువు నాటికి లబ్ధిదారుల సంఖ్య 77,353కు పెరిగింది. అదనపు గడువుతో 20,850మంది లబ్ధిదారులకు మేలు జరగనుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి కొత్తగా నమోదు చేసున్నవారు సొంతింటిలో ఉండేలా కూటమి ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది.

పోలవరం జిల్లాకు తమ్మన్నదొర పేరు పెట్టాలి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే పోలవరం జిల్లాకు కారం తమ్మన్నదొర పేరు పెట్టాలని ఆదివాసీ జేఏసీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు రామారావుదొర డిమాండు చేశారు. ఆదివాసీ సత్యాగ్రహ యాత్రలో భాగంగా రెండు రోజులపాటు మారేడుమిల్లి మండలంలో పర్యటించారు. కేఆర్‌పురం ఐటీడీఏను పోలవరం జిల్లాలో కలిపి, షెడ్యూల్డ్ ప్రాంతం మొత్తాన్ని ప్రత్యేక జిల్లాగా చేస్తే పరిపాలన సక్రమంగా జరుగుతుందన్నారు. ఆదివాసీ హక్కుల విషయంలో యూటీఎఫ్, సీపీఎం, అనుబంధ సంఘాలు ద్వంద్వవైఖరి అవలంబిస్తున్నాయని పేర్కొన్నారు.

అమ్మవారి దర్శనానికి ఆన్‌లైన్ టికెట్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి వచ్చేవారికి సేవ, ప్రసాదం టికెట్లు ఆన్‌లైన్ ద్వారా, నగదు రహిత లావాదేవీలకు రూపకల్పన చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శోభారాణి చెప్పారు. మన మిత్ర యాప్ ద్వారా దర్శన, ఆర్జిత సేవలు పొందవచ్చన్నారు.

శిఖరమంత ఎదిగి!

చింతపల్లి మండల కేంద్రంలో బ్రిటిష్ కట్టడమైన ఉప ఖజానా కార్యాలయం వద్ద గతంలో తహసీల్దారు కార్యాలయం ఉండేది. అప్పట్లో చరవాణులు లేని కాలంలో అత్యవసర సమాచారం కోసం అధికారులు శాటిలైట్ టవర్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఎత్తుగా నిర్మించారు. దాని పక్కనే ఒక సిల్వర్‌వృక్షం సరి సమానంగా పెరుగుతూ చూపరులను ఆకట్టుకుంటోంది.
– చింతపల్లి, న్యూస్‌టుడే

ముళ్లకంపతో ముప్పుతిప్పలు

గూడెంకొత్తవీధి-ధారకొండ అంతర్రాష్ట్ర రహదారిలో ప్రయాణం భయంగా మారుతోంది. గతంలో దారిపొడవునా చిరుతపులి సంచారం.. ఇది మరవక ముందే దారిలో ముళ్ల కంప ప్రయాణికులను భయపెడుతోంది. సంపెంగగొంది సమీపంలో రోడ్డుపై ముళ్ల చెట్టు కొమ్మలు వాలిపోయి వేలాడుతున్నాయి. మలుపు వద్ద కావడంతో అవి కనిపించక వాహనాలపై వెళ్లేవారిని గీసుకుంటున్నాయి. కొందరు వాహనాదారులైతే అకస్మాత్తుగా చూసి బండిని ఆపే ప్రయత్నంలో పడిపోతూ అధికారులు స్పందించి వాటిని తొలగించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.
– గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

వాహనం వెళ్లేందుకు వీలులేకుండా ఉన్న కంపలు

తుప్పలు.. తొలగించక పాట్లు!

పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని మారుమూల రూఢకోట, కుమడ మీదుగా బూసిపుట్టు నుంచి జామిగుడ వరకు రహదారిలోని మలుపుల్లో తుప్పలు ఏపుగా పెరిగి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ రహదారిని గతంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా నిర్మించారు. దీని వెడల్పు తక్కువగా ఉండడంతో ప్రమాదకర మలుపులున్నాయి. మలుపుల్లో ఎటువంటి హెచ్చరిక, సూచికబోర్డులు లేకపోవడంతోపాటు ఏపుగా తుప్పలు పెరిగిపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం ఉంది. ఒడిశా ప్రాంతానికి, తారాబు జలపాతానికి ఈ మార్గంలోనే వెళ్లాలి. అధికారులు స్పందించి ఈమార్గంలో పెరిగిన తుప్పలని తొలగించి.. మలుపుల వద్ద హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.
– పెదబయలు, న్యూస్‌టుడే

బూరుగుమెట్ట మలుపు వద్ద పెరిగిన తుప్పలు

నిర్మాణానికి ఇంకెన్నాళ్లు?

ముంచంగిపుట్టు మండలంలోని కించాయిపుట్టులో గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేయక 14 గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. వసతి కరవై పరాయిపంచన కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. రూ.40 లక్షల వ్యయంతో ప్రారంభించిన భవన నిర్మాణం మూడేళ్లుగా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ముంచంగిపుట్టులోని జిల్లా పరిషత్ అతిథిగృహంలో సచివాలయ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ముంచంగిపుట్టు పర్యటనకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సచివాలయ నిర్మాణం పూర్తి చేసి, అతిథిగృహాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే



కించాయిపుట్టులో అసంపూర్తిగా సచివాలయ భవనం

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బలబదర్

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిట్టంనాయక్ బలబదర్‌ను నియమించినట్లు యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బల్‌బదర్‌ది గన్నెల గ్రామం. తండ్రి జగన్నాథ్ చాలాఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో సర్వే సర్టిఫికెట్ల జారీ

విశాఖపట్నం, న్యూస్‌టుడే : సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లో జారీ చేయనున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. www.gvmc.gov.inలో citizen services ను ఎంపిక చేసుకుని, దానిలో Survey certificate కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ ఎన్నిక

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక వనవిహారి ప్రాంగణంలో సోమవారం జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పి.కృష్ణయ్య, అధ్యక్షుడిగా జి.విశ్వరాజ్, ఉపాధ్యక్షులుగా ఎస్ నాగేశ్వరరావు, బి.వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కె.కృష్ణ, కోశాధికారిగా టి.బొజ్జయ్య, ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి, కిషోర్‌కుమార్ వ్యవహరించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుందాం

పెదబయలు, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడే చెంచులయ్యని గంజాయి గూండాలు హతమార్చారని, ఆయన కుటుంబాన్ని ఆదుకుందామని ఎస్ఎఫ్ఐ నేతలు పిలుపునిచ్చారు. పెదబయలులో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవన్‌కృష్ణ, కార్తీక్ తెలిపారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జడుమూరు గ్రామానికి ఎట్టకేలకు సీసీ రోడ్లు మంజూరయ్యాయి. గ్రామంలో ఈ పనులకు సోమవారం సంకాడ పంచాయతీ సర్పంచి నాగులమ్మ, తెదేపా మండల కార్యదర్శి నాగమణి, కూటమి నాయకులు గోవిందరావు తదితరులు ప్రారంభించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. తెదేపా మండల మాజీ కార్యదర్శి మామిడి నాగేంద్ర, జనసేన నాయకులు ఊలం ఈశ్వర్, నేతలు గంగాధర్, బుజ్జిపడాల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచి నాగులమ్మ, తెదేపా మండల కార్యదర్శి నాగమణి

గణితంలో రాణింపుతో మెరుగైన అవకాశాలు

పాడేరు పట్టణం, చింతపల్లి, సీలేరు, న్యూస్‌టుడే: గణితశాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ అందించిన సేవలు చిరస్మరణీయమని పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు రమాదేవి పాల్గొన్నారు. చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసపాత్రుడు మాట్లాడుతూ.. విద్యార్థులు గణితంలో రాణించడం ద్వారా విద్య, ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలుంటాయన్నారు. సీలేరు జడ్పీ పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి హెచ్‌ఎం నాగభూషణం నివాళులర్పించారు.

కొయ్యూరు, చింతపల్లి గ్రామీణం, ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కొయ్యూరు గురుకుల, సీఏహెచ్, ఆశ్రమ పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సుధ పాల్గొన్నారు. చింతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం రాజు, వార్డెన్ నూకరత్నం, గణిత ఉపాధ్యాయులు సుందరమ్మ, నూకాలమ్మల ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. లక్ష్మీపురంలోని ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చింతూరు, మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ రత్నమాణిక్యం పాల్గొన్నారు. మోతుగూడెం జెన్‌కో డీఏవీ ఉన్నత పాఠశాల, డొంకరాయి జడ్పీ పాఠశాలలో గణిత దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

మారేడుమిల్లి, గంగవరం, అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మారేడుమిల్లి కేజీబీవీలో ప్రత్యేకాధికారిణి మయూరి లక్ష్మి, కొత్తాడ కేజీబీవీలో ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం వరలక్ష్మి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపల్స్ చలపతిరావు, భరత్‌కుమార్‌నాయక్, అధ్యాపకులు నివాళులు అర్పించారు.

గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

సీలేరు జడ్పీ పాఠశాలలో చర్చా కార్యక్రమం

అరకులోయ డిగ్రీకళాశాలలో బహుమతుల ప్రదానం

ఎవరి కోసమో ఎదురుచూడకుండా..!

చింతపల్లి, న్యూస్‌టుడే: ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా గిరిజనులు శ్రమదానంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నారు. తాజంగి పంచాయతీ వనజాజుల గ్రామానికి చెందిన గిరిజనులు తమ గ్రామంలో వ్యవసాయ చెరువును బాగు చేసుకునేందుకు ఉపక్రమించారు. పూడికతో నిండిపోయి ఉన్న చెరువును గ్రామంలోని గిరిజనులంతా కలసి బాగు చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని గూంజ్ తోపాటు మన్యసీమ స్వచ్ఛంద సంస్థ ప్రోత్సాహంతో గ్రామస్థులంతా శ్రమదాన పనుల్లో నిమగ్నం అయ్యారు.

చింతపల్లి గ్రామీణం: లోతుగెడ్డ పంచాయతీ తురుతుంపాడు గ్రామస్థులు సోమవారం ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుప్పలు, చెత్తాచెదారాన్ని శ్రమదానంతో తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారికి ఇరువైపులా చెట్లు, పొదలు పెరిగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కొర్రా రాజేంద్ర, చిట్టిబాబు, సన్యాసిరావు తెలిపారు. కొర్రా వెంకటరావు, సత్యనారాయణ, అప్పారావు, శ్రీను పాల్గొన్నారు.

రహదారి పక్కన తుప్పలు తొలగిస్తున్న తురుతుంపాడు గ్రామ గిరిజనులు

బోధనేతర విధులతో బోధనకు దూరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో బోధనేతర విధులతో ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపీమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. మారేడుమిల్లిలో సోమవారం ఏర్పాటైన యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత లక్ష్మయ్య, యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, సూర్యనారాయణ రాజు, నారాయణ, జార్జివిక్టర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్‌వర్మ, సూరిబాబు, ఆదిరెడ్డి, పండయ్య పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో ఉపాధ్యాయుల ప్రదర్శన

అక్షర జ్ఞానంతో అభివృద్ధి సాధ్యం

కూనవరం, న్యూస్‌టుడే: పిల్లలకు చదువులు చెప్పించడం ద్వారా వారికి అక్షరజ్ఞానం సమకూరి అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటపాక సీఐ కన్నపురాజు పేర్కొన్నారు. కన్నాపురంలోని 35 కుటుంబాలకు ఎస్సై రామకృష్ణతో కలిసి సోమవారం నిత్యావసర సరకుల కిట్లు అందజేశారు. పరిసరాల శుభ్రత వల్ల ప్రయోజనాలను వివరించారు.

నిత్యావసర సరకులు అందజేస్తున్న సీఐ కన్నపరాజు, ఎస్సై రామకృష్ణ

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయరూ..

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. దేవీపట్నం మండలం పెదభీంపల్లి-2, పెదభీంపల్లి-3 పునరావాస కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో పూర్తి కాలేదన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులు పట్టించుకోకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మధ్యలో ఆగిపోయిన కొన్ని సీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. కొన్నిచోట్ల డ్రైనేజీ నిర్మాణ పనులు చేయాల్సి ఉందన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి ఎంపీపీగా ఊర్మా శకుంతల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ ఎంపీపీగా ఉన్న ఈమెను తాత్కాలిక ఎంపీపీగా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈమెకు ఎంపీడీఓ ప్రభాకర్‌రావు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. మండలంలోని 24 పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, వైకాపా మండలశాఖ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు బొర్రా సర్పంచ్, అప్పారావు, తెదేపా నాయకులు సందీప్, వైకాపా నాయకులు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి అభినందనలు చెబుతున్న ఎంపీడీఓ, సిబ్బంది

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) విభాగ్ ప్రచారక్ సోమశేఖర్ పిలుపునిచ్చారు. గుర్తేడులో సోమవారం జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి హాజరయ్యారు. హిందూ ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సర్పంచి దుష్యంతుడు, శ్రీసత్యనందగిరి స్వామి, శ్యాంప్రసాద్‌ముఖర్జీ, డాక్టర్ రామారెడ్డి, సుబ్బరాజు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు చిన్నారెడ్డి, నారాయణరెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనంలో మాట్లాడుతున్న సోమశేఖర్

అంబులెన్సు సేవలు ప్రారంభం

చింతూరు, గూడెంకొత్తవీధి, అనంతగిరి, న్యూస్‌టుడే: స్థానిక సీహెచ్‌సీకి అరకు ఎంపీ తనూజారాణి నిధులతో సమకూరిన అంబులెన్సును ఎమ్మెల్సీ అనంతబాబు సోమవారం ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి, ఎంపీపీ అమల, జడ్పీటీసీ సభ్యుడు మురళి పాల్గొన్నారు. పెదవలస ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్‌ను సర్పంచి కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ ఆనందరావు ప్రారంభించారు. వైద్యాధికారిణి పృథ్వీషా పాల్గొన్నారు. అనంతగిరి పీహెచ్‌సీలో అంబులెన్సును జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు ప్రారంభించారు. వైద్యాధికారిణి జ్ఞానేశ్వరి, సిబ్బంది వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచి రూతు పాల్గొన్నారు.

అనంతగిరిలో అంబులెన్సు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు తదితరులు

నూతన ఎస్సైల బాధ్యతల స్వీకరణ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు ఎస్సైగా **నాని** సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తూ.. బదిలీపై విజయనగరం వెళ్తున్న ఎస్సై రామకృష్ణ నుంచి ఆయన బాధ్యతలు స్వీరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని నాని పేర్కొన్నారు. నూతనంగా విధుల్లోకి చేరిన ఎస్సైకు పోలీసు సిబ్బంది, సీఆర్పీఎఫ్ పోలీసులు స్వాగతం పలికారు.

జి.మాడుగుల ఎస్సైగా సాయిరాం పడాల్

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల నూతన ఎస్సైగా **సాయిరాం పడాల్** బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై షణ్ముఖరావు బదిలీపై పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతన, పాత ఎస్సైలను స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, పోలీసు సిబ్బంది సత్కరించారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తే నేరాలను సులువుగా అరికట్టవచ్చన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా రవికుమార్

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డి.రవికుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్‌గా పనిచేసిన వసుధ బదిలీ అయ్యారు. దీంతో కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్న రవికుమార్‌ను కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ఉత్తర్వులను ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు చేపడుతున్న రవికుమార్

సచివాలయ సిబ్బందిపై ఆరోపణలు వస్తే చర్యలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ సిబ్బందిని పంచాయతీ కార్యదర్శులు నియంత్రించాలని, వారిపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకుంటామని డివిజన్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) కుమార్ హెచ్చరించారు. చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో పలు పంచాయతీలను విభజించాలని దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. లోతుగెడ్డ పంచాయతీ నుంచి 3, తమ్మంగుల నుంచి 1, గొందిపాకల పంచాయతీ నుంచి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది ఇంటిపన్నుల వసూలు వేగవంతం చేయాలని చెప్పారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, జనవరి ఒకటి నుంచి బయోమెట్రిక్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌పీవో కుమార్

శాంతిని ప్రబోధించేది క్రైస్తవం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: శాంతి, ప్రేమ, దయాగుణాలను ప్రబోధించేదే క్రైస్తవమని, ప్రతి ఒక్కరూ ప్రేమగా మెలగాలని ఎఫ్‌సీఎస్ మినిస్ట్రీస్ ఛైర్మన్ బిషప్ శ్రీకాంత్ సూచించారు. కొండవాడలో సోమవారం క్రిస్మస్ ముందస్తు వేడుక నిర్వహించారు. కేకు కోసి గిరిజనులకు దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు పాస్టర్లు ప్రవీణ్, లీలాకుమార్, ఆకీమురాజు, సరోజిని, శారద పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒనకడిల్లీ జేఈఎల్‌సీ చర్చి నూతన భవనం ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ 1955లో ఈ చర్చిని ప్రారంభించారు. అప్పటినుంచి రేకుల షెడ్డులో క్రైస్తవ సోదరులు ప్రార్థనలు చేశారు. ఇటీవల నిర్మించిన నూతన భవనాన్ని బిషప్ అనంత్‌కుమార్‌నాగ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీస్తుమార్గం అనుసరణీయమన్నారు. కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చా, లమతపుట్ సమితి అధ్యక్షుడు తపస్‌కుమార్ చలాన్, మాజీ ఎమ్మెల్యే రఘురామ్ పడాల్, జిల్లాపరిషత్ సభ్యుడు పూర్ణచంద్ర పాంగి, మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ఎస్ఈ ఎ.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఈఈ బి.గోవిందరాజులు, చర్చి అధ్యక్షుడు జగత్‌జీవన్‌కచ్చిమ్ తదితరులు పాల్గొన్నారు.

మధురుమామిడిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

జి.మాడుగుల, సీలేరు, న్యూస్‌టుడే: మధురుమామిడి ఎస్టీ థామస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఫాదర్ స్టీపెన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు బహుమతులు, దుస్తులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సర్పంచి హనుమంతరావు, మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు, తెదేపా నాయకులు కె.కళ్యాణం, ఆర్.కొండబాబు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సీలేరులో యూసీఐఎం మతబోధకుడు మనప్పై ఆధ్వర్యంలో యువతీ యువకులు వీధుల్లో తిరిగి పాటలు పాడుతూ సందడి చేశారు. ఏసు జననం గురించి వివరించారు.

కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లిలో నెలకొల్పాలి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఎంపీపీ అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గిరి రైతులకు టార్పాలిన్ల నుంచి ట్రాక్టర్ వరకు రాయితీపై అందజేస్తామని వ్యవసాయ అధికారి మధుసూదనరావు తెలిపారు. కొండవంచుల జీసీసీ డిపో సేల్స్‌మెన్ సమయానికి బియ్యం పంపిణీ చేయలేదని ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు ఫిర్యాదు చేశారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మైదాన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, వీటిని విరమించుకోవాలని సభ్యులందరూ పేర్కొన్నారు. తహసీల్దారు శంకరరావు, వైస్ ఎంపీపీలు శారద, వెంగళరావు, సీడీపీవో శ్రీదేవి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి

(c) eenadu

ఆర్వోబీ భూసేకరణకు ఉత్తర్వులు

ఈనాడు, అమరావతి: నంబూరు-మంగళగిరి స్టేషన్ల మధ్య లెవల్ క్రాసింగ్ నంబరు 14 స్థానంలో కొత్తగా నాలుగు వరుసల రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణపై కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టి పెట్టింది. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేసే బాధ్యతను తెనాలి సబ్ కలెక్టర్‌కు అప్పగిస్తూ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంపిటేటివ్ అథారిటీకి పూర్తి అధికారాలు ఇస్తున్నట్లు చీఫ్ ఇంజినీర్ మనోజ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

క్రికెట్ ఆడతా.. సిక్స్ కొడతా

తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 పోటీలను సోమవారం ప్రారంభించారు. గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం వారిని పరిచయం చేసుకున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు

సహకార బ్యాంకు శాఖల్లో విచారణ మొదలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని సహకార బ్యాంకు శాఖల్లో సోమవారం నుంచి 51 విచారణ మొదలైంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొదటగా ఎంపిక చేసుకున్న 19 శాఖలతో పాటుగా గుంటూరు బ్రాడీపేటలోని బ్యాంకు పరిపాలన కార్యాలయంలోనూ విచారణ చేస్తున్నారు. సోమవారం ఆయా బ్రాంచులకు వెళ్లిన విచారణ అధికారులు వారికి అవసరమైన దస్త్రాల వివరాలు అడిగారు. వాటిని అందుబాటులో ఉంచాలని గతంలోనే సూచించడంతో బ్రాంచి మేనేజర్లు ఆయా దస్త్రాలను వారికి అందించారు. విచారణను వేగవంతంగా, పారదర్శకంగా చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

ఆలోచనలు భళా... ఆవిష్కరణల కళ

ఆకట్టుకున్న జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శన

న్యూస్‌టుడే, గుంటూరు విద్య

తరగతుల్లో నేర్చుకున్న అంశాలతో నిత్య జీవనాన్ని సౌకర్యవంతంగా ఎలా మలచుకోవచ్చో.. సామాజిక సమస్యలకు ఎలాంటి పరిష్కారాలు చూపవచ్చో విద్యార్థులు చేసి చూపిస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివినా.. ఆలోచనల్లో.. ఆవిష్కరణల్లో తామెవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. సోమవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో ఇందుకు వేదికగా నిలిచింది. ప్రదర్శనలను కలెక్టర్ తమీమ్ అన్సారియా, తూర్పు ఎమ్మెల్యే నసీర్, డీఈవో సలీంబాషా తదితరులు పరిశీలించి విద్యార్థులను అభినందించారు.

శాస్త్రీయ విధానంలో గృహ వ్యర్థాల నిర్వహణ..

విద్యార్థులు: సీహెచ్.కీర్తన, పి.తమన్నాభవాని, పీఎంశ్రీ మున్సిపల్ హైస్కూల్, మంగళగిరి

ఉపయోగం: ఇళ్లను సేకరించే తడి చెత్తను కంపోస్ట్‌గా, పొడి చెత్తను రీసైక్లింగ్ యూనిట్‌కు పంపేలా చూడాలి. ప్రతి ఇంటి నుంచి సేకరిస్తున్నారా? లేదా? అన్నది తెలుసుకునేందుకు బిన్‌లకు ట్యాగ్‌లు అమర్చారు. ఒకసారి వినియోగించి పడేసే నిషేధిత ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న వస్తువులను రూపొందించారు.

అగ్ని ప్రమాదాల నుంచి బయటపడేలా..

విద్యార్థులు: షేక్ రేష్మా, బి.ప్రత్యూష, వెనిగళ్ల జడ్పీహెచ్ఎస్

ఉపయోగం: ఇళ్లలో అగ్నిప్రమాదాల నివారణకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రక్షణ ఏర్పాట్లు చేసుకోవచ్చని ఈనమూనాలో వివరించారు. గృహాల్లో పొగ, వేడిని గుర్తించే సెన్సర్‌లను అమర్చాలి. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అవి యాక్టివేట్ అయి.. హెచ్చరిస్తాయి. దీంతో వెంటనే తప్పించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఫైర్ సేఫ్టీ పరికరాల స్ప్రింక్లర్లతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఈ విధానం వినియోగించవచ్చని విద్యార్థులు వివరించారు.

మట్టి లేకుండా నీటితోనే వ్యవసాయం..

విద్యార్థులు: హిమబిందు, తరుణీపుష, శారదాకాలనీ బాలికోన్నత పాఠశాల

ఉపయోగం: సాగు భూమి లేకుండానే నీటితో కొన్ని పంటల సాగుకు హైడ్రోపోనిక్స్ విధానాన్ని రూపొందించారు. మొక్కలకు కావాల్సిన మూలకాలను నీటిలో అవసరమైన మోతాదులో కలిపి తద్వారా పంట సాగు చేయవచ్చని చూపించారు. నీటిలో మినరల్స్ తగ్గిపోతే మళ్లీ కలపాల్సి ఉంటుంది. ఇది కొన్ని రకాల పంటలకే ఉపయుక్తంగా ఉంటుంది.

పంట ఉత్పత్తులను సంరక్షించుకునేందుకు..

విద్యార్థులు: కె.ప్రేమ్‌రాజు, సీహెచ్.కల్యాణ్ ఎస్.ఎన్.ప్రభుత్వ పాఠశాల, పాలపర్రు, పెదనందిపాడు మండలం.

ఉపయోగం: ధాన్యం, మిరప, ఇతర పంట ఉత్పత్తులను ఆరబోసినప్పుడు వర్షం కురిస్తే వాటిని రక్షించుకునేందుకు ఈ నమూనా తోడ్పడుతుంది. ఒక షెడ్ వంటి నిర్మాణంలో ఉత్పత్తులను ఆరబెట్టినప్పుడు పైకప్పును సెన్సార్ల సహాయంతో రక్షణగా మలచుకోవచ్చు. వర్షం ప్రారంభం కాగానే ఆటోమేటిక్‌గా ధాన్యంపై జల్లులు పడకుండా పైకప్పులో ఏర్పాటు చేసిన పరదా తెరుచుకుంటుంది.

కొంగొత్తగా సాగుదాం

ఆర్వీఆర్‌జేసీలో ఆకట్టుకున్న 'నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025'

విజ్ఞానంతో 'సాగు'దామని ప్రతినబూని.. విభిన్న ఆవిష్కరణలతో వ్యవసాయంలో కొత్త విప్లవానికి బాటలు వేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలు ఎలా చేయవచ్చో నిరూపించారు. 66 వైవిధ్యమైన ప్రయోగాలతో దేశం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థుల సందడికి గుంటూరు శివారులోని చౌడవరం ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల వేదికైంది. సోమవారం ఇక్కడ 'నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025' ఘనంగా ప్రారంభమైంది.

- ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, గుంటూరు రూరల్

ప్రాజెక్టు: క్రాప్ సింక్

రూపకర్తలు: ఆదిత్య, జాహ్నవి, విష్ణుప్రియ, హర్ష, త్రివిక్రమ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి)

స్వస్థలం: శేషాద్రిరావు ఇంజినీరింగ్ కాలేజీ, గుడ్లవల్లేరు

పని చేసే విధానం: పంటపొలాల్లో కొన్నిచోట్ల నీటితడి ఎక్కువగా, ఇంకొన్నిచోట్ల పొడిబారి ఉంటుంది. అవసరం ఉన్న ప్రాంతానికే నీరు చేరేలా దీన్ని రూపొందించారు. మడుల్లో ప్రతి లైనుకూ సెన్సార్ ఏర్పాటు చేస్తారు. పరిస్థితినిబట్టి అవి మోటార్లను ఆన్, ఆఫ్ చేస్తాయి. ఏ లైనుకు నీరెళ్లాలో దిశానిర్దేశం చేస్తాయి. దీనివల్ల వృథాను అరికట్టొచ్చు. నీటి ద్వారా పోషకాలనూ సరఫరా చేయడం మరో ప్రత్యేకత. మూడేళ్ల శ్రమ అనంతరం దీన్ని రూపొందించారు. అయిన ఖర్చు రూ.2,500.

రెన్యువల్ ఐవోటీ ఏరియేషన్ సిస్టమ్ ఫర్ ఆక్వాకల్చర్ ఆక్సిజన్ మేనేజ్‌మెంట్

రూపకర్తలు: కుసుమ, కోమలి, రాజేశ్వరి, ప్రియదర్శిని, అనూష

స్వస్థలం: ఆర్వీఆర్‌జేసీ కళాశాల, గుంటూరు

పని చేసే విధానం: చేపలు బాగా పెరగడానికి అనువైన వాతావరణం సృష్టించడానికి.. సౌర విద్యుత్తుతో నడిచేలా రూపొందించారు. ఇది చెరువులో ఆల్గే ఎక్కువ లేకుండా నియంత్రిస్తుంది. పోషకాలను అట్టడుగు వరకు చేపలకు తగ్గట్టుగా అందిస్తుంది. సెన్సార్ల ద్వారా చుట్టూ ఉన్న రేంజిని గమనిస్తూ.. ఆక్సిజన్ స్థాయిలు నిర్వహించడం, నైట్రోజన్, కార్బన్‌డైఆక్సైడ్ వాయువులు నిర్ణీత స్థాయిల్లో ఉండేలా చేస్తుంది. ఇందులో పీహెచ్, టర్బిడిటీ, ఆక్సిజన్ సెన్సార్లు వాడారు. ఒక్కో చెరువులో ఏర్పాటు చేయడానికి రూ.20 వేలలోపే అవుతుంది.

ఐవోటీ బేస్డ్ డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్

రూపకర్తలు: వివేక్, జశ్వంత్, అవినాశ్, పావని

స్వస్థలం: విష్ణు కాలేజీ, భీమవరం

పని చేసే విధానం: ప్రతి పంటకూ నిర్ణీతస్థాయిలో నీరు, పోషకాలు అందాలి. అవి ఎక్కువైనా... తక్కువైనా ఇబ్బందే. దీన్ని పక్కాగా గుర్తించేందుకు ఈ విధానం రూపొందించారు. పొలాల్లో నీరు ఎక్కువైతే బయటకు పంపించడం, తక్కువైతే మోటారు ద్వారా సరఫరా చేసేలా నియంత్రించడానికి దీన్ని తయారు చేశారు. నీటిలో పీహెచ్ స్థాయులు గుర్తించేందుకు సెన్సార్లు వాడారు. కుంకుమపువ్వు, పొద్దు తిరుగుడు. . ఇలా ఏ పంటకు ఎంత నీరు వాడాలో ఇందులో ఫీడ్ చేయొచ్చు. మట్టిలో తేమశాతం, ఉష్ణోగ్రత, మాలిన్యాల వివరాలు రైతు ఫోన్‌కు అందిస్తుంది. దీని తయారీకి అయిన వ్యయం రూ.3 వేలలోపే.

ఆగ్రో సాయిల్ మానిటరింగ్ అండ్ స్టీరింగ్

రూపకర్తలు: మీనా అభినయ్, ధరణ్‌కుమార్ (సైబర్ సెక్యూరిటీ బ్రాంచి)

స్వస్థలం: శ్రీశక్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, కోయంబత్తూర్, తమిళనాడు

పని చేసే విధానం: సాగులో భూసార పరీక్షలు చాలా కీలకం. వీటి పరీక్ష ఫలితాలు అందడంలో జాప్యం సమస్యగా మారింది. దీనికి చెక్ పెట్టేందుకు ఈ ప్రొటోటైప్ వ్యవస్థను రూపొందించారు. ఇందులో మట్టి నమూనాను ఓ ట్రేలో ఉంచితే చాలు.. సెన్సార్ల ద్వారా ఏయే పోషకాలు ఏ స్థాయుల్లో ఉన్నాయో నిమిషంలోపే స్లిప్ ద్వారా తెలియజేస్తుంది. తేమశాతం, పోషకాలు, పీహెచ్, అసిడిటీ స్థాయులు.. ఇలా అనేకం తెలుసుకోవచ్చు. రూ.7 వేలలోపు వ్యయంతో రూపొందించారు.

కిసాన్ జలరక్ష

రూపకర్తలు: మౌనిక, సాయిరాం, సోహన్‌వర్మ, పి.రాజేష్, భానుప్రకాష్, రవితేజ

స్వస్థలం: బి.వి.రాజ్ కాలేజీ, భీమవరం

పని చేసే విధానం: ఆక్వా సాగులో సవాళ్లెక్కువ. చేపలు, రొయ్యల చెరువుల్లో ఏరియేటర్ల నిర్వహణ, ఫిష్ ఫీడింగ్ నిర్వహణ చాలా కష్టమైన పని. రాత్రింబవళ్లు నిరంతరం పర్యవేక్షించాలి. ఆక్సిజన్ స్థాయులు తగ్గినా, పెరిగినా సమస్యే. మేత సరిగా పడకపోయినా ఇబ్బందే. వీటన్నింటినీ ఒకేసారి పర్యవేక్షించేలా ఆటోమేషన్‌లో పని చేసేలా దీన్ని రూపొందించారు. సీసీ కెమెరాల ద్వారా చేపల పరిస్థితి పర్యవేక్షించవచ్చు. వైరస్ ప్రభావం ఉన్నప్పుడు వెంటనే అప్రమత్తం కావొచ్చు. టర్బిడిటీ, పీహెచ్ సెన్సార్లు వాడి రూ.5 వేలలోపు వ్యయంతో తయారు చేశారు. క్షేత్రస్థాయిలో వినియోగించడానికి ఒక్కో చేపల చెరువుకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చవుతుంది.

వందేళ్ల కోవెల..

ఫిరంగిపురం మండలం పొనుగుపాడులోని గంగా, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర దేవాలయాన్ని దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే భక్తులు నిర్మించారు. అప్పట్లో అందరినీ ఒక తాటిపై నడిపించేందుకు ఈ ఆలయమే వేదికగా నిలిచింది. ఎకరా స్థలంలో 1913లో శంకుస్థాపన చేసి.. 1917 ఫిబ్రవరిలో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. తదుపరి రెండు నెలలకు మొదటిసారిగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఆ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. 2016 మార్చి 28న శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయం ముందు కట్టిన 50 అడుగుల ఎత్తు గల గాలి గోపురం, దాని ముందు ఏర్పాటు చేసిన కొండ రాయి ధ్వజ స్తంభం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

50 అడుగుల ఎత్తులో గాలి గోపురం, రాయి ధ్వజ స్తంభం

- న్యూస్‌టుడే, మేడికొండూరు

ఈనాడు - అమరావతి

కత్తి పట్టి.. పతకాలు కొల్లగొట్టి..

యుద్ధ క్రీడ ఫెన్సింగ్‌లో రాణిస్తున్నాడు గుంటూరు విద్యార్థి డేనియల్ నిహాల్. కత్తి చేత పట్టి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు కైవసం చేసుకున్నాడు. తాజాగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నిహాల్ పతకమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.

ఫెన్సింగ్‌లో రాణిస్తున్న డేనియల్ నిహాల్

ఆసక్తి పెంచుకొని... నిహాల్ తల్లి అరుణ లాంగ్ జంప్, హైజంప్‌లో జాతీయ స్థాయి పోటీల్లో రాణించారు. ఆమె ప్రస్తుతం పోస్టల్ శాఖలో (గ్రేడ్-2 అధికారి). తండ్రి మహేంద్రకుమార్ జాతీయ స్థాయి హేమర్‌త్రో క్రీడాకారుడు. ఆయన హైకోర్టు న్యాయవాది. సోదరుడు శామ్యూల్ సుజన్ హేమర్ త్రోలో సత్తా చాటినవాడే. కుటుంబ సభ్యులందరూ క్రీడాకారులు కావడంతో నిహాల్ క్రీడలపై మక్కువ పెంచుకున్నాడు. ఫెన్సింగ్ పట్ల ఆసక్తి ఉందని శిక్షణ ఇప్పించాలనడంతో తల్లిదండ్రులు ప్రోత్సహించారు. నాలుగో తరగతి నుంచి శిక్షణ పొందుతున్నాడు. ప్రస్తుతం శ్రీచైతన్య కళాశాలలో జూనియర్ ఇంటర్ బైపీసీ చదువుతున్నాడు. పోటీలకు వెళ్తూనే.. వైద్య విద్య చదివేందుకు నీట్‌లో సీటు సాధించటమే లక్ష్యం ముందుకు సాగుతున్నాడు.

విజయాలు ఇవిగో... 2019లో అండర్-10లో, 2021లో అండర్-14 విభాగాల్లో రాష్ట్ర ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రజత, కాంస్య పతకాలు సాధించారు. ★ 2022, 2024 సంవత్సరాల్లో స్కూల్‌గేమ్స్ పోటీల్లో రజత పతకాలు కైవసం చేసుకున్నారు. ★ తాజాగా జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య, రజత పతకాలు సాధించి జనవరిలో మణిపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ★ జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనూ పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడమే లక్ష్యమని డేనియల్ నిహాల్ పేర్కొన్నాడు.

- న్యూస్‌టుడే, గుంటూరు క్రీడలు

28, 29 తేదీల్లో అంపైరింగ్ తరగతులు

గుంటూరు (క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీల్లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ స్టేట్ ప్యానల్ పరీక్ష కోసం అంపైరింగ్ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం త్రిమెన్ కమిటీ సభ్యులు మహేశ్వరావు, మహతి శంకర్, సుధాకర్ సోమవారం తెలిపారు. క్రికెట్‌లో పరిజ్ఞానం, ఆంగ్లంలో ప్రావీణ్యం ఉండాలన్నారు. జిల్లా జట్టులో క్రికెట్ ఆడినవారు 1985, సెప్టెంబరు 1 తర్వాత పుట్టినవారు, జిల్లా జట్టులో క్రికెట్ ఆడనివారు 1990, సెప్టెంబరు 1 తర్వాత పుట్టినవారు అర్హులన్నారు. వివరాలకు 99120 69152 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్

GDCC BANK

పరిపాలనా కార్యాలయము: యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13 బ్రాడీపేట, గుంటూరు.

నోటీసు

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్స్ / కరెంటు ఖాతాలు యొక్క ఖాతాదారులు 2 సంవత్సరాల పైబడి ఎటువంటి లావాదేవీలు జరుపని యెడల అట్టి ఖాతాలు ఇన్ ఆపరేటివ్ అవ్వబడును.

కావున ఖాతాదారులు 15 రోజులలోపు సంబంధిత బ్రాంచిని సందర్శించి తమ ఖాతాల యొక్క వివరములు తెలుసుకొని కెవైసి అప్‌డేట్ చేసుకోవలసినదిగా లేని యెడల 15 రోజుల తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా కెవైసి లేని ఇనాపరేటివ్ ఖాతాలు మూసివేయబడును.

NOTICE

As per the guidelines issued by Reserve Bank of India a Savings / current account is treated as inoperative if there are no customer induced transactions in the account for a period of two years.

We now appeal all our customers to verify the status of their account with concerned branches and update the KYC compliance. These formalities are to be completed within 15 days from the publication of this notice.

In case of Non-compliance to the above, the Bank will not have any other option but will be constrained to close Inoperative Accounts "without any further Notice".

Place : Guntur
Date : 22/12/2025

సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జిడిసిసి బ్యాంకు, గుంటూరు.

గిరగిరా తిరుగుడు తప్ప.. పరిహారం ఇవ్వరేం?

రైల్వే డివిజన్‌కు 2002లో భూసేకరణ

20 శాతం సొమ్ము పెండింగ్

గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పాటులో భాగంగా నల్లపాడు పరిధిలో రైతుల నుంచి సేకరించిన 11.75 ఎకరాలకు పరిహారం బకాయిలు ఇంకా అందలేదు. నాటి నుంచి రైతులు అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. 2002లో భూసేకరణ ప్రకటన ఇచ్చి భూములు తీసుకున్న ప్రభుత్వం అప్పట్లో 80 శాతం పరిహారం ఇచ్చి మిగిలింది ఇవ్వలేదు. ఇందులో 70 సెంట్ల భూమిపైతే పైసా కూడా దక్కలేదు. అప్పట్లో భూమిలిచ్చిన రైతుల్లో కొంతమంది చనిపోగా.. వారి వారసులు.. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం 11.05 ఎకరాలకు 20 శాతం, 70 సెంట్లకు పూర్తి పరిహారం కలిపి రూ. 2.10 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉంది.

ఈసారైనా మోక్షం కలిగేనా?

ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం రైతుల నుంచి భూములు సేకరించిన వెంటనే పరిహారం అందించడం ఆనవాయితీ. నల్లపాడు పరిధిలోని సర్వే నంబరు 522-1తోపాటు మరికొన్ని సర్వే నంబర్లలోని 11. 75 ఎకరాలను సేకరించిన. ప్రభుత్వం తొలివిడతగా రూ. 11. 75 లక్షలు విడుదల చేసింది. రైతులకు 80 శాతం చెల్లించి.. మిగిలింది సేకరణ పూర్తయ్యాక ఇస్తామని అధికారులు ప్రకటించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యాక 20 శాతం మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేయలేదు. జిల్లా నుంచి ప్రతిపాదనలు వెళ్లినా రకరకాల కొర్రీలతో వెనక్కి పంపేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులు మరోసారి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమగ్ర విచారణ చేసిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిబంధనల మేరకు రైతులకు ఇంకా రూ.2.10 కోట్ల సొమ్ము చెల్లించాల్సి ఉందని లెక్కకట్టి ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులకు ప్రతిపాదించింది. దీనిపై ప్రభుత్వస్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఏళ్ల తరబడి ఎదురుచూపులే...

ఇరవై ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా.. పరిహారం మంజూరు కావడం లేదు. వృద్ధాప్యంలో అధికారుల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా మా సమస్యను పరిష్కరిస్తారన్న ఆశతో ఉన్నాం.

- గోపిరెడ్డి, నల్లపాడు

హెర్బల్ పౌడర్ విక్రయం ముసుగులో క్రికెట్ బెట్టింగ్

ఎనిమిది మంది అరెస్టు.. రూ.13.60 లక్షల స్వాధీనం

నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ అరవింద్, సీఐ వెంకటేశ్వర్లు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: హెర్బల్ పౌడర్ అమ్మకాల ముసుగులో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు నిర్వాహకులతోపాటు మరో ఆరుగురిని పట్టాభిపురం, టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ వివరాలు వెల్లడించారు. గుంటూరు నల్లచెరువుకు చెందిన తాతినేని శ్రీనివాసరావు వికాస్‌నగర్‌లో మూడు నెలల కిందట హెర్బల్ పౌడర్ విక్రయాలకని ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. కొరిటెపాడుకు చెందిన యర్రబోతుల విజయభాస్కర్‌రెడ్డితో కలిసి ఆ ఇంట్లో సెల్‌ఫోన్, ఓ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. వాట్సప్ గ్రూప్ ద్వారా బెట్టింగ్ కాసే వాళ్లకు లాగిన్ ఐడీలు, పాస్‌వర్డు పంపుతున్నారు. బెట్టింగ్ నగదును ఫోన్‌పే ద్వారా జమ చేయించుకుంటారు. రూ.100 నుంచి రూ.10 వేల వరకు పందేలు కట్టించుకుంటున్నారు. ఎస్పీ, టాస్క్‌ఫోర్సు పోలీసులకు వచ్చిన సమాచారంతో డీఎస్పీ అరవింద్, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై నాగేంద్ర, ఏఎస్సైలు హరినాథ్ బాబు, హెచ్‌సీ విజయ్‌కుమార్, కానిస్టేబుళ్లు ఫణిరాజు, సాంబశివరావు, ప్రదీప్‌కుమార్ ఆ ఇంటిపై నిఘాపెట్టి ఆకస్మిక దాడులు చేశారు. తాతినేని శ్రీనివాసరావు, యర్రబోతుల విజయభాస్కర్‌రెడ్డితోపాటు బెట్టింగ్ కాస్తున్న సలీం, తిరుమలశెట్టి నాగు, కొటపాటి వెంకటరెడ్డి, దొడ్డ శ్రీకాంత్, జిల్లెలమూడి బ్రహ్మతేజ, పల్లె సుధాకర్‌లను అరెస్టు చేశారు. రూ. 13.60 లక్షల నగదు, చరవాణులు, ల్యాప్‌టాప్ జప్తు చేశారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు జమచేసిన రూ.5.05 లక్షల నగదును ఫ్రీజ్ చేశారు. నిర్వాహకులు గత పదేళ్లుగా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించామని ఎస్పీ తెలిపారు. చేతి గడియారం కింద చిన్న కెమెరా అమర్చుకొని, ఎదురుగా ఉన్న పేకముక్కలను స్కానింగ్ చేసి చెవిలో చెప్పేలా బ్లూటూత్ పరికరం అమర్చుకొని మోసపూరితంగా జూదం ఆడుతూ పెద్దమొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నారని గుర్తించారు.

శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి బృహత్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు. మంగళగిరిలో ఈనెల 30వ తేదీ జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లను ఆయన సోమవారం రాత్రి పరిశీలించారు. 'ప్రసాదం' పథకం కింద రూ. 140 కోట్ల వ్యయం అంచనాతో రూపొందిస్తున్న ఈ ప్రణాళిక చివరి దశలో ఉందని తెలిపారు. రూ.6 కోట్లతో చారిత్రక ఆనవాళ్లకు ఎలాంటి ఆటంకం లేకుండా నృసింహస్వామి ముఖమండపం పునఃనిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. వాహనశాల కూడా నిర్మిస్తామని చెప్పారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సుమారు 30 వేలమందికిపైగా భక్తులు వస్తారని అంచనా వేశామని, అందుకు తగ్గట్టుగా క్యూలైన్ల నిర్మాణం పూర్తిచేశామని వివరించారు. నూతనంగా తీసుకువచ్చిన ఆన్‌లైన్ విధానం ద్వారా భక్తుడు రూ.500 చెల్లించి కోరుకున్న సమయానికి స్లాట్ బుక్ చేసుకుని స్వామి దర్శనం చేసుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు 250 మంది టికెట్ బుక్ చేసుకున్నారన్నారు. పూజా సామగ్రి అధిక ధరలకు విక్రయించకుండా వాటి ధరల పట్టికలు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. డీసీలు శ్రీనివాస్, లీలాకుమార్, సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, డీసీలు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 92912 32223

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: 1. మెస్సర్స్ తిరుమల స్టోన్ క్రషర్స్, ప్రొప్రయిటర్ : కుర్రా మల్లిఖార్జునరావు, డి.నెం.519, డొంక రోడ్డు, మేడికొండూరు మండలం పేరేచర్ల, గుంటూరు జిల్లా - 522006. 2. శ్రీ కుర్రా మల్లిఖార్జునరావు, తండ్రి : సింగయ్య, డోర్ నెం.4-338బి, లక్ష్మీ నరసింహాపురం, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం (రూరల్), గుంటూరు - 522005. 3. శ్రీమతి కుర్రా రమాదేవి, భర్త : శ్రీ కుర్రా మల్లిఖార్జునరావు, డోర్ నెం.4-338బి, లక్ష్మీ నరసింహాపురం, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం (రూరల్), గుంటూరు - 522005. వారు డిమాండ్ నోటీసు తేది.03-10-2024 ప్రకారం తేది.29-09-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.4,67,90,255/- (అక్షరాల నాలుగు కోట్ల అరవై ఏడు లక్షల తొంభై వేల రెండు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.30.09.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.28-01-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయితీ, నల్లపాడు గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిల్, ఎ.3.80 సెంట్లలో ఎ.0.50 సెంట్లు - దీనిలో 487 చదరపు గజాలు లేదా 407.15 చదరపు మీటర్లు విస్తీర్ణం డి.నెం.583/3బిలో, ఎస్ఆర్‌ఓ నల్లపాడు, రిజిస్టర్డ్ డీడ్ ప్రకారం డాక్యుమెంట్ నెం.11102/1992, తేది.19/12/1992, శ్రీమతి కుర్రా రమాదేవి, భర్త : మల్లిఖార్జునరావు గారికి చెందిన ఆస్తి. దీనికి హద్దులు: తూర్పు: దంటు వెంకట రమణ రెడ్డి గారి ఆస్తి - 67 అడుగులు, దక్షిణం : 30 అడుగుల రోడ్డు - 63 అడుగులు, పడమర : కనాల విజయలక్ష్మి గారి ఆస్తి - 68 అడుగులు, ఉత్తరం : డీఎస్‌పి సాంబిరెడ్డి కుమారుల ఆస్తి - 67 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులలో 487 చదరపు గజాలు లేదా 407.15 చదరపు మీటర్ల స్థలం.

రిజర్వు ధర : రూ.2,16,00,000/- ధరావత్తు : రూ.21,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, నల్లపాడు గ్రామంలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, డి.నెం.584/3లో ఎ.1.38 సెంట్లు, డి.నెం.583/ఏ లోని ఎ.3.23 సెంట్లలో ఎ.1.20 సెంట్లు - సమిష్టిగా రెండు సంఖ్యలను ఒకే భూమిగా కవర్ చేస్తుంది - దీనిలో 598.31 చదరపు గజాలు లేదా 500.023 చదరపు మీటర్లు నివాస ఖాళీ స్థలం, ఎస్ఆర్‌ఓ నల్లపాడు, రిజిస్టర్డు డీడ్ ప్రకారం నెం.1216/2016, తేది.17/02/2016 శ్రీ కుర్రా మల్లిఖార్జునరావు, తండ్రి : సింగయ్య గారికి చెందినది. సరిహద్దులు: తూర్పు: కుర్రా రమాదేవి గారికి చెందిన ఆస్తి - 95.00 అడుగులు, దక్షిణం : 30 అడుగుల వెడల్పు రోడ్డు - 58.3 అడుగులు, పడమర : పోలు కృష్ణమూర్తి, పోలు శోభారాణి మొదలైన వారికి చెందిన ఆస్తి - 90.3 అడుగులు, ఉత్తరం : రాప్రోలు ప్రసాద్ గారికి చెందిన ఆస్తి - 58.3 అడుగులు.
పైన పేర్కొన్న సరిహద్దులలో 598.31 చదరపు గజాలు లేదా 500.02 చదరపు మీటర్ల ఖాళీ స్థలం.

రిజర్వు ధర : రూ.88,00,000/- ధరావత్తు : రూ.8,80,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:23-12-2025 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే GST, స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 22-12-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సచివాలయంలో కారు బీభత్సం

వెలగపూడి సచివాలయం అవుట్ గేట్ నుంచి వేగంగా దూసుకొచ్చిన ఏపీ39యుఎం4778 ఇన్నోవా కారు ముందు టైరు పేలడంతో ఒక్కసారిగా అదుపు తప్పింది. వేగంగా వచ్చి కియా విద్యుత్తు ఛార్జింగ్ స్టేషన్‌ను ఢీకొట్టింది. అనంతరం సమీపంలో మహిళలు నిర్వహిస్తున్న చేనేత వస్త్ర దుకాణం వద్దకొచ్చి ఆగింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సీఆర్‌డీఏకు చెందిన అద్దె కారుగా గుర్తించిన పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. -ఈనాడు, అమరావతి

దెబ్బతిన్న కియా ఛార్జింగ్ స్టేషన్ గోడ

ప్రమాదానికి కారణమైన కారు

నాయకత్వ లక్షణాలు పెంచేందుకే యువజనోత్సవాలు

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువజనోత్సవం 'వివా వీవీఐటీయూ 2025-25' వేడుకలు ముగిశాయి. రెండో రోజు సోమవారం నిర్వహించిన ప్రదర్శనలు, క్రీడలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఆట, పాటలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్‌తో కలిసి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. లావు రత్తయ్య మాట్లాడుతూ.. ఇలాంటి ఉత్సవాల నిర్వహణ వెనుక విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంచాలనే ఉద్దేశం ఉంటుందని చెప్పారు. ప్రణాళికగా చదవడంతో పాటు ఆరోగ్య, భావోద్వేగాలు సమతుల్యం చేసుకుంటూ విజయాలను సాధించాలని సూచించారు. ఆధునిక నైపుణ్యాలు అందిపుచ్చుకుంటూ మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని సంతోషంగా గడిపారని చెప్పారు. వీవీఐటీయూ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపునకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణంగా ఉందన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లావు రత్తయ్య, పక్కన వాసిరెడ్డి విద్యాసాగర్, మహదేవ్, కొడాలి రాంబాబు

విద్యార్థులతో 'ఛాంపియన్' సినిమా హీరో రోషన్, హీరోయిన్ అనస్వర

చిత్ర బృందాల సందడి: వీవీఐటీయూలో సోమవారం 'ఛాంపియన్' చిత్ర బృందం సందడి చేసింది. ఈ సినిమాలో హీరోగా రోషన్, హీరోయిన్‌గా అనస్వర నటించారు. ఈ నెల 25న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం వీవీఐటీయూకు వచ్చింది. ★ 'వానర' చిత్ర బృందం సైతం వీవీఐటీయూలో సందడి చేసింది. హీరో తిరువీధుల అవినాష్, హీరోయిన్ సిమ్రన్ చౌదరి త్వరలో విడుదల కానున్న 'వానర' సినిమాను విజయవంతం చేయాలని కోరారు.

అవ్వ కష్టం తీర్చరూ..!

భర్తతో కలిసి ఆమె రూ.కోట్ల ఆస్తి సంపాదించారు. పెనిమిటి చనిపోయాక వృద్ధాప్యంలో ఉన్న ఆమె ఆస్తిని భర్త తరపువారు లాక్కొని ఇంటినుంచి గెంటేశారు. వృద్ధాప్యంలో జారిపడటంతో కాలు విరిగి నడవలేని స్థితిలో సోమవారం పోలీసు కార్యాలయం (డీపీఓ) చేరుకొన్నారు. అక్కడ చెట్టు కింద అచేతనంగా పడి ఉండటంతో ఆమెకు ఏమైందోనని అక్కడివాళ్లు ఆందోళన చెందారు. ఇంతలో ఆమె సమీప బంధువు వెంకటరత్నం వచ్చి ఆమె వృద్ధాప్యం కారణంగా నీరసంతో పడుకుందని తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆ అవ్వ కష్టం తెలుసుకొని అక్కడి వారంతా అవాక్కయ్యారు. ఆమె బంధువు వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. వికాస్‌నగర్‌కు చెందిన వెంకాయమ్మ పొన్నూరు మండలం, కొత్తపాలేనికి చెందిన సుబ్బారావుకు రెండో భార్య. పిల్లలు లేకపోయినా భర్తతో కలిసి వ్యవసాయం చేస్తూ కొత్తపాలెంలో 1.16 ఎకరాల పొలం, పది సెంట్లలో ఓ భవనం, పది సెంట్లు ఖాళీ స్థలం సంపాదించారు. నాలుగేళ్ల కిందట ఆమె భర్త సుబ్బయ్య మృతిచెందాడు. దీంతో ఆమె ఆస్తిని భర్త తరపు వారు తీసుకొని అన్నంపెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. ఆ తర్వాత వెంకాయమ్మను వెంకటరత్నం వికాస్‌నగర్‌కు తీసుకెళ్లి సాకుతున్నారు. అవ్వకు ప్రభుత్వం ఇచ్చే పింఛను డబ్బులతో బతుకుతుండగా.. కొద్దిరోజుల కిందట జారిపడటంతో ఆమె కాలు విరిగింది. ఈక్రమంలో ఆమె ఆస్తిలో కొంత భాగం ఇప్పిస్తే అమ్ముకొని వైద్యం చేయించుకోవడంతోపాటు, జీవనానికి ఉపయోగపడతాయని పోలీసులను వేడుకున్నారు. అధికారులు విచారించి అవ్వకు న్యాయం చేయాలని అధికారులు ఆదేశించారు. -న్యూస్‌టుడే, నెహ్రూనగర్

చెట్టు కింద పడుకున్న వెంకాయమ్మ, పక్కన సమీప బంధువు వెంకటరత్నం

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ANDHRA PRADESH CENTRAL POWER DISTRIBUTION CORPORATION LTD SUPERINTENDING ENGINEER, OPERATION CIRCLE: GUNTUR
Vidyuth Bhavan,Sanagadigunta,Ponnur Road,Guntur-522003

E – PROCUREMENT NOTICE

Tender Notice Nos.SE/O/GNT/03 & 4/2024-25, Dt:23.12.2025

1. Bids are invited on e-Procurement Platform from the eligible Agencies/ Contractors/ Individuals/Voluntary Organizations for construction of CC Drains and minor repairs to the SPM shed at SPM center, Gujjangundla, Guntur in the Jurisdiction of Operation Circle Guntur, APCPDCL.

2. Bids are invited on e-Procurement Platform from the eligible Agencies/ Contractors/ Individuals/ Voluntary Organizations for supplying and filling of gravel in low lying areas all round SS switch yard, dismantling and reconstruction of control room, renovation of compound wall on east and south side at 33/11KV ID Hospital SS in the Jurisdiction of Operation Circle Guntur, APCPDCL

The above Tenders will be made available from 24.12.2025 in the Official Website i.e., https://tender.apeprocurement.gov.in Last the date for downloading the Tender Schedules : 02.01.2026@15:00Hrs

Contact No: 0863- 2241093

Sd/- CH.RAMESH
SUPERINTENDING ENGINEER
OPERATION CIRCLE: GUNTUR

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్), జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 క్రింది నోటీసును జారీ చేస్తున్నాము. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 19 డిసెంబర్ 2025న స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. సురగని రవి కుమార్: తండ్రి: శ్రీనివాస రావు, డి.నెం. 1-55, 2-1 నుండి 3-55, కొత్తూరు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. 2. సురగని వెంకట శేషు కుమారి: భర్త: రవి కుమార్, డి.నెం. 1-55, 2-1 నుండి 3-55, కొత్తూరు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. 3. పులి శ్రీనివాస రావు: తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 13-7-11, 6వ లైన్, గుంటూరువారి తోట, బస్టాండ్ ఎదురుగా, గుంటూరు-522001.	ఋణ ఖాతా నెం. GUNBRTF1401240001 ద్వారా రూ. 52,99,687/- (అక్షరాలా యాభై రెండు లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 30-07-2022

సురగాని రవి కుమార్ గారికి చెందిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని, నూజివీడు వారి ఇలాకా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలోని నూజివీడు మండలం, నూజివీడు పట్టణంలోని ఆర్.వై. నెం. 206, ఆర్.ఎస్. నెం. 3 లో తూర్పు దిశలో 62 ఎస్, మీకు అమ్మబడిన మరియు మీ ద్వారా పొందబడిన ఎకరా 2.12 సెంట్లు అక్షరాలా రెండు ఎకరాల పన్నెండు సెంట్లు అనగా 0.858 హెక్టార్ల విస్తీర్ణం గల స్థిరాస్తి అయిన మెరక మామిడి తోట భూమి. హద్దులు: తూర్పు: ల్యాండ్ సీలింగ్ భూమి, దక్షిణం: ల్యాండ్ సీలింగ్ భూమి, పడమర: ఈ రోజు నా ద్వారా ఒకటవ నెంబరుగా జమ్ము లక్ష్మీనారాయణ గారికి అమ్మి రిజిస్టర్ చేయబడిన ఎకరా 1.50 సెంట్ల స్థిరాస్తి మెరక మామిడి తోట భూమి, ఉత్తరం: అన్నవరం, పోతురెడ్డిపల్లి వెళ్లే దారి. ఈ పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య గల ఎకరా 2.12 సెంట్ల స్థిరాస్తి అయిన మెరక మామిడి తోట భూమిని, సదరు భూమికి సంబంధించిన అన్ని సులభ హక్కులతో కలిపి మీకు విక్రయించి, స్వాధీనం చేయడమైనది. ఈ ఆస్తి యొక్క తూర్పు, దక్షిణం మరియు ఉత్తర భాగాలతో కలిపి మీకు విక్రయించబడినది మరియు మీరు దీనికి యజమాని అయి ఉన్నారు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 19-12-2025
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంగం డెయిరీ విత్తనాభివృద్ధికి రూ.5 కోట్లు కేటాయింపు

మాట్లాడుతున్న సంగం డెయిరీ ఛైర్మన్, ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: సంగం డెయిరీ ఆధ్వర్యంలో తయారు చేసిన విత్తనాలను అభివృద్ధి చేసి.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు రూ.5 కోట్ల నిధులు కేటాయించినట్లు ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. [illegible]

1 నుంచి జీవన ప్రమాణ ధ్రువపత్రాలు సమర్పించాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: [illegible]

వినూత్న ఆవిష్కరణలతో అన్నదాతలకు అండగా నిలవండి

అగ్రిటెక్ హ్యాకథాన్‌లో ఐసీఏఆర్ సీఈవో డాక్టర్ విజయ్

ఈనాడు అమరావతి, గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వినూత్న ఆవిష్కరణలు చేసి అన్నదాతలకు అండగా నిలబడాలని ఐసీఏఆర్ [illegible]


ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న [illegible]

24 వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: [illegible] ముద్రించిన పోస్టర్లను జనసమ్మర్థ కూడళ్లలో అంటించి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్‌వో కోమలి పద్మ, ఉప కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

రూ.3.39 కోట్లతో అగ్నిమాపక శాఖ భవనం

అగ్నిమాపక శాఖ భవన నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: [illegible] భవనాన్ని నిర్మించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ఆర్ఎఫ్‌వో జిలాని, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, ఎస్ఎఫ్ఓ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EENADU eClassifieds
BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం: లెవెల్ -3, ఓక్ హార్ట్ టవర్స్, [illegible] ముంబయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: https://www.shriramfinance.in/auction
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచ్ ఆఫీస్: [illegible]

శ్రీ ఐ. రామకృష్ణ గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వుడు ధర: రూ. 67,27,000/-
ఇ.ఎం.డి. అమౌంట్: రూ. 6,72,700/-
ఇ.ఎం.డి. సమర్పించుటకు చివరితేది: 20-01-2026, సమయం: ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు
బిడ్ పెంపుదల: రూ. 10,000/-

[illegible]

ప్రదేశం: గుంటూరు, తేది : 18-12-2025
సం/- (అధీకృత అధికారి)

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	52,872
అమ్మకాలు:	49,859
నిల్వలు:	10,174

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	10,000-17,200
నంబర్ 5	12,000-15,200
273	11,500-14,200
341	10,500-16,700
సూపర్ 10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-16,200
బాడిగ	11,000-16,500
దేవనూరు డీలక్స్	11,000-17,500
ఆర్మూర్	10,000-12,700

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-17,000
నంబర్ 5	11,000-15,000
341	11,000-16,600
4884	12,000-14,000
సూపర్ 10	12,000-14,300

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,500
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,700

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

జగన్ పుట్టిన రోజు పార్టీ పేరుతో

'పది' విద్యార్థుల బీభత్సం

★ పాఠశాలలో మందు పార్టీ.. సామగ్రి ధ్వంసం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: పదో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు.. వైకాపా అధ్యక్షుడు జగన్ పుట్టిన రోజు వేడుకల పేరుతో మద్యం తాగి చేసిన రచ్చ..సమాజం ఎటుపోతుందో అన్న ఆందోళన కలిగిస్తోంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థులు..జగన్ పుట్టిన రోజు పార్టీ చేసుకోవాలనే ఉద్దేశంతో తలో కొంత నగదు చందాలుగా వేసుకున్నారు. ఆదివారం రాత్రి 9 దాటాక తరగతి గదిలోకి చేరి పార్టీ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆ సమయానికి ముగ్గురు మాత్రమే వచ్చారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో వీరు సులువుగా తాళాలు పగుల కొట్టి తరగతి గదిలో ప్రవేశించారు. అనంతరం మద్యం తాగి ఆ మత్తులో లోపలి సామగ్రిని చిందరవందర చేశారు. విద్యుత్ స్విచ్ బోర్డులు, మూడు ఫ్యాన్‌లు, బీరువా, కుర్చీలను ధ్వంసం చేశారు. ప్రాంగణంలో 10 మంచినీళ్ల ట్యాప్‌లను పగులకొట్టారు. సోమవారం తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా ఇళ్లకు వెళ్లిపోయారు.

విద్యార్థుల వెనుక వైకాపా నాయకుడు..?: సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన హెచ్‌ఎం టి.మాధవి తరగతి గదిని చూసి విస్తుపోయారు. సర్పంచి వెంకటరావుతో కలసి వట్టిచెరుకూరు సీఐ రామానాయక్‌కు ఫిర్యాదు చేశారు. సీఐ..ఎస్సై బాబురావులు పాఠశాలకు చేరుకుని విచారణ ప్రారంభించారు. తొలుత గుర్తు తెలియని వ్యక్తుల పనిగా భావించిన పోలీసులు.. విచారణలో విద్యార్థులే కారకులని తెలియడంతో ఆశ్చర్యపోయారు. ఇలా బీభత్సం సృష్టించేందుకు గ్రామానికి చెందిన ఓ వైకాపా నాయకుడు, మరి కొందరి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులంతా వైకాపా సానుభూతిపరుల కుటుంబాలకు చెందిన వారే. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థులను స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ రామానాయక్ తెలిపారు.

విరగకొట్టిన కుర్చీలు


ఫ్యాన్ రెక్కలు వంచేసి..

జీజీహెచ్‌లో 15 స్క్రబ్ టైఫస్ కేసులు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లో 15 యాక్టివ్ స్క్రబ్‌టైఫస్ కేసులు ఉన్నాయి. సోమవారం ఒక్క రోజే 9 మందికి పరీక్షలు నిర్వహించారు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
S.O.P. No: 90 / 2025
బిట్వీన్ :
చల్లా కిరణ్ కుమార్, తండ్రి. గంగరాజు, నివాసం: డోర్.నెం.23బి-7-23/1, వాసవి స్ట్రీట్, రామచంద్రరావుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా. ...పిటీషనరు
మరియు.
1)కటారి దాసు నాయన, తండ్రి. వెంకట నారాయణ, 2)నరహరి కోటేశ్వరమ్మ, భర్త. లేటు సత్యనారాయణ, తండ్రి. కటారి దాసు నాయన, ఇరువురి నివాసం: డోర్.నెం. 8-60, సూరపరపుపల్లి,అనంతవరం గ్రామము, యద్దనపూడి(మం), బాపట్ల జిల్లా, 3)ద డైరెక్టర్, ఉమెన్ డెవలప్‌మెంట్ & చైల్డ్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, డోర్.నెం.4-16-243 & 244, జంపాని టవర్స్, లాడ్జిసెంటర్, అమరావతి రోడ్డు, గుంటూరు, 4)లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా.బ్రాంచ్ ఆఫీస్ కోడ్: 642, డివిజినల్ ఆఫీస్, హైదరాబాద్. ...రెస్పాండెంట్లు
పై నెంబరు ఓ.పి.లోని పిటీషనరు, యొక్క భార్య అయిన కటారి ధనలక్ష్మీగారు జీవించియున్న కాలంలో 3వ రెస్పాండెంటు వారి వద్ద ఉద్యోగము చేస్తూ మరియు నాల్గవ రెస్పాండెంట్ వారి వద్ద ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని ఆమె సర్వీసులో వుండగానే ది:13-08-2024న మరణించియున్నారు. కావున ఆమెయొక్క డెత్ బెనిఫిట్స్ 3 మరియు 4వ రెస్పాండెంట్ల వారి వద్ద నుండి పొందుటకు పిటీషనరు పై నెంబరు యస్.ఓ.పి.ని వారసత్వ సర్టిఫికేట్‌కొరకు దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, వగైరాలు వున్నచో తెలుపుకొన వలసినదిగా కోరుచూ శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది.19-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల అక్షేపణలను తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.)
వాయిదా తేదీ.19-01-2026
పార్వం మధుసూదన బాల గంగాధర తిలక్
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.సెల్: 9030644945

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

తెనాలి

•తెనాలి •పొన్నూరు

కేక్ కోస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

ఏసుక్రీస్తు బోధనలు అనుసరించాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి పట్టణ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం, రేపల్లె రోడ్డులో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.

3, 4, 5 తేదీల్లో ప్రపంచ తెలుగు మహాసభలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మూడో మహాసభలు వచ్చే నెల 3, 4, 5 తేదీల్లో గుంటూరులోని ఏటుకూరులో నిర్వహించనున్నట్లు స్వరలయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు లక్కరాజు సాయి తెలిపారు. ఆయన సోమవారం స్థానిక పింఛనుదారుల అసోసియేషన్ హాలు ప్రాంగణంలో మహాసభల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:1500
అత్యల్పం: 1000
సగటు:1200

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

పోటీలతో ప్రతిభకు పదును

విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించిన మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పోటీలతో ప్రతిభను నిరూపించుకునే అవకాశం దక్కుతుందని తెనాలి బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఉన్నత పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం పాఠశాల్లో నిర్వహించిన క్విజ్ పోటీలను ఆయన పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.కుషాల్ (7వ తరగతి), టి.సాయిపునీత్ (7వ తరగతి), సీహెచ్ సుబ్రహ్మణ్యం (8వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారిని దాసరి మురళీకాంత్ అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

కుట్టు శిక్షణ.. ఆర్థిక రక్షణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

మెలకువలు నేర్చుకుంటున్న మహిళలు

కుటుంబాల్లో ఒకరి సంపాదన చాలని విధంగా రోజురోజుకు ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కుట్టు శిక్షణ నేర్చుకోవాలని తెనాలి మహిళలు సంకల్పం పూనారు. బయట రూ.25 వేలు ఖరీదైన కుట్టు శిక్షణను.. మున్సిపాలిటీ, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఇస్తున్నారు. దీంతో మహిళలు ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వచ్చి నేర్చుకుంటున్నారు. వీరిలో 20 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు మహిళలు 45 రోజుల కుట్టు శిక్షణలో ఇప్పటికే 15 రోజులు పూర్తి చేసుకున్నారు. వీరు ఒక రిద్దరు కాదు ఏకంగా వెయ్యి మంది ఉన్నారు.

పదివేల మందికి లక్ష్యంగా... రెండు షిప్టుల్లో పట్టణంలోని ఐతానగర్, చినరావూరు, చెంచుపేట, కొత్తపేటలో శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ఖాజాలు, ఒక్కటలు వంటి వేరేకుట్టు పనులు నేర్పుతున్నారు. పదివేల మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యం దిశగా అడుగులు వేసి తెలిపారు.. మొదట్లో వెయ్యి మందికి ఇస్తున్నారు మదర్ ఫౌండేషన్ నిర్వాహకులు.

పుస్తకంలో రాసుకుంటూ... శిక్షణ అంటే ఆషామాషీ కాదు. రోజు నేర్చుకున్న విషయాలను ప్రత్యేక పుస్తకంలో రాసుకుంటున్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు సంధ్యారెడ్డి వారానికి ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి శిక్షణలో పురోగతి గురించి అడిగి తెలుసుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్ మహిళలు నేర్చుకునేందుకు కావాల్సిన వసతులను సమకూరుస్తున్నారు. కుట్టు నేర్చుకుంటున్న వారికి.. బోధకులకు మరో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేశారు. వాటిలో రోజూ నేర్చుకుంటున్న అంశాలపై చర్చించుకుంటున్నారు. కుట్టు శిక్షణ గురించి తెలిసిన పట్టణ మహిళలు మరో విడత శిక్షణ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మున్సిపాలిటీకి ఆర్థిక భారం లేకుండా సామాజిక భవనాల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం



సబ్ కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న రైతు సంఘం ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కొల్లిపర మండలంలో బ్యాంకు అధికారులు రైతు మిత్ర బృందాల ఖాతాలను బ్లాక్‌లో పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధులు సబ్ కలెక్టర్ సంజనా సింహకు అర్జీ అందించారు. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో రైతులు తమ ఆవేదన వినిపించారు. వివరాలు తెలుసుకుని సమస్యలన్నీ పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. నీటి పారుదల శాఖలో ఉద్యోగి అయిన తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, తెనాలి డీఎస్పీ కార్యాలయంలో కుటుంబ న్యాయ సలహా కేంద్రాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని, ఆక్రమణలు, సర్వేలు, వ్యక్తిగత అంశాలపై మొత్తం 9 అర్జీలు వచ్చాయి. తన కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై మూడు అర్జీలు తీసుకున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పారిశుద్ధ్య విభాగ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి కమిషనర్‌ను కోరారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ రామ అప్పలనాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టణంలోని మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం వైపు ఒంగిన చెట్టును, చెంచుపేట మార్ట్ అపార్ట్‌మెంట్ వద్ద 15 అడుగుల ఎత్తులో నిర్మించిన గోడను తొలగించాలని కోరుతూ పలువురు కమిషనర్‌కు అర్జీలు అందించారు.

వర్తమాన అంశాలపై పట్టు.. భవితకు మెట్టు

విద్యార్థులతో ప్రిన్సిపల్ కె.మాధురి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వర్తమాన అంశాలపై పట్టు.. భవితకు మెట్టుగా ఉపయోగపడుతుందని.. రోజూ కొంత సమయం దినపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని తెనాలి చెంచుపేటలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కె.మాధురి పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలను ఆమె పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వై.యూస్లిన్ (9వ తరగతి), టి.బృంద (10వ తరగతి), కె.ప్రణీత (9వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాలు సాధించారు. మాధురి వారిని అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

జేసీ అశుతోష్ శ్రీవాస్తవతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. సోమవారం జేసీ కార్యాలయంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవను కలిసి ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ పెంపు, తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దని చెప్పారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలు పాల్పడినా నేరుగా.. తెదేపా కార్యాలయంలో ప్రతినిధులకు పూర్తి ఆధారాలతో సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలాలు వారీగా పెదకాకాని 91542 43604, చేబ్రోలు 91542 43605, పొన్నూరు మండలం 91542 43606, పొన్నూరు పురపాలక సంఘం 91542 43607 నంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు.

మనసు పెట్టి చదవాలి

మాట్లాడుతున్న బాలలత

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆకాశమే హద్దుగా చెలరేగాలంటే మనస్సు పెట్టి చదవాలని సీఎస్‌డీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మల్లవరపు బాలలత పేర్కొన్నారు. సోమవారం ఏఎన్‌యూలోని డాక్టర్ అంబేడ్కర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్‌లో నిర్వహించిన ప్రథమ సంవత్సర విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువ న్యాయవాదులు కోర్సు ప్రారంభంలోనే స్పష్టమైన లక్ష్యాలు ఎంచుకోవాలని సూచించారు. విభాగాధిపతి ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు న్యాయమైన విద్యనందించేందుకు కృషి చేస్తామన్నారు. చంద్రశేఖర్, సురేష్, రామకోటిరెడ్డి, రామకృష్ణ, కుమారి, దినకర్, మనోజ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన

మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగ విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై సోమవారం అవగాహన కల్పించారు. మైండ్ ఆఫ్ మిరాకిల్ పేరుతో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ.. మేనేజ్‌మెంట్ విద్యార్థులు నిత్యం ఒత్తిడిలో ఉంటారని.. ఇలాంటి వాటిని తట్టుకోవడానికి మానసిక ప్రశాంతత అవసరమన్నారు. ఫౌండేషన్ సభ్యులు సౌజన్య, సుమంత్ విద్యార్థులకు మానసిక నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నిరంతరం యోగా, ధ్యానం, ఆలోచనలను నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. విభాగ అధ్యాపకులు రత్నకిశోర్, కనకదుర్గ, నాగరాజు, విష్ణు, సుధీర్‌కుమార్, చంద్రభానురెడ్డి, కృష్ణకుమారి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

9 అర్జీల స్వీకరణ

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని తహసీల్దారు మహమ్మద్ జియావుల్‌హక్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 9 అర్జీలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతామని అన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు,

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం తెనాలి పట్టణంలోని కుమార్ కాలనీ, ప్రభుత్వ వైద్యశాల రోడ్డు, స్టేడియం వెనుక వైపు ప్రాంతాలు, ఇందిరానగర్ కాలనీ పరిసరాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు.

జాతీయ స్థాయికి ఎంపిక

చేబ్రోలు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు నందిని, నాగూర్‌బి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు గౌరేశ్వరీదేవి తెలిపారు. ఈ నెల 19, 20 తేదీల్లో బాపట్ల జిల్లా సూర్యలంకలో జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్‌లో జిల్లా జట్టులో పాల్గొని గెలుపొంది రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని వెల్లడించారు. జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు కడప జిల్లాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

పశుపోషకులకు బోనస్ పంపిణీ

కొల్లిపర, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ లాభాల బాటలో నడుస్తోందని సంఘం డెయిరీ పాలసేకరణ నిర్వాహకులు అద్దేపల్లి రమేష్ అన్నారు. అన్నవరపులంక పాల ఉత్పత్తిదారుల భవనంలో పశుపోషకులకు సోమవారం బోనస్ పంపిణీ చేశారు. 21 మంది సభ్యులకు రూ.17 వేలు బోనస్ అందజేశారు. స్థానిక నేతలు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 20 నుంచి సీడీఈ పరీక్షలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో సెమిస్టర్ పరీక్షలు వచ్చే నెల 20 నుంచి ప్రారంభమవుతాయని సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ చెప్పారు. జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యూజీ, పీజీ 1, 2, 3, 4, 5 సెమిస్టర్ల పరీక్షల షెడ్యూల్ సోమవారం విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయి షెడ్యూల్‌ను విడుదల చేస్తామన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పవన్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థి పవన్‌కుమార్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నెల 19 నుంచి 21 వరకు ఒంగోలులో నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభల్లో పవన్‌ను రెండో సారి సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా దేశ నిర్మాణంలోనూ భాగస్వాములు కావాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి రామలింగేశ్వరపేట సత్యనారాయణ వీధిలో మున్సిపల్ రక్షిత మంచి నీటి సరఫరా సరిగా లేదు. **- సాయిరాం, రామలింగేశ్వరపేట** ✔ సమస్యను గుర్తించి మరమ్మతులు చేయిస్తాం.

? బోస్‌రోడ్డు టౌన్ చర్చి ఎదురుగా భూపతి చలపతి వారి వీధిలో నివాస గృహాల మధ్య నిర్వహణ లేని ఖాళీ స్థలంలో పిచ్చి పొదలు, చెత్త వల్ల పాములు, పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయి. **- మోహన్‌కుమార్, బోస్‌రోడ్డు** ✔ సంబంధిత స్థల యజమానితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్

★ తెనాలి 3వ వార్డులో విద్యుత్తు సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. సమస్య పరిష్కరించారు. ★ తెనాలి పట్టణ వహాబ్‌రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు.

★ తెనాలి పట్టణ చినరావూరు తోటలో మురుగు సమస్యపై అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి పూడికలు తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

? పొన్నూరు పరిధిలోని 9వ వార్డు ప్రధాన రహదారిలో వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. **- పి.రామారావు, 9వ వార్డు** ✔ పాడైపోయిన వీధి దీపానికి మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **- షేక్ హసీనా, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు షరాఫ్‌బజారులోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. **- షేక్ పర్వీన్,** ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

★ పట్టణ పరిధిలోని జీబీసీ రహదారిలో చెత్తను తొలగించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

డ్రగ్స్, మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని.. వాటికి దూరంగా ఉండాలని, వాటి గురించి సమాచారం తెలిస్తే పోలీసులతో పంచుకుని మరింత మందిని కాపాడాలని డీఎస్పీ బి.జనార్దనరావు విద్యార్థులకు సూచించారు. తెనాలి గ్రామీణ పోలీసుల ఆధ్వర్యంలో బుర్రిపాలెం రోడ్డులోని ఎన్ఆర్‌కే అండ్ కేఎస్ఆర్ గుప్తా పీజీ కళాశాలలో సోమవారం నిర్వహించిన 'సంకల్పం' అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సీఐ నాయబ్‌రసూల్, ఎస్సై ఆనంద్, అధ్యాపకులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

తెనాలి యడ్లలింగయ్య కాలనీ శివారు కఠెవరంలో సిలిండర్లు పేలి ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రమాదంలో మూడు కుటుంబాలు నిరాశ్రయులు కావడంతో సోమవారం తహసీల్దార్ గోపాలకృష్ణ ప్రమాద స్థలికి చేరి బాధితులతో మాట్లాడారు. దాత మొవ్వా సత్యనారాయణ సహకారంతో ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున రూ.15 వేల ఆర్థిక సహాయం, రెడ్ క్రాస్ నుంచి కిట్లు, రెవెన్యూ విభాగం నుంచి నిత్యావసరాలు అందించారు. హెల్పింగ్ సోల్జర్స్ ప్రతినిధి ఇనాయతుల్లా వారికి మూడు పాకలు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. సర్పంచి బి. ప్రసాద్ పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

నూతన కాలమానిని ఆవిష్కరణ

కాలమానిని ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ దుర్గాప్రసాద్, యాదవ సంఘం నాయకులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: చంద్రవంశ క్షత్రియ యాదవరాజుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమానిని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోట దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం కొత్తపేటలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహించిన కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కొలకలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో..

చేబ్రోలు: విజేతలను అభినందిస్తున్న డీఈవో

శ్రీహనుమత్ కాళీ వరప్రసాద్ ట్రస్టు పాఠశాలలో

న్యూస్‌టుడే బృందం: జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పలు పాఠశాలల్లో గణిత నమూనాలను ప్రదర్శించారు.

చేబ్రోలు.న్యూస్‌టుడే: గణిత క్విజ్ పోటీల్లో నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు తెలిపారు. రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం గుంటూరులో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో కె.హారిక, సుమేరా, శశికళ, అన్వేష్ బృందం ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను డీఈవో సలీం బాష అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంఈవో సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

'సంకల్పం'లో సీఐ నారాయణస్వామి, ఎస్సై రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు, తదితరులు

పెదకాకాని: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని పెదకాకాని సీఐ నారాయణస్వామి తెలిపారు. వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన 'సంకల్పం' కార్యక్రమంలో 'మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం' అనే నినాదంపై ఆయన అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు, గంజాయి తీసుకున్నా.. ఎక్కడైన నిల్వ ఉంచినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.13/2018
ఇన్ ఓ.యస్.నెం.73/2007

శొంఠి శ్రీరాములు ... డి.హెచ్.ఆర్

ఎదిరి

1. మోపర్తి కామేశ్వరి, 2. మోపర్తి కోటేశ్వరరావు, 3. మోపర్తి బాలరాజు, 4. మోపర్తి సుజిబాబు, 5. మోపర్తి బుజ్జిబాబు, 6. ఈమని ఏసుమణెమ్మ అలియాస్ తిరుమణి ... జె.డి.ఆర్స్

డి.హెచ్.ఆర్.కు జె.డి.ఆర్‌లు చెల్లించవలసిన పై నెంబరు డిక్రీ బాకీ చెల్లించనందుకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టులో బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.08-01-2026న పై కోర్టునందు ఉదయం 10.30 గం॥ల తరువాత బహిరంగ వేలం జరుపుటకు నిర్ధేశించియున్నారు. కావున బహిరంగ వేలంలో పై తేదీన పాల్గొనదలచినవారు చట్టరీత్యా చెల్లించవలసిన సొమ్ముతో వచ్చి పాల్గొనవచ్చును.

షెడ్యూలు : గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ డిస్ట్రిక్ట్, మునిపల్లె గ్రామ పంచాయితీ పరిధిలోగల డి.నెం.26/3లో య.1.38 సెంట్లు మాగాణి భూమిలోగల య.0.63 సెంట్ల విస్తీర్ణపు మాగాణి భూమికి హద్దులు తూర్పు : రావిపాటి లక్ష్మీచౌదరిగారి భూమి హద్దు. దక్షిణం : ఆకుల సీతారామయ్య వగైరాల భూమి హద్దు. పడమర : షేక్ హుస్సేన్ వగైరాల భూమి హద్దు. ఉత్తరం : పాతూరి సత్యనారాయణగారి భూమి హద్దు.

ఈ హద్దుల మధ్య య.1.69 సెంట్లు
డి.హెచ్.ఆర్ విలువ : రు.8,00,000/-
మార్కెట్ విలువ : రు.8,50,000/-
వేలం తేది : 08-01-2026
ఫర్‌ధర్ హియరింగ్ : 15-01-2026
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

మాడభూషి రామప్రభు,
అడ్వకేట్, పొన్నూరు – 522 124.
సెల్ : 98495 43562

ఉపాధిహామీ చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలి

గాంధీచౌక్‌లో నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పేదలకు ఉపాధిని కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం సవరణలు తెచ్చిందని వామపక్ష పార్టీల నాయకులు మండిపడ్డారు. చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని కోరుతూ పట్టణ గాంధీచౌక్‌లో సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన చేపట్టారు. కేంద్రం చట్టాన్ని వెనక్కు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం కార్యదర్శి బాబూప్రసాద్, సీపీఐ ఎంఎల్ నాయకులు సయ్యద్ ఈసుబ్, సీపీఐ నాయకులు చెరుకుమల్లి సింగారావు, పరచూరి వెంకటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, కిరణ్ పాల్గొన్నారు

పెదకాకాని, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరును మార్చడం జాతిపిత గాంధీని అవమానించడమేనని వామపక్ష నాయకులు మండిపడ్డారు. పెదకాకాని సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు.

మాదక ద్రవ్యాల జోలికి వెళ్తే జీవితాలు నాశనం

ప్రత్తిపాడు(కాకుమాను): మాదక ద్రవ్యాలు అలవాటు పడితే జీవితాలు చేతులారా నాశనం చేసుకున్నట్లేనని గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయ అన్నారు. తుమ్మలపాలెంలోని మిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో సంకల్పం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

క్రీడల్లో సత్తాచాటిన పురబడుల విద్యార్థులు



విజేతలతో గురువులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పురబడుల విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటి మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు అందుకుంటున్నారు. తెనాలి చెంచుపేటలోని కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు వరలక్ష్మి (వాలీబాల్), సంజన (కబడ్డీ), దేవజ్ఞసాయి (నెట్‌బాల్), రిషికుమార్ (హ్యాండ్‌బాల్) రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటారు. వీటితో పాటు ఖోఖో, చెస్, అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతున్న ఇతర క్రీడాకారులను, వారి గురువులు రమేష్, నాగవేణిలను సోమవారం పాఠశాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర నెట్‌బాల్ పోటీలకు ఎంపిక: 21న శేకూరులో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీల్లో తమ విద్యార్థులు రియాజ్, హేమంత్‌కుమార్, నందిని, షాహిరా సత్తాచాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని తెనాలి కొత్తపేటలోని శ్రీరావి సాంబయ్య పురపాలక ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాదకుమారి, గోవర్ధన తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ నెల 27, 28 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్ర పోటీల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు.

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు

పట్టణ నందులపేటలోని మాంటిస్సోరి పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జేమ్స్‌మొరెలె పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి ఫాదర్ మాథ్యూ హాజరై సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఉత్తమ సేవలకు గుర్తింపు

మంగళగిరి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటు మహిళా మండలి ద్వారా మహిళలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మంగళగిరికి చెందిన వల్లభనేని వాణికి విశిష్ట సేవా పురస్కారం లభించింది. ఈ మేరకు ఇటీవల విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే రామ్మోహన్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.

26న సుబ్బారావు రంగస్థల పురస్కారాల ప్రదానం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, కోటేశ్వరరావు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఆంధ్రా గానకోకిల, ప్రముఖ రంగస్థల నటులు దివంగత ఏ.వి.సుబ్బారావు రంగస్థల పురస్కార ప్రదాన సభ ఈ నెల 26న జయప్రకాష్‌చౌక్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఏ.వి.నాగరాజు పేర్కొన్నారు. ఆయన సోమవారం తెనాలిలో ఈ వివరాలు వెల్లడించారు. సుబ్బారావు పేరుతో 14వ, 15వ రంగస్థల పురస్కారాలను అభినవ అర్జున బిరుదాంకితులు కురిటి సత్యం నాయుడు, క్లారినెట్ విద్వాంసులు చింతలపూడి కోటేశ్వరరావుకు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పద్య, పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. సోమవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను రంగస్థల నటులు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. రంగస్థల నటులు ఏ.వి.ఆదినారాయణ, కోటేశ్వరరావు, కృష్ణారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఈమనికి ఎరువుల విక్రయ కేంద్రం వచ్చింది..!

విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు

మంత్రి లోకేశ్ చొరవతో తీరిన రైతుల కష్టాలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రైతులకు మంత్రి నారా లోకేశ్ అండగా నిలుస్తున్నారని, దాని ఫలితమే ఈమనిలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ కేంద్రం ఏర్పాటని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. సోమవారం ఈమనిలో జీడీసీఎంఎస్ ద్వారా సొసైటీ ఛైర్మన్ కొమ్మూరి బుల్లిబ్బాయి ఆధ్వర్యంలో ఏర్పాటైన విక్రయ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. 5200 ఎకరాలు సాగు జరిగే ఈమనిలో రైతులు విత్తనాలు, ఎరువులు ఏమి కావాలన్నా దగ్గరలో సొసైటీ లేదా ప్రైవేటు దుకాణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. రైతుల ఈ కష్టాన్ని తెలుసుకొని లోకేశ్ ఈమనిలో విక్రయ గోదాము ఏర్పాటు చేశారన్నారు. ఈ విక్రయ కేంద్రం ద్వారా ఈమనితో పాటు పరిసర 5 గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే లోకేశ్ దృష్టికి ఏ సమస్య వెళ్లినా వెంటనే పరిష్కరిస్తున్నారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పుడు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉంటాయని హర్షం వ్యక్తం చేశారు. మండలం మొత్తం మీద 2800 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ఒక్క ఈమనిలోనే 680 మెట్రిక్ టన్నులు వినియోగిస్తారని వ్యవసాయాధికారి అజయ్‌బాబు చెప్పారు. ఇప్పటికే గ్రోమోర్ ద్వారా కానీ, రైతు సేవా కేంద్రం ద్వారా కానీ 250 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామన్నారు. డీఏపీ 20 టన్నులు, యూరియా 20 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 20 టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏఎంసీ ఛైర్మన్ షేక్ జబీన్, తెదేపా మండల అధ్యక్షుడు కేసనేని శ్రీనివాస్, బాబా వెంకట్రావ్, మండలపరిషత్ వైస్ ఛైర్మన్ పసుపులేటి సాయిచైతన్య, ఏఎంసీ సభ్యులు గేదె నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ? రేవేంద్రపాడు ఆర్చి పక్కనే ఉన్న వీధిలో వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేసి గోడలు కడుతున్నారు. మురుగు నిలుస్తుంది. -

ఆన్సర్ ✔ ఆక్రమణ విషయమై వెంటనే విచారించి చర్యలు తీసుకుంటాం. మురుగు తొలగించాలని కార్యదర్శికి సూచిస్తాం.

-సునీత, తహసీల్దార్, దుగ్గిరాల

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నవులూరు గ్రామ ఎన్జీఆర్ కాలనీలో రోడ్డు వెంబడి పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి. సమస్యను స్థానికులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావుకు వివరించగా.. ఆయన స్పందించి చెట్ల కొమ్మలు తొలగించారు.

చినరథం మరమ్మతులకు మంత్రి లోకేశ్ చేయూత

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో మంగళగిరి శివాలయం చినరథానికి మరమ్మతులు చేపట్టినట్లు ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు కోటేశ్వరరావు, ఈవో గోపి సంయుక్తంగా తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. శివరాత్రి నాటికి రథాన్ని సిద్ధం చేసేందుకు మంత్రి ..రూ.20 లక్షలు అందజేశారని తెలిపారు.

అవగాహన పెంచుతూ.. ఆలోచన మార్చుతూ...

బాల్య వివాహాల కట్టడికి 100 రోజుల ప్రణాళిక

న్యూస్‌టుడే, మేడికొండూరు

రాష్ట్ర ప్రభుత్వ సాకారంతో కేంద్రం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్'కు శ్రీకారం చుట్టింది. ఇందుకు గాను 100 రోజులు ప్రణాళిక అమలు చేస్తున్నారు. 2026 మార్చి 8వ తేదీ వరకు కార్యక్రమం జరగనుంది. ఇందులో భాగంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ముందుగా గ్రామ కమిటీలుగా ఏర్పడ్డారు. మొత్తం 11 మంది సభ్యులుగా ఉంటారు. కమిటీలు వారి పరిధిలో ప్రణాళికాబద్ధంగా వివిధ రకాలుగా విస్తృతంగా ప్రచారం చేస్తూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటారు. దీంతో చివరకు బాల్య వివాహ రహిత మండలాలుగా మార్పు తీసుకురావాలని ప్రభుత్వ సంకల్పం.

మూడంచెల విధానంలో..

❖ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో బాల్య వివాహాలు గురించి అవగాహన కార్యక్రమాలు, చర్చలు, వ్యాస రచన పోటీల నిర్వహణ

❖ సామాజిక, మతపరమైన చర్చల ద్వారా ప్రచారం. పిల్లల హక్కులు, బాల్య వివాహాల అనర్థాలను వివరిస్తారు.

❖ బాల్య వివాహ రహిత మండలాలు, గ్రామ పంచాయతీలు, వార్డులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు.

మేడికొండూరు: పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

112, 1098 నంబర్లకు ఫిర్యాదు చేయొచ్చు..

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం. బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేయకూడదు. దీనిపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలి. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తుంటే 112, 1098 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు.

- అనురాధ, సీడీపీవో, తాడికొండ

విస్తృత కార్యక్రమాలు..

మొదటి దశలో భాగంగా ఇప్పటికే కరపత్రాలు, చిత్రాల ద్వారా అవగాహన పెంచుతున్నారు. చట్టపరంగా, సామాజిక మద్దతు ద్వారా బాల్య వివాహాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

తాడేపల్లి, న్యూస్‌టుడే: కర్నూల్ జిల్లాలో ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తాడేపల్లికి చెందిన గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 9వ తరగతి విద్యార్థి జితేంద్ర ఎంపికయ్యారని కరస్పాండెంట్ రెవ. ఫాదర్ ఆరోగ్యదాసు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు జేకేసీ కాలేజీలో ఈ నెల 20న జరిగిన సెలక్షన్స్‌లో ఆ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: అమరావతిలోని వెంకటపాలెం వద్ద ఈ నెల 25న నిర్మించనున్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహ ఆవిష్కరణకు అందరూ తరలిరావాలని భాజపా రాష్ట్ర నాయకుడు జె. వెంకటరామ లింగేశ్వరశాస్త్రి పిలుపునిచ్చారు. వరగానిలో సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.

మున్సిపల్ శాఖ పరిధిలోకి నేతన్న సర్కిల్ రహదారి

తాడికొండ, న్యూస్‌టుడే: మంగళగిరి నేతన్న సర్కిల్ నుంచి ఎయిమ్స్ వంతెన వరకు ఉన్న రహదారిని మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించారని ఆ శాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 4 కి.మీ పొడవున్న పాత గుంటూరు రహదారిని కార్పొరేషన్‌కు అప్పగిస్తున్నట్లు శాశ్వత ప్రతిపాదన చేశారని వివరించారు. ఆర్అండ్‌బీ ఇంజినీర్ చీఫ్ విజయవాడ నివేదిక అందించారని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేశారని పేర్కొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

తాడేపల్లి, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులపై గ్రామీణులకు కేఎల్‌యూ విద్యార్థులు సోమవారం అవగాహన కల్పించారు. ఆత్మకూరులో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు వస్తువులు కొనుగోలు, సేవల వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనలను, వినియోగదారుల హక్కులను వివరించారు. వీటిపై అవగాహన ఉంటే నాణ్యతలేని ఉత్పత్తులు కొని మోసపోయినప్పుడు తగు న్యాయ సహాయం పొందవచ్చన్నారు. కేఎల్‌యూ విద్యార్థి విభాగం అధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ వీఎస్ ప్రభాకర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మించిన షెడ్డు కూల్చివేత

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై ఆదివారం అక్రమంగా ఓ షెడ్డును నిర్మించారు. రహదారిపై వరకు కాంక్రీట్ గచ్చు వేశారు. దీంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. ఆ ప్రాంతంలో ఓ రోడ్డు ప్రమాదం సైతం చోటు చేసుకుంది. ఈ సమస్యను ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన స్పందించి పోలీసుల సహకారంతో అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగించారు.

నల్లబర్లి పొగాకు రైతులకు నోటీసులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: మండలంలో నల్లబర్లి పొగాకు సాగుకు ఉపక్రమించిన రైతులకు నోటీసులు జారీ చేసినట్లు మండల టాస్క్‌ఫోర్స్ బృంద అధికారులు సోమవారం తెలిపారు. నోటీసు తీసుకున్న రైతులు పంటను స్వచ్ఛందంగా తొలగించాలని పేర్కొన్నారు.

రామానుజన్ దేశానికి గర్వకారణం

పెనుమూలి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: గణిత శాస్త్రవేత్త రామానుజన్ దేశ కీర్తిని ఇనుమడింపజేశారని పెనుమూలి హైస్కూలు, దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, శోభాదేవి అన్నారు. సోమవారం గణిత దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆయా చోట్ల ఉపాధ్యాయులు బ్రహ్మేశ్వరరావు, సిరిమెళ్ల అరుణ ఆధ్వర్యంలో గణిత చిహ్నాలతో ముగ్గులు వేశారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ.. జిల్లా స్థాయిలో నిర్వహించిన గణిత క్విజ్ పోటీల్లో దుగ్గిరాల మండల జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. విద్యార్థులు నిహాల్ అహ్మద్, రవితేజ, అహాల్‌ఖాన్, సాయిలక్ష్మి సభ్యులుగా ఉన్న జట్టు విజయం సాధించడం పట్ల ఎంఈవో షేక్ జబీన్, ఎంఈవో-2 కాజ శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. శాస్త్ర ప్రదర్శనలో ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో రేవేంద్రపాడు హైస్కూలు విద్యార్థులు మనోజ్, సుభాని బహుమతి పొందారని హెచ్ఎం బీవీ కృష్ణారావు తెలిపారు.

పెనుమూలి హైస్కూలులో గణిత ప్రాజెక్టులతో బాలబాలికలు

డ్రగ్స్ జోలికి వెళ్తే జీవితాలు నాశనం

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల అలవాటు పడితే జీవితాలు చేతులారా నాశనం చేసుకున్నట్లేనని గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయ అన్నారు. మండలంలోని తుమ్మలపాలెంలోని మిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో సంకల్పం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ వినియోగించినా.. విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై నరహరి, కళాశాల కార్యదర్శి సత్యనారాయణ, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ భానోదయ

తుళ్లూరు, పెదనందిపాడు: రాయపూడి సమీపంలోని ఎన్‌సీసీ క్యాంప్ సైట్‌లో తుళ్లూరు సీఐ కొంకా శ్రీనివాసరావు, సి.ఐ-2 మాతాంగి శ్రీనివాసరావు, పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఎస్సై సీహెచ్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ వీరరాఘవయ్య డ్రగ్స్ అనర్థాలను వివరించారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు రెండో రోజు సోమవారం ఉత్సాహంగా కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు 8జట్ల మధ్య హోరాహోరీగా మ్యాచ్‌లు జరిగాయి. అంబేడ్కర్ లెవన్స్ ఈమని వర్సెస్ వీసీ లయన్స్ కాజ మధ్య జరిగిన పోటీలో వీసీ లయన్స్ గెలుపొందింది. లెవన్ తండర్స్ వర్సెస్ సాయి సీసీ లెవన్ జట్ల మధ్య జరిగిన పోటీలో లెవన్ తండర్స్ గెలుపొందింది. గల్లీ వారియర్స్‌పై.. కొత్తపేట సూపర్‌కింగ్స్ జట్టు విజయం సాధించింది. పవన్ సీసీ చేతిలో హనుమాన్ యూత్ జట్టు ఓటమిపాలైంది. ప్రతి మ్యాచ్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన క్రీడాకారుడికి రూ.3 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు.

పోటీలో క్రీడాకారులు

ఉత్తమ సేవలకు గుర్తింపు

మంగళగిరి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటడంతోపాటు మహిళా మండలి ద్వారా మహిళలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మంగళగిరికి చెందిన వల్లభనేని వాణికి విశిష్ట సేవా పురస్కారం లభించింది. ఈ మేరకు ఇటీవల విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే రామ్మోహన్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. మంగళగిరి వంద పడకల ప్రభుత్వ వైద్యశాల సలహా కమిటీ సభ్యురాలిగా, బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షురాలిగా సేవలు అందిస్తున్న ఆమెకు పురస్కారం లభించడంపై స్నేహ మహిళా మండలి హర్షం వ్యక్తం చేసింది.

అవార్డు అందుకుంటున్న వాణి

నగరంలో క్రిస్మస్ వెలుగులు

క్రిస్మస్ సమీపిస్తున్న నేపథ్యంలో తాడేపల్లి, మంగళగిరి పరిధిలోని చర్చిలు, కూడళ్లలో భారీ విద్యుత్తు వెలుగులతో స్టార్లు ఏర్పాటు చేశారు. ఆర్సీఎం చర్చి, మంగళగిరి పురపాలక సంఘం వద్ద భారీ నక్షత్రాలు కొలువుదీరాయి. వడ్లమూడి సెంటర్‌లోని బాప్టిస్ట్ చర్చి వద్ద 35 అడుగుల భారీ స్టార్ ఆకట్టుకుంటోంది.

-మంగళగిరి అర్బన్, న్యూస్‌టుడే

వడ్లమూడి సెంటర్‌లో..

రహదారి..అధ్వానంగా మారి..

మండలంలోని విశదల గ్రామానికి వెళ్లే దారి అధ్వానంగా మారింది. దారి పొడవునా అక్కడక్కడ గుంతలు పడ్డాయి. పలు చోట్ల కంకర రాళ్లు బయటకు వచ్చాయి. అవి రాత్రిళ్లు కనిపించకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఒక్కో సారి ద్విచక్ర వాహనాలు అదుపుతప్పుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, మేడికొండూరు

జీపీఎస్ వాహనాల కొరత.. రైతులకు వెత

న్యూస్‌టుడే, తాడికొండ

ప్రభుత్వం క్వింటా ధాన్యాన్ని రూ.1800లకు కొనుగోలు చేస్తోంది. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా ధాన్యాన్ని మిల్లుకు తరలించే వాహనాలకు జీపీఎస్‌ను తప్పనిసరి చేసింది. ప్రభుత్వం రైతుల మేలు కోసం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జీపీఎస్ ఉన్న వాహనాలు దొరక్క రైతులు ఇబ్బంది పడుతున్నారు. పంట ఇంటికి వచ్చి వారాలు గడుస్తున్నా వాహనాల కొరతతో ఆందోళన చెందుతున్నారు. దీంతో అన్నదాతలపై ఆర్థిక భారం పడుతోంది. రోడ్లపై, వెంచర్లలో, ఇళ్ల వద్ద ఆరబోసిన ధాన్యం ప్రతి రోజూ దున్నుతూ తిరగతిప్పాలి. ధాన్యంపై మంచు కురవకుండా టార్పాలిన్లు కప్పాలి. ఈ పట్టాలు బయట నుంచి అద్దెకు తెచ్చుకుంటున్నారు. కూలీ ఖర్చులతో కలిపి మొత్తంగా ఒకరోజుకు రూ.600 ఖర్చు అవుతోంది.

✶ '10 ఎకరాల వరి పైరు వేశాను. 200 క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చింది. 10 రోజులు నుంచి ధాన్యం ఆరబోశాను. పట్టకు రోజూ రూ.20 అద్దె అవుతోంది. సంబంధిత అధికారులు స్పందించి వాహనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలి' అని తాడికొండకు చెందిన రైతు డి. వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వ్యవసాయశాఖ అధికారులను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాహనాల సంఖ్యను పెంచుతామని చెప్పారు.

పాఠశాల అభివృద్ధికి సాయం అభినందనీయం

అబ్బినేనిగుంటపాలెం (పెదనందిపాడు) న్యూస్‌టుడే: అబ్బినేనిగుంటపాలెం ఎంఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల నూతన భవన సముదాయ నిర్మాణానికి రూ.2 కోట్లు విరాళం ఇచ్చిన ఎన్ఆర్ఐ డాక్టర్ యుగంధర్‌ప్రసాద్ ఆదర్శప్రాయుడని మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య అన్నారు. అబ్బినేనిగుంటపాలెం సంజయ్ కల్యాణ్ మండపంలో సోమవారం యుగంధర్ ప్రసాద్‌కు గ్రామస్థులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఘనంగా పౌరసన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పెదరత్తయ్య మాట్లాడారు. పాఠశాల అభివృద్ధే కాక యుగంధర్ గతంలో గ్రామాభివృద్ధికి పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. దాత మాట్లాడుతూ సొంతగా ఎదిగి ఇతరులకు సహాయపడటంలోనే అసలైన ఆనందం ఉందన్నారు. ఆచార్య అరుణ, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ పి. సాంబశివరావు, విశ్రాంత డీఎస్పీ నిత్యానందం, డాక్టర్ మీనాక్షి, సీహెచ్ రత్నకుమారి, ఎంఈవో రమేష్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు పాల్గొన్నారు.

దాత యుగంధర్‌ప్రసాద్‌ను సన్మానించిన మాజీ మంత్రి పెదరత్తయ్య, ఎంఈవో రమేష్‌బాబు తదితరులు

పవర్ లిఫ్టింగ్‌లో సత్తా

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ముట్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వి. రాధిక, కె.దేవిప్రియ, వి. ఖ్యాతి, టి.నాగలక్ష్మి, ఎస్. రేవతి, సిహెచ్.గోవర్ధన్, సిహెచ్.సాయిచరణ్, వి. చైతన్యలు పవర్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటారు. ఇటీవల జగ్గయ్యపేటలో జరిగిన పోటీల్లో రాణించి జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో జాతీయస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం జ్యోస్‌మేరీ తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బాలికకు అభినందనలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో ప్రథమ బహుమతి సాధించిన మోకా మేఘనను పలువురు అభినందించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న మేఘన రెండు రోజుల క్రితం బహుమతి గెలిచిన సంగతి తెల్సిందే. ఈ సందర్భంగా సోమవారం అభినందించారు.

3.5 కిలోల గంజాయి పట్టివేత

కాకుమాను: విశాఖపట్నంలో గంజాయిని కొనుగోలు చేసి వెంట తీసుకువస్తున్న మైనర్ బాలుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయా వివరాలను డీఎస్పీ భానోదయ సోమవారం విలేకరులకు వెల్లడించారు. బాపట్లకు చెందిన ఒక మైనర్ బాలుడు, దేవరకొండ వెంకట రంజిత్‌కుమార్‌లు గంజాయికి బానిసలయ్యారు. వీరు ఈ నెల 19న గంజాయి కోసం విశాఖపట్నం వెళ్లి ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులను కలసి 3.5 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. ఆదివారం సాయంత్రం బస్సులో గుంటూరు చేరుకున్న వీరు.. ఓ ఆటో మాట్లాడుకుని వెళ్తుండగా ఎస్సై పృథ్వీ ఏక్‌నాథ్ చేపట్టిన వాహన తనిఖీల్లో పట్టుపడ్డారు. బాలుడు పోలీసులకు చిక్కగా.. మరో వ్యక్తి పరారయ్యాడు. నిందితుడి వద్ద 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పు తగదు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం పేరును మారుస్తున్న తీరును నిరసిస్తూ తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో సీపీఎం సోమవారం నిరసన వ్యక్తంచేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం ప్రతులను నాయకులు దహనం చేశారు. సీపీఎం నాయకులు జొన్నా శివశంకరరావు, పల్లెకృష్ణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, వడ్డేశ్వరం భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: పొనుగుపాడు గ్రామంలో సోమవారం సీపీఎం మండల కార్యదర్శి ఎస్.ఎం.వలి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేయవద్దని నినదించారు.

తుళ్లూరు: తుళ్లూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా సమితి సభ్యులు సోమవారం నిరసన తెలిపారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతూ ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉపాధి పథకం పేరు మార్పును నిరసిస్తూ సోమవారం ఏపీటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

తాడేపల్లి: ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. అనంతరం ఆయన్ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

కాల్వలో పడిన యువకుడి మృతదేహం లభ్యం

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమడెల్టా ప్రధాన కాల్వలో దూకిన తాడేపల్లి మండలం వడ్డేశ్వరానికి చెందిన యువకుడి మృతదేహం సోమవారం దుగ్గిరాల మండలం తుమ్మపూడి వద్ద లభ్యమైంది. వడ్డేశ్వరం యువకుడు పఠాన్‌గఫార్(24) ఆదివారం కాల్వలో పడిన సంగతి తెల్సిందే. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలించగా మృతదేహం కన్పించింది. బీటెక్ పూర్తి చేసిన ఆ యువకుడు ఖాళీగా ఉంటున్నాడు. ఖాళీగా తిరుగుతున్నాడని కుటుంబ సభ్యులు మందలించడంతో కాల్వలోకి దూకినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తాడేపల్లి పోలీసులు పోస్టుమార్టంకు తరలించారు.

టిప్పర్‌ను ఢీకొని ఆపరేటర్ మృతి

చిట్టినగర్, న్యూస్‌టుడే: పని మీద బయటకు వెళ్లి వస్తానని చెప్పిన భర్త కానరాని లోకాలకు చేరాడనే సత్యాన్ని జీర్ణించుకోలేక భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది.. తనకు దిక్కెవరంటూ రోధించిన తీరు చూపరులను కంట తడి పెట్టించింది. వివరాల్లోకి వెళ్తే... గుంటూరు జిల్లా మంగళగిరి మండలం, చినకాకాని గ్రామం, చెరువు సెంటర్ ప్రాంతంలో వల్లభాపురం నరేష్(38), సుశీల దంపతులు ఉంటున్నారు. వారికి ఇద్దరు సంతానం. కృష్ణాయపాలెంలోని మెగా ఇంజినీరింగ్ ప్రాజెక్టు కంపెనీలో 2 నెలలుగా బాచింగ్ ప్లాంట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. ఈనెల 21న సాయంత్రం నరేష్ బయట పని ఉందని, చూసుకుని వస్తానని ఇంట్లో చెప్పి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. అదే రోజు రాత్రి 11.30 గంటల సమయంలో తిరిగి పశ్చిమ బైపాస్ రోడ్డులో ఇంటికి వస్తున్నారు. పాముల కాలువ ప్రాంతంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ అకస్మాత్తుగా రోడ్డుపై నిలిపేశాడు. అదే సమయంలో వెనుక వస్తున్న నరేష్ టిప్పర్‌ను ఢీకొని పడిపోయాడు. శిరస్త్రాణం ఊడి పోవడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. భార్య కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ప్రకటన

మా క్లయింటు అయిన ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, గవర్నరుపేట, రాఘవయ్య పార్కు, పాలపర్తి వారి వీధి, పీపుల్స్ క్లినిక్ కాపురస్తులు షేక్ సయ్యద్ గారి కుమారుడు షేక్ జానీ పాషా గారి సంజాయిషీ పొంది యిందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపల్ ఏరియాలోని సుందరయ్యనగర్ కాపురస్తులు వెలుతుర్ల హుస్సేన్ గారి కుమారుడు వెలుతుర్ల కాశీం పీరా గారు ది.03-08-2024వ తేదీన తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామ కాపురస్తురాలు మదివాడ గృహలక్ష్మి గారి వద్ద క్రయమును పొంది, మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, నెం.6210/2024గా రిజిస్ట్రీ కాబడిన రీత్యా వారికి సంక్రమించినట్టి గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపల్ తాలూకు సర్వే నెం. 139, 12వ బ్లాకు, డోరు నెం. 12-1717/6రు దాఖలా చ.గ. 60-0ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలం సంక్రమించి, అందులో గ్రౌండు, ఫస్టు ఫ్లోర్లుగా గల ఆర్‌సిసి డాబా ఇంటిని నిర్మించుకుని అనుభవిస్తూ యున్నారు. సదరు స్థిరాస్తిని నా క్లయింటు క్రయమును పొందుటకు నిర్ణయించుకొని, విక్రయ ఖరారు ఎగ్రిమెంటును వ్రాయించుకొని, కొంత సొమ్మును బయానాగా ఇచ్చియున్నారు. మిగిలిన పూర్తి మొత్తమును చెల్లించి, దిగువ షెడ్యూలాస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు మా క్లయింటు సిద్ధముగా ఉన్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవ్వరికైననూ, ఎటువంటి క్లయిములుగానీ, కోర్టు అటాచ్మెంట్లుగానీ, జప్తులు గానీ, అభ్యంతరములు గానీ, ఇతరత్రా లావాదేవీలు ఏమైనా ఉన్నయెడల అట్టివాటిని లిఖితపూర్వకముగా తగు ఆధారములతో ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోపుగా క్రింది చిరునామాకు రిజిస్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంటు ద్వారా తెలియపరచవలెను. లేని యెడల దిగువ షెడ్యూలాస్తిని నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి, మా క్లయింటు క్రమమైన విక్రయ దస్తావేజును వ్రాయించుకొని రిజిస్ట్రేషన్ పొందగలరు. తదుపరి వచ్చు క్లయిములు గానీ, అభ్యంతరములు గానీ మా క్లయింటును బైండు చేయజాలవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు స్థిరాస్తికి హద్దులు: మొత్తం స్థిరాస్తికి **హద్దులు.**

షెడ్యూలు: గుంటూరు డి., మంగళగిరి సబ్ డీ యిలాకా, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపల్ ఏరియాలో చేరిన తాడేపల్లి మున్సిపల్ తాలూకు సర్వే నెం. 139రు య. 2-44ట్లు మింజుమలె య. 0-22ట్లలో తాడేపల్లి మున్సిపాలిటీ, 12వ బ్లాకు, డోరు నెం. 12-1717/6రు సమీపమున గల చ.గ. 60లు స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** యితరుల స్థలం హద్దు అ. 13-1లు, **దక్షిణం:** యడవల్లి శ్రీలత గారి స్థలము హద్దు అ. 41-5లు, **పడమర:** అ. 20లు వెడల్పు గల రోడ్డు హద్దు అ. 13-1లు, **ఉత్తరం:** మూలే మౌనిక గారి స్థలము హద్దు అ.41-9లు. యీ నాలుగు హద్దుల మధ్యస్థమైన స్థలంలో నిర్మించిన గ్రౌండు, ఫస్టు ఫ్లోర్లుగా గల ఆర్‌సిసి డాబా ఇంటితో సహా.

ఇట్లు: **అవనిగడ్డ సురేష్ కుమార్,**
బి.కాం., ఎల్.ఎల్.బి., న్యాయవాది
డోరు నెం. 42-2-8/5, ఆర్ఆర్‌డబ్ల్యుఏ-97, రామకృష్ణాపురం,

రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడిగా నియామకం

తాడేపల్లి: రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అనుమోలు విజయ్‌కుమార్ గౌడ నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఆయనకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వీజీఆర్ నారాగోని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

'నిధుల దుర్వినియోగంపై విచారణ ఇంతేనా..?'

తాడికొండ, న్యూస్‌టుడే: లాం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం వ్యవహారంపై అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేస్తున్నారని గ్రామస్థుడు ౦ నసీబ్ మియా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు నిందితులకు అనుకూలంగా విచారణ చేస్తున్నారని పేర్కొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉందాం

మేడికొండూరు, న్యూస్‌టుడే: నిషేధిత మత్తు పదార్థాలు వినియోగం చట్టరీత్యా నేరమని వాటికి దూరంగా ఉండాలని సీఐ నాగూర్ మీరా సాహెబ్ పేర్కొన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఐటీ కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి కృషి చేయండి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు సోమవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే రామాంజనేయులను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని పేరేచర్ల ఆపిల్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కేసు కోసి, మిఠాయిలు పంచి సంబరాలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక విజ్ఞాపన మినిస్ట్రీస్ ప్రసంగికులు (ఫాదర్) ఏసురత్నం మాట్లాడుతూ పండగ విశిష్టతను వివరించారు. కరస్పాండెంట్ రవికుమార్, ప్రిన్సిపల్ అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని కేకు కోసి.. ఆత్మీయ విందు భోజనాలు చేశారు.

పేరేచర్లలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

(c) eenadu

గుంటూరు తూర్పు

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నిక

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం 41వ రాష్ట్ర మహాసభలు తెనాలిలో సోమవారం జరిగాయి. ఈ మహాసభల్లో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా గణపతి, శ్రీధర్‌బాబు ఎన్నికయ్యారు. గుంటూరు డివిజన్ సహాయ కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నికయ్యారు. వారికి ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

నేడు నో డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ..

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ వెల్లడించారు. ఈగల్ సెల్ ఐజీ రవికృష్ణ, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్, తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య తదితరులు హాజరవుతారన్నారు. గాంధీ పార్కు నుంచి ప్రారంభమయ్యే ర్యాలీలో అధిక సంఖ్యలో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: వినోబానగర్ మూడోలైన్‌లో చెత్తకుప్పలు తీయక అపరిశుభ్రంగా ఉందని స్థానికులు కిషోర్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలపగా సిబ్బందితో చెత్త కుప్పలు తీయించి తరలించారు.

★ ఆదిత్యనగర్ ప్రధానరోడ్డులో కాల్వల్లో పూడిక చేరి మురుగు పారడం లేదని స్థానికులు శ్యాం 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కాల్వల్లో పూడికలు తీయించారు.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు ఇవీ.. (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 47, వంగ 19, బెండ 34, పచ్చిమిర్చి 37, కాకర 30, క్యారట్ 29, క్యాబేజీ 24, బీర 32, దొండ 39, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 48, దోస 36, పొట్ల 38, చామ దుంప 24, గోంగూర 10, తోటకూర 10, పుదీన 10, మెంతికూర రూ.5, కొత్తిమీర 20, బీట్ రూట్ 26, కీర 35, క్యాప్సికం 55, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 79, సొర 15, అరటి 8.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

సిమ్స్ ప్రాంగణంలో రోషన్ సందడి

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: హీరో శ్రీకాంత్ తనయుడు ఛాంపియన్ సినిమా హీరో రోషన్ సోమవారం స్థానిక మంగళదాస్ నగర్‌లోని సిమ్స్ విద్యాసంస్థల ప్రాంగణంలో సందడి చేశారు. ఆయన చిత్ర యూనిట్‌తో కలిసి గుంటూరు వచ్చారు. రోషన్ మాట్లాడుతూ నాన్న స్నేహితుడు బి.భరత్‌రెడ్డి నివాసానికి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. మేమంతా ఫ్యామిలీ ఫ్రెండ్స్ అని సిమ్స్ సంస్థ కరస్పాండెంట్ శివశంకర్ తెలిపారు. ఛాంపియన్ చిత్రం సందేశాత్మకమైన మంచి చిత్రమన్నారు. రోషన్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు వచ్చారు. పలు పాటలతో సిమ్స్ ప్రాంగణం హోరెత్తించారు.

మాట్లాడుతున్న ఛాంపియన్ హీరో రోషన్

మెరిసిన ఆవిష్కరణలు

న్యూస్‌టుడే, గుంటూరు విద్య: జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరిశారు. వినూత్న ఆలోచనలతో రూపొందించిన ఆవిష్కరణలతో ఆకట్టుకున్నారు. సోమవారం పాతబస్టాండ్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రదర్శనలో ఆకట్టుకున్న అంశాల్లో కొన్నింటి వివరాలు..

రహదారి ప్రమాదాల నివారణ ఇలా...

విద్యార్థులు: మహమ్మద్ ఆరిఫ్, ప్రశాంత్, వేములపాడు జడ్పీహెచ్‌ఎస్

ఉపయోగం: నిత్యం రహదారి ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వాహనాల్లో చిన్నపాటి మార్పులు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే ప్రమాదాల బారి నుంచి రక్షణ పొందొచ్చని విద్యార్థులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి శిరస్త్రాణం ధరించకుంటే స్టార్ట్ అవకుండా ఏర్పాటు చేశారు. కారు నడిపే వ్యక్తి నిద్ర మత్తులోకి జారకుండా కళ్లజోడుకు సెన్సార్‌లు ఏర్పాటు చేశారు. నిద్రలోకి జారుతున్నట్లు మూడునాలుగు సెకన్లలోనే బజర్ మోగేలా ఏర్పాటు చేశారు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు..

విద్యార్థులు: శ్రీజ, కస్తూర్బా కామినేని జడ్పీహెచ్‌ఎస్

ఉపయోగం: ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు విఘాతం ఏర్పడుతోంది. ఒకసారి వినియోగించి పడేసే వస్తువులు భూమిలో కలిసేందుకు కొన్ని వందల సంవత్సరాల సమయం పడుతుంది. దీనివల్ల భూగర్భజలాలు తగ్గిపోతాయి. మొక్కల పెరుగుదలపై ప్రభావం ఉంటుంది. ప్లాస్టిక్‌తో అనేక రకాల అనర్థాలు ఉన్నందునే వాడకాన్ని నిషేధించారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రకృతిలో లభించే వాటితో వినియోగించే ఆయా వస్తువులను తయారు చేసుకోవచ్చని ఈ నమూనాలో తెలిపారు.

మల్టీపర్పస్ స్మార్ట్ కాలనీ

విద్యార్థులు: షేక్ మోహిన్, సోయబ్, ఎన్‌సీఆర్ ఎస్‌ఎం హైస్కూల్, తెనాలి

ఉపయోగం: ఆధునిక పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ పనిని సాంకేతిక పరిజ్ఞానంతో చేయడం వల్ల అది వేగంగా పూర్తికావడంతోపాటు శ్రమ తగ్గుతుందని విద్యార్థులు చెబుతున్నారు. అల్ట్రాసోనిక్ సెన్సార్లను వినియోగించడం ద్వారా నిత్య జీవితం మరింత సౌకర్యవంతంగా మారుతుంది. ఇంటి గేటు ఆటోమేటిక్‌గా తెరుచుకోవడం దగ్గర్నుంచి ఇంటిపై దుస్తులు ఆరబెడితే వర్షం కురిసినప్పుడు వెంటనే అప్రమత్తమయ్యేలా సెన్సార్లు ఉపయోగపడతాయన్నారు. వీటిని పాల నిర్వహణ, చెత్త శుభ్రత వంటి అనేక విషయాల్లో సాంకేతికతను వినియోగిస్తే ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు.

పన్ను వసూళ్లపై శ్రద్ధ పెట్టండి

నగరపాలకసంస్థ: జీఎంసీకి రావాల్సిన పన్ను బకాయిలపై శ్రద్ధ వహించాలని, మొండి బకాయిదారుల ఇళ్లు, వాణిజ్యసంస్థలకు కుళాయి, డ్రెయిన్ కనెక్షన్లు తొలగించాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పన్ను వసూలులో జీరో శాతంతో ఉన్న పరిపాలన కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలన్నారు. విభాగాధిపతులకు పన్ను వసూల పర్యవేక్షణ విధులు కేటాయించాలన్నారు. డీసీలు క్షేత్రస్థాయిలో పన్ను వసూలులో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఏసీ ఓబులేసు, డీసీ సీహెచ్.శ్రీనివాస్, ఆర్వోలు రవికిరణ్‌రెడ్డి, మదన్‌గోపాల్, రెహ్మాన్, సాదిక్‌బాష తదితరులు పాల్గొన్నారు.

రాజధాని రైతులను రెచ్చగొడుతున్నాడంటూ ఎస్పీకి ఫిర్యాదు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నిడుముక్కలకు చెందిన ఓ స్థిరాస్తి వ్యాపారి పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడుతూ, రాజధాని రైతులను రెచ్చగొడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ కన్నెగంటి దినకర వీరేంద్రనాథ్ సోమవారం ఎస్పీ వకుల్ జిందాల్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్పీ విచారణకు ఆదేశించారు. ఫిర్యాదుదారు కన్నెగంటి దినకర వీరేంద్రనాథ్ మీడియాతో మాట్లాడారు. 'నిడుముక్కలకు చెందిన ఓ స్థిరాస్తి వ్యాపారి కూటమి ప్రభుత్వంపై అక్కసుతో రాజధానిలో భూ సేకరణకు పొలాలు ఇవ్వొద్దని రైతులను రెచ్చగొడుతున్నాడన్నారు. ప్రధాని మోదీ తనను అభినందించారని ఫోటోలు మార్ఫింగ్ చేసి అనేకమందిని మోసగిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని, అనేకమంది వద్ద రూ.5 కోట్ల వరకు తీసుకొని మోసగించాడని ఫిర్యాదు చేశానని తెలిపారు.

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి..

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఆంగ్ల మాధ్యమ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్, క్రీడలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.వైష్ణవి (8వ తరగతి) ప్రథమ, బి.దేవీప్రియ (10వ తరగతి) ద్వితీయ, ఎస్కే నిసార్ హుసేన్(9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఎం.సాయిశ్రీకర్, ప్రిన్సిపల్ ఎ.కల్యాణి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

గెలుపొందిన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ సాయిశ్రీకర్, ప్రిన్సిపల్ కల్యాణి

విద్యుత్తు శాఖ ఈఈ బాధ్యతలు స్వీకరణ

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు టౌన్ -1 డివిజన్ విద్యుత్తు శాఖ నూతన ఈఈగా పఠాన్ హుస్సేన్ ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఈఈగా పనిచేసిన శ్రీనివాస బాబు ఉద్యోగోన్నతితో బదిలీ అయ్యారు. హుస్సేన్ ఖాన్‌ను ఏపీఎస్ఈఈయూ327 యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, డివిజన్ ప్రెసిడెంట్ రవీంద్ర, కార్యదర్శి మోహనరావు, ఇతర సీనియర్ నాయకులు సత్కరించారు.

దీనుల వేదనలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలు బెల్లం శ్రీనివాసరావు, అజీజ్, శ్రీనివాసరెడ్డి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆదేశించారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఏఎస్పీ రమణ మూర్తి, డీఎస్పీలు బెల్లం శ్రీనివాసరావు, అజీజ్, శ్రీనివాసరెడ్డి

వైద్యం చేయించి ఆదుకోండి: మీరావలి, పాతగుంటూరు ఫ్లెక్సీ బోర్డు పనులు చేస్తుంటాను. పెద్దాపురంలో ఓ కంపెనీకి చెందిన బోర్డు కడుతుండగా జారికింద పడటంతో కాలు విరిగింది. యజమాని పట్టించుకోలేదు. అప్పుచేసి చికిత్స చేయించుకుంటున్నాను. కూలిపనికి వెళ్లలేకపోవడంతో ఇల్లు గడవడం లేదు. వైద్యం చేయించి ఆదుకోవాలి.

అపర కర్మల సత్రం స్థలం ఆక్రమణ: వెంకటకుమార్, పాండురంగారావు ఆర్ అగ్రహారం కోనేరు వద్ద వున్న హిందూ అపర కర్మల సత్రం స్థలాన్ని కొంతమంది ఆక్రమిస్తున్నారు. ప్రహరీ పగలకొట్టి కట్టడాలు కడుతున్నారు. ఆ సత్రం పర్యవేక్షకులుగా తాము నిర్మాణాలు చేయవద్దని కోరితే దుర్భాషలాడి చంపేస్తామని బెదిరించారు. న్యాయం చేయాలి.

ఇల్లు ఆక్రమించి గెంటేశారు: కుటుంబ సభ్యులతో బాజీ షహీద్, పొన్నూరు పత్తి కంపెనీలో పనిచేస్తూ పొన్నూరులో మూడు దశాబ్దాల కిందట ఇల్లు కట్టుకున్నాను. కొద్దినెలల కిందట నా గుండెకు బైపాస్ సర్జరీ చేయడంతో నాతోపాటు కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఉన్నాం. ఆ సమయంలో కొంతమంది మా ఇంటిని ఆక్రమించి నా సామగ్రిని చోరీ చేశారు. ఆ ఇల్లు ఎప్పుడో తాము కొనుగోలు చేశామని ఒక తెల్లకాగితంపై రాసుకొచ్చి చూపిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. న్యాయం చేయాలి.

అగస్త్యేశ్వరస్వామి ఆలయ భూముల వేలంలో హైడ్రామా

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : దేవాదాయ శాఖకు చెందిన పాతగుంటూరులోని అగస్త్యేశ్వరస్వామి భూముల వేలంపాటలో హైడ్రామా చోటు చేసుకుంది. ఆలయానికి చెందిన కొరిటెపాడులోని 2.807 ఎకరాల భూమిని రెండు విభాగాలుగా చేసి 11 ఏళ్ల కాలపరిమితికి అద్దె ప్రాతిపదికన ఇవ్వటానికి సోమవారం నాజ్‌కూడలిలోని ఆ శాఖ కార్యాలయంలో ఉపకమిషనర్ శ్రీనివాసులు, సహాయ కమిషనర్ మాధవి పర్యవేక్షణలో వేలంపాట ఏర్పాటు చేశారు. పదుల సంఖ్యలో హాజరైనప్పటికీ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో డిపాజిట్ నగదు చెల్లించకుండా పలువురు హైడ్రామా నడపటం అధికారులను అసహనానికి గురిచేసింది. రూ.25 కోట్లు విలువచేసే స్థలానికి నిబంధనల మేరకు 25 శాతం విలువ చేసే ఆస్తులు సెక్యూరిటీగా చూపించాలి. దరఖాస్తుదారులు సెక్యూరిటీ నగదుతోపాటు డిపాజిట్ మొత్తం తగ్గించాలనే డిమాండ్ విధించడంతో అధికారులు తమ పరిధి మేరకు తగ్గించేందుకు అంగీకరించారు. అయినప్పటికీ ఏ ఒక్కరు డిపాజిట్ చెల్లించకుండా, టెండర్ వేయకుండా కేవలం 5 శాతం మాత్రమే సెక్యూరిటీ నగదుగా స్వీకరించాలంటూ పలు షరతులతో అధికారులను ఇబ్బందులకు గురిచేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అధికారులు ఓర్పుతో వేచి ఉన్నారు. ఒకే ఒకరు డిపాజిట్ కట్టగా, పలువురు ఉద్దేశపూర్వకంగా సిండికేట్ అయి వేలంపాటలో ఎవరూ పాల్గొనకుండా తెరవెనక మంత్రాంగం నడిపినట్లు తెలుస్తోంది. ఇది పసిగట్టిన అధికారులు నిబంధనల మేరకు నాలుగు దరఖాస్తులు రాకపోవడంతో వేలం పాట రద్దు చేసినట్లు ప్రకటించారు. 15 రోజుల తర్వాత తదుపరి వేలం పాట తేదీ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సౌమ్య, పాలకమండలి ఛైర్మన్ సతీష్, ఆశాఖ ఇన్‌స్పెక్టర్లు, ఈవోలు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సు పోలీసులకు రివార్డులు

నెహ్రూనగర్ : జిల్లాలో టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేసిన మూడు నెలల్లోనే 62 కేసులు నమోదు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న టాస్కుఫోర్సు పోలీసులను సోమవారం ఎస్పీ తన కార్యాలయంలో రివార్డులు, ప్రశంసాపత్రాలు ఇచ్చి అభినందించారు. ఏఎస్సై హరినాథ్‌బాబు, హెచ్‌సీ విజయ్ కుమార్, పీసీలు ఫణిరాజు, ప్రదీప్‌కుమార్, సాంబశివరావు రివార్డులు స్వీకరించారు.

ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదగ రివార్డు స్వీకరిస్తున్న ఏఎస్సై హరినాథ్‌బాబు, విజయ్‌కుమార్, ఫణిరాజు, ప్రదీప్ కుమార్, సాంబశివరావు

గంజాయి పట్టివేత

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ఒకరిని అరెస్టు చేశామని దక్షిణ వలయ విభాగ డీఎస్పీ భానోదయ తెలిపారు. సోమవారం డీఎస్పీ విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఈ నెల 21వ తేదీన కాకుమాను పోలీసుస్టేషన్ పరిధిలోని అప్పాపురం కరుణ రూరల్ గోదాముల వద్ద ఎస్సై ఏక్‌నాథ్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఒక ఆటో తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులతోపాటు అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.. ఆటోలోని రంజిత్ పారిపోగా 17 ఏళ్ల బాలుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తే విశాఖపట్నంలో గంజాయి కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు తెలిపారని డీఎస్పీ చెప్పారు. అతణ్ని అరెస్టు చేసి 3.50 కిలోల గంజాయి జప్తు చేసినట్లు చెప్పారు. రంజిత్‌ను త్వరలో అరెస్టు చేస్తామన్నారు. సమావేశంలో ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఏక్‌నాథ్ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రింగ్ రోడ్డులోని మాజేటి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శనలో దేశంలో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు, హస్తకళల ఉత్పత్తులు అందుబాటులో ఉంచామని నిర్వాహకులు చిలుకోటి లక్ష్మణ్ తెలిపారు. భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన హస్తకళలు, చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో రూపొందించిన భాగల్‌పురి చీరలు, చేనేతపట్టు, ప్యూర్ సిల్క్ శారీస్, కాటన్ చుడీదార్, టాప్స్ డ్రెస్ మెటీరియల్స్, మహిళలకు కలంకారి, వెంకటగిరి, నారాయణపేట చీరలు, పోచంపల్లి ఖాదీ, డిజిటల్ ప్రింట్స్, వన్‌గ్రామ్ గోల్డ్, దుప్పట్లు, రాజస్థానీ మెటీరియల్స్ ఉన్నాయన్నారు. జనవరి 16 వరకు ఈ పదర్శన కొనసాగుతుందన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములన్నింటినీ సర్వే చేయాలి

కలెక్టరేట్(గుంటూరు): జిల్లాలోని వక్ఫ్‌బోర్డుకు చెందిన భూములు అన్నింటినీ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో సోమవారం జిల్లా స్థాయి అంతర శాఖల కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు జిల్లా వక్ఫ్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి, మండల వక్ఫ్ అధికారిగా సంబంధిత తహసీల్దార్ వ్యవహరిస్తారన్నారు. జిల్లాలో వక్ఫ్ భూములు ఆక్రమణకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వక్ఫ్‌బోర్డు అధికారులను సమన్వయం చేసుకుంటూ ఆయా భూములను ప్రణాళిక ప్రకారం సర్వే చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

మాణిక్యరావుకు మేయర్ అభినందన

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన పిల్లి మాణిక్యరావుకు సోమవారం మేయర్ కోవెలమూడి రవీంద్ర అభినందలు తెలిపారు. సోమవారం మేయర్ ఛాంబర్‌కు వచ్చిన మాణిక్యరావును శాలువాతో మేయర్ సత్కరించారు. మేయర్ మాట్లాడుతూ జిల్లాలో నాయకులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేస్తాం

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. తెదేపా జిలాల అధ్యక్షుడిగా నియమితులైన పిల్లి మాణిక్యరావును సోమవారం ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలుపుతూ వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొడతామన్నారు.

విద్యార్థుల మేధస్సును పెంచే గణితం

పట్నంబజారు, న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం నగరంలోని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ గణిత ప్రాజెక్టులు, ప్రదర్శనలు ఏర్పాటుచేసి విద్యార్థులకు గణిత శాస్త్రం ఆవశ్యకతపై ఉపాధ్యాయులు, నిపుణులు వివరించారు. పాతగుంటూరులోని తేజ హైస్కూల్‌లో విద్యార్థులు మ్యాథ్స్ ప్రాజెక్ట్స్, నమూనాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనను ప్రారంభించిన హైస్కూల్ డైరెక్టర్ తేజ సురేష్ మాట్లాడుతూ ఈ తరహా ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జైన్ హైస్కూల్‌లో..

సంగడిగుంటలోని జైన్ హైస్కూల్‌లో విద్యార్థులు అంకెల అద్భుత లోకం పేరుతో గణిత ప్రాజెక్టులు, నమూనాలు, ఆలోచనా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రదర్శనను ప్రారంభించిన హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.డి. మున్నా మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనల్ని మెరుగుపరుచుకుంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, గణిత నిపుణులుగా ఎదగాలన్నారు. ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెహ్రూనగర్: రాజీవ్‌గాంధీనగర్‌లోని వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్‌లో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థులు గణితశాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన ఆకట్టుకుంది. డైరెక్టర్ బత్తిన మల్లికార్జునరావు విద్యార్థులను అభినందించారు.

పట్నంబజారు, న్యూస్‌టుడే: కన్నా విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధినేత డాక్టర్ కన్నా మాస్టర్ శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివిధ రకాల గణిత అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తనూజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తేజ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్‌కు నివాళి..

వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్‌లో..

కన్నా విద్యాసంస్థలో..

ఆళ్వారుల చరిత్ర తెలిపే గోపికల వర్ణన

గుంటూరు సాంస్కృతికం: తిరుప్పావైలోని ఆరు నుంచి పదహారో పాశురం వరకు ఆండాళ్‌మాత గోపికలను నిద్ర లేపటమనే ఇతివృత్తం ఉందని, దాన్ని అనుసరించే ఆళ్వారుల చరిత్రను పెద్దలు వివరిస్తుంటారని డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి అన్నారు. బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్నాయి.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార నివేదికలతో రండి

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు ఆయా విభాగాల అధికారులంతా గత వారాల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై నివేదికలతో హాజరుకావాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం జరిగింది. మొత్తం 24 ఫిర్యాదులు రాగా వాటిని విభాగాల అధికారులకు పంపి నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక 11, ఇంజినీరింగ్ 7, రెవెన్యూ 2, ప్రజారోగ్య 3, ఉపాసెల్ 1, అకౌంట్స్ 1 చొప్పున ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ విభాగాల అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజాఫిర్యాదుల పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఇందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీ ఓబులేసు, డీసీ శ్రీనివాస్, సీపీ రాంబాబు, ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

ప్రతి రోజు మధ్యాహ్నం డ్రెయిన్‌ల శుభ్రత

నిత్యం మధ్యాహ్నం వేళ డ్రెయిన్‌ల శుభ్రత చేపట్టాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆయన రైలుపేట, సాంబశివపేట ప్రాంతాల్లో పర్యటించి రహదారి ఆక్రమణలు, పారిశుద్ధ్య పనులు పరిశీలించి అధికారులకు ఆదేశాలిచ్చారు. జీజీహెచ్, రైల్వే స్టేషన్‌ల వంటి రద్దీ ప్రాంతాల్లో డ్రెయిన్‌లు, రహదార్లను ఆక్రమించుకుని వ్యాపారాలు చేసేవారిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. మంగళవారం నుంచి పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకాధికారుల నివేదిక మేరకు కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆయన వెంట డీఈఈ హనీఫ్, ఏసీపీ జకీరా, బయాలజిస్ట్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ, శాంతికి చిరునామా.. క్రీస్తుతత్వం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రేమ, శాంతి, త్యాగం, మానవత్వానికి చిరునామా.. క్రీస్తుతత్వం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెదేపా రాష్ట్ర నేత దాసరి రాజామాస్టారు తదితరులు హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు.

సెమీ క్రిస్మస్ కేకు కోస్తున్న నసీర్, మాణిక్యరావు, ప్రభాకర్, వెంకటేశ్వరరావు

మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పు, సవరణ బిల్లుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపి పార్లమెంట్ సాక్షిగా గాంధీని అవమానించిందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు విమర్శించారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం జిన్నా టవర్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధిహామీ పథకం యధాతథంగా కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్‌కుమార్, కృష్ణ, సాంబశివరావు, అరుణ, శ్రీనివాసరావు, ముత్యాలరావు, ఖాసిం, నికల్సన్, వలి, అంజిబాబు, చైతన్య, రంగారావు పాల్గొన్నారు.

పీకలవాగు సమస్యను పరిష్కరించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దశాబ్దాల తరబడి గుంటూరు ప్రజలు ఎదుర్కొంటున్న పీకలవాగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును సోమవారం ఆమె సచివాలయంలో కలిసి పలు సమస్యల్ని విన్నవించారు. ఆమె మాట్లాడుతూ 'పీకలవాగు వల్ల వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారు. రెండు వైపులా రక్షణగా కాంక్రీట్ గోడలు నిర్మించాలి. వర్షాకాలంలో పీకలవాగు ప్రవాహం సజావుగా సాగకపోవడంతో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.

**STATE OF NORTH CAROLINA
COUNTY OF CABARRUS
IN THE GENERAL COURT OF JUSTICE DISTRICT COURT DIVISION
FILE NO. 25CV008040-120**

ASHA KAKARLA, PLAINTIFF,
V.
VENKAT ABISETTI
DEFENDANT

TO: VENKAT ABISETTI,
the above-named Defendant:

NOTICE OF SERVICE BY PUBLICATION

Take notice that a pleading seeking relief against you has been filed in the enti-tled action. The nature of the relief being sought is as follows: DIVORCE. You are required to make defense to such pleading no later than thirty (30) days from the first date of publication of this Notice, and upon your failure to do so, the party seeking relief against you will apply to the Court for the relief sought.

This the 13th day of December 2025,

ASHA KAKARLA
Plantiff, NC, USA.
Phone no.001-9808758262

12/23/2025; 12/30/2025; 01/06/2026

గుంటూరు పశ్చిమ

పీకలవాగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే మాధవి వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దశాబ్దాల తరబడి గుంటూరు ప్రజలు ఎదుర్కొంటున్న పీకలవాగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును సోమవారం ఆమె సచివాలయంలో కలిసి పలు సమస్యల్ని విన్నవించారు. ఆమె మాట్లాడుతూ 'పీకలవాగు వల్ల వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారు. రెండు వైపులా రక్షణగా కాంక్రీట్ గోడలు నిర్మించాలి. వర్షాకాలంలో పీకలవాగు ప్రవాహం సజావుగా సాగకపోవడంతో కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. రాబోయే వేసవిలో ఈ పనులు చేపట్టేందుకు అనుకూలంగా ఉంటుంది. ఇప్పటి నుంచి ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసేలా అధికారులను ఆదేశించాలి. విజయవాడకు బుడమేరు వల్ల ఎంతటి సమస్య ఉందో గుంటూరుకు పీకలవాగు కూడా అంతే కీలకమని'.. అని వివరించారు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ మంచినీటి ఎద్దడి ఉందని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మతులకు గురైన పైపులైన్లను పూర్తిగా రీడిజైన్ చేసి ఆధునిక నీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని, ఈ అంశంపై మంత్రి నారాయణకు నివేదిక అందజేశామని వివరించారు. దీనికి సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారని ఎమ్మెల్యే మాధవి తెలియజేశారు.

డంపింగ్ యార్డుల్లా ఖాళీ స్థలాలు

స్థలంలో పడేసిన వృక్షాల దుంగలు, కొమ్మలు

ఇళ్ల మధ్య అపరిశుభ్ర ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా ప్రజారోగ్య విభాగం అధికారులకు ఏమాత్రం పట్టడం లేదు. ప్రైవేటు స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారు. సీతయ్యడొంకలోని దేవదాయ శాఖకు చెందిన స్థలాన్ని జీఎంసీ సిబ్బందే డంపింగ్ యార్డుగా మార్చేశారు. వర్షాలు పడినప్పుడు నగరంలో వివిధ ప్రాంతాల్లో కూలిన వృక్షాలు, చెట్ల మొదళ్లు, కొమ్మలు తెచ్చి ఇక్కడ ఖాళీ స్థలంలో పడేశారు. దీంతో ఆ స్థలం పాములు, విషపురుగులకు ఆవాసంగా మారి చుట్టుపక్కల నివాసాల్లోకి వస్తున్నాయి. వెంటనే స్థలం శుభ్రం చేయించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ**

చెరువు వద్ద వ్యర్థాల తొలగింపు

చెరువు వద్ద వ్యర్థాల డంప్ తొలగించి చదును చేస్తున్నారిలా..

స్థానిక 39వ డివిజన్‌లోని ఎస్‌వీఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్ నేతాజీనగర్ చెరువు చుట్టూ పెద్ద ఎత్తున వ్యర్థాలు డంప్ చేస్తున్నారని పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు రావడంతో అధికారులు స్పందించారు. చెరువు చుట్టూ చెత్త వేయకుండా చర్యలు తీసుకుని వ్యర్థాలు తొలగించారు. ఉద్యోగనగర్ పార్కుకు వెళ్లే రహదారిలో వ్యర్థాలను తొలగించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. పార్కు నుంచి చెరువు వరకు సుమారు 250 మీటర్ల మేర రహదారి నిర్మించేలా టెండర్లు పూర్తయ్యాయి. పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మరోవైపు తారకరామనగర్ నుంచి చెరువు వరకు రహదారి పూర్తి కావాల్సి ఉంది. చెరువు చుట్టూ స్వచ్ఛతకు చర్యలు తీసుకుని ఇక్కడ వాకింగ్‌ట్రాక్ నిర్మాణం, పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటే స్థానికంగా ఉండేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. **- నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే:**

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 47, వంగ 24, బెండ 34, పచ్చిమిర్చి 42, కాకర 53, బీర 46, క్యాలిఫ్లవర్ 28, క్యాబేజి 24, క్యారెట్ 29, దొండ 39, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుళ్లు 48, దోస 36, సొర 23, పొట్ల 36, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 49, చామదుంప 24, బీట్‌రూట్ 26, కీరదోసకాయ 35, బీన్స్ 79, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 120. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఆళ్వారుల చరిత్ర తెలిపే గోపికల వర్ణన

గుంటూరు సాంస్కృతికం: తిరుప్పావైలోని ఆరు నుంచి పదహారో పాశురం వరకు ఆండాళ్ మాత గోపికలను నిద్ర లేపటమనే ఇతివృత్తం ఉందని, దాన్ని అనుసరించే ఆళ్వారుల చరిత్రను పెద్దలు వివరిస్తుంటారని డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి అన్నారు. బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్నాయి. తిరుప్పావై 7వ పాశురాన్ని సోమవారం రాత్రి ఆమె వివరించారు.

ఆవిష్కరణలు అదుర్స్

సైన్సు ప్రాజెక్టుల రూపకల్పనలో టీజేపీఎస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: యువత వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తూ.. సృజనాత్మకత చాటి చెబుతున్నారు. సమాజానికి ఉపయోగపడే నవ్య ఆవిష్కరణలకు ప్రాణం పోస్తున్నారు. నగరంలోని టీజేపీఎస్ కళాశాలలో 'సైస్పెక్ట్రమ్' సైన్స్ ఎక్స్‌పోలో పలువురు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. వీటిని పరిశీలించిన డీఈవో కె.సలీంబాషా, కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి.. సరికొత్త ఆవిష్కరణలతో వచ్చిన విద్యార్థులను అభినందించారు. ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకున్న నమూనాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

ప్రాజెక్టు: డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రో అలర్ట్.. **రూపకర్తలు:** కె.సుకుమార్, వి.మహాలక్ష్మి (బీఎస్సీ ఫిజిక్స్) **ప్రయోజనం:** ఈ పరికరం రైల్వేలైన్‌లో ప్రతి 100 కి.మీలకు, ప్రతి రైలులో ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చు. రైల్వే ట్రాక్‌లో సమస్య వచ్చినా.. పట్టాలపై ఎవరున్నా.. వెంటనే బజర్ మోగుతుంది. భూకంపాలు వచ్చినా, నదులు, సరస్సుల్లో నీటిమట్టం పెరిగినా ప్రజలను అప్రమత్తం చేస్తుంది. ప్రతి గ్రామంలో ఈ బజర్ సిస్టమ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం జరగకుండా చూసుకోవచ్చు.

ప్రాజెక్టు: రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్, **రూపకర్తలు:** బి.కీర్తన, డి.శ్రీలక్ష్మీప్రియ, **ప్రయోజనం:** రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ ఇంటి పైకప్పుపై వర్షపు నీరు సేకరించి ట్యాంకులో నిల్వ చేస్తుంది. ఆ నీటిని కృత్రిమ రీఛార్జ్ సిస్టమ్‌కు మళ్లిస్తారు. ఈ పద్ధతి తక్కువ ఖర్చుతో కూడుకుంది. దీనిని అమలు చేస్తే.. ఆ ప్రాంతంలో భూగర్భ జలాల స్థాయి పెరుగుతుంది.

ప్రాజెక్టు: ఉమెన్ సేఫ్టీ సెక్యూరిటీ సిస్టమ్, **రూపకర్తలు:** మోహనలక్ష్మి, సాయికుమార్, రాజారామ్ సింగ్, **ప్రయోజనం:** మహిళల రక్షణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన భద్రతా వ్యవస్థలో ఇదొకటి. జీపీఎస్ ట్రాకర్లు మాదిరిగా లాకెట్లు, బ్రేస్‌లెట్లు, వాచీల రూపంలో ఉంటాయి. ఈ బటన్‌ను ఎక్కడైనా అమర్చుకోవచ్చు. ఇది నొక్కితే వారున్న లోకేషన్, మ్యాప్‌తో సహా తెలియజేస్తుంది. జీపీఎస్ విధానంతో పని చేస్తుంది. ఆపద సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం చేరుతుంది.

ప్రాజెక్టు: రెయిన్ డిటెక్టర్ (స్మార్ట్ క్లాత్స్ డ్రైయింగ్ సిస్టమ్), **రూపకర్తలు:** ఎం.వి.ఎస్.సుభాషిణి, కె.నాగలక్ష్మి, ఎస్.రాజలక్ష్మి, **ప్రయోజనం:** రెయిన్ సెన్సార్, డీసీ మోటారు ఉపయోగించి లాండ్రీని వర్షం నుంచి రక్షించడానికి రూపొందించిన ఆటోమేటెడ్ సిస్టమ్. నీటిని సెన్సార్ గుర్తించినప్పుడు మోటారు సాయంతో క్లాత్ లైన్ స్టిక్‌ను రక్షిత పైకప్పు కిందకి లాగుతుంది. సెన్సార్‌పై నీటి తేమ ఆరిపోగానే క్లాత్ లైన్ స్టిక్ యథాస్థానానికి పంపుతుంది.

వక్ఫ్‌బోర్డు భూములన్నింటినీ సర్వే చేయాలి

కలెక్టరేట్(గుంటూరు): జిల్లాలోని వక్ఫ్‌బోర్డుకు చెందిన భూములు అన్నింటినీ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో సోమవారం జిల్లా స్థాయి అంతర శాఖల కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు జిల్లా వక్ఫ్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి, మండల వక్ఫ్ అధికారిగా సంబంధిత తహసీల్దార్ వ్యవహరిస్తారన్నారు. జిల్లాలో వక్ఫ్ భూములు ఆక్రమణకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వక్ఫ్‌బోర్డు అధికారులను సమన్వయం చేసుకుంటూ ఆయా భూములను ప్రణాళిక ప్రకారం సర్వే చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, డీపీవో నాగసాయికుమార్, అధికారులు పాల్గొన్నారు.

సిమ్స్ ప్రాంగణంలో రోషన్ సందడి

మాట్లాడుతున్న ఛాంపియన్ సినిమా హీరో రోషన్

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: హీరో శ్రీకాంత్ తనయుడు ఛాంపియన్ సినిమా హీరో రోషన్ సోమవారం స్థానిక మంగళదాస్ నగర్‌లోని సిమ్స్ విద్యాసంస్థల ప్రాంగణంలో సందడి చేశారు. ఆయన చిత్ర యూనిట్‌తో కలిసి గుంటూరు వచ్చారు. రోషన్ మాట్లాడుతూ నాన్న స్నేహితుడు బి.భరత్‌రెడ్డి నివాసానికి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. మేమంతా ఫ్యామిలీ ఫ్రెండ్స్ అని సిమ్స్ సంస్థ కరస్పాండెంట్ శివశంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఛాంపియన్ చిత్రం సందేశాత్మకమైన మంచి చిత్రమన్నారు. రోషన్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు వచ్చారు. పలు పాటలతో సిమ్స్ ప్రాంగణం హోరెత్తించారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడు మాణిక్యరావుకు మేయర్ అభినందన

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పిల్లి మాణిక్యరావును సోమవారం మేయర్ కోవెలమూడి రవీంద్ర అభినందించి తెలిపారు. సోమవారం మేయర్ ఛాంబర్‌కు వచ్చిన మాణిక్యరావును శాలువాతో మేయర్ సత్కరించారు. మేయర్ మాట్లాడుతూ జిల్లాలో నాయకులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525

స్పందనకు వందనం

చెత్త, వ్యర్థాల తొలగింపు: నల్లచెరువు ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు తొలగించారు.

కాలువల్లో పూడికతీత: నగరంపాలెం జెండా చెట్టు వీధిలోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

సాయినాథ సన్నిధానానికి సేవా వాహనం

వాహనాన్ని అందజేస్తున్న చుక్కపల్లి రమేశ్, సునీత దంపతులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యానగర్ మూడో లైనులోని శ్రీసాయినాథ సన్నిధానానికి చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా వాహనాన్ని సోమవారం బహూకరించింది. చుక్కపల్లి రమేశ్, సునీత దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి వాహనాన్ని ఆలయ గౌరవాధ్యక్షుడు యడ్లపాటి అశోక్‌కుమార్, అధ్యక్షుడు వడ్డమూడి శివరామకృష్ణయ్యలకు అప్పగించారు. కార్యక్రమంలో రాయపాటి కోటి సుధాకర్, వడలాయపాటి బలరామకృష్ణయ్య, మైనేని రాంప్రసాద్, మొవ్వ సంజీవరావు, ఉప్పల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

సెల్‌టవర్ నిర్మించొద్దంటూ కలెక్టరేట్‌కు వచ్చిన కొత్తూరు గ్రామస్థులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం ఒక్కరోజే 320 అర్జీలు నమోదయ్యాయి. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ప్రజల నుంచి వినతులు స్వీకరించి అధికారులతో సమీక్షించారు. అర్జీలన్నీ నిశితంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇళ్లు మంజూరు చేయాలంటూ వినతి: దివ్యాంగులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగుల వద్దకు కలెక్టర్ వెళ్లి వినతిపత్రం స్వీకరించారు. దివ్యాంగుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో సామాజిక వేత్త ఉపాధ్యాయుడు గాలిముట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విచారణ పక్కాగా నిర్వహించాలి: షేక్ నసీబ్ మియా, షేక్ ముజీబ్ తదితరులు, లాం గ్రామం: గ్రామ పంచాయతీలో అవకతవకలపై గతంలో పీజీఆర్ఎస్‌లో వినతిప్రతం అందిస్తే.. డివిజన్ పంచాయతీ అధికారి విచారణకు వచ్చారు. అయితే సర్పంచి చెప్పిన మేరకు వివరాలు రాసుకుని వెళ్లిపోయారు. విచారణ సమయంలో సర్పంచి కుటుంబానికి సంబంధించిన వారే ఉండి విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. అందుకే మళ్లీ విచారణ చేపట్టాలి.

సెల్‌టవర్ నిర్మించొద్దు: మోహన్‌రెడ్డి, గ్రామస్థులు: చౌడవరం పరిధిలోని కొత్తూరులో సెల్‌టవర్ నిర్మించొద్దని గ్రామస్థుల సంతకాలతో వినతిపత్రం అందించారు. ఆ ప్రాంతంలో ఇప్పటికే రెండు సెల్‌టవర్లు ఉన్నాయని, ఇప్పుడు మూడోది నిర్మిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, సెల్‌టవర్ నిర్మించకుండా చూడాలని అధికారులను కోరారు.

పల్లూరుకు రాత్రివేళ బస్సు నడపండి: పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి పల్లూరు వరకు రాత్రి 9 గంటలకు, ఉదయం 5 గంటలకు ఆర్టీసీ బస్సు నడపాలని చినలింగాయపాలెం గ్రామానికి చెందిన ఆర్.అశోక్‌కుమార్ వినతి పత్రం అందించారు. గతంలో ఈ మార్గంలో బస్సులు నడిపేవారని, ప్రస్తుతం నడపడం లేదని, అధికారులు స్పందించి బస్సును నడపాలని కోరారు.

ప్రేమ, శాంతికి చిరునామా.. క్రీస్తుతత్వం

సెమీ క్రిస్మస్ కేకు కోస్తున్న నసీర్, మాణిక్యరావు, ప్రభాకర్, వెంకటేశ్వరరావు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రేమ, శాంతి, త్యాగం, మానవత్వానికి చిరునామా.. క్రీస్తు తత్వం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఏపీఎండీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెదేపా రాష్ట్ర నేత దాసరి రాజామాస్టారు తదితరులు హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు.

గోరంట్ల, న్యూస్‌టుడే: గుంటూరు రూరల్ మండలం అంకిరెడ్డిపాలెం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా క్రీస్తు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కోశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి రామచంద్రరావు, ఉపాధ్యాయులు చంద్రమౌళి, శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు పఠాన్ సంజీవరెడ్డి, గంగాధరరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో కేకు కోస్తూ...

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల నగరాలలోని ఆక్స్‌ఫర్డ్ సీబీఎస్ఈ స్కూల్‌లో చిన్నారుల సాంస్కృతిక సంబరం నిర్వహించారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలన్నారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, మామిడాల హేమజ, పొన్నెకోటి జగదీష్, ప్రాంతీయ ఇన్‌ఛార్జి అమీనా, ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రింగ్ రోడ్డులోని మాజేటి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శనలో దేశంలో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు, హస్తకళల ఉత్పత్తులు అందుబాటులో ఉంచామని నిర్వాహకులు చిలుకోటి లక్ష్మణ్ తెలిపారు. భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన హస్తకళలు, చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కోరారు. జనవరి 16 వరకు ఈ పదర్శన కొనసాగుతుందన్నారు.

సొసైటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సహకార బ్యాంకు కార్యాలయం ఎదుట సిబ్బంది ధర్నా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బ్రాడీపేటలోని సహకార బ్యాంకు కార్యాలయం ఎదుట సిబ్బంది సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల్లో పలు అంశాలను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని కోరారు. తద్వారా ప్రభుత్వ ఖజానాపై ఏవిధమైన భారం పడదన్నారు. ఐదేళ్లకోసారి చేయాల్సిన వేతన సవరణను 2019 నుంచి చేపట్టలేదన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలన్నారు. ధర్నాలో ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

అప్పులపాలై ఆత్మహత్య

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అప్పులపాలైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఫిరంగిపురానికి చెందిన దర్శి ఉమా గోపీకృష్ణ (32)కు ఏడేళ్ల క్రితం చెంఘిజ్‌ఖాన్ పేటకు చెందిన సంధ్యతో వివాహమైంది. ఇద్దరు కుమారులు ఉన్నారు. బియ్యం దుకాణంలో పని చేస్తున్నాడు. కుటుంబ పోషణకు రూ.10 లక్షల వరకు అప్పు చేయాల్సి వచ్చింది. సోమవారం పొట్టి శ్రీరాములునగర్‌లోని ఇంట్లో స్కిప్పింగ్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిద్రమాత్రలు మింగి వృద్ధుడు..

పట్టాభిపురం: నిద్ర మాత్రలు మింగిన వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. శారదాకాలనీ 23వ లైనుకు చెందిన మరియదాసు (62) పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం పక్షవాతం వచ్చినా మద్యం తాగుతుండడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో ఈనెల 18న ఆయన నిద్ర మాత్రలు మింగారు. ఆయన్ను ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అణగారిన వర్గాలకు డీబీఆర్‌సీ బాసట అభినందనీయం

ఎక్స్‌పో తిలకిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

నగరంపాలెం, న్యూస్‌టుడే: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ).. అణగారిన వర్గాల జీవన స్థితిగతులు, సంక్షేమం, అభివృద్ధికి 2025లో చేసిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలపై సోమవారం ఎక్స్‌పో నిర్వహించారు. గోరంట్లలోని 'ది' స్క్వేయర్ కన్వెన్షన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డీబీఆర్‌సీ ఎక్స్‌పో-2025ను ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించి మాట్లాడారు. దళితుల జీవితాల్లో మార్పు కోసం డీబీఆర్‌సీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఎన్‌జీవో అవార్డు సాధించిన సంస్థ మరిన్ని పురస్కారాలు సాధించాలన్నారు. డీబీఆర్‌సీ సంస్థ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది జిల్లాల్లో రెండు లక్షల కుటుంబాలతో పని చేస్తున్నామన్నారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త గంగాదేవి, సంస్థ డీడీ చుక్కా శామ్యూల్‌అనిల్‌కుమార్, నాగలక్ష్మి, జామి రమాదేవి, మల్లెల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

వైట్‌కాలర్ జూదాల గుట్టురట్టు

నూజివీడు, న్యూస్‌టుడే: మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న వైట్‌కాలర్ జూదాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న భారీ జూదాలపై పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ జూద క్రీడను పోలీసులు భగ్నం చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దాదాపు 24 గంటల పాటు విచారణ నిర్వహించి పోలీసులు వివరాలు సేకరించారు.

కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ.. కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ..నిర్వాహకులు తప్పుడు ప్రచారం నిర్వహించి ప్రముఖులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున జూదాలకు తెరలేపారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలు, చెన్నై, హైదరాబాద్‌ల వంటి మెట్రో నగరాల నుంచి సైతం బడాబాబులు విమానాల్లో వచ్చి జూదాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు తేల్చారు. జూదాల నిర్వహణ కోసం నాలుగు బ్యాంకుల శాఖలు ఏర్పాటు చేశారు.

281 మంది అరెస్టు: నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ..ఈ దాడుల్లో 281 జూదరులను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద కేసు నమోదు చేశామన్నారు.

గణితంతో తార్కిక ఆలోచన

నగరంపాలెం, ఏటీ అగ్రహారం, ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పలు పాఠశాలల్లో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా గణిత పోటీలు నిర్వహించి, ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ లాజిక్స్ నేర్చుకుంటే లెక్కలు సులువుగా చేయవచ్చని, గణితం వల్ల తార్కిక ఆలోచన, విశ్లేషణ శక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు అలవడతాయన్నారు. నగరంపాలెంలోని ప్రజ్ఞ, జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ, నగరాలులోని శారద, జడ్పీ ప్రాంగణంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్ పాఠశాలలు, ఏటీ అగ్రహారంలోని శ్రీవిజేత, జీకేఆర్, ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్స్, ప్రాడిజి విద్యాలయలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు.

నమూనాలు వివరిస్తున్న కేఎల్‌పీ విద్యార్థులు

ప్రజ్ఞా పాఠశాలలో ప్రసంగిస్తున్న రిసోర్స్ పర్సన్ చందు

శ్రీసత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో..



నమూనాలను పరిశీలిస్తున్న సాంబశివరావు

రామానుజన్ అంకె 1729 ఆకారంలో ప్రాడిజి విద్యార్థులు

STATE OF NORTH CAROLINA
COUNTY OF CABARRUS
IN THE GENERAL COURT OF JUSTICE DISTRICT COURT DIVISION
FILE NO. 25CV008040-120

ASHA KAKARLA, PLAINTIFF,
V.
VENKAT ABISETTI
DEFENDANT

TO: VENKAT ABISETTI,
the above-named Defendant:

NOTICE OF SERVICE BY PUBLICATION

Take notice that a pleading seeking relief against you has been filed in the enti-tled action. The nature of the relief being sought is as follows: DIVORCE.
You are required to make defense to such pleading no later than thirty (30) days from the first date of publication of this Notice, and upon your failure to do so, the party seeking relief against you will apply to the Court for the relief sought.
This the 13th day of December 2025,

ASHA KAKARLA
Plantiff, NC, USA.
Phone no.001-9808758262
12/23/2025; 12/30/2025; 01/06/2026

ప్రతిభకు ప్రోత్సాహం.. యువతకు ఉత్సాహం..

ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందల్, వేదికపై ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ప్రతినిధి శౌరిరాజు, చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ 'యువతలో ధైర్యం, ఉత్సాహం ఎక్కువగా ఉంటాయి. వాటిని సరైన పద్ధతిలో ఉపయోగిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. గతంలో 'ఈనాడు' నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కొందరు యువత మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. క్రీడలపై దృష్టి సారించడం ద్వారా శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటారు. ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనేవారు మత్తు జోలికి వెళ్లరు'.. అని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎస్పీ వారితో ఒక ఓవర్ ఆడి ఉత్సాహం నింపారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి శౌరిరాజు మాట్లాడుతూ క్రీడాకారులకు ఆహ్లాదకర వాతావరణంలో పోటీలు నిర్వహించేందుకు చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు ఎంతో సహాయ, సహకారాలు అందిస్తున్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు 'ఈనాడు' రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తోందని, వీటిని విజయవంతం చేయాలన్నారు. చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ 'ఈనాడు' కేవలం వార్తలకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లోనూ ముందంజలో ఉంటోందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు ఏటా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

Aster Ramesh HOSPITALS

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: Chalapathi Institute of Technology, AUTONOMOUS, MOTHADAKA CAMPUS
District Sponsor: Chalapathi Institute of Technology, AUTONOMOUS, MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV
Organised by ఈనాడు

నేడు జరిగే మ్యాచ్‌లు.. **వేదిక: చలపతి ఇంజినీరింగ్ కళాశాల, మోతడక**

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు చలపతి ఇంజినీరింగ్ కళాశాల (లాం)- హిందూ డిగ్రీ కళాశాల. ★ ఉదయం 11 గంటలకు చలపతి ఫార్మసీ కళాశాల (మోతడక)- సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల. ★ మధ్యాహ్నం 2 గంటలకు చలపతి ఇంజినీరింగ్ కళాశాల (మోతడక)- చైతన్య భారతి డిగ్రీ కళాశాల (చీరాల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 గంటలకు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(నారాకోడూరు)- ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల. ★ ఉదయం 11 గంటలకు వీవీఐటీ విశ్వవిద్యాలయం(నంబూరు)-కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల. ★ మధ్యాహ్నం 2 గంటలకు కొత్త హనుమయ్య, లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల (పిడుగురాళ్ల)- చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

గుంటూరు క్రీడలు, తాడికొండ: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల హిల్‌వ్యూ మైదానంలో వివిధ కళాశాలల జట్ల మధ్య పోటీలు నువ్వా.. నేనా అన్న రీతిలో జరిగాయి.

యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జయకేతనం

విజయం సాధించిన యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

మొదటి మ్యాచ్ యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల(డోకిపర్రు)- చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక) జట్ల మధ్య జరిగింది. చలపతి ఇంజినీరింగ్ కళాశాల టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దేవ 21 పరుగులు చేశాడు. అనంతరం చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 71 పరుగులే చేయడంతో యూనివర్సల్ ఇంజినీరింగ్ జట్టు విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

దేవ

ఉత్కంఠ పోరులో ఈశ్వర్ డిగ్రీ కళాశాల గెలుపు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

సర్దార్

పోటీలో విజయం సాధించిన ఈశ్వర్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల(పలకలూరు)-ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన విజ్ఞాన్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని ఎనిమిది వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. అనంతరం ఈశ్వర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 76 పరుగులు చేసింది. ఈ జట్టులో సర్దార్ 16 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

కేఎల్ యూనివర్సిటీ గెలుపుబావుటా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

భాను తేజ

జయకేతనం ఎగురవేసిన కేఎల్ యూనివర్సిటీ జట్టు

మూడో మ్యాచ్ కేఎల్ యూనివర్సిటీ(వడ్డేశ్వరం), ఎస్ఎస్ఎన్ ఇంజినీరింగ్ కళాశాల(నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కేఎల్ యూనివర్సిటీ మొదట బ్యాటింగ్ చేసి ఏడు వికెట్లు కోల్పోయి 94 పరుగులు చేసింది. బరిలోకి దిగిన ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల జట్టు 82 పరుగులే చేసింది. భానుతేజ రెండు వికెట్లు తీయడంతో 12 పరుగులతో కేఎల్‌యూ విజయం సాధించింది.

ఎన్ఆర్ఐటీ కళాశాల అఖండ విజయం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

బాలాజీ

విజయం సాధించిన ఎన్ఆర్ఐటీ కళాశాల బృందం

నాలుగో మ్యాచ్ కృష్ణవేణి డిగ్రీ కళాశాల (నరసరావుపేట)-ఎన్ఆర్ఐటీ కళాశాల (విశదల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐటీ కళాశాల నాలుగు వికెట్లు కోల్పోయి 104 పరుగులు చేసింది. బాలాజీ 57 పరుగులు చేశాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల 8 వికెట్లు కోల్పోయి 65 పరుగులకే పరిమితమైంది.

భవిష్యత్తులో వైకపాకు ఆ 11 సీట్లు కూడా రావు

భూ సమీకరణకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు: మంత్రి నారాయణ

నూతన రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాబోయే రోజుల్లో వైకాపాకు 11 సీట్లు కూడా రావని మంత్రి నారాయణ పేర్కొన్నారు. రాజధాని గ్రామం వడ్డమానులో కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ నెల 10న భూ సమీకరణకు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో తమ గ్రామానికి రోడ్డు నిర్మించాలని స్థానికులు మంత్రిని కోరారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే బీటీ రోడ్డు నిర్మించడంతో గ్రామస్థులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజధాని విస్తరణలో భాగంగా పలు ప్రాజెక్టుల కోసం సీఆర్డీఏ ఆధ్వర్యంలో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రస్తుతం రెండవ దశలో రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం భూ సమీకరణ చేపట్టామని తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్నారని చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.900 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లకు సిద్ధం చేస్తున్నామన్నారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి జూన్ నెలాఖరుకు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

లెక్కల 'రంగ వల్లులు'

లెక్కల సూత్రాలతో విద్యార్థులు తీర్చిదిద్దిన ముగ్గులు

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం తెనాలి మండలం కొలకలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణిత అంశాలతో కూడిన రంగ వల్లులను చూడ ముచ్చటగా తీర్చిదిద్దారు. లెక్కల సూత్రాలను వాటి ద్వారా తెలియజేశారు. వాటిని పరిశీలించిన ఉపాధ్యాయులు నమూనా రంగవల్లులు తీర్చిదిద్దిన విద్యార్థుల బృందాలకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు మాచర్ల నాగేశ్వరరావు, గణిత ఉపాధ్యాయులు అడుసుమల్లి పద్మ, మాళావత్ బాలనాగయ్య నాయక్, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించండి

జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కలెక్టర్

రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో సలీంబాషా, విద్యాశాఖ అధికారులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో సమాజానికి అవసరమైన వినూత్న ఆవిష్కరణలు చేయాలని జిల్లా పాలనాధికారి తమీమ్ అన్సారియా అన్నారు. సోమవారం పాతబస్టాండ్ ప్రభుత్వ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మంగళ, బుధవారాల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో వీటిని ప్రదర్శిస్తారు. ప్రదర్శనను తూర్పు ఎమ్మెల్యే నసీర్, జీఎంసీ డిప్యూటీ మేయర్ సజీలా పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విద్యా రంగంలో ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ స్థాయిలో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడంపై సర్వే జరుగుతోందన్నారు. డీఈవో సలీం బాషా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు 11 నమూనాలు ఎంపికయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి తిరుమలేశ్, డీఎస్‌వో గోస్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో నమూనాను తిలకిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, డీఈవో సలీంబాషా

రాష్ట్రస్థాయికి ఎంపికైన నమూనాలు..

సుస్థిర వ్యవసాయం: కె.ప్రేమ్‌రాజు, సీహెచ్.కల్యాణ్ (ఎస్.ఎన్.ప్రభుత్వ పాఠశాల, పాలపర్రు) రూపొందించిన సీడ్ ప్రొటెక్టర్

వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం: సీహెచ్.కీర్తన, పి.తమన్న భవాని (పీఎంశ్రీ మున్సిపల్ హైస్కూల్, మంగళగిరి) రూపొందించిన ఇన్‌డోర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్

గ్రీన్ ఎనర్జీ: పి.సంకీర్తన, ఎం.గణేష్ (సీకే జూనియర్ కళాశాల, ఎయిడెడ్ ఉన్నత పాఠశాల మంగళగిరి) ప్రదర్శించిన స్మార్ట్ మల్టీపర్పస్ స్పిన్నింగ్ వీల్ **ఎమర్జింగ్ టెక్నాలజీస్:** కె.మనోజ్, ఎస్‌డీ.సుభానీ (రేవేంద్రపాడు జడ్పీ హెచ్ఎస్ దుగ్గిరాల) రూపొందించిన ఐవోటీ బేస్డ్ ఫింగర్ ప్రింట్ డోర్ లాక్ సిస్టం

రిక్రియేషనల్ మేథమెటిక్ మోడలింగ్: టి.శాంతి, ఎస్‌కే.రిహానా (ఎస్ఎస్ఎన్‌వో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుంటూరు) రూపొందించిన మాథమెటిక్స్ ఇన్ డైలీలైఫ్

హెల్త్ అండ్ హైజీన్ అంశం: జి.చందుసాయి, ఎస్.విజయ్ (సీకే హైస్కూల్ కొత్తరెడ్డిపాలెం) రూపొందించిన స్మార్ట్ డస్ట్‌బిన్

నీటి వినియోగం, నిర్వహణ: టి.హేమతేజస్విని, ఎస్‌కే దీవెన (పల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, వట్టిచెరుకూరు) రూపొందించిన ఆటోమేటిక్ రైన్ డిటెక్టర్‌అండ్ క్లాత్ రిమూవర్.

★ కె.రోహిత్‌వర్మ (నంబూరు జడ్పీ) రూపొందించిన ఆటోమేటిక్ ఫైర్ సేఫ్టీ సిస్టం ఫర్ బసెస్ ★ సీహెచ్.మోహన్‌క్రిష్ (అనంతవరం జడ్పీ హెచ్ఎస్) రూపొందించిన స్మార్ట్ బెడ్ విత్ బేబీ ప్రొటెక్షన్ ★ జి.శ్రీహరిప్రసాద్ (నారాకోడూరు జడ్పీ హెఎస్, ఉపాధ్యాయుడు) తయారు చేసిన ఎక్స్‌ప్లోర్ ఇనద ఎలక్ట్రిసిటీ అండ్ ఎలక్ట్రిక్ మాగ్నెటిక్ ★ పి.భాస్కరరావు (ఎన్‌సీఆర్ఎన్ఎం హైస్కూల్ ఉపాధ్యాయుడు, తెనాలి) రూపొందించిన మ్యాజిక్ స్క్వేర్

ఆంగ్రూలో నిబంధనల ఉల్లంఘనలపై ఎట్టకేలకు విచారణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా నిధుల వినియోగం, శాస్త్రవేత్తలు, బోధనేతర సిబ్బందికి పదోన్నతుల కల్పనలో వచ్చిన అవినీతి ఆరోపణలపై ఎట్టకేలకు విచారణ చేపట్టారు. వర్సిటీలో అక్రమాలపై ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంలో పని చేస్తున్న ముఖ్య శాస్త్రవేత్త చౌహాన్ శ్యాంరాజ్ నాయక్.. రాష్ట్ర గవర్నర్, వర్సిటీ కులపతికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గవర్నర్ కార్యాలయం విచారణ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్‌ను ఆదేశించడంతో.. ఆ శాఖ రాష్ట్ర సంచాలకుడు దిల్లీరావును విచారణ అధికారిగా నియమించారు. దిల్లీరావు బదిలీపై వెళ్లడం.. ఆ స్థానంలో నియమితులైన మార్క్‌ఫెడ్ ఎండీ మనజిర్ జిలాని సామూన్ బాధ్యతలు స్వీకరించాక బిహార్ ఎన్నికల పరిశీలకుడిగా వెళ్లడంతో విచారణ ఆగిపోయింది. ఇటీవల వర్సిటీ రిజిస్ట్రార్ జి.రామచంద్రరావు స్థానంలో తిరుపతి వ్యవసాయ కళాశాలలో పని చేస్తున్న ఎం.వి.రమణను రిజిస్ట్రార్‌గా నియమించారు. పలువురు డీన్లను కూడా వేరే స్థానాల్లో నియమించారు. దీనిపై కూడా ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. దీంతో విచారణ అధికారి రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకుడు మనజిర్ జిలాని సామూన్ గుంటూరులోని ఆ శాఖ రాష్ట్ర కార్యాలయం అదనపు సంచాలకురాలు వి.వి.విజయలక్ష్మిని విచారణకు పంపారు. దాంతో ఆమె సోమవారం లాంలోని వర్సిటీ పరిపాలన భవన్‌కు వెళ్లారు. ఫిర్యాదుదారు చౌహాన్ శ్యాంరాజ్ నాయక్ తన ఆరోగ్య పరిస్థితి బాగోనందున విచారణకు హాజరు కాలేనని వర్సిటీ రిజిస్ట్రార్ ద్వారా విజయలక్ష్మికి లేఖ పంపారు. ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవిని కలిసి పరిపాలన పరంగా తీసుకున్న నిర్ణయాలు, నిధులు మంజూరు, శాస్త్రవేత్తలు, ఉద్యోగుల పదోన్నతుల నిర్ణయాలకు సంబంధించి వివరాలు అందజేసినట్లు సమాచారం. వర్సిటీ ఉద్యోగులను కూడా విచారించి వివరాలు సేకరించారు.

యువకుడి మృతిపై కేసు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: వైకాపా నేత మోదుగుల వేణుగోపాలరెడ్డి నివాసంలోని ఈత కొలనులో పడి యువకుడు మృతిచెందిన ఘటనకు సంబంధించి మృతుడి తల్లి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నల్లపాడు పోలీసులు సోమవారం తెలిపారు. మోదుగుల నివాసంలోని ఈత కొలను, అక్కడున్న సీసీ కెమెరాల పుటేజీని ఎస్సై రామకృష్ణ పరిశీలించి అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని విచారించారు. జీజీహెచ్‌లో పోస్టుమార్టం అనంతరం యువకుడి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ప్రమాదవశాత్తూ ఈత కొలనులో జారి పడటంతోనే యువకుడు మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

తపాలా చట్టం 2023తో ప్రజలపై పెనుభారం

మాట్లాడుతున్న విద్యాసాగర్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తపాలా చట్టం 2023 పేరుతో ఉన్నతాధికారులు సేవల రేట్లు పెంచి ప్రజలపై పెనుభారం మోపారని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి సహాయ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.విద్యాసాగర్ పేర్కొన్నారు. ఆయన సోమవారం చెంచుపేటలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహించిన ఏఐపీఈయూ గ్రూప్-సి రాష్ట్ర మహాసభల ముగింపు సభలో మాట్లాడారు. రిజిస్టర్ పోస్టు ధర రూ.26 నుంచి రూ.75 చేసి స్పీడు పోస్టు అంటున్నారని విమర్శించారు. ఇలా అధిక ఛార్జీలతో ప్రజలకు తపాలాశాఖను దూరం చేస్తున్నారని మండిపడ్డారు. పెరుగుతున్న సేవల మేరకు తపాలా కార్యాలయాలను పెంచకుండా ఉన్న వాటిని విలీనం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు అపార నమ్మకం కలిగిన ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు పాలు చేసి ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తపాలా శాఖను కాపాడుకుందామని పేర్కొన్నారు. సంఘం తెలంగాణ నాయకులు శ్రావణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు కె.మురళి, శ్రీధర్‌బాబు, రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ డి.ఎల్.కాంతారావు, ప్రధాన కార్యదర్శి ఎ.పోతురాజు, ఎం.హరికృష్ణ ప్రసంగించారు. సభకు సంఘం అధ్యక్షుడు కె.గణపతి అధ్యక్షత వహించారు.

బహుళ పంటల సాగు.. ఆదాయం బాగు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి మండలం కొలకలూరుకు చెందిన అల్లంశెట్టి వెంకట నాగరాజు పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన వ్యవసాయాన్నే నమ్ముకుని చిన్నప్పటి నుంచి అదే రంగంలో ఉన్నారు. సొంతంగా ఉన్న ఎకరం న్నర పొలానికి తోడు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సేద్యం చేస్తున్నారు. రెండున్నర ఎకరాల మాగాణిలో వరి, మొక్కజొన్న, మిగిలిన మూడు ఎకరాల మెట్టలో విభిన్న పంటలు వేస్తున్నారు. అరటి, పసుపు, కూరగాయలు, ఆకుకూరలకు తోడు ఏడాదిగా బంతిపూలు కూడా వేస్తున్నారు. చీడపీడలను తొలి దశలోనే గుర్తించి నివారిస్తున్నారు. చేనుకు ప్రధానంగా పశువుల ఎరువు.. అప్పుడప్పుడు యూరియా, డీఏపీ వినియోగిస్తున్నారు. వరి, మొక్కజొన్న, పసుపు, అరటి పంటలు దీర్ఘకాల ఆదాయ వనరుగా కౌలు చెల్లింపులు, ఇతర ఖర్చులకు ఉపయోగిస్తున్నారు. సుమారు 30 నుంచి 40 రోజుల్లో కోతకు వచ్చే పూలు, ఆకుకూరలు, కూరగాయలతో నిత్యం ఆదాయం పొందుతున్నారు. వాతావరణం అనుకూలిస్తే అన్ని ఖర్చులు పోను ఎకరానికి రూ.50 వేల వరకు మిగులుతుందని రైతు వెంకటనాగరాజు తెలిపారు. బహుళ పంటల విధానం మెరుగ్గా ఉందని వివరించారు. ఇటీవల కార్తిక మాసంలో బంతి పూలకు మంచి ధర వచ్చిందన్నారు. ఈయన సాగు విధానాలు, తీసుకునే శ్రద్ధ, ఒకేచోట పలు రకాల పంటలతో వ్యవసాయ విభాగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ క్రమంలోనే వివిధ ప్రాంతాల నుంచి రైతులతోపాటు విజ్ఞాన్, కేఎల్ విశ్వవిద్యాలయాలు, బాపట్ల వ్యవసాయ కళాశాల నుంచి విద్యార్థులు క్షేత్ర సందర్శనలో ఈయన పొలాలను పరిశీలించి అనుభవాలు నమోదు చేసుకుంటున్నారు.

వెంకట నాగరాజు

రైతు సాగు చేసిన బంతిపూలు, దోస తోటలు

ధాన్యం నిల్వలో జాగ్రత్తలు

మారుతున్న వాతావరణ పరిస్థితులు అనగా అధిక ఉష్ణోగ్రత, వర్షాలు, అల్ప ఉష్ణోగ్రతలు పంటకు నష్టం కలిగిస్తాయి. కీటకాలు, శిలీంద్రాలు, కలుపు మొక్కల కారణంగా కోతకు ముందే 20 నుంచి 30శాతం, కోత అనంతరం నిల్వ చేసుకునే చర్యలతో 10 నుంచి 25 శాతం వరకు నష్టం వాటిల్లుతుందని ఏవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం నిల్వ చేయడంలో మెలకువలను వివరించారు. ❖ కీటకాలు, శిలీంద్రాలు త్వరగా అభివృద్ధి చెందడానికి తేమ ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. నిల్వకు ముందుగానే ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టి, వేడి తగ్గాక మాత్రమే దాచుకోవాలి. శాస్త్రీయంగా నిర్మించిన మంచి గాలి, వెలుతురు కలిగిన ధాన్యాగారాలను ఎంపికచేసుకుని నిల్వ చేసుకోవాలి. నేల ద్వారా చెమ్మ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరబెట్టిన సమయంలో ధాన్యం తేమ శాతం 12 ఉండాలి. అంతకన్నా అధికంగా ఉంటే.. కీటక నాశినులు వాడుకోవాలి. వేపాకు, వేప నూనె, వేప, సీతాఫలం గింజలపొడిలో ఏదో ఒక దానిని ధాన్యంలో కలిపి నిల్వ చేసుకుంటే ఆరు నెలల నుంచి ఏడాది వరకు పురుగు పట్టకుండా కాపాడుకోవచ్చన్నారు. – కొల్లిపర, న్యూస్‌టుడే

నిప్పు.. భూసారానికి ముప్పు

పొన్నూరు, న్యూస్‌టుడే

పంట వ్యర్థాలను ఇలా కాల్చొద్దు

వరికోత తర్వాత రబీ సాగు చేసే ముందు పంట మొదలుకు రైతులు నిప్పుపెట్టడంతో భూమిలో ఎదుగుదలకు తోడ్పడే సూక్ష్మ పోషకాలకు హాని జరుగుతుందని పొన్నూరు వ్యవసాయశాఖ అధికారి రాజవరపు వెంకటేశ్వరరావు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన పలు సూచనలు చేశారు. నిప్పు పెట్టడం వల్ల భూమి భౌతిక పరిస్థితి దెబ్బతింటుంది. మిత్ర పురుగులు కాలిపోతాయి. నేల పైపొరలో ఉన్న సూక్ష్మపోషకాల స్థాయి తగ్గుతుంది. దిగుబడులపై ప్రభావం చూపుతుంది. కార్బన్ మోనాక్సైడ్ విడుదలై వాయు కాలుష్యానికి కారణమవుతుంది. భూసారానికి నష్టం కలుగుతుంది. గడ్డి అలా వదిలేస్తే.. కుళ్లి సేంద్రియ ఎరువుగా మారుతుంది. రబీలో సాగు చేసే పంటకు పొటాషియం, నత్రజని, బాస్వరం తదితర పోషకాలు అందుతాయి. అందుకే పంట వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని ఆయన సూచించారు.

రబీ మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు

నందిగామ గ్రామీణం: రబీలో మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి గింజుపల్లి నాగేశ్వరరావు సూచిస్తున్నారు. ✦ మొక్కజొన్న పంట 30 రోజుల దశలో పేనుబంక ఆశిస్తుంది. ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు డైమిథోయేట్ మందు రెండు మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ✦ నల్లులు ఆశించకుండా పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ ఆశిస్తే నివారణకు డైకోఫాల్ 5.0 మి.లీ.మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ✦ తెల్లదోమ నివారణకు వేపనూనె మిల్లీలీటరు 5 గ్రాముల సబ్బుపొడిలో కలిపి పిచికారీ చేయాలి. ✦ కాండం తొలుచు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. గులాబీ రంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి మూడు కిలోలు ఆకుసుడుల్లో వేయాలి.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

సెనగ పంటను ఎండు తెగులు ఆశించి నష్ట పరుస్తోంది. నివారణ చర్యలు ఏమిటి? -కాలారి శ్రీనివాసరావు, తాడికొండ

సమాధానం: సెనగ పంటలో ఎండు తెగులు అనేది ఫుసరిమ్ అనే బూజు ఆశించడం వల్ల వస్తుంది. దీనివల్ల మొక్కలు ఒడలి పసుపు రంగులోకి మారి పూత, కాయ లేకుండా ఎండిపోతాయి. మొదట పొలంలో అక్కడక్కడ మొక్కలు ఎండిపోయి తరువాత పొలమంతా వ్యాపించి మొక్కలు మొత్తం ఎండిపోతాయి. దీని నివారణకు సస్యరక్షణ చర్యలు పాటించాలి. ✦ ఎండు తెగులు తట్టుకునే ఎన్‌బీఈజీ-776, 778, 452, 857 వంగడాలను సాగు చేసుకోవాలి. ✦ ఒక కిలో సెనగ విత్తనానికి 10 గ్రా. ట్రైకోడెర్మ విరిడీని కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. ✦ 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండి, 2 కిలోల ట్రైకోడెర్మ విరిడి పొడిని కలుపుకోవాలి. దీనిని నీడ కింద కుప్పగా చేసి గోనిపట్టా కప్పి నీటిని రోజు లేదా రెండు రోజులకు ఒకసారి నీటిని చిలకరించాలి. 20 రోజుల తర్వాత కుప్ప మీద బూజు వచ్చిన తర్వాత పొలంలో ఆఖరి దుక్కి ముందు దీనిని చల్లుకుని విత్తుకోవాలి. ప్రతి సంవత్సరం ఈ తెగులు ఆశిస్తున్నట్లయితే జొన్న లేదా మొక్కజొన్న పంటలతో పంట మార్పిడి చేసుకోవాలి.

- డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త
– జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ఆర్టీసీలో అభిప్రాయ సేకరణ

విజయవాడ బస్ స్టేషన్: ఆర్టీసీ మన మిత్ర- వాట్సాప్ పరిపాలన స్టికర్లను పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఆర్టీసీ బస్సుల్లో అధికారులు సోమవారం అతికించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు, ప్రయాణికుల అభిప్రాయం తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్‌తో కూడిన స్టిక్కర్‌లను అతికించినట్లు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆపరేషన్స్ సాయి చరణ్ తేజ తెలిపారు. ప్రయాణికుడు రాకపోకలు సాగించాల్సిన సర్వీసు, రెండు ప్రాంతాల మధ్య బస్సు ఎంత దూరంలో ఉంది లైవ్ ట్రాక్ ద్వారా తెలుసుకోవచ్చని, అందులోనే టికెట్లు కూడా బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందని పేర్కొన్నారు.

ఈనాడు స్పోర్ట్స్ లీగ్.. సంరంభం

కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ పాఠశాల మైదానంలో సోమవారం టాస్ వేసి 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' పోటీలు ప్రారంభించి బ్యాటింగ్ చేస్తున్న కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు. చిత్రంలో కె.కిరణ్ (చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ డీన్), ఆర్.శైలజ (గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్), 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్.కె.కిశోర్‌కుమార్, శశికళ (కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ పాఠశాల కన్వీనర్) తదితరులు.

- విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

బెజవాడలో బ్యాడ్మింటన్ సందడి

విజయవాడ క్రీడలు: దేశంలోని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులతో విజయవాడ కళకళలాడుతోంది. నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 'బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2025' పోటీలు సోమవారం నుంచి ఘనంగా ఆరంభమయ్యాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు.. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు నగరానికి చేరుకున్నారు. పి.వి.సింధు, కిదాంబి శ్రీకాంత్.. సహా అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు చాలా మంది.. ఈ పోటీల్లో తొలి రోజు సందడి చేశారు. 22 నుంచి ఆరంభమైన పోటీలు.. ఈనెల 28 వరకూ కొనసాగనున్నాయి.

పీవీ సింధుకు ఘన స్వాగతం

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

వైద్య, ఆరోగ్యశాఖలో 60 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లాలోని యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 60 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసేందుకు డిసెంబరు 31వ తేదీ 5గంటల వరకు గడువు ఉన్నట్లు చెప్పారు. యూపీహెచ్‌సీల్లో గ్రేడ్-2 ఫార్మసిస్ట్ పోస్టు 1, గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు 2, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 4, లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్ పోస్టులు 10, పీహెచ్‌సీల్లో గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు 12, ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ 16, శానిటరీ అటెండర్ కమ్ వాచ్‌మెన్ పోస్టులు 10 భర్తీ చేస్తామని పేర్కొన్నారు. నోటిఫికేషన్ వివరాలను https://krishna.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచామని, దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని నోటిఫికేషన్‌లో పేర్కొన్న ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు.

సేవల మెరుగుకు.. మూడంచెల ప్రణాళిక

ఈనాడు, అమరావతి

దుర్గగుడిలో భక్తుల సేవల మెరుగుకు ప్రణాళిక చర్యలు ఆరంభమయ్యాయి. సేవల్లో సంతృప్తస్థాయి ఆధారంగా.. ఇటీవల రాష్ట్రంలో ఏడు ప్రధాన ఆలయాలపై ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో దుర్గగుడి చివరి స్థానానికి పరిమితమైంది. దీంతో ఆలయ అధికారులు అంతర్మథనంలో పడ్డారు. ప్రస్తుతం, మూడు నెలలు, ఏడాదిలో ఎలాంటి మార్పులు చేయాలనే లక్ష్యంతో.. పక్కాగా మూడంచెల ప్రణాళిక రూపొందించారు.

తాగునీళ్లు, సౌకర్యాలు..

❖ తాగునీటిని బాటిళ్ల రూపంలో అందించాలి. ✪ ఆలయ పరిసరాల్లో.. 15 తాగునీటి పాయింట్లు ఏర్పాటు. మరుగుదొడ్లు కొత్తవి కట్టాలి. ఘాట్‌రోడ్డుపై ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా.. కింద నుంచి దర్శనాలకు తీసుకెళ్లేందుకు వాహనాల ఏర్పాటు. ✦ తాగునీటి ప్లాంట్లను కొత్తగా నిర్మించాలి. భక్తులు కూర్చునేందుకు.. వందకు పైగా బెంచీలు ఏర్పాటు.

భక్తుల అభిప్రాయ సేకరణ..

ఐవీఆర్ఎస్ ద్వారా భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల సేకరణ మేరకు ప్రభుత్వం ర్యాంకులను విడుదల చేసింది.

అంశం	సంతృప్త శాతం
తాగునీరు, వసతులు	59.9
పారిశుద్ధ్యం నిర్వహణ	62.4
దర్శనాలు	67.9
ప్రసాదం (రుచి, శుచి)	75.7

దర్శనాలపై ప్రత్యేక దృష్టి..

❖ సెక్యూరిటీ సిబ్బందితో క్యూలైన్ల క్రమబద్ధీకరణ. గంటకోసారి క్యూలైన్ల శుభ్రత. తాగునీరు, మజ్జిగ క్యూలైన్లలో అందజేయడం. ✪ క్యూలైన్లు దర్శనాలకు మరింత అనువుగా ఉండేలా మార్పులు. ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల కోసం.. నూతనంగా లిఫ్ట్‌ల ఏర్పాటు. ✦ మహామండపం ఏడో అంతస్తులో భక్తులు వేచి ఉండేందుకు సౌకర్యాల కల్పన.

ప్రసాదాల నాణ్యతపై ..

❖ ఉదయం నుంచి రాత్రి వరకూ ఉచిత ప్రసాదాల పంపిణీ. అన్నప్రసాదం ఎక్కువ మందికి అందించాలి. లడ్డూ, పులిహోర, చక్కెర పొంగలి.. నాణ్యతను చూసేందుకు ప్రత్యేక కమిటీ. అన్నదాన భవనంలో.. బెంచీకి ఇద్దరు పర్యవేక్షకులను నియమించి.. అభిప్రాయ సేకరణ. ✪ ఉదయం వేళ అల్పాహారం ఏర్పాటు. వారాంతాలు, పర్వదినాల్లో క్యూలైన్లలో భక్తులకు ఉచిత లడ్డూ. రాత్రి వేళ కూడా అన్నప్రసాదం ✦ ఏడాదిలో.. నూతన అన్నదానం, ప్రసాదాల తయారీ భవనాలు అందుబాటులోకి తేవాలి.

పారిశుద్ధ్య నిర్వహణపై..

❖ తడి, పొడి చెత్త బుట్టల ఏర్పాటు. పారిశుద్ధ్య కార్మికులను పెంచారు. ✪ సూపర్‌వైజర్లను పెంచి.. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర పర్యవేక్షణ. చెత్త నిర్వహణపై భక్తులకు అవగాహన పెంచడం. ✦ భవన నిర్మాణాలు పూర్తిచేయాలి. నిర్మాణ సామగ్రి తొలగించేయాలి.

అంశాలు.. ❖ ప్రస్తుతం.. ✪ మూడు నెలల్లో.. ✦ ఏడాదిలో..

వెన్నంటే స్ఫూర్తి.. విజయాలే కీర్తి

విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్న అరుణ

ఎవరు ఏ స్థాయిలో ఉన్నా.. వారి ఎదుగుదలలో గురువులది కీలకపాత్ర. అందరూ బోధన చేస్తుంటారు.. కొందరు మాత్రం విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ తమ ప్రత్యేకత చాటుకుంటారు. ఆ కోవకే చెందుతారు సైన్స్ ఉపాధ్యాయిని నాదెళ్ల అరుణ. తాను ఎక్కడ పనిచేసినా ప్రయోగ ప్రదర్శనలో విద్యార్థులకు బహుమతులు అందుకోవాల్సిందే.

తిరువూరు పాఠశాలలో 2002లో ఉద్యోగ జీవితం ప్రారంభించి విద్యార్థులను జిల్లా స్థాయి బహుమతులు అందుకునేలా తీర్చిదిద్దారు. ఆ తరవాత ఉయ్యూరు మండలం కాటూరు జడ్పీహెచ్‌ఎస్‌కు మారినా దానిని కొనసాగించారు. అనంతరం మొవ్వ మండలం కాజ వచ్చారు. 2020లో నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో ఏకంగా జాతీయ స్థాయి బహుమతి అందుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆ తరవాత గూడూరు మండలం మల్లవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తుండగా వరుసగా రెండేళ్లు నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందుకున్నారు. విప్రో సంస్థ జీవ వైవిధ్యంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభ చాటారు. ప్రస్తుతం ఆమె తరకటూరు జడ్పీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహమే ఆమెకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం అందుకునేలా చేసింది.

జాతీయ స్థాయిలో..

మూడుసార్లు జాతీయ స్థాయికి అర్హత సాధించడంతో పాటు ఒకసారి జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి దక్కించుకోవడం విశేషం. అలా బహుమతి కింద వచ్చిన రూ.50వేలను ఆమె పాఠశాలలోని కిచెన్‌షెడ్డు నిర్మాణానికి అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. రెండుసార్లు ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రూ.20వేల నగదు బహుమతి అందుకున్నారు.

★ 'విద్యార్థులు అందుకునే బహుమతులు, తల్లిదండ్రుల అభినందనలు ఎంతో సంతృప్తిని ఇవ్వడంతో పాటు వారు మరిన్ని విజయాలు సాధించేలా చేయాలన్న సంకల్పాన్ని పెంపొందిస్తాయని' ఆమె చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సేవలకు గుర్తు.. ఊర్మిళానగర్ కాలనీ

భవానీపురం, న్యూస్‌టుడే

పదవిలో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, ఉద్యోగంలో ఉన్న సమయంలో అధికారులు చేసే మంచి పనులను ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. అలా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్‌గా పని చేసిన మహిళా ఉద్యోగిని పేరుతో భవానీపురంలో ఊర్మిళా సుబ్బారావునగర్ ఏర్పాటైంది.

ప్రస్తుతం విజయవాడ బస్టాండ్ ఉంటున్న ప్రాంతం గతంలో భాస్కరరావు పేట.. 1986లో అప్పటి ప్రభుత్వం బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు అక్కడ నివాసముంటున్న వారిని అధికారులు ఖాళీ చేయించారు. వారికి ప్రత్యామ్నాయంగా భవానీపురం ప్రాంతంలో 27 ఎకరాలు కొనుగోలు చేశారు. ఆమె ఆధ్వర్యంలోనే 864 మందికి స్థలాలు కేటాయించారు. అనంతరం వారికి మౌలిక వసతులు కల్పించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. దీనికి కృతజ్ఞతగా అక్కడ నివాసముంటున్న ప్రజలు కమిషనర్ ఊర్మిళ, ఆమె భర్త సుబ్బారావు పేరు కలిసి వచ్చేలా ఊర్మిళా సుబ్బారావు నగర్ అని పెట్టుకున్నారు. అలాగే కాలనీలో ప్రధాన రహదారులకు చలసాని వెంకటరత్నం వీధి, భగత్‌సింగ్‌రోడ్డు, గురజాడ అప్పారావు వీధి, రాజీవ్‌శర్మ రోడ్డు, అంబేడ్కర్ రోడ్డు, సిద్ధం కృష్ణారెడ్డి వీధి అని మరికొందరి పేర్లతో పిలుస్తున్నారు. ప్రస్తుతం ఆ కాలనీలో రెండు వేల కుటుంబాలకు పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. ఎకరం పైగా విస్తీర్ణంలో నగర పాలక సంస్థ ఉద్యానం ఏర్పాటు చేసింది.

దుర్గమ్మ సేవకు రారండోయ్..

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సేవకు దేవస్థాన వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని ఈవో శీనానాయక్ అన్నారు. సేవకుల పేరు, వివరాలు, ఫోన్ నంబరు https:///durgamalleswaraswamy.comలో నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న సేవకులు మొబైల్ నంబరుకు వరుస క్రమంలో అమ్మవారి సేవ కేటాయింపు సందేశం పంపిస్తారు. అన్నప్రసాద వితరణ, మంచినీరు అందించడం, ఆన్‌లైన్ సేవల గురించి వివరించడం, ప్రధాన ఆలయం, ఉపాలయాల్లో భక్తుల రద్దీ నియంత్రించడం, భక్తుల నుంచి సౌకర్యాలపై అభిప్రాయ సేకరణ వంటి పనుల్లో సేవకులు భాగస్వాములు కావచ్చు. గుర్తింపు కార్డు, భోజనం, దూరప్రాంతాల వారికి ఉచిత వసతి కల్పిస్తారు. వివరాలకు 94400 11717ను సంప్రదించాలి.

సేవకు వచ్చిన బృంద సభ్యులు

అభివృద్ధే అజెండాగా పాలన

విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే మండలి తదితరులు

మోపిదేవి, న్యూస్‌టుడే: గత అయిదేళ్ల పాలనలో మరుగున పడిన అభివృద్ధిని పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. మోపిదేవి గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. నాడు-నేడు రెండో దశలో మోపిదేవిలో భారీ అవకతవకలు జరిగాయని, దర్యాప్తు చేయించాలని కోలా బాలాజీవర్మ తదితరులు మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానం బరంతు తోలించి వసతులు కల్పించాలని కోసూరు రామాంజనేయులు విన్నవించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, సర్పంచ్ మేరీ రాణి, ఎంఈవోలు గోపాల్, ఏవీరమణ, ప్రధానాచార్యులు వీరరవి, గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

వాహనంలో లోడు.. ప్రమాదం చూడు..

వన్‌టౌన్ కేఆర్ మార్కెట్ వద్ద..

రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అనేక సూచనలు చేస్తున్నా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ట్రాలీ ఆటోలో పెద్ద ఎత్తున సామాన్లను తీసుకెళ్లే సమయంలో ఏమాత్రం తాడు తెగినా వెనుక వచ్చేవారి మీద పడి ప్రమాదాలకు గురవుతారు.

-ఈనాడు, అమరావతి

పిల్లల విక్రయాల ముఠా మూలాలపై శోధన

ఈనాడు - అమరావతి: గల్లీ నుంచి దిల్లీ వరకు విస్తరించిన పిల్లల విక్రయ ముఠా మూలాలు వెలికి తీసేందుకు సీపీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కేసులు నమోదైన మహిళా స్టేషన్, నున్న, భవానీపురం, కొత్తపేట స్టేషన్లు, టాస్క్‌ఫోర్స్ విభాగం అధికారులు, సిబ్బందితో నాలుగు బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. ప్రత్యేక బృందాలు అడ్మిన్ డీసీపీ సరిత ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే 12 మంది నిందితులు అరెస్టయ్యారు. నిందితుల.. బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి లావాదేవీలను వడపోస్తున్నారు. ఈ ముఠాతో ఇంకా ఎవరితో సంబంధాలు ఉన్నాయనే కోణంలో కాల్ డేటాను చూస్తున్నారు. ముంబయికి చెందిన కవిత, నూరి, సతీష్‌లతోపాటు ఆగ్రాలో ఉన్న మరి కొందరిని కూడా అరెస్టు చేసేందుకు త్వరలో వెళ్లనున్నట్లు తెలిసింది. నగరంలో నమోదైన నాలుగు కేసుల్లో పలువురికి ప్రమేయం ఉండడంతో వీరిపై దశలవారీగా ఆయా స్టేషన్ల నుంచి పీటీ వారెంట్లు వేయనున్నారు. అనంతరం నిందితులను కస్టడీకి తీసుకుని విచారించనున్నారు.

ఎండీఎంఏ కేసులో తేజ అరెస్టు!

బెంగళూరు ముఠాతో లింకులపై విచారణ..

ఈనాడు, అమరావతి: ఎండీఎంఏ కేసులో బెంగళూరు కాంటాక్టును ఇచ్చిన తేజను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు.. అరెస్టు సందర్భంగా మాచవరం స్టేషన్ నుంచి ఆదివారం పరారైన నిందితుడు రాజేష్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన తేజను సోమవారం ఉదయం అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చారు. రాజేష్‌కు బెంగళూరులో ఎండీఎంఏ సరఫరా చేసే వ్యక్తిని ఇతను పరిచయం చేశాడు. ఈ నేపథ్యంలో తేజను పోలీసులు విచారిస్తున్నారు. బెంగళూరు లింకులపై ఆరా తీస్తున్నారు. అరెస్టు అయిన నిందితులు వెంకట జగదీష్ కుమార్, అఖిలేష్‌లను సోమవారం కోర్టులో హాజరుపరిచారు. వీరికి న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితులను నెల్లూరులోని కేంద్ర కారాగారానికి తరలించారు. ★ **దొరకని రాజేష్ ఆచూకీ:** నెల్లూరు జిల్లా.. బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన రాజేష్‌ను ఆదివారం డ్రగ్స్ తీసుకుంటుండగా పోలీసులు హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారు ఉపయోగించిన కారుతో సహా నిందితులను మాచవరం స్టేషన్‌కు తరలించారు. కారును స్టేషన్ వద్ద నిలిపే సమయంలో.. కారు తాళాలను పోలీసులు నిందితుడికి ఇచ్చి పార్క్ చేయమన్నారు. ఇదే అదనుగా నిందితుడు కారులో పరారయ్యాడు. ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది కారును ఆపేందుకు ప్రయత్నించినా ఆగకుండా దూసుకెళ్లాడు. నిందితుడిని పట్టుకునేందుకు నాలుగు బృందాలు హైదరాబాద్, విశాఖపట్నం, నెల్లూరు, బెంగళూరు, తదితర ప్రాంతాల్లో వెతుకుతున్నాయి. హోటల్‌లో రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో.. తమను వదిలిస్తే రూ.10 లక్షలు ఇస్తానని ఆశచూపించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అయినా అదుపులోకి తీసుకున్నారు. ★ ఒక బృందం బుచ్చిరెడ్డిపాలెం వెళ్లింది. అక్కడ రాజేష్ ఇంటి వద్ద విచారించారు. ఇంట్లో తల్లి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. ఓ సహాయకురాలి ఆసరాతో నెట్టుకొస్తోంది. తండ్రికి ఊళ్లోనే దుస్తుల దుకాణం ఉంది. ఊళ్లో అతని జాడ దొరకలేదు. హైదరాబాద్‌లో ఓసారి గంజాయి తాగుతూ రాజేష్ పోలీసులకు దొరికినట్లు తెలిసింది. జగదీష్ కుమార్, అఖిలేష్‌లతో స్థానికంగా ఎవరితో సంబంధాలు ఉన్నాయనే కోణంలో విచారిస్తున్నారు. నిందితుల ఆర్థిక లావాదేవీలు, సంబంధాలను పరిశీలిస్తున్నారు.

సీపీ ఆగ్రహం

అదుపులోకి తీసుకున్న తర్వాత స్టేషన్ నుంచి నిందితుడు పారిపోవడంపై సీపీ రాజశేఖర్‌బాబు.. మాచవరం పోలీసులను మందలించారు. నిందితుడిని వెంటనే పట్టుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకోనున్నట్లు టెలికాన్ఫరెన్స్‌లో సీఐ ప్రకాశ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారని నిలదీసినట్లు సమాచారం. రాజేష్ పరారైన సమయంలో విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్‌ను బదిలీ చేసినట్లు తెలిసింది.

విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలి

ఉత్సాహంగా జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన

నమూనాలు పరిశీలిస్తున్న డీఈవో సుబ్బారావు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక అవసరాలు తీర్చే పరిశోధకులుగా ఎదగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనను సోమవారం మచిలీపట్నంలోని లేడి యాంప్తిల్ కళాశాలలో నిర్వహించారు. ప్రారంభోత్సవ సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన వసతులను కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. డీఈవో సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు వైజ్ఞానిక దృక్పథం, గణిత విజ్ఞానం అత్యంత కీలకమన్నారు. జిల్లా వ్యాప్తంగా 196 నమూనాలు వచ్చినట్లు జిల్లా సైన్సు అధికారి మహమ్మద్‌జాకీర్ అహ్మద్ తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైనవి: సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో బాపులపాడు మండలం కొత్తపల్లి జడ్పీ హెచ్, వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ ఆల్టర్నేటివ్‌టు ప్లాస్టిక్స్ విభాగంలో పెడన మండలం బల్లిపర్రు జడ్పీహెచ్ఎస్, గ్రీన్ ఎనర్జీ విభాగంలో జడ్పీహెచ్ఎస్ పమిడిముక్కల, ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగంలో గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు జడ్పీహెచ్ఎస్, గణిత మోడల్స్ విభాగంలో మొవ్వ మండలం, జడ్పీహెచ్ఎస్ కాజ, హెల్త్ అండ్‌హైజిన్ విభాగంలో ఉంగుటూరు మండలం జడ్పీహెచ్ఎస్ తేలప్రోలు, నీటిపొదుపు, యాజమాన్య విభాగంలో బాపులపాడు మండలం జడ్పీహెచ్ఎస్ మడిచర్ల, బయోసైన్సెస్ అండ్ బయో కెమిస్ట్రీ విభాగంలో గుడివాడ మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం హైస్కూల్, ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగంలో తోట్లవల్లూరు మండలం పెనమకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు చెందిన నమూనాలు రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినట్లు సైన్స్ అధికారి తెలిపారు.

కూలిపోతోంది వారధి.. కదలిరావాలి సారథి..

జిల్లాలో 67కు పైగా వంతెనలు శిథిలం

జిల్లాలో వంతెనల పరిస్థితి అధ్వానంగా మారింది. ఎప్పుడు ఏది కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయాల్సిన దుస్థితి. ఏళ్లుగా వీటి నిర్వహణ పట్టించుకోకపోవడం.. పాతవంతెనలనీ కనికరం లేకుండా భారీ లోడ్‌తో ఇసుక, బుసక టిప్పర్లు దూసుకెళ్లడంతో ఇటీవల రెండు వారధులు కూలిపోయాయి. జిల్లాలో సుమారు 250 ఆర్‌అండ్‌బీ వంతెనలు ఉండగా.. అందులో 67కుపైగా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. గత ప్రభుత్వంలో కనీసం మరమ్మతులు లేవు. కూటమి ప్రభుత్వం అయినా వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, పెదపారుపూడి

టెండర్లకే పరిమితం...

కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, గుడివాడ తదితర ప్రాంతాలకు విజయవాడ నుంచి వెళ్లాలంటే గుడివాడ ఆర్వోబీనే ఆధారం. దీనిపై రోజూ వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఏళ్లుగా నిర్వహణ లేకపోవడంతో చెట్లు పెరిగి.. క్రమంగా పగుళ్లు తేలి దెబ్బతింటోంది. దీని కిందే కొందరు పేదలు పాకలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఫుట్‌పాత్ కుంగిపోవడంతో రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి. రక్షణ గోడ శిథిలమై చువ్వలు తేలాయి. అక్కడక్కడా పూర్తిగా విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. దీని మరమ్మతులకు రూ.35 లక్షలు మంజూరైనా టెండర్ల దశలోనే మగ్గుతోంది. ఆలస్యం చేస్తే మరింత దెబ్బతిని కూలిపోయే ప్రమాదం ఉంది.

✦ **పట్టకుంటే.. ముప్పుతో పెట్టుకున్నట్టే:** భీమవరం, కైకలూరు, బంటుమిల్లి, ముదినేపల్లి తదితర ప్రాంతాల వారు విజయవాడకు వెళ్లాలంటే పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామంలోని దోసపాడు ఛానల్ పైవంతెన మీదుగా దగ్గర మార్గం. నిత్యం బస్సులు, లారీలు, వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. స్లాబు, పిల్లర్లు దెబ్బతిన్నాయి. ఇది కూడా రేపోమాపో కూలేట్టుంది. అదే జరిగితే సుమారు 15 కి.మీ చుట్టూ తిరగకతప్పదు.

పాములపాడు గ్రామంలో అధికలోడ్‌తో ఇసుక టిప్పర్ వెళ్లడంతో దోసపాడు కాలువ పైవంతెన కుప్పకూలింది. ☆ ఈదుమద్దాలిలోని చంద్రయ్య డ్రెయిన్ వారధి ఇలానే కూలిపోవడంతో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. ☆ పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామం వద్ద పుల్లేరు, రైవస్ కాలువలపై నిర్మాణాలు గోతులు పడ్డాయి. ☆ గుడివాడ పరిధిలోని సీపూడి, కాశీపూడి గ్రామాలకు అనుసంధానంగా బ్రిడ్జి శిథిలమైంది. ఇది కూలితే వీటికి ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోయినట్లే. ☆ దెబ్బతిన్న వంతెనల జాబితా తయారు చేసి ప్రభుత్వానికి పంపించామని ఆర్‌అండ్‌బీ ఈఈ లోకేశ్వరరావు తెలిపారు.

సహజ వాయువు బావుల తవ్వకాలకు అనుమతి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: జిల్లాలో 20 చోట్ల సహజ వాయువులు, చమురు ఉత్పత్తి కోసం బావుల తవ్వకానికి వేదాంత లిమిటెడ్ ముంబయి సంస్థకు ప్రభుత్వం నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) మంజూరు చేసింది. ఈ మేరకు జలవనరుల శాఖ నుంచి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వివిధ గ్రామాల పరిధిలో 35చోట్ల బావుల తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని వేదాంత కోరగా.. ప్రతిపాదించిన ప్రాంతాల్లో 15 చోట్ల కాలువ, డ్రెయినేజీ వ్యవస్థకు దగ్గరగా ఉండడంతో వాటిని జలవనరులశాఖ తిరస్కరించింది. నిడుమోలు-3, గూడూరు-3, మద్దిపట్ల-2, కాజ-2, రాయవరం-2, తరకటూరు, కంకటావ, ఆవురుపూడి, కలపట్నం, ముక్కొల్లు, పినగూడూరు, నారికేడ్లపాలెం, మల్లవోలు ఈ 20 చోట్ల కాలువలకు 500 మీటర్ల దూరంలో ఉండడంతో కొన్ని షరతులతో ఎన్‌ఓసీ మంజూరు చేసింది.

* **షరతులివే..:** కాలువలు, చెరువుల్లోని ఏ ఉపరితల నీటిని తీసుకోరాదు. * సంస్థ తన పరిధిలోని భూగర్భ జలాలను మాత్రమే వాడాలి. దీని కోసం భూగర్భజలవనరుల శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. * బావుల తవ్వకాల ద్వారా వెలువడే వ్యర్థాలను కాలువలు, డ్రెయినేజీ, భూగర్భ జలాల్లో కలపకూడదు. కాలువలు, డ్రెయినేజీలకు 500 మీటర్ల పరిధిలో తవ్వకాలు.. గట్లపై నిర్మాణాలు చేయరాదు. సొంతంగా స్మార్ట్ వాటర్ డ్రెయిన్లు ఉండాలి. పనుల వల్ల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తికి నష్టం వాటిల్లితే కంపెనీనే భరించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్‌ఓసీ రద్దవుతుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

దారెత్తిస్తున్న వానరాలు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

రహదారిపై కోతుల మూక

గుడివాడ పట్టణ ప్రజలకు రాత్రింబవళ్లు వానర దండు చుక్కలు చూపిస్తున్నాయి. వనాల్లో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గుడివాడ పట్టణం చౌదరిపేటలో వందలాదిగా వాటి సంతతి పెరిగి పక్కనే ఉన్న రైలు పట్టాల సమీపంలోని భారీ వృక్షాలపై నివాసముంటున్నాయి. గుంపులుగా వీధుల్లో సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడుతున్నాయి. కూరగాయలు, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. ఇంటి ఆవరణలో ఆరబెట్టిన ఆహార పదార్థాలను పాడుచేస్తున్నాయి. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తూ స్థానికులను తరిమే ప్రయత్నంలో ఎవరిని తిరిగి దాడి చేస్తున్నాయి. కోతుల బెడదతో రేకుల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. వాటి గుంపులను చూసి పాఠశాలలకు వెళ్లే చిన్నారులు భయపడుతున్నారు. ఈ సమస్యను గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కూరగాయలు, వాటి బెడదను నివారిస్తామని చెప్పారే తప్ప అమలు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ వందల సంఖ్యలో సంచరిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వీటిని పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

ఏం జరుగుతోంది?

డ్రెయినేజీ సబ్ డివిజన్ కార్యాలయ వ్యవహారాలపై సందేహాలు

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ డ్రెయినేజీ సబ్ డివిజన్ కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలు సందేహాస్పదంగా ఉంటున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గుర్తుతెలియని వారు ఆదివారం ఉదయం కార్యాలయం తాళాలు పగులగొట్టి సర్వే సామగ్రి, లెవల్ తీసే సామగ్రి దొంగిలించారు. వీటి విలువ రూ.10 వేలకు పైగా ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డ్రెయినేజీ ఏఈ అనిల్ పేర్కొన్నారు. ● డ్రెయినేజీ శాఖ 2024-25లో చేసిన టెండర్లలో అవకతవకలకు పాల్పడిందని, తక్షణం విజిలెన్స్ విచారణ చేసి అక్రమాలు బయటకు పెట్టాలని ఐటీడీపీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కోరారు. ఈ నేపథ్యంలో ఆ శాఖ అధికారులు వెంకటేశ్వరరావును కలిసి విచారణ నిలుపుదలను కోరినట్లు తెలుస్తోంది. కానీ ఆయన మాత్రం.. 'బుడమేరు మట్టి మొత్తం అమ్ముకున్నారు. తాను ఎన్ని సార్లు వద్దని వారించినా ఆగలేదు. ..అలాంటప్పుడు నేనెందుకు విచారణ నిలుపుదల చేయాలి' అని ప్రశ్నించడంతో అధికారులు నిరాశతో వెనుదిరిగినట్లు సమాచారం. విజిలెన్స్ విచారణ జరగనుందన్న తరుణంలో కార్యాలయంలో చోరీ జరగడంపై పలువురు సందేహాలు లేవనెత్తుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే.. కార్యాలయంలో సర్వే సామగ్రితో పాటు పలు రికార్డులు పోయాయని చెబితే పోలీసులు ఖండించినట్లు వినికిడి. చెత్త ఏరుకునే నలుగురు మహిళలు డ్రైనేజీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ప్రవేశించినట్లు సీసీ కెమెరా ఫుటేజీలో గుర్తించి దాన్ని పోలీసులకు అధికారులు అందించినట్లు సమాచారం. చెత్త ఏరుకునే వారు పాత సామగ్రి పట్టుకుని పోతారు కానీ, కార్యాలయ రికార్డులతో వారికి పనేంటని అంతా ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సోమవారం రాత్రి వరకూ ఎలాంటి కేసూ నమోదు కాలేదు.

కంభంపాటి రామ్మోహన్‌కు పరామర్శ


వెంకట నరసమ్మ చిత్రపటం వద్ద శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు

పెదఅవుటపల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ తల్లి వెంకట నరసమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, కాకినాడ పోర్టు చైర్మన్ కె.వి.రావు, వ్యాపారవేత్తలు కిశోర్, కేశవరావు తదితరులు సోమవారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. రామ్మోహన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఉద్యోగ మేళాలో 140 మంది ఎంపిక

జాబ్‌మేళా సందర్భంగా మాట్లాడుతున్న ఉపకులపతి ఆచార్య రాంజీ

మచిలీపట్నం (కోనేరుసెంటర్), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయంలో సోమవారం మ్యాజిక్‌బస్ ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహించిన ఉద్యోగ మేళాలో ఎనిమిది ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. బీటెక్, బీఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ విభాగాలకు చెందిన దాదాపు 300 మంది విద్యార్థులు మేళాకు హాజరవగా వారిలో 140 మంది ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు ఉపకులపతి ఆచార్య రాంజీ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉష, ప్లేస్‌మెంట్ సెల్ సమన్వయకర్త సుందరకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యూజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల: విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించిన యూజీ మూడు, ఐదో సెమిస్టర్ల ఫలితాలను సోమవారం ఉపకులపతి ఆచార్య రాంజీ విడుదల చేశారు. మూడో సెమిస్టర్ సంబంధించి 51.85శాతం, ఐదో సెమిస్టర్‌లో 66.31 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారి పి.వీరబ్రహ్మాచారి తెలిపారు. ఫలితాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపర్చారని, పునర్మూల్యాంకనం కోసం దరఖాస్తులను జనవరి 7వ తేదీ లోపు సమర్పించాలని స్పష్టం చేశారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉష పాల్గొన్నారు.

బంగారు కిరీటాల బహూకరణ

కిరీటాలను ఈవో కందుల వేణుగోపాలరావుకు అందజేస్తున్న దాతలు

బంగారు కిరీటాలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ జగన్నాథపురంలోని శ్రీ భూనీలా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలోని ఉత్సవ విగ్రహాలకు 138 గ్రాముల 3 బంగారు కిరీటాలను పట్టణానికి చెందిన చలసాని అమృతవల్లి, ఆమె కుమార్తె మాధురి తయారు చేయించి సోమవారం భక్తుల సమక్షంలో ఈవో కందుల వేణుగోపాలరావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ లింగం శివరామ ప్రసాద్‌లకు అందజేశారు. వీటి విలువ సుమారు రూ.14 లక్షలు. వీటిని ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వార్లకు అలంకరించనున్నారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి వేడుకలను విజయవంతం చేయాలని ఈవో కోరారు.

జగన్ ఉడత ఊపులకు.. ఎవరైనా భయపడతారా?

ఉప సభాపతి రఘురామకృష్ణరాజు

ఈనాడు, అమరావతి: 'జగన్ బెదిరిస్తే.. ఎవరు భయపడతారు. ఇలాంటి ఉడత ఊపులకు భయపడే రోజులు పోయాయి. వైద్య కళాశాలల పీపీపీ విధానం సూపర్‌హిట్ అవుతుంది. లీజుకు తీసుకునే వారిని జైలుకు పంపిస్తామని బెదిరిస్తే.. భయపడేవాళ్లు లేరు.' అంటూ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. విజయవాడలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. వైకాపా అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్ చాలా స్పష్టంగా పీపీపీ ప్రయోజనాల గురించి వివరించారన్నారు. 'ప్రజలకు దీనివల్ల ఎలాంటి భారం పడదు. గతంలో కంటే మరింత మెరుగ్గా వైద్య విద్య ఉంటుంది. జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టిన రుసుముల కంటే.. తగ్గించే ఫీజులు వసూలు చేయాలనే నిబంధనలున్నాయి. కళాశాలలను నడిపే బాధ్యత మాత్రమే ప్రైవేటుకు ఇస్తున్నాం, యజమాని ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.' అంటూ రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. వైద్య కళాశాలల పీపీపీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగం కాబట్టి, లాభాపేక్ష లేకుండా.. ప్రజాసేవ చేద్దామనే ఆలోచన ఉన్న వాళ్లంతా ముందుకొస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం కూడా ఇదేనని స్పష్టం చేశారు.

జగన్ మాటలు ఎవరూ నమ్మరు..

ప్రభుత్వం యోగాకు పెట్టిన వ్యయాన్ని నాలుగు రెట్లు పెంచి జగన్ చెబుతున్నారు. 'రుషికొండ ప్యాలెస్‌కు ఖర్చు చేసిన దాన్ని మాత్రం సగానికి సగం తగ్గించి చెబుతున్నారు. ఆయన మాటలను జనం నమ్ముతారా?. ఆ లెక్కలు తెలియని వాళ్లెవరు. అందుకే.. జగన్ మాటలు విని.. నవ్వి ఊరుకోవడమే. హోదా లేని ప్రతిపక్షం కాబట్టి.. ఇలా మాట్లాడాల్సిన అవసరం ఆయనకు ఉంది. ప్రజలు విజ్ఞులు కాబట్టి.. నవ్వుకుంటున్నారు.' అని రఘురామ ఎద్దేవా చేశారు.

మళ్లీ కూటమిదే అధికారం

ఎన్నికల ముందు జగన్.. వై నాట్ 175 అన్నారని, ఇప్పుడు కూడా నేను వచ్చేస్తానని అంటున్నారంటే.. ఏమవుతుందో అర్థం చేసుకోవచ్చంటూ రఘురామ అన్నారు. మళ్లీ తెదేపా, భాజపా, జనసేన కూటమే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఉత్తమ విధానాల నివేదికలు సమర్పించండి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజీ, జేసీ నవీన్, అధికారులు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉత్తమ విధానాలకు సంబంధించిన నివేదికలను తక్షణం సమర్పించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం ఆయన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ విధానాల నివేదికలు కొన్ని విభాగాలే సమర్పించాయని, మిగిలిన విభాగాలు వెంటనే వాటిని సీపీవో కార్యాలయానికి అందజేయాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం సంతృప్తికర పరిష్కారాలు చూపాలని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల ప్రజల వద్ద నుంచి కలెక్టర్‌తో పాటు జేసీ నవీన్, ఇతర అధికారులు స్వీకరించారు.

● పెడన మండలం చెన్నూరు గ్రామ పరిధిలో పంట చేల సమీపంలో తవ్విన రొయ్యలు, చేపల చెరువుల నుంచి విడుదల చేస్తున్న వ్యర్థాలతో కూడిన నీటి కారణంగా తమ పైర్లు దెబ్బతింటున్నాయని విచారించి తగు చర్యలు తీసుకోవాలని లక్ష్మీరాణి, తదితరులు ఫిర్యాదు చేశారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన దివ్యాంగుల వద్దకే వెళ్లిన కలెక్టర్ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలువురు రైతులు భూసమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. ఓడరేవుకు వెళ్లే మార్గంలో సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యను పరిష్కరించినందుకు మచిలీపట్నంకు చెందిన శ్రీనివాస్ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేసి సత్కరించారు. జిల్లా గిరిజన సంక్షేమశాఖ ముస్తాబు కార్యక్రమంపై రూపొందించిన గోడపత్రికలు, దివ్యాంగుల హక్కుల చట్టం 2016, ఏపీ ప్రభుత్వ నియామకాలు 2023కు సంబంధించిన పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జేసీతో కలిసి ఏపీ రీసర్వే ప్రాజెక్టు గ్రామసభ ర్యాలీని ప్రారంభించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 149 అర్జీలు రాగా, అంతకుముందు నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్‌లో 10 అర్జీలను ఉద్యోగులు సమర్పించారు.

మార్కెటింగ్ వ్యవస్థ పటిష్ఠానికి చర్యలు

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి రవీంద్ర, ఛైర్మన్ బంగార్రాజు తదితరులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మార్కెటింగ్ వ్యవస్థను పటిష్ఠపర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన రెండు గోదాముల నిర్మాణానికి సోమవారం మంత్రి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కె.బంగార్రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రైతుకు ఆదాయం కల్పించినపుడే అసలైన అభివృద్ధి సాకారమైనట్టన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కే వరకూ నిల్వ చేసుకునేందుకు వీలుగా మార్క్‌ఫెడ్ పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మార్క్‌ఫెడ్ మచిలీపట్నంలో రూ.6.50కోట్ల వ్యయంతో గోదాములు నిర్మించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర ప్రాంతాల్లోనూ గోదాములు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌కు సూచించారు.

రహదారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రహదారుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి రవీంద్ర తెలిపారు. ఎన్‌హెచ్ 65లో భాగంగా ఉన్న మూడు స్తంభాల సెంటరు నుంచి కోనేరుసెంటరు వరకూ ఉన్న 1.20 కి.మీ రహదారి అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.1.38 కోట్లతో ఉన్న రహదారిని 10 మీటర్ల వెడల్పుతో విస్తరించబోతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నియోజకవర్గంలో రూ.3.50 కోట్లతో రహదారులను అభివృద్ధి పర్చామన్నారు. దాదాపు రూ.50కోట్ల విలువైన రహదారి పనులను చేపట్టినట్టు వివరించారు. చిన్నాపురం-కమ్మవారిచెరువు, తాళ్లపాలెం పనులను త్వరలో పూర్తి చేస్తారని, మరో రూ.69 కోట్ల అంచనా వ్యయంతో కూడిన పనులకు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. పోర్టు నేపథ్యంలో అమరావతి-మచిలీపట్నం నడుమ గ్రీన్‌ఫీల్డ్ రహదారి రాబోతోందన్నారు. మచిలీపట్నం-రేపల్లె రైల్వే మార్గంపై కేంద్రం సుముఖంగా ఉందన్నారు.

సదుపాయాలపై దృష్టి పెట్టండి

ఏపీఐఐసీ అధికారులకు మల్లవల్లి ఐలా విజ్ఞప్తి

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఐలా నూతన పాలకవర్గం

హనుమాన్‌జంక్షన్: మల్లవల్లి పారిశ్రామికవాడలో కామన్ సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులు తక్షణం దృష్టి సారించాలని, పారిశ్రామికవేత్తలు, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు వీటితో పరిష్కారం లభిస్తుందని 'ఐలా' పాలకవర్గం విజ్ఞప్తి చేసింది. ఇటీవల ఐలా నూతన పాలకవర్గాన్ని ఏపీఐఐసీ ఎన్నికల అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం ఏపీఐఐసీ సీజీఎం లచ్చిరామ్, జోనల్ మేనేజర్ బాబ్జీ సమక్షంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది. ఛైర్మన్‌గా గొట్టిముక్కల రవికుమార్, వైస్ ఛైర్మన్‌గా వంటిపల్లి వెంకటకిరణ్, కార్యదర్శిగా తాడపనేని మురళీధర్, సంయుక్త కార్యదర్శిగా సంబంగి శ్రీఫణీంద్ర, కోశాధికారిగా వెచ్చా వంశీకృష్ణ, మరో ఆరుగురు సభ్యులతో కూడిన కొత్త పాలకవర్గం మూడేళ్ల కాలానికి కొలువు దీరింది. ఈ సందర్భంగా కొత్త పాలకవర్గ సభ్యులు.. ఏపీఐఐసీ అధికారులకు పారిశ్రామికవాడకు సంబంధించిన పలు కీలక సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా కృష్ణానది నుంచి తాగునీరందించే పైపులైను పనులు పూర్తి కాకపోవడం, విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు, కొత్త విద్యుత్తు ఉపకేంద్రం, అగ్నిమాపక కేంద్రాల నిర్మాణం, ఆసుపత్రి, హోటల్ సౌకర్యం, స్థలాల మెరక వంటివి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఏజడ్‌ఎం దీవెన్ పాల్గొన్నారు.

వైట్‌కాలర్ జూదాల గుట్టురట్టు

● 281 మంది జూదరుల అరెస్ట్

● రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్రవాహనాలు స్వాధీనం

నూజివీడు, న్యూస్‌టుడే: మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న వైట్‌కాలర్ జూదాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న భారీ జూదాలపై పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ జూద క్రీడను పోలీసులు భగ్నం చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దాదాపు 24 గంటల పాటు విచారణ నిర్వహించి పోలీసులు వివరాలు సేకరించారు.

కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ..: కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ..నిర్వాహకులు తప్పుడు ప్రచారం నిర్వహించి ప్రముఖులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున జూదాలకు తెరలేపారు. కోర్టు 13 ముక్కల ఆటకు మాత్రమే అనుమతిచ్చింది. కానీ నిర్వాహకులు పెద్ద ఎత్తున జూదం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలు, చెన్నై, హైదరాబాద్‌ల వంటి మెట్రో నగరాల నుంచి సైతం బడాబాబులు విమానాల్లో వచ్చి జూదాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు తేల్చారు.

బ్యాంకుల శాఖలు ఏర్పాటు చేసి...: జూదాల నిర్వహణ కోసం నాలుగు బ్యాంకుల శాఖలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. నగదును కాయిన్స్ రూపంలోకి మార్చుకొని యథేచ్ఛగా జూదాలు నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

281 మంది అరెస్టు: నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ దాడుల్లో 281 జూదరులను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద కేసు నమోదు చేశామన్నారు. నిర్వాహకులు ఎ1.కాట్రగడ్డ అశోక్, ఎ2. కిలారు అప్పారావు, ఎ3. సీహెచ్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేశామని కాట్రగడ్డ అశోక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పలువురు బడాబాబులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏఎస్పీ సుస్మిత, ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, 70 మంది పోలీసు సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

కోర్టులో హాజరుకు..: జూదరులను రిమాండ్ కోసం నూజివీడు కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు. వారిని తరలించేందుకు బస్సులు సైతం ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో వారిని తరలించారు.

బంధువుల ఆందోళన..: మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీ గేటు బయట జూదరుల బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. తమ వారిని వదిలి పెట్టాలని డిమాండ్ చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

ప్రకటన

నా క్లయింటు, శ్రీ గోరంట్ల నీలేష్, తండ్రి కోటేశ్వరరావు, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు స్థిరాస్తి యజమానురాలైన శ్రీమతి పరుచూరి లక్ష్మి జయప్రద, భర్త (లేటు) జగన్మోహనరావు నుండి క్రయం పొందుటకు నిశ్చయించుకొని కొంత అడ్వాన్సు చెల్లించి వారి నుండి ది. 15-09-2025న విక్రయ ఖరారును పొందియున్నారు. శ్రీమతి పరుచూరి లక్ష్మి జయప్రద ది.27-11-1990న క్రయ దస్తావేజు నెం.6904/1990, సబ్ రిజిస్ట్రీ, విజయవాడ దాఖలా ప్లాట్ నెం.1 మరియు 2ర్లు దాఖలా కానూరు గ్రామ ఆర్.ఎస్.నెం.21/2బిరు లోని చ.గ 586.67లను క్రయం పొంది అందు పంచాయతీ వారి నుండి నెం. డి.డిస్.నెం.4-193/12, ది.30-06-2012రుగా అప్రూవ్డ్ ప్లానును పొంది గోడౌన్ నిర్మాణముగావించుకొని తన పేరటనే పన్నులు చెల్లించుచున్న వారి సర్వ స్వాధీన యాజమాన్య జాయింటు హక్కు భుక్తములలోయున్న ఎటువంటి తగాయిదాలు గాని, కోర్టు గ్రంథములు గాని, మనోవర్తి దావాలు గాని, తనఖాలు గాని లేని నిర్వివాద ఆస్తిలోని ఉత్తరం వైపుగల షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటుకు వారు అమ్మజూపగా నా క్లయింటు ది. 15-09-2025న కొంత సొమ్మును అడ్వాన్సుగా చెల్లించి వారి నుండి విక్రయఖరారున అగ్రిమెంటును పొందియున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లయిములు గానీ, మరి యే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిస్ట్రరీ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీ లోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లయిములు గానీ రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి మిగిలిన క్రయ ప్రతిఫలమును చెల్లించి వారి నుండి నా క్లయింటు పేరిట గాని, లేదా నా క్లయింటు కోరిన వారి పేరిట గాని రిజిస్టర్ చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింటును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగానూ బైండు చేయజాలవు.

షెడ్యూలు: యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలో చేరిన పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పోరంకి మెట్రోపాలిటన్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన కానూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన కానూరు గ్రామ ఆర్.ఎస్.నెం. 21/2బిరు, ప్లాట్ నెం.1 మరియు 2ర్లు దాఖలా చ.గ 586.67లలో ఉత్తరం వైపు గల ప్లాట్ నెం.1 (పార్టు), డోరు నెం. 19-535, అసెస్మెంట్ నెం. 1192038982రు దాఖలా చ.గ. 146.66లు లేక చ.మీ. 122.626ర్లు స్థిరాస్తి నివేశన స్థలము మరియు అందలి ఎ.సి.సి. గోడౌన్ కట్టడములతో కూడిన స్థిరాస్తి హద్దులు:

తూర్పు: శ్రీమతి పరుచూరి లక్ష్మి జయప్రద గారి తాలూకు ప్లాటు నెం. 17 మరియు 18ర్లు దాఖలా ఆస్తి. **దక్షిణం:** శ్రీమతి పరుచూరి లక్ష్మి జయప్రద వైకుంఠం శరత్‌బాబు గారికి విక్రయించిన ఆస్తి. **పడమర:** ఆ.60-0ల వెడల్పు గల రోడ్డు. **ఉత్తరం:** ఆ.100-0ల వెడల్పు గల రోడ్డు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ 146.66లు లేక చ.మీ. 122.626ర్లు స్థిరాస్తి నివేశన స్థలము మరియు అందలి ఎ.సి.సి. గోడౌన్ కట్టడములతో కూడిన స్థిరాస్తి స్థలము మరియు అందలి రివాజుగా గల హక్కులతో సహాయున్నా.

Dr. ధారా సత్యనారాయణ, Advocate
డోరు నెం: 36-12-13/3, డా|| కిలారు బుచ్చిబాబు వీధి, మొఘల్‌రాజపురం
విజయవాడ – 520 010, సెల్ నెం: 94403 20435,
ఫోన్ నెం: 0866-2573736
విజయవాడ
తేది: 22-12-2025

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
సీల్డు కొటేషన్స్ టెండరు ప్రకటన NIT No.13/EE 1/2025-26 Dt:22-12-2025

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు సాంకేతిక విభాగమునకు సంబంధించి 1) నున్న మండలం పాతపాడు గ్రామము నందు గల 1 మెగావాట్ సోలార్ ప్లాంట్ నందు అదనంగా 33KV HT Switch yard ఏర్పాటు చేయు నిమిత్తం అవసరమగు ట్రాన్స్‌ఫార్మర్ CTs, PTs మరియు ఇతర సామగ్రి సప్లై చేసి ఏర్పాటు చేయుటకు గాను 2) దేవస్థానము అన్నప్రసాద భవనము నందు 2 నెం.లు లిఫ్టులు ఏర్పాటు చేయుటకు 1+4 సం.ల AMC తో ఏర్పాటు చేయుటకు మరియు ఇతర పనులకు గాను సీల్డ్ కొటేషన్స్ కోరబడుచున్నాయి. సీల్డ్ కొటేషన్లు 3 రోజుల లోపు కార్యాలయమునకు సమర్పించవలెను. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలో లేదా ఫోన్: 0866-2423800, 9441271280 ద్వారా సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.
శ్రీ బొర్రా రాధాకృష్ణ, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టరు & కార్యనిర్వహణాధికారి

అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పెండింగ్ కేసులను ఆయన సమీక్షించారు. కేసుల తక్షణ పరిష్కార దిశగా డీఎస్పీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కమిటీ సభ్యులు గుమ్మడి విద్యాసాగర్ మాట్లాడుతూ.. నవీన్‌మిట్టల్‌కాలనీ, మాచవరం, పెడన మండలం నందిగం, గూడూరు మండలం కంచాకోడూరు, పఠాన్‌పేట, కృత్తివెన్ను మండలం చినపాండ్రాకలోని శ్మశానవాటికల్లో మౌలిక వసతుల గురించి ప్రస్తావిస్తూ వాటి అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సభ్యుడు షేక్‌బాజీ మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో నిర్వహించే విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలకు జిల్లా సభ్యులను ఆహ్వానించాలని కోరారు. సమావేశంలో ఏఎస్పీ వీవీనాయుడు, డీఆర్వో చంద్రశేఖరరావు, సంక్షేమ, సాధికారిత అధికారి షాహిద్‌బాబు, డీఎస్పీలు, పదో అదనపు కోర్టు ఏపీపీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐదేళ్ల చిన్నారిపై బాలుడి అత్యాచారం

కూచిపూడి, న్యూస్‌టుడే: మొవ్వ మండలంలోని ఓ గ్రామంలో ఐదేళ్ల చిన్నారిపై అదేగ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు అత్యాచారానికి పాల్పడినట్లు పామర్రు సీఐ వి.సుభాకర్ సోమవారం తెలిపారు. బాలికకు కేకు ఇస్తానని చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడన్నారు. పాప నొప్పిగా ఉందని ఏడుస్తుండటంతో గమనించిన తల్లిదండ్రులు వైద్యశాలకు తీసుకెళ్లి పరీక్షలు చేయించి, కూచిపూడి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ శిరీష కేసు నమోదు చేశారు. పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది తరపున వాదనలు వినిపించిన న్యాయవాది గుండు ప్రకాష్ తెలిపిన వివరాల మేరకు మచిలీపట్నం బలరామునిపేటకు చెందిన జె.వెంకటేశ్వరరావు వద్ద బందరు మండలం కరగ్రహారానికి చెందిన నాగమహాలక్ష్మయ్య 2018 డిసెంబరు 15న రూ.5లక్షలు అప్పు తీసుకున్నారు. అప్పు తీర్చే క్రమంలో తీసుకున్న మొత్తం వడ్డీతో కలిపి రూ.7.25లక్షలకు యూనియన్ బ్యాంకు పేరిట జె.నాగమహాలక్ష్మయ్య 2020 డిసెంబరు 28న చెక్కు ఇచ్చారు. ఆ చెక్కును వెంకటేశ్వరరావు తన ఖాతాలో జమ చేయగా నిధులు లేవని అధికారులు తెలిపారు. దీంతో చెల్లని చెక్కు ఇచ్చినందుకు ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నిర్వహించగా నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.సాయిసుధ తీర్పు చెప్పారు. కేసు విచారణ సమయంలో నాగమహాలక్ష్మయ్య రూ.50వేలు చెల్లించారు. దీంతో మిగిలిన రూ.6.75లక్షలు ఫిర్యాదుదారుకు చెల్లించాలని, లేదంటే అదనంగా మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తీర్పులో పేర్కొన్నారు.

దంపతులను ఢీకొన్న కారు.. భర్త మృతి, భార్య పరిస్థితి విషమం

మృతి చెందిన వెంకన్న

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని కోమటిగుంట పరిధిలో ఆదివారం జరిగిన రహదారి ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్రగాయాలతో ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన పాలెపు వెంకన్న చేపలు పట్టి వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తుంటాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె కంచికచర్ల వద్ద ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది చదువుతోంది. ఆదివారం వెంకన్న, అతని భార్య గృహలక్ష్మితో కలిసి ద్విచక్ర వాహనంపై కుమార్తెను చూసేందుకు వెళుతుండగా కోమటిగుంట సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు 108లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వెంకన్న (45) మృతి చెందాడు. గృహలక్ష్మి తీవ్రగాయాలతో ప్రాణాలతో పోరాడుతోంది. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేధింపుల భర్త నుంచి రక్షణ కల్పించండి

బాధితుల సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: కన్నబిడ్డలను, తననూ హతమారుస్తానంటూ బెదిరిస్తున్న భర్త నుంచి రక్షణ కల్పించాలంటూ ఓ వివాహిత జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుకు ఫిర్యాదు చేసింది. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి వద్ద నుంచి ఎస్పీతో పాటు ఏఎస్పీ వీవీ నాయుడు ఫిర్యాదులు స్వీకరించారు. ● పెడన ప్రాంతానికి చెందిన ఓ వివాహిత తనకు తొమ్మిదేళ్ల కిందట వివాహమైందని, ఇద్దరు సంతానం కలిగాక భర్త మరో మహిళ వ్యామోహంలో పడి తమను చిత్రహింసలకు గురిచేస్తున్నాడని, తన మాట వినకపోతే తనతో పాటు పిల్లలను చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని, రక్షణ కల్పించాలని కోరింది. ● అత్యవసరం అంటూ రూ.5 లక్షలు అప్పుగా తీసుకున్న స్నేహితుడు తిరిగివ్వమని అడిగితే ఇవ్వకుండా తన మనుషుల ద్వారా దాడి చేయిస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని మచిలీపట్నంకు చెందిన కుమార్ విజ్ఞప్తి చేశారు. ● అదనపు కట్నం కోసం వేధిస్తున్న అత్తమామలు ఇటీవల భర్తకు విడాకులు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నారని, తనను ఆదుకోవాలంటూ పమిడిముక్కలకు చెందిన లక్ష్మి ఫిర్యాదు చేశారు. వివిధ వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ వాటికి చట్ట పరిధిలో తగు పరిష్కారం సత్వరం చూపాలంటూ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2023 model AP40 BG 0960 Maruti Dzire Petrol. సుందరం ఫైనాన్స్ లి., హనుమాన్ జంక్షన్. ✆ 94409 09792.

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE
FLAT FOR SALE
గురునానక్ కాలనీ కాఫీడే ఎదురు రోడ్డులో జాని ఎన్‌క్లేవ్ నందు 4th ఫ్లోర్‌లో 2B/R ఫ్లాట్ అమ్మబడును. ✆ 98485 49321/ 88970 87168.

PLOT FOR SALE
3999/- 6999/- చ.గ. గన్నవరం మల్లవల్లి 4వేల ఎకరాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గర K తాడేపల్లి గొండూరు ఆగిరిపల్లిలలో EMI కలదు. ✆83749 36634

JOBS
WANTED male admin Incharges qualification any Degree. Age limit: 25 to 45 years (must be married) Salary upto: 20,000/- working location: Master minds college. Vijayawada. Contact: 96761 96218.
Wanted lady helper, Age 18 to 32, qualification: 10 th, place: Ayyappa nagar vijayawada (prefer Ayyappa nagar local person) Contact: 83090 07906
విజయవాడ ఇబ్రహీంపట్నంలోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు GST రిటర్న్స్, Tally, ఇన్వాయిస్‌లలో 6 నుంచి 8సం|| అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ✆ 91549 44100.
ప్రముఖ హాస్పిటల్ కు అభ్యర్థులు వెంటనే కావలెను. 1) శాంపిల్ కలెక్షన్ బాయ్స్ Q: ఇంటర్ (MLT/ DMLT) సొంత బైక్ 2) మార్కెటింగ్ (PRO's) డిగ్రీ, 0-2y Age:20-25y 3)రిసెప్షనిస్ట్ &అకౌంట్స్ Asst. Q:ఇంటర్/ డిగ్రీ HR@ 84999 01899.

MARKETING/ SALES
Paytm కంపెనీ విజయవాడలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. Q: 10th ఆపైన. Age: 18-36. స్మార్ట్ ఫోన్, బైకు ఉండవలెను. జీతం: 40K+ Inc ✆ 83282 99866/ 83283 09019.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

పరీక్షా పే చర్చలో పాల్గొనేందుకు పేర్ల నమోదు

పెడన గ్రామీణం: పరీక్షా పే చర్చలో పాల్గొనడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పేర్లను నమోదు చేసుకోవాలని ఎంఈఓ-1, 2 సలోమి, వైవీ హరిబాబ్ తెలిపారు. ఒత్తిడి లేని వాతావరణంలో సమర్థంగా పరీక్షలు ఎదుర్కోవడానికి, ప్రోత్సహించడానికి ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా సంభాషించి మార్గదర్శనం చేస్తారని పేర్కొన్నారు. 6 నుంచి 12 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వ, జడ్పీ పురపాలక, కార్పొరేషన్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, సామాజిక సంక్షేమ, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, అన్ని యాజమాన్యాల ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఇతర వివరాలకు ఫోన్ నంబరు 98481 43855లో సంప్రదించాలని సూచించారు.

ధర వరలు

టమాట 48, వంగ 20, బెండ 36, పచ్చిమిర్చి 38, కాకర 48, క్యాబేజీ 24, క్యారెట్ 35, దొండ 34, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 42, దోస 35, సొర 20,18, అరటికాయ 7,8, చిక్కుళ్లు 40, బీర 40, చామదుంప 26, మునగ 15/14, కంద 40, బీట్‌రూట్ 30, కీరదోస 40, బీన్స్ 80, క్యాప్సికం 60, అలసందలు 50, చిలకడదుంప 40, క్యాలీఫ్లవర్ 14/07, పుదీనా 15/05. మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.

సినిమాలు

రేవతి: అవతార్-3
మినీ రేవతి: గుర్రం పాపిరెడ్డి
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట్: అవతార్-3

- న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? పెడన 14, 15 వార్డుల్లో రహదార్లపై చెత్త డంపింగ్ పేరుకుపోతున్నాయి. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. **-జిలాని**

✓ చెత్తను తొలగించే కంపాక్టర్ మరమ్మతుల్లో ఉంది. త్వరలో సమస్య పరిష్కారమవుతుంది. **-హరికిశోర్, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్. - న్యూస్‌టుడే, పెడన**

★ నగరంలోని మాచవరం మార్కెట్ కమిటీ కార్యాలయానికి వెళ్లేదారిలో చెత్త మేట వేసుకుపోయింది. తరచూగా అక్కడ చెత్త, వ్యర్థాలతో నిండిపోవడంతో విద్యార్థులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులకు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించి, చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ★ నగరంలోని రేవతీ కూడలి నుంచి రామానాయుడుపేట వెళ్లే ప్రాంతంలోని డ్రెయిన్‌లో పూడిక తొలగించకపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారిం ది. స్థానికులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో స్పందించి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **– మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

ఆరోగ్య కేంద్రాల నిర్మాణం ప్రారంభం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో నాలుగు ఆరోగ్య కేంద్రాల నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని పీహెచ్‌సీ వైద్యాధికారి వై. దుర్గయ్య తెలిపారు. కొంకేపూడి, కమలపురం, ఉరివి, చెన్నూరు గ్రామాల్లో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. వీటి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.36లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు వివరించారు. బోడవరం సామాజిక భవన నిర్మాణం సోమవారం ప్రారంభించినట్లు తెలిపారు. కూడూరు, కృష్ణాపురం, కొంకేపూడి, గురివిందగుంట గ్రామాల్లో సామాజిక భవనాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు.

ఆలోచన.. ఆవిష్కరణ.. అదుర్స్

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట): విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్ర సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించడమే ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లా మండల స్థాయిలో ప్రయోగ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో ఉత్తమ నమూనాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. నగరంలోని లేడి యాంప్టిల్ పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించగా బందరు, పెడన నియోజకవర్గాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు తమ నమూనాలతో ఆకట్టుకున్నారు.

అవసరం మేర తడి.. నీటి వృథాకి అడ్డుకట్ట

ప్రతి నీటి బొట్టుని ఒడిసి పట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చాలా మంది అవసరానికి మించి వినియోగిస్తూ నీటిని వృథా చేస్తున్నారు. ఈ సమస్యకు తమ నమూనా పరిష్కారం చూపుతుందని బేడియాంప్లేట్ పాఠశాలకు చెందిన **డి.యుక్తిక, బి.ఇందుశ్రీ** అంటున్నారు. 9వ తరగతి చదువుతున్న వీరు సెన్సార్‌తో పనిచేసే ఓ ప్రయోగాన్ని తీర్చిదిద్దారు. నీటిని అందించే ట్యాంకు వద్ద అమర్చితే మొక్కలకు ఎంత అవసరమో అంతే తడి అందించి ఆగిపోతుంది. మళ్లీ అవసరమైతే ఆటోమేటిక్‌గా ఆన్ అయి నీరు అందిస్తుంది. ఇంటి తోట నుంచి వ్యవసాయం చేసేవారికి ఉపయుక్తంగా ఉంటుంది.

వర్షపు నీటి వినియోగం.. సహజసిద్ధ వ్యవసాయం

వర్షపు నీటిని వినియోగించడంతో పాటు సహజసిద్ధ వ్యవసాయం చేయడం ద్వారా వనరులను సద్వినియోగం చేసుకుంటూ అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని అంటున్నారు మచిలీపట్నం మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు **ఎన్.నవకిషంత్, ఎం.ప్రణీత్‌లు.**

డాబాపై పడే వర్షపు నీటిని ఓ పైపు ద్వారా ట్యాంకులో నిల్వ చేయాలి. అ నీటిని బిందుసేద్య విధానంలో ఇంట్లోని తోటలకు వినియోగించుకుంటే నీటి సమస్య ఉండదు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలతో వర్మీ కంపోస్టు ఎరువు, గోశాల నుంచి వచ్చే గోమయంతో పంచగవ్య లాంటి కషాయాలను సాగు, పెరటి తోటలకు వినియోగించుకోవచ్చు.

ప్లాస్టిక్‌ను తిరిగి వినియోగిద్దాం

ప్లాస్టిక్‌ను పాడేయకుండా తిరిగి వినియోగించడం ద్వారా అవసరాలకు ఉపయోగపడే పరికరాలను రూపొందించడంతో పాటు ఆక్సిజన్ కూడా ఉత్పత్తి చేసుకోవచ్చని బంటుమిల్లి మండలం అర్తమూరు జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థిని **జి.మోక్షిత** చెబుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలను చిన్నచిన్న ముక్కలుగా చేసి ద్రావణంగా మార్చిన తరవాత డ్రమ్ములు, బక్కెట్లు తదితర వస్తువులు తయారు చేయవచ్చు. ఈ ప్రక్రియలో వచ్చే గాలిని శుద్ధి చేసి ఆక్సిజన్ సిలిండర్‌లోకి ఎక్కించి ఆసుపత్రుల్లో వినియోగించుకోవచ్చు. ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక మందికి ఉపాధి కల్పించవచ్చని వివరించింది.

వసతిగృహానికి సీలింగ్ ఫ్యాన్ల వితరణ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హైనీ హైస్కూల్ బాలుర వసతిగృహానికి రూ.10వేల విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లు సోమవారం బహూకరించారు. చంద్రజ్‌చౌదరి, శ్రీరాజ్ చౌదరి జన్మదినం సందర్భంగా వారి తలిదండ్రులు కన్నెగంటి అనిల్‌కుమార్, వందన ఆర్థిక సహకారంతో ఫ్యాన్లను హాస్టల్ వార్డెన్ అశోక్‌కు అందించారు.

జీ రామ్ జీ బిల్లు రద్దు చేయండి

బంటుమిల్లి, న్యూస్‌టుడే: జీ రామ్ జీ బిల్లును రద్దు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఇన్‌ఛార్జి ఎంపీడీవో నీరజాక్షికి వినతపత్రం అందించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మాజేటి శివశ్రీనివాసరావు, లంకదాసుల అజయ్‌ఘోష్, పొదిలి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మినుము సాగుతో అధిక లాభాలు

పెడన, న్యూస్‌టుడే: మినుము సాగులో యాజమాన్య పద్ధతులను కచ్చితంగా పాటించిన రైతులు మంచి లాభాలు పొందుతారని మండల ఏవో సజ్జా జెన్నీ పేర్కొన్నారు. నందమూరులో సోమవారం మినుము సాగులో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. 60-90 రోజుల్లో దిగుబడులనిచ్చే మినుము తక్కువ కాలంలో రైతులను ప్రగతి దిశగా ముందుకు నడిపిస్తుందన్నారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలని, ఇందుకు విరుద్ధంగా సాగు చేపట్టిన రైతులకు నష్టాలు తప్పవని స్పష్టం చేశారు. తెగుళ్లకు ఎప్పటికప్పుడు సస్య రక్షణ చర్యలు చేపట్టడాన్ని విస్మరించకూడదని చెప్పారు. ఏ దశలో ఏ విధమైన తెగుళ్ల ఆశిస్తాయన్న దానిపై అవగాహన కల్పించారు.

ఆటోలోని చిన్నారికి పోలియో చుక్కలు వేస్తూ..

నూరు శాతమే లక్ష్యం

కృత్తివెన్ను: మండల వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. 100 శాతం లక్ష్యం పూర్తి చేయడానికి ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు వైద్యుడు సాయిసందీప్ తెలిపారు.

ఉపాధ్యాయుల జిల్లా స్థాయి ఆటల పోటీలు

గూడూరు, కృత్తివెన్ను: ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం ఉపాధ్యాయుల జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ సంగా మధుసూదనరావు ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. త్రోబాల్ విభాగంలో మహిళలకు, క్రికెట్‌లో పురుషులకు పోటీలు నిర్వహించగా వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. త్రోబాల్ పోటీల్లో ఉయ్యూర్ డివిజన్ విజయం సాధించగా మచిలీపట్నం డివిజన్ ద్వితీయ స్థానం సాధించినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తి అరుణ తెలిపారు. క్రికెట్ పోటీల్లో మచిలీపట్నం డివిజన్ విజయం సాధించగా, ఉయ్యూరు డివిజన్ ద్వితీయ స్థానం సాధించింది. హెచ్ఎం జి.విజయకుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు చిలుకోటి రాజేజ్ తదితరులు పర్యవేక్షించారు.

త్రోబాల్ పోటీల్లో విజేతగా ఉయ్యూరు జట్టు..

ట్రోఫీతో మచిలీపట్నం డివిజన్ క్రికెట్ జట్టు

ఆర్థిక సంఘం నిధులతో రహదారులు

పెడన, న్యూస్‌టుడే: 15వ ఆర్థిక సంఘం నిధులు రూ30.50లక్షలతో పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎనిమిది సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు చెప్పారు. స్థానిక 7వ వార్డులో పురోగతిలో ఉన్న సిమెంటు రోడ్డు పనులను కౌన్సిలర్ కటకం ప్రసాద్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. మున్సిపల్ శాఖా మంత్రి పెడనలో పర్యటించిన సమయంలో పట్టణానికి మంజూరైన రూ.2కోట్ల నిధులతో త్వరలో పనులు చేపడతామని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో దశలవారీగా మౌలిక సదుపాయాల్ని పూర్తి స్థాయిలో కల్పించనున్నట్లు తెలిపారు.

ప్రతిభ చాటుకునేందుకు పోటీలు దోహదం

మచిలీపట్నం (గొడుగుపేట): నగరంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్, రామకృష్ణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ ఎఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా ఆయా పాఠశాలల విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. నాగార్జున పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన పోటీల్లో కె.శ్రీవల్లీ(6వ తరగతి), సీహెచ్ హవిలాగ్రేస్(10వ తరగతి), హబీబ్‌ఫాతిమా(10వతరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. హెచ్ఎం దివ్య, ఉపాధ్యాయులు నాగజ్యోతి, రామకృష్ణ, టి.అనిత, పాహినా తదితరులు బహుమతులు అందించారు. విజేతలకు కరస్పాండెంట్ సుందరరామ్ అభినందనలు తెలిపారు.

☛ రామకృష్ణ ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో నిర్వహించిన పోటీల్లో పి.చేతన్ శివసాయిమణి (9వ తరగతి), జి.హర్షసంజయ్ (8వతరగతి), పి.జ్ఞానేశ్వర్(9వతరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు హెచ్ఎం సీహెచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు మీర్జా లయాక్‌హుస్సేన్, ఏఎన్‌వి మల్లేశ్వరి, కె.శేఖరరావు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ సీహెచ్ రామకృష్ణారావు అభినందనలు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిభ చాటుకోవడానికి పోటీలు దోహదపడతాయని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈనాడు సంస్థలు విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

నాగార్జున పబ్లిక్ స్కూల్లో విజేతలతో ఉపాధ్యాయులు

రామకృష్ణ స్కూల్లో విజేతలతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

చెన్నూరులో చెరువుల తవ్వకాలపై అభ్యంతరం

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతులు

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం చెన్నూరులోని సర్వే నం. 381, 382లో చేపట్టిన చెరువుల తవ్వకాలను వెంటనే నిలిపి వేయించాలని కలెక్టర్‌కు ఆ గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌ను కలిసిన రైతులు చెరువుల తవ్వకాలతో తమ పంట భూములు బీడుగా మారతాయని చెప్పారు. సరిహద్దున మురుగు నీటి డ్రెయిన్ లేకుండానే మత్స్యశాఖ అనుమతులు జారీ చేసిందని, ఇది నిబంధనలకు విరుద్ధమని వివరించినా స్పందించడం లేదన్నారు. దాదాపు 70 ఎకరాల్లో చెరువుల తవ్వకాలు చేపడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ దీనిపై సమగ్ర విచారణ నిర్వహించాలని మత్స్యశాఖ జేడీ ఎ.నాగరాజును ఆదేశించారు. సాయంత్రం చెన్నూరు వచ్చిన జేడీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. బాధిత రైతుల తరపున గ్రామానికి చెందిన మహిళా రైతు గుడిశేవ తేజ ధరణి చెరువుల తవ్వకాలతో జరిగే నష్టాన్ని అధికారులకు వివరించారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.80లక్షలు

జీర్ణోద్ధరణ స్థితిలో వేణుగోపాలస్వామి ఆలయం

పెడన, న్యూస్‌టుడే: జీర్ణోద్ధరణ స్థితికి చేరిన పెడన మండలం కొప్పల్లిలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయశాఖ రూ.80లక్షలు విడుదల చేసింది. దాదాపు 200 ఏళ్ల కిందట నిర్మించిన ఈ ఆలయం పూర్తి శిథిల స్థితికి చేరడంతో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం నిధులు రూ.1.20కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపగా దేవాదాయశాఖ రూ.80లక్షలను ఇప్పటికే విడుదల చేసింది. మిగిలిన మొత్తాన్ని భక్తుల విరాళాల రూపంలో సిద్ధం చేస్తున్నట్లు గ్రామ తెదేపా నాయకుడు కాగిత వాసు చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్‌ను రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో సత్కరించారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని ఫణికుమార్ మంత్రి అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణుల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి కష్టపడి పనిచేయాలని, నిరుపేద బ్రాహ్మణులకు అండగా నిలవాలని సూచించారు.

జిల్లా జడ్జి, ఎస్పీలను కలిసిన ఏపీపీలు

మచిలీపట్నం కార్పొరేషన్ : తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా అద్దేపల్లి నిరంజనరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా జడ్జి జి.గోపి, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీ తిరుమాని సత్యనారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంకె వెంకటేశ్వరరావు జిల్లా ఎస్పీని కలిసి మొక్క అందజేశారు.

ఎస్పీకి మొక్క అందజేస్తున్న పీపీ, ఏపీపీలు

తోటివారికి సాయపడాలి

క్రిస్మస్ కేక్ కోస్తున్న కొమ్మారెడ్డి కిషోర్, శోభ దంపతులు

బంటుమిల్లి: ప్రతి ఒక్కరూ ఎవరినీ బాధ పెట్టకుండా తోటి వారికి సహాయపడే లక్షణాలు అలవరుచుకోవాలని స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ డైరెక్టర్ కిషోర్ అన్నారు. పాఠశాలలో సోమవారం సెమీ కిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట,పాటలు, నాటకాలతో క్రిస్మస్ తాత వేషధారణతో సందడి చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి కిషోర్, శోభ కేకు కోసి పంచారు. ☛ పెడనకు చెందిన బైలపాటి హర్షవర్ధన్ బల్లిపర్రు హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. అతను గత కొన్ని రోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం కొమ్మారెడ్డి కిషోర్ రూ.10వేలు సాయం అందించారు.

గోకవరం (మచిలీపట్నంరూరల్): మచిలీపట్నం మండలం గోకవరం శివారు రెడ్డిపాలెంలోని బాబాదర్బారులో సోమవారం సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. సయ్యద్‌బాజి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పీర్‌షావలి మాట్లాడుతూ మానవులు నేడు ఎదుర్కొంటున్న సమస్యలకు క్రీస్తు బోధనలు, సందేశాలు మార్గం చూపుతాయన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. కార్యక్రమంలో దర్బారు సభ్యులు పుల్లా శ్రీను, మంగయ్య, షేరాలి, సయ్యద్‌బాజి, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో డైరెక్టర్ సాబుజాన్, హెచ్ఎం ఝూన్సీ సాబు, కొమ్మారెడ్డి హైస్కూల్‌లో డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, నెహ్రూనగర్ జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం కాశీల అధ్యక్షతన సోమవారం గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కొమ్మారెడ్డిలో మాథ్స్ ఎక్స్‌పో జరగగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో నమూనాలను ప్రదర్శించారు.

బంటుమిల్లి సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో..

లక్ష్మీపురం పల్లెపాలెం, పోడు(కృత్తివెన్ను): మండల వ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా లక్ష్మీపురం పల్లెపాలెం, పోడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు టి.వి.ప్రసాద్, జె.వి. రామాంజనేయులు సమక్షంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గణితంపై విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

కరుణించయ్యా.. కరిమల వాసా

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు: బందరు, పెడన నియోజకవర్గాల్లోని వివిధ ఆలయాల్లో సోమవారం అయ్యప్ప పూజలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని చెమ్మనగిరిపేట అయ్యప్ప ఆలయంలో నిర్వహిస్తున్న పడి పూజా మహోత్సవాల్లో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ చేయగా భక్తులు, అయ్యప్ప దీక్షాపరులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు. గూడూరు మండలం రాయవరంలో అయ్యప్ప దీక్షాపరుల ఇరుముడుల కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు దీక్షాపరులు గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకుని శబరిమలకు పయనమయ్యారు.

గూడూరు: రాయవరంలో ఇరుముడుల పూజలో అయ్యప్ప దీక్షాపరులు

యోగాతో అద్భుత ప్రయోజనాలు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: యోగా ద్వారా అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చని స్వానుభవంతో చెబుతున్నట్లు కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఫైళ్ల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ చూపడం ద్వారా కలెక్టర్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాల్‌లో సోమవారం యోగా గురువులు, సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య యోగా సాధన వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఉద్యోగ నిర్వహణలో సత్వర నిర్ణయాలు తీసుకోవచ్చన్నారు. తన విధి నిర్వహణలో యోగా సాధన ఎంతో ఉపయోగపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో యోగా గురువులు గురునాథబాబు, మహాలక్ష్మి, చింతయ్య, శ్రీనివాస్, జ్యువెలరీ పార్క్ అసోసియేషన్ కార్యదర్శి జితేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బాలాజీని సత్కరిస్తున్న యోగా గురువులు, సభ్యులు

నలుగురు గంజాయి విక్రేతల అరెస్టు

పెనమలూరు: నలుగురు గంజాయి విక్రేతలను పెనమలూరు పోలీసులు అరెస్టు చేసి రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పెనమలూరు ఠాణాలో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, సీఐ మురళీకృష్ణ వివరాలు వెల్లడించారు. పోరంకి సాలిపేట రహదారిలోని మంచినీటి ట్యాంకు వద్ద కొందరు గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులకు ఆదివారం రాత్రి సమాచారం అందింది. ఇన్‌ఛార్జి సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు ఫిరోజ్, ఉషారాణి సిబ్బందితో కలిసి దాడి చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన సేపేని వరప్రసాద్, పసుమర్తి శ్రీసూర్య (పోరంకి), మొహమ్మద్ సులేమాన్ (గంగూరు), గడ్డం రాకేష్ (పోరంకి)ను అదుపులోకి తీసుకొని 2.5 కిలోల గంజాయి, 3సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడైన వరప్రసాద్, శ్రీసూర్య ఒడిశా, కొయ్యూరు నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించామని డీఎస్పీ చెప్పారు. ఈ కేసులో శివకుమార్, కౌశిక్ కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీర్ఘకాల సమస్యలకు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం

పొట్లపాలెం (మచిలీపట్నంరూరల్): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం లభిస్తుందని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో రూ.32లక్షల నిధులతో పంచాయతీ భవనానికి తెదేపా నేతలతో కలిసి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి 18నెలల్లో రోడ్లు, తాగునీరు, సాగునీరు వంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి రూ.కోట్ల నిధులు తెచ్చి గ్రామాల రూపురేఖలు మారుస్తున్నామన్నారు. కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, సీనియర్ తెదేపా నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జులు తలారి సోమశేఖర్, లంకే శేషగిరి, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి కాటం మధుసూదనరావు, పరసా రమేష్, పరింకయాల శివాజీ, మేకా గంగాధరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న కూటమి నేతలు

నడకదారి సమస్యతో సతమతం

పెడన: స్థానిక కొత్తపేట రైల్వేగేటు(ఎల్‌సీ నం. 31) పక్కగా ఉన్న పది కుటుంబాలు నడక దారి సమస్యను ఎదుర్కొంటున్నాయని బాధితులు సోమవారం స్థానిక తహసీల్దార్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ గేటు మొదట్లో రహదారిని ఆక్రమించి భవనాన్ని నిర్మించడంతో దిగువన ఉన్న కుటుంబాలు నడక దారిని కోల్పోయాయని పేర్కొన్నారు. గతంలో ఆక్రమణల కూల్చివేతకు జేసీ ఆదేశించినా మున్సిపల్ అధికారులు పాక్షికంగా చర్యలు చేపట్టారని, ఫలితంగా రెండేళ్లుగా ఈ సమస్య అపరిష్కృతంగా ఉందన్నారు. దీనిపై అప్పటికప్పుడు మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత రామాంజనేయుల్ని కార్యాలయానికి పిలిపించిన తహసీల్దార్ సమస్యను రెండ్రోజుల్లోపు పరిష్కరించాలని ఆదేశించారు. టౌన్ సర్వేయర్‌ను సర్వేకు ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. ☛ జింజేరులో తమ భూమిని ఆక్రమించి ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బాధితులు

'సబ్ పోస్టాఫీసు మూసివేత సరికాదు'

పెడన: స్థానిక బ్రహ్మపురంలోని సబ్ పోస్టాఫీసును ఈనెలాఖరు నుంచి మూసివేస్తున్నట్లు సమాచారం అందుకున్న స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మపురం ప్రాంతంలో దశాబ్దాలుగా పోస్టాఫీసు కొనసాగుతోంది. ఈ ప్రాంతంలో విస్తరించిన చేనేత, కలంకారీ పరిశ్రమల ఉత్పత్తుల రవాణా పోస్టల్ ద్వారా సులభతరమైంది. కార్మికులు వివిధ పథకాల కింద పొదుపు చేస్తున్నారు. ఇక్కడ ఒక సబ్ పోస్ట్ మాస్టర్, మరో అసిస్టెంట్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వర్క్‌లోడ్ తక్కువగా ఉంటోందన్న కారణంతో మూసివేస్తున్నట్లు సమాచారం. తపాలశాఖ సేవలను విస్తరిస్తున్న తరుణంలో పోస్టాఫీసును 2026 జనవరి 1 నుంచి మూసివేయాలన్న తపాలాశాఖ నిర్ణయాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. ఈ కార్యాలయాన్ని మూసేస్తే తపాలా సేవలకు 3 కి.మీ వెళ్లాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు సమస్యను లిఖిత పూర్వకంగా తెలియజేశారు. దీనిపై చీఫ్ పోస్టమాస్టర్ జనరల్‌కు వినతిపత్రాన్ని అందజేస్తామని స్థానిక ప్రముఖుడు బొడ్డు దీక్షనందుడు తెలిపారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం కొత్తపల్లి, మడిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కొత్తపల్లి హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఎ.వర్షిణి, బి.నిఖిత లాభసాటి వ్యవసాయం, మడిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు బి.ప్రశాంత్, బి.లావణ్య నీటి పరిరక్షణ-యాజమాన్యంపై ప్రాజెక్టులు రూపొందించారు. వీరిని, శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులు ఎస్.సౌమ్య, జి.అనూరాధలను ఎంఈవో శ్రీరామ్‌బాలాసింగ్ అభినందించారు.

సృజన చాటి బహుమతులు సాధించారు

విజేతలతో ప్రిన్సిపల్ విజయలక్ష్మి తదితరులు

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి శ్రీఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీ నిర్వహించారు. విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జీవన్ సాయి సీతారాం, శ్రీతమన్, అఖిల్‌కు మార్‌కు ప్రిన్సిపల్ ఏఎన్ విజయలక్ష్మి, కరస్పాండెంట్ వై.రాజబాబు బహుమతులు అందించారు.

గన్నవరం గ్రామీణం : ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్, వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎన్.పాల్ దయాకర్, సీహెచ్.జితేంద్ర, బి.షారోన్‌లను ప్రధానోపాధ్యాయిని కె.విజయలక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వారిని అభినందించారు.

ఈ రోడ్లలో ప్రయాణం నరకప్రాయమే

నున్న, న్యూస్‌టుడే

★ గుంతలతో ఒళ్లంతా హూనం ★ పట్టించుకోని సర్పంచులు

విజయవాడ రూరల్ మండలం నున్న, పాతపాడు, పి.నైనవరం, అప్పారావుపేట, అంబాపురం పంచాయతీల్లో రహదారులు అధ్వానంగా మారాయి. విజయవాడ నగర విస్తీర్ణం రోజురోజుకు ఈ గ్రామాల వరకు పెరుగుతోంది. నగరంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించే ప్రభుత్వ, బ్యాంకు ఉద్యోగులు ఈ ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. ఈ దశలో నగరం నుంచి ఈ గ్రామాలకు అనుసంధానం పెరుగుతోంది. ఈ ప్రాంతాల నుంచి నగరానికి ప్రతి రోజు లక్షల సంఖ్యలో వాహనదారులు, గ్రామస్థులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అయినా అడుగుకు ఒక గుంత దర్శనమిస్తోంది. వీటిని పూడ్చాలని ఇప్పటికే పలుమార్లు అధికారులకు గ్రామస్థులు విన్నవించినా ఫలితం లేదు.

★ నున్న ప్రధాన రహదారి మార్గం నుంచి సుమారు ఐదు కిలోమీటర్లు, అంతర్గత వీధులన్నీ గుంతలతో ఉన్నాయి. పి.నైనవరం నుంచి పాతపాడు వచ్చే ప్రధాన రహదారి మార్గం మరింత అధ్వానంగా మారింది. అంబాపురం ప్రధాన రహదారి మార్గం నుంచి పి.నైనవరం వెళ్లే రహదారి మార్గం కంకర తేలి ఉంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా ఈ మార్గం చెరువును తలపిస్తోంది.

అధ్వానంగా పి.నైనవరం- అంబాపురం రహదారి

★ అంబాపురం ప్రధాన రహదారి వంతెనపై గుంతలు ఏర్పడ్డాయి. పక్కనే బైపాస్ వద్ద ఉన్న జక్కంపూడి కాలనీకి వెళ్లే రహదారి మార్గం కీర్తి రెస్టారెంట్ అండ్ బార్ వద్ద రోడ్డుపై ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి.

★ ఈ గ్రామాల సర్పంచులు రహదారుల మరమ్మతులపై పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం దృష్టి సారించి బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో చెత్త తొలగింపు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై ఉయ్యూరు పురపాలక సంఘ పరిధిలో రోడ్డు పక్కన వేసిన చెత్తను పురపాలక సంఘం ఇంజినీరింగ్ విభాగం తొలగిస్తోంది. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పురపాలిక సంఘ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ ఆదేశాల మేరకు రోడ్డుపక్కన పేరుకున్న వందల టన్నుల చెత్తా చెదారాన్ని పొక్లెయిన్లతో తొలగిస్తున్నారు. ఈ జాతీయ రహదారి వెంట రోడ్డు పక్కన ఉయ్యూరు, గండిగుంట పరిసర గ్రామాల్లోని వ్యాపారులు, హోటళ్ల చెత్తను వాహనాల్లో తీసుకువచ్చి రోడ్డు పక్కన పడేయడంతో అపరిశుభ్రత పెరిగి.. చెత్త రోడ్డు పైకి వస్తోంది. రహదారిలో ప్రయాణించేవారు దుర్గంధం భరించలేని పరిస్థితి నెలకొంది.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్టు

పెనమలూరు, న్యూస్‌టుడే : నలుగురు గంజాయి విక్రేతలను పెనమలూరు పోలీసులు అరెస్టు చేసి రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాలను పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకర్ల సమావేశంలో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, సీఐ మురళీకృష్ణ వెల్లడించారు. పోరంకి సాలిపేట రహదారిలోని మంచినీటి ట్యాంకు వద్ద కొందరు గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులకు ఆదివారం రాత్రి సమాచారం అందింది. దీంతో ఇన్‌ఛార్జి సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు ఫిరోజ్, ఉపేంద్ర సిబ్బందితో కలిసి దాడి చేశారు. సింగ్‌నగర్‌కు చెందిన సేపేని వరప్రసాద్, పసుపులేటి శ్రీసూర్య (పోరంకి), మొహమ్మద్ సులేమాన్ (గంగూరు), గద్దం రాకేష్ (పోరంకి)ను అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండున్నర కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరిలో ప్రధాన నిందితుడైన వరప్రసాద్, శ్రీసూర్య ఒడిశా, కొయ్యూరు వెళ్లి గంజాయి తక్కువ ధరకు కొని స్థానికంగా ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించామని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు. వరప్రసాద్‌పై గతంలోనూ గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో శివకుమార్, కౌశిక్ అనే మరో ఇద్దరు పరారీ ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్, పాస్టర్లు, నాయకులు

కంకిపాడు, న్యూస్‌టుడే : తెదేపా ఆధ్వర్యంలో కంకిపాడు పడమర ఫ్లైఓవర్ సమీప మద్దాలి తిరుమలరావు తోటలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలను ఆచరిస్తే సమాజంలో శాంతి, సామరస్యం, ఆనందమయ జీవనం సాధ్యమవుతుందన్నారు. భక్తి గీతాలు, పరిశుద్ధ గ్రంథపఠనం, క్రిస్మస్ పాటలు, బాలల నృత్య రూపకాలతో ప్రాంగణంలో పండగ సందడి నెలకొంది. వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఫాస్టర్లు, విచారణకర్తలు, విశ్వాసులు పాల్గొన్నారు. వేడుకల నిర్వహణ కమిటీ ప్రతినిధులు, దైవజనులను సత్కరించారు. పాస్టర్లు సీహెచ్ స్టీఫెన్, వై.రత్నబాబు, జాయ్ డానియేల్, తెదేపా నాయకులు జంపని వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి హరికృష్ణ, బోడే వెంకటరామ్, చిట్టూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, జనసేన జిల్లా ప్రతినిధి పులి కామేశ్వరరావు, భాజపా నాయకుడు గొల్లపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న యార్లగడ్డ సతీష్, రాజాబాబు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లిలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తెదేపా నాయకుడు కలపాల శ్రీధర్(రాజాబాబు) ఆధ్వర్యంలో నారాయణపురం కాలనీకు చెందిన 320 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రైల్వేపేటలోని చర్చికి డిజిటల్ మ్యూజిక్ సిస్టమ్ అందజేశారు. అనంతరం కేకు కోసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, సర్పంచి పిల్లా అనిత, ఎంపీటీసీ సభ్యుడు అమృతపల్లి సూర్యనారాయణ, సహకార సంఘం ఛైర్మన్ కలపాల నానిబాబు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్నేపల్లి రామలక్ష్మి, నాయకులు గుండపనేని ఉమాప్రసాద్, మూల్పూరి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పక్కకు వెళితే ప్రమాదమే

ఉయ్యూరు- కాటూరు ప్రధాన రహదారిలో కాటూరు ప్రధాన కూడలికి సమీపంలో కొంతమేర మార్జిన్ కూలింది. వాహనాలు ఎదురైనప్పుడు పక్కకు వెళ్లలేని పరిస్థితి. రాత్రి వేళ ఏ మాత్రం ద్విచక్ర వాహనదారులు పక్కకు వెళ్లినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

– న్యూస్‌టుడే, కాటూరు (ఉయ్యూరు గ్రామీణం)

అనవసర వ్యయం.. పట్టించుకోరా?

యార్డు వద్ద కంచె బయట పడేసిన చెత్త

ఉయ్యూరు ఒకటో వార్డు పరిధిలో ఎగినిపాడు రోడ్డులోని చెత్త డంపింగ్ యార్డు వద్ద చెత్త యార్డు లోపలికి వేసేందుకు తాత్కాలిక గోడ ఏర్పాటు చేశారు. కానీ బయట కూడా చెత్త వేస్తున్నారు. ఇప్పటికే దూరంగా ఉన్న డంపింగ్ యార్డుకు చెత్త చేరవేయడానికి ఖర్చు అధికంగా అవుతుంటే బయట వేసిన చెత్తను తిరిగి లోపలికి తోయడానికి పొక్లెయిన్‌కు రూ.లక్ష వెచ్చించాల్సి వస్తోంది. అదేదో ట్రాక్టర్లు లోపలికి వెళ్లేలా రోడ్డు నిర్మించి లోపలే వేస్తే ఖర్చు తగ్గుతుందని ప్రజలు అంటున్నారు. – న్యూస్‌టుడే, ఉయ్యూరు

చెరకు రైతులకు డబ్బు విడుదల

ఉయ్యూరు, న్యూస్‌టుడే : చెరకు రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేసీపీ యాజమాన్యం ముందుకెళుతుందని, వచ్చే సీజన్‌కు ఎక్కువ విస్తీర్ణంలో రైతులు చెరకు సాగుకు ముందుకు రావాలని కేసీపీ కర్మాగార యూనిట్ హెడ్ వై.సీతారామదాసు కోరారు. కేసీపీకి 2025- 26 క్రషింగ్ సీజన్‌కు ఇప్పటివరకు తోలిన చెరకుకు టన్నుకు రూ.3290.50 ధర సోమవారం ఆయన విడుదల చేశారు. ఆయా డబ్బు రైతుల బ్యాంకు ఖాతాలకు సోమవారం జమ చేసినట్లు చెప్పారు. రైతులు మరింత సాగు చేసి పరిశ్రమకు సహకరించాలని, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమన్నారు. జనరల్ మేనేజరు (కేన్) వి.వి.పున్నారావు, డీజీఎం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అధికారి సంపత్‌కుమార్, ఇతర అధికారులు చంద్రబాబు, నరేంద కుమార్, కేసీపీ ఏరియా చెరకు రైతు సంఘ అధ్యక్షుడు ఎస్వీ కృష్ణారావు, రైతు సంఘ ప్రతినిధులు కృష్ణారావు, వెంకటేశ్వరరెడ్డి, శేషగిరిరావు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

నున్న, న్యూస్‌టుడే: నున్న వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో సోమవారం టాటా ఎలక్ట్రానిక్స్, బెంగళూరు ఫ్లెక్ట్రానిక్స్, చెన్నై మదర్‌సన్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించాయి. వాటిల్లో 102 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అనంతరం ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్నారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ నరెడ్ల సత్యనారాయణ, ప్రిన్సిపల్ పి.ఎస్ శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు

ఉయ్యూరుగ్రామీణం : అనధికార లేవుట్ల యజమానులపై చర్యలు తీసుకోని పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులు, నూజివీడు, గుడివాడ డీఎల్‌పీవోల, జిల్లా పంచాయతీ అధికారులు, కలెక్టర్లపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఉన్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉయ్యూరు మండలం గండిగుంట పంచాయతీలో 1986- 89 నుంచి 2011 వరకు 18 లేఔట్లకు గాను తొమ్మిదింటికి అనుమతి లేదని పేర్కొన్నారు. వీటిపై లోకాయుక్తకు తాను ఫిర్యాదు చేయగా అనధికార లేఔట్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటీ స్థలాలు స్వాధీనం చేసుకోవాలని లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి 2020లో ఉత్తర్వులు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటి నుంచి చర్యలు తీసుకోని అధికారులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

★ కానూరు సనత్‌నగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తొలగించడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడు'గా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారి కార్మికులను పంపి సమస్య పరిష్కరించారు. ★ పోరంకి లక్ష్మీపురం కాలనీలో మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదని స్థానికులు తెలిపారు. స్పందించిన పురపాలక సంఘ కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. **- కానూరు, పోరంకి, న్యూస్‌టుడే**

పెనమలూరులో జిల్లా వైద్యాధికారి విచారణ

ప్రజలను విచారిస్తున్న డీఎంహెచ్‌వో యుగంధర్

పెనమలూరు, న్యూస్‌టుడే : పెనమలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు, వైద్యులు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులపై జిల్లా వైద్యాధికారి పి.యుగంధర్ సోమవారం ఆసుపత్రిలో, గ్రామంలో విచారణ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య తగ్గిపోతుండటం, సేవల్లో లోటుపాట్లు, ప్రభుత్వం మారినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫొటోలున్న వైద్య పరీక్షల వివరాలు నమోదు చేసే పుస్తకాలను వినియోగిస్తున్నారన్న ఆరోపణలపై ఆయన విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య, వైద్య పరీక్షలకు వచ్చే రోగుల సంఖ్య పెరగాలని అధికారులు, సిబ్బందిని ఆయన హెచ్చరించారు. క్రమశిక్షణతో కూడిన సేవలు తప్పనిసరి చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష పుస్తకాలను ఆసుపత్రికి తీసుకు వచ్చారన్న సమాచారంపై ఇద్దరు రోగుల ఇంటికి వెళ్లి వారి నుంచి వివరాలు తీసుకొన్నారు. గతంలో అందజేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పుస్తకాలను రోగులు ఎవరైనా తీసుకువచ్చినా వినియోగించవద్దని ఆయన వైద్యాధికారులు బిజిలీ శ్రీనివాస్, రాజాకు స్పష్టం చేశారు.

హిందువులపై దాడులను సహించేది లేదు

కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న కూటమి నాయకులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : హిందువులపై దాడులను సహించేది లేదని భాజపా నాయకుడు గుళ్లపల్లి శ్రీనివాసరావు, జనసేన జిల్లా నాయకుడు పులి కామేశ్వరరావు, తెదేపా గ్రామ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కంకిపాడు బస్టాండు కూడలిలో ఏర్పాటు చేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులు, క్రిస్టియన్లపై జరుగుతున్న హత్యలు, దమనకాండకు నిరసనగా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏ దేశమైనా ఇతర మతస్తులను గౌరవించాలని.. వారి సంప్రదాయాలకు విలువ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దీవి రోహిణీకుమార్, కొండా నాగేశ్వరరావు, కుమార్, అన్నవరపు శివపార్వతి, బొడ్డపాటి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యావేత్త రామ్మోహనరావు మృతి

కిలారు రామ్మోహనరావు (పాతచిత్రం)

పెనమలూరు, న్యూస్‌టుడే : ప్రముఖ విద్యావేత్త, పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ కిలారు రామ్మోహనరావు (90) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఈయన ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. బీఏ ఎల్ఎల్‌బీ చదివిన అనంతరం ఈయన 1960లో అమెరికాలో ఎంబీఏ పూర్తిచేసి స్వదేశానికి తిరిగి వచ్చారు. అనేక ఏళ్ల పాటు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. రామ్మోహనరావు మృతదేహాన్ని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పలువురు గ్రామ ప్రముఖులు సందర్శించి నివాళి అర్పించారు. మృతుడి భార్య భారతి, కుమారుడు దుర్గాప్రసాద్, , కుమార్తెలు రాజ్యలక్ష్మి, భానును పరామర్శించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

పోరంకి, న్యూస్‌టుడే : రామానుజమ్ జయంతి పురస్కరించుకుని పోరంకి విజ్ఞాన్‌భారత్ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆటకట్టుకుంది. సోమవారం పాఠశాల డైరెక్టర్ కొడాలి రామశేషాద్రిరావు రామానుజమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథ్స్ ప్రాజెక్టులు, రోబోటిక్స్, సైన్స్ ప్రాజెక్టులతో సృజన చాటారు. ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఎన్ఆర్ఐ డైరెక్టర్ దుర్గాప్రసాద్, రాగ, మానస, సునీత, రామాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్ జంక్షన్ : మండలంలోని పలు పాఠశాలల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సోమవారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, గణిత అవధానం తదితర పోటీలు ఏర్పాటు చేశారు. వేలేరు జవహర్ నవోదయలో రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ ఎదునందన్, వైస్ ప్రిన్సిపల్ ఆదినారాయణ, గణిత ఉపాధ్యాయుడు రుద్ర లక్ష్మణ్ నివాళి అర్పించారు.

కానూరు : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా కానూరులోని నారాయణ ఈకేఎండీ పాఠశాలలో విద్యార్థులు గణిత నమూనాలు ప్రదర్శించారు.

కంకిపాడు గ్రామీణం : ఈడుపుగల్లు పరిధిలోని నలంద విద్యానికేతన్‌లో సోమవారం మాథ్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులకు మాథ్స్‌లో సులభ పద్ధతులు ఏవిధంగా చేయాలో అవగాహన కల్పించి పలు మోడల్స్, ప్రాజెక్టులు, చార్టులు, ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. పాఠశాల సీఏసీ సుధారాణి, మాథ్స్ హెచ్‌వోడీ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ

గన్నవరం గ్రామీణం : గుడివాడ డివిజన్ సైన్స్ ప్రదర్శనలో ఉంగుటూరు మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పొట్టిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్.జాహ్నవి, పి.సాత్విక బంగారు పతకాలను సాధించారు. ఉంగుటూరుకు చెందిన పి.అనూష, వి.వర్షిత రజత పతకాలను సొంతం చేసుకున్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థుల ప్రాజెక్టులు చూస్తున్న అధికారులు

గణిత నమూనాలు ప్రదర్శిస్తున్న కానూరు నారాయణ ఈకేఎండీ విద్యార్థులు

గన్నవరం గ్రామీణం : బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కరాటే పోటీల్లో విద్యార్థులకు పతకాలు

పతకాలు సాధించిన విద్యార్థులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : సామర్లకోటలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో స్థానిక ఎం.కె. విద్యాసంస్థ విద్యార్థులు పతకాల పంట పండించారు. ఆంధ్రప్రదేశ్ విక్టరీ షోటాఖాన్ కరాటే అసోసియేషన్ 4వ ఇన్విటేషన్ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో తమ విద్యార్థులు 16 బంగారు, రజత, కాంస్య పతకాల్ని సాధించారని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కె. బాబు తెలిపారు. వివిధ విభాగాల్లో ఆరుగురు ప్రథమ, ఆరుగురు ద్వితీయ, ముగ్గురు తృతీయ స్థానం, ఒకరు ప్రత్యేక బహుమతి సాధించినట్లు చెప్పారు. పాఠశాలలో వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తూ..

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసీడీఎస్ సీడీపీవో మంగమ్మ అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి శివారు వీకేఆర్ కళాశాలలో వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థినులకు సీఐ, ఎంపీడీవోతో కలిసి వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది నీరజ, సూపర్ వైజర్ పద్మావతి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి సహకరించండి

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శిరీష

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆధునిక సమాజంలోనూ బాల్య వివాహాలు చేయడం విచారకరమని, వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతి శిరీష తెలిపారు. సోమవారం కానుమోలు జడ్పీ హైస్కూల్‌లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్రాన్ని బాల్య వివాహ రహితంగా మార్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, దానికి అందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు హిమకుమారి, నాగమని, జగదీశ్వరి, సుమిత్ర పాల్గొన్నారు.

తెదేపా అధ్యక్షుడు గురుమూర్తికి సన్మానం

పెనమలూరు, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తిని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తెదేపా నేతలు పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపాకు తొలి నుంచి వెన్నెముకగా నిలిచిన బీసీలకు పార్టీలో గౌరవంతో పాటు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా గురుమూర్తిని నియమించడం బీసీలకు తెదేపాలో ఇస్తున్న ప్రాధాన్యం చిహ్నంగా ఆయన తెలిపారు. గురుమూర్తి పార్టీకి అందించిన సేవలు ఉన్నతమైనవిగా ఆయన వివరించారు. అనంతరం ఆయన పార్టీ నేతలతో కలిసి గురుమూర్తిని పట్టు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్, శొంఠి శివరాంప్రసాద్, ఈశ్వర్, సంగెపు రంగారావు పాల్గొన్నారు.

ఉయ్యూరు గ్రామీణం : గౌడ కార్పొరేషన్ ఛైర్మన్, బీసీ నాయకుడు వీరంకి వెంకట గురుమూర్తిని తెదేపా జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధిష్ఠానం నియమించింది. విజయవాడ నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉన్న గురుమూర్తిని... సోమవారం తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు వెళ్లి కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే గురుమూర్తిని అధ్యక్షుడిగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. బీసీలకు ఈ పదవి కేటాయించి సముచితం స్థానం కల్పించారని తెలిపారు. గురుమూర్తి నేతృత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కృషి చేస్తామని చౌదరి తెలిపారు.

బాలుడి అదృశ్యంపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే : యనమలకుదురుకు చెందిన ఓ బాలుడి అదృశ్యంపై కేసు నమోదైంది. 13 ఏళ్ల బాలుడు సోమవారం పాఠశాలకు వెళ్లలేదని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై సైకిల్‌పై ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడం, ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శిగా విక్రం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : తెలుగు నాయీ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర కమిటీలో కంకిపాడుకు చెందిన వణుకూరు విక్రంకు చోటు దక్కింది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో సంఘ గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి ఉమా మహేశ్వరరావు, అధ్యక్షుడు ఆకునూరు సుబ్బారావు తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విక్రంకు నియామక పత్రాన్ని అందజేశారు.

SALE

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VUYYURU
E.P.No 16/2025
IN
O.S.No. 43/2021

Between:
Kruthiventi Sambasiva Rao, S/o Ranga Rao, Hindu, aged about 56 yrs. Properties, R/o. D.No. 12-206, Vuyyuru Town, Vuyyuru Mandal, Krishna District ... **D.H.R**
And
Mudda Nageswara Sarma, S/o. Raghava Sarma, Hindu, aged about 69 years. Properties, R/o. Door No.7-526, Back side of C.D.C. Office, A.G.K. Nagar, Thotlavalluru Road, Vuyyuru Village and Mandal, Krishna District ... **J.D.R.**

ఈ నెంబరులో డిక్రీ బాకీ వగైరాల ఖర్చులకు గాను J.D.R తాలూకు యీ దిగువ షెడ్యూలు ఆస్తి జప్తు కాబడి వేలము నిమిత్తం ది. 19-01-2026వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం గం.10.30 లగాయతు పై కోర్టు వారి యెదుట వేలం జరుగును. కనుక పాటదారులు పాటలో పాల్గొనవచ్చును.

SCHEDULE

Document No. 689/2012, An extent of 186.3 sq. yards or 155.52 sq.mts of house site and Ground, First, Second floors RCC building therein bearing D.No. 7-526, Assessment No. 1144004978 in R.S.No.983 situated at Vuyyuru, Vuyyuru Mandal, Krishna District within the limits of Vuyyuru Nagara Panchayat area and within the Sub Registry of Vuyyuru, Krishna District is being bounded by: **East:** Property wall of Battu Bhaskara Rao, **South:** Property wall of Gadde Hemalatha, **West:** Property of Tripuraneni Balaji, **North:** Road. Within the above said boundaries an extent of Ac.0-83 cents or 0.336 Hectors of wet land

D.H.R. Value is .. Rs. 14,00,000/-, Amin's value .. Rs. 95,00,000/- SRO Market value .. Rs. 24,42,200/-, House Tax per year .. Rs. 3000/-

N.B.:- ఉయ్యూరు సబ్ రి॥ ఆఫీసులో ది. 01-01-2000 నుండి 09-10-2025వ తేదీ వరకు ఇ.సి. తీసుకోవడమైనది. ఇ.సి.దాఖలా 3వ ఎంట్రీ ప్రకారము ది.10-02-2012వ తేదీన శివకవి విజయలక్ష్మి గారి వద్ద జె.డి.ఆర్. కొనుగోలు చేసి క్రయ దస్తావేజు పొందుట ద్వారా జె.డి.ఆర్.కు హక్కు సంక్రమించినందున Free of Encumbranceగా వేలము కావలెను.

వేలము తేది: ది. 19-01-2026.

P. SRI RAMPRASAD, J. NAGA DURGA, Advocates, Vuyyuru-521 165, Krishna District, Cell: 81437 93908

ఉయ్యూరు, ది. 22-12-2025

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

గుడివాడ

అందరి సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న ఎంపీపీ రజనీకుమారి

ఘంటసాల: అందరి సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ వేమూరి రజనీకుమారి తెలిపారు. సోమవారం ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చినకళ్లేపల్లి సర్పంచి గుత్తికొండ రాము మాట్లాడుతూ రాత్రిళ్లు రోడ్లపై భారీ వాహనాలు పలు లైట్లు అమర్చుకొని వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ, నీటిపారుదల, విద్యుత్, శిశుసంక్షేమం, తదితర అంశాలపై పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడారు. జడ్పీటీసీ సభ్యుడు తుమ్మల మురళీకృష్ణ, ఎంపీడీవో డి.సుబ్బారావు, డీటీ కనకదుర్గ, సర్పంచిలు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి అందుకుంటున్న కాజ విద్యార్థులు

కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే: జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కాజ జడ్పీ పాఠశాల విద్యార్థుల అంశానికి ప్రథమ బహుమతి లభించింది. లెక్కల ఉపాధ్యాయురాలు మేకా రాణి ఆధ్వర్యంలో విద్యార్థినులు పి.ప్రవక్తి, కె.జనని(9వ తరగతి) ప్రదర్శించిన రిక్రియేషనల్ మేథమేటిక్స్ అంశం రాష్ట్రస్థాయికి ఎంపికైంది.

సిబ్బందితో సమావేశమైన పురపాలక కమిషనర్ మనోహర్

ప్రతీ లేఔట్, భవనం పరిశీలించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: లేఔట్ రెగ్యులైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్) పరిశీలనలో భాగంగా పట్టణంలోని ప్రతీ లేఔట్, ప్రతీ భవనం పరిశీలించాలని గుడివాడ పురపాలక సంఘ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఆయన పట్టణ ప్రణాళికా విభాగం, లైసెన్సు ఇంజినీర్లతో, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. క్రమబద్ధీకరణ చేసుకోని వారు 23 జనవరి 2026లోగా చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో అక్రమ కట్టడాలు 446లో కేవలం 41 మంది మాత్రమే బీపీఎస్‌కు దరఖాస్తు చేశారని మిగిలిన వారు వెంటనే దరఖాస్తు చేయాలన్నారు. సిటీ ప్లానర్ ఏసుబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నయసూరి పురస్కారం ప్రదానం

పురస్కారం అందుకుంటున్న రాజరాజేశ్వరి

గుడివాడ(సత్యనారాయణపురం): తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ఆంజనేయపేటలోని సీపీఎం కార్యాలయంలో పరవస్తు చిన్నయసూరి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నయ సూరి తెలుగు సాహిత్యానికి విశేషమైన కృషి చేశారని పిన్నమనేని భవానీ పేర్కొన్నారు. మచిలీపట్నానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గురజాడ రాజరాజేశ్వరికి పరవస్తు చిన్నయసూరి పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీజీ ఆంజనేయులు, డీఆర్‌బీ ప్రసాద్, అవిర్నేని వెంకటేశ్వరరావు, మోకా మాధవరావు, ఎ.గోపిరెడ్డి, పి.లక్ష్మయ్య, ఆర్‌సీపీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెదేపాకు కార్యకర్తలే బలం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. వెంట్రప్రగడ గ్రామంలో దోసపాడు నీటిసంఘం అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు బంధువు, తెదేపా కార్యకర్త పాలడుగు హిరణ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా సోమవారం ఆయన పెదకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు.

పాముల బెడద.. బడికి వెళ్లాలంటే దడ

మండల పరిషత్ ఎస్టీ ప్రాథమిక పాఠశాల

గురజాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: పమిడిముక్కల మండలం, గురజాడ గిరిజన కాలనీలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో పాముల బెడదపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పిల్లలను బడికి ఎలా పంపాలని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యనే ఒకదానిని స్థానికులు చంపారని ఉపాధ్యాయినులు తెలిపారు. ఇద్దరు ఉపాధ్యాయినులు, 23 మంది విద్యార్థులతో ఉన్న ఈ బడిని చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే.. చుట్టూ రేకుల దడి, రేకుల పైకప్పుతో తలుపులు దర్వాజాలు లేకుంది. ప్రస్తుతం ఉన్న గచ్చు పగిలి కన్నాలు ఏర్పడ్డాయని, అందులో నుంచి కాళ్లజెర్రులు వస్తున్నాయి.. రాత్రి వేళ పరిసరాల నుంచి వచ్చిన పాములు ఈ కన్నాల్లోకి చేరుతున్నాయని విద్యార్థులు తెలిపారు. ఇటీవల బాత్‌రూములోకి వెళ్లిన పాము బయటకు వచ్చేవరకు పిల్లలతో సహా రోడ్డుమీద నుంచున్నట్టు ఉపాధ్యాయినులు తెలిపారు.

❖ మా అబ్బాయి మూడు చదువుతున్నాడు. మొన్న బళ్లో పాము వచ్చి సంచీల మధ్యన ఉందని చెపితే భయపడిపోయాం. తరువాత ఎవరో చంపటానికి వస్తే దొరకకుండా పోయిందన్నారు. అప్పటి నుంచి వాడిని బడికి పంపాలంటే భయమేస్తోంది. జాగ్రత్తగా చూడమని పంతులమ్మకే చెప్పాం. – వెలుగు రమణమ్మ

❖ చదువుకుంటారని పిల్లల్ని బడికి పంపుతుంటే ఈ పాముల బెడద మమ్మల్ని బెంబేలెత్తిస్తోంది. చుట్టూ గోడ కట్టించి గచ్చు బాగుచేయించాలి. – కందుకూరి రమణమ్మ

❖ ప్రస్తుతం ఉన్న బడి పరిస్థితి ఏమీ బాగోలేదు. కొత్త భవన నిర్మాణానికి తీర్మానం చేశాం. త్వరలో భవన నిర్మాణం, పూర్తి చేస్తాం. - సీతారామరాజు, ఎంపీడీఓ, పమిడిముక్కల

అన్న క్యాంటీన్ ప్రారంభమెపుడో...

చల్లపల్లి, న్యూస్‌టుడే

చల్లపల్లిలో అసంపూర్తి నిర్మాణం

చల్లపల్లి మండల కేంద్రంలో నిర్మించిన అన్న క్యాంటీన్ భవనం నిరుపయోగంగా ఉంది. అది ఎప్పుడు ప్రారంభమవుతుందా అని ప్రజలు నిరీక్షిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఈ భవన నిర్మాణం పూర్తయింది. 2019లో దీన్ని ప్రారంభించాలన్న ఉద్దేశంతో ఏర్పాట్లు సాగుతున్న దశలోనే సార్వత్రిక ఎన్నికలు వచ్చాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఐదేళ్ల పాలనలో క్యాంటీన్లు మూతపడిన విషయం తెలిసిందే. చల్లపల్లిలో భవనం ఉన్నప్పటికీ వినియోగంలోకి రాకపోవడంతో నిరుపేదలు, వలస కూలీలు, రోజువారీ కార్మికులు ఆకలి తీర్చుకునే అవకాశాన్ని కోల్పోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

❖ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో చల్లపల్లిలో కూడా క్యాంటీన్ ప్రారంభిస్తారని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

❖ భవనం నిర్మాణం, ప్లాస్టరింగ్ పనులు పూర్తయ్యాయి. వాటర్‌ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. అయితే విద్యుత్ పనులు చేయాల్సి ఉంది. ఆ భవనం ముందుభాగంలో ఎలివేషన్ వర్కు మిగిలి ఉంది. క్యాంటీన్‌ను ప్రారంభించాలంటే ఈ అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

క్విజ్ పోటీల్లో ఉషోదయ విద్యార్థుల ప్రతిభ

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జుఝువరం ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో అత్యంతప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపల్ ఎండీ. రఫి సోమవారం తెలిపారు. పామర్రు ప్రగతి విద్యాసంస్థ వారు పదో తరగతి సబ్జెక్టుల వారీగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన మేడిశెట్టి డింపుల్ ప్రియ, ముసిబూన ప్రథమస్థానంలో నిలిచారన్నారు. సైన్స్ విభాగంలో చరిష్మ, గట్టా సూర్య తేజస్విని, కొలుసు దివ్య, గర్రా అక్షయలు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వీరికి ప్రగతి విద్యా సంస్థల అధినేత ఎస్.పూర్ణచంద్రరావు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారన్నారు. విద్యార్థులను, గణితం, సైన్స్ ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

విజేతలతో ప్రిన్సిపల్ కె.నాగసూర్యతేజ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక విజ్ఞాన్ విహార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. వి.ఆర్యన్ ప్రథమ, ఎం.దివ్య ద్వితీయ, కె.డింపుల్ శ్రీహర్షిత తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ కె.నాగసూర్యతేజ బహుమతి ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు కె.నీలిమ, ఎ.శిరీష పర్యవేక్షించారు.

పోటీ పరీక్షలకు సమకాలీన జ్ఞానం అవసరం

విజేతలతో ప్రధానోపాధ్యాయిని జి.పద్మావతి

గుడివాడ, న్యూస్‌టుడే: నేడు పోటీ పరీక్షలలో ముందుండాలంటే సమకాలీన జ్ఞాన సముపార్జన అవసరమని మాంటిస్సోరి ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.పద్మావతి పేర్కొన్నారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. విజేతలుగా మహ్మద్ అఫ్రిన్ ప్రథమ, సీహెచ్.కృష్ణ కౌశిక్ ద్వితీయ, కె.రుషిల్ సాయి తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని పద్మావతి, ఉపాధ్యాయులు టీఎస్ బాబు, జి.శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

ఆలయంలో పూజలు

ఆలయంలో వీరంకి గురుమూర్తి, ఇతర నాయకులు

మోపిదేవి, న్యూస్‌టుడే: తెదేపా కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ఏపీ రాష్ట్ర గురుకుల పాఠశాలల కార్యదర్శి పి.మాధవీలత సోమవారం మోపిదేవి ఆలయంలో పూజలు చేశారు. ఈవో దాసరి శ్రీరామచంద్రవరప్రసాద్ వారిని శేషవస్త్రాలతో సత్కరించారు. రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, డోకిపర్తి బాలకోటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మోర్ల జయలక్ష్మి, బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గుడివాడ: పట్టణం బేతవోలులోని శ్రీ ఆనందేశ్వర స్వామి వారి ఆలయం హుండీలో రూ.1,81,929 ఆదాయం లభించిందని ఈవో శిరీష తెలిపారు. 12 నెల 17 రోజులకు కానుకలను ఆలయ పర్యవేక్షణాధికారి సుధాకర్, ఛైర్మన్ బుడమా వీర్రాజు లెక్కించామన్నారు.

కన్నుల పండువగా మహా పడిపూజ

పూజలో అయ్యప్ప దీక్షాధారులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి నిమ్మలతోటలో గల శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి క్షేత్రంలో 9వ వార్షిక మహా పడి పూజ ఆదివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. భాను నంబూద్రిచే పూజ, బాలాజీస్వామి భక్తబృందంచే స్వరార్చన జరిగింది. ధర్మకర్త అన్నవరపు పాండురంగారావు గురుస్వామి, కమిటీ పెద్దలు పర్యవేక్షించారు.

అంధత్వ నివారణే లయన్స్‌క్లబ్ లక్ష్యం

చల్లపల్లి, న్యూస్‌టుడే: అంధత్వ నివారణే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని లయన్స్‌క్లబ్ జిల్లా(316డి) గవర్నర్ వి.వి.పి.ఎస్.ఆంజనేయులు అన్నారు. సోమవారం చల్లపల్లిలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చల్లపల్లి విజయా అకాడమీలో విద్యార్థులకు నేత్రపరీక్షలు చేయించి కళ్లజోళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. నారాయణరావు నగర్‌లోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేశారు. సుధీర్ పాల్‌రెడ్డి, ఎస్.ఇ.శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, కోశాధికారి నర్రా సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో విద్యార్థులకు కళ్లజోళ్లు అందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

❖ నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో నేరాల నివారణ

గుడివాడ, న్యూస్‌టుడే: నేరాలను అదుపు చేయాలంటే వాటిపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని గుడివాడ టూటౌన్ సీఐ జేఆర్‌కే హనీష్ పేర్కొన్నారు. స్థానిక ఆంధ్ర నలంద ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. 112, 1930 టోల్ ఫ్రీ నెంబర్లు, శక్తి యాప్ గురించి తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

చల్లపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాలను మొవ్వ ఐసీడీఎస్ సీడీపీవో ప్రసన్న విశ్వనాథ ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సి.హెచ్.ఆదిలక్ష్మి తెలిపారు. చల్లపల్లిలోని మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రశాంతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక పాత విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి పులిగడ్డ ఫీడర్ విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల్లో భాగంగా పల్లిపాలెం, రేగెలలంక, పాతకోట ఏరియాల్లో, అవనిగడ్డ పంచాయతీ 1,2 వార్డులలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని డీఈఈ. బి.వి.సుధాకర్ తెలిపారు.

వివాదాస్పద బ్యానర్ ఏర్పాటుపై ఫిర్యాదు

గరికపర్రు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని గరికపర్రు గ్రామ కూడలిలో ఈశ్వర్, నాగ వెంకట బాపుజీ వివాదాస్పద పదాలతో బ్యానర్ ఏర్పాటు చేయడంపై తెదేపా కార్యకర్త చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్సై అవినాష్ తెలిపారు. ఈమేరకు విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారని కేసు నమోదు చేశామని తెలిపారు. సోమవారం ఆ ఇద్దరు యువకులను ఉయ్యూరు కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి కౌన్సెలింగ్ ఇచ్చి సొంత పూచీకత్తుపై విడుదల చేశారని ఎస్సై తెలిపారు.

వైకాపా కార్యకర్తల మధ్య ఘర్షణ

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : తోట్లవల్లూరు దళితవాడ వద్ద ఆదివారం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ హాజరై కేక్ కోశారు. ఇంతలో వైకాపా కార్యకర్త ఈడ్పుగంటి కోటేశ్వరరావు తనకు తెలపకుండా మా వాడలో పార్టీ పదవులు ఎలా ఇస్తారని మాజీ ఎమ్మెల్యేని ప్రశ్నించారు. ఇంతలో పక్కనే ఉన్న ముఖ్యనాయకులు నీకు చెప్పాల్సిన పనిలేదంటూ బయటకు పంపించే ప్రయత్నం చేయడంతో కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరానని కోటేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై అవినాష్ వివరణ కోరగా ఫిర్యాదు చేయడం మాట వాస్తమేనని తెలిపారు. విచారణ చేసి చర్యలు చేపడతామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

శత్రువుల్ని ప్రేమించడమే క్రీస్తుతత్వం

కనుమూరులో కేక్ కోస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా పక్కనే గురుమూర్తి, తదితరులు

గుడివాడ, న్యూస్‌టుడే: మనకు హాని కలిగించే శత్రువులను కూడా ప్రేమించి వారికి మంచి జరగాలని ప్రార్థించడమే క్రీస్తుతత్వం అని ఎల్ఈఎఫ్ చర్చి పాస్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. స్థానిక వీకేఆర్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాదరావు, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. వికాస్ రెయిన్‌బో పాఠశాలలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ అలరించారు. కరస్పాండెంట్ పుట్టి రామచంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయిని అరుణ పాల్గొన్నారు.

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: సత్యనారాయణపురంలోని వికాస్ రెయిన్‌బో స్కూల్ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం నిర్వహించారు. విద్యార్థులు గీతాలు ఆలపిస్తూ, నృత్య ప్రదర్శనలు చేశారు. ప్రిన్సిపల్ పుట్టి రామచంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, వాణీ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులతో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఈవో.2 అన్నపరెడ్డి పిచ్చయ్య, ప్రధానోపాధ్యాయిని కె.సుజాత, విజయలక్ష్మి, ఎం.రాజారావు, నాగదుర్గ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కనుమూరులో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాంప్రసాద్ పాల్గొని కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత దగ్గుపాటి ఫణీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య తీర్చాలని ఫిర్యాదు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: తోట్లవల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రహదారిలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మీకోసంలో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థుడు పురంశెట్టి జగదీశ్వరరావు సోమవారం విలేకరులకు తెలిపారు. మురుగు పారక, అందులో పందులు వీరవిహారం చేస్తుండటంతో దుర్వాసన వస్తోందని జగదీశ్వరరావు తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ కోరగా రహదారి ఆక్రమణలు, మురుగు గురించి చాలా మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. రహదారిలో ఆక్రమణలకు సంబంధించి ఉన్న ఇంజెక్షన్ ఆర్డరుపై న్యాయవాది సలహా తీసుకొన్న అనంతరం సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా లంక నరేంద్ర

పామర్రు: ఈనెల 21న బంటుమిల్లిలో నిర్వహించిన యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో కనుమూరు మోడల్ ప్రైవేటు పాఠశాలకు చెందిన లంక నరేంద్రను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూటీఎఫ్ మండల కార్యదర్శి రవి ఉపాధ్యాయులు, కార్యకర్తలు నరేంద్రను సోమవారం అభినందించారు.

తాగునీరు వృథా.. పట్టదా గోడు

నిడుమోలు లాకుల వద్ద..

ఐలూరు తాగునీటి పథకం పైప్‌లైన్ లీకై పలు ప్రాంతాలలో నిరుపయోగంగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదు. చినముత్తేవి శివారు ప్రాంతంలో, నిడుమోలు లాకుల వద్ద పైప్‌లైన్ జాయింట్ వద్ద అధికమొత్తంలో తాగునీరు కాల్వలోకి పోతోంది. రెండు నెలలుగా పట్టించుకునే అధికారి లేక శివారు ప్రాంతాల ప్రజలు తాగునీరు అందటం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. వెంటనే పైపులైను లీకేజీ అరికట్టి తాగునీరు అందించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. న్యూస్‌టుడే, నిడుమోలు(కూచిపూడి)

జీవిత బీమాతో కుటుంబానికి భరోసా

జీవిత బీమా పత్రాలను అందజేస్తున్న సర్పంచి విజయ్‌కుమార్

పులిగడ్డ(అవనిగడ్డగ్రామీణం), న్యూస్‌టుడే: ఒప్పంద కార్మికులు, హరిత రాయబారులకు పులిగడ్డ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రూ.10లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని సర్పంచి దాసరి విజయ్‌కుమార్, ఈవో అనిత సోమవారం అందించారు. జీవితానికి భరోసా కల్పించాలనే లక్ష్యంతో కట్టినట్లుగా విజయ్‌కుమార్ చెప్పారు. పాలసీ ధ్రువ పత్రాలను వారికి అందజేశారు. ఉపసర్పంచి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.బి.ఐ సేవలు సద్వినియోగం చేసుకోండి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: భారతీయ స్టేట్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని వెంట్రప్రగడ స్టేట్ బ్యాంక్ మేనేజర్ అద్దంకి పూర్ణచంద్రరావు అన్నారు. గ్రామంలోని నరసింహస్వామి దేవస్థానం వద్ద బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, ఖాతాదారులకు బ్యాంకు సేవలపై సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు లావాదేవీలను సక్రమంగా నిర్వహిస్తున్న అన్నదాతలను ఘనంగా సత్కరించారు. ఫీల్డ్ ఆఫీసర్ వి.నాగార్జున, క్యాషియర్ చంద్రశేఖర్, ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రతీ విద్యార్థి గణితంలో రాణించాలని అక్కినేని నాగేశ్వరరావు ఇంజినీరింగ్ కళాశాల గణితశాస్త్ర అధ్యాపకురాలు కేయూ ఎస్.శైలజ పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల అధ్యక్షుడు ఎల్ఆర్‌కె.ప్రసాద్, కరస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కొడాలి జడ్పీ పాఠశాలలో నిర్వహించిన పోటీలో ఎన్నారై గుమ్మడి వెంకట్ సహకారంతో నిర్వహించిన పోటీల విజేతలతో ఉపాధ్యాయులు – ఘంటసాల, న్యూస్‌టుడే

❖ గుడివాడ మండలం వలివర్తిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారి-2 బి.బాలాజీ విద్యార్థులకు గణితం ప్రాముఖ్యతను వివరించారు.

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: అంగలూరు జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.లక్ష్మీనారాయణ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో హిమజ, సౌమ్య, చిత్రలేఖనంలో శ్రీదేవి, వర్షిత, క్విజ్‌లో రూప, సుష్మ, వక్తృత్వంలో హిమజ, సౌమ్యలు ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించగా వారికి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు వినయ్‌కుమార్, మోహినికుమారి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గణితంలో టాలెంట్ టెస్టు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో గణితంలో టాలెంట్ టెస్టుకు 162 మంది 5 మండలాల నుంచి హాజరయ్యారు. విజేతలకు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మత్తి శ్రీనివాసరావు, గుడిసేవ విష్ణుప్రసాద్, ప్రిన్సిపల్ దొరబాబు బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి వి.హర్ష సుప్రియకు, ద్వితీయ బహుమతి చల్లపల్లి ఎస్ఆర్‌వైఎస్పీ జూనియర్ కళాశాల విద్యార్థి కె.దివ్య, తృతీయ బహుమతి తలగడదీవి విద్యార్థి ఎం.హేమలతలకు లభించాయి. పాల్గొన్న ప్రతి పాఠశాలకు 3 బహుమతులు చొప్పున అందించారు.

రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

విజేతకు నగదు బహుమతి ఇస్తున్న మత్తి శ్రీనివాసరావు, తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ పాఠశాలలో విద్యార్థులు గణిత పాటలు, నృత్యాలు, గణిత మోడల్స్ ప్రదర్శించడమే కాక గణితశాస్త్ర గుర్తులు 2డీ, 3డీ ఆకారాలతో ముగ్గులు వేశారు. ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, గణిత ఉపాధ్యాయులు యానాదయ్య, వీవీఎస్ శివరామ, లక్ష్మీ రాధ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పసుమర్రు జడ్పీ పాఠశాలలో పామర్రు ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవంలో కళాపీఠం అధ్యక్షుడు కాటూరి మురళీకృష్ణ పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులు జె.కల్పన, జె.మేఘన, యు.హాసిని, సి.హెచ్.దేవిప్రసన్న, జి.సంతోష్‌లను సన్మానించి సర్టిఫికెట్లు అందించారు. ప్రధానోపాధ్యాయుడు హనుప్రసాద్, ఉపాధ్యాయులు పి.జ్ఞాననందం, పరసా శ్రీనివాసరావు, పి.శాంతి, ఎ.జవహర్, కె.తిరుమలేష్ పాల్గొన్నారు.

యువ బృంద స్ఫూర్తికి క్రీడలు దోహదం

కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు

యువత చెడు అలవాట్ల బారిన పడకుండా క్రీడలు దోహదపడతాయని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' ప్రారంభోత్సవానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ.. 'ఈనాడు' యాజమాన్యం ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఇతరులతో సత్సంబంధాలు ఏర్పడతాయని, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్ అలవడతాయని తెలిపారు. గెలుపు ఓటములను ప్రధానంగా తీసుకోకుండా క్రీడా స్ఫూర్తితో తలపడాలని సూచించారు. స్కూల్ కన్వీనర్ వీరపనేని శశికళ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు చదువులో బాగా రాణించవచ్చని అన్నారు. జిల్లా స్థాయి ప్రాయోజకులు జీజీయూ విజయవాడ శాఖ మేనేజర్ ఆర్.శైలజ, ప్రాంతీయ స్థాయి ప్రాయోజకులు చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ డీన్ డాక్టర్ కె.కిరణ్, రాష్ట్ర స్థాయి ప్రాయోజకులు ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, విజయవాడ అకడమిక్ డైరెక్టర్ ఎ.రాంబాబు మాట్లాడుతూ. . విద్యార్థులు ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలని సూచించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం చదువుతో పాటు క్రీడలూ అవసరమని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్.కె.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ఏడాది 15వ ఎడిషన్ నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులను ఎస్పీ పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. సోమవారం జరిగిన మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య

KAMINENI HOSPITALS VIJAYAWADA

సీనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన కేబీఎన్ కళాశాల జట్టు

● సీనియర్స్ విభాగంలో కేబీఎన్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన కేబీఎన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన ధనేకుల కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. సాయి గణేష్ 37 పరుగులతో క్రీజ్‌లో నిలిచాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన కేబీఎన్ జట్టు 8.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. వి.మహేంద్ర 27 బంతుల్లో 6 సిక్సర్లు, 3 బౌండరీలతో 57 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

వి.మహేంద్ర

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Digital Partner: ETV BHARAT ఈనాడు.నెట్ FM Partner: ఈ FM Mee FM TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

జూనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన ఎన్ఆర్ఐ జట్టు

● జూనియర్స్ విభాగంలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు 36 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన పాలిటెక్నిక్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. జె.సాయిరామ్ చరణ్ 26 బంతుల్లో ఒక సిక్సర్, 2 బౌండరీలతో 33 పరుగులు చేశాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన పాలిటెక్నిక్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 4 వికెట్లను కోల్పోయి 56 పరుగులకే పరిమితమైంది. జె.సాయిరామ్ చరణ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

జె.సాయిరామ్ చరణ్

నేటి మ్యాచ్‌ల వివరాలు

మొదటి మ్యాచ్	రెండో మ్యాచ్	మూడో మ్యాచ్
ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల X పీవీపీ ఇంజినీరింగ్ కళాశాల	ఎస్సీడీఎస్ న్యాయ కళాశాల X వాసవీ ఇంజినీరింగ్ కళాశాల	ప్రభుత్వ దంత కళాశాల X నిమ్రా ఇంజినీరింగ్ కళాశాల

సైబర్ భద్రతపై సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి

ల్యాబ్ ప్రారంభ కార్యక్రమంలో శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు పెరుగుతున్న ఈ తరుణంలో సైబర్ భద్రతపై యువత నైపుణ్యాలు పెంచుకోవాలని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం కృష్ణా జిల్లా కానూరు సిద్ధార్థ డీమ్డ్ టు బి విశ్వ విద్యాలయంలో కేవీరావు సైబర్ సెక్యూరిటీ డిజిటల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రయోగశాల సైబర్ నేరాలను నియంత్రించటంలో దోహద పడుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేరాలు, దోపిడీలు కూడా పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు సైబర్ ఫోరెన్సిక్ కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సిద్ధార్థ విద్యాసంస్థలు నెలకొల్పి 50 ఏళ్లు కావటం సంతోషంగా ఉందన్నారు. ల్యాబ్ ఏర్పాటుకు కాకినాడ సీ పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ సీఎండీ కేవీరావు రూ.1.96 కోట్లు ఇవ్వటం అభినందనీయమన్నారు. నేటి రాజకీయాలు దిగజారిపోయాయని, మంచి భవిష్యత్తు నిమిత్తం యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ అందరూ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవాలన్న ఉద్దేశంతో కేవీరావు అద్భుతమైన ల్యాబ్‌ను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగుల లక్ష్మణరావు, ఉప కులపతి పి.వెంకటేశ్వరరావు, ఏపీ రత్నప్రసాద్, సీవీఆర్, సీహెచ్ రాజేశ్వరరావు, రవిచంద్ పాల్గొన్నారు.

జనవరిలో కల్యాణ ఉత్సవాలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో 2026 జనవరి 2 నుంచి 4 వరకు ఆరుద్రోత్సవ కల్యాణ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ● జనవరి 2న ఉదయం 8 గంటలకు శివకామ సుందరి సమేత నటరాజస్వామి వార్ల ఉత్సవ మూర్తులకు మంగళ స్నానాలు, వధూవరులుగా అలంకరణ. ● సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, ధ్వజారోహణ కార్యక్రమాలను రుత్వికులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ● 3న ఉదయం 8 నుంచి 11, సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు మండప పూజలు, మూల మంత్ర హవనాలు, రాత్రి 6 గంటలకు శివకామ సుందరి సమేత నటరాజస్వామి వార్ల దివ్య లీలా కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహిస్తారని తెలిపారు. ● రాత్రి 10 నుంచి 11 గంటల వరకు నటరాజస్వామి వార్లకు ఆరుద్రోత్సవ(అభిషేకం, అన్నాభిషేకం), 4న ఉదయం 4 గంటలకు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం, 10 గంటలకు పూర్ణాహుతి, ధ్వజావరోహణం, సాయంత్రం 4.30 గంటలకు ఉత్సవ మూర్తులకు నగరోత్సవంతో కల్యాణ ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ఎన్జీవో సంఘం లక్ష్యం

ప్రదర్శనలో పాల్గొన్న విద్యాసాగర్, ఉద్యోగులు తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీ ఎన్జీవో పనిచేస్తుందని.. సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయబోమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో హోంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీకి ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం అలుపెరగని పోరాటాలు ఎన్నో చేసిందని గుర్తు చేశారు. డిమాండ్ల సాధనకు ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రతి పోరాటంలోనూ విజయవాడ శాఖ ముఖ్యపాత్ర పోషించి విజయాలు సాధించిందన్నారు. నగర శాఖలో సేవలందించిన ఎంతో మంది.. అగ్ర నాయకులుగా ఎదిగారని, ఉద్యోగులకు వారు అందించిన సేవల్లో అంకిత భావం చూపడమే దీనికి కారణమన్నారు. గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం దశల వారీగా పరిష్కరించేందుకు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ప్రధానంగా ఆర్థిక సమస్యలు, 'సేవల్లో' జరుగుతున్న జాప్యాన్ని నివారించి దీనిపై ప్రభుత్వం వేగంగా స్పందించాలన్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, ఉద్యోగ ఉపాధ్యాయ పింఛనర్లకు మెడికల్ రీఎంబర్స్‌మెంట్, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్‌లు, పింఛనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టామని వివరించారు. వీటిపై ప్రభుత్వం నుంచి త్వరలో సానుకూల స్పందన వస్తుందని విద్యాసాగర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎనిమిది దాటితే బస్సు ఆపరంతే..

వారధి వద్ద రోడ్డు మధ్యలో నిలిపిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: 'చెయ్యి ఎత్తండి.. బస్సు ఎక్కండి' అనేది ఏపీఎస్‌ఆర్టీసీ నినాదం. ప్రస్తుతం ఈ నినాదానికి కొందరు వాహన చోదకులు తూట్లు పొడుస్తున్నారని కొందరు ప్రయాణికులు వాపోతున్నారు. ● వారధి వద్ద రాత్రి 8 గంటలు దాటిన తర్వాత ప్రయాణికులు ఉన్నా గుంటూరు వైపు వెళ్లే బస్సులు చాలా వరకు ఆపడం లేదు. రాత్రి సమయంలో గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ● ఆర్టీసీ బస్సుల కోసం రాత్రి సమయంలో నిరీక్షించి ఉండే జాగా లేకుండా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు విచ్చలవిడిగా వారధి వద్ద జాతీయ రహదారిని ఆక్రమించి నిలుపుతున్నా విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● సమయానికి వెళ్లాలని ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తే అధిక ధరలతో ప్రయాణించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ● దూర ప్రాంత ప్రయాణికులు ఉన్నా సంబంధిత సర్వీసులు వచ్చినా, బస్సులు ఖాళీగా వెళ్తున్నా ఇక్కడ ఆపడం లేదని, కొందరు ఆపినా గుంటూరు వరకు ఎక్కించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిర్యాదులు చేయవచ్చు..

ఈ విషయమై డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆపరేషన్స్ సాయి చరణ్ తేజను అడుగగా.. ప్రయాణికులు నిర్ణీత బస్‌స్టాప్‌లో ఉంటే కచ్చితంగా బస్సులు ఆపాలి. సమస్య ఎదురైతే బస్సు సర్వీసు నంబరు, సమయం వివరాలతో సంబంధిత బస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఎంబీబీఎస్ యాజమాన్య సీట్లకు ఐచ్ఛికాలు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుత (2025-26) విద్యాసంవత్సరానికి రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలల్లో మూడో విడత కౌన్సెలింగ్ అనంతరం భర్తీకాని ఎంబీబీఎస్ యాజమాన్య సీట్లకు 'స్ట్రే' వేకెన్సీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటించింది. అర్హత కలిగిన నీట్ యూజీ రాసిన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి 26వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల్లోగా ఐచ్ఛికాలు ఇవ్వాల్సి ఉంటుంది. పుత్తూరులోని అన్నగౌరీ వైద్య కళాశాలలో 5, కడప ఫాతిమా మెడికల్ సైన్సెస్‌లో 5, ఇబ్రహీంపట్నం నిమ్రా వైద్య కళాశాలలో 4.. మొత్తం 14 ఎన్నారై 'సి' కేటగిరీ సీట్లు అందుబాటులో ఉంచారు.

పవన్ కల్యాణ్ ఫొటో మార్ఫింగ్

'ఎక్స్'లో దుష్ప్రచారం

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోను మార్ఫింగ్ చేసి.. దాని సాయంతో 'ఎక్స్'లో దుష్ప్రచారం చేస్తున్న సోషల్ మీడియా హ్యాండిల్‌పై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు ఈ నెల 20న కేసు నమోదు చేశారు. జనసేన పార్టీ విజయవాడ రూరల్ మండల అధ్యక్షుడు పోతిరెడ్డి దుర్గారావు.. సామాజిక మాధ్యమాల్లో కూటమి ప్రభుత్వ పాలనపై వచ్చే కామెంట్లను పరిశీలిస్తూ ఉంటారు. ఈ నెల 20న 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా చూస్తున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి.. 'సుధీర్ హోలిక్ 1'లో పవన్ కల్యాణ్ ఫొటోను మార్ఫింగ్ చేసి పోస్టింగ్ పెట్టినట్లు గుర్తించారు. సదరు ఫొటో పవన్ కల్యాణ్ అభిమానులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. దీనిపై దుర్గారావు.. సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉద్ధృతం

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: సహకార శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పలువురు నాయకులు హెచ్చరించారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు సోమవారం మచిలీపట్నంలోని కేడీసీసీ బ్యాంకు ఎదుట నిరసన చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ 2019 తరువాత సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఐదేళ్లకోసారి వేతన సవరణ చేయాల్సి ఉండగా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. 2019, 2024కు సంబంధించి వేతన సవరణ చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. జీవో నంబరు 36 తక్షణం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న 62 ఏళ్లకు పదవీ విరమణ సహకార ఉద్యోగులకు వర్తింపజేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికీ రూ.20లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలని, తమ డిమాండ్లు పరిష్కరించకుంటే దశలవారీగా ఉద్యమం ఉద్ధృతం చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లా, రాష్ట్ర నాయకులు జీఎన్‌వీ రామారావు, ఎల్‌వీ చక్రవర్తి, టీపీఎస్ హనుమంతరావు, బొల్లినేని రఘురామ్, జె.రామాంజనేయులు, కొండల్ల శర్మ, నరసింహారావు, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ రవికుమార్, తోట కృష్ణారావు, వైవీవీ రామారావు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. వామపక్ష నాయకులు బూర సుబ్రహ్మణ్యం, లింగం ఫిలిప్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

'కొత్త బైపాస్ అలైన్‌మెంట్ అవసరం లేదు'


కలెక్టరేట్ ఆవరణలో రైతులు, గ్రామస్థులతో మాజీ మంత్రి వడ్డే

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ-హైదరాబాద్ 65వ నంబరు జాతీయ రహదారిలో పరిటాల నుంచి ఇబ్రహీంపట్నం వరకు కృష్ణా నదికి దగ్గరగా కొత్త బైపాస్ నిర్మాణ ప్రతిపాదన అక్కర్లేదని రైతులు, గ్రామస్థులు సూచిస్తున్నారు. అక్కడి వాస్తవికతను పరిశీలించి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరుతూ.. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు సోమవారం వినతి పత్రం అందజేశారు. వడ్డే మాట్లాడుతూ.. బైపాస్ రోడ్డు కార్యరూపం దాల్చితే.. ఇది కృష్ణా నదికి దగ్గరగా ఉంటుంది. కృష్ణాకు వరదలు వచ్చినప్పుడు మునేరు, కట్టలేరు వాగులు, పరిటాల, కంచికచర్ల చెరువుల నుంచి వచ్చే ఏనుగుగడ్డ వాగు, నక్క వాగు కారణంగా ఉప్పొంగుతాయని చెప్పారు. మున్నలూరు, కునికెనపాడు, చెవిటికల్లు, బత్తినపాడు, ఘని ఆత్కూరు, కొత్తపేట, దాములూరు, చిలుకూరు, కోటికలపూడి, ఫెర్రీ (పాత ఇబ్రహీంపట్నం)కు భారీ నష్టం వాటిల్లుతుందన్నారు. నక్కలంపేట నుంచి ఇబ్రహీంపట్నం వరకు జాతీయ రహదారికి ఆనుకుని ఖాళీ/వ్యవసాయ భూములు ఉన్నాయి. భూసేకరణ ఖర్చు తక్కువగానే ఉంటుందని, పరిశీలించాలని సూచించారు.

వైకుంఠపురం బ్యారేజీతోనే ఎత్తిపోతలకు నీళ్లు

కృష్ణా నది గుంటూరు జిల్లా వైపునే ప్రవహిస్తూ.. ప్రకాశం బ్యారేజీకి చేరుతోంది. ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నది వెంబడి ఉన్న వేదాద్రి-కంచెల, జూపూడి ఎత్తిపోతలకు నీరందడం లేదని మాజీ మంత్రి వడ్డే పేర్కొన్నారు. ఇటీవల దాములూరు-వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. మునేరు, వైరా, పాలేరు వాగుల నుంచి వచ్చే నీటిని ఆపి వైకుంఠపురం వద్ద ఎత్తిపోసి, నాగార్జునసాగర్ కుడి కాల్వకు అనుసంధానించడానికి పథకాన్ని రూపొందించి టెండర్లు పిలిచారు. ఏ కారణం వల్లనో పనులు ప్రారంభం కాలేదు. వైకుంఠపురం బ్యారేజీ సాకారమైతే ఎన్టీఆర్ జిల్లాలో ఎత్తిపోతల పథకాలు పని చేస్తాయన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి అమలు చేసేలా చూడాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

☛ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

రైతేరాజు

పెరటి కోళ్లలో వ్యాధులు.. నివారణ చర్యలు

చల్లపల్లి, న్యూస్‌టుడే

పెరటిలో పెంచే కోళ్లలో వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలను ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు నవీన్, సుధారాణి, యశ్వంత్‌కుమార్ వివరించారు.

కొక్కెర తెగులు: ఈ వ్యాధి సూక్ష్మాతి సూక్ష్మజీవుల వల్ల ముఖ్యంగా వేసవి కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన కోడి వేసిన రెట్ట ఆకుపచ్చ రంగులో నీళ్లలాగా ఉండి వాసన వస్తుంది. ముక్కు నుంచి నీరు కారుతుంది. తల ఒకవైపు వాల్చడం, వణకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి సోకక ముందే ఈ నెలలో టీకాలు వేయిస్తే మంచి ఫలితం ఉంటుంది. తొలుత వారం లోపు కోడి పిల్లలకు టీకా మందు కళ్ల లేదా ముక్కులో చుక్కలుగా వేయాలి. ఆ తరువాత 8 నుంచి 10 వారాల మధ్య వేయించాలి. తదుపరి ఏటా వేయిస్తే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు. టీకా మందు ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా ఇస్తారు. వ్యాధి సోకిన కోడికి టెట్రా సైక్లిన్ పౌడర్ చిటికెడు అర టీకప్పు నీళ్లలో కలిపి రోజుకి మూడు సార్లు ఐదురోజులు ఇవ్వాలి.

వ్యాధి సోకిన కోడిని పరిశీలిస్తున్న పోషకులు

తెల్లపారుడు: ఇది సూక్ష్మక్రిముల ద్వారా ముఖ్యంగా చిన్న కోడి పిల్లల్లో వ్యాప్తి చెందే అంటు వ్యాధి. ఇది సోకితే నలతగా ఉండి ముడుచుకుని కూర్చుంటాయి. రెట్ట నీళ్లగా ఉండి, తెలుపు లేదా లేత పసుపు రంగులో ఉంటుంది. వ్యాధి సోకిన కోళ్లకు సల్ఫా లేదా టెట్రాసైక్లిన్ అనే మందును చిటికెడు చొప్పున ఒక టీగ్లాసు నీళ్లలో కలిపి రోజుకు రెండుసార్లు చొప్పున ఇవ్వాలి.

మినుములో తెగుళ్లు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మినుములో ఆశించే తెగుళ్లు.. వాటి నివారణ చర్యలను ఏవో శ్రీదేవి ఇలా వివరించారు. మినుములో కలుపు సమస్య ఎక్కువ. నివారణకు పంట విత్తిన వెంటనే మిథాలిన్ 30శాతం ద్రావణం ఎకరాకు 1.5 లీటర్లు లేదా అల్లాకోర్ 50 శాతం గానీ పిచికారీచేయాలి. విత్తిన 20-25 రోజుల మధ్య ఊద, చిప్పర, గరిక లాంటి గడ్డిజాతి కలుపు మొక్కల నిర్మూలనకు ఫెనాక్సాపాప్ ఇథైల్ 9శాతం ద్రావణం ఎకరాకు 250 మి.లీ, ఇథైల్ 5శాతంను ఎకరాకు 400 మి.లీ చొప్పున ఏదో ఒకటి 200మి.లీ లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

మారుగా మచ్చల పురుగు: మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలగజేస్తుంది. క్లోరోపైరిఫాస్ 20ఈసీ 2.5మి.లి లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. **కాండం ఈగ:** ఇది.. మొక్క చిన్న దశలో కాండంలో చేరి తినడం ద్వారా మొక్క ఎండిపోతుంది. నివారణకు ఎసిటేట్ 1గ్రాము లేక డొమినికన్ 2మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. **ఆకు మచ్చ తెగులు:** ఇది సోకిన ఆకుల మీద గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5గ్రా మాంకోజెబ్ లేదా 3గ్రా కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.0గ్రా హెక్సాకోనజోల్ మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు: ఇది భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వృద్ధి చెందుతుంది. ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. విత్తన శుద్ధి సమయంలో కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బండిజమ్ గానీ మాంకోజబ్ పట్టించి విత్తుకోవాలి. **మొవ్వ కుళ్లు:** తామర పురుగుల ద్వారా వ్యాపిస్తుంది. ఆకులు గిడసబారి ఎండిపోతాయి. ఫిప్రోనిల్ 2మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

ప్రశ్న: వంగ తోటలో ఎరువులు, నీటి యాజమాన్యం గురించి వివరించండి?
– బి.రంగయ్య, రైతు, రుద్రవరం

సమాధానం: ఆఖరి దుక్కిలో ఎకరానికి 8-10 టన్నుల పశువుల ఎరువు వేసి బాగా కలియదున్నాలి. దీంతో పాటు 24 కిలోల చొప్పున భాస్వరం, పొటాష్ ఎరువులు వేయాలి. 40 కిలోల నత్రజనిని మూడు సమభాగాలు చేసి 30, 60, 75వ రోజు పైపాటుగా వేయాలి. సంకర జాతి రకాలకు ఈ ఎరువుల మోతాదు 50 శాతం అధికంగా వేయాలి. ఎరువులు వేసిన వెంటనే నీరు అందించాలి. వంగ మొక్కలు నాటే ముందు లేదా నాటాక నీరు పెట్టాలి. పంట నాటిన 70 రోజుల వరకు తేమ అవసరం. భూమిలో తేమను బట్టి శీతాకాలంలో 7-10 రోజులకోసారి, వేసవిలో 4-5 రోజులకు ఒకసారి, వర్షాకాలంలో అవసరాన్ని బట్టి నీరు అందించాలి. పంట దిగుబడి ఎకరానికి 8 నుంచి 14 టన్నుల వరకు వస్తుంది. **-వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కేవీకే, ఘంటసాల** **- న్యూస్‌టుడే, ఘంటసాల**

(c) eenadu

ఈనాడు స్పోర్ట్స్ లీగ్.. సంరంభం

కానూరులోని కేవీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ పాఠశాల మైదానంలో సోమవారం టాస్ వేసి 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' పోటీలు ప్రారంభించి బ్యాటింగ్ చేస్తున్న కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు. చిత్రంలో కె.కిరణ్ (చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ డీన్), ఆర్.శైలజ (గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్), 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్.కె.కిశోర్‌కుమార్, శశికళ (కేవీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ పాఠశాల కన్వీనర్) తదితరులు.

- విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

ఆస్తి వివాదాల సమస్యలే అధికం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 94 ఫిర్యాదులు వచ్చాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు డీసీపీ ఎస్.వి.డి.ప్రసాద్ బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వీటిల్లో అత్యధికంగా భూ, ఆస్తి, నగదు లావాదేవీల వివాదాలు 48 వచ్చాయి. దొంగతనాలు 9, మోసాలు 8, కుటుంబ కలహాలపై 6, కొట్లాటలు 5, మహిళా సంబంధ నేరాలు 3, ఇతర ఫిర్యాదులు 15 చొప్పున వచ్చాయి. వీటిని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు పంపి.. సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

వెన్నంటే స్ఫూర్తి.. విజయాలే కీర్తి

విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్న అరుణ

ఎవరు ఏ స్థాయిలో ఉన్నా.. వారి ఎదుగుదలలో గురువులది కీలకపాత్ర. అందరూ బోధన చేస్తుంటారు.. కొందరు మాత్రం విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ తమ ప్రత్యేకత చాటుకుంటారు. ఆ కోవకే చెందుతారు సైన్స్ ఉపాధ్యాయిని నాదెళ్ల అరుణ. తాను ఎక్కడ పనిచేసినా ప్రయోగ ప్రదర్శనలో విద్యార్థులకు బహుమతులు అందుకోవాల్సిందే. తిరువూరు పాఠశాలలో 2002లో ఉద్యోగ జీవితం ప్రారంభించి విద్యార్థులను జిల్లా స్థాయి బహుమతులు అందుకునేలా తీర్చిదిద్దారు. ఆ తరవాత ఉయ్యూరు మండలం కాటూరు జడ్పీ హెచ్ఎస్‌కు మారినా దానిని కొనసాగించారు. అనంతరం మొవ్వ మండలం కాజ వచ్చారు. 2020లో నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో ఏకంగా జాతీయ స్థాయి బహుమతి అందుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆ తరవాత గూడూరు మండలం మల్లవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తుండగా వరుసగా రెండేళ్లు నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందుకున్నారు. విప్రో సంస్థ జీవ వైవిధ్యంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభ చాటారు. ప్రస్తుతం ఆమె తరకటూరు జడ్పీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహమే ఆమెకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం అందుకునేలా చేసింది.

జాతీయ స్థాయిలో..

మూడుసార్లు జాతీయ స్థాయికి అర్హత సాధించడంతో పాటు ఒకసారి జాతీయ స్థాయిలో తృతీయ బహుమతి దక్కించుకోవడం విశేషం. అలా బహుమతి కింద వచ్చిన రూ.50వేలను ఆమె పాఠశాలలోని కిచెన్‌షెడ్డు నిర్మాణానికి అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. రెండుసార్లు ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రూ.20వేల నగదు బహుమతి అందుకున్నారు.

– న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సేవల మెరుగుకు.. మూడంచెల ప్రణాళిక

ఈనాడు, అమరావతి

దుర్గగుడిలో భక్తుల సేవల మెరుగుకు ప్రక్షాళన చర్యలు ఆరంభమయ్యాయి. సేవల్లో సంతృప్తిస్థాయి ఆధారంగా.. ఇటీవల రాష్ట్రంలో ఏడు ప్రధాన ఆలయాలపై ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో దుర్గగుడి చివరి స్థానానికి పరిమితమైంది. దీంతో ఆలయ అధికారులు అంతర్మథనంలో పడ్డారు. ప్రస్తుతం, మూడు నెలలు, ఏడాదిలో ఎలాంటి మార్పులు చేయాలనే లక్ష్యంతో.. పక్కాగా మూడంచెల ప్రణాళిక రూపొందించారు.

తాగునీళ్లు, సౌకర్యాలు..

❖ తాగునీటిని బాటిళ్ల రూపంలో అందించాలి. ✪ ఆలయ పరిసరాల్లో.. 15 తాగునీటి పాయింట్ల ఏర్పాటు. మరుగుదొడ్లు కొత్తవి కట్టాలి. ఘాట్‌రోడ్డుపై ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా.. వయోవృద్ధులు, వీఐపీలను కింద నుంచి దర్శనాలకు తీసుకెళ్లేందుకు వాహనాల ఏర్పాటు. ✦ తాగునీటి ప్లాంట్‌ను కొత్తగా నిర్మించాలి. భక్తులు కూర్చునేందుకు.. వందకు పైగా బెంచీల ఏర్పాటు.

దర్శనాలపై ప్రత్యేక దృష్టి..

❖ సెక్యూరిటీ సిబ్బందితో క్యూలైన్ల క్రమబద్ధీకరణ. గంటకోసారి క్యూలైన్ల శుభ్రత. తాగునీరు, మజ్జిగ క్యూలైన్లలో అందజేయడం. ✪ క్యూలైన్లు దర్శనాలకు మరింత అనువుగా ఉండేలా మార్పులు. ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల కోసం.. నూతనంగా లిఫ్టుల ఏర్పాటు. ✦ మహామండపం ఏడో అంతస్తులో భక్తులు వేచి ఉండేందుకు సౌకర్యాల కల్పన.

భక్తుల అభిప్రాయ సేకరణ..

ఐవీఆర్ఎస్ ద్వారా భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల సేకరణ మేరకు ప్రభుత్వం ర్యాంకులను విడుదల చేసింది.

అంశం	సంతృప్త శాతం
తాగునీరు, వసతులు	59.9
పారిశుద్ధ్యం నిర్వహణ	62.4
దర్శనాలు	67.9
ప్రసాదం (రుచి, శుచి)	75.7

ప్రసాదాల నాణ్యతపై ..

❖ ఉదయం నుంచి రాత్రి వరకూ ఉచిత ప్రసాదాల పంపిణీ. అన్నప్రసాదం ఎక్కువ మందికి అందించాలి. లడ్డూ, పులిహోర, చక్కెర పొంగలి.. నాణ్యతను చూసేందుకు ప్రత్యేక కమిటీ. అన్నదాన భవనంలో.. బెంచీకి ఇద్దరు పర్యవేక్షకులను నియమించి.. అభిప్రాయ సేకరణ. ✪ ఉదయం వేళ అల్పాహారం ఏర్పాటు. వారాంతాలు, పర్వదినాల్లో క్యూలైన్లలో భక్తులకు ఉచిత లడ్డూ. రాత్రి వేళ కూడా అన్నప్రసాదం ✦ ఏడాదిలో.. నూతన అన్నదానం, ప్రసాదాల తయారీ భవనాలు అందుబాటులోకి తేవాలి.

పారిశుద్ధ్య నిర్వహణపై..

❖ తడి, పొడి చెత్త బుట్టలు వేర్వేరుగా పెట్టి.. పారిశుద్ధ్య కార్మికులను పెంచారు. ✪ సూపర్‌వైజర్లను పెంచి.. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర పర్యవేక్షణ. చెత్త నిర్వహణపై భక్తులకు అవగాహన పెంచడం. ✦ భవన నిర్మాణాలు పూర్తిచేయాలి. నిర్మాణ సామగ్రి తొలగించేయాలి.

అంశాలు.. ❖ ప్రస్తుతం.. ✪ మూడు నెలల్లో.. ✦ ఏడాదిలో..

పీవీ సింధుకు ఘన స్వాగతం

క్రీడాకారిణి విన్యాసం భళా..

నగరంలో బ్యాడ్మింటన్ సందడి

విజయవాడ క్రీడలు: దేశంలోని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులతో విజయవాడ కళకళలాడుతోంది. నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 'బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2025' పోటీలు సోమవారం నుంచి ఘనంగా ఆరంభమయ్యాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు.. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు నగరానికి చేరుకున్నారు. పి.వి.సింధు, కిడాంబి శ్రీకాంత్.. సహా అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు చాలామంది.. ఈ పోటీల్లో తొలిరోజు సందడి చేశారు. 22 నుంచి ఆరంభమైన పోటీలు.. ఈనెల 28 వరకూ కొనసాగనున్నాయి.

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

పోటీలను ఆసక్తిగా తిలకిస్తూ..

సేవలకు గుర్తు.. ఊర్మిళానగర్ కాలనీ

భవానీపురం, న్యూస్‌టుడే

పదవిలో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, ఉద్యోగంలో ఉన్న సమయంలో అధికారులు చేసే మంచి పనులను ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. అలా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్‌గా పని చేసిన మహిళా ఉద్యోగిని పేరుతో భవానీపురంలో ఊర్మిళా సుబ్బారావునగర్ ఏర్పాటైంది.

ప్రస్తుతం విజయవాడ బస్టాండ్ ఉంటున్న ప్రాంతం గతంలో భాస్కరరావుపేట.. 1986లో అప్పటి ప్రభుత్వం బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు అక్కడ నివాసముంటున్న వారిని అధికారులు ఖాళీ చేయించారు. వారికి ప్రత్యామ్నాయంగా భవానీపురం ప్రాంతంలో 27 ఎకరాలు కొనుగోలు చేశారు. ఆమె ఆధ్వర్యంలోనే 864 మందికి స్థలాలు కేటాయించారు. అనంతరం వారికి మౌలిక వసతులు కల్పించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. దీనికి కృతజ్ఞతగా అక్కడ నివాసముంటున్న ప్రజలు కమిషనర్ ఊర్మిళ, ఆమె భర్త సుబ్బారావు పేరు కలిసి వచ్చేలా ఊర్మిళా సుబ్బారావు నగర్ అని పెట్టుకున్నారు. అలాగే కాలనీలో ప్రధాన రహదారులకు చలసాని వెంకటరత్నం వీధి, భగత్‌సింగ్‌రోడ్డు, గురజాడ అప్పారావు వీధి, రాజీవ్‌శర్మ రోడ్డు, అంబేడ్కర్ రోడ్డు, సిద్ధం కృష్ణారెడ్డి వీధి అని మరికొందరి పేర్లతో పిలుస్తున్నారు. ప్రస్తుతం ఆ కాలనీలో రెండు వేల కుటుంబాలకు పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. ఎకరం పైగా విస్తీర్ణంలో నగర పాలక సంస్థ ఉద్యానం ఏర్పాటు చేసింది.

దొరకునా ఇటువంటి సేవ...

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సేవకు దేవస్థాన వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని ఈవో శీనానాయక్ అన్నారు. సేవకుల పేరు, వివరాలు, ఫోన్ నంబరు https///durgamalleswaraswamy.comలోనమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న సేవకులు మొబైల్ నంబరుకు వరుస క్రమంలో అమ్మవారి సేవ కేటాయింపు సందేశం పంపిస్తారు. అన్నప్రసాద వితరణ, మంచినీరు అందించడం, ఆన్‌లైన్ సేవల గురించి వివరించడం, ప్రధాన ఆలయం, ఉపాలయాల్లో భక్తుల రద్దీ నియంత్రించడం, భక్తుల నుంచి సౌకర్యాలపై అభిప్రాయ సేకరణ వంటి పనుల్లో సేవకులు భాగస్వాములు కావచ్చు. గుర్తింపు కార్డు, భోజనం, దూరప్రాంతాల వారికి ఉచిత వసతి కల్పిస్తారు. వివరాలకు 94400 11717ను సంప్రదించాలి.

సేవకు వచ్చిన బృంద సభ్యులు

వ్యవసాయ సమస్యలకు పరిష్కారం పొందండిలా..!

'ఈనాడు' ఆధ్వర్యంలో డీఏవోతో ఫోన్‌ఇన్ నేడు

ఈనాడు మీతోడు

జిల్లాలో రబీ సీజను ఆరంభమైంది. ఇందుకు సరిపడా యూరియా, ఎరువులను అందుబాటులో ఉంచామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎరువుల నిల్వలు, వీటి పంపిణీలో, రబీ పంటలకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి (డీఏవో) డి.ఎం.ఎఫ్.విజయకుమారి తో ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. అన్నదాతలు తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చు. ఆమె సమాధానాలు ఇస్తారు. రైతులు చేయాల్సిందల్లా నిర్ణీత సమయంలో ఈ కింది నంబర్‌కు ఫోన్ చేయడమే.

- న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

83310 56859 | 23.12.25 మంగళవారం | 11–12 గంటల వరకు

తొమ్మిదేళ్ల నిర్మాణం.. కోడిగుడ్డు మేడ వైభవం

కోడిగుడ్డు పేరు చెబితే ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఒక మేడ ఆ ప్రాంత ప్రజలకు గుర్తుకొస్తోంది. బ్రిటీష్ కాలంలో మైలవరం ప్రాంతం జమీందారులైన సూరానేని వంశీయుల పాలనలో ఉండేది. ఆంధ్రాభోజా రెండో రాజాగా పేరుగాంచిన రాజా సూరానేని వేంకట పాపయ్యారావు బహద్దూర్ జమీందార్ పాలించేవారు. అప్పట్లో వారి నివాసాల కోసం మూడెకరాల విస్తీర్ణంలోని స్థలంలో సుమారు అరెకరంలో దీన్ని నిర్మించారు. 1906లో కట్టడం ప్రారంభించి తొమ్మిదేళ్లలో పూర్తిచేశారు. సున్నంతో పాటు కోడిగుడ్డు సొనను కలిపి నిర్మించడంతో కోడిగుడ్డు మేడగా నానుడికెక్కింది.

పరిసరాల పరిశీలనకు.. మరో వైపు అందులో వాడిన ఇనుప కమ్మెలను ఇంగ్లండ్ నుంచి తెప్పించారు. మేడ పైభాగంలో ముందర, కోడిగుడ్డు ఆకారంలో రెండు బురుజులు నిర్మించారు. అక్కడకెళ్లేందుకు మెట్లు ఏర్పాటు చేశారు. పరిసరాల పరిశీలనకు వాటిని ఉపయోగించేవారని తెలిసింది. జమీందారుల వారసుల నుంచి 1970 ప్రాంతంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు కుటుంబీకులు రూ.25 వేలకు దీన్ని కొనుగోలు చేశారు. వారి నుంచి ప్రవాసాంధ్రుడు లకిరెడ్డి హనిమిరెడ్డి 1992లో కొనుగోలు చేసి, పూర్తి స్థాయిలో ఆధునికీకరించి, మరో రెండు బురుజులు అదనంగా నిర్మించి మేడను నివాసానికి ఉపయోగిస్తున్నారు. ప్రముఖ నటుడు సాయికుమార్ తనయుడు ఆది నటించిన సుకుమారుడు చిత్రాన్ని సగానికి పైగా ఈ భవనంలోనే చిత్రీకరించారు.

– మైలవరం, న్యూస్‌టుడే

పెట్టుబడుల సదస్సులో 100 ఎంవోయూలు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో జిల్లాకు సంబంధించి 100 ఎంవోయూలు కుదిరినట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. వీటికి అనుగుణంగా పెట్టుబడిదారులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీ-4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గృహాలు, నివేశన స్థలాలు, పింఛన్లు, ఉపాధి కల్పన, రెవెన్యూ శాఖ సంబంధిత సేవలకు పీజీఆర్ఎస్‌లో 229 అర్జీలు అందినట్టు తెలిపారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, వేసవి తాగునీటి కార్యాచరణ, దస్త్రాల పరిష్కారం, వసతి గృహాల్లో ముస్తాబు కార్యక్రమం అమలు, సౌర విద్యుత్తు పథకాల అమలు, పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, వ్యవసాయ సీజన్లకు ప్రణాళిక తదితరాలపై దిశానిర్దేశం చేసినట్టు వివరించారు. ఎం.ఎస్.ఎం.ఇ.ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, నూతన పారిశ్రామిక యూనిట్లతో పాటు, ప్రస్తుత యూనిట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

అసౌకర్యాలు తొలగు.. నూతన సొబగు

జిల్లాకు రూ.4.49 కోట్ల పీఎంశ్రీ నిధులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పీఎంశ్రీ పథకానికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు సమకూరుతున్నాయి. విద్యాలయాలు అందంగా... ఆకర్షణీయంగా మారుతున్నాయి. పథకం కింద ఇప్పటికే రెండు విడతల్లో నిధులు కేటాయించారు. కొన్నిచోట్ల పనులు జరుగుతుండగా.. కొన్ని బడుల్లో పూర్తి అయ్యాయి.

జగ్గయ్యపేట: నిర్మించిన గ్రంథాలయ భవనం

జిల్లాలో 29 పాఠశాలలు ఎంపికయ్యాయి. మొదటి విడతలో 17, రెండో విడతలో 12 గుర్తించారు.

✦ ఆయా పాఠశాలల్లో 87 పనులు చేయాలి. ఇప్పటికే 66 పూర్తయ్యాయి. ✦ మూడు రసాయన శాస్త్రం ప్రయోగశాలలను రూ.39.72 లక్షలతో జగ్గయ్యపేట ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, పెండ్యాల, తాడేపల్లి జడ్పీహెచ్ఎస్‌ల్లో నిర్మించారు. ✦ 17 క్రీడా మైదానాల అభివృద్ధికి రూ.71.75 లక్షలు మంజూరు కాగా.. జగ్గయ్యపేట ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, చందర్లపాడు, మూలపాడు జడ్పీహెచ్ఎస్, సత్యనారాయణపురం ఏపీఎంసీహెచ్ పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. ✦ గ్రంథాలయాల గదులకు రూ.78.56 లక్షలు ఇవ్వగా.. పెండ్యాల, మైలవరం జడ్పీహెచ్ఎస్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కృష్ణారావుపాలెంలో అందుబాటులోకి వచ్చాయి. ✦ కిచెన్ గార్డెన్స్‌కు రూ.20.32 లక్షలు మంజూరు కాగా.. జగ్గయ్యపేట, తిరువూరు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, తిరువూరు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. ✦ ఇంకుడు గుంతలు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జగ్గయ్యపేట, చందర్లపాడు ఉన్నత పాఠశాలల్లో తవ్వారు. ✦ రూ.6.50 లక్షలతో 13 పాఠశాలల్లో ర్యాంప్ హ్యాండ్ రెయిల్స్ నిర్మించాలి. 11 చోట్ల కట్టారు. ✦ రూ.31.46 లక్షలతో 2 కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఒకటి, రూ.58.92 లక్షలతో 3 గ్రంథాలయాలకు గదులు నిర్మించాల్సి ఉండగా రెండు, రూ.39.28 లక్షలతో 2 బయాలజీ ల్యాబ్‌లు నిర్మించాల్సి ఉండగా ఒకటి, రెండు రసాయన శాస్త్రం ప్రయోగశాలలకు రూ.39.28 లక్షలు ఇవ్వగా.. ఒకటి పూర్తి చేసినట్లు సమగ్ర శిక్ష ఏఎంఓ ఎస్.అశోక్‌బాబు తెలిపారు.

66/87

పిల్లల విక్రయాల ముఠా మూలాలపై శోధన

ఈనాడు - అమరావతి: గల్లీ నుంచి దిల్లీ వరకు విస్తరించిన పిల్లల విక్రయ ముఠా మూలాలు వెలికి తీసేందుకు సీపీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కేసులు నమోదైన మహిళా స్టేషన్, నున్న, భవానీపురం, కొత్తపేట స్టేషన్లు, టాస్క్‌ఫోర్స్ విభాగం అధికారులు, సిబ్బందితో నాలుగు బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. ప్రత్యేక బృందాలు అడ్మిన్ డీసీపీ సరిత ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే 12 మంది నిందితులు అరెస్టయ్యారు. నిందితుల.. బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి లావాదేవీలను వడపోస్తున్నారు. ఈ ముఠాతో ఇంకా ఎవరితో సంబంధాలు ఉన్నాయనే కోణంలో కాల్ డేటాను చూస్తున్నారు. ముంబయికి చెందిన కవిత, నూరి, సతీష్‌లతోపాటు ఆగ్రాలో ఉన్న మరి కొందరిని కూడా అరెస్టు చేసేందుకు త్వరలో వెళ్లనున్నట్లు తెలిసింది. నగరంలో నమోదైన నాలుగు కేసుల్లో పలువురికి ప్రమేయం ఉండడంతో వీరిపై దశలవారీగా ఆయా స్టేషన్ల నుంచి పీటీ వారెంట్లు వేయనున్నారు. అనంతరం నిందితులను కస్టడీకి తీసుకుని విచారించనున్నారు.

వాహనంలో లోడు.. ప్రమాదం చూడు..

రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అనేక సూచనలు చేస్తున్నా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ట్రాలీ ఆటోలో పెద్ద ఎత్తున సామాన్లను తీసుకెళ్లే సమయంలో ఏమాత్రం తాడు తెగినా వెనుక వచ్చే వారి మీద పడి ప్రమాదాలకు గురవుతారు.

-ఈనాడు, అమరావతి

ఎండీఎంఏ కేసులో తేజ అరెస్టు!

బెంగళూరు ముఠాతో లింకులపై విచారణ..

ఈనాడు, అమరావతి: ఎండీఎంఏ కేసులో బెంగళూరు కాంటాక్టును ఇచ్చిన తేజను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు.. అరెస్టు సందర్భంగా మాచవరం స్టేషన్ నుంచి ఆదివారం పరారైన నిందితుడు రాజేష్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన తేజను సోమవారం ఉదయం అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చారు. రాజేష్‌కు బెంగళూరులో ఎండీఎంఏ సరఫరా చేసే వ్యక్తిని ఇతను పరిచయం చేశాడు. ఈ నేపథ్యంలో తేజను పోలీసులు విచారిస్తున్నారు. బెంగళూరు లింకులపై ఆరా తీస్తున్నారు. అరెస్టు అయిన నిందితులు వెంకట జగదీష్ కుమార్, అఖిలేష్‌లను సోమవారం కోర్టులో హాజరుపరిచారు. వీరికి న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితులను నెల్లూరులోని కేంద్ర కారాగారానికి తరలించారు. ★ **దొరకని రాజేష్ ఆచూకీ:** నెల్లూరు జిల్లా.. బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన రాజేష్‌ను ఆదివారం డ్రగ్స్ తీసుకుంటుండగా పోలీసులు హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారు ఉపయోగించిన కారుతో సహా నిందితులను మాచవరం స్టేషన్‌కు తరలించారు. కారును స్టేషన్ వద్ద నిలిపే సమయంలో.. కారు తాళాలను పోలీసులు నిందితుడికి ఇచ్చి పార్క్ చేయమన్నారు. ఇదే అదనుగా నిందితుడు కారులో పరారయ్యాడు. ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది కారును ఆపేందుకు ప్రయత్నించినా ఆగకుండా దూసుకెళ్లాడు. నిందితుడిని పట్టుకునేందుకు నాలుగు బృందాలు హైదరాబాద్, విశాఖపట్నం, నెల్లూరు, బెంగళూరు, తదితర ప్రాంతాల్లో వెతుకుతున్నాయి. హోటల్‌లో రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో.. తమను వదిలిస్తే రూ.10 లక్షలు ఇస్తానని ఆశచూపించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అయినా అదుపులోకి తీసుకున్నారు. ★ ఒక బృందం బుచ్చిరెడ్డిపాలెం వెళ్లింది. అక్కడ రాజేష్ ఇంటి వద్ద విచారించారు. ఇంట్లో తల్లి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. ఓ సహాయకురాలి ఆసరాతో నెట్టుకొస్తోంది. తండ్రికి ఊళ్లోనే దుస్తుల దుకాణం ఉంది. ఊళ్లో అతని జాడ దొరకలేదు. హైదరాబాద్‌లో ఓసారి గంజాయి తాగుతూ రాజేష్ పోలీసులకు దొరికినట్లు తెలిసింది. జగదీష్ కుమార్, అఖిలేష్‌లతో స్థానికంగా ఎవరితో సంబంధాలు ఉన్నాయనే కోణంలో విచారిస్తున్నారు. నిందితుల ఆర్థిక లావాదేవీలు, సంబంధాలను పరిశీలిస్తున్నారు.

సీపీ ఆగ్రహం

అదుపులోకి తీసుకున్న తర్వాత స్టేషన్ నుంచి నిందితుడు పారిపోవడంపై సీపీ రాజశేఖర్‌బాబు.. మాచవరం పోలీసులను మందలించారు. నిందితుడిని వెంటనే పట్టుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకోనున్నట్లు టెలికాన్ఫరెన్స్‌లో సీఐ ప్రకాశ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారని నిలదీసినట్లు సమాచారం. రాజేష్ పరారైన సమయంలో విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్‌ను బదిలీ చేసినట్లు తెలిసింది.

జల్‌జీవన్‌లో అతిక్రమణలు

అనుమతులు ఓ చోట... పనులు మరోచోట

నిధుల లేమితో జల్ జీవన్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాన ఉంటే... కొందరు అధికారులు, గుత్తేదారులు కలిసి వచ్చిన నిధులు స్వాహా చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. పైపులు వేసేందుకు ఓ ప్రాంతంలో అనుమతులు తీసుకుని.. అవసరం లేని చోట పనులు చేసి బిల్లులు చేసుకుంటున్నారని సోమవారం ఆ శాఖ అధికారులు, కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. - ఈనాడు, అమరావతి

● గొల్లపూడి పంచాయతీ నల్లకుంటలో రూ.23 లక్షల విలువైన పనులకు పాలన అనుమతులు వచ్చాయి. 160 ఎంఎం పైపులు కిలోమీటరు మేర నిర్మించాలి. గుత్తేదారులు మాత్రం అక్కడ నుంచి 6 కిలోమీటర్ల దూరంలోని సాయిపురం కాలనీలో అవసరం లేనిచోట పైపులు వేశారు. అక్కడైనా ప్రజల అవసరాలు తీరతాయి కదా అనుకుంటే ఇక్కడ అసలు తాగునీరు సరఫరా పైపులే లేవు. నిరుపయోగ ప్రాంతంలో పైపులైన్ వేసి చేతులు దులుపుకొన్నారు. ● నిబంధనల ప్రకారం ఒక చోట పనులు చేసేందుకు అనుమతులు వస్తే అక్కడే చేయాలి..వేరే చోట చేయాలంటే ఉన్నతాధికారుల ద్వారా నేమ్ ఆఫ్ ది వర్క్ మార్పించుకోవాలి. తర్వాత పనులు చేయాలి. తప్పనిసరిగా ట్యాప్ కనెక్షన్ ఇవ్వాలి అనుతులే లేనిచోట, ట్యాప్ కనెక్షన్ ఇవ్వకుండానే అడ్డగోలుగా బిల్లు చేసుకున్నారు. ● ఈవ్యవహారంలో మైలవరం, విజయవాడ గ్రామీణ పరిధిలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పాత్ర ఉందని ఫిర్యాదులు వస్తున్నాయి.

(c) eenadu

ఆలోచన బాగుంది.. ఇసుక చేరింది..

విజయవాడ-సీతానగరం మధ్య కృష్ణానది రైల్వే వంతెనపై చిన్నపాటి సిమెంట్ పనులు జరుగుతున్నాయి. ఇసుకను బస్తాల్లో కట్టి కింద ఇద్దరు మనుషులు ఆ తాడు లాక్కుని దూరంగా వెళ్తూ ఇసుకను వంతెన పైకి చేరుస్తున్నారు. బాగుంది కదూ ఆలోచన.
-ఈనాడు, అమరావతి.

ఆర్టీసీలో అభిప్రాయాల సేకరణ

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ మన మిత్ర- వాట్సాప్ పరిపాలన స్టిక్కర్లను పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఆర్టీసీ బస్సుల్లో అధికారులు సోమవారం అతికించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు, ప్రయాణికుల అభిప్రాయం తెలుసుకునేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ కూడిన స్టిక్కర్లను అతికించినట్లు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆపరేషన్స్ సాయి చరణ్ తేజ తెలిపారు. ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా సంబంధిత ప్రయాణికులు రాకపోకలు సాగించాల్సిన సర్వీసు, రెండు ప్రాంతాల మధ్య బస్సు ఎంత దూరంలో ఉంది లైవ్ ట్రాక్ ద్వారా తెలుసుకోవచ్చని, అందులోనే టికెట్లు కూడా బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు అన్నారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను కుటుంబ సభ్యులతో కలిసి ఆమె సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మంచి క్రీడాకారులు తయారు చేయడానికి ప్రభుత్వం క్రీడా మైదానాల నిర్మాణం చేస్తున్నదన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా క్రీడాకారులకు ఆత్మవిశ్వాసంతోపాటు భరోసా లభిస్తుందన్నారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

సామర్థ్యాలు పెంచేలా.. ఉన్నతి సాధించేలా..

న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం (గ్రామీణ, గుంటుపల్లి)

జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ ఆన్‌లైన్ సర్వే పూర్తి అయింది. అంగలూరు డైట్ ఆధ్వర్యంలో పర్యవేక్షకులుగా క్లస్టర్ ఉపాధ్యాయులు, డైట్ విద్యార్థులు, సీఆర్పీలు ఈ సర్వేను నిర్వహించారు.

నిర్వహణ ఇలా.. జిల్లాలో 20 మండలాల పరిధిలోని 69 క్లస్టర్ పాఠశాలల పరిధిలోని 752 ప్రాథమిక పాఠశాలల్లో 34,228 మంది విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇందుకోసం 69 మంది సీఆర్పీలు, 40 మంది క్లస్టర్ ఉపాధ్యాయులు, 72 మంది డైట్ విద్యార్థులు వారికి కేటాయించిన మండలాల పరిధిలోని పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న వారి సామర్థ్యాలను అంచనా వేశారు. విద్యార్థులను తెలుగు, ఆంగ్లం, గణితంలో మౌలిక ప్రశ్నలు అడిగి వారి వివరాలు నమోదు చేశారు. సర్వే పారదర్శకంగా ఉండేందుకు సంబంధిత ఉపాధ్యాయులను కాకుండా డైట్ విద్యార్థులు, క్లస్టర్ ఉపాధ్యాయులు, సీఆర్పీలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లస్టర్ అధ్యాపకులు ఒక్కో ఫ్యూచర్ మూడు నుంచి నాలుగు మండలాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. తర్వాత విద్యా శాఖ ఉన్నతాధికారులు సామర్థ్యాలను అంచనా వేసి వంద రోజుల విద్యా ప్రణాళిక అమలు చేస్తారు. అనంతరం విద్యార్థుల పరీక్షలు నిర్వహించి మెరుగైన సామర్థ్యాలను అంచనా వేస్తారు.

తుమ్మలపాలెం: పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను నమోదు చేస్తున్న మోహనరావు

పర్యవేక్షించాం..

దీని కోసం నియమించిన సిబ్బంది సర్వేను పక్కాగా చేశారు. సర్వర్ నెమ్మదించడంతో కొంత ఇబ్బంది కలిగింది. ప్రతిరోజు సర్వే తీరును పర్యవేక్షించాం. ఇది ఆన్‌లైన్ సర్వే కావడంతో ఆయా వివరాలు ఉన్నతాధికారులకు లాగిన్‌కు వెళ్తాయి.
- డాక్టరు కె.మోహనరావు, డైట్ అధ్యాపకుడు, ఎఫ్ఎల్ఎన్ సర్వే జిల్లా సమన్వయకర్త

మెప్మా.. డ్వాక్రా సంఘాలకు అండగా కేశినేని ఫౌండేషన్

మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్, వేదికపై రాజ్యసభ సభ్యుడు సతీష్‌బాబు తదితరులు

పటమట, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాలోని మెప్మా, డ్వాక్రా సంఘాలకు కేశినేని ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెప్మా, ఎస్.హెచ్.జి. మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ - బొద్దింకలు - దోమల నివారణపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ శివనాథ్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజు హాజరయ్యారు. శివనాథ్ మాట్లాడుతూ.. కేశినేని ఫౌండేషన్, ఎన్.ఐ.ఆర్.డి. సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుంచి దాదాపు 400 మంది మహిళలకు వివిధ స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. శిక్షణ ఇప్పించడంతో పాటు అవసరమైన యూనిట్లు ప్రారంభించేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తామని చెప్పారు. వారు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సతీష్ బాబు, మంతెన మాట్లాడుతూ.. ఎంపీ శివనాథ్ తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి. సహకారంతో ఎస్.హెచ్.జి. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఎన్.ఐ.ఆర్.డి. అధికారులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నగర కార్యవర్గం ఏకగ్రీవం

చలసాని, నజీరుద్దీన్‌లకు నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి ప్రసాద్

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సోమవారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో హోంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 21 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలైంది. అధ్యక్షుడిగా చలసాని సి.వి.ఆర్.ప్రసాద్ ఎన్నికయ్యారు. సహాధ్యక్షులుగా పి.రాజశేఖర్, కార్యదర్శిగా ఎస్.కె.నజీరుద్దీన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సి.హెచ్.మధుసూదనరావు, కోశాధికారిగా డి.ఎస్.ఎస్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బాషిం సాహెబ్, ఎం.శ్రీనివాసరావు, టి.విద్యాసాగర్, జి.ఎస్.వి.అక్షయ్ కుమార్ ఎంపికయ్యారు. మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా బి.విజయశ్రీ, సంయుక్త కార్యదర్శులుగా బి.నాగమల్లేశ్వరరావు, కె.శివశంకర్, జి.అనిల్ కుమార్, ఎస్.భాస్కరనాయుడు, ఎస్.కె.మహబూబ్ బాషా, బి.శ్వేత, డీఈసీ సభ్యులుగా ఎం.రాంబాబు, జి.మురళి, జి.శ్రీనివాసరావు, ఎం.శశిధర్, వి.దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వి.వి.ప్రసాద్ వెల్లడించారు. సహాయ ఎన్నికల అధికారిగా జి.రామకృష్ణ, పర్యవేక్షకులుగా బి.సతీష్‌కుమార్ వ్యవహరించారు. నూతన కార్యవర్గానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, మాజీ నాయకులు జి.నారాయణరావు, కంకి సత్యనారాయణ, టి.రాజారావు, ఎం.డి.ఇక్బాల్, కోనేరు రవి తదితరులు అభినందనలు తెలిపారు.

జగన్ ఉడత ఊపులకు.. ఎవరైనా భయపడతారా?

ఉప సభాపతి రఘురామకృష్ణరాజు

ఈనాడు, అమరావతి: 'జగన్ బెదిరిస్తే.. ఎవరు భయపడతారు? ఇలాంటి ఉడత ఊపులకు భయపడే రోజులు పోయాయి. వైద్య కళాశాలల పీపీపీ విధానం సూపర్‌హిట్ అవుతుంది. లీజుకు తీసుకునే వాళ్లను అరెస్టు చేస్తామంటూ బెదిరిస్తే.. భయపడే వాళ్లు లేరు.' అంటూ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. విజయవాడలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. వైకాపా అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్ చాలా స్పష్టంగా పీపీపీ ప్రయోజనాల గురించి వివరించారన్నారు. 'ప్రజలకు దీనివల్ల ఎలాంటి భారం పడదు. గతంలో కంటే మరింత మెరుగ్గా వైద్య సేవలు అందుతాయి. జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టిన రుసుముల కంటే.. తగ్గించే ఫీజులు వసూలు చేయాలనే నిబంధనలున్నాయి. కళాశాలలను నడిపే బాధ్యత మాత్రమే ప్రైవేటుకు ఇస్తున్నాం, యాజమాన్యం ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.' అంటూ రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. వైద్య కళాశాలల పీపీపీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగం కాబట్టి, లాభాపేక్ష లేకుండా.. ప్రజాసేవ చేద్దామనే ఆలోచన ఉన్న వాళ్లంతా ముందుకొస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం కూడా ఇదేనని స్పష్టం చేశారు.

జగన్ మాటలు ఎవరూ నమ్మరు..

ప్రభుత్వం యోగాంధ్ర పెట్టిన వ్యయాన్ని నాలుగు రెట్లు పెంచి జగన్ చెబుతున్నారు. 'రుషికొండ ప్యాలెస్‌కు ఖర్చు చేసిన దాన్ని మాత్రం సగానికి సగం తగ్గించి చెబుతున్నారు. ఆయన మాటలను జనం నమ్ముతారా.. ఆ లెక్కలు తెలియని వాళ్లెవరు. జగన్ మాటలు విని.. నవ్వి ఊరుకుంటారు. హోదా లేని ప్రతిపక్షం కాబట్టి.. ఇలా మాట్లాడుతున్నారు. అవకాశం ఆయనకు ఉంది. ప్రజలు విజ్ఞులు కాబట్టి.. నవ్వుకుంటున్నారు.' అని రఘురామ ఎద్దేవా చేశారు.

మళ్లీ కూటమిదే అధికారం

ఎన్నికల ముందు జగన్.. వై నాట్ 175 అన్నారని, ఇప్పుడు కూడా నేను వచ్చేస్తానని అంటున్నారంటే.. ఏమవుతుందో అర్థం చేసుకోవచ్చంటూ రఘురామ అన్నారు. మళ్లీ తెదేపా, భాజపా, జనసేన కూటమే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చేది లేదని ఆయన స్పష్టం చేశారు.

విద్యాప్రమాణాల పెంపునకు కార్యాచరణ

మాట్లాడుతున్న డీఈఓ చంద్రకళ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను క్రమశిక్షణతో అమలు చేయాలని డీఈఓ ఎల్. చంద్రకళ సూచించారు. సోమవారం స్థానిక మాంటిస్సోరి కళాశాల ఆడిటోరియంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తూ... విద్యార్థుల అభ్యాసన స్థాయిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి మౌలిక నైపుణ్యాల వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెనుకపడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థులు పరీక్షల్లో సాధించిన మార్కులను నిర్ణీత గడువులోపు అప్‌లోడ్ చేయాలని, రోజూ బోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యాసన ఫలితాలపై పర్యవేక్షణ కొనసాగాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి, బోధనా ప్రక్రియను నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు.

హిందువుల ఐక్యతతో ధర్మరక్షణ

సమ్మేళనంలో ప్రసంగిస్తున్న కృష్ణమూర్తి స్వామీజీ

గని ఆత్కూరు (కంచికచర్ల), న్యూస్‌టుడే : కులాలకు అతీతంగా హిందువులు ఐక్యంగా ఉన్నప్పుడే ధర్మరక్షణ సాధ్యమవుతుందని భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల వేడుకల్లో భాగంగా గని ఆత్కూరు వద్ద సోమవారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశం గంగా జలమంత పవిత్రమైనదని ఆయన అన్నారు. ప్రపంచానికి నాగరికత తెలియని రోజుల్లోనే మన దేశంలో నాగరికత ఉందని చెప్పారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ హిందువే అని.. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భారతదేశ గమనంలో ఆర్ఎస్ఎస్ పోషించిన పాత్రను విజయవాడ మహానగర్ ప్రచారక్ హనుమంత్ వివరించారు. దేశ రక్షణకు, ధర్మ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ కృతనిశ్చయంతో ఉందని అన్నారు. మంత్ర స్వరూప్ దాస్ స్వామిజీ, కృష్ణ మూర్తి స్వామిజీ హిందూ ధర్మ విశిష్టత, గత వైభవం, భవిష్యత్తులో ధర్మ రక్షణకు పాటించాల్సిన విధానాలను వివరించారు. సమావేశానికి ముందు హిందూ సంఘాల ఆధ్వర్యంలో పరిటాల నుంచి భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

విధుల్లో నిర్లక్ష్యం..

సిబ్బందికి షోకాజ్ నోటీసులు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరులోని ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకున్నట్లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి మాధవి తెలిపారు. ఆసుపత్రిని ఆమె సోమవారం సందర్శించి పలువురు సిబ్బందిని విచారించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ఈ నెల 20న స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైకాపా నాయకులు రక్తదాన శిబిరం పేరుతో జరిపిన బలప్రదర్శన ఘటనకు సంబంధించి, ఆ రోజు విధుల్లో నిర్లక్ష్యం చూపిన అంశాలను గుర్తించి వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. దీనికి బాధ్యులైన సిబ్బందిని గుర్తించి తక్షణమే వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో ఇకపై ఎటువంటి రాజకీయ కార్యకలాపాలు జరపకూడదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు

జట్టుతో రిజిస్ట్రార్ రాధికరెడ్డి, డైరెక్టర్లు సూర్యప్రభ, సుధ, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి త్రిమూర్తి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ జట్టును విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి సోమవారం వెల్లడించారు. ఎంపికైన జట్టు సభ్యులను ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ వి.రాధికరెడ్డి, డైరెక్టర్లు ఎంఎల్ సూర్య ప్రభ, కె.సుధ అభినందించారు. జట్టులో ఎస్.తిరుమల వీర రాఘవరావు, బి.హేమ విజయకృష్ణ సాయి ప్రదీప్, ఎం.శ్రీకర్ ప్రసాద్, ఎండీ అహ్మద్ హుస్సేన్, డి.వెంకట సాయి కమల్‌నాథ్, ఆర్.జాకబ్ రాజు, బి.రంజిత్‌కుమార్, ఎ.వెంకటమణి జయంత్, డి.భరత్ భూషణం, డి.క్రాంతిరుద్ర, సూరజ్‌యాదవ్, జి.ప్రధామ్ రతన్ స్థానం సాధించారు. జట్టుకు మేనేజరుగా జె.సిల్విబాబు (పీడీ, నారాయణ వైద్య కళాశాల, నెల్లూరు), కోచ్‌గా టి.గురునాథం (పీడీ, ఎన్ఆర్ఐ వైద్య కళాశాల, చినకాకాని) నియమితులయ్యారు.

ఉద్యోగాల పేరుతో మోసం కేసులో జైలు

విజయవాడ(గాంధీనగర్): ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నం, చోడవరం గ్రామానికి చెందిన రెడ్డి గౌతమ్(45), ఇల్లంటి లోచిని(34) దంపతులు విజయవాడ పటమటలో నివసించే వారు. రాజకీయ నాయకులతో వారు దిగిన ఫోటోలు చూపించి.. వివిధ శాఖల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రజలను నమ్మించేవారు. ఈ విధంగా 2020, సెప్టెంబరు 12వ తేదీన సత్యనారాయపురానికి చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి రెండు దఫాలుగా రూ.4 లక్షలు వసూలు చేశారు. తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. వారు ఉద్యోగంలో చేరేందుకు వెళ్లగా.. అది నకిలీదని తేలింది. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కె.జి.వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి భార్యాభర్తలను అరెస్టు చేశారు. విచారణలో వారిపై నేరం రుజువుకావడంతో నిందితులకు రెండు కేసుల్లో.. ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.8వేల జరిమానా విధిస్తూ విజయవాడ మూడో అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.కె.రహనా తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఎం.డి.సిద్దిక్ అహ్మద్ వాదించారు. సీఎంఎస్ సీఐ జగదీశ్వరరావు, సత్యనారాయణపురం సీఐ లక్ష్మీనారాయణ, అప్పటి ఎస్సై సత్యనారాయణ పర్యవేక్షణలో పది మంది సాక్షులను విచారించారు.

క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించుకోవాలి

మాట్లాడుతున్న ఫ్యాప్టో ఛైర్మన్ సాయిశ్రీనివాస్

హాజరైన ఉపాధ్యాయులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : సమగ్ర శిక్షా పీఏబీలో ఆమోదించిన 4034 స్కూల్ కాంప్లెక్స్‌ల్లో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన పోస్టులను ఏ, బీ క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించుకోవాలని.. లేని పక్షంలో అందరినీ విలీనం అయిన క్లస్టర్‌లోనే కొనసాగించాలని ఫ్యాప్టో ఛైర్మన్ సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న సీఆర్ఎంటీ పోస్టుల్లో 100మీటర్ల దూరం ఉన్న వారిని మ్యాపింగ్ చేసే ప్రక్రియను విరమించి.. ఖాళీగా ఉన్న పోస్టుల్లో నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే వేతనాలు పెంచాలని, జీవో 65 ప్రకారం స్కూల్ అసిస్టెంట్ బేసిక్ వేతనం రూ.44,570 అమలు చేయాలని కోరారు. కేవలం ఒకరి పరిధిలోనే సీఆర్ఎంటీలకు నిర్దిష్టమైన జాబ్ ఛార్ట్ ఇప్పించాలని, విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని, డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని, ఫేషియల్ అటెండెన్స్ సీఎంఆర్‌టీల పరిధిలోని అన్ని పాఠశాలల్లో వేసేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర ఉద్యోగులు మాదిరిగా పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, పదవీ విరమణ వయసు 62ఏళ్లకు పెంచాలని, అనారోగ్యంతో చనిపోతే రూ.10లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు యు.సాయికుమార్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సంఘం అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి, వి.నారాయణమూర్తి, ఇ.రామ్‌జీ ప్రసాద్, ఎం.కాశి, ఎ.పోలినాయుడు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో ఫ్లోరైడ్ నీటి పీడ

కలెక్టర్ లక్ష్మీశకు సమస్య వివరిస్తున్న నాయకులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలంలోని గిరిజన తండాల్లోని బంజారాలు ఫ్లోరైడ్ నీటిబారిన పడి అతి చిన్న వయసులోనే మూత్రపిండ వ్యాధులకు గురై చనిపోతున్నారని అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశను సోమవారం కలిసి, వినతి పత్రం అందజేశారు. చక్రి మాట్లాడుతూ.. దీప్లానగర్ తండా, చైతన్యనగర్ తండా, రేవగుడితండా తదితర ప్రాంతాల్లో తాము పర్యటించి సమస్యలను తెలుసుకున్నట్టు చెప్పారు. ఎ.కొండూరులో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సంక్రాంతికల్లా కృష్ణా జలాలను కుళాయిల ద్వారా అందించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్ష్య, ఉపాధ్యక్షులు జటావత్ బాలాజీ నాయక్, జ్యోతిలాల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ దొరస్వామి నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస నాయక్, ఎస్.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులతో చర్చిస్తున్న డీపీవో లావణ్య కుమారి

కలెక్టరేట్‌కు చేరిన పాత రేపూడి పంచాయతీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలం పాత రేపూడిని ప్రత్యేక పంచాయతీ చేయాలని ఆ గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో జాప్యాన్ని సహించేది లేదని, తక్షణమే ప్రక్రియను చేపట్టేలా చూడాలని నగరంలోని కలెక్టరేట్ వద్ద సోమవారం పట్టుబట్టారు. గ్రామస్థులతో డీపీఎం పి.లావణ్య కుమారి సంప్రదింపులు జరిపారు. ప్రజలు ఆందోళనకు దిగాలని సిద్ధమవడంతో.. పోలీసులు రంగప్రవేశం చేసి వారిని శాంతింపచేశారు. గ్రామస్థులు కటారి కోటేశ్వరరావు తదితరులు కలెక్టర్ జి.లక్ష్మీశతో చర్చించి న్యాయం చేయాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

పీజీ హాస్టల్‌లో మాదకద్రవ్యాలు.. ఐదుగురి అరెస్టు

హైదరాబాద్ (రాయదుర్గం), న్యూస్‌టుడే: గచ్చిబౌలి అంజయ్య నగర్‌లోని ఓ పీజీ హాస్టల్‌లో డ్రగ్స్ దందా వెలుగు చూసింది. రాజేంద్రనగర్ ఎస్‌వోటీ, రాయదుర్గం పోలీసులు తనిఖీలు చేపట్టి ఐదుగురిని అరెస్టు చేశారు. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా పెద్దపారిపూడికి చెందిన కంభం వంశీ, చీరాల వాసి మదగాని బాలప్రకాశ్, విజయవాడ నివాసి అలీమ్, అనంతపురానికి చెందిన కార్తిక్‌లు.. బెంగళూరు నుంచి మాదకద్రవ్యాలు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. అంజయ్య నగర్‌లోని పీజీ హాస్టల్‌లో వంశీ, బాలప్రకాశ్‌లు మకాం వేసి మాదకద్రవ్యాల అమ్మకాలు సాగిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో సోమవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. వంశీ, బాలప్రకాశ్‌తో పాటు డ్రగ్స్ కొనుగోలు చేసిన గచ్చిబౌలికి చెందిన మణికంఠ మచ్చు అలియాస్ మణితేజ, మూసాపేటకు చెందిన చామకూరి రోహిత్ గౌడ్, నార్సింగి నివాసి ఎం.తరుణ్‌లను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.50 లక్షల విలువైన 12 గ్రాముల ఎండీఎంఏ, 8 గ్రాముల ఓజీ కుష్ (గంజాయి మాదిరి) స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులో ఉండే ఓ నైజీరియన్ నుంచి అలీమ్ డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నాడని, తొలుత కార్తిక్, బాలప్రకాశ్, వంశీల ద్వారా విజయవాడకు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలీమ్, కార్తిక్, నైజీరియన్ పరారీలో ఉన్నారు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
సీల్డు కొటేషన్స్ టెండరు ప్రకటన NIT No.13/EE 1/2025-26 Dt:22-12-2025
శ్రీ అమ్మవారి దేవస్థానము నందు సాంకేతిక విభాగమునకు సంబంధించి 1) నున్న మండలం పాతపాడు గ్రామము నందు గల 1 మెగావాట్ సోలార్ ప్లాంట్ నందు అదనంగా 33KV HT Switch yard ఏర్పాటు చేయు నిమిత్తం అవసరమగు ట్రాన్స్‌ఫార్మర్ CTs, PTs మరియు ఇతర సామాగ్రి సప్లై చేసి ఏర్పాటు చేయుటకు గాను 2) దేవస్థానము అన్నప్రసాద భవనము నందు 2 నెం.లు లిఫ్టులు ఏర్పాటు చేయుటకు 1+4 సం.ల AMC తో ఏర్పాటు చేయుటకు మరియు ఇతర పనులకు గాను సీల్డ్ కొటేషన్స్ కోరబడుచున్నాయి. సీల్డ్ కొటేషన్లు 3 రోజుల లోపు కార్యాలయమునకు సమర్పించవలెను. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలో లేదా ఫోన్: 0866-2423800, 9441271280 ద్వారా సంప్రదించగలరు.
ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.
శ్రీ బొర్రా రాధాకృష్ణ, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టరు & కార్యనిర్వహణాధికారి

ఏఐడబ్ల్యూజేఏ నూతన కమిటీ ఎన్నిక

కార్యవర్గ సభ్యులకు నాయకుల సన్మానం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏఐడబ్ల్యూజేఏ) రాష్ట్ర నూతన కమిటీని సోమవారం రైల్వేస్టేషన్ సమీపంలోని ఓబీసీ సంఘం కార్యాలయంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పి.సత్యనారాయణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.కిరణ్‌కుమార్, అధ్యక్షుడిగా ఎం.సుబ్రహ్మణ్య శాస్త్రి, ఉపాధ్యక్షులుగా మేడా కృష్ణ, దుర్గాసి రవి, ప్రధాన కార్యదర్శిగా ఎల్.స్వామినాథన్ ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఐక్యంగా కృషి చేయాలని అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు జర్నలిస్టులకు ప్రతి నెలా గౌరవవేతనం లభించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు వేణు, అప్పాజీ, ఖాసిం, శ్రీనివాస్, పవన్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2023 model AP40 BG 0960 Maruti Dzire Petrol. సుందరం ఫైనాన్స్ లి., హనుమాన్ జంక్షన్. ✆ 94409 09792.

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE
FLAT FOR SALE
గురునానక్ కాలనీ కాఫీడే ఎదురు రోడ్డులో జాని ఎన్‌క్లేవ్ నందు 4th ఫ్లోర్‌లో 2B/R ఫ్లాట్ అమ్మబడును. ✆ 98485 49321/ 88970 87168.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి అట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE
3999/- 6999/- చ.గ. గన్నవరం మల్లవల్లి 4వేల ఎకరాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గర K తాడేపల్లి G కొండూరు ఆగిరిపల్లిలో EMI కలదు. ✆83749 36634

JOBS
WANTED male admin Incharges qualification any Degree, Age limit: 25 to 45 years (must be married) Salary upto: 20,000/- working location: Master minds college. Vijayawada. Contact: 96761 96218.
Wanted lady helper, Age 18 to 32, qualification: 10 th, place: Ayyappa nagar vijayawada (prefer Ayyappa nagar local person) Contact: 83090 07906
విజయవాడ ఇబ్రహీంపట్నంలోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు GST రిటర్న్స్, Tally, ఇన్వాయిస్‌లలో 6 నుంచి 8సం|| అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ✆ 91549 44100.
ప్రముఖ హాస్పిటల్ కు అభ్యర్థులు వెంటనే కావలెను. 1) శాంపిల్ కలెక్షన్ బాయ్స్ Q: ఇంటర్ (MLT/ DMLT) సొంత బైక్ 2) మార్కెటింగ్ (PRO's) డిగ్రీ, 0-2y Age:20-25y 3)రిసెప్షనిస్ట్ &అకౌంట్స్ Asst. Q:ఇంటర్/ డిగ్రీ HR@ 84999 01899.

MARKETING/ SALES
Paytm కంపెనీ విజయవాడలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. Q: 10th ఆపైన. Age: 18-36. స్మార్ట్ ఫోన్, బైక్ ఉండవలెను. జీతం: 40K+ Inc ✆ 83282 99866/ 83283 09019.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

◆ తాతకుంట్ల కమ్మటూరు ఏరియాలో చెత్త పేరుకుందని స్థానికులు సమస్యను 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈవో గోపాలకృష్ణ స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయించారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, విస్సన్నపేట**

◆ తిరువూరు 13వ వార్డులోని డ్రెయిన్లలో మట్టి, బురద పేరుకుందని స్థానికుడు అశోక్ కుమార్ సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మున్సిపల్ శానిటరీ అధికారి స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

? కుంటముక్కల పంచాయతీ కార్యాలయం సమీపంలోని బోరు మరమ్మతులకు గురైంది. తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరించాలి. **- నవీన్ గ్రామస్థుడు** ✔ సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేయిస్తాం. **- మురళీ పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, జి.కొండూరు

? కొండపల్లి కోటయ్య నగర్‌లో కొన్ని నెలలుగా కోతుల సమస్య తీవ్రంగా ఉంది. **- సాంబశివరావు, దుర్గారావు, స్థానికులు** ✔ ఆయా ప్రాంతాల్లో పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం. **- వెంకటరత్నం, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్, చిట్టిబాబు, ఛైర్మన్**

? కొండపల్లి 18వ డివిజన్‌లో విద్యుత్తు స్తంభాలు లేవు. **- వెంకటేశ్వరరావు** ✔ ఆ వార్డులో ఎన్ని స్తంభాలు అవసరమో ఇప్పటికే సిబ్బంది గుర్తించారు. త్వరలో ఏర్పాటు చేయిస్తాం. **- చిట్టిబాబు, ఛైర్మన్** – న్యూస్‌టుడే, కొండపల్లి

మెట్ట పంటలకు నష్టపరిహారం చెల్లించండి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ గ్రామీణ మండలం కొత్తూరు తాడేపల్లిలోని పొలాలకు కొన్నేళ్లుగా తారకరామ ఎత్తిపోతల పథకం కింద సాగునీరు అందిస్తున్నారు. మెట్ట కింద మొక్కజొన్న సాగు చేసుకుంటున్నాం. కానీ జలవనరుల శాఖ అధికారులు కౌలు రైతులకు మాగాణి పంటలకు నీరు అందిస్తున్నారని, ఆ గ్రామ రైతు ప్రముఖురాలు అలిగినేని శ్రీపద్మ విజయవాడలోని కలెక్టరేట్‌లో సోమవారం అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జలవనరుల శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కారణంగా మెట్ట పంట ఆదాయాన్ని కోల్పోతున్నాం. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని జల వనరుల శాఖ ద్వారా భర్తీ చేసేలా చూడాలని ఆమె రాత పూర్వకంగా విన్నవించారు.

అయ్యప్ప స్వామి పడిపూజ

జగ్గయ్యపేట గ్రామీణం: స్థానిక విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బద్రినారాయణ సోదరుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను దాత వైభవ్ జ్యువెలర్స్ అధినేత కేవీ.నాగేశ్వరరావు సహకారంతో స్థానిక సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థులకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, బాగా చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత, యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.చంటిబాబు, ఎ.మురళీకృష్ణ, బి.విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవ తప్పిదం..అవగాహనతోనే దూరం

గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

చిన్న చిన్న కారణాలతోనే రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎక్కువ శాతం మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా మరెందరో క్షతగాత్రులు అవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు వ్యక్తిగత నిర్లక్ష్యంతోనే చోటు చేసుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీటిని నివారించాలంటే 'డిఫెన్స్ డ్రైవింగ్' మేలని ట్రాఫిక్ పోలీసులు వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. వాహనం నడపడంలో మెలకువలు కాదు.. నా వల్ల ఇతరులకు ప్రమాదం జరగకుడదు. ఎవరి వల్ల నేను ప్రమాదానికి గురి కాకూడదు. ఇదే ఆలోచనలతో వాహనం నడపాలి. ఎదుటి వాహనం ఎంత వేగంతో వస్తోంది అన్నది గమనించాలి. ముందు వెళ్తున్న వాహనానికి ఎంత దూరంలో వెళ్లాలి అన్నది అంచనా ఉండాలి. ఈ విషయాన్ని పరిగణనలోనికి తీసుకొని వాహనం నడపడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు.

వాహన చోదకులతో మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్, పక్కన ఎస్సై లక్ష్మణ్

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ మార్కు ఉన్న శిరస్త్రాణం ధరించాలి. కారు, భారీ వాహనాలు నడిపేవారు తప్పకుండా సీటు బెల్ట్ పెట్టుకోవాలి. కాలనీ, గ్రామాలు, సర్వీసు రోడ్లల నుంచి జాతీయ రహదారిపైకి వచ్చేటప్పుడు నెమ్మదిగా రావాలి. ముందు వాహనం ఆగితే పక్క నుంచి వెళ్లకుండా ఆగాలి. యూటర్న్ తీసుకునే సమయంలో ఇండికేటర్లు ఉపయోగించాలి. రోడ్డుపై ఎడమ వైపు నుంచి డ్రైవింగ్ చేయడం మేలు. దీంతో వేగంగా వెళ్లే వాహనాలు కుడి వైపు నుంచి వెళ్తాయి. రహదారిపై ఉండే లైన్లు వేగ నిరోధకాలు, వేగ నియంత్రణ సూచనలు అనుసరించాలి. చరవాణిలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.

భూసేకరణలో అంకెల గారడీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : భూసేకరణలో అధికారుల అంకెల గారడీ ఓ మహిళకు సంకటంగా మారింది. దీంతో బ్యాంకు రుణం పొందలేక పోతోంది. జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన ఆలూరి వెంకట దుర్గాలక్ష్మికి 2.82 ఎకరాల భూమి ఉండేది. ఈ నేపథ్యంలో తారకరామ కాల్వ కోసం 1.73 ఎకరాలను సేకరించారు. దీంతో 1.09 ఎకరాల భూమి మిగిలింది. ఆమె బ్యాంకు రుణం కోసం దరఖాస్తు చేస్తే 53 సెంట్లు మాత్రమే ఉన్నట్టు తేలింది. మిగతా భూమి ఏమైపోయిందో తేల్చాలని విజయవాడలోని కలెక్టరేట్‌లో సోమవారం వినతి పత్రం సమర్పించింది.

అభివృద్ధి చెందుతున్న గొల్లపూడి

కార్యక్రమంలో శాసన సభ్యులు వెంకట్రావు, వసంత కృష్ణప్రసాద్

గొల్లపూడి, న్యూస్‌టుడే : గొల్లపూడిలో ఏర్పాటు చేసిన అలంకార్ స్వీట్స్, బేకరీని గన్నవరం, మైలవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న గొల్లపూడి ప్రాంతంలో అలంకార్ బేకరీని ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. దుకాణ యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్రా వాసు, మాజీ ఎంపీపీ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చిలుకు ఉత్సవం

గంపలగూడెం, న్యూస్‌టుడే : ధనుర్మాసం సందర్భంగా తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లోని వైష్ణవాలయాల్లో సోమవారం చిలుకు ఉత్సవం నిర్వహించారు. మహిళలు గోపికల వేషధారణతో కుండలోని పెరుగును కవ్వంతో చిలుకుతూ సందడి చేశారు. అర్చకులు, భక్తులు గోదాదేవి తిరుప్పావై పాశురాలు పఠించి, భజనలతో ఆండాళ్ రంగనాయకుల మూలవిరాట్‌లను పూజించారు.

పెనుగొలనులో రంగనాయక స్వామి

తిరువూరు వేంకట చలస్వామి గుడిలో గోపికా వేషధారణతో మహిళలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం మండలాల్లోని శివాలయాల్లో సోమవారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. కొత్తపల్లి, పెనుగొలను, మేడూరు, కంభంపాడు, తిరువూరులోని శివాలయాల్లో శివనామస్మరణ చేశారు.

రైతు అవగాహన సదస్సు నేడు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థ కార్యాలయం నందు రైతు అవగాహన సదస్సు జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు రాయల అరుణకుమారి, కార్యదర్శి తుమ్మూరు జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'పథకం పేరు మార్పు తగదు'

విస్సన్నపేట, న్యూస్‌టుడే : వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టం ఉపసంహరించుకోవాలని విస్సన్నపేటలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు వరమని, కానీ ఈ పథకాన్ని పక్కదోవ పట్టిస్తూ గాంధీ పేరును తొలగించి వీబీ- జీ రామ్ జీ అని తీసుకురావడం దుర్మార్గమన్నారు. మేకల జ్ఞానరత్నం, గద్దల రామకృష్ణ, చిట్టిబాబు, కొండ, ఆకుల శ్రీనివాసరావు, అప్పారావు, గంజనబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో సీపీఎం శ్రేణుల నిరసన

నిబంధనలకు అనుగుణంగా రాకపోకలు నిర్వహించండి

ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, న్యూస్‌టుడే : కంకర లోడుతో వెళ్లే లారీలు ప్రమాదాలకు కారణంగా మారాయి అంటూ 'ఈనాడు'లో ఈ నెల 19న ప్రచురితమైన 'హద్దులు లేని వేగం.. ప్రమాదాలు అధికం' కథనానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. ఎస్సైలు కృష్ణ, లక్ష్మణరావు ఇబ్రహీంపట్నం, కవిరికపల్లి ప్రాంతాల్లోని క్రషర్ యజమానులకు నోటీసులు అందించారు. లారీల్లో అధిక లోడు వేయకుండా నిబంధనల ప్రకారం రవాణా చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు పశ్చిమ బైపాస్‌లోని రాకపోకలు సాగించాలన్నారు. రహదారులపై ఎక్కడా కంకర పడకుండా చూడాలని కోరారు.

క్రషర్ యజమానులకు నోటీసు అందిస్తున్న ట్రాఫిక్ ఎస్సైలు

ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రక్షణ చర్యలు అవసరం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కొండపర్వ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి విస్సన్నపేట వరకు ఉన్న ప్రధాన రహదారిలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అనేక మంది గాయపడటంతో పాటు ప్రాణాలు కోల్పోతున్నారని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు ఫిర్యాదు చేశారు. సామాజిక కార్యకర్త బొట్ల శివ సత్యనారాయణ, గ్రామస్థులు రామానుజన్ సందీప్, అక్కిరెడ్డి ఉమామహేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలుకు వినతి పత్రం ఇచ్చారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీడీవోకి అర్జీ అందిస్తూ..

ఘనంగా రామానుజన్ జయంతి

చండ్రగూడెం హైస్కూల్లో బహుమతులు చూపుతున్న విద్యార్థులు

దేశ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో గణిత ప్రదర్శన, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. - న్యూస్‌టుడే, బృందం

కొండపల్లిలో గణిత నమూనాల ప్రదర్శన..

తిరువూరులో..

జి.కొండూరు వివేకానంద పాఠశాలలో..

కాచవరంలో చిత్రపటాలు చూపుతున్న చిన్నారులు

తుప్పుపడుతున్నాయ్..!

వైకాపా హయాంలో నివేశన స్థలాల కేటాయించి ఏర్పాటు చేసిన కాలనీల్లో సగానికి పైగా స్థలాలు నేటికీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అనర్హులకూ స్థలాలు దక్కడం, పేదరికంతో నిర్మించుకోక పోవడం వంటి ఇబ్బందులతో కొంత వరకు ఖాళీగానే ఉన్నాయి. మరికొందరు ఆక్రమణలకు వెరసి పునాదులు వేసి వదిలేశారు. దాంతో పిల్లర్ల చువ్వలు తుప్పుపడుతుండటంతో, స్థానిక పూరగుట్ట కాలనీలోని కొందరు వాటికి ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలను తొడిగారు. వర్షాలకు తడవకుండా, తుప్పు నుంచి కాపాడుకోవడానికే ఈ ఆలోచన చేస్తున్నట్లు వారు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

ఎవరు చెప్పినా.. వినేదే లేదు

వరి పొలాల్లో వ్యర్థాలను కాల్చొద్దని, ఎవరెంత చెప్పినా క్షేత్ర స్థాయిలో మార్పు కనిపించడం లేదు. ఒకప్పుడు ధాన్యం నూర్పుగా వచ్చే వరిగడ్డి ఎప్పుడు ఉంటుందో నిల్వ చేయడానికి తేలికగా ఉండేది. క్రమేపీ నూర్పుళ్లకు యాంత్రీకరణ పెరగడంతో గడ్డి కాస్తా ముక్కలవుతోందని, దాన్ని సేకరించడానికి ఖర్చవుతోందని ఎక్కడికక్కడే తగలబెడుతున్నారు. అది పర్యావరణానికి ప్రమాదంతో పాటు నేలపైనా ప్రభావం చూపుతుందని, కాల్చొద్దంటూ విజ్ఞప్తులు వస్తున్నాయి. అయినా చాలా గ్రామాల్లో ఇప్పటికీ మిగిలిన గడ్డిని తగలబెడుతూనే ఉన్నారు. మండలంలోని చంద్రగూడెంలో పలువురు రైతుల పొలాల్లో కాల్చగా మిగిలిన మసే కనిపిస్తోంది. **- న్యూస్‌టుడే, మైలవరం**

వినియోగంలో లేవు.. అవస్థలు తీరవు

ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలోని గ్రామాల కూడళ్ల వద్ద పశువులతో పాటు వాహనాల అపసవ్య దిశ రాకపోకలను నివారించేందుకు 'క్యాటిల్ పాస్ వే'లను వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. జాతీయ రహదారుల సంస్థ ఇబ్రహీంపట్నం, మూలపాడు, కేతనకొండ వద్ద వీటిని నిర్మించింది. ఈ క్రమంలో అనుసంధాన రోడ్ల నిర్వహణ లేకపోవడంతో ముళ్ల పొదలు చెత్త చెదారాలతో నిండి రాకపోకలు అనుకూలంగా లేవు. గ్రామ కూడళ్ల వద్ద అపసవ్య దిశ రాకపోకలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్న తరుణంలో 'క్యాటిల్ పాస్ వే'ల అనుసంధాన రోడ్లను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం**

బోధనోపకరణాల పాత్ర కీలకం

బహుమతులు సాధించిన వారితో దాత హనిమిరెడ్డి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఫణికుమార్ తదితరులు

మైలవరం, న్యూస్‌టుడే : బోధనలో బోధనోపకరణాల పాత్ర కీలకమని స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి ఎం.దేవానంద్ కుమార్ పేర్కొన్నారు. కళాశాలలోని తెలుగు విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన కార్యశాల సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా బోధనోపకరణాల పాత్రను పలువురు వివరించారు. వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల దాత హనిమిరెడ్డి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఫణికుమార్, అధ్యాపకులు రాముడు, టి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాల సాధనకు నూతన కమిటీ కృషి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఉద్యోగుల సంక్షేమం, ఐక్యత, సమాన అవకాశాల సాధనలో ఎస్సీ, ఎస్టీ సంఘం కీలక పాత్ర పోషించాలని ముఖ్య ఇంజినీరు శివరామాంజనేయులు అన్నారు. ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్టీటీపీఎస్ నూతన కమిటీ సభ్యులను సోమవారం ఆయన పరిచయం చేసుకున్నారు. సమావేశ మందిరానికి వచ్చిన కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. సంస్థ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. సీఈని కలిసిన వారిలో సంఘ కేంద్ర కమిటీ సభ్యులు కల్యాణ్ కుమార్, సోమశేఖర్, నూతన అధ్యక్షుడు మణిబాబు, కార్యదర్శి కృష్ణారావు, సుదీప్‌చంద్, పుష్ప తదితరులు ఉన్నారు.

ఇంటింటా పోలియో చుక్కల పంపిణీ

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక పీహెచ్‌సీ పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 4,150 మంది చిన్నారులకు చుక్కల మందు వేశారు. మిగిలిన వారికి సోమవారం అంగన్‌వాడీ కార్యకర్త మణిచందన, ఆశా కార్యకర్త సునీత ఇంటింటా తిరిగి చుక్కలు వేశారని పీహెచ్‌సీ వైద్యురాలు తెలిపారు.

తెదేపా ఫ్లెక్సీలు చింపేశారని ఫిర్యాదు

కొణిజెర్ల(గంపలగూడెం): మండలంలోని కొణిజెర్లలో వైకాపా వర్గీయులు ఆదివారం రాత్రి తెదేపా ఫ్లెక్సీలను చింపేశారని పోలీసులకు సోమవారం ఫిర్యాదు అందింది. జగన్ జన్మదినం సందర్భంగా వైకాపా నిర్వహించిన ప్రదర్శనలో అత్యుత్సాహం ప్రదర్శించి ప్రధాన రహదారిలో గాజు సీసాలు ధ్వంసం చేసి పెంకులు విసిరేశారని, ఆపైన రోడ్డు పక్కనున్న నాలుగు తెదేపా ఫ్లెక్సీలను చింపేశారని తెదేపా గ్రామ అధ్యక్షుడు వాసిరెడ్డి అనిల్ కుమార్ గంపలగూడెం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వైకాపా అల్లరి మూకలు రెచ్చగొట్టే విధంగా అనుచిత నినాదాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

దాడి సంఘటనలో ఇద్దరిపై కేసు

దుందిరాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని దుందిరాలపాడులో గ్రామ పంచాయతీ విభజనపై ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు నిర్వహించిన గ్రామ సభలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఎంపీడీవో సరస్వతి ఆదేశాలతో ఆదివారం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయగా అధికార పార్టీ వర్గీయులు విభజనకు అనుకూల, ప్రతికూల వర్గాలుగా ఏర్పడి ఘర్షణకు దిగారు. ఈ సంఘటనలో మోదుగు మురళీ, వరప్రసాద్, దారెల్లి వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జెర్రిపోతుల సురేష్, నరేష్‌పై సోమవారం ఎస్సై అనిల్ కేసు నమోదు చేశారు.

అపార్టుమెంట్లలో వరుస చోరీలు

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక శ్రీ రామలింగేశ్వర నగర్‌లోని మూడు అపార్టుమెంట్లలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు చోరీలు చేశారు. స్థానిక శ్రీ సాయి అయ్యప్ప దేవాలయానికి సమీపంలోని నల్లాని టవర్స్‌లో ద్విచక్ర వాహనం చోరీ చేసి.. అది స్టార్ట్ కాకపోగా కొంత దూరం నెట్టుకుంటూ వెళ్లి వదిలేశారు. తేజ, మరో అపార్ట్‌మెంట్‌లో నాలుగు గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.రంగారావు తెలిపారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పోటీల్లో ప్రతిభ చాటిన బీబీఏ మొదటి ఏడాది విద్యార్థులు తరుణ్ కుమార్, జోయి ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 23 నుంచి కాలికట్‌లో జరగనున్న పోటీల్లో వీరు ఆడతారన్నారు.

మైలవరం : విద్యార్థులతో రంగారావు

రాష్ట్ర స్థాయి త్రోబాల్..

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని కంభంపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని డి.లక్ష్మీదుర్గ రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తిరువూరు డివిజన్ నుంచి ఆమె పాల్గొన్నారు. వచ్చే నెలలో జరిగే రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయినుల త్రోబాల్ పోటీల్లో జిల్లా జట్టుకు లక్ష్మీదుర్గ ప్రాతినిధ్యం వహిస్తారని మండల క్రీడల సమన్వయాధికారి బి.గోపి సోమవారం తెలిపారు.

క్రికెట్ పోటీలకు ఎంపికైన ఎ.కొండూరు మండల ఉపాధ్యాయులు

అభినందనలు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలానికి ఎనిమిది మంది ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు మండల క్రీడల సమన్వయాధికారి బి.గోపి సోమవారం తెలిపారు. మైలవరంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బి.గోపి, ఎం.రాజారావు, డి.బుజ్జిబాబు, ఎం.శ్రీను, శివకృష్ణప్రసాద్, వంశీ, జమలయ్య, మహారాష్ట్రరావు ప్రతిభ చాటి వచ్చే నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వీరిని మండలంలోని విద్యా శాఖ అధికారులు, డివిజన్‌లోని ఉపాధ్యాయులు అభినందించారు.

నిధులు దుర్వినియోగంపై విచారణ చేయాలని వినతి

రేపూడి(ఎ.కొండూరు), న్యూస్‌టుడే : మండలంలోని రేపూడి గ్రామ పంచాయతీలో వైకాపా సర్పంచి వజ్రాల సత్యవేణి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు గ్రామ వార్డు సభ్యులు కొప్పుల రాణి, గద్దల జ్యోతి ఎంపీడీవో బి.శ్రీనివాసరావుకు సోమవారం ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేయాలని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందజేశారు. గత మూడేళ్లలో ప్రభుత్వం గ్రామ పంచాయతీకి మంజూరు చేసిన నిధులు, ఆ సొమ్ము దేనికెంత ఖర్చు చేశారో? విచారణ జరిపించాలని ఎంపీడీవోను కోరారు.

ఎంపీడీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు అందిస్తున్న రాణి, జ్యోతి

యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షురాలుగా భవాని

యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షురాలుగా రెడ్డిగూడెం మండలానికి చెందిన పి.భవాని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యూటీఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ప్రకాష్ సోమవారం తెలిపారు. తిరువూరులో ఆదివారం జరిగిన యూటీఎఫ్ నాల్గవ కౌన్సిల్ సమావేశంలో ఆమె ఎన్నికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండల శాఖ తరఫున ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

దొంగలొస్తున్నారు.. జాగ్రత్త!

మైలవరం, న్యూస్‌టుడే

సంక్రాంతి వస్తుందంటే గుర్తుకు వచ్చేది పల్లెల్లో కోడి పందేలే. వీటి కోసం పందెం రాయుళ్లు రెండు నెలల ముందు నుంచే కోళ్లను పెంచి సిద్ధం చేసే పనిలో నిమగ్నమవుతారు. అటువంటి వారికి కోళ్ల దొంగలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. పెంచుకున్న వాటిని అర్ధరాత్రి వేళ దొంగిలిస్తున్నారు. ఇటీవల మైలవరం చుట్టు పక్కల రెండు సంఘటనలు చోటు చేసుకోగా వారిని అడ్డుకోవడంలో పెంపకం దారులు సఫలమవడంతో దొంగతనాల వ్యవహారం బయటకొస్తోంది.

ఎక్కువ ధర చెల్లించి..

మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో సంక్రాంతి మూడ్రోజులు పెద్ద ఎత్తున కోడి పందేలు సాగుతుంటాయి. ఈ ఏడాది పందేలు అధికంగా సాగుతాయని భావిస్తున్న గ్రామాల్లో అమ్మకాలకు కొందరు పందేం రాయుళ్లు పెంపకం ఆరంభించారు. బరిల్లో పందేం వేసే పుంజుల ఖరీదు రూ.30 వేల నుంచి రూ.2 లక్షల వరకు ధర పలుకుతోంది. ఆ స్థాయిలో వాటిని మేపుతున్నారు. పందెంలో అవి చనిపోతే వాటిని కొనుగోలు చేసేందుకు ఎక్కువ మొత్తం ధర చెల్లిస్తారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా పండగ సమీపించే కొద్దీ కోళ్ల దొంగలు సిద్ధమైపోతున్నారు. పగటి వేళ అమ్మకాల పేరిట వివిధ వేషధారణల్లో తిరిగే మహిళలు ఆరా తీస్తే, రాత్రి వేళల్లో పురుషులు చోరీలకు పాల్పడుతున్నారు. గతంలో అటువంటి ముఠాను మైలవరం ప్రాంతంలో పోలీసులు పట్టుకున్నారు.

గ్రామాల్లో పెరుగుతున్న కోళ్లు

(c) eenadu

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం.. ✦ నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ ప్రధాన రహదారిలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి జె.కృష్ణారావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ✦ 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ ఆయుష్ ఆస్పత్రి వెనుక పంట కాలువ డ్రెయిన్‌లో దోమలు ఉన్నాయని స్థానిక నివాసి రేణుక మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల పొగ, మందులు కొట్టించారు. ✦ 4వ డివిజన్ భారతీనగర్ 14వ రోడ్డు 4-7/258 విద్యుత్ స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి బుజ్జిబాబు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

త్వరగా డ్రైనేజీ పనుల పూర్తి : గద్దె

పటమట, న్యూస్‌టుడే: భూగర్భ డ్రైనేజీ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. 9వ డివిజన్ కృష్ణవేణి స్కూల్ రోడ్డులో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించి, పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామన్నారు. కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ, నాయకులు చెన్నుపాటి గాంధీ, దేవేంద్ర, చిలకపూడి నరసింహారావు, ఏఈ జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నందున, ప్రజల సమస్యలను బాధ్యులైన అధికారులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి 26 వినతులు స్వీకరించారు. ఆపై మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా సంబంధిత సమస్యల బాధ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. సమస్యలపై సచివాలయ ఉద్యోగులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించి వివరాలు సేకరించి సూచనలు చేశారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కేబుల్‌వైర్లు, రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి, అక్రమ కట్టడాలు, పార్కింగ్, ఆస్తి పన్ను, నీటి పన్ను, తాగునీటి సరఫరా, రహదార్ల ఆక్రమణ, వస్త్రలత అద్దె, కర్మల సత్రం, దుకాణం కేటాయింపు, అసంపూర్తి రహదారి నిర్మాణం, చెట్ల కొమ్మల తొలగింపు, ఓపెన్ డ్రెయిన్ తదితర సమస్యలపై వినతులు అందాయి. వాటిని సంబంధిత విభాగాలకు అందజేసి సకాలంలో పరిష్కరించాలని తెలియజేశారు. అధికారులు ఎ.రవీంద్రరావు, జి.సృజన, కె.సంజయ్ రత్నకుమార్, కె.అర్జునరావు, సత్యకుమారి, చంద్రశేఖర్, మాల్యాద్రి, బి.సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరెడ్డి, బి.సోమశేఖర్‌రెడ్డి, కామేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దారి లేక... దూర లేక!

రహదారులపైనే పార్కింగ్‌తో ఇక్కట్లు

విజయవాడ సిటీ, కృష్ణలంక- న్యూస్‌టుడే

నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలోని 21 డివిజన్లలో మొగల్రాజపురం, లబ్బీపేట, పటమట, కరెన్సీనగర్, గురునానక్ కాలనీ, గుణదల ప్రాంతాల్లో వర్తక, వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న కాలనీల్లో 4.47 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు.

★ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలకు, వివిధ పనుల నిమిత్తం నగరంతో పాటు రాష్ట్రం, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు నిత్యం వస్తుంటారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. రోజూ వేలాది మంది రావడంతో ఏ దారి చూసినా రద్దీ ఉంటోంది. రహదారిపై ఆక్రమణలు, వాహనాలు పార్కింగ్ వల్ల ట్రాఫిక్ సమస్య క్లిష్టతరంగా మారింది.

★ కొన్ని వాణిజ్య సముదాయాలకు సెల్లార్లు లేవు. దుకాణాలకు వచ్చి వెళ్లేవారు తమ ద్విచక్ర వాహనాలు, కార్లను రహదారిపై నిలుపుతున్నారు. టిక్కిల్ రోడ్డు, పైడయ్య వీధి, పీవీపీ మాల్, పటమట సబ్‌రిజిస్ట్రార్, ఆదాయ పన్ను కార్యాలయాలు, రెవెన్యూ కాలనీలోని అంతర్గత రహదారుల్లో ఇరువైపులా వాహనాలు నిలుపుతున్నారు. కొన్నింటికి సెల్లార్లు ఉన్నా వాహనాలను అనుమతించడం లేదు. ఫలితంగా ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి.

పైడయ్య వీధిలో రహదారిపై నిలిపిన వాహనాలు

సర్వీసు రోడ్డా?.. పార్కింగ్ జోనా?

కనకదుర్గమ్మ వారధి కేంద్రంగా రోజూ వేలాది మంది రాకపోకలు సాగిస్తారు. అలా వెళ్లే వారు తమ వాహనాలను బస్టాపు దిగువ సర్వీసు రోడ్డులో నిలుపుతున్నారు. వాహనాలు సిమెంటు గోదాము పరిసరాలు, సబ్‌వే, అన్న క్యాంటీన్ వరకు బారులు తీరుతున్నాయి. భారీ వాహనాలు కూడా పార్కింగ్ చేస్తున్నారు. రాత్రిళ్లు సబ్‌వే మలుపు వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టినప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది.

★నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేసినా.. పార్కింగ్‌కు అడ్డుకట్ట పడకపోవడం గమనార్హం. వారధి బస్టాప్ పరిసరాల్లో బడ్డీలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిభ చాటారు... బహుమతులు సాధించారు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), పటమట: గాయత్రినగర్‌లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ పాఠశాల, పటమటలోని ఎన్ఎస్ఎం స్కూల్‌లో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జికి సంబంధించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. చైతన్య పాఠశాలలో ఎం.కౌశిక్ (9వ తరగతి), సీహెచ్ వేద హర్షిత (9వ తరగతి), పి.పుష్పిత (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వారికి ప్రిన్సిపల్ యు.రజిత, డీన్ ఎ.రామకృష్ణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎస్. సీ బ్యాచ్ ఇన్‌ఛార్జిలు వై.మాధవి, డి.శాంతి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎం స్కూల్‌లో ప్రథమ బహుమతి కె.వైశాలి(9వ తరగతి), ద్వితీయ బహుమతి ఎస్.కార్తీక్ రెడ్డి(9వ తరగతి), తృతీయ బహుమతి పి.కార్తికేయ (9వ తరగతి) సాధించారు. వారికి ఉపాధ్యాయిని కె.నళినీదేవి తదితరులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రజిత, డీన్ రామకృష్ణ తదితరులు

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయిని కె.నళినీ దేవి తదితరులు

పరిశుభ్రంగా నగరం : కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించి నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. అందుకోసం ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, బీఆర్టీఎస్ రోడ్డు, లబ్బీపేట ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నిత్యం లార్వా ఆపరేషన్స్ నిర్వహించాలని సూచించారు. పట్టణ ప్రాంతాలు, ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రెయిన్లలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, సక్రమంగా మురుగునీరు పారుదల అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని, వాటి యజమానులను గుర్తించి, నోటీసులు జారీ చేయాలని తెలిపారు. అధికారులు కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, సామ్రాజ్యం, మోహన్‌బాబు, గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

గణిత నమూనాలను ప్రదర్శిస్తున్న లిటిల్ బ్రెయిన్స్ విద్యార్థులు

నలంద డిగ్రీ కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వెంకటేశ్

ఆంధ్ర లయోల కళాశాలలో మహేశ్వరరావును సన్మానిస్తున్న ఫాదర్లు రెక్స్ ఏంజిలో, కిరణ్ కుమార్ తదితరులు

గణిత మేధావికి నివాళి

కరెన్సీనగర్, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు నిర్మల శిశుభవన్‌లో విద్యార్థులకు అంకెలు నేర్పించారు. నిత్యావసరాలు అందజేశారు. సిద్ధార్థనగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించారు. నలంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో గణిత ప్రదర్శనను ప్రిన్సిపల్ మేడ సీతారామయ్య ప్రారంభించారు. ఆంధ్రా లయోల కళాశాలలో పీజీ దేశంలోని జాతీయ విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యుడు వల్లూరు మహేశ్వరరావు గణిత శాస్త్రానికి, క్వాంటమ్ కంప్యూటింగ్ మధ్య అనుబంధాన్ని వివరించారు. అతన్ని ఘనంగా సన్మానించారు.

చిన్న పనికైనా నగదు చెల్లించాల్సిందే!

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కింది స్థాయి సిబ్బందిలో ఏఎన్ఎంలు, ఎమ్ఎన్ఓలు, ఎఫ్ఎన్ఓలు, వార్డు బాయ్‌లలో కొందరు లంచాలకు అలవాటు పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్ట్రెచర్‌పై రోగిని ఒక వార్డు నుంచి మరొక చోటికి మార్చేందుకు కూడా నగదు డిమాండ్ చేస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. కనీసం రూ.రెండు వందలు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. లేకుంటే ఉన్న చోటనే రోగిని వదిలేసి మీరే తీసుకువెళ్లాలని చెబుతున్నారని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సిబ్బంది తీరుపై ఇప్పటికే పలుమార్లు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు వెళ్లాయి. గతంలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ సైతం హెచ్చరించారు. అయినా సిబ్బందిలో మార్పు రావడం లేదు. దీనిపై సూపరింటెండెంట్ డా.ఏవీ రావు వివరణ కోరగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ అమలు

విజయవాడ నేరవార్తలు: గంజాయి రవాణా, విక్రయాలతో పోలీసులకు సవాలుగా మారిన ఇద్దరిపై ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ 1988 (పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్) కింద కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి దుర్గాపురం హైస్కూల్ సమీపంలో పెదసనగంటి ప్రణీత్ (23) నివసిస్తున్నాడు. విశాఖ జిల్లా నుంచి గంజాయి తీసుకువచ్చి నగర పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. కళాశాల విద్యార్థులకు గంజాయిని అలవాటు చేయడమే కాకుండా.. గొలుసు దొంగతనాలు, దోపిడీలు చేస్తున్నాడు. ప్రజారోగ్యానికి తీవ్రమైన విఘాతం కలిగించే ఇతడిపై పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్ అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా.. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటక కరుణాకర్, S/o. గుంటక శేషిరెడ్డి, SLV గ్రాండ్ II, బ్లాక్ II ఫ్లాట్ నెం 211, గుణదల, విజయవాడ, NTR జిల్లా వాస్తవ్యులు తెలియజేయునది ఏమనగా.. నాకు మహేశ్వరం మండలంలో ALPINE HEIGHTS లేఅవుట్‌లో ప్లాట్ నెం. 35 & 36 లకు సంబంధించిన 19358/2019, 19359/2019 నెంబర్లుగల డాక్యుమెంట్లు ది. 05-12-2025న నున్న గ్రామము నుండి గుణదల ఇల్లు మారుతున్న సమయంలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

✆ 94408 94776

షాదీఖానా పనులు వేగవంతం

గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన లబ్బీపేటలోని షాదీఖానా నిర్మాణ పనులు కొద్ది రోజుల నుంచి ముమ్మరంగా జరుగుతున్నాయి. ముస్లింలు శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్ల అద్దె ఆర్థిక భారంగా మారిన నేపథ్యంలో షాదీఖానా పూర్తయితే వారందరికీ ఉపయోగపడుతుంది. **- లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

మరమ్మతులు పూర్తయినా....గోతులు పూడ్చరా?

నాలుగో డివిజన్ భారతీనగర్ ప్రధాన రహదారిలో ఇటీవల తాగునీటి పైపులకు మరమ్మతులు చేశారు. గోతులు సరిగా పూడ్చలేదు. వాటికి అడ్డుగా బారికేడ్లు పెట్టారు. రోడ్డు మధ్యలో బారికేడ్లు ఉండడంతో రాత్రి కార్లు నడిపేవారు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలు సరిగ్గా పూడ్చి బారికేడ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

కంకరతో జారి పడిపోవడం ఖాయం!

విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రి ఏ బ్లాక్ ఆవరణలో డివైడర్ పక్కన ఆరు నెలలుగా కంకర ఉంది. ఏపీఎస్ఎంఐడీసీ అధికారులు ఆసుపత్రిలో మరమ్మతులు చేసే నిమిత్తం కంకర తీసుకొచ్చారు. అప్పటి నుంచి అక్కడే ఉంది. రాళ్ల వల్ల కాలు జారి పడిపోతున్నామని రోగులు వాపోతున్నారు. వాటిని అక్కడి నుంచి తరలించాలని కోరుతున్నారు. **- విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే**

అంతిమయాత్ర

కీ॥శే॥ కొత్త ముత్యవల్లి తాయారు గారు

(కీ॥శే॥ భీమాకేసరి కొత్త మాధవరావు గారి ధర్మపత్ని)

భీమాకేసరి కీర్తిశేషులు కొత్త మాధవరావు గారి సతీమణి **కొత్త ముత్యవల్లి తాయారు** గారు 22-12-2025 సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు స్వర్గస్తులైనారు.

అంతిమయాత్ర: నేడు అనగా 23-12-2025 మంగళవారం ఉదయం 10 గంటలకు లబ్బీపేట, పైడయ్య వీధిలోని వారి స్వగృహము నుండి బయలుదేరును. కావున తెలియపరచడమైనది.

ఇట్లు: **కుటుంబ సభ్యులు** ✆ 98481 10476

హోరాహోరీ మ్యాచ్‌లో రాష్ట్రానిదే విజయం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అన్ సీడెడ్‌గా బరిలోకి దిగిన ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు సెమీఫైనల్స్‌లో రెండో సీడెడ్ గుజరాత్ జట్టుతో హోరాహోరీగా తలపడి 3-2 తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. విజయవాడ సీహెచ్ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న యోనెక్స్-సన్‌రైజ్ 78వ అంతర్ రాష్ట్ర ఇంటర్ జోనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో సోమవారం రాత్రి జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ✦ తొలి సింగిల్స్‌లో రాష్ట్రానికి చెందిన నవ్య కందేరి 16-21, 6-21 స్కోర్ తేడాతో తస్నీం చేతిలో ఓడగా.. రెండో సింగిల్స్‌లో సూర్య చరిష్మ తమిరి 21-14, 21-9 స్కోర్ తేడాతో ఆదితరావుపై విజయం సాధించింది. ✦ తొలి డబుల్స్‌లో నవ్య కందేరి/సూర్య చరిష్మ తమిరి జోడీ 21-15, 21-13 స్కోర్ తేడాతో షెనాన్ క్రిస్టియానా/బ్రిందా షిండే జోడీపై విజయం సాధించి రాష్ట్ర జట్టు ఆధిక్యంలో నిలిచింది. ✦ మూడో సింగిల్స్‌లో తనిష్క్ ఎం. 11-21, 9-21 స్కోర్ తేడాతో శ్రేయ లెలె చేతిలో ఓటమి చవిచూసింది. చెరో రెండు గేమ్‌లు గెలుపొందడంతో రెండో డబుల్స్ అనివార్యమైంది. ✦ రాష్ట్రానికి చెందిన దీపిక దేవనబోయిన/కవిప్రియ ఎస్ జోడీ 21-15, 21-19 స్కోర్ తేడాతో తస్నీం/ఆదితరావు జోడీపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశించింది. మరో సెమీ ఫైనల్స్‌లో హరియాణా జట్టు 3-1 తేడాతో అసోం జట్టుపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది.

In The Court of The Vth Addl. Dist. Judge at Vijayawada

I.A. 136/24 In C M A 16/24

Between

Y. Nishanth Krishna

... Petitioner/Appellant

And

3. Jonnalagadda Seshachala Sarma, S/o Rama Rao, R/o D.No. 28-4-11, Peddibotla Vari Street, Governorpet, Vijayawada.

4. Jonnalagadda Dileep, S/o Seshachala Sarma, R/o D.No. 28-4-11, PeddibotlaVari Street, Vijayawada **...Respondent No 3& 4**

ఈ నెంబరు I.A. 136/24లో తమ Court వారి ఉత్తర్వులు ప్రకారం సదరు Respondent No 3 & 4కు ఎన్నిసార్లు Noticeలు పంపించినా అందుకొనకపోవుటచే తమ Court వారు Paper Publication Order Pass చేసియున్నారు. సదరు Respondents 3 & 4 ది. 8-1-2026వ తేదీ ఉదయం 10.30 ని॥లకు పై Court వారి ఎదుట హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొనవలెను. లేనియెడల వారి పరోక్షమున I.A. 136/2024 తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 8-1-2026

డి.శ్రీనివాసరెడ్డి, కె.లావణ్య

అడ్వకేట్స్, విజయవాడ

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు

సింధూరకు పుస్తకం అందజేస్తున్న ఫాదర్ ప్రభుదాస్, ప్రసాదరావు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గొప్ప వ్యక్తులంతా పుస్తక పఠనాసక్తితో ఎన్నో అద్భుతాలు, ఆవిష్కరణలు చేశారని, ఎంతో విజ్ఞానాన్ని పొందారని ఆంధ్రా లయోల కళాశాల పీజీ వైస్ ప్రిన్సిపల్ కె.ఎం.ప్రభుదాస్ అన్నారు. సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కళాశాల ఫాదర్ గొర్డైన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో స్కార్ వైల్డ్ రచించిన 'గ్రేటెస్ట్ వర్క్స్ ఆఫ్ ఆస్కార్ వైల్డ్' పుస్తక సమీక్ష సోమవారం కళాశాలలో జరిగింది. డిగ్రీ చదువుతున్న డి.సింధూర పుస్తకాన్ని సమీక్ష చేస్తూ.. డోరియన్ హెన్రీ తత్వాలకు ఆకర్షణకు లోనై యవ్వనం, అందంపై ప్రభావితుడై వృద్ధాప్యం వరకు తాను ఎప్పటికీ యవ్వనంగా ఉండాలని కోరుకుంటాడు. ఈ నవల ఆధారంగానే తెలుగులో వచ్చిన అష్టాచెమ్మా సినిమా రూపొందించారని ముగించింది. 12 ఏళ్లుగా కళాశాలలో పుస్తకాల సమీక్ష చేస్తున్నామని గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు వివరించారు. చందన కావ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కమిషనర్ ధ్యానచంద్ర అధికారులు, సిబ్బందితో కలిసి క్రిస్మస్ కేక్ కత్తిరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులంతా కష్టపడి పని చేసి నగరాభివృద్ధికి, నగర ఆర్థిక పురోగతికి కృషి చేయాలని సూచించారు. ఉద్యోగులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు సంజయ్ రత్నకుమార్, సత్యకుమారి, సబిత తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి షట్లర్ సుహాస్‌కు ఎంపీ అభినందన

ప్రతిభ చూపిన క్రీడాకారుడితో ఎంపీ కేశినేని శివనాథ్, బొప్పన భవకుమార్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: బిహార్‌లో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ 37వ జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి డబుల్స్ కేటగిరీలో కాంస్య పతకం సాధించిన సుహాస్ కందేపిని ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం నగరంలోని తన కార్యాలయంలో అభినందించారు. సుహాస్.. తన తండ్రి ప్రవీణ్‌తో కలిసి సోమవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీని మర్యాదపూర్వకంగా కలిశారు. కానూరు గ్రామానికి చెందిన సుహాస్ ఆసక్తిని ప్రోత్సహించిన తండ్రి ప్రవీణ్‌ను అభినందించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ పాల్గొన్నారు.

తాగునీటి పైపులకు మరమ్మతులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: స్థానిక రెండో డివిజన్ కార్మిక నగర్ మహాలక్ష్మి కొట్టుపైన నెల రోజులుగా తాగునీటి పైపుల నుంచి నీరు పోతోందని 'ఈనాడు'లో ఆదివారం 'పైపుల నుంచి తాగునీరు వృథా' శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. లీకేజీ అవుతున్న పైపుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కరించారు. స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలతో సింధూర, ప్రిన్సిపల్ పద్మజ

మానసిక వికాసానికి క్రీడా పోటీలు దోహదం

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రాథమిక విద్యలోనే క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, పోటీతత్వం అలవడుతుందని రాష్ట్ర గ్రామీణ శిక్షణ కేంద్రం కమిషనర్ రేవు ముత్యాల రాజు సతీమణి సింధూర అన్నారు. పిన్నమనేని పాలిక్లినిక్‌రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో కె.జి.చిన్నారులకు వార్షిక క్రీడా పోటీలు సోమవారం నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా హాజరై పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. పిల్లలను తల్లిదండ్రులు క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాదల పద్మజ, కేజీ ఇన్‌ఛార్జి రాజేశ్వరి, వన్‌టౌన్ బ్రాంచి ఇన్‌ఛార్జి హేమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
MACMA NO.1096 OF 2019

Between:

The Oriental Insurance Company Ltd.,
Rep. by its Regional Manager, Dabagardens,
Visakhapatnam **- Appellant**

AND

Nagala Appalaraju and others **- Respondents**

To

Yunus Mohammed, S/o. Mastan, Owner of **Mini Van Bearing No. AP 16 U 9428**, R/o. D.No.41-21-89/1, Brahmarambapuram, Krishna Lanka, Vijayawada, Krishna District. **- Respondent No. 3**

Please take notice that the Appellant has filed the above appeal before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi against you and others challenging the order and **decree dated 10-04-2019 in MOP No. 553 of 2015** on the file of the Motor Accidents Claims Tribunal - Cum - II Additional District Judge, Visakhapatnam and the said appeal is **posted to 19-01-2026 for your appearance before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati at 10.30 A.M.** personally or through your counsel, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI)

A.JAYANTHI, G.SATYA PRASAD, Advocates
A-505, "ELITE LX Apartments", Block-A, D.No. 52-3-2A/4
Road No.3, NTR Colony, Gunadala, Vijayawada-520 008,
Cell: 98661 91261, 99496 35252

ఆకట్టుకుంటున్న పుష్ప ప్రదర్శన

పూలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: ప్రజలకు పర్యావరణంపై ప్రేమ పెంపొందించేందుకు ఫ్లవర్ షో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బెంజ్ సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఫ్లవర్ షోను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7వ ఏడాది షో నిర్వహిస్తున్న నిర్వాహకుడు గరిమెళ్ల జానకిరామయ్యను ఆయన అభినందించారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఫ్లవర్ షోను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ, ఆరోగ్య భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇటువంటి ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

SME పటమటలంక బ్రాంచ్ (63641), విజయవాడ, NTR జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(అనుబంధం – IV చట్టంలోని రూల్ 9 క్రింద)

ఇందుమూలముగా, భారతీయ స్టేట్ బ్యాంక్, SME పటమటలంక బ్రాంచ్, విజయవాడ, NTR జిల్లా వారి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ [illegible]

తేది : 17.12.2025
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌గా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

నందిగామ: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌గా పిట్టల శ్రీదేవి, వైస్ ఛైర్మన్‌గా అమ్మినేని జ్వాలా ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. యార్డు కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతల కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యులుగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్, ఇతరులు బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గానికి ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు. యార్డు కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : స్థానిక విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బద్రినారాయణ సోదరుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప, శివయ్య ఇతర దీక్షా స్వాములు పాల్గొని భజన చేశారు.

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

ఉపాధ్యాయినులకు అభినందన

పోటీలకు ఎంపికైన వారితో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం: త్రోబాల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి, రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఉపాధ్యాయులు ఎంపిక కావడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. హేమమాధవి, జయవాణి, శ్రావణి, ఈశ్వరి, చాముండేశ్వరి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో గంటా వెంకటేశ్వర్లు, రెడ్డి, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించారు

విజేతలతో ప్రిన్సిపల్ వీరేష్‌కుమార్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ నారాయణ ఆంగ్లో వేదిక్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు షేక్ నజీర్, బొక్కా ఆకాష్, వల్లాపురపు ఆనందనాగ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాకుళపు వీరేష్‌కుమార్, ఉపాధ్యాయులు రోహిణి, హీరా అందజేశారు.

అల్పాహారం.. అందక నీరసం

ఇబ్బంది పడుతున్న పదో తరగతి విద్యార్థులు

న్యూస్‌టుడే
నందిగామ గ్రామీణం

మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రత్యేక తరగతిలో 'పది' విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం లేక ఆకలితో అలమటిస్తున్నారు. వీరికి అల్పాహారం ఇవ్వకుండా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. నందిగామ డివిజన్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 6,283 మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. 100 రోజుల ప్రణాళికతో తరగతులు కొనసాగిస్తున్నారు. విద్యార్థులను షైనింగ్, రైజింగ్ గ్రూపులుగా విభజించి సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిపై శ్రద్ధ పెడుతున్నారు. మధ్యాహ్న భోజనం అమలవుతున్నప్పటికీ వీరికి ఉదయం, సాయంత్రం అల్పాహారం పెట్టడం లేదు. ★ గతంలో ఉదయం ఉప్మా, సాయంత్రం శనగ గుగ్గిళ్లు పెట్టేవారు. చందర్లపాడు మండలం కోనాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత సౌజన్యంతో అల్పాహారం ఇస్తున్నారు. పీ- 4 కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సంస్థల ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించేలా అధికారులు చొరవ చూపాల్సి ఉంది.

అందించేలా చర్యలు : పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేలా చర్యలు తీసుకుంటానని డీవైఈవో శ్యామసుందరరావు అన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాలేదని, ప్రత్యేక తరగతుల విద్యార్థులకు అల్పాహారం అందించేలా కృషి చేస్తానని చెప్పారు.

అపార్టుమెంట్లలో చోరీలు

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక శ్రీ రామలింగేశ్వర నగర్‌లోని మూడు అపార్టుమెంట్లలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు చోరీలు చేశారు. స్థానిక శ్రీ సాయి అయ్యప్ప దేవాలయానికి సమీపంలోని నల్లాని టవర్స్‌లో ద్విచక్ర వాహనం చోరీ చేసి.. అది స్టార్ట్ కాకపోగా కొంత దూరం నెట్టుకుంటూ వెళ్లి వదిలేశారు. తేజ, మరో అపార్ట్‌మెంట్‌లో నాలుగు గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో వారు వచ్చి పరిశీలించారు. దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సీఐ వైవీవీఎల్ నాయుడు తెలిపారు.

నందిగామ పురపాలక సంఘ బడ్జెట్ ఆమోదం

మాట్లాడుతున్న కమిషనర్ లోవరాజు, పక్కన ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ ద్వితీయ శ్రేణి పురపాలక సంఘం 2026-27 సంవత్సరానికి రూ.14.25 కోట్లతో బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. స్థానిక బాబూ జగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో సోమవారం ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన పురపాలక సంఘ ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2026- 27 సంవత్సరంలో ఆదాయం రూ.14.25 కోట్లు వస్తుందని, ఖర్చులు రూ.13.28 కోట్లు అని పేర్కొన్నారు. రూ.87 లక్షల మిగులు బడ్జెట్‌తో కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అదే విధంగా 2025- 26 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ ఆదాయం రూ.12.70 కోట్లు, ఖర్చు రూ.12.02 కోట్లుగా చూపించారు. ★ ఈ సందర్భంగా కౌన్సిలర్లు కామసాని సత్యవతి, యాకూబ్ అలీ తదితరులు మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయం పెంపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ ఆస్తి పన్నులు రూ.3.50 కోట్లు వస్తే ఉద్యోగుల జీతాలకే సరిపోతున్నాయని తెలిపారు. సుమారు ఆస్తి పన్ను రూ.4 కోట్లు, నీటి పన్నులు రూ.2.50 కోట్లు బకాయిలు ఉన్నాయని .. వసూలుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అక్రమ భవనాల క్రమబద్ధీకరణ ద్వారా నందిగామ నుంచి రూ.ఆరు కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. పట్టణానికి తాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా కావట్లేదని కౌన్సిలర్లు తెలిపారు. దీనిపై ఏఈ పవి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఐఐబీ నిధులు రూ.106 కోట్లతో కృష్ణానది నుంచి తాగునీటి పథకం నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నారు. ఈ పథకం అందుబాటులోకి వస్తే పూర్తిస్థాయిలో సరఫరా చేస్తామని తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయానికి భవనాన్ని నిర్మించాలని కౌన్సిలర్ మారం అమరయ్య కోరారు. దీని కోసం గతంలో కేటాయించిన రూ.50 లక్షలు మాత్రమే ఉన్నాయని వివరించారు. నిధులు మంజూరుకు ఎమ్మెల్యే సౌమ్యతో సంప్రదించి ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు అందరం కలిసి కృషి చేద్దామని చెప్పారు. కౌన్సిలర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వేడుకలో పెండ్యాల జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

చందాపురంలో ముగ్గుతో విద్యార్థులు వేసిన శ్రీనివాస రామానుజన్ మ్యాజిక్ సంఖ్య 1729

ఆకట్టుకున్న గణిత నమూనాల ప్రదర్శన

విద్యార్థుల నమూనాలు పరిశీలిస్తున్న ఎంఈవో రవీంద్ర

నందిగామ గ్రామీణం, కంచికచర్ల, జగ్గయ్యపేట గ్రామీణం, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : మండలంలోని మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు గణిత క్విజ్, బోధనోపకరణాల మేళా, గణిత శాస్త్రజ్ఞుల వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. కంచికచర్ల మండలంలో గణిత దినోత్సవం నిర్వహించారు. పెండ్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణిత క్విజ్‌లో పాల్గొన్నారు. జగ్గయ్యపేటలో పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రయోగాలతో ఆకట్టుకున్నారు. పెనుగంచిప్రోలు జడ్పీ బాలికల [illegible] విద్యాలయంలో, స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన గణిత ప్రదర్శన ఆకట్టుకుంది.

పెనుగంచిప్రోలు : గణిత నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

లింగాలపాడులో..

చందర్లపాడులో బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు

చందర్లపాడు, నందిగామ గ్రామీణం : చందర్లపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల గణిత శాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని ఆవుల నాగలక్ష్మి ఆధ్వర్యంలో గణిత అవధానం నిర్వహించారు.

తూనికలు పారదర్శకంగా ఉండాల్సిందే

నందిగామ, న్యూస్‌టుడే : బంగారం దుకాణాల్లో తూనికలు కచ్చితంగా ఉండాలని తూనికలు, కొలతల శాఖ జిల్లా సహాయ కంట్రోలర్ టి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. స్థానిక బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో సోమవారం జ్యూయలరీ దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బంగారం వస్తువులపై ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. సంఘ అధ్యక్షుడు గొల్లపూడి వెంకటకృష్ణారావు, కార్యదర్శి కందుకూరి కిషోర్, గౌరవాధ్యక్షుడు ఎస్.కె.ఖాదర్‌మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

నందిగామ: ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని స్థానిక ఆర్డీవో కె.బాలకృష్ణ అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన అర్జీలు స్వీకరించారు. 24 మంది అర్జీలు అందజేశారు. వారి సమస్యలు ఆర్డీవో తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. నిర్ణీత వ్యవధిలో ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ

పరిటాల (కంచికచర్ల) : పరిటాల పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం 56 మంది కార్మికులకు ఏకరూప దుస్తులు, టవళ్లు, కొబ్బరి నూనె, టోపీలను పంచాయతీ నిధులతో పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు తెలిపారు.

బీసీలకు అండగా తెదేపా

నందిగామ, న్యూస్‌టుడే : తెదేపా ఆవిర్భావం నుంచి బీసీలకు అండగా ఉంటూ వస్తోందని రాష్ట్ర పార్టీ కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జి యలగాల నూకానమ్మ అన్నారు. నందిగామలో సోమవారం ఆమె మాట్లాడుతూ.. పార్టీ వచ్చినప్పటి నుంచి బీసీల ఎదుగుదల ప్రారంభమైందన్నారు. నామినేటెడ్ పదవుల నియామకానికే పార్టీ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. దివంగత ఎన్టీఆర్ తొలిసారిగా బీసీలకు రాజ్యాధికారం కల్పించారని కొనియాడారు. 8 మంది బీసీలకు అధ్యక్ష, 12 మందికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించారని ఆమె చెప్పారు.

టేబుల్ టెన్నిస్‌లో తృతీయ స్థానం

జగ్గయ్యపేట గ్రామీణం: స్థానిక ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర 10వ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీరాం రామమూర్తి, సరికొండ నరసింహరాజు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో కొంకిమళ్ల నాగరాజు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ పోటీల్లో పతకాలు

విద్యార్థులతో కరస్పాండెంట్ సాయి అఖిల్, కోచ్ నరసింహారావు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఈనెల 21న ప్రణీత్ కరాటే అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో నందిగామ గౌతమ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు సీనియర్ కటాస్ విభాగంలో తాటి ఈశ్వర్‌నాథ్, కటికల ఆంథోని కుమార్ ప్రథమం, జూనియర్ కటాస్ విభాగంలో షేక్ లియాకత్, ఎం.మణికుమార్ ప్రథమంగా నిలిచి బంగారు పతకాలు సాధించారు. సోమవారం వీరిని పాఠశాల డైరెక్టర్ సరికొండ రవీంద్రబాబు, కరస్పాండెంట్ సరికొండ సాయి అఖిల్, కోచ్ దండి నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పంచాయతీ విభజనకు గ్రామసభలు

గుడిమెట్లలో అనుకూలంగా సంతకాలు చేస్తున్న మహిళలు

చందర్లపాడు, న్యూస్‌టుడే : గుడిమెట్ల పంచాయతీ నుంచి లక్ష్మీపురం గ్రామాన్ని విభజించటానికి అధికారులు రెండు గ్రామాల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. గుడిమట్ల గ్రామస్థులు విభజనకు అనుకూలంగా 980 మంది సంతకాలు చేశారు. అనంతరం లక్ష్మీపురంలో గ్రామసభ నిర్వహించగా గ్రామస్థులు వ్యతిరేకించారు. ప్రత్యేక పంచాయతీ చేస్తే వనరుల సమస్య వస్తుందని, గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈవోపీఆర్‌డీ మైథిలి, ఇన్‌ఛార్జి కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న రాష్ట్ర మీట్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రవీణ, ఎస్సై మోహనరావు

చిన్నారులకు బహుమతులు అందిస్తున్న ఛైర్మన్ రాఘవేంద్ర, తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాం చిన్నబాబు తదితరులు

నందిగామ గ్రామీణం: మండలంలోని కొణతమాత్మకూరు ఆర్సీఎం చర్చిలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ డైరెక్టరు ఇంటిమాల ప్రవీణ ముఖ్య అతిథిగా హాజరై కేకు కోసి పంపిణీ చేశారు. ఎస్సై బి.మోహనరావును సన్మానించారు. మాజీ సర్పంచులు మేడా రాధాకృష్ణ, రాణి, పద్మావతి, మరియన్న, రమేష్, గోపాల్, అశోక్, వినయ్ పాల్గొన్నారు.

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక కోర్టు భవనంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు న్యాయమూర్తి కోర్టులోని తన ఛాంబర్‌లో న్యాయాధికారి పి.శ్రీనివాసరావు కేకు కోసి న్యాయవాదులకు అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదులు ఎక్కిరాల హనుమంతురావు, మన్నెం నారాయణరావు, ఈశ్వరప్రగడ రంగారావు, మట్టా ప్రసాద్, నరసింహారావు, అమీన్, కొమ్మినేని మౌళేశ్వరరావు, ఆజాద్ పాల్గొన్నారు.

కేకు తినిపిస్తున్న ఏడీజే శ్రీనివాసరావు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విజయవాడ క్రైస్ట్ టెంపుల్ రెవరెండ్ పాల్ ఇమ్మానుయేల్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు సందేశాన్ని అందించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు.

రాత్రి వేళ ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదమే

రోడ్డు కుంగిన చోట మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్డుకు అడ్డంగా పైప్‌లైన్ వేయడంతో ఏర్పడిన గుంత వల్ల వాహనదారులు అవస్థలు పడుతున్నారు. జుజ్జూరు నుంచి గోకరాజుపల్లికి వెళ్లే రహదారిలో గతంలో హెచ్‌పీసీఎల్- వీడీపీఎల్ పెట్రోలియం పైప్‌లైన్ వేయగా అది కుంగింది. రాత్రివేళ ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటే వాహన చోదకులు భయపడుతున్నారు. గుంత కనిపించక ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి గాయపడుతున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు కుంగిన చోట మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

-గోకరాజుపల్లి (వీరులపాడు), న్యూస్‌టుడే

మహిళలకు ఉచితంగా గ్యాస్‌స్టౌల పంపిణీ

గ్యాస్‌స్టౌలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని మాగల్లు సొసైటీ కార్యాలయం వద్ద సోమవారం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 16 మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టౌలు, సిలిండర్లు పంపిణీ చేశారు. గృహిణులు కట్టెల పొయ్యి మీద వంట చేయకుండా కేంద్రం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. సొసైటీ అధ్యక్షుడు సూరంపల్లి అప్పారావు, తెదేపా నాయకులు మాచారపు రామకోటేశ్వరరావు, చెరుకుమల్లి ప్రసాద్, షేక్ బుడే సాహెబ్, శేషగిరిరావు పాల్గొన్నారు.

శంభు లింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం

పుష్పాలంకరణలో శంభు లింగేశ్వరస్వామి

నందిగామ గ్రామీణం: మండలంలోని గోళ్లమూడి శివాలయంలో సోమవారం గంగాపార్వతీ సమేత శంభు లింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. శివాలయ కమిటీ ఛైర్మన్ చావా అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. పల్లగిరిపై భవానీశంకరుని వాయులింగానికి అభిషేకం చేశారు. భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.

పగటి వెలుగులు.. పట్టించుకోరా?



విద్యుత్తు పొదుపు ఆవశ్యకతపై ప్రభుత్వ అధికారులు ప్రచారం చేస్తున్నారు కానీ.. ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. గండేపల్లిలో వీధి దీపం నిత్యం వెలుగుతోంది. పాడైన వీధి దీపాలకు మరమ్మతులు చేయడం లేదు. దీంతో గ్రామంలో రాత్రివేళ కొన్ని చోట్ల ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి వీధి దీపాల నిర్వహణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

-గండేపల్లి (కంచికచర్ల), న్యూస్‌టుడే

పూజారికి దేహశుద్ధి

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామలో ఓ బాలికతో అసభ్యంగా మాట్లాడుతున్న పూజారికి బంధువులు దేహశుద్ధి చేశారు. గత గురువారం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం గ్రామానికి చెందిన మోటూరి రామకృష్ణ ఐదేళ్లుగా నందిగామలో ఉంటున్నాడు. ఎవరైనా పిలిస్తే వెళ్లి శని పూజలు చేస్తున్నాడు. పట్టణంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇంటికి సమీపంలో ఉండే ఓ బాలికతో అసభ్యంగా మాట్లాడుతున్నారు. దీనిపై బాలిక బంధువు ప్రశ్నించగా ఆయనపై ఎదురుదాడికి దిగాడు. దీంతో బాలిక బంధువులు పూజారికి దేహశుద్ధి చేశారు. ఈ సమయంలో బాలిక బంధువును పూజారి గట్టిగా చేతిపై కొరకటంతో ఆయనకు గాయమైంది. దేహశుద్ధి దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. దీనిపై తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

పేదల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం

ద్విచక్ర వాహన ర్యాలీలో నాయకులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : సీపీఐ ప్రారంభించి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు పిల్లలమర్రి భవన్‌లో పతాకావిష్కరణ చేసి మాజీ ఎమ్మెల్యే దివంగత పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, మహమ్మద్ మన్సూర్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ.. పార్టీ 100 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు చేసిందని.. పేదల కోసం ఇంకా పోరాటం చేస్తూనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.28.41 లక్షలు

జగ్గయ్యపేట గ్రామీణం: మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం హుండీలను లెక్కించారు. స్వామి హుండీ నుంచి రూ.26,93,530.. శివాలయంలో రూ.29,843.. అన్నదానం హుండీ నుంచి రూ.1,18,110 ఆదాయం చేకూరిందని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె.రవీంద్ర భరద్వాజ్ తెలిపారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి షణ్ముగం నందిగామ డివిజన్ తనిఖీదారు పవన్‌కళ్యాణ్ సమక్షంలో లెక్కింపు చేపట్టారు.

అడుగు పెడితే.. మురుగు తొక్కాల్సిందే

కంచికచర్ల సెంట్రల్ బ్యాంకు పక్క వీధిలో మురుగు కాలువల్లో పూడిక తీయక మురుగు రహదారిపై చేరుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు పెరిగి వ్యాధులకు కారణమవుతోందని చెప్పారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -కంచికచర్ల, న్యూస్‌టుడే

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SME పటమటలంక బ్రాంచ్ (63641), విజయవాడ, NTR జిల్లా
స్వాధీనత ప్రకటన (చరాస్తి కొరకు)
(అనుబంధం - IV చట్టంలోని రూల్ 9 క్రింద)
ఇందుమూలముగా, భారతీయ స్టేట్ బ్యాంక్, SME పటమటలంక బ్రాంచ్, విజయవాడ, NTR జిల్లా వారి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ [illegible]
తేది : 17.12.2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SME పటమటలంక బ్రాంచ్ (63641), విజయవాడ, NTR జిల్లా
స్వాధీనత ప్రకటన (చరాస్తి కొరకు)
(అనుబంధం - IV చట్టంలోని రూల్ 9 క్రింద)
[illegible]
తేది : 17.12.2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ప్రజా సమస్యలా.. జోనల్ కమిషనర్‌తో ఫోన్‌ఇన్ కార్యక్రమం

ఈనాడు మీతోడు

రమ్యకీర్తన

చిట్టినగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సర్కిల్-1 పరిధిలోని పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, వీధి దీపాలు వెలగకపోవడం, పారిశుద్ధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత, దోమల బెడద, కుక్కలు, ఆవుల సంచారం తదితర సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ఈనాడు కల్పిస్తోంది. ప్రజలు వివరించే సమస్యలకు జోనల్ కమిషనర్ సమాధానాలిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోన్ చేయడమే.

ఫోన్: 89191 37330
తేదీ: బుధవారం (24-11-2025)
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం.. ✦ కొత్తపేట సుబ్రహ్మణ్యేశ్వరాలయం వద్ద మెట్ల మార్గంపై చెత్త ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు.
✦ సామారంగం చౌకి రామాలయం వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుని దోమల వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా.. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లారు. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? కొత్తపేట కుమ్మరివీధులు మూడో లైన్‌లోని మురుగు కాలువలో పూడిక పేరుకుంది. **- నరేంద్ర, స్థానికుడు.**
✔ పూడిక తీయిస్తాం. **- నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి**
? కృష్ణవేణి హోల్‌సెల్ క్లాత్ మార్కెట్ వెనుక వీధిలో రాత్రుల్లో పలువురు యువకులు మద్యం తాగుతున్నారు. మహిళలు నడిచేందుకు ఇబ్బందిగా ఉంది. **- ప్రవల్లిక, స్థానికురాలు.**
✔ నిఘా ఏర్పాటు చేస్తాం. **- చినకొండలరావు, సీఐ, 2వ పట్టణ పోలీసు స్టేషన్.** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురంలో ఓ యువతి(24) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల రాజేష్ అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఈనెల 16న స్నేహితురాలి వద్దకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆ యువకుడే తీసుకెళ్లి ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

కాలువలో వ్యర్థాలు తొలగింపు

భవానీపురం ఎట్కిన్‌సన్ పాఠశాల రోడ్డులోని కాలువలో పేరుకున్న వ్యర్థాలను నగరపాలక సంస్థ సిబ్బంది తొలగించారు. ఈనెల 20న 'ఈనాడు' 'వ్యర్థాలతో కాలువ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు కాలువలో పేరుకున్న వ్యర్థాలను సిబ్బందితో తీయించారు. దీంతో మురుగునీరు సజావుగా వెళ్లేందుకు అవకాశం కలిగింది. – న్యూస్‌టుడే, భవానీపురం

'చిరు ధాన్యాల సాగు' పుస్తకావిష్కరణ

ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ శాఖ రూపొందించిన 'చిరు ధాన్యాల సాగుకు మేలైన యాజమాన్య పద్ధతులు' అనే పుస్తకాలను నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం ఆవిష్కరించారు. జేసీ ఎస్.ఇలక్కియా, డీవీవో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్ అమలు

విజయవాడ నేరవార్తలు: గంజాయి రవాణా, విక్రయాలతో పోలీసులకు సవాలుగా మారిన వ్యక్తిపై ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లీసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ 1988 (పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్) కింద కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి దుర్గాపురం హైస్కూల్ సమీపంలో పెదసనగంటి ప్రణీత్ (23) నివసిస్తున్నాడు. విశాఖ జిల్లా నుంచి గంజాయి తీసుకువచ్చి నగర పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. కళాశాల విద్యార్థులకు గంజాయిని అలవాటు చేయడమే కాకుండా.. గొలుసు దొంగతనాలు, దోపిడీలు చేస్తున్నాడు. ప్రజారోగ్యానికి తీవ్రమైన విఘాతం కలిగించే ఇతడిపై పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్ అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా.. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పచ్చదనం కనుమరుగు..

కళావిహీనంగా డివైడర్‌లు.. ప్రధాన కూడళ్లు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

పాతబస్తీలోని రహదారులకు వేసవి నేపథ్యంలో ఇరువైపులా చెట్లు, డివైడర్లపై మొక్కలుంటే ఉష్ణోగ్రతలు తగ్గి ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. వాహన చోదకులు, స్థానికులకు రాకపోకల సమయంలో వీలుగా ఉంటుంది. పాతబస్తీ వ్యాప్తంగా చెట్లు లేవు. దీంతో ఎండ వేడికి తట్టుకోలేక పోతున్నామని పలువురు వాహనదారులు, స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత ఆరేళ్ల కిందట అప్పటి అధికారులు నగర సుందరీకరణ పేరిట డివైడర్ల మధ్యలో మొక్కలు ఏర్పాటు చేశారు. రోడ్ల అభివృద్ధి పనులు పేరిట తొలగించారు. తిరిగి ఏర్పాటు చేయకుండా వదిలేశారు.

ఏయే ప్రాంతాలు..

పాతబస్తీలోని వాగుసెంటర్ నుంచి నెహ్రూ బొమ్మ కూడలి, పంజాసెంటర్, బీఆర్పీ రోడ్డు, కేఆర్ మార్కెట్, గాంధీహిల్ రోడ్డు, కొత్తపేట గణపతిరావు రోడ్డు, ఎర్రకట్టపై వంతెన, చిట్టినగర్‌లోని రోడ్లుకు ఇరువైపులా డివైడర్‌లు మొక్కలు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి.
★ పాతబస్తీలోని రోడ్లకు ఇరువైపులా చెట్లను పెంచితే ఎంతో ఉపయోగం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చిట్టినగర్ నుంచి పంజాసెంటర్ మార్గం, కేఆర్ మార్కెట్ ప్రాంతాల్లో ఒక్క చెట్టు కూడా కనిపించదని వాపోతున్నారు.

నియోజకవర్గంలోని పాతబస్తీ వివరాలు

డివిజన్లు	: ఎనిమిది
మొక్కలు లేని డివిజన్లు	: ఐదు
ఎన్ని కి.మీ. పరిధి:	సుమారు ఎనిమిది కిలోమీటర్లు
వ్యయం	: దాదాపు రూ.3 కోట్లు
ప్రయోజనం	: సుమారు 90 వేల మందికి
బాధ్యత: విజయవాడ కార్పొరేషన్ ఉద్యాన శాఖ అధికారులు	

గత తెదేపా హయాంలో..

2014-19లో డివైడర్‌ల మధ్యలో అప్పటి తెదేపా మొక్కలు నాటించింది. అనంతరం 2019లో వైకాపా అధికారం చేపట్టాక రోడ్ల అభివృద్ధి పనుల పేరిట వాటిని తొలగించింది. తిరిగి ఏర్పాటు చేయడం మాత్రం విస్మరించింది. ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు వినతిపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే వాటిని ఏర్పాటు చేసి ఉంటే పాతబస్తీలో ఆహ్లాదకర వాతావరణం ఉండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.★ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనాచౌదరి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ తరుణంలో పచ్చదనం ఏర్పాటుపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని ప్రజలంతా కోరుతున్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో ఎల్‌ఓసీ మంజూరైంది. మల్లికార్జునపేటకు చెందిన సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.3.25 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ పత్రాన్ని భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు సోమవారం అందజేశారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గొప్ప వ్యక్తులంతా పుస్తక పఠనాసక్తితో ఎన్నో అద్భుతాలు, ఆవిష్కరణలు చేశారని, ఎంతో విజ్ఞానాన్ని పొందారని ఆంధ్రా లయోల కళాశాల పీజీ వైస్ ప్రిన్సిపల్ కె.ఎం.ప్రభుదాస్ అన్నారు. సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఆస్కార్ వైల్డ్ రచించిన 'గ్రేటెస్ట్ వర్క్స్ ఆఫ్ ఆస్కార్ వైల్డ్' పుస్తక సమీక్ష సోమవారం కళాశాలలో జరిగింది. డిగ్రీ చదువుతున్న డి.సింధూర పుస్తకాన్ని సమీక్ష చేస్తూ.. డోరియన్ హెన్రీ తత్వాలకు ఆకర్షణకు లోనై యవ్వనం, అందంపై ప్రభావితుడై వృద్ధాప్యం వరకు తాను ఎప్పటికీ యవ్వనంగా ఉండాలని కోరుకుంటాడు. ఈ నవల ఆధారంగానే తెలుగులో వచ్చిన అష్టాచెమ్మా సినిమా రూపొందించారని ముగించింది. 12 ఏళ్లుగా కళాశాలలో పుస్తకాల సమీక్ష చేస్తున్నామని గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు వివరించారు. చందన కావ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నందున, ప్రజల సమస్యలను బాధ్యులైన అధికారులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి 26 వినతులు స్వీకరించారు. ఆపై మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బాధ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. సమస్యలపై సచివాలయ ఉద్యోగులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి వివరాలు సేకరించి సూచనలు చేశారు. కేబుల్‌వైర్లు, రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి, అక్రమ కట్టడాలు, పార్కింగ్, ఆస్తి పన్ను, నీటి పన్ను, తాగునీటి సరఫరా, రహదార్ల ఆక్రమణ, వస్త్రలత అద్దె, కర్మల సత్రం, దుకాణం కేటాయింపు, అసంపూర్తి రహదారి నిర్మాణం, చెట్ల కొమ్మల తొలగింపు, ఓపెన్ డ్రెయిన్ తదితర సమస్యలపై వినతులు అందాయి. అధికారులు ఎ.రవీంద్రరావు, జి.సృజన, కె.సంజయ్ రత్నకుమార్, కె.అర్జునరావు, సత్యకుమారి, చంద్రశేఖర్, మాల్యాద్రి, బి.సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరెడ్డి, బి.సోమశేఖర్‌రెడ్డి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా నగరం : కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ: పారిశుద్ధ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించి నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. అందు కోసం ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బందరు రోడ్డు, ఈట్‌స్ట్రీట్, డీవీ మనార్ రోడ్డు, లబ్బీపేట ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలను అరికట్టాలని, నిత్యం లార్వా ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. పల్లపు ప్రాంతాలు, ఇళ్లచుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రెయిన్లలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ సక్రమంగా మురుగునీరు పారుదల అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని, వాటి యజమానులను గుర్తించి, నోటీసులు జారీ చేయాలని తెలిపారు. అధికారులు కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, సామ్రాజ్యం, మోహన్‌బాబు, గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

పూర్వ విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, యాజమాన్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: చదువుకున్న విద్యాసంస్థ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆర్.వి.ఆర్. ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఉపాధ్యక్షుడు రవీంద్రవర్మ పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల గ్రాండ్ రీయూనియన్-2025- హైదరాబాద్ చాప్టర్ పేరుతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పట్టభద్రులుగా బయటకు వచ్చి వివిధ రంగాల్లో స్థిరపడ్డారని అన్నారు. వారంతా విద్యాసంస్థ ఉన్నతికి దోహదపడాలని సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు, అమర్‌సుధీర్, శరవణకుమార్, ఉపాధ్యక్షుడు నరేంద్రకుమార్, సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, కోశాధికారి రాఘవయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైను లీకు.. తాగునీరు వృథా

తాగునీటి పైపులైన్లు లీకై రక్షిత నీరు వృథాగా పోతుంది. లంబాడీపేట, ఎస్‌డీపీ చర్చి వీధి అడ్డరోడ్డు పైభాగంలోని ఓ ప్రాంతంలో డిస్ట్రిబ్యూషన్ పైపు లీకవుతుంది. 48వ డివిజన్ చిట్టినగర్ సొరంగం రోడ్డులో టీ స్టాల్ వద్ద, టేనర్‌పేట అడ్డరోడ్డుకు వెళ్లే మార్గం వద్ద పైపులైను లీకై రోడ్డుపై నీరు పారుతుంది. లీకేజీల వల్ల కొండ ప్రాంతవాసులకు తాగునీరు సక్రమంగా సరఫరా అందడం లేదని ఆయా ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు లీకవుతున్న పైపులకు వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిట్టినగర్

కూరపాటి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు వసంతలక్ష్మి, నాగలక్ష్మి, అనూరాధ

ల్యాబ్ పరిశీలిస్తున్న కృష్ణారెడ్డి

రామానుజన్ జీవితం నేటి తరానికి ఆదర్శం

చిట్టినగర్, విద్యాధరపురం, విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రామానుజన్ జీవితం నేటి తరానికి ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గణిత శాస్త్రం శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని 'జాతీయ గణిత దినోత్సవం' వేడుకలను సోమవారం పశ్చిమ నియోజకవర్గంలోని పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషిని వక్తలు విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీ ఏర్పాటు చేశారు. గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.


టీసీఎంఏ స్కూల్‌లో..

శ్రీవిద్యాంజలి పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తూ..

కరాటేలో బంగారు పతకాలు

విజేతలతో కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, నరేంద్రకుమార్

చిట్టినగర్, న్యూస్‌టుడే: కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటి బహుమతులు సొంతం చేసుకున్నారని కేబీఎన్ కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 14న చిలకలూరిపేటలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల కార్యాలయంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. . కుంగ్‌ఫూలో ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్.బి.సాయిశ్రీ, కరాటేలో ఎస్.బాలసుబ్రహ్మణ్యం బంగారు పతకాలు కైవసం చేసుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని, అందుకు తగిన విధంగా శిక్షణ పొందాలని వారికి సూచించారు. చెప్పారు. విజేతలను ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, కేబీఎన్ ఫైన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.నరేంద్ర కుమార్ అభినందించారు.

జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన వారితో ఉపాధ్యాయులు

భవానీపురం, న్యూస్‌టుడే: జూడో పోటీల్లో జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఏపీ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 21 వరకు కర్నూలులో జూనియర్, క్యాడెట్ విభాగంలో పోటీలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో 40 కేజీల విభాగంలో వేముల లక్ష్మీతిరుపతమ్మ ద్వితీయ స్థానం, 48 కేజీల విభాగంలో నబ్బా రాజేశ్వరి మూడో స్థానంలో నిలిచారు. సోమవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించి.. ప్రధానోపాధ్యాయిని కె.పద్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్.అశోక్‌కుమార్, విద్యార్థులు అభినందించారు.

'ఉపాధి హామీ చట్టం నీరుగార్చొద్దు'

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చే ప్రయత్నాలను కేంద్రప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా వామపక్షాలు కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద కేంద్రప్రభుత్వ చర్యలను నిరసిస్తూ సోమవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. భాజపా నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు తీసేసి జీరామ్‌జీగా మార్చడం హేయమైన చర్య అన్నారు. గాంధీజీ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. కేంద్రం.. రాష్ట్రాల నిధుల వాటాలను 90:10 నుంచి 60:40కు మార్చడం రాష్ట్రాలకు భారమని చెప్పారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు దుర్గారావు, వీరభద్రరావు, కొట్టు రమణారావు, దుర్గాంబ, కాశీనాథ్, సత్యబాబు, ఆదిలక్ష్మి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరరావు మార్కెట్ సెంటరులో వామపక్ష నాయకుల నిరసన

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

కేక్ కోస్తున్న జోన్-2 ఈడీ విజయరత్నం, కార్మికపరిషత్ నాయకులు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్-2 విజయరత్నం కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో నాయకులు కలపాల నారాయణ కెనడీ, యార్లగడ్డ రమేష్, సూరపనేని శేషగిరిరావు, యడ్ల శ్రీనివాసరావు, కోసూరి సురేంద్ర, శంకర్, పి.శ్రీనివాసరావు, వై.విష్ణు, ఎస్.ప్రభాకరరావు, హరి, కె.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలోని వైకాపా కార్యాలయంలో..

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వైకాపా కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బూదల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మేయర్ భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కోశారు.

టిప్పర్‌ను ఢీకొట్టి ఆపరేటర్ మృతి

చిట్టినగర్, న్యూస్‌టుడే: పని మీద బయటకు వెళ్లి వస్తానని చెప్పిన భర్త కానరాని లోకాలకు చేరాడనే సత్యాన్ని జీర్ణించుకోలేక భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది.. తనకు దిక్కెవరంటూ రోదించిన తీరు చూపరులను కంట తడి పెట్టించింది. వివరాల్లోకి వెళ్తే... గుంటూరు జిల్లా మంగళగిరి మండలం, చినకాకాని గ్రామం, చెరువు సెంటర్ ప్రాంతంలో వల్లభాపురం నరేష్(38), సుశీల దంపతులు ఉంటున్నారు. వారికి ఇద్దరు సంతానం. కృష్ణాయపాలెంలోని మెగా ఇంజినీరింగ్ ప్రాజెక్టు కంపెనీలో 2 నెలలుగా బాచింగ్ ప్లాంట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. ఈనెల 21న సాయంత్రం నరేష్ బయట పని ఉందని, చూసుకుని వస్తానని ఇంట్లో చెప్పి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. అదే రోజు రాత్రి 11.30 గంటల సమయంలో తిరిగి పశ్చిమ బైపాస్ రోడ్డులో ఇంటికి వస్తున్నారు. పాముల కాలువ ప్రాంతంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ అకస్మాత్తుగా రోడ్డుపై నిలిపేశాడు. అదే సమయంలో వెనుక వస్తున్న నరేష్ టిప్పర్‌ను ఢీకొని పడిపోయాడు. శిరస్త్రాణం ఊడి పోవడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని శవపంచనామా చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. భార్య కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఎవరని ప్రశ్నించినందుకు దాడి

చిట్టినగర్, న్యూస్‌టుడే: భవనంపై నుంచి దిగుతున్న వ్యక్తిని ఎవరని అడిగితే దాడికి పాల్పడిన ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ఆర్‌కాలనీలో పి.సాయికుమార్ వెల్డింగ్ పని చేస్తాడు. ఈనెల 21న పిన్ని ఇంటికి రంగులు వేస్తున్నారు. పని ముగించి రాత్రి 11 గంటల సమయంలో తన స్నేహితుడిని ఇంటి వద్ద దించి తిరిగి ఇంటి వద్దకు వచ్చాడు. అదే సమయంలో ఒక వ్యక్తి వస్తుండడంతో 'ఎవరు నువ్వు.. ఇక్కడేం పని' అని అడిగితే ఆ వ్యక్తి మద్యం సీసాతో సాయికుమార్ ముఖంపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నియోజకవర్గ తెలుగు యువత నూతన కమిటీ నియామకం

తెలుగు యువత పశ్చిమ అధ్యక్షుడు మాధవ్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: తెలుగు యువత పశ్చిమ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాళ్లపూడి మాధవ్, కుప్పిలి నాగబాబుల నేతృత్వంలో నూతన కమిటీ నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సూచనల మేరకు 16 మంది తెలుగు యువత పశ్చిమ కమిటీని నియమించారు. వారితోపాటు పశ్చిమ ఐటీడీపీ కమిటీ అధ్యక్షుడిగా సాయి చైతన్య, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌లను నియమించినట్లు తెదేపా నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులకు అందించేందుకు తెలుగు యువత కృషి చేయాలని ఎంపీ వారికి సూచించారు.

ప్రధాన కార్యదర్శి నాగబాబు

అభాగ్యులకు ఆసరా

దుప్పట్లు పంచుతున్న ట్రస్టు సభ్యులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: వీధుల్లో నిద్రపోయే అభాగ్యులకు తమవంతు సాయం చేస్తున్నామని సర్వింగ్ హ్యాండ్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గడ్డం చంద్రశేఖర్ తెలిపారు. చలికాలం వీధుల్లో పడుకునే వారు చలికి.. దోమల బెడదకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ట్రస్టు సభ్యులు అర్ధరాత్రి సమయంలో సోమవారం చిట్టినగర్ సొరంగం పరిసర ప్రాంతాల్లో దుప్పట్లు కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు తోచిన రీతిలో సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో అభాగ్యులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. 2018 నుంచి తమ ట్రస్టు సేవలను అందిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు 300 దుప్పట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్లు కిరణ్‌కుమార్, జెన్ని జాస్మిన్, ప్రహ్లాద్, మన్నే శ్రీనివాసరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

★ **అవతార్(ఫైర్ అండ్ యాష్), అఖండ-2:** జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటెల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ★ **అఖండ-2:** అలంకార్, శైలజ. **గుర్రం పాపిరెడ్డి:** జయరామ్(గాంధీనగర్), పీవీపీ మాల్(బందరు రోడ్డు). ★ **ఫైటర్ శివ, మారియో:** స్వర్ణ కాంప్లెక్స్(గవర్నరుపేట). ★ **మిస్‌టీరియస్, కామ ది డిజిటల్ సూత్రాస్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్). ★ **కామ ది డిజిటల్ సూత్రాస్:** పీవీఆర్ మాల్, లైలా మాల్(బందరు రోడ్డు). ★ **మిస్‌టీరియస్:** (బందరురోడ్డు). ★ **మౌగ్లి:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణ కాంప్లెక్స్(గవర్నరుపేట), సాయిరామ్, రాజ్‌కుమారి(వన్‌టౌన్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు).
- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

CHANGE OF NAME
I, J.Venkata Sambi Reddy (Old Name) S/o Vengala Reddy (Old Name) Resident of D.No 76-16-52A Urmila Nagar, Bhavanipuram, Vijayawada -520 012, NTR Dist, A.P. I Have Changed My Name to **Jillella Venkata Sambi Reddy,** S/o Jillella Vengala Reddy. Here after my Name is **Jillella Venkata Sambi Reddy** S/o Jillella Vengala Reddy

(c) eenadu

విజయవాడ మధ్య

ప్రతిభ చాటారు.. విజేతగా నిలిచారు

ప్రతిభావంతులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న దామోదరరావు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీలోని శ్రీవిద్య సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఇంటర్ విద్యార్థులు కె.గ్రేస్ జ్యోతి (మొదటి సంవత్సరం), కె.హరిత(ద్వితీయ సంవత్సరం), జి.మానస (మొదటి సంవత్సరం) తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. వీరికి ప్రిన్సిపల్ ఆర్.దామోదరరావు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

తెదేపా మహిళా నేతకు సన్మానం

అనురాధకు మొక్క అందిస్తున్న నెల్లిబండ్ల బాలస్వామి

సూర్యారావుపేట : తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన గద్దె అనురాధను ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క ఇచ్చి అభినందనలు తెలియజేశారు. తెదేపా మొదటి నుంచి మహిళలకు అగ్రస్థానం ఇస్తోందని.. దీనికి ఉదాహరణే గద్దె అనురాధ నియామకం అని అన్నారు. జిల్లాలో పార్టీ పటిష్ఠతకు నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాల్లో పాల్గొంటానని.. ప్రజలకు పార్టీని మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని బాలస్వామి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు కోటి, రాము తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

స్పందనకు వందనం

పాయకాపురం, న్యూస్‌టుడే : ప్రకాష్‌నగర్ ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ కూడలిలో మాంసాహార వ్యర్థాలను అలానే వదిలేస్తున్నారని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో వ్యర్థాలను తరలించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

? వాంబేకాలనీ శ్మశానవాటిక వద్దనున్న.. పక్కాలువలలో పూడిక పేరుకుపోయింది. – కవరావు, స్థానికుడు

✔ కాలువలో పూడిక తీయిస్తాం. – శివరామకృష్ణ, స్థానిక శానిటరీ అధికారి

? సుందరయ్యనగర్ పవర్ లైన్‌లో చెత్త సేకరించే సిబ్బంది రావడం లేదు. – కల్యాణి, స్థానికురాలు

✔ : తరచూ సిబ్బంది వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. – బాబూ శ్రీనివాసన్, ఎమ్‌హెచ్‌ఓ

– న్యూస్‌టుడే, పాయకాపురం

పరిశుభ్రంగా నగరం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించి నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. అందు కోసం ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బందరు రోడ్డు, ఈట్‌స్ట్రీట్, డీవీ మనార్ రోడ్డు, లబ్బీపేట ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలను అరికట్టాలని, నిత్యం లార్వా ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. పల్లపు ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఆకట్టుకున్న గణిత కృత్యాలు

తాము గీచిన చిత్రపటాలతో విద్యార్థుల ప్రదర్శన

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక బాబా సెంటర్ లోని ఎం.కె.బేగ్ మున్సిపల్ పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులు.. శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణితం ప్రాముఖ్యతను వివరించారు. వివిధ అంశాలపై చిన్నారులు కృత్యాలు తయారు చేసి ఆకట్టుకున్నారు. వాటిని ప్రదర్శించి.. సహచరులకు వివరించారు. ఉపాధ్యాయులు కృష్ణ ప్రియ, నాగమణి, స్రవంతి, ఆనందరావు, సంజీవరావు, ఎం.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రబలుతున్న వ్యాధులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : విజయవాడ మధ్య నియోజకవర్గంలోని పలు డివిజన్లలో మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా ఉంది. రోజుల తరబడి కాలువల్లో పూడిక తీయకపోవడంతో ఎక్కడికక్కడ పేరుకుపోతోంది. మురుగు ముందుకు పారడం లేదు. సక్రమంగా తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఫలితంగా ప్రజారోగ్యం దెబ్బతింటోంది. గత నెల రోజుల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఆసుపత్రుల చుట్టూ పరుగులు తీస్తున్నారు. పేదలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. మరి కొందరు ప్రైవేటు బాట పట్టి.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధికారులకు తెలిసినా...

డివిజన్లలో రహదారుల వెంట ఉంటున్న చెత్తను సిబ్బంది తొలగిస్తున్నా.. కాలువల్లో పూడిక మాత్రం తీయడం లేదు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రైల్వే కాలనీలోని సైడుకాల్వలో పేరుకుపోయిన మురుగు

మున్సిపల్ కమిషనర్ నిత్యం డివిజన్ పర్యటనలు చేస్తూ.. సంబంధిత శాఖ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నా చలనం ఉండడం లేదు. ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా వచ్చి బ్లీచింగ్ చల్లి వెళ్లిపోతున్నారని.. శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజూ కాలువల్లో పూడిక తీస్తే.. ఈ పరిస్థితి ఉండదని అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యాత్మక ప్రాంతాలు

బావాజీపేట, దుర్గాపురం, రామకోటి మైదానం, హనుమాన్‌పేట, లక్ష్మీనగర్, శ్రీనగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, ముత్యాలంపాడు, సత్యనారాయణపురం రైల్వే కాలనీ.

ఫిర్యాదు చేసినా స్పందన లేదు

సైడు కాలువల్లో పూడిక తొలగించమని స్థానిక సచివాలయంలో అనేక సార్లు ఫిర్యాదు చేశాం. తక్షణ చర్యలు తీసుకోకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. రాత్రి వేళ నిద్రపట్టడం లేదు. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు జ్వారాలబారిన పడుతున్నాం. డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌తో చాలా మంది ఇప్పటికే ఆస్పత్రుల పాలయ్యారు. మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలి. పేదల కాలనీలను బాగు చేయించాలి.

– రాజ్యలక్ష్మి, బావాజీపేట

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను స్వయం సహాయ సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లోని ఇగ్నైట్ సెల్‌లో సోమవారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు తయారు చేసిన వివిధ ఉత్పత్తుల ప్రదర్శన/విక్రయాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని కలెక్టర్ పరిశీలించారు. డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ శాఖ రూపొందించిన 'చిరు ధాన్యాల సాగుకు మేలైన యాజమాన్య పద్ధతులు' అనే పుస్తకాలను నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం ఆవిష్కరించారు. జేసీ ఎస్.ఇలక్కియా, డీఏవో విజయకుమారి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

హోరాహోరీ మ్యాచ్‌లో రాష్ట్రానిదే విజయం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అన్ సీడెడ్‌గా బరిలోకి దిగిన ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు సెమీఫైనల్స్‌లో రెండో సీడెడ్ గుజరాత్ జట్టుతో హోరాహోరీగా తలపడి 3-2 తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. విజయవాడ సీహెచ్‌ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న యోనెక్స్-సన్‌రైజ్ 78వ అంతర్ రాష్ట్ర ఇంటర్ జోనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో సోమవారం రాత్రి జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ❖ తొలి సింగిల్స్‌లో రాష్ట్రానికి చెందిన నవ్య కందేరి 16-21, 6-21 స్కోర్ తేడాతో తస్నిం చేతిలో ఓడగా.. రెండో సింగిల్స్‌లో సూర్య చరిష్మ తమిరి 21-14, 21-9 స్కోర్ తేడాతో ఆదితరావుపై విజయం సాధించింది. ❖ తొలి డబుల్స్‌లో నవ్య కందేరి/సూర్య చరిష్మ తమిరి జోడీ 21-15, 21-13 స్కోర్ తేడాతో షెనాన్ క్రిస్టియానా/బ్రిందా షిండే జోడీపై విజయం సాధించి రాష్ట్ర జట్టు ఆధిక్యంలో నిలిచింది.

❖ మూడో సింగిల్స్‌లో తనిష్క్ ఎం. 11-21, 9-21 స్కోర్ తేడాతో శ్రేయ లెలె చేతిలో ఓటమి చవిచూసింది. చెరో రెండు గేమ్‌లు గెలుపొందడంతో రెండో డబుల్స్ అనివార్యమైంది. ❖ రాష్ట్రానికి చెందిన దీపిక దేవనబోయిన/కవిప్రియ ఎస్ జోడీ 21-15, 21-19 స్కోర్ తేడాతో తస్నిం/ఆదితరావు జోడీపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశించింది. మరో సెమీ ఫైనల్స్‌లో హరియాణా జట్టు 3-1 తేడాతో అసోం జట్టుపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది.

ప్రజా వినతులపై ప్రత్యేక దృష్టి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నందున, ప్రజల సమస్యలను బాధ్యులైన అధికారులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి 26 వినతులు స్వీకరించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బాధ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. సమస్యలపై సచివాలయ ఉద్యోగుల ద్వారా వివరాలు సేకరించాలని సూచనలు చేశారు. కేబుల్‌వైర్లు, రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి, ఆక్రమ కట్టడాలు, పార్కింగ్, ఆస్తి పన్ను, నీటి పన్ను, తాగునీటి సరఫరా, రహదార్ల ఆక్రమణ, వస్త్రలత అద్దె, కర్మల సత్రం, దుకాణం కేటాయింపు, అసంపూర్తి రహదారి నిర్మాణం, చెట్ల కొమ్మల తొలగింపు, ఓపెన్ డ్రెయిన్ తదితర సమస్యలపై వినతులు అందాయి. అధికారులు ఎ.రవీంద్రరావు, జి.సృజన, కె.సంజయ్ రత్నకుమార్, కె.అర్జునరావు, సత్యకుమారి, చంద్రశేఖర్, మాల్యాద్రి, బి.సత్యనారాయణమూర్తి, శ్రీనివాస రెడ్డి, బి.సోమశేఖర్‌రెడ్డి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీ స్వీకరిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

వేడుకలో పాల్గొన్న సురేష్, రాజేష్‌రెడ్డి, నగేష్

ఏసు పుట్టుక నాటికలో ఓ సన్నివేశం

కొవ్వొత్తులు వెలిగిస్తున్న పాస్టర్ జాన్ మోసయ్య

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే : స్థానిక 32వ డివిజన్ బర్నింగ్ బుష్ మినిస్ట్రీస్ చర్చి వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. విజయకృష్ణ సూపర్ బజార్ చైర్మన్ వెలగా సురేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కోశారు. ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పాస్టర్ పీటర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా డివిజన్ నాయకులు జి.రాజేష్‌రెడ్డి, పి.నగేష్, కోమల్‌రావు, నవీన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్: క్రిస్మస్ పండగ నేపథ్యంలో సత్యనారాయణపురం, ముత్యాలంపాడు, దుర్గాపురం, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో చర్చిలన్నీ ముస్తాబయ్యాయి. కళ్లు మిరుమిట్లుగొలిపేలా విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. 24వ తేదీ రాత్రి ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. దుకాణాల్లో క్రిస్మస్ స్టార్లు, చెట్లు, లైటింగ్ తదితర అలంకరణ వస్తువుల కొనుగోళ్లు చేస్తున్నారు. బంగారం, వస్త్రాల దుకాణాలు సైతం కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి.

దుర్గాఅగ్రహారం (సీతారాంపురం): దుర్గా అగ్రహారంలోని వాణి హైస్కూల్‌లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసు క్రీస్తు బోధనలు సకల మానవాళికి అనుసరణీయమైనవని పాస్టర్ జాన్ మోసయ్య తెలిపారు. తోటివారిని ప్రేమించడం, కష్టసుఖాలను అందరూ పంచుకోవాలని, పిల్లలు పెద్దలను గౌరవించాలని సూచించారు. స్కూల్ డైరెక్టర్ అంజూరు శేషుబాబు, ప్రధానోపాధ్యాయిని ఎ.ఝాన్సీలక్ష్మి, రూపలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు ఏసు గీతాలాపనలు చేశారు. ఏసు పుట్టుక నాటిక, నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

ఇద్దరిపై పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ అమలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : గంజాయి రవాణా, విక్రయాలతో పోలీసులకు సవాలుగా మారిన ఇద్దరిపై ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లీసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ 1988 (పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్) కింద కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి దుర్గాపురం హైస్కూల్ సమీపంలో పెడసనగంటి ప్రణీత్ (23) నివసిస్తున్నాడు. విశాఖ జిల్లా నుంచి గంజాయి తీసుకువచ్చి నగర పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. కళాశాల విద్యార్థులకు గంజాయిని అలవాటు చేయడమే కాకుండా.. గొలుసు దొంగతనాలు, దోపిడీలు చేస్తున్నాడు. ప్రజారోగ్యానికి తీవ్రమైన విఘాతం కలిగించే ఇతడిపై పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా.. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ☛ తిరువూరు మండలం విస్సన్నపేట రోడ్డు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మద్దిరాల లోకేష్ (19) విశాఖ జిల్లా నుంచి గంజాయి తీసుకువచ్చి కళాశాల విద్యార్థులకు విక్రయిస్తున్నాడు. వారి ఆరోగ్యానికి తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతడిపైనా పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ అమలు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్టు

పెనమలూరు, న్యూస్‌టుడే : నలుగురు గంజాయి విక్రేతలను పెనమలూరు పోలీసులు అరెస్టు చేసి రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాలను పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకర్ల సమావేశంలో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, సీఐ మురళీకృష్ణ వెల్లడించారు. పోరంకి సాలిపేట రహదారిలోని మంచినీటి ట్యాంకు వద్ద కొందరు గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులకు ఆదివారం రాత్రి సమాచారం అందింది. దీంతో ఇన్‌ఛార్జి సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు ఫిరోజ్, ఉషారాణి సిబ్బందితో కలిసి దాడి చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన సేపేని వరప్రసాద్, పసుమర్తి శ్రీసూర్య (పోరంకి), మొహమ్మద్ సులేమాన్ (గంగూరు), గడ్డం రాకేష్ (పోరంకి)ను అదుపులోకి తీసుకొని వారి నుంచి రెండున్నర కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరిలో ప్రధాన నిందితుడైన వరప్రసాద్, శ్రీసూర్య ఒడిశా, కొయ్యూరు వెళ్లి గంజాయి తక్కువ ధరకు కొని స్థానికంగా ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించామని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు. వరప్రసాద్‌పై గతంలోనూ గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో శివకుమార్, కౌశిక్ అనే మరో ఇద్దరు పరారీ ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భూసేకరణలో అంకెల గారడీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : భూసేకరణలో అధికారుల అంకెల గారడీ ఓ మహిళకు సంకటంగా మారింది. దీంతో బ్యాంకు రుణం పొందలేక పోతోంది. జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన ఆలూరి వెంకట దుర్గాలక్ష్మికి 2.82 ఎకరాల భూమి ఉండేది. ఈ నేపథ్యంలో తారకరామ కాల్వ కోసం 1.73 ఎకరాలను సేకరించారు. దీంతో 1.09 ఎకరాల భూమి మిగిలింది. ఆమె బ్యాంకు రుణం కోసం దరఖాస్తు చేస్తే 53 సెంట్లు మాత్రమే ఉన్నట్టు తేలింది. మిగతా భూమి ఏమైపోయిందో తేల్చాలని విజయవాడలోని కలెక్టరేట్‌లో సోమవారం వినతి పత్రం సమర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వైట్‌కాలర్ జూదాల గుట్టురట్టు

రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్రవాహనాల స్వాధీనం

జూదరులను బస్సులో తరలిస్తున్న పోలీసులు

నూజివీడు, న్యూస్‌టుడే: మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న వైట్‌కాలర్ జూదాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న భారీ జూదాలపై పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ జూద క్రీడను పోలీసులు భగ్నం చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దాదాపు 24 గంటల పాటు విచారణ నిర్వహించి పోలీసులు వివరాలు సేకరించారు.

కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ..: నిర్వాహకులు తప్పుడు ప్రచారం నిర్వహించి ప్రముఖులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున జూదాలకు తెరలేపారు. కోర్టు 13 ముక్కల ఆటకు మాత్రమే అనుమతిచ్చింది. కానీ నిర్వాహకులు పెద్ద ఎత్తున జూదం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలు, చెన్నై, హైదరాబాద్‌ల వంటి మెట్రో నగరాల నుంచి సైతం బడాబాబులు విమానాల్లో వచ్చి జూదాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు తేల్చారు.

బ్యాంకుల శాఖలు ఏర్పాటు చేసి..: జూదాల నిర్వహణ కోసం నాలుగు బ్యాంకుల శాఖలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. నగదును కాయిన్స్ రూపంలోకి మార్చుకొని యథేచ్ఛగా జూదాలు నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

281 మంది అరెస్టు : నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ దాడుల్లో 281 జూదరులను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద కేసు నమోదు చేశామన్నారు. నిర్వాహకులు ఎ1.కాట్రగడ్డ అశోక్, ఎ2. కిలారు అప్పారావు, ఎ3. సీహెచ్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేశామని కాట్రగడ్డ అశోక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పలువురు బడాబాబులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏఎస్పీ సుస్మిత, ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, 70 మంది పోలీసు సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

కోర్టులో హాజరుకు.. : జూదరులను రిమాండ్ కోసం నూజివీడు కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు. వారిని తరలించేందుకు బస్సులు సైతం ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో వారిని తరలించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఈఎన్సీ శ్యామ్‌ప్రసాద్‌తో చర్చిస్తున్న శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రమేష్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జలవనరుల శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో జలవనరుల ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చోడగిరి శ్రీనివాస్, ఆర్.సి.హెచ్.కృష్ణారెడ్డి, సహాధ్యక్షుడు పి.రమేష్‌లు విజయవాడలోని కార్యాలయంలో ఆ శాఖ పరిపాలన విభాగ ఈఎన్సీ బి.శ్యామ్ ప్రసాద్‌ను సోమవారం కలిశారు. తమ సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు జగదీశ్వరరావు, కోశాధికారి ఎం.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మెట్ట పంటలకు నష్టపరిహారం చెల్లించండి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ గ్రామీణ మండలం కొత్తూరు తాడేపల్లిలోని పొలాలకు కొన్నేళ్లుగా తారకరామ ఎత్తిపోతల పథకం కింద సాగునీరు అందిస్తున్నారు. మెట్ట కింద మొక్కజొన్న సాగు చేసుకుంటున్నాం. కానీ జలవనరుల శాఖ అధికారులు కౌలు రైతులకు మాగాణి పంటలకు నీరు అందిస్తున్నారని, ఆ గ్రామ రైతు ప్రముఖురాలు అలిగినేని శ్రీపద్మ విజయవాడలోని కలెక్టరేట్‌లో సోమవారం అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జలవనరుల శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కారణంగా మెట్ట పంట ఆదాయాన్ని కోల్పోతున్నాం. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని జల వనరుల శాఖ ద్వారా భర్తీ చేసేలా చూడాలని ఆమె రాత పూర్వకంగా విన్నవించారు.

'ఉపాధి హామీ పథకం పేరుమార్పు సరికాదు'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ పేరుతో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ఏఐసీసీ కార్యదర్శి సరిత లతపహలాంగ్ ప్రశ్నించారు. సోమవారం ఆమె ఆంధ్రరత్నభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. పథకం పేరును హిందూత్వం అనిపించేలా జీ రామ్‌జీ పెట్టారని.. దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో చర్చించకుండానే.. నియంతలా వ్యవహరించారని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ పేరును ప్రజలకు దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యపట్టారు. గతంలో వంద రోజుల పని దినాలను కేంద్రమే భరించేదని.. కానీ ఇపుడు దాన్ని 60:40 పద్ధతిలో రాష్ట్రాన్ని కూడా చేర్చటమంటే.. రాష్ట్రాలపై భారమేనని చెప్పారు. భాజపా వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ.. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని విమర్శించారు. సమావేశంలో జేడీ శీలం, మస్తాన్‌వలీ, వి.గురునాథం, నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

ఆటో ఢీ.. యువకుడికి గాయాలు

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైవంతెనపై ఆటో ఢీ కొని ద్విచక్రవాహన చోదకుడు గాయపడినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. కొత్తపేట బంగారయ్యకొట్టు ప్రాంతానికి చెందిన వెంకట రాము (21).. ఈ నెల 18న డాబాకొట్లు కూడలిలోని సోదరి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైవంతెనపై వేగంగా వచ్చిన ఆటో ఢీ కొనడంతో కాలికి గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం బి.ఆర్.టి.ఎస్.రోడ్డులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సోమవారం రాము పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాదకద్రవ్యాల రవాణాపై నిఘా

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఏజెన్సీ ప్రాంతం నుంచి నగరంలోకి గంజాయి రవాణా అవుతున్నట్లు స్పష్టమైన సమాచారం మేరకు విజయవాడ పోలీసులు నిఘా ఉంచారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో నివాసం ఉండే ఇద్దరు గంజాయి కొనుగోలు చేసి విజయవాడకు బయలుదేరినట్లు పోలీసులకు ఉప్పందింది. దీనిపై నిఘా ఉంచారు. మొత్తం 4 కిలోల కొనుగోలు చేసినట్లు సమాచారం అందింది. దీంతో తనిఖీలపై అప్రమత్తం అయ్యారు.

పర్యవేక్షణ లేదాయె.. క్రమశిక్షణ కరవాయె..

విజయాటాకీస్ కూడలిలో నిలిచిపోయిన ట్రాఫిక్

నగరంలోని కారల్‌మార్క్స్ రోడ్డులో పాత విజయాటాకీస్ కూడలి వాహన చోదకులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఇక్కడ ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోతే.. చోదకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ కూడలిలో అన్ని వైపుల నుంచి వాహనాలు ఒకేసారి ముందుకు వచ్చేస్తుండడంతో.. మిగిలినవి నిలిచిపోతున్నాయి. సోమవారం మధ్యాహ్నం ఇదే పరిస్థితి కనిపించింది. నాలుగు వైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. ముందుకు వెళ్లలేక.. కూడలిలో ఆగిపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి ఘటనలు తరచూ పునరావృతం కాకుండా ఇక్కడ ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సూర్యారావుపేట

పాస్టర్లకు చేయూత

బియ్యం అందిస్తున్న జోసెఫ్

అజిత్‌సింగ్‌నగర్: క్రిస్మస్ పురస్కరించుకుని అజిత్‌సింగ్‌నగర్‌లోని బాప్టిస్ట్ కన్వెన్షన్ తెలుగు చర్చి(బీసీటీసీ) కార్యాలయంలో సోమవారం పలువురు పాస్టర్లకు బియ్యం పంపిణీ చేశారు. బీసీటీసీ జనరల్ సెక్రటరీ రెవ.జోసెఫ్ మాట్లాడుతూ.. దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం ద్వారా క్రీస్తు కృపకు పాత్రులవుతామని తెలిపారు. కరోనా, బుడమేరు వరదల సమయంలో బాప్టిస్ట్ సంఘాల ద్వారా పాస్టర్లకు ఆర్థిక సహాయం, పేదలకు బియ్యం, దుస్తులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. ప్రజలకు విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాస్టర్‌లు ఛార్లెస్, మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

సౌరవ్‌ను అభినందిస్తున్న ఆర్యాపతి, విష్ణుకాంత్, హరితశ్రీ

రాష్ట్ర స్థాయి జూడోలో సత్తా

విజయవాడ క్రీడలు : స్థానిక ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ (సీఎస్ఈ) ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎన్.సౌరవ్ రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటాడు. రెండు రజత పతకాలు కైవసం చేసుకున్నాడని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ టి.ఆర్యాపతి తెలిపారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల కేడెట్, జూనియర్స్ బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్‌లో సౌరవ్ -81 కేజీల కేటగిరీలో కేడెట్, జూనియర్స్ బాలుర విభాగాల్లో తలపడి రెండు రజత పతకాలు గెలుపొందాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో అతడిని అధ్యాపకులు కె.విష్ణుకాంత్, ఎం.హరితశ్రీ తదితరులు అభినందించారు.

బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

ధర్నా కార్యక్రమంలో సంఘం నాయకులు

విజయవాడ(గాంధీనగర్): అన్ని రంగాల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ నవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం బీసీలు ఉన్నా.. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జన గణనతో పాటు కులగణన చేపట్టి.. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. తమకు భద్రతా చట్టం తేవాలని, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంటు చెల్లించాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఓబులేసు, వెంకటేష్, చందు, జైబాబు, ఎం.నాగరాజు, వెంకట యాదవ్, మల్లికార్జున్, మణిశంకర్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ డే శుభాకాంక్షలు
కళాభారతి
చేనేత, హస్తకళా మేళా
అఖిల భారత హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శన & అమ్మకం
EXHIBITION CUM SALE
వేదిక: రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్
గాంధీనగర్, విజయవాడ.
తేది: 19-12-25 నుండి 31-12-25

(c) eenadu

యువ బృంద స్ఫూర్తికి క్రీడలు దోహదం

కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య

యువత చెడు అలవాట్ల బారిన పడకుండా క్రీడలు దోహదపడతాయని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. కానూరులోని కేపీవీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' ప్రారంభోత్సవానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ.. 'ఈనాడు' యాజమాన్యం ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఇతరులతో సత్సంబంధాలు ఏర్పడతాయని, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్ అలవడతాయని తెలిపారు. గెలుపు ఓటములను ప్రధానంగా తీసుకోకుండా క్రీడా స్ఫూర్తితో తలపడాలని సూచించారు. [illegible] క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు చదువుల్లో బాగా రాణించవచ్చని అన్నారు. జిల్లా స్థాయి ప్రాయోజకులు జీజీయూ విజయవాడ శాఖ మేనేజర్ ఆర్.శైలజ, ప్రాంతీయ స్థాయి ప్రాయోజకులు చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ డీన్ డాక్టర్ కె.కిరణ్, రాష్ట్ర స్థాయి ప్రాయోజకులు ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, విజయవాడ అకడమిక్ డైరెక్టర్ ఎ.రాంబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలని సూచించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం చదువుతో పాటు క్రీడలూ అవసరమని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్.కె.కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడల్లో ప్రోత్సాహమే లక్ష్యంగా ఈ ఏడాది 15వ ఎడిషన్ నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులను ఎస్పీ పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. సోమవారం జరిగిన మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

KAMINENI HOSPITALS VIJAYAWADA
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Digital Partner: ETV BHARAT, ఈనాడు.నెట్ FM Partner TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Organised by ఈనాడు

జూనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన ఎస్ఆర్ఆర్ జట్టు

● జూనియర్స్ విభాగంలో ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల జట్టు 36 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన పాలిటెక్నిక్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్ఆర్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. జె.సాయిరామ్ చరణ్ 26 బంతుల్లో ఒక సిక్సర్, 2 బౌండరీలతో 33 పరుగులు చేశాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన పాలిటెక్నిక్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 56 పరుగులకే పరిమితమైంది. జె.సాయిరామ్ చరణ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

జె.సాయిరామ్ చరణ్

సీనియర్స్ విభాగంలో విజేతగా నిలిచిన కేబీఎన్ కళాశాల జట్టు

● సీనియర్స్ విభాగంలో కేబీఎన్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన కేబీఎన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన ధనేకుల కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. సాయి గణేష్ 37 పరుగులతో క్రీజ్‌లో నిలిచాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన కేబీఎన్ జట్టు 8.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. వి.మహేంద్ర 27 బంతుల్లో 6 సిక్సర్లు, 3 బౌండరీలతో 57 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

వి.మహేంద్ర

నేటి మ్యాచ్‌ల వివరాలు

మొదటి మ్యాచ్	రెండో మ్యాచ్	మూడో మ్యాచ్
ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల X పీవీపీ ఇంజినీరింగ్ కళాశాల	ఎస్సీడీఎస్ న్యాయ కళాశాల X వాసవి ఇంజినీరింగ్ కళాశాల	ప్రభుత్వ దంత కళాశాల X నిమ్రా ఇంజినీరింగ్ కళాశాల

సైబర్ భద్రతపై సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి

ల్యాబ్ ప్రారంభ కార్యక్రమంలో శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు పెరుగుతున్న ఈ తరుణంలో సైబర్ భద్రతపై యువత నైపుణ్యాలు పెంచుకోవాలని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం కృష్ణా జిల్లా కానూరు సిద్ధార్థ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయంలో కేవీరావు సైబర్ సెక్యూరిటీ డిజిటల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రయోగశాల సైబర్ నేరాలను నియంత్రించటంలో దోహద పడుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేరాలు, దోపిడీలు కూడా పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు సైబర్ ఫోరెన్సిక్ కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సిద్ధార్థ విద్యాసంస్థలు నెలకొల్పి 50 ఏళ్లు కావటం సంతోషంగా ఉందన్నారు. ల్యాబ్ ఏర్పాటుకు కాకినాడ సీపోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ సీఎండీ కేవీరావు రూ.1.36 కోట్లు ఇవ్వటం అభినందనీయమన్నారు. నేటి రాజకీయాలు దిగజారిపోయాయని, మంచి భవిష్యత్తు నిమిత్తం యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ అందరూ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవాలన్న ఉద్దేశంతో కేవీరావు అద్భుతమైన ల్యాబ్‌ను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయటంలో శిక్షణ పొంది అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కేవీరావును వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగుల లక్ష్మణరావు, ఉప కులపతి పి.వెంకటేశ్వరరావు, ఏవీ రత్నప్రసాద్, సీవీరావు, సీహెచ్ రాజేశ్వరరావు, రవిచంద్ పాల్గొన్నారు.

జనవరిలో కల్యాణ ఉత్సవాలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో 2026 జనవరి 2 నుంచి 4 వరకు ఆరుద్రోత్సవ కల్యాణ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ● జనవరి 2న ఉదయం 8 గంటలకు శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వార్ల ఉత్సవ మూర్తులకు మంగళ స్నానాలు, వధూవరులుగా అలంకరణ. ● సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, ధ్వజారోహణ కార్యక్రమాలను రుత్వికులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ● 3న ఉదయం 8 నుంచి 11, సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు మండప పూజలు, మూల మంత్ర హవానలు రాత్రి 6 గంటలకు రాజగోపురం కళావేదికపై శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వార్ల దివ్య లీలా కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహిస్తారని తెలిపారు. ● రాత్రి 10 నుంచి 11 గంటల వరకు నటరాజస్వామి వార్లకు ఆరుద్రోత్సవ(అభిషేకం, అన్నాభిషేకం), 4న ఉదయం 4 గంటలకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం, 10 గంటలకు పూర్ణాహుతి, ధ్వజావరోహణం, సాయంత్రం 4.30 గంటలకు ఉత్సవ మూర్తులకు నగరోత్సవంతో కల్యాణ ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ఎన్జీవో సంఘం లక్ష్యం

ప్రదర్శనలో పాల్గొన్న విద్యాసాగర్, ఉద్యోగులు తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీ ఎన్జీవో పనిచేస్తుందని.. సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేయబోమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో హోంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీకి ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం అలుపెరగని పోరాటాలు ఎన్నో చేసిందని గుర్తు చేశారు. డిమాండ్ల సాధనకు ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రతి పోరాటంలోనూ విజయవాడ శాఖ ముఖ్యపాత్ర పోషించి విజయాలు సాధించిందన్నారు. నగర శాఖలో సేవలందించిన ఎంతో మంది.. అగ్ర నాయకులుగా ఎదిగారని, ఉద్యోగులకు వారు అందించిన సేవల్లో అంకిత భావం చూపడమే దీనికి కారణమన్నారు. గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం దశల వారీగా పరిష్కరించేందుకు ముందుకు శుభపరిణామం అన్నారు. ప్రధానంగా ఆర్థిక సమస్యలు, వైద్య సేవల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించే దిశగా ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందన్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, ఉద్యోగ ఉపాధ్యాయ పింఛనర్లకు మెడికల్ రీఎంబర్స్‌మెంట్, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్‌లు, పింఛనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టామని వివరించారు. వీటిపై ప్రభుత్వం నుంచి త్వరలో సానుకూల స్పందన వస్తుందని విద్యాసాగర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎనిమిది దాటితే బస్సు ఆపరంతే..

వారధి వద్ద రోడ్డు మధ్యలో నిలిపిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: 'చెయ్యి ఎత్తండి.. బస్సు ఎక్కండి' అనేది ఏపీఎస్ఆర్టీసీ నినాదం. ప్రస్తుతం ఈ నినాదానికి కొందరు వాహన చోదకులు తూట్లు పొడుస్తున్నారని కొందరు ప్రయాణికులు వాపోతున్నారు. ● వారధి వద్ద రాత్రి 8 గంటలు దాటిన తర్వాత ప్రయాణికులు ఉన్న గుంటూరు వైపు వెళ్లే బస్సులు చాలా వరకు ఆపడం లేదు. రాత్రి సమయంలో గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ● ఆర్టీసీ బస్సుల కోసం రాత్రి సమయంలో నిలిచి ఉండే జాగా లేకుండా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు విచ్చలవిడిగా వారధి వద్ద జాతీయ రహదారిని ఆక్రమించి నిలుపుతున్నా విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● సమయానికి వెళ్లాలని ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తే అధిక ధరలతో ప్రయాణించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ● దూర ప్రాంత ప్రయాణికులు ఉన్నా సంబంధిత సర్వీసులు వచ్చినా, బస్సులు ఖాళీగా వెళ్తున్నా ఇక్కడ ఆపడం లేదని, కొందరు ఆపినా గుంటూరు వరకు ఎక్కించుకోవడం లేదని ప్రయాణికురాలు ఆర్ఎస్ వేద ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిర్యాదులు చేయవచ్చు..

ఈ విషయమై డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆపరేషన్స్ సాయి చరణ్ తేజను అడుగగా.. ప్రయాణికులు నిర్ణీత బస్‌స్టాప్‌లో ఉంటే కచ్చితంగా బస్సులు ఆపాలి. సమస్య ఎదురైతే బస్సు సర్వీసు నంబరు, సమయం వివరాలతో సంబంధిత బస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఎంబీబీఎస్ యాజమాన్య సీట్లకు ఐచ్ఛికాలు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుత (2025-26) విద్యాసంవత్సరానికి రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలల్లో మూడో విడత కౌన్సెలింగ్ అనంతరం భర్తీకాని ఎంబీబీఎస్ యాజమాన్య సీట్లకు 'స్ట్రే' వేకెన్సీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటించింది. అర్హత కలిగిన నీట్ యూజీ రాసిన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి 26వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల్లోగా ఐచ్ఛికాలు ఇవాల్సి ఉంటుంది. పుత్తూరులోని అన్నాగౌరీ వైద్య కళాశాలలో 5, కడప ఫాతిమా మెడికల్ సైన్సెస్‌లో 5, ఇబ్రహీంపట్నం నిమ్రా వైద్య కళాశాలలో 4.. మొత్తం 14 ఎన్నారై 'సి' కేటగిరీ సీట్లు అందుబాటులో ఉంచారు.

పవన్ కల్యాణ్ ఫొటో మార్ఫింగ్

'ఎక్స్'లో దుష్ప్రచారం

విజయవాడ (సూర్యారావుపేట), న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోను మార్ఫింగ్ చేసి.. దాని సాయంతో 'ఎక్స్'లో దుష్ప్రచారం చేస్తున్న సోషల్ మీడియా హ్యాండ్లర్‌పై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు ఈ నెల 20న కేసు నమోదు చేశారు. జనసేన పార్టీ విజయవాడ రూరల్ మండల అధ్యక్షుడు పొదిలి దుర్గారావు.. సామాజిక మాధ్యమాల్లో కూటమి ప్రభుత్వ పాలనపై వచ్చే కామెంట్లను పరిశీలిస్తూ ఉంటారు. ఈ నెల 20న 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా చూస్తున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి.. 'సుధీర్ హోలిక్ 1'లో పవన్ కల్యాణ్ ఫొటోను మార్ఫింగ్ చేసి పోస్టింగ్ పెట్టినట్లు గుర్తించారు. సదరు ఫొటో పవన్ కల్యాణ్ అభిమానులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. దీనిపై దుర్గారావు.. సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉద్ధృతం

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: సహకార శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పలువురు నాయకులు హెచ్చరించారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు సోమవారం మచిలీపట్నంలోని కేడీసీసీ బ్యాంకు ఎదుట నిరసన చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ 2019 తరువాత సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఐదేళ్లకోసారి వేతన సవరణ చేయాల్సి ఉండగా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. 2019, 2024కు సంబంధించి వేతన సవరణ చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. జీవో నంబరు 36 తక్షణం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న 62 ఏళ్లకు పదవీ విరమణ సహకార ఉద్యోగులకు వర్తింపజేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికీ రూ.20లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలని, తమ డిమాండ్లు పరిష్కరించకుంటే దశలవారీగా ఉద్యమం ఉద్ధృతం చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లా, రాష్ట్ర నాయకులు జీఎన్‌వీ రామారావు, ఎల్‌వీ చక్రవర్తి, టీపీఎస్ హనుమంతరావు, బొల్లినేని రఘురామ్, జె.రామాంజనేయులు, కొండల్ల శర్మ, నరసింహారావు, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ రవికుమార్, తోట కృష్ణారావు, వైవీవీ రామారావు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. వామపక్ష నాయకులు బూర సుబ్రహ్మణ్యం, లింగం ఫిలిప్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

'కొత్త బైపాస్ అలైన్‌మెంట్ అవసరం లేదు'

కలెక్టరేట్ ఆవరణలో రైతులు, గ్రామస్థులతో మాజీ మంత్రి వడ్డే

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ-హైదరాబాద్ 65వ నంబరు జాతీయ రహదారిలో పరిటాల నుంచి ఇబ్రహీంపట్నం వరకు కృష్ణా నదికి దగ్గరగా కొత్త బైపాస్ నిర్మాణ ప్రతిపాదన అక్కర్లేదని రైతులు, గ్రామస్థులు సూచిస్తున్నారు. అక్కడి వాస్తవికతను పరిశీలించి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరుతూ.. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు సోమవారం వినతి పత్రం అందజేశారు. వడ్డే మాట్లాడుతూ.. బైపాస్ రోడ్డు కార్యరూపం దాల్చితే.. ఇది కృష్ణా నదికి దగ్గరగా ఉంటుంది. కృష్ణాకు వరదలు వచ్చినప్పుడు మునేరు, కట్టలేరు వాగులు, పరిటాల, కంచికచర్ల చెరువుల నుంచి వచ్చే ఏనుగుగడ్డ వాగు, నక్క వాగు కారణంగా ఉప్పొంగుతాయని చెప్పారు. మున్నలూరు, కునికెనపాడు, చెవిటికల్లు, బత్తినపాడు, ఘని ఆత్కూరు, కొత్తపేట, దాములూరు, చిలుకూరు, కొటికలపూడి, ఫెర్రీ (పాత ఇబ్రహీంపట్నం)కు భారీ నష్టం వాటిల్లుతుందన్నారు. నక్కలంపేట నుంచి ఇబ్రహీంపట్నం వరకు జాతీయ రహదారికి ఆనుకుని ఖాళీ/వ్యవసాయ భూములు ఉన్నాయి. భూసేకరణ ఖర్చు తక్కువగానే ఉంటుందని, పరిశీలించాలని సూచించారు.

వైకుంఠపురం బ్యారేజీతోనే ఎత్తిపోతలకు నీళ్లు

కృష్ణా నది గుంటూరు జిల్లా వైపునే ప్రవహిస్తూ.. ప్రకాశం బ్యారేజీకి చేరుతోంది. ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నది వెంబడి ఉన్న వేదాద్రి-కంచెల, జూపూడి ఎత్తిపోతలకు నీరందడం లేదని మాజీ మంత్రి వడ్డే పేర్కొన్నారు. ఇటీవల దాములూరు-వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. మునేరు, వైరా, పాలేరు వాగుల నుంచి వచ్చే నీటిని ఆపి వైకుంఠపురం వద్ద ఎత్తిపోసి, నాగార్జునసాగర్ కుడి కాల్వకు అనుసంధానించడానికి పథకాన్ని రూపొందించి టెండర్లు పిలిచారు. ఏ కారణం వల్లనో పనులు ప్రారంభం కాలేదు. వైకుంఠపురం బ్యారేజీ సాకారమైతే ఎన్టీఆర్ జిల్లాలో ఎత్తిపోతల పథకాలు పని చేస్తాయన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి అమలు చేసేలా చూడాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.
☛ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

రైతేరాజు

పెరటి కోళ్లలో వ్యాధులు.. నివారణ చర్యలు

చల్లపల్లి, న్యూస్‌టుడే

పెరటిలో పెంచే కోళ్లలో వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలను ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు నవీన్, సుధారాణి, యశ్వంత్‌కుమార్ వివరించారు.

కొక్కెర తెగులు: ఈ వ్యాధి సూక్ష్మాతి సూక్ష్మజీవుల వల్ల ముఖ్యంగా వేసవి కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది.

వ్యాధి సోకిన కోడిని పరిశీలిస్తున్న పోషకులు

వ్యాధి సోకిన కోడి వేసిన రెట్ట ఆకుపచ్చ రంగులో నీళ్లలాగా ఉండి వాసన వస్తుంది. ముక్కు నుంచి నీరు కారుతుంది. తల ఒకవైపు వాల్చడం, వణకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి సోకక ముందే ఈ నెలలో టీకాలు వేయిస్తే మంచి ఫలితం ఉంటుంది. తొలుత వారం లోపు కోడి పిల్లలకు టీకా మందు కళ్లు లేదా ముక్కులో చుక్కలుగా వేయాలి. ఆ తరువాత 8 నుంచి 10 వారాల మధ్య వేయించాలి. తదుపరి ఏటా వేయిస్తే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు. టీకా మందు ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా ఇస్తారు. వ్యాధి సోకిన కోడికి టెట్రా సైక్లిన్ పౌడర్ చిటికెడు అర టీకప్పు నీళ్లలో కలిపి రోజుకి మూడు సార్లు ఐదురోజులు ఇవ్వాలి.

తెల్లపారుడు: ఇది సూక్ష్మక్రిముల ద్వారా ముఖ్యంగా చిన్న కోడి పిల్లల్లో వ్యాప్తి చెందే అంటు వ్యాధి. ఇది సోకితే నలతగా ఉండి ముడుచుకుని కూర్చుంటాయి. రెట్ట నీళ్లగా ఉండి, తెలుపు లేదా లేత పసుపు రంగులో ఉంటుంది. వ్యాధి సోకిన కోళ్లకు సల్ఫా లేదా టెట్రాసైక్లిన్ అనే మందును చిటికెడు చొప్పున ఒక టీగ్లాసు నీళ్లలో కలిపి రోజుకు రెండుసార్లు చొప్పున ఇవ్వాలి.

మినుములో తెగుళ్లు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మినుములో ఆశించే తెగుళ్లు.. వాటి నివారణ చర్యలను ఏవో శ్రీదేవి ఇలా వివరించారు. మినుములో కలుపు సమస్య ఎక్కువ. నివారణకు పంట విత్తిన వెంటనే మిథాలిన్ 30శాతం ద్రావణం ఎకరాకు 1.5 లీటర్లు లేదా అల్లాకోర్ 50 శాతం గానీ పిచికారీచేయాలి. విత్తిన 20-25 రోజుల మధ్య ఊద, చిప్పర, గరిక లాంటి గడ్డిజాతి కలుపు మొక్కల నిర్మూలనకు ఫెనాక్వాపాప్ ఇథైల్ 9శాతం ద్రావణం ఎకరాకు 250 మి.లీ, ఇథైల్ 5శాతంను ఎకరాకు 400 మి.లీ చొప్పున ఏదో ఒకటి 200మి.లీ లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

మారుగా మచ్చల పురుగు: మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలగజేస్తుంది.

క్లోరోపైరిఫాస్ 20ఈసీ 2.5మి.లి లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. **కాండం ఈగ:** ఇది.. మొక్క చిన్న దశలో కాండంలో చేరి తినడం ద్వారా మొక్క ఎండిపోతుంది. నివారణకు ఎసిటేట్ 1గ్రాము లేక డొమినికన్ 2మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. **ఆకు మచ్చ తెగులు:** ఇది సోకిన ఆకుల మీద గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5గ్రా మాంకోజెబ్ లేదా 3గ్రా కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.0గ్రా హెక్సాకోనజోల్ మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి.

ఎండు తెగులు: ఇది భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వృద్ధి చెందుతుంది. ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. విత్తన శుద్ధి సమయంలో కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బండిజమ్ గానీ మాంకోజెబ్ పట్టించి విత్తుకోవాలి. **మొవ్వ కుళ్లు:** తామర పురుగుల ద్వారా వ్యాపిస్తుంది. ఆకులు గిడసబారి ఎండిపోతాయి. ఫిప్రోనిల్ 2మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ప్రశ్న: వంగ తోటలో ఎరువులు, నీటి యాజమాన్యం గురించి వివరించండి?
- బి.రంగయ్య, రైతు, రుద్రవరం

సమాధానం: ఆఖరి దుక్కిలో ఎకరానికి 8-10 టన్నుల పశువుల ఎరువు వేసి బాగా కలియదున్నాలి. దీంతో పాటు 24 కిలోల చొప్పున భాస్వరం, పొటాష్ ఎరువులు వేయాలి. 40 కిలోల నత్రజనిని మూడు సమభాగాలు చేసి 30, 60, 75వ రోజు పైపాటుగా వేయాలి. సంకర జాతి రకాలకు ఈ ఎరువుల మోతాదు 50 శాతం అధికంగా వేయాలి. ఎరువులు వేసిన వెంటనే నీరు అందించాలి. వంగ మొక్కలు నాటే ముందు లేదా నాటాక నీరు పెట్టాలి. పంట నాటిన 70 రోజుల వరకు తేమ అవసరం. భూమిలో తేమను బట్టి శీతాకాలంలో 7-10 రోజులకోసారి, వేసవిలో 4-5 రోజులకు ఒకసారి, వర్షాకాలంలో అవసరాన్ని బట్టి నీరు అందించాలి. పంట దిగుబడి ఎకరానికి 8 నుంచి 14 టన్నుల వరకు వస్తుంది. -వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కేవీకే, ఘంటసాల
- న్యూస్‌టుడే, ఘంటసాల

(c) eenadu

అప్పన్న ఉత్తరద్వార దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో

సింహాచలం: ముక్కోటి ఏకాదశి సందర్భంగా సింహగిరిపై అప్పన్న స్వామి ఉత్తరద్వార దర్శనం టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు ఈఓ సుజాత తెలిపారు. రూ.100, రూ.300, రూ.500 టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. www.aptemples.ap.gov.in వెబ్‌సైట్ నుంచి, మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కొనుగోలు చేయవచ్చన్నారు.

ఈఎస్‌ఎల్ క్రికెట్ సంబరం ఆరంభం

'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్‌ఎల్) క్రికెట్ పోటీల కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ మాట్లాడారు (చిత్రంలో). వేదికపై ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విశాఖ బ్రాంచిల అకడమిక్ డైరెక్టర్ పి.మస్తాన్‌రావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ బ్రాంచ్ హెడ్ వి.రాఘవేంద్ర ఉన్నారు.
– న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

6లో

అందిపుచ్చుకోండి.. ఉచిత విద్యుత్తు వరం

ఎలమంచిలి, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం హామీ నిలబెట్టుకుంది. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు జీవోను అమలు చేసింది. లబ్ధిదారులంతా ఇక దరఖాస్తులు చేసుకోవడమే తరువాయి. ఉచిత విద్యుత్తు పొందే వీలు కల్పించింది. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలో నాలుగు వేల మందికి పైగా ఈ రాయితీ ప్రయోజనం కలగనుంది. దుకాణాలు నిర్వహించే వారంతా నెలకు 200 యూనిట్ల వరకూ విద్యుత్తు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఇంతవరకూ పూర్తిగా ఉచితం. దీనిపై ఇచ్చిన జీఓ అమలులోకి వచ్చింది. చెట్టుకింద పెట్టుకున్న బడ్డీ దగ్గర నుంచి అద్దెకు తీసుకున్న దుకాణం వరకూ దేనికైనా ఉచిత విద్యుత్తు పొందవచ్చు. ఈ రాయితీ పొందడానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఏ పత్రాలు సమర్పించాలి, ఎవరికి ఇవ్వాలో తెలియక దళారులను ఆశ్రయిస్తున్నారు.

- లబ్ధిదారులు ముందుగా ఏఈకి దరఖాస్తు చేసుకున్నట్లు అభ్యర్థన లేఖ తయారు చేసుకోవాలి.
- కార్మిక శాఖ విడుదల చేసిన లైసెన్స్, దుకాణం ఎదుట లబ్ధిదారుడు నిలుచుని తీయించుకున్న ఫొటోతో విద్యుత్తు బిల్లు జిరాక్స్ పత్రం, తహసీల్దార్ నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు జతచేయాలి. దుకాణం అద్దెకు తీసుకున్నది అయితే షాపు యజమాని ఆధార్ కార్డు, అద్దె ఒప్పంద పత్రం తీసుకోవాలి. అద్దెకు తీసుకోకుండా రోడ్డు పక్కన బడ్డీలు పెట్టుకున్నవారు సొంతంగా అఫిడవిట్ సమర్పించాలి. పూర్తి చేసిన దరఖాస్తును ఏఈకి అందజేయాలి. ఇక్కడి నుంచి పరిపాలనా అధికారి వద్దకు చేరుతుంది. ఆమోదం అనంతరం ఉచిత పథకం వర్తిస్తుంది.
- ఎవరికి వారే నేరుగా సమీప విద్యుత్తు ఏఈకి దరఖాస్తులు చేసుకుని ఉచిత విద్యుత్తు పొందవచ్చని జిల్లా నాయీ బ్రాహ్మణుల సంఘ ప్రధాన కార్యదర్శి కందికుప్ప గోవిందరావు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన వరంతో ప్రతి ఒక్కరికీ నెలకు రూ. 1,500 నుంచి రూ. 2,000 వరకూ ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుంది.

విచారణ తుస్.. చర్యలు తూచ్!

విస్సన్నపేట భూములపై అధికారుల వింతవైఖరి

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

అధికారం అండతో గత ప్రభుత్వంలో విస్సన్నపేటలో వైకాపా నేతలు సాగించిన స్థిరాస్తి దందాపై విజిలెన్స్ విచారణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచినా.. అక్రమార్కులపై చర్యలు లేవు. అప్పట్లో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఆయన అనుచరుల కనుసన్నల్లో వేసిన లేఅవుట్ వ్యవహారాలు, అక్రమాలను వెలికి తీయాల్సిన అధికారులు మిన్నుకుండి పోతున్నారు. గత ప్రభుత్వంలో నేతలు ఆదేశిస్తే చాలు.. పొక్లెయిన్లు తీసుకెళ్లి మరీ నిర్మాణాలు నేలమట్టం చేసేవారు. అలాంటిది నేటికీ ఆ భూముల వ్యవహారం ఒక కొలిక్కి రాకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ప్రస్తుతం ఈ భూముల్లో ఉన్న రిసార్టులో వైకాపా నేతలు వారాంతాల్లో పార్టీలు చేసుకుంటున్నారు. ఈ విషయం పోలీసులకు, అధికారులకు తెలిసినా కనీసం కన్నెత్తి చూడటం లేదని స్థానికులు, కూటమి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భూములకు వెళ్లే గోర్జును భారీ రోడ్డుగా మార్చారిలా..

నాటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అతని ప్రధాన అనుచరుడు బొడ్డేడ ప్రసాద్ కనుసన్నల్లో కశింకోట మండలం బయ్యవరం రెవెన్యూ పరిధిలోని విస్సన్నపేటలో భారీ లేఅవుట్ వేశారు. మొత్తం 609 ఎకరాల్లో భారీగా వేశారు. దీనికోసం పది అడుగులున్న గోర్జిని వంద అడుగుల రహదారిగా విస్తరించారు. పక్కనే ఉన్న కొండను తొలిచేశారు. కొండగెడ్డలను కప్పేశారు. అసైన్డ్ భూములను సైతం ఆక్రమించుకున్నారు. దీనిపై అప్పట్లో ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఓ ఆర్డీఓతో విచారణ చేయించారు. సుమారు పదెకరాలకు పైగా ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. ఆయనా అప్పట్లో చర్యలు తీసుకోలేదు.

- గత ప్రభుత్వంలో ఈ వ్యవహారంపై జనసేన నేత దూలం గోపీనాథ్ లోకాయుక్తను ఆశ్రయించారు. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో విస్సన్నపేట భూములను జనసేన అధినేత సందర్శించి వైకాపా నేతల దోపిడీని దుయ్యబట్టారు.
- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో అక్రమాలు వెలికి తీస్తామని అప్పట్లో గట్టిగా నేతలు చెప్పారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారని అంతా భావించారు. కానీ.. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా చర్యలకు మాత్రం పూనుకోలేదు. అప్పట్లో హడావుడి చేసిన కూటమి పెద్దలు కూడా ప్రస్తుతం మౌనం దాలుస్తున్నారు.
- కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తరవాత గత ప్రభుత్వ కాలంలోని భూ వ్యవహారాలపై విజిలెన్స్ విచారణ చేయిస్తోంది. అందులో భాగంగా విస్సన్నపేట లేఅవుట్‌పైనా విచారణ చేస్తున్నారు. మూడు, నాలుగుసార్లు భూములను సైతం అధికారులు పరిశీలించారు. స్థానిక గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించారు. ఏడాదిన్నర గడుస్తున్నా భూ ఆక్రమణదారులకు ఇప్పటికీ ఒక్క నోటీసు కూడా ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది.
- విస్సన్నపేట భూములకు సంబంధించి విజిలెన్స్ విచారణ జరుగుతోంది. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించిన పరిశీలిస్తున్నారు. తుదిని వేదిక ఆధారంగా చర్యలు చేపడతామని ఆర్డీఓ ఆయిషా తెలిపారు.

కౌశలం.. యువత కల సాకారం

రోజుకు వెయ్యిమందికి పైగా పరీక్షకు హాజరు

కలెక్టరేట్, కశింకోట, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కౌశలం పథకం నిరుద్యోగ యువత కల సాకారం దిశగా అడుగులు వేస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకం కింద దరఖాస్తులు స్వీకరించింది. ఈ పథకంలో ఇంటి నుంచి పని కల్పించేలా వర్క్ ఫ్రం హోం సర్వేను చేశారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత ఈ పథకంలో దరఖాస్తు చేసుకుంది. ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేసిన యువతకు ఈనెల 2 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభించారు. జిల్లాలో 522 సచివాలయాల పరిధిలో రోజు వెయ్యిమందికి పైగా ఆన్‌లైన్ పరీక్షకు హాజరవుతున్నారు. సర్వే పూర్తయిన నిరుద్యోగులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య సచివాలయ కార్యదర్శుల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. కంప్యూటర్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ తదితర అంశాల్లో ప్రశ్నలు ఉంటున్నాయని పరీక్ష రాసే అభ్యర్థులు చెబుతున్నారు.

సచివాలయంలో ఆన్‌లైన్ పరీక్ష రాస్తున్న యువకుడు

- అభ్యర్థి ఏ సచివాలయం నుంచి పరీక్షకు హాజరవుతున్నారో అన్న అంశాన్ని గుర్తించేందుకు వీలుగా లైవ్ లొకేషన్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల సాంకేతిక సమస్య ఎదురవుతోందని జిల్లాలో తలెత్తిందంటే పరీక్షకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కంప్యూటర్లు, యూపీఎస్, ఇన్వర్టర్ సదుపాయం లేనిచోట విద్యుత్తు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

గ్రామ, వార్డు సచివాలయాలు: 522
రోజూ పరీక్ష రాస్తున్నవారు: 1000
పరీక్షకు ఆసక్తి చూపినవారు: 78925

అయిదు వేల మందికి పరీక్షలు పూర్తి... జిల్లాలో ఉన్న 522 గ్రామ, వార్డు సచివాలయాల్లో అయిదు వేలమందికి పైగా నిరుద్యోగులు ఆన్‌లైన్ పరీక్ష పూర్తి చేశారు. ఈ పథకంలో 1,09,865 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 1,08,596 మంది విద్యార్హత ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేశారు. 78,925 మంది పరీక్షకు రాయడానికి ముందుకు వచ్చారు. ఇప్పటికే 3,035 మంది ఉద్యోగులు చేస్తున్నారు. మరో రెండు, మూడు నెలలపాటు ఈ ఆన్‌లైన్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు.

5 వేల మందికి పరీక్ష పూర్తి.. సచివాలయానికి ఇద్దరు చొప్పున రోజూ ఆన్‌లైన్ పరీక్షకు హాజరవుతున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు జరుగుతున్నాయి. ముందుగా అభ్యర్థుల సెల్‌ఫోన్లకు పరీక్ష షెడ్యూల్ పంపిస్తున్నారు. అనివార్య కారణాల వల్ల పరీక్ష రాయలేని వారు వారికి ఇచ్చిన లింక్‌లో ఆధార్ నంబరు ఆధారంగా రీ షెడ్యూల్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు 5 వేల మందికి పైగా అభ్యర్థులు పరీక్ష రాశారు. – మంజులవాణి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి

అనకాపల్లిలో బత్తుల తాతయ్యబాబు, లాలం కాశీనాయుడు, పీలా గోవిందును సత్కరిస్తున్న నాయకులు

తెదేపా బలోపేతానికి కృషి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో తెదేపాను మరింత బలోపేతం చేసేలా చొరవ చూపుతామని జిల్లా తెదేపా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తెలిపారు. అనకాపల్లిలోని తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ పీలా గోవిందు సత్కరించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావులను తాతయ్యబాబు, కాశీనాయుడు కలిశారు. తాతయ్యబాబును మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నాయకులు కరణం రవికుమార్, గొర్లె నానాజీ, రంగనాయకులు ఎలమంచిలిలో సత్కరించారు.

పోలవరం అక్విడక్ట్ నిర్మాణం కొలిక్కి!

పాయకరావుపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: పోలవరం కాలువ నిర్మాణంలో ఒకటైన అక్విడక్ట్ వంతెన పాయకరావుపేట వద్ద పూర్తయింది. ఈ భారీ నిర్మాణం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించి డిసెంబరు నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. కాకినాడ జిల్లా తుని కట్టాల్ కొండ నుంచి తాండవనది మీదుగా గోదావరి జలాలు కాలువ ద్వారా జిల్లాలోకి ప్రవేశించే మార్గంలో ఈ అక్విడక్ట్ కీలకంగా ఉపయోగపడుతుంది. కాలువ పనుల్లో భాగంగా నడుకూరు, రూరదారులకు అనుసంధానంగా జిల్లాలో పాయకరావుపేటలో తాండవ, దార్లపూడి వద్ద వరహానది ఉన్న ప్రాంతాల్లో నిర్మాణం చేపట్టారు. దీంతోపాటు దుర్గానగర్ నుంచి శిలువ కొండ నుంచి పి.ఎల్.పురం వరకు పర్వతం అంచుల తొలగింపు ప్రక్రియ భారీ యంత్రాల సహాయంతో జోరుగా సాగుతోంది. ఈ పనులు పూర్తయితే పాయకరావుపేట పట్టణ పరిధిలో దాదాపు కాలువ పనులు పూర్తయినట్లేనని అధికారులు తెలిపారు.

తాండవనది సమీపాన రేఖవానిపాలెం వద్ద అక్విడక్ట్

ఆయిల్‌పామ్ రైతులకు ఆనందం

రోలుగుంట, న్యూస్‌టుడే: గతంలో ఎన్నో ఆర్థిక ఒడుదొడుకుల మధ్య నడచిన ఆయిల్‌పామ్ సాగు కూటమి పుణ్యమా అని గాడిన పడుతోంది. మునుపెన్నడూ లేనివిధంగా టన్నుకి చెల్లించే ధరలో బాగా పెరుగుదల వస్తుండటంతో సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో సగటున 2500 హెక్టార్లకు పైగా సాగవుతోంది. ప్రధానంగా అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం, దేవరాపల్లి, మాడుగుల, కోటపాడు, ఆనందపురం, కోటవురట్ల, నర్సీపట్నం, రోలుగుంట, రావికమతం, బుచ్చెయ్యపేట, గొలుగొండ, నాతవరం తదితర మండలాల్లో విస్తారంగా సాగవుతోంది. రైతులకు మొక్కలు కొనుగోలు చేయడానికి నూరుశాతం రాయితీ అందిస్తారు. ఎరువుల కొనుగోలుకు హెక్టారుకు ఏడాదికి రూ. 5250, అరటి, కూరగాయలు ఇతర అంతర పంటల సాగుకు మరో రూ. 5,250 ఇస్తున్నారు. కనీసం అయిదు ఎకరాలున్న రైతు బోరుకి రూ. 25 వేలు, మోటారుకి రూ. 10 వేల చొప్పున పొందుతున్నారు. నవంబరు నుంచి వచ్చేఏడాది అక్టోబరు వరకూ మద్దతు ధర నిర్ణయిస్తుంటారు. సాగు, ఉత్పత్తుల ఆధారంగా ధరలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. ఇటీవల కాలంలో 18 నెలలుగా ఊహించని ఫలాలను పొందుతున్నారు. ఆయిల్‌పామ్ గెలల టన్ను మద్దతు ధర రూ. 20 వేలకు పైగా పలికే అవకాశాలున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రోలుగుంట నుంచి ఎగుమతి చేస్తున్న గెలలు

కోడిగుడ్డు ధర మరింత ప్రియం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జిల్లాలో కోడిగుడ్డు ధర మరింత పెరిగి ప్రియంగా మారింది. హోల్‌సేల్ మార్కెట్‌లో సోమవారం వంద గుడ్ల ధర రూ.700 కు చేరుకోగా చిల్లరగా ఒక్కోటి రూ. 9కి అమ్ముతున్నారు. ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు పెరగడంతోపాటు క్రిస్మస్ దగ్గర పడడంతో కేకుల తయారీ నిమిత్తం గుడ్ల వినియోగం పెరిగింది. మరో పక్క చలి బాగా పెరగడంతో ఉత్పత్తి తగ్గింది. ఈ కారణంగా రేటు గణనీయంగా పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. కోళ్ల ఫారాల వద్దకు వ్యాపారులే పరుగులు పెడుతున్నారు. ధర బాగున్నా.. కోళ్ల రోజూ గుడ్లు పెట్టక లాభాలు పూర్తిస్థాయిలో రావడం లేదని రైతులు చెబుతున్నారు.

ఎవరెవరు.. ఎక్కడెక్కడ?

ఓటర్ల వివరాలపై సర్వే

నక్కపల్లి, న్యూస్‌టుడే

భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) సర్వే జిల్లాలో కొనసాగుతోంది. మూడు నెలల కిందట మొదలైన ఈ సర్వే అధికార యంత్రాంగం బూత్‌స్థాయి అధికారులతో (బీఎల్‌ఓ) చేయిస్తుండగా, ఇప్పటివరకు 35 శాతం పూర్తయ్యింది. 22 ఏళ్ల కిందటి ఓటరు జాబితాతో ప్రస్తుత జాబితాను పోల్చి అప్పుడు, ఇప్పుడు ఉన్న ఓటర్లను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చేందుకు ఈ సర్వే చేస్తున్నారు. అప్పట్లో ఉన్న ఓటర్లు ఇప్పుడూ ఉంటే వారిని మ్యాపింగ్ చేస్తున్నారు. వారి వారసులు ఉంటే వారినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకురానున్నారు. అసంపూర్తి వివరాలు, సందేహాలున్న ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేయడం లేదు.

నక్కపల్లిలో ఆన్‌లైన్ సర్వే చేస్తున్న బీఎల్వోలు

- జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోనూ ఈ ప్రక్రియ సాగుతోంది. ప్రస్తుతం బీఎల్‌ఓలంతా తమ విధులు నిర్వహిస్తూనే సర్వేను పర్యవేక్షిస్తున్నారు. ఆరు నియోజకవర్గాల పరిధిలో సుమారు 13 లక్షల మంది ఓటర్లుంటే ఇంతవరకు 4.5 లక్షల పైచిలుకు ఓటర్లను బీఎల్వో యాప్‌లో మ్యాపింగ్ చేశారు. 1.57 లక్షల మంది వారసులుగా గుర్తించి మ్యాపింగ్ చేశారు. ఆరు నియోజకవర్గాల పరిధిలో మాడుగుల నియోజకవర్గం సర్వేలో ముందంజలో ఉండగా, నర్సీపట్నం నియోజకవర్గం అట్టడుగున ఉంది.

గడువంటూ లేదు... ఎస్.ఐ.ఆర్. సర్వే ద్వారా ఒక కుటుంబంలోని ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా చర్యలు చేపడతాం. జాబితాల్లో తేడాలున్నా గుర్తించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు తుది గడువు అంటూ ఏమీ లేదు. ఓటర్ల నమోదు ప్రక్రియ నిరంతరం చేపడుతున్నాం. తుది జాబితా జనవరిలో వస్తుంది. – సత్యనారాయణ, డీఆర్వో

నియోజకవర్గం	ఓటర్లు	మ్యాపింగ్	వారసుల గుర్తింపు
చోడవరం	2,18,899	80,551	20,438
మాడుగుల	1,89,717	77,153	35,116
అనకాపల్లి	2,14,863	65,321	27,979
ఎలమంచిలి	2,07,875	67,911	26,495
పాయకరావుపేట	2,52,091	85,759	27,708
నర్సీపట్నం	2,13,140	76,443	19,692

విశాఖ వేదికగా 'పెసా' మహోత్సవం!

పది రాష్ట్రాల నుంచి హాజరుకానున్న గిరిజనులు

ఈనాడు–విశాఖపట్నం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఈసారి విశాఖ వేదికైంది. పోర్టు స్టేడియంలో మంగళ, బుధవారం జరిగే 'పెసా మహోత్సవ్' అట్టహాసంగా ప్రారంభం కానుంది. పది రాష్ట్రాల నుంచి 1,500 మంది గిరిజన క్రీడాకారులు హాజరు కానున్నారు. ఈ రెండు రోజులపాటు గిరిజనులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులతో 200పైగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.

వేడుకల లక్ష్యం ఏంటంటే?: షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ (పెసా) చట్టం 1996లో తీసుకొచ్చారు. గిరిజన షెడ్యూల్డ్ భూములకు పంచాయతీరాజ్ నిబంధనలు విస్తరించి, ఆ భూములను సంరక్షించుకునే అధికారాన్ని ఈ చట్టం కల్పిస్తోంది. ఏటా పంచాయతీరాజ్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖలు సంయుక్తంగా డిసెంబరు 23, 24 తేదీల్లో పెసా మహోత్సవం నిర్వహిస్తారు. పెసా చట్టంపై అవగాహన పెంచడం, భూమి, సహజ వనరులపై గిరిజనుల హక్కులను కాపాడటం, వారి సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షించడమే ఈ వేడకల లక్ష్యం.

సంప్రదాయాల ప్రదర్శన: పెసా వేడుకలు గత ఏడాది డిసెంబరులో మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా, నందోర్ గ్రామంలో నిర్వహించారు. ఈ ఏడాది పెసా వేడుకలకు విశాఖ వేదికగా నిలిచింది. రెండు రోజులపాటు సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక వారసత్వం, గిరిజన వంటకాలను ప్రదర్శించనున్నారు. పెసా పోర్టల్, ఇండికేటర్స్, ట్రైనింగ్ మోడల్స్, ఈ-బుక్ వంటివి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.

లక్ష మందికి శిక్షణ: పెసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. విధాన సంస్కరణలు, సామర్థ్య నిర్మాణం, సాంస్కృతిక డాక్యుమెంటేషన్, డిజిటల్ సహాయం, గ్రామ సభలను బలోపేతం వంటివి చేపడుతోంది. గతేడాది (2024-25)లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఏడు రాష్ట్రాల్లో జిల్లా, బ్లాక్ స్థాయిలలో లక్ష మందికి శిక్షణ ఇచ్చారు.

నేడు భారత్-శ్రీలంక మహిళల రెండో టీ-20 మ్యాచ్

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: భారత్-శ్రీలంక మహిళల రెండో టీ-20 మ్యాచ్ మంగళవారం పీఎంపాలెం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఆదివారం జరిగిన తొలి టీ-20 మ్యాచ్‌లో భారత్ జట్టు విజయం సాధించడంతో రెండో టీ-20 మ్యాచ్‌ను ఎలాగైనా గెలుపొందాలని జట్టు యావత్ ఇప్పటికే సిద్ధమైంది. 5 మ్యాచ్‌ల హోం సిరీస్‌లో 1-0తో మన జట్టు ఇప్పటికే ముందంజలో ఉంది. మరో వైపు శ్రీలంక జట్టు రెండో టీ-20లోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఆ జట్టు సర్వశక్తులు ఒడ్డేందుకు 'రెడీ' అయింది. సోమవారం స్టేడియంలో శ్రీలంక జట్టు కొంతసేపు సాధనలో పాల్గొనగా భారత జట్టు నెట్ ప్రాక్టీస్‌కు వెళ్లలేదు.

అరకు కాఫీ నాణ్యత మరింత పెంచుతాం

పాడేరు, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అరకు కాఫీ నాణ్యతను మరింత పెంచేందుకు కృషి చేస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కర్ణాటకలోని చిక్‌మగళూరు కేంద్ర కాఫీ పరిశోధనా కేంద్రం శతాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అరకు కాఫీ అభివృద్ధి, సాగులో ఆధునిక పోకడలు, సాంకేతికత వివరించారు. కాఫీ గింజల ప్రాసెసింగ్ కోసం అత్యాధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. చిక్‌మగళూరు పరిశోధన కేంద్రంలో నేర్చుకున్న కొత్త పద్ధతులను అరకు ప్రాంతంలో అమలు చేయడంపై దృష్టి పెడతామని పేర్కొన్నారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ. 5,459 కోట్లు

పంచాయతీరాజ్ ఈఎన్‌సీ బాలూనాయక్

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 5459 కోట్లు కేటాయించిందని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ బి.బాలూనాయక్ పేర్కొన్నారు. ఈ నిధులతో ఇప్పటికే కొన్ని రోడ్ల పనులు జరుగుతుండగా, మరికొన్ని టెండర్ల దశలో ఉన్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడవితల్లి బాట పథకం (డోలీ హేబిటేషన్ ప్లాన్) ద్వారా చేపట్టిన రోడ్లనిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి ఆయన దేవరాపల్లిలోని రైవాడ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

★ పీఎం జన్‌మన్ (అడవితల్లి బాట) ద్వారా 239 ఆవాస ప్రాంతాలకు రూ. 555 కోట్ల వ్యయంతో 206 రోడ్లు అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇందులో 30 రోడ్లు బీటీ వేస్తామన్నారు. 160 పనులు మార్చి ఆఖరిలోగా పూర్తి చేస్తాం. మిగతావి ఆగస్టులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

సమ్మెద-రాచకిలిం-తునిసీబు రోడ్డు పనులు పరిశీలిస్తున్న బాలూనాయక్ తదితరులు

★ పల్లెపండగ-2.0 కింద ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రూ. 1,122 కోట్ల వ్యయంతో 976 కి.మీ. మేర రోడ్లు అభివృద్ధి చేస్తున్నాం.

★ నాబార్డు నిధులతో 1,203 కిలోమీటర్ల మేర 402 రహదారుల పూర్తికి రూ. 557 కోట్లు వెచ్చిస్తున్నాం. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంటు బ్యాంకు (ఏఐఐబి) ద్వారా రూ. 1,100 కోట్ల వ్యయంతో 963 కి.మీ రోడ్లు (561 పనులు) నిర్మిస్తున్నాం.

★ ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తెనింగ్ ప్రాజెక్టు కింద 4007 కి.మీ. రోడ్డు (1299) పనులు చేపట్టడానికి రూ. 2,123 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉందని, ఈ ప్రక్రియ పూర్తయిన తరవాత పనులు చేపడతామని బాలూనాయక్ స్పష్టం చేశారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఎస్‌ఈ కె.శ్రీనివాసరావు తదితరులున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో కౌలురైతు ఆత్మహత్య

మునగపాక, న్యూస్‌టుడే: చూచుకొండకు చెందిన కౌలురైతు పెంటకోట వెంకట స్వామినాయుడు (49) ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై ప్రసాదరావు కథనం ప్రకారం.. ఇతనికి భార్య రాధ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగుచేస్తూ జీవనం సాగించేవాడు. ఆ తరవాత ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన బస్సు డ్రైవరుగా విధులు నిర్వహించేవాడు. ఆరు నెలల క్రితం డ్రైవరు ఉద్యోగాన్ని విడిచిపెట్టి కౌలుకు వ్యవసాయం చేపట్టాడు. ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అనకాపల్లి ఆసుపత్రికి, అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

(c) eenadu

క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' ప్రారంభోత్సవంలో వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

టాస్ వేస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

ఏఎంసీ మైదానంలో జరుగుతున్న మ్యాచ్

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే ఉత్తమంగా ఎదుగుతారని వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ అన్నారు. 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్ర వైద్య కళాశాల మైదానంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో 1050 జట్లు తెలుగు రాష్ట్రాల్లో పాల్గొంటున్నాయంటే టోర్నీకి ఉన్న క్రేజ్ ఎటువంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. క్రీడాకారులు ఆడేందుకు సమయం, శక్తి ఉన్నప్పుడు చక్కగా వినియోగించుకోవాలని అన్నారు. అప్పుడే అద్భుతమైన క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. తాను కూడా స్వతహాగా క్రికెట్ క్రీడాకారుడినేనని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో క్రికెట్ బాగా ఆడేవాడినన్నారు. అయితే ఉద్యోగ రీత్యా ప్రస్తుతం ఆడేందుకు సమయం దొరకడం లేదన్నారు. క్రికెట్‌లో గతం కన్నా ఇప్పుడు క్రీడాకారులకు అవకాశాలు మెరుగయ్యాయని, ఇక్కడ ఆడే క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు.

■ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ప్రత్యేకతను చాటుతాయన్నారు. తాము సామాజిక బాధ్యతలో భాగంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ సంస్థల్లో విద్యార్థులకు చదువు కన్నా ముందుగా యోగాతో ప్రారంభిస్తామన్నారు. క్రీడలు ఆడేవారు జీవితాన్ని అర్థం చేసుకోగలుగుతారని, తద్వారా ఆటుపోట్లను ఎదుర్కోగలరన్నారు.

■ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ బ్రాంచ్ హెడ్ వి.రాఘవేంద్ర మాట్లాడుతూ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలని, అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలన్నారు.

■ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విశాఖ బ్రాంచిల అకడమిక్ డైరెక్టర్ పి.మస్తాన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు అనువుగా 'ఈనాడు' నిర్వహిస్తున్న ఈ పోటీలు అభినందనీయమన్నారు. క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యం, ఆనందం కలుగుతుందన్నారు. పోటీల నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

బౌలింగ్ చేస్తున్న తేజ్‌భరత్

■ 'ఈనాడు' విశాఖ యూనిట్ మేనేజరు కె.వి.రామారావు మాట్లాడుతూ ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు 15వ ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ పోటీలు లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యాయన్నారు. ఇదే టోర్నీలో విశాఖ నుంచి ఆడిన నితీష్‌కుమార్‌రెడ్డి, కె.ఎస్.భరత్‌లు దేశానికి ప్రాతినిధ్యం వహించారన్నారు. వారితో పాటు అవినాష్, సత్యనారాయణరాజు, అయ్యప్ప వంటి క్రీడాకారులు ఐపీఎల్‌లో ఆడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆడుతున్న వారంతా ఆ స్థాయికి ఎదగాలని కోరారు. ప్రస్తుత టోర్నీలో తెలుగు రాష్ట్రాల్లో 1050 జట్లకుపైగా పాల్గొంటున్నాయని, సీనియర్, జూనియర్ విభాగాల్లో పోటీలు చేపడుతున్నామన్నారు. ఈసారి మహిళలకు కూడా ప్రత్యేకంగా పోటీలు ఏర్పాటు చేశామన్నారు. **టోర్నీ విజేతకు రూ.లక్ష, రన్నరప్‌కు రూ.50వేల నగదు బహుమతులతో పాటు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌కు ద్విచక్ర వాహనాలు అందజేయనున్నామన్నారు. జిల్లా స్థాయి విజేతలకు నగదు బహుమతులు సైతం ఉంటాయన్నారు.** టోర్నీకి స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్న ధనిక్ భారత్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ, సీఎంఆర్ గ్రూప్స్, కేఎల్ యూనివర్సిటీ, నెక్, డాల్ఫిన్ డయాగ్నోస్టిక్స్, మైదానం సమకూర్చిన ఆంధ్ర వైద్య కళాశాల, అంపైర్లు, స్కోరర్లను పంపిన జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులకు, యాజమాన్యాలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

■ సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ 'ఈనాడు'తో తమ సంస్థ అనుబంధం నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోందన్నారు. ఈ పోటీల నిర్వహణతో 'ఈనాడు' క్రీడాకారుల్లో ఉత్సాహం కలిగిస్తోందన్నారు. ఇక్కడ ఆడిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నారంటే ఈ పోటీలకు క్రీడాకారుల నుంచి ఎంత ఆదరణుందో అర్థమవుతోందన్నారు.

ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

సాహిద్ (4 వికెట్లు, 36 పరుగులు నాటౌట్)

■ 7 వికెట్ల తేడాతో గెలుపొందిన అవంతి ఇంజినీరింగ్ జట్టు ...

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా (ఏయూ) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా జట్టు బ్యాటింగ్ చేసింది. 9.4 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 7.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. ఈ జట్టులో **ఎండీ సాహిద్ 36 (4×4) పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.**

■ సాంకేతిక విద్యాపరిషత్ జట్టు గెలుపు

సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్, టి.సుబ్బరామిరెడ్డి అండ్ టి.బలరామకృష్ణ డిగ్రీ కాలేజ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సాంకేతిక విద్యాపరిషత్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది. ఈ జట్టులో సుమంత్ 39, ఉదయ్ 26 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్‌కు దిగిన టి.సుబ్బరామిరెడ్డి అండ్ టి.బలరామకృష్ణ డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 64 పరుగులే చేసింది. సాంకేతిక విద్యాపరిషత్ జట్టు బౌలరు దుర్గాప్రసాద్ 3 వికెట్లు తీశాడు.

విజయం సాధించిన అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

గెలుపొందిన సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్, ఈటీవీ BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

★ **నేటి మ్యాచ్‌లు (23-12-25):** ★ **ఉదయం 8 గంటలకు:** గీతం కాలేజ్ (రుషికొండ) × ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గోపాలపట్నం). ★ **ఉదయం 10 గంటలకు:** ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (విశాఖ) × బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (దువ్వాడ) × గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ)

★ **రేపటి మ్యాచ్‌లు (24-12-25):** ★ **ఉదయం 8 గంటలకు:** విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ) × శ్రీకశ్యప్ డిగ్రీ కళాశాల (విశాఖ). ★ **ఉదయం 10 గంటలకు:** ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్(విశాఖ) × వీడీఏ డిగ్రీ కాలేజ్ (న్యూ గాజువాక). ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × ఆదిత్య డిగ్రీ కాలేజ్ (అనకాపల్లి).

అధికారులూ.. నిర్లక్ష్యం వద్దు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు జిల్లా నలుమూలల నుంచి భారీగా అర్జీదారులు తరలివచ్చారు. కలెక్టర్ విజయకృష్ణన్, డీఆర్వో సత్యనారాయణ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి త్వరితగతిన వీటిని పరిష్కరించాలన్నారు. ప్రతి శాఖ అధికారి తన పరిధిలోని అర్జీలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వీటి స్థితిగతులను తెలుసుకోవచ్చన్నారు. వివిధ సమస్యలపై 344 వినతులు రాగా, వీటిలో రెవెన్యూ 155, పంచాయతీరాజ్ 22, సర్వే 17 ఉన్నాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in
APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 09.01.2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.
ఇ-వేలం తేది & సమయం: 09.01.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఋణగ్రహీత: M/s. స్వర్ణ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కేతినేడి స్వర్ణలత, హెచ్.నెం. 1-76/1, సాగరంకాలనీ, సాగరం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027.
ప్రొప్రయిటర్: శ్రీమతి కేతినేడి స్వర్ణలత, భర్త: కె. నెలబాలుడు చౌదరి, హెచ్.నెం. 1-76/1, సాగరంకాలనీ, సాగరం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027.
హామీదారు: శ్రీ కేతినేడి నెలబాలుడు చౌదరి, తండ్రి: లేటు సూర్యనారాయణ, హెచ్.నెం. 1-76/1, సాగరంకాలనీ, సాగరం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027.
హామీదారు: శ్రీ యనమదల శ్రీనివాసరావు, తండ్రి: నరసింహరావు, డి.నెం. 2-311/2, కృష్ణంపాలెం, శంకరం గ్రామం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027.
బకాయి మొత్తం: తేది. 31.10.2025 నాటికి బకాయి రూ.40,68,780/- (అక్షరాల నలభై లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా, మాడుగుల సబ్-రిజిస్ట్రీ, మాడుగుల మండలం, సాగరం గ్రామ పంచాయితీ, సాగరం కాలనీ, జిరాయితీ పట్టా నెం. 667, జిరాయితీ సర్వేనెం. 268/2బి, 1 వార్డు, డోర్ నెం. 1-1, రోడ్డుకు ఉత్తరంవైపున మొత్తం విస్తీర్ణం 477 చ॥గ॥లు లేదా 400.68 చ॥మీ॥లు స్థలం మరియు అందులోని ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మరియు ఆర్‌సిసి స్లాబ్ ఇల్లుకు అనుకుని ఉన్న టిన్ షీట్ షెడ్. హద్దులు: తూర్పు: రస్తా, దక్షిణం: రస్తా, పడమర: పాలవలస కొండలరావు యొక్క జిరాయితీ భూమి, ఉత్తరం: వియ్యపు వెంకటరమణ గారి ఖాళీ స్థలం.
రిజర్వు ధర: రూ. 27,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-
ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు. గమనిక: షెడ్యూల్ చేయబడిన ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకునేందుకు సంబంధించిన CMM/123/2021 ఉత్తర్వుల అమలుపై స్టే ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ, 13.11.2024న SA/585/2024 కేసులో IA/3460/2024 నంబరుతో ఋణగ్రహీత ఒక పిటిషన్‌ను దాఖలు చేశారు. DRT విశాఖపట్నం స్టే ఉత్తర్వులు జారీ చేసింది మరియు ఈ కేసు పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉంది.
(1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లో లభిస్తాయి.
తేది: 20.12.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, డీఆర్వో సత్యనారాయణ

పట్టాలు మంజూరు చేయాలని ధర్నా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండలం ఆర్లి, మర్రివలస, దాలివలస గ్రామాల్లో సాగులో ఉన్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కలెక్టరేట్ వద్ద సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ మూడు తరాల నుంచి తమ సాగులో ఉన్నా ప్రభుత్వం, అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ కారణంగా ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు రుణాలు సైతం రావడం లేదన్నారు. సీపీఐ కార్యవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

★ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గమని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ఛైర్మన్ బొంతు రమణ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. యథావిధిగా పేరు కొనసాగించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

★ కశింకోట మండలం సింగవరం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని గ్రామస్థులు ధర్నా చేశారు. జి.భీమవరం పంచాయతీలో ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. జనాభా ఆధారంగా ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలన్నారు.

★ మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లో కొనసాగించేలా 1491 జీఓను సవరించాలని పలువురు సర్పంచులు సుందరపు తాతాజీ, బొడ్డేడ శ్రీనివాసరావు, చదరం గణేష్‌నాయుడు, జాజుల వెంకటరావు తదితరులు కలెక్టర్‌కు గ్రామ పంచాయతీల్లో చేసిన తీర్మానం ప్రతులను అందజేశారు.

★ ఎలమంచిలి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు.

★ వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో భూములు కోల్పోతున్న కుటుంబాల్లో వివాహం అయిన మహిళలకు ప్యాకేజీ ఇవ్వాలని ఆయా గ్రామాల మహిళలు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్యాకేజీ మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రజలకు వేగవంతంగా న్యాయం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు వేగవంతంగా న్యాయం అందించడం పోలీసుల బాధ్యతని ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 36 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో ఆయన నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చట్టపరిధిలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. అదనపు జిల్లా ఎస్పీ దేవప్రసాద్ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

ఛాంబర్ సభ్యుడిగా లింగంపల్లి

శ్రీనివాసరావు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా ఎలమంచిలికి చెందిన కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావును నియమించారు. ఈయనను ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు ఒక్కలగడ్డ భాస్కరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అభినందించారు. ఎలమంచిలిలో ఆయనను వర్తక సంఘం కార్యదర్శి మొగలపల్లి భరత్, గౌరవ అధ్యక్షులు నేతి నూకరాజు, అబుద్ దాహర్, అన్సార్, మహ్మద్ ఖనీ, దాచేపల్లి సర్రయ్యశెట్టి తదితరులు సత్కరించారు.

డ్వామా ఇన్‌ఛార్జి పీడీ బాధ్యతల స్వీకరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: డ్వామా జిల్లా ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా రవీంద్ర సోమవారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ పీడీగా పనిచేసిన పూర్ణిమాదేవి వ్యక్తిగత కారణాలతో 38 రోజులు సెలవు పెట్టడంతో ఆ బాధ్యతలను రవీంద్రకు అప్పగించారు. ఈయన ఇదే శాఖలో ఫైనాన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. కలెక్టర్ విజయకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పీజీఆర్ఎస్‌లో పాల్గొని అర్జీలను స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది రవీంద్రకు పూలకుండీలు అందించి అభినందించారు.

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
AP 39 UE 2110, Ashok Leyland Dost 14-2022 Model is for Sale in as is Where is Condition. FRC in Favour Sundaram Finance Ltd. ✆ 94409 09729.
AP 39 UU 1437, TATA Intra V50-2024 Model is for Sale in as is Where is Condition. FRC in Favour Sundaram Finance Ltd. ✆ 94409 09731.

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.
శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE
వైజాగ్, డైమండ్ పార్క్ దగ్గర నెలకు 5-6 లక్షల బిజినెస్ గల రన్నింగ్ రెస్టారెంట్ సామాన్లు అన్ని కలిపి 10 లక్షలు మాత్రమే. Ph: 9849724847, 7799338085

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL
పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187
PLOT FOR SALE
PENDURTHI
PLOT FOR SALE 311 SQ.YDS AT SRI BALAJI DEVELOPERS VUDA Layout Near PENDURTHY, GORAPALLI, KARAKAVANIPALEM @19000/- SQ.YD. Negotiable ✆9030595527

TO LET
GENERAL
3BHK for Rent, East Point Colony, Main Road facing balcony with bird Net, First Flr, No car parking, only 2Wheeler. Contact: 9000249472

JOBS
Computer Data Operator (M/F) with min 1 year exp. in Excel. Job at MVP Sector-1, Visakhapatnam. Email:giri.fomra@gmail.com ✆ 93902 07565, 99482 05000.
Service Engineers/ Sales Coordinators (Females) / ITI-Fitter & Electricians with 5 Years Exp. in Pumps/ Motors/ Panels for Vizag & Hyderabad Branch. WhatsApp Resume and Contact Later. Cell No: 9444391787.
WANTED male marketing staff, Class room Incharges and female telecallers qualification any Degree, Age limit: 25 to 45 years, salary upto : 20,000/- working location: Master minds college Vizag. Contact: 8008557071, 9248722267.
Wanted Insurance Advisors for a Reputed Insurance Company Unemployees, Retired, Housewives & Others. ✆ 9652530409.
Wanted Teacher English to Teach 6th to 10th Rockdale School Near R&B Bus Stop Marripalem, Vuda Layout, Ph: 9704920595.
మీ ఆఫీస్/ఫ్యాక్టరీ కొరకు సెక్యూర్టీ, హౌస్‌కీపింగ్ స్టాఫ్ or కాంట్రాక్ట్ లేబర్ కొరకు. 9603722786. www.arabiaconsultancyservices.com
గాజువాక, గోపాలపట్నం షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం : 18,000. Ph: 9154296343, 9154296345.
వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370
డైరెక్ట్ కంపెనీ రిక్రూట్‌మెంట్ విశాఖలో ఉన్న కార్పొరేట్ సంస్థలోనికి గాజువాక, అనకాపల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం ఈ చుట్టు ప్రక్క వాళ్లకు మాత్రమే. ✆ 9985711158, 7293119999
పరవాడ అచ్యుతాపురం దువ్వాడ ఆటోనగర్ కంపెనీల్లో పని చేయుటకు ఎనీ క్వాలిఫికేషన్ సూపర్‌వైజర్స్ స్టోర్, సెక్యూరిటీ ✆ 8341177761/ 9063222817.
NAD లో గల జెరాక్స్ మరియు డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ M/F కావలెను. సంప్ర॥ ✆ 9392636527.
షీలానగర్ ఫంక్షన్ హాల్‌లో పనిచేయుటకు Watchman (భార్యభర్తలు) మరియు రూమ్ బాయ్స్ వెంటనే కావలెను. వారికి వసతి సౌకర్యం కల్పించబడును. సంప్రదించండి: ✆ 9848191882.

SECURITY GUARDS
సెక్యూరిటీగార్డులు కావలెను. (పురుషులు మాత్రమే). వైజాగ్ టౌన్ కొత్తరోడ్ ఏరియాలో పనిచేయుటకు. జీతము: 15,000/- చేతికి. 8 గం॥ డ్యూటీ. ఇతర సదుపాయాలు కలవు. 7032805282/ 9963157250.
రామ టాకీస్, ఎండాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: రూ.15,000/-. Contact Cell: 73967 46222, 97051 56333.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలిగా శ్రీలక్ష్మి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షురాలిగా వత్సవాయి శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి, గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకటరావు, సహాధ్యక్షులుగా రొంగలి అక్కునాయుడు, ఉమాదేవి, కోశాధికారిగా జోగా రమేష్ ఎన్నికయ్యారు. వీరితో పాటు సభ్యులుగా పోలిమేర చంద్రరావు, గుత్తుల సూర్యప్రకాశ్‌రావు, ఫైరాల రమేష్‌రావు, ఉప్పాడ రాము, కట్టా శ్రీరామచంద్రమూర్తి, జాలాది శాంతకుమారి, సంతోష్, శాంతిదేవి, చైతన్య ఎంపికయ్యారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుర్ల మురళీమోహన్ అధ్యక్షతన ఈ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు.

ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

ఉద్యోగాల పేరుతో మోసం కేసులో జైలు

విజయవాడ, న్యూస్‌టుడే : ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన రెడ్డి గౌతమ్, ఇల్లంటి లోచిని దంపతులు విజయవాడ పటమటలో నివసించే వారు. రాజకీయ నాయకులతో వారు దిగిన ఫోటోలు చూపి.. వివిధ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రజలను నమ్మించేవారు. 2020, సెప్టెంబరు 12న సత్యనారాయపురానికి చెందిన ఇద్దరి నుంచి రూ.4 లక్షలు వసూలు చేసి అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారు. ఉద్యోగాల్లో చేరేందుకు వెళ్లగా.. అవి నకిలీవని తేలింది. బాధితుల ఫిర్యాదుతో సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేసి గౌతమ్ దంపతులను అరెస్టు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో రెండు కేసుల్లో.. ఏడాది జైలు, రూ.8వేల జరిమానా విధిస్తూ విజయవాడ మూడో అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.కె.రహానా తీర్పు చెప్పారు.

పీఎంశ్రీ నిధులు సద్వినియోగం చేసుకోండి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పీఎంశ్రీ పథకం నిధులను ప్రధానోపాధ్యాయులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు కోరారు. పట్టణంలోని జీవీఎంసీ పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఈ పథకానికి ఎంపికైన పాఠశాలల హెచ్ఎంలకు వర్క్‌షాప్ నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుకు పీఎంశ్రీ ఉపయోగ పడుతుందన్నారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక సమర్థంగా అమలు చేసి శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. ఏపీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో మూడు స్వర్ణ పతకాలు


పతకాలు సాధించిన క్రీడాకారులతో వెంకటరమణ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ వాడకోయ్ కరాటే పోటీల్లో ఎలమంచిలికి చెందిన ముగ్గురు క్రీడాకారులకు బంగారు పతకాలు లభించాయి. గాజువాకలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఎలమంచిలికి చెందిన లీలా లోహిత్, షేక్ ఆఫ్రాన్ కట్టా, షేక్ అయేషా బాను ఈ పతకాలు సాధించారు. వీరితో పాటు అయిదుగురికి వెండి, మరో ఐదుగురికి కాంస్య పతకాలు లభించాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారులకు 13 పతకాలు లభించాయి. వీరిని సోమవారం ఎలమంచిలిలో కరాటే స్కూల్ అధినేత నక్కా వెంకట రమణ అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు దివ్యశైలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కూండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని దివ్య శైలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎన్.సన్యాసినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఈమెను సత్కరించారు.

చికెన్ ధరలు
(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	118
లైవ్	148	138
డ్రెస్డ్	215	246
స్కిన్‌లెస్	244	256

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **అవతార్3,** రామచంద్ర, షిర్డిసాయి: **అఖండ-2,** వెంకటేశ్వర: **గుర్రంపాపిరెడ్డి,** పర్తిసాయి: **అవతార్3** (తెలుగు3డి), సత్యనారాయణ స్క్రీన్1: **అవతార్3,** స్క్రీన్2: **మోగ్లీ, అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **అఖండ-2**

ఏడాదికి 125 రోజుల పనిదినాలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 125 రోజులు పనిదినాలు కల్పిస్తుందని ఎంపీడీఓ మీనాకుమారి తెలిపారు. ఎస్..రాయవరం మండల పరిషత్తు సమావేశ మందిరంలో సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 22.48 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు అబద్ధం, ఏపీఓలు ఎరకయ్య, సత్యవతి పాల్గొన్నారు.

సత్తా చాటిన విద్యార్థులు.. వరించిన బహుమతులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: క్విజ్ పోటీలో విద్యార్థులు సత్తా చాటారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో వాసవీ బాలవిహార్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సరైన సమాధానాలు రాసి ప్రతిభ చూపారు. ఏడు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన హెచ్ విశాల్, కె.కృష్ణసాయి, వి.యశ్వంత్‌లకు పాఠశాల హెచ్‌ఎం శేషమ్మ, కరస్పాండెంట్ పి.మురళీకృష్ణ బహుమతులు అందజేశారు.

క్విజ్ పోటీలో సమాధానాలు రాస్తున్న వాసవీ బాలవిహార్ పాఠశాల విద్యార్థులు

విజేతలతో హెచ్‌ఎం శేషమ్మ

నిర్వహణకు దూరంగా కొండగెడ్డ కాలువ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నామవరం- గుంటపల్లి కొండగెడ్డ సాగు నీటి కాలువ చెత్త, వ్యర్థాలతో నిండి కనిపిస్తోంది. వీటి కారణంగా ఏటా నీటి సరఫరాకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని ఆయకట్టుదారులు చెబుతున్నారు. సమీప పర్వత ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు ఈ కాలువ ద్వారా నామవరం, గుంటపల్లి, మంగవరం గ్రామాలకు చెందిన పంట భూములకు చేరుతోంది. స్థానికులు చెత్త, పాడివ్యర్థాలు వేయడంతో వరదనీరు పోయేమార్గం లేక పోవడంతో పల్లపు ప్రాంతాలు ముంపుబారిన పడుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు కాలువలో పూడికతీత పనులు చేపట్టి కొత్తరూపు తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

క్రీడల్లో రాణించి.. పతకాలు సాధించి!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించి సత్తా చాటారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్, హాకీ పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు లలిత్‌కుమార్, కౌశిక్ ప్రతిభ చూపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న విద్యార్థులను పాఠశాలలో మరింత ప్రోత్సహిస్తున్నారు.

సాధన చేస్తున్న విద్యార్థులు

ఫుట్‌బాల్‌లో మెరిసి..: ఫుట్‌బాల్ అంటే చాలా ఇష్టం. ఇక్కడ ఆడుకోవడానికి అవకాశం ఉండేది కాదు. ఈ క్రీడలో తర్ఫీదు పొందాను. జిల్లా స్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాను. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాం. వీటిలో రాణించడం ఆనందంగా ఉంది. భవిష్యత్‌లో మంచి క్రీడాకారుడిగా పేరు పొందాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నా. - లలిత్‌కుమార్



హాకీలో సత్తా..: హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాం. పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ చాటడం ఎంతో ఆనందంగా ఉంది. హాకీ క్రీడలో చేసిన సాధనతో గుర్తింపు వచ్చింది. రాబోయే రోజుల్లో మరింత రాణిస్తా! - కౌశిక్

క్విజ్‌లో ప్రతిభ..

అనకాపల్లి పట్టణం. న్యూస్‌టుడే: క్విజ్ పోటీలో విద్యార్థులు చూపిన ప్రతిభ బహుమతులు సాధించేలా చేసింది. పట్టణంలోని విద్యాధరి పాఠశాలలో ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పోటీలో విద్యార్థులు ప్రతిభ చూపారు. కొయిలాడ కూర్మేష్, పోలమరశెట్టి రామున్, ఎల్లేటి హర్షద్‌సాయిలకు పాఠశాల కరస్పాండెంట్ శివరామకృష్ణ చేతుల మీదగా బహుమతులు అందజేశారు.

విద్యాధరి పాఠశాల విద్యార్థులు..

బహుమతులు పొందిన వారితో కరస్పాండెంట్ శివరామకృష్ణ

పాయకరావుపేటలో..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'పేట'లోని శ్రీప్రకాష్ విద్యానికేతన్ (సీబీఎస్‌ఈ) విద్యార్థులకు సోమవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించారు. దీనిలో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ఎన్.భరద్వాజ్ (తొమ్మిదో తరగతి), ఎన్.గుణవర్ధన్ (ఎనిమిదో తరగతి), సీహెచ్ హాన్విక (ఏడో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ ఎం.అపర్ణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.ఎల్. నీలాదేవి బహుమతులు అందించారు.

పాయకరావుపేటలో..

బహుమతులతో బాలలు

శంకరం వంతెనపై వ్యర్థాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: శంకరం వంతెన అధ్వానంగా మారింది. కాలిబాట రహదారిపై వ్యర్థాలు వేయడంతో నడిచి వెళ్లడానికి వీలులేకుండా పోయింది. పిచ్చిమొక్కలు వంతెనను కమ్మేస్తున్నాయి. రహదారిపై గోతులతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్షణ గోడలు విరిగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ వంతెన పైనుంచి కలెక్టర్, జేసీ, ఎస్పీలతో అధికారులు ప్రయాణిస్తారు. తక్షణమే అధికారులు స్పందించి వంతెన రహదారిపై వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టి గోతులు పూడ్చివేతకు చొరవ తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

అనువుగాని చోట గిడ్డంగులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: పీఏసీఎస్ గిడ్డంగులు నిరుపయోగంగా మారాయి. రైతులకు అందుబాటులో వీటిని నిర్మించని కారణంగా ఈ పరిస్థితి ఎదురవుతోంది. గత ప్రభుత్వం దిమిలి, రాంబిల్లి పీఏసీఎస్‌లకు గిడ్డంగులను రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించింది. సుమారు 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న వీటిని వినియోగించే అవకాశం లేక అద్దెకు ఇచ్చేందుకు చూస్తున్నారు. దిమిలి రైతులు ఇక్కడి గిడ్డంగిలో పంట ఉత్పత్తులు నిల్వ చేయాలంటే చుట్టూ తిరిగి 30 కిలోమీటర్లు ప్రయాణించాలి. రాంబిల్లి పీఏసీఎస్ గిడ్డంగిని మహలక్ష్మి మెట్ట ప్రాంతంలో నిర్మించారు. ఇది రైతులకు దగ్గరగా ఉన్నా దీన్ని వినియోగించడం లేదు. నాబార్డు రుణంతో నిర్మించిన వీటికి వడ్డీతో పీఏసీఎస్‌లు తీర్చాలి. పెదకలవలాపల్లిలో నిర్మించిన గిడ్డంగిని అద్దెకు ఇచ్చే ఆలోచనలో ఉన్నామని పీఏసీఎస్ ఛైర్మన్ పొట్నూరి శివశంకర్, సీఈఓ ఎం.లోవరాజు చెప్పారు.

మూలకు చేరిన ఫౌంటైన్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు ఆహ్లాదం కరవవుతోంది. పార్కుల్లో సేదతీరేందుకు వచ్చిన వారు నిరాశగా వెనుతిరుగుతున్నారు. గతంలో శాంతిపార్కులో వాటర్ ఫౌంటైన్ సందర్శకులను ఆకట్టుకునేది. కొంతకాలంగా ఇది మరమ్మతులు గురైనా పట్టించుకోవడంలేదు. దీన్ని బాగుచేసి వెలుగులు నింపితే పార్కుకు వచ్చేవారికి మరింత ఆహ్లాదం లభిస్తుంది. అభివృద్ధి పనుల్లో భాగంగా దీనికి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

హక్కులపై అవగాహన అవసరం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించాలని సంఘం అధ్యక్షులు పసుపులేటి భువనేశ్వరరావు కోరారు. కొండకర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వస్తు సేవలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **అనకాపల్లి పట్టణం:** ఈనెల 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో భాగంగా ప్రాంతీయ నిజాన్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వినియోగదారుల హక్కుల కౌన్సిల్ జాతీయ కార్యదర్శి దొడ్డి చంద్రశేఖర్ తెలిపారు. అందరూ పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కొండకర్ల, పెదపాడు, చోడపల్లి, దిబ్బపాలెం, దుప్పితూరు, కొత్త మోసయ్యపేట, తిమ్మరాజుపేట గ్రామాలకు మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఈఈ రాజేశ్, ఏఈలు శ్రీనివాసరావు, భానుప్రకాశ్ తెలిపారు. విద్యుత్తు స్తంభాల మార్పు కోసం సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఎలమంచిలి కోర్టు ప్యానల్ న్యాయవాది నూకరాజు సూచించారు. చినగుమ్ములూరు, ధర్మవరం జడ్పీ పాఠశాలల్లో సోమవారం అవగాహన కల్పించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు జాన్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

2కె రన్ విజయవంతం చేయండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అఖిల భారత సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని ఈనెల 27న అచ్యుతాపురంలో చేపడుతున్న 2కె రన్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము, సోమునాయుడు కోరారు. మండలకేంద్రంలో విద్యుత్తు ఉపకేంద్రం నుంచి జంగులూరు కూడలి వరకు పరుగు నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు.

రాయితీపై నువ్వులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రైతులకు నువ్వు విత్తనాలను రాయితీపై అందిస్తున్నట్లు ఏఓ ఉమాప్రసాద్ వెల్లడించారు. చీడిక, గునుపూడిలో ఆయన పర్యటించారు. గిరిజన రైతులకు దీనిని 50శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు.

ఎక్కువ మంది పాఠకులు వచ్చేలా కృషి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక గ్రామీణ గ్రంథాలయాన్ని గ్రేడ్ 1 అధికారి దమయంతి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయానికి పాఠకులు ఎక్కువగా వచ్చేలా కృషి చేయాలని కోరారు. గ్రంథ పాలకుడు కలగా జనార్దన్ పాల్గొన్నారు.

'నేతల తీరు నచ్చక వైకాపాకు రాజీనామా'

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల వైకాపాలో నాయకుల తీరు నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ కిల్లాడ వెంకటసాయి చెప్పారు. స్థానికంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. 'ఎంపీపీగా, జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశా. సీనియర్ నాయకుడిగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఈ పరిస్థితుల్లో వైకాపాలో కొనసాగడం ఇష్టం లేక రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నా. పాములవాక ఎంపీటీసీ సభ్యురాలిగా ఉన్న తన భార్య వెంకటలక్ష్మి పార్టీకి రాజీనామా చేయనున్నా'రని పేర్కొన్నారు. రాజీనామా లేఖలను వైకాపా జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్‌కు పంపనున్నట్లు చెప్పారు.

25న గోవాడ రైతుల ఆందోళన బాట

చోడవరం, న్యూస్‌టుడే: గోవాడ పరిశ్రమ వద్ద ఈనెల 25 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేపడతారు. రైతు సంఘం, ప్రజా సంఘాలు, అఖిలపక్షం నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు కొనసాగించాలని నిర్ణయించారు. ఈ పరిశ్రమ వద్ద సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘాలు, పార్టీలు, చెరకు రైతుల సమావేశం జరిగింది. ఇందులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సేనాపతి సత్యారావు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చొద్దు

కొత్తూరు (అనకాపల్లి), మునగపాక, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చే కుట్రలను నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి మేలు చేసిన ఈ పథకాన్ని మార్చడం సరికాదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంటా శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ భద్రం, వీవీ శ్రీనివాసరావు, అల్లు రాజు బి.ఉమామహేశ్వరావు, శంకరరావు పాల్గొన్నారు. మునగపాక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకుడు వీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఉషారాణికి వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను వ్యతిరేకించాలని ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

వామపక్ష ప్రతినిధుల ధర్నా

పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

కశింకోట: కశింకోట ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సాంకేతిక కార్యశాలలో ప్రతిభ కనబరిచారు. ఇటీవల అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులు నిర్వహించిన కార్యశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు తయారు చేసిన 'మహిళా రక్షణ బూట్లు' ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ బి.ఉమాశంకర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు తయారుచేసిన విద్యార్థులు కుమార్, భరత్, జ్యోతి చంద్ర, విజయ్‌కుమార్, గైడ్ అధ్యాపకులు సౌజన్యరాణిని అభినందించారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ ఉమాశంకర్, అధ్యాపకులు

ఆకట్టుకున్న గణిత ప్రదర్శనలు

కోడవటిపూడిలో..

న్యూస్‌టుడే: ఎలమంచిలి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యావిజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. వీటిలో విజేతలను హెచ్‌ఎం సుశీల అభినందించారు. సోమలింగపాలెం పాఠశాలలో హెచ్‌ఎం బోడెపు సాయిబాబా ఆధ్వర్యంలో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జంపపాలెంలో హెచ్‌ఎం విజయకుమారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హరిపాలెం, అచ్యుతాపురం ఉన్నత పాఠశాలల్లో గణిత నమూనాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఎంఈఓ దేవర ఝయల్, హెచ్‌ఎం శేషు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపాలెం జడ్పీ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అనకాపల్లి గ్రామీణం, కొత్తూరు, న్యూస్‌టుడే: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా వివిధ పాఠశాలల్లో గణిత దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు రామానుజన్ జీవిత చరిత్రను వివరించారు. మామిడిపాలెం జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ ఆధ్వర్యంలో, తారకరామకాలనీ జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం ఆర్ల సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కొత్తూరు నరసింగరావుపేట లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 100కిపైగా గణిత ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు.

ఎలమంచిలి/ గ్రామీణం, అచ్యుతాపురం,

పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రామానుజన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రతిభ పరీక్ష పోటీల్లో శ్రీప్రకాశ్ విద్యార్థులు విజయం సాధించినట్లు సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి తెలిపారు. ప్రథమ బహుమతి ఎల్.సత్యరోహన్, ద్వితీయ- ఎల్.సాయిధరణేష్, ఎ.వేదాన్ష్, ఎం.వెంకట ఉద్గీత్ సాయిచరణ్ సాధించారు. వీరిని విద్యాసంస్థల అధినేత సీహెచ్.వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాశ్ అభినందించారు. కోడవటిపూడి జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు హెచ్‌ఎం ప్రతాప్‌కుమార్, కమిటీ ఛైర్మన్ శ్రీను బహుమతులు అందజేశారు. నక్కపల్లి, చినదొడ్డిగల్లు, పెదదొడ్డిగల్లు, వేంపాడు, గొడిచెర్ల, ఉద్దండపురం తదితర పాఠశాలల్లో గణిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఎంఈఓలు కె.నరేశ్, ఆర్.నాగన్న దొర, సర్పంచి యేడిద నూకరత్నం తదితరులు పాల్గొన్నారు. పెదగుమ్ములూరు పాఠశాలలో విద్యార్థులు 1729 సంఖ్యారూపంలో కూర్చొని రామానుజన్‌కు నివాళులర్పించారు.

ఎలమంచిలిలో..

రసాభాసగా గ్రామసభ

కశింకోట, న్యూస్‌టుడే: గురువుభీమవరం శివారు సింగవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. సింగవరం గ్రామాన్ని గ్రామాన్ని పంచాయతీ నుంచి విభజించవద్దని గ్రామస్థులు ఆందోళనకు దిగారు. దీంతో కార్యదర్శి గంటి అభిషేక్ గ్రామసభను వాయిదా వేశారు. గ్రామసభలో 257 మంది సింగవరం ప్రత్యేక పంచాయతీ చేయాలని కోరారు. 748 మంది పంచాయతీని విభజించవద్దని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఇదిలా ఉండగా విస్సన్నపేట శివారు రామన్నపాలెం ప్రత్యేక పంచాయతీగా తీర్మానిస్తూ గ్రామసభ నిర్వహించారు.

గురువు భీమవరంలో గ్రామసభకు హాజరైన మహిళలు, గ్రామస్థులు

పిల్లలకు పోలియో చుక్కలు

కశింకోట, న్యూస్‌టుడే: ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందం డా.కె. విజయశాంతి, డా. చాందిని కశింకోటలో ఇంటింటి తనిఖీని పరిశీలించారు. పిసినికాడ, కొత్తూరు, ఇటుక బట్టీల వలస కార్మికుల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా ఇమ్యూనిటీ అధికారి చంద్రశేఖర్‌దేవ్, నోడల్ అధికారి నర్సింగరావు పోలియో చుక్కలు వేస్తున్న తీరును చూశారు. సూచించారు. వైద్యాధికారులు ఎస్.తిరుపతిరావు, వై.యశోద ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, సీహెచ్‌ఓ నవ్య తదితరులు పాల్గొన్నారు.

కశింకోట ఇటుక బట్టీ వద్ద వలస కార్మికులతో సిబ్బంది

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పలు గ్రామాల్లో సోమవారం ఇంటింటా పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. రేబాక, శంకరం, కోడూరు, చింతనిప్పుల అగ్రహారం తదితర గ్రామాల్లో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ, ఆర్థికసాయాన్ని అందిస్తోందని తెదేపా మండల అమలకంటి అబద్ధం అన్నారు. ధర్మవరం-అగ్రహారంలో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న బాలుడి కుటుంబానికి రూ. 55,616 సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం అందించారు. దరఖాస్తు చేసుకున్న వారికి హోంమంత్రి వంగలపూడి అనిత సిఫార్సుతో పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు సుంకర శ్రీను, గ్రామశాఖ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం-అగ్రహారంలో చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

వరాహమూర్తి గోవిందా!

కశింకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యానమందిరంలో సోమవారం స్వామివారిని వరాహ అవతారంలో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని వరాహమూర్తివి.. గోవిందా! అంటూ గోవింద నామాలను పఠించారు.



తిరువీధుల్లో ఉత్సవమూర్తుల ఊరేగింపు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న సతీసమేతంగా పెద్దపల్లకీలో సోమవారం తిరువీధిలో ఊరేగారు. ధనుర్మాస వేడుకల్లో భాగంగా మూలవిరాట్‌కు అభిషేకం చేశారు. పూజల అనంతరం ఉత్సవమూర్తులను తిరువీధుల్లో ఊరేగించారు.

పెద్దపల్లకీలో ఉత్సవమూర్తుల ఊరేగింపు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ తుప్పలు, వ్యర్థాల వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. - **లక్ష్మి, అనకాపల్లి,** ✓: సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తుప్పలు, వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపడతాం. - **డేవిడ్, డిప్యూటీ ఎంపీడీవో**

తాండవ వంతెనపై ప్రైవేటు బస్సులు నిలుపుతున్నారు. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - **రాంబాబు, పాయకరావుపేట,** ✓: ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నిలిపే వారిపై కేసులు నమోదు చేస్తాం. - **సీఐ అప్పన్న**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే అనకాపల్లి చవితినవీధిలో కుక్కల సమస్య ఎక్కువగా ఉంది. - **వరలక్ష్మి,** ✓: కుక్కల సంచారాన్ని అదుపు చేసేలా చర్యలు తీసుకుంటాం. - **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

ఎలమంచిలి, ఎలమంచిలి పెంజెరువులోకి మురుగు నీరు రాకుండా చూడాలి. - **కె.సాంబ, ఎలమంచిలి,** ✓: పంటకాలువలోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటాం. - **సాయి ప్రశాంతి, డీఈ**

ఎలమంచిలి, న్యూస్‌టుడే ఎలమంచిలి పాత పెంకుల మిల్లు వద్ద మందుబాబులు ఈ దారిలో వెళ్లే వారిని ఇబ్బంది పెడుతున్నారు. - **యమున, ఎలమంచిలి,** ✓: ఈ రోడ్డులో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తాం. - **సావిత్రి, పట్టణ ఎస్సై**

అచ్యుతాపురం, దొప్పెర్ల సమీపాన అనధికారంగా ప్లాస్టిక్ డబ్బాలను నిల్వ చేస్తున్నారు. వీటి వల్ల దుర్గంధం వస్తోంది. - **ఈశ్వరరావు, దొప్పెర్ల,** ✓: ఈ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం. - **చిన్నారావు, ఎంపీడీఓ**

నూతన పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో నాలుగు నూతన పంచాయతీల ఏర్పాటు కోరుతూ ప్రతిపాదనలు పంపించినట్లు ఉప ఎంపీడీఓ చలపతిరావు వెల్లడించారు. దొండవాక, ఒడ్డిమెట్ట, బోయపాడుతో పాటు గొడిచెర్ల కొత్తూరు డొంకాడ కొత్తూరులను కలిపి మరో పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామాల నుంచి నాయకులు తీర్మానాలతో సోమవారం ఉప ఎంపీడీఓను కలిశారు. ఈ సందర్భంగా ఉప ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రగడ మాణిక్యం, ప్రగడ బుజ్జి, నాయుడు, వాసుపల్లి రాము, అమ్మోరయ్య పాల్గొన్నారు.

ఉప ఎంపీడీఓ చలపతిరావుకు ప్రతిపాదనలు అందిస్తున్న నాయకులు

రేపు ఫిజియోథెరపీ వైద్య శిబిరం

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో ఈనెల 24న ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సీనియర్ వైద్యురాలు ప్రియాంక తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జనసేన ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రామకృష్ణ, ప్రియాంక, నాయకులు

జోరందుకున్న రోడ్డు పనులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: రహదారులకు మహర్దశ పట్టింది. గత వైకాపా పాలనలో గుంతలు కూడా పూడ్చని రోడ్లకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చొరవతో నాబార్డు కింద రూ. 9.9 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో రోడ్డు పనులు సాగుతున్నాయి. రాజాగయ్యపాలెం నుంచి అయిదు కిలోమీటర్ల దూరం తారురోడ్డుకు రూ. 6.9 కోట్లు, రాజకోడూరుకు రూ. 2 కోట్లు, అప్పారాయుడుపాలెంకు రూ. కోటి మంజూరయ్యాయి. ఈ నిధులతో జోరుగా పనులు సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే దశాబ్దాలుగా గోతులతో పడుతున్న అవస్థలు తీరుతాయని ఆ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.32/2025, O.S.6/2023
Between
కొరాడు సత్యనారాయణ ...పిటీషనర్/DHR
AND
కర్రి కొండలరావు వగైరాలు ...రెస్పాండెంట్లు/JDR's

వేలం ప్రకటన

[illegible]

వేలం షెడ్యూలు ఆస్తి వివరం

[illegible]

DHR విలువ: రూ.2,00,000-00
జేబీ విలువ: రూ.15,91,000/-
జెట్టి వి.యస్.అప్పారావు (ఖంపీ), ... 9490236758
తేది 23.12.2025.

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

వైభవంగా అప్పన్న అంబలం పూజ

పూజలో పాల్గొన్న భక్తులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడ దనిమిశెట్టివారి వీధిలో సోమవారం రాత్రి దనిమిశెట్టి కల్యాణం, మాధవి ఆధ్వర్యంలో సింహాద్రి అప్పన్న అంబలం పూజ వైభవంగా జరిగింది. ఈ పూజలో చందన మాలధారులు కె.కోటపాడు, చోడవరం, సబ్బవరం, పెందుర్తి తదితర మండలాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: సీతారాముల ఉత్సవ విగ్రహాలతో చౌడువాడలో వేకువజామున మేలుకొలుపు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి భక్తిపాటలు పాడారు. భక్తులు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.

నిరంతర విద్యుత్తుకు కొత్త లైన్

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో 24 గంటల విద్యుత్తు సరఫరా జరిగేలా కొత్త లైను ఏర్పాటు చేసినట్లు ఈఈ అప్పారావు చెప్పారు. రాచపల్లి, జి.కోడూరు, జి.నగరం, సుబ్రహ్మణ్యపాలెం, చౌడవాడ గ్రామాలకు నిరంతర విద్యుత్తుతోపాటు వ్యవసాయానికి ప్రత్యేక లైను ఏర్పాటు చేశామన్నారు. ఏఈ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

జి.కోడూరులో కొత్త లైన్ ప్రారంభించిన అధికారులు

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి 1: అవతార్, గురుపావురెడ్డి ఆడి 2: అఖండ-2, ఆడి 3: అవతార్ మిస్టీరియస్, ఆడి 4: అవతార్ మిస్టీరియస్, రాజు: అఖండ-2, బంగార్రాజు: జన్, మిస్టీరియస్ చోడవరం: శ్రీసాయిశక్తి: ఆంధ్రా కింగ్ తాలూకా, సాయిలక్ష్మి: పాంచ్ మినార్, పూర్ణ: అఖండ2

మేధో మథనం.. ప్రతిభకు పురస్కారం

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో ఇంటర్ విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు మేధో మథనంతో క్విజ్ పోటీల్లో ప్రశ్నలకు సమాధానాలు చెప్పి ప్రశంసలు అందుకున్నారు. స్థానిక ఏబీఎం జూనియర్ కళాశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సీహెచ్ శివ పార్వతీయామిని, సరస్వతి ఉమాదేవి, శెట్టి హేమ లక్ష్మికి ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ గిరిబాబు, అధ్యాపకులు సత్యనారాయణ, రామకృష్ణ, కాశీ విశ్వనాథ్, సతీష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ వర్రే శ్రీనివాస్

రాయితీలతో ఊతం.. పాడికి ప్రయోజనం

అధిక పాల దిగుబడితో రైతులకు ఊరట

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పాడి రైతులకు మంచి రోజులు వచ్చాయి. వీరికి అన్ని విధాలా కూటమి ప్రభుత్వం దన్నుగా నిలుస్తోంది. ఇప్పటికే రాయితీలపై పశుగ్రాస విత్తనాలు, దాణా అందజేసింది. ఇప్పుడు ట్రిపుల్ ఎస్ వీర్యనాళికల ఇంజెక్షన్లు పంపిణీకి చర్యలు తీసుకుంటోంది. ఇవి 90 శాతం పెయ్య దూడల ఉత్పత్తికి దోహదపడతాయి. అధిక పాల దిగుబడికి ఉపకరిస్తాయి. ఆర్థికభారం నుంచి పాడి పోషకులకు ఉపశమనానికి వీలుగా వీటిపై అందరికీ అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

★ జిల్లాలో 3.36 లక్షల కుటుంబాలు పాడిపై ఆధారపడి జీవిస్తున్నాయి. గేదెలు, ఆవులు నాలుగు లక్షలకు పైగా ఉన్నాయి. పశుపోషణలో అధికంగా ఆహారానికి ఖర్చు చేయాల్సి ఉంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం రైతులకు ఖర్చుల భారం నుంచి వీరికి ఊరట కలిగిస్తోంది. ప్రస్తుతం కల్పితమైన పెయ్య దూడల ఉత్పత్తికి ఈ సబ్సిడీతోనూ సహకరిస్తోంది. గతంలో రూ.500 ధర ఉండే ట్రిపుల్ ఎస్ వీర్య నాళికలు కేవలం రూ.150కే అందజేస్తోంది.

జిల్లాలో ఇవి రూ.20 వేలు లక్ష్యం కాగా ఇప్పటికే 7,987 ఇంజెక్షన్లు అందజేశారు.

★ పశువులకు బలం కోసం అందించే దాణా 50 కేజీల బస్తాను 50 శాతం రాయితీతో అందిస్తున్నారు. జిల్లాకు చేరిన 377.5 టన్నుల దాణాను పంపిణీ చేస్తున్నారు. పశుగ్రాస విత్తనాలు సైతం 75 శాతం సబ్సిడీపై సరఫరా చేస్తున్నారు. ఇప్పటి వరకు 26,892 కేజీలు వరకు ఇవి సరఫరా అయ్యాయి. మినీ గోకులాల నిర్మాణానికి ఏకంగా 90 శాతం రాయితీని ప్రకటించారు. మొత్తం 1381 గోకులాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 717 పూర్తయ్యాయి. మును పెన్నడూ లేని విధంగా ఈ సారి ప్రభుత్వం ఈ రైతులకు ఎన్నో విధాల సహకారాన్ని అందించడం విశేషమని, రాయితీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం పశు సంవర్ధక శాఖ ఏడీ రాంబాబు కోరారు.

సీఎస్‌సీ కేంద్రం ప్రారంభోత్సవంలో పద్మావతి తదితరులు

ఇంటికో వ్యాపారవేత్త లక్ష్యం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఇంటికో వ్యాపారవేత్త తయారు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కౌన్సిలర్ పద్మావతి అన్నారు. జోగునాథునిపాలెంలో ఏర్పాటైన డిజిటల్ లక్ష్మి సీఎస్‌సీ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. తొలి విడతలో ఒక్కో సమూహ్య నుంచి ఒకరిని ఎంపిక చేసి మెప్మా ద్వారా రూ.3 లక్షల చొప్పున బ్యాంకు రుణం ఇప్పిస్తున్నారని చెప్పారు. ఫోన్ రీఛార్జి, బస్, రైలు, విమాన టికెట్లు ఈ కేంద్రం నుంచి తీసుకోవచ్చన్నారు. బీమా, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు కన్నయ్యనాయుడు, కౌన్సిలర్ వరహాలమ్మ పాల్గొన్నారు.

విజ్ఞాన అంశాలలో విద్యార్థినుల ముందంజ

చోడవరం, న్యూస్‌టుడే: చదువుతోపాటు విషయ పరిజ్ఞానంలోనూ బాలికలు ముందంజలో ఉంటున్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో సోమవారం ఫకీరుసాహెబ్‌పేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రతిభపాటవ పోటీలు జరిగాయి. జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా తొమ్మిదో తరగతికి చెందిన కె.సిరిచందన, ఎం.యువ తేజేశ్వరి, కె.దేవిక పోటీల్లో చక్కటి ప్రతిభను కనపరిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరావు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు బి.బి. సరోజ, ఈ.వి.రమణమూర్తి సహకరించారు.

బహుమతులను అందజేస్తున్న హెచ్‌ఎం మల్లికార్జునరావు

క్విజ్‌లో పేట విద్యార్థులు

ఏపీపీగా సూర్యనారాయణ నియామకం

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరంలోని తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి కోర్టు(ఎఫ్‌టీసీ) అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పట్టణానికి చెందిన చీపురుపల్లి సూర్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. మూడేళ్ల పాటు సూర్యనారాయణ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరిస్తారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియామకపు ఉత్తర్వుల కాపీని న్యాయవాది సూర్యనారాయణకు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అందజేశారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడితో కలిసి శాలువా కప్పి సన్మానించారు. పెదబాబు, పసుమర్తి సాంబ, శిరిసోళ్ల సత్యారావు, రొంగలి రమణ, మత్స్యరాజు, సేనాపతి శ్రీను, ఏడువాక లక్ష్మణకుమార్, న్యాయవాదులు టి.వి.రమణ, బద్రీమహంతి వెంకటరావు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు తదితరులు

సీఎం సహాయనిధి అందజేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బుచ్చెయ్యపేట మండలంలో కె.పి.అగ్రహారం ఉపసర్పంచి ముసలినాయుడు భార్య చిలుకమ్మకు రూ.3.59 లక్షల ఆర్థికసాయం మంజూరు చేశారు. చోడవరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు దేవర అప్పారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు క్రీడాపోటీలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారత యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కుటుంబమే ఆరోగ్య భారత్ నినాదంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాలలో బాలురకు వాలీబాల్ పోటీలు, 100 మీటర్ల పోటీలు, బాలికలకు కబడ్డీ, 100 మీటర్ల పరుగు పోటీలను నిర్వహించారు. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి కళాశాల ప్రిన్సిపల్ సీవీఎస్ఎస్ శాస్త్రి చేతులమీదుగా జ్ఞాపికలు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు.

గెలుపొందిన విద్యార్థులతో అధ్యాపకులు

బాక్సింగ్‌లో మౌనికకు స్వర్ణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహిళా బాక్సింగ్ పోటీల్లో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని బొంతు మౌనిక 75 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు సోమవారం అభినందించారు. పట్టణానికి చెందిన ఏడిద లక్ష్మీతేజస్విని, రాజరాజేశ్వరి, జి.సాయి, వై.హాసిని కాంస్య పతకాలు సాధించారని శాప్ కోచ్ అబ్బు చెప్పారు.

పోస్టుమాస్టర్ మోసానికి ఖాతాదారుల విలవిల

నాతవరం, న్యూస్‌టుడే: మన్యపురట్ల పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహించి సస్పెండ్ అయిన రావాడ సోమరాజు మోసాల వలలో చిక్కుకున్న వారంతా విలవిల్లాడుతున్నారు. ఆయన మూడేళ్లగా మన్యపురట్లలో పని చేస్తున్నారు. ఈ పోస్టాఫీసు పరిధిలోని నాలుగు గ్రామాలకు చెందిన ఖాతాదారులతో పరిచయాలు పెంచుకుని వారికి సహకారం అందిస్తున్నట్లు నమ్మించి చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడ్డారు. సంబంధిత శాఖ ముఖ్య పర్యవేక్షకుల విచారణలో అక్రమాలు వాస్తవమేనని తేలడంతో ఈ ఏడాది అక్టోబరులో ఆయన్ను సస్పెండ్ చేశారు. అప్పటికే పలు ఖాతాల నుంచి ఫోర్జరీ సంతకాలతో రూ.7 లక్షలకు పైగా నగదు ఉపసంహరించారని, మరికొందరి వద్ద అప్పులు తీసుకున్నట్లు వెల్లడైంది. పోస్టల్ అధికారులు ఇప్పటికే రెండుసార్లు అవకాశమిచ్చి ఖాతాదారుల నుంచి వత్తిడి లేకుండా చూసుకోమని సూచించినా సోమరాజు కొంత చెల్లించి ముఖం చాటేయడంతో సస్పెన్షన్ వేటు పడింది. 321 మంది ఖాతాదారుల్లో ఎక్కువ మంది ఉపాధి హామీ పనులు చేసే వారే ఉన్నారు.

ఇంటి పట్టా వివాదం : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసిన సోమరాజు పేరిట ఇంటి పట్టా ఉండటం మరో వివాదానికి దారితీసింది. సర్వే నంబరు 232-1సిలో ప్లాటు నంబరు 322 తో పట్టా పొందారని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపనున్నట్లు వీఆర్వో బాబు చెప్పారు.

దశాబ్దాలుగా ఉప్పునీరే..

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ఆర్టీసీ పాయింట్‌కు ఆదాయం పెరిగింది. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించడంతో బస్సుల్లో రాకపోకలు సాగించేవారి సంఖ్య పెరిగింది. తద్వారా అనకాపల్లి ఆర్టీసీ డిపోకి ఆదాయమూ పెరిగింది. నిత్యం దాదాపు 2000 మందికి పైగా ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వివిధ డిపోలకు చెందిన బస్సులు 123 సర్వీసులు తిరుగుతున్నాయి. ఇంతటి రద్దీ కలిగిన చోడవరం ఆర్టీసీ పాయింట్‌లో తాగడానికి ఉప్పునీరు సరఫరా అవుతుంది.

★ ఇక్కడ తాగునీటి కోసం వేసిన బోరు నుంచి ఉప్పునీరు వస్తుంది. 1993లో కాంప్లెక్స్ నిర్మించారు. నాటి నుంచి ఇదే పరిస్థితి. కొత్త బోరు తీసి ప్రయాణికులకు రక్షిత నీటిని అందించాల్సిన ఆర్టీసీ అధికారులు ఆదిశగా ఆలోచన చేయకపోవడంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పంచాయతీ నుంచైనా నీటిని సరఫరా చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఉప్పునీరు వచ్చే కుళాయిలు

అర్జునగిరి, సిరిజాంలో ఆధార్ శిబిరాలు నేడు

చీడికాడ: చీడికాడ మండలం అర్జునగిరి, సిరిజాం సచివాలయాల్లో మంగళవారం ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ హేమసుందరరావు చెప్పారు. పిల్లలు అందరికీ ఆధార్ నమోదు చేయించడం, నవీకరణకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సామాజిక తనిఖీల నిర్వహణపై అవగాహన

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీలపై ఎంపీపీ సర్వేశ్వరరావు అధ్యక్షతన మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సు జరిగింది. మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పనులకు రూ.23 కోట్లు ఖర్చు చేసినట్లు రాష్ట్ర రిసోర్సు పర్సన్ రామచంద్ర చెప్పారు.

విశ్రాంత ఉపాధ్యాయిని మృతికి సంతాపం

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు యడ్ల కృష్ణవేణి ఆదివారం రాత్రి మృతి చెందారు. టీచర్స్ లేఅవుట్‌లో ఉంటున్న ఆమె గత కొద్దికాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. కృష్ణవేణి మృతి పట్ల ఏపీటీఎఫ్ ప్రతినిధులు, వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ సభ్యులు సంతాపం తెలిపారు.

ఐదు పంచాయతీల ఏర్పాటుకు తీర్మానం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండలంలో కొత్తగా ఐదు పంచాయతీల ఏర్పాటుకు గ్రామసభల్లో తీర్మానం చేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో మేరీజోన్స్ సోమవారం చెప్పారు. రామన్నపాలెం, రాచపల్లి, తామరం, జి.వెంకటాపురం శివారు గ్రామాలను వేరు చేసి కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు చేసిన తీర్మానాలను పంచాయతీ కార్యదర్శులు అందజేశారన్నారు.

విద్యాసామగ్రి అందజేత

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పొంగలిపాక గ్రామంలో సోమవారం మానస్ ఉనిదాస్ సేవా సంస్థ ఆర్థిక సహయంతో వీఆర్‌టీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి వీఆర్‌టీ సంస్థ పీవో సుధాకర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ముస్తాబు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. విద్యాసామగ్రి అందజేస్తున్న సంస్థ ప్రతినిధులకు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. సర్పంచి నాయన సత్యనారాయణ పాల్గొన్నారు.

సామగ్రి అందజేస్తున్న గ్రామపెద్దలు, సంస్థ ప్రతినిధులు

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్‌జడ్జి గౌరీశంకర్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వినియోగదారుడు ఈ చట్టం ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. అనంతరం న్యాయమూర్తిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం వాణిజ్య శాస్త్ర విభాగం, మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగింది.

సీనియర్ సివిల్‌జడ్జి గౌరీశంకర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, అధ్యాపకులు

వాలీబాల్ పోటీల్లో అవంతి జట్టు విజయం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో అవంతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విశాఖలోని విజ్ఞాన్ విద్యాసంస్థలు విజ్ఞాన్ మహోత్సవం పేరుతో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో అవంతి విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ మోహనరావు చెప్పారు. ఫిజికల్ డైరెక్టర్లు సతీష్, ప్రేమ కుమారిని అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ మోహనరావు

పంచాయతీల ఆదాయం పెంపుపై దృష్టి

గొలుగొండ, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని పంచాయతీలు ఆదాయం పెంచుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయంలో సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి హాజరై సూచనలు చేశారు.

శిక్షణ శిబిరంలో కార్యదర్శులు, అధికారులు

నేడు సర్వసభ్య సమావేశం

మాకవరపాలెం: మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీఓ ఛాయసుధా తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

25న గోవాడ రైతుల ఆందోళన బాట

చోడవరం, న్యూస్‌టుడే: గోవాడ చక్కెర పరిశ్రమ మూతపడిన విషయమై ఆందోళన బాట చేపట్టాలని తీర్మానించారు. ఈనెల 25వ తేదీ నుంచి కర్మాగారం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టనున్నారు. రైతు సంఘం, ప్రజా సంఘాలు, అఖిలపక్షం నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు కొనసాగించాలని నిర్ణయించారు. గోవాడలో చక్కెర ఫ్యాక్టరీ వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘాలు, పార్టీలు, చెరకు రైతుల సమావేశం జరిగింది. ఇందులో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, సేనాపతి సత్యారావు, కోన మోహన్, రామునాయుడు, వరప్రసాదు, బెన్నవోలు సర్పంచి శంకరరావు, జెర్రిపోతుల నానాజీ, మాజీ ఎంపీపీ మళ్ల కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.

చెరకు రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి అప్పలరాజు

వడ్డాది వెంకన్నను దర్శించుకున్న తాతయ్యబాబు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాష్ట్రహౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు సోమవారం వడ్డాది వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రెండోసారి పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. స్థానికంగా ప్రసిద్ధిగాంచిన గిరిజాంబగిరిపై కొలువైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు తనపై ఎంతో నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తాతయ్యబాబు తదితరులు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కొత్తమల్లంపేట నుంచి అమ్మపేట వరకు 4 కి.మీ. తారురోడ్డు నిర్మాణానికి తెదేపా నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డుకు సభాపతి అయ్యన్నపాత్రుడు రూ.50 లక్షలు మంజూరు చేయించారని తెదేపా సీనియరు నాయకులు అప్పలనాయుడు, చోద్యం పీఏసీఎస్ అధ్యక్షుడు సాంబమూర్తి, విప్పలపాలెం నీటి సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ చెప్పారు. నాయకులు సత్యనారాయణ, కొండలరావు, సీతారామ్మూర్తి, దేముడునాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

కొత్తమల్లంపేటలో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న తెదేపా నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: రైతుల పొలాల్లోకి వెళ్లేందుకు వీలుగా కొంత కాలం క్రితం నిర్మించిన సిమెంటు రోడ్డును స్థానికులు కొందరు బహిరంగ మల, మూత్రవిసర్జనకు వినియోగిస్తున్నారు. పాలకులు తక్షణమే దీని నివారణకు చర్యలు తీసుకోవాలి. – శంకర్రావు, జె.నాయుడిపాలెం, ✓: దీనిపై గతంలోనే పలుమార్లు దండోరాలు ఇతర మార్గాల్లో హెచ్చరికలు జారీచేశాం. కొద్దిరోజులు నివారించగలిగాం. మరోసారి దృష్టి సారిస్తాం. – బగుడు వెంకటరమణ, సర్పంచి, జె.నాయుడిపాలెం.

సమస్యలు వింటున్న ఎమ్మెల్యే బండారు

ప్రతీ అర్జీకి పరిష్కారం

చీడికాడ, న్యూస్‌టుడే : కార్యకర్తే అధినేత కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ప్రజాదర్బారులో అందే ప్రతీ అర్జీకి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. చీడికాడలోని తులసీ కళ్యాణ మండపంలో ఆయన ప్రజాదర్బారు నిర్వహించి అర్జీలు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల్లో వివాద రహిత సమస్యలకు అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ప్రజల నుంచి తీసుకున్న అర్జీలపై ఏ రకమైన పరిష్కారం చూపించామో తమ కార్యాలయం నుంచి సమాధానం వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

పవన్‌కల్యాణ్‌పై అనుచిత పోస్టులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన వైకాపా కార్యకర్తపై జనసేనపార్టీ నాయకులు సోమవారం బుచ్చెయ్యపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. తురకలపూడికి చెందిన ఓ మాజీ వాలంటీరు పవన్‌కల్యాణ్ గురించి తన సోషల్‌మీడియా ఖాతాలో అనుచిత పోస్టు చేశాడు. దీనిపై జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్ రాజు సూచనల మేరకు ఆ పార్టీ నాయకులు బుచ్చెయ్యపేట ఎస్సై శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేశారు. పవన్‌కల్యాణ్‌ను అగౌరవ పరుస్తూ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టు పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వడ్డాది పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు దొండా సన్యాసిరావు, గుండు గణేష్, మండపాక బాబూరావు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో గణిత నమూనాలు

కె.కోటపాడులో అయ్యన్న విద్యాసంస్థల విద్యార్థులు

ఆదర్శనీయుడు రామానుజన్

నర్సీపట్నం అర్బన్, కె.కోటపాడు, న్యూస్‌టుడే: పిన్న వయసులోనే గణితంలో అనేక చిక్కుముళ్లను విప్పి కొత్త సిద్ధాంతాలను ఆవిష్కరించిన రామానుజన్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రాజు సూచించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం గణిత దినోత్సవం నిర్వహించారు. కె.కోటపాడులోని అయ్యన్న పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి విద్యాసంస్థల అధినేత అధినేత ఖాసీం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు, అయ్యన్న పాఠశాల డైరెక్టరు నూర్జహాన్, ప్రిన్సిపల్ సుమతి పాల్గొన్నారు.

చోడవరం గ్రామీణం: జుత్తాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు ఆధ్వర్యంలో చెల్లూరి ట్రస్టు సహకారంతో గణితం పరీక్ష నిర్వహించారు. పూర్ణచందు, రూపేంద్ర విజేతలుగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ వేడుకలు నిర్వహించారు.

రోలుగుంట, మాడుగుల గ్రామీణం : ప్రముఖ మండలంలోని కొమరవోలులోని శ్రీగొర్లె కృష్ణంనాయుడు మెమోరియల్ జడ్పీ హైస్కూల్‌లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం రమేష్, గణిత ఉపాధ్యాయులు దేముడు పాల్గొన్నారు. మాడుగుల మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో శ్రీనివాసరామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : దిబ్బిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం నిర్వహించారు. నేల మీద రంగులతో వివిధ గణిత నమూనాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు సత్యారావు, గణిత ఉపాధ్యాయురాలు శివజ్యోతి పాల్గొన్నారు.

నర్సీపట్నం, మాకవరపాలెం: బలిఘట్టం ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన ప్రదర్శనలో నమూనాలు ఆకట్టుకున్నాయి. గణిత ఉపాధ్యాయుడు తాతమ్మరాజును సత్కరించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి పాల్గొన్నారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో గణితానికి సంబంధించిన పలు నమూనాలు తయారు చేయించి ప్రదర్శించారు. రాచపల్లి పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి బహుమతులు అందజేశారు. ఎంఈఓలు అచ్యుతరావు, మూర్తి, ఉపాధ్యాయులు భీమారావు, రాము, లోవరాజు పాల్గొన్నారు.

తూటిపాల పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ ప్రీమ్-1: అఖండ-2
ప్రీమ్-2: అవతార్ ఫైర్ అండ్ యాష్

నేడు వినియోగదారుల సదస్సు

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పరవాడ మండలం వాడచీపురుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ తెలిపారు. డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం, చట్టాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై సదస్సు ఉంటుందని, వినియోగదారులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: గొల్లనారాయణపురం ప్రధాన కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం బెడద వెంటాడుతోంది. -నారాయణరావు ✓: కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. -అప్పలనాయుడు, ఎంహెచ్‌వో, జోన్-8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడలోని ఎర్రకోనాడ సమీపంలో ఉన్న పార్కు అధ్వాన్నంగా తయారైంది. పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో నిరుపయోగంగా ఉంది. -శ్రీనివాస్, పరవాడ ✓: పార్కును త్వరలో శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. -సిరిపురపు అప్పలనాయుడు, సర్పంచి, పరవాడ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. -ఆర్.చంద్రశేఖర్, సాయినగర్ కాలనీ, సబ్బవరం ✓: బ్లీచింగ్ చల్లించి పరిశుభ్రత చర్యలు తీసుకుంటాం. -వి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం దుర్గమాంబ ఆలయం నుంచి పాత సినిమాహాలు వరకు ఉన్న మురుగునీటి కాలువలు పూడికతో నిండిపోయి దుర్వాసన భరించలేకపోతున్నాం. -బి.పరదేశి, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -వి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ చాణక్యనగర్‌లో 11కేవీ ఎల్‌ఎస్‌6/44/1ఎ స్తంభానికి ఉన్న వీధిదీపం నెల రోజులుగా వెలగడం లేదు. -రౌతు శివ కుమార్, చాణక్యనగర్ ✓: మీ ప్రాంతంలో వెలగని వీధిదీపానికి త్వరలో మరమ్మతు చేయిస్తాం. -ప్రసాద్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 97వ వార్డు

స్పందనకు వందనం

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి కూడలిలో మురుగు నిలిచిపోయి దుర్గంధంతో పాదచారులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీన 'ఈనాడు'లో 'పెందుర్తి కూడలిలో దుర్గంధం బెడద' శీర్షికన వెలువడిన కథనానికి ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం బీఆర్టీఎస్ రహదారిలోని డక్టుల్లో పూడికలు తొలగించి మురుగు సమస్యకు పరిష్కారం చూపడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆటల్లో అదరహో..

- క్రీడల్లో సర్కారు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ
- జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాల సాధన

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే

పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. పాఠశాల మైదానాన్ని సద్వినియోగం చేసుకుని ఆటల్లో అదరహో అనిపించుకుంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు, పీడీలు ఎం.వి.నాగేశ్వరరావు, లక్ష్మి పర్యవేక్షణలో క్రీడా సాధన చేసి పతకాల పంట పండిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో, థాంగ్‌టా పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతల మనోగతం వారి మాటల్లోనే.

■ మా స్వగ్రామం తాళ్లపాలెం సమీప గోకువానిపాలెం. 8వతరగతి చదువుతున్నా. తండ్రి సన్యాసి తాపీమేస్త్రి. తల్లి లక్ష్మి టైలరింగ్ చేస్తారు. మూడేళ్లుగా ఖోఖో సాధన చేస్తున్నా. ఇటీవల ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమస్థానం సాధించి వచ్చేనెల 16న రాజస్థాన్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఎన్టీపీసీ పోటీల్లో రెండు పర్యాయాలు ఖోఖోలో ప్రథమస్థానం సాధించా. జాతీయస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని నిత్యం సాధన చేస్తున్నా. -జి.మనోహర్‌నాయుడు

■ చదువుతో పాటు క్రీడలంటే ఇష్టం. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పదోతరగతి చదువుతూ ఆటల్లోనూ ప్రతిభ చాటుతున్నా. తండ్రి లోవరాజు కలాసీ. తల్లి వరలక్ష్మి గృహిణి. స్వగ్రామం రేబాక. రెండేళ్లుగా క్రీడల్లో మెలకువలు నేర్చుకుంటున్నా. ఇటీవల థాంగ్‌టా రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించి వచ్చే నెల 15న దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఎన్టీపీసీ వాలీబాల్, 200 మీటర్ల పరుగు, 4 ఇంటు 100 రిలే పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నా. -ఎస్.చరణ్ తేజ్

■ క్రీడలంటే బాల్యం నుంచి ఆసక్తి. స్వగ్రామం లంకెలపాలెం. నాలుగేళ్లుగా పీడీల పర్యవేక్షణలో ప్రతిరోజు గంటపాటు సాధన చేస్తున్నా. తండ్రి అశోక్‌కుమార్ ఆటోడ్రైవర్. తల్లి ధనలక్ష్మి గృహిణి. ఎన్టీపీసీ 800 మీటర్ల పరుగుపోటీల్లో ప్రథమస్థానం, ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి 1500 మీటర్ల పోటీలో తృతీయస్థానం, జిల్లా, మండలస్థాయి కబడ్డీ పోటీల్లో రాణించి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఎన్టీపీసీ కబడ్డీ క్రీడలో రెండుసార్లు ప్రథమస్థానం, 200మీటర్ల పరుగులో ప్రథమస్థానం సొంతం చేసుకున్నా. -ఆర్.అఖిల్

■ మాది తాళ్లపాలెం సమీప మూసీపేట. తండ్రి రాము కూలీ. తల్లి అప్పలనర్స గృహిణి. మూడేళ్లుగా క్రీడాసాధన చేస్తున్నా. 8వతరగతి చదువుతూ క్రీడాపోటీల్లోనూ ఉత్సాహంగా పాల్గొంటున్నా. ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో లంకెలపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమస్థానం సాధించి వచ్చే నెలలో రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఎన్టీపీసీ ఖోఖో పోటీల్లో ప్రథమస్థానం సాధించా. ఖోఖో క్రీడలో మున్ముందు మరింత గుర్తింపు తెచ్చుకుంటా. -ఎం.చరణ్

ప్రతిభ చాటారు.. బహుమానం పొందారు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం పెందుర్తిలోని వీఎంకే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీ జరిగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని వివిధ విభాగాల్లో అడిగిన ప్రశ్నలకు తెలివిగా సమాధానాలిచ్చారు. విద్యార్థులు పి.వర్షిణి (ప్రథమ), ఎస్.తేజస్వి (ద్వితీయ), ఎ.జ్యోత్స్న (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయిని చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు

వేంకటాద్రిపై ధనుర్మాస వైభోగం

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం తిరుప్పావై సేవాకాలం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేదమంత్రాల మధ్య శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. వేంకటేశ్వరస్వామి, ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో ధూపదీప సేవలు జరిపారు. తిరుప్పావై సేవాకాలం నిర్వహించి ఏడవ పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు.

పూజలందుకున్న స్వామివారు

ప్రత్యేక అలంకరణలో గోదాదేవి

మహాసభలు విజయవంతం చేయాలి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సీఐటీయూ 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు అన్నారు. ఇందుకు సంబంధించిన కళాజాతాను సోమవారం లంకెలపాలెంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సభలకు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 2వేల మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ సభలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతున్నారు. అనంతరం ప్రచార జాతా పార్వతీపురం, తానాం, పరవాడ మీదుగా ఎన్టీపీసీ వరకు సాగింది. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు గనిశెట్టి సత్యనారాయణ, వెంకటరావు పాల్గొన్నారు.

పెందుర్తి బీఆర్టీఎస్‌లో ట్రాఫిక్ తిప్పలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో ట్రాఫిక్ తిప్పలు తీవ్రమవుతున్నాయి. సంక్రాంతి పండగ రోజులు కావడంతో మార్కెట్‌కు వచ్చే వారి సంఖ్య పెరిగింది. దీనికి తోడు నగరం నుంచి అరకు వెళ్లే పర్యాటక వాహనాలు, విద్యాలయాల బస్సులతో పాటు వ్యక్తిగత వాహనాల రాకపోకలు విస్తృతమయ్యాయి. సోమవారం సాయంత్రం పెందుర్తి పాత ఆసుపత్రి నుంచి కూడలి వరకు పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ రద్దీలో అంబులెన్సులతో పాటు బడి బస్సులు, కళాశాలల బస్సులు కూడా ఉండడంతో ఇబ్బందులు తప్పలేదు. పెందుర్తి ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీవ్రంగా శ్రమించారు.

బారులు తీరిన వాహనాలు

కార్మికశాఖ అధికారి తనిఖీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో సోమవారం వివిధ హోటళ్లను సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని సూచించారు. తప్పనిసరిగా కార్మిక వేతన చట్టాన్ని అనుసరించి వేతనాలు చెల్లించాలన్నారు. తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సూచన మేరకు బాటజంగాలపాలెంలో సీసీరోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ. 7.50లక్షలు మంజూరైంది. ఈ మేరకు సర్పంచి పడాల వెంకటరమణ సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులపై మరింత అప్రమత్తత అవసరం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సంబంధిత కేసులపై మరింత అప్రమత్తంగా ఉండాలని నగర డీసీపీ-2 మేరీ ప్రశాంతి సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం ఆమె పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ కె.వి.సతీశ్‌కుమార్ నేతృత్వంలో ఎస్సైలు, సిబ్బంది ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె ఈ ఏడాది కేసులపై సమీక్ష నిర్వహించారు. రికార్డులను తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. రౌడీషీటర్లపై నిత్యం నిఘా ఉంచడంతో పాటు స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ పృథ్వీతేజ పాల్గొన్నారు.

డీసీపీ-2 మేరీ ప్రశాంతికి పోలీసు సిబ్బంది డ్యూటీ చార్టు గురించి వివరిస్తున్న సీఐ సతీశ్‌కుమార్

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన మంత్రవాది వెంకట సునంద సోమవారం రూ.5 లక్షలు విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షణ అధికారి పాలూరి నరసింగరావుకు అందజేశారు. సుసర్ల సీతామనోహరి, మండా సుబ్బమ్మ పేరిట క్షీరాబ్ధి ద్వాదశి నాడు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని కోరారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు.

అ వీ ఇ వీ

మురుగు సమస్య పరిష్కరించరూ..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం సాయి నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి తర్వాత విస్మరించారు. దాంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని సాయినగర్ కాలనీకి చెందిన బొబ్బరి లక్ష్మి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీడీవో పి.పద్మజకు సోమవారం వినతిపత్రం అందించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు చోరీ కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు వెస్ట్ సబ్ డివిజన్ నేర విభాగం సీఐ ఎం. చంద్రమౌళి తెలిపారు. ఈ మేరకు సోమవారం విలేకరులకు వెల్లడించిన వివరాలిలా.. ఈ నెల 18న పెందుర్తి మండలం సరిపల్లి గ్రామానికి చెందిన జిన్నాల మౌనిక.. తన టీ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తి రూ. 3వేల నగదు, రూ. 18వేల విలువైన సిగరెట్లు చోరీ చేసినట్లు ఫిర్యాదు చేశారు. అలాగే జీవీఎంసీ 98వ వార్డు సింహాచలనగర్ ప్రాంతానికి చెందిన అలమండ వరలక్ష్మి.. పాత గోశాల కూడలి సమీపంలో పార్కింగ్ చేసిన తన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు ఈనెల 17న ఫిర్యాదు చేశారు. ఎస్ఐ డి.సూరిబాబు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సరిపల్లి గ్రామానికి చెందిన దెందేటి పరమేశ్ (21), బత్తిన తరుణ్ (19) నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. వారి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసులను ఛేదించిన అధికారులను, సిబ్బందిని అభినందించారు.

పంచాయతీలు ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో పద్మజ

సబ్బవరం, న్యూస్‌టుడే: వనరులున్న పంచాయతీలలో ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలని సబ్బవరం ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం గ్రామ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధిత వ్యక్తులతో దరఖాస్తులు చేయించాలన్నారు. మండల వార్డు సచివాలయాధికారి ఎం.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి చేయూత

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఆరిపాక గ్రామానికి చెందిన రావడ రవి కుమార్, అనురాధ దంపతులు రూ. 53,786 విరాళాన్ని సోమవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో చక్రధరరావు

ఫార్మా వ్యర్థాలు బయట వేస్తే కఠిన చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి తదితర కొండ ప్రాంతాల్లో... ఫార్మా తదితర పారిశ్రామిక వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) ఈఈ ముకుందరావు హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు కొంతకాలంగా రాత్రి వేళ లారీలు తదితర వాహనాలపై పారిశ్రామిక వ్యర్థాలు తీసుకొచ్చి ఈ.భోనంగి కొండ ప్రాంతంలో పడేస్తున్నారు. తర్వాత నిప్పుపెట్టి వెళ్లిపోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'పారిశ్రామిక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన కథనానికి పీసీబీ ఈఈ స్పందించి సోమవారం సంబంధిత ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాలను పరిశీలించారు. వాటిని జేసీబీ సహాయంతో తొలగించి లోయ ప్రదేశంలో వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఎవరూ ఇక్కడ వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఏపీఐఐసీ అధికారులతో మాట్లాడి చెక్‌పోస్టు, ప్రత్యేక నిఘా పెడతామన్నారు. ఈప్రాంతంలోకి లారీలు వెళ్లకుండా కంచె నిర్మించి ట్రెంచ్ తవ్విస్తామన్నారు. వ్యర్థాలు బయటకు రాకుండా రాంకీ చెక్‌పోస్టులను పటిష్ఠం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీబీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వ్యర్థాలను పరిశీలిస్తున్న పీసీబీ ఈఈ ముకుందరావు

విద్యాలయాల్లో ఘనంగా గణిత దినోత్సవం

పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందించిన అతిథులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

★ పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో చేపట్టిన వేడుకలకు గీతం డీమ్డ్ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ ఎల్ చక్రవర్తి అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు పలు గణిత నమూనాలను ప్రదర్శించారు. మెరుగైన వాటికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ★ సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన గణిత నమూనాల ప్రదర్శనకు పీఎంపాలెం బిట్స్ కళాశాల ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.జయరంగారావు అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు గణిత నమూనాలు ప్రదర్శించగా ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు అందించారు. ★ సుజాతనగర్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో విద్యార్థులు గణిత నమూనాల ప్రదర్శన, నృత్యాలు, ఆటపాటలతో సందడి చేశారు. ప్రతిభ చాటిన వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో..

ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో..

లంకెలపాలెం హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు తదితరులు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తీర్చిదిద్దిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ★ ఇస్లాంపేట జడ్పీ హైస్కూల్లో ఈ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌కు ఇష్టమైన సంఖ్య 1729 ఆకృతిలో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనతో పాటు ఇతర ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. గణిత నమూనాలను కొందరు ముగ్గుల రూపంలో తీర్చిదిద్దారు.

ఆర్.ఆర్.వెంకటాపురం (వేపగుంట), న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఆళ్వార్‌దాస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ నమూనాలు ప్రదర్శించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు తీర్చిదిద్దిన గణిత నమూనాలు

ఇస్లాంపేట పాఠశాలలో 1729 ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

తీరప్రాంతంలో వసతుల కల్పనకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీర ప్రాంతంలో వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి కె.మనోరమ పేర్కొన్నారు. పర్యాటక తీరప్రాంతాల్లో వసతులేవీ శీర్షికన సోమవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఆమె స్పందించారు. ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం తీర ప్రాంతాల వద్ద మౌలిక వసతుల ఏర్పాటు కోసం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఇటీవల అనకాపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరం వద్ద బీచ్‌రోడ్డు నుంచి ఉప్పుటేరు వరకు రహదారి నిర్మాణం, ఉప్పుటేరుపై వంతెన నిర్మాణానికి డీపీఆర్ సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు ఆమె పేర్కొన్నారు.

ఎస్ఐల బదిలీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 9 మంది ఎస్.ఐ.లను బదిలీ చేస్తూ సీపీ శంఖబ్రతబాగ్చీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆశ్రమానికి నిరాశ్రయురాలి అప్పగింత

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో ఆశ్రయం లేకుండా అనాథగా సంచరిస్తున్న సబ్బవరపు గంగాభవాని (65) అనే వృద్ధురాలిని పెందుర్తి పోలీసులు సోమవారం వృద్ధాశ్రమంలో చేర్పించారు. రాంపురం గ్రామానికి చెందిన మహిళా పోలీసు బి.ప్రతిభ విధుల్లో భాగంగా పరిశీలిస్తుండగా.. చలిలో గంగాభవాని ఆరుబయట ఉండటాన్ని గమనించి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో ఆమెకు ఆశ్రయం కల్పించారు.

వృద్ధురాలిని ఆశ్రమ నిర్వాహకులకు అప్పగిస్తున్న పోలీసులు

పశువులకు ఉచిత వైద్య సేవలు

పశువుల పెంపకందారులకు మందులు అందిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గాలి భీమవరంలో పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి శాఖల సౌజన్యంతో సోమవారం ఉచిత పశువైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచి గొర్లె రాజేష్ దీన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో లేగదూడలకు నట్టల నివారణ మందులిచ్చారు. ఇతర చికిత్సలు చేశారు. ఎంపీటీసీ సభ్యులు బొండా శేషుకుమారి, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయాలకు కమిషనర్ల నియామకం

వేపగుంట, న్యూస్‌టుడే: నియోజకవర్గాల వారీగా జోన్‌లను విభజించిన తరువాత కొన్ని జోన్‌లకు ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్లుగా కొందరు అధికారులు పని చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి ఇన్‌ఛార్జి కమిషనర్ల పాలనకు స్వస్తి చెప్పి పూర్తిస్థాయి జోనల్ కమిషనర్లను నియమిస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ ప్రకటన విడుదల చేశారు. దీంతో గత రెండు నెలలుగా జోన్-8కు ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శంకర్రావుకు పెందుర్తి నియోజకవర్గ జోనల్ కార్యాలయం-1గా ఇక్కడి జోనల్ కార్యాలయానికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. పశ్చిమ నియోజకవర్గంలో పనిచేసిన హైమావతిని పూర్తి స్థాయి జోనల్ కమిషనర్‌గా నియమించారు. హైమావతి ప్రస్తుతం ప్రసూతి సెలవులో ఉండడంతో ఉత్తర నియోజకవర్గ జోనల్‌కార్యాలయ కమిషనర్‌గా ఉన్న రాము ఇక్కడ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. మరోవైపు పెందుర్తి నియోజకవర్గ జోన్-2 అగనంపూడి కమిషనర్‌గా ప్రధాన కార్యాలయంలో డీపీవోగా పనిచేస్తున్న మనీషా త్రిపాఠిని నియమించారు.

పీజీఆర్ఎస్‌లో వినతుల స్వీకరణ

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ శంకర్రావు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్‌కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం జరిగింది. జెడ్సీ శంకర్రావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, ఆర్.వో. నాయుడు, ఏఈ రాజశేఖర్, టీపీవో గోపన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగతోత్సవం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవలోని విశాఖ ఇంజినీరింగు కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలను రాష్ట్ర మాజీ డీజీపీ సాంబశివరావు ప్రారంభించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధి నర్రా సురేశ్, కళాశాల వ్యవస్థాపక ఛైర్మన్ జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రాంగణంలో మొక్క నాటుతున్న సాంబశివరావు

(c) eenadu

ట్రోఫీలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టరు ఆనంద్. చిత్రంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు సాయినాథ్‌రెడ్డి, రామారావు, మదనపల్లి ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ ప్రతినిధి శేషాద్రి, ఈనాడు యూనిట్ మేనేజర్ చంద్రశేఖర్ ప్రసాద్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి

విద్యార్థుల పరిపక్వతకు ఆటలే పునాది

- కలెక్టర్ ఆనంద్

ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు ప్రారంభం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: విద్యార్థుల సంపూర్ణ పరిపక్వతకు ఆటలు పునాదిలాంటివి. అందులో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్' సమర్పణలో 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' జిల్లాస్థాయి జూనియర్ విభాగం క్రికెట్ పోటీలు అనంత క్రీడా గ్రామంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటల్లో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 ఏళ్ల నుంచి పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సమాజానికి మంచి వార్తలను అందించి ప్రజల్లో చైతన్యం రగిలించడమే కాకుండా సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఆటలంటే తనకు చాలా మక్కువ అని ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్‌లో ప్రవేశముందన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి 'ఈనాడు-ఈటీవీ' ఎంతో కృషి చేస్తోందన్నారు. 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' క్రికెట్ 15 వసారి నిర్వహించి ఎంతోమంది ప్రతిభావంతులను వెలికితీశామన్నారు. ఇప్పటికే గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాధించిన ఈ పోటీల్లో ఈసారి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వెయ్యికి పైగా క్రికెట్ జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. అనంతరం విజేతలకు అందించనున్న ట్రోఫీలను కలెక్టర్ ఆవిష్కరించారు. టాస్ వేసి జూనియర్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

వివరాలు 6వ పేజీలో..

సత్యసాయి, ఏసు సందేశం ఒక్కటే

ప్రముఖ సంగీత విద్వాంసురాలు తబ్జానా గోల్డ్‌బెర్గ్ బృందం సంగీత కచేరి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: విశ్వమానవాళికి సత్యసాయి, ఏసు ప్రభు అందించిన సందేశం ఒక్కటేనంటూ విదేశీ భక్తులు సంగీతంతో వినిపించారు. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రముఖ సంగీత విద్వాంసురాలు తబ్జానా గోల్డ్‌బెర్గ్ బృందం నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. సత్యసాయి, ఏసును కీర్తిస్తూ పాశ్చాత్య యాసలో ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. ప్రశాంతినిలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. వేలాది మంది భక్తులు బారులుతీరి సాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

ఉద్యాన హబ్‌కు బాలారిష్టాలు!

- గణనీయంగా పెరిగిన పంట ఉత్పత్తులు
- శీతల గిడ్డంగుల్లేక రైతన్న నష్టాలపాలు

ఈనాడు, అనంతపురం: జిల్లాను ఉద్యాన హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. రైతులకు పెద్దఎత్తున రాయితీలు అందిస్తూ ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ కృషితో ఉద్యాన ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. సరైన మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడంతో ధరలు తగ్గిపోయి రైతులు నష్టపోతున్నారు. ముఖ్యంగా మిరప, అరటి, చీనీ వంటి ఉత్పత్తులకు ధర లేని సమయంలో నిల్వ చేసుకోవడానికి సరైన శీతల గిడ్డంగులు లేవు. దీంతో రైతులు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్ణాటకకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా రవాణా ఛార్జీలతో పాటు సరకుకు భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈనేపథ్యంలో ఉద్యాన రైతుల కోసం శీతల గిడ్డంగులు, గ్రేడింగ్, ప్యాకింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

జిల్లాలో ఉద్యాన ఉత్పత్తుల వివరాలు

రకం	విస్తీర్ణం (ఎకరాల్లో)	ఉత్పత్తి (మెట్రిక్ టన్నుల్లో)
పండ్లు	1,92,270	20,83,308
కూరగాయలు	52,570	8,06,354
మిరప	83,165	1,99,596

ఉత్పత్తి ఘనం.. నిల్వలు స్వల్పం

జిల్లాలో 2.75 లక్షల ఎకరాల్లో పండ్లు, కూరగాయలు, మిరప, పూలు సాగు చేస్తున్నారు. ఏటా 29 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తోంది. ప్రస్తుతం ఐదు శీతల గిడ్డంగులు ఉండగా అందులో 61 వేల మెట్రిక్ టన్నులు నిల్వ చేసే సామర్థ్యం మాత్రమే ఉంది. దీంతోపాటు అనంతపురం, తాడిపత్రి పరిధిలో అరటి నిల్వ చేసుకునేలా 4 వేల టన్నుల సామర్థ్యంతో రెండు శీతల గోదాములు ఉన్నాయి. సీజన్ వచ్చే సరికి ధరలు తగ్గిపోతుండటంతో అరటి, మిరప రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మార్కెట్‌లో ధరలు లేకపోయినా నిల్వ చేసుకునే వెసులుబాటు లేకపోవడంతో తక్కువకు అమ్ముకోవాల్సి వస్తోంది.

రైతుల డిమాండ్లు ఇవి..

- జిల్లాలో 83 వేల ఎకరాల్లో మిరప సాగవుతోంది. ఏటా 2 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతోంది. 2029 నాటికి ఇది 2.5 లక్షల టన్నులకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మిరప అధికంగా పండించే ఉరవకొండ, గుంతకల్లు, రాయదుర్గం ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మిరప మార్కెట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా ఏళ్లుగా ఉంది.
- జిల్లాలో మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో గోదాములను పలుచోట్ల అద్దెకు ఇచ్చారు. అయితే వాటి అద్దెలు వసూలు కావడం లేదు. వాటిని కాస్త ఆధునికీకరించి శీతల గిడ్డంగులుగా మారిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు.
- తాడిపత్రి, అనంతపురం ప్రాంతంలో అరటి రైతుల కోసం పెద్దఎత్తున శీతల గిడ్డంగులు నిర్మించాలనే డిమాండ్ ఉంది. దీంతోపాటు రైలు ద్వారా తక్కువ ధరకు అరటి ఎగుమతులు సరళతరం చేస్తే ప్రైవేటు గోదాములు పెరిగే అవకాశం ఉంది.
- చీనీ, టమాటా రైతులకు ఉపయుక్తంగా జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గార్లదిన్నె మండలంలో చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌కు ఇప్పటికే ప్రభుత్వం రెండెకరాల స్థలం సేకరించింది.

బాధితుడి సమస్య వింటున్న కలెక్టరు ఆనంద్

నిర్ణీత గడువులోపు అర్జీలు పరిష్కరించాలి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టరు ఆనంద్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మొత్తం 385 అర్జీలను స్వీకరించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా ఉండాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టరు శివనారాయణశర్మ, డీఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, జడ్పీ సీఈఓ శివశంకర్, గృహనిర్మాణ సంస్థ పీడీ శైలజ, డీఎంహెచ్ఓ దేవి, బీసీ సంక్షేమశాఖ డీడీ ఖుష్బు కొరారి తదితరులు పాల్గొన్నారు.

34 గ్రామాలకు తాగునీరు బంద్

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గంలోని 34 గ్రామాలకు శ్రీరామిరెడ్డి పథకం నీరు ఆరు రోజులుగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు గ్రామాల్లోని వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తుండగా, మరికొందరు శుద్ధజలాలను కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నెలకొంది. కణేకల్లు మండలం ఆలూరు పంప్‌హౌస్ వద్ద ప్రధాన ముదుగు కాలువలోకి తాగునీరు కలుస్తుండటంతో కలుషితం అవుతున్నాయి. పైపు తుప్పు పట్టి మూడు చోట్ల లీకేజీ అవుతోందని సంబంధిత అధికారులు తెలిపారు. కలుషిత జలాలతో ప్రజలు రోగాలకు గురికాకుండా నీటి సరఫరాను నిలిపివేశారు. మరమ్మతులు చేయడంలో జాప్యం జరుగుతోంది. త్వరలోనే పనులు పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం డీఈ శిరీష తెలిపారు.

దంపతులే కాడెద్దులు... కూతురే రైతు!

కుమార్తెతో కలిసి మిరపలో అంతర సేద్యం చేస్తున్న రైతు దంపతులు

విడపనకల్లు మండలం పాల్తూరుకు చెందిన అడివప్ప రెండు ఎకరాల్లో మిరప సాగు చేశారు. అది ఏపుగా పెరిగింది. ఎడ్లతో అంతర సేద్యం చేయిస్తే మొక్కలు, కొమ్మలు విరిగిపోయి నష్టం వస్తోంది. దీంతో సోమవారం భార్య మీనాక్షి, ఎనిమిదో తరగతి చదువుతున్న కుమార్తె సునీతతో కలిసి గుంటకతో రెండెకరాల్లో అంతర సేద్యం చేశారు. దీనిద్వారా ఎద్దుల సాయంతో అంతర సేద్యానికి అయ్యే ఖర్చు రూ.1200 మిగలడంతోపాటు మొక్కలు విరిగిపోకుండా కాపాడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, విడపనకల్లు, ఉరవకొండ

పోలీసులకు డీజీపీ 'డిస్క్' పురస్కారాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్ర డీజీపీ పేరు మీద ఏటా అందజేసే 'డిస్క్' పురస్కారానికి అనంతపురం జిల్లా నుంచి పలువురు పోలీసులు అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. సిల్వర్ డిస్క్ పురస్కారానికి స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్సై షేక్ షఫీవుల్లా, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు.. కాంస్యం డిస్క్ పురస్కారానికి కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర, పెద్దపప్పూరు ఎస్సై అనాముల్లా, సిబ్బంది భాస్కర్‌బాబు, జగదీశ్ బాబు, తిప్పేస్వామి, వీరనరసింహరాజు, మహమ్మద్ రఫీ, ప్రభావతి, నాగార్జున, రాజశేఖర్ తదితరులు ఎంపికయ్యారు.

కానిస్టేబుళ్ల ప్రవర్తనతోనే పోలీస్ శాఖకు గౌరవం : డీఐజీ

శిక్షణను ప్రారంభిస్తున్న అనంతపురం రేంజి డీఐజీ షిముషీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఎస్‌సీటీ పోలీస్ కానిస్టేబుళ్ల (సివిల్)కు తొమ్మిది నెలల శిక్షణను సోమవారం అనంతపురం రేంజ్ డీఐజీ షిముషీ ప్రారంభించారు. శిక్షణలో విశాఖపట్నం, ప్రకాశం, పశ్చిమగోదావరి, గుంటూరు, విజయవాడ నగరం, నెల్లూరు జిల్లాలకు చెందిన 692 మంది అభ్యర్థులు ఉన్నారు. వీరికి మార్గనిర్దేశం చేస్తూ డీఐజీ ప్రసంగించారు. 'ఇది మీ జీవితంతో అత్యంత కీలకమైన ఘట్టం అన్నారు. పోలీస్ యూనిఫారం అందరికీ ఒకేలా ఉంటుందన్నారు. హోదాలు భిన్నంగా ఉంటాయని, పోలీస్ చిహ్నం మాత్రం ఒకటేనన్నారు. కానిస్టేబుల్ అనేది ప్రజలకు పోలీస్ శాఖతో మొదటి సంప్రదింపు కేంద్రమన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠ ఎక్కువగా కానిస్టేబుల్ ప్రవర్తనపైనే ఆధారపడి ఉంటుందన్నారు. కానిస్టేబుల్ విధులు కేవలం నేరాల నిరోధకానికి మాత్రమే పరిమితం కావని, ప్రజల శాంతి భద్రతలు, ప్రజా ప్రశాంతత, శాంతి భద్రతల నిర్వహణ ముఖ్యమైన బాధ్యతలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున, వైస్ ప్రిన్సిపల్ వాసుదేవన్, ఇండోర్ డీఎస్పీలు హరినాథరెడ్డి, అల్లా బక్ష్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుల వికృత చేష్టలపై కేసులు

బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మండలంలోని బొమ్మగానిపల్లిలో ఆదివారం మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు మూగజీవాలను వేటకొడవళ్లతో నరికి జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేశారు. రోడ్లపై కేకలు వేస్తూ నానా హంగామా సృష్టించారు. తమకు, పార్టీకి అడ్డొస్తే రప్పారప్పా నరుకుతామంటూ భయాందోళన సృష్టించారని అదే గ్రామానికి చెందిన పరిటాల శ్రీరాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం తెల్లవారుజామున సర్పంచి ఆదినారాయణరెడ్డితో పాటు నాగార్జున, రంగస్వామి, గోవిందరాజులు, దొణతిమ్మప్ప, రాజేంద్రప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్రకుమార్ తెలిపారు. సర్పంచి, నాయకులను పోలీసులు అరెస్టు చేయడంతో ఉదయం కొంతసేపు స్టేషన్ ఎదుట వారి బంధువులు, కుటుంబసభ్యులు ఆందోళన చేశారు. నిందితులను జడ్జి ఎదుట హాజరుపరిచేందుకు కళ్యాణదుర్గం పోలీసు స్టేషనుకు తరలించగా అక్కడ కూడా వైకాపా శ్రేణులు, బంధువులు నాలుగైదు గంటల పాటు హంగామా సృష్టించారు.

కనగానపల్లి: మండలంలోని భానుకోటకు చెందిన 14 మంది వైకాపా శ్రేణులపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ పేర్కొన్నారు. ఆదివారం మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా వేట కొడవళ్లతో జీవాలను నరికి వాటి రక్తంతో జగన్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చిత్రపటాలకు రక్తాభిషేకం చేసి భయాందోళన సృష్టించారు.

విడపనకల్లు: విడపనకల్లు మండల కేంద్రంలో పొట్టేళ్లను బలిచ్చి రక్తం చిందించిన ఘటనపై సోమవారం రుద్ర, గంగాధర్‌తోపాటు మరికొందరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఖాజాహుసేన్ తెలిపారు.

వారధి.. కష్టాలు తీరే దారేదీ?

- లోతట్టు ప్రాంతాల్లో వాగుల ఉద్ధృతి
- తరచుగా రాకపోకలకు ఇబ్బందులు

గరుడచేడు మీనహళ్లి నడుమ వంతెన దుస్థితి

న్యూస్‌టుడే, కణేకల్లు, రాయదుర్గం: వాగులు దాటేందుకు ప్రతిఏటా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నా.. నివారణకు వారధులు నిర్మించడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాయదుర్గం డివిజన్‌లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలం కాజ్‌వేలపై వాగులు, వంకలు ఉద్ధృతంగా పొంగిపొర్లుతుండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. నీటి ఉద్ధృతి తగ్గేవరకు ఒకటి రెండు రోజులు కొన్ని గ్రామాలు జల దిగ్బంధంలోనే ఉండాల్సి వస్తోంది. అత్యవసర సమయాల్లో ఇతర మార్గాలను చుట్టేసి గమ్యస్థానాలు చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

క్షణక్షణం భయంతో ప్రజలు

కణేకల్లు మండలంలోని గరుడచేడు- మీనహళ్లి నడుమ లోతట్టు వంతెన శిథిలావస్థకు చేరింది. ఇది ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. కిందటి జూన్‌లో వంతెన కోతకు గురైతే గ్రామస్థులే మట్టిపోసి తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు. బిదురుకొంత సమీపంలో వ్యాసాపురం దారిలో పీఆర్ కల్వర్టు కూలిపోగా.. తాత్కాలికంగా మట్టి వేసుకొని గ్రామస్థులు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలంలో కణేకల్లు- ఉరవకొండ ర.భ రోడ్డులో సొల్లాపురం వద్ద కాజ్‌వేపై వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో తరచుగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.

అధికారులకు విన్నవిస్తున్నా..

హనకనహాళ్- సొల్లాపురం దారిలో వర్షాకాలంలో రెండుచోట్ల వంకలు ఉద్ధృతంగా ప్రవహంతో వాహనాలు, బస్సుల రాకపోకలు నిలిచిపోతున్నాయి. హనకనహాళ్- బెళుగుప్ప నడుమ రోడ్డుపై వాగు వెళ్తుండటంతో అవస్థలు తప్పడం లేదు. హనకనహాళ్ గ్రామస్థులకు చుట్టుపక్కల గ్రామాలతో సంబంధాలు తెగిపోతున్నాయి. దీంతో ప్రజలది ఎటూ కదలని పరిస్థితి. నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన కరవైంది. లోతట్టు కల్వర్టుల వద్ద ప్రవాహం వల్ల బస్సులు, ఇతర వాహనాల రాకపోకలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. ఇటీవల ఓ ప్రైవేటు బస్సు రాత్రిపూట వాగులో ఇరుక్కుపోవడంతో స్థానికులు అప్రమత్తమై ట్రాక్టరు సాయంతో లాగి గట్టెక్కించడంతో ముప్పు తప్పింది. అత్యవసర సమయాల్లో ఉరవకొండకు వెళ్లేందుకు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రతిపాదనలు పంపాం

- రవిశంకరరెడ్డి, ర.భ డీఈ

కణేకల్లు మండలంలోని లోతట్టు వంతెనలను ఇదివరకే గుర్తించాం. ఎత్తు వంతెనల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరవగానే పనులు ప్రారంభిస్తాం. మరికొన్ని ప్రాంతాల్లోనూ ప్రతిపాదనలు తయారు చేయాల్సి ఉంది.

నేరస్థులను ఉపేక్షించం : ఎస్పీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజాశాంతికి భంగం కల్గించే విధంగా ఎవరు ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నేరస్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. ఆకుతోటపల్లి వద్ద జరిగిన ఘటనలో నిందితుడి కత్తి దాడిలో గాయపడి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెండో పట్టణ సీఐ శ్రీకాంత్‌ను ఎస్పీ పరామర్శించారు. ఘటనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రౌడీయిజం ప్రసక్తే ఉండకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే బహిష్కరించాలి, పోలీసులంటే నేరగాళ్లకు భయం పెరగాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లాలో గట్టి నిఘా ఉంచామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంతత విషయంలో రాజీకి రామన్నారు.

రూ.2 కోట్ల గోల్‌మాల్‌పై కదిలిన యంత్రాంగం

- పూర్వ జేడీఏపై చర్యలకు సిఫారసు
- పశుసంవర్ధక శాఖలో సీనియర్ సహాయకులు సుశీల సస్పెన్షన్

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సుమారు రూ.2 కోట్ల నిధుల గోల్‌మాల్‌పై చర్యలకు ఉపక్రమించారు. పూర్వపు జేడీఏహెచ్ డాక్టర్ వెంకటస్వామిపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కార్యాలయంలో సీనియర్ సహాయకులు సుశీలపై సస్పెన్షన్ వేటు వేశారు. సోమవారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ దామోదర్‌నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. నవంబరు 12న 'ఈనాడు'లో 'పశుసంవర్ధకశాఖలో నిధులు మేసేశారు!' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. అప్పట్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ స్పందించారు. అనుమతి లేకుండా పెద్ద మొత్తంలో స్వంత ఖాతాలకు నిధులు మళ్లించడంపై తక్షణమే విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆశాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ దామోదర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. నవంబరు 14న ఆఘమేఘాలపై రాష్ట్ర డైరెక్టరేట్ నుంచి రాష్ట్రస్థాయి ఆడిట్ అధికారుల బృందం జిల్లాకు వచ్చారు. రెండ్రోజుల పాటు కార్యాలయంలోనే బ్యాంకుల్లో నిధులు జమ, ఖర్చులు, సొమ్ము నిల్వ, వడ్డీ, బిల్లులు, ఓచర్లు, విత్‌డ్రాలు వేరే ఖాతాలకు బదలాయింపు చేసి కొన్ని రికార్డులనే క్షుణంగా పరిశీలించి వెళ్లారు. మొత్తం అప్పట్లో 20 బ్యాంకు ఖాతాలకు గాను 8 బ్యాంకు ఖాతాల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఆడిట్ అధికారులు రాష్ట్ర అధికారులకు నివేదించారు. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకున్నారు. ఆడిట్ అధికారులు రాక ముందే కార్యాలయం సీనియర్ సహాయకులు సుశీల సెలవుపై వెళ్లడంతో పలు అనుమానాలకు తావిచ్చింది. కొన్ని రికార్డులు ఇవ్వకుండా వెళ్లిపోయారు. ఆతర్వాత కొన్ని రోజులకు సుశీల విధులకు హాజరయ్యారు. తాజాగా ఆమె సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

విచారణ చేస్తే మరిన్ని నిజాలు!

జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో సుమారు 30 బ్యాంకు ఖాతాల్లో రూ.2 కోట్ల కంటే ఎక్కువగానే నిధులున్నట్లు తెలుస్తోంది. అయితే 1-4-2022 నుంచి ఇప్పటి వరకు జరిగిన లావాదేవీలను బిల్లులతో సహా సరిచూస్తే మరిన్ని బ్యాంకు ఖాతాల నుంచి నిధులు మళ్లింపు బయట పడే అవకాశం ఉందని ఆశాఖ అధికారుల్లో తీవ్ర చర్చ సాగుతోంది. రూ.7 లక్షలు సొమ్ము స్వంత ఖాతాల్లోకి ఓ అధికారి మళ్లించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆ అధికారే విచారణలతో పాటు చర్యలు తీసుకునేందుకు అడ్డు పడుతున్నట్లు విశ్వసనీయ అధికార వర్గాల సమాచారం. సస్పెన్షన్‌కు గురైన సీనియర్ సహాయకులు సుశీలను లోతుగా విచారిస్తే.. మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం కూడా ఉందని, తప్పు ఎవరి చేసి శిక్షించాల్సిందేనని ఆశాఖలోని కొందరు అధికారులు డిమాండు చేస్తున్నారు.

4.82 కోట్ల చేపపిల్లల ఉత్పత్తి

- మత్స్యకార సొసైటీలకు రాయితీపై పంపిణీకి సిద్ధం
- ఒక్కోటి రూ.1.68 పైసల చొప్పున టెండర్లు ఖరారు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే

జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలోని నాలుగు క్షేత్రాల్లో 4.82 కోట్ల చేప పిల్లలను పెంచారు. అందులో ఒక్క పీఏబీఆర్ మత్స్య క్షేత్రంలో 2.06 కోట్ల పిల్లలను అత్యధికంగా ఉత్పత్తి చేసి ప్రగతి సాధించారు. పెద్ద చేప పిల్లల సరఫరాకు రాష్ట్రస్థాయిలో టెండర్లు పిలిచారు. ఒక్కో పిల్లను రూ.1.68 పైసలు చొప్పున టెండర్లు ఖరారు చేశారు. లైసెన్సు ఉన్న జలాశయాలకు ఉచితంగా పంపిణీ చేయగా, మత్స్య సహకార సొసైటీలకు రాయితీతో చేపల పిల్లలు అందించనున్నారు.

రాయితీలు ఇలా..

మత్స్య సహకార సొసైటీలకు, రైతులకు రాయితీతో పంపిణీ చేస్తారు. జనరల్‌కు 40 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం చొప్పున రాయితీ ఇస్తారు. మిగిలిన వాటా చెల్లించాల్సి ఉంటుంది.

- 8 ఎం.ఎం. పొడవున్న 4.23 కోట్ల పిల్లలు, 100 ఎం.ఎం. 59.25 లక్షలు చొప్పున చేప పిల్లలు పెంచారు. అందులో పీఏబీఆర్ క్షేత్రంలో మత్స్య అభివృద్ధి అధికారి పెద్దబాబునాయక్ ప్రత్యేక చొరవతో 2,05,75,000 అత్యధికంగా పెంచారు. అనంతపురం క్షేత్రంలో 1.12 కోట్లు, ఎంపీఆర్ డ్యాం క్షేత్రంలో 93 లక్షలు, భైరవానితిప్ప క్షేత్రంలో 72.50 లక్షలు చొప్పున సిద్ధంగా ఉన్నాయి. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీఎంఎంఎస్‌వై) కింద చేప పిల్లలను పంపిణీ చేయనున్నారు.

మూడు జలశయాలకు ఉచితంగా: జిల్లాలోని మిడ్‌పెన్నార్ జలాశయానికి 12 లక్షలు, భైరవానితిప్పకు 10.50 లక్షలు, కడప జిల్లా గండికోట జలాశయానికి 36.75 లక్షలు చొప్పున ఉచితంగా 100 ఎం.ఎం. చేప పిల్లలను సరఫరా చేస్తారు.

- జిల్లాలోని 22 చెరువులకు 14.83 లక్షలు చేప పిల్లలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు.

కలెక్టర్ నుంచి అనుమతి రాగానే..

- చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్యశాఖ ఇన్‌ఛార్జి డీడీ

జిల్లాలో చేప పిల్లల ఉత్పత్తిలో ముందున్నాం. ఈసారి కడప జిల్లా గండికోట జలాశయానికి 36.75 లక్షల చేప పిల్లలు, ఎంపీఆర్ డ్యాం, బీటీపీకి 22.50 లక్షలు సరఫరా చేయాలని రాష్ట్ర అధికారులు కేటాయించారు. ఆ ప్రకారం చేప పిల్లలు సిద్ధం చేశాం. కలెక్టర్ అనుమతి రాగానే పంపిణీకి చర్యలు తీసుకుంటాం.

పట్టుపరిశ్రమ ప్రగతికి పటిష్ఠ చర్యలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో పట్టు రైతులు, రీలర్ల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం వివిధ శాఖల సమన్వయంతో పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం కలెక్టరేట్లో పట్టు రైతులు, రీలర్లు, ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి పలు సూచనలు చేశారు. పట్టు సాగు విస్తీర్ణం, పట్టుగూళ్ల ఉత్పత్తి, రీలింగ్ ప్రక్రియ, మార్కెటింగ్, ధరల హెచ్చుతగ్గులు, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. షెడ్ల యూనిట్ ధరను రూ.10లక్షలకు పెంచాలని, ఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇవ్వాలని, యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, టిల్లర్లు, బ్రష్ కట్టర్లు మంజూరు చేయాలని, షెడ్డులకు సింగిల్‌ఫేజ్ విద్యుత్తు, సోలార్ హీటర్లు అందించాలని, పట్టు గూళ్ల ప్రోత్సాహకాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.



పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

శాంతికపోతాలు ఎగురవేస్తున్న జడ్పీఛైర్‌పర్సన్ గిరిజమ్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి తదితరులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: విద్యార్థిదశలో చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లో రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాలల ప్రాంతీయస్థాయి క్రీడోత్సవాలు సోమవారం ఘనంగా ఆరంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాంతికపోతాలు ఎగురవేశారు. అనంతరం క్రీడా జ్యోతి వెలిగించి క్రీడాపోటీలు ప్రారంభించారు. ఉమ్మడి అనంత జిల్లా నుంచి ప్రభుత్వ, ప్రైవేటు 16 కళాశాలల నుంచి 419 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మొదటి రోజు టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్‌లో అనంతపురం పాలిటెక్నిక్ కళాశాల జట్టు మొదటి స్థానంలో, పీవీకేకే జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. మంగళవారం కూడా పోటీలు జరగనున్నాయి.

కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

గడియార స్తంభం వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షపార్టీల నాయకులు

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్తగా తెరపైకి తెచ్చిన వీబీ జి రామ్‌జీ' పేరును తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని గడియారస్తంభం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, ఎస్‌యూసీఐ, సీపీఐఎంఎల్ నాయకులు నారాయణస్వామి, నాగేంద్ర, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, రాఘవేంద్ర, చంద్రశేఖర్ మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందన్నారు. పేదలకు అన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో భాజపా సర్కార్ కసరత్తు ప్రారంభించిందని ఆరోపించారు. ఉపాధి పథకానికి పేరు మార్పు చేయడం వల్ల కూలీలకు ఒరిగేదేమీ లేదన్నారు. కేంద్రం కుట్రలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. వామపక్షాల నాయకులు వేమన, శ్రీరాములు, కేశవరెడ్డి, పద్మావతి, లింగమయ్య, రాజేశ్, కుళ్లాయిస్వామి, చిరంజీవి, పెద్దయ్య ,నరేశ్, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎఫ్‌సీసీఐ ఛైర్మన్‌గా వెంకటకృష్ణ

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఏపీఎఫ్‌సీసీఐ) జిల్లా ఛైర్మన్‌గా వంకదారు వెంకటకృష్ణను నియమించారు. ఈయనతో పాటు గుత్తికి చెందిన మాకం శ్రీకాంత్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. వీరు మూడేళ్ల పాటు ఏపీఎఫ్‌సీసీఐ ఛైర్మన్, వ్యవహరిస్తారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎంపికైన వారిని పలువురు అభినందించారు. అందరి సహకారంతో సంస్థను మరింత అభివృద్ధి చెందే విధంగా చేయడంతో పాటు వ్యాపార వర్గాలకు అన్ని విధాల తమ వంతు సేవలు అందిస్తామన్నారు.

వంకదారు వెంకటకృష్ణ

జిల్లా ప్రజా రవాణా అధికారిణిగా విజయలక్ష్మి

అనంతపురం (ఆర్టీసీ), న్యూస్‌టుడే : జిల్లా ప్రజారవాణా అధికారిణిగా ఎల్. విజయలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పని చేసిన ఆర్ఎం సుమంత్ జూన్‌లో పదవీ విరమణ చేయడంతో అప్పటి నుంచి డిప్యూటీ సీటీఎంగా ఉన్న శ్రీలక్ష్మిని ఇన్‌ఛార్జిగా నియమించారు. ప్రస్తుతం విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో పని చేస్తున్న విజయలక్ష్మిని రెగ్యులర్ ఆర్ఎంగా నియమించారు.

సిక్సర్ల మోత.. ఆసక్తిగా ఆట

తొలిరోజే ఈఎస్ఎల్-2025లో యువ క్రికెటర్ల దూకుడు

ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు విజయానందం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే : 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్' సమర్పణలో 'ఈఎస్ఎల్-2025' జూనియర్ విభాగం క్రికెట్ పోటీలు సోమవారం అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమయ్యాయి. హాకీ, ఫుట్‌బాల్ మైదానాల్లో జరిగిన తొలి రౌండు పోటీల్లో పలు జట్లు విజయఢంకా మోగించాయి. కొన్ని పోటీలు ఏకపక్షంగా.. మరికొన్ని ఉత్కంఠభరితంగా సాగాయి. బ్యాటర్లు సిక్సర్ల మోత మోగించగా, బౌలర్లు కీలక పాత్ర పోషించి మ్యాచ్‌లను మలుపు తిప్పారు. తొలి రోజు పోటీలు ఆసక్తిగా, ఉత్సాహంగా జరిగాయి.

చివరి బంతికి సిక్స్‌తో ధర్మవరం జట్టు గెలుపు

- హాకీ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో అనంతపురం ఎస్ఎల్ఎన్ జూనియర్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ధర్మవరం జట్టు ప్రత్యర్థిని తొలి బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఎస్ఎల్ఎన్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 97 పరుగులు చేయగా, ధర్మవరం జట్టు కేవలం ఒక వికెట్ చేజార్చుకుని 103 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో విజయానికి ఒక పరుగు అవసరం కాగా.. బ్యాటరు సిక్స్ కొట్టడంతో విజయం సులువైంది. ధర్మవరం బ్యాటరు ప్రవీణ్‌కుమార్ (41; 26 బంతుల్లో) స్వైరవిహారం చేయడంతో గెలుపు ఖరారైంది.
- మధ్యాహ్నం జరిగిన మరో పోటీలో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టును ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయదుర్గం జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 44 పరుగులు చేయగా, పాలిటెక్నిక్ జట్టు కేవలం 5.5 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

హర్షిత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
"మంచి చికిత్స కోసం అనువైన ప్రదేశం"
1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

బౌలింగ్ చేస్తున్న క్రీడాకారుడు



తలుపుల జట్టు అద్భుత పోరాటం

- ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన పోటీలో తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు గుంతకల్లు జట్టుపై పోరాడి 7 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన తలుపుల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 112 పరుగులు చేసింది. అనంతరం భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంతకల్లు జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 105 పరుగులే చేసి గెలుపు వాకిట బోర్లాపడింది. బ్యాటరు మహమ్మద్ అఫ్ఫాన్ (52) ఒంటరి పోరు కొనసాగించినా జట్టును గట్టెక్కించలేకపోయాడు. తలుపుల జట్టు అద్భుత పోరాట పటిమను ప్రదర్శించింది.
- ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో అనంతపురం శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల జట్టు కళ్యాణదుర్గం జూనియర్ కళాశాల జట్టుపై 8 వికెట్ల తేడాతో నెగ్గింది. కళ్యాణదుర్గం జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 61 పరుగులు చేయగా.. శ్రీసత్యసాయి కళాశాల జట్టు కేవలం 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులువుగా ఛేదించి రెండోరౌండుకు దూసుకెళ్లింది.

తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు ఆనందోత్సాహం

మహమ్మద్ అఫ్ఫాన్(52), గుంతకల్లు

నేడు జరిగే పోటీల వివరాలు

హాకీ మైదానంలో..

- ఉదయం 9 గంటలకు కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల × పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల
- ఉదయం 11 గంటలకు కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల × ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల
- మధ్యాహ్నం 1 గంటకు కదిరి స్పేస్ జూనియర్ కళాశాల × 9 గంటలకు జరిగే మ్యాచ్ విజేత
- మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల × 11 గంటలకు జరిగే మ్యాచ్ విజేత

విన్సెంట్ మైదానంలో..

- ఉదయం 9 గంటలకు తాడిపత్రి డిప్లొమా కళాశాల × పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల
- ఉదయం 11 గంటలకు అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల × ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల
- మధ్యాహ్నం 1 గంటకు ప్రభుత్వ జూనియర్ కళాశాల తలుపుల ×అనంతపురం శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల
- మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల × హిందూపురం శ్రీబాలాజీ విద్యావిహార్ జూనియర్ కళాశాల

ఫుట్‌బాల్ మైదానంలో..

- ఉదయం 9 గంటలకు అనంతలక్ష్మి డిప్లొమా కళాశాల × గుంతకల్లు సస్త్ర జూనియర్ కళాశాల
- ఉదయం 11 గంటలకు ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల × గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాల
- మధ్యాహ్నం 1 గంటకు ఉదయం 9 గంటల మ్యాచ్ విజేత × విన్సెంట్ మైదానం 9 గంటల మ్యాచ్ విజేత
- మధ్యాహ్నం 3 గంటలకు పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల × ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY — MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE — www.mits.ac.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

దాడి చేసి.. బాధితులపైనే ఫిర్యాదు

ఇంటి కబ్జా కోసం అక్రమార్కుల బరితెగింపు

ఈనాడు, అనంతపురం: నగరంలోని శారదానగర్‌లో ఓ ఇంటిని కాజేసేందుకు అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ఒంటరి మహిళ అయిన యజమానురాలు చనిపోవడంతో నకిలీ వీలునామాలతో జీపీఏ చేసుకొని ఆస్తి మాదే అంటున్నారు. మృతురాలి రక్త సంబంధీకులను ఇంట్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు. ఇంటిపై దాడి చేయడమే కాకుండా తిరిగి వారిపైనే ఫిర్యాదు చేయడం గమనార్హం. పోలీసులు సైతం అక్రమార్కులకు వంత పాడుతుండటంతో బాధితులు ఇంటిని వదిలి వెళ్లిపోయారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికి చెందిన సుసర్ల కనకదుర్గ అనంతపురం నగరంలోని సత్యసాయి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. 15 ఏళ్ల కిందటే కళాశాల సమీపంలోనే సర్వే నంబరు 309లో 6.48 సెంట్ల స్థలం కొని ఇల్లు నిర్మించుకున్నారు. వివాహం కాకపోవడంతో ఒంటరిగానే జీవించేవారు. గతేడాది నవంబరులో రాజమహేంద్రవరం సమీపంలో జరిగిన రోడు ప్రమాదంలో ఆమె మరణించారు. కనకదుర్గకు వారసులు లేరని తెలుసుకున్న స్థానిక తెదేపా నాయకుడు (కార్పొరేటర్ భర్త) ఆమె ఇంటిపై కన్నేశారు. హిందూపురానికి చెందిన బి.శకుంతలకు తన తదనాంతరం ఆస్తి చెందేలా కనకదుర్గ వీలునామా రాసినట్లు పత్రాలు సృష్టించారు. తర్వాత శకుంతల నుంచి పుట్టపర్తికి చెందిన ఈ.శేఖర్ అనే వ్యక్తికి జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేశారు. ఇప్పుడు కనకదుర్గ సోదరుడి కుమారుడు సాయి మనోహర్ ఇంటిని శుభ్రం చేయించడం కోసం అనంతపురం వచ్చారు. ఈ క్రమంలోనే కొందరు రౌడీలు ఇంటి వద్దకు వెళ్లి సామగ్రి ధ్వంసం చేశారు. సీసీ కెమెరాలు, విద్యుత్తు మీటరును పగలకొట్టి హల్‌చల్ చేశారు. తిరిగి బాధితులపైనే వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. తాము సదరు ఆస్తిపై జీపీఏ చేసుకున్నామని, తమ ఇంట్లోకి కొందరు దౌర్జన్యంగా వచ్చారని బాధితులపైనే ఫిర్యాదు చేయడం గమనార్హం. పోలీసులు సైతం అక్రమార్కులకు వంతపాడేలా సాయి మనోహర్‌కు ఫోన్ చేసి స్టేషన్‌కు రావాలని చెప్పారు. దీనికితోడు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి, పగలు ఇంటి చుట్టూ తిరుగుతుండటంతో భయపడిన బాధితులు డీఎస్పీని ఆశ్రయించారు.

పట్టపగలే దారుణ హత్య

వివాహేతర సంబంధమే కారణమని అనుమానం



చంద్రశేఖర్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని రాజీవ్ కాలనీలో నివాసం ఉంటున్న పంచాయతీ ఒప్పంద కార్మికుడు చంద్రశేఖర్(50) సోమవారం ఇంటిలో పడుకొని ఉన్న సమయంలో దారుణహత్యకు గురయ్యాడు. విధులు ముగించుకుని వచ్చి భోజనం చేసి మంచంపై నిద్రిస్తుండగా అతని ఎదురింటిలో నివాసం ఉంటున్న నాగరాజు అనే వ్యక్తి కిరాతకంగా మెడ, చేతిపై కొడవలితో నరకడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. హంతకుడు అక్కడి నుంచి కొడవలిని ఓవస్త్రంలో చుట్టుకొని అందరూ చూస్తుండగానే నడచుకుంటూ వెళ్లిపోయాడు. మృతుని సమీప బంధువులు వెంబడించి ఆర్టీసీ బస్టాండు రోడ్డులో పట్టుకుని దేహశుద్ధిచేసి ఆటోలో పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించారు. సీఐ శేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు, కాలనీ వాసుల వివరాల మేరకు చంద్రశేఖర్ గతంలో ప్రైవేటు డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. భార్య, ముగ్గురు కుమార్తెలు. ఇటీవలే పంచాయతీలో ఒప్పంద కార్మికుడిగా చేరి చెత్త తరలించే వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో సోమవారం ఈసంఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధమే ఇందుకు కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాగరాజు భార్య ఆరేడు నెలల క్రితమే పుట్టింటికి వెళ్లిపోయిందని అందుకు చంద్రశేఖర్ కారణమన్న కక్షతో హత్యచేసి ఉంటాడని అంటున్నారు. మృతుడి కుమార్తె ప్రభావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: యాచకులుగా గ్రామాల్లోకి వచ్చి తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్సై శివ తెలిపారు. సోమవారం గుండ్లపల్లి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా చోరీల పుట్ట వెలుగులోకి వచ్చింది. కర్ణాటక రాష్ట్రం జగలూరు తాలూకా చిక్కేహళ్లి గ్రామానికి చెందిన కుంటన్న అలియాస్ అంజనేయ, మజ్జిగశివప్ప అలియాస్ శివన్నలు బెళుగుప్ప మండలంలోని గొల్లలదొడ్డి, యలగలవంకతండా, రామసాగరం, కళ్యాణదుర్గం, కర్ణాటక ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిసింది. వీరు పగలంతా గ్రామాల్లోకి వెళ్లి పాత సమానం, ప్లాస్టిక్ సేకరించడం, వెంట్రుకలు కొనుగోలు చేయడం తదితరాలు చేస్తూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి రాత్రివేళ చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. ముఠా సభ్యుల్లో వంశీ, దేవేంద్ర, అర్జున్ అలియాస్ గోపాల్ అనే ముగ్గురు దొంగలు పరారీలో ఉన్నారు. వీరి నుంచి 34 గ్రాముల బంగారం, 15 తులాల వెండి, రూ. 1.4 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. దొంగలను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన ఏఎస్సై రామదాసు, శిక్షణ ఎస్సై శివ, కానిస్టేబుళ్లు మహమ్మద్‌బాషా, ముక్కణ్ణేశ్వర, శివప్ప, మహేష్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

M.Sc. నర్సింగ్ కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి
మేనేజ్‌మెంట్ కోటా నందు పరిమిత సీట్లు కలవు
అర్హత: B.Sc. నర్సింగ్ With One Year Experience
Post Basic నర్సింగ్ With One Year Experience
చివరి తేది: 03-01-2026
Speciality Seats: Medical Surgical Nursing, OBG, Paediatric Nursing, Psychiatric Nursing and Community Health Nursing
సంప్రదించండి: డా॥ బి.బాలాకుమారి
శ్రీ సాయి నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్
గుత్తి రోడ్, అనంతపురము.
సెల్: 9701005534, 9490494481

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

క్రిస్మస్, నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111

TO LET

COMMERCIAL

Com Building G+1 for rent at Adimurthy Nagar, Subhash Road, Anantapur for Offices, schools, hospitals etc. M: 9515719529

JOBS

Wanted: Nurses, Custodians, Tutors, Councillor, Computer Teacher. Montessori Elite EM School, ATP. ✆ 7386261972, 9052061355.

ఇంటర్ కాలేజీలో పనిచేయడానికి మహిళా టెలీకాలర్స్ కావలెను. సంప్రదించండి: ✆ 8019989913.

FACULTY/ TEACHERS

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds — 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు: 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఎండు మిరప సీజన్.. తెగుళ్ల భరతం పడదాం!

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుతం ఎండు మిరపలో తెగుళ్లను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకొంటే పంట దిగుబడులతో పాటు నాణ్యత పెంచుకొనే అవకాశం ఉంటుందని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చెంద్రాయుడు, ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్, ఉద్యాన అధికారి కృష్ణతేజ పేర్కొన్నారు. ప్రస్తుతం మిరప పూత, కాయ దశలో ఉంది. శీతాకాలంలో ఎండు, బూడిద, కాయకుళ్లు తెగుళ్లు, నల్లతామర పురుగు, జెమిని వైరస్ ఎక్కువగా ఆశిస్తాయి. తెగుళ్ల తీవ్రతను బట్టి 7-10 రోజుల తేడాతో రెండు లేదా మూడు సార్లు నివారణ మందులను పిచికారీ చేయవచ్చు.

ఎండు తెగులు

మొక్కలు ఎండు పూత, పిందె, ఆకులు రాలి పోతాయి. అలాంటి సమయంలో లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి ద్రావణాన్ని ఎండిన చెట్ల మొదళ్లలో తడిపి, నత్రజని, నీటితడులు తగ్గించాలి. పంట మార్పిడి తప్పని సరిగా చేయాలి. ట్రైకోడెర్మాతో వృద్ధిపరిచిన పశువుల ఎరువు వేస్తే తెగుళ్లను కట్టడి చేయవచ్చు.

జెమిని వైరస్ లేక ఆకుముడత విజృంభిస్తే

ఈ తెగుళ్లు ఎక్కువగా తెల్లదోమ ద్వారా వ్యాపిసాయి. తెగుళ్లు ఆశించిన మొక్కల ఆకులు చిన్నగా మారి బొబ్బలు ఏర్పడి ముడుచుకుంటాయి. దీని నివారణకు లీటరు నీటిలో ఒక మి.లీ ఫెన్‌ప్రోపత్రీన్ ఫైరి ప్రాక్సీఫిన్ లేదా 2.5 గ్రాముల డైఫెన్‌థయూరిన్ ఇథోఫిన్ ప్రాక్స్ లీటరు నీటిలో కలిపి పంటకు పిచికారీ చేయాలి.

నల్లతామర పురుగు

మిరపలో నల్లతామర తల్లిపురుగు ఎక్కువగా పూతలో గమనించవచ్చు, ఆకులు, పూత, కాయలను ఆశించి నష్టపరుస్తాయి. నివారణకు రైతులు సామూహికంగా ఎకరానికి 20-30 జిగురు పూసిన నీలి, పసుపు, తెలుపు రంగు అట్టలను పంటలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవాలి. వేపనూనె పదివేలు పీపీఎం లీటరు నీటికి ఒక మి.లీ లేదా ఐసోసైక్లోసిరం లేదా ఫ్లూక్సామెటామైడ్ 0.8 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

కాయకుళ్లు మొదలైతే

పండు కాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడితే కాయలు కుళ్లి పోతాయి. దీని నివారణకు లీటరు నీటికి ప్రొపికొనజోల్ ఒక మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 0.5 మి.లీ లేదా, ఒక మి.లీ అజాక్సిట్రోబిన్ చొప్పున పూత, కాయలు పండు మారే సమయంలో పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఆకులు అడుగున తెల్లటి బూడిద కలిగిన మచ్చలు ఏర్పడుతాయి. ఆకులు పండు వారి ఆకులు రాలిపోతాయి. నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా మైక్లోబ్యూటానిల్ ఒక గ్రాము లేదా హెక్సాకోవజోల్ 2 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మేలు.

ఉల్లిలో మేలైన పంట సాధించాలంటే

శాస్త్రవేత్తల సూచనలతో దిగుబడులు సాధ్యం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : ఉల్లి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు పంటలో కలుపు యాజమాన్య పద్ధతులు సక్రమంగా నిర్వహించాలని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. ఉల్లి వేసుకునే ముందు కలుపు నివారణకు రైతులు ఆక్సీఫ్లోరోఫెన్ 23 శాతం ఈసీ మందును ఎకరాకు 300 మి.లీ చొప్పున పిచికారీ చేసుకుంటే 30 రోజులపాటు కలుపు సమస్యలు రావన్నారు. వారానికోసారి నీటి తడులు క్రమం తప్పకుండా ఇవ్వడంతో పాటు, పంట 30 రోజులు, 60 రోజుల దశలో ఉన్నపుడు ఎకరానికి 60 కిలోల యూరియా, 15 కిలోల మ్యూరేట్ పొటాష్ పొలంలో చల్లుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

చిట్కా

సాగులో ఉన్న ఉల్లిపంట

సమస్య- సమాధానం

రైతేరాజు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** చరవాణి నంబరు: 62812 84235కు ఫోన్‌చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

సమస్య : పెసర పంట పూత, పిందె దశలో ఉంది. మారుకా మచ్చల పురుగులు ఆశించాయి. పురుగుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.- నాగేష్, వెంకటాపురం

సమాధానం: మారుకా మచ్చల పురుగులను నివారించడానికి రైతులు పంట పూత దశలో ఉన్నప్పుడు వేపనూనె 5 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పురుగుల ఉద్ధృతి అధికంగా ఉంటే క్లోరిపైరిఫాస్2.5 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

సమస్య : రబీ సీజన్‌లో వరిపంటను ఎప్పటి వరకు నాటుకునే అవకాశం ఉంది. -లక్ష్మిరెడ్డి,గోవిందపల్లి

సమాధానం: వరి రైతులు డిసెంబరు నెలాఖరు వరకు మాత్రమే పొలంలో నాట్లు వేసుకోవాలి. జనవరిలో నాటుకుంటే ప్రతికూల వాతావరణంలో పైరు ఎదుగుదల తగ్గి, దిగబడులు తగ్గుతాయన్నారు.

అరటి సాగు.. అదిరేటి లాభాలు

రైతు సూరి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని ఇందుకూరు గ్రామానికి చెందిన రైతు సూరి పదేళ్లుగా అరటిసాగులో మెలకువలు పాటిస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. రెండు ఎకరాల్లో ఏడాది కిందట అరటి సాగు చేశారు. ముందుగా ఐదు మడకలతో భూమిని దున్నించి పేడ ఎరువులు వినియోగించారు. హైదరాబాద్ నుంచి కేఎఫ్ రకానికి చెందిన అరటి మొక్కలు ఒక్కోటి రూ. 15తో కొనుగోలు చేశారు. ఎకరాకు 1300 మొక్కలు చొప్పున రెండు ఎకరాల్లో 2,600 మొక్కలను 5X5.5 దూరంలో నాటించారు.

★ మొదటి నుంచి అరటిలో సిగటోక, ఆకులపై నల్లమచ్చ, ఆకులు ఎండిపోవడం వంటి తెగుళ్లు వ్యాపించాయి. కాయ దిగుబడి వచ్చాక నల్లమచ్చ, కాయ కుళ్లు తెగులు ఉద్ధృతి చెందకుండా మందులు పిచికారీ చేయడంతో వాటిని నివారించారు. మొత్తం పెట్టుబడికే రూ. 3 లక్షలు ఖర్చుపెట్టారు.

దిగుబడి ఇలా...

ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో అరటి గెలలు మంచి పరిమాణంతో నాణ్యతగా వచ్చాయి. ఈనెల 21న మొదటి కోత కోయగా 30 టన్నులు దిగుబడి వచ్చింది. పులివెందులకు చెందిన వ్యాపారులు తోటదగ్గరే కొనుగోలు చేశారు. మార్కెట్‌లో ధరలు పెరగడం బాగా కలిసొచ్చింది. టన్ను రూ. 20 వేలతో విక్రయించగా రూ. 6 లక్షలు వచ్చింది. పెట్టుబడి రూ. 3 లక్షలు పోయి రూ. 3లక్షలు లాభం మిగిలింది. ఇంకా రెండు, మూడు కోతలు వస్తాయని, ధరలు ఇలానే ఉంటే మరో ఆరు లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

అరటి గెలలు

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

యార్డు అభివృద్ధిపై ఏకాభిప్రాయం

మాట్లాడుతున్న మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి

కళ్యాణదుర్గం గ్రామీణం: మార్కెట్‌యార్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాల్లోనే కళ్యాణదుర్గం యార్డు 'స్వచ్ఛాంధ్ర' మార్కెట్‌గా ఎంపికైందని చెప్పారు. ప్రహరీ, శుద్ధజల ప్లాంట్లు, మరుగుదొడ్లు, నీటి పైప్‌లైన్ల ఏర్పాటుకు రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్లు ఆహ్వానించి పనులు చేయిస్తామని చెప్పారు. వైస్‌ఛైర్మన్ రాజశేఖర్, కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజరు కేశవకుమార్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

గడేహోతూరు పీహెచ్‌సీలో సిబ్బందిని ప్రశ్నిస్తున్న జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ జయలక్ష్మి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం గడేహోతూరు పీహెచ్‌సీని సోమవారం జిల్లా అదనపు వైద్యాధికారి డీఎల్ఏటీఓ డాక్టర్ జయలక్ష్మి తనిఖీ చేశారు. పల్స్ పోలియో, ఇంటింటి సర్వే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మారుతి, పద్మ, పీఎంఓ నాగన్న, డీపీఎంఓ రామదాసు, ఎంపీహెచ్ఈఓ విజయ్‌కుమార్, ఏఎన్ఎం చాముండేశ్వరి పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శికి సన్మానం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కిసాన్ మోర్చా జిల్లా నూతన కమిటీలో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన తలారి కిష్టప్పకు స్థానం దక్కింది. సోమవారం అనంతపురం భాజపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా తలారి కిష్టప్పను నియమిస్తూ భాజపా జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్ నియామక పత్రం అందజేశారు.

రుణం సద్వినియోగం.. ఉపాధికి ఊతం

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం, కూడేరు(ఉరవకొండ): జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు మహిళా సంఘాల్లో సభ్యురాలిగా చేరి స్వశక్తితో ముందుకెళ్తున్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రుణాన్ని వినియోగించుకొంటూ ఉపాధి బాటలో పయనిస్తున్నారు. ఇంటిపట్టునే తమ పనులు చేసుకొంటూ ఆదాయం పొందుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఇంటి పట్టునే ఆదాయం: కవిత

మహిళా సంఘం ద్వారా మంజూరైన రూ.2 లక్షల రుణంతో డ్రెస్ మెటీరియల్ కొనుగోలుతోపాటు కుట్టుకు సంబంధించిన దారాలు, లైనింగ్ క్లాతులు తీసుకొచ్చి పట్టణంలో చౌడేశ్వరి ఆలయం సమీపంలో వ్యాపారం ప్రారంభించా. గతంలో నా భర్త సోమశేఖర్ టైలరింగ్ పని చేసేవారు. అతడి సాయంతో నేనూ కుట్టు పనులు నేర్చుకున్నా. ఇప్పుడు భార్యాభర్తలం ఇద్దరం ఇంటిపట్టునే ఉంటూ స్వయం ఉపాధి పొందుతున్నాం. చీరలకు పాల్సు, జాకెట్లు, డిజైన్లు కుడుతున్నా. ప్రస్తుతం యువతుల డ్రెస్సులకు సంబంధించి మెటీరియల్‌ను లాట్‌గా తెచ్చుకొచ్చి విక్రయించడంతోపాటు కుడుతున్నాం. పెట్టుబడి పోగా నెలకు రూ.30 వేల వరకు మిగులుతోంది. బ్యాంకుకు కంతులు సక్రమంగా కడుతూ జీవనోపాధిని మరింతగా మెరుగుపరుచుకుంటున్నాం.

అధిక వడ్డీల బెడద తప్పింది: వందన

పీజీ పూర్తయ్యాక ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే ఏడేళ్లుగా మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. సంఘం ద్వారా రూ.2 లక్షలు రుణం తీసుకుని భర్త గురుప్రసాద్ సహకారంతో కూడేరులో ఫ్యాన్సీ స్టోర్, చరవాణుల సర్వీసు దుకాణం ఏర్పాటు చేసుకున్నాం. పొదుపుతోపాటు కుటుంబ పోషణ సులభంగా సాగుతోంది. బయట రుణాలు తీసుకుంటే, అధిక వడ్డీలతోపాటు వాటిని వెంటనే చెల్లించాలన్న ఒత్తిడి పెరిగేది. సంఘంలో రుణంతో అనుకున్న స్వయం ఉపాధిని పొందుతున్నా. క్రమతప్పకుండా రుణం తిరిగి చెల్లించొస్తున్నాస్తున్నా.

పెన్నహోబిలం హుండీ ఆదాయం రూ.23.81 లక్షలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సోమవారం హుండీల్లోని నగదును లెక్కించారు. వీటిద్వారా 107 రోజులకు రూ.2381920 ఆదాయం వచ్చినట్లు ఈవో తిరుమలరెడ్డి పేర్కొన్నారు. నగదును ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. లెక్కింపు ప్రక్రియను దేవదాయ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి పర్యవేక్షించారు.

మీరెక్కడుంటే.. మేమక్కడికొస్తాం!

పోలియో చుక్కలు వేయడానికి పొలాలకు వెళ్తున్న సిబ్బంది

ఆదివారం జిల్లా వ్యాప్తంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా. . మిగిలిపోయిన వారికి సోమవారం చుక్కల మందు వేయడానికి వైద్యసిబ్బంది ఇళ్లబాట పట్టారు. రాయదుర్గం మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లోని 5,377 ఇళ్లను సందర్శించి 331 మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు ఆవులదట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ రామాంజినేయులు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, రాయదుర్గం గ్రామీణం

క్రికెట్ పోటీల్లో కళ్యాణదుర్గం జయకేతనం

విజయం సాధించిన జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో కళ్యాణదుర్గం జట్టు గెలిచింది. సోమవారం విన్సెంట్ డీపాల్ మైదానంలో జరిగిన పోటీలో కళ్యాణదుర్గం జట్టు గుంతకల్లు డివిజన్ జట్టుపై ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుంతకల్లు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 93 పరుగులు చేసింది. కళ్యాణదుర్గం జట్టు కేవలం 9 ఓవర్లలోనే 94 పరుగులు చేసి విజయభేరి మోగించింది. కళ్యాణదుర్గం జట్టు బ్యాటర్ హాన్సిక్ 39 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. ఈ అవార్డును రాప్తాడు ఎంఈఓ మల్లికార్జున, బ్రహ్మసముద్రం ఎంఈఓ ఓబుళపతి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ పోటీలను ఉప డీఈఓ మల్లారెడ్డి ప్రారంభించారు. పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పీడీలు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, నారాయణ, మంజుల, గౌసియాలు పాల్గొన్నారు. మంగళవారం ఫైనల్ పోటీ అనంతపురం కళ్యాణదుర్గం జట్ల మధ్య జరుగుతుంది. అలాగే త్రోబాల్ పోటీలు కూడా అనంతపురం జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతాయి.

పోటీతత్వాన్ని అలవర్చుకోండి

కళ్యాణదుర్గం జ్యోతిర్మయి కళాశాలలో విజేతలకు బహుమతులు ఇస్తున్న కరస్పాండెంట్ రాము, అధ్యాపకులు

కళ్యాణదుర్గం: అన్ని పరీక్షల్లో భాగస్వాములై ఉన్నతి సాధించాలని జ్యోతిర్మయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రాము పేర్కొన్నారు. సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్విజ్ పోటీల్లో ఇంటర్ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. బైపీసీ(ద్వితీయ) చదువుతున్న అలేఖ్య, ప్రథమ సంవత్సరం చదువుతున్న మైథిలి, ఎంపీసీ(ద్వితీయ) చదువుతున్న పావని పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల కరస్పాండెంట్ రాము, అధ్యాపకులు విజేతలకు బహుమతులు అందజేశారు.

రాయదుర్గం పట్టణం: బాలగంగాధర బాలికోన్నత పాఠశాలలో విజేతలతో హెచ్‌ఎం రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు

రాయదుర్గం పట్టణం: చిన్న వయసు నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని హెచ్‌ఎం రవీంద్రారెడ్డి తెలిపారు. బాలగంగాధర బాలికోన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో హర్షిత(9వ తరగతి), ద్వితీయ స్థానంలో హరిచందన(9వ తరగతి), తృతీయ స్థానంలో సమీక్ష(7వ తరగతి) నిలిచారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముస్తూరప్ప, శివగంగమ్మ, జ్యోతి, జయలక్ష్మి, శిరీష, వీణాకుమారి, గీతావాణి, వరలక్ష్మి, రియానా, పి.జ్యోతి, అరుణ పాల్గొన్నారు.

24న రేషన్ డీలర్ల సమావేశం

ఉరవకొండ, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి రేషన్ దుకాణాల డీలర్ల సమావేశాన్ని ఈనెల 24న ఉరవకొండలోని తొగటవీరక్షత్రియ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండయ్య సోమవారం పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు చెప్పారు. దీనిని డీలర్లు గుర్తించి, అందరూ హాజరు కావాలని ఆయన సూచించారు.

క్రైం కార్నర్

పాలిటెక్నిక్ కళాశాలలో గొడవ!

కళ్యాణదుర్గం గ్రామీణం: బోరంపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం విద్యార్థులు ఒకరిపై మరొకరు కర్రలతో దాడులు చేసుకునేందుకు... ఒకరికి గాయాలు పడటంతో చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియరాలేదు.

యువకుడిపై దాడి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: [illegible] కోత మిషన్‌ను తన ఇంటి వద్ద పెట్టవద్దని చెప్పినందుకు కోపం పెంచుకున్న బెళుగుప్పకు చెందిన కురుబ మారెన్న తనపై దాడిచేసి గాయపర్చినట్లు ప్రతాప్‌రెడ్డి అనే యువకుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పార్వతీనగర్‌లో విద్యుత్తు తీగ చోరీ

కళ్యాణదుర్గం గ్రామీణం: పార్వతీనగర్‌లో నిర్మాణంలో ఉన్న గోపాల్ రెడ్డికి చెందిన ఇంటిలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్తు తీగ కత్తిరించుకెళ్లినట్లు బాధితుడు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆటో బోల్తా.. కార్మికుడి మృతి

రాజంపేట గ్రామీణ: కడప జిల్లా రాజంపేటలో భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్న వజ్రకరూరు మండలం ఎన్ఎన్‌పీ తండాకు చెందిన నాగరాజు నాయక్(45) సోమవారం ఆటో బోల్తాపడిన ప్రమాదంలో దుర్మరణం చెందినట్లు మన్నూరు సీఐ ప్రసాద్‌బాబు తెలిపారు.

తిమ్మాపురంలో ప్రమాదవశాత్తు వ్యక్తి..

కంబదూరు, న్యూస్‌టుడే: ఆదివారం రాత్రి తిమ్మాపురంలో గడంచు బండమీద కూర్చున్న శంకర్‌గౌడు(46) ప్రమాదవశాత్తు వెనుకకు పడిపోయారు. దీనిని ఎవరు గుర్తించలేదు. సోమవారం ఉదయాన్నే అటుగా వెళ్లే వారు గమనించగా.. విగత జీవిగా పడి ఉన్నాడు. శంకర్‌గౌడ్‌కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

పగిలిన పైపులైన్... నీటి వృథా

పీఏబీఆర్ నుంచి వివిధ గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ కూడేరు మండలం మరుట్ల-1 గ్రామం వద్ద పగిలిపోయింది. వారం రోజులుగా తాగునీరు భారీగా వృథాగా పోతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఇది ప్రధాన దారిని ఆనుకునే ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామాలకు నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుంది. సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి మరమ్మతులు చేయించే దిశగా తగు చర్యలు చేయాలని పలువురు కోరుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ షఫ్రీన్ 'న్యూస్‌టుడే'తో సంప్రదించగా.. మాట్లాడుతూ తక్షణం మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు.
- న్యూస్‌టుడే, కూడేరు(ఉరవకొండ)

నిర్మించారు.. నిరుపయోగంగా మార్చారు

వజ్రకరూరు మండలం పీసీ కొత్తకోట గ్రామంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన సచివాలయ భవనం పనులు పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా... భవనం వినియోగించుకోవడం లేదు. ప్రజలు, సచివాలయ సిబ్బంది అరకొర సౌకర్యాలు మధ్య పాత భవనంలోనే విధులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కొత్త భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, వజ్రకరూరు

పిల్లలు ఇది కాలువ.. జాగ్రత్త!

విడపనకల్లు మండలం కరకముక్కల సమీపంలో గుంతకల్లు బ్రాంచి కెనాల్‌లో నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఆదివారం సెలవు కావడంతో వ్యవసాయ పనులకు వచ్చిన తల్లిదండ్రుల వెంట వచ్చిన పిల్లలు కెనాల్ కాలువ మెట్లపై ప్రమాదకరంగా కూర్చొని ఆడుకుంటున్నారు. పెద్దల పర్యవేక్షణ లేకుండా కాలువలోకి దిగితే ప్రమాదమే కదా. ! పిల్లల సరదా ప్రమాదకరంగా మారకుండా ఉండాలంటే తల్లిదండ్రులు వారిని ఓ కంట కనిపెట్టాలి.
- న్యూస్‌టుడే, విడపనకల్లు

సిమెంటు రోడ్డు వేయరూ!

వజ్రకరూరు మండలం గడేహోతూరు బస్టాండు సమీప బీసీ కాలనీలోని ఇళ్లలోని వ్యర్థపు నీరు రోడ్డుపై చేరుతుండటంతో అపరిశుభ్రంగా మారుతోంది. పిల్లలు, వృద్ధులు అటుగా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షానికి అక్కడి గుంతల్లో నీరుచేరి దుర్వాసనతోపాటు దోమల ఉద్ధృతి పెరుగుతోంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు సిమెంటు దారితోపాటు సైడు కాలువలు నిర్మించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, వజ్రకరూరు

తెదేపాలో చేరికలు.. సంబరాలు

కుందుర్పి: అపిలేపల్లిలో వైకాపా నాయకుడు కురుబ మారుతి సోమవారం మాజీ తెదేపా మండలాధ్యక్షుడు కర్తనపర్తి రామాంజినేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈరన్నల సమక్షంలో తెదేపాలో చేరారు.

రాయదుర్గం: తెదేపా జిల్లా అధ్యక్షుడుగా ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూలనాగరాజును ఎంపిక చేయటంపై సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని వినాయక కూడలిలో తెదేపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. తెదేపా నాయకులు మురళి, రంగస్వామి, తిప్పేరుద్ర, గోవిందప్ప, మోహనరంగల ఆధ్వర్యంలో కేక్‌కోసి పంచారు.

సీఎం సహాయనిధి మంజూరు

ఉరవకొండ: నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు రూ.35.71లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరవగా.. సోమవారం తెదేపా జిల్లా సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు ఉరవకొండ మండలం కౌకుంట్లలో చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చెక్కులు చూపుతున్న లబ్ధిదారులతో తెదేపా నాయకులు

ఊరూరా గణిత దినోత్సవం

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజం జయంతిని పురస్కరించుకుని గణితశాస్త్ర దినోత్సవాన్ని సోమవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లోని పలు విద్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో గణిత నమూనా ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. రాయదుర్గం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుపరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు.

ప్రయాణికులకు ఒకటీరెంటికి ఇబ్బందులు

బస్టాండ్ ప్రాంగణంలో తాళం వేసిన మరుగుదొడ్డి

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం: బస్సుల రాకపోకలు, వందల సంఖ్యలో ప్రయాణికులతో కళ్యాణదుర్గం బస్టాండ్ నిత్యం రద్దీగా ఉంటోంది. కొన్నాళ్లుగా స్త్రీశక్తి సర్వీసులు తిరుగుతుండటంతో గతంలో కంటే ప్రస్తుతం ప్రయాణికుల సంఖ్య రోజుకు 11 వేలకు పైగానే ఉంటోంది. వీరంతా బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. బస్టాండ్ ఆవరణలోని ఓ మూత్రశాలలకు తాళం వేయగా మరోకటి అధ్వానంగా మారింది. ఉన్న దానిలో నీటి వసతి, శుభ్రత కరవైంది. ఎటుచూసినా అపరిశుభ్రత నెలకొంది. ఎవరైనా ప్రయాణికులకు ఆ సమయంలో ఒకటి, రెండింటికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. కాలకృత్యాలు తీర్చుకొనేందుకు ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. వీటి కోసం ఆరుబయటకు వెళ్లారంటే వచ్చేలోపే ఆయా మార్గాల్లో వెళ్లే బస్సులు వెళ్లిపోతుండటంతో అనేక పాట్లు తప్పడం లేదు. సంబంధిత అధికారులు దృష్టిసారించి శౌచాలయాలు ఉపయోగంలోకి వచ్చేలా కృషి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్టీసీ డీఎం రామచంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మూత్రశాలలు శుభ్రం చేయించి ఉపయోగంలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

పంచాయతీ విభజనపై భిన్నాభిప్రాయాలు

సంతకాలు సేకరించిన పత్రాలు ఇరు గ్రామాల ప్రజలకు చూపుతున్న కార్యదర్శి నాగభూషణం

విడపనకల్లు, ఉరవకొండ: విడపనకల్లు మండలం పాల్తూరు పంచాయతీ విభజన అంశంలో ప్రజలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. దీని పరిధిలో గాజుల మల్లాపురం గ్రామం 70 ఏళ్లుగా మజరా గ్రామంగా కొనసాగుతోంది. ఇటీవల మల్లాపురం వాసులు తమ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించారు. ఇందునిమిత్తం సోమవారం పాల్తూరులో సుంకులమ్మ ఆలయం వద్ద కార్యదర్శి నాగభూషణం పర్యవేక్షణలో గ్రామసభను ఏర్పాటు చేశారు. దీనికి రెండు గ్రామాల నుంచి ప్రజలు తరలిరావడంతో ఆ ప్రదేశం కిటకిటలాడింది. మల్లాపురం వారు ప్రత్యేక పంచాయతీ కావాలని, పాల్తూరు వారు పంచాయతీని విడదీయరాదని భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అధికారులు విభజనకు అనుకూలంగా, వ్యతిరేఖంగా వేర్వేరుగా సంతకాలను సేకరించి ఉన్నతాధికారులకు పంపి తగు చర్యలు తీసుకోనున్నట్లు కార్యదర్శి తెలిపారు. గ్రామీణ ఇన్‌ఛార్జి సీఐ మహానంది, ఎస్సై మురహరిబాబు ఆధ్వర్యంలో పోలీసులను మొహరించారు.

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

కంబదూరు, న్యూస్‌టుడే: సుమారు 200 క్రైస్తవ కుటుంబాలకు సోమవారం నూతన వస్త్రాలను తెదేపా యువ నాయకుడు ధర్మతేజ పంపిణీ చేశారు. తన మామ ఎమ్మెల్యే అమిలినేని ఆదేశాల ప్రకారం నూతన వస్త్రాలు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ శివన్న సీనియర్ నాయకులు గాజులశ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి, తలారి ఎర్రిస్వామి, లింగాసురేంద్ర, రామ్మోహన్, వెంకటేశులు, రాజ, మారుతి, తిమ్మరాయుడు, నాగరాజు, సుబ్బరాయుడు, సుధాకర్ పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా యువ నాయకుడు ధర్మతేజ

గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంపై ఫిర్యాదు

కుందుర్పి, న్యూస్‌టుడే: మలయనూరు గ్రామ పంచాయతీ విభజన ప్రక్రియలో క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం తీరుపై గ్రామ తెదేపా నాయకులు, ఇతర ప్రజలు కళ్యాణదుర్గం డివిజనల్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. 90 శాతం విభజనకు అనుకూలంగా తీర్మానించిన పత్రాలను ఉన్నతాధికారులకు పంపకుండా గ్రామ కార్యదర్శి రామాంజినేయులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. వెంటనే సదరు వ్యక్తిపై తగు చర్యలు తీసుకుని పంచాయతీని విభజన చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ తెదేపా అధ్యక్షులు ధనుంజయ, గంగాధర, నాయకులు సంజీవస్వామి, రాజ్‌కుమార్, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

డీఎల్‌డీవోకు వినతిపత్రం ఇస్తూ...

జీవితంలో లక్ష్యం తప్పనిసరి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదివే వయసు నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని ఎంఈవోలు ఆర్సిద్ మహమ్మద్, వెంకటరమేశ్ పేర్కొన్నారు. సోమవారం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'కెరీర్ ఎగ్జిబిషన్'లో వారు మాట్లాడారు. అనంతరం ముగ్గురి విజేతలకు బహుమతులు అందించారు. ఆదర్శ ప్రిన్సిపల్ రంజిత్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో హెచ్‌ఎం, నిర్వాహకులు

ప్రకటన

K.చాంద్ బాషా S/o కణేకల్లు పీరా సాహెబ్, D.No. 2/64, నేత్రపల్లి గ్రా॥, (పో), గుమ్మఘట్ట (మం), రాయదుర్గం (తా), అనంతపురం (జిల్లా), Doc.No. 3748/2015, సర్వే నం.లు : 201-A-6.28, 201-B-9.32, 202-A-4.15, 33వ ప్లాటు నెంబరుకు **చెక్కుబంది : తూర్పు:** 48వ ప్లాటు, **పడమర:** రస్తా, **ఉత్తరం:** 34వ ప్లాటు, **దక్షిణం:** కరేగౌడ్ర పార్వతమ్మ భూమి, Open Site. పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలి

రాయదుర్గం గ్రామీణం: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని కోరుతూ రాయదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సీపీఐ నాయకులు డిప్యూటీ ఎంపీడీఓ మురళికృష్ణకు వినతిపత్రం సమర్పించారు.

కళ్యాణదుర్గం: ఉపాధి పథకం పేరు మార్పు తగదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ఆర్డీవో వసంతబాబకువినతిపత్రం అందజేశారు.

వజ్రకరూరు: 'జీ.రాంజీ' పేరుతో తెచ్చిన చట్టాన్ని ప్రభుత్వం రద్దుచేయాలని సీపీఎం ఆధ్వర్యంలో వజ్రకరూరులో ధర్నా నిర్వహించి తహసీల్దార్ నరేష్‌కుమార్‌కు వినతి అందజేశారు.

ఉరవకొండ: కేంద్రం తీసుకొచ్చిన కొత్త పథకంతో కూలీలకు పని లభించడం కష్టంగా మారనుందని సీపీఎం, సీపీఐ నాయకులు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ మహబూబ్‌బాషాకు వినతిపత్రం ఇచ్చారు.

ఆర్డీవోకు విన్నవిస్తున్న సీపీఐ నాయకులు గోపాల్

విడపనకల్లు: కొత్త చట్టాన్ని రద్దు చేయాలని విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం, సీపీఐ నాయకులు బాలరంగయ్య, రంగారెడ్డి, చిన్నరాయుడు, వెంకటేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

శెట్టూరు: ఉపాధి పథకం పేరును మార్చరాదని కోరుతూ తాలూకా, మండల సీపీఐ నాయకులు సోమవారం శెట్టూరు తహసీల్దారు ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు.

బస్సు సౌకర్యం కల్పించాలని విన్నపం

కంబదూరు, న్యూస్‌టుడే: ఓబుగానిపల్లి నుంచి జెక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల నుంచి మండల కేంద్రం కంబదూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు తహసీల్దారు బాలకిషన్‌ను సోమవారం గ్రీవెన్స్ డేలో కోరారు. స్పందించిన తహసీల్దారు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వినికిడి పరికరం అందజేత

కళ్యాణదుర్గం: కంబదూరు మండలం గుద్దెళ్ల గ్రామానికి చెందిన చెన్నక్క వినికిడి లోపంతో బాధపడుతుండగా హైదరాబాద్‌కు చెందిన ఆంగ్ల అధ్యాపకురాలు తమలపాకుల సౌజన్య రూ.25 వేల విలువైన వినికిడి యంత్రాన్ని సోమవారం వైద్యురాలు గీతాపూజారి, వాలంటీర్ నాగరాజుల సహకారంతో అందజేశారు.

ప్రకటన

అమన్ కుమార్ S/o పవన్ కుమార్, D.No. 8-1-20, రాయదుర్గం (టౌన్) తాలూకా, అనంతపురం (జిల్లా), Doc. No. 6284/2024, సర్వేనం : 260-D2B Open Site **చెక్కుబంది తూర్పు:** Y.తిమ్మప్ప స్థలం, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** నా యొక్క ఖాళీ స్థలం, Open Site. పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

రాష్ట్రస్థాయి పోటీలకు నమూనాల ఎంపిక

విద్యార్థులు రూపొందించిన నమూనా

గుంతకల్లు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురపాలక పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నమూనా ఎంపిక అయింది. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పంటల అధిక దిగుబడి, భూమి పరిరక్షణ సంబంధించిన నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. నమూనాలను ప్రదర్శించడానికి విద్యార్థులు నందిత, దహనా అంజుమ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలియజేశారు. వీరిద్దరు మండల, జిల్లా ప్రథమ బహుమతులను అందుకున్నారని తెలిపారు.

శిల్పాల పనులు మొదలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో విమానగోపురం, గర్భాలయం, అర్ధమండపం, ముఖమండపం తర్వాత రాతితో నిర్మాణ పనులు మొదలయ్యాయి. దీంతో మతి అయిన రాళ్లకు సోమవారం ఈవో విజయరాజు, వేదపండితులు పూజలు నిర్వహించారు. తమిళనాడు నుంచి వచ్చిన కళాకారులు శిల్పాలుగా మలచడం వంటి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ప్రధాన అర్చకులు రామాచార్యులు, స్థపతి సుబ్రహ్మణ్యం, అర్చకులు పాల్గొన్నారు.

శిల్పాల పనులను ప్రారంభిస్తున్న ఈవో విజయరాజు తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో ఆర్టీసీ బస్టాండు దగ్గర సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయ వీధిలో రహదారి చెత్తచెదారం, మల విసర్జనతో అపరిశుభ్రంగా ఉంది. **- ఖాజీమొహిద్దీన్, స్థానికుడు**

సమాధానం: కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. **- వేణుగోపాలరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, గుంతకల్లు పురపాలక సంఘం**

-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్యలు ఎన్నడు తీరేనో..!

మున్సిపల్ అధికారులు సామగ్రిని ఉంచి తాళాలు వేసిన పాఠశాల

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణం మధ్యలో ఉన్న హనుమేశ్‌నగర్ కాలనీ ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని పాఠశాలకు రావడానికి విద్యార్థులు రైల్వేలైన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ధ్వంసం కావడం, మురుగు కాలువలు శిథిలమవ్వడం వంటి సమస్యలు పరిష్కారం కావడంలేదు.



ఇవీ సమస్యలు

● కాలనీలోని పురపాలక పాఠశాలలోని కొన్ని గదుల్లో మున్సిపాలిటీ వారు సామగ్రిని ఉంచి గదులకు తాళాలు వేశారు. పాఠశాలలో 250 మందికి పైగా విద్యార్థులున్నారు. గదుల కొరత కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ పాఠశాలతో పాటు రోటరీ, ఉర్దూ పాఠశాలలకు, ఎస్ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాలకు ఇందిరానగర్, హనుమేశ్‌నగర్ తదితర కాలనీల నుంచి విద్యార్థులు రావాలంటే గుంతకల్లు - కల్లూరు రైలు మార్గాన్ని దాటాలి. దీని వల్ల విద్యార్థులకు రైలు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. రోటరీ పాఠశాల సమీపంలో రైల్వేలైన్‌పై కాలినడక వంతెనను నిర్మించే ప్రతిపాదన కార్యరూపం దాల్చడంలేదు.

● ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లే చోట రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. మరమ్మతులకు అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. మురుగు కాలువలు ధ్వంసమై మురుగునీరు ముందుకు కదలక దోమలు విజృంభిస్తున్నాయి. రోటరీ పాఠశాలకు వెళ్లే రోడ్డు పక్కన మురుగు కాలువ లోతుగా ఉంది. ఇక్కడ రక్షణ వల పైన పూర్తిగా స్లాబ్ ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు ప్రమాదానికి గురౌతున్నారు. కాలనీలో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. నీటిని అందించే పథకం పూర్తిగా ఆగిపోయింది. కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వెంటనే పరిష్కరిస్తాం

కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి సమర్పించిన ప్రత్యేక ప్రణాళిక నిధులు విడుదల కావాల్సి ఉంది. విడుదల కాగానే పనులు చేపడతాం. రైల్వే లైన్ పైన కాలినడక వంతెనను నిర్మించే అంశాన్ని రైల్వే అధికారులు పరిశీలిస్తున్నారు. **- హరికృష్ణ, మున్సిపల్ ఏఈ**

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిఆర్.ఎస్.లో రైల్వేపెన్షనర్ల దినోత్సవ వేడుకలను విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక కార్యాలయం నుంచి పత్తికొండ రోడ్డు కూడలిలోని జ్యోతిరావు ఫూలే విగ్రహం వరకు ప్రదర్శన చేశారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 8వ వేతన సంఘంలో పెన్షనర్లకు వర్తించేలా, మెడికల్ అలవెన్స్‌ను రూ.వెయ్యి నుంచి రూ.5వేలకు పెంచేలా చూడాలని పెన్షనర్ల అసోసియేషన్ జోనల్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్యాలయం ఆదినారాయణ, పీడీ ప్రకాశం, ఏడీఎంఈ సుంకన్న, కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గుత్తిఆర్.ఎస్.లో ప్రదర్శన చేస్తున్న రైల్వే పెన్షనర్లు

ఆలయానికి కొత్త ఛైర్మన్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో కోదండరామస్వామి దేవస్థానానికి కొత్త ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం జరిగినట్లు దేవదాయశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధర్మకర్తల ఎన్నిక మండలి సభ్యుల్లో ఎంఎస్.లోకేంద్రనాథ్ ఆలయ ఛైర్మన్‌గా ఈనెల 27న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సోమవారం పేర్కొన్నారు. దీంతో ఆయనకు పట్టణ వాసులు అభినందనలు తెలిపారు.

లోకేంద్రనాథ్

మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని పాత బస్టాండులో సోమవారం గుత్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎన్. గాదిలింగప్ప 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వరబాబు(చిన్నబాబు) తన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అభిమానులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇసుక టిప్పరు జప్తు

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలం రాయలచెరువు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పరును సోమవారం పోలీసులు జప్తు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా పామిడి నుంచి ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి టిప్పరును ఎస్సై వెంకటరమణ సీజ్ చేశారు. తాడిపత్రి పట్టణానికి చెందిన మారుతీప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

పామిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పొగరూరు గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. సోమవారం పొగరూరు గ్రామానికి చెందిన సంజీవ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో జాతీయ రహదారిని దాటుతుండగా కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అతని తలకు, ఛాతికీ తీవ్రగాయలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. బాధితుల నుంచి ఇంకా ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

మహిళకు తీవ్ర గాయాలు

యల్లనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తిమ్మంపల్లి పెట్రోల్ బంకు సమీపంలో సోమవారం పాల వ్యాన్, కారు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఉన్న మహిళ తలకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొప్పేపల్లి గ్రామానికి చెందిన భాషా, హసీనా దంపతులకు ఒక కుమారుడు ఉన్నారు. వ్యక్తిగత పనులు పూర్తిచేసుకొని కుటుంబంతో ఆమె తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. చికిత్స నిమిత్తం తాడిపత్రికి తరలించారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

ఆధార్‌కార్డుల సమస్యలపై వినతి

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఆధార్‌కార్డులు లేక కొందరు, కార్డుల్లో తప్పుల కారణంగా కొందరు ప్రభుత్వం అమలుచేసే పథకాలను పొందలేకపోతున్నారని స్థానిక తెదేపా నాయకులు పేర్కొన్నారు. నాయకులు సోమవారం ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి సమస్యలపై చర్చించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కార్డుల్లో పేర్లు, జనన తేదీలు, చిరునామాల్లో ఉన్న తప్పులను సరిదిద్దుకోవడానికి సచివాలయాల్లో, తపాలా కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నా కార్డులు రాక ఇబ్బంది పడుతున్నారని వారు ఆర్డీఓకు సమర్పించిన వినతిపత్రంలో తెలియజేశారు. కార్యక్రమంలో యాదవ పెడరేషన్ డైరెక్టరు మస్తాన్‌యాదవ్, తెదేపా నాయకులు అంజి, కేశప్ప, హనుమంతు, సద్దాం, ఫజులు, సుధాకర్, నందీశ్వర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న తెదేపా నాయకులు

క్రమశిక్షణతో మెలగాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: కొత్తగా ఎన్నికైన పోలీసులు క్రమశిక్షణతో శిక్షణ పొందాలని ఎస్పీ జగదీష్, బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ సూచించారు. సోమవారం జంతులూరు వద్ద ఏర్పాటైన 14వ బెటాలియన్‌లో కొత్తగా ఎంపికైన 195 మంది పోలీసు సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ 9 నెలల శిక్షణా కాలంలో ప్రతి అంశాన్ని నేర్చుకోవాలన్నారు. నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల రక్షణకు కృషి చేయాలన్నారు. బెటాలియన్ అధికారులు కేశవరెడ్డి, శివారెడ్డి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ జగదీష్, కమాండెంట్ ప్రభుకుమార్

పథకం పేరు మార్పుపై ధర్నా

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వీబీ జీ రాం జీ పథకాన్ని వెంటనే రద్దు చేసి పాత పథకాన్ని కొనసాగించాలని సీపీఎం, సీపీఐ, న్యూడెమొక్రసీ, సంఘాలు, పలువురు నాయకులు పేర్కొన్నారు. పలు కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఆయా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోను రద్దుచేస్తూ, పనిదినాలు, వేతనాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, పలు సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

గుత్తి: గాంధీచౌక్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షపార్టీల నాయకులు

తాడిపత్రి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నా సీపీఐ, సీపీఎం నాయకులు

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

గుంతకల్లు పట్టణం, గుంతకల్లు న్యూస్‌టుడే: గుంతకల్లులో ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ లక్ష్మయ్య మాట్లాడుతూ రామానుజన్ ప్రపంచ మేధావులలో ఒకరని పేర్కొన్నారు. ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాంటిస్సోరి స్కూల్‌లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారీ చేసిన గణిత నమూనాలు ఆకట్టుకున్నాయి.

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. పద్మవాణీ పాఠశాల విద్యార్థులు పలు గణిత ఆవిష్కరణలు ప్రదర్శించారు. అలాగే శ్రీవాణీ పాఠశాలలోను ఆవిష్కరించారు.

కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

పొలం దారి వివాదంలో దాడి

బుక్కరాయసుద్రం, న్యూస్‌టుడే: పొడరాళ్ల గ్రామంలో పొలం దారి విషయంపై ఏర్పడిన వివాదంలో సుబ్బరాయుడు కుటుంబ సభ్యులపై పెద్దనాగభూషణ అతని కుటుంబ సభ్యులు దాడిచేసి గాయపరిచారు. సోమవారం వాగ్వాదం జరిగి సుబ్బరాయుడు ఇంట్లోకి చొరబడి వైకాపా కార్యకర్తలు పెద్ద నాగభూషణ, తిప్పన్న, వెంకటేషు, ఓబులేసు, చిన్న నాగభూషణం దాడులు చేశారు. సుబ్బరాయుడు, సావిత్రమ్మ, లింగమయ్య, రాధ, సుబ్రమణ్యం, అంజనేశ్వరి గాయపడ్డారు. రాధ 3 తులాల బంగారు గొలుసు పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతులకు పశువుల దాణాను పంపిణీ చేస్తున ఏడీఏ ఖదీర్‌బాషా

రాయితీపై పశువుల దాణా పంపిణీ

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో రాయితీ పశు దాణాను ఏడీఏ ఖదీర్‌బాష రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లోకనాథరెడ్డి, పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును మార్చండి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిశివారులోని నేమితాబాదు జగనన్న కాలనీకి సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును మార్చాలని కాలనీ ప్రజలు కోరారు. డంపింగ్ యార్డు కాలనీకి అతి దగ్గరగా ఉండటంతో తాము రోగాలకు గురవుతున్నట్లు వాపోయారు. చెత్తా, చెదారంను కాలనీ వద్ద పడేస్తుండటంతో దుర్వాసన వస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం వారు పురపాలిక కమిషనర్ జబ్బార్‌మియా, తహసీల్దారు పుణ్యవతికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రమేశ్, వైకాపా నాయకుడు షఫీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు పుణ్యవతికి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

‘హిందువులపై దాడులు హేయం’

తాడిపత్రి, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులను కిరాతకంగా హింసించి చంపడం దారుణమని తాడిపత్రి శ్రీరామ భక్తమండలి సభ్యులు పేర్కొన్నారు. దాడులను నిరసిస్తూ సోమవారం మెయిన్‌బజార్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఆ దేశ ప్రభుత్వం ఇలాంటి అరాచకాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు రాధాకృష్ణ, పోతుల గంగాధర్, లక్ష్మీనారాయణ, భూమా నాగరాగిని తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న శ్రీరామ భక్తమండలి సభ్యులు

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో-2, ఉపాధ్యాయులు

యాడికి, న్యూస్‌టుడే: యాడికి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మణికంఠ వాలీబాల్ ఆటలో జాతీయస్థాయికి ఎంపికైయ్యాడు. ఇటీవల నెల్లూరులో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. అక్కడ మంచి ప్రతిభ కనబరచడంతో వచ్చే ఏడాది జనవరి 4న డెహ్రాడూన్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆడనున్నట్లు ఎంఈవో-2 సీతారామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఎంఈవో-2, ఉపాధ్యాయులు శ్రీనివాసయాదవ్, సీడీలు చంద్రకళ, శివశంకర్ విద్యార్థిని అభినందించారు.

పేద విద్యార్థినికి ఆర్థికసాయం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ఆర్థికసాయం అందించారు. మండలంలోని కోమలి గ్రామానికి చెందిన దివ్యాంగుడు గంగరాజు కుమార్తె గౌతమి నర్సింగ్ విద్యను అభ్యసిస్తోంది. బుక్స్, హాస్టల్ ఫీజు, చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతోందని గుర్తించి రూ.15వేలు నగదు అందించినట్లు తెలిపారు. ఇందులో అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధానకార్యదర్శి రామేశ్వరరెడ్డి, కన్వీనర్ శ్రీహరి, వర్కింగ్ అధ్యక్షులు నారబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ సేవా సంస్థ సభ్యులు

పట్టణ పరిశుభ్రతకు కొత్త విధానం

రాత్రిపూట చెత్త తరలింపు

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలో పేరుకుపోయిన చెత్తకుప్పలు ఎప్పటికప్పుడు తొలగించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. రాత్రి సమయాల్లో చెత్తను వాహనాల్లో కంపోస్టు యార్డుకు తరలించే కార్యక్రమాన్ని వారం కిందట మొదలుపెట్టారు. ఇందుకు ప్రత్యేకంగా వాహనాలను, కార్మికులను కేటాయించారు. చెత్త ఎక్కువ, తక్కువ పోగయ్యే కాలనీలను ఎంపిక చేసి పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రాత్రి 8 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు కొనసాగిస్తున్నారు. ఇందుకు 20 మంది పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా నియమించారు. చెత్తను తరలించడానికి ఒక పెద్ద వాహనం, రెండు చిన్న వాహనాలను వినియోగిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ అధికారులు చెత్తకుప్పలు లేకుండా చూస్తున్నారు. కార్మికుల రక్షణ కోసం గమ్‌బూట్లు, టార్చిలైట్లు, గ్లౌజ్‌లు, మాస్కులు, దంతులు, గంపలను అందజేశారు. కంపోస్టు యార్డుకు వెళ్లే రోడ్డు ధ్వంసమవగా దానికి మరమ్మతులు చేసి వీధిదీపాలను ఏర్పాటు చేశారు.

తిలక్‌నగర్‌లో చెత్త కుప్పలను తొలగిస్తున్న కార్మికులు

వందశాతం పారిశుద్ధ్యానికి కృషి

గుంతకల్లు మున్సిపాలిటీ పది సంవత్సరాల కిందట వందశాతం పరిశుభ్రతను సాధించి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇప్పుడు కూడా వందశాతం పారిశుద్ధ్యాన్ని సాధించడానికి రాత్రి సమయాల్లో చెత్త తొలిగింపు పనులు చేపట్టాం. పట్టణంలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తరలించే విధంగా చూస్తున్నాం. దీని వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. **- భవానీ, మున్సిపల్ అధ్యక్షురాలు**

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని అదనపు జిల్లా వైద్యాధికారిణి జయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం పల్స్‌పోలియో కార్యక్రమంపై ఆమె భాగ్యనగర్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఎంత మందికి పోలియో చుక్కలు వేశారని ఆరా తీయగా.. 31,213 మంది చిన్నారులకు గాను 29,512 మంది పిల్లలకు చుక్కలు వేశామని తెలిపారు. ఇంటింటికీ వెళ్లాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో పీఎంవో నాగన్న, డీపీఎంవో రామదాసు, వైద్యులు అరుణ, గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారిణి జయలక్ష్మి

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

శింగనమల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించడం అందరి బాధ్యత అని శింగనమల ఎంపీడీవో భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగులగుడ్డం తండా, మట్లగొంది, వెస్ట్ నరసాపురం, సోదనపల్లి పంచాయతీలకు చెత్త తోపుడుబండ్లు, డస్టుబిన్నులు పంపిణీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంఈవో నరసింహరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పడిపోతేనే స్పందిస్తారా?

గోవిందపల్లి గ్రామ శివారులో 11 కేవీ విద్యుత్తు స్తంభం పూర్తిగా పక్కకు ఒరిగి కూలడానికి సిద్ధంగా ఉంది. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గోవిందపల్లి నుంచి రేగడికొత్తూరుకు వెళ్లే రహదారి కుడివైపున పంటపొలాల్లో 11- కేవీ ఇనుప విద్యుత్తు స్తంభం ఉంది. ఇది కాలక్రమేనా పూర్తిగా పక్కకు ఒరిగింది. రైతులు భయంభయంతో పొలాల్లో పనులు చేసుకోవాల్సి వస్తోంది. విద్యుత్తుశాఖ ఏఈ ప్రతాప్‌ని వివరణ కోరగా ప్రమాదకరంగా మారిన స్తంభాన్ని పరిశీలించి, రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామన్నారు. **-న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

అంతర్గత రహదారులు అధ్వానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పొడరాళ్ల గ్రామ పంచాయతీలో అంతర్గత రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో 400 కుటుంబాల్లో 1500 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. పొడరాళ్ల నుంచి రాంనగర్ కాలనీకి వెళ్లే దారిలో లెక్కకుమించి గోతులు పడి మురుగునీటితో దారంతా నిండిపోయి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి నూతన రహదారులు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఒకరి పరిస్థితి విషమం

నార్పల న్యూస్‌టుడే: నార్పల మండల పరిధిలో నడిమిదొడ్డి గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వ్యక్తులు ఒకరు కాసేపల్లి మరొకరు తాడిపత్రికి చెందిన వారిగా తెలుస్తోంది.

3వ జిల్లా మహాసభలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ప్రభుత్వం డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప పేర్కొన్నారు. సోమవారం బుక్కరాయసముద్రంలో డప్పు కళాకారుల 3వ జిల్లా మహాసభలు నిర్వహించారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా విద్యార్థులు

గుంతకల్లు: విజేతలతో ఉపాధ్యాయులు

గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే : పట్టణంలోని సెయింట్ జోసఫ్ (చర్చి), డాక్టర్ సరోజినినాయుడు మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ‘ఈనాడు- ఈటీవీ’ ఆధ్వర్యంలో సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రవీణ్, ప్రశాంతి, రబియాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వారికి ప్రధానోపాధ్యాయుడు రంగస్వామి బహుమతులను అందజేశారు. సరోజిని నాయుడు పాఠశాలలో విద్యార్థులు ఉమామహేశ్వరి, సునంద, సౌజన్యలు వరుసగా మొదటి, రెండవ, మూడవ బహుమతులను సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య బహుమతులను ప్రదానం చేశారు. అలాగే తాడిపత్రిలోని మైనార్టీ కస్తూర్బా పాఠశాలలో జరిగిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు నిలిచిన మసూద్‌బీ, పుష్పా, హమీదభానులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.

గుంతకల్లు: బహుమతులతో విద్యార్థులు, గురువులు

తాడిపత్రి: బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

ప్రత్యేక రథంలో కొలువుదీరిన అయ్యప్పస్వామి

కనులపండువగా అయ్యప్ప గ్రామోత్సవం

అనంత సాంస్కృతికం: నగరంలోని పాపంపేట హరి హరపుత్ర అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సోమవారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. గురు స్వాములు నాగ రాజు, రామకృష్ణ, రాంపుల్లయ్య, ఆంజనేయులు, రమణ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో ప్రత్యేక రథంలో అయ్యప్పస్వామిని పురవీధుల్లో ఊరేగించారు. గ్రామోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణ భారీగా జరిగింది. పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

పాస్టర్లకు వస్త్రాల పంపిణీ

అనంత సాంస్కృతికం: క్రిస్మస్ పర్వదిన నేపథ్యంలో తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు జిల్లాలో పలువురు పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేశారు. జిల్లా పాస్టర్స్ సంక్షేమ సంఘానికి, నార్పల మండల పాస్టర్లకు, అనంత గ్రామీణ పాస్టర్లకు, రాయలసీమ పాస్టర్స్ అసోసియేషన్ వారికి పంపిణీ చేశారు. దాత మాట్లాడుతూ రాష్ట్ర సి.ఎం చంద్రబాబు క్రైస్తవులకు సబ్సిడీ రుణాలు, జెరూసలేం యాత్రకు సబ్సిడీ, చర్చి నిర్మాణాలకు నిధులు ఇస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు వర్తింపచేయనున్నారన్నారు. నేటి వస్త్ర దానానికి ఉమర్, థామస్, మధు రాయల్, లైఫ్ మినిస్ట్రీస్‌లు ఆర్థిక సహకారమందించారన్నారు.

కరెంటోళ్ల జనబాటకు శ్రీకారం

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టరు ఆనంద్, ఎస్పీడీసీఎల్ అధికారులు

అనంతపురం (అశోకనగర్), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) కరెంటోళ్ల జనబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టరు ఆనంద్ చేతుల మీదుగా కరెంటోళ్ల జనబాట గోడపత్రాలను విష్కరించారు. కలెక్టరు మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయడమే జనబాట కార్యక్రమ లక్ష్యమన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం విద్యుత్తు శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ శేషాద్రి శేఖర్ పాల్గొన్నారు.

● జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆనంద్ ఆదేశించారు. జిల్లా పర్యాటక కౌన్సిల్ లక్ష్యం, పర్యాటక అభివృద్ధిపై కలెక్టరు సమీక్షించారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి

అనంత నగరపాలక: ప్రస్తుతం ఉపాధి హామీ పథకం కింద రోజుకు 28 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పిస్తున్నారని, ఆ సంఖ్యను 50వేలకు పెంచాలని కలెక్టర్ ఆనంద్ సంబంధిత డ్వామా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సుహాల్లో పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి గ్రామ స్థాయిలో వీఆర్వోలు ప్రత్యేకంగా పని చేయాలన్నారు. దస్త్రాలను ఈ ఆఫీసులోనే పూర్తి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో ఐదు మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక అయ్యాయని సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేపట్టాలని కలెక్టరు ఆనంద్ అధికారులను ఆదేశించారు. రాప్తాడు, నార్పల, యాడికి, ఉరవకొండ, కంబదూరులను ఎంపిక చేశామన్నారు. ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, నెడ్‌క్యాప్ పీడీ శివ శంకర్ పాల్గొన్నారు.

కూలినా.. కునుకు వదలరా?

● ఆరుబయటే వ్యాపారం ● కలగా కొత్త సముదాయ నిర్మాణం

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: దశాబ్ద కిందటే భవనం శిథిలం అయిందని, వెంటనే తొలగించాలని జేఎన్టీయూ నివేదిక ఇచ్చింది. ఇప్పటికే భవనంలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారిని కూడా ఖాళీ చేయించలేక పోతున్నారు. దుకాణదారులు మార్కెట్ సముదాయం నిర్మాణం జరగకుండా ఏ పార్టీ వస్తే ఆ పార్టీ వారితో సఖ్యతగా ఉంటూ అడ్డుపుల్ల వేస్తున్నారు. నగరం అవసరాలకు అనుగుణంగా, జనాభా పెరుగుదల నేపథ్యంలో విస్తర్ణ జరగడం లేదు.

పాతూరు మార్కెట్ వద్ద శిథిలావస్థలో దుకాణాలు

అధునాతన మార్కెట్‌కు ఏదీ అడుగు

అనంతపురం పాతూరు మార్కెట్ వద్ద నగరపాలక వ్యాపార సముదాయం ఉంది. భవనం పూర్తిగా శిథిలం కావడంతో కూల్చి వేసి అధునాతనంగా మార్కెట్ నిర్మాణం చేపట్టాలని గతంలో ప్రతిపాదించారు. ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు. పై అంతస్తులో మొత్తం 13 దుకాణాలు ఉండగా మొత్తం కూలిపోయాయి. కింద భాగాన 13 దుకాణాలు ఉండటంతో అక్కడే నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ఉంటారు. ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి. మార్కెట్‌లో కాయగూరలు విక్రయించడానికి ఇరుకిరుగా ఉండగా నేల మీద పోసుకొని విక్రయాలు చేస్తున్నారు. మార్కెట్‌కు అనుగుణంగా నిర్మాణాలు చేయాలని గతంలోనే ప్రతిపాదనలు చేసినా అవి కార్యరూపం దాల్చడం లేదు.

కొత్తూరు మార్కెట్ వద్ద రోడ్డుపైనే ఇలా..

రహదారుల మీదే వ్యాపారాలు

కొత్తూరులోని నగరపాలక షాపింగ్ కింది భాగాన దుకాణాలు ఉన్నా అవి ఉపయుక్తంగా లేవు. వాటిని వినియోగంలోకి తీసుకొని వస్తే కొత్తూరులో ఉన్న ప్రజలు అందరూ వినియోగించుకొనే అవకాశం ఉంటుంది. నిర్వహణ లేకపోవడంతో దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. నగరంలోని పాతూరు మార్కెట్ సముదాయాల వద్ద, నీలం కాంప్లెక్స్, ఎన్టీఆర్ సర్కిల్, నడిమి వంక, రాంనగర్ వంతెన కింద రోడ్లు మీదే కూరగాయలు విక్రయిస్తున్నారు. ప్రజలకు ఉపయుక్తంగా లేనందువల్ల మార్కెట్‌కు వెళ్లడానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదు.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య : గడియార స్తంభం వంతెన మీద ఇటుక పెళ్లలు పడ్డాయి. ద్విచక్ర వాహనాల్లో వెళ్లే సమయంలో చోదకులు కింద పడుతున్నారు. **-రాఘవేంద్ర**

సమాధానం: వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.

సమస్య : అంబేడ్కర్ నగర్‌లోని మురుగు కాలువలో నీరు ముందుకు వెళ్లక పోవడంతో దుర్వాసన వస్తోంది. **-కైలాష్**

సమాధానం: వెంటనే కాలువను శుభ్రం చేయిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ పావని సమాధానాలు ఇచ్చారు.)

–న్యూస్‌టుడే, అశోక్‌నగర్

సీఐ శ్రీకాంత్‌కు పరామర్శ

రాంనగర్(అనంతపురం): అనంతపురం గ్రామీణం ఆకుతోటపల్లిలో సోమవారం నిందితుణ్ణి పట్టుకునే క్రమంలో కత్తిదాడిలో గాయపడిన టూటౌన్ సీఐ శ్రీకాంత్‌తో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ ఫోన్లో మాట్లాడారు. ఘటన తీరుపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్య పరీక్షలు చేయించుకుని త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అసాంఘిక శక్తులకు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.

యూటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

కోటేశ్వరప్ప

ఈశ్వరయ్య

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కోటేశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరయ్య ఎంపికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా వెంకటరామిరెడ్డి, సహాధ్యక్షులుగా రామచౌదరి, సళర, కోశాధికారి రాఘవేంద్ర, కార్యదర్శులు అర్జున్, ప్రమీల, రవికుమార్, చంద్రమోహన్, రాముడు, శేఖర్, సంజీవ్, ఓబులేసు, రామంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్లుగా గోవిందరాజులు, లింగమయ్య, దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం నగరంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన బస్తూరి శ్రీనివాసులు (47) కుటుంబం పిల్లల చదువుల కోసం మూడేళ్ల క్రితం నగరానికి వచ్చి శారదానగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి పొద్దుపోయాక శ్రీనివాసులు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై విద్యుత్తు నగర్ కూడలి నుంచి శారదానగర్ వైపు వస్తూ, రోడ్డును దాటుతుండగా అదే మార్గంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న దాదాఖలందర్ ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిని శ్రీనివాసులను వైద్యుల సూచనతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. దాదా ఖలందర్ గాయపడటంతో స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి సైతం విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నగరాభివృద్ధికి నిధులివ్వండి

మంత్రి నారాయణకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం నగరాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడులతో ఎమ్మెల్యే కలిశారు. ఇరువురి మంత్రులకు నిధులు మంజూరుపై వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా అనంతపురం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, డంపింగ్ యార్డు, భూగర్భ మురుగు కాలువ తదితర అంశాలపై మంత్రి నారాయణతో చర్చించారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు తక్షణమే మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇరువురు మంత్రులు సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పార్టీ బలోపేతానికి కలసికట్టుగా సాగుదాం

ఎమ్మెల్యే పరిటాల సునీతతో సమావేశమైన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

రామగిరి, న్యూస్‌టుడే : జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని హిందూపురం తెదేపా లోక్‌సభ స్థానం అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు అన్నారు. సోమవారం ఆయన రామగిరి మండలం వెంకటాపురానికి వెళ్లి ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సునీత నివాసంలో సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం గెలిచేలా కృషి చేద్దామని చర్చించుకున్నారు. అనంతరం దివంగత పరిటాల రవీంద్ర ఘాట్‌కు రాజు నివాళి అర్పించారు. అనంతరం రామగిరి ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన ప్రదీప్ రాజు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు.

పీజీ హాస్టల్‌లో మాదకద్రవ్యాలు.. ఐదుగురి అరెస్టు

రాయదుర్గం, న్యూస్‌టుడే: గచ్చిబౌలి అంజయ్య నగర్‌లోని ఓ పీజీ హాస్టల్‌లో డ్రగ్స్ దందా వెలుగు చూసింది. రాజేంద్ర నగర్ ఎస్‌వోటీ, రాయదుర్గం పోలీసులు తనిఖీలు చేపట్టి ఐదుగురి అరెస్టు చేశారు. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా పెద్దపారిపూడికి చెందిన కంభం వంశీ, చీరాల వాసి మదగాని బాలప్రకాశ్, విజయవాడ నివాసి అలీమ్, అనంతపురానికి చెందిన కార్తిక్‌లు. . బెంగళూరు నుంచి మాదకద్రవ్యాలు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. అంజయ్య నగర్‌లోని పీజీ హాస్టల్‌లో వంశీ, బాలప్రకాశ్‌లు మకాం వేసి మాదకద్రవ్యాల అమ్మకాలు సాగిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో సోమవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. వంశీ, బాలప్రకాశ్‌తో పాటు డ్రగ్స్ కొనుగోలు చేసిన గచ్చిబౌలికి చెందిన మణికంత మచ్చు అలియాస్ మణితేజ, మూసాపేటకు చెందిన చామకూరి రోహిత్ గౌడ్, నార్సింగి నివాసి ఎం. తరుణ్‌లను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.50 లక్షల విలువైన 12 గ్రాముల ఎండీఎంఏ, 8 గ్రాముల ఓజీ కుష్ (గంజాయి మాదిరి) స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులో ఉండే ఓ నైజీరియన్ నుంచి అలీమ్ డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నాడని, తొలుత కార్తిక్, బాలప్రకాశ్, వంశీల ద్వారా విజయవాడకు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలీమ్, కార్తిక్, నైజీరియన్ పరారీలో ఉన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
E.P.No. 04/2016 in O.S. No. 245/2015

Between:
1. M.Prameelamma (died)
2. M.Muralidhar, S/o Late M.Ranganath Guptha, residing at D.No. 11-1-95-96, 3rd Floor, Vasavi Galaxy Apartment, Aravind Nagar, Ananthapuramu Town.
3. M.Chakradhar, S/o Late M.Ranganath Guptha, residing at Door No. 11-2-351-11, Plot No. 304, 3rd Floor, Naik Nagar, Ananthapuramu Town
4. M.Giridhar, S/o Late M.Ranganath Guptha, residing at D.No.10-4-15-TR, Adimurthy Nagar, Ananthapuramu Town. **... Petitioners/ D.Hrs**

V/s

G.Chaitanya Prasad, Son of G.Narayana Swamy, residing at D.No. 28-984, Sangamesh Nagar, Anantapuramu. **... Respondent/ J.Dr**

వేలం ప్రకటన

అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచిన వారు **22-01-2026**వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

House property situated in R.D and S.R.D of Anantapuramu within Anantapuramu Municipal Corporation limits.
WARD: Old:4, New :8, Present: 12, **T.S.No:** 2002 Paiki, **PLOT No:** 121, **AC:** 0.03.05, **D.No:** 12-378
ASST. No: 1001011893
Constructed Duplex House with open space having H.S.C.No. 0004072606 within the following **boundaries:-**
East: Central Excise Union Office, **South:** Plot No. 122, **West:** Plot No.120, **North:** Road.
Measurement: East-West: 37 feet, **North-South:** 36 Feet.
Market Value:Rs:77,84,000/-
D.Hr Value Rs: 40,00,000/-
అమీన వాల్యు రూ.1,00,00,000/-
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

K.SREENIVAS REDDY, Advocate
Ananthapuramu, Cell: 9848226646

తెలుగుసాహితీ దిగ్గజం తూమాటి దోణప్ప

ఎస్కేయూ: తూమాటి దోణప్ప తెలుగుసాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలుగుసాహితీ దిగ్గజం తూమాటి దోణప్ప శతజయంతి సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలో సోమవారం 'ఆచార్య తూమాటి దోణప్ప సాహిత్యం- సమాలోచన' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ పద్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్కేయూ ఆచార్యులు బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. తూమాటి సుధాకర్, అధ్యాపకులు హేమమాలిని, అంకె శ్రీనివాస్, అంజనరెడ్డి, నానీల నాగేంద్ర, జూటూరు షరీఫ్, రియాజుద్దీన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల ఖాళీలకు ఆహ్వానం

అనంత సంక్షేమం: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని 11 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ సహాయకుల ఉద్యోగాలను గౌరవ వేతనం ప్రాతిపదికన నియామకం చేస్తామని మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారిఅరుణ తెలిపారు. కార్యకర్తలు 14, సహాయకులుగా 78 ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు ఈనెల 24వ తేదీ నుంచి 31వ తేదీ లోగా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

ప్రశాంతి పాఠశాలలో చిన్నారుల నమూనా ప్రాజెక్టుల ప్రదర్శన

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోర్టురోడ్డులోని శ్రీచైతన్య, పాతూరులోని ప్రశాంతి, అశోక్‌నగర్‌లోని మినర్వా, సంగమేష్‌నగర్‌లోని మాంటిస్సోరి, మూడో రోడ్డులోని విజ్ఞాన్, కళ్యాణదుర్గంరోడ్డులోని నవభారత్, మారుతినగర్‌లోని కేశవరెడ్డి, రాంనగర్‌లోని బచ్‌పన్, అరవిందనగర్‌లోని శ్రీకృష్ణదేవరాయ నగరపాలకోన్నత పాఠశాలల్లో, కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు గణితశాస్త్ర సూత్రాలతో తయారు చేసిన నమూనా ప్రాజెక్టులను ప్రదర్శించారు.

హెచ్‌ఆర్ విధానాన్ని అమలు చేయాల్సిందే!

ధర్నాకు మద్దతుగా కూర్చున్న కేశవరెడ్డి, తెదేపా నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్ విధానం అమలు చేసి నిర్ణయించిన వేతన కొలమానాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉమ్మడి జిల్లాల సొసైటీ ఉద్యోగులు పెద్దఎత్తున ధర్నా చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదురుగా చేసిన ధర్నాకు బ్యాంకు ఉద్యోగుల సంఘం, సీఐటీయూ, సహకార శాఖ ఉద్యోగుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బ్యాంకు అధ్యక్షుడు ఎం. కేశవరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

సొసైటీల అభివృద్ధికి సహకారం అందించాలని వినతి: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ఎం. కేశవరెడ్డిని వివిధ సొసైటీల నూతన అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నష్టాల్లో కూరుకుపోయిన సొసైటీలను గట్టెక్కించడానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇప్పించాలని ఆయన్ను కోరారు. వీరంతా కలిసి సోమవారం కేశవరెడ్డిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు.

క్రికెట్‌లో కళ్యాణదుర్గం జయకేతనం

విజయం సాధించిన కళ్యాణదుర్గం జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో కళ్యాణదుర్గం జట్టు గెలిచింది. సోమవారం విన్సెంట్ డీపాల్ మైదానంలో జరిగిన పోటీలో కళ్యాణదుర్గం జట్టు గుంతకల్లు డివిజన్ జట్టుపై ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుంతకల్లు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 93 పరుగులు చేసింది. కళ్యాణదుర్గం జట్టు కేవలం 9 ఓవర్లలోనే 94 పరుగులు చేసి విజయభేరి మోగించింది. కళ్యాణదుర్గం జట్టు బ్యాటరు హుస్సేన్ 39 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. ఈ అవార్డును రాప్తాడు ఎంఈఓ మల్లికార్జున, బ్రహ్మసముద్రం ఎంఈఓ ఓబుళపతి, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ పోటీలను ఉప డీఈఓ మల్లారెడ్డి ప్రారంభించారు. పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పీడీలు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, నారాయణ, మంజుల, గౌసియాలు పాల్గొన్నారు. మంగళవారం ఫైనల్ పోటీ అనంతపురం కళ్యాణదుర్గం జట్ల మధ్య జరుగుతుంది. అలాగే త్రోబాల్ పోటీలు కూడా అనంతపురం జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతాయి.

జేఎన్‌టీయూ వీసీ, రిజిస్ట్రార్‌లకు సన్మానం

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూలో పర్యవేక్షకులు ఎం.డీ.నాగభూషణను గత ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించింది. కూటమి ప్రభుత్వం ఆయన్ను నియమించింది. దీంతో విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యలను సన్మానించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మప్ప, పుష్ప, నాగభూషనం, నాగమునీంద్ర, మారుతి, ఇలియాజ్, సుబ్రహ్మణ్యం తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావును సన్మానిస్తున్న విశ్వ విద్యాలయాల బోధనేతర ఉద్యోగుల సంఘం నాయకులు

అలరించిన సంగీత స్వరాంజలి

అనంత సాంస్కృతికం: నగరంలోని అనంతపురం క్లబ్‌లో మహతి లలిత సంగీత పాఠశాల సౌజన్యంతో వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీ మహీధర్ సమర్పణలో జరిగిన సంగీత స్వరాంజలి సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. 'స్వర రాగ గంగా ప్రవాహమే' పేరిట నిర్వహించిన ఈకార్యక్రమంలో జరిగిన సమావేశానికి డీఆర్ఓ మాలోల, ఆచార్య సుధాకర్ బాబు, కెనరా బ్యాంక్ ప్రాంతీయ మేనేజరు శ్రీనివాసులు, మైదుకూరు మున్సిపల్ కమీషనర్ రంగస్వామి, ఆకాశవాణి హారిక, ఘంటసాల మండపం ట్రస్టు రామయ్య, సమర్పకుడు వేణుగోపాలరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని సంగీతం గురించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో విజ్ఞానాభివృద్ధి

నేతాజీ నగరపాలకోన్నత పాఠశాలలో బహుమతులు అందుకున్న విజేతలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని పలువురు ప్రధానాచార్యులు పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో సోమవారం నాలుగోరోడ్డులోని నేతాజీ నగరపాలకోన్నత పాఠశాల, రాంనగర్‌లోని నారాయణ పాఠశాల, రైల్వే స్టేషన్ సమీపంలోని నలంద జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జిపై క్విజ్ పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

విజేతలు వీరే: నేతాజీ నగరపాలకోన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో 7వ తరగతి విద్యార్థులు కుమార్ ప్రథమ, ఆశిఫ్ ద్వితీయ, మహమ్మద్ ఆజం తృతీయ బహుమతుల దక్కించుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు ప్రకాశ్‌రావు బహుమతులు అందజేశారు.

● నారాయణ పాఠశాలలో జరిగిన పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని యశస్విని ప్రథమ, 7వ తరగతి విద్యార్థిని సంహిత ద్వితీయ, 9వ తరగతి విద్యార్థిని అంజుమ్‌తాజ్ తృతీయ బహుమతులు సాధించారు. ఏజీఎం సుబ్బారెడ్డి, ఏవో నయాజ్ అహమ్మద్, డీన్ సుమన్, ప్రిన్సిపల్ నీలిమ బహుమతులు అందజేశారు.

● వివేకానంద జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు భార్గవి ప్రథమ, ఆశిఫ్ ద్వితీయ, గీతశ్రీ తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ ఖాజా బాబు బహుమతులు అందజేశారు.

నారాయణ పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విజేతలు

నలంద జూనియర్ కళాశాలలో విజేతలకు బహుమతులు

మాధుర్య కుటుంబానికి న్యాయం చేయాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే : వైద్యసదుపాయం సక్రమంగా లేక మరణించిన ఎస్కేయూ విద్యార్థిని మాధుర్య కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ చదువుతున్న మాధుర్య అస్వస్థతకు గురికాగా, అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించింది. దీంతో విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబు అక్కడికి చేరుకున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబులెన్స్‌లో కనీస వైద్య పరికరాలు లేవన్నారు. ఆక్సిజన్ సిలిండర్ కూడా లేదని, మాధుర్య ఊపిరి ఆడక ఇబ్బంది పడుతూ ఆసుపత్రికి తరలించేలోపు మరణించందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జి వీసీ, రిజిస్ట్రార్ మాట్లాడుతూ 15 రోజుల్లో కొత్త అంబులెన్స్ కొనుగోలు చేస్తామని, వైద్యులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్ఎస్‌యూఐ పులిరాజు, ఎస్ఎఫ్ఐ గిరి, శాంతిరాజు, బీసీ విద్యార్థి సంఘం జైపాల్ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ నాగ తిరుపాలు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

● శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగంలో ఎమ్మెస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాధుర్య ఆదివారం మృతిచెందారు. ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎస్కేయూ ముఖద్వారం వద్ద మాధుర్య చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పించారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పాపంపేట శాఖ (25411), అనంతపురము జిల్లా.

స్థిరాస్తి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) & హామీదారు(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **పాపంపేట శాఖ** కు రావాల్సిన బకాయి **Rs.19,07,480.13 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై మరియు పదమూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదనంతర వడ్డీ ఛార్జీలు మరియు వ్యయాలు రాబట్టుకొనుటకు **09.01.2026** తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా"**, **"అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది ఎక్కడ ఉన్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. **రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలుపబడినవి.**

రుణగ్రహీత పేరు మరియు చిరునామా/ కో-అప్లికెంట్/గ్యారంటార్లు

1) **మెసర్స్ సుహాని ఎంటర్ ప్రైజెస్, ప్రొ॥ శ్రీ షేక్ షేక్షావలి,** సర్వే నెం.117/7, ఆజాద్ నగర్, ఎన్.హెచ్.44 సర్వీస్ రోడ్డు, అనంతపురము-515004

2) **శ్రీ షేక్ షేక్షావలి, తండ్రి: షేక్ మహబూబ్ బాషా,** డోర్.నెం.4-559, వి.ఆర్. నగర్, పాపంపేట, అనంతపురము-515004.

3) **శ్రీ షేక్ మహబూబ్ బీ , భర్త: షేక్ మహబూబ్ బాషా,** డోర్.నెం.4-559, వి.ఆర్. నగర్, పాపంపేట, అనంతపురము-515004.

ఆస్తి వివరములు

శ్రీమతి షేక్ మహబూబ్ బీ గారికి చెందిన, అనంతపురము ఆర్.డి మరియు ఎస్.ఆర్.డి, పాపంపేట గ్రామ పొలము, సర్వే నెం.108/1బి, ప్లాటు నెం.13, విద్యారణ్యనగర్, కళ్యాణదుర్గం రోడ్డు నందు కల 5 సెంట్లు లేదా 242 చ॥గ॥ల నివాస స్థలము. దీనికి హద్దులు: తూర్పు: ప్లాటు నెం.14, పడమర: ప్లాటు నెం.12, ఉత్తరము: ప్లాటు నెం.9, దక్షిణము: రోడ్డు, కొలతలు: విస్తీర్ణము: 5 సెంట్లు లేదా 242 చ॥గ॥లు. తూర్పు-పడమర:31 అడుగులు లేదా 9.41 మీటర్లు, ఉత్తరము-దక్షిణము:70 అడుగులు లేదా 20.93 మీటర్లు.

వేలం తేది మరియు సమయము

09.01.2026, మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు.
రిజర్వు ధర: రూ.55,02,900/- (అక్షరాల యాభై ఐదు లక్షల రెండు వేల తొమ్మిది వందలు మాత్రమే).
చెల్లించవలసిన ధరావత్తు : రూ.5,50,290/-
(అక్షరాల రూపాయలు ఐదు లక్షల యాభై వేల రెండు వందల తొంభై మాత్రమే).
ధరావతు చెల్లించడానికి ఆఖరు తేది:08.01.2026

సవివరమైన నియమ నిబంధనలకొరకు ఈ క్రింద తెలిపిన లింక్‌ను రెఫర్ చేయవలెను. రిజిస్ట్రేషన్ తదితర వివరములకు సంప్రదించవలసిన వెబ్‌సైట్:**https://baanknet.com** ధరావత్తు మరియు రిఫండ్ వంటి వివరములకు సంప్రదించవలసిన ఇ-మెయిల్: **ubin0825417@unionbankofindia.bank** లేదా బ్రాంచి మేనేజర్, శ్రీ తులసి నాయక్, సెల్: 8686756072, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాపంపేట బ్రాంచి గారిని సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమములకు చూడవలసిన వెబ్‌సైట్:
https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx

తేది: 19-12-2025 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశము: పాపంపేట శాఖ, అనంతపురము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

(c) eenadu

ఈనాడు అన్నమయ్య
మంగళవారం డిసెంబరు 23, 2025 5

ఈనాడు క్రికెట్ పండగ ఆరంభం

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025 క్రికెట్ పండగకు కడప నగర శివార్లలోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం కళాశాల మైదానాలు వేదికయ్యాయి. రెండు జిల్లాల నుంచి పోటీపడుతున్న క్రీడాకారుల మధ్య పోటీలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరై ప్రారంభించారు. 'ఈనాడు' కడప యూనిట్ మేనేజర్ కె.వెంకటేశులు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులరెడ్డి, ప్రతినిధి రవికుమార్, మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.సుబ్బరాయుడు, జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, కడప క్రీడలు.. (వివరాలు 6లో)

పోలీసుల ఆట

పోలీసు క్రీడలు రెండో రోజైన సోమవారం రాయచోటిలో సందడిగా సాగాయి. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు చెందిన క్రీడాకారులు త్రోబాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, రింగ్ బాల్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పోలీసు అధికారులు పర్యవేక్షించారు. పని ఒత్తిడిలో ఉండే పోలీసులకు క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. **- న్యూస్‌టుడే, రాయచోటి**

విద్యుత్తు శాఖలో అసత్యమూర్తి
ఏసీబీకి చిక్కిన ఉద్యోగి

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: రైతు లంచం ఇవ్వలేదనే కారణంతో ఏడాది పాటు పనులు చేయకుండా వేధించిన ఓ ఇంజినీరింగ్ అధికారి ఎట్టకేలకు అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ సీతారామారావు తెలిపిన మేరకు.. గాలివీడు మండలం ఎగువగొట్టివీడు గ్రామానికి చెందిన రైతు నాగేశ్వరరావు 2024లో విద్యుత్తు నియంత్రిక కోసం ఎస్పీడీసీఎల్ శాఖకు దరఖాస్తు చేసి డీడీ చెల్లించారు. రసీదులు చూపించి మండల ఎస్పీడీసీఎల్ ఏఈ సత్యమూర్తిని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వచ్చారు. తనకు రూ. 15,000 ఇస్తేనే ఏర్పాటు చేస్తామని అతను చెప్పారు. అంత డబ్బులు ఇవ్వలేనంటూ ఏఈ చుట్టూ తిరుగుతూ రైతు బతిమలాడినా కనికరించలేదు. విసుగు చెందిన నాగేశ్వరరావు కడప ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు ఏఈ సత్యమూర్తి సోమవారం సాయంత్రం రైతు ఫోన్ చేసి డబ్బులిస్తానని చెప్పారు. దీంతో ఆయన తన కారు డ్రైవర్ శ్రీనివాసులును రాయచోటి పట్టణంలోని శివాలయం కూడలి వద్ద ఉన్న పెట్రోల్ బంక్ వద్దకు పంపారు. రైతు నుంచి అతను రూ. 15 వేలు తీసుకుంటూండగా అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తర్వాత ఏఈని అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలోని ఎస్పీఎం కార్యాలయానికి తరలించి రాత్రి పొద్దుపోయే వరకు సోదాలు చేశారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి డ్రైవర్ శ్రీనివాసులు, ఏఈ సత్యమూర్తిలను అరెస్టు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

విద్యుత్తు ఏఈ సత్యమూర్తి, కారు డ్రైవర్ శ్రీనివాసులు

చెరువులో ఉల్లంఘనులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలంలోని తాళ్లపాక. పద కవితా పితామహుడు అన్నమాచార్యుల జన్మస్థలం. ఇక్కడి చెరువుపై భూబకాసురులు కన్నేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇష్టారీతిన ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈ వ్యవహారంపై అదే గ్రామానికి చెందిన కొందరు ఇటీవల జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. చెరువులు, కాలువలు, పరివాహక(బఫర్ జోన్) ప్రాంతాల్లో దాదాపు 170 ఎకరాలు ఆక్రమించారని.. కొన్నింటిని ఇంటి పట్టాలుగానూ మార్చుకున్నారని ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఎన్జీటీ స్పందించింది. ఆక్రమణలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చెరువు ఆక్రమణల విషయం మరోమారు చర్చనీయాంశమైంది.

రాజంపేట మండలం తాళ్లపాకలోని చెరువు

నాడు చేతులు దులుపుకొన్నారు

చెరువుల ఆక్రమణలపై గతంలోనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అప్పటి జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు పక్కదోవ పట్టించారు. నామమాత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకొన్నారు. తాజాగా ఎన్జీటీ ఆదేశాలతో గత ఇరవై ఏళ్లుగా తమకు అడ్డే లేదని భావిస్తున్న ఆక్రమణదారుల్లో భయం పట్టుకుంది. ఈ వ్యవహారంలో ఎలా బయటపడాలో తెలియక రెవెన్యూ అధికారులు కొందరు తల పట్టుకుంటున్నారు.

ఇవీ వివాదమైన సర్వే నంబర్లు

సర్వే నంబర్లు	ఎకరాలు	భూమి వివరాలు
1062	114	కుంట(చెరువు)
1079-1	43,61	చెరువు తొట్టి
1079-2	0.28	చెరువు తొట్టి
1082	2.35	చెరువు తొట్టి
1085	18.85	బఫర్ జోన్ (చెరువు నీటి పరివాహక ప్రాంతం)
1108	10.82	చెరువు

జగదభి రాముడికి వేద పండితుల పారాయణ నీరాజనం

రామయ్య రూపం.. సుమ మనోహరం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: అధ్యయనోత్సవాలు ఒంటిమిట్ట కోదండ రామాలయంలో నాలుగో రోజైన సోమవారం శాస్త్రోక్తంగా సాగాయి. తొలుత సీతారామలక్ష్మణమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యపు ఆభరణాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి రంగ మండపంలో కొలువుదీర్చారు. రుత్వికులు వేదాలను పారాయణం చేశారు. రామయ్య రూపం సుమ మనోహరంగా ఉండటంతో భక్తులు దర్శించి దివ్యానుభూతి పొందారు.

శ్రీరామచంద్రమూర్తికి చేతులెత్తి మొక్కుతున్న భక్తులు

జనంబాట పట్టనున్న కరెంటోళ్లు
నేటి నుంచి కార్యక్రమం అమలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రాయలసీమ జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు పరంగా ప్రమాదాలు లేకుండా చేసేందుకు ఎస్పీడీసీఎల్ కంపెనీ తొలిసారిగా 'కరెంటోళ్ల జనబాట' పేరుతో మంగళవారం నుంచి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. వారంలో రెండు సార్లు(మంగళ, శుక్ర) అమలు చేయనుంది. ఇందుకుగాను అధికారులు, సిబ్బంది సుమారు రెండు నెలల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలు తెలుసుకుంటారు.

లైన్లను పరిశీలిస్తున్న రూరల్ ఏడీఈ సురేంద్రనాయక్, ఏఈ రమేశ్

● **ఇవీ పరిశీలన అంశాలు.. పరిష్కారాలు:**

● కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి మండలానికి చెందిన సెక్షన్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు.

● ఆయా ప్రాంతాల్లోని 11 కేవీఏ సహా ఎల్‌టీ లైన్ల వెంట యంత్రాంగం తనిఖీ చేస్తుంది.

● పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వార్డులు లేదా వీధుల్లో, పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగి పోవడం, కూలి పోయేలా ఉండటం, తీగలు వేలాడటం, పాతవి కావడం, ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు పగిలి పోవడం, రక్షణ కంచె లేక పోవడం, చేతికందేలా తీగలు ఉండటం వంటి వాటిని పరిశీలిస్తారు.

● ఫొటో తీసి కంపెనీ సీఎండీకి పంపుతారు. సేకరించిన సమస్యల్లో తక్షణం పరిష్కరించేవి ఉంటే అక్కడికక్కడే చేస్తారు.

● ఆలస్యమయ్యే పనులకు సంబంధించి సీఎండీ పరిశీలించి తగు చర్యలకు అధికారులను ఆదేశిస్తారు.

అభినవ రామానుజెమ్‌లు

జాతీయ గణిత దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మెలకువలు తెలుసుకుంటే గణితంలో విద్యార్థులు రాణిస్తారని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ నేటితరానికి ఆదర్శం అని కొనియాడారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే మరింత మంది రామానుజెమ్'లు తయారవుతారని ఉద్బోధించారు. ఈ సందర్భంగా పలు చోట్ల విద్యార్థులు 'మ్యాథ్స్ డే- 1729' అనే ఆంగ్ల అక్షరమాల ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, చిట్వేలి, పుల్లంపేట, పెద్దమండ్యం**

ముఖం చూపితే హాజరు.. లేదంటే సెలవు
సచివాలయం ఉద్యోగులకు అమలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది ఉండేలా 13 మందిని గతంలో నియమించారు. వీరిలో చాలా వరకు తమకు కేటాయించిన పనులు సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలున్నాయి. మరికొందరు జిల్లా, మండల కేంద్రాలకు పరిమితమై విధులు నిర్వహించే చోటికి రావడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టింది. గ్రామ సచివాలయానికి కేటాయించిన సిబ్బంది ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా కొన్ని మార్పులు చేసింది.

● **రోజుకు రెండుసార్లు:** పరిపాలనా సౌలభ్యానికి కూటమి ప్రభుత్వం ప్రతి మండలానికి ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలను కేటాయించింది. ఒకరు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే.. మరొకరికి గ్రామ సచివాలయం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పర్యవేక్షించే బాధ్యత అప్పగించింది. ఈ క్రమంలోనే ముఖం చూపితేనే సచివాలయ సిబ్బంది హాజరు అనే నిబంధన తెచ్చింది. గ్రామ సచివాలయంలో పని చేసే ఉద్యోగులు ఉదయం 10 గంటలకు ఒకసారి, సాయంత్రం 5 గంటలకు మరోసారి ముఖ చిత్రం ద్వారా హాజరు నమోదును తప్పనిసరి చేసింది. సమయానికి రాకున్నా, ముఖ చిత్రంతో ఆన్‌లైన్ హాజరు నమోదు చేయకున్నా ఆ రోజు ఉద్యోగి పనిచేయనట్లు భావించి జీతం నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

జిల్లాలో పంచాయతీలు	గ్రామ సచివాలయాలు	అందులో పని చేసే సిబ్బంది	పురపాలక సంఘాలు	పురపాలక వార్డు సచివాలయాలు
501	419	3,977	03	82

ఆ గుడిలో రెండు గర్భాలయాలు

వేముల, న్యూస్‌టుడే: వేముల మండలం నల్లచెరువుపల్లె సమీపంలోని కొండపై ఉన్న భైరవేశ్వరుని ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఇక్కడి మోపూరి క్షేత్రంలో భైరవేశ్వరుడు పదహారు అడుగుల ఎత్తు.. పదమూడు అడుగుల వెడల్పుతో రాతిగా మాత్రమే భక్తులకు దర్శనమిస్తారు. గర్భగుడి కూడా రెండుగా ఉంటుంది. భైరవేశ్వరుడిని కింద గర్భాలయంలో సగం, పై అంతస్తులోని మరో గర్భాలయంలో మిగిలిన సగ భాగాన్ని దర్శించుకోగలం. రెండు అంతస్తులు కలిగిన గర్భాలయడం కావడం క్షేత్రం ప్రత్యేకత. ఇక్కడికి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలతో పాటు కర్ణాటకలోని బళ్లారి నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి భైరవేశ్వరున్ని మనసారా కొలుస్తారు.

పూజలందుకుంటున్న భైరవేశ్వరుడు

పోలియో చుక్కలకు హైలెస్సో..

ఒంటిమిట్ట మండలంలోని సోమశిల ముంపు గ్రామాల శివారులో వెనుక జలాల ఒడ్డున కొందరు వలస మత్స్యకారులు తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. కుడమలూరు గ్రామానికి దారి లేకపోవడంతో చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సి.భావనరెడ్డి, సిబ్బంది పడవలో వెళ్లి పిల్లలకు చుక్కల మందు వేశారు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

హైసెక్యూరిటీ ప్లేటు.. ఇలా పొందొచ్చు

కమలాపురం, న్యూస్‌టుడే: ప్రతి వాహనానికి హైసెక్యూరిటీ నంబరు ప్లేటును కేంద్ర రవాణా శాఖ తప్పనిసరి చేసింది. 2019 ఏప్రిల్‌కు ముందు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు కూడా వీటిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు రవాణా శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. 15 ఏళ్ల లోపు రిజిస్ట్రేషన్ అయిన ద్విచక్ర, నాలుగు చక్రాలు, ఇతర వాహనాలకు వెబ్‌సైట్ ద్వారా ఈ తరహా నంబర్ ప్లేట్లు పొందేందుకు అవకాశం కల్పించారు.

ముకోసం

● **బుకింగ్ ఇలా:** ● www.siam.in వెబ్‌సైట్‌లో బుక్ హెచ్ఎస్ఆర్‌పీపై క్లిక్ చేయాలి. ● అనంతరం పేరు, ఈ-మెయిల్, రాష్ట్రం, వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, ఫోన్ నంబరు, జిల్లా వివరాలను నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. ● ఆ తర్వాత కోరిన వివరాలు నింపాలి. ● కంపెనీలను బట్టి నంబరు ప్లేట్లు ద్విచక్ర వాహనాలకు రూ. 320 నుంచి రూ. 500 వరకు, నాలుగు చక్రాల వాహనాలకు రూ. 600 నుంచి రూ. 3 వేల వరకు ఉన్నాయి. వీటిలో కావాల్సింది ఎంపిక చేసుకుని ఓటీపీ ద్వారా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాలి. ● 15 రోజుల తర్వాత ఎంపిక చేసిన షోరూంకు వెళ్తే నంబర్ ప్లేటును వాహనానికి బిగిస్తారు.

పక్కా లెక్కలకు ఈ-నారీమణులు

స్వయం స్వహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయి. కొందరు ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో లెక్కలు పక్కాగా ఉండాలని ప్రభుత్వం భావించింది. మహిళలు నష్టపోకుండా ఈనారీ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది.

- నిమ్మనపల్లె, న్యూస్‌టుడే

● జిల్లాలో 29 వేల స్వయం సహాయక సంఘాలున్నాయి. వీటిల్లో 2.20 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు.

● పది చిన్న సంఘాలకు ఒక ఈనారీ మహిళ చొప్పున జిల్లాలో అయిదు వేల మందిని ఎంపిక చేస్తున్నట్లు వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వేణుమాధవ్ తెలిపారు.

● పదో తరగతి ఆపై చదివిన వారిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తారు. ● జనవరి 1 నుంచి సంఘాల లెక్కలు చూసే బాధ్యత అప్పగిస్తారు. ● 'మన డబ్బులు. మన లెక్కలు' యాప్‌లో పొందుపరుస్తారు. అందుకుగాను సభ్యుల చరవాణుల్లో సదరు యాప్ నమోదు చేస్తారు.

● చదువుకున్న వారు తమకు తామే నమోదు చేసే అవకాశం ఉంది.

● చదువురాని వారు యాప్‌లో పొందుపరచిన మైక్‌లో నోటితో చెబితే రికార్డు అవుతుంది.

అనపకాయకు మనమే అడ్డా

రామసముద్రం, న్యూస్‌టుడే: అనపకాయ ఎగుమతులకు రామసముద్రం మండలంలోని చెంబకూరు పేరొందింది. ఈ గ్రామం నుంచి రోజూ పది టన్నుల కాయల వరకు వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. వాస్తవానికి ఇది ఇక్కడ ప్రధాన పంట కాదు. వేరుసెనగ సాగులో అంతరంగా అయిదు వేల ఎకరాలు, ప్రధాన పంటగా మరో అయిదు వేల ఎకరాల్లో సాగవుతుంది. మదనపల్లె గ్రామీణ మండలం, కురబలకోట, బి.కొత్తకోట, పీటీఎం, మొలకలచెరువు, రాయచోటి, చిన్నమండ్యం మండలాల్లో మరో ఇరవై వేల ఎకరాల వరకు రైతులు సాగు చేస్తున్నారు. వ్యాపారులు తోటల పైనే దిగుబడులను కొనుగోలు చేస్తున్నారు. ప్రధాన పంటగా ఉంటే ఎకరా రూ. లక్ష చెల్లిస్తున్నారు. కాయలను కూలీలతో కోయించి బెంగళూరు, చెన్నై, విజయవాడ, రాజమహేంద్రవరం, హైదరాబాద్ మార్కెట్లకు తరలిస్తున్నారు. జిల్లా నుంచి రోజువారీ నలభై టన్నుల వరకు ఎగుమతి చేస్తున్నట్లు అంచనా. ఆ మేరకు రూ. 1.5 కోట్లు వరకు లావాదేవీలు సాగుతున్నాయి.

చెంబకూరులో అనపకాయలను ఎగుమతికి సిద్ధం చేస్తున్న వ్యాపారులు

కాబోయే కానిస్టేబుళ్లకు శిక్షణ మొదలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నియామక పత్రాలు అందుకున్న కానిస్టేబుళ్లకు కడపలో సోమవారం నుంచి శిక్షణ ప్రారంభమైంది. కడప పోలీసు శిక్షణ కేంద్రంలో 330 మంది తొమ్మిది నెలల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా వీరినుద్దేశించి ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడారు. క్రమశిక్షణ, నిజాయతీ, చిత్తశుద్ధితో శిక్షణ పూర్తిచేసుకుని జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. సైబర్, ఆర్థిక నేరాల దర్యాప్తుపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ కానిస్టేబుళ్ల సౌకర్యార్థం 'సలహా పెట్టె' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా నిర్దేశిత ప్రమాణాలతో నిర్వహించే మిడ్‌టర్మ్, ఫైనల్ పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో 11వ బెటాలియన్ కె.ఆనందరెడ్డి, అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీంతో పాటు సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

పోలీసు స్థలానికే టోపీ
తిరిగి దుకాణాలు తెరిచిన వైకాపా

ఈనాడు, కడప: కడప నగరం నడిబొడ్డున ఉన్న పోలీసు శాఖ స్థలమది. విలువైన జాగా కాస్తా చేతులు మారింది. కడప కార్పొరేషన్‌లో ద్వితీయ శ్రేణి వైకాపా ప్రజాప్రతినిధి అందులో నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు కన్నెర్ర చేశారు. తెదేపా కీలక నేతలు కూడా స్పందించారు. అందులో చేపట్టిన నిర్మాణాలు ఆపేయించారు. వాణిజ్య దుకాణాలు తెరవకుండా అడ్డుకోగలిగారు. ఇంతవరకు బాగానే ఉంది. ఆ తర్వాత ఎత్తులేశారు. దుకాణాలు తిరిగి తెరిచారు. ఇతరత్రా కార్యకలాపాలు సాగించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

● **ఇదీ విషయం:** కడప రాజారెడ్డి వీధికి సమీపంలో పోలీసు శాఖ పెట్రోల్ బంకు నడిస్తోంది. పక్కనే 70 సెంట్ల స్థలముంది. దీనిపై కార్పొరేషన్‌లోని వైకాపా ప్రజాప్రతినిధి కన్నేశారు. ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో ఓ ఎస్పీ ద్వారా అక్రమంగా లీజుకు పొందారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి స్థలం కేటాయింపుపై ప్రశ్నించారు. డీజీపీని కలిసి కూడా ఫిర్యాదు చేశారు. పోలీసు శాఖ స్థలాలను ఎక్కడా లీజుకిచ్చిన దాఖలాలు లేవని, కడపలో ఇవ్వడంపై అధికారులను ప్రశ్నిస్తూ కార్యకలాపాలను ఆపేయించారు. దీంతో దుకాణం మూతపడటంతో పాటు పైభాగంలో నిర్మాణాలు ఆగిపోయాయి.

పోలీసు శాఖ భవనంలో తెరుచుకున్న దుకాణం

● **ఏకంగా నిర్మాణాలు చేపట్టి:** అంతటితో వ్యవహారం ఆగిపోయిందనుకున్నారు. తాజాగా వైకాపా ప్రజాప్రతినిధి పోలీసు శాఖ స్థలంలో మళ్లీ కార్యకలాపాలు సాగించడం ప్రారంభించారు. భవన సముదాయంలో నాలుగు గదులు నిర్మించి హోటళ్లు, ఇతరత్రా వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నిర్మాణానికి కడప నగర పాలక సంస్థ నుంచి అనుమతే తీసుకోకపోవడం గమనార్హం.

● **పక్కదారి పట్టించింది ఇలా:** జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో 2018 నుంచి నిర్వహిస్తున్న అమృత్ ఫుడ్ కోర్టును పెట్రోల్ బంక్ కుడివైపున ఉన్న ఖాళీ స్థలంలోకి మార్చాలని నిర్ణయించారు. నెలవారీ అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు సీల్డ్ టెండర్ ఆహ్వానించారు. ఏడాది కాలానికే అద్దెకు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది పాటే లీజని ప్రకటనలో ఉండగా.. ఆ తర్వాత 13 సంవత్సరాల ఆరు నెలల పాటు వినియోగించుకునేలా అక్రమంగా మార్పులు చేశారు. తిరిగి ఈ వ్యవధిని 33 సంవత్సరాలకు పొడిగించుకుంటూ మరో అగ్రిమెంట్ పత్రాన్నీ అక్రమార్కుల సృష్టించారు. వీటితో సదరు వైకాపా నేత ఆ స్థలంలో పాగా వేశారు. ఈ అక్రమాన్ని అడ్డుకోవడంలో పోలీసు శాఖ వైఫల్యం తీవ్ర విమర్శలకు గురవుతోంది.

(c) eenadu

రైతు ప్రశ్న - శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: మినుము పంట సాగు చేయాలి. మేలైన విత్తన రకాలు తెలపగలరు? - ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మణపల్లి రైతు

సమాధానం: ఎల్.బి.జి 787, ఎల్.బి.జి 884, టి.బి.జి 104 వంటివి పల్లాకు తెగులును తట్టుకునే అధిక దిగుబడులిచ్చే మినుము రకాలు. పంట విత్తుకునే 24 నుంచి 48 గంటల ముందు కిలో విత్తనాలకి ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ., మాంకోజెబ్ 2.5 గ్రాముల మందు కలుపుకొని విత్తనశుద్ధి చేసుకోవాలి. అనంతరం విత్తనాలు విత్తుకోవడంతో ప్రారంభ దశలో ఆశించే చీడపీడల నుంచి పంటను రక్షించుకోవచ్చు. - నాగలక్ష్మి, ఏవో, రాజంపేట - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుష్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.

- సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగునుప్రోత్సహించనున్నారు.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

రైతేరాజు

స్ఫూర్తి

చిట్కా

మినుములో తెగుళ్లు.. కట్టడి చేద్దామిలా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో మినుము పంటను రైతులు విస్తారంగా సాగు చేస్తూ ఉంటారు. వాతావరణంలో వచ్చిన అనూహ్య మార్పులతో తెగుళ్లు ఆశించి పైరు ఎదుగులపై ప్రభావం చూపి దిగుబడి తగ్గిపోతోంది. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చునని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కె.అంకయ్యకుమార్, టి.మహేష్‌బాబు సూచించారు. ఆకుపచ్చ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడి ఎండి రాలిపోతాయి. నివారణకు మాంకోజెబ్ 3 గ్రాములు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 2 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులు మార్చు చేసి పిచికారీ చేయాలి. పక్షి కన్ను తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్న చిన్న గోధుమ రంగు మచ్చలు కన్పిస్తాయి. అదుపు చేయాలంటే మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. తుప్పు/కుంకుమ చీడ పంట పూత దశ నుంచి ఈ లక్షణాలు ఉంటాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణంలో గుండ్రని చిన్న మంటలు ఉంటాయి. కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/ తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ చీడ నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు+డైనోకాప్ 1 మి.లీ లేదా బైలాటాన్ 1 గ్రాములు లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులను మార్చు చేసి పిచికారీ చేయాలి. పల్లాకు జెమిని వైరస్‌తో వ్యాప్తి చెందుతుంది. కలుపు మొక్కలు, తెగులు సోకిన ఇతర పంట మొక్కల నుంచి తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెంది అధిక నష్టం కలుగుతుంది. ఇది సోకిన మొక్కల్లోని ఆకులపై పసుపు, ఆకుపచ్చ రంగు మచ్చలు కనిపిస్తాయి.

పల్లాకు తెగులు సోకిన ఆకులు

కంది సాగు.. లాభాలు బాగు

అంతర పంటగా సాగు చేసిన కంది.. విరగ్గాసిన కాయలు (అంతర చిత్రం)

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన రైతు అన్సర్‌బాషా అర ఎకరా విస్తీర్ణంలో మిరపసాగు చేపట్టారు. అందులో అంతర పంటగా ఐసీపీఎల్ 13698 కొత్తరకం హైబ్రిడ్ కంది సాగు చేశారు. మిరప సాగులో మధ్యలోని బెడ్లకు కిలో కంది విత్తనాలను విత్తారు. మొక్కల ఎదుగుదలకు కంపోస్టు ఎరువులను అందించారు. పైపోతగా పోషకాలు ఇచ్చారు. మూడు నెలల కాలానికి మొక్కలు బాగా ఎదిగి పూత దశకు చేరాయి. పూతదశలో క్రిమికీటకాలు ఆశించకుండా తక్కువ మోతాదులో పురుగుమందును పిచికారీ చేశారు. పూత రాలకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మూడున్నర నెలల కాలానికి మొక్కల్లో కాయలు విరగ్గాశాయి. సాగుకు కేవలం రూ.5 వేలు ఖర్చు చేశారు. వారానికోసారి 100 కిలోల దిగుబడి అందుతోంది. కిలో కంది కాయలు మార్కెట్‌లో రూ.60 నుంచి రూ.70 పలుకుతోంది. ఇలా రెండు నెలల వరకు దిగుబడి వస్తుందని రైతు తెలిపారు. పంట కాలానికి ఎనిమిది క్వింటాళ్ల దిగుబడితో రూ.60 వేల ఆదాయం సమకూరినట్లు రైతు తెలిపారు.

ఉత్సాహభరితంగా ఈనాడు మెగా క్రికెట్ పోటీలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

బ్యాటింగ్ చేస్తూ...

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు ఈనాడు సంస్థ క్రీడలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. క్రీడలు దేహదారుఢ్యం కోసమే కాకుండా మానసికంగా బలోపేతం కావడానికి దోహదపడతాయని స్పష్టం చేశారు. ఈనాడు కడప యూనిట్ మేనేజరు కె.వెంకటేశులు మాట్లాడుతూ తెలుగు పాఠకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈనాడు సంస్థ ప్రతిరోజు విశ్వసనీయ వార్తలు అందిస్తూనే యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలను కొన్నేళ్లుగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా క్రికెట్ పోటీలను జిల్లా, ప్రాంతీయ, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయిలో పురుషుల జూనియర్స్, సీనియర్స్ విభాగాలకు సంబంధించిన విజేతలకు రూ.1,00,000, రన్నరప్‌లకు రూ.50,000 నగదు బహుమతి అందిస్తారని వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో పురుషుల జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కించుకున్న వారికి ద్విచక్ర వాహనాలు అందిస్తున్నామన్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో 20 బ్రాంచ్‌లు, దేశ వ్యాప్తంగా 100 బ్రాంచ్‌లు కలిగి ఉందన్నారు. ఎంతో విశ్వసనీయత కలిగిన వార్తలను అందిస్తున్న ఈనాడు సంస్థతో కలిసి క్రికెట్ పోటీలను నిర్వహిస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆపై బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి రవికుమార్, జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

★ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 జిల్లా స్థాయి పోటీలు సోమవారం ఉత్సాహభరితంగా సాగాయి. కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో పురుషుల సీనియర్స్ విభాగంలో, కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో మహిళల క్రికెట్ పోటీలు జరిగాయి. తొలిరోజు కేఎస్ఆర్ఎం మైదానంలో స్టార్ ఆఫ్ ది క్రికెటర్‌గా నితిన్‌కుమార్, కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో స్టార్ ఆఫ్ ది ఉమెన్స్ క్రికెటర్‌గా రహీంబీ నిలిచారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY, MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ స్టార్ ఆఫ్ ది డే

నితిన్‌కుమార్

పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ స్టార్ ఆఫ్ ది డే

రహీంబీ

విజేతలు వీరే..

కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో సీనియర్స్ పురుషుల విభాగంలో ఎస్వీ డిగ్రీ కళాశాల(కడప)జట్టుపై ఫాతిమా మెడికల్ కళాశాల(కడప), సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల (జమ్మలమడుగు)పై ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల (రాయచోటి), శ్రీ జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల(మదనపల్లె)పై అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల(రాజంపేట), కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో మహిళల విభాగంలో కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల(కడప)పై ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల(ప్రొద్దుటూరు), ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల(మైదుకూరు)పై కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల(కడప), ఎస్‌బీఎస్‌వైఎం జూనియర్ కళాశాల (మైదుకూరు)పై ఎస్ఆర్ఐటీ డిప్లొమో కళాశాల (ప్రొద్దుటూరు) జట్లు విజేతలుగా నిలిచారు.

నేటి మ్యాచ్‌లు (23-12-2025)

జూనియర్ మెన్స్ (KSRM Ground)

- VR జూనియర్ కాలేజి, కడప x KORM డిప్లొమా, కడప 7.30 A.M.
- ప్రభుత్వ ఐటిఐ, చక్రాయపేట, కడప x CBIT డిప్లొమా, ప్రొద్దుటూరు 10.00 A.M.
- ప్రభుత్వ జూనియర్ కాలేజి, రాజంపేట x ప్రగతి జూనియర్ కాలేజి, కమలాపురం 1.00 P.M.

జూనియర్ మెన్స్ (KORM)

- విజ్ఞాన్ జూనియర్ కాలేజి, కడప x SRIT డిప్లొమా, ప్రొద్దుటూరు 7.30 A.M.
- శ్రీ చైతన్య జూనియర్ కాలేజి, కడప x RES జూనియర్ కాలేజి, మైదుకూరు. 10.00 A.M.
- శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కాలేజి, మదనపల్లి x MANUU డిప్లొమా, కడప 1.00 P.M.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, RAJAMPETA

G.W.O.P. No.35/2025

M.Sathish Kumar, S/o Late M.Subba Ramaiah, age 52 years, Hindu, Business, R/at D.No.27F-1, Sumanth Tower, Kaviya Garden, N.T. Patel Road, Nerkunram, Tiruvallur, Tamilnadu - 600107. ...Petitioner

V/s

Nil ...Respondent

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా M.Sathish Kumar, S/o Late Subba Ramaiah, Guardianగా తన కుమారుడైన M.Bala Sumanth Kumar, Minor, వయసు 15 సం. Appoint చేయమని పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. ఎవ్వరికైనా అభ్యంతరములున్న, పై కోర్టు నందు **22.01.2026**న ఉ. 10.30 గం. హాజరై తెలుపుకోవలసినది.

SCHEDULE

Kadapa District, Presently Annamayya District, Pullampeta Sub District within the limits of Kodur Mandal, Kodur Grama Panchayat, Kodur Village Fields, bearing Survey No.676, 5th Ward in the side of Eastern side, Main Door Nos.5/495, 5/495-1 and 5/495-2 of R.C.C House to an extent of 257.50 Sq.yards of site within the following boundaries. **Bounded by: East:** House of Katta Eswaraiah, **West:** Kodur - Chitvel Road, **North:** House of Mopur Ramaiah, **South:** House of Kasthuri Chandra Mouli, with all easementary rights.

By Order of Court

K.Masthanaiah

Advocate for Petitioner, Kadapa.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. పోలీసు అధికారులతో టెలీ కాన్ఫరెన్సు ద్వారా సమావేశమై సమస్యలపై ఆరాతీశారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కార్యాలయానికి రాలేని బాధితులు సంబంధిత పోలీసు స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా అర్జీలు ఇవ్వవచ్చన్నారు. సివిల్, కుటుంబ, ఆస్తి తగాదాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

జిల్లా పోలీసులకు పురస్కారాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల్లో నిందితులకు శిక్ష పడడం, ఉత్తమ పోలీసింగ్, పోక్సో చట్టం అమలు, నేర పరిశోధనలో అత్యుత్తమ సేవలందించిన పోలీసులకు ప్రతి ఏడాది డీజీపీ డిస్క్ కమెండేషన్ అవార్డులు ఇస్తున్నారు. 2025 ఏడాదికి సంబంధించి డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నమయ్య జిల్లాలో ఎంపికైన పోలీసుల వివరాలు సోమవారం ప్రకటించారు.

★ సిల్వర్ డిస్క్ అవార్డులకు పి.శంకర్(హెచ్‌సీ, మదనపల్లె), ఈ.నాగేంద్ర (పీసీ, బి.కొత్తకోట), కాంస్యం అవార్డులకు బి.నాగార్జున నాయక్(హెచ్‌సీ, గుర్రంకొండ) పి.మదన్ (పీసీ, రాయచోటి), బి.ప్రేమ్‌కుమార్(పీసీ, ముదివీడు), వి.బ్రహ్మానందరెడ్డి (పీసీ, ఓబులవారిపల్లె), టీఎస్.అబ్దులా (పీసీ, వాల్మీకిపురం), డి.ఈశ్వర్‌రెడ్డి(పీసీ, మన్నూరు)లు ఎంపికయ్యారు.

ఫ్లెక్సీల చించివేతపై ఫిర్యాదు

నిమ్మనపల్లె: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చిత్రాలతో ఉన్న ఫ్లెక్సీలను వెంకోజిగారిపల్లెకు చెందిన వైకాపా నాయకుడు హేమంత్‌కుమార్ అతని అనుచరులు చించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బ్యానర్లు చించివేసినందుకు వైకాపా నాయకులను ప్రశ్నిస్తుండగా ఓ కానిస్టేబుల్ జోక్యం చేసుకుని వైకాపా తిరిగి అధికారంలోకి వస్తుందని, కూటమి నాయకులు ఎందుకు మిడిసి పడుతున్నారని ఆగ్రహించినట్లు ఎస్.ఐ.కు ఫిర్యాదు చేశారు.

జిల్లాలో 19 మంది ఎస్సైల బదిలీ

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో 19 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉత్తర్వులు జారీ చేశారు. సుదీర్ఘకాలం పాటు ఒకే ప్రాంతంలో పని చేయడం, వివిధ ఆరోపణల నేపథ్యంలో స్థానచలనం కలిగించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఎ.వెంకటేశ్వర్లు వీఆర్ అన్నమయ్య నుంచి మదనపల్లె-1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు, డి.రవీంద్రబాబు లక్కిరెడ్డిపల్లె నుంచి గుర్రంకొండకు, పి.శ్రావణి హెడ్‌క్వార్టర్ అన్నమయ్య నుంచి పెద్దమండెం, జి.శోభ హెడ్‌క్వార్టర్ అన్నమయ్య నుంచి లక్కిరెడ్డిపల్లె, సి.ఉమామహేశ్వర్‌రెడ్డి తంబళ్లపల్లె నుంచి డీసీఆర్‌బీ అన్నమయ్యకు, టి.అనిల్‌కుమార్ హెడ్‌క్వార్టర్స్ అన్నమయ్య నుంచి తంబళ్లపల్లెకు, ఎం.ప్రతాప్ వీఆర్ అన్నమయ్య నుంచి ములకలచెరువుకు, ఎం.కె.నరసింహుడు ములకలచెరువు నుంచి సీసీఎస్-1 అన్నమయ్యకు, బి.రామకృష్ణారెడ్డి సీసీఎస్-1 అన్నమయ్య నుంచి మదనపల్లె తాలూక పీఎస్-1, జి.చంద్రమోహన్ మదనపల్లె తాలూక పీఎస్-1 నుంచి మదనపల్లె పీఎస్-2కు, సి.తిప్పేస్వామి సైబర్‌క్రైం-2 అన్నమయ్య నుంచి వాయల్పాడు పీఎస్-1కు, సి.చంద్రశేఖర్ వాయల్పాడు పీఎస్-1 నుంచి సైబర్‌క్రైం-2కు, సి.సుశ్మిత హెడ్‌క్వార్టర్ అన్నమయ్య నుంచి వీరబల్లికి, జె.నరసింహారెడ్డి వీరబల్లి నుంచి గాలివీడుకు, పి.రామకృష్ణ గాలివీడు నుంచి రాజంపేట పీఎస్-1కు, పి.వెంకటేష్ రాజంపేట పీఎస్-1 నుంచి రాజంపేట పీఎస్-2కు, పి.డేవిడ్‌రాజు వీసీఆర్-1 అన్నమయ్య నుంచి వీఆర్ కర్నూల్‌కు, ఎం.శ్రీనివాసులు డీసీఆర్‌బీ అన్నమయ్య నుంచి వీఆర్ కర్నూల్‌కు, వై.సుమన్ వీఆర్ అన్నమయ్య నుంచి వీసీఆర్-1 అన్నమయ్యకు బదిలీ చేశారు.

ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ వికటించి.. యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : ఇన్‌స్టాగ్రామ్‌లో యువతిని ప్రేమించిన యువకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన పెద్దమండ్యం మండలంలో సోమవారం జరిగింది. మదనపల్లెలోని బసినికొండకు చెందిన మదన్‌మోహన్ (20) కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. అతను పెద్దమండ్యానికి చెందిన ఓ యువతితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడి.. అది ప్రేమగా మారింది. వీరిద్దరు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆమె నెల రోజులుగా అతని ప్రేమను నిరాకరించడంతో పెద్దమండ్యం వెళ్లి యువతి ఇంటి ముందే పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు అతన్ని 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని పెద్దమండ్యం పోలీసులకు తెలియజేశారు.

ఆర్.ఓ.సి. నెం.1394/MGF/E1/2025 తేదీ : 22.12.2025

మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	కాల్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Esst. మొత్తము
1	1st Call	సాధారణ నిధులు (పనులు)	878455, 878441, 878405, 878330, 878328, 878326, 878323, 878317, 878104, 878097, 878093, 878085, 878071, 878069, 878061, 878050, 878041, 878003, 877992, 877985, 877866, 878011	రూ. 113.78 లక్షలు
2	1st Call	15th FC నిధులు (పనులు)	878462	రూ.45.00 లక్షలు
3	2nd Call	సాధారణ నిధులు (పనులు)	878470	రూ.2.80 లక్షలు
4	3rd Call	సాధారణ నిధులు (పనులు)	878474	రూ.4.68 లక్షలు
5	4th Call	సాధారణ నిధులు (పనులు)	878477	రూ.3.50 లక్షలు
6	5th Call	సాధారణ నిధులు (పనులు)	878479, 878484	రూ.9.00 లక్షలు
7	6th Call	సాధారణ నిధులు (పనులు)	878486, 878489, 878491, 878494	రూ.13.00 లక్షలు
8	8th Call	సాధారణ నిధులు (పనులు)	878495	4.35

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం.I

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేదీ : 22.12.2025: 11:00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేదీ : 05.01.2026: 11:00 AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేదీ : 05.01.2026: 11:15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- **కమిషనరు, మదనపల్లె పురపాలక సంఘము.**

ఎర్రచందనం దుంగల స్వాధీనం

రాయచోటి, సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి మండలం గువ్వలదిన్నె వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీలలో ఎర్రచందనం పట్టుబడిందని రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.క్రిష్ణమోహన్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందస్తు సమాచారంతో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు వెంబడించడంతో ఇద్దరు కూలీలు పట్టుబడగా మరో నలుగురు పరారయ్యారన్నారు. పట్టుబడిన వారిలో వీరబల్లి మండలం మాడేవాండ్లపల్లెకు చెందిన శ్రీనివాసులునాయుడు(34), సుండుపల్లి మండలం అక్కంపల్లికు చెందిన ముద్దిని మల్లికార్జున(30) అనే కూలీలను అరెస్టు చేశామని చెప్పారు. వారి వద్ద నుంచి రూ.14 లక్షల విలువైన ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి దాడి సమయంలో పరారైన కూలీల కోసం గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో రాయచోటి గ్రామీణ సీఐ రోషన్, సుండుపల్లి ఎస్సై ఎస్‌కె హుస్సేన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు, నిందితులను చూపుతున్న డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ రోషన్, ఎస్సై ఎస్‌కె హుస్సేన్

ఆటో బోల్తా.. ఒకరి మృతి

నాగరాజు నాయక్

రాజంపేట గ్రామీణ : ఆటో అదుపు తప్పి బోల్తాపడటంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని పోలి వద్ద చోటు చేసుకుంది. అనంతపురం జిల్లా, వజ్రకరూరు మండలం, ఎన్ఎన్‌పీ తాండాకు చెందిన నాగరాజు నాయక్(45) ఇక్కడ భవన నిర్మాణ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రాజంపేట నుంచి పెనగలూరు మండలం చక్రంపేటకు భవన నిర్మాణ పనుల కోసం ఆరుగురు కూలీలతో కలిసి ఓ ఆటోలో వెళ్తుండగా పోలి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో ఆయన మృతి చెందగా మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేశామని మన్నూరు సీఐ ప్రసాద్‌బాబు చెప్పారు.

చేపల వేటకు వెళ్లి మృత్యువాత

ఆనంద్

పీలేరు గ్రామీణ: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృత్యువాత పడినట్లు పీలేరు ఎస్ఐ లోకేశ్ సోమవారం తెలిపారు. మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ మర్రిమాకులపల్లెకు చెందిన ఆనంద్ (55), ఆయన అల్లుళ్లు హరి, వినోద్, గ్రామస్థుడు వినోద్ కలిసి శనివారం రాత్రి సమీపంలోని సూరప్పచెరువులో చేపలు వేటకు వెళ్లారు. అక్కడ చేపల కోసం వేసిన వలను ఆనంద్ తీసే క్రమంలో నీటిలో మునిగిపోయాడు. గ్రామస్థులు వచ్చి మృతదేహాన్ని వెలికి తీశారు. అతనికి భార్య సుగుణ, ముగ్గురు కుమార్తెలున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి దుర్మరణం

పుల్లంపేట: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన పుల్లంపేట ఆదర్శపాఠశాల వద్ద చేటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పెరియవరం గ్రామానికి చెందిన చెన్నూరు వెంకటేష్(38) ఆదివారం అర్ధరాత్రి సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై రాజంపేటకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేశామని ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు.

విద్యుదాఘాతానికి బాలుడి బలి

రాజంపేట గ్రామీణ: విద్యుదాఘతంలో ఓ బాలుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎస్ఆర్ పాలెం వద్ద చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన రాజుదేవ్(16) క్రేన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. షెడ్డు నిర్మాణ పనులకోసం అతను వెళ్లారు. అక్కడ క్రేన్‌తో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి రాజుదేవ్ మరణించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని మన్నూరు పోలీసులు వెల్లడించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

కడప, అప్సర సర్కిల్ మా హోటల్ నందు పనిచేయడానికి టిఫిన్ మాస్టర్ & సర్వింగ్ స్టాఫ్ వెంటనే కావలెను. ✆ 9505522723.

కడప, ఈనాడు ప్రక్కన, ఆలంఖాన్‌పల్లెలో సుకున్ ఫర్నిచర్స్‌లో పనిచేయుటకు ఆటోడ్రైవర్స్, అసిస్టెంట్ మేనేజర్ లేడీస్ కావలెను. 10th పాస్. ✆ 9949237857

ప్రముఖ కంపెనీలో ఫుడ్ డెలివరీ జాబ్స్, డ్రైవర్స్ కార్ & బైక్ నడుపుటకు అర్జెంటుగా కావలెను. Ph: 8978670153.

FACULTY/ TEACHERS

Wanted Teachers, Watchman (Husband & Wife), Caretakers for Hostel. Teachers for Pre-Primary, Primary and High School for a School in Kadapa. Wardens for Hostel, PET, Music Teacher. For details Contact: 9963970766.

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మదనపల్లె
• మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

బోయకొండ గంగమ్మ గుడి తొలగింపుపై వివాదం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లెలోని నెమలినగర్ వడ్డిపల్లెలో బోయకొండ గంగమ్మ గుడి తొలగింపుపై వివాదం చోటు చేసుకుంది. గత 50 సంవత్సరాలుగా ఉన్న అమ్మ వారి గుడిని పట్టణానికి చెందిన రెడ్డెప్ప, గుర్రప్ప, గంగులు ఎటువంటి అనుమతి లేకుండా పొక్లెయిన్‌తో తొలగించారని గ్రామస్థులు తెలిపారు. రోజూ పూజలు, ఏడాదికి ఒకసారి అమ్మవారి జాతర నిర్వహిస్తున్నామన్నారు. అయితే ఆలయం పూర్తిగా లేకుండా తొలగించి రాతి స్తంభాలు ఏర్పాటు చేశారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఒకటో పట్టణ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఒకటో పట్టణ సీఐ మహమ్మద్‌రఫీ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. ఇరువర్గాలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, ఎవరూ గొడవలు పడవద్దని ఆయన సూచించారు. ఆలయం కూల్చివేత మనోభావాలను దెబ్బతినేలా చేసిన వారిపై చర్యలు తీసుకుని, గుడి నిర్మించాలని గ్రామస్థులు కోరారు.

పి.వి.రావుకు నివాళి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మాల మహానాడు వ్యవస్థాపకుడు పి.వి.రావు మాలల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగం చేశారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్ అన్నారు. సోమవారం పుంగనూరు రోడ్డులోని మాల మహానాడు కార్యాలయంలో, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో పి.వి. రావు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, చంద్రయ్య, ఎం.మోహన్, లక్ష్మీపతి, కె.రమణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పి.వి.రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

నడక మార్గం..ఇరుకుమయం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో కొత్తగా నడక మార్గం (ఫుట్‌పాత్) నిర్మాణంతో ప్రధాన రహదారి ఇరుకుగా మారిపోతోంది. కొండపై రహదారి సదుపాయాలు గుర్తించకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేస్తుండటం కొత్త సమస్యలు తెచ్చిపెడుతోంది. మొన్నటి వరకు సువిశాలంగా ఉన్న పర్యాటక శాఖ అతిథి గృహం ఎదురుగా ఉన్న కూడలి తాజా నిర్మాణ పనులతో ఇరుకుగా మారిపోయింది. కొండ పైకి వస్తున్న పర్యాటకుల కాలినడక వివిధ ప్రాంతాలను చుట్టి వచ్చేలా రూ.27 లక్షలతో 1,400 మీటర్ల దూరం నడక మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఏపీఎం ఉడా సంస్థ ఆధ్వర్యంలో రూ.రెండు ఎకరా విస్తీర్ణంలో నిర్మిస్తున్న నవకారు కాలిబాట పనులు నెల క్రితం చేపట్టగా ఇప్పటికే కొనసాగుతున్నాయి. పర్యాటక శాఖ అతిథిగృహం ఎదురుగా ఉన్న కూడలి మొన్నటి వరకు రెండు వాహనాలు రాకపోకలు సులభంగా కొనసాగేలా ఉండేది. ఆర్టీసీ బస్సులతోపాటు భారీ వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగించడానికి అలవాటు పడ్డారు. కాగా సందర్శకులను ఆకట్టుకోవడానికి తొలుత ఇక్కడ వాటర్ ఫౌంటెన్‌ను నిర్మించడంతో

హార్సిలీహిల్స్‌లో ఇరుకుగా తయారైన పర్యాటక అతిథి గృహం ఎదురుగా ఉన్న కూడలి

హార్సిలీహిల్స్‌లో ఇదీ పరిస్థితి..

ఇక్కడ రహదారి ఇరుకైపోయింది. ఇప్పుడు మళ్లీ ఇదే కూడలిలో రెండు వైపులా నడక మార్గాన్ని నిర్మిస్తుండటంతో ప్రధాన రహదారి కుంచించుకుపోయింది. ఈ కారణంగా బస్సులతో పాటు భారీ వాహనాలు చుట్టూ తిరిగి మరో మార్గం గుండా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అలాగే స్విమ్మింగ్‌ఫూల్, బస్సుస్టేషన్ వద్ద నడకమార్గం నిర్మాణంతో ప్రధాన రహదారి సందర్శకులకు అసౌకర్యంగా తయారైంది. సమగ్ర పరిశీలన, స్థానికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా పనులు చేయడం వల్ల గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఇదే తరహాలో పనులు చేయిస్తే భవిష్యత్తులో కొండపై వస్తున్న వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై ఏపీఎం - ఉడా సస్థ డీఈ మహేశ్ న్యూస్‌టుడేకు వివరణ ఇస్తూ పర్యాటక శాఖ అతిథిగృహం కూడలి ప్రాంతంతోపాటు ఇరుకుగా మారిన ప్రాంతాలను పరిశీలించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శుల ఎన్నిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా మదనపల్లె ఉపాధ్యాయుడు పురం వెంకటరమణ ఎన్నికయ్యారు. పీలేరులో ఈ నెల 21న జరిగిన యూటీఎఫ్ జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఆయనను మదనపల్లె డివిజన్ కన్వీనర్ సుధాకర్, పట్టణ అధ్యక్షుడు హనుమాన్‌ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ములకలచెరువు : యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఆనందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ములకలచెరువు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆనంద్‌రెడ్డిని ఉపాధ్యాయులు ఆదినారాయణ, బావాజాన్, వెంకటరమణ, హరిబాబు, శంకర, శివ తదితరులు అభినందించారు.

ఇద్దరు రాష్ట్ర కౌన్సిలర్లుగా.. : పెద్దమండ్యం : మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లుగా నియమితులయ్యారు. పాపేపల్లె ప్రాథమిక ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు బి.భాస్కర్‌రెడ్డి, బండిపల్లెరెడ్డిగారిపల్లె ఉపాధ్యాయుడు సురేంద్రరెడ్డిలు ఆ పదవులకు నియమితులయ్యారు.

గుట్టలు మాయం చేస్తున్నారు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామం చుట్టూ ఉన్న గుట్టలను మాయం చేస్తున్నారని తహసీల్దార్ శివకుమార్‌కు రైతులు సోమవారం ఫిర్యాదు చేశారు. ముదుపులవేముల పంచాయతీ గుడ్డంగు టపల్లె గ్రామ పరిసరాల్లో విస్తరించి ఉన్న గుట్టలను తవ్వి మట్టి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఫలితంగా పాడిపశువులను మేపుకోవడానికి గ్రామం కొరత ఏర్పడుతోందన్నారు. తవ్వకాలను అడ్డుకోవాలని కోరారు. ఒక వ్యక్తి ఆర్మీ ఉద్యోగికి అయిదు ఎకరాల పట్టా ఇస్తే ప్రస్తుతం పరిసర ప్రాంతాల్లోని గుట్టలన్నీ తవ్వేసే మరింత ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

చోదకులు శిరస్త్రాణం ధరించడం తప్పనిసరి

ములకలచెరువు : ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయట వెళ్లే సమయంలో హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు సూచించారు. సోమవారం ములకలచెరువులో ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం వాడకంపై అవగాహన కల్పించారు. మూడు రోడ్ల కూడలి వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

పది రోజులకోసారి నాకాబందీ: డీఎస్పీ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లెలో అసాంఘిక కార్యకలాపాల నివారణ కోసమే నాకాబందీ (కార్డన్ సెర్చ్) నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె పట్టణంలోని బెంగళూరు బస్టాండు దక్షిణపేట, అగ్గడివీధి, గొల్లవీధి, త్యాగరాజువీధి, బజమకాని ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేశారు. ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు, వాహనాల రికార్డులు పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని 61 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో రౌడీషీటర్లు ప్రస్తుతం ఏం చేస్తున్నారు, అసాంఘిక శక్తులు ఎవరైనా ఉన్నారా..? అని పరిశీలిస్తున్నామన్నారు. ఈ తనిఖీలు డివిజన్‌లో ప్రతి పది రోజులకోసారి జరుగుతాయన్నారు. ఈ తనిఖీల్లో సీఐలు మహమ్మద్‌రఫీ, రాజారెడ్డి, ఎస్ఐలు, 80 మంది సిబ్బంది పాల్గొన్నారు.

దక్షిణపేటలో తనిఖీలు చేస్తున్న డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్‌రఫీ, పోలీసు సిబ్బంది

ఉపాధి హామీ పథకం కొనసాగించాలి

సబ్‌కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప డిమాండు చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్ప మాట్లాడుతూ ఉపాధి పథకాన్ని రద్దుచేసే వీబీ-జి రామ్ జి అనే కొత్త బిల్లును తీసుకురావడంతో ఉపాధి కూలీలకు ఉపయోగం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శి శివారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాదవ్, నాయకులు తిరుమల, చిన్నప్ప వెంకటరమణ, బాలు, సిద్దన్న, నీలవతి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ చేయాలని..

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండు చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు హరిశర్మ, సీపీఐ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

గోల్ షాట్ బాల్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరులో చిత్తూరు మార్గం కోళ్లఫారం గ్రామ సమీపాన ఉన్న అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు గోల్ షాట్ బాల్ పోటీల్లో సత్తా చాటారని ప్రిన్సిపల్ బేబి కరుణ సోమవారం తెలిపారు. ఏపీ గోల్ షాట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గుంతకల్లులోని మాంటిస్సోరి పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొనగా.. కర్నూలు జట్టుతో తమ పాఠశాల జట్టు తలబడి విజయం సాధించారని ఆమె తెలిపారు. పీడీ పుష్పలత, విద్యార్థులను ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

పతకాలు, జ్ఞాపికలతో విద్యార్థినులు

తైక్వాండో పోటీలకు వాల్మీకిపురం విద్యార్థులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విశేష ప్రతిభ చూపి ఆల్ ఇండియా తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, మదనపల్లె ఈశా స్పోర్ట్స్ అకాడమీ మాస్టర్ (ట్రైనర్) విజయకుమార్ సోమవారం తెలిపారు. ఆల్‌ఇండియా పోటీలకు గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భవ్య, సాత్విక, నీరజ, తొమ్మిదో తరగతి చదువుతున్న హారిక, హార్థిక, భవిత, రెడ్డిరాణి ఎంపికయ్యారు. అదే విధంగా స్థానిక స్వతంత్ర భారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రణీత్ కుమార్ నాయుడు, సుదీప్తి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 27, 28వ తేదీల్లో ఊటీలో జరిగే ఆల్ ఇండియా తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

తైక్వాండో పోటీలకు ఎంపికైన వాల్మీకిపురం విద్యార్థినులు

రాష్ట్రస్థాయి పోటీలకు పీలేరు బాలిక

పీలేరు, న్యూస్‌టుడే : ఈ నెల 23, 24 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పీలేరు ప్రధాన ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని **సుహానా అంజూమ్** ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి సోమవారం తెలిపారు. రాయచోటిలో ఈ నెల 21న జరిగిన జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో సుహానా అంజూమ్ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

నిర్మాణ పద్ధతులపై కార్యశాల

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు నిర్మాణ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని పుణెలోని హిల్టి టెక్నాలజీస్ కంపెనీ టెక్నికల్ ఇంజినీర్ పి.కార్తీక్ అన్నారు. సోమవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్, మిట్స్ అలుమిని వెల్ఫేర్ అసోసియేషన్, అమెరికన్ సొసైటీ సివిల్ ఇంజినీర్స్ స్టూడెంట్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధునాతన సివిల్ ఇంజినీరింగ్ నిర్మాణ పద్ధతులపై మూడు రోజుల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎన్.విజయ్‌కుమార్, డీన్ డాక్టర్ దీపాంకర్‌రాయ్, అల్యుమిని రిలేషన్స్ అధికారి డాక్టర్ నాగశ్వేత, సమన్వయకర్త కె.అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లెలోని కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాలలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ఇందులో క్విజ్ పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు పి.పండు, కె.కీర్తన, వై.వరలక్ష్మి నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు ఆనంద్, లక్ష్మీదేవి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

❖ మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక జూనియర్ కళాశాలలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు టి.లోకేశ్, సి.అభిలాష్ రెడ్డి, ఎం.సయ్యద్‌బాషా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ వెంకటాచలపతి, అధ్యాపకులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీ జ్ఞానాంబిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటాచలపతి, అధ్యాపకులు

సీఐ మా భూమి కబ్జా చేశారు

సబ్ కలెక్టర్‌కు రైతు వినతి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : కురబలకోట మండలం కాచేవారిపల్లెలో తనకు సంబంధించిన 24 సెంట్ల వ్యవసాయ భూమిని ఓ సీఐ బినామీ పేరుతో కబ్జా చేశారని బాధితుడు నరసింహులు సబ్ కలెక్టర్ చల్లా కల్యాణికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి న్యాయం చేయాలని విన్నవించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో 122 మంది సబ్ కలెక్టర్‌కు వినతులు సమర్పించారు. పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు చెందిన తమకు పోతబోలు పంచాయతీ పరిధిలో టిడ్కో ఇళ్లను కేటాయించడం జరిగిందని చేనేత కార్మికులు పేర్కొన్నారు. ఇళ్ల సమీపంలోని, టీఎస్ఆర్ కాలనీవద్ద తమకు చేనేత మగ్గాల షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలు కేటాయించాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు. సమస్యలను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్జీదారులను విచారిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కలికిరి బాలికోన్నత పాఠశాలలో గణిత మేళాలో నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కలికిరి, న్యూస్‌టుడే : కలికిరి బాలికోన్నత పాఠశాలలో సోమవారం భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో సురేశ్ పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయిని జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన గణిత నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.

గణిత పితామహుడు రామానుజన్

మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని విద్యాలయాల్లో సోమవారం గణిత పితామహుడు రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. గణిత దినోత్సవాన్ని జరిపారు. గణిత శాస్త్రంలో రామానుజన్ కనుకొన్న సూత్రాల గురించి వివరించారు. **- న్యూస్‌టుడే బృందం**

పీలేరులో రామానుజన్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న విద్యార్థులు

బండకిందపల్లె పంచాయతీ ఏర్పాటుకు తీర్మానం

నూతన పంచాయతీ ఏర్పాటుకు చేతులెత్తి అంగీకారం తెలుపుతున్న ప్రజలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని కోటావారిపల్లె పంచాయతీని విభజన చేసి బండకిందపల్లెను నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని 11 గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. మండలంలోని కోటావారిపల్లె (మదనపల్లె రూరల్) పంచాయతీ సచివాలయం దూరంగా ఉందని, పునర్విభజన చేయాలని బండకిందపల్లెతోపాటు 10 గ్రామాల ప్రజలు కలెక్టర్, సబ్ కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కోటావారిపల్లె సచివాలయం వద్ద ఉప సర్పంచి నాగలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో ప్రజలు బండకిందపల్లెను నూతన పంచాయతీ చేయాలని కోరుతూ చేతులెత్తి అంగీకారం తెలిపారు. అనంతరం పంచాయతీ ఉప సర్పంచి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి నూతన పంచాయతీ ఏర్పాటుకు తీర్మానాన్ని ఆమోదం తెలిపినట్లు ఎంపీడీవో తాజ్‌మస్రూర్ తెలిపారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. 10 మంది వార్డు సభ్యులకు గాను అయిదుగురు హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు భారతి, తిరుపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు సుకన్య, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల తీరు అభినందనీయం

విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న ఎస్టీవో నరేశ్

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : విశ్రాంత ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సంఘంగా ఏర్పడి సొంత సమస్యల పరిష్కారంతో పాటు విరివిగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని వాల్మీకిపురం ఎస్టీవో నరేశ్ పేర్కొన్నారు. పెన్షనర్స్‌డేని పురస్కరించుకుని సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సభ్యులు సమావేశమై సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు సన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టీవో నరేశ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో విశ్రాంత ఉద్యోగులు ముందుకెళ్లడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రెడ్డెప్ప, రమణ, నజీర్, శంకర్‌రెడ్డి, రాజగోపాల్, కృష్ణమూర్తి, రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకులకు గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం మదనపల్లె మండలంలో జరిగింది. స్థానిక చిలకవారిపల్లెకు చెందిన చందు (19), గణేశ్ (21) ద్విచక్ర వాహనంపై మదనపల్లెకు వస్తుండగా పోతబోలు సమీపంలో ట్రాక్టర్ ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన వారిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

పార్టీ శ్రేణులతో కలసి నడుస్తా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : తెదేపాను మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులతో కలిసి నడుస్తానని రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్ ఖాన్ తెలిపారు. సోమవారం నియోజకవర్గం అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబును రాయచోటిలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను శాలువతో సత్కరించారు. తెదేపాను రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలో కంచుకోటగా నిలబెట్టడానికి అందరితో కలిసి ముందుకెళతానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరినీ సమన్వయం చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

పల్స్ పోలియో పరిశీలన

కలికిరి : పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సోమవారం జిల్లా కో-ఆర్డినేటర్ శివప్రతాప్ కలికిరి-2, కలికిరి-3 సచివాలయాల పరిధిలోని ఇందిరమ్మకాలనీ, కె.మాదిగపల్లెలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారా..? లేదా..? అని ఆయన పరిశీలించారు. చుక్కలు వేసుకోని పిల్లలను గుర్తించి వారికి చుక్కల మందు వేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్ రఫీ, ఎంఎల్‌హెచ్‌పీ నాగవేణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ.120.76 కోట్లు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లె పురపాలక సంఘం రూ.120.76 కోట్ల వార్షిక బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో ఛైర్ పర్సన్ వి.మనూజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి మాట్లాడుతూ 2025-26 సంవత్సరంలో పురపాలక సంఘానికి ఆదాయం ఎంత సమకూరిందని, ఇందులో ఎంత ఖర్చు చేశారో కౌన్సిల్‌కు తెలియజేయాలని కోరారు. అలాగే గ్రాంటు కింద ఎంత నిధులు వచ్చాయి, ఎంపీ ల్యాడ్స్ నిధులు ఎంత వచ్చింది..? తెలిపాలన్నారు. పురపాలక సంఘంలో ఎస్సీ, ఎస్టీ వార్డులను ఏ ప్రాతిపదికన రిజర్వేషన్ చేస్తారని, ఈ వార్డులకు వార్షిక బడ్జెట్‌లో ఎంత శాతం నిధులు కేటాయిస్తున్నారో తెలియజేయాలని కోరారు. పై అంశాలపై కమిషనర్ ప్రమీల ఇచ్చిన సమాధానంపై వైస్ ఛైర్మన్ సంతృప్తి చెందలేదు. పురపాలక సంఘంలో ఎన్ని వాహనాలున్నాయని, వాటికి రోజుకు ఎంత డీజిల్ పడుతున్నారని దీనికి సంబంధించిన బిల్లులు, ఓచర్లు కౌన్సిల్ ముందు ఉంచాలని వైస్ ఛైర్మన్ కోరగా, కమిషనర్ బిల్లులు, ఓచర్లు కౌన్సిల్ ముందుంచారు. డీజిల్ కొనుగోలుపై తనకు అనుమానాలు ఉన్నాయని ఛైర్ పర్సన్‌కు తెలిపారు. కౌన్సిలర్లు రాజేశ్, శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఈ శ్రావణి, ఏఈఈ రవీంద్రనాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెంకటసుబ్బయ్య, వేణుగోపాల్, టీపీఎస్ రెడ్డెమ్మ, ఆర్.ఐ.లు తిరుమల, శ్రీనివాసులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లోని అంశాలపై మాట్లాడుతున్న వైస్‌ఛైర్మన్ జింకా వెంకటచలపతి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

చిన్నమండెం, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తన నివాసంలో సోమవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిన్నచిన్న సమస్యలకు అక్కడే పరిష్కారం చూపారు. మిగతా వారి సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించారు.

← సమస్యను వింటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

డీఎస్పీతో ఫోన్ ఇన్ నేడు

రాయచోటి, న్యూస్‌టుడే: సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నియంత్రణ, బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్‌తో 'ఈనాడు' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటల మధ్య ఈ కింది ఫోన్ నెంబర్లకు ప్రజలు సమస్యలు, సందేహాల కోసం కాల్ చేయవచ్చు. అధికారులు ప్రజల సందేహాలకు సమాధానాలు ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9121100715, 9010584861 | మంగళవారం 23-12-2025 | ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటల వరకు

సఖి సురక్ష మహిళల ఆరోగ్యానికి రక్ష

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మెప్మా పీడీ లక్ష్మీదేవి

రాజంపేట, న్యూస్‌టుడే: సఖి సురక్ష పథకం మహిళల ఆరోగ్యానికి రక్షణలాంటిదని మెప్మా పీడీ లక్ష్మీదేవి అన్నారు. స్థానిక పురపాలక కార్యాలయంలో సోమవారం సఖి సురక్ష పథకం కింద మహిళలకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బ్రెస్ట్ క్యాన్సర్, విటమిన్ లోపం వంటి సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద కార్డు ఇస్తారని, దాని ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని పొందవచ్చునని వివరించారు.

కలెక్టరేట్‌కు వినతుల వెల్లువ

❖ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిర్ణీత గడువులోపు పరిష్కారంచూపాలని ఆయన ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

- వీరబల్లి మండలం సోమవరం వడ్డెపల్లెకు చెందిన కె.బాబు అయిదేళ్ల కిందట చెట్టుమీద నుంచి కింద పడ నడుము విరిగింది. నడవలేని స్థితిలో ఉన్నానని అధికారులు పరిశీలించి ట్రై సైకిల్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.
- వీరబల్లిలోని ఎస్.వడ్డెపల్లెకు చెందిన రేపన వెంకటలక్షుమ్మకు ప్రమాదవశాత్తు కాలు విరిగి పక్షవాతం వచ్చింది. అధికారులు పరిశీలించి దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరారు.
- రాయచోటిలో రజకులు అత్యధికంగా ఉన్నారని చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని రజక సంఘం నాయకులు శ్రీనివాసులు, రమేష్‌లు జేసీకి విన్నవించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో మధుసూదన్‌రావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా తెదేపా

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెదేపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. మండలంలోని ఐందువారిపల్లెకు చెందిన తెదేపా కార్యకర్త నాగమణెమ్మ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు అక్కడికి చేరుకుని మృతురాలి భౌతికకాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

విద్యార్థులూ ముస్తాబవ్వాలి

వీరబల్లి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి రోజూ ముస్తాబు కావాలని డీఈవో ఎస్.రవి అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో ఆయన సోమవారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలలు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా, ఎన్ఎస్ఎస్ పీవోలు రమణయ్య, భాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో రేపటి పౌరుల సత్తా

విజేతలతో కోచ్ ఎస్‌కే మౌలా

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 21న నిర్వహించిన అంతర్ పాఠశాలల (ఇంటర్ స్కూల్స్) తైక్వాండో పోటీల్లో తమ అకాడమీకి చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ చూపారని స్థానిక ఎస్‌కే స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మౌలా సోమవారం తెలిపారు. ఈ పోటీల్లో జయదేవ్, హేమేశ్వర్, మోనిష్, సైపుల్ల, నిశిత, పవన్, రోషన్ కుమార్, మనోజ్, సలీం, మస్తాన్, ప్రభాస్, శశాంక్, కార్తికేయ, హర్ష, శ్రావ్య, చందన అనే విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని చెప్పారు. సాయి రోసిత, యశోవర్ధన్ వెండి పతకాలు సాధించారన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని వినతి

రాయచోటి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజశేఖర్, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి జయరాం కోరారు. ఈ విషయమై సోమవారం తహసీల్దారు అమర్‌నాథ్‌కు వినతి పత్రం అందజేశారు.

రాయచోటి గ్రామీణ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు నిరసన తెలిపారు.

రాజంపేట, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్పుతో కూలీలకు ఎలాంటి ప్రయోజనం లేకపోగా నష్టం చేకూర్చేలా ఉందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సి.రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు పి.మణి అన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఐ, సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఆందోళనలు చేపట్టారు.

ప్రతిభకు పురస్కారం

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కరస్పాండెంట్ వెంకట్రామిరెడ్డి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని శ్రీ విద్యా భారతీ హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై సోమవారం ప్రతిభా పాటవ పోటీలు(క్విజ్) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో అర్షియా(పదో తరగతి), సురేష్(తొమ్మిదో తరగతి), ఫర్హాన్(ఎనిమిదో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకట్రామిరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజ జీవితంలో గణితం ఓ భాగం

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సుబ్రహ్మణ్యం

రాయచోటి, గాలివీడు, రాజంపేట, న్యూస్‌టుడే: నిజ జీవితంలో గణితం అనేది డబ్బు నిర్వహణ, వంట, ప్రయాణం, ఆరోగ్యం, షాపింగ్ వంటి ప్రతి పనిలోనూ ఒక అంతర్భాగంగా ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం డైట్ కేంద్రంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించి మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి గణితం సహాయ పడుతుందన్నారు. విద్యార్థులు భయపడకుండా గణితాన్ని ఆసక్తితో నేర్చుకోవాలని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, మ్యాథ్స్ ఉపాధ్యాయుడు దామోదర్‌రెడ్డి కోరారు. గాలివీడు ఆదర్శ పాఠశాలలో గణిత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో గణిత దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ విశ్వవిద్యాలయం వీసీ సాయిబాబారెడ్డి వివరించారు.

రాజంపేట: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అన్నమాచార్య వీసీ సాయిబాబారెడ్డి, సిబ్బంది

కమనీయం.. రమణీయం.. వేంకటేశ్వర స్వామి కల్యాణం

కల్యాణం తిలకిస్తున్న భక్తులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని విరూపాక్ష చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో గోవింద మాలాధారుల ఆధ్వర్యంలో సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పురోహితులు స్వామివారి జనన, బాల్యదశ, కల్యాణం తదితర అంశాలను భక్తులకు వివరించారు. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. గోవిందమాలాధారులు, భక్తులు పాల్గొన్నారు.

కలిసి పని చేద్దాం.. పార్టీని బలోపేతం చేద్దాం

తెదేపా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్‌ఖాన్ తదితరులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంట్ పరిధిలోని నేతలంతా కలిసి పని చేసి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేద్దామని ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, తెదేపా నేతలు ఆయన్ని కలిసి సత్కరించారు. పార్లమెంట్ కమిటీ నియామకం పూర్తైన వెంటనే అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని వారు తెలిపారు.

పార్కు పరిశీలన

రాజంపేట, న్యూస్‌టుడే: ఆహ్లాదం కోసం పార్కుకి వచ్చే ప్రజలకు సరైన సౌకర్యాలు లేకపోతే ఎలాగని భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ పుర అధికారులను ప్రశ్నించారు. పురపాలక పార్కులో యోగా చేసుకునేందుకు అనువుగా కుటీరాన్ని నిర్మించాలని కొందరు కోరడంతో సోమవారం ఆయన పార్కును పరిశీలించారు. కుటీరం నిర్మాణానికి అయ్యే ఖర్చును కలెక్టర్‌తో మాట్లాడి నిధులు తీసుకొస్తానని, పార్కులో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వీరబల్లి మండలానికి చెందిన శిరీష అనే వివాహిత ఇటీవల కువైట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందారు. కువైట్‌లో ఉన్నటువంటి ప్రవాసాంధ్రులతో పాటు లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయక్ సోమవారం స్థానిక కార్యాలయంలో మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.2,10,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నగదును పాప పేరు మీద బ్యాంకు ఖాతాలో వేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలన్నారు. శిరీష కుటుంబానికి అండగా నిలిచిన వారందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న సీఐ కృష్ణంరాజునాయక్

ఆలయ నిర్మాణానికి విరాళం

నందలూరు,న్యూస్‌టుడే: మండలంలోని నాగిరెడ్డిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ముక్కర హరినాథ్ రూ.52,166 విరాళంగా గురు స్వామి ఏనుగుల బాలాంజినేయులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మాడపూరి సుబ్బరాయుడు, హేమలత, తోట శివ శంకర్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల దత్తత గ్రామమైన గురప్పగారిపల్లి, ఎస్టీకాలనీలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. రహదారుల వెంట ఉన్న ముళ్ల కంపలను తొలగించారు. పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వాలంటీర్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.గురప్ప, ఖాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

తమ ప్రాంతంలో గ్రామసభ పెట్టాలని వినతి

రాజంపేట, న్యూస్‌టుడే: గ్రామ సభను మా గ్రామంలో పెట్టాలని పలువురు సోమవారం సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావనకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజంపేట మండలం మిట్టమీదపల్లి పంచాయతీలో ఉన్న ఆరు గ్రామాలను విడదీసి కొమ్మివారిపల్లి పంచాయతీగా చేయాలని అభ్యర్థన చేస్తే అధికారులు మా అభిప్రాయాలను తెలుసుకునేందుకు మిట్ట మీదపల్లిలో సభ పెట్టటం సరికాదని కొమ్మివారిపల్లి, సింగనవారిపల్లి, చుండువారిపల్లి, గొంది వారిపల్లి, దళితవాడ ప్రజలు అన్నారు. మిట్టమీదపల్లిలో పెడితే మా అభిప్రాయాలను చెప్పలేమన్నారు. అందుకే మిట్టమీదపల్లిలో సోమవారం నిర్వహించిన గ్రామ సభను బహిష్కరించినట్లు ఆమెకు చెప్పారు. పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు.

కోటి సంతకాలతో జనాన్ని మభ్య పెడుతున్న వైకాపా

వీరబల్లి, న్యూస్‌టుడే: కోటి సంతకాలంటూ జనాన్ని వైకాపా మభ్య పెట్టేయత్నం చేస్తోందని తెదేపా మండల అధ్యక్షులు ఎం.భానుగోపాల్‌రాజు అన్నారు. వీరబల్లి తెదేపా కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రజల్ని మోసం చేయడంతోనే సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం అయ్యారన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో పుట్టగతులుండవన్నారు.

రాజంపేట జిల్లా కేంద్రం సాధనకు పోరాటం

రైల్వే కోడూరులో దీక్షలో పాల్గొన్న ఐకాస నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని రైల్వేకోడూరులో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఐకాస అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, సభ్యులు ఎస్ఎన్ శ్రీనివాసులు, హేమరాజ్, డాక్టర్ సయ్యద్ అహ్మద్ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘం వారు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైకాపా నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

పుల్లంపేట: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను చేయాలని పుల్లంపేట జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు ర్యాలీగా వెళ్లి తహసీల్దారు పుల్లారెడ్డికి వినతిపత్రం అందించారు.

రాజంపేట: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని భవననిర్మాణ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ర.భ. శాఖ కార్యాలయం నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావనకు వినతిపత్రాన్ని అందజేశారు. ర్యాలీలో భవన నిర్మాణ కార్మికులు భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, వినాయకస్వామి, అన్నమయ్య వంటి వివిధ రూపాల్లో నిరసన తెలిపారు.

రాజంపేటలో వివిధ వేషధారణలో నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

సారూ తాగడానికి నీరు లేవు?

మండలంలోని సానిపాయి పంచాయతీ జింకా హరిజనవాడలో వారం రోజులుగా తాగునీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామంలో ఉన్న చేతిపంపులు, తాగునీటి పథకం పనిచేయక వారు నీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. రోజూ వచ్చే రోళ్లమడుగు తాగునీటి పథకం నీరు రాకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్య తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వీరబల్లి

ఐఎన్ఐఎస్ఎస్ పరీక్షలో సత్తాచాటిన గాలివీడువాసి

గాలివీడు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరాన్ చెరువుకు చెందిన దినేష్‌కుమార్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన ఎయిమ్స్(అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ) సూపర్ స్పెషాలిటీ న్యూరాలజీ విభాగంలో జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో 5వ ర్యాంకు సాధించారు. ఆయన ఎంబీబీఎస్ మైసూర్ మెడికల్ కళాశాలలో, పీజీ (జనరల్ సర్జన్) చెన్నైలోని ఎంజీ రామచంద్రన్ మెడికల్ కళాశాలలో పూర్తి చేశారు. దినేష్‌కుమార్‌రెడ్డి ఉత్తమ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు సత్యవతి, కృష్ణారెడ్డి, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

'కరెంటోళ్లు.. జనబాట' పోస్టర్ల ఆవిష్కరణ

రాయచోటి, న్యూస్‌టుడే: నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తు సరఫరా ధ్యేయంగా రూపొందించిన 'కరెంటోళ్లు..జనబాట' పోస్టర్లను సోమవారం జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ ప్రారంభించారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం రూపొందించామని ఆయన చెప్పారు. ఎస్పీడీసీఎల్ అధికారులు ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి పరిశీలిస్తారన్నారు.

మృతురాలి ఆచూకీ గుర్తింపు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలంలోని కోనరాజుపల్లె పంచాయతీ గుంటికాడిపల్లె శివారులో మామిడి తోటలో ఆదివారం హత్యకు గురైన మహిళ సమాచారాన్ని పోలీసులు సోమవారం గుర్తించారు. రాజంపేట మండలం కొల్లావారిపల్లెకు చెందిన ఈశ్వరమ్మ (40) వెంకటంపల్లెలో నివాసం ఉంటున్నారు. ఆమె మొదటి భర్త వెంకటసుబ్బయ్య మృతి చెందగా నాలుగేళ్ల కిందట నెల్లూరు జిల్లా పొదలకూరుకు చెందిన వెంకటేష్‌తో పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మామిడి తోటలో కాపలా కోసం ఇద్దరూ వచ్చారు. ఈ క్రమంలో గుడిసెలో ఉన్న ఈశ్వరమ్మ హత్యకు గురైనట్లు వివరించారు. పరారీలో ఉన్న వెంకటేష్ కోసం గాలింపు చేస్తున్నామని ఎస్.ఐ వి.శ్రీనివాసులు వివరించారు.

CHANGE OF NAME

I, G FAYAZ AHAMAD, S/o G JAFFER VALI (OLD NAME), R/o 10/122-8-D, MAHABOOB NAGAR STREET, KOTHAPALLI, RAYACHOTY, ANNAMAYYA DIST., A.P. CHANGED MY NAME AS GUNDLUR FAYAZ, S/o G JAFFER VALI (NEW NAME).

PASSPORT పోయినది

Passport No. M0778678, పైనేని చిరంజీవి, తండ్రి పి.వెంకటరమణ, డి.నెం.7/8, కమ్మపల్లి, దిగువ అబ్బవరం, కస్పా రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా, A.P., INDIA అను నేను 04.12.2025వ తేదీన మా స్వగ్రామం కమ్మపల్లి నుండి ఆటోలో రాయచోటికి వస్తుండగా మార్గమధ్యంలో నా Passport పోయినది. కావున దొరికిన వారు క్రింద తెలిపిన సెల్ నెంబర్‌కు తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి.

ఇట్లు: పి.చిరంజీవి, సెల్: 9597723345

భారత సంక్షేమమే అందరి క్షేమం

పుల్లంపేట, న్యూస్‌టుడే: భారత సంక్షేమమే మనందకీ క్షేమమని పుల్లంపేట హిందూసమ్మేళనము ఆహ్వాన కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హిందూసమ్మేళనం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 25న నిర్వహించే హిందూసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఊటుకూరులో ఓటర్ల అభిప్రాయ సేకరణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీని రెండుగా చేయాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్, డీపీవోకు ఫిర్యాదులు చేయడంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు సోమవారం ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్లు తమ అభిప్రాయాలను నమోదు చేశారు. ప్రజల కోరుకుంటున్న విధంగా నివేదికలు రూపొందించి జిల్లా అధికారులకు అందజేస్తున్నట్లు డీఎల్‌పీవో మస్తాన్‌వలీ చెప్పారు. జిల్లా అధికారులు అనుమతులు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

నత్తకే నడక నేర్పుతున్నాయ్!

★ రోడ్డు పనులకు భూ సేకరణలో రెవెన్యూశాఖ నిర్లక్ష్యం

రాయచోటి- వేంపల్లె జాతీయ రహదారి పనుల్లో భాగంగా వేసిన రోడ్డు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రాయచోటి-వేంపల్లె జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి. సుమారు 53.9 కి.మీ మేర రోడ్డు నిర్మించాల్సి ఉంది. ఈ పనులకుగాను రూ. 241 కోట్ల నిధులు కేటాయించారు. ఇప్పటి వరకు 42 కి.మీ మేర రోడ్డు పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో మేజర్ పనులైన వంతెనలు రెండు తప్ప మిగిలినవి అన్నీ పూర్తి చేశారు. అయితే లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో రోడ్డు పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాల్లోకి దుమ్ము, ధూళితో పాటూ వర్షం వచ్చినప్పుడు నీరంతా ఇళ్లలోకి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఈ పనులు పూర్తి దశకు చేరుకున్నా మండల కేంద్రంలో రోడ్డు వేసేందుకు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని మండల కేంద్రంలో రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుకుంటున్నారు.

దుమ్ముతో ఇబ్బంది పడుతున్నాం

రాయచోటి- వేంపల్లె జాతీయ రహదారి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధానంగా లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ రోడ్డుకు సంబంధించిన వాహనాలు తిరగడంతో ఈ రోడ్డంతా గుంతలమయంగా మారింది. దుమ్ము, ధూళి వస్తుండటంతో ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. - షఫీ, స్టేట్ బ్యాంకు వీధి, లక్కిరెడ్డిపల్లె

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. జాతీయ రహదారి అధికారులు స్పందించి పనులు వెంటనే పూర్తి చేయాలి. - జాఫర్, వాహన చోదకుడు, లక్కిరెడ్డిపల్లె

పనుల పూర్తికి చర్యలు

జాతీయ రహదారి పనులు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఇండ్ల భూముల వివరాలు మండల రెవెన్యూ అధికారులు తమకు అందజేయలేదు. ఇంకా కొన్ని ఇండ్లకు సరైన సమాచారం రాలేదు, వారు అందజేసిన వెంటనే పనులు పూర్తి చేస్తాం. - గిరీష్, ఎన్‌హెచ్ ఏఈ, రాయచోటి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

క్రికెట్ ఆడతా.. సిక్స్ కొడతా

తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హెలిప్యాడ్ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రజెంట్స్) ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025 పోటీలను సోమవారం ప్రారంభించారు. గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం వారిని పరిచయం చేసుకున్నారు. -న్యూస్‌టుడే, గుంటూరు

విల్లులా విన్యాసం



రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాపట్ల విజయలక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మల్లఖంబ్, యోగా ప్రదర్శనలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు, నాయకులు, స్థానికులు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. - న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్ల వెస్ట్

కొంటామని.. ఖాళీ లేదని..

న్యూస్‌టుడే, బాపట్ల, కొల్లూరు

నెమ్మదిగా ధాన్యం సేకరణ

గోదాముల్లో పొగాకు నిల్వలు ఉండటంతో సమస్య

జిల్లాలో ధాన్యం సేకరణ వేగంగా సాగటం లేదు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్(ఎఫ్ఆర్‌కే) సరఫరాలో పౌరసరఫరాల శాఖ జాప్యం చేస్తుండటంతో రైస్‌మిల్లులో బియ్యం నిల్వలు పేరుకుపోతున్నాయి. గోదాముల్లో పొగాకు నిల్వలు ఉండటంతో బియ్యం ఉంచటానికి సమస్య వస్తోంది.

● ఆర్ఎస్‌కేల ద్వారా రైతుల నుంచి కొంటున్న ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విధానంలో మిల్లర్లకు పౌరసరఫరాల సంస్థ కేటాయిస్తోంది. దీని కోసం వారి నుంచి బ్యాంకు గ్యారెంటీ(బీజీ)లు తీసుకుంటోంది. అవి సమర్పించిన వారికే ధాన్యం ఇస్తున్నారు. మిల్లర్లు ధాన్యాన్ని మర ఆడించి బియ్యాన్ని తిరిగి సంస్థకు అందజేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి పోషక విలువలు కలిగిన బియ్యాన్ని సరఫరా చేయటం కోసం మిల్లింగ్ సమయంలో మిల్లర్ల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్(ఎఫ్ఆర్‌కే)ను కలిపించి బియ్యాన్ని తీసుకుంటున్నారు. వంద కిలోల బియ్యానికి కిలో ఎఫ్ఆర్‌కేలను కలిపేలా మిల్లర్లకు పౌరసరఫరాల అధికారులు సూచిస్తున్నారు.

రైస్‌మిల్లుల వద్ద బారులుదీరిన ధాన్యం ట్రాక్టర్లు

(మెట్రిక్ టన్నుల్లో)

జిల్లాలో ఖరీఫ్ సేకరణ లక్ష్యం	2 లక్షలు
ఇప్పటి వరకు సేకరించింది	60 వేలు
సీఎంఆర్‌లో మిల్లర్ల నుంచి పౌరసరఫరాల సంస్థకు రావాల్సిన బియ్యం	35 వేలు
మిల్లర్లు ఇచ్చింది	8 వేలు
మిల్లర్లు సమర్పించిన బ్యాంకు పూచీకత్తు విలువ: రూ.60.58 కోట్లు	

● ఎఫ్ఆర్‌కేల సరఫరాలో జాప్యం ఉంటోంది. అవి కలిపిన తర్వాతే బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. కెర్నల్స్ లేకపోవటం వల్ల మిల్లుల్లో బియ్యం గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మిల్లర్లు సమర్పించిన బీజీలకు సమాన విలువ కలిగిన ధాన్యాన్నే కేటాయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థకు ఇస్తే అంతే విలువైన బీజీ మిల్లర్ల పేరు మీద ఆన్‌లైన్‌లో ఉంటుంది. కొత్తగా ధాన్యం తీసుకుని మర ఆడించటానికి అవకాశం వస్తుంది. మిల్లుల నుంచి బియ్యం వెళ్లకపోవటం, అప్పటికే వారు సమర్పించిన బీజీలకు సరిపడా ధాన్యాన్ని కేటాయించడం వల్ల కొత్తగా ధాన్యాన్ని మిల్లింగ్‌కు ఇచ్చే అవకాశం లేదు. ఇప్పటికే ధాన్యం ట్రాక్టర్లు రైస్‌మిల్లుల ముందు 12 నుంచి 20 గంటలు బారులు తీరి ఉంటున్నాయి. ఈ నెల మూడో వారానికి 90 వేల మెట్రిక్ టన్నులకు పైగా సేకరించాల్సి ఉండగా 60 వేల మెట్రిక్ టన్నులకే పరిమితమైంది. పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీలక్ష్మి మాట్లాడుతూ మిల్లర్లకు 130 మెట్రిక్ టన్నుల ఎఫ్ఆర్‌కేలు సరఫరా చేశామన్నారు. అతి త్వరలో మిగిలిన వాటిని కేటాయిస్తామని చెప్పారు.

మంచు కమ్ముతోంది.. చలి చంపుతోంది!

న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లాలో పట్టణాలు, పల్లెలపై పొగ మంచు కమ్ముతోంది. ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. ఉదయాన్నే బయటకు రావాలంటే భయపడుతున్నారు. శీతల వాతావరణంలో వైరస్‌లు, బ్యాక్టీరియాలు విజృంభించి పలురకాల వ్యాధుల బారినపడుతున్నారు. బాపట్ల, చీరాల ప్రాంతీయ ఆసుపత్రులు, రేపల్లె, అద్దంకి, పర్చూరు సామాజిక ఆసుపత్రుల్లో ఔట్‌పేషెంట్ విభాగానికి అనారోగ్యంతో వచ్చే వారి సంఖ్య పెరిగింది. మంచులో సాధ్యమైనంత వరకు బయట తిరగకుండా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

☛ నిరుడి కన్నా ఈ ఏడాది చలి ఎక్కువగా ఉంటోంది. సాయంత్రం నాలుగు గంటల నుంచే చల్లని గాలులు వీస్తున్నాయి. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు ప్రభావం ఉంటోంది. ఉదయాన్నే పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ వైద్యుల వద్దకు జలుబు, కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, శ్వాసకోశ సమస్యలు, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధితులు వస్తున్నారు. బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రి ఓపీ విభాగానికి రోజూ 350 నుంచి 400 మంది రోగులు వస్తున్నారు. పదిరోజులుగా ఈ సంఖ్య 450కు పెరిగింది. గతంలో శ్వాసకోశ సమస్యలతో వచ్చేవారు 70 మంది వరకు ఉండేవారు. ప్రస్తుతం వారి సంఖ్య 150కు పెరిగింది. వీటితో పాటు చర్మం పొడిబారడం, దురద, దద్దుర్లు, అలర్జీలు వంటి సమస్యలతో రోగులు వస్తున్నారు. సంక్షేమ వసతి గృహాల్లో ఉదయాన్నే చన్నీళ్ల స్నానం చేయాల్సి రావటంతో విద్యార్థులు వణికిపోతున్నారు.

బాపట్ల పట్టణంలో దట్టంగా మంచు

జాగ్రత్తలు పాటిస్తే మేలు..

శీతల పదార్థాలకు దూరంగా ఉండాలి. వేడి ఆహారం తీసుకోవాలి. మంచులో రాత్రులు, ఉదయం తిరగటం తగ్గించాలి. అవసరమైతే మాస్కులు, ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు ధరించాలి. చలికాలంలో తక్కువ నీరు తాగుతుంటారు. దీని వల్ల పలు సమస్యలు వస్తాయి. ఎక్కువ నీరు తాగితే లోపల పేరుకుపోయిన కఫం బయటకు వస్తుంది. న్యూమోనియా రాకుండా చిన్నారులు, పెద్దలు టీకాలు వేయించుకోవాలి.

అప్రమత్తంగా ఉండాలి

రెండువారాల నుంచి చలి బాగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉండాలి. న్యూమోనియా వచ్చే ప్రమాదముంది. దీని వల్ల జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు ఎదురవుతాయి. చలికాలంలో జాగ్రత్తలు పాటించకపోతే రక్తనాళాలు గడ్డకట్టి గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లు వంటివి వచ్చే ప్రమాదం ఉంటుంది. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకోవాలి. - సిద్ధార్థ, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్

విజ్ఞానంతో సాగుదాం

ఆర్వీఆర్‌జేసీలో ఆకట్టుకున్న 'నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025'

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, గుంటూరు

విజ్ఞానంతో 'సాగు'దామని ప్రతినబూని.. వివిధ ఆవిష్కరణలతో వ్యవసాయంలో కొత్త విప్లవానికి బాటలు వేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలు ఎలా చేయవచ్చో నిరూపించారు. 66 వైవిధ్యమైన ప్రయోగాలతో దేశం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థుల సందడితో గుంటూరు శివారులోని చౌడవరం ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల వేదికైంది. సోమవారం ఇక్కడ 'నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025' ముగింపు ప్రారంభమైంది. ఉదయం ప్రారంభ కార్యక్రమంలో [illegible] గాంధీ టెక్నాలజికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.రాంనారాయణరెడ్డి, గుంటూరు, పల్నాడు జిల్లాల నాబార్డు ఏజీఎం జి.శరత్‌బాబు, ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, జగదీష్ కె.మద్దినేని, కోశాధికారి కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్, ఐటీపీ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఎంపీవీ చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. జై జవాన్.. జై కిసాన్ నినాదానికి అదనంగా జై విజ్ఞాన్ లక్ష్యంతో అడుగులేస్తున్నామని వక్తలు వివరించారు. ఏఐ ఆధారిత అంకురాలు, ప్రొటోటైప్ ఆవిష్కరణలపై యువత దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం 'కిసాన్ దివస్' ముగింపు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రాజెక్టు: రెడ్ చిల్లీ సీడ్ సోయింగ్ ప్రొడక్ట్

రూపకర్తలు: వెంకటేష్, టీ వర్క్ బృందం **స్వస్థలం:** హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం **పనిచేసే విధానం:** మిర్చి సాగులో విత్తడం పెద్ద సమస్య. సంప్రదాయ పద్ధతిలో విత్తనాలు విత్తడంలో వృథా ఎక్కువ. ఒక్కోటి రెండుమూడు గింజలు పడినప్పుడు పెరుగుదల లోపిస్తుంది. దీనికి చెక్ పెట్టేందుకు దీన్ని రూపొందించారు. సీడ్ హాపర్‌లో విత్తనాలు ఉంచి.. యంత్రాన్ని తిప్పినప్పుడు ప్లేట్ ట్రేలో ఒక్కో గింజ పడేలా చేశారు. అనంతరం గింజపై కోకోపిట్ నింపితే ప్రక్రియ పూర్తవుతుంది. తక్కువ కూలీలతో ఎక్కువ మొత్తంలో విత్తవచ్చు. కేవలం మిరపకే కాకుండా క్యాప్సికం, టమోటా, వంకాయ గింజలు విత్తడానికీ దీన్ని వాడవచ్చు.

ప్రాజెక్టు: హోలీ బేస్డ్ డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్

రూపకర్తలు: వివేక్, జశ్వంత్, అనీష్, పావని **స్వస్థలం:** విష్ణు కాలేజీ, భీమవరం **పనిచేసే విధానం:** ప్రతి పంటకూ నీటి అవసరంతో పాటు నీరు, పోషకాలు అందాలి. దీన్ని పక్కాగా గుర్తించేందుకు ఈ విధానం రూపొందించారు. పొలాల్లో నీరు ఎక్కువైతే బయటకు పంపించడం, తక్కువైతే మోటారు ద్వారా సరఫరా చేసేలా నియంత్రించడానికి దీన్ని తయారు చేశారు. నీటిలో పీహెచ్ స్థాయిలు గుర్తించేందుకు సెన్సర్లు వాడారు. కంకులు, పువ్వు పొద్దు తిరుగుడు.. ఇలా ఏ పంటకు ఎంత నీరు వాడాలో ఇందులో ఫీడ్ చొయొచ్చు. మట్టిలో తేమశాతం, ఉష్ణోగ్రత, మాలిన్యాల వివరాలు రైతు ఫోన్‌కు అందిస్తుంది. దీని తయారీకి అయిన వ్యయం రూ.3 వేలలోపే.

మోడుగా మిగిల్చినా.. ఆశతో చిగురించనా



వేటపాలెం రైల్వేస్టేషన్ ఆధునికీకరణలో భాగంగా రెండేళ్ల క్రితం మొదటి స్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై ఉన్న చెట్టును మొదలు వరకు తొలగించారు. అంతేకాకుండా దానికి సిమెంటు పూశారు. అయినా ఆ చెట్టు నేడు చిగురించి, ఆయువుపోసుకుని ఏపుగా కొమ్మలు పెరిగాయి. దీన్ని రైలు ఎక్కేందుకు వచ్చిన ప్రయాణికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. - న్యూస్‌టుడే, వేటపాలెం

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 17న అద్దంకిలో మండల స్థాయి పోటీల్లో విజేతగా నిలవగా, బాపట్లలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఆ మేరకు తాము తయారు చేసిన లెక్కల పార్కు నమూనాతో ఇద్దరు విద్యార్థినులు [illegible] చిన్నప్పటి నుంచి తమకు లెక్కలంటే భయమని, ఉపాధ్యాయినులు నీలిమ, మాధురి తమ వెన్నంటి ఉంటూ లెక్కలపై భయం లేకుండా చేయడంతో దీన్ని తయారు చేసినట్లు బాలికలు చెప్పారు. లెక్కల్లోని అంకెలను ఉపయోగిస్తూ, దైనందిన జీవితంలో ఎదురయ్యే అంశాలను దృష్టిలో ఉంచుకొని ఇది రూపొందించామని చెప్పారు. రాష్ట్రస్థాయిలోనూ విజేతలుగా నిలుస్తామన్న ధీమా వ్యక్తం చేశారు.

సంక్రాంతికి గృహయోగం

సత్తెనపల్లి, చిలకలూరిపేట పట్టణం-న్యూస్‌టుడే

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను అయిదేళ్లపాటు వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని టిడ్కో ఇళ్ల సముదాయాలను ప్రారంభించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

గుంటూరు నగర సమీపంలోని వెంగళాయపాలెం ఫేజ్-2 టిడ్కో గృహ ప్రవేశాలు సంక్రాంతికి చేయనున్నారు. మార్చి నెలలో చిలకలూరిపేట ఫేజ్-2 ఇళ్ల ప్రవేశాలు చేపట్టనున్నారు. తెనాలి ఫేజ్-2తో పాటు మిగిలిన ఇళ్ల నిర్మాణాలు జూన్ లోపు పూర్తి చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో టిడ్కో ఇళ్లు ఇలా..

మున్సిపాలిటీ	(చదరపు అడుగుల్లో) 300	365	430	మొత్తం
వెంగళాయపాలెం (గుంటూరు)	1,392	.....	....	1,392
చిలకలూరిపేట	144	624	240	1,008
రేపల్లె	576	576	192	1,344
తెనాలి	288	576	144	1,008

చిలకలూరిపేటలో ఫేజ్-2 టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద పనులు

☛ గృహ సముదాయాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, తాగునీటి సరఫరా పైపులైన్లు, వీధి దీపాలు, విద్యుదీకరణ పనులు చకచక చేపడుతున్నారు.

☛ 300 చదరపు అడుగుల ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.6.55 లక్షలు, 365 అడుగులకు రూ.7.55 లక్షలు, 430 చ.అ.కు రూ.8.55 లక్షలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. 300 చ.అ. ఇళ్లను రూపాయికే నిరుపేద కుటుంబాలకు అందజేస్తోంది.

☛ టిడ్కో ఇళ్ల ప్రగతిని రోజూ ఉన్నతస్థాయి నుంచి పర్యవేక్షిస్తున్నారు. వారం, పక్షం రోజులకు లక్ష్యాల్ని నిర్దేశించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే జూన్ నెలాఖరుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని టిడ్కో ఇళ్ల నిర్మాణాలు అన్నింటిని పూర్తి చేస్తామని ఈఈ పి.ఉమాశంకర శాస్త్రి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

22ఎ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డెస్క్

బాపట్ల, న్యూస్‌టుడే : 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సోమవారం తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ,వార్డు సచివాలయంలో సర్వీసెస్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. అర్జీదారులు జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు వస్తుంటారని, భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలనే విషయం అర్జీదారులకు తెలియడం లేదన్నారు. అలాంటి వారికి హెల్ప్‌డెస్క్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

నియోజకవర్గానికో నక్షత్ర వనం!

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

రూ. 50 లక్షలతో ఏర్పాటు

పల్లెలు ప్రగతి వైపు పయనిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో అమలవుతున్న వీబీజీ రాం జీ పథకంలో నక్షత్ర వనాల పేరిట పార్కులు మంజూరైయ్యాయి. వీటిని ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసేందుకు డ్వామా జిల్లా అధికారులకు మౌఖిక ఆదేశాలు అందాయి. పెద్ద పంచాయతీలకు దగ్గరగా సుమారు అయిదు నుంచి పన్నెండు ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ.50 లక్షలతో పార్కులు ఏర్పాటు చేయనున్నారు. పార్కు పక్కనే చెరువు ఉండేలా చూస్తారు. ఇలా రేపల్లె, వేమూరు, బాపట్ల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో ఒక్కో చెరువు, ఉద్యానవనం చొప్పున ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేకంగా పూజకు పనికొచ్చే వృక్షాలు, వాకింగ్‌ట్రాక్, సిమెంటు కుర్చీలు, సోలార్ దీపాలు తదితర వసతులు కల్పించనున్నారు. పార్కు ఏర్పాటైతే గ్రామాలకు కొత్త అందాలు రానున్నాయి. ఇందుకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సర్వే చేయనున్నారు.

దీని కోసం డ్వామా మండల, జిల్లా స్థాయి అధికారులు ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులతో సంప్రదించి వారి సలహాలు తీసుకుంటారు. వారు సూచించిన గ్రామాల్లో నిబంధనలు అనుసరించి ఏర్పాటు చేస్తారు. అనంతరం పనులను జిల్లా పంచాయతీరాజ్‌శాఖకు అప్పగిస్తారు. ఈనెల చివరి వారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం

జిల్లాలో అయిదు నియోజకవర్గాలకు పార్కులు మంజూరు అయ్యాయి. బాపట్ల, చెరుకుపల్లి, భట్టిప్రోలు, మార్టూరు, కొరిశపాడులో చెరువులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి లిఖితపూర్వకంగా ఉత్తర్వులు రాగానే చెరువుల అభివృద్ధితోపాటు ఉద్యానవనాల ఏర్పాటు పనులు ప్రారంభమవుతాయి. - విజయలక్ష్మి, డ్వామా పీడీ, బాపట్ల జిల్లా

తాకట్టు పెట్టుకుంటూ.. వడ్డీలు దండుకుంటూ..

ఫైనాన్స్ కార్ల కేసు నిందితుల అకృత్యాలు

నరసరావుపేట సెంట్రల్: ఫైనాన్స్ సంస్థల వద్ద కార్లను కొనుగోలు చేయడం.. వాటికి దొంగ నంబర్లు పెట్టి ఇతరులకు అధిక ధరలకు అమ్మడం.. ఆర్థిక అవసరాల రీత్యా కార్లు తాకట్టు పెట్టిన వారి నుంచి వడ్డీల పేరిట అధికంగా వసూలుచేయడం.. వంటి మోసాలకు ఫైనాన్స్ కార్ల కేసు నిందితులు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించామని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. జిల్లాలోని చిలకలూరిపేట వద్ద రహదారి ప్రమాదానికి కారణమైన కారు నంబరును పరిశీలించగా.. నకిలీదని తేలడంతో కార్ల గుట్టు బయటకు వచ్చిందన్నారు. కేసుకు సంబంధించి సోమవారం గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇద్దరు పోలీసులు వీరి వద్ద కార్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు.

జల్సాలకు అలవాటుపడి..

నకరికల్లుకు చెందిన పుల్లంశెట్టి భానుప్రకాష్, పుల్లంశెట్టి ఆంజనేయులు అలియాస్ అంజి, పుల్లంశెట్టి మహేశ్‌బాబు, రామకృష్ణ అలియాస్ ఆర్‌కే, గురజాలకు చెందిన షేక్ మహ్మద్ రఫీ, హైదరాబాద్‌కు చెందిన మద్యాహ్నపు మోహన్ సత్యశ్రీనివాస్, ప్రకాష్‌గౌడ్, వైజాగ్‌కు చెందిన వర్మ, ఏఎస్సై కుమారుడు వెంకటనాయుడు ముఠాగా ఏర్పడి కార్లను తాకట్టు పెట్టుకుంటూ.. నకిలీ పత్రాలు సృష్టిస్తూ వాటితో వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. కార్లకు సంబంధించిన నకిలీ పత్రాల్ని హైదరాబాద్‌కు చెందిన మోహన్ సత్యశ్రీనివాస్, ప్రకాష్‌గౌడ్, వైజాగ్‌కు చెందిన వర్మ తయారు చేసేవారు. కొనుగోలు చేసిన వాహనాలకు సంబంధించి ఫైనాన్స్ వారికి చిక్కకుండా నంబరు ప్లేట్లు మార్చి పాడైన వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లతో అమ్మేస్తుంటారు. వాహనాల ఇంజిన్, ఛాసిస్ నంబర్లు మార్చడమే కాకుండా కార్ల యజమానుల చిరునామాలనూ మార్చేసేవారు. తాకట్టు పెట్టిన వారు కార్లు తిరిగి ఇవ్వమని అడిగితే అధిక వడ్డీ చెల్లించాలని బెదిరింపులకు పాల్పడేవారు. పోలీసులు నిందితుల నుంచి 20 కార్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పుల్లంశెట్టి భానుప్రకాష్, ఆంజనేయులు, షేక్ మహ్మద్ రఫీ, మద్యాహ్నపు మోహన్ సత్యశ్రీనివాస్‌లను అరెస్టు చేశామని.. మిగిలిన అయిదుగురిని త్వరలో అరెస్టు చేస్తామని ఎస్పీ కృష్ణారావు వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణారావు, వెనుక నిందితులు

అక్కడ కళ్లకు గంతలు... ఇక్కడ లోతుగా గుంతలు!

జిల్లా కేంద్రం నరసరావుపేటకు దగ్గర్లోనే ప్రభుత్వ భూముల్లో మట్టి అక్రమంగా తవ్వుతున్నా అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. నరసరావుపేట మండలం కాకాని వద్ద జేఎన్టీయూ కళాశాలకు వెళ్లే దారిలో చెరువు సమీప ప్రభుత్వ భూమిలో నాలుగురోజులుగా భారీ యంత్రాలతో మట్టిని తవ్వి తరలిస్తున్నారు. కోటప్పకొండ రోడ్డులోని ఓ ప్రైవేటు వెంచర్‌కు అధికార పార్టీ నేతలే అమ్ముతున్నట్లు సమాచారం. కాకాని వద్ద మట్టి తవ్వకాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు చేస్తున్నా అధికారుల చర్యలు శూన్యమని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారుల్లో చలనం ఉండటం లేదు. దీనిపై నరసరావుపేట తహశీల్దార్ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ అక్రమాలను అడ్డుకుంటామని, తవ్వకాలు నిలిపివేయిస్తామని తెలిపారు. -ఈనాడు డిజిటల్, నరసరావుపేట

ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు

అలా... అందరి వేదికగా మారి...

ఆంధ్రా ప్యారిస్‌లోని 'అన్నాబత్తుని సత్యనారాయణ పురవేదిక'కు తెనాలి చరిత్రలో ప్రత్యేక గుర్తింపు ఉంది. దశాబ్దాల క్రితం ప్రముఖులు వచ్చినప్పుడు ముఖ్యమైన సమావేశాలుంటే పురపాలకసంఘ కార్యాలయం ఎదురుగా మార్కెట్ కూడలిలో టెంట్లు వేసి తాత్కాలిక వేదిక ఏర్పాటు చేసుకునేవారు. ఏ సమయంలోనైనా కనీసం రెండు మూడొందలమంది గుమిగూడేవారు. ప్రత్యేకంగా జన సమీకరణ చేయాల్సిన అవసరం ఉండేది కాదు. ఇదే ప్రాంతంలో సభలు, సమావేశాలకు ప్రత్యేక వేదికను అందుబాటులోకి తెస్తే బాగుంటుందని భావించిన నాటి మున్సిపల్ ఛైర్మన్ అన్నాబత్తుని సత్యనారాయణ తన పేరిట పురపాలకసంఘ ఆధ్వర్యంలో 1982లో ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు అనేకమంది ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రముఖ నేతలందరికీ ఆ వేదికే కీలకంగా మారింది. అది సరిపోకపోతే.. దాని చెంతనే భారీ వేదిక ఏర్పాటు చేసుకునేవారు. కొన్ని సభలు అభిముఖంగా ఉన్న ప్రాంతంలోనూ జరిగాయి. గతంలో ఓసారి ఎన్టీఆర్ ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ఎదురుగా మార్కెట్ ప్రాంతంలో, చెంతనే ఉన్న మున్సిపల్ కార్యాలయంలోని అంతస్తుల్లో జనం కిక్కిరిసిన చిత్రాలు నేటికీ సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తుంటాయి. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

తెనాలి మార్కెట్ ప్రాంతంలోని పురవేదిక ప్రాంతం

పూలు గంపెడు.. ధర గుప్పెడు

సాగు చేసిన రైతుకు నష్టాలు

తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే

ఈ ఏడాది పూలకు ధర లేకపోవడంతో సాగుచేసిన రైతులు నష్టపోతున్నారు. పూల తోటలను సాగు చేస్తున్న రైతు నుంచి వ్యాపారి వరకు దీనిపై ఆధారపడిన అనేక కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయి. బంతిపూలకు ఏడాది పొడవునా డిమాండ్ ఉంటుంది. పూలలో అత్యధికంగా వినియోగించే బంతిపూలకు ఈ సీజన్‌లో ఆశించిన ధరలు లేక రైతులు నష్టపోతున్నారు.

1550 ఎకరాల్లో ..

జిల్లాలో నిత్యం అన్ని రకాల పూలు కలిపి దాదాపు 180 టన్నుల వరకు వినియోగం ఉంది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా సుమారు 1550 ఎకరాల్లో పూల సాగవుతోంది. ఇవి కాకుండా బెంగళూరు నుంచి నిత్యం మరో పది టన్నుల వరకు వివిధ రకాల పూలు దిగుమతి అవుతున్నాయి. డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులు ఎక్కడికక్కడ పూల సాగు చేపట్టారు. ఈ సీజన్‌లో దిగుబడి బాగా రావడంతో ధరలు పతనమయ్యాయని రైతులు అంటున్నారు. గత సీజన్‌లో బంతి పూలు కేజీ రూ.300 పలకగా ఈ ఏడాది రూ.50లోపు ఉంది. చామంతులు కేజీ రూ.450 పలకగా ఇప్పుడు రూ.210 ఉంది. అయితే కనకాంబరం, మల్లె పూల ధరలు మాత్రం గతేడాదికంటే అధిక ధర పలుకుతున్నాయి.

పూల ధరలు.. (కిలో రూ.లో..)



బంతి పూలు	50
బెంగళూరు బంతి	50
మరువం	కట్ట 20
లైన్ ఆకు	కట్ట 20
లిల్లీపూలు	180 నుంచి 200
గులాబీలు	130 నుంచి 180
బెంగళూరు చామంతి	180 నుంచి 210

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్

GDCC BANK

పరిపాలనా కార్యాలయము : యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13 బ్రాడీపేట, గుంటూరు.

నోటీసు

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్సు / కరెంటు ఖాతాలు యొక్క ఖాతాదారులు 2 సం॥ల పైబడి ఎటువంటి లావాదేవీలు జరపని యెడల అట్టి ఖాతాలు ఇన్ ఆపరేటివ్ అవ్వబడును.

కావున ఖాతాదారులు 15 రోజులలోపు సంబంధిత బ్రాంచిని సందర్శించి తమ ఖాతాల యొక్క వివరములు తెలుసుకొని కెవైసి అప్‌డేట్ చేసుకొనవలసినదిగా లేని యెడల 15 రోజుల తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా కెవైసి లేని ఇన్‌ఆపరేటివ్ ఖాతాను ముగింపు చేయబడును.

NOTICE

As per the guidelines issued by Reserve Bank of India a Savings / current account is treated as inoperative if there are no customer induced transactions in the account for a period of two years.

We now appeal all our customers to verify the status of their account with concerned branches and update the KYC compliance. These formalitles are to be completed within 15 days from the publication of this notice.

In case of Non-compliance to the above, the Bank will not have any other option but will be constrained to close Inoperative Accounts "without any further Notice".

Place : Guntur
Date : 22/12/2025

సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జిడిసిసి బ్యాంకు, గుంటూరు.

(c) eenadu

ప్రతిభకు ప్రోత్సాహం.. యువతకు ఉత్సాహం..

ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే: యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 'యువతలో ధైర్యం, ఉత్సాహం ఎక్కువగా ఉంటాయి. వాటిని సరైన పద్ధతిలో ఉపయోగిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. గతంలో 'ఈనాడు' నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కొందరు యువత మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. క్రీడలపై దృష్టి సారించడం ద్వారా శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటారు. ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనేవారు మత్తు జోలికి వెళ్లరు'.. అని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎస్పీ వారితో ఒక ఓవర్ ఆడి ఉత్సాహం నింపారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి శౌరిరాజు మాట్లాడుతూ క్రీడాకారులకు ఆహ్లాదకర వాతావరణంలో పోటీలు నిర్వహించేందుకు చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు ఎంతో సహాయ, సహకారాలు అందజేస్తున్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు 'ఈనాడు' రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తోందని, వీటిని విజయవంతం చేయాలన్నారు. చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ 'ఈనాడు' కేవలం వార్తలకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లోనూ ముందంజలో ఉంటోందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు ఏటా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్, వేదికపై ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ధనిక్‌భారత్ ఎడ్యుకేషన్ ప్రతినిధి శౌరిరాజు, చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వైవీ ఆంజనేయులు

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

నేడు జరిగే మ్యాచ్‌లు.. | **వేదిక: చలపతి ఇంజినీరింగ్ కళాశాల, మోతడక**

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు చలపతి ఇంజినీరింగ్ కళాశాల(లాం)- హిందూ డిగ్రీ కళాశాల. ★ ఉదయం 11 గంటలకు చలపతి ఫార్మసీ కళాశాల (మోతడక)- సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల. ★ మధ్యాహ్నం 2 గంటలకు చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)- చైతన్య భారతి డిగ్రీ కళాశాల (చీరాల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 గంటలకు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(నారాకోడూరు)- ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల. ★ ఉదయం 11 గంటలకు వీవీఐటీ విశ్వవిద్యాలయం(నంబూరు)-కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల. ★ మధ్యాహ్నం 2 గంటలకు కొత్త హనుమయ్య, లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల(పిడుగురాళ్ల)- చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

గుంటూరు క్రీడలు, తాడికొండ: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల హిల్‌వ్యూ మైదానంలో వివిధ కళాశాలల జట్ల మధ్య పోటీలు నువ్వా.. నేనా అన్న రీతిలో జరిగాయి.

యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జయకేతనం

విజయం సాధించిన యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

మొదటి మ్యాచ్ యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల(డోకిపర్రు)- చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక) జట్ల మధ్య జరిగింది. చలపతి ఇంజినీరింగ్ కళాశాల టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దేవ 21 పరుగులు చేశాడు. అనంతరం చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 71 పరుగులే చేయడంతో యూనివర్సల్ ఇంజినీరింగ్ జట్టు విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

దేవ

ఉత్కంఠ పోరులో ఈశ్వర్ డిగ్రీ కళాశాల గెలుపు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

సర్దార్


పోటీలో విజయం సాధించిన ఈశ్వర్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల(పలకలూరు)-ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన విజ్ఞాన్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని ఎనిమిది వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. అనంతరం ఈశ్వర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 76 పరుగులు చేసింది. ఈ జట్టులో సర్దార్ 16 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

కేఎల్ యూనివర్సిటీ గెలుపుబావుటా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

భాను తేజ

జయకేతనం ఎగురవేసిన కేఎల్ యూనివర్సిటీ జట్టు

మూడో మ్యాచ్ కేఎల్ యూనివర్సిటీ(వడ్డేశ్వరం), ఎస్ఎస్ఎన్ ఇంజినీరింగ్ కళాశాల(నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కేఎల్ యూనివర్సిటీ మొదట బ్యాటింగ్ చేసి ఏడు వికెట్లు కోల్పోయి 94 పరుగులు చేసింది. బరిలోకి దిగిన ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల జట్టు 82 పరుగులే చేసింది. భానుతేజ రెండు వికెట్లు తీయడంతో 12 పరుగులతో కేఎల్‌యూ విజయం సాధించింది.

ఎన్ఆర్ఐటీ కళాశాల అఖండ విజయం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

బాలాజీ

విజయం సాధించిన ఎన్ఆర్ఐటీ కళాశాల బృందం

నాలుగో మ్యాచ్ కృష్ణవేణి డిగ్రీ కళాశాల(నరసరావుపేట)-ఎన్ఆర్ఐటీ కళాశాల(విశదల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐటీ కళాశాల నాలుగు వికెట్లు కోల్పోయి 104 పరుగులు చేసింది. బాలాజీ 57 పరుగులు చేశాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల 8 వికెట్లు కోల్పోయి 65 పరుగులకే పరిమితమైంది.

దస్తూరి దిద్దుకో.. మార్కులు పెంచుకో..

చక్కని చేతిరాతపై విద్యార్థుల సాధన

న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం, రేపల్లె అర్బన్ : పదో తరగతిలో మార్కులు ఉత్తీర్ణత సాధించడంపైనే అందరి దృష్టి ఉంది. పరీక్షల్లో విద్యార్థుల చేతిరాత కూడా కీలకం. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలతో దస్తూరి మెరుగుపడేలా విద్యార్థులతో ఉపాధ్యాయులు సాధన చేయిస్తున్నారు. పదో తరగతి పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులకు ఇప్పటికే వంద రోజుల విద్యా ప్రణాళిక అమలవుతోంది. బాపట్ల జిల్లా వ్యాప్తంగా 316 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 16,199 మంది విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. దిద్దుళ్లు, కొట్టివేతలు లేకుండా చక్కని దస్తూరితో సమాధానాలు రాయడంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించడంతోపాటు సాధన చేయిస్తున్నారు.

ఇలా చేయండి

✦ ఇటుకలు పేర్చినట్టు అక్షరాలు అందంగా ఉండేలా కొన్ని చిట్కాలు పాటించాలని పిట్టలవానిపాలెం ఎంఈవో శివబాబు సూచిస్తున్నారు. చూడగానే ఆకట్టుకునేలా, ఒక క్రమపద్ధతిలో గుండ్రని అక్షరాలతో సమాధానాలు రాయాలి. గీతలు లేని కాగితంలోనూ నేరుగా వచ్చేలా తప్పకుండా సాధన అలవాటు చేసుకోవాలి. ఒకదానికొకటి అంటుకోకుండా ప్రతి అక్షరం ఒకే పరిమాణంలో ఉండాలి.

✦ రెండు పదాల మధ్య '0' పట్టేంత ఖాళీ ఉండేలా చూసుకోవాలి. ఉపాధ్యాయుల సలహాలను పాటిస్తూ సాధన చేస్తే చక్కని దస్తూరి సొంతమవుతుంది.

త్రీఫేస్ లేక.. పరికరాలు పనిచేయక

అద్దంకి, న్యూస్‌టుడే: ఉత్తర అద్దంకి కాకానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని ఆరు నెలల క్రితం ప్రారంభించారు. సుమారు రూ.146.37 కోట్లతో నిర్మించారు. ఈ కేంద్రానికి నేటికీ త్రీఫేస్ విద్యుత్తు సరఫరా ఒనగూరలేదు. ఫలితంగా విలువైన పరికరాలు పని చేయడం లేదు. కేవలం ఒక కిలోవాట్ విద్యుత్తు సామర్థ్యం మాత్రమే అనుమతి ఉంది. దీనిలోని ఆధునిక పరికరాలు పని చేయాలంటే కనీసం నాలుగు కిలోవాట్ల విద్యుత్తు అవసరం. ఈ విషయమై ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి రెండుసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. లోడు అధికమైనప్పుడు ట్రిప్ అవుతూ సరఫరాకు ఆటంకం కలుగుతున్నట్లు వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావును వివరణ కోరగా దరఖాస్తు ఇచ్చిన వెంటనే విద్యుత్తు సామర్థ్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

కాకానిపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సహకార బ్యాంకు శాఖల్లో విచారణ మొదలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని సహకార బ్యాంకు శాఖల్లో సోమవారం నుంచి 51 విచారణ మొదలైంది. సహకార శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొదటగా ఎంపిక చేసుకున్న 19 శాఖలతో పాటుగా గుంటూరు బ్రాడీపేటలోని బ్యాంకు పరిపాలన కార్యాలయంలోనూ విచారణ చేస్తున్నారు. సోమవారం ఆయా బ్రాంచులకు వెళ్లిన అధికారులు వారికి అవసరమైన దస్త్రాల వివరాలు అడిగారు. వాటిని అందుబాటులో ఉంచాలని గతంలోనే సూచించడంతో బ్రాంచి మేనేజర్లు ఆయా దస్త్రాలను వారికి అందించారు.

ENDOWMENTS DEPARTMENT
Sri Bhramaramba
Sri Chennamalleswara Swamy Temple
Isukapalli (V), Repalle (M), Bapatla District
e-Procurement Tender
NIT. No.P/COE/1624/2025-26
Dt: 11/12/2025
E-Tenders are invited through the e-Procurement portal for Improvements to Temple. Interested bidders may visit the official website:
www.apeprocurement.gov.in
for detailed information, eligibility criteria, and submission guidelines.
Executive Officer

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
S.O.P. No: 90 / 2025
బిట్వీన్ :
చల్లా కిరణ్ కుమార్, తండ్రి. గంగరాజు, నివాసం: డోర్.నెం.23బి-7-23/1, వాసవి స్ట్రీట్, రామచంద్రరావుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా. ...పిటీషనరు
మరియు.
1)కటారి దాసు నాయన, తండ్రి. వెంకట నారాయణ, 2)నరహరి కోటేశ్వరమ్మ, భర్త. లేటు సత్యనారాయణ, తండ్రి. కటారి దాసు నాయన, ఇరువురి నివాసం: డోర్.నెం. 8-60, సూరవరపుపల్లి,అనంతవరం గ్రామము, యద్దనపూడి(మం), బాపట్ల జిల్లా, 3)ద డైరెక్టర్, ఉమెన్ డెవలప్‌మెంట్ & చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, డోర్.నెం.4-16-243 & 244, జంపాని టవర్స్, లాడ్జిసెంటర్, అమరావతి రోడ్డు, గుంటూరు, 4)లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా,బ్రాంచ్ ఆఫీస్ కోడ్: 642, డివిజినల్ ఆఫీస్, హైదరాబాద్. ...రెస్పాండెంట్లు
పై నెంబరు ఓ.పి.లోని పిటీషనరు, యొక్క భార్య అయిన కటారి ధనలక్ష్మీగారు జీవించియున్న కాలంలో 3వ రెస్పాండెంటు వారి వద్ద ఉద్యోగము చేస్తూ మరియు నాల్గవ రెస్పాండెంట్ వారి వద్ద ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని ఆమె సర్వీసులో వుండగానే ది:13-08-2024న మరణించియున్నారు. కావున ఆమెయొక్క డెత్ బెనిఫిట్స్ 3 మరియు 4వ రెస్పాండెంట్ల వారి వద్ద నుండి పొందుటకు పిటీషనరు పై నెంబరు యస్.ఓ.పి.ని వారసత్వ సర్టిఫికేట్‌కొరకు దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, వగైరాలు వున్నచో తెలుపుకొన వలసినదిగా కోరుచూ శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది.19-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల అక్షేపణలను తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.)
వాయిదా తేదీ. 19-01-2026
పార్వం మధుసూదన బాల గంగాధర తిలక్
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.సెల్: 9030644945

నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరించాలి

సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ అర్జీలను గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులు, సిబ్బందితో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సేవలు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి వెళ్లేలా పర్యవేక్షించాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించేందుకు సచివాలయాల్లో ప్రత్యేక అర్జీలు నమోదు చేయించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎప్పటికప్పుడు వివరాలు పంపాలన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద నిర్వహించే పనులను వేగంగా చేయాలని కలెక్టర్ అన్నారు. డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఉపకలెక్టర్ ఎస్.లవన్న, మోప్మా పీడీ ఆనందసత్యపాల్, సీపీవో షాలేమ్‌రాజు, కార్మికశాఖ అధికారి వెంకట శివప్రసాద్, పౌరసరఫరాలశాఖ మేనేజర్ శ్రీలక్ష్మి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో కీలకంగా పర్యాటకం

పర్యాటక రంగం జిల్లా అభివృద్ధికి కీలకం కానుందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. తన పరిధిలోని సమస్యలకు కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కారం చూపారు. కొన్నింటికి పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. సూర్యలంకలో అభివృద్ధి పనులు ఇప్పుడే మొదలయ్యాయని, తీరం వెంబడి ప్రతి సోమవారం పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో అద్దంకిలో 760 అర్జీలు పెండింగ్‌లో ఉండటంపై ఆరా తీశారు. జిల్లా రెవెన్యూ అధికారి 3,600 ఈ-ఫైల్స్ చేశారని అభినందించారు. జిల్లాలోని ఐదుశాఖల్లో ఈ-ఫైల్స్ చేయకపోవటం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, విశిష్ఠ, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలి

ఆహారపదార్థాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌చెప్పారు. వినియోగదారుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆహార భద్రత నాణ్యత శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను కలెక్టరేట్‌లో ఆయన విడుదల చేశారు. డీఎస్‌వో జమీర్‌బాషా, ఆహార భద్రత తనిఖీ అధికారి ప్రణీత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా 'ముస్తాబు'

బాపట్ల, న్యూస్‌టుడే : విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ చెప్పారు. పట్టణ పరిధిలోని డీకే పాలెం మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. డీఈవో డి.శ్రీనివాస్, ఆర్డీవో పి.గ్లోరియా పాల్గొన్నారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

యువ భాగస్వామ్యంతోనే దేశ పునర్నిర్మాణం

వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్వామి సూహితానందజీ మహారాజ్

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద బోధనలు దేశానికి అనుసరణీయమని రామకృష్ణ మిషన్ ఉపాధ్యక్షుడు స్వామి సూహితానందజీ మహరాజ్ అన్నారు. పట్టణంలోని విజయలక్ష్మీపురం రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆయన సోమవారం ఆవిష్కరించారు. స్వామీజీ మాట్లాడుతూ వివేకానంద సందేశాన్ని అధ్యయనం చేయాలన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ సనాతన ధర్మ విశిష్టతను స్వామి వివేకానంద ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. స్వామీజీ నుంచి ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థుల యోగా, మల్లకంబ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రామకృష్ణ మిషన్ విజయవాడ కార్యదర్శి స్వామి వినిశ్చలానందజీ, స్వామి శితికంఠానందజీ, సమితి బాపట్ల కార్యదర్శి అమిరపు నటరాజన్, సభ్యులు బేతాళం శ్రీనివాసరాజు, నెమ్మాని రామగోపాల్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

బాపట్ల, న్యూస్‌టుడే : ఆన్‌లైన్ స్టాక్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రజలకు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 60 అర్జీలు వచ్చాయి. కుటుంబ కలహాలు, అత్తింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలతో వచ్చిన బాధితులు ఎస్పీకి విన్నవించుకున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపిస్తారని, ఆన్‌లైన్ ట్రేడింగ్, ఐపీవోలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తారని, ప్రజలు మోస పోవద్దన్నారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లో వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. మోసపూరిత మాటలు నమ్మి, అత్యాశతో పెట్టుబడులు పెట్టటం వల్ల చాలా మంది తమ విలువైన డబ్బును కొల్పోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కు కాల్ చేయాలని సూచించారు. సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్‌నాయక్, పీజీఆర్ఎస్ సెల్ మహిళా ఎస్సై లక్ష్మిరాజ్యం, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసులు సేవాభావంతో వ్యవహరించండి

బాపట్ల, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది ప్రజల పట్ల సేవాభావంతో వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్లలోని ఏఆర్ పోలీసు కార్యాలయం వద్ద పోలీసు సిబ్బంది నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది అందరూ ఐకమత్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా ప్రపంచ మానవాళికి ప్రేమ, సేవ, విలువలను బోధించారన్నారు. పాస్టర్ నతానియేల్ క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. అనంతరం ఎస్పీ క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ డీఎస్పీ విజయసారథి, ఎస్బీ సీఐ నారాయణ, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చిన్నారులతో కలిసి క్యాండిల్ సర్వీస్‌లో ఎస్పీ ఉమామహేశ్వర్

నేను బతికే ఉన్నా..!

మరణ ధ్రువపత్రం చూపుతున్న బాధితుడు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే : రేపల్లె మండలం నల్లూరు గ్రామానికి చెందిన రైతు పి.వెంకటేశ్వరరావుకు అర ఎకరా పొలం ఉంది. రైతు భరోసాకు నమోదు చేసుకున్నారు. నగదు ఖాతాలో జమకాలేదు. ఈనేపథ్యంలో గ్రామ సచివాలయానికి వెళ్లి సిబ్బందిని అడిగారు. మీరు చనిపోయినట్లు ఆన్‌లైన్‌లో ఉందని, అందుకే నగదు రాలేదని చెప్పటంతో వెంకటేశ్వరరావు అవాక్కయ్యాడు. తను చనిపోయినట్లు ఉన్న పత్రాన్ని తీసుకుని సోమవారం పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతికుండగానే ఎలా చనిపోయినట్లు నమోదు చేశారో తెలియడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన సమస్యను వెంటనే పరిష్కరిస్తానని కలెక్టర్ వినోద్‌కుమార్ చెప్పారన్నారు.

జొన్నతాళిలో అగ్నిప్రమాదం

మార్టూరు: మండలంలోని జొన్నతాళిలో సోమవారం చిట్టిబోయిన అంజయ్య, శివయ్య కుటుంబీకులు వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలిపోయాయని గ్రామస్థులు తెలిపారు. ఒక ఇంట్లోని సిలిండర్ పగిలి పైముక్క కిలోమీటరు దూరంలో పడిఉంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. రెవెన్యూ అధికారులు పరిశీలించి, రూ.అయిదారులక్షల కుపైగా నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

ప్రమాదవశాత్తు క్రేన్ దగ్ధం

చీరాల అర్బన్: వాడరేవు-పిడుగరాళ్ల రోడ్డు పనుల్లో భాగంగా సోమవారం మొబైల్ భారీ క్రేన్‌తో స్థానిక విజయనగర్ కాలనీ వద్ద పనులు చేస్తున్నారు. హఠాత్తుగా క్రేన్‌లో నుంచి మంటలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన ఇంజినీరింగ్ అధికారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

EENADU eClassifieds
BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

శ్రీ భావన్నారాయణ స్వామి వారి దేవస్థానము
(శ్రీ మాకర్ల వారి రామానుజ కంటం) బాపట్ల పట్టణం, బాపట్ల జిల్లా
బహిరంగ వేలం ప్రకటన
దేవస్థానమునకు చెందిన ఈ క్రింద తెలిపిన షెడ్యూలు బిల్డింగు నందలి మొదటి అంతస్తు & గ్రౌండ్ ఫ్లోర్ రూమ్‌ను రాబోవు మూడు సంవత్సరముల కాలమునకు అద్దెకు ఇచ్చుటకు ది.29-12-2025 ఉదయం 11 గంటలకు దేవస్థాన ప్రాంగణం బహిరంగ వేలం జరుపబడును. షెడ్యూలు:

వ.నెం.	పట్టణ సర్వేనెం. & డోరు నెం.	మొదటి అంతస్తు విస్తీర్ణం(పొ×వె)	గది విస్తీర్ణం (పొ×వె)	అద్దె కాలపరిమితి	ధరావత్తు
1.	503/3 & 10-1-5,6	136x30	21x9	01-01-2026 నుండి 31-12-2028	5,00,000/-

తేది:20-12-2025 స్థలం: బాపట్ల
దేశిరాజు వెంకట రమణ బాబు వంశపారంపర్య ధర్మకర్త 9963048020
కార్యనిర్వహణాధికారి 9000162734

పల్స్‌పోలియో నిర్వహణలో తొలి పది స్థానాల్లో జిల్లా

అద్దంకి, మేదరమెట్ల, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో టీకాల నిర్వహణలో జిల్లా రాష్ట్రస్థాయిలో పదోస్థానంలో ఉందని జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ అన్నారు. అద్దంకి, కొరిశపాడు మండలాల్లో సోమవారం మధ్యాహ్నం ఆమె పర్యటించారు. గుర్తింపు పొందిన చిన్నారులతో పాటు వలస కార్మికుల చిన్నారులకు టీకాలు అందడాన్ని ఆమె నిశితంగా పరిశీలించారు. అద్దంకి నల్లవాగు సమీపంలో రహదారి నిర్మాణంలోని కూలీల బిడ్డల టీకాల గురించి వైద్యాధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అద్దంకి మండలం తిమ్మాయపాలెం వద్ద ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికుల చిన్నారులకు టీకాలు అందాయా.. లేదా అన్న విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకానిపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారులతో మాట్లాడారు. వెంట జిల్లా టీకాల నియంత్రణాధికారి డాక్టర్ మనోజ్, వైద్యులు జయచంద్ర, శ్రీహర్ష, హేమమాధురి, ఎంపీహెచ్‌ఈవో అద్దంకి నాగేశ్వరరావు ఉన్నారు.

కారు బోల్తా.. నలుగురికి తీవ్ర గాయాలు

బాపట్ల, న్యూస్‌టుడే : సూర్యలంక బీచ్ సమీపంలోని పరకాలువలో కారు బోల్తా పడి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం ఆసోదివారిపాలేనికి చెందిన ఎం.రంగారెడ్డి, ఎం.సింహారెడ్డి, ఎం.ఏడుకొండలరెడ్డి, వెదుళ్లపల్లికి చెందిన డి.నాని కారులో సూర్యలంక సముద్రస్నానానికి వెళ్లారు. స్నానాలు ముగించుకుని తిరిగి వస్తుండగా పరకాలువ వంతెన పిల్లరును కారు ఢీకొని కాలువలో పడిపోయింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని చీరాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

కరపత్రాలు ప్రదర్శిస్తున్న అధికారులు, వైద్యులు

అమృతలూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తాయని సీడీపీవో లక్ష్మీదేవి అన్నారు. సోమవారం మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు అధికారులు తమవంతు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహ వ్యతిరేక కరపత్రాలను ప్రదర్శించి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దారు నెహ్రూబాబు, ఎంపీడీవో శేషమాంబ, ఎంఈవో రమేష్‌బాబు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్స్ షూటింగ్ పోటీల్లో ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎం.రోహిత్‌నాగసాయి మణికంఠ, బి.హరికృష్ణ జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మాచర్ల మోహనరావు తెలిపారు. పాఠశాల ఆవరణలో సోమవారం ప్రతిభ చూపిన విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు తుమ్మ శ్రీనివాసరెడ్డిలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? చెరుకుపల్లి బాదర్‌ఖాన్ ఆసుపత్రి కూడలి నుంచి బలుసులపాలెం వెళ్లే రోడ్డులో డ్రైయిన్ పూడిపోయి మురుగునీరు దుర్గంధ లేక దుర్వాసన వస్తోంది. పూడికతీసి మురుగునీరు పారుదల అయ్యేలా చేయాలి. - స్థానికులు, చెరుకుపల్లి.

✔ సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. -జేజేప శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి. - న్యూస్‌టుడే, చెరుకుపల్లి

? చందోలు జుల్ఫా వీధిలోని ప్రాథమిక పాఠశాల వద్ద రహదారిపై చెత్త, చెదారం ఉండటంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - కరిమున్నీసా, చందోలు

✔ పరిశీలించి వెంటనే తొలగిస్తాం. - సుజాత, పంచాయతీ కార్యదర్శి, చందోలు - న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

? రేపల్లె 28వ వార్డు మున్సిపల్ లాల్‌బహదూర్ పాఠశాల సమీపంలో మూడు ఖాళీస్థలాల్లో ముళ్లచెట్లు పెరిగి పాములకు నిలయంగా మారాయి. -శివప్రసాద్, స్థానికుడు.

✔ వెంటనే యజమానులకు నోటీసులు జారీ చేసి శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. -శామ్యూల్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి. - న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

స్పందనకు వందనం

చేతిపంపులకు మరమ్మతులు.. రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పెదకూరగాయల మార్కెట్ ఎదురు వీధిలో రెండు చేతిపంపులు పనిచేయడంలేదని ఈనాడులో ప్రచురితమవగా స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ సోమవారం కార్మికులను పంపి చేతిపంపులకు మరమ్మతు చేయించారు.

వీధిదీపాలు ఏర్పాటు.. రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం ఉయ్యూరువారిపాలెం రహదారి పక్కన నాలుగు వీధిదీపాలు వెలగడంలేదని ఈనాడులో ప్రచురితమవగా స్పందించిన బేతపూడి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు సోమవారం కార్మికులను పంపి నాలుగు స్తంభాలకు వీధిదీపాలు ఏర్పాటు చేయించారు.

వినియోగదారుల హక్కులు కాపాడుతాం

బాపట్ల, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట చెప్పారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కుల ప్రతి ఒక్కరి బాధ్యతలు ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ సలీమా, సీఎస్ డీటీ పద్మకుమార్ పాల్గొన్నారు.

నివేశన స్థలాలు కేటాయించండి.. చీరాల పరిధిలో కొత్తపేట పంచాయతీ ప్రతిభారతి కాలనీకి చెందిన ఎస్టీలు నివేశన స్థలాలు ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్‌లో జరిగే పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ✦ బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన బి.పూర్ణచంద్రరావు తనకు పింఛన్ అందటంలేదని కలెక్టర్ వినోద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ✦ రేపల్లె లో ఐదు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు.

పడకేసిన పారిశుద్ధ్యం..!

★ కాలువలు శుభ్రం చేయక రోడ్లపైకి మురుగు

★ దోమల వృద్ధితో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

బేతపూడి (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. శివారుల్లో వ్యర్థాలు పేరుకుపోయి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. రేపల్లె, బాపట్ల, వేమూరు నియోజకవర్గాల్లో 284 పంచాయతీలున్నాయి. వీటి పరిధిలో రూ.లక్షలు వెచ్చించి సిమెంటు రోడ్లు ఏర్పాటు చేస్తున్నా మురుగునీరు పారుదలకు కాలువల నిర్మాణం ఆశించిన స్థాయిలో చేపట్టడం లేదు. కల్వర్టులు, కాలువలతో మురుగు రోడ్లపైకి వస్తోంది. వారానికి ఒక్కసారైనా పంచాయతీ అధికారులు కాలువలను శుభ్రం చేయించాల్సి ఉన్నా అలా జరగడంలేదు. ప్రస్తుతం పల్లెల్లో పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటా చెత్త సేకరణకే పరిమితం అవుతున్నారు. నెలకోసారి కూడా కాలువల్లో పేరుకున్న వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టడం లేదు. ఫాగింగ్, దోమల నివారణ మందు పిచికారీ చేయించడంలేదు. ఈవిషయంపై రేపల్లె డివిజనల్ అభివృద్ధి అధికారి పద్మను వివరణ కోరగా పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మురుగుకాలువల శుభ్రతపై దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించామని, దోమల నివారణ చర్యలు చేపడతామన్నారు.

పేటలో ముందుకు కదలని మురుగు

మొక్కుబడిగా డ్రైడే

ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆరోజు మలేరియా అధికారులు, సచివాలయ శానిటరి కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు గ్రామాల్లో పర్యటించాలి. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి నిల్వనీటిని తొలగించాలి. క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదు. గ్రామానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నీటి కుంటల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించాలి. వీటిలో బ్యారెల్ పట్టుకుని పోయాలని తీసుకుని చేతులు దులుపుకుంటున్నారు. కనీసం తాగునీటి వనరుల వద్ద పరిస్థితి ఎలా ఉందో పరిశీలించడంలేదు. పల్లెల్లో అంటువ్యాధులు ప్రబలితే మండలం, జిల్లా స్థాయి అధికారులు హడావుడిగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయించి మిన్నకుంటున్నారు.

విద్యాభివృద్ధికి తానా కృషి అభినందనీయం

స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

నగరం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి తానా చేస్తున్న కృషి అభినందనీయమని రోటరీ క్లబ్ జిల్లా సభ్యుడు ఎంఎస్ సక్సేనా, సీనియర్ జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్ అన్నారు. పాత రేపల్లె నియోజకవర్గ పరిధిలోని భట్టిప్రోలు, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం, రేపల్లె మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న సుమారు 2,700 మంది విద్యార్థులకు తానా(ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారు. ఉద్దిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నగరం, రేపల్లె ఎంఈవోలు కోటేశ్వరరావు, సురేష్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారుచేసిన స్టడీ మెటీరియల్ చాలా బాగుందన్నారు. ఈ ఏడాది పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందన్నారు. తానా ఆర్థిక సహకారంతో యూటీఎఫ్ నాయకులు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీ సుబ్రహ్మణ్యం, హరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఇతర పాఠశాలల నుంచి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

బహుమతులు అందిస్తున్న శ్రీ భార్గవి హైస్కూల్ డైరెక్టర్ పీవీ సురేష్, ఇన్‌ఛార్జి దివ్య

బాపట్ల: 'ఈనాడు' ఆధ్వర్యంలో కర్లపాలెంలోని శ్రీ భార్గవి హైస్కూల్‌లో సోమవారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తి, పరుగు, ఆటల్లో పోటీపడి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ పీవీ సురేష్, ఇన్‌ఛార్జి దివ్య బహుమతులు అందజేశారు. ✦ ఈనాడు ఆధ్వర్యంలో పట్టణంలోని సర్వసిద్ధి స్మారక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ఇంటర్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు శోభారాణి ప్రథమ, మంజుష ద్వితీయ, భార్గవి కృష్ణవేణి తృతీయ స్థానం సాధించారు. విజేతలకు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు శ్రీనివాసరావు, సువర్ణ, సుబ్బారావు బహుమతులు ప్రదానం చేశారు.

ఉపాధిహామీ పథకం పేరు మార్పుపై నిరసన

నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాతిపిత గాంధీ పేరు తొలగించడం కేంద్రం కుతంత్రానికి ఉదాహరణ అని సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ అన్నారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో వామపక్ష నాయకులు కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా శింగరకొండ మాట్లాడుతూ కూలీలకు 200 పని దినాలు కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. పథకం పేరు అలానే ఉంచి పనులు నాణ్యంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.కృష్ణమోహన్, ఎం.ప్రసాదు, శోభారాణి, కె.శరత్, పి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

నమూనాలు పరిశీలిస్తున్న రాజశేఖర్ బాబు

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండలంలోని పాఠశాలల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అమృతలూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు సందర్శించి విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రామానుజం చిత్రపటానికి నివాళి అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలా నళిని, బృంద సభ్యులు డేవిడ్, వెంకటేశ్వరరావు, నాగార్జున, శ్రీనివాసరావు, బాజీ పాల్గొన్నారు.

కొల్లూరు, న్యూస్‌టుడే: ఏటా నిర్వహించే జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం దోనేపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్, ప్రదర్శన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని మాధవి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు చిదంబరం, రాజేష్ పాల్గొన్నారు.

బాపట్లన్యూస్‌టుడే: స్థానిక కనకాద్రినగర్ లోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన పలు రకాల గణిత ప్రయోగాలు ఆకర్షణగా నిలిచాయి. విద్యాసంస్థల డైరెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, సీహెచ్ పార్థసారథి విద్యార్థులను అభినందించారు.

బాపట్ల, న్యూస్‌టుడే : భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలని బాపట్ల తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు అన్నారు. సోమవారం బాపూజీ మ్యాథ్స్ ఎక్స్‌పో జరిగింది. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గణితం అంటే కేవలం అంకెల సమాహారం మాత్రమే కాదని, ఆలోచనా రూపం అన్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ప్రతిభావంతులను తయారు చేయటంలో ఎక్స్‌పోలు దోహదపడతాయన్నారు. 324 మంది విద్యార్థులు రూపొందించిన 155 గణిత నమూనాలను ప్రదర్శించారు. ఈ నమూనాలను సందర్శకులు వీక్షించి అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ జోనల్ అధికారి హృదయ్ రాజ్, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి

బాపట్ల, న్యూస్‌టుడే: చిరుధాన్యాల ప్రాసెసింగ్ మహిళలకు అనుకూల ఉపాధి అని బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ అన్నారు. కళాశాలలో మహిళల ఆర్థిక స్వావలంబన కల్పించమే ప్రధాన లక్ష్యంగా స్వయం ఉపాధి ప్రాసెసింగ్ విధానంపై సోమవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ శక్తితో ఇంటి వద్దనే ప్రారంభించగలిగే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.

నిర్మించారు.. వదిలేశారు..!

చుండూరు మండలం వలివేరు ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడిని నివారించడానికి 2018లో సాంఘిక సంక్షేమ శాఖ నిధులతో రక్షిత నీటి ట్యాంకు నిర్మించి, కొంతమేరా పైపులైన్ కూడా వేశారు. 10శాతం పనులు చేయాల్సి ఉండగా ప్రభుత్వం మారడంతో వైకాపా హయాంలో దాన్ని పట్టించుకోలేదు. అప్పటి నుంచి ట్యాంకు నిరుపయోగంగా మారింది. సమస్య అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవరావును వివరణ కోరగా అసంపూర్తి పనులను పూర్తి చేశామని, నీటిని సరఫరా చేయడానికి అవసరమయ్యే విద్యుత్తు మోటార్ బిగించి వినియోగంలోకి తెస్తామన్నారు. - న్యూస్‌టుడే, వలివేరు (చుండూరు)

రాళ్లదారి.. సమస్యగా మారి

మండలంలోని అలకాపురం నుంచి పిట్టలవానిపాలెం మీదుగా కొత్తపాలెం వెళ్లే రహదారి ఇది. గుంతలతో ఉన్న రహదారి మరమ్మతులు చేపట్టారు. నాలుగు నెలల కిందట తారురోడ్డు వేసేందుకు ఒక పొర 40 ఎంఎం మెటల్ వేసి పనులు ఆపేశారు. దీంతో ఆ దారిలో నడవలేకపోతున్నామని, ద్విచక్ర వాహనాలు నడపడమూ సాధ్యం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

అమృతలూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు హుస్సేన్ బాషా పేర్కొన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను వివరించారు. మండల సమాఖ్య కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏపీఎం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

గోవాడ, పెదపూడి, (అమృతలూరు): పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవోలు వనజాక్షి, రమేష్‌బాబు అన్నారు. గోవాడ, పెదపూడి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు.

కాలనీ కాదు.. కారడవి

అల్లూరు పంచాయతీ పరిధిలోని రెడ్లపాలెం వద్ద జగనన్న కాలనీలో 210 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చారు. పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన గత వైకాపా ప్రభుత్వం పనులు చేపట్టలేదు. దీంతో ఆ స్థలం ఖాళీగా ఉండి పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. లబ్ధిదారులు ఎవరూ నిర్మాణాలకు మొగ్గుచూపడంలేదు. అధికారులు ఇప్పటికైనా ముళ్లకంపను తొలగించి రోడ్లు నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అల్లూరు (పిట్టలవానిపాలెం)

కుట్టు మిషన్లు ఇప్పించాలని వినతి

అర్జీ ఇవ్వడానికి వచ్చిన మహిళలు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రక్షణ సైన్యం పాఠశాల ప్రాంగణంలో 5నెలల క్రితం 140 మంది మహిళలు ఉచిత కుట్టు శిక్షణ తీసుకున్నారు. వారికి తర్ఫీదు ముందు ప్రభుత్వం కుట్టు మిషన్లు ఉచితంగా ఇచ్చి సబ్సిడీపై లోన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. నెలలు అవుతున్నా మిషన్లు ఇవ్వకపోవడంతో కొందరు మహిళలు సోమవారం కలెక్టరేట్‌లో జరిగే పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కుట్టు మిషన్లు త్వరగా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

మహిళలకు ముగిసిన శిక్షణ

భట్టిప్రోలు: భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3వ కుట్టు శిక్షణ శిబిరం ముగిసింది. శిక్షణ పొందిన మహిళకు కుట్టుమిషన్‌ను బొలిశెట్టి జయబాబు ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగటానికి కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు దొంతు ఆదినారాయణ, వంగర బాపూజీ, పసుపులేటి శివరామప్రసాద్, బి.నాగమణి పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో ఆంగ్లంపై పట్టు

భట్టిప్రోలు: మండల విద్యావనరుల కేంద్రంలో విద్యార్థులకు ఆంగ్ల అక్షరాలపై సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఈవో నీలం దేవరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించటానికి క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పోటీలను టీఎంరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకోటేశ్వరరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి.సుబ్బారావుల పర్యవేక్షణలో నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నగరం, న్యూస్‌టుడే: నగరం, ధూళిపూడి ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాల్లో యోగా శిక్షణ ఇచ్చేందుకు అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 30న నగరం ఆయుర్వేద వైద్యశాలలో సంబంధిత పత్రాలతో హాజరు కావాలని వైద్యాధికారిణి మాధురి సోమవారం తెలిపారు. వైద్యశాలలో ఆమె మాట్లాడుతూ యోగాలో పీజీ, డిప్లొమాతో పాటు అనుభవం ఉన్న మహిళలు, పురుషులకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు.

స్పెల్‌బీ పోటీలో విద్యార్థుల ప్రతిభ

ఎంఈవోలు లాజర్, నవీన్‌కుమార్ నుంచి బహుమతులు అందుకుంటున్న విజేతలు

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ఆంగ్ల ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ క్విజ్ పోటీలో రాంభొట్లపాలెం విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ ఏడాది కొత్తగా ఇక్కడి ప్రాథమికోన్నత పాఠశాలను కూటమి ప్రభుత్వం జడ్పీఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసింది. దీంతో ఇక్కడి చిన్నారులు దూరం వెళ్లకుండానే ఉన్నత విద్య లభిస్తుండంతో బాలికల సంఖ్య పెరిగింది. వారిలోని ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన వి.వర్షిత, ఎల్.యువజ్యోతి జంట జూనియర్స్ విభాగంలో ప్రథమస్థానం సాధించారు. ద్వితీయ స్థానంలో ఆరేపల్లి ఎంపీయూపీ పాఠశాలకు చెందిన అక్షయ, సాత్విక్‌హర్ష, సీనియర్స్ విభాగంలో జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు తపస్విని, శ్రావణప్రియ, శక్తిస్వరూప ప్రథమస్థానం, కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హితేష్‌కుమార్, దీప్తిశ్రీ, ఐశ్వర్య ద్వితీయస్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవోలు లాజర్, నవీన్‌కుమార్ తెలిపారు. విజేతలను అభినందించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుల ఫోరం నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజేశ్వరి రామకృష్ణన్ సేవలు చిరస్మరణీయం

నగరం, న్యూస్‌టుడే: వెలగపూడి రాజేశ్వరి రామకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని శ్రీ వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చెయ్య చౌదరి అన్నారు. కళాశాల శాశ్వత అధ్యక్షురాలు రాజేశ్వరి రామకృష్ణన్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం కళాశాలలో సోమవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ గ్రామీణ విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటీయే శిక్షణతో క్రమశిక్షణ

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న సుష్మ యార్లగడ్డ గ్వాలియర్‌లోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ(ఓటీఏ)లో నిర్వహించిన 75 రోజుల కోర్సును విజయవంతగా పూర్తి చేశారు. ఆయుధాలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, శారీరక దృఢత్వం, పరేడ్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఒత్తిడిలో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వంటి విషయాలపై కఠిన శిక్షణ పొందారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకోర్సు ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం మరింత పెరిగినట్లు ఆమె తెలిపారు. సోమవారం కళాశాల బృందం ఆమెను అభినందిచారు. ఈ విజయం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ టీఈ గోపాలకృష్ణ మూర్తి అన్నారు. కళాశాల బృందం పూర్ణచంద్రరావు, సాయికిషోర్, రాజ్యలక్ష్మి, సుధీర్‌చౌదరి అభినందించారు.

ధర్మాన్ని రక్షించడమే హిందూ ధర్మం

భట్టిప్రోలు: ధర్మాన్ని రక్షించడమే హిందూ మతం గొప్పతనమని తాళాయపాలెం శైవక్షేత్ర పిఠాధిపతులు శివస్వామిజీ అన్నారు. రథం సెంటరులో హిందూ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం సభ సోమవారం రాత్రి జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ ధర్మాన్ని ఆచరిస్తే సమాజంలో మతమార్పిడిలు ఉండవన్నారు. వారంలో ఒకరోజైనా కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లి ఇష్ట దేవుడిని పూజించాలన్నారు. ఏవిషయమైనా చెప్పడం కాకుండా ఆచరణలో పెట్టాలన్నారు. తొలుత అద్దేపల్లి మసీదు సెంటరు నుంచి ప్రదర్శనగా సభకు చేరుకున్నారు. చిన్నారుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. మహిళలు సౌందర్య లహరి పారాయణం, భగవద్గీత పఠనం చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, హిందూ పరిషత్ ప్రచారక్ సభ్యులు పొన్నపల్లి సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, జంజనం హేమశంకరరావు, బూర్లె అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు క్రిస్మస్ కానుక

కొల్లూరు, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక జగజ్జీవన్‌రామ్ కాలనీలో 30 మంది చిన్నారులకు సోమవారం న్యూ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఆ సంస్థ ప్రతినిధి గుండాల మోహన్‌రావు ఆధ్వరంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు యాకోబు, రమేష్, బాబూరావు, యోహాను పాల్గొన్నారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: చేనేత కార్మికులు, సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయక కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికే సహకార సంఘాలు మూతపడే పరిస్థితికి వచ్చాయని అన్నారు. రూ.లక్షల్లో ఆప్కో బకాయిలుంటే కార్మికులకు ఉపాధి ఎలా చూపుతారన్నారు. చేనేత పరిశ్రమ రక్షణకై చేనేత సంఘాల ఆధ్వర్యంలో జనవరి 4న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, కె.వీరమోహనరావు, ఏఐటీయూసీ నాయకుడు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారే కల్లం.. టైర్లే రక్షణ

న్యూస్‌టుడే, బాపట్లటౌన్

వరి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంట చేతికొచ్చినా తేమశాతం ఎక్కువగా ఉండటం తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సి రావటం వంటి సమస్యలు రైతులను వేధిస్తున్నాయి. బాపట్ల నియోజకవర్గంలో వరిపైర్లు ఒక్కసారిగా కోతకు వచ్చాయి. ఎక్కువ మంది రైతులు యంత్రాల సహాయంతో వరికోతలు కోశారు. ధాన్యం పొలాల్లో ఆరబోసుకోవటానికి పొలాలు బురదమయమై ఉన్నాయి. ధాన్యం ఆరబోసుకోవటానికి సాధ్య పడటంలేదు. దీంతో పొలాల గట్లమీద, గ్రామీణ రోడ్ల మీద, జాతీయ రహదారుల మీద ఎక్కడ ఖాళీ దొరికితే అక్కడ తీసుకొచ్చి ధాన్యం తేమశాతం తగ్గే వరకు ఎండబెడుతున్నారు. 76 కిలోల బస్తా తేమ శాతం ఎక్కువగా ఉంటే రూ.1400లకు, తేమశాతం తక్కువగా ఉంటే రూ.1800లకు ధాన్యాన్ని కొంటున్నట్లు రైతులు తెలిపారు. నందిరాజుతోట సమీపంలో జాతీయ రహదారిపై గ్రామస్థులు ధాన్యాన్ని వరుసగా ఆరబోశారు. రోడ్డుపై కింద పట్ట కూడా పరచకుండ అలానే ఆరబోస్తున్నారు. రాత్రి వేళల్లో అలానే ఉంచి వాటిపై పట్ట కప్పుతున్నారు. ఉదయం ఆరబోస్తున్నారు. నందిరాజుతోటలో జాతీయ రహదారిపై ఆరబోసిన ధాన్యాన్ని వాహనాలు తొక్కకుండ వాహనాల టైర్లు రక్షణగా ఉంచారు. అధికంగా రాత్రి వేళల్లో మంచు, ఉదయం 11 గంటలైనా ఎండ తీవ్రత లేకపోవడంతో ధాన్యం ఆలస్యంగా ఎండుతున్నట్లు రైతులు తెలిపారు.

ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి

పిట్టలవానిపాలెం: పంచాయతీలో ఇంటి పన్ను వసూళ్లు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జరగాలని డిప్యూటీ ఎంపీడీవో సుజాత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సంగుపాలెం, కత్తివారిపాలెంలో పన్నుల వసూల్‌ను సోమవారం ఆమె పర్యవేక్షించారు. ఆఫ్‌లైన్‌లో వసూలు చేస్తే పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వృద్ధులకు చీరల పంపిణీ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని మండలంలోని పెదపులివర్రు, అక్కివారిపాలెం గ్రామాలలో ఉన్న పెంతుకొస్తు చర్చిలోని వృద్ధులకు పాస్టర్ పి.గోపి ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులకు చీరలు ఎంపీడీవో ఎస్వీ రమణ పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ అందరిలో కాంతిని నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకటలలితకుమారి, సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 32/2016 O.S. 8/2014

Between: Nagavarapu Nagaraju, S/o. Krishna Murthy, 32 Years, Business, R/o. Akbarpet, Bapatla Town ...DHR

Vs

Indeti Narendra, S/o. Indeti Venkata Rao, Business, 32 Years and Resident of East Pinniboina Vari Palem Toorpu Bapatla Limits, Karlapalem Mandal ...JDr

పై నెంబరు డిక్రీ హోల్డరు తనకు రావలసిన డిక్రీ మొత్తమునకు JDr తాలుకు స్థిరాస్తిని జప్తు చేసి ఉన్నంతలో సదరు డిక్రీ హోల్డరుకు రావలసిన డిక్రీ మొత్తమునకు JDr చెల్లించి యుండనందున జప్తు చేయబడిన JDr తాలుకు స్థిరాస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు నిర్ణయించినందున సదరు నిర్ణయ ప్రకారము వేలం వాయిదా అయిన ది.06-01-2026వ తేదిన బహిరంగ వేలం జరుపబడును. ఇందుమూలముగా తెలియజేయడం అయినది.

జప్తు కాబడిన స్థిరాస్తి వేలంకు కావలసిన వివరములు:

Narasaraopet Registration Dist. Bapatla Sub District Pinniboina Vari Palem East Village H/o. Pinniboina Vari Palem Panchayal, D.No. 6-200/A East Bapatla Village Taluk D.No. 1170/1 for Extent of Ac 0.04 Cents of House Site out of Total Extent of Ac. 3.81 Cents bearing D.No. 6-200/A Assessment No. 159 House Brick Wall Asbestos Sheet.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Bounded By: East: Circar Road, South: Ident Venkata Rao House Site, West: Indeti Polemma House Site, North: Voosa Brahma Rajus Daba Site. DHr Value: Rs. 3,50,000, Amena Value: Rs. 3,00,000.

వేలం వాయిదా: 06-01-2026

నంబూరి సుబ్బయ్యా చౌదరి
DHr తరపు న్యాయవాది, బాపట్ల
Ph: 91776 07180

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? పర్చూరులోని నెహ్రూనగర్‌లో కాలువలను శుభ్రపరచకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోయింది. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. **- స్థానికుడు, పర్చూరు**

✔ రెండ్రోజుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో, పర్చూరు** - న్యూస్‌టుడే, పర్చూరు

స్పందనకు వందనం.. మేదరమెట్ల: మేదరమెట్ల బస్టాండ్ సమీపంలో రోడ్డుకు అడ్డుగా ఆటోలు నిలపడంతో రవాణాకు ఆటంకం కలుగుతోంది. ఈ సమస్యను మేమున్నాం..మీకు తోడుగాలో సోమవారం ప్రచురితమైంది. స్పందించిన మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ ఆటో చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రవాణాకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

శక్తి యాప్ మహిళలకు ఉపయోగం

చినగంజాం: శక్తి యాప్ మహిళలకు ఉపయోగమని చీరాల శక్తి డివిజన్ ఎస్సై హరిబాబు అన్నారు. చీరాల సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంచి, చెడు స్పర్శలు, ఇన్‌స్టా, యూట్యూబ్ తదితర అంశాలపై ఎస్సై వివరించారు. పోలీస్ సిబ్బంది, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27న సామాజిక తనిఖీ

యద్దనపూడి: మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై ఈనెల 27న మండల ప్రజాపరిషత్తు అభివృద్ధి కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జావెద్ సోమవారం తెలిపారు.

కొమ్మమూరు కాలువలో తూటుకాడ, గుర్రపు డెక్క తొలగింపు

చినగంజాం, న్యూస్‌టుడే: కొమ్మమూరు కాలువలో నీటిపారుదలకు అడ్డంగా ఉన్న తూటుకాడను, గుర్రపు డెక్కను జలవనరుల శాఖ అధికారుల పర్యవేక్షణలో సోమవారం పొక్లెయిన్‌తో తొలగించారు. పనులను ఆ శాఖ చీరాల డీఈ ప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షించారు. కాలువ చివరి ఆయకట్టు పరిధిలోని కాలువలో నీటి పారుదలకు తూటుకాడ, గుర్రపు డెక్క అడ్డంగా ఉన్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించినట్లు డీఈ తెలిపారు. కాలువ 107 కిలోమీటరు వద్ద నుంచి 112వ కిలోమీటరు వరకు తొలగించడం ద్వారా కాలువలో నీటి పారుదల వేగం పెరిగిందన్నారు. శివారు ఆయకట్టుకు పంట కాలమంతా పుష్కలంగా నీరిస్తామని వెల్లడించారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

పూనూరు (యద్దనపూడి), న్యూస్‌టుడే: ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు విక్రయిస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి, అద్దంకి ఏడీఏ బిరుదు ఎప్రాయిం హెచ్చరించారు. సోమవారం పూనూరులోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, సహకార సంఘంలోని నిల్వలను ఆయన ఆకస్మిక పరిశీలన జరిపారు. ఈపోస్ యంత్రంలో నమోదైన నిల్వలు తనిఖీ చేశారు. ఏవో ఎస్వీపీ.కుమారి, సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మయ్య ఉన్నారు.

సంతమాగులూరు: ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి దుకాణదారులు ఎరువులు అధికంగా అమ్మితే వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని పర్చూరు ఏడీఏ జీబీపీ ప్రవీణ తెలిపారు. కొమ్మాలపాడులోని ఎరువుల దుకాణాలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏవో సైదా పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘ సేవలు ప్రశంసనీయం



సన్మానం పొందిన పింఛనుదారులు

ఇంకొల్లు,న్యూస్‌టుడే: పింఛనుదారులకు ఇంకొల్లు మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని చీరాల ఉప ఖజానా అధికారి దేవిరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇంకొల్లులోని తగరిశ వీరాంజనేయులు గృహంలో జరిగిన పెన్షనర్ల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా 75 ఏళ్లు నిండిన పెన్షనర్లను సంఘం పక్షాన సత్కరించి, రూ.10 వేల నగదు అందజేశారు. ఇంకొల్లు, అద్దంకి, మార్టూరు సంఘాల ప్రతినిధులు కమలేశ్వరరావు, కమాలుద్దీన్, పుట్టంరాజు, మూర్తి, రామారావు, చిట్టిబాబు, మురళీధరన్, రఘురామశర్మ, నాగేశ్వరరావు, వీరాంజనేయులు, హనుమంతరావు పాల్గొన్నారు.

నిర్వహణలేని కేంద్రాలు.. ఎటుచూసినా వ్యర్థాలు

దేవాంగపురిలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ముందే చెత్త కుప్పలు

దేవాంగపురి, ఈపూరుపాలెం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండల పరిధిలోని పలు గ్రామాలు అపారిశుద్ధ్యానికి నిలయాలుగా మారుతున్నాయి. లక్షలు వ్యయం చేసి నిర్మించిన ఘన వ్యర్థాల కేంద్రాల నిర్వహణ మర్చిపోవడంతో షెడ్ల ముందే చెత్త కుప్పలు పెరుగుతున్నాయి. దేవాంగపురి, ఈపూరుపాలెం మేజర్ గ్రామాల్లో ఈ దుస్థితి నెలకొంది. దేవాంగపురిలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని కుందేరు అంచున ఏర్పాటు చేశారు. ఇక్కడ చెత్త నుంచి ఎరువు ఉత్పత్తి నిలిచిపోయింది. గ్రీన్ అంబాసిడర్లు కనిపించడం లేదు. దీంతో కుందేరు పక్కనే వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఈ గ్రామం నుంచి లక్ష్మీపురానికి వెళ్లే వారు ముక్కుమూసుకుని గాని వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమస్య తీవ్రరూపం దాల్చినా.. పంచాయతీ, మండల అధికారులు దీనిపై దృష్టి సారించింది లేదు.

మరో మేజర్ పంచాయతీ అయిన ఈపూరుపాలెంలో కనీసం ఘన వ్యర్థాల నిర్వహణకు ఇంత వరకు స్థలం చూపకపోవడంతో ఈపూరుపాలెం కాలువ అంచునే చెత్తను డంప్ చేస్తున్నారు. వ్యర్థాలు కాలువలో కలుస్తూ కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇటీవల కాలంలో పారిశుద్ధ్య కార్మికులు పని నిలిపివేయడంతో చెత్త కుప్పలు పెరుగుతున్నాయి. వీరికి జీతాల సమస్య నెలకొన్నా.. పరిష్కారం కావడం లేదు. గ్రామానికి ఆదాయం నిలిచిపోవడంతో పాటు ప్రత్యేక నిధులు మంజూరు కాకపోవడం శాపంగా మారింది. గతంలో కూల్చివేసిన దుకాణ సముదాయం స్థానంలో కొత్తది నిర్మిస్తేనే ఆదాయ వనరులు సమకూరతాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

వాహనాలు ఇలా.. వెళ్లాలంటే ఎలా?

నామ్ రహదారి నుంచి కాకానిపాలెం వెళ్లే దారి వెంబడి ద్విచక్ర వాహనాలు నిలిపి ఉంచడంతో వాహనచోదకులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు అంచుల్లోని దుకాణాల యజమానులు ఆక్రమించుకుని, వాహనాలు నిలుపుతున్నారు. దీనివల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో రవాణా కష్టాలు వెంటాడుతున్నాయి. తక్షణం ఆక్రమణలు తొలగించి, ట్రాఫిక్‌ను నియంత్రించాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అద్దంకి

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **TATI Annapurnalakshmi Kumari, W/o Murali krishna** R/o Parchuru, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Parchuru Sub Registration, Parchuru Mandal, Parchuru Grama Panchayat and Village, Sy.No. 492/1A1B, 10th block, an extent of 67 1/4 Sq.Yards or 56.49 Sq.meters in it an extent of 316 1/4 Sq.feet of house constructed there in with door No. 10-95, Assessment No. 2005 bounded by **East :** House of Muvva Venkata Subbaiah 13.9 links. **South :** Joint Passage in between Property of Tati Venkateswarlu and this Property -44.00links. **West :** Panchayat Bazar - 13.9links. **North :** Joint Passage in between Property of Tati Srinivasarao and this Property -44.00links.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **TATI MURALIKRISHNA, S/o VENKATESWARLU** R/o 12/25/1, Parchuru, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Parchuru Sub Registration, Parchuru Mandal, Parchuru Grama Panchayat and Village, Sy.No. 492/1A1B, 12th block, Near Door No. 12-37 an extent of 44 Sq.Yards or 36.96 Sq.Meters of Vacant site bounded by **East :** Panchayat Bazar - 17 1/2 links **South :** House site of Claimant Purchased from Tati Venkateswarlu - 53 links. **West :** House of Ravuvari Venkateswarlu - 17 1/2 links. **North :** House site of Tati Venkataramanamma - 50links.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

పరోపకారం కలిగిఉండాలి

కేకు కోస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, న్యూస్‌టుడే: ప్రభువు చూపిన మార్గంలో నడుస్తూ ప్రతిఒక్కరూ ప్రేమ, దయ, పరోపకారం కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. సోమవారం వేటపాలెం వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అమరనాథ్, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ✦ సెయింట్‌మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు చేశారు. కేకు కోసి, క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఎం.శ్రీమన్నారాయణ, ప్రిన్సిపల్ పుష్పరాజు, కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలోచించారు... విజేతలుగా నిలిచారు

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న గౌతమి జూనియర్ కళాశాల ప్రతినిధులు

ఏకేఅండ్‌కే హైస్కూల్‌లో బహుమతులు అందిస్తున్న ప్రతినిధులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పోటీలు చీరాలలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. సోమవారం చీరాల గౌతమి జూనియర్ కళాశాలలో జరిగిన క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వినుసుల, లక్ష్మీతేజ, సుమంత్ కుమార్ రెడ్లు సాధించారు. వీరికి 'ఈనాడు' తరఫున జ్ఞాపికలను కళాశాల డైరెక్టర్ ఎం.సీహెచ్. వెంకటేశ్వర్లు (ఎంబీ) అందజేశారు. ఏవో శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్యామ్ ప్రసాద్, అధ్యాపకుడు అవ ప్రసాద్ ఉన్నారు. ఏకే అండ్ కే హైస్కూల్‌లో లక్ష్మీసుకీర్త, సాయి పుల్లారెడ్డి, నాగలక్ష్మిలు ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరికి ప్రిన్సిపల్ ర్యూన్సీ లక్ష్మి బహుమతులు పంపిణీ చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నేరేళ్ల చంద్రశేఖర్‌రావు, అధ్యాపకులు కిరణ్ కుమార్, కోఆర్డినేటర్ అక్షింతల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణాల సద్వినియోగంతో వృద్ధి చెందాలి

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న అధికారులు, నాయకులు

చినగంజాం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెదేపా మండల అధ్యక్షుడు పోత వీరయ్య, ఎంపీడీవో కె.ధనలక్ష్మి అన్నారు. వెలుగు డీఆర్డీఏ ఆధ్వర్యంలో మండలంలోని 124 మంది ఎస్సీలు, 40 మంది ఎస్టీలకు రూ.రెండు కోట్ల రుణాల చెక్కులను ఆదివారం మండల సమాఖ్య కార్యాలయంలో అందజేశారు. వెలుగు ఏపీఎం గడ్డం సుబ్బారావు, నీలాయపాలెం సర్పంచ్ తుమాటి శ్రీనివాసరావు, బత్తుల పార్థసారథి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టి.శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాపూరి శారద, సీసీలు శ్రీలక్ష్మి, మాధవి, వెంకటస్వామి పాల్గొన్నారు.

నెలాఖరు వరకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం

వేటపాలెం, న్యూస్‌టుడే: విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఈనెలాఖరు వరకే అవకాశం ఉందని, వినియోగదారులకు అవగాహన కల్పించాలని డీఈ పెరుగు శ్రీనివాసరావు సూచించారు. సోమవారం తన కార్యాలయంలో చినగంజాం, వేటపాలెం మండలాల సిబ్బందితో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ రెండు మండలాల్లో ఇంకా 1200 మంది వరకు అదనపు లోడు వినియోగిస్తున్నారని, వీరందరికీ 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరణకు అవకాశం ఉందన్నారు. ఏఈలు భాస్కర్, వేదవ్యాస్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **TATI MURALIKRISHNA S/o Venkateswarlu** R/o 12/25/1, Parchuru, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Parchuru Sub Registration, Parchuru Mandal, Parchuru Grama Panchayat and Village, Sy.No. 492/1A1B, 12th block, an extent of 82 sq.yards or 68.88 sq.meters, in it an extent of 810 sq.feet RCC building constructed there in with door No. 12-37, Assessment No. 234811001731, bounded by: **East:** Panchayat Bazar - 31 links. **South:** Panchayat Bazar - 55 links. **West:** House of Ravuvari Venkateswarlu - 31 Links. **North:** Site of Claimant purchased from Tati Pokeramma - 54 links.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **TATI MURALIKRISHNA S/o Venkateswarlu,** R/o 12/25/1, Parchuru, Bapatla District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Parchuru Sub Registration, Parchuru Mandal, Parchuru Grama Panchayat and Village, Sy.No. 494/2, 13th block, Kalyanapuri Colony, Near Door No 13-24, an extent of Ac. 7.90 cents, as per plan plot No. 75 covering an extent of 322.77 sq.yards or 271.12 sq.meters of vacant site, bounded by:- **East:** 25.00 feet wide road - 41.6 feet, **South:** Site in Plot No. 74 - 70.00 feet, **West:** 18.6 feet wide road - 41.6 feet, **North:** Site in Plot No. 76 - 70.00 feet.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

స్పెల్‌బీ పోటీల నిర్వహణ

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్పెల్‌బీ క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. వీటిని 6, 7, 8 తరగతులు, 9, 10 విద్యార్థులకు వేర్వేరుగా ఏర్పాటు చేశారు. ఈ రెండు విభాగాల్లోనూ దేశాయిపేట జడ్పీ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయురాలు డి.విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, పోతురాజు పాల్గొన్నారు.

మార్టూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఆంగ్ల పాఠ్యాంశంలో సామర్థ్య లెవల్-బి పోటీలను సోమవారం నిర్వహించారు. వీటిని ఎంఈవో వస్రామ్‌నాయక్ పర్యవేక్షించారు. ద్రోణాదుల, మార్టూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రథమస్థానాలు సాధించినట్లు ఎంఈవో తెలిపారు.

కారంచేడు, న్యూస్‌టుడే: స్థానిక వైఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి స్పెల్‌బీ పోటీలు నిర్వహించారు. తరగతుల వారీగా విజేతలను ఎంపిక చేశారు. షాలేమ్‌రాజు, సీహెచ్ నీలిమ, ఐ.అనిల్, టి.జి.చైతన్య, రెడ్డి బాల ఆదిత్య విజేతలుగా నిలిచినట్లు ఎంఈవో-2 ఎం.వెంకటేశ్వర్లు, హెచ్ఎం ఎస్.సాంబశివరావు తెలిపారు. ఉపాధ్యాయులు ఎ.శివరామకృష్ణ, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి స్పెల్‌బీ పోటీలు నిర్వహించినట్లు ఎంఈవోలు వి.కోటేశ్వరరావు, దినేష్‌కుమార్ తెలిపారు. చవిటిపాలెం, మిన్నెకల్లు, కొప్పరం, సంతమాగులూరు, ఏల్చూరు, కొమ్మాలపాడు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వాగు బాగుపడదు... కాలువలు శుభ్రపడవు

న్యూస్‌టుడే, అడుసుమల్లి, నూతలపాడు(పర్చూరు)

సాకివాగులో పేరుకుపోయిన జమ్ము

మండలంలోని అడుసుమల్లి సాకివాగులో మురుగు నీరు దిగువకు ప్రవహించక నూతలపాడు గ్రామంలోని పైడి కాలువల్లో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతుంది. దీంతో ఈ రెండు గ్రామాల్లో రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వరదల సమయంలో ముంపుతో రైతుల పంటలు నష్టపోతుంటే రాత్రి అయ్యిందంటే దోమల దాడితో అల్లాడిపోతున్నామని వాపోతున్నారు.

★ తిమ్మరాజుపాలెం-అన్నంబొట్లవారిపాలెం మీదుగా దేవరపల్లి సమీపంగా అడుసుమల్లి, చెరుకూరు వరకు సాకివాగు ప్రవహిస్తూ బాపట్ల సమీపంలోని పేరలి డ్రైయిన్‌లో కలుస్తోంది. వరదల సమయంలో రైతులు మురుగునీరు వెళ్లేందుకు [illegible] ఎంతగానో దోహదపడుతుంది. 2019లో అప్పటి తెదేపా హయాంలో వాగును పునరుద్ధరించారు. గత వైకాపా సర్కారు హయాంలో వాగులో గంపెడు మట్టిని తీయకపోవడంతో ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా వాగు కట్టలు కొట్టుకుపోయాయి. దీంతో దిగువ ప్రాంతాల్లోని పొలాలు ముంపునకు గురై నష్టం వాటిల్లిందని అడుసుమల్లి రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వేసవిలో వాగులో పూడికతీత పనులు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

★ నూతలపాడు గ్రామంలో ఏ వీధిలో చూసినా డ్రైనేజీలో మురుగునీరు పేరుకుపోయి ఇబ్బందుల పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మురుగు కాల్వలను సరైన రీతిలో అనుసంధానం చేయకపోవడంతో దిగువకు ప్రవహించక దోమలు వ్యాప్తి చెందుతున్నాయని పలువురు [illegible] చెబుతున్నారు. గ్రామంలో శిథిలావస్థకు చేరిన పీహెచ్‌సీని ఏడేళ్ల క్రితం తొలగించారని, ఏ చిన్న వైద్యానికైనా పర్చూరు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు తెలుపుతున్నారు. స్థలం ఉన్నా వైద్యశాల నిర్మాణం చేపట్టేలా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గణిత శాస్త్రంతోనే ప్రపంచ గమనం

మేదరమెట్ల: గణిత ప్రముఖుల చిత్రాలతో విద్యార్థులు



అద్దంకి: మైలవరం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద

అద్దంకి, సంతమాగులూరు, మేదరమెట్ల, బల్లికురవ, సంతమాగులూరు, వేటపాలెం, పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, ఇంకొల్లు, న్యూస్‌టుడే: గణిత శాస్త్రంతోనే ప్రపంచ గమనం నడుస్తోందని, నిత్య జీవితంలో గణితం చాలా ప్రధానమైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోని విద్యాలయాల్లో తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత ప్రతిజ్ఞ, పాటలు, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర ప్రయోగాలను అధికారులు పరిశీలించారు. శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అద్దంకి మండలం బొమ్మనంపాడు, మైలవరం, కొరిశపాడు మండలం మేదరమెట్ల, జె.పంగులూరు మండలం కొండమంజులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలు, సంతమాగులూరులోని ఇండస్‌వ్యాలీ, బల్లికురవ మండలం పాత మల్లాయపాలెం ప్రాథమిక పాఠశాల, పర్చూరు జడ్పీ, కారంచేడు మండల పరిధి కొడవలివారిపాలెం జడ్పీ, ఇంకొల్లు ఆదర్శ, యద్దనపూడి ఉన్నత పాఠశాల, వేటపాలెం బాలికోన్నత, కఠారిపాలెం జడ్పీ, హోరిజోన్ పాఠశాల, బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలల్లో రామానుజన్ జయంతి నిర్వహించారు. జె.పంగులూరులో వడ్డవల్లి అజిత్ కుమార్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత పోటీ పరీక్షలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

బాలలకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు, వైద్యుడు, రోటరీ ప్రతినిధులు

క్యాన్సర్ టీకాపై అవగాహన

మార్టూరు, న్యూస్‌టుడే: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై అవగాహనతో మహిళలు మెలగాలని డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయుడు ఈశ్వరప్రసాద్ కోరారు. మండలంలోని మార్టూరు, ఇసుకదర్శి, కోనంకి ఉన్నత పాఠశాలల్లో సోమవారం రోటరీ క్లబ్ నేతృత్వంలో క్యాన్సర్ టీకాపై అవగాహన సదస్సులు నిర్వహించారు. సాంబశివరావు, నాగేశ్వరరావు, పీడీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s.Shriram Finance Ltd., Ongole-1, Branch, Prakasam District, issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant Tati Annapurnalakshmi Kumari, W/o Muralikrishna, R/o. Parchuru, Bapatla District, Andhra Pradesh. Submitted the Documents to Create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Bapatla District Registration, Old Prakasam District, Parchuru Sub Registration, Parchuru Mandal, Parchuru Grama Panchayat and Village, Sy.No. 494/2, 13th block, Near Door No. 13-24, an extent of Ac.7.90 cents, as per plan Plot No. 92 covering an extent of 313 1/2 sq. yards or 266.4 sq. meters of vacant site, bounded by **East :** 18 1/2 feet wide road - 41.6 feet. South : Site in Plot No.93 - 68.00 feet. **West :** Site of in this plot no. belongs to Medabalimi Anjaiah - 41.6 feet. **North :** site in Plot No. 91 - 68.00 feet.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

అవీ ఇవీ

కేసులు సత్వరం పరిష్కరించాలి

సంతమాగులూరు: సర్కిల్ పరిధిలో నమోదైన కేసుల్ని సత్వరం పరిష్కరించాలని బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు సూచించారు. సంతమాగులూరు సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం సందర్శించారు. కేసులు పూర్వపరాలపై సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. సీఐ కె.వెంకట్రావు, ఎస్సై ఎం.పట్టాభిరామయ్య పాల్గొన్నారు. ✦ మిన్నెకల్లులో నమోదైన కులదూషణ కేసుపై డీఎస్పీ విచారించారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

చినగంజాం, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు అనుసరణీయమని చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. చినగంజాం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చినగంజాం తహసీల్దార్ జె.ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. అధికారులు కేక్ కోశారు. కొవ్వొత్తులు వెలిగించారు. అనంతరం సుమారు వంద మందికి అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.

పర్చూరు: ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని ఎస్సై జీవీ చౌదరి తెలిపారు. సోమవారం రాత్రి పర్చూరు పోలీస్‌స్టేషన్‌లో ఐక్యక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తెదేపా నేత షేక్ షంషుద్దీన్, ఎస్సై పులి గోపి పాల్గొన్నారు.

బల్లికురవ,న్యూస్‌టుడే: మండల తహసీల్దార్ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సిబ్బందితో కలిసి తహసీల్దార్ రవినాయక్ కేకు కోసి సిబ్బందికి, ప్రజలకు పంచారు. డీటీ ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు, వీఆర్వోలు బి.అశోక్, శివనాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు పెద్దపీట

చీరాల: తెలుగుదేశం పార్టీ ప్రకటించిన జిల్లా పదవుల్లో బీసీలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని చీరాల తాలూకా యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ గడ్డం శ్రీనివాసరావు, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు పాకల వెంకటరావు, వడ్డమూడి ఆదినారాయణ, మచ్చా వెంగళరావు, మనసం రాంబాబు, పాలేటి నాగరాజు మాట్లాడారు.

సూర్యఘర్‌తో ఇంధన పొదుపు

అద్దంకి: పీఎం సూర్యఘర్ పథకంతో ఇంధన పొదుపు చేయవచ్చని విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. దక్షిణ అద్దంకి శ్రీరామ్‌నగర్ ఎస్టీ కాలనీ వద్ద లబ్ధిదారులకు పథకం గురించి సోమవారం వివరించారు.

మహిళలకు చీరల పంపిణీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఎన్ఆర్ అండ్ పీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవ మహిళలకు ఆమంచి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

చెన్నుపల్లిలో ఆభరణాలు అపహరణ

బల్లికురవ: మండలంలోని చెన్నుపల్లిలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామస్థుడు గుంటుపల్లి హరిబాబు చిలకలూరిపేటలో బీమా ఏజెంటుగా పని చేస్తున్నారు. పది రోజులు క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులంతా కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. సోమవారం సాయంత్రం వచ్చి చూసేసరికి తలుపులు తీసి ఉండటంతో చోరీ జరిగినట్లు గ్రహించి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై నాగరాజు, క్లూస్ టీం సంఘటన స్థలాన్ని పరిశీలించింది. బీరువాలోని బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు చోరీ జరినట్లు ఫిర్యాదు పేర్కొన్నారని ఎస్సై తెలిపారు.

కుంకుబాడులో.. **కుంకుబాడు (అద్దంకి):** ఇంట్లో చోరీ జరిగి బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. ఈ సంఘటన ఈనెల 13న చోటు చేసుకుంది. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు.. కుంకుబాడు గ్రామానికి చెందిన ఎస్.రమాదేవి కుటుంబ సభ్యులు ఈనెల 13న టంగుటూరు సమీపంలోని జయరాం గ్రామానికి వెళ్లి, సాయంత్రానికి తిరిగి వచ్చారు. బీరువాలో ఉంచిన 3 సవర్ల బంగారు నెక్లెస్, నాలుగు సవర్ల స్టెప్‌చైను మాయమయ్యాయి. బాధితురాలు సోమవారం అద్దంకి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

యువతి అదృశ్యంపై కేసు

కారంచేడు: గ్రామానికి చెందిన 22 ఏళ్ల యువతి కనిపించడం లేదంటూ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఖాదర్‌బాషా సోమవారం రాత్రి తెలిపారు. దివ్యాంగురాలైన తమ కుమార్తె సోమవారం 10 గంటలకు పశువుల చావిడికి మేత వేసేందుకు వెళ్లి తిరిగి రాలేదని, ఫోన్ చేసినప్పటికీ స్విచ్ ఆఫ్ వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.

గోవాడలో కొండచిలువ కలకలం

గోవాడ(అద్దంకి): మండలంలోని గోవాడ వెలుపల భారీ కొండచిలువ కలకలం రేకెత్తించింది. ఆదివారం రాత్రి ఆంజనేయస్వామి విగ్రహానికి ఉత్తరం దిక్కులో కొండచిలువను స్థానికులు గుర్తించి, మిగిలిన గ్రామస్థులకు తెలియజేశారు. దీంతో ఆ పరిసరాల్లో మాగాణి పనులు చేసేందుకు కూలీలు వెనుకంజ వేస్తున్నారు.

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడి మృతికి నివాళి

అద్దంకి, న్యూస్‌టుడే: విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నల్లూరి హనుమంతరావు(68) సోమవారం మృతి చెందారు. అద్దంకి శ్రీనగర్ సమీపంలో నివసిస్తున్న ఆయన మృతికి చీరాల ఉప విద్యాధికారి డి.గంగాధర్, అద్దంకి ఎంఈవో-2 శ్రీనివాసరావు సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అద్దంకి: ద్విచక్రవాహనంపై నుంచి పడి ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ధేనువకొండ పునరావాస కాలనీ వద్ద సోమవారం చోటు చేసుకుంది. అద్దంకికి చెందిన టి.రాజ్‌కుమార్, టి.రవికుమార్‌లను చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

చీరాల బ్రాంచి-01009, పూటుకూరి బిల్డింగ్, దర్బార్ రోడ్, చీరాల, బాపట్ల జిల్లా-523155

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(2) క్రింద-జారీచేయబడిన నోటీసు

(I) మెస్సర్స్ జై ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్: శ్రీమతి యాజల అనూష రత్న కీర్తి భర్త: యాజల జయపాల్, డోర్ నెం.7-74, వడ్డెసంఘం, కొత్తపేట, బాపట్ల జిల్లా, పిన్ కోడ్-523 157
శ్రీమతి యాజల అనూష రత్న కీర్తి భర్త: యాజల జయపాల్, ప్రొప్రయిటర్: మెస్సర్స్ జై ఇండస్ట్రీస్, డోర్ నెం.7-74, వడ్డెసంఘం, కొత్తపేట, బాపట్ల జిల్లా, పిన్ కోడ్-523 157
NPA: EB-MSME-TL A/c No: 41795723020

(II) బకాయి మొత్తం: తేది.11-12-2025 వ తేదీ నాటికి రూ.77,63,678/- (అక్షరాల డెబ్బైఏడులక్షల అరవైమూడువేల ఆరువందల డెబ్బైఎనిమిది రూపాయలు మాత్రమే) + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ||వితో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది: 11-12-2025 ఎన్.పి.ఎ. తేది: 02-12-2024

తనఖా పెట్టబడిన చరాస్థులు వివరము

తనఖా పెట్టబడిన స్టాక్, ప్లాంటు మరియు మిషనరీ

పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచ్, చీరాల, బాపట్ల జిల్లా** వారి నుండి ఋణము పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము **నిరర్థక ఖాతాగా** పరిగణించబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున, ఋణగ్రహీత/హామీదారుల సంకతములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున మీరు పేర్కొన్న మొత్తములను ఈ పత్రిక ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకుకు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 22-12-2025, ప్రదేశం: చీరాల సం/- అధీకృత అధికారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లెక్కల చిక్కులు.. పిల్లల చమక్కులు

గణిత అవధానంలో రాణిస్తున్న విద్యార్థులు

చిత్తూరు (గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ పిల్లలు చిచ్చరపిడుగులు.. లెక్కల చిక్కుముడులు విప్పడంలో దిట్టలు. చిత్తూరు తమ్మింద ఉన్నత పాఠశాల విద్యార్థులు గణిత అవధానం చేస్తూ.. ప్రశంసలు అందుకుంటున్నారు. గణిత సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గణిత ఉపాధ్యాయుడు అరుణశివప్రసాద్ శిక్షణలో రాటుదేలుతున్నారు. లెక్కల చిక్కుల్ని ఇష్టంతో సాధన చేయిస్తూ గణిత ప్రజ్ఞాధారణ, అవధానంపై పట్టు సాధించేలా తర్ఫీదు ఇస్తున్నారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పాఠశాలలో నిర్వహించిన గణితావధానం అలరించింది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి అనుభవాలను ఇలా పంచుకున్నారు.

ఒక్కసారి వింటే చాలు..

నా పేరు **చాముండి**. ఏడో తరగతి చదువుతున్నా. మాది సాధారణ మధ్యతరగతి కుటుంబం. అమ్మ నదియా గృహిణి. నాన్న చిట్టిబాబు మేస్త్రీ. నాకు లెక్కలంటే ఇష్టం. అరుణ శివప్రసాద్ సర్ చొరవతో మూడు నెలలుగా కఠోర శిక్షణ తీసుకుని గణిత అవధానంపై పట్టు సాధించా. పుస్తకాలు ఏ సంఖ్య చెప్పినా ఒకసారి విని.. మొదటి నుంచి చివరి వరకు, చివరి నుంచి మొదటి వరకు తడబాటు లేకుండా చెప్పేస్తా. 10ని తొమ్మిదితో గుణించి 20 అంకెల లబ్ధాన్ని ఏ క్రమంలో అడిగినా చెబుతా. వింత చదరంలో ఎటు కూడినా 54 వచ్చేలా పూరిస్తా. 100 వరకు ఎక్కాలు, వర్గమూలాల్ని కాలిక్యులేటర్ లేకుండా వేగంగా చెప్పగలుగుతా.

ఇంజినీర్ అవుతా..

నా పేరు **శర్వణ్**. ఎనిమిదో తరగతి చదువుతున్నా. అమ్మ కల్పన ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయిని. నాన్న విజయ్‌కుమార్ వ్యాపారి. మూడు నెలలుగా గణిత అవధానంపై ప్రత్యేక తర్ఫీదు తీసుకున్నా. పుస్తకాల ప్రశ్నలకు సమాధానం తడబడకుండా చెప్పేస్తా. చారిత్రక ఘట్టాల తేదీ, నెల, సం॥ చెప్తూ.. అది ఏ వారం జరిగిందో చెబుతాను. 100 వరకు ఎక్కాలు, వర్గమూలాల్ని కాలిక్యులేటర్ లేకుండా వేగంగా చెప్పగలుగుతాను. లెక్కలపై పట్టు సాధించి, గొప్ప ఇంజినీరుగా ఎదగాలనేదే నా కల.

చెంగాలమ్మ ఆలయంలో ఇస్రో ఛైర్మన్ పూజలు

ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: షార్ నుంచి బుధవారం చేపట్టనున్న ఎల్‌వీఎం3-ఎం6 /బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహం ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ సోమవారం చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ప్రసన్నలక్ష్మి స్వాగతం పలికారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

మీ శిరస్త్రాణం.. నాణ్యమైనదేనా?

■ సకిలీవి గుర్తిస్తేనే ప్రయోజనం ■ ఐఎస్ఐ మార్క్ సరిచూసుకోవాల్సిందే

శిరస్త్రాణం (హెల్మెట్) ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే జరిమానా.. ఆపై కేసులు.. డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో శిరస్త్రాణధారణ తప్పనిసరిగా మారింది. పట్టుబడిన ప్రతిసారీ రూ.వెయ్యి జరిమానా చెల్లించే కంటే ఒకసారి కొంటే సరిపోతుందనే భావన ద్విచక్ర వాహనదారుల్లో వచ్చింది.

సరే.. కొందామని చూస్తే ప్రతి కూడలిలో వెలసిన దుకాణాల వద్ద రూ.500 చెప్పి.. చివరకు రూ.250కి ఇస్తున్నారు. నాణ్యమైనదేనా అని అనుమానం వ్యక్తపరిచేలోగా దుకాణదారు ఐఎస్ఐ మార్క్ చూపిస్తున్నారు. ఇదే ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ షోరూమ్‌లో రూ.700 - రూ.వెయ్యికి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏది నిజమైన ఐఎస్ఐ మార్క్ శిరస్త్రాణమో తేల్చుకోలేక గందరగోళ పరిస్థితుల్లో ద్విచక్ర వాహనదారులు ఉన్నారు.

– న్యూస్‌టుడే, తిరుపతి (నేరవిభాగం)



ప్రాణాలకు ఎలాంటి రక్షణ

ఫైబర్ గ్లాస్, పాలీ కార్బొనేట్, కంపోజిట్ పదార్థాలతో చేసిన హెల్మెట్ బయటి పొర మొదట దెబ్బను స్వీకరించి.. పదునైన వస్తువులను తలలోకి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటుంది.

బయట పొర తర్వాత ఉంటే ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై పడే దెబ్బ తీవ్రతను తగ్గిస్తోంది.

ఈపీఎస్ మీద ఉండే మృదువైన పొరే కంఫర్ట్ ప్యాడింగ్. హెల్మెట్ తలపై కదలకుండా ఉండేలా చూస్తుంది.

చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకపోతే ఖరీదైన హెల్మెట్ కూడా పనికిరాదు.

గాలి, దుమ్ము, వర్షం, పురుగుల నుంచి కళ్లను విజర్ రక్షిస్తోంది.

● శిరస్త్రాణం బయట కనిపించే కవచమే కాదు.. లోపలి పొరలు రక్షిస్తాయి.

● హెల్మెట్‌లో గాలి ప్రసరణ, లోపల వేడి, చెమటను తగ్గించే సౌకర్యాలు వెంటిలేషన్ సిస్టమ్ సమకూర్చుతుంది.

ఎలాంటివి పెట్టుకోవాలంటే..

● భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన ఐఎస్- 4151:2015 హెల్మెట్‌ను మాత్రమే పెట్టుకోవాలి. ● ఇది 1,500 గ్రాములు బరువు మించకూడదు.

● అధిక బరువున్నవి మెడపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ● రోజువారీ వినియోగానికి ఫుల్ ఫేస్, లోయర్ ఫేస్ కవర్ ఉన్నవి వాడాలి.

● సరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండేలా చూసుకోవాలి. ● ప్రమాదానికి గురైన హెల్మెట్, లోపల పగుళ్లు ఉన్నవాటిని వాడకూడదు.

అధీకృత డీలర్ల వద్ద కొనండి

నాణ్యత లేని శిరస్త్రాణం ధరించినా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రాణాలకు భద్రత ఉండదు. రూ.రెండు, మూడు వందల కోసం నాసిరకం వాటిని కొన్నా ఫలితం ఉండదు. ప్రస్తుతం ఐఎస్ఐ మార్క్‌తో అందరూ మోసగిస్తున్నారు. తీసుకున్న డబ్బుకు బిల్లు ఇచ్చే అధీకృత డీలర్ల వద్ద హెల్మెట్లు కొనుగోలు చేయండి. లోపలి నిర్మాణం సరిగ్గా ఉన్న శిరస్త్రాణాలతో ప్రాణభద్రత లభిస్తుంది.

అక్కడ అందరూ.. తాపీగుంటూరు..!

అద్భుతమైన ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టాలంటే నేటి కాలంలో అందరూ ఇంజినీర్లను సంప్రదించి నిర్మాణాలు చేస్తున్నారు. కానీ పుత్తూరు, పలమనేరు చెందిన తాపీ మేస్త్రీలు ఇంజినీర్లకు తీసిపోని విధంగా నిర్మాణాలు చేపడుతూ ఔరా అనిపిస్తున్నారు.

పుత్తూరులో నిర్మించిన ఇల్లు

గోవిందపాళెం మేస్త్రీలకు డిమాండు ఎక్కువే..

పుత్తూరు మున్సిపాలిటీలోని గోవిందపాళెంలోని తాపీమేస్త్రీలకు భలే డిమాండ్. ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తిని నమ్మకుని జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు వంద కుటుంబాలు ఉన్నాయి. అందరూ తాపీమేస్త్రీలే. పుత్తూరులో వందల భవనాలు వీరి చేతుల మీదుగా నిర్మించినవే. నగరిలో ఎమ్మెన్ థియేటర్, తిరుపతి సంధ్య థియేటర్, కేవీఎస్ఆర్ కల్యాణ మండపం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితాయే ఉంది. వంశపారంపర్యంగా ఇదే వృత్తిలో కొనసాగుతుండటంతో అందులోని మెలకువలు నేర్చుకుని ఆ రంగంలో రాణిస్తుండటం విశేషం. – న్యూస్‌టుడే, పుత్తూరు

ఇంటికొకరు..

సాధారణంగా గ్రామాల్లో అందరూ ఒకే మాటకు కట్టుబడి ఉండటం చూశాం. కానీ ఆ గ్రామంలో మాత్రం అందరూ ఒకే పని ఎంచుకోవడం విశేషం. పలమనేరు మండలంలోని గొల్లకొట్టూరులో సుమారు 500 గృహాలు ఉన్నాయి. ఇక్కడ ఇంటికొకరు తాపీ పనివారు ఉంటారు. అయితే ఎందుకు అందరూ ఒకే రకం పని నేర్చుకున్నారంటే వారి దగ్గర సమాధానం లేదు. సమీప బెంగళూరులో నిర్మాణ పనుల కూలీలకు డిమాండు ఉండటంతో ఉపాధి నిమిత్తం వీరంతా ఎక్కువగా అక్కడికే వెళ్తుంటారు. గంగవరం మండలం బండమీదజరావారిపల్లెలో కూడా 90 శాతం మంది ఈ పని చేస్తున్నారు. – న్యూస్‌టుడే, పలమనేరు

ఆడేద్దాం క్రికెట్

గొల్లవానిగుంటలో సిద్ధమవుతున్న స్టేడియం

తిరుపతిలోని గొల్లవానిగుంటలో జాతీయ ప్రమాణాలతో రూ.3 కోట్లతో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇప్పటివరకు క్రికెట్ ఆడటానికి అనువుగా ఎస్వీయూ స్టేడియం మాత్రమే ఉండేది. శాప్ ఛైర్మన్ రవినాయుడు చొరవతో శ్రీనివాస క్రీడా సముదాయానికి అనుసంధానంగా దీని నిర్మాణం చేపట్టారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, తిరుపతి(క్రీడలు),

గ్యాలరీలతో కూడిన పెవిలియన్ భవనం

ప్రత్యేకతలు

● 75 చదరపు గజాల విస్తీర్ణంలో మొత్తం ఐదు వికెట్ టర్ఫ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రెండు ఆస్ట్రో టర్ఫ్‌లు.

● సాధన చేయడానికి నాలుగు నెట్‌లు ఉంటాయి.

● స్టేడియంలో పెవిలియన్ భవనం పనులు తుదిదశలో ఉన్నాయి.

● మ్యాచ్‌లను వీక్షించేందుకు 300 నుంచి 400 మందికి సరిపడా గ్యాలరీలు, 65 మంది వీవీఐపీలకు సరిపడా ప్రత్యేక గ్యాలరీ.

పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

రూ.63 లక్షలతో 20 ఈ-ఆటోల పంపిణీ

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి సీఎం చేపట్టిన చర్యల్లో భాగంగా ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాకు కేటాయించిన రూ.63 లక్షల విలువజేసే 20 ఈ-ఆటోలు పంపిణీ చేశామని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ-ఆటోలు ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని ఇతర నియోజకవర్గాలకు భవిష్యత్తులో వీటిని పంపిణీ చేస్తామని, చెత్త సేకరణ, తొలగింపు, సీసీఎస్ ద్వారా మరిన్ని వాహనాలు సమకూరుస్తామన్నారు. ఎమ్మెల్యే థామస్, కలెక్టర్ సుమిత్‌కుమార్, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, డీపీవో సుధాకర్ పాల్గొన్నారు.

ఈ-ఆటోలు ప్రారంభిస్తున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే థామస్

సేవలకు సెల్యూట్

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఏటా నిర్వహించే డీజీపీ డిస్క్ కమెండేషన్ అవార్డును ప్రభుత్వం సోమవారం ప్రకటించగా.. చిత్తూరు జిల్లాకు చెందిన 12 మంది ఉన్నారు. ఈ అవార్డులు త్వరలోనే సదరు అధికారులు అందుకోనున్నారు. వారిని ఎస్పీ తుషార్‌డూడి ప్రత్యేకంగా అభినందించి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఉమామహేశ్వరరావు (క్రైమ్ సీఐ) బాబాజీ (ఐటీ కోర్ టీమ్)

డీజీపీ సిల్వర్ డిస్క్..

ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ పి.గోవిందరాజులు, చిత్తూరు తాలూకా కానిస్టేబుల్ పి.పల్లవి

డీజీపీ బ్రాంజ్ డిస్క్..

చిత్తూరు క్రైం సీఐ పి.ఉమామహేశ్వరరావు, చిత్తూరు ఎస్సైలు ఎం.అనిల్‌కుమార్, చిత్తూరు టూటౌన్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్(ఐటీ కోర్ బృందం) కె.బాబాజీ, జీడీనెల్లూరు హెడ్ కానిస్టేబుల్ బి.ప్రసాద్, నింద్ర, గంగవరం, కాణిపాకం, పెద్దపంజాణి, పలమనేరు కానిస్టేబుళ్లు వి.ఎస్.హరి, గంగవరం ఎస్.శశిధర్, ఎస్.వఎయ్‌కుమార్, ఎల్.ఎల్లప్ప, కె.రాజేష్, కానిస్టేబుల్ కె.శివ రామేంద్రప్రసాద్ ఉన్నారు.

గజ.. గజగజ

● బెంబేలెత్తిస్తున్న ఏనుగులు
● కళ్లెదుటే రైతుల కష్టం నేలపాలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొద్దినెలలుగా ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తోంది.. నిత్యం ఏదో ఒక మండలంలో అవి తమ ప్రతాపం చూపుతున్నాయి. అటు పంటల నుంచి ఇటు సాగు నీటి పైపుల వరకు దొరికిన వాటిని వదలకుండా నాశనం చేస్తున్నాయి.. ఆగక జనంపై దాడులకు తెగబడుతున్నాయి. ఫలితంగా ఏటా కష్టం కళ్లెదుటే దెబ్బతింటున్నా రైతులు నిస్సహాయులై చూడటం మినహా ఏమీ చేయలేకున్నారు.

- న్యూస్‌టుడే, బంగారుపాళ్యం

బోడబండ్లలో రైతు సుబ్రహ్మణ్యం కొబ్బరిచెట్లను విరిచేసిన ఏనుగులు

ప్రభావిత ప్రాంతాలు

పలమనేరు, బైరెడ్డిపల్లి, బంగారుపాళ్యం, సదుం, సోమల, యాదమరి

కుంకీలు వచ్చినా..

ప్రత్యేకించి బంగారుపాళ్యం మండలంలోని బండ్లదొడ్డి, బోడబండ్ల, జయరామపురం, జంబువారిపల్లి, కురప్పల్లి, దండువారిపల్లె, మొగిలి, మొగిలివారిపల్లె గ్రామాల పొలిమేరల్లోని పంటలపై 14 ఏనుగుల గుంపు 10 రోజులుగా వరుస దాడులు చేస్తున్నాయి. బండ్లదొడ్డిలో మామిడి తోటలో ఉంచిన పాడిపశువు ఏనుగు దాడిలో మృతి చెందింది. ఏనుగుల దాడులను అరికట్టడంకుమ కుంకీ ఏనుగులను తెప్పించినా ఆశించిన ఫలితం లేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనల్లోనే సౌర కంచె

ఏనుగుల దాడుల నివారణకు టేకుమంద నుంచి సామసేను మిట్ట వరకు వేలాది సౌర కంచె ఏర్పాటు చేయాలని గతంలో నిర్ణయించారు. నాటి డీఎఫ్‌వో భరణి సూచనతో రూ.40 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఫెన్సింగ్ కోసం కొంతమేర కంపలు, చెట్లు తొలగించారు. తరువాత ఆమె బదిలీ కావడంతో పనులన్నీ నిలిచిపోయాయి. ఏనుగులు వస్తే తరిమేయడం మినహా ఇక్కడి అధికారులు ముందు మరో ప్రత్యామ్నాయం లేదు.

ప్రతిపాదనలు మళ్లీ పంపాం..

ఈ ప్రాంత పరిధిలో 14 కి.మీ.ల మేర సోలార్ కంచె ఏర్పాటుకు గతంలో ఉన్న ప్రతిపాదనలు ప్రస్తుత ఇన్‌ఛార్జి డీఎఫ్‌వోకు నివేదించాం. కలెక్టర్ అనుమతి రాగానే పనులు చేపడతాం.

– నారాయణ, రేంజర్, పలమనేరు

ట్రేడింగ్ పేరిట బురిడీ

రూ.92 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

తిరుపతి (నేర విభాగం), న్యూస్‌టుడే: తాము సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెడితే అత్యధిక లాభాలు వస్తాయని ప్రభుత్వ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. వారు చెప్పిన ఖాతాలకు రూ.92 లక్షలు వేయించుకొని మోసం చేసిన ఘటన తిరుపతి జిల్లాలో చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. తిరుపతి కెనడీనగర్‌కు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి ట్రేడింగ్‌పై అవగాహన ఉంది. ఆయన వాట్సప్‌కు ఓ వ్యక్తి ట్రేడింగ్ యాప్‌ను పంపించారు. దానిలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించారు. బాధితుడు పంపిస్తున్న డబ్బులను వేర్వేరు చోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు చూపించారు. దానిపై లాభం వస్తున్నట్టు వాలెట్‌లో కనిపించడంతో సదరు ఉద్యోగి దశల వారీగా రూ.92 లక్షలు పంపించారు. చివరగా విత్‌డ్రా చేసుకుందామని ప్రయత్నిస్తే సాధ్యం కాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు.

రైతేరాజు 6

లక్ష్యం 93.65 శాతం పూర్తి

చిత్తూరు(వైద్యవిభాగం): జిల్లాలో పల్స్‌పోలియో కార్యక్రమం రెండో రోజు 93.65 శాతం పూర్తి చేశామని డీఎంహెచ్‌వో సుధారాణి తెలిపారు. మిగిలిన 14,064 మందికి మంగళవారం చుక్కలు వేస్తామన్నారు.

తితిదేలో అన్యమత ఉద్యోగుల తొలగింపు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో అన్యమతస్థులపై చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్వీబీసీలో టెక్నీషియన్ అవార్డ్ బిన్ మొహియార్ సనాజ్, ఆఫీస్ సబార్డినేట్ ఎం.డి.ఖైసర్ పాషాలపై వేటు వేశారు. వారి కాంట్రాక్టు గడువు 31.12.2025తో ముగిసిన అనంతరం సేవలు కొనసాగించరాదని సూచించారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉదయోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
న్యూస్‌నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వ దర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్‌ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల సమయం పట్టింది. ఆదివారం శ్రీవారిని 76,903 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.64 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

13 వేల టోకెన్ల జారీ: శ్రీవారి భక్తులకు శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 13 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువ జాము 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగుతుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

26న తిరుపతి జిల్లాకు ముఖ్యమంత్రి రాక

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 26న జిల్లాకు రానున్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో సీఎం పాల్గొననున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 9.50 గంటలకు తిరుపతి వ్యవసాయ విద్యాలయంలోని హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి 10.15కు సంస్కృత వర్సిటీలోని సమ్మేళన ప్రాంగణానికి వెళ్తారు. మధ్యాహ్నం 12.45 వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 1.20కి అమరావతికి బయలుదేరుతారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పెళ్లి వేడుకలు
పుట్టినరోజు శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జీఎస్టీ 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

షిప్‌బిల్డింగ్ యూనిట్‌పై కదలిక

మొదటి విడతగా 1025 ఎకరాలు అప్పగింత

గూడూరు (గ్రామీణం-వాకాడు), న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌గా జాతీయ మెగా షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌గా అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకరించాలని సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర నౌకాయాన, ఓడరేవులు, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌ను కోరారు. దీంతో దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ యూనిట్ తెరపైకి వచ్చింది.

తూపిలిపాలెంలో భూములను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

తూపిలిపాలెంలోనే ఏర్పాటు..

అప్పట్లో దుగరాజపట్నం ఓడరేవు, ఇప్పుడు షిప్ బిల్డింగ్ యూనిట్‌ను తూపిలిపాలెం వాగర్రు రెవెన్యూలో ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. దాంతో భూములను ఆ రెవెన్యూ పరిధిలోనే గుర్తించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎన్‌ఏవోటీ ప్రాజెక్టు ఇక్కడే కొనసాగుతోంది.

అనువైన భూములు..:

ఇటీవల సేకరించిన భూముల్లో మొదటి విడతగా 1025 ఎకరాలు షిప్ బిల్డింగ్ ప్రాజెక్టుకు అనుగుణంగా ఉందని పరిశ్రమల శాఖ అధికారులు చెబుతున్నారు. తహసీల్దార్ ఇక్బాల్ మాట్లాడుతూ.. షిప్ బిల్డింగ్ ప్రాజెక్టు కోసం పరిశ్రమల శాఖ అధికారులకు అనువుగా ఉన్న భూములను గుర్తించడంతో వివరాలను వారికి అందించామని చెప్పారు.

మార్కింగ్ పూర్తి..:

వాకాడు, కోట మండలాల పరిధిలో గుర్తించిన పట్టా, డీకేటీ, ప్రభుత్వ భూముల్లో రెవెన్యూ అధికారులు మార్కింగ్ కూడా చేశారు. వీటిలో పట్టా భూములు 1932.56 ఎకరాలు, డీకేటీ 292.97 ఎకరాలు, ప్రభుత్వ భూములు 280.49 ఎకరాలుగా గుర్తించారు. ఈ భూములు వాకాడు మండలంలోని వాలమేడు, పామంజి, పోతేటివారిపాలెం, జమీన్‌కొత్తపాలెం, వాగర్రు, అందలమాల, గంగన్నపాలెం, ఇస్కపల్లి, బూడిదలవాగు, కోట మండలం పుచ్చలపల్లి గ్రామాల్లో ఉన్నాయి.

15వ వర్ధంతి

మంచితనానికి ప్రతిరూపంలా నిలిచి
అందరి మనస్సులు ఆకట్టుకొని
మాకు ఆత్మీయతానురాగాలు
పంచిన నీవు మా నుండి దూరమై
నేటికి 15 సంవత్సరములు
గడిచినా నా మధురస్మృతులు
మేము ఎప్పటికీ మరువలేము.
నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో..
కీ॥శే॥ ఓంకేశవులు గారు
ఎం.పి.డి.ఓ., మదనపల్లి
అమ్మ: సుందరమ్మ
మీ సహధర్మచారిణి Gayathri Keshav, Chintu మదనపల్లి
మరియు కుటుంబ సభ్యులు

ఆలోచన అమోఘం.. ఆచరణ అద్వితీయం

కొబ్బరి, బొప్పాయి సమేత బీన్స్

పెట్టుబడి ఖర్చు ఆదా

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వ్యవసాయంలో నానాటికీ పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతుకు వచ్చే ఆదాయం తగ్గుతోంది. పంట సాగులో ఖర్చులు తగ్గించి ఆదాయ మార్గాలను అన్వేషించడంలో రైతులు వినూత్న విధానాలను అవలంబిస్తున్నారు. అంతర సాగుతో నిరంతర ఆదాయాన్ని ఆర్జిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. బైరెడ్డిపల్లె మండలం ఎర్రకదిరేపల్లెకు చెందిన యువరైతు వేణుగోపాల్ ఒకే పొలంలో కొబ్బరి, బొప్పాయి, బీన్స్ పంటలు సాగు చేస్తున్నారు. బీన్స్ పంటకు కర్రలు అవసరం లేకుండా బొప్పాయి చెట్లకే దారం లాగి తీగలు అల్లుకునేలా చేశారు. ఈ సాగు విధానంలో రైతు సఫలీకృతుడయ్యాడు.

ఎర్రకదిరేపల్లెకు చెందిన యువరైతు వేణుగోపాల్ ఐదు ఎకరాల్లో వ్యవసాయ ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. 1.25 ఎకరాల్లో ఏడాది క్రితం కొబ్బరి చెట్లు నాటించారు. వాటి మధ్యలో బొప్పాయి సాగు చేస్తున్నారు. బొప్పాయి పంటలో మంచి దిగుబడి వచ్చింది. బొప్పాయి పంటకు ఏర్పాటు చేసిన బోదెలపై తీగబీన్స్ నాటారు. వీటి అల్లికకు కర్రలు అవసరం. వరుసల మధ్యలో కర్రలు నాటించి తీగలు అల్లించడానికి పెట్టుబడి, కూలీల ఖర్చులు సుమారు రూ.50 వేలు వెచ్చించాలి. బొప్పాయి చెట్లకే దారాలు లాగి తీగలను అల్లించడంతో కర్రలు, కూలీల ఖర్చులు ఆదా అయ్యాయి. గతేడాది ఇలాగే బొప్పాయిలో తీగ బీన్స్ సాగు చేసి ఎకరాలో రూ.రెండు లక్షల ఆదాయాన్ని ఆర్జించారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి ధర పలికితే రూ.లక్షకు పైగా ఆదాయం లభిస్తుందని రైతు తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో తీగ బీన్స్ సాగు చేయాలంటే కర్రలు, కూలీలకే రూ.50 వేలు పైగా వెచ్చించాలి.

వినూత్న సాగు లాభదాయకం

సాగు ఖర్చులు తగ్గిస్తే ఆదాయం రెట్టింపు అవుతుంది. రెండేళ్లుగా బొప్పాయిలో తీగ బీన్స్ సాగు చేస్తున్నా. ఎకరా సాగుకు అయ్యే ఖర్చుతో రెండెకరాల్లో పంట పండించొచ్చు. అంతర సాగు రైతుకు లాభదాయకం. అంతర పంటగా బంతి పూలు సాగు చేయవచ్చు. దిగుబడి పూర్తయిన సమయంలో బొప్పాయి చెట్ల మధ్యలో తీగబీన్స్ సాగు చేస్తే కర్రల అవసరం లేకుండా సులభంగా పంట పండించొచ్చు. నా సాగు చేసిన విధానం చూసి మరికొందరు రైతులు బొప్పాయిలో తీగ బీన్స్ సాగుకు శ్రీకారం చుట్టారు. - వేణుగోపాల్, యువరైతు, ఎర్రకదిరేపల్లె

రైతేరాజు

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రశ్న: నేను ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను మూడు ఎకరాల్లో వరి, 15 సెంట్లలో పశువుల గడ్డి పండించాను. నా పంటను వ్యవసాయ శాఖ వారు నమోదు చేసుకున్నారా లేదా ఎలా తెలుసుకోవాలి? - కుమార్, రైతు, కరకంబాడి

జవాబు: రైతులు పండిస్తున్న పంటలను, వాటి విస్తీర్ణాన్ని జియో ఫెన్సింగ్ ఆధారంగా రైతు సేవా కేంద్రం అధికారులు పంట నమోదు చేస్తున్నారు. https://karshak. ap. gov. in/ecrop/farmer-ack ఈ లింకును క్లిక్ చేసి భూములు ఉన్న మండలం, ఆధార్ నంబర్ తెలిపితే రైతు పండిస్తున్న పంట, నమోదు చేసిన విస్తీర్ణం తెలుస్తుంది. ఈ సమాచారాన్ని క్రాప్‌లోన్ రెన్యువల్ చేసుకునేటప్పుడు బ్యాంక్ అధికారులకు తెలియజేయవచ్చు. - సునీల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి

చలితీవ్రత.. అప్రమత్తత

చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో పశువులకు సంక్రమించే వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి. అల్పపీడనం వర్షాల మూగజీవుల మృత్యువాత పడటం తథ్యమని శ్రీకాళహస్తి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ భాస్కర్ సూచించారు. శీతాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలను పశుపోషకులు గుర్తించాలని కోరారు.

కాలిపుండ్లు.. నివారణ: నేలలు చిత్తడిగా ఉండటం వల్ల ఫ్యాసియోలా బ్యాక్టీరియా కారణంగా సమస్యలు ఏర్పడతాయి. వ్యాధి తీవ్రత ఎక్కువైతే గిట్టలు ఊడిపోయే ప్రమాదముంది. వ్యాధి సోకిన పశువులకు పది శాతం మైలతుత్తం, పది శాతం జింక్ సల్ఫేట్ లేదా ఐదు శాతం ఫార్మలిన్ వీటిలో ఏదైనా ఒక ద్రావణం మందు వాడటం మంచిది. యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు వరుసగా 3-5 రోజులు వేయించడంతో వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు.



జబ్బవాపు.. నివారణ: క్లాస్ట్రిడియం చోవై బ్యాక్టీరియా కారణంగా సోకుతుంది. రెండేళ్ల వయసు కలిగిన పశువులకు వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుంది. భుజం, తొడ ప్రాంతాల్లో కండరాలను ఆశించి అక్కడి వాపును పుట్టిపోయేలా చేయడంతో పశువులు ఇబ్బందులు పడతాయి. వ్యాధి సోకిన పశువులను దూరం చేయాలి. ప్రాంతంలోనే పెన్సిలిన్‌లాంటి యాంటీ బయాటిక్ వాడాలి. ఈ వ్యాధితో పశువులు చనిపోతే గొయ్యిలో పాతి పెట్టాలి. ప్రభుత్వం అందించే జబ్బువాపు టీకాలను ముందస్తుగా వేసుకుంటే జీవాలను రక్షించుకోవచ్చు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

జింకులోప నివారణ చర్యలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: వరిలో జింకులోప నివారణ మార్గాలను నాయుడుపేట ఏడీఏ నాగార్జున సాగర్ వివరించారు. ఈ సూచనలు పాటిస్తే పంట దిగుబడి మెరుగు పడుతుందన్నారు. ■ రబీ పంట కాలంలో చలి ఎక్కువగా ఉండటంతో మొక్కల వేర్ల ద్వారా జింకును సరిగా గ్రహించకపోవడంతో జింకు లోపం ఎక్కువగా కనబడుతుంది. ■ చౌడు భూముల్లో పైరు వేసేటప్పుడు జింకు లోపం ఏర్పడుతుంది. ■ తుప్పు రంగు మచ్చలు ఆకులపై ఏర్పడి చిలుము పట్టినట్లు కనిపిస్తుంది. ఎక్కువైనప్పుడు ఆకులు పసుపు రంగులోకి మారతాయి. ■ ఆకులు పెలుసుగా మారి, ఆకును పై నుంచి కిందకు వంచినప్పుడు ఫల్ అనే శబ్దం వినిపిస్తుంది. ■ జింకులోపం ఉండే పొలంలో పైరు సరిగా ఎదగదు. గిడస బారి పిలకలు సరిగా వదలదు. పిలకల సంఖ్య కూడా తగ్గిపోతుంది.

నివారణ చర్యలు..

■ లీటరు నీటికి రెండు గ్రాముల వంతున ముడిజింకును కలిపి నాలుగు రోజుల తేడాతో రెండు సార్లు పిచికారీ చేయాలి. లేదా చిలేటెడ్ జింకు ప్యాకెట్లు తెచ్చి నాలుగు రోజుల తేడాతో రెండు దఫాలు పిచికారీ చేయాలి.

ఆస్పత్రికి చేరాలంటే.. బండి నెట్టాల్సిందే..!

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 104 వాహనాలను తీసుకొచ్చింది. అయితే సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నీరుగారుతోంది. అంబులెన్సులు ఏ గ్రామానికి వెళ్లినా అక్కడ మొరాయించడంతో స్థానికుల సాయంతో వాహనాలను నెట్టాల్సిన పరిస్థితి ఉంటోంది. సోమవారం మండలంలోని శివాడి గ్రామంలో ఇదే పరిస్థితి కనిపించింది. - న్యూస్‌టుడే, పెద్దపంజాణి

కలెక్టర్ సారూ.. కాసింత పింఛను పెంచరా..!

నడవలేని స్థితిలో కారులో పడుకుని ఉన్న ఈ వృద్ధురాలి పేరు ధనలక్ష్మి. చిత్తూరు మండలం జెర్రిమడుగుకు చెందిన ఈమె దివ్యాంగురాలు. 2017లో పక్షవాతం రావడంతో కాళ్లూచేతులు చచ్చుబడ్డాయి. అవివాహిత కావడంతో అన్న కూతురు సంపూర్ణ చంటిబిడ్డలా చూసుకుంటోంది. ప్రస్తుతం ప్రభుత్వం తనకు రూ.6 వేలు పింఛను ఇస్తోందని, 90 శాతం దివ్యాంగ సర్టిఫికెట్ ఉండటంతో రూ.15 వేలు ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించేందుకు సోమవారం ప్రత్యేక వాహనంలో కలెక్టరేట్‌కు వచ్చింది. పక్కనున్నవారు. కలెక్టర్‌కు ఆ వృద్ధురాలి సమస్య విన్నవించారు. - ఈనాడు, చిత్తూరు

వినాయకుడిని దర్శించుకున్న సినీ నటుడు రోషన్ కనకాల

ఆన్‌లైన్ టికెట్లతో త్వరగా దర్శనం

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేయడం ద్వారా దర్శనం సులభతరమైందని ప్రముఖ వ్యాఖ్యాత సుమ కనకాల కుమారుడు సినీ నటుడు రోషన్ కనకాల తెలిపారు. ఆయన సోమవారం స్వామివారిని దర్శించుకుని ఆపై విలేకరులతో మాట్లాడారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు కొనుగోలు చేయాలన్నారు. అంతకుముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

మార్కెటింగ్ శాఖ ఆదాయం రూ.7.10 కోట్లు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా మార్కెటింగ్ శాఖకు ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.7.10 కోట్లు ఆదాయం సమకూరింది.. ఈ ఏడాది ఆదాయ లక్ష్యం రూ.10.39 కోట్లు కాగా నవంబరు నెలాఖరుకు 68 శాతం సాధించింది.. గతేడాది నవంబరు నాటికి రూ.6.20 కోట్లు సమకూరింది. జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి.. పలమనేరు, పుంగనూరు, కుప్పం కమిటీలు నిరంతర వ్యాపార లావాదేవీలు ఉండగా చిత్తూరు, బంగారుపాళ్యం కమిటీలు సీజనల్ వ్యాపార లావాదేవీలు, చెక్‌పోస్టుల ద్వారా ఆదాయం సమకూరుతోంది. మిగిలిన ఐదు కమిటీలకు ఎలాంటి ప్రకటిత సరకుల లావాదేవీలు ఉండవు.. చెక్‌పోస్టులు, వ్యాపారుల నుంచి సెస్ వసూళ్లతో ఆదాయం సమకూరుతుంది.

మార్కెట్ కమిటీ	లక్ష్యం (రూ.॥లక్షల్లో)	వసూలు
చిత్తూరు	215.00	90.49
పుంగనూరు	135.00	122.77
పలమనేరు	360.00	326.44
బంగారుపాళ్యం	85.00	64.07
నగరి	80.00	14.79
సోమల	8.54	4.84
కుప్పం	85.00	60.10
పెనుమూరు	40.00	12.28
రొంపిచెర్ల	16.00	6.64
ఎస్ఆర్‌పురం	15.00	8.41

పలమనేరు ప్రథమం: ఆదాయపరంగా టమాటా, కూరగాయల మార్కెట్లు ఉన్న పలమనేరు ప్రథమ స్థానంలో ఉండగా పుంగనూరు, బంగారుపాళ్యం, కుప్పం కమిటీల్లో ఆదాయం ఒకింత ఆశాజనకంగా ఉంది. ఆదాయ లక్ష్యాలు అధిగమించేందుకు ప్రత్యేకంగా విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేశామని మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు తెలిపారు.

ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న అర్చకులు

వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వడమాలపేట, న్యూస్‌టుడే: వైకుంఠ ఏకాదశి సందర్భంగా అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి విశేషంగా అలంకరించారు. ఆలయాధికారి వేణుగోపాల్‌రాజు, అర్చకులు సూర్యకుమారాచార్యులు, రమణాచార్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే ఉత్తమ బ్యాచ్‌గా నిలవండి: ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ తుషార్‌డూడి

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: పోలీసు కానిస్టేబుళ్లుగా శిక్షణ పొందుతున్నవారు ప్రతి అంశంలో పట్టు సాధించాలని, శిక్షణ పూర్తయ్యేలోగా రాష్ట్రంలోనే ఉత్తమమైన బ్యాచ్‌గా నిలవాలని ఎస్పీ తుషార్‌డూడి ఆకాంక్షించారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో సోమవారం 2025వ బ్యాచ్ స్టైపండరీ కేడెట్ సిబ్బంది 138 మందికి తొమ్మిది నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత నేరాలు, ఆధునిక సవాళ్లు దృష్టిలో ఉంచుకుని డీజీపీ కార్యాలయం నుంచి కొన్ని అంశాలు వచ్చాయని, వాటి ఆధారంగా శిక్షణ అందిస్తామన్నారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, డీఎస్పీ సాయినాథ్, డీటీసీ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డీఎస్పీలు చిన్నికృష్ణ, మహబూబ్‌బాషా, డీటీసీ ఇన్‌స్పెక్టర్ అమరనాథరెడ్డి, ఆర్ఐలు చంద్రశేఖర్, వీరేశ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల క్రీడా పోటీలు చిత్తూరులోని మెసానికల్ మైదానంలో సోమవారం ఉత్సాహంగా సాగాయి. పురుషుల క్రికెట్‌లో పెద్దపంజాణి జట్టు విజేతగా, గుడుపల్లె జట్టు రన్నర్‌గా నిలిచింది. మహిళల త్రోబాల్‌లో రామకుప్పం జట్టు విజేతగా, పెద్దపంజాణి జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతలకు డీఈవో రాజేంద్రప్రసాద్ ట్రోఫీలు అందజేశారు.

ట్రోఫీ అందుకుంటున్న ఉపాధ్యాయినులు

‘శాస్త్ర’లో రామానుజన్ పురస్కార ప్రదానం

డాక్టర్ కలైసెల్వి నుంచి పురస్కారం అందుకుంటున్న డాక్టర్ అలెగ్జాండర్ స్మిత్

వడపళని, న్యూస్‌టుడే: శాస్త్ర డీమ్డ్ వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ‘శాస్త్ర రామానుజన్-2025’ పురస్కారాన్ని అమెరికాలోని నార్త్‌వెస్ట్ వర్సిటీకి చెందిన డాక్టర్ అలెగ్జాండర్ స్మిత్ అందుకున్నారు. కేంద్ర శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగ కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వి ప్రదానం చేశారు. క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో గణితానికి పెరుగుతున్న ఔచిత్యాన్ని కలైసెల్వి వివరించారు. శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో సారూప్య సంఖ్యా సమస్యలపై చేసిన కృషికి డాక్టర్ స్మిత్ పురస్కారాన్ని అందుకున్నారని వర్సిటీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రిన్స్టన్ హార్వర్డ్ స్టాన్‌ఫోర్డ్‌లో డిగ్రీ చదివిన స్మిత్ ‘శాస్త్ర’ రామానుజన్ పురస్కారాన్ని అందుకున్న 20 మందిలో ఒకరని తెలిపింది. శ్రీనివాస రామానుజన్‌పై జరుగుతున్న అంతర్జాతీయ సమావేశానికి దేశ, విదేశాల నుంచి హాజరైన పరిశోధకులకు వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎస్.వైద్య సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారని పేర్కొంది.

నగదు జమ కాకుంటే సంక్రాంతి తర్వాత ఆందోళనబాట

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మామిడి రైతులు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారుల్ని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై 353 వినతులు అందాయి. శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్, డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు ఇతర అధికారులు ఉన్నారు.

● తోతాపురి మామిడికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కిలోకు రూ.8 గుజ్జు పరిశ్రమలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మామిడి రైతులు డిమాండ్ చేశారు. పరిశ్రమల నుంచి రైతులకు రూ.360 కోట్లు రావాల్సి ఉందన్నారు. సంక్రాంతి తర్వాత ఆందోళన బాట పట్టనున్నట్లు హెచ్చరించారు. నాయకులు మునీశ్వర్‌రెడ్డి, రామానాయుడు, త్యాగరాజులురెడ్డి, ఉమాపతినాయుడు, మునిరత్నం, హేమలత పాల్గొన్నారు.

● సోమవారం ఉదయం చిత్తూరు నుంచి బెంగళూరు వెళ్లిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో సీటు నంబర్ 4, 5, 6 మహిళల రిజర్వేషన్ కాగా.. 5వ నంబరు సీటును పురుషుడికి కేటాయించడంపై ప్రయాణికుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ● ముస్తాబు కార్యక్రమాన్ని సంక్షేమ వసతిగృహాల్లో అమలు చేయాలని కలెక్టర్ పలు శాఖల అధికారులతో నిర్వహించిన వీసీలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో జానపద నృత్య విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లాకు చెందిన పవన్ బృంద సభ్యుల్ని కలెక్టర్ అభినందించారు.

24న కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కబడ్డీ సీనియర్స్ పురుషుల జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈ నెల 24న సదుంలోని పోలీస్ క్రీడా మైదానంలో జరగనున్నాయని జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షురాలు మమతారెడ్డి తెలిపారు. ఎంపికైన ఆటగాళ్లు ఈ నెల 26 నుంచి కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడతారన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు విద్య: వచ్చే విద్యా సంవత్సరంలో కొత్తగా ప్రైవేటు పాఠశాలలు ప్రారంభించేందుకు ఈ నెల 31లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. cse.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. పాఠశాలల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన తర్వాత మౌలిక వసతుల కల్పనకు సమయం అవసరం కావడంతో గడువులోగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 50 ఫిర్యాదులు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌లో ఎస్పీ తుషార్‌డూడికి 50 ఫిర్యాదులు అందాయి. వారంలోగా వాటిని పరిష్కరించి నివేదిక అందించాలని జూమ్ సమావేశంలో జిల్లాలోని అధికారులను ఆదేశించారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

చిత్తూరు(మిట్టూరు): జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. రబీ సీజన్‌కు గాను 20,183 టన్నుల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

జూడో ఛాంపియన్ షిప్ సొంతం

తిరుపతి (క్రీడలు): కర్నూలులో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్, క్యాడెట్ బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్‌లో తిరుపతి, చిత్తూరు జిల్లాల క్రీడాకారులు 9 స్వర్ణ, 6 రజత, 14 కాంస్య పతకాలు సాధించినట్లు శాప్ తిరుపతి జిల్లా జూడో శిక్షకుడు గోపి తెలిపారు. ● క్యాడెట్ బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా ప్రథమ, తిరుపతి జిల్లా తృతీయ స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో తిరుపతి జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ● జూనియర్ బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా రెండో స్థానంలో, బాలికల విభాగంలో తిరుపతి జిల్లా మూడో స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నాయి.

మాజీ సీఎం ఫ్లెక్సీ ఎదుట జంతుబలి

ఎనిమిది మందిపై కేసు

రామకుప్పం, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వీర్ణమాలలో ఆదివారం ఆయన ఫ్లెక్సీకి మేకపోతును బలిచ్చారు. ఈ ఘటనపై సోమవారం అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ ఫిర్యాదు చేయడంతో వైకాపాకు చెందిన ఎనిమిది మందిపై రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

TELECALLERS in Tirupati, Freshers Only. Salary + Incentives Confident in Communication & Target Oriented. ✆ 83318 15717.

Wanted female Hostel Incharges Qualification any Degree. Age limit: 25 to 45 years, Salary upto: 15000/- working location: Master minds College, Tirupati. Contact: 8978180843.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

LEASE/ RENT

GENERAL

హౌస్ లీజుకు ఇవ్వాలనుకుంటున్నారా? రెంటుకు ఇవ్వాలనుకుంటున్నారా? మమ్మల్ని సంప్రదించండి. skbvrealestate@gmail.com. ✆ 98664 37896.

JOBS

Urgent Requirement For Facility Management Company House Keeping Staff, Guest Room Attendants, Kitchen Stewarding Staff Vacancy In Star Hotel in Tirupati, Fresher/ Experience Attractive Salary Includes ESI, PF, Insurance, Food & Accommodation Provided. 90926 65040, 80567 99288.

EENADU CLASSIFIEDS THE WAY

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రెడ్డెప్ప నాయుడు

రెడ్డెప్ప నాయుడు

మణిగండన్

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రెడ్డెప్ప నాయుడు(పూతలపట్టు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి, పరిశీలకులు జీవీ రమణ సోమవారం తెలిపారు. నగరిలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగిందని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మణిగండన్ (విజయపురం), గౌరవాధ్యక్షుడిగా సదాశివరెడ్డి(పులిచెర్ల), సహాధ్యక్షులుగా రెహానా బేగం(యాదమరి), ఏకాంబరం(ఐరాల), కార్యదర్శులుగా సురేష్(కుప్పం), ఈశ్వర మహేంద్ర(పులిచెర్ల), పార్థసారథి(పెనుమూరు), సురేష్(యాదమరి), బాబు(గంగవరం), శ్రీనివాసులు(పెద్దపంజాణి), శశికుమార్(బైరెడ్డిపల్లె), వంశీకృష్ణ(విజయపురం), రామమూర్తి నాయక్(రామకుప్పం)ను ఎన్నుకున్నారన్నారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా సోమశేఖర నాయుడు (ఐరాల), రఘుపతిరెడ్డి (శాంతిపురం), దీనావతి (ఎస్ఆర్‌పురం), ఎస్పీ బాషా(పూతలపట్టు), మహిళా విభాగం కన్వీనర్‌గా మంజుల రాణి(పలమనేరు), జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వెంకటేశులు, సభ్యులుగా సాధన కుమార్, జయరాజ్, రవీంద్రబాబు, మోహన్‌రెడ్డి, భాస్కర్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్‌గా మురళీకృష్ణ, సీపీఎస్ కన్వీనర్‌గా సుధాకర్, ప్రచురణల కమిటీ కన్వీనర్‌గా రవీంద్ర, స్టడీ సర్కిల్ కన్వీనర్‌గా యువరాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా మోహన్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

ప్రకృతికి తిరిగి ఇచ్చేయాల్సిందే..!

■ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు మినీ ఫాస్ట్ కంపోస్టర్ ఎంపిక

‘ప్రకృతి నుంచి తీసుకుంది.. మళ్లీ ప్రకృతికి ఇచ్చేయాల్సిందే’ అన్న అంతర్ సూత్రంతో శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యశర్మ మినీ ఫాస్ట్ కంపోస్టర్‌ను తయారు చేశారు. ఇటీవల నాయుడుపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమంగా నిలిచి.. రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. ఆ ప్రదర్శనలో పాల్గొనేందుకు సోమవారం విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

కూరగాయల కంపోస్టింగ్‌కు తయారు చేసిన మినీ ఫాస్ట్ కంపోస్టర్

పనితీరు ఇలా..

ప్రశంసా పత్రం అందుకుంటున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యశర్మ

కూరగాయల వ్యర్థాలను ఏరోబిక్ కంపోస్టింగ్ పద్ధతి ద్వారా మొక్కలకు అనువైన ఎరువుగా మార్పు చేయడం ఈ ఆవిష్కరణ ప్రధాన లక్ష్యం. కూరగాయల ద్వారా వచ్చే వ్యర్థాలు బయట పడేస్తే కుళ్లి పోవడంతో పాటు దోమలు వృద్ధి చెందే అవకాశముంది. అదే మినీ ఫాస్ట్ కంపోస్టర్ ద్వారా వ్యర్థాలు నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం ఎక్కువగా ఉన్న ఎరువుగా సిద్ధమవుతుంది. ఈ మూడు స్థూల పోషకాలు మొక్కల ఎదుగుదలకు ఎంతో అవసరం. ప్రకృతి నుంచి తీసుకున్నది మళ్లీ ఇలా తిరిగి ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని, ఇదే సూత్రంతో దీన్ని తయారు చేసినట్లు వివరించారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

అర్థం చేసుకుంటే గణితం సులభం

గణిత ప్రదర్శనలో విద్యార్థినులు

చిత్తూరు విద్య: గణిత సబ్జెక్టును విద్యార్థులు అర్థం చేసుకుంటే అన్నింటికన్నా సులభమని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించారు. డీఈవో నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కణ్ణన్ ప్రభుత్వ, గిరింపేట నగరపాలకోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. గణితానికి సంబంధించి చార్టులను విద్యార్థులు ప్రదర్శించారు.

సమస్యలు తలెత్తకుండా చూడాలి

సమావేశంలో ఏపీఐఐసీ ఎండీ అభిషేక్ కిషోర్

కుప్పం పట్టణం: నియోజకవర్గంలో పరిశ్రమల పురోగాభివృద్ధిపై ఏపీఐఐసీ ఎండీ అభిషేక్ కిషోర్ సమీక్షించారు. స్థానిక కడా కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పంలో ఏర్పాటవుతున్న పరిశ్రమలు, వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలు, భూముల కేటాయింపులు, విద్యుత్తు, నీటి సరఫరా అంశాలపై చర్చించారు. పరిశ్రమల స్థాపనకు ఎదురయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, కడా పీడీ వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

‘కరెంటోళ్ల జనబాట’ యాప్ ప్రారంభం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ చేపట్టిన ‘కరెంటోళ్ల జనబాట’ కార్యక్రమ యాప్‌ను కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రారంభించి ఆపై వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రతి మంగళ, శుక్రవారాలు ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు ఏఈలు, లైన్‌మెన్, సిబ్బంది గ్రామాలకు వెళ్లి సరఫరా, సేవల గురించి తెలుసుకోవడంతో పాటు సమస్యలపై ఆరా తీస్తారని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. జిల్లాలో మంగళవారం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. సెక్షన్ వారీగా నిర్దేశిత రోజుల్లో ఏరోజు ఏ గ్రామానికెళ్లాలనే అంశాన్ని విద్యుత్తు శాఖ నోడల్ అధికారులు యాప్ ద్వారా ముందురోజే తెలియజేస్తారని, తదనుగుణంగా ఏఈలు, లైన్‌మెన్‌లు వెళ్లాలన్నారు.

జయంత్ రాకతో వెనుదిరిగిన అటవీ ఏనుగు

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని ననియాల వద్ద సోమవారం ఒంటరి ఏనుగు హల్‌చల్ చేసింది. కుంకీ ఏనుగు జయంత్ రాకతో ఒంటరి ఏనుగు వెనుదిరిగింది. అటవీ అధికారుల వివరాల మేరకు... తమిళనాడు నుంచి వచ్చిన మూడు ఏనుగుల్లో ఒక ఏనుగు మండలంలోని ననియాల, ననియాల తండా, నారాయణపురం తండా ప్రాంతాల్లో మూడు రోజులుగా సంచరిస్తూ రైతులకు నష్టం కలిగిస్తోంది. స్పందించిన అటవీ అధికారులు కుంకీ ఏనుగు జయంత్‌ను తీసుకొచ్చి ఏనుగును అటవీ ప్రాంతంలోకి పంపారు.

కుంకీ ఏనుగు చూసి వెనుదిరుగుతున్న ఒంటరి ఏనుగు

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పుత్తూరు: పట్టణంలోని 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పుత్తూరు, పుత్తూరు గ్రామీణ మండలం, నారాయణవనం, వడమాలపేట మండలాల పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో ఈఈ దేవ ఆశీర్వాదం సోమవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'పేరు మార్పు సరికాదు'

చిత్తూరు కలెక్టరేట్: ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు చేయడం దుర్మార్గ చర్యని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మండిపడ్డారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు. గోపీనాథ్, విజయగౌరి, మణి, జమిలాబి, రమాదేవి, కుమారి పాల్గొన్నారు.

స్టడీ సర్కిల్ కన్వీనర్‌గా యువరాజు

పాలసముద్రం: ఎస్‌ఆర్‌కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు వి.యువరాజును స్టడీ సర్కిల్ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నాగరాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా యువరాజును ఉపాధ్యాయులు, యూనియన్ ప్రతినిధులు పాఠశాలలో సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు: సమస్య: నల్లరాళ్లపల్లె ప్రభుత్వ పక్కాఇళ్ల కాలనీలో ఇటీవల ఇంటింటికి కొళాయి పథకం అమలులో భాగంగా కనెక్షన్ ఇవ్వడానికి తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయి. - **సరోజమ్మ, స్థానికురాలు**

సమాధానం: గుత్తేదారులచే తవ్విన గుంతలు పూడ్చివేయిస్తాం. - **మనోహర్‌గౌడ్, ఎంపీడీవో**

న్యూస్‌టుడే, నగరి: సమస్య: పుదుపేట ప్రధాన రోడ్డులో నీటి సరఫరా పైపులైను లీకై వృథాగా నీరు రోడ్డుపై పోతోంది. **-సురేష్, స్థానికుడు**

సమాధానం: సమస్య నేరుగా పరిశీలించి చర్యలు చేపడతాం. - **కృష్ణారెడ్డి, కమిషనర్, నగరి**

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అందే ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆదేశించారు. నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇంజినీరింగ్ 3, టిడ్కోకు 3, పింఛను 1, ప్రధాన కార్యాలయం 1 చొప్పున మొత్తం 8 వినతులు అందాయి. సహాయ కమిషనర్ ప్రసాద్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, సహాయ సిటీ ప్లానర్ నాగేంద్ర పాల్గొన్నారు. ● నగరపాలక సంస్థ పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికురాలు వాణి మృతికి మేయర్ అముద, కమిషనర్ నరసింహప్రసాద్ సంతాపం తెలిపారు. అంబేడ్కర్‌నగర్‌లో కార్మికురాలి మృతదేహానికి పూలమాల వేసి వారు నివాళులర్పించారు. అంత్యక్రియలకు రూ.15 వేలు అందజేశారు. నగరపాలక ఆరోగ్యాధికారి లోకేష్, ప్రజారోగ్య విభాగం ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

13 వినతుల స్వీకరణ.. చిత్తూరు గ్రామీణ: స్పందనలో ప్రజలు, రైతుల నుంచి ఐదు వినతులు అందాయని అర్బన్ తహసీల్దారు కులశేఖర్, గ్రామీణ మండలంలో 8 వినతులు అందాయని తహసీల్దారు కల్యాణి తెలిపారు.

నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ పరిధిలో కారుణ్య నియామకాల ద్వారా 11మందిని నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సోమవారం తన కార్యాలయంలో సంబంధిత ఉద్యోగులకు అందజేశారు. రికార్డు సహాయకుల్లో తొమ్మిది మందికి దిగువ శ్రేణి సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. అందరూ నిబద్ధతతో పనిచేయాలని కోరారు. సీఈవో రవికుమార్‌నాయుడు పాల్గొన్నారు.

న్యాయం చేయండయ్యా..!

● వ్యయప్రయాసలకోర్చి వచ్చాం
● బాధితుల కన్నీటి వేదన

అబ్బుగుండు గ్రామస్థులు

150 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేదు..

తమ గ్రామానికి 150 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేదని ఐరాల మండలం పి.ఎర్రేపల్లి పంచాయతీ అబ్బుగుండు గ్రామస్థులు వాపోయారు. రోడ్డు వసతి కల్పించాలని వినతిపత్రం అందజేసి వేడుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదన్నారు. రోడ్డు సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని విన్నవించారు.

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి నెలల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఆలకించే వారే లేరని.. మండలాల్లో తమ గోడు వినే వారే కరవయ్యారని పలువురు అర్జీదారులు వాపోయారు.. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కరుణించడం లేదని, దీంతో చేసేదేమీలేక విసిగి వేసారి ఎంతో శ్రమకోర్చి తమ బాధలు చెప్పుకొనేందుకు కలెక్టరేట్‌కు వచ్చామని కన్నీటిపర్యంతమయ్యారు.. మీరైనా తమ బాధలు ఆలకించి న్యాయం చేయాలని తమ ఆవేదన వెలిబుచ్చారు.

ఇంటి స్థలం ఆక్రమణకు యత్నం..

తమ ఇంటి స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ జీడీనెల్లూరు మండలం చింతారెడ్డిపల్లి వాసి సుబ్బమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్లుగా తమకు ఇంటి స్థలం ఉందని, దాన్ని ఓ వ్యక్తి ఆక్రమించేందుకు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ప్రయత్నిస్తున్నాడని వాపోయారు. న్యాయం చేయాలని వేడుకున్నారు.

దివ్యాంగ పింఛను ఇప్పించండి..

తనకు దివ్యాంగ పింఛను అందజేయాలని తవణంపల్లె మండలం వడ్డేపల్లి వాసి వరుణ్తి వేడుకున్నారు. పుట్టినప్పటి నుంచి తాను దివ్యాంగురాలినని, తనకు న్యాయం చేయాలని కోరారు.

దారి మూసేశారు..!

బొమ్మాయిపల్లె వాసులు

కొన్నేళ్లుగా వెళ్లే దారి మూసేశారంటూ బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లి, కురప్పల్లి గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. బొమ్మాయిపల్లి నుంచి మత్యం-గాజులపల్లె రోడ్డుకు వెళ్లే దారిని బొమ్మాయిపల్లి, కురప్పల్లికు చెందిన కొందరు మూసేశారన్నారు. పొలాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని, దారి కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

పాలు పోస్తేనే వెలుగు రుణాలు..

శ్రీజ డెయిరీకి పాలు పోస్తేనే వెలుగు, డ్వాక్రా రుణాలు ఇస్తామంటున్నారని యాదమరి మండలం దళవాయిపల్లెకు చెందిన గుణశేఖర్ ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై తమపై సంఘమిత్రలు ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు.

● నగరిలో స్మగ్లింగ్ నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని అక్కడి తెదేపా నేత రామానుజం చలపతి విన్నవించారు. సీఎం చంద్రబాబుసంక్షేమ పాలన సాకారం కావడంలో ప్రభుత్వ అధికారుల పాత్ర కీలమన్నారు. నాయకులు అలిమేలు, భారతి, రాధ, చంచమ్మ, రాజేశ్వరి, ఆదెమ్మ, గజేంద్ర, రఘుపతి పాల్గొన్నారు.

పరిహారం అందజేత.. శ్రీరంగరాజపురం: మెంథా తుపానులో ఎన్టీఆర్ కాలనీకి చెందిన రైతు కందస్వామికి చెందిన దూడ మరణించడంతో అతడికి నష్ట పరిహారం రూ.20వేలు నగదు చెక్కును ఎమ్మెల్యే థామస్ అందజేశారు. పశుసంవర్ధక శాఖ డీడీ గోవిందయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సురేష్

సురేష్

ప్రకాష్

కార్వేటినగరం: యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా పీతాంబరంరెడ్డి, సహాధ్యక్షులుగా భీమారావు, ప్రవీణ్, కోశాధికారిగా బాలాజీ, కార్యదర్శులుగా గిరిబాబు, చక్రవర్తి, గౌరి, ద్రాక్షాయణి, బాలసుబ్రహ్మణ్యం, జయశ్రీ, జిల్లా కౌన్సిలర్లుగా సుబ్రహ్మణ్యం, జ్యోతి, జయశంకర్, రూప, మహిళా కమిటీ కన్వీనర్‌గా లీలావతి, సమన్వయకర్తలుగా దేవిక, వసుంధర, దీప ఎన్నికయ్యారన్నారు. ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్‌గా చిరంజీవి, సోషల్ మీడియా కన్వీనర్‌గా వేణుగోపాల్, అకడమిక్ కన్వీనర్‌గా వెంకటేశులు, సీపీఎస్ కన్వీనర్‌గా మహేష్, ఉన్నత పాఠశాల ప్రతినిధులుగా భూపతి, గీత, భవ్యభారతి, రవి ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు.

విజేతలతో విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీవరత్నం నాయుడు, అధ్యాపకులు

ఆర్‌కే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, అధ్యాపకులతో విజేతలు

మెదడుకు పదునుతో విజయం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీల్లో పాల్గొని మెదడుకు పదును పెట్టడం ద్వారా బహుమతులు సునాయాసంగా సాధించవచ్చని విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీవరత్నం నాయుడు తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని విజయం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జి.సాయి, జె.ధనుష్, కేజే.లాస్యప్రియ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ప్రశంసా పత్రం, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● ఆర్‌కే జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎస్.అనీష్ ఫాతిమా, టి.ప్రజ్ఞారెడ్డి, ఎస్.గజేంద్ర ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రమేష్‌బాబు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు మంజూరు చేయాలి

చిత్తూరు నగరం : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం(డీసీసీబీ) ఎదుట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్‌రెడ్డి, రమేష్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని కోరారు. జీవో సంఖ్య 36 అమలు చేసి ఉద్యోగులకు మధ్యంతర భృతి, గ్రాట్యుటీ, రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలన్నారు. 2019 తరవాత చేరిన ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, సీఈవో శంకర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు తులసి, మురుగన్, పట్టాభి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రామ్మూర్తి, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

యాదమరి: కేకు కోస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

శ్రీరంగరాజపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే థామస్

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

యాదమరి, న్యూస్‌టుడే: ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. సోమవారం జోడిచింతల వద్ద ఆయన క్రైస్తవులు, నాయకులతో కలిసి కేకు కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి కానుకలు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు మురార్జీయాదవ్, ప్రధాన కార్యదర్శి రబీ, జనసేన మండల అధ్యక్షుడు కుమార్, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ చిత్ర, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి హేమగిరి, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి అమరనాథనాయుడు, మతపెద్దలు పాల్గొన్నారు. **చిత్తూరు(సంతపేట):** జైనగర్ కాలనీలోని బైబిల్ ఫెలోషిప్ చర్చిలో హోరెబ్ కార్నర్‌స్టోన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు, వితంతువులు, పేదలకు దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు రబికుమార్, రెవరెండ్ రాబర్ట్, రెవరెండ్ జోబ్ పాల్గొన్నారు. **శ్రీరంగరాజపురం:** గాస్పెల్ ఫర్ నేషన్స్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుల్లూరు చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే థామస్ ప్రసంగించారు. పాస్టర్లు, క్రైస్తవ సోదరులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ● **పుత్తూరు:** తిరుమలకుప్పం చర్చిలో వేడుకల్లో ఎమ్మెల్యే భానుప్రకాష్ పాల్గొని మాట్లాడారు. ఆయన్ను గ్రామస్థులు సత్కరించారు.

రహదారికి చక్కటి రూపం..

గంగాధరనెల్లూరు: జీడీనెల్లూరు నుంచి అయిదు కిలోమీటర్ల దూరం పొడవునా ముసలయ్యగారిపల్లె వరకు తారుమార్గం సోమవారానికి పూర్తయింది. మండల పరిధిలో జరుగుతున్న చిత్తూరు-తచ్చూరు జాతీయ రహదారి నిర్మాణ పనులకు అవసరమైన వస్తువులను గుత్తేదారులు ప్రతిరోజూ ఈ మార్గం ద్వారానే భారీ వాహనాల ద్వారా కొన్నేళ్లుగా తరలిస్తూ వచ్చారు. దీంతో ఈ మార్గం దెబ్బతిని కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి వీలులేకుండా మట్టిమార్గంగా మారింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో దీనికి మరమ్మతు చేయాలని పలు మార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పందించి ఈ మార్గాన్ని చక్కటి తారుమార్గంగా తీర్చిదిద్దింది.

భూముల దస్త్రాలు ఇవ్వండి.. గంగాధరనెల్లూరు: చిత్తూరు-పుత్తూరు మార్గంలో జీడీనెల్లూరు సమీప మోతరంగనపల్లె వద్ద గతంలో లిడ్‌క్యాప్‌కు ప్రతిపాదించాలని తలచిన 400 ఎకరాలకు సంబంధించిన దస్త్రాలను రెవెన్యూ అధికారులకు ఇవ్వాలని తహసీల్దారు శ్రీనివాసులు రైతులను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో లిడ్‌క్యాప్‌కు ప్రతిపాదించిన భూములను ఏపీఐఐసీకి బదలాయిస్తామన్నారు. వాటిని ఏపీఐఐసీకి ఇస్తే పరిహారానికి అర్హులైన రైతుల జాబితా రూపొందిస్తామన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నగరి, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో మంజుల పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసే వారికి ఉచితంగా టీషర్టులు అందించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. శిబిరంలో 48 యూనిట్లు రక్తదానం చేశారు. ప్రిన్సిపల్ వేణుగోపాల్, లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్‌పర్సన్ హెచ్.ప్రభాకరరాజు, రక్తనిధి ఇన్‌ఛార్జి వైద్యులు స్పందన, కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ కన్వీనర్ స్వాతి, ఎన్‌సీసీ అధికారి భాస్కరరాజు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ గోపి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శక్తివేలు, హరిహరన్ పాల్గొన్నారు.

నూతన పంచాయతీగా కేటాయించాలి

పాలసముద్రం: నరసింహాపురం నుంచి టీవీఎన్‌పురం గ్రామాన్ని విభజించి నూతన పంచాయతీగా కేటాయించాలని టీవీఎన్ఆర్‌పురం గ్రామ, పరిసర ప్రాంతాల ప్రజలు సోమవారం నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీవో సతీష్‌రాజు, సర్పంచి అమరావతికి విన్నవించారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, కార్యదర్శి జయశంకర్, చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు. **జీడీనెల్లూరు:** తూగుండ్రం పంచాయతీ విభజనకు నిర్వహించిన గ్రామసభలో ఎక్కువమంది ప్రజలు ఆమోదం తెలిపారు. గ్రామస్థుల వినతి మేరకు డిప్యూటీ ఎంపీడీవో శివయ్య అధ్యక్షతన సర్పంచి శ్రీబాబు, ఎంపీటీసీ సభ్యురాలు వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శి శిరీష సమక్షంలో అఖిలపక్ష నేతలు, పంచాయతీ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు.

శుద్ధ జల కేంద్రం ప్రారంభం.. పెనుమూరు: ఉగ్రాణంపల్లెలో గ్రామస్థులు సొంత నిధులు వెచ్చించి శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచి మురళీకుమార్‌రెడ్డి, గ్రామపెద్ద గుణశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు విరాళాలు అందజేశారు. రూ.లక్ష నిధులు సేకరించి ఓ గది ఏర్పాటుచేసి యంత్రాలు అమర్చారు. ఈ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించామని సర్పంచి తెలిపారు. ధీరజ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కనకరాజులు రెడ్డి, గోవిందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి సహకరించారన్నారు.

శిరస్త్రాణం వినియోగించండి.. పూతలపట్టు: వాహనదారులు శిరస్త్రాణం తప్పక వినియోగించాలని సీఐ గోపి కోరారు. చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిపై ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట శిరస్త్రాణ వినియోగంపై సోమవారం పలు హోర్డింగ్‌లను ఆయన ఏర్పాటుచేసి వాహనదారులకు అవగాహన కల్పించారు.

ఉపాధి హామీ పథకం రద్దుకు కుట్ర.. పుత్తూరు: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని దశల వారీగా రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని పట్టణ సీపీఐ, సీపీఎం కార్యదర్శులు మహేష్, వెంకటేష్ విమర్శించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. **నగరి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్ చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన ప్రదర్శన చేశారు.

పంచాయతీని విభజించవద్దు.. యాదమరి: కీనాటంపల్లి పంచాయతీలో ఉన్న తమ గ్రామాన్ని వేరుచేయొద్దని ఎగువ గుట్టకిందవూరు గ్రామస్థులు ఎంపీడీవో వీరేంద్రను సోమవారం విన్నవించారు.

ఏఐ పాత్ర కీలకం.. పుత్తూరు, న్యూస్‌టుడే: జీవశాస్త్ర పరిశోధనల్లో ఏఐ పాత్ర ఎంతో కీలకమని ఎస్వీయూ ఆచార్యులు అప్పారావు పేర్కొన్నారు. 'జీవశాస్త్ర పరిశోధనల్లో ఏఐ పాత్ర' అంశంపై జాతీయ అంతర్జాల సదస్సు సోమవారం నిర్వహించారు. సదస్సుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ముత్తుమిళరసన్, కన్వీనర్ సుజన, అధ్యాపకులు కోటేశ్వరరావు, పద్మావతి, హరిబాబు, నాగేశ్వరరావు, నరసింహులు, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైలు ఏర్పాటు చేయాలి

హోంమంత్రి అనితకు వినతిపత్రం అందజేస్తున్న విజయబాబు

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలో సబ్‌జైలు ఏర్పాటు చేయాలని హోంమంత్రి అనితకు వినతిపత్రం అందజేశానని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నందిమంగళం రెవెన్యూ ఎన్జీవో కాలనీ వద్ద 2011లో అధునాతన సబ్‌జైలు నిర్మాణానికి రెండెకరాల ప్రభుత్వ భూమి కేటాయించి రూ.5 కోట్లు కేటాయించారన్నారు. పనులు ప్రారంభ దశలోనే నిలిచాయని, ఏదైనా కేసులో రిమాండ్ విధిస్తే 70 కిమీ దూరంలోని సత్యవేడు, శ్రీకాళహస్తికి వెళ్లాల్సి వస్తోందన్నారు. పుత్తూరులో మూడు కోర్టులు ఉన్నందున అప్పట్లో కేటాయించిన స్థలంలోనే సబ్‌జైలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

'ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అభివృద్ధి పనులు'

నింద్ర: ఎంపీపీ భాస్కర్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

నింద్ర, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతన ఎంపీపీ భాస్కర్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. దారితప్పిన ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రజలకు ఉపయోగపడేలా నూతన ఎంపీపీ చొరవ చూపాలన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. మాజీ మంత్రి రోజా వల్ల తాము ఇబ్బందులు పడ్డామని వడమాలపేట జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల తెదేపా కార్యదర్శి విజయ్‌కుమార్, చక్రపాణిరెడ్డి, గంధమనేని రాజేష్, హరీష్‌నాయుడు, నాగభూషణంరాజు, మనోహర్‌నాయుడు, మురళినాయుడు, రవినాయుడు, దశరథవాసు, తంగరాజ్ పాల్గొన్నారు. **విజయపురం:** మండల అభివృద్ధిపై సమన్వయంతో అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే భానుప్రకాష్ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఎంపీపీ లక్ష్మీపతిరాజు అధ్యక్షతన మండల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజమ్మ పాల్గొన్నారు. **పుత్తూరు:** తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన షణ్ముగరెడ్డి.. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను తిరుపతిలోని ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ డీఎస్ గణేష్, పట్టణ తెదేపా అధ్యక్షుడు గాలి జీవరత్నం, తుడా మాజీ డైరెక్టర్ ధనంజయులునాయుడు, ఎస్‌బీఆర్‌పురం సర్పంచి మణిరాజు, నాయకులు కృష్ణారెడ్డి, లక్ష్మీపతి పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల స్వైర విహారం

బంగారుపాళ్యం: జంబువారిపల్లె, మడుపోలూరు గ్రామాల్లోని పంటలపై ఏనుగుల గుంపు ఆదివారం రాత్రి స్వైర విహారం చేసింది. గంగాధర్, వెంకటాద్రినాయుడు, వెంకటేశ్ తదితర రైతులకు చెందిన అరటి మామిడి, మిరప, వరినారు పంటలను అవి తిని విరిచేశాయి. ఆయా పంటలను ఎఫ్‌బీవో పద్మావతి సోమవారం పరిశీలించారు. మూడ్రోజులుగా జంబువారిపల్లె అటవీ ప్రాంతంలో మాటు వేసిన ఈ గుంపు ఆదివారం రాత్రి మడుపోలూరులోని పంటలపైకి వచ్చి తిని నాశనం చేశాయి. గ్రామంలోకి చొరబడతాయేమోనని గ్రామస్థులు రాత్రి జాగరణ చేశారు.

నాలుగు టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

నింద్ర: నెట్టేరి కూడలి మీదుగా నగరి వైపు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనంలో నాలుగు టన్నులు బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ బియ్యాన్ని తహసీల్దారు ఈశ్వర్‌కు అప్పగించామని ఎస్సై మల్లికార్జున తెలిపారు. బియ్యం తరలించిన నగరి రూరల్ మండలం కీళపట్టు దళితవాడకు చెందిన కార్తిక్‌రాజ్, విక్రమ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. **కార్వేటినగరంలో..** స్థానిక శివాలయానికి చెందిన బాలాజీ అక్రమంగా రేషన్ బియ్యాన్ని కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి నిల్వ ఉంచారని వీఆర్వో మోహన ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించి గోదాంలో నిల్వ ఉంచిన 135 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తేజస్విని తెలిపారు. వాటిని పంచాయతీకి అప్పగించామని, కేసు నమోదు చేశామని చెప్పారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

లక్ష్మయ్య

ఐరాల, న్యూస్‌టుడే: 35-యర్లంపల్లె పంచాయతీ గుట్టకింద ఎస్సీ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువు కట్ట కిందపడి మృతి చెందిన ఘటన సోమవారం వెలుగుచూసింది. ఎస్సై జయశ్రీ కథనం మేరకు గుట్టకింద ఎస్సీ కాలనీకి చెందిన కె.లక్ష్మయ్య(40) అలియాస్ ఎంగన్న ఈ నెల 16న పనికి వెళ్తున్నట్లు భార్య శోభారాణికి చెప్పి వెళ్లాడు. ఎంతకూ ఇంటికి రాకపోవడంతో బంధువులు, ఇతర ప్రదేశాల్లో వెతికినా ఫలితం లేదు. దీంతో 20న పోలీసుస్టేషన్‌లో భార్య ఫిర్యాదు చేసింది. సోమవారం వీఎస్‌అగ్రహారం చెరువు కట్ట వద్ద దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మృతదేహాన్ని తీసి లక్ష్మయ్యగా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గణిత మేధావి రామానుజన్

చిత్తూరు విద్య: బృందావన పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

పుత్తూరు.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ చంద్రమౌళి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని బృందావన పాఠశాలలో వివిధ రకాల గణిత నమూనాలు ప్రదర్శించారు. క్విజ్, నాటికలు, నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించారు. కరస్పాండెంట్ శైలజా కుమారి, డైరెక్టర్ ప్రియ తేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పుత్తూరు:** ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన మహనీయుడు, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని, విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత విభాగం అధ్యక్షులు డాక్టర్ గాయత్రి, వైస్ ప్రిన్సిపల్ నరసింహులు పాల్గొన్నారు. **గుడిపాల:** పానాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈవో గణపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్‌రెడ్డి, చంద్రశేఖర్, హెచ్ఎం శ్రీకిరణ్, మధు, శారద పాల్గొన్నారు. **తవణంపల్లె:** తొడతర జడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెనుమూరు:** జీడీనెల్లూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు గణిత ప్రయోగాలు ప్రదర్శించారు. **చిత్తూరు గ్రామీణ:** తుమ్మింద ఉన్నత పాఠశాలలో బాలగణితావధానం జరిగింది. పృచ్ఛకులుగా విశ్రాంత ఉపాధ్యాయులు విశ్వనాథ్, చిన్నతంబి, సీకే.అమరనాథ్‌రెడ్డి వ్యవహరించగా గణితావధానులు చాముండి, శ్వరణ్ సమాధానాలు చెప్పి అబ్బురపరిచారు. హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు అరుణశివప్రసాద్, పాపుదేశి ఫౌండేషన్ సభ్యురాలు మౌనిక, అరుణ, లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీనివాసమూర్తి, హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

తొలగిన ఆటంకం

బైరెడ్డిపల్లె: మండలంలోని మిట్టపల్లె-నాగిరెడ్డిపల్లె రోడ్డు నిర్మాణ పనులను తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు సోమవారం పర్యవేక్షించారు. ఏడాది క్రితం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా.. స్థల వివాదంతో ఆటంకం ఏర్పడింది. స్థానికులు సమస్యను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

పుంగనూరు: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే జనవాణి కార్యక్రమ ఉద్దేశమని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నా రాయల్ తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనవాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

పిచ్చిమొక్కల తొలగింపు

కల్లూరు, న్యూస్‌టుడే: సదుం మండలం రంగనాథమిట్ట నుంచి కల్లూరు-రొంపిచెర్ల వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించినట్లు పుంగనూరు డివిజన్ ఆర్‌అండ్‌బీ డీఈఈ వెంకటయ్య సోమవారం తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సోమల విద్యార్థి

సోమల, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు సోమల ఉన్నత పాఠశాల విద్యార్థి దర్శక్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు హేమసుధాకర్ తెలిపారు. రెండు రోజుల కిందట చిత్తూరులో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. సోమవారం పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి దర్శక్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

కొత్తపల్లె విద్యార్థులు

జీఎల్ఎస్ ఫారం విద్యార్థులు

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించి

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలంలోని కొత్తపల్లె, జీఎల్ఎస్ ఫారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం 'ప్రతిభా పాటవ' పోటీల్లో క్విజ్ నిర్వహించారు. కొత్తపల్లెకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు తరుణ, నిఖిల, 8వ తరగతి విద్యార్థిని తేజన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు రమణారావు బహుమతులు పంపిణీ చేశారు. ❖ జీఎల్ఎస్ ఫారం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు పూర్ణచంద్, నితిన్, చైతన్య ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. హెచ్ఎం పట్టాభిరామన్ బహుమతులు అందించారు.

కాలనీలు.. మురుగుతున్నాయ్..!

◆ దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోనే మేజర్ గ్రామ పంచాయతీ కల్లూరు. అయితే కొత్తకాలనీలో మాత్రం పారిశుద్ధ్య నిర్వహణ గాడితప్పింది. కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి మురుగు రోడ్లపైనే ఉంటోంది. దీనికి తోడు దుర్వాసన, దోమలు విజృంభించడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల కారణంగా తరచూ రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు.

ఇదీ 200లకు పైగా గృహాల పరిస్థితి..

కాలనీలో 200లకు పైగా గృహాలు, ప్రధాన వీధితో కలిపి తొమ్మిది వీధులు ఉన్నాయి. వైకాపా హయాంలో కాలనీలో కాలువలు నిర్మిస్తామని అంచనాలు వేసి హామీని విస్మరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 30లక్షలతో రెండు మురుగు కాల్వలు నిర్మించారు. అయితే కాలనీలో పూర్తిస్థాయిలో కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.

వీధిలో ప్రవహిస్తున్న మురుగు

సొంత నిధులతో పైపులు

కల్లూరు కొత్తకాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు బురదగా మారుతున్నాయి. దీంతో వృద్ధులు, చిన్నపిల్లలు కిందపడి గాయపడిన సందర్భాలు అనేకం. అధికారులు సమస్యకు పరిష్కారం చూపకపోవడంతో కాలనీలోని కొంతమంది సొంత డబ్బుతో ఇళ్ల నుంచి పైపులు ఏర్పాటు చేసుకుని మురుగు నీటిని ప్రధాన కాలువలకు మళ్లించారు. ఆ నీరు కూడా సరిగా కాలువలోకి చేరుకోకపోవడంతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: బీసీ కాలనీలో దోమలు పెరిగిపోయాయి. – **వెంకటేశులు**

సమాధానం: కాలనీలో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.
– ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

వేతన బకాయిలు మంజూరు చేయాలి

చిత్తూరు నగరం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం(డీసీసీబీ) ఎదుట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్‌రెడ్డి, రమేష్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని కోరారు. జీవో సంఖ్య 36 అమలు చేసి ఉద్యోగులకు మధ్యంతర భృతి, గ్రాట్యూటీ, రూ. 5లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలన్నారు. 2019 తరవాత చేరిన ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, సీఈవో శంకర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు తులసి, మురుగన్, పట్టాభి, సుబ్రహ్మణ్యం రెడ్డి, రామ్మూర్తి, జయచంద్ర పాల్గొన్నారు.

ఆక్రమణ అడ్డుకోవాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు ప్రాంతాల ప్రజలు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి ఉన్నతాధికారులకు వినతులు అందజేశారు. ❖ తమ స్థలానికి హద్దులు గుర్తించాలని కుప్పం మండలం పైబాట కాలనీకి చెందిన కామాక్షి విన్నవించారు.

❖ పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయ భూమి ఆక్రమణకు కొత్తపల్లి గ్రామానికి చెందిన భూస్వామి కుట్ర చేస్తున్నాడని చౌడేపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీ తోట కురప్పల్లికి చెందిన లోకనాథరాజు విన్నవించారు.

ఎన్నిక ఏకగ్రీవం

సోమల, న్యూస్‌టుడే: మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రానికి చెందిన జీసీకే ప్రసాద్‌ను మండల అధ్యక్షుడిగా, గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శిగా ఎస్వీ రమణ, కోశాధికారిగా జనార్దన, సహాధ్యక్షులుగా సుజాత, జయప్రకాష్, మహిళా అధ్యక్షురాలిగా ఇందిరాంబతో పాటు జిల్లా కౌన్సిలర్లు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం

సదాశివారెడ్డి. ఈశ్వర మహేంద్ర

కల్లూరు: నగరిలో జరిగిన జిల్లా యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పులిచెర్ల మండలానికి చెందిన సదాశివారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షుడిగా, ఈశ్వర మహేంద్ర జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

పలమనేరులో..

భాస్కర్, సాలేహా

పలమనేరు: మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా భాస్కర్, కార్యదర్శిగా సాలేహా ఎన్నికైనట్లు ఆ సంఘ జిల్లా నాయకుడు కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం సంఘ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సోమలలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు

.. **సోమల, న్యూస్‌టుడే:** మండల కేంద్రంలో డా.బీఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకుడు మురళి పేర్కొన్నారు. స్థానిక అభయాంజనేయస్వామి ఆలయం వద్ద సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా మురళి, కోశాధికారి శివరామ్ తదితరులను ఎన్నుకున్నారు.

పుంగనూరు గ్రామీణ: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో...

కుప్పం పట్టణం: రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాగరాజ్

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రముఖులు నివాళి అర్పించారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్, కేఈసీ ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్ నివాళి అర్పించారు. చౌడేపల్లె మండలం ఎ.కొత్తకోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రంగులతో రామానుజన్ చిత్రాన్ని గీశారు.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం, చౌడేపల్లె, శాంతిపురం

పెరుగుతున్న రోగుల సంఖ్య

పుంగనూరులోని ఏరియా ఆస్పత్రిలో రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం ఓపీ 400లకు చేరింది. వర్షాకాలం పోయి మంచు కాలం రావడంతో పిల్లలు, పెద్దలు దగ్గు, జలుబు, జ్వరాల బారిన పడుతున్నారు. ఈ విషయమై ఆస్పత్రి వైద్యాధికారి హరగోపాల్‌ను సంప్రదించగా.. ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో పరీక్షలు చేస్తున్నామని.. మందులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రోగాల బారిన పడిన వారు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు.
– న్యూస్‌టుడే, పుంగనూరు

గొలుసు చోరీ

పుంగనూరు గ్రామీణ: గంగవరానికి చెందిన భారతి సోమవారం సొంత పనుల నిమిత్తం బస్సులో పుంగనూరుకు బయలుదేరారు. ఈ క్రమంలోనే బస్సులో గుర్తు తెలియని మహిళలు ఆమె మెడలోని 35 గ్రాముల బంగారు గొలుసును చోరీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై అశ్వర్థనారాయణ తెలిపారు.

పాతకక్షలతో దాడి

పుంగనూరు గ్రామీణ: దిగువచింతవారిపల్లెకు చెందిన అంజప్ప, భార్య స్వర్ణ సోమవారం పొలం పనులు చేసుకుంటుండగా... పట్టణంలోని ఈస్టుపేటకు చెందిన ప్రసాద్ పాతకక్షలతో అంజప్ప ఇంటిపై దాడి చేసి తలుపు, కిటికీలు ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రసాద్‌తో పాటు భార్య ప్రమీల, కుమారుడు గుణశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు.

సీఎం సహాయ నిధి వరం

పుంగనూరు: సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పట్టణ తెదేపా నాయకుడు సుకుమార్ బాబు అన్నారు. బాధితులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం అందించారు. పట్టణానికి చెందిన అంజమ్మకు రూ.లక్ష, శైలజకు రూ.51వేలు మంజూరైందన్నారు.

సమన్వయంతో పని చేయాలి

పలమనేరు: పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సునీల్‌కుమార్‌చౌదరి ఎమ్మెల్యేను కలిశారు.

చెస్ పోటీలో ప్రతిభ.. చౌడేపల్లె: చిత్తూరులో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి ఉద్యోగుల చెస్ పోటీల్లో మండలసర్వేయర్‌గా పనిచేస్తున్న మురళీకృష్ణ విజేతగా నిలిచారు.

ఇది బండి కాదు మొండి

ఆర్టీసీ బస్సులు ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పలమనేరు నుంచి కుప్పం వెళ్లే బస్సు సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కమ్మనపల్లె వద్ద మొండికేసింది. దీంతో చేసేదేమీ లేక ప్రయాణికులు మరో బస్సులో గమ్యస్థానం చేరుకున్నారు. – న్యూస్‌టుడే, పలమనేరు

ఆగిన నిర్మాణం.. తప్పని అసౌకర్యం

శాంతిపురం మండలం కొలమడుగు గ్రామ సచివాలయం వద్ద కార్యాలయ సిబ్బందితో పాటు సందర్శకుల సౌకర్యార్థం గత ప్రభుత్వంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. నిధుల కొరత వల్ల నిర్మాణం అలంకారప్రాయంగా మారింది. కాలకృత్యాలకు సమీప పొలాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది వాపోతున్నారు. నిర్మాణం పూర్తికి అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
మంగళవారం డిసెంబరు 23, 2025

ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తున్న విద్యార్థి. చిత్రంలో కలెక్టర్, తదితరులు

భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

అమలాపురం పట్టణం: శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత పెంపొందించేందుకు జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన తోడ్పడుతుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా సైన్సు అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కలెక్టర్ మహేష్‌కుమార్ ప్రారంభించారు. డీఈవో పి.నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అధికారులతో కలిసి సైన్స్ నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు.

పాఠశాల బస్సుల్లో సాంకేతిక లోపాలపై నోటీసులు

రాజోలు, న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు బస్సుల నిర్వహణ, రవాణాలో నిబంధనలను తప్పక పాటించాలని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రహదారి భద్రత, ప్రమాదాల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం ఆయన తాటిపాకలోని వేద విద్యా సంస్థలకు చెందిన 30 బస్సులను తనిఖీ చేశారు. 6 బస్సుల్లో సాంకేతిక లోపాలను గుర్తించి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామన్నారు. ఈ తనిఖీలు నెలాఖరు వరకు నిర్వహిస్తామని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఓలేటి శ్రీనివాస్, షణ్ముఖశ్రీనివాస్ పాల్గొన్నారు.

ముక్కోటికి ఆలయాల ముస్తాబు

ఆత్రేయపురం, అంతర్వేది, మామిడికుదురు: ఈ నెల 30 ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి, అప్పనపల్లి బాలబాలాజీ ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. ఆలయాల్లో స్వామివార్లు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిస్తారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వాడపల్లిలో ఆలయ ప్రాకార మండపాలు, గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఏసీ నాగవరప్రసాద్ తెలిపారు. ఆనవాయితీ ప్రకారం పల్లిపాలెం అగ్నికులక్షత్రియులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాల అభిషేకం చేస్తారన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుద్దీపాలంకరణలో వాడపల్లిలో శ్రీవారి ఆలయం

మాకూ ఓ పంచాయతీ కావాలి

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

దేశానికి పల్లెలు పట్టుగొమ్మలైతే.. వాటి ప్రగతికి పంచాయతీ వ్యవస్థ వేరు వంటిది. ఇందులో కీలక మార్పులకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. శివారు గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది వీలుకాకుంటే పాలన సౌలభ్యంగా ఉండేలా మార్పులు చేర్పులు చేయనున్నారు.

నాలుగు దరఖాస్తులు..

జిల్లాలో ప్రస్తుతం 385 పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటివరకు నాలుగు మండలాల నుంచి కొత్త పంచాయతీల ఏర్పాటుకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాట్రేనికోన పంచాయతీ విభజనను పాలకవర్గ సభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. మిగిలిన వాటిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆ దరఖాస్తులపై డిప్యూటీ ఎంపీడీవో, ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐతో కూడిన బృందం సర్వే చేస్తుంది. 2011 లెక్కల ప్రకారం జనాభా, ప్రస్తుత ఓటర్లు, ఆదాయ వనరులపై ఆరా తీస్తున్నారు.

◆ మండల కేంద్రం కాట్రేనికోన పంచాయతీని పాలనా సౌలభ్యం కోసం రెండుగా విభజించాలని అధికారులు భావించారు. ఈ ప్రతిపాదనను పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు వ్యతిరేకించారు. పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి విభజనకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది.

చిన్న గ్రామాల నుంచి డిమాండ్లు

ఈ గ్రామాల నుంచి..

◆ అల్లవరం మండలంలోని నక్కా రామేశ్వరం గ్రామస్థులు తమకు ప్రత్యేక పంచాయతీ కావాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఈ గ్రామం మూడొంతులు కొమరగిరిపట్నం, ఒక వంతు సామంతకుర్రు పల్లిపాలెం పంచాయతీలో ఉన్నాయి.

◆ అమలాపురం మండలం పేరూరు. మేజరు పంచాయతీగా కొనసాగుతోంది. ఇందులో కొంకాపల్లి ఉంది. తమ గ్రామం అమలాపురం పురపాలక సంఘానికి దగ్గరగా ఉన్నా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఏదైనా అవసరం ఉంటే 5 కి.మీ. నడిచి పేరూరు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

◆ కొత్తపేట మండలం పరిధిలో పలివెల పంచాయతీలో పూజారిపాలెం ఉంది. శివారు గ్రామం కావడంతో రహదారులు, తాగునీరు, ఇతర సౌకర్యాలకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు.

కాట్రేనికోన: బ్రహ్మసమేధ్యం పంచాయతీ విభజనపై సోమవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు, గ్రామస్థులు

మిగతాచోట్ల పరిస్థితి..

పంచాయతీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో మరికొన్ని గ్రామాల్లో దీనిపై చర్చలు సాగుతున్నాయి. శివారు గ్రామాలను పంచాయతీలుగా చేస్తే ఏర్పడే లాభనష్టాలను అక్కడి నాయకులు బేరీజు వేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

జిల్లాలో పంచాయతీల విభజనకు సంబంధించి నాలుగు దరఖాస్తులు వచ్చాయి. వీటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికనకు ఉన్నతాధికారులకు అందజేస్తాం. వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం. **-శాంత లక్ష్మి, డీపీవో**

వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

అమలాపురం గ్రామీణం: వినియోగదారుల హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సూచించారు. సమనస దిల్లీ పబ్లిక్ స్కూల్లో జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మోసాలకు లోనుకాకుండా వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన వస్తువులు, సేవలు పొందే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉందన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ మాట్లాడుతూ తూకాలు, కొలతల్లో మోసాలపై 1967, 1915 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు. జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, నగదు పురస్కారాలను అందించారు. కోకోఫెడ్ ఛైర్మన్ అరిగెల బలరామమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, దిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ నంద్యాల మనువిహార్, శ్రీనివాస్, నగేష్, బి.వి.సత్యనారాయణ, శ్రీనివాస ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో

ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం

అల్లవరం: పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని డీఈవో నాగేశ్వరరావు అన్నారు. సోమవారం అల్లవరం జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులను సామర్థ్యాలపై వారిని పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడమే ధ్యేయంగా వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలసత్వం వహిస్తే చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

చేయి తడిపితేనే చేను చూసేది!

కట్టు తప్పుతున్న సర్వేయర్లు

ఈనాడు, కాకినాడ

రెవెన్యూలో కీలకమైన సర్వే శాఖ గొలుసు తప్పుతోంది. బాధితుల అవసరాలను సొమ్ము చేసుకుంటున్నారు. పైసలిస్తేనే పొలంలోకి వస్తున్నారు. లేకుంటే నెలలు తరబడి కాలయాపన చేస్తూ రైతులను తిప్పుతున్నారు. కొందరు భూమిలోకి వెళ్లకుండానే సర్వే చేసినట్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సైతం తప్పుబడుతున్నారు. ఇటీవల వివిధశాఖల తీరుపై ప్రభుత్వం సేకరించిన సంతృప్తిస్థాయి నివేదికల్లో సర్వేయర్ల తీరుపై అంతటా పెదవివిరుపే వినిపిస్తుంది.

సర్వేలో రెవెన్యూ, సర్వేశాఖ సిబ్బంది

ఇదీ సర్వేశాఖ పనితీరు..

అంబేడ్కర్ కోనసీమ (శాతాల్లో)	అవును	లేదు
సర్వేయర్ మీకు నోటీసు ఇచ్చారా?	79.5	20.5
క్షేత్రస్థాయికి వచ్చి సర్వే చేశారా..?	76.7	23.4
సర్వేయర్‌కి డబ్బులు ఇచ్చారా?	25.6	74.4

వారికి ఇక్కట్లు.. వీరికి కాసులు

గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీసర్వే రైతులను చిక్కుల్లోకి నెట్టింది. సాగు విస్తీర్ణం తగ్గించి చూపడం, పట్టా భూములను అసైన్డ్ భూములుగా నమోదు చేయడంతో మరలా సర్వేలు చేయించాల్సి వస్తోంది. జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఒక సర్వే నంబర్‌లోని భూమి మొత్తం ఒకే రైతు పేరుపై చూపడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమైపోతున్నారు. వీటిపై అర్జీలు ఎక్కువగా రావడంతో జాయింట్ ఎల్‌పీఎంలను సబ్ డివిజన్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇక్కడే సర్వేయర్లు చేతివాటం చూపుతున్నారు. అడిగినంత ఇస్తే క్షేత్రస్థాయికి వచ్చి కొలతలు వేస్తున్నారు. లేకుంటే కాళ్లరిగేలా తిప్పించుకుంటున్నారు. కొన్ని అర్జీలను తిరస్కరిస్తున్నారు. ఉన్నతాధికారులు దీనిపై ప్రత్యేక దృష్టిసారించి పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు.

సర్వేశాఖాపరంగా సంతృప్తిస్థాయిల్లో జిల్లాల ర్యాంకులు	
కాకినాడ	7
తూర్పుగోదావరి	18
కోనసీమ	14

ఉపాధి పని దినాల పెంపు

వేతనదారులకు ఆర్థిక ఊరట

న్యూస్‌టుడే – రావులపాలెం పట్టణం, గ్రామీణం

ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకంలో పనిదినాలు 100 రోజులు ఉండేవి. వీటిని 125 రోజులకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఈ పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, వేతనదారులకు మేలు చేకూరనుంది.

3.36 లక్షల మందికి ప్రయోజనం

అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని 22 మండలాల్లో 385 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జాబ్ కార్డులు 2.2 లక్షలు ఉండగా ఉపాధి శ్రామికులు 3.36 లక్షల మంది ఉన్నారు. జిల్లాలో జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పాడి పశువులకు గోకులం షెడ్లు, మ్యాజిక్ డ్రెయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం, ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్నారు. రోజుకు శ్రామికులు గరిష్ఠ వేతనం రూ.307 పొందుతున్నారు.

ఉపాధి పనులు చేస్తున్న శ్రామికులు

త్వరలోనే అమలు

వంద రోజుల నుంచి 125 రోజులకు పనిదినాలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే అమలు చేస్తాం. పనిదినాలు పెరగడం వల్ల వేతనదారులకు గరిష్ఠ ఆదాయం వస్తుంది.

-మధుసూదన్, డ్వామా పీడీ

సముద్రంపై బోటులో వెళ్తూ..

సంద్రం దాటెళ్లి చుక్కల మందేసి..

సముద్రం మధ్యలోని హోప్ ఐలాండ్(దీవి)లో పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది సోమవారం తరలి వెళ్లారు. తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ పరిధిలో ఈ దీవికి గాడిమొగ పీహెచ్‌సీ వైద్యుడు ఈశ్వర్, సిబ్బంది గంటన్నర బోటులో ప్రయాణించి వెళ్లి అక్కడ ఉన్న నలుగురు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కాకినాడ పోర్టు నుంచి ప్రత్యేక బోటులో హోప్ ఐలాండ్ సమీపానికి చేరుకున్న తర్వాత మరో మినీ ఫైబర్ బోటుపై ఆ దీవికి చేరుకున్నారు. ఒడ్డుకు కొంత దూరంలో దిగి నీటిలో నడిచి వెళ్లారు. సాయంత్రం మళ్లీ తిరిగి వచ్చారు. **-న్యూస్‌టుడే, తాళ్లరేవు**

కానిస్టేబుల్‌కు డీజీపీ ప్రశంసా పతకం

అమలాపురం పట్టణం: అమలాపురం పట్టణానికి చెందిన కానిస్టేబుల్ పి.శివకుమార్ సేవలకు డీజీపీ ప్రశంసా పతకం లభించింది. ఆయన ప్రస్తుతం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, సీఐ వీరబాబు తదితరులు అభినందించారు.

అన్నదాత.. నష్టాల మోత

నేడు జాతీయ రైతుల దినోత్సవం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ప్రకృతి విపత్తులు వెన్నువిరిచినా.. తెగుళ్లు తీరని నష్టం కలుగజేసినా.. చీడపీడలు చుట్టుముట్టినా.. పెట్టుబడులు భారమైనా.. గిట్టుబాటు ధర పరిహాసం చేసినా.. అప్పులు కుప్పలుగా పెరిగినా.. అన్నదాత కాడి వదలలేని పరిస్థితి. **నేడు జాతీయ రైతు దినోత్సవం** సందర్భంగా ధాన్యాగారంగా పేరొందిన జిల్లాలో పరిస్థితిపై కథనం.

సాగు విస్తీర్ణం తగ్గుతూ..

జిల్లాలో 15 ఏళ్లుగా సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. గతంలో 2.23 లక్షల ఎకరాల్లో సాగు చేయగా.. ప్రస్తుతం 1.79 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. గతంలో 12వేల ఎకరాల్లో ఉండే ఆక్వా సాగు ప్రస్తుతం 49 వేల ఎకరాలకు చేరుకుంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాల్లో సాగవుతోంది.

దిగుబడి దిగాలు..

వరి సాగులో పెట్టుబడులు పెరిగి, దిగుబడులు తగ్గిపోతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఎకరాకు 30-35 బస్తాల వరకు దిగుబడి వచ్చేది. తుపాన్లు, భారీ వర్షాల కారణంగా 15-20 బస్తాలకు మించి రావడం లేదు. ఎకరాలకు 10 వేలకు పైగా నష్టం వస్తోంది.

యంత్రాల కొరత..

పంట చేతికొచ్చాక ఒబ్బిడి చేసుకోవడానికి వరికోత యంత్రాలు కొరత వేధిస్తోంది. జిల్లాలో 60 యంత్రాలను మాత్రమే రాయితీపై అందించారు. వీటిని పొందడానికి రైతు బృందాలుగా ఏర్పడాలని మెలిక పెట్టడంతో సఖ్యత కుదరడం లేదు. జిల్లాలో 3.88 కోట్లతో 135 పవర్ టిల్లర్లు, ఇతర యంత్రాలను అందజేశారు.

నిలిచిన సూక్ష్మధాతు పోషకాలు..

తెదేపా ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2019 వరకు 10,225 మెట్రిక్ టన్నుల జింకు, జిప్సం, బోరాన్, రైతులకు రాయితీపై అందించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక వీటిని పూర్తిగా గాలికొదిలేశారు.

కౌలు రైతులకు దక్కని రుణాలు

జిల్లాలో 90 శాతం మంది కౌలు రైతులే. కౌలు రైతులకు రూ.187 కోట్లు రుణాలు అందించాలనేది లక్ష్యం కాగా.. కేవలం రూ.70 కోట్లుతో సరిపెట్టారు.

● జిల్లా వివరాలు ● సాగు విస్తీర్ణం: 1.79 లక్షల ఎకరాలు ● భూ యజమానులు: 1,34,449 ● కౌలు రైతులు: 1,20,157 ● సీసీఆర్ కార్డులు ఉన్నవారు: 75,157

మావయ్య లాగే.. నేనూ చనిపోతా..

విద్యార్థి బలవన్మరణం

అమలాపురం పట్టణం: మావయ్య మరణించారు. నేను చనిపోతానని చెప్పిన కొన్ని రోజుల్లోనే ఓ యువకుడు ఇంట్లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. పట్టణ ఎస్సై శ్రీనివాస్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మెట్లకాలనీకి చెందిన కొప్పన **దీపక్ రాజన్(18)** భట్నవిల్లిలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి శ్రీనివాస్ పదేళ్ల క్రితం మృతి చెందారు. అప్పటి నుంచి తల్లితో కలిసి అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. కొన్నాళ్లుగా వ్యసనాలకు బానిసయ్యాడు. పెయింటింగ్ పనులు చేసే అతడి మావయ్య శ్రీను రెండు వారాల క్రితం కాకినాడలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తల్లి కాకినాడ వెళ్లడంతో ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడు. కొన్ని రోజుల నుంచి నేనూ చనిపోతానని చెప్పేవాడని, ఈరోజు ఇలా జరిగిందని కుటుంబ సభ్యులు విలపించారు.

ఆరుగురు వ్రత పురోహితుల సస్పెన్షన్

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్రత పురోహితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో వి.త్రినాథరావు సోమవారం ఆదేశాలిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తుల నుంచి దానాల పేరుతో సొమ్ములు వసూలు చేశారనే అభియోగాలతో వీరిని విధుల నుంచి తప్పించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్సుతో ధర్మప్రచారంలో భాగంగా పాలకొల్లులో గోవింద మాల భక్త సంఘం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు ఆదివారం ఉదయం నిర్వహించారు. అన్నవరం నుంచి ఆరుగురు పురోహితులు వెళ్లి వ్రత పూజ నిర్వహించారు. వ్రత కథ పూర్తైన తర్వాత అన్నదానం, వస్త్రదానం పేరుతో భక్తుల నుంచి రూ.501, రూ.251 దక్షిణగా సొమ్ములు వసూలు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో విచారించి నిర్ధారణ కావడంతో పురోహితులు మంతా శ్రీరామమూర్తి, ప్రయాగ ఆంజనేయులు, తొయ్యేటి వెంకట నరసింహ హరనాథ సుబ్రహ్మణ్యం, మల్లాది గురుమూర్తి, పాలంకి సోమేశ్వర రావు, మొక్కరాల సతీష్‌లను సస్పెండ్ చేశారు. వ్రత గుమస్తా బీఎస్ఎన్ రాజుకు ఛార్జిమెమో ఇచ్చి 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తీరం దారిలో తాబేళ్లకు ఉరి

హోప్ ఐలాండ్ సముద్ర తీరంలో మృత్యువాత పడిన తాబేళ్లు

ఆలివ్ రిడ్లే తాబేళ్లు సముద్రంలో వందల మైళ్ల దూరం ప్రయాణించి గుడ్లు పెట్టేందుకు తీరానికి వస్తుంటాయి. ఈ క్రమంలో వాటిలో కొన్ని ఏటా ప్రాణాలు కోల్పోతున్నాయి. చేపల వేటకు వినియోగించే వలలు, మరబోట్లు కారణంగా గాయపడి మృతి చెందుతున్నాయి. తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ పరిధిలోని హోప్ ఐలాండ్ సముద్ర తీరానికి వీటి కళేబరాలు కొట్టుకొచ్చాయి. తీరం వెంబడి కనుచూపు మేర ఇవి కనిపిస్తున్నాయి.

-న్యూస్‌టుడే, తాళ్లరేవు



నైపుణ్య శిక్షణ.. ఉపాధి సాధన

న్యూస్‌టుడే, మామిడికుదురు

గెయిల్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురులోని పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో 2015 నుంచి నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా ఏటా అనేకమంది సాంకేతికంగా విజ్ఞానాన్ని పెంచుకుని వివిధ కొలువుల్లో స్థిరపడ్డారు. పలు కోర్సులతో పాటు కంప్యూటర్ శిక్షణ, ఆంగ్ల పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, భావవ్యక్తీకరణ నైపుణ్యాల పరంగా తీర్చిదిద్దుతున్నారు. జనవరి 5 నుంచి కొత్తగా ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు ప్రవేశాలకు సంబంధించి కోర్సులను సిద్ధం చేశారు.

ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఉద్యోగాల సాధన

గతేడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు వివిధ కోర్సుల్లో 327 మందికి శిక్షణ ఇవ్వగా ఇందులో 240 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. 2015 నుంచి 2025 ఆగస్టు వరకు చూస్తే 2,072 మంది శిక్షణ పొందారు. వీరిలో 1,377 మందికి కొలువులు దక్కాయి.

కోర్సులు ఇవే..

ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, ఇండస్ట్రియల్ వెల్డర్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్(నర్సింగ్), కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు 3 నెలలు, డ్రాఫ్ట్‌మెన్ మెకానికల్(ఆటో క్యాడ్)కు 2 నెలలు చొప్పున శిక్షణ ఇస్తారు. 18 నుంచి 27 ఏళ్లలోపు వారు దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంక్ ఖాతా సంఖ్య పత్రాలు అందజేయాలి.

కల్పించే సదుపాయాలు

ఎంపికైన విద్యార్థులకు ప్రతినెలా రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహకం అందజేస్తారు. మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తారు. శిక్షణకు సంబంధించి అవసరమైన అధ్యయన పుస్తకాలు, ఉచిత సామగ్రితో పాటు ఎన్ఎస్‌డీసీ ధ్రువీకరణ పత్రం అందజేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

జనవరి 5 నుంచి ప్రారంభమయ్యే ఉచిత శిక్షణ కోర్సులకు సంబంధించి ఆసక్తి ఉన్నవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. అర్హత ఉన్నవారిని ఎంపిక చేసి ఆయా కోర్సుల్లో పూర్తి శిక్షణ ఇస్తాం. అనంతరం వివిధ కార్పొరేట్, పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. దీనికి సంబంధించి మరిన్ని వివరాలకు 88979 99099 చరవాణి నంబరులో సంప్రదించాలి.

- ఎ.సురేష్, మేనేజర్, నైపుణ్య శిక్షణ కేంద్రం



(c) eenadu

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, వెంగళరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537792 /2537782, మొబైల్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)] **స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible] భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ [illegible] అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 09-01-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన [illegible]నది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 09-01-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత: శ్రీ గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: లేటు రాయుడు, C/o. డి.నెం.6-424, 2వ వీధి, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533105. సహ-ఋణగ్రహీత: శ్రీ గొంతిరెడ్డి వీర వెంకట లక్ష్మి, [illegible] C/o. డి.నెం.6-424, 2వ వీధి, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533105.

బకాయి మొత్తం: తేది.30.11.2025 నాటికి రూ.9,58,642/- (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

[illegible] స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 13,96,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,39,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 14,000/-

2 ఋణగ్రహీతలు : మరణించిన ముర్ల నాగ వీర ప్రభాకర్ రావు తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు చట్టపరమైన వారసులు: 1) శ్రీ ముర్ల భాను ప్రకాష్, తండ్రి: లేటు నాగ వీర ప్రభాకర్ రావు, డి నెం.1-33, ఫ్లోర్ మిల్ వీధి, అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా-533428. 2) శ్రీ ముర్ల నవీన్ కుమార్, తండ్రి : లేటు నాగ వీర ప్రభాకర్ రావు, డి నెం.1-33, ఫ్లోర్ మిల్ వీధి, అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా-533428. హామీదారు : శ్రీ ముంగరి చిట్టి బాబు, తండ్రి : లేటు బాబు రావు, డి నెం.1-91, గొండోలు గ్రామం & పోస్ట్, అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా-533428.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.28,15,050/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల పదిహేను వేల యాభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం నగర పంచాయితీ, యర్రవరం - రామవరం రోడ్డు, భారత్ పెట్రోల్ బంక్ దగ్గర, డి.నెం.2-6-538/4, ఆర్ ఎస్ నెం.451/1A3 నందు మొత్తం స్థలం 1190.89 చ॥గ॥ులలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 38.00 చ॥గ॥ులతో "పి జె విహార్" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 950.00 చ॥అ॥ులతో (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో & స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో) రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.203 శ్రీ ముర్ల నాగ వీర ప్రభాకర రావు (మరణించినారు మరియు ఆయన తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు 1) శ్రీ ముర్ల భాను ప్రకాష్, 2) శ్రీ ముర్ల నవీన్ కుమార్) వారికి చెందినది. స్థలం హద్దులు : తూర్పు : హక్కుదారులు యొక్క స్థలం (దాడి నాగేశ్వర రావు & ఎస్. మణి భాస్కర్), దక్షిణం : రోడ్డు, పడమర : కెనాల్ (డ్రెయిన్), ఉత్తరం : టి. మల్లిఖార్జున రావు గారి ఆస్తి. ఫ్లాట్ నెం.203 హద్దులు : తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.202, పడమర : శూన్యాకాశం, ఉత్తరం : శూన్యాకాశం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 17,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,76,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 18,000/-

3 ఋణగ్రహీత : శ్రీ గొంతిరెడ్డి రవి కుమార్, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డి.నెం.2-265/1, గొంతిరెడ్డి వారి వీధి, లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా-533429. హామీదారు : శ్రీ గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : లేటు రాయుడు, C/o. డి.నెం.6-424, 2వ వీధి, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533105.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.53,57,315/- (అక్షరాల యాభై మూడు లక్షల యాభై ఏడు వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి (ఇప్పుడు కాకినాడ జిల్లా), ఏలేశ్వరం మండలం, శ్రీ సూర్య జూనియర్ కాలేజ్ దగ్గర, యర్రవరం-ఏలేశ్వరం రోడ్డు, యర్రవరం గ్రామం, ఆర్.ఎస్ నెం.21/2, డి నెం.4-169 వద్ద మొత్తం విస్తీర్ణం ఎకరా 1.43 సెంట్లులోని ఇందులో 191.66 చ॥గ॥ులలోని రెసిడెన్షియల్ భూమి మరియు భవనం G+2 శ్రీ గొంతిరెడ్డి రవి కుమార్, తండ్రి : గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: శ్రీమతి తుంగ అమూల్య గారి ఆస్తి, పడమర: యర్రవరం-యేలేశ్వరం రోడ్డు, ఉత్తరం: శ్రీ కొల్లుమల్ల సావిత్రి గారి ఆస్తి (స్కూల్ బిల్డింగ్). స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 22,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,26,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 23,000/-

4 ఋణగ్రహీత : శ్రీమతి తుంగ అమూల్య, భర్త : తుంగ విజయ్, ఫ్లాట్ నెం.టి-4, దుబి హైట్స్, కాంచన నగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. ప్రత్యామ్నాయ చిరునామా : శ్రీమతి తుంగ అమూల్య, భర్త : తుంగ విజయ్, గుంపర్రు గ్రామం & పంచాయితీ, యలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి-534266. హామీదారు : శ్రీమతి తుంగ విజయ్, తండ్రి : నాగేశ్వర రావు, ఫ్లాట్ నెం. టి-4, దుబి హైట్స్, కాంచన నగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. ప్రత్యామ్నాయ చిరునామా : శ్రీమతి తుంగ విజయ్, తండ్రి : నాగేశ్వర రావు, గుంపర్రు గ్రామం & పంచాయితీ, యలమంచిలి మండలం, పశ్చిమ గోదావరి-534266.

బకాయి మొత్తం : తేది. 30.11.2025 నాటికి రూ.46,51,332/- (అక్షరాల నలభై ఆరు లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, ఏలేశ్వరం మండలం, శ్రీ సూర్య జూనియర్ కాలేజ్ దగ్గర, యర్రవరం గ్రామం & పంచాయితీ, డి నెం.4-215, సర్వే నెం.21/2 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 1.43 సెంట్లులోని ఇందులో 201.70 చ॥గ॥లు రెసిడెన్షియల్ భూమి & భవనం G+1 శ్రీమతి తుంగ అమూల్య, భర్త : తుంగ విజయ్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : యర్రవరం-ఏలేశ్వరం రోడ్డు, ఉత్తరం : శ్రీ జి. రవి కుమార్ గారి ఆస్తి, దక్షిణం : ఆర్ ఎస్ నెం.21/2 లోని భూమి యొక్క మరొక భాగం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 16,90,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,69,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 17,000/-

5 ఋణగ్రహీతలు: 1) శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి : చంద్రరావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250. 2) శ్రీమతి కలగత విజయ కుమారి, భర్త : వీర నరసింహారావు, డి.నెం.1-153, అశోక్ నగర్, చింతలమోరి, మలికిపురం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533250. బకాయి మొత్తం : తేది. 30.11.2025 నాటికి రూ.43,55,902/- (అక్షరాల నలభై మూడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

డా॥ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (మామిడికుదురు ఎస్ఆర్ఓ), మలికీపురం మండలం, చింతలమోరి పంచాయితీ ఏరియా, శంకరగుప్తం గ్రామం వద్ద డోర్ నెం.1-252, ఆర్ ఎస్ నెం.214/2B నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 1.19 సెంట్లులోని ఎకరా 0.15 సెంట్లులోని విస్తీర్ణం ఎకరా 0.07 ½ సెంట్లు లేదా 363.00 చ॥గ॥లు భూమి మరియు G+1 భవనం శ్రీ కలగత వీర నరసింహారావు, తండ్రి: చంద్రరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు: శ్రీ దొండపాటి లక్ష్మీ నారాయణ గారి ఆస్తి, దక్షిణం: రోడ్డు & శ్రీ నల్లి సంపతి రావు గారి ఆస్తి, పడమర: శ్రీ చంద్రశేఖర్ గారి ఆస్తి, ఉత్తరం: శ్రీ దొడ్డ లక్ష్మీ నారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

ఎన్‌కంబ్రెన్సెస్: లేవు. గమనిక: ఋణగ్రహీతచే డిఆర్‌టి విశాఖపట్నంలో 87/2024 నంబర్‌తో S.A దాఖలు చేయబడింది.

రిజర్వు ధర: రూ. 29,70,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,97,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 30,000/-

6 ఋణగ్రహీత/లు : (1) M/s శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్, డి నెం.9-252, రాజానగరం రోడ్, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533343. ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్టనర్స్ : 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సరోజిని. (2) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (3) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (మేనేజింగ్ పార్టనర్ M/s.శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్) తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (4) శ్రీమతి మేడపాటి సరోజిని (పార్టనర్ M/s. శ్రీ ధనలక్ష్మి ట్రేడర్స్), భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. హామీదారులు : (1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (2) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (3) శ్రీమతి మేడపాటి సరోజిని, భర్త : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, M/s ధనలక్ష్మి ట్రేడర్స్ యొక్క పార్టనర్, డి.నెం.2-218, పాత గుబ్బలమ్మ, వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (4) M/s విశ్వేశ్వర రైస్ మిల్లు & దాని భాగస్వాములు ఉమ్మడి & వివిధ బకాయిలుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు 1) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, 3. శ్రీమతి మేడపాటి సత్యవతి, 4. మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (5) శ్రీమతి మేడపాటి సత్యవతి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), భర్త : సోమిరెడ్డి, డి.నెం.2-218, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి-533343. (6) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, మున్సుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-53343. (7) శ్రీ మేడపాటి సోమి రెడ్డి (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్టనర్), తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (8) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి యొక్క చట్టపరమైన వారసులు (M/s. విశ్వేశ్వర రైస్ మిల్ పార్టనర్), తండ్రి : సోమిరెడ్డి, 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (9) M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్ యొక్క ఉమ్మడి & వివిధ బకాయిలుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్టనర్స్ 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (10) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి (పార్టనర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్), డి నెం. 2-121, మునుసుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (11) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, (పార్టనర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్), డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (12) శ్రీమతి మేడపాటి సత్యవతి, భర్త : మేడపాటి సోమి రెడ్డి, డి నెం.2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. (13) శ్రీమతి మేడపాటి గంగాభవాని, భర్త : మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, తూర్పు గొబ్బలమ్మ వీధి-533343. (14) శ్రీమతి మేడపాటి దుర్గా మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమి రెడ్డి, డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. (15) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి, తండ్రి : సోమిరెడ్డి యొక్క చట్టపరమైన వారసులు, డి నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.23,54,12,946/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల యాభై నాలుగు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం మరియు సబ్-రిజిస్ట్రార్, కాపవరం గ్రామం మరియు పంచాయితీ, డి నెం.4-187, ఆర్ ఎస్ నెం.144/1 నందు విస్తీర్ణం ఎకరా 0.84 సెంట్లు లేదా 4065.60 చ॥గ॥లులోని నిర్మించబడిన రూరల్ గోడౌన్ మరియు భూమి శ్రీమతి మేడపాటి దుర్గ మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమిరెడ్డి గారికి చెందినది. రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2259/2011, తేది.10.08.2011 ప్రకారం హద్దులు: తూర్పు : కర్రి నారాయణ రెడ్డి గారి ఆస్తి, పడమర : కొప్పూర్తి పెద్దా రెడ్డి గారి ఆస్తి, దక్షిణం : మేడపాటి గంగాభవాని గారి ఆస్తి, ఉత్తరం : కర్రి నారాయణ రెడ్డి & కొప్పూర్తి వెంకట రెడ్డి గార్ల ఆస్తి భాగం. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

ఎన్‌కంబ్రెన్సెస్: లేవు. గమనిక : i. డాక్యుమెంట్ మరియు భౌతిక పరిశీలన ప్రకారం పై ఆస్తి చుట్టూ ఇతర భూములు ఉన్నాయి (భూమికి దారి లేదు). ii. తనఖాదారుడు మెస్సర్స్ పి.ఎస్.ఆర్ ఎంటర్‌ప్రైజెస్ వారికి అనుకూలంగా ఒక లీజు దస్తావేజును అమలు చేశారు మరియు తదనంతరం అదే ఆస్తిని డాక్యుమెంట్ నెం.7437/2024 ద్వారా ఏపీ రాష్ట్ర ఆర్థిక సంస్థకు తనఖా పెట్టారు.

రిజర్వు ధర: రూ. 1,56,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,56,000/-

7 ఋణగ్రహీత/లు : (1) M/s. శ్రీ వరలక్ష్మి టెక్స్‌టైల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కరుటూరి సురేష్, షాప్ నెం.194, MGNC కాంప్లెక్స్, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533341. (2) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బారావు, డి నెం.4-63/3, 4వ బ్లాక్, ద్వారపూడి గ్రామం & పంచాయితీ, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (3) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బా రావు, డి నెం.7-234, బంగారమ్మ కాలనీ, నేమలపల్లి గ్రామం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. హామీదారులు : (1) శ్రీ దండమూడి శ్రీహరి రావు, తండ్రి : లేటు వీర్రాజు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీమతి దండమూడి వరలక్ష్మి, భర్త : దండమూడి శ్రీహరి రావు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.16,52,502/- (అక్షరాల పదహారు లక్షల యాభై రెండు వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, తొర్రేడు, మెయిన్ రోడ్డు, 6వ వార్డు, డి నెం.6-126/1, ఆర్ ఎస్ నెం.174/2 నందు విస్తీర్ణం 177.75 చ॥గ॥ులలోని రెసిడెన్షియల్ ఇల్లు శ్రీ దండమూడి శ్రీహరి రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీ వెట్టికూటి గోవింద గారి ఆస్తి, పడమర : సాధారణ నడక దారి, ఉత్తరం : కాతేరు నుండి సీతానగరం రోడ్డు, దక్షిణం : శ్రీ దండమూడి సత్యనారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 24,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 24,000/-

ఆస్తి నెం.2: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్వారపూడి, మండపేట ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ దగ్గర, ప్లాట్ నెం.27, L.P. నెం.130/2012, డి నెం.10-99 దగ్గర, ఆర్ ఎస్ నెం.24 నందు విస్తీర్ణం 194.44 చ॥గ॥ులలోని ఖాళీ స్థలం శ్రీమతి దండమూడి వరలక్ష్మి గారికి చెందినది. హద్దులు: తూర్పు : ఖాళీ ప్లాట్ నెం.34, పడమర : రోడ్డు, ఉత్తరం : ఖాళీ ప్లాట్ నెం.26, దక్షిణం : శ్రీ కరుటూరి సురేష్ గారి స్థలం - ప్లాట్ నెం.28. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 10,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,500/-

ఆస్తి నెం.3: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారంపూడి గ్రామ పంచాయితీ, పాత డి నెం.4-50, కొత్త డి నెం.4-63/3, 4వ బ్లాక్, ఆర్ ఎస్ నెం.10/1 నందు విస్తీర్ణం 146.00 చ॥గ॥ులలోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనం శ్రీ కరుటూరి సురేష్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీమతి వాడ్రేవు సుబ్బలక్ష్మి గారి ఆస్తి, పడమర : నడకదారి, ఉత్తరం : శ్రీమతి గిరడ చాముండేశ్వరి గారి ఆస్తి, దక్షిణం : సాధారణ నడక దారి. గమనిక : ఈ ఆస్తిపై శ్రీ కారుటూరి సురేష్ పేరు మీద హోమ్ లోన్ కూడా ఉన్నది. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,20,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 32,000/-

8 ఋణగ్రహీతలు : M/s. వరలక్ష్మి రైస్ & జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-120, మెయిన్ రోడ్డు, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. ప్రొప్రయిటర్ : శ్రీ మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-339, జెడ్‌పి హై స్కూల్ దగ్గర, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. హామీదారు : శ్రీ మానేపల్లి చలమారావు, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-32, పంచాయితీ ఆఫీసు వెనుక, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.3,28,34,322/- (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కొత్త సర్వే నెం. 235/2/A, పాత సర్వే నెం. 191, పట్టా నెం. 84, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ఎ. 0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలం. హద్దులు: తూర్పు: పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కేటాయించిన ఆస్తి, పడమర: NFCL పైప్ లేన్ రోడ్డు, ఉత్తరం: లక్ష్మి, శ్రీవిజయ, గాయత్రి భూమి, దక్షిణం: బస్వా సత్యవేణి భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 96,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,63,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

ఆస్తి నెం.2 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 37/6, ఎల్‌పి.నెం. 493/1986, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ప్లాట్ నెం.1 లోని 97.33 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: 24.00 అ॥ - రోడ్డు, పడమర: 24.00 అ॥ పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 3వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి, ఉత్తరం: 36.6 అ॥ - లంకపల్లి కస్తూరిబాయి ఇల్లు, దక్షిణం: 36.6 అ॥ - పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

ఆస్తి నెం.3 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం, గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 29/4, మొత్తం విస్తీర్ణం 517.60 చ॥గ॥లులోని ఉత్తరం వైపున శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల 257.64 చ॥గ॥ విస్తీర్ణం (డీడ్ ప్రకారం) & 223.39 చ॥గ॥లు విస్తీర్ణం (వాస్తవంగా) స్థలం. హద్దులు: తూర్పు: 37.00 అ॥ - 10 అ॥ల వెడల్పు నడక దారి, పడమర: 33.00 అ॥ - నడక దారి, ఉత్తరం: 67 అ॥ - మండా సదాశివ రావు గారి స్థలం, దక్షిణం: 65.6 అ॥ - పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

గమనిక: కాంపిటెంట్ అథారిటీ నుండి చెల్లుబాటు అయ్యే ప్లాన్ లేకుండా ఆస్తి నెం.3 లోని భవనం నిర్మించబడినది.

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

9 ఋణగ్రహీత : శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. సహ-ఋణగ్రహీత: శ్రీ పిబోడి దుర్గా ప్రసాద్, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. హామీదారు: శ్రీమతి పిబోడి లక్ష్మీ గాయత్రి, భర్త : పల్లం రాజు, డి.నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533287.

బకాయి మొత్తం : తేది. 30.11.2025 నాటికి రూ.68,58,365/- (అక్షరాల అరవై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామం & పంచాయితీ, ఆర్ ఎస్ నెం.524/1 నందు శ్రీ పిబోడి పల్లం రాజు, తండ్రి : లేటు కృష్ణ మూర్తి గారికి చెందిన విస్తీర్ణం 345.00 చ॥గ॥లు (247+98) లోని ఇంటి నెం.6-190 తో ఉన్న రెసిడెన్షియల్ భూమి మరియు జి+1 భవనం. హద్దులు : ఐటమ్ నెం.1 : (247.00 చ॥గ॥లు) : తూర్పు: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: పంచాయితీ దారి, పడమర : 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, ఉత్తరం : 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి. ఐటమ్ నెం.2 : (98.00 చ॥గ॥లు) : తూర్పు: 4.5 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర : వడ్లమూరు వెంకట సూర్యనారాయణ రాజు గారి స్థలం, ఉత్తరం : వడ్లమూరు వీరభద్రరాజు గారి స్థలం.

గమనిక: డిఆర్‌టి విశాఖపట్నంలో థర్డ్ పార్టీ వారు S.A. నెం. 610/2025 దాఖలు చేశారు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 25,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,55,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 26,000/-

10 ఋణగ్రహీత : శ్రీమతి షేక్ జహరునిషా, భర్త : SK రహీమ్ సాహెబ్, నువా కైర్పాలి, లారాసర, జిల్లా బార్గర్, ఒరిస్సా. సహ-ఋణగ్రహీత: శ్రీ షేక్ రహీం సాహెబ్, తండ్రి : షేక్ లాల్ సాహెబ్, నువా కైర్పాలి, లారాసరా, జిల్లా బర్గర్, ఒరిస్సా-768027. హామీదారు : శ్రీ షేక్ అమీన్ సాహెబ్, తండ్రి : షేక్ లాల్ సాహెబ్, హెచ్ నెం.3-18A, రేపూర్ రోడ్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533004.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.66,04,184.37 (అక్షరాల అరవై ఆరు లక్షల నాలుగు వేల నూట ఎనభై నాలుగు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామం & గ్రామ పంచాయితీ ఏరియా వద్ద కొత్త సర్వే నెం.60, పాత సర్వే నెం.50 నందు విస్తీర్ణం 535.00 చ॥గ॥లుకు సమానమైన ఎకరా 0.11 సెంట్లు యొక్క ఉత్తరం వైపున 500.00 చ॥గ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 1479.00 చ॥అ॥లు & మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 1479.00 చ॥అ॥లుతో డి నెం.3-18A, అసెస్‌మెంట్ నెం.993 తో ఉన్న గ్రౌండ్ & మొదటి అంతస్తు గల ఆర్‌సిసి రూఫ్ భవనం శ్రీమతి షేక్ షమరునిషా, భర్త : షేక్ రహీమ్ గారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు (రేపూరు రోడ్డు), పడమర: శ్రీ కాకర్ల వెంకటరావు గారికి చెందిన లే-అవుట్ భూమి, దక్షిణం: మేర్ల వెంకట సుబ్బారావు చౌదరి గారికి చెందిన ఆస్తి మరియు రామలక్ష్మి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: సలాడి మాధవరావు నుండి ఇతరులకు అమ్మిన భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 73,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 73,000/-

11 ఋణగ్రహీతలు : (1). M/s. శ్రీ లక్ష్మీకాంత బాయిల్డ్ & రా రైస్ మిల్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.2-50A, లొల్ల-అనపర్తి రోడ్, లొల్ల గ్రామం రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (2) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : నాగి రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (3) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (4) శ్రీమతి మల్లిడి గంధవతి (పార్టనర్), భర్త : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (5) శ్రీ తాడి పెద్దా రెడ్డి (పార్టనర్), తండ్రి : వెంకట సుబ్బారెడ్డి, డి.నెం.4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (6) శ్రీమతి మల్లిడి శశికళ (పార్టనర్), భర్త : నాగి రెడ్డి, డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533264. హామీదారులు : (1) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (2) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (3) శ్రీమతి మల్లిడి గాంధావతి, భర్త : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (4) శ్రీ తాడి పెద్దా రెడ్డి, తండ్రి : వెంకట సుబ్బా రెడ్డి, డి.నెం. 4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (5) శ్రీమతి మల్లిడి శశికళ, భర్త : నాగిరెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (6) శ్రీ వంట రవీంద్రారెడ్డి, తండ్రి : రమణా రెడ్డి, డి నెం.23-3-357, G2-సాయి బాలాజీ కాజిల్, 2వ వీధి, టెక్కెమిట్ట, నెల్లూరు దర్గామిట్ట, నెల్లూరు జిల్లా-524003. (7) శ్రీ వాకా శ్రీనివాస రెడ్డి, తండ్రి : వెంకటేశ్వరలు, ఫ్లాట్ నెం.86, హెచ్.నెం.5-4-7/6, రామయ్య నగర్ రోడ్ నెం.4, బచ్‌పన్ స్కూల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. (8). శ్రీ బొమ్మన పెంచలయ్య, తండ్రి : రమణయ్య, డి.నెం.26-1-2001, పెద్దభావి ఉమారెడ్డి గుంట, నెల్లూరు-524004. (9) శ్రీ ఆర్. మురుగన్, తండ్రి : S.K. రాజన్, 10, 3వ క్రాస్, S. G. పాళ్య, C. V. రామన్ నగర్, బెంగళూరు, కర్ణాటక-560093. (10) శ్రీ చిట్టా వెంకటేశ్వర్లు, తండ్రి : లేటు రామకృష్ణయ్య, డి.నెం.7-1-204, యాదవ్ వీధి, రంగనాయకులపేట, నెల్లూరు-524001. (11) శ్రీమతి మల్లిడి దుర్గా లక్ష్మి, భర్త : వెంకట రెడ్డి, డి.నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (12) శ్రీమతి తేతల సత్యవతి, C/o. వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. (13) శ్రీ నల్లమిల్లి నాగి రెడ్డి, తండ్రి : చిన్న సత్తి రెడ్డి, సర్వే నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. (14) శ్రీ బి. వి. సురేష్ రెడ్డి, తండ్రి : వెంకు రెడ్డి, 269, KHB కాలనీ, కరమంగళ 5వ బ్లాక్, బెంగళూరు సిటీ-560095. (15) శ్రీ బిక్కయ్య మూడి భాస్కర్, తండ్రి : మాధవయ్య, డి.నెం.16-14-11786, పినాకిని నగర్, హరనాథ పురం, నెల్లూరు-524002. (16) శ్రీ నల్లమిల్లి చిన్న సత్తిరెడ్డి, తండ్రి : చిన సత్తిరెడ్డి, డి నెం.9-37, రామవవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. (17) శ్రీ మల్లిడి వెంకట రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. (18) శ్రీ మల్లిడి నాగిరెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయితీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. (19) M/s. వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.42,47,48,979/- (అక్షరాల నలభై రెండు కోట్ల నలభై ఏడు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, రామవరం గ్రామం, సర్వే నెం.237/1, వార్డు నెం.1, డి నెం.1-19 వద్ద విస్తీర్ణం 621.00 చ॥గ॥ులలోని రెసిడెన్షియల్ భూమి & భవనం శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : మల్లిడి వెంకట రెడ్డి గారి ఆస్తి భాగం మరియు శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి భాగం, దక్షిణం : రోడ్డు, తూర్పు : రోడ్డు, పడమర : శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

రిజర్వు ధర: రూ. 92,57,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,25,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 93,000/-

12 ఋణగ్రహీతలు : 1) M/s శ్రీ వెంకట రామ ఆగ్రోటెక్, చిరునామా : డి.నెం. 6-68, అడివిపాలెం, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 2) శ్రీ చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు, పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 3) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 4) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి (పార్టనర్) తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 5) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ. చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. హామీదారులు : 1) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 2) శ్రీ చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు, పార్టనర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 3) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 4) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ. చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, మేనేజింగ్ పార్టనర్ : M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 5) శ్రీమతి దొప్పలపూడి రాధామణి, భర్త: దొప్పలపూడి బసవ రాజేంద్ర ప్రసాద్, 5-123/C3 దగ్గర, సాయి గణేష్ గార్డెన్స్, తిమ్మాపురం, కాకినాడ. 6) శ్రీమతి జాస్తి వీర రాఘవ శైలజ, భర్త: జాస్తి శ్రీనివాస అచ్యుత కుమార్, 8-3-228, ఫ్లాట్ నెం. 605, ధృవ-2, శ్రీనివాస గ్రామం, అహ్మద్ ఫంక్షన్ హాలు, యూసఫ్‌గూడ, హైదరాబాద్. 7) శ్రీమతి చేకూరి ఉషా దేవి, భర్త: శ్రీరామమూర్తి, చిరునామా: డి.నెం.5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పి.ఓ.), కాకినాడ-533005. 8) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, తండ్రి: లేటు శ్రీ వెంకటరావు, 9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 9) శ్రీమతి కరగాని అనంతలక్ష్మి, భర్త: సత్తిబాబు, డి.నెం. 3-25, అత్తాడ వారి వీధి, మండపేట మండలం, ద్వారపూడి, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 10) శ్రీమతి కంచిబోయిన నాగమణి, భర్త: లేటు శ్రీ. హెచ్. వెంకటరావు, డి.నెం.9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 11) M/s శ్రీ వెంకటేశ్వర హైటెక్ ఆగ్రో ప్రై.లి. లిమిటెడ్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర, అడవిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, యానాం, పుదుచ్చేరి రాష్ట్రం-533464. 12) M/s శ్రీ వెంకటాద్రి పారా బాయిల్డ్ యూనిట్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర, అడవిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, యానాం, పుదుచ్చేరి రాష్ట్రం-533464. 13) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి (M/s శ్రీ వెంకటాద్రి పార్ బాయిల్డ్ యూనిట్ యొక్క పార్టనర్) తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. 14) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి, (M/s శ్రీ వెంకటాద్రి పార్ బాయిల్డ్ యూనిట్ యొక్క పార్టనర్), జిక్రియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ. 38,00,98,658.55 (అక్షరాల ముప్పై ఎనిమిది కోట్ల తొంభై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఐటమ్-1 : కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం & పంచాయితీ, పట్టా నెం. 9, సర్వే నెం. 219/1, 219/2 నందు 1452 చ॥గ॥లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ సెమీ అర్బన్ ఖాళీ భూమి (i) శ్రీమతి కంచిబోయిన నాగమణి, (ii) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, (iii) శ్రీమతి కరగాని అనంత లక్ష్మి & ప్రాతినిధ్యం వహిస్తున్నవారు జి.పి.ఎ హోల్డర్ శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి పేరున గలదు. హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: సర్వే నెం.219/1, 219/2 లోని మిగిలిన భూమి, పడమర: చిట్టూరి ఫ్యామిలీ ఆస్తి, ఉత్తరం: చేకూరి ఉషా దేవి గారి భూమి.

ఐటమ్-2 : కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం & పంచాయితీ, పట్టా నెం. 9, సర్వే నెం. 219/1, 219/2 నందు విస్తీర్ణం 1452 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ సెమీ అర్బన్ ఖాళీ భూమి (i) శ్రీమతి కంచిబోయిన నాగమణి, (ii) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, (iii) శ్రీమతి కరగాని అనంత లక్ష్మి & ప్రాతినిధ్యం వహిస్తున్నవారు జి.పి.ఎ హోల్డర్ శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి పేరున గలదు. హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: పుంత, పడమర: చిట్టూరి వారి ఆస్తి, ఉత్తరం: సర్వే నెం.219/1, 219/2 లోని మిగిలిన భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 60,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 60,500/-

13 ఋణగ్రహీతలు : 1) M/s. రాజ్ ఎగ్జిమ్స్, డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 2. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 3. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. హామీదారు(లు) : 1. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 2. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ, M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. 3. శ్రీమతి వంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి, డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. 4. శ్రీ. చాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు, డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 5. శ్రీ అరిగెల సూకరాజు, తండ్రి: లచ్చన్న దొర, డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారి వీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. 6. శ్రీ కోట జగదీష్ నాగ ప్రకాష్, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. 7. శ్రీ కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. 8. శ్రీ గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు, డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. 9. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి తరుణ్, తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. 10. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి గణేష్ కుమార్, తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.6,34,65,951.10 (అక్షరాల ఆరు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయల పది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : తూర్పుగోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), తాళ్లరేవు సబ్ రిజిస్ట్రీ, కరప మండలం, వేములవాడ గ్రామం, సర్వే నెంలు. 256/3, 258/11 & 258/13 లోని శ్రీ చాగంటి సుందర పర్వతీశ్వరరావు పేరున గల 4985.20 చ॥గ॥ (ఎ. 1.03 సెంట్లు (0.44+0.51+0.08)) రెసిడెన్షియల్ ఖాళీ రూరల్ భూమి. హద్దులు: ఐటెం నెం. 1: ఎస్.నెం.256/3 లోని ఎ. 0.44 సెంట్లు. తూర్పు: బందారు పద్మావతి యొక్క భూమి, పడమర: నక్కా వెంకట రావు యొక్క భూమి, ఉత్తరం: బందారు పద్మావతి యొక్క భూమి, దక్షిణం: బండి పట్టాభిరామయ్య యొక్క భూమి. ఐటెం నెం. 2: ఎస్.నెం. 258/11 లోని ఎ. 0.51 సెంట్లు మరియు సర్వే నెం. 258/13 లోని ఎ. 0.08 సెంట్లు కలిపి మొత్తం ఎ. 0.59 సెంట్లు: తూర్పు: తూల అచ్యుతరామయ్య మరియు ఇతరుల యొక్క భూమి, పడమర: బండి పట్టాభిరామయ్య, శ్రీలక్ష్మి యొక్క భూమి, ఉత్తరం: బందారు పద్మావతి యొక్క భూమి. దక్షిణం: గనిశెట్టి వీరభద్రరావు యొక్క భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 34,20,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,42,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 34,200/-

ఆస్తి నెం.2 : తూర్పు గోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ వీధి, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 5, బ్లాక్ నెం.2, టి.ఎస్. నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 406.94 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 20.76 చ॥గ॥ వాటాతో "శ్రీరామ్ టవర్స్", 4వ అంతస్తులో నిర్మాణపు 850 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలిపి) ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. TF-5 శ్రీ బాదంపూడి సత్యనారాయణ పేరునగలదు. స్థలానికి హద్దులు: తూర్పు: ఇతరుల స్థలం మరియు ఇల్లు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం మరియు ఇల్లు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టెర్రాస్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు కొంతమేర ఓపెన్ ప్లేస్, దక్షిణం: శూన్యాకాశం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 22,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,25,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 22,500/-

14 ఋణగ్రహీతలు : M/s. మణి హాస్పిటల్స్ (మణి ఎంటర్‌ప్రైజ్ యొక్క యూనిట్), డి నెం.9-37-11, 1వ రోడ్డు, సౌత్ సెంట్రల్ ఎదురుగా నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. మేనేజింగ్ పార్టనర్ : శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి, మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. పార్టనర్ : శ్రీ బి. సత్య తేజ, హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. హామీదారులు : 1) శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి, మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. 2) శ్రీ ముళ్లపూడి భీమ రాజు, తండ్రి : కృష్ణారావు, ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 3) శ్రీ బి. సత్య తేజ, హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. 4) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు, ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 5) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు, ఇంటి నెం.4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. 6) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి, భర్త : మద్దిపాటి చైతన్య చౌదరి, ఇంటి నెం. 6-38, మెయిన్ రోడ్, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534315.

బకాయి మొత్తం: తేది. 31.10.2025 నాటికి బకాయి రూ.1,73,76,444/- (అక్షరాల ఒక కోటి డెబ్బై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ డివిజన్, చాగల్లు మండలం, గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.655/1బి, డి నెం. 4-238/1 & 4-237 నందు 1382.00 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం (i) శ్రీ ముళ్లపూడి భీమరాజు, (ii) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, (iii) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్ మరియు (iv) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి పావని గార్లకు చెందినది. హద్దులు: తూర్పు: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, దక్షిణం: ముళ్లపూడి వెంకట రామకృష్ణ శ్రీనివాస్ గారి స్థలం మరియు ఇల్లు, పడమర: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, ఉత్తరం: ముళ్లపూడి రామ్ మోహన్ చౌదరి గారి స్థలం మరియు ఇల్లు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 1,12,05,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,20,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,13,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లో లభిస్తాయి.

తేది : 23.12.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. [illegible]

సమస్యలు వింటున్న మంత్రి సుభాష్

తెదేపాలో చేరికలు.. [illegible]

కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బీసీ నాయకులు

రెవెన్యూ డివిజన్ తరలించొద్దంటూ వినతి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: [illegible]

ఎమ్మెల్యే కారును ఢీకొన్న వ్యక్తికి గాయాలు

[illegible]

ధరవరలు

[illegible]

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS — BIRTHDAY GREETINGS — 5th Birthday Greetings

JOBS — Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madiki, 9110567164

WANTED Male Counselors and admission dept staff qualification any Degree, Age limit: 25 to 45 years having experience in Educational organisations will be preferable, Salary upto: 18000/- working location: Master minds college. Rajahmundry. Contact: 9248733370.

WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.

AUTO — VEHICLES FOR SALE — Leyland 3118-2016 Model, AP 05 TD 6611 [illegible]

BUSINESS SERVICES — FINANCIAL SERVICES — SECURITY GUARDS — REAL ESTATE — FLAT FOR SALE — GENERAL

1 BHK Flat for Sale (2nd Floor), Rajahmundry, Morampudi, Pittalavani Cheruvu, Kavuselayapuram, Rjy. Contact Cell: 94949 57489.

TO LET

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక [illegible]

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

బాల్య వివాహాలను అరికట్టాలి

ఆలమూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల బాలికలు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆలమూరు న్యాయస్థానం ఏజీపీ విద్యాప్రసన్న అన్నారు. జొన్నాడ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాల నివారణకు చేయాల్సిన కృషిని వివరించారు. బాల్య వివాహాలను అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టీవీఎస్ నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు అనంతశ్రీనివాస్, విద్యా కమిటీ ఛైర్మన్ ఎం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట మండలంలో యూరియా కొరత లేదని, సొసైటీల్లో 750 బస్తాలు, రైతు సేవా కేంద్రాల్లో 650 బస్తాలు, డీలర్ల వద్ద 670 బస్తాల నిల్వలు ఉన్నాయని సర్పంచి బూసి జయలక్ష్మి అన్నారు. సోమవారం కొత్తపేటలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేశారు. వైకాపా నాయకులు సృష్టించిన కృత్రిమ కొరత తప్ప వాస్తవంగా ఎలాంటి సమస్యా లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.250.50 ధరకే విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. గనిశెట్టి వీరేష్, వాసంశెట్టి సత్యనారాయణ, చోడపనీడి భాస్కరరావు, సొసైటీల అధ్యక్షులు పాలాబత్తుల సుబ్రహ్మణ్యం, సూరవరపు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 | పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

కుళాయికి మరమ్మతులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని ఆదిలక్ష్మి నగర్‌లో కుళాయిలు పాడైపోవడంతో నీరు వృథాగా పోతోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

స్పందనకు వందనం

పంటబోదెలో పూడికతీత

రావులపాలెం (గ్రామీణం): దేవరపల్లి నుంచి కొత్తపేట వెళ్లే రోడ్డులో పంటబోదె పూడుకుపోవడంతో సాగునీరు ముందుకు పారక రైతులు ఇబ్బందులు పడుతున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకువెళ్లగా పూడిక తీయించి నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నారు.

వీధి దీపాలు వెలిగాయి..

ఆత్రేయపురం: పేరవరంలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి గంటి విజయభారతి వద్ద ప్రస్తావించగా విద్యుత్తు లైన్లకు మరమ్మతులు చేయించి వీధి దీపాలు వేయించారు.

చెత్త తొలగింది..

మలికిపురం: స్థానిక కళాశాల కూడలి వద్ద గేటు సమీపంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి టి.ఏసుబాబు వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపి వ్యర్థాలను ట్రాక్టరుపై తరలించారు.

సస్యరక్షణతోనే పంటల్లో అధిక దిగుబడులు

ఈనాడు మీ తోడు

న్యూస్‌టుడే, అంబాజీపేట

పంటల సాగులో సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని అంబాజీపేట మండల వ్యవసాయాధికారి కడలి ధర్మప్రసాద్ సూచించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పలువురు అన్నదాతలు తమ సమస్యలను తెలియజేశారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు ఏవో సమాధానాలు చెప్పారు. పలు సూచనలు తెలియజేశారు.

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో ఏవో ధర్మప్రసాద్

? సకాలంలో ఎలుకల నివారణ మందు పంపిణీ చేయడం లేదు. - అడబాల రాజమోహన్, వ్యాఘ్రేశ్వరం

✔ ఏటా రబీ, ఖరీఫ్ సమయాల్లో పంట దుబ్బు దశలో ఎలుకల మందు అందిస్తున్నాం.

? అన్నదాత సుఖీభవ పథకానికి ఏమి అవసరం? - వక్కలంక వీరభద్రశర్మ, పుల్లేటికుర్రు

✔ ముందుగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేయించుకోవాలి. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు నకళ్లతో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలి.

? వరిలో ఎరువుల యాజమాన్యం తెలియజేయండి. - యనమదల సత్యనారాయణ, ఇసుకపూడి

✔ మొదటి, రెండవ సాలుకు వారం రోజుల వ్యవధి ఉండాలి. మొదటి దమ్ము అయిన తరువాత రెండు బస్తాల సూపర్, 35 కిలోల యూరియా కలిపి ఎకరాకు వేసుకోవాలి. ఊడ్చే ముందు కాంప్లెక్స్ గాని డీఏపీ గాని 15 నుంచి 20 కిలోల పొటాష్‌తో కలిపి వేయాలి. రెండవ దఫాలో 15 నుంచి 20 రోజుల వ్యవధిలో 45 కిలోల యూరియా వేసుకోవాలి. మూడవ దఫాలో 45 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేసుకోవాలి.

? అంబాజీపేట మండలంలో శివారు భూములకు సాగునీరు సక్రమంగా అందడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. - ఎ.శ్రీనివాసరావు, కె.పెదపూడి

✔ రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయశాఖ, సాగునీటి సంఘాల అధ్యక్షులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించి ప్రణాళిక తయారు చేసుకుని శివారు భూములకు కూడా సాగునీరు సమృద్ధిగా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

? వర్షాకాలంలో వ్యాఘ్రేశ్వరంలో పొలాలు ముంపుబారిన పడుతున్నాయి. సమస్యకు పరిష్కారం చెప్పండి. - కొప్పిశెట్టి ఆనందవెంకటప్రసాద్, గొల్లగుంట

✔ వ్యాఘ్రేశ్వరంలో ఏటా ఖరీఫ్‌లో ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. జలవనరులు, ఉపాధిహామీ పథకం అధికారులకు వివరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం.

? వరిని పైపైన ఊడ్చడం వల్ల కలిగే ఉపయోగం తెలియజేయండి. - కట్టా అబ్బులు, చిరుతపూడి

✔ అధిక పిలకలు వేస్తాయి. దీనిద్వారా దిగుబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

? దాళ్వాలో యాజమాన్య పద్ధతులు వివరించండి. - కరసాల కృష్ణప్రసాద్, ఇసుకపూడి

✔ వరి నారుమడి ముందు విత్తనశుద్ధి చేసుకోవాలి. నారుమడి 18-21 రోజుల్లోపు నారును ప్రధాన పంట పొలంలో నాటుకోవాలి. సరైన సమయంలో సాగునీరు, ఎరువులు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు.

? ఎక్కువ దిగుబడి ఇచ్చే సిఫార్సు చేసిన వరి రకాల గురించి వివరించండి. - కొండేటి దామోదరరావు, వ్యాఘ్రేశ్వరం

✔ ఎంటీయూ 1129(శ్రీధృతి), ఎంటీయూ 1153(చంద్ర), ఎంటీయూ 1159(తరంగిణి) రకాలను సిఫార్సు చేస్తున్నాం.

? పీఎం కిసాన్ పథకంలో దరఖాస్తు చేసుకునే విధానం తెలియజేయండి. - నూకపెయ్యి సత్యనారాయణవర్మ, పుల్లేటికుర్రు

✔ 1.2.2019 వరకు రిజిస్ట్రేషన్ అయిన భూములకు చెందిన అర్హులైన రైతులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి.

రూ.కోటితో రహదారుల నిర్మాణం

కొత్తపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రహదారుల మరమ్మతులు, కల్వర్టుల నిర్మాణానికి ర.భ శాఖ నిధులు రూ.కోటి మంజూరయ్యాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. సోమవారం వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రూ. 40 లక్షలతో కొత్తపేట వంతెన నుంచి వానపల్లి వరకు, రూ. 37 లక్షలతో కొత్తూరు సెంటరు నుంచి సంధిపూడి వరకు రహదారుల మరమ్మతులు, రూ. 23 లక్షలతో ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణం చేపడతామన్నారు. త్వరలో టెండర్లు పిలుస్తామని తెలిపారు.

ఆలమూరు: కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి ప్రధాన రహదారి మరమ్మతులకు రూ.37 లక్షలు, ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23 లక్షలు ఆర్‌అండ్‌బీ నిధులు మంజూరయినట్లు మండల తెదేపా అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, నాయకులు తెలిపారు.

సైన్స్ ప్రదర్శనలో కొత్తపేట విద్యార్థుల ప్రతిభ

కలెక్టర్ మహేష్‌కుమార్ నుంచి బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

కొత్తపేట: అమలాపురంలో సోమవారం జరిగిన జిల్లా సైన్స్ విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో కొత్తపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. సైన్సు ఉపాధ్యాయుడు ఎం.సుబ్రహ్మణ్యం శిక్షణలో విద్యార్థులు డి.సతీష్, డి.అభిలాష్ కలిసి నీటి సంరక్షణ, నిర్వహణ అనే అంశంలో వర్షపాత నీటి నిల్వ ప్రాజెక్టు ప్రదర్శించారు. ఈ విద్యార్థులు కలెక్టరు రావిరాల మహేష్‌కుమార్, డీఈవో సత్యనారాయణ చేతులమీదుగా బహుమతి అందుకున్నారు. వీరిని మండల విద్యాశాఖాధికారి కె.లీలావతి, ప్రధానోపాధ్యాయుడు ఎ.ఇస్రాయేల్, పాఠశాల కమిటీ ఛైర్మన్ మాగాపు శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ వర్రే అనంతలక్ష్మి తదితరులు అభినందించారు.

ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని వినతి

కొత్తపేట, న్యూస్‌టుడే: పూజారిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టరు టి.నిశాంతికి వినతిపత్రం అందజేశారు. పూజారిపాలెం గ్రామం నుంచి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలోని పలివెల పంచాయతీకి పనుల నిమిత్తం వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. జేసీ సానుకూలంగా స్పందించారని పొనుగుపాటి విద్యాసాగర్, చిత్రపు దుర్గారావు, కాండ్రేగుల గంగరాజు, వి.ఎం.సాకరాజు, పి.శివకృష్ణ తెలిపారు.

ఘనంగా గణిత దినోత్సవం

న్యూస్‌టుడే బృందం

రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు 1729, పై ఆకారాల్లో ఒదిగి ఆకట్టుకున్నారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గణితంలో సొంతంగా సిద్ధాంతాలు రూపొందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. రాజోలు, కొత్తపేట, మలికిపురం, ఆలమూరు, రావులపాలెం (గ్రామీణం), పి.గన్నవరం, సఖినేటిపల్లి మండలాల్లోని పాఠశాలల్లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ✦ మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో అమలాపురానికి చెందిన అవధాని టి.ఎస్.వి. సూర్యనారాయణమూర్తి పది మంది ఉపాధ్యాయులతో చేసిన గణిత అష్టావధానం ఆకట్టుకుంది. మండల స్థాయిలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఎన్ఆర్ఐ నయునాల శ్రీనివాస్ సమకూర్చిన రూ.20 వేల నగదు బహుమతులను అందజేశారు.

గణిత అష్టావధానం చేస్తున్న అవధాని సూర్యనారాయణమూర్తి

కొత్తపేట విద్యా బాలమందిర్‌లో 1729 ఆకారంలో విద్యార్థులు

గుడిమెళ్లంక ప్రాథమిక పాఠశాలలో ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ముంగండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రదర్శన

ఆలయాలకు విరాళాలు

కొత్తపేట: కొత్తపేట గ్రామ దేవత తాళ్లమ్మ వారి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన మంతెన బూరమ్మ తన భర్త జ్ఞాపకార్థం రూ.1,02,116 విరాళాన్ని సోమవారం కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మిద్దె సత్యనారాయణ, మిద్దె ఆదినారాయణ, షేక్ బాజాబాబు, ఏడిద వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాళ్లమ్మ ఆలయంలో విరాళం అందిస్తున్న దాతలు

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం అరిపాక గ్రామానికి చెందిన రావాడ రవికుమార్, అనూరాధ దంపతులు రూ.53,786 విరాళాన్ని సోమవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

పి.గన్నవరం: కర్రిగంక గ్రామానికి చెందిన కమ్మెన సత్యంతో పాటు ఇద్దరు కుమార్తెలు దివ్యాంగులు. భార్య విజయదుర్గ రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషిస్తోంది. ఆమెకు పక్షవాతం వచ్చి అమలాపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబం కావడంతో వై.కొత్తపల్లికి చెందిన విజయవాడలో ఉంటున్న తోరం నాగు రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని తన స్నేహితులు నిమ్మకాయల పండు, నిమ్మకాయల శేషు సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు సహకరించాలని వీరు విజ్ఞప్తి చేశారు.

కవి వెంకట్‌కు సత్కారం

అంబాజీపేట, న్యూస్‌టుడే: శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ నేతృత్వంలో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 160వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం, పాటల స్వరవేదిక అమలాపురంలోని వేమనరెడ్డి జనసమాఖ్య సామాజిక భవనంలో సోమవారం నిర్వహించారు. ఇందులో అంబాజీపేటకు చెందిన సామాజిక కవి, కవిరత్నం వెంకట్ పొలమూరిని ఘనంగా సత్కరించారు. పల్స్‌పోలియో అంశంపై కవితా గానం చేసినందుకు ఆయన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీవీవీ సత్యనారాయణ, కొండా నరసింహారావు, సబ్బెళ్ల వెంకటమహాలక్ష్మి రెడ్డి, అరిగెల బలరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు చేశారు.. గుంత మిగిల్చారు..

మలికిపురంలో గాంధీ బొమ్మల కూడలి మలుపులో రోడ్డుపై గుంత ప్రమాదకరంగా ఉంది. ఇక్కడి డ్రెయినేజీకి సంబంధించిన పైపులైన్‌ను సరిచేయడానికి ఇటీవల తవ్వి గ్రావెల్ పూడ్చారు. అది క్రమేపీ దిగిపోయి లోతైన గుంతగా ఏర్పడింది. ద్విచక్ర వాహనాలు ఈ గుంతలో పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి తాడి ఏసుబాబును వివరణ కోరగా గుంతను పూడ్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, మలికిపురం

వ్యర్థం.. తొలగించక అనర్థం

లొల్ల, ఆత్రేయపురం, వాడపల్లి ర.భ రోడ్డు చెంతన డ్రెయిన్‌లో పూడిక మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసి తరలించకుండా ఉంచేశారు. చెత్త ఎగిరి రహదారిపైకి చేరుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వెంబడి పేరుకుపోయిన మట్టిని తొలగించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని లొల్ల సర్పంచి కాయల జగన్నాథం వద్ద ప్రస్తావించగా వ్యర్థాలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

రాళ్లుతేలి.. రాకపోకలకు ఇక్కట్లు

కొండుకుదురు-ముక్తేశ్వరం కాలువగట్టు పంచాయతీ రాజ్ రహదారిని 2022లో రూ.1.66 కోట్లు వెచ్చించి తారురోడ్డుగా నిర్మించారు. ఇటీవల వర్షాల కారణంగా కొండుకుదురు, ఎస్.మూలపొలం గ్రామాల్లో గుంతలు పడి రాళ్లు తేలింది. వాహనదారులు, ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

మామిడికుదురు: వాసవీ మహాపీఠాధిపతి శ్రీధర్ స్వామీజీ, చెన్నైకి చెందిన అఖిలభారత ధర్మ జాగరణ సహ సంయోజక్ శ్యామ్‌కుమార్ ప్రధాన వక్తలుగా పాల్గొనే హిందూ సమ్మేళన సభను మామిడికుదురు శివాలయం ప్రాంగణంలో ఈ నెల 28న నిర్వహించనున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమ నిర్వహణపై సోమవారం మామిడికుదురులో వివిధ గ్రామాల ప్రతినిధుల సమావేశంలో చర్చించారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి నినాదాలు చేశారు. ప్రతినిధులు కారుపర్తి కోటేశ్వరరావు, రుద్రా శ్రీనివాస్, అప్పన రాము, నయినాల రామకృష్ణ, గనిశెట్టి రాజేశ్వరి పాల్గొన్నారు.

మామిడికుదురులో కరపత్రాలు ఆవిష్కరించిన ప్రతినిధులు

ప్రకృతి సాగుపై చైతన్యపర్చాలి

పి.గన్నవరం: ప్రకృతి వ్యవసాయంపై డ్వాక్రా సంఘాల ప్రతినిధులు రైతులను చైతన్యపర్చాలని జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ఎంవీవీ సత్యనారాయణ కోరారు. పి.గన్నవరం వెలుగు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన శిక్షణలో అవగాహన కల్పించారు. ఏడీఏ సీహెచ్‌డీ విజయ్‌కుమార్, ఏపీఎం ఎన్.నాగవేణి, డి.రాధిక, జె.నాగవేణి పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

రాజోలు, న్యూస్‌టుడే: యూటీఎఫ్ తయారు చేసిన అభ్యసన సామగ్రిని పొన్నమండ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, అప్పారి శ్రీనివాస్ సోమవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేత

గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు అందుకున్న లబ్ధిదారులతో నాయకులు

ఆలమూరు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఉజ్వల యోజనలో భాగంగా హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీస్ ద్వారా ఆలమూరులో 35 మంది లబ్ధిదారులకు మండల తెదేపా అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో సోమవారం గ్యాస్ స్టవ్, సిలిండర్, రెగ్యులేటర్, బాండ్లను ఉచితంగా పంపిణీ చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులకు సోమవారం ఎన్ఎస్ఎస్ అధికారి అరుణ్‌కుమార్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ సౌజన్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎంఎఫ్‌జీ గ్రామీణ బ్యాంకు సహకారంతో వైద్యుడు అనిల్‌కృష్ణ, సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. రమేష్‌బాబు, సుభాషిని, హరిబాబు, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశరావు సేవలు ఆదర్శనీయం

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడి ఎంపీటీసీ సభ్యుడిగా, తెదేపా నాయకుడిగా దివంగత ఉప్పె ప్రకాశరావు చేసిన సేవలు ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా గ్రామంలో విగ్రహానికి రాజోలు సీఐ నరేష్‌కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పి.గన్నవరం నియోజకవర్గం సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, తెదేపా మండల అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, దళిత చైతన్య వేదిక అధ్యక్షుడు బత్తుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పీవీ రావు ఆశయాల బాటలో నడవాలి

మామిడికుదురు, రాజోలు, మలికిపురం, అంబాజీపేట, అయినవిల్లి, న్యూస్‌టుడే: మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పీవీ రావు ఆశయాల బాటలో అంతా నడవాలని సంఘ నాయకులు అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా మామిడికుదురులో 216 జాతీయ రహదారి కూడలిలో పీవీ రావు చిత్రపటానికి, తాటిపాక కూడలిలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు, రాజోలు మండల జేఏసీ అధ్యక్షుడు మట్టా సురేష్, నాయకులు పాల్గొన్నారు. మలికిపురంలోని పులె-అంబేడ్కర్ సామాజిక భవనంలో పీవీరావు చిత్రపటం వద్ద మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు నివాళి అర్పించారు. చింతా రాజబాబు అధ్యక్షత వహించారు. ● అంబాజీపేట ఆర్టీసీ బస్టాండు ఎదుట, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం కూడలిలో అంబేడ్కర్ విగ్రహాల వద్ద పి.వి.రావు చిత్రపటాలకు మండల మాలమహానాడు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంబాజీపేట మండల మాలమహానడు అధ్యక్షుడు నాగవరపు నాగరాజు, సర్పంచులు నాగాబత్తుల శాంతకుమారి, జల్లి బాలరాజు, నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు, సర్పంచులు కాకర శ్రీనివాసరావు, కాశి వీరవెంకటసత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో..

తాటిపాకలో పీవీ రావు విగ్రహం వద్ద నాయకుల నివాళి

ఉపాధి హామీ హక్కును రక్షించుకోవాలి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ పేదలకు ఉపాధితోపాటు ఆత్మ గౌరవాన్ని పెంపొందించిన ఉపాధి హామీ హక్కును రక్షించుకుందామని జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అల్లూరి మధురవిరాజు అన్నారు. సఖినేటిపల్లి పంచాయితీ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన ఉపాధి కూలీలు, మేట్‌ల సమవేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకం పేరుమార్పు, చట్టంలో విధి విధానాలను మార్చేసిందన్నారు. ప్రస్తుతం తీసుకొచ్చిన వీబీ-జీ రాంజీ వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడి అజమాయిషీ కేంద్రం చేతుల్లోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దొండపాటి ప్రభాకర్, రాజోలు నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌ఛార్జి ఆకుమర్తి భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఫులె విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఏర్పాటు

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురులో మహాత్మా జ్యోతిరావు ఫులె విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించేందుకు సోమవారం కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా బీవీ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా మొల్లేటి శ్రీనివాస్, కన్వీనరుగా నయినాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నూటుకుర్తి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పి.లక్ష్మీనరసింహస్వామి, జాలెం సుబ్బారావు మానేపల్లి రామకృష్ణారావు, పడవల మహేశ్ తదితరులు నియమితులయ్యారు.

రహదారుల ఆక్రమణలు.. ట్రాఫిక్ అంతరాయాలు

న్యూస్‌టుడే - కొత్తపేట

రహదారుల విస్తరణ లేకపోవడం, ఆక్రమణలు, వాహనాల రద్దీ కారణంగా కొత్తపేట, రావులపాలెంలో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ప్రధాన రహదారుల్లో సైతం అడ్డదిడ్డంగా వాహనాలను నిలపడంతో తరచూ ట్రాఫిక్ స్తంభించిపోతోంది. కొత్తపేటలో ప్రధాన రహదారి చెంతన ఆక్రమణలు పెరిగిపోతుండటంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. దుకాణాలు, తాత్కాలిక షెడ్లు, వ్యాపార సంస్థల ఏర్పాట్లతో రోడ్డు వెడల్పు కుంచించుకుపోయింది. ఉదయం, సాయంత్రం సమయాల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, పాఠశాల బస్సుల రాకపోకలతో రద్దీ పెరిగి ట్రాఫిక్ నిలిచిపోతోంది. విద్యార్థులు, ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కొత్తపేటలో నిలిచిపోయిన వాహనాలు

నియంత్రణ చర్యలు చేపడుతున్నాం..

ప్రధాన కూడలి కావడంతో తరచూ వాహనాల రద్దీతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతుంటాయి. వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టి సరిదిద్దుతున్నాం. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే చోట మరింత పకడ్బందీ చర్యలు చేపడతాం. ప్రయాణికులు, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తాం.

- సీహెచ్.విద్యాసాగర్, సీఐ, రావులపాలెం రూరల్

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

మామిడికుదురు, న్యూస్‌టుడే: నగరం విద్యుత్తు ఉప కేంద్రంలో నిర్వహణ పనులకుగాను మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు. దీని పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆ సమయంలో సరఫరా ఉండదన్నారు.

ఆత్రేయపురం తహసీల్దార్‌గా రామచంద్రమూర్తి

ఆత్రేయపురం: ఆత్రేయపురం తహసీల్దారుగా రాపాక దుర్గ రామచంద్రమూర్తి నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఇక్కడి తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతిపై పోలవరం భూ సేకరణ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

సదరం శిబిరంలో 32 మందికి పరీక్షలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం సామాజిక ఆసుపత్రిలో సోమవారం ఏర్పాటు చేసిన సదరం శిబిరంలో 32 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ యు.రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. వైకల్య శాతం ఆధారంగా ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయనున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

30న కెనరా బ్యాంకు శాఖ ప్రారంభం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: తీరప్రాంత ప్రజలు, రైతులకు కెనరా బ్యాంకు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ నెల 30న కొత్త శాఖ ఏర్పాటు చేయనున్నట్లు బ్యాంకు ఏజీఎం ఆర్.గణేష్ తెలిపారు. బ్యాంకు ఏర్పాటు చేయనున్న భవనాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. మేనేజర్ రమేష్, లక్కవరం బ్రాంచి వ్యవస్థాపకుడు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు, కె.రాజా, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులతో లబ్ధిదారులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అపన్న హస్తం వంటిదని రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలాలకు చెందిన 23 మందికి సీఎం సహాయనిధి నుంచి రూ.37,73,948 మంజూరు కావడంతో సోమవారం రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

కాగడాల ర్యాలీలో హిందూ సేన నాయకులు

కాగడాలతో ర్యాలీ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ముమ్మిడివరంలో హిందూ సేన ఆధ్వర్యంలో సోమవారం కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో మత హింస, హిందువులపై హత్యాకాండను ఆపాలని నినాదాలు చేశారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాటా - 42, వంకాయలు నలుపు - 38, వంకాయలు తెలుపు - 30, బెండకాయలు - 50, పచ్చిమిర్చి - 42, కాకరకాయ - 40, బీరకాయలు - 52, క్యాబేజీ - 32, క్యారెట్ - 30, 40, దొండకాయలు - 42, బంగాళదుంపలు - 24, ఉల్లిపాయలు - 22, 32, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 42, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 40, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 70, పెండలందుంపలు - 40, గుమ్మడి - 30, ముల్లంగి -45, ఉసిరి -80, నిమ్మకాయలు -30, ఆనపకాయ -28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకుకూరలు కట్ట -10, 15, కొత్తిమీర కట్ట - 15, కొబ్బరికాయ - 25.

ఎస్పీ కార్యాలయంలో 29 అర్జీల స్వీకరణ

సమస్య వింటున్న ఎస్పీ రాహుల్‌మీనా

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పేర్కొన్నారు. అమలాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యాలయం ఛాంబర్‌లో ఎస్పీ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 29 మంది అర్జీదారుల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను పరిష్కరించేలా చేసేలా సంబంధిత అధికారులు ఎస్సైలు, సీఐ, డీఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.

పంచాయతీ విభజనపై సమావేశం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: బ్రహ్మసమేధ్యం పంచాయతీని విభజించే అంశంపై మాట్లాడేందుకు సోమవారం బలుసుతిప్పలో ఆ పంచాయతీకి చెందిన కొత్తపాలెం, గొల్లపాలెం, నీరేడ్డ, బలుసుతిప్ప నాయకులు సమావేశమయ్యారు. నీరేడ్డ, గొల్లపాలెం, కొత్తపాలెం గ్రామాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయ పనులు, ఇతర అవసరాల నిమిత్తం సుమారు 15 కిలోమీటర్ల దూరంలో పంచాయతీ కార్యాలయం ఉన్న బలుసుతిప్ప రావాల్సి ఉంటుందన్నారు. చాలా దూరం కావడంతో వివిధ ధ్రువపత్రాలు, అధికారుల సంతకాల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామ నాయకులు వివరించారు. విభజనకు తమకేమీ అభ్యంతరం లేదని.. ఇప్పటి వరకు ఉమ్మడిగా ఉన్న గోదావరి, సముద్రంలో చేపలవేట సాగించే వలకట్టు హద్దులు, కాలజ్ఞ రవుని, అమ్మవారి జాతరల నిర్వహణ తేలాల్సి ఉందని బలుసుతిప్ప నాయకులు తెలిపారు. దీనిపై రెండుగంటలపాటు వాదోపవాదనలు, చర్చల అనంతరం వారంతా ఒక నిర్ణయానికి వచ్చి పంచాయతీ విభజనకు అంగీకరించారు. ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. సంగని వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, వీరబాబు, ఆదినారాయణ, సతీష్, దుర్గారావు, స్థానికులు పాల్గొన్నారు.

గణితంలో రామానుజన్ ప్రతిభ అద్భుతం

మాట్లాడుతున్న సర్వేశ్వరశర్మ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: శుద్ధ గణితంలో శ్రీనివాస రామానుజన్‌కు శాస్త్రీయ శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం వంటి వాటిల్లో విశేష కృషి చేశారని కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు సీవీ సర్వేశ్వరశర్మ అన్నారు. అమలాపురంలోని రామన్ పాఠశాలలో డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కోనసీమ సైన్స్ మహాసభ సోమవారం నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శర్మ మాట్లాడుతూ గణితాన్ని ప్రపంచ భాషగా చెబుతారన్నారు. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ధార్మిక సామర్థ్యాల అభివృద్ధికి, వ్యక్తుల ఆర్థిక నిర్వహణకు గణితం మూలాధారమన్నారు.

సమస్యలకు పరిష్కారమెప్పుడు..?

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ సమస్యలను మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన ఉండటం లేదని పలువురు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి అందజేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చామని పలువురు పేర్కొన్నారు.

టిడ్కో వాసులు

వేధింపులకు పాల్పడుతున్నారు

మేమంతా అమలాపురం పట్టణానికి చెందిన వాళ్లం. మాకు అల్లవరం మండలం బోడసకుర్రులో టిడ్కో గృహాలు కేటాయించారు. ప్లాట్ల కేటాయించే సమయంలో కొంత చెల్లించగా మిగతా మొత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేశారు. ఇళ్లు అప్పగించి కేవలం రెండేళ్లు మాత్రమే అవుతోంది. బ్యాంకు వాళ్లు మాత్రం రుణం కాలం తీరిందని, మొత్తం చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వమే న్యాయం చేయాలి.

పెరుగుడు భూమిలో పట్టాలు ఇవ్వాలి

మేమంతా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామానికి చెందిన వాళ్లం. మా గ్రామ పరిధిలో సముద్రం, గోదావరి నది కలిసే చోట సుమారు 40 ఎకరాలకు పైగా పెరుగుడు భూములు ఏర్పడ్డాయి. వీటిని కొంత మంది ఆక్రమించుకుని దొంగ దస్తావేజులు సృష్టిస్తున్నారు. అది గ్రామానికి చెందిన భూమి. దీనిలో గతంలో గ్రామ సంఘం తరఫున సరుగుడు చెట్లు నాటి, సాగు చేసేవాళ్లం. ప్రస్తుతం వీటిలో గ్రామస్థులకు సామాజిక వర్గాల ఆధారంగా పట్టాలు ఇప్పించాలని కోరుతున్నాం.

వేతన బకాయిలు విడుదల చేయాలి

మేమంతా ప్రభుత్వ పాఠశాలల్లో రాత్రి కాపలాదారులగా విధులు నిర్వహిస్తున్నాం. మూడు నెలల నుంచి వేతనాలు రావడం లేదు. వేతనంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. ఉన్నతాధికారులు కలుగ జేసుకుని మా వేతన బకాయిలు విడుదల చేయాలి.

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే..

దేశ వ్యాప్తంగా పేదలకు జీవనోపాధి భరోసా ఇస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం పక్షపాతిత నిర్ణయం. ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. గతంలో ఇచ్చిన మాదిరిగా ప్రత్యేక నిధులు ఇవ్వడం లేదు. తక్షణం పేరుమార్పును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. –కార్మిక సంఘాల నాయకులు

అర్జీలపై జవాబుదారీతనం ఉండాలి

సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇస్తున్న అర్జీల పట్ల అధికారులు జవాబుదారీ తనంతో వ్యవహరించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జేసీ, నిశాంతి, ఇతర అధికారులతో కలిసి ప్రజల సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. 250 మంది తమ సమస్యలపై వినతులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వస్తున్న ప్రతి అర్జీని ముఖ్య మంత్రి కార్యాలయం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి వాటికి నిబంధనల ప్రకారం శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలన్నారు.

తుపాను సాయం ఉత్తర్వులకు ఎల్జీ ఆమోదం

యానాం: అక్టోబరులో సంభవించిన మొంథా తుపాను సృష్టించిన బీభత్సానికి నష్టపోయిన వారికి సాయం అందించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు విజ్ఞప్తి మేరకు ముఖ్య మంత్రి ఎన్.రంగసామి పంపిన ప్రతిపాదనకు లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాశనాథన్ ఆమోదం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డులు మినహా మిగిలిన 15,483 కార్డులకు రూ.3 వేలు వంతున రూ.4.64 కోట్లు నిధులు ప్రకృతి విపత్తుల విభాగం ఖాతా నుంచి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.

కొమరగిరిపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాల్య వివాహాలను అరికట్టాలి

అల్లవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయని ఐసీడీఎస్ అధికారులు అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన, పోషకాహారం తదితర అంశాలపై సోమవారం కొమరగిరిపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, చేసేందుకు ప్రయత్నించినా చట్టరీత్యా శిక్షార్హులు అవుతారన్నారు. అనంతరం బాలికలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీడీపీవో రమాదేవి, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో వృత్తి నైపుణ్యాల అభివృద్ధి

అమలాపురం గ్రామీణం: చేతివృత్తులపై మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రమౌళి తెలిపారు. జనుపల్లెలో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కొబ్బరి చిప్పల హాండీక్రాఫ్ట్ శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ కార్యాలయం, ఆక్సిజన్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 6 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. కొబ్బరి చిప్పలతో ఆకృతులు తయారు చేసేలా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ రమ్య, శిక్షకుడు హరికృష్ణ, ఆక్సిజన్ అసోసియేషన్ కటికిరెడ్డి గంగాధరం పాల్గొన్నారు.

డ్వాక్రా సభ్యులకు కార్యశాల

కాట్రేనికోన, న్యూస్‌టుడే: జీసీఎఫ్(గ్రీన్ ఫండ్ క్లైమేట్), ఈసీఆర్ఐసీ(భారతదేశ తీర ప్రాంత వాసులలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించే సామర్థ్యాన్ని పెంపొందించే పథకం) ప్రాజెక్టులో భాగంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో కాట్రేనికోనలో డ్వాక్రా సంఘాల సభ్యుల సామర్థ్య వృద్ధికి సోమవారం కార్యశాల నిర్వహించారు. మూడు మండలాల సభ్యులకు నిర్వహించిన ఈ కార్యశాలలో సముద్రపు నాచు, పీతల పెంపకం, అలంకార చేపల పెంపకం యూనిట్ల స్థాపనతోపాటు పర్యావరణ ఆధారిత విధానాల ప్రాముఖ్యతను చర్చించారు. డీఆర్‌డీఏ ఏపీడి ఆదియ్యా, హర్ష, ఈశ్వరరావు, నాగ సత్యనారాయణ, బాబురావు, పరమేష్, శ్రీనివాసరాజు, మత్స్యశాఖ, అటవీ తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల కేంద్రం వినియోగించుకోవాలి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పెనుమల్ల, లక్ష్మీవాడ సచివాలయం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరియా విక్రయ కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు చెల్లి సురేష్ పేర్కొన్నారు. సోమవారం పెనుమల్లలో యూరియా విక్రయకేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. నడింపల్లి సుబ్బరాజు, మంగా వాసు, చక్రధర్, సత్యప్రసాద్, మట్టా రమేష్, కె.దినబాబు, అబ్బాస్, మనోజ తదితరులు పాల్గొన్నారు.

బహుమతిని ప్రదానం చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పొదుపుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సోమవారం కలెక్టరేట్‌లో బహుమతులు అందజేశారు. విద్యుత్తు శాఖ జిల్లా అధికారి రాజేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ఐ.పోలవరం: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాంత్వన కలుగుతుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. మురమళ్లలోని క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ఆరుగురికి రూ.1,62,832 చెక్కులను ఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు.

ప్రతి అంశంతో గణితశాస్త్రానికి సంబంధం

గణిత అంశాన్ని పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు

యానాం, న్యూస్‌టుడే: నిత్య జీవితంలోని ప్రతి అంశం గణితశాస్త్రంతో ముడిపడి ఉంటుందని, ఇష్టపడి గణితం నేర్చుకోవాలని రీజెన్సీ పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు సూచించారు. మెట్టకూరు రీజెన్సీ హైస్కూల్‌లో గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ 138వ జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గణితశాస్త్రం ప్రాధాన్యాన్ని తెలిపే పాటలు, నృత్యాలు, ప్రతిభా పరీక్ష పోటీల్ని నిర్వహించారు. సీహెచ్ వీరభద్రరావు, వి.నాగేంద్ర, నూకిరెడ్డి, ప్రభాకరరావు, భాస్కరమణి, సాయిసంతోషి, రాజేశ్వరి కార్యక్రమాల్ని నిర్వహించారు.

యనమల రామకృష్ణుడును కలిసిన సాయి

యనమలకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలుపుతున్న గుత్తుల సాయి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుత్తుల సాయి సోమవారం పలువురు పార్టీ పెద్దలను కలిశారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానటరింగ్ కమిటీ డైరెక్టర్ వెంట్రు సుధీర్, జిల్లా తెదేపా బీసీ సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, కడలి వెంకటేశ్వరరావు ఉన్నారు.

దేవగుప్తంలో నివాళి అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు

పీవీ రావుకు నివాళి

అల్లవరం: మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయనకు నివాళి అర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. దేవగుప్తంలో ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచి సాధనాల వెంకట్రావు, ముత్తాబత్తుల రాంబాబు, పోతుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: మండల కన్వీనర్ కొంకి వెంకటబాబ్జి అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజారావు, గంగాధర్, గిడ్ల రమేష్ పాల్గొన్నారు.

కాట్రేనికోన: కాట్రేనికోన గేటు సెంటరులో పీవీ రావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. నరసింహమూర్తి, వడ్డి శ్యామ్, గెల్లా రాజేంద్ర, వీరాస్వామి, గజిని, పి.సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: అమలాపురం గడియారస్తంభం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నివాళి అర్పించారు.

ముమ్మిడివరం: పోలమ్మచెరువుగట్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు అధ్యతన నిర్వహించిన కార్యక్రమంలో కాశి బాబూ జగజ్జీవన్‌రావు, దోనిపాటి ఆంజనేయులు, తటవర్తి నాగరాజారావు, కాశి సిద్ధార్థ కుమార్, కేవప్ వరియా, ఎం.ఆశీర్వాదం, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆక్రమణలో పంటకాలువ

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం, ఉప్పలగుప్తం

సాగునీటికి అవస్థలు

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లిని ఆనుకుని ప్రవహించే ప్రధాన పంటకాలువ వెంబడి ఆక్రమణలు పెరిగిపోయాయి. చల్లపల్లి మలుపు నుంచి సరిపల్లి, గోపవరం, కూనవరం, కిత్తనచెరువు గ్రామాల వరకు రహదారి పక్కన పంటకాలువను ఆక్రమించుకుని కొందరు దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే.. మరికొందరు దర్జాగా కబ్జా చేసి అద్దెకిచ్చేశారు.

చల్లపల్లిలో పంటకాలువ చెంతన ఆక్రమణలు

ఇదీ పరిస్థితి..

అమలాపురం మండలం కామనగరువు పెట్రోలు బంకు సమీపం నుంచి ఫ్లై ఓవర్ వరకు రహదారి పక్కనే నిర్మాణ సామగ్రికి సంబంధించిన వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. దీనివల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. పంటకాలువ కుంచించుకుపోతోంది.

నియోజకవర్గంలో కీలకం..

అమలాపురం, ఉప్పలగుప్తం మండలాల పరిధిలో తాగు, సాగునీటి అవసరాలకు కీలకంగా నిలిచే చల్లపల్లి పంటకాలువ రూపు కోల్పోతుంది. రోజురోజుకూ ఆక్రమణలు పెరిగిపోతుండటంతో బక్కచిక్కిపోయింది. ప్రవాహానికి అడ్డంకులు నెలకొనడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమణలపై అటు ఆర్అండ్‌బీ, ఇటు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

నీటివనరుల సంరక్షణేదీ..?

ఉప్పలగుప్తం మండలంలోని కూనవరం, అమలాపురం మండలం చిందాడగరువులోని తాగునీటి ప్రాజెక్టులకు చల్లపల్లి ప్రధాన పంటకాలువే ఆధారం. అలాంటి పంటకాలువ వెంబడి ఆక్రమణలు పెరిగిపోతున్నా.. పట్టించుకునేవారే లేరు. ఇక పంటకాలువల వెంబడి ఉండే దుకాణదారులు పంటకాలువను అధ్వానంగా మార్చేస్తున్నారు. హోటళ్లు, బిర్యానీ కేంద్రాల నిర్వాహకులు వ్యర్థాలన్నింటినీ ఇందులోనే విడిచిపెడుతున్నారు. స్నానాలు చేసేందుకు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల చల్లపల్లి నుంచి గోపవరం వరకు పంటకాలువలో పూడికతీతతోపాటు చెట్లు, ఇతర వ్యర్థాలను తొలగించే పనులను స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చొరవతో చేపట్టారు. గోపవరం నుంచి ఎర్రవంతెన వరకు అదే రీతిలో పనులు చేస్తే పంటకాలువకు మహర్దశ వచ్చే అవకాశాలున్నాయి.

దేవుడి రథానికి ఇదేం దుస్థితి

యానాం, న్యూస్‌టుడే: యానాం మీసాల వెంకన్న కల్యాణోత్సవాలు సందర్భంగా స్వామివారిని ఊరేగించే రథం భద్రపరిచే రథశాల అధ్వాన స్థితిలో ఉంది. నిత్యం వందల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే కొత్త బస్టాండ్‌లో రథం షెడ్డు నిర్మించిన అధికారులు దానికి షట్టర్ తలుపులు ఏర్పాటు చేయలేదు. షెడ్డు పక్కనున్న మోటారువాహనాలు బాగుచేసే దుకాణదారులు రథం షెడ్డు ప్రదేశాన్ని తమ ఇష్టానుసారంగా వినియోగిస్తున్నారు. తాజాగా షెడ్డు ముందు ఉండే కాలువ స్లాబు తొలగించడంతో మురుగునీటితో రథం షెడ్డు ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. దేవస్థానం కమిటీపై స్థానిక ఎమ్మెల్యే మద్రాస్ హైకోర్టులో కేసు వేయడంతో కమిటీ నియామకం రద్దయింది. డిప్యూటీ తహసీల్దారులే ఆలయ కార్యనిర్వహణాధికారులుగా వ్యవహరిస్తున్నారు. పండగలు, వివిధ సందర్భాల్లో ఆలయాల వద్ద చేయాల్సిన పనులే అధికారులు సరిగా పట్టించుకోవడం లేదు. దేవుడి రథం రక్షణ గురించి అధికారులు ఇప్పటికైనా తగిన శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

అపరిశుభ్ర పరిస్థితుల్లో యానాం మీసాల వెంకన్న రథం

శిరస్త్రాణం బరువు కాదు.. బాధ్యత

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం ధరించడం బరువు కాదని.. అది సామాజిక బాధ్యతని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సమనస దిల్లీ పబ్లిక్ స్కూల్‌లోని అయిదుగురు ఉపాధ్యాయులకు సొంత నగదు వెచ్చించి సోమవారం హెల్మెట్లు అందించారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని విద్యార్థులకు వాటి ప్రాధాన్యం వివరించాలని సూచించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన అవగాహన కల్పించారు.

–న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పోటీలతో ప్రతిభ వెలికితీత

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోటీలతో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయవచ్చని మిరియం కళాశాల ప్రిన్సిపల్ తమ్మేశ్వరరావు అన్నారు. అమలాపురం నల్లవంతెన దిగువన పరంజ్యోతి మిరియం డిగ్రీ కళాశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో కొప్పుడి వెంకట గోపాల్, పి.రామచరణ్, కె.నాగరాజు విజేతలుగా నిలిచారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ తమ్మేశ్వరరావు, అధ్యాపకురాలు పి.కన్యకుమారి, విజయదుర్గాలక్ష్మి, రామలక్ష్మి, హిమజ, స్వామినాయుడు విజేతలకు అందజేశారు.

కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ తమ్మేశ్వరరావు, అధ్యాపకులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అమలాపురం గ్రామీణం: సమనస శ్రీరామ పబ్లిక్ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను సోమవారం నిర్వహించారు. జనరల్ నాలెడ్జ్ పోటీల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వెంపటాపు వినోద్‌కుమార్, సఖిలే ప్రశాంత్, ఆకుల లక్ష్మీకావ్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ పి.లక్ష్మీగణేష్, వైస్ ప్రిన్సిపల్ పి.నాగలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ లక్ష్మీగణేష్, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి

పశువుల యజమానికి జరిమానా

యానాం, న్యూస్‌టుడే: యానాం వీధుల్లో విచ్చలవిడిగా పశువులను వదిలేసి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలగడానికి కారకుడైన కామిశెట్టి వారి వీధికి చెందిన ఒంటెద్దు ఏడుకొండలపై ట్రాఫిక్ ఉల్లంఘన చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేరు నూకరాజు సోమవారం తెలిపారు. ఏడుకొండల్ని పలుమార్లు హెచ్చరించామని, పోలీసులను ఖాతరు చేయకుండా పశువులను వదిలేస్తుండటంతో చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడికి రూ.5వేలు జరిమానా, జైలు విధించే అవకాశం ఉందన్నారు.

దివ్యాంగులకు దుస్తుల పంపిణీ

యానాం, న్యూస్‌టుడే: స్థానిక రాజీవ్‌బీచ్‌లోని ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో చదువుతున్న 60 మందికి ఎంటీకేఎస్ ట్రస్ట్ ఫౌండ్ సంస్థ తరఫున రెండేసి జతల దుస్తులు, పోషకాహారం కిట్లు, క్రీడాపరికరాలను సోమవారం పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ఉమా సంస్థ చేస్తున్న సేవలు ఎంతో సంతృప్తికరంగా ఉన్నాయని, భవిష్యత్తులోనూ సహాయ సహకారాలు అందిస్తామని దాతలు లలిత, గిరిజకుమారి, సీహెచ్ విజయలక్ష్మి, చింతా నాగేశ్వరరావు అన్నారు. ఉమా సంస్థ జాయింట్ డైరెక్టర్ ఎస్వీఎస్ఎన్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాము గీసిన రామానుజన్ చిత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

రామానుజన్ జయంతి

ఉప్పలగుప్తం: భీమనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్ఎం కె.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం గణితదినోత్సవాన్ని నిర్వహించారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు నడింపల్లి పద్మనాభన్, రాంబాబు, శ్రావణి, అనంతలక్ష్మి, అనురాధ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అవసరం

యానాం, న్యూస్‌టుడే: యువత లక్ష్యాల్ని చేరుకోవాలంటే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని యానాం పరిపాలనాధికారి అంకితకుమార్ అన్నారు. మై భారత్ యానాం శాఖ యువజనాధికారి తిర్రి గోపీ ఆధ్వర్యంలో. డాక్టర్ ఎస్సార్కే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 'ఫ్యూచర్ యంగ్ లీడర్స్ బూట్ క్యాంప్' పేరిట ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ సదస్సును అంకితకుమార్ సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. జాతీయ సేవాపథకం సమన్వయకర్త చింతపల్లి కృష్ణసుధాకర్, ఫిజిక్స్ లెక్చరర్ ఎస్.శ్రీనివాస్ ప్రసంగించారు.

(c) eenadu

మండపేట
●మండపేట ● రామచంద్రపురం

ఎస్పీ కార్యాలయంలో 29 అర్జీలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా పేర్కొన్నారు. అమలాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యాలయం ఛాంబర్‌లో ఎస్పీ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 29 మంది అర్జీదారుల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులు ఎస్సై, సీఐ, డీఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.

ఆరోగ్యం కాపాడుకోవాలని ర్యాలీ

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మండపేట, న్యూస్‌టుడే: ప్రజలు ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించాలని స్థానిక అన్నపూర్ణ హైస్కూలు విద్యార్థులు సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బయట దొరికే అపరిశుభ్ర ఆహార పదార్థాలు తినవద్దని కోరారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని నినాదాలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

మురుగు కదలడం లేదు..

సమస్య: మండపేట మండలం అర్తమూరు గ్రామం పెదనూతివీధి డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలక దుర్వాసనతో వెదజల్లుతోంది. - సీహెచ్. సూర్యనారాయణరెడ్డి, అర్తమూరు

పరిష్కారం: సమస్యను పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎన్.కోటిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి పూడిక తొలగింపజేసి మురుగు పారుదలకు చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

రికార్డు స్థాయిలో తపాలా బీమా ప్రీమియం వసూలు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలో ఈనెల 18 నుంచి 20 వరకు నిర్వహించిన తపాలా బీమా మేళాలో ఖాతాదారుల నుంచి రాజమహేంద్రవరం డివిజన్‌లోనే అత్యధికంగా ప్రీమియం వసూలు చేసినట్లు మండపేట పోస్టుమాస్టర్ ఎం.వి. సుబ్బారెడ్డి తెలిపారు. మండపేట బ్రాంచిలో రూ.7,83,166 విలువైన ప్రీమియం వసూలుతో రికార్డు సాధించినట్లు సోమవారం చెప్పారు. తపాలా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉద్యోగులు కె.వి.నారాయణరావు, కొండపల్లి సూర్యనారాయణ, బి.సీతామహాలక్ష్మి, సిబ్బందిని అభినందించారు.

శిరస్త్రాణం భారం కాదు.. భద్రత

▲ హెల్మెట్ ధారణపై వాహనచోదకులకు అవగాహన

వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డెక్కితే.. ఏం జరుగుతుందో.. తెలియదు.. ఏవైపు నుంచి ఏ వాహనం ఎలా వస్తుందో ఊహించడం కష్టమే.. ప్రమాదం ఎదురవుతుందని తెలిస్తే అప్రమత్తంగా ఉంటాం.. తెలియకపోయినా జాగ్రత్తగా ఉంటే జీవితానికి భద్రత కలుగుతుంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలకు గురయ్యే శాతం చాలా వరకు తగ్గుతుందని.. ప్రాణాపాయం నుంచి సురక్షితంగా తప్పించుకోవచ్చని పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. వాహనంతో రోడ్డెక్కే ముందే చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే ఇంటికి సురక్షితంగా చేరవచ్చని చెబుతున్నారు. నిత్యం జరిగే ప్రమాదాల్లో ఎక్కువ మంది తలకు తీవ్రగాయాలై మృత్యువాత పడుతున్నారు. శిరస్త్రాణం ఉపయోగిస్తే ప్రాణ నష్టం తగ్గించవచ్చని శిరస్త్రాణ ధారణ ఆవశ్యకతపై ప్రధాన కూడళ్లు, ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

మండపేటలో ఇలా..: మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో పోలీసులు ఎక్కడికక్కడ శిబిరాలు ఏర్పాటుచేసి హెల్మెట్లు అక్కడే ప్రదర్శిస్తున్నారు. మోటారు వాహనాల చట్టాలపై అవగాహనతో ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచిస్తున్నారు. అతి వేగంతో వాహనాలు నడపరాదని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఆ కుటుంబ జీవనం, ఆర్థిక పరిస్థితి అయోమయంగా మారుతుందని చెబుతున్నారు.

ఇవీ గణాంకాలు..: ట్రాఫిక్ నిబంధనల అమల్లో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సాధారణంగా ప్రజల నుంచి విమర్శలు వస్తాయి. మొక్కుబడిగా చలానాలు వేసి వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే గత సంవత్సర కాలంలో డివిజన్ వ్యాప్తంగా తక్కువ సంఖ్యలోనే కేసులు నమోదు చేసినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు 20వ తేదీ వరకు మండపేట డివిజన్ పరిధిలో 42 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వీటిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. 23 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. మృతిచెందిన 19 మంది హెల్మెట్లు ధరించి ఉంటే ఆ సంఖ్య 4 లేదా 5కే పరిమితమయ్యేదని పోలీసులు చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..: వాహన ప్రమాదాల నివారణకు చోదకులకు నిత్యం అవగాహన కల్పిస్తున్నాం. నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహన చోదకుడితో పాటు వెనుక కూర్చొన్నవారు కూడా శిరస్త్రాణం తప్పక ధరించాలి. ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నాం. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం. ప్రమాదాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నిబంధనలు అతిక్రమించినవారిపై కేసులు నమోదుచేస్తున్నాం. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఇలాంటి ఘటనలపై 100కి పైగా కేసులు నమోదు చేశాం. - పి.దొరరాజు, గ్రామీణ సీఐ, మండపేట

ఇప్పనపాడులో ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనదారులు రహదారి భద్రత, నిబంధనలు పాటించాలని మండపేట గ్రామీణ సీఐ పి.దొరరాజు సూచించారు. మండలంలోని ఇప్పనపాడు పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, శిరస్త్రాణంపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

ఆలమూరు: బాల్య వివాహాల వల్ల బాలికలు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆలమూరు న్యాయస్థానం ఏజీపీ విద్యాప్రసన్న అన్నారు. జొన్నాడ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాల నివారణకు చేయాల్సిన కృషిని వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టీఎస్వీ నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు అనంతశ్రీనివాస్, విద్యా కమిటీ ఛైర్మన్ ఎం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టం.. విజేతకు బహుమానం

● 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందించిన ప్రిన్సిపల్ సిస్టర్ టోనియా

క్విజ్ పోటీలో పాల్గొన్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన క్విజ్ పోటీలకు విశేష స్పందన లభించింది. సెయింట్ ఆన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. జాతీయ అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు, రాజీనామాలు, క్రీడలు, ప్రముఖుల మరణాలు, పుస్తక రచయితలు, సినిమాలు, దినోత్సవాలు, ఎబ్రివేషన్లు, రాష్ట్రాలు, రాజధానులు, ఆవిష్కరణలు, ఆవిష్కర్తలు తదితర జనరల్ నాలెడ్జి అంశాలపై క్విజ్ పోటీ ఏర్పాటు చేయగా పోటాపోటీగా సమాధానాలిస్తూ ప్రతిభచాటారు. వీరిలో 7వ తరగతి విద్యార్థి ఎ.కోదండపాణి ప్రథమ, 9వ తరగతి విద్యార్థి ఎస్.అక్షయ్‌కుమార్ ద్వితీయ, ఎస్.జ్యోతి తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. వీరికి స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ షీబా, ప్రిన్సిపల్ సిస్టర్ సినీజోష్, వైస్ ప్రిన్సిపల్, సిస్టర్ టోనియా బహుమతులు అందించారు. కె.విజయలక్ష్మి, వి.రామలక్ష్మి, జి.అజిత, కె.ఆశాజ్యోతి, డి.నాగమణి, ఎస్.కె.అమ్రిన్, శివశంకర్, రామచంద్రరావు, ఎస్‌డీ బాషా పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో..

పోటీల్లో పాల్గొన్న విజ్ఞాన్ విద్యార్థులు

బహుమతులు అందించిన ప్రిన్సిపల్ పీఎస్‌వీ చౌదరి

విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమకాలీన అంశాలు, ముఖ్య సంఘటనలు, నియామకాలు, రాజీనామాలు, క్రీడలు, ప్రముఖుల మరణాలు, పుస్తకాలు, రచయితలు, సినిమాలు, దినోత్సవాలు, ఎబ్రివేషన్లు, రాష్ట్రాలు, రాజధానులు, ఆవిష్కరణలు, ఆవిష్కర్తలు తదితర జనరల్ నాలెడ్జి అంశాలపై నిర్వహించిన పోటీలో పోటాపోటీగా పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎస్.తేజశ్రీ సామవేద్య ప్రథమ బహుమతి, పి.షన్ముఖ నాగలక్ష్మి ద్వితీయ బహుమతి, వై.సతీష్ తృతీయ బహుమతి సాధించారు. వీరికి ప్రిన్సిపల్ పీఎస్‌వీ చౌదరి బహుమతులు అందించారు. న్యాయనిర్ణేతలుగా కె.అంబేడ్కర్, ఎస్.వరలక్ష్మి, టి.శ్రీలక్ష్మి వ్యవహరించారు.

తండ్రిని కోల్పోయిన బాలికల దత్తత

● పెద్దమనసు చాటుకున్న మంత్రి సుభాష్

బాలికలకు ఆర్థికసాయం అందించిన మంత్రి సుభాష్

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ఉట్రుమిల్లి గ్రామానికి చెందిన పితాని రాధాకృష్ణ ఇటీవల అకస్మికంగా మృతిచెందారు. తండ్రి మరణంతో అనాథలుగా మారిన ఇద్దరు కుమార్తెలు ధనుశ్రీ, భార్గవిలను సోమవారం వారి స్వగ్రామంలో పరామర్శించి రూ.10 వేల తక్షణ సాయంగా మంత్రి అందించారు. బాలికలను దత్తత తీసుకొని అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ద్రాక్షారామకు చెందిన తోట వెంకటేష్ అంగ వైకల్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బాధితుడికి దివ్యాంగ పింఛను మంజూరుచేయాలని అధికారులకు సూచించారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయం..

పామర్రు: రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ శాశ్వతంగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె.గంగవరం, ఎర్రపోతవరం, కూళ్ల గ్రామాల్లో సోమవారం రూ.36 లక్షలతో నిర్మించే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లు, రూ.28.80 లక్షలతో నిర్మించనున్న రైతు సేవా కేంద్రం, రూ.18 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షుడు చిర్రా రాజకుమార్, సొసైటీ అధ్యక్షుడు పెంకే గోవిందరాజు, ఎంపీటీసీ సభ్యుడు పిల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు శంకుస్థాపన

ద్రాక్షారామ: అన్నాయిపేట గ్రామంలో నిర్మించే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు సోమవారం మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత పరీక్షలు సొంత గ్రామంలోనే అందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి పెమ్మిరెడ్డి దొరబాబు, ఎంపీటీసీ సభ్యుడు శాకా బాబి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్ పాల్గొన్నారు.

నయనమనోహరం.. వటపత్రసాయి అవతారం

వటపత్రసాయి అవతారంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి దశావతార మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆలయ అర్చకులు అంగర శోభనాచార్యులు మూలవిరాట్‌కు వేకువజామునే ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. తులసీ దళార్చన అనంతరం వటపత్రసాయి అవతారంలో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేంకటేశ్వర భక్త సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో లక్షతులసి పూజ

శేషపాన్పు అలంకరణలో పట్టాభిరామస్వామి, సీతాదేవి

పామర్రు: కె.గంగవరం మండలం పామర్రు పట్టాభిరామస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం లక్ష తులసిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన దేవరపల్లి శివరామప్రసాద్, శివాని దంపతుల ఆధ్వర్యంలో పెద్దింటి లక్ష్మణాచార్యులు, సతీష్, రాకుదిటి శ్రీవాత్సవ్ అర్చకత్వంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. పంచామృతాలతో అభిషేకాలు, లక్ష తులసి దళాలతో ప్రత్యేక అర్చన చేశారు. శాంతి హోమం, కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా స్వామివారు, అమ్మవారు శేషపాన్పుపై ఉన్నట్లుగా చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

నడకదారిలో అంధకారం

పట్టణంలోని వైఎస్ఆర్ ఉద్యాన వనం నడకదారిలో దీపాలు వెలగడం లేదు. దీంతో సాయంత్రమైతే అంధకారం అలముకుంటోంది. చలికాలం కావడంతో తొందరగా చీకటి పడుతోందని, పార్కుకు వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, మండపేట

ఉత్సాహంగా గణిత దినోత్సవం

ద్రాక్షారామలో ఆంగ్ల అక్షర క్రమంలో విద్యార్థులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం నరసాపురపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ద్రాక్షారామ శ్రీచైతన్య ఉన్నత పాఠశాలల్లో ఉత్సాహంగా నిర్వహించారు. నరసాపురపుపేటలో 1729 అంకెల ఆకారంలో, ద్రాక్షారామలో మేథ్స్ డే అనే ఆంగ్ల అక్షర క్రమంలో కూర్చొని విద్యార్థులు ఆకట్టుకున్నారు.

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని మాచర జడ్పీ ఉన్నత పాఠశాల, వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాచరలో విద్యార్థినులు గణితశాస్త్ర గుర్తులతో రంగవల్లులు వేశారు. వ్యాసరచన, చిత్రలేఖనం, బోధనోపకరణాల పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నూకపెయ్యి వెంకట్రావు బహుమతులు అందించారు.

మాచరలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

మండపేట: మండపేటలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు గణిత పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఎస్ఎస్‌వీ మున్సిపల్ పాఠశాలలో 1729 అంకెల ఆకారంలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

రామచంద్రపురం: మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పామర్రు: ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, ప్రపంచానికి చాటిచెప్పిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తి ప్రదాతని పలువురు వక్తలు కొనియాడారు.

పీజీఆర్ఎస్ దరఖాస్తులకు సత్వర పరిష్కారం

మహిళతో మాట్లాడుతున్న ఆర్డీవో అఖిల

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో రెండు దరఖాస్తులు స్వీకరించినట్లు ఆర్డీవో డి.అఖిల తెలిపారు. రామచంద్రపురం పట్టణంలో దివ్యాంగునికి పింఛను ఇప్పించాలని, చోడవరం గ్రామంలో సంయుక్త ఆస్తిగా ఉన్న భూమి నుంచి తొలగించి పాస్‌బుక్ ఇప్పించాలని కోరినట్లు వెల్లడించారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపుతామని ఆర్డీవో చెప్పారు.

ఇళ్ల స్థలాలకు అర్జీల వెల్లువ

అంగర: కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వరుసగా రెండో వారం దరఖాస్తుదారులు పోటెత్తారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో భానోజీరావుకు అర్జీలు అందించారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని 122, సామాజిక పింఛను కోరుతూ 2, విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు, కొత్త రేషన్ కార్డు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని ఒక్కొక్కటి చొప్పున వినతులు అందినట్లు ఎంపీడీవో వివరించారు. వాటిని పరిశీలించి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, గృహ నిర్మాణ సంస్థ ఏఈ శ్రీనివాసరెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై ప్రత్యేక బోధన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏవో ప్రభాకర్

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆత్మ సౌజన్యంతో సోమవారం విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. మట్టి నమూనాల పరీక్ష కేంద్రం అంబాజీపేట వ్యవసాయాధికారి శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన, వాటి ఆవశ్యకతలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.ప్రభాకర్, హెచ్ఎం చింతా జయలక్ష్మి, వ్యవసాయాధికారి వనుము బాలకృష్ణ, సిబ్బంది ఈశ్వర్, శ్రీనివాస్, సూర్య, కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఆరిపాక గ్రామానికి చెందిన రావడ రవికుమార్, అనురాధ దంపతులు రూ.53,786 విరాళాన్ని సోమవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ

ఆలమూరు, న్యూస్‌టుడే: కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి ప్రధాన రహదారి మరమ్మతులకు రూ.37 లక్షలు, ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23 లక్షలు ఆర్అండ్‌బీ నిధులు మంజూరయినట్లు మండల తెదేపా అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వర్రావు, నాయకులు తెలిపారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జనసేనకు రాజీనామా

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు అంపోలు సత్యనారాయణ జనసేన పార్టీకి రాజీనామా చేస్తూ సంబంధిత లేఖను నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌కు సమర్పించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను తెదేపాలో చేరిన కారణంగా రెండు పార్టీల్లో సభ్యత్వం ఉండకూడదనే ఉద్దేశంతో జనసేనకు రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

కూచిపూడి నృత్య సాధన చేస్తున్న కళాకారులు

గిన్నిస్ బుక్ రికార్డు కోసం నృత్య సాధన

మండపేట: పలువురు నృత్య కళాకారులు గిన్నిస్ బుక్ రికార్డు కోసం కూచిపూడి నృత్యం సాధన ప్రారంభించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు కోసం హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో ఈనెల 27న 7,209 మందితో కూచిపూడి కళా వైభవం పేరిట నృత్య ప్రదర్శన నిర్వహించనున్నారు. దీని కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొనాలని మండపేటకు చెందిన నటరాజ శ్రీకూచిపూడి నాట్య అకాడమీ నిర్వాహకురాలు లేగా హేమలతకు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆమె శిష్యురాళ్లతో కలిసి యల్లారమ్మ, కనకమహాలక్ష్మి ఆలయాల వద్ద సాధన చేయిస్తున్నారు. మొత్తం 16 మంది కళాకారులతో ఆ కార్యక్రమానికి వెళతామని హేమలత తెలిపారు.

ఆహ్లాదంగా ఘంటసాల జయంత్యుత్సవం

జ్యోతి వెలిగిస్తున్న డైరెక్టర్ అన్నపూర్ణ, రాజ్యలక్ష్మి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: అజరామరమైన గీతాలతో ఘంటసాల చిరస్మరణీయుడిగా నిలిచారని పలువురు కొనియాడారు. ఘంటసాల ఆరాధన కమిటీ అధ్యక్షుడు చెరుకు మాధవరావు ఆధ్వర్యంలో ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఘంటసాల జయంత్యుత్సవం నిర్వహించారు. రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టరు పెంకే అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, ద్రాక్షారామ నాటక కళా పరిషత్ అధ్యక్షుడు నాగిరెడ్డి సతీష్ రావు, భజన కళాకారుడు కటారపు సత్యనారాయణ, రాష్ట్ర తెదేపా బీసీ సెల్ కార్యదర్శి పెంకే సాంబశివరావు మాట్లాడారు. ఘంటసాల గీతాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయమని వ్యాఖ్యానించారు. అనంతరం విశాఖపట్నంలోని భూషణ్ బ్రదర్స్ సినీ సంగీత విభావరి వీనులవిందుగా సాగింది. కార్యక్రమంలో కేఎస్ పాపాజీ, చెరుకు బాబూరావు, భజన కళాకారులు, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల అందజేత

వల్లూరులో దాత అందజేసిన దుస్తులతో విద్యార్థుల సందడి

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్తు ఆదర్శ పాఠశాలకు పూర్వ విద్యార్థి గాథంశెట్టి జీవనసంధ్య తాను పనిచేస్తున్న కేఆర్‌పీ సంస్థ ద్వారా రూ.35 వేల విలువైన కలర్ ప్రింటర్, విద్యార్థులకు క్రీడా దుస్తులు సమకూర్చారు. వీటిని ఎంఈవో-2 విజయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటశ్రీధర్‌కు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవ ప్రార్థనాలయాల ముస్తాబు



ఆత్రేయపురం: ఈనెల 25న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గ్రామాల్లో ప్రార్థనాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రైస్తవులు తమ నివాసాల్లో ఏర్పాటు చేసుకున్న క్రిస్మస్ ట్రీలు ఆకట్టుకుంటున్నాయి. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక, ఆకాశంలో ప్రత్యక్షమయ్యే నక్షత్రం వంటి అలంకరణలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

శ్రీ గనిపోతురాజు స్వామివారి దేవస్థానము

బహిరంగ వేలం పాట ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, కేశవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గనిపోతురాజు స్వామివారి దేవస్థానము నందు శ్రీ స్వామివారికి భక్తులచే సమర్పించబడిన కొబ్బరిచెక్కలు ప్రోగుచేసుకొనే లైసెన్సు హక్కునకు ది. 03-01-2026 తేదీ ఉదయం 10-00 గంటలకు దేవస్థానము వద్ద బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. కావున ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొనే ప్రతి పాటదారు 5000/- పాట ధరావత్తుగా చెల్లించి పాటలందు పాల్గొనవలసినదిగా తెలియచేయడమైనది.

పాటల వివరములు

జాతర సందర్భమున ది.12-01-2026 నుండి ది.31-01-2026 వరకు కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొను హక్కునకు.
ది.01-02-2026 నుండి ది.11-01-2027 వరకు హక్కునకు
జాతర పర్వదినాలలో శ్రీ స్వామివారి దేవస్థానంనకు లైటింగు మరియు మైక్‌సెట్ వేయుటకు టెండర్లు స్వీకరించబడును.
పాట షరతులు దేవస్థానం ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలసినదిగా తెలియపర్చడమైనది.

కార్యనిర్వహణాధికారి

(c) eenadu

ఈనాడు తూర్పుగోదావరి

మంగళవారం డిసెంబరు 23, 2025

అనుమతులున్నా.. పైకం కట్టాల్సిందే..!

ఇసుక రీచ్‌ల వద్ద వసూళ్ల పర్వం

ఈనాడు, రాజమహేంద్రవరం: ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వానికి సీనరేజ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని సైతం వదులుకుని పక్కాగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచిస్తే క్షేత్రస్థాయిలో దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. టెండర్లలో ఇసుక రీచ్‌లు దక్కించుకున్నవారు, పట్టా భూముల్లో తవ్వకాలు అనుమతులు తీసుకున్నా ఇసుక తవ్వి తరలించాలంటే పైకం ముట్టజెప్పాల్సిందేనంటూ ఇద్దరు నాయకుల అండలు హెచ్చు మీరుతున్నాయి.

ఎకరాకు రూ.లక్ష ఇస్తేనే

ఇసుక తవ్వకాలు పునఃప్రారంభమైన తర్వాత జిల్లాలోని 15 ప్రాంతాల్లోని పట్టాభూముల్లో తవ్వకాలకు జిల్లా ఇసుక కమిటీ అనుమతులిచ్చింది. ఆ భూముల్లో తవ్వకాలు చేయాలంటే ఎకరాకు రూ.లక్ష నుంచి రూ. లక్షన్నర వరకు కప్పం కట్టాలని ఓ నాయకుడు ఆదేశించినట్లు తెలిసింది. అనుమతులు పొందిన వారిలో కొందరు కీలక నాయకులు ఉండటంతో వారికి మినహాయింపులిచ్చినట్లు సమాచారం. ఇప్పటికే నలుగురితో నిర్దేశిత మొత్తం చెల్లించినట్లు తెలిసింది.

వివిధ దశల్లో అనుమతులు

జిల్లాలో 15 ప్రాంతాల్లో 141.138 హెక్టార్ల (352 ఎకరాలు)లో తవ్వకాలు చేసేందుకు జిల్లా యంత్రాంగం అనుమతులిచ్చింది. వీటి ద్వారా 63,16,943 టన్నుల ఇసుక తరలే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మరో 38 ప్రాంతాల్లో 253.847 హెక్టార్ల పట్టా భూముల్లో ఇసుక తవ్వేందుకు దరఖాస్తులు రాగా అనుమతులకు వివిధ దశల్లో ఉన్నాయి.

మంత్రి ఆదేశించినా..! ఆక్రమణలు మామూలే

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పుష్కరాలకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని రహదారులు, కాలువలను విస్తరించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆక్రమణలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. రోడ్లు విస్తరించాలంటే ముందుగా ఆక్రమణలు తొలగించాలి. ఐదుమాసాలుగా నగరంలో దశలవారీగా ఉన్న రహదారులు, వాటి పరిధిలోని ఆక్రమణలు గుర్తించారు. తొలుత మూలగొయ్యి, జాంపేట, ఆజాద్‌చౌక్, కంబాలచెరువు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు ప్రారంభించారు. ఈ ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో తొలగించిన చోట మళ్లీ ఆక్రమణలు వెలిశాయి. ఏళ్లుగా నడిచే దుకాణాలు, రోడ్లపైనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ 40 నుంచి 60 అడుగుల రోడ్డు ఉన్నప్పటికీ కనీసం వెళ్లేందుకు 20 అడుగుల కూడా మిగలని పరిస్థితి నెలకొంది. దుకాణాలు రోడ్డుపైకి వచ్చే, కొనుగోళ్ల కోసం వచ్చిన వాహనదారుల వాహనాలు రోడ్డు సగం ఆక్రమించేస్తున్నాయి. దీంతో ఉన్న సగం రోడ్డులోనే వాహనాలు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. నగరంలో ప్రధాన ప్రాంతాల్లో ఇదే దుస్థితి నెలకొంది. దేవీచౌక్, మెయిన్ రోడ్డు, జాంపేట, గోకవరం బస్టాండ్ రోడ్డు, అప్సర థియేటర్ రోడ్డు, కోటగుమ్మం, డీలక్స్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. జాంపేట వద్ద పెద్ద సెంటర్లు, విశాలమైన దుకాణాలను నెలవారీ మామూళ్లకు అలవాటు పడిన యంత్రాంగం చూసీచూడనట్లు వదిలేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పెద్ద దుకాణాల విషయంలో భారీగానే మామూళ్లు ముడుతున్నాయి. రానున్న పుష్కరాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కార్యాచరణ దిశగా అడుగు వేస్తుంటే ఆదిలోనే హంస పాదు అన్నట్లు పరిస్థితి మారిపోయింది.

నగరంలో నడకదారి ఆక్రమణల తొలగింపు

జిల్లా పోలీసులకు పురస్కారాలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కేసుల ఛేదన, విచారణ, దర్యాప్తులో మంచి ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీసులకు పురస్కారాలు లభించాయి. ఈ మేరకు సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఐపీఎస్ అధికారుల కేటగిరీలో ఎస్పీ డి.నరసింహకిషోర్‌ను డీజీపీ బ్రాంజ్(కాంస్యం) డిస్క్ పురస్కారం వరించింది. మధ్యప్రదేశ్, ఒడిశా ముఠాలను పట్టుకోవడం, నేర నియంత్రణ, తదితర అంశాల అమల్లో ప్రతిభ చాటడంతో ఈ పురస్కారం దక్కింది.

❖ డీజీపీ సిల్వర్ డిస్క్ పురస్కారానికి ఏఆర్ కానిస్టేబుల్ దినేష్ వీర్రాజు, బాసుపల్లి ఎంపికయ్యారు. ❖ డీజీపీ బ్రాంజ్ డిస్క్ పురస్కారానికి నాగదుర్గాప్రసాద్(ఎస్సై, కడియం), నాగరాజు(హెడ్ కానిస్టేబుల్, ప్రకాశంనగర్), మాధవ్(ఏఆర్ కానిస్టేబుల్), త్రిమూర్తులు (కానిస్టేబుల్, బిక్కవోలు), నరేష్(కానిస్టేబుల్, గోకవరం), ఎస్.వీరబాబు, కె.ప్రదీప్‌కుమార్(కానిస్టేబుల్స్, ప్రకాశంనగర్ పీఎస్) ఎంపికయ్యారు.

నేటి నుంచి కొవ్వూరులో రెండు రైళ్లకు హాల్ట్

కొవ్వూరు పట్టణం: సుదీర్ఘ కాలం తర్వాత కొవ్వూరు స్టేషన్లో రెండు రైళ్లకు హాల్ట్ ఇవ్వనున్నారు. ఈనెల 18న రైల్వే బోర్డు చేసిన ప్రకటన నేపథ్యంలో మంగళవారం మచిలీపట్నం- విశాఖపట్నం, విశాఖపట్నం-కడప (తిరుమల) వెళ్లే ఎక్స్‌ప్రెస్‌లు కొవ్వూరులో ఆగనున్నాయి. భాజపా నాయకులు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ రెండు రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.

ఈవీ ఛార్జింగ్.. ఇకపై ఈజీగా..

ప్రభుత్వ స్థలాల్లో స్టేషన్ల ఏర్పాటుకు కసరత్తు

న్యూస్‌టుడే, కంబాలచెరువు, దేవీచౌక్(రాజమహేంద్రవరం)

కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవీ(ఎలక్ట్రిక్ వాహన) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దానికి తగ్గట్లుగా ఇంధన ధరలకు భయపడి ప్రజలు విద్యుత్తు వాహనాల వైపు అడుగులేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విద్యుత్తు వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. వాటికి అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో కొంతమేర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏపీ ఈవీ డీసీఎల్ పీఎం ఈ-డ్రైవ్ పథకంలో కొత్తగా ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీస్థలాల్లో వీటిని అందుబాటులోకి తేనున్నారు. కేటగిరీ-ఏ కిందకు వచ్చే కలెక్టరేట్, నగరపాలక సంస్థ, ఆర్టీసీ, ప్రభుత్వ కళాశాలలు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు.

రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఛార్జింగ్ కేంద్రంలో ఈవీ

ఈ ప్రాంతాల్లో..

గతంలో 100 శాతం రాయితీ ఇస్తామని ప్రతిపాదించినా, ప్రస్తుతం 80 శాతం ఇస్తామని చెబుతున్నారు. జిల్లాలోని రాజమహేంద్రవరం గ్రామీణం బొమ్మూరు, హకుంపేట పంచాయతీలు, రాజమహేంద్రవరం నగరంలోని మున్సిపల్ కార్యాలయం, లూథర్‌గిరి సచివాలయం, పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం, లాలాచెరువు సబ్‌స్టేషన్, కంబాలచెరువులోని హైటెక్‌బస్టాండ్, నల్లజర్లలోని సబ్‌స్టేషన్, రాజానగరంలోని దివాన్‌చెరువు సబ్‌స్టేషన్, కోరుకొండలోని సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు.

రాజమహేంద్రవరం డివిజన్	
అన్నిరకాలు:	2,847
బ్యాటరీ ఆధారితం:	4,581

కొవ్వూరు డివిజన్	
అన్నిరకాలు:	594
బ్యాటరీ ఆధారితం:	987

ఒక కారు ఛార్జింగ్‌కు వినియోగించే విద్యుత్తు: **సుమారు 30 యూనిట్లు**

ఒక యూనిట్‌కు వసూలు చేసే ఛార్జి: **రూ.21-23**

వాహనాలు పెరిగినా.. ఛార్జింగ్ స్టేషన్లు లేక..

జిల్లాలో గత అయిదేళ్లతో పోల్చితే ఈవీల వినియోగం విపరీతంగా పెరిగింది. అయిదేళ్ల క్రితం కేవలం 2వేల లోపే ఉన్న వాహనాలు ప్రస్తుతం అన్ని రకాలు కలిపి 9,009కు పెరిగాయి. ఈవీల కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి కనబరుస్తున్నా బడ్జెట్ ధరల్లో వాహనాలు లేకపోవడం, ఛార్జింగ్‌కు ఇబ్బందులు ఎదురవడం వంటి సమస్యలున్నాయి. ఇంటి దగ్గర ఛార్జింగ్ పెట్టుకుంటే అధిక విద్యుత్తు బిల్లుతో సంక్షేమ పథకాలు ఆగిపోతాయని కూడా కొందరు భయపడుతున్నారు. ఛార్జింగ్ స్టేషన్లు విరివిగా అందుబాటులోకి వస్తే ఈవీల వైపు అంతా అడుగేస్తారు.

బతుకు దైన్యం.!

తల్లి చంకనున్న ఇతడు బాలుడు కాదు.. 23 ఏళ్ల యువకుడు. పేరు ఇష్టంశెట్టి ధనుష్‌దత్తా. పుట్టుకతో బహుళ వైకల్యం(మల్టీ డిసేబుల్)తో బాధపడుతున్నారు. ఊరు చాగల్లు మండలం ఊనగట్ల. నడవలేడు.. మాట్లాడలేడు. మంచానికే పరిమితమైన ఇతడికి తల్లి శ్రీలక్ష్మి సపర్యలు చేస్తున్నారు. ఇతడిని తీసుకుని సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. తన బిడ్డకు సాధారణ దివ్యాంగులకు ఇచ్చే రూ.6 వేలే ఇస్తున్నారని వాపోయారు. రూ.15 వేల పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ జిల్లాస్థాయి పీజీఆర్‌ఎస్‌లో ఉన్నతాధికారులకు ఆమె అర్జీ అందించారు.

- న్యూస్‌టుడే, కలెక్టరేట్(రాజమహేంద్రవరం)

పుడమికి జీవం.. రైతుకు క్షేమం

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో దేవిన సిస్టర్స్ సోహిత, ధన్యత రూపొందించిన సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంది. 'రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం... పుడమికి ప్రాణం పోద్దాం' అనే నినాదంతో రెండు యూనిట్ల ఇసుకతో 12 గంటలపాటు శ్రమించి దీనికి రూపకల్పన చేశారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో కలిగే అనారోగ్యాలు, అనర్థాలపై అవగాహన కల్పించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, రంగంపేట

బ్రహ్మోత్సవం.. ప్రణమిల్లిన భక్తజనం

తూర్పుతిరుమలగా ప్రసిద్ధి చెందిన బలభద్రపురంలో శ్రీదేవి, భూదేవి సహిత ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు తొమ్మిదో రోజుకు చేరాయి. బుధవారం రాత్రి స్వామివారు మలయప్పస్వామి అవతారంలో సింహవాహనంపై దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారి వెంట భజనలు, కీర్తనలు పాడుతూ కదిలారు. పలువురు దేవాలయం వద్ద స్వామివారికి హారతులు ఇచ్చి 9 ప్రదక్షిణలు చేయించారు.

- న్యూస్‌టుడే, బిక్కవోలు



చేయి తడిపితేనే చేను చూసేది!

కట్టు తప్పుతున్న సర్వేయర్లు

ఈనాడు, కాకినాడ

రెవెన్యూలో కీలకమైన సర్వే శాఖ గాలుసు తప్పుతోంది. బాధితుల అవసరాలను సొమ్ము చేసుకుంటున్నారు. వైసలిస్తేనే పొలంలోకి వస్తున్నారు. లేకుంటే నెలలు తరబడి కాలయాపన చేస్తూ రైతులను తిప్పుతున్నారు. కొందరు భూమిలోకి వెళ్లకుండానే సర్వే చేసినట్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సైతం తప్పుబడుతున్నారు. ఇటీవల వివిధశాఖల తీరుపై ప్రభుత్వం సేకరించిన సంతృప్తిస్థాయి నివేదికల్లో సర్వేయర్ల తీరుపై అంతటా పెదవివిరుపే వినిపిస్తుంది.

సర్వే చేస్తున్న సిబ్బంది

ఇదీ పనితీరు..

జిల్లాలో పరిస్థితి (శాతాల్లో)	అవును	లేదు
సర్వేయర్ మీకు నోటీసు ఇచ్చారా?	60.9	39.1
క్షేత్రస్థాయికి వచ్చి సర్వే చేశారా..?	72.5	27.5
సర్వేయర్‌కి డబ్బులు ఇచ్చారా?	25	75

వారికి ఇక్కట్లు.. వీరికి కాసులు

గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీసర్వే రైతులను చిక్కుల్లోకి నెట్టింది. సాగు విస్తీర్ణం తగ్గించి చూపడం, పట్టా భూములను అసైన్డ్ భూములుగా నమోదు చేయడంతో మరలా సర్వేలు చేయించాల్సి వస్తోంది. జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఒక సర్వే నంబర్‌లోని భూమి మొత్తం ఒకే రైతు పేరుపై చూపడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమైపోతున్నారు. వీటిపై అర్జీలు ఎక్కువగా రావడంతో జాయింట్ ఎల్‌పీఎంలను సబ్ డివిజన్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇక్కడే సర్వేయర్లు చేతివాటం చూపుతున్నారు.

● బిక్కవోలు మండలం బలబద్రపురం సచివాలయం పరిధిలో నిర్వహించిన సర్వేలో మీ అర్జీకి సర్వేయర్ నోటీసు ఇస్తున్నారా అని అడిగితే నూరు శాతం ఇవ్వలేదనే సమాధానం

సర్వేశాఖాపరంగా సంతృప్తిస్థాయిల్లో జిల్లాల ర్యాంకులు

కాకినాడ	: 7
తూర్పుగోదావరి	: 18
కోనసీమ	:14

ఆరుగురు వ్రత పురోహితుల సస్పెన్షన్

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్రత పురోహితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో వి. త్రినాథరావు సోమవారం ఆదేశాలిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తుల నుంచి దానాల పేరుతో సొమ్ము వసూలు చేశారనే అభియోగాల కింద వీరిని విధుల నుంచి తప్పించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్సుతో ధర్మప్రచారంలో భాగంగా పాలకొల్లులో గోవింద మాల భక్త సంఘం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు ఆదివారం ఉదయం నిర్వహించారు. అన్నవరం నుంచి ఆరుగురు పురోహితులు వెళ్లి వ్రత పూజ నిర్వహించారు. వ్రత కథ పూర్తైన తర్వాత అన్నదానం, వస్త్రదానం పేరుతో భక్తుల నుంచి రూ. 501, రూ. 251 దక్షిణగా సొమ్ములు వసూలు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో విచారించి నిర్ధారణ కావడంతో పురోహితులు మంతా శ్రీరామమూర్తి, ప్రయాగ ఆంజనేయులు, తొయ్యేటి వెంకట నరసింహ హరనాథ సుబ్రహ్మణ్యం, మల్లాది గురుమూర్తి, పాలంకి సోమేశ్వరరావు, మొక్కరాల సతీష్‌లను సస్పెండ్ చేశారు. వ్రత గుమస్తా బీఎస్ఎన్ రాజుకు ఛార్జిమెమో ఇచ్చి 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

'మట్టికి రెక్కలు' నిజమే..!

రెండు యంత్రాలు, లారీ స్వాధీనం

ఈనాడు కథనానికి స్పందన

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, గోకవరం : గోకవరం మండలం గంగవరం, రంప యర్రంపాలెంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు వాస్తవమేనని భూగర్భగనుల శాఖ అధికారులు నిర్ధారించారు. రెండు గ్రామాల్లో 6,873 క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలించినట్లు తేల్చారు. 'మట్టికి రెక్కలు' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం ప్రచురితమైన కథనానికి జిల్లా మైన్స్ అధికారి ఫణిభూషణ్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో రెండు ప్రొక్లెయిన్లు, లారీ, స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత భూయజమానులకు నోటీసులు జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. అనధికార తవ్వకాలపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మైన్స్ అధికారి ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు.

శిక్షణ కానిస్టేబుళ్లతో ఎస్పీ నరసింహకిషోర్, అధికారులు

చిత్తశుద్ధితో శిక్షణ పూర్తి చేసుకోవాలి: ఎస్పీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ట్రైనీ కానిస్టేబుళ్లు క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకోవాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించగా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నక్సలిజాన్ని రూపుమాపడంలో ఏపీఎస్పీ పాత్ర కీలకమన్నారు. నాలుగో బెటాలియన్ కమాండెంట్, శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ పి.సత్తిబాబు మాట్లాడుతూ శిక్షణలో శారీరకంగానే కాకుండా మానసికంగా, నైతికంగా బాధ్యతాయుతమైన పోలీసును తయారు చేయడమే లక్ష్యమన్నారు. ఏఎస్పీ ఎల్.చెంచిరెడ్డి, అదనపు కమాండెంట్ వీవీవీ సత్యనారాయణ, సహాయ కమాండెంట్ టి.నాగ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు కె.నరసింహారావు, జె.శ్రీనివాసరావు, కాశీ విశ్వనాథం, సుబ్రహ్మణ్యేశ్వర రావు పాల్గొన్నారు.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited

క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.

నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో

సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ

వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. ✆ 9 613 613 613

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డి.నెం. 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101 మరియు శాఖ కార్యాలయం నిడదవోలు.

శ్రీ పోతుల సూర్యచంద్ర ప్రసాద్ కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 9(1) & 8(6) ప్రకారం స్థిరాస్తుల విక్రయానికి ఈ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన **29.01.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును.** SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన 25.01.2023 తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, 25.01.2023 నాటికి బాకీ ఉన్న **రూ.67,39,502/-** మరియు 26.01.2023 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. **NDVL1TF1905290008**

రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:

1. **పోతుల సూర్య చంద్రప్రసాద్, తండ్రి: నాగేశ్వరరావు,** ప్రైవేట్ ఉద్యోగి, డి.నెం.13-6-8, గ్యాస్ కంపెనీ స్ట్రీట్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350. **(ఋణగ్రహీత)**
2. **బండి వల్లి నాగ రమ్యలక్ష్మి, తండ్రి: బండి శ్రీనివాసరావు,** గృహిణి, డి.నెం.13-6-8, గ్యాస్ కంపెనీ స్ట్రీట్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350. **(హామీదారు)**
3. **పోతుల వెంకట రామకృష్ణ, తండ్రి: నాగేశ్వరరావు,** అంజని చిట్స్ యజమాని, డి.నెం.13-6-8, గ్యాస్ కంపెనీ స్ట్రీట్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350. **(హామీదారు)**

స్థిరాస్తి వివరణ (పోతుల సూర్య చంద్రప్రసాద్ గారికి చెందిన ఆస్తి):

ఎ-షెడ్యూలు: పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు సబ్-జిల్లా, కొవ్వూరు మునిసిపల్ ఏరియా మరియు గ్రామ ఖాతాలు, 21వ వార్డు, డి.నెం.4-4-20, ఆర్.యస్.నెం.638/7 నందు 3339.6 చ॥గ॥లలో తూర్పు దిశలో 2201.21 చ॥గ॥ స్థలము. **దీనికి హద్దులు: తూర్పు:** మునిసిపల్ రోడ్డు; **దక్షిణం:** దుద్దుపూడి సత్యనారాయణ యొక్క స్థలము; **పడమర:** దేశబత్తుల సుప్రియ యొక్క స్థలము; **ఉత్తరం:** పరిమి రామారావు యొక్క ఇల్లు. **ఈ హద్దుల మధ్యలోని 2201.21 చ॥గ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 355.54 చ॥గ॥ లేదా 297.277 చ॥మీ॥ స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 50.79 చ॥గ॥ లేదా 42.467 చ॥మీ॥ స్థలము.**

బి-షెడ్యూలు: డి.నెం.4-4-20/104, అసెస్‌మెంట్ నెం. 1076009643, ఆర్.యస్.నెం. 638/7, పైన పేర్కొన్న షెడ్యూలులో భవ్య గ్రాండ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉత్తరదిశలో 1015 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని డబుల్ బెడ్‌రూమ్ **ఫ్లాట్ నెం.104**కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** లిఫ్ట్ మరియు శూన్యాకాశము; **దక్షిణం:** ఉమ్మడి వరండా; **పడమర:** మెట్లు మరియు ఉమ్మడి వరండా; **ఉత్తరం:** శూన్యాకాశము. **ఈ హద్దుల మధ్యలోని 88 చ॥గ॥ విస్తీర్ణములో 1/3వ వంతు అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 29 1/3 చ॥గ॥లు మిగిలిన 2/3వ వంతు వాటా 58 2/3 చ॥గ॥ స్థలములో అన్ని సులభతర హక్కులతో సహా.**

(కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ నందు బహుమతి సెటిల్‌మెంట్ డీడ్ దస్తావేజు నెం.2453/2019 మరియు విఘ్నేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ నందు దస్తావేజు నెం.1677/2019 ప్రకారము తనఖావుంచిన ఆస్తి)

ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తము:	EMD చెల్లింపు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ & సమయం	EMD చెల్లించడానికి చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేదీ.
NDVL1TF1905290008	రూ.28,77,120/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల నూట ఇరవై రూపాయలు మాత్రమే)	రూ.2,87,712/- (అక్షరాల రెండు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)	డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను	రూ. 10,000/-	29.01.2026 ఉ. 11.00 గం. నుండి మ. 01.00 గం. వరకు	28.01.2026	27.01.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.**శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, **డి. రామ్ మోహన్, ఫోన్: 9849824075** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం **https://eauctions.Samil.in/home** లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడగలరు.

గమనిక: NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశము: రాజమండ్రి, తేది: 22.12.2025 — **సం/-అధీకృత అధికారి**

97వ జయంతి

SRMT చౌదరిగా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని, అణువణువునా ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నింపుకొని, అనుయాయులకు ఆరాధ్య దైవంగా, చిరునవ్వే ఆభరణంగా పరిమళించిన

శ్రీ K.V.R. చౌదరి గారు

'తూ॥గో॥ జిల్లా కమ్మ మహాజన సంఘం'ను స్థాపించి, ఈ సంఘము యొక్క శాఖ "శ్రీ చారిటబుల్ సర్వీస్ ట్రస్ట్" ద్వారా ప్రతి సంవత్సరం ఉన్నత విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పేద విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందించుటలో ఆ మహనీయుని సేవలు ఎన్నటికీ మరువలేము.

నేడు వారి 97వ జయంతి సందర్భంగా వారి ఆశయాలు, ఆదర్శాలు మాకు స్ఫూర్తిదాయకం. సదా వారి స్మరణలో...

కీ॥శే॥ శ్రీ కంటిపూడి వీర్రాజు చౌదరి గారు
Ex.చైర్మన్: SRMT Ltd. Kakinada
జననం: 23-12-1928, మరణం: 13-11-2001

కార్యనిర్వాహక సభ్యులు
తూర్పుగోదావరి జిల్లా కమ్మ మహాజన సంఘం
సిద్ధార్థ నగర్, కాకినాడ - 533 003, ఫోన్: 0884-2374327

(c) eenadu

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537792 /2537782, మొబైల్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)] **స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

[illegible]

ఇ-వేలం తేది మరియు సమయం: 09-01-2026, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో)

1 ఋణగ్రహీత : [illegible]

రిజర్వు ధర: రూ. 13,96,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,39,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 14,000/-

2 ఋణగ్రహీత : [illegible]

రిజర్వు ధర: రూ. 17,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,76,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 18,000/-

3 ఋణగ్రహీత : [illegible]

రిజర్వు ధర: రూ. 22,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,26,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 23,000/-

4 ఋణగ్రహీత : [illegible]

రిజర్వు ధర: రూ. 16,90,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,69,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 17,000/-

5 ఋణగ్రహీత/లు : [illegible]

రిజర్వు ధర: రూ. 29,70,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,97,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 30,000/-

6 ఋణగ్రహీత/లు : [illegible] వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(7) శ్రీ మేడపాటి సోమి రెడ్డి** (M/s. విశ్వేశ్వర రైస్ మిల్లు పార్ట్‌నర్), **తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి,** డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(8) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి యొక్క చట్టపరమైన వారసులు** (M/s. విశ్వేశ్వర రైస్ మిల్ పార్ట్‌నర్), **తండ్రి : సోమిరెడ్డి,** 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(9) M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్ యొక్క ఉమ్మడి & వివిధ బకాయిలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్ 1. శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, 2. శ్రీ మేడపాటి సోమి రెడ్డి,** బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(10) శ్రీ మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి (పార్ట్‌నర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్),** డి నెం. 2-121, మునుసుబ్ గారి వీధి, బలభద్రపురం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(11) శ్రీ మేడపాటి సోమి రెడ్డి, తండ్రి : మేడపాటి సత్యనారాయణ రెడ్డి, (పార్ట్‌నర్ : M/s. శ్రీ రాజ రాజేశ్వరి అగ్రి ఇండస్ట్రీస్),** డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(12) శ్రీమతి మేడపాటి సత్యవతి, భర్త : మేడపాటి సోమి రెడ్డి,** డి నెం.2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343. **(13) శ్రీమతి మేడపాటి గంగాభవాని, భర్త : మేడపాటి విశ్వేశ్వర శ్రీనివాస రెడ్డి,** డి.నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి, తూర్పు గొబ్బలమ్మ వీధి-533343. **(14) శ్రీమతి మేడపాటి దుర్గా మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమి రెడ్డి,** డి నెం.2-121, పాత గుబ్బలమ్మ వీధి బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా-533343. **(15) మరణించిన శ్రీ మేడపాటి సత్యనారాయణ రెడ్డి, తండ్రి : సోమిరెడ్డి యొక్క చట్టపరమైన వారసులు,** డి నెం. 2-218, పాత గుబ్బలమ్మ వీధి, బలభద్రపురం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533343.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.23,54,12,946/- (అక్షరాల ఇరవై మూడు కోట్ల యాభై నాలుగు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం మరియు సబ్-రిజిస్ట్రార్, కాపవరం గ్రామం మరియు పంచాయితీ, డి నెం.4-187, ఆర్ ఎస్ నెం.144/1 నందు **విస్తీర్ణం ఎకరా 0.84 సెంట్లు లేదా 4065.60 చ॥గ॥లులోని నిర్మించబడిన రూరల్ గోడౌన్ మరియు భూమి** శ్రీమతి మేడపాటి దుర్గ మహాలక్ష్మి, భర్త : మేడపాటి సోమిరెడ్డి గారికి చెందినది. రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. **2259/2011, తేది.10.08.2011** ప్రకారం హద్దులు: **తూర్పు :** కర్రి నారాయణ రెడ్డి గారి ఆస్తి, **పడమర :** కొవ్వూరి పెద్దా రెడ్డి గారి ఆస్తి, **దక్షిణం :** మేడపాటి గంగాభవాని గారి ఆస్తి, **ఉత్తరం :** కర్రి నారాయణ రెడ్డి & కొవ్వూరి వెంకట రెడ్డి గార్ల ఆస్తి భాగం. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

ఎన్‌కంబ్రెన్సెస్: లేవు. గమనిక : i. డాక్యుమెంట్ మరియు భౌతిక పరిశీలన ప్రకారం పై ఆస్తి చుట్టూ ఇతర భూములు ఉన్నాయి (భూమికి దారి లేదు). ii. తనఖాదారుడు మెస్సర్స్ పి.ఎస్.ఆర్ ఎంటర్‌ప్రైజెస్ వారికి అనుకూలంగా ఒక లీజు దస్తావేజును అమలు చేశారు మరియు తదనంతరం అదే ఆస్తిని డాక్యుమెంట్ నెం.7437/2024 ద్వారా ఏపీ రాష్ట్ర ఆర్థిక సంస్థకు తనఖా పెట్టారు.

రిజర్వు ధర: రూ. 1,56,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,56,000/-

7 ఋణగ్రహీత/లు : (1) M/s. **శ్రీ వరలక్ష్మి టెక్స్‌టైల్స్,** ప్రొప్రయిటర్ : శ్రీ కరుటూరి సురేష్, షాప్ నెం.194, MGNC కాంప్లెక్స్, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533341. **(2) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్),** తండ్రి : సుబ్బారావు, డి నెం.4-63/3, 4వ బ్లాక్, ద్వారపూడి గ్రామం & పంచాయితీ, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. **(3) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్),** తండ్రి : సుబ్బా రావు, డి నెం.7-234, బంగారమ్మ కాలనీ, వేములపల్లి గ్రామం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. **హామీదారులు : (1) శ్రీ దండమూడి శ్రీహరి రావు,** తండ్రి : లేటు వీర్రాజు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. **(2) శ్రీమతి దండమూడి వరలక్ష్మి,** భర్త : దండమూడి శ్రీహరి రావు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.16,52,502/- (అక్షరాల పదహారు లక్షల యాభై రెండు వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: తూర్పు గోదావరి జిల్లా, తొర్రేడు, మెయిన్ రోడ్డు, 6వ వార్డు, డి నెం.6-126/1, ఆర్ ఎస్ నెం.174/2 నందు **విస్తీర్ణం 177.75 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ఇల్లు** శ్రీ దండమూడి శ్రీహరి రావు గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** శ్రీ వెట్టికూటి గోవిందు గారి ఆస్తి, **పడమర :** సాధారణ నడక దారి, **ఉత్తరం :** కాతేరు నుండి సీతానగరం రోడ్డు, **దక్షిణం :** శ్రీ దండమూడి సత్యనారాయణ గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 24,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 24,000/-

ఆస్తి నెం.2: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్వారపూడి, మండపేట ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ దగ్గర, ఫ్లాట్ నెం.27, L.P. నెం.130/2012, డి నెం.10-99 దగ్గర, ఆర్ ఎస్ నెం.24 నందు **విస్తీర్ణం 194.44 చ॥గ॥లులోని ఖాళీ స్థలం** శ్రీమతి దండమూడి వరలక్ష్మి గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** ఖాళీ ప్లాట్ నెం.34, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ఖాళీ ప్లాట్ నెం.26, **దక్షిణం :** శ్రీ కరుటూరి సురేష్ గారి స్థలం - ప్లాట్ నెం.28. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 10,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,500/-

ఆస్తి నెం.3: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారంపూడి గ్రామ పంచాయితీ, పాత డి నెం.4-50, కొత్త డి నెం.4-63/3, 4వ బ్లాక్, ఆర్ ఎస్ నెం.10/1 నందు **విస్తీర్ణం 146.00 చ॥గ॥లులోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనం** శ్రీ కరుటూరి సురేష్ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** శ్రీమతి వాడ్రేవు సుబ్బలక్ష్మి గారి ఆస్తి, **పడమర :** నడకదారి, **ఉత్తరం :** శ్రీమతి గిరడ చాముండేశ్వరి గారి ఆస్తి, **దక్షిణం :** సాధారణ నడక దారి. గమనిక : ఈ ఆస్తిపై శ్రీ కారుటూరి సురేష్ పేరు మీద హోమ్ లోన్ కూడా ఉన్నది. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,20,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 32,000/-

8 ఋణగ్రహీతలు : M/s. **వరలక్ష్మి రైస్ & జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు,** డోర్ నెం. 3-120, మెయిన్ రోడ్డు, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. **ప్రొప్రయిటర్ : శ్రీ మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు,** డోర్ నెం. 3-339, జడ్‌పి హై స్కూల్ దగ్గర, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. **హామీదారు : శ్రీ మానేపల్లి చలమారావు, తండ్రి: సుబ్బారావు,** డోర్ నెం. 3-32, పంచాయితీ ఆఫీసు వెనుక, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.3,28,34,322/- (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కొత్త సర్వే నెం. 235/2/A, పాత సర్వే నెం. 191, పట్టా నెం. 84, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ఎ. **0.55 సెంట్లు లేదా 2662 చ॥గ॥** విస్తీర్ణంలోని స్థలం. హద్దులు: **తూర్పు:** పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కేటాయించిన ఆస్తి, **పడమర:** NFCL పైప్ లేన్ రోడ్డు, **ఉత్తరం:** లక్ష్మి, శ్రీవిజయ, గాయత్రి భూమి, **దక్షిణం:** బస్సా సత్యవేణి భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 96,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,63,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

ఆస్తి నెం.2 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 37/6, ఎల్.పి.నెం. 493/1986, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల **ప్లాట్ నెం.1 లోని 97.33 చ॥గ॥** విస్తీర్ణం గల స్థలం. హద్దులు: **తూర్పు:** 24.00 అ॥ - రోడ్డు, **పడమర:** 24.00 అ॥ పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 3వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి, **ఉత్తరం:** 36.6 అ॥ - లంకపల్లి కస్తూరిబాయి ఇల్లు, **దక్షిణం:** 36.6 అ॥ - పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 12,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,26,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

ఆస్తి నెం.3 : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం, (గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 29/4, మొత్తం విస్తీర్ణం 517.60 చ॥గ॥లులోని ఉత్తరం వైపున శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల **257.64 చ॥గ॥ విస్తీర్ణం (డీడ్ ప్రకారం) & 223.39 చ॥గ॥లు విస్తీర్ణం (వాస్తవంగా)** స్థలం. హద్దులు: **తూర్పు:** 37.00 అ॥ - 10 అ॥ల వెడల్పు నడక దారి, **పడమర:** 33.00 అ॥ - నడక దారి, **ఉత్తరం:** 67 అ॥ - మండా సదాశివ రావు గారి స్థలం, **దక్షిణం:** 65.6 అ॥ - పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎగ్జిక్యూటెంట్‌కు కేటాయించిన ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మకంగా

గమనిక: కాంపిటెంట్ అథారిటీ నుండి చెల్లుబాటు అయ్యే ప్లాన్ లేకుండా ఆస్తి నెం.3 లోని భవనం నిర్మించబడినది.

రిజర్వు ధర: రూ. 39,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/-

9 ఋణగ్రహీత : [illegible]

రిజర్వు ధర: రూ. 25,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,55,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 26,000/-

10 ఋణగ్రహీత : [illegible] లాల్ సాహెబ్, హెచ్ నెం.3-18A, రేపూర్ రోడ్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533004.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.66,04,184.37 (అక్షరాల అరవై ఆరు లక్షల నాలుగు వేల నూట ఎనభై నాలుగు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామం & గ్రామ పంచాయితీ ఏరియా వద్ద కొత్త సర్వే నెం.60, పాత సర్వే నెం.50 నందు విస్తీర్ణం 535.00 చ॥గ॥లుకు సమానమైన ఎకరా 0.11 సెంట్లు యొక్క ఉత్తరం వైపున 500.00 చ॥గ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లింత్ ఏరియా 1479.00 చ॥అ॥లు & మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 1479.00 చ॥అ॥లుతో డి నెం.3-18A, అసెస్‌మెంట్ నెం.993 తో ఉన్న **గ్రౌండ్ & మొదటి అంతస్తు గల ఆర్‌సిసి రూఫ్ భవనం** శ్రీమతి షేక్ షమురునిషా, భర్త : షేక్ రహీమ్ గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** రోడ్డు (రేపూరు రోడ్డు), **పడమర:** శ్రీ కాకర్ల వెంకటరావు గారికి చెందిన లే-అవుట్ భూమి, **దక్షిణం:** మేర్ల వెంకట సుబ్బారావు చౌదరి గారికి చెందిన ఆస్తి మరియు రామలక్ష్మి గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** సలాడి మాధవరావు నుండి ఇతరులకు అమ్మిన భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 73,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 73,000/-

11 ఋణగ్రహీతలు : (1). M/s. **శ్రీ లక్ష్మీకాంత బాయిల్డ్ & రా రైస్ మిల్,** మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.2-50A, లొల్ల-అనపర్తి రోడ్, లొల్ల గ్రామం రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(2) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి (మేనేజింగ్ పార్ట్‌నర్), తండ్రి : నాగి రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(3) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి (మేనేజింగ్ పార్ట్‌నర్), తండ్రి : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(4) శ్రీమతి మల్లిడి గంధవతి (పార్ట్‌నర్), భర్త : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(5) శ్రీ తాడి పెద్దా రెడ్డి (పార్ట్‌నర్), తండ్రి : వెంకట సుబ్బారెడ్డి,** డి.నెం.4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(6) శ్రీమతి మల్లిడి శశికళ (పార్ట్‌నర్), భర్త : నాగి రెడ్డి,** డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533264. **హామీదారులు : (1) శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(2) శ్రీ మల్లిడి వెంకట కృష్ణ వర ప్రసాద రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి,** డి.నెం. 1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(3) శ్రీమతి మల్లిడి గాంధావతి, భర్త : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(4) శ్రీ తాడి పెద్దా రెడ్డి, తండ్రి : వెంకట సుబ్బా రెడ్డి,** డి.నెం. 4-143, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(5) శ్రీమతి మల్లిడి శశికళ, భర్త : నాగిరెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(6) శ్రీ పంట రవీంద్రారెడ్డి, తండ్రి : రమణా రెడ్డి,** డి నెం.23-3-357, G2-సాయి బాలాజీ కాజిల్, 2వ వీధి, టెక్కెమిట్ట, నెల్లూరు దర్గామిట్ట, నెల్లూరు జిల్లా-524003. **(7) శ్రీ వాకా శ్రీనివాస రెడ్డి, తండ్రి : వెంకటేశ్వర్లు,** ప్లాట్ నెం.86, హెచ్.నెం.5-4-7/6, రామయ్య నగర్ రోడ్ నెం.4, ఐచ్‌పన్ స్కూల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **(8). శ్రీ బొమ్మన పెంచలయ్య, తండ్రి : రమణయ్య,** డి.నెం.26-1-2001, పెద్దబావి ఉమారెడ్డి గుంట, నెల్లూరు-524004. **(9) శ్రీ ఆర్. మురుగున్, తండ్రి :** S.K. **రాజన్,** 10, 3వ క్రాస్, S. G. పాల్య, C. V. రామన్ నగర్, బెంగళూరు, కర్ణాటక-560093. **(10) శ్రీ చిట్టా వెంకటేశ్వర్లు, తండ్రి : లేటు రామకృష్ణయ్య,** డి.నెం.7-1-204, యాదవ్ వీధి, రంగనాయకులపేట, నెల్లూరు-524001. **(11) శ్రీమతి మల్లిడి దుర్గా లక్ష్మి, భర్త : వెంకట రెడ్డి,** డి.నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(12) శ్రీమతి తేటల సత్యవతి,** C/o. **వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. **(13) శ్రీ నల్లమిల్లి నాగి రెడ్డి, తండ్రి : చిన్న సత్తి రెడ్డి,** సర్వే నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. **(14) శ్రీ బి. వి. సురేష్ రెడ్డి, తండ్రి : వెంకు రెడ్డి,** 269, KHB కాలనీ, కరమంగళ 5వ బ్లాక్, బెంగళూరు సిటీ-560095. **(15) శ్రీ ఐక్కయ్య మూడి భాస్కర్, తండ్రి : మాధవయ్య,** డి.నెం.16-14-11786, పినాకిని నగర్, హరనాథ పురం, నెల్లూరు-524002. **(16) శ్రీ నల్లమిల్లి చిన్న సత్తిరెడ్డి, తండ్రి : చిన సత్తిరెడ్డి,** డి నెం.9-37, రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి-533264. **(17) శ్రీ మల్లిడి వెంకట రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి,** డి నెం.1-94, రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి-533264. **(18) శ్రీ మల్లిడి నాగిరెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి,** డి.నెం.1-19, తూర్పు వీధి, పంచాయతీ కార్యాలయం, రామవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264. **(19)** M/s. **వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్,** రామవరం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా-533264.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.42,47,48,979/- (అక్షరాల నలభై రెండు కోట్ల నలభై ఏడు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, రామవరం గ్రామం, సర్వే నెం.237/1, వార్డు నెం.1, డి నెం.1-19 వద్ద **విస్తీర్ణం 621.00 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమి & భవనం** శ్రీ మల్లిడి వీర రాఘవ రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి గారికి చెందినది. **హద్దులు : ఉత్తరం :** మల్లిడి వెంకట రెడ్డి గారి ఆస్తి భాగం మరియు శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి భాగం, **దక్షిణం :** రోడ్డు, **తూర్పు :** రోడ్డు, **పడమర :** శ్రీ మల్లిడి నాగిరెడ్డి గారి ఆస్తి. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా

రిజర్వు ధర: రూ. 92,57,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,25,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 93,000/-

12 ఋణగ్రహీతలు : 1) M/s **శ్రీ వెంకట రామ ఆగ్రోటెక్,** చిరునామా : డి.నెం. 6-68, అదివిపాలెం, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **2) శ్రీ చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు,** పార్ట్‌నర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **3) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి,** మేనేజింగ్ పార్ట్‌నర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **4) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి** (పార్ట్‌నర్) తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **5) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ. చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి,** మేనేజింగ్ పార్ట్‌నర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **హామీదారులు : 1) శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి,** మేనేజింగ్ పార్ట్‌నర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **2) శ్రీ చేకూరి రామారావు, తండ్రి: పెద్దరాజు,** పార్ట్‌నర్: M/s వెంకట రామ ఆగ్రోటెక్, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **3) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి** తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **4) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ. చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి,** మేనేజింగ్ పార్ట్‌నర్ : M/s వెంకట రామ ఆగ్రోటెక్, జిక్రియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **5) శ్రీమతి దొప్పలపూడి రామమణి, భర్త: దొప్పలపూడి బసవ రాజేంద్ర ప్రసాద్,** 5-123/C3 దగ్గర, సాయి గణేష్ గార్డెన్స్, తిమ్మాపురం, కాకినాడ. **6) శ్రీమతి జాస్తి వీర రాఘవ శైలజ, భర్త: జాస్తి శ్రీనివాస అచ్యుత కుమార్,** 8-3-228, ఫ్లాట్ నెం. 605, ధృవ-2, శ్రీనివాస గ్రామం, అమ్మాద్ ఫంక్షన్ హాలు, యూసఫ్‌గూడ, హైదరాబాద్. **7) శ్రీమతి చేకూరి ఉషా దేవి, భర్త: శ్రీరామమూర్తి,** చిరునామా: డి.నెం.5-123/C, శ్రీ సాయి గణేష్ గార్డెన్స్, వివేకానంద సెంటర్, అచ్చంపేట జంక్షన్, తిమ్మాపురం (పి.ఒ.), కాకినాడ-533005. **8) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, తండ్రి: లేటు శ్రీ వెంకటరావు,** 9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **9) శ్రీమతి కరగాని అనంతలక్ష్మి, భర్త: సత్తిబాబు,** డి.నెం. 3-25, అత్తాడ వారి వీధి, మండపేట మండలం, ద్వారపూడి, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **10) శ్రీమతి కంచిబోయిన నాగమణి, భర్త: లేటు శ్రీ. హెచ్. వెంకటరావు,** డి.నెం.9-1-133/3, కత్తులగూడెం, పిఠాపురం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **11)** M/s **శ్రీ వెంకటేశ్వర హైటెక్ ఆగ్రో ప్రై.లి. లిమిటెడ్,** ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర, అదవిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, యానాం, పుదుచ్చేరి రాష్ట్రం-533464. **12)** M/s **శ్రీ వెంకటాద్రి పారా బాయిల్డ్ యూనిట్,** ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ దగ్గర, అదవిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, యానాం, పుదుచ్చేరి రాష్ట్రం-533464. **13) లేటు చేకూరి వీర వెంకట సూర్య ప్రభావతి** (M/s శ్రీ వెంకటాద్రి పార్ బాయిల్డ్ యూనిట్ యొక్క పార్ట్‌నర్) తరుపున ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులు శ్రీ చేకూరి రామారావు, డి.నెం.8-1-076, మెయిన్ రోడ్డు, జిక్రియ నగర్, యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464. **14) శ్రీమతి చేకూరి రాణి, భర్త: శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి,** (M/s శ్రీ వెంకటాద్రి పార్ బాయిల్డ్ యూనిట్ యొక్క పార్ట్‌నర్), జిక్రియ నగర్ యానాం, పాండిచ్చేరి రాష్ట్రం-533464.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ. 38,00,98,658.55 (అక్షరాల ముప్పై ఎనిమిది కోట్ల తొంభై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఐటమ్-1 : కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం & పంచాయితీ, పట్టా నెం. 9, సర్వే నెం. 219/1, 219/2 నందు **1452 చ॥గ॥లు** విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ సెమీ అర్బన్ ఖాళీ భూమి (i) శ్రీమతి కంచిబోయిన నాగమణి, (ii) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, (iii) శ్రీమతి కరగాని అనంత లక్ష్మి & ప్రాతినిధ్యం వహిస్తున్నవారు జి.పి.ఎ హోల్డర్ శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి పేరున గలదు. **హద్దులు : తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** సర్వే నెం.219/1, 219/2 లోని మిగిలిన భూమి, **పడమర:** చిట్టూరి ఫ్యామిలీ ఆస్తి, **ఉత్తరం:** చేకూరి ఉషా దేవి గారి భూమి.

ఐటమ్-2 : కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామం & పంచాయితీ, పట్టా నెం. 9, సర్వే నెం. 219/1, 219/2 నందు విస్తీర్ణం **1452 చ॥గ॥లులోని** రెసిడెన్షియల్ సెమీ అర్బన్ ఖాళీ భూమి (i) శ్రీమతి కంచిబోయిన నాగమణి, (ii) శ్రీ కంచిబోయిన వెంకట యరకారావు, (iii) శ్రీమతి కరగాని అనంత లక్ష్మి & ప్రాతినిధ్యం వహిస్తున్నవారు జి.పి.ఎ హోల్డర్ శ్రీ చేకూరి వీర వెంకట పద్మాకర చౌదరి పేరున గలదు. **హద్దులు : తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** పుంత, **పడమర:** చిట్టూరి వారి ఆస్తి, **ఉత్తరం:** సర్వే నెం.219/1, 219/2 లోని మిగిలిన భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 60,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 60,500/-

13 ఋణగ్రహీతలు : 1) M/s. **రాజ్ ఎగ్జిమ్స్,** డి నెం. 51-10-2, పురంవారి వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. **2. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు),** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **3. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ,** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క పార్ట్‌నర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **హామీదారు(లు) : 1. శ్రీ బచ్చు సత్యనారాయణ, తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు),** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **2. శ్రీమతి బచ్చు అరుణ, భర్త: సత్యనారాయణ,** M/s. రాజ్ ఎగ్జిమ్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, ఫ్లాట్ నెం.FF2, 4వ అంతస్తు, మానస అనిరుధ్ అపార్ట్‌మెంట్స్, శ్రీ రామ్‌నగర్ పోస్టు ఆఫీసు ఎదురుగా, కాకినాడ-533003. **3. శ్రీమతి వంకాయల సులోచన, భర్త: వెంకట సూర్యనారాయణ మూర్తి,** డి.నెం.3-2-108/A, వార్డు నెం.5, స్టేట్ బ్యాంక్ వీధి, కుచిమంచివారి అగ్రహారం, అమలాపురం-533201. **4. శ్రీ. చాగంటి సుందర పర్వతీశ్వరరావు, తండ్రి: వీరేశ్వరరావు,** డి.నెం.53-4-3, అత్తోటవారి వీధి, శివాలయం దగ్గర, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. **5. శ్రీ అరిగెల సూకరాజు, తండ్రి: లచ్చన్న దొర,** డి.నెం. 18-16-16, మంత్రిప్రగడవారి వీధి, సూర్యనారాయణపురం, కాకినాడ-533001. **6. శ్రీ కోట జగదీశ్ నాగ ప్రకాశ్, తండ్రి: సూర్యనారాయణ,** డి.నెం. 16-33-27, సాంబమూర్తినగర్, 1వ వీధి, కాకినాడ-533001. **7. శ్రీ కోట సురేష్ మురళీ కృష్ణ, తండ్రి: సూర్యనారాయణ,** డి.నెం. 17-11-4/6A, రెవెన్యూ కాలనీ, 4వ వీధి, కాకినాడ-533001. **8. శ్రీ గొల్లపల్లి సుబ్బారావు (అలియాస్ జి శ్రీకాంత్), తండ్రి: అప్పారావు,** డి.నెం. 69-7-20/A, 1వ అంతస్తు, అమ్మకుటీర్, ఆశ్రమం స్కూల్ నార్త్ గేటు ఎదురుగా, కాకినాడ-533005. **9. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి తరుణ్,** తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001. **10. మరణించిన శ్రీ బాదంపూడి సత్యనారాయణకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టబద్ధమైన వారసులు: శ్రీ బాదంపూడి గణేష్ కుమార్,** తండ్రి: లేటు బాదంపూడి సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 17-11-10/బి, డెయిరీ ఫార్మ్ సెంటర్, వార్డు-13, కాకినాడ-533001.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.6,34,65,951.10 (అక్షరాల ఆరు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయల పది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : తూర్పుగోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), తాళ్లరేవు సబ్ రిజిస్ట్రీ, కరప మండలం, వేములవాడ గ్రామం, సర్వే నెంలు. 256/3, 258/11 & 258/13 లోని శ్రీ చాగంటి సుందర పర్వతీశ్వరరావు పేరున గల **4985.20 చ॥గ॥ (ఎ. 1.03 సెంట్లు (0.44+0.51+0.08)) రెసిడెన్షియల్ ఖాళీ రూరల్ భూమి. హద్దులు: ఐటెం నెం. 1:** ఎస్.నెం.256/3 లోని ఎ. 0.44 సెంట్లు. **తూర్పు:** బండారు పద్మావతి యొక్క భూమి, **పడమర:** నక్కా వెంకట రావు యొక్క భూమి, **ఉత్తరం:** బండారు పద్మావతి యొక్క భూమి, **దక్షిణం:** బండి పట్టాభిరామయ్య యొక్క భూమి. **ఐటెం నెం. 2: ఎస్.నెం. 258/11 లోని ఎ. 0.51 సెంట్లు మరియు సర్వే నెం. 258/13 లోని ఎ. 0.08 సెంట్లు కలిపి మొత్తం ఎ. 0.59 సెంట్లు: తూర్పు:** తూల అమృతరామయ్య మరియు ఇతరుల యొక్క భూమి, **పడమర:** బండి పట్టాభిరామయ్య, శ్రీలక్ష్మి యొక్క భూమి, **ఉత్తరం:** బండారు పద్మావతి యొక్క భూమి, **దక్షిణం:** గనిసెట్టి వీరభద్రరావు యొక్క భూమి. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 34,20,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,42,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 34,200/-

ఆస్తి నెం.2 : తూర్పు గోదావరి జిల్లా (ఇప్పుడు కాకినాడ జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, శ్రీ నగర్, బృందావన్ వీధి, పాత వార్డు నెం. 14, వార్డు నెం. 5, బ్లాక్ నెం.2. టి.ఎస్. నెం. 2092/2, డి.నెం. 2-31-7, మొత్తం 406.94 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 20.76 చ॥గ॥ వాటాతో "శ్రీరామ్ టవర్స్", 4వ అంతస్తులో నిర్మాణపు 850 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలిపి) ఏరియాతో **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. TF-5** శ్రీ బాదంపూడి సత్యనారాయణ పేరుసగలదు. స్థలానికి హద్దులు: **తూర్పు:** ఇతరుల స్థలం మరియు ఇల్లు, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** ఇతరుల స్థలం మరియు ఇల్లు. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఓపెన్ టెర్రాస్, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** మెట్లు మరియు కొంతమేర ఓపెన్ ప్లేస్, **దక్షిణం:** శూన్యాకాశం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 22,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,25,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 22,500/-

14 ఋణగ్రహీతలు : M/s. **మణి హాస్పిటల్స్ (మణి ఎంటర్‌ప్రైజ్ యొక్క యూనిట్),** డి నెం.9-37-11, 1వ రోడ్డు, సౌత్ సెంట్రల్ ఎదురుగా నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. **మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి,** మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. **పార్ట్‌నర్ : శ్రీ బి. సత్య తేజ,** హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. **హామీదారులు : 1) శ్రీ మద్దిపాటి చైతన్య చౌదరి,** మణి హాస్పిటల్స్, డి నెం.9-37-11, సౌత్ సెంట్రల్ ఎదురుగా, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్-531116. **2) శ్రీ ముళ్లపూడి భీమ రాజు, తండ్రి : కృష్ణారావు,** ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. **3) శ్రీ బి. సత్య తేజ,** హెచ్ నెం.4-22/2, మొగల్ సెంటర్, వినాయకుని దేవాలయం దగ్గర, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534329. **4) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు,** ఇంటి నెం. 4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. **5) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్, తండ్రి: ముళ్లపూడి భీమ రాజు,** ఇంటి నెం.4-58/1, కొత్తపేట, చాగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534342. **6) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి, భర్త : మద్దిపాటి చైతన్య చౌదరి,** ఇంటి నెం. 6-38, మెయిన్ రోడ్, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534315.

బకాయి మొత్తం: తేది. 31.10.2025 నాటికి బకాయి రూ.1,73,76,444/- (అక్షరాల ఒక కోటి డెబ్బై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ డివిజన్, చాగల్లు మండలం, గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.655/1బి, డి నెం. 4-238/1 & 4-237 నందు **1382.00 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం** (i) శ్రీ ముళ్లపూడి భీమరాజు, (ii) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, (iii) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్ మరియు (iv) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి పావని గార్లకు చెందినది. **హద్దులు: తూర్పు:** ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, **దక్షిణం:** ముళ్లపూడి వెంకట రామకృష్ణ శ్రీనివాస్ గారి స్థలం మరియు ఇల్లు, **పడమర:** ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, **ఉత్తరం:** ముళ్లపూడి రామ్ మోహన్ చౌదరి గారి స్థలం మరియు ఇల్లు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

రిజర్వు ధర: రూ. 1,12,05,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,20,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,13,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ **https://baanknet.com** ద్వారా నిర్వహించబడును. **(2)** రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు **https://baanknet.com** దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. **(3)** ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: **https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx** లో లభిస్తాయి.

తేది : 23.12.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఎంపీ పురందేశ్వరికి సత్యసాయి డైరీ అందజేస్తున్న గురుకులం కరస్పాండెంట్

ధవళేశ్వరం: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం రూరల్‌లోని శ్రీసత్యసాయి గురుకులంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. సాయంత్రం ముగింపు కార్యక్రమానికి ఎంపీ పురందేశ్వరి, ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్ హాజరయ్యారు. ఎంపీ విద్యార్థుల ప్రదర్శనలు తిలకించి సూచనలు చేశారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి మొత్తం 230 ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొన్నట్లు తెలిపారు. వీటిలో 11 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయన్నారు. సత్యసాయి గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్ ఎంపీకి డైరీ అందించారు. ప్రిన్సిపల్ గుర్రయ్య, డిప్యూటీ డీఈవో దిలీప్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి నెహ్రూ, ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శి శ్రీశైల సత్యనారాయణ పాల్గొన్నారు.

కేకు కోసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

క్రీస్తు బోధనలు అనుసరణీయం

వి.ఎల్.పురం: క్రీస్తు బోధనలు అనుసరణీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ వై. మేఘస్వరూప్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కళాశాల సమీపంలోని ఒక ప్రైవేటు సమావేశ మందిరంలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జేసీ మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం వంటి మానవీయ విలువలు గుర్తుచేసుకోవాలన్నారు. వివిధ మతాలు, సంస్కృతులు కలిసి జీవిస్తున్న మన దేశంలో ఇటువంటి పండుగలు సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ కె. ప్రతాప్‌సిన్హ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సునీల్‌కుమార్, సుధీర్‌కుమార్, జాహ్నవి హాల్‌సెస్, రాజమహేంద్రవరం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు టాటీ విక్టర్, మోసెస్‌బాబు, టి.కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

లాట్ మొబైల్స్‌లో సినీనటి పాయల్ రాజ్‌పుత్ సందడి

షోరూంలో స్మార్ట్ ఎలక్ట్రానిక్స్‌ను ప్రారంభిస్తున్న పాయల్ రాజ్‌పుత్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఇన్నీసుపేటలో ఉన్న లాట్ మొబైల్స్ షోరూంలో సోమవారం సినీనటి పాయల్ రాజ్‌పుత్ సందడి చేశారు. షోరూంలో స్మార్ట్ ఎలక్ట్రానిక్స్‌ను ఈ సందర్భంగా ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో 13 ఏళ్లుగా వినియోగదారుల నమ్మకంగా సేవలందిస్తున్న లాట్ మొబైల్స్ ఇప్పుడు స్మార్ట్ శ్రేణి ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగదారులకు అందుబాటులోకి తేవడం అభినందనీయమని నటి పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ ఎం.అఖిల్ మాట్లాడుతూ రూ.34,999 విలువైన రిఫ్రిజిరేటర్ కేవలం రూ.15,499, రూ.28 వేల విలువైన వాషింగ్ మెషీన్ రూ.13,499, రూ.15,999 విలువైన స్మార్ట్ టీవీ రూ.8,999, రూ.59,990 విలువైన ఏసీ రూ.30,591, రూ.11,099 విలువైన హోంథియేటర్ రూ.3,599, రూ.6,999 గీజర్ కేవలం రూ.2,999లకు ఇస్తున్నామన్నారు. సంస్థ మరో డైరెక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని లాట్ మొబైల్స్ షోరూంలో ఏడాది మొత్తం ప్రత్యేక రాయితీలు ఉండేలా చేస్తున్నామన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీ..!

● దుకాణాన్ని సీజ్ చేసిన పోలీసులు

రామసింగవరం గ్రామంలో వివాదాస్పద ఫ్లెక్సీ

ద్రాక్షారామం, సల్లర్క, న్యూస్‌టుడే: రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీని ప్రింట్ చేసినందుకు నల్లగర్లలో రాయల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు ద్రాక్షారామం ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపారు. ద్రాక్షారామం మండలం రామసింగవరంలో పలువురు వైకాపా కార్యకర్తలు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా '2029లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటగానే గంగమ్మ జాతరలో పేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని' అనే వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీని ఆదివారం ఏర్పాటు చేశారు. దీనిపై గ్రామస్థులు, తెదేపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫ్లెక్సీని తొలగించి సంబంధిత వ్యక్తులు, ప్రింటింగ్ దుకాణదారుపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించారు.

23, 24 తేదీల్లో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

శ్యామలాసెంటర్: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 23, 24 తేదీల్లో విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌లో జరుగుతుందని డీఈవో కె. వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టులు, గైడ్ ఉపాధ్యాయులు 23న ఉదయం 6 గంటలకు వేదిక వద్ద హాజరుకావాలని సూచించారు.

గోడు వింటారని.. న్యాయం చేస్తారని..

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: తమ గోడును నేరుగా ఉన్నతాధికారులకు విన్నవిస్తే న్యాయం జరుగుతుందని, సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే కొండంత ఆశతో జిల్లా నలుమూలల నుంచి వందల సంఖ్యలో ప్రజలు వ్యయ, ప్రయాసలు కోర్చి కలెక్టరేట్‌కు తరలి వచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో అర్జీలు అందజేశారు. భూ ఆక్రమణలు, రీసర్వేలో లోపాలు, పింఛన్లు, ఇళ్లస్థలాలు వంటి సమస్యలపై అధికారులకు విన్నవించారు. మొత్తం 240 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ శాఖ పరమైనవి 106 ఉండగా పంచాయతీ శాఖవి 68, మిగిలిన వివిధ శాఖలకు సంబంధించినవి. జిల్లా సంయుక్త కలెక్టర్ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కర్‌రెడ్డి, భార్గవి, సీపీవో అప్పలకొండ తదితర అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

	ధర (రూ.లలో)
	17,000
	28,000
	25,000
	27,000
	24,000
	15,000-16,000
	14,000-15,000
	6,000
	400

వెనామీ చికెన్ ధర (కేజీ రూ.లలో)

ఫారంరేటు	135.00
రిటైల్ లైవ్	162.00
స్కిన్	235.00
స్కిన్‌లెస్	267.00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

(c) eenadu

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

శివారు ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

టి.నగర్: నగరంలో శివారు ప్రాంతాల అభివృద్ధే ధ్యేయమని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. 49వ డివిజన్ సుబ్బారావు నగర్‌లో రూ. 22 లక్షలతో కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం

సమస్యల పరిష్కారానికి చర్యలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై 25 మంది అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, కార్యదర్శి శైలజావల్లి, ఎంహెచ్‌వో వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ

రాజమహేంద్రవరంలోని కార్యాలయం వద్ద భాజపా జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ పురందేశ్వరి

దేవీచౌక్, న్యూస్‌టుడే: భరతమాత ముద్దు బిడ్డ అటల్ బిహారీ వాజ్‌పేయీ మనందరికీ స్ఫూర్తి ప్రదాతని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక విద్యుత్తు కాలనీలోని తమ కార్యాలయం వద్ద సోమవారం ఆమె భాజపా జెండా ఆవిష్కరించి, వాజ్‌పేయీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణారావు, యెనుముల రంగబాబు, అధికార లక్ష్మి తతదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలి

వి.ఎల్.పురం: జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు, ఉపఛైర్మన్ ఎల్.వి.ప్రసాద్ తదితరులు కలిసి ఎంపీని కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాజమహేంద్రవరంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సత్యవెంకటప్రతాప్, ఎం.సత్యనారాయణ, పి.రాము, కె.లాజరు తదితరులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత విమర్శలు తగవు'

టి.నగర్, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక, తెలుగుదేశం నాయకులను వ్యక్తిగతంగా విమర్శలు చేయడం తగదని కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్, తెదేపా నాయకుడు కొయ్యల రమణ తెలిపారు. ఈ మేరకు సోమవారం బీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను తప్పు చేస్తే ఆరోపణలు చేసిన వ్యక్తి ఎంపీగా ఉన్నప్పుడే కేసులు పెట్టించవచ్చన్నారు. గత ప్రభుత్వ హయంలో రెండు సార్లు మిథున్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఒకరకంగా పార్టీ మారాలని బెదిరించారన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీని వీడలేదన్నారు. ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో భరత్ చేసిందేమిటో అందరికీ తెలుసునన్నారు. బేసరి చిన్ని మాట్లాడుతూ వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి విమర్శలు చేస్తే తాముకూడా చాలా విషయాలు చెప్పగలమన్నారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

Leyland 3118-2016 Model, AP 05 TD 6611 నెంబరు గల వాహనం ఏ కండిషన్‌లో ఉన్నదో అదే కండిషన్‌లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి: సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No. 76-5-29, గానుగ వీధి, గాంధీపురం -2, రాజమండ్రి-533 103. ✆ 94409 09764, 89859 66479.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

శ్రీ సాయి గోల్డ్: తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ప్రైవేట్ సంస్థలు నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్‌క్యాష్, ✆ 9493338823

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1 BHK Flat for Sale (2nd Floor), Rajahmundry, Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rjy. Contact Cell: 94949 57489.

TO LET

అమలాపురం, వడ్డిగూడెం రామాలయం దగ్గర ఇండివిడ్యువల్ బిల్డింగ్, 1st ఫ్లోర్, 3 B/R, హాలు, అన్నివసతులతో అద్దెకు కలదు. సంప్ర|| సెల్: 91827 24392.

JOBS

Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madiki, 9110567164

WANTED Male Counselors and admission dept staff qualification any Degree, Age limit: 25 to 45 years having experience in Educational organisations will be preferable, Salary upto: 18000/- working location: Master minds college. Rajahmundry. Contact: 9248733370.

WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు (Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50 సం||లోపు, PF & ESI, W/H, 8 గం|| డ్యూటీ. ✆ 95818 58667

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370.

రాజమండ్రి ప్రముఖ రెడీమేడ్ గార్మెంట్ షోరూమ్‌లో పండుగ సీజన్ కొరకు పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ (పు|| రూ.500/-, స్త్రీ రూ.300/400) కావలెను. ✆ 90523 81026

SECURITY GUARDS

కాకినాడ, టిక్కవోలు, పోలవరం ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు & గార్డ్స్ కావలెను. PF, ESI మరియు ఉచిత భోజన - వసతి కలదు. ✆ 8500498115, 9866594189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-95 పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఇళ్లస్థలాలు కేటాయించండి..

అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన మహిళలు

గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు చేతిలో ఉత్తి పట్టాలు పెట్టిందే తప్ప స్థలాలు చూపించలేదని, ఇప్పుడు మళ్లీ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకుందామని సచివాలయాలకు వెళ్తే ఆన్‌లైన్‌లో మాకు ఇప్పటికే ఇంటి స్థలం మంజూరైనట్లు చూపుతుందని పలు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు నగరం, నగర పరిసర ప్రాంతాల నుంచి అనేక మంది మహిళలు కలెక్టరేట్‌కు వచ్చారు. ఇళ్లపట్టాలు ఇచ్చి స్థలాలు చూపకపోవడం వల్ల నేటికీ సొంత ఇంటిని నిర్మించుకోలేకపోయామని, ఏళ్ల తరబడి అద్దె ఇళ్లల్లో ఉంటూ అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని, ప్రస్తుత ప్రభుత్వంలోనైనా తమకు ఇళ్లస్థలాలు కేటాయించి న్యాయం చేయాలని కోరుతూ పీజీఆర్ఎస్‌లో వారు అధికారులకు అర్జీలు అందించారు.

మొర వినండి.. మేలు చేయండి..!

కలెక్టరేట్‌లో అర్జీ ఫారాలపై క్రమసంఖ్య వేయించుకుంటున్న అర్జీదారులు

సంక్షేమ పథకాల లబ్ధి చేకూరక కొందరు.. అపరిష్కృత సమస్యలతో మరి కొందరు కలెక్టరేట్‌కు వచ్చారు. ఇక్కడ సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ఉన్నతాధికారులకు తమ మొర వినిపించారు. అర్జీలు అందించి పరిష్కారం చూపాలంటూ వేడుకున్నారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో అనేకసార్లు అర్జీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తమకు మేలు జరిగేలా చూడాలని, న్యాయం చేసి ఆదుకోవాలని విన్నవించారు.

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

దివ్యాంగ పింఛను తీసేశారు..

నగరంలోని క్వారీ ఏరియాలో నివాసముండే నా పేరు ఎల్.ప్రియదర్శిని. 90 శాతం శారీరక వైకల్యంతో బాధపడుతున్నా. నాకు గతంలో దివ్యాంగ పింఛను వచ్చేది. మా నాన్న పేరుతో ఉన్న ఇంటికి విద్యుత్తు బిల్లు 300 యూనిట్లు దాటిందంటూ గత ప్రభుత్వం 2021లో దివ్యాంగ పింఛనును నిలిపివేసింది. అప్పటి నుంచి వార్డు సచివాలయం, నగరపాలకసంస్థ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నా ఇప్పటి వరకు పునరుద్ధరించలేదు. నా తండి కొవిడ్‌తో 2021లో చనిపోయారు. దివ్యాంగ పింఛను రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా. ఉన్నతాధికారులు పరిశీలించి పింఛను పునరుద్ధరించి ఆదుకోవాలని కోరుతున్నా.

ఆదుకోవాలంటూ వేడుకోలు

నా పేరు ఎన్.రాజ్‌కుమార్. గతంలో ఇంటింటికీ తిరిగి అత్తరు, సెంట్లు అమ్ముకుంటూ జీవనం సాగించేవాడిని. మూడేళ్ల కిందట పక్షవాతం బారిన పడి కాళ్లు, చేతులు పడిపోయాయి. దాంతో ఏ పని చేయలేని పరిస్థితిలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా. కనీసం వృద్ధాప్య పింఛను అయినా మంజూరు చేయాలని కోరుతూ మూడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నా. అనేక సార్లు అర్జీలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదు. నా పరిస్థితిని చూసి ఇకనైనా అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నా..

పోటీతత్వంతోనే ప్రతిభకు మెరుగులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

విజేతలతో సిటీ మున్సిపల్ స్కూలు యాజమాన్యం

విజేతలతో శ్రీసత్యసాయి గురుకులం యాజమాన్యం

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం క్విజ్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పోటీతత్వంతోనే విద్యార్థుల్లో ప్రతిభ మెరుగుపడుతుందన్నారు. ఈ పోటీల్లో కె.శ్యామ్యూల్ ప్రవీణ్ (8వ తరగతి), బి.జ్యోతి (9వ తరగతి), జి.ఐశ్వర్య (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పి.దుర్గాప్రసాద్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎన్.గౌరి శంకర్ అందించారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీసత్యసాయి గురుకులంలో..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి గురుకులంలో సోమవారం క్విజ్ పోటీలు జరిగాయి. ఎస్.సాయి చైతన్య (7వ తరగతి), వైభవ్ రాజ్ (8వ తరగతి), జె.మోక్షేంద్ర (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ కె.గురయ్య, కరస్పాండెంట్ ఎ.శ్యాంసుందర్ చేతుల మీదుగా అందించారు.

సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

మార్కెట్లోకి టీవీఎస్ ఆర్బిటర్ ఎలక్ట్రిక్ స్కూటర్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ద్విచక్రవాహన రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న టీవీఎస్ మోటార్స్. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల్లోనూ దూసుకెళుతోందని ఎస్‌వీఎస్ టీవీఎస్ షోరూం అధినేతలు దుద్దుపూడి శ్రీధర్, సాయికృష్ణ పేర్కొన్నారు. వాహనదారులకు మరింత చేరువ చేసేలా మార్కెట్లోకి టీవీఎస్ ఆర్బిటర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను రాజమహేంద్రవరంలోని ఎస్‌వీఎస్ టీవీఎస్ షోరూంలో సోమవారం జిల్లా రవాణాశాఖ అధికారి ఆర్.సురేష్‌కుమార్, పారిశ్రామికవేత్త కందుల బలరామకృష్ణ మార్కెట్లోకి విడుదల చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా, ద్విచక్రవాహనాల షోరూం యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మణి వెంకట్ హాజరై జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దుపూడి శ్రీధర్, సాయికృష్ణ మాట్లాడుతూ అన్నివర్గాలకు అందుబాటులో ఉండేలా టీవీఎస్ ఆర్బిటర్ విద్యుత్తు ద్విచక్రవాహనాన్ని విడుదల చేశామన్నారు. ఇది ఈవీ మార్కెట్లో సంచలనం సృష్టించనుందన్నారు. దీని ధర రూ. 1.04 లక్షలుగా ఉందని, 115 కిలోమీటర్ల రేంజిలో లభ్యమవుతుందన్నారు.

టీవీఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాన్ని విడుదల చేస్తున్న డీటీవో సురేష్‌కుమార్ తదితరులు

ప్రయాణికులకేదీ చోటు..?

ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్టాప్‌లు కొన్ని చోట్ల చిరు వ్యాపారులకు అడ్డాగా మారగా.. మరికొన్నిచోట్ల యాచకులు తలదాచుకునేందుకు, వాహనాలు నిలిపేందుకు ఉపయోగపడుతున్నాయి. విధిలేని పరిస్థితుల్లో ప్రయాణికులు ఎండ, వానల బారినపడుతూ రోడ్లపై బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని బస్టాపులను ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

వద్దన్నా వినరే..

రాజమహేంద్రవరం మెయిన్‌రోడ్డు మధ్యలో వాహనాలు నిలపవద్దని పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా వాహనాదారుల చెవికెక్కించుకోవడం లేదు. రోడ్డు మధ్యలోనే వాహనాలు నిలిపి తమ పనులు చక్కబెట్టుకుంటున్నారు. అసలే పండగల సీజన్ కావడంతో మెయిన్‌రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. కనీసం పండగల సీజన్ ముగిసే వరకైనా ట్రాఫిక్‌ను నియంత్రించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, దేవీచౌక్

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ నరసింహకిషోర్

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రజా సమస్యలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు అధికారులు పని చేయాలని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో స్వయంగా మాట్లాడి 37 ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో చరవాణిలో చర్చించి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు.

అడుగు దెబ్బతిని.. ఒరిగిపోయి

నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు అడుగు దెబ్బతిని ఒరిగిపోయి ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అవి ఎప్పుడు పడిపోతాయోనని అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలు, రోడ్డు మలుపులోనూ ఇటువంటి స్తంభాలు కనిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని నగర వాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పుష్కరాల నేపథ్యంలో అన్ని శాఖలు కలిసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. పుష్కర ఏర్పాట్లపై ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ మేఘాస్వరూప్‌తో కలిసి ఆయన ఆయా శాఖల అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. రానున్న పది రోజుల్లో అన్ని శాఖలు ప్రణాళికలు సిద్ధం చేసి, నివేదిక అందజేయాల్సి ఉందన్నారు. ప్రణాళికతోనే పనులు సులభతరమవుతాయన్నారు. ప్రతి పనిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రోజువారీ సమీక్ష చేస్తారన్నారు. ఘాట్లు, రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై వివరణాత్మకమైన డీపీఆర్‌లను సిద్ధం చేయాలన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో ఆర్డీవోలు కృష్ణనాయక్, రాణిసుస్మిత, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తప్పుదోవ పట్టించే ప్రకటనలపై కఠిన చర్యలు: జేసీ

వి.ఎల్.పురం: వినియోగదారులను తప్పుదోవ పట్టించే ప్రకటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ వై.మేఘాస్వరూప్ హెచ్చరించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా ప్రచార గోడపత్రికలను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. తయారీదారులు, పంపిణీదారులు, అమ్మకందారులు ఉత్పత్తుల నాణ్యత, భద్రతకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వినియోగదారులను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసేవారిపై రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు జరిమానా, రెండేళ్ల నుంచి అయిదేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందన్నారు. డీఆర్వో సీతారామమూర్తి, డీఎస్‌వో పార్వతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కరరెడ్డి, ప్రేమ్‌కుమార్, భాగ్యవతి, సీపీవో అప్పలకొండ, ఇన్‌ఛార్జి డీడీవో వీణాదేవి, డీఎస్పీ విద్య తదితరులు పాల్గొన్నారు.

కావలెను
రాజమండ్రి ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను.
(లోకల్ వారు మాత్రమే)
చిట్టి ఫైనాన్స్, దేవీచౌక్, RJY
94401 77529, 94941 77529

కాలికట్ యూనివర్సిటీకి నన్నయ ఫుట్‌బాల్ జట్టు

శ్యామలా సెంటర్: కేరళలోని కాలికట్ యూనివర్సిటీలో ఈనెల 24 నుంచి 30 వరకు జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు నన్నయ యూనివర్సిటీ జట్టు సోమవారం బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా ఎస్‌కేవీటీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ బీవీ తిరుపాణ్యం మాట్లాడుతూ సౌత్‌జోన్‌లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. పీడీ సీరా గంగాధర్, స్పోర్ట్సు సైకాలజిస్ట్ సుంకర నాగేంద్రకిషోర్, వర్సిటీ పర్యవేక్షకులు ఎంవీఎస్ఎన్ మూర్తి, మేఘేంద్ర, రామచంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం : విద్యార్థులు చక్కటి లక్ష్యంతో ముందుకు సాగుతూ ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. జేఎన్‌రోడ్డులోని ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, బాగా చదువుకుని మంచి స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కళాశాల గౌరవాధ్యక్షుడు రౌతు సూర్యప్రకాశరావు, జమ్మి రామారావు, కందుల బుచ్చిరామ్, గొర్ల రమణయ్య, ముత్తంగి వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు

ఏకగ్రీవంగా ఎన్నికైన రాజమహేంద్రవరం ఏపీఎన్జీవో సంఘ తాలుకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ నేతృత్వంలో ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని సంఘ జిల్లా అడహాక్ కమిటీ ఛైర్మన్ మీసాల మాధవరావు అన్నారు. రాజమహేంద్రవరం ఏపీఎన్జీవో సంఘ తాలూకా యూనిట్ ఎన్నికలు సోమవారం సాయంత్రం స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా పిచ్చుక అనిల్‌కుమార్, కార్యదర్శిగా ఆర్.రాజేష్, కోశాధికారిగా ఎన్.వి.ఎస్.ఎస్.ప్రతాప్, సహాధ్యక్షుడిగా యర్రంశెట్టి సత్యమూర్తి, ఉపాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణరాజు, డి.చటర్జీ, రాఘవరావు, జి.కుమార్, మహిళా ఉపాధ్యక్షులుగా ఎం.సత్యవతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా జె.వెంకట్రావు, సంయుక్త కార్యదర్శులుగా డి.జగ్గారావు, రోజారాణి, ఎస్‌కే.షహనా, వి.రత్నకుమార్, టి.శ్రీనివాస్, మహిళా సంయుక్త కార్యదర్శిగా పి.కావేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జె.వెంకటేశ్వరావు ప్రకటించారు. సహాయ ఎన్నికల అధికారిగా శ్రీనివాసప్రసాద్, పరిశీలకులుగా ధర్మేంద్ర వ్యవహరించారు.

ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి: సీపీఐ

వి.ఎల్.పురం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పథకం పేరు మార్పు, చట్ట సవరణను నిరసిస్తూ సోమవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక జాంపేటలోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.మధు మాట్లాడుతూ ఉపాధి పథకం చట్టాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నీరుగార్చడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, నగర కార్యదర్శి కొండలరావు, సహాయ కార్యదర్శి లావణ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, త్రిమూర్తులు, సమితి సభ్యులు నాగేశ్వరరావు, నల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం


ప్రాజెక్టులను తిలకిస్తున్న తల్లిదండ్రులు

దేవీచౌక్, రాజమహేంద్రవరం సంస్కృతికం, కంబాలచెరువు, శ్యామలా సెంటర్: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ★ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో రామానుజన్ జీవిత చరిత్రపై రూపొందించిన ది మ్యాన్ హూ న్యూ ఇన్ఫినిటీ అనే ఆంగ్ల చిత్రాన్ని ప్రదర్శించారు. ★ స్మార్ట్ ఇండో అమెరికన్ పాఠశాలల్లో విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రాజెక్టులను ప్రదర్శనగా ఉంచి విద్యార్థుల తల్లిదండ్రులకు వారితోనే వివరింపజేశారు. ఎక్కువ మంది ఇష్టపడిన ప్రాజెక్టుకు ఉత్తమంగా ఎంపిక చేసి పురస్కారం ప్రదానం చేశారు. ★ చున్నీలాల్‌జాజు ఉన్నత పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించారు.

వివాహిత అదృశ్యంపై కేసు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నగరంలోని చర్చిపేటకు చెందిన 32 ఏళ్ల వివాహిత ఈ నెల 16వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె తల్లి ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేశారు.

దుకాణంలో చరవాణుల చోరీ

యశ్వంత్ అనే వ్యక్తి దేవీచౌక్‌లో సెల్‌ఫోన్ల దుకాణం నిర్వహిస్తున్నారు. ఇటీవల రంపచోడవరానికి చెందిన సతీష్ అనే వ్యక్తిని దుకాణంలో పని చేసేందుకు పెట్టుకున్నారు. యజమాని బయటికెళ్లిన సమయంలో దుకాణంలో 10 చరవాణులతో ఆయన ఉడాయించాడని మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India | A Government of India Undertaking

దానవాయిపేట బ్రాంచి
46-7-17, జెట్టి ఛాంబర్స్, దానవాయిపేట మెయిన్ రోడ్, రాజమండ్రి-533103. ఫోన్ : 0883-2441942.
E-Mail : ubin0801003@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 2002 రూల్స్ 8(1) (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ, డి.నెం.46-7-17, జెట్టి ఛాంబర్స్, మెయిన్ రోడ్, దానవాయిపేట, రాజమండ్రి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత : 1. శ్రీ సూర్య పాలీస్, శ్రీ రొక్కం చిట్టిబాబు, తండ్రి : బాబురావు, డి.నెం.46-7-19/2, ఫ్లాట్ నెం.జి-4, పద్మావతి అపార్ట్‌మెంట్, దానవాయిపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101, మరణించిన శ్రీమతి రొక్కం సుశీల, భర్త : బాబురావు తరపున ఎస్టేట్ యొక్క చట్టబద్ధమైన వారసులు : 1ఎ) శ్రీ రొక్కం చిట్టిబాబు, తండ్రి : బాబురావు, డి.నెం.46-7-19/2, ఫ్లాట్ నెం.జి-4, పద్మావతి అపార్ట్‌మెంట్, దానవాయిపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101, 1బి) శ్రీ రొక్కం వీరాస్వామి, తండ్రి : బాబురావు, డి.నెం.80-3-5, వికాస్ నగర్, జె.యన్. రోడ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101, 1సి) రొక్కం జ్ఞానేశ్వరి, తండ్రి : బాబురావు, డి.నెం.80-3-5, వికాస్ నగర్, జె.యన్. రోడ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101, 1డి) రొక్కం వెంకట రమణ, తండ్రి : బాబురావు, డి.నెం.80-3-5, వికాస్ నగర్, జె.యన్. రోడ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101, హామీదారురాలు : 1. రొక్కం జ్ఞానేశ్వరి, తండ్రి : బాబురావు, డి.నెం.80-3-5, వికాస్ నగర్, జె.యన్. రోడ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101, గార్లను బకాయి సొమ్ము రూ.88,62,873.13 పై|| (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల అరవైరెండు వేల ఎనిమిది వందల డెబ్బైమూడు రూపాయలు మరియు పైసలు పదమూడు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.12-06-2025న డిమాండు నోటీసు జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.19-12-2025న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.88,62,873.13 పై|| (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల అరవైరెండు వేల ఎనిమిది వందల డెబ్బైమూడు రూపాయలు మరియు పైసలు పదమూడు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

1) (ది.26-07-2024 నాటి దస్తావేజు నెం.2944/2024 ప్రకారం) ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలం, నిడిగట్ల గ్రామము, దివాన్ చెరువు నుండి దోసకాయలపల్లి రోడ్‌కు దగ్గరలో ఆర్‌యస్ నెం.331/1 నందు మొత్తం ఎ.4.20 సెంట్లు (20328 చ||గ||లు) విస్తీర్ణము రొక్కం చిట్టిబాబు, తండ్రి : బాబురావుకు చెందిన రూరల్ అగ్రికల్చరల్ భూమి మరియు అందులో నిర్మించిన షెడ్లకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : శ్రీ కృష్ణపట్నం దేవుడుకు చెందిన భూమి, దక్షిణం : తాడి తాతయ్యకు చెందిన భూమి, పడమర : తాడి సూర్యరావు మరియు ఇతరుల యొక్క భూమి, ఉత్తరం : రేలంగి త్రిమూర్తులు యొక్క భూమి.

2) తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్, వికాస్ నగర్, ఎకెసి కాలేజ్ వెనుక, జె.యన్. రోడ్ దగ్గర, బ్లాక్ నెం.19, రెవిన్యూ వార్డు 29, ఆర్.యస్.నెం.211/1, ఫ్లాట్ నెం.13, 20, డి.నెం.80-3-4 నందు (లేటు) శ్రీ రొక్కం సుశీల, భర్త : బాబురావుకు చెందిన 800 చ||గ||ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు షెడ్స్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ఎకెసి కాలేజ్, దక్షిణం : ఖాళీస్థలం, పడమర : రోడ్, ఉత్తరం : ఫ్లాట్ నెం.21.

తేది : 19-12-2025, స్థలం : రాజమండ్రి
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ, రాజమండ్రి.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

గీతోపదేశ విగ్రహాల ఆవిష్కరణ

బిక్కవోలు, న్యూస్‌టుడే: తూర్పు తిరుమలగా ప్రసిద్ధిచెందిన బలభద్రపురంలోని శ్రీదేవి, భూదేవి సహిత ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన గీతోపదేశం విగ్రహాలను ఆలయ కమిటీ సోమవారం ప్రారంభించింది. శ్రీకృష్ణుడు అర్జునుడికి గీతను ఉపదేశిస్తున్నట్టు బొమ్మలు గీయించి, పక్కన పార్థుడు, శ్రీకృష్ణ పరమాత్మల రథం నిర్మించారు.

నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

రంగంపేట: మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజాదర్బార్ జరుగనుందని ఎంపీడీవో వి.వి.సాయిబాబు అన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

బిక్కవోలు, న్యూస్‌టుడే: కాపవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సోడసాని సిరిదుర్గ రాజమహేంద్రవరం లోని కెరీర్ ఎక్స్‌పో, ప్రదర్శనలో జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణారావు సోమవారం తెలిపారు. ఏపీ సమగ్ర శిక్షా వారి ఆధ్వర్యంలో మై కెరీర్, మై ఫ్యూచర్ అనే అంశంపై పోస్టర్‌ను వివరించే పోటీలు నిర్వహించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రతిభ కనబరచి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు త్వరలో విజయవాడలో జరుగుతాయన్నారు.

చిట్టిబుర్రలు... గట్టి ఆవిష్కరణలు

☛ ప్రాజెక్టు పేరు: పర్యావరణహిత వ్యవసాయం.
◗ తయారు చేసిన విద్యార్థులు: ఇ.కీర్తి దుర్గ, ఎ.దీప్తిభవాని,
◆ పాఠశాల: జడ్పీ హెచ్ స్కూల్ పురుషోత్తపల్లి,
▼ గైడ్‌టీచర్: కెవిఎస్ఆర్ ఆంజనేయులు,
* ఉపయోగం: ఏటా ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు నష్టాలను చవిచూస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటలను కాపాడుకునేందుకు, బీడు భూములు సారవంతమయ్యేలా, భూగర్భజలాలు పెరిగేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణ తీసుకువచ్చారు. పొటాషియం పాలీ ఎక్రిలేట్ రసాయనాన్ని వ్యవసాయ క్షేత్రాల్లో చల్లడం ద్వారా భూములు సారవంతమవుతాయి. భూగర్భజలాలు పెరుగుతాయి. వరదలు వచ్చినప్పుడు పంట ముంపు బారిన పడకుండా రక్షణ ఇస్తుంది. ఎకరాకి రూ.4500 ఖర్చుచేస్తే 12 సంవత్సరాల వరకు పంట ముంపు బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ఈ రసాయనం వాడకం వలను మనుషులకు, పంటలకు ఎటువంటి హాని ఉండదు.

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ మెదళ్లకు పదును పెట్టి వినూత్న అంశాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. రాజమహేంద్రవరం శ్రీసత్యసాయి గురుకులంలో సోమవారం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇందులో 230 నమూనాలను ప్రదర్శించగా 7 గ్రూపు ప్రాజెక్టులు, 2 టీచర్స్ ప్రాజెక్టులు, 2 వ్యక్తిగత ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ఈనెల 23, 24 తేదీలలో విజయవాడలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి.

☛ : ఐక్యూ పెన్
◗ : బి.పల్లవి, ఎమ్ దీక్షిత,
▼ : వి రమ్యసుధ,
◆ : జడ్పీ హెచ్ స్కూల్, రంగంపేట.
* : విద్యార్థులు చదువుకునేటప్పుడు ఏకాగ్రత కోల్పోవడం వలన చదువులో వెనుకబడుతుంటారు. అలాంటివారికి ఐక్యూ పెన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పెన్ పట్టుకొని చదువుతున్నప్పుడు ఏకాగ్రత కోల్పోతే పెన్ గ్రిప్ లూజ్ అయ్యి వైబ్రేషన్ ఇస్తుంది. దాంతో విద్యార్థి తిరిగి చదువుపై ఏకాగ్రత నిలుపుతాడు.

రైతుబజార్‌ను వినియోగించుకోండి.

మోరంపూడి, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులతో 2019 సం.లో రూ.60.50 లక్షల వ్యయంతో నిర్మించిన శాటిలైట్ సిటీ రైతుబజార్‌ను స్థానికులు వినియోగించుకోవాలి. చుట్టుపక్కల సుమారు 10 గ్రామాల ప్రజల వరకు వినియోగించుకునేలా దాదాపు 28 షాపులు, ఆరు స్టోరేజి గదులను నిర్మించినప్పటికీ నిరుపయోగంగానే ఉండిపోయాయి. ఇప్పటి వరకు కేవలం ఒకటే షాపు నిర్వహించడం గమనార్హం. స్థానికంగా ఉండే రైతులకు షాపులను సులభంగా పొందే అవకాశం కల్పిస్తున్నట్లు రైతుబజార్ నిర్వహణాధికారి చెబుతున్నారు.

శాటిలైట్ సిటీ గ్రామంలో ఉన్న రైతుబజార్‌లో దుకాణం

నగరానికి దగ్గరగా ఉండటంతో.....

చుట్టుపక్క గ్రామాల ప్రజలు సిటీకి దగ్గరగా ఉండటంతో ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపడం లేదు. గతంలో కొంతమంది షాపులు తీసుకున్నప్పటికీ జనం రాకపోవడంతో తెచ్చిన కూరగాయలన్నీ ఎండిపోయేవి. దాంతో వాళ్ళు మానేశారు. నేను రైతుబజార్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఉన్నాను. సరైన ప్రచారం లేక, ప్రజలకు ఇక్కడ రైతుబజార్ ఉందని తెలియకపోవడం కారణం కావచ్చు. మరిన్ని హంగులు ఏర్పాటు చేస్తే అందరికి తెలిసే అవకాశం ఉంది.

- అనంతలక్ష్మి, దుకాణదారు.

రైతులు సద్వినియోగించుకోవచ్చు..

షాపు కావలసిన రైతులు ఎమ్మార్వో ఆఫీసు నుంచి అనుమతి పత్రం తీసుకురావాల్సి ఉంటుంది. వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే అవకాశం ఉంది. పండించిన పంటను వారు స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు.

- ఐ.తేజ, రైతుబజార్ ఇన్‌ఛార్జి, ఏఈ, శాటిలైట్ సిటీ.

అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు : డీఎస్పీ

ఈనాడు, రాజమహేంద్రవరం, రాజానగరం, న్యూస్‌టుడే: విద్యాలయం ప్రాంగణంలో అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఉత్తర మండల డీఎస్పీ శ్రీకాంత్ హెచ్చరించారు. నన్నయ విశ్వవిద్యాలయం, రెండు ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థుల మధ్య సోమవారం సాయంత్రం నన్నయ వర్సిటీలో వివాదం నెలకొంది. నన్నయకు చెందిన విద్యార్థికి మరో రెండు కళాశాలల విద్యార్థులతో స్నేహం ఉండటంతో వారు నన్నయకు వచ్చారు. ఈ క్రమంలో అక్కడ ఓ అంశంపై మాటామాటా పెరగడంతో విద్యార్థుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనిపై సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీకాంత్ వర్సిటీకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. వర్సిటీలో భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై రిజిస్ట్రార్‌కు పలు సూచనలు చేశారు.

రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

అనపర్తి గ్రామీణం: రహదారులను అభివృద్ధి చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తిలో రూ.7.1 కోట్లతో చేపట్టే కెనాల్‌రోడ్డు అభివృద్ధి పనులకు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ- రాజమహేంద్రవరం కెనాల్‌రోడ్డు వైకాపా పాలనలో కనీసం మరమ్మతులకు కూడా నోచుకోలేదని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా రూ.7.1 కోట్లు మంజూరు చేశారన్నారు. అనపర్తి నుంచి బిక్కవోలు వరకు ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. పీపీపీ విధానంలో కెనాల్‌రోడ్డు రూ.650 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

కెనాల్‌రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు

వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న నాయకులు, పోలీసులు

బొమ్మూరు: ఇటీవల బొమ్మూరు అభివృద్ధి కార్యక్రమాల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రోడ్డుపై వ్యాపార బండ్లు ఉండటం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని గుర్తించారు. రోడ్డుకు ఇరువైపులా బడ్డీ కొట్లు, వ్యాపార వాహనాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. సోమవారం బొమ్మూరు నుంచి బాలాజీపేట వరకూ రోడ్డును ఆక్రమించి ఉన్న వ్యాపారులకు పోలీసులు, తెదేపా మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్ అవగాహన కల్పించారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా చిలుకూరి



శ్రీనివాసరావు

కడియం, న్యూస్‌టుడే: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా కడియం గ్రామానికి చెందిన చిలుకూరి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ మేరకు తాళ్లపూడి మండలం బల్లిపాడులో యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గంలో చిలుకూరిని కార్యదర్శిగా ఎన్నుకున్నారని వివరించారు.

శ్లోకాల అంతరార్థం తెలుసుకోవాలి

బిక్కవోలు: భారతీయులు మండూకోపనిషత్‌లోని శ్లోకాలు, వాటి అంతరార్థాలు తెలుసుకోవాలని ఆధ్యాత్మిక గురువు వివేకానంద సోమవారం అన్నారు. బలభద్రపురంలో ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక కార్యక్రమంలో మూడో రోజు ఆధ్యాత్మిక విషయాలను బోధించారు. ముంబాయి నుంచి విచ్చేసిన సాధకులు జీతూదేవ్, దీపక్ షిండేలతో వెబ్‌సైట్ ప్రారంభించారు.

గురువు వివేకానంద బోధనలకు హాజరైన శిష్యులు

గ్రైండర్, మిక్సీ బహూకరణ

బొమ్మూరు: బొమ్మూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు హౌసింగ్ పీడీ నాతి బుజ్జి గ్రైండర్, మిక్సీలను సోమవారం అందజేశారు.

పాస్‌పోర్టు పోయినది

MOHAMMAD SILLAR SHAEB అను నాకు విశాఖ పట్నం కార్యాలయం అధికారులు A5932687 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేశారు. ది.3-12-2025న సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు రాజమండ్రి 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల జిరాక్స్ షాపునకు ఒరిజినల్ పాస్‌పోర్టు తీసుకొని వెళ్తుండగా దారిలో పడిపోయినది. గాన నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినయడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

MOHAMMAD SILLAR SHAEB
S/o Mohammad Rafi Sheik
D.No.2-9-22, Tumuvari Street,
A.C.Gardens, Rajahmundry.

బాల్య వివాహ రహిత జిల్లాను సాధిద్దాం

మోరంపూడి, న్యూస్‌టుడే: బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా శాటిలైట్ సిటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో టి.కనకవల్లి మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా చేస్తే అది బాల్య వివాహం అవుతుందన్నారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించేవారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. మహిళా విద్యార్థినులకు వ్యక్తిగత భద్రత చాలా అవసరమని, మంచి, చెడు స్పర్శలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెక్షన్ అఫీసర్ జి.కాంతిలాల్, ఎస్‌కెజి బేగం, వసంతరావు, ప్రధానోపాధ్యాయుడు జేబీఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహం గురించి అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీవో

జగన్మోహినిగా భజేనారాయణుడు

వడిశలేరులో జగన్మోహిని అవతారంలో భజేనారాయణస్వామి

రంగంపేట, న్యూస్‌టుడే: మండలంలోని వడిశలేరులోని శ్రీభజేనారాయణస్వామి ఆలయంలో దశావతార మహోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం స్వామివారు జగన్మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో రాంబాబురెడ్డి, కమిటీ ఛైర్మన్ మలిరెడ్డి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణ

బొమ్మూరు: జిల్లా మహిళా ప్రాంగణంలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో బ్యూటీషియన్, టైలరింగ్, డేటాఎంట్రీ ఆపరేటర్, హ్యాండ్ ఎంబ్రాయడరీ ఉచిత కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంగణం ఇన్‌ఛార్జ్ మేనేజర్ విమల తెలిపారు. హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టైలరింగ్ కోర్సులకు 18 నుంచి 40 ఏళ్లలోపు 8వ తరగతి ఆపైన చదివిన వారు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. షార్ట్‌టైమ్ కోర్సులు ఫేబ్రిక్ పెయింటింగ్, మిలెట్స్, స్నాక్స్ మేకింగ్, టైలరింగ్ (బేసిక్స్) కోర్సులకు జనవరి 5 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బీసీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా శ్రీనివాసరావు

అనపర్తి గ్రామీణం: రాజమహేంద్రవరం రూరల్ డివిజన్ శాఖ ఏపీ బీసీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా అనపర్తికి చెందిన కాకి శ్రీనివాసరావు నియమితులయ్యారు. రాజమహేంద్రవరంలో జరిగిన ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఫ్లెక్సీ చించివేతపై ఫిర్యాదు

కడియం, న్యూస్‌టుడే: కడియంలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీని ధ్వంసం చేసిన కారకులపై చర్యలు తీసుకోవాలని వైకాపా రాష్ట్రకార్యదర్శి గిరజాల బాబు డిమాండ్ చేశారు. తన అనుచరులతో ఫ్లెక్సీ వద్దకు చేరి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక అభిమాని తన దుకాణ సముదాయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఆదివారం రాత్రి కొందరు ఆకతాయిలు చింపడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కడియం పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులకు పతకాలు

ధవళేశ్వరం: సామర్లకోటలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ధవళేశ్వరం డ్రీమ్స్ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారు. 14 బంగారు, 5 రజత పతకాలతో పాటు బెస్ట్ స్కూల్ పెర్ఫార్మెన్స్ అవార్డును సాధించారు. కటాస్ విభాగంలో పొత్తూరి సత్యమహేంద్రవర్మ, రేష్మనాయుడు, లిఖిత, మధు, సత్యశ్రీ బంగారు పతకాలు సాధించారు. కార్తీక, నెహల్‌సాయి, చరణ్‌తేజ రజత పతకాలు సాధించారు. విద్యార్థులను, కరాటే మాస్టర్ జానకిరాముడిని డ్రీమ్స్ విద్యాసంస్థల ఛైర్మన్ అంగర రమేష్ అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి అండర్15, అండర్ 21 క్రీడా పోటీల్లో అనపర్తి మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అండర్ 15 బాలుర కేటగిరిలో లక్ష్మీనరసాపురం జట్టు వాలీబాల్‌లో ప్రథమ, అనపర్తి బాస్కెట్‌బాల్ జట్టు తృతీయ స్థానాల్లో నిలిచాయి. అండర్ 15 బాలికల కేటగిరిలో (యోగా) అనపర్తికి చెందిన హేమవసంత, టెన్నికాయిట్‌లో అనురాధ (అనపర్తి) ద్వితీయ స్థానాలు పొందారు. ఈ సందర్భంగా విజేతలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి తహసీల్దారు అనీల్‌కుమార్, ఎంఈవో సత్తిరెడ్డి తదితరులు అభినందించారు.

ఆకట్టుకున్న గణిత ప్రాజెక్టులు

రాజానగరం, బొమ్మూరు, అనపర్తి గ్రామీణం, మోరంపూడి, రంగంపేట, న్యూస్‌టుడే: గణిత దినోత్సవాన్ని మండలంలో పలు పాఠశాలల్లో సోమవారం నిర్వహించారు. రాజానగరంలోని దివ్య విద్యా సంస్థలో విద్యార్థులు మ్యాథ్స్ ప్రాజెక్టులు, పజిల్స్‌తో అతిథులను అబ్బురపరిచారు. ఛైర్మన్ బర్ల సత్యనారాయణ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

• వెలుగుబంద జడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయుడు టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మ్యాథ్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేశారు. ఎంఈఓ జ్యోతిప్రసాద్ ప్రాజెక్టులు పరిశీలించారు. విజేతలకు కాకినాడ క్రియ స్వచ్ఛంద సంస్థ ధ్రువపత్రాలు అందించింది.

• గణితంపై చేసిన పరిశోధనలు చరిత్రలో నిలిచిపోతాయని బొమ్మూరు డైట్ ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు అన్నారు. సోమవారం కళాశాలలో ఫన్ గేమ్స్, పజిల్స్ ప్రదర్శించారు. ఛాత్రోపాధ్యాయులు నృత్య ప్రదర్శన ద్వారా ఆకట్టుకున్నారు. • శాటిలైట్ సిటీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం గణిత దినోత్సవం సందర్భంగా రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో లెక్కల్లో ఉన్న భయాన్ని తొలగిస్తాయన్నారు. • అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పులగం వెంకటరెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు గణితరంగోళీ, గణిత పజిల్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. • రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పలు పోటీలు నిర్వహించారు. ప్రతిభచాటిన డి.ధన్యత, జి.యామిని, బి.పూజిత, ఉర్విజ, వి.సుధీర్‌కుమార్‌లకు ఉపాధ్యాయురాలు సావిత్రి బహుమతులు అందించారు.

గణిత ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

EENADU e Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

Leyland 3118-2016 Model, AP 05 TD 6611 నెంబరు గల వాహనం ఏ కండిషన్‌లో ఉన్నదో అదే కండిషన్‌లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి: సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No. 76-5-29, గానుగ వీధి, గాంధీపురం -2, రాజమండ్రి-533 103. ✆ 94409 09764, 89859 66479.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

శ్రీ సాయి గోల్డ్: తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ప్రైవేట్ సంస్థలు నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్‌క్యాష్, ✆ 9493338823

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1 BHK Flat for Sale (2nd Floor), Rajahmundry, Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rjy. Contact Cell: 94949 57489.

TO LET

అమలాపురం, వడ్డిగూడెం రామాలయం దగ్గర ఇండివిడ్యువల్ బిల్డింగ్, 1st ఫ్లోర్, 3 B/R, హాలు, అన్నివసతులతో అద్దెకు కలదు. సంప్ర|| సెల్: 91827 24392.

JOBS

Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madiki, 9110567164

WANTED Male Counselors and admission dept staff qualification any Degree, Age limit: 25 to 45 years having experience in Educational organisations will be preferable, Salary upto: 18000/- working location: Master minds college. Rajahmundry. Contact: 9248733370.

WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు (Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50 సం||లోపు, PF & ESI, W/H, 8 గం|| డ్యూటీ. ✆ 95818 58667

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370.

రాజమండ్రి ప్రముఖ రెడీమేడ్ గార్మెంట్ షోరూమ్‌లో పండుగ సీజన్ కొరకు పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ (పు|| రూ.500/-, స్త్రీ రూ.300/400) కావలెను. ✆ 90523 81026

SECURITY GUARDS

కాకినాడ, బిక్కవోలు, పోలవరం ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు & గార్డ్స్ కావలెను. PF, ESI మరియు ఉచిత భోజన – వసతి కలదు. ✆ 8500498115, 9866594189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-95 పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
దానవాయిపేట బ్రాంచి
46-7-17, జెట్టి చాంబర్స్, దానవాయిపేట మెయిన్ రోడ్, రాజమండ్రి-533103. ఫోన్: 0883-2441942.
E-Mail : ubin0801003@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 2002 రూల్స్ 8(1) (స్థిరాస్తిపై)

[illegible]



డా|| గోరంట్ల రవి రామ్ కిరణ్
MD (Gen. Med), DM (Neuro),
Neuro Physician, Stroke Specialist,
గోరంట్ల శాంతారావు మెడికల్ సెంటర్, రాజమండ్రి.

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర ఆరోగ్య విభాగ ప్రధాన కార్యదర్శి అయిన డా|| గోరంట్ల రవి రామ్ కిరణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు కుటుంబ, బంధుమిత్ర సపరివార, సమేతంగా ఎన్నెన్నో ఘనంగా జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనఃపూర్వకంగా కోరుకుంటూ...

నున్న కృష్ణ టీడీపీ నాయకులు, కాతేరు

నిమ్మలపూడి గోవింద్ — గంగరాజు కోవా & డెయిరీ, రాజమండ్రి
మత్సేటి శివ సత్యప్రసాద్ — మండల టీడీపీ అధ్యక్షులు, రాజమండ్రి రూరల్
నిమ్మలపూడి రామకృష్ణ — మాజీ సర్పంచ్ గ్రామ టీడీపీ అధ్యక్షులు, రాజవోలు
బొప్పన శ్రీనివాస్ — సొసైటీ అధ్యక్షులు, హుకుంపేట
వెలుగుబంటి వెంకటసత్యప్రసాద్ — మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, కడియం మండలం
వెలుగుబంటి రఘురామ్ (నాని) — మండల టీడీపీ అధ్యక్షులు, కడియం, 90599 27555
మజ్జి పద్మావతి — W/o శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి
వాసంశెట్టి బాలాజీ — కడియం మండల టీడీపీ జనరల్ సెక్రటరీ, వేమగిరి, 98486 63133
M. నరేంద్రనాగ్ (పెదబాబు) — తొర్రేడు, 93733 55555
ఆళ్ళ ఆనందరావు — మాజీ ఎంపీటీసీ, ధవళేశ్వరం
ఆళ్ళ అమర్‌నాథ్ — బూత్ కన్వీనర్, ధవళేశ్వరం

(c) eenadu

కొవ్వూరు
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

సోమేశ్వరస్వామి సేవలో అదనపు ఎస్పీ

ఉండ్రాజవరం: వేలివెన్నులో పార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారిని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అదనపు ఎస్పీ తేజ్‌రామ్‌పటేల్‌జీ బృందంగా విచ్చేసి సోమవారం దర్శించుకున్నారు. అర్చకుడు శ్రీకాకోళపు సీతారామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో అర్చనలు, పూజలు చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. భాజపా నాయకుడు శ్రీకాకోళపు ప్రసాదుశర్మ, సర్పంచి నరేంద్రబాబు, నాయకులు శిరిగిన వెంకటరత్నం, కృష్ణ సాహుజీ, శివకాంత్, శ్రీనివాసచౌదరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపిక

ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న అధికారులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం పురుషోత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు రామాంజనేయులు జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల విభాగంలో ఆయన ఏర్పాటు చేసిన వినోవేట్ ఎగ్జిబిట్ ఆకట్టుకుంది. సరికొత్త ఆలోచనలు, సృజనాత్మకతతో కూడిన ప్రదర్శనగా గుర్తించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పాటు, ప్రశంసాపత్రాన్ని అందించారు.

ఏపీ ఎఫ్‌సీసీఐ సభ్యుడిగా దత్తుడు

కొవ్వూరు పట్టణం: ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఏపీ ఎఫ్‌సీసీఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మాజేటి బాబూజీ సత్యానంద ప్రసాద్ (దత్తుడు) నియమితులయ్యారు. రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు నుంచి సోమవారం ఈ ఉత్తర్వులు ఆయనకు అందాయన్నారు. కొవ్వూరు పట్టణానికి చెందిన దత్తుడు బియ్యం, కిరాణా వర్తక సంఘ అధ్యక్షుడిగా దశాబ్ద కాలంగా ఉన్నారు.

రంగినీడి గంగాధరరావుతో మాట్లాడుతున్న ఎంపీ పురందేశ్వరి

కేంద్ర నిధులతో గ్రామాల అభివృద్ధి

పెరవలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో విరివిగా పనులు చేపడుతున్నామని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. జిల్లాలోని పెరవలి మండలం అన్నవరప్పాడుకు సోమవారం విచ్చేశారు. జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు రంగినీడి గంగాధరరావు కుమారుడు సత్యనారాయణ(బాబీ) ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా రంగినీడి గంగాధరరావు, రంగినీడి కట్లయ్య దంపతులను ఎంపీ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న ఖండవల్లి సబ్‌పోస్టాఫీసు భవనానికి దాత భూపతిరాజు వరాహనరసింహరాజు 10 సెంట్లు స్థలం సమకూర్చారు. దీనిని తన దృష్టికి తీసుకురావడంతో సబ్‌పోస్టాఫీసు నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకులు బొమ్ముల దత్తు, ర్యాలంగి శ్రీదేవి, పరిమి రాధాకృష్ణ, బూరుగుపల్లి శివరామకృష్ణ, సింహాద్రి సత్యన్నారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

బాలికలు.. క్రీడల్లో మెరికలు

• రామన్నపాలెం గ్రామం నుంచి జాతీయస్థాయికి ఎదిగిన క్రీడాకారులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: నిరుపేద కుటుంబాల్లో జన్మించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో తర్ఫీదు పొందుతూ సత్తా చాటుతున్నారు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన విద్యార్థినులు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించి తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఒక వైపు చదువు, మరోపక్క క్రీడల్లో రాణిస్తూ ప్రభుత్వ శాఖలో కొలువు సాధించే విధంగా కృషి చేస్తున్నారు.

చిన్నప్పటి నుంచి మక్కువ

రామన్నపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. మా అమ్మా నాన్న కూలీ పనికి వెళ్లి నన్ను, అన్నయ్యను చదివిస్తున్నారు. చిన్నప్పటి నుంచి టెన్నీకాయిట్ క్రీడ అంటే మక్కువ. ఆ క్రీడలో మెలకువలు నేర్చుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నాను. శ్రీకాకుళం, ఏలూరు జిల్లాలోని రాష్ట్రస్థాయి టెన్నీకాయిట్ పోటీల్లో పాల్గొని నాలుగో స్థానం సాధించాను. ఈ నెల 22 నుంచి 26 వరకు కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. క్రీడా కోటాలో ప్రభుత్వం ఉద్యోగం సాధించాలి.

- ఎం.ప్రియదర్శిని

దేశం తరఫున ఆడాలి..

మా చెల్లికి, నాకు క్రీడలంటే ఎంతో ఇష్టం. రామన్నపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. ప్రధానోపాధ్యాయులు పేరం రవీంద్రనాథ్ సహకారంతో క్రీడల్లో రాణిస్తున్నాను. ఏలూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో సెపక్‌తక్రా క్రీడలో రాష్ట్రస్థాయిలో పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించాను. జనవరి నెలలో ఝార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. దేశం తరపున ఆడి మా ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఉంది.

- ఎం.జెస్సీశ్రీ

అత్తను ఆదర్శంగా..

మా అత్త రాపాక.శ్రీ చిన్నతనంలో కబడ్డీ క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకుంది. చిన్నప్పటి నుంచి అత్తను చూస్తూ క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాను. దేవరపల్లి బిహెచ్‌ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. టెన్నీకాయిట్ క్రీడలో ఆరు సార్లు రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నాను. జాతీయ స్థాయిలో నాలుగు రాష్ట్రాల్లో పాల్గొని మూడో స్థానంలో నిలిచాను. క్రీడా కోటాలో పోలీస్ శాఖలో కొలువు సాధించాలి.

- ఆర్.సంస్కృతి

రాష్ట్ర స్థాయిలో 8 సార్లు..

గోపాలపురంలోని గౌతమి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. సెపక్‌తక్రా క్రీడలో నైపుణ్యం సాధించి రాష్ట్ర స్థాయిలో 8 సార్లు, జాతీయ స్థాయిలో మూడు రాష్ట్రాల్లో పాల్గొన్నాను. రాష్ట్ర స్థాయిలో విజయవాడ, అనంతపురం జిల్లాల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించాను. ఈ నెల 28న పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాను. వైద్య వృత్తిలో రాణించాలని నా కోరిక.

- ఎం.లాస్య

వేళ్లచింతలగూడెంలో సిద్ధమైన లూథరన్ ప్రార్థన మందిరం

క్రిస్మస్‌కు ఆలయాలు సిద్ధం

గోపాలపురం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వీధుల్లో సందడి వాతావరణం నెలకొంటోంది. మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రీస్తు జననం తెలిపేలా పశువుల పాకలు, నక్షత్రాలు, ప్రార్థన మందిరాలు విద్యుత్తుదీపాలతో అలంకరిస్తున్నారు.

గత ప్రభుత్వ తప్పిదాలతో అవస్థలు

మారోతు రాజేశ్వరి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన భూ రీసర్వే, రెవెన్యూ తప్పిదాల కారణంగా మూడేళ్ల నుంచి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నామని నల్లజర్ల మండలం చీపురుగూడేనికి చెందిన మారోతు రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అర్జీ అందించేందుకు సోమవారం ఆమె కలెక్టరేట్‌కు వచ్చారు. గ్రామ పరిధిలోని సర్వే నంబరు 248-1బిలో తనకు 0.60 సెంట్లు భూమి ఉండగా గతంలో జరిగిన రీసర్వేలో 0.43 సెంట్లుగా చూపి మిగతా 0.17 సెంట్లు వేరొకరి పేరిట ఆన్‌లైన్ చేశారు. రీసర్వే జరిగే సమయంలో కనీసం మాకు సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. గత రీసర్వేలో జరిగిన తప్పులను సరిచేసి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

పల్స్ పోలియో పరిశీలించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి రమ్యశ్రీ

నల్లజర్ల: పల్స్‌పోలియో కార్యక్రమం పనితీరు పరిశీలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు సోమవారం నల్లజర్లకు వచ్చారు. నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏ విధంగా జరిగిందో తెలుసుకునేందుకు నల్లజర్ల, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఐదేళ్లలోపు ఉన్న చిన్నారుల ఇంటికి వెళ్లి వ్యాక్సిన్ వేశారా అని ఆరా తీశారు. నల్లజర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి గంగాధరరావు, సీహెచ్‌వో నేమాని వెంకటశాస్త్రి, వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జీ.వి.వి.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలకు ఆదాయం పెంచేందుకు కృషి

గోపాలపురం: గ్రామ పంచాయతీ ఆదాయ వనరుల పెంపునకు నూతన పద్ధతులు అన్వేషించాలని ఎంపీడీవో రాజ్‌మనోహర్ పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బందికి కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో ఉండే వనరులను సక్రమంగా వినియోగించుకుని ఆదాయం పొందాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి సమీక్ష

బాధితుడి సమస్య వింటున్న ఆర్డీవో సుస్మిత

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: అర్జీల సత్వర పరిష్కారానికి ప్రతి నెలా రెండుసార్లు డివిజన్, జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. డివిజన్ స్థాయిలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 18 మంది నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. భూమి ఆక్రమణలు, రీసర్వే లోపాలు, పొలానికి దారి కోసం, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, రేషన్‌కార్డు ఇప్పించాలని, సంక్షేమ పథకాలకు లబ్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై అర్జీలు అందాయి. ఆర్డీవో మాట్లాడుతూ అర్జీల స్థితిగతులను 1100 టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

25న నిడదవోలులో హిందూ సమ్మేళనం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలులో ఈనెల 25న హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వహణ సమితి అధ్యక్ష,కార్యదర్శులు దేవులపల్లి రవిశంకర్, గాలి బంగారయ్యలు సోమవారం తెలిపారు. నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ వారి ఆలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు హోమంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

శేషారావుని కలిసిన బీవీఆర్

వెంకటరమణచౌదరిని సత్కరిస్తున్న శేషారావు తదితరులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: పార్టీ అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెదేపా జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణచౌదరి అన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన వేలివెన్ను విచ్చేసి ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావును సోమవారం కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్దామన్నారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, వెలగన సూర్యారావు, అతికాల రామకృష్ణమ్మ, కొమ్మిన వెంకటేశ్వరరావు, కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ గాలింకి జిన్నాబాబు పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. బహుమతులు పట్టారు

• 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

విజేతలతో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వి.శ్రీదేవి

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని అల్లూరి నాగరత్నం బాలికోన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలను సోమవారం నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలను రాసి ప్రతిభను చాటుకున్నారు. ఎల్.తన్మయ అనంత (9వ తరగతి), కె.శివసత్య (9వ తరగతి), పి.జయశ్రీ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి చేతుల మీదుగా విజేతలకు ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

సంస్కృతోన్నత పాఠశాలలో..

కొవ్వూరు పట్టణంలోని మావులేటి సోమరాజు సంస్కృతోన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలను రాసి ఆకట్టుకున్నారు. పి.హర్ష (7వ తరగతి), కె.జాషువా (8వ తరగతి), టి.లోకేష్ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాస్ చేతుల మీదుగా విజేతలకు ఈనాడు సమకూర్చిన బహుమతులు అందించారు. ఉపాధ్యాయురాలు జి.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో సంస్కృతోన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్

యూటీఎఫ్ జిల్లా కార్యవర్గంలో నల్లజర్ల ఉపాధ్యాయులు

మనోహర్‌కుమార్ భవానీ

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ కమిటీలో మండలానికి చెందిన సిహెచ్.ఎస్.ఎస్.మనోహర్‌కుమార్ మూడోసారి జిల్లా కార్యదర్శిగా, భవానీ రెండోసారి జిల్లా మహిళా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు బండి కిశోర్ తెలిపారు. వీరి ఎంపికపై ఎస్.ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్, ప్రత్తిపాటి వీర్రాజు, నాగరాజు, కృష్ణవేణి, టి.నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

లారీ యజమానులకు సీపీఎం మద్దతు

నిడదవోలు: అధికారుల వేధింపులకు నిరసనగా నిడదవోలు మండలం విజ్జేశ్వరం-కొవ్వూరు మండలం సీతంపేటకు చెందిన గట్టు సత్తెమ్మ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ టిప్పర్ లారీ యజమానులు చేపట్టిన నిరసనకు సోమవారం సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు మద్దతు ప్రకటించారు. కె.ఖాదర్‌బాబు, పువ్వల లక్ష్మణరావు, శ్రీరంగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితులకు రూ.1.05 లక్షల సాయం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: కొవ్వూరులోని ఆశ్రయ ఫౌండేషన్‌లోని క్యాన్సర్ బాధితుల సహాయార్థం తాళ్లపూడిలోని మాంటిస్సోరీ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు రూ.లక్షా ఐదువేలను నిర్వాహకులకు సోమవారం అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ అనీష్ మాట్లాడుతూ ఇతరులకు సాయం చేసే గుణం బాల్యదశ నుంచే అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులకు ఆశ్రయ నిర్వాహకులు విజయకుమార్, పల్లవి, ధ్రువపత్రాలను అందజేశారు. మల్లిన ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి జనసేన అండ

నల్లజర్ల, న్యూస్‌టుడే: దూబచర్ల గ్రామానికి చెందిన బాలిన హనుమంతరావు పంచాయతీలో అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తూ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. సోమవారం ఆ కుటుంబ సభ్యులను నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పరామర్శించి పార్టీ తరపున రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. జనసేన పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు శివకాల సురేష్, గుడిశే శివకృష్ణ, కటారి సాయితేజ, గుండాబత్తుల వరుణ్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ఊనగట్ల విద్యార్థిని ప్రతిభ

చాగల్లు, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ అండర్-14 బాలికల విభాగం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో చాగల్లు మండలం ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు నాలుగో స్థానం సాధించినట్లు పాఠశాల వ్యాయామోపాధ్యాయులు కె.గంగాధరరావు సోమవారం తెలిపారు. 9వ తరగతి చదువుతున్న పి.లాస్య, 7వ తరగతి చదువుతున్న కె.హనీలు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. పి.లాస్య కడప జిల్లాలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎన్‌వీ.రమణతో పాటు పలువురు అభినందించారు.

పాస్‌పోర్టు పోయినది
కారింకి సతీష్‌కుమార్‌రాజు
S/o నాగరాజు, డోర్.నెం.2-2-55/2, బుక్కాపేట, నిడదవోలు, తూ॥గో॥జిల్లా, ది.25-11-2025న మా ఇంటి నుండి జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా నా పాస్‌పోర్ట్ (నెం.L6735695 గలది) మార్గ మధ్యలో పడిపోయినది. కావున దొరికిన వారు దయచేసి ఈ ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.
97018 56364

కిసాన్ డే శుభాకాంక్షలు
రైతు క్షేమమే ధ్యేయంగా,
అన్నదాత అభివృద్ధి ఆకాంక్షిస్తూ, రైతు సోదరులందరికీ
రైతు దినోత్సవ శుభాకాంక్షలు
గోపాలపురం మండల ఎరువులు,
పురుగుమందుల, విత్తనాల సంఘం, గోపాలపురం

అవార్డు గ్రహీతకు సత్కారం

దేవరపల్లి: ఉత్తమ వేలం నిర్వహణాధికారిగా అవార్డు తీసుకున్న దేవరపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి పి.హేమస్మితను రైతు సంఘం నాయకులు సోమవారం సత్కరించారు. ఆమె మాట్లాడుతూ పొగాకు బోర్డు అధికారులు, సిబ్బంది, ట్రేడర్లు, రైతుల సహకారం వల్లే ఈ అవార్డు వరించిందన్నారు. 2024-25 పంటకాలంలో సకాలంలో పొగాకు అమ్మకాలు పూర్తి చేసి ఎన్‌ఎల్‌ఎస్ పరిధిలో 5 వేలం కేంద్రాల్లో అవార్డు లభించిందని తెలిపారు. 13.18 మిలియన్ కిలోల పొగాకు అమ్మకాలు జరగగా రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో దేవరపల్లి వేలం కేంద్రంలో అత్యధిక సగటు ధర రూ.311 లభించిందన్నారు. రైతు సంఘం అధ్యక్షులు కరుటూరి శ్రీనివాస్, యాగంటి సాయిబాబు, యాగంటి వెంకటేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎంజీనరేగా పథకాన్ని నీరుగార్చేందుకే పేరు మార్పు

నిడదవోలు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నిడదవోలు, న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీనరేగా) పేరును వీబీ జి.రామ్.జిగా మారుస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు అన్నారు. దీనిని నిరసిస్తూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నిడదవోలు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు నాగరాజు నాయక్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మాముడూరి నాగేంద్రవరప్రసాద్, గన్నాబత్తుల సత్యనారాయణ, కొవ్విడి నాగరాజు, కొవ్విడి మస్తాన్, రామిశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి దుద్దుకూరు విద్యార్థులు

క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దేవరపల్లి: నెల్లూరు జిల్లాలో ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ పాఠశాల క్రీడాకారులు పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు పి.వీర్రాజు తెలిపారు. బి.ఆకాష్‌బాబు, పి.భానుతేజ తృతీయ స్థానం, జీ.భూమిక, ఎం.వెన్నెల నాలుగో స్థానంలో నిలిచారన్నారు. పదో తరగతి చదువుతున్న పి.భానుతేజ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే నెల 5న జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ● బాపట్ల జిల్లాలో జరిగిన అండర్-14, 17 బాలబాలికల బీచ్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనపరిచి అండర్-14 విభాగంలో జీ.భూమిక రెండో స్థానం, అండర్-17లో మల్లిపూడి చందు ప్రథమ స్థానం సాధించారన్నారు. చందు గోవాలో వచ్చే నెల రెండో వారంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు.

శ్రీనివాస రామానుజన్‌కి నివాళి

సింగరాజుపాలెంలో 1729 ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు

ఉండ్రాజవరం, తాళ్లపూడి, దేవరపల్లి, నల్లజర్ల: గణిత దినోత్సవం పురస్కరించుకుని కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాల్దరి, మోర్త, ఉండ్రాజవరం, సత్యవాడ, సూర్యారావుపాలెం, వేలివెన్ను ఉన్నతపాఠశాలల్లో గణిత బోధనోపకరణాలతో విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. ● పైడిమెట్ట ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం దుర్గారావు విద్యార్థులకు రామానుజన్ సేవలను వివరించారు. ● దేవరపల్లి మండలంలోని దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణిత చార్టులను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ● నల్లజర్ల మండలంలోని సింగరాజుపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి.భవానీ ఆధ్వర్యంలో విద్యార్థులు 1729 ఆకారంలో కూర్చున్నారు.

ఖండవల్లి సచివాలయ జూనియర్ అసిస్టెంట్ మృతి



మహమ్మద్ మహబూబ్ ఆలీ (పాత చిత్రం)

పెరవలి: పెరవలి మండలం ఖండవల్లి సచివాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహమ్మద్ మహబూబ్ ఆలీ(59) గుండెపోటుతో సోమవారం ఉదయం మృతి చెందారు. ఈయన ఐదు సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నారు. ఈయన గతంలో పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం, వడలిలో పనిచేశారు. స్వగ్రామం పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండమండలం ములపర్రు. ఈయనకు భార్య ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. ఆలీ మృతి చెందడంతో ఎంపీపీ సీతారామప్రసాదు, వెంకటరామకృష్ణమ్మ, సర్పంచి నాగరాజు, సిబ్బంది సంతాపం తెలిపారు.

EENADU e Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

5th Birthday Greetings

AUTO

VEHICLES FOR SALE

Leyland 3118-2016 Model, AP 05 TD 6611

BUSINESS SERVICES

SECURITY GUARDS

FINANCIAL SERVICES

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1 BHK Flat for Sale (2nd Floor), Rajahmundry, Morampudi, Pitalavani Cheruvu, Kavusaleyapuram, Rly. Contact Cell: 94949 57489.

TO LET

JOBS

Ravindra Hi-School. Hi School Social Teacher (20-22K), Primary Eng Teacher (19-15K). Engg. Graduates Eligible. Loc: Madiki. 9110567164

WANTED Male Counselors and admission dept staff qualification any Degree, Age limit: 25 to 45 years having experience in Educational organisations will be preferable, Salary upto: 18000/- working location: Master minds college, Rajahmundry. Contact: 9248733370.

WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

మందిరం.. ప్రార్థనకు సిద్ధం

ముస్తాబైన చర్చి

ఏసుక్రీస్తు, మేరీమాత బొమ్మల కొనుగోళ్లు

మరో రెండు రోజుల్లో జరగనున్న క్రిస్మస్ వేడుకలకు ఉద్యాననగరి భారీ ఏర్పాట్లతో ముస్తాబవుతోంది. ఇప్పటికే క్రిస్తు, మేరీమాత ప్రతిమలు, స్టార్, క్రిస్మస్ చెట్లు, ఇతర వస్తువుల కొనుగోళ్లతో సందడి నెలకొంది. ప్రార్థనా మందిరాలకు విద్యుద్దీపాలంకరణలతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలోని ఓ చర్చిని ఇలా ముస్తాబు చేశారు. – బెంగళూరు, న్యూస్‌టుడే

లూప్ వంతెనపై రయ్..రయ్

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: బెంగళూరు నగరంలోని హెబ్బాళ్ అవుటర్ రింగ్ రోడ్డు కూడలిలో సంచార రద్దీ నియంత్రణకు కోసం నిర్మించిన లూప్ ఉపరితల వంతెనపై సోమవారం నుంచి వాహన సంచారానికి అధికారులు అనుమతించారు. యలహంక, జక్కూరు, అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మేఖ్రి కూడలి వైపు సంచరించే వాహనాల కోసం లూప్ ఉపరితల వంతెన నిర్మించారు. లూప్ ఉపరితల వంతెనపై ప్రయోగాత్మకంగా వాహనాలు రాకపోకలకు అనుమతించడంతో ఈ మార్గంలో సంచార రద్దీ కొంత మేరకు అదుపులోకి వచ్చిందని సంచార పోలీసులు తెలిపారు. నిన్నటి వరకు ఉన్న సంచార రద్దీ సోమవారం ఉదయం నుంచి అదుపులోకి వచ్చిందన్నారు. ఆరునెలల్లోనే బీడీఏ లూప్ ఉపరితల వంతెనను నిర్మించారు.

హెబ్బాళ్ అవుటర్ రింగ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన లూప్ ఉపరితల వంతెనపై వాహనాల రాకపోకలు ప్రారంభం

మహిళల సురక్షతకు పెద్ద పీట

సీమంత్ కుమార్ సింగ్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: ఈ ఏడాది కొత్త సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని కొత్వాల్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. మహిళల సురక్షతకు తాము పెద్ద పీట ఇస్తూనే, మాదక ద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేసేందుకు, బైకు వీలింగ్, డ్రాగ్ రేసులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోమవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని వీధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, గస్తీ పెంపుతో పాటు సమస్య ఎదురైన వెంటనే 112 నంబరుకు ఫోన్ చేయాలని జాగృతిని కల్పిస్తున్నామని చెప్పారు. ఈ నెలాఖరున సేవలు అందించేందుకు 'చెన్నమ్మ దళం' ఎంజీ రోడ్డు, కోరమంగల, బ్రిగేడ్ రోడ్డు చుట్టుపక్కల అందుబాటులో ఉంటారని తెలిపారు. రేవ్ పార్టీ, లైవ్ బ్యాండ్లపై ఎప్పటిలాగే నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు.

కుర్చీ సమరం.. నిత్య మనోరంజితం

కుమారస్వామి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న శీతల సమరం ప్రతి ఒక్కరికీ ఉచితంగా మనోరంజన అందిస్తోందని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి వ్యాఖ్యానించారు. బాళెహొన్నూరులో కాఫీ పరిశోధన కేంద్రం శతాబ్ది ఉత్సవాల్లో ఆయన సోమవారం పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, గత రెండున్నరేళ్లుగా కర్ణాటకలో అభివృద్ధి పనులు నిలిచి పోయాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి వాయుయానానికి రూ.47 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. కేఆర్ పేటె నుంచి మైసూరుకు అర గంటలో ప్రయాణించేందుకు అవకాశం ఉన్నా హెలికాప్టర్లను వినియోగించారని విమర్శించారు. అధికార పార్టీలో కుర్చీ కోసం జరుగుతున్న కదనంపై తనకు ఆసక్తి లేదని, అభివృద్ధి పనులు జరగడం లేదన్న బాధ ఉందని వ్యాఖ్యానించారు.

మోతెక్కే బస్సు టికెట్లు.. విమానమే చౌకన్నట్టు

- ప్రయాణికుల జేబులకు చిల్లులు
- వరుస సెలవుల వేళ హడలెత్తించే ప్రైవేటు ట్రావెల్స్ దందా

ఈనాడు, బెంగళూరు

మరో రెండ్రోజుల్లో క్రిస్మస్..ఆపై కొత్త సంవత్సరం..మరో వారంలో సంక్రాంతికి సొంత ఊళ్లకు పయనం..ఇలా వరుస సెలవులతో బెంగళూరు నుంచి ప్రయాణాలకు సిద్ధమవుతున్న వేళ ప్రైవేటు బస్సుల యాజమాన్యం కూడా అప్రమత్తమవుతోంది. వీరి ఆలోచనంతా బస్సు టికెట్లు ఎంత వీలైతే అంత పెంచాలనే. ఆర్టీసీ బస్సులు డిమాండ్‌కు తగినంతగా లేకపోవటం, రైల్వే టికెట్లు చివరి నిమిషం వరకు ఖరారు కాకపోవటమే ప్రైవేటు బస్సులకు వరంగా మారుతోంది. ఉద్యోగార్థులకు, వ్యాపారాలకు స్వర్గధామంగా ఉండే బెంగళూరు నుంచి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడుకు పండగల కోసమని వెళ్లే వారినే లక్ష్యంగా చేసుకునే ప్రైవేటు బస్సుల యాజమాన్యం మోటారు వాహన చట్టాల్లోని నిబంధనలను నిలువునా ఉల్లంఘించటం, ఈ దందాపై రాష్ట్ర రవాణా యంత్రాంగం అంతగా దృష్టి సారించకపోవటం తరచూ చర్చకు వచ్చే అంశమే.

కొద్ది రోజులే చర్చ

బెంగళూరు నుంచి ఇతర రాష్ట్రాల ప్రధాన నగరాలకు 1,200కుపైగా ప్రైవేటు ఆపరేటర్ల బస్సులు నడుపుతుండగా, వీరంతా పండగలు, సెలవుల రోజుల్లో ప్రయాణికులపై మోయలేని ధరలను సంధిస్తుంటారు. ఏదైనా ప్రమాదం సంభవించిన సందర్భాల్లోనే ఈ బస్సుల టికెట్ ధరలు చర్చకు వస్తుంటాయి. మిగిలిన రోజుల్లో ప్రయాణికులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటారు. ఇటీవల హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వస్తున్న ఓ ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురై అందులోని ప్రయాణికులు కాలిపోయిన సంఘటనతో రాష్ట్ర రవాణా శాఖ అప్రమత్తమైంది. ఈ బస్సుల్లోని భద్రత వ్యవస్థలు, టికెట్ ధరల గురించి విచారణ చేపట్టింది. వారం రోజుల పాటు ప్రైవేటు బస్సుల యాజమాన్యం, కొందరు ప్రయాణికులు కూడా చర్చించి ఆ తర్వాత పరిస్థితి సాధారణంగా మారింది.

అరకొర ఆర్టీసీ బస్సులతో ప్రయాణికుల తిప్పలు

విమానమే నయం

వారాంతాలు, పండగ రోజుల్లో విమాన టికెట్ల ధరలు పెరిగినా ప్రైవేటు బస్సులతో దీటుగా పెరిగే అవకాశం లేదు. ఆర్టీసీ బస్సుల్లోనూ పండగ సమయాల్లో 25-30 శాతం టికెట్ ధరలు పెంచటం, బస్సుల సంఖ్యను విస్తరించటం సాధారణ ప్రక్రియే అయినా ప్రైవేటు బస్సుల ధరలు ప్రత్యేక రోజుల్లో విమానాలతో దీటుగా టికెట్ ధరలు పెంచటమే చర్చనీయాంశంగా మారుతోంది. ఈనెల 31న బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ఇండిగో విమానం ధర రూ.3,617లు కాగా, ఇదే రోజున ఓ ప్రైవేటు బస్సు టికెట్‌ను ఆన్‌లైన్‌లో నిర్ణయించిన ధర రూ.3,572లు. పండగ రోజుల్లో ప్రైవేటు బస్సులో ప్రయాణించే కంటే విమాన ప్రయాణమే చౌకగా మారుతోంది. నియంత్రణ లేకుండా బస్సు టికెట్లు పెంచటంపై ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరించటంపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెంచిన ధరలపై విమర్శలు ఎదురవుతున్నా వాటి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి ప్రైవేటు బస్సుల యాజమాన్యం అభిప్రాయాలు భిన్నంగా ఉంటున్నాయి.

అదరగొట్టే ధరలివే (రూపాయల్లో)

ప్రయాణించే మార్గం	ప్రైవేటు బస్సు ధర సాధారణ రోజుల్లో	పండగ రోజుల్లో ధర
బెంగళూరు-చెన్నై	800 - 900	1,400 - 1,500
బెంగళూరు-హైదరాబాద్	1,200 - 1,800	2,500 - 3,000
బెంగళూరు-విజయవాడ	750 - 900	1,200 - 1,500
బెంగళూరు-ధార్వాడ	800 - 1,200	1,700 - 2,800
బెంగళూరు-బెళగావి	950 - 1,100	2,000 - 3,500
బెంగళూరు-మంగళూరు	750 - 1,000	2,500 - 3,200
బెంగళూరు-పుణె	1,200 - 1,500	2,800 - 3,200

ఏ బస్సెక్కినా అదే ధరల మోత

బెంగళూరు నుంచి హైదరాబాద్ విమాన టికెట్ ధర

పర్యవేక్షణ కొనసాగిస్తాం

ప్రైవేటు బస్సులపై పర్యవేక్షణ ప్రభుత్వ బాధ్యతే. ప్రైవేటు బస్సుల ధరలు ఇకపై రాష్ట్ర రవాణాశాఖ అనుమతితోనే పెంచాలన్న నిబంధన తెస్తున్నాం. ప్రైవేటు బస్సు సేవలు ఆల్ ఇండియా పర్మిట్ పరిధిలో ఉన్న కారణంగా రాష్ట్రాల పర్యవేక్షణ సాధ్యపడకున్నా రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సుల్లో ధరల పెంపును నియంత్రించే వీలుంది. **- ఎ.ఎం.యోగీశ్, కమిషనర్, కేఎస్ఆర్‌టీసీ**

నష్టాలను పూడ్చేందుకే

పండుగ రోజుల్లో టికెట్ ధరలు పెంచుతారన్న విమర్శించేవారు సాధారణ రోజుల్లో మాకు కలిగే నష్టం గురించి చర్చించరు. ప్రయాణికులు ఉన్నా లేకున్నా మేము ప్రతి త్రైమాసికంలో రూ.1.20 లక్షల నుంచి రూ.1.90లక్షల వరకు పన్నులు, ఏటా రూ.4.5లక్షల బీమా చెల్లించాల్సిందే. సాధారణ రోజుల్లో మా బస్సుల్లో కనీసం 25శాతం సీట్లు కూడా భర్తీ కావు. పెరిగిన ఇంధన ధరల కారణంగా సాధారణ రోజుల్లో 90శాతం నష్టంతోనే బస్సులు తిప్పుతుంటాం. ఆ నష్టాన్ని భర్తీ చేసుకునేందుకే పండగ, సెలవుల రోజుల్లో అధిక ధరలు పెంచుతాం. పైగా ఏసీ బస్సు సేవలు లగ్జరీ విభాగానికి చెందినవి. వీటిని వినియోగించుకోవటం ప్రయాణికుల ఇచ్ఛకానికి సంబంధించిన విషయం. మోటారు వాహన చట్టాల పరిధిలోకి ఏసీ, స్లీపర్ సెక్షన్ రాదు. **-నటరాజ్ శర్మ, అధ్యక్షుడు, ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ సంఘాల సమాఖ్య**

చిన్నస్వామిలో ప్రత్యేక హోమాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: చిన్నస్వామి క్రికెట్ మైదానంలో ప్రత్యేక హోమాలు, మహాపూజలు సోమవారం నిర్వహించారు. ఈ ఏడాది ప్రథమార్థంలో మైదానం వెలుపల జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు, 59 మంది గాయపడ్డారు. మళ్లీ ఐపీఎల్, ఇతర మ్యాచ్‌లను నిర్వహించేందుకు ప్రభుత్వం ఇటీవలే అనుమతి మంజూరు చేసింది. బుధవారం నుంచి స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ప్రతినిధులు స్టేడియం ఆవరణలో ఆరుగురు అర్చకులతో సుదర్శన హోమం, నవగ్రహ పూజ, గణపతి పూజలను చేయించారు.

60.16 లక్షల మందికి పోలియో చుక్కలు

బెంగళూరు(అడుగోడి),న్యూస్‌టుడే: జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా 60.16 లక్షల మంది ఐదేళ్లలోపు బాలలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. 62.40 లక్షల మంది బాలలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 96 శాతం చుక్కలు వేసినట్లు వివరించారు.

బైరవతి బసవరాజుపై లుకవుట్ నోటీసుల జారీ

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే, మాజీ మంత్రి బైరతి బసవరాజ్‌కు వ్యతిరేకంగా లుకవుట్ నోటీసులు జారీ చేస్తున్నామని కొత్వాల్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. శాసనసభ సమావేశాల అనంతరం మహారాష్ట్ర లేదా గోవాకు వెళ్లి తలదాచుకున్నట్లు అనుమానిస్తున్నారు. రౌడీ షీటరు బిక్లు శివ హత్య కేసులో ఏ-5గా ఉన్న బసవరాజ్ ముందస్తు బెయిలు కోసం వేసుకున్న అర్జీని హైకోర్టు కొట్టి వేసింది. అప్పటి నుంచి ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సీఐడీ బృందాలు కర్ణాటక, గోవా, మహారాష్ట్రల్లో ఆయన కోసం గాలింపు తీవ్రం చేశాయి. విదేశాలకు పరారీ కాకుండా లుకవుట్ నోటీసులు జారీ చేస్తున్నామని కొత్వాలు తెలిపారు.

'అంతా అధిష్ఠానం చేతుల్లోనే'

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్య

ఈనాడు, బెంగళూరు: అధికార పంపిణీ వ్యవహారం ఎంతకీ తెగని ప్రహసనంగా మారింది. దిల్లీ నుంచి పిలుపుకోసం ఎదురుచూస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఆదివారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యతో పునరాలోచనలో పడ్డారు. రాష్ట్ర నేతల మధ్య మొదలైన గందరగోళాన్ని వారే పరిష్కరించాలని ఖర్గే చేసిన వ్యాఖ్యలపై సోమవారం ముఖ్యమంత్రి స్పందించారు. తాను అధిష్ఠానంతో మాట్లాడినప్పుడు త్వరలో మేమే నిర్ణయిస్తామని హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ, అధిష్ఠానమే ఈ సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

పార్టీకంటే ఎవరూ ఎక్కువ కాదు

పార్టీలో అందరూ సమానమే. కార్యకర్తల నుంచి నేతల వరకు సమష్టి కృషితోనే పార్టీ ప్రగతి సాధ్యమని ఖర్గే చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి స్వాగతించారు. పార్టీకంటే ఎవరూ ఎక్కువ కాదన్నారు. స్థానిక నేతలే అయోమయాన్ని సృష్టించారన్న వ్యాఖ్యలను ఖండించారు. ఇక కె.రాజణ్ణతో డీకే శివకుమార్ భేటీపై స్పందించిన ముఖ్యమంత్రి..పార్టీలో ఇది సహజమే. పీసీసీ అధ్యక్షులైన డీకేతో పార్టీ నేతలు భేటీ అవటంలో రాజకీయం లేదన్నారు. కానీ తానే కె.రాజణ్ణను అపెక్స్ బ్యాంకు అధ్యక్షులుగా నియమించానన్న డీకే ప్రకటనను ముఖ్యమంత్రి ఖండించారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఎస్.ఎం.కృష్ణ ఉండగా ఆయనే నియామకాలు చేపడతారు కదా? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

సోదరుల్లా ఉండాలి

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు సోదరుల్లా పని చేసుకుపోవాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్‌పైలెట్ అన్నారు. ఆయన సోమవారం కేపీసీసీ కార్యాలయంలో అధికార పంపిణీపై మాట్లాడుతూ డీకే, సిద్ధరామయ్యలు పరస్పరం సోదరుల్లా వ్యవహరిస్తారు. ఈ నాయకత్వ మార్పు విషయంలోనూ ఇదే తీరు కొనసాగించాలన్నారు. గతంలో అశోక్ గహ్లోత్, సచిన్ పైలెట్ మధ్య ఇదే తరహా అధికార పంపిణీ సమస్య రాగా అధిష్ఠానం పరిష్కరించలేకపోయిన విషయాన్ని గుర్తు చేయగా, అందరూ అధిష్ఠానం సూచనను అనుసరించాలన్నారు. రాష్ట్రాల నాయకత్వంపై వారికే నిర్ణయాధికారం ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో నేతలంతా సమష్టిగా ఉండాలని పైలెట్ సూచించారు.

భుజాలెందుకు తడుముకుంటున్నారు?

మైసూరు, న్యూస్‌టుడే: గుమ్మడికాయల దొంగ అంటే భాజపా నాయకులు భుజాలు ఎందుకు తడుముకుంటున్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని నెలకొల్పే వారిని కట్టడి చేసేందుకు తీసుకువచ్చిన చట్టంపై కమలనాథులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మైసూరులో తన నివాసం వద్ద సోమవారం జనతాదర్శన్‌ను నిర్వహించారు. అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో మాట్లాడారు. ప్రాంతీయ, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టేవారిని అడ్డుకుని, శిక్షించేందుకు ఈ చట్టం సహకరిస్తుందని పేర్కొన్నారు. గత 23 నెలలుగా గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులను నగదు చెల్లిస్తూ వచ్చామని, ఖజానా ఖాళీ అయితే, నిధులు ఇవ్వడం సాధ్యమా అని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించిందని భాజపా తాను చేసిన ఆరోపణలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి రాజణ్ణ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ భేటీ అయ్యారు కదా అన్న ప్రశ్నకు ఆయన పార్టీ అధ్యక్షుడని, అవసరానికి అనుగుణంగా ప్రతి ఎమ్మెల్యే శివకుమార్‌ను భేటీ అయితే తప్పేమిటని సిద్ధు ప్రశ్నించారు.

వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న సిద్ధరామయ్య

సకలేశపుర స్వామి సేవలో సుధామూర్తి

హాసన, న్యూస్‌టుడే: ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుధామూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి సకలేశపుర స్వామిని ఆదివారం దర్శించుకున్నారు. ధర్మస్థలకు వెళ్తూ సకలేశపురలోని స్వామివారి ఆలయానికి వచ్చి నేలపై కూర్చుని పూజ చేసుకున్నారు. ఆలయానికి వచ్చిన మహిళా భక్తులకు ఆమె వాయనం ఇచ్చారు. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే సిమెంట్ మంజు ఆమెకు భగవద్గీతను ఇచ్చి గౌరవించారు. సకలేశపురలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రాజ్యసభ సభ్యురాలి నిధులు లేదా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా నిధులు విడుదల చేయాలని ఆమెకు వినతి పత్రం ఇచ్చారు.

పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

నిందితుడి అరెస్టు

ఉడుపి, న్యూస్‌టుడే: పాకిస్థాన్‌కు రక్షణ శాఖ సమాచారాన్ని విక్రయించుకుంటూ పట్టుబడిన ఇద్దరు నిందితులకు సిమ్‌కార్డులను అందించిన ఆరోపణలపై హిరేంద్ర కుమార్ ఖడయాత్ (34)ను మల్పె ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. గుజరాత్‌లోని ఆనంద్ తాలూకా కైలాసగిరికి చెందిన నిందితుడు మల్పెలోని కొచ్చిన్ షిప్ యార్డులో ఉద్యోగి. అక్కడే ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న రోహిత్, సంత్రి అనే కార్మికులకు హీరేంద్ర సిమ్ కార్డులను ఇచ్చాడు. వాటిని ఉపయోగించిన నిందితులు షిప్ యార్డుకు వచ్చే భారతీయ సేనకు చెందిన నౌకల నంబర్లను పాకిస్థాన్‌కు పంపిస్తూ పది రోజుల క్రితం పట్టుబడ్డారు. విచారణలో వారికి సిమ్ కార్డులు ఇచ్చిన హీరేంద్ర వివరాలు గుర్తించారు. కార్యాచరణ చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

ఇదేనా గురుతర బాధ్యత..!

యాదగిరి, న్యూస్‌టుడే: సురపుర తాలూకా కెంభావి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 9, 10వ తరగతి చదువుతున్న 93 మంది విద్యార్థినులను బోధకులు పర్యటనకు తీసుకువెళ్లారు. ఒక వాటర్ పార్కులోని ఈత కొలనులోకి విద్యార్థినులు దిగిన సమయంలో ప్రధానోపాధ్యాయుడు ఎంబీ పాటిల్, ఒప్పంద పద్ధతిలో సేవలు అందిస్తున్న యమునేశ్, గురురాజ్ కులకర్ణి కూడా చిన్న నిక్కరు ధరించి, ఈత కొలనులో దిగారు. మరికొందరు వారిని వీడియో, ఫొటోలు తీశారు. విద్యార్థినులతో కలిసి ఈత కొలనులో జలకాలాటకు సంబంధించిన చిత్రాలను వారు తమ వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నారు. వారిని విధుల నుంచి తప్పించాలని ఆ విద్యార్థినుల కుటుంబ సభ్యులు క్షేత్ర శిక్షణ అధికారిని డిమాండ్ చేశారు.

'వారినెందుకు ఆహ్వానిస్తున్నారు?'

మంగళూరు, న్యూస్‌టుడే: కుక్కె సుబ్రహ్మణ్యలో కిరు షష్ఠి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. విధాన సభ స్పీకర్ యూటీ ఖాదర్, ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా, బ్యారీ అకాడమీ అధ్యక్షుడు ఉమర్, తీరప్రాంత అభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు గఫూర్, కనీస వేతన సలహా మండలి ప్రతినిధి షహీద్ తెక్కిల్, కొంకణి సాహిత్య అకాడమీ ప్రతినిధులు జోకిమ్, షార్లెట్ పింటోలను ఆలయ సమితి ముఖ్య అతిథులుగా ఆహ్వానించింది. కుక్కెలో ఖాదర్‌కు పనేముంటుంది అంటూ క్షేత్ర సంరక్షణ వేదికె కార్యకర్తలు సోమవారం ధర్నాకు దిగారు. ఇతర ధర్మాల వారికి పెద్దపీట వేస్తూ హిందూ ఆలయంలో ఉత్సవాలను ఎందుకు నిర్వహిస్తున్నారని ఆందోళనకారులు ప్రశ్నించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆలయం చుట్టుపక్కల కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. ఇతర ధర్మాలకు చెందిన నాయకులకు ఇచ్చిన ఆహ్వానాన్ని రద్దు చేయాలంటూ వేదికె నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.

అభిమాన హోటల్‌లో అల్పాహార విందు

మైసూరు, న్యూస్‌టుడే: రాచనగరిలోని మైలారి హోటల్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారం ఉదయం అల్పాహారాన్ని తీసుకున్నారు. వెన్న ఇడ్లీ, వెన్న దోసెలకు చక్కని గుర్తింపు ఉన్న ఈ హోటల్‌కు మంత్రి వెంకటేశ్, జిల్లా పాలన అధికారులు, ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లారు. రెండు వెన్న ఇడ్లీలు, ఒక ఫిల్టర్ కాఫీని సిద్ధరామయ్య తీసుకున్నారు. మైసూరులో న్యాయవిద్యను అభ్యసించినప్పటి నుంచి తాను మైలారి హోటల్‌లో లభించే ఆహార పదార్థాలకు అభిమానినని ఆయన ఇదే సందర్భంలో పేర్కొన్నారు.

అల్పాహారాన్ని ఆరగిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు

ఉద్యమ గర్జన

నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: తమను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం, కనీస వేతన చట్టాలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు తమ ధర్నాను కొనసాగించారు. సోమవారానికి వారి ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. నామమాత్రపు వేతనాలతోనే తాము పలు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నామని ఉద్యోగుల సంఘం ప్రతినిధులు గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించేంత వరకు తాము ఆందోళన కొనసాగిస్తామని ఆందోళనకారులు స్పష్టం చేశారు.

పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్

మసకేసిన నగరంలో చిన్నబోయిన సూరీడు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: శీతల పవనాల జోరు ఎక్కువైంది. బీదర్, కలబురగి, రాయచూరు, విజయపుర, యాదగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను, బెళగావి, బాగలకోటె, కొప్పళ, గదగ, ధార్వాడ, హావేరి, బళ్లారి, దావణగెరె, చిత్రదుర్గ, శివమొగ్గ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. బళ్లారి, బెంగళూరు గ్రామీణం, బెంగళూరు, చిక్కబళ్లాపుర, చిత్రదుర్గ, దావణగెరె, కోలారు, మండ్య, రామనగర, చిక్కమగళూరు, శివమొగ్గ, హాసన, కొడగు, చామరాజనగర, మైసూరు, తుమకూరు, విజయనగర జిల్లాల్లో పొడి గాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వారాంతం వరకు శీతలగాలుల తీవ్రత ఉంటుందని ప్రకటించారు.

నమ్మమెట్రో .. విస్తరణ షురూ

2027 నాటికి 175 కిలోమీటర్ల వరకు సంచారం

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: బెంగళూరు నగరంలో నమ్మమెట్రో రైలు సేవలు 2027 కల్లా 175 కిలోమీటర్ల వరకు విస్తరిస్తామని, అదనంగా మరో వంద కిలోమీటర్ల మెట్రో రైలు సంచరించే విధంగా నిర్మాణ పనులు చేపడతామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించారు. సోమవారం ఇక్కడ బీఎంఆర్‌సీఎల్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై కొనసాగుతున్న మెట్రో పనులు, చేపట్టనున్న పనులపై చర్చించారు. రానున్న రోజుల్లో నిర్మిస్తున్న మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించే విధంగా భూస్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. వచ్చే జనవరిలో మూడో దశ 55 కిలోమీటర్ల మెట్రో ఉపరితల వంతెన పనులు ప్రారంభిస్తామన్నారు. ఆర్‌వీరోడ్డు - బొమ్మసంద్ర మధ్య ఎల్లో మార్గంలో పైలెట్ రహిత మెట్రో రైలు సంచారం ప్రారంభమైన తరువాత ఎలక్ట్రానిక్ సిటీ చుట్టుపక్కల రహదారులపై 30 శాతం సంచార రద్దీ అదుపులోకి వచ్చిందన్నారు. 2026 మే నుంచి డిసెంబరు మధ్యలో కాళేనా అగ్రహార నుంచి నాగవార వరకు ఉపరితలం, సొరంగ మార్గంలో మెట్రో రైలు సంచరిస్తుందన్నారు. తద్వారా నగర మధ్య భాగంలో సంచార రద్దీ అదుపులోకి వస్తుందన్నారు. 2027 జూన్ నుంచి డిసెంబరు మధ్య కాలంలో సిల్క్‌బోర్డు కూడలి నుంచి అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 38 కిలోమీటర్ల ఉపరితల వంతెనపై మెట్రో రైలు సంచరిస్తుందని చెప్పారు. వాటితో పాటు హొసకోట, నెలమంగల, మాగడి ప్రాంతాలకు మెట్రో రైలు మార్గం నిర్మాణానికి కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. నగరాభివృద్ధి శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి తుషార్ గిరినాథ్, బీఎంఆర్‌సీఎల్ ఎండీ డాక్టర్ రవిశంకర్ తదితరులు హాజరయ్యారు.

బీఎంఆర్‌సీఎల్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

గర్భిణుల చూపు..ప్రభుత్వ ఆసుపత్రుల వైపు

ప్రభుత్వ ఆసుపత్రిలో వరుసలో నిలబడిన గర్భిణులు

బళ్లారి, న్యూస్‌టుడే: సహజ ప్రసవాల కంటే సిజేరియన్ (సి-సెక్షన్)కు మొగ్గే రోజులు.. ప్రైవేట్ ఆసుపత్రులకే వెళ్తారనే ప్రచారం ఉన్నప్పటికీ ప్రభుత్వ గణాంకాలు వేరే లెక్క చెబుతున్నాయి. ప్రజలు ఇప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులనే ప్రసవానికి ఎంచుకుంటున్నారని వెల్లడిస్తున్నాయి. బళ్లారి జిల్లాలో 2025 ఆగస్టు వరకు జరిగిన ప్రసవాలలో 76 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 24 శాతం మాత్రమే ప్రసవాలు అయ్యాయని తెలుస్తోంది. విజయనగర జిల్లాలో కూడా ఇదే విధంగా ఉంది. ఆరోగ్యశాఖ అధికారిక లెక్క ప్రకారం 78 శాతం మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో, 22 శాతం మంది ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 62శాతం మంది ప్రభుత్వ ఆసుపత్రులను ఇష్టపడతారు. 38శాతం మంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లారు.

సహజ ప్రసవాలు, మెరుగైన చికిత్స

ప్రసవాల వివరాలు

ఉమ్మడి బళ్లారి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. బళ్లారి జిల్లాలో 2020-21లో 75 శాతం, 2021-22లో 77శాతం, 2022-23లో 78శాతం, 2023-24లో 78శాతం, 2024-25లో 76 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగాయి. విజయనగర జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2022-23లో 78శాతం, 2023-24లో 79శాతం, 2024-25లో 78 శాతం గర్భిణులు ప్రసవించినట్లు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

ఆశాలదే కీలకపాత్ర

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో కూడా ఆశాలు నెట్‌వర్క్ ఉండడంతో గర్భవతులకు అందుబాటులో ఉంటున్నారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించగల్గుతున్నారు. దీంతో ఎక్కువ మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల వైపే మొగ్గు చూపుతున్నారు.

ఎందుకు ఇష్టపడతున్నారు!

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలు ఉచితం, నిరంతరంగా ఉంటాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవానికి మీరు ఎక్కువ డబ్బు ఖర్చు చేయాలి. సహజ ప్రసవాలను కూడా సిజేరియన్‌కు మళ్లిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యం

గర్భిణుల్ని ఆశాలు ప్రతి నెల ఆసుపత్రులకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించడం, నెలనెలా ఔషధాలు ఇవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగింది. సహజ ప్రసవాలు, మెరుగైన చికిత్సలు. అన్నీ ఉచిత సేవల వల్ల గర్భిణులకు అనుకూలంగా మారింది. వచ్చే ఏడాది 85శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయాలన్నదే మా లక్ష్యం.

- డా.యల్లా రమేష్‌బాబు, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి బళ్లారి

బాణసవాడి రైల్వేస్టేషన్ వద్ద పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్ సింగ్

సబర్బన్ రైలు నిర్మాణ పనుల పరిశీలన

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: చిక్కబాణవార నుంచి చెన్నసంద్ర వరకుమల్లిగె మార్గంలో సాగుతున్న సబర్బన్‌రైలు పనులు సోమవారం ఇక్కడ కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్ పరిశీలించారు. ఉన్నతాధికారులతో కలిసి బాణసవాడి వద్ద సాగుతున్న సబర్బన్ రైలు పనులు పరిశీలించిన ఆయన పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సబర్బన్ రైలు సంచారం కోసం ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని తెలిపారు. పనులు జాప్యంగా సాగుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మల్లిగె మార్గంలో 2026 ఆఖరి కల్లా సబర్బన్ రైలు సంచారం ప్రారంభమయ్యే విధంగా రైలు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

విద్యార్థులకు గాయాలు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: ముళ్లయ్యనగిరి వద్ద జీపు బోల్తా కొట్టడంతో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. కేరళకు చెందిన విద్యార్థులు బస్సుల్లో వచ్చి, దిగువ నుంచి ఎగువకు జీపుల్లో ప్రయాణించారు. ఒక జీపు బోల్తా కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవరు జీపు వదలి పరారయ్యాడు. చిక్కమగళూరు గ్రామీణ రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిందితుని కోసం వేట

మండ్య, న్యూస్‌టుడే: శాంతి కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సుత్తూరు మఠాధిపతి జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఒక ఆకతాయి సీఎంపైకి లేజర్ లైటును రెండు సార్లు వేశాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమై యువకుడ్ని పట్టుకునేందుకు విఫలయత్నం చేశారు. భద్రతా సిబ్బంది ఫిర్యాదుతో నిందితుడ్ని గుర్తించి అరెస్టు చేసేందుకు మండ్య పోలీసులు కార్యాచరణ చేపట్టారు.

పావురాన్ని పట్టుకునేందుకు వెళ్లిన బాలుడు..

బెంగళూరు (గ్రామీణం) : పిట్టగోడపై ఉన్న పావురాన్ని పట్టుకునే ప్రయత్నంలో మహ్మద్ హ్యారిస్ (6) అనే బాలుడు కిందకు పడి గాయపడిన ఘటన కొప్పళలోని హమాలర కాలనీలో చోటు చేసుకుంది. మొదటి అంతస్తు నుంచి కిందకు పడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. కొప్పళ నగర రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గ్రామీణ ఆర్థిక భద్రత నాశనం

మాట్లాడుతున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్, ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: నరేగా పథకాన్ని మార్చడం ద్వారా కేంద్ర భాజపా ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక భద్రతను పూర్తిగా నాశనం చేస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ ఆరోపించారు. సోమవారం ఇక్కడ కాంగ్రెస్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో తొలిసారిగా జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకంలో ఆయన పేరు తొలగించారన్నారు. గ్రామీణులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరేగా పథకాన్ని అమల్లోకి తెచ్చినట్లు గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం గ్రామీణులకు ఉద్యోగహక్కు ఇచ్చినట్లు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి వందరోజుల ఉపాధి కల్పించే పథకంగా ఉండేదన్నారు. కరోనా సమయంలో గ్రామీణులకు మరేగా ఉపాధి కల్పించిందన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం మహాత్మాగాంధీ కలలు కన్నరని ఆ కలలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిజం చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడంతో పాటు పథకాన్ని నిదానంగా నాశనం చేసేందుకు నిధులు, పనిరోజులు తక్కువ చేశారని మండిపడ్డారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన పథకానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ రాజీలేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

రాజు పాత్రధారి

రాక్షస పాత్రధారి

రూప-విరూప ప్రదర్శనకు చక్కని స్పందన

సౌందర్యవతి

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: ఫ్రెంచ్ జానపద గాథ బ్యూటీ అండ్ బీస్ట్ నుంచి పొందిన స్ఫూర్తితో రూపొందించిన రూప-విరూప ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది. గో బ్రహ్మ ప్రొడక్షన్స్, శివప్రియ స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌కు చెందిన కళాకారులు శూలే సర్కిల్‌కు సమీపంలోని గుడ్ షెఫర్డ్ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. భారతీయ జానపద శైలి నృత్య రూపకంలో నాటిక, యుద్ధ కళలు అంతర్భాగంగా ఉన్నాయి. రూప-విరూపకు నటుడు డాక్టర్ సంజయ్ సంతానం కథనాన్ని సమకూర్చారు. అంకితా జయరామ్, ఎస్‌వీ గోపాలకృష్ణ తదితరులు ప్రదర్శనను రక్తి కట్టించారు. ప్రదర్శన అనంతరం కళాకారులను నిర్వాహకురాలు రూపా ప్రసాద్ దొరెస్వామి సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే డ్రైవరు మృతి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే: నూల్వి సమీపంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో మంజునాథ్ హుగార్ (45) అనే వ్యక్తి మరణించాడు. అతని బైకు జారి పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. ఎమ్మెల్యే మహేశ్ టెంగినకాయి కారు డ్రైవరుగా బాధితుడు పని చేసేవాడు. హుబ్బళ్లి గ్రామీణ రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మూడు ఆవులను చంపిన పులి

చామరాజనగర, న్యూస్‌టుడే: చామరాజనగర తాలూకా గంగవాడి గ్రామంలోని ఒక రైతు పశువుల కొట్టంలోకి వచ్చిన పులి మూడు ఆవులను చంపి వెళ్లింది. జిల్లాలో గత రెండు నెలల్లో 30కు పైగా పశువులు పులుల బారిన పడ్డాయి. జిల్లా కేంద్రం నుంచి 12 కి.మీ. దూరంలో ఉన్న నంజేదేవనపురలో ఐదు పులులు గత వారమే కనిపించాయి. పులులు, ఇతర వన్యప్రాణులను బంధించకుండా, అటవీశాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాలకు చెందిన రైతులు, బాధితులు ఆరోపించారు. మరో వైపు దాండేలి సమీపంలోని హరేగాళిలో పచ్చిక మేస్తున్న గేదెలపై పులి దాడి చేసింది. రెండు గేదెలను చంపి, మరో రెండింటిని గాయపరిచింది. అంబేవాడి గ్రామ పంచాయతి పరిధి హరేగాళికి చెందిన సక్కుబాయి అనే మహిళ త్రుటిలో పులి దాడి నుంచి తప్పించుకుంది. ఆమె ఫిర్యాదుతో అంబేవాడి రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అరటి గెలలతో మంత్రికి తులాభారం

తులాభారం తూగుతున్న మంత్రి ఎంబీ పాటిల్

విజయపుర, న్యూస్‌టుడే: పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్‌ను కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు చెరకు, పండ్లు, కూరగాయలు, అరటిగెలలతో తులాభారం చేశారు. తికోటా సాత లింగయ్య శంకరయ్య హిరేమఠ్‌కు చెందిన తోటలో హిరేమఠం మఠాధిపతి శివబసవ శివాచార్య ఇతర, మఠాల ప్రతినిధులు అరటిగెలలు, చెరకు గడలతో ఆయన ఆదివారం తులాభారం తూగారు. వ్యవసాయం చేసుకునే రైతులు అందరూ గౌరవంతో బతికేలా అవకాశాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. విజయపుర జిల్లాలో తాగు, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పూర్తయిన సాగునీటి పథకాలతో రైతులు బొప్పాయి, జామ, చెరకు, కూరగాయలు, వక్క, అరటిగెలలతో తులాభారం చేసి, వాటిని తనకు అందించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

హఠయోగికి 35 ఏళ్ల కారాగార శిక్ష

బెళగావి, న్యూస్‌టుడే: మఠానికి వచ్చిన ఒక బాలిక (17)ను కారులో తీసుకువెళ్లి వేర్వేరు ప్రాంతాలలో అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలు రుజువు కావడంతో హఠయోగి లోకేశ్వర స్వామి 35 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ బెళగావి పోక్సో న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఏడాది మే 12న రాయబాగ తాలూకా మేఖళి గ్రామం రామమందిర మఠంలో హఠయోగి లోకేశ్వర, బాలికను నమ్మించి, తన కారులో రాయచూరు, బాగలకోటె తదితర ప్రాంతాలలో తిప్పుతూ, అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరిగా ఆమెను బాగలకోటె జిల్లా మహాలింగపుర బస్టాండ్‌లో విడిచి పరారయ్యాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ పూర్తి చేసి అతణ్ని అరెస్టు చేశారు. అభియోగపత్రం దాఖలు చేయడంతో న్యాయస్థానం అతనికి శిక్ష, రూ.ఒక లక్ష జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

తండ్రి రెండో వివాహం చేసుకున్నాడని...

హాసన, న్యూస్‌టుడే: ముదిమి వయసులో తండ్రి రెండో వివాహం చేసుకున్నాడని ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అతనిపై దాడి చేశారు. హొళెనరసీపురకు చెందిన రాజణ్ణ (68) భార్య చనిపోవడంతో ఈ నెల 17న మామినకెరె బెట్టపై గీత (58)ను ఆయన వివాహం చేసుకున్నారు. ఆస్తిలో తండ్రి రెండో భార్యకు వాటా వెళుతుందని భావించి రాజేంద్ర కుమారులు, కుమారుడు ఇంటికి వచ్చి అతనిపై దాడి చేసి వెళ్లారు. తన తండ్రి తమను వేధిస్తూ బెదిరిస్తున్నారని వారు ముగ్గురూ హొళెనరసీపుర గ్రామీణ రాణాలో ఫిర్యాదు చేశారు. రాజణ్ణ కూడా రాణాకు వచ్చి తన సంతానంపై ఫిర్యాదు చేశారు. ముగ్గురు పిల్లలకు వివాహం చేసి ఆస్తిలో వాటా ఇచ్చానని, ఒంటరిగా ఉంటున్న తాను తోడు కోసం వివాహం చేసుకోగా, వారు తనపై దాడి చేశారని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫ్చ్.. డెవిల్

దర్శన్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో బెయిలుపై బయటకు వచ్చి నటుడు దర్శన్ నటించిన డెవిల్ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. మొదటి రెండు రోజులు హౌస్‌ఫుల్ కలెక్షన్లు సాధించిన సినిమా అనంతరం పది రోజుల్లో 10,500కు పైగా పైరసీ లింకులను చిత్ర బృందం తొలగించింది. సినిమాను థియేటర్లలోనే చూడాలని కన్నడ ప్రేక్షకులను కోరింది. గత వారాంతంలోనూ పలు థియేటర్ల నుంచి చిత్రాన్ని తొలగించారు. సినిమాను చూసి ఆదరించాలని దర్శన్ భార్య విజయలక్ష్మి అభిమానులను కోరారు.

కొవ్వొత్తులతో నిరసన బాట

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: దక్షిణ వలయం డిప్యూటీ కమిషనర్ డీకే బాబు, రెవెన్యూ శాఖ అధికారిణి వరలక్ష్మిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని జీబీఏ-పాలికెల అధికారులు, సిబ్బంది సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సంఘం అధ్యక్షుడు ఎ. అమృతరాజ్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన, ధర్నాకు దిగారు. గోటితో పోయే అంశాన్ని ప్రభుత్వం గొడ్డలి వరకు తీసుకురావడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు పలు సందర్భాల్లో వేధింపులకు గురవుతున్నారని ఆరోపించారు. ఆరేళ్లలో జీబీఏ పరిధిలోని ఐదు పాలికెల్లో 12 ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. ఆ పని ఒత్తిడిని ఇతర ఉద్యోగులు ఎదుర్కొనవలసి వస్తుందని పేర్కొన్నారు. ఇదే డిమాండ్‌తో ఈ నెల 30 వరకు ఆయా పాలికెల పరిధిలో రాత్రుళ్లు నిరసన ప్రదర్శన, ధర్నాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు, సిబ్బంది

నకిలీ వెబ్‌సైటుతో వంచన

ఉడుపి, న్యూస్‌టుడే: కొల్లూరు మూకాంబిక దేవాలయం పేరిట నకిలీ వెబ్‌సైటు సృష్టించి వంచనలకు పాల్పడుతున్న నాసిర్ హుసేన్ అనే వంచకుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు రాజస్థాన్‌లోని తిజోరికి చెందిన వాడు. ఆలయంలో సేవలు, గదులను బుక్ చేసుకునే వారి నుంచి ఈ ఈ వెబ్‌సైటు ద్వారా బయానా తీసుకుని, నకిలీ రశీదులు ఇస్తూ వంచనకు పాల్పడ్డాడు. ఆలయం పాలక మండలి ఫిర్యాదుతో కొల్లూరు రాణా పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

బాదనహట్టిలో పడిపూజ

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: తాలూకా బాదనహట్టి గ్రామంలోని వీరభద్రేశ్వర దేవస్థానంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. సాయంత్రం ప్రారంభమైన పడిపూజకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజలో గురుస్వాములు రామబాబు, నాగరాజు, బసప్ప, శాపుర మల్లికార్జున తదితరులు పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు పాల్గొని పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు.

23న భౌతికశాస్త్రం సమ్మేళనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి ప్రభుత్వ సరళాదేవి సతీశ్చంద్ర అగర్వాల్ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆచార్యులు తెలిపారు. సమ్మేళనం 23న ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సమ్మేళనంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, బెంగళూరు శిక్షణశాఖ కమిషనర్ మంజుశ్రీ, నిర్దేశకులు డా.శోభా, వీఎస్కేయూ ఉపకులపతి మునిరాజు తదితరులు పాల్గొనున్నారు.

తాలూకా కార్యాలయానికి బాంబు బెదిరింపు

హాసన : ఆలూరు తాలూకా కార్యాలయంలో బాంబు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ బెదిరింపు కలకలానికి కారణమైంది. సిబ్బంది ఇచ్చిన సమాచారంతో తహసీల్దారు మల్లికార్జున్ తక్షణమే పోలీసులకు సమాచారం అందించారు. బాంబు నిష్క్రియదళం, శ్వానదళంతో వచ్చిన ఆలూరు రాణా పోలీసులు, క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. ఈ నెల 15న కూడా హాసన జిల్లాధికారి కార్యాలయానికి ఇదే తరహాలో బెదిరింపు వచ్చింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ బంగారంతో మహిళకు టోకరా

బళ్లారి, న్యూస్‌టుడే: సిరుగుప్పకు చెందిన ఒక మహిళకు నకిలీ బంగారం ఇచ్చి రూ. 9లక్షలు కొట్టేసిన ఘటన నగరంలో వెలుగులోకి వచ్చింది. సిరుగుప్పలో మహిళ పనిచేసే స్టీల్ దుకాణానికి వచ్చిన గోపి అనే వ్యక్తి తాను పని చేస్తున్న దుకాణంలో బంగారు గొలుసు కొనుగోలు చేయాలని కోరాడు. ఆ గొలుసును ముక్కలు చేసి కొంత బంగారాన్ని మహిళకు ఇచ్చాడు. ఆ మహిళ దానిని నగల దుకాణంలో పరీక్షించినప్పుడు ఆ బంగారం నిజమైందని తెలిసింది. దాంతో గోపీపై నమ్మకం కుదరడంతో ఆమె ఆదివారం జిల్లా ఆసుపత్రి సమీపంలో అతనికి రూ.9 లక్షలు ఇచ్చి కిలో బంగారం లాంటి వస్తువులను కొనుగోలు చేసింది. అయితే అది నకిలీ బంగారం అని వ్యాపారులు తెలిపారు. మోసపోయిన మహిళ బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు గోపీతో పాటు మరో ఇద్దరిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పిలుపు

బళ్లారి, న్యూస్‌టుడే: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజా అవగాహన ఆటో ప్రచారాన్ని సోమవారం జిల్లా పాలనాధికారి కార్యాలయం ఆవరణలో న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా ప్రాధికారి సంస్థ కార్యదర్శి రాజేష్ ఎన్.హోసమని ప్రారంభించి మాట్లాడారు. ఇది సమస్యే కాదు నేరమన్నారు. పిల్లల్ని దోపిడీ నుంచి రక్షించడం ప్రభుత్వం, పౌర సమాజం బాధ్యత కూడా అని న్యాయమూర్తి చెప్పారు. బడికి వెళ్లాల్సిన పిల్లలు ఫ్యాక్టరీలు, హోటళ్లలో పనులకు వెళ్లడంపై విచారం వ్యక్తం చేశారు. అందరికీ ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఏడీసీ మహమ్మద్ ఝుభేర అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ త్రివేణి పత్తార, అధికారి ఉమాదేవి, మౌనేష్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి హోసమని, ఏడీసీ మహమ్మద్ ఝుభేర

కొత్త నియమాలను సవరించరూ!

హొసపేటె, న్యూస్‌టుడే: కొత్తగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం నియమాలను సవరించి, సరళీకృతం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా ఉపాధి హామీ పథకం కార్మికులు హొసపేటెలోని ఎంపీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. నేతృత్వం వహించిన శైనాజ్, సరస్వతి తదితరులు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పేరును మార్చడంతో జాతిపితను అవమానించారని దుయ్యబట్టారు. పనిదినాలను 125 రోజులకు పెంచి, కఠిన నియమాలను పెట్టారని వాపోయారు. గ్రామాల్లో కొత్తగా ఉపాధి హామీ పథకంలో చేరేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్న నియమం అశాస్త్రీయమన్నారు. పథకానికి పాత పేరునే కొనసాగించి, కొత్త నియమాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని, రాష్ట్రపతికి ఎంపీ ద్వారా వినతిపత్రం సమర్పించారు.

ఎంపీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధి హామీ కార్మికులు

పట్టుబడిన లారీ డ్రైవరు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: మద్యం తాగి లారీ నడిపిన డ్రైవరు ఇద్దరు ప్రాణాలను హరించాడు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో 20కు పైగా వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఆనేకల్ సమీపంలోని బెస్తమానహళ్లి నుంచి చందాపుర వరకు డ్రైవరు లారీని ఆదివారం రాత్రి నిర్లక్ష్యంగా నడిపాడు. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు 14 కి.మీ. వరకు లారీని వెంబడించారు. చందాపుర వద్ద లారీపై కొందరు రాళ్లు రువ్వారు. డ్రైవరు గాయపడి, లారీని నిలపడంతో పోలీసులు అక్కడకు వచ్చి అతన్ని అరెస్టు చేశారు. గాయపడిన ఐదుగురితో పాటు డ్రైవరును కూడా ఒక ప్రైవేటు ఆసుపత్రిలోని ఐసీయూలో చేర్పించారు. లారీ ప్రయాణించిన మార్గంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నామని ఆనేకల్ గ్రామీణ రాణా పోలీసులు తెలిపారు.

మురికివాడల అభివృద్ధికి పెద్దపీట

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మురికివాడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే గవియప్ప భరోసా ఇచ్చారు. మురికివాడల అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జిల్లా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హక్కుపత్రాల వితరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో చాలా మురికివాడలు ప్రైవేటు స్థలాల్లో ఉన్నాయి, వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇల్లు నిర్మించుకునే వారికి బ్యాంకులతో మాట్లాడి రుణ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 351మందికి హక్కుపత్రాలను వితరణ చేశాం, రాబోయే రోజుల్లో అందరికీ అందుతాయని తెలిపారు. నగరసభ అధ్యక్షుడు ఎన్. రూపేశ్‌కుమార్, హుడా అధ్యక్షుడు మహ్మద్ ఇమామ్ నియాజి, సహాయక కమిషనర్ వివేకానంద, తహసీల్దార్ శ్రుతి మళ్లప్పగౌడ్రు, జిల్లా ప్రణాళిక సంచాలకుడు మనోహర్, నగరసభ కమిషనర్ ఎరగుడి శివకుమార్, మండలి ఏఈఈ తిమ్మణ్ణ తదితరులు పాల్గొన్నారు.

నివాసితులకు హక్కుపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గవియప్ప

చిన్నస్వామిలో క్రికెట్ పోటీల నిర్వహణకు చర్యలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: చిన్నస్వామి క్రీడా ప్రాంగణంలో క్రికెట్ పోటీల నిర్వహణలను పరిశీలించేందుకు కొత్త సమితిని రచించామని హోం మంత్రి జి.పరమేశ్వర్ తెలిపారు. సోమవారం విధానసౌధ ఉపసమితి హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కర్ణాటక క్రికెట్ సంఘం(కేఎస్‌సీఏ) పదాధికారులు, సీనియర్ అధికారులతో మంత్రి క్రికెట్ పోటీల నిర్వహణపై చర్చించారు. కేఎస్‌సీఏ అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్, హోం శాఖ అదనపు కార్యదర్శి తుషార్‌గిరినాథ్, పోలీసు అధికారి డా.ఎం.ఎ. సలీం, హోం శాఖ కార్యదర్శి కె.వి.శరత్‌చంద్ర, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, ఏడీజీపీ ఆర్.జితేంద్ర, కేఎస్‌సీఏ పదాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పరమేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 24న విజయ్‌హజరే ట్రోఫీ క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు అనుమతించాలని కేఎస్‌సీఏ మనవి చేసుకొంది. పోటీ జరిపేందుకు అనుమతి ఇస్తాం, పోటీలను వీక్షించేందుకు అభిమానులకు అవకాశం ఇవ్వమని తేల్చి చెప్పారు. ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని జీబీఏ కమిషనర్ నేతృత్వంలో సమితిని ఏర్పాటు చేశామన్నారు. బెంగళూరు నగర పోలీసు కమిషనర్, అగ్నిమాపక, అత్యవసర సేవల శాఖలు, ఆరోగ్య సేవశాఖతో కూడిన సమితి చిన్నస్వామి క్రీడాంగణాన్ని పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందించనుంది. సమితి ఇచ్చే వివరాల ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే బెంగళూరు నగర పోలీసు కమిషనర్ పోటీల నిర్వహణకు 17 అంశాలతో కూడిన సూచనలు పాటించాలని లేఖ రాసినట్లు , కేఎస్‌సీఏ కూడా అన్ని సూచనలను పాటిస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు.

సమావేశంలో తుషార్ గిరినాథ్, పరమేశ్వర్ తదితరులు

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజలు

హుబ్బళ్లి (కారటగి), న్యూస్‌టుడే: హుబ్బళ్లి సిరూరు పార్కు అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ సమీపంలోని ఈశ్వర ఆలయం నుంచి ఊరేగింపు నిర్వహించారు. ఆనంద్ గురు స్వామి శివుడి విగ్రహాన్ని ఆలయ ట్రస్టు ఉపాధ్యక్షుడు డాక్టర్ చిగురుపాటి వి.ఎస్.వి.ప్రసాద్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని తీసుకురాగా ఈశ్వర ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు రైల్వే స్టేషన్, మరాఠ గల్లి, తులజా భవాని ఆలయం, కార్వార రోడ్డు గుండా సిరూరు పార్కు అయ్యప్ప ఆలయం వరకు సాగింది. ట్రస్టు ప్రతినిధులు జయరామ్ శెట్టి, ప్రదీప్ శెట్టి, దాదాపు 500 మంది అయ్యప్ప మాలధారులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభియాన్‌పై అవగాహన

శ్రీరామనగర్, న్యూస్‌టుడే: ఈనెల 27న కిష్కింద నుంచి ప్రారంభం కానున్న నిర్మల తుంగభద్ర అభియాన్ జాగృతి కార్యక్రమం శ్రీరామనగర్‌లో సోమవారం నిర్వహించారు. ఇందిరాగాంధీ వసతి పాఠశాల తదితర పాఠశాలల్లో తుంగభద్ర స్వచ్ఛత పట్ల జాగృతి చిత్రాలను ప్రదర్శించారు. 27న శ్రీరామనగర్ రానున్న పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అభియాన్ ప్రతినిధులు కోరారు.

పాఠశాల ఆవరణలో తుంగభద్ర అభియాన్ జాగృతి చిత్రాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు

తెలుగు సంప్రదాయాల ఆచరణతో ఉత్తమ సమాజం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: తెలుగు సంప్రదాయాల ఆచరణతో కుటుంబాల్లో, సమాజంలోను ఉత్తమ సందేశాలు అందించేందుకు దోహదపడుతుందని సిరుగుప్ప తాలూకా కమ్మవారి సంఘం అధ్యక్షుడు జాలాది రాధాకృష్ణ పేర్కొన్నారు. కమ్మ సంఘం కల్యాణ మండపంలో సోమవారం సాయంత్రం ఇతర నిర్దేశకులు, సభ్యులతో కలిసి 2026 నూతన సంవత్సర తెలుగు కాలమాని (క్యాలెండర్) ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ తెలుగులో మన సంస్కృతి, సంప్రదాయాలు, పండగలు, ప్రత్యేక దినాలు తదితరాల్ని వేద పండితుల మార్గదర్శనంలో ప్రచురించామన్నారు. ప్రతి కుటుంబం వాటిని చదివి తెలుసుకుని ఆచరించడం వల్ల పిల్లలూ మన సంస్కృతి, సంప్రదాయాలు అనుసరించి ఉత్తమ మార్గంలో పయనిస్తారు. తద్వారా ఉత్తమ సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటారని పేర్కొన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు తాతినేని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పాలడుగుల రమేశ్‌బాబు, నిర్దేశకులు వై.సత్యనారాయణ, జి.బి.చౌదరి, పి.బసవరావు, ద్రోణవల్లి సత్యనారాయణ, మేకా శ్రీనివాసరావు, సభ్యులు రఘుకిరణ్, కుటుంబరావు, జగదీశ్, డి.రవికుమార్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు కాలమానిని ఆవిష్కరిస్తున్న కమ్మ సంఘం పదాధికారులు

నగరంలో నిరసనల హోరు

మహాత్ముడి పేరునే మారుస్తారా?

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) నేతృత్వంలో సోమవారం నగరంలో ఆందోళన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, సభ్యులు కట్టిమని బసప్ప తదితరులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలి నుంచి డీసీ కార్యాలయం-రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్దకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల ప్రతులను దగ్ధం చేసి అనంతరం మాట్లాడారు. గాంధీ పేరుతో తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వీబీ- జీ రామ్ జీ పేరు పెట్టడం, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు చట్టాలు తీసుకు రావడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. నిరసనలో పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిస్తున్న సీపీఐ(ఎం) సభ్యులు

రాష్ట్ర సర్కారుపై గళం విప్పిన భాజపా

బళ్లారి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ భాజపా జిల్లా విభాగం ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ఆందోళన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మోకా నేతృత్వంలో హనుమంతప్ప, మోత్కార్ శ్రీనివాస్, ధరప్పనాయక, రామలింగప్ప, బుడా మాజీ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, గోవిందరాజులు, అరుణ్, బాలచంద్ర, గోవిందు, సిద్దేశ్, ఉళ్లూరు, లోకేష్, సంగనకల్లు నగరాజు, మల్లేశ్ కుమార్, అమర్, పుష్ప, చంద్రశేఖర్, చాందిని, సాధన హిరేమఠ్, అలివేలు, రూపాశ్రీ, తదితరులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక విధానాలకు పాల్పడటం, వ్యతిరేకంగా ఉపన్యాసాలు చేయడం సరికాదన్నారు. నగరంతో పాటు జిల్లాలో శాంతిభద్రతలు లోపించాయి. ప్రధానంగా రేషన్ బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలింపు, అక్రమంగా ఇసుక తరలింపు, అక్రమ మద్యం విక్రమాలు, మాదక ద్రవ్యాలు ఉపయోగిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం గడిగి చెన్నప్ప కూడలి నుంచి స్టేషన్ రహదారి మీదుగా, డీసీ కార్యాలయానికి చేరుకుని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీసీ కార్యాలయం అధికారికి అందజేసి సమస్యలను వివరించారు.

గడిగి చెన్నప్ప కూడలిలో నిరసన తెలుపుతున్న భాజపా నేతలు, కార్యర్తలు

శ్రీశైల మల్లికార్జున దేవస్థానంలో మండలపూజ

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: పట్టణంలోని ముష్టగట్ట రహదారిలోని శ్రీశైల మల్లికార్జున దేవస్థానం ఆవరణలో వీరభద్రేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి, సుబ్రహ్మణ్యస్వామి మూర్తుల ప్రతిష్ఠాపన 41వ మండల పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. మండల పూజ సందర్భంగా హోమాలు, హవన విశేష పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పండ్లు, పూలు స్వామికి సమర్పించి స్వామిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విజయవాడకు చెందిన బ్రహ్మశాస్త్రి పూజలు చేయించారు.

కొనసాగుతున్న కుడతిని సత్యాగ్రహం

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని భూపోరాట సమితి ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సత్యాగ్రహం సోమవారానికి 1102వ రోజుకు చేరుకుంది. కుడతిని, వేణివీరాపురం, హరగినడోణి, జానెకుంటె, సిద్ధమ్మనహళ్లి, యరంగలి, కొళగల్లు తదితర గ్రామాలకు చెందిన రైతులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఆందోళన చేస్తున్న ప్రదేశానికి చేరుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక ఆధారంగా రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజల కోసమే ప్రభుత్వ సదుపాయాలు

కారటగి, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడిన కారటగి, కనకగిరి తాలూకాల్లో ప్రజల సదుపాయం కోసం అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నామని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ప్రజాసౌధ, బస్సు డిపో నిర్మాణ పనులకు సోమవారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. చెళ్లూరు మార్గంలో ఆరు ఎకరాల స్థలంలో రూ.42 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, పట్టణ శివారులోని ప్రభుత్వ స్థలంలో రూ.6.52 కోట్లతో ప్రజా సౌధ, పాత బస్టాండు వద్ద రూ.6 కోట్లతో బస్ డిపో నిర్మాణం చేపడతాం. ఆరు ఎకరాల్లో తాలూకా క్రీడామైదానం, రెండు ఎకరాల్లో న్యాయస్థాన భవనాన్ని నిర్మిస్తామన్నారు. పురసభ అధ్యక్షురాలు రేఖ, ఉపాధ్యక్షురాలు దేవమ్మ, భూదాతలు సణ్ణ సూగప్ప, ఎల్వీటీ నాగప్ప, ప్రభుత్వ పంచ గ్యారంటీ పథకాల అనుష్ఠాన సమితి జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, పద్మావతి, శరణేగౌడ మాలిపాటిల్, పురసభ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి శివరాజ్ తంగడగి

విద్యార్థులకు పీయూసీ కీలకం

బళ్లారి, న్యూస్‌టుడే: ద్వితీయ పీయూసీ విద్యార్థులు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నాయి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని విశ్రాంత ముఖ్య ఉపాధ్యాయుడు సంజీవప్ప తెలిపారు. బళ్లారి స్వతంత్ర పదవీ పూర్వ కళాశాల ఉత్కర్ష-2కె25 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశలో పీయూసీ కీలకమైంది. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికబద్ధంగా చదువుకొంటూ గురువుల మార్గదర్శనంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రధాన ఆచార్యులు వెంకటేశ్వరరావ్, ఉప ఆచార్యులు శ్రీనివాసరెడ్డి విద్యార్థులు ఏ విధంగా చదువుకోవాలి. ద్వితీయ పీయూసీ తర్వాత ఇంజినీరింగ్, మెడికల్, తదితర కోర్సుల ప్రాముఖ్యం, డిమాండ్ గురించి వివరించారు. అనంతరం క్రీడా పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులకు పురస్కారాలు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు కోనంకి రామప్ప, ఉపాధ్యక్షుడు తిలక్‌కుమార్, కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విశ్రాంత ముఖ్య ఉపాధ్యాయుడు సంజీవప్ప, ప్రధాన ఆచార్యులు వెంకటేశ్వరరావ్ తదితరులు

వచ్చే నెల్లో ప్రమాద బాధితుల సంరక్షణ కేంద్రం

సింధనూరు, న్యూస్‌టుడే: ఇంకో నెల రోజుల్లో ట్రౌమా కేర్ సెంటర్ (ప్రమాద బాధితుల సంరక్షణ కేంద్రం)ను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి వెల్లడించారు. రూ.3 కోట్లతో ప్రస్తుత తాలూకా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఓ ప్రత్యేక విభాగంగా నిర్మిస్తున్న ట్రౌమా కేర్ సెంటర్ పూర్తి హంగులతో వేగంగా సిద్ధమౌతోంది. దీని పక్కనే వ్యవసాయ శాఖను ఆనుకుని ఉన్న స్థలంలో ఎమ్మెల్సీ ప్రజా కార్యాలయం కూడా నిర్మాణం పూర్తి చేసుకుని తుది మెరుగులు దిద్దుకుంటోంది. సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులో నూతనంగా ప్రారంభమైన ప్రసూతి కేంద్రంతో పట్టణ మధ్య భాగంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సగం వరకు స్థలం ఖాళీ అయింది. దీంతో ఇందులో ట్రౌమా కేర్ సెంటర్‌ను నిర్మిస్తున్నారు. 23 పడకలతో, పూర్తి సెంట్రల్ ఏసీతో, ఆసుపత్రిలోనే రాత్రి వేళ విధులందించే ఇద్దరు వైద్యులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక గదులను నిర్మిస్తున్నారు. గతంలో స్థానిక వైద్యులు బాధితులకు ప్రాథమిక చికిత్సలు చేసి రాయచూరు, బళ్లారి ఆసుపత్రులకు పంపించే వారు. ఇకపై అన్ని సదుపాయాలు ఇక్కడే సమకూరుతున్నందున సింధనూరు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరం కానుందని విధానపరిషత్ సభ్యుడు బసనగౌడ బాదర్లి వెల్లడించారు.

నిర్మాణంలో ఉన్న నూతన కట్టడాలను చూస్తున్న ఎమ్మెల్సీ బాదర్లి

సమస్యలపై నిరంతర పోరాటం

కంప్లి, న్యూస్‌టుడే: ఛలవాది మహాసభ తాలూకా కార్యవర్గసభ్యులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని మహాసభ తాలూకా అధ్యక్షుడు సి.ఎ.చెన్నప్ప సూచించారు. మహాసభ తాలూకా కార్యవర్గ సభ్యులను సోమవారం ఆయన నియమించి మాట్లాడారు. లాభాన్ని ఆశించకుండా సేవాభావంతో సమాజసేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. మహాసభ తాలూకా ఉపాధ్యక్షుడిగా సి.రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా రమేశ్ మావినహళ్లి, కోశాధికారిగా సి.హుసేనప్ప, సహ కార్యదర్శులుగా ఎ.హుసేనప్ప, వీరేశ్ తదితర కార్యవర్గసభ్యులను నియమించి నియామకపత్రాలు అందించారు. నాయకుడు ఎం.సి.మాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా నియమితులైన మహాసభ తాలూకా కార్యవర్గసభ్యులు

వీరశైవ లింగాయత సంఘం కార్యవర్గ సభ్యుల ఎన్నిక

కారటగి, న్యూస్‌టుడే: కారటగి వీర శైవ లింగాయత సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. స్థానిక శరణ బసవేశ్వర కల్యాణ మంటపంలో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా శశిధర గౌడ పాటిల్, ఉపాధ్యక్షులుగా ఎల్వీటీ నాగప్ప, సణ్ణ వీరేశప్ప చినివాళ, ప్రధాన కార్యదర్శిగా ఎ.జగదీశ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడితో పాటు లక్ష్మీ వెంకటేశ్వర సహకార సంఘం అధ్యక్షుడు వెంకారెడ్డప్ప చెన్నళ్లి, విలేకరుల సంఘం అధ్యక్షుడు వీరేంద్ర పాటిల్‌ను సత్కరించారు.

కంప్లి, న్యూస్‌టుడే: వీర శైవ సంఘం మహాజన సభలో సంఘం అధ్యక్షుడు మూకయ్య స్వామి మాట్లాడుతూ సంఘం ఏర్పడిన నాటి నుంచి విద్యాలయాల ఏర్పాటుతో పాటు చేపట్టిన పలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కంప్లి తాలూకాలోని 10 గ్రామ పంచాయతీల పరిధిలో 9 మంది, పట్టణంలో 10 మంది పురుషులు, ఇద్దరు మహిళలతో త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయనున్నామన్నారు. అరవి బసవన గౌడ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి హెచ్.నాగరాజ్, కోశాధికారి ఎస్.ఎం.నాగరాజ్ సంఘం ఆదాయ, వ్యయాల నివేదిక అందించారు.

సన్మానం అందుకున్న నూతన అధ్యక్షుడు తదితరులు

స్వదేశీ వస్తు వినియోగంతో సుదృఢ భారత్

హొసపేటె, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువుల వినియోగంతో సుదృఢ భారత్ నిర్మాణానికి అందరూ చేతులు కలపాలని భాజపా జిల్లాధ్యక్షుడు సుగ్గళ్లి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. భాజపా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మహిళా కళాశాల్లో ఏర్పాటు చేసిన ఆత్మనిర్భర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వదేశీ, స్వభాష, స్వభూషణ్ పరికల్పనతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆత్మనిర్భర్ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రతీ వస్తువు మన దేశంలో దొరుకుతుంది, విదేశీ వస్తువులపై ఆధారపడకండని ఆయన కోరారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లాధ్యక్షురాలు అరుండి సువర్ణమ్మ, మాజీ అధ్యక్షుడు చెన్నబసవనగౌడ పాటిల్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, తాలూకా అధ్యక్షుడు శంకర్‌మేటి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మనిర్భర్ కార్యక్రమంలో పాల్గొన్న భాజపా నాయకులు, విద్యార్థులు

శాంతిభద్రతలపై ఎస్పీ సమావేశం

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా పోలీసుఅధికారి డాక్టర్ కె.వి.శోభారాణి అధ్యక్షతన మంగళవారం ఉదయం 11.30లకు జిల్లా వాణిజ్య, పరిశ్రమల సంస్థ సభాభవనంలో శాంతిభద్రతలపై సమావేశం, విజ్ఞప్తులు స్వీకరిస్తున్నట్లు బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు అవ్వారు మంజునాథ తెలిపారు. జిల్లా పోలీసుశాఖాధ్వర్యంలో నిర్వహించే విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

24న నగరానికి రానున్న గవర్నర్

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఈ నెల 24న బళ్లారి జిల్లాకు రానున్నారు. 24న ఉదయం బెంగళూరు నుంచి హెచ్.ఎ.ఎల్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బళ్లారికి చేరుకుంటారు. ఉదయం 11.45లకు బళ్లారి కిష్కింద విశ్వవిద్యాలయం చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30లకు స్నాతకోత్సవంలో పాల్గొని సిద్ధలింగప్ప మహాస్వామికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తారు. ర్యాంకు సాధించిన విద్యార్థులకు పతకాలు అందజేసి మాట్లాడతారు. అనంతరం మధ్యాహ్నం 2.30లకు ప్రత్యేక విమానంలో బెంగళూరికి బయలుదేరి వెళ్లనున్నారు.

అయిదు గ్యారంటీలతో పెరిగిన తలసరి ఆదాయం

బళ్లారి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీలతో ప్రజలు తలసరి ఆదాయం పెరిగిందని గ్యారంటీ అనుష్ఠాన ప్రాధికార సమితి జిల్లా అధ్యక్షుడు చిదానందప్ప తెలిపారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీలపై జానపద గేయాలు, వీధి నాటకాలతో అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన ఐదు గ్యారంటీలను ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. అనంతరం అక్షయ కళా ట్రస్ట్ అధ్యక్షుడు యరగుడి సుంకప్ప బృందం కళాకారులు జానపద గేయాలు, సంగీత ద్వారా అవగాహన కల్పించారు. ధాత్రి రంగ సంస్థ అధ్యక్ష సిరిగేరి మంజు బృందం గ్యారంటీలపై వీధి నాటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్యారంటీ అనుష్టాన ప్రాధికార సమితి తాలూకాల అధ్యక్షుడు గోనాల్ నాగభూషణగౌడ, బపవనగౌడ, నూరుద్దీన్, సమాచారశాఖ సహాయక అధికారి గురురాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గ్యారంటీ అనుష్టాన ప్రాధికార సమితి జిల్లా అధ్యక్షుడు చిదానందప్ప, సమాచార శాఖాధికారి గురురాజు తదితరులు

అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాల్సిందే

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా సేవలందిస్తున్న 11 వేల మందిని ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో రోడ్డున పడేస్తోందని వారు వాపోయారు. పాతికేళ్లుగా సేవలందుకుని 6500 మందిని ఇళ్లకు పంపించేసింది. వాళ్లంతా నేడు వేరే చోట ఎటువంటి పనులు చేయలేక గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నారు. ఎన్నికల ప్రణాళికలో మమ్మల్ని పర్మినెంటు చేస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు తప్పించుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అతిథి ఉపన్యాసకుల సంక్షేమ సంఘం రాష్ట్రశాఖ సభ్యుడు శంకర్ గురికార్ మాట్లాడుతూ.. విధుల నుంచి తొలగించిన ఉపన్యాసకులను తిరిగి తీసుకోవాలి, అందరి ఉద్యోగాలు పర్మినెంటు చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా 11 వేల మంది అధ్యాపకులు జనవరి 5న బెంగళూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి గృహం ముందు బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

తమ కష్టాల్ని వెల్లడిస్తున్న అతిథి అధ్యాపకులు

అధ్యక్ష స్థానానికి భూపనగౌడ రాజీనామా

సిరివార, (మాన్వి) : స్థానిక పట్టణ పంచాయతీ అధ్యక్షుడు వై.భూపనగౌడ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. రాయచూరు సహాయ అధికారిని కలిసి ఆయన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. సిరివార 11వ వార్డు నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. తొలుత ఈ వార్డు నుంచి శరణ బసవ నాగోలి ఎన్నికయ్యారు. ఆయనకు ప్రభుత్వ ఉద్యోగం రావటంతో రాజీనామా చేశారు. మొత్తం 20 స్థానాలు ఉండగా కాంగ్రెస్ 9, భాజపా 6, జనతాదళ్ 3, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికయ్యారు. తదుపరి పంచాయతీ పరిణామాలు ఏవిధంగా ఉంటాయో చూడాలి.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్, ఏజెంట్లు, గుర్కాలు, సెక్యూరిటీ గార్డులకు మాన్వి సహకార బ్యాంకు సభాప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వెటర్లు, దుప్పట్లు అందజేశారు. అధ్యక్షుడు ఎం.నాగరాజ్ మట్లాడుతూ తెల్లవారుజామునే పేపర్లు ఇంటింటికీ చేరవేయటంలో పేపర్ బాయ్స్ కీలకంగా నిలుస్తున్నారన్నారు. రాత్రి పూట గస్తీ తిరిగే గూర్కాలు, కార్యాలయాలు, కట్టడాల వద్ద సెక్యూరిటీ గార్డుల సమస్యలను గమనించి ఉడుతాభక్తిగా సాయం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఐఎంఏ మాజీ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణీ మాన్వికర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్.ముత్తురాజ్‌శెట్టి, విప్రసంఘం అధ్యక్షుడు ముద్దురంగప్ప, క్లబ్ నిర్వాహకులు రామలింగప్ప, శాంతమూర్తి, రామరాజు, ఈరణ్ణమర్లట్టి, వెంకటేశ్ ఇల్లూరు, డాక్టర్ బసవరాజ్, శంభులింగయ్యస్వామి. పత్రికా పంపిణీదారుల సంఘం అధ్యక్షుడు బసవనగౌడ మేటి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఇసుక అక్రమ రవాణా కేంద్రంపై దాడులు

హొసపేటె, న్యూస్‌టుడే: హడగలి తాలూకా హరవి, లింగనాయకనహళ్లి, కురువత్తి ప్రాంతాల్లోని తుంగభద్ర నది తీరంలో ఉన్న ఇసుక అక్రమ రవాణా కేంద్రాలపై గనులు, భూవిజ్ఞాన, పోలీసుశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారు. ఈ సందర్భంగా ఇసుకను అక్రమంగా రవాణా చేయటానికి సిద్ధమవుతున్న ఆరుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. దాడుల్లో 116 మెట్రిక్ టన్ను ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. గనులు, భూవిజ్ఞాన శాఖ అధికారి కీర్తికుమార్, హిరే హడగలి ఎస్సై భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

సోలాపూర్ రైలును పండరాపురకు విస్తరించండి

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె-సోలాపుర్ నడుమ రాకపోకలు సాగిస్తున్న రైలును ధార్మిక క్షేత్రం పండరాపుర వరకు విస్తరించాలి. స్థానిక రైల్వేస్టేషన్ ఆధునికీకరణ చేయాలని విజయనగర రైల్వే వినియోగదారుల సలహా సమితి ప్రముఖులు ఎంపీ తుకారామ్‌ను కోరారు. ఆయనను సోమవారం కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతాల నుంచి పండరాపురకు వెళ్లే భక్తులు సంఖ్య ఎక్కువ ఉంది కాబట్టి సోలాపూర్ రైలును విస్తరించాలని కోరారు. ఎనిమిదేళ్ల క్రితం రద్దు చేసిన బెళగావి-హైదరాబాద్ రైలును మళ్లీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హొసపేటె-దావణగెరె రైలును రేవునగరి మంగళూరు వరకూ విస్తరించాలన్నారు. పర్యాటక నగరి హంపీ పరిధిలో ఉన్న హొసపేటె రైల్వేస్టేషన్ ఆధునికీకరించి, మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రముఖులు వై.యమునేశ్, కుడతిని మహేశ్, దీపక్ ఉళ్లి, శ్రవణ్‌కుమార్, మనోహర్, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ తుకారామ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సమితి ప్రముఖులు

నేడు జూ సందర్శనకు అనుమతి

హొసపేటె, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ, కొత్త సంవత్సరం నేపథ్యంలో మంగళవారం, ఈనెల 30న కమలాపురలోని అటల్ బిహారి వాజ్‌పేయీ జంతుప్రదర్శనశాలలో సందర్శకులకు అనుమతి కల్పిస్తున్నట్లు కార్యనిర్వాహక సంచాలకుడు రాజేశ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు, పర్యాటకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో జంతుప్రదర్శనశాలను తిలకించటానికి వచ్చే అవకాశం ఉన్నందున ఈ వెసులుబాటు కల్పించామని తెలిపారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

22-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1613.61	1628.33
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	70	1.201
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,064	7,203
నీటి నిల్వ (టి.ఎం.సి)	45.202	87.924

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

క్రైం కార్నర్

వీడియో తీసి..బలవన్మరణం

బళ్లారి, న్యూస్‌టుడే: స్థానిక హుసేన్‌నగరకు చెందిన ఓ మహిళ తనకు ఒక వ్యక్తి వల్ల తీరని అన్యాయం జరిగిందని చెప్పి వీడియో తీసి, అనంతరం బలవన్మరణం చేసుకున్నారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. నగరానికి చెందిన మున్నీ(23) విడాకులు తీసుకొని విడిగా నివాసముంటున్నారు. ఇటీవల ఆమెకు మహ్మద్ షేక్ అనే వ్యక్తితో పరిచయమై వివాహేతర సంబంధానికి దారితీసింది. ఆ తర్వాత షేక్, మున్నీల మధ్య విభేదాలు వచ్చాయి. అతని కారణంగానే మున్నీ ఆదివారం ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబసభ్యులు ఆరోపించారు. చక్కర్లు కొడుతున్న వీడియోలో 'అతని వల్లే అంతా జరుగుతోంది. అతను నన్ను బతకనివ్వడం లేదు. నేను చనిపోతే అతను సంతోషంగా ఉంటాడు. అతని భార్య, తల్లి, ముగ్గురు పిల్లలు నన్ను వేధించారు. ఇంటికి వచ్చి నాతో ఘర్షణ పడ్డారు' అని మున్నీ తన ఆఖరి వీడియోలో పేర్కొన్నారు. సమాచారం అందుకొన్న గాంధీనగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మున్నీ కుటుంబసభ్యుల్ని ఓదార్చారు. ఈ కేసు గురించి పోలీసులతో చర్చించారు.

మున్నీ (పాత చిత్రం)

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరివార తాలూకా లక్కందిన్ని గ్రామానికి చెందిన యల్లప్ప (51) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం రాత్రి సీకల్‌క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొంది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన కారును చోదకుడు ఆపకుండా వెళ్లిపోయాడు. మృతుడికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కిటికీలు తొలగించి ఇంట్లో చోరీ

హొసపేటె, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంటి కిటికీ ఊచలను కోసి లోపలికి జొరబడిన దొంగలు రూ.65వేల నగదు, 15 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన ఘటన హడగలిలో వెలుగు చూసింది. యజమాని హజమత్ ఉల్లా ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా పొరుగూరిలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. తాళాలను బద్దలు కొట్టడానికి ప్రయత్నించి విఫలమైన దొంగలు కిటికీ ఊచలను కోసేసి చోరీకి పాల్పడ్డారు. ఇంటికి తిరిగి వచ్చిన యజమాని చోరీపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు హడగలి పోలీసులు ఘటనాస్థలాన్ని చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడి అదృశ్యంపై ఫిర్యాదు

బళ్లారి, న్యూస్‌టుడే: కంటోన్మెంట్లోని ప్రభుత్వం బాలమందిరంలో ఉంటున్న అప్పు(14) బాలుడు అదృశ్యమైనట్లు బాలమందిరం వార్డెన్ బళ్లారి కౌల్‌బజార్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పు ఈ నెల 19న బాలమందిరం నుంచి పాఠశాలకు వెళ్తున్న సమయంలో కనిపించకుండా పోయాడు. సిబ్బంది పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. 4.9 అడుగుల ఎత్తు, సాధారణ శరీరాకృతి, గోధుమ రంగు తదితర పోలికలతో ఉన్న బాలుడి ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అప్పు(పాత చిత్రం)

(c) eenadu

గర్భిణుల చూపు..ప్రభుత్వ ఆసుపత్రుల వైపు

ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులతో చర్చిస్తున్న వైద్యులు

సహజ ప్రసవాలు, మెరుగైన చికిత్స

బళ్లారి, న్యూస్‌టుడే: సహజ ప్రసవాల కంటే సిజేరియన్ (సి-సెక్షన్)కు మొగ్గే రోజులు.. ప్రైవేట్ ఆసుపత్రులకే వెళ్తారనే ప్రచారం ఉన్నప్పటికీ ప్రభుత్వ గణాంకాలు వేరే లెక్కచెబుతున్నాయి. ప్రజలు ఇప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులనే ప్రసవానికి ఎంచుకుంటున్నారని వెల్లడిస్తున్నాయి. బళ్లారి జిల్లాలో 2025 ఆగస్టు వరకు జరిగిన ప్రసవాలలో 76 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 24 శాతం మాత్రమే ప్రసవాలు అయ్యాయని తెలుస్తోంది. విజయనగర జిల్లాలో కూడా ఇదే విధంగా ఉంది. ఆరోగ్యశాఖ అధికారిక లెక్క ప్రకారం 78 శాతం మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో, 22 శాతం మంది ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 62శాతం మంది ప్రభుత్వ ఆసుపత్రులను ఇష్టపడతారు. 38శాతం మంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లారు.

అధిక శాతం మంది వస్తున్నారు

ఉమ్మడి బళ్లారి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. బళ్లారి జిల్లాలో 2020-21లో 75 శాతం, 2021-22లో 77శాతం, 2022-23లో 78శాతం, 2023-24లో 78శాతం, 2024-25లో 76 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగాయి. విజయనగర జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2022-23లో 78శాతం, 2023-24లో 79శాతం, 2024-25లో 78 శాతం గర్భిణులు ప్రసవించినట్లు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

ఆశాలదే కీలకపాత్ర

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో కూడా ఆశాలు నెట్‌వర్క్ ఉండడంతో గర్భిణులకు అందుబాటులో ఉంటున్నారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించగల్గుతున్నారు. దీంతో ఎక్కువ మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల వైపే మొగ్గు చూపుతున్నారు.

ఎందుకు ఇష్టపడతున్నారు!

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలు ఉచితం, నిరంతరంగా ఉంటాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవానికి మీరు ఎక్కువ డబ్బు ఖర్చు చేయాలి. సహజ ప్రసవాలను కూడా సిజేరియన్‌కు మళ్లిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

కొత్త చికిత్సలు తక్కువే

గర్భిణుల్ని ఆశాలు ప్రతి నెల ఆసుపత్రులకు తీసుకొని వెళ్లి పరీక్షలు చేయించడం, నెలనెలా ఔషధాలు ఇవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగింది. సహజ ప్రసవాలు, మెరుగైన చికిత్సలు అన్నీ ఒకే సేవల వల్ల గర్భిణులకు అనుకూలంగా మారింది. వచ్చే ఏడాది 85శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయాలన్నదే మా లక్ష్యం.

- డా.యల్లా రమేష్‌బాబు, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి, బళ్లారి

బాణసవాడి రైల్వేస్టేషన్ వద్ద పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్ సింగ్

సబర్బన్ రైలు నిర్మాణ పనుల పరిశీలన

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: చిక్కబాణవార నుంచి చెన్నసంద్ర వరకుమల్లిగె మార్గంలో సాగుతున్న సబర్బన్‌రైలు పనులు సోమవారం ఇక్కడ కె.రైడ్ సంస్థ ఎండీ లక్ష్మణ్‌సింగ్ పరిశీలించారు. ఉన్నతాధికారులతో కలిసి బాణసవాడి వద్ద సాగుతున్న సబర్బన్ రైలు పనులు పరిశీలించిన ఆయన పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సబర్బన్ రైలు సంచారం కోసం ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని తెలిపారు. పనులు జాప్యంగా సాగుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మల్లిగె మార్గంలో 2026 ఆఖరి కల్లా సబర్బన్ రైలు సంచారం ప్రారంభమయ్యే విధంగా రైలు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

విద్యార్థులకు గాయాలు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: ముళ్లయ్యనగిరి వద్ద జీపు బోల్తా కొట్టడంతో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. కేరళకు చెందిన విద్యార్థులు బస్సులో వచ్చి, దిగువ నుంచి ఎగువకు జీపులో ప్రయాణించారు. ఒక జీపు బోల్తా కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ జీపు వదిలి పరారయ్యాడు. చిక్కమగళూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిందితుని కోసం వేట

మండ్య, న్యూస్‌టుడే: శాంతి కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సుత్తూరు మఠాధిపతి జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఒక ఆకతాయి సీఎంపైకి లేజర్ లైటును రెండు సార్లు వేశాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమై యువకుడ్ని పట్టుకునేందుకు విఫలయత్నం చేశారు. భద్రతా సిబ్బంది ఫిర్యాదుతో నిందితుడ్ని గుర్తించి అరెస్టు చేసేందుకు మండ్య పోలీసులు కార్యాచరణ చేపట్టారు.

పిట్టగోడపై నుంచి బాలుడికి గాయాలు

బెంగళూరు (గ్రామీణం): పిట్టగోడపై ఉన్న పావురాన్ని పట్టుకునే ప్రయత్నంలో మహ్మద్ హ్యారిస్ (6) అనే బాలుడు కిందకు పడి గాయపడిన ఘటన కొప్పళలోని హమాలర కాలనీలో చోటు చేసుకుంది. మొదటి అంతస్తు నుంచి కిందకు పడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. కొప్పళ నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గ్రామీణ ఆర్థిక భద్రత నాశనం



మాట్లాడుతున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్, ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: నరేగా పథకాన్ని మార్చడం ద్వారా కేంద్ర భాజపా ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక భద్రతను పూర్తిగా నాశనం చేస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ ఆరోపించారు. సోమవారం ఇక్కడి కాంగ్రెస్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో తొలిసారిగా జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకంలో ఆయన పేరు తొలగించున్నారు. గ్రామీణులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరేగా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిన గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం గ్రామీణులకు ఉద్యోగహక్కు ఇచ్చినట్లు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి వందరోజుల ఉపాధి కల్పించే పథకంగా ఉండేదన్నారు. కరోనా సమయంలో గ్రామీణులకు మరేగా ఉపాధి కల్పించిందన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం మహాత్మాగాంధీ కలలు కన్నరని ఆ కలలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిజం చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడంతో పాటు పథకాన్ని నిదానంగా నాశనం చేసేందుకు నిధులు, పనిరోజులు తక్కువ చేశారని మండిపడ్డారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన పథకానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ రాజీలేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

రాజు పాత్రధారి

రాక్షస పాత్రధారి

రూప-విరూప ప్రదర్శనకు చక్కని స్పందన

సౌందర్యవతి

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: ఫ్రెంచ్ జానపద గాధ బ్యూటీ అండ్ బీస్ట్ నుంచి పొందిన స్ఫూర్తితో రూపొందించిన రూప-విరూప ప్రదర్శనకు చక్కని స్పందన లభించింది. గో బ్రహ్మ ప్రొడక్షన్స్, శివప్రియ స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌కు చెందిన కళాకారులు శూలే సర్కిల్‌కు సమీపంలోని గుడ్ షెపర్డ్ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. భారతీయ జానపద శైలి నృత్య రూపకంలో నాటిక, యుద్ధ కళలు అంతర్భాగంగా ఉన్నాయి. రూప-విరూపకు నటుడు డాక్టర్ సంజయ్ సంతానం కథనాన్ని సమకూర్చారు. అంకితా జయరామ్, ఎస్వీ గోపాలకృష్ణ తదితరులు ప్రదర్శనను రక్తి కట్టించారు. ప్రదర్శన అనంతరం కళాకారులను నిర్వాహకురాలు రూపా ప్రసాద్ దొరెస్వామి సత్కరించారు.

అరటి గెలలతో మంత్రికి తులాభారం

తులాభారం తూగుతున్న మంత్రి ఎంబీ పాటిల్

విజయపుర, న్యూస్‌టుడే: పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్‌ను కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు చెరకు, పండ్లు, కూరగాయలు, అరటిగెలలతో తులాభారం చేశారు. తికోటా సాత లింగయ్య శంకరయ్య హిరేమఠ్‌కు చెందిన తోటలో హిరేమఠం మఠాధిపతి శివబవస శివాచార్య ఇతర, మఠాల ప్రతినిధులు అరటిగెలలు, చెరకు గడలతో ఆయన ఆదివారం తులాభారం తూగారు. వ్యవసాయం చేసుకునే రైతులు అందరూ గౌరవంతో బతికేలా అవకాశాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. విజయపుర జిల్లాలో తాగు, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పూర్తయిన సాగునీటి పథకాలతో రైతులు బొప్పాయి, జామ, చెరకు, కూరగాయలు, వక్క, అరటిగెలలతో తులాభారం చేసి, వాటిని తనకు అందించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

హఠయోగికి 35 ఏళ్ల కారాగార శిక్ష

బెళగావి, న్యూస్‌టుడే: మఠానికి వచ్చిన ఒక బాలిక (17)ను కారులో తీసుకువెళ్లి వేర్వేరు ప్రాంతాలలో అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలు రుజువు కావడంతో హఠయోగి లోకేశ్వర స్వామి 35 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ బెళగావి పోక్సో న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఏడాది మే 12న రాయబాగ తాలూకా మేఖళి గ్రామం రామమందిర మఠంలో హఠయోగి లోకేశ్వర, బాలికను నమ్మించి, తన కారులో రాయచూరు, బాగలకోటె తదితర ప్రాంతాలలో తిప్పుతూ, అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరిగా ఆమెను బాగలకోటె జిల్లా మహాలింగపుర బస్టాండ్‌లో విడిచి పరారయ్యాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ పూర్తి చేసి అతణ్ని అరెస్టు చేశారు. అభియోగపత్రం దాఖలు చేయడంతో న్యాయస్థానం అతనికి శిక్ష, రూ.ఒక లక్ష జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే డ్రైవరు మృతి

హుబ్బళ్లి, న్యూస్‌టుడే: నూల్వి సమీపంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో మంజునాథ్ హూగార్ (45) అనే వ్యక్తి మరణించాడు. అతని బైకు జారి పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. ఎమ్మెల్యే మహేశ్ టెంగినకాయి కారు డ్రైవరుగా బాధితుడు పని చేసేవాడు. హుబ్బళ్లి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మూడు ఆవులను చంపిన పులి

చామరాజనగర, న్యూస్‌టుడే: చామరాజనగర తాలూకా గంగవాడి గ్రామంలోని ఒక రైతు పశువుల కొట్టంలోకి వచ్చిన పులి మూడు ఆవులను చంపి వెళ్లింది. జిల్లాలో గత రెండు నెలల్లో 30కు పైగా పశువులు పులుల బారిన పడ్డాయి. జిల్లా కేంద్రం నుంచి 12 కి.మీ. దూరంలో ఉన్న నంజేదేవనపురలో ఐదు పులులు గత వారమే కనిపించాయి. పులులు, ఇతర వన్యప్రాణులను బంధించకుండా, అటవీశాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాలకు చెందిన రైతులు, బాధితులు ఆరోపించారు. మరో వైపు దాండేలి సమీపంలోని హరేగాళిలో పచ్చిక మేస్తున్న గేదలపై పులి దాడి చేసింది. రెండు గేదెలను చంపి, మరో రెండింటిని గాయపరిచించింది. అంబేవాడి గ్రామ పంచాయతి పరిధి హరేగాళికి చెందిన సక్కుబాయి అనే మహిళ త్రుటిలో పులి దాడి నుంచి తప్పించుకుంది. ఆమె ఫిర్యాదుతో అంబేవాడి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తండ్రి రెండో వివాహం చేసుకున్నాడని...

హాసన, న్యూస్‌టుడే: ముదిమి వయసులో తండ్రి రెండో వివాహం చేసుకున్నాడని ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అతనిపై దాడి చేశారు. హొళెనరసీపురకు చెందిన రాజణ్ణ (68) భార్య చనిపోవడంతో ఈ నెల 17న మామినకెరె బెట్టపై గీత (58)ను ఆయన వివాహం చేసుకున్నారు. ఆస్తిలో తండ్రి రెండో భార్యకు వాటా వెళుతుందని భావించి రాజేంద్ర కుమార్తెలు, కుమారుడు ఇంటికి వచ్చి అతనిపై దాడి చేసి వెళ్లారు. తన తండ్రి తమను వేధిస్తూ, బెదరిస్తున్నారని వారు ముగ్గురూ హొళెనరసీపుర గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేశారు. రాజణ్ణ కూడా ఠాణాకు వచ్చి తన సంతానంపై ఫిర్యాదు చేశారు. ముగ్గురు పిల్లలకు వివాహం చేసి ఆస్తిలో వాటా ఇచ్చానని, ఒంటరిగా ఉంటున్న తాను తోడు కోసం వివాహం చేసుకోగా, వారు తనపై దాడి చేశారని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫ్చ్.. డెవిల్

దర్శన్

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో బెయిలుపై బయటకు వచ్చి నటుడు దర్శన్ నటించిన డెవిల్ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. మొదటి రెండు రోజులు హౌస్ ఫుల్ కలెక్షన్లు సాధించిన సినిమా అనంతరం పది రోజుల్లో 10,500కు పైగా పైరసీ లింకులను చిత్ర బృందం తొలగించింది. సినిమాను థియేటర్లలోనే చూడాలని కన్నడ ప్రేక్షకులను కోరింది. గత వారాంతంలోనూ పలు థియేటర్ల నుంచి చిత్రాన్ని తొలగించారు. సినిమాను చూసి ఆదరించాలని దర్శన్ భార్య విజయలక్ష్మి అభిమానులను కోరారు.

కొవ్వొత్తులతో నిరసన బాట

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: దక్షిణ వలయం డిప్యూటీ కమిషనర్ డీకే బాబు, రెవెన్యూ శాఖ అధికారిణి వరలక్ష్మిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని జీబీఏ-పాలికెల అధికారులు, సిబ్బంది సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సంఘం అధ్యక్షుడు ఎ. అమృతరాజ్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన, ధర్నాకు దిగారు. గోటితో పోయే అంశాన్ని ప్రభుత్వం గొడ్డలి వరకు తీసుకురావడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు పలు సందర్భాల్లో వేధింపులకు గురవుతున్నారని ఆరోపించారు. ఆరేళ్లలో జీబీఏ పరిధిలోని ఐదు పాలికెల్లో 12 ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. ఆ పని ఒత్తిడిని ఇతర ఉద్యోగులు ఎదుర్కొనవలసి వస్తుందని పేర్కొన్నారు. ఇదే డిమాండ్‌తో ఈ నెల 30 వరకు ఆయా పాలికెల పరిధిలో రాత్రుళ్లు నిరసన ప్రదర్శన, ధర్నాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు, సిబ్బంది

నకిలీ వెబ్‌సైటుతో వంచన

ఉడుపి, న్యూస్‌టుడే: కొల్లూరు మూకాంబిక దేవాలయం పేరిట నకిలీ వెబ్‌సైటు సృష్టించి వంచనలకు పాల్పడుతున్న నాసిర్ హుసేన్ అనే వంచకుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు రాజస్థాన్‌లోని తిజోరికి చెందిన వాడు. ఆలయంలో సేవలు, గదులను బుక్ చేసుకునే వారి నుంచి ఈ ఈ వెబ్‌సైటు ద్వారా బయానా తీసుకుని, నకిలీ రశీదులు ఇస్తూ వంచనకు పాల్పడ్డాడు. ఆలయం పాలక మండలి ఫిర్యాదుతో కొల్లూరు ఠాణా పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	70
క్యారెట్-	60
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120
పండ్లు, ఫలాలు ధరలు	
వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఎమ్మెల్సీతో అనుచిత ప్రవర్తన

విజయపుర, న్యూస్‌టుడే: బెంగళూరు-సోలాపుర జాతీయ రహదారిలో ఎమ్మెల్సీ కేశవ ప్రసాద్‌తో టోల్‌గేటు సిబ్బంది అనుచితంగా ప్రవర్తించారు. తాను ఎమ్మెల్సీనని, పాస్ చూపించగా, దానితో పాటు, ఆయన వ్యక్తిగత కార్యదర్శి చేతి నుంచి చరవాణిని అక్కడి మహిళా సిబ్బంది లాక్కొన్నారు. ఎమ్మెల్సీ అయినా, టోలు కట్టి ముందుకు వెళ్లాలని తాఖీదులు జారీ చేశారు. ఒక గంటకు పైగా ఆయన కారు ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆయన తక్షణమే ఎస్పీ లక్ష్మణ నింబరగికి సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు వచ్చి టోల్ సిబ్బందిపై కేసు నమోదు చేసుకుని కేశవ ప్రసాద్ వాహనం ముందుకు వెళ్లేందుకు అవకాశం కల్పించారు. తమ పార్టీ నేతతో అనుచితంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని భాజపా కార్యకర్తలు డిమాండ్ చేశారు.

తాలూకా కార్యాలయానికి బాంబు బెదిరింపు

హాసన : ఆలూరు తాలూకా కార్యాలయంలో బాంబు పెట్టామని వచ్చిన బెదిరింపు ఈ-మెయిల్ కలకలానికి కారణమైంది. సిబ్బంది ఇచ్చిన సమాచారంతో తహసీల్దారు మల్లికార్జున్ తక్షణమే పోలీసులకు సమాచారం అందించారు. బాంబు నిష్క్రియదళం, శ్వానదళంతో వచ్చిన ఆలూరు ఠాణా పోలీసులు, క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. ఈ నెల 15న కూడా హాసన జిల్లాధికారి కార్యాలయానికి ఇదే తరహాలో బెదిరింపు వచ్చింది. ఈ-మెయిల్ పంపించిన వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ ఠాణా పోలీసుల సహకారాన్ని తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు.

బోల్తా కొట్టిన బస్సు

బెళగావి, న్యూస్‌టుడే: మైసూరులో నిర్వహిస్తున్న ప్రపంచ రైతు సమావేశానికి హాజరయ్యేందుకు వస్తున్న బస్సు జాలికొప్ప గ్రామం వద్ద బోల్తా కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న 30 మందికిపైగా రైతులు, రైతు మహిళలు గాయపడ్డారు. వారిలో తొమ్మిది మందికి కాళ్లు, చేతులు, వెన్నుపూస దెబ్బతిన్నాయి. బాధితులకు బెళగావి, బైలహొంగల ఆసుపత్రుల్లో చికిత్స కోసం చేర్పించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని బైలహొంగల ఠాణా పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

రోడ్డు ప్రమాదంలో నవవివాహిత మృతి

చిక్కబళ్లాపుర : బాగేపల్లి తాలూకా చిన్నేపల్లి క్రాస్ వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో వర్షిణి అనే నవ వివాహిత మరణించింది. ఆమె భర్త సురేంద్ర గాయపడ్డాడు. మూడు నెలల క్రితమే వీరికి వివాహమైంది. బైకులో వెళుతుండగా, రహదారి పక్కన పార్కైనిలిచిన ట్రాక్టరును చూసుకోకుండా వెనుక నుంచి వెళ్లి ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన వర్షిణిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. బాగేపల్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పట్టుబడిన లారీ డ్రైవరు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: మద్యం తాగి లారీ నడిపిన డ్రైవరు ఇద్దరు ప్రాణాలను హరించాడు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో 20కు పైగా వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఆనేకల్ సమీపంలోని బెస్తమానహళ్లి నుంచి చందాపుర వరకు డ్రైవరు లారీని ఆదివారం రాత్రి నిర్లక్ష్యంగా నడిపాడు. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు 14 కి.మీ. వరకు లారీని వెంబడించారు. చందాపుర వద్ద లారీపై కొందరు రాళ్లు రువ్వారు. డ్రైవరు గాయపడి, లారీని నిలపడంతో పోలీసులు అక్కడకు వచ్చి అతన్ని అరెస్టు చేశారు. గాయపడిన ఐదుగురితో పాటు డ్రైవరును కూడా ఒక ప్రైవేటు ఆసుపత్రిలోని ఐసీయూలో చేర్పించారు. లారీ ప్రయాణించిన మార్గంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నామని ఆనేకల్ గ్రామీణ ఠాణా పోలీసులు తెలిపారు.

ప్రదర్శనకు కొత్త హంగులు

నూతన సంవత్సరానికి స్వాగతం పలికే భూగోళం చక్కెర అచ్చు

బంగారు వర్ణంలో మెరిసిపోతున్న భారీ కేకు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: ప్యాలెస్ మైదానం త్రిపురవాసిని విభాగంలో ఏర్పాటు చేసిన 51వ వార్షిక చక్కెర అచ్చులు, కేకుల ప్రదర్శనకు కొత్త హంగులు వచ్చాయి. దివంగత నటుడు ధర్మేంద్ర బొమ్మ, కొత్త ఏడాదిని స్వాగతించే భూగోళం, బంగారు వర్ణంలో భారీ కేకు, చక్కెర అచ్చులను సోమవారం ఏర్పాటు చేశారు. బేక్ ఆర్టిస్టులు శాంతనుబోర్బోరా, పూర్వ సద్వికర్, మహేశ్ కుమార్ మండల్, మోహిత్, నర్మద, దీపక్ కుమార్, గణేశ్ కుమార్ దాస్, అంజు, అరుణ్, దీపా, ఆశారాణి, ఇంద్రజిత్, జీవిక తదితరులు వీటిని రూపొందించి, తుదిమెరుగులు దిద్దారు. వచ్చే ఏడాది జనవరి 4 వరకు ప్రదర్శన కొనసాగనుంది.

మూత పడిన పాఠశాల

ఆదరణ లేక.. మూత'బడి'ంది..

మండ్య : మేలుకోటె పరిధిలోని విద్యార్థుల కోసం ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన పాఠశాల కొన్నేళ్లుగా మూతపడింది. మూడేళ్లుగా విద్యార్థులు ఎవరూ చేరకపోవడంతో దీన్ని మూసివేశామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. దీంతో హైస్కూలు విద్యార్థులు 15 కి.మీ. దూరంలోని జక్కనహళ్లి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లవలసి వస్తోంది. ఉపాధ్యాయుల కొరతతోనే తాము ఈ పాఠశాలలో తమ విద్యార్థులను చేర్పించడం లేదని తల్లిదండ్రులు చెబుతుండగా, విద్యార్థులు చేరకపోవడంతోనే బడికి తలుపులు వేశామని అధికారులు తెలిపారు. యదుశైల ప్రాథమికోన్నత పాఠశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, కన్నడ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు నిధులు, ఉపాధ్యాయులను కేటాయించాలని విద్యాశాఖ మంత్రి మధు బంగారప్పకు లేఖ రాశానని ఎమ్మెల్యే దర్శన్ పుట్టణ్ణయ్య తెలిపారు.

చిన్నస్వామిలో క్రికెట్ పోటీల నిర్వహణకు చర్యలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: చిన్నస్వామి క్రీడా ప్రాంగణంలో క్రికెట్ పోటీల నిర్వహణలను పరిశీలించేందుకు కొత్త సమితిని రచించామని హోం మంత్రి జి.పరమేశ్వర్ తెలిపారు. సోమవారం విధానసౌధ ఉపసమితి హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కర్ణాటక క్రికెట్ సంఘం(కేఎస్‌సీఏ) పదాధికారులు, సీనియర్ అధికారులతో మంత్రి క్రికెట్ పోటీల నిర్వహణపై చర్చించారు. కేఎస్‌సీఏ అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్, హోం శాఖ అదనపు కార్యదర్శి తుషార్‌గిరినాథ్, పోలీసు అధికారి డా.ఎం.ఎ. సలీం, హోం శాఖ కార్యదర్శి కె.వి.శరత్‌చంద్ర, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, ఏడీజీపీ ఆర్.జితేంద్ర, కేఎస్‌సీఏ పదాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పరమేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 24న విజయ్‌హజారే ట్రోఫి క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు అనుమతించాలని కేఎస్‌సీఏ మనవి చేసుకొంది. పోటీ జరిపేందుకు అనుమతి ఇస్తాం, పోటీలను వీక్షించేందుకు అభిమానులకు అవకాశం ఇవ్వమని తేల్చి చెప్పారు. ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని జీబీఏ కమిషనర్ నేతృత్వంలో సమితిని ఏర్పాటు చేశామన్నారు. బెంగళూరు నగర పోలీసు కమిషనర్, అగ్నిమాపక, అత్యవసర సేవల శాఖలు, ఆరోగ్య సేవశాఖతో కూడిన సమితి చిన్నస్వామి క్రీడాంగణాన్ని పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందించనుంది. సమితి ఇచ్చే వివరాల ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే బెంగళూరు నగర పోలీసు కమిషనర్ పోటీల నిర్వహణకు 17 అంశాలతో కూడిన సూచనలు పాటించాలని లేఖ రాసినట్లు , కేఎస్‌సీఏ కూడా అన్ని సూచనలను పాటిస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు.

సమావేశంలో తుషార్ గిరినాథ్, పరమేశ్వర్, తదితరులు

(c) eenadu

బెంగళూరు

• బెంగళూరు • కోలారు • మైసూరు • హోసూరు • చిక్కబళ్లాపుర • తుమకూరు

అంత్య సుబ్రహ్మణ్య రథోత్సవానికి ఆహ్వానం

తాలూకాలోని నాగలమడకలో ఈనెల 26వ తేదీ నిర్వహించే అంత్య సుబ్రహ్మణ్యస్వామి బ్రహ్మరథోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్‌ను అధికారులు ఆహ్వానించారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేను కలిసి శాలువా, పూలహారంతో సత్కరించారు. మాజీ మంత్రి వెంకటరమణప్పను కలిసి ఉత్సవానికి రావాలని కోరారు. కార్యక్రమంలో కందాయ నిరీక్షకుడు నారాయణప్ప, తాలూకా నౌకరుల సంఘం అధ్యక్షుడు హెచ్.వి. రవికుమార్, శిరస్తార్ చంద్రశేఖర్, అధికారి తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పావగడ

కృష్ణ శిరూరాకు మాధ్యమ రత్నరాజ్య ప్రశస్తి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : హుబ్బళ్లి ప్రేమ్‌జీ ఫౌండేషన్, పీఅండ్‌జీ మీడియా కమ్యూనికేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 2025 ఏడాది మాధ్యమ రత్నరాజ్య ప్రశస్తిని సీనియర్ పాత్రికేయులు కృష్ణ శిరూరకు అందజేశారు. హుబ్బళ్లిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన ప్రశస్తి ప్రదానోత్సవంలో కేంద్ర మాజీ ఎంపీ జగదీశ్‌శెట్టర్, మాజీ మంత్రి మురుగేశ్ నిరాణి తదితరులు అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గురురాజ హూగార తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



జగదీశ్‌శెట్టర్, మురుగేశ్‌నిరాణి తదితరులతో కృష్ణశిరూరా

హోసూరు కబుర్లు

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

డెంకణీకోట, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ గోపీనాథ్ తెలిపారు. డెంకణీకోట ప్రజలు పలు నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డెంకణీకోట పటాలమ్మ గుడివీధిలోని ప్రాథమిక పాఠశాల వద్ద రూ. 10 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్‌ను గోపీనాథ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ పంచాయతీ ఉపాధ్యక్షుడు అబ్దుల్‌కలాం, కౌన్సిలర్లు చెన్నేగౌడ, శంకర్, సుమతి, అన్నునాదన్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న గోపీనాథ్ తదితరులు

మహిళ గొంతుకోసి చంపిన బంధువులు

శూళగిరి (డెంకణీకోట) న్యూస్‌టుడే : శూళగిరి శివారు అద్దగురుకి గ్రామానికి చెందిన నాగమ్మ అనే మహిళను అదే గ్రామానికి చెందిన బంధువులు మునియప్ప, ఆమె కొడుకు చిన్నరాజు గొంతుకోసి హతమార్చారు. వీరిద్దరూ నాగమ్మ వద్ద ఉన్న నగలను అడిగారు. ఆమె ఇవ్వక పోవడంతో ఆదివారం సాయంత్రం ఆ హత్యకు పాల్పడ్డారు. అనంతరం ఆమె వద్ద ఉన్న రెండు ఉంగరాలు, బంగారు గొలుసు తీసుకొని ఆమె ఇంటికి నిప్పంటించారు. విషయం తెలిసిన వెంటనే శూళగిరి పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం పంపిణీ

తుమకూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని తుర్వేకెరె తాలూకా దబ్బేఘట్ట హోబళి అరేమల్లేనహళ్లి గ్రామానికి చెందిన సుజాత (48) అనే మహిళపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేయడంతో ఆమె మృతి చెందింది. ఎమ్మెల్యే కృష్ణప్ప, జిల్లాధికారి శుభా కల్యాణ్, అటవీశాఖ అధికారులు సోమవారం గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబానికి తాత్కాలిక పరిహారంగా రూ.5 లక్షల చెక్కు అందజేశారు. మరో రూ.15 లక్షలు రెండు వారాల్లో వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్ప, అధికారులు

చిరుత చిక్కింది : గ్రామాల్లో సంచరిస్తున్న చిరుత ఎట్టికేలకు చిక్కింది. అటవీశాఖ ఏర్పాటు చేసిన బోనులో సోమవారం సాయంత్రం చిరుత చిక్కింది.

కాలువలు నిర్మించారు.. శుభ్రత మరిచారు

పావగడ, న్యూస్‌టుడే : స్వచ్ఛ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి మోదీ, రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్యలు చేపడుతామని ఉపన్యాసాలు చేస్తుంటే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం అపరిశుభ్రతతో కూడిన వాతావరణంలో ప్రజలు జీవనాలు సాగిస్తున్నారు. ఇందుకు తాలూకాలోని బైరాపురం (రాక్కుంట) నిదర్శనంగా నిలుస్తోంది. ఈ గ్రామంలో సీసీ రోడ్లతో పాటు మురుగునీటి కాలువలు నిర్మించారు. వాటిని శుభ్రపరచడం మాత్రం గ్రామ పంచాయతీ అధికారులు గాలికి వదిలేశారు. మురుగునీరు కాలువలకు దగ్గర నివసించే జనాలు దుర్గంధానికి అల్లాడిపోతున్నారు. అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. బ్లీచింగ్ ఫౌడర్ కూడా వేయడం లేదు. మురుగు కాలువలు శుభ్రపరచాలని కొడమడుగు గ్రామ పంచాయతీ పీడీవో దాదులూరుకు ఎన్నిసార్లు విన్నవించుకొన్నా ఫలితం శూన్యమని, నిధులు లేవని చెబుతున్నారని గ్రామ పంచాయతీ సభ్యుడు రామాంజినప్ప,మాజీ సభ్యుడు వెంకట్రామప్ప, గ్రామస్థులు సన్న నరసింహ, శేషాద్రి, నరేశ్, ఉమేశ్, వేణు, నల్లూరు రామాంజనప్ప, కె.రామాంజినేయులు, నాగరాజు, ధనుంజయ తదితరులు వాపోయారు. సంబంధిత అధికారులు మురుగునీటి కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

మురుగు నీరుతో నిండిన కాలువ

పరుగు పోటీల జెర్సీ ఆవిష్కరణ

నగరంలోని ఉల్లాళ్ జీఎం పార్టీ హాల్లో సోమవారం పురుష, మహిళల పరుగు పోటీల జెర్సీ ఆవిష్కరించారు. విధానపరిషత్ సభ్యుడు శరవణ, కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి మాజీ అధ్యక్షుడు చెన్నేగౌడ, నటుడు గండసీ సదానందస్వామి, శ్రుతి, కావ్యాగౌడ, గౌరిశ్రీ, సీనియర్ కళాకారుడు కరిసుబ్బు, కళాకారిణి రత్నమాల జట్టు సభ్యులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)

క్రైస్తవులకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని క్రైస్తవులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హెచ్.వి. వెంకటేశ్ తెలిపారు. ఆయన పట్టణ, తాలూకాలోని క్రైస్తవులు సోమవారం ముందస్తు క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చేపట్టిన శాంతి ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. క్రైస్తవులకు ప్రత్యేక శ్మశానవాటిక, చర్చి తదితర సౌకర్యాలు కల్పిస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో క్రైస్తవుల సముదాయ ప్రముఖులు ఫాదర్ ప్రకాశ్‌రావు, కాణికదాస్, ఆనంద్‌రావ్, పురసభ సభ్యుడు రవి, పాస్టర్లు మైఖేల్ నాడార్, ఎం.జి.ఆర్.అభిషేక్‌రాయ్, డేవిడ్‌రాజ్, చంద్రుపాల్, ప్రవీణ్, మార్క్ తదిరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతున్న వెంకటేశ్

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : క్రీడల్లో గెలుపు ఓటములను సమానంతా స్వీకరించాలని అబ్బిగిరి కన్నడ సేన అధ్యక్షుడు జేమ్స్ తెలిపారు. అబ్బిగిరి జిందాల్ హైస్కూల్‌లో చిన్న మెమోరియల్ కప్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సుబ్బారెడ్డి, చిన్న జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సురేశ్‌రెడ్డి తెలిపారు. పోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి.

పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులు

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రహదారి పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించి పారిశుద్ధ్య గోడలను శుభ్రం చేసి వాటికి రంగులు వేసే కార్యక్రమాన్ని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార అధికారులు, స్థానిక స్వచ్ఛంద సేవాసంస్థల కార్యకర్తలతో కలిసి చేపట్టారు. ప్రాధికార పరిధిలోని బెంగళూరు పడమటి నగర పాలికె కమిషనర్ రాజేంద్ర స్వయంగా గోడలకు రంగులు పూశారు. పాలికె సిబ్బంది, మల్లేశ్వరం స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు కాడుమల్లేశ్వరం ప్రభుత్వ పాఠశాలల చుట్టూ పక్కల ప్రహరీ పక్కన ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం గోడకు పట్టిన పాచి శుభ్రం చేసి రంగులు వేశారు. పాఠశాల బయట పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పాలికె సిబ్బంది స్థానికులతో కలిసి శ్రమించారని కమిషనర్ రాజేంద్ర తెలిపారు. నిత్యం ప్రజలు చెత్త వేసే ప్రదేశాలను గుర్తించి అక్కడ శుభ్రత పనులు చేపట్టి గోడలకు రంగులు వేయడంతో పాటు వివిధ చిత్రాలను గీస్తామని ఆయన వెల్లడించారు.

పాఠశాల గోడకు రంగులు వేస్తున్న కమిషనర్ రాజేంద్ర

రహదారులపై చెత్తవేస్తే జరిమానా

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలోని రహదారులు, పాదచారి మార్గాలపై చెత్త వేసిన వ్యక్తులు, వ్యాపారులను గుర్తించి వారికి జరిమానా విధించి వసూలు చేయడం అధికారులు ముమ్మరం చేశారు. భద్రప్ప లేఅవుట్, హెబ్బాళ్, సంజయనగర, శివాజీనగర, హలసూరు, మల్లేశ్వరం, విజయనగర, అశోకనగర, కోరమంగల, మడివాళ, హెచ్.ఎస్.ఆర్ లేఅవుట్ తదితర ప్రాంతాల్లో చెత్త వేసే వ్యాపారులను గుర్తించి రూ.2500 నుంచి రూ.10వేలు వరకు జరిమానా విధించి వసూలు చేశారు. దుకాణంలో పోగైన చెత్తను తెచ్చి పాదచారిమార్గంలో వేసిన భద్రప్ప లేఅవుట్‌లోని దుకాణదారుడికి రూ.2500 జరిమానా విధించారు. మల్లేశ్వరంలో కాఫీ వ్యాపారి వినియోగించిన ప్లాస్టిక్ గ్లాసులను పాదచారి మార్గంలో వేసినందుకు మార్షల్స్ రూ.10 వేలు, హెచ్.ఎస్.ఆర్ లేఅవుట్‌లో దుకాణదారుడు చెత్త తెచ్చి రహదారి పక్కన వేయడంతో రూ.10 వేలు జరిమానా విధించి వసూలు చేశారు. వివిధ ప్రాంతాల్లో చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా వసూలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటి వద్దకు, దుకాణాల వద్దకు వచ్చే పౌరకార్మికులకు పోగైన చెత్తను అందించాలని సూచించారు.

భద్రప్పలేఅవుట్ పాదచారిమార్గంలో చెత్త కుప్పలు

ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ పోటీలకు చార్వీ ఎంపిక

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : జాతీయ చాంపియన్‌గా పేరుపొందిన చదరంగం క్రీడాకారిణి, ప్రాడిజీ చార్వీ.. తన ప్రతిభా సామర్థ్యంతో ఈనెల 25 నుంచి 31 వరకు దోహాలో జరగనున్న ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ పోటీల్లో భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. గత వారం ఎవిలో రేటింగ్‌లో ప్రపంచ రెండో క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. స్పెయిన్‌లో జరిగిన 22వ ఓపెన్ ఇంటర్నేషనల్ పోటీలో తొలి డబ్ల్యూఎం రేటింగ్ పొందింది. హంగేరీకు చెందిన ప్రముఖ క్రీడాకారిణి జడిట్ పోల్గర్ తర్వాత 2300 ఎవిలో రేటింగ్ పొందిన ప్రపంచ అతి చిన్న క్రీడాకారిణి కావడం చార్వీ ప్రత్యేకత. ఎనిమిదేళ్ల వయస్సులో ప్రపంచ చాంపియన్‌గా సత్తాచాటి దేశకీర్తిని ఇనుమడింపజేసింది. నాలుగేళ్ల వయసులోనే అద్భుతంగా చదరంగం క్రీడలో పట్టు సాధించిన ఈ బాలిక వెనుక తండ్రి అనిల్‌కుమార్, తల్లి అఖిల ప్రోత్సాహం ఎంతో ఉంది. 2019 నుంచి సాధనకు కంకణం కట్టిన చార్వీ అండర్-5-6, అండర్-7, అండర్-10 పోటీల్లో పతకాలను సొంతం చేసుకొంది. ఫ్రాన్స్ ఓపెన్, ప్రపంచ చాంపియన్స్, కామన్వెల్త్, ఏషియన్ యూత్ ర్యాపిడ్, బ్లిట్జ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించిన చార్వీ రాష్ట్రపతితో బాల పురస్కారాన్ని అందుకొంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశీస్సులు పొందిన చార్వీ దోహాలో జరిగే పోటీలో భారత కీర్తిని నిలబెట్టాలని ఆశిద్దాం.

చార్వీ

బఫర్ రహదారి పనుల పరిశీలన

బెంగళూరు (యశ్వంతపుర): గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలో ఉన్న రాజకాలువ పక్కన వాహన సంచారం కోసం చేపట్టిన బఫర్ రహదారి నిర్మాణ పనులను సోమవారం ఇక్కడ బెళ్లందూరు వద్ద ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. సంచార రహిత పథకం కింద మూడు వందల కిలోమీటర్ల బఫర్ రహదారి నిర్మిస్తారు. తొలిదశలో ఎంజీ రోడ్డు నుంచి బెళ్లందూరు మధ్య బఫర్ రహదారి నిర్మాణం వల్ల పది కిలోమీటర్ల ప్రయాణ దూరం తగ్గుతుందని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నగర సంచార రద్దీ సమస్య నియంత్రణకు కొత్త పథకాలు చేపడుతున్నామని, అందులో ఒక్కటి బఫర్ రహదారి అన్నారు. నగరాభివృద్ధి శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి తుషార్‌గిరినాథ్, బీడీఏ కమిషనర్ మణివణ్ణన్, ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తదితరులు ఉప ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తదితరులు

రాజ్యోత్సవంలో సాధకులకు సత్కారం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బీజీపీ బెంగళూరు పూర్వ పాలికె, అధికారులు, నౌకరుల కన్నడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాల్లో వివిధ రంగాల్లో సాధనలు చేసిన అధికారులు, ఉద్యోగలకు నాడప్రభు కెంపేగౌడ ప్రశస్తులను ప్రదానం చేశారు. కన్నడ భాషలో ఎనిమిది జ్ఞానపీఠ అవార్డులు రావడం రాష్ట్రానికి గర్వకారణమని, కన్నడ భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కమిషనర్ డి.ఎస్.రమేశ్, అదనపు కమిషనర్ సుధాకర్, జాయింట్ కమిషనర్ కె. దాక్షాయణి, జీబీఏ పాలికె అధికారి, నౌకరుల క్షేమాభివృద్ధి సంఘం అధ్యక్షుడు ఎ.అమృత్‌రాజ్, అదనపు కమిషనర్ ప్రజ్ఞా అమ్మంబళ, జాయింట్ కమిషనర్ బి.సుధా, కన్నడ నౌకరుల సంఘం అధ్యక్షుడు సాయిశంకర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

కెంపేగౌడ ప్రశస్తులు అందుకున్న సాధకులు

అంతరిక్షాన్ని ప్రతిబింబించే చిత్రాల ప్రదర్శన

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : అంతరిక్షం, ఉపగ్రహం, స్పేస్ స్టేషన్ తదితరాలను ప్రతిబింబించే చిత్రాలను కళాకారుడు కుప్పణ్ణ కండగల్ చిత్రకళా పరిషత్తులో ప్రదర్శించారు. కర్ణాటక లలితకళా అకాడమీ అధ్యక్షుడు పీఎస్ కుమార్, ఆర్ట్ కన్సల్టెంట్ నళిని మాళవీయ, కన్నడ రచయిత వసుధేంద్ర చిత్రాలను వీక్షించి అభినందించారు. ఈ ప్రదర్శనకు కళాకారుడు బాబు జట్టాకర్ క్యూరేటర్‌గా వ్యవహరిస్తున్నారు. బుధవారం రాత్రి 7 గంటల వరకు ప్రదర్శన కొనసాగనుంది.



అంతరిక్షం రూపాలు

హెచ్‌ఏఎల్ వ్యవస్థాపక దినోత్సవాలు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ తన వ్యవస్థాపక దినోత్సవాల్లో భాగంగా ఫిట్ ఇండియా వాకథాన్‌ను నిర్వహించింది. మంగళవారం 86వ వార్షికోత్సవాలను నిర్వహించుకుంటోందని హెచ్‌ఏఎల్ సీఎండీ డాక్టర్ డీకే సునిల్ తెలిపారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో తమ సిబ్బంది వెయ్యి మందికి పైగా పాల్గొన్నారని ఆయన తెలిపారు. భారత మహిళా క్రికెట్ జట్టు క్రీడాకారిణి శ్రేయాంక్ పాటిల్, ఎవరెస్టు అధిరోహించిన అరిత్ర రాయ్‌లు వాకథాన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కె రవి, ఎంజీ బాలసుబ్రహ్మణ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రేయాంక పాటిల్‌ను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

సావనీర్ అవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఘనంగా రామయ్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : రామయ్య విశ్వవిద్యాలయం (ఆర్‌యూఏఎస్) పదో స్నాతకోత్సవం సోమవారం ఆర్‌ఎంసీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. 2095 డిగ్రీలు ప్రదానం చేశారు. యాభై పీహెచ్‌డీలు, 698 పోస్ట్ గ్రాడ్యుయేషన్ డీగ్రీలు, 1347 అండర్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలు ఉన్నాయి. ప్రతిభావంతులైన విద్యార్థులకు 107 పతకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు ఎం.ఆర్.జయరామ్, కుల్దీప్ కుమార్ రైనా, నవకాంత్‌భట్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

34 గ్రాముల బంగారం, రూ.1.4 లక్షల నగదు స్వాధీనం

బెళుగుప్ప, న్యూస్‌టుడే : యాచకులుగా గ్రామాల్లోకి వచ్చి తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్సై శివ తెలిపారు. సోమవారం గుండ్లపల్లి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా చోరీల పుట్ట వెలుగులోకి వచ్చింది. కర్ణాటక రాష్ట్రం జగలూరు తాలూకా చిక్కేహళ్లి గ్రామానికి చెందిన కుంటన్న అలియాస్ అంజనేయ, మజ్జిగ శివప్ప అలియాస్ శివన్నలు బెళుగుప్ప మండలంలోని గొల్లలదొడ్డి, యలగలవంకతండా, రామసాగరం, కళ్యాణదుర్గం, కర్ణాటక ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిసింది. వీరు గ్రామ శివార్లలో గుడారాలు వేసుకుని పగలంతా గ్రామాల్లోకి వెళ్లి పాత సమాను, ప్లాస్టిక్‌ను సేకరించడం, వెంట్రుకలు కొనుగోలు చేయడం తదితరాలు చేస్తూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి రాత్రుళ్లు చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ముఠా సభ్యుల్లోని వంశీ, చేదియా, అర్జున్ అలియాస్ గోపాల్ అనే ముగ్గురు దొంగలు పరారీలో ఉన్నారు. వీరి నుంచి 34 గ్రాముల బంగారం, 15 తులాల వెండి, రూ. 1. 4 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. దొంగలను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన ఏఎస్సై రామదాసు, శిక్షణ ఎస్సై మహేష్, కానిస్టేబుళ్లు మహమ్మద్ బాషా, ముక్కణ్ణేశ్వర, శివప్ప, మహేష్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

భార్యను హత్య చేసిన భర్త

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : మిట్టగానహళ్లికి చెందిన ఉపాధ్యాయురాలు గాయత్రి (55)ను ఆమె భర్త అనంత్ (62) హత్య చేశాడు. వీరికి ద్వితీయ మాధ్యమిక విద్య చదువుతున్న కుమార్తె ఉంది. గత కొద్ది రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. సొసైటీలో ఒక నివేశనాన్ని కొనుగోలు చేశానని, నీకు చూపిస్తానని భార్యను తన ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. నివేశనానికి సమీపంలో ఆమెపై దాడి చేసి, తలపై బండరాయి వేసి హత్య చేశాడు. బాగలూరు ఠాణా పోలీసులకు ఫోన్ చేసి తన ద్విచక్రవాహనం నుంచి భార్య కిందపడి గాయపడి మరణించిందని కట్టుకథ అల్లాడు. పోలీసులు అక్కడకు చేరుకున్న అనంతరం పరిస్థితులను అంచనా వేయగా, దాన్ని హత్య అని గుర్తించి, అనంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. తనకు భోజనంలో విషం పెట్టి హత్య చేస్తానని ఆమె బెదిరిస్తుండడంతోనే.. ఆమెను హత్య చేశానని అంగీకరించాడు. నిందితుడ్ని పోలీసులు సోమవారం అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో క్యాషియర్ మృతి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : హెచ్ఎస్ఆర్ లేఅవుట్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి దాటిన అనంతరం సంభవించిన రోడ్డు ప్రమాదంలో సంతోశ్ (28) అనే యువకుడు మరణించాడు. బెళగావి జిల్లా బైలహొంగలకు చెందిన ఇతను ఒక హోటల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ రాజీవ్‌గాంధీనగరలోని ఒక పీజీలో ఉంటున్నాడు. విధులు ముగించుకుని రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన భారీ వాహనం ఢీకొని వెళడంతో అక్కడికక్కడే మరణించాడు. హెచ్ఎస్ఆర్ లేఅవుట్ ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని వంచన

చిక్కబళ్లాపుర : ఉద్యోగాలు ఇప్పిస్తామని యువత వద్ద నగదు తీసుకుని వంచించిన అనుషా, ఆమె ప్రియుడు అరుణ్‌లపై చిక్కబళ్లాపుర గ్రామీణ ఠాణాలో కేసు నమోదైంది. బెంగళూరులో సాయి సెల్ఫ్ డ్రైవ్ అనే కంపెనీలో తాను సీఈఓ అని అరుణ్ చెప్పుకునేవాడు. అతను ఉద్యోగాలు ఇస్తాడని నమ్మించి అరుణ నగదు వసూలు చేసేది. ఉద్యోగం ఇప్పించకుండా, తీసుకున్న నగదు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు అంకణగుంది గ్రామానికి చెందినవారని గుర్తించారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

రహదారిని కప్పేసిన పొగ మంచు

అంతటా వణికిస్తున్న చలిపులి

తుమకూరు, న్యూస్‌టుడే : ధనుర్మాసం ప్రారంభంలో శరీరాన్ని వణికించే చలి అధికమవుతుందని అందరికీ తెలిసిందే. అయితే డిసెంబరు ప్రారంభంలోనే చలి అధికంగా ఉండడం విశేషం. కల్పతరు నాడు తుమకూరును తెల్లటి మంచు దుప్పటి కప్పినట్లు ప్రజల జీవన పరిస్థితి తారుమారవుతోంది. జిల్లా వ్యాప్తంగా దట్టమైన పొగ మంచు వ్యాపించడంతో రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తెల్లవారుజాము నుంచి 9 గంటల వరకు జాతీయ రహదారి బైపాస్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ రహదారులు దట్టమైన మంచు అలముకొని ఉంటుంది.

ప్రేమకు ప్రతిరూపం క్రిస్మస్

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆనందంగా జరుపుకొనే క్రిస్మస్ ప్రేమకు ప్రతిరూపమని తెలుగు బ్యాప్టిస్ట్ చర్చి (టీబీసీ) పాస్టర్ రెవరెండ్ ఎం.బి.మోసెస్ తెలిపారు. నగరంలోని రామచంద్రపురలోని చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు క్రైస్తవులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. సమాజంలో అసమానతలు రూపుమాపడానికి కరుణామయుడు ఏసుక్రీస్తు పోరాటం చేశారని, శాంతి, ప్రేమలతో కూడిన సమాజం కోసం శ్రమించారని గుర్తు చేశారు. బాలలు క్రీస్తు జన్మవృత్తం నృత్యనాటికతో పాటు మహిళలు ఆంధ్ర క్రైస్తవ గీతాలను అలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలుగు పాస్టర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్లు కె.ఎన్.రావు, బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.



తెలుగు పాస్టర్లను సత్కరిస్తున్న మోసెస్ తదితరులు

అధికారం శాశ్వతం కాదు : సోమణ్ణ

ముళబాగిలు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో పలు రైల్వే పనులు పూర్తి చేసినట్లు రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ తెలిపారు. తాలూకాలోని టేకల్ రైల్వే స్టేషన్ సమీపంలో రూ.23 కోట్లతో నిర్మించిన రైల్వేబ్రిడ్జి పనులను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో రైల్వే పనులు దశలవారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారం శాశ్వతం కాదని, అవధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే శాశ్వతంగా నిలిచి పోతాయన్నారు. బంగారుపేట రైల్వేస్టేషన్‌ను రూ.20 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ మల్లేష్‌బాబు, ఎమ్మెల్సీ గోవిందరాజు, నాయకులు అనిల్‌కుమార్, చిదానందమూర్తి, వర్తూర్ ప్రకాశ్, జిల్లాధికారి ఎం.వి.రవి, సీఈఓ ప్రవీణ్ బాగేవాడి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర మంత్రి సోమణ్ణ, తదితరులు

ఘనంగా గణితశాస్త్ర దినాచరణ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం బెంగళూరు నగర విశ్వవిద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. మైసూరు విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకుడు ఎన్. భార్గవ్, ఉపకులపతి రమేష్ శ్రీనివాసన్ రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టాటా పరిశోధన సంస్థ గణితశాస్త్ర కేంద్రం విశ్రాంత అధ్యాపకుడు సి.ఎస్.అరవింద్, రిజిస్ట్రార్ రమేశ్ కుడేనట్టి, సిండికేట్ సభ్యులు కృష్ణరామ్, కె.పి. పాటిల్ తదితరులు పాల్గొన్నారు. మ్యాథ్-ఓ-మేనియా పేరిట గణిత చమత్కార ప్రతిభా పోటీలను నిర్వహించారు. విజేతలకు ప్రమాణ పత్రం, బహుమతులు అందజేశారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రమేశ్, అరవింద్ తదితరులు

ముగిసిన ఫిన్ స్విమ్మింగ్ పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : మంగళూరు ఎమ్మెకెరె ఈత కొలనులో తొలిసారి జరిగిన ఫిన్ స్విమ్మింగ్ పోటీలకు చక్కని స్పందన లభించింది. అండర్ వాటర్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో పలు రాష్ట్రాల నుంచి వెయ్యి మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో కాళ్లకు పొడవైన ఫిన్నులు, స్కార్కెలింగ్ స్కూబా డైవింగ్ ఉపకరణాలను ధరించి స్విమింగ్ చేయడం ప్రత్యేకత. 100, 200, 400, 800 మీటర్ల విభాగాల్లో పోటీలు జరిగాయి. బెంగళూరుకు చెందిన మాన్య అనే బాలిక 25.65 సెకన్లలో ఈదుతూ కొత్త రికార్డు దాఖల చేసింది.

పోటీలను ఆసక్తిగా చూస్తున్న ఔత్సాహికులు

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

అల్పాహారాన్ని ఆరగిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు

అభిమాన హోటల్‌లో అల్పాహార విందు

మైసూరు: రాచనగరిలోని మైలారి హోటల్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారం ఉదయం అల్పాహారాన్ని తీసుకున్నారు. వెన్న ఇడ్లీ, వెన్న దోసెలకు చక్కని గుర్తింపు ఉన్న ఈ హోటల్‌కు మంత్రి వెంకటేశ్, జిల్లా పాలన అధికారులు, ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లారు. రెండు వెన్న ఇడ్లీలు, ఒక ఫిల్టర్ కాఫీని సిద్ధరామయ్య తీసుకున్నారు. మైసూరులో న్యాయవిద్యను అభ్యసించినప్పటి నుంచి తాను మైలారి హోటల్‌లో లభించే ఆహార పదార్థాలకు అభిమానినని ఆయన పేర్కొన్నారు.

'వారినెందుకు ఆహ్వానిస్తున్నారు?'

మంగళూరు, న్యూస్‌టుడే: కుక్కె సుబ్రహ్మణ్యలో కిరు షష్ఠి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. విధాన సభ స్పీకర్ యూటీ ఖాదర్, ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా, బ్యారీ అకాడమీ అధ్యక్షుడు ఉమర్, తీరప్రాంత అభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడు గఫూర్, కనీస వేతన సలహా మండలి ప్రతినిధి షహీద్ తెక్కిల్, కొంకణి సాహిత్య అకాడమీ ప్రతినిధులు జోకిమ్, షార్లెట్ పింటోలను ఆలయ సమితి ముఖ్య అతిథులుగా ఆహ్వానించింది. కుక్కెలో ఖాదర్‌కు పనేముంటుంది అంటూ క్షేత్ర సంరక్షణ వేదికె కార్యకర్తలు సోమవారం ధర్నాకు దిగారు. ఇతర ధర్మాల వారికి పెద్దపీట వేస్తూ హిందూ ఆలయంలో ఉత్సవాలను ఎందుకు నిర్వహిస్తున్నారని ఆందోళనకారులు ప్రశ్నించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆలయం చుట్టుపక్కల కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. ఇతర ధర్మాలకు చెందిన నాయకులకు ఇచ్చిన ఆహ్వానాన్ని రద్దు చేయాలంటూ వేదికె నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.

నమ్మమెట్రో రైలు సేవల విస్తరణ

2027 నాటికి 175 కిలోమీటర్ల వరకు సంచారం

బీఎంఆర్‌సీఎల్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు నగరంలో నమ్మమెట్రో రైలు సేవలు 2027 కల్లా 175 కిలోమీటర్ల వరకు విస్తరిస్తామని, అదనంగా మరో వంద కిలోమీటర్ల మెట్రో రైలు సంచరించే విధంగా నిర్మాణ పనులు చేపడతామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించారు. సోమవారం ఇక్కడ బీఎంఆర్‌సీఎల్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై కొనసాగుతున్న మెట్రో పనులు, చేపట్టనున్న పనులపై చర్చించారు. రానున్న రోజుల్లో నిర్మిస్తున్న మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించే విధంగా భూస్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. వచ్చే జనవరిలో మూడో దశ 55 కిలోమీటర్ల మెట్రో ఉపరితల వంతెన పనులు ప్రారంభిస్తామన్నారు. ఆర్‌వీరోడ్డు - బొమ్మసంద్ర మధ్య ఎల్లో మార్గంలో పైలెట్ రహిత మెట్రో రైలు సంచారం ప్రారంభమైన తరువాత ఎలక్ట్రానిక్ సిటీ చుట్టుపక్కల రహదారులపై 30 శాతం సంచార రద్దీ అదుపులోకి వచ్చిందన్నారు. 2026 మే నుంచి డిసెంబరు మధ్యలో కాళేనా అగ్రహార నుంచి నాగవార వరకు ఉపరితలం, సొరంగ మార్గంలో మెట్రో రైలు సంచరిస్తుందన్నారు. తద్వారా నగర మధ్య భాగంలో సంచార రద్దీ అదుపులోకి వస్తుందన్నారు. 2027 జూన్ నుంచి డిసెంబరు మధ్య కాలంలో సిల్క్‌బోర్డు కూడలి నుంచి అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 38 కిలోమీటర్ల ఉపరితల వంతెనపై మెట్రో రైలు సంచరిస్తుందని చెప్పారు. వాటితో పాటు హొసకోట, నెలమంగల, మాగడి ప్రాంతాలకు మెట్రో రైలు మార్గం నిర్మాణానికి కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. నగరాభివృద్ధి శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి తుషార్ గిరినాథ్, బీఎంఆర్‌సీఎల్ ఎండీ డాక్టర్ రవిశంకర్ తదితరులు హాజరయ్యారు.

అంతా అధిష్ఠానం చేతుల్లోనే

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్య

ఈనాడు, బెంగళూరు: అధికార పంపిణీ వ్యవహారం ఎంతకీ తెగని ప్రహసనంగా మారింది. దిల్లీ నుంచి పిలుపుకోసం ఎదురుచూస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఆదివారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యతో పునరాలోచనలో పడ్డారు. రాష్ట్ర నేతల మధ్య మొదలైన గందరగోళాన్ని వారే పరిష్కరించాలని ఖర్గే చేసిన వ్యాఖ్యలపై సోమవారం ముఖ్యమంత్రి స్పందించారు. తాను అధిష్ఠానంతో మాట్లాడినప్పుడు త్వరలో మేమే నిర్ణయిస్తామని హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ, అధిష్ఠానమే ఈ సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

పార్టీకంటే ఎవరూ ఎక్కువ కాదు

పార్టీలో అందరూ సమానమే. కార్యకర్తల నుంచి నేతల వరకు సమష్టి కృషితోనే పార్టీ ప్రగతి సాధ్యమని ఖర్గే చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి స్వాగతించారు. పార్టీకంటే ఎవరూ ఎక్కువ కాదన్నారు. స్థానిక నేతలే అయోమయాన్ని సృష్టించారన్న వ్యాఖ్యలను ఖండించారు. ఇక కె.రాజణ్ణతో డీకే శివకుమార్ భేటీపై స్పందించిన ముఖ్యమంత్రి.. పార్టీలో ఇది సహజమే. పీసీసీ అధ్యక్షులైన డీకేతో పార్టీ నేతలు భేటీ అవటంలో రాజకీయం లేదన్నారు. కానీ తానే కె.రాజణ్ణను అపెక్స్ బ్యాంకు అధ్యక్షులుగా నియమించానన్న డీకే ప్రకటనను ముఖ్యమంత్రి ఖండించారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఎస్.ఎం.కృష్ణ ఉండగా ఆయనే నియామకాలు చేపడతారు కదా? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

సోదరుల్లా ఉండాలి

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు సోదరుల్లా పని చేసుకుపోవాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్‌పైలెట్ అన్నారు. ఆయన సోమవారం కేపీసీసీ కార్యాలయంలో అధికార పంపిణీపై మాట్లాడుతూ డీకే, సిద్ధరామయ్యలు పరస్పరం సోదరుల్లా వ్యవహరిస్తారు. ఈ నాయకత్వ మార్పు విషయంలోనూ ఇదే తీరు కొనసాగించాలన్నారు. గతంలో అశోక్ గహ్లోత్, సచిన్ పైలెట్ మధ్య ఇదే తరహా అధికార పంపిణీ సమస్య రాగా అధిష్ఠానం పరిష్కరించలేకపోయిన విషయాన్ని గుర్తు చేయగా, అందరూ అధిష్ఠానం సూచనను అనుసరించాలన్నారు. రాష్ట్రాల నాయకత్వంపై వారికే నిర్ణయాధికారం ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో నేతలంతా సమష్టిగా ఉండాలని పైలెట్ సూచించారు.

జనవరిలో రాయచూరు ఉత్సవం

మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి నితీశ్

రాయచూరు, న్యూస్‌టుడే : ఏడాది జనవరి 29 నుంచి 31 వరకు రాయచూరు ఉత్సవం జరపాలని తీర్మానించామని, జిల్లా, తాలూకా అధికారులు, ఉద్యోగులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని జిల్లా పాలనాధికారి నితీశ్ ఆదేశించారు. జిల్లా పాలనాధికారి సభా భవనంలో ఉత్సవంపై సోమవారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ నిర్వహణకు నియమించిన వివిధ సమితులకు అప్పగించిన బాధ్యతను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఉత్సవం జరిగే మూడు రోజులు ఏడు నియోజక వర్గాల ప్రజలు అత్యధికంగా తరలి వచ్చేలా ప్రచారం చేపట్టాలని కోరారు. వాహనాల పార్కింగ్ వ్యవస్థ, బస్సులు నడిపేందుకు ముందుగానే ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ మాట్లాడుతూ ఉత్సవాలను వైభవంగా నిర్వహించి రాష్ట్ర స్థాయిలో కీర్తి తేవాలని కోరారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, ఉప కమిషనర్ సంతోషరాణి, జిల్లా అదనపు పాలనాధికారి శివానంద, రాయచూరు విభాగం కమిషనర్ గజానన బాళె తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్య సంరక్షణ

జాతాలో నడుస్తున్న మంత్రి, అధికారులు

రాయచూరు, న్యూస్‌టుడే : సిరిధాన్యాల, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పౌరుల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం నగరంలో జాతా జరిగింది. చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు జడ్పీ కార్యాలయం ఆవరణలో బెలూన్లు వదలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు, సేంద్రియ ఉత్పత్తులతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. కళాకారుల తప్పెట్లు, రైతుల నృత్యాల మధ్య జాతా జిల్లా న్యాయస్థానం, వ్యవసాయ శాఖ కార్యాలయం రహదారి, బసవేశ్వర కూడలి, డీసీ బంగ్లా రోడ్డు మీదుగా వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయానికి చేరింది. జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ, ఉప కులపతి డాక్టర్ ఎం.హనుమంతప్ప, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త నిర్దేశకుడు ప్రకాశ్ చౌహ్వాణ్, జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా, వ్యవసాయ పరికరాల విక్రేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు పొడిగించాలని కమ్మవారి సంఘం వినతి

ఎంపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే : విశాఖ-మహబూబ్‌నగర్ రైలును రాయచూరు వరకు పొడిగింపు నిర్ణయం త్వరగా తీసుకునేలా ఒత్తిడి తేవాలని తాలూకా కమ్మవారి సంఘం పెద్దలు ఎంపీ కుమార నాయక్‌కు విజ్ఞప్తి చేశారు. సంఘం మాజీ అధ్యక్షుడు సంక్రాంతి వెంకటేశ్వరరావు, పి.టి.ఆనందరావు, ప్రముఖులు సూర్యదేవర నాగేశ్వరరావు, బి.కొండయ్య, రమేశ్ (సీతానగర్ క్యాంపు) సోమవారం రాయచూరులో ఎంపీతో భేటీ అయ్యారు. గత వారం పార్లమెంట్‌లో రైల్వేశాఖ మంత్రి వైష్ణవ్‌కు రైలును పొడిగించాలని లేఖ ఇవ్వడంపై ధన్యవాదాలు తెలిపారు. రైల్వే బడ్జెట్ లోపు ఆదేశం వెలువడేలా ఒప్పించాలని కోరారు. నెలాఖరున దిల్లీలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. రాయచూరు స్టేషన్‌లో ఏడాదికి పైగా లిఫ్టులు ఆగిపోయి, వృద్ధులు ప్లాట్‌ఫారం దాటేందుకు బ్యాటరీ ఆధారిత వాహనం పనిచేయక, క్యాంటీన్ లేక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ప్రతినిధులు ఏకరవు పెట్టారు. నూతన రైల్వేస్టేషన్ నిర్మాణం పూర్తి అయ్యే వరకు ప్రస్తుత లిఫ్టులు కొనసాగించాలని కోరగా.. అధికారులతో చర్చిస్తానని ఎంపీ భరోసా ఇచ్చారు.

ప్రమాదంలో దంపతుల దుర్మరణం

రాయచూరు, న్యూస్‌టుడే : దేవదుర్గ పట్టణానికి దగ్గర్లోని నగర గుండా గ్రామ రహదారిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. మృతులను రంజాన్ ఆలీ (30), హసీనాబేగం ఆలీ (25)గా గుర్తించారు. దేవదుర్గ రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాలు. భార్యాభర్తలు బెకలల్ గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై దేవదుర్గకు వెళుతుండగా వెనుక నుంచి ట్రాక్టర్ బైకును ఓవర్‌టేక్ చేయబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. కింద పడిన హసీనా బేగంకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలారు. తీవ్రగాయాలైన రంజాన్‌ను దేవదుర్గ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరివార తాలూకా లక్ష్మింపల్లి గ్రామానికి చెందిన యల్లప్ప (51) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం రాత్రి సికిలక్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొంది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన కారును చోదకుడు ఆపకుండా వెళ్లిపోయాడు. మృతుడికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లూప్ వంతెనపై రయ్..రయ్..

హెబ్బాళ్ అవుటర్ రింగ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన లూప్ ఉపరితల వంతెనపై వాహనాల రాకపోకలు ప్రారంభం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: బెంగళూరు నగరంలోని హెబ్బాళ్ అవుటర్ రింగ్ రోడ్డు కూడలిలో సంచార రద్దీ నియంత్రణ కోసం నిర్మించిన లూప్ ఉపరితల వంతెనపై సోమవారం నుంచి వాహన సంచారానికి అధికారులు అనుమతించారు. యలహంక, జక్కూరు, అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మేక్రి కూడలి వైపు సంచరించే వాహనాల కోసం లూప్ ఉపరితల వంతెన నిర్మించారు. లూప్ ఉపరితల వంతెనపై ప్రయోగాత్మకంగా వాహనాల రాపోకలకు అనుమతించడంతో ఈ మార్గంలో సంచార రద్దీ కొంత మేరకు అదుపులోకి వచ్చిందని సంచార పోలీసులు తెలిపారు. నిన్నటి వరకు ఉన్న సంచార రద్దీ సోమవారం ఉదయం నుంచి అదుపులోకి వచ్చిందన్నారు. వంతెనలోనే బీడీఏ లూప్ ఉపరితల వంతెనను నిర్మించారు.

దురుద్దేశంతోనే ఉపాధి పథకం పేరు మార్పు

నినాదాలు చేస్తున్న మహిళలు

రాయచూరు, న్యూస్‌టుడే : గ్రామీణ కూలీలు, కార్మికుల ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే వ్యూహంలో భాగంగానే ఉపాధి పథకం పేరు మార్చారని 'గ్రామీణ కూలీ కార్మికుల సంఘటన' ఆరోపించింది. వీబీజీ-రామ్‌జీ నామకరణం చేయటాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం నగరంలోని టిప్పుసుల్తాన్ ఉద్యానవనంలో ధర్నా చేపట్టింది. పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహిళలు పాత పేరును పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు విద్యా పాటిల్, జసవరాజ్, గురురాజ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు, ఉద్యమ నాయకులతో చర్చించకుండా చట్టాన్ని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపులో రాష్ట్రాలపై భారం పెంచటం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నదని హెచ్చరించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం గాంధీ ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు స్పష్టమైందన్నారు. ఉపాధి వలసలను సంపూర్ణంగా అడ్డుకునేందుకు పథకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తలు ప్రతినిధులు కృష్ణప్రసాద్, సుమలత, పార్వతి తదితరులు ఉన్నారు.

పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

నిందితుడి అరెస్టు

ఉడుపి, న్యూస్‌టుడే: పాకిస్థాన్‌కు రక్షణ శాఖ సమాచారాన్ని విక్రయించుకుంటూ పట్టుబడిన ఇద్దరు నిందితులకు సిమ్‌కార్డులను అందించిన ఆరోపణలపై హిరేంద్ర కుమార్ ఖడయాత్ (34)ను మల్పె రాణా పోలీసులు అరెస్టు చేశారు. గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందిన నిందితుడు మల్పెలోని కొచ్చిన్ షిప్ యార్డులో ఉద్యోగి. అక్కడే ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న రోహిత్, సంత్రి అనే కార్మికులకు హిరేంద్ర సిమ్ కార్డులు ఇచ్చాడు. వాటిని ఉపయోగించిన నిందితులు షిప్ యార్డుకు వచ్చే భారతీయ సేనకు చెందిన నౌకల నంబర్లను పాకిస్థాన్‌కు పంపిస్తూ పట్టుబడ్డారు. విచారణలో వారికి సిమ్ కార్డులు ఇచ్చిన హిరేంద్ర వివరాలు గుర్తించారు. కార్యాచరణ చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

సకలేశపుర స్వామి సేవలో సుధామూర్తి

హాసన, న్యూస్‌టుడే: ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సుధామూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి సకలేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకున్నారు. దర్శనానికి ముందు సకలేశపురంలోని స్వామి వారి ఆలయానికి వచ్చి నేలపై కూర్చుని పూజ చేసుకున్నారు. ఆలయానికి వచ్చిన మహిళా భక్తులకు ఆమె వాయినం ఇచ్చారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే సిమెంట్ మంజు ఆమెకు భగవద్గీతను ఇచ్చి గౌరవించారు. సకలేశపురలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రాజ్యసభ సభ్యురాలి నిధులు లేదా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా నిధులు విడుదల చేయాలని ఆమెకు వినతి పత్రం ఇచ్చారు.

చిన్నస్వామిలో ప్రత్యేక హోమాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: చిన్నస్వామి క్రికెట్ మైదానంలో ప్రత్యేక హోమాలు, మహాపూజను సోమవారం నిర్వహించారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో మైదానం వెలుపల జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 59 మంది గాయపడ్డారు. మళ్లీ ఐపీఎల్, ఇతర మ్యాచ్‌లను నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఇటీవలే అనుమతి మంజూరు చేసింది. బుధవారం నుంచి స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ప్రతినిధులు స్టేడియం ఆవరణలో సుదర్శన హోమం, నవగ్రహ పూజ, గణపతి పూజలను ఆరుగురు అర్చకులతో చేయించారు.

482 మంది వలసదారుల గుర్తింపు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే: వేర్వేరు కారణాలతో దేశంలోకి వచ్చి, కర్ణాటకలో తలదాచుకున్న 482 మంది విదేశీ వలసదారులను పోలీసులు గుర్తించారు. బెంగళూరు (344), బెంగళూరు గ్రామీణ జిల్లా (49), మంగళూరు (41), శివమొగ్గ (12), కోలారు (12), ఉడుపి (10), చిత్రదుర్గ (6), ఉత్తర కన్నడ (4), ధార్వాడ (2), తుమకూరు (1), కొడగు (1)లలో వీరు దొరికిపోయారు. నకిలీ ఆధార్, ఇతర గుర్తింపు కార్డులను తయారు చేయించుకుని వీరు ఇక్కడే ఉంటున్నారని గుర్తించారు. వారిని న్యాయస్థానాల ముందు హాజరు పరచి వారి దేశాలకు పంపించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

తమ కష్టాల్ని వెల్లడిస్తున్న అతిథి అధ్యాపకులు

అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాల్సిందే

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా సేవలందిస్తున్న 11 వేల మందిని ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో రోడ్డున పడేస్తోందని వారు వాపోయారు. పాతికేళ్లుగా సేవలందుకుని 6500 మందిని ఇళ్లకు పంపించేసింది. వాళ్లంతా నేడు వేరే చోట ఎటువంటి పనులు చేయలేక గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నారు. ఎన్నికల ప్రణాళికలో మమ్మల్ని పర్మినెంటు చేస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు తప్పించుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అతిథి ఉపన్యాసకుల సంక్షేమ సంఘం రాష్ట్రశాఖ సభ్యుడు శంకర్ గురికార్ మాట్లాడుతూ.. విధుల నుంచి తొలగించిన ఉపన్యాసకులను తిరిగి తీసుకోవాలి, అందరి ఉద్యోగాలు పర్మినెంటు చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా 11 వేల మంది అధ్యాపకులు జనవరి 5న బెంగళూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి గృహం ముందు బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఆటలు, చదువుకు సమ ప్రాధాన్యం

కప్‌ను ప్రదానం చేస్తున్న ప్రవీణ్‌కుమార్

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా స్థాయిలో తొలిసారి అంతర పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలకు ఉత్తమ స్పందన లభించింది. జిల్లా టేబుల్ టెన్నిస్ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో అన్ని తాలూకాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యువజన సేవా, క్రీడాశాఖ అధికారి వీరేశ్ నాయక్ ప్రసంగిస్తూ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చేందుకు నిపుణులైన కోచ్‌లను నియమించినట్లు వెల్లడించారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టెన్నిస్ సంస్థ అధ్యక్షుడు యు.లక్ష్మినారాయణ మాట్లాడుతూ మరుగున పడిన క్రీడాకారులను గుర్తించేందుకు అంతర విద్యాలయాలు టోర్నీ ఏటా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కెనరా బ్యాంకు (స్టేషన్ బ్రాంచి) మేనేజర్ ప్రవీణ్‌కుమార్ విజేతలకు కప్, ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు. చదువుకు, ఆటలకు రెండింటికీ సమ ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. బోధకులు, తల్లిదండ్రులు క్రీడలు ఆడేలా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఆయుర్వేద కళాశాల అధ్యాపకుడు వంశి, టెన్నిస్ సంస్థ ప్రతినిధి వీరణ్ణ తదితరులు పాల్గొన్నారు.

పది జిల్లాల్లో ఎల్లో అలర్ట్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: శీతల పవనాల జోరు ఎక్కువైంది. బీదర్, కలబురగి, రాయచూరు, విజయపుర, యాదగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను, బెళగావి, బాగలకోటె, కొప్పళ, గదగ, ధార్వాడ, హావేరి, బళ్లారి, దావణగెరె, చిత్రదుర్గ, శివమొగ్గ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. బళ్లారి, బెంగళూరు గ్రామీణం, బెంగళూరు, చిక్కబళ్లాపుర, చిత్రదుర్గ, దావణగెరె, కోలారు, మండ్య, రామనగర, చిక్కమగళూరు, శివమొగ్గ, హాసన, కొడగు, చామరాజనగర, మైసూరు, తుమకూరు, విజయనగర జిల్లాల్లో పొడి గాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వారాంతం వరకు శీతల గాలుల తీవ్రత ఉంటుందని ప్రకటించారు.

భుజాలెందుకు తడుముకుంటున్నారు?

వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న సిద్ధరామయ్య

మైసూరు, న్యూస్‌టుడే: గుమ్మడికాయల దొంగ అంటే భాజపా నాయకులు భుజాలు ఎందుకు తడుముకుంటున్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని నెలకొల్పే వారిని కట్టడి చేసేందుకు తీసుకువచ్చిన చట్టంపై కమలనాథులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మైసూరులో తన నివాసం వద్ద సోమవారం జనతాదర్శన్‌ను నిర్వహించారు. అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో మాట్లాడారు. ప్రాంతీయ, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టేవారిని అడ్డుకుని, శిక్షించేందుకు ఈ చట్టం సహకరిస్తుందని పేర్కొన్నారు. గత 23 నెలలుగా గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులను నగదు చెల్లిస్తూ వచ్చామని, ఖజానా ఖాళీ అయితే, నిధులు ఇవ్వడం సాధ్యమా అని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించిందని భాజపా తాను చేసిన ఆరోపణలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పీఠం మార్పునకు సంబంధించి ఇప్పటికే తాను శాసనసభ సమావేశాల్లో స్పష్టం చేశానని గుర్తు చేశారు. పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి కాంగ్రెస్‌లో నేతలంతా కట్టుబడి ఉంటారని తెలిపారు. మాజీ మంత్రి రాజణ్ణ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ భేటీ అయ్యారు కదా అన్న ప్రశ్నకు ఆయన పార్టీ అధ్యక్షుడని, అవసరానికి అనుగుణంగా ప్రతి ఎమ్మెల్యే శివకుమార్‌ను భేటీ అయితే తప్పేమిటని సిద్ధు ప్రశ్నించారు.

60.16 లక్షల మందికి పోలియో చుక్కలు

బెంగళూరు(ఆడుగోడి),న్యూస్‌టుడే: జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా 60.16 లక్షల మంది ఐదేళ్లలోపు బాలలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. 62.40 లక్షల మంది బాలలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్న 96 శాతం చుక్కలు వేసినట్లు తెలియజేశారు. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార పరిధిలో 10.77 లక్షలు, బెంగళూరు నగర జిల్లా పరిధిలో 1.69 లక్షలు, బెంగళూరు గ్రామీణ జిల్లాలో 1.13 లక్షలు, బళ్లారి జిల్లాలో 1.19 లక్షల మంది బాలలకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు.

అధ్యక్ష స్థానానికి భూపనగౌడ రాజీనామా

సిరివార, (మాన్వి) : స్థానిక పట్టణ పంచాయతీ అధ్యక్షుడు వై.భూపనగౌడ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. రాయచూరు సహాయ అధికారిని కలిసి ఆయన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. సిరివార 11వ వార్డు నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. తొలుత ఈ వార్డు నుంచి శరణబసవ నాగోలి ఎన్నికయ్యారు. ఆయనకు ప్రభుత్వ ఉద్యోగం రావటంతో రాజీనామా చేశారు. మొత్తం 20 స్థానాలు ఉండగా కాంగ్రెస్ 9, భాజపా 6, జనతాదళ్ 3, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికయ్యారు. తదుపరి పంచాయతీ పరిణామాలు ఏవిధంగా ఉంటాయో చూడాలి.

నవోదయ ఫార్మసీ కళాశాలకు ఎక్సలెన్సీ అవార్డు

అవార్డు స్వీకరిస్తున్న దొడ్డయ్య

రాయచూరు, న్యూస్‌టుడే : నవోదయ ఫార్మసీ కళాశాలకు 'ది ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డు' దక్కింది. బెంగళూరులో జరిగిన 74వ ఇండియన్ ఫార్మసూటికల్ కాంగ్రెస్ సమావేశంలో అసోసియేషన్ ఆఫ్ ఫార్మసూటికల్ టీచర్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఆచార్య మిలింద్ ఉమేకర్. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ హెచ్.దొడ్డయ్యకు ప్రదానం చేశారు. అకడమిక్ శ్రేష్ఠత, నాణ్యమైన, మెరుగైన బోధనలు, విద్యార్థుల భవిష్యత్తుపై నిబద్ధత, పరిశోధనల విస్తరణల ఆధారంగా ఎంపిక చేశారు. కళాశాలల అధ్యక్షుడు సుంకి రాజేంద్రరెడ్డి, డైరెక్టర్ సుంకి అమృతరెడ్డి, రిజిస్ట్రార్ తాడిపత్రి శ్రీనివాస్, ఆయా విభాగాల అధ్యాపకులు, సిబ్బంది దొడ్డయ్యను అభినందించారు.

ధ్యానం, యోగాతో మానసిక ఉల్లాసం

ఉపన్యసిస్తున్న గజానన బాళె

రాయచూరు, న్యూస్‌టుడే : ధ్యానం, యోగాతో సంపూర్ణ ఆరోగ్యమే కాక ఉత్సాహం, ఉత్తేజం కలుగుతుందని రాయచూరు విభాగం సహాయ కమిషనర్ (ఎ.సి.) గజానన బాళె పేర్కొన్నారు. ఇక్కడి బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం రాత్రి ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా బాళె ప్రసంగిస్తూ తాను ప్రతి రోజు గంట సేపు ధ్యానం చేసినందునే ఆత్మ విశ్వాసం పెరిగి కేఏఎస్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తన సిబ్బంది ధ్యానం, యోగా చేసేలా ప్రోత్సహిస్తానన్నారు. కలబురగి విభాగం సమాచార కమిషనర్ వెంకటసింగ్ మాట్లాడుతూ మనిషిని సన్మార్గం వైపు నడిపించే శక్తి వాటికి ఉందన్నారు. విశ్వవిద్యాలయం సంచాలకురాలు స్మితా ఉపన్యసిస్తూ భగవంతుడిని స్మరించుకుని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితానికి సార్థకత చేకూర్చుకోవాలని అభిలషించారు. నిత్యం గంట సేపు యోగా, ధ్యానం చేయడం అలవరచుకోవాలని ఆమె సూచించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్, ఏజెంట్లు, గుర్కాలు, సెక్యూరిటీ గార్డులకు మాన్వి సహకార బ్యాంకు సభాప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వెటర్లు, దుప్పట్లు అందజేశారు. అధ్యక్షుడు ఎం.నాగరాజ్ మట్లాడుతూ తెల్లవారుజామునే పేపర్లు ఇంటింటికీ చేరవేయటంలో పేపర్ బాయ్స్ కీలకంగా నిలుస్తున్నారన్నారు. రాత్రి పూట గస్తీ తిరిగే గూర్కాలు, కార్యాలయాలు, కట్టడాల వద్ద సెక్యూరిటీ గార్డుల సమస్యలను గమనించి ఉడతాభక్తిగా సాయం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఐఎంఏ మాజీ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణీ మాన్వికర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్.ముత్తురాజ్‌శెట్టి, విప్రసంఘం అధ్యక్షుడు ముద్దురంగప్ప, క్లబ్ నిర్వాహకులు రామలింగప్ప, శాంతమూర్తి, రామరాజు, ఈరణ్ణమర్లట్టి, వెంకటేశ్ ఇల్లూరు, డాక్టర్ బసవరాజ్, శంభులింగయ్యస్వామి. పత్రికా పంపిణీదారుల సంఘం అధ్యక్షుడు బసవనగౌడ మేటి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

22-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1613.61	1628.33
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	70	1.201
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,064	7,203
నీటి నిల్వ (టి.ఎం.సి)	45.202	87.924

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

ఈనాడు ఒడిశా

'థార్' వాహనాల కొనుగోలులో గోల్‌మాల్

దర్యాప్తునకు మంత్రి ఆదేశం

గణేశ్‌రామ్ సింగ్ ఖుంటియా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అటవీశాఖ యంత్రాంగం 2024 సంవత్సరారంభంలో రూ.7 కోట్లు వెచ్చించి 51 మహీంద్రా థార్ వాహనాలు కొనుగోలు చేసింది. తర్వాత ఆ జీపులకు రీమోడల్ చేయడానికి మరో రూ.5 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో భారీగా నిధులు గోల్‌మాల్ అయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. దీనిపై అటవీ, పర్యావరణ శాఖల మంత్రి గణేష్ రామ్‌సింగ్ ఖుంటియా సోమవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ థార్ వాహనాల కొనుగోలులో అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలిసినందున సమగ్ర దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పీసీసీఎఫ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

ముగ్గురి మృత్యువాత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఢెంకనాల్ జిల్లా కంటాబణియా సమితిలోని ఆసన్‌భరి గ్రామంలో సోమవారం ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఇద్దరు కుమారులు అస్వస్థతతో కన్నుమూశారు. గొలాప్‌సాహు, ఆమె కుమారులు భరత్ సాహు, బిటు సాహు ఆదివారం రాత్రి కోడి కూర, పాలకూర, స్నాక్స్ తిన్నారు. తర్వాత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమవారం ఉదయం అనుగుల్ జిల్లా ఆసుపత్రిలో చేర్పించిన కొద్దిగంటల్లో ముగ్గురూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం తర్వాత పూర్తి వివరాలు స్పష్టమవుతాయన్నారు. ఫుడ్ పాయిజన్ అయ్యుండొచ్చునన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చెప్పడం వరకు భళా... కొనుగోళ్లలో డీలా

కొనసాగుతున్న అన్నదాతల ఆందోళనలు

బరగఢ్ జిల్లా బట్లీ మండీ వద్ద ధాన్యం బస్తాలతో రైతుల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కలహండి, సోన్‌పూర్, బరగఢ్ జిల్లాల్లోని టి.రాంపూర్, బినికా, బట్లీ, సోహెలా ప్రాంతాల్లోని మండీల వద్ద అన్నదాతల ఆందోళనలు సోమవారం కూడా కొనసాగాయి. సంబల్‌పూర్‌లోని కచింద వద్ద రాస్తారోకో చేశారు. ప్రతి గింజ కొనుగోలు చేస్తామని పాలకులు చెబుతుండగా, మండీల నిర్వాహకులు కొనుగోలుకు నిరాకరిస్తున్నారు, మరోవైపు టోకెన్లు ఇవ్వడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండీలు తెరవడానికి ముందుగా ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కృష్ణచంద్ర పాత్ర్ మండీల నిర్వాహకులు, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడారు. కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉండటంతో మంగళవారం (23న) భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు కానుంది. వ్యవసాయ శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉప ముఖ్య మంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, మంత్రులు కృష్ణచంద్రపాత్ర్ (పౌరసరఫరా, ఆహారం), ప్రదీప్ బలసామంత (సహకారం)లు పాల్గొంటారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు పరిశీలించి చర్యలు తీసుకుంటారని తెలిసింది.

నాల్కోకు 'ఫర్ ఎక్స్‌లెంట్' పురస్కారం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడి నాల్కోకు 'ఫర్ ఎక్స్‌లెంట్' పురస్కారం లభించింది. క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నోయిడాలో ఆదివారం జరిగిన 39వ ఎన్‌సీక్యూసీ-2025 జాతీయ సదస్సులో దేశంలో వివిధ ప్రతినిధులు పాల్గొన్నారు. అందులో దమన్‌జోడిలో అల్యూమినా రిఫైనరీ కాంప్లెక్స్ మెకానికల్ రిపేర్ షాపులో పనిచేస్తున్న క్వాలిటీ సర్కిల్ టీం 'దివ్యశక్తి' పర్ ఎక్స్‌లెంట్ పురస్కారాన్ని అందజేశారు. నాల్కో ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అత్యున్నత అవార్డు సాధించిన క్వాలిటీ సెల్‌కు నాల్కో, సీఎండీ బి.పి.సింగ్, కార్యనిర్వాహక సంచాలకులు నిరంజన్ సామల్ తదితరులు అభినందించారు.

పురస్కారం అందుకుంటున్న నాల్కో ఉన్నతాధికారులు, ఉద్యోగులు

మనుగడ కోసం మొక్కలు నాటండి: సింగ్‌దేవ్

వేదికపై మొక్కకు నీరు పోస్తున్న సింగ్‌దేవ్, ఇతర అతిథులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పారిశ్రామికవాడగా ఝార్సుగుడ విస్తరిస్తున్న నేపథ్యంలో మనుగడ కోసం ప్రతిఒక్కరు మొక్క నాటి కాలుష్యానికి తెరదించాలని ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్‌సింగ్‌దేవ్ కోరారు. సోమవారం ఝార్సుగుడ వచ్చిన సింగ్‌దేవ్ పారిశ్రామికవాడ సందర్శించారు. అనంతరం ప్రభుత్వ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మొక్కల పెంపకంపై విద్యార్థులు జన చైతన్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో బరగఢ్ ఎంపీ ప్రదీప్ పురోహిత్, ఝార్సుగుడ ఎమ్మెల్యే టంకధర్ త్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగం ఇక పరుగులు

సీఎం మోహన్ చరణ్ మాఝి

వివరాలు వెల్లడిస్తున్న ముఖ్యమంత్రి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పారిశ్రామిక రంగం ఇక పరుగులు తీస్తుందని వికసిత్ భారత్-2047 ధ్యేయం నెరవేర్చడంలో ఒడిశా వెన్నెముకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. హైదరాబాద్ పర్యటన వివరాలు సోమవారం భువనేశ్వర్‌లోని తన కార్యాలయంలో విలేకర్లకు వివరించిన సీఎం 2026 సంవత్సరం రాష్ట్రానికి శుభాలు చేకూరుస్తుందని, అభివృద్ధే అజెండాగా ముందుకెళతామని తెలిపారు. తన హైదరాబాద్ పర్యటన సానుకూల ఫలితాలిచ్చిందని, ప్రముఖ కంపెనీల అధినేతలతో ముఖాముఖీ చర్చించినట్లు తెలిపారు. రూ.67 వేల కోట్ల పెట్టుబడులకు బాటలు పడ్డాయని, 56 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ కంపెనీ (బీడీసీ) సందర్శించామని, ఇక్కడ రక్షణ రంగానికి అవసరమవుతున్న ఉత్పత్తులు జరుగుతున్నాయని, ఒడిశాలోనూ దీన్ని సాకారం చేయాలని సంకల్పించామన్నారు. 2025 జనవరిలో భువనేశ్వర్‌లో ఉత్కర్ష ఒడిశా పెట్టుబడిదారుల సదస్సు చేపట్టిన తర్వాత రాష్ట్రానికి ఇంతవరకు రూ.4,38,224 కోట్ల పెట్టుబడులొచ్చాయన్నారు. రాష్ట్రం ఫార్మా, ఐటీ, పవర్, టెక్నాలజీ, సెమీ కండక్టర్, ఆగ్రో, ఉక్కు, అల్యూమినా రంగాల్లో ముందంజ వేస్తోందని, త్వరలో మరికొన్ని ఒప్పందాలు కుదరనున్నాయని మోహన్ చెప్పారు.

మహిళను హత్యచేసి ఆమె స్కూటీపైనే పరారీ

సుచిత్ర ఖుంటియా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో దుండగులు చొరబడి మహిళను హత్యచేసి ఆమె స్కూటీపైనే పరారైన ఘటన ఆదివారం అర్ధరాత్రి కలహండిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ధర్మాగఢ్ పోలీసుస్టేషన్ పరిధి గొడియాజారలో సుచిత్ర ఖుంటియా (60) కుటుంబం నివాసముంటోంది. ఆదివారం రాత్రి ఆమె భర్త, కుమారుడు ఊర్లో లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు ఆమె ఇంట్లోకి చొరబడ్డారు. ఆమెను హత్యచేసి ఇంట్లో నగదు, విలువైన సామగ్రిని దోచుకున్నారు. అనంతరం సుచిత్ర స్కూటీపైన పరారయ్యారు. పోలీసుల పెట్రోలింగ్ వాహనాన్ని గమనించిన దుండగులు స్కూటీని బిజూ ఎక్స్‌ప్రెస్ హైవే పక్కన వదిలేసి పరారయ్యారు. బాధిత కుటుంబీకులు ఊర్లో లేనందున దోపిడీకి గురైన నగదు వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. ఘటనా స్థలానికి జాగిలంతో పోలీసులు చేరుకొని, సైంటిఫిక్ బృందం ఆధారాలు సేకరించినట్లు వెల్లడించారు.

ఆద్యంతం ఆసక్తికరం ధనుయాత్ర ప్రదర్శన

రేపటి నుంచి బరగఢ్‌లో నాటకం


ధనుయాత్ర వేదిక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ద్వాపర యుగానికి ఎంతో ప్రత్యేకత ఉంది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం శ్రీమన్నారాయణుడు కృష్ణావతార మెత్తాడు. బాల్యంలో ఎంతోమంది రాక్షసులను సంహరించిన పరమాత్మ కంసాది దానవులను వధించి మానవాళికి ఊరటనిచ్చాడు. తర్వాత జరిగిన కురుక్షేత్ర సంగ్రామంలో భాగంగా గీతాచార్యునిగా మారి భగవద్గీతను మానవాళికి అందించి వేదాంతసారాన్ని బోధించాడు. ఇది నాటి యదార్థగాథ కాగా, బరగఢ్ జిల్లా కేంద్రంలో ధనుర్మాసంలో ఏర్పాటయ్యే ధనుయాత్రలో కృష్ణుని లీలలు చూసి తీరాల్సిందే.

24 నుంచి 3 వరకు

వసుదేవ, దేవకిలను కంసుడు చెరబట్టిన నుంచి ఆయన అంతం వరకు విశాలమైన రంగస్థలంపై ప్రదర్శితమయ్యే నాటకం ఆద్యంతం ఆసక్తికరం. భారతదేశంలో ఈ తరహా ప్రదర్శన ఎక్కడా లేదు. ఎంపిక చేసిన 200 మంది కళాకారులు తమ పాత్రల్లో జీవిస్తారు. పురవీధుల్లో కంసుని ఊరేగింపు, ఆయన దర్బారుకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారుల రాక, పాలన గురించి రాక్షసరాజు వారికి ప్రశ్నించి జవాబులు రాబట్టడం ధనుయాత్ర ప్రత్యేకత. బలరామ, కృష్ణుల పుర విహారంలో బాలలు, వృద్ధులు, ముత్తయిదువులు నీరాజనాలు పట్టే దృశ్యాలూ ప్రదర్శితమవుతాయి. ఈ క్రమంలో మరోసారి ఈ యాత్రకు తెరలేస్తోంది. బుధవారం (24వ తేదీ) నుంచి జనవరి 3 వరకు వేడుకలు జరుగుతాయి.

ముస్తాబైన బరగఢ్

బరగఢ్‌వాసులు ఏడాదికాలం ఈ యాత్ర కోసం వేచి చూస్తారు. దూరప్రాంతాల్లో ఉన్న బంధుమిత్రులందర్నీ ఆహ్వానిస్తారు. దీనికి ముందుగా పట్టణాన్ని అందంగా ముస్తాబు చేస్తారు. రంగస్థలంపై నాటకం వరకే కాదు, అన్ని కూడళ్లలో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటవుతాయి. సంబల్‌పూర్ జానపద నృత్యాలు రంజింపజేస్తాయి. యాత్ర పర్యవేక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో సంఘం ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ఈసారి ఇది ఏర్పాటు కాగా మరింత ఆకర్షణీయం చేస్తామని నిర్వాహకులన్నారు.

కంస పాత్రధారి హావభావాలు (పాతచిత్రం)

గట్టి బందోబస్తు.. బరగఢ్ ధనుయాత్ర నేపథ్యంలో లక్షలాది మంది సందర్శకులొస్తారన్న అంచనాతో పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తుకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి, ఇతర మంత్రులంతా రానున్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ సోమవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ధనుయాత్ర రాష్ట్ర ప్రతిష్ఠ అని, ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తున్నట్లు చెప్పారు.

మినీ మారథాన్‌కు విశేష స్పందన

రన్ ఫర్ ఫన్‌లో పాల్గొన్న 1200 మందికిపైగా విద్యార్థులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాజధాని నగరం భువనేశ్వర్‌లో ఆదివారం నిర్వహించిన మినీ మారథాన్‌కు విశేష స్పందన లభించింది. సైనిక్ స్కూలు, ఒడిశా మైనింగ్ కార్పొరేషన్ సంయుక్తంగా 'రన్ ఫర్ ఫన్' పేరుతో నిర్వహించిన ఇందులో 1200 మందికిపైగా విద్యార్థులు, ఔత్సాహికులు పాల్గొనడం విశేషం. కాలుష్య రహిత భువనేశ్వర్‌లో భాగంగా పరిశుభ్రత, పచ్చదనం అంశాల లక్ష్యంతో దీనిని నిర్వహించారు. సీనియర్, జూనియర్ కేటగిరిలో నిర్వహించిన మారథాన్ గాంధీ మైదానం నుంచి మొదలై మాంచేశ్వర్ రైల్వే కాలనీ రోడ్, నాల్కో-కళింగ ఆసుపత్రి కూడలి, జయదేవ్ విహార్ తదితర ప్రాంతాల మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో 120 టెరిటోరియల్ ఆర్మీ బెటాలియన్ కమాండింగ్ అధికారి రోహిత్‌సింగ్ ముఖ్యఅతిథిగా, రాష్ట్ర ఎన్నికల కమిషనర్, విశ్రాంత ఐఏఎస్ మధుసూదన్ పాఢి, కమాండర్ మనోరమ పాఖెరియా గౌరవ అతిథులుగా పాల్గొని జెండా ఊపి మారథాన్ ప్రారంభించారు. సీనియర్, జూనియర్ బాలురు, బాలికల కేటగిరిలో వేర్వేరుగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా ట్రోఫీలను అందజేశారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

ఒడిశా మాదిరి సంఘం ఏర్పాటు చేయాలి

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి ట్రైబ్యునల్ ఆదేశం

మహానది

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహానది జల వివాదం పరిశీలనకు ఒడిశా ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కూడా సంఘం ఏర్పాటు చేయాలని ట్రైబ్యునల్ ఆదేశించింది. దిల్లీలో సోమవారం జల వివాదానికి సంబంధించి ట్రైబ్యునల్ విచారణ చేపట్టింది. మహానది పరిస్థితి సమీక్షించడానికి ఒడిశా ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు ఒడిశా అడ్వకేట్ జనరల్ (ఏజీ) పీతాంబర ఆచార్య ట్రైబ్యునల్‌కు తెలియజేశారు. తదుపరి విచారణ ఫిబ్రవరి 7న జరగనుండగా, వెంటనే మంత్రివర్గ సంఘం ఏర్పాటు చేయాలని పొరుగు రాష్ట్రానికి ఆదేశించింది. 2026 ఏప్రిల్‌లో మహానది ట్రైబ్యునల్ పదవీకాలం ముగియనుండగా, కేంద్రం మళ్లీ పొడిగించే అవకాశం ఉంది. మరోవైపు రెండు రాష్ట్రాల అధికారుల స్థాయిలో చర్చలు కొనసాగుతున్నాయి.

చిట్‌ఫండ్ బాధితులకు శుభవార్త

మన్మోహన్ సామల్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: చిట్‌ఫండ్ బాధితులకు శుభవార్త. రూ.10 వేలలోపు సొమ్ము జమ చేసి మోసపోయిన వారికి చెల్లింపులు జరుగుతాయని ఆర్థికశాఖ అధికారవర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి. చిట్‌ఫండ్ కంపెనీల్లో చిన్నమొత్తాలు జమ చేసిన వారంతా జనవరి నెలాఖరులోగా తమ ప్రాంతాల్లోని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల (ఆర్.ఐ.) కార్యాలయాలకు వెళ్లి వారు జమ చేసిన మొత్తాలకు సంబంధించిన పత్రాలు సమర్పించాలి. ఇవి సమర్పించిన 15 రోజుల్లో చెల్లింపులు జరుగుతాయని అధికారవర్గాలు పేర్కొన్నాయి. దీనిపై భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ తొలుత చిన్న మొత్తాలు చెల్లింపులు జరుగుతాయని, రూ.5 లక్షల వరకు జమచేసిన వారికి తర్వాత చెల్లింపులు జరుగుతాయన్నారు. బిజద ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో చిట్‌ఫండ్ స్కాం జరగ్గా, నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. భాజపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధితుల సొమ్ము వాపసు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పామని, దీన్నిప్పుడు నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు.

రూ.200 కోట్లతో కొరాపుట్ అభివృద్ధి

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో జరుగుతున్న జాతీయ గిరిజన ఉత్సవాల నాలుగోరోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి మాట్లాడుతూ కొరాపుట్ జిల్లా ఇక వెనకబడి లేదని ప్రపంచవ్యాప్తంగా కొరాపుట్ జిల్లా ఖ్యాతి విస్తరించి ఉందన్నారు. జిల్లాలో ఖనిజ సంపద, ప్రకృతి అందాలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. ★ కొరాపుట్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కొరాపుట్ జిల్లాలో జలవనరుల అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.50 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గుప్తేశ్వరం శైవ పీఠాన్ని రూ.30 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. కొరాపుట్‌లో వైద్య కళాశాలకు అనుబంధ కోర్సులు అందజేసే కళాశాలల అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

పరబ్ వేదికపై మోహన్ చరణ్ మాఝి, ఇతర అతిథులు

చికిత్సలో నిర్లక్ష్యం?... యువకుడి మృతి

ప్రైవేటు ఆసుపత్రికి తాళం

ఆసుపత్రి బయట మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని కొత్త బస్టాండ్-గేటుబజారు కూడలి రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యం విషమించి ఓ యువకుడు మృతిచెందాడు. చికిత్సలో నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు యువకుడి మృతదేహంతో ఆసుపత్రి బయట ఆందోళన చేయడంతో ఆదివారం రాత్రంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే.. గంజాం జిల్లా జరడా ఠాణా పరిధిలోని డుంబాగడ గ్రామానికి చెందిన బిజయ ప్రధాన్ (30) అనే యువకుడికి రోడ్డు ప్రమాదంలో భుజం వద్ద ఎముక విరిగింది. తుంబ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు శనివారం స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడి కొందరి సూచన మేరకు ప్రధాన్ కుటుంబ సభ్యులు ఆయనను కొత్తబస్టాండు-గేటుబజారు కూడలి రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అదే రోజు రాత్రి ఆసుపత్రిలో బిజయకు ఎమ్కేసీజీ ఆసుపత్రికి చెందిన ఎముకల విభాగం వైద్యుడు శస్త్రచికిత్స చేశారు. చికిత్స అనంతరం బిజయ ఆరోగ్యం విషమించింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులతో కాగితాలపై బలవంతంగా సంతకాలు తీసుకున్నారు. అనంతరం బిజయను అంబులెన్స్‌లో ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పరీక్ష చేయించి ఆదివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేసినపుడు నిర్లక్ష్యం కారణంగా బిజయ మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ సాయంత్రం ప్రైవేటు ఆసుపత్రి బయట మృతదేహంతో ఆందోళనకు దిగారు. బ్రహ్మపుర ఎంపీ ప్రతినిధి మీనా ధ్యాన్‌సామంత్రాయ్ అక్కడికి చేరుకుని బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం, ఇతర బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండు చేశారు. స్థానిక బి.ఎన్.పూర్ ఠాణా అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని వారికి నచ్చజెప్పినా ఫలితం లేకపోయింది. రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ నిధి నుంచి రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించారు. గంజాం జిల్లా అదనపు వైద్యం, ప్రజారోగ్య అధికారి డాక్టర్ బిశ్వంభర బెహర అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్నవారికి నచ్చజెప్పడంతో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. చివరకు జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు చేరిన తొమ్మిది మంది రోగుల్ని ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించి ఆ ఆసుపత్రికి తాళం వేశారు. దీంతో ఆందోళనకారులు శాంతించి, మృతదేహంతో సొంతూరు వెళ్లిపోయారు.

నూతన సంవత్సర వేడుకల్లో శ్రీక్షేత్రంలో బందోబస్తు

గోపాలపూర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు సమీపించాయి. జనవరి 1న పూరీ శ్రీక్షేత్రానికి లక్షలాది మంది భక్తులు జగన్నాథ దర్శనానికి వస్తారని యంత్రాంగం అంచనా వేస్తోంది. సోమవారం ఆలయ కార్యాలయంలో పాలనాధికారి అరవింద పాఢి అధ్యక్షతన అధికారుల సమావేశం నిర్వహించారు. పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్ సింగ్ తదితరులంతా పాల్గొన్నారు. అనంతరం పాఢి విలేకర్లతో మాట్లాడుతూ క్రిస్మస్ నుంచి (డిసెంబరు 25) జనవరి ప్రథమార్ధం (మకర సంక్రాంతి) వరకు శ్రీక్షేత్రానికి భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయన్న అంచనా ఉందన్నారు. డిసెంబరు 31 రాత్రి నుంచి జనవరి 1 వరకు రద్దీ అధికంగా ఉంటుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని దర్శనాలు, భద్రతకు ప్రాధాన్యమిచ్చామన్నారు. అపశ్రుతులకు తావీయకుండా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తారన్నారు. దర్శనాలకు సంబంధించి త్వరలో నిబంధనలు జారీ చేస్తామని, భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పోలీసు యంత్రాంగం ఆలయం లోపల, వెలుపల గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తుందని, వృద్ధులు, దివ్యాంగులు, తల్లుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామన్నారు.

సేవాయత్‌లకు గజపతి సూచనలు

అధికారుల సమావేశం తర్వాత పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ అధ్యక్షతన ఛత్తీసా నియోగుల (36 తెగల సేవాయత్ సంఘాల ప్రతినిధులు) సమావేశం జరిగింది. ధనుర్మాసం సేవలు, పుష్యపౌర్ణమి (జనవరి 3న) వేడుక, పురుషోత్తముని ప్రత్యేక సేవలపై చర్చించారు. సేవాయత్‌లు శ్రద్ధగా విధులు నిర్వహించాలని గజపతి కోరినట్లు తెలిసింది. కొంతమంది సేవాయత్‌లు తమ ఇబ్బందులు రాజు దృష్టికి తెచ్చారు. దీనిపై త్వరలో జరగనున్న పాలకవర్గం సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని గజపతి పేర్కొన్నట్లు తెలిసింది. సేవాయత్‌లతో రాజు భేటీ వివరాలు గోప్యంగా ఉంచారు.

సేవాయత్ ప్రతినిధుల సమావేశంలో రాజు గజపతి, పాలనాధికారి పాఢి

ఇష్టానుసారం యాత్రలు ధర్మ విరుద్ధం

అనంతరం గజపతి దివ్యసింగ్ దేవ్ విలేకర్లతో మాట్లాడుతూ విదేశాల్లో ఇష్టానుసారం రథయాత్రలు చేస్తున్నారని, ఇది ధర్మ విరుద్ధమన్నారు. ఇస్కాన్ ప్రతినిధులకు తాము పలుసార్లు దీని గురించి తెలియజేసినా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామి రథయాత్ర ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరిగేలా దృష్టి సారిస్తున్నామన్నారు.

బొగ్గుతో సాగునీటి వ్యర్థాల శుద్ధి

రవుర్కెలా ఎన్ఐటీ బృందం సరికొత్త రూపకల్పనకు నాంది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బొగ్గుతో ఇకపై సాగునీటి వ్యర్థాలను శుద్ధి చేసుకోవచ్చు. రవుర్కెలా ఎన్ఐటీకి చెందిన పరిశోధన బృందం ఇందుకోసం సరికొత్త రూపకల్పనకు నాంది పలికింది. దీనికి సంబంధించి ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ రీసెర్చ్‌లో తాజాగా ప్రచురితమైంది. ప్రొఫెసర్ ప్రదీప్ చౌదరి, రీసెర్చ్ స్కాలర్ స్మృతిస్మిత సాహు నేతృత్వంలో బృందం దీనిపై విస్తృతంగా పరిశోధనలు చేసింది. ఆ వివరాల ప్రకారం. . మన దేశంలో వ్యవసాయం సాగులో భాగంగా పురుగు మందులు, రసాయన ఎరువులు విస్తృతంగా వినియోగిస్తుంటారు. దీంతో ఆ రసాయన వ్యర్థాలు ఇతర నీటి వనరుల్లో కలిసి జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని పరిశోధకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రదీప్ మాట్లాడుతూ యూరప్‌లో ఇదివరకు నిషేధించిన పలు ప్రమాదకర పురుగు మందులను ఇప్పటికీ మన దేశంలో వినియోగిస్తున్నట్లు చెప్పారు. వీటివల్ల చాలా నీటి వనరులు కలుషితమవుతున్నాయని, వీటి స్థాయిని తగ్గించేందుకు పరిశోధనలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం వ్యవసాయం ముమ్మర సీజన్‌లో కటక్, ఖుర్దా, జగత్సింగ్‌పూర్‌లో సాగునీటి వ్యర్థాల నుంచి నమూనాలు సేకరించినట్లు వెల్లడించారు. వాటిలో రసాయనాల గాఢత ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) భద్రతా పరిమితులకు మించి ఉన్నట్లు తేలిందన్నారు. ఈ వ్యర్థాలు నదులు, సరస్సులు, ఇతర నీటి వనరుల్లో కలిసి జలాలు కలుషితమవుతున్నాయని స్పష్టం చేశారు. మనదేశంలో అధికంగా ఉత్పత్తి జరుగుతున్న తక్కువ నాణ్యతతో కూడిన బొగ్గు దీనికి పరిష్కార మార్గం కానుందని చౌదరి వెల్లడించారు. దీనిపై పరిశోధకురాలు స్మృతి స్పందిస్తూ తాము రూపొందించిన ప్రయోగాత్మక ప్రాజెక్టు ద్వారా పురుగు మందులు, ఎరువులతో కలుషితమవుతున్న వ్యర్థ జలాల శుద్ధిలో బొగ్గు కీలక పాత్ర పోషించాయన్నారు. ఆధునాతన పరికరాలు, ఇతరత్రా మెటీరియల్స్ వినియోగించి రూపొందిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.


ప్రాజెక్టు బోర్డు వద్ద ప్రదీప్, స్మృతి స్మిత

(c) eenadu

సామాజిక వెలి భరించలేకపోతున్నాం... 'కారుణ్య మరణానికి' అనుమతివ్వండి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'గ్రామంలో ఏడాదికిపైగా సామాజిక వెలికి గురయ్యాం. కుటుంబ సభ్యులంతా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాం. మా కుటుంబ సభ్యుల 'కారుణ్య మరణాని'కి అనుమతివ్వండి' అంటూ గంజాం జిల్లా దిగపొహండి సమితిలోని బాబులిబంధొ గ్రామానికి చెందిన సంతోష్ బెహర అనే వ్యక్తి అధికారులకు విన్నవించినట్లు వచ్చిన వార్తలు తీవ్ర సంచలనం రేపాయి. దిగపొహండి సమితి కార్యాలయంలో సోమవారం సంయుక్త అధికారుల 'స్పందన' (వినతుల స్వీకరణ) కార్యక్రమం జరిగింది. ఇందులో గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర సబ్ కలెక్టరు అవినాష్ కుమార్, అదనపు ఎస్పీ ఇతర అధికారులు పాల్గొన్నారు. దీనికి హాజరైన సంతోష్ అధికారులకు ఓ వినతిపత్రాన్ని ఇచ్చారు. సంతోష్ భార్య రంజి బెహర గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి పరాజయం పాలైంది. ఆ తర్వాత నుంచి గ్రామంలో ఒక వర్గం ఆ కుటుంబాన్ని సామాజికంగా వెలి వేసింది. గ్రామస్థులెవరూ వారి ఇళ్లల్లో జరిగే శుభకార్యాలకు సంతోష్ కుటుంబాన్ని ఆహ్వానించడంలేదు. గ్రామస్థులెవరైనా ఆ కుటుంబంతో మాట్లాడితే ఆ వర్గంవారు వారికి జరిమానా విధిస్తున్నారు. దీంతో కుటుంబ సభ్యులంతా తీవ్ర మానసిక ఒత్తిడి, వేధింపులకు గురవుతున్నామని, దీనిపై గతంలో పాలనాధికారికి విన్నవించినట్లు ఆయన తెలిపారు. అధికారుల సూచన మేరకు పోలీసుల్ని ఆశ్రయించానని, అయినా ఇంతవరకూ వారు చర్యలు తీసుకోలేదని సంతోష్ ఆరోపించాడు. చివరకు కుటుంబ సభ్యుల కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాలంటూ సంతోష్ అధికారుల్ని వేడుకున్నట్లు వార్తలొచ్చాయి. దీనిపై సరైన వివరాలకు 'న్యూస్‌టుడే' సాయంత్రం గంజాం పాలనాధికారిని ఫోనులో సంప్రదించినా ఆయన స్పందించలేదు.

మాజీ ఎమ్మెల్యే బిక్రం పండాను ఇరికించారు

● బిజద రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ జెనా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాజకీయ ఉద్దేశంతో బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే, బిజద గంజాం జిల్లా అధ్యక్షుడు బిక్రం కుమార్ పండాను కుట్ర చేసి ఇరికించారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ జెనా ఆరోపించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పితబాస పండా హత్య కేసులో అరెస్టయి బ్రహ్మపుర మండల కారాగారంలో ఉన్న బిక్రం పండాను సోమవారం ప్రతాప్ జెనా, ఇతర బిజద నాయకులు కలిశారు. అనంతరం కారాగారం బయట ప్రతాప్ జెనా విలేకరులతో మాట్లాడారు. న్యాయ వ్యవస్థపై సంపూర్ణ విశ్వాసముందని, బిక్రం పండా త్వరలోనే విడుదలవుతారని జెనా పేర్కొన్నారు. గంజాం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బిజద వ్యవస్థాపక దినోత్సవాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతాప్ జెనాతోపాటు మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రమేష్‌చంద్ర ఛ్యవ్‌పట్నాయక్, శ్రీకాంత్ సాహు, సూర్యచంద్ర బెహరా, పూర్ణచంద్ర స్వయిన్, జెడ్పీ ఉపాధ్యక్షులు రాజేశ్వరి దొర, బీఈడీఏ మాజీ అధ్యక్షుడు సుభాష్ మహారణా, పలువురు కార్పొరేటర్లు, ఇతర నాయకులున్నారు.

బ్రహ్మపుర మండల కారాగారం వద్ద ప్రతాప్ జెనా. చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు, బిజద నాయకులు

అంబరాన్నంటిన ఇడితాల్ సంబరాలు

రాయగడ-గుణుపురం, న్యూస్‌టుడే: సాంస్కృతిక ఇడితాల్ ఉత్సవం గుణుపురం సబ్ డివిజన్‌లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో గుణుపురం ఎమ్మెల్యే సత్యజిత్ గొమాంగో, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ గిరిధర్ గొమాంగో, ఆదివాసి కళ కళ్లర్ రంజన్ కోహార్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల జానపద నృత్యం

జోరిగావ్‌లో అన్నదాతల రాస్తారోకో

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా జోరిగావ్ సమితిలో బిజదనేత ప్రదీప్‌మాఝి నేతృత్వంలో కృషక్ మహాసంఘ్ తరఫున సోమవారం రాస్తారోకో జరిగింది. మండీల వద్ద మొక్కజొన్న ధరలు పడిపోవడం ప్రధాన కారణం. మండీలు సక్రమంగా నడవలేదని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో రాస్తారోకోకు దిగినట్లు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మొక్కజొన్న ధర క్వింటాల్ రూ.2,300 ఉండగా, ప్రస్తుతం రూ.1,700లకు పడిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. మాజీ ఎంపీ రమేష్ మాఝి, తదితర బిజద నేతలు ఆందోళనలో పాల్గొన్నారు.

రహదారిపై ధాన్యం బస్తాలు వేసి ఆందోళన చేస్తున్న అన్నదాతలు, బిజద నేతలు

చిప్స్ కర్మాగారాన్ని వేరే ప్రాంతానికి తరలించండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి ఉప్పలాడ పంచాయతీ పరిధిలోని బుర్జీగూడ గ్రామానికి చెందిన పలువురు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తమ ప్రాంతంలో తారుతో ఉన్న చిప్స్ కర్మాగారాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝికి అందజేశారు. దీనివల్ల కలుషిత వాయువు, వేడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దుర్వాసనతో భోజనం కూడా చేసేందుకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. దీని కారణంగా కొద్ది రోజుల కిందట ఇద్దరు చిన్నారులు మృతి చెందారని, దీనిపై దృష్టి సారించి తమ సమస్య పరిష్కారం చేపట్టాలని తెలిపారు.

అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

గుణుపురం ప్రాంతంలో ఏనుగు బెడద

గుణుపురం, రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం సమితిలో ఏనుగు బెడద మళ్లీ మొదలైంది. గత ఆరేడు నెలలుగా ప్రశాంతంగా ఉన్న గ్రామాల ప్రజలు ఇప్పుడు ఏనుగు సమస్య కారణంగా జంకేలు పడుతున్నారు. గుణుపురం సమితి కొయిరా, జంభాపూర్, పుల్లపుటి గ్రామాల్లో రాత్రి సమయంలో ఏనుగు వచ్చి పంటను ధ్వంసం చేసి వెళుతోంది. పదిహేను రోజులుగా పగటి పూట ఏనుగు అడవిలో ఉండి రాత్రి సమయంలో పొలాలపై పడి పంటను తినడంతో పాటు తొక్కి నష్టపరుస్తుందని రైతులు వాపోతున్నారు. అటవీ అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

● గ్రామాల్లో నిఘా

గుణుపురం సమితిలో ఏనుగు సంచార గ్రామాల్లో అటవీ సిబ్బంది నిఘా ఉంచారని అటవీ రేంజర్ గంగాధర్ మిశ్ర తెలిపారు. ఏనుగు జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.

సంచరిస్తున్న ఏనుగు

జాతీయ రోడ్ సైక్లింగ్‌లో స్వస్తికి పతకాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రుద్రపూర్ (ఉత్తరాఖండ్)లో జరుగుతున్న 77వ సీనియర్ జాతీయ (ట్రాక్) సైక్లింగ్ పోటీల్లో రాష్ట్ర మహిళా సైక్లిస్టు స్వస్తి సింగ్ పతకాలు సాధించింది. ఆదివారం మహిళా విభాగంలో నిర్వహించిన సీనియర్ ఎలైట్ 4 కిలోమీటర్ల వ్యక్తిగత పర్సూట్ అంశంలో పోటీపడి పసిడి పతకం గెలుచుకుంది. దీంతో పాటు ఇతర బృంద పర్సూట్, స్ప్రింట్ అంశాల్లో స్వస్తి పసిడి, రజత పతకాలు కైవశం చేసుకున్న సంగతి తెలిసిందే.

పసిడి పతకంతో స్వస్తి సింగ్

ఈతలో ప్రత్యూష రాయ్‌కు పసిడి, రజత పతకాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలోని డాక్టర్ జేపర్ పారిపేండర్ అక్వాటిక్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న ఆలిండియా అంతర్ వర్సిటీ స్విమ్మింగ్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణి ప్రత్యూష రాయ్ సత్తా చాటి పతకాలు గెలుచుకుంది. మహిళా విభాగంలో నిర్వహించిన 100, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 800 మీటర్ల ఫ్రీ స్టయిల్, 4×100 మీటర్ల ఫ్రీ స్టయిల్, మెడ్లీ రిలే తదితర అంశాల్లో ప్రత్యూష నాలుగు పసిడి పతకాలు, ఒక రజత పతకం సాధించింది.

ప్రత్యూష రాయ్

దేవదేవునికీ తప్పని చలి

పర్లాఖెముండిలోని కుర్మావతారంలో వెంకటేశ్వర స్వామి

కొరాపుట్, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: జిల్లాలో చలి తీవ్రత ఎక్కువవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతుండటం గిరి గ్రామాలు వణుకుతున్నాయి. చలి తీవ్రత దేవదేవుడైన జగన్నాథునికి కూడా తప్పలేదు. శబరి శ్రీక్షేత్రంలో జగన్నాథునికి ప్రత్యేక వస్త్రాలతో సాయంత్రం వేళల్లో రక్షణ కల్పించడం విశేషం. ● పర్లాఖెముండి పట్టణంలోని కేదార్ వీధిలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

కొరాపుట్‌లో ప్రత్యేక వస్త్రాలతో జగన్నాథునికి చలి నుంచి రక్షణ

జాతీయ స్కేటింగ్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రోలర్ అకాడమీకి చెందిన ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అకాడమీ అధ్యక్షుడు మోహన్ బెహరా తెలిపిన మేరకు.. ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో గ్వాలియర్‌లో జరగనున్న 69వ పాఠశాల పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

క్రీడాకారులతో అకాడమీ అధ్యక్షుడు

త్రిపురపై ఒడిశా గెలుపు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గువాహటి (అసోం)లోని మహ్మద్ తయబుల్లా హాకీ మైదానంలో ఈ నెల 21 నుంచి 25 వరకు జరుగుతున్న అఖిల భారత తుర్కుమోన్ సబ్ జూనియర్ హాకీ లీగ్ పోటీల్లో రాష్ట్ర జట్టు క్రీడాకారిణులు తొలి మ్యాచ్ గెలుపొందారు. ఆదివారం నిర్వహించిన మ్యాచ్‌లో ఒడిశా జట్టు 50-0 గోల్ల తేడాతో త్రిపుర జట్టుపై అద్భుత విజయం సాధించింది.

మ్యాచ్ గెలుపొందిన రాష్ట్ర క్రీడాకారిణులు

టికిరిలో నిర్వాసితుల ఆందోళన

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి టికిరిలో ఓ కంపెనీకి వ్యతిరేకంగా నిర్వాసితులు ఆందోళన చేశారు. పరిశ్రమలో అర్హత గలవారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కంపెనీలో స్థానికులకు అవకాశం ఇస్తామని చెప్పి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు టికిరి ప్రధాన రహదారిపై నిరసన చేశారు. రాయగడ ఎస్డీపీఓ గౌరహరి సాహు నిరసనకారులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

డాక్టర్ తిరుపతికి సాఫల్య పురస్కారం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: వైద్య, విద్యారంగాల్లో రాష్ట్రానికి ఎనలేని సేవలందిస్తున్న హైటెక్ గ్రూప్ సంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రాహికి 'ది ఇంటర్వ్యూ టైమ్స్' ఆంగ్లపత్రిక యాజమాన్యం సోమవారం జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. భువనేశ్వర్‌లోని ఒక నక్షత్రాల హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీలు సుజిత్ కుమార్, నిరంజన్ బిశి, జాజ్‌పూర్ ఎంపీ రవీంద్ర నారాయణ బెహర, ఎమ్మెల్యే ఆకాష్‌దాస్ నాయక్, ఒడిశా క్రికెట్ సంఘం అధ్యక్షుడు పంకజలోచన్ మహంతి, ది ఇంటర్వ్యూ టైమ్స్ అధ్యక్షుడు డా॥శుభాశిష్ దాస్ తిరుపతి సేవలు ప్రస్తుతించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ...తన జీవితం పేదల సంక్షేమం, విద్యార్థుల ఉజ్వల భవితకు అంకితమన్నారు.

డాక్టర్ తిరుపతిని సత్కరిస్తున్న ప్రముఖులు

చర్చి భవనం ప్రారంభం

మాచ్‌కండ్, న్యూస్‌టుడే: లమతపుట్ సమితిలోని ఒనకడిల్లి జీఈఎల్‌సీ చర్చిని సోమవారం ప్రారంభించారు. అనంత్‌కుమార్‌నాగ్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామ్ మచ్చొ, లమతపుట్ సమితి అధ్యక్షుడు తపస్‌కుమార్‌చలాన్, మాజీ ఎమ్మెల్యే రఘురామ్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం వద్ద అతిథులు

కవి బిచిత్ర నందకు పురస్కారం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి పాడువాకు చెందిన ప్రముఖ కవి, సంఘ సేవకుడు బిచిత్ర నందకు వాణి భూషణ్ పురస్కారం లభించింది. గోపీనాథ్‌పూర్‌లో గోపాల్ నివాస్‌లో సోమవారం జరిగిన సువాసిని దివ్యాంగ గ్రంథాలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా సాహిత్య రంగంలో సేవలు అందించే వారిని సత్కరించారు. అందులో నందపూర్‌కు చెందిన నారాయణ పండా స్మృతి సాహిత్య సంసద్ కార్యదర్శి బిచిత్ర నంద సేవలకు గాను ఈ పురస్కారాన్ని అందజేశారు. సంస్థ అధ్యక్షులు సత్యవాది బలియార్ సింగ్, కార్యదర్శి రంగనాథ్ శెట్టి, సాహిత్య వ్యక్తులు గొలకనందలు పాల్గొని బిచిత్ర నందకు పురస్కారాన్ని అందించి సత్కరించారు.

రాయగడలో ధ్యాన దినోత్సవం

రాయగడ, న్యూస్‌టుడే: ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక స్వయం ప్రతిపత్తి కళాశాలలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సరస్వతి రే అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో మహారుషి విద్యామందిర్ అధ్యక్షుడు రంజన్‌సాహు ధ్యానం ఆవశ్యకత వివరించి, యోగాసనాలు వేశారు.

మహాత్మాగాంధీ పేరు తొలగింపుపై నిరసన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరుతో దేశ ప్రజలకు ఉపాధి కల్పించే పథకంలోని మహాత్మాగాంధీ పేరును మోదీ సర్కార్ తొలగించడంపై గజపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమవారం నిరసన చేపట్టారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం ప్రాంగణం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్రపతి పేరిట రాసిన వినతిపత్రాన్ని డిప్యూటీ కలెక్టర్ మిథాలి మధుస్మిత పాఢికి జిల్లా అధ్యక్షుడు, మోహన ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ అందజేశారు. పట్టణ అధ్యక్షుడు బసంత్ పండా తదితరులు పాల్గొన్నారు.

జీసీడీ వాకర్స్ క్లబ్ కొత్త కార్యవర్గం ఎంపిక

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జీసీడీ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా జగన్నాథ సాహు, ఉపాధ్యక్షులుగా వివేకానంద సాహు, జామి రాజా, కార్యదర్శిగా ముచ్చి రవి, కోశాధికారిగా సుభాష్‌చంద్ర బారిక్ ఎంపికయ్యారు. జీసీడీ మైదానంలో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో క్లబ్ వ్యవస్థాపకుడు సురేంద్ర సాహు ఈ వివరాలను వెల్లడించారు. మాజీ అధ్యక్షుడు చిన్నారి విజయ్‌మోహన్ తదితరులు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న విజయ్ తదితరులు

అలరించిన డ్రోన్ షో

డ్రోన్ షోలో ఐ లవ్ కొరాపుట్

సిమిలిగుడ, కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే పరబ్ ముఖ్య వేడుకల్లో ఆదివారం రాత్రి డ్రోన్ షో విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి పాల్గొని వేడుకలు ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు తొలిసారిగా ముఖ్య ఆకర్షణగా డ్రోన్ షో ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరిని అలరించింది. చీకటిలో జగన్నాథ మందిరం, దేవ్‌మాలి పర్వతం, కొరాపుట్ కాఫీ, స్ట్రాబెర్రీ శివలింగం తదితర అంశాలు డ్రోన్ లైట్లతో ప్రదర్శించడం విశేషంగా ఆకట్టుకుంది.

కార్మికుల బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జిరాం జికాల బిల్లుకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు గుణుపురంలో సోమవారం నిరసన చేపట్టాయి. సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఏఐఎఫ్‌బీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వామపక్షాల కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ దిలీప్‌కు డిమాండ్ల పత్రాన్ని అందజేశారు. కార్మికుల హక్కులను కాలరాసే ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తిరుపతి తదితరులు

నవరంగపూర్‌లో కాంగ్రెస్ సంబరాలు

సమావేశంలో మాట్లాడుతున్న లిపికా మాఝి

నవరంగపూర్, న్యూస్‌టుడే: దాదాపు పదేళ్లుగా గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని, ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షా రాహుల్, సోనియాగాంధీలపై ఈడీ, సీబీఐలతో దాడులు చేయించి కుట్ర పన్ని దిల్లీ కోర్టులో కేసు దాఖల చేయించారని, న్యాయమూర్తి కేసు కొట్టేశారని కాంగ్రెస్ పార్టీ నవరంగపూర్‌లో సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భుజబల్ మాఝి, జిల్లా మాజీ అధ్యక్షుడు మున్నా పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ అధ్యక్షుడిగా కైలాస్‌చంద్ర

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఒడిశా రెవెన్యూ శాఖ అధికారుల సంఘం ఎన్నికలు సోమవారం అధ్యక్షుడు అశుతోష్ మహంతి ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షుడుగా కైలాస్‌చంద్రదాస్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షులుగా సౌరబ్‌కుమార్‌దాస్, అమిత్, ఎడిటర్‌గా దేవాశిష్ సుయార్, కోశాధికారిగా సయ్యద్ అక్తర్ ఎన్నికయ్యారు.

ఎంపికైన సభ్యులు

ఉత్తమ నాటిక దేవరాగం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ జైహింద్ నగర్‌లో సాంస్కృతిక కళా సంస్థ ప్రవాసాంధ్ర నవ్య కళాపరిషత్ నిర్వహించిన అఖిల భారత స్థాయి నాటిక పోటీలలో సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర)కు చెందిన దేవరాగం నాటిక ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. నువ్వు సగం.. నేను సగం (హైదరాబాద్), దేవుడు కనిపించాడు (కాకినాడ) తర్వాత రెండు స్థానాల్లో నిలిచాయి

జ్ఞాపిక అందుకుంటున్న నాటక బృందం

క్రికెట్ పోటీల విజేత మాఛరా

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి చంద్రపడ ఒడిశా ఆదర్శ విద్యాలయం క్రీడా మైదానంలో సోమవారం జిల్లాస్థాయి ఓఏవీ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఐదు జట్లు టోర్నమెంట్‌లో పాల్గొనగా మాఛరా జట్టు విజయం సాధించింది. ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత, సమాజ సేవకుడు ఎం.తేజేశ్వరరావు హాజరై విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు.

ట్రోఫీని అందుకుంటున్న విజేత జట్టు

సమస్యలు విన్నారు.. పరిష్కారం చూపారు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురంలో సోమవారం జరిగిన వినతుల స్వీకారణలో కలెక్టర్ అశుతోష్ కులకర్ణి పాల్గొన్నారు. 36 వ్యక్తిగత,7 గ్రామీణ సమస్యలను పరిష్కరించారు. 8 మందికి భూ పట్టాలు అందించారు. జడ్పీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి అక్షయ్‌కుమార్ ఖేముండీ, సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ దుధాల్ పాల్గొన్నారు.

64 ఫిర్యాదుల స్వీకరణ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా గుసాని సమితి లావణ్యగుడ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఇన్‌ఛార్జి కలెక్టర్, రెవెన్యూ ఏడీఎం మునీంద్రా అధ్యక్షతన వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఎస్పీ జె.కె పండా, సబ్ కలెక్టర్ అనూప్ పండా, అదనపు జడ్పీ కార్య నిర్వహణ అధికారి పృథ్వీరాజ్ మండల్ పాల్గొన్నారు. 64 ఫిర్యాదులను స్వీకరించారు.

లబ్ధిదారునికి పింఛను అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా

ఉపాధి పేరిట ఆదివాసీ యువతులకు మోసం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్‌కు చెందిన సుహన ట్రస్టు, సిమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీ పేరిట సంబల్‌పూర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఇక్కడ వ్యక్తులతో కలిసి ఆదివాసీ యువతులకు ఉపాధి కల్పిస్తామంటూ పర్లాఖెముండి పట్టణంలోని గ్రామీణ ఉపాధి శిక్షణ భవనంలో ఓ శిబిరం నిర్వహించారు. వారి వద్ద నుంచి కొంత సొమ్మును తీసుకుంటూ పలు రకాల ప్రలోభాలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే అసిస్టెంట్ కలెక్టర్ త్రినాథ్ సాహు, పోలీసులు అక్కడికి చేరుకొని ఆ స్వచ్ఛంద సంస్థ పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని ఠాణాలో దర్యాప్తు చేస్తున్నారు.

పత్రాలు పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ త్రినాథ్ సాహు, పోలీసులు

వసతిగృహం వరండాపై మృతదేహం

రాయగడ గ్రామీణం, మునిగూడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా చంద్రపూర్ పోలీసుస్టేషన్ డొంగసొరడ అతిథి గృహం వరండాలో గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం ఉదయం గెస్టు హౌస్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్నట్లు ఐఐసీ మనోరంజన్ బిస్వల్ తెలిపారు. మృతుడికి వయసు సుమారు 40 ఉంటుందని ఐఐసి బిస్వల్ అన్నారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న బస్సు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా చంద్రకోణా పోలీస్‌స్టేషన్ పరిధి బౌదువ ప్రాంతంలో ఒక టూరిస్ట్ బస్సు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొనడంతో 12 మంది గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... సోమవారం ఉదయం పొగమంచు కారణంగా మిడ్నాపూర్ జిల్లా నుంచి చంద్రకోణా వైపుగా వెళ్తున్న బస్సు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. 12 మందికి గాయాలవ్వగా నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని కాసిర్బాల్ వైద్య కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజిలెన్స్‌కు చిక్కిన జూనియర్ అకౌంటెంట్



రవీంద్రకుమార్ బారిక్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్ సివిల్ సప్లై కార్యాలయం జూనియర్ అకౌంటెంట్ రవీంద్రకుమార్ బారిక్ సోమవారం విజిలెన్స్ అధికారులకు చిక్కారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారన్న అభియోగం మేరకు విజిలెన్స్ డీఎస్పీ వికాస్ స్వయిన్ నాయకత్వంలో అధికారుల బృందం సుందర్‌గఢ్, బాలేశ్వర్‌లలోని బారిక్ ఆస్తులపై సోదాలు చేశారు. డీఎస్పీ విలేకర్లకు ప్రాథమికంగా తెలిపిన వివరాల మేరకు.. ఆయాచోట్ల విలాసవంతమైన భవనాలు, కల్యాణ మండపం, నగలు, నగదు పెద్ద మొత్తాల్లో ఉన్నట్లు తెలిసిందని చెప్పారు.

రెండు ద్విచక్ర వాహనాల్ని ఢీకొన్న కారు: ఒకరి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గంజాం సమితిలోని కొయిచపూర్ సమీపాన సోమవారం ఓ కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొంది. ఈ దుర్ఘటనలో ఓ ద్విచక్ర వాహన చోదకుడు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గంజాం ఠాణా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పరీక్షకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

దాడి చేశారు... దోచుకున్నారు

నవరంగపూర్, న్యూస్‌టుడే: దుకాణం నుంచి ఇంటికి వెళుతున్న వ్యాపారిపై దుండగులు దాడి చేసి పదివేల రూపాయలను దోచుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయ్‌ఘర్ సమితి కృష్ణనగర్ ప్రాంతానికి చెందిన సంతోష్‌పాల్‌కు ఉమ్మర్‌కోట్ ఠాణా పరిధి పొడగూడ గ్రామంలో ఔషధ దుకాణం ఉంది. ప్రతిరోజూ మాదిరిగా ఆదివారం రాత్రి దుకాణం నుంచి ఆయన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా, హఠాత్తుగా నలుగురు దుండగులు రెండు వాహనాలపై వచ్చి ఆయనపై దాడిచేసి, రూ.10 వేలు నగదు, తాళాలు దోచుకొని పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన సంతోష్‌ను నవరంగపూర్ జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

వ్యాపారిపై దాడి: యువకుల అరెస్టు

స్వాధీనం చేసుకున్న పిస్తోలు, కత్తి తదితరాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక పెద్దబజారు ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి (45)ని ఇటీవల స్థానిక టౌన్ ఠాణా పరిధిలో ఇద్దరు యువకులు బెదిరించి, రూ.70 వేలు ఇవ్వాలని డిమాండు చేస్తూ ఆయనపై దాడి చేసి ఆయన చరవాణిని పగలగొట్టారు. బాధిత వ్యాపారి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేసి యువకుల్ని బెజ్జిపురంలో అరెస్టు చేసి, ఆదివారం న్యాయస్థానానికి తరలించారు. నిందితుల నుంచి ఓ పిస్తోలు, కత్తి, చరవాణులు, ద్విచక్ర వాహనం, తెర్మంగ్ ఇంజెక్షన్, సిరంజిలు స్వాధీనం చేసుకున్నట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. ఒక ప్రకటనలో తెలిపారు.

చరవాణి వాడొద్దన్నారని యువకుడి ఆత్మహత్య

నవరంగపూర్, న్యూస్‌టుడే: అతిగా చరవాణి చూడటంతో ఇంట్లోవాళ్లు కోపడ్డారని ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ ఠాణా పరిధిలో బారసుండిలో చోటు చేసుకుంది. అమిత్ మిశ్ర(19) ఆదివారం రోజంతా చరవాణి చూస్తూ ఉండటంతో, ఇంట్లో చరవాణిని తీసుకున్నారు. దాంతో అమిత్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. సోమవారం ఉదయం ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో తలుపులు పగలగొట్టి చూసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అమిత్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు.

మారణాయుధాలతో ఒకరి అరెస్టు



నిందితునితో పోలీసులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ రాఖాజంగల్ ప్రాంతం నుంచి నాటు తుపాకులు విక్రయించే దీపాంకర్ శుక్లాను అరెస్టు చేసినట్లు ఎస్డీపీవో ధీరజ్ ఠాకూర్ తెలిపారు. నిందితుడి నుంచి నాలుగు నాటు తుపాకులు, 17 తూటాలు, ఒక 9 ఎంఎం పిస్తోలు, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

రాయగడ, న్యూస్‌టుడే:

- ఉదయం 5 గంటలకు తొలిపూజ, ధూప దీప నివేదన, హారతి
- 5.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అమ్మవారి సర్వదర్శనం
- 12.30 నుంచి 1.30 వరకు మహానైవేద్యం ఆలయం మూత
- 1.30 నుంచి రాత్రి 8.30 వరకు సర్వదర్శనం
- సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక సంధ్యా హారతి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

దేశీయ విత్తనాలు, ఎరువులు వాడాలి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సబ్‌డివిజన్ పరిధి కుంద్రా సమితిలో స్వచ్ఛంద సంస్థ ప్రగతి నేతృత్వంలో దేశీ ఎరువులు, విత్తనాలు ఉపయోగించాలని సోమవారం ర్యాలీ నిర్వహించారు. సంస్థ సలహాదారుడు పంకజ్ మిశ్ర అధ్యక్షతన బాగ్దేరి పంచాయతీలో రైతులు, విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న

(c) eenadu

జాతర నేపథ్యంలో పనులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శంబర పోలమాంబ జాతర నేపథ్యంలో మామిడిపల్లి- శంబర రహదారిలో జంగిల్ క్లియరెన్స్ పనులను రహదార్లు, భవనాల శాఖ అధికారులు చేపట్టారు. పనికిరాని మొక్కల తొలగింపు, ఇతర పనులు చేశారు. నిర్వహణ పనుల్లో భాగంగా చేస్తున్నామని డీఈఈ జ్ఞానేశ్వరరావు తెలిపారు.

మామిడిపల్లి శంబర రహదారిలో పనులు

అవస్థ పడితేనే.. అమ్మ దర్శనం!

సమీపిస్తున్న శంబర పోలమాంబ జాతర

మక్కువ, న్యూస్‌టుడే: శంబర పోలమాంబ అమ్మవారి జాతర మరో నెల రోజుల్లో జరగనుంది. జాతర ఏర్పాట్లపై ఇప్పటికే మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి సమక్షంలో సమీక్ష శంబరలో నిర్వహించారు. ఈ జాతరకి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రతి ఏటా రహదారులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మక్కువ నుంచి బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు పట్టణాలకు మూడు ప్రధాన మార్గాలున్నాయి. ఇవి భారీ గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

★ మక్కువ నుంచి సాలూరు చేరేందుకు సుమారు 18 కి.మీ. దూరం ఉంటుంది. 6 ఏళ్ల క్రితం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. కొంత వరకు వెట్‌మిక్స్ వేసి, బిల్లులు చెల్లించడం ఆలస్యం కావడంతో పనులు నిలిపివేశారు. దీంతో ఈ మార్గంపై వాహనాలు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రం నుంచి శంబర, మావుడిపల్లి మీదుగా దూర ప్రయాణం చేయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా మక్కువ-సాలూరు రహదారి

★ మక్కువ నుంచి బొబ్బిలి పట్టణానికి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీగా ఉండే ఈ మార్గం ప్రస్తుతం ఇరుక్కుగా, గోతులతో ప్రమాదకరంగా మారింది. 14 కి.మీ. ప్రయాణించడానికి గంటకు పైగా సమయం పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. కన్నంపేట, నారసింహుని పేట సమీపంలో రోడ్డు అంచు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దశాబ్దాల కాలం నుంచి మరమ్మతుల పేరిట నిధులు ఖర్చు చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లే మండలానికి ప్రధాన సమస్య..

మక్కువ మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేయాలంటే తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినా ప్రయోజనం లేదు. కూటమి ప్రభుత్వం రాకతో రహదారుల రాత మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాలువలు లేక మురుగునీరు రహదారి పైనే ప్రవహిస్తోంది. మంత్రి సంధ్యారాణి చొరవతో మండల కేంద్రంలో రూ.2.65లక్షలతో సీసీ రోడ్డు, కాలువల నిర్మాణానికి ఐటీడీఏ నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి. సాలూరు నుంచి బాగువలసకు రూ.5.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు టెండర్లు పిలిచారు. బాగువలస నుంచి పాయకపాడు వరకు రూ.6.09 లక్షల పాత నిధులతో పనులు చేపడుతున్నట్లు ర.భ.శాఖ. జేఈ విజయకుమార్ తెలిపారు. పాయకపాడు నుంచి మజ్జిగౌరి ఆలయం వరకు 1.20 లక్షలు మంజూరవ్వగా టెండర్ల దశలో ఉన్నాయని అన్నారు. జాతర నేపథ్యంలో ఏడు రోడ్ల మరమ్మతులకు రూ.7లక్షల వరకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

రైతులు మనోళ్లే.. ధాన్యం ఒడిశాది!

న్యూస్‌టుడే, సోంపేట

కంచిలి మండలం భైరిపురం, ఘాటీముకుంద పురం, రేఖాదేవిపురం, ఎం.ఎస్.పల్లి, అర్జునాపురం, కేసరపడ, ముండ్ల, కుంబరనౌగాం తదితర ప్రాంతాల్లో 10 మంది దళారులు ఒడిశా నుంచి ధాన్యం తెచ్చి ఇక్కడి రైతుల పేరిట అమ్మకాలు సాగిస్తున్నారు. ఓ నాయకుడు ఈ దందాలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి గ్రామం నుంచి 20 మంది రైతుల పేరిట మిల్లులకు ధాన్యం పంపుతున్నారు. సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లోనూ దందా యథేచ్ఛగా సాగుతోంది.

పెచ్చుమీరిన దళారుల ఆగడాలు

ధాన్యం సేకరణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ దళారులే లాభపడుతున్నారు. ఒడిశాలో సేకరించిన పంటను ఇక్కడి మిల్లులకు అప్పగించి వాటి పరిమితి దాటే పరిస్థితి కల్పించారు. క్వింటాల్ మద్దతు ధర రూ.2,369 కాగా బస్తా (80 కిలోలు) రూ.1,895 చెల్లిస్తున్నారు. సరిహద్దు గ్రామాల నుంచి బస్తాలను జిల్లా పరిధిలోకి అక్రమంగా తీసుకొచ్చి సొమ్ము చేసుకుంటున్నారు.

సోంపేటలో ఓ మిల్లు వద్ద బారులు తీరిన ధాన్యం ట్రాక్టర్లు

దోపిడీ ఇలా..

◆ ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి, మందస, పలాస, టెక్కలి మండలాల పరిధిలో 50 మందికి పైగా దళారులు రైతుల నుంచి ధాన్యం సేకరణకు పథకం ప్రకారం ముందుకెళ్తున్నారు.

◆ కొంత మొత్తం ముందస్తుగా అందజేసి పరిస్థితి మేరకు ధర చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు.

◆ కోతలు జరిగిన ప్రాంతాల్లో 80 కిలోల బస్తా వద్ద రూ.300 తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత రైతుల పేరిట సరకు మిల్లులకు చేర్చడానికి సిబ్బంది సహకారంతో ట్రక్ షీట్లు సిద్ధం చేసుకుంటున్నారు.

◆ ఇదే క్రమంలో ఒడిశా నుంచి సేకరించిన ధాన్యాన్ని అప్పగిస్తున్నారు.

◆ తేమ, ఇతర అంశాలను సాకుగా చూపి బస్తా వద్ద 5 నుంచి 7 కిలోల వరకు అధికంగా తీసుకుంటున్నారు.

అర్ధరాత్రి దందా

◆ పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో ఆలస్యంగా వరి నాట్లు వేయడంతో కోతలు ఇటీవల ప్రారంభమయ్యాయి. మిల్లులకు చేర్చడానికి మరో వారం, 10 రోజుల సమయం పడుతుంది.

◆ దళారులు ఒడిశా సరిహద్దు గ్రామాలు, ఇతర ప్రాంతాల్లో సేకరించిన ధాన్యాన్ని ఇక్కడి రైతుల పేరిట ట్రక్ షీట్‌తో మిల్లులకు చేర్చుతున్నారు.

◆ సిబ్బంది, మిల్లర్ల సహకారంతో అర్ధరాత్రి దాటాక ట్రక్ షీట్లు సంపాదించి దందా చేస్తున్నారు.

సమాచారమిస్తే చర్యలు తీసుకుంటాం..

దళారుల వివరాలు తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం. ఒడిశా నుంచి ధాన్యం రాకుండా నియంత్రించడానికి ఇచ్ఛాపురం, మెళియాపుట్టి, కొత్తూరు మండలాల పరిధిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. ప్రతి మండలంలో ఉప తహసీల్దారు, పోలీసులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసి పరిశీలన చేయిస్తున్నాం. దళారులకు మిల్లర్లు, సిబ్బంది సహకరిస్తే ఉపేక్షించం.

-వేణుగోపాల్, జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ

ముఖ్యమంత్రికి జోరుగా విన్నపాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి కొరాపుట్‌లోని పర్యటించగా వివిధ వర్గాల వారు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఆదివారం రాత్రి 4వ రోజు పరబ్ వేడుకల్లో పాల్గొన్న ఆయనకు రాత్రి సర్క్యూట్ హౌస్‌లో విడిది ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం జిల్లాలో వివిధ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున ముఖ్యమంత్రి మోహన్‌ను కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం, కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చొ జిల్లాకు ప్రత్యేక నిధులు సమకూర్చాలని అభ్యర్థించారు. జయపురానికి చెందిన మాజీ మంత్రి రబీనారాయణ నందో స్థానిక సమస్యలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే నిమ్మయి సర్కార్ మల్కాన్‌గిరిలో శాంతి వాతావరణం నెలకొల్పాలని వినతిపత్రం అందజేశారు. విద్య, వైద్య, రవాణా సమస్యలకు సంబంధించి జోరుగా వినతిపత్రాలు అందజేశారు. వాటిని పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చారు.

సీఎం మోహన్‌చరణ్ మాఝికి వినతిపత్రం అందజేస్తున్న నిమాయి

సందడిగా సులలిత సంగీత భారతి పాఠశాల వార్షికోత్సవం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన సులలిత సంగీత భారతి లలిత సంగీత పాఠశాల పంచమ వార్షిక మహోత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం సందడిగా నిర్వహించారు. జంగం వీధిలోని సింహాద్రి అప్పన్న కల్యాణ మండపంలో పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు వెల్లంకి కూర్మనాదం అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యురాలు పి.రామలక్ష్మి, అతిథిలుగా వైద్యులు ఆర్.ఆర్.రవి, పాతపట్నంకి చెందిన కిరణ్మయి కళాశాల ఎండీ టి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. గాయని సురభి శ్రావణి పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు.

వేదికపై పాటలు పాడుతున్న గాయని సురభి శ్రావణి

విరాళం అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు

విశ్రాంత ఉపాధ్యాయుడు వితరణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ సత్యసాయి మందిరంలో అమలవుతున్న నిత్యాన్న దాన పథకానికి స్థానిక నీలమ్మకాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వారణాసి లక్ష్మణరావు దంపతులు సోమవారం రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని సత్యసాయి సంస్థల రాష్ట్ర ఐటీ విభాగం బాధ్యుడు ఆర్.కిశోర్, కన్వీనర్ సుధాకర్‌లకు అందజేశారు.

చిన్నబోయింది

పాలకొండ పట్టణ పరిధిలో పోతులగెడ్డ కాలువ ప్రధానమైంది. మురుగునీరంతా పోవాలింది ఈ కాలువ ద్వారానే కానీ పెద్ద కాల్వ పేరిట ఉన్న పాఠశాల నుంచి అన్నవరం గ్రామం వరకున్న పోతులగెడ్డ దురాక్రమణలకు గురై పిల్ల కాలువలా మారింది. దీంతో మురుగు, వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వరద కాలువదీ ఇదే పరిస్థితి. వీటి కాలువలు మురుగుకూపాలుగా మారి పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్‌ వివరణ కోరగా సమస్యను గుర్తించామని పూర్తిస్థాయిలో పూడికలు తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

కలలకు రెక్కలు తొడిగారు

– న్యూస్‌టుడే, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం, ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి

స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు అందించి సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం చేయూత అందిస్తోంది. వెలుగు ప్రాజెక్టు ద్వారా ఆర్థికంగా లబ్ధిపొందుతున్న స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి పథకాల నిధులు వినియోగించుకుంటూ అతివలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. గతంలో సొంత అవసరాలకు నిధులు వినియోగించుకునేవారు, నేడు యూనిట్లు ఏర్పాటు చేసి నిలదొక్కుకుంటున్నారు. పాతపట్నం నియోజకవర్గంలో పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.

ఇదీ పరిస్థితి..

పాతపట్నం నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 160 పంచాయతీల్లో 6,482 స్వయం శక్తి సంఘాలున్నాయి. వీటిలో 70,911 మంది సభ్యులున్నారు. వీరు 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి ద్వారా రూ.21.81 కోట్లు, బ్యాంకు లింకేజీతో రూ.152.41 కోట్లు రుణాలు పొందారు. ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలు రాయితీ పొందారు.

హిరమండలంలో పిండి, మసాలాలు నిర్వహిస్తున్న రత్నాలమ్మ

పాతపట్నం నియోజకవర్గం వివరాలు

మండలం	పంచాయతీలు	స్వయంశక్తి సంఘాలు	సభ్యులు
హిరమండలం	23	1,147	12,465
కొత్తూరు	43	1,650	18,241
పాతపట్నం	34	1,587	17,216
మెళియాపుట్టి	37	1,364	14,956
ఎల్ఎన్‌పేట	23	734	8,033

అతివల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండ

కుటుంబాలకు చేయూత

★ చొర్లంగి గ్రామానికి చెందిన శ్రీకనక దుర్గ స్వయం శక్తి సంఘం సభ్యురాలు కరణం అశ్విని రూ.2 లక్షల రుణం పొందారు. ఆటో, కుట్టు మిషన్ కొనుగోలు చేశారు. భర్త ఆటో నడుపుతుండగా ఆమె ఇంటి వద్దనే బట్టలు కుడుతూ స్వయం ఉపాధి పొందుతున్నారు. నెలకు ఖర్చులు పోనూ రూ.15 వేల వరకు ఆదాయం పొందుతున్నట్లు పేర్కొన్నారు.

★ హిరమండలం గ్రామానికి చెందిన జై భవాని స్వయంశక్తి మహిళా సంఘం సభ్యురాలు డి.రత్నాలమ్మ రూ.3 లక్షలు రుణం తీసుకుని పిండి, మిల్లులు నిర్వహిస్తున్నారు. వచ్చిన ఆదాయంతో నెలకు రూ.10 వేలు బ్యాంకుకు చెల్లిస్తూ, రూ.15 వేలు కుటుంబ ఖర్చులకు వినియోగిస్తున్నట్లు చెప్పారు.

★ చొర్లంగి గ్రామానికి చెందిన నిది రూ.3 లక్షలు రుణంతో పిండి మిల్లు నిర్వహిస్తున్నారు. నెలకు రూ.10 వేలు బ్యాంకు రుణం తీరుస్తూ, రూ.10 వేలు మిగులుతున్నట్లు ఆమె తెలిపారు.

ప్రగతి సాధించాలి

గ్రామాల్లో మహిళలు వెలుగు పథకం ద్వారా పొందిన రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలి. క్షేత్రస్థాయి ఉద్యోగుల ద్వారా స్వయంశక్తి సంఘాల సభ్యులకు చైతన్యం కల్పిస్తున్నాం. ఆదాయం పొందేలా చర్యలు చేపడుతున్నాం. – వి.లక్ష్మణరావు స్త్రీ నిధి మేనేజర్, పాతపట్నం నియోజకవర్గం

పాఠశాలలకు అందిస్తే పైనాపిల్

న్యూస్‌టుడే, సీతంపేట

సీతంపేట మన్యంలో గిరిజనులు విస్తృతంగా పండిస్తున్న అనాస(పైనాపిల్)కు మద్దతు ధర, ప్రాసెసింగ్ యూనిట్లు లేక దళారుల పాలవుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వీటిని సరఫరా చేసేందుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి కోరిన విషయం తెలిసిందే. ఉద్యానశాఖ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆమోదం వస్తే రైతులకు ఇబ్బందులు తొలగుతాయన్నారు.

సంతలో విక్రయించడానికి తీసుకొచ్చిన అనాస (పాత చిత్రం)

◆ అనుకూలతలు వస్తేనే గిరి రైతుకు సిరులు

జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థలు 116 ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 30 వేల మంది చదువుతున్నారు. అన్ని యాజమాన్యాలకు సంబంధించి 1,447 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 98 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. సమీప జిల్లాల్లో వేలాది మంది చదువుతున్నారు. ఈ పిల్లలందరికీ అనాస సరఫరా జరిగేలా చూస్తే సీజన్‌లో పండే పంటలో ఎక్కువ మొత్తం ఇక్కడే వినియోగించేందుకు వీలు కలుగుతుంది. అప్పుడు ధర విషయంలో రైతులు దగాకు గురవ్వరు.

7,322 ఎకరాల్లో సాగు..

సీతంపేట ఐటీడీఏ పరిధిలో 7,322 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో అనాస పండిస్తున్నట్లు అధికారిక లెక్క. అనధికారికంగా మరికొంత విస్తీర్ణంలో సాగవుతోంది. సింహాచలం, క్యూ, మారిషస్ రకాలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఎకరాకు ఆరు టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఈ లెక్కన 43,932 టన్నులు వస్తాయి. కొనుగోలు కేంద్రాలు, గిట్టుబాటు ధర లేక గిరిజన రైతులు నష్టపోతున్నారు. ధరరాక ఒక్కో పండు రూ.3కు విక్రయించిన సందర్భాలున్నాయి. పంటంతా దళారుల పాలవుతోంది.

పోషకాలు మెండు..

అనాస మంచి రుచితోపాటు పోషకాలు మెండుగా కలిగి ఉంది. విటమిన్ సి, ఫైబర్, బ్రోమెలైన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వాపును తగ్గించడం, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడం, చర్మాన్ని మెరుగుపర్చడం, గుండె ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి పెంపు, జీర్ణక్రియ మెరుగు తదితరాలకు ఉపయోగపడుతుంది. సీజన్‌లో పండే పంటలు పిల్లలకు అందజేస్తే పోషకాలు అందుతాయి.

– ఎస్‌వీ గణేష్, ప్రాజెక్టు ఉద్యానాధికారి(పీహెచ్‌వో), ఐటీడీఏ, సీతంపేట

మూసుకుపోతోంది..

కవిటి మండలం నెలవంక నుంచి గొనపపుట్టుగ వెళ్లే పంచాయతీరాజ్ శాఖ రోడ్డు ముళ్లపొదలు, పనికిరాని మొక్కలతో మూసుకుపోతోంది. మలుపు వద్ద ఎదురుగా ఏదైనా వాహనం వస్తే కనిపించడం లేదని, దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్థులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ధనంజయను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పడిపోతున్నాం.. పట్టించుకోండి..

ఇచ్ఛాపురం పుర పరిధి నాయీబ్రాహ్మణ కాలనీ ఎగువ వీధి రహదారి అధ్వానంగా ఉంది. రాళ్లుతేలి ఎత్తుగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పాదచారులు కూడా రాళ్లపై కాలువేసి, అదుపు తప్పుతున్నారు. సమస్యను పుర కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా రోడ్డు వేసేందుకు నిధులు కేటాయించామని, గుత్తేదారు అలసత్వంతో పనులు జరగలేదని, పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

తాగునీరు వృథా

జె.నారాయణపురం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న తాగునీటి సరఫరా పైపులైను లీకవుతోంది. దీంతో నీరు వృథాగా పోతోంది. ఆ నీరు రోడ్డుపైకి చేరుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఉద్దానం ప్రాజెక్టు జేఈ చైతన్య వద్ద ప్రసావించగా.. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

మురుగు తిష్ఠ

ఇచ్ఛాపురం పుర పరిధి 17వ వార్డు లాలాపేట నుంచి ప్రధాన రహదారి మార్గానికి చేరుకునే రోడ్డులో మసీదు వద్ద మట్టి కాలువ ఉంది. ఇది వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగు తిష్ఠ వేస్తోంది. ఇక్కడ రోడ్డు కూడా సగంలో వదిలివేయడంతో మురుగంతా రోడ్డుపైకి వస్తోంది. సమస్యను కమిషనర్ రమేష్ వద్ద ప్రస్తావించగా గతంలో ఎన్నికల ముందు నిధులు కేటాయించినా పనులు జరగలేదన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమష్టి కృషి ఫలితంగానే గుర్తింపు

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో మన్యం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా కలెక్టరు ప్రభాకర రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను మెచ్చుకున్న విషయం విదితమే. ఈ ఘనత సాధించిన కలెక్టరును జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది. రెవెన్యూ అధికారులు సోమవారం అభినందించారు. పూలమాలతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ యంత్రాంగం సమష్టి కృషి ఫలితమేనన్నారు. రాష్ట్రంలో 'ముస్తాబు'ను అమలుచేసేందుకు సీఎం సంకల్పించడం గొప్ప విషయమన్నారు. రెవెన్యూ క్లినిక్కులకు కూడా రాష్ట్ర వ్యాప్తంగా మంచి స్పందన వచ్చిందన్నారు. నవంబరులో పీజీఆర్ఎస్ పరిష్కారాల్లో జిల్లా ముందుందని, ప్రతి నెలా కొనసాగించాలన్నారు. సీఎం సమావేశాల్లో ప్రస్తావించిన అంశాలపై చర్చించి అమలుచేయడానికి వీలుగా మంగళ, బుధవారాల్లో జిల్లా అధికారులతో సమావేశాలను నిర్వహించనున్నట్లు కలెక్టరు తెలిపారు.

మొక్కజొన్నపై కత్తెర పంజా..!

ఆందోళనలో రైతులు

న్యూస్‌టుడే, లావేరు

రబీలో మొక్కజొన్న పంటను కత్తెర పురుగు దెబ్బతీస్తోంది. మొలక దశ నుంచే ఉద్ధృతంగా దాడి చేస్తుండటంతో నష్టం వాటిల్లుతోందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. తెదేపా హయాంలో పురుగు మందులు, వేపనూనె, విత్తనాలు రాయితీపై అందేవని.. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిలిపివేసిందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం చేయూత అందించాలని కోరుతున్నారు.

కంకిని తినేస్తున్న పురుగు

రూ.వేలల్లో నష్టం

◆ ఒక్కో మొక్కలో పదుల సంఖ్యలో కత్తెర పురుగులు వ్యాప్తి చెందుతుండటంతో రూ.వేలల్లో నష్టం తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

◆ వారానికి ఒకసారి నివారణ మందులు పిచికారీ చేయాల్సి వస్తోంది. దుక్కులు, ఎరువులు, విత్తనాలు, కలుపు నివారణ ఇతర ఖర్చులకు ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టామని చెబుతున్నారు.

పెరిగిన ఆర్థిక భారం

◆ కత్తెర పురుగు జీవితకాలం 30 రోజులు. 1,300 నుంచి 2 వేల వరకు గుడ్లు పెడుతుంది. రాత్రి వేళ సుమారు 200 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.

◆ నివారణకు ఎకరానికి సుమారు రూ.800 నుంచి రూ.1,200 వరకు ఖర్చవుతుంది. మందు పిచికారీకి రూ.600 వరకు వ్యయం చేస్తున్నారు. ఉద్ధృతి మేరకు రెండు నుంచి నాలుగు సార్లు పిచికారీ చేస్తున్నారు.

◆ ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో పురుగు ఉద్ధృతి అధికంగా ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. మొక్క దశలోనే నివారించకపోతే కంకులను తినేస్తుందని.. దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.

ఇదీ పరిస్థితి

◆ రబీలో లావేరు, రణస్థలం, జి.సిగడాం, పొందూరు, ఎచ్చెర్ల తదితర మండలాల్లో సుమారు 40 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

◆ ప్రస్తుతం కత్తెర పురుగు బెడద అధికంగా ఉండటంతో రైతులు ఎరువుల దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు పురుగు మందులు విక్రయిస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..:

కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వ్యవసాయాధికారుల సూచనలు మేరకు పురుగు మందులు వినియోగించాలి. రాయితీపై పంపిణీ విషయమై ప్రభుత్వానికి నివేదిస్తాం.

- త్రినాథస్వామి, జిల్లా వ్యవసాయాధికారి, శ్రీకాకుళం

పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం మండల పాఠశాలల్లో గణిత శాస్త్ర దిగ్గజం శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పీవీఆర్ పురం, తెట్టంగి, తలవరం పాఠశాల విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. బోధనోపకరణాలు ప్రదర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

(c) eenadu

'సీటీఎస్' నోటిఫికేషన్ విడుదల

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కంబైన్డ్ టెక్నికల్ సర్వీసెస్ (సీటీఎస్) నియామక ప్రకటనను టీఎన్‌పీఎస్సీ సోమవారం విడుదల చేసింది. అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ (ఎక్స్‌టెన్షన్), సీనియర్ ఆఫీసర్ (ఫైనాన్స్) మొదలైన 14 రకాల పోస్టులకుగాను 76 ఖాళీలను భర్తీ చేయడానికి కంబైన్డ్ టెక్నికల్ సర్వీసెస్ నియామక ప్రకటనను సోమవారం విడుదల చేసింది. అభ్యర్థులు ఈనెల 22 నుంచి జనవరి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపింది. అభ్యర్థులు రుసుమును యూపీఐ ద్వారా చెల్లించవచ్చని పేర్కొంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష మార్చి 7, 8 తేదీలలో ఉంటుందని వెల్లడించింది.

డిమాండ్లపై ప్రభుత్వ ఉద్యోగులతో చర్చలు


చర్చలు జరుపుతున్న మంత్రులు

చెన్నై, న్యూస్‌టుడే: పలు డిమాండ్లు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం చర్చలు జరిపింది. పాత పింఛను పథకాన్ని మళ్లీ అమలు చేయాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని తదితర 10 డిమాండ్లను ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘం నిర్వాహకులు లేవనెత్తారు. ఈ విషయాలపై గతంలో పలుమార్లు ఆందోళనబాట పట్టారు. సచివాలయంలో సోమవారం సంఘం ప్రతినిధులతో మంత్రులు వేలు, తంగం తెన్నరసు, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి చర్చలు జరిపారు.

వేడంతాంగల్‌లో పక్షుల లెక్కింపు ప్రారంభం

మామల్లపురం: చెంగల్పట్టు జిల్లా మధురాంతకం సమీపంలో వేడంతాంగల్ పక్షుల అభయారణ్యం ఉంది. ఇక్కడికి ఏటా అక్టోబరు, నవంబరు మాసాల్లో విదేశాల నుంచి రకరకాల పక్షులు వచ్చి సంతానోత్పత్తి చేసుకుని ఏప్రిల్, మే నెలల్లో తిరిగి వెళుతుంటాయి. సీజన్ మొదలు కావడంతో సుమారు 25 వేలకు పైగా పక్షులు వచ్చాయి. ఈ నేపథ్యంలో పక్షుల లెక్కింపు సోమవారం నుంచి మొదలైంది. అటవీ రేంజర్ నరసింహన్ నేతృత్వంలో చెన్నై ఐఐటీకి చెందిన బృందం అభయారణ్యం, కరికిలి పక్షుల శరణాలయంలో అధునాతన కెమెరాలు, బైనాక్యులర్ల ద్వారా లెక్కింపు ప్రారంభించారు.

■ జీఎస్‌డీపీ 16 శాతం పెరుగుదల
■ ఐబీఈఎఫ్ నివేదికలో వెల్లడి

వృద్ధిలో వేగం

రాష్ట్ర ప్రగతిలో కీలక పరిణామం. ఇతర ప్రధాన రాష్ట్రాల్ని పక్కనపెట్టి అభివృద్ధిలో తమిళనాడు దూసుకెళుతోంది. తాజాగా విడుదలైన కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ 'ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్(ఐబీఈఎఫ్)' నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. రాష్ట్ర ప్రగతిపై ఆ సంస్థ ప్రత్యేకంగా కితాబిచ్చింది.

ఈనాడు-చెన్నై

స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి(జీఎస్‌డీపీ) వృద్ధిలో తమిళనాడు తిరుగులేని ప్రయాణాన్ని అందుకుంది. 2024-25 సంవత్సరానికి జీఎస్‌డీపీ వృద్ధిని 16 శాతం నమోదు చేయడం అభ్యున్నతికి గురి చేస్తోంది. ఐబీఈఎఫ్ ఈ విషయాన్ని ప్రత్యేకంగా వెల్లడించింది. ఈ తరహా వృద్ధిరేటు విషయంలో కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సైతం వెనకబడ్డాయి. 2023-24లో తమిళనాడు జీఎస్‌డీపీ రూ.26.89 లక్షల కోట్లు కాగా 2024-25కు రూ.31.19 లక్షల కోట్లకు పెరిగినట్లు ఐబీఈఎఫ్ స్పష్టత ఇచ్చింది. దేశంలో తమిళనాడు జీఎస్‌డీపీ వాటా 8.8 శాతంగా ఉన్నట్లు వివరించింది. తలసరి జీఎస్‌డీపీ పరంగా చూస్తే.. 2023-24కు 3.53 లక్షలు కాగా 2017-24 మధ్య 9.26శాతం వృద్ధి ఉన్నట్లు వివరించింది. ఈ తరహా ప్రగతికి రాష్ట్రంలోని పలు విషయాలు కీలకంగా మారాయని పేర్కొంది.



వనరులే కీలకం..

ఎగుమతులు సైతం రాష్ట్రంలో భారీగా పెరుగుతున్నట్లు ఐబీఈఎఫ్ తెలిపింది. 2024-25(ఫిబ్రవరి దాకా) ఆర్థిక సంవత్సరంలో 3.95 లక్షల కోట్ల రూపాయలకు మించిన విలువైన వస్తువుల్ని తరలించినట్లు వివరించింది. ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్, రెడిమేడ్ దుస్తులు, పత్తి నూలు, చేనేత ఉత్పత్తులు, చర్మ సంబంధ ఉత్పత్తులు, పెట్రోలియం, వివిధ రకాల రసాయనాలు రాష్ట్రం నుంచి భారీగా బయటికెళ్తున్నాయని పేర్కొంది. కార్గో రవాణా, ఎగుమతులకు తగ్గట్టు రాష్ట్రంలో రోడ్డు, రైలు, వాయు, జల రవాణా వ్యవస్థలు బలంగా ఉన్నాయని వెల్లడించింది.

విదేశీ పెట్టుబడుల రాక

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం ప్రధాన సానుకూలాంశంగా ఐబీఈఎఫ్ పేర్కొంది. 2019-24 మధ్య రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) రూ.1.08 లక్షల కోట్లకు మించి వచ్చినట్లు వివరించారు. గత కొన్నేళ్లుగా విదేశాలకు వెళ్లడం, విదేశీ కంపెనీల్ని సైతం రాష్ట్రానికి తెచ్చేందుకు ప్రయత్నాలు జరగడం కీలక విషయాలుగా పేర్కొంది.

ప్రణాళికల్లో సత్తా

వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు, వస్త్ర, ఐటీ, ఐటీఈఎస్, పర్యాటక రంగాలు రాష్ట్రంలో బలంగా ఉన్నట్లు ఐబీఈఎఫ్ తెలిపింది. వివిధ రంగాల వృద్ధిలో అనువైన పాలసీలు తీసుకురావడం, పారిశ్రామిక అనుమతులకు సింగిల్ విండో వ్యవస్థ అమలు చేయడం, పెట్టుబడులకు భారీఎత్తున సన్నాహక సదస్సులు నిర్వహించడం ఉదహరించింది. సులభతర వాణిజ్య వ్యవస్థ వృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేయడం బాగుందన్నారు. తమిళనాడు సెమీ కండక్టర్స్ మిషన్ ద్వారా 2030కి రూ.500 కోట్ల పెట్టుబడులకు వెళ్లడం చక్కటి పరిణామమని పేర్కొంది. రాష్ట్రానికి మరొక బలం స్టార్టప్‌లు. ప్రస్తుతం 12వేలకు పైగా చెన్నై, ఇతర నగరాల్లో చురుగ్గా పనిచేస్తున్నాయని వివరించింది.

నైపుణ్యాల బాట

మానవ వనరుల వృద్ధి మరో బలమని వివరించింది. రాష్ట్రంలో 59 యూనివర్సిటీలు, 40 వైద్య కళాశాలలు, 517 ఇంజినీరింగ్, 447 పాలిటెక్నిక్, 20 డెంటల్ కళాశాలలున్నాయి. వాటినుంచి పెద్దఎత్తున పట్టభద్రులు బయటికొచ్చి నిపుణులుగా మారుతున్నారని తెలిపింది. శిక్షణలకు, ఆరోగ్య భద్రతపరంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడాన్ని అభినందించింది. ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించింది.

కష్టాల్లో సైతం

రాష్ట్రానికి 16 శాతం జీఎస్‌డీపీ వృద్ధి కాకతాళీయంగా రాలేదని, దీర్ఘకాల ప్రణాళికలతో వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది. ఆర్థిక సంక్షోభానికి గురిచేసే యుద్ధాలు వచ్చినా, డాలర్‌తో పోల్చితే రూపాయి రేటు పడిపోయినా.. సరైన ప్రణాళికలతో రాష్ట్రం ముందుకెళ్లి ఆర్థిక పురోగతి దిశగా నడిచిందని వెల్లడిస్తోంది.

విలేకర్లతో మాట్లాడుతున్న శరత్‌కుమార్

2026 ఎన్నికల్లో పోటీ చేయను

టీనగర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని భాజపా నాయకుడు, ప్రముఖ సినీనటుడైన శరత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తిరునెల్వేలిలోని ఓ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకర్లతో మాట్లాడారు. తన వెనుక ఉన్న యువతకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే తాను ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సమాజంలో పెరిగిపోతున్న గంజాయి వాడకాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో తాను సినిమాలను రూపొందిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన వెంట విజయకాంత్ కుమారుడు, సినీ నటుడైన షణ్ముగ పాండియన్, దర్శకుడు పొన్‌రామ్ తదితరులు ఉన్నారు.

భాజపా కూటమిలో టీవీకే చేరొచ్చు

నయినార్ నాగేంద్రన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అవసరమైతే టీవీకే తమ కూటమిలో చేరొచ్చని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. సోమవారం తిరునెల్వేలిలో విలేకరులతో మాట్లాడారు. విజయ్ పార్టీ స్వచ్ఛమైన శక్తి, కాదా అన్నది ప్రజలు ఎన్నికల్లో నిర్ణయించుకోవాలన్నారు. డీఎంకే ఉండకూడదనేది విజయ్ లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఎన్ని జట్లు ఉంటే డీఎంకేకి ఓడించగలమని విజయ్ గ్రహిస్తే బాగుంటుందన్నారు. ఎంజీఆర్‌లా అందరూ పార్టీ ప్రారంభించి పాలనలోకి రాలేరని గుర్తు చేశారు. భాజపా కూటమి ఎవరినీ ఆహ్వానించదని, అవసరమైనవారు చేర్చని తెలిపారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో న్యాయమూర్తికి వ్యతిరేకంగా సతీలీ సతకం చేసిన తీర్మానం తీసుకొచ్చినందున కచ్చితంగా చర్యలు చేపడతామని చెప్పారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే డీఎంకే ఘనత

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎడప్పాడి పళనిసామి

సేలం, న్యూస్‌టుడే: తమిళనాడును దేశంలోనే అత్యధికంగా అప్పులు చేసిన రాష్ట్రంగా మార్చడమే డీఎంకే ప్రభుత్వ ఘనత అని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి విమర్శించారు. సేలంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి రేషన్ కార్డుదారుడికి రూ.5 వేల నగదుతో కూడిన కానుక అందించాలని డిమాండ్ చేశారు. గత అన్నాడీఎంకే పాలనలో ప్రజలు పండుగ సంతోషంగా జరుపుకోవాలని రూ.2,500 ఇచ్చామని, అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న స్టాలిన్ రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ 73 ఏళ్ల కాలంలో తమిళనాడు అప్పు రూ.5.10 లక్షల కోట్లు ఉంటే, డీఎంకే అధికారం చేపట్టిన తర్వాత భారీ స్థాయిలో పెరిగిందన్నారు. డీఎంకే గద్దె దిగేలోపు మరో రూ.5 లక్షల కోట్ల రుణభారం పెరిగే ప్రమాదం ఉందన్నారు.

సేలం: ఎడప్పాడి పళనిసామి సోమవారం తన సొంత నియోజకవర్గమైన ఎడప్పాడిలోని పార్టీ కార్యాలయం నుంచి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో కలిపి మొత్తం రూ.3.75 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. 18 పూర్తి చేసిన పనులను ప్రారంభించి, 38 కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో రహదారులు, మురుగు కాలువలు, పాఠశాల భవనాలు, ఇండోర్ స్టేడియం నిర్మాణాలు ఉన్నాయి.

రోడ్లపై తిరిగే పశువులను వేలం వేస్తాం

☛ పుదుచ్చేరి మున్సిపల్ కమిషనర్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రోడ్లపై పశువుల ద్వారా ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పుదుచ్చేరి మున్సిపల్ కమిషనర్ కందసామి కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు రోడ్లపై తిరుగుతున్న పశువులను పట్టుకొని జరిమానా విధిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై తిరిగే పశువులను పట్టుకొని గోశాలలు, పశువుల కొట్టాలలో బంధించి, బహిరంగవేలం వేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పెంపకందారులు మున్సిపాలిటీ నుంచి సరైన లైసెన్స్ పొందాలని, సొంత భూమిలో సురక్షితంగా పెంచుకోవాలని సూచించారు.

విజయ్‌కు కేక్ తినిపిస్తున్న చిన్నారులు

సామాజిక సామరస్యాన్ని కాపాడుతాం

మామల్లపురం: సామాజిక సామరస్యాన్ని కాపాడటంలో తమ పార్టీ వంద శాతం కట్టుబడి ఉంటుందని టీవీకే అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. పార్టీ తరఫున సోమవారం మామల్లపురం సమీపాన సమత్వ క్రిస్మస్ నిర్వహించారు. విజయ్ మాట్లాడుతూ విశ్వాసం కలిగించే చిన్న కథలు బైబిల్‌లో చాలా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నివసిస్తున్న వివిధ వర్గాలకు వేర్వేరు జీవనశైలి ఉన్నా అందరం సోదరులమని తెలిపారు. అన్నారు. కేక్ కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న స్టాలిన్

ఓటర్ల చేర్పును జాగ్రత్తగా పరిశీలించాలి

చెన్నై, న్యూస్‌టుడే: ముసాయిదా ఓటర్ల జాబితాలో 97లక్షల మంది ఓటర్లు తొలగింపునకు గురైన నేపథ్యంలో కొత్త ఓటర్ల చేర్పును జాగ్రత్తగా పరిశీలించాలని డీఎంకే జిల్లా కార్యదర్శులు, నిర్వాహకులకు ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానచలనం చెందిన 66లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితాను నుంచి తొలగించారని తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ పనులను అత్యవసరంగా ప్రారంభించిన వుడే ఇలాంటివి జరుగుతుందని ఊహించి హెచ్చరించామని, సుప్రీం కోర్టులో కేసు వేశామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అన్నాడీఎంకే, భాజపాలు కనిపించలేదని, అందుకే అనుమానించాల్సి ఉందన్నారు. తొలగింపునకు గురైన 97లక్షల మంది ఓటర్లలో డీఎంకే ఓటర్లు ఉన్నారా అనే విషయాన్ని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. 168 శాసనసభ నియోజకవర్గాల్లో 10శాతం కన్నా ఎక్కువ మంది ఓటర్లను తొలగించారని, పోలింగ్ బూత్ వారీగా పరిశీలించాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఓటర్లను మళ్లీ జాబితాలో చేర్చాల్సిన బాధ్యత జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులకు ఉందని తెలిపారు. నిజాయతీగా ఎదుర్కోలేని నిరంకుశ శక్తులు, ప్రత్యర్థులు అడ్డదారిలో కార్యం సాధించాలని భావిస్తున్నారని, దానికి పోటీపడకూడదని పేర్కొన్నారు.

పేరు చేర్పునకు 3.9వేల దరఖాస్తులు

☛ అర్చనా పట్నాయక్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన తర్వాత పేరు చేర్పునకు 39వేల మంది దరఖాస్తులు అందించారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. రాష్ట్రంలో 19న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయగా 97లక్షల మంది తొలగింపునకు గురైన విషయం తెలిసిందే. వారిలో 66లక్షల మంది స్థానచలనం చెందినవారిగా వెల్లడించారు. ప్రస్తుతం ఓటర్లుగా చేరేందుకు నెల గడువును అందించారు. ఇందుకోసం బూత్‌స్థాయి అధికారి ద్వారా ఫారం-6 అందించవచ్చని తెలిపారు. ప్రస్తుతం పూర్తిచేసిన ఫారాలను పొందే పనుల్లో రాజకీయ పార్టీల ఎన్నికల ఏజెంట్లు పాల్గొన్నారు.

సికందర్ దర్గాలో గంధ మహోత్సవం ప్రారంభం

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న సికందర్ దర్గాలో గంధోత్సవం ధ్వజారోహణంతో ప్రారంభమైంది. జనవరి 6న చందనోత్సవం జరగనుంది. కొండపై ఉన్న దర్గాలో చందనోత్సవానికి ప్రభుత్వం అనుమతించింది. ఆ మేరకు వేడుకలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. కొండపైకి వెళ్లే మార్గంలో 200 మందికి పైగా పోలీసులు భద్రతా విధులు చేపట్టారు. పోలీసు భద్రత మధ్య కొండపైకి వెళ్లేందుకు 100 మందికి అనుమతిస్తున్నట్లు సమాచారం వ్యాపించడంతో స్థానికులు దీపం వెలిగించి ఆందోళన చేపట్టారు. 20 మందికిపైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టును ఖండిస్తూ భాజపా నేతలు ఆందోళనకు దిగారు.

తిరుప్పరంకుండ్రం కొండపైకి అందరికీ అనుమతి

ప్యారిస్: ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ నెంబరు ఇచ్చి తిరుప్పరంకుండ్రం కొండపైకి అందరూ వెళ్లొచ్చని పోలీసు సహాయ కమిషనర్ శశిప్రియ తెలిపారు. తిరుప్పరంకుండ్రంలో దీపం వెలిగించే విషయమై కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో మురుగ భక్తుల్ని చర్యలను 19 రోజులుగా అను మతిప్పించడంలేదు. కొండపై ఉన్న దర్గాలో చందనోత్సవానికి ముస్లింలకు అనుమతిచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం అందరినీ పంపుతున్నారు.

ఆహారం..

■ చెన్నైలో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం
■ ఒకేచోట 235కి పైగా రకాలు లభ్యం

ఆహార పదార్థం రుచి చూస్తున్న ఉదయనిధి

సైదాపేట, న్యూస్‌టుడే: ఆహార ప్రియుల కోసం చెన్నై బెసెంట్‌నగర్‌లో ఆదివారం ప్రారంభమైన ఫుడ్ ఫెస్టివల్ కోలాహలంగా సాగుతోంది. 24 వరకు కొనసాగనుంది. ఉదయనిధి స్టాలిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక బృందాలు, తమిళనాడు మహిళాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. రాష్ట్రంలోని అనేక జిల్లాల ఆహారాలను ఒకేచోట పరిచయం చేసే ఉద్దేశంతో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటయ్యాయి. ఆంబూర్, దిండుక్కల్ బిర్యానీలు, కొంగు నాటు మటన్ బిర్యానీ, విరుదునగర్ పరోటా, కడలూరు చేపల పులుసు, అరియాలూరు దోసె, మయిలాడుదురై రొయ్యల వడ, సేలం తట్టు వడ, కాంచీపురం ఇడ్లీ, నీలగిరి రాగి సంగటి తదితర 235కి పైగా రకాల ఆహార పదార్థాల విక్రయిస్తున్నారు. సాయంత్రం పూట సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.

కూటమిలో మరిన్ని సీట్లు కోరుతాం

☛ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం


మాట్లాడుతున్న షణ్ముగం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రాబోయే శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమిలో సీపీఎం తరఫున మరిన్ని సీట్లు కోరుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం తెలిపారు. తేని జిల్లా పెరియకులంలో సోమవారం ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో ప్రత్యేక సవరణ ప్రక్రియలో 97.38 లక్షల మంది ఓటర్లను తొలగించడం దిగ్భ్రాంతికరంగా ఉందన్నారు. ఏడాదిలో 26 లక్షల మంది మరణించారంటే నమ్మశక్యంగా లేదని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల చేర్పు కన్నా తొలగింపులోనే ఆసక్తి చూపుతోందని ఆరోపించారు. నర్సుల డిమాండ్లను ముఖ్యమంత్రి స్టాలిన్ నెరవేర్చాలని కోరారు.

వేడుకలో పాల్గొన్న కళాకారులు

మామల్లపురంలో నాట్యోత్సవాలు ప్రారంభం

మామల్లపురం: రాష్ట్ర పర్యాటకశాఖ తరఫున మామల్లపురంలో ఆదివారం రాత్రి ఇండియా నాట్యోత్సవాలు తీర ఆలయ సమీపంలో ప్రారంభమయ్యాయి. మంత్రులు టీఎం అన్బరసన్, రాజేంద్రన్ వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జనవరి 19 వరకు రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 వరకు నిర్వహిస్తారు. కాంచీపురం ఎంపీ జి.సెల్వం, ఆలయ ప్రధాన కార్యదర్శి మణివాసగన్, పర్యాటక శాఖ డైరెక్టర్ క్రిస్తు రాజ్, సబ్ కలెక్టర్ మాలతి హెలెన్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌కు 800 ప్రత్యేక బస్సులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థులకు అర్ధవార్షిక పరీక్షలు మంగళవారం ముగుస్తుండటంతో బుధవారం నుంచి సెలవులు ప్రకటించారు. పాఠశాలలు జనవరి 5న తెరవనున్నారు. క్రిస్మస్, కొత్త సంవత్సరం, పిల్లలకు సెలవులు ఇలా వరుసగా వస్తుండటంతో ప్రజలు మంగళవారం నుంచి సొంతఊళ్లకు బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వ రవాణాసంస్థలు ప్రత్యేక బస్సులు నడపనున్నాయి. ● చెన్నై కిలాంబాక్కం నుంచి తిరువణ్ణామలై, తిరుచ్చి, కుంభకోణం, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ ప్రాంతాలకు మంగళవారం నుంచి 325 బస్సులు, 24న 525 బస్సులు నడపనున్నారు. ● కోయంబేడు నుంచి తిరువణ్ణామలై, నాగపట్నం, వేలంకణ్ణి, హోసూర్, బెంగళూరు ప్రాంతాలకు 23, 24 తేదీలలో మొత్తం 91 బస్సులు తిరగనున్నాయి. మాధవరం నుంచి 20 బస్సులు నడపనున్నారు. సొరాబంగా ఇదేచే 2025 బస్సులతోపాటు అదనంగా 800 సర్వీసులు నడపనున్నారు. ప్రభుత్వ బస్సుల్లో www.tnstc.in లేదా మొబైల్ యాప్ ద్వారా రిజర్వేషన్ చేసుకుని ప్రయాణించవచ్చని ప్రభుత్వ ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ ఎండీ మోహన్ తెలిపారు.

అధికారులతో సమాలోచన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి

ఐకానిక్ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయండి

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పలు ఐకానిక్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ముఖ్యమంత్రి స్టాలిన్ సూచించారు. 6 శాఖలకు చెందిన సుమారు రూ.87,941 కోట్లతో చేపట్టిన 27 ప్రాజెక్టుల పనుల పురోభివృద్ధిపై ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమాలోచన నిర్వహించారు. గృహనిర్మాణం, పట్టణాభివృద్ధిశాఖ కింద కొనసాగుతున్న కుత్తంబాక్కం, కిలాంబాక్కం బస్ కేంద్రాల పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని, కిలాంబాక్కంలోని క్లైంబర్ సెంటినరీ బస్ టెర్మినస్ నుంచి రహదారిని దాటేందుకు స్కైవాక్ పనులను త్వరగా ముగించాలని సూచించారు. చెన్నై మెట్రోరైలు రెండో దశ కింద పూనమల్లి నుంచి వడపళని వరకు చేపట్టిన పనులను వచ్చే ఏడాది ఫిబ్రవరిలోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కనిమొళి, కమిటీ సభ్యులు

డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన కమిటీ తొలి సమావేశం

చెన్నై, న్యూస్‌టుడే: రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా డీఎంకే ఉప ప్రధానకార్యదర్శి, ఎంపీ కనిమొళి అధ్యక్షతన ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన కమిటీని పార్టీ అధిష్ఠానం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ తొలి సమావేశం కనిమొళి అధ్యక్షతన సోమవారం అన్నా అరివాలయంలో జరిగింది. సభ్యులందరూ హాజరయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిశారు. వారికి స్టాలిన్ పలు సూచనలు అందించారు.

చెన్నై మెరీనా బీచ్‌లో దుకాణాలు ఏర్పాటు చేసే విషయాన్ని సోమవారం పరిశీలిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.సురేష్ కుమార్, జస్టిస్ జగదీష్ చంద్ర తదితరులు - వేళచ్చేరి, న్యూస్‌టుడే

ధనుష్కోటి ప్రకృతి విలయానికి 61 ఏళ్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: ధనుష్కోటిలో ప్రకృతి విలయం ఏర్పడి 61 ఏళ్లయింది. ధనుష్కోటిలో నాటి గుర్తులుగా శిథిలమైన భవన నిర్మాణాలు అలానే ఉన్నాయి. రామనాథపురం జిల్లా రామేశ్వరం నుంచి 20 కి.మీ దూరంలో ఉన్న ధనుష్కోటికి 1964 ముందు వరకు ప్రత్యేక స్థానం ఉంది. శ్రీలంక తలైమన్నార్‌కు రెండు ప్రయాణికుల నౌకలు, చెన్నై నుంచి ధనుష్కోటి వరకు రైలు సేవలు ఉండేవి. ఓడరేవు, ఆస్పత్రి భవనాలు, పాఠశాలలు, పోస్టాఫీసు, రైల్వేస్టేషన్, ఆలయాలు ఉండేవి. ఆ ఏడాది వరకు ధనుష్కోటిలో వర్తకం అధికంగా జరిగేది. అలాంటి ధనుష్కోటి ఒక్కరాత్రిలో కనుమరుగైపోయింది. 1964 డిసెంబరు 22వ తేదీ అర్ధరాత్రి నిద్రపోతున్న వేల మందిని, రైల్లో ప్రయాణిస్తున్న 200 మందిని ఒకేసారి సముద్రంలో కలిపేసిన ప్రకృతి విలయం సంభవించింది. ఆలయాలు, కార్యాలయాలు అన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. అప్పటి నుంచి ధనుష్కోటిలో నివాసానికి అనువుకానిదిగా ప్రకటించారు. ధనుష్కోటి కంబిప్పాడు, పాలం, ముగుందరాయర్‌సత్రం తదితర సముద్రతీర ప్రాంతాల్లో చేపలవేట చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

శిథిలమైన నిర్మాణాలు

ప్రభుత్వాన్ని గుర్తుచేసేలా క్రైస్తవ ఆలయ ప్రాంగణం, రైల్వే స్టేషన్ భవన శిథిలాలు ఉన్నాయి. ఇప్పటి వరకు అక్కడ పునరుద్ధరణ పనులు చేపట్టలేదు. 2017లో ధనుష్కోటి అరిచల్మునై వరకు రోడ్డు ఏర్పాటు చేయడంతో రామేశ్వరం, ధనుష్కోటి పర్యాటకుల సంఖ్య పెరిగింది.

ఇప్పటికే భయమేస్తోంది..

ప్రళయం నుంచి ప్రాణాలతో బయటపడిన మలైయమ్మాళ్ అనే వృద్ధురాలు మాట్లాడుతూ.. ఆ రోజు కురిసిన వర్షం, ఈదురుగాలుల నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. సముద్రపు నీరు గ్రామంలోకి చేరి భవనాలు మునిగిపోయాయి. తల్లిదండ్రులు ఎత్తైన ప్రాంతానికి తీసుకెళ్లారు. చలి, వర్షంలో తడుస్తూ ప్రాణాలు కాపాడుకున్నాం. మరుసటి రోజు ధనుష్కోటిలో ఎటు చూసినా శవాలే కనిపించాయి. వాటిని తొలగించేందుకు కొన్ని రోజులు పట్టింది. నన్ను, ఇతరులను పడవలో రామేశ్వరం తరలించారని, ఆ ఘటన తలచుకుంటే ఇప్పటికీ భయమేస్తుందన్నారు.

ఇసుకదిబ్బలపైకి వెళ్లి..

విరుదునగర్ జిల్లా శ్రీవిల్లిపుత్తూర్‌లో ఉంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు బాల్‌రాజ్ మాట్లాడుతూ.. 1964లో ధనుష్కోటి ప్రభుత్వ హైస్కూల్‌లో పని చేశాను. అక్కడ 600 మందికి పైగా విద్యార్థులు, 33 మంది ఉపాధ్యాయులు ఉండేవారు. ధనుష్కోటిలో నెలకు రూ.3 అద్దె చొప్పున గదిసెలో ఉన్నాను. ఘటన జరిగిన రోజు పాఠశాల నుంచి ఇంటికి వచ్చాను. అప్పుడు నటులు జెమిని గణేశన్, సావిత్రి ధనుష్కోటికి వచ్చారు. వారితో మాట్లాడాను. వారు అక్కడి ఉండకుండా రామేశ్వరం వెళ్లిపోయారు. తెల్లవారుజామున గదిసెలోకి వానచెరు చేరడంతో నాతో పాటు ఉంటున్న అరుళ్‌రాజ్‌తో కలిసి ఇసుకదిబ్బలపైకి వెళ్లి ప్రాణాలు కాపాడుకున్నాం. అరుళ్‌రాజ్ భార్య జ్ఞానం మృతదేహం మట్టికింద చిక్కుకుని దాని మాత్రమే కనిపించింది. ఆ తర్వాత ధనుష్కోటి నుంచి రామేశ్వరం వచ్చాం. కొన్నేళ్ల తర్వాత ధనుష్కోటి వెళ్లి మాడగా అప్పటికి ప్రళయమే గుర్తుకొచ్చిందన్నారు.

(c) eenadu

పురస్కారాలు అందుకున్న నిత్యశ్రీ మహదేవన్, రామానుజాచార్యులతో నిర్వాహకులు

సంగీతోత్సవాలు ప్రారంభం

వడపళని, న్యూస్‌టుడే: 'వలయపట్టి కాష్యం నాదాలయ' వార్షిక మార్గళి సంగీతోత్సవాలు ఆదివారం చెన్నై నంగనల్లూరులో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు నిత్యశ్రీ మహదేవన్, వయోలిన్ విద్వాంసుడు టీవీ రామానుజాచార్యులు కర్ణాటక సంగీత కళాకారిణి అరుణాసాయిరామ్ నుంచి 'వలయపట్టి నాదాలయ శిరోమణి పురస్కారం' అందుకున్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక కళ విభాగ డైరెక్టర్ ఎస్.వలర్మతి పాల్గొన్నారు. ముందుగా క్లారియోనెట్ విద్వాంసులు వేలూరు వీపీఎన్ రాజారామన్, వేలూరు వీపీఎన్ సేతురామన్ 'కరుకురుచ్చి మెమోరియల్ అవార్డు' అందుకున్నారు.

ఘనంగా 'తమిళ్ ఇసై ఫెస్టివల్'

జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నుంచి పురస్కారం అందుకున్న చిత్రా విశ్వేశ్వరన్, కుడందై వి.లక్ష్మణన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళ్ ఇసై సంఘం ఆధ్వర్యంలో 83వ వార్షిక 'తమిళ్ ఇసై ఫెస్టివల్' ఆదివారం సందడిగా ప్రారంభమైంది. ప్రముఖ భరతనాట్య కళాకారిణి చిత్రా విశ్వేశ్వరన్, తమిళ మ్యూజిక్ స్కాలర్ కుడందై వి.లక్ష్మణన్ పురస్కారాలందుకున్నారు. రాజా అన్నామలై మండ్రంలో జరిగిన కార్యక్రమానికి మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.ఆనంద్ వెంకటేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిత్రా విశ్వేశ్వరన్ 'ఇసై పేరరిజ్ఞర్' పురస్కారం, స్వర్ణ పతకం, వెండి ఫలకం, 'పాన్ ఇసై పేరరిజ్ఞర్ (స్కాలర్ ఆఫ్ మెలోడిక్ తమిళ్ మ్యూజిక్) పురస్కారాన్ని కుడందై వి.లక్ష్మణన్ అందుకున్నారు.

పట్టు వీడని పళనిసామి

- ఒంటెద్దు పోకడతో ప్రమాదమంటున్న భాజపా
- రాష్ట్రంలో బలపడని ఎన్డీయే

- న్యూస్‌టుడే, సైదాపేట

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు నెలలే సమయం ఉంది. అన్ని పార్టీలు కూటమి ఏర్పాట్లు తదితర ఎన్నికల పనుల్లో నిమగ్నమై ఉన్నాయి. ప్రస్తుతం అధికార డీఎంకే కూటమి బలంగా కనిపిస్తోంది. టీవీకేతో కాంగ్రెస్ పొత్తుకు ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నా అంతటి సాహసం చేయకపోవచ్చని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. మరో పక్క కొత్తగా ప్రారంభించిన విజయ్.. తన పార్టీ నిర్వాహకులతో జోరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు నామ్ తమిళర్ కట్చి ఎప్పటి లాగే ఒంటరి పోరుకు సిద్ధమవుతోంది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పరిస్థితే అగమ్యగోచరంగా ఉంది. భాజపా, అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్న తరుణంలో ప్రస్తుతం వారి కూటమిలో జీకే వాసన్ టీఎంసీ మాత్రమే ఉంది. అయితే ఇంతవరకు కూటమి ఏర్పాటుపై ఎడప్పాడి పళనిసామి ఏ ఇతర పార్టీలతో చర్చలు జరపలేదు. ఇదిలా ఉండగా అన్నాడీఎంకే నేతృత్వంలో రాష్ట్రంలో బలమైన కూటమి ఏర్పాటు చేసి డీఎంకే కూటమిని నిలువరించాలని భావిస్తున్న భాజపాకు ఈపీఎస్ వైఖరి తలనొప్పిగా మారింది. దీంతో భాజపా దిల్లీ పెద్దలు ఆలోచనలో పడ్డారు.



ఎడప్పాడి పళనిసామి | అమిత్‌షా

ఫలించని భాజపా ప్రణాళిక

అన్నాడీఎంకే నుంచి వేరుపడిన వారిని మళ్లీ తిరిగి చేర్చుకోవడం, వీసీకే మినహా మిగతా దళిత పార్టీలను ఏకం చేయడం, పీఎంకే, డీఎండీకేలను కూటమిలోకి తీసుకొచ్చి కూటమిని బలోపేతం చేయాలన్నదే భాజపా ప్రణాళిక. దీనికి ఎడప్పాడి పళనిసామి సహకరించడం లేదని సమాచారం. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం దిల్లీలో అమిత్‌షాను కలిశారు. అప్పుడు తనను, వైద్యలింగం తదితరులను అన్నాడీఎంకేలోకి చేర్చుకోవడం గురించి అమిత్‌షాతో మాట్లాడినట్లు తెలిసింది. దీనిపై చర్చలు తీసుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్‌కు భాజపా దిల్లీ పెద్దలు సూచించినట్లు తెలుస్తోంది. దీని గురించి నయినార్.. ఈపీఎస్ వద్ద ప్రస్తావించగా ఓపీఎస్, టీటీవీ దినకరన్‌లను మీరు కావాలంటే చేర్చుకోండని, వారు ఎక్కే వేదికపై తాను ఎక్కనని తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. ఇంకా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పదవికి సంబంధించి ఓపీఎస్ దాఖలు చేసిన అన్ని కేసులు ఉపసంహరించుకోవాలని, టీటీవీ దినకరన్ తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించాలని తదితర నిబంధనలు విధించినట్లు సమాచారం. ఎక్కువ ఒత్తిడి తెస్తే ఈపీఎస్ భాజపాతో తెగదెంపులు చేసుకునే అవకాశం లేకపోలేదు.

అసలు వ్యూహం అదేనా..

అసలు ఈపీఎస్ వ్యూహమేంటనేది తెలియక భాజపా పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఓ వైపు తండ్రి, కుమారుల గొడవలతో పీఎంకే గందరగోళంగా మారింది. అన్బుమణి అన్నాడీఎంకే కూటమిలో చేరే అవకాశం ఉన్నా ఎన్నికల నాటికి పీఎంకే ఏకం కాకుంటే పీఎంకే ఓట్లు చీలుతాయి. డీఎండీకే వైఖరి కూడా ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇదిలా ఉండగా టీవీకేతో కాంగ్రెస్ రహస్య చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో భాజపాను వదిలేస్తే టీవీకే, కాంగ్రెస్‌తో కలిసి కూటమి ఏర్పాటు చేయొచ్చనే ఆలోచనలో కూడా ఈపీఎస్ ఉన్నట్లు సమాచారం. అన్ని కూటములు ఖరారైన తర్వాత భాజపాను ఒంటరి చేసి టీవీకేతో కలిసి కూటమి ఏర్పాటు చేయాలనే వ్యూహం కూడా పళనిసామి వద్ద ఉన్నట్లు రాజకీయ వర్గాల భోగట్టా.

ఆవిష్కరించిన పుస్తక ప్రతులతో స్టాలిన్, తంగం తెన్నరసు తదితరులు

పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: రచయిత, తమిళనాడు ఆర్కైవ్స్, హిస్టారికల్ రీసెర్చ్ విభాగం సహాయ సంపాదకులు వెణ్ణిల 'హిందీ ఎతిర్పు పోరాట్టం-ముక్కియమాన అరసు ఆవణంగళ్' పుస్తకాన్ని రాశారు. 1927లో చెన్నై ప్రావిన్సు పాఠశాలల్లో హిందీని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టినప్పటి నుంచి 1967 వరకు రాష్ట్రంలో జరిగిన హిందీ వ్యతిరేక పోరాటాలు పుస్తకంలో చోటుచేసుకున్నాయి. దానిని రాష్ట్ర ఆర్కైవ్స్, హిస్టారికల్ విభాగం తరఫున సచివాలయంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించగా తొలి ప్రతిని పర్యావరణశాఖ మంత్రి తంగం తెన్నరసు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మురుగానందం, రచయిత వెణ్ణిల తదితరులు పాల్గొన్నారు.

పలు శాఖల భవనాలు ప్రారంభం

చెన్నై: పలు శాఖల తరఫున చేపట్టిన నిర్మాణాలు, కొత్తగా ఏర్పాటు చేసిన 9 పోలీస్‌స్టేషన్లు, 3 పోలీస్ సబ్ డివిజన్లను సచివాలయం నుంచి సోమవారం స్టాలిన్ ప్రారంభించారు. పోలీసుశాఖ తరఫున ప్రారంభించిన నిర్మాణాల్లో చెన్నై జిల్లా చింతాద్రిపేట్టైలో నిర్మించిన మహిళా పోలీస్‌స్టేషన్ వసతిగృహం, వివిధ జిల్లాల పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. అగ్నిమాపక శాఖ తరఫున ప్రారంభించిన నిర్మాణాల్లో చెన్నై జిల్లా రెడ్‌హిల్స్‌లో నిర్మించిన ఉద్యోగుల నివాసాలు తదితరమైనవి ఉన్నాయి. కన్నియాకుమరి జిల్లా నాగర్‌కోవిల్‌లో నిర్మించిన ఆర్టీవో కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు.

పాఠశాల విద్యాశాఖ తరఫున..

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భవనాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై: పాఠశాల విద్యాశాఖ తరఫున 20 జిల్లాల్లోని 60 ప్రభుత్వ పాఠశాలల్లో 392 తరగతి గదులు, 4 ప్రయోగశాలలు, 16 మరుగుదొడ్లను, పలు జిల్లాల్లో గ్రంథాలయ భవనాలను నిర్మించారు. వాటిని సచివాలయం నుంచి వీసీ ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభించారు. మయిలాడుతురై జిల్లా కేంద్ర గ్రంథాలయం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కొండెక్కుతున్న కోడిగుడ్డు ధర

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కొన్ని రోజులుగా నామక్కల్ జోన్‌లో కోడిగుడ్డు ధర పెరుగుతూ పోతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఎన్ఈసీసీ (నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ) సమావేశం జరిగింది. ఇందులో గుడ్డు ధర మరో 5 పైసలు పెంచి రూ.6.40గా నిర్ణయించారు. దీంతో ఫాం యజమానులు హర్షం వ్యక్తం చేశారు. డిమాండుకు తగ్గట్లు ధర పెరిగిందని ఫాం యజమానులు చెబుతున్నారు.

'టీటీఈ'లకు సహకరించండి

టికెట్లు తనిఖీ చేస్తున్న మహిళా టీటీఈ

వడపళని, న్యూస్‌టుడే: రైలు ప్రయాణికులు 'ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్స్ (టీటీఈ)'లకు సహకరించాలని దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ సోమవారం ఓ ప్రకటనలో కోరింది. రైల్వే విధుల్లో భాగంగా టీటీఈలు ప్రయాణికుల టికెట్లను తనిఖీ చేస్తుంటారని, సరైన టికెట్లు లేకుండా ప్రయాణించడం నేరంగా పరిగణించాల్సి వస్తుందని పేర్కొంది. టికెట్టు లేదా సంబంధిత ఆధారపత్రంగానీ ఉండాలని, టీటీఈలు అడిగినప్పుడు చూపించాలని స్పష్టం చేసింది. ప్రయాణికులు మొబైల్ యాప్, ఇతర డిజిటల్ యాప్‌ల ద్వారా అధీకృత టిక్కెట్ల సేవలను వినియోగించుకోవాలని సూచించింది.

టీవీకే స్వచ్ఛమైన పార్టీ కాదు

☛ కేపీ మునుసామి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: టీవీకే స్వచ్ఛమైన పార్టీ కాదని, మిత్రమ పార్టీ అని అన్నాడీఎంకే మాజీ మంత్రి, ఎమ్మెల్యే మునుసామి ఎద్దేవా చేశారు. కృష్ణగిరి జిల్లా తేన్‌గనిక్కోట్టైలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన వారు కేపీ మునుసామి నేతృత్వంలో అన్నాడీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా మునుసామి మాట్లాడుతూ.. డీఎంకే దుష్టశక్తి, టీవీకే స్వచ్ఛమైన పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అది ఎలా స్వచ్ఛమైన పార్టీ అవుతుందని ప్రశ్నించారు. అభిమానులతో పార్టీని ప్రారంభించారని, ప్రస్తుతం పలు పార్టీలకు చెందిన అవకాశవాదులు ఆ పార్టీలో చేరారని పేర్కొన్నారు. విజయ్ పార్టీ ప్రచార కార్యదర్శి దేశవ్యాప్తంగా లాటరీ టికెట్లు విక్రయిస్తున్నారని, తొలుత డీఎంకేలో ఉన్నారని, తర్వాత వీసీకేలో చేరి సమస్యలు సృష్టించి టీవీకేలో చేరారని వివరించారు. సెంగోట్టైయన్ 53 ఏళ్ల అన్నాడీఎంకేలో అన్ని పదవుల సుఖాన్ని అనుభవించారని, ఎంజీఆర్ తర్వాత విజయ్ అని చెప్పడానికి ఆయనకు సిగ్గులేదా? అని ప్రశ్నించారు.

దండాయుధపాణి ఆలయంలో భక్తుల సందడి

ఆలయానికి వెళుతున్న భక్తులు

మామల్లపురం, న్యూస్‌టుడే: తైపూస జ్యోతి ఉత్సవం సందర్భంగా చెంగల్పట్టు జిల్లా మేల్ మరువత్తూర్ ఆదిపరాశక్తి ఆలయంలో శుక్రవారం ఇరుముడి శక్తి మాలధారణ ప్రారంభమైంది. ఆలయానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఆదిపరాశక్తి భక్తులు శక్తి మాల ధరించి వాహనాల్లో వస్తున్నారు. ఇరుముడి చెల్లించి, అమ్మవారి దర్శనాన్ని ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యే భక్తులు మేల్ మరువత్తూర్‌కు 10 కి.మీ దూరంలోని పెరుక్కరణై గ్రామంలో వెలసిన మరకద దండాయుధపాణి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆలయం ఓం శక్తి భక్తులతో కిటకిటలాడుతోంది.

'ఎస్ఆర్ఐహెచ్ఈఆర్'లో దివ్యాంగులకు ప్రత్యేక కార్యక్రమం

చిత్రలేఖన పోటీల్లో దివ్యాంగ బాలలు

వడపళని, న్యూస్‌టుడే: శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎస్ఆర్ఐహెచ్ఈఆర్) దివ్యాంగుల కోసం పని చేస్తున్న ఎన్జీవోలు వండరింగ్ మైండ్స్ ఆర్గనైజేషన్, 'సీడ్'తో కలిసి అంతర్జాతీయ దివ్యాంగుల దినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల నుంచి 200 మందికిపైగా దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు. నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు పాడటం, చిత్రలేఖనం, బ్రెయిలీ లిపిలో ఉన్న వాటిని చదివించడం, రాయడం, క్రీడలు వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీరామచంద్ర స్టూడెంట్స్ కౌన్సిల్ సభ్యులు, వండరింగ్ మైండ్స్ ప్రధాన కార్యదర్శి తమిళ్‌సెల్వన్, సీడ్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రలో రామానుజన్ పురస్కార ప్రదానం

డాక్టర్ కలైసెల్వి నుంచి పురస్కారం అందుకుంటున్న డాక్టర్ అలెగ్జాండర్ స్మిత్

వడపళని, న్యూస్‌టుడే: శాస్త్ర డీమ్డ్ వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో 'శాస్త్ర రామానుజన్-2025' పురస్కారాన్ని అమెరికాలోని 'నార్త్ వెస్ట్ వర్సిటీ'కి చెందిన డాక్టర్ అలెగ్జాండర్ స్మిత్ అందుకున్నారు. కేంద్ర శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగ కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వి ప్రదానం చేశారు. క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో గణితానికి పెరుగుతున్న ఔచిత్యాన్ని కలైసెల్వి వివరించారు. శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో సారూప్య సంఖ్యా సమస్యలపై చేసిన కృషికి డాక్టర్ స్మిత్ పురస్కారాన్ని అందుకున్నారని వర్సిటీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రిన్స్‌టన్ హార్వర్డ్ స్టాన్‌ఫోర్డ్‌లో డిగ్రీ చదివిన స్మిత్ 'శాస్త్ర' రామానుజన్ పురస్కారాన్ని అందుకున్న 20 మందిలో ఒకరు. శ్రీనివాస రామానుజన్‌పై జరుగుతున్న అంతర్జాతీయ సమావేశానికి దేశ, విదేశాల నుంచి హాజరైన పరిశోధకులకు వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎస్.వైద్యసుబ్రమణ్యం స్వాగతం పలికారు.

నిరుద్యోగులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రసంగిస్తున్న మంత్రి ఎంఆర్కే పన్నీర్‌సెల్వం

టీనగర్: నిరుద్యోగ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎంఆర్కే పన్నీర్‌సెల్వం సూచించారు. చెన్నై అన్నానగర్‌లో 'ముఖ్యమంత్రి ఉళవర్ నల సేవా కేంద్రం' పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించి ప్రసంగించారు. వ్యవసాయ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగ యువత సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సేవలు, సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలను ఒకేచోట అందిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE) :: AT NIZAMABAD.
O.P. No. 172 of 2024
Between :
Banavath Jail Singh
...Petitioner
And
1. Sathish Kumar Muthu Samy and 4 others
...Respondents
To,
R2- Selvaraj Tharumanna, S/o. Tharumanna Gounder, Age: Major, Occ: Owner of the lorry bearing No. TN-52-B-3099, R/o. D.No. 3/14A, Cyclekarankadu, Avarngampalayam, Mavelipalayam PO, Sankarigiri TK Salem, Tamilnadu, PIN No. 637301.
Whereas, the above petitioner have filed a petition for grant of compensation under section 166(1)(a) of M.V.Act R/W Rule 455 of M.V. Rules before this Court against you and others. Several times notices were sent to you, but the same were returned un-served.
Take notice that the above case is posted for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the Hon'ble MACT (Hon'ble IV Additional District Judge), at Nizamabad on 20-01-2026 at 10-30 a.m. failing which the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- ALGOTE RAVINDER
ADVOCATE & NOTARY
NIZAMABAD. CELL : 94404 85525

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE) :: AT NIZAMABAD.
O.P. No. 167 of 2024
Between :
Banavath Sharadha
...Petitioner
And
1. Sathish Kumar Muthu Samy and 2 others
...Respondents
To,
R2- Selvaraj Tharumanna, S/o. Tharumanna Gounder, Age: Major, Occ: Owner of the lorry bearing No. TN-52-B-3099, R/o. D.No. 3/14A, Cyclekarankadu, Avarngampalayam, Mavelipalayam PO, Sankarigiri TK Salem, Tamilnadu, PIN No. 637301.
Whereas, the above petitioner have filed a petition for grant of compensation under section 166(1)(a) of M.V.Act R/W Rule 455 of M.V. Rules before this Court against you and others. Several times notices were sent to you, but the same were returned un-served.
Take notice that the above case is posted for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the Hon'ble MACT (Hon'ble IV Additional District Judge), at Nizamabad on 12-01-2026 at 10-30 a.m. failing which the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- ALGOTE RAVINDER
ADVOCATE & NOTARY
NIZAMABAD. CELL : 94404 85525

మెరుగుపడిన తమిళ్‌మగన్ హుస్సేన్ ఆరోగ్యం

సైదాపేట, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న అన్నాడీఎంకే ప్రిసీడియం చైర్మన్ తమిళ్‌మగన్ హుస్సేన్ ఆరోగ్యం మెరుగుపడినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. తమిళ్‌మగన్ హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన కోలుకుంటున్నట్లు ఆస్పత్రి వర్గాలు ఓ ప్రకటనలో పేర్కొన్నాయి.

జనవరి 7న నీలగిరి జిల్లాలో స్థానిక సెలవు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలో జనవరి 7వ తేదీ స్థానిక సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ లక్ష్మీ భవ్య ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న పడుగర్ సామాజికవర్గ ప్రజలు హెత్తెయమ్మన్ ఆలయ ఉత్సవాన్ని జనవరి 7వ తేదీ ఘనంగా జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఆరోజు జిల్లాలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

విజయ్‌తో పెలిక్స్ జెరాల్డ్

టీవీకేలో చేరిన యూట్యూబర్ పెలిక్స్ జెరాల్డ్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రముఖ యూట్యూబర్ పెలిక్స్ జెరాల్డ్ టీవీకేలో చేరారు. ఇటీవల అన్నాడీఎంకే బహిష్కృత నేత సెంగోట్టైయన్ టీవీకేలో చేరిన నేపథ్యంలో మరికొందరు ప్రముఖులు ఆ పార్టీలో చేరనున్నట్లు వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ యూట్యూబర్ పెలిక్స్ జెరాల్డ్ పనైయూర్‌లోని టీవీకే ప్రధాన కార్యాలయంలో విజయ్‌ను కలిసి ఆ పార్టీలో చేరారు. దీని గురించి తన సామాజిక మాధ్యమ పేజీలో... 51ఏళ్ల వయసులో ఉన్న తాను 12ఏళ్లుగా నిర్వర్తించిన వృత్తి బాధ్యతల నుంచి తప్పుకుని తర్వాతి తరానికి కొత్త మార్పును తీసుకొచ్చే పార్టీలో చేరానన్నారు. రాష్ట్ర భవిష్యత్తుగా, నమ్మకంగా భావిస్తున్న విజయ్‌ను కలవడం సంతోషమని తెలిపారు. యూట్యూబర్ సవుక్కు శంకర్‌ను ఇంటర్వ్యూ చేసిన కేసులో పెలిక్స్ జెరాల్డ్‌నూ గతంలో పోలీసులు అరెస్టు చేయడం గమనార్హం.

66 లక్షల ఓట్ల తొలగింపు అనుమానాస్పదం: తమీమున్ అన్సారీ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తమీమున్ అన్సారీ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: శాశ్వత చిరునామాలో లేరంటూ 66 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం అనుమానాస్పదమని మనిదనేయ జననాయగ కట్చి రాష్ట్ర అధ్యక్షుడు తమీమున్ అన్సారీ పేర్కొన్నారు. మయిలాడుతురైలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమిలో ఎంజేకే పోటీ చేయనుందని చెప్పారు. తిరుప్పరంకుండ్రం కొండపై మురుగన్ భక్తుల ఆత్మాహుతికి పాల్పడటం బాధాకరమన్నారు. ఉపాధి హామీ పథక పేరు మార్పు గురించి విజయ్ మాట్లాడలేదని, పార్టీ ప్రారంభమైనప్పటి నుంచి విలేకరుల సమావేశానికి ఆయన ఎందుకు దూరంగా ఉన్నారని ప్రశ్నించారు.

'సీఏ' పరీక్ష తేదీ మార్చాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: పొంగల్ పర్వదిన రోజు జరుగనున్న చార్టర్డ్ అకౌంటెంట (సీఏ) పరీక్ష తేదీ మార్చాలని ఎంపీ సు.వెంకటేశన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాకు లేఖ రాశారు. ఇందుకు సంబంధించి ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పొంగల్ పర్వదిన రోజులైన 15, 16, 17 తేదీల్లో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిందన్నారు. ఇది అభ్యర్థులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పండుగ రోజుల్లో ప్రకటించిన పరీక్షలను మరో తేదీకి వాయిదా వేయాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు చరణ్‌జోత్ సింగ్ నందాకు లేఖ రాసినట్లు చెప్పారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ పనితీరుపై సమీక్ష సమావేశం సోమవారం చెన్నై నందనంలోని రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయంలో జరిగింది. మంత్రి పి.మూర్తి నేతృత్వం వహించారు. పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. - సైదాపేట, న్యూస్‌టుడే

చెన్నైలో మెగా ర్యాలీ

గుర్రపు బండిపై మంత్రి మనో తంగరాజ్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఉత్తర చెన్నైలోని ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చస్ ఫెడరేషన్ తరఫున ఆదివారం రాత్రి క్యారెల్ ర్యాలీ కనులపండువగా నిర్వహించారు. వేలాది మంది క్రిస్మస్ తాత వేషధారణలో తరలివచ్చారు. చెన్నై చాకలిపేట, మూలకొత్తళం నుంచి వ్యాసార్పాడిలోని చర్చి వరకు కొనసాగింది. అఖిల బారత క్రైస్తవ సభల సమాఖ్య అధ్యక్షుడు మోహన్‌దాస్ నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి ఎస్ఎం నాజర్, పాడిపరిశ్రమల శాఖమంత్రి మనో తంగరాజ్ పాల్గొన్నారు. జీసస్ కాల్స్ తరఫున శామ్యూల్ పాల్ దినకరన్, అఖిల భారత క్రైస్తవ సభల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జాన్ ఎఫ్ కాలేబ్, ఉపాధ్యక్షుడు ప్రిన్స్లీ డీఎస్ సౌందరపాండ్యన్ తదితరులతో బాటు పలువురు క్రైస్తవ ప్రముఖులు పాల్గొన్నారు. మంత్రి నాజర్ మాట్లాడుతూ.. కశ్మీర్ నుంచి కన్నియాకుమరి వరకు భారత్ భిన్నత్వంలో ఏకత్వంగా ఉందన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను విభజించేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. ర్యాలీలో మనో తంగరాజ్ అశ్వవాహనంపై పయనించారు.

నర్సుల డిమాండ్లకు త్వరలో శాశ్వత పరిష్కారం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నర్సుల డిమాండ్లకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని ఆరోగ్య శాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. పలు డిమాండ్ల సాధనకు గత ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న నర్సులతో చెన్నై గిండి ఎంజీఆర్ వర్సిటీలో మంత్రి సోమవారం చర్చలు జరిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఖాళీ పోస్టులు ఏర్పడితే రెండేళ్లు పనిచేసిన నర్సులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పొంగల్‌కు ముందు సీనియారిటీ ఆధారంగా ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కరోనా కాలంలో పనిచేసిన 724మందికి నియోజకవర్గ ఆధారిత పోస్టులు, 750మందికి కొత్త పోస్టులు సృష్టిస్తామని తెలిపారు. త్వరలో వారి డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

శ్మశానవాటిక నిర్మాణానికి శంకుస్థాపన

సైదాపేట: శ్మశానవాటిక నిర్మాణానికి పునాది రాయి అందిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

సైదాపేట: చెన్నై వేళచ్చేరిలో ఆధునిక శ్మశానవాటిక నిర్మాణానికి సోమవారం ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ శంకుస్థాపన చేశారు. చెన్నై కార్పొరేషన్ అడయారు జోన్ 172వ వార్డు గురునానక్ కళాశాల వద్ద ఉన్న వేళచ్చేరి శ్మశానవాటికలో 'నమక్కు నామే' పథకం కింద రూ.6.85 కోట్ల వ్యయంతో ఆధునిక శ్మశానవాటిక నిర్మిస్తున్నారు.

దక్షిణ రైల్వేలో 'జడ్ఆర్‌యూసీసీ' సమావేశం

వడపళని, న్యూస్‌టుడే: జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ(జడ్ఆర్‌యూసీసీ) 129వ సమావేశం దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగింది. జనరల్ మేనేజరు ఆర్ఎన్ సింగ్ సమావేశానికి ఛైర్మన్‌గా వ్యవహరించారు. పార్లమెంటు సభ్యులు సు.వెంకటేశన్, తమిళచ్చి తంగపాండియన్, ఎమ్మెల్యే కేపీస్‌పీ అలియాస్ ఎస్.రమేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, రైల్వే ప్రయాణికుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. దక్షిణ రైల్వే చెన్నై డివిజన్‌లో అమృత భారత్ పథకం కింద స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆర్ఎన్ సింగ్ వివరించారు. సభ్యులు వారివారి ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ రైల్వే డీజీఎం అజయ్ కౌశిక్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రైల్వే ఛార్జీల పెంపు సరికాదు

సైదాపేట, న్యూస్‌టుడే: రైల్వే ఛార్జీల పెంపు సరికాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పలు రకాల పన్నులతో రోడ్డు రవాణా ఛార్జీలు తరచూ గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరు నెలల వ్యవధిలో రైల్వే ఛార్జీలు రెండోసారి పెరగడం దారుణమన్నారు. దీంతో ప్రజలపై మరింత భారం పడుతుందని పేర్కొన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం పెంచిన ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

'ఏఐ' వచ్చినా భక్తి మార్గం ముఖ్యం

శ్రీ శంకర విజయేంద్ర సరస్వతికి స్పటిక శివలింగాన్ని అందజేస్తున్న తిరుమురై మండ్రం నిర్వాహకులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత వచ్చినా మనకు ముఖ్యమైనది భక్తి మార్గమని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పేర్కొన్నారు. కాంచీపురం కామరాజర్ వీధిలోని మైదానంలో తిరుమురై ఉత్సవాలు ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి ఏళవార్‌కుళలి సమేత ఏకాంబరనాథస్వామి కల్యాణోత్సవంతో పాటు అనేక కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భావం ఉంటేనే ఏ పనైనా చేయగలమని, వారానికి ఒక్కసారైనా ప్రతి ఒక్కరూ ఆలయాలకు వెళ్లాలని హితవుపలికారు. దేశ రక్షణకు సంస్కృతి అవసరమని, వంశ పారంపర్యం కాపాడుకోవడానికి వివాహం ముఖ్యమని తెలిపారు.

శివదాస్ మీనాకు రాజస్థాన్ శ్రీ పురస్కారం



అవార్డు అందుకుంటున్న మాజీ ప్రధాన కార్యదర్శి శివదాస్ మీనా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాజస్థాన్ అసోసియేషన్ తమిళనాడు తరఫున రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి శివదాస్ మీనాకు 'రాజస్థాన్ శ్రీ' అవార్డు అందించారు. రాజస్థాన్ అసోసియేషన్ తమిళనాడు తరఫున 16వ రాజస్థాన్ రత్నా, రాజస్థాన్ శ్రీ అవార్డుల బహూకరణ చెన్నై సేతుపట్టిలో ఆదివారం జరిగింది. ఇందులో ఝార్ఖండ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కర్పగవినాయగం, తమిళనాడు ప్రభుత్వ ప్రధాన న్యాయవాది రామన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. తమిళనాడు జైన మహాసంఘ్ అధ్యక్షుడు ప్యారేలాల్ పిటాలియా, శ్రీరామచంద్ర మెడికల్ కాలేజీ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం అధిపతి సునీల్ షెరాఫ్‌లకు 'రాజస్థాన్ రత్న' అవార్డులు లభించాయి. ఖజానా జ్యువెలరీ వ్యవస్థాపకుడు కిషోర్ జైన్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్, తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి శివదాస్ మీనాలకు 'రాజస్థాన్ శ్రీ' అవార్డులు ప్రదానం చేశారు. కర్పగవినాయగం మాట్లాడుతూ..ప్రేమ, జ్ఞానం కలిసినప్పుడే మనం పూర్తి మానవులవుతామని చెప్పారు. ఎవరినీ బాధపెట్టకుండా ఇతరులకు సహాయం చేయాలన్నారు.

(c) eenadu



నేడు ట్రెయిన్ ఫస్ట్ సింగిల్ విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: దర్శకుడు మిష్కిన్, నటుడు విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'ట్రెయిన్'. కలైపులి ఎస్. థాణు నిర్మిస్తున్న ఈ చిత్రంలో శృతి హాసన్, నరేన్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. చిత్రం తొలి సింగిల్‌ను మంగళవారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

సిరై మూడో సింగిల్...

చెన్నై: విక్రమ్ ప్రభు పోలీసు కథానాయకుడిగా నటించిన చిత్రం 'సిరై'. యదార్థ గాథ ఆధారంగా ఈ చిత్రాన్ని వర్గమాన దర్శకుడు సురేశ్ రాజకుమారి దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ఈ నెల 25న విడుదల కానున్న నేపథ్యంలో మూడో సింగిల్‌ను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. 'పచ్చై సామి కేక్కాదైయం..' అనే ఈ పాటను చిన్మయి పాడగా జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందించారు.

మంచి చేయడానికి అధికారం అనవసరం

నటుడు శివరాజ్‌కుమార్

చెన్నై, న్యూస్‌టుడే: మంచి చేయడానికి అధికారం అవసరం లేదని కన్నడ అగ్రనటుడు శివరాజ్‌కుమార్ తెలిపారు. శివరాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్ బి.శెట్టి తదితరులు ప్రధానపాత్రల్లో నటించిన '45' చిత్రం తమిళ ప్రమోషన్ కోసం చెన్నై నగరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇందులో శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ... రాజకీయాల్లోకి వచ్చే ప్రజలకు మంచి చేయాలని లేదన్నారు. ఎక్కడున్నా మంచి విషయాలను చేయొచ్చని, రాజకీయాల్లో లేకుండా కూడా చాలా మందికి సహాయపడొచ్చని తెలిపారు. ఏదైనా పార్టీ తరఫునైతే నిర్దేశ వ్యక్తులకు మాత్రమే సహాయపడాల్సి వస్తుందని పేర్కొన్నారు. మంచి చేయడానికి అధికారం అవసరంలేదని తాను భావిస్తున్నట్లు తెలిపారు. సినీ నటులు రాజకీయాల్లోకి వస్తున్న విషయమై పాత్రికేయులు లేవనెత్తిన ఓ ప్రశ్నకు ఆయన ఇలా స్పందించారు. కార్యక్రమంలో నటులు ఉపేంద్ర, విజయ్ ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

ఇమ్మోర్టల్ టీజర్ రేపు...

చెన్నై: మారియప్పన్ చిన్నా దర్శకత్వంలో జీవీ ప్రకాశ్‌కుమార్, కయాదు లోహార్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఇమ్మోర్టల్'. సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శ్యామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీజర్‌ను 24న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

రెండు వెబ్‌సైట్‌లు ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడు కార్పొరేట్ సామాజిక బాధ్యతపై https://csr.tn.gov.in//, తమిళనాడు భూ వినియోగ సమాచార వ్యవస్థకు సంబంధించిన http://tnslurb.tn.gov.in/tinai/ అనే రెండు వెబ్‌సైట్లను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సోమవారం ప్రారంభించారు. చెన్నై సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు జయరంజన్, ప్రత్యేక ప్రాజెక్టుల అమలు శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ప్రదీప్ యాదవ్, ప్రాజెక్టు, అభివృద్ధిశాఖ కార్యదర్శి సజ్జన్‌సింగ్ చవాన్ తదితర పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తండలంలోని సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో సరఫరా ఉండదు. ఆ మేరకు ఊత్తుకోట, తారాక్షి, పొందవాక్కం, మామండూరు, తండలం, ఆలపాక్కం, వెంకటాపురం, సీంతలజేరి, పెన్నలూరుపేట, ఫ్లెస్‌పాక్కం, అల్లికుళి, ఎస్‌ఆర్ కుప్పం, వెళ్లాతుకోట్టై, ఒదప్పై, కమ్మవారిపాళ్యం, కచ్చూరు తదితర ప్రాంతాల్లో అంతరాయం కలగనుంది.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో ప్లస్‌వన్ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉచిత సైకిళ్ల పంపిణీ చేసే కార్యక్రమం సోమవారం జరిగింది. ఎమ్మెల్యే గోవిందరాజన్ అధ్యక్షత వహించి 631 మందికి సైకిళ్లు అందజేశారు. డీఎంకే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మూర్తి, సర్వసభ్య సభ్యుడు రామ్మూర్తి, పీటీఏ అధ్యక్షుడు షంషుద్దీన్, తమిళ్‌సెల్వం తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న వాహనాల వేలం 24న

విల్లివాక్కం, న్యూస్‌టుడే: గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఈ నెల 24వ తేదీ వేలం వేస్తున్నట్లు ఈరోడ్ జిల్లా యంత్రాంగం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. 4 నాలుగుచక్రాల వాహనాలు, 12 ద్విచక్ర వాహనాలను ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ఆవ్వల్‌పాళయం లోని పోలీసు సాయుధ దళ మైదానంలో వేలం వేస్తున్నట్లు పేర్కొంది. మరిన్ని వివరాలకు ఈరోడ్ ఎక్సైజ్ విభాగాన్ని సంప్రదించవచ్చని వెల్లడించింది.

కొత్త సంవత్సర వేడుకల్లో మద్యం తాగే ప్రదేశాలకు పిల్లలను తీసుకెళ్లకూడదు: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం తాగే ప్రాంతాలకు పిల్లలను తీసుకెళ్తే చర్యలు చేపట్టాలని తమిళనాడు ప్రభుత్వాన్ని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తిరునెల్వేలికి చెందిన కామేష్ దాఖలు చేసిన పిటిషన్‌లో... ఎగ్మూర్‌లో ఉన్న ప్రైవేటు స్టార్ హోటల్‌లో 2024 డిసెంబరు 31 న్యూఇయర్ వేడుకల్లో మద్యం తాగే చోటుకు పిల్లలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఇది చట్ట ప్రకారం తప్పు అని, జువెనైల్ జస్టిస్ చట్టానికి వ్యతిరేకమని తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం రాబోయే న్యూ ఇయర్ వేడుకల్లో స్టార్ హోటళ్లు, రెస్టారెంట్లలో మద్యం తాగే ప్రాంతాలకు పిల్లలను తీసుకొచ్చినట్లు ఫిర్యాదు అందితే వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరులోని ప్రసిద్ధ పెరియనాయకి సమేత వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద తెర ఏర్పాటు చేసి రాపత్తు, పగల్‌పత్తు ఉత్సవాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పీఎంకే తరఫున పోటీకి ప్రకాష్ దరఖాస్తు

దరఖాస్తు సమర్పిస్తున్న ప్రకాష్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రానున్న శాసనసభ ఎన్నికల్లో పీఎంకే (అన్బుమణి) వర్గం తరఫున పోటీ చేయాలనుకునే ఆశావహులు చెన్నై పనైయూరులో దరఖాస్తులు పొందుతున్నారు. తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి నియోజకవర్గంలో పోటీ చేసేందుకు రెడ్‌హిల్స్ సమీప చోళవరానికి చెందిన ప్రకాష్ సోమవారం దరఖాస్తు పొంది పూర్తి చేసి సమర్పించారు. ప్రకాష్ గత ఎన్నికల్లో గుమ్మిడిపూండి నియోజకవర్గం నుంచి పోటీ చేసి డీఎంకేకు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే గోవిందరాజన్ చేతిలో ఓటమి చవిచూశారు.

'అన్నవరపు రామస్వామి'కి అంతర్జాతీయ పురస్కారం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఫైనార్ట్స్ ఆధ్వర్యంలో మార్గళి వార్షిక సంగీతోత్సవాలు ఆదివారం పురస్కార ప్రదానంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. చెన్నై ఆదాయపన్నుశాఖ కమిషనర్ (ఎగ్జిమ్షన్) ప్రేమానంద్ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాకారులకు పురస్కారాలు ప్రదానం చేసి కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అనీష్ రాజన్‌ను సత్కరించారు. 'గోటు వాద్యం నారాయణ అయ్యంగార్ ఇంటర్నేషనల్ అవార్డ్'ను ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు అన్నవరపు రామస్వామి అందుకున్నారు. గురు చిత్రవీణ నరసింహన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన ముత్తుస్వామి దీక్షితుల 250వ జయంతి స్మారక పురస్కారాన్ని గాయకురాలు, వక్త, సంస్కృత భాషా పండితురాలు విశాఖ హరి సత్కారంతో స్వీకరించారు. వీరితో పాటు వేణుగాన విద్వాంసుడు ప్రపంచం బాలచంద్రన్, కర్ణాటక సంగీత విద్వాంసురాలు పాపనాశం బ్రహ్మశ్రీ కుంజుమణి భాగవతార్ తదితర పలువురు కళాకారులు పురస్కారాలందుకున్నారు. రాష్ట్రంలో సంగీత కళాకారుల నుంచి గ్రాంట్లు లేదా పురస్కారాల కోసం దరఖాస్తులు తక్కువగా అందుతున్నాయని అనీష్ రాజన్ పేర్కొన్నారు. పలు పథకాల కోసం మార్గదర్శకాలను సవరిస్తున్నామని, సంగీత కళాకారుల సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన సూచించారు. సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ట్రస్టీ వీఎస్ మురళీధరన్, వయోలిన్ విద్వాంసుడు అన్నవరపు రామస్వామి, ప్రేమానంద్ జ్యోతి, టీఎస్ సత్యవతి తదితరులు ప్రసంగించారు.

అన్నవరపు రామస్వామిని పురస్కారంతో సత్కరిస్తున్న ప్రేమానంద్ జ్యోతి, అనీష్ రాజన్

ఎన్నికల్లో స్టాలిన్‌కి వ్యతిరేకంగా ప్రచారం

ప్యారిస్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్టాలిన్‌కి వ్యతిరేకంగా ప్రచారం చేయనున్నట్లు విశ్రాంత ఐజీ పొన్ మాణిక్కవేల్ తెలిపారు. తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న దీప స్తంభంపై దీపం వెలిగించాలని కోరుతూ పూర్ణచంద్రన్ అనే భక్తుడు ఆత్మాహుతికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన కుటుంబాన్ని ఆదివారం పొన్ మాణిక్కవేల్ పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పూర్ణచంద్రన్ ఆత్మాహుతి చేసుకునేలా ప్రేరేపించడంలో ముఖ్యమంత్రికి ముఖ్యపాత్ర ఉందన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవించనివారు పోలీసులు కాదన్నారు. జస్టిస్ జీఆర్ స్వామినాథన్ న్యాయవాదిగా ఉన్నప్పుడు తనకు వ్యతిరేకంగా గంటన్నరపాటు వాదించారని, అయినా ఆయన నిజాయతీకి మద్దతుగా తాను కనీసం 2 వేల సంతకాలు సేకరిస్తానని చెప్పారు.

ఎక్కువ ఓట్లు తొలగించారు

సైదాపేట, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియలో ఊహించిన దాని కంటే ఎక్కువ ఓట్లు తొలగించారని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. చెన్నై మెరీనా బీచ్, అన్నా పార్కు వద్దగల చెన్నై కార్పొరేషన్ నిధులు రూ.86.40 లక్షలతో కొత్తగా నిర్మించిన నైట్ షెల్టర్‌ను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి సోమవారం ప్రారంభించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో పేరు లేనివారికి, వేరే ప్రాంతానికి వెళ్లిన వారికి డీఎంకే వర్గీయులు సహాయపడతారని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయా లేదా అనేది ప్రజలు నిర్ధారించుకోవాలని సూచించారు.

నైట్ షెల్టర్ ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి

అమిత్‌షా బెదిరింపులకు డీఎంకే, ప్రజలు భయపడరు

సైదాపేట, న్యూస్‌టుడే: అమిత్‌షా బెదిరింపులకు డీఎంకే, రాష్ట్ర ప్రజలు భయపడరని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. చెన్నై హార్బర్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన క్రిస్మస్ వేడుకలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ సహాయాలు అందించారు. ఆయన మాట్లాడుతూ... కేంద్ర భాజపా ప్రభుత్వం కొత్త విద్యావిధానం పేరుతో హిందీని రుద్దేందుకు యత్నిస్తోందని విమర్శించారు. ఈ విద్యావిధానాన్ని అంగీకరించలేదని తమిళనాడుకు అందాల్సిన రూ.2000 కోట్ల నిధులు ఇవ్వలేదన్నారు. రూ.10 వేల కోట్లు ఇచ్చినా కొత్త విద్యావిధానం అమలు చేయమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని తెలిపారు. బిహార్‌లో విజయం సాధించినట్లు తమిళనాడులో వచ్చి గెలవచ్చు అని అమిత్‌షా చెబుతున్నారన్నారు. ఆయన బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని, అందుకు వారి బానిస(అన్నాడీఎంకే)లు భయపడొచ్చని, డీఎంకే, ప్రజలు భయపడరని స్పష్టం చేశారు. అన్నాడీఎంకే ప్రస్తుతం అమిత్‌షా ద్రావిడ మున్నేట్ర కళగంగా మారుతోందని ఎద్దేవా చేశారు.

మాట్లాడుతున్న ఉదయనిధి

వేడుకల్లో పాల్గొన్న నిర్వాహకులు, కళాకారులు, విద్యార్థులు

'కారుణ్య'లో క్రిస్మస్ వేడుకలు

వడపళని, న్యూస్‌టుడే: కోయంబత్తూరులోని కారుణ్య వర్సిటీలో సోమవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. 146 మంది గాత్ర కళాకారులు, 13 మంది డబ్బింగ్ కళాకారులు, 77 మంది కొరియోగ్రాఫర్లు, 89 మంది నృత్యకారిణులు, 110 మంది నటులు, 21 వాద్య సంగీతకారులు, ఇలా మొత్తం 147 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 39 అడుగుల ఎత్తైన క్రిస్మస్ ట్రీని ఆవిష్కరించారు. వర్సిటీ ఉపాధ్యక్షుడు సామ్యూల్ దినకరన్, కులపతి డాక్టర్ పాల్ దినకరన్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నై ఎగ్మూరులోని ఓ దుకాణంలో ఇంట్లో అలంకరణకు క్రిస్మస్ చెట్లు, ఇతర వస్తువులను కొనుగోలు చేస్తున్న మహిళలు

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల అందజేత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కరూర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు కరూర్ తిరువళ్ళువర్ మైదానంలో ఈ నెల 13వ తేదీ ప్రారంభమయ్యాయి. 50కి పైగా జట్లు పాల్గొన్నాయి. తుది పోటీ ఆదివారం సాయంత్రం జరిగింది. కరూర్ పళ్లపట్టి స్టెయిన్ లెవెన్ జట్టు, వెంగమేడు పాండ్యన్ బాయ్స్ జట్టు తలపడ్డాయి. పళ్లపట్టి స్టెయిన్ లెవెన్ జట్టు విజయం సాధించింది. కరూర్ ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీ విజేత జట్టుకు ట్రోఫీ, సభ్యులకు నగదు బహుమతులు అందజేశారు.

స్టెయిన్ లెవెన్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సెంథిల్ బాలాజీ

ప్రభుత్వం న్యాయవాదులకు పరిమితంగా ఫీజు చెల్లించాలి

జస్టిస్ జీఆర్ స్వామినాథన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రభుత్వం లాయర్లకు పరిమితంగా ఫీజు చెల్లించాలని న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తెలిపారు. మదురైకి చెందిన లాయర్ తిరుమలై మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో దాఖలు చేసిన పిటిషన్‌లో... మదురై కార్పొరేషన్ లాయర్‌గా 1992 నుంచి 2006 వరకు పని చేసినట్లు, తనకు రూ.13 లక్షలు ఫీజు ఇవ్వాలని, ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జీఆర్ స్వామినాథన్ జారీచేసిన ఉత్తర్వుల్లో... స్థానిక సంస్థలు సహా ప్రభుత్వ ప్రభుత్వరంగ సంస్థల న్యాయ నిపుణులు, సీనియర్ లాయర్లకు అధిక ఫీజు ఇస్తున్నారు. ముఖ్యంగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న మదురై కామరాజర్ యూనివర్సిటీ కేసులో హాజరైన సీనియర్ లాయర్‌కి రూ.4 లక్షలు ఫీజు ఇచ్చారన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని వ్యవస్థ ఇలా ఇవ్వడం ఆమోదయోగ్యం కాదన్నారు. లాయర్లకు ఫీజులు అందించేందుకు తగిన నిధులేవని చెప్పే కామరాజర్ యూనివర్సిటీ నిర్వాహకులు లాయరుకి నగదు ఇచ్చేందుకు ఇబ్బంది పడలేదన్నారు. లాయర్లకు భారీగా ఫీజు ఆడిట్ చేయలేని సమయం వచ్చిందని తెలిపారు. అదే సమయంలో లాయర్ల ఫీజుపై కోర్టు విచారించడం కుదరదన్నారు. కొంతమందికి ఇష్టానుసారంగా ఇవ్వడాన్ని మానుకోవాలన్నారు. రాష్ట్రంలో దాదాపు మంది అదనపు చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఉండటం ఇబ్బంది కలిగిస్తుందన్నారు. కేరళ రాష్ట్రంలో అదనపు చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరో కోర్టులో ఉంటే వాయిదా వేయాలని కోరుతున్నారని, ఈ పిటిషన్‌ని మదురై ధర్మాసనంలో 2026లో ముగింపునకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. పిటిషనర్‌కు ఫీజు బకాయి చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్నేహితుల మృతి

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా సింగంపుణరి సమీపం మణిప్పట్టికి చెందిన అశ్విన్(34) ఆదివారం తన స్నేహితులు సూర్య (22), గురుమూర్తి (24), సుబ్రమణియం(40)తో కలిసి కోవిల్పట్టి నుంచి కందవరాయనపట్టికి కారులో బయలుదేరారు. తిరుప్పత్తూర్ వద్ద వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొంది. ప్రమాదంలో సూర్య, సుబ్రమణియం అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన ఇద్దరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. టిప్పర్ డ్రైవర్ సెల్వకుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల వ్యాను ఢీకొని తండ్రి, కుమారుడు...

వేలచ్చేరి: కడలూర్ జిల్లా పెణ్ణాడం ప్రాంతానికి చెందిన మదియళగన్ (55), ఈయన కుమారుడు మనోజ్(22) కలిసి సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంపై పొరుగూరికి బయలుదేరారు. వాహనాన్ని మనోజ్ నడిపాడు. పెణ్ణాడం దాటుతుండగా ఎదురుగా వచ్చిన పాఠశాల వ్యాను వీరి వాహనాన్ని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన తండ్రి, కుమారుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఇద్దరు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మదియళగన్, మనోజ్ (పాతచిత్రాలు)

మరో ఘటనలో మహిళ...

విల్లివాక్కం: ధర్మపురి జిల్లా పెన్నాగరం సమీపం కూత్తప్పాడి పంచాయతీ భూతిపట్టికి చెందిన మురుగన్, చిత్ర(43) దంపతులు. వీరు ఆదివారం పెన్నాగరం నుంచి ధర్మపురికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. పెన్నాగరం కోర్టు సమీపంలో ప్రైవేటు బస్సుని ఓవర్‌టేక్ చేస్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. కిందపడిన చిత్రని కారు ఈడ్చుకెళ్లడంతో వెనుక వచ్చిన ప్రైవేటు బస్సు తొక్కడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. పెన్నాగరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

పొన్నై నదిలో మునిగి బాలుడు...

వేలూరు: వేలూరు సమీపం పరమసాత్తు గ్రామానికి చెందిన బాలాజీ, భువనేశ్వరి దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. ఆదివారం పాఠశాలలకు సెలవు కావడంతో నానమ్మ విజయ వారిని పొన్నై నది వద్దకు తీసుకెళ్లింది. ముగ్గురు పిల్లలు నదిలో స్నానం చేస్తుండగా బాలాజీ పెద్ద కుమారుడు జ్యోతీశ్వరన్(8) ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. స్థానికులు బయటకు తీసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో మునిగి యువకుడు...

గుమ్మిడిపూండి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరుకు చెందిన యాకూబ్(23) తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం గురవరాజకండిగలోని బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం గ్రామ పొలిమేరలోని చెరువులో స్నానానికి దిగి లోతులో మునిగిపోయాడు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సుమారు 4 గంటలపాటు గాలించి యాకూబ్ మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. కవరైపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేబిస్ వ్యాధితో 18ఏళ్ల యువకుడు...

అరక్కోణం: రాణిపేట జిల్లా అరక్కోణం సమీపం మోసూరు అంబేడ్కర్ నగర్‌కు చెందిన మోహన్ కుమారుడు దివాకర్(18) ప్లస్‌టూ వరకు చదివాడు. ఇతన్ని మూడేళ్ల క్రితం కుక్క కరిచింది. సరైన చికిత్స పొందలేదు. ఈ నేపథ్యంలో యువకుడు అనారోగ్యం బారిన పడ్డాడు. కుటుంబీకులు చెన్నై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దివాకర్ మృతి చెందాడు. రేబిస్ వ్యాధి సోకి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

కోర్టు ధిక్కరణ కేసులో హోంశాఖ కార్యదర్శి, డీజీపీ హాజరవ్వాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: కోర్టు ధిక్కరణ కేసులో హోంశాఖ కార్యదర్శి, డీజీపీ హాజరవ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. మదురై ధర్మాసనంలో 'హెబియస్ కార్పస్ పిటిషన్'లో హాజరైన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సక్రమంగా సమాచారం ఇవ్వలేదని తిరునెల్వేలి జిల్లా సుద్దమల్లి పోలీస్‌స్టేషన్‌లో 2014లో ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన చంద్రశేఖరన్‌పై ఆరోపణలు వచ్చాయి. అనంతరం శాఖాపరమైన విచారణ జరిపి రెండేళ్ల వేతన పెంపును నిలిపేస్తూ తిరునెల్వేలి రేంజ్ డీఐజీ ఉత్తర్వులు ఇచ్చారు. సమాచారం సక్రమంగా తెలిపినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంపిన లేఖను పరిశీలించకుండా తనకు విధించిన శిక్ష రద్దు చేయాలని చంద్రశేఖరన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శిక్ష విధిస్తూ జారీచేసిన ఉత్తర్వులను మద్రాసు హైకోర్టు రద్దు చేసి, 2016కి సంబంధించిన పదోన్నతి జాబితాలో చంద్రశేఖరన్ పేరు చేర్చాలని గత ఏప్రిల్‌లో ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని తెలిపి చంద్రశేఖరన్ కోర్టు ధిక్కరణ దాఖలు చేశారు. విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు హోంశాఖ కార్యదర్శి, డీజీపీలు జనవరి 12న హాజరవ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఆలోపు ఉత్తర్వులను అమలుచేసినా, అఫిడవిట్ చేసి నివేదిక ఉత్తర్వులు పొందినా ఇద్దరూ హాజరవ్వాల్సిన అవసరం లేదని తెలిపింది.

మహిళ దారుణహత్య

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పేరంబాక్కం సమీపం ఇరుళంచేరి కల్లికట్టూరు ప్రాంతానికి చెందిన ఇళయరాజా, శాంతి(25) దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ యేడాది తమ్ముడు ఇసైమేఘానికి మూడు నెలల క్రితం వివాహమైంది. ఇదిలా ఉండగా అతని భార్యతో శాంతి సోమవారం ఉదయం పరిచయం... ఆగ్రహించిన ఇసైమేఘం వేట కొడవలితో విచక్షణా రహితంగా దాడిచేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన శాంతిని కుటుంబీకులు తిరువళ్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. పేరంబాక్కం పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

ప్రేయసి మాట్లాడలేదని యువకుడి ఆత్మహత్య

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై అడంబాక్కానికి చెందిన ఆంటో సుజన్(19) ఓ కళాశాలలో బీకాం రెండో ఏడాది చదువుతున్నాడు. ఆదివారం ఇంట్లో తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం సమాచారం అందగా పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఆంటో సుజన్ ఓ యువతిని ప్రేమిస్తున్నాడని, వారి మధ్య వివాదాలు తలెత్తడంతో యువతి రెండు నెలలుగా ఆంటో సుజన్‌తో మాట్లాడటం లేదని, దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

కోవై కలెక్టరేట్‌లో దంపతుల ఆత్మాహుతియత్నం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా ఆనైకట్టి రైకి చెందిన వెంకటాచలం, నాగమణి దంపతులు. వీరు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార సమావేశంలో పాల్గొన్నారు. అప్పుడు హఠాత్తుగా ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవడానికి యత్నించారు. భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు కాపాడి విచారించారు. 2022లో మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ జారీ చేసిన ఉచిత ఇంటి పట్టాపై నంబర్ తప్పుగా ఉండటంతో మైదానం స్థలంలో ఉంటున్నామని, సదరు స్థలం రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలో ఆ భూమి తమది కాదని కొంతమంది ఆక్రమించుకోవడానికి యత్నిస్తున్నారని, కావున కాపాడాలని ఆత్మహత్య యత్నించినట్లు తెలిపారు.

హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

వేలూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో కొన్ని రోజుల క్రితం ఓ హత్య జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ప్రశాంత రెడ్డి(34) పరారీలో ఉన్నాడు. కనగానపల్లి పోలీసులు నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిందితుడు సోమవారం తిరుపతి నుంచి విల్లుపురానికి రైలులో వెళ్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు సమాచారాన్ని వెంటనే వేలూరు జిల్లా కాట్పాడి రైల్వే పోలీసులకు తెలియజేశారు. అప్రమత్తమైన కాట్పాడి రైల్వే పోలీసులు రైలు స్టేషన్‌లో ఆగిన వెంటనే తనిఖీ చేసి ప్రశాంత రెడ్డిని అరెస్టు చేసి కనగానపల్లి పోలీసులకు అప్పగించారు.

అరెస్టయిన నిందితుడిని చూపుతున్న పోలీసులు

పోక్సో కేసులో యువకుడు...

విల్లివాక్కం: ధర్మపురి జిల్లా పెన్నాగరం సమీపంలోని ఓ గ్రామానికి చెందిన 12ఏళ్ల బాలిక స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. బాలిక శనివారం ఇంటి సమీపంలో నీళ్లు పట్టు కోవడానికి వెళ్లింది. అప్పుడు అన్నానగర్ ప్రాంతానికి చెందిన నవీన్‌కుమార్(26) బాలికతో కిందకు తోసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. గాయపడిన బాలిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె ఫిర్యాదు మేరకు మహిళా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద నవీన్‌కుమార్‌ని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

మత్తుపదార్థాల కేసులో మరొకరు...

ప్యారిస్: మత్తుపదార్థాల కేసులో మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై నందంబాక్కం పోలీసులు గ్రైండర్ యాప్ ద్వారా మెథాంపెటమైన్ కొనుగోలు చేసి విక్రయిస్తున్న ప్రభు, బైటస్ జానిలను అరెస్టు చేశారు. వారి వద్ద దర్యాప్తు చేసి ఈ కేసులో సంబంధం ఉన్న సూర్యప్రకాష్ అనే వ్యక్తిని ఆదివారం అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

సూర్యప్రకాష్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

దార్శనికుడు వాజ్‌పేయీ

విగ్రహావిష్కరణ సభలో నాయకులు

ఈనాడు - ఏలూరు: నైతిక విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని వాజ్‌పేయీ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా పలువురు కూటమి నాయకులు కొనియాడారు. రాజీయే తరానికి ఆయన స్ఫూర్తి ప్రదాతని.. అందుకే ఆయన కాంస్య విగ్రహాలను జాతీయ రహదారుల వెంబడి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏలూరు శివారు ఆశ్రమం ఆసుపత్రి కూడలి వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పేయీ 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని సోమవారం సాయంత్రం భాజపా తమిళనాడు మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్‌పేయీ ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారు. ఆయన తలపెట్టిన ప్రతి కార్యక్రమం వెనక జనహితమే ఉందని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంతో పాటు అనేక రంగాల్లో దేశ గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడేలా అనేక గొప్ప నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. ముందుగా గుండుగొలను నుంచి ర్యాలీగా నేతలు విగ్రహావిష్కరణ సభ వద్దకు చేరుకున్నారు. అనంతరం సభా ప్రాంగణం వద్దకు భాజపా నాయకులు నినాదాలు చేసుకుంటూ అతిథులను తోడ్కొని వచ్చారు. భాజపా రాష్ట్ర నాయకుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా అధ్యక్షుడు విక్రం కిశోర్, కూటమి నాయకులు గన్ని వీరాంజనేయులు తదితరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముందుగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. అతిథులను, సభలో పాల్గొన్న ముఖ్య నాయకులకు వాజ్‌పేయీ చిత్ర పటాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించి సంఘీభావం తెలుపుతున్న భాజపా తమిళనాడు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై, రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, కూటమి నాయకులు

పరిశ్రమల స్థాపనలో ఏపీ ముందంజ.. లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త సంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడులు వరుస కడుతున్నాయని భాజపా తమిళనాడు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై ప్రశంసించారు. ఈ విషయంలో తమిళనాడు సీఎం స్టాలిన్ నిద్రపోతున్నారని ఎద్దేవా చేశారు. 2026లో తమిళనాడులో జరిగే ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తెదేపా ఏలూరు జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి తదితరులు మాట్లాడారు.

అంబరాన్నంటిన క్రీడా సంబరం!

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్ - 2025) ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యింది.

6లో

ఛాంపియన్‌గా నిలుస్తాం: రోషన్

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: 'ఛాంపియన్' సినిమా అందరికీ నచ్చుతుంది.. ఈ చిత్రంతో తాము ఛాంపియన్‌గా నిలుస్తామని కథానాయకుడు రోషన్ అన్నారు. ఏలూరు పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. మేడలో కొలువైన అమ్మవార్లను సోమవారం చిత్ర బృందం దర్శించుకుంది. ఈ సందర్భంగా గంగానమ్మకు రోషన్, కథానాయిక అనస్వర రాజన్ ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వారికి జాతర కమిటీ అధ్యక్షుడు బోడే బాబు, సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం చిత్ర బృందం విలేకరులతో మాట్లాడుతూ.. త్వరలో విడుదలయ్యే సినిమాను ప్రేక్షకులు థియేటర్లలో చూసి తమను ఆదరించాలని కోరారు.

నాడు లేవని.. నేడు కావని!

వెక్కిరిస్తున్న అసంపూర్తి భవన నిర్మాణాలు

పరిశీలన

న్యూస్‌టుడే - ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ, టి.నరసాపురం, భీమడోలు

ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తిగా నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం 'నాడు - నేడు'లో భాగంగా అదనపు తరగతి గదులను మంజూరు చేసింది. రెండేళ్లు సాగదీసి.. 2024 జనవరిలో ఎక్కడికక్కడ నిర్మాణాలు నిలిపివేయాలని ఏకంగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొన్ని పాఠశాలల భాతాల్లో నిధులు మిగిలిపోయాయి. భవనాలు వివిధ దశల్లో అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఈ నిధులపై కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

నాడు - నేడు రెండో విడతలో జిల్లా వ్యాప్తంగా 530 అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. ఒక్కో గదికి రూ.12 లక్షలు కేటాయించింది. కేవలం 13 శాతమే నిర్మాణాలు పూర్తయ్యాయి. కొన్ని చోట్ల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని 80 శాతం పనులు పూర్తి చేశారు. ప్రభుత్వం స్పందించి అసంపూర్తి భవన నిర్మాణాల పర్వం తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. 'నాడు-నేడు పథకం.. మన బడి- మన భవిష్యత్తుగా మారింది. ప్రధానోపాధ్యాయులు ప్రాధాన్య క్రమంలో అవసరమైన సౌకర్యాలకు ఎంపిక చేసుకుని అంచనాలు పంపాలి' అని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ తెలిపారు.

ఒక్కో గదికి రూ.12 లక్షలు

మంజూరు: 530 పూర్తయినవి: 69 ప్రారంభించనవి: 56 అసంపూర్తి: 405

కైకరం జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు గదుల భవనం అసంపూర్తిగా దర్శనమిస్తున్న చిత్రమిది. మొత్తం 4 విడతల్లో రూ.14,52,279 విడుదలయ్యాయి. అందులో రూ.9,54,079 ఖర్చు చేశారు.. మిగతా రూ.4,98,200 ఖాతాలో మురుగుతోంది.

టి.నరసాపురం మండలం వీరభద్రవరం ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత స్థాయిలో భవన నిర్మాణం ఆగిపోయిన చిత్రమిది. బడి ఖాతాలో సుమారు రూ.5 లక్షల నిధులున్నాయి.

భీమడోలు మండలం గుండుగొలను జడ్పీ పాఠశాలలో తొమ్మిది అదనపు గదులు మంజూరు కాగా, ఆరు పూర్తయ్యాయి. మిగిలిన స్లాబ్‌లు పూర్తి చేస్తే.. వినియోగంలోకి తీసుకురావచ్చు. పాఠశాల ఖాతాలో రూ.8.50 లక్షలు మురుగుతున్నాయి.

ఉంగుటూరు మండలం కాగుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిన దృశ్యమిది. పాఠశాల బ్యాంకు ఖాతాలో రూ.8 లక్షలు ఉన్నా.. బడిలో 3 వేల ఇటుకలు, 2 టన్నుల ఇనుము నిల్వలున్నాయి. గదుల కొరతతో కంప్యూటర్ ల్యాబ్‌ని స్టాఫ్ రూమ్‌గా వినియోగిస్తున్నారు. కంప్యూటర్, సైన్సు ల్యాబ్‌లకు గదులు లేకుండా పోయాయి.

పుష్కరాలకు ప్రణాళికలు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. కలెక్టరేట్‌లో పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి మాట్లాడారు. 2027 జులైలో గోదావరి పుష్కరాలు ఉంటాయన్నారు. పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 29 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గతం కంటే ఈ దఫా ఎక్కువ మంది పుణ్యస్నానాలు ఆచరించే అవకాశముందన్నారు. తదనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని వివరించారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపు సామాజిక బాధ్యత

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు సామాజిక బాధ్యత.. ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తుంచుకోవాలని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం కలెక్టరేట్‌లో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్‌రాజుతో కలిసి ధ్రువపత్రాలు అందజేశారు. జేసీ మాట్లాడుతూ.. విద్యుత్తు పొదుపుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

విద్యార్థినికి ధ్రువపత్రం ఇస్తున్న అభిషేక్ గౌడ

ఊరికినే రాలేదు పేర్లు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహార అలవాట్లు, వారి జీవన శైలి విభిన్నంగా ఉన్నట్లే అక్కడి గ్రామాల పేర్లు అంతే విచిత్రంగా ఉన్నాయి. ఏలూరు జిల్లా వేలేరుపాడు గిరిజన ప్రాంతంలోని బండలు, పండ చెట్లు, దిక్కుల పేర్లతో పలు గ్రామాలు వెలిశాయి. పూర్వీకులు పెట్టిన పేర్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

చింతలపాడు గ్రామంలో పెద్ద చింత చెట్టు ఉన్నాయి. వాటిని ఆనుకుని గిరిజనులు ఇళ్లు నిర్మించుకున్నారు. ఆ గ్రామంలో చింత చెట్లు అధికంగా ఉండటంతో చింతలపాడనే పేరును పెట్టారు. అంతే కాకుండా ఇప్పలగుంపు వద్ద ఇలాగే ఇప్ప(విప్ప) చెట్లు ఉండేవి. అడవి మధ్యలో ఉండే కుంకుడు పాకలు అనే గ్రామంలో కుంకుడు చెట్లు అధికంగా ఉంటాయి. ఇలా చెట్లు ఉన్న గ్రామాలకు ఆ పేర్లే ఖాయం అయ్యాయి.

- తూర్పు మెట్ట, పడమర మెట్ట గ్రామాల చరిత్ర ఆసక్తికరం. ఈ రెండు గ్రామాలు మెట్ట ప్రాంతంలో ఉంటాయి. మెట్ట ప్రాంతంలో తూర్పున ఓ గ్రామం పడమరన మరో గ్రామం ఉంటాయి. అందుకే వాటికి ఆ పేర్లు వచ్చాయట.
- ఓ వ్యక్తి తొలుత నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లి స్థిర నివాసం ఏర్పర్చుకున్న వారి పేర్లతో కొన్ని పల్లెలు ఏర్పడ్డాయి. కన్నాయిగుట్ట, రెడ్డిగూడెం, జగన్నాథపురం ఇలా వచ్చినవే.

బండ్లబోరు గ్రామంలో మొత్తం పెద్ద పెద్ద బండలు ఉండేవి. గతంలో కొన్ని కుటుంబాలే ఇక్కడ ఉండేవి. ప్రస్తుతం వంద కుటుంబాలు ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. బండలు కూడా వారి ఇళ్లలో ఓ భాగం అయ్యాయి. దీంతో దానికి ఆ పేరు వచ్చింది.

'మీ కోసం'లో వినతుల వెల్లువ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీ కోసం) నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి. వినతులు అందజేశారు. కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మొత్తం 352 అర్జీలు వచ్చాయన్నారు. వినతుల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ ఫిర్యాదులనూ నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని ఆదేశించారు.

● మండవల్లి మండలం నిచ్చుమిల్లిలో 37 ఎకరాల పంచాయతీ కరకట్ట పుంత ఆక్రమణకు గురైంది. దీనిపై విచారణ చేపట్టి ఆక్రమణలు తొలగించాలని జి. పులిరాజు అర్జీ ఇచ్చారు. ● పోలవరం మండలంలో చెక్ డ్యాంల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించాలని పైడికులమామిడికి చెందిన కె.గంగాధరరావు విన్నవించారు. ● తమ గ్రామంలో 5 వేల మంది ఓటర్లు ఉన్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, సేవల సులభతరానికి పంచాయతీని విభజించాలని నాచుగుంట గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు.

వృద్ధురాలి సమస్య వింటున్న కలెక్టర్ వెట్రిసెల్వి

మీ శ్రద్ధ ఎనలేనిది

'ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ ఎనలేనిది. నా సమస్య పరిష్కారానికి మీ కోసంలో అర్జీ ఇచ్చా. వాటిని అధికార యంత్రాంగం సత్వరం పరిష్కరించింది. ఇక్కడికొచ్చే వారి నుంచి క్రమపద్ధతిలో అర్జీలు స్వీకరిస్తున్నారు. మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పిస్తున్నారు' అంటూ అమ్మపాలేనికి చెందిన వృద్ధుడు చందు నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన 'మీ కోసం'కు వచ్చిన ఆయన.. కలెక్టర్, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మింగుడు పడని గుడ్డు

బహిరంగ మార్కెట్లో రూ.8.50

తణుకు, న్యూస్‌టుడే: రోజుకో గుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే దాని ధర సామాన్యుడిని బెంబేలెత్తిస్తోంది. మార్కెట్‌లో గుడ్డు ధర గత నెలతో పోలిస్తే ఈ నెల రూపాయి వరకు పెరిగింది. నెక్ ధరల ప్రకారం నవంబరులో అత్యల్పంగా రూ.5.80 దగ్గర మొదలవగా సోమవారం నాటికి రూ.6.90కి చేరింది. ప్రస్తుతం హోల్‌సేల్‌గా 30 గుడ్లు రూ.220కు విక్రయిస్తున్నారు. విడిగా రూ.8.50 నుంచి రూ.9ల వరకు అమ్ముతున్నారు.

పెరిగిన డిమాండ్.. ఉమ్మడి జిల్లాలో 1.30 లక్షల కోళ్ల పెంపకంతో రోజుకు రూ.1.05 కోట్లు గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. ఇందులో 70 శాతం ఎగుమతి అవ్వగా 30 శాతం స్థానిక వినియోగం ఉండేది. కొద్ది నెలలుగా కోళ్ల వ్యాధులతో మృతి చెందడంతో కోళ్ల పెంపకం తగ్గిపోయింది. దీంతో ప్రస్తుతం రోజుకు 80 లక్షల వరకు మాత్రమే గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలకు ఎగుమతి పెరిగిందని ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ కోమటపల్లి వెంకట సుబ్బారావు తెలిపారు.

పుంజుకుంటున్న పరిశ్రమ.. మొన్నటి వరకు గడ్డు కాలం ఎదుర్కొన్న పౌల్ట్రీ పరిశ్రమకు ప్రస్తుత ధరలు ఊరటనిస్తున్నాయి. గతంలో మొక్కజొన్న కిలో రూ.25 ఉండగా ప్రస్తుతం రూ.19, సోయా రూ.47 ఉండగా రూ.40కు వచ్చింది.

స్మార్ట్ మీటర్ గురూ..

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నూతనంగా అమరుస్తున్న స్మార్ట్ మీటర్లు బహుళ ప్రయోజనకారిగా ఉంటున్నాయి. వినియోగదారులతోపాటు విద్యుత్తు శాఖకు కూడా ఈ మీటర్లు శ్రమ తగ్గిస్తున్నాయి. నూతన పరిజ్ఞానంతో ఇవి తయారయ్యాయి. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వీటి అమరిక జోరుగా సాగుతోంది. జిల్లాలో జంగారెడ్డిగూడెం, ఏలూరు విద్యుత్తు డివిజన్లు ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం వ్యాపార సముదాయాలు, పరిశ్రమలు, ఆక్వా, మిల్లులు, టవర్స్, హెచ్‌టీ సర్వీసులకు ఇవి అమరుస్తున్నారు. త్వరలో ఇళ్లకు కూడా పెట్టే అవకాశాలున్నాయి.

నియంత్రణ..

ఈ మీటర్లలో ప్రతి 15 నిమిషాలకు ఎంత కరెంటు వాడారో తెలుస్తుంది. దీని వల్ల వాడకంలో నియంత్రణ పాటించి వినియోగదారులు బిల్లులు తగ్గించుకోవచ్చు. ప్రతి 50 యూనిట్లకు శ్లాబ్ మారుతుంది. ఒక్క యూనిట్ దాటినా.. తర్వాత శ్లాబ్‌లోకి మారి బిల్లు పెరుగుతుంది. నెట్ మీటర్లు వాడేవారు సూర్య రశ్మి సమయంలో ఎంత ఉత్పత్తి అవుతుంది తెలుసుకోవచ్చు. లోడ్ నియంత్రణకు మీటర్లలో అవకాశం ఉంది.

వీటిలో మొబైల్‌లో మాదిరిగా సిమ్ అమర్చడంతో ఫోన్ మాదిరిగానే పనిచేస్తాయి. ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ సిమ్‌లు ఉపయోగిస్తున్నారు. ప్రతి నెలా మొదటి తేదీ నాటికి ఉన్న రీడింగ్‌తో ఎవరు రీడింగ్ తీయకుండానే బిల్లు వస్తుంది. రిజిస్టరైన మొబైల్‌కు సంక్షిప్త సమాచారం వస్తుంది. ప్రస్తుతం విద్యుత్తు రీడర్లు రీడింగ్ తీసి బిల్లులు ఇస్తున్నారు. ఇక నుంచి ఈ ఖర్చు ఈ శాఖకు మిగులుతుంది.

పరిశీలన కోసం స్మార్ట్ మీటర్‌తో పాటు అమర్చిన సాధారణ మీటరు

బిల్లు బకాయి ఉంటే కార్యాలయం నుంచి కరెంటు తొలగించవచ్చు. ఆన్‌లైన్‌లో కరెంటు తొలగిస్తే మీటర్ వరకు కరెంటు వచ్చినా ఇంట్లోకి సరఫరా కాదు.

డివిజన్ల వారీగా విద్యుత్తు సర్వీసులు, ఇప్పటి వరకు అమర్చిన మీటర్ల వివరాలు

	ఏలూరు	జంగారెడ్డిగూడెం
విద్యుత్తు సర్వీసులు	2,71,942	2,44,746
అమర్చిన మీటర్లు	27,887	14,094

రెండు విధాలుగా ఉపయోగం...

సూర్య ఘర్ పథకంలో జిల్లా వ్యాప్తంగా సోలార్ అమర్చుకుంటున్నారు. ఇలా సోలార్ అమర్చిన వినియోగదారులకు ప్రత్యేకంగా నెట్ మీటర్లు అవసరం లేదు. స్మార్ట్ మీటర్లు కూడా నెట్ మీటర్లుగా ఉపయోగపడతాయి.

పాల్గొన్న అశోక్ కుమార్, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, ఏఎస్పీలు సూర్యచంద్రరావు, సుస్మిత

పోలీసులు.. సామాజిక సేవకులు: ఐజీ

పెదవేగి, న్యూస్‌టుడే: పోలీసులంటే ఉద్యోగులు కాదని.. సామాజిక సేవకులని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ అన్నారు. పెదవేగి డీటీసీ శిక్షణ కేంద్రానికి చిత్తూరు జిల్లా నుంచి 142 మంది పోలీసు కానిస్టేబుళ్లు ఎంపికయ్యారు. శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ఐజీతోపాటు ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఏఎస్పీలు సూర్యచంద్రరావు, సుస్మిత ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. ఎవరికైనా ఆపద వస్తే, తొలుత పోలీసులు గుర్తొస్తారని.. ఆ నమ్మకాన్ని మరింత నిలబెట్టాలన్నారు. తొమ్మిది నెలల శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసి.. పోలీసు సిబ్బందిగా బయటకెళ్లాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ఏవో షేక్ మస్తాన్, డీఎస్పీలు ఎం.వెంకటేశ్వరరావు(పోలవరం), యు.రవిచంద్ర(ఏలూరు మహిళా పోలీసు స్టేషన్), డి.శ్రావణ్ కుమార్(ఏలూరు) తదితరులు పాల్గొన్నారు.

మోదెలలో సోలార్ గ్రిడ్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వేలేరుపాడు - బుట్టాయగూడెం మండలాల సరిహద్దున మారుమూల అటవీ ప్రాంతంలోని ఆదివాసీ కొండరెడ్డి తెగ గిరిజనుల నివాసిత గ్రామమైన మోదెలకు సౌరశక్తి అనుసంధానంతో కాంతులు వెదజల్లనున్నాయి. విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో గ్రామ శివారున అధికారులు సోలార్ గ్రిడ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్తు సదుపాయం లేక గ్రామస్థులు పడుతున్న అవస్థలు తీరనున్నాయి. గ్రామంలో 23 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అటవీ శాఖ అభ్యంతరాలతో గతంలో గ్రామానికి విద్యుత్తు లైన్ వేసే పనులు నిలిచిపోయాయి. ఈ కారణంగా కొత్తగా 5 కేవీ సామర్థ్యం గల సోలార్ గ్రిడ్‌ను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ, పనితీరును పరీక్షించామని, ఎస్ఈ ఎస్.సాల్మన్‌రాజు మంగళవారం దీనిని ప్రారంభించనున్నారని అధికారులు తెలిపారు.

పోలీసులపై వైకాపా శ్రేణుల దౌర్జన్యం 6లో

శ్రీవారి క్షేత్ర ఆదాయం రూ.1.75 కోట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రానికి హుండీల ఆదాయం అధిక మొత్తంలో లభించింది. దేవస్థానం కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు, సిబ్బంది సోమవారం హుండీలు తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 18 రోజులకు గాను నగదు రూ.1,75,47,176, బంగారం 138 గ్రాములు, వెండి 4.574 కిలోలు లభించినట్లు ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. చెల్లని పాత నోట్లతో పాటు పలు దేశాల విదేశీ కరెన్సీ కూడా వచ్చినట్లు ఆయన చెప్పారు.

లెక్కిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది

వైట్‌కాలర్ జూదాల గుట్టురట్టు

- 281 మంది జూదరుల అరెస్ట్
- రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నూజివీడు, న్యూస్‌టుడే: మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న వైట్‌కాలర్ జూదాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న భారీ జూదాలపై పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ జూద క్రీడను పోలీసులు భగ్నం చేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దాదాపు 24 గంటల పాటు విచారణ నిర్వహించి పోలీసులు వివరాలు సేకరించారు.

కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ.. కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ..నిర్వాహకులు తప్పుడు ప్రచారం నిర్వహించి ప్రముఖులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున జూదాలకు తెరలేపారు. కోర్టు 13 ముక్కల ఆటకు మాత్రమే అనుమతిచ్చింది. కానీ నిర్వాహకులు పెద్ద ఎత్తున జూదం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలు, చెన్నై, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి బడాబాబులు విమానాల్లో వచ్చి జూదాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు తేల్చారు.

జూదాలు నిర్వహించిన మ్యాంగో బే రిక్రియేషన్ భవనం

బస్సులో తరలిస్తున్న పోలీసులు

బ్యాంకుల శాఖలు ఏర్పాటు చేసి... జూదాల నిర్వహణ కోసం నాలుగు బ్యాంకుల శాఖలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. నగదును కాయిన్స్ రూపంలోకి మార్చుకొని యథేచ్ఛగా జూదాలు నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

నిందితుల్లో బడా బాబులు.. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఈ దాడుల్లో 281 జూదరులను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.32 లక్షల నగదు, 130 కార్లు, 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద కేసు నమోదు చేశామన్నారు. నిర్వాహకులు ఎ1.కాట్రగడ్డ అశోక్, ఎ2. కిలారు అప్పారావు, ఎ3. సీహెచ్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేశామని కాట్రగడ్డ అశోక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పలువురు బడాబాబులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏఎస్పీ సుస్మిత, ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, 70 మంది పోలీసు సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

కోర్టులో హాజరుకు.. జూదరులను రిమాండ్ కోసం నూజివీడు కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు. వారిని తరలించేందుకు బస్సులు కూడా ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో వారిని తరలించారు.

బంధువుల ఆందోళన.. మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీ గేటు బయట జూదరుల బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. తమ వారిని వదిలి పెట్టాలని డిమాండ్ చేశారు.

అతి రుద్రయాగం ప్రారంభం

నిడమర్రు, న్యూస్‌టుడే: మందలపర్రులో సోమవారం అతిరుద్ర మహా యజ్ఞం వైభవంగా ప్రారంభమైంది. బ్రహ్మశ్రీ వెంకట చాగంటి(యూఎస్ఏ) నేతృత్వంలో.. యజ్ఞదాత అక్కిన ప్రగడ రాఘవేంద్రసాయిశర్మ దంపతులు, పూడి పెద్ది నరసింహశర్మ, వింజమూరి సత్యనారాయణ పర్యవేక్షణలో 66 మంది వేద పండితులు యజ్ఞం చేపట్టారు. యజ్ఞశాల 4 ద్వారాలకు ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధ్వరణ వేదం పేర్లు పెట్టారు. తెల్లవారుజామున 4 నుంచి రాత్రి 7 గంటల వరకూ కార్యక్రమాలు కొనసాగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి యాగ క్రతువులో భాగస్వాములయ్యారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాదన చేపట్టారు.

(c) eenadu

అంబరాన్నంటిన క్రీడా సంబరం!

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

అట్టహాసంగా ప్రారంభమైన ఈఎస్ఎల్-2025

ఏలూరు నగరం, న్యూస్‌టుడే

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రజెంట్స్' 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ధనిక్ భారత్ డీజీఎం గుత్తా రతన్ ప్రసాద్, చలపతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. నాగ శ్రీనివాస్, తిరుమల కళాశాల అకడమిక్ డైరెక్టర్ జి.సతీశ్‌బాబు, ఆశ్రం కళాశాల సీఈవో డాక్టర్ కె.హనుమంతరావు, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు చేబ్రోలు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రబోధ్, పీడీ వీవీఎస్ఎం శ్రీనివాసరాజు, 'ఈనాడు' తాడేపల్లిగూడెం యూనిట్ ఇన్‌ఛార్జి ఎన్.శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు బ్యాటింగ్, బౌలింగ్ చేసి పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. ఏటా ఈఎస్ఎల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

అత్యధిక పరుగులతో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్‌ది డే' సాధించిన మాధవ్ (59) సన్ని (60).

తొలి మ్యాచ్ 'ఆశ్రం'దే.. ఆశ్రం వైద్య కళాశాల(ఏలూరు), హేలాపురి ఇంజినీరింగ్ కళాశాల(ఏలూరు) మధ్య ఉదయం తొలి మ్యాచ్ జరిగింది. ధనిక్ భారత్ డీజీఎం గుత్తా రతన్‌ప్రసాద్ టాస్ వేశారు. హేలాపురి ఇంజినీరింగ్ కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఆశ్రం వైద్య కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. ప్రత్యర్థి జట్టును 52 పరుగులకే కట్టడి చేసింది. ఆశ్రం వైద్య కళాశాల జట్టు 90 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఆ జట్టు క్రీడాకారుడు సన్ని 24 బంతుల్లో 60 పరుగులు సాధించి ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా నిలిచారు.

నూజివీడు ట్రిపుల్ ఐటీ విజయం.. ట్రిపుల్ ఐటీ(నూజివీడు), ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల(ఆగిరిపల్లి) మధ్య మధ్యాహ్నం రెండో మ్యాచ్ నిర్వహించారు. తొలుత టాస్ గెలిచిన ఎన్ఆర్ఐ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ట్రిపుల్ ఐటీ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. 35 పరుగులతో చరణ్ తేజ టాప్ స్కోరర్‌గా నిలిచారు. లక్ష్య ఛేదనలో ఎన్ఆర్ఐ కళాశాల జట్టు 71 పరుగులకే పరిమితమైంది. 21 పరుగుల తేడాతో ట్రిపుల్ ఐటీ జట్టు విజయం సాధించింది. అంపైర్లుగా వై.శ్రీహర్ష, ఎం.విజయ్, సి.వినయ్ వ్యవహరించారు.

మ్యాచ్‌ల వివరాలు

23-12-2025 (మంగళవారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో

- **ఉదయం 8 గం॥లకు:** హేలాపురి జూనియర్ కాలేజ్, ఏలూరు X గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్, ఏలూరు
- **ఉదయం 11.00 గం॥లకు:** ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఏలూరు X సీఆర్ఆర్ డిగ్రీ కాలేజ్, ఏలూరు
- **మధ్యాహ్నం 2 గం॥లకు:** సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు X సిఎస్‌టీఎస్ గవర్నమెంట్ కాలేజ్, జంగారెడ్డిగూడెం

24-12-2025 (బుధవారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో

- **ఉదయం 8 గం॥లకు:** సీఆర్ఆర్ జూనియర్ కాలేజ్, ఏలూరు X శ్రీ శారద జూనియర్ కాలేజ్, నూజివీడు
- **ఉదయం 11.00 గం॥లకు:** ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు X రామచంద్ర ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు
- **మధ్యాహ్నం 2 గం॥లకు:** ట్రిపుల్ ఐటీ జూనియర్ కాలేజ్, నూజివీడు X డీఎల్‌టీసీ ఐటీఐ కాలేజ్, ఏలూరు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall The joy of life
Gift Partner: KL University
Regional Sponsor: City Chalapathi Institute of Technology Autonomous Mothadaka Campus
District Sponsor: Tirumala విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ఆరుగురు వ్రత పురోహితుల సస్పెన్షన్

దానాల పేరుతో సొమ్ము డిమాండ్ చేయడంతో చర్యలు

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్రత పురోహితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో వి.త్రినాథరావు సోమవారం ఆదేశాలిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తుల నుంచి దానాల పేరుతో సొమ్ములు వసూలు చేశారనే అభియోగాల కింద వీరిని విధుల నుంచి తప్పించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్సుతో ధర్మప్రచారంలో భాగంగా పాలకొల్లులో గోవింద మాల భక్త సంఘం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు ఆదివారం ఉదయం నిర్వహించారు. అన్నవరం నుంచి ఆరుగురు పురోహితులు వెళ్లి వ్రత పూజ నిర్వహించారు. వ్రత కథ పూర్తైన తర్వాత అన్నదానం, వస్త్రదానం పేరుతో భక్తుల నుంచి రూ.501, రూ.251 దక్షిణగా సొమ్ములు వసూలు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో విచారించి నిర్ధారణ కావడంతో పురోహితులు మంతా శ్రీరామమూర్తి, ప్రయాగ ఆంజనేయులు, తొయ్యేటి వెంకట నరసింహ హరనాథ సుబ్రహ్మణ్యం, మల్లాది గురుమూర్తి, పాలంకి సోమేశ్వరరావు, మొక్కరాల సతీష్‌లను సస్పెండ్ చేశారు. వ్రత గుమస్తా బీఎస్ఎన్ రాజుకు ఛార్జిమెమో ఇచ్చి 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుదాం: కలెక్టర్

నమూనాలను పరిశీలిస్తున్న వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపొందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక సుబ్బమ్మదేవి పాఠశాలలో విద్యా శాఖ ఆధ్వర్యాన సోమవారం జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆలోచనలు వెల్లివిరిసేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలన్నారు. పిల్లల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ.. బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. సాయంత్రం విజేతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఒక్కో అంశం నుంచి ఒక్కో ప్రాజెక్టును రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో విజయవాడలో నిర్వహించే రాష్ట్ర పోటీల్లో విద్యార్థులు నమూనా ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఏఎంసీ ఛైర్మన్ ఎం.పార్థసారథి, ఇడా ఛైర్మన్ శివప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటరత్నం, జిల్లా సైన్స్ అధికారి సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులు

విజేతలు వీరే.. పి.రేవతి, కె.విజయలక్ష్మి(ప్రగడవరం), కె.పవన్‌కుమార్, జె.సిరి(గార్లమడుగు), కె.నవ్యశ్రీ, ఏ.అనుశ్రీ(కొత్తపల్లి), బి.గాయత్రి, ఎస్.శరణ్య(చాటపర్రు), కె.నాగదివ్యశ్రీ (బూసరాజుపల్లి), కె.భానుశ్రీ, ఎం.భార్గవి (నూజివీడు), ఎస్.చందు, ఎం.మోహన్‌పవన్ (రావికంపాడు), ఎన్.హేమశ్రీ(శోభనాపురం), జి.లోకేశ్(క్రైకరం), ఎండీ హసీనా బేగం(దెందులూరు), పి.శ్రీలక్ష్మి(కోరుకొల్లు).

ఉపాధి చట్టాన్ని నీరుగార్చడం తగదు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని, దీన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యత్నించడం తగదని వామపక్ష పార్టీల నాయకులు ఆక్షేపించారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలతో సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు జీరాంజీ పథకంగా మార్చడం దుర్మార్గమన్నారు. అనంతరం ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు డేగా ప్రభాకర్, ఎం.కృష్ణచైతన్య, పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్, బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

శీతాకాలంలో.. మేత మోతాదు తగ్గిస్తే మేలు

'ఈనాడు ఫోన్ ఇన్'లో మత్స్యశాఖ జిల్లా అధికారి రాజ్‌కుమార్, శాస్త్రవేత్త దేవీవరప్రసాద్‌రెడ్డి

కలిదిండి, న్యూస్‌టుడే : శీతాకాలంలో రొయ్య, చేప పిల్ల సంఖ్య, మేత శాతం తగ్గించుకోవడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్, మత్స్యశాఖ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎ.దేవీవరప్రసాద్‌రెడ్డి సూచించారు. 'ఈనాడు - మీతోడు' ఆధ్వర్యాన శీతాకాలంలో ఆక్వా సాగులో ఎదురయ్యే సమస్యలపై నిర్వహించిన 'ఫోన్ ఇన్'లో వారు పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు తగు సూచనలు అందించారు.

రైతుల సమస్యలు నమోదు చేస్తూ..

ప్రశ్న : రెండు ఎకరాల్లో 2 లక్షల రొయ్య పిల్ల వేశా. మేత తినడం లేదు - **నాగేశ్వరరావు, మండవల్లి**

సమాధానం : శీతాకాలంలో రొయ్యలు, చేపల్లో జీర్ణశక్తి తగ్గుతుంది. దీనివల్ల మేత సరిగా తినవు. సాధారణ రోజుల్లో కంటే శీతాకాలంలో 10-20 శాతం మేత తగ్గించాలి. బీకాంప్లెక్స్ విటమిన్లు, చేప నూనె మేతలో కలిపి పెడితే కొంతమేర ఇష్టంగా తింటాయి.

? చెరువులో నాచు ఎక్కువగా పెరుగుతోంది. ఎలా నివారించాలి? - **రాజు, ఉనికిలి, మండవల్లి మండలం**

» చలి కాలంలో వర్షం పడినా.. మేత వృథా అయినా.. పొలంలో ఎరువులు వాడిన నీరు చెరువుకు పెట్టినా ఈ సమస్య వస్తుంది. రొయ్యలతో పాటు వెండి చేపలు వేసుకుంటే అవి నాచును తినేస్తాయి. దీంతోపాటు నాచును ఓ మూలకు చేర్చి మనుషులతో తొలగించుకుంటే మంచిది.

? రొయ్య పిల్ల వేసి 60 రోజులు దాటినా ఎదుగుదల లేదు. - **నాగబాబు, వెంకటాపురం, కలిదిండి మండలం, సీహెచ్ రాజు, అయ్యవారిరుద్రవరం, మండవల్లి మండలం**

» నీటి నాణ్యత పరీక్ష చేయించాలి. మంచి చేసే సూక్ష్మ జీవులు (ప్రొబయోటిక్స్) వాడడం ద్వారా చెడును కలుగజేసే సూక్ష్మ జీవులను నివారించవచ్చు. దీనిద్వారా ఎదుగుదల పెంచుకోవచ్చు.

? 1.80 ఎకరాలు సాగు చేస్తున్నా. మా పక్క చెరువు 24 రోజులకే పోయింది. ఆ తరవాత మూడు రోజులకే మా చెరువులోకి వైరస్ వచ్చేసింది. - **రాజ్‌కుమార్, కలిదిండి**

» జీవ భద్రతా చర్యలు తీసుకోవాలి. పక్క చెరువు నుంచి పీతలు, పాములు, పక్షుల వల్ల రొయ్యలు రానీయకూడదు. చెరువు చుట్టూ, పైన వలలు కట్టుకోవాలి. పట్టుబడి తరవాత వలలు శుభ్రం చేయించుకోవాలి.

? నాణ్యత లేని సీడ్‌తో నష్టపోతున్నాం. గుర్తింపు పొందిన హేచరీలు ఎక్కడెక్కడ ఉన్నాయి? - **ఆంజనేయస్వామి, వెంకటాపురం, కలిదిండి మండలం**

» మొగల్తూరు, కాకినాడ, విశాఖపట్నం, పాండిచ్చేరి, గుంటూరు, ప్రకాశం, ఒంగోలు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో సీఏఏ (కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ) చెన్నై వారి గుర్తింపు పొందిన హేచరీలు ఉన్నాయి.

? రొయ్యలపై నల్లమచ్చలు వస్తున్నాయి. దీని వల్ల నాణ్యత పోతోంది. - **రవిచంద్రబాబు, రేపల్లి, ఆలపాడు మండలం**

» సాధారణ రోజుల్లో కంటే 10-20 శాతం మేత తగ్గించాలి. నీటి పరీక్షలు చేయించండి. ఏరియేటర్లు రాత్రి, పగలు తిప్పాలి.

అర్జీలు సత్వరం పరిష్కరిస్తాం: ఏఎస్పీ

బాధితుల గోడు వింటున్న మునిరాజా

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఏఆర్ ఏఎస్పీ జి.మునిరాజా తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీ కోసం) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 45 మంది తరలివచ్చారు. భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీ తదితర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు.

పోలీసులపై వైకాపా శ్రేణుల దౌర్జన్యం

నలుగురిపై కేసు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: పోలీస్ సిబ్బందిని చేతులతో నెట్టి, కాలర్ పట్టుకోవడంతో పాటు విధులకు ఆటంకం కలిగించిన నలుగురు వైకాపా నాయకులు, కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడులో ఆదివారం రాత్రి వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా పబ్లిక్ న్యూసెన్స్ జరుగుతున్నట్లు 112కు కాల్ వచ్చింది. దీంతో ఎస్సై, హోంగార్డు జయప్రకాశ్, సిబ్బంది కలిసి అక్కడకు వెళ్లారు. గ్రామానికి చెందిన పి.మంగరాజు ద్విచక్ర వాహనానికి సైలెన్సర్ తీసేసి.. పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ.. ప్రజలకు ఇబ్బంది కలిగించడం గమనించారు. ఎస్సై వాహనాన్ని ఆపి వివరాలు అడుగుతుండగా.. స్థానిక సర్పంచి ఎల్.సిద్దిరాజు, మహేశ్, ఎల్.రాజు అక్కడకు వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఎందుకు ఆపారని ఎస్సైతో వాగ్వాదానికి దిగారు. మహేశ్ అనే వ్యక్తి 'ఈ బండి నాది.. ఎలా తీసుకెళ్తారు.. బండిని పెట్రోలు పోసి తగలబెడతా.' అంటూ పోలీసులతో గొడవ పడ్డాడు. విధుల్లో ఉన్న హోంగార్డు జయప్రకాశ్, పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుంటుండగా.. చేతులతో వారిని నెట్టి.. షర్టు కాలర్ పట్టుకున్నారు. దీనిపై మహేశ్, స్థానిక సర్పంచి సిద్దిరాజు, ఎల్.రాజు, పి.మంగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పోలీసులతో గొడవ పడుతున్న నాయకులు

ఆర్జీయూకేటీలో మ్యాథ్ మేనియా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీలో మ్యాథ్ మేనియా కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ(నిట్)కు చెందిన గణితశాస్త్ర విభాగ ప్రొఫెసర్ ఎ.బెనర్జీబాబు హాజరయ్యారు. గణితశాస్త్రంలో దైనందిన జీవితంలో కలిగే ఉపయోగాలు, విజ్ఞాన రంగంలో దాని ప్రాముఖ్యాన్ని వివరించారు. డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్ వివిధ విభాగాల ప్రతినిధులు లక్ష్మణరావు, చిరంజీవి, రాజేష్, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి గణితశాస్త్ర విభాగాధిపతి జాజుల మధు పర్యవేక్షణలో విజేతలకు అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందించారు.

జ్యోతి వెలిగిస్తున్న అధ్యాపకులు

కాలం తీరిన మందులు అమ్మేస్తున్నారు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని మందుల దుకాణాల్లో కాలం తీరిన మందులు అమ్మేస్తున్నట్లు విజిలెన్స్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీల్లో వెల్లడైంది. సోమవారం నూజివీడులోని శివ మెడికల్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్, మెడ్ పాయింట్ మెడికల్స్, ఆగాపే హెల్త్ కేర్ ఎంటర్ ప్రైజస్‌లో తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ డి.గంగాభవాని, ఎస్సై సీహెచ్.రంజిత్‌కుమార్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎం.విక్రం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తనిఖీల్లో ఆయా దుకాణాల్లో ఫార్మసిస్ట్ లేకుండానే విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. కొనుగోలు ఇన్వాయిస్‌లు సక్రమంగా లేవని, కొనుగోలుదారులకు బిల్లులు ఇవ్వడం లేదని, గడువు తీరిన మందులు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. బిల్లులు లేని మత్తు బిళ్లలను స్టాక్ పెట్టినట్లు గుర్తించామన్నారు. సి, హెచ్, హెచ్1 షెడ్యూల్ రిజిస్టర్లు లేవని అధికారులు పేర్కొన్నారు. తనిఖీలు జరుగుతున్నాయని తెలుసుకున్న పలువురు దుకాణదారులు షాపులు మూసివేశారు.

ఉజ్వల భవితే లక్ష్యం

సదస్సుకు హాజరైన అధికారులు, విద్యార్థులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీల్లో అకడమిక్ - ఇండస్ట్రీ సంబంధాల బలోపేతమే లక్ష్యమని మురుగప్ప గ్రూప్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు, టెక్నికల్ హెడ్ సూర్యనారాయణ తెలిపారు. సోమవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల భవితే లక్ష్యంగా అవగాహన సదస్సు నిర్వహించారు. మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ (ఎంఎంఈ) విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. లోహాలు, సిరామిక్స్, ఆధునిక మెటీరియల్స్ రంగాల్లో పరిశ్రమల పని విధానంపైన చర్చించారు. ప్రాజెక్ట్ లీడ్, కన్సల్టెంట్ శ్రీదాసరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు గ్లోబల్ పరిశ్రమల వాతావరణంలో పోటీ పడగలమని నిరూపించడం అభినందనీయమన్నారు. మురుగప్ప గ్రూప్ హెడ్ హెచ్ఆర్ అండ్ సేఫ్టీ అరుణాచలం మాట్లాడుతూ మా దృష్టి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా నైపుణ్యాలను పెంపొందించడమేనన్నారు. ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.అమరేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో కెరీర్ మార్గాలు, పరిశ్రమలపై అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమన్నారు. ఎంఎంఈ, కెమికల్ ఇంజినీరింగ్ విభాగ అధిపతులు, ప్లేస్‌మెంట్ సెల్ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడులో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కామవరపుకోట మండలం తాడిచర్లకు చెందిన కొప్పుల రాజేశ్(20) డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన సర్వేపల్లి నవదీప్ ఆడమిల్లి పెట్రోలు బంకులో పనిచేస్తారు. వీరిద్దరూ ఆదివారం రాత్రి తమ గ్రామంలో జరిగిన వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ద్విచక్ర వాహనం సైలెన్సర్ తీసేసి గ్రామంలో చక్కర్లు కొడుతూ సందడి చేశారు. సోమవారం ఉదయం వారు ద్విచక్ర వాహనానికి సైలెన్సర్ బిగించడానికి ద్వారకాతిరుమల వచ్చారు. పని పూర్తి చేసుకుని స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా.. దొరసానిపాడు వద్ద ఎదురుగా వస్తున్న లారీ వారి వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో కొప్పుల రాజేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక ఉన్న నవదీప్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆయన్ను స్థానికులు ద్వారకాతిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ద్వారకాతిరుమల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.సుధీర్ తెలిపారు.

రాజేశ్ (పాత చిత్రం)

మీరే నేనని.. మీ చెంతకేనని!

పురుగుల మందు తాగి యువకుడి దుర్మరణం

రావులపర్రు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: తల్లిదండ్రులు మరణించి ఏళ్లు గడిచిపోయాయి. వారు లేరని.. ఇక రారన్న విషయాన్ని కుమారుడు మాత్రం జీర్ణించుకోలేకపోయాడు. ఆ బాధ మనసులో ఉండిపోయి మానసికంగా కుంగిపోయేవాడు. ఆ వేదనను తాళలేక.. ఆత్మహత్య చేసుకున్నాడు. కంటికి రెప్పలా కాచుకుంటున్న అమ్మమ్మ, తాతయ్యకు తీరని వ్యథ మిగిల్చాడు. చేబ్రోలు పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. రావులపర్రుకు చెందిన గరిసికూటి రామకృష్ణ, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె అన్నపూర్ణేశ్వరిని మేకా శ్రీనివాసరావుకిచ్చి వివాహం చేశారు. వీరికి కుమార్తె ఝాన్సీ, కుమారుడు లోకేశ్వరరావు(22) ఉన్నారు. శ్రీనివాసరావు, అన్నపూర్ణేశ్వరి దంపతులు అనారోగ్యంతో కొన్నేళ్ల కిందట ఒకరి తర్వాత ఒకరు మరణించారు. దీంతో ఝాన్సీ, లోకేశ్వరరావు బాధ్యత అమ్మమ్మ, తాతయ్య తీసుకున్నారు. మనవరాలికి వివాహం చేసి పంపారు.

ఒంటరిగా కుంగిపోయి.. మనవడు లోకేశ్వరరావు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. కానీ, తల్లిదండ్రులు లేరన్న బాధ మాత్రం వెంటాడేది. అక్కకు సైతం వివాహమై అత్తారింటికి వెళ్లిపోవడంతో.. ఒంటరితనం మరింత కుంగదీసేది. ఈ క్రమంలో ఈ నెల 20న అక్కకు ఫోన్ చేసి.. తాను పురుగుల మందు తాగానని, చనిపోతున్నానని చెప్పారు. ఆమె వెంటనే తాతకు సమాచారమిచ్చారు. ఆయన మనవడి కోసం వెతకగా.. స్థానిక రామాలయం సమీపంలో వాంతులు చేసుకుంటూ కనిపించారు. 108 వాహనంలో తాడేపల్లిగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి మరణించారు. తాత రామకృష్ణ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ తెలిపారు.

లోకేశ్వరరావు (పాతచిత్రం)

బతుకులో..మరణంలోనూ నాన్నకు తోడుగా..

● చికిత్స పొందుతూ ప్రాణం విడిచిన యువకుడు ● రోడ్డు ప్రమాదంలో మూడుకు చేరిన మృతుల సంఖ్య

కలిదిండి, న్యూస్‌టుడే : బతుకులో నాన్నకు తోడుగా ఉందామని ఆయనతో కలిసి పనికి వెళ్లిన కొడుకు మృత్యువులోనూ తండ్రిని వీడలేదు. అమ్మను ఒంటరిగా వదిలేసి.. నాన్నతోపాటు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. ఒకే రోజు ముగ్గురు మత్స్యకారులను కోల్పోయిన ఆ ఉప్పుటేరు తీరం కన్నీళ్లతో ముంచెత్తింది. కలిదిండి మండలంలోని ఉప్పుటేరు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న సున్నంపూడి గ్రామానికి చెందిన తిరుమలశెట్టి వెంకటకృష్ణ (19) సోమవారం ఉదయం తుది శ్వాస విడిచారు. వెంకటకృష్ణ తండ్రి ఆంజనేయులుతో పాటు కొల్లి వెంకటేశ్వరరావు ఘటనాస్థలంలోనే ప్రాణాలు విడిచిన విషయం విధితమే. కొడుకు ప్రాణాలైనా దుక్కుతాయేమోనని వెంకటకృష్ణ తల్లి పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి. ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుకుంటున్న వెంకటకృష్ణ కుటుంబ ఆర్థిక అవసరాల కోసం సెలవు రోజుల్లో తండ్రి ఆంజనేయులుతో కలిసి చెరువుల పట్టుబడులకు వెళ్తున్నాడు. ఆదివారం కళాశాలకు సెలవు కావడంతో ఆ రోజూ నాన్నతో పాటు పట్టుబడికి వెళ్లి తిరిగి వస్తూ.. మరో అయిదు నిమిషాల్లో ఇంటికి చేరాల్సిన సమయంలో వారు ప్రయాణిస్తున్న వాహనం బోల్తా పడింది. మృత్యుఘోషతో సున్నంపూడి గ్రామం కన్నీటి పర్యంతమైంది. గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి సీఐ రవికుమార్ వెళ్లి బాధిత కుటుంబాన్ని కలిశారు. పట్టుబడులకు మత్స్యకారులను తీసుకెళ్తున్న బొలేరో, ఆటో, ఇతర వాహనాల యజమానులు, డ్రైవర్లతో నియోజకవర్గ, మండల స్థాయిలో అత్యవసర సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, సామర్థ్యానికి మించి మనుషులను ఎక్కించుకోవడం వంటి కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని నియంత్రించే దిశగా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

వెంకటకృష్ణ (పాత చిత్రం)

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2022 model AP39 UJ 4768 Leyland SCV bada Dost 14. సుందరం ఫైనాన్స్ లి., హనుమాన్ జంక్షన్. ✆ 94409 09792.

TO LET
COMMERCIAL
తాడేపల్లిగూడెం కొత్తఫ్లైఓవర్ దగ్గర కొండయ్య చెరువు రోడ్‌లో 400 అ॥ (28 లోతు X 18 అ॥వెడల్పు) 2 షటర్ల షాప్ అద్దెకు ఇవ్వబడును. ✆ 98668 42853.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

JOBS
Wanted Plant Supervisors for Kakatiya Coir Industries. Experience: 0-2 Years. Location: Vijayarai, Eluru. Contact: 79813 18373.
WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.
జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు (Ex Service only) జీతం: 28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50సం॥లోపు, PF&ESI W/H, 8 గం॥ డ్యూటీ ✆ 95818 58667

REAL ESTATE
FLAT FOR SALE
తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట ఓమ్ సాయి అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్ (తూర్పు ఫేసింగ్) అమ్మకం. ✆ 81798 64836.

మదర్ హోంకేర్ సర్వీస్: Hyd. లేడీ టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, 2వీలర్ లైసెన్స్ కల్గి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన 40సం॥ వారు కావలెను. జీ: 18-20K. భో+వసతి. ✆ 9618300688, 9666314488.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.95 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

సెయింట్ థెరిసా విద్యార్థినుల సత్తా

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విజయవాడ కేబీఎన్ కళాశాలలో నిర్వహించిన కాన్ఫ్లుయెన్సియా 2కె25 జాతీయ స్థాయి కామర్స్, మేనేజ్‌మెంట్ సింపోజియంలో ఏలూరు సెయింట్ థెరిసా కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ప్రొడక్ట్ లాంచ్, ఫ్యూజన్ వాక్ తదితర పోటీల్లో విజయం సాధించి ట్రోఫీ సొంతం చేసుకున్నారు. వారిని ప్రధానాచార్యురాలు పి. మెర్సీ సోమవారం అభినందించారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం: డీసీపీవో

మాట్లాడుతున్న సూర్యచక్రవేణి

భీమడోలు, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేద్దామని జిల్లా బాలల సంరక్షణాధికారిణి(డీసీపీవో) సీహెచ్ సూర్యచక్రవేణి పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై సోమవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పద్మావతి అధ్యక్షత వహించారు. తహసీల్దారు రమాదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి రాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? స్థానిక మంచినీళ్ల తోటలో విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు వాలిపోతున్నాయి. ఫలితంగా విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు వస్తుండటంతో సమస్య ఉత్పన్నమవుతోంది. **- నారాయణ, స్థానికుడు**

✔ సమస్య నా దృష్టికి రాలేదు. విద్యుత్తు తీగలపై వాలిన కొమ్మలు వెంటనే తొలగిస్తాం. **- అంబేడ్కర్, డీఈఈ**

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ? వంగూరు లక్ష్మీపురంలోని పోలవరం కుడి కాలువపైనున్న వంతెన వద్ద గ్రామంలో సేకరించిన చెత్తాచెదారం తీసుకొచ్చి పడేస్తున్నారు. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- భాగ్యలక్ష్మి, స్థానికురాలు**

✔ వంతెన వద్ద పోగైన చెత్తాచెదారం తొలగిస్తాం. మరోమారు వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- షరీఫ్, ఈవోపీఆర్డీ**

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? వంగాయగూడెం చర్చి సమీపంలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డు పక్కన పైపులైను లీకేజీ అయింది. నీరంతా వృథాగా పోతోంది. **- రంగారావు**

✔ సిబ్బందిని పంపి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. **- అప్పలరాజు, డీఈఈ**

దెందులూరు, న్యూస్‌టుడే: ? గోపన్నపాలెం ప్రధాన కాలువలో మురుగు తీయడం లేదు. ఫలితంగా దుర్వాసన రావడంతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. **- వెంకట్**

✔ మురుగు కాలువలో పూడిక, వ్యర్థాలు తొలగిస్తాం. స్థానికులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

అల్పాహారం అందక.. ఆకలి తీరక!

'పది' పిల్లలకు తప్పని ఇక్కట్లు

నిడమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో సాయంత్రం వేళ ప్రత్యేక తరగతిలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు వీరు. వీరికి అల్పాహారం అందించకపోవడంతో.. బాగా పొద్దుపోయాక ఇంటికెళ్లి తినాల్సి వస్తోంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరేడు గంటల వరకు ఏమీ తినకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు.

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటలకు బడికొచ్చే పిల్లలు.. సాయంత్రం 6 గంటలు దాటాక బయటకెళ్తున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేశాక.. ఇంటికెళ్లే వరకూ ఏమీ తినడం లేదు. బడుల్లో అల్పాహారం ఇవ్వకపోవడంతో విద్యార్థులు నీరసించి పోతున్నారు.

హడావుడిగా వస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే ఎక్కువ మంది చదువుతున్నారు. వీరు దూర ప్రాంతాల నుంచి సైకిళ్లు, ఆటోలు, బస్సుల్లో బడికి వస్తుంటారు. ఉదయం 8 గంటలకల్లా ప్రత్యేక తరగతులు ప్రారంభమవుతుండటంతో.. కొందరు అల్పాహారం తినకుండానే హడావుడిగా బడికొచ్చేస్తున్నారు. మధ్యలో మధ్యాహ్న భోజనం మినహా.. ఇంకేం అందకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు.

జడ్పీ నిధుల నుంచి.. గత తెదేపా హయాంలో జడ్పీ నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేసి.. విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారం అందించేవారు. కొందరు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అల్పాహారం వితరణ చేసేవారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జడ్పీ నిధుల విడుదలను నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి అల్పాహారం పంపిణీని పునఃప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మండలంలో ఇదీ పరిస్థితి

పాఠశాల	విద్యార్థులు
అడవికొలను	202
బావాయిపాలెం	157
చానమిల్లి	104
చిననిండ్రకొలను	192
నిడమర్రు	296
పెదనిండ్రకొలను	311
తోకలపల్లి	92
బువ్వనపల్లి	23

విజేతలతో ఎస్‌పీడీబీటీ జూనియర్ కళాశాల అధ్యాపకులు

మేధో వికాసం

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సుబ్బమ్మ దేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్'పై నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జె. సాయి, వై. దివ్యశ్రీ, ఎం. హేమదుర్గాకుమారి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ఇన్‌ఛార్జి కేవీ షడ్రక్ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు ఎం. బెన్హర్, ఎం. అన్నపూర్ణ పర్యవేక్షించారు.

బహుమతులతో సుబ్బమ్మదేవి పాఠశాల విద్యార్థులు

● స్థానిక ఎస్‌పీడీబీటీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. పి. ప్రియాంక (ప్రథమ), ఎస్. లక్ష్మి(ద్వితీయ), వి. దీవనకుమారి(తృతీయ) స్థానాలు సొంతం చేసుకున్నారు. కళాశాల ప్రధానాచార్యుడు మూర్తి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు టి. ప్రేమ్‌కుమార్, డి. నాని బాబు, బి. లక్ష్మీకుమారి పర్యవేక్షించారు.

నమూనా ఆరోగ్య కార్డు అందజేస్తున్న పార్థసారథి

సమాజాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకం: మంత్రి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక ఆశ్రం ఆసుపత్రిలో జర్నలిస్టులకు సోమవారం ఆయన ఆరోగ్య కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. జర్నలిస్టులకు ఆశ్రం ఆసుపత్రి ఆరోగ్య కార్డులు జారీ చేయడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి డైరెక్టర్ గోకరాజు రమాదేవి, గంగరాజు సేవాభావాన్ని కొనియాడారు. గత వైకాపా ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోలేదని, కూటమి సర్కారు వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆసుపత్రి సీఈవో హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

బడేటికి అభినందనల వెల్లువ

చంటికి పుష్పగుచ్ఛం ఇస్తున్న చింతమనేని

ఏలూరు అర్బన్, పెదవేగి, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బడేటి చంటికి అభినందనలు వెల్లువెత్తాయి. స్థానిక పవరుపేటలోని బడేటి విడిది కార్యాలయంలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, ఆ నియోజకవర్గ తెదేపా నాయకులు సోమవారం చంటిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ● పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు చింతమనేని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎంపీ మాగంటి బాబును బడేటి చంటి కలిశారు.

పాదుల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

గణపవరం, న్యూస్‌టుడే: తాడేపల్లి గూడెం- భీమవరం మార్గం మధ్యలోని మల్లపురాజుపేట శివారు విద్యుత్తు పరివర్తకానికి అల్లుకుపోయిన పాదులను ఎట్టకేలకు తొలగించారు. 'విద్యుత్తు పరివర్తకం.. ప్రమాదకరం' శీర్షికన ఈ నెల 19న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఏఈ పరమేశ్వరరావు స్పందించారు. విద్యుత్తు సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉద్ధృతం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉద్ధృతం చేస్తామని ఆ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి. అజయ్ కుమార్ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జిల్లాలోని సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం విధులు బహిష్కరించి కార్యాలయాలకు తాళాలు వేసి నిరసన తెలిపారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ.. సొసైటీ ఉద్యోగులకు జీవో నంబర్ 36 అమలు చేయాలని, గ్రాట్యుటీ చెల్లించాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగరాజు, కృష్ణశాస్త్రి, పెద్దిరాజు, రామచంద్రరావు, ప్రసాదరావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు పంచాయతీని విభజించొద్దు

తహసీల్దారుకు అర్జీ ఇస్తున్న గ్రామస్థులు

భీమడోలు, న్యూస్‌టుడే: మండల కేంద్రం భీమడోలు పంచాయతీని విభజించవద్దని పలువురు విజ్ఞప్తి చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో తహసీల్దారు రమాదేవి, ఎంపీడీవో పద్మావతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. భీమడోలు నుంచి పెదలింగంపాడు, సాధువుగారి దిబ్బలను విభజిస్తే స్థానికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయని చెప్పారు. వాటిని పరిగణనలోకి తీసుకొని విభజన చేయొద్దని కోరారు.

గణిత మేధావి రామానుజన్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శర్వాణీ, సూర్య, భాష్యంతో పాటు పవరుపేట నగరపాలకోన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. రామానుజన్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. గణిత నమూనాలు ప్రదర్శించారు.

కాగుపాడు (ఉంగుటూరు): కాగుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు వెలిచెర్ల శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.

ఉంగుటూరు: బహుమతులిస్తున్న ఉపాధ్యాయులు

ఏలూరు: నమూనాలు ప్రదర్శిస్తున్న బాలలు

భీమడోలు: అన్నేవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి ఎంఈవో ఇ. శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, ఉపాధ్యాయిని కరుణ కుమారి పాల్గొన్నారు.

పెదపాడు: స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణితంలో ప్రశ్నావళి పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు పి. వెంకటేశ్వరరావు, జిల్లా కామన్ బోర్డు విశ్రాంత సభ్యుడు పేర్ల సుబ్రహ్మణ్యం బహుమతులు అందజేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గుడివాకలంక ఉపకేంద్రంలో కొత్తగా 33 కేవీ, 11 కేవీ విద్యుత్తు తీగలు ఏర్పాటు చేస్తున్నందున.. మంగళవారం సరఫరా నిలిపివేసినట్లు డీఈఈ కె.ఎం. అంబేడ్కర్ తెలిపారు. గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక, కోమటిలంక, పెద్దయాగనమిల్లి, చిన్నయాగనమిల్లి గ్రామాలకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరా ఉండదని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మహాజన సభ విజయవంతం చేద్దాం

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా జనవరి 4న నిర్వహిస్తున్న సీఐటీయూ అఖిల భారత మహాజన సభను విజయవంతం చేయాలని ఆ సంఘ మండల కార్యదర్శి సిర్రా అప్పారావు పిలుపునిచ్చారు. చేబ్రోలులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గోడపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు.

మలుపుంది.. సూచిక లేకుంది!

పెదవేగి మండలం దుగ్గిరాల నుంచి కొప్పాకక్లే ర.భ.శా. రహదారిపై మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఎక్కడా సూచికలు ఏర్పాటు చేయలేదు. చోదకులు మలుపుల వద్ద ముందొచ్చే వాహనాలను గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. **- న్యూస్‌టుడే, కొప్పాక(పెదవేగి)**

పరదా కప్పక.. జారుడు ఆగక

ఏలూరు నగరం మీదుగా రోజూ భారీ వాహనాల్లో పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్లకు పరదాలు కప్పకపోవడంతో.. గతుకుల రోడ్లపై మట్టి జారిపోతోంది. ఏలూరు ఆశ్రం కూడలిలో సోమవారం కనిపించిందీ చిత్రం. **- ఈనాడు, ఏలూరు**

వసతుల్లేక.. జీవించలేక

నిడమర్రు మండలం క్రొవ్విడి నిర్వాసిత కాలనీలో కనీస సదుపాయాలు మృగ్యమయ్యాయి. ఇక్కడ రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు తదితర వసతుల్లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల చుట్టూ మురుగు నిలిచి దోమలకు నిలయంగా మారాయి. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

అడ్డదిడ్డంగా.. ప్రమాదకరంగా!

పెదపాడు మండలం కలపర్రు టోల్‌ప్లాజా వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేస్తున్నారు. పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, పెదపాడు**

కాలువ ఇలా.. ప్రవహించేదెలా

గణపవరం మండలం మలపరాజుపేట సమీప పంట కాలువలో భారీ చెట్టు పడిపోయిన దృశ్యమిది. కాలువ పొడవునా ఇదే పరిస్థితి ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫలితంగా నీటి ప్రవాహం తగ్గిపోయి శివారు ప్రాంతాలకు నీరందడం లేదు. **- ఈనాడు, గణపవరం**

పార్సిల్ సంకల్ప్ వారోత్సవాలు ప్రారంభం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో తపాలా పార్సిల్ సంకల్ప్ వారోత్సవాలు ప్రారంభమైనట్లు ఆ శాఖ సూపరింటెండెంట్ ఎస్. శ్రీకర్ బాబు తెలిపారు. స్థానిక తపాలా కార్యాలయంలో సిబ్బందికి పార్సిల్ బుకింగ్‌పై ఆ శాఖ సహాయ సంచాలకులు, అడ్మిన్ వై. రాకేశ్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చొరవ చూపాలన్నారు. ఎస్ఈ డి. శ్రీనివాసరావు, సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో ఉజ్వల భవిత

గణపవరం, న్యూస్‌టుడే: వ్యక్తిత్వ వికాసంతో ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని అక్షయ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రవాసాంధ్రుడు కొనిశెట్టి గణేశ్ అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు మోహనరావు విద్యార్థుల్లో ప్రేరణ నింపారు. అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని వీరవేణి, సంస్థ ప్రతినిధులు వినాయక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి అందజేస్తున్న గణేశ్

ఆలకించండి.. ఆదుకోండి!

'మీ కోసం'లో బాధితుల విజ్ఞప్తి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'ఒకరి తోడు లేనిదే బయటకు రాలేం. మా సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నాం. మండల స్థాయిలో మా గోడు వినేవారు కరవయ్యారు. అధికారులు మా వినతులను బుట్టదాఖలు చేస్తున్నారు. చేసేది లేక.. వ్యయప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కు వచ్చాం. ఇక్కడైనా మా వెతలు తీర్చండి' అని పలువురు అర్జీదారులు విజ్ఞప్తి చేశారు. సోమవారం నిర్వహించిన మీ కోసంలో కలెక్టర్ వెట్రి సెల్వి, జేసీ అభిషేక్ గౌడ దృష్టికి తమ గోడు తీసుకెళ్లారు.

రెండు కాళ్లు పనిచేయవు

నా పేరు పి. గంగమ్మ. మాది ఉంగుటూరు మండలం వెంకటకృష్ణాపురం గ్రామం. అయిదేళ్ల క్రితం సంభవించిన ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయాయి. శస్త్రచికిత్స చేసినా.. అవి పని చేయడం లేదు. నాకు ఏర్పడిన వైకల్యంపై సదరం శిబిరంలో వైద్య ధ్రువపత్రం పొందా. అప్పట్నుంచి పింఛను మంజూరు చేయించుకోవడానికి నా కుటుంబ సభ్యులతో కలిసి మండల కార్యాలయాల చుట్టూ తిరిగాను. అక్కడ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో కలెక్టరేట్ వరకు రావాల్సి వచ్చింది.

పక్షవాతంతో ఇబ్బంది

నా పేరు కె. వెంకటరత్నం. పెదవేగి మండలం తాళ్లగోకవరం గ్రామంలో నివసిస్తున్నా. ఎనిమిదేళ్ల క్రితం పక్షవాతం బారిన పడ్డాను. అప్పట్నుంచి కాళ్లు, చేతులు సరిగా పనిచేయవు. మాట కూడా సరిగా రాదు. నాకున్న వైకల్యంపై సదరం ధ్రువపత్రం పొందాను. అయినా పింఛను మాత్రం మంజూరు కావడం లేదు. మండల స్థాయిలో పలుమార్లు అర్జీలు అందజేశాను. ఫలితం లేకపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చాను. ఇక్కడైనా సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాను.

ఏలూరు: వృద్ధురాలికి చీర ఇస్తున్న అప్పలనాయుడు

ప్రేమకు ప్రతీక క్రిస్మస్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రేమ, శాంతికి క్రిస్మస్ ప్రతీక అని ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా.. స్థానిక 44వ డివిజన్‌లోని సుమారు 200 మంది వితంతువులు, వృద్ధులకు కార్పొరేటర్ పొలిమేర దాసు ఆర్థిక సహకారంతో సోమవారం చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, వీరంకి పండు తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రధానాచార్యురాలు పి. నిర్మలాకుమారి, ఉప ప్రధానాచార్యురాలు కె. స్వరూపరాణి నేతృత్వంలో అధ్యాపకులు, విద్యార్థులు కేక్ కోశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పరస్పర గౌరవ భావం, ఐక్యత, సానుకూల దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని పేర్కొన్నారు.

స.హ.చట్టంపై అవగాహన అవసరం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరమని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో స.హ. చట్టంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా ఈ చట్టం దోహదపడుతుందని చెప్పారు.

మద్యం తాగొద్దని భార్య మందలింపు

పురుగు మందు తాగి భర్త ఆత్మహత్య

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలం సీతారామపురానికి చెందిన గొర్రెల అప్పారావు(44) మద్యానికి బానిసయ్యారు. మద్యం తాగొద్దని భార్య మందలించడంతో ఆయన మనస్తాపానికి గురయ్యారు. ఈ నెల 21న పురుగు మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి ఆయన్ను 108 అంబులెన్స్‌లో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ కె. ఫల్గుణ తెలిపారు.

పెదకడిమిలో యువకుడు.. పెదవేగి(పెదపాడు): పెదకడిమికి చెందిన కొలుసు ఉమామహేశ్వరరావు(32) ఈ నెల 21న కూలి పనుల కెళ్లారు. ఇంటికొచ్చిన అతడికి విపరీతమైన కడుపు నొప్పి రావడంతో.. జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నూలు లక్ష్మీనారాయణ తెలిపారు.

కోడి పందేలపై దాడి... పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం కూచింపూడిలో నిర్వహిస్తున్న కోడి పందేలపై సోమవారం పోలీసులు దాడి చేశారు. అయిదుగురు పందెగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,100, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ జి. సత్యనారాయణ తెలిపారు. ● కూచింపూడిలోని జూద స్థావరంపై సోమవారం దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

ఆదాయ మార్గాల పెంపుపై దృష్టి సారించండి

ఉంగుటూరు: మాట్లాడుతున్న రాజ్‌మనోజ్

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల ఆదాయం పెంచుకునే మార్గాలపై కార్యదర్శులు దృష్టి సారించాలని పెదవేగి ఎంపీడీవో నాగేంద్రకుమార్ అన్నారు. పెదవేగి మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్‌లో భాగంగా శిక్షణనిచ్చినట్లు చెప్పారు. ఈవోపీఆర్డీ షరీఫ్, కార్యాలయ పర్యవేక్షకుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెదపాడు: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. ఈవోపీఆర్డీ వసంతకుమారి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలు, స్వామిత్వ సర్వేపై కార్యదర్శులు, వీఆర్వోలు, డిజిటల్, ఇంజినీరింగ్ సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రాజ్‌మనోజ్, డిప్యూటీ ఎంపీడీవోలు రమేశ్ బాబు, ముత్తయ్య, విషయ నిపుణుడు జీడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి రక్షణ కల్పించండి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండలం పేరూరుకు చెందిన పుట్టి శివభాస్కర్ కుటుంబానికి రక్షణ కల్పించాలని మాల మహాసేన జాతీయ అధ్యక్షుడు ఆలగ రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం సంఘ నాయకులు ధర్నా చేపట్టారు. రవికుమార్ మాట్లాడుతూ.. శివభాస్కర్ తన భూమిలో చేపల చెరువు తవ్వి సొంతంగా సాగు చేయడానికి ప్రయత్నిస్తుండగా అగ్రవర్ణాలకు చెందిన సమీప రైతులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. శివభాస్కర్‌పై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని, ఆయన కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఫైటర్స్
సాయి బాలాజీ	మోగ్లీ
బాలాజీ	అన్నగారు వస్తారు
సత్యనారాయణ 1	అవతార్ 3
సత్యనారాయణ 2	అఖండ 2
సత్యనారాయణ 3	మారియో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	గుర్రం పాపిరెడ్డి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అవతార్ 3

ప్రకటన

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, ఏలూరు, ప.గో.జిల్లా
I.P. No: 37/2025

బిట్వీన్:
ఆవిర్నేని వెంకట నారాయణ రావు, తండ్రి: వెంకటేశ్వరరావు, వయస్సు 57 సం॥లు, నివాసం: డోర్ నెం. 1-145, సీతారామపురం గ్రామము, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా. ... పిటీషనర్

మరియు

1. యజ్ఞవరపు లీలా చంద్రమోహన్, తండ్రి: పాపారావు, వయస్సు 45 సం॥లు, నివాసం: ఏపూరు గ్రామము, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా.
2. ఇర్ల రామారావు, తండ్రి: వెంకటేశ్వరరావు, వయసు 48 సం॥లు నివాసం: ఏపూరు గ్రామము, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా. ... రెస్పాండెంట్స్

వాయిదా తేది: 30-12-2025

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. ఈ నెంబరు ఐ.పి. లో 1వ రెస్పాండెంటు, పిటీషనరు బాకీ ఎగవేయు దురుద్దేశ్యముతో వారికి గల ఆస్తిని 2వ రెస్పాండెంటు పేరున లాలూచీ దస్తావేజునూ్న ది. 22-05-2025వ తేదీన వట్లూరు జాయింటు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో దస్తావేజు నెం 2102/2025 రుగా రిజిష్టరు చేయించుకొనియున్నారు. సదరు దస్తావేజు చెల్లదని మరియు దస్తావేజును రద్దు చేయమని దాఖలు చేసిన ఐ.పి.లో 1, 2 రెస్పాండెంట్లు అయిన మీకు ఏవిధమైన ఆక్షేపణలు స్వయంగా కాని వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. అట్లు కానిపక్షంలో మీకు పరోక్షమున తీర్మానించబడును.
సదరు ఆస్తిపై పిటీషనరుకు రావలసిన బాకీ రాబట్టగలరని సదరు ఆస్తిని అఫిషియల్ రిసీవరు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు వారు పరిపాలన చేయుదురు అని పై ఐ పి నెంబరు పిటీషన్ దాఖలు చేయడమైనది. సదరు పిటీషన్ తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తి ఈ దిగువ ప్రచురించడమైనది.
షెడ్యూలు అయిటం నెం.1: ఏలూరు జిల్లా, వట్లూరు సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా, పెదపాడు మండలం, ఏపూరు గ్రామము, ఏపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్.ఎస్. నెం. 158 దాఖలా 114 చ॥గ॥లు లేక 94.62 చ.మీ.లు, అసెస్మెంటు నెం. 1338, డోరు నెం. 9-133రు దాఖలా ఆర్.సి.సి. బిల్డింగ్‌కి హద్దులు. **తూర్పు:** నందిగం సూర్యనారాయణ గారి ఆస్తి, **దక్షిణం:** చెరువు భూమి, **పడమర:** అమ్మతలూరి ప్రసన్న గారి బిల్డింగ్, **ఉత్తరం:** అయిటం నెం 2.
అయిటం నెం. 2: ఏలూరు జిల్లా, వట్లూరు సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా, పెదపాడు మండలం, ఏపూరు గ్రామము, ఏపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్.ఎస్ నెం 158 దాఖలా 140 చ॥గ॥లు లేక 116.20 చ.మీ.లు ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** నందిగం సూర్యనారాయణ గారి ఆస్తి, **దక్షిణం:** పైన 1వ ప్రతి, **పడమర:** అమ్మతలూరి ప్రసన్న గారి బిల్డింగ్, **ఉత్తరం:** దారి

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు: **గుడ్డేటి సురేష్ కుమార్**
అడ్వొకేట్, తెల్లప్రోలు, సెల్: 94949 42959
ఏలూరు. ది. 22-12-2025

(c) eenadu

పోలవరం
•పోలవరం • చింతలపూడి

ఆహార కల్తీకి పాల్పడితే చర్యలు

మాట్లాడుతున్న రామరాజు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కె.రామరాజు హెచ్చరించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కల్తీలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారుల కౌన్సిల్ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కుకునూరి రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, వినియోగదారుల కౌన్సిల్ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రబీకి సన్నద్ధం

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగు పూర్తవడంతో రైతులు రబీ సాగుకు సన్నద్ధమవుతున్నారు. లింగపాలెం మండలంలో వరి కోతలు 90 శాతం పూర్తి కావడంతో రబీకి నారుమళ్లు సిద్ధం చేసే పనిలో తీరిక లేకుండా గడుపుతున్నారు. లింగపాలెం, యడవల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో నారుమళ్లు వేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు చేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయి. ప్రభుత్వం కూడా మద్దతు ధర కల్పించడంతో రైతులు మంచి ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ఎక్కువ శాతం ధాన్యం విక్రయించారు. దీంతో రబీలో కూడా వరి సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.

'మీ కోసం'లో వినతుల వెల్లువ

అర్జీ పరిశీలిస్తున్న ఆర్డీవో రమణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన మీ కోసం కార్యక్రమంలో ఆర్డీవో ఎంవీ రమణ పాల్గొని అర్జీలు స్వీకరించారు. ● తాడువాయిలో చందా త్రిమూర్తులు అనే వ్యక్తి ఇళ్ల మధ్య అనధికారికంగా పొగాకు బ్యారన్లు కడుతున్నా.. పొగాకు వేలం కేంద్రం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అదే గ్రామానికి చెందిన గాది అనసూయ రెండో పర్యాయం ఫిర్యాదు చేశారు. ● వయోవృద్ధుల చట్టం ప్రకారం తనకు న్యాయం చేయాలని కళ్లచెరువు గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకట్రావు దరఖాస్తు చేశారు. ● దివ్యాంగుల పింఛను మంజూరు చేయాలని జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వీరవెంకటలక్ష్మి అర్జీ ఇచ్చారు. ● మైసన్నగూడెంలో ప్రభుత్వ పుంత తవ్వి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని నరేంద్రరావు ఫిర్యాదు చేశారు.

కొత్తగా మరో మూడు పంచాయతీలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలంలో కొత్తగా మరో మూడు పంచాయతీలు ఏర్పాటు కానున్నాయి. దశాబ్దాలుగా ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలన్న గిరిజన గ్రామాల ప్రజల ఆకాంక్ష నెరవేరనుంది. అభ్యర్థనలను అనుసరించి అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించారు. రాజవరం పంచాయతీలోని గంగవరం, మంగపతిదేవిపాలెం గ్రామాలను కలిపి గంగవరం పంచాయతీగా ఏర్పాటు చేయనున్నారు. గిరిజన గ్రామాల్లో వంకబొత్తప్పగూడెం, మర్రిగూడెం గ్రామాలను కలిపి వంకబొత్తప్పగూడెం పంచాయతీ ఏర్పడనుంది. ఈ రెండు గ్రామాలు ఇప్పటి వరకు సరిపల్లి పంచాయతీలో ఉన్నాయి. దిప్పకాయలపాడు పంచాయతీలో ఉన్న కిచ్చప్పగూడెం, బిల్లిమిల్లి, తంగెళ్లగూడెం గ్రామాలను కలిపి కిచ్చప్పగూడెం పంచాయతీగా ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు పంచాయతీల తీర్మానాలతో కూడిన నివేదికలను ప్రభుత్వానికి నివేదించినట్లు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ తెలిపారు. అవసరమైన మెజారిటీ లేకపోవడంతో యర్రంపేట పంచాయతీలో ఉన్న తిమ్మనకుంట, ఏడువాడలపాలెం గ్రామాలతో కలిపి గంగన్నగూడెం పంచాయతీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను తిరస్కరించినట్లు ఆయన చెప్పారు.

పండగలు ఐక్యతకు చిహ్నాలు: ఎమ్మెల్యే

చింతలపూడి, న్యూస్‌టుడే: పండగలు ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మానవులు ఈ భూమ్మీద చేసిన పాపాల నుంచి విముక్తి చేసేందుకు క్రీస్తు మానవ రూపంలో జన్మించారన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలని క్రీస్తు బోధనలు చెబుతున్నాయని, ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీస్తు జననం నుంచి పాత బస్టాండు వరకు నిర్వహించిన ప్రదర్శనలో నియోజకవర్గంలోని పలు చర్చిల మత గురువులు, పాస్టర్లు భారీగా పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న రోషన్‌కుమార్

ఘనంగా క్రిస్మస్ వేడుక

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్రిస్మస్ కేక్ కోసి పంచారు. ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ పండగ ప్రేమ, శాంతి, సోదర భావాన్ని చాటి చెప్పే పర్వదినమన్నారు. పలువురు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వినండి.. తలకెక్కించుకోండి..

➡ నిత్యకృత్యంగా ప్రమాదాలు ➡ మృతుల్లో శిరస్త్రాణం ధరించని వారే అధికం

✴ జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన చింతపాటి శంకర్ ఈ నెల 15న వేగవరం వెళ్లారు. తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుంటే.. కోటరామచంద్రపురం ఐటీడీఏకు చెందిన అంబులెన్సు ఆయన్ను ఢీకొంది. శిరస్త్రాణం లేకపోవడంతో తలకు తీవ్ర గాయమై ఘటనాస్థలిలోనే మృతి చెందారు. శంకర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఇప్పుడా కుటుంబ సభ్యులు నిరాశ్రయులుగా మారారు.

జంగారెడ్డిగూడెం పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

✴ జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై తాడువాయి వెళ్తుండగా.. ఓ వాహనం వారిని ఢీకొంది. అయితే వారు శిరస్త్రాణం ధరించడంతో.. స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల పరిధిలో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. మృత్యుల్లో అధికం శిరస్త్రాణం ధరించని వారే ఉండటం కలవరపెడుతోంది. వాహనదారుల చిన్నపాటి తప్పులతో వారితో పాటు ఎదుటివారిని సైతం ప్రమాదంలోకి నెడుతున్నారు. నివారణకు పోలీసులు, రవాణా శాఖాధికారులు చర్యలు చేపడుతున్నా.. కొందరు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. ఫలితంగా ప్రమాదాల బారిన పడి.. కుటుంబాన్ని రోడ్డున పడేస్తున్నారు.

నిబంధనలు గాలికొదిలేయడంతో.. రహదారి ప్రమాదాల్లో ఎక్కువ మంది యువతే ప్రాణాలు కోల్పోతున్న ఘటనలుంటున్నాయి. వీరు ద్విచక్ర వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. శిరస్త్రాణం ధరించాలనే నిబంధన ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగితే చోదకుడి తలకు తీవ్రగాయం కావడంతో ఘటనా స్థలిలోనే మృత్యువాత పడుతున్నారు. కనీసం శిరస్త్రాణం ఉంటే ప్రాణాలకు కలిగే హాని చాలా వరకు తగ్గే అవకాశముంటుందని అధికారులు మొత్తుకుంటున్నా.. పాటించే వారే ఉండటం లేదు.

నివారణకు ప్రత్యేక చర్యలు.. 'రోడ్డు ప్రమాదాల నివారణకు జంగారెడ్డిగూడెం సబ్‌డివిజన్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టాం. యువతపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం. మితిమీరిన వేగంతో వెళ్లేవారికి తరచూ కౌన్సెలింగ్ ఇస్తున్నాం. శిరస్త్రాణం ఆవశ్యకత వివరిస్తున్నాం.' అని జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత తెలిపారు.

నగర పంచాయతీ ఏర్పాటుకు బాలారిష్టాలు?

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం పట్టణాన్ని నగర పంచాయతీగా గుర్తించే అవకాశాలను బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. పరింపూడి పంచాయతీతో పాటు పట్టణాన్ని ఆనుకుని ఉన్న అంకాలగూడెం, గవరవరం, చొప్పరామన్నగూడెం గ్రామాలను కలిపి నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కొన్నేళ్లుగా స్థానిక ప్రజల్లో ఉంది. ఈ క్రమంలో గతంలోనూ అభిప్రాయ సేకరణ జరిగినప్పటికీ గ్రామ సభల్లో ఏకాభిప్రాయం రాకపోవడంతో కార్యరూపం దాల్చలేదు. పంచాయతీల పునర్ విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం ఇటీవల అవకాశం కల్పించడంతో ఆ ప్రతిపాదనలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో పరింపూడి, అంకాలగూడెం గ్రామాల నుంచి ఏకాభిప్రాయంతో తీర్మానాలు అందజేయగా.. గవరవరం పంచాయతీకి చెందిన కొందరు విభేదించారని సమాచారం. ఇప్పటికే గవరవరం పంచాయతీలోని చొప్పరామన్నగూడెం గ్రామాన్ని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేస్తూ.. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గ్రామస్థులు కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ గ్రామాల్లో స్థానిక ఎన్నికలు జరగలేదు. దరిమిలా పంచాయతీ పాలకవర్గాలు లేక అయిదేళ్లుగా పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిధులు కూడా అందడం లేదు. ఆ వ్యాజ్యం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో వారిలో కొందరు వ్యాజ్యం నుంచి వైదొలగడం గమనార్హం. అయితే కొత్తగా పంచాయతీ ఏర్పడినప్పటికీ నగర పంచాయతీలో కలపవద్దని కోరుతుండటంతో కథ మొదటికొచ్చింది. తాజా పరిణామాల నేపథ్యంలో నివేదికను ప్రభుత్వానికి పంపడానికి అధికారులు సమాయత్తమయ్యారు.

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం సోమవారం జరిగింది. తొలుత అర్చకులు స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువుదీర్చి హారతులిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారు క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మైసన్నగూడెం 11 కేవీ ఫీడర్ పరిధిలో 24 గంటల విద్యుత్తు లైను మరమ్మతుల నిమిత్తం శ్రీనివాసపురం, మైసన్నగూడెం గ్రామాలకు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భాజపా బలోపేతానికి కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గంలో భాజపాను బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ తెలిపారు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ముప్పినవారిగూడేనికి చెందిన పిల్లి అరవాలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రామన్నగూడేనికి చెందిన పావిల వీరకృష్ణ కొత్తగా నియమితులయ్యారని ఆయన తెలిపారు. బుట్టాయగూడెంలో భాజపా మండలాధ్యక్షుడు కోసూరి నరేశ్ అధ్యక్షతన వారికి సోమవారం అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లి అరవాలరాజును శెట్టిబలిజ సంఘ ప్రతినిధులు దొమ్మేటి సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ సన్మానించారు.

అరవాలరాజును సన్మానిస్తున్న నాయకులు

శ్రీనివాస రామానుజన్ జీవితం ఆదర్శం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మారుమూల గ్రామమైన లంకపాకలలోని కొయిదా గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సోడెం రాంబాబు, పెదకం వెంకటేశ్వరరావు పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లంకపాకలు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని రావికంపాడు హై స్కూలు హెచ్ఎం బీమరాజు తెలిపారు. సోమవారం రామానుజన్ జయంతి పురస్కరించుకుని చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాస భారత పద్య సుమాంజలి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో వ్యాస భారత పద్యాంజలి కార్యక్రమాన్ని స్థానిక రామచంద్ర కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 108 పద్యాలను పారాయణం చేశారు. ప్రిన్సిపల్ సూర్యకుమారి, అధ్యాపకులు నవీన్‌కుమార్, స్వర్ణ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

బడేటికి రోషన్‌కుమార్ అభినందన

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బడేటి చంటికి అభినందనలు వెల్లువెత్తాయి. స్థానిక పవరుపేటలోని బడేటి విడిది కార్యాలయంలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, ఆ నియోజకవర్గ తెదేపా నాయకులు సోమవారం చంటిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

కొయ్యలగూడెం విద్యార్థిని ప్రతిభ

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం వీఎస్ఎస్ కళాశాల ఇంటర్ విద్యార్థిని పాక మధురశ్రీ జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఈ నెల 16-22 మధ్య జరిగిన పోటీల్లో అండర్-17 విభాగంలో మధురశ్రీ, గుజరాత్, పంజాబ్, అస్సాం, తమిళనాడు, బీహార్, నాగాలాండ్ మ్యాచ్‌లలో విజయం సాధించి ఫైనల్‌కు చేరారు. ఫైనల్‌లో మణిపూర్ చేతిలో ఓటమితో జాతీయ స్థాయి 69వ స్కూల్ గేమ్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయిలో అద్వితీయ ప్రదర్శనతో గుర్తింపు పొందిన మధురశ్రీని కళాశాల కరస్పాండెంట్ స్వామి, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

ద్వితీయ స్థానం సాధించిన మధురశ్రీ

రైతుకు పాము కాటు

పోలవరం, న్యూస్‌టుడే: కొత్తపట్టిసీమ గ్రామానికి చెందిన ఆల్తీ శ్రీనివాస్ సోమవారం పొలంలో పనిచేస్తుండగా.. పాము కాటుకు గురయ్యారు. సమీపంలోని రైతులు గమనించి వెంటనే పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు.

ట్యాంకులు శిథిలం.. నీటి మూటలా శుద్ధజలం

పరిశీలన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలోని పలు గ్రామాల్లో మంచినీళ్ల ట్యాంకులు శిథిలస్థితికి చేరాయి. తాగునీరు యథేచ్ఛగా వృథా అవుతోంది. కనీసం మరమ్మతులు చేయించేందుకు కూడా అధికారులు ప్రయత్నించడం లేదు. దీంతో శుద్ధజలం సరఫరా నీటిమూటలా మారింది.

బుట్టాయగూడెం మండలం నిమ్మలపాడులోని మంచినీళ్ల ట్యాంకు నిర్మించిన కొంత కాలానికే దెబ్బతిని తాగునీరు వృథా అవుతోంది. 9 వేల లీటర్ల సామర్థ్యంతో ఐటీడీఏ ద్వారా దీనిని నిర్మించారు. నాణ్యత లోపంతో నిర్మించిన కొద్ది కాలానికే ట్యాంకు పలు చోట్ల బీటలు వారి, శ్లాబ్ పెచ్చులూడి నీళ్లు లీకవుతున్నాయి. దీంతో ట్యాంకు నింపిన రెండు గంటల్లోనే ఖాళీ అయిపోతోంది. గ్రామంలో చేతి బోరు ఉన్నా కిలుము వాసన రావడంతో తాగేందుకు ఉపయోగపడడం లేదు.

నిమ్మలపాడులో పాకుడు పట్టేసిన గొట్టాలు

వేలేరుపాడు మేడేపల్లి, వసంతవాడ, చాగరపల్లి, బండ్లబోరు, రేపాకగొమ్ము, రామవరం గ్రామాల్లో మంచి నీళ్ల ట్యాంకులు శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ముప్పై ఏళ్ల కిందట నిర్మించిన ఈ ట్యాంకులు బీటలు వారి నీరు వృథాగా పోతోంది. వీటిలో కొన్ని ట్యాంకులకు నిచ్చెనలు తుప్పు పట్టి పాడయ్యాయి. దీంతో శుభ్రం చేసేందుకు వీలు లేకుండా ఉంది. ట్యాంకులు లోపల బురద పేరుకుపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగి వ్యాధుల బారిన పడుతున్నారు.

పోలవరం పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో నిర్మించిన మంచినీళ్ల ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. కాలనీ నిర్మాణ సమయంలో స్థానిక నీటి అవసరాల నిమిత్తం ట్యాంకు నిర్మించారు. ఏళ్లు గడిచిపోవడంతో ట్యాంకు అడుగు భాగంలో కాంక్రీట్‌తో పాటు స్తంభాలు దెబ్బతిని నీరు లీకవుతోంది.

ప్రతిపాదనలు పంపాం.. పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలో లేని వేలేరుపాడు మండలం రామవరం, మేడేపల్లి, పంచాయతీల పరిధిలో గల 17 గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల కోసం రూ.16 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం - **ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీశ్**

గోతులు పూడ్చరు.. డ్రెయిన్లు ఉండవు

5 వార్డు నివేదన

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి పట్టణంలోని 5 వార్డులో సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వద్రుగూడెం, వైఎస్సార్ కాలనీ శివారు, పడమట సుప్రియన్‌పేట, రాళ్లకుంట తూర్పు భాగంలో డ్రెయినేజీలు లేక మురుగునీరు ప్రధాన రహదారిపై పారుతోంది. వాటి నుంచి భరించలేని దుర్వాసన వస్తోంది. వద్రుగూడెం వెళ్లే ప్రధాన రహదారి మొత్తం పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణానికి అసౌకర్యంగా మారింది. వద్రుగూడెం, సుప్రియన్‌పేట పడమట భాగంలో డ్రెయిన్లు లేక మురుగునీరు రహదారులపై ప్రవహిస్తోంది. రాళ్లకుంట తూర్పు, వైఎస్సార్ కాలనీ శివారులో ఇదే పరిస్థితి నెలకొంది. వద్రుగూడెంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు.

వద్రుగూడెంలో రహదారిపై ప్రవహిస్తున్న మురుగు

జనాభా : 2,700

ప్రాంతాలు: వద్రుగూడెం, పడమట సుప్రియన్‌పేట, వైఎస్సార్ కాలనీ శివారు, రాళ్లకుంట

'5వ వార్డులోని డ్రెయిన్లలో పూడికతీత చేపడతాం. అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్లు నిర్మిస్తాం. అవసరమైన ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిస్తాం. తాగునీటి సమస్య లేకుండా చూస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.' అని నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు తెలిపారు.

ప్రధాన సమస్యలు: చాలా ప్రాంతాల్లో డ్రెయినేజీలు లేవు. కొన్ని చోట్ల పూడిక తీయాల్సి ఉంది. మురుగునీటి మధ్య కుళాయిలు ఉన్నాయి. సీసీ రోడ్లు లేవు. తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. అంతర్గత రహదారులు లేవు. శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు.

పల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: పల్స్ పోలియో రాష్ట్ర ప్రోగ్రాం అధికారిణి మాలిని జీలుగుమిల్లి, తాటియాకులగూడెం గ్రామాల్లో సోమవారం పర్యటించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారా..? లేదా..? అని ఆరా తీశారు.

బాలుడిపై పిచ్చి కుక్క దాడి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్‌సీఎం చర్చి సమీపంలో సోమవారం రాత్రి పట్టణానికి చెందిన 13 ఏళ్ల బాలుడు చింతాకుల శ్యామ్‌సుందర్‌పై పిచ్చి కుక్క దాడి చేసి కరిచింది. బాలుడు కాలిపై విచక్షణా రహితంగా కరవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. శ్యామ్‌సుందర్‌ను హుటాహుటిన ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఏఆర్‌వీ అందించారు. బాలుడిని కరిచింది పిచ్చికుక్కగా నిర్ధారించారు. శ్యామ్‌సుందర్ తన తాతయ్య నిర్వహించే హోటల్ దగ్గరకు వచ్చి అప్పుడే నిల్చున్నాడు. ప్రధాన రహదారిపై వెళ్తూ.. పిచ్చి కుక్క ఒక్కసారిగా వచ్చి కరిచినట్లు స్థానికులు తెలిపారు. పురపాలక కమిషనర్ కె.వి.రమణకు ఫిర్యాదు చేయగా.. పారిశుద్ధ్య సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపారు. అయినా కుక్కను గుర్తించలేకపోయారు. అయితే ఇది దారిలో కనిపించిన కుక్కలను కరుస్తుండటంతో ఆందోళన వ్యక్తం అవుతోంది.

మరో ఇద్దరు.. కుక్కల దాడిలో సోమవారం మరో ఇద్దరు గాయపడ్డారు. రాజీవ్‌నగర్‌కు చెందిన బెల్లంకొండ గణేష్, చక్రదేవరపల్లికి చెందిన సాయికృష్ణను కుక్కలు కరిచాయి. వీరికి స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యం అందించారు.

రౌడీ షీటర్ల బైండోవర్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న అయిదుగురు రౌడీషీటర్లను జంగారెడ్డిగూడెం పోలీసులు సోమవారం తహసీల్దారు స్లీవజోజి వద్ద బైండోవర్ చేశారు. ఒకొక్కరికి రూ.లక్ష చొప్పున పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు తహసీల్దారు తెలిపారు. మొబైల్ జూద క్రీడల నిర్వాహకుడు లాగు ప్రకాశ్‌తో పాటు రౌడీ షీటర్లు ఉసిరిక బాలాజీ, జోగి వెంకటమోహన్, అంబటి అజయ్, ముక్కు శ్రీనులను బైండోవర్ చేశారు.

పంచాయతీలుగా గుర్తించాలని వినతి

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పునరావాస కాలనీలకు తరలించిన తమ గ్రామాలను కలిపి పంచాయతీలుగా గుర్తించాలని కోరుతూ తూటిగుంట, కొండ్రుకోట, మామిడిగొంది, పైడిపాక గ్రామాల నిర్వాసితులు సోమవారం మీ కోసంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. తమ గ్రామాలను బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం సమీపంలో సేకరించిన భూముల్లో కాలనీలు నిర్మించారని, ఇప్పుడు ఆ పంచాయతీ పరిధిలోనే విలీనం చేసే యత్నం చేస్తున్నారన్నారు. ✦ మామిడిగొంది, దేవరగొంది గ్రామాలను కలిపి మామిడిగొంది పంచాయతీ చేయాలని కోరుతూ నిర్వాసితులు కుండ్ల వీరరెడ్డి, కెచ్చల వెంకటరెడ్డి, బొరగం బుల్లిదొర పి.గంగిరెడ్డి ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాసబాబుకు వినతిపత్రం అందజేశారు. ✦ ప్రాజెక్టు నిర్మాణానికి ముందు పైడిపాక ఏజెన్సీ పంచాయతీగా ఉండేదని, గిరిజనేతరులన్న కారణంగా పోలవరం సమీపంలో భూములు సేకరించి పునరావాస కాలనీ నిర్మించిన అధికారులు.. ఇప్పుడు ప్రత్యేక పంచాయతీగా ప్రకటించకుండా ఏజెన్సీ పంచాయతీలో ఓట్లు కలపడం ఏమిటని, ప్రత్యేక పంచాయతీగా చేయాలని కోరుతూ తహసీల్దార్ సాయిరాజుకు నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీ ప్రింటింగ్

దుకాణాన్ని సీజ్ చేసిన పోలీసులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీని ప్రింట్ చేసినందుకు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో రాయల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ తెలిపారు. ద్వారకాతిరుమల మండలం రామసింగవరంలో పలువురు వైకాపా కార్యకర్తలు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా '2029లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటగానే గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని' అనే వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీని ఆదివారం ఏర్పాటు చేశారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. గ్రామస్థులు, తెదేపా నాయకులు అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన ఆరుగురు వ్యక్తులు, ఫ్లెక్సీ తయారు చేసిన రాయల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణంపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణాన్ని సోమవారం సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఏపీసీ ఆర్థిక చేయూత

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: టి.నరసాపురం మండలం కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో పరిశుభ్రత పనులకు సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ తన సొంత నిధులు రూ.15 వేలు అందజేశారు. ఇటీవల ఆయన పాఠశాలను సందర్శించినపుడు కనీస సదుపాయాల్లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జి.కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మోహన్‌కు నగదు పంపిణీ చేశారు.

నగదు అందజేస్తున్న పంకజ్ కుమార్

'కొత్త జిల్లాలో పోలవరం ఆదివాసీ ప్రాంతాన్ని కలపాలి'

జీలుగుమిల్లి: ప్రదర్శనలో జిల్లా కార్యదర్శి రవి, నాయకులు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటు చేయనున్న పోలవరం జిల్లాలో పోలవరం ఆదివాసీ ప్రాంతాన్ని కలపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కోరారు. సోమవారం మన్యం బంద్‌లో భాగంగా జీలుగుమిల్లిలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పోలవరం పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొత్త జిల్లాలో పోలవరం ప్రాంతం లేకపోవడం అశాస్త్రీయం అన్నారు. ఏపీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం దుర్గారావు, పలువురు నాయకులు నాయకత్వం వహించారు.

పాడేరు, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో.. పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్డ్ ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం మండలాలను కలపాలని అక్కడి గిరిజనులు కోరారు. అల్లూరి జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు సోమవారం పాడేరు వచ్చారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్‌ఓ అంబేడ్కర్‌కు వినతిపత్రం సమర్పించారు.

మన్యం మండలాల్లో బంద్ ప్రశాంతం.. బుట్టాయగూడెం, పోలవరం, వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం, రంపచోడవరం నియోజకవర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో మన్యం మండలాల్లో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఈ బంద్ కొనసాగింది. బుట్టాయగూడెంలో ఉదయం నుంచి దుకాణాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను నిర్వాహకులు మూయించారు. నెహ్రూ బొమ్మ కూడలి వద్ద మానవహారాన్ని ప్రదర్శించారు. బస్సు షెల్టర్ ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి, వాహనాలను నిలుపుదల చేసి రాస్తారోకో చేశారు.

'మహాత్మాగాంధీ పేరు మార్చడం దారుణం'

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: దేశం కోసం పోరాటం చేసిన మహాత్మాగాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తొలగించి కేంద్ర ప్రభుత్వం అవమానిస్తోందని వామపక్షాల నాయకులు చింతలపూడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకుడు వసంతరావు మాట్లాడుతూ.. వామపక్షాలు పోరాటం చేసి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడం దారుణమన్నారు. తహసీల్దార్ ప్రమద్వరాకు వినతిపత్రం అందజేశారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని అదే పేరుతోనే కొనసాగించాలంటూ సీపీఐ, బీకేఎంయూ నేతలు జాతీయ సమితి పిలుపు మేరకు తహసీల్దారుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. టీవీఎస్ రాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి జె.వి.రమణరాజు ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు స్లీవ జోజికి వినతిపత్రం అందజేశారు.

PUBLIC NOTICE

The Public Notice is given in Instructions of my client Kotamarthi Murali S/o Punnayya, Jangareddygudem Mandal / Town, Eluru Dist.

That my client purchased from Sk.Rajiya W/o Baba have below mentioned schedule property under sale main document No: 2858/2005. Original Link Document (Date: 22-5-1994), No 182/1994 was last during my client went to Janga reddygudem bustand centre while I was in Xerox Centre. 18-12-2025 inspite of my best efforts to all that any body in custody of said Last original link document over schedule property. They shall come forward with document any prool within seven days of all be demand that there are no clims or object over the schedule property and transation will be proceed with schedule: Eluru Dist, Jangareddygudem Mandal/ Town, Jangareddygudem SRO Limits Extention of 100 Sq.Yards site R.S.No. 568/3 of Jangareddy gudem Town. East: 25 yards width Road, South: 36 yards site of Chandanala Srinu, West: 25 yards site of Malladi Papacharyulu, North: 36 yards site of Brahmam.

Sd/- Budigina Nagendra Kumar
Advocate, Jangareddygudem
Cell: 94403 14862

దస్తావేజు పోయినది

నా క్లయింట్ ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం/ పట్టణానికి చెందిన కోటమర్తి మురళి, S/o. పున్నయ్య గారు నా ద్వారా ఇచ్చిన సూచనల మేరకు తెలియజేయునది.

నా క్లయింట్ జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు షేక్ రజియా, W/o. బాబా గారి వద్ద కొనుగోలు చేసిన ఈ క్రింది షెడ్యూల్ ప్రోపర్టీకి సంబంధించిన 2858/2005 దస్తావేజుకు ఒరిజినల్ లింకు దస్తావేజు 182/1994 తేది. 22-5-1994. ఈ డాక్యుమెంట్ దీ. 18-12-2025 తేదిన జంగారెడ్డిగూడెం బస్టాండ్ సెంటర్‌లో జెరాక్స్ తీయుటకు వెళ్ళినప్పుడు పోయినది.

షెడ్యూలు: జంగారెడ్డిగూడెం పట్టణం R.S. No: 568/3లో 100 చ.గ||ల స్థలము హద్దులు.
తూర్పు: 25 గజాల వెడల్పు రోడ్డు
దక్షిణం: 36 ఈ చందనాల శ్రీనుగారి స్థలం
పడమర: 25 ఈ మల్లాది పాపాచార్యులు గారి స్థలం
ఉత్తరం: 36 ఈ బ్రహ్మం గారి స్థలం

Sd/- BUDIGINA NAGENDRA KUMAR B.A., B.L.
Advocate & Notary
Sai Balaji Township, 7th Road,
Jangareddygudem, Eluru Dt., A.P.
Cell: 94403 14862

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

పారా స్పోర్ట్స్‌లో ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పారా స్పోర్ట్స్‌లో జిల్లా స్థాయిలో ఆగిరిపల్లి ఎంపీపీ అండ్ వైపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ యోహాను తెలిపారు. ఏలూరులో జరిగిన జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ ఆటల పోటీల్లో తమ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి గోలుకొండ సుజిత డిస్కస్ త్రో, షాట్‌పుట్, 1500 మీటర్ల పరుగు పందెంలో తొలి స్థానం సాధించింది. ములుగుండ సుజాత త్రోబాల్, డిస్కస్ త్రోలో మొదటి స్థానం, లాంగ్ జంప్, 400 మీ. పరుగు పందెంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ప్రతిభ చాటిన విద్యార్థులను సోమవారం అధ్యాపకులు అభినందించారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక

విజేతలైన విద్యార్థినులతో ఉపాధ్యాయినులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని అనూరాధ తెలిపారు. సోమవారం ఏలూరులో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు భానుశ్రీ, భార్గవి హైల్త్ అండ్ హైజిన్ విభాగంలో పురస్కారం దక్కించుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయినులు ఉమామహేశ్వరి, పద్మలత వారికి శిక్షణ అందించారు.

చిత్తశుద్ధితో పని చేయండి

ముసునూరు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ కొండ దుర్గాభవాని అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభించాల్సి ఉండగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలస్యంగా రావడంతో గంటన్నర ఆలస్యంగా ప్రారంభించారు. కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఎంపీడీవో ఏసుబాబు, జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్, ఉపాధ్యక్షుడు కోటగిరి రాజనాయన, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

గడ్డికి గిరాకీ

● ట్రాక్టరు లోడు ధర రూ.12 వేలకుపైనే

● అక్కరకొస్తున్న బేలర్ యంత్రాలు

న్యూస్‌టుడే, ముదినేపల్లి: వరి గడ్డికి గిరాకీ పెరగడంతో ధర అమాంతం ఎగబాకింది. గతేడాది ఇదే సమయానికి ట్రాక్టర్ గడ్డి ధర రూ.7 వేలు ఉండగా.. ప్రస్తుతం రూ.12 వేలకుపైగా పలుకుతోంది. పశు పోషకులకు ఇది భారంగా మారినా.. రైతులు మాత్రం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గడ్డికి గిరాకీ పెరగడంతో మొంథా తుపాను కారణంగా వాటిల్లిన నష్టం నుంచి ఉపశమనం లభిస్తోందని చెబుతున్నారు.

యంత్రాలతో కోత.. కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 32 వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. అందులో 80 శాతంపైగా వరి పైరును యంత్రాలతో కోస్తున్నారు. కూలీలతో కోసిన పంట గడ్డి మాత్రమే పశువులకు పనికొస్తుంది. యంత్రంతో నూర్పిడి అనంతరం పొలంలో వరి గడ్డిని కూలీల ద్వారా తొలగించాలంటే ఖర్చుతో పాటు సమయం పడుతుంది. దీంతో అన్నదాతలు గడ్డిని పొలంలోనే కాల్చేస్తున్నారు. దీనివల్ల పర్యావరణ కాలుష్యమవడంతో పాటు పశుగ్రాసం కొరత ఏర్పడుతోంది.

ముదినేపల్లి మండలంలోని ఓ రైతుకు చెందిన సుమారు 2 ఎకరాల్లోని వరిగడ్డి కోసం పాడిరైతు తన సొంత ఖర్చులతో కోత కోసి, దాన్ని బస్తాల్లో ఎక్కించి ఆ రైతుకు అప్పజెప్పారు. వరిగడ్డికి ఉన్న గిరాకీ కారణంగా యంత్రంతో కాకుండా కూలీలతో కోయించారు. వరి గడ్డికి ఏర్పడిన గిరాకీకి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

కట్టలుగా చుట్టి.. నూతన సాంకేతికత అందుబాటులోకి రావడంతో యంత్రాలతో వరి నూర్చిన తర్వాత పొలంలో మిగిలిపోయే వరిగడ్డని బేలర్ యంత్రాలతో చుట్టలు చుడుతున్నారు. వాటిని పశువులకు మేతగా వినియోగిస్తున్నారు. మొంథా తుపాను ప్రభావంతో దిగుబడి తగ్గినా ఈ గడ్డి వల్ల కొంత మేలు కలుగుతుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ అందుబాటులో లేకపోవడంతో గుడివాడ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వచ్చిన యంత్రాలతో చుట్టలు చుడుతున్నారు. ఇక్కడ యాంత్రీకరణ పథకంలో భాగంగా బేలర్ యంత్రాలు అందిస్తే పశువుల మేతకు ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు.

కొరతకు పరిష్కారం.. ప్రస్తుతం యంత్రాలతో కోయడం వల్ల అధికంగా వరిగడ్డికి కొరత ఏర్పడింది. కోసిన గడ్డిని కాల్చకుండా యంత్రాలతో చుట్టి పశువులకు వినియోగించుకుంటే పశుగ్రాసం సమస్య ఉండదు. ప్రస్తుతం పలువురు ట్రాక్టర్లకే బేలర్‌యంత్రాలను ఏర్పాటు చేసుకొని చుడుతున్నారు.
- క్రాంతికుమార్, పశువైద్యాధికారి, ముదినేపల్లి

రామలింగేశ్వరుడికి విశేష పూజలు

ముసునూరు, న్యూస్‌టుడే: బలివే రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం భక్తుల రద్దీ పెరిగింది. అర్చకులు అమరబాబు, భాస్కరరావు స్వామిని ప్రత్యేకంగా అలకంరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారితో పాటు రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఈవో సీతారామయ్య, ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు ఏర్పాట్లు చేశారు.

వీఆర్వోల సంఘం మండలాధ్యక్షుడిగా కిశోర్

కార్యవర్గాన్ని అభినందిస్తున్న తహసీల్దారు పాషా

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండల వీర్వోల సంఘం మండలాధ్యక్షుడిగా మరోసారి చిగురుకోట వీఆర్వో కె.కిశోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో ఆయనతోపాటు ఉపాధ్యక్షుడిగా అల్లూరు వీఆర్వో టీ.శ్రీరాములు, కోశాధికారిగా పెదపాలపర్రు వీఆర్వో టీ.శ్యామ్ ఎన్నికయ్యారు. వారిని తహసీల్దారు లతీఫ్ పాషా, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు సత్కరించారు.

గ్రామాభివృద్ధికి పాటు పడాలి : ఎంపీపీ

కైకలూరు, న్యూస్‌టుడే: సర్పంచులు పంచాయతీ ఆర్థిక వనరులను అభివృద్ధి చేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్‌లో భాగంగా సోమవారం స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో సర్పంచులకు శిక్షణ ఇచ్చారు. గ్రామాలను స్వచ్ఛంగా మార్చడంతో పాటు ప్రజలకు జీవనోపాధి కల్పించే చర్యలు, తాగునీటి వసతులు, అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారాలపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఉప ఎంపీడీవో అప్పారావు, ఏవో శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు మనోజ్‌కు అవార్డు

మనోజ్‌ను సత్కరిస్తున్న మురళీరామకృష్ణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లికి చెందిన వైద్యుడు అంబుల మనోజ్‌కు రితిక ఫౌండేషన్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఆదివారం రాత్రి ద్వారకాతిరుమలలో నిర్వహించిన పురస్కారాల పంపిణీలో ఆయన మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, సినీనటి జగదీశ్వరి, నిర్వాహకులు నిత్యాచారి ఆయన్ను సత్కరించి జ్ఞాపికలు అందించారు. సోమవారం ముదినేపల్లిలో ఆయన్ను పలువురు నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖులు అభినందించారు.

ప్రజారంజకంగానే పాలన: మంత్రి కొలుసు

జంగంగూడెంలో సీసీ రహదారి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న పార్థసారథి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రజల మనోభావాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తుక్కులూరు, జంగంగూడెం గ్రామాల్లో రూ.31.50 లక్షలతో చేపట్టిన సిమెంట్ రహదారులకు శంకుస్థాపన, రూ.66.24 లక్షలతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలో ఎన్నో విజయాలు సాధించామన్నారు.

కార్యదర్శుల పనితీరు బాగాలేదు.. నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణలో కార్యదర్శుల పని తీరు బాగా లేదని.. ముఖ్యంగా నూజివీడు మండలంలో పరిస్థితిపై మంత్రి పార్థసారథి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో తుక్కులూరు కార్యదర్శిని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, పింఛన్లు, పాసు పుస్తకాలు తదితరాల గురించి స్థానికులు మంత్రికి వివరించారు.

ప్రతి పల్లెకు స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం

భూమి పూజలో నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి పల్లెకు స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని నియోజకవర్గ తెదేపా కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. వణుదుర్రు శివారు కొత్తపల్లిలో జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో నూతన మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. తెదేపా సీనియర్ నాయకుడు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి మాట్లాడుతూ తాగునీరు అందించడానికి ప్రభుత్వం రూ.కోట్లలో వెచ్చిస్తోందన్నారు. జనసేన మండలాధ్యక్షుడు వీరంకి వెంకయ్య, మదన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

ముసునూరు, న్యూస్‌టుడే: యాదవుల అభ్యున్నతికి సంఘం ఎంతో కృషి చేస్తోందని ట్రస్టు సభ్యులు అన్నారు. గోకుల కృష్ణ యాదవ సేవా ట్రస్టు రూపొందించిన 2026 సంవత్సరం క్యాలెండర్లను సోమవారం ముసునూరు మండలం చెక్కపల్లి శ్రీకృష్ణ ఆలయంలో ట్రస్టు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ట్రస్టు అధ్యక్షుడు చిర్రా కోటేశ్వరరావు, సలహాదారుడు జువ్వనబోయిన నరసింహారావు, ఉపాధ్యక్షుడు మానికల గంగాధరరావు, సభ్యులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల సత్తా

బహుమతులు అందిస్తున్న రవిబాబు, శ్రీమన్నారాయణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ప్రతిభా పాటవ పోటీలు దోహదపడతాయని నూజివీడు సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ గొల్లపూడి రవిబాబు తెలిపారు. సోమవారం నూజివీడులో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి.నిఖిత, పి.ఈశ్వరి(ఇంటర్ ద్వితీయ), పి.మణికంఠ(ఇంటర్ ప్రథమ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఎన్.పూర్ణేష్ పర్యవేక్షించారు. కరస్పాండెంట్ జి.రవిబాబు, ప్రిన్సిపల్ జి.శ్రీమన్నారాయణ బహుమతులు అందించారు.

తుక్కులూరులోని బాలభారత్ విద్యానికేతన్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. డేరంగుల ఈశ్వర్ బాబు(9వ తరగతి), విశ్వక్ జయదేవ్(8వ తరగతి), గుండుబోయిన జ్ఞాన సాయి మణికంఠ(9వ తరగతి) మొదటి మూడు బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ జీవీ.కృష్ణారావు బహుమతులు అందించారు.

సెలవులో సబ్ కలెక్టరు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: క్రిస్మస్ పురస్కరించుకొని నూజివీడు సబ్ కలెక్టరు వినూత్న సెలవు పెట్టారు. దీంతో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి అనిల్ నిర్వహించారు. మొత్తం 20 దరఖాస్తులొచ్చాయి. వాటన్నింటినీ సంబంధిత విభాగాల అధికారులకు పంపించారు.

పాఠశాల పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని యానాది కాలనీ పాఠశాలను నూజివీడు ఎంఈవో 2 ఎస్.జమలయ్య పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని సోమవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

స్వచ్ఛ భారత్‌లో ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని గొడుగువారిగూడెం, యానాది కాలనీ నూజివీడు ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు క్యాంపస్‌లోని యూనిట్ 4 ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్‌డబ్ల్యూవోలు ఎల్.రాజేష్, టి.దుర్గ భవాని, పీయూసీ అసోసియేట్ డీన్ కె.రఘుకుమార్, పావని పర్యవేక్షించారు. పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు ప్రజలకు పలు అంశాలపైన అవగాహన కల్పించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కైకలూరు, న్యూస్‌టుడే: వరహాపట్నం విద్యుత్తు ఉపకేంద్రంలో అత్యవసర మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ ఈఈ జీబీ.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. వరహాపట్నం, అగ్రహారం తదితర గ్రామాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. గృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు, ఆక్వా రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా భాజపా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మాగంటి శ్రీనివాసరావును నియమిస్తూ భాజపా జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిశోర్ ఆదేశాలు జారీ చేశారు.

భాజపా జిల్లా కోశాధికారిగా శర్మ..

చాట్రాయి, న్యూస్‌టుడే: భాజపా జిల్లా కోశాధికారిగా ఆదిమూలం శర్మ(చాట్రాయి) నియమితులయ్యారు. ఆయన చాలా కాలం నుంచి చాట్రాయి మండలంలో పని చేస్తున్నారు.

స్నేహితుడిపై బీరు సీసాతో దాడి

కైకలూరు, న్యూస్‌టుడే: స్నేహితుడిపై బీరు సీసాతో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిపై కైకలూరు గ్రామీణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. రాచపట్నం గ్రామానికి చెందిన పెనుమాల వాసు వ్యక్తిగత పనిపై వరహాపట్నం వెళ్లాడు. గ్రామంలోని మద్యం దుకాణం వద్ద వాసు స్నేహితుడు తోట రాజేష్ అలియాస్ మున్నా మరొకరితో వాదులాటకు దిగారు. గొడవను సద్దుమణిగించాలనే ఉద్దేశంతో వివాదాలు ఎందుకని రాజేష్‌కు వాసు నచ్చజెప్పాడు. మద్యం మత్తులో ఉన్న రాజేష్ నా గురించి నికేందుకని పక్కనే ఉన్న బీరు సీసాతో వాసుపై దాడి చేశాడు. ఈ దాడితో వాసు తల, ముక్కు, చెంపలపై తీవ్రంగా గాయాలవగా కుటుంబ సభ్యులు కైకలూరు అక్కడి నుంచి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

క్షమాగుణంతో జీవించాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అందరం నీతితో, క్షమాగుణంతో జీవించాలని క్రీస్తు లోకానికి సందేశం ఇచ్చారని తహసీల్దారు లతీఫ్ పాషా అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు కేక్ కోసి పంపిణీ చేశారు. ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డీటీ ఉద్దగిరి ప్రసాద్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లిలో పీవీరావు వర్ధంతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నాగజగన్‌బాబూరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహంతో పాటు పీవీరావు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి రక్షణ కల్పించండి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండలం పేరూరుకు చెందిన పుట్టి శివభాస్కర్ కుటుంబానికి రక్షణ కల్పించాలని మాల మహాసేన జాతీయ అధ్యక్షుడు ఆలగ రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం సంఘ నాయకులు ధర్నా చేపట్టారు. రవికుమార్ మాట్లాడుతూ.. శివభాస్కర్ తన భూమిలో చేపల చెరువు తవ్వి సొంతంగా సాగు చేయడానికి ప్రయత్నిస్తుండగా అగ్రవర్ణాలకు చెందిన సమీప రైతులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. శివభాస్కర్‌పై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని, ఆయన కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్‌కు సేవా పురస్కారం

పురస్కారం స్వీకరిస్తున్న మరీదు శివరామకృష్ణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్, నూజివీడు మండలంలోని పాత రావిచర్లకు చెందిన మరీదు శివరామకృష్ణకు అమరావతి విశిష్ట సేవా పురస్కారం - 2025 లభించింది. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సారథ్యంలో జరిగిన పీ4 మార్గదర్శకుల మహోత్సవంలో ఛాంబర్ ఆఫ్ రియల్టర్స్ అండ్ బిల్డర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ యాంకర్ ఉదయభాను ఇతర అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. పాత రావిచర్ల యూత్ కమిటీగా ప్రారంభమై రెండు తెలుగు రాష్ట్రాల్లో 25 వేల మంది సభ్యులు, 6 వేల మంది రక్తదాతలు కలిగిన అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా పేదలకు సేవలు అందిస్తోందని తెలిపారు. అనాథలకు అన్నదానం, వృద్ధాశ్రమంలో నిత్యావసర సరకులు, చలికాలంలో రహదార్ల పక్కన ఉండే వారికి దుప్పట్ల పంపిణీ, అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మరీదు శివరామకృష్ణ తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్‌లో ఉన్న సభ్యులందరికీ ఈ పురస్కారం అంకితమన్నారు. ఈ సందర్భంగా మరీదును హెల్పింగ్ హ్యాండ్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామంతపూడి చైతన్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ తదితరులు అభినందించారు.

గణితంపై పట్టు.. భవితకు మెట్టు

ఏపీసీని సత్కరించి జ్ఞాపిక అందిస్తున్న ఎంఈవో, హెచ్‌ఎంలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గణితంపై పట్టు సాధిస్తే భవిత మెట్లు ఎక్కినట్లేనని సర్వశిక్షా ఏపీసీ పంకజ్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని హెచ్‌ఎం వై.విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పంకజ్‌కుమార్ మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ నంబరుగా పిలిచే 1729 సంఖ్య ప్రత్యేకతను వివరించారు. అంతకు ముందు గణితంపై విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మర్రిబంధం పాఠశాలలో గణిత అంశాల నమూనాలు, వివిధ చార్టులు, గణిత మేధావుల చిత్రపటాలు తదితరాలను గణిత ఉపాధ్యాయుడు పి.నాగేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ముసునూరు, న్యూస్‌టుడే: గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం ముసునూరు భారతీ విద్యానికేతన్ హైస్కూల్‌లో ప్రిన్సిపల్ కొండేటి శౌరి ఆధ్వర్యంలో గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన కె.నవ్య, పాకనాటి యువసూర్యనంద గోపాల్‌కు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎస్ఆర్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రామానుజన్ రాసిన థీరమ్స్‌ను ప్రధానోపాధ్యాయిని డీవీఎల్.పుష్పలత వివరించారు. రామానుజన్ నంబరు 1729 ఆకారంలో కూర్చొని విద్యార్థులు ఆకట్టుకున్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1729 సంఖ్య ఆకారంలో ఒదిగిన విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

ఉపాధి హామీ పథకం పేరు మార్పు అన్యాయం

చెక్కపల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు చలసాని వెంకట రామారావు అన్నారు. పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం ముసునూరు మండలం చెక్కపల్లి సెంటర్‌లో సీపీఐ మండల నాయకుడు చెంగల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. కూచిపూడి నాగేశ్వరరావు, చాట్ల పుల్లారావు, ఆనంద్ పాల్గొన్నారు.

అక్షరకు నాట్య కిరణంతో సత్కారం

జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ద్వారకాసాయి సేవా సమితి, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం విభాగంలో ముదినేపల్లికి చెందిన రెండో తరగతి విద్యార్థిని దూసి అక్షర నాట్య పురస్కారం అందుకుంది. గుడివాడలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో సినీనటి, గాయకురాలు కౌముది చేతులు మీదగా జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అక్షర అందుకుంది. సోమవారం ముదినేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో అక్షరను పలువురు గురువులు, ప్రముఖులు అభినందించారు.

కాలువ దాటాలంటే.. సాహసం చేయాల్సిందే

ఆగిరిపల్లి ఎస్సీ కాలనీలో రోడ్డుపై మురుగు నిల్వ ఉండడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై గతంలో 'ఈనాడు'లో కథనం ప్రచురితమవగా అధికారులు స్పందించడంతో ఎట్టకేలకు కాలువ నిర్మించారు. కానీ దానిపై పలకలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, ఆగిరిపల్లి

దంపతులను ఢీకొన్న కారు..

భర్త మృతి, భార్య పరిస్థితి విషమం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలోని కోమటిగుంట పరిధిలో ఆదివారం జరిగిన రహదారి ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్రగాయాలతో ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామానికి చెందిన పాలెపు వెంకన్న చేపలు పట్టి వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తుంటాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె కంచికచర్ల వద్ద ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది చదువుతోంది. ఆదివారం వెంకన్న, అతని భార్య గృహలక్ష్మితో కలిసి ద్విచక్ర వాహనంపై కుమార్తెను చూసేందుకు వెళుతుండగా కోమటిగుంట సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు 108లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వెంకన్న (45) మృతి చెందాడు. గృహలక్ష్మి తీవ్రగాయాలతో ప్రాణాలతో పోరాడుతోంది. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారాతో ఆరోగ్యానికి హానికరం

ముసునూరు, న్యూస్‌టుడే: నాటుసారా ఆరోగ్యానికి, సమాజానికి హానికరమని ఎక్సైజ్ ఎస్సై ప్రసాద్, ఎంపీడీవో ఏసుబాబు అన్నారు. సోమవారం చింతలవల్లిలో నవోదయం 2.0 మార్పు కార్యక్రమంలో భాగంగా పామర్తి రాధతో కలిసి కొందరు చేస్తున్న జీవనోపాధి గురించి తెలుసుకున్నారు. వారి జీవనోపాధికి రుణాలిచ్చి వ్యాపారవేత్తలుగా అయ్యేందుకు అవకాశాలు వివరించారు. ఏపీఎం రాంబాబు పాల్గొన్నారు.

చోరీ కేసులో 8 నెలల జైలు

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చోరీ కేసులో ఏపీ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిత్రపూర్‌కు చెందిన తిరువీధుల సురేంద్ర అలియాస్ సూరికి 8 నెలల జైలుశిక్ష విధిస్తూ ఖమ్మం రెండో అదనపు ప్రథమశ్రేణి కోర్టు జడ్జి యేపూరి బిందుప్రియ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2025, జనవరి 11న ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం కాలనీలోని తన ఇంటి తాళం పగులగొట్టి నగలు, నగదు దొంగిలించినట్లు వేరోజు వెంకటాచారి అనే వ్యక్తి ఖానాపురం హవేలి ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుణ్ని అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి. . నిందితుడు తిరువీధుల సురేంద్రపై మోపిన నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ జి.రాహుల్ వాదించారు. నిందితుడిపై నమోదు చేసిన మరో మూడు చోరీ కేసుల్లోనూ 8 నెలల చొప్పున జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కైకలూరు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం. 04/2023 ఇన్ ఒ.యస్.నెం. 214/2011

బిట్‌విన్:
అడుసుమిల్లి శివరామకృష్ణ ... డి.హెచ్.ఆర్./వాది
మరియు
మొవ్వా నిరోషా ... జె.డి.ఆర్. / ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కైకలూరు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో ది. 09-01-2026వ తేదిన ఉదయం 10.30 ని॥ల లగాయితూ శ్రీ కోర్టు వేళలలో వేలం వేయుదురు. ఆసక్తిగలవారు పాడుకొనవచ్చును. షెడ్యూలు ఆస్తిపై తనఖా కలదు. సదరు తనఖాకు లోబడి వేలం పాట జరుగును. వేలం షరతులు శ్రీ కోర్టు వారి నుండి తెలుసుకొనవలెను.

షెడ్యూలు: పూర్వం కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ముదినేపల్లి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ముదినేపల్లి మండలం, చేవూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని చేవూరు గ్రామములోని రీ.స.నెం. 313/3రులో య. 1.95 ట్లు భూమికి హద్దులు.
తూర్పు: మురుగు కాలువ, **దక్షిణం:** పాతూరి రంగారావు గారి భూమి, **పడమర:** పాతూరి సీతారామాంజనేయులు గారి భూమి, **ఉత్తరం:** పాతూరి సీతారామాంజనేయులు గారి కొంత భూమి & యలమంచిలి మల్లిఖార్జునరావు గారి కొంత భూమి.

డి.హెచ్.ఆర్.విలువ : రూ. 6,00,000/-లు
అమీనా విలువ: రూ. 78,00,000/-లు

కైకలూరు సం/- **పి.పవన్‌కాంత్,** అడ్వకేటు, కైకలూరు
తేది: 20-12-2025 (డి.హెచ్.ఆర్. తరఫు న్యాయవాది)
సెల్: 94903 39161

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్), జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 క్రింది నోటీసును జారీ చేస్తున్నాము. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **19 డిసెంబర్ 2025న** స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. సురగని రవి కుమార్: తండ్రి: శ్రీనివాస రావు, డి.నెం. 1-55, 2-1 నుండి 3-55, కొత్తూరు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **2. సురగని వెంకట శేషు కుమారి:** భర్త: రవి కుమార్, డి.నెం. 1-55, 2-1 నుండి 3-55, కొత్తూరు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **3. పులి శ్రీనివాస రావు:** తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 13-7-11, 6వ లైన్, గుంటూరువారి తోట, బస్టాండ్ ఎదురుగా, గుంటూరు-522001.	ఋణ ఖాతా నెం. **GUNBRTF1401240001** ద్వారా రూ. **52,99,687/-** (అక్షరాలా యాభై రెండు లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 30-07-2022**

సురగని రవి కుమార్ గారికి చెందిన ఆస్తి వివరణ:
కృష్ణా జిల్లా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని, నూజివీడు వారి ఇలాకా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలోని నూజివీడు మండలం, నూజివీడు పట్టణంలోని ఆర్.వై. నెం. 206, ఆర్.ఎస్. నెం. 3 లో తూర్పు దిశలో 62 ఎస్, మీకు అమ్మబడిన మరియు మీ ద్వారా పొందబడిన ఎకరా 2.12 సెంట్లు అక్షరాలా రెండు ఎకరాల పన్నెండు సెంట్లు అనగా 0.858 హెక్టార్ల విస్తీర్ణం గల స్థిరాస్తి అయిన మెరక మామిడి తోట భూమి. **హద్దులు: తూర్పు:** ల్యాండ్ సీలింగ్ భూమి, **దక్షిణం:** ల్యాండ్ సీలింగ్ భూమి, **పడమర:** ఈ రోజు నా ద్వారా ఒకటవ నెంబరుగా జమ్ము లక్ష్మీనారాయణ గారికి అమ్మి రిజిస్టర్ చేయబడిన ఎకరా 1.50 సెంట్ల స్థిరాస్తి మెరక మామిడి తోట భూమి, **ఉత్తరం:** అన్నవరం, పోతురెడ్డిపల్లి వెళ్లే దారి. ఈ పైన పేర్కొన్న నాలుగు హద్దుల మధ్య గల ఎకరా 2.12 సెంట్ల స్థిరాస్తి అయిన మెరక మామిడి తోట భూమిని, సదరు భూమికి సంబంధించిన అన్ని సులభ హక్కులతో కలిపి మీకు విక్రయించి, స్వాధీనం చేయడమైనది. ఈ ఆస్తి యొక్క తూర్పు, దక్షిణం మరియు ఉత్తర భాగాలతో కలిపి మీకు విక్రయించబడినది మరియు మీరు దీనికి యజమాని అయి ఉన్నారు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 19-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

నమస్తే.. కాకినాడ

కాకినాడ అంటే తనకెంతో ఇష్టమని సినీ నటి నిధి అగర్వాల్ అన్నారు. నగరంలోని మెయిన్‌రోడ్డులో ఆర్.ఎస్. బ్రదర్స్ వస్త్ర దుకాణ ప్రారంభోత్సవానికి సోమవారం నగరానికి వచ్చారు. ఆమెను చూడడానికి తరలివచ్చిన అభిమానులతో ముచ్చటించారు. సెల్ఫీ తీసుకున్నారు. పవన్‌కళ్యాణ్ మేనరిజాన్ని చూపిస్తూ సందడి చేశారు.

- న్యూస్‌టుడే, గాంధీనగర్

ముక్కోటికి ఆలయాల ముస్తాబు

ఆత్రేయపురం, అంతర్వేది, మామిడికుదురు: ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి, అప్పనపల్లి బాలబాలాజీ ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. ఆలయాల్లో స్వామివార్లు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిస్తారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వాడపల్లిలో ఆలయ ప్రాకార మండపాలు, గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఏసీ నాగ[illegible]ప్రసాద్ తెలిపారు. అప్పనపల్లిలో అగ్నికులక్షత్రియులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాల అభిషేకం చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుద్దీపాలంకరణలో వాడపల్లిలో శ్రీవారి ఆలయం

గణిత మేధావికి వందనం

శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. గొల్లప్రోలులోని మాధురి విద్యాలయంలో విద్యార్థులు రామానుజన్ ఆవిష్కృత సంఖ్య 1729 ఆకృతిలో ఇలా ఒదిగారు. వారిని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ప్రకృతితో చెలిమి.. పుడమికి బలిమి

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో దేవిన సిస్టర్స్ సోహిత, ధన్యత రూపొందించిన సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంది. 'రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం... పుడమికి ప్రాణం పోద్దాం' అనే నినాదంతో రెండు యూరియా బస్తాలతో 12 గంటలపాటు శ్రమించి దీనికి రూపకల్పన చేశారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో కలిగే అనారోగ్యాలు, అనర్థాలపై అవగాహన కల్పించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, రంగంపేట

పోలీసింగ్ అంటే బాధ్యత

పోలీసుశాఖలో చేరడం ఉద్యోగం మాత్రమే కాదని.. ప్రజలకు సేవలందించే బాధ్యతగల వృత్తి అని, క్రమశిక్షణ, నిజాయతీ, ధైర్యం, నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. కాకినాడ ఏపీఎస్పీ మూడో బెటాలియన్‌లో సోమవారం ఇన్‌డోర్ కమాండెంట్ దేవానందరావు అధ్యక్షతన ఎస్‌జీటీ కానిస్టేబుల్(ఏపీఎస్పీ) 2025-26 బ్యాచ్ శిక్షణను ఎస్పీ ప్రారంభించారు. విధివిధానాలు వివరించారు. పలువురు ఎస్పీకి పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలిపారు.

- న్యూస్‌టుడే, సర్పవరం

తీరని వేదన.. జీవనమే యాతన

కింది స్థాయి అధికారులకు ఎన్నిసార్లు తమ సమస్యను చెప్పుకున్నా ఫలితం లేకపోయింది... ఉన్నత స్థాయి అధికారులకైనా చెప్పుకుంటే తమ సమస్య తీరుతుందని కోటి ఆశలతో ఎన్నో వ్యయప్రయాసలను భరించి పలువురు దివ్యాంగులు, బాధితులు తమ గోడును కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఉన్నతాధికారులకు విన్నవించుకున్నారు.. తమ కష్టాన్ని చెప్పుకొంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.

- ఈనాడు, కాకినాడ

- బుద్ధిమాంద్యం కారణంగా ఇద్దరు మనవళ్లు అభిషేక్, వీరిసాయితో ఉన్న ఈమె పేరు దేవికి. తాళ్లరేవు మండలం నీలపల్లి నివాసి. మానసిక వికలాంగులైన తన కుమార్తె పిల్లలైన వీరు పుట్టినప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యారు. కూలిపని చేస్తే కానీ వారికి పట్టెడన్నం పెట్టలేకపోతున్నానంటూ వాపోయారు. మనవళ్లకు దివ్యాంగులకు ఇచ్చే పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

- కాకినాడ గ్రామీణ రమణయ్యపేట నివాసి కొండేపల్లి బాను ప్రకాష్ ఏడాదిన్నర కిందట క్యాన్సర్ సోకటంతో మంచానికే పరిమితమయ్యారు. భార్య ప్రసన్నకుమారి వేరే ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని బాధిత దంపతులు అధికారులను వేడుకున్నారు.

చేయి తడిపితేనే కట్టు తప్పుతున్న సర్వేయర్లు
చేను చూసేది!

ఈనాడు, కాకినాడ

రెవెన్యూలో కీలకమైన సర్వేశాఖ గాడి తప్పుతోంది. బాధితుల అవసరాలను సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారు. పైసలిస్తేనే పొలంలోకి వస్తున్నారు. లేకుంటే నెలలు తరబడి కాలయాపన చేస్తూ రైతులను తిప్పుతున్నారు. కొందరు భూమిలోకి వెళ్లకుండానే సర్వే చేసినట్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సైతం తప్పుబడుతున్నారు. ఇటీవల వివిధ శాఖల తీరుపై ప్రభుత్వం సేకరించిన సంతృప్తిస్థాయి నివేదికల్లో సర్వేయర్ల తీరుపై అంతటా పెదవివిరుపే వినిపిస్తోంది.

భూముల సర్వేలో రెవెన్యూ, సర్వేశాఖ సిబ్బంది

వారికి ఇక్కట్లు.. వీరికి కాసులు

గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీసర్వే రైతులను చిక్కుల్లోకి నెట్టింది. సాగు విస్తీర్ణం తగ్గించి చూపడం, పట్టా భూములను అసైన్డ్ భూములుగా నమోదు చేయడంతో మళ్లీ సర్వేలు చేయించాల్సి వస్తోంది. జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఒక సర్వే నంబర్‌లోని భూమి మొత్తం ఒకే రైతు పేరుపై చూపడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై పోతున్నారు. వీటిపై అర్జీలు ఎక్కువగా రావడంతో జాయింట్ ఎల్‌పీఎంలను సబ్ డివిజన్ చేయడానికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇక్కడే సర్వేయర్లు చేతివాటం చూపుతున్నారు. అడిగినంత ఇస్తే క్షేత్రస్థాయికి వచ్చి కొలతలు వేస్తున్నారు. లేకుంటే కాళ్లరిగేలా తిప్పించుకుంటున్నారు. కొన్ని అర్జీలను తిరస్కరిస్తున్నారు. ఉన్నతాధికారులు దీనిపై ప్రత్యేక దృష్టిసారించి, తమ వెతలు తీర్చాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

సర్వేశాఖ పరంగా సంతృప్తిస్థాయిల్లో జిల్లాల ర్యాంకులు

జిల్లా	ర్యాంకు
కాకినాడ	7
తూర్పుగోదావరి	18
కోనసీమ	14

క్షేత్రస్థాయిలో ఇలా..

	అవును	లేదు
సర్వేయర్ మీకు నోటీసు ఇచ్చారా?	69.7	30.3
క్షేత్రస్థాయికి వచ్చి సర్వే చేశారా..?	73.4	26.6
సర్వేయర్‌కి డబ్బులు ఇచ్చారా..?	15	84.5

ఇదీ సిబ్బంది తీరు..

- తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం సచివాలయం పరిధిలో నిర్వహించిన సర్వేలో మీ అర్జీకి సర్వేయర్ నోటీసు ఇస్తున్నారా అని అడిగితే నూరు శాతం ఇవ్వలేదనే సమాధానం వచ్చింది. భూమి మీదకు వచ్చి సర్వే చేశారా..? అంటే 33 శాతం లేదన్నారు. సర్వేయర్‌కు మీరు డబ్బులు ఇచ్చారా అంటే 50 శాతం అవుననే చెప్పారు. మొత్తంగా 45 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.
- కాకినాడ జిల్లా రమణయ్యపేట సచివాలయం పరిధిలో నిర్వహించిన సర్వేలో 50 శాతం మంది తాము సర్వేయర్లకు డబ్బులు ఇచ్చామని చెప్పారు. పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ ఇచ్చారా అంటే 50 శాతం మంది లేదన్నారు. సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని 40 శాతం మంది చెప్పారు.
- కాకినాడ జిల్లాలో ఎఫ్-లైన్స్ (హద్దులు విభజన), పట్టా సబ్ డివిజన్, ఎఫ్‌లైన్ పిటీషన్, సాధారణ సర్వే, రీసర్వే సమస్యలపై ఈ ఏడాదిలో 3,241 పైగా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలావాటికి సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సొమ్ము వసూలు చేశారు.

తుని ఆసుపత్రికి స్కానింగ్ యంత్రం

తుని, న్యూస్‌టుడే: తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా అధునాతన యంత్ర, పరికరాలు వివిధ విభాగాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞప్తి మేరకు తక్షణం స్పందించిన వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ టిఫా స్కానింగ్ మెషీన్ మంజూరు చేశారు. రోజూ ఆసుపత్రికి తుని, ప్రత్తిపాడు, పాయకరావుపేట నియోజకవర్గాల నుంచి సుమారు 400 మంది వైద్య సేవల కోసం వస్తుండగా, వీరిలో 100 మంది ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో మరో 300 మందికి పైగా గర్భిణులు వివిధ పరీక్షల కోసం వస్తున్నారు. అయితే టిఫా ఆయా స్కానింగ్‌లు అందుబాటులో లేక బయట ప్రైవేటు కేంద్రాల్లో రూ.వేలు ఖర్చుచేసి చేయించుకోవాల్సి వస్తోంది. తాజాగా ప్రభుత్వం టిఫా స్కానింగ్ మెషీన్ మంజూరు చేయడంతో మేలు జరగనుంది. త్వరలోనే అన్ని అనుమతులు తీసుకుని స్కానింగ్ మెషీన్ అందుబాటులోకి తెస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.అన్నపూర్ణ తెలిపారు.

క్రిస్మస్ సందడి

జిల్లాలో నెల రోజులుగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయి. 25న అంతటా ప్రార్థనలు నిర్వహించనున్నారు. యెహోవా రాకను స్వాగతిస్తూ పశువుల పాక, క్రిస్మస్ ట్రీ నెలకొల్పారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం చేసిన ఈ అలంకరణ ఆకట్టుకుంటోంది.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పడకలు చాలక.. పాట్లు తప్పక!

న్యూస్‌టుడే, మసీదుసెంటర్ (కాకినాడ)

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పలు సమస్యలతో రోగులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇక్కడ రోజూ ఓపీకి సుమారు 2500 మంది వస్తుండగా, ఇన్‌పేషెంట్లుగా 1500 మంది చేరుతున్నారు. గతంలో ఆసుపత్రిలో సుమారు 1150 మంచాలు ఉండగా, కరోనా నేపథ్యంలో వాటి సంఖ్యను 1500 వరకూ పెంచారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో అవి సరిపోవడం లేదు. దీంతో ఒకే మంచంపై ఇద్దరిని ఉంచి చికిత్స అందించాల్సి వస్తోంది. ఆసుపత్రిలోని మెడికల్ వార్డు, గైనిక్ వార్డు, అత్యవసర విభాగాల్లో అనేక సార్లు ఈ పరిస్థితి ఏర్పడుతోంది.

సీజనల్ వ్యాధులతో..

ఇటీవల సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఫ్లూ తదితర వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారు.

జీజీహెచ్‌లో రోగుల వెతలు

మరోవైపు ఉభయగోదావరి జిల్లాలతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం డెలివరీ కేసులు సైతం ఇక్కడకే వస్తాయి. దీంతో ఆ వార్డులో సైతం మంచాలు చాలడం లేదు. నూతనంగా నిర్మిస్తున్న మాతాశిశు విభాగ భవనం పూర్తయితే కొంతవరకూ పడకల కొరత తీరనుంది. నాన్ ఎమ్మెల్సీ వార్డులో చేరుతున్న రోగులకు త్వరితగతిన ప్రాథమిక వైద్యం, పరీక్షలు చేసి, ఆయా వార్డులకు తరలిస్తే ఇటువంటి పరిస్థితి ఉండదని పలువురు పేర్కొన్నారు. ఇక్కడ పీజీలు, హౌస్‌సర్జన్లే అన్నీ చేయాల్సిన పరిస్థితి. పరీక్షల అనంతరం సంబంధిత వైద్యులు అనుమతి ఇస్తేనే వార్డులకు తరలించాలి. దీంతో అప్పటివరకు రద్దీ తప్పడం లేదు.

నాన్ ఎంఎల్‌సీ వార్డులో ఒకే మంచంపై ఇద్దరు రోగులు

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేని వార్డులు..

జీజీహెచ్‌లో దశాబ్దాల కిందట అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్మించిన భవనాలు, వాటిలో ఏర్పాటు చేసిన వార్డులే ఇప్పటికే వాటిని వినియోగిస్తున్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు పెరుగుతున్నా నూతన భవనాలు, పడకల సంఖ్య పెంచకపోవడంతో ఒకే మంచంపై ఇద్దరు రోగులను ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దాంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తలుపులమ్మ భక్తుల కష్టాలకు చెల్లు

రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు

తుని పట్టణం, తుని గ్రామీణం, న్యూస్‌టుడే : కాకినాడ జిల్లా తుని మండలం తలుపులమ్మ లోవ అమ్మవారి ఆలయంలో ట్రాఫిక్ కష్టాలను పరిష్కరించేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ వాహనాల్లో కుటుంబసమేతంగా వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి ఆదివారం తీవ్ర రద్దీ ఉంటుంది. ఈ ఒక్కరోజే సుమారు 4 వేలకు పైబడి వాహనాలు ఆలయ టోల్‌గేటు దాటి వస్తుంటాయి. ఆషాఢమాసంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలుస్తుండడంతో భక్తులకు తీవ్ర ఇబ్బంది. ఆర్చిగేటు నుంచి ఘాట్‌రోడ్డు మీదుగా కొండపైకి చేరుకునే 2.3 కి.మీ. తరచూ ట్రాఫిక్ ఇబ్బందులే.

రహదారి విస్తరణ ఇలా..

కొండపై నుంచి దిగువకు 0.5 కి.మీ రెండో ఘాట్‌రోడ్డు (వాహనాలు దిగేందుకు) నిర్మిస్తున్నారు. ఇప్పటికే గ్రావెల్‌తో చదును చేశారు. రూ.60 లక్షలతో డెక్కన్ కెమికల్స్ బీటీ రోడ్డు వేయడానికి ముందుకొచ్చింది. ఈ పనులు పూర్తైన తర్వాత మరో రూ.కోటితో కాలువ, ఇతర పనులు చేపట్టనున్నారు. ఆర్చిగేటు నుంచి ఘాట్‌రోడ్డు వరకు 1.4 కి.మీ రెండు మార్గాల రహదారిలో ఒకవైపు మార్గం 4.7 మీటర్లు ఉండగా 7 మీటర్లకు రెండు వరుసలను విస్తరించనున్నారు. దీనికి రూ.1.60 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారు. ఇదంతా ప్రైవేటు భూమి కావడంతో రోడ్డు విస్తరణకు స్థలం కోసం భూ యజమానులను సంప్రదిస్తున్నారు. జాతీయ రహదారి నుంచి ఆలయ ఆర్చిగేటు వరకు (లోవ కొత్తూరు గ్రామం మీదుగా) 3.1. కి.మీ రహదారిలో కూడా మరమ్మతులు చేయాల్సి ఉంది.

ఛాంపియన్ గీత

సామర్లకోటలో నిర్వహించిన జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారిణి పి.గీతామాధురి సత్తాచాటింది. సోమవారం ముగిసిన పోటీల్లో బాలికల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచి ట్రోఫీ అందుకుంది. ఆమెను పలువురు అభినందించారు.

- న్యూస్‌టుడే, సామర్లకోట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 28.01.2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారులు మరియు తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.01.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత: శ్రీమతి. దొక్కా ఉమా శివ కుమారి, భర్త: (లేటు) దొక్కా సాయి సుబ్రహ్మణ్య గణేష్, 8-10-26, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ దగ్గర, గాంధీనగర్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533104. సహ-ఋణగ్రహీత:- శ్రీ దొక్కా సాయి సుబ్రహ్మణ్య గణేష్, S/o సుబ్బయ్య మరణించినందున ఆయన తరుపున ప్రాతినిథ్యం వహిస్తున్న చట్టబద్ధమైన వారసులు, చిరునామా: 8-10-26, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ దగ్గర, గాంధీనగర్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533104. సహ-ఋణగ్రహీత:- శ్రీ కందల సుబ్రహ్మణ్య శర్మ, తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 67-2-9/1, డెల్టా సాయి రెసిడెన్సి, బాబా గుడి దగ్గర, అశోక్ నగర్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101.

బకాయి మొత్తం: తేది. 30.11.2025 నాటికి బకాయి రూ. 34,70,749.65 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల డబ్బై వేల ఏడు వందల నలభై తొమ్మిది రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, తాళ్లరేవు మండలం, తాళ్లరేవు పంచాయతీ, పోలేకుర్రు గ్రామం, సర్వే నెం. 400, బ్లాక్ నెం. 1, ఇంటి పాత డోర్ నెం. 1-128/1, క్రొత్త డోర్ నెం. 1-137 కలిగిన 180.00 చ॥గ॥ రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్ శ్రీమతి దొక్కా ఉమా శివ కుమారి గారికి చెందినది. హద్దులు:- తూర్పు: రామాలయం స్థలం, దక్షిణం: నడకదారి, ఉత్తరం: జె మహాలక్ష్మి గారి ఆస్తి, పడమర: ఇ.వి సుబ్బారావు గారి ఆస్తి.

రిజర్వు ధర: రూ. 15,58,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,55,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

2 ఋణగ్రహీతలు : 1) శ్రీ స్వామిని సత్యనారాయణ మూర్తి, తండ్రి : అచ్యుత విశ్వేశ్వరరావు, డి.నెం.2-297, సూరంపాలెం గ్రామం, గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా-533437. 2) శ్రీ స్వామిని నంద కిషోర్, తండ్రి : అచ్యుత విశ్వేశ్వరరావు, డి.నెం.2-297, సూరంపాలెం గ్రామం, గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా-533437.

బకాయి మొత్తం : తేది.30.11.2025 నాటికి రూ.24,16,295/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పదహారు వేల రెండు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

i) శ్రీ స్వామిని సత్య నారాయణ మూర్తి మరియు ii) శ్రీ స్వామిని నంద కిషోర్ గార్లకు ఉమ్మడిగా చెందిన ఆస్తి వివరములు దిగువున తెలుపబడినవి :

షెడ్యూల్-ఎ : ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ పరిధి, ఏలేశ్వరం నగర పంచాయితీ, ఆర్ ఎస్ నెం.451/1A3 నందు మొత్తం భూమి విస్తీర్ణం నందు 1190.89 చ॥గ॥లు లేదా 995.42 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని భూమి విస్తీర్ణం 38.00 చ॥గ॥లు. మొత్తం భూమికి హద్దులు: తూర్పు: హక్కుదారులు యొక్క స్థలం, దక్షిణం: 40 అ॥ల రోడ్డు, పడమర: కెనాల్, ఉత్తరం: టి. మల్లిఖార్జున రావు గారి భూమి.

షెడ్యూల్-బి : పై షెడ్యూల్-ఎ స్థలం నందు "పి జె విహార్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు ఫ్లాట్ విస్తీర్ణం 950.00 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, కామన్ ఏరియాలు & బాల్కనీలతో ఏరియాతో కలిపి మరియు 100.00 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.504. ఫ్లాట్ నెం.504 హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: ఫ్లాట్ నెం.505, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం.

రిజర్వు ధర: రూ. 17,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,76,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 18,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లో లభిస్తాయి.

తేది : 23.12.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆరుగురు వ్రత పురోహితుల సస్పెన్షన్

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్రత పురోహితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో వి. త్రినాథరావు సోమవారం ఆదేశాలిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తుల నుంచి దానాల పేరుతో సొమ్ములు వసూలు చేశారనే అభియోగాల కింద వీరిని విధుల నుంచి తప్పించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్స్‌తో ధర్మప్రచారంలో భాగంగా పాలకొల్లులో గోవింద మాల భక్త సంఘం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు ఆదివారం ఉదయం నిర్వహించారు. అన్నవరం నుంచి ఆరుగురు పురోహితులు వెళ్లి వ్రత పూజ నిర్వహించారు. వ్రత కథ పూర్తైన తర్వాత అన్నదానం, వస్త్రదానం పేరుతో భక్తుల నుంచి రూ.501, రూ.251 దక్షిణగా సొమ్ములు వసూలు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో విచారించి నిర్ధారణ కావడంతో పురోహితులు మంతా శ్రీరామమూర్తి, ప్రయాగ ఆంజనేయులు, తొయ్యేటి వెంకట నరసింహ హరనాథ సుబ్రహ్మణ్యం, మల్లాది గురుమూర్తి, పాలంకి సోమేశ్వరరావు, మొక్కరాల సతీష్‌లను సస్పెండ్ చేశారు. వ్రత గుమస్తా బీఎస్ఎన్ రాజుకు ఛార్జిమెమో ఇచ్చి 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

'జీవన' పత్రాలు సమర్పించాలి

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పెన్షన్‌దారులు వార్షిక జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాన్ని వచ్చే జనవరి 1 నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా సమర్పించాలని జిల్లా ఖజానా లెక్కల అధికారి ఎ.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాటిని 'జీవన ప్రమాణ్' పోర్టల్‌లో గాని, వ్యక్తిగత సీఎఫ్, ఎంఎస్ లాగిన్ ద్వారా గాని, ఏదైనా ఖజానా కార్యాలయంలో సమర్పించవచ్చన్నారు. గడువు లోపు ఇవ్వకుంటే ఏప్రిల్ 1న ఇచ్చే పింఛను నిలిపివేస్తారని చెప్పారు. కాకినాడ ఖజానా కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ అందుబాటులో ఉంచామని, పెద్దాపురం, జగ్గంపేట, పిఠాపురం, తుని ప్రాంతాల్లో ఉప ఖజానా కార్యాలయాల వద్ద కూడా కౌంటర్లు ఏర్పాటుచేశామని వెల్లడించారు.

97వ జయంతి

SRMT చౌదరిగా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని, అణువణువునా ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నింపుకొని, అనుయాయులకు ఆరాధ్య దైవంగా, చిరునవ్వే ఆభరణంగా పరిమళించిన

శ్రీ K.V.R. చౌదరి గారు

'తూ॥గో॥ జిల్లా కమ్మ మహాజన సంఘం'ను స్థాపించి, ఈ సంఘము యొక్క శాఖ "శ్రీ చారిటబుల్ సర్వీస్ ట్రస్ట్" ద్వారా ప్రతి సంవత్సరం ఉన్నత విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పేద విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందించుటలో ఆ మహనీయుని సేవలు ఎన్నటికీ మరువలేము.

నేడు వారి 97వ జయంతి సందర్భంగా వారి ఆశయాలు, ఆదర్శాలు మాకు స్ఫూర్తిదాయకం. సదా వారి స్మరణలో...

కార్యనిర్వాహక సభ్యులు

తూర్పుగోదావరి జిల్లా కమ్మ మహాజన సంఘం

సిద్ధార్థ నగర్, కాకినాడ - 533 003, ఫోన్: 0884-2374327

(c) eenadu

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

यूनियन बैंक ऑफ इंडिया / यूनियन్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537792 /2537782, మొబైల్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)] **స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 09-01-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది మరియు సమయం: 09-01-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 <u>ఋణగ్రహీత :</u> శ్రీ గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : లేటు రాయుడు, C/o. డి.నెం.6-424, 2వ వీధి, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533105. <u>సహ-ఋణగ్రహీత :</u> శ్రీమతి గొంతిరెడ్డి వీర వెంకట లక్ష్మి, భర్త : గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, C/o. డి.నెం.6-424, 2వ వీధి, మల్లయ్యపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533105.

<u>బకాయి మొత్తం :</u> తేది.30.11.2025 నాటికి రూ.9,58,642/- (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, యేలేశ్వరం మండలం, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ, లింగంపర్తి గ్రామం & పంచాయితీ, బ్లాక్-3, గంగాదేవి గుడి పుంత వీధి (గొంతిరెడ్డి వారి వీధి), ఆర్ ఎస్ నెం.543, డి నెం.3-270 (పాత 3-291) నందు **విస్తీర్ణం 200.2/3 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భూమి & G+1 భవనం** శ్రీ గొంతిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : లేటు రాయుడు గారికి చెందినది. <u>ఆస్తి హద్దులు :</u> తూర్పు: అమ్మకందారులకు చెందిన ఇల్లు, దక్షిణం: నడకదారి, పడమర : గొంతిరెడ్డి వసంతయ్య గారి ఆస్తి, ఉత్తరం : దాడిచెర్ల సత్యనారాయణ గారి ఆస్తి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 13,96,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,39,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 14,000/-

2 <u>ఋణగ్రహీతలు :</u> మరణించిన ముర్ల నాగ వీర ప్రభాకర్ రావు తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు చట్టపరమైన వారసులు: 1) శ్రీ ముర్ల భాను ప్రకాష్, తండ్రి: లేటు నాగ వీర ప్రభాకర్ రావు, డి నెం.1-33, ఫ్లోర్ మిల్ వీధి, అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా-533428. 2) శ్రీ ముర్ల నవీన్ కుమార్, తండ్రి : లేటు నాగ వీర ప్రభాకర్ రావు, డి నెం.1-33, ఫ్లోర్ మిల్ వీధి, అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా-533428. <u>హామీదారు :</u> శ్రీ ముంగరి చిట్టి బాబు, తండ్రి : లేటు బాబు రావు, డి నెం.1-91, గొండోలు గ్రామం & పోస్ట్, అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లా-533428.

<u>బకాయి మొత్తం :</u> తేది.30.11.2025 నాటికి రూ.28,15,050/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల పదిహేను వేల యాభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం నగర పంచాయితీ, యర్రవరం - రామవరం రోడ్డు, భారత్ పెట్రోల్ బంక్ దగ్గర, డి.నెం.2-6-538/4, ఆర్ ఎస్ నెం.451/1A3 నందు మొత్తం స్థలం 1190.89 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 38.00 చ॥గ॥లుతో "పి జె విహార్" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 950.00 చ॥అ॥లుతో (కామన్ ఏరియా మరియు బాల్కనీలుతో & స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో) **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.203** శ్రీ ముర్ల నాగ వీర ప్రభాకర రావు (మరణించినారు మరియు ఆయన తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు 1) శ్రీ ముర్ల భాను ప్రకాష్, 2) శ్రీ ముర్ల నవీన్ కుమార్) వారికి చెందినది. <u>స్థలం హద్దులు :</u> తూర్పు : హక్కుదారులు యొక్క స్థలం (దాడి నాగేశ్వర రావు & ఎస్. మణి భాస్కర్), దక్షిణం : రోడ్డు, పడమర : కెనాల్ (డ్రెయిన్), ఉత్తరం : టి. మల్లికార్జున రావు గారి ఆస్తి. <u>ఫ్లాట్ నెం.203 హద్దులు :</u> తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.202, పడమర : శూన్యాకాశం, ఉత్తరం : శూన్యాకాశం. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా

...

తూర్పు : కర్రి నారాయణ రెడ్డి గారి ఆస్తి, పడమర : కొవ్వూరి పెద్దా రెడ్డి గారి ఆస్తి, దక్షిణం : మేడపాటి గంగాభవాని గారి ఆస్తి, ఉత్తరం : కర్రి నారాయణ రెడ్డి & కొవ్వూరి వెంకట రెడ్డి గార్ల ఆస్తి భాగం. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

ఎన్‌కంబ్రెన్సెస్: లేవు. <u>గమనిక :</u> i. డాక్యుమెంట్ మరియు భౌతిక పరిశీలన ప్రకారం పై ఆస్తి చుట్టూ ఇతర భూములు ఉన్నాయి (భూమికి దారి లేదు). ii. తనఖాదారుడు మెస్సర్స్ పి.ఎస్.ఆర్ ఎంటర్‌ప్రైజెస్ వారికి అనుకూలంగా ఒక లీజు దస్తావేజును అమలు చేశారు మరియు తదనంతరం అదే ఆస్తిని డాక్యుమెంట్ నెం.7437/2024 ద్వారా ఏపీ రాష్ట్ర ఆర్థిక సంస్థకు తనఖా పెట్టారు.

రిజర్వు ధర: రూ. 1,56,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,56,000/-

7 <u>ఋణగ్రహీత/లు :</u> (1) M/s. శ్రీ వరలక్ష్మి టెక్స్‌టైల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కరుటూరి సురేష్, షాప్ నెం.194, MGNC కాంప్లెక్స్, ద్వారపూడి గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533341. (2) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బారావు, డి నెం.4-63/3, 4వ బ్లాక్, ద్వారపూడి గ్రామం & పంచాయితీ, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (3) శ్రీ కరుటూరి సురేష్ (ప్రొప్రయిటర్), తండ్రి : సుబ్బా రావు, డి నెం.7-234, బంగారమ్మ కాలనీ, వేములపల్లి గ్రామం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. <u>హామీదారులు :</u> (1) శ్రీ దండమూడి శ్రీహరి రావు, తండ్రి : లేటు వీర్రాజు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీమతి దండమూడి వరలక్ష్మి, భర్త : దండమూడి శ్రీహరి రావు, కేశవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341.

<u>బకాయి మొత్తం :</u> తేది.30.11.2025 నాటికి రూ.16,52,502/- (అక్షరాల పదహారు లక్షల యాభై రెండు వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

<u>ఆస్తి నెం.1:</u> తూర్పు గోదావరి జిల్లా, తొర్రేడు, మెయిన్ రోడ్డు, 6వ వార్డు, డి నెం.6-126/1, ఆర్ ఎస్ నెం.174/2 నందు **విస్తీర్ణం 177.75 చ॥గ॥లులోని** రెసిడెన్షియల్ ఇల్లు శ్రీ దండమూడి శ్రీహరి రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీ వెట్టికూటి గోవిందు గారి ఆస్తి, పడమర : సాధారణ నడక దారి, ఉత్తరం : కాతేరు నుండి సీతానగరం రోడ్డు, దక్షిణం : శ్రీ దండమూడి సత్యనారాయణ గారి ఆస్తి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 24,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 24,000/-

ఆస్తి నెం.2: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్వారపూడి, మండపేట ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ దగ్గర, ప్లాట్ నెం.27, L.P. నెం.130/2012, డి నెం.10-99 దగ్గర, ఆర్ ఎస్ నెం.24 నందు **విస్తీర్ణం 194.44 చ॥గ॥లులోని ఖాళీ స్థలం** శ్రీమతి దండమూడి వరలక్ష్మి గారికి చెందినది. హద్దులు: తూర్పు : ఖాళీ ప్లాట్ నెం.34, పడమర : రోడ్డు, ఉత్తరం : ఖాళీ ప్లాట్ నెం.26, దక్షిణం : శ్రీ కరుటూరి సురేష్ గారి స్థలం - ప్లాట్ నెం.28. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 10,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,05,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,500/-

ఆస్తి నెం.3: డా॥ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారపూడి గ్రామ పంచాయితీ, పాత డి నెం.4-50, కొత్త డి నెం.4-63/3, 4వ బ్లాక్, ఆర్ ఎస్ నెం.10/1 నందు **విస్తీర్ణం 146.00 చ॥గ॥లులోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనం** శ్రీ కరుటూరి సురేష్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీమతి వాడ్రేవు సుబ్బలక్ష్మి గారి ఆస్తి, పడమర : నడకదారి, ఉత్తరం : శ్రీమతి గిరడ చాముండేశ్వరి గారి ఆస్తి, దక్షిణం : సాధారణ నడక దారి. <u>గమనిక :</u> ఈ ఆస్తిపై శ్రీ కారుటూరి సురేష్ పేరు మీద హోమ్ లోన్ కూడా ఉన్నది. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> లాంఛనాత్మకంగా

రిజర్వు ధర: రూ. 32,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,20,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 32,000/-

8 <u>ఋణగ్రహీతలు :</u> M/s. వరలక్ష్మి రైస్ & జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-120, మెయిన్ రోడ్డు, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. <u>ప్రొప్రయిటర్ :</u> శ్రీ మానేపల్లి వెంకట రమణ, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-339, జడ్‌పి హై స్కూల్ దగ్గర, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005. <u>హామీదారు :</u> శ్రీ మానేపల్లి చలమారావు, తండ్రి: సుబ్బారావు, డోర్ నెం. 3-32, పంచాయితీ ఆఫీసు వెనుక, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533005.

<u>బకాయి మొత్తం :</u> తేది.30.11.2025 నాటికి రూ.3,28,34,322/- (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

<u>ఆస్తి నెం.1 :</u> కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, కొత్త సర్వే నెం. 235/2/A, పాత సర్వే నెం. 191, పట్టా నెం. 84, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ఎ. **0.55** సెంట్లు లేదా **2662** చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలం. హద్దులు: తూర్పు: పార్టిషియన్ డీడ్ ప్రకారం ఈ నెంలో 4వ ఎక్స్‌క్యూటెంట్ అనగా ఎమ్. వెంకట రమణకు కేటాయించిన ఆస్తి, పడమర: NFCL పైప్ లేన్ రోడ్డు, ఉత్తరం: లక్ష్మి, శ్రీవిజయ, గాయత్రి భూమి, దక్షిణం: బస్వా సత్యవేణి భూమి. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 96,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,63,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

<u>ఆస్తి నెం.2 :</u> కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామం మరియు గ్రామ పంచాయితీ మునుపు కాకినాడ సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్ రిజిస్ట్రీ, ఎస్.నెం. 37/6, ఎల్.పి.నెం. 493/1986, శ్రీ మానేపల్లి చలమారావు పేరునగల ప్లాట్ నెం.1 లోని 97.33 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: 24.00 అ॥ ...

9 <u>ఋణగ్రహీత :</u> శ్రీ పిఠోడి పల్లం రాజు, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. <u>సహ-ఋణగ్రహీత:</u> శ్రీ పిఠోడి దుర్గా ప్రసాద్, తండ్రి: లేటు కృష్ణ మూర్తి, డి నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533287. <u>హామీదారు:</u> శ్రీమతి పిఠోడి లక్ష్మీ గాయత్రి, భర్త : పల్లం రాజు, డి.నెం.6-142, రాజుపాలెం, చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533287.

<u>బకాయి మొత్తం :</u> తేది. 30.11.2025 నాటికి రూ.68,58,365/- (అక్షరాల అరవై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామం & పంచాయితీ, ఆర్ ఎస్ నెం.524/1 నందు శ్రీ పిఠోడి పల్లం రాజు, తండ్రి : లేటు ...

...

14 ...

<u>బకాయి మొత్తం:</u> తేది. 31.10.2025 నాటికి బకాయి రూ.1,73,76,444/- (అక్షరాల ఒక కోటి డెబ్బై మూడు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ డివిజన్, చాగల్లు మండలం, గ్రామం యొక్క ఆర్.ఎస్. నెం.655/1బి, డి నెం. 4-238/1 & 4-237 నందు **1382.00 చ॥గ॥లు** విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం (i) శ్రీ ముళ్లపూడి భీమరాజు, (ii) శ్రీ ముళ్లపూడి లక్ష్మణ్ కుమార్, (iii) శ్రీ ముళ్లపూడి రామ్ కుమార్ మరియు (iv) శ్రీమతి మద్దిపాటి శివ పార్వతి పావని గార్లకు చెందినది. హద్దులు: తూర్పు: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, దక్షిణం: ముళ్లపూడి వెంకట రామకృష్ణ శ్రీనివాస్ గారి స్థలం మరియు ఇల్లు, పడమర: ఎమ్. భీమరాజు & ఇతరులు వదిలిన రోడ్డు, ఉత్తరం: ముళ్లపూడి రామ్ మోహన్ చౌదరి గారి స్థలం మరియు ఇల్లు. <u>స్వాధీనత యొక్క స్వభావం :</u> భౌతికంగా

రిజర్వు ధర: రూ. 1,12,05,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,20,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,13,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లో లభిస్తాయి.

తేది : 23.12.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాకినాడలో ఆర్.ఎస్.బ్రదర్స్ వస్త్ర దుకాణం ప్రారంభం

దుకాణాన్ని ప్రారంభిస్తున్న నటి నిధి అగర్వాల్, నిర్వాహకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ మెయిన్‌రోడ్డులోని మసీదు సెంటర్ వద్ద ఆర్.ఎస్.బ్రదర్స్ సరికొత్త వస్త్రదుకాణాన్ని సోమవారం ప్రారంభించారు. సినీ నటి నిధి అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేశారు. జ్యోతి వెలిగించారు. అనంతరం నాలుగంతస్తుల్లోని వస్త్రదుకాణ సముదాయాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పెళ్లి, పుట్టినరోజు, ఇతర వేడుకలు, పండగలకు అందరికీ కొత్త అందాన్ని చేకూర్చేలా ఇక్కడి వస్త్రాలు ఉన్నాయన్నారు. కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు సాగరతీర నగరమైన కాకినాడలో ఆర్.ఎస్.బ్రదర్స్ వస్త్రదుకాణం ఏర్పాటు చేయడం మరింత అందాన్ని తెచ్చి పెట్టిందన్నారు. సంస్థ ఛైర్‌పర్సన్, హోల్‌టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ద రాజమౌళి, హోల్‌టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావులు మాట్లాడుతూ ధర, నాణ్యత అన్ని తరాల అభిరుచుల్లో ఆర్ఎస్.బ్రదర్స్ వస్త్ర వైవిధ్యం సాటిలేనిదన్నారు. దేశవ్యాప్తంగా విస్తరించిన కనువిందైన కలెక్షన్లు కాకినాడ షోరూంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

మనోళ్లకే.. కరాటే ఛాంపియన్‌షిప్

సామర్లకోట: సామర్లకోటలోని డీఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన 4వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రకు ప్రథమ స్థానం దక్కింది. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్గనైజర్ కరాటే కోచ్ శంకర్ ఈ పోటీలు నిర్వహించారు. 10 రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సోమవారం విజేతలకు ట్రోఫీలు అందించారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కాకినాడ జిల్లా బాలభవన్‌కు చెందిన క్రీడాకారులు సాధించారు. తెలంగాణకు ద్వితీయస్థానం, తమిళనాడుకు తృతీయ స్థానం దక్కాయి. బాలికల విభాగంలో జాతీయస్థాయి ఓపెన్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని సామర్లకోటకు చెందిన క్రీడాకారిణి గీతామాధురి, బాలుర విభాగంలో తెలంగాణ రామగుండానికి చెందిన ఎస్.హర్షవర్ధన్ కైవసం చేసుకున్నారు. అతిథులు అమలకంటి శ్రీనివాసరాజు, చిత్తులూరి వీర్రాజు, ఈదల ఈశ్వరకుమార్, మేకా శ్రీనివాస్ చేతులమీదుగా ట్రోఫీలు, ధ్రువపత్రాలు అందజేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఏటేటి రమేష్, బడుగు సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

పోలీసులకు పురస్కారాలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బందికి డీజీపీ డిస్క్ అవార్డులు వరించాయి. దీనిపై సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. **సిల్వర్ డిస్క్ అవార్డు:** ఎం.నాగేశ్వరరావు (ఏఎస్సై, సర్పవరం), ఆర్.వెంకటసత్య భాస్కర్ (ఏఎస్సై, కాకినాడ ట్రాఫిక్-1) **బ్రాంజ్ డిస్క్ అవార్డు:** జి.శ్రీనివాసు (సీఐ, పిఠాపురం), బి.సూర్య అప్పారావు (సీఐ, ప్రత్తిపాడు), ఒ.పుల్లయ్య (ఏఎస్సై, కాకినాడ సీసీఎస్), టీవీ రత్నం (ఏఎస్సై, తుని పట్టణం), యు.ఉదయభాస్కర రావు (ఏఆర్ ఎస్సై), కె.వెంకటేశ్వర్లు (ఏఆర్ హెచ్‌సీ), డి.వెంకటేశ్వర రావు (డీఎస్‌బీ కానిస్టేబుల్), పి.సురేష్‌కుమార్ (డీసీఆర్‌బీ కానిస్టేబుల్), పీఎస్ ఎంకేపీ స్వామి (ఐడీకోర్ పీసీ) ● ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఏఆర్ ఎస్సైలు పి.కృష్ణారావు, ఎస్.అచ్చారావు, పి.చంద్రరావు, సీహెచ్ రాజేంద్ర రాజు, హెడ్ కానిస్టేబుల్ పి.విజయకుమార్ కూడా ఎంపికయ్యారని ఇన్‌ఛార్జి కమాండెంట్ దేవానంద రావు తెలిపారు.

EENADU eClassifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

Leyland 3118-2016 Model, AP 05 TD 6611 నెంబరు గల వాహనం ఏ కండిషన్‌లో ఉన్నదో అదే కండిషన్‌లో అమ్మకమునకు కలదు. సంప్రదించండి: సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No. 76-5-29, గానుగ వీధి, గాంధీపురం -2, రాజమండ్రి-533 103. ✆ 94409 09764, 89859 66479.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

శ్రీ సాయి గోల్డ్: తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ప్రైవేట్ సంస్థలు నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 9493338823

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396999669.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

1 BHK Flat for Sale (2nd Floor), Rajahmundry, Morampudi, Pittalavani Cheruvu, Kavusaleyapuram, Rjy. Contact Cell: 94949 57489.

TO LET

అమలాపురం, వడ్డిగూడెం రామాలయం దగ్గర ఇండివిడ్యువల్ బిల్డింగ్, 1st ఫ్లోర్, 3 B/R, హాలు, అన్నివసతులతో అద్దెకు కలదు. సంప్ర॥ సెల్: 91827 24392.

JOBS

Ravindra Hi-School. Hi-School Social Teacher (20-22K), Primary Eng Teacher (10-15K), Engg. Graduates Eligible. Loc: Madiki, 9110567164

WANTED Male Counselors and admission dept staff qualification any Degree, Age limit: 25 to 45 years having experience in Educational organisations will be preferable, Salary upto: 18000/- working location: Master minds college. Rajahmundry. Contact: 9248733370.

WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు (Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50 సం॥లోపు, PF & ESI, W/H, 8 గం॥ డ్యూటీ. ✆ 95818 58667

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370.

రాజమండ్రి ప్రముఖ రెడీమేడ్ గార్మెంట్ షోరూమ్‌లో పండుగ సీజన్ కొరకు పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ (పు॥ రూ.500/-, స్త్రీ రూ.300/400) కావలెను. ✆ 90523 81026

SECURITY GUARDS

కాకినాడ, టిక్కవోలు, పోలవరం ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు & గార్డ్సు కావలెను. PF, ESI మరియు ఉచిత భోజన + వసతి కలదు. ✆ 8500498115, 9866594189.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-95** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

వామనావతారంలో దర్శనమిస్తున్న శ్రీరాముడు

ఆలయాల్లో ధనుర్మాస పూజలు

గాంధీనగర్: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రబంధ పారాయణలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మెయిన్ రోడ్డు రామాలయంలో రజత దశావతార అలంకార మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని వామనావతారంలో అలంకరించారు. దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరామావతారంలో పూజలందుకున్నారు.

పోలీస్ పీజీఆర్ఎస్‌కు 27 ఫిర్యాదులు

ఫిర్యాదుదారుతో మాట్లాడుతున్న ఎస్పీ

మసీదుసెంటర్(కాకినాడ): పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి 27 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను విన్నవించారు. వాటిపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. ఏడు రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలన్నారు. పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ. 10 - మ. 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

రాళ్లు తొలగించారు..

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ రామారావుపేట నుంచి జడ్పీ కూడలికి వెళ్లే రహదారిలో పనుల నిమిత్తం తవ్వకాలు చేపట్టి రాళ్లు వదిలేశారని 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. రాళ్లను తొలగించి సమస్యను పరిష్కరించారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు..

సాంబమూర్తినగర్: కాకినాడ శాంతినగర్‌లో మలుపు వద్ద ఇనుప మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉందని 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. మరమ్మతులు చేపట్టి ప్రమాదాన్ని నివారించారు.

ఇనుపచట్రాన్ని అమర్చారు..

మసీదుసెంటర్: కాకినాడ, నరసింహారోడ్డు, యూపీహెచ్‌సీ కూడలి వద్ద కాలువపై ఇనుప చట్రం లేక ప్రమాదకరంగా మారిందని 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించారు. కాలువపై ఇనుపచట్రాన్ని అమర్చారు.

వీధి దీపం వెలిగింది..

మసీదుసెంటర్: కాకినాడ కొండయ్యపాలెం రోడ్డులో రహదారి పక్కన వీధిదీపం వెలగడం లేదని ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు.

సారూ.. ఆవేదన ఆలకించరూ!

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

భూములు కబ్జా చేశారని ఒకరు.. ఇళ్లు కూలగొట్టారని ఇంకొకరు.. పింఛను రావడం లేదని మరొకరు.. ఇలా పలువురు నిరుపేదలు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో అధికారులకు మొరపెట్టుకున్నారు. కాళ్లరిగేలా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. అర్జీలు ఇచ్చి తమ ఆవేదన వెలిబుచ్చారు.

కాలు లేదు కనికరించండి..

కాకినాడ గ్రామీణం ఎస్.అచ్యుతాపురానికి చెందిన వీరవల్లి బాబూరావుకు 72 ఏళ్లు. గతంలో ఆయన కాలుకి సెప్టిక్ అవడంతో తొడ భాగం వరకు తొలగించారు. ట్రై సైకిల్ లేనిదే బయటకు రాలేరు. పింఛను కోసం 2023లో సదరం ధ్రువపత్రం అందించినా ఫలితం లేకపోయింది. రెండు, మూడు సార్లు తిరిగినా, ఇంతవరకు మంజూరు చేయలేదు. ఉన్నతాధికారులు స్పందించి పింఛను మంజూరు చేయాలని ఆయన కోరుతున్నారు.

మంచానికే పరిమితమయ్యా..

తుని మండలం ఎస్.అన్నవరం రామకృష్ణనగర్‌కు చెందిన కట్ట శ్రీను 2020లో పక్షవాతానికి గురయ్యారు. దీంతో నడవ లేని స్థితిలో, గత మూడేళ్లుగా మంచానికే పరిమితమయ్యారు. ఆయన గతంలో పింఛను కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నా ఇంతవరకు మంజూరు కాలేదు. మందుల ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తోందని, అధికారులు కనికరించి తనను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

దౌర్జన్యంగా భూమి ఆక్రమించారు..

యు.కొత్తపల్లి మండలం నాగులాపల్లికి చెందిన అనిశెట్టి వెంకట సూర్య సుబ్బలక్ష్మి, ఆమె కుమార్తె పేరున ఉన్న దాదాపు 23 సెంట్ల భూమిని ఓ నాయకుడు దౌర్జన్యంగా ఆక్రమించాడు. ఏడాదిగా అతను సాగు చేసుకుంటున్నాడు. దీనిపై అధికారుల చుట్టూ తిరిగినా సివిల్ మ్యాటర్ అంటూ నివేదిక ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని అధికారులకు మొరపెట్టుకున్నారు.

ఇంటిని కూలగొట్టేశారు..

ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇంటిని ఇటీవల కొందరు వచ్చి జేసీబీ సహాయంతో ఈ నెల 5వ తేదీన రాత్రి 12.30 గంటల సమయంలో తమ ఇంటిని కూలగొట్టేశారని కాకినాడ 25వ డివిజన్ జగన్నాథపురం పురంవారివీధికి చెందిన ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. ఇంట్లో తనతోపాటు మరో నలుగురు మహిళలు ఉంటున్నారని, కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని, అధికారులు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఇంటిని కూలగొట్టిన చిత్రాలతో తమ నిరసన వ్యక్తం చేశారు.

నూతన కార్యవర్గం

గాంధీనగర్: ది యంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం దంటు కళాక్షేత్రంలో నిర్వహించారు. సంస్థ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దంటు భాస్కరరావు, గౌరవాధ్యక్షుడిగా పట్నాల రామచంద్రరావు, ఉపాధ్యక్షులుగా కేవీఎస్.సీతారాం, ఎం.విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పి.వి.రావు, కార్యదర్శిగా రవి ఆనంద్, సాంస్కృతిక కార్యదర్శిగా కెర్ల పుల్లారావు, సంయుక్త కార్యదర్శిగా పి.సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శిగా మార్ని జానకిరామ్ చౌదరి, కోశాధికారిగా బి.సత్యనారాయణ(నాని) ఎన్నికయ్యారు.

గాంధీజీ విగ్రహం వద్ద మోకాళ్లపై నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కుట్ర

గాంధీనగర్, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లును రద్దు చేయాలంటూ సీపీఐ, బీకేఎంయూ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ రామారావుపేట సెంటర్ నుంచి నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ గాంధీనగర్ పార్కులోని గాంధీజీ విగ్రహం వద్ద మోకాళ్లపై నిరసన చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయ జాడల్లో నడవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన ఆనవాళ్లు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి, నిధులు ఎగ్గొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, తోకల ప్రసాద్, పి.సత్యనారాయణ, బి.శ్రీనివాసరావు, రామయ్య, రాజేష్, కుమారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సాంబమూర్తినగర్: ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని కోరుతూ వామపక్ష పార్టీలు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించాయి.

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి


పోటీలో పాల్గొన్న విద్యార్థులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలస్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఆర్.విజయానంద్(9వ తరగతి) ప్రథమ, ఆర్.లెఖ్య(8వ తరగతి) ద్వితీయ, పి.వెంకట్ తరుణ్(9వ తరగతి) తృతీయ బహుమతి సాధించారు. జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్ రాజశేఖర్, శ్రీనివాస్, సిబ్బంది కె.కల్యాణి, ఎం.మహాలక్ష్మి పాల్గొన్నారు.

విజేతలతో జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్ రాజశేఖర్, శ్రీనివాస్

మేధస్సుకు పదును..

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

సాంబమూర్తినగర్ (కాకినాడ): 'ఈనాడు' నిర్వహించే పోటీల ద్వారా విద్యార్థుల మేధస్సుకు పదును పెరుగుతుందని దక్ష స్కూల్ కరస్పాండెంట్ యర్రంశెట్టి సురేష్ అన్నారు. కాకినాడ తూరంగి దక్ష స్కూల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలస్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో ప్రతిభ కనబరిచారు. వి.బాల వీర శివసాయి(8వ తరగతి) ప్రథమ, వి.మోహిత్ వెంకట మారుతి(7వ తరగతి) ద్వితీయ, ఎల్.ప్రేమ్ సందీప్(9వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. అడ్వయిజర్ కొండేపూడి తాతబ్బాయి, ప్రిన్సిపల్ బి.ఇందుకీర్తి, విజయ్‌కుమార్, ఛాయాదేవి, రాజ్యలక్ష్మి, గంగాభవాని పాల్గొన్నారు.

విజేతలతో కరస్పాండెంట్ సురేష్ తదితరులు

హిందువులు సంఘటితం కావాలి

హిందూ సమ్మేళనంలో మాట్లాడుతున్న దివ్యానంద సరస్వతి స్వామీజీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: హిందూ సమాజం సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి హిందూ కుటుంబం కనీసం 5మంది సంతానాన్ని కనాలని ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ కార్యవాహ వేణుగోపాల్ నాయుడు అన్నారు. సోమవారం సూర్యనారాయణపురంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జాలుమూరి నానాజీ అధ్యక్షతన హిందూ సమ్మేళనం జరిగింది. వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ భావితరాలకు మన ధర్మాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి హిందువుపైనా ఉందన్నారు. దివ్యానంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ గత వందేళ్లుగా హిందూ సమాజం కోసం పోరాడుతుందన్నారు. నిర్వాహక సమితి ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు, యు.సుబ్బారావు, దొడ్డి వీరేంద్ర, చెక్క రమేష్, గణపతి లాల్, చెల్లారి సత్యనారాయణ, భూశంకర్, తదితరులున్నారు.

వేతన ఒప్పందం కోరుతూ సహకార ఉద్యోగుల ధర్నా

మాట్లాడుతున్న బ్యాంకు ఇన్‌ఛార్జి సీఈవో ప్రవీణ్‌కుమార్

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉద్యోగ సంఘాలతో 2019లో జరిగిన వేతన ఒప్పందాన్ని తక్షణం అమలు చేయాలంటూ సహకార ఉద్యోగులు సోమవారం నాగమల్లితోట జంక్షన్‌లోని డీసీసీబీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం బ్యాంక్ సీఈవో పి.ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘ రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ బ్యాంకు లాభాలతో ముడిపెట్టకుండా అందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. లేకుంటే ఈనెల 29న చలో విజయవాడ అనంతరం దీర్ఘకాలిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. బ్యాంకు సీఈవో ప్రవీణ్‌కుమార్, డీజీఎం శ్రీధర్ చౌదరిలు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం నిబంధనల ప్రకారం తమవంతు ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, సిహెచ్.రాజకుమార్, సహకార ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, కోశాధికారి జి.అప్పలరాజు, అగ్రహారం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లీకులతో ఇక్కట్లు..!

కాకినాడ శశికాంత్‌నగర్ బైపాస్ రహదారిలో వీఎస్ లక్ష్మీ మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో తాగునీరు వృథాగా పోతోంది. భూమి లోపలి భాగంలో పైపులైను లీకులతో గత కొన్ని రోజులుగా తాగునీరు రోడ్డు పాలవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో గుంత ఏర్పడిందని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ప్రమాదకరంగా విద్యుత్తు పెట్టె..

కాకినాడ, గాంధీనగర్‌లోని ఓ వీధిలో విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన ఫ్యూజ్ బాక్స్ మూత లేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చేతికి అందే ఎత్తులో ఉండటం, వైర్లు పైకి వేలాడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వ్యర్థాలు.. అనర్థాలు

కాకినాడ కొండయ్యపాలెం ప్రధాన రహదారి పక్కన కాలువలో మురుగు, వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా ఉంది. దాంతో మురుగు పారేందుకు వీలులేకుండాపోతోంది. దుర్వాసనతోపాటు దోమలు వ్యాప్తిచెంది వ్యాధుల బారినపడుతున్నామని స్థానికులు, దుకాణదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

మడ అడవులు.. సహజ ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలు

కథా రచనలో పాల్గొన్న విద్యార్థులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మడ అడవులు సహజ ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలని, ఇవి వరదల నుంచి పరిసర గ్రామాలను కాపాడతాయని వరంగల్ ఎన్ఐటీ విశ్రాంత ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య అన్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో జరుగుతున్న రాష్ట్రస్థాయి జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్సు సంబరాల రెండోరోజు కార్యక్రమం సోమవారం చొల్లంగి వద్ద గల మడ అడవుల్లో ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది. జేవీవీ ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం సోమవారం మడ అడవులను సందర్శించింది. రాష్ట్ర కన్వీనర్ కేఎంఎంఆర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం అకడమిక్ అంశాలపైనే కాకుండా విజ్ఞాన యాత్రలు నిర్వహించడం ద్వారా సామాజిక వికాసం కలిగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కథ రచన వర్క్‌షాప్ నిర్వహించారు. అప్పటికప్పుడు విద్యార్థులు స్వయంగా ఇమాజినేషన్‌ను వాస్తవికతకు జోడించి కథనాలు రాసి నిర్వాహకులు కేఎంఆర్ఆర్ ప్రసాద్, డా.డి.బుజ్జిబాబులకు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం జేఎన్‌టీయూలో ప్రయోగాలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రయోగాల కిట్లను అందజేశారు డా.కాదా వెంకటరమణ, ఎన్ఐటీ విశ్రాంత ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

సునీతకు అభినందన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈనెల 13 నుంచి 15 వరకూ పట్నాలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో ఉప్పాడ కొత్తపల్లి మండలం, మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయిని డీఎస్ సునీత కాంస్య పతకం సాధించారు. ఆమె సోమవారం డీఈవో పిల్లి రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు సునీతను డీఈవో అభినందించారు. డీఈవో కార్యాలయ ఏడీ ఎండీ షరీఫ్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లంకా జార్జి పాల్గొన్నారు.

అద్దె బకాయిలపై కఠిన చర్యలు

కాకినాడ నగరం, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో అద్దె బకాయిలు చెల్లించని వ్యాపారులపై నగరపాలక సంస్థ కఠిన చర్యలు చేపట్టింది. సోమవారం జ్యోతుల మార్కెట్లోని కాంప్లెక్స్‌లో బకాయిలు ఉన్న తొమ్మిది దుకాణాలకు కార్పొరేషన్ రెవెన్యూ విభాగం సీజ్ చేసింది. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, సచివాలయ అడ్మిన్ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

తూర్పు కాపులకు ఓబీసీ ధ్రువపత్రాలు ఇవ్వాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: తూర్పు కాపులకు ఓబీసీ ధ్రువపత్రాలు మంజూరు చేయాలని తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.చిరంజీవి, కె.రాంబాబు కోరారు. సోమవారం కలెక్టరేట్ వద్ద శాంతియుత నిరసన తెలిపారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో అర్జీని సమర్పించారు. అలమండ చలమయ్య, పైల సుభాష్, మీసాల దుర్గాప్రసాద్, పీలా మహేష్, గేదెల దుర్గయ్య తదితరులున్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకోవాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని డీఈవో పిల్లి రమేష్ అన్నారు. స్థానిక గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

విద్యార్థులతో డీఈవో రమేష్, తదితరులు

విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర కెరీర్ కౌన్సెలర్ల పరిశీలకురాలు ఏ.దివ్య, డీవైఈవో కేవీవీ సత్యనారాయణ, ఎంఈవోలు తాడి సుబ్బారావు, గణపతి, రంగారావు, చెప్పూరి రవి, జీసీడీవో ఉమామహేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు పీవీ సత్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తోన్న జేసీ అపూర్వభరత్, అధికారులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా విద్యాశాఖ, పౌర సరఫరాల శాఖ, జిల్లా వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ వినియోగదారుల చట్టంతో అనేక ప్రయోజనాలున్నాయని పేర్కొన్నారు. వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ వసంతకుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, డీఈవో రమేష్, జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి జనార్దనరావు, ఫుడ్ కంట్రోల్ అధికారి నందాజీ, సెట్రాజ్ సీఈవో కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

అర్జీలపై సకాలంలో స్పందించండి

సాంబమూర్తినగర్(కాకినాడ): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు అధిక ప్రాధాన్యమిస్తూ సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వివేకానంద హాలులో పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మొత్తం 556 అర్జీలు అందాయి. జేసీతోపాటు డీఆర్వో జె.వెంకటరావు, జీజీహెచ్ పరిపాలనా అధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పి.త్రినాథ్ తదితర అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు వినతులు స్వీకరించారు.

ఘనంగా గణిత దినోత్సవం

బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులతో సత్యనారాయణ, గోవిందరాజు

సాంబమూర్తి నగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ శాంతినగర్ భాష్యం పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రామానుజన్ మ్యాథ్స్ అకాడమి అధ్యక్షుడు డా.కేవీవీ సత్యనారాయణ పాల్గొని గణిత శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, రాజశేఖర్, కళ్యాణి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ● ఏఎస్‌డీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూకే ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్ పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూలమాల అలంకరించారు. విద్యార్థినులకు క్విజ్, పీపీటీ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

● జీఎంసీ బాలయోగి నగరపాలకోన్నత పాఠశాలలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామానుజన్ 1729 ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

కాకినాడ నగరం, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. సోమవారం కాకినాడ స్మార్ట్‌సిటీ సమావేశ మందిరంలో ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. 36వ డివిజన్ నుంచి 41వ డివిజన్‌కు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో కమిషనర్‌కు తెలిపారు. మొత్తం 200 మందికి పైగా అర్జీదారులు వినతులు అందజేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు రేచర్లపేటలో 4, 5, 6, 7, 8 డివిజన్లకు, మధ్యాహ్నం 3 గంటలకు ఏఎంజీ స్కూల్‌లో 9 నుంచి 13వ డివిజన్లకు సంబంధించి ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు.

ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు, కమిషనర్ సత్యనారాయణ తదితరులు

ఎమ్మెల్యేను కలిసిన నవీన్‌కుమార్

కాకినాడ నగరం: జిల్లా తెదేపా అధ్యక్షునిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా సోమవారం నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందించి సత్కరించారు. కార్యక్రమంలో నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఏఎంసీ ఛైర్మన్ బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, పలివెల రవి, గదుల సాయిబాబా, పంతాడి రాజు తదితరులున్నారు.

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ప్రారంభం

కాకినాడ నగరం: నగర నియోజకవర్గ అభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో విజన్ యాక్షన్ ప్లాన్ (వీఏపీ) కార్యాలయాన్ని స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. దీనిని సోమవారం నగర ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో సమస్యలను గుర్తించి, చర్చించటం ద్వారా పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందన్నారు. ఉప కమిషనర్ శ్రీనివాస్, ఎస్ఈ వెంకట్రావు, ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, టీపీఆర్‌వో శైలజ పాల్గొన్నారు.

28న త్యాగరాజస్వామి స్వరార్చన

గాంధీనగర్, న్యూస్‌టుడే: త్యాగరాజస్వామి వర్ధంతి సందర్భంగా ఈనెల 28న కాకినాడలోని ఆనందభారతి మైదానంలో భారీ ఎత్తున త్యాగరాజ పంచరత్న సేవ, స్వరార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సరస్వతి గానసభ ప్రతినిధులు తెలియజేశారు. సోమవారం ఏర్పాట్లపై చర్చించిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ గౌరవాధ్యక్షురాలు పెద్దాడ సూర్యకుమారి, అధ్యక్షులు డాక్టర్ ముళ్లపూడి నాగేశ్వరరావు, జీవితకాల అధ్యక్షుడు కొమ్మిరెడ్డి శ్రీరామ నర్సింగరావు, కార్యదర్శి పేపకాయల రామకృష్ణ వివరాలు వెల్లడించారు. స్వరార్చనకు రాష్ట్రం నలుమూలల నుంచి జాతీయ, అంతర్జాతీయంగా పేరుగాంచిన 600 మంది సంగీత విద్వాంసులు హాజరై పంచరత్న కీర్తనలు ఆలపిస్తారన్నారు. అనంతరం త్యాగరాజస్వామి జీవిత విశేషాలపై చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం జరుగుతుందన్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

శ్రీలక్ష్మీమణిని అభినందిస్తున్న ఉపవిద్యాశాఖాధికారి

కరాటేలో బంగారు పతకం

పెద్దాపురం: పెద్దాపురం జవహర్‌లాల్ నెహ్రూ పురపాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గుర్రాల శ్రీలక్ష్మీమణి సోమవారం సామర్లకోటలో విక్టరీ సోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ ఇన్విటేషనల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో బంగారు పతకం సాధించింది. ఆమెను ఉపవిద్యాశాఖాధికారి ప్రభాకరశర్మ, మండల విద్యాశాఖాధికారి రామకృష్ణచౌదరి, హెచ్ఎం రమేష్ తదితరులు అభినందించారు.

వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం

పెద్దాపురం: జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా కాకినాడలో వ్యాసరచన పోటీలు జరిగాయి. తమ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని వి.లిఖితసాయి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం రవీంద్ర తెలిపారు. జేసీ అపూర్వభరత్ చేతుల మీదుగా సోమవారం రూ.5 వేలు, ప్రశంసాపత్రం తీసుకున్నారు.

జేసీ నుంచి ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందుకుంటున్న లిఖిత సాయి

సృజనాత్మకత పెంచుదాం

పిఠాపురం: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచాలని ప్రధానోపాధ్యాయురాలు సలీనా సపర్ల ఆకాంక్షించారు. సోమవారం పిఠాపురం ఓబీఎస్ పాఠశాల విద్యార్థులు కెరియర్ గైడెన్స్‌లో భాగంగా పర్యాటక అభివృద్ధి అనే అంశంపై జిల్లా స్థాయిలో జరిగిన ఎగ్జిబిషన్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. డీఈవో రమేష్ రూ.3 వేల నగదు, షీల్డ్ అందించారన్నారు.

శునకాల బెడద తొలగించాలి

కరప: వీధి కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని పెనుగుదురుకు చెందిన మహిళలు కరప మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఏవో నరసింహానికి వినతి పత్రం ఇచ్చారు. కొన్ని పిచ్చిపట్టినట్లుగా ఉన్నాయని, ఇటీవల కుక్క కాటుతో బాబూరావు అనే వ్యక్తి మృతి చెందాడని ఆందోళన వ్యక్తం చేశారు.

కళాశాల బాగుకు సహకరించండి

పిఠాపురం: పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కమిటీ సభ్యులు సూర్యప్రకాశరావు కోరారు. రూ.80 వేలతో ఆయన నిర్మించిన సైకిల్ షెడ్డును సోమవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ డా.సుభాషిణి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ, దాతల సహకారంతో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయన్నారు. దాతను సత్కరించారు.

అర్జీదారు సంతృప్తే ముఖ్యం

పిఠాపురం: అర్జీదారు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలని పాడా ఇన్‌ఛార్జి పీడీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పిఠాపురంలోని కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించి 20 అర్జీలు స్వీకరించి ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అర్జీదారుల ముందే సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇప్పించండి

పెద్దాపురం: పట్టణంలోని దమ్ముపేట కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు మంజూరుచేయాలని కోరుతూ సోమవారం ఏపీ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అర్జీలోని వినతి పత్రమిచ్చారు. ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నవారికి పట్టాలివ్వాలని కోరారు. రాజబాబు పాల్గొన్నారు.

ఇటుగా చూడలే.. ఇటుకెయ్యలే..!

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పేద, మధ్యతరగతి ప్రజలు శుభకార్యాలు తదితరాలు నిర్వహించుకునేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో సామాజిక భవనాల నిర్మాణం చేపట్టారు. ఆ తరువాత అయిదేళ్ల వైకాపా సర్కారు పట్టించుకోకపోవడంతో నేటికీ పునాది, మొండి గోడల స్థాయిలోనే ఉండిపోయాయి. కొద్దిపాటి నిధులతో పనులు చేయిస్తే వినియోగంలోకి వచ్చే వీలున్న వాటినీ పట్టించుకోని పరిస్థితి కొన్నిచోట్ల నెలకొంది. పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల పరిధిలో 16 సామాజిక భవనాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. అసంపూర్తిగా మిగిలిన ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి.

● గొల్లప్రోలు పట్టణంలోని శెట్టిబలిజ పేట, ఎస్సీకాలనీల్లో స్లాబు వరకే నిర్మాణం అయ్యింది. ఇక్కడ కాపు సామాజిక భవనం నిర్మాణం చేపట్టక నిధులు రద్దయ్యాయి. దుర్గాడ, తాటిపర్తిలో రూ.25 లక్షల చొప్పున నిధులు రాగా కాపు సామాజిక భవనాల నిర్మాణం చేపట్టారు. పునాది దశకు చేరే సరికి ఎన్నికలై వైకాపా ప్రభుత్వం రావడంతో పనులు నిలిచిపోయాయి. ● పెద్దాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌కాలనీలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి 2012లో శంకుస్థాపన చేశారు. స్లాబు దశకు చేరి అసంపూర్తిగా నిలిచింది. 13 ఏళ్లైనా పనులు పూర్తికాలేదు. ● పిఠాపురం మండలం చిత్రాడ, రాపర్తి, వెల్దుర్తి, విరవాడలలో అసంపూర్తిగా ఉన్నాయి. ● తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ అరటికాయలంకలో 2014లో రూ.10 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఎస్సీ సామాజిక భవనం పూర్తి కాలేదు.

గొల్లప్రోలు ఎస్సీకాలనీలో అసంపూర్తిగా నిర్మాణం

కావాల్సిన నిధులకోసం ప్రతిపాదనలు

సామాజిక భవనాల నిర్మాణం పూర్తికి నిధులకోసం ప్రతిపాదనలు పంపాం. దుర్గాడ, తాటిపర్తిలలో పనులకు రూ.45 లక్షల చొప్పున అవసరం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. – కృష్ణమోహన్, మండల ఇంజినీరు, గొల్లప్రోలు

విద్యుత్తు స్తంభాలకు ఫ్లెక్సీలు కట్టొద్దు

పెద్దాపురం: పట్టణంలోని సెంట్రల్ విద్యుత్తు స్తంభాలకు ప్రకటనల ఫ్లెక్సీలు కట్టవద్దని పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఫ్లెక్సీల ప్రింటింగ్ యజమానులతో సమావేశం నిర్వహించారు.

బాధితులకు ఆర్థిక సాయం

కొత్తపల్లి: ఉప్పాడ నాయకర్‌కాలనీకి చెందిన కొండమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. జనసేన సీనియర్ నాయకుడు గంటా విజయ్‌కుమార్ సోమవారం బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ● **కాజులూరు, న్యూస్‌టుడే:** బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న అయితపూడి వాసి భవానీకి మంత్రి సుభాష్ సోమవారం రూ.15 వేల సాయం అందించారు.

కాలనీ స్థలాలు అమ్ముతున్నారని ఫిర్యాదు

గొల్లప్రోలు: ఎ.కె.మల్లవరంలో కాలనీ స్థలాలను కొందరు ఆక్రమించి విక్రయిస్తున్నారని సర్పంచి సత్యనారాయణమ్మ, ఉప సర్పంచి సుబ్రహ్మణ్యేశ్వరరావు సోమవారం పాడా పీడీకి ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తామని తహసీల్దార్ రామ్‌కుమార్ తెలిపారు.

రైతులకు యూరియా కార్డులు

గొల్లప్రోలు: రైతులకు యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమం గొల్లప్రోలులోని వ్యవసాయాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. 2025-26 రబీ సాగుకు అవసరమైన ఎరువులు సరఫరా చేస్తారని ఏవో సత్యనారాయణ తెలిపారు.

నవీన్‌కు ఎమ్మెల్యే సత్కారం

సామర్లకోట గ్రామీణం: ఎమ్మెల్యే చినరాజప్పను సోమవారం తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సబాబా కూడా ఉన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

పిఠాపురం: జీవీకే విధుల్లోంచి తొలగించిన 104 ఉద్యోగి రాంబాబును తిరిగి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పిఠాపురంలోని 108, 104 వాహనాల నిర్వహణ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శేషబాబ్జీ మాట్లాడారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, చిన్న, వెంకట్రావు, సూర్యచక్రం, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన ఎంఆర్ సత్రం పాలకమండలి

వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం: పెద్దాపురం మహారాణి సత్రం పాలక మండలి ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం స్థానిక మట్టే ఆదినారాయణ, నాగమణి ఆర్యవైశ్య సేవాసంఘ భవనంలో అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేలు చినరాజప్ప, సత్యప్రభ, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, నేతలు విశ్వేశ్వరరావు, రాజాసూరిబాబురాజు, రమేష్, మట్టే ప్రసాద్, శ్రీను, సత్రం ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ పాల్గొన్నారు. అంతకుముందు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఫణి సత్రం ఛైర్మన్ మట్టే శ్రీనివాసరావు, సభ్యులు తమ్మన సత్యనారాయణ(మైనర్‌బాబు), కేవీవీ రమణి, పక్కలంక కల్యాణి, మేడిశెట్టి వెంకటేష్, చొక్కాకుల గనిబల్లి, వజ్రపు సువర్ణ, దాసరి శ్రీను, గుండేపల్లి సుదాకర్, నున్న భాస్కరరావు, దాకమూరి సుబ్బలక్ష్మితో ప్రమాణ స్వీకారం చేయించారు.

సునీతకు అభినందన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈనెల 13 నుంచి 15 వరకూ పట్నాలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్ టోర్నమెంట్‌లో ఉప్పాడ కొత్తపల్లి మండలం, మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయిని డీఎస్ సునీత కాంస్య పతకం సాధించారు. ఆమె సోమవారం డీఈవో పిల్లి రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. సునీతను డీఈవో అభినందించారు. డీఈవో కార్యాలయ ఏడీ ఎండీ షరీఫ్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లంకా జార్జి పాల్గొన్నారు.

గణిత దినోత్సవం.. విద్యార్థుల ఉత్సాహం

పిఠాపురం: ప్రాజెక్టును పరిశీలిస్తున్న అతిథులు

గొల్లప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో నమూనాలు

గొల్లప్రోలు: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని గొల్లప్రోలు జడ్పీ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో నిర్వహించారు. చేబ్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు దుర్గాప్రసాద్, వీరబ్బాయి 2026 ట్రిక్ క్యాలెండర్‌ను రూపొందించి ప్రదర్శించారు. హెచ్‌ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు అర్జునరావు, పద్మజ, మూర్తి, వెంకట్రావు, రామలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక శ్రీగౌతమ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో విద్యార్థుల ఆకృతి అలరించింది. ● **పెద్దాపురం:** రామారావుపేటలోని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్‌లో ప్రిన్సిపల్ మూర్తి నివాళి అర్పించారు. ప్రశాంతి, సంతాన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● **పిఠాపురం:** సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థి డీడీ అప్పారావు పిఠాపురం బాలుర పాఠశాలలో ప్రాజెక్టులు పరిశీలించారు. ప్రిన్సిపల్ వేణు, అరుణ తదితరులు పాల్గొన్నారు. హెరిటేజ్ పాఠశాలలో ప్రిన్సిపల్ అనిల్‌చంద్ర, కరస్పాండెంట్ సత్యమోహనరెడ్డి, విద్యార్థులకు విజేతలకు బహుమతులు అందించారు. ● **కరప:** గురజనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సాయిమోహన్ గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. ● **సామర్లకోట:** యార్లగడ్డ సాయిశ్రీరామ్, బచ్చు ఫౌండేషన్ పాఠశాలల్లో సాయిరామకృష్ణ శేషసాయి, అరుణ, నాగమణి, కుమారి తదితరులు పాల్గొన్నారు. ● **సర్పవరం:** రమణయ్యపేట ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రామానుజన్‌కు హెచ్‌ఎం శ్రీనివాస్, జిల్లా గణితఫోరం అధ్యక్షుడు జోగిరెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, విశాలాక్షి, సుబ్బారెడ్డి తదితరులు నివాళి అర్పించారు. ● **కాజులూరు:** జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం విష్ణుమూర్తి పాల్గొన్నారు.

శ్రీప్రకాశ్ పాఠశాలలో రామానుజన్‌కు నివాళి అర్పిస్తున్న గురువులు

చేబ్రోలు శ్రీగౌతమి పాఠశాలలో ఆకృతి

కాలువ తీరు.. సాగేను నీరు

కోరింగ నీటి సంఘం పరిధిలోని కొత్త కోరంగి, చినబొడ్డు వెంకటాయపాలెం, సీతారామపురం, తాళ్లరేవు, పోలేకుర్రు సమీపంలోని ప్రధాన పంట కాలువకు మోక్షం కలిగింది. నీటి సంఘం అధ్యక్షుడు సాయి రాజు ఆధ్వర్యంలో జలవనరుల శాఖ నిధులతో కాలువలోని చెత్త, గుర్రపు డెక్క, నాచు తొలగించి శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, తాళ్లరేవు

అవి నిల్చోవు.. ఎవరూ కూర్చోరు..!

పెద్దాపురం పురపాలిక కార్యాలయ వరండాలో ఏర్పాటుచేసిన కుర్చీల దుస్థితి ఇది. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు కూర్చునేందుకు ఇవి ప్రస్తుతం ఉపయోగపడడం లేదు. కాళ్లు విరిగిపోయి పడేలా ఉన్నాయి. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని వివరణ కోరగా మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

శుద్ధజల కేంద్రం.. నిరుపయోగం

కరప జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురై పనిచేయడం లేదు. విద్యార్థులు పంచాయతీ వారు సరఫరా చేసిన నీటినే తాగాల్సివస్తోంది. ఎంఈవో బులికృష్ణవేణికి తెలుపగా ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

ఆగెనిట్టా.. రైతులకు సేవలెట్టా..

వన్నెపూడిలో రైతుసేవా కేంద్ర భవనం పనులు పూర్తికాక పునాది దశలో నిలిచిపోయింది. దీంతో అరకొర వసతులున్న అద్దె భవనంలోనే కేంద్రాన్ని నిర్వహిస్తుండడంతో సిబ్బంది, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తిచేసేందుకు నిధుల మంజూరు కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు ఏఈ కృష్ణమోహన్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పుంత దారి.. ఇరుకుగా మారి

పిఠాపురంలోని చిత్రాడ గోదావరి కాలువ నుంచి ఏడు కాలువలవైపు వెళ్లే పుంతరోడ్డు అధ్వానంగా ఉంది. ఇరువైపులా తుప్పలు ఆవరించి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పంట ఉత్పత్తులు తరలించుకునేందుకు రైతులు కష్టాలు పడుతున్నారు. ఏఈ నూకరాజును అడగ్గా పుంత రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, బాగు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

యువకుడి మృతి

కరప: విహార యాత్రకు వెళ్లేందుకు ఇంట్లో డబ్బులివ్వలేదనే మనస్తాపంతో జడ్.భావారం ఎస్సీకాలనీకి చెందిన రాజేష్(18) ఈ నెల 21న పురుగు మందు తాగాడు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు నమోదుచేశామని ఎస్సై సునీత తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలతో మేలు

పిఠాపురం: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని ఎస్సైలు మణికుమార్, లోకేశ్ వివరించారు. సోమవారం పిఠాపురంలోని మమతా పాఠశాల ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మత్స్యకారులకు అస్వస్థత

కొత్తపల్లి: ఉప్పాడకు చెందిన కాలేబు, సంతోష్, స్టాలిన్, జాన్, పీటర్‌పాల్, జి.ప్రసాద్, నాగేంద్ర, ఆర్.ప్రసాద్ ఆదివారం పనికి వెళ్లారు. తాళ్లరేవులోని ఓ హోటల్‌లో బిర్యానీ కొనుక్కుని సాయంత్రం తిన్నారు. అర్ధరాత్రి వేళ అస్వస్థతకు గురవ్వడంతో సోమవారం పిఠాపురం ఆసుపత్రిలో చేర్చారు.

మండల పరిషత్ ఏవోగా నాగలక్ష్మి

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయ ఏవోగా నాగలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ.. ఉద్యోగోన్నతిపై ఆమె గొల్లప్రోలుకు బదిలీపై వచ్చారు. ఎంపీడీవో సలాట్‌రాజు అభినందనలు తెలిపారు.

భీమేశ్వరుడికి ఎస్పీ పూజలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో ఎస్పీ బిందుమాధవ్ సోమవారం కుటుంబ సమేతంగా పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం పలికారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రసాదం అందించారు. వెంట సీఐలు కృష్ణభగవాన్, అంకబాబు, విజయశేఖర్ ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

సాంబమూర్తినగర్: తిమ్మాపురం పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కళాశాల భవనం నిర్మించి తరగతులు నిర్వహిస్తున్నారని సర్పంచి సత్యనారాయణ సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఆవిష్కరించారు.. ఆకట్టుకున్నారు

సామర్లకోట: సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ స్కూలులో సై-ఫై సింఫనీ పేరిట నిర్వహించిన గణిత ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ నెల 18 నుంచి 22 వరకు విద్యార్థులతో గణితం, సైన్స్, సోషల్, రోబోటిక్ పాఠ్యాంశాలకు సంబంధించి ప్రాజెక్టులు తయారు చేయించి ప్రదర్శించరు. కరస్పాండెంట్ ప్రకాష్ విజేతలకు బహుమతులందించారు. ప్రతినిధులు సుధారాణి, సునీత, గౌరి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలను పరిశీలిస్తున్న తల్లిదండ్రులు

‘ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం’

పిఠాపురం: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగిందని ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు అన్నారు. సోమవారం పిఠాపురంలో జరిగిన పీవీరావు వర్ధంతి సభలో రాజు మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పార్లమెంటులో చర్చ జరగలేదన్నారు. గతంలో వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడిన పీవీరావు ఆశయ సాధనకు మాలలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. లక్ష్మీపతి, లాజర్, కృపానందం, బుచ్చిరాజు, సూరిబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న గుబ్బల రాజు

ఆలయాలకు ఆదాయం

సర్పవరం: సర్పవరం జంక్షన్, కొవ్వూరులోని ఆలయాల హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. వారాహి ఆలయానికి రూ.8,48,816 ఆదాయం వచ్చిందని ఈవో సౌజన్య తెలిపారు. వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.4,23,999 ఆదాయం వచ్చిందని ఈవో వెంకటరాయచౌదరి తెలిపారు.

భక్తులకు ఇబ్బంది కలిగించొద్దు

పిఠాపురం: స్థానిక కుంతీమాధవ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించొద్దని ఈవో శ్రీరాములు హెచ్చరించారు. సోమవారం ఆలయం ఎదుట వాహనాలు నిలిపిన వారితో మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు, శిక్షలు తప్పవన్నారు.

పెంచితే పచ్చదనం ఆహ్లాద వాతావరణం

సర్పవరం, న్యూస్‌టుడే: రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనం పెంచితే.. ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుందని ఎంపీడీవో సతీష్ పేర్కొన్నారు. వాకలపూడి పరిధిలో సోమవారం కోరమాండల్ ఇంటర్నేషనల్ యూనిట్ హెడ్ జ్ఞానసుందరం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

వాకలపూడి కోరమాండల్ దారిలో మొక్క నాటి నీరు పోస్తున్న అధికారులు

స్థానికులకు రిజర్వేషన్ కల్పించాలి

పెద్దాపురం: అన్నిరంగాల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ సామాజిక న్యాయపోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డి కామరాజు కోరారు. సోమవారం పురపాలిక పార్కులో మాట్లాడుతూ విశ్రాంత కార్మికులకు నెలకు రూ.10 వేల పింఛను ఇవ్వాలన్నారు. దావీదురాజు, గంగాభవానీ, నూకరాజు, ప్రసన్నకుమార్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: కాకినాడ అర్బన్ శశి కాంత్‌నగర్ వాటర్ ట్యాంకు వద్ద మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. – లక్ష్మీజానకి

పరిష్కారం: పారిశుద్ధ్య విభాగం బాధ్యుడు జగన్‌కు చెప్పగా కార్మికులతో శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, రమణయ్యపేట

సమస్య: వేళంగిలోని ప్రభుత్వ కళాశాల సమీపంలో రహదారి పక్కన చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. – ప్రసాద్

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరికి చెప్పగా సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగించారు.

- న్యూస్‌టుడే, కరప

సమస్య: కొత్తపల్లి గాదులదొడ్డి ప్రాంతంలో మూడు కల్వర్టుల వద్ద కాలువ పూడికతో నిండిపోయింది. – వీరబాబు, స్థానికుడు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు చెప్పగా సిబ్బందిని పంపి పూడికతీయించారు.

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. వెంటనే తొలగించాలి. – స్థానికులు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్త తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురంలోని కోతి గుడి వద్ద చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. – వంశీ

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: స్థానిక కాకర్లవారివీధిలో రహదారిపై చెత్తపోగులున్నాయి. తొలగించడానికి చర్యలు తీసుకోవాలి. – ప్రసాద్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా చెత్త తొలగింపు చర్యలు చేపట్టారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

సం‘పన్ను’లే సమస్య..! ప్రగతిపై ఎలా ధ్యాస..?

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పురపాలికలో పన్నుల వసూలుపై అధికారులు దృష్టి సారించారు. మొండి బకాయిదారులపై చర్యలకు దిగుతున్నారు. పలుమార్లు చెల్లించాలని కోరినా, నోటీసులిచ్చినా.. స్పందించని వారిపై కఠినంగా వ్యవహరించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఆర్థికంగా ఆదాయం బాగానే ఉన్నా.. కొందరు ఇంటి, కుళాయి, ఖాళీ స్థలం పన్నులను పదేళ్లుగా చెల్లించడం లేదు. దాంతో ఏటా ఆదాయం తగ్గిపోవడంతో అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించడం కష్టతరంగా మారుతోంది. మరోపక్క పట్టణంలోని 30 వార్డుల ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు నిధుల కొరత ఏర్పడుతోంది. ఇంకోపక్క పన్నుల వసూలు లక్ష్యంలో వెనుకంజలో ఉంటున్న నేపథ్యంలో ఆర్డీ ఆదేశాలతో గృహ కుళాయి కనెక్షన్‌లు తొలగిస్తున్నారు. ఇంటి పన్నులు చెల్లించనివారికి నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ సారి పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేయాలని కమిషనర్ రాజు ఆధ్వర్యంలో రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు చర్యలకు దిగారు.

కుళాయి కనెక్షన్ తీసివేయిస్తున్న అధికారులు

ప్రస్తుతం వసూలు తీరు(రూ.కోట్లలో)..

కేటగిరి	డిమాండ్	వసూలు	బకాయి
ఇంటిపన్ను	5.81	2.5	3.31
మంచినీటి	3.83	0.87	2.97
ఖాళీస్థలం	4.3	0.32	3.98

పట్టణవాసులు సహకరించాలి

పన్నులు చెల్లిస్తేనే పురపాలికలో అభివృద్ధి జరుగుతుంది. ఆయా నిధులతో వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ప్రైవేటు ఆసుపత్రులు, పరిశ్రమల నుంచి బకాయిలు పేరుకుపోయాయి. దాంతో కుళాయి కనెక్షన్‌ల తొలగింపు, ఇంటి, ఖాళీ స్థలాల వారికి తాఖీదులిస్తున్నాం. సకాలంలో చెల్లించి పట్టణవాసులు సహకరించాలి. – మోహన్‌రంగా, ఆర్వో

పురపాలికలో పరిస్థితి..

పట్టణం	:పిఠాపురం
విస్తీర్ణం	:19.57 చ.కి.మీ.
వార్డులు	:30
జనాభా	:55,000
అసెస్‌మెంట్లు	:15,903
కుళాయి కనెక్షన్‌లు	:6,578
ఖాళీ స్థలాలు	:1752
పురపాలికకు వచ్చే ఆదాయం	:రూ.10.25 కోట్లు
ఏటా వసూలయ్యే పన్నులు	:70 శాతం

PASSPORT LOST

I, KONDA NAGAMANI, W/o Annavaram Konda, D.No: 70-15-23/2A, Godarigunta, Kakinada, Kakinada District, A.P., India. I have lost my original Passport bearing No: H6432533 on 14-12-2025 while going from my House to Sarpavaram Junction for Xerox Shop. In Spite of my best efforts I am unable to trace it is Lost beyond recovery. If any one finds my Passport Please inform the above said address.

96036 64769

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Innispeta branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to Smt Ambati Sudharani, W/o Sri Ambati Rambabu, R/o Kakinada, Kakinada District on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

Kakinada District, Kakinada Sub-Division, Kakinada Mandal, Kakinada Municipality Area, Kakinada Suryaraopeta Sivaru Siruvella Atchuthapuram Village, Zirayithi meraka patta No.365, Survey No.74/4, Municipal Ward No.29, old block No 69, present Block No.64, nearest Door.No.64-8-9/A, an extent of 125 sq. yards = 104.51 mtrs, vacant site within the following boundaries: EAST: Site belongs to Ramalayam (27' 6"); SOUTH: Site belongs to S.Satyanarayana (39'); WEST: 10' Wide passage (30'); NORTH: Site belongs to Vinnakota Viteswararao (39')

together with all easement rights

(As per Regd. Sale Deed dated: 22-10-1998 (Vide Doc. No.6826/1998))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.-1, Law College Road, Rajahmundry, 99666 18871
Dt.23-12-2025, RAJAMAHENDRAVARAM.

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

న్యాయ సహాయ క్లినిక్‌లు సద్వినియోగం అవ్వాలి

ప్రత్తిపాడు: ఉపకారాగారంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి

ప్రత్తిపాడు,తుని న్యూస్‌టుడే: న్యాయ సహాయ క్లినిక్ సేవలను ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి స్పష్టం చేశారు. ప్రత్తిపాడు, తుని ఉపకారాగారాన్ని సోమవారం ఆమె తనిఖీ చేశారు. ఖైదీల సంక్షేమంపై ఆరా తీశారు. జైలు సూపరింటెండెంట్ చక్రవర్తి, ఎంఎల్ఎస్‌ఏ ప్యానల్ న్యాయవాదులు బుగత శివ, బొంగుబాలి మధు, ఎ.మల్లేశ్వరరావు, అవసరాల దేవి ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

కోటనందూరు: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై టి.రామకృష్ణ అన్నారు. కోటనందూరులో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. చరవాణిలో వచ్చే అనవసర లింకులు, ఏపీకే ఫైళ్లను తెరవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామకృష్ణ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలి..

ఏలేశ్వరం, న్యూస్‌టుడే:

సమస్య: రమణయ్యపేట నుంచి జె.అన్నవరం మధ్య ర.భ.శాఖ రహదారి అధ్వానంగా ఉంది. పనులు ప్రారంభించకపోవడంతో రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – రాజా, రమణయ్యపేట.

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. – సాయి కిరణ్, డీఈ, ర.భ.శాఖ, ఏలేశ్వరం.

140 మీటర్ల పైపులైను ఏర్పాటు

స్పందనకు వందనం

తొండంగి, న్యూస్‌టుడే: కృష్ణాపురంలో ఓ కాలనీ వాసులకు మూడేళ్లుగా తాగునీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. దీనిపై గత ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదు. సమస్యను సర్పంచి కందా శ్రీధర్, కార్యదర్శి సురేష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సోమవారం సుమారు రూ.10 లక్షలతో 140 మీటర్ల కొత్త పైపులైను వేశారు.

పేదల ఆకలితీర్చడం మహత్తర కార్యం

జగ్గంపేట గ్రామీణం: పేదలు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో నాలుగున్నరేళ్లుగా ప్రతి సోమవారం అన్నదానం చేస్తున్నామని తితిదే పాలకవర్గ సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కాకినాడ రోడ్డులోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్న క్యాంటీన్‌లో కాట్రావులపల్లికి మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య ఆర్థిక సహకారంతో సిద్ధం చేసిన భోజనాన్ని పేదలకు వడ్డించారు. హైదరాబాద్‌కు చెందిన సూర్య ఉపాసకులు విక్రమాదిత్య హాజరయ్యారు.

విజ్ఞాన వీచికలు.. భళా!

ప్రాజెక్టులతో మెరిసిన బాలలు

రౌతులపూడి, శంఖవరం తొండంగి, న్యూస్‌టుడే: తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలకు ఆలోచనలు జోడించారు. విద్య, వైజ్ఞానిక ప్రదర్శన వేదికగా వాటిని ప్రదర్శించారు. గ్రామీణం నుంచి జిల్లాస్థాయి వరకు వచ్చిన విద్యార్థులతో పోటీ పడి భళా అనిపించుకున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు తమ ప్రాజెక్టులతో మెరిశారు.

పవన, సౌరశక్తిని విద్యుచ్ఛక్తిగా..

- **ప్రాజెక్టు:** పవన శక్తి, సౌరశక్తితో హైబ్రిడ్ ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్
- **రూపకర్తలు:** జె.నవ్య, డీవీబీ సాహితి
- **సహకారం:** పీఎస్ రామమ్మ
- **పాఠశాల:** జడ్పీ ఉన్నత పాఠశాల, కొంతంగి కొత్తూరు, శంఖవరం మండలం
- **పని విధానం:** పవన, సౌరశక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చి బ్యాటరీలో నిల్వ చేయడం. ఎల్‌డీఆర్ సర్క్యూట్ ద్వారా ఆ శక్తిని వృథా కాకుండా రాత్రి వేళల్లో, కాంతి లేని సమయంలో వీధి దీపాలకు ఉపయోగించడం. సహజ వనరులతో ఉత్పత్తి అయిన శక్తి కావడంతో కాలుష్యం ఉండదు. ఆటోమేటిక్ విధానం వల్ల మానవవనరుల అవసరం లేదు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది.

సమాజ అవసరాలకు సౌరశక్తి:

- సౌరశక్తితో విద్యుత్తును తయారుచేసి సమాజ అవసరాలకు వాడటం
- దార్లపూడి సాత్విక
- చిన్ని బాలాజీ, పైల శివకుమార్, కందర్ల భాస్కరబాబు
- జడ్పీ ఉన్నత పాఠశాల, రౌతులపూడి.
- పర్యావరణానికి హాని లేకుండా పునరుత్పాదక శక్తి అయిన సౌరశక్తిని ఉపయోగించి విద్యుచ్ఛక్తి తయారుచేస్తారు. సూర్యరశ్మి అధికంగా ఉండే వైపు ఆటోమేటిక్‌గా ప్యానళ్లు తిరిగి, సూర్యరశ్మిని గ్రహిస్తాయి. ఉత్పత్తి అయిన విద్యుత్తును బ్యాటరీల్లో నిల్వ చేసి, ఆసుపత్రులు, పార్కులు, ఆటస్థలాలు, వీధి దీపాలకు ఉపయోగించవచ్చు. విద్యుత్తు కొరత సమస్యకు పరిష్కారం చూపిన ఈప్రాజెక్టు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది.

స్మార్ట్‌గా నీటిపారుదల..

- స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం
- వనపర్తి పురందేశ్వరి
- టి.లీలా శివజ్యోతి
- జడ్పీ ఉన్నత పాఠశాల, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం.
- మట్టిలో నీటి శాతాన్ని సెన్సార్ గుర్తిస్తుంది. తేమ శాతం ఆధారంగా ఆటోమేటిక్‌గా పంప్ ఆన్ అవుతుంది. మట్టిలో తేమ శాతం పెరిగాక ఆటోమేటిక్‌గా పంపింగ్ ఆగిపోతుంది. తద్వారా రైతులు పొలానికి నీరందించుకునేందుకు గంటల తరబడి వేచి ఉండక్కర్లేదు. అవసరమైన సమయంలో అవసరం మేరకు నీరు అందుతుంది. ఈ ప్రాజెక్టుకు మండలస్థాయిలో ప్రథమస్థానం వచ్చింది.

ఆంధ్రా శబరిమలలో హిందూసమ్మేళనం

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని సిద్ధివారిపాలెంలో కొలువై ఉన్న ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వద్ద సోమవారం హిందూసమ్మేళనం కార్యక్రమం జరిగింది. వక్తలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మపరిరక్షణకు కృషి చేయాలన్నారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఆలయ పరిసరాల్లో కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి, భాజపా జిల్లా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్, బచ్చలగారి తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కుల భేదాలు లేని హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలను చైతన్యం చేయాలని ఆర్ఎస్ఎస్ సహప్రాంత సేవా ప్రముఖ్ డా.తిరుపతిరావు అన్నారు. నరేంద్రపట్నంలో ఉమామహేశ్వరుల ఆలయం దుర్గాదేవి గుడి వద్ద సోమవారం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యోగి సిద్ధరామయ్య, పాలచర్ల నాగేంద్ర, హిందువులు పాల్గొన్నారు.

నరేంద్రపట్నంలో హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ప్రజలు

స్వామివారి జన్మనక్షత్ర పూజలు

కోటనందూరు, న్యూస్‌టుడే: మండలంలో పి.కొట్టాంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 స్వర్ణ కమలాలతో స్వామి వారిని అలంకరించి అష్టోత్తర పూజలు చేశారు.

రౌతులపూడి: శృంగవరం, ఎం.చామవరం గ్రామాల్లోని నందనవనంలో సోమవారం అభిషేకాలు నిర్వహించారు.

సృజనతో మెరిశారు..

'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

నారాయణ పాఠశాలలో సమాధానాలు రాస్తున్న విద్యార్థులు

తుని, న్యూస్‌టుడే: 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో పట్టణంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో ప్రతిభాపాటవ పోటీలు సోమవారం జరిగాయి. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. న్యాయ నిర్ణేతలుగా పాఠశాల ఉపాధ్యాయులే వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈపోటీల్లో పి.అక్షయ (9వ తరగతి), పి.కార్తికేయ (9వ తరగతి), పి.చేతన్ (8వ తరగతి) మొదటి మూడు స్థానాలు సాధించారు. విజేతలకు ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ ఎల్‌వి రమణమూర్తి, అకడమిక్ డీన్ వై.శాంతి, ఉపాధ్యాయుడు ఆర్.త్రిమూర్తి అందజేశారు.

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

పెదశంకర్లపూడి హైస్కూలులో గణిత అంశాలతో విద్యార్థులు

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, జగ్గంపేట గ్రామీణం, తొండంగి, రౌతులపూడి, తుని పట్టణం, శంఖవరం,న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవ వేడుకలు పాఠశాలలు, కళాశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు. కేపీపురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు 1729 ఆకారంలో కూర్చున్నారు. ● రౌతులపూడి శ్రీహర్ష, కత్తిపూడిలో మాధురి, భాష్యం పాఠశాలల్లో రామానుజన్ పరీక్ష, క్విజ్ పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, అందించారు. ● లెక్కల చిక్కులు విప్పిన ఘనత రామానుజన్‌కే దక్కుతుందని ఏలేశ్వరం ప్రిన్సిపల్ సునీత అన్నారు.

తుని పట్టణం: జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన గణితావధానం, ప్రదర్శన, సౌండ్ అబాకస్ ఆకట్టుకున్నాయి.

తుని పట్టణం: రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత పరీక్షల్లో ఎల్.సత్య రోచన్, ఎల్.సాయి భువనేష్, ఎ.వేదాన్ష్, ఎం.వెంకట ఉర్జిత్‌లు జిల్లా స్థాయిలో ప్రతిభచూపారని శ్రీప్రకాష్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఎంవివిఎస్ మూర్తి తెలిపారు..

కస్తుర్బాగాంధీ విద్యార్థులు ప్రతిభ

తుని గ్రామీణం: జిల్లా కెరీర్‌ఎక్స్‌పో 2.0 విభాగంలో వి.కొత్తూరు పరిధిలోని విద్యార్థులు పారామెడికల్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. దీంతో వారికి డీఈవో రమేష్ రూ. 5 వేలు నగదు బహుమతిని అందజేశారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక

కిర్లంపూడి: వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆంగ్ల వ్యాసరచన పోటీల్లో తామరాడ పాఠశాలకు చెందిన అంకం కనకలక్ష్మి ప్రథమస్థానం పొందారని హెచ్‌ఎం కృష్ణ తెలిపారు. 23న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

కనకలక్ష్మి

సమన్వయంతోనే సమస్యలు పరిష్కారం

శంఖవరం: అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ పర్వత గుర్రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో కిశోర్ శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు.

అన్నవరంలో నవీన్ దంపతుల పూజలు

అన్నవరం ఆలయంలో నవీన్ దంపతులు

జగ్గంపేట గ్రామీణం, తుని గ్రామీణం, ప్రత్తిపాడు, అన్నవరం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం కల్పించేందుకు సహకరించిన జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు జ్యోతుల నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. స్వగ్రామం ఇర్రిపాక నుంచి అభిమానులతో కార్లలో జిల్లాలో సోమవారం కృతజ్ఞతా పర్యటన నిర్వహించారు. ముందుగా జగ్గంపేట ఎమ్మెల్యే, తండ్రి జ్యోతుల నెహ్రూకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకుని అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ మంత్రి యనమల రామకృష్ణుడును తేటగుంట క్యాంప్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ నుంచి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ, పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వరరావు(కొండబాబు)లను కలిసి జ్ఞాపికలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

పరిమితి మించొద్దు.. ప్రమాదానికి కారణమవ్వొద్దు

వాహన సామర్థ్యానికి మించి లోడువేసి ప్రధాన రహదారిపై ప్రయాణం చేస్తుంటే సాటివాహనదారులు బెంబెలెత్తిపోయారు. కిర్లంపూడిలో ర.భ. రహదారిపై పెద్దపెద్ద సంచులతో లోడువేసుకున్న వాహనం సోమవారం కిర్లంపూడి నుంచి సామర్లకోటవైపు వెళ్లుతుండగా ఎదురుగాను, పక్కనుంచి తప్పించుకుని వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటువంటి వాహనాలను పోలీసులు నిరోధించాలని పలువురు కోరారు.

– న్యూస్‌టుడే, కిర్లంపూడి

చిల్డ్రన్ క్రిస్మస్‌లో పాల్గొన్న చిన్నారులు

క్రీస్తు బోధనలు ఆచరణీయం

కోటనందూరు, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు ఆచరణీయమని పాస్టరు జి.సురేంద్రకుమార్ అన్నారు. బొద్దవరంలో చర్చి ఆఫ్ గ్రేస్‌లో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

తొండంగి: తొండంగి క్రైస్ట్ వర్షిప్ సెంటర్ చర్చి బిషప్ యు.దివాకర్ ఆధ్వర్యంలో సోమవారం చిల్డ్రన్ క్రిస్మస్ జరిగింది. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

మెట్టలో రెండో పంటకు సన్నాహాలు

జిల్లేడుపాడు రెండో పంటకు వరినారుమడి సిద్ధం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మెట్ట ప్రాంతం తుని నియోజకవర్గంలో తొలిసారి రెండో పంటకు రైతులు సిద్ధం కావడం శుభసూచికం. పంపా ప్రాజెక్టు ద్వారా రబీలో రెండో దఫా వరి సాగు చేసేందుకు నీరు విడుదల చేస్తామని ఎమ్మెల్యే యనమల దివ్య హామీతో రైతులు సన్నాహాలు చేస్తున్నారు. తుని మండల పరిధిలోని సుమారు 200 ఎకరాలకు తొండంగి, మండల పరిధిలో మరో ఏడు వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఏడాది రబీ సీజన్‌లో వరి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. మిగిలిన ప్రాంతాల్లో ఆరుతడి పంటలు మినుములు, పెసలను సాగు చేస్తున్నారని ఏడీఏ చంద్రశేఖర్ తెలిపారు.

బాల్యవివాహాలను అరికడదాం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో బాల్యవివాహాలను నిర్మూలించడానికి అందరం కలసికట్టుగా పనిచేద్దామని సీడీపీవో ఎం.పూర్ణిమ అన్నారు. జగ్గంపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం 'బాల్యవివాహ్ ముక్తభారత్' కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు జరిపేందుకు చేసే ఏ చిన్న ప్రయత్నమైనా ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సమాచారం అందించాలన్నారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మూర్తి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట పాఠశాలలో మాట్లాడుతున్న సీడీపీవో పూర్ణిమ

తునిలోని పురాతన చర్చి

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు

తుని పట్టణం, న్యూస్‌టుడే: జీఎన్‌టీరోడ్డులో ఉన్న పురాతన స్కాట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు అయ్యింది. భవనానికి రంగులు వేసి, విద్యుత్తు దీపాలుతో అలంకరించారు. ఏసుక్రీస్తు, మేరీ మాత విగ్రహాలు, క్రిస్మస్ ట్రీ, నక్షత్రాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

'ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం'

పిఠాపురం: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగిందని ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు అన్నారు. సోమవారం పిఠాపురంలో పీవీరావు వర్ధంతి సభలో రాజు మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పార్లమెంటులో చర్చ జరగలేదన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడిన పీవీరావు ఆశయ సాధనకు మాలలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఏలేశ్వరం: మండలంలోని యర్రవరం విద్యుత్తు ఉపకేంద్రంలో మంగళ, బుధవారాల్లో నిర్వహణ పనులు జరుగుతాయని ఈఈ బి.వీరభద్రరావు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండని గ్రామాల వివరాలివీ.. యర్రవరం, తిరుమాలి, పేరవరం, చిన్నింపేట, సిరిపురం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదు.

విత్తనాల శుద్ధితో అధిక దిగుబడి

కోటనందూరు: అపరాల పంట వేసే ముందు విత్తన శుద్ధి చేయడం వల్ల అధిక దిగుబడి పొందవచ్చని ఏఈవో జగ్గఅప్పారావు అన్నారు. కోటనందూరు క్షేత్రంలో మినప విత్తనాలు శుద్ధి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

మెషిన్ లెర్నింగ్‌పై కార్యశాల

గండేపల్లి: సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో మెషిన్ లెర్నింగ్ ఫర్ డేటా డ్రైవెన్ అప్లికేషన్స్‌పై కార్యశాల నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ పి.కృష్ణారావు తెలిపారు. విభాగాధిపతి రాజేష్, డైరెక్టర్ హరినాధబాబు, పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

మోడరన్ యాంటీనా టెక్నాలజీపై శిక్షణ

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో మోడరన్ యాంటీనా టెక్నాలజీ, పరిశోధనపై శిక్షణ నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం

తొండంగి, న్యూస్‌టుడే: శృంగవృక్షంలో విద్యుదాఘాతానికి గురై ఆరు తాటాకిళ్లు దగ్ధమైన విషయం తెలిసిందే. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా బాధితులకు సరకులు, ఆర్థిక సాయం అందజేశారు.

200 పనిదినాలు కల్పించాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పొదురుపాక, లంపకలోవ గ్రామాల్లో సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్, అనుబంధ సంఘాలు సోమవారం ర్యాలీ నిర్వహించాయి. ఉపాధి పథకాన్ని యథాతథంగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానుకొండ లత్సబాబు, రాజాల రత్నం తదితరులు నాయకత్వం వహించారు.

ఆలయాలకు ఆదాయం

సర్పవరం: సర్పవరం జంక్షన్, కొవ్వూరులోని ఆలయాల హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. వారాహి ఆలయానికి రూ. 8,48,816 ఆదాయం వచ్చిందని ఈవో సౌజన్య తెలిపారు. వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ. 4,23,999 ఆదాయం వచ్చిందని ఈవో వెంకటరాయచౌదరి తెలిపారు.

తలనీలాలు ఇస్తుండగా చిన్నారి చెవికి గాటు

అన్నవరం కేశఖండన శాలలో సిబ్బంది నిర్లక్ష్యం

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరంలో ఓ చిన్నారికి తలనీలాలు సమర్పించే సమయంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆ చిన్నారి చెవి తెగి గాయమైంది. ఈ ఘటన ఈనెల 3న జరిగింది. బిడ్డకు గాయమై రోదించినా సిబ్బంది వ్యవహరించిన తీరుపై ఓ భక్తురాలు ఆవేదనను ఇన్‌స్టాగ్రాంలో వీడియో పోస్ట్ చేయగా వైరల్ అవుతోంది. వివరాలివీ.. ఈనెల 3న కేశఖండన శాలలో బిడ్డకు తలనీలాలు సమర్పించే సమయంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చెవికి గాటు పడింది. చిన్నారి ఎంతగానో ఏడుస్తున్నా ఎవరూ స్పందించలేదు. నా బిడ్డకు జరిగింది రేపు ఇంకో బిడ్డకు జరగకూడదనే ఉద్దేశంతోనే వీడియో పోస్టు చేస్తున్నానంటూ ఆ చిన్నారి తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ విషయంపై ఈవో త్రినాథరావు మాట్లాడుతూ.. ఈ విషయం తన దృష్టికి రాలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

భీమేశ్వరుడికి ఎస్పీ పూజలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో ఎస్పీ బిందుమాధవ్ సోమవారం కుటుంబ సమేతంగా పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం పలికారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రసాదం అందించారు.

సొంతింటి కోసం దరఖాస్తులు

ఒక్కో లబ్ధిదారుడికి రూ.2.50 లక్షల రుణం

గండేపల్లి, న్యూస్‌టుడే: సామాన్యుడి సొంతింటి కలను సాకారం చేయాలని ప్రభుత్వం అడుగులేస్తోంది. పీఎం ఆవాస్ యోజన 2.0లో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో 5,556 మంది లబ్ధిదారులు సొంత ఇంటి రుణం పొందేందుకు ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు.

మండలాల వారీగా ఇలా..

మండలం	దరఖాస్తుదారులు
గండేపల్లి	1283
జగ్గంపేట	2556
కిర్లంపూడి	1717

అసంపూర్తి నిర్మాణాలకు భరోసా

గత ప్రభుత్వం రూ.1.80 లక్షల రుణాన్ని లబ్ధిదారులకు అందజేసింది. అయితే ఇంటి నిర్మాణం ప్రారంభించి నిధులు లేక, ఇల్లు నిర్మించుకోలేక మధ్యలో వదిలేశారు. వారికి భరోసా కల్పించేందుకు ఎస్సీ, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు రుణాలను అదనంగా అందజేసింది. ప్రభుత్వం 2.0లో భాగంగా ప్రస్తుతం లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు ఆదేశాలిచ్చింది.

సర్వే పూర్తయ్యింది

నవంబర్ 6న పీఎంఏవై సర్వే ప్రారంభమై డిసెంబరు 2తో పూర్తయ్యింది. ఇప్పటికే మున్సిపాలిటీల్లో నిర్మాణాలకు అనుమతులు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు ఇంకా అనుమతులు ఇవ్వలేదు.

– శ్రీనివాస్,హౌసింగ్ డీఈ జగ్గంపేట

ఉరేసుకుని బాలిక బలవన్మరణం

తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు



తొండంగి: ఏవీనగరం గ్రామానికి చెందిన ఓ బాలిక ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.. పోలీసులు తెలిపిన వివరాలివీ.. గ్రామానికి చెందిన **నరాల శ్వేత** (16) శంఖవరం మండలం కత్తిపూడి కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఆదివారం రాత్రి గ్రామంలో ఉన్న అమ్మమ్మగారింటికి వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పింది. సోమవారం ఉదయం తల్లిదండ్రులు, అమ్మమ్మ కూలీ పనులకు పొలానికి వెళ్లారు. ఇంట్లో ఉన్న దూలానికి (కర్రకు) చీరతో మెడకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలియగానే తండ్రి పాపారావు వెంటనే తుని ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలిక మృతికి కారణాలు తెలియలేదని పాపారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్‌మోహన్‌రావు తెలిపారు.

కంటి పాపను చూడకుండానే

కానరాని లోకాలకు..

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి జన్మనిచ్చిన పండంటి బిడ్డను కనులారా చూడకుండానే ఆ మహిళ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయింది. కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. సిరిపురం సచివాలయంలో లింగంపర్తి గ్రామానికి చెందిన **కూనపరెడ్డి వెంకటలక్ష్మి** (31) వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. గర్భిణి అయిన వెంకటలక్ష్మికి కాకినాడలోని ప్రభుత్వాసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు. ఈ క్రమంలోనే అధిక రక్తపోటు రావడంతో వెంకటలక్ష్మి ప్రాణాలు కోల్పోయారని సహచరులు చెబుతున్నారు. పుట్టిన ఆడబిడ్డ క్షేమంగానే ఉంది. అంకితభావంతో వెంకటలక్ష్మి విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందారని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వెంకటలక్ష్మి భర్త సూర్యప్రకాష్ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగి. వెంకటలక్ష్మి మృతితో సిరిపురం, లింగంపర్తిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పన్నుల తగ్గింపుపై విచారణ

గండేపల్లి, న్యూస్‌టుడే: కళాశాలలకు విధించిన పన్నులు తగ్గించాలా, వద్దా అనే అంశమై విచారణ చేపట్టినట్లు పెద్దాపురం డీఎల్పీవో బాలమణి అన్నారు. ఆమె మాట్లాడుతూ.. సూరంపాలెం పంచాయతీ పరిధిలోని కళాశాలలకు పన్ను విధించారు. వీటి నుంచి ఇంటి, నీటి, డ్రెయిన్ దీపాల పన్నులను తగ్గించాలని కళాశాలల యాజమాన్యాలు పంచాయతీకి దరఖాస్తు చేసుకున్నాయన్నారు. దీనిపై విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు ఆమె తెలిపారు.

వార్డుసభ్యులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

శిక్షణ తరగతులకు ఏలేశ్వరం నాయకులు

ఏలేశ్వరం: కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెదేపాలో గుర్తింపు లభిస్తుందని ఏలేశ్వరం పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి అన్నారు. మంగళగిరి తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న పార్టీ శిక్షణ తరగతులకు ఆయన నేతృత్వంలో సోమవారం ఏలేశ్వరం నుంచి పలువురు తరలివెళ్లారు.

అయిదుగురిపై బైండోవర్ కేసులు

తొండంగి: సంక్రాంతి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా మండలంలోని అనుమానితులు అయిదుగురిపై సోమవారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సారాతో ఉన్న వ్యక్తి అరెస్టు

జగ్గంపేట గ్రామీణం: జగ్గంపేట గోకవరం రోడ్డులో 20 లీటర్ల నాటుసారాతో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. వివరాలివీ.. కాట్రావులపల్లికి చెందిన మణిస్వామి మోటారు సైకిల్‌పై అక్రమంగా నాటుసారా తరలిస్తుండడంతో సమాచారంతో అదుపులోకి తీసుకున్నాం. సదరు వ్యక్తిపై పది పాత కేసులు ఉండగా మరోసారి పట్టుబడినట్లు తెలిపారు. పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా జనవరి 5 వరకు రిమాండ్ విధించగా సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

(c) eenadu

కంకరదారి

ఆదోని-హొళగుంద రహదారి గుంతలమయంగా మారింది. పట్టణ శివారులోని ఢణాపురం నుంచి హొళగుంద వరకు 28 కి.మీ. మేర ప్రయాణించాలంటే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. హొళగుంద మండల పరిధిలో 45 వేల జనాభా ఉంది. 17 పంచాయతీలు, 23 గ్రామాలున్నాయి. ముప్పాతిక శాతం మంది ఆదోని-హొళగుంద ప్రధాన రహదారిపైనే రాకపోకలు సాగిస్తుంటారు. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత 12.80 కి.మీ. మేర కొత్త రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసినా ఇప్పటికీ టెండరు దశ దాటలేదు.

– న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

కరెంటోళ్ల జనబాట

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేందుకే ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ డా.ఎ.సిరి పేర్కొన్నారు.

- ప్రతి మంగళ, శుక్రవారాల్లో విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి అక్కడి సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నారు.
- ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ 89777 16661కు, ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్‌ఈ 73826 14308 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు విద్యుత్తు సమస్యలు చెప్పవచ్చన్నారు. టోల్‌ఫ్రీ నంబర్లు 1912, 1800-425-155333, వాట్సప్ నంబరు 9133331912 ద్వారా కూడా సమస్యలను చెప్పవచ్చన్నారు.

పునాదులు కూల్చిన భూతాలు

- రూ.30 కోట్ల విలువైన భూమి కబ్జా
- నిర్మాణాలు తొలగించి ఆక్రమణ

నగరంలో భూమాఫియా రెచ్చిపోతోంది.. ఏకంగా పక్కా గృహాలు, ప్రహరీలు కూల్చి ఆక్రమించేస్తున్నారు. కోడుమూరు రోడ్డులో ఎస్‌డబ్ల్యూసీ గోదాములకు ఎదురుగా ఉన్న రహదారికి ఆనుకుని ఉన్న 3.50 ఎకరాల భూమిని కబ్జా చేశారు. కల్లూరు మండల పరిధిలోని సర్వే నంబరు 292లో సుమారు 3.95 ఎకరాలను కొందరు దశాబ్దాల కిందట కొనుగోలు చేశారు. అందరికీ చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. కొనుగోలుదారుల్లో కొందరు ఇతరులకు స్థలాలు విక్రయించారు. కొందరు మాత్రం నగరపాలక సంస్థ అనుమతులు తీసుకుని భవనాలు నిర్మించుకున్నారు. మరికొందరు స్థలాల చుట్టూ ప్రహరీలు ఏర్పాటు చేసుకున్నారు. ఆయా భూములు కోడుమూరు రోడ్డుకు కూతవేటు దూరం ఉండటం.. దాని వెనక భాగంలో పలు నిర్మాణాలు వెలియడంతో ధరలు చుక్కలనంటుతున్నాయి. ప్రస్తుతం అక్కడ ఎకరా రూ.10 కోట్లకుపైగా పలుకుతోంది.

ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, కర్నూలు బీక్యాంపు,

బాధితుల గగ్గోలు

ఆ భూముల్లోకి బుల్డోజర్లతో వెళ్లి అక్కడున్న ఓ ఇంటిని పూర్తిగా కూల్చేశారు. ప్రహరీని ధ్వంసం చేశారు. భూమిలో ఉన్న హద్దు రాళ్లను పెకిలించేశారు. పక్కాగా నిర్మించిన కొన్ని భవనాలను వదిలేసి మిగిలిన భూమి మొత్తానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారు. వారి మనుషులను అక్కడ కాపలాగా ఉంచి ఎవరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఆక్రమణదారులకు కొందరు తెదేపా నేతల అండదండలు ఉండడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు.

నిఘా నేత్రం

స్థలాన్ని కబ్జా చేసి చుట్టూ కంచె వేశారు

నిందితులపై కేసులు

సర్వే నెంబరు 292లో స్థలాలు కొనుగోలు చేసిన కొందరు బాధితుల ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసులు అక్టోబరు 8న కేసు కూడా నమోదు చేశారు. ఆస్తులను ధ్వంసం చేయడం, ఇతరుల ప్రాంగణాల్లోకి అక్రమంగా చొరపడడంతోపాటు అడ్డువచ్చిన వారిపై దౌర్జన్యం చేశారన్న సెక్షన్లతో జనార్దన్ ఆచారి, తెలుగు మహేశ్, వడ్డే నాగేశ్వరరావు, దేవేంద్రకుమార్ తదితరులపై కేసు నమోదైంది.

ఏళ్ల కిందట కొనుగోలు చేశామని....

" 1913లో అహ్మద్ హుస్సేన్ ఖాద్రి నుంచి మా నాన్న కేశవ ఆచారి 3.95 ఎకరాలు కొనుగోలు చేశారు.. 1914లో ప్రభుత్వం రైతువారీ పట్టా ఇచ్చిందని " ఎస్.డి.చారి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాన్న 1991లో చనిపోవడంతో ఆ భూమి తన ఆధీనంలో ఉందని.. ఆ భూమికి ఇన్‌జంక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. తమ దగ్గరున్న దస్తావేజులు, భూమి తమదని నిరూపించే ఆధారాలను బాధితులు న్యాయస్థానానికి సమర్పించారు. ఎస్.డి.చారికి ఇచ్చిన ఇన్‌జంక్షన్ ఉత్తర్వులను జడ్జి రద్దు చేశారు.

ఇల్లు నేలమట్టం

– రాజు, బాధితుడు

కల్లూరులో సర్వే నంబరు 292లో నాకున్న రెండున్నర సెంట్లలో చిన్న ఇల్లు కట్టించా. విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేందుకు ఎక్కువ మొత్తం చెల్లించాలని డిమాండు చేయడంతో ఆ మొత్తం చెల్లించలేక ఆ ఇంటిని ఖాళీ చేశా. ఆ ఇంటిని మొత్తాన్ని అడ్డగోలుగా కూల్చేసి నా ప్లాటు ఆక్రమించారు. నాతో పాటు సుమారు 30 మందికి సంబంధించిన స్థలాలను సైతం ఆక్రమించుకున్నారు.

ప్రహరీ పడగొట్టారు

– కృష్ణమూర్తి, బాధితుడు

నా సోదరుడు కె.శ్రీనివాసులు 80 సెంట్ల స్థలాన్ని 2007లో కొనుగోలు చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. అతని పేరుతో అడంగల్, పాస్‌బుక్ ఉన్నాయి. వ్యవసాయ భూమి కావడంతో ప్రభుత్వానికి రూ.5 లక్షలు చెల్లించి వ్యవసాయేతర భూమిగా 2013లో మార్చుకున్నాం. ప్రహరీ నిర్మించి గేటు ఏర్పాటు చేసుకున్నాం. ప్రహరీ ఆనవాళ్లు లేకుండా కూల్చేశారు.

వేదన వినండి.. వెన్నుదన్నుగా నిలవండి

చక్రాల కుర్చీలో కర్నూలు కలెక్టరేట్‌కు వచ్చిన ఇతని పేరు బి.నాయుడు. నగరంలోని 35వ వార్డుకు చెందిన ఇతనికి ఐదేళ్ల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నెముక దెబ్బతినడంతో పూర్తిగా మంచానికే పరిమితం అయ్యారు. తనకు రూ.15 వేల ఆరోగ్య పింఛను మంజూరు చేయాలని ఈయన దరఖాస్తు చేసుకున్నారు. సదరం శిబిరంలో వైద్యులు పరీక్షించి ఇతనికి 78 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువపత్రం ఇచ్చారు. దీంతో పింఛను మంజూరు కాలేదు. మూడు సార్లు దరఖాస్తు చేసుకున్నా దివ్యాంగుల పింఛను కూడా ఇవ్వలేదని.. తనకు న్యాయం చేయాలంటూ.. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇతను కలెక్టర్ డా.సిరికి వినతిపత్రం అందజేశారు. –ఈనాడు, కర్నూలు

అమ్మమ్మ ఇచ్చిన పునర్జన్మ

ప్రాణంగా చూసుకునే తన మనవరాలు మూత్రపిండాలులు రెండూ పాడై ప్రాణాపాయ స్థితిలో ఉందని తెలిసిన ఓ అమ్మమ్మ తన కిడ్నీ ఇచ్చి మనవరాలికి పునర్జన్మనిచ్చింది. ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన రేవతికి 19 ఏళ్ల వయసు. వీరి కుటుంబం వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం ఎగువ రామాపురంలో నివసిస్తోంది. రేవతికి పుట్టుకతోనే మూత్రపిండాల సమస్య ఉన్నా బయటపడకపోవడంతో ఈమె సాధారణంగానే పనులు చేస్తుండేవారు. వ్యవసాయ పనులు చేసే క్రమంలో ఒళ్లు నొప్పులు ఎక్కువ కావడంతో కొంతకాలం నుంచి నొప్పి మాత్రలు మింగడం ప్రారంభించారు. దీంతో కిడ్నీలు రెండూ పాడయ్యాయి. ఈనెల 10న ఈమెను కర్నూలు నగరంలోని మెడికవర్ ఆసుపత్రికి వైద్యం కోసం తీసుకొచ్చారు. పరీక్షలు చేసి మూత్రపిండాలు రెండూ ఫెయిల్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. దాతలు కిడ్నీ ఆమెకు అమర్చి చికిత్స చేస్తామని చెప్పారు. దీంతో రేవతి అమ్మమ్మ అనసూయమ్మ కిడ్నీ ఇవ్వడానికి ముందుకొచ్చారు. 60 ఏళ్ల వయసున్న ఆమెకు ఈనెల 14న వైద్యులు శస్త్రచికిత్స చేసి ఓ కిడ్నీ సేకరించి రేవతికి అమర్చినట్లు యూరాలజీ సర్జన్ డాక్టర్ అబ్దుల్ సమద్, నెఫ్రాలజిస్టు డాక్టర్ సిద్ధార్థ్ హెరూర్ తెలిపారు. అమ్మమ్మ, మనవరాలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉండటంతో సోమవారం వారిని డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. – న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

కార్యకర్తలకు అండగా ఉంటా



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గుడిసె కృష్ణమ్మ

- తెదేపా నూతన అధ్యక్షురాలు కృష్ణమ్మ

జిల్లాలో తెదేపా నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటా.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. అధిష్ఠానం ఎంతో నమ్మకం ఉంచి తనపై బాధ్యత పెంచిందని.. పదవికి న్యాయం చేస్తానన్నారు. పట్టణంలో సోమవారం ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతో పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలతో ప్రదర్శన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఇంటికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన గుడిసె కృష్ణమ్మను శాలువాతో సన్మానించారు. తెదేపా సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యనారాయణ, తెదేపా నాయకులు మారుతినాయుడు, వెంకటేశుచౌదరి, మదిరె వీరేశ్ తదితరులు ఉన్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ

వెల్దుర్తిలో ఉప్పుటేరులు

- రైల్వేస్టేషన్‌కు భారీగా ఉప్పు దిగుమతి
- కలుషితమవుతున్న మంచినీరు

పరిశీలన

వెల్దుర్తి మండల కేంద్రంలో 'ఉప్పు'టేరులు ప్రవహిస్తున్నాయి.. ఇక్కడి రైల్వే స్టేషన్‌కు నిత్యం భారీగా ఉప్పు ఎగుమతి అవుతోంది.. వ్యాగన్ల నుంచి దించే క్రమంలో కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు.. దీంతో ఉప్పు భూమిలో కలిసిపోయి జలం గరళంగా మారుతోంది. దశాబ్దాలపాటు తాగునీటి అవసరాలు తీర్చిన బోర్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం.. అధికారులు పట్టించుకోకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, వెల్దుర్తి

రైలు వ్యాగన్ల నుంచి లారీలోకి ఉప్పును నింపుతూ..

టార్పాలిన్లు వేయకుండా ఇలా...

గుక్కెడు నీటికి ఇబ్బందులు

- వెల్దుర్తిలోని రైల్వేస్టేషన్ కాలనీ, జాతీయ రహదారి మార్గంలో 500 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నాయి. రెండు వేలకుపైగా జనాభా ఉంది.
- ఉప్పు కారణంగా వెల్దుర్తి రైల్వేస్టేషన్ సమీపంలో రెండు కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి.
- " కాలనీలోని చేతిపంపు నీటిని గతంలో స్నానాలకు ఉపయోగించేవాళ్లం. ప్రస్తుతం నీరు ఉప్పగా వస్తుండటంతో వాడుకునే పరిస్థితి లేకుండాపోయిందని" మాధవస్వామి వాపోయారు.

ప్రతి నెలా 15 వేల టన్నులు

గుజరాత్ నుంచి బోగీల ద్వారా వెల్దుర్తి రైల్వేస్టేషన్‌కు ఉప్పు తీసుకొస్తున్నారు. ఒక్కో ట్రిప్పులో 50 నుంచి 60 వ్యాగన్లలో దాదాపు 3 వేల టన్నుల ఉప్పు స్టేషన్‌కు చేరుతుంది. ఇలా నెలలో 5 సార్లు సరకు వస్తుంటుంది. ప్రతి నెలా 15 వేల టన్నుల ఉప్పును దిగుమతి అవుతుంది. దీనిని రైల్వేస్టేషన్‌లోని రెండో నంబరు ప్లాట్‌ఫామ్‌పై దించుతున్నారు. అనంతరం కర్నూలులోని ఓ పరిశ్రమకు లారీల్లో రవాణా చేస్తున్నారు.

తాగలేకపోతున్నాం - లక్ష్మీదేవి, వెల్దుర్తి

రైల్వేస్టేషన్ కాలనీలో నివాసం ఉంటున్నాం.. 15 ఏళ్ల కిందట సొంతంగా బోరు వేయించారు. ఇంటి అవసరాలకు నీటిని వినియోగించుకునేవారు. గత రెండేళ్లుగా వెల్దుర్తి రైల్వే స్టేషన్‌లో ఉప్పు రవాణా జరుగుతోంది. ఇంటి బోరు నుంచి నీరు ఉప్పుగా వస్తోంది. నీరు సైతం రంగు మారింది.

కనీస జాగ్రత్తలు కరవు

- ప్రతి నెలా 1,000 లారీల ఉప్పును వాహనాల్లో తరలిస్తుంటారు. సరకు దిగుమతి చేసుకునే సమయంలో ముందుగా మందంగా ఉన్న టార్పాలిన్లను ప్లాట్‌ఫామ్‌పై వేయాలి. ప్లాస్టిక్ పట్టలు వేస్తుండటంతో అవి చిరిగిపోతున్నాయి.
- సరకు వ్యాగన్ల నుంచి దించుకునే సమయంలో నేలపై పడటం.. సకాలంలో లారీల్లో తరలించకపోవడం.. వర్షాలు పడిన సమయంలో లవణం కరిగి భూమిలో ఇంకుతుండటంతో జలం గరళంగా మారుతోంది.
- ప్లాట్‌ఫామ్‌పై ఉప్పును కిందకు తోసేస్తున్నారు. కింద పడిన లవణాన్ని భూమిలో కరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.
- లారీల్లో లోడింగ్ చేసే సమయంలో పనిచేసే కార్మికులకు శిరస్త్రాణం, మాస్కులు ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.

గణితం.. చూస్తూ నేర్చుకుందాం

నేటి సాంకేతిక ప్రపంచం గణితంపై ఆధారపడి నడుస్తోంది. లెక్కలపై పట్టు సాధిస్తే లెక్క లేనన్ని అవకాశాలు తలుపు తడతాయి. కానీ చాలా మంది విద్యార్థులు ఈ పాఠ్యాంశంలో వెనుకబడ్డారు. దీని పేరు వింటేనే భయపడతారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి.. ఆసక్తిని పెంపొందించేందుకు కర్నూలు నగరంలోని ఏపీజే అబ్దుల్ కలాం స్మారక నగరపాలక పాఠశాల గణిత ఉపాధ్యాయుడు హరగోపాల్ నడుం కట్టారు. పాఠశాలలోని ఓ గదిని గణిత ప్రయోగశాలగా తీర్చిదిద్దారు. ఈ ల్యాబ్‌కు వెంకటరమణ కాలనీలోని కెనరా బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ వారు రూ.73 వేల విలువ చేసే ఫర్నీచర్‌ను ఉచితంగా అందించినట్లు డిప్యూటీ డీఈవో శ్రీధర్‌బాబు తెలిపారు. వీటి సాయంతో హరగోపాల్ విద్యార్థులు గణిత పాఠ్యాంశాలను సులువుగా అర్థం చేసుకునేలా.. వాటికి చెందిన రూపాలు, విశ్లేషణలు రూపొందించారు. గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం ఈ ప్రయోగశాలను ప్రారంభించారు. పెద్దసంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గణిత నమూనాలు తిలకించి ఉపాధ్యాయుడి కృషిని మెచ్చుకున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు విద్య

వసతిలో ముస్తాబు

విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో 'ముస్తాబు' కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ అలవర్చుకోవడానికి ఇది దోహదపడనుందని అధికారులు చెబుతున్నారు.

- విద్యార్థుల నుంచి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నవారిని లీడర్లుగా నియమిస్తారు. వీరు రోజూ తోటి విద్యార్థుల పరిశుభ్రతను పరిశీలించి వసతిగృహ సంక్షేమ అధికారికి నివేదిస్తారు. నాయకులను వారానికి ఒకసారి మారుస్తారు. త్వరలో విద్యార్థులకు కాస్మొటిక్ కిట్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.
- ప్రతి వసతి గృహంలో ఒక ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేస్తారు. విద్యార్థులు శుభ్రమైన యూనిఫాం, పాదరక్షలు వేసుకోవాలి. తల దువ్వుకొని రావాలి. ముఖం శుభ్రంగా కడుక్కోవాలి. టాయిలెట్‌కు వెళ్లి వచ్చాక, భోజనానికి ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలి. వారపు పరిశుభ్రత చెక్‌లిస్టు ఆధారంగా ముస్తాబు స్టార్ పేర్లను ప్రదర్శిస్తారు.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 172 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 27,076 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరంతా రోగాలబారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

అలసిన గుండెకు అవినీతి పోటు

విశ్రాంత ఉద్యోగుల నుంచి డబ్బుల వసూళ్లు ■ ఖజానా కార్యాలయాల్లో దందా

ఈనాడు, కర్నూలు

ఉమ్మడి జిల్లా ఉప ఖజానా కార్యాలయాలు అవినీతికి చిరునామాగా మారాయి. చేయి తడపందే ఏపనీ చేయడం లేదు. ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయంలో ఒప్పంద ఉద్యోగుల జీతాల పేరిట రూ.కోట్లు కొల్లగొట్టిన ఉదంతం వెలుగులోకి వచ్చిన పది రోజుల్లోనే మరో అవినీతి వ్యవహారం బట్టబయలైంది. డోన్ ఉప ఖజానా కార్యాలయంలో పింఛను మంజూరు చేసేందుకు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌నాయక్ రూ.30 వేలు లంచం తీసుకుంటూ అనిశా అధికారుల వలలో చిక్కారు.

విశ్రాంత ఉద్యోగి నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడిన డోన్ ఉప ఖజానా కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌నాయక్

అడిగినంత ఇవ్వాల్సిందే..

- కర్నూలు జిల్లాలో 6, నంద్యాల జిల్లాలో 8 ఉప ఖజానా కార్యాలయాలున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు జీతాలు చెల్లించడం, పింఛన్ల మంజూరు తదితర బాధ్యతలు నిర్వహించే సిబ్బంది భారీగా దండుకుంటున్నారు.
- ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారంటే ఉప ఖజానా అధికారులకు పండగే. కమ్యుటేషన్, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితరాలు చెల్లించేందుకు భారీగా డిమాండు చేస్తున్నారు.
- అడిగిన మొత్తం ఇవ్వకుంటే కొర్రీలు వేయడం, చెల్లింపులు ఆలస్యమయ్యేలా చేస్తుండడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

బదిలీల్లోనూ అవినీతి...

ఖజానా కార్యాలయాల్లో ఉద్యోగుల బదిలీలు కూడా అవినీతిమయంగా మారాయి. బదిలీ అయినవారు తమకు కావాల్సిన చోట్ల పోస్టింగుల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ఆరు నెలలపాటు సెలవు పెట్టేస్తున్నారు. ఆరు నెలల తర్వాత మళ్లీ విధుల్లో చేరేవారికి అదే ప్రాంతంలోకాక మరోచోట పోస్టింగు ఇవ్వాలన్న నిబంధన ఉంది. దీనిని సాకుగా చూపి వారికి కావాల్సిన చోట పోస్టింగు పొందుతున్నారు. ఈ వ్యవహారంలో రూ.లక్షల్లో చేతులు మారుతున్నట్లు ఆరోపణలున్నాయి.

ఉన్నతాధికారులు పట్టించుకోక..

- ఉప ఖజానా కార్యాలయాల్లో బిల్లుల పెండింగుకు కారణాలేమిటన్న విషయాలపై ఆరా తీయాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.
- ప్రభుత్వ ఉద్యోగులు.. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత 15 రోజుల్లో పింఛను, గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇవ్వాలని, లేకుంటే వారికి వచ్చే మొత్తంపై వడ్డీ చెల్లించాలన్న నిబంధన ఉంది. ఆలస్యానికి కారణమైన ఉద్యోగులే ఆయా వడ్డీ మొత్తాన్ని చెల్లించాలన్న జీవో ఉంది. దీని అమలును ఉన్నతాధికారులు పట్టించు కోవడంలేదు.
- పింఛనర్లు ఏటా ఉప ఖజానా కార్యాలయానికి వెళ్లి తాము జీవించే ఉన్నామన్న పత్రాన్ని ఇవ్వాలి. దీనికీ డబ్బులు డిమాండు చేస్తున్నారు.
- పింఛనర్లలో కొందరు ఆదాయపుపన్ను చెల్లించాల్సి ఉంటుంది. వారు ఫామ్-16ను తీసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి ఉప ఖజానా కార్యాలయాలకు రావాల్సి వస్తోంది. ఆయా కాపీలు ఇవ్వడంలోనూ నిర్లక్ష్యం చేస్తున్నారు.
- ఖజానా శాఖ కార్యాలయాల్లో లంచాలు తీసుకుంటున్నారంటూ నగరానికి చెందిన న్యాయవాది బలరామ్ జిల్లా ఖజానా అధికారికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి కర్నూలు ఉప ఖజానా కార్యాలయానికి చెందిన ముగ్గురు ఉద్యోగులను గతంలో బదిలీ చేశారు.

కబడ్డీలో హాసిని దూకుడు

బనగానపల్లికి చెందిన దూదేకుల హాసిని కబడ్డీలో దూసుకెళ్తున్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆమె ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ చాటి పశ్చిమ బెంగాల్‌లో జరిగే 51వ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యారు. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టంతో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మీ సరస్వతి వద్ద శిక్షణ తీసుకున్నారు. రాష్ట్రస్థాయిలో సుమారు 25 పోటీల్లో పాల్గొని తనదైన శైలిలో జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలోనే తండ్రిని కోల్పోయింది. తల్లి టైలరింగ్ చేస్తూ ప్రోత్సహించడంతో కబడ్డీలో రాణిస్తోంది.

- 2023లో రాజస్థాన్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించింది. 2023లో తెలంగాణలో జరిగిన జూనియర్స్ జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ఆడారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పాతపట్టణం

పిల్లల తిండి.. గుత్తేదారుల తొండి

నాసిరకం సరకులతో మధ్యాహ్న భోజనం ● పర్యవేక్షణ మరిచిన విద్యాశాఖ యంత్రాంగం

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా. . విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. భోజనంతో పాటు కోడిగుడ్లు, రాగిజావ, చిక్కీలను అందిస్తోంది. వీటిని సరఫరా చేస్తున్న గుత్తేదారులు అక్రమ సంపాదన కోసం నాణ్యతకు పాతరేస్తున్నారు. హెచ్‌ఎంలు, అధికారులు పట్టించుకోరని.. పిల్లలు అడగలేరని నాసిరకం పదార్థాలు, తక్కువ పరిమాణం ఉన్నవి సరఫరా చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు విద్య

చిక్కీపోయింది

- ప్రతి విద్యార్థికి 25 గ్రాముల చిక్కీ వారంలో మూడు రోజులు ఇస్తారు. ఒక్కో చిక్కీ 20 గ్రాములు, 22 గ్రాములే ఉండటం గమనార్హం.
- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు నెల్లూరుకు చెందిన ఓ గుత్తేదారు వీటిని సరఫరా చేస్తున్నారు. వీటిలో ఎక్కువ శాతం చక్కెర ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు గుర్తించారు.
- కిలో చిక్కీ తయారీ కోసం 70 శాతం పల్లీలు, 25 శాతం బెల్లం, రుచి కోసం 5 గ్రాముల చింతపండు రసం వినియోగించాల్సి ఉంది. రెండు నెలల నుంచి వస్తున్న చిక్కీలు 20 గ్రాముల్లోపే బరువు ఉంటున్నాయని హెచ్‌ఎంలు చెబుతున్నారు.

- విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో వారంలో మూడు రోజులు రాగిజావ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి 10 గ్రాముల రాగిపిండి, 5 గ్రాముల బెల్లం, యాలకులతో కలిపిన జావ ఇవ్వాల్సి ఉంది.

ఈ రాగిపిండి ప్యాకెట్ సెప్టెంబరు 10న ప్యాకింగ్ చేశారు. నిబంధన ప్రకారం 90 రోజులు అంటే డిసెంబరు 10వ తేదీకే కాలం చెల్లింది. అయినప్పటికీ నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాలలో ఈ పిండితోనే రాగిజావ తయారు చేసి విద్యార్థులకు ఇచ్చారు.

కాలం చెల్లిన రాగిపిండితో జావ

- అనంతపురానికి చెందిన గుత్తేదారు రాగిపిండి సరఫరా చేస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బియ్యంతో పాటే పౌర సరఫరాల కేంద్రం నుంచి రాగిపిండి ప్యాకెట్లను పాఠశాలలకు వస్తాయి.
- నగరంలోని పాత కంట్రోల్‌రూం సమీపంలో పాఠశాలలో సుమారు 1026 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి నిబంధనల ప్రకారం పది కిలోల రాగిపిండితో జావ తయారు చేయాల్సి ఉంది. అర కిలో పిండితో తయారు చేశారు.

భూ బాధితులు.. గోడు వినేదెవరు

కలెక్టరేట్‌లో అర్జీలు ఇచ్చేందుకు వరుసకట్టిన బాధితులు

భూముల రీసర్వే పేరుతో గత వైకాపా ప్రభుత్వం వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. భూ కొలతల్లో తేడాలు రావడం.. విస్తీర్ణం తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకపోయింది. మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో బాధితులు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు క్యూ కడుతున్నారు. ఇక్కడి అధికారులు వీటిని పరిశీలించి తిరిగి మండల అధికారులకు ఆదేశాలు ఇస్తుండటంతో బాధితుల పరిస్థితి దయనీయంగా మారింది. ఏళ్లుగా ప్రదక్షిణలు చేస్తున్నామని.. అయినా ప్రయోజనం లేకపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

జ్ఞాపకాల మదిలో..
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యెదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

చెత్త నిర్ణయంతో సంపద కేంద్రం వృథా

మండలంలోని కల్లుదేవకుంట వద్ద రూ.8లక్షలతో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. ఈ ఏడాది కురిసిన వర్షాలకు కొట్టుకుపోయి శిథిలావస్థకు చేరింది. వాగు పక్కన నిర్మించడంతో మట్టి కోతకు గురై నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి. అధికారుల అనాలోచిత నిర్ణయం కారణంగా ప్రజాధనం వృథాగా మారింది. –న్యూస్‌టుడే, మంత్రాలయం(ఎమ్మిగనూరు గ్రామీణం)

కానిస్టేబుళ్లు క్రమశిక్షణతో మెలగాలి

కానిస్టేబుల్ అభ్యర్థికి ప్రవర్తన నియమావళి అందజేస్తున్న డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, పక్కనే దళాధిపతి దీపికాపాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు క్రమశిక్షణతో మెలగుతూ శ్రద్ధ, ఆసక్తితో శిక్షణ పూర్తిచేసుకుని సుశిక్షితులుగా తయారవ్వాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సూచించారు. నగరంలోని ఏపీఎస్పీ రెండో పటాలంలో 633 మంది ఏపీఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవానికి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీఐజీ మాట్లాడుతూ.. తొమ్మిది నెలల శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. పటాలం దళాధిపతి దీపికాపాటిల్ మాట్లాడుతూ.. రెండో పటాలం, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో రెండు బృందాలుగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదనపు దళాధిపతి నాగేంద్రరావు, అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా, సహాయ దళాధిపతులు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

ఈఎస్ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఈఎస్ఎల్' పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం దక్కించుకున్న 'ఈనాడు క్రికెట్' మంగళవారం ప్రారంభం కానుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా క్రికెట్ మ్యాచ్‌లకు కర్నూలు పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, కర్నూలు మెడికల్ కళాశాల మైదానాలు వేదిక కానున్నాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు క్రికెట్ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకున్నాయి. తొలుత జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా పోటీలు జరుగనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall
Regional Sponsor: MITS Deemed to be University – Madanapalle Institute of Technology & Science
Gift Partner: KL (Deemed to be University)
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో — 23.12.2025 నేడు

- ఉదయం 8 గంటలకు జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ & టెక్నాలజీ, కర్నూలు V/s డా॥ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ, కర్నూలు
- ఉదయం 10 గంటలకు జీపీఆర్ & గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, డోన్ V/s ఎస్వీకే ఇంజినీరింగ్ కాలేజ్, నంద్యాల
- మధ్యాహ్నం 12 గంటలకు శాంతిరామ్ మెడికల్ కాలేజ్, నంద్యాల V/s ప్రజ్ఞ డిగ్రీ కాలేజ్, ఆళ్లగడ్డ.

మెడికల్ కళాశాల మైదానంలో..

- ఉదయం 8 గంటలకు డా॥ కె.వి.సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు V/s శ్రీ శంకరాస్ డిగ్రీ కాలేజ్
- ఉదయం 10 గంటలకు శ్రీ విద్యా సాయి జూనియర్ కాలేజ్, మద్దికెర V/s ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ జూనియర్ కాలేజ్, బేతంచర్ల
- మధ్యాహ్నం 12 గంటలకు గవర్నమెంట్ టౌన్ జూనియర్ కాలేజ్, కర్నూలు V/s కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కాలేజ్, ఆళ్లగడ్డ.

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో — 24.12.2025 రేపు

- నేటి ఉదయం 8 గంటలకు డా॥ కె.వి.సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఆత్మకూరు V/s వైష్ణవి డిగ్రీ కాలేజ్, డోన్
- మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కాలేజ్ V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, శ్రీశైలం.

మెడికల్ కళాశాల మైదానంలో..

- నేటి ఉదయం 8 గంటలకు కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కాలేజ్, దూపాడు V/s నారాయణ జూనియర్ కాలేజ్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు సీవీఎస్సీ కేవీఎస్సీ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నంద్యాల V/s కె.వి.సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కాలేజ్, నంద్యాల
- మధ్యాహ్నం 12 గంటలకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, దేవనకొండ V/s గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్, డోన్.

ఆరోగ్యం గజగజ

పెద్దాసుపత్రిలో చిన్నారుల ఓపీ వద్ద బారులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : గతంలో ఎన్నడూలేని విధంగా సీమలో కనిష్ఠస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. వెన్నులో వణుకు పుట్టిస్తున్న చలితో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత 20 రోజులుగా కర్నూలు, నంద్యాల సర్వజన వైద్యశాలల్లోని జనరల్ మెడిసిన్, చర్మ, గుండె తదితర విభాగాలకు వాచ్చేవారి సంఖ్య రెట్టింపు అయ్యింది. పలువురు ఇన్‌పేషెంట్లుగా చేరి చికిత్స పొందుతున్నారు.

శిశువిలాపం

- చిన్నారుల విభాగం కిక్కిరిసిపోతోంది. ఇందులో ఎక్కువ మంది ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.. కొందరు న్యూమోనియాతో అల్లాడుతున్నారు. జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతో వస్తున్నారు.
- తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులు.. అనారోగ్యంతో పుట్టిన వారి పరిస్థితి మరింత ఇబ్బందిగా ఉంటుంది. నెలలోపు వయసున్న శిశువులకు హైపోథర్మియా వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.
- వీటన్నిటిని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్యాన్లు, ఏసీలకు దూరంగా పిల్లలను పడుకోబెట్టాలి. స్వెటర్లు తొడగటం, కాళ్లకు సాక్సులు, చేతులకు గ్లౌజులు వేయాలి. చిన్నారులకు ఎట్టి పరిస్థితిలోనూ బయటి ఆహారం పెట్టకూడదు. చల్లని పానీయాలను దూరంగా ఉంచాలని వైద్యులు పేర్కొంటున్నారు.

చర్మ పొడిబారుతోంది

- చర్మ సంరక్షణకు ప్రత్యేకంగా మాయిశ్చర్స్ వాడాలి. ఆయిల్ సబ్బులు వినియోగించాలి. చలి రక్షణ దుస్తులు, మంకీ క్యాప్‌లు వాడాలి. వెరికోస్, సొరియాసిస్‌తో బాధపడేవారికి చర్మ సంబంధిత సమస్యలు అధికంగా వస్తాయి. ఈ నేపథ్యంలో ఉదయం, రాత్రివేళల్లో మాయిచర్స్ పూసుకోవాలి. చల్లని, వేడి నీటికంటే గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది.
- " వసతిగృహాల్లో ఉండేవారిలో ఎక్కువగా చర్మం పొడిబారుతూ ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే దురదలు, గజ్జి, తామర వంటి బారిన పడతారు. గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే మేలని" అసోసియేట్ ప్రొఫెసర్ డా.గౌతమి సూచించారు.

విభాగం	ఓపీ(ఈనెలలో)
జనరల్ మెడిసిన్	5,195
డీవీఎల్	5,150
కార్డియాలజీ	1,500

వణుకుతున్న పెద్దలు

- ఆస్తమా, సీవోపీడీ ఉన్న వృద్ధులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారు మరింత ఇబ్బంది పడుతున్నారు. వీటిని నియంత్రణలో ఉంచుకోకుంటే బ్రెయిన్ స్ట్రోక్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదముందని వైద్యులు చెబుతున్నారు.
- " వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు ఉదయం, రాత్రి వేళల్లో చలిలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఊపిరి ఆడని సమస్యలతో బాధపడేవారు ఇన్‌హేలర్లు అందుబాటులో ఉంచుకోవాలి. దోమలు, కీటకాలతో డెంగీ, వైరల్ జ్వరాల బారిన పడే ప్రమాదముంది. మధుమేహం, రక్తపోటుతో బాధపడేవారు తప్పనిసరిగా నియంత్రణలో ఉంచుకోవాలని" ప్రొఫెసర్ డా.లక్ష్మీబాయి తెలిపారు.

తెదేపా బలోపేతానికి కృషి చేస్తా

తెదేపా జిల్లా కార్యాలయ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గౌరు చరితారెడ్డి, నాయకులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. కర్నూలు కలెక్టరేట్ సమీపంలోని ఎన్టీఆర్ కూడలిలో సోమవారం ఆమె నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తెదేపా జిల్లా కార్యాలయం చేరుకున్నారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ గౌరు చరితారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును ఆమె కోశారు.

బాల్ బ్యాడ్మింటన్ విజేత కేఎంసీ జట్టు

విజేత జట్టుతో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతర్ డెంటల్ కళాశాలల క్రీడల్లో కర్నూలు వైద్య కళాశాల జట్టు బాల్ బ్యాడ్మింటన్‌లో విజేతగా నిలిచింది. క్రీడాకారులు సోమవారం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మను కలిశారు. ఆమె వారిని అభినందించారు. వైద్య విద్యతో పాటు కళాశాల తరపున వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించడం గర్వకారణమన్నారు. కేఎంసీ కబడ్డీ జట్టు తృతీయ స్థానం, ఫుట్‌బాల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ విజయ్‌శంకర్, డాక్టర్ ప్రవీణ, ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో కొనసాగుతున్న దీక్షలు

◆ 16 గ్రామాలను పెద్దహరివాణం మండలంలో విలీనం చేయొద్దు

ఆందోళన చేస్తున్న వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: తమ గ్రామాలను పెద్ద హరివాణంలో విలీనం చేయొద్దని పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆదోని మండలంలోని 16 గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు నిరహార దీక్షలు చేపట్టారు. చాగి, నారాయణపురం, ఢణాపురం, నాగనాథనహల్లి, కడితోట, జి.హోసల్లి, హనువాళు, గణేకల్, బసాపురం, మదిరె, చిన్నహరివాణం, చిన్నగోనేహాళ్ తదితర గ్రామాల ప్రజలు దీక్షలో పాల్గొన్నారు. శిబిరం నుంచి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున ధర్నా చేశారు. పెద్ద హరివాణం 25నుంచి 35కి.మీ దూరం ఉందని సర్పంచులు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజా అభిప్రాయం పరిగణలోనికి తీసుకుని ఆదోని మండలంలోని తమ గ్రామాలను ఉంచాలని డిమాండు చేశారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోనిని జిల్లా చేయాలని వైకాపా ఆధ్వర్యంలో సోమవారం రిలే దీక్షలు చేపట్టారు. పూర్వ నిర్మల్ టాకీస్ ఆవరణంలో చేపట్టిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా పెద్దలు ఎస్వీ.మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్, ఆదోని, పత్తికొండ మాజీ ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, శ్రీదేవి, మాజీ ఎంపీ బుట్టారేణుకా, పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఆదోని జిల్లా సాధనే ఏకైక మార్గమన్నారు. దీక్షలో పార్టీ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రహరీ కూలి ఐదేళ్ల చిన్నారి మృతి

ఉమామహేశ్వరి (పాతచిత్రం)

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగర పరిధిలోని కల్లూరు అయ్యప్పనగర్‌లో సోమవారం ప్రమాదవశాత్తు గోడ కూలిన ఘటనలో దాసరి ఉమామహేశ్వరి (5) మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కాలనీలో నివసిస్తున్న ఆటోడ్రైవర్ నాగార్జునకు ఉమామహేశ్వరి ఏకైక సంతానం. ఉదయం తల్లి ఇంటి ముందు వంటపాత్రలు శుభ్రం చేస్తుండగా చిన్నారి పక్కనే ఆడుకుంటూ ఉంది. అక్కడే శిథిలావస్థకు చేరిన మరో ఇంటి ప్రహరీ కూలిపోయి పాపపై పడింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

మల్లెకు నల్లి బెడద

తెగుళ్ల బారిన పడిన మల్లె

రైతేరాజు

ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే చాగలమర్రి మండలంలో మల్లె తోటలు అధికంగా సాగు చేస్తారు. మండల వ్యాప్తంగా సుమారు మూడు వేల ఎకరాల్లో సాగైంది. రైతులు మెలకువలు తెలుసుకొని సకాలంలో స్పందిస్తే మంచి దిగుబడులు వస్తాయని, తెగుళ్ల నివారణకు సరైన పద్ధతిలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలను కాపాడుకోవచ్చని ఉద్యానశాఖ అధికారి దస్తగిరి తెలిపారు. శీతాకాలంలో గుండుమల్లెకు తెగుళ్ల బెడద అధికంగా ఉంటుంది. కొమ్మకత్తిరింపు తర్వాత మొక్కలు కొత్తగా చిగురించి మొగ్గలు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో నల్లిపురుగు, ఎండుతెగులు, మొగ్గతొలుచు పురుగు సోకుతాయి. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

- పొడి వాతావరణంలో నల్లిపురుగు ఆకుల అడుగు భాగంలో చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోతాయి. ఇది తొలిదశలో ఉన్నప్పుడు లీటరు నీటికి ఒక మి.లీ. వేపనూనె కలిపి పిచికారీ చేయాలి. తీవ్రత పెరుగుతున్న సమయంలో లీటరు నీటిలో పోనజాక్విన్ ఒక మి.లీ. లేదా స్పిరోమెసిఫిన్ ఒక మి.లీ. కలిపి పిచికారీ చేస్తే నల్లిపురుగు నశిస్తుంది.
- ఎండు తెగులు సోకిన ఆకులపై ఎరుపు రంగు మచ్చలు రావడంతో వాటి తీవ్రత పెరిగే కొద్ది సగానికిపైగా దిగుబడి తగ్గుతుంది. వాటి నివారణకు లీటరు నీటికి మ్యాంకోజెబ్ 2.5గ్రాములు లేదా కార్బెండిజమ్ ఒక గ్రాము కలిపి పిచికారీ చేయాలి.
- మొగ్గతొలుచు పురుగు లార్వా మొగ్గలోకి చొచ్చుకొనిపోయి లోపలి భాగాన్ని తినేస్తుంది. దీంతో మొగ్గ పూర్తిగా ముడుచుకుపోతుంది. నివారణకు లీటరు నీటికి ఎసిఫేస్ 1.5గ్రాములు లేదా కార్బరీల్ రెండు గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, చాగలమర్రి

క్యారెట్.. లాభాలు అదిరేట్టు

ఆలూరు గ్రామీణం, ఆస్పరి, న్యూస్‌టుడే: సంప్రదాయ సాగుతో అన్నదాతలు నష్టాలు చవిచూస్తున్నారు. కాస్త పంథా మార్చి.. వాణిజ్య పంటలపై దృష్టిసారిస్తే.. లాభాలు గడించవచ్చని నిరూపిస్తున్నారు ఈ రైతు. ఆస్పరి మండలం కైరుప్పల గ్రామానికి చెందిన రైతు కుక్కల శరవన్న ఇతర రైతుల నుంచి విత్తనాలు తెచ్చి, అరవై సెంట్ల పొలంలో క్యారెట్ సాగు చేపట్టారు. సాగు కోసం రూ.10వేలు పెట్టుబడి పెట్టారు. మూడు నెలల పంట అరవై సెంట్లలో వంద ప్యాకెట్ల (ఒక ప్యాకెట్ (బస్తా) 50 కిలోలు) క్యారెట్ దిగుబడి వచ్చింది. మొత్తం దిగుబడిని కర్నూలు మార్కెట్‌కు తరలించగా కిలో రూ.24 ధర పలికింది. పెట్టుబడి, కూలీల ఖర్చులన్నీ పోను తనకు రూ.60వేలు ఆదాయం వచ్చిందని రైతు శరవన్న తెలిపారు. మరికొంత దిగుబడి తీయాల్సి ఉందని, అది కూడా మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేస్తున్నానన్నారు.

కోత కోస్తున్న కూలీలు

సందేహాలు సమాధానాలు

?: కందిలో మొక్కలు ఎండి పోతున్నాయి. కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే.. గోధుమ వర్ణం నిలువు చారలు కనిపిస్తున్నాయి. నివారణ ఎలా?

- నారాయణరెడ్డి, పాతపాడు

✔: దీన్ని ఎండు తెగులు అంటారు. పంట మార్పిడి చేయక పోవడం వల్ల ఈ తెగులు ఎక్కువగా సోకుతుంది. నీరు నిల్వ ఉండి జోముగా ఉన్నప్పుడు వ్యాపిస్తుంది. పైరు విత్తుకునే ముందు తప్పనిసరిగా కిలో విత్తనానికి మూడు గ్రాములు కార్బెండిజిమ్ కానీ మాంకోజెబ్ పట్టించి విత్తుకోవాలి. నివారణకు ఎకరాకు 80 కిలోల పశువుల ఎరువు 20 కిలోల వేప పిండిలో కలిపి రెండు కిలోల ట్రైకోడెర్మావిరిడ్ జీవ శిలీంధ్రం కలుపుకొని దుక్కిలో వేసుకోవాలి.

- విజయలక్ష్మి, కేవీకే శాస్త్రవేత్త

– న్యూస్‌టుడే, బనగానపల్లి

పండ్ల తోటల సాగుకు తీపికబురు

పండ్ల తోటలను పరిశీలిస్తున్న అధికారులు

హాలహర్వి, న్యూస్‌టుడే: పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ఉద్యానవన శాఖ తరపున రాయితీ లభిస్తుందని ఆలూరు క్లస్టర్ ఉద్యానవన శాఖ అధికారిణి ఇందిరా తెలిపారు. ఏటా వాణిజ్య పంటలు సాగు చేసి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్న అన్నదాతలు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారిస్తే లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. కొద్దిపాటి చౌడు నేలలు ఉన్నా.. పండ్ల మొక్కలు సాగు చేయొచ్చన్నారు. రైతులకు రెండేళ్ల పాటు రాయితీ అందిస్తుందని పేర్కొన్నారు. రాయితీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెక్టారుకు అందించే వివరాలను వెల్లడించారు. మామిడి, బత్తాయి, దానిమ్మ, అంజూర రూ.50 వేలు, జామ రూ.80 వేలు (అధిక సాంద్రత పద్ధతి), సీతాఫలం, సపోటా, రేగు, బొప్పాయి, నేరేడు, చింత, ఉసిరి రూ.30 వేలు, అరటికి రూ.70 వేలు రాయితీ ఇస్తారని తెలిపారు.

ఎండుతున్న శనగ



బురుజులలో ఎండిపోతున్న శనగ పంట

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది రబీ సాగు కింద 1.32 లక్షల హెక్టార్లలో పప్పు శనగ పంటను సాగు చేశారు. నంద్యాల జిల్లాలో 75వేల హెక్టార్లలో, కర్నూలు జిల్లాలో 57వేల హెక్టార్లలో సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు చెపుతున్నారు. గత ఏడాది అధిక వర్షాలు శనగ పంటపై తీవ్ర ప్రభావం చూపాయి. కాలర్ రాట్ వల్ల సాగైన పంటలో 60 నుంచి 70 శాతం దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ ఏడాది రబీ ఆరంభంలో ఏకధాటిగా కురిసిన వర్షాల వల్ల సాగైన శనగ పంట వేలాది ఎకరాల్లో మొలకెత్తకుండానే విత్తనాలు కుళ్లిపోయాయి. అన్నీ తట్టుకొని మొలకెత్తిన పైరు పైపూత దశలో ఎండు తెగులు దాడి చేస్తోంది. కర్నూలు జిల్లాలోని ఆదోని, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, తుగ్గలి, మద్దికెర, పత్తికొండ, తదితర ప్రాంతాల్లో పంట నష్టం అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల, బనగానపల్లి, సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, అవుకు, తదితర మండలాల్లో శనగ పంట అధికంగా సాగవుతోంది. మద్దికెర వ్యవసాయ అధికారి రవి రైతులకు సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.

- ఎండు తెగులు ఆశించి ఎండిపోతున్న శనగ పైరును కాపాడుకునేందుకు ఎకరా పంటకు వంద లీటర్ల నీటికి 400 గ్రాముల పాపినెబ్(ఎంట్రకాల్) మందు లేదా 400 గ్రాముల సాఫ్ లేదా కుప్రోఫిక్స్ 400 గ్రాములు పిచికారీ చేసుకుంటే తెగుళ్ల అదుపులోకి వస్తాయి. మాంకోజెబ్ లేదా కోసైడ్ 250 గ్రాములు లేదా ట్రైడియం 200 మి.లీ. పిచికారీ చేసుకోవాలి. మొక్కల మొదళ్లు బాగా తడిసేలా పిచికారీ చేస్తే ఫలితం వేగంగా కనిపిస్తుంది. ట్రైకోడర్మావిరిడి 10కిలోలు, సూడోమోనస్ 2 కిలోలు ఇసుకలో కలుపుకొని ఉదయాన్నే పొలంలో చల్లితే మంచి ఫలితం ఉంటుంది.

– న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

రోకలి బండతో కొట్టి వదినను హతమార్చిన మరిది

అనాథలైన చిన్నారులు

ఆస్పరి(ఆలూరు గ్రామీణం), న్యూస్‌టుడే: అమాయకుడైన తన అన్నను వదిన ప్రియుడితో కలిసి చంపించిందని మరిది కక్ష పెంచుకున్నాడు. రోకలి బండతో ఆమె తలపై కొట్టి చంపాడు. ఈ దారుణ ఘటన ఆస్పరి మండలంలోని తొగలగల్లు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నాలుగు నెలల క్రితం భర్త అహోబిలాన్ని భార్య గంగావతి(30) తన ప్రియుడితో కలిసి గొంతు కోసి చంపించింది. నిందితులు ఇద్దరిపై కేసు నమోదు చేసి సబ్ జైలుకు పంపారు. బెయిల్‌పై వచ్చిన గంగావతి భర్త స్వగ్రామమైన తొగలగల్లులో ఉంటోంది. దీన్ని మృతుడి తమ్ముడు పెద్దయ్య జీర్ణించుకోలేకపోయాడు. ఆదివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న ఆమె తలపై రోకలి బండతో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అహోబిలం, గంగావతిలకు ఇద్దరు పిల్లలు సంతానం. తల్లిదండ్రుల మృతితో పిల్లలు ఇద్దరు అనాథలయ్యారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

నన్ను బయటకు తోసేసి కొట్టేశాడు : మృతిరాలి తండ్రి

గంగావతి జైలు నుంచి వచ్చిన తర్వాత పిల్లలను చూసుకునేందుకు పంచాయితీ చేసి ఆ గ్రామంలోనే ఉంచాం. పెద్దయ్య తన కుమార్తెను చంపేస్తానంటూ బెదిరించేవాడు. దీంతో రోజూ సాయంత్రం తొగలగల్లుకు వచ్చి రాత్రి కుమార్తెతోపాటు నిద్రిస్తుండేవాడిని. ఆదివారం రాత్రి పెద్దయ్య వచ్చి నన్ను బయటకు తోసి ఆమె తలపై రోకలిబండతో కొట్టడంతో చనిపోయింది.

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపండి

బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ డా.సిరి, జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్, జేసీ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శాఖకు సంబంధించిన దస్త్రాల నిర్వహణ పూర్తిగా ఈ-ఆఫీస్ విధానంలోనే జరగాలని చెప్పారు. జేసీ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీఈడ చిరంజీవి, ఉప కలెక్టర్లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ చేయిస్తానని మోసగించారు

బాధితుల సమస్య వింటున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తన పొలాన్ని ఆన్‌లైన్ చేయిస్తానని నమ్మించి ఎమ్మిగనూరుకు చెందిన సుధాకర్‌శెట్టి రూ.5.95లక్షలు తీసుకుని మోసగించాడని దేవనకొండ మండలం నెలిబండకు చెందిన ఆదినారాయణ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 84మంది ఫిర్యాదు పత్రాలు అందజేశారు. కర్నూలులోని వంశీహోమ్స్‌కు చెందిన కంసలి కార్తీక్ వివిధ బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేయించి పలు రకాలుగా మోసాలకు పాల్పడుతున్నాడని, పరారీలో ఉన్న అతనిపై చర్యలు తీసుకోవాలని ఐదుగురు బాధితులు ఫిర్యాదు చేశారు. వీటిపై విచారణ జరిపించి చట్టం పరిధిలో న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు లేడీ టెలీకాలర్స్ (F) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. నోటార్గెట్ ఫిక్స్ డ్ జీతం: 10,000/- నుండి 15,000/- మరియు ఇన్సెంటివ్స్. ✆ 93986 16991.

ఇనోవిజన్ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వర్స్ కావలెను. ✆ 63090 10779, 80088 69176, 99896 85272.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఉద్యోగాలకు ఎంపికైన వారితో వైకుంఠం జ్యోతి, ప్రిన్సిపల్ రమాదేవి

నిరుద్యోగ రహిత రాష్ట్రమే తెదేపా లక్ష్యం

ఆలూరు గ్రామీణం: నిరుద్యోగ రహిత రాష్ట్రమే తెదేపా లక్ష్యమని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. పలువురు అభ్యర్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. వారికి వైకుంఠం జ్యోతి అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటేష్, సహకార సంఘం ఛైర్మన్ ఈరన్నపాల్గొన్నారు

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

విద్యుత్తు శాఖ చరవాణి నంబర్లు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యుత్ శాఖ ఫ్యూజ్ కాల్ కార్యాలయాల చరవాణి నంబర్లను ఆ శాఖ అధికారులు సోమవారం విడుదల చేశారు. డీ1-08512-253535, 7382605621, డీ2-9440813382, డీ3 విభాగం-08512-252277, 8712625701. ఆయా విభాగాల వినియోగదారులు విద్యుత్ సేవలపై పై నంబర్లను సంప్రదించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నలకదొడ్డి గ్రామంలో నివాసాల మధ్య విద్యుత్తు నియంత్రిక ఉంది. - రఘుశేఖర్, గ్రామస్థుడు. ✔: నియంత్రికను పరిశీలించి వేరే చోట మార్పుకు చర్యలు తీసుకుంటాం.
- మహేశ్వరరెడ్డి, విద్యుత్తుశాఖ ఏఈ.

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: మండలంలోని నేమకల్లు ఎస్సీ కాలనీ నుంచి సంగాల వరకు గుంత పడికి రహదారికి గ్రావెల్ వేయాలి. - భీమలింగప్ప, సంగాల
✔: గ్రామ పంచాయతీ నిధులతో గ్రావెల్ వేస్తాం.
- ప్రేమ్‌కుమార్, సర్పంచి బాలన్న, గ్రామ కార్యదర్శి, నేమకల్లు

విద్యార్థుల మేధస్సుకు పదును

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో పాఠశాల నిర్వాహకులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు విద్యార్థుల సృజనాత్మకతకు పదును పెడతాయని పాఠశాల డైరెక్టర్ ఎం. పల్లవి, ప్రిన్సిపల్ రాఘవేంద్ర, వైస్ ప్రిన్సిపల్ ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని అక్షరశ్రీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. పోటీల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఎన్.కార్తీకసాయి, సి. అనిత, యు.చైత్రలు మొదటి మూడు స్థానంలో నిలిచారు. వారికి పాఠశాల నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, ఫారూక్బఆషా, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలకలో అభివృద్ధి పనులకు ఆమోదం

■ రూ.1.63 కోట్లతో రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం

ఆదోని శివారులో రహదారి దుస్థితి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘంలో ప్రతి వార్డుకు రూ.6-9 లక్షలు వరకు రహదారులు, మురుగు కాల్వల నిర్మాణాల కోసం పనులు ప్రతిపాదించారు. ఈనెల 20వ తేదీన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో 20 అభివృద్ధి పనులకు రూ.1.63 కోట్లు విలువ చేసే పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది, 2026 మార్చితో కౌన్సిల్ సమావేశం కాలం ముగుస్తోంది. కౌన్సిల్ చివరాంకంలో ఉండటంతో ఇంతలా పనులకు ఆమోదం తెలపడం వెనుక మర్మమేంటో యంత్రాగానికే తెలియాలి. ఇందులో 7వ వార్డులో సీసీ రహదారికి రూ.5 లక్షలు, 5వ వార్డులో రూ.12 లక్షలు, ఒక్కటో వార్డులో మురుగు కాల్వ కోసం రూ.7 లక్షలు, రాంజల చెరువు సమీపంలో మురుగు కాల్వ నిర్మాణానికి రూ.7.50 లక్షలు పనులు ప్రతిపాదించారు. నీటి విభాగంలో పనిముట్ల కోసం రూ.10 లక్షలు, పవర్ బోర్లు మరమ్మతులకు రూ.10 లక్షలు, ప్రజారోగ్య విభాగంలో కాంపాక్టర్ బిన్ సరఫరాకు రూ.5 లక్షల పనులకు ఆమోదం తెలిపారు. ప్రతినెల ఆఖరు తేదీల్లో సమావేశం నిర్వహించేవారు. ఈసారి మాత్రం ముందుగానే నిర్వహించడం విశేషం.

ప్రతి సారి పేచీ..

ఆదోని పురపాలక సంఘం కౌన్సిల్ వైకాపా ప్రభుత్వం చేతిలో ఉంది. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సారి కౌన్సిల్ సమావేశ అజెండాలో పొందుపరిచిన ప్రతి అంశంపై సభ్యులు వివరణ కోరడమో, అధికారులను వివరించమని చెప్పడమో వంటివి చేసేవారు. సవాలక్ష అనుమానాలు లేవనెత్తేవారు. నీటి విభాగంలో పనిముట్లకు నిధుల కేటాయింపుపై అజెండాలో అంశం కనిపిస్తే చాలు ఎందుకు.. ఏమిటని ప్రశ్నించేవారు. పనిని ఆమోదిస్తామని, సామగ్రి కొనుగోలు చేశాక, తమకు చూపించాకే వినియోగించాలని అధికారుల ముందు పేచి పెట్టేవారు. ఇక ఏది ఆమోదిస్తే, అదే చేయాలనేవారు. ఈసారి అలా కాకుండా అన్నింటికి ఆమోదం తెలిపారు. దీంతో క్షేత్రస్థాయిలో పనుల జాతర మొదలైంది. ప్రస్తుతం సాధారణ నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. అదే నిధులతో రూ.1.20 కోట్లుతో బసాపురం నీటి కుంటలో తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. ఆర్థిక ఏడాది చివరి దశకు చేరుకుంది. స్థానికంగా కంకర సమస్యతో పాటు బిల్లుల గోలతో గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఇకపై పనులన్నింటిలో కేవలం 4 మాత్రమే స్థానిక గుత్తేదారులు చేపడుతున్నారు. మిగిలిన వాటికి గుంతకల్లు, కడపకు చెందిన వారు చేపడుతుండడం విశేషం.

విజేత జట్టుతో అధికారులు

క్రికెట్ పోటీల్లో ఆదోని జట్టు విజయం

ఆదోని క్రీడలు: కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో ఆదోని డివిజన్ జట్టు విజయం సాధించిందని ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్, మండల విద్యాధికారులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు. ఆ జట్టుకు సోమవారం అభినందనలు తెలిపారు.

నిరంతర విద్యుత్తు సరఫరాకు చర్యలు

జూటూరు(పత్తికొండ గ్రామీణం): మండల పరిధిలోని జూటూరు గ్రామానికి నిరంతర విద్యుత్తు సరఫరా చేపట్టే కార్యక్రమాన్ని కన్‌స్ట్రక్షన్ ఏడీఈ సురేశ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ప్రతి గ్రామానికీ 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్తును అందించేందుకు చేపట్టిన పథకంలో భాగంగా తొలి విడతగా జూటూరు గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు.

అడుగడుగున గుంత.. ప్రజలకు చింత

మద్దికెర-బుర్జుల మధ్య ప్రధాన రహదారి అడుగడుగునా గుంతలతో అధ్వానంగా మారింది. ఆ మార్గంలో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అదే దారిలో సోమవారం ఓ ట్రాక్టర్ ఇటుకలు తీసుకెళ్తూ.. గుంతల్లో పడి చెడిపోయింది. దీంతో ఇటుకలు పడి పోయాయని డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఆ రహదారికి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మద్దికెర

కంకర దారి.. అధ్వానంగా మారి

హాలహర్వి మండల పరిధిలో చింతకుంట నుంచి కొక్కరచేడు వెళ్లే రహదారి కంకర తేలి అధ్వానంగా మారింది. ఆ మార్గంలో నిత్యం వందలాది వాహనదారులు పనుల నిమిత్తం చింతకుంట, హాలహర్వి, బళ్లారికి రాకపోకలు సాగిస్తున్నారు. ఆ దారిలో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు తెలిపారు. గత తెదేపా ప్రభుత్వంలో వంతెనలు బాగు చేశారు. రహదారికి మరమ్మతులు చేపట్టలేదు. దాంతో దారి మరింత దారుణంగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు దారిని బాగు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, హాలహర్వి

హొళగుందలో కేంద్ర ప్రభుత్వ అధికారి పర్యటన

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వ అధికారి

హొళగుంద: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా హొళగుందలో సోమవారం కేంద్ర ప్రభుత్వ అధికారి బంగారు వీరికేర్ తాటపర్తి (ఐఏఏస్ డైరెక్టర్-మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్) పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెనూ ప్రకారం వడ్డించాలని ప్రధానోపాధ్యాయుడు కబీర్‌సాబ్‌కు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షీబారాణిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలలిత, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నిజాముద్దీన్, డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఎంఈవో సుధారాణి, ఏవో ఆనంద్ లోకదళ్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి సారూ..

సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.
● ఆదోని మండలం దొడ్డనగేరి గ్రామానికి చెందిన నరసింహులు తమ పొలానికి ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లు వస్తున్నాయని, వాటిని తొలగించాలని సబ్ కలెక్టర్‌కు విన్నవించారు.
● దొడ్డనగేరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 600 మందికి పైగానే విద్యార్థులు ఉండగా. . ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. పాఠశాలకు అదనంగా ఉపాధ్యాయులను నియమించాలని గ్రామానికి చెందిన లక్ష్మన్న తెలిపారు.
● పట్టణంలోని పోరస్‌లైన్ ప్రాంతంలోని సర్వే నెం.310/ఓ సంబంధించి ఇళ్ల పట్టాల భూములను రిజిస్టర్ కార్యాలయంలో రెడ్ మార్క్‌లో ఉంచారని.. అందుకు బ్యాంకు రుణాలు మంజూరు కావడంలేదని కాలనీకి చెందిన పొందే రాజ్‌కుమార్, ఏకబోటే శ్రీకాంత్, ఈరన్న, రమేశ్, యువరాజ్, గోపాల్ తదితరులు రెడ్‌మార్క్‌ను తొలగించాలన్నారు.

ఆదోని జిల్లాతోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా చేయాల్సిందేనని ఆదోని ఐకాస నాయకులు రఘురామిరెడ్డి, అశోక్‌నందారెడ్డి అన్నారు. ఆలూరు ఐకాస

దీక్షలో పాల్గొన్న దుకాణాల యజమానులు

ఆధ్వర్యంలో ఎరువుల దుకాణ యజమానులు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వారు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాకు వెళ్లాలంటే 100 కి.మీ ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. దీని కోసం ఒక రోజు సమయం గడిచిపోతుందన్నారు. కార్యక్రమంలో ఎరువుల దుకాణాల యజమానులు గిరిబాబు, అంజి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాకు పశ్చిమ ప్రాంతాలైన పత్తికొండ, ఆదోని, ఆలూరు దూరమైనందున పరిపాలనా పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని యువస్పందన సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్ర, నాగరాజు అన్నారు. ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో ఆర్డీవో భరత్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తే ఎమ్మిగనూరు, మంత్రాలయం తదితర ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ షబానా బేగం

వైజ్ఞానిక ప్రదర్శనలో రెండోస్థానం

వెల్దుర్తి,న్యూస్‌టుడే: కర్నూలులో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో వెల్దుర్తి జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు రెండో స్థానం సాధించారని ప్రిన్సిపల్ షబానాబేగం తెలిపారు. తేజస్విని, జాహ్నవిలకు రెండోస్థానం దక్కించుకున్నారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఆదోని ఎస్కేడీ కాలనీ: పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం తెల్లవారు జామున క్లబ్ సభ్యులు స్థానిక రైల్వేస్టేషన్, బస్టాండు, దేవాలయాలు తదితర ప్రాంతాల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్లు డా. గోపినాథ్, ప్రసాద్‌రావు, అధ్యక్షుడు ధర్మారెడ్డి, సభ్యులు ఓంప్రకాశ్, నీలిమోహన్, పాడేగలు మురళీధర్, గోవిందరాజమూర్తి, ఉషారావు, కిరణ్ పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం

దేవనకొండ: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెదేపా ధ్యేయమని మండల కన్వీనర్ విజయ్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప, సీనియర్ నాయకులు రామారావునాయుడు అన్నారు. జిల్లా తెదేపా అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మ ఎంపికపై ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం సంబరాలు చేసుకున్నారు. మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ రంగడు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలో పోలీసు అనుమతులు లేకుండా విద్యార్థులతో నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు వంటి కార్యక్రమాలు చేయరాదని ఆదోని రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులకు సోమవారం పోలీసు శాఖ నోటీసులు జారీ చేసింది. పట్టణంలో ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు 30 పోలీసు యాక్టు అమలులో ఉందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు ఇలా ఉన్నాయి. పత్తి క్వింటా కనిష్ఠం రూ.4016, గరిష్ఠం రూ.7759, మధ్యస్థం రూ.7300. వేరుసెనగ కనిష్ఠ ధర రూ.4916, గరిష్ఠ ధర రూ.7398, మధ్య ధర రూ.6366, ఆముదాలు రూ.5830-6124-6110, కందులు రూ.6302-6302-6302లు పలికాయి.

నేటి నుంచి పత్తి కొనుగోలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని సీసీఐ కేంద్రమైన ఎన్డీబీఎల్ పరిశ్రమకు పత్తిని విక్రయించేందుకు మంగళవారం స్లాట్ బుకింగ్‌కు సైట్ విడుదల చేశామని ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి గోవిందు సోమవారం తెలిపారు. ఈనెల 11వ తేదీన పరిశ్రమలో అగ్నిప్రమాదం జరగడం వల్ల, సీసీఐ పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిచాయన్నారు. రైతులు గుర్తించి నమోదు చేసుకోవాలన్నారు. 2026, జనవరి 13వ తేదీ వరకు సీసీఐ పత్తి అమ్మకాల కోసం స్లాట్ తేదీలు విడుదల చేశారని తెలిపారు.

వీబీ-జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని అన్ని మండలాల్లో సీపీఎం, సీపీఐ పార్టీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘాలు, సీఐటీయూ నాయకులు సోమవారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం బాధాకరమన్నారు. - న్యూస్‌టుడే, దేవనకొండ, మద్దికెర, వెల్దుర్తి, పత్తికొండ గ్రామీణం, ఆలూరు గ్రామీణం

దేవనకొండ: ఆందోళన చేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

ఘనంగా గణిత దినోత్సవం

పత్తికొండ: బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

గణితం అంటే కేవలం అంకెలు మాత్రమే కాదు. ఓ ఆలోచనా విధానం. అటువంటి గణిత శాస్త్ర అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ ఎనలేని కృషి చేశారు. సోమవారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలు, కళాశాలల్లో ఆయన చిత్రపటాలకు నివాళులర్పించారు. పోటీ పరీక్షలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. విద్యార్థుల తయారు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, బృందం

ఆదోని: చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఏబీవీపీ వసతి గృహాల కన్వీనర్‌గా పవన్ కల్యాణ్

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏబీవీపీ ఏపీ సంక్షేమ వసతి గృహాల రాష్ట్ర కన్వీనర్‌గా పత్తికొండకు చెందిన ఆవుల పవన్‌కల్యాణ్ ఎంపికయ్యారు. ఒంగోలులో ఈనెల 19 నుంచి 21 వరకు జరిగిన ఏబీవీపీ రాష్ట్ర మహాసభల్లో పవన్‌కల్యాణ్‌ను రాష్ట్ర నాయకత్వం కన్వీనర్‌గా ఎంపికచేశారు. ఈ సందర్భంగా తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి: రబీలో సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాషా అన్నారు.

ఆదోని విద్య: ఒంగోలులో జరిగిన ఏబీవీపీ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆదోని పట్టణానికి చెందిన వీరేశ్ రాష్ట్ర కార్యసమితి సభ్యులుగా, ఎం.కె.ఉమామహేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఆదోని గ్రామీణం: మండలంలోని పెద్దహరివాణం పీహెచ్‌సీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం 101 శాతం నమోదు అయిందని డా.ఇమ్రాన్, ఎంపీహెచ్ఈవో లక్ష్మినారాయణ సోమవారం తెలిపారు.

ఆదోని గ్రామీణం: కర్నూలు డీబీసీడబ్ల్యూవోపై ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపణలు చేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి కనకలత తదితరులు తెలిపారు.

ఆదోని విద్య: పదో తరగతి ఉత్తమ ఫలితాల కోసం ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.రామాంజనేయులు అన్నారు. ఆదోని ఎస్టీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయకూడదని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడం బాధకరమన్నారు.

మద్దికెర: మండలంలోని 9 సచివాలయాల్లో 16 మంది ముఖ హాజరు వేయని వారికి తాఖీదులు జారీ చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ పేర్కొన్నారు.

తుగ్గలి: కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మ ఎంపిక పట్ల తుగ్గలి మండలం వాల్మీకి సంఘం నాయకులు వెంకటేష్, రంగప్ప, చంద్రశేఖర్, శ్రీనివాసులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తెదేపా అధిష్ఠానం వాల్మీకులకు జిల్లాలో సముచిత స్థానం కల్పించారన్నారు.

పెరవలి, (మద్దికెర): ధనుర్మాస పూజల్లో భాగంగా భూదేవీ, రాజ్యలక్ష్మీ సమేత శ్రీరంగనాథస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ: ఆదోని మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని సోమవారం కళాశాల భవనం ముందు ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పెద్దఎత్తున ధర్నా చేపట్టారు.

వెల్దుర్తి,న్యూస్‌టుడే: వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలలకు సంబంధించిన వేతనాలు మంజూరు చేశామని పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్ తెలిపారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: చిప్పగిరి మండల కార్యాలయంలో సోమవారం ప్రజా విజ్ఞాపనల దినోత్సవం నిర్వహించారు. వారం రోజులపాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తామని తహసీల్దారు ఇజాజ్ అహమ్మద్ అన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ, ఎస్సై

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని ఒకటో పట్టణ సీఐగా పి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సీఐ మాట్లాడుతూ.. మట్కా, నాటుసారా, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాల అదుపునకు కృషి చేస్తానన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఎస్సైగా విజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పత్తికొండ మండలంలో శాంతి భద్రతలు, అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా పెడతామని ఆయన తెలిపారు.

పెరవలిలో బాలుడి అపహరణ

పెరవలి, (మద్దికెర): పెరవలిలో బాలుడి అపహరణ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఓ బాలుడు స్థానిక ప్రాథమిక పాఠశాల నుంచి ఇంటికి వెళ్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు బాలుడిని పొలాల వెంట ఎత్తుకెళ్తున్నారు. వారిని గొర్రెల కాపరులు అడ్డుకోగా.. తప్పించుకుపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తమ బంధువులకు సమాచారం ఇచ్చారు. తుగ్గలి మండలం రాతన వద్ద బాలుడిని ఎత్తుకెళ్తుతున్న వ్యక్తులను పట్టుకున్నారు. బాలుడిని క్షేమంగా పత్తికొండ పోలీసులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆదోని నేరవార్తలు: పాత సామాన్లు కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అరేకలు గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు. .ఆదోనికి చెందిన షేక్ ఖాజా(41) పని కోసం వెళ్లి ఇంటికి రాలేదు. అరేకలు సమీపంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం తెలిసింది. డీఎస్పీ మర్రిపాటి హేమలత, తాలుకా ఎస్సై రామాంజనేయులు ఘటన స్థలానికి వెళ్లి ఆరా తీశారు. షేక్ ఖాజా ఎమ్మిగనూరు మండలం కోటేకలు వద్ద రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడగా.. స్థానికులు ప్రాథమిక చికిత్స చేశారు. అక్కడి నుంచి వెళ్తుండగా.. ఈ ప్రమాదం జరిగిందేమోనని స్థానికులు తెలిపారు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వాలీబాల్ క్రీడలో మెరికలు

☛ సౌత్‌జోన్ పోటీలకు ముగ్గురు క్రీడాకారుల ఎంపిక

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ స్థాయి విద్యార్థులే. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారు. గెలవాలనే తపన, ఆసక్తితో వాలీబాల్ క్రీడలో రాణిస్తున్నారు. వివిధ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొంటూ సత్తా చాటుతున్నారు. చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకున్నారు. ఉదయం, సాయంత్రం సాధన చేస్తూ.. క్రీడలో ప్రతిభ కనబరుస్తున్నారు. పోటీల్లో తమదైన శైలిలో ఆడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారే పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు. ఇటీవల కర్నూలులో జరిగిన ఇంటర్ కళాశాల టోర్నమెంట్‌లో పలు జట్లపై విజయం సాధించి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికయ్యారు.

అటాక్ చేస్తే ప్రత్యర్థి చిత్తే..

మాది పత్తికొండ పట్టణం. నా పేరు బోడా ప్రవీణ్ అమ్మనాన్న సావిత్రమ్మ, శ్రీనివాసులు. కళాశాలలో బీఏ, మొదటి సంవత్సరం చదువుతున్నాను. చిన్నప్పటి నుంచే వాలీబాల్ ఆట అంటే ఇష్టం. నిరంతరం సాధన చేస్తూ.. పాఠశాల, ఇంటర్ కళాశాల స్థాయిలో అనేక పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ పాల్గొని జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర వహించాను. నాకు అటాకర్‌గా మంచి గుర్తింపు ఉంది. ఇటీవల కర్నూలులో జరిగిన పోటీల్లో కళాశాల జట్టు విజయంలో తనదైన ముద్ర వేశాడు.

బూస్టర్‌గా ప్రతిభ

మాది దేవనకొండ గ్రామం. పేరు జావెద్ బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. అమ్మనాన్న షబానా, రజాక్. పాఠశాల స్థాయి నుంచే వాలీబాల్ క్రీడపై ఆసక్తి పెంచుకున్నా. సీనియర్లతో కలిసి సాధన చేసేవాడిని. నిరంతర సాధన చేశాను. ఆటపై పట్టు సాధించడమే కాకుండా ఆటలో బూస్టర్‌గా ప్రధాన పాత్ర వహిస్తున్నాను. స్కూల్ గేమ్స్, కళాశాల స్థాయిలో నిర్వహించే అనేక పోటీల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నాను. భవిష్యత్తులో జాతీయ జట్టులో స్థానం సంపాదించి దేశం తరపున ఆడాలనేదే లక్ష్యంగా పెట్టుకున్న.

క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం

మాది పత్తికొండ పట్టణం. పేరు విఘ్నేశ్, బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. అమ్మనాన్న అనిత, నరసింహారావు. ఆరో తరగతి నుంచి వాలీబాల్ ఆటలో సాధన చేస్తున్నాను. ఆటలో మెలికలు పొందాను. నిత్యం సాధనతో జట్టులో అటాకర్‌గా గుర్తింపు పొందాను. ఇటీవల కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో జట్టును విజేతకు కీలక పాత్ర పోషించాను. ఎప్పటికైనా జాతీయ స్థాయి పోటీల్లో రాణించి క్రీడా కోటాలో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను.

(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

మంత్రి నారా లోకేశ్‌తో రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సమస్యలను తీర్చి, అభివృద్ధికి సహకరించాలని మంత్రి నారా లోకేశ్‌ను మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి కోరారు. సోమవారం హైదరాబాదులో కలిసి సమస్యలు వివరించారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి, ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి ఆలయ పరిసరాల్లో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. పులి కనుమ ప్రాజెక్టుపై వాటర్‌గ్రిడ్ ఏర్పాటు, ఆర్డీఎస్ పనుల పురోగతి, కోసిగి, పెద్దకడబూరు మండలాల్లో ఆనకట్టల ఏర్పాటు, ఎల్లెల్సీ ప్రధాన కాల్వకు లైనింగ్ పనులు, వలసలు అరికట్టేందుకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.

విద్యుత్తు ప్రమాదాలపై అవగాహన

గోనెగండ్ల,న్యూస్‌టుడే: విద్యుత్తు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజిలెన్స్ అధికారులు షఫీఉల్లాఖాన్, చాంద్‌బాషా అన్నారు. సోమవారం మండలంలోని కున్నూరు గ్రామంలో అక్రమ విద్యుత్తు కనెక్షన్లపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అనంతరం ప్రజలకు విద్యుత్తు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జేఎల్ఎం బసవరాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

నందవరం, న్యూస్‌టుడే: ?: కనకవీడు గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా చేయడంలేదు. గ్రామంలో తాగునీరు సమస్య తలెత్తకుండా రోజువారీగా సరఫరా చేయండి. **-నరసింహులు, కనకవీడు గ్రామం**

✔: గ్రామంలో రోజువారీగా తాగునీరు సరఫరా చేయిస్తాం. **-పుల్లయ్య, ఎంపీడీవో**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని కురువ గేరిలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం. రాత్రిపూట దోమల బెడద ఎక్కువైంది. **-లింగప్ప, పెద్దకడబూరు.**

✔: కురువ గేరిలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి చర్యలు చేపడతాం.
-ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: ?: పట్టణంలోని గొల్లవీధి కాలనీలోని బీరప్ప దేవాలయం పక్కన చెత్త చెదారం పేరుకుపోయింది. **-హనుమంతు, స్థానికుడు**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
-రమేష్ బాబు, నగర పంచాయతీ కమిషనర్

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండలం నేలకోసిగి గ్రామంలో ప్రధాన రోడ్డు సమీపంలో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. **-హనుమంతు, నేలకోసిగి**

✔: ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తాం.
-వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, నేలకోసిగి

రథానికి ప్రత్యేక పూజలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: శ్రీనీలకంఠేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథశాల నుంచి రథాన్ని బయటకు తీశారు. సోమవారం తేరు బజార్‌లోని రథశాలలో పూజలు నిర్వహించి భక్తులు రథాన్ని బయటకు లాగారు. జనవరి 5వ తేదీన జరిగే మహా రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారు. రథానికి ప్రత్యేకంగా రంగులు వేస్తారు. ఆలయ కమిటీ వంశపారంపర్య ధర్మకర్తల కమిటీ సభ్యులు మాచాని జగదీష్, మాచాని శివశంకర్, తెదేపా పట్టణ అధ్యక్షులు మహేష్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

రథానికి పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

లెక్కకట్టి.. కొలతలు పెట్టి..

☛ ఆకట్టుకున్న చిన్నారుల గణిత విజ్ఞాన ప్రదర్శన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా చిన్నారులు అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. కొత్తగా గణిత ప్రయోగాలు చేశారు. గణితంలో ఉన్న సంఖ్యల ఆధారంగా వివిధ కొలమానాల్లో గ్రామాలు, పట్టణ, ఇతర ప్రదర్శనలు చేశారు. మోడల్ సిటీ రూపొందించాలంటే గణితం ఆధారంగా నిర్మించే ఇళ్లు, నీళ్ల ట్యాంకులు, రోడ్లు, ఇతర వాటి ప్రదర్శనలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మాచాని సోమప్ప బాలికల పాఠశాలలో ప్రదర్శనలపై ప్రత్యేక కథనం.

కొలతల నగరం - హర్షవర్ధిని, 9వ తరగతి

భూమిని కొలవడానికి ఎకరం, హెక్టార్, గజం, చదరపు అడుగులు వంటి ప్రమాణాలను ఉపయోగిస్తాం. వీటిని కొలిచేందుకు జీపీఎస్ ద్వారా కొలతలు వేస్తారు. నగరంలో ముఖ్యంగా రోడ్లు కిలోమీటర్ల రూపంలో, వినియోగదారులు సరకులను కేజీలు, లీటర్లు, తూనికల రూపంలో ప్రదర్శనలు ఇచ్చాం. నిత్యావసరంగా మనం ఉపయోగించే వాటిని లెక్కల ద్వారా ప్రదర్శనలు చేశాం. దీని కొలత నగరం అని పేరు పెట్టాం.

త్రీడీ సిటీగా.. - తులసి, హర్షిణి, 9వ తరగతి

త్రీడీ సిటీని లెక్కలతో రూపొందించాం. భవనాల నమూనాలను వివిధ రకాల ఆకారంలో ప్రదర్శనలో చూపించాం. మూడు కొలతలు కలిగిన భవన నమూనాలను ప్రదర్శనలో చూపించాం. మనం చూసే, తాకే ప్రతి వస్తువు త్రీడీ రూపంలో ఉంటాయి. ఆర్కిటెక్చర్ సాఫ్ట్‌వేర్ ద్వారా త్రీడీ నమూనాగా తయారు చేశాం. దీనివల్ల భవనాల ఎత్తు, రోడ్ల నిర్మాణ, నగరం రూపాన్ని అన్ని కోణాల్లో స్పష్టంగా చూసేందుకు వీలు కలుగుతుంది. స్టార్ మోడల్స్‌లో ఇళ్లు, పంచభుజ, కోణ శంకువు అనేది ఒక త్రిపరిమాణ జ్యామితీ ఆకారం, సిలిండర్ అంటే ఒకే వక్ర ఉపరితలంలో అనుసంధానించబడిన రెండు సమాంతర ఇలా ప్రదర్శనలు ఇచ్చాం. వీటిని త్రీడీ సిటీగా రూపొందించాం.

మౌలిక సదుపాయాలకు ఉపయోగం - మోక్షిత, మనోజ్ఞ ప్రియాంక, 9వ తరగతి

కార్డ్‌బోర్డు, రంగుల కాగితాలు, వ్యర్థాలతో మాథ్స్ సిటీని రూపొందించాం. కార్యాలయాలు, పాఠశాల, హోటల్, రోడ్లు, తోటలు, ఇతర నగర మౌలిక సదుపాయాలు ఉంటాయి. వీటికి స్మార్ట్ సిటీ భావనలను, జ్యామితీ ఆకారాలను ఒకే చోట ప్రదర్శనలు ఇచ్చాం. మనం నగరాలు నిర్మించుకునే సమయంలో ఒక పట్టణంగా ఏర్పాటు చేసుకోవాలంటే లెక్కలతో తయారు చేసి ప్రాజెక్టును రూపొందించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మనం నగరంలో అన్ని మౌలిక వసతులు కల్పనకు దోహదపడుతుంది.

జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నంబరు జనరేట్ చేసి జీతాల్లో నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకురాలు నాగమణి అన్నారు. సోమవారం ఉప ఖజానా అధికారి రఘునందన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వం జీతాల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తుం

ఉప ఖజానా అధికారి రఘునందన్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

దని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, రాఘురామస్వామి, బీజీ మాదన్న, కవ్వర్ రామాంజనేయులు, సభ్యులు సుదర్శన్, సంజన్న పాల్గొన్నారు.

15 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తాం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని భాజపా జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ అన్నారు. కౌతాళంలో సోమవారం రాత్రి చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, కార్యకర్తల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో చర్చించి 15 రోజుల్లోగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మండల

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ

అధ్యక్షుడు వెంకటవిజయ, రామాంజి, రమేష్, రామచంద్ర, లింగన్న, జనసేన నాయకులు రామాంజనేయులు, తెదేపా నాయకులు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా చేయాలని ఆందోళన

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా చేయాలని మండలంలోని కలుగోట్ల ప్రజా సంఘాలు, రైతులు సోమవారం ఆందోళన చేశారు. ఆదోని జిల్లాతో వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని నినాదాలు చేశారు. జేపీఎస్ నాయకుడు నాగన్న మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు స్వామిదాసు, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

పదిలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా దత్తత అధికారులను ప్రభుత్వం నియమించిందని ఎంపీడీవో రాముడు, ఎంఈవో-1 రామచంద్రుడు పేర్కొన్నారు. జీవీఆర్ ఉన్నత పాఠశాలలను సోమవారం అధికారులు పరిశీలించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి విద్యార్థి రోజు పాఠశాలకు రావాలన్నారు. రోజు ఒక సబ్జెక్టుకు సంబంధించి పరీక్ష నిర్వహించి మార్కులను అంతర్జాలంలో నమోదు చేయాలని తెలిపారు.

ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగిస్తూ కొత్త చట్టాన్ని తేవడం దారుణమని సీపీఎం నేత పంపన్నగౌడ్ అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం సోమప్ప కూడలిలో ధర్నా

సోమప్ప కూడలిలో ధర్నా చేస్తున్న వామపక్షాలు

నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రంగన్న, సీపీఎం గోవింద, రాముడు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రంగన్న, రాజు, ప్రసాద్, రాజేష్, రామదరెడ్డి, దాదా, గౌడ, ఏసేపు, నల్లన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భవనాలకు అనుమతి లేకుంటే చర్యలు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా భవనాలను నిర్మిస్తే చర్యలు తప్పవని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మంత్రాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని వాణిజ్యానికి ఉపయోగించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా భవనాలను నిర్మిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు.

జూడోలో కేజీబీవీ చిన్నారులకు పతకాలు

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో గూడూరు కేజీబీవీ విద్యార్థులు పతకాలతో సత్తాచాటారు. కర్నూలు నగర శివారులో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాఠశాల పీఈటీ నజీమ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. బాలికల విభాగంలో పి.స్వరూపరాణి వెండి పతకం, సి.సోని కాంస్య పతకం పొందారు. పతకాలు సాధించిన విద్యార్థులను కేజీబీవీ ప్రిన్సిపల్ జరీనా, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పతకాలు అందుకున్న విద్యార్థులతో పీఈటీ నజీమ, అధికారులు

క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు

కోడమూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో విద్యార్థులు పాల్గొని మొదటి, ద్వితీయ స్థానాల్లో పతకాలు సాధించారని వర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పర్వీన్ బాను అన్నారు. సోమవారం కోడుమూరు మండలంలోని వర్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులతో ఉపాధ్యాయుల బృందం

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలో శ్రీకాంత్ ద్వితీయ స్థానం, సుచిత్ర నాల్గో స్థానం సాధించగా, రాష్ట్ర స్థాయి అండర్-19 బ్యాడ్మింటన్ విభాగంలో అరుణ, నెట్‌బాల్ క్రీడల్లో హర్షవర్దన్, వెయిట్ లిఫ్టింగ్ అండర్-19లో పలువురు గెలుపొందినట్లు పీడీ రవూఫ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

కోసిగి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఆహార ధాన్యాలు, కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి

కూరగాయలు చూపిస్తున్న ఏవో వరప్రసాద్, ఎంపీడీవో మహబూబ్ బాషా

వరప్రసాద్, ఎంపీడీవో మహబూబ్ బాషా అన్నారు. సోమవారం కోసిగిలోని మండల వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏపీ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలు, ఆహార ధాన్యాల ప్రదర్శన నిర్వహించారు.

జూదరులపై కేసు నమోదు

కోడుమూరు, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కె. నాగలాపురం స్టేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామ శివారులో జూదం ఆడుతూ పట్టుబడిన 11 మందిపై కేసు నమోదు చేసినట్లు సోమవారం కె.నాగలాపురం ఎస్సై అఖిల్ కుమార్ తెలిపారు. వారి నుంచి రూ.1,41,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అసంపూర్తి నిర్మాణాలతో అవస్థలు

సి.బెళగల్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు రెండో విడతలో భాగంగా గత వైకాపా ప్రభుత్వం నిధుల మంజూరుతో 6 అదనపు గదుల నిర్మాణాలు పైకప్పు వేసి పూర్తి చేశారు. కింద రెండు గదులకు రంగులు వేసి అసంపూర్తిగా వదిలేశారు. అప్పటి నుంచి అదనపు గదుల భవనాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఆరుబయట విద్యార్థులకు బోధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది పాటు నిధులు వెచ్చించి పూర్తి చేస్తే వినియోగంలోకి తెచ్చేందుకు వీలు అవుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సి.బెళగల్

తవ్వారు.. వదిలేశారు

భూగర్భ మురుగు కాలువ కోసం తవ్విన గుంతలు నరకం చూపిస్తున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్‌లో బయటకు వెళ్లే దారిలో సీసీ రోడ్డును తవ్వారు. తవ్విన రోడ్డులో కంకర రాళ్లు, గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం రహదారి నుంచి మెయిన్ బజార్, కోర్టు, ఇతర ప్రాంతాలకు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. గుంతలతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

కాలు జారితే కాలువలోకే

సుంకేసుల జలాశయం నుంచి కేసీ కాలువకు నీటి విడుదల కొనసాగుతోంది. దీంతో కేసీ కాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రవాహం నీటిలో చేపలు వస్తుండటంతో వాటిని పట్టేందుకు యువత ఉత్సాహం చూపుతున్నారు. ప్రమాదకరంగా కాలువ అంచుల్లో పలువురు గాలాలతో చేపలు పట్టేందుకు బారులు తీరారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వేట సరదా ప్రాణం మీదకు తెస్తుంది. -న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

రహదారిపై మురుగు.. రాకపోకలకు ఇబ్బంది

మండలంలోని ఎస్.నాగలాపురంలో గంజహళ్లికి వెళ్లే రహదారిపై మురుగు, కుళాయి నీరు ప్రవహిస్తోంది. మురుగునీరు పారి రహదారి గుంతలు పడింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారి నుంచి గంజహళ్లి, బైలుప్పల, తెర్నేకల్ తదితర గ్రామాలకు ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరుగుతుంటాయి. రహదారిపై మురుగు చేరకుండా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

గణిత పితామహుడు రామానుజన్

కోసిగి కేజీబీవీ పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ షబానా, ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ సేవలు స్ఫూర్తిదాయకమని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ గణిత పితామహుడు రామానుజన్ అని కొనియాడారు. పిన్న వయస్సులోనే త్రికోణమితిలో అసాధారణ నైపుణ్యాన్ని కనబరిచారని తెలిపారు.

గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

పెద్దకడబూరు: గణిత ప్రాజెక్టులను పరిశీలిస్తున్న నిర్వాహకులు గోవిందరెడ్డి

గూడూరులో విద్యార్థుల ప్రదర్శన

ఉపాధి హామీకి పాత పేరే కొనసాగించాలి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: పాత పేరునే ఉపాధి హామీ పథకానికి కొనసాగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో నూర్జహాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి పనులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గాబ్రియేలు, పెద్దమస్తాన్, దేవవరం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో నూర్జహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాస్కర్ యాదవ్ తదితరులు

అధిక రుణాలు అందించడమే లక్ష్యం

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతులకు, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా రుణాలు అందించడమే లక్ష్యమని స్టేట్‌బ్యాంకు డీజీఎం మాణిక్యాంబ స్పష్టం చేశారు. పట్టణంలో సోమవారం అన్నదాత ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె ప్రసంగిస్తూ రైతులు సకాలంలో వడ్డీ, రుణాలు చెల్లిస్తే ఉపయోగం ఉంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సిద్ధి, నారీశక్తి పథకం కింద తక్కువ వడ్డీకి పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీబీ మేనేజర్ మహేశ్వరరెడ్డి, ఆకాష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం 40 ఏళ్లుగా బ్యాంకులో ఖాతాదారుడిగా లావాదేవీలు నిర్వహిస్తున్న హరినారాయణరెడ్డికి, ఇతర రైతులను సన్మానించారు.

అన్నదాత ఉత్సవాల్లో ప్రసంగిస్తున్న స్టేట్‌బ్యాంకు డీజీఎం మాణిక్యాంబ

సాగులో భూసార పరీక్షల ఫలితాలు కీలకం

నందవరం, న్యూస్‌టుడే: ప్రతి రైతు మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిణి హేమలత సూచించారు. సోమవారం నందవరం వ్యవసాయ కార్యాలయంలో ఏవో సరిత ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు, పంటలు వేసుకోవడం వల్ల మంచి దిగుబడులు సాధించవచ్చని అన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న హేమలత

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలాంటి రసాయనిక ఎరువులు ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయం చేయడంపై పొదుపు మహిళలు, రైతులకు జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మంత్రాలయం పొదుపు భవనంలో సోమవారం ఏపీఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సమైఖ్య అధ్యక్షులు సీతాబాయి, ఉపాధ్యక్షులు మల్లీశ్వరి ప్రకృతి వ్యవసాయం, రసాయనాలు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాంతరాజు, ఏఈవో తిరుమల రెడ్డి, పొదుపు సంఘం సీసీలు రామలింగప్ప, చాముండేశ్వరి, కాజాఉసేన్, బసన్న, రామాంజినేయులు పాల్గొన్నారు.

రసాయనాలపై పొదుపు మహిళలకు వివరిస్తున్న మాస్టర్ ట్రైనర్ లత

పేదలకు ఆపన్న హస్తం

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలకు ఆపన్న హస్తం అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలోని 11 మంది లబ్ధిదారులకు రూ. 5,91,893 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో అందజేశారు.

చెక్కులు తీసుకున్న వారితో ఎమ్మెల్యే దస్తగిరి

పథకం నిర్వీర్యం చేస్తే సహించం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో నిర్వీర్యం చేయాలని చూస్తే సహించమని సీపీఎం సీనియర్ నాయకులు గపూర్మియా, మండల కార్యదర్శి రాజు విమర్శించారు. సోమవారం కోడుమూరు పట్టణం కోట్ల సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు.

మృత్తికా బృందావనానికి పల్లకి సేవ

మంత్రాలయం గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రీమఠంలో మృత్తికా బృందావనానికి సోమవారం బంగారు పల్లకి సేవ అశేష జనవాహిని మధ్య వైభవంగా నిర్వహించారు. స్వామి బృందావనాన్ని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో శ్రీమఠం సందడిగా మారింది. ఉదయం మృత్తికా బృందావనాన్ని వెండి సింహాసనంపై ఉంచి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బంగారు పల్లకిలో వెండి ఉంచి శ్రీమఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు. సహాయ పీఆర్వో వ్యాజరాజాచార్, మఠం అర్చకులు శ్రీకాంత్ అర్చక్, శ్రీనాథ్ అర్చక్ మఠం సిబ్బంది పాల్గొన్నారు. గురుస్వామి, భక్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు.

శ్రీమఠంలో బంగారు పల్లకి సేవలో భక్తులు

పేద విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చదవాలనే జిజ్ఞాస, ఆటల్లో రాణించాలనే ఉత్సాహంతో గ్రామీణ విద్యార్థులు రాణిస్తున్నారు. వసతి గృహంలో ఉంటూ సర్కారు పాఠశాలలో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్నారు. పాఠశాలల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో సత్తాచాటి క్రికెట్, వాలీబాల్‌లో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. అమడగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు అనంతయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు అక్రమ్ సహకారంతో క్రీడల్లోనూ పతకాలు సాధిస్తున్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తున్నారు.

రాష్ట్ర స్థాయిలో రాణిస్తూ..

మట్టిలో మాణిక్యం

కర్నూలు మండలం దుద్యాలకు చెందిన భాస్కర్, సావిత్రమ్మలు వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్నారు. వీరి కుమారుడు పవన్ వసతి గృహంలో ఉంటూ 10వ తరగతి చదువుతున్నాడు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో గత నెలలో జిల్లాస్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. గుంటూరు జిల్లా సూర్యలంకలో జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో సత్తా చాటాడు. దాంతో జిల్లా జట్టు 3వ స్థానంలో నిలిచింది. ప్రశంసా పత్రం అందుకున్నాడు. భవిష్యత్తులో పోలీసు అధికారి ఉద్యోగం సాధించి ప్రజలకు సేవలందిస్తానని తెలిపాడు.

క్రికెట్‌లో సత్తా చాటి

అమడగుంట్లకు చెందిన పవన్, వెంకటేశ్వరమ్మల కుమారుడు భాగ్యరాజు 9వ తరగతి చదువుతున్నాడు. ఆటలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. తండ్రి ప్రైవేటు ఆసుపత్రిలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. భాగ్యరాజు వాలీబాల్, క్రికెట్‌లో రాణిస్తున్నాడు. గత నెలలో ఎస్‌జీఎఫ్ నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్‌లో పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. గుంటూరులో నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు తరపున మెరుపులు మెరిపించాడు. దాంతో జట్టు 2వ స్థానంలో నిలిచింది. ప్రశంసా పత్రం సొంతం చేసుకున్నాడు. భవిష్యత్తులో క్రికెట్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే తన లక్ష్యమని భాగ్యరాజు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

సి.బెళగల్, న్యూస్‌టుడే: పదో తరగతి 100 దినాల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా ఎంఈవో జ్యోతి పోలకల్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ గోనెగండ్లలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు వేతనాలు మంజూరు చేసినట్లు సర్పంచి హైమావతి సోమవారం తెలిపారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో తహసీల్దారు వెంకటలక్ష్మీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. 8 వినతులు అందినట్లు తహసీల్దారు తెలిపారు.

మంత్రాలయం గ్రామీణ, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి మఠం ఆవరణలో వైద్య సిబ్బంది భక్తుల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మెడికల్ ఆఫీసర్ సురేశ్ ఆధ్వర్యంలో సీహెచ్‌వో పీరానాయక్, ఏఎన్ఎం నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్త రామలక్ష్మీ, లక్ష్మీబాయిలు పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి

చిన్నారికి చుక్కల మందు వేస్తున్న అదనపు సంచాలకులు అనిల్‌కుమార్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఐదేళ్లలోపు వయసున్న ప్రతి చిన్నారికి కచ్చితంగా పోలియో చుక్కలు వేయాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అదనపు సంచాలకుడు అనిల్‌కుమార్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. నగరంలోని శ్రీరామ్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డీపీఎంఓ డాక్టర్ శైలేశ్‌కుమార్, డాక్టర్ నందిని, డీపీఓ విజయ్‌కుమార్, ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తూకాలు వేసే సమయంలో అప్రమత్తం

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : వ్యవసాయ ఉత్పత్తులను తూకాలు వేసే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, కాటాల్లో వ్యత్యాసం ఉంటే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి సూచించారు. నగరంలోని మార్కెట్ యార్డులో పంట ఉత్పత్తుల తూకాలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : ?: చాణిక్యపురి కాలనీ, సప్తగిరి నగర్‌లలో మురుగు కాలువలు వ్యర్థాలతో పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - సందీప్
?: లక్ష్మీపురం, పందిపాడులో దోమల బెడద అధికంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - స్థానికులు
✓: కాలువలు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. - నగరపాలక అధికారులు

క్విజ్ పోటీలతో మెదడుకు పదును

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : క్విజ్ పోటీలు విద్యార్థుల మెదడుకు పదును పెడతాయని ఐడియల్ పాఠశాల కరస్పాండెంట్ అమీర్ అజీజ్ పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా పాతబస్తీలోని ఐడియల్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. విజేతలైన షయాన్, హజీర, మహమ్మద్ జైద్, ఆయాజ్‌కు కరస్పాండెంట్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

విజేతలతో ఐడియల్ పాఠశాల ఉపాధ్యాయులు

క్విజ్ పోటీల్లో విద్యార్థులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా విలిల్‌నగర్‌లోని గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో సోమవారం క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.రిజ్వానా (తొమ్మిదో తరగతి), వి.చరణ్ (ఏడో తరగతి), ఎల్.జశ్వంత్‌రెడ్డి (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ డి.మిన్నెల్లా బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపి బహుమతులు అందుకుంటున్న విజేతలు

పోటీల్లో పాల్గొన్న గుడ్‌షెప్పర్డ్ పాఠశాల విద్యార్థులు

రూ.లక్షల వ్యయం.. మొక్కలు మాయం

విభాగినులు కళావిహీనం

- నిర్వహణ లోపంతో కనుమరుగవుతున్న పచ్చదనం
- నగరంలో దారితప్పిన సుందరీకరణ పనులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు సుందరీకరణ పేరుతో నిధులను నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. నిధులు వ్యయం చేసే వరకే మా పని అన్నట్లు వ్యవహరిస్తూ.. తర్వాత నిర్వహణను గాలికొదిలేస్తున్నారు. ఫలితంగా చేసిన పనులు కొంతకాలానికి ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. కూడళ్లు, విభాగినుల మధ్యలో రూ.లక్షల వ్యయం చేసి పూల మొక్కలు, ఇతర రకాల నాటించారు. అవి కొన్నాళ్లకే ఎండిపోయాయి. ఇలా పలుమార్లు నాటిస్తున్నారే గాని సంరక్షించడం లేదు. మొక్కల పేరుతో పెద్దఎత్తున నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

సంరక్షణ లేక ఎండిపోయాయిలా.

కొన్ని నెలల కిందట కర్నూలు-బళ్లారి రోడ్డులో వై.జంక్షన్ నుంచి రేడియో స్టేషన్ మీదుగా పెద్దపాడు వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర డివైడర్లపై పూల మొక్కలు, ఇతర రకాల మొక్కలు నాటించారు. ఇందుకోసం రూ.లక్షల్లో వ్యయం చేశారు. తర్వాత వాటి సంరక్షణపై దృష్టి పెట్టలేదు. వాటికి నీరు పోయకపోవడంతో 95 శాతం మొక్కలు ఎండిపోయాయి. వాటి స్థానంలో పిచ్చి మొక్కలు మొలిచాయి.

☛ నగర పరిధిలో ఈ ఏడాది నవంబరు నాటికి 30 వేల మొక్కలు నాటించనున్నట్లు అధికారులు ప్రకటించారు. అరకొరగా నాటి చేతులు దులిపేసుకున్నారు. వాటి సంరక్షణను కూడా పట్టించుకోకపోవడంతో చాలావరకు ఎండిపోయాయి. విభాగినులు, కుండీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

☛ నగరంలో పలు ప్రాంతాల్లో కుండీలను ఏర్పాటు చేసి పూల మొక్కలు నాటించారు. ప్రస్తుతం చాలా కుండీలు ఖాళీగా మిగిలాయి. రోజూ నీరు పోయని కారణంగా చాలావరకు ఎండిపోయాయి.

☛ విభాగినులపై నాటిన మొక్కలను నీరందించేందుకు గతంలో కొన్ని ప్రాంతాల్లో రూ. 50 లక్షలకు పైగా వెచ్చించి డ్రిప్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. పరికరాలు, పైపులు పాడైపోయి ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది.

దారంతా ధూళి.. ఎలా ప్రయాణించాలి



ఇది నగరంలోని బళ్లారి రహదారిలో రేడియోస్టేషన్‌కు ఎదురుగా ఉన్న పార్థసారథినగర్‌కు వెళ్లే 80 అడుగుల రోడ్డు. ఈ మట్టిరోడ్డులో వెళ్లేందుకు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. గుంతలమయమైన ఈ రోడ్డుపై వాహనాలు ప్రయాణించిన సమయాల్లో పెద్దఎత్తున దుమ్ము రేగుతోంది. వెనక ప్రయాణించే ద్విచక్ర వాహనదారుల కళ్లలో దుమ్ముపడి ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షాకాలంలో దారంతా బురదమయం అవుతుంది. ఇదే రోడ్డులో రిచ్‌మండ్ విలాస్, ఇతర కాలనీలకు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. నగరపాలక అధికారులు స్పందించి సీసీరోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.
– ఈనాడు, కర్నూలు

మార్గబిలం.. ప్రమాదకరం



కల్లూరులో మార్గబిలం ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి మధ్యలో ఉన్న దీనిపై మూతలేదు. స్థానికులు కాంక్రీటు వ్యర్థాలు, దిమ్మెను అడ్డుగా పెట్టారు. దీనివల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు సకాలంలో దీనిని గుర్తించలేక ప్రమాదాల బారినపడుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి దీనిపై మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. నగర పరిధిలోని మాధవనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని ప్రజలు పలు సమస్యలపై వినతులను అందజేశారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.


ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి వినతిపత్రాలు ఇస్తున్న ప్రజలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ ఆర్జీవీ కృష్ణ ఆయా విభాగాల అధికారులకు సూచించారు. నగరంలోని ఎస్బీఐ కాలనీలో ఉన్న నగరపాలక సమావేశ భవనంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి 17 అర్జీలు స్వీకరించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని నమోదు చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : మండల స్థాయిలో ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని రిజిస్ట్రేషన్ చేయాలని కలెక్టర్ డా.సిరి తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి సోమవారం ఆమె జిల్లా, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. మండలాల్లో అర్జీల రిజిస్ట్రేషన్ చాలా తక్కువ ఉండటంపై సంబంధిత మండలాల తహసీల్దార్లను ప్రశ్నించారు. కల్లూరు, ఓర్వకల్లు, కర్నూలు రూరల్ తహసీల్దారు కార్యాలయాల్లో ఎక్కువ అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. హనుమాన్ ప్రాజెక్టులో భాగంగా కోతుల బెడద నివారించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం


లబ్ధిదారులతో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కోడుమూరు నియోజకవర్గానికి చెందిన 11 మందికి సీఎం సహాయ నిధి నుంచి అందిన ఆర్థిక సాయం చెక్కులను సోమవారం ఆయన తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలో 75 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 40.46 లక్షల విలువైన ఆర్థికసాయం చెక్కులను సోమవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


సీఈవో రామాంజినేయులుకు వినతిపత్రం అందజేస్తున్న సహకార ఉద్యోగ సంఘం నాయకులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సహకార సంఘాల ఉద్యోగుల వేతన సవరణ చేయాలని ఉద్యోగ సంఘం జేఏసీ నాయకులు షరీఫ్‌బాషా, వీరభద్రుడు, ఖాజామొహిద్దీన్, రెహమతుల్లా, మహేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ధర్నాచౌక్ వద్ద నిరసన దీక్షలు కొనసాగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలన్నారు. 2019 తర్వాత విధుల్లో చేరిన వారిని క్రమబద్ధీకరించాలన్నారు. అనంతరం కేడీసీసీ బ్యాంకు సీఈవో రామాంజినేయులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరసింహమూర్తి, గిడ్డయ్య, రాజేశ్, సహకార ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధితో కొత్త జీవితం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నాటుసారా తయారీదారులు నేర ప్రవృత్తిని వదిలి ప్రత్యామ్నాయ ఉపాధితో కొత్త జీవితానికి నాంది పలకాలని ఉమ్మడి జిల్లా ఆబ్కారీశాఖ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు సూచించారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా తొలి విడతలలో పదిమంది నాటుసారా తయారీ, విక్రయదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించిన ఆబ్కారీశాఖ అధికారులు త్వరలో మరికొందరు బంగారుపేట వాసులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం వారు బంగారుపేటలో కాలనీ వాసులతో సమావేశమయ్యారు. సారా తయారీదారుల పేర్లు, వివరాలు సేకరించారు. స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ, ఇతర సామాజిక వృత్తులపై అవగాహన కల్పించి వారి ఆసక్తి, అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆ శాఖ జిల్లా అధికారి సుధీర్‌బాబు, సహాయ పర్యవేక్షణాధికారులు రాజశేఖర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కష్టించి చదవాలి


ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులతో ట్రస్టు సభ్యులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు లక్ష్య సాధన కోసం కష్టించి చదవాలని ఐఏఎస్ మురళీధర్‌రెడ్డి సూచించారు. నగరంలోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జి.పుల్లారెడ్డి ఛారిటీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా సంస్థలు ఇచ్చే ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది 172 మంది ఇంటర్ విద్యార్థులకు సుమారు రూ. 38 లక్షలు ఉపకార వేతనాలు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ రాఘవరెడ్డి, ట్రస్టీ ఏకాంబర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఆర్థిక సాయం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : డిసెంబరు 7వ తేదీన గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీల్లో పెద్దపాడు చిల్డ్రన్ హోమ్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.వెంకటలక్ష్మి ఉత్తమ ప్రతిభ చూపింది. ఈ విద్యార్థినికి సెయింట్ జీసస్ స్పోర్ట్స్ చిల్డ్రన్ డెవలప్‌మెంట్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా.ఎ.సిరి చేతులమీదుగా రూ.10 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు.

కళాకారులకు సహకరించాలని వినతి


కలెక్టర్ డా.సిరిని సత్కరిస్తున్న కళా సమితి కార్యదర్శి ఎలమర్తి రమణయ్య, అంకయ్య

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : జిల్లాలోని కళాకారులకు సహకరించాలని తెలుగు కళా సమితి సభ్యులు కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం వారు కలెక్టర్ డా. సిరిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. జిల్లాలోని కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కళా సమితి కార్యదర్శి ఎలమర్తి రమణయ్య, నంది పురస్కార గ్రహీత గుర్రపుశాల అంకయ్య, గోవిందరాజులు పాల్గొన్నారు.

పటాలంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

చీరలు పంపిణీ చేస్తున్న దళాధిపతి దీపికాపాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని సోమవారం రాత్రి స్థానిక ఏపీఎస్పీ రెండో పటాలంలో సెమీ క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించారు. దళాధిపతి దీపికాపాటిల్ కేకు కోశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పాస్టర్లు ఏసు బోధనలు వినిపించారు. అదనపు దళాధిపతి నాగేంద్రరావు, సహాయ దళాధిపతులు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

సామాజిక సేవల్లో భాగస్వాములవ్వాలి


మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి సూచించారు. స్థానిక న్యాయ సేవా సదన్‌లో సోమవారం ఆయన పలు పరిశ్రమలు, బ్యాంకులు, లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. కంపెనీల చట్టం-2013 ప్రకారం సంస్థలు తమ లాభాల్లో కొంత మొత్తాన్ని సమాజం, పర్యావరణ పరిరక్షణ ఇతర సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాలని చెప్పారు. విద్యా, ఆరోగ్యం, పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు నిధులు ఇవ్వాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే వీల్ ఛైర్లు, వినికిడి పరికరాల పంపిణీ వంటి కార్యక్రమాలకు సహాయం అందించాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు.

వందశాతం ఫలితాలు సాధించాలి


మాట్లాడుతున్న సాంఘిక సంక్షేమశాఖ సాధికారత అధికారిణి రాధిక

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లోని పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదివి వందశాతం ఫలితాలు సాధించాలని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాధిక సూచించారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో కర్నూలు డివిజన్‌లోని సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఏఎస్‌డబ్ల్యూవో మద్దిలేటి అధ్యక్షతన సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాజశేఖరప్ప, హిమకుమార్, సుధాకర్, లక్ష్మీనర్సయ్యలు ఆంగ్లం, గణితం, తెలుగు, సైన్స్ పాఠ్యాంశాలను తక్కువ సమయంలో ఎలా సన్నద్ధం కావాలో వివరించారు. కార్యక్రమంలో మోటివేటర్స్ మహేంద్ర, గోపిచంద్, వసతిగృహ అధికారులు సులోచన, రజని, సుంకన్న, ప్రమీలారాణి, వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఈనెల 31వ తేదీ వరకు సెలవులపై వెళ్లారు. దీంతో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణను ఇన్‌ఛార్జి నగరపాలక కమిషనర్‌గా (ఎఫ్ఏసీ) నియమిస్తూ పురపాలక శాఖ సంచాలకులు పి. సంపత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

కల్లూరు గ్రామీణ : రాజ్ విహార్ కూడలి సమీపంలోని అంబేడ్కర్ భవన్ వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు క్రిస్మస్ సందడే సందడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాతీయ ఎస్సీ, ఎస్టీ ఐక్య సమితి అధ్యక్షుడు రెడ్డి పోగు రాజ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థలోని అకౌంట్స్ విభాగంలో ఎగువ శ్రేణి సహాయకునిగా పనిచేస్తున్న పి.మల్లికార్జునను మాతృ సంస్థకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలోని ఖజానా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయన డిప్యుటేషన్‌పై నాలుగేళ్లుగా కర్నూలు నగరపాలకలో పనిచేస్తున్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక పరిధిలోని 39వ వార్డు సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. అతను అవినీతికి పాల్పడుతున్నారని.. ప్రజలు చేసిన సంతకాలతో కూడిన లేఖను జతపరిచి పంపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సి.హెచ్.సుందరయ్యపై అక్రమ సస్పెన్షన్‌ను రద్దుచేసి తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్‌ఖాన్, దివాకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : జనవరి 4న విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ప్రభాకర్, న్యూసిటీ కార్యదర్శి రాధాకృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 10వ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అల్పాహారం, స్నాక్స్ అందించేందుకు చర్యలు తీసుకోవాలంటూ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా సమితి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

రజిత.. ఫుట్‌బాల్ విజేత

ట్రోఫీతో రజిత

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్న అధ్యాపకుల మాట.. రజితను ఆటల బాట పట్టించింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పట్టుదలతో ఫుట్‌బాల్ క్రీడ నేర్చుకుని.. కఠోర సాధనతో పట్టు సాధించింది. వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు చేయూత పోటీల్లో ప్రతిభ చూపుతోంది. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రశంసలు అందుకుంటోంది.

☛ కర్నూలు నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న రజిత స్వగ్రామం బురాన్‌దొడ్డి. బీసీ వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్న ఈమె నాలుగేళ్లుగా ఫుట్‌బాల్ క్రీడ సాధన చేస్తోంది. డిగ్రీ కళాశాల మహిళల ఫుట్‌బాల్ జట్టుకు ఆడుతూ పోటీల్లో రాణిస్తోంది.

మైదానంలో మెరుపులు

★ 2023 సెప్టెంబరు 23వ తేదీన కర్నూలు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఉమ్మడి రాష్ట్రాల ఆహ్వానిత ఫుట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి జట్టుకు విన్నర్ ట్రోఫీ అందించింది. ★ 2024 ఆగస్టు 28న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఫుట్‌బాల్ పోటీల్లో జట్టును నాలుగో స్థానంలో నిలిచింది. ★ 2024 డిసెంబరు 26న అలగప్ప విశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణ మండలం మహిళల ఫుట్‌బాల్ టోర్నీలో క్లస్టర్ విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ★ 2025 డిసెంబరు 10న కర్నూలు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన క్లస్టర్ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ జట్టుకు ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించింది. ★ ఈనెల 28 నుంచి 2026 జనవరి 3వ తేదీ వరకు అలగప్ప విశ్వవిద్యాలయ మైదానంలో జరిగే దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనే క్లస్టర్ వర్సిటీ జట్టుకు ఎంపికైంది. వ్యాయామ అధ్యాపకుడు శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో సాధన చేస్తోంది.

రామానుజన్ జీవితం స్ఫూర్తిదాయకం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : శ్రీనివాస రామానుజన్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మమ్మ పేర్కొన్నారు. దూపాడు సమీపంలోని డా.కేవీ సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు : మహనీయుల అడుగుజాడల్లో నడిచినప్పుడే ప్రతి విద్యార్థికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఓర్వకల్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు.

రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నాగరాజు యాదవ్‌ను సన్మానిస్తున్న భాజపా నాయకులు

ఎన్డీఏతోనే బీసీలకు న్యాయం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఎన్డీఏ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా నూతన ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగరాజు యాదవ్‌ను స్థానిక మద్దూరు నగర్‌లో భాజపా నాయకులు సోమవారం సన్మానించారు. నాయకులు కుర్ని వెంకటేశ్వర్లు, కర్నూలు సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పీటీ సాయిప్రదీప్ మాట్లాడుతూ.. కొన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు శ్రీరాములు యాదవ్, ఉమామహేశ్వరప్ప, జీఎస్ నాగరాజు, పవన్, సునీల్, బీసీ సంఘాల నాయకులు అయ్యన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు పట్టణం శరీన్‌నగర్‌లోని బేతేలు తెలుగు బాప్టిస్టు చర్చిలో సోమవారం చర్చి వార్షికోత్సవం, క్యాండిల్ లైటింగ్ సర్వీసు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎం.పాల్ అగస్టీన్ ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించారు. క్రీస్తు మార్గం అనుసరణీయమని చెప్పారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, GUNDALA MANASA GLORY, W/o. Suhail Gundala resident of H.No: 43-128E, Sreenivasa Nagar, Kurnool Town & District, A.P., India. Would like to inform general public that i have lost my original passport **(Passport No: R8521653, Dated: 28-12-2017 and Expires on 27-12-2027)** on while I was lost by me while white wasing of my house, Kurnool. Inspite of my best efforts, I am unable to trace it, and it is lost beyond recovery. if anyone find in kindly contact me:

9052977789

(c) eenadu

ఆలకించండి.. పింఛను ఇప్పించండి

నంద్యాల బొమ్మలసత్రం న్యూస్‌టుడే: పేదరికం, అనారోగ్యంతో జీవన పోరాటం చేస్తున్న వారు చేయూత కోసం ఎదురు చూస్తున్నారు. ఎలాంటి జీవనాధారం లేని తమకు పింఛను మంజూరు చేసి భరోసా కల్పించాలని వేడుకుంటున్నారు. అర్హతలు ఉన్నప్పటికీ పింఛను ఇవ్వడం లేదంటూ పలువురు దివ్యాంగులు సోమవారం కలెక్టరేట్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదు : అజీబి

మాది ఆత్మకూరు మండలం వడ్లరామాపురం గ్రామం. నాకు రెండవ సంతానం(కుమారుడు) సయ్యద్ మహమ్మద్ ముస్తఫాకు 12ఏళ్లు. పుట్టుకతోనే దివ్యాంగుడు. మాటలు రావు. నడవలేక మంచానికే పరిమితమయ్యాడు. ప్రస్తుతం రూ.6 వేల పింఛను వస్తుంది. గత 16 నెలల నుంచి రూ.15వేల ఫించను కోసం ఎన్నోసార్లు ప్రభుత్వ ఆసుపత్రులు, కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. వంద శాతం సదరం ధ్రువపత్రం ఉంది. మేము కూలి పనిచేస్తేనే పూట గడుస్తోంది. మా బాబు కోసం రోజూ ఒకరం కూలి పని చేయకుండా ఇంట్లోనే ఉంటూ సేవ చేస్తున్నాం. అధికారులు స్పందించి పింఛను ఇప్పించాలని కోరుతున్నాం.

అర్హతలున్నప్పటికీ ఇవ్వడం లేదు - జగదీశ్, నంద్యాల

నా పేరు జగదీశ్ ప్రైవేటు కంపెనీల్లో ఫుడ్ డెలివరీ చేస్తుండగా.. 2024లో రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో ఒక కాలును పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. నడవలేను. నాకు పింఛను, మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని కొన్ని నెలల నుంచి కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. ఎన్ని వినతులు ఇచ్చినప్పటికీ పింఛను మాత్రం ఇవ్వడం లేదు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పింఛను ఎందుకు ఇవ్వడం లేదో అధికారులు చెప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పింఛను, సైకిల్ ఇప్పించాలని కోరుతున్నారు.

అలసిన గుండెకు అవినీతి పోటు

ఈనాడు, నంద్యాల: ఉప ఖజానా కార్యాలయాలు అవినీతికి వేదికగా మారాయి.. అక్కడి సిబ్బంది చేయి తడపందే ఏపనీ చేయడం లేదు. ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయంలో ఒప్పంద ఉద్యోగుల జీతాల పేరిట రూ.కోట్లు కొల్లగొట్టిన ఉదంతం వెలుగులోకి వచ్చిన పది రోజుల్లోనే మరో అవినీతి వ్యవహారం బట్టబయలైంది. డోన్ ఉప ఖజానా కార్యాలయంలో పింఛను మంజూరు చేసేందుకు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌నాయక్ రూ.30 వేలు లంచం తీసుకుంటూ అనిశా అధికారుల వలలో చిక్కారు.

అనిశా వలలో సీనియర్ అకౌంటెంట్

■ విశ్రాంత ఉద్యోగి నుంచి డబ్బుల వసూళ్లు

డోన్ నేరవిభాగం, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ ఉప ఖజానా కార్యాలయంపై అనిశా (అవినీతి నిరోధక శాఖ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. సీనియర్ అకౌంటెంట్ లక్ష్మణ్‌నాయక్.. విశ్రాంత ఉద్యోగి శ్యామ్‌రాజ్ నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు అనిశా డీఎస్పీ సోమన్న తెలిపారు. అనంతపురానికి చెందిన శ్యామ్‌రాజ్.. డోన్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా పనిచేసి జూన్ 30న ఉద్యోగ విరమణ చేశారు. పింఛను, గ్రాట్యుటీ, ఇతర సదుపాయాలు పొందేందుకు లక్ష్మణ్‌నాయక్‌ను సంప్రదించారు.

పట్టుబడిన లక్ష్మణ్‌నాయక్‌ను చూపుతున్న అనిశా అధికారులు

పని పూర్తి చేయాలంటే రూ.40 వేలు లంచం ఇవ్వాలని లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. పని చేయకుండా కాలయాపన చేస్తుండటంతో రూ.30 వేలు ఇచ్చేందుకు శ్యామ్‌రాజ్ అంగీకరించారు. మరోవైపు బాధితుడు విషయాన్ని అనిశా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో శ్యామ్‌రాజ్ రూ.30 వేలు ఇస్తుండగా కాపుగాచిన అనిశా అధికారులను చూసిన లక్ష్మణ్‌నాయక్ బయటకు వెళ్లి డబ్బును మట్టిలో దాచి పెట్టాడు. అనిశా అధికారులు అదుపులోకి తీసుకుని విచారించగా.. మట్టిలో దాచిపెట్టినట్లు ఒప్పుకొన్నాడు. అతడి చేతనే బయటకు తీయించారు. అనిశా కోర్టులో మంగళవారం హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. సీఐలు కృష్ణయ్య, రాజాప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆడిట్ అధికారులపైనా విమర్శలు

ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయంలో అక్రమాలపై ఆడిట్ అధికారులు లోతుగా ఆరా తీయగా ఆ కార్యాలయంలో నాలుగైదేళ్లుగా నిబంధనలకు విరుద్ధంగా నిధులు పక్కదారి పట్టించినట్లు ప్రాథమికంగా తేలింది. ఈ నేపథ్యంలో గతంలో ఆడిట్ నిర్వహించిన అధికారుల పాత్రపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఖజానా కార్యాలయాల్లో దందా

- కర్నూలు జిల్లాలో 6, నంద్యాల జిల్లాలో 8 ఉప ఖజానా కార్యాలయాలున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు జీతాలు చెల్లించడం, పింఛన్ల మంజూరు తదితర బాధ్యతలు నిర్వహించే ఈ కార్యాలయాల్లోని అధికారులు, ఉద్యోగులు భారీగా సొమ్ము దండుకుంటున్నారు.
- ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారంటే పండగే. కమ్యుటేషన్, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితరాలు చెల్లించేందుకు భారీగా డిమాండు చేస్తున్నారు. అడిగిన మొత్తం ఇవ్వకుంటే కొర్రీలు పెడుతున్నారు.
- పింఛనర్లు ఏటా ఉప ఖజానా కార్యాలయానికి వెళ్లి తాము జీవించే ఉన్నామన్న పత్రాన్ని ఇవ్వాలి. దీనికీ డబ్బులు డిమాండు చేస్తున్నారు.
- ప్రభుత్వ ఉద్యోగులు.. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత 15 రోజుల్లో పింఛను, గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇవ్వాలని, లేకుంటే వారికివచ్చే మొత్తంపై వడ్డీ చెల్లించాలన్న నిబంధన ఉంది. ఆలస్యానికి కారణమైనవారే వడ్డీ మొత్తాన్ని చెల్లించాలన్న జీవో ఉంది.
- పింఛనర్లలో కొందరు ఆదాయపుపన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఫామ్-16ను తీసుకునేందుకు దూరప్రాంతాల నుంచి ఉప ఖజానా కార్యాలయాలకు రావాల్సి వస్తోంది. దీనిని ఇవ్వడంలోనూ నిర్లక్ష్యం చేస్తున్నారు.

కబడ్డీలో హసిని దూకుడు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: బనగానపల్లికి చెందిన దూదేకుల హసిని కబడ్డీలో దూసుకెళ్తున్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆమె ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి పశ్చిమ బెంగాల్‌లో జరిగే 51వ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యారు. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టంతో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మి సరస్వతి వద్ద శిక్షణ తీసుకున్నారు. రాష్ట్రస్థాయిలో సుమారు 25 పోటీల్లో పాల్గొని తనదైన శైలిలో జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలోనే తండ్రిని కోల్పోయారు. తల్లి టైలరింగ్ చేస్తూ ప్రోత్సహించడంతో కబడ్డీలో రాణిస్తోంది. 2023లో రాజస్థాన్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించింది. 2023లో తెలంగాణలో జరిగిన జూనియర్స్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంది.

కూలిన కుటుంబం

ముగ్గురు కుమార్తెలు, భార్యతో చక్రాల కుర్చీలో సుబ్బరాయుడు

కోవెలకుంట్లకు చెందిన 42 ఏళ్ల భవన నిర్మాణ కూలీ సుబ్బరాయుడు.. తన భార్య తులసమ్మతోపాటు ముగ్గురు కూతుళ్లను రెక్కల కష్టంతో పోషించేవారు. ఆర్థిక క్రేతం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి వెళ్లే సరికి కుడి చెయ్యి, కుడి కాలు పడిపోయాయి. వైద్యులు పక్షవాతంగా తేల్చారు. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యారు. అన్నం తినిపించడం దగ్గర నుంచి అన్ని పనులు భార్యనే చేస్తుంది. ఎటువంటి పొలం లేదు. కేవలం 50 గజాల చిన్న ఇల్లు మాత్రమే ఉంది. పెద్ద కుమార్తె విజయభార్గవిని ఉయ్యాలవాడ కేజీబీవీలో చేర్పించారు. మిగిలిన ఇద్దరు కుమార్తెలు 10 ఏళ్ల మిత్రవింద, తొమ్మిదేళ్ల సుజల ఇంటి పట్టున ఉండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ముగ్గురు ఆడపిల్లలు, మంచానికే పరిమితమైన భర్త పరిస్థితి దృష్ట్యా తులసమ్మ కూలీగా మారింది. తన కూలీ డబ్బులతోనే కుటుంబాన్ని పోషిస్తున్నారు. సుబ్బరాయుడు వైద్యానికి నెలకు రూ.5 వేల వరకు ఖర్చవుతుంది. ఎటువంటి ఆస్తులు లేని తమకు ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు. పింఛను కోసం గత ఆరేళ్లుగా తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా మంజూరు చేయలేదని సుబ్బరాయుడు వాపోయారు. పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

తెదేపా జిల్లా కార్యాలయ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గౌరు చరితారెడ్డి, నాయకులు

తెదేపా బలోపేతానికి కృషి చేస్తా

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. కర్నూలు కలెక్టరేట్ సమీపంలోని ఎన్టీఆర్ కూడలిలో సోమవారం ఆమె నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె తెదేపా జిల్లా కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ గౌరు చరితారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించారు.

ఎస్సార్బీసీ ఛీ

■ వైకాపా పాపం.. రైతులకు శాపం

■ రూ.268 కోట్లకు పెరిగిన అంచనాలు

ఈనాడు, నంద్యాల, అవుకు, సంజామల, న్యూస్‌టుడే: 1.90 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఎస్సార్బీసీ పనులు మధ్యలో ఆగిపోయాయి. సుమారు 18 ఏళ్ల కిందటే ఎస్సార్బీసీకి చెందిన అత్యధిక పనులు పూర్తిచేయగా 36, 37, 38 ప్యాకేజీల్లోని పనులు అప్పట్లోనే పెండింగులో ఉంచారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా మూడు ప్యాకేజీల పనులు వదిలేశారు. ఇవి పూర్తయితే సుమారు 29,200 ఎకరాలు సాగులోకి వచ్చేది.

సంజామల మండలం గిద్దలూరు వద్ద ఆగిపోయిన కాలువ పనులు

ఒట్టిపోయిన 12 వేల ఎకరాలు

ప్యాకేజీ 36, 37ల పరిధిలో చేపట్టాల్సిన పనులన్నీ నంద్యాల జిల్లాలోనే ఉన్నాయి. సంజామల, ఉయ్యాలవాడ మండలాల పరిధిలో కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం చేయాల్సి ఉంటుంది. ఆయా కొద్దిపాటి పనులు పూర్తిచేస్తే 12 వేల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుంది. దీంతోపాటు 37వ ప్యాకేజీ కింద పనులు పూర్తిచేస్తే ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలో 17,200 ఎకరాలకు నీరందుతుంది.

ప్రతిపాదనతోనే సరి..

పెండింగు పనులు పూర్తిచేయడానికి రూ.268 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనావేశారు. కేవలం 57 కి.మీ. మేర కాలువల నిర్మాణం చేస్తే మొత్తం 29,200 ఎకరాలకు నీరందుతుందని నిర్ధారించారు. గతంలో పంపిన ప్రతిపాదనలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా మార్చి వైకాపా హయాంలోనే నూతన ప్రతిపాదనలను పంపినా.. పనులకు మోక్షం కలగలేదు.

క్రమంగా పెరుగుతూ..

ఎస్సార్బీసీకి సంబంధించిన పనులన్నీ 2007లో పూర్తయ్యాయి. అప్పట్లోనే 57 కి.మీ.ల మేర కాలువలు నిర్మిస్తే కేవలం రూ.70 కోట్ల లోపు నిధులు సరిపోయేవి. నాడు ఆయా పనులు చేయకపోవడంతో వదిలేసిన కొద్దిపాటి పనుల విలువ క్రమంగా పెరుగుతూ ప్రస్తుతానికి రూ.268 కోట్లకు చేరింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోపాటు గుత్తేదారులకు బిల్లులన్నీ చెల్లించేశారు.

అగచాట్లు

ఎస్సార్బీసీ ప్రధాన కాలువ పనులు సంజామల మండలంలో పేరుసోముల గ్రామం వరకు పూర్తయ్యాయి. అక్కడి నుంచి ప్రధాన కాలువ పనులు చాలాచోట్ల పూర్తిచేయకుండా నిలిపివేశారు. ఫలితంగా మైలవరం జలాశయానికి రావాల్సిన నీరు రావడంలేదు. సంజామల, ఉయ్యాలవాడ మండలాల్లోని వేలాది ఎకరాలకు నీరందని దుస్థితి తలెత్తింది. అవుకు జలాశయం నుంచి ఎస్సార్బీసీకి పంపడానికి సాగునీరు అందుబాటులో ఉన్నా కాలువలు లేని కారణంగా ఆయకట్టుకు నీరివ్వలేని దుస్థితి నెలకొంది.

నిధులు పక్కదారి

ఎస్సార్బీసీ కింద కొన్ని పెండింగు పనులు ఉండగానే వాటిని అర్ధాంతరంగా నిలిపివేసి బిల్లులు చెల్లించడంపై పలు ఆరోపణలున్నాయి. గుత్తేదారుల నుంచి కొందరు నేతలు దండుకుని ఆయా చెల్లింపులన్నీ పూర్తయ్యేలా చేశారన్న విమర్శలు ఉన్నాయి. నాటి నేతల ధనదాహం కారణంగా నేడు సుమారు నాలుగు వేల మంది రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

పక్కలో ప్రాణ భయం!

కోవెలకుంట్ల నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే మార్గంలో భీమునిపాడు దాటాక కుందరవాగుపై ఉన్న వంతెన ప్రమాదాలకు నెలవుగా మారింది. ఈ వాగుపై 1932లో ఆంగ్లేయులు నిర్మించిన వంతెన కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో ప్రమాదకరంగా మారింది. వంతెన ఇరుకుగా ఉండటం, ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై రాకపోకలు సాగించాలంటే వాహనచోదకులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి ఈ వాగుపై నూతన వంతెన నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయి పతకాలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా 2025 సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బంది జాబితాను ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. అందులో నంద్యాల జిల్లాకు చెందిన పలువురు చోటు దక్కించుకున్నారు. వీరిని మూడు రకాల పతకాలతో పురస్కారాలు అందించనున్నారు. వెండి పతకం సాధించిన వారిలో మురళీధర్ రెడ్డి(ఆళ్లగడ్డ రూరల్ సీఐ), జింక మధుసుధాకర్(మహిళా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్), కాంస్య పతకం సాధించిన వారిలో ఏజీ మంజునాథ్(రిజర్వు సీఐ నంద్యాల), జె.సుబ్బారెడ్డి(ఏఎస్సై, బనగానపల్లి), షేక్ అబ్దుల్ వాహబ్(ఏఎస్సై ఆళ్లగడ్డ, యూపీఎస్), ఎ.గంగారావు(ట్రాఫిక్ కానిస్టేబుల్, నంద్యాల), ఎం.చిన్న మద్దిలేటి(కానిస్టేబుల్, సీసీఎస్, నంద్యాల), ఎం.మహమ్మద్ అన్వరుల్లా(కానిస్టేబుల్, బండిఆత్మకూరు) ఉన్నారు.

సూర్యడర్

■ కొర్రీలు పెడుతున్న బ్యాంకర్లు ■ 3,781 యూనిట్లే ఏర్పాటు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా కోటి సౌర విద్యుత్తు ఫలకాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పీఎం 'సూర్యఘర్ యోజన'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉమ్మడి జిల్లాలో వినియోగదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృత ప్రచారం చేశారు. పథకం వినియోగించుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నా బ్యాంకర్ల నుంచి సహకారం అంతంతమాత్రంగానే ఉంది. వివిధ కొర్రీలు పెట్టి పథకానికి తూట్లు పొడుస్తున్నారు.

యూనిట్ (కిలోవాట్)	వ్యయం (రూ.లక్షల్లో)	రాయితీ (రూ.వేలల్లో)
1	1	30
2	1.40	60
3	2.10	78

సదుద్దేశంతో శ్రీకారం చుట్టినా..

కర్నూలు జిల్లాలో 6,46,025, నంద్యాల జిల్లాలో 5,21,518 మంది గృహ విద్యుత్తు వినియోగదారులు ఉన్నారు. లోఓల్టేజీ సమస్యలు, విద్యుత్తు సరఫరాలో అవాంతరాలను అధిగమించడం.. రూ.వేల విద్యుత్తు బిల్లుల నుంచి ఉపశమనం పొందేందుకు కేంద్రం ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకు పరిశీలిస్తే నంద్యాల జిల్లాలో 2,200, కర్నూలు జిల్లాలో 1,581 యూనిట్లు మాత్రమే ఏర్పాటయ్యాయి. బ్యాంకుల ద్వారా రాయితీ రుణాలు ఇస్తున్నట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలవడం లేదు. వ్యాపారులు, ఉద్యోగులకు మాత్రమే బ్యాంకర్లు మంజూరు చేస్తున్నారు.

అడ్డంకులెన్నో..

- ఉమ్మడి జిల్లాలో పెద్దఎత్తున రైతులున్నారు. వీరు సోలార్ యూనిట్ల కోసం బ్యాంకర్లను సంప్రదిస్తే సిబిల్ స్కోర్, లావాదేవీలు, గతంలో తీసుకున్న రుణాలపై ఆరా తీస్తున్నారు. వ్యక్తిగత వివరాలు అడుగుతుండటంతో వీరు పథకానికి దూరమవుతున్నారు.
- ఇంటి యజమాని అంగీకరించకపోవడంతో అద్దె ఇంట్లో ఉన్నవారు పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.
- 60 ఏళ్లు దాటినవారికి రుణం ఇవ్వడం లేదు.
- కర్నూలు నగరంతోపాటు నంద్యాల, ఆదోని తదితర పట్టణాల్లో వేలాది బహుళ అంతస్తు భవనాలున్నాయి. ఇక్కడ ఎవరైనా యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని భావిస్తే అపార్టుమెంటులో నివసిస్తున్న 10 కుటుంబాల వారు సంతకాలు చేయాల్సి రావడం అడ్డంకిగా మారింది. ఇలా.. సూర్యఘర్‌కు వివిధ వర్గాలవారు దూరమయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 11,67,543 మంది విద్యుత్తు వినియోగదారులు ఉండగా.. వారిలో కనీసం 0.5 శాతం మందికి కూడా 'సూర్యఘర్' అందని పరిస్థితి నెలకొంది.

రూ.కోటి అవకాశం కోల్పోయినట్లే..

గ్రామంలో వంద శాతం ఇళ్లకు సౌర ఫలకాలు ఏర్పాటుచేస్తే.. కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంగా రూ.కోటి వరకు నిధులు విడుదల చేస్తుంది. కర్నూలు జిల్లాలో 484, నంద్యాల జిల్లాలో 489 గ్రామాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏ ప్రాంతంలోనూ ఈ అవకాశాన్ని వినియోగించుకోలేదు. గ్రామాలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని బ్యాంకులు రుణాలు ఇవ్వాల్సి ఉంది.

వసతిలో ముస్తాబు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో 'ముస్తాబు' కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ అలవర్చుకోవడానికి ఇది దోహదపడనుందని అధికారులు చెబుతున్నారు.

- ప్రతి వసతి గృహంలో ఒక ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేస్తారు. విద్యార్థులు శుభ్రమైన యూనిఫాం, పాదరక్షలు వేసుకోవాలి. తల దువ్వుకొని రావాలి. ముఖం శుభ్రంగా కడుక్కోవాలి. టాయిలెట్‌కు వెళ్లి వచ్చాక, భోజనానికి ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలి. వారపు పరిశుభ్రత చెక్‌లిస్టు ఆధారంగా ముస్తాబు స్టార్ పేర్లను ప్రదర్శిస్తారు.
- విద్యార్థుల నుంచి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నవారిని లీడర్లుగా నియమిస్తారు. వీరు రోజూ తోటి విద్యార్థుల పరిశుభ్రతను పరిశీలించి వసతిగృహ సంక్షేమ అధికారికి నివేదిస్తారు. నాయకులను వారానికి ఒకసారి మారుస్తారు. త్వరలో కాస్మొటిక్ కిట్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 172 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 27,076 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరంతా రోగాలబారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు.

'కరెంటోళ్ల జనబాట'

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నాణ్యమైన, నిరంతర విద్యుత్తు సరఫరా లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ జి.రాజకుమారి సోమవారం తెలిపారు. విద్యుత్తు సమస్యల నివారణకు టోల్‌ఫ్రీ నంబరు 1912, 1800, 425, 155, 333 లేదా వాట్సప్ నంబరు 91333 31912 ద్వారా సంప్రదించొచ్చని వివరించారు.

అర్జీని పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

తక్షణమే సమస్యలు పరిష్కరిస్తాం

బనగానపల్లి, న్యూస్‌టుడే: న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించారు. కొన్నింటికి అక్కడి నుంచే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రతి అర్జీని చదివి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూసే దశలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్తగా కొన్ని చట్టాలను తీసుకొస్తోందని తెలిపారు. అంతకు ముందు 108 సిబ్బంది మంత్రిని కలిసి సమస్యలు విన్నవించారు.

ఆరోగ్యం గజగజ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : గతంలో ఎన్నడూలేనివిధంగా సీమలో కనిష్ఠస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. వెన్నులో వణుకు పుట్టిస్తున్న చలితో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత 20 రోజులుగా కర్నూలు, నంద్యాల సర్వజన వైద్యశాలల్లోని జనరల్ మెడిసిన్, చర్మ, గుండె తదితర విభాగాలకు వాచ్చేవారి సంఖ్య రెట్టింపు అయ్యింది. పలువురు ఇన్‌పేషెంట్లుగా చేరి చికిత్స పొందుతున్నారు.

నంద్యాల బొమ్మలసత్రం: సర్వజన ఆసుపత్రిలో ఓపీ వద్ద బారులు

శిశువిలాపం

- చిన్నారుల విభాగం కిక్కిరిసిపోతోంది. ఇందులో ఎక్కువ మంది ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. కొందరు న్యుమోనియాతో అల్లాడుతున్నారు. జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతో వస్తున్నారు.
- తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులు.. అనారోగ్యంతో పుట్టిన వారి పరిస్థితి మరింత ఇబ్బందిగా ఉంటుంది. నెలలోపు వయసున్న శిశువులకు హైపోథర్మియా వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.
- వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఫ్యాన్లు, ఏసీలకు దూరంగా పిల్లలను పడుకోబెట్టాలి. స్వెటర్లు తొడగటం, కాళ్లకు సాక్సులు, చేతులకు గ్లౌజులు వేయాలి. చిన్నారులకు ఎట్టి పరిస్థితిలోనూ బయటి ఆహారం పెట్టకూడదు. చల్లని పానీయాలను దూరంగా ఉంచాలని వైద్యులు పేర్కొంటున్నారు.

చర్మంపొడి బారుతోంది

- చర్మ సంరక్షణకు ప్రత్యేకంగా మాయిశ్చర్స్ వాడాలి. ఆయిల్ సబ్బులు వినియోగించాలి. చలి రక్షణ దుస్తులు, మంకీ క్యాప్‌లు వాడాలి. వెరికోస్, సొరియాసిస్‌తో బాధపడేవారికి చర్మ సంబంధిత సమస్యలు అధికంగా వస్తాయి. ఈ నేపథ్యంలో ఉదయం, రాత్రివేళల్లో మాయిచర్స్ పూసుకోవాలి. చల్లని, వేడి నీటికంటే గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది.
- " వసతిగృహాల్లో ఉండేవారిలో ఎక్కువగా చర్మం పొడి బారుతూ ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే దురదలు, గజ్జి, తామర బారిన పడతారు. గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే మేలని" అసోసియేట్ ప్రొఫెసర్ డా.గౌతమి సూచించారు.

వణుకుతున్న పెద్దలు

- ఆస్తమా, సీవోపీడీ ఉన్న వృద్ధులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారు మరింత ఇబ్బంది పడుతున్నారు. వీటిని నియంత్రణలో ఉంచుకోకుంటే బ్రెయిన్ స్ట్రోక్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదముందని వైద్యులు చెబుతున్నారు.
- " వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు ఉదయం, రాత్రి వేళల్లో చలిలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఊపిరి ఆడని సమస్యలతో బాధపడేవారు ఇన్‌హేలర్లు అందుబాటులో ఉంచుకోవాలి. దోమలు, కీటకాలతో డెంగీ, వైరల్ జ్వరాల బారిన పడే ప్రమాదముంది. మధుమేహం, రక్తపోటుతో బాధపడేవారు తప్పనిసరిగా నియంత్రణలో ఉంచుకోవాలని" ప్రొఫెసర్ డా.లక్ష్మీబాయి తెలిపారు.

(c) eenadu

నేత్రపర్వంగా పల్లకి సేవ

ఉత్సవంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో యాగంటిపల్లి మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచి మహేశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.

వైభవంగా మల్లన్నకు వెండి రథోత్సవం

వెండి రథోత్సవంలో పాల్గొన్న ఆలయ సిబ్బంది

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లకు వైభవంగా వెండి రథోత్సవం జరిగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అర్చకులు సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. తర్వాత శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వెండి రథంపై కొలువుదీర్చారు. అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు చేసి మంగళహారతులు సమర్పించారు. ఆలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఈఎస్‌ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025'కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఈఎస్‌ఎల్' పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న 'ఈనాడు క్రికెట్' మంగళవారం ప్రారంభం కానుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా క్రికెట్ మ్యాచ్‌లకు కర్నూలు పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, కర్నూలు మెడికల్ కళాశాల మైదానాలు వేదిక కానున్నాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు క్రికెట్ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. తొలుత జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా పోటీలు జరగనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో — 23.12.2025 నేడు

- ఉదయం 8 గంటలకు జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ & టెక్నాలజీ, కర్నూలు V/s డా॥ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ, కర్నూలు
- ఉదయం 10 గంటలకు జీవీఆర్ & గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, డోన్ V/s ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, నంద్యాల
- మధ్యాహ్నం 12 గంటలకు శాంతిరామ్ మెడికల్ కాలేజ్, నంద్యాల V/s ప్రజ్ఞ డిగ్రీ కాలేజ్, ఆళ్లగడ్డ.

మెడికల్ కళాశాల మైదానంలో..

- ఉదయం 8 గంటలకు డా॥ కె.వి.సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు V/s శ్రీ శంకరాస్ డిగ్రీ కాలేజ్
- ఉదయం 10 గంటలకు శ్రీ విద్యా సాయి జూనియర్ కాలేజ్, మద్దికెర V/s ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కాలేజ్, బేతంచెర్ల
- మధ్యాహ్నం 12 గంటలకు గవర్నమెంట్ టౌన్ జూనియర్ కాలేజ్, కర్నూలు V/s కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కాలేజ్, ఆళ్లగడ్డ.

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో — 24.12.2025 రేపు

- నేటి ఉదయం 8 గంటలకు డా॥ కె.వి.సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఆత్మకూరు V/s వైష్ణవి డిగ్రీ కాలేజ్, డోన్
- మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కాలేజ్ V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, శ్రీశైలం.

మెడికల్ కళాశాల మైదానంలో..

- నేటి ఉదయం 8 గంటలకు కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కాలేజ్, దూపాడు V/s నారాయణ జూనియర్ కాలేజ్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు సీఎస్సీ కేవీఎస్సీ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నంద్యాల V/s కె.వి.సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కాలేజ్, నంద్యాల
- మధ్యాహ్నం 12 గంటలకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, దేవనకొండ V/s గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్, డోన్.

ప్రభుత్వ బడులను మోడల్ పాఠశాలలుగా చేయండి

మంత్రి నారా లోకేష్‌తో మాండ్ర

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా చేయాలని నంద్యాల పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్రశివానందరెడ్డి మంత్రి నారా లోకేష్‌కు విన్నవించుకున్నారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సోమవారం కలిసి నియోజకవర్గంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు చెప్పారు.

26 నుంచి గ్రామ సభలు

నంద్యాల పట్టణం , న్యూస్‌టుడే: వీబీ-జీ రాం జీ విధి విధానాలు తెలియజేయడంతోపాటు దీని కింద చేపట్టే పనులు తదితర విషయాల కోసం జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఈ సభల ద్వారా ప్రధానంగా నాలుగు రకాల పనుల గురించి వివరించనున్నారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసినప్పటి నుంచి అమలులోకి రానుంది.

ఫిర్యాదులపై విచారించి పరిష్కరిస్తాం

బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సునీల్ షొరాణ్

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో 94 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎస్పీ సునీల్ షొరాణ్ బాధితుల నుంచి స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడారు. ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

కొన్ని సమస్యలు..

- నంద్యాల పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రెండు సెంట్ల స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని రూ.3.5లక్షలు తీసుకుని.. రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని సాయిబాబానగర్‌కు చెందిన లక్ష్మీదేవి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.
- పొన్నాపురం గ్రామానికి చెందిన ఇద్దరి నుంచి 2014లో 3.952 స్థలం కొనుగోలు చేశామని.. సదరు స్థలాన్ని కొద్ది రోజుల క్రితం శుభ్రం చేసేందుకు వెళ్లగా అదనంగా డబ్బులు చెల్లిస్తేనే స్థలంలోకి రానిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన సత్యవతి ఫిర్యాదు చేశారు.
- జిల్లెల్ల గ్రామానికి చెందిన వ్యక్తి 40 రోజుల క్రితం పాలిచ్చే బర్రెను కొనుగోలు చేసి తీసుకెళ్లాడు. ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. ఇవ్వమని అడగ్గా బెదిరింపులకు పాల్పడుతున్నారని అయ్యలూరు గ్రామానికి వెంకటరమణ ఫిర్యాదు చేశారు.

ధాన్యం వ్యాపారితో డబ్బులు ఇప్పించాలని వినతి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: వెలుగోడు మండలం అబ్దులాపురం గ్రామానికి చెందిన రైతుల ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని రైతులు ఎస్పీ సునీల్ షొరాణ్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్న రైతులు ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ..అబ్దులాపురం గ్రామానికి చెందిన వంగాల వెంకటరామిరెడ్డి ద్వారా సుబ్రహ్మణ్యం గుప్తా, ఆయన భార్య కిరణ్మయి, అమర్‌నాథ్ రూ.3.68 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేశారని.. అందులో రూ.2.01కోట్లు చెల్లించారని తెలిపారు. ఎన్నిసార్లు అడిగినా మిగిలిన సొమ్ము చెల్లించడం లేదని పేర్కొన్నారు. అందరికి రావాల్సిన మొత్తానికి చెక్కులు పంపిణీ చేశారని.. బ్యాంకుకు వెళ్లగా చెక్కులు చెల్లలేదని తెలిపారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.4.89కోట్లు

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది, శివసేవకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు సోమవారం చంద్రావతి కల్యాణ మండపంలో జరిగింది. లెక్కింపులో రూ.4,89,38,741 భక్తులు హుండీల్లో కానుకలుగా సమర్పించినట్లు డిప్యూటీ ఈవో ఆర్.రమణమ్మ తెలిపారు. నగదుతోపాటు పలు విదేశీ కరెన్సీని కనుకలుగా సమర్పించారన్నారు. ఈ మొత్తం ఆదాయం 27 రోజుల్లో వచ్చినట్లు వెల్లడించారు.

గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

మాట్లాడుతున్న వెంకటప్ప

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప అన్నారు. పట్టణంలోని రామకృష్ణ పీజీ కళాశాలలోని సెమినార్ హాల్‌లో సోమవారం గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఎస్టీ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎస్టీ వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, వచ్చే ఏడాది వంద శాతం విద్యార్థులను చేర్చే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని వార్డెన్లకు సూచించారు. ఇక నుంచి ఎస్టీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివ ప్రసాద్, గిరిజన ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారులు బిల్లులు తీసుకోవాలి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: వినియోగదారులు కొన్న వస్తువులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని జిల్లా పౌరశాఖ అధికారి రవిబాబు, జిల్లా వినియోగదారుల అధ్యక్షుడు అమిర్‌బాషా, డిప్యూటీ తహసీల్దారు శేఖర్, జిల్లా విద్యాశాఖ సైన్స్ అధికారి సుందర్‌రావు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని కేఎస్‌ఎం పురపాలక పాఠశాలలో సోమవారం జాతీయ వినియోగదారులు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సైన్స్ సమన్వయకర్త సుబ్బారెడ్డి, దీక్ష సమన్వయకర్త నాగేంద్రకుమార్, ఎన్‌జీసీ సమన్వయకర్త చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

వెదురును అటవీశాఖ అధికారులు సరఫరా చేయాలి

జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న నాయకులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : సొసైటీలు ఏర్పాటు చేసి మేదర కులవృత్తుల వారికి కావాల్సిన రాయితీలో వెదురును అటవీశాఖ అధికారులు సరఫరా చేయాలని మేదర, ఎరుకల సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. మహానంది, పచ్చర్ల, బండిఆత్మకూరు మండలాలకు చెందిన మేదర్లు నంద్యాల పట్టణ శివారులోని రైతునగర్ సమీపంలో ఉన్న ఎఫ్‌డీ కార్యాలయం వద్ద నిరసనకు దిగి, జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మేదర వృత్తిదారులు నరసింహులు, వెంకటేశ్వర్లు, జమ్మన్నలు మాట్లాడుతూ గతేడాది నుంచి వెదురుల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అటవీశాఖ అధికారులు వెదురులు తీసుకువచ్చే వారిని అరెస్టు చేస్తుండటంతో తమకు జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. అటవీశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, ప్రాజెక్టు అధికారి వెంకటశివ ప్రసాద్ అన్నారు. మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న ఏపీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం ఏఎన్‌ఎం, జీఎన్‌ఎంల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 5 జిల్లాల నుంచి 31 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారన్నారు. ప్రిన్సిపల్ మేరిసలోమి, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లెకు నల్లి బెడద

తెగుళ్ల బారిన పడిన మల్లె

రైతేరాజు

ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే చాగలమర్రి మండలంలో మల్లె తోటలు అధికంగా సాగు చేస్తారు. మండల వ్యాప్తంగా సుమారు మూడు వేల ఎకరాల్లో సాగైంది. రైతులు మెలకువలు తెలుసుకొని సకాలంలో స్పందిస్తే మంచి దిగుబడులు వస్తాయని, తెగుళ్ల నివారణకు సరైన పద్ధతిలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలను కాపాడుకోవచ్చని ఉద్యానశాఖ అధికారి దస్తగిరి తెలిపారు. శీతాకాలంలో గుండుమల్లెకు తెగుళ్ల బెడద అధికంగా ఉంటుంది. కొమ్మకత్తిరింపు తర్వాత మొక్కలు కొత్తగా చిగురించి మొగ్గలు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో నల్లిపురుగు, ఎండుతెగులు, మొగ్గతొలుచు పురుగు సోకుతాయి. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

- పొడి వాతావరణంలో నల్లిపురుగు ఆకుల అడుగు భాగంలో చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోతాయి. ఇది తొలిదశలో ఉన్నప్పుడు లీటరు నీటికి ఒక మి.లీ. వేపనూనె కలిపి పిచికారీ చేయాలి. తీవ్రత పెరుగుతున్న సమయంలో లీటరు నీటిలో పోనజాక్విన్ ఒక మి.లీ. లేదా స్పిరోమెసిఫిన్ ఒక మి.లీ. కిలిపి పిచికారీ చేస్తే నల్లిపురుగు నశిస్తుంది.
- ఎండు తెగులు సోకిన ఆకులపై ఎరుపు రంగు మచ్చలు రావడంతో వాటి తీవ్రత పెరిగే కొద్ది సగానికిపైగా దిగుబడి తగ్గుతుంది. వాటి నివారణకు లీటరు నీటికి మ్యాంకోజెబ్ 2.5గ్రాములు లేదా కార్బెండిజమ్ ఒక గ్రాము కలిపి పిచికారీ చేయాలి.
- మొగ్గతొలుచు పురుగు లార్వా మొగ్గలోకి చొచ్చుకొనిపోయి లోపలి భాగాన్ని తినేస్తుంది. దీంతో మొగ్గ పూర్తిగా ముడుచుకుపోతుంది. నివారణకు లీటరు నీటికి ఎసిఫేస్ 1.5గ్రాములు లేదా కార్బరీల్ రెండు గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, చాగలమర్రి

క్యారెట్.. లాభాలు అదిరేట్టు

ఆలూరు గ్రామీణం, ఆస్పరి, న్యూస్‌టుడే: సంప్రదాయ సాగుతో అన్నదాతలు నష్టాలు చవిచూస్తున్నారు. కాస్త పంథా మార్చి.. వాణిజ్య పంటలపై దృష్టిసారిస్తే.. లాభాలు గడించవచ్చని నిరూపిస్తున్నారు ఈ రైతు. ఆస్పరి మండలం కైరుప్పల గ్రామానికి చెందిన రైతు కుక్కల శరవన్న ఇతర రైతుల నుంచి విత్తనాలు తెచ్చి, అరవై సెంట్ల పొలంలో క్యారెట్ సాగు చేపట్టారు. సాగు కోసం రూ.10వేలు పెట్టుబడి పెట్టారు. మూడు నెలల పంట అరవై సెంట్లలో వంద ప్యాకెట్ల (ఒక ప్యాకెట్ (బస్తా) 50 కిలోలు) క్యారెట్ దిగుబడి వచ్చింది. మొత్తం దిగుబడిని కర్నూలు మార్కెట్‌కు తరలించగా కిలో రూ.24 ధర పలికింది. పెట్టుబడి, కూలీల ఖర్చులన్నీ పోను తనకు రూ.60వేలు ఆదాయం వచ్చిందని రైతు శరవన్న తెలిపారు. మరికొంత దిగుబడి తీయాల్సి ఉందని, అది కూడా మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేస్తున్నానన్నారు.

కోత కోస్తున్న కూలీలు

సందేహాలు సమాధానాలు

?: కందిలో మొక్కలు ఎండి పోతున్నాయి. కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే.. గోధుమ వర్ణం నిలువు చారలు కనిపిస్తున్నాయి. నివారణ ఎలా?

- నారాయణరెడ్డి, పాతపాడు

✔: దీన్ని ఎండు తెగులు అంటారు. పంట మార్పిడి చేయక పోవడం వల్ల ఈ తెగులు ఎక్కువగా సోకుతుంది. నీరు నిల్వ ఉండి జోముగా ఉన్నప్పుడు వ్యాపిస్తుంది. పైరు విత్తుకునే ముందు తప్పనిసరిగా కిలో విత్తనానికి మూడు గ్రాములు కార్బెండిజిమ్ కానీ మాంకోజెబ్ పట్టించి విత్తుకోవాలి. నివారణకు ఎకరాకు 80 కిలోల పశువుల ఎరువు 20 కిలోల వేప పిండిలో కలిపి రెండు కిలోల ట్రైకోడెర్మావిరిడ్ జీవ శిలీంధ్రం కలుపుకొని దుక్కిలో వేసుకోవాలి.

- విజయలక్ష్మి, కేవీకే శాస్త్రవేత్త

– న్యూస్‌టుడే, బనగానపల్లి

పండ్ల తోటల సాగుకు తీపికబురు

పండ్ల తోటలను పరిశీలిస్తున్న అధికారులు

హాలహర్వి, న్యూస్‌టుడే: పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ఉద్యానవన శాఖ తరఫున రాయితీ లభిస్తుందని ఆలూరు క్లస్టర్ ఉద్యానవన శాఖ అధికారిణి ఇందిరా తెలిపారు. ఏటా వాణిజ్య పంటలు సాగు చేసి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్న అన్నదాతలు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారిస్తే లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. కొద్దిపాటి చౌడు నేలలు ఉన్నా.. పండ్ల మొక్కలు సాగు చేయొచ్చన్నారు. రైతులకు రెండేళ్ల పాటు రాయితీ అందిస్తుందని పేర్కొన్నారు. రాయితీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెక్టారుకు అందించే వివరాలను వెల్లడించారు. మామిడి, బత్తాయి, దానిమ్మ, అంజూర రూ.50 వేలు, జామ రూ.80 వేలు (అధిక సాంద్రత పద్ధతి), సీతాఫలం, సపోటా, రేగు, బొప్పాయి, నేరేడు, చింత, ఉసిరి రూ.30 వేలు, అరటికి రూ.70 వేలు రాయితీ ఇస్తారని తెలిపారు.

ఎండుతున్న శనగ

బురుజులలో ఎండిపోతున్న శనగ పంట

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది రబీ సాగు కింద 1.32 లక్షల హెక్టార్లలో పప్పు శనగ పంటను సాగు చేశారు. నంద్యాల జిల్లాలో 75వేల హెక్టార్లలో, కర్నూలు జిల్లాలో 57వేల హెక్టార్లలో సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు చెపుతున్నారు. గత ఏడాది అధిక వర్షాలు శనగ పంటపై తీవ్ర ప్రభావం చూపాయి. కాలర్ రాట్ వల్ల సాగైన పంటలో 60 నుంచి 70 శాతం దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ ఏడాది రబీ ఆరంభంలో ఏకధాటిగా కురిసిన వర్షాల వల్ల సాగైన శనగ పంట వేలాది ఎకరాల్లో మొలకెత్తకుండానే విత్తనాలు కుళ్లిపోయాయి. అన్నీ తట్టుకొని మొలకెత్తిన పైరు పైపూత దశలో ఎండు తెగులు దాడి చేస్తోంది. కర్నూలు జిల్లాలోని ఆదోని, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, తుగ్గలి, మద్దికెర, పత్తికొండ, తదితర ప్రాంతాల్లో పంట నష్టం అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల, బనగానపల్లి, సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, అవుకు, తదితర మండలాల్లో శనగ పంట అధికంగా సాగవుతోంది. మద్దికెర వ్యవసాయ అధికారి రవి రైతులకు సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.

- ఎండు తెగులు ఆశించి ఎండిపోతున్న శనగ పైరును కాపాడుకునేందుకు ఎకరా పంటకు వంద లీటర్ల నీటికి 400 గ్రాముల పాపినెబ్(ఎంట్రకాల్) మందు లేదా 400 గ్రాముల సాఫ్ లేదా కుప్రోఫిక్స్ 400 గ్రాములు పిచికారీ చేసుకుంటే తెగుళ్ల అదుపులోకి వస్తాయి. మాంకోజెబ్ లేదా కోసైడ్ 250 గ్రాములు లేదా ట్రైడియం 200 మి.లీ. పిచికారీ చేసుకోవాలి. మొక్కల మొదళ్లు బాగా తడిసేలా పిచికారీ చేస్తే ఫలితం వేగంగా కనిపిస్తుంది. ట్రైకోడర్మావిరిడి 10కిలోలు, సూడోమోనస్ 2 కిలోలు ఇసుకలో కలుపుకొని ఉదయాన్నే పొలంలో చల్లితే మంచి ఫలితం ఉంటుంది.

– న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

పంట నష్టం.. రైతు ఆత్మహత్య

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కందికాయపల్లె గ్రామానికి చెందిన బీరవోలు మహానంది(45) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మహానంది తనకున్న సొంత పొలం 2 ఎకరాలతోపాటు మరో 18 ఎకరాలను కౌలుకు తీసుకుని కందిపంట సాగు చేశాడు. కంది పంట పూత, కాయ రాలిపోయి పంట బాగా లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని భార్య సుబ్బమ్మ, భర్త వాపోయారు. ఆదివారం ఉదయం మహానంది పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. గుర్తించిన బంధువులు మొదట నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు.. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రమాదంలో వ్యక్తి మృతి

బి.శ్రీనివాసులు (దాచిన చిత్రం)

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: అనంతపురం పట్టణంలో సోమవారం జరిగిన రహదారి ప్రమాదంలో కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన బి.శ్రీనివాసులు(45) మృతి చెందారు. బి.శ్రీనివాసులు తన పిల్లల చదువుల కోసం రెండేళ్ల క్రితం అనంతపురంలో కుటుంబంతో సహా అద్దెంట్లో నివాసం ఉంటున్నారు. ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తుండగా మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొంది. క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వినతులు పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్

వినతులను వేగంగా పరిష్కరించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వినతులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం పీజీఆర్‌ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమానికి 276 వినతులు అందాయి. స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలపై వేధింపులు అరికట్టాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనపై అవగాహన, టోల్ ఫ్రీ నంబర్ల గోడపత్రికలను ఆమె సోమవారం ఆవిష్కరించారు. బాలికలపై అకృత్యాలను అరికట్టేందుకు అత్యవసర సమయంలో 108, 112, 181 100, 108, 104 వంటి టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

సైనిక సంక్షేమ నిధికి రూ.1.67 లక్షల అందజేత

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సైనిక సంక్షేమ నిధికి మెప్మా రూ.1,67,500 లను అందజేసింది. సోమవారం పీజీఆర్‌ఎస్ హాల్‌లో సేకరించిన మొత్తాన్ని చెక్ రూపంలో కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా మెప్మా పీడీ వెంకటదాసు అందజేశారు.

33 మందికి ఉద్యోగాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో వెర్‌టెక్స్ గ్రూపు, మీడెన్ ల్యాబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 33 మందికి ఉద్యోగాలు సాధించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 98 మంది అభ్యర్థులు హాజరు కాగా ఈ మేరకు ఉద్యోగాలు సాధించారు. కళాశాల ఛైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, ప్లేస్‌మెంట్ అధికారులు డా.కుమార్, డా.సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628
BUSINESS OFFER
JOBS
గమనిక

రాష్ట్ర అభివృద్ధే తెదేపా ధ్యేయం

వెలుగోడులో వాణిజ్య సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వెలుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో రూ.22 లక్షలతో నిర్మించిన వాణిజ్య సముదాయం, రోళ్ల బావి దర్గా సమీపంలో రూ.12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. దర్గా ముతవల్లీలు ఎమ్మెల్యేను సన్మానం చేశారు. ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, తహసీల్దారు శ్రీనివాసగౌడు, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, కార్యదర్శి నరేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

బాధ్యతలు స్వీకరించిన సీఐలు

శ్రీశైలం, సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం మండలంలో నూతన సీఐలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీశైలం ఒకటో పట్టణ సీఐగా జీవన్ గంగానాథ్‌బాబు, రెండో పట్టణ సీఐగా గంటా సుబ్బారావులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరికి పలువురు అభినందనలు తెలిపి సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729 ఆత్మకూరు: 90149 09024 నంద్యాల: 98853 28120

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని దేవనూరు బీసీ కాలనీలో సీసీ రోడ్లపై మురుగు ప్రవహించడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. కాల్వలు శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించాలి. - **అహమ్మద్, దేవనూరు.** ✔: మురుగు తొలగించి, కాల్వలు శుభ్రం చేయిస్తాం. దుర్గంధం వ్యాపించకుండా బ్లీచింగ్ చల్లిస్తాం. - **సుంకన్న, కార్యదర్శి, దేవనూరు.** ?: మండల కేంద్రం మిడుతూరులోని నంద్యాల-నందికొట్కూరు ప్రధాన రహదారిపై ఉన్న పశువుల తొట్టె పాడైపోయి, నిరుపయోగంగా ఉంది. - **విక్రమ్, పాడి రైతు, మిడుతూరు.** ✔: నీటితొట్టెను శుభ్రం చేయించి, పశువులు తాగేందుకు అనువుగా మారుస్తాం. -**కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: రంగమహల్ థియేటరు ప్రహరీ గోడను ఆనుకుని వ్యర్థాలు పేరుకుపోయాయి. రహదారిపై రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **రబ్బానీ** ✔: చెత్తాచెదారం తొలగిస్తాం. - **జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.** ?: ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మురుగు కాల్వలో నీళ్లు నిల్వ ఉన్నాయి. దోమలతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. - **సంపత్, రోగి బంధువు.** ✔: మురుగు నీటిలో బ్లీచింగు పౌడరు చల్లుతాం. - **రమేష్‌బాబు, కమిషనరు.**

పనిభారం తగ్గించేందుకు చరవాణుల అందజేత

నందికొట్కూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు పనిభారం తగ్గించి, సాంకేతికతను అందిపుచ్చుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. పట్టణంలోని ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయంలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ చరవాణులు పంపిణీ కార్యక్రమం సీడీపీఓ మంగళ అధ్యక్షతన నిర్వహించారు. ఆరు మండలాల పర్యవేక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు చరవాణి అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

ప్రభుత్వ కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడానికే ప్రభుత్వం అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్ చరవాణులు అందజేస్తున్నట్లు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సిబ్బందికి ఇచ్చిన చరవాణులను సోమవారం వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో సీడీపీవో కోటేశ్వరమ్మ, పర్యవేక్షకురాలు రమాదేవి ఆధ్వర్యంలో సిబ్బందికి పంపిణీ చేశారు. ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని 250 మంది అంగన్‌వాడీ సిబ్బందికి చరవాణులు పంపిణీ చేశారు. పర్యవేక్షకులు జయలక్ష్మీ, కోమల తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోండి.. అండగా నిలవండి

☛ పింఛను కోసం దివ్యాంగుల ఎదురుచూపులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : కాళ్లు, చేతులు పనిచేయవు.. మానసికంగానూ దివ్యాంగులు.. వారి ఎదుగుదలను చూసి గర్వపడాల్సిన తల్లిదండ్రులు.. వారి దీనస్థితిని చూసి కుంగిపోతున్నారు. పేద కుటుంబాలు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పింఛను మంజూరు చేయాలని ఒకరు.. తన పింఛనును పెంచాలని మరొకరు ప్రాధేయపడుతున్నారు. ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. ఉపయోగం లేకపోగా వ్యయ, ప్రయాసలు తప్పడం లేదు. ఇప్పటికైనా తమకు ప్రభుత్వం అండగా నిలవాలని బాధితులు తమ గోడు వెల్లబోసుకుంటున్నారు.

పుట్టుకతోనే వైకల్యం.. అందని పింఛను

మహేష్

నందికొట్కూరు పట్టణం బైరెడ్డినగర్ కాలనీకి చెందిన మహేష్ పుట్టుకతోనే దివ్యాంగుడు. 14ఏళ్లు వచ్చినా పింఛను రావడం లేదని తల్లి జానకి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమెకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక్క కుమారుడు దివ్యాంగుడు. భర్త ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బొంతలు కుడుతూ వచ్చిన సొమ్ముతో నలుగురు పిల్లలను చూసుకుంటుంది. ఆడపిల్లలను చదివిస్తుంది. మహేష్‌కు చిన్నప్పటి నుంచి కాళ్లు, చేతులు పనిచేయవు. చెవులు వినిపించవు. మానసికంగానూ దివ్యాంగుడే. అన్ని అర్హతలున్నా.. పింఛను కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా రావడం లేదని తల్లి తెలిపారు. సదరం ధ్రువపత్రం 2023లో వచ్చినట్లు తెలిపారు. కుమారుడికి పింఛను వస్తే ఆర్థికంగా అండగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పింఛను ఇప్పించాలని కోరారు.

అధికారుల చుట్టూ తిరుగుతున్నా..

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన నరసమ్మ, హరికృష్ణ దంపతులకు ముగ్గురు సంతానం. రెండో సంతానమైన లింగేశ్వరి(14) పుట్టుకతోనే దివ్యాంగురాలు. వీరు రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంచానికే పరిమితమైన లింగేశ్వరిని తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు దగ్గరుండి చూసుకుంటున్నారు. ఈమెకు దివ్యాంగురాలి కింద రూ.6 వేల పింఛను వస్తోంది. రూ.15 వేల పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయడం లేదని వాపోతున్నారు. సోమవారం నంద్యాలలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి తమ సమస్య చెప్పుకోవడానికి దివ్యాంగురాలైన బిడ్డతో తల్లిదండ్రులు వచ్చారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టి పింఛను పెంపు వర్తింపజేయాలని కోరుతున్నారు.

లింగేశ్వరిని ఎత్తుకున్న తల్లిదండ్రులు

నియంత్రిక దిమ్మెకు మరమ్మతులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఆర్టీవో కార్యాలయం వద్ద రహదారిని ఆనుకొని ఏర్పాటు చేసిన నియంత్రిక దిమ్మెకు పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరింది. ఈ సమస్యపై గతనెల 25వ తేదీన 'ఈనాడు'లో 'నియంత్రిక ప్రమాద ఘంటిక' శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. డీ3 విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్ చర్యలు చేపట్టి నియంత్రిక దిమ్మెకు మరమ్మతులు చేపట్టి దిమ్మె ఎత్తును పెంచి సమస్యను పరిష్కరించారు.

ప్రమాదాలకు దగ్గరి దారి!

పట్టణంలోని నంద్యాల మలుపు ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్ ఎదురుగా విభాగిని ప్రమాదకరంగా ఉంది. రెండు డివైడర్ల మధ్య ఉన్న చిన్న ఖాళీ స్థలంలో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రోడ్డు దాటుతున్నారు. ఈ సమయంలో లారీలు, బస్సులు ఎదురైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పురపాలక అధికారులు స్పందించి డివైడర్‌ను మూసివేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

మ్యాన్‌హోల్ పైపు.. రాకపోకలకు ఇక్కట్లు

నంద్యాల పట్టణంలోని గోపాల్‌నగర్‌లో మూడు రహదారుల వద్ద ఉన్న మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే రహదారి కావడంతో రెండు అడుగుల ఎత్తులో మ్యాన్‌హోల్ పైపు ఉండడంతో రాత్రి వాహనదారులకు కనపడక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి దాన్ని పక్కకు మార్చాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

క్విజ్‌లో పాల్గొని.. నైపుణ్యాలు చాటి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమలోని నైపుణ్యాలను వెలికి తీసి ప్రతిభ చూపారని నంద్యాల శ్రీచైతన్య పాఠశాల ఆర్ఐ కోటయ్యచౌదరి, ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డి, ఏజీఎం సురేష్ అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం చామకాల్వ వద్ద ఉన్న శ్రీచైతన్య పాఠశాల ఎన్4 బ్రాంచ్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు నిహారిక, అమూల్య, అనూహ్యకు ప్రిన్సిపల్‌తోపాటు ఉపాధ్యాయులు దుర్గా, షాహిన్ బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు సాధించారని విజయవాణి పాఠశాల డైరెక్టర్ శేఖరరెడ్డి తెలిపారు. పట్టణంలోని విజయవాణి ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. అమృతసాయి, జీస్‌రాత్, షమ్షీర్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల డైరెక్టరుతోపాటు ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు మహబూబ్‌బాషా, రహుల్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

పోటీల్లో పాల్గొన్న విజయవాణి పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

గాజులపల్లె(మహానంది): మండలంలోని గాజులపల్లె, గోపవరం గ్రామాల్లో మంగళవారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈఈ తెలిపారు.

నంద్యాల నేరవిభాగం: వర్కింగ్ ఉమెన్స్, పురుషుల వసతిగృహాల్లో నిబంధనలు పాటించాలని సీఐ జయరాములు అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని పలు వసతిగృహాలను తనిఖీ చేశారు. శక్తియాప్‌పై వారికి అవగాహన కల్పించారు.

పాణ్యం గ్రామీణం: విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకోవాలని ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం ఆల్ ఇండియా సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీలకు వెళ్తున్న బాస్కెట్‌బాల్ జేఎన్‌టీయూఏ జట్టును అభినందించారు.

పాణ్యం గ్రామీణం: పొదుపు మహిళలు జీవనోపాధి ఏర్పాటు చేసుకుని జీవనశైలి పెంచుకోవాలని సెర్ప్ అడిషనల్ సీఈవో శ్రీరాములునాయుడు అన్నారు. పాణ్యంలోని పొదుపు సంఘం భవనంలో మండల మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొత్తపల్లి: మండలంలోని ఎం.లింగాపురం సమీపంలో 167కే జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

నంద్యాల రైతునగరం: నంద్యాలలో మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతి నిర్వహించారు. స్థానిక మాలమహానాడు కార్యాలయంలో పీవీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గడివేముల: విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సహకార సంఘం అధ్యక్షుడు దేశం సత్యనారాయణ రెడ్డి తెలిపారు. కొర్రపోలూరు గ్రామంలోని మండలపరిషత్ పాఠశాలలో కొత్త కిచెన్ షెడ్డును సోమవారం ప్రారంభించారు.

యాళ్లూరు(గోస్పాడు): విద్యార్థినులకు చట్టాలపై అవగాహన ఉండాలని నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ సూచించారు. యాళ్లూరు ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు.

గోస్పాడు: ప్రకృతి వ్యవసాయంలో పంటల సాగు లాభదాయకమని ఆళ్లగడ్డ డివిజన్ ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో ఏవో స్వప్నిక ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సమావేశం నిర్వహించారు.

పగిడ్యాల: రబీలో సాగుచేసిన పంటలకు విధిగా ఈపంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మురళీధర్ సూచించారు. పగిడ్యాలలో సాగుచేసిన వివిధ పంటలను ఆయన పరిశీలించారు.

నంద్యాల గాంధీచౌక్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 28వ ఏపీఎస్‌జీఎం క్రీడా పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని 7 ప్రభుత్వ, 5 ప్రైవేటు కళాశాలల నుంచి 526 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం: నంద్యాల రోటరీ క్లబ్, ఐఎంఏ, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కళాశాలలో సోమవారం పరీక్షలు ఎలా ఎదుర్కోవాలి, ఎలా విజయం సాధించాలి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఎన్‌టీ సర్జన్ డా.మధుసూదనరావు అవగాహన కల్పించారు.

పల్స్ పోలియోను వందశాతం పూర్తి చేయాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజం కోసం ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేసి వందశాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ డైరెక్టరు దేవసాగర్ అన్నారు. బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. వైద్యాధికారిణి భావనరెడ్డి, జిల్లా ఇమ్యూనిజైషన్ అధికారి డాక్టర్ సుదర్శన్‌బాబు పాల్గొన్నారు.

భావనరెడ్డిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న దేవసాగర్

చట్టాలపై అవగాహన అవసరం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరమని నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి అన్నారు. శాంతిరాం ఫార్మసీ కళాశాలలో సోమవారం మహిళా సాధికారిక సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ లింగాధారిత హింస వ్యతిరేక ప్రచారంలో భాగంగా నయా చేతన 4.0 కార్యక్రమం నిర్వహించారు. బాలికలు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ మధుసూదన్‌శెట్టి, డైరెక్టర్ అశోక్‌కుమార్, మహేశ్వరి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి తంగమణి

డీఏ బకాయిలు విడుదల చేయాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్రాన్ పాషా, గౌరవాధ్యక్షుడు అబులైస్ అన్నారు. పట్టణంలోని ఆల్‌మేవా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా వార్షిక సమావేశం నిర్వహించారు. సైపుల్లా, నబి రసూల్, మాలిక్ బేగ్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

మహానందీశునికి పల్లకోత్సవం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యాన సంప్రదాయబద్ధంగా గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ఘనంగా పల్లకోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం రాత్రి వేదపండితులు శాంతారామ్‌భట్, రవిశంకర అవధాని, హనుమంతరాయశర్మ, అర్చకులు శరభయ్యలు వేదోక్తంగా పూజలు చేశారు. పలు ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వామి దీక్షా స్వాములు, భక్తులు పాల్గొని శివపంచాక్షరీ మంత్ర పఠనంతో ఉత్సవంలో పాల్గొన్నారు.

వీహెచ్‌పీ నిరసన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో దీపు చంద్రదాస్‌ను హత్య చేయడాన్ని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్తు పట్టణంలో సోమవారం సాయంత్రం నిరసన తెలిపింది. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళీశ్వరరెడ్డి, నగర అధ్యక్షులు సుహాసిని, చంద్రశేఖర్, రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి అన్నారు. పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో సోమవారం మాట్లాడారు. ప్రత్యేక తరగతులపై ఆరా తీసి 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా బోధించి మంచి మార్కులు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుబ్బారెడ్డి

కబడ్డీ పోటీల్లో గెలిచిన శకునాల జట్టు

వెలుగోడు, పట్టణం: గండిపేటలో గంగపుత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ ఫైనల్ విజేతగా శకునాల జట్టు విజయం సాధించినట్లు నిర్వాహకులు జంబులయ్య, కిరణ్, రామకృష్ణలు తెలిపారు. ద్వితీయ స్థానంలో వెలుగోడు గంగపుత్ర జట్టు, తృతీయ స్థానంలో కాకనూరు జట్టు, నాలుగో స్థానంలో వడ్డేమాను జట్లు విజయం సాధించాయన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

పోటీలు పెట్టి.. బహుమతులు పంచి

నంద్యాల గాంధీచౌక్: శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థుల నమూనాలు

నందికొట్కూరు: కోట ఉన్నత పాఠశాలలో రామానుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహానంది: తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఈవో రామసుబ్బయ్య

నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల్లో సోమవారం గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయా పాఠశాలల్లో గణిత ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే బృందం

ఉప ముఖ్యమంత్రి దృష్టికి కులవృత్తిదారుల సమస్యలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలోని పలు గ్రామాల్లో జీవన కులవృత్తిదారుల సమస్యలపై ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్‌కల్యాణ్ సానుకూలంగా స్పందించారని మండల జనసేన నాయకులు తెలిపారు. మండల జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున, మారెడ్డి రామయ్య, విజయ్‌ల ఆధ్వర్యంలో సోమవారం అటవీశాఖవారు కలిగిస్తున్న ఇబ్బందులపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి వివరించినట్లు వారు తెలిపారు.

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప అన్నారు. మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న ఏపీ గిరిజన గురుకుల బాలికల జూనియర్ కళాశాలను సోమవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు, చదువు విషయాలపై చర్చించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శివప్రసాద్, ఏటీడబ్ల్యూడీఓ హుసేనయ్య, రామమోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటప్ప

వృత్తి, ప్రవృత్తి.. రెండూ ఆటలే

◆ అథ్లెటిక్స్, క్రికెట్‌లో రాణిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు దాస్

దాస్

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణం బొమ్మలసత్రానికి చెందిన దాస్. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. 6వ తరగతి నుంచే ఉదయం లేవగానే మైదానానికి వెళ్లేవారు. అథ్లెటిక్, క్రికెట్‌లో తనదైన శైలిలో రాణించేవారు. 2018లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉమ్మడి జిల్లాలో రెండో స్థానంలో నిలిచి ఉద్యోగం సాధించారు. జడ్పీహెచ్ఎస్ ఎరుడుదిన్నెలో పనిచేస్తున్నారు. అయినప్పటికీ క్రీడల్లో రాణించాలనే లక్ష్యం మాత్రం వదల్లేదు. అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో వెళ్లలేక పోయానని.. ఎప్పటికైనా అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో..

- 2023లో నెల్లూరులో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో లాంగ్‌జంప్, ట్రిపుల్, జావలింగ్‌లో బంగారు పతకాలు సాధించారు.
- 2023లో కోల్‌కత్తాలో జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో జావలింగ్‌లో 6వ స్థానంలో నిలిచి అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు.

క్రికెట్‌లో..

- పీఈటీ శిక్షణ సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థాయిలో క్రికెట్ ఆడారు.
- ఈ ఏడాది నవంబరులో విజయవాడలో జరిగిన సివిల్ సర్వీసు క్రికెట్ పోటీల్లో ఆల్‌రౌండర్‌గా ప్రతిభ చాటి రాష్ట్ర జట్టులో స్థానం కైవసం చేసుకున్నారు.
- 2026లో ఫిబ్రవరిలో దిల్లీలో జరిగే జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో ఆంధ్రా జట్టు తరపున ఆడనున్నారు.
- ఈనెల 18వ తేదీ నుంచి నంద్యాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన మండలాల స్థాయిలో నాలుగు మ్యాచ్‌లలో 248 స్కోర్ చేయగా అందులో ఒకే మ్యాచ్‌లో 111 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు. దీంతో రుద్రవరం మండలం జట్టు డివిజన్ స్థాయికి ఎంపికైంది. డీఈవో జనార్దన్‌రెడ్డి చేతులమీదుగా ప్రశంసలు అందుకున్నారు.

ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

ఆత్మకూరులో ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ కార్యకర్తలు

ఆత్మకూరు పట్టణం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండు చేశారు. పథకం మార్పునకు నిరసనగా సోమవారం తాలుకా కార్యదర్శి ప్రతాప్ ఆధ్వర్యంలో పాత బస్టాండు నుంచి ర్యాలీ నిర్వహించి గౌడు కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. నాయకులు రమేష్‌బాబు, వెంకట శివుడు, చిలుక ఏసేబు, లల్లూ, ముర్తుజాబి, జమ్ములమ్మ పాల్గొన్నారు.

తిమ్మాపురం(మహానంది): మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌలాకు సీపీఐ మండల కార్యదర్శి ఆర్.సామేల్, పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు.

నంద్యాల రైతునగరం: నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం వామపక్ష పార్టీల నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం డ్వామా పీడీ సూర్యనారాయణకు వారు వినతిపత్రం అందజేశారు. వామపక్ష పార్టీల నాయకులు బాబాఫ్రుద్దీన్, లక్ష్మణ్, బాలవెంకట్ తదిరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ఆయా సంఘాల నాయకులు వేర్వేరుగా నిరసన తెలిపారు. సీపీఐ, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ నాయకులు పాల్గొన్నారు.

పగిడ్యాల: ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో 2వ వ్యవసాయ మహాసభలను నిర్వహించారు. సీపీఎం జిల్లా సహాయ కార్యదర్శి పక్కీర్ సాహెబ్, రైతు సంఘాల నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, నరసింహులు, మనోహర్, రవికూమార్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

రేషన్ బియ్యం స్వాధీనం

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని కరిమద్దెల గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన సింగారి ప్రసాదరావు అక్రమంగా నిల్వచేసిన 101 బస్తాల రేషన్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఆర్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామంలోని వెంకటకృష్ణారెడ్డికి చెందిన రేకులషెడ్డులో నిల్వచేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని తూకం వేయగా 53 క్వింటాళ్లు ఉన్నాయన్నారు. ప్రసాదరావుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ

పగిడ్యాల, న్యూస్‌టుడే: పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఎంపీ వర్గీయులు, ఎమ్మెల్యే వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..ఎమ్మెల్యే వర్గానికి చెందిన పలువురికి, ఎంపీ వర్గానికి చెందిన పలువురికి ఓ హోటల్ వద్ద స్వల్ప గొడవ జరిగినట్లు తెలిపారు. దీనిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ముగ్గురికి గాయాలు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. ఎదురుపాడు గ్రామానికి చెందిన కుమ్మరి నాగన్న, ముసలిమడుగు గ్రామానికి చెందిన చిన్నపుల్లయ్యలు సోమవారం ద్విచక్రవాహనంపై అటవీ మొక్కల ప్రాంతంలోంచి బీటీ రహదారిపై ఎక్కుతుండగా.. అదే సమయంలో శివపురానికి చెందిన నబిరసూల్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఢీకొన్నాయి. వారికి గాయాలు కాగా.. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

మేధోశక్తి పెంపొందేందుకు పోటీలు దోహదం

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.ఉమారెడ్డి పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో వి.విష్ణుష్(పదో తరగతి), కె.జ్ఞానశ్రీ (ఎనిమిదో తరగతి), ఎ.యష్‌దీప్ (ఏడో తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ ఉమారెడ్డి, డీన్‌లు బి.మద్దిలేటి, బి.రంగడులు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

బహుమతులు అందుకున్న పాఠశాల ప్రిన్సిపల్, డీన్‌లు

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని ఎస్వీ చైతన్య ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ విభాగంలో పోటీలు జరిగాయి. పోటీల్లో షాషావలి (తొమ్మిదో తరగతి), హరి(తొమ్మిదో తరగతి), జ్ఞానేశ్వరి(ఎనిమిదో తరగతి) అనే విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బస్సుల కొరత.. ప్రయాణికుల అవస్థ

కోవెలకుంట్ల బస్టాండులో బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఏ బస్సు చూసినా మహిళా ప్రయాణికులతో నిండిపోయి బస్సు కిటకిటలాడుతోంది. ఇటీవల బస్సు ప్రయాణాలు బాగా పెరిగిపోయి కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోలో ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో బస్టాండుల్లో, కూడళ్లలో, బస్ స్టాపింగుల్లో గంటల కొద్దీ బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రూ.లక్షల ఆదాయం ఉన్నా..

కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోలో 34 ఆర్టీసీ బస్సులు, 17 అద్దె బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు ప్రతిరోజూ 9 వేల కి.మీ. ప్రయాణిస్తుండగా సుమారు 25 వేల మంది బస్సుల్లో ప్రయాణాలు చేస్తున్నారు. డిపోనకు ప్రతిరోజూ రూ.8 నుంచి రూ.9 లక్షల వరకు ఆదాయం చేకూరుతోంది.

తప్పని నిరీక్షణ

◆ కోవెలకుంట్ల డిపో నుంచి ప్రధానంగా నంద్యాల, ఆళ్లగడ్డ, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కడప, తిరుపతి, అవుకు, కొలిమిగుండ్ల, తాడిపత్రి, బళ్లారి, బనగానపల్లి, బేతంచెర్ల, కర్నూలు, హైదరాబాద్ వంటి మార్గాల్లో బస్సులు సర్వీసులు తిరుగుతున్నాయి. ఆయా ప్రాంతాలకు వెళ్లేవారికి కోవెలకుంట్ల జంక్షన్‌గా ఉండటంతో ఈ డిపో మీదుగా ప్రయాణాలు అధికంగా సాగిస్తుంటారు.

◆ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో మహిళా ప్రయాణికులతో బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ప్రతిరోజూ పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లేవారు సమయానికి బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆళ్లగడ్డ, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, తాడిపత్రి మార్గాల్లో బస్సు సర్వీసులు తక్కువగా ఉండటంతో ఆయా ప్రాంతాలకు వెళ్లేవారు సమయానికి బస్సులు లేక గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది.

◆ పండగలు, వివాహాల సమయాల్లో బస్సులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. త్వరలో క్రిస్మస్, డిసెంబర్ 31, సంక్రాంతి పండగలు రానుండటంతో ఈ సమస్య మరింత తీవ్రం కానుంది. ప్రయాణికులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని జనాలు కోరుతున్నారు.

24న విద్యుత్తు సరఫరాలో అంతరాయం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ మండలంలోని యు.కొత్తపల్లి సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతులు జరుగుతున్నాయని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేంద్ర తెలిపారు. ఈ కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల పట్టణంలో ప్రధాన దారిలో పలుచోట్ల విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - **లక్ష్మీనారాయణ, స్థానికుడు.**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: కొలిమిగుండ్లలోని ఎరుకల కాలనీలో వీధిలో దీపాలు వెలగక రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. - **గంగయ్య, కాలనీవాసి.**

✔: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **చంద్రమౌళీశ్వరగౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.**

సంజామల, న్యూస్‌టుడే: ?: గిద్దలూరులో రైతు సేవా కేంద్రం నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలి. - **వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు.**

✔: త్వరలో భవన నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తెస్తాం. - **రషీద్, ఇన్‌ఛార్జి ఏఈ.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని యర్రగుంట్ల జగనన్న కాలనీలో సీసీ రహదారి నిర్మించాలి. - **ఖాజాహుసేన్.**

✔: రహదారి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. - **శ్రీనివాసశర్మ, ఇన్‌ఛార్జి ఈవో, యర్రగుంట్ల.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: వైఎస్సార్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాల వీధిలో మురుగు కాల్వలు నిర్మించాలి. - **కృష్ణయ్య, కాలనీవాసి**

✔: వీధిని పరిశీలించి రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

?: తారకరామానగర్‌లో చర్చి వద్ద కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - **రమాదేవి, తారకరామానగర్.**

✔: పారిశుద్ధ్య సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తాం. - **సునీల్, శానిటరీ ఇన్‌ఛార్జి అధికారి.**

గోదాదేవికి ప్రత్యేక పూజలు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి సన్నిధిలో అర్చకులు తిరుప్పావై లోని ఏడో పాశురాన్ని స్వామికి విన్నవించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆలయ గర్భగుడిలో ఆళ్వార్‌లను కొలువుంచి వేద ప్రబంధ పారాయణాలు పఠించారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ పాల్గొన్నారు.

ట్యాంకు గోడపై మొక్కలు

డోన్ పట్టణంలోని కొండపేటలో నీటి ట్యాంకు గోడపై రావి మొక్కలు పెరిగాయి. వాటి వేళ్లు గోడల్లోకి వెళ్తుండటంతో గోడలు బీటలు వారి కూలిపోయే ప్రమాదం ఉంది. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ కొరవడటం వల్లే సిబ్బంది పట్టించుకోకుండా ఉండిపోయారు. అధికారులు గోడపై ఉన్న రావి మొక్కలను సిబ్బందితో తొలగిస్తే ట్యాంకును కాపాడినట్లవుతుంది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

అనధికార వాహనాల పార్కింగ్

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో జాతీయ రహదారి 340బి సర్వీసు రహదారిపై అనధికార పార్కింగ్ కొనసాగుతోంది. ముడి సరకును తీసుకువచ్చే ప్రైవేటు సంస్థలకు చెందిన లారీలు రహదారులపై ఇష్టానుసారంగా నిలిపివేయడంతో అటుగా రాకపోకలు సాగించడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

అంగన్‌వాడీ కేంద్రం.. అవస్థలమయం

సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ మురుగు చేరింది. దీంతో అక్కడి వెళ్లేందుకు చిన్నారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రం చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండటంతో కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులు తప్పడం లేదు. పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని సిబ్బంది వాపోతున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, సంజామల, బనగానపల్లి గ్రామీణం

అపసవ్య దిశలో ప్రయాణం

డోన్ జాతీయ రహదారిలోని దొరపల్లి వంతెనపై అపసవ్య దిశలో వాహనాలు ప్రమాదకరంగా వెళుతున్నాయి. సర్వీసు రహదారి లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దొరపల్లి, లక్ష్మీపల్లి, మల్లెంపల్లె, తాపలకొత్తూరు, కటారుకొండ తదితర గ్రామాలకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు వ్యతిరేక దిశలో వెళుతున్నాయి. ఇక్కడ చాలా ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడ్డారు. హైవే అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఫిర్యాదును తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రెండో వార్డులోని వెంకటాచలం పంక్షన్ హాల్‌లో ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజలు తమ కొచ్చిన వినతి పత్రాలను స్వీకరించడంతో పాటు వార్డులోని వీధుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలతో చర్చించారు. ఎక్కువ శాతం ఇంటి స్థలాలు, పింఛను, తాగునీరు, విద్యుత్తు, సీసీ రహదారులు, కాలువలు వంటి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్రికె ఫణిరాజ్, సింగిల్‌విండో ఛైర్మన్ ఎల్లాగౌడ్, పట్టణ అధ్యక్షుడు టీఈ రామచంద్రాగౌడ్ పాల్గొన్నారు.

స్త్రీ శిశు సంక్షేమానికి పెద్దపీట

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: స్త్రీ శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సిబ్బందికి 5జీ స్మార్ట్ చరవాణులను సీడీపీవో శంషాద్‌బేగం అధ్యక్షతన ఆయన అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తదితర వివరాలను చరవాణుల్లో నమోదు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం చరవాణులను అందజేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పేదల పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయ నిధి

బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు రూ.8.50 లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మంత్రి బీసీ మాట్లాడుతూ.. ఎంతో మంది పేదలు అప్పులు చేసి వైద్యం చేయించుకొని ఉంటారని తెలిపారు. అలాంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిధిలోని రాని వారు వైద్య చికిత్సలు చేయించుకుంటే తమ కార్యాలయంలో సంప్రదించి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. తమ సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉంటారని మంత్రి వెల్లడించారు.

బాధితులకు ఆర్థిక సాయం

బనగానపల్లి, న్యూస్‌టుడే: పేదలకు వసుధ ఫౌండేషన్ చేయూతనందించడం అభినందనీయమని తెదేపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. రోగాల బారిన పడి వైద్యచికిత్సలు పొందిన ఐదుగురికి రూ.54వేల విలువ చేసే చెక్కులను ఆయన సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన వెంకటరామరాజు సహకారంతో ఆర్థిక సాయం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి నాగరాజు, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణిత మేధావికి ఘన నివాళి

బేతంచెర్ల: ఆదర్శ పాఠశాలలో..

బనగానపల్లి గ్రామీణం: బాలికల ఉన్నత పాఠశాలలో..

శిరివెళ్ల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

గణితంలోని మెలకువలు, సూత్ర రహస్యాల ఘనతను చాటిన మేధావి శ్రీనివాస రామానుజన్ అని వక్తలు అన్నారు. వివిధ పాఠశాలల్లో సోమవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్ర నమూనాల ప్రదర్శన, పోటీలు, పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్ పట్టణం.

ఆళ్లగడ్డ: నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

డోన్ పట్టణం: దొరపల్లెలో గణిత ఉపాధ్యాయులకు సన్మానం

ప్యాపిలి: శిశుమందిర్ పాఠశాలలో..

పారదర్శకంగా విధులు నిర్వహించాలి

సిబ్బందికి చరవాణులు అందిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది విధి నిర్వహణను మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం కొత్త చరవాణులు అందిస్తోందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ఆమె తన నివాసంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త చరవాణులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరవాణులను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులకు ఉత్తమ సేవలను అందించాలన్నారు. కేంద్రాల ద్వారా పోషకాహార పంపిణీ, పిల్లల తరగతులు, ఇతర విధులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో తేజేశ్వరి, పర్యవేక్షకురాలు దస్తగిరమ్మ పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలే లక్ష్యం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాబోయే పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళికను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డోన్ డివిజన్ ఉప విద్యాధికారి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్ఎన్ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలను సోమవారం సందర్శించి విద్యార్థులతో పరీక్ష సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం తరగతులు, పరీక్ష నిర్వహించాలన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్రామిరెడ్డి

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

ప్యాపిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ పీవో నవీనపాటి పేర్కొన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా సోమవారం ప్యాపిలిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వెంగళాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని, ముళ్లకంపలను తొలగించి పరిశుభ్రం చేశారు. అధ్యాపకులు వెంకటరమణ పాల్గొన్నారు.

బరిలో దిగి.. పతకాలతో మెరిసి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నిత్యం సాధన చేస్తూ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. బేతంచెర్ల పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పీడీ బాలు ప్రోత్సాహంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో పాల్గొని సత్తాచాటుతూ పతకాలు సాధిస్తున్నారు. పాఠశాలలో చక్కటి మైదానం ఉండటంతో క్రీడల్లో సాధన చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ తమ భవితకు బంగారు బాటలు వేసుకుంటున్నారు.

జాతీయ స్థాయి పోటీలే లక్ష్యం - ఎం.మౌనిక, పదో తరగతి

బేతంచెర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్, లక్ష్మి దంపతుల కుమార్తె ఎం.మౌనిక పదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులోనూ చక్కగా రాణిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తోంది. తల్లిదండ్రులు వెంకటేశ్, లక్ష్మి ప్రోత్సాహంతో క్రీడల్లోనూ తనకంటూ ప్రత్యేకతను చాటుకోవాలని పరుగు పందెం, ఖోఖోలో సాధన చేస్తూ రాణిస్తోంది. 2024 ఏడాదిలో జిల్లా, రాష్ట్రస్థాయిలో అనంతపురం, పామిడి, కర్నూలులో జరిగిన ఖోఖో, పరుగు పందెం పోటీల్లో పాల్గొని జట్టు విజయానికి కృషి చేశారు. 2025లో విశాఖపట్నం, ఒంగోలు జరిగిన పోటీల్లో 400, 600 మీటర్ల పరుగు పందెం పోటీల్లో పాల్గొని బంగారు, ప్రశంసాపత్రాలు సాధించింది. జాతీయ స్థాయిలో పతకం సాధించడమే తన లక్ష్యమని చెబుతోంది మౌనిక.

పోలీసు కొలువు సాధిస్తా - సుమిత్ర, పదో తరగతి

బేతంచెర్ల పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమిత్ర ఖోఖో, పరుగు పందెం, త్రోబాల్ క్రీడల్లో సత్తా చాటి పతకాలు సాధిస్తోంది. తల్లిదండ్రులు పుష్పవతి, నాగరాజు చిన్నతనంలోనే చనిపోవడంతో అన్న రుద్రముని చదివిస్తున్నాడు. అన్న కష్టాన్ని వృథా కాకుండా కష్టపడి చదువుతోంది. ఇటు చదువులోనూ, అటు క్రీడా పోటీల్లోనూ పాల్గొంటూ పతకాలు సాధిస్తోంది. 2024 ఏడాదిలో పామిడి, విశాఖపట్నం, ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకుంది. 2025 జనవరిలో విశాఖపట్నంలో జరిగిన 400, 600 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బంగారు పతకం సాధించింది. క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో పోలీసు కొలువు సాధిస్తానని సుమిత్ర అంటోంది.

సంక్షిప్త సమాచారం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల మహిళలు కలిసి రూ.50 వేల వరకు విరాళాన్ని సేకరించారు. ఈ విరాళాన్ని జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నగదును సోమవారం కలెక్టర్ రాజకుమారికి వారు అందజేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: హుస్సేనాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సర్వజ్ఞమూర్తి ఇటీవల నంద్యాలలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ప్రదానంపై యూటీఎఫ్ నాయకులు ఆయనను సన్మానించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్త బిల్లును తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఏపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ పేర్కొన్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించకపోతే ఆటో డ్రైవర్లకు జరిమానా విధించాల్సి ఉంటుందని ఎస్సై చిన్నపీరయ్య యాదవ్ హెచ్చరించారు. యర్రగుంట్ల మెట్ట ఎస్సై తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో నీటి ట్యాంకుల శుభ్రతను పాటించేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో పలు ట్యాంకుల శుభ్రతను ఆయన పరిశీలించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని బి.తాడిపత్రి గ్రామానికి చెందిన సి.పుల్లయ్య అనే జీవాల కాపరి మందలో సోమవారం ఓ గొర్రె రెండు తలలతో ఉన్న గొర్రె పిల్లకు జన్మనిచ్చింది.

బనగానపల్లి, న్యూస్‌టుడే: మాలలకు పీపీ రావు చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం పీపీ రావు వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కేఈ మాదన్ననగర్‌లోని వృద్ధులకు కర్నూలుకు చెందిన ప్రశాంత్‌వర్ధన్, వరలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో ప్రార్థనా సమయం నిర్వాహకుడు జాన ప్రభాకర్ నూతన దుస్తులకు సోమవారం పంపిణీ చేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం ఓ పిచ్చి కుక్క ప్రవేశించి జూనియర్ సహాయకుడు షంషుద్దీన్‌ను గాయపరిచింది.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడు శివారులో సోమవారం ఓ జింక మృతి చెందింది. అటవీ అధికారులు అంత్యక్రియలు నిర్వహించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: హిజాబ్‌ను తొలగించేందుకు బిహార్ ముఖ్యమంత్రి ప్రయత్నించడం ఆందోళనకరమని ఎస్‌డీపీఐ ఉపాధ్యక్షుడు అబ్దుల్ కలాం అన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బీసీల ఐక్యత కోసం త్వరలో మండల కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు అంబాపురం సర్పంచి శ్రీనివాసయాదవ్, బుక్కాపురం సర్పంచి నాగరాజు నాయుడు పేర్కొన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: హెచ్‌కొట్టాల గ్రామ సమీపంలోని ముచ్చట్ల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి ఆలయంలో పుష్యమాసం సందర్భంగా సోమవారం భక్తులు పూజలు చేశారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

బీవీ రమణ, సీఐ

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ గ్రామీణం సీఐగా బీవీ రమణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అనంతపురం వీఆర్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న మురళీధర్‌రెడ్డి డీసీఆర్బీ నంద్యాలకు బదిలీ అయ్యారు. బీవీ రమణ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ తనిఖీ

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్‌ను ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలన్నారు.

వ్యవసాయ మార్కెట్ భూమి పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న మల్లికార్జునరెడ్డి

అవుకు, న్యూస్‌టుడే: అవుకులో ఆక్రమణకు గురైన వ్యవసాయ సబ్ మార్కెట్ భూమిని స్వాధీనం చేసుకొని రైతుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు బనగానపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి తెలిపారు. సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసేందుకు వీలుగా సేకరించిన భూమిని అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఆక్రమణదారుల నుంచి భూమిని స్వాధీనం చేసుకొని రైతుల అవసరాలకు అనుగుణంగా గిడ్డంగులు నిర్మించనున్నట్లు తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్యాపిలి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాను అందరూ వ్యతిరేకించాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి చిన్న రెహమాన్, అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు. విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలన్నారు.

సీసీ రహదారుల నిర్మాణం పూర్తి

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని బెలుం గ్రామంలో పలు వీధుల్లో నూతనంగా చేపట్టిన సీసీ రహదారుల నిర్మాణం పూర్తయింది. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో రూ.15 లక్షల నిధులతో గుత్తేదారులు అంతర్గత రహదారులు నిర్మించారు. దీంతో మెరుగైన సౌకర్యం సమకూరిందని గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు పోతిరెడ్డి రఘురామిరెడ్డి తెలిపారు.

(c) eenadu

ఈనాడు
పల్నాడు
మంగళవారం డిసెంబరు 23, 2025

క్రికెట్ ఆడతా.. సిక్స్ కొడతా

తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025 పోటీలను సోమవారం ప్రారంభించారు. గుంటూరు ఎస్పీ వకుల్ జిందల్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం వారిని పరిచయం చేసుకున్నారు. -న్యూస్‌టుడే, గుంటూరు

విల్లులా విన్యాసం



రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాపట్ల విజయలక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మల్లఖంబ్, యోగా ప్రదర్శనలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు, నాయకులు, స్థానికులు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. - న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్ల వెస్ట్

సంక్రాంతికి గృహయోగం

సత్తెనపల్లి, చిలకలూరిపేట పట్టణం - న్యూస్‌టుడే

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్ల అసంపూర్తి పనులు వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని టిడ్కో ఇళ్ల సముదాయాలను ప్రారంభించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గుంటూరు నగర సమీపంలోని వెంగళాయపాలెం 'ఫేజ్-2' టిడ్కో గృహ ప్రవేశాలు సంక్రాంతికి చేయనున్నారు. మార్చి నెలలో చిలకలూరిపేట 'ఫేజ్-2' ఇళ్ల ప్రవేశాలు చేపట్టనున్నారు. తెనాలి 'ఫేజ్-2'తో పాటు మిగిలిన ఇళ్ల నిర్మాణాలు జూన్ లోపు పూర్తి చేయనున్నారు.

వెంగళాయపాలెంలో తుది దశలో నిర్మాణాలు

చిలకలూరిపేట: టిడ్కో గృహ సముదాయాల వద్ద పనులు

❖ 300 చదరపు అడుగుల ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.6.55 లక్షలు, 365 అడుగులకు రూ.7.55 లక్షలు, 430 చ.అ.కు రూ.8.55 లక్షలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. 300 చ.అ. ఇళ్లను రూపాయికే నిరుపేద కుటుంబాలకు అందజేస్తోంది.

టిడ్కో ఇళ్లు ఇలా..

మున్సిపాలిటీ	(చదరపు అడుగుల్లో) 300	365	430	మొత్తం
గుంటూరు	1,392	.....	.....	1,392
చిలకలూరిపేట	144	624	240	1,008
సత్తెనపల్లి	128	.....	32	160
వినుకొండ	864	.....	576	1,440
మాచర్ల	240	576	240	1,056
పిడుగురాళ్ల	2,016	816	......	2,832

❖ గృహ సముదాయాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, తాగునీటి సరఫరా పైపు లైన్లు, వీధి దీపాలు, విద్యుదీకరణ పనులు చకచక చేపడుతున్నారు. ❖ టిడ్కో ఇళ్ల ప్రగతిని రోజూ ఉన్నతస్థాయి నుంచి పర్యవేక్షిస్తున్నారు. వారం, పక్షం రోజులకు లక్ష్యాల్ని నిర్దేశించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే జూన్ నెలాఖరుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని టిడ్కో ఇళ్ల నిర్మాణాలు అన్నింటిని పూర్తి చేస్తామని ఈఈ పి.ఉమామహేశ్వర శర్మ తెలిపారు.

తరుణీ ఇదే తరుణం

సత్తెనపల్లి, మాచర్ల, గురజాల, న్యూస్‌టుడే

వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు చేయూత

డ్వాక్రా సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆసక్తి, పట్టు ఉన్న రంగంలో రాణించేలా వారిని వెన్నుతట్టి

తోంది. విరివిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేపడుతోంది. రుణాలు ఎంతమందికి అవసరమో గుర్తించి. ఏ వ్యాపారం చేయాలనుకుంటున్నారో బ్యాంకులతో అనుసంధానం

ఆర్థిక తోడ్పాటు అందిస్తోంది. ★ ప్రతి 50 సంఘాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించి మహిళల ఆర్థిక అవసరాలను గుర్తించారు. అప్పు కావాల్సిన మహిళల బయోమెట్రిక్‌తో నిర్ధారించారు. వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయూత అందించేందుకు సూక్ష్మ రుణ ప్రణాళిక(ఎంసీపీ) విధానాన్ని అమలు చేస్తున్నారు. జీవనోపాధుల రుణ మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాపారాలు, పాడిపోషణ, చేతివృత్తులు, టీ, కాఫీ విక్రయ దుకాణాల ఏర్పాటుకు అప్పిస్తున్నారు. బ్యాంకు లింకేజీతోపాటు స్త్రీనిధి, ఉన్నతి ద్వారా రుణాలు అందిస్తున్నారు.

జిల్లాలో స్వయం సహాయక సంఘాలు 35,948

ఎంసీపీ జనరేట్ చేసినవి 33,450

పంపిణీ చేయాల్సిన లింకేజీ రుణాలు రూ.1512 కోట్లు

ఇప్పటికే పంపిణీ చేసినవి రూ.1260 కోట్లు

★ బ్యాంకులు ఎన్ని యూనిట్లకు రుణాలు మంజూరు చేశాయో అన్నింటిని గ్రౌండింగ్ చేయిస్తున్నారు. వాటి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నారు. దీంతో రుణాల దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా చెక్ పెడుతున్నారు.

★ సత్తెనపల్లి మండలంలో 1706 డ్వాక్రా సంఘాలుండగా 1687 సంఘాల ఎంసీపీ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. పెదకూరపాడులో 1,121 సంఘాలకు 1095, రాజుపాలెంలో 1102 సంఘాలకు 1097, అచ్చంపేటలో 1,436 సంఘాలకు 1,298, నకరికల్లులో 1,475 సంఘాలకు 1,435, క్రోసూరులో 1,426 సంఘాలకు 1,385 సంఘాల ఎంసీపీలను బ్యాంకులకు పంపించి రుణాల మంజూరుకు ఆమోదం తీసుకున్నారు.

★ రాజుపాలెంలో 558 మంది డ్వాక్రా మహిళలకు రూ.5.58 కోట్ల రుణాలను పాడి పోషణతోపాటు ఇతర స్వయం ఉపాధి యూనిట్లకు పంపిణీ చేశారు. రుణాల సద్వినియోగంతో వ్యాపారవేత్తలుగా మహిళలు రాణించాలని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి కోరారు.

రెడ్‌క్రాస్ భవనం ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, పక్కన రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు తదితరులు

విద్యా సంస్థల్లో రెడ్‌క్రాస్ విభాగాలు అవసరం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలు ఏర్పాటుచేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆధునికీకరించిన రెడ్‌క్రాస్ భవనం, జనరిక్ ఔషధ దుకాణాన్ని ఆమె సోమవారం ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో రెడ్‌క్రాస్ ద్వారా కొత్త ప్రాజెక్టులు అమలు చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున సహకరిస్తామన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు, ఆర్డీవో మధులత, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యా శక్తి.. భవితకు దీప్తి

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ఐఐటీ, ఎన్‌ఐటీల్లో పిల్లల్ని చేర్పిస్తే వారి భవిష్యత్తు బంగారుమయమవుతుందని చాలా మంది తల్లిదండ్రులు కలలు కుంటారు. ఐఐటీల్లో ప్రవేశాలు పొందేలా రూ.వేలు, లక్షలు వెచ్చించి శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే విద్యార్థులు అంత ఆర్థిక స్తోమత లేక తర్ఫీదు పొందలేకపోతున్నారు. సీట్ల సాధనలో వెనుకబడుతున్నారు. ప్రతిష్ఠాత్మక ఐఐటీ, ఎన్‌ఐటీల్లో సీట్లు సాధించేలా ప్రభుత్వబడుల విద్యార్థుల్ని తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం విద్యాశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇది విద్యార్థుల భవితకు దీప్తిగా మారుతోంది.

మద్రాస్ ఐఐటీతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని నిపుణులతో ప్రభుత్వ బడుల్లో లైవ్‌లో బోధన అందిస్తోంది. రికార్డుచేసి కొన్ని పాఠాలు ప్రదర్శిస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ కార్యక్రమం అమలవుతోంది.

206 విద్యాలయాల్లో..

జిల్లాలో మొత్తం 1,521 బడులు, తొమ్మిది జూనియర్ కళాశాలలకు 206 విద్యాలయాలను ఇందుకు ఎంపికచేశారు. వాటిల్లో రోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు తెరపై పాఠాలు వినే ఏర్పాట్లు చేశారు. నిత్యం ఒక్కో తరగతికి రెండు సబ్జెక్టులను ఎంపిక చేసి ఐఐటీ మద్రాస్ నిపుణులు పాఠాలు చెబుతున్నారు. బడుల్లోని ఐఎఫ్‌పీ తెరలపై విద్యార్థులు ఆసక్తిగా వింటున్నారు.

పాఠాలను తెరపై వీక్షిస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ బడుల్లో మద్రాస్ ఐఐటీ నిపుణుల పాఠాలు

ఎప్పటికప్పుడు పరీక్షలు

సైన్సు, గణితం, ఆంగ్లం పాఠ్యాంశాల్లో పట్టు సాధించేలా బోధన ఉంటుంది. విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ అభ్యసన సామర్థ్యాలు, ప్రగతిని అంచనా వేస్తున్నారు. విద్యా శక్తి తరగతుల్ని విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారని సమగ్ర శిక్షా ఏఎంవో పూర్ణ చెప్పారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుకు కార్యక్రమం దోహదపడుతోందన్నారు.

అమలయ్యే పాఠశాలలు	
ఏపీ ఆదర్శ	14
ఏపీ రెసిడెన్షియల్	1
కేజీబీవీలు	24
జడ్పీ ఉన్నత	155
పురపాలక	8
ప్రభుత్వ	4

ఈ నీళ్లే ఆలయంలోకి..

అమరావతి, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం అమరేశ్వరాలయాన్ని పారిశుద్ధ్య సమస్యలు చుట్టుముట్టాయి. అపరిశుభ్రంగా ఉన్న మోట్ పరిసరాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఆలయానికి నీటిని సరఫరా చేసే మోటార్ చుట్టూ మురుగు, చెత్త పేరుకుపోయింది. అమరేశ్వర మోట్‌లో పశ్చిమ దిక్కున ఉన్న బావిని మోటార్లు ఏర్పాటుచేశారు. అక్కడికి సమీపంలోనే మురుగు నదిలో కలుస్తోంది. ఆ బావి నీటిని ఆలయానికి సరఫరా చేసి.. ఫిల్టర్ చేసిన తర్వాత వాడుతున్నారు. అలాగే మురుగు చేరే చోటే వైకుంఠపురం తాగునీటి పైలెట్ ప్రాజెక్టు ఉంది. దాని ద్వారా 10 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోంది. నీటి పథకాల చుట్టూ మురుగు, చెత్తాచెదారం చేరకుండా చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్
GDCC BANK
పరిపాలనా కార్యాలయము : యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13 బ్రాడీపేట, గుంటూరు.

నోటీసు

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్సు / కరెంటు ఖాతాలు యొక్క ఖాతాదారులు 2 సం॥ల పైబడి ఎటువంటి లావాదేవీలు జరపని యెడల అట్టి ఖాతాలు ఇన్ ఆపరేటివ్ అవ్వబడును.

కావున ఖాతాదారులు 15 రోజులలోపు సంబంధిత బ్రాంచిని సందర్శించి తమ ఖాతాల యొక్క వివరములు తెలుసుకొని కెవైసి అప్‌డేట్ చేసుకొనవలసినదిగా లేని యెడల 15 రోజుల తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా కెవైసి లేని ఇన్‌ఆపరేటివ్ ఖాతాను ముగింపు చేయబడును.

NOTICE

As per the guidelines issued by Reserve Bank of India a Savings / current account is treated as inoperative if there are no customer induced transactions in the account for a period of two years.

We now appeal all our customers to verify the status of their account with concerned branches and update the KYC compliance. These formalitles are to be completed within 15 days from the publication of this notice.

In case of Non-compliance to the above, the Bank will not have any other option but will be constrained to close Inoperative Accounts "without any further Notice".

Place : Guntur
Date : 22/12/2025
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జిడిసిసి బ్యాంకు, గుంటూరు.

మిరపను ఎర్రనల్లిపేస్తోంది!

నరసరావుపేట వ్యవసాయం, రొంపిచర్ల, న్యూస్‌టుడే

రొంపిచర్లకు చెందిన పేరు **బోయిన వల్లపరావు** రూ.50 వేలు చెల్లించి 1.5 ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశారు. పంటకు ఎర్రనల్లి, నల్లతామర ఆశించింది. పురుగు నివారణకు ఇప్పటి వరకు రూ.35 వేలు ఖర్చు చేశారు. అయినా పురుగు నియంత్రణకు రాలేదు. దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనుందని రైతు వాపోయారు.

మిరప రైతులను ఎర్రనల్లి, నల్లతామర వరుసగా రెండో ఏడాదీ నిలువునా ముంచుతోంది. తొలినాళ్లలో మిరప తోటలు ఆశాజనకంగా ఉన్నా పురుగులు ఆశించడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనుంది. పెట్టుబడి వ్యయం వస్తుందన్న నమ్మకం కలగడం లేదని కర్షకులు వాపోతున్నారు. జిల్లాలో ఈ ఏడాది 44,334 హెక్టార్లలో మిరప పంట సాగు చేశారు. బోర్ల కింద ముందస్తుగా సాగు చేసిన తోటలు కోత దశకు వచ్చాయి. మరికొన్ని ప్రాంతాల్లో పూత, పిందె దశలో ఉన్నాయి. ఈ దశలో ఎర్రనల్లి ఆశించడంతో మొక్కలు ఎదుగుదల లేక గిడసబారి పూత, పిందె రాలిపోతోందని.. దిగుబడి తగ్గుతుందని రైతులు దిగులు చెందుతున్నారు.

రొంపిచర్లలో ఎర్రనల్లి ఆశించి ఎండుతున్న మొక్కలు

10 నుంచి 15 క్వింటాళ్లు కూడా అనుమానమే.. అనుకూల వాతావరణం ఉంటే సాధారణంగా ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల మిర్చి దిగుబడి వస్తుంది. ఎర్రనల్లి, నల్లతామర పురుగు ఆశించడంతో ఈ ఏడాది 10 నుంచి 15 క్వింటాళ్లు కూడా వచ్చేలా లేదు. మందులు పిచికారీ చేసినా పురుగు నియంత్రణకు రానందున చాలా మంది రైతులు పండిన కాయలను కోస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.14 వేల నుంచి రూ.15 వేల వరకు ఉంది.

ఇస్కాన్ ఆలయ పనులు త్వరలో పునఃప్రారంభం

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేటలో ఇస్కాన్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణ పనుల పునఃప్రారంభానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఇస్కాన్ గుంటూరు, కొండవీడు ప్రెసిడెండ్ పుండరీకాంక్షదాస్ అన్నారు. శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణ పనులు ఎనిమిదేళ్ల కిందట ఆగిపోయాయి. పురాతన బాలకృష్ణుడి ఆలయానికి చెందిన 18 ఎకరాలను రైతులు సాగు చేసుకుంటుండగా అప్పట్లో ప్రభుత్వం వాటిని ఇస్కాన్‌కు లీజుకు ఇచ్చింది. ఈనేపథ్యంలో ఆలయం నిర్మించాలని, లేకుంటే భూములు అప్పగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదే విషయాన్ని వారు ఇటీవల ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సూచనలతో ఇస్కాన్ గుంటూరు, కొండవీడు ప్రెసిడెండ్ పుండరీకాంక్షదాస్, కో-ప్రెసిడెండ్ శ్రీవాత్సవ శ్యామ్ సుందరదాస్ సోమవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నేత మద్దూరి వీరారెడ్డి, చెంఘీజ్‌ఖాన్‌పేట ఎంపీటీసీ సభ్యుడు మద్దూరి శ్రీనివాసరెడ్డి, గ్రామస్థులు ఆలయాన్ని నిర్మించాలని ఇస్కాన్ ప్రతినిధులను కోరారు. ఇస్కాన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సంక్రాంతి తర్వాత ఆలయ నిర్మాణ పనులు పునఃప్రారంభం అవుతాయన్నారు. అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

ఇస్కాన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న గ్రామస్థులు

అక్కడ కళ్లకు గంతలు... ఇక్కడ లోతుగా గుంతలు!

జిల్లా కేంద్రం నరసరావుపేటకు దగ్గర్లోనే ప్రభుత్వ భూముల్లో మట్టి అక్రమంగా తవ్వుతున్నా అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. నరసరావుపేట మండలం కాకాని వద్ద జేఎన్టీయూ కళాశాలకు వెళ్లేదారిలో చెరువు సమీప ప్రభుత్వ భూమిలో నాలుగురోజులుగా భారీ యంత్రాలతో మట్టిని తవ్వి తరలిస్తున్నారు. కోటప్పకొండ రోడ్డులోని ఓ ప్రైవేటు వెంచర్‌కు అధికార పార్టీ నేతలే అమ్ముతున్నట్లు సమాచారం. కాకాని వద్ద మట్టి తవ్వకాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు చేస్తున్నా అధికారుల చర్యలు శూన్యమని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారుల్లో చలనం ఉండటం లేదు. దీనిపై నరసరావుపేట తహశీల్దార్ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ అక్రమాలను అడ్డుకుంటామని, తవ్వకాలు నిలిపివేయిస్తామని తెలిపారు.

- ఈనాడు డిజిటల్, నరసరావుపేట

గుండ్లకమ్మలో పర్యవేక్షణ ఏర్పాటు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని గోకనకొండ సమీప గుండ్లకమ్మ నదిలోని ఇసుకను అక్రమార్కులు అడ్డగోలుగా దోచేస్తున్నారు. పేదల ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పథకం అడ్డం పెట్టుకుని దోపిడీకి పాల్పడుతున్నారు. దీనిపై ఈ నెల 21న 'అక్రమంగా తవ్వేసి.. అప్పనంగా దోచేసి' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. గుండ్లకమ్మ వద్ద పర్యవేక్షణకు వీఆర్వో, వీఆర్‌ఏలను తహసీల్దార్ సురేష్ ఏర్పాటుచేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేయిస్తామని.. ఇళ్ల నిర్మాణాలు చేసుకునే వారు మాత్రం నేరుగా తీసుకెళ్లవచ్చని సూచించారు.

ఈనాడు కథనానికి స్పందన

తాకట్టు పెట్టుకుంటూ.. వడ్డీలు దండుకుంటూ..

ఫైనాన్స్ కార్ల కేసు నిందితుల అకృత్యాలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ఫైనాన్స్ సంస్థల వద్ద కార్లను కొనుగోలు చేయడం.. వాటికి దొంగ నంబర్లు పెట్టి ఇతరులకు అధిక ధరలకు అమ్మడం.. ఆర్థిక అవసరాల రీత్యా కార్లు తాకట్టు పెట్టిన వారి నుంచి వడ్డీల పేరిట అధికంగా వసూలుచేయడం.. వంటి మోసాలకు ఫైనాన్స్ కార్ల కేసు నిందితులు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించామని ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. జిల్లాలోని చిలకలూరిపేట వద్ద రహదారి ప్రమాదానికి కారణమైన కారు నంబరును పరిశీలించగా.. నకిలీదని తేలడంతో కార్ల గుట్టు బయటకు వచ్చిందన్నారు. కేసుకు సంబంధించి సోమవారం గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇద్దరు పోలీసులు వీరి వద్ద కార్లు కొనుగోలు చేసినట్లు గుర్తించి దర్యాప్తుచేస్తున్నామన్నారు. వివరాలిలా..

జల్సాలకు అలవాటుపడి..

నకరికల్లుకు చెందిన పుల్లంశెట్టి భానుప్రకాష్,

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణారావు, వెనుక నిందితులు

పుల్లంశెట్టి ఆంజనేయులు అలియాస్ అంజి, పుల్లంశెట్టి మహేశ్‌బాబు, రామకృష్ణ అలియాస్ ఆర్‌కే, గురజాలకు చెందిన షేక్ మహ్మద్ రఫీ, హైదరాబాద్‌కు చెందిన మధ్యాహ్నపు మోహన్ సత్యశ్రీనివాస్, ప్రకాష్‌గౌడ్, వైజాగ్‌కు చెందిన వర్మ, ఏఎస్సై కుమారుడు వెంకటనాయుడు ఒక ముఠాగా ఏర్పడి కార్లను తాకట్టు పెట్టుకుంటూ.. నకిలీ పత్రాలు సృష్టిస్తూ వాటితో వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. కార్లకు సంబంధించిన నకిలీ పత్రాల్ని హైదరాబాద్‌కు చెందిన మోహన్ సత్యశ్రీనివాస్, ప్రకాష్ గౌడ్, వైజాగ్‌కు చెందిన వర్మ తయారు చేసేవారు. కొనుగోలు చేసిన వాహనాలకు సంబంధించి ఫైనాన్స్ వారికి చిక్కకుండా నంబరు ప్లేట్లు మార్చి పాడైన వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లతో అమ్మేస్తుంటారు. వాహనాల ఇంజిన్, ఛాసిస్ నంబర్లు మార్చడమే కాకుండా కార్ల యజమానుల చిరునామాలనూ మార్చేసేవారు. తాకట్టు పెట్టిన వారు కార్లు తిరిగి ఇవ్వమని అడిగితే అధిక వడ్డీ చెల్లించాలని బెదిరింపులకు పాల్పడేవారు. పోలీసులు నిందితుల నుంచి 20 కార్లు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులు పుల్లంశెట్టి భానుప్రకాష్, ఆంజనేయులు, షేక్ మహ్మద్ రఫీ, మధ్యాహ్నపు మోహన్ సత్యశ్రీనివాస్‌లను అరెస్టు చేశామని.. మిగిలిన అయిదుగురిని త్వరలో అరెస్టు చేస్తామని ఎస్పీ కృష్ణారావు వివరించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవల్ -3, ఓక్ హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051.
ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి ఆఫీస్ : మెయిన్ రోడ్డు, చిలకలూరిపేట.

శ్రీ ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) సందలి నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా నియమం 9(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో పాటు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేం అమ్మకం నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల చట్టం, 2002 ప్రకారం 54/2002/ఆర్/డబ్ల్యూ రూల్ 8 (6) లోని సెక్షన్ 13 (8) క్రింద మీరందరూ మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనారు. కాబట్టి ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడింది. ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు / సహ ఋణగ్రహీతలు / సహ దరఖాస్తుదారులకు తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖా దారుల పేర్లు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	శ్రీ ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) శ్రీ కృష్ణ చైతన్య ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ ఇమ్మడి,డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. ఇక్కడ కూడా శ్రీ కృష్ణ చైతన్య ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ ఇమ్మడి, డి.నెం. 16-129, వేజండ్లవారి వీధి, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. 2) కృష్ణ రాయల్ ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట - టౌన్	చెల్లించాల్సిన మొత్తం రూ. 77,03,391/- (అక్షరాలా డెబ్బై ఏడు లక్షల మూడు వేల మూడు వందల తొంభై ఒక్క రూపాయి మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన మరియు అన్ని యాదృచ్ఛిక ఖర్చులతో పాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. CHLPTTF2109300006 డిమాండ్ నోటీసు తేది : 21-08-2023	గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం. 37, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం. 336/2ఎ3, 336/2ఎ మరియు 336/2సి2 వద్ద ఎకరా 2.26 సెంట్లు అందలి కెనాల్ కొరకు ఎకరా 0.10 సెంట్లు వదలగా మిగిలినది ఎకరా 2.16 సెంట్లు అందలి ఎకరా 0.54 సెంట్లు లేదా 2613.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు** : ఇమ్మడి విజయశాంతి గారి భూమి, **పడమర** : ఇమ్మడి విజయశాంతి గారి భూమి, **దక్షిణం** : విడదల చిన్న సత్యం గారి భూమి, **ఉత్తరం** : తోట రాజయ్య, మోలయ్య తదితరుల భూమి. పై సరిహద్దుల మధ్య ఎకరా 0.54 సెంట్లు లేదా 2613.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి కి నూనె పానకాలు మన్యం మీదుగా తూర్పు వైపున 5 గజాల వెడల్పు గల నడవ ద్వారా ఉత్తరం వైపున ఉన్న రోడ్డును చేరుకోవడానికి, ప్రవేశించడానికి మరియు ఆక్రమణకు హక్కు కలిగి ఉంది. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1966/2003, చిలకలూరిపేట ఎస్.ఆర్.ఓ.) **రిజర్వు ధర మొత్తం : రూ. 75,45,600/-** (అక్షరాలా డెబ్బై ఐదు లక్షల నలభై ఐదు వేల ఆరు వందలు రూపాయలు మాత్రమే) **ఇఎండి మొత్తం : రూ. 7,54,560/-** (అక్షరాలా ఏడు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : రూ. 25,000/-** మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల, **EMD సమర్పించుటకు చివరి తేది : 19-01-2026**, **సమయం** : ఉ॥ 10 గం.ల నుండి సా॥ 5 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు D.D. ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ - బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400710 బ్యాంక్ అకౌంట్ నెం.: కరెంట్ అకౌంట్ నెం. 230010200005265 IFSC కోడ్ : UTIB0000230.	20 జనవరి 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : యం. కాశి వీరాంజనేయులు, కాంటాక్ట్ నెం. 9885888929 పి. బాషా కాంటాక్ట్ నెం. 9059819351 / కస్టమర్ కేర్ : 022-40081572 / ఆస్తి తనిఖీ చేయు తేది : 17-01-2026 కి ముందు వరకు సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

& మండలం, పల్నాడు జిల్లా - 522616. **ఇక్కడ కూడా : కృష్ణ రాయల్ ఇమ్మడి**, తండ్రి : సత్యనారాయణ, సత్య విజయ సంయుక్త హాస్పిటల్, (ఎస్‌వీఎస్ హాస్పిటల్), కోడూరు రోడ్డు, అవనిగడ్డ, కృష్ణా జిల్లా, పిన్ - 521121. **3) సత్యనారాయణ ఇమ్మడి**, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట - టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. **ఇక్కడ కూడా : సత్యనారాయణ ఇమ్మడి**, సత్య విజయ సంయుక్త హాస్పిటల్, (ఎస్‌వీఎస్ హాస్పిటల్), కోడూరు రోడ్డు, అవనిగడ్డ, కృష్ణా జిల్లా, పిన్ - 521121. **4) గుమ్మడియాల వెంకటేశ్వర్లు**, తండ్రి : యలమంద, డి.నెం. 10-267/1, గుర్రాల చావిడి, హెచ్‌పి గ్యాస్ గోడౌన్ దగ్గర, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. **5) ఇమ్మడి శ్యామ్‌జి కృష్ణ, కేరాఫ్** : కృష్ణ చైతన్య, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట - టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. **ఇక్కడ కూడా : ఇమ్మడి శ్యామ్‌జీ కృష్ణ; కేరాఫ్** : కృష్ణ చైతన్య, డి.నెం. 16-129, వేజండ్లవారి వీధి, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616.

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 20-01-2026 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.
ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ సంబూద్రి, కాంటాక్ట్ నెం. 9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి : శ్రీ యం. కాశి వీరాంజనేయులు, మొబైల్ నెం. 9885888929** నందు సంప్రదించగలరు.
బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.
ప్రదేశం : గుంటూరు, తేది : 18-12-2025 సం/- (అధీకృత అధికారి)

(c) eenadu

ప్రతిభకు ప్రోత్సాహం.. యువతకు ఉత్సాహం..

ఈఎస్ఎల్-2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 'యువతలో ధైర్యం, ఉత్సాహం ఎక్కువగా ఉంటాయి. వాటిని సరైన పద్ధతిలో ఉపయోగిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. గతంలో 'ఈనాడు' నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కొందరు యువత మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. క్రీడలపై దృష్టి సారించడం ద్వారా శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటారు. ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనేవారు మత్తు జోలికి వెళ్లరు'.. అని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎస్పీ వారితో ఒక ఓవర్ ఆడి ఉత్సాహం నింపారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి శౌరిరాజు మాట్లాడుతూ క్రీడాకారులకు ఆహ్లాదకర వాతావరణంలో పోటీలు నిర్వహించేందుకు చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు ఎంతో సహాయ, సహకారాలు అందజేస్తున్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు 'ఈనాడు' రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తోందని, వీటిని విజయవంతం చేయాలన్నారు. చలపతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ 'ఈనాడు' కేవలం వార్తలకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లోనూ ముందంజలో ఉంటోందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు ఏటా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్, వేదికపై ఈనాడు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ధనిక్‌భారత్ ఎడ్యుకేషన్ ప్రతినిధి శౌరిరాజు, చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వైవీ ఆంజనేయులు

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV
Organised by: ఈనాడు

నేడు జరిగే మ్యాచ్‌లు.. వేదిక: చలపతి ఇంజినీరింగ్ కళాశాల, మోతడక

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు చలపతి ఇంజినీరింగ్ కళాశాల(లాం)- హిందూ డిగ్రీ కళాశాల. ★ ఉదయం 11 గంటలకు చలపతి ఫార్మసీ కళాశాల (మోతడక)- సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల. ★ మధ్యాహ్నం 2 గంటలకు చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)- చైతన్య భారతి డిగ్రీ కళాశాల (చీరాల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 గంటలకు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(నారాకోడూరు)- ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల. ★ ఉదయం 11 గంటలకు వీవీఐటీ విశ్వవిద్యాలయం(నంబూరు)-శ్యాం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల. ★ మధ్యాహ్నం 2 గంటలకు కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల(పిడుగురాళ్ల)- చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

గుంటూరు క్రీడలు, తాడికొండ: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల హిల్‌వ్యూ మైదానంలో వివిధ కళాశాలల జట్ల మధ్య పోటీలు నువ్వా.. నేనా అన్న రీతిలో జరిగాయి.

యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జయకేతనం

మొదటి మ్యాచ్ యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల(డోకిపర్రు)- చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక) జట్ల మధ్య జరిగింది. చలపతి ఇంజినీరింగ్ కళాశాల టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. దేవ 21 పరుగులు చేశాడు. అనంతరం చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 71 పరుగులే చేయడంతో యూనివర్సల్ ఇంజినీరింగ్ జట్టు విజయం సాధించింది.

విజయం సాధించిన యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

దేవ

ఉత్కంఠ పోరులో ఈశ్వర్ డిగ్రీ కళాశాల గెలుపు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

సర్దార్

రెండో మ్యాచ్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల(పలకలూరు)-ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన విజ్ఞాన్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని ఎనిమిది వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. అనంతరం ఈశ్వర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 76 పరుగులు చేసింది. ఈ జట్టులో సర్దార్ 16 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

పోటీలో విజయం సాధించిన ఈశ్వర్ కళాశాల జట్టు

కేఎల్ యూనివర్సిటీ గెలుపుబావుటా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

భాను తేజ

మూడో మ్యాచ్ కేఎల్ యూనివర్సిటీ(వడ్డేశ్వరం), ఎస్‌ఎస్‌ఎన్ ఇంజినీరింగ్ కళాశాల(నరసరావుపేట) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన కేఎల్ యూనివర్సిటీ మొదట బ్యాటింగ్ చేసి ఏడు వికెట్లు కోల్పోయి 94 పరుగులు చేసింది. బరిలోకి దిగిన ఎస్‌ఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల జట్టు 82 పరుగులే చేసింది. భానుతేజ రెండు వికెట్లు తీయడంతో 12 పరుగులతో కేఎల్‌యూ విజయం సాధించింది.

జయకేతనం ఎగురవేసిన కేఎల్ యూనివర్సిటీ జట్టు

ఎన్ఆర్ఐటీ కళాశాల అఖండ విజయం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

బాలాజీ

నాలుగో మ్యాచ్ కృష్ణవేణి డిగ్రీ కళాశాల(నరసరావుపేట)-ఎన్ఆర్ఐటీ కళాశాల(విశదల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐటీ కళాశాల నాలుగు వికెట్లు కోల్పోయి 104 పరుగులు చేసింది. బాలాజీ 57 పరుగులు చేశాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల 8 వికెట్లు కోల్పోయి 65 పరుగులకే పరిమితమైంది.

విజయం సాధించిన ఎన్ఆర్ఐటీ కళాశాల బృందం

నల్లబర్లీ పొగాకు సాగు చేయనీయొద్దు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులెవరూ నల్లబర్లీ పొగాకు సాగు చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా సోమవారం సమావేశం నిర్వహించారు. తెల్ల బర్లీ సాగు చేసే రైతులు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాతే సాగు చేసేలా చూడాలన్నారు. వైట్‌బర్లీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న రైతుల జాబితాలను వ్యవసాయశాఖ అధికారులు సేకరించాలని ఆదేశించారు.

4843 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఖరీఫ్ (2025-26)లో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లాలో 684 మంది రైతుల వద్ద నుంచి రూ.11.43 కోట్ల విలువ గల 4843.76 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని కలెక్టర్ కృతికా శుక్లా సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 100 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 63 చోట్ల ధాన్యం కొనుగోలు చేపట్టామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మద్దతు ధరకు ధాన్యం విక్రయించటంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 8897798490లో సంప్రదించాలన్నారు.

యూరియాకు కొరత లేదు.. జిల్లాలో రబీ సీజన్‌కు 66,806 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువుల పంపిణీ ప్రణాళికను సిద్ధం చేశామని, డిసెంబరు చివరి నాటికి 36337 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 46,471 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. అంతేకాక జిల్లాకు ఈ నెల చివరికి 3040 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నాయన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటపుడు బస్తాపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలను సరిచూసుకొని చెల్లించాలన్నారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించినా, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎరువులను పక్కదారి పట్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

గీత కులాల సంక్షేమ సంఘం జిల్లాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా గీత కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిలకలూరిపేటకు చెందిన కందర్ప శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలో గీత కులాల సంక్షేమ సంఘం సమావేశంలో ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందర్ప వెంకటేశ్వరరావు, సంఘ నాయకులు సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

1 నుంచి జీవన ప్రమాణ ధ్రువపత్రాలు సమర్పించాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని గుంటూరు, తెనాలి డివిజనల్ సబ్ ట్రెజరీలు, మంగళగిరి, పొన్నూరు, దుగ్గిరాల ఉప ఖజానా పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ, కుటుంబ పింఛనుదారులు వార్షిక ప్రమాణ ధ్రువపత్రాలను (ఏవీసీ) 2026, జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ లోపు సమర్పించాలని జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకుడు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్, ప్రమాణ్ యాప్ ద్వారా పోస్టాఫీసు, మీసేవ కేంద్రాల్లో జీవన ప్రమాణ ధ్రువపత్రాలు అందజేయవచ్చన్నారు.

ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించనున్నట్లు నేరవిభాగం అదనపు ఎస్పీ సీహెచ్ లక్ష్మీపతి తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితుల గోడు ఆలకించి సత్వరమే పరిష్కారం చూపుతామన్నారు. ఆర్థిక లావాదేవీలు-13, భార్యాభర్తల తగాదాలు-13, భూవివాదాలు-10, ఇతరులు-47 మొత్తం 83 అర్జీలు అందినట్లు తెలిపారు.

అర్జీ పరిశీలిస్తున్న నేర విభాగం అదనపు ఎస్పీ లక్ష్మీపతి

అసభ్య ఫొటోలతో వేధింపు.. సత్తెనపల్లి మండలం కట్టమూరుకు చెందిన ఓ మహిళ ఇంటి ఖర్చుల నిమిత్తం ఆన్‌లైన్ యాప్‌లో ఈ నెల 14న రూ.8వేలు తీసుకోగా వారంలో నగదు చెల్లించాలని గడువు ఇచ్చారు. గడువుకు ముందే నగదు చెల్లించాలని ఒత్తిడి చేసి అసభ్యకర ఫొటోలు, మెసేజ్‌లు పంపి మానసికంగా వేధిస్తున్నారని బాధితురాలు నేర విభాగం అదనపు ఎస్పీ వద్ద వాపోయారు.

కొడుకు, కోడలు నుంచి రక్షణ కోరుతూ..

అమరావతి మండలం జూపూడికి చెందిన వృద్ధురాలికి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం 5 సెంట్ల స్థలం ఉచితంగా ఇచ్చింది. ఈ స్థలంలో ఆమె, ఆమె కుమారుడు రెండు గదులు చొప్పున నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఇటీవల కొడుకు, కోడలు తనను ఇల్లు ఖాళీ చేయాలని వేధిస్తున్నారని పెద్దల దృష్టికి తీసుకెళ్లగా రాజీ కుదిర్చారు. అయినా వారి ప్రవర్తన మారక ఈ నెల 9న దాడికి పాల్పడ్డారని, వారి నుంచి రక్షణ కల్పించాలని నేరవిభాగం అదనపు ఎస్పీ వద్ద బాధితురాలు వాపోయారు.

కారుతో ఉడాయించాడంటూ..

నరసరావుపేట మండలం ఇస్సపాలెంకు చెందిన జెల్లి శ్రీనివాసరావుకు కారు ఉంది. దాన్ని ఈ ఏడాది జులైలో పెట్లూరివారిపాలేనికి చెందిన యాసాల శ్రీనివాసరావు మధ్యవర్తి యేగిలిశెట్టి శ్రీనివాసరావు సహకారంతో తీసుకెళ్లారు. ఇంతవరకు కారు అప్పగించలేదు. సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని బాధితుడు నేరవిభాగం అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

రెవెన్యూ సమస్యలే అధికం

పీజీఆర్ఎస్‌కు 154 అర్జీలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఉన్నతాధికారులు సమీక్షలు చేసి ఆదేశాలిస్తున్నా క్షేత్రస్థాయిలో సమస్యలు అలాగే ఉంటున్నాయి. వాటిపై ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చి అర్జీలు సమర్పిస్తున్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలే ఎక్కువగా పునరావృతమవుతున్నాయి. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారుల పరిధిలో అర్జీలు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్‌కు 154 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత, తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పంచాయతీ కోరుతూ..

బొల్లాపల్లి మండలం గండిగనుమల పరిధిలోని షోలాయపాలెంపైన ఉన్న రెండు తండాలను కలిపి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజన సంఘాల నేతలు వినతిపత్రం అందజేశారు. ఆ ప్రాంతంలో 1500 మంది జనాభా ఉన్నారని తెలిపారు. బీసీలు 60 శాతం, ఎస్టీ 20, ఎస్సీలు 20 శాతం ఉన్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. 20 ఏళ్లుగా ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. 1200 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని అడవికి దగ్గరగా ఉండడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని ప్రత్యేకంగా పంచాయతీగా ఏర్పాటు చేస్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్‌కు వినతిపత్రం అందించిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ కృతికాశుక్లా

నకిలీ సంఘాల ఏర్పాటుపై చర్యలకు వినతి

నరసరావుపేట, పెదకూరపాడు, సత్తెనపల్లి, చిలకలూరిపేట నియోజకవర్గాల్లో నకిలీ డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మెప్మా, బ్యాంకు అధికారులు కుమ్మక్కై రూ.కోట్లలో నిధులు కాజేశారని దీనిపై విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే పేద వర్గాల స్వయం ఉపాధికి సంబంధించిన పథకాలకు రుణాల మంజూరులో బ్యాంకర్లు ష్యూరిటీల పేరిట ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బాధ్యుల ఆస్తుల నుంచి రికవరీ చేయాలని కోరారు. మాలమహానాడు అధ్యక్షుడు గోదా జాన్ పాల్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మౌలాలి ఉన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొనే హక్కు యాజమాన్యానికి కలదు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
S.O.P. No: 90 / 2025
బిట్వీన్ :
చల్లా కిరణ్ కుమార్, తండ్రి. గంగరాజు, నివాసం: డోర్.నెం.23బి-7-23/1, వాసవి స్ట్రీట్, రామచంద్రరావుపేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా. ...పిటీషనరు
మరియు.
1)కటారి దాసు నాయన, తండ్రి. వెంకట నారాయణ, 2)నరహరి కోటేశ్వరమ్మ, భర్త. లేటు సత్యనారాయణ, తండ్రి. కటారి దాసు నాయన, ఇరువురి నివాసం: డోర్.నెం.8-60, సూరవరప్పపల్లి,అనంతవరం గ్రామము, యద్దనపూడి(మం), బాపట్ల జిల్లా, 3)ద డైరెక్టర్, ఉమెన్ డెవలప్‌మెంట్ & చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, డోర్.నెం.4-16-243 & 244, జంపాని టవర్స్, లాడ్జిసెంటర్, అమరావతి రోడ్డు, గుంటూరు, 4)లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా,బ్రాంచ్ ఆఫీస్ కోడ్: 642, డివిజనల్ ఆఫీస్, హైదరాబాద్. ...రెస్పాండెంట్లు
పై నెంబరు ఓ.పి.లోని పిటీషనరు, యొక్క భార్య అయిన కటారి ధనలక్ష్మీగారు జీవించియున్న కాలంలో 3వ రెస్పాండెంటు వారి వద్ద ఉద్యోగము చేస్తూ మరియు నాల్గవ రెస్పాండెంట్ వారి వద్ద ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని ఆమె సర్వీసులో వుండగానే డి:13-08-2024న మరణించియున్నారు. కావున ఆమెయొక్క డెత్ బెనిఫిట్స్ 3 మరియు 4వ రెస్పాండెంట్ల వారి వద్ద నుండి పొందుటకు పిటీషనరు పై నెంబరు యస్.ఓ.పి.ని వారసత్వ సర్టిఫికేట్‌కొరకు దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, వగైరాలు వున్నచో తెలుపుకొన వలసినదిగా కోరుచూ శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం డి.19-01-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ॥గం॥10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.)
వాయిదా తేదీ.19-01-2026
పార్వం మధుసూదన బాల గంగాధర తిలక్
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.సెల్: 9030644945

మాచర్ల (కారంపూడి), దుర్గి, న్యూస్‌టుడే: దుర్గి మండలం అడిగొప్పలలో జరిగిన అన్నదమ్ముల హత్యల కేసులో నిందితుల కోసం గాలిస్తున్నామని కారంపూడి సీఐ శ్రీనివాసరావు తెలిపారు. హత్యలకు సంబంధించిన వివరాలను సోమవారం ఆయన వెల్లడించారు. ఆదివారం రాత్రి అడిగొప్పలలోని బొడ్రాయి సెంటర్లో కొత్త హనుమంతు (32), నిదానంపాటి అమ్మవారి ఆలయ సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద కొత్త శ్రీరామ్మూర్తి(35)పై ప్రత్యర్థులు వేట కొడవళ్లతో దాడి చేసి హత్య చేశారన్నారు. పథకం ప్రకారం 11 మంది రెండు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో రెండు హత్యలు చేశారన్నారు.

గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ

జిల్లా ఎస్పీ కృష్ణారావు సోమవారం అడిగొప్పల గ్రామాన్ని సందర్శించారు. అన్నదమ్ముల మృతదేహాలను పరిశీలించారు. నిందితుల్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని డీఎస్పీ, సీఐలను ఆదేశించారు. హత్యలకు దారి తీసిన కారణాలు తెలుసుకున్నారు.

హంతకులను పట్టుకుంటాం

★ ప్రత్యేక బృందాలు ఏర్పాటు

వివరాలు వెల్లడిస్తున్న కారంపూడి సీఐ శ్రీనివాసరావు

వాళ్లే నిందితులు.. శ్రీరామ్మూర్తి, హనుమంతులతో కలిసి యాగంటి నరేశ్, పువ్వాడ రామలింగం తదితరులు తిరిగేవారని, వారి మధ్య తలెత్తిన చిన్నపాటి మనస్పర్థలను 20 రోజుల కిందట పెద్ద మనుషులు పరిష్కరించారని మృతుల తండ్రి కొత్త శ్రీనివాసరావు తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా యాగంటి నరేశ్, పువ్వాడ రామలింగంతో హత్య చేయించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. నిందితులను శిక్షించాలని కోరాడు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

నియోజకవర్గానికో గోశాల

నరసరావుపేట అర్బన్: జిల్లాలో నియోజకవర్గానికో సామూహిక గోశాల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నిధులు అందిస్తామని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. హరితగోపాలం, స్వామిత్వ, పన్నుల వసూళ్లు, అక్షరాంధ్ర తదితర అంశాలపై ఆమె తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సామూహిక గోశాల నిర్మాణం రూ.10 లక్షలతో చేపట్టాలన్నారు. అర ఎకరంలో నిర్మాణం ఉండాలన్నారు. అలాగే పశుగ్రాసానికి కొరత లేకుండా వ్యక్తిగత, సామూహిక, సంస్థ ఆధ్వర్యంలో హరితగోపాలం కింద పెంపకాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇళ్లు, స్థలాలు హద్దులు నిర్ణయించే స్వామిత్వ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. పన్నుల వసూళ్ల గురించి విచారించారు. జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం కింద 1.27లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని చెప్పారు. వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

వెంకటనాయుడు బృందానికి ముగిసిన పోలీసు కస్టడీ

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ): చిలకలూరిపేట బైపాస్ రహదారిపై నాదెండ్ల మండలం గణపవరం పరిధిలో ఈనెల 4న జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు విద్యార్థులు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ప్రమాదానికి కారణమైన వెంకటనాయుడుతో పాటు అతని బృందం మహేష్, గోపి, నబీ బాషా, వెంకట్రావును నిందితులుగా గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. చిలకలూరిపేట న్యాయస్థానం అయిదుగురు నిందితులను ఈనెల 18 నుంచి 22 వరకు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారంతో నిందితుల విచారణ ముగియడంతో నాదెండ్ల పోలీసుస్టేషన్ నుంచి వారిని పోలీసు అధికారులు నరసరావుపేట సబ్‌జైలుకు తరలించారు.

వైకాపా కార్యకర్త బలవన్మరణం

అమరావతి, న్యూస్‌టుడే: వ్యక్తిగత, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతూ మద్యం మత్తులో వైకాపా కార్యకర్త బలన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని నరుకుళ్లపాడులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మేకల చినగోపి(35) రెండేళ్ల కిందట తుళ్లూరు మండలం అనంతవరం గ్రామం వెళ్లి అక్కడే కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై కళ్లు దెబ్బతిన్నాయి. రెండు రోజుల కిందట గ్రామంలో చర్చి ప్రతిష్ఠ కార్యక్రమానికి కుటుంబంతో కలిసి వచ్చాడు. ఆరోగ్య సమస్యల కారణంగా మనోవేదనకు గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడు మూడురోజుల కిందట మాట్లాడిన ఓ వీడియో బయటకు వచ్చింది. అందులో జగనన్న తమను ఆదుకోవాలని పేర్కొన్నాడు.

అసత్య ప్రచారం వద్దు.. వైకాపా కార్యకర్త మాట్లాడిన పాత వీడియోను వైకాపా అఫీషియల్ పేజీలో పోస్టు చేస్తూ, తెదేపా దాడులకు భయపడి ఆత్మహత్య చేసుకున్నాడని ప్రచారం చేశారు. దీనిని మృతుడి బాబాయి ఖండిస్తూ మరో వీడియో విడుదల చేశాడు. చినగోపి ఆరోగ్య సమస్యల కారణంగా బలన్మరణానికి పాల్పడ్డాడని, తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని పేర్కొన్నాడు. తమ కుటుంబాన్ని రోడ్డుకు లాగవద్దని హెచ్చరించాడు.

నాలుగున్నర కిలోల గంజాయి స్వాధీనం

పిడుగురాళ్ల: పట్టణంలో ఇద్దరు మహిళల నుంచి రెండ్రోజుల కిందట నాలుగున్నర కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు మహిళలు స్కూటీపై వస్తూ కనిపించారు. వారిని ఆపి, తనిఖీ చేయగా కిలో గంజాయి ప్యాకెట్లు పట్టుబడ్డాయి. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా మరో మూడున్నర కిలోల గంజాయి వారి వద్ద ఉన్నట్లు తెలుసుకుని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు మహిళలు పట్టణ వాసులని తెలిసింది.

బెదిరించి.. రూ.లక్ష దోచి

గుడిపూడి(సత్తెనపల్లి గ్రామీణ): సత్తెనపల్లి మండలం గుడిపూడిలో ఓ వ్యక్తి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.లక్ష దోచిన ఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన పిచ్చయ్య పెద్దకుమారుడు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. ఈనెల 20న పిచ్చయ్యకు ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేశాడు. మీ కుమారుడు డ్రగ్స్ కేసులో దొరికిపోయాడు. రూ.లక్ష చెల్లిస్తే విడిచి పెడతాం. లేదంటే అరెస్టు చేస్తామంటూ హెచ్చరించాడు. భయాందోళన చెందిన ఆయన ఆయన రూ.లక్ష ఫోన్ పే చేశాడు. కొద్దిసేపటి తర్వాత తేరుకుని కుమారుడికి ఫోన్ చేయగా, డ్రగ్స్ కేసు వంటివి ఏమిలేదని చెప్పడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సత్తెనపల్లి గ్రామీణ పోలీసులను ఆశ్రయించాడు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

అదనపు లోడు క్రమబద్ధీకరించుకోండి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయటానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఈఈ సీహెచ్ రాంబొట్లు కోరారు.

రొంపిచర్ల, శావల్యాపురం, ఈపూరు, నకరికల్లు మండలాల పరిధిలోని ఏఈలు, సిబ్బందితో స్థానిక గ్రామీణ ఏడీఈ కార్యాలయంలో ఆయన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31వరకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం ఉందని, ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూరుశాతం విద్యుత్తు బిల్లులు వసూలు చేయాలన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వెంకటేశ్వరరెడ్డి, రొంపిచర్ల ఏఈ రాంబాబు, వివిధ మండలాల ఏఈలు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లాపల్లికి 'జల్‌జీవన్' వరం

నీటి సరఫరా ప్రారంభిస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే జీవీ

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే బొల్లాపల్లి మండలానికి జల్‌జీవన్ పథకం వరం లాంటిదని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని రేమిడిచర్లలో రూ.55 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికీ కుళాయి పథకం పూర్తి కావడంతో నీటి సరఫరా ప్రారంభించారు. శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం గ్రామంలో జడ్పీ పాఠశాలకు వెళ్లి సౌకర్యాలపై విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. బొల్లాపల్లి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించిన పెట్రోల్ బంక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నాయుడుపాలెం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించే విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నేత నిశ్శంకర శ్రీనివాసరావు, తెదేపా నాయకుడు పెమ్మసాని నాగేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ పెసల వెంకట నారాయణ, యార్డు ఛైర్మన్ రాములు బాయి, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు పెట్టుబడుల వేట.. వినుకొండ: యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన పెట్టుబడుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సోమవారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా పల్నాడు యువతకు కష్టపడే తత్వంతో పాటు నిజాయితీ ఉంటుందన్నారు. ఎంపిక కాని వారికి నాంది ఫౌండేషన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పించాలని సూచించారు. తెదేపా నాయకులు షమీమ్‌ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ షకీల తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత.. ఆపదలో ఉన్న వారికి వైద్యం కోసం అందిస్తున్న సాయం సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సీఎం సహాయనిధి నుంచి 48 మందికి మంజూరైన రూ.28.30లక్షల చెక్కులను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి తన కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, ఐడీసీ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో కొందరు యువకులు సైలెన్సర్లు తొలగించి ద్విచక్రవాహనాలు నడపడం, అధిక శబ్దాలు వచ్చే హారన్లు వినియోగించడంతో శబ్ద కాలుష్యం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. **- మల్లికార్జునరావు, పట్టణ వాసి**

✔ సైలెన్సర్లు తొలగించి వాహనం నడిపినా, అధిక శబ్దాలు వచ్చే హారన్లు వినియోగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. **- లోకనాథం, సీఐ, ట్రాఫిక్. – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**

? చిలకలూరిపేట పట్టణంలో వేలూరు రోడ్డు నుంచి తూర్పుమాలపల్లి వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభాలకు పగటిపూటే విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. **- కిరణ్**

✔ పరిశీలించి రాత్రిళ్లు మాత్రమే దీపాలు వెలిగేలా చూస్తాం. విద్యుత్తు వృథా అరికడతాం. **- మణికుమార్, పురపాలక సంఘ ఏఈ. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

హద్దులు దాటి.. రద్దీని పెంచేసి!

రహదారుల ఆక్రమణలతో అవస్థలు

గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే

రైతుబజారు వద్ద హెచ్చరిక బోర్డుల ముందే తోపుడుబండ్లు

చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై రాకపోకలు సాగించే ద్విచక్రవాహనాలు, కార్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రహదారులు మాత్రం విస్తరణకు నోచుకోవడం లేదు. పట్టణంలో 30వేల వరకు ద్విచక్రవాహనాలు, 10వేల కార్లు ఉంటాయని అంచనా. వీటితో పాటు ఇంతే సంఖ్యలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు పట్టణంలో రహదారులపై రాకపోకలు సాగిస్తుంటాయి. సమస్య పరిష్కారానికి పురపాలక సంఘ, పోలీసు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య యథావిధిగా కొనసాగుతూ పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

హెచ్చరికలు బేఖాతరు: పట్టణంలో రోడ్లను 'ఆక్రమణ చేయుట, ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ నిషేధమని... అతిక్రమించిన వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకొనబడును' అని పట్టణంలోని ప్రధాన రహదారుల్లో అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ హెచ్చరికలను చాలాచోట్ల పలువురు అతిక్రమించి ఇష్టానుసారంగా తోపుడు బండ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడకు వచ్చే కొనుగోలుదారులు ద్విచక్రవాహనాలు, కార్లను రోడ్డుపైనే నిలుపుతున్నారు. దీంతో రహదారులపై రద్దీ ఏర్పడి రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంటోంది.

ఎక్కడెక్కడంటే..

ప్రధానంగా ఎన్నార్టీ కూడలి నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, చౌత్రా సెంటర్ నుంచి మార్కెట్ వరకు, అడ్డరోడ్డు నుంచి కళామందిర్ సెంటర్, ఎన్నార్టీ సెంటర్ నుంచి నరసరావుపేట వెళ్లే మార్గాల్లో ఈ ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి. ఎన్నార్టీ కూడలి మూలమలుపు వద్దే ఆటోలను నిలుపుతున్నారు. స్టీల్ కొట్లబజారు, చలివేంద్రం బజారు, మెయిన్ బజారు, మార్కెట్ పరిసర ప్రాంతాలు, కళామందిర్ కూడళ్లలో రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించేవారు లేకపోవడంతో రోజురోజుకు ఆక్రమణలు ఎక్కువవుతున్నాయి. సమస్యను పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు దృష్టికి తీసుకెళ్లగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన ప్రాంతం బయట ఆక్రమణలు ఉంటే తొలగిస్తామన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని తోపుడుబండ్లు, ద్విచక్రవాహనాలు రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సజావుగా బడ్జెట్ సమావేశం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ కౌన్సిల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ భవనంలో ఛైర్మన్ ఎస్‌కే రఫాని అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. దీనిలో 2026-27 బడ్జెట్‌కు సంబంధించి ప్రారంభ నిల్వ రూ.37.15 కోట్లుగా చూపారు. వివిధ పద్దుల నుండి సాధారణ ఆదాయం రూ.33.95 కోట్లు ఆదాయం వస్తుందని, వీటిలో రూ.29.13 కోట్లు ఖర్చు అవుతుందని, రూ.4.77 కోట్లు నిల్వతో బడ్జెట్ అంచనాలు రూపొందించారు. అనంతరం కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటీలో పనులు చేసిన గుత్తేదార్లకు బిల్లులు రాలేదని దీనిపై పలువురు కోర్టును ఆశ్రయించారన్నారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ అలాంటి గుత్తేదార్లు టెండర్లు వేయకుండా చర్యలు తీసుకునేందుకు కౌన్సిల్‌లో తీర్మానం చేద్దామని తెలిపారు. పట్టణంలో అనధికారిక కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, తూర్పుమాలపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదని, ఎన్‌టీఆర్ కాలనీలో కల్వర్టు నిర్మించాలని, డైకమెన్ కాలనీలో మంచినీరు రావడం లేదని, టిడ్కో గృహ సముదాయంలో సౌకర్యాలు కల్పించాలని కౌన్సిలర్లు సమస్యలను ఏకరవు పెట్టారు. వెంటనే పరిష్కరించాలని కమిషనర్ శ్రీహరిబాబును ఛైర్మన్ కోరారు.

పాఠశాల దత్తతకు సుముఖత

కట్టుబడివారిపాలెం (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలో కట్టుబడివారిపాలెం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక మోడల్ పాఠశాలను దత్తత తీసుకుని ప్రతి సంవత్సరం పాఠశాలకు అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని దాతలు, సౌదామిని గ్రానైట్ యాజమాన్యం సింగంశెట్టి కోటేశ్వరరావు, కనగిరి శ్రీనివాసరావు అన్నారు. పాఠశాలకు రూ.50వేల విలువ చేసే సామగ్రి, రూ.30వేల విలువ చేసే మైక్ సెట్టు, ప్రింటర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక, హైస్కూలు హెచ్‌ఎంలు కనపర్తి హనుమయ్య, జ్యోతిర్మయి దాతలను సత్కరించారు.

ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : నరసరావుపేట తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ జానీసైదా చిలకలూరిపేటలోని తెదేపా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో లోక్‌సభ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏకైక మైనార్టీ నాయకుడు జానీసైదా అన్నారు. ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నాయకుడు నల్లపాటి రామును నియమించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. ఇద్దరు సమన్వయంతో కూటమి ప్రభుత్వ పనితీరు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్లమెంట్ తెదేపా నూతన అధ్యక్షుడు సైదా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకుల సూచనలు, సలహాలతో పార్టీని అన్ని వర్గాలకు చేరువ చేసేందుకు, ఓటు బ్యాంక్ పెంచేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, మాజీ ఛైర్మన్లు తేళ్ల సుబ్బారావు, నెల్లూరి సదాశివరావు, యార్డు వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మండల, పట్టణ తెదేపా అధ్యక్షులు జవ్వాజి మదన్, పఠాన్ సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పసుపు పతాకాన్ని పూర్తిస్థాయిలో ఎగురవేసే మహాయాగంలో తనకు సహకరించిన ప్రజలు, నేతలు, శ్రేయోభిలాషులకు తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రజలకు 20 నెలల పాటు సేవలందించే అవకాశాన్ని సీఎం చంద్రబాబు కల్పించారన్నారు. చంద్రబాబు లక్ష్య సాధనకు నారా లోకేశ్ నాయకత్వంలో అనునిత్యం ప్రజాసేవ ప్రథమ ప్రాధాన్యతగా కృషి చేస్తామన్నారు. తనకు సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, అనుబంధ సంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించి..

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన లభిస్తోంది. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని సామాజిక అంశాలపై తమకున్న పరిజ్ఞానాన్ని చాటి బహుమతులు సాధిస్తున్నారు. పోటీల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మున్సిపల్ బాలికోన్నత, బాలుర ఉన్నత పాఠశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించారు. బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులు ఆర్.ప్రణతి (8వ తరగతి), ఎస్.తేజశ్రీ (9వ తరగతి), ఎ.చవి తేజశ్రీ (10వ తరగతి) రాణించి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ మౌలాబి విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. ఉపాధ్యాయులు శివనాగులు, ప్రవల్లిక పాల్గొన్నారు.

★ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు షేక్ బాబావలి, జి.వెంకటేష్, షేక్ నూర్‌షావ రాణించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఉపాధ్యాయిని ఉషారాణి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

చిలకలూరిపేట: విజేతలతో ఏఎంజీ హైస్కూల్ హెచ్‌ఎం కృపాదానం, ఉపాధ్యాయులు

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు

★ చిలకలూరిపేట ఏఎంజీ హైస్కూల్లో విద్యార్థులు సీహెచ్ శ్రీపెనీవేల్, జె.భావన (9వ తరగతి), జె.చందు (10వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు అందుకున్నారు. ఏఎంజీ హైస్కూల్ హెచ్‌ఎం కె.కృపాదానం వీరికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సాగర్‌బాబు, రాధిక పాల్గొని విద్యార్థులను వెన్నుతట్టారు.

నరసరావుపేట: సత్తా చాటిన బాలికలతో ప్రధానోపాధ్యాయిని మౌలాబి తదితరులు

నరసరావుపేట: బహుమతులు అందుకున్న బాలురతో ఉపాధ్యాయులు

బంగారం వ్యాపారులు నిబంధనలు తప్పక పాటించాలి

సదస్సులో మాట్లాడుతున్న జాయింట్ కంట్రోలర్ మాధురి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: బంగారం వ్యాపారులు తూనికలు, కొలతల శాఖ నిబంధనలు తప్పక పాటించాలని ఆ శాఖ సంయుక్త కంట్రోలర్ ఎం.ఎస్.ఎస్ మాధురి (గుంటూరు) అన్నారు. ఈ నెల 24న వినియోగదారుల దినోత్సవం నేపథ్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఓ ప్రైవేటు అతిథి గృహంలో సోమవారం బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంగారు వర్తకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారం తూకం విషయంలో తేడాలు రాకుండా చూసుకోవాలన్నారు. వన్‌గ్రాం మిషన్ తప్పక ఉపయోగించాలని తెలిపారు. బంగారం బిల్లులు ఇచ్చే సమయంలో బంగారం బరువు, రాళ్ల బరువు వేర్వేరుగా బిల్లులో రాయాలని, అలా రాయకుండా బంగారం విక్రయిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. నల్లపూసల విక్రయాల విషయంలోనూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. బంగారం కొనుగోలు చేసే వారు సైతం బిల్లుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ నియమ నిబంధనలను తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అసిస్టెంట్ కంట్రోలర్ సునీల్‌రాజు, కపలవాయి విజయకుమార్, వ్యాపారులు పాల్గొన్నారు.

క్రీడలతో నూతనోత్తేజం

బాలికల చదరంగం పోటీ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు విద్యార్థుల్లో నూతనోత్తేజం నింపుతాయని ఏఎం రెడ్డి ఫార్మసీ కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని పెట్లూరివారిపాలెంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు సోమవారం ముగిశాయి. ముగింపు సభలో ఆమె మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.భార్గవ్ భూషణ్‌రావు మాట్లాడుతూ ఈ పోటీలకు ఫార్మసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చేశారన్నారు.

విజేతల వివరాలు ..

పురుషుల కబడ్డీ పోటీల్లో ఏఎంరెడ్డి ఫార్మసీ జట్టు విజయం సాధించగా సెయింట్ గ్జేవియర్స్ రెండో స్థానంలో నిలిచింది. ఖోఖో పోటీల్లో ఏఎంరెడ్డి జట్టు ప్రథమస్థానం, చేబ్రోలు హనుమయ్య కళాశాల జట్టు ద్వితీయ స్థానం, చెస్ పోటీల్లో చేబ్రోలు హనుమయ్య కళాశాల జట్టు విజేతగా నిలిచింది. పురుషుల క్యారమ్స్ పోటీల్లో ఏఎంరెడ్డి కళాశాల జట్టు ప్రథమస్థానం దక్కించుకుంది. మహిళా త్రోబాల్ పోటీల్లో చేబ్రోలు హనుమయ్య కళాశాల జట్టు, మహిళ ఖోఖో పోటీల్లో ఏఎంరెడ్డి కళాశాల జట్టు విజేతలుగా నిలిచాయి. మహిళల క్యారమ్స్ పోటీల్లో చేబ్రోలు హనుమయ్య కళాశాల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. మహిళా చెస్ పోటీల్లో ఏఎంరెడ్డి కళాశాల జట్టు విజేతగా నిలిచింది.

అవీ ఇవీ

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకర జీవితం

నరసరావుపేట వ్యవసాయం, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కల్తీ లేని ఆహారం భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందిస్తుందని జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి అన్నారు. పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సహజ వనరులతోనే ఘన, ద్రవ, బీజామృతాలు స్వయంగా తయారు చేసుకోవచ్చునన్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వనరుల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాదెండ్ల మండలం ఇర్లపాడులో సమగ్ర పంటల యాజమాన్యంపై రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మిరపలో బంతి, ముల్లంగి, కొత్తిమీర వంటి అంతర పంటలు సాగు చేయడం ద్వారా తామర పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్ మధుమోహన్, అదనపు డీపీఎం ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ వస్తే రాతియుగమే!

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : జగన్ మళ్లీ వస్తే అన్న ఆలోచన సజ్జల చెప్పడానికి ఇంపుగా ఉన్నా రాష్ట్ర ప్రజలకు మాత్రం వెన్నులో వణుకు, దేశానికి యావగింపుగా ఉందని, అసలు ఆ ఊహే రాష్ట్ర ప్రజలతో పాటు భారతీయులకే భయంకరంగా ఉందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మళ్లీ వైకాపా అధికారంలోకి వస్తే 30 ఏళ్లు ముందుకు కాదు.. నేరుగా రాతియుగానికేనని ప్రజలు బెంబేలెత్తుతున్నారన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో గతేడాది ఏప్రిల్ 1 నుండి ఈ ఏడాది మార్చి 31 వరకు జరిగిన పనులకు సంబంధించిన 17వ విడత సామాజిక తనిఖీలపై నేడు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో పద్మజ తెలిపారు. నవంబరు 24 నుంచి డిసెంబరు 22 వరకు 26 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో పనులు పరిశీలించి ఇంటింటికి తిరిగి విచారణ పూర్తి చేశారు.

30న ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: విఠంరాజుపల్లి పంచాయతీ పరిధిలోని వీరపనేనినగర్‌లో ఈనెల 30న ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు కమిటీ సభ్యులు పల్లపు పున్నయ్య తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యే వీరపనేని యల్లమందరావు, మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు పాల్గొంటారన్నారు.

చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు పరిశీలన

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. చెరువు కట్టను ఆమె సోమవారం పరిశీలించారు. నిధులు సక్రమంగా సద్వినియోగం చేస్తే శాశ్వత పనులు చేయించవచ్చున్నారు. సర్పంచి వెంకటస్వామి, సూరిబాబు, కార్యదర్శి లాలు, గురవారావు సిబ్బంది ఉన్నారు.

పన్నులు చెల్లిస్తే వడ్డీ మినహాయింపు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: నరసరావుపేట పురపాలక సంఘంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో అర్ధ సంవత్సరానికి చెల్లించాల్సిన ఇంటి, ఖాళీ స్థలం పన్నులను ఈనెల 31లోపు అపరాధ రుసుము లేకుండా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు తెలిపారు. ఈనెల 31లోపు చెల్లించకుంటే 1-1-26 నుంచి అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందన్నారు. పన్నులు చెల్లించే వారు మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్లలో చెల్లించాలని, ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రొంపిచర్ల పోలీసుస్టేషన్‌కు అదనపు ఎస్సై

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల పోలీసు స్టేషన్‌కు అదనపు ఎస్సైగా ఎస్.వెంకటేశ్వర్లును కేటాయించారు. మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎస్సై లోకేశ్వరరావును కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో రాణించి ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాలలో సోమవారం స్పీకింగ్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో ఎంపికలు చేపట్టారు. 280 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 64 మంది ఉద్యోగాలు సాధించారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

వేల్పూరు(శావల్యాపురం): ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని రూరల్ సీఐ బి.బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని వేల్పూరులో కళామందిర్ కూడలి వద్ద సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు సైబర్ నేరగాళ్లు మాయమాటలతో ఖాతాల నుంచి నగదు మాయం చేస్తున్నారన్నారు. శావల్యాపురం ఎస్సై బి.వెంకటేష్‌బాబు ఉన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతానికి పిలుపు

వినుకొండ: మాజీ ప్రధాని వాజ్‌పేయీ శత జయంతి సందర్భంగా ఈనెల 25న రాజధాని అమరావతిలో నిర్వహించే కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ కుమార్ కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

నూజండ్ల అ'ద్వితీయ' విజయం

కప్ అందుకుంటున్న నూజండ్ల జట్టు

నూజండ్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో నూజండ్ల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు ఎంఈవోలు సత్యనారాయణ, రవిచంద్ర, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు నూజండ్ల జట్టు నుంచి ఉపాధ్యాయులు రవిచంద్ర, బాపూజి, రామారావు, ఆర్.సింగ్, గోపికృష్ణ, రుషేంద్రరెడ్డి ఎంపిక కావడం విశేషం.

రూ.2.36 లక్షల రికవరీకి ఆదేశం

మాట్లాడుతున్న డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి

చిలకలూరిపేట గ్రామీణ,: మండలంలో 2024 -25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనుల్లో చోటుచేసుకున్న మస్తర్ల మాయాజాలంలో రూ.2.36 లక్షల నగదుకు సంబంధించి క్షేత్రసహాయకుల నుంచి రికవరీకి డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి ఆదేశించారు. చిలకలూరిపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక సోమవారం నిర్వహించారు. ఉపాధి హామీలో 482 పనులు, పంచాయతీరాజ్ ద్వారా 54, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం కింద మూడు కలిపి మొత్తం 536 పనులు నిర్వహించారు. దీనికి సంబంధించి రూ.8.19 కోట్లు ఖర్చు చేశారు. పనులకు సంబంధించి నవంబరు 15 నుంచి డిసెంబరు 21 వరకు 21 పంచాయతీల్లో జరిగిన సామాజిక తనిఖీని ఆడిట్ బృందం పరిశీలించింది. ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఎంపీపీ దేవినేని శంకరరావు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, ఏపీడీ బూసిరెడ్డి, పీఆర్ ఏఈ సత్యనారాయణ, విజిలెన్స్ ఏపీఈ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలో రామిరెడ్డిపేట వడ్డెర బజారుకు చెందిన రేణుక, వెంకటేశ్వర్లుకు పదేళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. తరచూ భర్త మద్యం తాగి వచ్చి వేధింపులకు గురి చేస్తున్నారని, దీనికి అత్త, మామ, కుటుంబసభ్యులు సహకరిస్తున్నారంటూ అయిదుగురిపై బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ సీఐ వంశీకృష్ణ తెలిపారు.

వ్యభిచారం కేసులో ఇద్దరి అరెస్టు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని ఓ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు ఒకటో పట్టణ ఎస్సై అరుణ సోమవారం దాడి చేశారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

పోరాటాలకు కమ్యూనిస్టులే ఆద్యులు

పట్టణంలో సీపీఐ ప్రదర్శన

అరండల్‌పేట (నరసరావుపేట అర్బన్), న్యూస్‌టుడే: దేశంలో ప్రజల హక్కుల కోసం వలసవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలను నిర్మించిన సీపీఐ శత వార్షిక వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ అన్నారు. సీపీఐ శత వార్షిక ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ వేడుకల్లో భాగంగా అరండల్‌పేటలోని సీపీఐ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీపీఐ చేసిన ప్రధాన పోరాటాలను వివరించారు. రాష్ట్ర సీనియర్ నాయకుడు వై.వెంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, సీనియర్ నేతలు ఉప్పలపాటి రంగయ్య, సత్యనారాయణరాజు తదితరులు ఉన్నారు.

28న యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండలో ఈనెల 28న జరిగే యూటీఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలు జరిగే వేదిక స్థలాన్ని వెల్లటూరు రోడ్డులోని ద్వారకానగర్‌లో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తున్నాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారంపై పోరాటాన్ని రూపొందించేందుకు జిల్లా కౌన్సిల్ సమావేశాల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు నాయక్, కోశాధికారి రవిబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమను పంచడమే నిజమైన క్రిస్మస్

చిలకలూరిపేట: ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పాస్టర్ నందమూరి క్రిష్టర్ తదితరులు

రొంపిచర్ల: క్రీస్తు జననం రూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చిలకలూరిపేట పట్టణం, తూబాడు(చిలకలూరిపేట గ్రామీణ), సంతగుడిపాడు(రొంపిచర్ల), నరసరావుపేట అర్బన్, శావల్యాపురం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి సమాజ హితం కోరుకోవాలని, ఇరుగు పొరుగుతో శాంతియుతంగా మెలగాలని అదే నిజమైన క్రిస్మస్ అని వక్తలు తెలిపారు. చిలకలూరిపేట టిడ్కో గృహ సముదాయం వద్ద దివ్యశాంతి నిలయం పాస్టర్ నందమూరి క్రిష్టర్, నాదెండ్ల మండలం తూబాడులో తెదేపా నాయకుడు దగ్గుమల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నారన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు. నరసరావుపేట కేరిడ్జ్ పాఠశాలలో బాలబాలికలు క్రిస్మస్ తాత వేషధారణలో సందడి చేశారు. పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్య, ప్రిన్సిపల్ బర్నబాస్ తదితరులు పాల్గొన్నారు. సంతగుడిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎంఈవో-2 డి.బ్రహ్మేశ్వరరావు, ప్రత్యేక అధికారిణి బాలశౌరీలు ఉపాధ్యాయులతో కలిసి కేక్ కోశారు. క్రీస్తు బోధనలను ప్రతి విద్యార్థి ఆచరించాలన్నారు. క్రీస్తు జననం నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. శావల్యాపురం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, మాజీ ఎంపీపీ యరమాసు కోటేశ్వరరావు, శావల్యాపురం సర్పంచి ఏకసిరి చెన్నమ్మ కేక్ కోశారు.

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా

చార్టులు పరిశీలిస్తున్న విద్యార్థులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయంపై అవగాహన సదస్సు కారంపూడిలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు శేషిరెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను వివరిస్తూ చార్టుల రూపంలో ప్రదర్శించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం ఏర్పడుతుందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. శిక్షకులు వంశీకుమార్, శ్రీనుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

అచ్చంపేట, న్యూస్‌టుడే: స్థానిక సీతారామస్వామి దేవస్థానంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం స్వామిని కూర్మావతారంలో అలంకరించి గ్రామంలో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అచ్చంపేటలో స్వామి ఊరేగింపు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? బలుసుపాడు అంబేడ్కర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. మురుగు రహదారులపై ప్రవహించి, పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. అంతర్గత మట్టి రహదారుల్లో గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- కోటేశ్వరరావు, గ్రామస్థుడు**
✔ మురుగు కాలువల్లో పూడిక తీయించి సమస్య పరిష్కరిస్తాం. **- సాయిలీల, ఎంపీడీవో. - న్యూస్‌టుడే, పెదకూరపాడు**

? తక్కెళ్లపాడు గ్రామానికి శుద్ధ జలాలు సరఫరా చేసే పైపులైను లీకేజీ ఏర్పడి, తాగునీరు వృథాగా పోతోంది. **- శ్రీనివాసరావు, స్థానికుడు.**
✔ పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. నీటి వృథా అరికడతాం. **- సోమయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ - న్యూస్‌టుడే, దాచేపల్లి**

? పట్టణంలోని నాగార్జున నగర్‌లోని తెలగ హాస్టల్ సమీపంలో ఇళ్ల మధ్య ఖాళీస్థలంలో చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. పిచ్చిచెట్లతో విషకీటకాల బెడద ఉంది. **- స్థానికులు.**
✔ చెత్త, వ్యర్థాలను తొలగించి ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయిస్తాం. స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చాం. వారు స్పందించకుంటే జరిమానాలు విధిస్తాం. **- విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

ఆహారం సేకరిస్తూ.. ఆకలి తీరుస్తూ..

☛ పెదకూరపాడు అంకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా పెద్దఎత్తున అన్నదానం చేపట్టారు. భక్తులు తిన్న తర్వాత ఆహార పదార్థాలు మిగిలిపోయాయి. ఆలయ కమిటీ సభ్యులు పెదకూరపాడు జనచైతన్య సమితి నిర్వాహకుల చరవాణి 94404 50422కు సమాచారం ఇవ్వగా, తక్షణం ప్రత్యేక వాహనంలో వెళ్లి సేకరించి అమరావతి, 75త్యాళ్లూరులోని బేడ, బుడగ, చెంచు కాలనీలోని అభాగ్యులకు పంచి పెట్టి వారి ఆకలి తీర్చారు.

పెదకూరపాడు, న్యూస్‌టుడే

ప్రస్తుతం నిర్వహిస్తున్న వేడుకల్లో పలు రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తున్నారు. అలా చేస్తేనే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తుందని చాలా మంది భావిస్తున్నారు. బంధుమిత్రులు, స్నేహితులను అధిక సంఖ్యలో ఆహ్వానిస్తున్నారు.

75త్యాళ్లూరులోని శాంతి కాలనీలో ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

మధ్యతరగతి నుంచి సంపన్న కుటుంబాల వరకు ఇదేతంతు కొనసాగుతోంది. చాలా వేడుకల్లో ఆహార పదార్థాలు మిగిలిపోతున్నాయి. చివరికి వాటిని పడేసే పరిస్థితి. అలా మిగిలిన ఆహార పదార్థాలను సేకరించి పేదలు, అభాగ్యుల ఆకలి తీర్చాలని కొందరు సంకల్పించారు. జనచైతన్య సమితి ఆధ్వర్యంలో మూడేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

మూడేళ్లుగా జన చైతన్య సమితి సేవ

బృందంగా ఏర్పడి..
ఆహారం మిగిలిందనే సమాచారంతో పెదకూరపాడు జనచైతన్య సమితి సభ్యులు సేకరిస్తున్నారు. పెదకూరపాడు, అమరావతి మండలాల్లోని నిరాశ్రయులు, బేడ, బుడగ, చెంచు కాలనీ వాసులు, గుంటూరు జీజీహెచ్‌కు వచ్చే రోగులు, యాచకులకు అందిస్తున్నారు. సమితి ప్రతినిధులు తుళ్లూరు సాంబశివరావు, దాసరి బెన్నిబాబు, పరుచూరి పూర్ణచంద్రరావు, షేక్ లియాకత్ అలీ, స్టాలిన్, విజయ్‌బాబు, గుడిపూడి విజయ్‌కుమార్ బృందంగా ఏర్పడ్డారు. 75త్యాళ్లూరు గ్రామానికి చెందిన గంటా గోపి తన మిత్ర బృందంతో సొంతంగా వాహన ఖర్చులు భరిస్తున్నారు. ఆహారాన్ని సేకరించి పేదలకు పంచి వారి సేవలో తరిస్తున్నారు.

కూటమితోనే మైనార్టీల అభ్యున్నతి

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, తెదేపా అధ్యక్షుడు జానీ సైదాను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: మైనారిటీల సాధికారిత, అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అందులో భాగంగానే షేక్ జానీసైదా నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా నియమితులయ్యారన్నారు. సోమవారం షేక్ జానీసైదా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరినీ పలువురు నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని జానీసైదా తెలిపారు.

సీఎం సహాయనిధితో ఊరట

అమరావతి, పెదకూరపాడు మండలాల్లో అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 32 మందికి రూ.20.38 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైంది. దీనికి సంబంధించిన పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

పట్టణాల్లో అభివృద్ధి పనులకు నిధులివ్వండి

పిడుగురాళ్ల: మంత్రి పి.నారాయణను వెలగపూడిలోని సచివాలయంలో ఎమ్మెల్యే యరపతినేని సోమవారం కలిశారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. జనవరి 9న పిడుగురాళ్లలో మున్సిపల్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి రావాలని మంత్రిని ఆహ్వానించారు.

ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన

దాచేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పరమత సహనం, సామాజిక సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు స్కాలర్స్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని మదీనా మసీద్, చర్చి, దైద అమరలింగేశ్వర స్వామి ఆలయాలకు విద్యార్థులను తీసుకెళ్లారు. విభిన్న మతాల ఆచారాలు, సంప్రదాయాలు, మానవతా విలువలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ నరేంద్ర రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన

గంగిరెడ్డిపాలెం(మాచవరం): మండలంలోని గంగిరెడ్డిపాలెంలో సోమవారం విలేజ్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన నిర్వహించారు. పంచాయతీ రాజ్ డీఈ కోటేశ్వరరావు, స్థానిక ఏఈ నాగేశ్వరరావు తదితరులు పూజలు నిర్వహించారు. దాదాపు రూ.36 లక్షలతో దీనిని నిర్మిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. తెదేపా నేతలు యాలాల నరేంద్ర, యడ్లపల్లి రామారావు, కల్లం అప్పారావు, రాయల బుల్లిబాబు, శ్రీనివాసరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'సప్తశక్తి'తో మహిళలకు ఆత్మస్థైర్యం

అమరావతి, న్యూస్‌టుడే: సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సప్తశక్తి సంగం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అరవింద్ మహిళా సేవ సొసైటీ శిరీష రెడ్డి అన్నారు. సోమవారం అమరావతిలోని సరస్వతి శిశుమందిర్‌లో జరిగిన సప్తసంగంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. అమరేశ్వరాలయ ఈవో రేఖ, జయశ్రీ, పుష్పలత, నాగమణి పాల్గొన్నారు.

రాయితీపై దాణా పంపిణీ

మాచవరం, న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వేమవరంలో దాణా కట్టలు పంపిణీ చేశారు. యాభై శాతం రాయితీపై ఒక్కొక్కరికి ఒక కట్ట చొప్పున 162 మందికి అందజేశారు. పశువైద్యాధికారి వెంకటేశ్వరరావు, కూటమి నేతలు శ్రీనివాసరావు, అంజయ్య, సైదా తదితరులు పాల్గొన్నారు.

మెదడుకు పదును.. ప్రతిభకు ప్రోత్సాహం

'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వర్తమాన సామాజిక అంశాలపై విద్యార్థుల మెదడుకు పదును పెట్టేలా 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. పట్టణంలోని ప్రజ్ఞ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన క్విజ్‌లో సీహెచ్ ధనుష్ (8వ తరగతి), ఎస్కే సుహానా (ఏడో తరగతి), ఎస్బీ మబీనా (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల బాధ్యులు వీవీ ఎన్ఆర్ కుమారి, జి.వీరాంజనేయులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే విద్యాకేంద్రం పాఠశాలలో నిర్వహించిన క్విజ్‌లో కె.జ్ఞానేంద్రరెడ్డి, కె.సత్యనారాయణ, ఎం.నవ్యమాధరి (పదో తరగతి) ప్రతిభ చాటారు. పాఠశాల డైరెక్టర్ డి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జీవీ నారాయణ బహుమతులు అందించారు.

మాచర్ల (కారంపూడి): మాచర్లలోని సెయింట్ ఆన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తులసీరామ్, భూపేంద్రకుమార్, శ్రీహర్ష ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయిని సుజాత, అనూష, కుమార్, స్వరూప, శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.

ప్రజ్ఞ పాఠశాలలో విజేతలు

విద్యాకేంద్రం పాఠశాలలో..

మాచర్ల సెయింట్ ఆన్స్ పాఠశాలలో..

ఘనంగా గణిత దినోత్సవం

జాతీయ గణిత దినోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. జీవితంలో గణితం ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **- న్యూస్‌టుడే, బృందం**

మాదల జీసీ బాలికల పాఠశాలలో ప్రోత్సాహక బహుమతులు అందుకున్న విద్యార్థినులతో ఉపాధ్యాయులు, అతిథులు

సత్తెనపల్లి జడ్పీ నూరి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు సత్కారం

పిడుగురాళ్ల: ఉపాధ్యాయుని పుల్లారావును సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సత్తెనపల్లి భాష్యం పాఠశాలలో..

ఫణిదంలో రామానుజన్ విగ్రహానికి ఉపాధ్యాయుల నివాళి

సత్తెనపల్లి వైకాపాలో లుకలుకలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపాలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. రెండు గ్రూపులుగా ఆ పార్టీ నాయకులు విడిపోయారు. పదవులకు మూకుమ్మడి రాజీనామాలతో తమ నిరసన తెలియజేయాలని కొందరు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు వర్గాలుగా నాయకులు విడిపోయారు. ఈక్రమంలో రాజుపాలెం మండల కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక అగ్గి రేపింది. రాంబాబుకు మద్దతుగా ఉన్న నాయకుల్ని ప్రస్తుత ఇన్‌ఛార్జి పక్కన పెడుతున్నారని, పార్టీపరంగా సముచిత గౌరవం ఇవ్వట్లేదని కొందరు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తమ పదవులకు రాజీనామా చేసినట్లు మండల వైకాపా అధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ రాయపాటి పురుషోత్తం సోమవారం విలేకర్లకు తెలిపారు. తనతోపాటు ఎస్సీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి చిలకా జయపాల్ రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజుపాలెం, సత్తెనపల్లి మండలాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య పదవులు ఉన్న నాయకులు కూడా రాజీనామాలకు సిద్ధమైనట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది.

వైకాపా ఫ్లెక్సీల వివాదం

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: పాకాలపాడులో వైకాపా వర్గీయులు ఫ్లెక్సీలు చించుకుని తెదేపా వర్గీయులపై దాడిచేసిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో శ్రీనివాసరెడ్డి, అశోక్‌లకు గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైకాపాకు చెందిన పెద్దగోపిరెడ్డి, అంజిరెడ్డి, రామిరెడ్డి, చినగోపిరెడ్డి, మరో నలుగురిపై గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

20 ఏళ్లుగా అన్నదానం అభినందనీయం

రెంటచింతల: మాలధారులకు రెంటచింతలలో 20 ఏళ్లుగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు. అన్నదానం కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈవో రామిరెడ్డి, నిర్వాహకులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.2.6 కోట్లతో రహదారి నిర్మాణం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: విజయపురిసౌత్‌లోని మత్స్యకారుల సాగర్ క్యాంపు కాలనీలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కృషితో రూ.2.6 కోట్లతో సీసీ రోడ్లను నిర్మించారు. ఈనెల 24న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. త్వరలో మత్స్యకారుల కాలనీలో మురుగు కాలువలు, ఇంటింటికీ తాగునీటి కుళాయిలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయనున్నారు.

జంగమహేశ్వరపురం విభజనకు ఆమోదం

కౌన్సిల్ సమావేశంలో తీర్మానం

కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న సాగర్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కాంతారావు, నగర పంచాయతీ ఛైర్మన్ బడేజాని

గురజాల, న్యూస్‌టుడే: గురజాల నగర పంచాయతీ నుంచి జంగమహేశ్వరపురాన్ని విభజించేందుకు కౌన్సిల్ ఆమోదం లభించింది. సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా జంగమహేశ్వరపురం అంశాన్ని ఎజెండాలో చేర్చారు. దీనిపై తీర్మానాన్ని ఛైర్మన్ బడేజాని ప్రవేశపెట్టగా.. మెజార్టీ సభ్యులు ఆమోదించారు. నగర పంచాయతీలో 20 స్థానాలకు గాను గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 16 మంది వైకాపా, ముగ్గురు తెదేపా, ఒకరు జనసేన అభ్యర్థి విజయం సాధించారు. వైకాపా కౌన్సిలరు ఒకరు వైకాపా ప్రభుత్వంలోనే రాజీనామా చేశారు. అప్పట్లో వైకాపా కౌన్సిలర్ పవన్మయిని ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆమె సెలవు పెట్టడంతో వైస్ ఛైర్మన్‌గా ఉన్న బడేజానిని ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన సమావేశానికి 18 మంది సభ్యులు హాజరయ్యారు. తెదేపా సభ్యులు ముగ్గురు, జనసేన నుంచి ఒకరు, వైకాపాకు చెందిన ఏడుగురు సభ్యులు జంగమహేశ్వరపురం విభజనకు ఆమోదం తెలిపారు. మిగిలిన ఏడుగురు వ్యతిరేకించారు. ఎజెండాలోని మిగిలిన అంశాలను చర్చించి ఆమోదించారు. అనంతరం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కాంతారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరిగిందని, జంగమహేశ్వరపురం ప్రజల కోరిక నెరవేరబోతుందని తెలిపారు.

కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ఉదయం 10 నుంచి 12 గంటల వరకు కార్యాలయం వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. వైకాపా కౌన్సిలర్లు ఎనిమిది మంది, ముగ్గురు కోఆప్షన్ సభ్యులు 10 గంటలకే కార్యాలయంలోకి వచ్చారు. సెలవులో ఉన్న పవన్మయి సమావేశంలో పాల్గొనే హక్కు లేదని, ఓటు వేసే పరిస్థితి ఉండదని కమిషనరు శివన్నారాయణరావు ప్రకటించడంతో పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న వైకాపా కౌన్సిలర్లు బయటకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అదే సమయంలో తెదేపా, వైకాపా మద్దతుదారులు కార్యాలయం ఇరువైపులా మోహరించారు. పోలీసులు వారిని దూరంగా ఉంచేందుకు ప్రయత్నించారు. ఛైర్మన్‌గా సెలవు పెట్టానని, తాను కౌన్సిలర్‌గా సమావేశానికి హాజరయ్యే అర్హత లేదని కమిషనరు పేర్కొనడం సరి కాదని పవన్మయి అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే కోఆప్షన్ సభ్యులకు ఓటింగ్ లేదనడంతో నిరసన తెలిపారు. పోలీసులు, వైకాపా నాయకుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. గురజాల, దాచేపల్లి సీఐలు ఎ.భాస్కర్, పి.భాస్కర్, ఎస్సైలు వినోద్‌కుమార్, అనంత కృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రికెట్ జట్టు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: జిల్లాస్థాయిలో జరిగిన ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఎంఈవో షేక్ ఖాసిం అన్నారు. మాట్లాడుతూ వచ్చే నెలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు.

పంట పొలాల్లో సోలార్ ప్యానల్ అపహరణ

దాచేపల్లి, న్యూస్‌టుడే: మాదినపాడు గ్రామంలో పంట పొలాల్లో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జమ్మిగుంపుల శ్రీనివాసరావు తన పొలంలో మిర్చి సాగు చేశారు. సాగునీటి అవసరాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి సమయంలో సోలార్ ప్యానల్ దొంగిలించి తీసుకెళ్లారు. గతంలోనూ గ్రామ పరిధిలోని పంట పొలాల్లో కేబుల్ వైర్లు, నియంత్రికలు దొంగిలించిన ఘటనలు ఉన్నాయి. పోలీసులు, అధికారులు స్పందించి దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

తెదేపా నేత మృతికి సంతాపం

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండలం పీసపాడు మాజీ సర్పంచి, తెదేపా సీనియర్ నేత కంచేటి కాశీవిశ్వేశ్వరరావు (60) సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల జిల్లా, నియోజకవర్గ తెదేపా నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

పూరి గుడిసె దగ్ధం

మాచవరం, న్యూస్‌టుడే: మండలంలోని చెన్నాయపాలెంలో సోమవారం పూరిగుడిసె దగ్ధమైంది. గ్రామానికి చెందిన రఘునాయక్, కుటుంబ సభ్యులు కూలీ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం వేళ విద్యుదాఘాతంతో మంటలు చెలరేగి, గుడిసెలోని వస్తువులు, రూ.25 వేల నగదు కాలిపోయాయి.

రేషన్ దుకాణంలో వివాదం

దుర్గి, న్యూస్‌టుడే: రేషన్ దుకాణం వద్ద తలెత్తిన వివాదంలో ఒకరికి తీవ్రగాయాలు కాగా, మరో ఇద్దరు గాయపడిన ఘటన పోలేపల్లిలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన ఎండూరి రాజేష్ రేషన్ డీలరుగా పని చేస్తున్నాడు. మరోనెల వరకు డీలరుగా పనిచేసేందుకు అవకాశం ఉన్నా, నాగరాజు అనే వ్యక్తి తన అనుచరులైన జానయ్యతో జనవరికి సంబంధించిన రేషన్‌కు డీడీ తీయించాడు. దీంతో రాజేష్ ప్రశ్నించగా నాగరాజుతోపాటు మరికొందరు కర్రలతో దాడి చేశారు. రాజేష్‌కు తీవ్రగాయాలు కాగా, అతడి సోదరుడు సురేష్, మేనల్లుడు గాయపడ్డారు. వారిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై సుధీర్‌కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ మేయర్ నాగరాజు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని పరివర్తన ఆశ్రమ పాఠశాలలో నియోజకవర్గ ఐక్య మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆశ్రమ పాఠశాలకు నిత్యావసర సరకుల్ని అందజేశారు. పేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ మేయర్ కన్నా నాగరాజు, రాష్ట్ర భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామస్వామి, నాయకులు నాగేశ్వరరావు, ఆశీర్వాదం, శ్రీనివాసరావు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేస్తోన్న వైద్యులు

పెదకూరపాడు తహసీల్దారు కార్యాలయంలో కేకు కోస్తూ..

భవిత కేంద్రంలో..

పిడుగురాళ్ల: పట్టణంలోని భవిత కేంద్రం, తహసీల్దారు కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దివ్యాంగులతో కేకు కట్ చేశారు. వైద్యులు పి.వెంగళరెడ్డి దివ్యాంగురాలికి ట్రైసైకిల్‌ను అందజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దారు మధుబాబు కేకు కట్ చేసి, పాస్టర్ ఏసుక్రీస్తు ఆరాధన గీతాలను ఆలపించారు.

పెదకూరపాడు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు జరిగాయి. తహసీల్దారు ధనలక్ష్మి, ఎంపీడీవో సాయిలీల కేకు కోశారు.

తుమ్మలచెరువులో వైద్య శిబిరం

పిడుగురాళ్ల: తుమ్మలచెరువులోని ప్రాథమిక పాఠశాలలో పెదగార్లపాడు శ్రీసిమెంట్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు రాజశేఖర్ నాయుడు 400 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

మిరపలో నల్లతామర పురుగు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మిరపలో నల్లతామర పురుగు ఆకు అడుగుభాగాన చేరి రసం పీల్చి నష్ట చేస్తాయని జంగమహేశ్వరపురం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త వి.సైదానాయక్ చెప్పారు. సోమవారం జూలకల్లు, పందిటివారిపాలెం గ్రామాల్లోని మిరప పంటలను పరిశీలించి రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆకులలో రసం పీల్చే పురుగు నివారణకు పసుపు, నీలం రంగు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు.

చిత్రం.. సందేశాత్మకం

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే

మండలంలోని పల్లెగుంత ఏపీ ఆదర్శ పాఠశాలలో 630 మంది చదువుతున్నారు. వీరిలో 500 మందికిపైగా వివిధ అంశాల్లో రాణిస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి విద్యార్థినులకు చిత్రలేఖనంలో తర్ఫీదు ఇస్తున్నారు. వివిధ రకాల చిత్రాలు గీయించి, సామాజిక స్పృహను పెంచుతున్నారు. బొమ్మలతో పాటు వివిధ రకాల వృత్తుల (పోలీస్, వైద్య, నర్సు, డ్రైవర్లు, పైలెట్లు, శాస్త్రవేత్తలు)పై అవగాహన కల్పిస్తున్నారు. బాలికలు సైతం తమ సృజనాత్మకత చాటుతూ.. చక్కటి చిత్రాలు గీసి ఆలోచింపజేస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన కెరీర్ యాక్టివిటీ ద్వారా తమ ప్రతిభను చాటి, ప్రశంసలు అందుకున్నారు.

చిత్రలేఖనంపై ఆసక్తి

ఉపాధ్యాయులు చిత్రలేఖనంపై ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో ఆసక్తి పెరిగింది. ఈ ఏడాది అనేక చిత్రాలు గీశాను. నీటి ఆదా, భూగోళం వంటి చిత్రాలకు ప్రశంసలు అందుకున్నా. జాతీయ పండగల సందర్భంగా నిర్వహించే చిత్రలేఖనం పోటీల్లో బహుమతులు అందుకున్నా. **- వైష్ణవి, లలిత, 8వ తరగతి**

ఇష్టంగా బొమ్మలు వేస్తున్నాం

వివిధ రకాల అలంకరణ వస్తువులతోపాటు బొమ్మలు వేయడం చాలా సంతోషంగా ఉంది. ఉపాధ్యాయుల సూచనలు సలహాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. బొమ్మలు గీయడం వల్ల సృజనాత్మక ఆలోచనలు మెరుగుపడతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. **- హాసిని, లక్ష్మీప్రసన్న, 8వ తరగతి**

వైద్య వృత్తిలో రాణించాలని..

ఇటీవల పాఠశాలలో కెరీర్ యాక్టివిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యురాలిగా ప్రదర్శన ఇచ్చా. భవిష్యత్తులో వైద్య వృత్తి చేపట్టి ప్రజలకు సేవ చేయాలన్నదే లక్ష్యం. ఇప్పట్నుంచే ప్రణాళిక వేసుకున్నా. కెరీర్ యాక్టివిటీ ద్వారా వివిధ అంశాలపై అవగాహన కలిగింది. **- మాధురి, 9వ తరగతి**

PASSPORT MISSING

I, **KELAM VARALAKSHMI** W/o Chavvakula Bala Chinnaiah, Resident of Door. No.3-113, Billa vari Street, Gurazala Town & Mandal, Palnadu Dist, AP. I have Lost my **Passport No: B399532.** Missing Date 30-11-2025. Misplaced while Xerox from Karampudi Main Road, Gurazala. if anyone found please contact: **9393447448**

ఇండియన్ బ్యాంక్ సత్తెనపల్లి బ్రాంచ్, పల్నాడుజిల్లా Ph : 08641-234477

బంగారు నగల వేలము ప్రకటన

ఈ దిగువ తెలియపరచినవారు తమ బంగారు ఆభరణములు హామీపై తాకట్టుపెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను ది.8-01-2026 గురువారం మధ్యాహ్నం 3గం॥లకు బంగారు నగలను వేలము నిర్వహించబడును. వేలంలో పాల్గొనదలచినవారు ధరావత్తు రూ.10,000/- మ॥2గం॥లోపు చెల్లించి వేలములో పాల్గొనవలెను. వేలమును ఏవిధమైన ముందస్తు ప్రకటన చేయకుండా వేలము పాక్షికంగా వాయిదా వేయుట, రద్దు చేయుట బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

వ. నెం.	అకౌంట్ నెం	ఖాతాదారుని పేరు, చిరునామా	బంగారం గ్రాములలో
1	7490672063	చిలకా రమేష్‌బాబు S/o రత్నం, గుడిపూడి, సత్తెనపల్లి	10గ్రా
2	7589598655	తాళ్ళూరి ధనలక్ష్మి W/o T.మోహన్, భీమవరం గ్రామం, సత్తెనపల్లి మం.	3.1గ్రా

పైన తెలిపిన ఋణగ్రహీతకు ఎన్నిసార్లు గతంలో నోటీసు పంపిననూ, అవి ఏకారణము చేతనైనను తిరిగి వచ్చిననూ, దీనినే ఆఖరి నోటీసుగా పరిగణించబడును. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. వేలంలో పాల్గొను వారు వేలం తేది సా॥4గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలు స్వంత బాధ్యత వహించి పొందవలెను. ఇతర పూర్తి నియమనిబంధనలు కొరకు మా బ్రాంచి నందు సంప్రదించగలరు.

తేది:22.12.2025, సత్తెనపల్లి సం/- బ్రాంచి మేనేజర్

(c) eenadu

ఊరే కదిలింది.. ఊపిరి పోసింది

శ్రమదానంతో గ్రామస్థులు నిర్మించిన రేకుల షెడ్డు

గుమ్మలక్ష్మీపురం మండలం డొంగరికెక్కువ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడేళ్ల కిందట భవనం మంజూరైనా.. పనులు చేపట్టలేదు. చేసేది లేక అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సరళకుమారి సొంత నిధులు సుమారు రూ.40 వేలు వెచ్చించగా, గ్రామస్థులు శ్రమదానం చేసేందుకు ముందుకొచ్చి రేకుల షెడ్డు నిర్మించారు. గది లోపల అక్షరమాల, పలు రకాల పుస్తకాలు ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. పక్కా భవనం నిర్మించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

గదిలో అందంగా ఏర్పాటు చేసిన అక్షరమాల చార్టులు

అమ్మలా పెంచుతా.. అనురాగం పంచుతా!

☛ ఇటీవల జామి మండలం భీమసింగి వద్ద ముళ్ల పొదల్లో ఆడశిశువును కొందరు వదిలేశారు. బిడ్డ గుక్కపెట్టి ఏడుస్తున్న శబ్దం విన్న స్థానికులు గుర్తించి శిశు గృహానికి అందించారు. సిబ్బంది ఇప్పుడు ఆలనాపాలనా చూస్తున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అవాంఛిత గర్భం.. ఆర్థిక సమస్యలు.. కారణం ఏదైనా పొత్తిళ్లలో అమ్మ ప్రేమకు దూరమవుతున్న పసికందులు ఎందరో.. ముక్కు పచ్చలారని వారిని రోడ్ల పక్కన, ముళ్ల పొదల్లో వదిలేస్తున్న దయనీయ ఘటనలు ఇంకా ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి చిన్నారులను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'శిశు గృహం' అక్కున చేర్చుకుంటోంది. బిడ్డలు కావాలనుకునే తల్లిదండ్రుల వద్దకు చట్టబద్ధంగా చేర్చి.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

పాపకు భోజనం తినిపిస్తున్న ఆయా

- ప్రస్తుతం శిశుగృహంలో ఉన్న పిల్లల సంఖ్య: 4
- బాలికలు 3
- బాలురు: 1
- దత్తతల సంఖ్య: 51
- దేశంలో..: 48
- ఇతర దేశాల్లో..: 3

అభాగ్యులకు అండగా శిశుగృహం

2011లో విజయనగరంలో 'శిశుగృహం' ప్రారంభమైంది. ఇక్కడ బిడ్డను అప్పగించొచ్చు. కుటుంబీకుల వివరాలను గోప్యంగా ఉంచుతారు.

గోప్యంగా వివరాలు..

★ పిల్లలు వద్దనుకున్న వారి కోసం శిశుగృహ, వన్‌స్టాప్ కేంద్రం, ఘోషాసుపత్రిలో ప్రత్యేక ఊయలలను ఏర్పాటు చేశారు. అక్కడ శిశువును ఉంచి, వెళ్లిపోవచ్చు. పిల్లలు ఎక్కడ కనిపించినా.. తమకు సమాచారం ఇవ్వాలని, దత్తత తీసుకోవాలంటే సంప్రదించాలని బాలల సంరక్షణ జిల్లా అధికారిణి బీహెచ్ లక్ష్మి చెప్పారు.

చిన్నారులతో సిబ్బంది

గృహానికి అప్పగించండి: పిల్లల సంరక్షణ అందరి బాధ్యత. అనాథ పిల్లలు కనిపిస్తే శిశుగృహానికి అప్పగించండి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- టి.విమలారాణి, ఐసీడీఎస్ పథక సంచాలకురాలు

మెనూ ప్రకారం ఆహారం

చిన్న పిల్లల వైద్యులు సూచించిన మెనూ ప్రకారం శిశుగృహంలో భోజనం పెడుతున్నారు. ఆరునెలల లోపు పిల్లలకు పాలు, ఆరునెలల నుంచి ఆరేళ్ల లోపు వారికి వయసుకు తగ్గట్టు పాలతోపాటు ఇడ్లీ, గుడ్డు, తృణ ధాన్యాల జావ, కాయగూరలు, పండ్లు పెడుతున్నారు.

అనాథలుగా కనిపిస్తే.. ఫోన్ చేయండి

- డీసీపీవో అధికారిణి నంబరు: 94947 75411
- చైల్డ్ లైన్: 1098

ఆరేళ్ల వరకు ఇక్కడే..

శిశుగృహంలో ఆరేళ్లలోపు చిన్నారులు ఉంటారు. వీరికి భోజనం తినిపించడం, స్నానం చేయించడం, సంరక్షించడానికి ఆరుగురు ఆయాలున్నారు. అనారోగ్య సమస్య వస్తే ఆసుపత్రిలో ఉంచి మరీ సపర్యలు చేస్తారు. ఆరేళ్లలోపు దత్తతకు వెళ్లకపోతే.. బాలికలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని బాలసదన్‌లో, బాలురను జేజే చట్టం పరిధిలో నడుపుతున్న ప్రైవేటు సంరక్షణ గృహాలకు అప్పగిస్తారు.

తోటపల్లిలో లాహిరి లాహిరి

తోటపల్లి జలాశయంలో ఐటీడీఏ, లివ్‌ఇన్ సంస్థ సంయుక్తంగా సోమవారం బోటుషికారు ట్రయల్ రన్ నిర్వహించాయి. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో రూ.లక్షల విలువైన మరబోట్లు ఇక్కడ మూలకు చేరాయి. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో వచ్చిన కథనాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. సుంకి వద్ద ఐటీడీఏ ఉద్యాన క్షేత్రంతోపాటు బోటుషికారు అందుబాటులోకి తీసుకొచ్చింది. రిజర్వాయరులో రూ.25 లక్షలతో జట్టీ నిర్మించి, బోట్లు ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ ఏఈ తిరుపతిరావు తెలిపారు.

- న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

ఫ్యామిలీ ముస్తాబుతో మెరుగైన సమాజం

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో 'ఫ్యామిలీ ముస్తాబు' కార్యక్రమాన్ని విజయవంతం చేసి.. మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు. సోమవారం చర్చివీధిలోని లూథరన్ చర్చి మీటింగ్ హాలులో మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమై, మాట్లాడారు. రాష్ట్రానికి ఆదర్శంగా మారిన ఈ కార్యక్రమం ప్రతి ఇంట్లో అమలు చేసేలా అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రతి 200 మందికి ఒక ఆశా కార్యకర్త, సచివాలయానికి ఒక ఆరోగ్య కార్యకర్త, ఆసుపత్రులు, వైద్యులు, మందులు అందుబాటులో ఉంటున్నాయన్నారు. సబ్‌కలెక్టరు వైశాలి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, డ్వామా పీడీ రామచంద్రరావు, ఐసీడీఎస్ పీడీ మన్మథరావు, ఉడ్డా నాదికారి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

కుటుంబ కలహాల ఫిర్యాదులే అధికం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ మాధవరెడ్డికి పలువురు బాధితులు సమస్యలను వినిపించారు. ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలకు సంబంధించినవి వచ్చాయి. పార్వతీపురంలో పశువుల అక్రమ రవాణా, కబేళాల నిర్వహణను నియంత్రించాలని బాజపా జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు వినతిపత్రం ఇచ్చారు. సంబంధిత పోలీసు స్టేషన్ల ఎస్సైలకు ఫోను చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ సీఐ ఆదాం, ఎస్సై రమేష్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎస్పీ మాధవరెడ్డి

స్మార్ట్ సాగు.. బహు బాగు

అందుబాటులోకి చాట్ ఫార్మర్ యాప్

బొబ్బిలి, న్యూస్‌టుడే: డిజిటల్ ఇండియాలో భాగంగా వ్యవసాయంలో ఆధునికత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం 'చాట్ ఫార్మర్' పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, మేకలు, కోళ్ల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాలను తెలుసుకునే అవకాశం ఉంది.

ఇవీ ఉపయోగాలు..

◆ చరవాణిలో లొకేషన్ ఆధారంగా రాబోయే నాలుగైదు రోజుల వాతావరణ పరిస్థితులు ఎలా ఉండబోతున్నాయో తెలుసుకోవచ్చు. ◆ సాగు చేస్తున్న పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంప్రదిస్తే సందేశం, పంట చిత్రాలను పంపి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ◆ ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి. నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందిస్తుంది. ◆ డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉండి అన్ని రకాల సందేహాలను నివృత్తి చేస్తారు. ◆ ఎంచుకున్న భాషలో పంట సాగుకు ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందవచ్చు. ◆ తెగుళ్ల నివారణ వీడియోలు వీక్షించవచ్చు. ◆ మార్కెట్ సమాచారం తెలుసుకోవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం..

ఈ యాప్ రైతులకు ఎంతో ప్రయోజనకరం. అన్ని రకాల పంటలకు సూచనలు ఇస్తారు. రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం.

- వీటీ రామారావు, జిల్లా వ్యవసాయాధికారి

రైతేరాజు 6లో

చెత్త ఇవ్వండి.. కానుకలు తీసుకోండి

ఉమ్మడి జిల్లాకు రానున్న స్వచ్ఛ రథాలు

న్యూస్‌టుడే- రాజాం: ఇంట్లో ఉత్పత్తవుతున్న చెత్తను కాలువలు, రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తున్నారా? పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నారా? ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కొత్త కార్యక్రమం ప్రారంభించనుంది. స్వచ్ఛ రథాలు మీ ఇంటి ముందుకే వచ్చి ఆగుతాయి. చెత్తను వారికిస్తే.. తూకం వేసి, సరిపడా నిత్యావసరాలు మీకిస్తారు. బియ్యం, కొబ్బరి నూనె, సబ్బు, షాంపు ప్యాకెట్లు, పప్పులు, గోధుమ, జొన్న, రాగి పిండి, చక్కెర, ఉప్పు వంటి సరకులు తీసుకోవచ్చు.

★ కాలుష్యంలో ప్లాస్టిక్, ఇతర మన వ్యర్థాలు తగ్గుతాయి. ★ బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారబోయడం తగ్గించవచ్చు. ★ పంచాయతీలకు నిర్వహణ భారం నుంచి ఉపశమనం కలుగుతుంది. ★ దోమలు, ఇతర బెడద తగ్గుతుంది. ★ చెత్త పరిమాణం ప్రకారం కానుకలు ఇవ్వనుండడంతో దానిని మరీ అప్పగిస్తారు. ★ ఇనుము, అల్యూమినియం, పాడైన ప్లాస్టిక్ వస్తువులు, పాత పుస్తకాలు, పేపర్లు, కాపర్ వంటి వాటికి వేర్వేరుగా విలువ కట్టి వస్తువులు ఇస్తారు.

ఇదీ ప్రయోజనం

రాష్ట్ర వ్యాప్తంగా 100 స్వచ్ఛ రథాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఉమ్మడి జిల్లాకు ఆరు వాహనాలను కేటాయించారు. త్వరలోనే పంచాయతీల్లో తిరిగి, చెత్తను సేకరిస్తారు. జులై 10న రాయచోటి గ్రామీణ మండలంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. విజయవంతం కావడంతో ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, తిరుపతి, నంద్యాల జిల్లాల్లో అమలు చేసి, సత్ఫలితాలు సాధించారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో 1,227 పంచాయతీలు ఉన్నాయి. స్వచ్ఛ రథాలు త్వరలో వస్తాయని, చెత్త సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని డీపీవో డీవీ మల్లికార్జునరావు తెలిపారు.

గుత్తేదారుతో..

ఒప్పందం చేసుకున్న ఆపరేటర్ చెత్తను తీసుకుని నిత్యావసరాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాహనానికి జీపీఎస్ పరికరం అమర్చడంతో రోజుకు రూ.వెయ్యి, చెత్తను సేకరించకపోయినా.. తక్కువ సేకరించినా ఒక్కో తప్పునకు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు.. నెలలో ఆరు రోజులు వరుసగా నడపకపోయినా, 25 రోజులకు తక్కువగా వాహనం నడిపితే రోజుకు రూ.2 వేలు, సరిగా చెత్తను తరలించకపోతే ఒక్కో తప్పునకు రూ.100 నుంచి రూ.వెయ్యి జరిమానాలు విధిస్తారు. ఏడాది కాలం వీరికి ఒప్పందం ఉంటుంది.

సార్.. మీరు కళ్లు మూస్కోండి చాలు!

నాగావళి నదిలో ఇసుక అక్రమ రవాణా వ్యవహారం 'ఈనాడు' వార్తలతో బట్టబయలైంది. గనులశాఖ అధికారులు రంగంలోకి దిగి ఇసుక తవ్వకాలకు కళ్లెం వేశారు. తవ్వకం జరిగిన కొరిశిల రెవెన్యూ పరిధిలోని నది గర్భాన్ని 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. స్థానిక యంత్రాంగం ఎంత గుడ్డిగా వ్యవహరించిందనే విషయం తేటతెల్లం అయ్యింది. ఇసుక తవ్వకాలకు తెరలేపిన వ్యక్తి గతకొంత కాలంగా అందరినీ అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించారు. అందుకే అప్పట్లో నది చుట్టూ కందకాలు తవ్విన రెవెన్యూ యంత్రాంగం కూడా తర్వాత పట్టువిడిచి పెట్టేసింది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం, కొమరాడ

నదిలో ఏర్పాటు చేసిన మెటల్ రహదారి

● ఇసుకాసురుల బరితెగింపు ● స్థానిక యంత్రాంగం వత్తాసు?

అంత చేసినా చెవిన పడలేదా?

అక్రమార్కులు అధికార, ప్రతిపక్ష నాయకుల అండదండలతో కొమరాడ మండలంలోని సర్వే నంబరు 54లో కొరిశిల పరిధిలో ఇసుక తవ్వకాలు చేపట్టారు. ఇక్కడ గుట్టలు వేసిన అంశం శనివారం బయటకు తెలిసింది. కానీ అంతకుముందు నుంచే ఇక్కడ ఇసుకాసురులు చేయాల్సిన పనులన్నీ చక్కబెట్టారు.

నది గర్భంలో తవ్వకాలతో ఏర్పడిన పెద్ద గుంత

■ నది గర్భంలోకి ప్రత్యేకంగా రహదారి పనులు చేపట్టారు. వాహనాలు ఇసుకలో కూరుకుపోకుండా ఉండేందుకు కొబ్బరి కమ్మలను వినియోగించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

■ అలాగే తాటి, కొబ్బరి దుంగలతో వాహనాల రాకపోకలకు అనువుగా మెటల్ రోడ్డు వేసేశారు. నది మధ్యలో ప్రవాహాన్ని నియంత్రించడానికి వీలుగా ఇసుకతోనే గట్టు వేసి నీటిని మళ్లించేశారు.

■ నది గర్భంలో ఇసుక లోతుగా తవ్వి తీయడం వల్ల పెద్ద గుంతలు తయారయ్యాయి. వర్షాలు పడి, ప్రవాహం ఎక్కువైతే ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

ఒక్కరోజులో అయ్యే పనేనా!

తవ్వకానికి పథక రచన చేసుకున్న వారు ఇన్ని పనులు ఒక్కరోజులో చేయలేరు. కనీసం పది రోజులైనా పడుతుంది. ఇన్ని రోజులు కొరిశిల, రామభద్రపురం చుట్టుపక్కల రెవెన్యూ, సచివాలయ యంత్రాంగం కళ్లు మూసుకుని ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రెవెన్యూ అధికారులదే బాధ్యత

ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం రెవెన్యూ శాఖకు చెందినది. ప్రభుత్వం లీజు మంజూరు చేస్తేనే గనులశాఖ పరిధిలోకి ఆ స్థలం వస్తుంది. నాగావళిలో ఎటువంటి లీజులు మంజూరు కాలేదు. అందువల్ల సర్వే నంబరు 54 రెవెన్యూ శాఖ పరిధిలోని ప్రాంతమే. అపరాధ రుసుము విధించే బాధ్యత కూడా వారిదే. - శ్రీనివాస్, గనులశాఖ ఏడీ

కదిలిస్తే కన్నీళ్లు.. కష్టాలు గట్టెక్కించరూ!

పార్వతీపురం, న్యూస్‌టుడే: దివ్యాంగురాలైన బిడ్డను ఆదుకోవాలని ఒకరు.. కదల్లేని తనకు వాహనం ఇప్పించాలని మరొకరు.. ధాన్యం కొనుగోలు చేయక దైన్యం ఇంకొకరిది.. ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో వ్యథ.. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో కలెక్టరు ప్రభాకరరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో హేమలత, ఎస్డీసీలు దిలీప్‌చక్రవర్తి, ధర్మచంద్రారెడ్డిలకు తమ సమస్యలపై వినతులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 185 మంది అర్జీలు సమర్పించారు.

పీజీఆర్ఎస్‌లో వేడుకోలు

బిడ్డ.. మంచానికే పరిమితం

ఈమె పేరు రమణమ్మ. పాచిపెంట మండలం పాంచాలి. కుమార్తె జయశ్రీ పుట్టుకతోనే మానసిక వికలాంగురాలు. మంచానికే పరిమితమైంది. ప్రభుత్వం కదల్లేని వారికి రూ.15వేలు సామాజిక పింఛను ఇస్తుంది. జయశ్రీకి మాత్రం కేవలం రూ.6 వేలు అందిస్తున్నారు. తమ బిడ్డ పరిస్థితిని పరిశీలించి పింఛను మొత్తాన్ని పెంచాలని తల్లిదండ్రులు రమణమ్మ, వెంకటరావు కలెక్టరును కోరారు.

నాన్న మోస్తున్నాడు.. బండి ఇవ్వండి

సీతానగరం నిడగల్లుకు చెందిన కర్రి జగన్మోహనరావు దివ్యాంగుడు. తనకు తానుగా నడవలేడు. ఎక్కడికి వెళ్లాలన్నా తండ్రి సవారీగా మారి తీసుకెళ్తారు. పీజీఆర్ఎస్‌కు తండ్రి సాయంతో ఇలా వచ్చాడు. తనకు ఎలక్ట్రికల్ వాహనాన్ని మంజూరు చేస్తే ఉపయోగంగా ఉంటుందని కోరారు.

ఆదుకుని.. ఆకలి తీర్చండి

ఈమె పేరు దుంబిరి బృందావతి. బిడ్డ పుట్టిన తర్వాత భర్త మృతి చెందాడు. అన్నీ తానే అనుకున్న కుమార్తె మానసిక దివ్యాంగురాలు. కుటుంబ పోషణ కష్టంగా మారిందని, తనకు లేదా బిడ్డకైనా పింఛను మంజూరు చేయాలని కోరింది.

డబ్బులు ఇవ్వాలంటున్నారు!

పండించిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోకపోవడంతో నిరీక్షించి, చివరికి బూర్జిలో ఉన్న మిల్లుకు పంపించానని, 40 కిలోలకు గానూ 42.30 కిలోలు తూకం వేశారని సీతానగరం మండలానికి చెందిన శంబంగి దమయంతి విన్నవించారు. మిల్లుకు చేరాక, మరో అయిదు కిలోలు ఇవ్వాలని మిల్లరు మొండికేశారని, దీనికి తోడు రూ.4,800 చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నలుగురు విద్యార్థులకు పచ్చకామెర్లు?

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: దొరజమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అనారోగ్యంతో పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బచ్చల ఇశాంత్, పువ్వల డేనియల్, గంట ఫిరోజ్, కద్రక విద్యాసాగర్‌కు పచ్చకామెర్ల లక్షణాలు ఉండటంతో చేర్పించారు. ఇటీవల ఇదే పాఠశాలకు చెందిన టి.అనిష్ ఈనెల 14న అనారోగ్యంతో మృతిచెందాడు. కొన్ని నెలల క్రితం కురుపాంలో జరిగిన ఘటన మరువక ముందే పచ్చకామెర్లు కలకలం రేగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచామని ఏటీడబ్ల్యూవో రజని తెలిపారు. నలుగురు అనారోగ్యం పాలైనా పాఠశాల సిబ్బంది గోప్యంగా ఉంచడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

జనవరి 5న ఏపీఎన్జీవో సంఘం ఎన్నిక

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వోద్యోగుల సంఘానికి జనవరి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న విజయనగరం జిల్లా అధ్యక్షుడు టి.శ్రీధర్, కార్యదర్శి ఎ.సురేష్ తెలిపారు. జిల్లా సంఘం ఎన్నికలకు శ్రీధర్ ఎన్నికల అధికారిగా, సురేష్ సహాయాధికారిగా వ్యవహరించనున్నారు. పోటీకి ఆసక్తి ఉన్న వారు ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పార్వతీపురం ఎన్జీవో హోంలో నామినేషన్లు దాఖలు చేయవచ్చని శ్రీధర్ తెలిపారు.

పతకాల పరుగు

ఆ బాలుడు కిక్ కొడితే మెడలో పతకం పడాల్సిందే.. పదకొండేళ్ల వయసుకే 10 పతకాలు సాధించి.. పిట్ట కొంచెం.. కూత ఘనం అన్న సామెతకు సరైన ఉదాహరణగా మారాడు. చిన్న వయసులోనే జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటాడు పార్వతీపురం పురపాలక సంఘం బంగారమ్మ కాలనీకి చెందిన నెల్లి షణ్ముఖ సిద్ధార్థ నాయుడు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

చిచ్చర పిడుగు..

సైడ్ కిక్ సాధనలో షణ్ముఖ సిద్ధార్థ

మూడేళ్ల ప్రాయం నుంచే..

ఆరో తరగతి చదువుతున్న షణ్ముఖ స్వగ్రామం పార్వతీపురం మండలం సూడిగాం. పోలీసు శాఖలో పనిచేస్తున్న తండ్రి అనంత్ కరాటే బ్లాక్ బెల్ట్ క్రీడాకారుడు. తల్లి గృహిణి. కుమారుడికి చిన్నతనం నుంచే ఆసక్తి ఉండటంతో భుజం తట్టాడు. అలా మూడో ఏట నుంచే తైక్వాండో సాధన చేస్తున్నాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు కైవసం చేసుకున్నాడు. పిల్లల ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే ఆయా రంగాల్లో రాణిస్తారని రుజువు చేశాడు. మరోవైపు చదువులోనూ సత్తాచాటుతున్నాడు.

2022లో నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తొలిసారిగా పాల్గొన్నాడు. 2023, 2024, 2025లో జిల్లా స్థాయిలో నాలుగు బంగారు పతకాలు, రాష్ట్రస్థాయిలో రెండు బంగారు, రెండు రజత పతకాలు, జాతీయ స్థాయిలో బంగారు, ఒక కాంస్య పతకం సాధించాడు.

అడగలేవని అలుసా!

పశువైద్య కేంద్రాల్లో మందుల కొరత

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం

జిల్లాలోని రైతులకు వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధి పొందుతోంది పశుసంపదతోనే. లక్షల మంది పశువుల పెంపకంతో కుటుంబాలను పోషిస్తున్నారు. అంతటి ప్రాధాన్యమున్న మూగజీవాల వైద్యంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. వాటికి జబ్బు వస్తే ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మందుల్లేక బయట కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

- ప్రాంతీయ పశువైద్యశాలలు: 7
- పశువైద్య కేంద్రాలు: 38
- సహాయ కేంద్రాలు: 35
- పశువులు, గేదెలు: 2.74 లక్షలు
- ఇతరాలు: 3.85 లక్షలు

పశువైద్య కేంద్రంలో సేవలు

ప్రైవేటు దుకాణాలకు వెళ్లాల్సిందే

జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఆవులు, ఎడ్లు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు 8,46,060 ఉన్నాయి. ఇందులో పశువులు 2,28,681, గేదెలు 46,017, గొర్రెలు 2,07,451, మేకలు 1,73,110, పందులు 5,089 ఉన్నాయి. పాడి సంపద ఎక్కువగా ఉన్నా.. గత ప్రభుత్వ హయాంలో పశువైద్యశాలల అభివృద్ధి, నిర్వహణపై నిర్లక్ష్యం వహించారు. పశు వైద్యకేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో సరిపడా మందులు అందుబాటులో లేక పశు పోషకులు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు.

నిలిచిన సరఫరా

ప్రతి ఆసుపత్రికి మూడు నెలలకు(క్వార్టర్లీ) ఇచ్చే మందుల సరఫరాను పశుసంవర్ధక శాఖ నిలిపివేసింది. ఇండెంట్ మేరకు ఆరు నెలలుగా సరఫరా ఊసేలేదు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో ఒక్కొక్కటిగా నిండుకుంటున్నాయి. అత్యవసర సమయాల్లో మందులను సమీప ఆసుపత్రుల నుంచి తెస్తున్నారు. సంచార పశువైద్య వాహనాల్లోనూ ఇదే పరిస్థితి. యాంటీ బయాటిక్స్, సెలైన్లు, పాల దిగుబడిని పెంచే వివిధ మందులను ఏప్రిల్ తర్వాత కేంద్రాలకు ఇవ్వలేదు. షెడ్యూల్ ప్రకారం జూన్ లేదా అక్టోబరులో రావాల్సి ఉన్నా ఇప్పటికీ సరఫరా చేయలేదు.

త్వరలోనే వస్తాయి: జిల్లా వ్యాప్తంగా వైద్య కేంద్రాలకు ఏప్రిల్‌లో మందులు సరఫరా చేశాం. అవసరమైతే సర్దుబాటు చేయిస్తున్నాం. ఇండెంట్లు పెట్టాం త్వరలో వచ్చే అవకాశం ఉంది.

- మన్మథరావు, జిల్లా పశువైద్యాధికారి

(c) eenadu

లోభం గెలిచింది.. బంధం ఓడింది

వృద్ధురాలి హత్య కేసులో మనవడే నిందితుడు

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అమ్మలా అల్లారు ముద్దుగా పెంచింది.. నాన్నలాగే లాలించింది.. మిగిలిన బిడ్డల్లాగే సాకింది.. ఇవేవీ పట్టని ఆ మనవడు డబ్బుల కోసం ఆమెను చంపేశాడు.. నిలువ దోపిడీ చేసి పరారయ్యాడు.. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నానా తంటాలు పడ్డాడు.. కానీ అతడి వేషాలు ఎన్నిరోజులూ సాగలేదు.. పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు.. భోగాపురం మండలం ముడసలపేట గ్రామంలో ఈనెల 12న జరిగిన వృద్ధురాలి హత్య కేసును 10 రోజుల్లోనే ఛేదించారు. మనవడే నిందితుడిగా తేల్చారు. ఈ కేసు వివరాలను ఎస్పీ దామోదర్ సోమవారం విజయనగరంలో వెల్లడించారు.

వ్యక్తిగత కక్షతోనే..

గ్రామానికి చెందిన అప్పయ్యమ్మ(70)కు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమార్తె, చిన్న కుమారుడి కుటుంబాలకు నగదు ఇస్తోందని పెద్ద కుమారుడి కొడుకైన గౌరి కక్ష పెంచుకున్నాడు. మద్యం మత్తులో ఆమె వద్దకు వెళ్లాడు. ద్విచక్రవాహనానికి సంబంధించి ఫైనాన్స్ చెల్లించేందుకు డబ్బులు అడిగాడు. ఆమె లేవని చెప్పడంతో తలగడ అదిమిపెట్టి చంపేశాడు. ఒంటిపై ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లాడు. గ్రామస్థులు, పోలీసులు గుర్తు పట్టకుండా ఉండేందుకు.. ఎవరో దోపిడీ చేసి, చంపేసినట్లు మృతదేహాన్ని కొంతదూరం తీసుకెళ్లి వదిలేశాడు.

జాగిలాలు పట్టేశాయ్..

ఈ ఘటనపై భోగాపురం స్టేషన్‌లో ఈనెల 13న కేసు నమోదైంది. విజయనగరం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు, సీఐ కె.దుర్గాప్రసాద్, ఎస్సై పాపారావు, సీసీఎస్ ఎస్సై కె.లక్ష్మణరావు తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడ్డారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

గౌరిపై అనుమానం రావడం, అతడి చుట్టూ పోలీసులు జాగిలాలు తిరగడంతో నిఘా ఉంచారు. దొంగిలించిన ఆభరణాలను అమ్మేందుకు నిందితుడు బయటకు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. నేరం ఒప్పుకోవడంతో 18.25 గ్రాముల బంగారం, 106 గ్రా. వెండిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

108 చోదకుడి ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మృతి

పార్వతీపురం పట్టణం: గడ్డి మందు తాగిన 108 వాహన చోదకుడు గిరి ప్రసాద్ విజయనగరంలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశాడు. పోలీసుల వివరాల మేరకు.. పట్టణంలోని ఇందిరా కాలనీలో నివాసం ఉంటున్న హరికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆదివారం రాత్రి పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రి వద్ద గడ్డి మందు తాగాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇక మాకు దిక్కెవరంటూ కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తోటి ఉద్యోగులు రూ.10 వేలు అందజేశారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

భోగాపురం, న్యూస్‌టుడే: మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భోగాపురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సూర్యకుమారి వివరాల మేరకు.. ఏ.రావివలస పంచాయతీకి చెందిన జక్కా వెంకటరావు(61) ఏడాది క్రితం ఇంటి వద్ద మెట్లు ఎక్కుతుండగా జారి పడిపోయారు. వెన్నెముకకు గాయం కావడంతో వైద్యులు మద్యం తాగొద్దని సూచించారు. కొన్ని రోజుల నుంచి మళ్లీ మందు తాగుతుండడంతో కుటుంబీకులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురై పురుగు మందు తాగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వెంటనే సుందరంపేట ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈయనకు భార్య, కుమారుడు, పెళ్లైన కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృత్యువాత

పార్వతీపురం పట్టణం, మక్కువ, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు సోమవారం మృతి చెందినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. ఆయన వివరాల మేరకు.. మక్కువ మండలం కొయ్యన్నపేటకు చెందిన సీతంనాయుడు మూల వ్యాధితో బాధపడుతున్నాడు. మందులు వాడినా తగ్గకపోవడంతో మనస్తాపం చెంది ఈనెల 15న గడ్డి మందుతాగాడు. కుటుంబీకులు వెంటనే అతన్ని జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువ రాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.● సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సహ్యాద్రి సిందూర బియ్యం

నల్లి నివారణ చర్యలు ఇలా..!

కొబ్బరి చెట్లను ఆశించే ఇరియోఫిడ్ నల్లి నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని కురుపాం ఉద్యానాధికారిణి సీహెచ్.గిరిజ సూచించారు. నల్లి ఆశించిన కొబ్బరికాయలు, పిందెలను తోట నుంచి ఏరివేసి నాశనం చేయాలి. ఏడాదికోసారి ఒక్కో చెట్టుకు 5-10 కిలోల వేప పిండిని పాదుల్లో వేయాలి. అంతర పంటలుగా కోకో, అరటి, కంద, పసుపు వేయాలి. దీంతో నల్లి ఉద్ధృతిని తగ్గించవచ్చు. వేప నూనెను లీటరు నీటికి 5.0 మి.లీ. కలిపి గెలలపై పడేలా పిచికారీ చేయాలి. 10 మి.లీ. వేప రసాయనానికి 10 మి.లీ. నీరు కలిపి వేరు ద్వారా మొక్కకు అందించాలి. వేరు ద్వారా ఏడాదికి మూడుసార్లు మందును మొక్కలకు పెట్టాలి.

-న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

రైతేరాజు

జీవాల్లో బొబ్బ రోగం వస్తే జాగ్రత్తలు తప్పనిసరి..!

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: సూక్ష్మాతి సూక్ష్మక్రిముల వల్ల జీవాల్లో బొబ్బ రోగం సోకి ఐదు నుంచి ఆరు రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. మందలోకి ప్రవేశించి రెండు నుంచి మూడు నెలల్లో 80 శాతం గొర్రెలకు సోకి 50 శాతం వరకు చనిపోతాయి. ఇది నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో అధికంగా సోకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కురుపాం పశు వైద్యురాలు కె.శైలజ ఇలా వివరించారు. ● వ్యాధి సోకిన 1-2 రోజుల్లో కంటి రెప్పలు చెవులు, తొడలు, పొదుగు, జననేంద్రియాలపై ఎరుపు రంగు దద్దుర్లు ఏర్పడి క్రమేపి బొబ్బలుగా మారి చీము కట్టడం లేక నలుపు బారతాయి. ● శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాయి. ● జ్వర తీవ్రత 106 డిగ్రీల ఎఫ్ నుంచి 108 డిగ్రీల ఎఫ్ వరకు ఉంటుంది.● ముడుచుకొని గుంపులు గుంపులుగా పొదల మధ్య చెట్ల కింద నిలబడతాయి. ● మేత మేయని జీవాలకు ఉప్పు, బెల్లం నీరు కలిపిన అంబలి లేక గంజి 1-2 లీటర్ల చొప్పున రోజుకు రెండు సార్లు తాగించాలి. ● వ్యాధి సోకిన వాటిని మంద నుంచి వేరు చేసి, చికిత్స చేయించాలి. ● చనిపోయిన వాటిని గుంత తీసి సున్నం చల్లి పాతి పెట్టాలి. ● ఆరోగ్యంగా ఉన్న వాటికి ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.

యాజమాన్య పద్ధతులతో లాభాలు బాగు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రబీలో తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్ తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ప్రశ్న: మొక్కజొన్న వేసి 15 రోజులైంది. వెడల్పాటి, గడ్డిజాతి కలుపు ఉంది.. ఎలా తొలగించాలి? - ఎల్.సూర్యనారాయణ, కందిశ, ఆమదాలవలస మండలం

సమాధానం: మొక్కజొన్న విత్తిన 15 నుంచి 25 రోజుల లోపు టెంపోట్రియాన్ మందును 115 మిల్లీలీటర్లు, అట్రాజిన్ 50 శాతం 500 గ్రాములు ఎకరా పొలంలో పిచికారీ చేయాలి.

ప్రశ్న: మొక్కజొన్న పంటకు ఎరువుల యాజమాన్యం ఎలా? - కోలా సత్యం, పెద్దమానాపురం

సమాధానం: ఎకరా మొక్కజొన్న పంటలో 80 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాషియం అవసరం..

ప్రశ్న: రబీలో వరి నారుమడి వేసి వారం అయింది. ఎదుగుదల లేదు ఏం చేయాలి? - బి.సత్తిబాబు, బొండపల్లి మండలం

సమాధానం: చలి ఎక్కువగా ఉండడం వల్ల నారుమడి రబీ కాలంలో ఎదుగుదల తక్కువగా ఉంటోంది. లీటరు నీటికి రెండు గ్రాములు చొప్పున కలిపి జింక్ సల్ఫేట్‌ను వారం రోజుల్లో రెండుసార్లు వేయాలి. నారు వేసిన 15 రోజుల తర్వాత కిలో యూరియా పైపాటుగా వేయాలి.

ప్రశ్న: చోడి పంటలో ఏ రకాలు మంచివి? ఎకరాకు ఎన్ని విత్తనాలు వేయాలి? - చిల్ల గోవింద, మానాపురం

సమాధానం: చోడి పంటలో ఇటీవల విడుదలైన ఇంద్రావతి, సువర్ణముఖి, వేగవతి రకాల్ని విత్తుకోవచ్చు. ఇవి రబీలో 110 రోజుల్లో కోతకు వచ్చి సుమారు 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. అయిదు కిలోల విత్తనాలు అవసరం.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

ప్రస్తుతం మంచు దట్టంగా కురుస్తోంది. జీడి, మామిడి తోటలు పూతకొచ్చే సమయం కావడంతో పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పూత బాగా నిలబడాలంటే పాటించాల్సిన పద్ధతులు, సలహాలకు 78936 03449 నంబరును సంప్రదించాలని ఉల్లిభద్ర ఉద్యాన కళాశాల సహాయ ఆచార్యుడు డా.క్రాంతికుమార్ తెలిపారు.

బొబ్బిలిలో ఎస్‌ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

జ్యోతిని వెలిగిస్తున్న సుజయ్‌కృష్ణ రంగారావు తదితరులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలో సోమవారం ఎస్‌ఆర్ షాపింగ్ మాల్ 14వ బ్రాంచి ప్రారంభమైంది. ప్రముఖ సినీ నటి అనసూయ, మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, లోకబందు విద్యాసంస్థల అధినేత తూముల భాస్కరరావు, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ అధినేత వేణుగోపాలనాయుడు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్ షాపింగ్ మాల్స్ అధినేతలు గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సరసమైన ధరలకే దుస్తులు లభిస్తాయన్నారు.

తండ్రి హత్యకేసులో అరెస్టు

పాచిపెంట, న్యూస్‌టుడే: తండ్రి హత్య కేసులో కుమారుడిని అరెస్టు చేసిన ఘటన పాచిపెంట మండలంలో చోటుచేసుకుంది. సాలూరు సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తుమరావల్లి పంచాయతీ నేరళ్లవలస గ్రామానికి చెందిన పొయిరి సోమయ్య(50) భార్య మూడేళ్ల కిందట మృతి చెందడంతో పెద్ద కుమారుడు సింహాచలం వద్ద ఉంటున్నారు. భార్య మరణించడంతో మతిస్థిమితం కోల్పోయి తరచూ ఇబ్బంది పెడుతుండేవారు. ఈ క్రమంలో ఈనెల 17న ఇంట్లో ఉన్న తనను తన్నాడన్న కోపంలో చెవిపై కొట్టడంతో గాయపడి మృతి చెందినట్లు సింహాచలం నేరం అంగీకరించినట్లు సీఐ తెలిపారు. సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

గుర్ల గెడ్డ జలాశయాన్ని పూర్తిచేయాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: మెంటాడ మండల పరిధిలోని గుర్ల గెడ్డ జలాశయానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని రైతు, కౌలు రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు బి.రాంబాబు, రాకోటి రాములు డిమాండు చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. 2001లో ప్రాజెక్టు కోసం 2,978 ఎకరాలు కేటాయించారని, ఏళ్లు గడుస్తున్నా నేటికీ అందుబాటులోకి రాలేదన్నారు. ఎడమ, కుడి కాలువల పనులను పూర్తి చేయాలన్నారు. జలాశయం కింద భాగంలో గిరిజనుల భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గండ్రేటి లక్ష్మణరావు, కృష్ణమూర్తి, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నివేదికలను ఆన్‌లైన్ చేయాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆసుపత్రులకు సంబంధించిన అన్ని నివేదికలను ఇక నుంచి తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు డీఎంహెచ్‌వో భాస్కరరావు తెలిపారు. సోమవారం విశాఖలోని ఆంధ్ర మెడికల్ కళాశాల వీసీ సమావేశ భవనంలో నిర్వహించిన ఉత్తర కోస్తా జిల్లాల ఆరోగ్య సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య బృందం పాల్గొంది. ప్రగతి నివేదికలను డీఎంహెచ్‌వో వివరించారు. పారదర్శక సేవలపై ఆరోగ్య కార్యదర్శి సూచనలు చేశారన్నారు. జిల్లా సమాచారం ఎప్పటికప్పుడు నిర్దేశిత డ్యాష్ బోర్డు, పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రోగ్రాం అధికారులు జగన్మోహనరావు, రఘుకుమార్, వినోద్‌కుమార్, కౌశిక్, లీలారాణి, మణిరత్నం పాల్గొన్నారు.

అవస్థ పడితేనే అమ్మ దర్శనం

దారుణంగా శంబర రోడ్డు

– న్యూస్‌టుడే, మక్కువ

శంబర పోలమాంబ అమ్మవారి జాతర మరో నెల రోజుల్లో జరగనుంది. ఉత్సవ ఏర్పాట్లపై ఇప్పటికే మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి సమక్షంలో సమీక్ష జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఏటా రహదారులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మక్కువ నుంచి బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు పట్టణాలకు మూడు ప్రధాన మార్గాలున్నాయి. ఇవి భారీ గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

కన్నంపేట సమీపంలో కోతకు గురైన రోడ్డు

● మక్కువ నుంచి సాలూరు చేరేందుకు సుమారు 18 కి.మీ. దూరం ఉంటుంది. 6 ఏళ్ల క్రితం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. కొంత వరకు వెట్‌మిక్స్ వేసి, బిల్లులు చెల్లించడం ఆలస్యం కావడంతో పనులు నిలిపి వేశారు. దీంతో ఈ మార్గంపై వాహనాల రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. మండల కేంద్రం నుంచి శంబర, మావుడిపల్లి మీదుగా దూర ప్రయాణం చేయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● మక్కువ నుంచి బొబ్బిలి పట్టణానికి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీగా ఉండే ఈ మార్గం ప్రస్తుతం ఇరుక్కోగా, గోతులతో ప్రమాదకరంగా మారింది. 14 కి.మీ. ప్రయాణించడానికి గంటకు పైగా సమయం పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. కన్నంపేట, నారసింహునిపేట సమీపంలో రోడ్డు అంచు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దశాబ్దాల కాలం నుంచి మరమ్మతుల పేరిట నిధులు ఖర్చు చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లే మండలానికి ప్రధాన సమస్య..

మక్కువ మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేయాలంటే తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినా ప్రయోజనం లేదు. కూటమి ప్రభుత్వం రాకతో రాత మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాలువలు లేక మురుగునీరు రహదారి పైనే ప్రవహిస్తోంది. మంత్రి సంధ్యారాణి చొరవతో మండల కేంద్రంలో రూ.2.65 లక్షలతో సీసీ రోడ్డు, కాలువల నిర్మాణానికి ఐటీడీఏ నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి. సాలూరు నుంచి బాగువలస రోడ్డు బాగుకు రూ.5.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పిలిచారు. బాగువలస నుంచి పాయకపాడు వరకు రూ.6.09 లక్షల పాత నిధులతో పనులు చేపడుతున్నట్లు ర.భ.శాఖ. జేఈ విజయకుమార్ తెలిపారు. పాయకపాడు నుంచి మజ్జిగౌరి ఆలయం వరకు 1.20 లక్షలు మంజూరవగా టెండర్ల దశలో ఉన్నాయని చెప్పారు.. జాతర నేపథ్యంలో ఏడు రోడ్ల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

కొత్త చట్టంతో తీవ్ర నష్టం

● కేంద్ర మాజీ మంత్రి కిశోర్‌చంద్ర దేవ్

పార్వతీపురం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల పేదలు, రైతు కూలీలు, ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి కిశోర్‌చంద్ర దేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహారభద్రత, వలసల నివారణే లక్ష్యంగా ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఇది గిరిజనులకు మరింత ఉపయుక్తంగా ఉండేలా తాను గిరిజన వ్యవహారాలు, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన కాలంలో ఎక్కువ పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యం వహించడం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కష్టసాధ్యమన్నారు. కేంద్రం ఈ చట్టంపై తీసుకున్న నిర్ణయంతో పేదలకు నష్టం జరుగుతుందన్నారు. దీన్ని బలహీనపరచడం గ్రామీణ కార్మికుల హక్కులను హరించడమేనన్నారు. ఈ విధానాల వల్ల భవిష్యత్తులో కార్పొరేట్, మైనింగ్‌మాఫియా శక్తులకు అనుకూలంగా మారే ప్రమాదం ఉందన్నారు.

మర్యాదపూర్వక కలయిక

శత్రుచర్ల విజయరామరాజును కలిసిన బేబినాయన

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు శత్రుచర్ల విజయరామరాజును బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విశాఖలోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పలువురు నాయకులున్నారు.

ఉత్సాహంగా గురువుల పోటీలు

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల జిల్లాస్థాయి క్రీడా పోటీలు సోమవారం పార్వతీపురంలో హోరాహోరీగా సాగాయి. మహిళల త్రోబాల్ ఫైనల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించగా.. పాచిపెంట, జియ్యమ్మవలస జట్లు తలపడ్డాయి. పాచిపెంట జట్టు విజేతగా నిలిచింది. వెంకంపేట మైదానంలో పార్వతీపురం, సీతంపేట జట్ల మధ్య జరిగిన క్రికెట్ ఫైనల్స్‌లో సీతంపేట విజేతగా నిలిచింది. ఈ జట్లు రాష్ట్రస్థాయికి అర్హత సాధించాయి. విజేతలకు డీఈవో బ్రహ్మాజీరావు, ఎంఈవోలు ప్రసాద్, నారాయణస్వామి నాయుడు బహుమతులు అందజేశారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఎస్.మురళి, కె.నాగమణి, పీడీలు ఎం.వాసుదేవరావు నాయుడు, చంటి, శ్రీనివాసరావు, బుజ్జి, మురళి పర్యవేక్షించారు.

క్రికెట్‌లో గెలుపొందిన సీతంపేట జట్టు

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

పాలకొండ గ్రామీణం, పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ ప్రభుత్వ ఉన్నత, డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా పాఠశాలకు సోమవారం ఎంపిక పోటీలు జరిగాయి. 7 క్రీడాంశాల్లో నియోజకవర్గ పరిధిలో 400 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను చూపారు. వీరిలో 170 మంది జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, డివిజన్, నియోజకవర్గ క్రీడా పోటీల ఆర్గనైజర్లు ఎన్.వెంకటరమణ, ఆర్.రాములు తెలిపారు. ఉప విద్యాశాఖాధికారి పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. 2030 గుజరాత్‌లో జరగనున్న కామన్‌వెల్త్ పోటీలకు మన్యం జిల్లా విద్యార్థులు హాజరయ్యేందుకు జిల్లా కలెక్టర్ సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో కె.సోంబాబు, హెచ్‌ఎం డి.నాగభూషణరావు, పీటీటీలు వి.పుష్పనాథం, ఎస్వీ రమణ, జాకబ్ దయానంద్ తదితరులు పర్యవేక్షించారు.


కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

అంతర్రాష్ట్ర టోర్నీలో ప్రతిభ

విజేతలతో కోచ్‌లు, నిర్వాహకులు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తారకేశ్వర్‌లో నిర్వహించిన కరాటే ప్రీమియర్ లీగ్ పోటీల్లో మండలానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ప్రతిభ చాటి కాంస్య పతకాలు సాధించారు. వాడో ర్యూ కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు గోపాలరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నుంచి 35 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. బందలుప్పికి చెందిన బోను అమల, పెదబొండపల్లికి చెందిన శశి నరేంద్ర సబ్‌జూనియర్ కటా, కుమిటీ విభాగంలో పతకాలు సాధించారన్నారు.

పీజీఆర్‌ఎస్‌కు 27 వినతుల రాక

అయ్యన్నపేట: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించి, త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశించారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. భూ తగాదాలపై 11, కుటుంబ కలహాలపై 3, నగదు వ్యవహారాలపై 2, మోసాలపై 1, ఇతర అంశాలపై 10 వినతులు వచ్చాయన్నారు. ఏఎస్పీ పి.సౌమ్యలత, సీఐలు కె.కుమారస్వామి, ఏవీ.లీలారావు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

రైతులను ఆదుకోవాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రైతుల నుంచి భూములను లాక్కోవద్దని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసిందని ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. సోమవారం బొడ్డవరలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జిందాల్ నిర్వాసితులు వేసిన మూడో కేసుకు సంబంధించి శనివారం ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు న్యాయవాది తెలిపారన్నారు. జీవోలో లేని 213 ఎకరాల భూమిని తీసుకున్నారని, దెప్పూరు గ్రామాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. బందవలసలో గిరిజనులకిచ్చిన ఇళ్ల పట్టాలను వెనక్కి తీసుకున్నారని, 18 ఏళ్లుగా పరిశ్రమ పెట్టని జిందాల్ భూములను ఎందుకు తీసుకోలేదన్నారు. సంస్థ చెప్పిన మాటలు నమ్మి అధికారులు రైతులకు అన్యాయం చేశారన్నారు. హైకోర్టు ఆదేశాలతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. చట్టప్రకారం తమకు రావాల్సిన హక్కుల కోసం అన్నదాతలు పోరాడుతున్నారన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

Individual Houses, అపార్ట్‌మెంట్ 2 BHK, 3 BHK flats, VUDA Plots బ్యాంకులోన్స్ చేయబడును. C:7207307421.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్



మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు

Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician

R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Flat for Sale, E/F G2 1st floor 1380 Sft. Bhagyalaxmi Enclave, Easy buy Showroom backside, Ring Rd., VZM ✆ 9182650432

PREMIUM FLATS FOR SALE

WWW. SATYABUILDERS.COM Site Address: CTO OFFICE LANE, NEAR RTC COMPLEX, VIZIANAGARAM 9346445777 9959812354

TO LET

COMMERCIAL

VZM గుమ్చి దగ్గర 2 అంతస్తుల బిల్డింగ్ (6200 Sft) కోచింగ్ సెంటర్స్‌కు, ఆఫీస్‌లకు అద్దెకు కలదు. Con: 9246667144.

JOBS

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370

టోల్‌గేట్ కాంట్రాక్టర్స్ వద్దకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, స్టాఫ్ ఇన్‌చార్జ్, ఫైర్ & సేఫ్టీ కావలెను. 10th- డిగ్రీ, ITI, B.టెక్, జీ: 18K-25K. ✆ 9121044796, 9573635594.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

సందడిగా సెమీ వేడుకలు

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణంలోని ఆర్‌సీఎం లూర్థుమాత ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ సిస్టర్ సావియో, ఆర్‌సీఎం ఫాదర్ పి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

క్రిస్మస్ వెలుగులు

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చర్చిలు విద్యుత్తు కాంతులతో ముస్తాబయ్యాయి. మక్కువ మండల కేంద్రం పునీతాపాతిమా చర్చిని రంగురంగు విద్యుత్తు దీపాలతో అలంకరించడంతో ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, మక్కువ

ప్రతిభ చూపి..బహుమతి పట్టారు

పాలకొండలోని సురేష్ స్కూల్‌లో విద్యార్థులకు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్.మిథున్ (తొమ్మిదో తరగతి), వి.హర్షవర్ధన్ (ఎనిమిదో తరగతి), కె.రామ్‌ప్రసాద్ (ఏడో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ ఆర్.రవికిరణ్ బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. ● 'ఈనాడు-ఈటీవీ' పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా పార్వతీపురంలోని శ్రీకృష్ణ పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. వీటిలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. 9వ తరగతి విద్యార్థులు ఎ.సాగర్, వి.తరుణ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, ఏడో తరగతి విద్యార్థి కె.నితీష్ తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. విజేతలకు ప్రిన్సిపల్ ఎం.గణేష్, ఉపాధ్యాయులు విద్యాసాగర్, సరోజ బహుమతులను అందజేశారు. – న్యూస్‌టుడే, పాలకొండ, పార్వతీపురం

పాలకొండలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పాలకొండ సురేష్ స్కూల్‌లో విజేతలతో ప్రిన్సిపల్

పార్వతీపురం కృష్ణా పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ గణేష్, విద్యాసాగర్, సరోజ

లక్ష్య సాధనపై అవగాహన

సీతానగరం, న్యూస్‌టుడే: విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక ఆరోగ్య, కెరీర్ గైడెన్స్ తరగతుల సందర్భంగా సోమవారం జోగింపేట కేజీబీవీ విద్యార్థినులు 'కెరీర్ ఫెస్ట్' అక్షర రూపం అందరినీ ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ జె.సంధ్య, కౌన్సిలర్లు రాంబాబు, గౌరీశంకర్‌ల విద్యార్థులకు పది తరువాత మానసిక స్థితిగతుల ప్రాధాన్యంను వివరించారు.

నేడు డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఇంజినీరింగ్ విద్యార్థులు అర్హులన్నారు.

క్రీస్తు బోధనలు ఆదర్శనీయం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు, సందేశం మానవాళికి ఆదర్శప్రాయమని కలెక్టరు ప్రభాకర రెడ్డి, ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. సోమవారం రాత్రి ప్రైవేటు కల్యాణ మండపంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు(హైటీ)ఘనంగా జరిగాయి. జేసీ యశ్వంత కుమార్ రెడ్డి, డీఆర్వో హేమలత, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి షరీఫ్, ఫాదర్ థామస్ రెడ్డి పాల్గొన్నారు.

గోడు వినండి.. వేదన తీర్చండి

పీజీఆర్ఎస్‌లో వినతుల వెల్లువ

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే

పింఛను ఇప్పించండి.. గూడు కల్పించండి.. ఆక్రమణలు అడ్డుకోండి.. ఉపాధి కల్పించండి.. ధాన్యం సేకరించండి.. అంటూ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు కలెక్టర్, ఇతర అధికారులను వేడుకున్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్యలపై వినతులు అందజేశారు. కొందరు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

కలెక్టర్ కార్యాలయ ముఖద్వారం అఖిల పక్షనాయకుల ధర్నా

పింఛను ఇవ్వండి సారూ!

పార్వతీపురానికి చెందిన 14 ఏళ్ల బాలికకు తలసేమియా ఉంది. ఈమెకు ఇస్తున్న రూ.10వేలు పింఛను కొన్నేళ్లుగా ఆపేశారు. పింఛను పునరుద్ధరించాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో పద్మావతికి ఆదేశించారు. ● సీతంపేట మండలం ముకుందపురానికి చెందిన పత్తిక కృష్ణకు కుమార్తె లోకేశ్వరి దివ్యాంగురాలు. కూలి పనులు చేసుకుంటున్న తన బిడ్డకు పింఛను ఇప్పించాలని కోరారు.

గూడు ఇస్తామన్నారు.. గోడు మిగిల్చారు

పార్వతీపురానికి చెందిన చిప్పాడ చిన్నకు ఇల్లు లేదు. గత తెదేపా ప్రభుత్వంలో టిడ్కో ఇల్లు మంజూరు చేశారు. అప్పట్లో ఇంటి కోసం రూ.50వేలు ప్రభుత్వానికి చెల్లించారు. తర్వాత వైకాపా అధికారంలోకి వచ్చాక ఇంటి పట్టాను చేతిలో పెట్టి, స్థలం చూపించలేదు. అసలు ఉందో లేదో కూడా తెలియదు. అప్పుడు వచ్చిందంటూ సచివాలయ అధికారులు చెబుతున్నారు. ఇల్లు మంజూరు చేసి, కట్టిన డబ్బులు ఇప్పించాలని చిన్నా అధికారులను వేడుకున్నారు.

క్వారీ రద్దుకు డిమాండు...

పాచిపెంట మండలం పనుకవలస, మంచాలవలస కొండ తవ్వకాలకు అనుమతులు రద్దు చేయాలని శ్యామలగౌరీపురం గిరిజనులు డిమాండు చేశారు. కొండ చుట్టూ పోడు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, వీరి క్వారీతో పంటలు నాశనం అవుతున్నాయన్నారు. ఇళ్లు ధ్వంసం అవుతున్నాయన్నారు. అనంతరం జేసీకి వినతిపత్రాన్ని అందించారు.

పేరు కొనసాగించండి ..

ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు కొనసాగించాలని వామపక్షనాయకులు డిమాండు చేశారు. కె.రామస్వామి, ఇందిరా, జి.వెంకటరమణ, శ్రీనునాయుడు, ఆర్.వి.ఎస్.కుమార్, రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

రాత్రి సమయంలో ఇసుక రవాణా

పాలకొండ సమీపం గోపాలపురం, అంపిలి నాగావళి నది తీరం నుంచి రాత్రి సమయంలో ఇసుక అక్రమంగా తరలించుకుపోతున్నారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. వాహనాల్లో తరలించి నిల్వ చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు.

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..

రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు కోరారు. కొన్ని చోట్ల మిల్లర్లు అదనంగా తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులను ఆదుకోవాలన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు సౌమ్యజోస్పిన్ అన్నారు. మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సీతంపేటలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పోలీసులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సేవకులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమష్టిగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు కోర్టు పరంగా 100 రోజులు ప్రచారం చేయాలన్నారు. ఎస్సై పి.నారాయణరావు సైబర్ నేరాల గురించి గ్రామస్థులకు వివరించారు. న్యాయవాది చంద్రమౌళి, లోక్‌అదాలత్ సభ్యుడు వెంకటరావు, పారా లీగల్ వాలంటీరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి సౌమ్యజోస్పిన్

భవనం బాగులేదండి.. బడికి రామండి..!

సాలూరు మండలం పట్టుచెన్నూరు పంచాయతీ దొంకలవెలగవలస గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఇక్కడి భవనం శిథిలావస్థకు చేరుకుంది. స్లాబు పెచ్చులూడుతోంది. దీనికి తోడు గ్రామానికి రహదారి సౌకర్యం లేదు. 2022-23 ఏడాది వరకు రెండు తరగతుల్లో 14 మంది వరకూ ఉండేవారు. ఇప్పుడు నలుగురే ఉన్నారు. సౌకర్యాలు కల్పించి విద్యార్థులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. తోణాం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రామారావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభాలు

సాలూరు మండలం మావుడి గ్రామానికి వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రోడ్డు పక్కనే ఉన్న స్తంభాలు పక్కకు ఒరిగిపోయాయి. దీంతో వాహనదారులు, పాదచారులు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు కూలిపోతాయోనని ఆందోళన చెందుతున్నారు. సరి చేయాలని కోరుతున్నారు. దీనిపై ఆ శాఖ డీఈఈ ప్రసన్నకుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఏళ్లగా.. రాకపోకలకు అవస్థలు

మండలంలోని మిర్తివలస నుంచి మసిమెట్ట వరకు 3 కి.మీ. రహదారి పూర్తిగా పాడయ్యింది. రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పాంచాలి గ్రామం నుంచి కొంత వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మధ్యలోనే ఆపేశారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులు తరలించే సమయాల్లో అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్డు బాగుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై పీఆర్ జేఈ శంకరరావును న్యూస్‌టుడే వివరణ కోరగా రూ.1.40కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. –న్యూస్‌టుడే, పాచిపెంట

మురుగునీరు వెళ్లక ఇక్కట్లు

పాలకొండ పరిధిలో పోతులగెడ్డ కాలువే ప్రధానమైంది. మురుగునీరంతా పోవాల్సింది ఈ కాలువ ద్వారానే. పెదకాపువీధి పాఠశాల నుంచి అన్నవరం వరకు గెడ్డ ఆక్రమణలకు గురైంది. దీంతో మురుగు, వర్షంనీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌కే కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వరద కాలువది ఇదే పరిస్థితి. దీనిపై నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్‌ను వివరణ కోరగా సమస్యను గుర్తించామని పూడికలు తొలగిస్తామని అన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

కాలమేదైనా... నీటి కష్టాలు మామూలే!

పాలకొండలోని గారమ్మకాలనీలో వెయ్యి మంది నివాసం ఉంటున్నారు. గతంలో ఉన్న నగరపంచాయతీ రక్షిత పైపులు సీసీడీకి కాలువ వద్ద మినీ వంతెన నిర్మాణంలో తొలగించారు. అప్పటి నుంచి కాలనీవాసులకు తాగునీటి కష్టాలు షూరూ అయ్యాయి. ప్రస్తుతం మూడు రక్షిత కుళాయిలున్నాయి. అరకొర సరఫరాతో ఇబ్బంది పడుతున్నారు. సాయంత్రం వేళల్లో ట్యాంకరు ద్వారా నీరందిస్తున్నారు. నాన్ అమృత్ పథకం నిర్మాణం పూర్తయితే సమస్య తీరుతుందని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.– న్యూస్‌టుడే, పాలకొండ

సమస్య వివరిస్తున్న మహిళలు

ఐటీడీఏకు 27 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఏపీవో జి.చిన్నబాబు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 27 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, పీహెచ్‌వో గణేష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో పీసా ప్రతినిధుల పాత్ర కీలకం

సీతంపేట, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన గ్రామాల అభివృద్ధిలో పీసా ప్రతినిధుల పాత్ర కీలకమని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(ఏపీవో) జి.చిన్నబాబు అన్నారు. సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో మండలంలో సోమవారం షెడ్యూల్డ్ పంచాయతీల పరిధిలోని పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసా చట్టం, వాటి అధికారాలు, గ్రామ సభల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పీసా డే కార్యక్రమాన్ని పగడ్బందీగా జరపాలన్నారు. ఎంపీపీ ఆదినారాయణ, ఎంపీడీవో బి.బి.మిశ్ర, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

జిల్లాలోని పలు పాఠశాలల్లో గణిత దినోత్సవం, రామానుజన్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు గణిత నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. సాలూరులో రామానుజన్ మ్యాథ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన ప్రతిభా పరీక్షల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. – న్యూస్‌టుడే బృందం

సాలూరులోని దీప్తి స్కూల్‌లో గణిత నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వీరఘట్టం: పాఠశాలలో ధ్రువపత్రాలతో విద్యార్థులు

సీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

కలెక్టర్‌ని సన్మానించిన భూదేవి

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ప్రభాకర రెడ్డిని తెదేపా పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి సోమవారం ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ.. పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ మొదటగా అమలు చేశారన్నారు. మెగా పీటీఎంకు భామిని వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని చూసి ఆయన్ని అభినందించారని తెలిపారు. తెదేపా నాయకులు ఉన్నారు.

కలెక్టర్ ప్రభాకర రెడ్డికి మొక్క అందజేస్తున్న భూదేవి

మండలంలో పెరగనున్న పంచాయతీలు

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలో గ్రామ పంచాయతీల సంఖ్య పెరగనుంది. జనాభా ప్రాతిపదికన పంచాయతీలు విభజనకు ప్రభుత్వం జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే. మండలంలో 5 కొత్త పంచాయతీల ఏర్పాటుకు గ్రామస్థుల నుంచి మండల పరిషత్తు కార్యాలయానికి దరఖాస్తులు చేరాయి. పలు గ్రామాల నుంచి దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం 29 పంచాయతీల సంఖ్య 34కు పెరగనుంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి జనాభా, విస్తీర్ణం సర్వే నెంబర్లు తదితర వివరాల కోసం రెవెన్యూ కార్యాలయానికి పంపించామని ఎంపీడీవో పాత్రో న్యూస్‌టుడేకు తెలిపారు.

నుజ్జయిన కారు ముందుభాగం

నాలుగు వాహనాలను ఢీకొన్న వ్యాను

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అదుపుతప్పిన ఓ వ్యాను మూడు కార్లు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదం పార్వతీపురం- బొబ్బిలి మార్గంలో వసుంధరానగర్ వద్ద సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పార్వతీపురం నుంచి నర్సిపురం వైపు వెళ్తున్న వ్యాను ఇక్కడి గ్యారేజీ వద్ద ఆగి ఉన్న రెండు కార్లు, అటుగా వస్తున్న కారు, బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సాంబశివకు ప్రాణాపాయం తప్పింది. గ్రామీణ పోలీసులు ప్రమాద వివరాలు సేకరిస్తున్నారు.

23, 24 తేదీల్లో అన్వేష సైన్స్ ఫెస్ట్

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వద్ద ఈ నెల 23, 24 తేదీల్లో అన్వేష సైన్స్ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు.

ప్రజా ప్రతినిధులకు శిక్షణ

పాచిపెంట: పీసా చట్టం అమల్లో గ్రామ సభ తీర్మానమే అత్యున్నతమని ఎంపీపీ ప్రమీల తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో పీసా చట్టంపై ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పాత్రో, డిప్యూటీ ఎంపీడీవో మల్లేశ్వరరావు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆటో ఢీకొట్టడంతో వ్యక్తి గాయపడిన ఘటన పార్వతీపురం శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబీకుల వివరాల మేరకు... బెలగాం బూరాడ వీధికి చెందిన ఏ.శ్రీనివాసరావు గేదెలు మేపుకొని వస్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఆయన్ని ఢీకొట్టింది. క్షతగాత్రున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

పార్వతీపురం: ప్రతి ఒక్కరికీ వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు. సోమవారం పీజీఆర్ఎస్ మందిరంలో వినియోగదారుల హక్కులపై పౌరసరఫరాలశాఖ రూపొందించిన ప్రచారపత్రికలను సంయుక్త కలెక్టరు యశ్వంత్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన విడుదల చేశారు. కొన్న వస్తువుకు బిల్లు తీసుకుంటేనే ప్రశ్నించే హక్కు వస్తుందన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

భామిని: జనవరి 4వ తేదీన జరగబోయే 18వ అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కో కన్వీనర్ జి.జగన్నాయకులు పిలుపునిచ్చారు. భామినిలో ఈ మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని చేయాలన్నారు.

ఉపాధ్యాయులకు పురస్కారాలు

పార్వతీపురం: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించే ఉద్యోగులకు పురస్కారాలు ఇచ్చేలా ఉపాధ్యాయుల సేవలను కూడా గుర్తిస్తామని కలెక్టరు ప్రభాకరరెడ్డి వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యం, వారి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఉపాధ్యాయులను గుర్తిస్తామన్నారు.

క్రీడా పాఠశాలకు క్రీడాకారుల ఎంపికలు

సీతానగరం: కలెక్టరు ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు క్రీడా పాఠశాలకు క్రీడాకారుల ఎంపికను రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో-2 వెంకటరమణ తెలిపారు. బూర్జ పాఠశాలలో సోమవారం దీన్ని ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలోని పాఠశాలల నుంచి 180 మంది విద్యార్థులు వాలీబాల్, ఖోఖో, యోగా అంశాల్లో పోటీలను నిర్వహించినట్లు చెప్పారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి వితరణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ సత్యసాయి మందిరంలో అమలవుతున్న నిత్యాన్న దాన పథకానికి స్థానిక నీలమ్మకాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వారణాసి లక్ష్మణరావు దంపతులు సోమవారం రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని సత్యసాయి సంస్థల రాష్ట్ర ఐటీ విభాగం బాధ్యుడు ఆర్.కిశోర్, కన్వీనర్ సుధాకర్‌లకు అందజేశారు.

విరాళం అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు

ఆస్తిపన్నులు చెల్లించండి

పాలకొండ, న్యూస్‌టుడే: ఆస్తిపన్నులు సకాలంలో చెల్లించాలని సోమవారం నగరపంచాయతీ కమిషనర్ రత్నరాజ్ గృహయజమానులకు తెలిపారు. దీని ద్వారా వడ్డీ నుంచి తప్పించుకోవచ్చన్నారు. పట్టణంలో మొత్తం రూ.2.29 కోట్లు పన్నుల రూపంలో రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.1.17 కోట్లు వసూళ్లయ్యాయని పేర్కొన్నారు.

గృహయజమానులతో మాట్లాడుతున్న కమిషనర్ రత్నరాజ్

జాతర నేపథ్యంలో పనులు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శంబర పోలమాంబ జాతర నేపథ్యంలో మామిడిపల్లి- శంబర రహదారిలో జంగిల్ క్లియరెన్స్ పనులను రహదార్లు, భవనాల శాఖ అధికారులు చేపట్టారు. పనికిరాని మొక్కల తొలగింపు, ఇతర పనులు చేశారు. నిర్వహణ పనుల్లో భాగంగా చేస్తున్నామని డీఈఈ జ్ఞానేశ్వరరావు తెలిపారు.

మామిడిపల్లి శంబర రహదారిలో పనులు

క్రీడా పాఠశాలలకు ఎంపిక

సాలూరు గ్రామీణం: రాష్ట్రప్రభుత్వం క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అందులో శిక్షణ పొందేందుకు అర్హులైన విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలను మామిడిపల్లి గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించారు. సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. యోగా, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఎంఈవో 2 వెంకటరమణ, 42 మంది పీడీలు ఉన్నారు.

ప్రభుత్వ పనితీరుతోనే చేరికలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పనితీరుతోనే ప్రతిపక్ష నాయకులు సైతం పార్టీవైపు ఆకర్షితులై తెదేపాలో చేరుతున్నారని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో చేరిన డోకిశీల సర్పంచి జగదీశ్, పలువురిని ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో 30 దరఖాస్తులు స్వీకరించి, పరిష్కారానికి సూచించారు. కార్యక్రమంలో అనారోగ్యానికి గురైన జమదాలకు చెందిన గుంట్రెడ్డి విద్యాసాగర్‌కు సీఎం సహాయ నిధి రూ.2,05,657 అందించారు. కార్యక్రమంలో జీవీ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

పింఛను కోసం వచ్చిన లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రక్తదానంతో ప్రాణదాతలుకండి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కుమారస్వామి ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం, హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వహణలో జరిగిన రక్తదాన శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. హెల్పింగ్ హ్యాండ్స్ రాష్ట్ర అధ్యక్షుడు వై.శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎ.రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, అధ్యాపకులు

(c) eenadu

ఈవీఎంలకు పటిష్ఠ భద్రత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈవీఎం గోదాం వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒంగోలు భాగ్యనగర్‌లోని గోదామును సోమవారం పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

కుక్కల నుంచి రక్షణకు హెల్ప్‌లైన్

ఈనాడు కథనానికి స్పందన

ఒంగోలు నగరం: వీధి కుక్కల బెడద నుంచి ప్రజల రక్షణకు ఒంగోలు నగర పాలక సంస్థ ప్రత్యేకంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది. ఎక్కడైనా సమస్య తలెత్తితే 08592 227766, 86882 75517 నంబర్లకు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్‌వైజర్, ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. 'వీధిలోకి వెంటాడున్నాయ్' శీర్షికన ఈ నెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించి ఈ చర్యలు తీసుకున్నారు.

తక్షణ స్పందనతో ప్రాణం నిలిపారు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కుటుంబ వివాదాల నేపథ్యంలో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని ఒంగోలు రెండో పట్టణ పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి సోమవారం... భార్యతో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఆత్మహత్య చేసుకుంటానని ఫోన్‌లో చెప్పాడు. ఆందోళనకు గురైన ఆమె వెంటనే డయల్-112కు సమాచారం ఇచ్చారు. అప్రమత్తమైన పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా రైల్వే వంతెన సమీపంలోని ట్రాక్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. రెండో పట్టణ కానిస్టేబుల్ కె.ఆంజనేయులు, హోంగార్డులు ఏడుకొండలు, జి.రాజశేఖర్‌రెడ్డి వెంటనే అక్కడకు చేరుకుని రక్షించారు.

ఈఎస్ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ మ్యాచ్‌లు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈఎస్ఎల్ పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న ఈనాడు క్రికెట్ పోటీలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ప్రకాశం జిల్లా క్రికెట్ మ్యాచ్‌లకు సంతనూతలపాడు సమీపంలోని రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ కళాశాల (పాత ఎస్ఎస్ఎన్ ఇంజినీరింగ్ కళాశాల) మైదానం వేదిక కానుంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ; సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. మంగళవారం జిల్లా స్థాయి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో పోటీలు కొనసాగుతాయి. తరువాత రాష్ట్ర స్థాయిలో మ్యాచ్‌లు ఉంటాయి.

వేదిక: రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ మైదానం (ట్రిపుల్ ఐటీ క్యాంపస్), సంతనూతలపాడు

• నేటి మ్యాచ్‌లు (23.12.2025) :
ఉదయం 9 గంటలకు: ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం జూనియర్ కళాశాల (ఒంగోలు) V/s స్మార్ట్‌జెన్ జూనియర్ కళాశాల (సింగరాయకొండ)
• మధ్యాహ్నం ఒంటి గంటకు: పేస్ పాలిటెక్నిక్ కళాశాల V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల (కంభం)

• రేపటి మ్యాచ్‌లు (24.12.2025):
ఉదయం 9 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఒంగోలు) V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల (కొండపి)
• ఉదయం 11 గంటలకు: శ్రీ కాటమరాజు జూనియర్ కళాశాల (దర్శి) V/s చాణక్య జూనియర్ కళాశాల (కొండపి)
• మధ్యాహ్నం ఒంటి గంటకు: విన్నర్ ఆఫ్ ఆంధ్రకేసరి విద్యా కేంద్రం జూ.కళాశాల - స్మార్ట్‌జెన్ జూ.కళాశాల (సింగరాయకొండ) V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల (యర్రగొండపాలెం)

EENADU SPORTS LEAGUE 2025
Medical Partner: వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్ CARING YOUR LIFE
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE
Digital Partner: ఈనాడు.నెట్ | TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్ | Organised by ఈనాడు

అక్రమాలు గుర్తించారు... బాధ్యులను వదిలేశారు!

• కనిగిరి భూ బాగోతంలో అధికారుల తీరిది

కనిగిరి మండలం బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం సమీపంలోని పశువుల బీడు భూమలివి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ తహసీల్దారు అక్రమార్కులతో చేతులు కలిపి దీనిని గ్రామ కంఠంగా మార్చి ముప్పై మందికి పట్టాలు కేటాయించారు. ఇందుకోసం ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష మేర వసూలు చేసినట్లు సమాచారం. ఆలస్యంగా విషయం తెలుసుకున్న స్థానికులు కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. - న్యూస్‌టుడే - కనిగిరి

ఇదే కాదు కనిగిరి - కంభం రోడ్డులో రూ.కోట్లు విలువ చేసే వాగు పోరంబోకును సైతం పట్టాగా రాసిచ్చేశారు. ఏజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, అర్బన్ కాలనీ, జగనన్న కాలనీ సమీపంలో నల్లెక్కి ప్లాట్లు, రెండు ఎకరాల భూములను సదరు అధికారి, ఓ ఉద్యోగి సహకారంతో ఆయనకు వ్యక్తులకు కేటాయించారు. ఇలా ఒక్కటి రెండు కాదు కనిగిరి ప్రాంతంలో దాదాపు వంద ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటి నాయకులకు వంత పాడి, పప్పు బెల్లాల భూములను పంచేసిన అధికారులపై చర్యలు తీసుకుంటారని ఆశించిన నేటికీ ఆ దిశగా చర్యలు లేకపోవడం గమనార్హం.

సిబ్బందిపై చర్యలేవీ...

ఇటీవల నిర్వహించిన విచారణలో ఈ ప్రాంతంలో చోటుచేసుకున్న అన్ని బాగోతాల్లో ఏడుగురు వీఆర్వోలు కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. వీరి ద్వారా అప్పటి తహసీల్దారు రవిశంకర్ దాదాపు 600 దస్త్రాలను అడ్డగోలు చక్కబెట్టినట్లు తేల్చారు. ఆ మేరకు కలెక్టర్... తహసీల్దారును విధుల నుంచి సస్పెండ్ చేసినా మిగతా వారిపై నేటికీ చర్యలు తీసుకోలేదు. మరోవైపు వారు చేసిన అవతవకలు నేటికీ ఒక్కొక్కటిగా బయట పడుతుండటం విశేషం. ఈ విషయమై కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డిని వివరణ కోరగా... మొత్తం వ్యవహారంపై విచారణ జరుగుతోందని, భాగస్వాములైన సిబ్బంది పైనా చర్యలుంటాయని తెలిపారు.

వైకాపా... బాధ్యతారాహిత్య పార్టీ

ఒంగోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా రోజురోజుకూ బాధ్యతారాహిత్యమైన పార్టీగా మారిపోతోందని హోంమంత్రి అనిత విమర్శించారు. చిన్న పిల్లలతో రప్పా రప్పా నరుకుతామని బ్యానర్లు పట్టించడం, మేకల తలలు నరికి రక్తాభిషేకం చేస్తూ నినాదాలు చేయిస్తూ పైశాచికానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం ఒంగోలు వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రౌడీమూకల ఆట కట్టించేందుకు పోలీసు శాఖ కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చేస్తే... తాము గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామని తెలిపారు. పీపీపీ విధానంలో వైద్యకళాశాలల నిర్వహణకు ముందుకొచ్చిన వారిని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జైలుకు పంపుతామని మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి స్వామి తీవ్రంగా తప్పుపట్టారు. రోజుకీరోజుకీ దిగజారి సైకోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శిక్షణ

మాట్లాడుతున్న హోంమంత్రి అనిత, వేదికపై మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు.. హాజరైన మహిళా కానిస్టేబుళ్లు

◆ ఇకపై ఏటా పోలీసు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ
◆ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

ఒంగోలు, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల పాత్ర క్రియాశీలకమైనదని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఒంగోలులోని పోలీసు శిక్షణ కళాశాల (పీటీసీ)లో సోమవారం ప్రారంభమైన స్టయిఫండరీ ట్రైనీ క్యాడెట్ పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణను ముఖ్య అతిథిగా ప్రారంభించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ క్రైమ్స్, నార్కొటిక్ వంటి కీలకాంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఇకపై ఏటా పోలీసు, టీచర్ పోస్టుల రిక్రూట్‌మెంట్ ఉంటుందన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలను పెంచుకుంటే ఉద్యోగ జీవితంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ... మనం అందించే సేవలే ప్రజల్లో మనకు గౌరవం, గుర్తింపు తెచ్చిపెడతాయన్నారు. వివిధ జిల్లాలకు చెందిన 498 మంది మహిళా కానిస్టేబుళ్లను ఇక్కడ శిక్షణకు కేటాయించారని పీటీసీ ప్రిన్సిపల్ జి.ఆర్.రాధిక తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ డీసీపీ కె.జి.వి.సరిత నూతన కానిస్టేబుళ్లలో స్ఫూర్తి నింపేలా మాట్లాడారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేయర్ సుజాత, వైస్ ప్రిన్సిపల్ డి.లక్ష్మణకుమార్, డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిధులిస్తున్నాం.. మమ్మల్నీ పట్టించుకోండి!

• పోలీసులకు ఎంపీ మాగుంట చురకలు

ఒంగోలు, న్యూస్‌టుడే: 'జిల్లా పోలీసుశాఖలో అవసరమైన ప్రతి పనికీ పెద్ద మొత్తంలో నిధులిస్తున్నా మమ్మల్ని కనీసం గుర్తుంచుకోవడం లేదు. శంకుస్థాపనలకు తప్ప ప్రారంభోత్సవాలకు పట్టించుకోవడం లేదు. శిలాఫలకంపైనా పేరు ముద్రించడం లేదు. దూరం నుంచి చూసి మురిసిపోవాల్సి వస్తోంద'ని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పీటీసీలో సోమవారం జరిగిన నూతన కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమంలో పోలీసులకు ఆయన ఇలా చురకలంటించారు. ఏదైనా కార్యక్రమానికి మేం నిధులు కేటాయించినప్పుడు ఓ అధికారి ఉంటారు. మధ్యలో మరొకరు వస్తారు. చివర్లో ప్రారంభోత్సవం నాటికి వేరెవరో ఉంటారు. వారు మమ్మల్ని పట్టించుకోరు. కనీసం ఆహ్వానం పంపరు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అంశాన్ని గుర్తించి.. . నిధులిచ్చిన వారికి కనీస గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు. పోలీసుశాఖకు మాగుంట కుటుంబం ఎప్పటికీ అండగా ఉంటుందని, అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.

ముగ్గుల్లో ముచ్చటైన గణితం

ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి (జాతీయ గణిత దినోత్సవం) వేడుకను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల గణిత బోధనోపకరణాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. చీమకుర్తి మండలం గాడపర్తివారిపాలెం ఉన్నత పాఠశాల బాలికలు... రామానుజన్ రూపం, గణిత చిహ్నాలు, సూత్రాలతో తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, చీమకుర్తి

దిగిపోతున్నాం.. ఖాతా ఖాళీచేస్తే పోలా!

● అడ్డగోలుగా నిధులు డ్రా చేసేందుకు కొందరు సర్పంచుల ఎత్తుగడ

మరో మూడు నెలల్లో సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో ఆలోగా పంచాయతీ ఖాతాలను ఖాళీ చేసేందుకు కొందరు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పనులు చేయకుండానే చేసినట్లు, పాత వాటినే కొత్తగా చూపి అడ్డగోలుగా బిల్లులు డ్రా చేసేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు ఇతర జిల్లాలతో పాటు ప్రకాశంలోనూ ఈ తరహా వ్యవహారాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంది. - న్యూస్‌టుడే - ఒంగోలు కలెక్టరేట్

90 శాతం వైకాపా మద్దతుదారులే...

2021 ఫిబ్రవరి, మార్చిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో తెదేపా మద్దతుదారులు నామినేషన్లు వేయకుండా చాలా గ్రామాల్లో పోలీసుల అండతో వైకాపా నాయకులు అడ్డుకున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తెదేపా ప్రకటించడంతో చాలావరకు ఏకగ్రీవమయ్యాయి. స్థానిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దాదాపు పది శాతం పంచాయతీల్లో మాత్రమే తెదేపా మద్దతుదారులు పోటీ చేసి పాలకవర్గాలను కైవసం చేసుకున్నారు. గత ప్రభుత్వం పల్లెలకు నిధులు కేటాయించక పోగా... కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులనూ విద్యుత్తు బిల్లు బకాయిల పేరిట వెనక్కి తీసుకుంది. కూటమి సర్కారు వచ్చాక ఆర్థిక సంఘం నిధులు నేరుగా పల్లె ఖాతాలకే జమవుతున్నాయి. ఇంటి పన్నుల రూపంలోనూ పెద్ద మొత్తం చేరుతోంది.

చేయని పనులు చేసినట్లు... జిల్లాలోని మొత్తం 729 పంచాయతీలకు వారం రోజుల క్రితమే రూ.40.90 కోట్ల మేర ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. ఇందులో సగం (టైడ్ నిధులు) పారిశుద్ధ్యం, తాగునీటి పథకాల నిర్వహణకు ఖర్చు చేయవచ్చు. ఈ వెసులుబాటును అడ్డం పెట్టుకుని... పెద్ద ఎత్తున పారిశుద్ధ్య పనులు చేసినట్లు, పైపులైన్లకు మరమ్మతులు చేయకుండానే చేసినట్లు బిల్లులు డ్రా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. సాధారణ నిధులు మరో రూ.20 కోట్లు ఉండగా వాటినీ కాజేసేందుకు పావులు కదుపుతున్నారు. జిల్లా నుంచి అలా ఎక్కువ బిల్లులు ప్రాసెస్ చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో... నిబంధనల మేరకు డ్రా చేయడంతో పాటు, డిప్యూటీ ఎంపీడీవో సంతకం తప్పనిసరి చేస్తూ డీపీవో ఎం.వెంకటేశ్వరరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నిబంధనల మేరకు ప్రతి మూడు నెలలకోసారి పాలకవర్గ సభ్యులు సమావేశం కావాలి. అత్యవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు తీర్మానించాలి. మార్గదర్శకాల మేరకు టైడ్, అన్‌టైడ్ నిధులు కేటాయించాలి. గడువు సమీపించడంతో ఇవేవీ లేకుండా అడ్డగోలుగా నిధులు కాజేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

రైతేరాజు — మిరప.. సస్య రక్షణ చేద్దామిలా..! 6లో..

ఇలకు దిగొచ్చిన దేవదూతలు

వివిధ విద్యాలయాల్లో సెమీ క్రిస్మస్ వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవదూతలు, శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారులు అలరించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పై చిత్రం మార్కాపురం పట్టణం కమలా పాఠశాలలోనిది. - న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

ఉపాధ్యాయుల ఆటలు అదుర్స్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయిలో ఒంగోలులో నిర్వహిస్తున్న ఆటల పోటీలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. మార్కాపురం, కనిగిరి డివిజన్ల మధ్య జరిగిన క్రికెట్ ఫైనల్స్ పోరు రసవత్తరంగా సాగింది. చివరకు మార్కాపురందే పైచేయిగా నిలిచింది. కనిగిరి రన్నరప్ సాధించింది. మహిళల త్రోబాల్‌లో కనిగిరి, ఒంగోలు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కనిగిరి విజేతగా నిలవగా ఒంగోలు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు డీఈవో రేణుక బహుమతులు అందజేశారు. ఉప విద్యాశాఖాధికారులు చంద్రమౌళీశ్వర్, శ్రీనివాసరావు, ఎంఈవో కిషోర్‌బాబు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి చక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. అక్కడా సత్తా చాటాలని డీఈవో ఆకాంక్షించారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న డీఈవో రేణుక

'ఉపాధి'కి తూట్లు తగదు

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలంటూ వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఎం.ఎల్.నారాయణ, షేక్ మాబు మాట్లాడుతూ... కార్పొరేట్ల కోసమే ఉపాధి హామీ చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తోందని విమర్శించారు. భాజపా అధికారంలోకి వచ్చాక పథకానికి నిధులు కోత విధిస్తూనే ఉందన్నారు. తాజాగా 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తుగా డిపాజిట్ చేయాలని పేర్కొనడం.. చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని పేర్కొన్నారు. పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. వివిధ సంఘాల ప్రతినిధులు డీవీఎన్.స్వామి, చుండూరి రంగారావు, శ్రీరామ శ్రీనివాసరావు, కొండారెడ్డి, ఆంజనేయులు, లలితకుమారి పాల్గొన్నారు.

ఒత్తిడి అధిగమించి... ఉత్తమ ఫలితాలు సాధించేలా!

● పది విద్యార్థులకు ఎస్‌సీఈఆర్‌టీ మార్గదర్శకాలు

న్యూస్‌టుడే - ఒంగోలు విద్య

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ ప్రత్యేకంగా వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది. ఇందులో భాగంగా విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించి... ప్రతి రోజూ స్లిప్ టెస్టులు నిర్వహిస్తోంది. అర్ధసంవత్సరం పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా విభజించి... ముందు రెండు విభాగల్లో ఉన్నవారు మరింత మెరుగైన మార్కులు సాధించేలా, తరువాత ఉన్నవారు ముందు కేటగిరీల్లోకి వచ్చేలా శిక్షణ ఇప్పిస్తోంది. గతంతో పోలిస్తే ఈసారి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెరిగింది. ఈ నేపథ్యంలో వారు ఒత్తిడికి గురికాకుండా అనుసరించాల్సిన పద్ధతులపై ఎస్‌సీఈఆర్‌టీ రూపొందించిన మార్గదర్శకాలను ప్రధానోపాధ్యాయులకు పంపింది.

చేసిన సూచనలివి...

- రోజూ ఉదయం, మధ్యాహ్నం ప్రారంభ పీరియడ్లలో మొదటి పది నిమిషాలు ప్రాణాయామం, యోగా, ధ్యానం చేయించాలి. చివరి పీరియడ్‌లో ఆరుబయట పోటీలేని ఆటలకు సమయం ఇవ్వాలి.
- ఉదయం జరిగే అసెంబ్లీలో పరీక్షల భయం తొలగేలా, సానుకూల దృక్పథం పెంచేలా మాట్లాడాలి.
- విద్యార్థుల్లో వైఫల్యాలు, స్నేహితులతో పోలిక పెట్టడం, నిరుత్సాహపరచడం చేయకూడదు.
- విరామ సమయాల్లో షేరింగ్ టైం, ఆస్క్ మీ సెషన్లు నిర్వహించాలి. ఉపాధ్యాయులతో స్వేచ్ఛగా మాట్లాడే వాతావరణం కల్పించాలి.
- గోప్యంగా పంచుకునే విషయాల కోసం ప్రత్యేకంగా సహాయ పెట్టెలు ఏర్పాటు చేయాలి.
- అవసరమైన పక్షంలో వ్యక్తిత్వ వికాస నిపుణులను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించాలి.
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిత్యం ఆరోగ్యకరమైన సంభాషణ జరగాలి.

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే స్నాక్స్ ఇవ్వాలి. మధ్యాహ్న భోజనానికి ఇస్తున్న మొత్తాన్ని ఇందుకు కేటాయిస్తారు.

పాచి... నాచు

మద్దిపాడు మండలం గుండ్లాపల్లి సమీపంలోని కారుమూడివారిపాలెం రక్షిత పథకం దుస్థితి ఇది. గుండ్లకమ్మ జలాశయం నుంచి వచ్చే నీటిని ఇక్కడి నుంచే నలభై గ్రామాలకు సరఫరా చేస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నా... చాన్నాళ్లుగా ట్యాంకు లీకవుతూ ఆ నీరంతా ఊర్లో కాలువలా పారుతోంది. ట్యాంకు సైతం పాచి పట్టి అపరిశుభ్రంగా మారింది. పక్కనే వినియోగంలో లేని పాత తొట్టెలు సైతం నాచు, పాచితో నిండిపోయాయి. వెంటనే లీకేజీలు అరికట్టి శుభ్రతకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
-ఈనాడు, ఒంగోలు
న్యూస్‌టుడే, మద్దిపాడు

నెలాఖరుకు మార్కాపురానికి రాజముద్ర!

● 28తో ముగియనున్న అభ్యంతరాల స్వీకరణ ● 29న ప్రత్యేక జిల్లాకు ఆమోదం తెలిపే అవకాశం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే గజిట్ నోటిఫికేషన్ ఇవ్వగా... ఈ నెలాఖరుకు రాజముద్ర వేసే దిశగా అడుగులు పడుతున్నాయి. కొత్త సంవత్సరంలో కొత్త జిల్లా ఏర్పాటు షురూ కావడంతో అన్ని వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. - ఈనాడు, ఒంగోలు

వెల్లువెత్తిన వినతులు...

మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుపై గత నెల 27న ప్రభుత్వం ప్రకటన వెలువరించి అభ్యంతరాలను ఆహ్వానించింది. ప్రధానంగా దర్శి నియోజకవర్గాన్ని కొత్త జిల్లాలో ఉంచాలన్న వినతులు వెల్లువెత్తాయి. ఈ విషయమై సబ్ కలెక్టర్ కార్యాలయానికే వెయ్యికి పైగా వచ్చాయి. మార్కాపురానికి చెందిన మేధావులు, విద్యావంతుల వేదిక ప్రతినిధులు సంతకాల సేకరణ చేపట్టారు. ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డికి వివిధ రంగాల ప్రతినిధులు వినతులు అందజేశారు. ఒంగోలు కలెక్టరేట్‌లోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను లేఖల రూపంలో సమర్పించారు. ఈ నెల 28తో అభ్యంతరాల స్వీకరణ పూర్తి కానుంది. వీటిని క్రోడీకరించి 29నే ప్రభుత్వం ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు చెబుతున్నారు.

వసతులే అసలు సమస్య...

మార్కాపురంలో జిల్లా కార్యాలయాలు ఏర్పాటుకు అవసరమైన భవనాలు అందుబాటులో లేవు. డివిజన్ కార్యాలయాల్లో కొన్నిటిని సర్దుబాటు చేసే అవకాశం ఉన్నా... కీలకమైన కలెక్టరేట్, ఎస్పీ, అనుబంధ విభాగాల ఏర్పాటుకు తగిన వసతులు లేవు. మరోవైపు అధికారులూ కొత్త భవనాల అన్వేషణ మొదలుపెట్టలేదు. వెనుకబడిన ప్రాంతమైనందున మార్కాపురానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విద్యావంతుల, మేధావుల వేదిక ప్రతినిధి వీరారెడ్డి తదితరులు కోరుతున్నారు. గతంలో కర్నూలు నుంచి విడిపోయినప్పుడు ఈ ప్రాంతానికి 19 శాతం నిధులు ఇస్తారని ప్రకటించినా అమలుకు నోచలేదని... ఇప్పుడైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

సమయం కోరతాం...

జిల్లా కార్యాలయాలకు భవనాలతో పాటు అధికారులు, సిబ్బందికి వసతులు కల్పించేందుకు కొద్ది నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఆ మేరకు ముఖ్యమంత్రిని సమయం కోరతాం. అప్పటి నుంచే పాలన ప్రారంభమయ్యేలా ఓ తేదీని ప్రకటించాలని విన్నవిస్తామని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

(c) eenadu

అక్రమాలకు పాల్పడినవారిని వదిలిపెట్టం

❖ 'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీహరి

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

మెప్మా పొదుపు సంఘాలకు సంబంధించిన రుణాల్లో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీహరి స్పష్టం చేశారు. బోగస్ గ్రూపులు పెట్టి బ్యాంకు రుణాలు పొందిన ఘటనలపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు, ఇతరుల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్‌కు సమాధానం ఇచ్చారు.

దివ్యాంగ గ్రూపులను పట్టించుకోండి..

? ప్రశ్న: జిల్లాలో ఎన్ని దివ్యాంగుల పొదుపు గ్రూపులు ఉన్నాయో తెలియడం లేదు. అర్హులైన వారికి రుణాలు ఇవ్వడం లేదు. కొత్త సభ్యులను చేర్చుకునేలా చర్యలు తీసుకోండి.

– శివకృష్ణారెడ్డి, దిబ్బలరోడ్డు, ఒంగోలు

?: మెప్మా పథకాల్లో దివ్యాంగుల కోటా అమలు కావడం లేదు. బోగస్ గ్రూపులుంటే తొలగించాలి.

–మదార్‌వలి, పొదిలి, వికలాంగుల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు

?: దివ్యాంగులకు మున్సిపల్ దుకాణ సముదాయాల్లో 5 శాతం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. వికలాంగుల కోసం వారంలో ఒకరోజు గ్రీవెన్స్‌కు సమయం కేటాయించాలి.

– షేక్ కాలేషా, నవ్యాంధ్ర వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

✓ పీడీ సమాధానం: మెప్మా ప్రొఫైలింగ్ యాప్‌లో రన్నింగ్‌లో ఉన్న సంఘాలు 33 వరకు ఉన్నాయి. ఇంకా అర్హులైనవారికి రుణాలు ఇవ్వడానికి టీవీఎస్ అనే ఎన్జీవోతో ఒప్పందం చేసుకున్నాం. త్వరలో దివ్యాంగుల కోసం ప్రభుత్వం హోప్ అనే పథకం ప్రారంభించనుంది. మార్గదర్శకాలు రాగానే స్వయం ఉపాధి రుణాలు ఇస్తాం. వారి గ్రీవెన్స్‌కు వారంలో ఒకరోజు కేటాయిస్తాం. త్వరలో సమావేశం ఏర్పాటు చేసి రన్నింగ్‌లో ఉన్న గ్రూపుల వివరాలు అందజేస్తాం.

సంతకాలు ఫోర్జరీ చేసి రుణాలు

?: మేము రుణం తీసుకోలేదు. అయినా రూ.2 లక్షలు తీసుకున్నట్లు కెనరా బ్యాంకు నుంచి నోటీసు వచ్చింది. ఆ గ్రూపునకు నాకు సంబంధమే లేదు.

– జయలక్ష్మి, చెరువుకొమ్ముపాలెం

?: గ్రూపులో ఉన్న పది మంది సభ్యులం రుణాలు తీసుకొని నెలవారి కిస్తీలు గ్రూపు లీడర్‌కు కట్టాం. ఆమె బ్యాంకుకు కట్టకుండా వాడుకుంది.

– సరికొండ నక్షత్ర, గౌతమి గ్రూపు, దిబ్బలరోడ్డు

?: పొదుపు గ్రూపునకు ఇచ్చిన రుణాలు సక్రమంగా చెల్లిస్తున్నాము. కానీ వడ్డీ ఎక్కువ పడుతోంది.

–అబ్దుల్ రషీద, బైనబీ గ్రూపు, కనిగిరి

✓: మీకు తెలియకుండా ఫోర్జరీ సంతకంతో మీపేరుతో రుణం తీసుకొని ఉంటారు. తక్షణం సిబ్బందిని పంపించి బ్యాంకులో వివరాలు తీసుకొని విచారణ చేపడతాం. కిస్తీలు కాజేసిన గ్రూపు లీడర్‌పై విచారణకు వెంటనే సీఎంఎంను పంపిస్తాం. బ్యాంకులో అధికవడ్డీపై వివరాలు సేకరించి న్యాయం చేస్తాం

?: పొదుపు గ్రూపుల్లో సభ్యుల ఖాళీల్లో కొత్తవారిని చేర్చడానికి దరఖాస్తు చేసి నెలరోజులైనా యాడ్ చేయలేదు.

– నాగరాజు కబాడిపాలెం, ఒంగోలు

✓: తొలగించిన సభ్యుల నుంచి అభ్యంతరాలు లేకుండా పరిశీలించి కొత్తవారిని కలుపుతాము. ఇకపై గరిష్ఠంగా 15 రోజుల్లో ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

చేపల విక్రయదారులకు తోడ్పాటు ఇవ్వరూ...

?:చీమకుర్తిలోని గంగవరం రోడ్డులో చేపలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాము. పొదుపు గ్రూపులున్నాయి. రుణాలు ఇస్తే ఐస్ బాక్సులు, ఇతర వస్తువులు కొనుగోలు చేసుకొని వ్యాపారం పెంచుకుంటాము.

–నాగలక్ష్మి, రాజేశ్వరి మదర్‌థెరిసా సమాఖ్య, అంజమ్మ గ్రూపు చీమకుర్తి

✓: మీరు దరఖాస్తు చేసుకోండి ఆర్పీ, సీవోలకు ఆదేశాలిస్తాను. 15 రోజుల్లో రుణాలు ఇప్పిస్తాము.

డిజీ లక్ష్మిలో మరిన్ని సేవలు..

?:డిజీ లక్ష్మి పథకం కింద దరఖాస్తు చేశాము. శిక్షణ ఇచ్చారు. త్వరగా రుణాలు ఇప్పించడంతోపాటు గ్యాస్ బుకింగ్, ఇంటి పన్నులు చెల్లింపులాంటి సేవలకు కూడా అవకాశం కల్పించండి. – స్నేహలత, గాంధీనగర్, చీమకుర్తి

?: డీజీ లక్ష్మికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలియజేయాలి. కియోస్కో అవసరం లేనివారికి మినహాయింపు ఇచ్చి హార్డ్‌వేర్ వరకు ఇవ్వండి.

–భవాని, వెన్నెల సమాఖ్య, మాస్టర్ డిజీ

✓: ప్రభుత్వ డిజైన్ చేసిన ప్రకారం డిజీ లక్ష్మి కింద వస్తువులు తీసుకోవాలి. ప్రస్తుతం 400 సేవలు అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్తులో మరిన్ని చేరుస్తారు.

నగదు వసూలుకు రసీదు తప్పనిసరి

విచారిస్తున్న స్త్రీనిధి జోనల్ మేనేజరు ఉమామహేశ్వరరావు

మార్కాపురం, న్యూస్‌టుడే: పొదుపు మహిళల వద్ద అధికారులు, ఈవోపీలు ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్త్రీనిధి జోనల్ మేనేజరు ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. మార్కాపురం మండలంలో స్త్రీనిధిలో 2014-19 మధ్య రుణాలు తీసుకున్న వాళ్లు చెల్లించకపోతే నూతనంగా రుణాలు తీసుకుంటున్న వారి వద్ద నుంచి అక్రమంగా రూ.5 వేలు వసూలు చేసి పాత బకాయిలు చెల్లిస్తున్న వైనంపై ఈనెల 22వ తేదీన 'ఈనాడు'లో 'ఎవరిదో రుణం.. డ్వాక్రా సభ్యులపై భారం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా, రాష్ట్ర అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం మార్కాపురంలోని ఎస్సీ బీసీ కాలనీలో ఉన్న వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి జోనల్ మేనేజరు ఉమామహేశ్వరరావు, జిల్లా ఏజీఎంలు ఉదయ్‌కుమార్, ఆర్.చిన బుల్లెయ్యలు విచారణ చేపట్టారు. వసూలు చేసిన ప్రతి నగదుకు రసీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం పిచ్చియ్య, నాగభూషణరావు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సంఖ్యా విన్యాసం.. ఆకర్షణీయం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిబాలాజీ పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాలను ప్రిన్సిపల్ ఎస్‌డి.మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజం సంఖ్య 1729ఆకారంలో నిలబడి ప్రత్యేకతను చాటుకున్నారు.

మిరప.. సస్య రక్షణ చేద్దామిలా..!

తెగులు సోకిన మిరప పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్

న్యూస్‌టుడే, కంభం

ఈ ఏడాది మిరపకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. వాటిని నివారిస్తే మేలైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్ తెలిపారు.

▸ తామర పురుగు..: దీని ఉద్ధృతి ఎక్కువగా ఉంటే ఆకులు ఎర్రగా మారడం, చెట్టు పెరుగుదల తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. నివారణకు ఇమిడక్లోప్రిడ్ 10 మి.లీ.కిలో విత్తనానికి కలుపుకొని విత్తన శుద్ధి చేసి నాటాలి. ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటర్ నీటికి లేదా స్పైనోసాడ్ 0.25 లీటర్ నీటికి లేదా డైపెంథయురాన్ 1.25 గ్రా. లీటర్ నీటికి లేదా ఫిప్రొనిల్ 2 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▸ తెల్లనల్లి..: తల్లి, పిల్ల పురుగులు మొక్క లేత భాగాల నుంచి రసం ద్వారా ప్రమాదకరమైన ఆకుముడత ఏర్పడుతుంది. నివారణకు నీళ్లలో కిరిగే గంధకం 3 గ్రా. లేదా పెన్ పైకిక్సిమెంట్ 1 మి.లీ.లేదా స్పైరో మేసిఫెన్ 1 మి.లీ. లీటర్ నీటికి కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి.

▸ తెల్లదోమ ..: ఇది ప్రమాదకరమైన ఆకు ముడత వైరస్ తెగులును వ్యాపింపజేస్తుంది. పంటలో అధిక నష్టాన్ని కలుగజేస్తుంది. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటర్ నీటికి ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా., థయామీథాక్సామ్ 0.3 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▸ కొమ్మ ఎండు, కాయ కుళ్లు తెగులు..: కాయలపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు మాంకోజెబ్ లేదా కార్బండిజం 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. టెబుకొనజోల్ 1 మి.లీ. లేదా ప్రోపికొనజోల్ 1. మి.లీ. లేదా డేఫెనకోనజోల్ 0.5 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. అజోక్సిస్ట్రోబిన్ 1. మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▸ బూడిద తెగులు..: ఆకుల అడుగు భాగాన తెల్లని బూడిద మచ్చలు ఏర్పడి క్రమంగా పై భాగానికి వ్యాపిస్తాయి. నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లేదా కేరాతేన్ 1 మి.లీ, లేదా బ్యుటనిల్ 1 గ్రా. లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▸ ఆకు ముడత వైరస్..: ఆకు అంచులు పైకి ముడుచుకుంటాయి. పురుగుల ఉద్ధృతి తగ్గించడానికి జొన్న లేదా మొక్కజొన్న పంటలను 2 నుంచి 3 వరుసలు పొలం చుట్టూ వేసుకోవాలి. పసుపు జిగురు అట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటర్ నీటికి లేదా స్పైరోమేసిఫిన్ 1 మి.లీ, లేదా డైఫెంథురాన్ 1.25 గ్రా.లేదా థయోమిథాక్సిమ్ 03. గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

▸ కుకుంబర్ మొజాయిక్ వైరస్..: ఈ తెగులు పేనుబంక వల్ల వస్తుంది. ఆకులు సన్నగా పాలిపోయి లేత పసుపు రంగులోకి మారతాయి. కాయల మీద నల్లని వలయాలు ఏర్పడతాయి. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 03. మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మీ కోసం

పాడి పశువుల్లో పొదుగు వాపు

పాడి పశువుల్లో వచ్చే ప్రధాన వ్యాధుల్లో పొదుగు వాపు ఒకటి. ఇది శీతాకాలంలోనే అధికంగా వ్యాపిస్తుంది. దీనికి మరో పేరు మాస్టైటిస్. ఈ వ్యాధి పశువులు అపరిశుభ్ర వాతావరణంలో ఉండడం, పాలు పితకడంలో సరైన పద్ధతులు పాటించకపోవడం తదితర కారణాల వల్ల వస్తుంది. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై టంగుటూరు పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ సుధీర్‌బాబు పలు సూచనలు చేస్తున్నారు.

▸ వ్యాప్తి ఇలా..: సూక్ష్మజీవుల వల్ల పొదుగు కణజాలంలో వచ్చే ఇన్‌ఫెక్షనే పొదుగువాపు వ్యాధి. చలికాలంలో పశువుల చుట్టూ, పాకల్లో పరిశుభ్రం లేకపోవడం, చలి వల్ల రోగనిరోధక శక్తి తగ్గడంతో ఈ వ్యాధి మరింత వ్యాప్తి చెందుతుంది.

▸ లక్షణాలు ఇవీ..: పొదుగు వాపురావడంతోపాటు, వేడిగా, గట్టిగా, భరించలేని నొప్పి ఉంటుంది. పాలు పసుపు, గోధుమ రంగులోకి మారుతాయి. పాలు పొదుగులో గడ్డలుగా మారుతాయి. పొదుగు నుంచి పాలతో రక్తం కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. 106 డిగ్రీల వరకు జ్వరం, మేత తినకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.

▸ నివారణ చర్యలు..: వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరు చేయాలి. పశువుల పాకను శుభ్రంగా ఉంచుకోవాలి. పాలు పితికే ముందు, తర్వాత పొదుగును శుభ్రం చేసుకోవడంతో చాలా వరకు అరికట్టవచ్చు. పశువును చలిలో లేకుండా చూసుకోవాలి. సరైన పోషకాహారం అందించడంతో వ్యాధి నుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన వెంటనే పశు వైద్యుడిని సంప్రదించాలి.

–న్యూస్‌టుడే, టంగుటూరు

రైతేరాజు

మిశ్రమ సాగు.. ఫలితాలు బాగు

న్యూస్‌టుడే, కనిగిరి

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనుకున్న ఆ రైతు సంకల్పం నెరవేరింది. కష్టనష్టాలను అధిగమించి ఏడాది పొడవునా ఆదాయం పొందుతున్నారు కనిగిరి మండలం చల్లగిరగలకు చెందిన పరిమి సుబ్బారావు. స్వతహాగా వ్యవసాయ కుటుంబం కావడంతో పది సంవత్సరాల నుంచి సొర, బీర, కాకర, కొత్తిమీర, పుదీనా, వరి, కంది లాంటి పంటలు పండిస్తున్నారు. ఒకే రకం పంట సాగు చేయకుండా ప్రతి సంవత్సరం వాటిని మార్చుతూ సాగు చేస్తున్నాడు. తనకున్న ఆరు ఎకరాల పొలంలో మిశ్రమ పంటలు సాగు చేస్తున్నారు. ఒక పంటలో నష్టం వచ్చినా మరోదానిలో లాభాలు ఆర్జిస్తున్నారు. ఇలా ఏటా రూ. 3 లక్షల వరకు పెట్టుబడి పెడితే అంతకు రెండింతలు ఆదాయాన్ని పొందుతున్నట్లు రైతు చెబుతున్నారు. దీంతో పాటు స్వయంగా తానే కనిగిరి, కందుకూరు, పొదిలి, ఒంగోలు, మార్కాపురం మార్కెట్లకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. పంటల విషయమై ఉద్యాన, వ్యవసాయాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలను అవలంబిస్తున్నట్లు ఆయన తెలిపారు. పంటలకు సరైన పద్ధతిలో నీటిని అందించడం, మొక్క మొదట్లో పశువుల పేడ వేడయంతోపాటు, జీవామృతం, ఇతర కషాయాలను తెగుళ్ల నివారణకు ఉపయోగిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేలా సాగు చేయాలనే ఉద్దేశంతో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నట్లు రైతు సుబ్బారావు తెలిపారు.

కాకర, సొర సాగు చేసిన రైతు సుబ్బారావు

సమస్య • పరిష్కారం

▸ సమస్య: మా గొర్రె పిల్లలు మట్టి నాకుతూ, తింటూ మరణిస్తున్నాయి. కారణం ఏమిటి?– శ్రీనివాసులు, పూసలపాడు

సమాధానం : గొర్రె పిల్లల పోషణ కోసం తల్లిపాల మీద ఆధారపడి ఉంటాయి. తల్లి పాలలో ఇనుము, కాపర్ ధాతువుల లోపం ఉంటుంది. ఆ పాలు తాగిన పిల్లలకు ఇనుము, ఇతర ఖనిజాల లోపం కలగడంతో మట్టి, రాళ్లు నాకుతాయి. దీని నివారణకు తగిన మోతాదులో ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించాలి.

నాగార్జునరెడ్డి, పశువైద్యాధికారి, పూసలపాడు

▸ సమస్య: మా గేదెల్లో తరచూ ఎద లక్షణాలు కనిపిస్తున్నాయి. నివారణ చర్యలు తెలియజేయండి. - సుబ్బయ్య, ఒందుట్ల

సమాధానం : గేదెల్లో హార్మోన్ల అసమతుల్యం వల్ల ఎద లక్షణాలు కనిపిస్తుంటాయి. పశు వైద్యుని సంప్రదించి చికిత్స అందించాలి.

–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై 268 అర్జీలు అందాయి. ప్రతి అర్జీ పరిష్కారాన్ని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీలను మండల, జిల్లా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. డీఆర్వో ఓబులేసు, ఎస్‌డీసీలు శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతితో పాటు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

❖ మధ్యాహ్న భోజన పథకం నూరు శాతం అమలుకు సంబంధించి జిల్లా అధికారులు చిత్త శుద్ధితో పని చేయాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. ఈ పథకం అమలుపై స్థానిక ప్రకాశం భవన్‌లో జిల్లా అధికారులతో సమీక్షించారు. స్వయం సహాయక సంఘాలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని విజయ వాహిని ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధులకు సూచించారు. డీఈవో సీవీ.రేణుక తదితరులు పాల్గొన్నారు.

❖ పోలీసులకు 89 వినతులు

ఒంగోలు నేరవిభాగం: జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అధికారులు ప్రజల నుంచి 89 వినతిపత్రాలు స్వీకరించారు. ఎస్పీ పలువురు అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడారు. తన భూమి విషయంలో ఎస్సై తమ వ్యతిరేకులతో చేతులు కలిపి వేధిస్తున్నాడని మద్దిపాడుకు చెందిన షేక్ అల్లాంబీ అనే మహిళ ఫిర్యాదు చేశారు. సీఐలు దాసరి ప్రసాద్, వై.రామారావు, అజయ్‌కుమార్, కె.శ్రీనివాసరావు, ప్యానల్ అడ్వొకేట్ బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

కేకు కోస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, ఎంపీ మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రేమ, సమభావం, పొరుగు వారిని ప్రేమించాలన్న ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. అన్ని మతాల విశ్వాసాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నపుడు తాను కూడా మిషనరీ పాఠశాలలోనే చదువుకున్నట్లు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, డీఆర్వో ఓబులేసు, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి పార్థసారథి, డ్వామా పీడీ జోషఫ్‌కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జేసీ గోపాలకృష్ణ ఆస్ట్రేలియా పర్యటన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ వ్యక్తిగత పర్యటన నిమిత్తం సోమవారం ఆస్ట్రేలియా వెళ్లారు. ఈ మేరకు జనవరి 4వ తేదీ వరకు సెలవు పెట్టారు. అప్పటివరకు డీఆర్వో ఓబులేసు ఇన్‌ఛార్జి జేసీగా కొనసాగనున్నారు.

నిధులు విడుదల చేయాలని ఆందోళన

నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచి రమేష్

రాచర్ల, న్యూస్‌టుడే : పంచాయతీ నిధులు విడుదల చేయాలని కోరుతూ మండలంలోని అనుములపల్లి సర్పంచి సిరిగిరి రమేష్ సోమవారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. తన పంచాయతీకి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.50 లక్షలు రావాల్సి ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం అప్పులు చేసి నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు.

నందిగామలో అర్చకుడికి దేహశుద్ధి

నందిగామ, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఓ బాలికతో అసభ్యంగా మాట్లాడుతున్న అర్చకుడికి బంధువులు దేహశుద్ధి చేశారు. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం గ్రామానికి చెందిన మోటూరి రామకృష్ణ ఐదేళ్లుగా నందిగామలో అద్దెకు ఉంటున్నాడు. స్థానిక ఆలయంలో శని పూజలు చేసేవాడు.తొలగించటంతో ఎవరైనా పిలిస్తే వెళ్లి శని పూజలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇంటికి సమీపంలో ఉండే ఓ బాలికతో అసభ్యంగా మాట్లాడుతుండగా బాలిక బంధువు ప్రశ్నించగా ఎదురుదాడికి దిగాడు. దీంతో బాలిక బంధువులు అతడికి దేహశుద్ధి చేశారు. ఈ సమయంలో బాలిక బంధువును అర్చకుడు గట్టిగా చేతిపై కొరకటంతో ఆయనకు గాయమైంది. దేహశుద్ధి దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. పోలీసులు విచారణ చేస్తున్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు మండలం నరవ గ్రామానికి చెందిన దుగ్గపోగు రమేష్(28) ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గిద్దలూరు రాచర్ల గేటు సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్‌పీఎఫ్ పోలీసుల కథనం ప్రకారం రమేష్ పెయింటింగ్ పనులు చేసుకుంటూ భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. 2 రోజుల క్రితం కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంటినుంచి బయటకు వెళ్లాడు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గిద్దలూరు రాచర్ల గేటు సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనా స్థలాన్ని జీఆర్‌పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ బాలకాశయ్య పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సోదరి దగ్గరకు వెళ్లకుండానే మృత్యు ఒడికి

గుడ్లూరు, న్యూస్‌టుడే: సోదరి ఇంటికి వెళ్లడానికి బయలుదేరిన యువకుడు మధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన మండలంలోని ఏలూరుపాడు వంతెన వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై వెంకట్రావు వివరాల ప్రకారం.. మర్రిపాడు మండలంలోని నందవరానికి చెందిన జయంపు దుర్గాప్రసాద్ (35) ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని చెల్లెలు ఇంటికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఏలూరుపాడులో వంతెన వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గుడ్లూరు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కందుకూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

పొదిలి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పొదిలి -మార్కాపురం మార్గంలో సోమవారం సలకనూతల వద్ద ఎదురెదురుగా వస్తున్న సలకనూతలకు చెందిన వి.శింగయ్య, మర్రిపూడి మండలం గుండ్లసముద్రం గ్రామానికి చెందిన కె.నాగార్జున వాహనాలు ఢీకొన్నాయి. ఇరువురికీ కాళ్లు విరిగాయి. ఒకరి తలకు బలమైన గాయమైంది. అటుగా వెళ్తున్నవారు 108కు సమాచారం ఇవ్వడంతో పొదిలి సిబ్బంది వెళ్లి క్షతగాత్రులను పొదిలి సీహెచ్‌సీకి తరలించారు.

హోటల్‌లో చెలరేగిన మంటలు..

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు నగర పంచాయతీ జయరాం లాడ్జి సమీపంలోని అన్నపూర్ణ హోటల్‌లో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు గిద్దలూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే వారు అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, రిటైల్ లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్- 276



అప్పు తీర్చలేదని అంతమొందించాడు

❖ వడ్డెపాలెం హత్యకేసు నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, చిత్రంలో నిందితుడితో పోలీసు అధికారులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వడ్డెపాలెంలో సెక్యూరిటీ గార్డు హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు కేసు వివరాలు వెల్లడించారు. టంగుటూరులోని పాతవడ్డెపాలెంలో ఈ నెల 16న వై.వెంకటరమణయ్య (55) దారుణ హత్యకు గురయ్యారు. ఆయన స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రెండేళ్లుగా సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ గ్రామంలో నివాసముంటున్నారు. ఆయన గతంలో సింగరాయకొండ, ముస్నంగిలోని పరిశ్రమల్లో కార్మికుడిగా విధులు నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం చాకిచర్లకు చెందిన తాతా ఏడుకొండలు ముస్నంగి పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సమయంలో వెంకటరమణయ్య పరిచయమయ్యారు. తరచూ వారిద్దరూ ఓ ఇంట్లో మద్యం తాగి నిద్రించేవారు. వెంకట రమణయ్య గతంలో ఏడుకొండలు వద్ద రూ.7 వేలు నగదు తీసుకున్నాడు. అప్పు చెల్లించమని నిలదీసినా రమణయ్య స్పందించలేదు. ఈ నేపథ్యంలో గత మంగళవారం ఏడుకొండలు టంగుటూరు వచ్చి రమణయ్య ఇంట్లోనే భోజనం చేసి ఇద్దరూ నిద్రించారు. అర్ధరాత్రి వేళ ఏడుకొండలు తనవెంట తెచ్చుకున్న గొడ్డలి, కత్తితో రమణయ్యపై దాడి చేయడంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం మృతుడి వేలుకున్న బంగారు ఉంగరం తీసుకుని పరారయ్యాడు. ఈ సంఘటనపై విచారిస్తున్న పోలీసులు ఆదివారం జరుగుమల్లి అడ్డరోడ్డు వద్ద ఆదివారం నిందితుడిని అరెస్టుచేసి విచారించగా నేరం చేసినట్లు అంగీకరించాడు. నిందితుడిని సోమవారం కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి లీలాశ్యాంసుందరి రిమాండు విధించారు. సత్వరం కేసును ఛేదించిన సీఐ హజరత్తయ్య, ఎస్సైలు నాగమల్లేశ్వరరావు, బి.మహేంద్ర, ఎం.మహేంద్రను ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

కుందేళ్ల మాంసం స్వాధీనం

❖ నిందితుడికి రూ.లక్ష జరిమానా

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: కుందేళ్ల మాంసం కలిగి ఉన్న వ్యక్తిని అటవీ అధికారులు అరెస్టు చేసి రూ.లక్ష జరిమానా విధించిన సంఘటన తిమ్మాపురంలో ఆదివారం జరిగింది. దోర్నాల అటవీ అధికారి హరి తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపురానికి చెందిన పిక్కిలి శ్రీను వద్ద కుందేళ్ల మాంసం ఉందని సమాచారం అందడంతో అటవీ అధికారులు అతనిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతని వద్ద ఉన్న మాంసాన్ని స్వాధీనం చేసుకుని రూ.లక్ష జరిమానా విధించినట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

JOBS

JOHN DEERE ట్రాక్టర్ షోరూమ్, ఒంగోలు, అద్దంకి, కందుకూరు, ఇంకొల్లు డివిజన్‌లో మండలాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9177904555, 8712019197

ఒంగోలు, గుళ్ళాపల్లిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, S.Oలు కావలెను. జీతం: 11-15 వేలు. డ్యూటీ 12 గం||లు. ✆ 81796 95848, 96766 49517.

వార్డెన్ Com PET లేక వార్డెన్ కావలెను, హాస్టల్ వసతి కలదు HMR స్కూల్ గంగవరం SNపాడు మండలం సెల్: 90008 45433.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు టెలీకాలర్ జాబ్ చేయుటకు ఆడవారు కావలెను. ✆ 94401 57697.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాయవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు

కంభం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం

● మార్కాపురం ● గిద్దలూరు ● యర్రగొండపాలెం

చెరువుల మరమ్మతులకు పరిశీలన

కొమరోలు గ్రామీణం: దద్దవాడ పంచాయతీలోని చెరువుల మరమ్మతుల కోసం స్థానిక రైతుల వినతి మేరకు సోమవారం గిద్దలూరు ఇరిగేషన్ డీఈ సీహెచ్ రామారావు పరిశీలించారు. అక్కపల్లె లోని రేగులకుంట, కస్సెల కుంట, గోవింద పల్లెలోని గోవింద కుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ రామారావు మాట్లాడుతూ తూముల మరమ్మతులు, గోవింద కుంట కట్ట పటిష్టతకు అంచనాల తయారీకి వచ్చి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఐడి మకల్లు సొసైటీ అధ్యక్షుడు బిజ్జం రవీంద్రా రెడ్డి, ఒంగోలు శ్రీను పాల్గొన్నారు.

అక్కపల్లె చెరువు తూములను పరిశీలిస్తున్న డీఈ రామారావు

క్విజ్‌లో గెలిచారు.. బహుమతులు పొందారు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 7,8,9,10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ బహుమతి జి.మల్లిక(9వ తరగతి) ద్వితీయ బహుమతి కె.గోపిచందన(9వ తరగతి) తృతీయ బహుమతి కె.మహాలక్ష్మి(10వ తరగతి) గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.రామకృష్ణ, ఉపాధ్యాయులు బాలచందర్, రహమాన్, శ్రీదేవి, శ్రీనివాసులు, పద్మావతి, ఖాశింవలీ తదితరులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ● కంభం: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనరల్ నాలెడ్జ్ అంశాలపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. జె.రాజాబాబు (9వ తరగతి), జ.మహేష్ (9వ తరగతి), ఎస్‌కే.ఖాజామియా (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వై.వీరనారాయణ, ఉపాధ్యాయులు కె.వి.రమణారెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి బహుమతులు అందజేశారు. ● మార్కాపురం పట్టణం: పట్టణంలోని రెడ్డి మహిళా కళాశాలలో సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యధిక మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్‌పై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాశారు. యు.గౌరి, ఎస్‌కె.పర్వీన్‌బాను, ఎస్‌కె.షబానాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.గాయత్రి, ఇతర సిబ్బంది బహుమతులు అందజేసి అభినందించారు. ● మార్కాపురం గ్రామీణం: మండలంలోని దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 7,8,9,10 తరగతుల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. సిహెచ్.ధరణి(10వ తరగతి) డి.చాందిని(9వ తరగతి) డి.నూర్జహాన్(10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు మల్లికార్జున, మాధవి, తరంగిణి, పార్వతి, నాగరాజు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ ఆర్. గాయత్రి

దరిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం ఎం.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు

వసతులు కల్పిస్తేనే.. వెతలు దూరం

మార్కాపురం అభివృద్ధికి ప్రణాళిక అవసరం

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటుకు ముందడుగు పడినా, మౌలిక వసతుల కల్పనలో ప్రణాళిక అవసరమనేది కాదనలేని వాస్తవం. అధికారులు, నాయకుల నిర్లక్ష్యం వల్ల పురపాలక కేంద్రంగా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా పట్టణంలో కనీస సౌకర్యాల పూర్తిగా జరగలేదు.

సుందరీకరణ పనులు ఎక్కడ..

ఒంగోలు- మార్కాపురం రాకపోకలకు కీలకమైన చెరువు కట్ట మార్గం విస్తరణ, సుందరీకరణ పనులు ఏళ్లుగా ఫైళ్లకే పరిమితమైపోయాయి. చెరువుకట్ట మార్గం విస్తరించి, పాదచారుల మార్గాలు, లైటింగ్, రెస్ట్ ఏరియాలు ఏర్పడితే మార్కాపురానికి ఒక అందమైన ఆహ్లాదకరమైన వాతావరణం కలుగుతుంది. సంబంధిత శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు పదే పదే భరోసాలు ఇవ్వడం తప్ప కార్యరూపం దాల్చకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

విద్యుత్తు సరఫరాలో నిత్యం అంతరాయం

మార్కాపురం డివిజన్ పరిధిలో నిత్యం ఏదో ఒక చోట ఏదో ఒక కారణంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. వానాకాలం, చలికాలం ప్రజలు విద్యుత్తుపై ఎక్కువసేపు ఆధార పడకపోయినా.. ఎండాకాలం వచ్చిందంటే చాలు నరకం అనుభవిస్తున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

తాగునీటి సమస్య పరిష్కరించేదెవరో..

మార్కాపురం అంటేనే కరవుకు పెట్టింది పేరు. నిత్యం తాగునీటి సమస్యతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్ర రూపం దాలుస్తుంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు సత్వర పూర్తికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విస్తరణకు నోచని మార్కాపురం-ఒంగోలు చెరువుకట్ట మార్గం

మరమ్మతులు చేయిస్తాం..

పట్టణ పరిధిలోని చెరువు కట్ట రహదారి మరమ్మతులకు ఇటీవల రూ. 4కోట్లు మంజూరు అయ్యాయి. స్థానిక మార్కాపురం చెరువు అలుగు నుంచి చెరువుకట్ట మీదుగా కారు స్టాండు వరకు, కంభం రోడ్డులో గుండ్లకమ్మ వంతెన నుంచి కోమటికుంట జంక్షన్ వరకు ఉన్న రహదారికి మరమ్మతులు చేపడతాం. – షబ్బీర్, ఆర్అండ్‌బీ ఏఈ (ఇన్‌ఛార్జి), మార్కాపురం.

విద్యుత్తు వినియోగదారులకు రాయితీ

తర్లుపాడు: మండలంలోని విద్యుత్తు వినియోగదారులకు అదనపు లోడు కింద కట్టవలసిన రూ. 2500కు 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఏఈ హనుమాన్ నాయక్ తెలిపారు.



ముస్తాబు కిట్లు పంపిణీ: పొదిలి: డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు సోమవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ముస్తాబు కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్.సోమరాజు కార్యక్రమం నిర్వహించారు.

నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు: పొదిలి: ఎరువులు, పురుగుమందుల వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం పొదిలిలోని దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు.

నష్టపరిహారం చెక్కు అందజేత: అర్ధవీడు: దొనకొండ గ్రామానికి చెందిన షేక్ నాగుర్‌బీ ఇటీవల ఆగస్టులో పిడుగుపాటుకు మృతి చెందింది. నాగులవరం సెక్రటరీ ఆటవీశాఖ డీఆర్వో ముక్కు ప్రసాదరెడ్డి ప్రభుత్వం నుంచి అందిన రూ.55 వేల నగదు చెక్కును దొనకొండలో నాగుర్‌బీరాకు అందజేశారు.

రసీదు తీసుకోవడం తప్పనిసరి

బేస్తవారపేట: వినియోగదారులు ఏదైనా వస్తువును కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని వినియోగదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఓసీహెచ్ నరసింహులు అన్నారు. మండలంలోని గలిజేరుగుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం అవగాహన సదస్సును నిర్వహించగా ఆయన మాట్లాడారు. దుకాణదారుల నుంచి ఏదైనా మోసం జరిగితే 1915 టోల్‌ఫ్రీ నంబరుకి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నరసింహులు

ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

న్యూస్‌టుడే, గిద్దలూరు: డివిజన్లోని పాఠశాలలు, కళాశాలల్లో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ● కంభం: హజరత్‌గూడెం బడిలో ప్రధానోపాధ్యాయులు సయ్యద్ షబ్బీర్, సయ్యద్ షా అలీబాష తదితరులు పాల్గొన్నారు. ● రాచర్ల: ఎంఈవో గిరిధరశర్మ మండలంలోని అనుములవీడు, రాచర్ల, తదితర పాఠశాలలను తనిఖీ చేశారు. ● యర్రగొండపాలెం పట్టణం: యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు ఎస్కే.ఖాసీం పాల్గొన్నారు. ● కొమరోలు గ్రామీణం: ఎస్ఎస్ఎన్ఆర్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారపేట: గణిత సూత్రాల చిత్రంతో విద్యార్థులు

వై.పాలెం: బాలికలు వేసిన ముగ్గులు

మార్కాపురం గ్రామీణం: 'రామానుజన్ సంఖ్య' రూపంలో విద్యార్థులు

కంభం: సీఎల్ఆర్ కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

సాంకేతికతతో అంగన్‌వాడీలు బలోపేతం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: సాంకేతికతతో అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బేస్తవారపేటలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బేస్తవారపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బేస్తవారపేట, కంభం, అర్ధవీడు మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి 5జీ చరవాణులను అందజేశారు. అంతకు ముందు బేస్తవారపేట కార్యాలయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. తదనంతరం పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపంలో నూతన ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, సీడీపీవో కుమారి, తహసీల్దార్ జితేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మార్కాపురం గ్రామీణం: మండలంలోని పెద్దయాచవరం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నాగేంద్రరెడ్డి తెలిపారు. దీనివల్ల ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు ఉండదని ఆయన తెలిపారు. వ్యవసాయ వినియోగానికి ఉదయం 5 నుంచి 9 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 7 వరకు సప్లయి ఉంటుందని, రైతులు గమనించాలని తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

E.P. 11/2021 in O.S. 43/2020

మాణిక్యం ప్రభావతి - DHR

Vs

తిరువీధి పెద్ద వెంకటేశ్వర్లు died his LRs

1. తిరువీధి సుధారాణి & 2 Others ... JDRs

వేలం ప్రకటన

పై నెంబరు EP కేసులో ఆస్తిని DHR బాకీలు తీర్చు నిమిత్తం మననిమిది కోర్టులో తేది. 19.1.2026 ఉదయం గం. 10:30 నిలకు బహిరంగ వేలం వేయుటకు కోర్టువారు నిర్ణయించినారు. ఈ బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్:- ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, మార్కాపురం సబ్ రిజిస్ట్రేషన్, మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని మార్కాపురం Plot No. 38 సర్వే నెంబరు 297/2, 298/1సి, విస్తీర్ణం: 147.22 చ.గజాలు హద్దులు. తూర్పు: Plot No. 37, దక్షిణం: రాయపూడి వెంకటరత్నం భవనం, పడమర: తిరువీధి వెంకట నారాయణ Plot No. 39, ఉత్తరం: రస్తా.

మార్కెట్ విలువ: 13,98,590.00

DHR విలువ:2,00,000.00

అమీన విలువ: 15,00,000.00

వేలం తేది: 19.1.2026

ఫర్‌దర్ హియరింగ్: 27.1.2026

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

ఇట్లు E. శారద, అడ్వకేట్, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

విద్యార్థులకు సామాజిక సేవ అవసరం

కంభం, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక సేవ ఉండాలని తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.సోని అన్నారు. మండలంలోని పెద్ద నల్లకాలువ గ్రామంలో సోమవారం సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించి ఆమె మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, అధ్యాపకుడు పూర్ణచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమానికి సిద్ధమైన విద్యార్థులు

శుభ్రతకు నోచుకోని నీటి ట్యాంక్

మార్కాపురం మున్సిపల్ పరిధిలోని చెన్నరాయునిపల్లిలో తాగు నీటి ట్యాంక్ పారిశుద్ధ్య లేమితో దర్శనమిస్తోంది. ట్యాంక్ చుట్టూ పాచిపట్టి అధ్వానంగా కనిపిస్తోంది.

గ్రామం మొత్తానికి ఒకటే ట్యాంకు. నీరు తీసుకుపోవడానికి వచ్చే మహిళలు, వృద్ధులు పాచి ఉండటంతో జారి కింద పడుతున్నారు. కుళాయిలు కూడా సరిగ్గా లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. సంబంధిత అధికారులు పారిశుద్ధ్యం పనులు చేపట్టవలసినదిగా గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

అసంపూర్తి నిర్మాణం.. తరగతులు కష్టం

మార్కాపురం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 337 మంది విద్యార్థులు ఉండగా అక్కడ 7 తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. అక్కడ చేపట్టిన నూతన అదనపు గదుల నిర్మాణం నిలిచిపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. అదే విధంగా పట్టణంలోని జడ్పీబాలికల, మున్సిపల్ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలల్లోనూ ఇదే సమస్య ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

నైతిక విలువలపై అవగాహన

మార్కాపురం పట్టణం: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఆరోగ్యం, నైతిక విలువలపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ సి.కనకదుర్గ పేర్కొన్నారు. పట్టణంలోని నాగులవరం రోడ్డులో ఉన్న గిరిజన బాలికల పాఠశాలలో సోమవారం మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా ఆమె మాట్లాడారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

యర్రగొండపాలెం: సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో సోమవారం మార్కాపురం జిల్లా ధర్మప్రచార విభాగం వై.పాలెం ప్రఖండ ఆధ్వర్యంలో 'సంస్కృతీ దీక్షా యజ్ఞం' కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313

గిద్దలూరు పట్టణం : 8008574135

యర్రగొండపాలెం : 8008552658

?: పట్టణంలోని ఇందిరానగర్‌లో నెలరోజుల నుంచి పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నాయి. అన్వేష్, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

?: అర్ధవీడు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. వాహనరాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. నరేష్, అర్ధవీడు.

✓: కంభం-పాపినేనిపల్లి నూతన రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం.

నరసింహులు, ర.భ.శాఖ, డీఈ, కంభం.

?: మండలంలోని దరిమడుగు గ్రామానికి శివారులో భారీ మురుగు నీటి గుంతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే చర్యలు తీసుకోగలరు. – శ్రీనివాసరెడ్డి, దరిమడుగు

✓: దరిమడుగు గ్రామంలో ఉన్న మురుగు నీటి గుంత సమస్యను తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

– రాజశేఖర్‌రెడ్డి, అధికారి దరిమడుగు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం, అర్ధవీడు, మార్కాపురం

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మార్కాపురం: పట్టణంలోని విజయటాకీస్ సమీపంలోని ఏబీఎం పాలెంలో సోమవారం చర్చిలో పాస్టర్ జాన్‌బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ప్రార్థనలు చేశారు.

● కంభం: బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు దాసరి యోబు ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కందులాపురం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక ప్రాధాన్యం వివరించారు.

● యర్రగొండపాలెం పట్టణం: పట్టణంలో ఎన్జీవో కాలనీ చర్చి ఆఫ్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాస్టర్లు డగ్లస్, శామ్యేల్ తదితరులు పాల్గొన్నారు. ● పొదిలి: పొదిలిలోని శతాధిక తెలుగు బాప్టిస్టు చర్చి క్రిస్మస్ పండుగకు ముస్తాబైంది. ● రాచర్ల: స్థానిక అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ యోగానంద్, ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, ఎంఈవోలు మొయినుద్దీన్, గిరిధరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించండి

మార్కాపురం, న్యూస్‌టుడే: వెలిగొండ నిర్వాసితులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని.. పట్టాలు పంపిణీ చేయని గ్రామాలకు అందజేయాలని నిర్వాసితుల సంఘం కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి, నిర్వాసితులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమాన్ని ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి నిర్వహించారు. దీన్లో మార్కాపురంతో పాటు డివిజన్‌లోని ఇతర మండలాల నుంచి 20 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నిర్వాసితుల

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి

మీ కోసంలో ధర్నాలు.. ఆందోళనలు

సంఘం ఆధ్వర్యంలో ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● ఉపాధిహామీ చట్టాన్ని వీబీ-జీ రాంజీగా మార్పు చేయడాన్ని నిరసిస్తూ సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా నాయకుడు షేక్ ఖాశీం మాట్లాడారు. ● తర్లుపాడు మండలంలోని నాయుడుపల్లె గ్రామంలోని ఎస్సీపాలెంకు చెందిన శ్మశానాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పెద్ద అల్లూరయ్య, పిచ్చయ్య తదితరులు వినతిపత్రం అందజేశారు. ● మార్కాపురంలోని మాజీ సైనికుల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అర్హులైన మాజీ సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని హరినారాయణరెడ్డి, చిన్నయ్య, తదితరులు విన్నవించారు. ● ఎంపీజే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెండ్లి కానుక, దుల్హన్ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్ తదితరులు వినతి అందజేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

రాచర్ల: మండలంలోని యడవల్లి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు చిన్ని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు శేగు పద్మావతి, కటకం లక్ష్మీతేజస్వీ సహకారంతో సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షేక్ షేక్షావలీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బరిలోకి దిగితే.. పతకం కొట్టాల్సిందే..

న్యూస్‌టుడే, కొనకనమిట్ల:

హ్యాండ్ బాల్, బేస్‌బాల్, వాలీబాల్, రగ్బీ రెజ్లింగ్ క్రీడల జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలు ఏవైనా ఆ పాఠశాల విద్యార్థులు పాల్గొంటే పతకాలు వరుస కట్టాల్సిందే.. ఐదు సంవత్సరాలుగా వివిధ క్రీడా పోటీల్లో సత్తా చాటుతున్న వారు కొనకనమిట్ల వెలిగొండ గురుకుల పాఠశాల విద్యార్థులు. నిత్య సాధనతో పతకాల పంట పండిస్తున్నారు.

రగ్బీ పోటీలకు ముగ్గురు ఎంపిక

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఈ పాఠశాల నుంచి ముగ్గురు

☛ వివిధ పోటీల్లో వెలిగొండ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులు ఎంపికయ్యారు. గత సంవత్సరం జాతీయ స్థాయిలో జార్ఖండ్‌లో నిర్వహించిన రెజ్లింగ్ అండర్ 15 విభాగం పోటీల్లో 2 స్వర్ణం పతకాలు సాధించారు. పీడీ పెద్దన్న శిక్షణలో జాతీయ స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకుంటున్నారని ప్రిన్సిపల్ ఇబ్రహీం తెలిపారు. అయిదేళ్లలో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో 103 పతకాలు సాధించారన్నారు. విద్యార్థుల నిరంతర సాధన, ఉపాధ్యాయుల ప్రోత్సాహం పాఠశాలకు పేరు తెస్తున్నాయన్నారు.

తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు

వెలిగొండ గురుకుల పాఠశాలలో విగ్నేష్ 8వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఇద్దరూ కుమారుడిని చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. నవంబరు నెలలో హైదరాబాద్ జరిగిన అండర్ 12 విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు.

ఆసక్తిని గుర్తించి అండగా నిలిచారు

వెలిగొండ గురుకుల పాఠశాలలో ఎడిసన్ 8వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ కుమారుడిని క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. రగ్బీ పోటీలపై ఆసక్తి ఉండటంతో వ్యాయామ ఉపాధ్యాయుడు శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే కృష్ణా జిల్లాలో జరిగిన పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

విద్యార్థులు ఆవిష్కరణలు చేయాలి

పొదిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఆలోచనశక్తిని పెంపొందించుకుని కొత్త ఆవిష్కరణలు చేయాలని డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని ఓబులక్కపల్లిలోని శ్రీకంచి కామకోటి శంకర విద్యాలయంలో ఏర్పాటుచేసిన సైన్సు, లెక్కల ప్రాజెక్టుల ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపల్ పద్మగాయత్రి మాట్లాడుతూ సృజనాత్మకతతో విద్యార్థులు పలు ప్రాజెక్టులను తయారు చేశారన్నారు. పొదిలి తహసీల్దార్ ఎం.వి.క్రిష్టారెడ్డి విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఉత్తమ ప్రాజెక్టులకు అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధికారులు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

బ్రాంచ్: దర్శి : హెచ్.నెం.4-1468, 1వ అంతస్తు, పొదిలి రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ పైన, దర్శి, ప్రకాశం జిల్లా-523247 (ఏ.పి). వెబ్‌సైట్ : www.shriramfinance.in

భౌతికంగా స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" యన్‌సిఎల్‌టీ చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం చేయబడినది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు ది.30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా అమలులోకి వచ్చే మార్చబడినది. ది.30-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ను చూడగలరు.) మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలను కోరుతూ 09-02-2024 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. ఋణగ్రహీతలు :

1) పోలంరెడ్డి యశోవర్ధనరెడ్డి, తండ్రి: చిన్నవెంకటరెడ్డి, ఇంటి నెం.1-3-26/ఎ, యస్‌విజెఆర్ కాలేజి రోడ్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

2) పోలంరెడ్డి వాసవి, భర్త : పోలంరెడ్డి యశోవర్ధనరెడ్డి, ఇంటి నెం.1-3-26/ఎ, యస్‌విజెఆర్ కాలేజి రోడ్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

3) పోలంరెడ్డి లీలావతి, భర్త : చిన్నవెంకటరెడ్డి, ఇంటి నెం.1-3-16/7, యస్‌విజెఆర్ కాలేజి రోడ్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

4) పోలంరెడ్డి రమణారెడ్డి, తండ్రి : చిన్నవెంకటరెడ్డి, ఇంటి నెం.1-3-25, యస్‌విజెఆర్ కాలేజి రోడ్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

5) పోలంరెడ్డి యోగానందరెడ్డి, తండ్రి : చిన్నవెంకటరెడ్డి, ఇంటి నెం.1-3-16/7, యస్‌విజెఆర్ కాలేజి రోడ్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

6) పోలంరెడ్డి యర్రలక్ష్మి, భర్త : రమణారెడ్డి, ఇంటి నెం.1-3-25, యస్‌విజెఆర్ కాలేజి రోడ్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

7) పేర్ల వెంకట రంగనాథరావు, తండ్రి : గుండయ్య, ఇంటి నెం.10-502(2), సత్యనారాయణ స్వామి గుడి, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

వారు ఈ నోటీసులో పేర్కొన్న చెల్లించవలసిన మొత్తము, అనగా లోన్ అకౌంట్ నెం. DARSITF1708300003 రూ. 39,47,005/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై ఏడు వేల ఐదు రూపాయలు మాత్రమే) వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఈ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీతలు తమ బకాయిలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, వారికి మరియు సాధారణ ప్రజలందరికీ ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ క్రింద సంతకం చేసిన అధీకృత అధికారి, సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) ప్రకారం 22.06.2024 తేదీన సదరు ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, సదరు భూమి ఖాళీగా ఉన్నందున, మా కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు (చట్టం) లోని రూల్ 8(1) మరియు రూల్ 9 ప్రకారం, ఈ రోజు అనగా 18.12.2025న నేరుగా సదరు ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని అధీకృత అధికారి చేపట్టారు.

సదరు ఈ ఆస్తి విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి ఋణగ్రహీతలకు హెచ్చరించడమేమనగా ఈ ఆస్తి పై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఈ నోటీసులో పేర్కొన్న చెల్లించవలసిన రూ. 39,47,005/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల నలభై ఏడు వేల ఐదు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని తెలియపరచడమైనది.

స్థిరాస్తి వివరములు

ఈ ఆస్తి దస్తావేజు నెం.2442/2017 పోలంరెడ్డి లీలావతి, భర్త : చిన్న వెంకటరెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, తండ్రి : చిన్న వెంకటరెడ్డి, పోలంరెడ్డి యోగానందరెడ్డి, తండ్రి : చిన్న వెంకటరెడ్డి, పోలంరెడ్డి యశోవర్ధనరెడ్డి, తండ్రి : చిన్న వెంకటరెడ్డి పేరున కలదు.

ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, గిద్దలూరు సబ్ జిల్లా, గిద్దలూరు మండలం, మార్కాపురం ముండ్లపాడు పంచాయితీ అకౌంట్స్, మెట్ట సర్వే నెం.395/బి5 నందలి మొత్తం విస్తీర్ణము ఎ.074 సెంట్లు లేదా 0.296 హెక్టార్ల భూమికి హద్దులు : తూర్పు : బోడనపు పెద్దపిచ్చిరెడ్డి గారి భూమి, పడమర : గిద్దలూరు నుండి కడపకు రోడ్డు, ఉత్తరం : శీలం బాలకృష్ణ మరియు ఇతరుల భూమి, దక్షిణం : బోడపు పెద్దపిచ్చిరెడ్డి గారి భూమి.

తేది : 18-12-2025, ప్రదేశం : దర్శి

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

ఆశగా వచ్చి.. నిరాశగా వెనుదిరిగి..!

దర్శి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రాణి 9 నెలల క్రితం భవన నిర్మాణ పనులు చేస్తూ జారి పడిపోయారు. వైద్యం చేయించుకున్నా.. కాళ్లు పనిచేయక చచ్చుబడిపోయాయి. వికలాంగ ధ్రువీకరణ పత్రంతో స్థానిక సచివాలయంలో పింఛను కోసం దరఖాస్తుతో వెళ్లగా వారు అర్జీ తీసుకోలేదు. దీంతో తమ ఊరి నుంచి ఆటోలో ఒంగోలు కలెక్టరేట్‌కు సోమవారం వచ్చి పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇవ్వగా.. అధికారులు పరిశీలించి దర్శి ఎంపీడీవో కార్యాలయానికిగాని, సచివాలయానికి గాని వెళ్లాలని చెప్పారు. దీంతో మళ్లీ ఆటోలో వెనుదిరిగి అక్కడికే వెళ్తున్నామని భర్త చెప్పారు. -ఈనాడు, ఒంగోలు

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : ఎరువుల వ్యాపారులు యూరియా, ఇతర క్రిమి సంహారక మందులను ప్రభుత్వం సూచించిన ధరలకే విక్రయించాలని లేకుంటే చర్యలు చేపడతామని ఏవో ప్రసాదరావు హెచ్చరించారు. తూర్పుగంగవరంలో సోమవారం నిర్వహించిన డీలర్ల సమావేశంలో మాట్లాడారు. డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జె.వెంకట్రావు, పలువురు సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏవో ప్రసాదరావు

సింగరాయకొండ గ్రామీణం: శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

సింగరాయకొండ గ్రామీణం: భాష్యం పాఠశాలలో విజేతలతో ప్రిన్సిపల్ రంజాన్, ఉపాధ్యాయులు

క్విజ్‌లో రాణించి.. బహుమతులు సాధించి..

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా మూలగుంటపాడు శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన క్విజ్ పోటీలు సందడిగా సాగాయి. వర్తమాన అంశాలపై అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలిచ్చారు. షేక్ మహమ్మద్ అష్రాఫ్, కె. రిత్విక్ భరద్వాజ్, ఎస్.వీరగౌతమ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ఉపాధ్యాయులు మమత, సింధు, మస్తాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారు.

'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందుతుందని ప్రిన్సిపల్ రంజాన్ అన్నారు. మూలగుంటపాడు భాష్యం పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో జి.హన్షిత్, షేక్ వశీం, షేక్ రిహాన్‌రాజ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రంజాన్, ఉపాధ్యాయులు వీరనారాయణ, సుష్మా, శిరీష, రమేష్ బహుమతులు అందజేశారు.

◗ దర్శి: 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలు సోమవారం దర్శి ఎస్వీఆర్ పాఠశాలలో జరిగాయి. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా, తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎమ్.బాలగురవయ్య, బి.విఘ్నేష్ రెడ్డి, జి.జస్మితలకు ప్రిన్సిపల్ సునీత బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయినులు అంజమ్మ, పద్మ, శ్రీదేవి, ధనలక్ష్మి, కల్పన, ప్రసన్న, భారతి పాల్గొన్నారు.

◗ కనిగిరి: కనిగిరి పట్టణంలోని ఆల్ఫా ఒలింపియాడ్ హైస్కూల్లో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా పి.సాత్విక్ (ఎనిమిదో తరగతి) పి.నాగవైష్ణవి (తొమ్మిదో తరగతి) కె.నర్సబాబు (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వారికి పాఠశాల డైరెక్టర్ జి.మాలకొండారెడ్డి, ఉపాధ్యాయులు బిందు, కిరణ్‌కుమార్, బాబు బహుమతులు అందజేశారు.

దర్శి : ఎస్వీఆర్ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయినులు

కనిగిరి : బహుమతులతో విజేతలు

కష్టించిన వారికి తెదేపాలో గుర్తింపు

టంగుటూరు, న్యూస్‌టుడే: కష్టించిన వారికి తెదేపాలో తప్పక గుర్తింపు లభిస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం తూర్పునాయుడుపాలెంలో మంత్రి స్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉగ్రను శాలువా కప్పి సత్కరించారు.

ఉగ్రనరసింహారెడ్డిని శాలువా కప్పి సత్కరిస్తున్న మంత్రి స్వామి

వనితా లోకానికి నవోదయం

స్వయం ఉపాధితో ముందడుగు

కుటుంబ ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. మారిన పరిస్థితులకు అనుగుణంగా నేటి వనితాలోకం కూడా ఉపాధి బాటలో ముందడుగు వేస్తున్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక గ్రూపులకు అవగాహన పొంది.. బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకుని మంచి ఉపాధి పొందుతున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వనితామణుల విశేషాలు వారి మాటల్లోనే..

- న్యూస్‌టుడే, దర్శి

మార్కెట్ పోకడలకు అనుగుణంగా

అయిదేళ్లుగా ఎంబ్రాయిడరీ పనులు చేస్తున్నా. గత కొంతకాలంగా దుస్తుల ఎంబ్రాయిడరీపై మహిళల్లో ఆసక్తి పెరిగింది. దీంతో మంచి లాభాలు వస్తున్నాయి. టైలరింగ్, కుట్లు, అద్దకం వంటి పనులు నిర్వహిస్తున్నాం. శిక్షణ తీసుకోవడంతో పాటు మార్కెట్‌లో మారుతున్న పోకడలకు అనుగుణంగా మార్పులు చేసుకోవడంతో వ్యాపారం నిత్య నూతనంగా ఉంటోంది. మరో ఆరుగురు వ్యక్తులకు ఉపాధి కల్పిస్తున్నా. రాయితీ రుణం తీసుకోవడం ఉపకరించింది. - ఇసుకపల్లి సాయిలక్ష్మి, దర్శి

మసాలా దినుసులతో నికర ఆదాయం

మసాలా దినుసులు ప్యాకింగ్ చేయటం ద్వారా నాలుగేళ్లుగా మంచి నికర ఆదాయం పొందుతున్నా. బ్యాంకు రుణం తీసుకున్నా. హోల్‌సేల్‌గా 50 నుంచి 100 కిలోల మసాలా బస్తాలు కొనుగోలు చేసి వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నాం. దర్శి పట్టణం, గంగవరం, పొదిలి, దొనకొండ, కురిచేడుతో పాటు పలు గ్రామాలకు వీటిని సరఫరా చేస్తున్నాం. నాతో పాటు మరో ఇద్దరికి ఉపాధి లభిస్తోంది. -రామయోగమ్మ, దర్శి

కూలి పనులు వీడి.. కొత్త బాట

గతంలో కూలి పనులకు వెళుతున్నప్పుడు అతి కష్టంతో కుటుంబపోషణ జరిగేది. తదనంతరం మహిళా గ్రూపులో సభ్యురాలిగా చేరి సిమెంట్ వస్తువులు తయారు చేయించి విక్రయించే వ్యాపారం మొదలుపెట్టాం. బ్యాంకు నుంచి రూ.2 లక్షల రుణం తీసుకుని సిమెంట్ కుండీలు, ఇటుకలు, ఇతర వస్తువుల వ్యాపారం చేస్తూ మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నా. ఖర్చులు పోగా నెలకు రూ.30 వేల ఆదాయం వస్తోంది. - గొట్టం రమణమ్మ, దర్శి

చీకట్లు వీడాయి

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరులోని పడమటబజారులో విద్యుత్తు దీపాలు వెలగక పోవడంతో ఆప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై ఆదివారం వార్త ప్రచురితం కావడంతో ఎంపీడీవో అజిత స్పందించారు. వెంటనే దీపాలకు మరమ్మతులు చేయించాలని కార్యదర్శి షహనాజ్‌బేగాన్ని ఆదేశించారు. దీంతో సోమవారం పంచాయతీ సిబ్బంది ఆప్రాంతంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారమైంది.

వక్తృత్వంలో విద్యార్థిని ప్రతిభ

మద్దిపాడు: జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మండే సంజన ప్రతిభ కనబరచి తృతీయస్థానం సాధించింది. ఒంగోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటి ప్రశంసా పత్రం, నగదు ప్రోత్సాహకం అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ అల్లూరయ్య, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

సీఐటీయూ సభలపై ప్రచారం

తాళ్లూరు: విశాఖలో జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.కల్పన కోరారు. తాళ్లూరులోని మండల కార్యాలయాల వద్ద సోమవారం ఆమె ప్రచారం నిర్వహించారు. విజయవంతం కావడానికి తోడ్పడాలని విన్నవించారు. మండల సీఐటీయూ ప్రధాన నాయకులు రామారావు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో మేలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : సేంద్రీయ విధానంలో పండించిన వివిధ రకాల ఉత్పత్తులను మండల కార్యాలయాల వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్టాల్‌ను ఎంపీడీవో అజిత ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సేంద్రియ సాగుతో రైతులకు మేలు చేకూరుతుందన్నారు. ప్రతి సోమవారం ఇదేలా స్టాల్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. మండల ప్రకృతి వ్యవసాయ విభాగం ఇన్‌ఛార్జి ప్రభాకర్, పలువురు ఐసీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరులో ఏర్పాటుచేసిన కూరగాయల స్టాల్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: ముక్కోడిపాలెం గ్రామంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను సీఎల్‌యుఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రెవరెండ్ కట్టుపల్లి షడ్రక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసు అన్నారు. అనంతరం కేక్ కోశారు. దైవ సేవికులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బేతం డేవిడ్ రాజు, కేపీ దేవరాజు, సులోచన, బి.రమేష్, సాంబశివరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న మహిళలు

నూతన పంచాయతీల ఏర్పాటుకు వినతులు

పీసీపల్లి, న్యూస్‌టుడే: పీసీపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి నూతన పంచాయతీల ఏర్పాటు కోరుతూ వచ్చిన వినతులపై అధికారులు సోమవారం గ్రామసభలు నిర్వహించారు. గుంటుపల్లి పంచాయతీ నుంచి తురకపల్లి ఒక పంచాయతీగా, మూలేవారిపల్లి, శంకరాపురం, పూరిమెట్లను కలుపుతూ మరో పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. పెదఇర్లపాడు నుంచి మెట్లవారిపాలెం, కోదండరామాపురం, దేశిరెడ్డిపల్లి గ్రామాలను కలుపుతూ నూతన పంచాయతీ, పెదఅలవలపాడు నుంచి వెంగళాపురం, తలకొండపాడు నుంచి చిరుకూరివారిపల్లి గ్రామాలను నూతన పంచాయతీలు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఎంపీడీవోకు విన్నవించారు. అయితే తలకొండపాడు నుంచి నూతన పంచాయతీ ఏర్పాటు చేయవద్దని పాలేటిపల్లివాసులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. పెదఅలవలపాడులో గ్రామసభ నిర్వహించలేదని అధికారులు తెలిపారు. పెదఇర్లపాడు, గుంటుపల్లి గ్రామసభల్లో ఆమోదించిన తీర్మానాలను జిల్లా అధికారులకు పంపించినట్లు ఎంపీడీవో జీవీ కృష్ణారావు తెలిపారు.

తాళ్లూరు పరిధిలో..

తాళ్లూరు: తహసీల్దారు బీవీ.రమణరావు, ఎంపీడీవో పి.అజిత, సిబ్బంది కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధంచేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. సోమవరప్పాడు, దారంవారిపాలెం పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదించారు. వాటికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే కొత్త పంచాయతీలుగా ఏర్పాటవుతాయి.

స్వాగత కాంతుల నక్షత్రం..

తాళ్లూరు మండలం విఠలాపురం పంచాయతీ పరిధిలోని రమణాలవారిపాలెంలో భారీ నక్షత్రం ఆకట్టుకుంటోంది. క్రైస్తవుల ప్రధాన పర్వదినమైన క్రిస్మస్‌ను పురస్కరించుకొని ఆ గ్రామంలో పడమటబజారు యూత్ ఆధ్వర్యాన ఎనభై అడుగుల ఎత్తులో ప్రత్యేక ఆర్చిని ఏర్పాటుచేశారు. అందులో నలభై అడుగుల భారీ నక్షత్రాన్ని బిగించారు. రాత్రి వేళ కాంతులీనుతూ ఆ మార్గాన వెళ్లే వారిని ఆకట్టుకుంటోంది. – తాళ్లూరు, న్యూస్‌టుడే

గిరిజనులకు నీడ కల్పించరూ!

టంగుటూరు మండలంలోని పొందూరు గ్రామ గిరిజన కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని మంత్రి స్వామిని స్థానిక తెదేపా నాయకులు కోరారు. పొందూరు శివారున ఇరవై ఏళ్ల క్రితం తెదేపా గిరిజనులకు స్థలాలు కేటాయించినా..సొంత గూడు సమకూరలేదు. ఈ నేపథ్యంలో సోమవారం మంత్రి స్వామిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. - టంగుటూరు, న్యూస్‌టుడే

నమూనాలు అదరహో

దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీ బాలికోన్నత, తూర్పు వెంకటాపురం జడ్పీ, పొతకమూరు జడ్పీ, తూర్పువీరాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టు నమూనాలు ఆకట్టుకున్నాయి. - దర్శి, న్యూస్‌టుడే

జిల్లాస్థాయి త్రోబాల్ విజేత దర్శి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల క్రీడల్లో దర్శి మండల ఉపాధ్యాయినులు సత్తా చాటారు. ఒంగోలు డీఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి త్రోబాల్ పోటీల్లో టంగుటూరు, దోర్నాల జట్లతో విజయాన్ని సొంతం చేసుకుని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 రమాదేవి, పీడీలు సాంబ, నరసింహారావులను పలువురు అభినందించారు. డీఈవో రేణుక చేతులమీదుగా ట్రోఫీ, మెడల్స్ ను ఉపాధ్యాయినులు అందుకున్నారు. -దర్శి, న్యూస్‌టుడే

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే : సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో సోమవారం మార్కాపురం జిల్లా ధర్మప్రచార విభాగం వై.పాలెం ప్రఖండ ఆధ్వర్యంలో 'సంస్కృతీ దీక్షా యజ్ఞం' కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

హమాలీ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

దర్శి, న్యూస్‌టుడే: హమాలీ కార్మిక సంఘం దర్శి మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిజ్జాల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా వెంకటరావు శ్రీను, ఉపాధ్యక్షులుగా చెన్నయ్య, నగేష్, గుడిపాటి శ్రీను, సహాయ కార్యదర్శులుగా బిక్షాలు, బాలరాజు, ఆదినారాయణరెడ్డి, కోశాధికారిగా బుచ్చయ్య మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు హనుమంతరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కూచిపూడి బీసీ కాలనీలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి, దోమలకు నిలయంగా మారింది.-కోటయ్య, స్థానికుడు
✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. –నాగూర్‌వలీ, ఎంపీడీవో

?: మండలంలోని మారెళ్ల నుంచి జమ్మలమడక వెళ్లే దారి పక్కన చెత్తా చెదారం వేయడంతో దుర్వాసన వస్తోంది. పాదచారులు ముక్కు మూసుకోని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వెంటనే పరిశుభ్రం చేయించాలి. – గ్రామస్థులు
✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వెంటనే శుభ్రం చేయిస్తాం. – జనార్దన్, డిప్యూటీ ఎంపీడీవో, ముండ్లమూరు

?: టంగుటూరు మండలం పొందూరు గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో నీరంతా రోడ్డుపై పారుతోంది. -శ్రీనివాసరావు, గ్రామస్థుడు
✓: మురుగు కాలువల్లో పూడిక తీయించి నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతాం. - పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్

?: హెచ్ఎంపాడుకు వస్తున్న సాగర్‌నీరు పైప్‌లైన్‌లు దెబ్బతిని కలుషిత నీళ్లు సరఫరా అవుతున్నాయి. చర్యలు తీసుకోగలరు. –వై.వెంకట కొండారెడ్డి, మాజీ సర్పంచి
✓: గుత్తేదారుకు సూచనలిచ్చి మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: బిట్రగుంటలో గత కొన్నాళ్లుగా దోమల బెడద అధికంగా ఉంది. – ప్రమోద్, స్థానికుడు
✓: త్వరలో దోమల నివారణకు చర్యలు చేపడతాం. –షఫీ, పంచాయతీ కార్యదర్శి

మద్దిపాడు, ముండ్లమూరు, టంగుటూరు, హనుమంతునిపాడు, జరుగుమల్లి, న్యూస్‌టుడే

జూద శిబిరంపై దాడి

పొన్నలూరు: జూద శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనుక్ తెలిపారు. ముప్పాళ్ల ఎస్సీ కాలనీలో జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.4050 స్వాధీనం చేసుకున్నారు.

దొనకొండ మీదుగా హైదరాబాద్‌కు బస్ సర్వీస్

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ మీదుగా ఈ నెల 24వ తేదీ నుంచి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ నడుపుతున్నామని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు చెప్పారు. ఈ బస్సు రాత్రి 9 గంటలకు పొదిలిలో బయలుదేరి దొనకొండ, కురిచేడు, వినుకొండ మీదుగా హైదరాబాద్‌లోని బీహెచ్ఈఎల్‌కు చేరుతుందన్నారు. తిరిగి రాత్రి 9 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 5-30 గంటలకు దొనకొండకు చేరుతుందన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం దొనకొండకు వచ్చి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఇక్కడి ప్రజలు వినుకొండకు బస్సు ఏర్పాటు చేయాలని అడిగారని త్వరలో తప్పకుండా నడుపుతామని తెలిపారు.

విద్యార్థులకు ఆదర్శం రామానుజన్

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని జడ్పీబాలికోన్నత పాఠశాల, ఐకిడ్స్, శ్రీచైతన్య, ఆల్ఫా ఒలింపియాడ్, బీఆర్ ఆక్స్‌ఫర్డ్ తదితర ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాలు జరుపుకున్నారు. స్థానిక ఐకిడ్స్ పాఠశాలలో కనిగిరి నియోజకవర్గ తెదేపా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా హాజరై రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ గణిత ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు.

◗ సి.ఎస్.పురం: విద్యార్థులకు ఆదర్శం శ్రీనివాస రామానుజన్ అని సి.ఎస్.పురం, అంబరం జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయినులు షేక్ ఖాదరున్నీసా బేగం, ఎస్ఎం షరీఫ్ అన్నారు. ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు.

◗ తాళ్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గణిత మేధావి రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. నాగంబొట్లపాలెం ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి హెచ్ఎం పి.అంజలి, పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గణితంలో ప్రతిభ కనబర్చిన పిల్లలకు ప్రత్యేక బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తాళ్లూరులోని ఏబీసీ ఉన్నత పాఠశాల్లోనూ గణిత మేధావి రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన అందించిన సేవలను కొనియాడారు. డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కాలేషాబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి: పూలమాలవేస్తున్న తెదేపా నాయకుడు షేక్ గయాజ్ బాషా, ఉపాధ్యాయులు

ఎన్‌బీపాలెంలో హెచ్ఎం అంజలి, ఇతర ఉపాధ్యాయులు..

అక్రమ మద్యం పట్టివేత

పొన్నలూరు, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం అమ్ముతున్న నలుగురు వ్యక్తులను సోమవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనుక్ తెలిపారు. ముప్పాళ్లలో 2 దుకాణాలు, వెంకుపాలెంలో 2 దుకాణాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని 60 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

అదనపు రుణాల పంపిణీకి సంసిద్ధం

తాళ్లూరు, న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘాల మహిళలకు లక్ష్యాలకంటే అదనంగా రుణాలు అందజేసేందుకు బ్యాంకర్లు ముందుకు వస్తున్నారని వెలుగు ఏపీఎం పి.దేవరాజ్ స్పష్టంచేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రెండు, మూడ్రోజుల్లో డాక్యుమెంటేషన్లను పూర్తిచేస్తే వెంటనే రుణాలు ఇచ్చేందుకు తూర్పుగంగవరంలోని యూనియన్ బ్యాంకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్త్రీనిధి, సీఐఎఫ్, ఎంఎంఎస్, తదితర సంఘాల నుంచి తీసుకున్న రుణాలకు సంబంధించి నెలవారీ చెల్లింపులు సక్రమంగా ఉంటే వడ్డీ చాలా తక్కువగా ఉంటుందన్నారు. తూర్పుగంగవరం మేనేజరు వెంకటరెడ్డి, బ్యాంకు ఆర్వో, జోనల్ కార్యాలయాల మేనేజర్లు ఏడుకొండలు, సయ్యద్, సీసీ మోహన్‌రావు, సీవో కుమారి, మండల ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం దేవరాజ్

వైకాపా నేత బట్టీలు తొలగించాలి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సోమరాజుపల్లి పరిధిలోని ఊళ్లపాలెం రహదారి వెంబడి వైకాపా నేత ప్రభుత్వ భూమిలో నిర్వహిస్తున్న అక్రమ ఇటుక బట్టీలను తొలగించాలని తెదేపా నాయకులు మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఇటుక బట్టీల వల్ల బింగినపల్లి, సోమరాజుపల్లి, ఊళ్లపాలెం, పాత సింగరాయకొండ ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ఆరోపించారు. రాత్రి వేళ దట్టమైన పొగ వ్యాపించి వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. దీంతో ఈ ప్రాంతంలో పదిమంది గాయపడగా, నలుగురు మృతి చెందారన్నారు. వైకాపా నేత చెర నుంచి ప్రభుత్వ భూములు కాపాడాలన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మించల బ్రహ్మయ్య, చంటి, సుబ్బారావు, మోహనరావు, బాలాజీ, మురళి, యస్దానీ, మాలకొండయ్య, గాంధీచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు అర్జీ ఇస్తున్న తెదేపా నాయకులు

కార్యదర్శులు లేక.. సేవలందక..

కార్యదర్శుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన వారికి సకాలంలో సేవలందని దుస్థితి నెలకొంటోంది. గత కొంతకాలంగా మండలంలోని పంచాయతీల్లో కార్యదర్శుల కొరత తీవ్రంగా ఉంది. మొత్తం 20 పంచాయతీలకు గానూ కేవలం 14 మంది మాత్రమే ఉన్నారు. తూమాడు , వర్ధినేనిపాలెం, ఎన్ఎన్ కండ్రిక, చిర్రికూరపాడు, పైడిపాడు, పచ్చవ పంచాయతీలకు ఇన్‌ఛార్జిలతో నెట్టుకొస్తున్నారు. కొందరు కార్యదర్శులు రెండేసి పంచాయతీల బాధ్యతలు చూడటం సాధ్యం కావడంలేదు. దీంతో జనన, మరణ ధ్రువపత్రాలు, ఆస్తి పన్ను, తాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాలకు దరఖాస్తులు వంటివి సకాలంలో అందడం లేదు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారు కార్యాలయాల వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. గ్రామాభివృద్ధి పనులపై ప్రభావం పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. - న్యూస్‌టుడే, జరుగుమల్లి

తూమాడులో కార్యదర్శి లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీ

నారాయణస్వామి ఆలయానికి విరాళాలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి ఆదివారం ఆదాయం రూ.1,48,208 వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు, దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు కె.చినఆదినారాయణ తెలిపారు. స్వామివారి దర్శన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.39,950, లడ్డూ ప్రసాదంతో రూ.15,480, స్వామివారి పంచామృత అభిషేకానికి రూ.22,064, ఉచిత ప్రసాదమునకు విరాళం రూ.2,500 వచ్చినట్లు చెప్పారు. ఇవే కాక శాశ్వత అన్నదాన పథకానికి రూ.68,214 విరాళాలు రాగా, అందులో సి.ఎస్.పురం గ్రామానికి చెందిన గూడపురెడ్డి నాగేశ్వరరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి పద్మ, కుటుంబ సభ్యులు రూ.51,116 అందజేశారు.

ఛైర్మన్‌కు విరాళం అందిస్తున్న భక్తురాలు పద్మ తదితరులు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

నూతన పంచాయతీ ఏర్పాటుపై గ్రామసభ

నాగులుప్పలపాడు: కనపర్తి పంచాయతీ పరిధిలోని తోపుపాలెం ప్రత్యేక పంచాయతీగా విభజించాలని గ్రామస్థులు కలెక్టర్ రాజాబాబుకు ఇటీవల వినతిపత్రం అందజేశారు. దీనిపై సోమవారం కనపర్తిలో ప్రత్యేకాధికారి ఏవో వెంకట్రావు ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. గతంలో కనపర్తి, దాసరివారిపాలెం, తోపుపాలెం అన్నీ ఒకే పంచాయతీలో ఉన్నాయి. ఎన్నికల ముందు దాసరివారిపాలెం ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కొందరు కోర్టును ఆశ్రయించారు. దీంతో గత పంచాయతీ ఎన్నికలు జరగలేదు. ప్రస్తుత గ్రామ సభకు అందరూ అందుబాటులో లేరని, మరొకసారి నిర్వహించాలని షేక్ కరిముల్లా, కృష్ణమూర్తితోపాటు పలువురు అర్జీ అందజేశారు. ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానాలకు

ఎండ్లూరు(సంతనూతలపాడు): సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా వయోజన విద్య డీడీ జగన్‌మోహన్‌రావు సూచించారు. మండలంలోని ఎండ్లూరు అంబేడ్కర్ నగర్‌లో అక్షరాంధ్ర(ఉల్లాస్) సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్య ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వయోజన విద్య ఏపీవో సురేఖ, వెలుగు ఏపీఎం బాబూరావు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఉప తహసీల్దార్‌గా సుభానీ

సంతనూతలపాడు: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఎస్.ఎం.సుభానీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మద్దిపూడి మండలంలో సర్వే డీటీగా పనిచేస్తున్న ఆయన ఎస్ఎన్‌పాడు రెగ్యులర్ డీటీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఐ రామ్‌తేజ, పలువురు వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనను అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: సీఎస్ఆర్ క్వార్టర్స్ వెనుక సంగం పాలబూత్ ఎదుట వీధిదీపం వెలగడం లేదు. - స్థానికులు
✓: వెంటనే సిబ్బందిని పంపించి లైటును మరమ్మతులు చేయిస్తాం. - ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: రైల్వే స్టేషన్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కార్యాలయం సమీపంలో కేబుల్ వైర్ డిస్‌కనెక్ట్ అయి రాత్రిపూట కనిపించక వాహనదారులు పడిపోతున్నారు. - ఏకాంబరం బ్రహ్మయ్య, రైల్‌పేట
✓: సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. -ఏసయ్య, ఎంఈ

?: నాగులుప్పలపాడు మండలం నిడమానూరు చర్చి సెంటర్‌లో మురుగు కాలువ పూడికతో నిండింది. దీంతో నీరు ముందుకు సాగని పరిస్థితి. దోమలకు ఆవాసాలుగా మారడంతోపాటు దుర్వాసన వస్తుంది. - కసుకుర్తి మురళి, గ్రామస్థుడు
✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. -టి.రవికుమార్, ఎంపీడీవో

?: కొత్తపట్నం మండలం ఆలూరులో ఎంతో కాలం నుంచి విద్యుద్దీపాలు పనిచేయడం లేదు. రాత్రి సమయంలో రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బంది ఉంటుంది. -సుబ్బారావు, గ్రామస్థుడు
✓: పని చేయని వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం. -వేణుగోపాల కృష్ణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో

?: నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని పశువైద్యశాల సమీపంలో మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో మురుగునీరు ముందుకు సాగే పరిస్థితి లేకుండా పోయింది. - వెంకట్రావు, గ్రామస్థుడు
✓: వెంటనే పరిశీలించి కాలువలో పూడిక తీయిస్తాం. – రవికుమార్, ఎంపీడీవో

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, కొత్తపట్నం, నాగులుప్పలపాడు

సెలవు.. నైపుణ్యాల సాధనకు నెలవు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

కాస్త సమయం దొరికితే చాలు పిల్లలు సెల్‌ఫోన్‌కు అలవాటు పడిపోతున్న రోజులివి. ఇలాంటి పరిస్థితుల్లో ఖాళీ సమయాన్ని అదనపు నైపుణ్యాల సాధనకు ఉపయోగించుకుంటే వారి భవితకు సోపానంగా మారుతుంది. ఇందుకుగాను ఓ ఉపాధ్యాయుడు ముందుకొచ్చి పిల్లల్లో ప్రజ్ఞాపాటవాలను వెలికి తీసేందుకు తన వంతుగా కృషి చేస్తున్నారు. వారిలో పఠనాసక్తిని పెంపొందిస్తున్నారు. ఆయన చేస్తున్న కృషిని ఒకసారి తెలుసుకుందాం.

విద్యార్థులకు పుస్తక పఠనం గురించి వివరిస్తున్న మంచికంటి వెంకటేశ్వర్లు

మరో గ్రంథాలయ ఉద్యమం ద్వారా వివిధ జిల్లాల్లో సైకిల్ యాత్ర చేసి విద్యార్థి, యువతను జాగృతం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంచికంటి వెంకటేశ్వర్లు ఇప్పుడు విద్యార్థి వికాసానికి తోడ్పడే మరో కార్యక్రమం చేపట్టారు. పిల్లల్లో ప్రజ్ఞాపాటవాలను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో

ఉచిత కార్యశాల నిర్వహిస్తూ..

ముందుకు సాగుతున్నారు. సెలవు రోజుల్లో పిల్లల కోసం ఉచిత వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. ఒంగోలు నగరంలోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో కొన్ని రోజులుగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఉమ్మడి ప్రకాశంలోని పమిడిపాడు, జార్లపాలెం, కరవది తదితర ప్రాంతాలకు చెందిన పాఠశాల విద్యార్థులు హాజరవుతున్నారు.

నిపుణులతో వివిధ అంశాలపై శిక్షణ..

పిల్లల్లో ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాణిస్తారని ఉపాధ్యాయుడు మంచికంటి తెలిపారు. ప్రతిరోజు జరిగే కార్యశాలలో కొంతమంది నిపుణులతో వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. గ్రంథాలయ పుస్తకాలు ఎలా చదవాలి, చదివిన తర్వాత ఎలా విశ్లేషించుకోవాలి, కవితలు, కథలు ఎలా రాయాలి అనేది వివరిస్తున్నారు. చిత్రలేఖనం, ముఖ్యంగా పెంపకం, ఆరోగ్యంగా మాట్లాడటం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, కాగితాలతో బొమ్మలు తయారీ, టిల్ట్ ఆర్ట్ కార్యక్రమాలపై పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. ప్రతిభ కలిగిన పేద పిల్లలను భవిష్యత్తులో దత్తత తీసుకుని చదివించే ఆలోచన ఉన్నట్లు ఆయన చెబుతున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కొర్రపాటి సుధాకర్, నల్లూరి క్రాంతి, యూన్సీ, ఫ్రీడమ్ బర్డ్ మాల్యాద్రి, కె.చంద్ర, హర్షిణీ కళాశాల డీన్ ఆంజనేయులు, వేదశ్రీ పాఠశాల సిబ్బంది సహకారం అందిస్తున్నారని తెలిపారు.

ప్రశ్నలకు బదులిచ్చి.. బహుమతి పట్టి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా సోమవారం స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలు, జనరల్ నాలెడ్జి పై జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్.నాని ప్రథమ, పి.వెంకటసాయి ద్వితీయ, సీహెచ్ చమన్‌సాయి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్ఎం ఎం.రాధిక చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు

చలి నుంచి రక్షణకు దుస్తుల పంపిణీ

చీమకుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జడ్పీ సీఈవో చిరంజీవి సూచించారు. చీమకుర్తిలోని ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినులకు స్థానిక సబ్‌రిజిస్ట్రారు మురళీబాబు సమకూర్చిన స్వెట్టర్లను వారు పంపిణీ చేశారు. వసతి గృహంలో 170 మంది విద్యార్థినులకు వీటిని అందజేశారు. వసతి గృహం అభివృద్ధికి తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. సంక్షేమాధికారి అరుణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ రక్తనిధి అభివృద్ధికి చర్యలు

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తం కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 300 యూనిట్లు నిల్వలు చేయడానికి అవకాశం ఉన్నా, 100 యూనిట్ల నిల్వలు మాత్రమే ఉన్నాయన్నారు. స్టేట్ సీఈవో శ్రీమన్నారాయణ, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు ఎం.నరసింహారావు, సి.ఆంజనేయులు, ఏ.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

హమాలీల సమస్యలపై వినతి

ఒంగోలు గ్రామీణం: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ హమాలీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక సంతపేటలోని జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ.. హమాలీలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, వేతన ఒప్పందం అమలు చేయాలని కోరారు. అనంతరం పౌరసరఫరాల సంస్థ ఏఎం ఉషారాణికి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం నాయకులు బి.ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, YADAVALLI SAMBASIVA RAO S/O VENKATA RAO, residing at 45-124-204, near Park, Throvagunta, Ongle, Prakasam District - 523262, Andhra Pradesh, India. I am having Passport No. H1867842 at time my wife name is Mistakely Mensed YADAVALLI SUBHASHINI in My Passport hence I Concerned My wife name is ILLURI SUBHASHINI as Per Documents.

కుళాయి పన్ను వసూలుపై సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

కుళాయి పన్ను బకాయిలు రూ.8.50 కోట్లు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కార్పొరేషన్‌కు కుళాయి పన్ను బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోయాయి. వసూలుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించుకున్నారు. దీనిపై సోమవారం కమిషనర్ కె.వెంకటేశ్వరరావు రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల సిబ్బందితో ఆరు బయట సమావేశం ఏర్పాటు చేశారు. కుళాయి పన్ను బకాయిలు రూ.8.50 కోట్లకు చేరాయని, దానిలో పాత బకాయిలు రూ.7 కోట్లు పైగా ఉన్నట్లు తెలిపారు. ఈరోజు నుంచి స్పెషల్‌డ్రైవ్ చేపట్టాలన్నారు. సచివాలయ కార్యదర్శులతో బృందాలు ఏర్పాటు చేసుకొని పన్నులు వసూలు చేయాలని, అధిక పన్ను బకాయిదారుల కుళాయి కనెక్షన్లు నిలిపివేయాలని ఆదేశించారు. ఆస్తిపన్ను త్రైమాసికానికి ఇంకా రూ.50 లక్షలు వసూలు కావాల్సి ఉందన్నారు. సమావేశంలో రెవెన్యూ అధికారి విజయభాస్కర్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాకూ వంటొచ్చుగా!

ఒంగోలు, న్యూస్‌టుడే: హోంమంత్రిని అయినా.. నేను మహిళనే, నాకూ వంట చేయడం వచ్చునని వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. స్థానిక జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (డీపీటీసీ)లోని వంటశాలలో స్వయంగా గరిటె తిప్పారు. పోలీసు శిక్షణ కళాశాల(పీటీసీ)లో మహిళా పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించిన మంత్రి అనంతరం స్థానిక వెంగముక్కపాలెం వద్ద ఆధునికీకరించిన డీపీటీసీని సందర్శించారు. ఇక్కడ 198 మంది పురుష అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నారు. నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు, అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, కవాతు మైదానం, పరిసరాల గురించి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వివరించారు. అభ్యర్థుల వసతిగృహాలను సైతం మంత్రి పరిశీలించారు.

జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం వంటశాలలో గరిటె తిప్పుతున్న హోంమంత్రి అనిత, పక్కన మంత్రి స్వామి

మాజీ కౌన్సిలర్ మృతి

ఒంగోలు నగరం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పేలప్రోలు బ్రహ్మానందం (72) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని కర్నూలురోడ్డు మఠం బజార్‌లోగల స్వగృహం వద్ద ఉంచారు. సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. కర్నూలు రోడ్డులోగల బ్రహ్మంగారి దేవాలయం వ్యవస్థాపక ట్రస్ట్ సభ్యుడిగా ఉన్నారు. 1995-2000 మధ్య ఒంగోలు మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. భౌతికకాయాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, బీసీ గరటయ్య, తేదేపా నాయకులు సందర్శించి సంతాపం తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని తీవ్ర గాయాలు

మద్దిపాడు: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొలచనకోటకు చెందిన నన్నెపోగు రవీంద్రబాబు ద్విచక్ర వాహనంపై ఒంగోలు వస్తున్నారు. మద్దిపాడు మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన ఖాసిం తన ద్విచక్ర వాహనంపై అద్దంకి వైపు వెళుతున్నారు. మేదరమెట్ల వైపు వంతెన దాటిన తరువాత రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలుకాగా, హైవే అంబులెన్సులో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

చీమకుర్తిలో జూదరుల అరెస్టు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి శివారు కేఆర్‌కే సినిమాహాలు వెనుక నిరుపయోగంగా ఉన్న రేకుల షెడ్‌లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై సోమవారం దాడి చేసి ఆరు మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.63,200 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నెట్ ప్రాక్టీస్‌కు సర్వం సిద్ధం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: వైద్యవిద్యార్థుల క్రీడలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. మైదానంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రికెట్ పిచ్, ప్రాక్టీస్ నెట్‌లను సోమవారం ప్రారంభించారు. అవసరమైన క్రీడా సామగ్రి అందజేశారు. విద్యార్థులకు సరైన ఆటస్థలం లేక శారీరక, మానసిక ఉల్లాసానికి నష్టం వాటిల్లుతున్న తరుణంలో ఈ ఏర్పాట్లు ఉపయోగపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యకళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నెట్ వద్ద విద్యార్థులు, అధ్యాపకులు

శ్రీచైతన్య స్కూలులో విద్యార్థుల ప్రదర్శన

క్విస్ హైస్కూలులో ప్రాజెక్టులతో విద్యార్థులు

చీమకుర్తి: నంబరు 1729 ఆకారంలో బండ్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాల చిన్నారులు

గణిత మేధావికి ఘన నివాళి!

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నగరంలోని పలు విద్యా సంస్థల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. త్రోవగుంట జడ్పీ హైస్కూలులో విద్యార్థులు గణితం ఆకృతులతో ముగ్గులు వేశారు. హెచ్ఎం వెంకట్రావు, ఉపాధ్యాయుడు అంజిరెడ్డి పాల్గొన్నారు. ◗ లాయర్‌పేట శ్రీచైతన్య స్కూలులో విద్యార్థుల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఆర్ఐ అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ప్రదర్శనను ప్రారంభించారు. ◗ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు. ◗ క్విస్ హైస్కూలు, ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. హైస్కూలు విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ కమలేశ్వరి, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు గణిత దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

◗ చీమకుర్తి: బండ్లమూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు రామానుజం స్థిరాంకం 1729 ఆకారంలో కూర్చుని ప్రాముఖ్యత తెలియజేశారు. గాడపర్తివారిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థినులు గణిత ఆకారాలు, చిహ్నాలతో రంగవల్లులను తీర్చిదిద్దారు.

◗ మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1729 నంబరు ఆకారంలో విద్యార్థులు నిల్చుని నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◗ మైనంపాడు(సంతనూతలపాడు): మైనంపాడు డైట్ కళాశాల్లో ఛాత్రోపాధ్యాయులకు టీఎల్ఎం తయారీపై వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

◗ ఎండ్లూరు(సంతనూతలపాడు): మండలంలోని బొమ్మినేనివారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శేషిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డైట్ ప్రిన్సిపల్ సుబ్బారావు, అధ్యాపకులు

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు, న్యూస్‌టుడే: ఒంగోలులోని జిల్లా పోలీస్ సముదాయంలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని చెప్పారు. ఆయన బోధించిన ప్రేమ, క్షమాపణ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. కేకు కత్తిరించి చిన్నారులకు తినిపించారు. పోలీస్ అధికారులతో పాటు పాస్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. ◗ కొత్తపట్నం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎంపీడీవో శ్రీకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక గీతాలు ఆలపించి ప్రార్థనలు చేశారు. అనంతరం కేకు కోశారు. ఏవో కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ◗ ఒంగోలు నగరం: నగరంలోని మాంటిస్సోరి హైస్కూలులో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు క్రీస్తు జననం నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తెదేపా నాయకుడు గుర్రాల రాజ్‌విమల్, డైరెక్టర్ శబరీనాథ్, ప్రిన్సిపల్ నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ◗ చీమకుర్తి: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు కేకు తినిపిస్తున్న చిన్నారులు

పోరాటాలతోనే హక్కుల పరిరక్షణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యాంగంపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాడాలని ఓపీడీఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.రామ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఏఐ బీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఓపీడీఆర్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. దేశంలోని సంపదను తమ అనుకూల కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటుహక్కులను కాలరాస్తూ స్వతంత్ర సంస్థగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం తమ జేబు సంస్థగా మార్చుకున్నారని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపడంతోపాటు, ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతి నుంచి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రరావు, జిల్లా అధ్యక్షుడు గాలి సంగీతరావు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెలగని వీధి దీపం

చీమకుర్తి ప్రధాన రహదారిపై ఎన్నెస్పీ ఈఈ కార్యాలయం ఎదురుగా వీధి దీపం కొద్ది రోజులుగా వెలగడం లేదు. రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు వాపోతున్నారు. వెంటనే మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్యను వివరణ కోరగా.. వెంటనే మరమ్మతుల చేయిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, చీమకుర్తి

చెత్త.. వదిలేస్తే ఎలా..?

ఈ చిత్రం కొత్తపట్నంలోని పేదల కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలది. చెత్త తరలించే వాహనాలు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు ఇక్కడికి తీసుకొచ్చి పడేస్తున్నారు. దీంతో ఇటుగా పోవాలంటే దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అనేకసార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. . పట్టించుకోలేదని చెబుతున్నారు. వ్యర్థాలు కుప్పలుగా వేయడంతో పందులు, ఆవులు వచ్చి చెల్లా చెదురు చేస్తున్నాయి. దీనిపై పంచాయతీ అధికారులను వివరణ కోరగా.. వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, కొత్తపట్నం

ఆశగా వచ్చి.. నిరాశగా వెనుదిరిగి..!

దర్శి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రాణి 9 నెలల క్రితం భవన నిర్మాణ పనులు చేస్తూ జారి పడిపోయారు. వైద్యం చేయించుకున్నా.. కాళ్లు పనిచేయక చచ్చుబడిపోయాయి. వికలాంగ ధ్రువీకరణ పత్రంతో స్థానిక సచివాలయంలో పింఛను కోసం దరఖాస్తుతో వెళ్లగా వారు అర్జీ తీసుకోలేదు. దీంతో తమ ఊరి నుంచి నేరుగా ఆటోలో ఒంగోలు కలెక్టరేట్‌కు సోమవారం వచ్చి పీజీఆర్ఎస్‌లో అర్జీ అందజేశారు. అధికారులు పరిశీలించి దర్శి ఎంపీడీవో కార్యాలయానికిగాని, సచివాలయానికి గాని వెళ్లాలని చెప్పారు. దీంతో మళ్లీ ఆటోలో వెనుదిరిగి అక్కడికే వెళ్తున్నామని ఆమె భర్త నిరాశగా చెప్పారు. –ఈనాడు, ఒంగోలు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ 1. బాకా రమేష్ రెడ్డి, తండ్రి : మణి రెడ్డి, 2. బాకా మహేశ్వరి భర్త : రమేష్ రెడ్డి, ఒంగోలు వారు దిగువ షెడ్యూల్ ఆస్తిని 1. పెదపూడి సత్యనారాయణ, తండ్రి : వెంకటాచారి, అతని కుమారులు 2. శ్రీ పెదపూడి జవహరుచారి @ సత్యనారాయణచారి, 3. పెదపూడి రాధాకృష్ణామాచారి @ రాధాకృష్ణమాచారి వారికి హక్కు గల సదరు రిజిష్టర్డ్ విల్ డాక్యుమెంట్ నెం.BKIII-156/2015 ద్వారా హక్కు కలిగిన దిగువ షెడ్యూల్ ఆస్తిని తేది.15.07.2015 న 1. బాకా రమేష్ రెడ్డి, తండ్రి : మణి రెడ్డి, 2. బాకా మహేశ్వరి భర్త : రమేష్ రెడ్డి వారికి తేది.01.12.2025 న విక్రయ ఖరారు అగ్రిమెంటు ఒంగోలు వారికి విక్రయించినారు. షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు, తనఖాలు, క్లెయిమ్స్ ఉన్నచో ఈ పబ్లిక్ నోటీసు తేదీ నుండి 7 రోజులలోపు డాక్యుమెంటరీ రుజువుతో సహా క్రింది చిరునామాకు లిఖితపూర్వకంగా తెలియజేయమని అభ్యర్థించడమైనది అట్లు చేయని ఎడల సదరు ఆస్తి అన్ని అప్పుల నుండి విముక్తి పొందిందని పరిగణించబడుతుంది మరియు నా క్లయింట్ ముందుకు సాగుతారు మరియు నా క్లయింట్ దాని పరిణామాలకు బాధ్యత వహించరు.

షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్ఆర్ఓ, టి ఎస్ నెం.366, డి నెం.3-1-32, 4వ వార్డు, 4వ బ్లాక్, అద్దేపల్లి వీధి నందు 120 చ॥గ॥లు లేదా 15 గదులు విస్తీర్ణంలోని ఆర్‌సిసి భవనం గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 1080 చ॥అ॥లు, 1వ అంతస్తు విస్తీర్ణం 1080 చ॥అ॥లుతో కలదు. హద్దులు : తూర్పు : 8 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర : వర్షపు నీటి కాలువతో కూడిన ప్రహరీ గోడ మరియు బద్దెల శ్రీనివాసరావు గారి ఆస్తి, దక్షిణం : కూరపాటి రంగనాయకమ్మ గారి ఆస్తి, ఉత్తరం : 5 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డుతో పాటు ప్రహరీ గోడ.

తేది : 22.12.2025
ప్రదేశం: ఒంగోలు

ఎమ్. రహీం బేగ్, అడ్వకేట్
#110, వీధి నెం. 210, జిల్లా కోర్టు ఎదురుగా, మొయిన్ గేట్, ఒంగోలు. సెల్: 9440887186, 8639160757.

ఒంగోలు నగర పరిసర ప్రాంత ప్రజలకు, "బాంబేటెక్స్" వారి శుభవార్త

బాంబేటెక్స్
జంట్స్ క్లాత్ & కట్ పీసెస్ షోరూం

బాంబేటెక్స్ వారి క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో ఆఫర్.. ఆఫర్...

క్రిస్మస్ శుభాకాంక్షలు

Raymond Phant	1.30 cut	Rs. 500/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-
BSL Phant	1.30 cut	Rs. 500/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-
OCM Phant	1.30 cut	Rs. 500/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-.
Vimal Phant	1.30 cut	Rs. 350/-
Cotton shirt	1.60 Cut	Rs. 300/-

Cotton Shirt 1.60 Cut 2+2=4 Shits Rs. 1000/-

Special Offer Linen Cotton Shirt 1.60 Cut Rs. 600/-

మా కసమర్స్, శ్రేయోభిలాషులు మరియు మిత్రులకు, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొనీ ఎప్పటివలె మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాము.

సరికొత్త స్టాకు వచ్చియున్నది

BOMBAYTEX
GENTS CLOTH & CUT PIECES SHOW ROOM
SHOP NO. 134 & 135, S.B.M.C. ONGOLE.
PROP:- K.V. SUBBA RAO, CELL:- 9966003542

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామ కాపురస్తులు గొరిపిన వెంకటేశ్వర్లు గారి కుమారుడు శ్రీరామమూర్తి గారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలిజేయునది ఏమనగా..

నా క్లయింటు అయిన గొరిపిన శ్రీరామమూర్తి గారి తండ్రి గార్లైన శ్రీ వెంకటేశ్వర్లు గారికి మరియు హైమావతి గార్లకు నా క్లయింటు మరియు గొరిపిన సుబ్రమణ్యేశ్వరరావు, గొరిపిన హరినారాయణ, గుద్దంటి ఆదిలక్ష్మి మరియు గుండా లక్ష్మి శారద అను వారలు సంతానము కలదు కాగా నా క్లయింటు తండ్రి గారు నా క్లయింటు మరియు జాయింటు కుటుంబ నిధులనుండి కుటుంబ కర్తగా కొంత స్థిరాస్తిని కొనుగోలు చేసి సదరు స్థిరాస్తిని గురించి నా క్లయింటుకు మరియు కుటుంబసభ్యులకు ఏర్పడిన వివాదముల వలన నా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖలా ఆస్తిని గురించి నా క్లయింటు గారు భాగపంపిణీ కోసమని దావా దఖలు పరిచి యున్నారు. సదరు దావా నెం. 487/2022గా నమోదు కాబడి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు పెండింగులో ఉన్నది. అంతే కాకుండా దావా నిల్వా సమయములో ఎటువంటి లావాదేవీలు జరుపకుండా ఉండుటకు దఖలు పరిచిన ఐ.ఎ.నెం. 379/2022 నిల్వానందు కలదు. సదరు దావాను మధ్యపరిచి నా క్లయింటు కుటుంబ సభ్యులు వగైరాలు దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్మజూపుతున్నట్లు నా క్లయింటుకు తెలియవచ్చింది. కావున ఈ దిగువ షెడ్యూల్డు దాఖాల ఆస్తిని నా క్లయింటు దాఖలు పరిచిన దావా పెండింగులో ఉండగా ఎవరు ఎటువంటి లావాదేవీలు జరిపిన అట్టి లావాదేవీలు మా క్లయింటుకు గల జాయింటు హక్కును బద్ధపరచజాలవని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

షెడ్యూలు: నెం:1: ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామ సర్వే నెం. 821-14 య. 1-32 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: మా తాలూకు భూమి. దక్షిణం: కేశవరపు ఆదినారాయణ రెడ్డి పడమర: బొమ్మిరెడ్డి వీరారెడ్డి గారి భూమి. ఉత్తరం: మా తాలూకు భూమి. ఈ హద్దులలోని య. 1-32 సెంట్ల భూమి మాత్రమే.
నెం.2: ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామ సర్వే నెం. 821 -14 య. 1-32 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: మా తాలూకు భూమి. దక్షిణం: కేశవరపు ఆదినారాయణ రెడ్డి. పడమర: బొమ్మిరెడ్డి వీరారెడ్డి గారి భూమి. ఉత్తరం: మా తాలూకు భూమి. ఈ హద్దులలోని య. 1-32 సెంట్ల భూమి మాత్రమే.
నెం.3. ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు కార్పోరేషన్ పరిధిలోని సత్యనారాయణపురం ఏరియా ప్లాట్ నెం. 312.42 గదుల నివాస స్థలమునకు హద్దులు. సర్వేనెం. 108/1, 168/1. తూర్పు: వెంకటేశ్వరరావు గారి భూమి. దక్షిణం: రాధాకృష్ణయ్య గారి స్థలము పడమర: బొమ్మిరెడ్డి వీరారెడ్డి గారి భూమి. ఉత్తరం: రోడ్డు. ఈ హద్దులలోని య. 1-32 సెంట్ల భూమి మాత్రమే.

ఒంగోలు
తేది: 22-12-2025

సం/- రామకృష్ణ అవినీడి, B.A., B.L
అడ్వకేట్, ఒంగోలు

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం డిసెంబరు 23, 2025 5

జిల్లాలో అనుబంధాన్ని తెంచుకోలేం.. రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే తాము తీవ్రంగా నష్టపోతామని ఆ మండల వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్దకు చేరుకుని ధర్నా చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు చెన్ను అశోక్‌రెడ్డి, నాయకులు సురేశ్, సయ్యద్ తదితరులు రాపూరును తిరుపతి జిల్లాలో కలిపితే తలెత్తే సమస్యలను ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని కోరారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

గణిత మేధావికి ఘన నివాళి.. వివిధ పాఠశాల్లో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రామానుజన్ చిత్రపటాలను తీర్చిదిద్దడంతో పాటు 1729 ఆకారంలో కూర్చొని ఘన నివాళులర్పించారు. సీతారామపురంలోని కేజీబీవీ విద్యార్థినులు ఇలా ఆయన పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. – న్యూస్‌టుడే, సీతారామపురం

క్రమశిక్షణే.. పోలీసు జీవితానికి పునాది

శిక్షణ కానిస్టేబుళ్లను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ అజిత వేజెండ్ల

- ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు కానిస్టేబుల్ విధులు నేరాల నిరోధానికే పరిమితం కాదని, ప్రజల శాంతిభద్రతల నిర్వహణ కూడా ముఖ్యమైన బాధ్యతని ఎస్పీ అజిత వేజెండ్ల ఉద్బోధించారు. ఇటీవల కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి స్థానిక పోలీసు శిక్షణ కేంద్రంలో సోమవారం తొమ్మిది నెలల శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణే పోలీసు జీవితానికి పునాది అని, శిక్షణ కాలమే భవిష్యత్తు సేవలకు ఆధారమని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు పెద్ద సవాలుగా మారాయని, సాంకేతికతకు అనుగుణంగా శిక్షణ పొందాలన్నారు. శిక్షణకు 176 మంది రాగా.. వీరిలో 109 మంది విశాఖపట్టణం, 68 మంది తిరుపతి అర్బన్ నుంచి వచ్చారని వివరించారు. శిక్షణ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, డీటీసీ డీఎస్పీ గిరిధర్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, హోంగార్డు డీఎస్పీ ఎన్.వి.రమణ, ఏవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమస్యకు పరిష్కారం.. సంతృప్తే కొలమానం!

నిర్లక్ష్యం వహించిన వంద మంది సిబ్బందికి తాఖీదులు

కలెక్టరేట్‌లో అర్జీలు ఆన్‌లైన్ చేయించుకుంటున్న అర్జీదారులు

పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలు: 24,086

వాటిలో పరిష్కరించినవి	పెండింగ్	రీ-ఓపెన్
20,269	2,137	1,680

ప్రొసీజర్ లోపాలు (శాతాల్లో)

లోపం	శాతం
నేరుగా అర్జీదారుతో మాట్లాడకపోవడం	29.18
స్వయంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోవడం	37.53
రాంగ్ బ్లాక్, సంబంధం లేని ఎండార్స్ ఇవ్వడం	2.59
సమస్యను వివరించడానికి సమయం కేటాయించకపోవడం	1.74
విచారణ సక్రమంగా చేయకపోవడం	12.97
స్వయంగా చేయకుండా కింది స్థాయికి అప్పగించడం	14.38
తన పరిధిలోనిది కాదని తిరస్కరించడం	0.75

మొత్తం పరిష్కరించిన అర్జీలు	ప్రీ ఆడిట్ చేసినవి	గుర్తించిన లోపాలు
10,457	6044	2121

గ్రీవెన్స్ అనాలసిస్ (మార్చి నుంచి నవంబరు వరకు)

ఈనాడు, నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) అర్జీలపై నిరంతర నిఘా మొదలైంది. ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో) అధికారుల పర్యవేక్షణలో వంద మంది సిబ్బంది ఇప్పటికే ఆడిట్ ప్రారంభించారు. అనుసరణ విధానాల్లో లోపాలు(ప్రొసీజర్ ల్యాప్స్), అర్జీదారులతో ప్రవర్తించే తీరులో లోపాలు(బిహేవియర్ ల్యాప్స్)ను ప్రామాణికంగా తీసుకున్నారు. అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కారం చూపకపోవడం.. పరిష్కరించకుండానే అర్జీని మూసివేయడం.. అర్జీదారుడితో సక్రమంగా ప్రవర్తించకపోవడం తదితర కారణాలతో జిల్లాలోని 100 మంది జీఆర్ఏ(గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీ)లకు తాఖీదులు ఇచ్చారు. ఆడిట్‌లో భాగంగా సీఎంవో బృందం నేరుగా అర్జీదారుడితో మాట్లాడి.. అందిన సమాచారం ఆధారంగా ఈ చర్యలు చేపట్టారు.

మూడు దశల్లో ఆడిట్

సీఎంవో బృందం, జిల్లా స్థాయి అధికారులు, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి బృందం.. ఇలా మూడు దశల్లో ప్రతి అర్జీని ఆడిట్ చేస్తున్నారు. జీఆర్ఏ అర్జీని పరిష్కరించినట్లు పీజీఆర్ఎస్ పోర్టల్‌లో అధికారి లాగిన్‌కు అప్‌లోడ్ చేస్తారు. ఆడిట్‌లో భాగంగా అర్జీదారుడికి ఫోన్ చేస్తారు. పరిష్కరించకుండానే.. చేసినట్లు చూపితే.. ఆ అర్జీని రీ-ఓపెన్ చేసి, జీఆర్ఏ కంటే పై అధికారికి పంపి.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

జీఆర్ఏలకు సంబంధించి (శాతాల్లో)

కారణం	శాతం
సరిగా మాట్లాడకపోవడం	0.47
బెదిరించడం	0.05
లంచం అడగడం, తీసుకోవడం	0.09
రాజకీయ జోక్యం	0.09
ఇతర కారణాలు చెప్పడం	0.14

రైతేరాజు
మెట్ట పంట.. బెట్టకు రాకుండా ..6

వెంకటాచలం సీహెచ్‌సీకి జాతీయస్థాయి గుర్తింపు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. రాష్ట్రంలో రెండింటికే జాతీయ స్థాయి క్వాలిటీ సర్టిఫికెట్ లభించగా- పల్నాడు జిల్లా వినుకొండ, వెంకటాచలంకు చోటు దక్కింది. ఈ నెల 5న నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్(ఎన్‌హెచ్ఎస్ఆర్సీ) ఆధ్వర్యంలో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్‌క్యూఏఎస్) పరిశీలన జరిపింది. సేవల్లో నాణ్యత, రోగుల భద్రత, రోగుల్లో సంతృప్తిని పెంపొందించడం, సిబ్బంది సమన్వయం, డాక్యుమెంటేషన్ తదితర విభాగాల్లో మెరుగ్గా ఉండి.. 84.29 శాతం స్కోరు సాధించింది. ఆ క్రమంలోనే 'క్వాలిటీ సర్టిఫికేషన్'కు ఎంపికైందని నేషనల్ హెల్త్ మిషన్ ఏపీ డైరెక్టర్‌కు సమాచారం అందించారు. సర్టిఫికేషన్ ఇన్సెంటివ్‌గా రూ. 3 లక్షలు, మెయింటెనెన్స్ ఇన్సెంటివ్‌గా ఏటా రూ. లక్ష అందించనున్నారు. వెంకటాచలం సీహెచ్‌సీకి జాతీయ స్థాయి గుర్తింపు లభించడంపై కలెక్టర్ హిమాన్షుశుక్లా హర్షం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అభినందించారు. మిగిలిన ఆసుపత్రులు ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని సూచించారు. సీహెచ్‌సీలో సౌకర్యాల కల్పనకు రూ. 4 లక్షల సొంత నిధులు ఖర్చు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు పెల్లూరు శ్రీనితారెడ్డిని అభినందించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.. అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులు అన్ని అంశాల్లో మెరుగుపడ్డాయన్నారు.

సర్టిఫికెట్లు పోయాయా.. పొందండిలా!

దరఖాస్తు స్వీకరిస్తున్న సచివాలయ ఉద్యోగి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల ధ్రువీకరణ పత్రాలు పోగొట్టుకున్నారా! కంగారుపడొద్దు!! అవసరమైన అఫిడవిట్, పత్రాలు, చలానా సమర్పించి సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవడం ద్వారా వాటి నకళ్లను పొందొచ్చు. పదో తరగతి పత్రాల కోసం bse.ap.gov.in అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి డూప్లికేట్ ఎస్ఎస్‌సీ దరఖాస్తు ఆప్షన్ క్లిక్ చేసి.. అందులో వివరాలు నమోదు చేయాలి. లేదంటే.. గ్రామ, వార్డు సచివాలయాల్లో మిస్సింగ్ డాక్యుమెంట్స్ ఆప్షన్ ద్వారా రూ. 250 చలానా కట్టి దరఖాస్తు చేసుకోవాలి. మార్కుల లిస్ట్ పోయినట్లుగా పోలీసుల నుంచి ధ్రువపత్రం, రూ. 50 విలువైన స్టాంప్ పేపరుపై అఫిడవిట్ ఉండాలి. అనంతరం ఈ పత్రాలను సంబంధిత పాఠశాల హెచ్ఎం ద్వారా డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ వారికి పోస్టులో పంపిస్తే.. నెల రోజుల్లో మన నకలు మార్కుల లిస్టు వస్తుంది.

ఇంటర్ పత్రాల కోసం...

ఇదే వెబ్‌సైట్‌లో స్టూడెంట్ సర్వీసెస్‌లోకి వెళ్లి డూప్లికేట్ ఆప్షన్ ఎంచుకోవాలి. అందులో హాల్‌టిక్కెట్ నంబరు, పుట్టిన తేదీ, మెయిల్ ఐడీ నమోదు చేస్తే విద్యార్థి వివరాలు కనిపిస్తాయి. తర్వాత అఫిడవిట్, ప్రిన్సిపల్ సంతకం చేసిన దరఖాస్తును అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్‌లోనే చలానా కట్టి నమోదు చేస్తే అప్లికేషన్ వస్తుంది. మీ నంబరును ఎంటర్ చేసి.. అప్లికేషన్ స్టేటస్‌ను తెలుసుకోవచ్చు. నమోదు చేసిన పత్రాలు ఒక సెట్ చదివిన కళాశాలలో అందిస్తే.. 15 రోజుల తర్వాత డూప్లికెట్ సర్టిఫికెట్ వస్తుంది.

- డిగ్రీ, పీజీ ధ్రువపత్రాలు పోగొట్టుకుంటే.. సంబంధిత విశ్వవిద్యాలయానికి వెళ్లి డూప్లికెట్ మార్కుల లిస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెల రోజుల్లో నకళ్లు వస్తాయి.

కాలు లేదని కలత.. కానరాని మమత

జి.రాఘవులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అసలే అంతంత మాత్రం ఆర్థిక స్థితి. అనారోగ్యం వారి కుటుంబ పరిస్థితులను తల్లకిందులు చేసింది. ఓ అవయవాన్ని కోల్పోవాల్సి వచ్చింది. కుటుంబ నావను ముందుకు తీసుకువెళ్లేందుకు పింఛను మంజూరు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నామని కన్నీటిపర్యంతమవుతున్నారు.

తండ్రి కోసం చదువులకు స్వస్తి

నెల్లూరు నగరం వైఎస్సార్ నగర్‌కు చెందిన జి.రాఘవులు ఆటో నడుపుకొంటూ భార్య, ఇద్దరు పిల్లలను పోషించుకునేవారు. బిడ్డలు ఇద్దరినీ ఉన్నత చదువులు చదివించాలని కలలుగన్నారు. అంతలోనే పరిస్థితులు తారుమారయ్యాయి. మధుమేహం కారణంగా రాఘవులు కాలును 23 నెలల కిందట వైద్యులు తొలగించారు. వైద్య ఖర్చులతో పాటు కుటుంబ పోషణ భారంగా మారింది. పెద్ద కుమారుడు చదువు మానేసి కూలి పనులకు వెళుతున్నాడు. చిన్న కుమారుడు ఐటీఐ చదువుతున్నాడు. బిడ్డ తెచ్చే సంపాదన సరిపోక.. ఒక్కోసారి పస్తులు ఉండాల్సి వస్తోందని.. పింఛను అందించి ఆదుకోవాలని కన్నీటిపర్యంతమవుతున్నారు.

మూడేళ్లుగా తిరుగుతున్నా...

బద్దిపూడి రవిచంద్ర

పొదలకూరు మండలం అయ్యగారిపాలేనికి చెందిన బద్దిపూడి రవిచంద్రది నిరుపేద కుటుంబం. భార్యతో కలిసి కూలి పనులు చేసుకుంటూ.. అనారోగ్య పీడితుడైన కుమారుడిని పోషించుకునే వారు. అనారోగ్యం కారణంగానే మూడేళ్ల కిందట రవిచంద్ర కుడికాలు తొలగించారు. దాంతో పనులు చేయలేక మంచానికే పరిమితమయ్యారు. వృద్ధురాలైన భార్యనే రోజువారీ కూలి చేస్తూ భర్త, కుమారుడిని పోషిస్తున్నారు. కొన్నిసార్లు పస్తులు ఉండాల్సిన పరిస్థితి. దివ్యాంగుల పింఛను కోసం మూడేళ్లుగా తిరుగుతున్నా.. ఏ అధికారీ కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెన్‌కాక్ సిలాట్‌లో.. పతకాల యశస్వి

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య): చిరుప్రాయంలోనే పెన్‌కాక్ సిలాట్‌పై ఆసక్తి పెంచుకున్న నెల్లూరు నగరానికి చెందిన పొనుగోటి యశస్వి.. చక్కటి ప్రతిభతో జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. ప్రస్తుతం ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్న ఈ యువతి.. ఎనిమిదో తరగతి నుంచే గురువులు మనోజ్, విజయభరద్వాజ, షాహుల్, సోయబ్‌ల వద్ద శిక్షణ పొందారు. మెలకువలు ఒడిసిపట్టి.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు కొల్లగొట్టారు. 2024లో జిల్లా స్థాయి పోటీల్లో థాండింగ్, అదే ఏడాది డిసెంబరులో విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్ర అంతర్ పాఠశాలల ఛాంపియన్‌షిప్‌లో, కర్ణాటకలో జరిగిన నేషనల్ మోడరన్ కుమితే ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులోని తిరుచ్చిలో జరిగిన సౌత్‌జోన్ క్రీడల్లో రెండు, కర్ణాటక జరిగిన నేషనల్స్‌లో ఒక రజిత పతకం సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఈవెంట్‌లో రెండు బంగారు, సౌత్‌జోన్ పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించిన యశస్వి- అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే తన లక్ష్యమని చెబుతోంది.

కరెంటోళ్ల జనం బాట

నేటి నుంచి వారంలో రెండు రోజులు

జిల్లాలో విద్యుత్తు కనెక్షన్లు

రకం	సంఖ్య
గృహాలకు	9,11,425
వాణిజ్యం	1,08,849
వ్యవసాయం	1,60,000
పరిశ్రమలు	6,816
ఆక్వా	29,780
ఇతర	22,704
హెచ్.టి	682

కలెక్టరేట్‌లో గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు

నెల్లూరు(కలెక్టరేట్), సంగం, న్యూస్‌టుడే: మెరుగైన సరఫరా.. శాఖాపరంగా ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్తుశాఖ 'కరెంటోళ్ల జనం బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మంగళవారం నుంచి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

ప్రత్యేక యాప్‌లో నమోదు..

మంగళ, శుక్రవారాలు.. ఇలా వారంలో రెండు రోజులు ఒక సబ్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామాన్ని ఎంచుకుంటారు. ఏఈతో సహా అందరూ అక్కడికి వెళతారు. 11కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ లైన్లలో తీగలు వేలాడటం.. దెబ్బతినడం.. వాలిన, శిథిల స్తంభాలను గుర్తిస్తారు. వినియోగదారులతో మాట్లాడి.. ఇంకేమైనా సమస్యలు ఉన్నాయేమో తెలుసుకుంటారు. వాటిని ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతారు. తక్షణం పరిష్కరించాల్సినవీ పొందుపరుస్తారు.

నోడల్ అధికారి పర్యవేక్షణ

వాలిన స్తంభాలు, తీగలను సరిచేయడం.. చెట్ల కొమ్మల తొలగింపు తదితర సరఫరా అంతరాయాలను వెంటనే పరిష్కరిస్తారు. నూతన స్తంభాలు, తీగలు, ఇతర పరికరాలు, నియంత్రికల ఏర్పాటు ఆవశ్యకతను యాప్ ద్వారానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతారు. వారి నుంచి అనుమతులు తీసుకుని.. ముందుకు సాగుతారు. కార్యక్రమ సక్రమ అమలు కోసం డివిజన్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించారు. దీని ద్వారా విద్యుత్తు చౌర్యానికి సైతం అడ్డుకట్ట పడనుందని భావిస్తున్నారు.

భూ రికార్డులన్నీ.. ఒకే చోటకు!

జిల్లాలో పూర్తయిన డిజిటలైజేషన్ ప్రక్రియ

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలకు చెక్ పెట్టేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన దస్త్రాల డిజిటలైజేషన్ త్వరలో అందుబాటులోకి రానుంది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆన్‌లైన్‌లో పేర్లు మార్చడం.. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పేర్లపైకి మారడం.. ప్రైవేటు భూములను వివాదంలోకి తీసుకొచ్చిన సంఘటనలు లెక్కకు మించి చోటు చేసుకున్నాయి. వీటిని పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించినా.. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యం నెరవేరలేదు. దీంతో ఈ ఏడాది ప్రారంభంలో జిల్లాలో ప్రయోగాత్మకంగా రెవెన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టిన అధికారులు.. అక్టోబరు నాటికి పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇటీవల కలెక్టర్ల సదస్సులో అప్పటి కలెక్టర్ ఓ.ఆనంద్ వివరించడంతో పాటు ప్రస్తుతం అనంతపురంలోనూ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రత్యేక వెబ్‌సైట్‌లో...

ఇందుకోసం అప్పటి కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించారు. భూ రికార్డుల లైబ్రరీని తయారు చేసి.. ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చారు. సర్వే నంబరు మొదలు తాజా పరిస్థితిని తెలిపేలా అన్ని రికార్డులు ఆన్‌లైన్‌లో ఉంచారు. డైగ్లాట్, ఆర్ఎస్ఆర్, ఆర్‌హెచ్ కాపీ, 10(1), డీకేటీ రిజిస్టార్, ల్యాండ్ సీలింగ్ రిజిస్టార్, 1బీ, విలేజ్ మ్యాప్.. ఇలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలోకి మార్చి.. ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ టూల్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ఒకే వేదికపై తీసుకొచ్చారు.

సేవలు.. పారదర్శకం.. వేగం

ప్రస్తుతం గ్రామాల పరిధిలో.. సర్వే నంబర్ల వారీగా.. అడంగల్ మాత్రమే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటోంది. డైగ్లాట్, ఆర్ఎస్ఆర్, 10(1), విలేజ్ మ్యాప్‌నకు సంబంధించిన రికార్డులు వీఆర్వో వద్ద, ల్యాండ్ సీలింగ్ రిజిస్ట్రార్, డీకేటీ రిజిస్టర్(అసైన్డ్ భూములకు సంబంధించి) తహసీల్దారు కార్యాలయంలో ఉంటాయి. ప్రజలు సమస్యతో వెళితే.. ఆ రికార్డు లేదు.. ఆ దస్త్రం కనిపించడం లేదు. ఫలానా అధికారిని కలవండి అంటూ తిప్పుకోవడం పరిపాటిగా మారింది. డిజిటలైజేషన్ ప్రారంభించిన తర్వాత లాగిన్ అధికారులకు ఇవ్వనున్నారు. తద్వారా సమస్య పరిష్కారంలో వేగం.. పారదర్శకత పెరగడంతో పాటు రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండదని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

బకింగ్‌హామ్ కాలువనే చెరపట్టి.. కొందరి అత్యాశ బకింగ్‌హామ్ కాలువను కాలుష్య సాకారంగా మార్చుతోంది. గుడ్లూరు మండలం కర్లపాలెం శివారులో ఏకంగా కాలువనే చేపల చెరువుగా మార్చేశారు. రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో.. అటువైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు. అదే అదనుగా అక్రమార్కులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. – ఈనాడు, నెల్లూరు

బ్యూటీషియన్లు కావలెను
దర్గామిట్ట, రెయిన్ మాల్ లోని టుడేస్ బాస్కెట్ రిటైల్ స్టోర్స్ లో బ్యూటీషియన్ గా పనిచేయడానికి 35 సం.రాల లోపు వయస్సు, ఆకర్షణీయమైన ముఖ వర్చస్సు, కమ్యూనికేషన్ నైపుణ్యం, బ్యూటీ ఉత్పత్తుల పరిజ్ఞానము - వాటి వాడుకతో కల్గే లాభాల గురించి వినియోగదారులకు సవివరంగా తెలియజేసి ఉత్పత్తులను విక్రయించే నేర్పరితనం కల మహిళలు కావలెను.
బ్యూటీ ఉత్పత్తుల అమ్మకాలలో / బ్యూటీ పార్లర్‌లలో 2-3 సం.రాల అనుభవం కల్గి, షిఫ్ట్స్ లో పనిచేయ ఆసక్తి కల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతము, పి.ఎఫ్., ఇ.యస్.ఐ., మరియు వార్షిక బోనస్ అందించబడుతుంది.
ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఇంటర్వ్యూకొరకు 9121119545/7997733000/7997733111 సంప్రదించాలి.
స్థానికేతరులకు ఉచిత వసతి మరియు భోజనము కల్పించబడును.

బకాయిల భారం

కుళాయి పన్నుల చెల్లింపులో వెనకడుగు

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

నగర, పట్టణ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు స్థానిక సంస్థలు ఏటా రూ.లక్షలు వెచ్చిస్తున్నాయి. ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేసి శుద్ధ జలం సరఫరా చేస్తున్నాయి. నెల్లూరు నగరపాలకసంస్థ, కందుకూరు, కావలి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘాల్లో ప్రతినెలా నీటి వినియోగ ఛార్జీలు వసూలు చేస్తుంటారు. ఆ మేరకు కుళాయిదారులు నగరంలో నెలకు రూ.200, పట్టణాల్లో రూ.100 చొప్పున నీటి పన్ను చెల్లించాలి. అలా జరగకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా అభివృద్ధి కుంటు పడుతోంది.

నోటీసులిచ్చినా.. స్పందన కరవు

నగర, పురపాలక సంఘాల్లో ప్రజలు ప్రతి ఆరు నెలలకోసారి ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను చెల్లించాల్సి ఉన్నా అనేక మంది పట్టించుకోవడం లేదు. వ్యక్తిగత కుళాయిలు ఉన్న వారికి అధికారులు సకాలంలో నోటీసులు జారీ చేసి, పన్నులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా.. ఆశించిన స్థాయిలో వసూలు కావడం లేదు. కేవలం ఆస్తి పన్నే ఏటా చెల్లిస్తుండటంతో నీటి పన్ను బకాయిలు పేరుకుపోతున్నాయి.

ప్రత్యేక చర్యలు.. పన్నులు చెల్లించని వారికి అధికారులు నోటీసులు జారీ చేయడంతో పాటు కుళాయి కనెక్షన్లు తొలగిస్తున్నట్లు కమిషనర్ నందన్ తెలిపారు. ప్రత్యేక చర్యలు తీసుకుని పన్నులు వసూలు చేస్తామన్నారు.

నగర, పురపాలిక	కుళాయిలు	పన్ను (రూ.కోట్లలో)	వసూలు
నెల్లూరు	45,662	64.59	4.84
కందుకూరు	10,895	3.62	2.71
కావలి	6,061	3.48	2.61
బుచ్చిరెడ్డిపాలెం	4,902	68.07లక్షలు	51.06లక్షలు
ఆత్మకూరు	6,599	1.06	80.13లక్షలు

పుడమి మెచ్చగా. సాగు పచ్చగా

చేజర్ల, న్యూస్‌టుడే: రైతన్నలు పంథా మార్చారు. వినూత్న విధానాలు పాటిస్తూ సాగులో లాభాలు పండిస్తున్నారు. ఆ క్రమంలో ప్రకృతితో మమేకమవుతూనే.. సాంకేతికతను జోడిస్తూ.. మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనం.

అనారోగ్యం నుంచి ఆరోగ్యం వైపు

ఆహార కాలుష్యంతో తన కుటుంబ సభ్యులు అనారోగ్యంపాలవడం ఆ మహిళను ఆలోచనలో పడేసింది. అంతే.. అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా సేంద్రియ సాగులో అడుగు పెట్టారు అనంతసాగరం మండలం మేకావారిపల్లికి చెందిన పి.మమత. నాలుగు పశువుల సాయంతో.. తమకున్న 1.62 ఎకరాల్లో సాగు చేపట్టారు. జీవామృతం, పంచగవ్య, నీమాస్త్రం, ఐపీఎం విధానాలను అనుసరిస్తూ 1.42 ఎకరాల్లో వరి వేసి.. 60 బస్తాలకుపైగా దిగుబడి సాధిస్తున్నారు. 20 సెంట్లలో మిశ్రమ కూరగాయల సాగు చేపట్టారు. ఇంటి వాడకానికి పోను.. విక్రయాలు కూడా చేస్తూ ఆదాయం పొందుతున్నారు. తన తరహా సాగు పద్ధతులపై ఇతరులకూ అవగాహన కల్పిస్తున్నారు.

సాంకేతికత తోడు..

ఒక పంట సాధారణ పద్ధతిలో సాగు చేస్తే.. కాలం కలిసొస్తే లాభాలు.. లేకుంటే నష్టాలు. ఈ పరిస్థితికి చెక్ పెట్టారు చేజర్ల మండలం ఓబులాయపల్లికి చెందిన పరుచూరి రాజా. ఒకేసారి రెండు పంటలు వేయడంతో పాటు కలుపు సమస్య, నీటి ఎద్దడిని అధిగమించేలా సేద్యం చేస్తున్నారు. స్వల్పకాలంలో పండే తీగజాతి పండ్లు, కూరగాయలు, అనంతరం పండే పత్తిని కలిపి మిశ్రమ సాగు చేపట్టారు. బిందు సేద్యం, మల్చింగ్ విధానంలో ఒకేసారి దోస, పుచ్చ, పత్తి వేశారు. ఏడాదిలో ఎకరాకు రూ. రెండు లక్షల రాబడి సాధిస్తున్నారు. పంట కుంటతో నీటిని నిల్వ చేసి.. నీటి సమస్యను అధిగమించారు. తోటి రైతులకూ వాటిని వివరిస్తూ.. ప్రోత్సహిస్తున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

ఎండీఎంఏ కేసులో తేజ అరెస్టు!

ఈనాడు, అమరావతి: ఎండీఎంఏ కేసులో బెంగళూరు కాంటాక్టును ఇచ్చిన తేజను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు.. అరెస్టు సందర్భంగా మాచవరం స్టేషన్ నుంచి ఆదివారం పరారైన నిందితుడు రాజేష్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన తేజను సోమవారం ఉదయం అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చారు. రాజేష్‌కు బెంగళూరులో ఎండీఎంఏ సరఫరా చేసే వ్యక్తిని ఇతను పరిచయం చేశాడు. ఈ నేపథ్యంలో తేజను పోలీసులు విచారిస్తున్నారు. బెంగళూరు లింకులపై ఆరా తీస్తున్నారు. అరెస్టు అయిన నిందితులు వెంకట జగదీష్ కుమార్, అఖిలేష్‌లను సోమవారం కోర్టులో హాజరుపరిచారు. వీరికి న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితులను నెల్లూరులోని కేంద్ర కారాగారానికి తరలించారు.

● **దొరకని రాజేష్ ఆచూకీ:** పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.. బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన రాజేష్ ఆదివారం ఓ హోటల్‌లో డ్రగ్స్ తీసుకుంటుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు ఉపయోగించిన కారుతో సహా నిందితులను మాచవరం స్టేషన్‌కు తరలించారు. కారును స్టేషన్ వద్ద నిలిపే సమయంలో.. కారు తాళాలను పోలీసులు నిందితుడికి ఇచ్చి పక్కన పార్క్ చేయమన్నారు. ఇదే అదనుగా నిందితుడు కారులో పరారయ్యాడు. ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది కారును ఆపేందుకు ప్రయత్నించినా ఆగకుండా దూసుకెళ్లాడు. నిందితుడిని పట్టుకునేందుకు నాలుగు బృందాలు హైదరాబాద్, విశాఖపట్నం, నెల్లూరు, బెంగళూరు, తదితర ప్రాంతాల్లో వెతుకుతున్నాయి. ఇంకా ఆచూకీ దొరకలేదు. హోటల్‌లో రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో.. తమను వదిలిస్తే రూ.10 లక్షలు ఇస్తానని ఆశచూపించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అయినా అదుపులోకి తీసుకున్నారు.

● ఒక బృందం బుచ్చిరెడ్డిపాలెం వెళ్లింది. అక్కడ రాజేష్ ఇంటివద్ద, పరిసర ప్రాంతాల్లో విచారించారు. ఇంట్లో తల్లి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. ఓ సహాయకురాలి ఆసరాతో నెట్టుకొస్తోంది. తండ్రికి ఊళ్లోనే దుస్తుల దుకాణం ఉంది. ఊళ్లో అతని జాడ దొరకలేదు. హైదరాబాద్‌లో ఓసారి గంజాయి తాగుతూ రాజేష్ పోలీసులకు దొరికినట్లు తెలిసింది. జగదీష్ కుమార్, అఖిలేష్‌లతో స్థానికంగా ఇంకా ఎవరితో సంబంధాలు ఉన్నాయనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. నిందితుల ఆర్థిక లావాదేవీలు, సంబంధాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

● **మాచవరం పోలీసులపై సీపీ ఆగ్రహం..** అదుపులోకి తీసుకున్న తర్వాత స్టేషన్ నుంచి నిందితుడు పారిపోవడంపై సీపీ రాజశేఖర్‌బాబు.. మాచవరం పోలీసులను మందలించారు. నిందితుడిని వెంటనే పట్టుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకోనున్నట్లు టెలికాన్ఫరెన్స్‌లో సీఐ ప్రకాశ్‌పై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారని నిలదీసినట్లు సమాచారం. రాజేష్ పరారైనప్పుడు విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్‌ను బదిలీ చేసినట్లు తెలిసింది.

మోసాలపైనే అధికశాతం వినతులు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 143 మంది బాధితులు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎస్పీ అజిత వేజెండ్లకు అందజేశారు. ఫిర్యాదులు ఇలా.. ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని ఆత్మకూరుకు చెందిన శశి రెడ్డి అనే వ్యక్తి రూ.7లక్షలు తీసుకుని మోసం చేశాడని దుత్తలూరుకు చెందిన వ్యక్తి ఎస్పీకి వివరించారు. కడపకు చెందిన పోలు కొండారెడ్డి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.1.50లక్షలు తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆత్మకూరుకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు.

ఫొటోలు మార్ఫింగ్ చేసి..

ఓ వ్యక్తి ఇన్‌స్టాలోని వ్యక్తిగత ఫొటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా పంపించి వేధిస్తున్నాడని సంగానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. వ్యక్తిగత ఫొటోలు తీసుకుని కోరికలు తీర్చాలని, లేదంటే సోషల్ మీడియాలో పెడతానని చేజర్లకు చెందిన రిషి బెదిరిస్తున్నాడని అదే ప్రాంతానికి చెందిన మహిళ ఎస్పీకి విన్నవించారు. ఒంగోలుకు చెందిన ఖుద్దూస్ అనే వ్యక్తి తనకు భార్యాబిడ్డలు ఎవరూ లేరని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని తన వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు తీసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కావలి రెండో పట్టణ ప్రాంతానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.

● బుచ్చికి చెందిన చింతల కోటేశ్వర రావు తనతో నమ్మకంగా ఉంటూ గొర్రెలు విక్రయిస్తూ, కొనుగోలు చేస్తూ రూ.7లక్షల విలువజేసే గొర్రెలను తీసుకుని వెళ్లిపోయాడని, తనతో పాటు జలదంకి, కలిగిరి, బుచ్చికి చెందిన వ్యక్తుల దగ్గర రూ.కోటి విలువజేసే గొర్రెలను అపహరించుకుపోయాడని సంగానికి చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. తన కుమారుడు, కోడలు భోజనం పెట్టకుండా, ఆసుపత్రిలో చూపించకుండా ఆస్తి కోసం దౌర్జన్యం చేస్తున్నారని, జీవనోపాధి కోసం ఇచ్చిన పొలాన్ని సాగు చేసుకుంటున్నాడని వెంకటాచలానికి చెందిన వృద్ధ దంపతులు ఫిర్యాదు చేశారు.

వందశాతం నిధులు వినియోగించుకుందాం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో సమర్థంగా అమలు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై శాఖల వారీగా సమీక్షించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో సంక్షేమ పథకాలపై కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు జిల్లాకు మంజూరు చేస్తోందని తెలిపారు. వాటిని నూరుశాతం వినియోగించుకునేలా పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో డీఎఫ్‌వో మహబూబ్ బాషా, సీపీవో నరసింహారావు, జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారిణి సత్యవేణి, డీఈవో బాలాజీరావు, సమగ్ర శిక్షా ఏపీసీ వెంకటసుబ్బయ్య, డ్వామా పీడీ గంగాభవాని, హౌసింగ్ పీడీ మహేష్ పాల్గొన్నారు.

గుంతల మార్గం.. రాకపోకలు సాహసం

బోగోలు- చెంచులక్ష్మీపురం మధ్య ర.భ రోడ్డు ప్రమాదకరంగా తయారైంది. మట్టి రోడ్డుగా మారి..గుంతల మయమై ఏడాది కావస్తున్నా చక్కదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇక్కడ వాహనాలు నడపడం సాహసమే. దీన్ని కావలి ర.భ ఏఈ భరత్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. రూ.30 లక్షలతో ప్రతిపాదనలు పంపామని అనుమతి రాగానే రోడ్డు అభివృద్ధి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, బిట్రగుంట

న్యాయస్థానాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా కోర్టు పరిధిలో ఖాళీగా ఉన్న స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ (సెకండ్ క్లాస్) పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 6 ఖాళీలు ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను జనవరి మూడోతేదీ సాయంత్రం 5గంటలలోపు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో సమర్పించాలని సూచించారు. అర్హతలు, దరఖాస్తు విధానం జిల్లా ప్రధాన, సెషన్స్ న్యాయస్థానంలోని నోటీసు బోర్డులో పొందుపరిచినట్లు తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.12,811
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,02,488
వెండి గ్రాము :	రూ.218.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	156
లేయర్	118
బ్రాయిలర్స్	270
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	298
లేయర్ మాంసం	200

మెట్ట పంట బెట్టకు రాకుండా

డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి

యూరియా ద్రావణం పిచికారీ చేస్తున్న రైతు

సీతారామపురం, న్యూస్‌టుడే

జిల్లాలో మెట్ట పంటల సాగులో నీటి ఎద్దడి ఏర్పడితే పంటల ఎదుగుదల నిలిచిపోతుంది. దీనికి బెట్టను తట్టుకునే పద్ధతులను పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం పంటల ఉత్పత్తి విభాగం నిపుణులు డాక్టర్ కాసా కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ఎలా తీసుకోవాలో వివరించారు.

● **పంట వేయకముందు:** నేల రకం, లోతు, ప్రాంత వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. బెట్ట తట్టుకునే పంటల రకాలు ఎంచుకోవాలి. వేరుసెనగ, కంది, జొన్న, సజ్జ, ఆముదం, సెనగ, పెసర, మినుము, ఉలవలు, తెల్లకుసుమలలో బెట్టను తట్టుకునే రకాలు ఉన్నాయి. మెట్టప్రాంతాల్లో వాలుకు అడ్డంగా దున్ని సాళ్లలో నాటుకోవడం మేలు. దీంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది.

● **పంట వేసేటప్పుడు:** రుతుపవనాలు సకాలంలో వస్తే జూన్‌లో జొన్న, మొక్కజొన్న, కంది, వేరుసెనగ, పెసర వేసుకోవచ్చు. రుతుపవనాలు 20 రోజులు ఆలస్యంగా వస్తే ఆముదం, సజ్జ, పొద్దుతిరుగుడు, గోరుచిక్కుడు సాగు చేసుకోవచ్చు. మరింత ఆలస్యమైతే ఉలవలు, కొర్రలు మొదలగు పంటలు సాగు చేసుకుంటే మంచిది.

● భూమి లోతు, నేల సామర్థ్యాన్ని బట్టి పంటల దిగుబడి మారుతోంది. 5-15 సెం.మీ లోతు ఉన్న నేలల్లో జొన్న, సజ్జ, కంది, ఆముదం పంటలు మంచి ఆదాయాన్ని ఇస్తాయి. 15-30 సెం.మీ లోతు గల నేలలో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, పత్తి, గోరుచిక్కుడు మొదలగు పంటలు లాభదాయకం.

● తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలి. దీనికి కాప్టాన్ లేదా థైరమ్ లేదా కార్బండిజమ్‌తో.. అవసరమైతే రైజోబియం కల్చర్ పట్టించడం మంచిది.

● **పంటకాలంలో:** పంట విత్తిన 20 రోజుల్లో బెట్ట ఏర్పడితే 50-70 శాతం దాకా మొక్కల సాంద్రత తగ్గించుకోవాలి. ఆ ఖాళీల్లో అదే పంట విత్తనంతో తిరిగి వర్షాలు కురిస్తే విత్తుకోవాలి. ఒకవేళ మరింత ఆలస్యమైతే అదే ఖాళీల్లో ఉలవలు లాంటి వాటిని వేయాలి. రెండింటి సాళ్ల మధ్య నాగలి సాలు అడపాదడపా తీస్తే వర్షపు నీరు పడితే నిలవడానికి దోహదపడుతుంది. ఆపద తేమను బట్టి 1X2 శాతం యూరియా ద్రావణాన్ని మొక్కలపై పిచికారీ చేసుకోవాలి. ఆకుల్లో తేమశాతం తగ్గినా, బిరుసుగా ఉన్నా నీటిని పిచికారీ చేయాలి. గ్లైరిసిడియాను, ఎరువులతో సహా ఆకులు బెట్ట సమయంలో రెండు సాళ్ల మధ్య నేలపై పరిస్తే నేలలోని తేమ ఆవిరి కాకుండా కాపాడుకోవచ్చు.

రైతేరాజు

సమస్య- సమాధానం

ప్రశ్న: పంటలకు ముందుగా భూసార పరీక్షలు ఎక్కడ చేయాలి? -మాధవ, అల్లూరు

జవాబు: స్థానిక ఆర్‌ఎస్‌కేలో వ్యవసాయ సహాయకుడి ద్వారా చేయించుకోవచ్చు.

ప్రశ్న: పచ్చిరొట్ట ఎరువు పైరును ఏ దశలో దున్నాలి? -బాబు, అల్లూరు

జవాబు: పూత దశలో కలియదున్నాలి.

ప్రశ్న: జింక్ సల్ఫేట్‌ను పైరు మీద చల్లుకోవచ్చా? -పోలయ్య, అల్లూరు

జవాబు: దుక్కిలో వేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

ప్రశ్న: దుక్కి పిండి పైపాటుగా చల్లుకుంటే ఏమైనా సమస్యలు వస్తాయా? -వేణు, అల్లూరు

జవాబు: జింక్ లోపం వస్తుంది.

(రైతుల సందేహాలకు మండల ఏవో వెంకటేశ్వర్లు సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అల్లూరు

మామిడి ఇలా పండు

వింజమూరు, న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పులొస్తే పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో తేడాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వింజమూరు ఉద్యాన అధికారి షేక్ షహీల్ తెలిపారు.

కవర్ల వినియోగంతో.. కాయలు నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లు తొడగాలి. గాలి ఆడేలా ఉన్న పేపర్ లేదా ప్రత్యేకమైన కవర్లు వాడాలి. వీటితో పురుగుల నుంచి రక్షణ ఉంటుంది. కాయలపై పండు ఈగ, కాయ తొలుచు పురుగుల దాడిని సమర్థంగా అరికట్టవచ్చు. ఆంత్రాక్నోస్ వ్యాధులను తగ్గిస్తుంది. కాయలకు మంచి రంగు (ముఖ్యంగా ఎరుపు ఛాయ) రావడానికి దోహదపడుతుంది. పెరగడానికి సహాయ పడతాయి. తొక్క మృదువుగా ఉండి మచ్చలు లేకుండా నాణ్యమైనవిగా తయారవుతాయి.

రసాయన వినియోగం తగ్గింపు: కాయల మీద నేరుగా పురుగుమందులు చల్లే అవకాశం తగ్గుతుంది. దీంతో పండ్లు ఆరోగ్యకరంగా ఉంటాయి. **దిగుబడి పరిమాణం:** కాయలు ఆరోగ్యకరంగా పెరగడంతోపాటు బరువు గణనీయంగా పెరుగుతాయి. **రవాణాకు అనుకూలం:** ఎగుమతి నాణ్యత కలిగిన పండ్లను ఉత్పత్తి చేసేందుకు ఇది ఉత్తమమైన మార్గం.

తెగుళ్లపై అప్రమత్తం

పూమొగ్గ దశలో: చెట్లకు పూ మొగ్గలు వచ్చే సమయంలో తేనె మంచు పురుగు ఎక్కువగా ఆశిస్తాయి. పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు, మసి తెగులు కూడా సోకుతాయి. వీటి నివారణకు క్లోరోపైరిపాస్ 20 శాతం ఇ.సి. 2 మి.లీ, మ్యాంకోజెబ్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పచ్చి పూత దశలో: తేనె మంచు పురుగులు, ఆంత్రాక్నోస్, బూడిద తెగులు ఆశిస్తాయి. వీటి నివారణకు బుప్రోఫెజిన్ 2 మి.లీ + హెక్సాకొనజోల్ 2 మి.లీ+ అజాడిరక్టిన్ రెండు మి.లీ. చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

దొండ.. లాభాలు దండి

అల్లూరు, న్యూస్‌టుడే

దొండ సాగులో లాభాలు సాధించారు మండలంలోని పల్లిపాడుకు చెందిన రమణయ్య. ఆయనకున్న పొలంలో అర ఎకరంలో వేశారు. ప్రారంభంలో పెట్టుబడి ఎక్కువైనా తరువాత మంచి ఫలితాలు వచ్చాయి. రూ.లక్ష వరకు ఆదాయం పొందారు. ముందుగా పొలంలో సారవంతమైన ఎర్ర మట్టి తోలి చదును చేయించారు. గుంటూరు ప్రాంతం నుంచి తీగలను కొనుగోలు చేసి తీసుకొచ్చి పాదులు చేసి నాటించారు. తీగ సాగే వరకు కూలీలతో నీరు పోయించారు. తరువాత రాతి స్తంభాలతో పందిళ్లు వేయించారు. అవసరం మేరకు సూక్ష్మపోషకాలను పిచికారీ చేశారు. పాదుల్లో సేంద్రియ, రసాయన ఎరువులు వేశారు. పూత, పిందె దశల్లో వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకుని మందులు వాడారు. ప్రారంభంలో 60 నుంచి 100 కేజీల వరకు దిగుబడి వచ్చింది. బహిరంగ మార్కెట్లో కేజీ రూ.15 చొప్పున విక్రయించారు. మొత్తం మీద 10 టన్నుల వరకు దిగుబడి రాగా.. రూ.1.5 లక్షల రాబడి వచ్చింది. పెట్టుబడిగా రూ.50 వేలు పోను, నికరంగా రూ.లక్ష వరకు ఆదాయం మిగిలింది.

పంచాయతీలపై వెలుగుల పిడుగు

జాతీయరహదారులు ఏర్పడడంతో ప్రజలు సంతోషించారు. గ్రామాల కూడళ్లలో దీపాలు వేయడంతో రాత్రిళ్లు వాటి కాంతులతో వెలిగిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు గ్రామాలను కనుక్కోవడం సులభంగా మారింది. ఇంతవరకు బాగానే ఉన్నా విద్యుత్తు బిల్లులు చెల్లింపు సమస్యగా మారింది. ఆయా కూడళ్లలో వెలుగుల ఖర్చు పంచాయతీలే చెల్లించాలని జాతీయ రహదారుల అధికారులు చెబుతుండడం గ్రామ పాలనకు భారంగా మారింది.

జాతీయరహదారిపై దీపాల బిల్లుల చెల్లింపు!

బసినేనిపల్లి కూడలిలో వెలుగుతున్న దీపాలు

న్యూస్‌టుడే, సీతారామపురం

167బీజీ జాతీయరహదారి కావలి-సీతారామపురం మార్గంలో బసినేనిపల్లి, రంగనాయుడుపల్లి, పోలంగారిపల్లి, అయ్యవారిపల్లి, సంగసానిపల్లి, సీతారామపురం వద్ద దీపాలు ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో బసినేనిపల్లి వద్ద టోల్ ప్లాజా ఏర్పాటుచేసి టోల్‌ఫీజు వసూలు చేస్తున్నారు. అలాగే 167బి జాతీయరహదారి మైదుకూరు- సింగరాయకొండ మార్గంలో గంధంవారిపల్లి, గుండుపల్లి, బోడసిద్ధాయపల్లి, చిన్నాగంపల్లిలో దీపాలు వేశారు. ఈజాతీయ రహదారికి సంబంధించి ముత్తోలినగర్ తరువాత ప్రకాశం జిల్లా సరిహద్దులో టోల్ ప్లాజాలు ఏర్పాటుచేసి టోల్ వసూలు చేస్తున్నారు.

పల్లె పాలన ఎలా?

ఆర్థిక సంఘం నిధులు కరెంటు బిల్లుల చెల్లింపునకే సరిపోతే అభివృద్ధి పనులు ఎలా చేయాలని పంచాయతీల పాలకులు ప్రశ్నిస్తున్నారు. టోల్‌ఫీజు వసూలు చేస్తున్నందున వారే చెల్లించాలని సూచిస్తున్నారు. కలెక్టర్ స్పందించి బిల్లులు టోల్‌ప్లాజా నిర్వాహకులే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరుతున్నారు.

విద్యుత్తు శాఖ ఏఈ శ్రీహరి ఏమన్నారంటే : బసినేనిపల్లి నుంచి సీతారామపురం మార్గంలోని విద్యుత్తు లైటింగ్ వ్యవస్థ బిల్లులు పేరుకుపోవడంతో సరఫరా నిలిపివేస్తామని తెలపడంతో రోడ్డు నిర్మాణ గుత్తేదారు ప్రస్తుతం చెల్లిస్తున్నారు. సీతారామపురం చిన్నాగంపల్లి మార్గంలోని లైటింగ్ వ్యవస్థ బిల్లులు రహదారి గుత్తేదారు చెల్లిస్తున్నారు.

● **జాతీయరహదారి ఏఈ సుమన్ ఏమన్నారంటే :** లైటింగ్ వ్యవస్థ పంచాయతీలకు అప్పగించనున్నాం. వారే బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి గుత్తేదారు చెల్లించేలా చర్యలు తీసుకున్నాం.

పల్స్ పోలియో ఇంటింటి సర్వే

కొడవలూరు గిరిజనకాలనీలో పరిశీలిస్తున్న జేడీ కామేశ్వరప్రసాద్

బుచ్చిరెడ్డిపాలెం, కొడవలూరు, న్యూస్‌టుడే: చిన్నారులకు వేసిన పోలియో చుక్కలపై వైద్యారోగ్యశాఖ జేడీ కామేశ్వరప్రసాద్ తనిఖీ చేశారు. కొడవలూరు గిరిజనకాలనీలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వందశాతం పోలియోచుక్కలు వేయాలన్నారు. ఇళ్ల మార్కింగ్ పరిశీలించారు. బుచ్చి మండలం జొన్నవాడ ఎస్టీకాలనీలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి ఉమామహేశ్వరి పోలియోచుక్కలు సిబ్బంది వేయడంపై ఇంటింటి సర్వే చేశారు. వేసిన ఇళ్లను, వేయని గృహాలను తనిఖీచేసి వైద్యసిబ్బందికి పలు సూచనలిచ్చారు.

రెండోరోజు 4,461 మందికి..

నెల్లూరు(నవాబుపేట): పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండోరోజు సోమవారం వైద్య ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా 5,03,741 గృహాలను సందర్శించి 4,461 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. రెండు రోజుల్లో 97.63 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు డీఎంహెచ్‌వో సుజాత ప్రకటనలో తెలిపారు. మిగిలిన పిల్లలకు మంగళవారం వేయనున్నట్లు వివరించారు.

EENADU Classifieds JOBS

కోవూరు పడుగుపాడు, ITC కంపెనీ నందు పనిచేయుటకు గోడౌన్ ఇన్‌ఛార్జ్ & DOST వెహికల్ డ్రైవర్ కావలెను. Contact Number ✆ 63033 84090

ప్రముఖ కాస్మోటిక్స్ & హెర్బల్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ కొరకు అనుభవం కలిగిన మార్కెటింగ్ మేనేజర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్& లేడీ కౌన్సిలర్స్ కావలెను.7989048868

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు

ఇందుకూరుపేట: కారు అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన ఘటన ఇందుకూరుపేట మండలం యాగర్ల కూడలిలో ఆదివారం రాత్రి జరిగింది. నెల్లూరుకు చెందిన లీలాకృష్ణ, తరుణ్, మరో స్నేహితుడు కారులో బీచ్‌కు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో యాగర్ల కూడలి వద్ద కాలువలోకి వెళ్లింది. ప్రమాదంలో లీలాకృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం వారు కారు నుంచి బయటకొచ్చి తమ గృహాలకు చేరుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కారును బయటకు తీశారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై నాగార్జున తెలిపారు.

ప్రభుత్వం మారినా.. ఆగని వైకాపా దాడులు

బాధితుల ఆందోళన

కలెక్టరేట్ ఎదుట కొత్తపాలెం గ్రామస్థుల ఆందోళన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా.. వైకాపా అక్రమాలకు తెరపడటం లేదంటూ సోమవారం కలెక్టరేట్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జలదంకి మండలం కొత్తపాలెం బాధితులు లోకిరెడ్డి శ్రీదేవి, వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కలిగిరి మండలం గుడ్లదొనలో 1975లో కొనుగోలు చేసిన 12.62 ఎకరాల పట్టా భూములున్నాయని తెలిపారు. వాటిని ఆక్రమించేందుకు తరచూ వైకాపా నాయకులు ప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి వేధిస్తున్నారని ఆరోపించారు. పంటలు సాగుచేసిన వారం రోజులకు రాత్రి సమయంలో నాశనం చేస్తున్నారని వాపోయారు. పొలంగట్లను కొట్టి వేస్తున్నారని, పక్కనే ఉన్న అయిదు ఎకరాల అసైన్‌మెంట్ భూమిని ఆక్రమించారని తెలిపారు. వైకాపా నాయకులు అధికార బలంతో తప్పుడు పత్రాలు సృష్టించారని పేర్కొన్నారు. పక్కనే ఉన్న తమ పట్టా పొలాలను ఆక్రమించేందుకు వేధిస్తున్నారని, ముఖ్యమంత్రికి, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, హత్యాయత్నం కేసులు నమోదు చేసినా పోలీసులు వారిని అరెస్టు చేయడం లేదని తెలిపారు.

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ.. పోలీసులకు పురస్కారాలు

నెల్లూరు(నేర విభాగం) : ఈ ఏడాది విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు డీజీపీ కార్యాలయం డీజీపీ డిస్క్ కమెండేషన్ అవార్డులను సోమవారం ప్రకటించింది. జిల్లాకు చెందిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. వారిలో ఇద్దరు డీజీపీ సిల్వర్ డిస్క్, 13 మంది కాంస్య డిస్క్‌ను అందుకోనున్నారు.

● **డీజీపీ సిల్వర్ డిస్క్‌కు ఎంపికైన వారిలో..** సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ వారిస్, ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి మహిధర్ రెడ్డి ఉన్నారు.

● **కాంస్య డిస్క్‌కు..** నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ ఎస్సై ఎన్.శ్రీనివాస్ సింగ్, చిన్నబజారు ఏఎస్సై షేక్ రియాజ్ అహ్మద్, నార్త్ ట్రాఫిక్ ఏఎస్సై ఆవుల వరప్రసాద్, డీఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ చెరుకూరు రమేష్, సోమశిల హెచ్‌సీ బి.చిరంజీవి, సౌత్ ట్రాఫిక్ పీసీ అనిల్‌కుమార్, మహిళా పోలీసు స్టేషన్ పీసీ కె.శ్రీనివాసులు, అనంతసాగరం పీసీ జి.వీరేంద్ర, డీఎస్‌బీ పీసీ షేక్ జుబేర్ అహ్మద్, డీఎస్‌బీ పీసీ షేక్ వాజిద్, సైబర్ క్రైమ్ పీసీ దామవరపు లీలామోహన్, టెక్నికల్ సర్వీస్ హెచ్‌సీ బి.మురళీకృష్ణ ఉన్నారు.

నూతన సాంకేతికతపై పట్టు సాధించండి

వెంకటాచలం: నూతన సాంకేతికతపై యువ పరిశోధకులు పట్టు సాధించాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. విశ్వవిద్యాలయంలో 'అడ్వాన్స్‌డ్ డ్రగ్ డిస్కవరీ యూజింగ్, ఏఐ-ఎంఎల్, కంప్యూటేషనల్ టూల్స్' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న సర్టిఫికెట్ కోర్సును సోమవారం వీసీ ప్రారంభించి మాట్లాడారు. ఔషధాల పరిశోధన ప్రక్రియలో కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయన్నారు. వీటిని అందిపుచ్చుకుంటే తక్కువ సమయంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సునీత, ఆచార్య శర్మ, విజయానంద్ కుమార్ బాబు, సాయినాథ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాసరావు

ఎర్రచందనం రవాణాకు అడ్డుకట్ట

సీతారామపురం, న్యూస్‌టుడే : ఎర్రచందనం చెట్ల నరికివేత, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా నిఘా పెంచాలని ఉదయగిరి అటవీ శాఖ రేంజ్ అధికారి కుమార్‌రాజా సూచించారు. మండలంలోని పండ్రంగి బీట్‌ను సోమవారం పరిశీలించారు. బీట్ పరిధిలో ఏర్పాటుచేసిన వాచ్‌టవర్‌ను పరిశీలించారు. ఎర్రచందనం చెట్ల కొలతలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్వో కేవీ ప్రసాద్, ఎఫ్‌బీవోలు గౌతమ్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎర్రచందనం చెట్ల కొలతలు తీస్తున్న అధికారులు

విషం ఎక్కించుకొని యువకుడి బలవన్మరణం

వెంకటాచలం, న్యూస్‌టుడే: శరీరంలోకి విషం ఎక్కించుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెంకటాచలం సమీపంలోని అడవిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... కసుమూరు పంచాయతీ చింతలపాళేనికి చెందిన యువకుడు కడివేటి హేమంత్(21) నెల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో మత్తు విభాగంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి విధులకు వెళ్లిన యువకుడు సోమవారం ఉదయం ముగించుకొని ఆసుపత్రి నుంచి ద్విచక్రవాహనంలో నేరుగా వెంకటాచలం సమీపంలోని వ్యవసాయ మార్కెటింగ్ గోదాములు ఎదురుగా ఉన్న అడవిలోకి వెళ్లారు. వాహనాన్ని పక్కన నిలిపి తన మిత్రుడికి ఫోన్ చేసి మాట్లాడుతూనే సూది ద్వారా శరీరంలోకి విషం ఎక్కించుకున్నారు. మిత్రుడు ఎంతగానో వారిస్తున్నా వినకుండా అక్కడే కుప్పకూలారు. అటుగా వెళుతున్న స్థానికులు గుర్తించి హుటాహుటిన అక్కడికి వెళ్లి... చరవాణి తీసుకొని లైన్‌లో ఉన్న వ్యక్తికి విషయం చెప్పి, వెంటనే 108కు సమాచారమిచ్చారు. అప్పటికే మృతి చెందారని ధ్రువీకరించారు. సంఘటన స్థలంలో లభించిన సూది మందు సీసాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి మృతికి ప్రేమ వ్యవహారం కారణమని ప్రాథమికంగా తెలిసింది. పోలీసులు ఆ దిశగా విచారిస్తున్నారు.

మనస్తాపంతో యువకుడు..

కొండాపురం, న్యూస్‌టుడే: మనస్తాపంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి కొండాపురంలో చోటుచేసుకుంది. ఎస్సై జె.మాల్యాద్రి వివరాల మేరకు.. గ్రామంలో నివాసం ఉంటున్న మాచవరపు వెంకట్రావు అదే గ్రామానికి చెందిన రామినేని సురేంద్రతో డబ్బుల విషయమై ఫోన్‌లో వాదులాడుకున్నారు. వీరి సంభాషణలు విన్న వెంకట్రావు కుమారుడు **పృథ్వీ** (21) సురేంద్ర ఇంటికి వెళ్లగా.. లేడని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసి సురేంద్ర, చిట్టి ఫోన్ చేసి వెంకట్రావు, పృథ్వీని దూషించారు. దీంతో మనస్తాపానికి గురైన పృథ్వీ ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకున్నాడు. అనుమానం వచ్చి అతని తండ్రి తలుపు తీయబోగా రాలేదు. కిటికీ తీసి చూడగా ఫ్యానుకు వేలాడుతూ కనిపించాడు. తలుపు పగలగొట్టి కిందకు దించి 108 వాహనంలో వింజమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వెళ్లేసరికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సోదరి దగ్గరకు వెళ్లకుండానే మృత్యుఒడికి

గుడ్లూరు, న్యూస్‌టుడే: సోదరి ఇంటికి వెళ్లడానికి బయలుదేరిన యువకుడు మధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన మండలంలోని ఏలూరుపాడు వంతెన వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై వెంకట్రావు వివరాల ప్రకారం.. మర్రిపాడు మండలంలోని నందవరానికి చెందిన జయంపు దుర్గాప్రసాద్ (35) ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని చెల్లెలు ఇంటికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఏలూరుపాడులో వంతెన వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గుడ్లూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కందుకూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

అమ్మ ప్రేమ మరిచిపోలేక.. తనువు చాలించి

ఉలవపాడు: తల్లంటే ఆ కుమారుడికి ఎంతో అభిమానం. ఊపిరి ఆగేవరకు ప్రాణంగా చూసుకున్నారు. ఇటీవల ఆ మాతృమూర్తి ప్రాణాలు వదిలారు. దీన్ని తట్టుకోలేకపోయారు. మనోవేదనకు గురై బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈఘటన ఉలవపాడు మండలంలోని పట్టపుపాలెంలో జరిగింది. ఎస్సై సుబ్బారావు వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కె.శేషమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది. అప్పటి నుంచి కుమారుడు గోవిందు (64) మనస్తాపానికి గురయ్యారు. అదే దిగులుతో గత శనివారం పురుగుల మందు తాగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన అతని కుమారుడు ఏడుకొండలు వైద్యశాలకు తరలించారు. ఒంగోలులోని రిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu

కావలి
• కావలి • ఉదయగిరి • కందుకూరు

విల్సన్‌ను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

హెపటైటిస్ టీకాలిస్తా: విల్సన్

కావలి, న్యూస్‌టుడే: కామెర్ల వ్యాధి నిర్మూలనకు హెపటైటిస్ టీకాలను రెడ్‌క్రాస్ ద్వారా విద్యార్థులకు అందేలా చూస్తామని రాష్ట్ర తెలుగు సాంస్కృతిక అకాడమీ ఛైర్మన్ ఆర్డీ విల్సన్ ప్రకటించారు. సోమవారం పట్టణంలోని రెడ్‌క్రాస్ కేంద్రాన్ని సందర్శించారు. తలసీమియా చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. ర.భ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ పీజీ వరకు మాతృ భాషలోనే బోధన జరగాలన్నారు. తెలుగు సాంస్కృతిక అకాడమీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు లేఖలు రాశానన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు బ్రహ్మానందం, కంచర్ల మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండాయపాలెంలో రెవెన్యూ గ్రామసభ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో మంగళవారం వన్‌మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసీల్దారు ఎల్.రామ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: పట్టణంలోని వెంగళరావునగర్‌లో రోడ్డు పనులు చేశారు. కంకర కుప్పగా పోసి అలాగే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- రామిరెడ్డి, స్థానికుడు**
సమాధానం: వెంటనే బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. **- సాయిరాం, డీఈఈ, - కావలి పురపాలికం**
? పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్‌లో రేషన్ దుకాణం వద్ద రోడ్డుపై బురద చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించాలి. **- రాజేశ్, స్థానికుడు**
✓ విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకుంటాం. **- బషీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, - న్యూస్‌టుడే, కావలి**
? మండలంలోని తెట్టు గ్రామంలో తూర్పు వీధిలో వీధిదీపాలు వెలగడం లేదు. ఇబ్బందిగా ఉంది. **- ఫర్హాన్, స్థానికుడు**
✓ పరిశీలించి దీపాలు వెలిగేలా ఏర్పాటు చేస్తాము. **–మార్టిన్, పంచాయతీ కార్యదర్శి**

విజ్ఞానంలో మెరిసి.. పోటీల్లో గెలిచి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని స్నేహ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వీటిలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా డి.హిమేశ్, ఎం.దినేశ్, షేక్ ఖాదీర్ నిలిచారు. వారికి కళాశాల అధ్యాపకులు శివాంజనేయరెడ్డి బహుమతులు అందజేశారు.

ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థులు

● కందుకూరు పట్టణం: పట్టణంలోని ఓవీ రోడ్డులో ఉన్న శ్రీప్రతిభ జూనియర్ కళాశాలలో మువ్వా అలేఖ్య, పి.సాహితి, చేబ్రోలు జాహ్నవి విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల సీఈవో జయప్రకాశ్‌నారాయణ్, ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకురాలు శైలజ, ప్రసన్నకుమారి, కోటేశ్వరరావు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందిస్తున్న శ్రీప్రతిభ కళాశాల అధ్యాపకులు

● పట్టణంలోని కోటారెడ్డినగర్‌లో శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఎస్.కె.తౌసిఫా, సీహెచ్ హస్విత, ఎం.డి.మెహతాబ్ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, డీన్ బ్రహ్మయ్య, ఇన్‌ఛార్జి శివయ్య, గణిత ఉపాధ్యాయులు షెహనాజ్ బహుమతులు అందజేశారు.

విజేతలతో శ్రీచైతన్య పాఠశాల ఉపాధ్యాయులు

సంపద కానరాదు శుభ్రత పట్టదు

న్యూస్‌టుడే, బిట్రగుంట

పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రవేశపెట్టిన చెత్తతో సంపద తయారీ కేంద్రాలను గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. గ్రామాల్లో చెత్త వీటికి తరలించి ఎరువుగా తయారుచేయాలని ఆదేశించింది. దీన్ని గ్రామ స్థాయి అధికారులు తుంగలో తొక్కారు. దీంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. దోమలు ఉద్ధృతమవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

సంపద సృష్టి మాటలకే పరిమితమైంది. తడి, పొడి చెత్త సేకరణ మాయాజాలంగా మారింది. బోగోలు, విశ్వనాథరావుపేట పెద్ద పంచాయతీలతో పాటు మరో 14 చిన్న పంచాయతీల్లో కలిసి 50 వేల మంది జనాభా ఉన్నారు. కుగ్రామాల్లో సైతం రోడ్డు అంచుల్లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇక గ్రామాల్లో అంతర్గత రోడ్ల అంచుల్లో కూడా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే నెలకోసారి చెత్తకుప్పలు తొలగించి సంపద కేంద్రాలకు బదులుగా రైల్వే పరిసరాల్లో రోడ్ల వెంబడి వేసి తగలబెడుతున్నారు.

తయారీ ఒట్టిదే!

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. పంచాయతీల్లో మొక్కుబడిగా సేకరిస్తున్న చెత్త కూడా సంపద కేంద్రాలకు చేరడం లేదు. ఎక్కడ పడితే అక్కడ రోడ్డు అంచుల్లో వేసి తగలబెట్టడంతో లక్ష్యం దెబ్బతింటుంది. విశ్వనాథరావుపేట, కోవూరుపల్లి వంటి పంచాయతీల్లో సంపద కేంద్రాలే లేవు. ఇంటింటా రోజూ సేకరించాల్సిన తడి, పొడి చెత్త కార్యక్రమం జాడలేదు. పాలకులు స్పందించి ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

బోగోలు పంచాయతీ ఆవరణలో ట్రాక్టర్

ప్రైవేటు వ్యక్తుల సేవలో ట్రాక్టర్లు

పంచాయతీలకు కేటాయించిన చెత్త సేకరణ ట్రాక్టర్లు కొన్ని ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్నాయి. సొంతానికి వాడుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బోగోలు పంచాయతీలో ఒక ట్రాక్టర్ పాడై నెలలుగా ప్రాంగణంలోనే ఉంది. ఒకటి మాత్రమే ఉపయోగిస్తున్నారు. నాగులవరం, సీఆర్ పాలెం, జువ్వలదిన్నె, బిట్రగుంట పంచాయతీల్లో ఎనిమిది నెలల కిందట ట్రాక్టర్ ఇంజిన్లు మాత్రమే ప్రభుత్వం సమకూర్చింది. ట్రక్కులు కూడా ఇస్తే సద్వినియోగంలోకి వస్తాయన్న అభిప్రాయాలు ఉన్నాయి.

విచారించి చర్యలు తీసుకుంటాం

- సుబ్రహ్మణ్యం, బోగోలు ఎంపీడీవో

పంచాయతీలకు కేటాయించిన ట్రాక్టర్లు ప్రైవేటు వ్యక్తులు వినియోగిస్తున్నారన్న విషయం మాకు తెలియదు. విచారించి చర్యలు తీసుకుంటాం. సేకరించిన చెత్తను తగలబెట్టకుండా సంపద కేంద్రాలకు చేర్చి ఆదాయం చేకూరేలా కృషి చేస్తాం.

స్థలం ఆక్రమిస్తున్నారని పేదరాలి ఆవేదన

కావలి, న్యూస్‌టుడే: భర్త చనిపోగా.. కుట్టుమిషన్‌తో ఉపాధి పొందుతూ బిడ్డల్ని చదివిస్తున్నానని, ఇలాంటి దశలో తన స్థలం ఆక్రమణకు గురైందని పట్టణంలోని వైకుంఠపురానికి చెందిన పైడి సునంద వాపోయారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు ఈ విషయమై మొరపెట్టుకున్నారు. తన స్థలంలో అడుగుపెడుతుంటే కొందరు బెదిరిస్తున్నారని ఆరోపించారు. సర్వే చేసి తన స్థలంపై యాజమాన్య హక్కు కల్పించాలని తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందిని కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో స్పందించిన ఆర్డీవో పరిష్కారానికి హామీ ఇచ్చారు. వెంటనే సర్వే చేయాలని మండల అధికారులను ఆదేశించారు.

వడ్డెపాలెం హత్య కేసు నిందితుడి అరెస్టు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వడ్డెపాలెంలో సెక్యూరిటీ గార్డు హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఈ వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా టంగుటూరులోని పాతవడ్డెపాలెంలో ఈ నెల 16న వై.వెంకటరమణయ్య (55) దారుణ హత్యకు గురయ్యారు. ఆయన స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రెండేళ్లుగా సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. గతంలో సింగరాయకొండ, ముప్పవరంలోని పరిశ్రమల్లో కార్మికుడిగా విధులు నిర్వహించారు. కొండపి మండలం చాకిచర్లకు చెందిన తాతా ఏడుకొండలు మున్సిపల్ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సమయంలో వెంకటరమణయ్య పరిచయమయ్యారు. తరచూ వారిద్దరూ ఓ ఇంట్లో మద్యం తాగి నిద్రించేవారు. వెంకటరమణయ్య గతంలో ఏడుకొండలు వద్ద రూ.7 వేలు నగదు తీసుకున్నాడు. అప్పు చెల్లించమని నిలదీసినా స్పందించలేదు. ఈ నేపథ్యంలో గత మంగళవారం ఏడుకొండలు టంగుటూరు వచ్చి రమణయ్య ఇంట్లోనే భోజనం చేసి ఇద్దరూ నిద్రించారు. అర్ధరాత్రి ఏడుకొండలు గొడ్డలి, కత్తితో రమణయ్యపై దాడి చేయడంతో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం మృతుడి వేలుకున్న ఉంగరం తీసుకుని పరారయ్యాడు. ఈ కేసులో పోలీసులు ఆధారాలతో జరుగుమల్లి అడ్డరోడ్డు వద్ద ఆదివారం నిందితుడిని అరెస్టుచేసి విచారించగా నేరం చేసినట్లు అంగీకరించాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించారు. సత్వరం కేసును ఛేదించిన సీఐ హజరత్తయ్య, ఎస్సైలు నాగమల్లేశ్వరరావు, బి.మహేంద్ర, ఎం.మహేంద్రను ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా స్పందిస్తా

వింజమూరు, న్యూస్‌టుడే : గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 462 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త 5 జీ ఫోన్లు సోమవారం పంపిణీ చేశారు. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో పద్మజాకుమారి, సర్పంచి ఎన్.సుజాత, తెదేపా మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్‌ను కలిసిన ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కందుకూరును ప్రజల కోరిక మేరకు తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేలా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో చేపట్టిన దాదాపు రూ.200 కోట్ల విలువైన పనుల గురించి ఆయనకు వివరించారు.

అన్న క్యాంటీన్‌కు తుది మెరుగులు

వింజమూరు, న్యూస్‌టుడే : గ్రామంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేస్తున్న అన్న క్యాంటీన్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఇటీవల పరిశీలించారు. భవన నిర్మాణానికి రూ. 60 లక్షలు మంజూరయ్యాయి. గుత్తేదారు కాకర్ల గోవర్దన్ మాట్లాడుతూ ముందు వైపు టైల్స్ వేసే పనులతోపాటు తుది మెరుగులు దిద్దుతున్నామన్నారు.

వింజమూరులో అన్న క్యాంటీన్

అర్హులకు పింఛన్లు అందించాలి

సీతారామపురం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు కాలేదని ఎంపీపీ పద్మావతి ఆరోపించారు. గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అర్హులందరికీ పక్కాగృహాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం సూర్యప్రకాశరావుకు బంగారు పతకం

లింగసముద్రం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి ఫొటో పోటీలు నిర్వహించారు. వీటిలో మండలంలోని మొగిలిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.సూర్యప్రకాశరావు లంబాడీల జీవన శైలిపై తీసిన చిత్రానికి బంగారు పతకం దక్కింది.

మడుగు.. పడదే అడుగు

ఈ చిత్రం కావలి పట్టణంలోని తుపాన్‌నగర్ ప్రాంత శివారులోనిది. అధ్వానంగా తయారైన ఈ దారిలో రాకపోకలకు ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై కావలి పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్ స్పందిస్తూ వివిధ పద్దుల కింద రానున్న నిధులతో ఆ ప్రాంత సమస్యలు పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, కావలి

పైప్‌లైన్‌కు చిల్లు.. వీధంతా నీరు

మండలంలోని తురిమెర్లలో తాగునీటి పైప్ లైన్ దెబ్బతిని నీరు వృథాగా పోతోంది. దీంతో రహదారి బురదమయంగా మారుతోంది. గ్రామస్థులకు నీరు సరిగా అందడం లేదు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌ను వివరణ కోరగా వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

–న్యూస్‌టుడే, దగదర్తి

బోర్డు సరే.. వివరాలేవీ?

సీతారామపురం మండలంలోని బసినేనిపల్లిలో టోల్‌ప్లాజా ఏర్పాటుచేసి అయిదునెలలవుతుంది. అయినా ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలకు ఎంతమేరకు టోల్ వసూలు చేస్తున్నారో ఎక్కడా కనిపించడం లేదు. ఇందుకు బోర్డులు ఏర్పాటుచేసినా వాటిపై వివరాలు నమోదు చేయలేదు. దీంతో వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, సీతారామపురం

దెబ్బతిన్న రహదారి.. ప్రయాణం ఇబ్బందికరం

మండలంలోని కావలి- ఉదయగిరి హైవే నుంచి ఊటుకూరు, తక్కెళ్లపాడు వెళ్లే రహదారి చెరువుకుంట వద్ద అధ్వానంగా ఉంది. కొద్దిపాటి వర్షం పడితే వెళ్లేందుకు వీల్లేని విధంగా తయారవుతోంది. చెరువు ఊట రోడ్డుపై ప్రవహిస్తుండడంతో గోతులు రోజురోజుకీ పెద్దవవుతున్నాయి. ఈ విషయమై పీఐయూ ఏఈ మవేక్‌రెడ్డి మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, వింజమూరు

వ్యర్థాలు ఇలా.. నీరు పోయేదెలా?

సాగునీటి సరఫరా కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థ్యాలు వేయడంతో పంట పొలాలకు నీటి సరఫరా లేక రైతులు నష్టపోతున్నారు. అధికారులు ప్లాస్టిక్ పై నిషేధం విధించినా కాలువల్లో విచ్చలవిడిగా పడేస్తుండడంతో అల్లూరులోని కలుజు, సాగునీటి కాలువలు వ్యర్థాలకు నిలయంగా మారాయి. దీనిపై నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు స్పందిస్తూ వాటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అల్లూరు

మగువ.. సామాజిక తోవ

న్యూస్‌టుడే, కావలి

మహిళలు సామాజిక సేవలో తరిస్తున్నారు. వివిధ వ్యాపకాల్లో ఉంటూనే పేదలను ఆదుకుంటున్నారు. కొందరు విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు. మరికొందరు నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. మనసున్న మగువలుగా గుర్తింపు తెచ్చుకున్నారు పట్టణానికి చెందిన పలువురు మహిళలు.

విద్యాభివృద్ధిలో వైద్యురాలు

పట్టణానికి చెందిన ప్రసూతి వైద్యురాలు గొట్టిపాటి మాలినీదేవి పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నారు. పట్టణంలోని ముసునూరు పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయం ఆమె దృష్టికి రావడంతో అదనంగా మూడుగదులు నిర్మించారు. పేద పిల్లల చదువుకు తోడ్పడుతున్నారు. మూడు నెలలపాటు మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించారు. వైద్యసేవల్లోనూ ఇదే పంథా అనుసరిస్తున్నారు. పేద కుటుంబాలకు రూ.లక్షల్లో అవసరమైన సేవలందించారు. ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. నిరుపేదలకు ఉచిత వైద్యం చేస్తున్నారు.

ముసునూరు పాఠశాలలో నిర్మించిన అదనపు గదులు (అంతరచిత్రంలో)మాలినీదేవి

పేదలకు సరకులు అందజేస్తున్న శ్రీదేవి

పేదలకు అండగా మహిళాధికారి

మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న చేవూరు శ్రీదేవి పేద కుటుంబాలను ఆదుకుంటున్నారు. తుపాన్‌నగర్‌లో సంయుక్త సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేద కుటుంబాల్ని దత్తత తీసుకున్నారు. వీరికి ప్రతి నెలా నిత్యావసర సరకులు అందజేస్తున్నారు. యువత ఉన్నత విద్యాభ్యాసానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. మూడు సంవత్సరాలుగా ప్రతి నెలా రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఇలా ఖర్చు చేస్తున్నారు. కరోనా కాలంలో ఇళ్లలో ఉన్న వారికి ఆహారం అందించారు. పేదల ప్రాంతాల్లో తరచూ అన్నదానం చేసి ఆకలి తీరుస్తున్నారు.

నూతన ఉపాధి చట్టంపై వామపక్షాల నిరసన

నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి పేదల జీవనాన్ని దెబ్బతీస్తోందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య ఆరోపించారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా నూతన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీల నాయకులు ఎస్.ఎ.గౌస్, బి.సురేష్‌బాబు, ఆనంద్‌మోహన్, నాంచార్లు, మున్వర్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

నిర్వీర్యం చేస్తున్నారు

ఉదయగిరి : ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు వెంకటయ్య మాట్లాడుతూ పథకంతో దేశంలో కోట్లాది మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కొత్త చట్టంతో కూలీలకు పని దొరకదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

జలదంకి : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నూతనంగా చట్టాన్ని రూపొందించడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.మాల్యాద్రి ఆరోపించారు. నూతన బిల్లును రద్దు చేయాలని కార్మిక సంఘం నాయకులు జలదంకి బస్టాండ్ సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు.

ఉదయగిరి: నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కార్యక్రమంలో నాయకులు రావి మాల్యాద్రి, ఆంథోనీ బాబు, జి.మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య పాల్గొన్నారు.

శ్రీ కావలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), కావలి వారి కోర్టులో
I.A.No.112/2025
O.S.No.35/2025

బిట్వీన్
1) **కోనంకి పద్మజ**
భర్త గంగాధరరావు, వయస్సు 45 సం॥లు
2) **కోనంకి నాగశ్రీహరి**
S/o గంగాధరరావు, వయస్సు 27 సం॥లు
3) **కోనంకి నాగశ్రీధర్**
S/o గంగాధరరావు, వయస్సు 25 సం॥లు
అందరి నివాసం అనంతపురం టౌన్, అనంతపురం జిల్లా. ..పిటిషనర్లు/వాదులు

మరియు
వడ్లమూడి రాజేశ్వరరావు
..రెస్పాండెంట్ / ప్రతివాది

టు:
వడ్లమూడి రాజేశ్వరరావు
S/o లేట్ శ్రీరాములు, హిందువు, వయస్సు 62 సం॥లు, గన్నవరం గుంట గ్రామం, జలదంకి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు
యా నెంబరు దావాలో పిటిషనర్/వాది అయివున్నారు. రెస్పాండెంటుగా ఉన్నటువంటి మీకు కోర్టు ద్వారా సమన్లు జారీ కానందువలన పేపర్ పబ్లికేషన్ ద్వారా సదరు పిటిషన్ నందు మీకు నోటీసు నిమిత్తం **తే 05-01-2026**దినకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ దినము ఉదయం **10-30** గంటలకు శ్రీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసియున్నది. మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమునందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది: 05-01-2026
ఇట్లు: **యం.జ్యోతిరెడ్డి, ఎన్.వేణుబాబు**
పిటిషనర్ల తరఫు న్యాయవాదులు, కావలి.

వ్యక్తిపై కేసు నమోదు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన అమరావతి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసిరెడ్డి వెంకటరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి సోమవారం తెలిపారు. వెంకటరెడ్డి మద్యం తాగి తమ ఇంటిపైకి వచ్చి దూషిస్తూ, ఫోన్లు చేసి తమ కుటుంబ పరువు ప్రతిష్ఠలను దిగజార్చేలా వ్యవహరిస్తున్నారని అమరావతి ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశామన్నారు.

కారు, మోటారు బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణ శివారు సీతారామపురం మార్గంలో 167-బీజీ జాతీయ రహదారిపై కారు, మోటారు బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. వివరాల మేరకు... సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లికి చెందిన సురేష్, రవి మోటారు బైక్‌పై ఉదయగిరి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతున్నారు. ఈ క్రమంలో అదే మార్గంలో వెళుతున్న కారును వెనుక వైపు నుంచి ఢీకొట్టారు. దీంతో వీరికి గాయాలయ్యాయి. ఈసమాచారంతో 108 వాహన సిబ్బంది వచ్చి చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రగాయాలైన సురేష్‌ను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. పోలీసులు వివరాలు సేకరించారు.

జూదస్థావరంపై పోలీసుల దాడి

కావలి, న్యూస్‌టుడే: మండలంలోని సర్వాయపాలెం గ్రామ శివారులో జూదమాడుతున్నారన్న సమాచారంతో కావలి గ్రామీణ సీఐ రాజేశ్వరరావు, ఎస్సై బాజీబాబు ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అయిదుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ. 16,150 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఘనంగా గణిత దినోత్సవం

న్యూస్‌టుడే బృందం, కావలి, కందుకూరు, ఉదయగిరి: గణిత దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా గణిత మేధావి రామానుజన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. పలు పాఠశాలల్లో పోటీలు జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.

అంగన్‌వాడీలకు స్మార్ట్ ఫోన్లు.. కష్టాలకు చెల్లు

న్యూస్‌టుడే, కొండాపురం

మాతా శిశు సంరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. పలు పథకాలు అమలులో కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రతి పథకాన్ని ఆన్‌లైన్లో నమోదు చేయాల్సి ఉంది. ఇందుకు వీరు నానాఇబ్బందులు పడుతున్నారు. వీటికి స్వస్తి చెప్పేలా ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లు అందజేసింది.

గత వైకాపా ప్రభుత్వంలో 4జీ, తక్కువ స్టోరేజ్ ఉన్న ఫోన్లు ఇవ్వడంతో వీరు విధి నిర్వహణలో పడరాని పాట్లు పడ్డారు. సర్వర్, సిగ్నల్ తదితర సమస్యలతో వివరాలు వాటిలో నమోదు చేయడం ఇబ్బందిగా మారింది. సర్వేలు, వారి ఆన్‌లైన్ సేవల్లో జాప్యం నెలకొనేది. ఈ సమస్యలకు పరిష్కారం చూపేలా కూటమి ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంతో అంగన్‌వాడీ సేవలు స్మార్ట్‌గా మారనున్నాయి. 5జీ నెట్‌వర్క్ కలిగిన స్మార్ట్ ఫోన్లు అందించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్వహించే యాప్‌ల ద్వారా సర్వేలు వేగవంతంగా చేసేందుకు ఉపయోగంగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

ఎమ్మెల్యే సురేష్ నుంచి ఫోన్లు తీసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఉదయగిరి నియోజకవర్గంలో 8 మండలాలున్నాయి. వింజమూరు, ఉదయగిరిలో రెండు క్లస్టర్లున్నాయి. వీటి పరిధిలో సున్నా నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు సుమారు 7928 మంది, 1126 బాలింతలు, 1161 మంది గర్భిణులు ఉన్నారు. వీరికి ప్రతి నెలా సరకులు పంపిణీ తీరును పర్యవేక్షించేందుకు కేంద్రం పోషణ్ ట్రాక్, రాష్ట్ర ప్రభుత్వం బాల సంజీవని యాప్‌లు తీసుకొచ్చాయి. ముఖ ఆధారిత గుర్తింపు తప్పనిసరి చేసింది. కిశోరి వికాసం, మిషన్ వాత్సల్య, సఖి తాజాగా ప్రధానమంత్రి మాతృ వందన యోజన బాధ్యతలు వీరికే అప్పగించింది. వేలిముద్రలు, ఐరిస్ హాజరు, క్షేత్రస్థాయిలో వివరాలు నమోదు తదితర సందర్భాల్లో కార్యకర్తలు పడుతున్న కష్టాలకు 5 జీ స్మార్ట్‌ఫోన్లతో పరిష్కారం లభించింది.

నూరుశాతం ఫలితాల సాధనకు కృషి

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలో పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తహసీల్దారు రామ్మోహన్ పేర్కొన్నారు. పట్టణంలోని బీసీ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నూర్జహాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కలిగిరి, న్యూస్‌టుడే: గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా కలిగిరిలోని ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం హెచ్‌ఎం లక్ష్మీశ్రీ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లుకు సన్మానం చేశారు.

కిసాన్ డే శుభాకాంక్షలు
కావలి మండల పరిసర గ్రామాల రైతు సోదరులకు
రైతు దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ వెంకటేశ్వర రైతు డిపో
ఒంగోలు బస్టాండ్ ఎదురుగా, ట్రంకురోడ్డు, కావలి.
ప్రొ: టి. వెంకటసుబ్బయ్య & టి.బాబు

శివ ఏజన్సీస్
నటరాజయ్య కాంప్లెక్స్, ట్రంకురోడ్డు, కావలి.
ప్రొ: పి. శివప్రసాద్

శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్
షాపు నెం. 9, గవర్నమెంటు హాస్పిటల్ కాంప్లెక్స్, ఉదయగిరి రోడ్, కావలి.

వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వలేటివారిపాలెం మండలం, నలదలపూరు గ్రామ పంచాయతీ నందు గల నలదలపూరులో చిల్లకర్రను వేలంపాట ద్వారా **01-01-2026 నుండి 31-03-2026** వరకు మూడు నెలల కాలంలో కర్రను కొట్టుకొనుటకు వేలం పాట జరుపబడును. **తేది : 30-12-2025న మంగళవారం ఉదయం 11-00 గంటలకు** నలదలపూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు **10,000/-** ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. వేలంలో పాల్గొన్న హెచ్చు పాటదారునకు చిల్లకర్రను వేలంపాట ద్వారా కొట్టుకొనుటకు అనుమతించబడును. ఇతర వివరములకు నలదలపూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

ఇట్లు : సం/- **పంచాయతీ కార్యదర్శి** I/C,
నలదలపూరు గ్రామ పంచాయతీ, వలేటివారిపాలెం మండలం, S.P.S.R. నెల్లూరు జిల్లా

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

ఉపాధి హామీ పథకానికి తూట్లు

మనుబోలు, విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సమాధి కట్టేందుకు రంగం సిద్ధం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి వేదానం అన్నారు. మనుబోలు తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టి తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ● మోదీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రాం జీ బిల్లుకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విడవలూరులో కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో నగేశ్‌కుమారికి వినతిపత్రం అందజేశారు. ● కోవూరు పట్టణంలో సీపీఎం నాయకులు గండవరపు శేషయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దారు సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు.

వంతెన ఏర్పాటు అభినందనీయం

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని వీరాయపాళెం వెళ్లేందుకు చాలా కాలంగా ఇబ్బందికరంగా ఉన్న ప్రదేశానికి అడ్డంగా సమీపంలోని కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రాంకీ ఫౌండేషన్ సహకారంతో వంతెన ఏర్పాటు చేసి దీర్ఘకాలిక సమస్య పరిష్కరించారు. ఆ నిర్మాణాన్ని ఫౌండేషన్ అధ్యక్షుడు ఎంపీ రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వీరాయపాళెం ప్రాథమిక పాఠశాలకు ఎల్‌ఈడీ టీవీతో పాటు రెండు కంప్యూటర్లను సమకూర్చారు. నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

ఏఎస్‌పేట: అబాకస్ పోటీల్లో ఏఎస్‌పేట ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. జిల్లా స్థాయిలో జరిగిన జోనల్ లెవెల్-2లో జూనియర్స్ విభాగంలో లోహిత ప్రథమ స్థానంలో నిలవగా, అబాకస్ విభాగంలో జేషన్ లెవెల్-2 విభాగంలో సీహెచ్ విజ్ఞ ద్వితీయ స్థానం సాధించినట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి, హెచ్‌ఎం దొరస్వామిరెడ్డి తెలిపారు. మరో ఏడుగురు విద్యార్థులు ప్రతిభ చూపి ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు పేర్కొన్నారు.

క్విజ్ పోటీల్లో నెగ్గారు.. బహుమతులు పొందారు

కోవూరు, ఏఎస్‌పేట, పొదలకూరు, మనుబోలు, న్యూస్‌టుడే: కోవూరు, మనుబోలు, ఏఎస్‌పేట, పొదలకూరులో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్‌పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

● కోవూరులోని జేబీఆర్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ప్రదీప్(ప్రథమ), హర్షద్(ద్వితీయ), నాగరాకేశ్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ శ్రీహరి, సామాజికశాస్త్రం ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపిన వారికి కరస్పాండెంట్ లక్ష్మీధర్

● పొదలకూరు నాగార్జున హైస్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో పూర్ణచంద్ర(ప్రథమ), మహేందర్(ద్వితీయ), చేతన్ బాలాజీ(తృతీయ) స్థానాలు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీధర్ బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలతో కస్తూర్బా ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు

● ఏఎస్‌పేట కేజీబీవీ పాఠశాలలో జరిగిన పోటీల్లో చరిత (ప్రథమ), ప్రవలి (ద్వితీయ), మిథునశ్రీ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు జరీనా, ప్రభావతి, శ్రీవాణి, మాలిని, దైవప్రియ బహుమతులు అందచేశారు.

విజేతలతో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్, అధ్యాపకులు

● మనుబోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో హరిక(ప్రథమ), భవాని(ద్వితీయ), ఏడుకొండలు(తృతీయ) విజేతలుగా నిలిచారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శరత్‌బాబు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

తోటపల్లిగూడూరు, సంగం, న్యూస్‌టుడే: సౌత్‌ఆములూరులోని మోడల్ పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ క్రిస్మస్ పర్వదినం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు శుభ్‌దిన్ భోజనం ఏర్పాటు చేశారు. సంగంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో సందడిగా జరిగింది. బాలికలు పలు భక్తి గీతాలు ఆలపించారు. ఏసు క్రీస్తు జననాన్ని నృత్యరూపకంగా ప్రదర్శించారు.

సౌత్‌ఆములూరు పాఠశాలలో క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అధికారుల గైర్హాజరు.. విన్నవించినా పట్టించుకునేదెవరు?

అందరూ పాల్గొనాలని కలెక్టర్ ఆదేశిస్తున్నా బేఖాతరు

పరిశీలన

తోటపల్లిగూడూరులో పాల్గొన్న నలుగురు అధికారులు

ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు మండల కార్యాలయాల్లో పీజీఆర్‌ఎస్ కార్యక్రమం పక్కాగా జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. సోమవారం అన్నిశాఖల మండల స్థాయి అధికారులు హాజరుకావాలి. అయితే పాల్గొనేందుకు ఆసక్తి చూపడం లేదు. పదమూడుకుపైగా వివిధ శాఖల వారు రావాల్సి ఉన్నా నలుగురికి మించడం లేదు. ఎక్కువ మంది వందల రూపాయలు వెచ్చించి జిల్లా కేంద్రానికి వెళ్లి విన్నవిస్తున్నారు. అక్కడి అధికారులు పరిశీలించి మళ్లీ ఇక్కడికి పంపడంతో సమస్య మొదటికొస్తోంది. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

- న్యూస్‌టుడే, టీపీ.గూడూరు, విడవలూరు, కోవూరు, పొదలకూరు, వెంకటాచలం, సైదాపురం, రాపూరు

● తోటపల్లిగూడూరు మండలంలో ఎంపీడీవో, తహసీల్దారు మినహాయిస్తే మిగిలిన శాఖల అధికారుల హాజరు నామమాత్రంగా ఉంది. ముగ్గురు అధికారులు మాత్రమే హాజరైనా ఒక్క వినతి రాలేదు. కలెక్టరు కార్యాలయం నుంచి నాలుగు దరఖాస్తులు పంపించడం విశేషం. మండల స్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడంతో ఇక్కడ ఇచ్చేందుకు ఆసక్తి చూపక నెల్లూరు వెళుతున్నారు. ● పొదలకూరు మండలంలో మరుపూరు, తాటిపర్తి, బిరదవోలు తదితర గ్రామాల భూసమస్యలపై ఇప్పటికే హైకోర్టులో కేసులు జరుగుతున్నాయి. నాలుగు వినతులు వచ్చాయని తహసీల్దారు శివకృష్ణయ్య తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఏపీ స్వాన్ పని చేయకపోవడంతో స్క్రీన్‌పై జిల్లా అధికారుల లైవ్ కనిపించకపోవడంతో త్వరగా ముగించారు. మర్రిపల్లిలో ఇటీవల గ్రామ సభ నిర్వహించగా తొమ్మిది వినతులు రాగా ఏడింటిని పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ● సైదాపురం మండలంలో ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి కేవలం రెండు అర్జీలు మాత్రమే అందినట్లు తహసీల్దారు సుభద్ర తెలిపారు. కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు కాగా మరికొందరు మొక్కుబడిగా వచ్చి వెళ్లిపోయారు. వినతులకు పరిష్కారం లభించకపోవడంతో జిల్లా అధికారులకు తమ గోడును విన్నవించుకుంటున్నట్లు పలువురు అర్జీదారులు వివరించారు.

● విడవలూరులో తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల్లో నాలుగు వినతులు వచ్చాయి. విద్యుత్తు అధికారులు హాజరు కాలేదని తహసీల్దారు చంద్రశేఖర్ తెలిపారు. కోవూరు కార్యాలయంలో ఆరు వినతులు వచ్చాయని తహసీల్దారు సీహెచ్ సుబ్బయ్య పేర్కొన్నారు.

● రాపూరులో ఏడు వినతులొచ్చినా.. ఎక్కువగా భూసమస్యలే ఉన్నాయని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తహసీల్దారు లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. పెండింగ్‌లో ఏమీ లేవని పేర్కొన్నారు.

● వెంకటాచలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కల్పనతో పాటు, ఐసీడీఎస్, వెలుగు అధికారులు తప్ప మిగతావారు హాజరుకాలేదు. ముఖ్యశాఖ అధికారులు హాజరుకాకపోవడంతో కొందరు అర్జీదారులు వచ్చి వెళ్లిపోయారు. ప్రతి వారం ఇదే పరిస్థితి ఉంటుందని పలువురు పెదవి విరుస్తున్నారు. మొత్తం మూడు అర్జీలు రాగా వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించారు.

వెంకటాచలంలో అయిదుగురే...

రీ సర్వేతో భూమి కోల్పోయాం

చేజర్ల, న్యూస్‌టుడే: రీసర్వే లోపాల కారణంగా భూమిని కోల్పోతున్నామని నెర్నూరు గ్రామ రైతులు తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. సర్వేకు సంబంధించిన వివరాలను తనకు వివరించకుండా భూమి వివరాలు మార్చారని కొలపనాయుడుపల్లికి చెందిన ఏసీ సుబ్బారెడ్డి సోమవారం పీజీఆర్‌ఎస్‌లో వివరించారు. రీసర్వేకు పూర్వం తనకు 2.50 ఎకరాల భూమికి హక్కులుండగా, ప్రస్తుతం ఆ విస్తీర్ణాన్ని 1.92 ఎకరాలకు తగ్గించారని తెలిపారు. గ్రామంలో పలువురు రైతులు ఇదే సమస్యలపై తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశిస్తామని తహసీల్దారు ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు.

గణిత శాస్త్రవేత్తకు ఘన నివాళి

సంగంలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సంగం మండలం మర్రిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గణిత సూత్రాల ఆధారంగా మేళా నిర్వహించారు. ప్రధానంగా పంబన్ వంతెన పనితీరు గురించి చేసిన ప్రయోగం అందరినీ ఆకట్టుకుంది. విడవలూరు మండలం వావిల్ల జడ్పీ హైస్కూల్‌లో, విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, దామరమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అనంతసాగరం మండల పరిధిలోని గ్రంథాలయం, చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలలో, పొదలకూరు అమరావతి హైస్కూల్‌లో, ఏఎస్‌పేట లోని ఠాగూర్ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. చిలకలమర్రిలో పది మంది గణిత శాస్త్రవేత్తల ఫొటోలను ఆవిష్కరించారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో, కండలేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 106 ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. చేజర్ల లుంబినీ విద్యార్థులు 1729 ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు.

చిలకలమర్రిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చేజర్లలో లుంబినీ విద్యాలయంలో..

In The Court of the 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 830/2023
Kodavaluru Ramanaiah ... Plaintiff
Vs
Kunkala Rajaiah .. Defendant
NOTICE TO DEFENDANT
Kunkala Rajaiah
S/o K.Venkaiah,
R/o Sarvepalli Village,
Venkatachalam Mandalam,
SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది. 9-1-2026న వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీరం నవీన్‌కుమార్, M.A., LLB., వాది తరఫు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the I Addl. Senior Civil Judge, Nellore.
I.P. No. 66 / 2023
Kukati Srinadh Reddy .. Petitioner
Vs
1. Devarakonda Prabhavathi and 2 others .. Respondents
Notice to 1st Respondent
Devarakonda Prabhavathi
W/o Late Mohan,
resident of Ramapuram Village, Kodavaluru Mandal, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనరు 1, 2 రెస్పాండెంట్లును ఇన్‌సాల్వెంట్స్‌గా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంట్ 3వ రెస్పాండెంట్ పేరిటకి వ్రాసి ఇచ్చిన రిజిస్టర్డు విక్రయపత్రం తేది: 15-06-2023, డాక్యుమెంటు నెం. 7969/2023రును రద్దు పరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో I.P. దాఖలు చేసియున్నారు. సదరు I.P. లో మీకు నోటీసు నిమిత్తం తే: 30-12-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.ఉమా మహేశ్వర్, B.Com., B.L., పిటిషనరు తరఫు అడ్వకేట్, నెల్లూరు.

దుర్వాసనతో సతమతం

పడుగుపాడు ప్రధాన రోడ్డు నుంచి జమ్మికుంట, వాగుకట్ట, ధాత్రి హోమ్స్‌కు వెళ్లే మార్గంలో పలు స్థిరాస్తి వెంచర్లు వేశారు. లోతట్టు ప్రాంతంలో ఉండడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన, దోమల బెడద ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్థల యజమానులకు నోటీసులిచ్చి చర్యలు తీసకోవాలని విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

బస్సులు రాక విద్యార్థుల అగచాట్లు

ఏఎస్‌పేటలోని మోడల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోంది. ఆత్మకూరు, నెల్లూరు నుంచి వచ్చే బస్సులు పాఠశాల వేళల్లో బస్టాండు నుంచి పాఠశాల వరకు వచ్చి వెళ్లేవి. అయితే పది నెలల నుంచి బస్సులు రావడం లేదు. అప్పటి నుంచి రోజూ నడిచి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పాఠశాల వరకు నడపాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. - న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట

తొలగని నీరు.. దోమల బెడద

కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంలోని లేఅవుట్లలో వర్షపు నీరు తొలగకపోవడంతో దోమలు ప్రబలుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లేఅవుట్లలో నీరు పోయే మార్గం లేక పేరుకుపోయింది. పంచాయతీ అధికారులు పరిశీలించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

రోడ్డుకు మరమ్మతులు చేయరూ?

పొదలకూరు రామ మందిరం వీధిలోని రోడ్డు కంకర తేలిపోయి ప్రమాదాలకు సూచికగా మారింది. కూడలి ప్రాంతం కావడంతో వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. రాత్రి సమయాల్లో ఆ మార్గంలో వచ్చే వాహనదారులు గుర్తించక అదుపుతప్పి పడుతున్నారు. కొన్ని నెలలుగా అధ్వానంగా ఉందని అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు విన్నవిస్తున్నారు - న్యూస్‌టుడే, పొదలకూరు

మహారాజశ్రీ కోవూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 3 / 2024
O.S.No. 98 / 2018
Purini Srinivasulu .. D.Hr.
Vs
Chennareddy Radhamma .. J.Dr.
వేలం ప్రకటన
పై నెంబరు E.P. లోని డిక్రీహోల్డరు తన డిక్రీ బాకీని వసూలు నిమిత్తం దాఖలు చేసిన E.P.లో ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తే: 9-01-2026దిన పై కోర్టువారు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గం॥ల లోపు వేలం వేయబడును. పాటదారులు పాట పెట్టుకోవలెను.
SCHEDULE
Nellore District, Regn. Kovuru Sub-Registration, Kovur Mandal, Inamadugu Gram Panchayat and Village in S.No. 423/B an extent of Ac. 0-35, an extent of Ac. 0-40 in S.No. 423/C total Ac. 0-75 in which vacant site in 4th ward, Gaatram Street, vacant site near door No. 4/51 bounded on East: Avula Kasturaiah site to some extent, Bhagavatula Sanjeevaiah site to some extent (39 feet) South: Purini Jayachitra site (56 feet) West: 14 feet width road (56 feet) North: Rajyam Krishnaiah, Venkata Ramanaiah and others houses (38 feet 9 inches)
Within these boundaries an extent of 30 ankanams or 240 sq. yards or 200.70 sq. meters site with all right of ways and easementary rights.
Market Value Rs. 3,12,000/-
DHR Value Rs. 6,00,000/-
అమీనా Value Rs. 7,80,000/-
P.Sunil Kumar, B.L., I.R.P.M.
Advocate, Kovur, Nellore Dist.,

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగం మండలం దువ్వూరులో దువ్వూరమ్మ ఆలయానికి వెళ్లే మార్గం బురదమయంగా మారింది. - రమేశ్, దువ్వూరు
సమాధానం : మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. -హమీద్, ఈవో
? తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీ పాతపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తి అధ్వానంగా మారింది. - స్థానికుడు
✓ బాగు చేస్తాం - రమేష్, పీఆర్ ఏఈ
? తోటపల్లిగూడూరు మండలం రావూరివాకం డ్రిగ వద్ద రోడ్డుపక్కనే పేడదిబ్బలు వేస్తున్నారు. - మదన్, స్థానికుడు
✓ తొలగిస్తాం.- ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి
? మర్రిపాడు మండలం ఏపిలగుంటలో అంగన్వాడీ సమీపంలోని చేతిపంపు గత కొన్ని నెలలుగా మరమ్మతులకు గురైంది. - ఓబుల్‌రెడ్డి
✓ బాగు చేస్తాం-కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ
? పొదలకూరు రూరల్‌లోని మరుపూరులో వీధిదీపాలు వెలగడం లేదు- చెంచయ్య
✓ సరిచేయిస్తాం. -వహీదా, పంచాయతీ కార్యదర్శి
? అనంతసాగరం మండలం బి.అగ్రహారంలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. -లక్ష్మయ్య
✓ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. -తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

పోలియో చుక్కల నిర్వహణ పరిశీలన

దువ్వూరులో బాలుడికి వేసిన గుర్తును పరిశీలిస్తున్న అధికారులు

సంగం, ఏఎస్‌పేట, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా హైరిస్క్ ప్రాంతాల్లో అమలు గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి సురేష్‌కుమార్, జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలితో కలసి వెంగారెడ్డిపాళెం, దువ్వూరు, జెండాదిబ్బలోని గిరిజన కాలనీల్లో పరిశీలించారు. పోలియో చుక్కలు వేయించున్న బాలల వేలిపై ముద్రలను పరిశీలించి నిర్ధారించారు. పోలియో చుక్కల మందు ప్రయోజనం గురించి అవగాహన కల్పించారు. ఏఎస్‌పేట, చిరమన పీహెచ్‌సీల పరిధిలో ఏడీఎంహెచ్‌వో పరిశీలించారు. చందులూరుపాడు గ్రామంలో ఇటుక బట్టీల వద్ద గిరిజనుల పిల్లల వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేశారు.

తిరుపతి జిల్లాలో కలిపితే నీటి సమస్యలు

కలువాయి: ర్యాలీలో పాల్గొన్న నాయకులు

కలువాయి, సైదాపురం, రాపూరు, న్యూస్‌టుడే: కలువాయి మండలాన్ని నెల్లూరులోనే కొనసాగించాలని వైకాపా ఆధ్వర్యంలో కలువాయిలో ర్యాలీ నిర్వహించారు. సోమవారం బస్టాండ్ కూడలిలో నిర్వహించిన సమావేశంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ సమస్య వచ్చినప్పుడు అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జిల్లాలోనే ఉండేలా చూశామన్నారు. తిరుపతి జిల్లాలో కలపడంతో నీటి సమస్యలు తలెత్తుతాయన్నారు. సైదాపురంలో ఐకాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలు ఏడు రోజు కొనసాగాయి. రాపూరు రెవెన్యూ కార్యాలయం ఎదుట దీక్ష మూడో రోజుకు చేరింది.

హత్య కేసులో మహిళ ఆచూకీ గుర్తింపు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలంలోని కోనరాజుపల్లె పంచాయతీ గుంటికాడిపల్లె శివారులోని మామిడి తోటలో ఆదివారం హత్యకు గురైన మహిళ సమాచారాన్ని పోలీసులు సోమవారం గుర్తించారు.. రాజంపేట మండలం కొల్లావారిపల్లెకు చెందిన ఈశ్వరమ్మ(40) వెంకటంపల్లెలో నివాసం ఉంటున్నారు. ఆమె మొదటి భర్త వెంకటసుబ్బయ్య మృతి చెందగా నాలుగేళ్ల క్రితం పొదలకూరుకు చెందిన వెంకటేశ్‌తో పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మామిడి తోటలో కాపలా కోసం ఇద్దరూ వచ్చారు. ఈ క్రమంలో గుడిసెలో ఉన్న ఈశ్వరమ్మ హత్యకు గురైనట్లు వివరించారు. పరారీలో ఉన్న వెంకటేష్ కోసం గాలింపు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాసులు వివరించారు.

గ్రామీణ విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

కోవూరు, విడవలూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు. వసతులు లేకున్నా ఆసక్తితో నిత్యసాధన చేసిన పతకాలు సాధిస్తున్నారు. వీరికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తుండడంతో ఎక్కడ పోటీలు జరిగినా పతకాలు సాధిస్తున్నారు. కోవూరు, విడవలూరు మండలాల్లో పలువురు విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ చూపుతూ స్కూల్ గేమ్స్ అండర్-17 పోటీల్లో జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

● **హైజంప్‌లో చిరుత.....** విడవలూరు మండలం ఊటుకూరు పట్టపుపాలెం జడ్పీ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న సున్నపు పాపమ్మ హైజంప్‌లో జిల్లాలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హెచ్‌ఎం మాధవీలత, పీడీ శ్రీనివాసులు సహకారంతో గతంలో పలు పతకాలు దక్కించుకున్నారు. దేశ రక్షణ వ్యవస్థలో కొలువు సాధిస్తానని చెబుతున్నారు.

● **పోలీసు అధికారి కావాలని...** కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ జడ్పీ హైస్కూల్‌కు చెందిన పులిగుండల దీక్ష పదో తరగతి చదువుతోంది. సాఫ్ట్‌బాల్‌లో జిల్లా స్థాయిలో సత్తా చాటి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2023లో గుంటూరు, శ్రీకాకుళం, కాకినాడతో పాటు వివిధ రాష్ట్రాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని సత్తాచాటారు. పోలీసు అధికారి కావాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు.

● **ఐపీఎల్‌లో ఆడాలన్నదే లక్ష్యం...** కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ జడ్పీ హైస్కూల్‌కు చెందిన గౌరబత్తిన హర్షవర్ధన్ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. క్రికెట్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. మరిన్ని మెలకువలు నేర్చుకొని ఐపీఎల్‌కు ఎంపికై మన ప్రాంతానికి గుర్తింపు తీసుకొస్తానని చెబుతున్నారు. పీడీ మధుసూదన్‌రావు, అజయ్ సహకారం అందిస్తున్నారని తెలిపారు.

In The Court of the Hon'ble Senior Civil Judge, Atmakur
Succession O.P. No. 72 / 2025
Munaga Sushma Swaraj .. Petitioner
Vs
The Depot Manager, A.P.S.R.T.C. Udayagiri Depot, SPSR Nellore District. .. Respondents
జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై పిటిషనరు అయిన మునగ సుష్మ స్వరాజ్‌ను, తేది. 23.01.2025న మునగ సుభాష్ చంద్రబోస్ అలియాస్ మునగ చంద్రబోస్, A.P.S.R.T.C.లో డ్రైవర్‌గా పనిచేస్తూ, తన ఆరోగ్యం బాగాలేక నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చనిపోయినందున అతనికి సంబంధించిన డెత్ బెనిఫిట్స్ మరియు Gratuity, RPS-17 Arrears, Terminal encashment, funeral expenses క్రింద అతనికి రావలసిన అమౌంట్ కొరకు పై పిటిషనర్, మునగ సుభాష్ చంద్రబోస్ అలియాస్ మునగ చంద్రబోస్ వారసురాలిగా నిర్ణయించి వారసత్వపు సర్టిఫికేట్ ఇవ్వమని కోరుచూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలుచేయగా అది Succession O.P. No. 72/ 2025 గా విచారణలో ఉన్నది. ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల పై కోర్టులో 29-12-2025న ఉదయం 10.00 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసింది. అట్లు లేకున్న ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా భావించి కేసు తీర్మానించబడును.
I. Malyadri, B.A., L.L.B.,
Sk. Rahamthunnisa
Advocates, Atmakur. 9440959653

వివాహితపై అత్యాచారయత్నం

కోవూరు, న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేని సమయంలో వివాహితపై అత్యాచారానికి యత్నించగా కేకలు వేయడంతో పరారైన ఘటన సోమవారం మండల పరిధిలో జరిగింది. పోలీసులు కథనం మేరకు ఒక గ్రామానికి చెందిన మహిళ(26) వంట పని చేస్తోంది. భర్త శబరిమలకు వెళ్లారు. ఆమె పని చేసే సమీపంలో చీరాలకు చెందిన అశోక్ కొన్ని రోజులుగా బేల్దారి పనులు చేస్తున్నాడు. సోమవారం ఒంటరిగా ఉండగా గమనించిన అశోక్ ఆమెపై అఘాయిత్యానికి యత్నించాడు. గట్టిగా కేకలు వేయడంతో పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి ఎస్సై ముత్యాలరావు సిబ్బందితో చేరుకొని విచారించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సంగం, న్యూస్‌టుడే: తలుపూరుపాడు గ్రామానికి చెందిన ప్రసాద్(36) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. కుటుంబ కలహాలతో మనోవేదనకు గురై ఆదివారం క్రిమిసంహారక మందు తీసుకున్నారు. చెన్నైలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

స్వచ్ఛ ఆశయం.. చక్కని ప్రోత్సాహం

న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

గ్రామాల్లో ఇటు స్వచ్ఛతకు అటు రైతులకు మేలు జరిగే కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథకంలో చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పదిహేను వేల కంపోస్టు పిట్స్ తవ్వాలని తొలుత లక్ష్యంగా నిర్దేశించారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. తద్వారా రోడ్ల పక్కన ఎరువుల కుప్పలు తగ్గుతాయని, పల్లెలు స్వచ్ఛంగా కనిపిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సొంత స్థలంలో ఏర్పాటు చేసుకునేలా...

రైతులే తమ సొంత స్థలంలో మూడు మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు, మీటరు లోతున గుంత తవ్వకొని వాటిలో పశువుల ఎరువు, గడ్డి వేసేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. అయిదు పనిదినాలను కూలీలకు కేటాయిస్తున్నారు. తమ స్థలంలోనే గుంతలు తవ్వుకోవడానికి అవకాశమివ్వడం, దూరంగా వేసుకొని ఇబ్బంది పడే బదులు తమ స్థలం వద్దే ఎరువులు నిల్వ చేసుకునేందుకు వీలుండడంతో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు. పశువులతో పాటు మేకలు, గొర్రెలు పెంచుకునే వారికీ గుంతలు తవ్వుకోవడానికి అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

అల్లంపాడులో తవ్విన కంపోస్టు పిట్

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో ఏ పల్లెకు వెళ్లినా రోడ్ల పక్కన పశువుల ఎరువు కుప్పలు కనిపిస్తుంటాయి. పేడ, గడ్డి ఇతర వ్యర్థాలను గుట్టలుగా వేస్తుంటారు. ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే సమయంలో సేంద్రియ ఎరువుగా పొలాలకు తరలిస్తారు. అప్పటివరకు ఇవన్నీ రోడ్ల పక్కనే ఉండడంతో అపరిశుభ్రంగా మారడంతో పాటు, వర్షం పడితే వాటి నుంచి దుర్గంధం వెలువడుతోంది. స్వచ్ఛత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న నేపథ్యంలో ఇవి ఇబ్బందికరంగా మారాయి.

● మర్రిపాడు ఏపీవో వెంకటనారాయణ మాట్లాడుతూ... రైతులు ఎరువులను రోడ్ల వెంట, ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా వేయకుండా కంపోస్టు పిట్స్ తవ్వుకోవడానికి ఉపాధిహామీ ద్వారా అవకాముందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

ఆత్మకూరు: అల్పాహారానికి సహకారం అభినందనీయమని ఎంఈవో అనంతలక్ష్మి తెలిపారు. మహిమలూరులో మాట్లాడుతూ ఉపాధ్యాయులు రూ.30 వేలు సమకూర్చగా అల్పాహారం అందజేశామన్నారు. విజయదీపిక పుస్తకాలు ఎంఈవో పంపిణీ చేశారు

బహిరంగ వేలం తేది: 22-12-2025
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, వావింటపర్తి గ్రామ పంచాయతీ పరిధిలోగల మజరా గ్రామమైన ఊచపల్లి చెరువులో 1435 ఫసలీకి సంబంధించి చేపలచెరువు వేలం పాటను తేది: 27-12-2025, ఉదయం 11 గంటలకు వావింటపర్తి గ్రామ సచివాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీ నియమ నిబంధనలు అనుసరించి ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. వివరములకు కార్యాలయం పనివేళలో సంప్రదించగలరు.
పంచాయతీ కార్యదర్శి
వావింటపర్తి గ్రామ పంచాయతి, Cell:9542915936

(c) eenadu

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

జాతీయ స్థాయి హాకీ పోటీలకు తిలక్ చరణ్

తిలక్ చరణ్‌ను అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ మూడో సంవత్సరం చదువుతున్న తిలక్ చరణ్ జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థిని సోమవారం ఆ కళాశాల అధ్యాపకులు అభినందించారు. కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయశర్మ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సెక్రటరీ విజయకుమార్, ప్రిన్సిపల్ రవిప్రసాద్, ఏజీఎం బీవీ శ్రీధర్, హెచ్‌ఓడీ శ్రీధర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణితంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచండి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులకు చిన్ననాటి నుంచే గణితంపై ఆసక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత అన్నారు. సోమవారం నగరంలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు చేసిన పలు గణిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ● **నెల్లూరు(సిటీ నగర్):** విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని నగర కమిషనర్ నందన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్లో గణిత దినోత్సవం నిర్వహించారు. అబ్బుర ఏర్పాట్లు చేసిన రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

24 నుంచి వారోత్సవాలు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: అటల్ దివస్ సుపరిపాలన వారోత్సవాలను ఈ నెల 24 నుంచి 31 తేదీ వరకు జరుగుతాయని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ గౌడ్ తెలిపారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సన్ని, నాయకులు పాల్గొన్నారు.

అదనపు కమిషనర్‌గా హిమబిందు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ అదనపు కమిషనర్‌గా హిమబిందును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిటీప్లానర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమెను డిప్యుటేషన్‌పై అదనపు కమిషనర్‌గా నియమించింది. ఈ మేరకు ఇన్‌ఛార్జి సిటీప్లానర్‌గా నియమిస్తున్నట్లు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

నెల్లూరు(పొదలకూరురోడ్డు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ప్రజా దర్బార్ గురించి నెల్లూరు నగర నియోజకవర్గ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు 3, 10, 39, 48 డివిజన్లలో అధికారుల సమక్షంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. డివిజన్లలోని తెదేపా నేతలు, కోఆర్డినేటర్లు, సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలని ఆదేశించారు. నెల్లూరు నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్షేత్రస్థాయిలో నిరాశ.. అధికారులపై ఆశ

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదు. కింది స్థాయి అధికారుల మాపుడున్న నిర్లక్ష్య కారణం అర్జీదారులు వ్యయప్రయాసలతో కలెక్టరేట్‌కు తరలి వస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇస్తున్నారు. అయినా తమకు నిరాశే మిగులుతోందని వాపోతున్నారు.

స్థలంపై హక్కు లేదంటూ దౌర్జన్యం

దుత్తలూరు మండలం బైవరం గ్రామానికి చెందిన మితుకుట్ల పెద రాగయ్య 1983లో 18 అంకణాల స్థలాన్ని కొనుగోలు చేశారు. అందులో పూరిల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఇల్లు కూలిపోవడంతో ఎన్టీఆర్ కాలనీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. హౌసింగ్ అధికారులు వచ్చి ఇల్లు మంజూరు చేసేందుకు ఫొటో కూడా తీసుకున్నారు. తమ స్థలం పక్కనే ఉన్న వ్యక్తి నీకు ఎలాంటి హక్కు లేదని దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు.

సాగునీరివ్వక.. కష్టాలు

మర్రిపాడు మండలం రామానాయుడుపల్లికి చెందిన దివ్యాంగుడు వెంగమనాయుడు 3.15 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆయన భార్య మన్నెం ఈశ్వరి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి వరి సాగు చేసుకుంటున్నారు. భూమికి ఇరువైపులా కాలువలు ఉన్నాయి. తమ పొలంలోకి వేసుకున్న నీటి మడవలను పక్కనే ఉన్న పొలాల వారు తొలగిస్తూ నీరు ఇవ్వడం లేదని వాపోయారు.

అమ్మిన పొలంలో అక్రమంగా నాట్లు



తనకు పొలాన్ని అమ్మిన వ్యక్తి ఆక్రమంగా 1.25 ఎకరాల్లో నాట్లు వేశారని అల్లూరు మండలం సింగపేటకు చెందిన వాసిరెడ్డి గోపికృష్ణారెడ్డి వాపోయారు. విడవలూరు మండలం దంపూరు గ్రామంలో 3.40 ఎకరాల పొలం కొనుగోలు చేశానన్నారు. ఏడుగురు కలిసి తనకు అమ్మిన పొలంలోకి నాట్లు వేయించారని, 15 రోజుల క్రితం విడవలూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేవన్నారు.

అందని పరిహారం

అనంతసాగరం మండలం దేవరపల్లికి చెందిన బొల్లినేని చిన్న శంకరయ్యకు సర్వే నంబరు 500-1-2లో 1.25 ఎకరాలు, 510లో 87 సెంట్ల పొలం ఉంది. మొత్తంమీద 72 సెంట్ల పొలం ఆక్రమణలు, పెన్నానది పొర్లు కట్ట నిర్మాణంలో నష్టపోయానని తెలిపారు. పొర్లుకట్ట నిర్మాణానికి తీసుకున్న పొలానికి పరిహారం అందించాలని కోరారు. ఆక్రమణకు గురైన పొలంలో సర్వే చేయించి హద్దు రాళ్లు వేయించి ఆదుకోవాలని కోరారు.

వీబీ జీ రామ్ జీ చట్టం ఉపసంహరించుకోవాల్సిందే

నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాల నాయకులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో వికసిత్ భారత్ జీ రామ్ జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు మూలం రమేష్, అరిగెల సాయి డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ సోమవారం వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం ఆధ్వర్యంలో నెల్లూరులోని గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నందిపోగు రమణయ్య, మధు, పాన్‌సాక్, రామరాజు, లీలామోహన్, విజయకుమార్, తట్టు శీనయ్య, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్ తెలిపారు. సోమవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు టిడ్కో గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను ఈనెల 31వ తేదీ లోపు చెల్లించిన వారికి ఎలాంటి అపరాధ రుసుం ఉండబోదని తెలిపారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పథకాల ఆవశ్యకతపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. మొత్తం 52 వినతులను అందుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఈఈలు శేషగిరిరావు, రహంతుజానీ, సిటీప్లానర్ హిమబిందు, ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి తదితరులు పాల్గొన్నారు.

In The Court of the 1st Addl. Junior Civil Judge: Nellore
O.S.No. 158/2023
Nalagala Indrasena ... Plaintiff
Vs
Mucharla Ratna Kumari ... Defendant
NOTICE TO DEFENDANT
Mucharla Ratna Kumari W/o Subba Rao, D.No. 7/65, BJP Colony, Bujabuja Nellore, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై కోర్టులో ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది. 9-1-2026న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎన్.వెంకయ్య
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

చందన, సీఎంఆర్ స్కూటీ విజేత తేజ

డ్రా తీస్తున్న జడ్.శివప్రసాద్

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకుని చందన, సీఎంఆర్‌లో వినియోగదారులకు విలువైన బహుమతులు అందించడం అభినందనీయమని ఏపీఐడబ్ల్యూసీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జడ్.శివప్రసాద్, డాక్టర్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. సోమవారం నెల్లూరులోని షోరూంలో రెండో స్కూటీ డ్రాను తీసి నెల్లూరు రామ్‌నగర్‌కు చెందిన తేజను విజేతగా ప్రకటించారు. అలాగే డైలీ డ్రాలో విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందన, సీఎంఆర్ 30 ఏళ్ల క్రితం నెలకొల్పి నెల్లూరు ప్రజలకు చేరువయ్యారని తెలిపారు. కార్యక్రమంలో అధినేత మావూరి శ్రీనివాసరావు, మోపూరు పెంచలయ్య, మేనేజర్ కిశోర్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

వేడుకల్లో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు(టౌన్): నెల్లూరురూరల్ నియోజకవర్గంలో క్రైస్తవ సోదరులకు ఏ అవసరమున్నా.. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో అందుబాటులో ఉంటామని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం 31వ డివిజన్‌లోని రేమా రివైవల్ చర్చిలో పాస్టర్ పాల్ సందీప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో తనను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కార్పొరేటర్లు శ్రీనివాసులురెడ్డి, మూలే విజయభాస్కర్‌రెడ్డి, నరసింహగిరి పాల్గొన్నారు.

శునకాల పట్టివేత

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న శునకాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టినట్లు వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రంగనాయకులపేట, సంతపేట ప్రాంతాల్లో 12 వీధి శునకాలను పట్టుకుని పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటరుకు తరలించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే: నగరంలోని తెలుగు గంగ సబ్‌స్టేషన్ పరిధిలో రోడ్డు పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు సంజయ్‌గాంధీనగర్, గాంధీనగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

కంకర తేలి కష్టాలు

నగరంలోని పప్పుల వీధి పార్కుకు వెళ్లే మార్గాలు కంకర లేచి గతుకులుగా మారి పలుచోట్ల గుంతలు పడి రాకపోకల సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్టోన్‌హౌస్‌పేట నుంచి పార్కుకు వచ్చే మార్గంతో పాటు లక్ష్మీపురానికి వెళ్లే రోడ్డులో ఈ పరిస్థితి నెలకొని ఉంది. రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు.
–న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

ఇసుక ట్రాక్టర్ల అతి వేగం

నగరంలో ఇసుక ట్రాక్టర్ల యజమానులు హల్‌చల్ చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రభుత్వం కేటాయించిన సమయం పాటించకుండా తిరుగుతున్నాయి. సామర్థ్యం కన్నా అధిక లోడుతో అతి వేగంగా వెళుతుండటంతో నగర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయినా మైనింగ్, రవాణా, పోలీసు శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.
– న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతిసెంటర్)

తవ్వుతున్నారు.. వదిలేస్తున్నారు

నెల్లూరు నగరం రైల్వేఫీడర్స్‌రోడ్డులో బాగున్న సిమెంట్ రోడ్డును పైపులైన్ పనుల కోసం గుంటలు తీసి అందులో మట్టి పోసి వదిలేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మట్టి, రాళ్లు నిండి ఉండటంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు ప్యాచ్ పనులైనా చేయించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

ఇళ్ల మధ్య పందుల సంచారం

బుజబుజనెల్లూరులో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇళ్ల మధ్య గుంపులుగా తిరుగుతూ చెత్తాచెదారాన్ని కలియబెడుతుండటంతో దుర్వాసన వస్తోంది. ఇళ్లలోకి వస్తున్నాయని, వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

In The Court of The I Addl. Senior Civil Judge: Nellore
O.S. No: 70/2024
Selvamani Bharathy - Plaintiff
Vs
1. Chinnapareddy Priyanka and 2 Others - Defendants
Notice to 2nd Defendant
Chinnapareddy Suneela Reddy W/o Mahesh Chandra Kumar Reddy, resident of Flat No. 201, Nalanda Apartment, Tekkemitta, Nellore City, SPSR Nellore District.
పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తిలో 1/3వ భాగమునకు తనను ఓనరుగా డిక్లేర్‌చేయమని మరియు రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం తేది 27-09-2023 డాక్యుమెంటు నెం. 13208/2023 (SRO, నెల్లూరు) రును రద్దుపర్చమని మరియు ఇతర పరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో దావాదాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే 29-12-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
P.ఉమామహేశ్వర్, B.Com., B.L.,
వాది తరవు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The I Addl. Senior Civil Judge: Nellore
I.A.No. 214/2024
O.S.No. 70/2024
Selvamani Bharathy - Petitioner/ Plaintiff
Vs
1.Chinnapareddy Priyanka - Respondents/ Defendants
Notice to 2nd Respondent
Chinnapareddy Suneela Reddy W/o Mahesh Chandra Kumar Reddy, resident of Flat No. 201, Nalanda Apartment, Tekkemitta, Nellore City, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనరు/ వాది పిటిషన్ షెడ్యూలు ఆస్తిలో తనయొక్క 1/3వ అవిభక్త వాటాను 1వ రెస్పాండెంటు ఇతరులకు పరాధీనము చేయకుండా తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే 29-12- 2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
P.ఉమామహేశ్వర్, B.Com., B.L.,
పిటిషనరు/ వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నారాయణ ప్రీమియర్ లీగ్(ఎన్‌పీఎల్) 2025-26 స్పోర్ట్స్ మీట్‌ను సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ ప్రారంభించారు. పోటీల అనంతరం విజేతలకు కమిషనర్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడా స్ఫూర్తితోనే ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ప్రతిభతో ఘనత.. విజేత

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు హైస్కూళ్లలో సోమవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. అందులో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. రత్నం రిత్విక్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు జి.రోహన్‌కుమార్ ప్రథమ, వి.విక్షిత్ కృష్ణ ద్వితీయ, డి.ఆదిత్య సింగ్ తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ పాఠశాల ప్రిన్సిపల్ కల్యాణి, సీవో ఎలిజబెత్, పెంచలయ్య, సుగంధిని బహుమతులు ప్రదానం చేశారు. ● నగరంలోని శ్రీ గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూలు విద్యార్థులు పి.మన్‌మోహన్ రుతిక్ రెడ్డి ప్రథమ, జె.సాయి బాలాజీ ద్వితీయ, వై.ధీరజ్ తృతీయ బహుమతులు సాధించగా.. పాఠశాల కరస్పాండెంట్ వెంకటరామయ్య, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మీశారద, రాజ్యలక్ష్మి, ఉమామహేశ్వరి బహుమతులు అందించారు.

బహుమతులు అందుకుంటున్న రత్నం రిత్విక్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు..

బహుమతులు సాధించిన శ్రీ గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు

రోడ్డు శుభ్రత పనుల తనిఖీ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. హరనాథపురం ఫ్లైఓవర్ ప్రాంతంలో పర్యటించి రాత్రి పూట స్వీపింగ్ మిషన్ల ద్వారా జరుగుతున్న రోడ్డు పరిశుభ్రత పనులను తనిఖీ చేశారు. 16వ డివిజన్ మిలీనియం సబ్‌స్టేషన్ సమీపంలోని గుర్రాలమడుగు సంఘం ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కాలువల నిర్వహణ పనితీరును పరిశీలించారు. ముత్తుకూరు రోడ్డు జంక్షన్‌లో నూతనంగా నిర్మిస్తున్న యోగా ఆకృతులు, ఫౌంటెయిన్ నిర్మాణాలను తనిఖీ చేశారు. నగర సుందరీకరణ పనుల్లో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ నందన్

10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 10 సంవత్సరాలుగా మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్న సింహపురి ప్రజలకు, మా కస్టమర్లకు, స్వర్ణకార సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రావ్య డిజిటల్
గోల్డ్ కాస్టింగ్ మోల్డింగ్ వర్క్స్
కోరడావీధి, చిన్నబజారు, ఫోన్ : 94416 86759

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: రాయపుపాలెం ప్రాంతంలోని మైనం పాటివీధి, వినాయకుడి గుడి వీధుల్లో మున్సిపల్ కుళాయిల్లో తాగునీరు రావడం లేదు. రెండు రోజుల నుంచి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – నాగరాజశేఖర్

సమాధానం: ఆ ప్రాంతాన్ని పరిశీలించి నీటి సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటాం.
– వైవో నందన్, నగరపాలక సంస్థ కమిషనర్

? పొదలకూరురోడ్డు జడ్పీ కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. ఇళ్లలో ఉండలేకున్నాం. – రాజ్యలక్ష్మి, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి
–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.1) షెడ్యూల్ ; స్క్రీన్ 1.. అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్ 2.. అఖండ 2 (తెలుగు) స్క్రీన్ 3 ..అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు, ఇంగ్లిష్) **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్..1 .అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్ 2. ధురంధర్ (హిందీ) స్క్రీన్ 3 అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) స్క్రీన్.4.. అఖండ 2 (తెలుగు) అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1..అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు, ఇంగ్లిష్) స్క్రీన్..2. .అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (తెలుగు). అఖండ 2 (తెలుగు) స్క్రీన్..3. . అవతార్ ఫైర్ అండ్ ఆష్ ..3డి (ఇంగ్లిష్), అఖండ 2 (తెలుగు) స్క్రీన్ 4..గుర్రం పాపిరెడ్డి (తెలుగు), ధురంధర్ (హిందీ)

కలుషితం.. కలవరం

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

జాఫర్ సాహెబ్ కాలువలో కలుస్తున్న మురుగునీరు

నెల్లూరు నగరంలో పెన్నా నది నుంచి ప్రవహించే సర్వేపల్లి, జాఫర్‌సాహెబ్ కాలువలు మురుగుమయంగా మారాయి. సాగునీటి అవసరాలకు ఉపయోగపడే ప్రధాన కాలువలు కలుషితం కావడంతో దాని ప్రభావం పంటలపైన పడుతోంది. నగరం నుంచి ప్రవహించే రెండు కాలువలు సర్వేపల్లి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల పరిధిలో వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయి. నగరంలో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు కాలువలో కలుస్తుండగా, కొందరు చెత్త పడేస్తున్నారు. ఆత్మకూరు బస్టాండ్, హరనాథపురం, మైపాడురోడ్డు ప్రాంతాల్లో మురుగునీరు నేరుగా కాలువల్లోకి చేరుతోంది.

పైపులు అమర్చి..

అధికారులు పైపులు పెట్టి మురుగు నీరు కాలువల్లోకి మళ్లించారు. దుకాణాలు, హోటళ్ల నుంచి వచ్చే చెత్తను తెచ్చి కాలువలో వేస్తున్నారు. రైసుమిల్లులు, రొయ్యల పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత జలాలను సైతం మళ్లిస్తున్నారు. దీంతో సాగునీరు విషతుల్యమై పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటల దిగుబడి తగ్గుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో నీరుతాగే మూగజీవాలు అనారోగ్యం పాలవుతున్నాయి. మురుగునీరు కలిసే ప్రాంతంలో అపరిశుభ్రంగా మారుతూ.. దుర్గంధం వెదజల్లుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల దోమల సమస్య తీవ్రంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా.. అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.

సీపీఐకి రూ.లక్ష విరాళం

నగదును నారాయణకు అందిస్తున్న రామరాజు

నెల్లూరు(విద్య): సీపీఐకి ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు వివేకం రామరాజు సోమవారం రూ.లక్ష నగదును పార్టీ జాతీయ నాయకుడు కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర సమితికి రూ.50 వేలు, నెల్లూరు జిల్లా సమితికి రూ.50 వేలు విరాళంగా అందించినట్లు తెలిపారు. అనంతరం సీపీఐ ఉద్యమంలో తన పాత్రపై రచించిన స్వీయ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరిగెల సాయి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయండి..

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నెల్లూరు పోలీసు గ్యాస్ గోదాములోని శిథిలావస్థలో ఉన్న పోలీసు క్వార్టర్స్‌లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని స్థానిక వైకాపా నాయకులు సోమవారం ఆ ప్రాంతంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. డివిజన్ ఇన్‌ఛార్జి భగత్ మాట్లాడుతూ క్వార్టర్స్‌పై పోలీసుల నిఘా లేకపోవడంతో కొందరు యువకులు మద్యం, గంజాయి తాగుతూ గొడవలు చేస్తున్నారని తెలిపారు.

నల్లపరెడ్డి నివాసానికి జేసీ ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సోమవారం నెల్లూరులోని నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. తన అత్త నల్లపరెడ్డి శ్రీలక్ష్మమ్మ, మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డిని, కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

పట్టు స్పర్శ
చేనేత వస్త్రాల గొప్పతనం!
100% చేనేత ఉత్పత్తులతో
ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి
వెడ్డింగ్, క్రిస్మస్ & సంక్రాంతి పండుగల సందర్భంగా
అతిపెద్ద & అత్యంత విశ్వసనీయ ప్రదర్శన అమ్మకం
Upto 50% Off
తేది: 20 నుంచి 25 డిసెంబర్ 2025 (3 రోజులు మాత్రమే) ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు

వేదిక: PVR కళ్యాణ మండపం, అన్నమయ్య సర్కిల్ దగ్గర, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.
బనారసి ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బోటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి / కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైతాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమ్దాని చీరలు మరియు కాటన్ దుస్తులు మెటీరియల్స్ | బెడ్ లినెన్లు | ఆభరణాలు
సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

ట్రోఫీలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టరు ఆనంద్. చిత్రంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధులు సాయినాథ్‌రెడ్డి, రామారావు, మదనపల్లి ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ ప్రతినిధి శేషాద్రి, ఈనాడు యూనిట్ మేనేజర్ చంద్రశేఖర్ ప్రసాద్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి

విద్యార్థుల పరిపక్వతకు ఆటలే పునాది

- కలెక్టర్ ఆనంద్

ఈఎస్ఎల్-2025 క్రికెట్ పోటీలు ప్రారంభం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: విద్యార్థుల సంపూర్ణ పరిపక్వతకు ఆటలు పునాదిలాంటివి. అందులో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' సమర్పణలో 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' జిల్లాస్థాయి జూనియర్ విభాగం క్రికెట్ పోటీలు అనంత క్రీడా గ్రామంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటల్లో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 ఏళ్ల నుంచి పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సమాజానికి మంచి వార్తలను అందించి ప్రజల్లో చైతన్యం రగిలించడమే కాకుండా సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఆటలంటే తనకు చాలా మక్కువ అని ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్‌లో ప్రవేశముందన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి 'ఈనాడు-ఈటీవీ' ఎంతో కృషి చేస్తోందన్నారు. 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్' క్రికెట్ 15 వసారి నిర్వహించి ఎంతోమంది ప్రతిభావంతులను వెలికితీశామన్నారు. ఇప్పటికే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాధించిన ఈ పోటీల్లో ఈసారి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వెయ్యికి పైగా క్రికెట్ జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. అనంతరం విజేతలకు అందించనున్న ట్రోఫీలను కలెక్టర్ ఆవిష్కరించారు. టాస్ వేసి జూనియర్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

వివరాలు 6వ పేజీలో..

సత్యసాయి, ఏసు సందేశం ఒక్కటే

కార్యక్రమంలో పాల్గొన్న విదేశీ భక్తులు

ప్రముఖ సంగీత విద్వాంసురాలు తబ్జానా గోల్డ్‌బెర్గ్ బృందం సంగీత కచేరి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: విశ్వమానవాళికి సత్యసాయి, ఏసు ప్రభు అందించిన సందేశం ఒక్కటేనంటూ విదేశీ భక్తులు సంగీతంతో వినిపించారు. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రముఖ సంగీత విద్వాంసురాలు తబ్జానా గోల్డ్‌బెర్గ్ బృందం నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. సత్యసాయి, ఏసును కీర్తిస్తూ పాశ్చాత్య యాసలో ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. ప్రశాంతినిలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. వేలాది మంది భక్తులు బారులుతీరి సాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

9 నెలలు.. రూ.66.11 కోట్ల బకాయిలు

టీడీ నిధుల కోసం ప్రజాప్రతినిధుల ప్రదక్షిణ

ఈనాడు, పుట్టపర్తి: జిల్లాలో పరిశ్రమల స్థాపన ఊపందుకుంది. అందుకనుగుణంగానే భూముల క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయి. అక్కడ మినహాయించిన స్టాంప్ డ్యూటీ నుంచి స్థానిక సంస్థలకు అందాల్సిన ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులు సకాలంలో అందకపోవడంతో పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. జిల్లాలో మడకశిర, హిందూపురం, కదిరి, తనకల్లు, సీకే పల్లి, చిలమత్తూరు, పెనుకొండ, ధర్మవరం, బుక్కపట్నంలలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. వీటిలో చిలమత్తూరు, హిందూపురం, మడకశిర, కదిరి, ధర్మవరం తదితర ప్రాంతాల్లో లక్ష్యానికి మించి ఆదాయం లభిస్తోంది. ఇక్కడ వచ్చిన రెవెన్యూలో 6.5 స్టాంప్ డ్యూటీ కింద మినహాయిస్తారు. ఇందులో ఐదు శాతం ప్రభుత్వ ఖజానాకు చేరుతుండగా.. 1.5 శాతం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ (టీడీ) నిధులను వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మున్సిపాలిటీలు, పంచాయతీలకు కేటాయిస్తారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఈనెల 21వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 27,053 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరుగగా. రూ. 450 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇందులో టీడీ కింద రూ.66.11 కోట్లు జిల్లాకు అందాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకు నిధుల విడుదల జరగలేదు.

ఎన్నికలు సమీపిస్తుండటంతో..

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో అవకాశం ఉన్నంతమేర అభివృద్ధి చేస్తే గెలుపు అవకాశాలు మెరుగుపడతాయని ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. అందుకే సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు టీడీ సొమ్ము కోసం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి వినతులు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలతోను ఫోన్లు చేయిస్తున్నారు. కాగా.. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం స్పందించి విడుదల చేస్తే వెంటనే బిల్లులు సిద్ధం చేసి ఖజానాశాఖకు పంపిస్తామని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు చెబుతున్నారు.

ఇచ్చింది రూ.1.35 కోట్లే..

ఈ ఏడాది ఏప్రిల్‌కు ముందు వరకు జిల్లాకు టీడీ నిధులు రూ.29.70 కోట్ల వరకు అందాల్సి ఉండేది. ఏప్రిల్‌లో ప్రభుత్వం రూ.1.35 కోట్లు విడుదల చేసింది. ఇందులో మున్సిపాలిటీలకు రూ.54 లక్షలు, పంచాయతీలకు రూ.81 లక్షలు అందాయి. వైకాపా హయాం నుంచీ బకాయిలున్నాయి. గత, ప్రస్తుత బకాయిలన్నీ కలిపితే రూ.95 కోట్ల వరకు జిల్లాకు అందాల్సి ఉంది.

వైకాపా నాయకుల వికృత చేష్టలపై కేసులు

బ్రహ్మసముద్రం, కళ్యానదుర్గం, న్యూస్‌టుడే: బ్రహ్మసముద్రం మండలంలోని బొమ్మగానిపల్లిలో ఆదివారం మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు మూగజీవాలను వేటకొడవళ్లతో నరికి జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేశారు. రోడ్లపై కేకలు వేస్తూ నానా హంగామా సృష్టించారు. తమకు, పార్టీకి అడ్డొస్తే రప్పారప్పా నరుకుతామంటూ భయాందోళన సృష్టించారని అదే గ్రామానికి చెందిన పరిటాల శ్రీరాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం తెల్లవారుజామున సర్పంచి ఆదినారాయణరెడ్డితో పాటు నాగార్జున, రంగస్వామి, గోవిందరాజులు, దొణతిమ్మప్ప, రాజేంద్రప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్రకుమార్ తెలిపారు.

కనగానపల్లి: మండలంలోని భానుకోటకు చెందిన 14 మంది వైకాపా శ్రేణులపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ పేర్కొన్నారు. ఆదివారం మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా భానుకోటలో వైకాపా నాయకులు వేట కొడవళ్లతో జీవాలను నరికి వాటి రక్తంతో జగన్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చిత్రపటాలకు రక్తాభిషేకం చేసి గ్రామంలో భయాందోళన సృష్టించారు.

విడపనకల్లు: విడపనకల్లు మండల కేంద్రంలో మాజీ సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ప్రజలు భయాభ్రాంతులకు గురయ్యేలా పొట్టేళ్లను బలిచ్చి రక్తం చిందించిన ఘటనపై సోమవారం రుద్ర, గంగాధర్‌తో పాటు మరికొందరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఖాజాహుసేన్ తెలిపారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా

హిందూపురం, న్యూస్‌టుడే: నిందితుల కదలికలు ముందే గుర్తించి నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి ఎస్పీ విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ద్విచక్రవాహనంలో పట్టణంలో ఆకస్మికంగా పర్యటించి ట్రాఫిక్, ప్రధాన కూడళ్లు పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ నిందితులు పట్టణంలోకి అడుగు పెట్టిన వెంటనే సిగ్నల్, ముఖకవళికలు, వాహనం నంబర్‌ప్లేట్ గుర్తించేలా ఫేస్ రికగ్నైజ్‌డ్ సీసీ కెమెరాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం 140 మ్యాట్రిక్స్ కెమెరాలు ఉన్నాయని, ఇవి ఎంత వరకు పనిచేస్తాయి అనే విషయం పరిశీలించి వీటితో పాటు మరో 110 సీసీ కెమెరాలు, పట్టణంలో మూడు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్ కేంద్రాలు 3నెలల్లో ఏర్పాటు చేస్తామన్నారు. రూ.7లక్షలతో రాత్రుల్లో పర్యవేక్షణకు డ్రోన్‌ను త్వరలో తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, పాతనేరస్తులు, రౌడీషీటర్ల కదలికలు, గంజాయి విక్రయాలు చేసేవారిపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మహేశ్, పట్టణ ఒకటో పోలీస్‌స్టేషన్ సీఐ రాజగోపాలనాయుడు, టుటౌన్ సీఐ అబ్దుల్ కరీం, సీఐ జనార్దన్‌లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లేపాక్షి దేవాలయం కమిటీ ఛైర్మన్ రామానందస్వామి ఎస్పీకి రూ.4లక్షలు విలువ చేసే డ్రోన్ అందించారు.

శాంతిభద్రతలకు సాంకేతిక దన్ను

రూ.15.5 లక్షలతో 6 సీసీ కెమెరాలు, 2 డ్రోన్‌ల వితరణ

డ్రోన్ ఆపరేట్ చేస్తున్న ఎస్పీ, సిబ్బంది

పెనుకొండ,న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు, డ్రోన్‌లు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ప్రతి పోలీస్‌స్టేషన్‌కు సీసీ కెమెరాలు, డ్రోన్లు సమకూర్చుకోవాడానికి రూ. లక్షలు వెచ్చించాల్సి ఉంటుంది. ఆర్థిక సమస్యల కారణంగా అన్ని ప్రాంతాల్లో సమకూర్చుకోవాడానికి పోలీసుశాఖపై భారమవుతుంది. ఈక్రమంలో పెనుకొండ పోలీస్‌స్టేషన్‌కు కాబా(కొరియన్ అసోసియేషన్ ఇన్ బెంగళూరు, ఆంధ్రప్రదేశ్) ఛైర్మన్ జుంగ్‌యంగ్‌హో, సభ్యుల ఆధ్వర్యంలో ఇటీవల రూ. 15.5లక్షల విలువ చేసే ఏఎన్‌పీఆర్(ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్) సీసీ కెమెరాలు 6, నైట్ విజన్‌డ్రోన్ 1, డేవిజన్‌డ్రోన్1 అందజేశారు.

★ నేరాలు అరికట్టడం, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన నైట్‌విజన్ కెమెరాలు, డ్రోన్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయి. రాత్రులు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు చీకట్లో సైతం నైట్‌విజన్ డ్రోన్ ద్వారా నేరాలకు సంబంధించిన దృశ్యాలను చిత్రీకరించడం వల్ల నేరస్తులను గుర్తించడం పోలీసులకు సులభమవుతుంది. అంతటి సాంకేతికత పెనుకొండ పోలీసులకు బలంగా మారనుంది.

సిబ్బందికి శిక్షణ ఇచ్చాం -నరసింగప్ప, డీఎస్పీ, పెనుకొండ

నైట్ విజన్ సీసీ కెమెరాలు, డ్రోన్లతో అనేక రకాల నేరాలు నియంత్రణకు అవకాశం ఉంది. ఇప్పటికే డ్రోన్ వినియోగం పట్ల సిబ్బంది శిక్షణ పూర్తి చేశారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా పెనుకొండలో ప్రత్యేక నిఘా ఉంచుతున్నాం. ఏఎన్‌పీఆర్ సీసీకెమెరాల ద్వారా రాత్రి వేళలో సైతం వాహనాల నంబర్‌ప్లేట్‌ను స్పష్టంగా గుర్తించే అవకాశం ఉంది. నేరాల్లో ఉపయోగించే వాహనాలను గుర్తించవచ్చు. తద్వారా నేరస్తులను సైతం పట్టుకునేందుకు సులభవుతుంది. డివిజన్ పరిధిలో వీటిని ఉపయోగించి నేరాల నియంత్రించేలా చర్యలు చేపడతాం.

దాడి చేసి.. బాధితులపైనే ఫిర్యాదు

ఈనాడు, అనంతపురం: పుట్టపర్తికి చెందిన కనకదుర్గ అనంతపురంలోని సత్యసాయి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. 15 ఏళ్ల కిందటే కళాశాల సమీపంలోనే సర్వే నంబరు 309లో 6.48 సెంట్ల స్థలం కొని ఇల్లు నిర్మించుకున్నారు.ఒంటరిగానే జీవించేవారు. గతేడాది నవంబరులో రాజమహేంద్రవరం సమీపంలో జరిగిన రోడు ప్రమాదంలో ఆమె మరణించారు. కనకదుర్గకు వారసులు లేరని తెలుసుకున్న స్థానిక తెదేపా నాయకుడు (కార్పొరేటర్ భర్త) ఆమె ఇంటిపై కన్నేశారు. హిందూపురానికి చెందిన బి.శకుంతలకు తన తదనాంతరం ఆస్తి చెందేలా కనకదుర్గ వీలునామా రాసినట్లు పత్రాలు సృష్టించారు. తర్వాత శకుంతల నుంచి పుట్టపర్తికి చెందిన శేఖర్ అనే వ్యక్తికి జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేశారు. ఇప్పుడు కనకదుర్గ సోదరుడి కుమారుడు సాయి మనోహర్ ఇంటిని శుభ్రం చేయించడం కోసం అనంతపురం వచ్చారు. ఈ క్రమంలోనే కొందరు రౌడీలు ఇంటి వద్దకు వెళ్లి సామగ్రి ధ్వంసం చేశారు. సీసీ కెమెరాలు, విద్యుత్తు మీటరును పగలకొట్టి హల్‌చల్ చేశారు. తిరిగి బాధితులపైనే వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సైతం అక్రమార్కులకు వంతపాడేలా సాయి మనోహర్‌కు ఫోన్ చేసి స్టేషన్‌కు రావాలని చెప్పారు. బాధితులు డీఎస్పీని ఆశ్రయించారు.

కొన్నేళ్లుగా తిరుగుతున్నాం.. సమస్యలు పరిష్కరించండయ్యా

కలెక్టర్‌కు బాధితుల విన్నపం

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. మీరైనా మా మొర ఆలకించండయ్యా అంటూ బాధితులు కలెక్టర్‌ను కలిసి వేడుకొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జేసీ మౌర్యభరద్వాజ్ ప్రజల నుంచి 331 వినతులు స్వీకరించారు. వాటిని నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆరేళ్లుగా పట్టించుకోవడం లేదు..

కనగానపల్లి గ్రామంలో సర్వేనంబరు 441-లో 1.80 ఎకరాల భూమిలో మామిడి, ఉలవ పంట సాగు చేశాం. దశాబ్దాలుగా సాగులో ఉన్నాం. ఆరేళ్ల క్రితం మా భూమిని ఆన్‌లైన్‌లో తొలగించి, ఇతర పేరుతో సగం భూమిని నమోదు చేశారు. కార్యాలయానికి వెళ్లి పరిశీలన చేయగా కేవలం 80 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో ఉంది. ఎందుకు ఇలా చేశారని ప్రశ్నిస్తే మొత్తం భూమి తొలగిస్తామని బెదిరించారు. మీరే న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్‌ను వేడుకొన్నారు. **- నరసింహులు, కనగానపల్లి**

దివ్యాంగ పింఛన్ కోసం..

పూర్తిగా కాలు తొలగించారు. దివ్యాంగ పింఛన్ కోసం 2019 నుంచి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఏదో ఒక పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నా స్పందన లేదు. మీరైనా పింఛన్ ఇప్పించండంటూ కలెక్టర్‌ను వేడుకొన్నారు. **- ఆంజనేయులు, యలకమేకలపల్లి, సోమందేపల్లి మండలం**

పట్టా భూమి ఆన్‌లైన్ చేయకుండా వేధిస్తున్నారు

పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ గ్రామంలో 1.37 సర్వే నంబర్‌లో 1.60 ఎకరాల భూమిని 30 ఏళ్ల కిందట కొనుగోలు చేశాను. బుక్కపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నా. అధికారులు భూమికి ఆన్‌లైన్ చేసి, పాసుపుస్తకం ఇవ్వడం లేదు. కొన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. **- పెద్దన్న, అచ్చమ్మ, పుట్టపర్తి**

కానిస్టేబుళ్ల ప్రవర్తనతోనే పోలీస్ శాఖకు గౌరవం: డీఐజీ

శిక్షణను ప్రారంభిస్తున్న అనంతపురం రేంజి డీఐజీ షిముషీ

అనంత నేరవార్తలు: అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఎస్‌సీటీ పోలీస్ కానిస్టేబుళ్ల (సివిల్)కు తొమ్మిది నెలల శిక్షణను సోమవారం అనంతపురం రేంజ్ డీఐజీ షిముషీ ప్రారంభించారు. శిక్షణలో విశాఖపట్నం, ప్రకాశం, పశ్చిమగోదావరి, గుంటూరు, విజయవాడ నగరం, నెల్లూరు జిల్లాలకు చెందిన 692 మంది అభ్యర్థులు ఉన్నారు. వీరికి మార్గనిర్దేశం చేస్తూ డీఐజీ ప్రసంగించారు. 'ఇది మీ జీవితంతో అత్యంత కీలకమైన ఘట్టం అన్నారు. పోలీస్ యూనిఫారం అందరికీ ఒకేలా ఉంటుందన్నారు. హోదాలు భిన్నంగా ఉంటాయని, పోలీస్ చిహ్నం మాత్రం ఒకటేనన్నారు. కానిస్టేబుల్ అనేది ప్రజలకు పోలీస్ శాఖతో మొదటి సంప్రదింపు కేంద్రమన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠ ఎక్కువగా కానిస్టేబుల్ ప్రవర్తనపైనే ఆధారపడి ఉంటుందన్నారు. కానిస్టేబుల్ విధులు కేవలం నేరాల నిరోధకానికి మాత్రమే పరిమితం కావని, ప్రజల శాంతి భద్రతలు, ప్రజా ప్రశాంతత, శాంతి భద్రతల నిర్వహణ ముఖ్యమైన బాధ్యతలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున, వైస్ ప్రిన్సిపల్ వాసుదేవన్, ఇండోర్ డీఎస్పీలు హరినాథరెడ్డి, అల్లాబఖ్ష్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

హిందూపురం పట్టణం: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, కమిషనర్ మల్లికార్జునలు తెలిపారు. పట్టణాభివృద్ధికి మంజూరైన రూ. 92.5 కోట్ల పనులకు ప్రభుత్వం టెండర్లను పిలిచి, ఆమోదించిన విషయాన్ని సభ్యులకు తెలియజేయడం, ఎంజీఎం మైదానం, రహమత్‌పురంలో సామాజిక మరుగు దొడ్ల నిర్మాణ టెండర్ పనులకు అనుమతి, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లోని గదులను అద్దె ఇవ్వడానికి వేసిన వేలం పాటలను ఆమోదించడానికి సంబంధించిన అంశాలను అజెండాలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

కొత్త పంచాయతీలకు కార్యాచరణ షురూ

గోరంట్ల, కొత్తచెరువు, న్యూస్‌టుడే: పటిష్ఠమైన పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామపంచాయతీలు ఎంతో కీలకం. గ్రామస్వరాజ్యం కోసం ఏర్పాటుచేసిన పంచాయతీలను పాలనా సౌలభ్యంతో పాటు ప్రజలకు సేవలు మరింత చేరువ చేయాలని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా అవకాశం ఉన్న చోట్ల పంచాయతీలను విభజన, విలీనం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రభుత్వ నిబంధనను అనుసరించి జనాభా, దూరం, ఎన్నోరకాల సమస్యల పరిష్కారం దిశగా మార్గదర్శలతో నూతన పంచాయతీలను ఏర్పాటుచేయడానికి శ్రీసత్యసాయి జిల్లాలో అధికారులు సమాయత్తమవుతున్నారు.

> కొత్తపంచాయతీ ఏర్పాటుచేయాలంటే గ్రామసభలు నిర్వహించి, జనాభా, ఆదాయం, దూరం తదితర అంశాను పరిగణలోకి తీసుకోవాలి. అలాగే పాలకవర్గం తీర్మానం చేయాలి.

★ సోమందేపల్లి మండలంలో నాగినాయనిచెరువుతండా, తుంగోడు కొత్తపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గిరిజన తండాల్లో 500 జనాభా ఉంటే ప్రత్యేక పంచాయతీ చేయడానికి అవకాశం ఉన్నక్రమంలో నాగినాయనిచెరువుతండా నుంచి వినతి వచ్చిందన్నారు.

★ గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ పరిధిలో ప్రసుత్తం ఎనిమిది గ్రామాలున్నాయి. అందులో కాగానిపల్లి, చిన్నారప్పల్లి, గొల్లపల్లి, గంగాదేవిపల్లి గ్రామాలతో కొత్త పంచాయతీ ఏర్పాటుచేయాలని నాలుగు గ్రామాల ప్రజలు సోమవారం ఎంపీడీవోకు వినతి అందజేశారు. మందలపల్లి పంచాయతీలో ఉన్న మేరెడ్డిపల్లిని మరో పంచాయతీలో విలీనం చేయాలని ప్రతిపాదన రాగా ఆగ్రామస్థులు అందుకు అంగీకరించలేదు.

★ కొత్తచెరువు మండలంలో లోచర్ల పంచాయతీ కేంద్రానికి సుదూరంగా ఉన్న గుంటిపల్లి, మామిళ్లకుంట క్రాస్ గ్రామాల ప్రజలు ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు. దీంతో సోమవారం ప్రతిపాదనలు పంపే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అలాగే బండ్లపల్లి పంచాయతీలో ఏడు గ్రామాలు ఉండడంతో గ్రామాల ప్రజలు విభజనను కోరుకుంటున్నట్లు సమాచారం.

ప్రక్రియ జరుగుతోంది

ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీల విభజనపై గ్రామసభలు జరుగుతున్నాయి. ప్రక్రియ పూర్తవగానే ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపుతాం. ప్రభుత్వ నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయి.

- సమత, శ్రీసత్యసాయి జిల్లా పంచాయతీ అధికారి

పోలీసులకు డీజీపీ 'డిస్క్' పురస్కారాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్ర డీజీపీ పేరు మీద ఏటా అందజేసే 'డిస్క్' పురస్కారానికి అనంతపురం జిల్లా నుంచి పలువురు పోలీసులు అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. సిల్వర్ డిస్క్ పురస్కారానికి స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్సై షేక్ షఫీవుల్లా, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు.. కాంస్యం డిస్క్ పురస్కారానికి కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర, పెద్దపప్పూరు ఎస్సై అనాముల్లా, సిబ్బంది భాస్కర్ బాబు, జగదీశ్‌బాబు, తిప్పేస్వామి, వీరనరసింహరాజు, మహమ్మద్ రఫీ, ప్రభావతి, నాగార్జున, రాజశేఖర్ తదితరులు ఎంపికయ్యారు.

4.82 కోట్ల చేపపిల్లల ఉత్పత్తి

- మత్స్యకార సొసైటీలకు రాయితీపై పంపిణీకి సిద్ధం
- ఒక్కోటి రూ.1.68 పైసల చొప్పున టెండర్లు ఖరారు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే

జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలోని నాలుగు క్షేత్రాల్లో 4.82 కోట్ల చేప పిల్లలను పెంచారు. అందులో ఒక్క పీఏబీఆర్ మత్స్య క్షేత్రంలో 2.06 కోట్ల పిల్లలను అత్యధికంగా ఉత్పత్తి చేసి ప్రగతి సాధించారు. పెద్ద చేప పిల్లల సరఫరాకు రాష్ట్రస్థాయిలో టెండర్లు పిలిచారు. ఒక్కో పిల్లను రూ.1.68 పైసలు చొప్పున టెండర్లు ఖరారు చేశారు. లైసెన్సు ఉన్న జలాశయాలకు ఉచితంగా పంపిణీ చేయగా, మత్స్య సహకార సొసైటీలకు రాయితీతో చేపల పిల్లలు అందించనున్నారు.

రాయితీలు ఇలా..

మత్స్య సహకార సొసైటీలకు, రైతులకు రాయితీతో పంపిణీ చేస్తారు. జనరల్‌కు 40 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం చొప్పున రాయితీ ఇస్తారు. మిగిలిన వాటా చెల్లించాల్సి ఉంటుంది.

● 8 ఎం.ఎం. పొడవున్న 4.23 కోట్ల పిల్లలు, 100 ఎం.ఎం. 59.25 లక్షలు చొప్పున చేప పిల్లలు పెంచారు. అందులో పీఏబీఆర్ క్షేత్రంలో మత్స్య అభివృద్ధి అధికారి పెద్దబాబునాయక్ ప్రత్యేక చొరవతో 2,05,75,000 అత్యధికంగా పెంచారు. అనంతపురం క్షేత్రంలో 1.12 కోట్లు, ఎంపీఆర్ డ్యాం క్షేత్రంలో 93 లక్షలు, భైరవానితిప్ప క్షేత్రంలో 72.50 లక్షలు చొప్పున సిద్ధంగా ఉన్నాయి. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీఎంఎంఎస్‌వై) కింద చేప పిల్లలను పంపిణీ చేయనున్నారు.

మూడు జలశయాలకు ఉచితంగా: జిల్లాలోని మిడ్‌పెన్నార్ జలాశయానికి 12 లక్షలు, భైరవానితిప్పకు 10.50 లక్షలు, కడప జిల్లా గండికోట జలాశయానికి 36.75 లక్షలు చొప్పున ఉచితంగా 100 ఎం.ఎం. చేప పిల్లలను సరఫరా చేస్తారు.

● జిల్లాలోని 22 చెరువులకు 14.83 లక్షలు చేప పిల్లలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు.

కలెక్టర్ నుంచి అనుమతి రాగానే..

- చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్యశాఖ ఇన్‌ఛార్జి డీడీ

జిల్లాలో చేప పిల్లల ఉత్పత్తిలో ముందున్నాం. ఈసారి కడప జిల్లా గండికోట జలాశయానికి 36.75 లక్షల చేప పిల్లలు, ఎంపీఆర్ డ్యాం, బీటీపీకి 22.50 లక్షలు సరఫరా చేయాలని రాష్ట్ర అధికారులు కేటాయించారు. ఆ ప్రకారం చేప పిల్లలు సిద్ధం చేశాం. కలెక్టర్ అనుమతి రాగానే పంపిణీకి చర్యలు తీసుకుంటాం.

పట్టుపరిశ్రమ ప్రగతికి పటిష్ఠ చర్యలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో పట్టు రైతులు, రీలర్ల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం వివిద శాఖల సమన్వయంతో పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం కలెక్టరేట్లో పట్టు రైతులు, రీలర్లు, ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి పలు సూచనలు చేశారు. పట్టు సాగు విస్తీర్ణం, పట్టుగూళ్ల ఉత్పత్తి, రీలింగ్ ప్రక్రియ, మార్కెటింగ్, ధరల హెచ్చుతగ్గులు, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. షెడ్ల యూనిట్ ధరను రూ.10లక్షలకు పెంచాలని, ఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇవ్వాలని, యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, టిల్లర్లు, బ్రష్ కట్టర్లు మంజూరు చేయాలని, షెడ్డులకు సింగిల్‌ఫేజ్ విద్యుత్తు, సోలార్ హీటర్లు అందించాలని, పట్టు గూళ్ల ప్రోత్సాహకాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.



(c) eenadu

క్రీడల్లో సత్తా చాటితే జీవితంలో రాణింపు

అట్టహాసంగా ప్రారంభమైన మహిళా పాలిటెక్నిక్ జోనల్ క్రీడలు

జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, ఎమ్మెల్యే కార్యదర్శి

హిందూపురం, న్యూస్‌టుడే: క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటినవారే జీవితంలో రాణించే అవకాశం ఉందని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి జిల్లాల పాలిటెక్నిక్ కళాశాల మహిళా జోనల్ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శి వీరయ్య ప్రారంభించి మాట్లాడుతూ క్రీడాకారులకు గెలుపు ఓటములను భరించే శక్తి ఉంటుందన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో రాణించి కళాశాలకు, ఈ ప్రాంతానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృష్ణమనాయుడు, ఇన్‌ఛార్జి పీడీ వెంకట్రాములు మాట్లాడుతూ రెండు రోజులు కొనసాగే ఈ క్రీడల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన 10 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 126 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. తొలి రోజు పరుగుపందెం, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, బ్యాడ్మింటన్, హైజంప్, లాంగ్ జంప్ పోటీలు కొనసాగాయన్నారు. ఈ పోటీలు తమ పరిధిలో లేకున్నా బాధ్యతతో పీడీలు లోకేశ్, మురార్జీయాదవ్, సురేశ్‌బాబు, విలియమ్స్, హేమలత, యజాజ్, విశ్రాంత పీడీ బ్రహ్మయ్య పాల్గొని క్రీడలు నిర్వహించేందుకు సహకరించారని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేసి వీరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపికైన జట్టు సభ్యులతో ఎంఈవో తదితరులు

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు పరిగి జట్టు అర్హత

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: పరిగి మండలానికి చెందిన మహిళా ఉపాధ్యాయినుల త్రోబాల్ జట్టు ధర్మవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో లక్ష్మీదేవి తెలిపారు. సోమవారం నిర్వహించిన త్రోబాల్ సెమీఫైనల్ పోటీలో కదిరి జట్టుపై, అనంతరం నిర్వహించిన ఫైనల్ పోటీలో ధర్మవరం జట్టుపై విజయం సాధించి అర్హత సాధించింది. జనవరి 1న అమరావతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఎంఈవో తెలిపారు. త్రోబాల్ జట్టును ఎంఈవో, ఇతర విద్యాశాఖ అధికారులు అభినందించారు.

ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా నేడు (మంగళవారం) వేకువజామునే పూజలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటలు, 8 నుంచి 10 గంటల నడుమ రెండు పర్యాయాలు స్వామివారికి అభిషేకాలు. 10 నుంచి మధ్యాహ్నం 1.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామి వారి దర్శనం. రాత్రి 7.30 గంటలకు శ్రీవారికి వెండిరథ ప్రాకారోత్సవం జరుగుతుంది.

సిక్సర్ల మోత.. ఆసక్తిగా ఆట

తొలిరోజే ఈఎస్ఎల్-2025లో యువ క్రికెటర్ల దూకుడు

ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు విజయానందం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే : 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్' సమర్పణలో 'ఈఎస్ఎల్-2025' జూనియర్ విభాగం క్రికెట్ పోటీలు సోమవారం అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమయ్యాయి. హాకీ, ఫుట్‌బాల్ మైదానాల్లో జరిగిన తొలి రౌండు పోటీల్లో పలు జట్లు విజయఢంకా మోగించాయి. కొన్ని పోటీలు ఏకపక్షంగా.. మరికొన్ని ఉత్కంఠభరితంగా సాగాయి. బ్యాటర్లు సిక్సర్ల మోత మోగించగా, బౌలర్లు కీలక పాత్ర పోషించి మ్యాచ్‌లను మలుపు తిప్పారు. తొలి రోజు పోటీలు ఆసక్తిగా, ఉత్సాహంగా జరిగాయి.

చివరి బంతికి సిక్స్‌తో ధర్మవరం జట్టు గెలుపు

● హాకీ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో అనంతపురం ఎస్ఎల్ఎన్ జూనియర్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ధర్మవరం జట్టు ప్రత్యర్థిని తొలి బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఎస్ఎల్ఎన్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 97 పరుగులు చేయగా, ధర్మవరం జట్టు కేవలం ఒక వికెట్ చేజార్చుకుని 103 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో విజయానికి ఒక పరుగు అవసరం కాగా.. బ్యాటరు సిక్స్ కొట్టడంతో విజయం సులువైంది. ధర్మవరం బ్యాటరు ప్రవీణ్‌కుమార్ (41; 26 బంతుల్లో) స్వైరవిహారం చేయడంతో గెలుపు ఖరారైంది.

హర్షిత మల్టీస్పెషాలిటి హాస్పిటల్
"మంచి చికిత్స కోసం అనువైన ప్రదేశం"
1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

● మధ్యాహ్నం జరిగిన మరో పోటీలో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టును ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయదుర్గం జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 44 పరుగులు చేయగా, పాలిటెక్నిక్ జట్టు కేవలం 5.5 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

బౌలింగ్ చేస్తున్న క్రీడాకారుడు



తలుపుల జట్టు అద్భుత పోరాటం

● ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన పోటీలో తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు గుంతకల్లు జట్టుపై పోరాడి 7 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన తలుపుల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 112 పరుగులు చేసింది. అనంతరం భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంతకల్లు జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 105 పరుగులే చేసి గెలుపు వాకిట బోర్లాపడింది. బ్యాటరు మహమ్మద్ అప్ఫాన్ (52) ఒంటరి పోరు కొనసాగించినా జట్టును గట్టెక్కించలేకపోయాడు. తలుపుల జట్టు అద్భుత పోరాట పటిమను ప్రదర్శించింది.

● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో అనంతపురం శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల జట్టు కళ్యాణదుర్గం జూనియర్ కళాశాల జట్టుపై 8 వికెట్ల తేడాతో నెగ్గింది. కళ్యాణదుర్గం జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లకు 61 పరుగులు చేయగా.. శ్రీసత్యసాయి కళాశాల జట్టు కేవలం 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులువుగా ఛేదించి రెండోరౌండుకు దూసుకెళ్లింది.

తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు ఆనందోత్సాహం

మహమ్మద్ అప్ఫాన్(52), గుంతకల్లు

నేడు జరిగే పోటీల వివరాలు

హాకీ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల × పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల
● ఉదయం 11 గంటలకు కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల × ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల
● మధ్యాహ్నం 1 గంటకు కదిరి స్పేస్ జూనియర్ కళాశాల × 9 గంటలకు జరిగే మ్యాచ్ విజేత
● మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల × 11 గంటలకు జరిగే మ్యాచ్ విజేత

విన్సెంట్ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు తాడిపత్రి డిప్లొమా కళాశాల × పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల
● ఉదయం 11 గంటలకు అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల × ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల
● మధ్యాహ్నం 1 గంటకు ప్రభుత్వ జూనియర్ కళాశాల తలుపుల ×అనంతపురం శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల
● మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల × హిందూపురం శ్రీబాలాజీ విద్యావిహార్ జూనియర్ కళాశాల

ఫుట్‌బాల్ మైదానంలో..

● ఉదయం 9 గంటలకు అనంతలక్ష్మి డిప్లొమా కళాశాల × గుంతకల్లు సప్త జూనియర్ కళాశాల
● ఉదయం 11 గంటలకు ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల × గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాల
● మధ్యాహ్నం 1 గంటకు ఉదయం 9 గంటల మ్యాచ్ విజేత × విన్సెంట్ మైదానం 9 గంటల మ్యాచ్ విజేత
● మధ్యాహ్నం 3 గంటలకు పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల × ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

Title Sponsor
Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

నేడు చాకర్లపల్లి రైల్వే గేటు మూసివేత

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి సమీపంలోని చాకర్లపల్లి రైల్వే గేటు వద్ద మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు గేటును మూసివేయనున్నట్లు ఆశాఖ పెనుకొండ పీడబ్ల్యూడీ సుధాన్సు కుమార్ తెలిపారు. నూతన హంగులతో తీర్చిదిద్దిన స్థానిక స్టేషన్‌ను ప్రారంభించేందుకు ఈనెల 27న రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న రానున్న నేపథ్యంలో గేటు వద్ద రైల్వే లైన్‌కు పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈసందర్భంగా హిందూపురం సమీపంలోని కొట్నూరు వద్ద నుంచి బస్సులు, ఇతర అన్నిరకాల వాహనాలు పాలసముద్రం, సోమందేపల్లి మీదుగా రాకపోకలు సాగించాలన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

క్రిస్మస్, నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111

TO LET

COMMERCIAL

Com Building G+1 for rent at Adimurthy Nagar, Subhash Road, Anantapur for Offices, schools, hospitals etc. M: 9515719529

JOBS

Wanted: Nurses, Custodians, Tutors, Councillor, Computer Teacher. Montessori Elite EM School, ATP. ✆ 7386261972, 9052061355.

ఇంటర్ కాలేజీలో పనిచేయడానికి మహిళా టెలీకాలర్స్ కావలెను. సంప్రదించండి: ✆ 8019989913.

FACULTY/ TEACHERS

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సైనికుల సంక్షేమానికి రూ.4 లక్షల విరాళం

దేశ రక్షణకు ప్రాణాలొడ్డి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమానికి శ్రీసత్యసాయి జిల్లా మెప్మా సంఘాల సభ్యులు రూ.4లక్షల విరాళాన్ని అందజేశారు. కలెక్టరేట్లో సోమవారం సభ్యులు రూ.4లక్షల చెక్కును కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల సభ్యులు సైనికుల కోసం విరాళం అందజేయడం అభినందనీయమన్నారు. ఇతర ప్రభుత్వ శాఖలకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ మొత్తాన్ని సైనిక సంక్షేమ నిధికి జిల్లా తరఫున పంపిస్తామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు విరాళాలు అందించడానికి విరివిగా ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. **-న్యూస్‌టుడే, పుట్టపర్తి**

పట్టపగలే దారుణ హత్య

వివాహేతర సంబంధమే కారణమని అనుమానం


చంద్రశేఖర్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని రాజీవ్ కాలనీలో నివాసం ఉంటున్న పంచాయతీ ఒప్పంద కార్మికుడు చంద్రశేఖర్(50) సోమవారం ఇంటిలో పడుకొని ఉన్న సమయంలో దారుణహత్యకు గురయ్యాడు. విధులు ముగించుకుని వచ్చి భోజనం చేసి మంచంపై నిద్రిస్తుండగా అతని ఎదురింటిలో నివాసం ఉంటున్న నాగరాజు అనే వ్యక్తి కిరాతకంగా మెడ, చేతిపై కొడవలితో నరకడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. హంతకుడు అక్కడి నుంచి కొడవలిని ఓవస్త్రంలో చుట్టుకొని అందరూ చూస్తుండగానే నడచుకుంటూ వెళ్లిపోయాడు. మృతుని సమీప బంధువులు వెంబడించి ఆర్టీసీ బస్టాండు రోడ్డులో పట్టుకుని దేహశుద్ధిచేసి ఆటోలో పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించారు. సీఐ శేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు, కాలనీ వాసుల వివరాల మేరకు చంద్రశేఖర్ గతంలో ప్రైవేటు డ్రైవర్‌గా జీవనం సాగించేవాడు. భార్య, ముగ్గురు కుమార్తెలు. ఇటీవలే పంచాయతీలో ఒప్పంద కార్మికుడిగా చేరి చెత్త తరలించే వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో సోమవారం ఈసంఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధమే ఇందుకు కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాగరాజు భార్య ఆరేడు నెలల క్రితమే పుట్టింటికి వెళ్లిపోయిందని అందుకు చంద్రశేఖర్ కారణమన్న కక్షతో హత్యచేసి ఉంటాడని అంటున్నారు. మృతుడి కుమార్తె ప్రభావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

వేలూరు, న్యూస్‌టుడే: హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని కాట్పాడి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వారి వివరాల మేరకు... శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో కొన్ని రోజుల క్రితం ఓ హత్య జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అనంతపురం జిల్లాకు చెందిన ప్రహ్లాదరెడ్డి(34) పరారీలో ఉన్నాడు. కనగానపల్లి పోలీసులు నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిందితుడు సోమవారం తిరుపతి నుంచి విల్లుపురానికి రైల్లో వెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే వేలూరు జిల్లా కాట్పాడి రైల్వే పోలీసులకు తెలుపగా వారు అప్రమత్తమయ్యారు. రైలు స్టేషన్‌లో ఆగిన వెంటనే ప్రహ్లాదరెడ్డిని అరెస్టు చేసి కనగానపల్లి పోలీసులకు అప్పగించారు.

గడువులోపు ఫిర్యాదుల పరిష్కారం: ఎస్పీ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: బాధితులు ఇచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఎస్పీ సతీష్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి పలువురు కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, భూ, ఆస్తి వివాదాలు తదితరాలపై ఫిర్యాదులు చేశారు. ఎస్పీ మొత్తం 85 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితులకు చట్ట పరిధిలో నిర్ణీత సమయంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అంకితా సురానా, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ ఇందిర, న్యాయ సలహాదారు సాయినాథరెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి పురపాలక సంఘము
"ఇ" ప్రొక్యూర్‌మెంట్

Tender Notice No. 1506 to 1510/KDR/15th Finance Commission/E1, Dt: 16/12/2025 and Tender Notice No. 1504, 1505 & 1511/KDR/GeneralFunds/E1,Dt: 16/12/2025

పని పేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తము
15th Finance Commission	05	11.70 లక్షలు
General Funds	03	20.48 లక్షలు
Total	08	32.18 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది	:	23-12-2025 ఉ॥ 11-00 గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది	:	06-01-2026 సా॥ 5-00 గం॥లకు
బిడ్ తెరిచే తేది	:	06-01-2026 సా॥ 5-30 గం॥లకు

తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా:- కమిషనర్, కదిరి పురపాలక సంఘము, ఫోన్ నెం. 94948 17131,
Note: Any Addendum/ Corrigendum / Bid Clarification/ Time Extension shall be issued on the website only. No separate press Notification shall be issued.
సం/- కమిషనర్, కదిరి పురపాలక సంఘం.

ఎండు మిరప సీజన్.. తెగుళ్ల భరతం పడదాం!

శాస్త్రవేత్తల సూచనలతో దిగుబడులు సాధ్యం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుతం ఎండు మిరపలో తెగుళ్లను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకొంటే పంట దిగుబడులతో పాటు నాణ్యత పెంచుకొనే అవకాశం ఉంటుందని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చెంద్రాయుడు, ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్, ఉద్యాన అధికారి కృష్ణతేజ పేర్కొన్నారు. ప్రస్తుతం మిరప పూత, కాయ దశలో ఉంది. శీతాకాలంలో ఎండు, బూడిద, కాయకుళ్లు తెగుళ్లు, నల్లతామర పురుగు, జెమిని వైరస్ ఎక్కువగా ఆశిస్తాయి. తెగుళ్ల తీవ్రతను బట్టి 7-10 రోజుల తేడాతో రెండు లేదా మూడు సార్లు నివారణ మందులను పిచికారీ చేయవచ్చు.

ఎండు తెగులు

మొక్కలు ఎండు పూత, పిందె, ఆకులు రాలి పోతాయి. అలాంటి సమయంలో లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపి ద్రావణాన్ని ఎండిన చెట్ల మొదళ్లలో తడిపి, నత్రజని, నీటితడులు తగ్గించాలి. పంట మార్పిడి తప్పని సరిగా చేయాలి. ట్రైకోడెర్మాతో వృద్ధిపరిచిన పశువుల ఎరువు వేస్తే తెగుళ్లను కట్టడి చేయవచ్చు.

నల్లతామర పురుగు

మిరపలో నల్లతామర తల్లిపురుగు ఎక్కువగా పూతలో గమనించవచ్చు, ఆకులు, పూత, కాయలను ఆశించి నష్టపరుస్తాయి. నివారణకు రైతులు సామూహికంగా ఎకరానికి 20-30 జిగురు పూసిన నీలి, పసుపు, తెలుపు రంగు అట్టలను పంటలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవాలి. వేపనూనె పదివేలు పీపీఎం లీటరు నీటికి ఒక మి.లీ లేదా ఐసోసైక్లోసిరం లేదా ఫ్లూక్సామెటామైడ్ 0.8 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

కాయకుళ్లు మొదలైతే

పండు కాయల మీద నల్లటి మచ్చలు ఏర్పడితే కాయలు కుళ్లిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి ప్రొపికొనజోల్ ఒక మి.లీ లేదా డైఫెన్‌కొనజోల్ 0.5 మి.లీ లేదా, ఒక మి.లీ అజాక్సిట్రోబిన్ చొప్పున పూత, కాయలు పండు మారే సమయంలో పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఆకులు అడుగున తెల్లటి బూడిద కలిగిన మచ్చలు ఏర్పడతాయి. ఆకులు పండు వారి ఆకులు రాలిపోతాయి. నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా మైక్లోబ్యూటానిల్ ఒక గ్రాము లేదా హెక్సాకోనజోల్ 2 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మేలు.

జెమిని వైరస్ లేక ఆకుముడత విజృంభిస్తే

ఈ తెగుళ్లు ఎక్కువగా తెల్లదోమ ద్వారా వ్యాపిస్తాయి. తెగుళ్లు ఆశించిన మొక్కల ఆకులు చిన్నగా మారి బొబ్బలు ఏర్పడి ముడుచుకుంటాయి. దీని నివారణకు లీటరు నీటిలో ఒక మి.లీ ఫెన్‌ప్రోపత్రీన్ పైరి ప్రాక్సీఫిన్ లేదా 2.5 గ్రాముల డైఫెన్‌థయూరిన్ ఇథోఫిన్ ప్రాక్స్ లీటరు నీటిలో కలిపి పంటకు పిచికారీ చేయాలి.

ఉల్లిలో మేలైన పంట సాధించాలంటే

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : ఉల్లి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు పంటలో కలుపు యాజమాన్య పద్ధతులు సక్రమంగా నిర్వహించాలని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. ఉల్లి వేసుకునే ముందు కలుపు నివారణకు రైతులు ఆక్సిఫ్లోరోఫెన్ 23 శాతం ఈసీ మందును ఎకరాకు 300 మి.లీ చొప్పున పిచికారీ చేసుకుంటే 30 రోజులపాటు కలుపు సమస్యలు రావన్నారు. వారానికోసారి నీటి తడులు క్రమం తప్పకుండా ఇవ్వడంతో పాటు, పంట 30 రోజులు, 60 రోజుల దశలో ఉన్నపుడు ఎకరానికి 60 కిలోల యూరియా, 15 కిలోల మ్యూరేట్ పొటాష్ పొలంలో చల్లుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

చిట్కా

సాగులో ఉన్న ఉల్లిపంట

సమస్య- సమాధానం

రైతేరాజు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** చరవాణి నంబరు: 62812 84235కు ఫోన్‌చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

సమస్య : పెసర పంట పూత, పిందె దశలో ఉంది. మారుకా మచ్చల పురుగులు ఆశించాయి. పురుగుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.- నాగేష్, వెంకటాపురం

సమాధానం: మారుకా మచ్చల పురుగులను నివారించడానికి రైతులు పంట పూత దశలో ఉన్నప్పుడు వేపనూనె 5 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పురుగుల ఉద్ధృతి అధికంగా ఉంటే క్లోరిపైరిఫాస్2.5 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

సమస్య : రబీ సీజన్‌లో వరిపంటను ఎప్పటి వరకు నాటుకునే అవకాశం ఉంది. -లక్ష్మీరెడ్డి,గోవిందపల్లి

సమాధానం: వరి రైతులు డిసెంబరు నెలాఖరు వరకు మాత్రమే పొలంలో నాట్లు వేసుకోవాలి. జనవరిలో నాటుకుంటే ప్రతికూల వాతావరణంలో పైరు ఎదుగుదల తగ్గి, దిగుబడులు తగ్గుతాయన్నారు.

అరటి సాగు.. అదిరేటి లాభాలు


రైతు సూరి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని ఇందుకూరు గ్రామానికి చెందిన రైతు సూరి పదేళ్లుగా అరటిసాగులో మెలకువలు పాటిస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. రెండు ఎకరాల్లో ఏడాది కిందట అరటి సాగు చేశారు. ముందుగా ఐదు మడకలతో భూమిని దున్నించి పేడ ఎరువులు వినియోగించారు. హైదరాబాద్ నుంచి కేవఫ్ రకానికి చెందిన అరటి మొక్కలు ఒక్కోటి రూ.15తో కొనుగోలు చేశారు. ఎకరాకు 1300 మొక్కలు చొప్పున రెండు ఎకరాల్లో 2,600 మొక్కలను 5X5.5 దూరంలో నాటించారు.

★ మొదటి నుంచి అరటిలో సిగటోక, ఆకులపై నల్లమచ్చ, ఆకులు ఎండిపోవడం వంటి తెగుళ్లు వ్యాపించాయి. కాయ దిగుబడి వచ్చాక నల్లమచ్చ, కాయ కుళ్లు తెగులు ఉద్ధృతి చెందకుండా మందులు పిచికారీ చేయడంతో వాటిని నివారించారు. మొత్తం పెట్టుబడికే రూ.3 లక్షలు ఖర్చుపెట్టారు.

దిగుబడి ఇలా...

ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో అరటి గెలలు మంచి పరిమాణంతో నాణ్యతగా వచ్చాయి. ఈనెల 21న మొదటి కోత కోయగా 30 టన్నులు దిగుబడి వచ్చింది. పులివెందులకు చెందిన వ్యాపారులు తోటదగ్గరే కొనుగోలు చేశారు. మార్కెట్‌లో ధరలు పెరగడం బాగా కలిసొచ్చింది. టన్ను రూ.20 వేలతో విక్రయించగా రూ.6 లక్షలు వచ్చింది. పెట్టుబడి రూ.3 లక్షలు పోయి రూ.3లక్షలు లాభం మిగిలింది. ఇంకా రెండు, మూడు కోతలు వస్తాయని, ధరలు ఇలానే ఉంటే మరో ఆరు లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

అరటి గెలలు

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, ప్రజలు

విభజన చేయొద్దని ప్రజల ఆందోళన

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని రాళ్లపల్లి పంచాయతీని విభజన చేయవద్దని కోరుతూ గుడిబండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజలు ఆందోళన చేపట్టారు. మైనారిటీ సెల్ తాలూకా అధ్యక్షుడు నజీర్ అహ్మద్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మంజునాథ్, రియాజ్‌బాషా, గంగాధర్, జయపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, జగదీశ్, చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో ఈ మేరకు వారు నిరసన చేపట్టారు. రాళ్లపల్లి పంచాయతీని విభజించకుండా యథావిధిగానే ఉండాలని తహసీల్దార్ శ్రీధర్, మండల పరిషత్ ఏఓ అబ్దుల్‌రెహ్మాన్‌లకు వినతి పత్రాలు అందజేశారు.

ఎస్పీ తనిఖీ

పరిగి : జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సోమవారం రాత్రి పరిగి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. కేసుల వివరాలు వాటి పురోగతి గురించి స్థానిక ఎస్సై రంగడు యాదవ్‌ను అడిగి తెలుసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: గుడ్డంపల్లిలో శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. **-నరసింహప్ప**
సమాధానం: రెండురోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. **-శివకుమార్, ఉప ఎంపీడీవో**
సమస్య: మలుగూరులో మురుగు కాలువలను శుభ్రం చేయడంలేదు. **- వెంకటేశ్**
సమాధానం: వెంటనే కాలువలను శుభ్రం చేయిస్తాం. **-రమేశ్‌కుమార్, సర్పంచి**
–న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

జయమంగళి నదిపై వంతెనను ఆక్రమించిన ముళ్ల చెట్లు

వంతెనలు శిథిలం.. ప్రయాణం ప్రశ్నార్థకం

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెన్నా, జయమంగళి నదులపై జాతీయ రహదారి అథారిటీ ఆధ్వర్యంలో నాలుగేళ్ల క్రితం నిర్మించిన వంతెనల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది.

◆ కొడికొండ నుంచి కర్ణాటక రాష్ట్రం శిర వరకు ఎన్‌హెచ్ 544ఈ 99 కిలోమీటర్ల మేర జాతీయ రహదారిని ఏర్పాటు చేశారు. పరిగి మండలంలోని నేతులపల్లిలోని పెన్నానదిపై, బోరెడ్డిపల్లిలోని జయమంగళి నదిపై, పరిగి చెరువు మరవ వంకపై బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టారు. దీంతో పాటు హిందూపురం నుంచి పరిగి మీదుగా కొడికొండ శిర జాతీయ రహదారిని అనుసంధానం చేసేందుకు మోతుకపల్లి వద్ద పెన్నానదిపై, పరిగి వద్ద జయమంగళి నదిపై వంతెనలు పూర్తి చేశారు.

నిర్వహణ లోపంతో..

ఈ వంతెనల నిర్వహణ బాధ్యతలను ఐదు సంవత్సరాల పాటు గుత్తేదారులు చేపట్టాల్సి ఉంది. అయితే ఆలనాపాలన లేకపోవడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకం అవుతోంది. వర్షాకాలంలో వంతెనలపై కురిసే వాన నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన పైపులు మట్టి, వ్యర్థాలతో మూసుకుపోయాయి. వర్షపు నీరు వంతెనలపై నిలిచిపోయి ప్లాట్‌ఫారం దెబ్బతింటోంది. ఆయా రహదారులపై ప్రతి నిత్యం బళ్లారి, ఇతర ప్రాంతాల నుంచి 40 టన్నులకు పైబడి ఐరన్ ఓర్ ముడి ఇనుముతో పాటు, బస్సులు, వాహన రాకపోకలు సాగిస్తున్నాయి.

అవసరమైన మరమ్మతులు చేయిస్తా

వంతెనల నిర్వహణకు తగు చర్యలు తీసుకుంటాం. వంతెన సమీపంలో ఉన్న ముళ్ల కంప, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి అవసరమైన మరమ్మతులు పూర్తి చేసేందుకు సంబంధిత గుత్తేదారుకు తగు సూచనలు చేశాం. **-గిడ్డయ్య, డీఈఈ**

నాలుగేళ్లకే దెబ్బతిని..

పరిగి సమీపంలోని జయమంగళి నదిపై నిర్మించిన వంతెనపై మట్టి, చెత్తాచెదారం పేరుకుపోయింది. ముళ్లకంపలు వంతెనను ఆక్రమించుకుని ఉండటంతో వంతెనపై ప్రయాణించే వాహన చోదకులకు ఎదురుగా వచ్చే వాహనం అగుపించడం లేదు. ఉదయం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో పొగ మంచు రహదారిని కప్పి ఉంచడటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశం ఉంది.

నూతన ఎస్సైల బాధ్యతలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పీఎస్ నూతన ఎస్సైగా **నిర్మల** సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమె కదిరిలో శిక్షణ పూర్తిచేసుకుని రెగ్యులర్ ఎస్సైగా ఇక్కడికి వచ్చారు.

రొళ్ల : రొళ్ల నూతన ఎస్సైగా **ఎమ్.గౌతమి** సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈమె హిందూపురం రూరల్ స్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ఇద్దరి మధ్య గొడవ.. ఒకరికి తీవ్ర గాయాలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కావేటినాగేపల్లికి చెందిన రామాంజనరెడ్డి-శ్రీనివాసరెడ్డి సోమవారం సాయంత్రం మాటామాట పెరుగుదలతో చివరకు గొడవ పడ్డారు. ఈసందర్భంగా ఆయన రామాంజనరెడ్డిని తోయడంతో కింద పడి కాలు విరిగిందని గ్రామస్థులు తెలిపారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి అనంతపురం ఆసుపత్రికి తరలించామని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలియజేశారు.

తెదేపా అభివృద్ధికి కష్టపడి పనిచేయాలి: మంత్రి

పరిగి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో తెదేపా అభివృద్ధి కోసం పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని బాగా కష్టపడి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నూతనంగా పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పరిగికి చెందిన వడ్డే హనుమప్పకు సూచించారు. సోమవారం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆయన అమరావతిలో మంత్రి సవితను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగు యువత జిల్లాకార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణసంక్షేమ సంఘం కార్యదర్శి లక్ష్మణరావు, యువనాయకులు వంశీ తదితరులు ఉన్నారు.

మంత్రి సవితను సత్కరిస్తున్న పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమప్ప, పార్టీ నాయకులు

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

పరిగి, న్యూస్‌టుడే: ఊటుకూరు గ్రామ సమీపంలోని పెన్నానది నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం పరిగిలో ఆ గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్థులు, నాయకులు తహసీల్దార్ హసీనాసుల్తానాకు వినతిపత్రం ఇచ్చారు. సీసీ రోడ్డు వేసేందుకని తరలించి నిల్వ చేసిన ఇసుకను అక్రమంగా టిప్పర్ల ద్వారా కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారన్నారు. తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

తుంగోడు పంచాయతీ విభజనపై భిన్నాభిప్రాయాలు

సోమందేపల్లి,న్యూస్‌టుడే: మండలంలోని తుంగోడు గ్రామ పంచాయతీలో గ్రామాల విభజనకు తెదేపా, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజల నుంచి ఏకాభిప్రాయం కొరవడింది. సోమవారం ఉప ఎంపీడీవో ప్రేమ్‌కుమార్, కార్యదర్శి నరసింహామూర్తి కలిసి తుంగోడులో గ్రామసభను నిర్వహించారు. ఈ పంచాయతీలో మొత్తం ఆరు గ్రామాలు ఉండగా, 2,354 మంది జనాభా, 400 గృహాలు,1,954 మంది ఓటర్లు ఉండటంతో గ్రామాల విభజనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వారు తెలిపారు. కావేటినాగేపల్లి, కొలిమిపల్లి, కొనతట్టుపల్లి ఒక పంచాయతీగా, తుంగోడు, చిన్నబాబయ్యపల్లి, కూగిటిమానేపల్లి కలిపి గ్రామ విభజనకు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఇందుకు తెదేపాకు చెందిన అంజనప్ప, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామాంజనప్ప, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, గ్రామాల ప్రజలు మద్దతు తెలిపారు.. వైకాపా నుంచి నారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, సూర్యప్రతాప్‌రెడ్డి, సావిత్రమ్మ, మరికొందరు వ్యతిరేకించారు. ఆఖరి రోజు కావడంతో ఇక చేసేది లేక అధికారులు వెనుదిరిగారు. అయితే నాగినాయనిచెరువు పంచాయతీ నుంచి నాగినాయనిచెరువు తండా మరో గ్రామ పంచాయతీగా ఏర్పాటుకు ప్రజల నుంచి ఏకాభిప్రాయం రావడంతో ఈమేరకు ప్రభుత్వానికి నివేదించ నున్నట్లు ప్రేమ్‌కుమార్ వివరించారు.

ఘనంగా గణిత దినోత్సవం

మడకశిర గ్రామీణం, పరిగి, గోరంట్ల, న్యూస్‌టుడే: గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా మూడు నియోజకవర్గాల్లోని వివిధ పాఠశాలల్లో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ కార్యక్రమానికి హాజరైన మడకశిర ఎస్వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కేవీ నారాయణరెడ్డి 48 మంది పదోతరగతి విద్యార్థులకు అట్టలు పంపిణీ చేశారు.

పెనుకొండలోని శాంతినికేతన్ పాఠశాలలో నమూనాలు

పెనుకొండ : పట్టణంలోని శాంతినికేతన్, సిద్ధార్థ, గుట్టూరు జడ్పీ ఉన్నత, తదితర పాఠశాలల్లో గణితదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణితశాస్త్ర నమూనాలు ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. శాంతినికేతన్, సిద్ధార్థ పాఠశాలల్లో విద్యార్థులు తయారుచేసిన గణితశాస్త్ర నమూనాలను ఎంఈవో సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లింగారెడ్డి ఎంఈవోను సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం, న్యూస్‌టుడే: సున్నా విలువ ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత భారతదేశానిదని పాంచజన్య బ్రిలియంట్ పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. సోమవారం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

గణిత బోధన పరికరాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

అట్టలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ కేవీ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు

కస్తూర్బా విద్యాలయం ఎస్‌వో, సిబ్బందిపై బదిలీ వేటు!

సోమందేపల్లి, న్యూస్‌టుడే: పాపిరెడ్డిపల్లి కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రక్షాళనకు జిల్లా అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు సమగ్రశిక్షా ఏపీసీ దేవరాజ్ బదిలీల ఉత్తర్వులు జారీ చేశారని ఎంఈవో ఆంజనేయులు నాయక్ తెలిపారు. పాపిరెడ్డిపల్లిలో 11 ఏళ్లుగా పనిచేస్తున్న ప్రత్యేకాధికారిణి అనితను చిలమత్తూరు కస్తూర్బాకు.. అక్కడ విధులు నిర్వహిస్తున్న సునీత కుమారిని ఇక్కడకు బదిలీకి చేశారు. అంతేగాక వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ వనితాశ్రీని రొద్దంకు, అక్కడున్న నాగమణిని ఈ విద్యాలయానికి, హెడ్‌కుక్ శారదమ్మను జగరాజుపల్లికి.. అక్కడున్న లలితమ్మ బాయిని ఇక్కడికి, స్వీపర్ రత్నమ్మను ముదిగుబ్బకు.. అక్కడి లక్ష్మీబాయిని పాపిరెడ్డిపల్లి కస్తూర్బా విద్యాలయానికి బదిలీ చేసినట్లు ఎంఈవో వివరించారు.

యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు

సీఅండ్ఐజీ మిషన్‌లో గీతాలాపన

పెనుకొండ, న్యూస్‌టుడే: ఈనెల 25న క్రిస్మస్ పండగను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని సీఅండ్ఐజీ మిషన్ చర్చిలో యునైటెడ్ క్రిస్మస్, క్యాండిలైటింగ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాత్రి చర్చిలో మహిళలు గీతాలాపన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెదేపా సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కన్వీనర్‌శ్రీరాములు, నాయకులు ఆండ్రూస్, పార్టీశ్రేణులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

సాహసం.. సేవాభావం

● ఎన్‌ఎస్‌ఎస్ అడ్వెంచర్ ప్రత్యేక శిబిరాన్ని పూర్తి చేసిన సిరి

హిందూపురం, న్యూస్‌టుడే: ఎన్‌ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్ మొదటి సంవత్సరం చదువుతున్న బి.సిరి ఎన్ఎస్ఎస్‌లో స్వచ్ఛంద కార్యకర్తగా సంవత్సరం నుంచి సేవలందిస్తోంది. విద్యార్థిని ఉత్సాహం ఆమెలో ఉన్న సేవాభావాన్ని గుర్తించి ఎస్కే విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం సత్యసాయి జిల్లా నుంచి ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ ప్రత్యేక శిబిరానికి ఎంపిక చేయగా ఈ సంవత్సరం నవంబరు 27 నుంచి డిసెంబరు 6వ వరకు పది రోజులు హిమాచల్‌ప్రదేశ్ పిర్ది జిల్లాలోని కులుమనాలిలో గల అటల్ బిహారీ వాజ్‌పేయీ ఇనిస్టిట్యూట్‌లో కొనసాగిన శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి నిర్వాహకుల నుంచి ప్రశంసలు అందుకుంది. ఈ శిబిరానికి ఐదు రాష్ట్రాలనుంచి 50 మంది యువతి, యువకులు హాజరుకాగా ప్రతి రోజూ రివర్‌రాఫ్టింగ్, రివర్ రోపింగ్, కైయాకింగ్ బోటింగ్, ట్రెక్కింగ్‌లో శిక్షణ ఇచ్చారు. సాహసంతో కూడుకొన్న ఈ శిక్షణలో సిరి ఇతరుల కన్నా ఉత్సాహంగా పాల్గొని మేటిగా రాణించి నిర్వాహకుల నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకొని ఆదర్శంగా నిలిచింది. శిబిరంలో పాల్గొన్న విద్యార్థినులు సాంప్రదాయ కోలాట నృత్యం నిర్వహించి ఆకట్టుకొన్నారు.

కైయాకింగ్ బోటింగ్‌లో విద్యార్థిని సిరి

ఐదు రాష్ట్రాల సంస్కృతి తెలుసుకోగలిగాను

పది రోజులు కొనసాగిన ఈ శిక్షణ సాహసం, సంతోషంతో సాగి నాలో ప్రత్యేక ధైర్యాన్ని నింపింది. ఐదు రాష్ట్రాల సంస్కృతిని తెలుసుకోగలిగాను. భవిష్యత్తులో విద్యలో రాణించి సేవా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని ఉంది. ఈ శిబిరంలో పాల్గొనేలా వెన్నుతట్టిన ప్రిన్సిపల్ ప్రగతి, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రంగానాయకులు, కార్యాలయం సూపరింటెండెంట్ నరసింహులు ప్రోత్సాహం మరువలేనిదన్నారు. **- బి.సిరి**

ఒకరి బలవన్మరణం

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని శిరేకోళం గ్రామానికి చెందిన వెంకటరమణ(38) ఆదివారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. శిరేకోళం గ్రామానికి చెందిన హనుమంతప్ప కుమారుడు వెంకటరమణ తిరుపతిలో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేసే వాడు. స్వగ్రామానికి వచ్చిన వెంకటరమణ వయసు మీద పడిన తనకింకా పెళ్లి కావడం లేదనే బెంగతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. తండ్రి హనుమంతప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

క్విజ్‌లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు

ముద్దిరెడ్డిపల్లి : విజేతలతో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని ముద్దిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జి' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 8వ తరగతి చదువుతున్న జి.దీప ప్రథమ, 10వ తరగతికి చెందిన సీకే స్నేహహారిక ద్వితీయ, ఆర్.లీలామానస తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వహిదాఖానమ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

*పట్టణంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న రుషిత ప్రథమ, 10వ తరగతికి చెందిన నిత్యశ్రీ ద్వితీయ, నవ్యశ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ నాగమణి, వైస్ ప్రిన్సిపల్ ఇంద్రజ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

మడకశిర గ్రామీణం: మండలంలోని పాపసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో 8వ తరగతి ఎన్.లాస్య, 9వ తరగతి ఎం.సృజన, 10వ తరగతి జీవీ హర్షితలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు హరి, వాణికుమారిల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మడకశిర: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు సుజయ్‌కుమార్ ప్రథమ, మణిచంద్ర ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి నాగనిరంజన్ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు సతీష్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

హిందూపుం: ఏపీఎస్‌డబ్ల్యూఆర్ విద్యాలయంలో..

పాపసానిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు

మడకశిర ప్రభుత్వ పాఠశాలలో..

PUBLIC NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా క్లైంటు అయిన C.V.బాలాజి S/o C.V.సాయినాథ్, డోర్ నెంబరు. 26-4-3474, SBI Colony, Hindupur Town అను వారు ఈ క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిని భాగ పరిష్కారం 18-01-2019 వ తేదీన తన తండ్రి C.V.సాయినాథ్, S/o లేట్ C.V.వెంకటేషులు ఇతని కుమారులు అయిన మా క్లైంటు మరియు సదరు C.V.సాయినాథ్ కోడలు, కూతురు అందరికి సమాన హక్కులు వుండే విధంగా మరియు ఎవరైనా ఆస్తిని అమ్మదలిస్తే ఇతరుల అనుమతి తీసుకుని అమ్మాలని భాగ పరిష్కారం చేసుకున్నారు. కావున ఈ క్రింది కనబరచిన ఆస్తిని C.V.సాయినాథ్ గారి నుండి కాని ఏ ఇతర భాగస్తుల నుండి కాని కొన్నను, అమ్మినను అది చెల్లనేరదు. అట్లు ఎవరైనా C.V.సాయినాథ్ నుండి కాని ఇతర భాగస్తుల నుండి కొన్న యెడల మా క్లైంటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం అయినది.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి R.D., హిందూపురం S.R.D., కొట్నూరు గ్రామ పొలంలో గల ఆస్థి వివరం
స. ఖుష్కి, సర్వే నెంబరు. 360-2, విస్తీర్ణం Ac.8.61 పైకి Ac.0-47 సెంట్లు ఇందుకు చెక్కుబంది
తూర్పు - రోడ్డు, **పడమర** - చెరువు కాలువ, **ఉత్తరం** - C.రామకృష్ణ కు చెందిన ఆస్థి, **దక్షిణం** - చెరువు కాలువ మరియు వక్కాకు శీనప్ప గారి ఇల్లు.

ఇట్లు: K.NAGAPPA, Advocate, Hindupur. Cell No: 9440243753

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU
E.P.No. 655/2024 in O.S.No. 18/2023

Between:
Saggili Narayana S/o Late Saggili Pedda Subbarayudu, D.No. 3-41, aged 60 years, Catering Contractor, S.C Colony, Kurugunta (V), Anantapuramu Rural Mandal, Anantapuramu District. ... D.Hr.

Vs

T.Manjunath S/o T.Gangadharappa, aged 34 years, Business, R/o D.No. 3/217, B.C.Colony, Chilamathuru (V&M) (P.O.), Sri Satyasai District. ... J.Dr.

వేలం ప్రకటన

అర్జీదారుడు తన E.P. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచిన వారు 27-01-2026వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

Schedule -I

The schedule property is situated in Chilamathuru Village and Chilamathuru Panchayat Area, with in the S.R.D of Chilamathuru and R.D of Hindupur in Sri Satyasai District.

Babu	Sy.No	Extent	Extent	H.S
Govt.Dry	518/2A	A.C 2-82 Paiki	Ac.0.36 cents	0.144

Boundaries: East:- Golla Lakshminarayana's land. **North:-** S.Venkataravanappa's land. **West:-** Venkatamma's land. **South:-** K.Gouse Moddin's land.

Schedule - II

Babu	Sy.No	Extent	Extent	H.S.
Govt.Dry	518/2A	Ac 2-82 Paiki	Ac.1.05 cents	0-424

Boundaries: East:- Pulathota Kristappa's land. **North:-** S.Venkataravanappa's land. **West:-** Kondannagari Kondappa 's land. **South:-** K.Gouse Moddin's land.

Schedule - III

Babu	Sy.No	Extent	Extent	H.S.
Govt.Dry	518/2A	A.c 2-82 Paiki	Ac. 1.06 cents	0.424

Boundaries: East:- Ramaiah @ Ramappa's land. **North:-** S.Venkataravanappa's land. **West:-** Pyarimabi's land. **South:-** K.Gouse Moddin's land.

Schedule - IV

Babu	Sy.No	Extent	Extent	H.S.
Govt.Dry	518/2A	A.c 2.82 Paiki	Ac.0.35 cents	0.140

Boundaries: East: Pulathota Venkatamma's land. **North:-** S.Venkataravanappa's land. **West:** Golla Adinarayanappa' s land. **South:** K.Gouse Moddin's land.

D.Hr Value Rs. 95,83,560/-
Market value Rs. 28,20,000/ -
Ameena Value Rs. 1,40,00,000/-
E.P.Amount Rs. 95,83,560/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

B.KULLAYAPPA, (Advocate for D.Hr.) ANANTAPURAMU. Cell : 9966084311.

గోవిందమాల భక్తబృందం హిందూపురం
25వ వార్షికోత్సవము

గోవిందమాల ద్వారా మాకు 24 సంవత్సరాల వైకుంఠ ద్వార దర్శనం ఇచ్చి 25వ సంవత్సరం కూడా వైకుంఠ ద్వార దర్శనమునకు అవకాశము ఇచ్చిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, దేవ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామికి శతకోటి వందనములు.

M.మురళిమోహన్
గురుస్వామి, హిందూపురం

K.రవీంద్రుడు
Ex. కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యులు, హిందూపురం

గోవిందమాల
25వ వార్షికోత్సవము

శ్రీ గోవిందమాల భక్తబృందం 25 వసంతాల సిల్వర్ జూబ్లి శుభ సందర్భంగా మాకు దారి చూపిన దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మా గురుస్వాములకు హిందూపురం ప్రజలకు గోవిందమాల భక్త బృందం తరపున ధన్యవాదములు తెలియచేయుచున్నాము. నేడు జరిగే పుష్పయాగానికి విచ్చేయుచున్న ప్రజలందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



గోవిందమాల భక్త బృందం, హిందూపురం.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

అక్రమ మ్యుటేషన్ల రద్దుకు వినతి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: తన భూమికి ఇతరుల పేరుతో చేసిన మ్యుటేషన్‌ను రద్దు చేయాలని ముక్కలూరుపల్లి హరినాథ్‌రెడ్డి సోమవారం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ముక్కలూరుపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబరు 731లో తనకు 1.02 ఎకరాల పొలం ఉందన్నారు. ఇందులో 50 సెంట్ల భూమిని ఇతరుల పేరుతో రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న హక్కు పత్రాలను ఇప్పటికే కలెక్టరుకు సమర్పించినట్లు గుర్తుచేశారు. దీనిపై తహసీల్దార్ నరసింహులు మాట్లాడుతూ ఆర్డీఓ ఆదేశాల మేరకే 50 సెంట్ల భూమిని ఇతరుల పేరుతో మ్యుటేషన్ చేసినట్లు తెలిపారు. వినతిని పరిశీలించి ఆర్డీవో దృష్టికి తెచ్చి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

ప్రతిభచూపి.. బహుమతులు పట్టి

విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ వనితావాణి తదితరులు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన పరీక్షలో విద్యార్థులు ప్రతిభ చూపారు. యు.మానస, డి.జయశ్రీ, వై.మౌనిక వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ వనితావాణి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు పెద్దన్న, రామాంజిరెడ్డి, మల్లికార్జున, ప్రభాకర్, జబీన్‌తాజ్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం బాధ్యతగా ఎంచుకొని బాధితులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి భవనంలో సోమవారం ఆయన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 22మందికి రూ.12.28లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ సాయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోలీస్‌స్టేషన్ మరమ్మతుల పరిశీలన..

కదిరి పట్టణం: కదిరి గ్రామీణ పోలీస్‌స్టేషన్ మరమ్మతు పనులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, డీఎస్పీ శివనారాయణ స్వామి పరిశీలించారు. పాత భవనంలో నిర్వహిస్తున్న గ్రామీణ పోలీస్‌స్టేషన్ అసౌకర్యంగా ఉండటంతో గతంలో ఉన్న స్టేషన్ భవనానికి మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే డీఎస్పీ సీఐ నిరంజన్‌రెడ్డికి సూచించారు.

క్రీడా దుస్తుల అందజేత

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అన్ని విభాగాల క్రీడాకారులకు అండగా నిలుస్తామని చేనేత సంఘం నాయకుడు గుద్దిటి సోమదాస్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక ఆర్డీటీ క్రీడా మైదానంలో శిక్షణ పొందుతున్న పలువురు క్రీడాకారిణులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. ఆర్డీటీ సంస్థ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తోందని, ఇప్పటికే పలువురు రాష్ట్ర, జాతీయ స్థాయి వేదికలపై సత్తా చాటారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఏటీఎల్ శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు బాట.. ప్రగతి బావుటా

ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు

ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల్లో సభ్యులుగా చేరి బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన మహిళలు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించారు. వచ్చిన ఆదాయంతో కుటుంబాలకు చేదోడుగా ఉంటూ పిల్లలను ఉన్నతస్థాయిలో నిలబెట్టి శభాష్ అనిపించుకుంటున్నారు. కొందరు వనితల విజయ గాథలు వారి మాటల్లోనే తెలుసుకుందాం.. రండి.

ఇంట్లోనే చీరల దుకాణం

నేను పార్థసారథినగర్‌లో ఉంటున్నా. ఐదేళ్ల క్రితం పొదుపు సంఘంలో సభ్యురాలిగా చేరా. రుణం తీసుకొని భర్తతో కిరాణ దుకాణం పెట్టించా. కుటుంబ పోషణ, పిల్లల చదువుకు ఆ ఆదాయం సరిపోయేది కాదు. మెప్మా సంఘంలో వ్యక్తిగతంగా రూ.6లక్షలు అప్పు తీసుకొని ఇంట్లోనే చీరలు, ఇతర వస్త్రాల దుకాణం ప్రారంభించా. మూడు నెలల క్రమ తర్వాత వ్యాపారం పుంజుకుంది. మంచి లాభాలు వచ్చాయి. గతంలో బయట అప్పులు తీసుకొని వ్యాపారం చేసినప్పుడు వచ్చే ఆదాయం వడ్డీలకే సరిపోయేది. పొదుపు సంఘాలు మా జీవితాన్ని మార్చివేసి. నెలకు రూ.20వేలపైనే ఆదాయం వస్తోంది. **-సావిత్రమ్మ, ధర్మవరం పట్టణం**

పశువుల దాణా వ్యాపారంలో రాణింపు

మాది తాడిమర్రి. వ్యవసాయ కుటుంబం. సాగులో నష్టాలే తప్ప లాభాలు రాలేదు. డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా చేరి లీడర్ స్థాయికి ఎదిగా. రూ.లక్ష రుణం తీసుకొని భర్తతో కలిసి సిమెంటు వ్యాపారం ప్రారంభించా. తర్వాత అధిక మొత్తం వ్యక్తిగత రుణం పొంది పశువుల దాణా విక్రయ కేంద్రం పెట్టా. కష్టపడి పనిచేయడంతో మంచి లాభాలు వస్తున్నాయి. ఇద్దరు కొడుకులను ఉన్నతంగా తీర్చి దిద్ది వ్యాపారాల్లో స్థిరపడేలా చేశా. పొదుపు సంఘాలు లేకుంటే మహిళలు ఇళ్లకే పరిమితమయ్యేవారు. **-రత్నమ్మ, తాడిమర్రి**

పాడితో నెలకు రూ.45 వేల ఆదాయం

మాది ఏకపాదంపల్లి గ్రామం. గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరా. తొలుత రూ.50వేల రుణం తీసుకొని ఓ ఆవు కొనుగోలు చేశా. పాలను ఇంటింటా అమ్మి వచ్చిన ఆదాయంతో అప్పు తీర్చేలా. మెచ్చుకున్న వెలుగు శాఖాధికారులు ఎక్కువ మొత్తంలో రుణం ఇచ్చారు. పది ఆవులు కొన్నా. షెడ్డు నిర్మించి పాల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించా. వచ్చిన పాలను డెయిరీకి విక్రయిస్తున్నా. ప్రతి నెలా రూ.45వేల వరకు ఆదాయం వస్తోంది. ఆ మొత్తంతో ఇద్దరి పిల్లలను బాగా చదివించి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడేలా చేశా. **-సరస్వతి, ఏకపాదంపల్లి**

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మమ్మ మర్రిమాను, పి.కొత్తపల్లి, ఎదురుదోన గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహాయకుల పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో పార్థసారథి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నరసమ్మ తెలిపారు. పి.కొత్తపల్లి, తిమ్మమ్మ మర్రిమానులోని సహాయకుల ఖాళీలు బీసీబీ, ఎదురుదోన ఓసీలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 30 లోపు కదిరిలోని ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని బాబేనాయక్‌తండా, ముత్యాలవారిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. బాబేనాయక్ తండాలో ఆయా, ముత్యాలవారిపల్లిలో కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వెల్లడించారు.

భోజనశాల నిర్మాణ దాతలకు సన్మానం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు రేకులషెడ్డును దాతలు రూ.30వేలతో నిర్మించారు. ఈ సందర్భంగా దాతలు శ్రీరాములు, బైరిశెట్టి, ఉత్తప్ప, గంగాధర్‌ను ఉపాధ్యాయులు సత్కరించారు.

సీఐ, ఎస్సైల బాధ్యతల స్వీకరణ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ గ్రామీణ సీఐగా సునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న శ్యామ్‌రావును వీఆర్‌కు పంపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. మండలంలోని పట్నం పోలీస్‌స్టేషన్ ఎస్సైగా పెనుకొండలో శిక్షణ ఎస్సైగా పనిచేసిన షేక్ మహ్మద్ అర్షద్ బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకుముందు ఎస్సై జయరామ్‌నాయక్ ఇటీవల వీఆర్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

అమడగూరు(ఓబుళదేవరచెరువు): అమడగూరు మండల ఎస్సైగా గోపాలకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో రొద్దం ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట మండల ఎస్సైగా సుమతి బాధ్యతలు తీసుకున్నారు. అమడగూరు మండలం నుంచి బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు.

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల కొత్త ఎస్సైగా చెన్నయ్య బాధ్యతలు స్వీకరించారు. ఆయన నల్లమాడలో శిక్షణ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అంతకుముందు పనిచేస్తున్న ఎస్సై నరసింహుడు బదిలీపై కదిరికి వెళ్లారు.

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ఒన్, టూటౌన్ ఎస్సైలుగా వరుసగా ఎ.ఉమాదేవి, వీరేశ్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గోరంట్ల ఎస్సైగా ఉన్న ఉమాదేవి ఇక్కడికి వచ్చారు. రొళ్ల ఎస్సైగా పనిచేస్తున్న వీరేశ్‌ను రెండో పట్టణ ఎస్సైగా నియమించారు. ధర్మవరం గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా రాజశేఖర్ బాధ్యతలు తీసుకున్నారు.

‘చెరువులకు నీరు విడుదల చేయాల్సిందే’

ర్యాలీగా వస్తున్న సీపీఐ నాయకులు, రైతులు

ధర్మవరం పట్టణం, ధర్మవరం, న్యూస్‌టుడే: పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు వెంటనే నీటిని విడుదల చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని రైతులతో కలిసి సీపీఐ నాయకులు సోమవారం నీటిని విడుదల చేయాలంటూ పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రదర్శనగా వెళ్లి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆర్డీవో మహేష్‌కు ఈమేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రెండేళ్లుగా కుడి కాలువకు నీటిని విడుదల చేయకపోవడంతో కర్షకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ ఏడాదీ నీళ్లు రాకపోతే బోర్లు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పంటలకు గిట్టుబాటు ధరలు లేక కర్షకులు అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే వారికి ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ర్యాలీలో సీపీఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రవికుమార్, నాయకులు రమణ, వెంకటేష్, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

కదిరి, న్యూస్‌టుడే: పట్టణ పురపాలిక కార్యాలయంలో సోమవారం మెప్మా ఆధ్వర్యంలో సఖీ సురక్ష పథకం కింద వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగింది. 30ఏళ్ల వయసు పైబడిన 713 మంది మహిళలకు వైద్యులు 16 రకాల వైద్య పరీక్షలు చేశారు. వీటిలో రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె, రక్తహీనత, విటమిన్, పౌష్టికాహార లోపం, క్యాన్సర్, మానసిక ఆరోగ్య సమస్యలు తదితరాలున్నాయి. శిబిరాన్ని పురపాలిక ఛైర్‌పర్సన్ దుర్హాదున్నీసా, కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు పర్యవేక్షించారు.

సత్యసాయి విదేశీ భక్తుల సేవాభావం

గ్రామీణులను పరీక్షిస్తున్న విదేశీ వైద్యులు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని బండ్లపల్లి పంచాయతీ నారాయణపురంలో సోమవారం న్యూజిలాండ్ దేశానికి చెందిన సత్యసాయి భక్తులు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. నారాయణపురం, బండ్లపల్లి, కమ్మవారిపల్లి, ఉన్నూరప్పపల్లికి చెందిన గ్రామస్థులు శిబిరాలకు హాజరయ్యారు. వైద్యులు వివిధరకాల పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. పక్కనే పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం జరిపారు. వాటిని పరీక్షించి పాడి రైతులకు మందులు, దాణా అందించారు. నాలుగు గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి రూ.2వేలు విలువచేసే నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. నారాయణపురంలో విదేశీ భక్తులు రూ.8లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ట్రస్టు ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో 150 మంది సత్యసాయి భక్తులు సేవలందించారు. వారికి ఆరోగ్య, వైద్య, పశుసంవర్ధక శాఖల వైద్యులు, అధికారులు, సిబ్బంది సహకారం అందజేశారు.

జీవన ధ్రువీకరణ పత్రాలు సమర్పించండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా ‘జీవన ప్రమాణ్’ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం కలెక్టరేట్లో ప్రచార బ్యానర్‌ను ట్రెజరీ అధికారులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్ లేదా పింఛనర్ల వ్యక్తిగత పీఎఫ్ఎంఎస్ లాగిన్ లేదా ఏదైనా ఖజానా శాఖ కార్యాలయంలో నేరుగా వచ్చి సమర్పించవచ్చన్నారు. పత్రాలు సమర్పించడానికి ఖజానా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచామని ఆయన వివరించారు.

చౌక దుకాణాల మాజీ డీలర్ల ఆందోళన

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం మాజీ రేషన్‌డీలర్లు నిరసన తెలిపారు. తాము డీలర్లుగా ఉన్నప్పుడు ఐసీడీఎస్ ఎండీఎం కమీషన్ రూ.11లక్షలకు పైగా రావాల్సి ఉందన్నారు. ఆ మొత్తానికి సంబంధించిన నిధులు మంజూరై పది రోజులవుతున్నా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమకు రావాల్సిన కమీషన్ ఇవ్వాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో మాజీ డీలర్లు దేవరకొండ రమేష్, రమాదేవి, కాంతమ్మ, రమణ తదితరులున్నారు.

జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

కొత్తచెరువు మండలం మైలేపల్లి శివసాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు మహీధర్ కుమార్, రిషికేశ్ చౌదరి జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంటు గడపర్తి ఆదిశేషప్ప, ప్రిన్సిపల్ కావ్య తెలిపారు. ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో 12న బుక్కపట్నంలో జిల్లా స్థాయి, 19 నుంచి 21 వరకు కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు సత్తాచాటారని పీఈటీ అరవింద్ వెల్లడించారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. **-న్యూస్‌టుడే, కొత్తచెరువు**

జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక

యువసంధ్య, సుస్మితకు ట్రోఫీ అందజేస్తున్న కర్నూలు డీఎస్పీ మహబూబ్‌బాషా

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (కళాజ్యోతి సర్కిల్)కు చెందిన విద్యార్థినులు యువసంధ్య, సుస్మిత జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19, 20, 21వ తేదీల్లో కర్నూలులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జూడో సంఘం క్యాడెట్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో తమ విద్యార్థినులు పలు విభాగాల్లో సత్తాచాటి బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుమన, శిక్షకుడు ఇనాయత్ బాషా తెలిపారు. వారు సోమవారం ఇక్కడ మాట్లాడుతూ త్వరలో కోల్‌కతాలో జరిగే జాతీయస్థాయి జూనియర్ ఛాంపియన్స్ టోర్నీలో తలపడతారని చెప్పారు. అనంతరం విద్యార్థినులను శ్రీసత్యసాయి జిల్లా జూడో సంఘం కార్యదర్శి భాస్కర్‌నాయుడు, శిక్షకుడు రెడ్డెప్ప, ఉపాధ్యాయులు అభినందించారు.

బాలబాలికల హాకీ టోర్నీ ప్రారంభం

క్రీడాకారులతో మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్, నిర్వాహకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మంత్రి సత్యకుమార్‌యాదవ్ సహకారంతో పట్టణంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో అండర్-14, 16 విభాగాల్లో బాలబాలికల హాకీ టోర్నమెంట్‌ను సోమవారం మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఈ టోర్నీలో జిల్లాలోని పలు జట్లు తలపడుతున్నట్లు ఆర్డీటీ హాకీ కోచ్ అనిల్ తెలిపారు. కార్యక్రమంలో పీడీలు ఓబులేసు, రమేష్, సూర్యనారాయణమ్మ, భాజపా నాయకులు శ్రీనివాసులు, సోమ్లానాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న విగ్రహ ఏర్పాటుకు విజ్ఞప్తి

నల్లమాడ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య యోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలంటూ వడ్డెర్ల మండల సంఘం సభ్యులు సోమవారం తహసీల్దారు మనోజ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబన్న స్వాతంత్ర్య సంగ్రామంలో భాగంగా ఆంగ్లేయులను ఎదిరించి దేశం కోసం ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. ఆ మహనీయుడి విగ్రహాన్ని మండల కేంద్రంలోని సచివాలయం-1 ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల అసెంబ్లీలో వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకోవాలన్న తీర్మానం చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణిపై దాడి హేయం

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని ముత్యాలవాండ్లపల్లిలో గర్భిణిపై వైకాపా కార్యకర్త దాడికి పాల్పడటం దారుణమని ఎమ్మార్పీఎస్ నాయకులు ఖండించారు. వారు సోమవారం కదిరి ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్న గర్భిణిని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహిళలపై దాడులకు పాల్పడిన వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, విశ్వనాథ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనకు గ్రామసభ

నల్లమాడ, న్యూస్‌టుడే: మండలంలోని కొండ్రవారిపల్లిలో సోమవారం గ్రామసభ జరిగింది. ఇందులో పంచాయతీల విభజనపై అధికారులు గ్రామస్థులు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరించారు. కుటాలపల్లి, సోమగుట్లపల్లి, కొండ్రవారిపల్లి గ్రామస్థులు తరలివచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చిన్న, చిన్న పంచాయతీలతో సాధ్యం అవుతుందని అధికారులు తెలిపారు. గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్, ఏపీఓ రఘునాథ్‌రెడ్డి, తెదేపా నాయకులు మైలే శంకర్, బుట్టి నాగభూషణ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

గాండ్లపెంట: ఆదర్శ పాఠశాలలో సత్కారం అందుకున్న గణిత ఉపాధ్యాయుడు బీవీరెడ్డి

పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, రాప్తాడు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో సోమవారం దివంగత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు లెక్కలపై పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. **-న్యూస్‌టుడే బృందం**

ధర్మవరం పట్టణం: గణిత నమూనాలు ప్రదర్శిస్తున్న పీసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు

ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠినచర్యలు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని పుట్టపర్తి డీఎస్పీ విజయ్‌కుమార్ హెచ్చరించారు. ఆయన సోమవారం రాత్రి మండలంలోని పెడపల్లిలో గ్రామసభ నిర్వహించి మోసాలు, సైబర్ క్రైమ్, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు తదితరాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రశాంతంగా జీవించాలని.. అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకూడదని సూచించారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట రూరల్ సీఐ సురేష్‌కుమార్, ఎస్సై క్రాంతి తదితరులున్నారు.

రెచ్చగొట్టే ధోరణి తగదు:డీఎస్పీ

ధర్మవరం, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం కనగానపల్లి మండలం భానుకోటలో కొంతమంది వైకాపా నాయకులు, కార్యకర్తలు పొట్టేళ్లను బలి ఇచ్చి రక్తతర్పణం చేయడంపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ బహిరంగంగా జంతుబలి ఇవ్వడం నేరమన్నారు. ఈ కేసులో ఏడుగురిని అరెస్టు చేశామని, వారి గత చరిత్ర ఆధారంగా రౌడీషీట్లు తెరుస్తామన్నారు. రెచ్చగొట్టే ధోరణి మానుకోకపోతే కఠినచర్యలు తప్పవని, ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో ఇలాంటి చర్యలు ప్రజల్లో భయాందోళన కలిగిస్తాయని హెచ్చరించారు.

అన్నపై కొడవలితో తమ్ముడి దాడి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం తుంపర్తిలో సోమవారం మద్దిలేటి అనే వ్యక్తిపై అతడి తమ్ముడు నరేంద్ర కొడవలితో దాడి చేశాడు. ఇంటి వద్దనున్న మద్దిలేటితో గొడవకు దిగిన నరేంద్ర ఆవేశంతో కొడవలితో నరికాడు. బాధితుడిని స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. దాడి తర్వాత నరేంద్ర కొడవలితో గ్రామంలో తిరుగుతుండగా గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

మద్యం మత్తులో బామ్మర్దిపై..

నల్లచెరువు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో బామ్మర్దిపై బావ దాడికి పాల్పడిన ఘటన సోమవారం నల్లచెరువులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. మండలంలోని పల్లివాండ్లపల్లికి చెందిన సానే భాస్కరరెడ్డి, ముద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి వరసకు బావ, బామ్మర్దులు అవుతారు. వీరు నల్లచెరువులోని బంధువుల ఇంటి వద్ద మద్యం తాగుతూ మత్తులో గొడవకు దిగారు. కోపంతో బావ పక్కనున్న రాయితో బామ్మర్ది నుదురు, దవడపై కొట్టడంతో స్పృహ కోల్పోయాడు. బంధువులు ఈ విషయాన్ని క్షతగాత్రుడి భార్యకు ఫోన్ ద్వారా తెలిపారు. ఆమె పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

భూతగాదాలో ఒకరికి గాయాలు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: భూ తగాదాల్లో ఒకరు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని పైపల్లిలో జరిగింది. పుట్టపర్తి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కురుబ ధనుంజయకు ఆయన చిన్నాన్న చంద్రశేఖర్ నడుమ కొంత కాలంగా భూవివాదం నెలకొంది. దీనిపై ధనుంజయ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో ఫిర్యాదు చేశారు. ఆగ్రహించిన చంద్రశేఖర్ సోమవారం సాయంత్రం మల్లికార్జున, ఆదినారాయణ, వినోద్‌కుమార్ అనే వ్యక్తులతో కలిసి ధనుంజయపై దాడి చేశారు. క్షతగాత్రుడు రక్తగాయాలతో పోలీసులను ఆశ్రయించాడు. వారు అతడిని చికిత్స నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్థలం గొడవలో ఇద్దరు మహిళలకు...

బత్తలపల్లి న్యూస్‌టుడే: బత్తలపల్లిలోని ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి స్థల వివాదంతో జరిగిన గొడవలో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎస్సీ కాలనీలో ఉంటున్న శంషాద్ అనే మహిళ అదే కాలనీలో నివసిస్తున్న బోయ తిప్పమ్మతో స్థల వివాదంగా గొడవపడ్డారు. ఇరువురు కొట్టుకోవడంతో గాయపడ్డారు. తిప్పమ్మ ధర్మవరం ప్రభుత్వాసుపత్రి, శంషాద్ బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఇరువురి ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తాకట్టు బంగారంపై గొడవ: పరస్పరం కేసులు

క్రైం కార్నర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తాకట్టు బంగారం విడిపించుకునే విషయంగా మహిళల మధ్య జరిగిన గొడవలో పరస్పర కేసులు నమోదయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. కదిరి మండలం మరవ తండాకు చెందిన అన్నపూర్ణబాయి తన జత కమ్మలు, ఉంగరాన్ని స్నేహితురాలైన శ్రావణిబాయి పేరున ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టి రూ.17వేలు అప్పు తీసుకుంది. బంగారం విడిపించుకుందామని శ్రావణిబాయి చెప్పగా అక్కడికి వెళ్లిన తనపై ఆమె తల్లి, మరో వ్యక్తితో కలిసి కొట్టారని అన్నపూర్ణబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా అన్నపూర్ణ విజ్ఞప్తితో ఫైనాన్స్ కంపెనీ వద్దకు వెళ్లగా, సర్వర్ పనిచేయలేదని సిబ్బంది చెప్పడంతో ఆగ్రహించిన ఆమె శ్రీదేవి, శ్రావణి అనేవారితో కలిసి తనపై దాడిచేసి నగదు, సెల్‌ఫోన్ లాక్కున్నట్లు శ్రావణిబాయి తెలిపింది. పోలీసులకు చెప్పగా తిరిగి ఇచ్చేశారని, తాను ఇంటికి వెళ్లే సమయంలో ఆ ముగ్గురూ తిరిగి తనపై దాడిచేసి వెండిగొలుసు, డిస్కో దండా లాక్కున్నారని శ్రావణిబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అన్నపూర్ణ, శ్రీదేవి, శ్రావణిపై కేసు నమోదు చేశారు.

సమన్వయంతో పనిచేయండి: ఎంపీపీ

రామగిరి, న్యూస్‌టుడే : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రామగిరి ఎంపీపీ సాయిలీల తెలిపారు. సోమవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా నూతనంగా ఎంపికైన ఎంపీపీ సాయిలీలను తెదేపా నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సత్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శాఖలువారీగా అధికారులు చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను వెల్లడించారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు నిర్వహించడానికి సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎంపీడీఓ గంగావతి, విద్యుత్తుశాఖ ఏఈ వెంకటేశ్వర్లు, మాదాపురం ఎంపీటీసీ సభ్యుడు సంపత్‌కుమార్, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, మండల పరిషత్ ఏఓ ప్రసాద్, సర్పంచి గంగమ్మ, లలిత పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి కలసికట్టుగా సాగుదాం

ఎమ్మెల్యే పరిటాల సునీతతో సమావేశమైన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

రామగిరి, న్యూస్‌టుడే : జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని హిందూపురం తెదేపా లోక్‌సభ స్థానం అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు అన్నారు. సోమవారం ఆయన రామగిరి మండలం వెంకటాపురానికి వెళ్లి ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సునీత నివాసంలో సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం గెలిచేలా కృషి చేద్దామని చర్చించుకున్నారు. అనంతరం దివంగత పరిటాల రవీంద్ర ఘాట్‌కు రాజు నివాళి అర్పించారు. అనంతరం రామగిరి ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన ప్రదీప్ రాజు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నల్లపోతుల అక్కమ్మ, W/o. నల్లపోతుల వెంకటరమణ, నివాసం ఇంటి నెంబర్: 24/139, సిద్దయ్య గుట్ట, ధర్మవరం గ్రామము & మండలం, సత్యసాయి జిల్లా అనే వారు తన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెంబరు: 324/2000, తేది: 09-02-2000 గల విక్రయ దస్తావేజు పోయినది అని తెలిపినారు. సదరు దస్తావేజు క్రింద షెడ్యూల్‌కు సంబంధించినవి. కావున ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పైన పేర్కొన్న ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజుకు సంబంధించి ఎవరికైనా హక్కులు, అధికారాలు, తాకట్టు ఉన్నయెడల ఈ తేదీ నుండి వారంరోజుల లోపుల నాకు తగిన ఆధారములతో మీ అభ్యంతరములు తెలుపుకొనగలరు లేక పైన పేర్కొన్న ఒరిజినల్ లింక్ దస్తావేజు దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కు పంపిన ఎడల తగిన పారితోషికం ఇవ్వబడును.

షెడ్యూల్: శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి రిజిస్ట్రేషన్ జిల్లా, ధర్మవరం సబ్- రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని ధర్మవరం మున్సిపాలిటి ఏరియాలో పాత 16వ వార్డు, కొత్త 24వ వార్డు సిద్దయ్యగుట్ట వీధిలోని సర్వే నెం: 531-1A, విస్తీర్ణము 45.69 చదరపు గజాలు గల విస్తీర్ణం ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: పాత ఇంటి నెంబర్: 16/2752, పాత అసెస్మెంట్ నెంబర్: 20854, కొత్త ఇంటి నెంబర్: 24/139, కొత్త అసెస్మెంట్ నెంబర్: 1002013999.

దిక్కులు: తూర్పు: రోడ్డు, **దక్షిణం:** శివలింగమ్మగారి ఇల్లు, **పడమర:** శివలింగమ్మగారి ఇల్లు, **ఉత్తరం:** యం.ఫిర్‌దోష్ గారి ఇల్లు. **కొలతలు: తూ-ప:** 17 1/2 అడుగులు లేక 5-333 మీటర్లు, **ఉ-ద:** 17 1/2 అడుగులు లేక 5- 333మీటర్లు.

తాతిరెడ్డి లక్ష్మీ వసంతం రెడ్డి, అడ్వొకేట్
రూమ్ నెంబర్:2, S.R.S.C COMPLEX, Beside: Court Complex, Nandyal Town & District. Cell: 94931 34081.

(c) eenadu

శ్రీకాకుళం నగర పరిధి పెద్ద బరాటం వీధిలో సౌర పలకలు అమరుస్తున్న సిబ్బంది

గృహ కనెక్షన్లు	7,98,633
సూర్యఘర్ దరఖాస్తులు	12,609
రుసుం చెల్లించినవి	5,039
అమర్చినవి	4,721

వెలుగులు.. అధనం..!

సూర్యఘర్‌లో బీసీలకు రూ. 20 వేలు రాయితీ పెంపు

న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

వెనుకబడిన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చడానికి కూటమి ప్రభుత్వం మరో యోచన చేసింది. సౌర విద్యుత్తును సద్వినియోగం చేసుకోవడానికి ఒక్కో లబ్ధిదారుకు పీఎం సూర్యఘర్ యోజన కింద కేంద్రం అందిస్తున్న రాయితీతో పాటు అదనంగా రూ.20 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అత్యధికంగా బీసీలున్న జిల్లాకు ప్రయోజనం చేకూరుతుంది.

నియోజకవర్గానికి 10 వేల యూనిట్లు

పీఎం సూర్యఘర్ పథకం అమలులో భాగంగా బీసీలకు ప్రభుత్వం అదనపు రాయితీ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాలేదు. నియోజకవర్గానికి 10 వేల యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం.

–ఎన్.కృష్ణమూర్తి, ఎస్ఈ, ఈపీడీసీఎల్ శ్రీకాకుళం

ఎస్సీ, ఎస్టీలకు ఉచితం

★ పీఎం సూర్యఘర్ యోజనలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ఉచితంగా అమర్చుతున్నారు.

★ ప్రభుత్వం తాజాగా బీసీలకు రూ.20 వేలు రాయితీ ప్రకటించింది. 2 కిలోవాట్ల సామర్థ్యం గల యూనిట్ అమర్చుకోవడానికి కేంద్రం ఇస్తున్న రూ.60 వేల రాయితీకి ఇది అదనం. రూ.80 వేల వరకు ప్రోత్సాహకం అందుతుంది.

★ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెద్దఎత్తున ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకునేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు.

★ ప్రస్తుతం 3 కిలోవాట్లు దాటిన యూనిట్‌కు రూ.78 వేలు రాయితీ ఇస్తున్నారు. యూనిట్ మొత్తం విలువ రూ.2.20 లక్షలు కాగా రాయితీ మినహాయించి రూ.1.42 లక్షలకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నారు.

★ ఉత్పత్తి అయిన విద్యుత్తును గృహావసరాలకు వాడుకున్న తర్వాత పవర్ గ్రిడ్‌కు విక్రయించుకోవడానికి వీలుంది.

ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులా..?

- జేసీ దృష్టికి తీసుకెళ్లండి

ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? అధికారులు, సిబ్బంది సహకరించడం లేదా..? అదనపు తూకం పేరిట మోసాలకు పాల్పడుతున్నారా..? విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయా..? ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు పడుతున్న ఇబ్బందులపై సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో మాట్లాడే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోన్ చేసి సమస్య వివరించడమే. ఆయన స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

ఫోన్ చేయాల్సిన వివరాలు: / నేడే మంగళవారం: 23-12-2025 / ఉదయం: 10:00 నుంచి 11:00 గంటల వరకు

సంప్రదించాల్సిన నంబర్లు: 94906 12884, 80082 22985

గణితం ప్రతిభతో ఫలితం

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పిల్లలు తయారు చేసిన ప్రాజెక్టులను విద్యాలయాల్లో ప్రదర్శించారు. గణితం లేని ప్రపంచాన్ని ఊహించలేమని వక్తలు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిస్తే ఉత్తమ ఫలితాలుంటాయని సూచించారు. జలుమూరు మండలం కరవంజ ఆదర్శ పాఠశాలలో 1729 ఆకృతిలో కూర్చున్న విద్యార్థులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, జలుమూరు

కష్టాలు కనండి.. ధాన్యం కొనండి..!

దోచుకోవడానికి పన్నాగమా..?

బీజీల ఆలస్యంతో అన్నదాతల అవస్థలు

మెళియాపుట్టి తహసీల్దారు కార్యాలయానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం ట్రాక్టర్లు

● దళారుల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని తక్కువ ధరకు కాజేయడానికి కొందరు మిల్లర్లు కావాలనే బీజీలు కట్టకుండా పరిస్థితి తీవ్రరూపం దాల్చేలా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

● బీజీలు కడితే అధికారుల నుంచి ఒత్తిడి, అర్ధరాత్రి ట్రక్‌షీట్లు జారీ చేయడానికి వీల్లేదని నిబంధనలు విధించడంతో ఒక్కసారిగా దారులు మూసుకుపోయాయి.

● రైతులు ఆర్ఎస్‌కేలకు వెళ్తే బీజీలు లేకపోవడంతో ట్రక్‌షీట్లు జనరేట్ చేయరు. ఈక్రమంలో సొమ్ము అత్యవసరమైన వారు దళారులను ఆశ్రయించి విక్రయించుకోవాల్సిందే.

● అదనపు తూకం, తక్కువ ధరకు పంటను అప్పగించి నష్టపోతున్నారు.

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, కంచిలి గ్రామీణం, మెళియాపుట్టి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మిల్లర్లు ఇప్పటివరకు కట్టిన బ్యాంకు గ్యారెంటీల (బీజీ) లక్ష్యం పూర్తవడంతో అదనంగా చెల్లించడానికి ముందుకు రావడం లేదు. ఈక్రమంలో రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), మిల్లుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు. పంటను ఎప్పటికి విక్రయించుకోగలమనే ఆందోళనలో ఉన్నారు.

★ మెళియాపుట్టి మండలం శేఖరాపురానికి చెందిన ఆరుగురు రైతులు ధాన్యం బస్తాల్ని విక్రయానికి సిద్ధం చేశారు. ఇటీవల రైతు సేవా కేంద్రానికి వెళ్తే బీజీలు లేవని ట్రక్‌షీట్ చేయలేమని సిబ్బంది స్పష్టం చేశారు. నాలుగు రోజుల తర్వాత వెళ్లినా మరలా అదే సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయానికి ధాన్యం ట్రాక్టర్లు తీసుకొచ్చారు. రెవెన్యూ, వ్యవసాయాధికారులు స్పందించి కోటబొమ్మాళి మండలానికి ట్రక్ షీట్లు మంజూరు చేయడంతో ఆందోళన విరమించారు.

★ కంచిలి మండలం మకరాంపురం కూడలిలో మిల్లు వద్ద ధాన్యం బస్తాలతో వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. బ్యాంకు గ్యారెంటీలు ఆలస్యం కావడంతో కొనుగోళ్ల ప్రక్రియలో జాప్యం నెలకొంది.

చర్యలు తీసుకుంటాం..

బీజీలు రెన్యువల్ చేయించుకోవాలని మిల్లర్లకు సూచించాం. రైతులకు ఇబ్బంది లేకుండా బీజీలు కట్టి అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తరలించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అన్నదాతలు ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తాం.

– వేణుగోపాల్, జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ

ఇదీ పరిస్థితి

★ జిల్లాలో 268 మిల్లులు ఉండగా వాటిలో 201 బీజీలు ముగిసిపోయాయి. 9 మిల్లులు చెల్లించలేదు. 58 యాజమాన్యాలు మాత్రమే చెల్లించాయి.

★ చాలా మంది నెల రోజులకు సామర్థ్యం మేరకు బ్యాంకు గ్యారెంటీలు కట్టారు. బీజీలు ముగిసిన వాటిని పునరుద్ధరించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నా ఎవరూ ముందుకు రావడం లేదు. ట్రక్‌షీట్లు జనరేట్ చేయకపోవడంతో ధాన్యం విక్రయాలు చేపట్టలేని పరిస్థితి నెలకొంది.

★ జిల్లాలో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటికి 2.73 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని సేకరించారు.

★ ఎక్కువ శాతం ధాన్యం కల్లాల్లో, బస్తాలకు ఎత్తి విక్రయాలకు సిద్ధంగా ఉంది.

★ బీజీలు కట్టకపోయినా.. ట్రక్‌షీట్లు జనరేట్ చేయకపోయినా రైతులకు ఇబ్బందులు తప్పవు.

ఆకట్టుకున్న విద్యార్థుల కెరీర్ ప్రదర్శన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థుల ఆలోచనలకు పదును పట్టి వారి భవితను మార్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు, సమగ్ర శిక్షా ఏపీసీ పి.వేణుగోపాలరావు పేర్కొన్నారు. సమగ్రశిక్షా- విద్యాశాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కెరీర్ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు వివిధ ప్రాజెక్టులు, చార్ట్, ప్రొఫెషనల్ కెరీర్ గెటప్ వంటి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

పాత బస్టాండ్, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. వాటిని అరికట్టడానికి పారా లీగల్ వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. శ్రీకాకుళం నగరంలోని న్యాయ సదన్‌లో సోమవారం ఎన్జీవో ప్రతినిధులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

పోలీసులకు సాంకేతికతపై అవగాహన తప్పనిసరి

ప్రసంగిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: మారుతున్న నేరప్రవృత్తికి అనుగుణంగా పోలీసులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు. శ్రీకాకుళం నగర శివారు తండ్యాంవలస పోలీసు శిక్షణ కేంద్రంలో సోమవారం కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాల నుంచి వచ్చిన 145 మంది కానిస్టేబుళ్లకు శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. తొలుత డీపీటీసీ ప్రిన్సిపల్ కేవీ రమణ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం, శిక్షణ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంప్యూటర్ పరిజ్ఞానం తదితర అంశాలను వివరించారు. రోజూ షెడ్యూల్ అనుసరించి శారీరక శ్రమ, తరగతులు, కంప్యూటర్ శిక్షణ, క్రీడలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ తప్పితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

చిగురువలసలో అతిసారం విజృంభణ

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి మండలం చిగురువలస గ్రామంలో అతిసారం విజృంభించింది. నాలుగు రోజులుగా గ్రామానికి చెందిన పలువురు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. సముద్రాల కృష్ణారావు, కలగట లక్ష్మి, బొమ్మాళి గణేశ్, చెన్నూరు లక్ష్మి, బండి కృష్ణమ్మ సరుబుజ్జిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ముద్దాడ రవి పరిస్థితి విషమించడంతో జొన్నవలస ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురు అతిసారంతో బాధపడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. వైద్య శిబిరం నిర్వహించాలని కోరుతున్నారు.

ఆరంభం అదిరింది

శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఉమ్మడి జిల్లా ప్రాంతీయ అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సాంకేతిక విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జీవీ రామచంద్రరావు జ్యోతి వెలిగించారు. సాంకేతిక విద్యా శాఖ ఉప సంచాలకుడు (అకడమిక్) బెహరా శ్రీనివాసరావు, కళాశాల ప్రధానాచార్యుడు కె.నారాయణరావు ప్రసంగించారు. మూడు రోజుల పాటు పోటీలు జరుగుతాయి. వాలీబాల్ పోటీలో తలపడుతున్న ప్రభుత్వ, వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలల క్రీడాకారిణులను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ప్రభుత్వ స్థలమా.. ఆక్రమించేద్దాం..

ఎం.కొత్తూరు పరిధిలో అక్రమంగా సాగు చేస్తున్న ఆక్వా చెరువు

అక్రమంగా ఆక్వా సాగు

న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాలను బెదురు లేకుండా ఆక్రమిస్తున్నారు. సంతబొమ్మాళి మండలంలోని తీర ప్రాంతాల్లో జరుగుతున్న దందానే ఇందుకు ఉదాహరణ. తంపర మొదలు అటవీ భూముల వరకు కబ్జా చేస్తున్నారు. వైకాపా హయాంలో ఎస్‌బీ కొత్తూరు పంచాయతీ ఎం.కొత్తూరు గ్రామ పరిధిలో సుమారు 30 ఎకరాల అటవీ.. రెవెన్యూ భూమి ఆక్రమణకు గురైంది. చాలావరకు రొయ్యల చెరువులు ఏర్పాటయ్యాయి. ఈ విషయాలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని చర్చ సాగుతోంది.

కొరవడిన పర్యవేక్షణ

★ సర్వే నంబరు 77లో 35 ఎకరాల మేర ప్రభుత్వ భూమి ఉంది. దీన్ని ఇసుక దిబ్బగా నోటిపై చేశారు. దీనిపై పర్యవేక్షణ లేకపోవడంతో వైకాపా హయాంలో ఆక్రమణదారులు పేట్రేగిపోయారు.

★ ఎం.కొత్తూరు గ్రామ పరిధిలో తీరాన్ని ఆనుకుని రెవెన్యూ, అటవీ భూములు సుమారు 100 హెక్టార్లపైనే ఉంటాయి. ఇక్కడ ఆక్వా సాగుకు అనువైన పరిస్థితులు ఉండటంతో అక్రమార్కుల కన్ను గతంలో వీటిపై పడింది.

★ విద్యుత్తు సౌకర్యం కల్పించుకుని యథేచ్ఛగా ఆక్వా సాగు చేస్తున్నారు. 30 ఎకరాల వరకు రొయ్యల చెరువులు నిర్మించారు. ఈ ప్రాంతంలో ఎకరా భూమి ధర రూ.20 లక్షల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

నిబంధనలు బేఖాతరు

★ రొయ్యల చెరువుల ఏర్పాటుకు రెవెన్యూ, మత్స్య శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. తహసీల్దారు, మత్స్య శాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి.

★ ఆ స్థలం జిరాయితీలో ఉందని సర్వే నంబరు పేర్కొంటూ జియో ట్యాగింగ్ చేయించుకోవాలి.

★ సాగుదారు ఆధార్‌కు అనుసంధానం చేయించాలి.

★ ఈ నిబంధనలన్నీ అనుసరించకపోయినా అనధికారికంగా విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేశారు.

★ అక్రమార్కులు ప్రభుత్వం రాయితీని వినియోగించుకుంటుండటం గమనార్హం.

ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం..

ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి ఆక్వా సాగు చేయడం నేరం. కొందరు అనుమతి లేకుండా చెరువులు ఏర్పాటు చేశారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వాటిని తొలగించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– బి.హేమసుందర్, తహసీల్దారు, సంతబొమ్మాళి

సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు 2019, 2024 వేతన సవరణ చేపట్టకపోవడంతో అన్యాయం జరుగుతోందని ఏపీ పీఏసీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. పీఆర్సీ అమలు చేయాలని.. లేకుంటే 50 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనవరి 5 నాటికి సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె తప్పదన్నారు.

ధర్నా చేస్తున్న పీఏసీఎస్ ఉద్యోగులు

జీవితం విలువ తెలుసుకోవాలి

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని.. జీవితం విలువ తెలుసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, టెక్కలి డీఎస్పీ ఎల్.లక్ష్మణరావు కోరారు. పాతపట్నంలో సోమవారం నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రకు విశేష స్పందన లభించింది. విద్యార్థులు, యువకులు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రదర్శనగా వెళ్లారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, పాతపట్నం

కనికరించండి.. కరుణ చూపండి

వయసు 19 ఏళ్లు... కానీ కదల్లేడు. మంచం పైనే అన్నీ.. పెడితే తింటాడు.. ఆకలిస్తే అన్నం పెట్టమని అడగలేని దీనస్థితి.. తండ్రి లేకపోయినా.. పసిబిడ్డను చూసుకున్నట్లు సాకింది ఆ తల్లి.. పింఛను మంజూరు చేయాలని తనయుడితో కలిసి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమానికి వచ్చింది. కుమారుడికి చేయూత అందించాలని అధికారులను వేడుకుంది.

ఆమదాలవలస మండలం మెట్టక్కివలస గ్రామానికి చెందిన గోవింద్ (19) పుట్టుకతోనే దివ్యాంగుడు. తల్లి ఆదిలక్ష్మి ఇంటి వద్ద ఉండి చూసుకోవాల్సిన పరిస్థితి. పెద్ద కుమారుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ప్రభుత్వం నుంచి వస్తున్న దివ్యాంగ పింఛను రూ.6 వేలు, ఒంటరి మహిళ కేటగిరీలో వచ్చే సొమ్ముతో జీవనం సాగిస్తున్నారు. గోవింద్ పూర్తిగా మంచానికే పరిమితం కావడంతో రూ.15 వేలు పింఛను మంజూరు చేయాలని అధికారులను విజ్ఞప్తి చేసింది.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

బాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం వద్దు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఉద్యోగ నియామకాలను సత్వరమే పూర్తి చేసి వారికి భరోసా కల్పించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం కూడదన్నారు. 2017 నుంచి 2025 వరకు నమోదైన 12 హత్య కేసుల్లో బాధిత కుటుంబ సభ్యుల్లో 12 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, అధికారులు

జీడి కర్మాగారాల్లో నిలిచిన పనులు..!

సకాలంలో అందని విదేశీ పిక్కలు

న్యూస్‌టుడే, కాశీబుగ్గ

విదేశీ జీడి పిక్కలు సకాలంలో దిగుమతి కాకపోవడంతో జిల్లాలో సగం వరకు కర్మాగారాల్లో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం పిక్కలకు గిరాకీ పెరిగింది. గతేడాదితో పోల్చితే బస్తా ధర రూ.వెయ్యి వరకు పెరిగింది. పప్పు ఎగుమతులు ఆశించిన మేరకు లేనప్పటికీ ధరలు యథాతథంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కర్మాగారాల్లో పనులు లేకపోవడంతో సంక్రాంతి ముందు కార్మికులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయా వర్గాల ప్రతినిధులు చెబుతున్నారు.

జీడి పిక్కల్ని భద్రపరుస్తున్న కార్మికులు

★ గత నెలాఖరులో టాంజానియా నుంచి పిక్కలు రావాలి. ఇటీవల అక్కడ ఎన్నికలు జరగడం, వియత్నాంకు చెందిన వ్యాపారులు ఈ ఏడాది ఎక్కువ శాతం కొనుగోలు చేయడంతో సకాలంలో పిక్కలు దిగుమతి కాని పరిస్థితి నెలకొంది.

★ సంక్రాంతి ముందు కర్మాగారాల్లో పనులు నిలిచిపోవడంతో ఈ ప్రభావం కార్మికులపై పడే అవకాశం ఉంది.

నెల రోజులు ఆలస్యం

★ ఏడాదిలో జరిగే వ్యాపారంలో 70 శాతం వరకు విదేశీ జీడి పిక్కలపైనే కర్మాగారాలు ఆధారపడతాయి.

★ ఏడాది పొడవునా సీజన్ ప్రకారం వివిధ దేశాల నుంచి పిక్కలు దిగుమతి చేసుకుంటాయి.

★ జనవరి నాటికి వచ్చే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సకాలంలో రాకపోవడంతో 50 శాతం వరకు కర్మాగారాల్లో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి.

★ ఎక్కువ శాతం పిక్కలు నిల్వ ఉంచుకున్న వ్యాపారులు కర్మాగారాలను కొనసాగిస్తున్నారు.

★ ప్రస్తుతం విదేశీ పిక్కల (80 కిలోలు) బస్తా ధర రూ.12 వేల నుంచి 12,800 వరకు కొనసాగుతోంది.

జీడిపప్పు రకం	కిలోధర (రూ.ల్లో..)
400	660
320	690
240	720
210	760
జంబో	850
జేహెచ్	700
కే	660

వీబీ-జీ రామ్‌జీ బిల్లు ఉపసంహరించుకోవాల్సిందే

నిరసన తెలుపుతున్న వామపక్షాల నేతలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలకపాత్ర పోషిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి వీబీ-జీ రామ్‌జీ పేరిట కేంద్రం తీసుకొచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐ నాయకుడు కె.శ్రీనివాస్ డిమాండు చేశారు. శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ కూడలి వద్ద సోమవారం ధర్నా చేశారు. చట్టబద్ధ హక్కు ఉన్న ఈ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్రం చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

కొత్త వంగడం.. దిగుబడి అద్భుతం

ఫలించిన యువ రైతు కృషి

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వరిలో కొత్త వంగడం సాగుతో ఇచ్ఛాపురానికి చెందిన యువ రైతు అద్భుతం సృష్టించారు. ఆన్‌లైన్‌లో చూసి వరంగల్ నుంచి విత్తనాలు తెప్పించి సాగు చేయగా మంచి దిగుబడి వచ్చింది. పట్టణ పరిధి బెల్లుపడకు చెందిన కర్షకుడు గిన్ని వెంకటరమణ పంట పొలాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారులు అక్కడే ఇతర రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వంగడం రకం కేఎన్ఎం 12472. దీన్ని కూనారం సన్నాలు అని కూడా పిలుస్తారు. పంట కాలం 145 రోజులు. విత్తనం కిలో రూ.55కు కొనుగోలు చేశారు. రసాయనాలు వినియోగించకుండా పశువుల వ్యర్థాలను ఎరువుగా వినియోగించారు. ఎకరాకు 35 బస్తాల దిగుబడి వచ్చింది. రైతు వెంకటరమణ చేసిన ప్రయోగం మంచి ఫలితమిచ్చిందని ఇచ్ఛాపురం వ్యవసాయాధికారి పీపీవీ అజయ్‌కుమార్ తెలిపారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు పొందొచ్చనడానికి ఇది నిదర్శనమని వివరించారు.

కళకళలాడుతున్న వరి పైరు

(c) eenadu

ప్రతి ఇల్లుని దేవాలయంగా మార్చుకోవాలి: చాగంటి

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో తమ ఇల్లును దేవాలయంగా మార్చుకోవాలని ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. పొందూరు మండలం కృష్ణాపురం(గారపేట) ఆనందమంలో ఆశ్రమ పీఠాధిపతి, సాధు పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో సోమవారం ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. దీనికి చాగంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, హిందూ ధర్మరక్షకు స్వామీజీలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మహాభారతం, రామాయణంలోని అంశాలను భక్తులకు వివరించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆధ్యాత్మికత పెరగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజమండ్రి స్పెషల్ కమాండర్ నర్సింగరావు, ఎంపీ, ఎమ్మెల్యే, శ్రీనివాసానంద సరస్వతిని ఘనంగా సన్మానించారు.

భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

'మనుస్మృతి దహన' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 25న దళిత సంఘాల జిల్లా ఐకాస ఆధ్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో నిర్వహించే సదస్సులో పెద్ద ఎత్తున దళితులు, దళిత సంఘాల నాయకులు, అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకుడు కృష్ణయ్య కోరారు. శ్రీకాకుళం నగరంలోని ఆదివారంపేటలో దళిత సంఘాల నాయకుల సమక్షంలో సమస్త సంస్థ- ప్రజాస్వామ్య సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దళిత సంఘాల నాయకుడు కృష్ణయ్య తదితరులు

బహిరంగ ప్రకటన

నా క్లయింటుయిన మొగిలి సున్నాపు S/o పెద్దమన్నా, సూర్యమహల్ జంక్షన్, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు ఇచ్చిన భోగట్ట ప్రకారం యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు నోటీసు షెడ్యూల్ ఆస్తిని 16-07-2002న కంచిలి జగన్నాధం అనువారి వద్ద నుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా 13 సెంట్లు భూమి కొనుగోలు చేసియున్నారు. సదరు నోటీస్ షెడ్యూల్ ఆస్తిని అప్పటినుండి నా క్లయింటు స్వాధీనం చేసి ఉన్నారు. అప్పటి నుండి నోటీసు షెడ్యూల్ ఆస్తి నా క్లయింటు స్వాధీనమునకు అనుభవంలో ఉన్నది. సదరు ఆస్తిని ప్రభుత్వం వారు నా క్లయింటు పేరున ROR యుక్కు ప్రకారం విచారణ జరిపించి రెవెన్యూ రికార్డులో సదరు ఆస్తిని నా క్లయింటు పేరున నమోదు చేసి పట్టాదారు పాసుబుక్, టైటిల్‌డీడ్, 1BExtract అడంగల్ ఇవ్వడమైనది. [illegible] O.S 21/1978 [illegible] నెం. 502/1987 [illegible] 275/2004 [illegible]

[illegible]

నోటీసు షెడ్యూల్ ఆస్తి వివరాలు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్, శ్రీకాకుళం మండలం, బలగ రెవిన్యూ విలేజ్ సర్వే నం. 14-5 పూరా విస్తీర్ణం 13 సెంట్లు ఖాళీస్థలంకు హద్దులు: తూర్పు: పాలకొండరోడ్, దక్షిణ: సాతుజోడ చంద్రమౌళీశ్వరరావు, ప్రస్తుతం PSG బాలకృష్ణ ఇల్లు, పడమర: నాగావళి గట్టు, ఉత్తర: R&B రోడ్, ఖాళీస్థలం.

కంచరాన నాగభూషణరావు, అడ్వకేట్,
ఫ్రెండ్స్ కాలనీ, శ్రీకాకుళం. సెల్: 9440149767

పరిష్కరించండయ్యా..!

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన 'మీకోసం' కార్యక్రమంలో 193 వినతులు వచ్చాయి. ★ నగరంలోని డీటీసీ అప్పలల్ లేఅవుట్ విషయమై గత మూడు పర్యాయాలుగా తమ సమస్య పరిష్కరించాలని మీకోసంలో వినతినిస్తున్నా పరిష్కారం వేదికలో మరోసారి వినతిచ్చారు. ★ నగరపాలక సంస్థ పరిధిలో జబివల విడుదల చేసిన మాస్టర్ ప్లాన్‌లో కాలనీ మధ్య నుంచి 150 అడుగుల రహదారి నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపారన్నారు. దీని వల్ల 150 కుటుంబాలు పూర్తిగా నష్టపోతున్నామని, రోడ్డు ప్రతిపాదనను విరమించుకోవాలని శ్రీ సాయి శ్రీనివాసనగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ★ వెంకటాపురం కూడలి నుంచి పీఎన్ కాలనీ వరకు గోర్జు పోరంబోకులో రహదారిని నిర్మించాలని పలువురు కోరారు. ★ జి.సిగడాం మండలం బుర్జపేటకు చెందిన డి.మాలచ్చి దివ్యాంగుడు. పింఛను దరఖాస్తుకు వచ్చాడు. ★ పంచాయతీల పునర్విభజనలో నిబంధనలు పాటించడం లేదని వైకాపా పార్లమెంట్ పరిశీలకుడు ధర్మాన కృష్ణదాస్ ఫిర్యాదు చేశారు. ★ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో బాధితుల నుంచి అదనపు ఎస్పీ (క్రైం) పి.శ్రీనివాసరావు 37 ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో మాట్లాడిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతి పత్రం ఇస్తున్న అర్జీదారులు

బొబ్బిలిలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలో సోమవారం ఎస్ఆర్ షాపింగ్ మాల్ 14వ బ్రాంచి ప్రారంభమైంది. ప్రముఖ సినీ నటి అనసూయ, మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, లోకబంధు విద్యాసంస్థల అధినేత తూముల భాస్కరరావు, శ్రీనివాస కనస్ట్రక్షన్స్ అధినేత వేణుగోపాలనాయుడు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ షాపింగ్ మాల్స్ అధినేతలు గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలకే దుస్తులు లభిస్తాయన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న సుజయ్‌కృష్ణ రంగారావు తదితరులు

వైభవంగా 'హై టీ క్రిస్మస్' వేడుకలు

కేకు కోస్తున్న ఎమ్మెల్యేలు గొండుశంకర్, బగ్గురమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

శ్రీకాకుళం సాంస్కృతికం న్యూస్‌టుడే: నగరంలో కోడి రామ్మూర్తి స్టేడియం సమీపంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో 'హై టీ క్రిస్మస్' సంబరాలు నిర్వహించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తాను క్రైస్తవ మిషనరీ పాఠశాలల్లో చదువుకున్నానని, డిసెంబరు నెలంతా క్రిస్మస్ సందడి ఉండేదని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శాసనసభ్యుడు బగ్గు రమణమూర్తి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

రెండు వర్గాల వివాదం: కార్యక్రమంలో రెండు క్రైస్తవ వర్గాలు పాల్గొనగా ఇరువురికి నడుమ వివాదం చోటు చేసుకుంది. ప్రాధాన్యత ఇవ్వలేదని ఓ వర్గం ఆరోపించింది. డ్వాక్రా మహిళలను పిలవడంతో ఆడిటోరియం బయట ఉండిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్ నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

డీజీపీ పతకాలకు 9 మంది ఎంపిక

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో సమర్థంగా విధులు నిర్వర్తించిన వారిని గుర్తించి డీజీపీ కమాండేషన్ డిస్క్ పేరిట అవార్డులు ప్రకటించారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మూడు కేటగిరీల్లో అవార్డులను ప్రకటించారు. శ్రీకాకుళం స్పెషల్ బ్రాంచి విభాగంలో పని చేస్తున్న సీహెచ్. సంతోష్‌కుమార్‌కు రజత పతకానికి ఎంపిక చేశారు. సీఐ ఇమాన్యుయేల్ రాజు, పోలాకి పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న అప్పన్న, జేఆర్‌పురం హెచ్‌సీ కె .కిరణ్‌కుమార్, కంచిలి హెచ్‌సీ సవర కోదండరావు, శ్రీకాకుళం ఒకటో పట్టణ కానిస్టేబుల్ ఎం.జగదీశ్వరరావు, కాశీబుగ్గ స్టేషన్ కానిస్టేబుల్ ఎం.నీలకంఠం, గార పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఎస్. సూర్యనారాయణలు కాంస్య పతకాలు సాధించారు.

కార్మికుల హక్కుల జోలికి వస్తే మూల్యం తప్పదు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కార్మికుల హక్కులు జోలికి వస్తే ఖబడ్దార్ అని, హక్కులు రక్షించాలంటే పోరాటాలు ఉద్ధృతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.రమణ పేర్కొన్నారు. క్రాంతిభవన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఏఐటీయూసీ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగిందన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ముత్యాలరావు, టి.తిరుపతిరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.

ఇప్పటికీ వైద్య సేవలు అందడం లేదు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: సింగుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి కె.హరిబాబు మాట్లాడుతూ ప్రజలు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, అవసరమైన ఆరోగ్య సేవలు పొందేలా చూడడమే విశ్వజన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సగం మందికి ఇప్పటికీ వైద్యసేవలు అందడంలేదని అన్నారు. వైద్య ఖర్చులు కారణంగా ఎంతో మంది పేదరికంలోకి జారిపోతున్నారన్నారు.

గొలుసుల దొంగ అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల, జేఆర్‌పురం, నందిగాం, మందస పోలీసుస్టేషన్ల పరిధిలో 8 గొలుసులు, ద్విచక్ర వాహనాల దొంగతనం చేసిన కేసులో అంతర్ రాష్ట్ర దొంగ ఆర్.వినోద్ (32)ను పోలీసులు ఎచ్చెర్ల వద్ద పట్టుకున్నారు. శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద వివరాలు వెల్లడించారు. 5 తులాల బంగారం, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒడిశాకు చెందిన వినోద్ పలు నేరాల్లో జైలుకు వెళ్లాడు. విడుదలైన అనంతరం కడపలో బంగారు వర్తకుని వద్ద నగదు చోరీ, అనకాపల్లి జిల్లా కశింకోటలో ఒంటరి మహిళ మెడలో నుంచి గొలుసు తెంచేయడంతో పాటు జిల్లాలో 8 నేరాలకు పాల్పడినట్లు వివరించారు.

మాట్లాడుతున్న డీఎస్పీ సీహెచ్ వివేకానంద

భాష, సంస్కృతి పరిరక్షణకు కృషి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ ధ్యేయంగా సారస్వత పరిషత్ కృషి చేస్తోందని తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి **డా.జుర్రం చెన్నయ్య** తెలిపారు. జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ ఆడిటోరియంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఘంటసాల ఆరాధనోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నిజాం పరిపాలనలో తెలుగు భాష అంతరించిపోతున్న సమయంలో 1943 మే 26న సారస్వత పరిషత్ ఏర్పడిందన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	155	265	285

ధర్మాన సోదరులు తమ్మినేనికి క్షమాపణ చెప్పాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ధర్మాన సోదరులు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ డిమాండు చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమాల వేదికగా సోమవారం ఓ వీడియో విడుదల చేశారు. తమ్మినేని సీతారాం బలహీనమైన వ్యక్తి అని, వృద్ధుడనే భావం వచ్చేట్లు టెక్కలిలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన ధర్మాన కృష్ణదాస్ మాట్లాడారని, ఆయన బదులు మరో వ్యక్తిని ఎంపీ అభ్యర్థిగా నియమిస్తామనడం సరికాదన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 08942 - 270919.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 ప్రకారం స్థిరాస్తుల 15 రోజుల అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా ఉంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.09.01.2026న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1 రాజాపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 08947-236137

ఋణగ్రహీతలు: 1. శ్రీ బైరెడ్ల ఆనందరావు, తండ్రి : తులసయ్య (లేటు), డి. గోనగపుట్టుగ, బైరెడ్ల పుట్టుగ, నెలవంక కావిటి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532312. 2. శ్రీమతి బైరెడ్ల మీన, భర్త : బైరెడ్ల ఆనందరావు, డి. గోనగపుట్టుగ, బైరెడ్ల పుట్టుగ, నెలవంక కవిటి, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532312. 3. శ్రీ బచ్చు పాపయ్య రెడ్డి, తండ్రి : బి. మోహనరావు, సినిమా హాల్ రోడ్డు, కవిటి గ్రామం మరియు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532322.

బకాయి మొత్తం : తేది.29.11.2023 నాటికి రూ.5,12,694/- (అక్షరాల ఐదు లక్షల పన్నెండు వేల ఆరు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నెలవంక పంచాయితీ, కవిటి మండలం, నెలవంక రెవెన్యూ గ్రామం, బైరెడ్లపుట్టుగ ఉత్తరం వైపు, సర్వే నెం.285/20 లోని 115.5 చ||గ||ల విస్తీర్ణం గల భూమి మరియు అందు డోర్ నెం.3-57తో గల భవనం యావత్తు ఆస్తి శ్రీ బైరెడ్ల ఆనందరావు గారికి చెందినది. కొలతలు : తూర్పు నుండి పడమర : 13 అ||లు, ఉత్తరం నుండి దక్షిణం : 80 అ||లు., హద్దులు: ఉత్తరం : బైరెడ్ల [illegible]

రిజర్వు ధర: రూ.11.00 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం: రూ.11,000/-

2 [illegible] ఫోన్ : 93218 22685

[illegible]

రిజర్వు ధర: రూ.14.10 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం: రూ.15,000/-

3 వెంకటాపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 9573526866

[illegible]

రిజర్వు ధర: రూ.76.00 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం: రూ.80,000/-

4 [illegible]

రిజర్వు ధర: రూ.36.00 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం: రూ.40,000/-

5 సోంపేట బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 8686483484

[illegible]

రిజర్వు ధర: రూ.13.41 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం: రూ.14,000/-

6 [illegible] ఫోన్ : 93218 22685

[illegible]

రిజర్వు ధర: రూ.8.30 లక్షలు | ధరావత్తు : రిజర్వు ధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం: రూ.90,000/-

[illegible]

ఇ-వేలం తేదీ మరియు సమయం : 09-01-2026, మ|| 12.00 గం||ల నుండి సా|| 05.00 గం||ల వరకు

https://www.unionbankofindia.co.in https://baanknet.com

తేది : 22.12.2025 స్థలం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 09.01.2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 09.01.2026, మ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత (చిరునామా-1) : మెస్సర్స్ శివ శంకర్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ మళ్ల మనోజ్ కుమార్, తండ్రి: నాగరాజు, డి.నెం.15-3-103/ఎ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532222. (చిరునామా-2) : మెస్సర్స్ శివ శంకర్ ట్రేడర్స్, C/o. M/s. శ్రీ రాజ రాజేశ్వరి క్యాష్యూ ఇండస్ట్రీస్, గాదూరు గ్రామం, గరుడుభద్ర పంచాయితీ, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. ప్రొప్రయిటర్ : శ్రీ మళ్ల మనోజ్ కుమార్, తండ్రి: నాగరాజు, డి.నెం. 15-3-103/ఎ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532222. హామీదారు : శ్రీమతి మళ్ల ప్రవల్లిక, భర్త: మళ్ల మనోజ్ కుమార్, డి.నెం. 15-3-103/ఎ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా-532222.

బకాయి మొత్తం: తేది. 30.11.2025 నాటికి బకాయి రూ.1,89,19,844/- (అక్షరాల ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

[illegible]

రిజర్వు ధర: రూ. 1,07,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,75,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,07,500/-

[illegible]

రిజర్వు ధర: రూ. 22,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,20,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 22,000/-

2 [illegible]

రిజర్వు ధర: రూ. 1,11,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 11,10,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,11,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లో లభిస్తాయి.

తేది : 23.12.2025, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

SECOND SALE

2025 Model Tata Nexon Car OD-33-AR-6786 for sale. Sundaram Finance Ltd, Srikakulam. ✆ 9440909759, 9440909845.

2023 Model Leyland Bada Dost 14 AP-39-UP-8970 for sale. Sundaram Finance Ltd, Srikakulam. ✆ 9440909759, 9440909845.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

వైజాగ్ IVF ఆసుపత్రి శ్రీకాకుళం (బ్రాంచ్)లో పనిచేయుటకు 0-2సం|| అనుభవం గల మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆7799772221, 7799772223.

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370

డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం 25000 మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును. Cont: 7670877376.

డెస్టినేషన్ హాలీడే ఇన్, న్యూబ్రిడ్జి రోడ్, శ్రీకాకుళంలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), రిసెప్షనిస్ట్ (F) కావలెను. సంప్ర|| ✆ 8977211596.

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి, 35సం||లు లోపు ఉన్న పురుష అభ్యర్థులు శ్రీకాకుళం టౌన్ వారు మాత్రమే కావలెను. ✆ 9985558662

టోల్‌గేట్ కాంట్రాక్టర్స్ వద్దకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ, స్టాఫ్ ఇన్‌ఛార్జ్, ఫైర్ & సేఫ్టీ కావలెను. 10th- డిగ్రీ, ITI, B. టెక్, జీ: 18K-25K. ✆ 9121044796, 9573635594.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

భవనం.. నిరుపయోగం

పశువులకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో తెదేపా హయాంలో కవిటి మండలం నెలవంకలో రూ.7.50 లక్షలతో గోపాలమిత్ర భవనం నిర్మించి ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం విస్మరించడంతో ఈ భవనాన్ని వినియోగించుకోపోవడంతో ప్రస్తుతం పనికిరాని మొక్కలు, చెత్త పేరుకుపోయి నిరుపయోగంగా మారింది. అధికారులు దాన్ని వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. దీనిపై పశువైద్యాధికారిణి శిరీషను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ యజ్ఞేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమయంలో కపాసుకుద్ది, ప్రగడపుట్టుగ, కొరికానపుట్టుగ గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: పట్టణ శివారులో ఉన్న బెల్లుపడ వంతెన వద్ద ముళ్లచెట్లు ఏపుగా ఎదిగి రోడ్డుపైకి వ్యాపించి ప్రమాదకరంగా ఉంది. -వి.నీలకంఠరావు, ఇచ్ఛాపురం

సమాధానం: పనులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం. - డి.విక్రమ్, ఏఈ, ర.భ.శాఖ - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అశోక్

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. ఇచ్ఛాపురం మండల పరిధి మండపల్లిలో నూతనంగా రూ.16 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు పూర్తి స్థాయిలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకరరావు, ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ఉండేలా చూడండి

కల్వర్టు పనులు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

పలాస, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కమిషనర్ ఎ.శ్రీనివాసులు తెలిపారు. పలాస 30వ వార్డు ఉదయపురం కూడలి వద్ద నిర్మాణం చేపడుతున్న కల్వర్టు, అన్న క్యాంటీన్ పనులను సోమవారం ఆయన పరిశీలించారు.

పుర వాహనాలకు రక్షణ కరవు

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, పలాస

❖ పార్కింగ్ స్థలం లేక ప్రజా ధనం వృథా

పలాస, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల పరిధిలో వాహనాలకు రక్షణ లేకుండా పోతోంది. కోట్లాది రూపాయల నిధులతో కొనుగోలు చేస్తున్న వాహనాలు తుప్పుపడుతున్నాయి. రక్షణ కోసం షెడ్లు లేక ఆరుబయటే పెడుతుండటంతో ఎండకు ఎండి, వానకు తడిసి మరమ్మతులకు గురవుతున్నాయి.

❖ పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని మున్సిపాలిటీ వాహనాల భద్రతను పట్టించుకునేవారు లేరు. బాబ్‌క్యాట్ డ్రైవర్ లేకపోవటంతో కాశీబుగ్గ పల్లివీధిలో రహదారిపైనే విడిచిపెట్టడంతో పాడవుతోంది. ట్రాక్టరు ట్రాలీ సైతం జాతీయ రహదారిపై, నీటి ట్యాంకులు పలాసలో నిలిపి ఉంచడంతో తుప్పుపడుతున్నాయి. కార్యాలయ ఆవరణలో వాహనాలు నిలిపేందుకు స్థలం సరిపోక, మరోచోట షెడ్డు లేకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణం.

❖ వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం లేకపోవటంతో కార్యాలయంలోనే ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నామని పురపాలక సంఘం కమిషనర్ ఎ.శ్రీనివాసులు తెలిపారు.

ఇచ్ఛాపురంలో ఆరుబయట ఉన్న మరుగుదొడ్ల వ్యర్థం చేసే వాహనం

పలాస కాశీబుగ్గ	పురపాలక సంఘం	ఇచ్ఛాపురం
64 వేలు	జనాభా	47 వేలు
31	వార్డులు	23

ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో కంపాక్టర్లు రెండు ఉండగా వాటిలో ఒకటే పనిచేస్తోంది. మరొక వాహనం మరమ్మతులకు గురైంది. పారిశుద్ధ్య పనులకు వినియోగించే రెండు ట్రాక్టర్లు, మంచినీటి సరఫరాకు రెండు ట్రాక్టర్లతోపాటు మినీ జేసీబీ కూడా సక్రమంగానే పని చేస్తున్నాయి. ట్యాంకర్ వ్యాన్ ఉన్నా సరైన ఉపయోగం లేదు. ఇవన్నీ షెడ్డు లేక కొన్ని బంగ్లా ఆవరణలోనూ, మరికొన్ని పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో పార్కింగ్ చేస్తున్నారు. ❖ వాహనాలు దెబ్బ తినకుండా చెట్ల నీడల్లో ఉంచుతున్నామని, షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదించి, కౌన్సిల్ ఆమోదంతో చర్యలు చేపడతామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు.

ఉత్తమ నాటికగా ప్రదర్శన దేవరాగం

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ ప్రవాసాంధ్ర నవ్య కళా పరిషత్తు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అఖిల భారత నాటిక పోటీల్లో 'సౌజన్య కళా స్రవంతి(ఉత్తరాంధ్ర) దేవరాగం' ఉత్తమ ప్రదర్శనగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ స్థాయిలో ప్రతిభ కనబరిచిన కళాకారులకు బహుమతులు అందజేశారు. కళింగ ప్రజా చైతన్య సాధనా పరిషత్తు వ్యవస్థాపకులు పేర్కొన్నారు. ప్రవాసాంధ్ర సంఘం అధ్యక్షుడు కొండలరావు, కార్యదర్శి సురేంద్రరెడ్డి, తారకేశ్వరరావు, శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

కంచె ఏర్పాటు చేయరూ..

మందస మండలం కొర్లాయిగేటు సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనం వద్ద విద్యుత్తు నియంత్రికల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మార్గంలో విద్యార్థులు, వాహనదారులు, పశువులు రాకపోకలు సాగిస్తాయని రక్షణ చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. పరిశీలించి నియంత్రికల చుట్టూ కంచె వేయిస్తామని విద్యుత్తుశాఖ ఏఈ జీవీ రమణ తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

ప్రమాదాలకు ఆస్కారం

కంచిలి మండలం మకరాంపురం నుంచి కత్తివరం వెళ్లే రహదారికి ఇరువైపులా పొదలు, పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం పంచాయతీరాజ్ ఏఈ ధనంజయ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

నిర్లక్ష్యం పేరుకుపోయింది..

ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు గ్రామ సమీపంలో ఉన్న చెరువు గుర్రపు డెక్కతో నిండిపోయింది. స్థానికులు స్నానాలకు, పొలాలు, ఇతర అవసరాలకు ఉపయోగపడే కోనేరు ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డెక్క తొలగించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావుకు వివరణ కోరగా పరిశీలించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

దారంతా దుర్వాసన

మందస మండలం హరిపురంలోని మాంసం దుకాణదారులు వ్యర్థాలను ప్లాస్టిక్ సంచుల్లో మూటలుగా కట్టి హరిపురం, కొర్లాయిగేటు మధ్య రహదారి పక్కన పడేస్తున్నారు. దీంతో దారంతా భరించలేని దుర్వాసన వ్యాపిస్తోందని, ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హరిపురం, బాలిగాం సర్పంచులు జె.పురుషోత్తం, టి.చంద్రశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

అధ్వాన మార్గం..

ఇచ్ఛాపురం పుర పరిధి డబ్బూరివీధి మధ్యలో ఉన్న చిన్నవీధిలో రోడ్లు, కాలువలు అధ్వానంగా ఉన్నాయి. వాడుక నీరు సైతం బయటకు వెళ్లక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై పుర కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ, పరిశీలించి ప్రతిపాదనలు చేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కార్గో విమానాశ్రయంతో నష్టం జరగదు

ప్రజాభిప్రాయాన్ని రాతపూర్వకంగా అందుకుంటున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు

హరిపురం (మందస), న్యూస్‌టుడే : కార్గో విమానాశ్రయం ఏర్పాటుతో ఎవరికీ నష్టం జరగదని, ప్రజల కోరిక మేరకు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం తరఫున భరోసా ఇస్తున్నామని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మందస మండలం మీలగంగువాడలో విమానాశ్రయం ప్రాంత రైతులతో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు బాధిత రైతులు అంగీకరిస్తే ప్రభుత్వం నుంచి ల్యాండ్ పూలింగు విధానం తీసుకొచ్చి ఎకరాకు 25 సెంట్ల భూమి తిరిగి ఇస్తామని తెలిపారు. కొందరు రైతులు స్పందిస్తూ భూములపై ఆధారపడి కుటుంబాలతో బతుకుతున్నామని, అంగుళం కూడా ఇవ్వమని తెగేసి చెప్పారు. బాధిత రైతులు తమ అభిప్రాయాన్ని పేరొంటూ తీర్మానాన్ని ప్రత్యేక అధికారికి అందజేశారు. మందస తహసీల్దారు ఎం.శ్రీకాంత్ పాల్గొన్నారు.

అల్పాహారం ఇచ్చారు.. ఆకలి తీర్చారు

బాలికలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న కమిషనర్ రమేష్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో ఆకలితో ఇబ్బంది పడుతున్న వైనంపై ఈనెల 19న 'ఈనాడు'లో 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా?' శీర్షికన వచ్చిన కథనానికి స్థానిక వ్యాపారవేత్త పొట్టా వెంకటేశ్ స్పందించారు. పది రోజులకు సరిపడ అల్పాహారాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. సోమవారం లక్ష్మీకాంతం పుర బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పుర కమిషనర్ రమేష్ 98 మంది బాలికలకు బిస్కెట్ పాకెట్లను పంపిణీ చేశారు.

దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పుర పరిధి బెల్లుపడ కాలనీలో వీధి దీపాల సమస్యను పరిష్కరించారు. చిన్నవీధిలో వీధి దీపం వెలగకపోవడంతో స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పురాధికారులకు నివేదించారు. స్పందించిన కమిషనర్ నల్లి రమేష్ పరిష్కరించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పొదలు తొలగింపు..

జాడుపూడి రైల్వేస్టేషన్ నుంచి బొరివంకకు వెళ్లే రోడ్డు ఇరుకుగా, ఇరువైపులా పొదలతో ఉండటంతో వాహనదారులు అవస్థలు పడేవారు. దీనిపై ఈనెల 11న ఈనాడులో 'ఇరుకు.. రాకపోకలకు బెరుకు' అనే శీర్షికన వచ్చిన కథనానికి ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ స్పందించి తొలగింపు పనులు చేయించారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నేడు విప్ అశోక్ పర్యటన

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం పురపాలకసంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ శంకుస్థాపనలు చేయనున్నారు. ఏఎస్‌పేటలో మంగళవారం పర్యటించి డంపింగ్ యార్డు రోడ్డు నిర్మాణం, స్వేచ్ఛావతి నగర్, రత్తకన్నలో భూమి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని పుర కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు.

లీప్ యాప్‌లోనే సమాచారం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రాథమిక వివరాలు, హాజరు, మార్కులు, ఆరోగ్య సమాచారం, ఇతర విషయాలు తెలుసుకోవడానికి లీప్ యాప్‌ను ఉపయోగించాలని మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యా శాఖకు సంబంధించిన అధికారిక యాప్ అని, తల్లిదండ్రులందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

మిల్లర్ల మోసాలపై చర్యలు తీసుకోవాలి

మందస, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులను నిలువునా ముంచుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని మహేంద్ర రైతు సంఘం అధ్యక్షుడు బి.కామేశ్వరరావు డిమాండు చేశారు. ఈ విషయమై మందసలో తహసీల్దారు ఎం.శ్రీకాంత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు బాబ్జీ హేమారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

సోంపేట, న్యూస్‌టుడే: ఎర్రముక్కాం ప్రాథమిక పాఠశాలకు మైక్‌సెట్‌ను సోమవారం రిక్క మోహినమ్మ కుమారుడు వల్లభరావు వితరణ చేశారు. కుటుంబ సభ్యులు దానిని ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

వేడుకగా గణిత దినోత్సవం

చిన్నబడాంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు

ఇచ్ఛాపురం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజేతలకు ఎంఈవోలు బహుమతులందజేశారు. - న్యూస్‌టుడే, బృందం

కంచిలి: బూరగాంలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

బొరివంకలో గణిత ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉత్తిపోతల పథకం..

సాగునీటికి తప్పని అవస్థలు

–న్యూస్‌టుడే, సోంపేట

మూతపడిన రుషికుద్ద ఎత్తిపోతల పథకం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మూలన పడిన ఎత్తిపోతల పథకాలను వినియోగంలోకి తీసుకరాకపోవడంతో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధిలో ఐదు ఎత్తిపోతల పథకాలుండగా జగతికేశుపురం పథకం తప్ప మిగిలినవి ఎనిమిదేళ్లుగా మూలన పడ్డాయి.

★ తిత్లీ తుపాను సమయంలో మోటార్లు, ఇతర పరికరాలు నాశనం కావడంతో బెంకిలి, రుషికుద్ద, కుత్తుమ, ఈదుపురం ఎత్తిపోతలు మరమ్మతులకు గురికావడంతో సాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఖరీఫ్, రబీల్లో 2,500 ఎకరాల పంటపొలాలకు సాగునీరు అందించే పథకాలు మూతపడటంతో రైతులు సాగుకు దూరమయ్యారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటికి మరమ్మతులు చేయించక విస్మరించడంతో ఇబ్బందులు నెలకొన్నాయి.

★ అప్పట్లో రూ.10 లక్షలు వ్యయం చేసి ఉంటే మోటార్లు, ఇతర మరమ్మతులు చేపట్టి వీటిని వినియోగంలోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడంతో మరిన్ని పరికరాలు పాడయ్యాయి. ఈదుపురం పథకం పునరుద్ధరణకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఏడాది కిందట సీఎం చంద్రబాబు ప్రకటించగా తరువాత నెలకొన్న పరిణామాలతో నిధులు విడుదల కాలేదు.

అనుమతులు వస్తే ప్రారంభిస్తాం..

ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణతో పాటు నిర్వహణ కోసం కోసం ప్రతిపాదనలు పంపించాం. త్వరలో అనుమతులు వస్తే పనులు ప్రారంభిస్తాం. - కామరాజు డీఈ, నీటిపారుదల అభివృద్ధి సంస్థ

సుబ్బారావు పాణిగ్రహికి నివాళి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: సాంస్కృతిక పోరాట యోధుడు సుబ్బారావు పాణిగ్రహి సంస్మరణ సభను పలాస మండలం బొడ్డపాడులో సోమవారం నిర్వహించారు. తొలుత అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జానపద, విప్లవ గీతాలు ఆలపించి నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్రాయి నీలకంఠం, అరసవల్లి కృష్ణ, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విప్లవ గీతాలు పాడుతున్న కళాకారులు

ఉపాధి పథకం సవరణలపై నిరసన

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉపాధి పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం ఆర్డీవో వెంకటేశ్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు మోహనరావు, రామారావు, గణపతి, వెంకటరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

పంచాయతీలుగా విభజించాలి

మందస: మందస మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని మూడు పంచాయతీలను విభజించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండు చేశారు. ఈ మేరకు సీతంపేట ఐటీడీఏ పీవో స్వప్నిల్ జగన్నాథ్‌కు సోమవారం వినతి పత్రాలను అందజేశారు. గిరిజన నాయకులు ఎస్‌రాజు, నీలకంఠం వినతులు అందించారు.

రామసాగరం చెరువు ఆధునికీకరణ చేయండి

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట పట్టణ సమీపంలో ఉన్న రామసాగరం చెరువు పార్కు, వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయాలని పలువురు కూటమి నాయకులు అన్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్ అప్పలస్వామికి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సమస్యను కలెక్టరు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నాయకులు చిత్రాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోగుల ఇబ్బందులు తీరాయ్

ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తీవ్ర సమస్యగా ఉన్న విద్యుత్తు అంతరాయానికి పరిష్కారంగా జనరేటర్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. గత నెలలో పీఎస్‌హెచ్ కమిషనర్ చక్రధరరావు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆ సమయంలో ఆసుపత్రి సమస్యలను సూపరింటెండెంట్ డా.పి.దేవేంద్రరెడ్డి, ఇతర వైద్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్తు అంతరాయం సమయంలో జనరేటర్ లేక డయాలసిస్ కేంద్రంలోని రోగులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ కలెక్టర్‌కు, జిల్లా వైద్య శాఖాధికారి దృష్టికి తీసుకెళ్లడంతో జనరేటర్‌ను మంజూరు చేశారని డా.దేవేంద్రరెడ్డి తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తపల్లిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. కాశీనగర్‌కు చెందిన పడాల శ్రీధర్ ద్విచక్రవాహనంపై కోటబొమ్మాళి మండలం చిన్నసానలో బంధువుల ఇంటికి వస్తున్నారు. కొత్తపల్లిలో వాహనాన్ని నిలిపి చిన్నసాన మార్గం గురించి అడుగుతుండగా లారీ ఢీకొన్నట్లు ఎస్ఐ చెప్పారు.

చోరీ కేసులో ఆరు నెలల జైలు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: చోరీ కేసులో నేరం రుజువు కావడంతో కాశీబుగ్గలోని పద్మనాభపురం కాలనీకి చెందిన ఆర్.విజయ్‌కుమార్, ఎల్.వెంకటేశ్వర్లుకు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి సోమవారం తీర్పు ఇచ్చారు. ఈ విషయాన్ని సీఐ వై.రామకృష్ణ వెల్లడించారు. ఈ ఏడాది జూన్‌లో రెండు గ్యాస్ సిలిండర్లు వారు చోరీ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఢిల్లీ ఫ్యాకల్టీచే సోంపేటలో కాంపిటీటివ్ కోచింగ్
SSC - GD కానిస్టేబుల్స్
DSC - SGT SA (All Subjects)
రైల్వే NTPC
Bank జాబ్స్
ఒక్కసారి ఫీజు చెల్లిస్తే జాబ్ వచ్చేవరకు కోచింగ్ హాస్టల్ కలదు
NCC NARGITA COMPETITIVE CLASSES
SOMPETA, Ph: 9938583230

15 ఏళ్లుగా మట్టిదారే!

మౌలిక వసతుల లేమితో నర్సిపురం కాలనీవాసుల ఇబ్బంది

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని నర్సిపురం కాలనీలో మౌలిక వసతుల కల్పన ప్రశ్నార్థకమవుతోంది. కాలనీ రూపాంతరం చెంది 15 ఏళ్లు దాటుతోంది. 20 ఏళ్ల క్రితం జిరాయితీ భూములను సేకరించి సుమారు 400 మందికి ఇక్కడ ఇళ్ల స్థలాలు కేటాయించారు. అప్పట్లో ఈ ప్రాంతానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో సుమారు 10 ఏళ్లు కాలం పాటు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు.

✪ గత ఐదేళ్లుగా ఒక్కొక్కరు ముందుకు వచ్చి ప్రస్తుతం 80 ఇళ్ల వరకు నిర్మాణాలు ఏర్పాటుచేసుకుని నివశిస్తున్నారు. వర్షం పడితే ఈ కాలనీకి రావాలంటే తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. దారులన్నీ నీటితో నిండి రాకపోకలకు ఇబ్బందులు పడుతుంటారు.

✪ రెండు వీధులకు తప్ప మిగతా చోట్లా సిమ్మెంటు రహదారులు సైతం లేవు. గత పాలకులు కనీసం కంకర రోడ్లయినా ఏర్పాటు చేసిన పాపానపోలేదు. నర్సిపురం కాలనీ పురపాలక సంఘం పరిధిలో ఉన్నా మారుమూల పల్లెలు కన్నా దారుణంగా ఇక్కడ పరిస్థితి ఉంది.

✪ కాలనీలో వీధి దీపాలు సైతం కొన్నిచోట్ల నామ మాత్రంగానే వెలుగుతున్నాయి. రాత్రి వేళల్లో విష సర్పాల బారిన పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు.

✪ ప్రధానంగా రైల్వే గేటు నుంచి కాలనీకి రావాలంటే చెరువు గట్టే ఆధారం. ఈ మార్గం గుంతలతో అధ్వానంగా ఉంది.

నర్సిపురం కాలనీకి వెళ్లే దారి దుస్థితి

✪ కాలనీలో ప్రభుత్వ పరంగా ఇంత వరకు తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. ఇంటింటి కుళాయిలు లేవు. కనీసం ఇళ్లలో వాడుక నీరంతా బయటకు వెళ్లే పరిస్థితి లేక ఇంటి ముందు నిలుస్తోంది. దీంతో రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారు.

పనులు చేస్తాం..

నర్సిపురం కాలనీకి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిధుల లభ్యత మేరకు అవసరమైన పనులు చేయిస్తాం. - కనకరాజు, మున్సిపల్ డీఈ

మాట్లాడుతున్న తహసీల్దార్ కల్యాణచక్రవర్తి

వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోండి

పలాస పట్టణం, న్యూస్‌టుడే: వినియోగదారుల చట్టంపై అందరూ అవగాహన పెంచుకోవాలని, డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని పలాస తహసీల్దార్ కల్యాణచక్రవర్తి అన్నారు. జాతీయ వినియోగదారుల సంఘ వారోత్సవాల సందర్భంగా పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా గ్రామీణ వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు డి.ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. డివిజనల్ ఫుడ్ ఆఫీసర్ శ్రీరాములు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె.వెంకటలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ భూములపై విచారణ చేయాలని వినతి

కవిటి, న్యూస్‌టుడే : మండలం పరిధి కొజ్జిరియాలో ఉన్న జగన్నాథస్వామి ఆలయానికి సంబంధించి 32 ఎకరాలు ఉందని, వాటిలో 2.8 ఎకరాలు భూమిని సర్వే చేసి పరిరక్షించాలని కూటమి నాయకులు కోరారు. ఈమేరకు తహసీల్దార్ మురళీ మోహనరావును సోమవారం కలిసి వినతి పత్రం అందించారు. తెదేపా నాయకులు పనపాన లింగరాజు, ఉప సర్పంచి గువ్వాడ గుణపతి తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీలతో డ్వాక్రా సంఘాల బలోపేతం

మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: సీఆర్పీల నియామకాలతో డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కానున్నట్లు ఏపీఎం ప్రసాదరావు పేర్కొన్నారు. మండల వెలుగు కార్యాలయంలో సీఆర్పీలు (నారీ) ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత చేరువ కాగలవన్నారు. విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు సరస్వతి, కోశాధికారి చంద్రకళ, సీసీ రేణుక, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు M/s శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., కె.టి.రోడ్, పలాస బ్రాంచ్ వారి భోగట్టాపై ఇస్తున్న పబ్లిక్ నోటీసు.

శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పురుషోత్తపురం గ్రామం, హరిజనవీధి, (డోర్ నెం: 20-03-50) కాపురస్థురైన కొత్తపల్లి శాంతమ్మ W/o కొత్తపల్లి శ్రీను (లేటు) నా క్లయింటు సంస్థ నుండి తీసుకొనబోవు ఋణమునకు హామీగా అతని కొత్తపల్లి శాంతమ్మ W/o (లేటు) కొత్తపల్లి శ్రీను స్వాధీన, హక్కు అనుభవములోనున్న ఈ దిగువ షెడ్యూలులో వివరించిన ఆస్తిని తాకట్టుగా పెట్టుటకు ప్రతిపాదించియున్నారు. కావున సదరాస్తిపై వేరెవ్వరికయినా ఎట్టి హక్కుగాని, ఆసక్తిగాని ఉన్న యెడల అట్టివారు ఈ నోటీసు ప్రచురింపబడిన ఏడు దినములులోగా వారి యొక్క అక్షేపణలను నాకు గాని నా క్లయింటుకు గాని తెలియపరచవలెను. లేని యెడల సదరాస్తిపై గాని, దానిపై జరుపబోవు తాకట్టుపై గాని ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని భావింపబడునని యిందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పురుషోత్తపురం పరిధిలో గల అసెస్మెంట్ నెం:108400 వీధిలో గల వార్డు నెం 20 సర్వే నెం: 11/P గల తూ.పలకు 7 1/2 అడుగులు, ఉ.ద.లకు 70 అడుగులు, మొత్తం. 48.99 చ.గ.లు గల హద్దులు.

తూర్పునకు: బెవర బొడ్డయ్య గారి డాబా ఇల్లు **దక్షిణానికి:** డ్రెయిన్, **పశ్చిమానికి:** కొత్తపల్లి కామయ్య గారి డాబా ఇల్లు, **ఉత్తరానికి:** సమిష్టి రోడ్డు.

YAVVARI HEMAKUMAR
Advocate, Palasa, Cell: 9440592204, 8186869808

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ఉత్తమ ఫలితాలు సాధించండి

ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

టెక్కలి, న్యూస్‌టుడే: క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.గోవిందమ్మ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపికలు జరిగాయి. ఎంపికైన వారు ఈనెల 27న జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని సంఘ కార్యదర్శి బి.నారాయణరావు తెలిపారు. ఎంపికల ప్రక్రియను రమణారావు, రామిరెడ్డి, తిరుపతిరావు, జనపరాజు, జగదీష్ పర్యవేక్షించారు.

ప్రతిభకు పదును పెట్టాలి

టెక్కలిలోని ఎస్‌వీకేకే జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభకు నిరంతరం పదును పెడితే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చని ప్రిన్సిపల్ మెట్ట మోహనరావు అన్నారు. ఎన్.వంశీ (ద్వితీయ ఎంపీసీ), ఎస్.గాయత్రి (ప్రథమ బైపీసీ), యు.భవాని (ప్రథమ బైపీసీ) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఓటమి విజయానికి తొలిమెట్టు

టెక్కలిలోని విశ్వజ్యోతి జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటమి విజయానికి తొలిమెట్టు అని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎస్.రాజ అన్నారు. వి.రిషిక (ప్రథమ బైపీసీ), బి.దివన (ద్వితీయ బైపీసీ), ఎస్.హర్షవర్ధన్ (ప్రథమ ఎంపీసీ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. గెలుపొందిన వారికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఆక్రమణలు అడ్డుకోండి.. అభివృద్ధి చేయండి

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

టెక్కలిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడుతోంది. కొద్ది కొద్దిగా చొచ్చుకొస్తూ ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణంలో పలుచోట్ల ఉన్న గోర్జిలు మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో రహదారులుగా రూపుదిద్దుకున్నాయి. వెంకటేశ్వర కాలనీ గోర్జిని సైతం రోడ్డుగా అభివృద్ధి చేసి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

వెంకటేశ్వర కాలనీలో పాలకేంద్రం మధ్య నుంచి పాత జాతీయ రహదారిని, జాతీయ రహదారి బైపాస్ మార్గాలను కలిపే గోర్జి ఉంది. సర్వే నంబరు 491లో 1.55 ఎకరాలు, సర్వే నంబరు 499లో 86 సెంట్ల విస్తీర్ణం కలిగిన ఈ స్థలంలో ఇప్పటికే ఆక్రమార్కులు నిర్మాణాలు చేపట్టారు. కొంతభాగాన్ని ఆక్రమించిన ఓ రియల్‌ఎస్టేట్ వ్యాపారి ప్లాట్లుగా విభజించి అమ్మకాలు సైతం జరిపారు. 2014- 19 మధ్య ఆ ప్రాంతంలో పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు స్థిరాస్తి వ్యాపారులు పాతిన రాళ్లు, ఆక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు చేపట్టారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడుగులు ముందుకు పడలేదు.

వెంకటేశ్వర కాలనీలో గోర్జి పోరంబోకు స్థలం

విస్తరిస్తే కొత్తపుంతలు

టెక్కలిలో పాత జాతీయ రహదారి, జాతీయ రహదారి బైపాస్ మార్గాలను అనుసంధానిస్తూ 48 అడుగుల వెడల్పుతో భవానీనగర్, అయ్యప్పనగర్ గోర్జిని మంత్రి ఇప్పటికే రహదారిగా అభివృద్ధి చేయడంతో టెక్కలి కొత్తరూపు సంతరించుకుంది. ఇదే తరహాలో వెంకటేశ్వర కాలనీ గోర్జిలో సైతం సమాంతరంగా పనులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పాత జాతీయ రహదారిపై ఉన్న నౌపడ- గుణుపూర్ బ్రాడ్‌గేజ్ రైల్వేలైను భవిష్యత్తులో డబుల్ లైన్ మారితే పట్టణంలో ట్రాఫిక్ చిక్కులు పెరిగే అవకాశముంది. ఈ గోర్జిని అభివృద్ధితో పట్టణం నుంచి నేరుగా జాతీయ రహదారికి చేరుకునే అవకాశం కల్పిస్తే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

పరిశీలించి చర్యలు

వెంకటేశ్వర కాలనీ గోర్జి స్థలంలో ఆక్రమణలపై దృష్టి సారిస్తాం. సిబ్బందిని పంపించి కొలతలు వేయిస్తాం. ఆక్రమణలు గుర్తిస్తే తొలగింపునకు చర్యలు చేపడతాం. రహదారి అభివృద్ధి అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తాం. – సత్యం, తహసీల్దార్, టెక్కలి

క్రీడా మైదానం బాగు చేయాలి

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం మేజర్ పంచాయతీ పరిధి చెరువుగట్టు ఆలయం వద్ద ఉన్న క్రీడా మైదానాన్ని బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జైభీమ్ యువజన సంఘం సభ్యులు, యువకులు కోరారు. సోమవారం వారు స్వచ్ఛందంగా మైదానాన్ని కొంత వరకు బాగు చేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

? జర్జంగి- పిండ్రువాడ మార్గంలో కొమనాపల్లి మలుపు వద్ద రహదారికి ఇరువైపులా పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. – సాయికృష్ణ, అచ్యుతాపురం

● క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. – సరోజ, జేఈ, ర.భ.శాఖ – న్యూస్‌టుడే, జలుమూరు

? నందిగాం మండలం కణ్ణుపల్లి కూడలి నుంచి పద్మాపురం మీదుగా బెల్లుకోల వరకు బీటీ రహదారి గుంతలమయంగా మారింది. ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. – దొడ్డ మల్లేషు, పద్మాపురం

● ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. – మోహన్, ఏఈ, పీఆర్ శాఖ, నందిగాం – న్యూస్‌టుడే, నందిగాం

? కోటబొమ్మాళి పంచాయతీలోని కొన్ని వీధులకు కొద్ది రోజులుగా తాగునీరందడం లేదు. సంబంధిత అధికారులు స్పందించాలి. – లొట్టి రాపాల్, మంగళవీధి కూడలి

● కాలువల నిర్మాణ సమయంలో పైపులైన్లు దెబ్బతిన్నాయి. తక్షణమే సమస్యను పరిష్కరిస్తాం. – చింతాడ సన్యాసి, ఈవో, కోటబొమ్మాళి పంచాయతీ – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

నర్సింగపల్లిలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

టెక్కలి, నందిగాం: విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని టెక్కలి ఎంఈవో తులసీరావు అన్నారు. నర్సింగపల్లి సేవాసంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షల్లో విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. మరో ఎంఈవో చిన్నారావు, నిర్వాహకుడు షణ్ముఖరావు పాల్గొన్నారు. ● నందిగాం నెస్ట్‌జెన్ డిస్కవరీ స్కూల్‌లో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షల్లో 22 బడుల పిల్లలు పాల్గొన్నారు. కరెస్పాండెంట్ రాజ్‌కుమార్, ఎంఈవో నరసింహులు బహుమతులు ఇచ్చారు.

స్పందించారు.. ఆకలి తీర్చారు

ఈనాడు కథనానికి స్పందన

వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలకే పరిమితమవుతున్నారు. సాయంత్రం అల్పాహారం లేక ఇబ్బందులు పడుతుండటంపై 'ఈనాడు'లో ఈనెల 19న 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో దాతలు స్పందించారు. అలుదు విజయాంబికా యువజన సంఘం గౌరవాధ్యక్షుడు ఆనందరావు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం బిస్కెట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం తంప రామారావు పాల్గొన్నారు. గొల్లలవలస ఉన్నత పాఠశాల పిల్లలకు మాజీ సర్పంచి పి.జగన్మోహన్‌రెడ్డి అల్పాహారం అందించారు. తిలారు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి మనీషా అల్పాహారం ఇచ్చారు.
– న్యూస్‌టుడే, సారవకోట, పోలాకి, కోటబొమ్మాళి

అలుదు విద్యార్థులకు బిస్కెట్లు అందించిన విజయాంబికా యువజన సంఘ ప్రతినిధులు

తిలారు ఉన్నత పాఠశాల పిల్లలకు అల్పాహారం అందిస్తున్న వైద్యాధికారిణి మనీషా

దారి.. అధ్వానంగా మారి

కొత్తపేటలో ఎత్తిపోతల పథకం సమీపంలో ఉన్న శ్మశానవాటికకు వెళ్లే మార్గం అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మట్టి రహదారిని స్థానిక వైశ్య సంఘం ఆధ్వర్యంలో వంశధార ప్రధాన కాలువ మీదుగా నిర్మించారు. కొంతమంది భవన నిర్మాణ సామగ్రి పడేస్తుండటంతో ఇలా మారింది. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామని వంశధార ఏఈ లోకేశ్ పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

పైపులు వేసి వదిలేశారు..!

సారవకోట మండలం అర్లి గ్రామం వద్ద బీటీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో గుత్తేదారు పనులు చేపట్టారు. కనపల చెరువు వద్ద పైపు కల్వర్టు నిర్మించి మార్గాన్ని అనుసంధానించాల్సి ఉంది. గుత్తేదారు 15 రోజుల కిందట పైపులు అమర్చి వదిలేయడంతో రాకపోకలు చేయలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని పీఆర్ ఏఈ జి.భార్గవి తెలిపారు.
– న్యూస్‌టుడే, సారవకోట

ఆదమరిస్తే ఆసుపత్రికే

కొత్తూరు పంచాయతీ పరిధిలోని పాత ఎస్జే పాఠశాలకు వెళ్లే దారిలో తాగునీటి పథకం మరమ్మతుల కోసం తీసిన గొయ్యిని పూడ్చకుండా వదిలేశారు. రద్దీగా ఉండే మార్గంలో పరిస్థితి ఇలా ఉండటంపై పలువురు పెదవి విరుస్తున్నారు. అధికారులు స్పందించి, ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ మాట్లాడుతూ.. సిబ్బందికి తెలియజేసి గొయ్యి పూడ్చేందుకు కృషి చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, కొత్తూరు

వీధి దీపం.. నిర్వహణ లోపం

నందిగాం బజారు వీధిలో 6 విద్యుద్దీపాలు రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీంతో పంచాయతీకి బిల్లులు ఎక్కువగా రావడమే కాకుండా, బల్బులు వేగంగా కాలిపోయే అవకాశముందని గ్రామస్థులు వాపోతున్నారు. పగటి వెలుగులు నివారించాలని డిమాండ్ చేస్తున్నారు. మూడో తీగ ఏర్పాటు చేయించి, దీపాలు రాత్రి మాత్రమే వెలిగేలా చూస్తామని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పేర్కొన్నారు
– న్యూస్‌టుడే, నందిగాం

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

నరసన్నపేట మండలం మడపాం టోల్‌ప్లాజా వద్ద సోమవారం 2.18 కిలోల గంజాయి తరలిస్తున్న గుంటూరు జిల్లా పాతూరుకు చెందిన పూస దేవీచంద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చెడు వ్యసనాలకు బానిసై.. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఒడిశాకు చెందిన సిమంచల్ సాహు అనే వ్యక్తి వద్ద సరకు కొనుగోలు చేసి తీసుకొస్తుండగా అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. గంజాయితో పాటు చరవాణి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట

లెక్కలపై మక్కువ పెంచుకోవాలి

సారవకోటలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో వెంకటరమణ, ఉపాధ్యాయులు

కోటబొమ్మాళిలో ఆకట్టుకున్న పిల్లల ప్రదర్శన

గణితశాస్త్ర అధ్యయనం ద్వారా విద్యార్థుల్లో సమస్యా పరిష్కార సామర్థ్యాలు, సూక్ష్మ పరిశీలన నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని వక్తలు తెలిపారు. శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. ప్రతీ ఒక్కరూ లెక్కలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. పిల్లల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
– న్యూస్‌టుడే బృందం

పెద్దసీది జడ్పీ ఉన్నత పాఠశాలలో పుస్తకావిష్కరణలో పాల్గొన్న బోధనా సిబ్బంది, విద్యార్థులు

క్వారీ తెరవాలి

కొత్తూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు

కొత్తూరు: శోభనాపురం క్వారీ తెరవాలని అందులో పనిచేసిన కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సోమవారం కొత్తూరులో ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన కొందరు తమ స్వార్థం కోసం తప్పుడు ఫిర్యాదు చేసి, అధికారులను తప్పుదోవ పట్టించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్యామ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

ఏపీఎస్‌టీయ జిల్లా కార్యదర్శిగా నియామకం

మెళియాపుట్టి: ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా దకర శ్రీనివాసరావును నియమించినట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మల్లేషు, పి.గోవిందరాజులు సోమవారం పేర్కొన్నారు. నియామకంపై పలువురు అభినందనలు తెలిపారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

కొత్తూరు: మెట్టూరు బిట్-1 పంచాయతీలో అక్రమంగా రెండేసి స్థలాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని నిర్వాసిత నాయకుడు బూర్లె శ్రీనివాసరావు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్యామ్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందించారు.

వ్యవసాయాధికారిగా సుమంత్

కొత్తూరు, న్యూస్‌టుడే: మండల వ్యవసాయాధికారిగా ఎస్.సుమంత్ సోమవారం నియమితులయ్యారు. మెళియాపుట్టిలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న ఈయన్ను కొత్తూరు ఇన్‌ఛార్జిగా నియమించారు. అంతకు ముందు ఏవోగా పనిచేసిన స్వర్ణలతను పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు.

జగన్ జన్మదిన వేడుకల్లో ఏఎంసీ అధ్యక్షుడి కుమారుడు

హిరమండలం: ధనుపురంలో ఆదివారం వైకాపా నాయకులు నిర్వహించిన మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో అదే గ్రామానికి చెందిన మామిడి బాబ్జి పాల్గొన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. బాబ్జి తండ్రి రామకృష్ణను హిరమండలం ఏఎంసీ అధ్యక్షుడిగా కూటమి ప్రభుత్వం నియమించింది. జనసేన పార్టీ నాయకులమని చెప్పుకొంటూ వైకాపా కార్యక్రమంలో ఎలా పాల్గొంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

గ్రానైట్ వాహనాల అడ్డగింత

టెక్కలి పట్టణం: ఆంజనేయపురం గ్రామ సమీపంలో గ్రానైట్ వాహనాలను గ్రామస్థులు సోమవారం అడ్డుకున్నారు. భారీ వాహనాల రాకపోకలతో రహదారి ఛిద్రమవుతోందని, దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నీటితో తడపకుండా వాహనాలు తిప్పుతున్నారని వాపోయారు.

వరికుప్పలు దగ్ధం

కోటబొమ్మాళి: కొత్తపేటకు చెందిన రైతు గోవిందరావుకు చెందిన సుమారు 50 సెంట్ల వరికుప్పలు సోమవారం అగ్నికి ఆహుతయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట బూడిదవడంతో బాధిత రైతు లబోదిబోమంటున్నారు.

ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తపల్లిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. కాశీనగర్‌కు చెందిన పడాల శ్రీధర్ ద్విచక్రవాహనంపై కోటబొమ్మాళి మండలం చిన్నసానలో బంధువుల ఇంటికి వస్తున్నారు. కొత్తపల్లిలో వాహనాన్ని నిలిపి చిన్నసాన మార్గం గురించి అడుగుతుండగా లారీ ఢీకొన్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

పోలాకి: విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం మబగాంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి పరీక్షల నమూనా పత్రాలను ఆయన ఆవిష్కరించారు. యూటీఎఫ్ నేతలు సునీల్ గౌతమ్, రాజేష్, ఉమాభాస్కర్, శ్యామ్‌కుమార్, శంకర్, ఈశ్వరరావు, మబగాం ఉన్నత పాఠశాల హెచ్ఎం రాధాకృష్ణ పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో

మెళియాపుట్టి: రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెదేపా నాయకుడు అనపాన రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. యువతలో చైతన్యం కల్పించే లక్ష్యంతో పోలీస్ శాఖ చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర సోమవారం మధ్యాహ్నం మెళియాపుట్టి చేరుకుంది. ఈ సందర్భంగా కూటమి నాయకులు, అధికారులు, విద్యార్థులు స్వాగతం పలికారు. నలంద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జె.జె.ఎస్.ప్రతాప్ పాల్గొన్నారు.

100 రోజుల ప్రణాళిక.. శాతం ఉత్తీర్ణత

– న్యూస్‌టుడే, సారవకోట

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈనెల 6న ప్రారంభించింది. వచ్చే ఏడాది మార్చి 15వ తేదీ వరకు అమలు చేయాలని నిర్ణయించింది. సెలవు రోజుల్లోనూ ఉపాధ్యాయులు తరగతులు నిర్వహించి, విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అనుమానాలు నివృత్తి చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి 10:55 వరకు ఒకరు, 11:05 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరో ఉపాధ్యాయుడు హాజరవుతున్నారు. సబ్జెక్టుకు ఎంతమంది ఉపాధ్యాయులు ఉంటే అందరూ వస్తూ విద్యాబోధన చేస్తున్నారు.

ప్రభుత్వ ఆలోచన బాగుంది

సెలవు రోజుల్లో సబ్జెక్టుల వారీగా విద్యాబోధన చేయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాగుంది. అదనపు తరగతులు నిర్వహిస్తుండటంతో ఉపాధ్యాయులకు తెలియజేసి అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి వీలు కలుగుతోంది. 90 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తాననే నమ్మకం కలుగుతోంది.
– కుజ్జి లోకేశ్, సారవకోట



నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	ఉన్నత పాఠశాలలు	విద్యార్థులు
సారవకోట	7	375
పోలాకి	14	532
నరసన్నపేట	13	685
జలుమూరు	16	462

శత శాతం హాజరు

సెలవు రోజు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుండటంతో హాజరు 95 నుంచి శత శాతం ఉంటోంది. విద్యార్థుల స్థాయి ఆధారంగా ఏ, బీ, సీ, డీ గ్రేడులుగా విభజించారు. ఏ, బీ వారిని షైనింగ్ స్టార్స్‌గా, సీ, డీ గ్రేడుల పిల్లలను రైజింగ్ స్టార్స్‌గా గుర్తించి వేరు వేరుగా బోధిస్తున్నారు.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా జరుగుతాయి. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం ఉండదు. ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేస్తున్నాం. వంద రోజుల ప్రణాళిక విజయవంతంగా అమలవుతోంది. పిల్లలు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి.
– విలియమ్స్, ఉప విద్యాశాఖాధికారి, టెక్కలి

రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక

టెక్కలి డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడిగా సంతబొమ్మాళి తహసీల్దార్ బి.హేమసుందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాకుళం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతబొమ్మాళి రెవెన్యూ సిబ్బంది అభినందించారు. మండల సర్వేయర్ సుభాష్, ఆర్ఐ చంద్రమౌళి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: కొనుగోళ్ల సమయంలో జరుగుతున్న మోసాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని తూనికలు, కొలతల శాఖ సహాయ కమిషనర్ చిన్నమ్మి పేర్కొన్నారు. సోమవారం నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, గొండు సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తూనికలు, కొలతల శాఖ సహాయ కమిషనర్ చిన్నమ్మి

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న పాస్టర్ తమ్మినేని రవిబాబు, సంతలబైలు గ్రామస్థులు

జలుమూరు, న్యూస్‌టుడే: సంతలబైలు గ్రామంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ తమ్మినేని రవిబాబు ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. వంద మంది దైవ సేవకులను సన్మానించారు. పేదలకు 28 రకాల వస్తువులతో కూడిన కిట్లు పంపిణీ చేశారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట గ్రామ కాపురస్తులు ఉన్న వెంకటేష్ S/o రామచంద్ర గుప్త గారి తరుపున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నా క్లయింట్ తే 26-07-2024 దీన ఉన్న రామచంద్ర గుప్తా గారి భార్య నాగరత్నం గారు నుండి దస్తావేజు నెం. 18786 /2024 S.R.O. శ్రీకాకుళం ద్వారా పొందినారు. అది లగాయతు సదరు ఆస్తి నా క్లయింట్ యొక్క హక్కు అనుభవము లోనే కలదు. సదరు ఆస్థి ఉన్న నాగరత్నం గారు దస్తావేజు నెంబరు 1260/1998 S.R.O. నరసన్నపేటలో బరాటం రాధా ప్రశాంతి నుండి క్రయం పొందినారు. కానీ నా క్లయింట్ వారి లింకు దస్తావేజు ఐన పై దస్తావేజు నెం 1260/1998 ఒరిజినల్ నా క్లయింట్ పోగొట్టుకొని ఉన్నారు. దరిమిలా యెంత వెతికినా సదరు దస్తావేజు దొరకనందున నా క్లయింట్ నరసన్నపేట పోలీస్ వారికి రిపోర్ట్ చేయగా పోలీస్ వారు Not Traceble Certificate ను జారీ చేసినారు. ఇట్లుండగా నా క్లయింట్ షెడ్యూల్ దాఖలా ఆస్తిని బ్యాంకులో తాకట్టు పెట్టదలచి నన్ను సంప్రదించినారు. కావున షెడ్యూల్ దాఖలా ఆస్థి విషయమై ఎవరికి ఏవిధమైన క్లైములు మరియు అభ్యంతరం వున్న యెడల ఈ నోటీసు తేది లగాయతు వారం దినములు లోగా నాకు తెలియపర్చవలెను. లేనిచో షెడ్యూల్ ఆస్థి నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లెంట్ కు లీగల్ ఒపీనియన్ నాచే ఇవ్వబడును అని ఇందుములకముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్థి: శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలము మరియు పంచాయతీ, నరసన్నపేట స.రి. వారి ఇలాకా, సత్యవరం గ్రామం, శ్రీనివాస నగర్ ఏరియా NH-16 రోడ్‌కు పడమర శ్రేణి మరియు నరసన్నపేట నుండి సత్యవరంకు పోయే రోడ్డుకు ఎడమ వైపున పాత సర్వే నెం. 381/8, కొత్త సర్వే నెం. 388/3 లో చేరిన య. 0-11 సెం అనగా తూ- ప: 87 అడుగులు, ఉ- ద: 55 అడుగులు అనగా 531.66 చ-గ గల ఖాళీ స్థలముకు హద్దులు: తూ : ఉన్న నాగరత్నం తాలూక పల్లం ప్రస్తుతం నీరుపారే బట్టి, ద: సురపు సీత రత్నం ప్రస్తుతం ఉన్న నాగరత్నం తాలూకా పల్లం, ప: ఈ నెంబరులో మిగతా ఉన్న రామచంద్ర గారి పల్లం, ఉ: నీరు పారే బట్టి ప్రస్తుతం సత్యవరం గ్రామంకు పోయే రోడ్.

శ్రీకాకుళం
తే 18-12-2025

N.V. శేషగిరిరావు, అడ్వకేట్ సెల్ నెం: 9440069414

(c) eenadu

శ్రీకాకుళం

●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

వర్సిటీ అంతర్ కళాశాల క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన క్రీడాకారులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాలలో ఇటీవల జరిగిన ఆచార్య ఎన్జీరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో పతకాలు సాధించి తమ విద్యార్థులు సత్తాచాటారు. జావలిన్‌త్రో, డిస్కస్‌త్రో, స్పాట్ పెయింటింగ్, డిబేట్, 400 మీటర్ల పరుగుపందెం, నృత్య విభాగాల్లో ప్రథమ స్థానాలు కైవసం చేసుకున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ ఎల్.నారం నాయుడు తెలిపారు. వారిని శ్రీరామ్మూర్తి, బి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఇప్పిటి కిషోర్, అధ్యాపకులు అభినందించారు.

విద్యుత్తు రంగం కీలకమైంది

అమరావతి విద్యుత్తు సౌధలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్తు రంగం కీలకమైందని రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం అమరావతి విద్యుత్తు సౌధలో ఆయన ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ప్రతిభ చాటారు.. బహుమతులు పొందారు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అశోక పాఠశాలలో సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.శ్వేత (9వ తరగతి), జె.నేతాజీ (9వ తరగతి), జి.దేవహర్షిణి (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించి, అభినందనలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ వి.టి.చౌదరి, ప్రధానోపాధ్యాయుడు జి.మహేశ్ దేవ్, ఉపాధ్యాయులు ఎ.శ్రీను, బీవీఆర్ పాల్, లలిత, భార్గవి, ప్రమీల, సూర్యనారాయణ, ఎ.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ఎనిమిదేళ్ల నిర్లక్ష్యం.. చేరేదెలా లక్ష్యం

అధ్వానంగా తోటపల్లి ఎడమ ప్రధాన కాలువ అనుసంధాన పనులు

– న్యూస్‌టుడే, బూర్జ

తోటపల్లి పాత ఆయకట్టు కాలువల ఆధునికీకరణ పనులు ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ కాలువలు పూర్తిగా శిథిలమవడంతో గత తెదేపా ప్రభుత్వం దీనికోసం నిధులు మంజూరు చేసింది. విజయనగరం జిల్లా వంగర, పార్వతీపురం మన్యంలోని గరుగుబిల్లి, జియ్యమ్మవలస, వీరఘట్టం, పాలకొండ, శ్రీకాకుళంలో బూర్జ మండలం పరిధి పాలవలస వరకు మొత్తంగా సుమారు 65 వేల ఎకరాల పంటభూమికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. 2018లో ఈ పనులు ప్రారంభమైనా బూర్జ మండలం పరిధిలో ఎడమ కాలువ ఎనిమిదో ఛానెల్‌లో పనులే ప్రారంభించలేదు. దీంతో ఖరీఫ్ సాగు చివరిలో పూర్తిగా సాగునీరు అందక రైతులు నష్టపోతున్నారు. ఈ సారైనా గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

గడువుపెంపు ఇంకెన్నాళ్లు

తోటపల్లి పాత ఆయకట్టు కాలువల ఆధునికీకరణకు సుమారు ఎనిమిదేళ్లవుతోంది. 2018లో రూ.193 కోట్లు అంచనావ్యయంతో ప్రారంభమైన పనులు పూర్తికి ఏటా గడువు పెంచుకుంటూ అనుమతులు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఎడమ కాలువలో 37.536 కిలోమీటర్లకు కేవలం సుమారు 17.532 కి.మీ. పనులు పూర్తయ్యాయి. 17.616 కి.మీ. కుడి కాలువకు 9.372 కి.మీ. పనులు పూర్తయ్యాయి. పాత ఎడమ, కుడి కాలువల్లో 26.904 కి.మీ. పనులు జరిగాయి. ప్రధాన కాలువలో 34 కి.మీ మేర కాంక్రీటు లైనింగ్ జరగాల్సి ఉంది.

తోటపల్లి ఎడమ కాలువ ఎనిమిదో బ్రాంచ్‌కి నీరు వచ్చేచోట తుప్పు పట్టిన షట్టర్లు

పాలకొండ మండలం వెలగవాడ నుంచి బూర్జ మండలం పాలవలస వరకు 7 కి.మీ. పొడవునా సుమారు 2 వేలు ఎకరాలకు నీరందించే కాలువ ఆక్రమణకు గురికావడం, పనికిరాని మొక్కలు విస్తరించి అధ్వానంగా మారింది. దీని కోసం అంచనా వ్యయం సుమారు రూ.4 కోట్లు వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వాటిలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేదు.

చర్యలు చేపడుతున్నాం: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 25 శాతం కంటే తక్కువ జరిగిన పనులు నిలిపివేయాలని సూచించింది. వాటికి కొత్త నివేదిక ఇస్తామని, నిధులు మంజూరైతే కాలువల్లో లైనింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. దీంతో ఆయకట్టు భూములకు సాగునీటి ఇబ్బందులు ఉండవు. **- కె.భాస్కరరావు, దాలయ్య, ఏఈఈలు, జలవనరులశాఖ, పాలకొండ, బూర్జ**

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

? : సమస్య: ఊసవానిపేట చివరి వీధిలో రహదారిపై ఆవులు కడుతున్నారు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. **-కిరణ్, స్థానికుడు**

☛ : **సమాధానం:** పరిశీలించి, తగు చర్యలు చేపడతాం. **-జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస**

? : అమ్మానగర్‌లో మట్టి రహదారులతో ఇబ్బందులు పడుతున్నాం. **-రాజు, స్థానికుడు**

☛ : త్వరలో అన్ని వార్డుల్లో సీసీ రహదారులు నిర్మాణం చేపడతాం. **- టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస**

–న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

? : కుప్పిలి గ్రామంలో కొన్ని ప్రదేశాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. మరి కొన్ని చోట్ల నిత్యం వెలుగుతూ విద్యుత్తు వృథా అవుతోంది. **- స్థానికులు, కుప్పిలి గ్రామం**

☛ : క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- కె.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో ఆదిత్య జూనియర్ కళాశాలలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థులు పి.విజయ్ ప్రథమ, పి.తనూజ ద్వితీయ, పి.హర్షిత తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డిల్లేశ్వరరావు, పి.అసిరినాయుడు తదితరులు బహుమతులు అందజేశారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో ఆ సంఘ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పీఎఫ్, పింఛను డబ్బులు తక్షణమే చెల్లించాలన్నారు. భార్యభర్తలకు సూపర్‌లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని కోరారు. ఆర్టీసీ ఆసుపత్రుల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం

మాట్లాడుతున్న పొట్టి శ్రీరాములు కూరగాయల మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షుడు హరిగోపాల్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పొట్టి శ్రీరాములు కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులకు నష్టం జరిగేలా నిర్ణయం తీసుకోమని, అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని పొట్టి శ్రీరాములు కూరగాయల మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షుడు కె.హరిగోపాల్ తెలిపారు. సంఘ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వైకాపా హయాంలో మార్కెట్ దుకాణాల మార్పులు, చేర్పులతో వ్యాపారులు, నగరపాలక సంస్థ నష్టపోయాయన్నారు.

పాఠశాల అదనపు భవనాల పనులు ప్రారంభం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.83 లక్షలతో అదనపు భవనాల పనులను ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పెన్సింగ్ పోటీల్లో రాణించడంతో అభినందించారు.

ఇదేనా సంపద సృష్టి..?

పొందూరులోని తోలాపి గ్రామంలో ధర్మపురానికి వెళ్లే రహదారి పక్కన చెత్త నిల్వలతో దుర్వాసన వ్యాపిస్తోందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో చెత్తనంతా సంపద కేంద్రం ఉన్నప్పటికీ చెత్తను రహదారి పక్కనే నిల్వ చేయడంతో గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెత్తను తొలగించాలని వారు కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవ రావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చెత్తను తొలగించే చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు

శ్మశానానికి దారి చూపండి..

చెవ్వాకులపేట గ్రామ శ్మశానవాటికకు రహదారి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మృతి చెందినవారిని వంశధార నదీ తీరానికి తీసుకెళ్లి దహనం చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ముళ్ల పొదలు మధ్యలో నుంచి బండి దారిలో స్వర్గధామానికి వెళుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

వాలింది.. భయపెడుతోంది

పొందూరు మండలం తండ్యాం నుంచి మలకాం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న విద్యుత్తు స్తంభం ఒక వైపు వాలి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. స్తంభం పడిపోకముందే విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ సుధీర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

గేటు పడితే నరకమే

శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ సమీపంలో ఆలికాం-బత్తిలి ప్రధాన రహదారిపై ఊసవానిపేట వద్ద రైలు గేటు వేస్తే ఎంత సమయానికి తెరుస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక్కోసారి అరగంట పడుతోందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు సకాలంలో గమ్యస్థానానికి చేరలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రైల్వే అధికారులు స్పందించి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వేడుకుంటున్నారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

గుంత... ప్రయాణికులకు చింత

ఎచ్చెర్ల మండలం జాతీయరహదారి నుంచి అల్లినగరం మీదుగా కుప్పిలి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డుపై పలు చోట్ల పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. అటుగా వెళ్లాలంటే రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారులకు చెప్పినా స్పందించడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ జేఈ రాజు దృష్టికి తీసుకెళ్లగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో అండర్ 12 క్రికెట్ జట్టు ఎంపిక కోసం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి పోటీలు నిర్వహిస్తున్నారు. గార మండలం కళింగ పట్నం క్రికెట్‌మైదానంలో నాలుగు మ్యాచ్‌లు నిర్వహించి ప్రతిభ చూపిన క్రికెటర్లను జట్టులోకి ఎంపిక చేస్తారని మెంటార్ ఇలియాస్ మహమ్మద్ తెలిపారు.

◆ జిల్లా స్థాయిలో ఫెన్సింగ్ క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ నెల 26, 27 తేదీల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్షుడు రాజా తెలిపారు.

భోపాల్‌కు వరుణ్‌తేజ్

పాత బస్టాండ్, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ నెల 26 నుంచి జనవరి 1 వరకు జరగనున్న జాతీయ పోటీలకు శ్రీకాకుళం జిల్లా నుంచి న్యూ సెంట్రల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వరుణ్‌తేజ్ ఎంపికయ్యారు. సోమవారం పోటీలకు బయల్దేరినట్లు క్రీడాధికారులు తెలిపారు.

బాస్కెట్‌బాల్‌లో జీజీహెచ్ విద్యార్థుల సత్తా

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వైద్య కళాశాల అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలకు శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 24 నుంచి 28 వరకు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరగనున్న అంతర్‌వర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీలకు శ్రీకాకుళం జీజీహెచ్ విద్యార్థులు డి.క్రాంతిరుద్ర, సూరజ్‌యాదవ్ ఎంపికైనట్లు జీజీహెచ్ వ్యాయామ నిర్దేశకుడు డా.బి.గౌరినాయుడు స్పష్టం చేశారు.

హోరాహోరీగా..

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని గన్నాబత్తుల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీలు రెండో రోజైన సోమవారం హోరాహోరీగా జరిగాయి. తొలి మ్యాచ్‌లో ఆదోని జట్టు 58 పరుగులు చేయగా ఐ.భీమవరం జట్టు 59 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో గుడివాడ జట్టు 79 పరుగులు సాధించగా శ్రీకాకుళం 21 పరుగుల తేడాతో ఓడిపోయింది. మూడో మ్యాచ్‌లో హైదరాబాద్ 73 పరుగులు చేయగా భీమవరం జట్టు 15 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఆఖరి మ్యాచ్‌లో ఐ.భీమవరం జట్టు 80 పరుగులు చేయగా నర్సీపట్నం 5 పరుగుల తేడాతో పరాజయం చెందింది. నిర్వాహక ఆర్గనైజర్లు బి.సుబ్రహ్మణ్యశర్మ, ప్రసాద్‌శర్మ, సీహెచ్.కామేశ్వరశర్మ పాల్గొన్నారు.

బాక్సింగ్ కోచ్‌గా అప్పలరాజు

పాత బస్టాండ్, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఈ నెల 26 నుంచి జనవరి 1న 69వ ఎస్‌జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) బాక్సింగ్ విభాగం జాతీయ పోటీలకు ఏపీ కోచ్‌గా జిల్లాలోని కంచిలి పరిధిలోని పీఎం పుట్టుగకు చెందిన అప్పలరాజు ఎంపికయ్యారు. ఆయన్ను పలువురు అభినందించారు.

ఘనంగా రామానుజన్ జయంతి

శ్రీకాకుళం గ్రామీణం: సింగుపురం క్రాంతి విద్యానికేతన్‌లో..

సరుబుజ్జిలి, పొందూరు గ్రామీణం, ఆమదాలవలస పట్టణం, లావేరు, జి.సిగడాం న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజక వర్గాల వ్యాప్తంగా రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణితంలో ఆయన చేసిన కృషిని పలువురు ప్రశంసించారు. రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనిలో భాగంగా పలు చోట్ల వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి విజేతలకు బహుమతులు అందించారు. గణితంలో విశేష సేవలందించిన ఉపాధ్యాయులను సన్మానించారు.

పొందూరు: శ్రీవేద పాఠశాలలో..

లావేరులో రామానుజన్ విగ్రహావిష్కరణ

ముగిసిన సేవా శిబిరం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ఆర్జీయూకేటీ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ముగిసింది. ఎచ్చెర్ల, షేర్‌మహ్మద్‌పురం, బురిడి కంచరాం, కేశవరావుపేట, ఎస్.ఎస్.ఆర్.పురం గ్రామాల్లో గడిచిన వారం రోజులుగా చేస్తున్న సేవా శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఎం.శివరామకృష్ణ, ఎఫ్‌వో సి.హెచ్.వాసు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పి.ముకుందరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కారు దగ్ధం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురం జాతీయ సర్వీసు రహదారిలో ఆదివారం కారు నుంచి మంటలు రావడంతో అందులోని ఓ కుటుంబం త్రుటిలో ప్రమాదం తప్పించుకుంది. పోలియో చుక్కలు వేయించుకుని ఇంటికి తిరుగు ప్రయాణం అవుతుండగా ఈ ఘటన జరిగింది.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కౌశల్-2025 విజేతలకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం డీఈవో రవిబాబు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావులు బహుమతులను అందజేశారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 12 మంది ఎంపిక కాగా వీరికి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన

పొందూరు ఖాదీ తయారీ వివరిస్తున్న దృశ్యం

పొందూరు, న్యూస్‌టుడే: బెజ్జిపురం యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టులో స్కూల్ రెడినెస్ అండ్ బాల వికాస్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం పొందూరు ఉన్నత పాఠశాల విద్యార్థులతో క్షేత్ర సందర్శన చేపట్టారు. పొందూరు ఖాదీ తయారీ, పోలీస్‌స్టేషన్‌లో విధులు, సామాజిక, పశువుల ఆసుపత్రుల్లో ప్రజలకు అందిస్తున్న సేవలపై వారికి వివరించారు. సంస్థ ప్రతినిధి కరుణాకరావు, కాళ్ల శ్రావణి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలి

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

రణస్థలం, న్యూస్‌టుడే: విశాఖ పట్నంలో ఐదు రోజుల పాటు జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.అమ్మన్నాయుడు అన్నారు. సోమవారం శ్యాంక్రగ్ పిస్టన్స్ పరిశ్రమ వద్ద మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు జరుగుతాయి. చివరిరోజు మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రదర్శన అనంతరం జరిగే బహిరంగ సభకు కార్మికులంతా హాజరు కావాలని కోరారు. సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని ప్రధాన రహదారిలో లచ్చయ్యపేట కూడలి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందరావు గాయపడ్డారు. నడిచి వెళ్తున్న గోవిందరావుకు పాలకొండ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుకభాగం తగిలింది. ఆయన్ను వెంటనే స్థానికులు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితుడు మండలంలోని ఉప్పినివలసకు చెందినవారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రిస్మస్ వెలుగులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నగరంలో చర్చిలు, ప్రార్థనా మందిరాలు విద్యుత్తు వెలుగులతో నూతన శోభ సంతరించుకున్నాయి. పశువుల పాక నమూనాను అన్ని చోట్ల ఏర్పాటు చేసి, బాల ఏసును అందులో ఉంచారు. క్రైస్తవ విశ్వాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇదేనా నిర్వహణ.. ఎన్నాళ్లీ వేదన..!

కొంచాడ గ్రామంలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో పారిశుద్ధ్య నిర్వహణ గాలికొదిలేశారు. ఎక్కడికక్కడ చెత్త నిల్వలు, పూడిక తీయకపోవడం, మురుగు నిలిచిపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు దోమల బెడద తట్టుకోలేకపోతున్నారు. వ్యర్థాలు పెరిగి దుర్వాసన భరించలేకపోతున్నామని వాపోయారు.

◆ పొందూరు మండలంలోని గోకర్లపల్లిలో మంచినీటి ట్యాంకరు వద్ద వ్యర్థాలు పడేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణకు రావడం లేదని, ఆ ప్రాంతమంతా అస్తవ్యస్తంగా తయారవుతోందని వాపోయారు.

◆ కొంచాడ గ్రామంలో వీధుల్లో మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోతోంది. దోమలు ఎక్కువయ్యాయి. రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ కాలువలు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

◆ తండ్యాం గ్రామ పంచాయతీ పరిధి ప్రధాన రహదారి వద్ద మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ కరవైందని, పారిశుద్ధ్య కార్మికులు ఇటువైపు చూడటం మానేశారని వాపోయారు.

◆ 'అన్ని చోట్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.' అని ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ చాప్టర్ ఛైర్మన్‌గా డోల

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఎస్ఈగా పని చేస్తున్న డోల తిరుమలరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ చాప్టర్ శ్రీకాకుళం ఛైర్మన్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. గ్రాండ్ హోటల్‌లో జరిగి సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా ఐతం కళాశాల ఆచార్యుడు నాగేశ్వరరావు, 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

డ్వామా ఏపీడీకి సత్కారం

వెంకటరావును సన్మానిస్తున్న అధికారులు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవోగా సేవలందించి పాడేరు డ్వామా ఏపీడీగా ఉద్యోగోన్నతి పొందిన ఆర్ వెంకటరావును ఆమదాలవలస డ్వామా ఏపీడీ పంచాది రాధ సోమవారం సత్కరించారు. దీంతో బదిలీపై వెళుతున్న ఆయనకు అధికారులు అభినందనలు తెలిపారు. ప్రస్తుత పదవి ఖాళీ అవడంతో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న రామ్మోహన్‌కు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా NH:16, HP పాతపెట్రోల్ బంకు దగ్గర, రణస్థలం శాఖ

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెలిపిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణం గడువు తీరిన పిమ్మట కూడా పలుమార్లు నోటీసులు పంపినా అప్పు చెల్లించలేదు. సదరు అప్పు వసూలు కొరకు బ్యాంకు నిబంధనలను అనుసరించి తే. 30-12-2025 దీ మంగళవారం సా॥ 5 గం॥లకు బ్యాంకు ఆవరణలో బహిరంగంగా వేలము ద్వారా సదరు నగలు విక్రయించి అప్పుకు జమ చేయబడును.

షరతులు: 1. ఇదివరకు నోటీసు చేరనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. 2. ఈ ప్రకటన ఖర్చు, అప్పుదారే భరించవలెను. 3. వేలంలో పాల్గొనదలచినవారు రూ.10,000/- ధరావత్తు చెల్లించవలెను. 4. వేలము పొందినవారు మిగిలిన సొమ్ము వెంటనే చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 5. ఎలాంటి కారణం చూపకుండా వేలము వాయిదా వేయుటకు, రద్దుపరుచుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

వ.సం.	రుణ ఖాతా నెం.	అప్పుదారుని పేరు/తండ్రి మరియు చిరునామా	బంగారు నగలు తూకం గ్రాములలో	తీసుకున్న రుణం	బకాయి రుణం
1.	42895928516	దల్లి రామకృష్ణ S/o Late లక్ష్మణ, D/No. 8-49/A తెప్పలవలస గ్రామం, రణస్థలం మండలం	9.20 గ్రాములు	35,000	40,713 + Charges

సం/- బ్రాంచ్ మేనేజర్, భారతీయ స్టేట్‌బ్యాంకు, రణస్థలం బ్రాంచ్

(c) eenadu

ఈనాడు తిరుపతి

మంగళవారం డిసెంబరు 23, 2025

కట్టాలంటే కాసులమోత..
వికటిస్తే కూల్చివేత

● తిరుపతిలోని తిరుమల బైపాస్ సమీపంలో ఓ భారీ బహుళ అంతస్తుల భవన నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. అప్పట్లో అధికార పార్టీ నాయకుల అండదండలతో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు రూ.5 లక్షల లంచం తీసుకొని నిర్మాణానికి అనుమతించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరోసారి అధికారులు వాలిపోయారు. మరో రూ.4 లక్షలు తీసుకొని పనుల కొనసాగింపునకు ఆమోదించారు. రెండోసారి లంచం తీసుకున్న అధికారి బదిలీ కావడం.. అతని స్థానంలో వచ్చిన మరో అధికారి రూ.4 లక్షలు తీసుకొని పనులను చూసీచూడనట్లు వదిలేశారు. సుమారు రూ.13 లక్షల లంచం ఇచ్చుకున్నా.. ఆ భవన నిర్మాణంపై తీవ్ర విమర్శలు రావడంతో నగరపాలక కమిషనర్ కూల్చివేతకు ఆదేశించారు. మామూళ్లు తీసుకున్న అధికారులే దగ్గరుండి ఆ పని చేపట్టడం గమనార్హం.

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే:

తిరుపతిలో ఎవరైనా భవన నిర్మాణం చేపట్టారంటే కొంతమంది అధికారులు కాకుల్లా వాలిపోతున్నారు. ఏవేవో నిబంధనలు చెప్పి బెదిరిస్తారు. అడిగినంత ఇచ్చుకుంటే అటువైపు కన్నెత్తి చూడరు. బయటి వ్యక్తులు నిర్మాణంపై ఫిర్యాదు చేస్తే.. భవనం కూల్చినట్లు ఉన్నతాధికారులను ఫొటోలతో ఏమార్చుతారు. తప్పనిసరిగా కూల్చాల్సి వస్తే.. లంచం ఇచ్చిన వ్యక్తికి మొండిచేయి చూపించి కూలగొడతారు. ఈ తతంగం తిరుపతి నగరంలో సాధారణమై పోయింది.

తిరుపతిలో ఓ భవనాన్ని కూల్చివేస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది

కక్కలేక.. మింగలేక..

తిరుపతి నగరంలో అక్రమ భవనాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కొంతమంది అధికారులు దొడ్డిదారిన అనుమతులిస్తూ అడ్డగోలుగా జేబులు నింపుకొంటున్నారు. ఇన్నాళ్లు దర్జాగా సాగిన వీరి అవినీతి దందాకు ప్రభుత్వం కళ్లెం వేసింది. కూటమి ప్రభుత్వం అక్రమ, అనధికారక భవనాలు, అంతస్తులను కూల్చివేయాలని ఆదేశించడంతో.. కొందరి పరిస్థితి కక్కలేక.. మింగలేక అన్నట్లుగా మారింది. దీంతో కొత్త నాటకాలు ప్రారంభించారు. ఇన్నాళ్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన అధికారులే కూల్చివేతలకు ఎగబడుతుండటంతో అక్రమ భవన నిర్మాణదారుల్లో ఆందోళన మొదలైంది. అప్పుడే అన్ని అనుమతులు తీసుకొని.. ప్రభుత్వానికి రుసుములు చెల్లించినా సరిపోయేదని ఇప్పుడు మదనపడుతున్నారు.

అనుమతులు సాధ్యం కాదని..

తిరుపతిలో నిషేధిత జాబితా భూములు, తితిదే భూములు, కాలువ పోరంబోకు స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటిల్లో నిర్మాణాలకు అనుమతులు పొందడం సాధ్యం కాదు. ఇదే ఆ విభాగం అధికారులకు కలిసిస్తోంది. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ విఫలమవుతున్నారు.

అవగాహన లేకే..

రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భవన నిర్మాణాలు, లేఅవుట్ల ఏర్పాటు కోసం సింగిల్ విండో విధానాన్ని తీసుకువచ్చింది. అనుమతులు సులభతరం చేసింది. ఆన్‌లైన్ విధానంలో పలు రకాల మినహాయింపులతో గంటల వ్యవధిలోనే అనుమతులు పొందే ఏర్పాట్లు చేసింది. ఐదు అంతస్తుల భవనాలకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన లైసెన్సుడ్ ఇంజినీర్ల ద్వారా దరఖాస్తు చేసి రుసుములు చెల్లిస్తే అనుమతులు సులువుగా వచ్చేస్తాయి. వీటిపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో అధికారులతో లాలూచీ పడుతున్నారు.

చెంగాళమ్మ ఆలయంలో ఇస్రో ఛైర్మన్ పూజలు

ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: షార్ నుంచి బుధవారం చేపట్టనున్న ఎల్‌వీఎం3-ఎం6 బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ సోమవారం చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ప్రసన్నలక్ష్మి స్వాగతం పలికారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

రైట్ రైట్

ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం

ఏడుకొండలు బస్టాండ్ గరుడ వంతెన వద్ద నమూనా

అంచనా వ్యయం..

రూ.450-500 కోట్లు	
ప్లాట్‌ఫాంలు	150
ఎకరాలు	13.18
అంతస్తులు	13

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: తిరుపతిలోని ఏపీఎస్ ఆర్టీసీ కేంద్రీయ బస్టాండ్ స్థానంలో నూతన ఇంటర్ మోడల్ బస్టాండ్(ఐఎంబీఎస్) నిర్మాణానికి దాదాపు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో శ్రీవారి భక్తులకు అంతర్జాతీయ ప్రమాణాలతో వసతులు కల్పించేలా బస్టాండ్ అభివృద్ధికి రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖకు చెందిన నేషనల్ హైవేస్ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్(ఎన్‌హెచ్‌ఎల్ఎంఎల్) సంస్థ ముందుకొచ్చింది. గతంలో ఇందుకు సంబంధించి ఏపీఎస్ ఆర్టీసీతో ప్రాథమికంగా ఒప్పందం చేసుకుంది. ఆర్టీసీ బస్టాండ్, డిపోలు కలిపి 13 ఎకరాలు ఉండగా, అందులో కొంతభాగంలో ఆధునిక హంగులతో బస్టాండ్ నిర్మించనున్నారు.

త్వరలో ఆర్టీసీ ఎండీ సమీక్ష

ఇంటర్ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి త్వరలో తిరుపతి లేదా విజయవాడ కేంద్రంగా ఆర్టీసీ ఎండీ ద్వారా తిరుమలరావు ఎన్‌హెచ్‌ఎల్ఎంఎల్, రైట్స్ ప్రతినిధులతో సమీక్షించనున్నారు. ఈ సమీక్ష ద్వారా టెండర్ ప్రక్రియ ఓ కొలిక్కి రానుంది.

పూర్తిగా విద్యుత్తు బస్సులు నడిపేలా..

గతంలో డీజిల్ బస్సులను దృష్టిలో ఉంచుకొని డీపీఆర్ సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆర్టీసీలో పూర్తి స్థాయిలో విద్యుత్తు బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ఇటీవల కేంద్రం ఈ-బస్ సేవ పథకం కింద రాష్ట్రానికి 750 విద్యుత్తు బస్సులను కేటాయించింది. వీటికి అదనంగా తిరుమల-తిరుపతికి నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు 300 బస్సులను కోరగా అంగీకరించింది. నూతనంగా నిర్మించే ఇంటర్ మోడల్ బస్టాండ్‌లో ప్లాట్‌ఫాం వద్దే బస్సులకు ఛార్జింగ్ చేసుకునేలా, బస్టాండ్‌లో అత్యవసర నిమిత్తం మినీ డిపో గ్యారేజీ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.

షిప్‌బిల్డింగ్ యూనిట్‌పై కదలిక

మొదటి విడతగా 1025 ఎకరాలు అప్పగింత

గూడూరు గ్రామీణం-వాకాడు, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ యూనిట్‌ను జాతీయ మెగా షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌గా అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకరించాలని సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర నౌకాయాన, ఓడరేవుల, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌ను కోరారు. దీంతో దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ యూనిట్‌కు కదలిక వచ్చింది.

తూపిలిపాలెంలోనే ఏర్పాటు..

దుగరాజపట్నం ఓడరేవు, ఇప్పటి షిప్‌బిల్డింగ్ యూనిట్‌ను తూపిలిపాలెం వాగ్రరు రెవెన్యూలో ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. భూములను ఆ రెవెన్యూ పరిధిలోనే గుర్తించారు.

మార్కింగ్ పూర్తి..

వాకాడు, కోట మండలాల పరిధిలో గుర్తించిన పట్టా, డీకేటీ, ప్రభుత్వ భూముల్లో రెవెన్యూ అధికారులు మార్కింగ్ కూడా చేశారు. వీటిలో పట్టా భూములు 1932.56 ఎకరాలు, డీకేటీ 292.97 ఎకరాలు, ప్రభుత్వ భూములు 280.49 ఎకరాలుగా గుర్తించారు. ఈ భూములు వాకాడు మండలంలోని వాలమేడు, పామంజి, పాతేటివారిపాలెం, జమీన్‌కొత్తపాలెం, వాగ్రరు, అందలమాల, గంగన్నపాలెం, ఇస్కనట్టు, బూడిదలవాగు, కోట మండలం పుచ్చలపల్లి గ్రామాల్లో ఉన్నాయి.

తూపిలిపాలెంలో భూములను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

అనువైన భూములు..

ఇటీవల సేకరించిన భూముల్లో మొదటి విడతగా 1025 ఎకరాలు షిప్ బిల్డింగ్ ప్రాజెక్టుకు అనువుగా ఉందని పరిశ్రమల శాఖ అధికారులు చెబుతున్నారు. వీటిలో వాకాడు మండలంలోని వాలమేడు, పామంజి, వాగ్రరు కోట మండలంలోని పుచ్చలపల్లి గ్రామాలు ఉన్నాయి. తహసీల్దార్ ఇక్బాల్ మాట్లాడుతూ.. షిప్ బిల్డింగ్ ప్రాజెక్టు కోసం పరిశ్రమల శాఖ అధికారులు అనువుగా ఉన్న భూములను గుర్తించడంతో వివరాలను వారికి అందించామని చెప్పారు.

మీ శిరస్త్రాణం.. నాణ్యమైనదేనా?

■ నకిలీవి గుర్తిస్తేనే ప్రయోజనం ■ ఐఎస్ఐ మార్క్ సరిచూసుకోవాల్సిందే

శిరస్త్రాణం (హెల్మెట్) ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే జరిమానా.. ఆపై కేసులు.. డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో శిరస్త్రాణధారణ తప్పనిసరిగా మారింది. పట్టుబడిన ప్రతిసారీ రూ.వెయ్యి జరిమానా చెల్లించే కంటే ఒకసారి కొంటే సరిపోతుందనే భావన ద్విచక్ర వాహనదారుల్లో వచ్చింది.

– న్యూస్‌టుడే, తిరుపతి (నేరవిభాగం)

సరే.. కొందామని చూస్తే ప్రతి కూడలిలో వెలసిన దుకాణాల వద్ద రూ.500 చెప్పి.. చివరకు రూ.250కి ఇస్తున్నారు. నాణ్యమైనదేనా అని అనుమానం వ్యక్తపరిచేలోగా దుకాణదారు ఐఎస్ఐ మార్క్ చూపిస్తున్నారు. ఇదే ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ షోరూమ్‌లో రూ.700 - రూ.వెయ్యికి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏది నిజమైన ఐఎస్ఐ మార్క్ శిరస్త్రాణమో తెల్చుకోలేక గందరగోళ పరిస్థితుల్లో ద్విచక్ర వాహనదారులు ఉన్నారు.

ప్రాణాలకు ఎలాంటి రక్షణ



ఫైబర్ గ్లాస్, పాలీ కార్బొనేట్, కంపోజిట్ పదార్థాలతో చేసిన హెల్మెట్ బయటి పొర మొదట దెబ్బను స్వీకరించి.. పదునైన వస్తువులను తలలోకి చొచ్చుకెళ్లకుండా అడ్డుకుంటుంది.

బయట పొర తర్వాత ఉంటే ఈపీఎస్ ప్రమాద సమయంలో మెదడుపై పడే దెబ్బ తీవ్రతను తగ్గిస్తోంది.

ఈపీఎస్ మీద ఉండే మృదువైన పొరే కంఫర్ట్ ప్యాడింగ్. హెల్మెట్ తలపై కదలకుండా ఉండేలా చూస్తుంది.

చిన్‌స్ట్రాప్ బిగువుగా లేకపోతే ఖరీదైన హెల్మెట్ కూడా పనికిరాదు.

గాలి, దుమ్ము, వర్షం, పురుగుల నుంచి కళ్లను విజర్ రక్షిస్తోంది.

● శిరస్త్రాణం బయట కనిపించే కవచమే కాదు.. లోపలి పొరలూ రక్షిస్తాయి.

● హెల్మెట్‌లో గాలి ప్రసరణ, లోపల వేడి, చెమటను తగ్గించే సౌకర్యాలు వెంటిలేషన్ సిస్టమ్ సమకూర్చుతుంది.

ఎలాంటివి పెట్టుకోవాలంటే..

● భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన ఐఎస్- 4151:2015 హెల్మెట్‌ను మాత్రమే పెట్టుకోవాలి. ● ఇది 1,500 గ్రాముల బరువు మించకూడదు.

● అధిక బరువున్నవి మెడపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ● రోజువారీ వినియోగానికి ఫుల్ ఫేస్, లోయర్ ఫేస్ కవర్ ఉన్నవి వాడాలి. ● సరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండేలా చూసుకోవాలి. ● ప్రమాదానికి గురైన హెల్మెట్, లోపల పగుళ్లు ఉన్నవాటిని వాడకూడదు.

అధీకృత డీలర్ల వద్ద కొనండి

నాణ్యత లేని శిరస్త్రాణం ధరించినా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రాణాలకు భద్రత ఉండదు. రూ.రెండు, మూడు వందల కోసం నాసిరకం వాటిని కొన్నా ఫలితం ఉండదు. ప్రస్తుతం ఐఎస్ఐ మార్క్‌తో అందరూ మోసగిస్తున్నారు. తీసుకున్న డబ్బుకు బిల్లు ఇచ్చే అధీకృత డీలర్ల వద్ద హెల్మెట్లు కొనుగోలు చేయండి. లోపలి నిర్మాణం సరిగ్గా ఉన్న శిరస్త్రాణాలతో ప్రాణభద్రత లభిస్తుంది.

అటుగా వెళ్తే.. గుండె అదురుతోంది!

తిరుపతిలోని రుయా ప్రభుత్వ ఆసుపత్రి కార్డియాలజీ విభాగం భవనం దుస్థితి ఇది. కొన్నాళ్లుగా శిథిలావస్థకు చేరి అధ్వానంగా మారిపోయింది. కూల్చేయాలని ఆదేశాలున్నా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పెచ్చులూడి భయానకంగా దర్శనమిస్తోంది. ఇటీవల వర్షాలతో రాళ్లు, పెచ్చులు ఊడిపోయాయి. గోడలపై చెట్లు పెరిగిపోయాయి. ఈ మార్గంలోనే రోజూ ఎస్వీఎంసీ విద్యార్థులు, రోగులు, వైద్యులు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే తొలగించాలని పలువురు కోరుతున్నారు. – ఈనాడు, తిరుపతి

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల: శ్రీవారి సర్వ దర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల సమయం పట్టింది. ఆదివారం శ్రీవారిని 76,903 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.64 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

26న జిల్లాకు ముఖ్యమంత్రి రాక



తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 26న జిల్లాకు రానున్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో జరగనున్న భారతీయ ఏడో విజ్ఞాన సమ్మేళనంలో సీఎం పాల్గొననున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 9:50 గంటలకు తిరుపతి వ్యవసాయ విద్యాలయంలోని హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి 10:15కు సంస్కృత వర్సిటీలోని సమ్మేళన ప్రాంగణానికి వెళ్తారు. మధ్యాహ్నం 12:45 వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 1:20కి అమరావతికి బయలుదేరుతారు.

6లో రైతేరాజు

ప్రకృతికి తిరిగి ఇచ్చేయాల్సిందే..!

■ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు మినీ ఫాస్ట్ కంపోస్టర్ ఎంపిక

మినీ ఫాస్ట్ కంపోస్టర్

'ప్రకృతి నుంచి తీసుకుంది.. మళ్లీ ప్రకృతికి ఇచ్చేయాల్సిందే' అన్న అంతర్ సూత్రంతో శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యశర్మ మినీ ఫాస్ట్ కంపోస్టర్‌ను తయారు చేశారు. ఇటీవల నాయుడుపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమంగా నిలిచి.. రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. ఆ ప్రదర్శనలో పాల్గొనేందుకు సోమవారం విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యశర్మ

పనితీరు ఇలా.. కూరగాయల వ్యర్థాలను ఏరోబిక్ కంపోస్టింగ్ పద్ధతి ద్వారా మొక్కలకు అనువైన ఎరువుగా మార్పు చేయడం ఈ ఆవిష్కరణ ప్రధాన లక్ష్యం. కూరగాయల ద్వారా వచ్చే వ్యర్థాలు బయట పడేస్తే కుళ్లిపోవడంతో పాటు దోమలు వృద్ధి చెందే అవకాశముంది. అదే మినీ ఫాస్ట్ కంపోస్టర్ ద్వారా వ్యర్థాలు నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం ఎక్కువగా ఉన్న ఎరువుగా సిద్ధమవుతుంది. ఈ మూడు స్థూల పోషకాలు మొక్కల ఎదుగుదలకు ఎంతో అవసరం. ప్రకృతి నుంచి తీసుకున్నది మళ్లీ ఇలా తిరిగి ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని, ఇదే సూత్రంతో దీన్ని తయారు చేసినట్లు వివరించారు. – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఆడేద్దాం క్రికెట్

గొల్లవానిగుంటలో సిద్ధమవుతున్న స్టేడియం

తిరుపతిలోని గొల్లవానిగుంటలో జాతీయ ప్రమాణాలతో రూ.3 కోట్లతో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇప్పటివరకు క్రికెట్ ఆడటానికి అనువుగా ఎస్వీయూ స్టేడియం మాత్రమే ఉండేది.

శాప్ ఛైర్మన్ రవినాయుడు చొరవతో శ్రీనివాస క్రీడా సముదాయానికి అనుసంధానంగా దీని నిర్మాణం చేపట్టారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, తిరుపతి(క్రీడలు),

గ్యాలరీలతో కూడిన పెవిలియన్ భవనం

ప్రత్యేకతలు

● 75 చదరపు గజాల విస్తీర్ణంలో మొత్తం ఐదు వికెట్ టర్ఫ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రెండు యాస్ట్రో టర్ఫ్‌లు.

● సాధన చేయడానికి నాలుగు నెట్‌లు ఉంటాయి.

● స్టేడియంలో పెవిలియన్ భవనం పనులు తుదిదశలో ఉన్నాయి.

● మ్యాచ్‌లను వీక్షించేందుకు 300 నుంచి 400 మందికి సరిపడా గ్యాలరీలు, 65 మంది వీఐపీలకు సరిపడా ప్రత్యేక గ్యాలరీ.

విద్యుత్తు ఛార్జీల భారం తగ్గించడమే లక్ష్యం: మంత్రి

విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ, ఎమ్మెల్యేలు

పాకాల, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగాన్ని మెరుగుపరిచి సామాన్యులపై ఛార్జీల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మొగరాలలో రూ.4.09 కోట్లతో నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. చంద్రగిరిలో ఎమ్మెల్యే పులివర్తి నాని అభివృద్ధి సాధిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో మరో రెండు, అవసరమైన ప్రాంతాల్లో త్వరలో ఉప కేంద్రాలు మంజూరు చేస్తామని ప్రకటించారు. కృష్ణాపురంలో 51 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, కలికిరి మురళీమోహన్, జనసేన కన్వీనర్ టి.గురునాథ్, సర్పంచి బి.మధునాయుడు పాల్గొన్నారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

వినతులు ఇవ్వడానికి వచ్చిన దివ్యాంగులు

ఆలకించండి మా ఆవేదన

వీరంతా దివ్యాంగులు.. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చారు. పింఛను మంజూరు చేయాలని కొందరు.. ప్రస్తుతం ఇస్తున్నది పెంచాలని మరికొందరు.. ఇలా ఇతర సమస్యలపై మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌లకు అర్జీలు అందించారు. ఆదుకోవాలని వేడుకున్నారు. కలెక్టరేట్‌కు ఎన్నడూ లేని విధంగా అన్ని శాఖలకు కలిపి పీజీఆర్ఎస్‌కు రికార్డు స్థాయిలో 412 అర్జీలు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, తిరుపతి (కలెక్టరేట్), ఈనాడు– తిరుపతి

తితిదేలో అన్యమత ఉద్యోగుల తొలగింపు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో అన్యమతస్థులపై చర్యలు తీసుకోవడంలో భాగంగా ఎస్వీబీసీలో టెక్నీషియన్ అవాద్ బిన్ మొహిసిన్ సనాజీ, ఆఫీస్ సబార్డినేట్ ఎం.డి.ఖైసర్ పాషాలపై వేటు వేశారు. వారి కాంట్రాక్ట్ గడువు 31.12.2025తో ముగిసిన అనంతరం సేవలు కొనసాగించరాదని సూచించారు.

ట్రేడింగ్ పేరిట బురిడీ

రూ.92 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: తాము సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెడితే అత్యధిక లాభాలు వస్తాయని ప్రభుత్వ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. వారు చెప్పిన ఖాతాలకు రూ.92 లక్షలు వేయించుకొని మోసం చేసిన ఘటన తిరుపతి జిల్లాలో చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. తిరుపతి కెనడినగర్‌కు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి ట్రేడింగ్‌పై అవగాహన ఉంది. ఆయన వాట్సప్‌కు ఓ వ్యక్తి ట్రేడింగ్ యాప్‌ను పంపించారు. దానిలో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని నమ్మించారు. బాధితుడు పంపిస్తున్న డబ్బులను వేర్వేరు చోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు చూపించారు. దానిపై లాభం వస్తున్నట్లు వాలెట్‌లో కనిపించడంతో సదరు ఉద్యోగి దశల వారీగా రూ.92 లక్షలు పంపించారు. చివరగా విత్‌డ్రా చేసుకుందామని ప్రయత్నిస్తే సాధ్యం కాకపోవడంతో ఆయన మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు.



(c) eenadu

ఆలోచన అమోఘం.. ఆచరణ అద్వితీయం

కొబ్బరి, బొప్పాయి సమేత బీన్స్

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వ్యవసాయంలో నానాటికీ పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతుకు వచ్చే ఆదాయం తగ్గుతోంది. పంట సాగులో ఖర్చులు తగ్గించి ఆదాయ మార్గాలను అన్వేషించడానికి రైతులు వినూత్న విధానాలను అవలంబిస్తున్నారు. అంతర సాగుతో నిరంతర ఆదాయాన్ని ఆర్జిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. బైరెడ్డిపల్లె మండలం ఎర్రకదిరేపల్లెకు చెందిన యువరైతు వేణుగోపాల్ ఒకే పొలంలో కొబ్బరి, బొప్పాయి, బీన్స్ పంటలు సాగు చేపట్టారు. తీగ బీన్స్ పంటకు కర్రలు అవసరం లేకుండా బొప్పాయి చెట్లకే దారం లాగి తీగలు అల్లుకునేలా చేశారు. ఈ సాగు విధానంలో రైతు సఫలీకృతుడయ్యారు.

పెట్టుబడి ఖర్చు ఆదా

ఎర్రకదిరేపల్లెకు చెందిన యువరైతు వేణుగోపాల్ ఐదు ఎకరాల్లో వ్యవసాయ ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. 1.25 ఎకరాల్లో ఏడాది క్రితం కొబ్బరి చెట్లు నాటించారు. వాటి మధ్యలో బొప్పాయి సాగు చేస్తున్నారు. బొప్పాయి పంటలో మంచి దిగుబడి వచ్చింది. బొప్పాయి పంటకు ఏర్పాటు చేసిన బోదెలపై తీగబీన్స్ నాటారు. వీటి అల్లికకు కర్రలు అవసరం. వరుసల మధ్యలో కర్రలు నాటించి తీగలు అల్లించడానికి పెట్టుబడి, కూలీల ఖర్చులు సుమారు రూ.50 వేలు వెచ్చించాలి. బొప్పాయి చెట్లకే దారాలు లాగి తీగలను అల్లించడంతో కర్రలు, కూలీల ఖర్చులు ఆదా అయ్యాయి. గతేడాది ఇలాగే బొప్పాయిలో తీగ బీన్స్ సాగు చేసి ఎకరంలో రూ.రెండు లక్షల ఆదాయాన్ని ఆర్జించారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి ధర పలికితే రూ.లక్షకు పైగా ఆదాయం లభిస్తుందని రైతు తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో తీగ బీన్స్ సాగు చేయాలంటే కర్రలు, కూలీలకే రూ.50 వేలు పైగా వెచ్చించాలి.

వినూత్న సాగు లాభదాయకం

సాగు ఖర్చులు తగ్గిస్తే ఆదాయం రెట్టింపు అవుతుంది. రెండేళ్లుగా బొప్పాయిలో తీగ బీన్స్ సాగు చేస్తున్నా. ఎకరం సాగుకు అయ్యే ఖర్చుతో రెండెకరాల్లో పంట పండించొచ్చు. అంతర సాగు రైతుకు లాభదాయకం. అంతర పంటగా బంతి పూలు సాగు చేయవచ్చు. దిగుబడి పూర్తయిన సమయంలో బొప్పాయి చెట్ల మధ్యలో తీగబీన్స్ సాగు చేస్తే కర్రలు అవసరం లేకుండా సులభంగా పంట పండించొచ్చు. సాగు చేసిన విధానం చూసి మరికొందరు రైతులు బొప్పాయిలో తీగ బీన్స్ సాగుకు శ్రీకారం చుట్టారు. **- వేణుగోపాల్, యువరైతు, ఎర్రకదిరేపల్లె**

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రశ్న: నేను ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను మూడు ఎకరాల్లో వరి, 15 సెంట్లలో పశువుల గడ్డి పండించాను. నా పంటను వ్యవసాయ శాఖ వారు నమోదు చేసుకున్నారా లేదా ఎలా తెలుసుకోవాలి? **- కుమార్, రైతు, కరకంబాడి**

జవాబు: రైతులు పండిస్తున్న పంటలను, వాటి విస్తీర్ణాన్ని జియో రిఫరెన్స్ ఆధారంగా రైతు సేవా కేంద్రం అధికారులు పంట నమోదు చేస్తున్నారు. https://karshak. ap. gov. in/ecrop/farmer-ack ఈ లింకును క్లిక్ చేసి భూములు ఉన్న మండలం, ఆధార్ నంబర్ తెలిపితే రైతు పండిస్తున్న పంట, నమోదు చేసిన విస్తీర్ణం తెలుస్తుంది. ఈ సమాచారాన్ని క్రాప్‌లోన్ రెన్యువల్ చేసుకునేటప్పుడు బ్యాంక్ అధికారులకు తెలియజేయవచ్చు. **- సునీల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి**

చలితీవ్రత.. అప్రమత్తత

చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో పశువులకు సంక్రమించే వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి. అలక్ష్యం వహిస్తే మూగజీవులు మృత్యువాత పడటం తథ్యమని శ్రీకాళహస్తి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులడు డాక్టర్ భాస్కర్ సూచించారు. శీతాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలను పశుపోషకులు గుర్తించాలని కోరారు.

కాలిపుండ్లు.. నివారణ: నేలలు చిత్తడిగా ఉండటం వల్ల ప్లాస్మియం బాక్టీరియా కారణంగా సమస్యలు ఏర్పడతాయి. వ్యాధి తీవ్రత ఎక్కువైతే గిట్టలు ఊడిపోయే ప్రమాదముంది. వ్యాధి సోకిన పశువులకు పది శాతం మైలతుత్తం, పది శాతం జింక్ సల్ఫేట్ లేదా ఐదు శాతం ఫార్మలిన్ వీటిల్లో ఏదైనా ఒక పూత మందు వాడటం మంచిది. యాంటిబయాటిక్ ఇంజెక్షన్‌ను వరుసగా 3-5 రోజులు వేయించడంతో వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు.

జబ్బవాపు.. నివారణ: క్లాస్ట్రిడియం చొవై బాక్టీరియా కారణంగా సోకుతుంది. రెండేళ్ల వయసు కల్గిన పశువులకు వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుంది. భుజం, తొడ ప్రాంతాల్లో కండరాలను ఆశించి అక్కడి మాంసాన్ని కుళ్లిపోయేలా చేయడంతో పశువులు ఇబ్బందులు పడతాయి. వ్యాధి సోకిన పశువులను దూరం చేయాలి. ప్రారంభంలోనే పెన్సిలిన్వంటి యాంటి బయాటిక్స్ వాడాలి. ఈ వ్యాధితో పశువులు చనిపోతే గొయ్యిలో పాతి పెట్టాలి. ప్రభుత్వం అందించే జబ్బవాపు టీకాలను ముందస్తుగా వేసుకుంటే జీవాలను రక్షించుకోవచ్చు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

జింకులోప నివారణ చర్యలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: వరిలో జింకులోప నివారణ మార్గాలను నాయుడుపేట ఏడీఏ నాగార్జున సాగర్ వివరించారు. ఈ సూచనలు పాటిస్తే పంట దిగుబడి మెరుగు పడుతుందన్నారు. ■ రబీ పంట కాలంలో చలి ఎక్కువగా ఉండటంతో మొక్కల వేర్ల ద్వారా జింకును సరిగా గ్రహించక పోవడంతో జింకు లోపం ఎక్కువగా కనబడుతుంది. ■ చౌడు భూముల్లో పైరు వేసేటప్పుడు జింకు లోపం ఏర్పడుతుంది. ■ తుప్పు రంగు మచ్చలు ఆకులపై ఏర్పడి చిలుము పట్టినట్లు కనిపిస్తుంది. ఎక్కువైనప్పుడు ఆకులు పసుపు రంగులోకి మారతాయి. ■ ఆకులు పెలుసుగా మారి, ఆకును పై నుంచి కిందకు వంచినప్పుడు ఫట్ అనే శబ్దం వినిపిస్తుంది. ■ జింకులోపం ఉండే పొలంలో పైరు సరిగా ఎదగదు. గిడసబారి పిలకలు సరిగా వదలదు. పిలకల సంఖ్య కూడా తగ్గిపోతుంది.

నివారణ చర్యలు..

■ లీటరు నీటికి రెండు గ్రాముల వంతున ముడిజింకును కలిపి నాలుగు రోజుల తేడాతో రెండు సార్లు పిచికారీ చేయాలి. లేదా చిలేటెడ్ జింకు ప్యాకెట్లు తెచ్చి నాలుగు రోజుల తేడాతో రెండు దఫాలు పిచికారీ చేయాలి.

మత్స్యకారులకు కూటమి తీపి కబురు

■ రాయితీతో ఇవ్వనున్న పడవలు, వలలు, ఇంజిన్లు

గూడూరు గ్రామీణం-వాకాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సముద్రంలో వేటకు వెళ్లే జాలర్లకు తీపి కబురు అందించింది. వారికి రాయితీతో కూడిన పడవలు, వలలు, ఇంజిన్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. అర్హులైన మత్స్యకారులు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునేలా వెబ్‌సైట్‌ను రూపొందించారు. జిల్లాలోని వాకాడు, కోట, చిల్లకూరు, సూళ్లూరుపేట, తడ మండలాల్లో ప్రస్తుతం 479 దరఖాస్తులు వచ్చాయి.

వేటకు సిద్ధంగా పడవలు

వివరాలిలా..

జిల్లాలో తీర మండలాలు- వాకాడు, కోట, చిల్లకూరు, సూళ్లూరుపేట, తడ.

తీర గ్రామాలు- 25

మత్స్యకారులు- 20 వేల మంది

జాలర్లు- 3753

పడవలు- 800

దరఖాస్తులు- 479

అందించేవి ఇవే..

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం రాయితీతో కూడిన పడవలు, వలలు, ఇంజిన్లు ఇవ్వనున్నారు. మత్స్యకారుల్లో వోబీసీలకు 40 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం రాయితీతో ఇవ్వనున్నారు. ఒక్కో యూనిట్ ఖరీదు రూ.5 లక్షలు. దీంతో పడవ, వల, ఇంజిన్ కొనుగోలు చేయవచ్చు. పడవ రూ.60 వేలు- రూ.2.50 లక్షలు, ఇంజిన్ రూ.90 వేలు - రూ.2 లక్షల వరకు ఉంటుంది. వల వంద కేజీల నుంచి 500 కేజీల వరకు రూ.1 లక్ష విలువ చేస్తుంది. ప్రభుత్వ రాయితీ పోనూ మిగిలిన మొత్తాన్ని మత్స్యకారులు డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్ వివరణ కోరగా రాయితీతో కూడిన పరికరాలు మత్స్యకారులకు అందిస్తున్నామన్నారు. దరఖాస్తులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేసుకోవాలని సూచించారు. టెండర్లు పూర్తికాగానే త్వరలో పంపిణీ చేస్తామని చెప్పారు.

వైకుంఠ ఏకాదశికి ట్రాఫిక్ నిబంధనలు

అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీరాముడు, చిత్రంలో ఆర్టీవో మురళీమోహన్, ఎంవీఐ శ్రీనివాసులు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఈనెల 30 నుంచి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ట్యాక్సీ చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్టీవో మురళీ మోహన్ ఆదేశించారు. ఈనెల 28 రాత్రి నుంచి వాహనాలను పార్కింగ్‌లో ఉంచొద్దన్నారు. జనవరి ఒకటో తేదీ వరకు ఔటర్ రింగ్‌రోడ్డులోనే వాహనాలు తిప్పాలని చెప్పారు. వీలైనంత వరకు టికెట్ ఉన్న భక్తులను మాత్రమే తిరుమలకు తీసుకురావాలని సూచించారు. ఎంవీఐ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్, తిరుమల టూటౌన్ సీఐ శ్రీరాముడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రీడా నైపుణ్యం అద్భుతం

తిరుపతి జిల్లా ఉపాధ్యాయుల క్రికెట్ క్రీడల్లో విజేతగా నిలిచిన గూడూరు డివిజన్ బృందంతో అధికారులు, నేతలు

శ్రీకాళహస్తి: క్రీడల్లో ఉపాధ్యాయుల నైపుణ్యం అద్భుతమని జిల్లా విద్యా శాఖాధికారి కె.వి.ఎస్.కుమార్ అన్నారు. శ్రీకాళహస్తి ఎస్పీవీ క్రీడా మైదానంలో సోమవారం అంతర్ డివిజన్ల ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో తుదిపోరుకు ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. ఉత్కంఠభరితంగా సాగిన క్రికెట్ మ్యాచ్‌లో శ్రీకాళహస్తి డివిజన్‌పై గూడూరు విజేతగా నిలిచింది. విజేతలతో పాటు రన్నరప్‌గా నిలిచిన జట్లకు డీఈవో, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ట్రోఫీలు అందజేశారు.

వ్యర్థాలు తొక్కాల్సిందేనా..!

శ్రీకాళహస్తీశ్వరాలయం నాల్గవ ప్రవేశ ద్వారం ఆర్చి వద్ద డ్రైనేజీ పైప్ విరిగి పోయింది. అక్కడ నుంచి వ్యర్థాలన్నీ రోడ్లపైకి వచ్చేశాయి. దుర్గంధంతో దుకాణదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దర్శనార్థం వచ్చే భక్తులు ఈ వ్యర్థాలను తొక్కుకుంటూ దర్శనానికి వెళ్లాల్సిన పరిస్థితి. వీలైనంత త్వరలో దెబ్బతిన్న పైప్‌లైన్ బాగు చేయించే విధంగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

‘శాస్త్ర’లో రామానుజన్ పురస్కార ప్రదానం

వడపళని, న్యూస్‌టుడే: శాస్త్ర డీమ్డ్ వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ‘శాస్త్ర రామానుజన్-2025’ పురస్కారాన్ని అమెరికాలోని నార్త్‌వెస్ట్ వర్సిటీకి చెందిన డాక్టర్ అలెగ్జాండర్ స్మిత్ అందుకున్నారు. కేంద్ర శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగ కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వి ప్రదానం చేశారు. క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో గణితానికి పెరుగుతున్న ఔచిత్యాన్ని కలైసెల్వి వివరించారు. శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో సారూప్య సంఖ్యా సమస్యలపై చేసిన కృషికి డాక్టర్ స్మిత్ పురస్కారాన్ని అందుకున్నారని వర్సిటీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రిన్స్టన్ హార్వర్డ్ స్టాన్‌ఫోర్డ్‌లో డిగ్రీ చదివిన స్మిత్ ‘శాస్త్ర’ రామానుజన్ పురస్కారాన్ని అందుకున్న 20 మందిలో ఒకరని తెలిపింది. శ్రీనివాస రామానుజన్‌పై జరుగుతున్న అంతర్జాతీయ సమావేశానికి దేశ, విదేశాల నుంచి హాజరైన పరిశోధకులకు వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎస్.వైద్య సుబ్రమణ్యం స్వాగతం పలికారని పేర్కొంది.

డాక్టర్ కలైసెల్వి నుంచి పురస్కారం అందుకుంటున్న డాక్టర్ అలెగ్జాండర్ స్మిత్

జిల్లా పోలీసులకు పురస్కారాలు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డులను పోలీసు శాఖ ప్రకటించింది. ఆ మేరకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్త సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ముగ్గురిని రజతం, 12 మందిని కాంస్య పతకాలకు ఎంపిక చేశారు. గాజులమండ్యం పీఎస్ హెచ్‌సీ పి.ధనుంజయ, ఏఎస్పీ (అడ్మిన్) వెంకటరావు, ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్ సీఐ సురేష్‌కుమార్ వెండి పతకాలకు ఎంపికయ్యారు. డీఎస్పీ శ్రీనివాసరావు (రేణిగుంట), సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్‌కుమార్ (తిరుపతి), ఎస్ఐ రాజశేఖర్ (నారాయణవనం), ఏఎస్ఐ జిలానీ పీర్ (రేణిగుంట), మహిళ పీఎస్ హెచ్‌సీ మునిరాజ, పీసీ పార్థసారథి, డీసీఆర్‌బీ పీసీ గుణశేఖర్, కానిస్టేబుళ్లు ప్రభాకర్ (తిరుచానూరు), మనోహర్‌రెడ్డి (గాజులమండ్యం), ఓంకార్ (కేవీబీ పురం), హేమంత్ కుమార్ (రేణిగుంట), నరేంద్ర (గూడూరు)కు కాంస్య పతకాలను వచ్చే ఉగాది నాడు అందించనున్నారు.

జయంత్ రాకతో వెనుదిరిగిన అటవీ ఏనుగు

కుంకీ ఏనుగును చూసి వెనుదిరుగుతున్న ఒంటరి ఏనుగు

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని ననియాల వద్ద సోమవారం ఒంటరి ఏనుగు హల్‌చల్ చేసింది. కుంకీ ఏనుగు జయంత్ రాకతో ఒంటరి ఏనుగు వెనుదిరిగింది. అటవీ అధికారుల వివరాల మేరకు... తమిళనాడు నుంచి వచ్చిన మూడు ఏనుగుల్లో ఒక ఏనుగు మండలంలోని ననియాల, ననియాల తండా, నారాయణపురం తండా ప్రాంతాల్లో మూడు రోజులుగా సంచరిస్తూ రైతులకు నష్టం కలిగిస్తోంది. స్పందించిన అటవీ అధికారులు కుంకీ ఏనుగు జయంత్‌ను తీసుకొచ్చి ఏనుగును అటవీ ప్రాంతంలోకి పంపారు.

ఆస్పత్రికి చేరాలంటే.. నెట్టాల్సిందే..!

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 104 వాహనాలను తీసుకొచ్చింది. అయితే సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నీరుగారుతోంది. అంబులెన్సులు ఏ గ్రామానికి వెళ్లినా అక్కడ మొరాయించడంతో స్థానికుల సాయంతో వాహనాలను నెట్టాల్సిన పరిస్థితి ఉంటోంది. సోమవారం మండలంలోని శివాడి గ్రామంలో ఇదే పరిస్థితి కనిపించింది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

ఎస్వీబీసీలో నాణ్యమైన ప్రసారాలకు చర్యలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు స్వామి వారి వైభవం, కైంకర్యాలను ఇకపై హెచ్‌డీ క్వాలిటీతో ఎస్వీబీసీ ఛానల్‌లో ప్రసారం చేయనున్నట్లు తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పేర్కొన్నారు. తితిదే పరిపాలన భవనంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఎస్వీబీసీ కార్యక్రమాలు నాణ్యంగా అందించేందుకు హెచ్‌డీ ఛానల్ అప్, డౌన్ లింకింగ్ కోసం అదనపు ఉపగ్రహ బ్యాండ్‌విడ్త్ కేటాయింపునకు సంబంధించి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలకు దరఖాస్తులు చేయాలని ఈవో సూచించారు.

యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

ముత్యాలరెడ్డి, రాజశేఖర్

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) తిరుపతి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్.నాయుడు, ఎన్నికల అధికారి ఎన్.కోటేశ్వరరావు సోమవారం తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా జి.జె.రాజశేఖర్ (దొరవారి సత్రం), ప్రధాన కార్యదర్శి- కె.ముత్యాల రెడ్డి (రేణిగుంట), గౌరవ అధ్యక్షుడు- డి.రామచంద్రయ్య, సహాధ్యక్షులు- ఎం.కుమారస్వామి, ఇ గీతమ్మ, కోశాధికారి- మోహన్ బాబు, కార్యదర్శులు- బి.మధుసూదన్‌రెడ్డి, ఎన్.శేఖర్, కె.ప్రభాకర్, మస్తానయ్య, జి.సుధీర్, సి.సురేష్, సి.వెంకటకృష్ణ, ఎ.పద్మజ, కె.ఆదినారాయణ, టి.గోవర్ధనరెడ్డి, ఎ.హేమాంబధరరావు, వై.విజయశ్రీ, కె.మోహన్‌రెడ్డి, ఎ.వి.శివప్రసాద్‌తో పాటు కౌన్సిలర్లు, కన్వీనర్లు, సభ్యులను ఎన్నుకున్నారు.

జనసేన శ్రేణుల అత్యుత్సాహం

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో జనసేన నేతల అత్యుత్సాహంపై విమర్శలు వెల్లువెత్తాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ సోమవారం ముక్కంటీశుని దర్శనార్థం వచ్చారు. దర్శన సమయంలో నేతలు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. పరిపాలన భవనంలో సమావేశం కావడం, నేతలు పరస్పరం విమర్శలు చేసుకోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది.

APS RTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన గ్యారేజీలలో/ బస్‌స్టేషన్లు/ కార్యాలయములలో క్లీనింగ్/ స్వీపింగ్ మరియు టాయిలెట్స్ మెయింటెనెన్స్ చేయుట కొరకు, బ్లాంకెట్స్ ఉతుకుట మరియు శుభ్రపరచుట, బస్సులను కెమికల్ వాషింగ్ చేయుటకు, ఏసి బస్సులు/ఆఫీసులలో అటెండర్లను ఏర్పాటు చేయుటకు, ఇల్లెడ్ పిల్లర్లపై ప్రకటనలు ఇచ్చుటకు, గ్యారేజీలలో వివిధ రకాల వస్తువు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నిర్వహించుటకు అనుభవము, ఆసక్తి కలిగిన సంస్థలు/ ఏజెన్సీల నుండి సీల్డు టెండరు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.23-12-2025 నుండి తేది.05-01-2026 వరకు ఉ.10.30 గంటల నుండి సా.5.00 గంటల వరకు మరియు తేది.06-01-2026 మ.1.00 గంటల వరకు లభ్యమగును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.06-01-2026న ఉ.10.30 గంటల నుండి మ.2.00 గంటల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, తిరుపతి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఏదేని కారణము చూపకుండా టెండర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.E3/122(41)/2025-DPTO(T), తేది:20-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, తిరుపతి, తిరుపతి జిల్లా.

SULLURPET MUNICIPALITY

8-2-1, Park Street, Sullurpet-524121

Mail :Sullurpet.mplty@gmail.com Phone : 7093900652

నోటీసు

ROC No: 335/2025/G1 తేది: 22.12.2025

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.10, MA & UD డిపార్ట్‌మెంట్ తేదీ: 08-01-2020 ననుసరించి పురపాలక సంఘముల యందు గల అనధికార లే అవుట్లను గుర్తించి అందలి లే అవుట్ ప్లాట్లను లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీము ద్వారా రెగ్యులరైజేషన్ చేయుటకు లే అవుట్ పాటర్న్‌లను తయారు చేయవలసినదిగా శ్రీయుత డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారు ఆదేశములు జారీచేసియున్నారు. అందుపై పై ఉత్తర్వులను అనుసరించి సూళ్ళూరుపేట పురపాలక సంఘము పరిధిలో గల ఈ క్రింద తెలిపిన అనధికార లే అవుట్‌లను గుర్తించి వాటి లే అవుట్ పాటర్న్‌లను తయారుచేయడమైనది.

1. వెంకటరమణ రెసిడెన్సి లే అవుట్, డేగలపాళెం, డేగలపాళెం రెవెన్యూ గ్రామ సర్వే నెం.లు 6/1,6/2 – విస్తీర్ణం 1.17 ఎకరాలు – IPLP No: IPLP2020/TUDALPT/000011
2. కృష్ణారెడ్డి తాగేలు రెవెన్యూ గ్రామములో లే అవుట్ సర్వే నెం.7/1, 9/1D విస్తీర్ణం: 1.36 ఎకరాలు IPLP NO-: IPLP2020/TUDALPT/000010
3. అయ్యప్ప లే అవుట్, డేగలపాళెం, డేగలపాళెం రెవెన్యూ గ్రామ సర్వే నెం.లు 103–4 to 12, 104–5 to 7, 107,108,109,110,114 విస్తీర్ణం–:8.47 ఎకరాలు IPLP NO-:IPLP2020/TUDA/SLPT/000012

అందుపై ఆమోదించిన సదరులు అధికార లే అవుట్ పాటర్న్‌లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం మరియు సంబంధిత వార్డు సచివాలయం నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచబడును. అందుపై పై తెలిపిన విధముగా తయారుచేసి ఆమోదించియున్న లే అవుట్ పాటర్న్‌ల నందు ఏవైనా అభ్యంతరములు, సలహాలు, సూచనలు ఉన్న యెడల 15 దినములలోగా వ్రాత పూర్వకముగా తెలుపవలసినదిగా తెలియజేయడమైనది.

సం/- మునిసిపల్ కమిషనరు

సూళ్ళూరుపేట పురపాలక సంఘము

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి (కలెక్టరేట్): సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లపై యువత అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో సైబర్ నేరాల నియంత్రణపై ముద్రించిన గోడప్రతులను కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. ఆర్థిక మోసాలు, సైబర్ నేరగాళ్ల వేధింపుల నుంచి మహిళలు, విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. సాయం కోసం 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంతబాయి, నోడల్ అధికారిణి వాసంతి, వన్‌స్టాప్ సెంటర్ పాలనాధికారిణి సుజాత తదితరులు పాల్గొన్నారు.

కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం

శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్న ఐజీ రవిప్రకాశ్

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని కల్యాణి డ్యాం వద్దనున్న పోలీసు శిక్షణ కళాశాలలో రాష్ట్రంలోని మూడు జిల్లాల (కడప, కర్నూలు, గుంటూరు) కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇక్కడకు 608 మంది శిక్షణార్థులు సోమవారం తరలివచ్చారు. శిక్షణ శిబిరాన్ని మంగళగిరి పీఅండ్ఎల్ ఐజీ రవిప్రకాశ్ ప్రారంభించారు. పీటీసీ ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

నటుడు రోషన్ కనకాల

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారి మూలమూర్తిని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సినీ హీరో రోషన్ కనకాల, నటుడు రఘు దర్శించుకున్నారు.

నైతిక విలువలు కీలకం

మాట్లాడుతున్న ఎస్పీ సుబ్బరాయుడు

వెంకటగిరి: పోలీసుల జీవితంలో క్రమశిక్షణ, నైతిక విలువలు, నిబద్ధత ఎంతో కీలకమని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. సోమవారం ఏపీ ప్రత్యేక పోలీస్ 9వ బెటాలియన్‌లో నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ శిక్షణ కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. డీఎస్పీ విజయ్ ఆనంద్, సహాయక కమాండెంట్లు ఆనంద్ కన్నా, రామకృష్ణ, సీఐ వెంకటరమణ, ఆర్ఐ లక్ష్మయ్య, సుబ్బారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు రాస్‌లో జాతీయ రైతు దినోత్సవం

తిరుపతి (గ్రామీణం): నగరంలోని రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యాలయంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎన్.శ్రీనివాసులు పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో పోలీసుల సత్తా

అమృత్‌కుమార్, వరముని

తిరుపతి (నేరవిభాగం): జాతీయ స్థాయి పోలీసు హాకీ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు సత్తా చాటారు. గుజరాత్‌లో 74వ ఆల్ ఇండియా పోలీసు హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. రాష్ట్ర జట్టులో తిరుపతి తూర్పు పీఎస్ కానిస్టేబుల్ టీఎస్.అమృత్ కుమార్, బీఎన్ కండ్రిగ పీఎస్ కానిస్టేబుల్ వరముని ప్రాతినిధ్యం వహించారు. వారిని ఎస్పీ సుబ్బరాయుడు సోమవారం అభినందించారు.

జూడో ఛాంపియన్ షిప్ సొంతం

తిరుపతి (క్రీడలు): కర్నూలులో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్, క్యాడెట్ బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్‌లో తిరుపతి, చిత్తూరు జిల్లాల క్రీడాకారులు 9 స్వర్ణ, 6 రజత, 14 కాంస్య పతకాలు సాధించినట్లు శాప్ తిరుపతి జిల్లా జూడో శిక్షకుడు గోపి తెలిపారు. ● క్యాడెట్ బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా ప్రథమ, తిరుపతి జిల్లా తృతీయ స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో తిరుపతి జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ● జూనియర్ బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా రెండో స్థానంలో, బాలికల విభాగంలో తిరుపతి జిల్లా మూడో స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నాయి.

విద్యార్థుల ఆసక్తిని గుర్తించి బోధించాలి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీసేందుకు ఇన్నోవేషన్ డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐడీఈ) ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సీఈవో ఆర్‌టీఐహెచ్ విజయ్‌వాంచ్ మాథుర్ పేర్కొన్నారు. మండలంలోని సి.గొల్లపల్లి వద్దనున్న సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఐడీఈపై తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ఏఐసీటీఈ నోడల్ సెంటర్‌హెడ్ యోగేష్ వధావన్, కళాశాల ఛైర్మన్ కొండారెడ్డి, కార్యదర్శి వై.ఆనందరెడ్డి, డాక్టర్ సధీష్ ప్రభు, డాక్టర్ నారాయణ బాబు, ప్రిన్సిపల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఈవో ఆర్‌టీఐహెచ్ విజయ్‌వాంచ్ మాథుర్

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

TELECALLERS in Tirupati, Freshers Only. Salary + Incentives Confident in Communication & Target Oriented. ✆ 83318 15717.

Wanted female Hostel Incharges Qualification any Degree. Age limit: 25 to 45 years, Salary upto: 15000/- working location: Master minds College, Tirupati. Contact: 8978180843.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

LEASE/ RENT

GENERAL

హౌస్ లీజుకు ఇవ్వాలనుకుంటున్నారా? రెంటుకు ఇవ్వాలనుకుంటున్నారా? మమ్మల్ని సంప్రదించండి. skbvrealestate@gmail.com. ✆ 98664 37896.

JOBS

Urgent Requirement For Facility Management Company House Keeping Staff, Guest Room Attendants, Kitchen Stewarding Staff Vacancy In Star Hotel in Tirupati, Fresher/ Experience Attractive Salary Includes ESI, PF, Insurance, Food & Accommodation Provided. 90926 65040, 80567 99288.

THE EENADU WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600

Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

? అరుణాకాలనీ వద్ద కాలువ పైపుల లీకులతో మురుగు రోడ్డుపై పారుతోంది. - వెంకటేశులు ● మురుగు కాలువలో ఉన్న పైపులు బాగు చేయిస్తాం. - నాగరాజులు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, చంద్రగిరి

గుంతల రోడ్డుకు మరమ్మతులు

స్పందనకు వందనం

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మొంథా, దిత్వా తుపాన్లతో గుంతలు పడిన రోడ్లను సోమవారం బాగు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సమస్యలపై ఈనాడులో ఇటీవల వార్తలు ప్రచురించగా అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.

తిరుపతి

●తిరుపతి ● చంద్రగిరి

గజవాహనంపై పద్మావతి అమ్మవారు

తిరుచానూరు పద్మావతి అమ్మవారు సోమవారం రాత్రి గజవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి అమ్మవారు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. డీఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, పర్యవేక్షకుడు రమేష్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ చలపతి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తిరుచానూరు

రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఆచార్య ఉమ పేర్కొన్నారు. వర్సిటీ సెరీకల్చర్ విభాగం ఆధ్వర్యంలో 'స్థిరమైన సెరీకల్చర్ కోసం సాంకేతిక పరిజ్ఞానం బదిలీ'పై కార్యశాల సోమవారం ప్రారంభించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, నానోటెక్నాలజీ గురించి వివరించారు. ఏపీ హార్టికల్చర్, సెరీకల్చర్ సంచాలకులు శ్రీనివాసులు, బాగల్‌కోట్ యూహెచ్ఎస్ మాజీ వీసీ దండిన్, సెరీకల్చర్ విశ్రాంత మేనేజర్ రామలక్ష్మి, బెంగళూరు సెంట్రల్ సిల్క్ బోర్డు సంచాలకులు మంత్రిమూర్తి, మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తే పురస్కారాలు సొంతం

పురస్కారం అందుకుంటున్న కమిషనర్ మౌర్య

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: విద్యుత్తు ఆదాలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన తిరుపతి నగరపాలక సంస్థ సెషా అవార్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందని, ఇది మరింత బాధ్యత పెంచిందని కమిషనర్ ఎన్.మౌర్య పేర్కొన్నారు. విజయవాడలో పురస్కారం అందుకున్న ఉప కమిషనర్ అమరయ్య జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని సోమవారం కమిషనర్‌కు అందజేశారు. అధికారులు సమన్వయంతో పని చేసి అవార్డులు సాధించాలన్నారు. ఉప మేయర్ నారాయణ, ఎస్ఈ శ్యామ్‌సుందర్, ఏఈ తులసీకుమార్, అధికారులు ఉన్నారు.

విద్యార్థినులకు ధ్రువపత్రాల ప్రదానం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో 2023-25 బ్యాచ్‌కు చెందిన 77 మంది విద్యార్థినులకు సోమవారం ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి, ఎన్‌సీసీ అధికారులు కల్నల్ అజయ్‌వాద్వా భూపతి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో.. కన్నీటి వేడుకోలు

దివ్యాంగురాలి సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్

కాళ్లు లేవు కనికరించండని కొందరు.. మంచానికే పరిమితమయ్యాం ఆదుకోవాలని ఇంకొందరు.. పదే పదే తిరుగుతున్నాం.. తమకు పరిష్కారం చూపాలని పలువురు అర్జీదారులు సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ముందు ఆవేదన చెందారు. ప్రభుత్వమే తమకు దారి చూపాలని కన్నీరు కార్చారు. - న్యూస్‌టుడే, తిరుపతి (కలెక్టరేట్), ఈనాడు- తిరుపతి

కాళ్లు లేవు.. చూడండి సారూ..

అనారోగ్యం కారణంగా తన రెండు కాళ్లు మోకాళ్ల వరకు తొలగించారు. పింఛన్ కోసం అనేక సార్లు దరఖాస్తులు చేస్తున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కాళ్లు లేకపోవడంతో పదే పదే కలెక్టరేట్‌కు రావడం ఇబ్బందిగా ఉంది. ఒకప్పుడు కూలి పనులకు వెళ్లేవాడిని, ప్రస్తుతం కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి పింఛను మంజూరు చేయాలని రేణిగుంటకు చెందిన శంకరయ్య, కొత్తకాడపల్లి గ్రామస్థుడు ఎ.సిద్ధారామయ్య కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు.

శంకరయ్య, సిద్ధారామయ్య

కదలేకున్నా.. కనికరించండి..

వెంకటగిరి మండలం అమ్మపాళం గ్రామానికి చెందిన ప్రత్యేక ప్రతిభావంతుడు బాపన శ్యాం కొన్నాళ్లుగా మంచానికే పరిమితం అయ్యాడు. ప్రస్తుతం రూ.6 వేలు పింఛను ఇస్తున్నారు. పూర్తిగా కదల్లేని స్థితిలో ఉన్న కుమారుడిని తల్లిదండ్రులు ఆటోలో బెడ్‌పై తీసుకొని కలెక్టర్ ముందుకు వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న నగదు వైద్య ఖర్చులకు సరిపోవడం లేదని, రూ.15వేలు వచ్చేలా చూడాలని కోరారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



పీఎంఈజీపీ పథకం కింద బ్యాంకు నుంచి రుణం తీసుకుని గతేడాది ఏడు గేదెలు కొన్నాను. ప్రతి నెల రుణానికి ఈఎంఐ చెల్లిస్తున్నాను. ఇటీవల కేవీబీపురం మండలం కళత్తూరులో రాయల చెరువు తెగడంతో రూ.లక్షల విలువైన గేదెలు కొట్టుకుపోయాయి. దీంతో వీధిన పడ్డాను. బ్యాంకు రుణాలు చెల్లించలేకపోతున్నాను. ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. - ఎన్.దివాకర్, కళత్తూరు

నగరపాలిక కమిషనర్‌కు 33 వినతులు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలికలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌కు 33 అర్జీలు వచ్చాయి. కమిషనర్ ఎన్.మౌర్య స్వీకరించారు. భవానీనగర్, సుందరయ్య నగర్, ఆటోనగర్‌లలో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, కల్లూరు, కొత్తపల్లి లేఅవుట్‌లలో ఇళ్ల స్థలాలు చూపాలని పలువురు కోరారు.

స్వామివారికి వెండి కాసుల హారం

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయమైన శ్రీనివాసస్వామి ఆలయానికి సోమవారం తిరుచానూరుకు చెందిన సాంబశివరావు వెండి కాసుల హారాన్ని కానుకగా ఇచ్చారు. సూపరింటెండెంట్ మునిచెంగల్రాయుడు, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, అర్చకులు బాబుస్వామికి అందజేశారు.

సాహిత్య పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ): కొలకలూరి సాహిత్య పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖాధిపతి కె.మధుజ్యోతి తెలిపారు. రచయితలు వచ్చే నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలనీ, 94419 23172ను సంప్రదించాలని సూచించారు.

వేతన పరిమితి పెంచాలని వినతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థలో పొరుగు సేవల ఉద్యోగుల ఈఎస్ఐ వేతన పరిమితి పెంచాలని జిల్లా ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సంఘం విన్నవించింది. సోమవారం కార్మిక రాజ్య బీమా సంస్థ జేడీ రాధాకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అధ్యక్షుడు షేక్ కరిముల్లా, కార్యదర్శి దేవేంద్ర తదితరులున్నారు.

ఉత్సాహంగా రీజనల్ స్థాయి పోటీలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతి ప్రభుత్వ ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం రీజనల్ స్థాయి బాలుర క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. తొలుత క్రీడాకారులు కళాశాలల పతాకాలతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్వీయూ పరిధి సాంకేతిక విద్యా శాఖ రీజనల్ డైరెక్టర్ ఎ.నిర్మల్‌కుమార్ ప్రియ పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. ఆటలాడితే శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ప్రతినిధి సుబ్బారెడ్డి, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి, పీడీ కె.రాజేష్, పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, పీడీలు పాల్గొన్నారు.

బాలుర క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఆర్జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ

హియరింగ్ హ్యాండీక్యాప్డ్ కమిటీ ఎన్నిక

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సోమవారం తిరుపతి యూత్ హాస్టల్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షుడు- పి.ధనుంజయ, కార్యదర్శి- వి.దేవరాజు, సహాధ్యక్షుడు- దివాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు- బి.ధనుంజయ, కార్యనిర్వాహక కార్యదర్శి- వెంకటేష్, సంయుక్త కార్యదర్శి- నాగార్జున, కోశాధికారి- సాంబశివయ్య, మహిళా కార్యదర్శి- కల్పన, కార్యవర్గ సభ్యులుగా సుకన్య, సాయికుమార్, కుమార్ ఎన్నికయ్యారు. వీరిని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఛైర్మన్ సురేష్‌బాబు అభినందించారు.

ఎన్నికైన నూతన కమిటీతో ఏపీ ఎన్జీవో నాయకులు

వినియోగదారుల హక్కులు తెలుసుకోవాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ప్రతినిధులు రాజారెడ్డి, శ్రీనివాసులు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ న్యాయ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. దుకాణాల యజమానుల నుంచి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వినియోగదారుల హక్కుల పోస్టర్ ఆవిష్కరించారు. ఎన్ఎస్ఎస్ బ్యూరో లలిత కుమారి, ప్రోగ్రాం అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రకృతి వ్యవసాయం.. రైతులకు లాభం

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండల రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై మహిళా సంఘాలు, రైతులకు జిల్లా పీడీ షణ్ముగం అవగాహన కల్పించారు. పంటల్లో రసాయన, కృత్రిమ ఎరువుల అధిక వాడకంతో నష్టాలు వస్తున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుతో రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఏపీఎం పట్టాభిరెడ్డి, ఏవో విజయభాస్కర్, ప్రాజెక్టు బాధ్యుడు గంగయ్య, మాస్టర్ ట్రైనీ శ్రీదేవి ఉన్నారు.

అవినీతిపరులపై చర్యలు చేపట్టాలి

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: తితిదేలో యాత్రికుల వసతి సముదాయాల్లో, కొన్ని అతిథి గృహాల్లో క్లీనింగ్ టెండర్లు పొందిన కొందరు వ్యక్తులు అవినీతికి పాల్పడుతున్నారని తిరుపతికి చెందిన శ్రీనివాసం పూర్వపు కాంట్రాక్టు వర్కర్ శివశంకర్ రెడ్డి ఆరోపించారు. కార్మికులను అధికారుల ఇళ్లతో పాటు మాజీ తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇళ్లకు పనికి పంపించే వారన్నారు. కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు.

పురస్కార గ్రహీతకు సత్కారం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ఇటీవల విజయవాడ వేదికగా జరిగిన అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 25వ వార్షికోత్సవంలో సకల కళావల్లభ అవార్డును అందుకున్న ఎలమంచిలి ప్రవీణ్‌ను తిరుపతి ఫిల్మిం సొసైటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యక్షుడు వైఎస్ బాబు, ప్రధాన కార్యదర్శి సీఆర్‌కే శేషగిరిరావు, కోశాధికారి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌ను సన్మానిస్తున్న ఫిల్మిం సొసైటీ సభ్యులు

సామాజిక అంశాలతో ప్రగతి

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుంటే ప్రగతి సాధ్యమని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ న్యూజన్ క్యాంపస్ ఛైర్మన్ కె.ఎస్.వాసు, ప్రశాంత్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల హెచ్‌ఎం షాజహాన్ పేర్కొన్నారు. సోమవారం ఆయా పాఠశాలల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వరలో టి.హెచ్.రాజగోపాల్, పి.మోహిత్‌కుమార్, ఎం.రిషినాథ్, ప్రశాంత్ పాఠశాలలో జి.మైథిలి, కె.దేవిశ్రీ, కె.గీతిక విజేతలుగా నిలవగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

విజేతలతో శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ న్యూజన్ క్యాంపస్ ప్రిన్సిపల్ పి.సప్నలత, కోఆర్డినేటర్ కె.శ్వేత

ప్రశాంత్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బహుమతులు ఇస్తున్న హెచ్‌ఎం షాజహాన్, ఉపాధ్యాయుని లావణ్య

నిత్యజీవితంలో గణితానికి ప్రాధాన్యం

పాకాలలో చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

చంద్రగిరి, (గ్రామీణం), పాకాల, తిరుపతి ఎస్వీయూ, మహిళా వర్సిటీ, న్యూస్‌టుడే: గణితశాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ప్రముఖుడు శ్రీనివాస రామానుజన్ అని ఎంఈవో లలితకుమారి అన్నారు. కల్యాణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. ● ఎ.రంగంపేట జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం మదన్‌మోహన్ ఆధ్వర్యంలో గణిత ఉత్సవం జరిగింది. ● పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మోసులమణి ఆధ్వర్యంలో అధ్యాపకులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ● శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రామానుజన్ జయంతి నిర్వహించారు. ఇన్‌ఛార్జి విభాగాధిపతి శివపార్వతి పాల్గొన్నారు. ● శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణిత దినోత్సవం జరిగింది. 'మ్యాథమెటిక్స్ అండ్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్' అంశంపై సదస్సు నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.పి.రాజశేఖర్, రిజిస్ట్రార్ భూపతినాయుడు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు కె.శోభలత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతమ్మ, కన్వీనర్ సి.జయసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

28న గణిత ప్రతిభా పరీక్ష

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని విశ్వం సైనిక్, నవోదయ పోటీ పరీక్షల కేంద్రం ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వరదరాజనగర్‌లోని విశ్వం పాఠశాలలో కరపత్రాలను అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు బి.రవీంద్రరెడ్డి, రమణ, నారాయణ ఆవిష్కరించారు. విద్యార్థులు 86888 88802, 91777 26256లను సంప్రదించాలన్నారు.

కేకు కోస్తున్న జయచంద్రారెడ్డి

సైకం పుట్టిన రోజు వేడుక

తిరుపతి(గాంధీరోడ్డు), నగరం: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజీ ఛైర్మన్, వ్యాపారవేత్త సైకం జయచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలు సోమవారం జరిగాయి. ధనలక్ష్మీనగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎమ్మెల్యే నాని, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తల్లి బృందమ్మ, ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం, మేయర్ శిరీష, తితిదే మాజీ ఛైర్మన్ కృష్ణమూర్తి, ఉప మేయర్ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చలికోట్లు పంపిణీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికులకు నెల్లూరు జోనల్ ఛైర్మన్ ఎస్.సురేష్‌రెడ్డి చలికోట్లు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎం.జగదీష్, డిపో మేనేజర్ మునిచంద్రయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు. ● **తిరుపతి (బైరాగిపట్టెడ):** తిరుపతికి చెందిన ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కపిల తీర్థం వద్ద దుప్పట్లు పంపిణీ చేశారు. వేణుగోపాల్, సుబ్బరామయ్య, గోపీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యవస్థల నిర్వీర్యం అన్యాయం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్ భాజపా కమిషన్‌గా మారిందని పీసీసీ డెలిగేట్ యార్లపల్లి గోపి గౌడ్ విమర్శించారు. సోమవారం తిరుపతిలో మాట్లాడారు. నాయకులు రవి, వెంకటేష్ గౌడ్, నాగరాజు యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా తిరుపతికి చెందిన యడవల్లి సురేంద్రబాబు రెండోసారి నియమితులయ్యారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు ఆంధ్రప్రదేశ్ 44వ రాష్ట్ర మహాసభలు ఇటీవల ఒంగోలులో జరిగాయి. ఈ సందర్భంగా సురేంద్రబాబును ఎన్నుకున్నారు.

అధికారులపై చర్యలకు డిమాండ్

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: ఇళ్లు, దుకాణాలకు నోటీలు ఇవ్వకుండా కూల్చి వేయిస్తున్న శ్రీకాళహస్తి పుర కమిషనర్ భవానీప్రసాద్, టీపీవో శారదపై చర్యలు తీసుకోవాలని స.హ.చట్టం సభ్యుడు యోగానంద్ డిమాండ్ చేశారు. సోమవారం బాధితులు సిరి, రాజేంద్రప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. భవన నిర్మాణదారులు, దుకాణదారులను మామూళ్ల కోసం బెదిరిస్తున్నారని, లేకపోతే కూల్చివేస్తున్నారని ఆరోపించారు.

స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: వైకుంఠద్వార దర్శనాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం మంత్రులు రామనారాయణరెడ్డి, సత్యప్రసాద్, అనితను కలిసి వినతిపత్రం సమర్పించారు.

మహిళకు శిరస్త్రాణం అందజేస్తున్న రాజేష్‌రెడ్డి

ఉచితంగా హెల్మెట్ల పంపిణీ

తిరుచానూరు: తిరుపతి గ్రామీణ మండలం తనపల్లెలో ఆర్. ఫౌండేషన్ అధినేత రాజేష్‌రెడ్డి సోమవారం ద్విచక్రవాహనదారులకు ఉచితంగా 500 హెల్మెట్లు పంపిణీ చేశారు. శిరస్త్రాణం పెట్టుకోవడంతో ప్రమాదాలు తగ్గుతాయని ఆయన అన్నారు.

క్రీడాకారిణి మౌన దీక్ష

తిరుపతి (ఎస్వీయూ): సౌత్ జోన్ టెన్నిస్ ఎంపికలో తనకు న్యాయం చేయాలని ఎస్వీ యూనివర్సిటీ ఎంఏ ఎకనమిక్స్ రెండో ఏడాది చదువుతున్న గీత క్రీడాకారిణి వ్యాయామ విభాగ భవనం వద్ద సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు రెండు గంటల పాటు మౌన దీక్ష చేపట్టింది. సౌత్ జోన్ టెన్నిస్ ఎంపికల్లో తన పేరు చేర్చాలని డిమాండ్ చేసింది. దీనిపై వర్సిటీ పాలకులు ఆమెతో మంగళవారం చర్చించి, సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో దీక్ష వీడింది.

గాంధీ పేరు తొలగింపు సరికాదు

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం సరికాదని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు మురళి, నాగరాజు విమర్శించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో నాయకులు పెంచలయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్, జయచంద్ర, వేణు, రవి, పద్మనాభరెడ్డి, రాజా, శివ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

గంజాయి స్మగ్లర్లపై పీడీ యాక్ట్

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: గంజాయి తరలింపు, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పీడీ యాక్టు ప్రయోగించారు. తిరుపతి మండలం పాడిపేటకు చెందిన బాబు బక్కిరాజ్‌పై తిరుచానూరు, తిరుపతి గ్రామీణం ఠాణాల్లో, తిరుపతి నగరం జీవకోన అరుణోదయనగర్‌కు చెందిన వి.జగదీష్‌పై అలిపిరి, శ్రీకాళహస్తి ఠాణాల్లో గతంలో గంజాయి కేసులు నమోదయ్యాయి. వీరిద్దరి నుంచి ఇప్పటివరకు 33 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరిపైనా పీడీ యాక్ట్ నమోదు చేశారు.

విద్యార్థులకు పురస్కారం అందజేసిన మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే నాని

క్విజ్ పోటీల్లో ప్రథమం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలో ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించిన సైన్స్ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భవానీనగర్‌లోని గీతం పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. కె.తేజేశ్వర్, ఎం.సి.రుషియల్ సాయి ప్రదర్శించిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రాజెక్టుకు పతకం వరించింది. వీరికి విద్యుత్తు శాఖ మంత్రి రవికుమార్, సీఎండి శివశంకర్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రశంసాపత్రాలు అందజేశారు. కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం శ్రీదేవి, విజయలక్ష్మిని అభినందించారు.

ఉల్లాసంగా పాఠశాల వార్షికోత్సవం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులను చదువులకే పరిమితం చేయకుండా ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని స్ప్రింగ్ డేల్ పాఠశాల ఛైర్మన్ కె.ఎస్. వాసు సూచించారు. పాఠశాల 18వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గతేడాది పది పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన వారికి పతకాలు అందజేశారు. ప్రిన్సిపల్ కె.ఆర్.అనురాధ, పరిపాలనాధికారి కె.చంద్రశేఖర్, మేనేజర్ టి.సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు పత్రాలు అందజేస్తున్న ఛైర్మన్ వాసు

క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు



వైద్య శిబిరంలో స్థానికులు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని నడవలూరులో స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు కమ్మపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చత్రప్రకాష్ రెడ్డి తెలిపారు. మధుమేహం, రక్తపోటుతో పాటు క్యాన్సర్ పరీక్షలను 52 మందికి ఉచితంగా చేసినట్లు తెలియజేశారు. అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సయ్యద్ జుబేర్, స్విమ్స్ మెడికల్ అధికారిణి డాక్టర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి సుమలత, ఎంపీహెచ్‌ఈవో రమేష్, సూపర్‌వైజర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని అలవరచుకోవాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థినులు పోటీతత్వాన్ని అలవరచుకోవాలని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సోమవారం ప్రారంభమైంది. విజిలెన్స్ వింగ్ అధికారి రామ్‌కుమార్, నిర్మల్ కుమార్ క్రీడాజ్యోతి వెలిగించారు. 14 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 241మంది విద్యార్థినులు వచ్చారు. ప్రిన్సిపల్ పద్మావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి

CUB Trust and Excellence SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంకు

తిరుమల బైపాస్‌రోడ్డు, లీలామహల్ జంక్షన్ వద్ద, తిరుపతి- 517 501.
ఫోన్: 0877 2283345, 93910 02968

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులకు తన బంగారు ఆభరణములు హామీపై తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిష్టర్డు డిమాండ్ నోటీసు, రిజిష్టర్డు కాషన్ అండ్ డిఫాల్ట్ నోటీసు మరియు రిజిష్టర్డు వేలం నోటీసుల ద్వారా తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం తేదీ 30-12-2025 మధ్యాహ్నం 1.00 గంటకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ నోటీసు ఖాతాదారుడు మరణించిన ఎడల వారి వారసులకు ఈ క్రింది ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. ఇదివరకు నోటీసు చేరనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారుడే భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనల) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు వేలం తేది మధ్యాహ్నం 1.00 గం॥లోపుగా పేరు నమోదుచేసుకొని దరావతు సొమ్ము రూ॥ 5000 చెల్లించవలెను. ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దుచేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనిఎడల దరావతు కోల్పోవుదురు. వేలము ద్వారా లభించిన డబ్బులను మీయొక్క ఖాతాలో జమ పరచడం జరుగుతుంది. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

వ. నెం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	లోన్ తీసుకున్న తేది	బంగారు బరువు గ్రా.
1	502112085008041	కె.రమాదేవి, ఫ్లాట్ నెంబర్.402, శ్రీనివాస రెసిడెన్సీ, డిమార్ట్ వెనుక, తిరుపతి అర్బన్	13/03/2025	21.000
2	502112085007051	సామిరెడ్డి కృష్ణారెడ్డి హేమంత్, 11-672, నవజీవన్ కాలనీ, రాజీవ్ నగర్, తిరుపతి అర్బన్-517501	23/08/2024	20.200

సం/- బ్రాంచి మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్, తిరుపతి

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

మృత్యుంజయుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమృత్యుంజయ శివలింగానికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం వేదమంత్రోచ్ఛారణల మధ్య గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో శివలింగానికి విశేష అభిషేకాలు జరిపారు. ధూప, దీప, నివేదనలు సమర్పించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రేణిగుంట: నూతనంగా నిర్మిస్తున్న తూకివాకం విద్యుత్తు కేంద్రానికి ఇన్‌కమింగ్ సరఫరాకు రెండు రోజుల పాటు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ రేణిగుంట-చంద్రగిరి లైన్ దగ్గర టీవీఎస్‌పీ టవర్ నిర్మించేందుకు మంగళ, బుధవారాల్లో చేపట్టనున్న పనుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో తిరుమల, అలిపిరి, చంద్రగిరి పరిధిలో 132కేవీ సబ్‌స్టేషన్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందన్నారు. **పుత్తూరు :** పట్టణంలోని 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పుత్తూరు, పుత్తూరు గ్రామీణ మండలం, నారాయణవనం, వడమాలపేట మండలాల పరిధిలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఈఈ దేవ ఆశీర్వాదం సోమవారం తెలిపారు.

అధ్వానం.. ఏరియా ఆస్పత్రి రోడ్డు

పట్టణంలోని బస్టాండు నుంచి ఏరియా ఆస్పత్రికి వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలకు వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు అధ్వానంగా మారడం, అడుక్కో గుంత ఏర్పడడంతో దుమ్ము లేస్తోంది. దీంతో అటువైపుగా వెళ్లే వారికి అవస్థలు తప్పడం లేదు. ఈ రోడ్డును అభివృద్ధి పరిచే విధంగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శిథిల భవనంతో ఇక్కట్లు

మండలంలోని బాలకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శిథిలావస్థ భవనంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల విరామ సమయంలో విద్యార్థులు ఈ శిథిల భవనం వద్ద ఆటలు ఆడుకునే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకుని భవనాన్ని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాములు, విష పురుగులు, కీటకాలతో ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

ఈ రోడ్డుకు మోక్షమెప్పుడో?

తుంబూరు నుంచి ఎల్వీపురం మీదగా పాలమంగళం, కోటమంగాపురం గ్రామాలకు వెళ్లే రహదారి అడుగడుగునా అధ్వానంగా మారింది. రహదారి పొడవునా కంకర తేలి రాకపోకలకు నరకప్రాయంగా తయారైంది. ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగిస్తున్న ద్విచక్ర వాహనాలు కంకర రాళ్ల కారణంగా టైర్లు దెబ్బతిన డంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. ఇరువైపులా పిచ్చిమొక్కల కారణంగా మలుపుల వద్ద ప్రమాదాలకు దారి తీస్తోంది. ఈ రహదారిని అభివృద్ధి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, నారాయణవనం



గుంతల దారి.. ప్రయాణం బేజారు

నాగలాపురంలోని బైపాస్ నుంచి ఉన్న రెండు ఆర్చిల నడుమ రహదారి పరిస్థితి దయనీయంగా మారింది. ప్రధాన బజారుతో పాటు రెండు కి.మీ.ల దూరం నిడివి ఉన్న ఈ రహదారి అడుగు లోతు గుంతలతో ప్రమాదకరంగా ఉంది. తరచూ వాహనాలు గుంతలలో దిగబడి చోదకులకు ప్రమాదకర ప్రయాణాన్ని కలిగిస్తున్నాయి. నూతన రహదారి నిర్మాణం చేపట్టేలోపు కనీసం రహదారికి మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాగలాపురం**

వృషభుడిపై వాయులింగేశ్వరుడి వైభవం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున స్వామి, అమ్మవార్ల పురవీధుల ఉత్సవం ఘనంగా జరిగింది. సోమవారం రాత్రి నందివాహనంపై సోమస్కంద మూర్తి, సింహ వాహనంపై జ్ఞానాంబిక అమ్మవార్లు కొలువుదీరారు. మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవమూర్తుల ఊరేగింపు ఉత్సవం చతుర్మాడ వీధుల్లో ఘనంగా సాగింది. కరూర్‌కు చెందిన అరవింద గ్రీన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు నగదు చెల్లింపు చేసి ఉత్సవాన్ని జరిపించారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, తనిఖీ అధికారి వెంకటస్వామి పాల్గొన్నారు.

అగడ్త భూముల్లో ఆక్రమణలు తొలగించాలని వినతి

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని అగడ్త భూముల్లో ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని భాజపా నేత శ్రీనివాసులుశెట్టి మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. తిరుపతిలో మంత్రిని కలిసి అగడ్త భూముల సమస్యను తెలిపారు. ఆక్రమణదారుల ధాటికి వేదనారాయణస్వామి ఆలయం చుట్టూ ఉన్న పేదలకు నివాసయోగ్యమైన భూములను అందించలేక పోవడంతో ఆలయ పరిసరాలు దారుణంగా ఉన్నాయన్నారు. నాగలాపురంలోని అగడ్త భూములను సమగ్రంగా సర్వే చేసి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతూ మంత్రితో పాటు కలెక్టర్‌కు వినతి పత్రాలను అందించారు. ఈ విషయమై సర్వే చేసి చర్యలు చేపట్టాలని ఆర్డీవోను మంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సమస్యను తెలుపుతున్న భాజపా నేత శ్రీనివాసులుశెట్టి

కల్వర్టులు శిథిలం..
పొంచి ఉన్న ప్రమాదం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలు కల్వర్టులు కాలం చెల్లడంతో ప్రజలకు ప్రాణసంకటంగా మారాయి. ఆయా మండలాల్లోని కొన్ని కల్వర్టులు నిర్మించి ఐదున్నర దశాబ్దాలు పైగా కావస్తుండడంతో అవి ప్రస్తుతం శిథిలదశకు చేరుకుని ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. దీంతో తరచూ ప్రమాదాలకు దారి తీస్తున్నాయి.. వాటిని పునఃనిర్మించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులకు, ప్రజలకు నిత్యం ప్రాణగండంగా మారింది.

స్తంభిస్తున్న రాకపోకలు

వరదయ్యపాళెం-బీఎన్‌కండ్రిగ మండల సరిహద్దులో ఎన్టీఆర్‌నగర్ వద్ద గల కల్వర్టు 2024 నవంబరులో కురిసిన వరదలకు హఠాత్తుగా కూలింది. దీంతో చెన్నై-తిరుపతి ప్రధానమార్గమైన శ్రీకాళహస్తి-తడ రహదారి మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీంతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవతో ఆఘమేఘాల మీద పైపులైను అమర్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. నాటి నుంచి నేటి వరకు ఈ కల్వర్టు పునఃనిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడం గమనార్హం.

కారణిమిట్ట సమీపంలో శ్రీకాళహస్తి-తడ రహదారిపై కూలిన కల్వర్టు

సమస్యలు ఎక్కడంటే..

● సత్యవేడు మండలం వీఆర్‌కండ్రిగ వద్ద కల్వర్టు 2023 అక్టోబరు, నవంబరులో కురిసిన వర్షాలకు కొట్టుకు పోయింది. దీంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అయితే నాటి నుంచి ప్రతిఏటా వర్షాలకు కల్వర్టు దెబ్బతినడం, తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం పరిపాటిగా మారింది.

● బీఎన్‌కండ్రిగ మండలంలోని కారణిమిట్ట వద్ద వరదనీరు చెరువులోకి వెళ్లేందుకు వీలుగా నిర్మించిన కల్వర్టు ఒకవైపు ధ్వంసమైంది. దీంతో కల్వర్టు వద్ద ప్రమాదం చోటు చేసుకోకుండా స్థానికులు ముందు జాగ్రత్తగా చెట్టు మొద్దును అడ్డుగా ఉంచారు. ఈ కల్వర్టు ప్రస్తుతం పూర్తిగా కూలే స్థితిలో ఉంది. పదవమైలు సమీపంలోని ఆర్పివద్ద కల్వర్టు, పల్లమాల కండ్రిగ వద్ద కల్వర్టులకు ఏర్పాటు చేసిన సిమెంటు పైపులకు రంధ్రాలు పడి రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహన దారులు తరచూ ప్రమాదానికి గురవుతున్నారు.

భారీ వాహనాలతో ఇబ్బందులు

మండల పరిధిలో కంకర క్వారీలు అధికంగా ఉండడంతో నిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధిక బరువుగల వాహనాలు కావడంతో కల్వర్టులు దెబ్బ తింటున్నాయి. పలు కల్వర్టులు నిర్మించి ఇరవై ఏళ్లు కావస్తుండడంతో ధ్వంసమవుతున్నాయి. రానున్న వర్షాకాలంలో కల్వర్టులు మరింత దుస్థితికి చేరే ప్రమాదం ఉంది. కల్వర్టులు ధ్వంసమైతే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు, వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత ప్రాతిపదికన కల్వర్టుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: నాగలాపురంలోని రెడ్డి వీధిలో తాగునీటి బోరు మోటారు వద్ద నీటి వృథా జరుగుతోంది. నెల రోజుల కిందట గుర్తు తెలియని వాహనం మోటారు పైపులను ఢీ కొనడంతో పైపులు దెబ్బతిన్నాయి. **- వాసు**

సమాధానం: వారం రోజుల్లో పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. **- చిన్నదొరైసామి, సర్పంచి**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండల కేంద్రం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గంగమిట్ట సమీప దుకాణదారులు చెత్త చెదారాలు పడేస్తున్నారు. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. **- కృష్ణయ్య**

సమాధానం: సబ్‌రిజిస్ట్రార్, గంగమిట్ట వద్ద చెత్త చెదారాలను ఎప్పటి కప్పుడు తీయిస్తున్నాం. వ్యర్థాలు వేసే దుకాణదారులకు నోటీసులు జారీ చేస్తాం.

- మునిరవికుమార్, పంచాయతీ కార్యదర్శి

కాలువలు శుభ్రం

నారాయణవనం, న్యూస్‌టుడే: చిత్తూరుకండ్రిగలో కాలువలను శుభ్రం చేయక పోవడంతో మురుగు ఇళ్ల వద్ద నిలిచి దోమలకు నెలవుగా మారి ప్రజలు రోగాలతో మంచాన పడుతున్న వైనంపై ఈనాడులో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన సర్పంచి మురళి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

స్పందనకు వందనం

ఏడు స్తంభాలకు దీపాలు మార్పు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఒక్క సమస్యతో వీధిలో ఏడు ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. గజేంద్రనగర్‌లో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగడం లేదన్న విషయాన్ని 'సోమవారం' మేమున్నాం మీకు తోడు'గా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పురపాలక సంఘ కమిషనర్ భవానీప్రసాద్ సూచనల మేరకు విద్యుత్తు శాఖ అధికారి రవి నేతృత్వంలో దీపాలను మార్పు చేశారు.

సత్తా చాటిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, ఉపాధ్యాయులు

ప్రతిభను చాటి.. పోటీల్లో మేటి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాబుఅగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో దీపక్‌సాయి, షేక్ ఇషాక్, చెంచుజ్ఞానచరణ్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వెంకటాద్రి, రుక్మాంగదరెడ్డి, కవిత పాల్గొన్నారు. ● ఊరందూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో షేక్‌ధాసిస్, బాలాజీ, మునివర్షిణిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయిని రాజకుమారి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మునిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయిని రాజకుమారి, ఉపాధ్యాయులు

మంత్రి, కలెక్టర్‌లను కలిసిన ఎమ్మెల్యే

నాగలాపురం, న్యూస్‌టుడే: మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్‌లను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చంద్రగిరి, తిరుపతిలలో సోమవారం కలిశారు. చంద్రగిరిలో మంత్రితో ఆయన మాట్లాడుతూ.. పిచ్చాటూరు మండలం ముడియూరులో విద్యుత్తు ఉప కేంద్ర నిర్మాణానికి టెండర్లు పిలువడంతో పాటు సత్యవేడు మండలంలోని చమర్తికండ్రిగలో ఉపకేంద్ర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వినతి పత్రం అందించారు. తిరుపతి కలెక్టరేట్‌లో పాలనాధికారితో మాట్లాడుతూ.. నాగలాపురంలోని పాత జూనియర్ కళాశాల భవనాన్ని చదును చేయటంతో పాటు వెలుగు, ఉపాధి హామీ కార్యాలయాలకు స్థల సేకరణ చేపట్టాలని కోరారు. పిచ్చాటూరులో పశువుల విడిదికి అనువుగా ఐదు ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. తన వినతులకు మంత్రి, కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కలెక్టర్ వెంకటేశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకాళహస్తి: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వీరికి సోమవారం ఆలయ అధికారులు, స్థానిక న్యాయమూర్తులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. స్థానిక 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్, ఏఈవో మోహన్, ఏపీఆర్‌వో రవి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జస్టిస్ రఘునందనరావుకు జ్ఞాపికను అందజేస్తున్న అధికారులు

సామాన్య భక్తులకే పెద్ద పీట.. ఏర్పేడు: గుడిమల్లంలోని ప్రసిద్ధ శ్రీఆనందవల్లీదేవి సమేత శ్రీపరశురామేశ్వరాలయంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేయనున్నట్లు ఆలయ పాలకమండలి తీర్మానించింది. ఆలయ వసతి గృహంలో కొత్త పాలకమండలి తొలి సమావేశాన్ని ఛైర్మన్ బత్తల గిరినాయుడు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. మాస ఆరుద్ర నక్షత్రమున స్వామివారికి వస్త్ర సేవ అభిషేక అలంకరణ(పట్టు వస్త్రాలను భక్తులు తెచ్చుకోవాలి) నిర్వహించుటకు ఆమోదం. ఆరుద్ర నక్షత్రం రోజున నటరాజుల స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రాకారోత్సవం, నిత్యం ప్రదోషకాలంలో సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య అభిషేకం నిర్వహించాలని ఆమోదం తెలిపింది. ఆలయ ఈవో రామాచంద్రారెడ్డి, సభ్యులు బాబు, అరుణ, హంస, గీత, రాజ్‌కుమార్, రేవతి, ఉష, కిరణ్‌కుమార్, నిరంజన్ పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరమిట్ట గిరిజన కాలనీలో స్వచ్ఛంద సంస్థ వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం సంస్థ వ్యవస్థాపకులు పైడి అంకయ్య జన్మదినం సందర్భంగా ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ నాయకులు గురవయ్య, సంస్థ సభ్యులు వినోద్, నానీ, అఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో పోటీల్లో రాణించాలి

ఏర్పేడు: సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రీడా స్ఫూర్తితో పోటీల్లో రాణించాలని తిరుపతి ఐసర్ రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లీ అన్నారు. భువనేశ్వర్‌లోని నేషనల్ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ (నైసర్) వేదికగా తలపడనున్న విద్యార్థులను సోమవారం ఆయన అభినందించారు. ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు ఇంట్రా ఐసర్ పేరుతో జరగనున్న పోటీలకు తిరుపతి ఐసర్ నుంచి 149 మంది క్రీడా కారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడా కారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో తిరుపతి ఐసర్ రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లీ

ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన

రేణిగుంట, న్యూస్‌టుడే: రాస్ సంస్థ ఆధ్వర్యంలో బాలుపల్లెలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన లభించింది. సోమవారం నిర్వహించిన ఈ శిబిరానికి ప్రభుత్వ వైద్యాధికారిణి స్రవంతి, రాస్ కేవీకే పశువైద్యాధికారిణి అనూష పాల్గొని దూడలకు పిడుదుల, గోమార్లు బొటాక్స్ మందులను పిచికారీ చేశారు. రాస్ అధికారులు రవి, రామానుజులు, స్వాతి, నాగమణి, శంకరయ్య, ఉష, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు ఎస్సైగా సాయినాథ్ చౌదరి

సత్యవేడు, న్యూస్‌టుడే: సత్యవేడు ఎస్సైగా సాయినాథ్ చౌదరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలనలో భాగంగా ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్న రామస్వామిని తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా, తిరుచానూరు ఎస్సైగా పని చేస్తున్న సాయినాథ్ చౌదరి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ నేపథ్యంలో సాయినాథ్ చౌదరి బాధ్యతలు చేపట్టారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

సాయినాథ్ చౌదరి

24 నుంచి అంబరీషోపాఖ్యానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓరుగంటి చెంగయ్యశెట్టి సత్రంలో శ్రీశుకబ్రహ్మాశ్రమం విద్యావికాస పరిషత్ నేతృత్వంలో అంబరీషోపాఖ్యానం ప్రవచనాలు నిర్వహించనున్నట్లు పరిషత్ సభ్యులు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, శతావధాని ఆముదాల మురళిచే ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజూ సాయంత్రం 6 నుంచి 7.30గం. వరకు జరుగుతుందన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి

ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు విజయాలు సాధించాలని మండలంలోని ముచ్చివోలు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి కోరారు. సోమవారం రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితంలో అసంఖ్యాక ఆవిష్కరణలతో దేశం గర్వించదగ్గ మేధావి శ్రీనివాస్ రామానుజన్ అని కొనియాడారు. గణిత శాస్త్రంలో పలు అంశాలకు సంబంధించిన వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు నిర్మలకుమారి, డా.సుబ్రహ్మణ్యశర్మ పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రేణిగుంట, న్యూస్‌టుడే: ముందస్తు క్రిస్మస్ వేడుకలను రేణిగుంటలోని ఇన్‌ఫాంట్ జీసెస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫాదర్ దేవసహాయం, కరస్పాండెంట్ సైమన్ క్రిస్మస్ మాట్లాడుతూ రాగద్వేషాలు విడనాడి అందరితో ప్రేమగా ఉండాలని సూచించారు. విద్యార్థుల నృత్య, నాటికలు ఆకట్టుకున్నాయి. కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులకు పతకాలను బహూకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం .. తొట్టంబేడు : కారు ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి చెందాడు. ఈ ఘటన శ్రీకాళహస్తి పట్టణంలోని పాత బైపాస్ రోడ్డులో సోమవారం చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు.. తొట్టంబేడు మండలంలోని పిల్లమేడు గ్రామానికి చెందిన వెంకటరమణ(55) ఉద్యోగరీత్యా తిరుపతిలో నివాసం ఉంటున్నాడు. సోమవారం సొంత పనుల నిమిత్తం స్వగ్రామమైన పిల్లమేడుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. కార్వేటినగరం నుంచి గుంటూరు వెళ్తున్న కారు వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో వెంకటరమణ అక్కడి కక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు.

వ్యభిచార గృహంపై దాడి: ముగ్గురి అరెస్ట్ .. తొట్టంబేడు, న్యూస్‌టుడే: వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్ట్ చేసిన ఘటన శ్రీకాళహస్తి పట్టణ సమీపంలోని చెంచులక్ష్మి కాలనీకి సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పట్టణానికి చెందిన సాయి, సునీల్‌లు స్థానికంగా ఓ గదిని అద్దెకు తీసుకుని వ్యభిచారం ప్రారంభించారు. సోమవారం అందిన సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తా .. తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో బోల్తా పడింది. ఈ ఘటన తొట్టంబేడు మండలంలోని కొత్తకన్నలి ఎస్టీ కాలనీకి సమీపంలో రేణిగుంట-నాయుడుపేట ప్రధాన రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఐదుగురు విద్యార్థులు ఇద్దరు ప్రయాణికులతో వెళుతున్న షేర్ ఆటో తొట్టంబేడు మండలం దొమ్మరమిట్ట గ్రామానికి తీసుకెళ్తుండగా రాయిని ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. ఘటనలో దొమ్మరమిట్టకు చెందిన 4వ తరగతి బాలిక ప్రవల్లిక(9) తీవ్రంగా గాయ పడింది. మిగిలినవారు స్వల్పంగా గాయ పడ్డారు. గాయపడ్డ ప్రవల్లికను మెరుగైన వైద్య నిమిత్తం తిరుపతికి తరలించారు.

ఆలయంలో చోరీ.. వరదయ్యపాళెం: నెలటూరులోని శ్రీవేంకటేశ్వరాలయంలో చోరీ చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ తాళాలను, హుండీని పగులగొట్టి, హుండీలోని నగదు, విలువైన సామగ్రిని అపహరించుకు పోయారు. సోమవారం ఉదయం ఆలయ తాళాలను పగలగొట్టి ఉండటాన్ని గుర్తించిన పూజారి గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. ఎస్సై మల్లికార్జున్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

బాలికలు.. పతకాల వీరులు

రేణిగుంట, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు క్రీడల్లో రాణిస్తున్నారు. ఈ నెల 12, 13వ తేదీల్లో ఒంగోలు జిల్లా కొత్తపట్నం సముద్రతీరంలో నిర్వహించిన బీచ్ గ్రాప్లింగ్ పోటీల్లో బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలోనూ బంగారు పతకాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కష్టంతో ఫలితం

పాఠశాలలో చేరిన తరువాత క్రీడల్లో ఆసక్తి పెరిగింది. దీంతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైంది. దీంతో నిత్యం శిక్షణ తీసుకున్నాను. ఇటీవల కొత్తపట్నంలో నిర్వహించిన బీచ్ గ్రాప్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-11 విభాగంలో పుత్తూరు క్రీడాకారులపై గెలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నాను. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు శిక్షణ తీసుకుంటున్నాను. వైద్యురాలిగా స్థిరపడి పేదలకు సేవ చేయాలనేదే నా లక్ష్యం. **- హరిణి, 7వ తరగతి**

చదువు, క్రీడలు సమానం

చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాను. ప్రతి రోజు పాఠశాలకు చాలా దూరం నుంచి నడిచే రాకపోకలు సాగిస్తాను. కుటుంబ ప్రోత్సాహంతో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంది. కొత్తపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-11 విభాగంలో ఒంగోలు ప్రాంతానికి చెందిన క్రీడకారిణిని ఓడించి బంగారు పతకం కైవసం చేసుకున్నాను. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయ్యాను. అంతర్జాతీయ క్రీడా కారిణిగా రాణిస్తాను. **- మోక్షిత, 7వ తరగతి**

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం సురక్షితం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఉత్పత్తి చేసే దిగుబడులతో వినియోగదారుల ఆహారం ఆరోగ్యం సురక్షితంగా ఉంటాయని ఏవో సంజీవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం గ్రామ సంఘాల అధ్యక్షులు, సిబ్బందికి ఆయన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎం చంద్రకళ, సీసీలు సుబ్రహ్మణ్యం, రజిని, శశికళ తదితరులు పాల్గొన్నారు.

పేరు మారిస్తే సహించం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేస్తే సహించబోమని బీకేఎంయూ నేతలు అన్నారు. ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం, బీకేఎంయూ నేతృత్వంలో ధర్నా చేశారు. ఆర్డీవో కార్యాలయ ఏఈవో శాంతికి వినతి పత్రాన్ని అందజేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య, బీకేఎంయూ నేతలు పాల్గొన్నారు. **రేణిగుంట:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం భారతీయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని వివిధ పార్టీల నాయకులు తెలిపారు. సోమవారం గాంధీజీ దంపతుల విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డీఏవో శాంతికి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీకేఎంయూ నేతలు

టిప్పర్ల అడ్డగింత.. సత్యవేడు, న్యూస్‌టుడే: కంకర టిప్పర్లను రాజగోపాలపురం సర్పంచి మధురాజు, గ్రామస్థులు సోమవారం అడ్డుకున్నారు. పీపీపురం పంచాయతీ చమర్తికండ్రిగ గ్రామ సమీపంలో నడుస్తున్న క్వారీ నుంచి కంకర, డస్ట్‌ను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారే తప్ప ప్రజల ఆరోగ్యం పట్టదా అని గ్రామస్థులు నిలదీశారు. రోడ్లు అధ్వానంగా మారి దుమ్ముతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. క్వారీ యాజమానులతో సీఐ మురళీనాయుడు చర్చించి రోడ్లపై నీళ్లు చల్లే విధంగా చర్యలు చేపట్టారు.

(c) eenadu

గూడూరు
•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

బాధితుడి ఇంటి వద్ద విచారిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

విన్నపం.. వెంటనే విచారణ

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని పలువురు ముస్లిం కుటుంబాలకు చెందిన సమస్యలను ముస్లిం ఐక్యవేదిక నాయకులు సోమవారం తహసీల్దార్ ఖాజావలీ, ఎంపీడీవో సాయిప్రసాద్‌కు పీజీఆర్‌ఎస్‌లో విన్నవించారు. వెంటనే ఇద్దరు అధికారులు వాకాడులోని మల్లెపూల కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ బాబు ఇంటికి వెళ్లి విచారణ జరిపారు. బాధితుడికి పింఛను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్, ఎంపీడీవో హామీ ఇచ్చారు.

గూడూరులో నిమ్మ ధరలు
మొదటి రకం: కేజీ రూ. 12 నుంచి రూ. 15 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 12 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	156
లేయర్	118
బ్రాయిలర్	270
బ్రాయిలర్(స్కిన్‌లెస్)	298
లేయర్ మాంసం	200

తప్పిన పందుల బెడద

స్పందనకు వందనం

చిట్టమూరు: చిట్టమూరు మండల కేంద్రంలో విచ్చలవిడిగా ఉన్న పందుల బెడదను అధికారులు నివారించారు. వాటి యజమానులతో మాట్లాడి దూర ప్రాంతాలకు పంపేశారు. 'మేమున్నాం.. మీకుతోడుగా'లో ప్రచురితమైన సమస్యకు అధికారులు స్పందించారు.

ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు నిధులు ఇవ్వండి


సీఎం చంద్రబాబుకు విన్నవిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఆల్తూరుపాడు రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విన్నవించారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించాలని, గొడ్డేరు వాగుపై ఆనకట్ట, కైవల్య నదికి ఇరువైపులా కాంక్రీట్ వాల్, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వివరించారు. నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

పురపాలికల్లో రాబడిపై దృష్టి ఏది?

- ఆదాయార్జనపై ప్రణాళికలు రూపొందించని అధికారులు
- పట్టణాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి పనులు

నాయుడుపేట పట్టణం, గూడూరు పట్టణం, సూళ్లూరుపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: పురపాలికలు రోజురోజుకూ తిరోగమనం దిశగా వెళ్తున్నాయి. పీకల్లోతు బకాయిలతో సిబ్బందికి జీతాలు చెల్లించలేని దుస్థితికి చేరాయి. రాబడి తగ్గుముఖం పట్టడంతో అభివృద్ధి పనులు నిలిచి కొరత వేధిస్తోంది. కూటమి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 కోట్ల చొప్పున కేటాయించడంతో కొంత ఉపశమనం పొందాయి తప్పితే ఎటువంటి పనులు జరగడం లేదు.

రాబడి వివరాలిలా (కోట్లలో)..

పురపాలిక	వార్డులు	ఏడాదికి
నాయుడుపేట	25	రూ.12
సూళ్లూరుపేట	23	రూ.9
గూడూరు	34	రూ.11
వెంకటగిరి	25	రూ.4

నాయుడుపేట అగ్రహారపేటలో అపార్ట్‌మెంటు వద్ద నిలిచిన మురుగు

రిజిస్ట్రేషన్ ఆదాయం రాక

పురపాలికలకు కొన్ని నెలలుగా రిజిస్ట్రేషన్ ఫీజు రావడం లేదు. ఒక్కో పురపాలక సంఘానికి రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లకు పైగానే ఏడాదికి రాబడి వస్తుంది. ఈ సొమ్ముతో అభివృద్ధి పనులు జరిగేవి. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న మున్సిపాలిటీలకు రిజిస్ట్రేషన్ ఆదాయం రాక అభివృద్ధి కుంటుపడుతోంది.

పన్నులకు తగ్గ సేవలెక్కడ?

పురాల్లో ప్రజల నుంచి పన్నుల రూపేణా భారీగా నగదు వసూలు చేస్తున్నా అందుకు తగ్గస్థాయిలో సేవలు ఉండటం లేదు. రహదారులు దెబ్బతింటే ప్యాచ్చులు వేయలేని స్థితికి పురపాలికలు దిగజారిపోయాయి. తాగునీరు, మురుగు కాలువలు, వీధి దీపాల నిర్వహణ కష్టంగా మారింది. చేసిన పనులకు నిధులు విడుదల చేయక పోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. సాధారణ నిధులను పాలకులు వివిధ పనుల పేరుతో ఖాళీ చేస్తున్నారు. ఆదాయార్జనకు అధికారులు ప్రణాళికలు రూపొందించడం లేదు.

జీతాలు చెల్లింపునకు కష్టమే

ఒక్కో పురపాలికలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లింపునకే రూ.5 లక్షలు పైగానే వెచ్చిస్తున్నారు. నాయుడుపేటలో పారిశుద్ధ్య సిబ్బందికి 4 నెలలుగా జీతాలు అందడం లేదు. సూళ్లూరుపేటలో రెండు నెలల కిందట జీతాలు చెల్లించారు. పురాల్లో రాబడిపై దృష్టి సారించడం లేదు. గత వైకాపా హయాంలో జరిగిన అక్రమ భవన నిర్మాణాలు, కుళాయి కనెక్షన్లు, దుకాణాల బకాయిలు వంటివి గుర్తించి వసూలు చేస్తే రాబడి పెరిగే అవకాశం ఉంది. దీనిపై నాయుడుపేట పురపాలిక కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను వివరణ ఇక్కడ రాబడి కంటే ఖర్చు ఎక్కువగా ఉండటంతో పనులు చేయలేకపోతున్నామని కుండ బద్దలు కొట్టారు.

హోమం చేస్తున్న ఐకాస నాయకులు

గూడూరును జిల్లా చేయాలని హోమం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలని, లేకుంటే నెల్లూరులో విలీనం చేయాలని ఐకాస నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 16వ రోజుకు చేరాయి. పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద విజయదుర్గాదేవి ఉప పీఠం నిర్వాహకులు కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. దశరథరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుపతిలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో డీఆర్‌వో నరసింహులుకు 25 సంస్థల వినతిపత్రాలను ఐకాస నాయకులు అందజేశారు. **కోట, న్యూస్‌టుడే:** స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద భాజపా నాయకులు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా కోర్ కమిటీ సభ్యులు గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

టెన్నిస్ కోర్టు ప్రారంభం

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని బూదనం సమీపాన ఉన్న ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్టును ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. క్రీడాకారులకు కోర్టు ఎంతగానో అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు జనార్దన్‌రెడ్డి, రోహిణి, తెదేపా మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, వైకాపా సీనియర్ నేత ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

విజేతలతో ఎంఈవో మస్తానయ్య తదితరులు

కోట, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కరణాకర్‌రెడ్డి తెలిపారు. నాయుడుపేటలో జరిగిన జిల్లాస్థాయి ప్రదర్శనలో మేఘన, ధరణి రూపొందించిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నమూనాకు, నిర్విఘ్న, రిషిత తయారు చేసిన హార్ట్ వర్కింగ్ నమూనాను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. 23న విజయవాడ సమీపంలోని పోరంకిలో జరిగే రాష్ట్ర పోటీల్లో నమూనాలను ప్రదర్శిస్తారని తెలిపారు. విజేతలను ఎంఈవో మస్తానయ్య, ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అభినందించారు.

విద్యార్థులకు క్రీడాసామగ్రి వితరణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు క్రీడా సామగ్రిని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పునుగోటి సుబ్రహ్మణ్యం అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు పరికరాలు అందించినట్లు వివరించారు. ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు రవీంద్ర, బాబు, శేషు పాల్గొన్నారు.

పనబాక లక్ష్మిని కలిసిన నాయకులు

కోట, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మిని సోమవారం తిరుపతిలో హ్యూమన్ రైట్స్ ఆఫ్ ప్రొటెక్షన్ కౌన్సెల్ జిల్లా అధ్యక్షుడు లక్కు రఘునాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఆమెను శాలువాతో సత్కరించారు.

డీఎస్పీ తనిఖీ

చిట్టమూరు, న్యూస్‌టుడే: కోట, చిట్టమూరు పోలీస్ స్టేషన్లను డీఎస్పీ గీతా కుమారి సోమవారం తనిఖీ చేశారు. పలు కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు ఆరా తీశారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు. కోట, చిట్టమూరు ఎస్సైలు పవన్‌కుమార్, చినబలరామయ్య, సిబ్బంది తదితరులున్నారు.

నిమ్మ మార్కెట్ పరిశీలన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు నిమ్మ మార్కెట్‌ను వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఏడీ సురేంద్ర సోమవారం పరిశీలించారు. మార్కెట్ అధ్యక్షుడు తలమంచి సిద్ధారెడ్డితో సంప్రదించి నిమ్మ ధరలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఏఎంసీ డైరెక్టర్ సునీల్ పాల్గొన్నారు.

కౌన్ బనేగా ఛాంపియన్-2025 పోటీలు

గూడూరు పట్టణం: గూడూరు పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు కౌన్ బనేగా ఛాంపియన్-2025 పోటీలను సోమవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్ మాట్లాడుతూ వివిధ పాఠశాలల నుంచి 2,342 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. ఎంఈవో రవీంద్రబాబు, ప్రధానోపాధ్యాయులు కుమార్ పాల్గొన్నారు.

వెంకటగిరి: విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రధానోపాధ్యాయిని

తడ: శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నమస్కరిస్తున్న విద్యార్థులు

అంకెల మాంత్రికుడు రామానుజన్

నాయుడుపేట, సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి మండలాల్లోని పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గురించి వివరించారు. గణితానికి చేసిన సేవలను కొనియాడారు. అంకెలతో జీవన విధానం ఎలా ప్రభావితం అవుతుందో పలుకృత్యాల ద్వారా విద్యార్థులకు తెలిపారు. అనంతరం రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గణిత విశ్లేషణలో రామానుజన్ ముద్ర వేశారని ప్రముఖులు కొనియాడారు. – న్యూస్‌టుడే బృందం

24 నుంచి అంబరీషోపాఖ్యానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓరుగంటి చెంగయ్యశెట్టి సత్రంలో శ్రీశుకబ్రహ్మాశ్రమం విద్యావికాస పరిషత్ నేతృత్వంలో అంబరీషోపాఖ్యానం ప్రవచనాలు నిర్వహించనున్నట్లు పరిషత్ సభ్యులు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, శతావధాని ఆముదాల మురళీతో ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజూ సాయంత్రం 6 నుంచి 7.30గం. వరకు జరుగుతుందన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

కోట, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని కోట వెలుగు ఏపీఎం అనీల పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం సెర్ప్, వెలుగు, వ్యవసాయ, పలు శాఖల అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. తహసీల్దారు జయజయరావు, ఎంపీడీవో దిలీప్‌కుమార్, వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్, ఇరిగేషన్ ఏఈ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

అంతిమ యాత్రకు దారేది?

తడకండ్రిగ పంచాయతీ ప్రజలు వినియోగించే శ్మశానం దారి ఇటీవల వరుస తుపానులకు కోతకు గురైంది. వరద ప్రవాహంతో మధ్యలో రోడ్డు కొట్టుకుపోయి కాలువలా మారింది. దాంతో అంతియ యాత్ర చేపట్టే క్రమంలో శ్మశానానికి వెళ్లేందుకు గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. మధ్యలో నీరు, రోడ్డుకిరువైపులా బురద ఉండటంతో పడుతూ లేస్తూ అంత్యక్రియలు జరపాల్సి వస్తోంది. అధికారులు స్పందించి పలుచోట్ల తూములు ఏర్పాటు చేస్తే రహదారి కోతకు గురవకుండా ఉండే అవకాశం ఉందని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తడ

వరదలా మురుగు.. వెల్లువలా దుర్వాసన

గూడూరు పురపాలికలో మురుగు కాలువలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హోటల్, దుకాణదారులు, గృహస్థులు వ్యర్థాలను కాలువలో పడేస్తుండటంతో మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో కాలువల్లో దుర్వాసన వెదజల్లుతోంది. పట్టణంలోని ముత్యాలపేట వద్ద కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ముక్కు మూసుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీలో వ్యర్థాలు తొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

చుట్టూ పొదలు.. చెత్త నిల్వలు

వాకాడు, చిట్టమూరు మండలాలకు సంబంధించిన పశు వైద్యశాల, పశు సంవర్ధకశాఖ ఏడీ కార్యాలయం ఒకే చోట ఉంది. ప్రస్తుతం వైద్యశాల చుట్టూ ముళ్లపొదలు, చెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయి. మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. వైద్యశాల చుట్టూ పొదలు ఉండటంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఇక్కడ అమలు కావడం లేదు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.. – న్యూస్‌టుడే, వాకాడు

వాలిన కొమ్మలు.. జారిన విద్యుత్తు తీగలు

సూళ్లూరుపేట మండలం డేగలపాళెం గ్రామంలో విద్యుత్తు తీగలు చెట్ల కొమ్మల కిందకు వాలిపోయాయి. వాటి మధ్యలో తీగలు ఉండటంతో తీగలు కిందకు జారిపోతున్నాయి. ఈ తీగలు ఇళ్ల మధ్యలో ఉండటంతో ఎప్పుడు తెగిపోతాయోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. కొమ్మలను అలాగే ఉంచితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీ వాసులు చెబుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

నిల్వ చేరి.. దోమలు ప్రబలి

చిట్టమూరు సమీపంలో తాగునీటిని సరఫరా చేసే పంచాయతీకి సంబంధించిన డైరెక్టు పంపింగ్ పథకం పైపు లైన్ పగిలింది. దీంతో కొద్ది రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. స్థానికులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వ చేరుతుండటంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేయాలి. ఎంపీడీవో ఉమామహేశ్వరరావును వివరణ కోరగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, చిట్టమూరు

అక్రమ నిర్మాణాలకు ఎన్‌వోసీలు ఇవ్వొద్దు

తడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఇళ్లు, దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారికి కరెంటు మీటరు కోసం పంచాయతీ కార్యదర్శులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్‌వోసీలు ఇవ్వొద్దని ఎంపీడీవో శేఖర్ నాయక్ సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ కె.రఘురెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, జడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతితోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్లు బాగు చేయకపోవడం దారుణం

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో రోడ్లు అన్నీ బాగు చేస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు, 2 సంవత్సరాలైనా చేయకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఏవో శిరీషాకు వినతి పత్రం అందజేశారు. పూల చంద్రశేఖర్, రామకృష్ణ, వేమయ్య, సుబ్బరామరాజు, బ్రహ్మయ్య, సుమంత్ పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో చంద్రబాబునగర్‌లో సోమవారం రాత్రి జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెదేపా అధికార ప్రతినిధి తిరుమారు సుధాకర్‌రెడ్డి పాల్గొని పాస్టర్లతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. భీమవరం సర్పంచి అమృత సరళ, కురుకొండ పీఏసీఎస్ అధ్యక్షులు అంకయ్య, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్ పాల్గొన్నారు.

వేడుకలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

పథకం పేరు మార్చడం బాధాకరం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రం మార్చడం దారుణమని సీపీఐ నాయకుడు ప్రభాకర్ తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్రం తీసుకొచ్చిన నూతన బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుబ్రహ్మణ్యం, రఘురామయ్య, శ్రీనివాసమూర్తి, నారాయణ, రమేష్, సునీల్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

లీకులకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కడగుంట గిరిజన కాలనీలో తాగునీటి పైపుల లీకులపై 'మేమున్నాం.. మీకుతోడుగా'లో ప్రచురితమైన సమస్యకు డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ స్పందించారు. నీటి లీకేజీకి అడ్డుకట్ట వేశారు.

ఇలాగైతే ఎలా చూడాలి?

పులికాట్ సరస్సు వద్ద ఉన్న సందర్శకుల వ్యూ పాయింట్ టవర్ పెచ్చులూడి, ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తూ ప్రమాదకరంగా తయారైంది. ఫ్లెమింగో ఫెస్టివల్ నేపథ్యంలో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – ఈనాడు, తిరుపతి

కార్మికుడి మృతికి సంతాపం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పురపాలికలో పారిశుద్ధ్య మేస్త్రీగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు సోమవారం చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, చెంగయ్య, నేతలు మంజుల, స్వరూపరాణి, రాజగోపాల్ పాల్గొన్నారు.

తాగునీరు అందించండి మహాప్రభో

❖ వారం రోజులుగా రంగు మారుతున్న జలం

రంగు మారిన కొళాయి నీరు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: రక్షిత తాగునీరే ఆరోగ్యానికి శ్రీరామరక్ష! అందుకు ప్రభుత్వాలు అనేక విధాలుగా సదుపాయాలు కల్పిస్తున్నా, క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ కొరవడి లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. బాలాయపల్లిలో కొద్ది వారాలుగా తాగడానికి తాగునీరే శరణ్యమైంది. సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటం లేదు.

పరిస్థితి ఇది

బాలాయపల్లి గ్రామంలో బోర్ల ద్వారా వచ్చే భూగర్భజలం తాగడానికి అనుకూలించదు. మూడు దశాబ్దాల క్రితమే ఇక్కడి నుంచి ఒకటిన్నర కి.మీ దూరంలోని సుబ్రహ్మణ్యం గ్రామ చెరువులో బోర్లు వేసి మోటార్లు అమర్చారు. మండల సముదాయంలోని ఓవర్ హెడ్ ట్యాంకుకు నీరొచ్చేలా ఏర్పాటు చేశారు. అయితే చెరువు నిండినప్పుడు బోర్లకు సంబంధించిన కేసింగ్‌లతో సహా నీటమునిగి మోటార్లు వేస్తే చెరువు నీరే కొళాయిలకు వస్తోంది. ఇలా కొద్ది రోజులుగా రంగు మారిన నీరొస్తుండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసింగ్ పైపులను ఎత్తులోకి చేర్చడమా, లేకపోతే బోర్లలోకి చెరువు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. గృహ అవసరాలకే కాకుండా బాలికల వసతి గృహం, ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఈ నీరే ఆధారం. సత్వర చర్యలు చేపట్టాల్సి ఉంది. ఎంపీడీవో నారాయణను వివరణ కోరగా బాలాయపల్లి తాగునీటి విషయమై సమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు.

శిరస్త్రాణ ధారణపై అవగాహన

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సరస్వతి శిశు మందిరం విద్యార్థులతో శిరస్త్రాణ ధారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం చిన్న పిల్లలు పోలీస్ వేషధారణలో శిరస్త్రాణం ధారణపై తెలియజేశారు. ఎస్సై బ్రహ్మానాయుడు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో ప్రతిభ

విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న డిస్కం ఈఈ నరేంద్రరెడ్డి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సీఎండీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన జిల్లాస్థాయి వకృత్వ పోటీల్లో పట్టణంలోని సీఎస్ఎం పాఠశాల విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించారు. పాఠశాలలో సోమవారం గూడూరు డిస్కం ఈఈ నరేంద్రరెడ్డి విద్యార్థి అద్రిజరావును అభినందించారు. డీఈఈ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

బాలాయపల్లి, న్యూస్‌టుడే: పల్లిపాడు పొలాల్లో నివాసం ఉండే గిరిజన వాసి ఎస్.వెంకట రమణయ్య (30) ప్రమాదవశాత్తు సోమవారం మృతి చెందారు. చెరువు వద్దకు సోమవారం బహిర్భూమికి వెళ్లి జారిపడి మృతి చెందాడని, గుర్తించి బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జరిమానా

వెంకటగిరి, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి జైలుశిక్ష, అపరాధ రుసుం విధించినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. ఆదివారం రాత్రి క్రాస్‌రోడ్డు వద్ద సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురు లారీ డ్రైవర్లు, ఒక కారు చోదకుడిని అదుపులోనికి తీసుకున్నట్లు చెప్పారు. సోమవారం న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి విష్ణువర్మ ఒక్కొక్క లారీ డ్రైవర్‌కు రూ.11 వేలు, కారు చోదకుడికి రూ.14 వేలు జరిమానా విధించడమే కాకుండా ఒక రోజు జైలుశిక్ష విధించారని వివరించారు.

(c) eenadu

ఈఎస్ఎల్ క్రికెట్ సంబరం ఆరంభం

'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్) క్రికెట్ పోటీల కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ మాట్లాడారు (చిత్రంలో). వేదికపై ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విశాఖ బ్రాంచిల అకడమిక్ డైరెక్టర్ పి.మస్తాన్‌రావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ బ్రాంచ్ హెడ్ వి.రాఘవేంద్ర ఉన్నారు. –న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

8లో

జూలో సింహం పిల్ల మృతి

ఎండాడ, న్యూస్‌టుడే: విశాఖ జంతు ప్రదర్శనశాలలో 83 రోజుల వయసు గల ఆడసింహం పిల్ల సోమవారం అనారోగ్యం కారణంగా మృతి చెందినట్లు క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. మూడునెలల క్రితం ఆడ, మగ కూనలకు ఓ సింహం జన్మనిచ్చింది. అయితే కొద్ది రోజులుగా ఆడ సింహం పిల్లకు పేగు ఓ పక్కకు జారిపోవడంతో పాటు రక్త సరఫరాకు అంతరాయం సమస్యలతో ఆరోగ్యం క్షీణించిందని జూ వైద్యులు పేర్కొన్నారు. ఈ కూన మరణం సందర్శకులకు తీరని లోటు అని క్యూరేటర్, జూ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గత కొద్దిరోజులుగా వేర్వేరు కారణాలతో ఇక్కడ పలు మూగజీవాలు మృతి చెందడం పట్ల జంతు ప్రేమికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

అనర్హుల పాగా.. అడుగడుగునా దగా..!

★ హుద్‌హుద్ ఇళ్లను అమ్మేసిన వైకాపా నాయకులు
★ తనిఖీల్లో గుర్తించిన రెవెన్యూ సిబ్బంది

ఆరిలోవ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో నాయకులు చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అందులో హుద్‌హుద్ నివాసాలను అమాయకులకు విక్రయించి సొమ్ము చేసుకున్న ఉదంతాలెన్నో. తుపాను బాధిత మత్స్యకారుల కోసం 13వ వార్డు పైనాపిల్ కాలనీలో అప్పటి తెదేపా ప్రభుత్వం గృహ సముదాయం నిర్మించింది. రూ.15.36 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్తుల్లో 320 పక్కా గృహాలు నిర్మించారు. రెవెన్యూ అధికారులు ఎండాడ, భీమిలి, చేపలుప్పాడ తీర ప్రాంతంలో నివాసాలు కోల్పోయిన మత్స్యకారుల జాబితా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేశారు. లబ్ధిదారులు ఒక్కో ఇంటికి రూ.10 వేలు చెల్లించాలని నిర్ణయించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం మూడేళ్లపాటు లబ్ధిదారులకు గృహాలను అందజేయలేదు.

జాబితా తారుమారు

ఎట్టకేలకు 2022లో ఇళ్లు కేటాయించగా, జాబితా చూస్తే సగం మంది అనర్హులు ఉన్నట్లు తేలింది. వైకాపా నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి అర్హుల పేర్లను తొలగించి కార్యకర్తల పేర్లను చేర్చినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతటితో ఆగకుండా ఒక్కో ఇంటిని రూ.10లక్షల నుంచి రూ.15లక్షలకు విక్రయించేశారు. వాస్తవం తెలియని అమాయకులు వాటిని కొనుగోలు చేశారు.

» కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టికి ఈ అక్రమాలు వెళ్లాయి. విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. హుద్‌హుద్ ఇళ్లను వీఆర్‌ఓలు తనిఖీ చేయగా సుమారు 129 గృహాల్లో అనర్హులు ఉన్నట్లు గుర్తించి ఎమ్మెల్యేకు నివేదిక అందజేశారు.

పైనాపిల్ కాలనీలోని హుద్‌హుద్ నివాసాలు

చర్యలకు సిద్ధమైన యంత్రాంగం

ఇంకా అనర్హులు ఎవరైనా ఉన్నారా అని అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అనర్హులని తేలితే చర్యలు తీసుకోవడానికి సిద్ధమవు తున్నారు. దీంతో రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వారు లబోదిబో అంటున్నారు. అప్పులు చేసి ఇళ్లు కొనుగోలు చేశామని, వైకాపా నాయకులు ఇంత మోసం చేస్తారనుకోలేదని వాపోతున్నారు. అధికారులు తమను ఆదుకోవాలని విన్నవిస్తున్నారు. దొడ్డి దారిన ఇల్లు పొంది మోసపూరితంగా విక్రయించిన నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

» దీనిపై ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును సంప్రదించగా 'గత ప్రభుత్వంలో వైకాపా నాయకులు హుద్‌హుద్ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను మార్చేసి భారీగా అనర్హులను చేర్చినట్లు తనిఖీల్లో తేలింది. వారి నుంచి గృహాలు కొనుగోలు చేసిన వారిలో అధికశాతం పేదవారే. అందుకే చర్యలు తీసుకోవడంపై ఆలోచిస్తున్నాం. త్వరలో దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటాం' అని చెప్పారు.

చీకట్లోనే ఫిర్యాదుల స్వీకరణ

సెల్‌ఫోన్ వెలుగుల్లో వినతులు స్వీకరిస్తున్న అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తుండగా రెండు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ అంతరాయం నెలకొంది. కలెక్టరేట్‌లోని ట్రాన్స్‌ఫార్మర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యతో సరఫరా నిలిచిపోగా.. విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు వెంటనే వచ్చి మరమ్మతులు చేసినా అది పూర్తయ్యేసరికి రెండు గంటలు సమయం తీసుకుంది. కలెక్టరేట్‌లో జనరేటర్ ఉన్నా.. అది కూడా ఆ సమయంలో పనిచేయకపోవడం గమనార్హం. ఫిర్యాదిదారులు ఇబ్బంది పడకుండా సెల్‌ఫోన్ వెలుగులో అధికారులు వారి సమస్యలను విని.. వినతిపత్రాలు స్వీకరించారు.

ఎంతో అనుకుంటే.. ఇలా ఉంది!!

ఎండాడలో అటవీశాఖ జీవ వైవిధ్య ఉద్యాన వనం నిర్వహిస్తుందనే విషయం తెలిసి అక్కడికి వెళితే నిరుత్సాహం ఆవహించడం ఖాయం. ఇక్కడ నిర్వహణ అధ్వానంగా మారింది. ప్రత్యేక జాగ్రత్తలతో పెంచాల్సిన మొక్కలు ఎండిపోయి కళావిహీనంగా మారాయి. సందర్శకులు ప్రకృతిని ఆస్వాదించేలా ఏర్పాటు చేసిన కొలను పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఇవన్నీ చూసి సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

ఆవిష్కరణలు.. అందిపుచ్చుకునేలా!

మెడ్‌టెక్ జోన్‌తో వివిధ సంస్థల ఎంవోయూలు

మరింత వేగంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు

ఈనాడు, విశాఖపట్నం: వైద్య సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్న ఏపీ మెడ్‌టెక్ జోన్ (ఏఎంటీజెడ్) ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. దీంతో దేశ, విదేశాల్లోని ప్రముఖ సంస్థలు ఇక్కడకు వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇటీవల కొన్ని సంస్థలు మెడ్‌టెక్ జోన్‌తో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) చేసుకున్నాయి. దీంతో ఇక్కడ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వైద్య సాంకేతికత రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి.

మెడ్‌టెక్ జోన్‌లో ఆకట్టుకునే నిర్మాణాలు

ఒకే వేదికపై వివిధ రంగాలు

ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న వంద విశ్వవిద్యాలయాల్లో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా (యూడబ్ల్యూఏ) మెడ్‌టెక్ జోన్‌లో కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం విద్యా కార్యక్రమాల మార్పిడి, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణలకు వేదికగా పనిచేయనుంది. తద్వారా విశాఖ గ్లోబల్ హెల్త్ టెక్నాలజీ సహకార కేంద్రంగా స్థిరపడనుంది. మెడ్‌టెక్, సముద్ర విజ్ఞానం, రక్షణ, సుస్థిరాభివృద్ధి, వ్యవసాయం, డేటా సైన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి రంగాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి.. ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కారం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ రంగాల్లో భవిష్యత్తు ఉద్యోగావకాశాలను అందుకునేలా విద్యార్థులు, వృత్తి నిపుణులను సిద్ధం చేసేందుకు ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాలు అందించనున్నారు. సంయుక్త పరిశోధన, దేశంలోని అగ్రస్థాయి మెడ్‌టెక్ సంస్థల్లో ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు కొత్త అవకాశాలు రానున్నాయి.

పరిశోధనల మెరుగుకు

దిల్లీకి చెందిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ (ఐఐహెచ్ఎంఆర్) ప్రజారోగ్యం, అనుబంధ రంగాల్లో నిర్వహణ, నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తోంది. భారత్‌లో కీలకమైన మెడ్‌టెక్ పర్యావరణ వ్యవస్థ (ఎకో సిస్టమ్)ను బలోపేతం చేసేందుకు ఆ సంస్థ మెడ్‌టెక్ జోన్‌లో ఉపగ్రహ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. తద్వారా మెడ్‌టెక్ రంగంలో విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలు మరింత మెరుగుపడేందుకు వీలుంటుంది. పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్య కోర్సులు, ఎగ్జిక్యూటివ్ విద్యా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం బలోపేతమవుతుంది.

సంయుక్తంగా మాస్టర్ ప్రోగ్రాంలు..

ఆమ్‌స్టర్‌డామ్‌లోని వ్రిజె యూనివర్సిటీ (వీయూ) ఏఎంటీజెడ్‌లో ఎకోసిస్టమ్, ఆవిష్కరణ సామర్థ్యాలను వినియోగించుకోనుంది. ఇక్కడ నూతన సాంకేతికతను అభివృద్ధి చేయనుంది. అందుబాటు ధరలో రోగ నిర్ధారణ, వైద్య పరికరాల తయారీకి సంబంధించిన ఆలోచనలను ఆచరణరూపంలోకి తీసుకొచ్చే కార్యక్రమాలను వేగవంతం చేయనుంది. మెడ్‌టెక్ విశ్వవిద్యాలయంలో వీయూకు చెందిన మేనేజ్‌మెంట్, పాలసీ అనాలసిస్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్ హెల్త్ అండ్ లైఫ్ సైన్సెస్ తదితర మాస్టర్ ప్రోగ్రాంలను సంయుక్తంగా అందిస్తాయి. విద్యార్థులు ఆయా కోర్సులు నేర్చుకోవడంతోపాటు ఇంటర్న్‌షిప్‌లు పొందొచ్చు.

హనుమంతువాగు.. హనుమంతువాక అయ్యే...!

మీకు తెలుసా?

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: బ్రిటిష్ పాలకుల హయాం (1901)లో నౌకల్లో వచ్చే ప్రయాణికులు, నగర ప్రజల నీటి అవసరాల కోసం ముడసర్లోవ వద్ద ఆనకట్ట కట్టి కొండలపైనుంచి వచ్చే నీటిని నిల్వ చేసేందుకు జలాశయం ఏర్పాటు చేశారు. అంతకు పూర్వం సింహాచలం, కంబాలకొండ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు పెద్దవాగు ద్వారా చినగదిలి, పెదగదిలి, హనుమంతువాక, మువ్వలవాని పాలెం, లాసన్స్‌బేకాలనీ మీదుగా బంగాళాఖాతంలో కలిసేది. హనుమంతుడు ఇక్కడి నుంచే సంజీవిని తీసుకెళ్లాడని స్థానికుల విశ్వాసం. దీంతో ఈ వాగును హనుమంతువాగు అని పిలిచేవారు. ఇక్కడ హనుమంతుడి ఆలయాన్ని కూడా నిర్మించి పూజించేవారు. అప్పట్లో సంతపాలెం, ధారపాలెం, శ్రీకృష్ణాపురం, సింహాచలం ప్రాంతాలకు వెళ్లేందుకు చిన్న మట్టిదారి మాత్రమే ఉండేది. నాడు కేవలం వందల సంఖ్యలో జనాభా ఉండేవారు. కాలక్రమంలో హనుమంతువాగు కూడలి హనుమంతువాకగా మారిపోయింది. మూడేళ్ల క్రితం అప్పటి నగరమేయర్ గొలగాని హరివెంకటకుమారి జీవీఎంసీ నిధులతో ఇక్కడ హనుమంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ విశాఖ నగరానికి వచ్చినప్పుడు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ విగ్రహాన్ని ఫొటో తీసి జై హనుమాన్ అంటూ పోస్టు చేశారు.

హనుమంతువాక కూడలి

నేడు భారత్-శ్రీలంక మహిళల రెండో టీ-20 మ్యాచ్

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: భారత్-శ్రీలంక మహిళల రెండో టీ-20 క్రికెట్ మ్యాచ్ మంగళవారం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఆదివారం జరిగిన తొలి టీ-20 మ్యాచ్‌లో భారత్ జట్టు విజయం సాధించడంతో రెండో టీ-20 మ్యాచ్‌ను ఎలాగైనా గెలుపొందాలని జట్టు యావత్ ఇప్పటికే సిద్ధమైంది. 5 మ్యాచ్‌ల హోం సిరీస్‌లో 1-0తో భారత్ జట్టు ఇప్పటికే ముందంజలో ఉంది. మరో వైపు శ్రీలంక జట్టు రెండో టీ-20లోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఆ జట్టు సర్వశక్తులు ఒడ్డేందుకు రెడీ అయింది. సోమవారం స్టేడియంలో శ్రీలంక జట్టు కొంతసేపు సాధనలో పాల్గొనగా భారత జట్టు నెట్ ప్రాక్టీస్‌కు వెళ్లలేదు.

నకిలీ ఇన్‌వాయిస్‌లతో మోసం

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: ఎలాంటి వ్యాపార లావాదేవీలు లేకుండా నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా ప్రభుత్వాన్ని రూ.27.7 కోట్ల మేర మోసగించిన కేసులో కీలక నిందితుడిని పట్టుకున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) విశాఖ జోన్ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ వివరాలిలా.. విశ్వసనీయ సమాచారం మేరకు ఇతర రాష్ట్రానికి చెందిన మల్లికార్జున మనోజ్‌కుమార్ నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా లబ్ధి పొందినట్లు సంబంధిత అధికారులకు సమాచారం అందింది. ఆ మేరకు ఆరా తీయగా.. అది వాస్తవమని నిర్ధారణ కావడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ తరహా కేసుల్లో ఇది నాలుగో అరెస్టు అని వారు పేర్కొన్నారు.

రాజకీయ వేదికగా బాలల ప్రాంగణం..!

ఇష్టానుసారంగా కార్యక్రమాలకు అనుమతులు

వీఎంఆర్‌డీఏ యంత్రాంగం తీరుపై విమర్శలు

ఈనాడు, విశాఖపట్నం: సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ బాలల ప్రాంగణం రాజకీయాలకు వేదికగా మారుతోంది. ఇష్టానుసారంగా కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బాలల సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల నిర్వహణ కోసం ఈ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. అయితే గత వైకాపా ప్రభుత్వంలో దీన్ని రాజకీయ కార్యక్రమాలకు ఉపయోగించారు. ఎన్ని విమర్శలొచ్చినా పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ ఆ విధానంలో మార్పు రాలేదు. ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లిస్తే ఎవరు బుక్ చేశారు, ఎందుకోసమని పట్టించుకునే వారు కనిపించడం లేదు. తాజాగా సోమవారం వైకాపాలో చేరికల కార్యక్రమానికి ఇక్కడ ఏర్పాట్లు చేయడం, అనంతరం అధికారులు విషయం తెలుసుకుని అనుమతులు రద్దు చేయడం..దీనిపై వైకాపా నాయకులు ధర్నా చేయడం..వంటి కార్యక్రమాలు జరిగాయి.

బాలల ప్రాంగణ ప్రవేశ మార్గం వద్ద వైకాపా ఫ్లెక్సీలు

గత ప్రభుత్వంలో ఇష్టానుసారం

గత వైకాపా ప్రభుత్వం బాలల ప్రాంగణాన్ని వైకాపా కార్యక్రమాలకు వేదికగా మార్చేసింది. నేతల సన్మానాలు, ఇతర వేడుకలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ పట్టించుకోలేదు. అప్పట్లో నిర్వహించిన పలు కార్యక్రమాలకు డబ్బులు సైతం చెల్లించలేదనే ఆరోపణలు ఉన్నాయి. బాలల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రాంగణం ఇతర కార్యక్రమాలకు వేదికగా మారడంపై నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

▶▶ **అధికారులు ఏం చేస్తున్నారు?:** వైకాపా నాయకులు వ్యూహాత్మకంగా ఆనంద్ అనే వ్యక్తి చేత కొన్ని రోజుల కిందట వీఎంఆర్‌డీఏ బాలల ప్రాంగణాన్ని బుక్ చేయించారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించారు. వివరాల నమోదులో గెట్ టు గెదర్ అని నమోదు చేశారు. అనంతరం ఏర్పాట్లపై రెండు, మూడు రోజులు వీఎంఆర్‌డీఏ సిబ్బందిని సంప్రదించారు. ఆ సమయంలోనైనా ఏ కార్యక్రమం నిర్వహిస్తున్నారో గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారు. సోమవారం ఉదయం వైకాపా నాయకుల హడావుడి చూసి కంగారుపడి అనుమతులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ముందే గుర్తించి ఉంటే వైకాపా నాయకుల వ్యూహాలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉండేది.

అమలుకాని హామీ: గతంలో ఇక్కడ సినిమాలు, నాటికలు, పిల్లల కార్యక్రమాలు ప్రదర్శించేవారు. కొంతకాలంగా అవేమీ నిర్వహించడం లేదు. పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ హామీ ఇచ్చినా అమలు కాలేదు. దీనిపై కమిషనర్ తేజ్‌భరత్ వివరణ కోరగా వీఎంఆర్‌డీఏ నిబంధన-10 ప్రకారం బాలల ప్రాంగణంలో రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడదన్నారు. త్వరలో పిల్లల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

శిరస్త్రాణ ఆదేశాలు.. శిరసావహించాల్సిందే!

★ హెల్మెట్ లేకుంటే పెట్రోలు విక్రయించొద్దు ★ ఇంధన బంకులకు ఆదేశాలిచ్చిన పోలీస్ కమిషనర్

ఈనాడు–విశాఖపట్నం: శిరస్త్రాణం ధరించాలని ఎన్నిసార్లు హెచ్చరించినా.. అవగాహన కల్పిస్తున్నా.. చాలా మందిలో మార్పురావడం లేదు. ఈ నిర్లక్ష్యం ఫలితంగా నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో పెట్రోలు బంకుల్లో ఇంధనం కొట్టించడానికి వెళ్లేవారికి తప్పనిసరిగా హెల్మెట్ ఉండాలని ఆదేశించారు. 'నో హెల్మెట్ - నో ఫ్యూయల్' అనే సందేశ ప్లకార్డులను ఇంధన బంకుల వద్ద సిబ్బంది ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నారు.

➤ **ఇకపై కఠినంగా:** క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి పండుగల సీజన్ కావడంతో శిరస్త్రాణంపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. కేవలం మూడు రోజుల పాటు ఇంధన బంకుల వద్ద అవగాహన కల్పించనున్నారు. ఆ తరువాత అక్కడే అపరాధ రుసుంలు వేయడంతోపాటు, వాహనాలు సీజ్ చేస్తామని ఏడీసీపీ ప్రవీణ్ తెలిపారు. నగరంలో ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితోపాటు, వెనుక ఉన్న వారు సైతం హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. ట్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించనున్నారు.



➤ **సరిహద్దుల్లో, రాత్రివేళల్లో:** నగరంలో 80 శాతం చోదకులు శిరస్త్రాణం ధరిస్తున్నా, మిగిలిన వారే నిబంధనలు పాటించడం లేదని ట్రాఫిక్ పోలీసుల సర్వేలో తేలింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సరిహద్దులున్న వార్డుల్లో, రాత్రి వేళల్లో 9 దాటితే హెల్మెట్ ధరించకుండా వెళుతున్నారు. ఇదే ప్రధానంగా ప్రాణనష్టానికి కారణమవుతోంది. రాత్రి వేళల్లో కొందరు యువత మద్యం మత్తులో అతివేగంగా వెళుతున్నారు. ఫలితంగా డివైడర్లను ఢీకొట్టడం, ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి ఢీకొనడం, వాహనం అదుపుతప్పి పడిపోవడం వంటివి జరుగుతున్నాయి. హెల్మెట్ లేకపోవడంతో తలకు బలమైన గాయాలై ఘటనా స్థలిలోనే చనిపోతున్నారు.

ఉత్తమ ప్రతిభకు అవార్డులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన నగర పోలీసులకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా 2025 సంవత్సరానికి గాను 'డీజీపీ ప్రశంసా పతకం' పేరిట అవార్డులను ప్రకటించారు. మహారాణిపేట, ద్వారకా, భీమిలి పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుళ్లగా విధులు నిర్వహిస్తున్న బి.కన్నబాబు, వి.త్రినాథ్, ఎం.రాధాకృష్ణలకు వెండి పతకాలు, వివిధ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న టి.ఉమామహేశ్వరరావు, ఎ.రఘురాం, కె.భాస్కరరావు, ఈ.మహేశ్వరరావు, ఎస్‌వీఎస్ భవానీ, ఆర్.పైడిరాజు, ఎండీ హాఫీజుల్లా, బి.వీర్రాజు, బి.కుమార్, ఎస్.రమేష్‌కుమార్, టి.సన్యాసినాయుడు, బి.చంద్రశేఖర్‌లకు కాంస్యం పతకాలను ప్రకటించారు.

విశాఖ వేదికగా 'పెసా' మహోత్సవం!

ఈనాడు–విశాఖపట్నం: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఈసారి విశాఖ వేదికైంది. పోర్టు స్టేడియంలో మంగళ, బుధవారం జరిగే 'పెసా మహోత్సవ్' అట్టహాసంగా ప్రారంభం కానుంది. పది రాష్ట్రాల నుంచి 1,500 మంది గిరిజన క్రీడాకారులు హాజరుకానున్నారు. 200పైగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.

▶▶ **ఇదీ లక్ష్యం:** షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ (పెసా) చట్టం 1996లో తీసుకొచ్చారు. గిరిజన షెడ్యూల్డ్ భూములకు పంచాయతీరాజ్ నిబంధనలు విస్తరించి, ఆ భూములను సంరక్షించుకునే అధికారాన్ని ఈ చట్టం కల్పిస్తోంది. ఏటా పంచాయతీ రాజ్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా డిసెంబరు 23, 24న పెసా మహోత్సవం నిర్వహిస్తారు. చట్టంపై అవగాహన పెంచడం, భూమి, సహజ వనరులపై గిరిజనుల హక్కులను కాపాడటం, వారి సంప్రదాయ సంస్కృతిని పరిరక్షించడమే ఈ వేడుకల లక్ష్యం.

» **లక్షమందికి శిక్షణ:** పెసా చట్టాన్ని సమర్థంగా అమలు చేసేందుకు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. విధాన సంస్కరణలు, సామర్థ్య నిర్మాణం, సాంస్కృతిక డాక్యుమెంటేషన్, డిజిటల్ సహాయం, కమ్యూనిటీ నేతృత్వంలోని పాలనా ప్రయత్నాలు, గ్రామ సభల బలోపేతం వంటివి చేపడుతున్నారు. గతేడాది (2024-25)లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఏడు రాష్ట్రాల్లో రెండుసార్లు రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ శిక్షణ నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిలలో లక్ష మందికి శిక్షణ ఇచ్చారు.

▶▶ **ఈసారి ఇక్కడ:** పెసా వేడుకలు గత ఏడాది డిసెంబరులో మహారాష్ట్రలో నిర్వహించారు. అంతకంటే ముందు సెప్టెంబర్‌లో ఓ జాతీయ సమావేశం నిర్వహించి 'పెసా-గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక' పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ పోర్టల్‌లో పెసా గ్రామ పంచాయతీల్లో కేంద్ర ఆర్థిక కమిషన్ గ్రాంట్లు, రాష్ట్ర ఆర్థిక నిధులు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, రాష్ట్ర పథకాలు, ఇతర వనరుల కేటాయింపు సులువుగా తెలుసుకునేలా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది పెసా వేడుకలకు విశాఖ వేదికగా నిలిచింది. రెండు రోజులపాటు సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక వారసత్వం, గిరిజన వంటకాలను ప్రదర్శించనున్నారు. పెసా పోర్టల్, ఇండికేటర్స్, ట్రైనింగ్ మోడల్స్, ఈ-బుక్ వంటివి ముఖ్య అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించనున్నారు.

(c) eenadu

అమ్మవారి దర్శనానికి ఆన్‌లైన్ టికెట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి వచ్చేవారికి సేవ, ప్రసాదం టికెట్లు ఆన్‌లైన్ ద్వారా, నగదు రహిత లావాదేవీలకు రూపకల్పన చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి పేర్కొన్నారు. మన మిత్ర యాప్ ద్వారా దర్శన, ఆర్జిత సేవలు పొందవచ్చన్నారు.

APSRTC
TENDER NOTICE

Tenders are invited from eligible contractors for 1) Providing CC Pavement in Bus Station at Kuravaram, ASR district. 2) Urgent Structural repairs to Tyre section T&P section, Electrical room and rear side of annexure rooms in Bus Depot Waltair, VSP Dist. 3) Improvements to staff Rest Room No.6 FF of Bus Station DBSC, Visakhapatnam. Last date of receipt of applications for tender schedules 05.01.2026 up to 17.00 hrs. Tender Documents will be issued in EE-VZM Office on 07.01.2026 during working hours 10.30 AM to 5.00 PM and on 08.01.2026 up to 12.00 hrs. Tenders will be received on 08.01.2026 up to 14.00 hrs. Box Tenders will be opened on 08.01.2026 at 15.00 Hrs. Further full Tender Notice details can be had from the Office of Executive Engineer @APSRTC/ZWS/Vizianagaram. APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage. Contact No 9959002702.

NIT No.20/2025-26/EE-VZM, Dt.18.12.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

E.P. No: 324/2023 in Dispute No: 202/2022

Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd., Rep, by its Branch Manager, Dabagardens, Visakhapatnam ...Decree Holder
And:
Mr. Boggu Srinivasa Rao & 4 Others ...Judgement Debtors

PROCLAMATION OF SALE

Notice is hereby given that by on order of the court named above, the property of the 1st Judgement debtor by name Mr. Boggu Srinivasa Rao S/o Late. Raju, in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the decree holder mentioned in the above execution petition for a sum of Rs. 14,31,578/- (Excluding publication charges, and battas) up to date sale in the aforesaid dispute against the 1st Judgement Debtor mentioned above.

Public are hereby informed that the sale will be held between 10:30 A.M. to 05:00 P.M. on 22-01-2026 at public court i.e. The Honourable IIIrd Additional Junior Civil Judge, Visakhapatnam.

At the sale the public are generally intend to bid either personally or by duly authorized agent subject to terms and conditions to sale which may be had from the counsel for the Decree Holder whose address particulars are furnished herewith.

SCHEDULE PROPERTY

All that site measuring an extent of 108.47 sq.yds., or 90.70 sq.mtrs., together Ground Floor measuring 750 Sq.fts., and First Floor measuring 750 Sq.fts., bearing D.No: 36-92-299, Assmnt No: 1086222814, Water Tax Assmnt No: 66200/114, situated at Jai Bharath Nagar, Near Nookalamma Temple, covered by S No: 32 of Kancharapalem village, with in the limits of GVMC, and registered vide Doc No: 5622/2014 Dated 20/08/2014 of Visakhapatnam Registration Sub District and bounded by:

BOUNDRIES: East: CC Road; **South:** House belongs to Deepak Kumar Kongara; **West:** Property belongs to Kapuganti Eswara Rao; **North:** CC Road.

APPROXIMATE VALUE OF
(a) Decree Holder : Rs.30,00,000/-
(b) Value of Field Asst., : Rs.45,00,000/-
(c) J Dr Value : Not Furnished
(d) E P Claim : Rs.10,89,343/-
(e) No Encumbrance on Schedule Property as per E.C.

PPS ASSOCIATES
Y. SUJATHA, P. MURALI GOPAL J.V. PREMA SAI
Advocates,
D.No: 49-19-20, Lalithanagar, VISAKHAPATNAM -16,
Cell: 9848320248 & 8008022669

బొల్లార్డ్ టగ్ నిర్మాణానికి శ్రీకారం

కార్యక్రమంలో పాల్గొన్న పోర్టు ఛైర్మన్ ఎం.అంగముత్తు, తదితరులు

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డులో పోర్టు విశాఖ పోర్టు అథారిటీకి చెందిన బొల్లార్డ్ టగ్ నిర్మాణానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీపీఏ ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు హాజరై మాట్లాడారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా వీపీఏ సామర్థ్యం పెంచే క్రమంలో 60 టన్నుల బొల్లార్డ్ టగ్ నిర్మాణం చేపట్టామన్నారు. రెండో టగ్ నిర్మాణానికి కూడా షిప్‌యార్డుతో ఎంవోయూ చేసుకున్నారు. కార్యక్రమంలో షిప్‌యార్డు సీఎండీ కమొడోర్ గిరిదీప్ సింగ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో న్యాయమూర్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారిని సోమవారం పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనంత్ రామనాథ్ హెగ్డే, రాజస్థాన్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రైబ్యునల్ ఛైర్‌పర్సన్ జస్టిస్ శంభాజీ శివాజీ షిండే సతీసమేతంగా ఆలయానికి విచ్చేశారు. న్యాయమూర్తులకు అధికారులు, అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

కప్పస్తంభం వద్ద కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనంత్ రామనాథ్ హెగ్డే దంపతులు, రాజస్థాన్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శంభాజీ శివాజీ షిండే దంపతులు

జీవోల అమలులో పొరపాట్లకు తావుండకూడదు

వైద్య విద్య ఉత్తర్వుల అమలుపై సమీక్షిస్తున్న తోట త్రిమూర్తులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య విద్య విభాగంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోల అమలులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని ఏపీ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, ఎయిమ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రభుత్వ ఉత్తర్వుల అమలు తీరుపై ఆరా తీశారు. ఎయిమ్స్ పునరావాస కేంద్రాల్లో హెచ్‌ఐవీ సోకిన వారికి అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. పీజీ వైద్య విద్యకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలుపై చర్చించారు. సమావేశంలో కమిటీ సభ్యులు బండారు శ్రావణి, కన్నా లక్ష్మీనారాయణ, ఏపీఎల్‌వీ సహాయ కార్యదర్శి వి.విశ్వనాథం, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, డాక్టర్ కె.నీలకంఠారెడ్డి, డాక్టర్ కె.పద్మావతి, డాక్టర్ రఘునందన్, డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యాదేవి, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అప్పన్న ఉత్తరద్వార దర్శనం టికెట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 30న సింహగిరిపై అప్పన్న స్వామి ఉత్తర ద్వార దర్శనం చేసుకునే భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు ఈవో ఎన్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. వైకుంఠ ఏకాదశి నాడు దర్శనానికి వచ్చే భక్తులకు రూ.100, రూ.300, రూ.500 ప్రత్యేక దర్శనం టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో సాయంత్రం 5 గంటల వరకు టికెట్లు లభిస్తాయని వివరించారు. భక్తులు www.aptemples.ap.gov.in వెబ్‌సైట్ నుంచి, మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా మాత్రమే కొనుగోలుకు అవకాశం ఉందని వివరించారు. నేరుగా టికెట్లు అందుబాటులో ఉండవన్నారు. ఉత్తర ద్వార దర్శనం ముగిసిన తర్వాత ఉదయం 11 గంటల నుంచి కౌంటర్లు, ఆన్‌లైన్ ద్వారా రోజువారీ దర్శనం టికెట్లు లభిస్తాయని వివరించారు

పీజీఆర్ఎస్‌కు 377 వినతులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్ మయూర్‌అశోక్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: గాజువాక ప్రాంతంలో బీపీసీఎల్ బాట్లింగ్ ప్లాంటుకు భూమి కేటాయింపు రద్దు చేయాలని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ఫిర్యాదు చేశారు. స్థానికులు ఇప్పటికే కాలుష్య ప్రభావంతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ★ పీజీఆర్ఎస్ వినతులు సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదు క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 377 వినతులు వచ్చాయి. అందులో రెవెన్యూకు 106, జీవీఎంసీకి 121, ఇతర విభాగాలకు 116, పోలీసు శాఖకు 34 వినతులు వచ్చాయి. ఇన్‌ఛార్జి డీఆర్‌ఓ సత్తిబాబు, యూసీడీ పీడీ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీలో...

కార్పొరేషన్, న్యూస్‌టుడే: తొలగించిన దుకాణాల్ని మళ్లీ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే రూ.10వేలు జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించారు. స్థాయీ సంఘం సభ్యుడు రాఫర్టీ కన్నా చేసిన ఫిర్యాదుపై ఆయన స్పందించారు. గతంలో తొలగించిన స్థానంలో మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేస్తే ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ★ సింహాచలం బీఆర్‌టీఎస్ విస్తరణలో బాధితులకు జారీ చేసిన టీడీఆర్‌లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ టీడీఆర్ బాధితులు, జారీచేసిన టీడీఆర్‌లపై మరోసారి తాజా విచారణ జరపాలని ఆదేశించారు. రాశా సంస్థకు చెత్త తరలింపునకు అదనంగా డీజిల్ ఇవ్వడంతోపాటు, గతంలో విధించిన అపరాధ రుసుము వసూలు చేయాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వార్షిక పద్ధతిలో రూరలోడలు నిర్వహణ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని సీపీఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. మహా విశాఖ నగరపాలక సంస్థలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 99 ఫిర్యాదులు వచ్చాయి. మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్ వాటిని స్వీకరించారు. మొత్తం 99 ఫిర్యాదులు రాగా, వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రత్యేక రైళ్ల గడువు పొడిగింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: పండగ రోజుల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందు పలు ప్రత్యేక రైళ్ల గడువు పొడిగించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

★ **విశాఖ-తిరుపతి (08583/08584):** జనవరి 5 నుంచి ఫిబ్రవరి 23 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7.10 గంటలకు విశాఖలో బయలు దేరి మర్నాడు ఉదయం 9.15 గంటలకు తిరుపతి చేరుకోనున్నట్లు తెలిపారు. ★ జనవరి 6 నుంచి ఫిబ్రవరి 24 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి మర్నాడు మధ్యాహ్నం 12.30 గంటలకు విశాఖ చేరుకుంటుందన్నారు. ★ **విశాఖ-తిరుపతి (08547/08548)..:** జనవరి 7 నుంచి ఫిబ్రవరి 25 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.15 గంటలకు తిరుపతి చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. ★ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి గురువారం రాత్రి 9.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి మర్నాడు మధ్యాహ్నం 11.30 గంటలకు విశాఖ చేరుకుంటుందన్నారు. ★ **విశాఖ-చర్లపల్లి (08579-08580)..:** జనవరి 2 నుంచి ఫిబ్రవరి 27 వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుకోనున్నట్లు వెల్లడించారు. ★ జనవరి 3 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి మర్నాడు ఉదయం 7 గంటలకు విశాఖకు చేరుకోనున్నట్లు తెలిపారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
పెందుర్తి బ్రాంచి, పెందుర్తి. ఫోన్: 0891-2764421

ఈ-వేలం అమ్మకపు ప్రకటన
(SARFAESI చట్టం రూల్ 9(1) క్రింద నోటీసు)

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 21-10-2022 న రూ. 36,58,14,630.15 (అక్షరములా ముప్పయి ఆరు కోట్ల యాభై ఎనిమిది లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ముప్పయి రూపాయల పదిహేను పైసలు మాత్రమే) తేది 30-09-2022 నాటికి దర్మిలా వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1) M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, 2) శ్రీ మొగ్గా సీతారామయ్య, S/o. ఎం. వెంకటరమణ, 3) శ్రీ గుమ్ముడు రమేష్, S/o. జి. రామునాయుడు, 4) శ్రీ రాజుబాబు పీలా, S/o. పి. సీతారామయ్య, 5) శ్రీమతి మొగ్గా నాగ వరలక్ష్మి, W/o. ఎం. సీతారామయ్య, 6) శ్రీమతి మొగ్గా దాక్షాయని, W/o.ఆర్. సాయి హరీష్, 7) రంపే శ్రీ సాయి హరీష్, S/o.ఆర్. రామకృష్ణ, 8) శ్రీ మొగ్గా గీతా శంకర్, S/o. ఎం. సీతారామయ్య, 9) శ్రీ మొగ్గా సుందర్ శ్యామ్ మనోహర్, S/o. ఎం. సీతారామయ్య, 10) శ్రీమతి మొగ్గా కనకరత్నం W/o.ఎం. మణికంఠ (లేటు) (శ్రీ మొగ్గా మణికంఠ గారు మరణించినందున చట్టబద్ధ వారసురాలు), 11) మాస్టర్ మొగ్గా రాధా మనోహర్, S/o. మొగ్గా మణికంఠ (లేటు) (డైరెక్టర్ అయిన మొగ్గా మణికంఠ గారు మరణించినందున చట్టబద్ద వారసులు) మైనరందున ప్రతినిధిగా తల్లి మొగ్గా కనకరత్నం వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని 13(4) క్రింద తే 13-04-2023 మరియు 03-07-2023 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం వారికి తనఖా పెట్టిన ఈ దిగువ నుదహరించిన స్థిరాస్తిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగ" బహిరంగ వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం, ఫోన్ నెం. 0891-2764421 వద్ద తేది 09-01-2026 (శుక్రవారం) మధ్యాహ్నం 12-00 గంటల నుండి 1-00 గంట వరకు ఈ-వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

ఈ-వేలం తేది: 09-01-2026 శుక్రవారం మధ్యాహ్నం 12-00 గంటల నుండి 1-00 గంట వరకు
వెబ్‌సైట్‌ద్వారా ఈ-వేలం: https://bankeauctions.com

తనఖా ఆస్థి వివరములు	బకాయి మొత్తం (రూ.) 30-11-2025 తేదినాటికి	రిజర్వుధర రూ.	బయానా రూ. (EMD 10%)
స్థిరాస్తి నెం. 1 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ,	51,92,13,427/-	11,17,31,400/-	1,11,73,140/-

రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 311 రు దాఖలు సర్వే నెం. 68/15 రులో చేరిన ఆస్థిలో భాగం య. 0-31 సెంట్లు లేక 1500.4 చ॥గజములు. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2747/2017, తేది 31-07-2017
హద్దులు : తూర్పు : ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : బందం బంగారి, ఉగ్గిన భూలోక గార్లకు చెందిన స్థలం, పడమర : క్లైమాంట్‌కు చెందిన స్థలం, ఉత్తరం:క్లైమాంట్‌కు చెందిన స్థలం
మొత్తం విస్తీర్ణం : య. 0-31 సెంట్లు లేక 1500.4 చ॥గజములు.

స్థిరాస్తి నెం. 2 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, దాఖలు సర్వే నెం. 68/10 రులో చేరిన ఆస్థిలో భాగం య. 0-07 1/2 సెంట్లు లేక 363 చ॥గజములు. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2746/2017, తేది 31-07-2017, **హద్దులు :** తూర్పు : మీ తాలూకా భూమి, దక్షిణం : మీ తాలూకా భూమి, పడమర : మీ తాలూకా భూమి, ఉత్తరం : మీ తాలూకా భూమి.
మొత్తం విస్తీర్ణం : య. 0-07 1/2 సెంట్లు లేక 363 చ॥గజములు.

స్థిరాస్తి నెం. 3 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 309, 311, సర్వే నెం. 68/5, 68/6రుల్లో చేరిన స్థిరాస్థిలో భాగం య. 0-03 1/2 సెంట్లు లేక 169.40 చ॥గజములు. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2745/2017, తేది 31-07-2017, **హద్దులు :** తూర్పు:ఇతరుల భూమి, దక్షిణం:సర్వే నెం. 68/7,10 సైటు, పడమర: సర్వే నెం. 68/4 సైటు, ఉత్తరం : సర్వే నెం. 69/6 సైటు
మొత్తం విస్తీర్ణం : య. 0-03 1/2 సెంట్లు లేక 169.40 చ॥గజములు.

స్థిరాస్తి నెం. 4 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 632, 635, 634, 633 ర్లు దాఖలా సర్వే నెం. 69-2-ఎఫ్ రులో చేరిన ఆస్థిలో భాగం య. 0-05 1/4 సెంట్లున్ను, సర్వే నెం. 69-2-1 రులో చేరిన య. 0.05 1/4 సెంట్లున్ను, సర్వే నెం. 69-2 హెచ్‌లో చేరిన 0-05 1/4 ట్లున్ను, సర్వే నెం. 69-2-జిలో చేరిన య. 0-05 1/4 సెంట్లున్ను వెరశి య. 0-21 సెంట్లున్ను మరియు సర్వే నెం. 69-2-ఎ-1-ఎ-1 రులో య. 0.04 సెంట్లున్ను, సర్వే నెం. 69-2-ఎ-1-ఎ-4 రులో య. 0-04 సెంట్లున్ను, సర్వే నెం. 69-2-ఎ-1-ఎ-3 రులో య. 0-04 సెంట్లున్ను, సర్వే నెం. 69-2-ఎ-1-ఎ-2 రుల య. 0-04 సెంట్లున్ను వెరశి య. 0-16 సెంట్లులో భాగం య. 0-06 1/2 సెంట్లున్ను వెరశి య. 0-27 1/2 సెంట్లు లేక 1331 చ॥గజములు, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 2225/2018, తేది 24-05-2018,
హద్దులు : తూర్పు : గ్రామకంఠం, దక్షిణం : చెరువుగట్టు, పడమర : ఇతరుల సైటు, ఉత్తరం : వాటర్ కెనాల్. **మొత్తం విస్తీర్ణం : య. 0-27 1/2 సెంట్లు లేక 1331 చ॥గజములు.**

స్థిరాస్తి నెం. 5 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 119 దాఖలా, సర్వే నెం. 69/5 రులో భాగమైన య. 0-24 సెంట్లు లేక 1161.6 చ॥గజములు విస్తీర్ణం కలిగిన మెట్టు భూమి.రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2227/2018, తేది 24-05-2018, **హద్దులు :** తూర్పు : అక్కిరెడ్డి పరహాలమ్మ & ఇతరుల భూమి, దక్షిణం : బెందం బంగారి & ఇతరుల సైటు, పడమర : కాలువ, ఉత్తరం మీ తాలూకా భూమి. **మొత్తం విస్తీర్ణం : య. 0-24 సెంట్లు లేక 1161.6 చ॥గజములు.**

స్థిరాస్తి నెం. 6 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 632, 635, 634, 633 ర్లు దాఖలా, సర్వే నెం. 61-12-బి రులో చేరిన య. 0-03 సెంట్లున్ను, సర్వే నెం.61-12-ఎఫ్ రులో చేరిన య. 0-03 సెంట్లున్ను, సర్వే నెం. 61-12-ఇ రులో చేరిన య. 0-02 సెంట్లున్ను, సర్వే నెం. 61-12-డి రులో చేరిన య. 0-02 3/4 సెంట్లున్ను, సర్వే నెం. 61-12-సి రులో చేరిన య. 0-02 3/4 సెంట్లున్ను, సర్వే నెం. 61-12-ఎ-1-ఎ-1 రులో చేరిన య. 0-02 సెంట్లున్ను, సర్వే నెం. 61-12-ఎ-1-ఎ-3 రులో చేరిన య. 0-02 1/4 సెంట్లున్ను, సర్వే నెం. 61-12-ఎ-1-ఎ-2 రులోచేరిన య. 0-02 1/4 ట్లున్ను వెరశి మొత్తం య. 0-20 సెంట్లు లేక 968 చ॥గజములు విస్తీర్ణం కలిగిన భూమి. రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2226/2018, తేది 24-05-2018, **హద్దులు :** తూర్పు : ఇతరుల స్థలం, దక్షిణం : ఇతరుల స్థలం, పడమర : కాలువ, ఉత్తరం : కాలువ.
మొత్తం విస్తీర్ణం : య. 0-20 సెంట్లు లేక 968 చ॥గజములు.

స్థిరాస్తి నెం. 7 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 119 దాఖలా, సర్వే నెం. 69/5 రులో భాగమైన య. 0-24 సెంట్లు లేక 1161.6 చ॥గజములు విస్తీర్ణం కలిగిన మెట్టు భూమి.రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 3243/2018, తేది 24-05-2018, **హద్దులు :** తూర్పు : ఉగ్గిన దేముడు & ఇతరుల సైటు,, దక్షిణం : బెందం బంగారి & ఇతరుల సైటు, పడమర : ఈ రోజున మీరు అక్కిరెడ్డి వెంకటరమణ వగైరాల వలన క్రయం పొందిన భూమి, ఉత్తరం మీ తాలూకా భూమి. **మొత్తం విస్తీర్ణం : య. 0-24 సెంట్లు లేక 1161.6 చ॥గజములు.**

స్థిరాస్తి నెం. 8 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, పట్టా నెం. 158 దాఖలా, సర్వే నెం. 68/14 రు, రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 288/2016, తేది 25-01-2016,
హద్దులు : తూర్పు : ఉగ్గిన భూలోక & ఇతరుల స్థలం, దక్షిణం : బండిబాట & ఇతరుల స్థలం, పడమర : ఉగ్గిన గోవిందరాజు & ఇతరుల స్థలం, ఉత్తరం : ఉగ్గిన గోవిందరాజు & ఇతరుల స్థలం, **మొత్తం విస్తీర్ణం : య. 0-72 సెంట్లు లేక 3484.80 చ॥గజములు.**

స్థిరాస్తి నెం. 9 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం, 1వ ప్రతి సర్వే నెం. 68/11 రులో చేరిన య. 0-13 సెంట్లు లేక 0-052 హెక్టార్లు, 2వ ప్రతి సర్వే నెం. 70/3 రులో చేరిన య. 0-15 సెంట్లు లేదా 0-060 హెక్టార్లు, 3వ ప్రతి సర్వే నెం. 71/2 రులో చేరిన య. 0-54 1/2 సెంట్లు లేదా 0-218 హెక్టార్లు, రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2725/2016, తేది 15-06-2016.

హద్దులు :	1వ ప్రతి	2వ ప్రతి	3వ ప్రతి
తూర్పు :	సక్కా అప్పలనాయుడు & ఇతరుల భూమి	సక్కా అప్పలనాయుడు గారి భూమి	ఉగ్గిన బూలోక, బంధం బంగారి & ఇతరుల భూమి
దక్షిణం :	ఇతరుల భూమి	సత్యం పాత్రుడు గారి భూమి	ఉగ్గిన బూలోక, బంధం బంగారి & ఇతరుల భూమి
పడమర :	ఇతరుల భూమి	ఉగ్గిన గోవిందరాజు & ఇతరుల భూమి	సక్కా అప్పలనాయుడు & ఇతరుల భూమి
ఉత్తరం :	మీ తాలూకా భూమి	బంధం బంగారి గారి భూమి	సత్యం పాత్రుడు & ఇతరుల భూమి
	విస్తీర్ణం : 629.00 చ॥గజములు	విస్తీర్ణం : 726.00 చ॥గజములు	విస్తీర్ణం : 2637.80 చ॥గజములు

మొత్తం విస్తీర్ణం : య. 82 1/2 లేక 3992.80 చ॥గజములు.

స్థిరాస్తి నెం. 10 : M/s. ఎం.ఎస్. రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ యొక్క ఆస్థి. ఈ ఖాళీ స్థలం విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్, పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామ పంచాయితీ, రాజయ్యపేట గ్రామం తాలూకా 3 ప్రతులు. 1వ ప్రతి సర్వే నెం. 68/13 రులో చేరిన య. 0-12 సెంట్లు లేక 0-048 హెక్టార్లు, 2వ ప్రతి సర్వే నెం. 71/4 రులో చేరిన య. 0-15 సెంట్లు లేదా 0-060 హెక్టార్లు, 3వ ప్రతి సర్వే నెం. 71/9 రులో చేరిన య. 0-19, సర్వే నెం. 71/10 రు లో చేరిన య. 0-04 సెంట్లు వెరశి య. 0-23 సెంట్లు లేక 0-092 హెక్టార్లు, రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 2726/2016, తేది 15-06-2016.

హద్దులు :	1వ ప్రతి	2వ ప్రతి	3వ ప్రతి
తూర్పు :	మీ తాలూకా భూమి	బంధం బంగారి గారి భూమి	మా తాలూకా భూమి
దక్షిణం :	ఇతరుల భూమి	ఉగ్గిన సోంబాబు & ఇతరుల భూమి	ఉగ్గిన సోంబాబు & ఇతరుల భూమి
పడమర :	మీ తాలూకా భూమి	మీ తాలూకా భూమి	ఉగ్గిన భూలోక & ఇతురుల భూమి
ఉత్తరం :	మీ తాలూకా భూమి	ఉగ్గిన భూలోక & ఇతరుల భూమి	ఉగ్గిన భూలోక & ఇతరుల భూమి
	విస్తీర్ణం : 580.80 చ॥గజములు	విస్తీర్ణం : 726.00 చ॥గజములు	విస్తీర్ణం : 919.60 + 193.60 చ॥గజములు

మొత్తం విస్తీర్ణం : య. 0-50 సెంట్లు లేక 2420 చ॥గజములు.
పైన తెలిపిన ఐటమ్ నెం. 1 నుండి 10 వరకు ఉన్న మొత్తం 16552.78 చ॥గజములలో సింగిల్ బ్లాక్‌గా నిర్మించడమైనది.

ఆస్థిని తనిఖీ చేసేందుకు తేది & సమయం : తేది 06-01-2026 ఉదయం 11-00 గంటల నుండి 4-00 గంటల వరకు
మరిన్ని వివరములకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ www.vcbl.bank.in "ఈ-ఆక్షన్' లింక్ నందు చూడవచ్చును లేదా అధీకృత అధికారి, పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం, ఫోన్ నెం. 9985852368, 8179439392 నందు బ్యాంకు పని వేళలలో సంప్రదించవచ్చును. రిజర్వు ధరలో 10% బయానా మొత్తంగా ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం, ఖాతా నెం. 008990200000792, IFSC Code: IBKL0031VCB కి తేది 08-01-2026 సాయంత్రం 6-00 గంటల లోపు చెల్లించవలెను.
బ్యాంకుకు తెలిసిన/తెలియనటువంటి బాకీ/టాక్సులు ఏమైనా ఉన్నట్లయితే వేలం ద్వారా కొనుగోలు చేసినవారు చెల్లించవలసి వుంటుంది. ఆ మొత్తాన్ని ఫైనల్ బిడ్‌కు జతచేయబడుతుంది. వేలంలో పాల్గొను వారు రిజర్వుధరపై రూ.10,000/-లు చొప్పున పెంచుతూ బిడ్ చేయవలెను. ఎవరైతే అధిక బిడ్డు (రిజర్వు ధరపైన) ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేస్తారో వారిని సక్సెస్‌ఫుల్ బిడ్డర్‌గా ప్రకటించబడును.
ఈ-ఆక్షన్ ప్రాసెస్ & నియమ నిబంధనలకు సర్వీస్ ప్రొవైడర్, సి-1 ఇండియాను సంప్రదించగలరు.
వెబ్ పోర్టల్ : https://bankeauctions.com (సంప్రదించవలసిన నెం. 9948182222), ఈ-మెయిల్ : dharani.p@c1india.com

తేది: 22-12-2025, విశాఖపట్నం — అధీకృత అధికారి, ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

ఉక్కులో ఒప్పంద కార్మికుడి మృతి
పని ఒత్తిడితోనే అంటున్న కార్మికులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలోని ఆర్ఎంహెచ్‌పీలో మాస్ ఎలక్ట్రికల్స్ అనే కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న వియ్యపు సోమునాయుడు(52) సోమవారం విధుల్లో ఉండగా.. అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే స్టీల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకునేటప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే పని ఒత్తిడి వల్లే సోమునాయుడు మృతిచెందాడని కార్మికులు ఆరోపిస్తున్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడలో ఒక మద్యం దుకాణం వద్ద ఆటోడ్రైవర్ మృతిచెందడం కలకలం రేపింది. ఈ మేరకు న్యూపోర్టు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నెల్లిముక్కుకాలనీకి చెందిన ఆటోడ్రైవర్ పి.శ్రీనివాసరెడ్డి (35) కొద్దిరోజులుగా మద్యానికి బానిసై పనికి వెళ్లడంలేదు. అతని భార్య తేజ కుమారుడితో కలిసి పుట్టింట్లో ఉంటోంది. ఆదివారం రాత్రి పెదగంట్యాడలోని పెంటమాంబ వైన్స్ దుకాణం వద్ద శ్రీనివాసరెడ్డి చనిపోయి ఉన్నట్లు సమాచారం అందడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. న్యూపోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వృద్ధుడు..

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి అగనంపూడి దరి శనివాడ కూడలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అగనంపూడి కొత్తూరుకాలనీకి చెందిన సిరసపల్లి సన్యాసిరావు (70) సోమవారం సైకిల్‌పై ఉక్కునగరంలోని బ్యాంకుకు వెళ్తుండగా.. శనివాడ కూడలి సమీపంలో లారీ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని అగనంపూడి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: వివాహిత మహిళ అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 86వ వార్డు రాసాలమ్మకాలనీలో నివాసముంటున్న రావి వెంకటరమణ, అనూషలు 8 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వెంకటరమణ స్వామి మాల వేసుకోవడంతో ఆదివారం పూజకు వెళ్లి అర్ధరాత్రి తిరిగి ఇంటికివచ్చాడు. అప్పటికే అనూష(28) మంచంపై పడుకొని ఉంది. భార్యను నిద్ర లేపేందుకు ప్రయత్నించగా ప్రతిస్పందన లేకపోవడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అనూష మృతి అనుమానాస్పదంగా ఉండటంతో వెంకటరమణను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. సీఐ మల్లేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఐఎన్ఎస్ సర్కార్స్ కమాండ్'గా కార్తిక్ మూర్తి

సింధియా, న్యూస్‌టుడే: తూర్పు నావికాదళ ముఖ్య కార్యాలయం 'ఐఎన్ఎస్ సర్కార్స్ కమాండ్'గా కమొడోర్ కార్తిక్ మూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం కొనసాగుతున్న కమొడోర్ హ్యాపీమోహన్ నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. కార్తిక్ మూర్తి 1998 జనవరి ఒకటిన భారత నౌకాదళంలో చేరారు. భారత నేవీ యుద్ధనౌకలైన టి80, విపుల్, కుథర్, సాత్పురాలకు కమాండ్‌గా వ్యవహరించారు. ఆయన సేవలకు 2023లో విశిష్ట సేవా పతకం దక్కింది.

బాధ్యతలు స్వీకరిస్తున్న కమొడోర్ కార్తిక్ మూర్తి

చికెన్ ధరలు
(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	118
లైవ్	148	138
డ్రెస్డ్	215	246
స్కిన్‌లెస్	244	256

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE

AP 39 UE 2110, Ashok Leyland Dost 14-2022 Model is for Sale in as is Where is Condition. FRC in Favour Sundaram Finance Ltd. ✆ 94409 09729.

AP 39 UU 1437, TATA Intra V50-2024 Model is for Sale in as is Where is Condition. FRC in Favour Sundaram Finance Ltd. ✆ 94409 09731.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

వైజాగ్, డైమండ్ పార్క్ దగ్గర నెలకు 5-6 లక్షల బిజినెస్ గల రన్నింగ్ రెస్టారెంట్ సామాన్లు అన్ని కలిపి 10 లక్షలు మాత్రమే. Ph: 9849724847, 7799338085

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. ఆయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 9396999669.

REAL ESTATE
LAND FOR SALE
GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187

PLOT FOR SALE
PENDURTHI

PLOT FOR SALE
311 SQ.YDS AT SRI BALAJI DEVELOPERS
VUDA Layout Near PENDURTHY, GORAPALLI, KARAKAVANIPALEM
@19000/- SQ.YD.
Negotiable
✆9030595527

TO LET
GENERAL

3BHK for Rent, East Point Colony, Main Road facing balcony with bird Net, First Flr, No car parking, only 2Wheeler. Contact: 9000249472

JOBS

Computer Data Operator (M/F) with min 1 year exp. in Excel. Job at MVP Sector-1, Visakhapatnam. Email:giri.fomra@gmail.com ✆ 93902 07565, 99482 05000.

Service Engineers/ Sales Coordinators (Females) / ITI-Fitter & Electricians with 5 Years Exp. in Pumps/ Motors/ Panels for Vizag & Hyderabad Branch. WhatsApp Resume and Contact Later. Cell No: 9444391787.

WANTED male marketing staff, Class room Incharges and female telecallers qualification any Degree, Age limit: 25 to 45 years, salary upto : 20,000/- working location: Master minds college Vizag. Contact: 8008557071, 9248722267.

Wanted Insurance Advisors for a Reputed Insurance Company Unemployees, Retired, Housewives & Others. ✆ 9652530409.

Wanted Teacher English to Teach 6th to 10th Rockdale School Near R&B Bus Stop Marripalem, Vuda Layout, Ph: 9704920595.

మీ ఆఫీస్/ఫ్యాక్టరీ కొరకు సెక్యూర్టీ, హౌస్‌కీపింగ్ స్టాఫ్ or కాంట్రాక్ట్ లేబర్ కొరకు. 9603722786. www.arabiaconsultancyservices.com

గాజువాక, గోపాలపట్నం షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం : 18,000. Ph: 9154296343, 9154296345.

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370

డైరెక్ట్ కంపెనీ రిక్రూట్‌మెంట్ విశాఖలో ఉన్న కార్పొరేట్ సంస్థలోనికి గాజువాక, అనకాపల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం ఈ చుట్టు ప్రక్క వాళ్లకు మాత్రమే. ✆ 9985711158, 7293119999

పరవాడ అచ్యుతాపురం దువ్వాడ ఆటోనగర్ కంపెనీల్లో పని చేయుటకు ఎనీ క్వాలిఫికేషన్ సూపర్‌వైజర్స్ స్టోర్, సెక్యూరిటీ ✆ 8341177761/ 9063222817.

NAD లో గల జెరాక్స్ మరియు డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ M/F కావలెను. సంప్ర॥ ✆ 9392636527.

షీలానగర్ ఫంక్షన్ హాల్‌లో పనిచేయుటకు Watchman (భార్యభర్తలు) మరియు రూమ్ బాయ్స్ వెంటనే కావలెను. వారికి వసతి సౌకర్యం కల్పించబడును. సంప్రదించండి: ✆ 9848191882.

SECURITY GUARDS

సెక్యూరిటిగార్డులు కావలెను. (పురుషులు మాత్రమే). వైజాగ్ టౌన్ కొత్తరోడ్ ఏరియాలో పనిచేయుటకు. జీతము: 15,000/- చేతికి. 8 గం॥ డ్యూటి. ఇతర సదుపాయాలు కలవు. 7032805282/ 9963157250.

రామ టాకీస్, ఎండాడ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: రూ.15,000/-. Contact Cell: 73967 46222, 97051 56333.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2: **అవతార్ ఫైర్ అండ్ యాష్**

నేడు వినియోగదారుల సదస్సు

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పరవాడ మండలం వాడచీపురుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ తెలిపారు. డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం, చట్టాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై సదస్సు ఉంటుందని, వినియోగదారులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: గొల్లనారాయణపురం ప్రధాన కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం బెడద వెంటాడుతోంది. **-నారాయణరావు** ✓: కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. **-అప్పలనాయుడు, ఏఎంహెచ్‌వో, జోన్-8**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడలోని ఎర్రకోనాంకు సమీపంలో ఉన్న పార్కు అధ్వానంగా తయారైంది. పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో నిరుపయోగంగా ఉంది. **-శ్రీనివాస్, పరవాడ** ✓: పార్కును త్వరలో శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. **-సిరిపురపు అప్పలనాయుడు, సర్పంచి, పరవాడ**

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. **-ఆర్.చంద్రశేఖర్, సాయినగర్ కాలనీ, సబ్బవరం** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-పి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

?: సబ్బవరం దుర్గమాంబ ఆలయం నుంచి పాత సినిమాహాలు వరకు ఉన్న మురుగునీటి కాలువలు పూడికతో నిండిపోయి దుర్వాసన భరించలేకపోతున్నాం. **-టి.పరదేశి, సబ్బవరం** ✓: వెంటనే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **-పి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ చాణక్యనగర్‌లో 11కేవీ ఎల్ఎన్ఆర్/44/1ఎ స్తంభానికి ఉన్న వీధిదీపం నెల రోజులుగా వెలగడం లేదు. **-రౌతు శివ కుమార్, చాణక్యనగర్** ✓: మీ ప్రాంతంలో వెలగని వీధిదీపానికి త్వరలో మరమ్మతు చేయిస్తాం. **-ప్రసాద్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 97వ వార్డు**

స్పందనకు వందనం

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి కూడలిలో మురుగు నిలిచిపోయి దుర్గంధంతో పాదచారులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీన 'ఈనాడు'లో 'పెందుర్తి కూడలిలో దుర్గంధం బెడద' శీర్షికన వెలువడిన కథనానికి ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం బీఆర్టీఎస్ రహదారిలోని డక్టుల్లో పూడికలు తొలగించి మురుగు సమస్యకు పరిష్కారం చూపడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆటల్లో అదరహో..

- క్రీడల్లో సర్కారు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ
- జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాల సాధన

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే

పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. పాఠశాల మైదానాన్ని సద్వినియోగం చేసుకుని ఆటల్లో అదరహో అనిపించుకుంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు, పీడీలు ఎం.వి.నాగేశ్వరరావు, లక్ష్మి పర్యవేక్షణలో క్రీడా సాధన చేసి పతకాల పంట పండిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో, థాంగ్‌టా పోటీల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతల మనోగతం వారి మాటల్లోనే.

■ మా స్వగ్రామం తాళ్లపాలెం సమీప గోకువానిపాలెం. 8వతరగతి చదువుతున్నా. తండ్రి సన్యాసి తాపీమేస్త్రి. తల్లి లక్ష్మి టైలరింగ్ చేస్తారు. మూడేళ్లుగా ఖోఖో సాధన చేస్తున్నా. ఇటీవల ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమస్థానం సాధించి వచ్చేనెల 16న రాజస్థాన్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఎన్టీపీసీ పోటీల్లో రెండు పర్యాయాలు ఖోఖోలో ప్రథమస్థానం సాధించా. జాతీయస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని నిత్యం సాధన చేస్తున్నా. **-జి.మనోహర్‌నాయుడు**

■ చదువుతో పాటు క్రీడలంటే ఇష్టం. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పదోతరగతి చదువుతూ ఆటల్లోనూ ప్రతిభ చాటుతున్నా. తండ్రి లోవరాజు కలాసీ. తల్లి వరలక్ష్మి గృహిణి. స్వగ్రామం రేబాక. రెండేళ్లుగా క్రీడల్లో మెలకువలు నేర్చుకుంటున్నా. ఇటీవల థాంగ్‌టా రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించి వచ్చే నెల 15న దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఎన్టీపీసీ వాలీబాల్, 200 మీటర్ల పరుగు, 4 ఇంటు 100 రిలే పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నా. **-ఎస్.చరణ్ తేజ్**

■ క్రీడలంటే బాల్యం నుంచి ఆసక్తి. స్వగ్రామం లంకెలపాలెం. నాలుగేళ్లుగా పీడీల పర్యవేక్షణలో ప్రతిరోజు గంటపాటు సాధన చేస్తున్నా. తండ్రి అశోక్‌కుమార్ ఆటోడ్రైవర్. తల్లి ధనలక్ష్మి గృహిణి. ఎన్టీపీసీ 800 మీటర్ల పరుగుపోటీల్లో ప్రథమస్థానం, ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి 1500 మీటర్ల పోటీలో తృతీయస్థానం, జిల్లా, మండలస్థాయి కబడ్డీ పోటీల్లో రాణించి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఎన్టీపీసీ కబడ్డీ క్రీడలో రెండుసార్లు ప్రథమ స్థానం, 200మీటర్ల పరుగులో ప్రథమస్థానం సొంతం చేసుకున్నా. **-ఆర్.అఖిల్**

■ మాది తాళ్లపాలెం సమీప మూసీపేట. తండ్రి రాము కూలీ. తల్లి అప్పలనర్స గృహిణి. మూడేళ్లుగా క్రీడాసాధన చేస్తున్నా. 8వతరగతి చదువుతూ క్రీడాపోటీల్లోనూ ఉత్సాహంగా పాల్గొంటున్నా. ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో లంకెలపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమస్థానం సాధించి వచ్చే నెలలో రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఎన్టీపీసీ ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానం సాధించా. ఖోఖో క్రీడలో మున్ముందు మరింత గుర్తింపు తెచ్చుకుంటా. **-ఎం.చరణ్**

ప్రతిభ చాటారు.. బహుమానం పొందారు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం పెందుర్తిలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీ జరిగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని వివిధ విభాగాల్లో అడిగిన ప్రశ్నలకు తెలివిగా సమాధానాలిచ్చారు. విద్యార్థులు పి.వర్షిణి (ప్రథమ), ఎన్.తేజేశ్వరి (ద్వితీయ), ఎన్.జ్ఞానేశ్వరి (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయిని చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు

వేంకటాద్రిపై ధనుర్మాస వైభోగం

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం తిరుప్పావై సేవాకాలం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. వేంకటేశ్వరస్వామి, ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో ధూపదీప సేవలు జరిపారు. తిరుప్పావై సేవాకాలం నిర్వహించి ఏడవ పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పారాయణం చేశారు.

పూజలందుకున్న స్వామివారు

ప్రత్యేక అలంకరణలో గోదాదేవి

మహాసభలు విజయవంతం చేయాలి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్న సీఐటీయూ 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు అన్నారు. ఇందుకు సంబంధించిన కళాజాతాను సోమవారం లంకెలపాలెంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సభలకు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 2వేల మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సభలలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతారన్నారు. అనంతరం ప్రచార జాతా ఫార్మాసిటీ, తానాం, పరవాడ మీదుగా ఎన్టీపీసీ వరకు సాగింది. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు గనిశెట్టి సత్యనారాయణ, వెంకటరావు పాల్గొన్నారు.

పెందుర్తి బీఆర్టీఎస్‌లో ట్రాఫిక్ తిప్పలు

బారులు తీరిన వాహనాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో ట్రాఫిక్ తిప్పలు తీవ్రమవుతున్నాయి. సంక్రాంతి పండగ రోజులు కావడంతో మార్కెట్‌కు వచ్చే వారి సంఖ్య పెరిగింది. దీనికి తోడు నగరం నుంచి అరకు వెళ్లే పర్యాటక వాహనాలు, విద్యాలయాల బస్సులతో పాటు వ్యక్తిగత వాహనాల రాకపోకలు విస్తృతమయ్యాయి. సోమవారం సాయంత్రం పెందుర్తి పాత ఆసుపత్రి నుంచి కూడలి వరకు పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ రద్దీలో అంబులెన్సులతో పాటు బడి బస్సులు, కళాశాలల బస్సులు కూడా ఉండడంతో ఇబ్బందులు తప్పలేదు. పెందుర్తి ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీవ్రంగా శ్రమించారు.

కార్మికశాఖ అధికారి తనిఖీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో సోమవారం వివిధ హోటళ్లను చోడవరం సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టకూడదని సూచించారు. తప్పని సరిగా కార్మిక వేతన చట్టాన్ని అనుసరించి వేతనాలు చెల్లించాలన్నారు. సీడ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సూచన మేరకు బాటజంగాలపాలెంలో సీసీరోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ.7.50లక్షలు మంజూరైంది. ఈ మేరకు సర్పంచి పడాల వెంకటరమణ సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులపై మరింత అప్రమత్తత అవసరం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సంబంధిత కేసులపై మరింత అప్రమత్తంగా ఉండాలని నగర డీసీపీ-2 మేరీ ప్రశాంతి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం ఆమె పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ కె.వి.సతీశ్‌కుమార్ నేతృత్వంలో ఎస్ఐలు, సిబ్బంది ఆమెకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె ఈ ఏడాది కేసులపై సమీక్ష నిర్వహించారు. రికార్డులను తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. రౌడీషీటర్లపై నిత్యం నిఘా ఉంచడంతో పాటు స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ పృథ్వీతేజ పాల్గొన్నారు.

డీసీపీ-2 మేరీ ప్రశాంతికి పోలీసు సిబ్బంది డ్యూటీ చార్టు గురించి వివరిస్తున్న సీఐ సతీశ్‌కుమార్

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన మంత్రవాది వెంకట సునంద సోమవారం రూ.5 లక్షలు విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. సుసర్ల సీతామనోహరి, మండా సుబ్బమ్మ పేరిట క్షీరాబ్ది ద్వాదశి నాడు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని కోరారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు.

పంచాయతీలు ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో పద్మజ

సబ్బవరం, న్యూస్‌టుడే: వనరులున్న పంచాయతీలలో ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలని సబ్బవరం ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం గ్రామ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధిత వ్యక్తులతో దరఖాస్తులు చేయించాలన్నారు. మండల వార్డు సచివాలయాధికారి ఎం.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

మురుగు సమస్య పరిష్కరించరూ..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం సాయినగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి తర్వాత విస్మరించారు. దాంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని సాయినగర్ కాలనీకి చెందిన బొబ్బరి లక్ష్మి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీడీవో పి.పద్మజకు సోమవారం వినతిపత్రం అందించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు చోరీ కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు వెస్ట్ సబ్ డివిజన్ నేర విభాగం సీఐ ఎం.చంద్రమౌళి తెలిపారు. ఈ మేరకు సోమవారం విలేకరులకు వెల్లడించిన వివరాలిలా.. ఈ నెల 18న పెందుర్తి మండలం సరిపల్లి గ్రామానికి చెందిన జిన్నాల మౌనిక.. తన టీ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తి రూ.3వేల నగదు, రూ.18వేల విలువైన సిగరెట్లు చోరీ చేసినట్లు ఫిర్యాదు చేశారు. అలాగే జీవీఎంసీ 98వ వార్డు సింహాచలనగర్ ప్రాంతానికి చెందిన అలమండ వరలక్ష్మి.. పాత గోశాల కూడలి సమీపంలో పార్కింగ్ చేసిన తన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు ఈనెల 17న ఫిర్యాదు చేశారు. ఎస్ఐ డి.సూరిబాబు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సరిపల్లి గ్రామానికి చెందిన దెందేటి పరమేశ్ (21), బత్తిన తరుణ్ (19) నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. వారి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసులను ఛేదించిన అధికారులను, సిబ్బందిని అభినందించారు.

నిత్యాన్నదాన పథకానికి చేయూత

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఆరిపాక గ్రామానికి చెందిన రావడ రవికుమార్, అనురాధ దంపతులు రూ.53,786 విరాళాన్ని సోమవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో చక్రధరరావు

ఫార్మా వ్యర్థాలు బయట వేస్తే కఠిన చర్యలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి తదితర కొండ ప్రాంతాల్లో... ఫార్మా తదితర పారిశ్రామిక వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) ఈఈ ముకుందరావు హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు కొంతకాలంగా రాత్రి వేళ లారీలు తదితర వాహనాలపై పారిశ్రామిక వ్యర్థాలు తీసుకొచ్చి ఈ.భోనంగి కొండ ప్రాంతంలో పడేస్తున్నారు. తర్వాత నిప్పు పెట్టి వెళ్లిపోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'పారిశ్రామిక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన కథనానికి పీసీబీ ఈఈ స్పందించి సోమవారం సంబంధిత ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాలను పరిశీలించారు. వాటిని జేసీబీ సహాయంతో తొలగించి లోయ ప్రదేశంలో వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఎవరూ ఇక్కడ వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఏపీఐఐసీ అధికారులతో మాట్లాడి చెక్‌పోస్టు, ప్రత్యేక నిఘా పెడతామన్నారు. ఈప్రాంతంలోకి లారీలు వెళ్లకుండా కంచె నిర్మించి ట్రెంచ్ తవ్విస్తామన్నారు. వ్యర్థాలు బయటకు రాకుండా రాంకీ చెక్‌పోస్టులను పటిష్ఠం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీబీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వ్యర్థాలను పరిశీలిస్తున్న పీసీబీ ఈఈ ముకుందరావు

విద్యాలయాల్లో ఘనంగా గణిత దినోత్సవం

పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందించిన అతిథులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

★ పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో చేపట్టిన వేడుకలకు గీతం డీమ్డ్ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ ఎల్ చక్రవర్తి అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు పలు గణిత నమూనాలను ప్రదర్శించారు. మెరుగైన వాటికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ★ సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన గణిత నమూనాల ప్రదర్శనకు పీఎంపాలెం బిట్స్ కళాశాల ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.జయరంగారావు అతిథిగా విచ్చేశారు. విద్యార్థులు గణిత నమూనాలు ప్రదర్శించగా ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు అందించారు. ★ సుజాతనగర్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో విద్యార్థులు గణిత నమూనాల ప్రదర్శన, నృత్యాలు, ఆటపాటలతో సందడి చేశారు. ప్రతిభ చాటిన వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో..

ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో..

లంకెలపాలెం హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు తదితరులు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తీర్చిదిద్దిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ★ ఇస్లాంపేట జడ్పీ హైస్కూల్లో ఈ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌కు ఇష్టమైన సంఖ్య 1729 ఆకృతిలో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనతో పాటు ఇతర ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. గణిత నమూనాలను కొందరు ముగ్గుల రూపంలో తీర్చిదిద్దారు.

ఆర్.ఆర్.వెంకటాపురం (వేపగుంట), న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఆళ్వార్‌దాస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ నమూనాలు ప్రదర్శించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు తీర్చిదిద్దిన గణిత నమూనాలు

ఇస్లాంపేట పాఠశాలలో 1729 ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

తీరప్రాంతంలో వసతుల కల్పనకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీర ప్రాంతంలో వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి కె.మనోరమ పేర్కొన్నారు. పర్యాటక తీరప్రాంతాల్లో వసతులేవీ శీర్షికన సోమవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి ఆమె స్పందించారు. ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం తీర ప్రాంతాల వద్ద మౌలిక వసతుల ఏర్పాటు కోసం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ఇటీవల అనకాపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరం వద్ద బీచ్‌రోడ్డు నుంచి ఉప్పుటేరు వరకు రహదారి నిర్మాణం, ఉప్పుటేరుపై వంతెన నిర్మాణానికి డీపీఆర్ సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు ఆమె పేర్కొన్నారు.

ఎస్ఐల బదిలీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 9 మంది ఎస్.ఐ.లను బదిలీ చేస్తూ సీపీ శంఖబ్రతబాగ్చీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆశ్రమానికి నిరాశ్రయురాలి అప్పగింత

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో ఆశ్రయం లేకుండా అనాథగా సంచరిస్తున్న సబ్బవరపు గంగాభవాని (65) అనే వృద్ధురాలిని పెందుర్తి పోలీసులు సోమవారం వృద్ధాశ్రమంలో చేర్పించారు. రాంపురం గ్రామానికి చెందిన మహిళా పోలీసు బి.ప్రతిభ విధుల్లో భాగంగా పరిశీలిస్తుండగా.. చలిలో గంగాభవాని ఆరుబయట ఉండటాన్ని గమనించి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో ఆమెకు ఆశ్రయం కల్పించారు.

వృద్ధురాలిని ఆశ్రమ నిర్వాహకులకు అప్పగిస్తున్న పోలీసులు

పశువులకు ఉచిత వైద్య సేవలు

పశువుల పెంపకందారులకు మందులు అందిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గాలిభీమవరంలో పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి శాఖల సౌజన్యంతో సోమవారం ఉచిత పశువైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచి గొర్లె రాజేష్ దీన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో లేగదూడలకు నట్టల నివారణ మందులిచ్చారు. ఇతర చికిత్సలు చేశారు. ఎంపీటీసీ సభ్యులు బొండా శేషుకుమారి, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయాలకు కమిషనర్ల నియామకం

వేపగుంట, న్యూస్‌టుడే: నియోజకవర్గాల వారీగా జోన్‌లను విభజించిన తరువాత కొన్ని జోన్‌లకు ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్లుగా కొందరు అధికారులు పని చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి ఇన్‌ఛార్జి కమిషనర్ల పాలనకు స్వస్తి చెప్పి పూర్తిస్థాయి జోనల్ కమిషనర్లను నియమిస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ ప్రకటన విడుదల చేశారు. దీంతో గత రెండు నెలలుగా జోన్-8కు ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శంకర్రావుకు పెందుర్తి నియోజకవర్గ జోనల్ కార్యాలయం-1గా ఇక్కడి జోనల్ కార్యాలయానికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. పశ్చిమ నియోజకవర్గంలో పనిచేసిన హైమావతిని పూర్తి స్థాయి జోనల్ కమిషనర్‌గా నియమించారు. హైమావతి ప్రస్తుతం ప్రసూతి సెలవులో ఉండడంతో ఉత్తర నియోజకవర్గ జోనల్‌కార్యాలయ కమిషనర్‌గా ఉన్న రాము ఇక్కడ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. మరోవైపు పెందుర్తి నియోజకవర్గ జోన్-2 అగనంపూడి కమిషనర్‌గా ప్రధాన కార్యాలయంలో డీపీవోగా పనిచేస్తున్న మనీషా త్రిపాఠిని నియమించారు.

పీజీఆర్ఎస్‌లో వినతుల స్వీకరణ

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ శంకర్రావు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్‌కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం జరిగింది. జెడ్సీ శంకర్రావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, ఆర్.వో. నాయుడు, ఏఈ రాజశేఖర్, టీపీవో గోపన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగతోత్సవం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవలోని విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలను రాష్ట్ర మాజీ డీజీపీ సాంబశివరావు ప్రారంభించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధి నర్రా సురేశ్, కళాశాల వ్యవస్థాపక ఛైర్మన్ జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రాంగణంలో మొక్క నాటుతున్న సాంబశివరావు

(c) eenadu

క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' ప్రారంభోత్సవంలో వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

టాస్ వేస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

ఏఎంసీ మైదానంలో జరుగుతున్న మ్యాచ్

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే ఉత్తమంగా ఎదుగుతారని వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ అన్నారు. 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్ర వైద్య కళాశాల మైదానంలో 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025' క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో 1050 జట్లు తెలుగు రాష్ట్రాల్లో పాల్గొంటున్నాయంటే టోర్నీకి ఉన్న క్రేజ్ ఎటువంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. క్రీడాకారులు ఆడేందుకు సమయం, శక్తి ఉన్నప్పుడు చక్కగా వినియోగించుకోవాలని అన్నారు. అప్పుడే అద్భుతమైన క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. తాను కూడా స్వతహాగా క్రికెట్ క్రీడాకారుడినేనని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో క్రికెట్ బాగా ఆడేవాడినన్నారు. అయితే ఉద్యోగ రీత్యా ప్రస్తుతం ఆడేందుకు సమయం దొరకడం లేదన్నారు. క్రికెట్‌లో గతం కన్నా ఇప్పుడు క్రీడాకారులకు అవకాశాలు మెరుగయ్యాయని, ఇక్కడ ఆడే క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు.

■ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడలలో ప్రత్యేకతను చాటుతున్నారు. తాము సామాజిక బాధ్యతలో భాగంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ సంస్థల్లో విద్యార్థులకు చదువు కన్నా ముందుగా యోగాతో ప్రారంభిస్తామన్నారు. క్రీడలు ఆడేవారు జీవితాన్ని అర్థం చేసుకోగలుగుతారని, తద్వారా ఆటుపోట్లను ఎదుర్కోగలరన్నారు.

■ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ బ్రాంచ్ హెడ్ వి.రాఘవేంద్ర మాట్లాడుతూ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలని, అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలన్నారు.

■ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విశాఖ బ్రాంచిల అకడమిక్ డైరెక్టర్ పి.మస్తాన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు అనువుగా 'ఈనాడు' నిర్వహిస్తున్న ఈ పోటీలు అభినందనీయమన్నారు. క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యం, ఆనందం కలుగుతుందన్నారు. పోటీల నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

బౌలింగ్ చేస్తున్న తేజ్‌భరత్

■ 'ఈనాడు' విశాఖ యూనిట్ మేనేజరు కె.వి.రామారావు మాట్లాడుతూ ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు 15వ ఏడాది నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ పోటీలు లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యాయన్నారు. ఇదే టోర్నీలో విశాఖ నుంచి ఆడిన నితీష్‌కుమార్‌రెడ్డి, కె.ఎస్.భరత్‌లు దేశానికి ప్రాతినిధ్యం వహించారన్నారు. వారితో పాటు అవినాష్, సత్యనారాయణరాజు, అయ్యప్ప వంటి క్రీడాకారులు ఐపీఎల్‌లో ఆడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆడుతున్న వారంతా ఆ స్థాయికి ఎదగాలని కోరారు. ప్రస్తుత టోర్నీలో తెలుగు రాష్ట్రాల్లో 1050 జట్లకుపైగా పాల్గొంటున్నాయని, సీనియర్, జూనియర్ విభాగాల్లో పోటీలు చేపడుతున్నామన్నారు. ఈసారి మహిళలకు కూడా ప్రత్యేకంగా పోటీలు ఏర్పాటు చేశామన్నారు. **టోర్నీ విజేతకు రూ.లక్ష, రన్నరప్‌కు రూ.50వేల నగదు బహుమతులతో పాటు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌కు ద్విచక్ర వాహనాలు అందజేయనున్నామన్నారు. జిల్లా స్థాయి విజేతలకు నగదు బహుమతులు సైతం ఉంటాయన్నారు.** టోర్నీకి స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్న ధనిక్ భారత్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ, సీఎంఆర్ (గ్రూప్స్), కేఎల్ యూనివర్సిటీ, నెక్, డాల్ఫిన్ డయాగ్నోస్టిక్స్, మైదానం సమకూర్చిన ఆంధ్ర వైద్య కళాశాల, అంపైర్లు, స్కోరర్లను పంపిన జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులకు, యాజమాన్యాలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

■ సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ 'ఈనాడు'తో తమ సంస్థ అనుబంధం నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోందన్నారు. ఈ పోటీల నిర్వహణతో 'ఈనాడు' క్రీడాకారుల్లో ఉత్సాహం కలిగిస్తోందన్నారు. ఇక్కడ ఆడిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నారంటే ఈ పోటీలకు క్రీడాకారుల నుంచి ఎంత ఆదరణుందో అర్థమవుతోందన్నారు.

ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

సాహిద్ (4 వికెట్లు, 36 పరుగులు నాటౌట్)

■ 7 వికెట్ల తేడాతో గెలుపొందిన అవంతి ఇంజినీరింగ్ జట్టు ...

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా (ఏయూ) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా జట్టు బ్యాటింగ్ చేసింది. 9.4 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 7.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. ఈ జట్టులో **ఎండీ సాహిద్ 36 (4×4) పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.**

■ సాంకేతిక విద్యాపరిషత్ జట్టు గెలుపు

సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్, టి.సుబ్బరామిరెడ్డి అండ్ టి.బలరామకృష్ణ డిగ్రీ కాలేజ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సాంకేతిక విద్యాపరిషత్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది. ఈ జట్టులో సుమంత్ 39, ఉదయ్ 26 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్‌కు దిగిన టి.సుబ్బరామిరెడ్డి అండ్ టి.బలరామకృష్ణ డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 64 పరుగులే చేసింది. సాంకేతిక విద్యాపరిషత్ జట్టు బౌలరు దుర్గాప్రసాద్ 3 వికెట్లు తీశాడు.

విజయం సాధించిన అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు

గెలుపొందిన సాంకేతిక విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కాలేజ్ జట్టు

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
NECC
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ETV ఆంధ్ర ప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

★ **నేటి మ్యాచ్‌లు (23-12-25):** ★ **ఉదయం 8 గంటలకు:** గీతం కాలేజ్ (రుషికొండ) × ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గోపాలపట్నం). ★ **ఉదయం 10 గంటలకు:** ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (విశాఖ) × బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ). ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (దువ్వాడ) × గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ).

★ **రేపటి మ్యాచ్‌లు (24-12-25):** ★ **ఉదయం 8 గంటలకు:** విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ) × శ్రీకశ్యప్ డిగ్రీ కళాశాల (విశాఖ). ★ **ఉదయం 10 గంటలకు:** ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్(విశాఖ) × వీడీఏ డిగ్రీ కాలేజ్ (న్యూ గాజువాక). ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × ఆదిత్య డిగ్రీ కాలేజ్ (అనకాపల్లి).

ఏడు రోజుల్లో డ్వాక్రా బజార్‌లో రూ.9.73కోట్ల విక్రయాలు

కళాకారుల సాంస్కృతిక కార్యక్రమం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న 'సరస్' అఖిల భారత డ్వాక్రా బజార్‌కు విశాఖ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు నగర ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ఈ నెల 15న ప్రదర్శన ప్రారంభించగా 21వ తేదీ నాటికి రూ. 9,73,97,900 అమ్మకాలు జరిగాయి. ఒక్క ఆదివారం నాడే రూ. 2,22,79,900 విక్రయాలు జరగగా, శనివారం రూ. 1,93,83,300 అమ్ముడయ్యాయని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు లక్ష్మీపతి సోమవారం సాయంత్రం డ్వాక్రా బజార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. విక్రయాలలో 85శాతం డిజిటల్ పేమెంట్ జరిగిందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 550మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు 266 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్వాక్రా బజార్‌లో సందర్శకుల సందడి

పోలీసు పీజీఆర్ఎస్‌కు 120 ఫిర్యాదులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సూర్యబాగ్ వద్దనున్న నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 120 ఫిర్యాదులు వచ్చాయి. సీపీ శంఖబ్రతబాగ్చీ బాధితుల సమస్యలను విన్నారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూవివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసాలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి.

బాధితుల సమస్యలు వింటున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ఉద్యోగాల పేరుతో మోసం కేసులో జైలు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో నిందితులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన రెడ్డి గౌతమ్(45), ఇల్లంటి లోచిని(34) దంపతులు విజయవాడ పటమటలో నివసించే వారు. రాజకీయ నాయకులతో దిగిన ఫోటోలు చూపించి .. వివిధ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రజలను నమ్మించేవారు. 2020, సెప్టెంబరులో సత్యనారాయపురానికి చెందిన ఇద్దరి నుంచి రెండు దఫాలుగా రూ.4 లక్షలు వసూలు చేశారు. తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. వారు ఉద్యోగంలో చేరేందుకు వెళ్లగా .. అది నకిలీదని తేలింది. బాధితులు.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కె.జి.వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి భార్యాభర్తలను అరెస్టు చేశారు. విచారణలో వారిపై నేరం రుజువుకావడంతో నిందితులకు రెండు కేసుల్లో.. ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.8వేల జరిమానా విధిస్తూ విజయవాడ మూడో అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.కె.రహనా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ ఎం.డి.సిద్దిక్ అహ్మద్ వాదించారు. సీఎంఎస్ సీఐ జగదీశ్వరరావు, సత్యనారాయణపురం సీఐ లక్ష్మీనారాయణ, అప్పటి ఎస్సై సత్యనారాయణ పర్యవేక్షణలో పది మంది సాక్షులను విచారించారు.

పెసా ఉత్సవాలకు సర్వం సిద్ధం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పెసా-1996 చట్టం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23, 24 తేదీల్లో విశాఖపట్నం వేదికగా పెసా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ జాయింట్ కార్యదర్శి ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ వెల్లడించారు. సోమవారం సాయంత్రం అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఉత్సవాల్లో 10 రాష్ట్రాలకు చెందిన 1500 క్రీడాకారులు పాల్గొంటారన్నారు. వారి భాగస్వామ్యంతో కబడ్డీ, విలువిద్య (ఆర్చరీ) పోటీలతో పాటు గిరిజన సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 23వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్కేబీచ్ రోడ్డులో 10కే పెసా రన్, 9 గంటలకు పోర్టు ఇండోర్ స్టేడియంలో కబడ్డీ సెమీఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. 10 గంటల నుంచి క్రికెట్ మైదానంలో మహిళలు, పురుషులకు విలువిద్య పోటీలు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి డెమో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. 24వ తేదీ 11 గంటల నుంచి పోర్టు కళావాణి ఆడిటోరియంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పెసా ఉత్సవాల మస్కట్ కృష్ణజింక, పెసా రన్ టీ షర్టులు, టోపీలను ఆవిష్కరించారు.

10కె రన్ టీషర్టులను ఆవిష్కరిస్తున్న ఏపీ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ జాయింట్ కార్యదర్శి ముక్తా శేఖర్

అయ్యవారి వైభోగం.. అమ్మవారి అనుగ్రహం

సింహగిరిపై శోభాయమానంగా అధ్యయనోత్సవాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై అప్పన్న స్వామి దేవాలయంలో అధ్యయనోత్సవాల ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. ఉత్సవాల్లో భాగంగా అయ్యవారి సేవ, అమ్మవారి సేవలు శోభాయమానంగా జరిగాయి. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకిలో అధిష్ఠింపజేశారు. పండితుల వేద పారాయణలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ వయ్యారి నడకలతో ఆలయ బేడామండపంలో దేవతామూర్తుల తిరువీధి నిర్వహించారు. ఆండాళ్ సన్నిధి వద్ద స్వామి, అమ్మవార్ల పూలదండలు మార్చి తాంబూలం నివేదించారు. ఆలయానికి విచ్చేసిన ఉత్తరాది పర్యాటకులు తిరువీధిలో పాల్గొని స్వామిని నృత్యాలతో కొలిచారు. తొలుత అమ్మవారి సేవలో భాగంగా గోదాదేవి అమ్మవారి తిరువీధి కనులపండువగా జరిగింది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావై పాశుర విన్నపం జరిగింది.

పల్లకిలో ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

ప్రత్యేక అలంకరణలో గోదాదేవి అమ్మవారు

తిరువీధిలో నృత్యం చేస్తూ స్వామిని కొలుస్తున్న ఉత్తరాదికి చెందిన భక్తులు

జాతీయ ప్రవేశ పరీక్షల్లో సత్తాచాటాలి

తగరపువలస, న్యూస్‌టుడే: జాతీయస్థాయి ఇంజినీరింగ్, వైద్య ప్రవేశ పరీక్షలైన జేఈఈ, నీట్‌లలో రాష్ట్ర విద్యార్థులు సత్తాచాటాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. తగరపువలస జాతీయరహదారిలోని తాళ్లవలస తిరుమల ఐఐటీ, మెడికల్ అకాడమీలో సోమవారం జరిగిన ప్రతిభావంతుల సత్కార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తిరుమల విద్యా సంస్థల్లో చదువుతున్న తెలుగు రాష్ట్రాల విద్యార్థులు జాతీయస్థాయిలో మంచి ఫలితాలను సాధిస్తుండడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శనంలో ప్రణాళికాబద్ధంగా చదివితే అత్యుత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఎలాంటి ఒత్తిడిలేకుండా సమయపాలన పాటిస్తే విజయాలను అందుకోవచ్చన్నారు. తిరుమల అకాడమీలో చదివి ఐఐటీ, ఎన్ఐటీలలో సీట్లు పొందిన 170 మందిని, నీట్‌లో ర్యాంకుల పొంది ఎంబీబీఎస్ కోర్సుల్లో చేరిన 34 మందిని సత్కరించారు. కార్యక్రమంలో తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరులమరావు, డైరెక్టర్లు మృత్యుంజయరావు, కె.సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులను సత్కరిస్తున్న ఎంపీ శ్రీభరత్, చిత్రంలో తిరుమల విద్యా సంస్థ ఛైర్మన్ తిరుమలరావు, డైరెక్టర్

అరకు వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: కేకే లైన్‌లో భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో పలు రైళ్ల గమ్యాలు కుదించడంతో పాటు కుదించిన చోట నుంచే బయలుదేరేలా మార్పు చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ నెల 23, 27, జనవరి 3, 5 తేదీల్లో విశాఖ-కిరండూల్ (58501) రైలు అరకులో నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో తిరుగు ప్రయాణం అరకు నుంచి బయలుదేరేలా మార్పు చేసినట్లు వెల్లడించారు.

ఐటీహిల్స్‌లో త్వరితగతిన మౌలిక సౌకర్యాలు కల్పించాలి

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ఐటీహిల్స్ ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన రహదారులు, కాలువలు, విద్యుత్తు దీపాలు, బ్యూటిఫికేషన్ వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఐటీహిల్స్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై సోమవారం ఏపీఐఐసీ ఇంజినీర్లతో ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో సమీక్షించారు. కాగ్నిజెంట్, ఫ్లూయంట్‌గ్రిడ్, ఇమాజినేటివ్, సత్వా తదితర ప్రముఖ ఐటీ సంస్థలకు ప్రభుత్వం శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయల కల్పన వేగవంతంగా చేయాలన్నారు. నాణ్యతతో రాజీపడకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. విశాఖను మోడల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడానికి మంత్రి లోకేశ్ అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ఏపీఐఐసీ ఇంజినీర్లతో చర్చిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పుట్టినరోజు వేడుకలో కత్తితో దాడి

సింధియా, న్యూస్‌టుడే: ఒరేయ్ అని ఏకవచనంతో పిలిచినందుకు ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడిచేశాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతం శ్రీనివాసనగర్‌కు చెందిన నానాజీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈనెల 21న రాత్రి స్నేహితులందరికి పార్టీ ఇచ్చాడు. ఆ సందర్భంలో యశ్వంత్ (21) అక్కడున్న అబ్బాస్‌ను ఒరేయ్ అని పిలవగా... పెద్దోడికి మర్యాద ఇవ్వకుండా ఒరేయ్ అంటావా అని అబ్బాస్ కోపంతో యశ్వంత్ చెంపమీద కొట్టాడు. దీంతో యశ్వంత్ మనస్తాపం చెంది ఇంటికి వెళ్లిపోయాడు. అయితే స్నేహితులంతా తెల్లవారుజాము 4 గంటల వరకు పార్టీలోనే ఉన్నారు. యశ్వంత్ ఆ సమయంలో మళ్లీ పార్టీ ఉన్నచోటుకొచ్చి నన్నే కొడతావా అంటూ కత్తితో అబ్బాస్ మీద దాడి చేసేందుకు ప్రయత్నించాడు. భయంతో అందరూ పరుగుతీయగా.. రాజకుమార్(24) చిక్కడంతో అతని చెవిపై కత్తితో దాడిచేశాడు. దీంతో గాయపడ్డ రాజకుమార్‌ను స్నేహితులంతా ఆసుపత్రికి తరలించారు. మల్కాపురం పోలీసులు ఫిర్యాదులను పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ కేసుని సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

ఐదుగురు ఎస్ఐలకు జిల్లాల కేటాయింపు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇటీవల సిటీ నుంచి రేంజ్‌కు వెళ్లిన ఐదుగురు ఎస్ఐలకు జిల్లాలను కేటాయిస్తూ రేంజ్ డి.ఐ.జి. గోపీనాథ్ జెట్టి ఉత్తర్వులు జారీ చేశారు. ఎ.విజయ్‌కుమార్, ఎండీ సల్మాన్ బేగ్‌లను విజయనగరం జిల్లా, ఎన్.సునీల్, ఎం.భరత్‌కుమార్ రాజు, జి.ప్రసాద్‌లను శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేశారు. బదిలీ అయిన ఎస్ఐలు వెంటనే ఆయా జిల్లాల్లోని యూనిట్ అధికారులకు రిపోర్టు చేయాలని ఆదేశించారు.

పలు రైళ్ల రీషెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ నారాయణఘర్-బద్రక్ స్టేషన్‌ల మధ్య పలుచోట్ల భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో పలు రైళ్లు రీ షెడ్యూల్ చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ హావుడా-సికింద్రాబాద్ (12703) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, 26, 28 తేదీల్లో 3 గంటలు, ఈ నెల 23, 27 తేదీల్లో గంట ఆలస్యంగా బయలుదేరేలా మార్పు చేసినట్లు పేర్కొన్నారు. ★ ఈ నెల 22న పురిలియా-తిరునెల్వేలి (22605) ఎక్స్‌ప్రెస్ గంట, షాలిమార్-హైదరాబాద్ (18045) ఎక్స్‌ప్రెస్ 2 గంటలు ఆలస్యంగా, ఈ నెల 23న సికింద్రాబాద్-హావుడా (12704) ఫలక్‌నుమా 4 గంటలు, 26న 2 గంటలు, 27న 2.10 గంటలు ఆలస్యంగా బయలుదేరేలా మార్పు చేసినట్లు తెలిపారు. ★ ఈ నెల 23న ఎస్ఎంవీ బెంగళూర్-అగర్తలా (12503) ఎక్స్‌ప్రెస్ 4 గంటలు ఆలస్యంగా, హావుడా-ఎస్ఎంవీ బెంగళూర్ (12245) దురంతో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న 2 గంటలు, 26, 28న గంట పాటు ఆలస్యంగా బయలుదేరేలా మార్పు చేసినట్లు పేర్కొన్నారు. ★ ఈ నెల 23న ఎస్ఎంవీ బెంగళూర్-హావుడా (12864), విల్లూపురం-ఖరగ్‌పూర్ (22604) ఎక్స్‌ప్రెస్ 5 గంటలు, 24న ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-హావుడా (12840), పుదుచ్చేరి-హావుడా (12868) రైళ్లు గంట, ఈ నెల 27న ఎస్ఎంవీటీ బెంగళూర్-ఖామాఖ్య (12551) ఎక్స్‌ప్రెస్ 3 గంటలు, సికింద్రాబాద్-సిల్చార్(12513) ఎక్స్‌ప్రెస్ 2 గంటలు ఆలస్యంగా బయలుదేరేలా మార్పు చేసినట్లు వెల్లడించారు.

అప్పన్న స్వామిని దర్శించుకున్న భారత మహిళా క్రికెటర్లు

ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో మహిళా క్రికెటర్లు

విశాఖపట్నం (సింహాచలం), న్యూస్‌టుడే: భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులు స్మృతిమంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్, రేణుకాసింగ్, షెఫాలివర్మ, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్, శ్రీచరణి, అంపైర్‌లు డీఎస్ లక్ష్మీ, బృందారతి, తదితరులు ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం అందించి శేషవస్త్రాలతో సత్కరించారు. ఆలయ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు పాల్గొన్నారు.

భారత మహిళా క్రికెటర్లను సత్కరిస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు

ఈఎన్‌సీ బాలూనాయక్ వెల్లడి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ బి.బాలూనాయక్ పేర్కొన్నారు. ఈ నిధులతో ఇప్పటికే కొన్ని రోడ్ల పనులు జరుగుతుండగా, మరికొన్ని టెండర్ల దశలో ఉన్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడవితల్లి బాట పథకం (డోలీ హేబిటేషన్ ప్లాన్) ద్వారా చేపట్టిన రోడ్లనిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి ఆయన అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పీఎం జన్‌మన్ (అడవితల్లి బాట) ద్వారా 239 ఆవాస ప్రాంతాలకు రూ. 555 కోట్ల వ్యయంతో 206 రోడ్లు అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఇందులో 30 రోడ్లు బీటీ వేస్తామన్నారు. 160 పనులు మార్చి ఆఖరిలోగా పూర్తి చేస్తామని మిగతావి ఆగస్టులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. పల్లెపండగ-2.0 కింద ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రూ. 1,122 కోట్ల వ్యయంతో 976 కి.మీ. మేర రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాబార్డు నిధులతో 1,203 కిలోమీటర్ల మేర 402 రోడ్లు పూర్తి చేయడానికి రూ. 557 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంటు బ్యాంకు (ఏఐఐబి) ద్వారా రూ. 1,100 కోట్ల వ్యయంతో 963 కి.మీ రోడ్లు (561 పనులు) నిర్మిస్తున్నామన్నారు. కాగా ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తెనింగ్ ప్రాజెక్టు కింద 4007 కి.మీ. రోడ్డు (1299) పనులు చేపట్టడానికి రూ.2,123 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఈ పనులకు సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉందని, ఈ ప్రక్రియ పూర్తయిన తరవాత పనులు చేపడతామని బాలూనాయక్ స్పష్టం చేశారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఎస్ఈ కె.శ్రీనివాసరావు తదితరులున్నారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- **అవతార్**
రామలమ్మ- **అఖండ-2**
తాతా- **మోగ్లీ**
సప్తగిరి- **గుర్రం పాపిరెడ్డి**

భీమిలి జెడ్సీ.. మధురవాడ జోన్‌కు బదిలీ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోనల్ కమిషనర్ వి.అయ్యప్పనాయుడును జోన్-2 మధురవాడ జెడ్సీగా బదిలీ చేశారు. ఈ మేరకు ఇక్కడ ఖాళీ అయిన జెడ్సీ స్థానంలో మధురవాడ జోనల్ కార్యాలయం నుంచి అక్కడ రెవెన్యూ అధికారి నాగేంద్రకుమార్‌ను భీమిలి ఇన్‌ఛార్జి జోనల్ కమిషనరుగా నియమించారు. ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఉత్తర్వులు జారీచేశారు.

కరాటే పోటీల్లో సత్తా

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ఆనందపురం, న్యూస్‌టుడే: సామర్లకోటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు నీళ్లకుండీల కూడలిలోని స్వామి వివేకానంద విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు లెంక సురేశ్ సోమవారం వెల్లడించారు. సీనియర్ విభాగంలో ఎన్.ప్రేమ్‌కుమార్, కె.కార్తికేయ, జి.నితీష్, పి.హేమ సూర్య బంగారు పతకాలు.. జూనియర్ విభాగంలో డి.మోక్షిత, సీహెచ్.విద్య, కె.భార్గవ సాయి, పియూష్ కుమార్ స్వర్ణ పతకాలు సాధించారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: రేవళ్ల పాలెం(మధురవాడ)లో కేవై కాలనీకు వెళ్లే రోడ్డు పక్కన పైప్‌లైన్ లీకై మంచినీరు వృథాగాపోతోంది. - **స్థానికులు** ✓: మంచినీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాస్, ఏఈ**

?: సాయిప్రియా లేఅవుట్(మధురవాడ)లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - **లేఅవుట్ వాసులు** ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - **సాయికుమార్, శానిటరీ అధికారి**

?: సాగర్‌నగర్ ప్రాంతాల్లో పలుచోట్ల స్పీడ్‌బ్రేకర్స్‌పై స్టిక్కర్స్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. - **సాగర్‌నగర్ వాసులు** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు**

?: సన్‌కళాశాల (ఎండాడ) నుంచి సాగర్‌నగర్ వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. - **పి.రవి** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **వేణు, విద్యుత్ అధికారి**

?: తారకరామానగర్ (రుషికొండ)లో వీధి కుక్కలు బెడద తీవ్రంగా ఉంది. - **శర్మ** ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - **రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి**

?: సాయిరాం కాలనీ(మధురవాడ)లో కనీస మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నాం. - **కాలనీవాసులు** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **అయ్యప్పనాయుడు, జెడ్సీ**

స్పందనకు వందనం

శుభ్రతకు చర్యలు

ఎండాడ, న్యూస్‌టుడే: వైఎల్పీలేఅవుట్ (ఎండాడ)లో బృందావన్ పార్కు పరిసరాల్లో చెత్త పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వార్డు ఇన్‌స్పెక్టర్ రవి జేసీబీ సహాయంతో శుభ్రతకు చర్యలు తీసుకున్నారు.

శివార్లలో మౌలిక వసతులు మెరుగుపర్చాలి

భీమునిపట్నం: భీమిలిలోని శివారు ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. భీమిలి జోనల్ కార్యాలయంలో సోమవారం కార్యాలయ పర్యవేక్షణాధికారి ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో ఆయన వినతిపత్రాన్ని సమర్పించారు.

నిండుగా సెల్లార్లు.. రోడ్లపై వాహనాలు

ఎండాడ, న్యూస్‌టుడే

8వ వార్డు పరిధి ఎండాడ- రుషికొండ 100 అడుగుల రహదారిలో ఎక్కడికక్కడ వాహనాలను నిలిపేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. పార్కింగ్ చేయడానికి చోటు కనిపించదు. రోడ్డు మీద పెడితే భద్రత ఉండదు. మరోవైపు నిబంధనలు అతిక్రమించారంటూ పోలీసులు జరిమానా విధిస్తున్నారు. దీంతో వాహనదారులు లబోదిబోమంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఎండాడ-రుషికొండ మార్గంలో వ్యాపార సముదాయాల ముందు వాహనాలు ఇలా

■ **కారణమిదే..:** నిబంధనల ప్రకారం బహుళ అంతస్తు భవనాలు 200 చదరపు మీటర్ల పరిధిలో కట్టడానికి స్టిల్ట్‌ను, 700 చదరపు మీటర్ల పరిధి దాటితే సెల్లార్‌ను ఏర్పాటు చేయాలి. అయినా పలు వ్యాపార దుకాణాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, జిమ్‌లు తదితర సంస్థలు నిబంధనలను పాటించడం లేదు. అలాగే నిర్మించిన వాటిని కొందరు సెల్లార్లను వ్యాపారాలకు అనువుగా మార్చుకుంటున్నారు. 8వ వార్డు పరిధిలో బార్, రెస్టారెంట్‌లు, తదితర మాల్‌లు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ సెల్లార్ల నిబంధనలు అమలు కాకపోవడంతో వినియోగదారులు రోడ్లపైనే వాహనాలను నిలపాల్సిన పరిస్థితి. దీంతో రాకపోకలకు అంతరాయంగా మారింది.

■ **నిబంధనలు కాగితాల పైనే..:** భవనాల అనుమతుల సమయంలో సెల్లార్లు, స్టిల్ట్‌లు వదిలినట్లు కాగితాలపై చూపుతున్నారు. తరువాత అద్దెలకు ఆశపడి సెల్లార్లను దుకాణాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఎండాడ, రుషికొండ, సాగర్‌నగర్, బీచ్‌రోడ్డులో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ భవనాలకు సెల్లార్ల సదుపాయం లేకపోవటం గమనార్హం.

■ **మాది కాదంటూ మాది..:** ఎండాడ-రుషికొండ మార్గం, సాగర్‌నగర్, రుషికొండ ప్రధాన రోడ్డులో వ్యాపార నిమిత్తం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఓ పక్క ఆక్రమణలు, మరో పక్క రోడ్ల మీదే వాహనాలను నిలిపివేయడంతో సమస్య ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతం పీఎంపాలెం, ఆరిలోవ స్టేషన్ పరిధిలో ఉంది. దీంతో మాది కాదు అంటూ రెండు స్టేషన్ల పోలీసు సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. తద్వారా వాహనాల రద్దీ మరింత పెరుగుతోంది.

■ **చర్యలు తీసుకుంటాం..:** వార్డులో వ్యాపార దుకాణాలు, ఇతర భవనాల సెల్లార్లు, స్టిల్ట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం ఇప్పటికే అనేకమార్లు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సెల్లార్లు సదుపాయం లేని భవనాలను గుర్తించి నోటీసులు అందజేశాం. ఎండాడ-రుషికొండ మార్గం, సాగర్‌నగర్, రుషికొండ దారుల్లో సెల్లార్లలో ఉన్న దుకాణాలను తొలగించి, ఇకపై ప్రతి భవనానికి నిబంధనలు కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం. - శాస్త్రి, ఏసీపీ, జీవీఎంసీ

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

పర్యవేక్షకుడు నరసింగరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత ఎంవీ సునంద

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన మంత్రవాది వెంకట సునంద సోమవారం రూ.5 లక్షలు విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. సుసర్ల సీతా మనోహరి, మండా సుబ్బమ్మ పేరిట క్షీరాబ్ది ద్వాదశి నాడు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని కోరారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలోని సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాల (1989-90)లో పదోతరగతి చదివిన విద్యార్థులు సాగర్‌నగర్ బీచ్‌రోడ్డులోని ఆరిఫ్ రిసార్ట్ ప్రాంగణంలో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.ఎస్.ఆచార్య, ఇ.నూకరాజు, స్పెషల్ ఎడ్వైజర్ జి.సురేశ్‌కుమార్, కోశాధికారి డీవీ సత్యనారాయణ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. నాటి ఉపాధ్యాయులను సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అసోసియేషన్ తరపున ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.

నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వకాలు

గ్రావెల్‌ను తవ్వి బీచ్‌వైపు వేసిన గుట్టలు

భీమిలి మండలం చేపల తిమ్మాపురం కొండ నుంచి గ్రావెల్ అక్రమంగా తరలిపోతోంది. కొద్దిరోజులుగా రాత్రి వేళ భారీ ఎత్తున్న గ్రావెల్‌ను తవ్వి లారీలతో తరలిస్తున్నారు. మట్టిని బీచ్‌ను ఆనుకుని రోడ్డుకి కిందవైపు ఉన్న ప్రాంతంలో పోస్తున్నారు. నిత్యం రాత్రి పది గంటల నుంచి తెల్లారి వరకూ ఈ తంతు గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది. ఇప్పటికే కొన్ని వేల టన్నుల గ్రావెల్‌ను అక్రమంగా తరలించి కొండను గుల్ల చేశారు. మరోవైపు కొండను తవ్వి చదును చేసిన ప్రాంతంలో రేకుల షెడ్లను నిర్మిస్తున్నారు. రోడ్డు పక్కనే ఉన్న ఈ ప్రాంతంలో ఓ పక్క కొండను తవ్వి గ్రావెల్‌ను పట్టుకుపోతున్నా, ఇంకొక పక్క ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా రెవెన్యూ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, విశాఖపట్నం**

శొంఠ్యాంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

ఆనందపురం మండలం శొంఠ్యాం రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోంది. సుమారు 30 సెంట్ల ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్ సంస్థ తన జిరాయితీ భూమిలోకి కలిపేందుకు సన్నద్ధమవుతోంది. శొంఠ్యాం పంచాయతీ పరిధిలోని ఆబోతువానిపాలెం గ్రామం నుంచి కణమాం గ్రామానికి చేరుకోవడానికి గతంలో మట్టి రోడ్డు వేశారు. ఇక్కడ ప్రభుత్వ భూమి సరిహద్దు గుండా కాకుండా కొద్దిపాటి భూమి విడిచి పెట్టి కణమాం రోడ్డు మార్గాన్ని కలిపారు. దీంతో రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేసే రియల్ వ్యాపారులు 30 సెంట్లను ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసిన భూములతో కలిపి ప్రహరీ నిర్మాణానికి కందం తవ్వి చదును చేశారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనుబాబు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రహరీ నిర్మాణానికి తవ్విన పునాది

- న్యూస్‌టుడే, ఆనందపురం

ప్రాచీన కట్టడాలపై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ చరిత్ర విభాగం, ఇంటాచ్ విశాఖపట్నం శాఖ సంయుక్తంగా నగరంలోని పాతపట్నం (వన్‌టౌన్) ప్రాంతాల్లో సోమవారం ప్రత్యేక కార్యక్రమంగా వారసత్వ నడకను నిర్వహించారు. గీతం, విశాఖ వ్యాలీ, టింపనీ సీనియర్ సెకండరీ, ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూళ్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులకు వారసత్వసంపద, ప్రాచీన కట్టడాల చారిత్రక నేపథ్యంపై అవగాహన కల్పించారు. టౌన్‌హాల్, సెయింట్ జాన్స్ చర్చి, క్వీన్‌మేరీస్ పాఠశాల భవనం, సెయింట్ అలోయియస్ ఆంగ్లో ఇండియన్ హై స్కూల్, పాత లైట్‌హౌస్‌లతో పాటు జైపూర్ మహారాజుల ప్రసిద్ధ హవా మహల్ వంటి ముఖ్యమైన వారసత్వ కట్టడాలను సందర్శించారు. అలాగే ప్రస్తుతం ఏపీ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంతీయ కేంద్రం(విశాఖపట్నం)గా పని చేస్తున్న మహారాణి పేట ప్రాంతంలోని పాత మున్సిపల్ కార్యాలయ భవన సముదాయం తదితర వాటిని పరిశీలించి ప్రాధాన్యతను గీతం అధ్యాపకులు వివరించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: శొంఠ్యాం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా మంగళవారం పలు చోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ ఏఈ మండల అప్పలనాయుడు సోమవారం వెల్లడించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మామిడిలోవ, ఎన్జీఆర్.పురం, జీఎస్.అగ్రహారం, గండిగుండం, సత్తర్వు కూడలి, రామవరం, కణమాం, యర్రావానిపాలెం, గోరింట, అయ్యవారి కళ్లాలు, భీమన్నదొర పాలెం, కోలవానిపాలెం, బంటు మెరక తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

దత్తాత్రేయులుకి సత్కారం

దత్తాత్రేయులుని సత్కరిస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

సింహాచలం, న్యూస్‌టుడే: రాధా రంగ మిత్రమండలి ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్‌గా నియమితులైన ఎస్‌వీఎల్‌ఎన్ వాకర్స్ క్లబ్ సభ్యుడు కుంచె దత్తాత్రేయులుని వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. తొలుత పాత గోశాల కూడలి దరి వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా రాధారంగా మిత్ర మండలి మీడియా కో-ఆర్డినేటర్ గుండ్ర ఫణీంద్రనాయుడు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు టి.మురళి, మాజీ అధ్యక్షుడు గొర్లె రామునాయుడు, త్రినాథరావు, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కలిగొట్ల ఫౌండేషన్ వితరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలికి చెందిన కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ తొమ్మిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టారు. అధ్యక్షత వహించిన ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తన భార్య, కుమార్తె పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి తొమ్మిదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పేద మహిళలకు స్వయంఉపాధి కోసం 10 కుట్టు మిషన్లు, భీమిలి ప్రభుత్వ హైస్కూలుకు ప్రింటర్, భీమిలి మండలం లక్ష్మీపురం, అనకాపల్లి జిల్లా నక్కపల్లి జెడ్పీ హైస్కూలు విద్యార్థులకు స్పోర్ట్స్ జర్కిన్లు, బుక్ రాక్స్, స్టీల్ కంచాలు, వాటర్ ఫిల్టర్ అందించారు. విజయనగరం, మారికవలసకు చెందిన అంధులకు రూ.15 వేల నగదు, నిత్యావసరాలు, దుస్తులు.. అనారోగ్యంతో బాధపడుతున్న అయిదుగురికి వైద్యఖర్చుల కోసం రూ.లక్ష అందించారు. భీమిలి బోయివీధి రామాలయానికి మైక్ సెట్, 35 పేద కుటుంబాలకు నిత్యావసరాలు, దివ్యాంగుల క్రికెట్ జట్టుకు కిట్‌ను పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్.ఎన్.మూర్తి, కె.వి.భానోజీ రావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంధులకు నిత్యావసరాలు, దుస్తులు అందిస్తున్న దృశ్యం

క్విజ్‌లో ఉత్సాహం.. ప్రతిభతో విజయం

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడలో ఎస్ఎస్ఎస్ విద్యాలయంలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా డి.వర్షిత, ఎన్.యశశ్విత, కె.మేఘన విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఎస్.సూర్యకళ, ఎస్.అప్పలనాయుడు తదితర ఉపాధ్యాయులు బహుమతి, ప్రశంసాపత్రాలు అందించారు.

బాస్కెట్‌బాల్ జట్టులో చోటు

జగదీష్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాది చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న చిక్కాల జగదీష్ జేఎన్‌టీయూజీవీ విశ్వవిద్యాలయాల బాస్కెట్‌బాల్ జట్టులో చోటు దక్కించుకున్నాడని ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేష్ తెలిపారు. ఇటీవల రఘు ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జట్టు ఎంపికల్లో ప్రతిభ చాటడంతో ఈ అవకాశం లభించిందన్నారు. ఈ నెల 24 నుంచి చెన్నైలో ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం కళాశాల వేదికగా సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు హాజరుకానున్నారన్నారు.

జగన్ గో బ్యాక్ అంటూ నిరుద్యోగ యువత నిరసన

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జగన్ గో బ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకుని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమంత్‌కుమార్ సారథ్యంలో రుషికొండ వద్ద సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. నిరుద్యోగ యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత వలసలు వెళ్తుంటే వాటిని ఆపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చి ఓ బృహత్తర బాధ్యతను తీసుకున్నారన్నారు. దానిని చూసి ఓర్వలేక జగన్ అడ్డుకట్ట వేస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని హేమంత్‌కుమార్ ప్రశ్నించారు. వస్తున్న ఐటీ కంపెనీలను అడ్డుకోవడానికి వైకాపా ప్యానల్ అడ్వకేట్‌తో కేసులు వేయించి ఏపీ నిరుద్యోగ యువతకు జగన్ వెన్నుపోటు పొడుస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులపై చూపుతున్న వివక్షను సంతకాల సేకరణ రూపంలో చేపట్టి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

సంతకాల సేకరణ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నిరుద్యోగ యువత

గంటాను కలిసిన లోడగల కృష్ణ

పీఎంపాలెం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లోడగల కృష్ణ సోమవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణను అభినందించారు. రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో తిరుగులేని విజయం దక్కేలా కృషి చేయాలని గంటా తెలిపారు.

★ **ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధికి హామీ..:** గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న వారి ప్రత్యామ్నాయ ఉపాధికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో 50 మందికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీపీ కాలనీలోని నివాసంలో సోమవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. విలీనం కారణంగా తాము ఉద్యోగాలు కోల్పోతామని, అర్హతలను బట్టి జీవీఎంసీలో ఉపాధి ఇవ్వాలని విన్నవించుకున్నారు.

సీపీ.. పద్మనాభం స్టేషన్ సందర్శన

సిబ్బందితో మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చి

పద్మనాభం, న్యూస్‌టుడే: నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పద్మనాభం పోలీసు స్టేషన్‌ను సోమవారం ఉదయం తనిఖీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా నగర పరిధిలోని పోలీసు స్టేషన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా పద్మనాభం పోలీసు స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని ఆదేశించారు. సిబ్బందికి విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. కార్యక్రమంలో సీఐ సీహెచ్.శ్రీధర్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

సింహాచలం గురుకులంలో గణిత ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో ప్రేమకుమార్, ఉపాధ్యాయులు

సింహాచలం, న్యూస్‌టుడే: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం వివిధ పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. సింహాచలంలోని మహాత్మా జ్యోతిబా పూలే ఏపీ బీసీ గురుకులంలో ప్రిన్సిపల్ జి.పురుషోత్తమ ఆధ్వర్యంలో జరిగిన గణిత నమూనాల ప్రదర్శనను విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ సందర్శించారు. సింహాచలం దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని భాను ఆధ్వర్యంలో గణిత ప్రదర్శన జరిగింది. ఆనందపురం, న్యూస్‌టుడే: వేములవలస శ్రీవెంకటేశ్వర విద్యాలయంలో విద్యార్థులు ప్రదర్శించిన గణితశాస్త్ర చిత్రాలు, వైజ్ఞానిక నమూనాలు ఆకట్టుకున్నాయి. డా.సురేంద్ర, గణేష్, మస్తాన్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బోయపాలెం ఉన్నత పాఠశాలలో డీఈవో ప్రేమకుమార్, భీమిలి డైట్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎస్.నాగేశ్వరరావు, మురళీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: 6వ వార్డు లక్ష్మీవానిపాలెం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.జానకి, గణితశాస్త్ర ఉపాధ్యాయులు జి.రాజవాణి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: శ్రీనివాస రామానుజన్ జయంతిని గీతం డీమ్డ్ వర్సిటీలో సోమవారం నిర్వహించారు. గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రామకృష్ణమిషన్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ (హోరా) గణితశాస్త్రవిభాగం డీన్ ప్రొఫెసర్ సుకుమార్ దాస్ మాట్లాడారు. వెంకటాపురంలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన 436 మంది విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రధానాచార్యులు డా.పి.సురేశ్ మాట్లాడారు. గణిత శాస్త్ర విభాగం అధిపతి డా.కె.వి.విద్యాసాగర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: గణితం అంటే భయపడే కొంతమంది విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో వివరించగలిగే నమూనాలను రూపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రబాబు, అనూరాధ కొనియాడారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో గణిత నమూనాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. రామానుజన్ ఇష్టపడిన ది మ్యాజిక్ ఆఫ్ హార్డీ రామానుజన్ 1729 సంఖ్యను చంద్రంపాలెం ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ప్రదర్శించారు.

చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో రవీంద్రబాబు తదితరులు

తగరపువలస, (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.శ్రీవాణి గణిత మేధావి రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. చిననాగమయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత ఎగ్జిబిషన్‌ను హెచ్‌ఎం కవిత ప్రారంభించారు. లక్ష్మీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి హెచ్‌ఎం డి.సత్యారావు, ఉపాధ్యాయులు రెబ్బ అప్పారావు, ఈశ్వరరావులు తదితరులు బహుమతులు పంపిణీ చేశారు. చిట్టివలస సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎన్వెర్ల జగన్నాథస్వామి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

చిట్టివలస సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో..

పీజీఆర్‌ఎస్‌లో అర్జీల స్వీకరణ

కొమ్మాది, న్యూస్‌టుడే: పీజీఆర్‌ఎస్‌లో వచ్చే ఫిర్యాదులు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జెడ్సీ ఆదేశాలు జారీ చేశారు. జోన్-2 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో జెడ్సీ అయ్యప్పనాయుడు అర్జీలు స్వీకరించారు. భీమునిపట్నం: భీమిలి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో కార్యాలయ పర్యవేక్షణ అధికారి ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో 13 వినతులు స్వీకరించారు.

ఉత్తమ మార్కులు సాధించేలా బోధన

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అత్యధికంగా పదోతరగతి విద్యార్థులు కలిగిన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేలా బోధన చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రబాబు, అనూరాధలు సూచించారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మేలుగు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాది కూడలిలో ఆటోస్టాండ్ వద్ద 18వ అఖిల భారత మహాసభల సందర్భంగా సోమవారం ఆటో డ్రైవర్ల సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. జోన్ అధ్యక్షులు డి.అప్పలరాజు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్.సతీష్, జి.కిరణ్‌కుమార్, సతీష్, కె.సత్యనారాయణ, ఎ.సాయి, జి.గణేష్, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

పద్మనాభం, న్యూస్‌టుడే: స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గంధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

డాక్యుమెంట్ పోయినది
... MRO ... 1758/2016 ...
రొబ్బల రమేష్ రెడ్డి
Ph: 9866042016

విశాఖ తూర్పు

ఆన్‌లైన్‌లో సర్వే సర్టిఫికెట్ల జారీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లో జారీ చేయనున్నట్లు కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన సంబంధిత వెబ్‌సైట్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. www.gvmc.gov.inలో citizen services ను ఎంపిక చేసుకుని, దానిలో Survey certificate ఎంపిక చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జోన్ ఆధారంగా సంబంధిత టౌన్ సర్వేయర్‌కు దరఖాస్తు వెళుతుందన్నారు. అది కాయలు ఎవరిని కలవకుండానే ప్రక్రియంతా పూర్తవుతుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు ఎస్ఎస్ఎస్‌నగర్‌లో కాలువలను శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. - ఆర్.లక్ష్మి, ఎస్ఎస్ఎస్ నగర్ ✓: సిబ్బందితో కాలువల్లో పూడిక తీయిస్తాం. - గణేష్, శానిటరీ సూపర్‌వైజర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 29వ వార్డు చైతన్యనగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. - కనకరాజు, చైతన్యనగర్. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగిస్తాం. -సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు శ్రీకాంత్‌నగర్ డబుల్ రోడ్డులో ముత్యాలమ్మ ఆలయం వరకు రహదారిపై పలుచోట్ల గుంతలు పడ్డాయి. - చంద్రరావు, నడక సంఘం ప్రతినిధి. ✓: నివేదిక పంపించాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. - వెంకటరావు, డీఈ.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతడెయిరీఫారం వెటర్నరీకాలనీలోని పలు వీధులలో దీపాలు వెలగడం లేదు. దొంగల బెడద అధికంగా ఉంది. - హనుమంతురావు, వెటర్నరీకాలనీ. ✓: పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - రాంశంకర్, వీధి దీపాల పర్యవేక్షణాధికారి.

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జోడుగుళ్లపాలెంలోని కుళాయిల నుంచి నీటిధార తక్కువగా వస్తోందని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి నీటి సరఫరా విభాగ ఏఈ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందితో కుళాయిలను పరిశీలించి సమస్యను పరిష్కరించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 15వ వార్డు పాతవెంకోజీపాలెం, హెచ్‌బీకాలనీ రహదారులపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈస్టుపాయింట్‌కాలనీలో గత కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోయిందని ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. సోమవారం ఉదయం సిబ్బందితో చెత్త పోగును లారీలోకి లోడ్ చేయించి తరలించారు. పరిసరాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు శివాజీనగర్ కాలువల్లో వ్యర్థాలు తొలగించకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన, దోమలు వృద్ధి చెందాయని 'ఆదివారం' ఈనాడులో ప్రచురితమైన వార్తకు శానిటరీ సూపర్‌వైజర్ గణేష్ స్పందించారు. సిబ్బందితో కాలువల్లో పూడిక తీయించి మురుగుపారుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

ఇంటింటికి పల్స్‌పోలియో

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఇంటింటికి పల్స్‌పోలియో కార్యక్రమం సోమవారం చురుగ్గా నిర్వహించారు. ప్రతి సచివాలయం పరిధిలోని ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ఐదేళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయించారా లేదా అని ఆరాతీశారు. చుక్కలు వేసిన ప్రతి ఇంటి గోడపై మార్కు చేశారు. ఈ వివరాలన్నీ యాప్‌లో నమోదు చేస్తామని, మంగళవారం కూడా కార్యక్రమం కొనసాగుతుందని వివేకానందనగర్ యూపీహెచ్‌సీ ఆరోగ్యాధికారిణి డాక్టర్ సాహిత్య తెలిపారు.

28న హిందూ సమ్మేళన కార్యక్రమం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రామ్‌నగర్ విశాఖ సేవాసదన్ స్కూల్లో ఈనెల 28న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యదర్శి రాఘవేంద్రరావు తెలిపారు. సేవాసదన్ పాఠశాలలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. హిందువుల్లో ఐక్యత కల్పించడంతో పాటు గాయత్రి హోమం, హనుమాన్ చాలీసా పారాయణం, గోమాత, తులసీ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా స్వామి సాయిదత్త లోకేశ్వరానంద హాజరవుతారన్నారు. కమిటీ సభ్యులు కె.వి.వి.సత్యనారాయణ, బాణాల సింహాచలం పాల్గొన్నారు.

ఎస్‌ఐల బదిలీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 9 మంది ఎస్.ఐ.లను బదిలీ చేస్తూ సీపీ శంఖబ్రతబాగ్చీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

శివారు కాలనీలు.. కనీస సౌకర్యాలు కరవు..!

ఆరిలోవ, న్యూస్‌టుడే

నగర శివారు ప్రాంతాల్లో కనీస సౌకర్యాలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. 13వ వార్డు పైనాపిల్‌కాలనీ శివారు ప్రాంతం ధారపాలెం, బంగారుతల్లి నగర్‌లో ఇప్పటికీ రహదారి సౌకర్యం లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్ల నుంచి ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. పక్కా గృహాలు, అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్‌లు నిర్మాణాలు జరిగాయి. వేలాది మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. అయితే ఇప్పటికీ మట్టి రోడ్లే ఉండటంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే అడుగే వేయలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనాలు సైతం ఇళ్ల వరకు వెళ్లలేని దుస్థితి.

★ ఇతర సమస్యలు ఇలా..: కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే వాడుకనీరు రోడ్లపై ప్రవహిస్తోంది. కొన్ని వీధుల్లో విద్యుత్తు స్తంభాలు ఇంత వరకు వీధి దీపాలు బిగించలేదు. విద్యుత్తు వినియోగం పెరగడంతో సరఫరాలో హెచ్చు తగ్గులు (లో ఓల్టేజి) సమస్య వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. శివారు ప్రాంతాల్లోని నివాసాల నుంచి పన్నులు వసూలు చేస్తున్న జీవీఎంసీ కనీస మౌలిక వసతులు సమకూర్చడం లేదని వాపోతున్నారు. జీవీఎంసీ అధికారులు తమ ప్రాంతాలపై శీతకన్ను ప్రదర్శిస్తున్నారని విమర్శిస్తున్నారు.

ధారపాలెం శివారులో రహదారి ఇలా..

★ నత్తనడకన యూజీడీ పనులు: ఈ ప్రాంతాల్లో సుమారు ఏడాది కాలంగా భూగర్భ మురుగు వ్యవస్థ(యూజీడీ) పనులు జరుగుతున్నాయి. వీధుల మధ్యలో నుంచి కాలువ తవ్వి నెలలైనా పనులు పూర్తి చేయకపోవడంతో వర్షాకాలంలో రోడ్లంతా బురద, గోతులతో నిండి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కొన్ని వీధుల్లో యూజీడీ పనులు జరగాల్సి ఉందని స్థానికులు చెబుతున్నారు. 'ధారపాలెం, బంగారుతల్లినగర్ ప్రాంతాల్లో భూగర్భ మురుగు వ్యవస్థ(యూజీడీ) పనులు జరుగుతున్నాయని అవి పూర్తయిన వెంటనే రోడ్లు, కాలువ పనులకు టెండర్లు పిలుస్తామ'ని జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగ డీఈ వెంకటరావు తెలిపారు.

టెండర్ల దశలో ఉన్నాయి..: ★ శివారు ప్రాంతాల్లోని సమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించా. ఇంకా జనసాంద్రత పెరగాలని అధికారులు వివరణ ఇచ్చేవారు. ఈ ఏడాది నవంబరులో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచనతో వార్డులో అభివృద్ధి పనులకు ఆమోదం లభించింది. బంగారుతల్లినగర్ లేఅవుట్, సింహాద్రి లేఅవుట్, అల్లూరి సీతారామరాజు లేఅవుట్, ధారపాలెం, పైనాపిల్‌కాలనీ ప్రాంతాల్లో సుమారు రూ.7 కోట్లతో రోడ్లు, వీధి కాలువల నిర్మాణానికి ఆమోదం లభించింది. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియలో ఉన్నాయి. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. – కెల్లా సునీత, 13వ వార్డు కార్పొరేటర్

ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో గణితం కీలకపాత్ర

మాట్లాడుతున్న ఆచార్య ఎం.రామునాయుడు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.రామునాయుడు అన్నారు. సోమవారం మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం [illegible] నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని గణితంపై పట్టు సాధించాలని సూచించారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో గణితం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ పి.జయ, అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డు జీవీఎంసీ [illegible] స్కూల్లో సోమవారం ఉదయం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు గణితంపై ఆసక్తి పెంచడానికి పజిల్స్, క్విజ్, సమస్యల పరిష్కారం వంటి పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మహాలక్ష్మి, ఎస్.ఎస్.మూర్తి, రజని పాల్గొన్నారు.

గణిత ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

'దృష్టి దోషం చిన్నదైనా నిర్లక్ష్యం తగదు'

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కంటిచూపులో ఏ చిన్నమార్పు వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా అనుభవం కలిగిన నేత్ర వైద్యుల్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఎల్వీప్రసాద్ ఆసుపత్రి వైద్య నిపుణులు సునీత గవర, లావణ్య మద్ది అన్నారు. హనుమంతువాక ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలో సోమవారం ఆక్యులోప్లాస్టీ విభాగం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కంటి నుంచి నీరుకారుతున్నా, ట్యూమర్స్ ఉన్నా, కంటి గాయాలు, రెప్పలు మూసుకుపోతున్నా, అస్పష్ట దృష్టి వస్తున్నా, కంటి పరిమాణంలో మార్పులు వస్తున్నా ఈ విభాగంలో అత్యాధునిక చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సోమవారం సుప్రభాత సేవ, శ్రీకృష్ణ అష్టోత్తరం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యదర్శి కె.వి.ప్రసాదరావు పాల్గొన్నారు.

చెట్లను నరికి.. పోగులెట్టి..!

ఆరిలోవ, న్యూస్‌టుడే: చినగదిలి ముడసర్లోవ కూడలి నుంచి ఆరిలోవ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఉన్న చెట్లను నరికి పోగులుగా వేస్తున్నారు. ఎవరు.. ఎందుకు నరుకుతున్నారనేది స్థానికులకు తెలియడం లేదు. రాత్రి సమయంలో తొలగిస్తున్నారని చెబుతున్నారు. స్థానిక సచివాలయ సిబ్బందిని సంప్రదించినా ఫలితం ఉండటం లేదు. ముఖ్యంగా శ్మశానవాటిక పరిసర ప్రాంతాల్లో నీడనిచ్చే పెద్ద చెట్లను తొలగిస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముడసర్లోవ కూడలిలో ఇలా..

క్రికెట్ టోర్నమెంట్ విజేత.. ఉప్పాడ జట్టు

ట్రోఫీతో ఉప్పాడ క్రికెట్ జట్టు క్రీడాకారులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కైలాసగిరి క్రికెట్ స్టేడియంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖ పోర్ట్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా జరుగుతున్న మత్స్యకార యువత క్రికెట్ టోర్నమెంట్‌లో ఉప్పాడ క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉప్పాడ జట్టు, మంగమారిపేట జట్టుపై 10 పరుగుల తేడాతో గెలిచింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రేంజ్ డీఐజీ గోపీనాథ్‌జెట్టి మాట్లాడుతూ చెడు అలవాట్లకు లోనుకాకుండా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ అలవరుచుకోవాలన్నారు. దీనికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. అదనపు ఎస్పీ మధుసూదన్, పోర్టు ఎస్‌హెచ్‌ఓ ఎస్.రమేష్, రుషికొండ ఎస్‌హెచ్‌ఓ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

39 అనధికార దుకాణాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 పరిధిలో రహదారులు, నడకమార్గాలు ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, బడ్డీలు, తోపుడుబళ్లను సోమవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది తొలగించారు. బీచ్‌రోడ్డు, కైలాసగిరి, రోప్‌వే మార్గం, సిరిపురం కూడలి, ఏయూ అవుట్ గేట్, కామత్ హోటల్ ప్రాంతాల్లో సుమారు 39 అనధికార దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు. టీపీవో ప్రమీల, టీపీఎస్‌లు సాయిరాం, సూరిబాబు, సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శులు పాల్గొన్నారు.

కైలాసగిరి వద్ద ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

ఉపాధి హామీ పథకానికి తూట్లు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహమాన్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.మణి అన్నారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆందోళనలో వామపక్షాల నాయకులు కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.కృష్ణారావు, కె.దేవా, ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న వామపక్ష కార్యకర్తలు

క్విజ్‌లో మెప్పించి.. బహుమతులు సాధించి..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ బాలాజీనగర్‌లోని శ్రీ అంజన స్కూల్‌లో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో కె.సాయి వరుణ్‌తేజ (10వ తరగతి) ప్రథమ, ఎస్.జయంత్ (8వ తరగతి) ద్వితీయ, జి.హర్షిత (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎన్.గణేష్, ఉపాధ్యాయులు జె.జాన్ విజయ్, కె.వి.అరుణ బహుమతులు అందజేసి అభినందించారు.

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, విజేతలతో అంజన స్కూల్ ఉపాధ్యాయులు

జోన్-3 కార్యాలయానికి 21 అర్జీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 21 అర్జీలు వచ్చాయన్నారు. వాటిలో రెవెన్యూ విభాగానికి 4, ప్రజారోగ్యానికి 3, పట్టణ ప్రణాళిక విభాగానికి 10, ఇంజినీరింగ్ విభాగానికి 3, యూసీడీకి 1 వచ్చాయన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అర్జీలు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నీటి పారుదలశాఖ ఎన్జీఓ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పిన్నింటి అప్పలరాజును ఎంపిక చేయగా.. ఆయన్ను విశాఖపట్నం జిల్లా నీటి పారుదలశాఖ ఉద్యోగులు, ఎన్జీఓ సంఘం నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

మహాజన సభకు హాజరుకావాలని పిలుపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ (సూపర్ బజార్) మహాజన సభ 28న నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు సూపర్‌బజారు ఆవరణలో జిల్లా సంయుక్త కలెక్టర్, పర్సన్ ఇన్‌ఛార్జ్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, సభ్యులంతా హాజరుకావాలని సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ కోరారు.

పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా రమణ

డాక్టర్ కె.వి.రమణను అభినందిస్తున్న లెక్చరర్లు, విభాగాధిపతులు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా డాక్టర్ కె.వి.రమణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రమణ ప్రస్తుతం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలకు, ప్రభుత్వ ఫుడ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రమణను అధ్యాపకులు, విభాగాధిపతులు అభినందించారు.

నిత్య జీవితంలో గణితం ప్రయోజనాలెన్నో..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్(ఐఏఎస్ఈ) కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నగరాజ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐఏఎస్ఈ పూర్వ ఆచార్యులు పాల్ డగ్లస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మనిషి నిత్య జీవితంలో గణితం ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు వివరించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పజిల్స్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.

మాట్లాడుతున్న ఆచార్య పాల్ డగ్లస్

ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ నేడు పదవీ విరమణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో సోమవారం సాయంత్రం వరకు ఎవరినీ నియమించలేదు. ఆచార్య నరసింహారావు తర్వాత స్థానంలో ఆచార్య ప్రసన్నశ్రీ, ఆచార్య డి.వి.ఆర్.మూర్తి ఉన్నారు. ఆచార్య ప్రసన్నశ్రీ ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా వెళ్లగా, ఆచార్య డీవీఆర్ మూర్తి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీగా కొనసాగుతున్నారు. వీరిద్దరూ ప్రిన్సిపల్‌గా వచ్చే అవకాశంలేదు. దీంతో ఆచార్య నరసింహారావునే కొనసాగిస్తారా లేదా ఇంకెవర్నికైనా నియమిస్తారా అనే చర్చ జరుగుతోంది. ఈ విషయాన్ని రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు వద్ద ప్రస్తావించగా నిర్ణయం వీసీ చేతుల్లో ఉందని, తర్వాత ఆదేశాలు వచ్చే వరకు పదవిలో కొనసాగాలని ఆచార్య నరసింహారావుకు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఉందన్నారు. రెండు, మూడు రోజుల్లో కొత్త ప్రిన్సిపల్‌ను నియమించే అవకాశం ఉందని తెలిపారు.

ఏయూ సమాచారం

ఏయూ టెన్నిస్ జట్ల ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనే ఏయూ మహిళ, పురుషుల టెన్నిస్ జట్లను సోమవారం ఎంపిక చేశారు. ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ క్రీడాకారులను అభినందించారు. ఈనెల 25 నుంచి 29 వరకు బెంగళూరులో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఆ పోటీలలో ఏయూ జట్లు విజయం సాధించాలని ఆకాంక్షించారు. విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి మాట్లాడుతూ గత ఏడాది దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలలో ఏయూ మహిళా జట్టు ప్రతిభ చూపిందని గుర్తు చేశారు.

క్రీడాకారులతో ఆచార్య ఎన్.విజయమోహన్, ఆచార్య ఎ.పల్లవి

రేబిస్ కుక్క స్వైర విహారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో రేబిస్ వ్యాధితో ఒక శునకం తిరుగుతుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులుగా ఇది కలెక్టర్ బంగ్లా, విద్యార్థుల వసతిగృహాలు తదితర ప్రాంతాల్లో సంచరిస్తోందని విద్యార్థులు చెబుతున్నారు. ఏయూ సెక్యూరిటీ సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదంటున్నారు. ఈ కుక్క కరిస్తే రేబీస్ వచ్చే అవకాశం ఉందని వాపోతున్నారు. దీనితోపాటు ఏయూలో సంచరిస్తున్న వీధి శునకాలను పట్టుకొని తరలించాలని కోరుతున్నారు.

రేబిస్ వ్యాధితో తిరుగుతున్న కుక్క

సబ్‌కమిటీ దృష్టికి 28రోజుల ఉద్యోగుల సమస్య

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలోని 28 రోజుల ఉద్యోగులు తమను టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ నగరానికి వచ్చిన అసెంబ్లీ సబ్ కమిటీని కలిసి వినతి పత్రం అందించినట్లు ఏయూ 28రోజుల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొత్స రమణ తెలిపారు. నగరానికి చెందిన ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజుల ద్వారా ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎమ్మెల్యేలు రెండు సార్లు అసెంబ్లీలో ప్రస్తావించారని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. కమిటీ సభ్యులు కన్నాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

పర్యావరణ దినోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ

మాధవధార, న్యూస్‌టుడే: ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని పీసీబీ చీఫ్ ఇంజినీర్ ఎస్.శంకర్ నాయక్ సూచించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఆధ్వర్యంలో ముద్రించిన పర్యావరణ దినోత్సవ క్యాలెండర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ప్రతి విద్యా సంస్థలో ఈ క్యాలెండర్‌ను వినియోగించి పర్యావరణంపై పిల్లలకు అవగాహన కల్పించి, పర్యావరణ దినోత్సవం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, పీసీబీ ఈఈ పి.వి.ముకుందరావు, వీరేంద్ర, ఎం.రామారావునాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీసీబీ చీఫ్ ఇంజినీర్ శంకర్ నాయక్, సిబ్బంది.

ఉద్యోగాలు అడ్డుకోవద్దంటూ ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నిరుద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల సముద్రం సూర్యం అన్నారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి వస్తున్న ఐటీ కంపెనీలను అడ్డుకునేలా కొంతమంది వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ తరహా చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మా ఉద్యోగాలు అడ్డుకోవద్దు జగన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు

హక్కులపై అవగాహనతో మోసాలకు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : హక్కులను ఆయుధంగా మలుచుకుని వినియోగదారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా 'మేలుకో.. హక్కులు తెలుసుకో అందరి చుట్టం వినియోగదారుల రక్షణ చట్టం' ప్రచారపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు కమిషన్లను ఆశ్రయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వి.భాస్కరరావు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ ఉప సంచాలకుడు జి.మహేశ్వరరావు, కాండ్రేగుల వెంకటరమణ, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారపత్రం ఆవిష్కరిస్తున్న సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

విద్యార్థులకు బహుమతుల అందజేత

విద్యార్థినికి జ్ఞాపిక అందిస్తున్న సుజాత

సీతంపేట, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల గణితశాస్త్ర విభాగాధిపతి కె.సుజాత పాల్గొని మాట్లాడారు. వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కళాశాల కరస్పాండెంట్ డి.సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి విజయ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి పరీక్షల నిర్వహణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసియా ఎల్పీజీ కంపెనీ సహకారంతో శ్రీ స్వామి వివేకానంద సంస్థలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి పరీక్షలు జరపగా, 25 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కొండా రాజీవ్‌గాంధీ, వివేక్, రేణుక, జెస్సికా, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: ఏపీఈపీడీసీఎల్ ఎదురు వీధిలో యూజీడీ లీకై మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. – చంద్రశేఖర్, స్థానికుడు ✓: యూజీడీకి మరమ్మతులు చేయిస్తాం. –రహీం, యూజీడీ విభాగ ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: మురళీనగర్ సెక్టార్-11లో 51/2/1 స్తంభానికి చెందిన వీధి దీపం వెలగడం లేదు. రాత్రివేళ కుక్కల బెడద అధికంగా ఉంది. – వాణి, స్థానికురాలు ✓: సంబంధిత సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. – అర్జున, విద్యుత్ శాఖ ఏఈ.

మాధవధార, న్యూస్‌టుడే: ?: 50వ వార్డు అశోక్‌నగర్ పరిసర ప్రాంతాల్లో కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. - ఎస్.ప్రసాద్, స్థానికుడు ✓: వెంటనే కాలువల్లో పూడిక తీయిస్తాం. - వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఇటు ఆహ్లాదం.. అటు ఆరోగ్యం..!

ఉపయుక్తంగా గ్రీన్‌బెల్ట్‌లోని ఉద్యానవనాలు

మాధవధార, న్యూస్‌టుడే

జీవీఎంసీ 53, 54 వార్డుల పరిధి సేవా రహదార్లలోని గ్రీన్‌బెల్ట్(హరితవనం)ను ఉద్యానవనాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. చుట్టుపక్కల నివాసితులు ఇక్కడ నిత్యం వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఈ ఏడాది మే నెలలో సేవా రహదారికి ఆనుకుని ఉన్న జ్యోతినగర్, పార్వతీనగర్, లక్ష్మీనగర్ గ్రీన్‌బెల్ట్ ప్రాంతాల్లో ఉద్యానవనాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. వీటికి రూ.69.63 లక్షల నిధులను జీవీఎంసీ కేటాయించింది. ఇందులో భాగంగా గ్రీన్‌బెల్ట్‌లోని చెట్లను అందంగా తీర్చిదిద్ది, పలుచోట్ల కొత్త మొక్కలను వేసి పచ్చదనాన్ని పెంపొందించారు. ఏపుగా పెరిగిన చెట్ల మధ్యలో వాకింగ్ ట్రాక్, వ్యాయామ పరికరాలు, చిన్న పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు, సేద తీరేందుకు కుర్చీలను ఏర్పాటు చేశారు. దీంతో చుట్టు పక్కల కాలనీల్లోని పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు గ్రీన్‌బెల్ట్ ఉద్యానవనాలకు పెద్ద ఎత్తున వచ్చి సేద తీరుతున్నారు.

జ్యోతినగర్ ఉద్యానవనంలో ఆటలాడుతున్న చిన్నారులు

✦ ఆరు చోట్ల ఏర్పాటు: నియోజకవర్గంలో కొన్ని చోట్ల గ్రీన్‌బెల్ట్ ఆక్రమణలకు గురవుతున్నాయని జీవీఎంసీ అధికారులు గుర్తించారు. ఆర్‌అండ్‌బీ నుంచి బాలచెరువు వరకు సేవ రహదారిలోని ఆటో..., పార్వతీనగర్, జాకీర్‌హుస్సేన్‌నగర్, లక్ష్మీనగర్, జ్యోతినగర్, కంచరపాలెం ప్రాంతాల్లోని గ్రీన్‌బెల్ట్‌లను ఉద్యానవనాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఆక్రమణలు నివారించడంతోపాటు ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యం లభిస్తోందని చెబుతున్నారు. అయితే ఉద్యానవనాల నిర్వహణ పక్కాగా ఉండేలా జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

గురుద్వారా, న్యూస్‌టుడే: ఉత్తరం నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. సోమవారం సీతమ్మధార భాజపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు చేతుల మీదుగా 24,25,43,44,48, 51,53,54,55 వార్డుల లబ్ధిదారులకు రూ.10,75,375 చెక్కులను అందజేశారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, కార్పొరేటర్ ముక్కా శ్రావణి, ఉషశ్రీ, శ్యామల దీపిక తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, నజీర్, తదితరులు

రూ.2కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డులోని పలు ప్రాంతాల్లో రూ.2కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులుగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఉత్తర శాసనసభ్యులు పి.విష్ణుకుమార్‌రాజు, కార్పొరేటర్ అల్లు శంకరరావు హాజరయ్యారు. వార్డులోని ఏఎస్‌ఆర్‌నగర్, మాణిక్యాంబ కాలనీ, పట్టాభిరెడ్డితోట, సూర్యానగర్ ప్రాంతాల్లో సీసీరోడ్లు, కాలువలు, గెడ్డ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ బి.రాము, ఈఈ పద్మావతి, ఏఈ నారాయణరావు, భాజపా నాయకులు శ్యామలాదీపిక, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న మేయర్ పీలా, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, తదితరులు

మహాజన సభకు హాజరుకావాలని పిలుపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ (సూపర్ బజార్) మహాజన సభ 28న నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు సూపర్‌బజారు ఆవరణలో జిల్లా సంయుక్త కలెక్టర్, పర్సన్ ఇన్‌ఛార్జ్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, సభ్యులంతా హాజరుకావాలని సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ కోరారు.

పింఛను కోసం ఆందోళన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: అమరావతి రేర్ డిసీజెస్ ఆర్గనైజేషన్ (ఏఆర్‌డీఏ) ఆధ్వర్యంలో సోమవారం మస్క్యులర్ డిస్ట్రోఫీ జెనెటిక్ బాధితులు పింఛను కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ తప్పకుండా బాధితులందరికీ పింఛను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు సంస్థ సభ్యులు అల్లం మోహన్‌కృష్ణ తెలిపారు.

రైల్వే ఉద్యోగుల హక్కులకు భంగం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయంలో నియామకం కోసం ఐచ్ఛిక రైల్వే బోర్డు విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం స్థానికంగా ఉంటున్న ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని ఈస్ట్‌కో రైల్వే ట్రాఫిక్ యూనియన్ వాల్తేర్ డివిజనల్ కో-ఆర్డినేటర్ పి.రామ్మోహన్‌రావు అన్నారు. లభిస్తూ జరుగుతున్న ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భంగా ఏఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రాని కలిసిన ఆయన వాల్తేర్ కార్మికుల సమస్యలను వివరించారు. కొత్త జోన్‌లో వాల్తేర్ రైల్వే కార్మికులకు ఎదురయ్యే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే బోర్డు స్థాయిలో సంప్రదించి కార్మికుల హక్కులకు భంగం కలగకుండా సంప్రదింపులు చేపట్టాలని కోరారు.

వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి మృతి చెందిందంటూ ఫిర్యాదు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కేజీహెచ్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తన తల్లి చనిపోయిందని కొడుకు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ వివరాలిలా ఉన్నాయి. నగరంలో నివాసముంటున్న తల్లి స్వర్ణలత (67)ను అనారోగ్యం కారణంగా శనివారం రాత్రి 11 గంటల సమయంలో కేజీహెచ్‌కు కొడుకు శాంసన్ తీసుకొచ్చారు. ఈ క్రమంలో వైద్యుల నిర్లక్ష్యంతో తన తల్లి మృతి చెందిందని కొడుకు శాంసన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రహదారిపైనే రాళ్ల కుప్పలు

స్థానిక సెక్టార్-11 ప్రధాన రహదారిలో జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు చేపట్టిన ఆక్రమణల తొలగింపుతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుచోట్ల దుకాణాల ముందు తొలగించిన శ్లాబ్‌లను రహదారిపైనే అడ్డదిడ్డంగా వదిలేయడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి రాళ్లను ఢీకొని గాయపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి శ్లాబ్ ముక్కలను తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

– మురళీనగర్, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పథకానికి తూట్లు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహమాన్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.మణి అన్నారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆందోళనలో వామపక్షాల నాయకులు కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.కృష్ణారావు, కె.దేవా, ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న వామపక్ష కార్యకర్తలు

ఎంపీని కలిసిన పట్టాభిరామ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఎంపీ శ్రీభరత్‌ను విశాఖ జిల్లా తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన చోడె పట్టాభిరామ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ కార్యాలయానికి వెళ్లిన ఆయన జిల్లాలో పార్టీ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ పట్టాభిరామ్‌ను సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

◄ పట్టాభిరామ్‌ను సత్కరిస్తున్న ఎంపీ శ్రీభరత్

సచివాలయాల్లో సేవలపై ఆరా..

అక్కయ్యపాలెం, (దొండపర్తి), న్యూస్‌టుడే: దక్షిణ నియోజకవర్గ పరిధి శంకరమఠం వెనుక నెహ్రూ బజార్‌లోని 143, 144 సచివాలయాల్లో సేవలు కరవయ్యాయని సోమవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు (బుజ్జీ) స్పందించారు. వెంటనే సచివాలయాలకు వెళ్లి ఉద్యోగులు, ప్రజలతో మాట్లాడారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఎన్నిటిని పరిష్కరించారో తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. 27వ వార్డు తెదేపా అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీశివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ గొలగాని వీరారావు

ఉద్యోగాలు అడ్డుకోవద్దంటూ ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నిరుద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల సముద్రం సూర్యం అన్నారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి వస్తున్న ఐటీ కంపెనీలను అడ్డుకునేలా కొంతమంది వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ తరహా చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మా ఉద్యోగాలు అడ్డుకోవద్దు జగన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు

జోన్-8లో 27న బహిరంగ వేలం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్-8 పరిధిలోని వాణిజ్య సముదాయాల్లోని దుకాణాలకు 27న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జెడ్సీ హెచ్.శంకరరావు తెలిపారు. డీఎస్ఎస్ కొత్త వాణిజ్య సముదాయం, చినముషిడివాడలోని ఖాళీ దుకాణాలకు 27న ఉదయం 11 గంటలకు జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు కార్యాలయం పర్యవేక్షకులను సంప్రదించాలని కోరారు.

ఎస్ఐల బదిలీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 9 మంది ఎస్.ఐ.లను బదిలీ చేస్తూ సీపీ శంఖబ్రతబాగ్చీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

క్విజ్‌లో సత్తా చాటి..బహుమతులు గెలుపొంది..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం శాంతిపురం శంకరమఠం రోడ్డు పక్కనున్న బన్‌సాల్ కళాశాలలో, అక్కయ్యపాలెం లలితానగర్‌లోని జ్ఞాన నికేతన్ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. బన్‌సాల్ కళాశాలలో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో కె.గిరీష్, పి.ఓంకార్, వై.దుర్గాప్రసాద్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ జి.సతీష్, ఇన్‌ఛార్జి జి.ప్రసాద్, అధ్యాపకుడు జి.రమేష్ బహుమతులు అందజేసి అభినందించారు.

✦ అక్కయ్యపాలెం లలితానగర్‌లోని జ్ఞాన నికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో పి.శ్రీరామచైతన్యకుమార్(ఏడో తరగతి) ప్రథమ, వై.పూజ (ఏడో తరగతి) ద్వితీయ, డి.సుశాంత్ (తొమ్మిదో తరగతి) తృతీయస్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సునీతకుమారి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు.

విజేతలతో బన్‌సాల్ కళాశాల ప్రిన్సిపల్ సతీష్, ఇన్‌ఛార్జి జి.ప్రసాద్

విజేతలతో జ్ఞాన నికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ సునీతకుమారి

హక్కులపై అవగాహనతో మోసాలకు అడ్డుకట్ట

వన్‌టౌన్, న్యూస్‌టుడే : హక్కులను ఆయుధంగా మలుచుకుని వినియోగదారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా 'మేలుకో.. హక్కులు తెలుసుకో అందరి చుట్టం వినియోగదారుల రక్షణ చట్టం' ప్రచారపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు కమిషన్లను ఆశ్రయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వి.భాస్కరరావు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ ఉప సంచాలకుడు జి.మహేశ్వరరావు, కాండ్రేగుల వెంకటరమణ, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారపత్రం ఆవిష్కరిస్తున్న జేసీ మయూర్ అశోక్ తదితరులు

పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా రమణ

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా డాక్టర్ కె.వి.రమణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రమణ ప్రస్తుతం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలకు, ప్రభుత్వ ఫుడ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రమణను అధ్యాపకులు, విభాగాధిపతులు అభినందించారు.

డాక్టర్ కె.వి.రమణను అభినందిస్తున్న లెక్చరర్లు, విభాగాధిపతులు

పర్యావరణ దినోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ

మాధవధార, న్యూస్‌టుడే: ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని పీసీబీ చీఫ్ ఇంజినీర్ ఎస్.శంకర్ నాయక్ సూచించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఆధ్వర్యంలో ముద్రించిన పర్యావరణ దినోత్సవ క్యాలెండర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ప్రతి విద్యా సంస్థలో ఈ క్యాలెండర్‌ను వినియోగించి పర్యావరణంపై పిల్లలకు అవగాహన కల్పించి, పర్యావరణ దినోత్సవం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, పీసీబీ ఈఈ పి.వి.ముకుందరావు, వీరేంద్ర, ఎం.రామారావునాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీసీబీ చీఫ్ ఇంజినీర్ శంకర్ నాయక్, సిబ్బంది.

కిశోర వికాసంపై అవగాహన

మాధవధార, న్యూస్‌టుడే: కౌమారదశలో ఉన్న బాలికలకు విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించాలని అర్బన్ సీడీపీఓ నీలిమ సూచించారు. కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మాధవధార ఉన్నత పాఠశాలలో గోపాలపట్నం మండలం క్లస్టర్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నోడల్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. నీలిమ మాట్లాడుతూ 11-18 సంవత్సరాల్లోపు బాలికలకు పోషకాహారంతో కలిగే ప్రయోజనాలు, బాల్య వివాహాలతో నష్టాలను వివరించాలన్నారు. పోక్సో చట్టం కల్పిస్తున్న రక్షణ గురించి వివరించారు. ఎంఈఓ సోమేశ్వరరావు, సూపర్‌వైజర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో సర్వే సర్టిఫికెట్ల జారీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లో జారీ చేయనున్నట్లు కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన సంబంధిత వెబ్‌సైట్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. www.gvmc.gov.inలో citizen services ను ఎంపిక చేసుకుని, దానిలో Survey certificate ఎంపిక చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జోన్ ఆధారంగా సంబంధిత టౌన్ సర్వేయర్‌కు దరఖాస్తు వెళుతుందన్నారు. అధికారులు ఎవరిని కలవకుండానే ప్రక్రియంతా పూర్తవుతుందని పేర్కొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ఆర్‌సీఎం చర్చి సిద్ధం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 సెయింట్ జేవీయర్ ఆర్‌సీఎం చర్చి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబవుతోంది. ప్రతి రోజు సాయంత్రం క్రైస్తవులంతా ఏసుక్రీస్తును ఆహ్వానిస్తూ ఇంటింటికి వెళ్లి క్యారల్స్ పాడుతున్నారు. 24వ తేదీ రాత్రి ప్రత్యేక ప్రార్థనలు, భక్తి గీతాలాపనలు ఉంటాయని విచారణ కర్త మైచర్ల జేసుదాసు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నీటి పారుదలశాఖ ఎన్జీఓ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పిన్నింటి అప్పలరాజును ఎంపిక చేయగా.. ఆయనకు విశాఖపట్నం జిల్లా నీటి పారుదలశాఖ ఉద్యోగులు, ఎన్జీఓ సంఘం నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

రామానుజన్ గణిత ప్రయోగాలకు విశేష ఖ్యాతి

రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నరవ ప్రకాశరావు, సత్యనారాయణ, తదితరులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం నిర్వహిస్తున్నారని బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. సోమవారం ఉదయం అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు పక్కనున్న వాగ్దేవి పాఠశాలలో బాల వికాస ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.వి.వి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు పాల్గొని రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

★ ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపల్ శ్యామల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏయూ ఆచార్యులు మదన్ మోహన్ రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రాజెక్టులను చూసి ప్రశంసించారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తల్లిదండ్రులు తిలకించారు. ప్రధానోపాధ్యాయులు బి.హేమలత మాట్లాడుతూ రామానుజన్ చేసిన గణిత ప్రయోగాలను వివరించారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవం ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో చిత్ర ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి ముఖ్య అతిథిగా పాల్గొని ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలను తిలకించి అభినందించారు.

మాధవధార పాఠశాలలో నమూనాల ప్రదర్శన

ఏయూ గణితం ఆచార్యులు ఏ.ఎస్.ఎన్. మూర్తిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ కృష్ణకుమారి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సోమవారం ఏవీఎన్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ కృష్ణకుమారి నివాళి అర్పించారు. అనంతరం ఏయూ గణితం విభాగం ఆచార్యులు ఏ.ఎస్.ఎన్.మూర్తిని సత్కరించారు. అధ్యాపకులు సీహెచ్ మల్లికా, అనంతలక్ష్మి, పైడిరజిని తదితరులు పాల్గొన్నారు. * విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్.మంజుల రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అధ్యాపకులు వై.లక్ష్మి, కేవీఎస్ నాగలక్ష్మి, సరణ్య తదితరులు హాజరయ్యారు.

సేవలకు పురస్కారం

మురళీనగర్, న్యూస్‌టుడే : వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 ఉత్తమ గవర్నర్‌గా కె.ద్వారకానాథ్‌కు అవార్డు లభించింది. ఈయన 2019 నుంచి 2025 వరకు వివిధ హోదాలలో వాకర్స్ ఉద్యమానికి సేవలందించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యాన్నిచ్చే నడకను ప్రోత్సహించి అన్ని క్లబ్‌ల సభ్యులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి చేతుల మీదుగా ఉత్తమ గవర్నర్ అవార్డు అందుకున్నారు. నగరంలోని పలు వాకర్స్‌క్లబ్‌ల సభ్యులు ద్వారకానాథ్‌ను అభినందించారు.

నార్త్ జోనల్ కార్యాలయంలో పీజీఆర్ఎస్

మాధవధార, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని 17వ వార్డు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేందుకు వీలుగా జోనల్ కార్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి సోమవారం అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంటారని, ప్రజలకు సమస్యలుంటే ఫిర్యాదులు ఇవ్వాలని నార్త్ జోనల్ కమిషనర్ బి.రాము తెలిపారు. సోమవారం మాధవధార వుడాకాలనీలోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. పలువురి నుంచి అర్జీలు స్వీకరించారు. త్వరలో పూర్తి స్థాయిలో కార్యాలయం మొత్తం ఇక్కడికి వస్తుందన్నారు. ఈఈ పద్మావతి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

★ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నాటిన 20 మొక్కలను సంరక్షించేందుకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని 51వ వార్డు జనసేన అధ్యక్షుడు గుడివాడ అప్పారావు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు వినతి పత్రం సమర్పించారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జెడ్సీ రాము

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.A.382/2024 in E.P. 58/2023 in O.S.249/2006
Between:
M. Anasuyamma & others ...Petitioners/D.Hrs
And
Smt. D. Ramadasa Kumari & others ...Respondents/J.Drs
NOTICE
To,
Proposed Respondent No.2:
Doraiswamy Ramdas,
S/o. Doraiswamy, Hindu. Aged 64 years, R/at T-2, Sri Lakshmi Residency-II, Rajendra Nagar, Visakhapatnam-16.
Please take notice that the above E.A.382/2024 is filed for impleading you in the above E.P.58/2023 which is filed for delivery of the E.P. schedule property on the file of Hon'ble I Addl. Civil Judge (Senior Division) at Visakhapatnam and the same stands posted to 07-01-2026 for your appearance either in person or through an Advocate at 10:30 A.M. failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court. (By Order of the Hon'ble Court)
S. ARUN DEV
K. RAJA GOPALA RAO
Advocates, Visakhapatnam
Cell: 98485 66903

(c) eenadu

భోజనం ఎలా ఉంది..?

సదుపాయాలపై ఆరా తీస్తున్న జెడ్సీ శంకరరావు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం, బాజీకూడలిలోని అన్నక్యాంటీన్‌ను జీవీఎంసీ 8వ జోన్ కమిషనర్ శంకరరావు సోమవారం తనిఖీ చేశారు. భోజనం రుచి, శుభ్రత పరిశీలించారు. అక్కడకు భోజనానికి వచ్చిన వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని కోరారు.

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

ఆన్‌లైన్‌లో సర్వే ధ్రువపత్రాల జారీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లో జారీ చేయనున్నట్లు కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన సంబంధిత వెబ్‌సైట్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. www.gvmc.gov.inలో citizen services ను ఎంపిక చేసుకుని, దానిలో Survey certificate ఎంపిక చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు ఆధారంగా సంబంధిత టౌన్ సర్వేయర్‌కు వెళుతుందన్నారు. అధికారులు ఎవరిని కలవకుండానే ప్రక్రియంతా పూర్తవుతుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే:
?: రహదారి విస్తరణ పేరుతో కాలువలపై సిమెంటు పలకలు తీసి డ్రైనేజీ పాడు చేశారు. మురుగు నీరు పారడం లేదు. –శిల్లా సూర్యారావు, నెల్లిముక్కు, –గోవిందరావు, పెదగంట్యాడ
✓: పరిశీలించి డ్రైనేజీలను పునరుద్ధరిస్తాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే:
?: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని పైపులైను ఆనుకుని రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. – రమ్య, బుచ్చిరాజుపాలెం
✓: రోడ్డు మంజూరుకు కృషిచేస్తాం – వెంకటేశ్వర్లు, పనుల విభాగం డీఈ
?: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం రోడ్డులో నిర్మించిన కాలువలపై పలకలు అమర్చాలి – రవి, కొత్తపాలెం
✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం. – వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

పైపులైనుకు మరమ్మతులు షురూ..

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సిద్ధేశ్వరం వాటర్ ట్యాంకు రోడ్డులో పగిలిపోయిన భూగర్భ పైపులైను గురించి 'ఈనాడు'లో 'దారి చెంత.. మృత్యు గుంత..' శీర్షికన వార్త వచ్చిన సంగతి తెలిసిందే. స్పందించిన నీటిసరఫరా విభాగం అధికారులు పైపు జాయింటుకు మరమ్మతులు చేశారు.

ఆర్వోబీ.. పూర్తి చేస్తే సాంత్వన

రైల్వే అనుమతి కోసం ఎదురు చూపులు

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: ఎన్ఏడీకూడలి పేరు వింటే ప్రయాణికులు భయపడుతుండేవారు. అత్యవసర పనులపై వెళ్లిన్న వారు సమయానికి గమ్యం చేరుతామా? అని ఆందోళనలో ఉండేవారు. ఇక్కడ ఐదేళ్ల క్రితం వంతెనాయాలలో పైవంతెన నిర్మాణం పూర్తికావటంతో కష్టాలు తీరాయి. ఉంటేపాల ప్రారంభమైన ఆర్వోబీ నిర్మాణం మాత్రం ఇంకా పూర్తికాలేదు. వచ్చే ఏడాది అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కొనసాగుతున్న వంతెన అనుసంధాన పనులు

కాకానినగర్ దరి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.150 కోట్లు కేటాయించారు. పనులు జరుగుతుండగానే ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారింది. అప్పటికే ఎన్ఏడీ పైవంతెన నిర్మాణం పూర్తయింది. గత వైకాపా పాలనలో ఆర్వోబీ పనులు మాత్రం సా..గుతూ వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ పనులు ఊపందుకున్నాయి.

80 శాతమే..: ఈ ఏడాది అక్టోబరు నెల చివరికల్లా ఆర్వోబీ పనులు పూర్తిచేయాలని లక్ష్యం విధించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో మరింత జాప్యం జరుగుతూ వస్తోంది. ఇప్పటి వరకు ఆర్వోబీ పనులను 80 శాతం పూర్తిచేశారు. వీఎంఆర్డీఏ ఛైర్మన్, కమిషనర్ వంతెన పరిశీలనకు వచ్చినప్పుడల్లా సంబంధిత గుత్తేదారు ప్రతినిధులను, ఇంజినీరింగ్ అధికారులను ఆలస్యంపై ప్రశ్నిస్తున్నా.. పనుల్లో కదలిక లేదు. 2026 జనవరిలో వంతెన అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి

పనులు ఇలా..: ఐజీవీఐ విజయ నిర్మాణ్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంజినీరింగ్‌శాఖ ఆర్వోబీ వంతెన నిర్మాణంలో భాగంగా ఎనిమిది పిల్లర్లపై 18 మీటర్ల పొడవైన 40 స్టీల్ గడ్డర్లను పెట్టి వాటిపైన శ్లాబ్ నిర్మాణాలు చేపడుతున్నారు. వంతెన కింద రైల్వే ప్రధాన లైనుతోపాటు గూడ్సు ట్రాకులు ఉన్నాయి. ఈ కారణంగా గూడ్సు ట్రాక్ లైను పైన వంతెన శ్లాబ్ పూర్తి చేయగలిగారు. ప్రధానలైను మీద శ్లాబ్ పనులు చేపట్టాల్సి ఉండగా రైల్వేశాఖ అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాగా ఆర్వోబీ అటు, ఇటువైపు ఉన్న కాకానినగర్, ఎన్ఏడీ పైవంతెన రోడ్లలోనూ ఇరువైపుల కాంక్రీటు గోడ నిర్మాణాలు చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న కాంక్రీటు పనులన్నీ ఈనెలాఖరునాటికి పూర్తిచేసి వచ్చే ఏడాది మొదట్లో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

పోలీసు అవుట్‌పోస్టు ప్రారంభం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న పోలీసు అధికారులు, కూటమి నాయకులు

కరాస, న్యూస్‌టుడే: కరాస పెట్రోల్ బంక్ పక్కన నూతన పోలీసు అవుట్‌పోస్టును లా అండ్ ఆర్డర్ డీసీపీ మేరీ ప్రశాంతి సోమవారం ప్రారంభించారు. డీసీపీ మాట్లాడుతూ.. శాంతి భద్రతలను రక్షించి పోలీసుశాఖను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఈ పోలీసు అవుట్‌పోస్టును ఏర్పాటు చేశామన్నారు. నలుగురు సిబ్బంది 24 గంటలు విధుల్లో ఉంటారన్నారు. కార్యక్రమంలో వెస్ట్ ఏసీపీ పృథ్వీతేజ, సీఐ శంకరనారాయణ, ఎస్సైలు కార్తీక్, నాగమణి, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

మల్కాపురం, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మల్కాపురం ఏరియా మలేరియా ఇన్‌స్పెక్టరు రవికుమార్ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ కూడలిలో సోమవారం సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాతా నిర్వహించారు. మలేరియా సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, వార్డు శానిటేషన్ అధికారి నవరత్నం, శానిటేషన్, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

గాజువాక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక పార్టీ కార్యాలయంలో తెదేపా క్రిస్టియన్ సెల్ ఏపీకా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి ఎమ్మెల్యే మిఠాయిలు పంపిణీ చేశారు. సీఐ ఆశాలు పాస్టర్ రవి, క్రైస్తవ సంఘం ప్రతినిధులు పుష్ప విజయకుమార్, మల్లెపూల నిర్మలాకుమారి, బిల్లీగ్రాం, లక్ష్మీనారాయణ, అశోకబాబు, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, చెరుకూరి నాగేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో వేడుకలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తదితరులు

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సోమవారం జీవీఎంసీ 91వ వార్డు జయ ప్రకాశ్‌నగర్‌లో ఎల్‌షడ్డాయ్ ప్రార్థన మందిరంలో పాస్టర్ పీస్ ఏంజెల్ బ్లేస్సి ఆధ్వర్యంలో మెగా యూత్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు నాటికలతో అలరించారు.

నాటిక ప్రదర్శిస్తున్న యువకులు

ఉత్సాహంగా జాతీయ గణిత దినోత్సవం

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నడుపూరు హైస్కూల్లో విద్యార్థులు గణిత సూత్రాలతో 97 రంగవల్లులు, రామానుజ సంఖ్యగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 1729 ఆకారంలో మానవహారంగా నిలుచున్నారు. హెచ్ఎం రాజకిరణ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్, షేక్ బాబ్జీ, హైమవతి, రాజబాబు, మాధవి, సత్యవేణి పాల్గొన్నారు. చైతన్యనగర్‌లోని శ్రీరాధాతేజ్ పాఠశాల, పాతగాజువాక రవీంద్రభారతి పాఠశాలలోనూ గణిత దినోత్సవం జరిగింది.

సింధియా(జనహరనగర్), న్యూస్‌టుడే: గణిత దినోత్సవాన్ని స్వామి వివేకానంద విద్యా సంస్థలో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

1729 ఆకారంలో విద్యార్థులు..

కార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి మురళీకృష్ణ, పాఠశాల డైరెక్టర్ రేణు, ఉపాధ్యాయులు కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం సర్వర్ ఆధ్వర్యంలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణితంపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీనివాస రామానుజన్ గొప్పతనం వివరిస్తున్న బాలిక

సృజన చాటి.. ప్రశంసలు పొంది..!

'ఈనాడు – ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ట్వింకిల్ కిడ్స్ పాఠశాల ప్రతినిధులు.. క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గాజువాక 70వ వార్డు శ్రీనివాసనగర్‌లోని ట్వింకిల్ కిడ్స్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జికి 7 మార్కులు ఇచ్చారు. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన హేమశ్రీ, జాహ్నవి హర్షిణి, హాసినిలకు పాఠశాల డైరెక్టర్ డి.శ్యామ్, ఇన్‌ఛార్జి ఆర్.గీత, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

సాయి విద్యానికేతన్‌లో..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: కణితి రోడ్డు అజీమాబాద్ సాయివిద్యానికేతన్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 25 మార్కులు, జనరల్ నాలెడ్జి కింద 25 మార్కులు ఇచ్చారు. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన లహరి, గౌతమ్, కేశవ సాయిలకు పాఠశాల డైరెక్టర్ లక్ష్మణరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలతో సాయి విద్యానికేతన్ ప్రతినిధులు...

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

● ఆత్మరక్షణ విద్యకు ఆదరణ

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే: సమాజంలో ఆత్మరక్షణ విద్యకు తగిన ఆదరణ ఉందని భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. సోమవారం శ్రామికనగర్‌లోని ట్రేడ్‌యూనియన్ కల్యాణ మండపంలో రెండురోజులుగా వెడారియో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల కరాటే పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌కుమార్, నాయకులు రాము, బాటా శ్రీను, కృష్ణంరాజు, శంకరరావు, పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.

విజేతలకు కప్పు అందిస్తున్న అతిథులు

ఉద్యోగాలు అడ్డుకోవద్దంటూ ఆందోళన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నిరుద్యోగుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల సముద్రం సూర్యం అన్నారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి వస్తున్న ఐటీ కంపెనీలను అడ్డుకునేలా కొంతమంది వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ తరహా చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

సచివాలయాల ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

విధుల్లో అంకితభావం చూపాలి

సింధియా, న్యూస్‌టుడే: సచివాలయాల ఉద్యోగులంతా అంకితభావంతో విధులు నిర్వహించాలని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. సోమవారం సాయంత్రం 61వ వార్డు మరిడిమాంబ కల్యాణ మండపంలో నిర్వహించిన సచివాలయాల ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మూడు వార్డుల నుంచి కూటమి పార్టీల ప్రతినిధులు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

కళలకు పూర్వవైభవం తీసుకురావాలి

సమ్మేళనంలో పాల్గొన్న సంఘు సభ్యులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రభుత్వం పూర్వవైభవం తీసుకురావాలని గోపాలపట్నం కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.సోములు అన్నారు. ముడసర్లోవ పార్క్‌లో సంఘు సభ్యుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చందు సుబ్బారావు, బంగారాజు, రామదాసు, శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, వెంకట్రావు, చలపతిరాజు, శ్రీలక్ష్మీ, శ్రీదేవి, అప్పారావు, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఫౌంటెయిన్ కాదు.. లీకేజీ..!

దర్పణం

గాజువాక, న్యూస్‌టుడే: సింహగిరికాలనీ ప్రధాన రహదారిలో పైపులైను వాల్వు వద్ద వాల్వు జాయింట్లు పట్టుతప్పి తాగునీరు ధారాపాతంగా నేలపాలవుతోంది. నీటి వృథాకు అడ్డుకట్ట వేసి ఇక్కట్లు తీర్చాలని వీరంతా కోరుతున్నారు.

ఎవరివో ఈ వాహనాలు?

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉంటే చినగంట్యాడ అమరావతి పార్కు రోడ్డు అనధికార వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది. పాడైన కార్లు, ఆటోలు, ఇతర వాహనాలు సంవత్సరాలుగా ఇక్కడ ఉంటున్నాయి. ఇదో పార్కింగ్ యార్డుగా మారుతోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం అధికారులు స్పందించి ఈ తరహా వాహనాలను రోడ్ల పక్కన నిలపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధ్వానంగా రైతుబజారు పరిసరాలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కునగరం సెక్టారు-9లోని రైతుబజారు బయట పరిసరాలు అధ్వానంగా మారాయి. ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. దీనివల్ల రైతుబజార్ వినియోగదారులు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రైతు బజారు పరిసరాలను శుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉక్కునగర వాసులు కోరుతున్నారు.

రైతుబజారు వెలుపల ఇదీ పరిస్థితి..

కళ్లు మండిపోయాయి...

ఏపీఐఐసీ చొరవతో ఎట్టకేలకు శుభ్రం

నీటితో రోడ్డును శుభ్రం చేస్తున్న ఏపీఐఐసీ సిబ్బంది

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఆటోనగర్ కూడలిలో శనివారం ట్రాలర్ లారీ బోల్తా పడి ట్రాలర్‌పై నుంచి జిప్సం, కెమికల్ పొడి బస్తాలు నేలపై పడ్డాయి. ట్రాలర్ తొలగించి, బస్తాలను మళ్లీ వేరే వాహనంలో తరలించారు. ఇదే సమయంలో కొన్ని బస్తాలు చిరిగిపోవడంతో రోడ్డుపై పెద్ద ఎత్తున జిప్సం ఉండిపోయింది. అది ఎగిరి వాహనదారుల కళ్లల్లో పడుతుండటంతో ఏపీఐఐసీ అధికారులు చొరవ తీసుకుని వాటర్ ట్యాంక్‌తో శుభ్రం చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా మేలుకో వినియోగదారుడా అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విశాఖ వినియోగదారుల కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కొర్రాయి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులచే హక్కుల గురించి తెలుసుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. హెచ్.ఎం. కృష్ణారావు, వినియోగదారుల కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. సోమవారం వడ్లపూడి మీసేవా కేంద్రం సమీపంలోని సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. 85, 86, 87 వార్డుల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగన్

విజయ్‌కుమార్‌కు ప్రత్యేక పురస్కారం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ప్రముఖ ఉక్కు మెజీషియన్ విజయ్‌కుమార్‌కు మ్యాజిక్ లవర్స్ అసోసియేషన్ ప్రత్యేక పురస్కారంతో సత్కరించింది. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో దిల్లీకి చెందిన ప్రముఖ మెజీషియన్స్ ఎస్.మనోహరరావు, రాజ్‌కుమార్ దీనిని అందించారు. చిన్న కుండీలో మామిడి టెంకను మట్టిలో పాతిపెట్టి అప్పటికప్పుడు చెట్టుకు పూత, పిందెలు, మామిడికాయలతో వచ్చేలా చేసిన మ్యాజిక్‌కు ఈ పురస్కారం దక్కింది.

పురస్కారం అందుకుంటున్న విజయ్‌కుమార్

బాలాజీ దివ్యక్షేత్రానికి వెండి కలశం బహూకరణ

వెండి కలశం అందజేస్తున్న దాతలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్య క్షేత్రంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. షీలానగర్‌కు చెందిన దొడ్ల సౌమ్య, వారి కుమారుడు వాన్స్ ఆలయానికి రూ.70 వేలతో వెండి కలశం చేయించి బహూకరించారు. సోమవారం ఆలయ ట్రస్టీ సభ్యులకు, అర్చకులకు అందజేశారు. దాతను అర్చకులు, సభ్యులు సత్కరించారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జీవీఎంసీ 89 వార్డు కొత్తపాలెం, ఎల్లపువానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన పది విద్యార్థులకు స్థానిక వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ ఆధ్వర్యంలో స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి దాడి సురేశ్, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న కార్పొరేటర్ రమేశ్

ప్రభుత్వ జీవోలను అమలు చేయాలి

ధర్నాలో పాల్గొన్న సహకార సంఘాల ఉద్యోగులు, నాయకులు

కరాస, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మర్రిపాలెంలోని జిల్లా సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధ్యక్షుడు బొడ్డేటి లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన జీవోల్లో చట్టపరమైన హామీలు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొంప రమణ, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగభూషణం, అసోసియేషన్ అధ్యక్షుడు మద్దాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్చడం తగదు

సింధియా, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ రైతాంగానికి ఆయువుపట్టుగా ఉన్న 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీ) పేరుమార్చడం మహాత్ముడి గౌరవాన్ని తగ్గించడమేనని రైతువిభాగం నాయకులు బి.నాగభూషణం అన్నారు. సోమవారం 60వ వార్డు గుల్లలపాలెం మహాత్మా గాంధీ వ్యాపార సముదాయంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. గాంధీ విగ్రహానికి తొలుత నివాళి అర్పించి అనంతరం కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో పారిశ్రామిక ప్రాంత ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న రాజీవ్ రైతు విభాగం ప్రతినిధులు

బినామీ దందాలను అరికట్టాలని డిమాండ్

సింధియా, న్యూస్‌టుడే: ఎంతో ప్రతిష్ఠాత్మకమైన నవరత్న కంపెనీ హెచ్‌పీసీఎల్‌కు చెందిన విశాఖ రిఫైనరీలో బినామీ సంఘాల దందాను అరికట్టాలని కోరుతూ సోమవారం కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. 2015 తర్వాత చేపట్టిన రిఫైనరీ విస్తరణ ప్రాజెక్టుతో కార్మిక సంఘాల దందాలు తెరపైకి వచ్చాయని స్పష్టం చేశారు. ఓవైపు స్థానికులకు ఉపాధి చూపాలని రోడ్డెక్కుతున్న కార్మిక సంఘాలే లోపాయికారిగా 'మీరెవ్వరికీ ఉపాధి ఇవ్వాల్సిన అవసరం లేదని' చేసుకుంటున్న ఒప్పందాలను తక్షణం రద్దు చేయాలని కోరారు. తక్షణం బినామీ కార్మిక సంఘాల ప్రతినిధులపై ప్రత్యేక నిఘాతో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


రిఫైనరీ గేటు వద్ద ఆందోళనకు దిగిన కాంట్రాక్టర్లు

● సత్యారావుకు పురస్కారం

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: కలం స్నేహితులు కళావేదిక ద్వారా పలు సాహితీ కార్యక్రమాలు, మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ తరపున మెరుగైన సేవలందిస్తున్న గాజువాకకు చెందిన బలివాడ సత్యారావుకు సోమవారం జాతీయ సేవా పురస్కార్ వరించింది. హైదరాబాద్ జరిగిన జాతీయ శిష్ట కరణాల సంస్థ ద్వితీయ వార్షికోత్సవంలో దీనిని అందించారు.

ఈనాడు విజయనగరం

మంగళవారం డిసెంబరు 23, 2025

మనసులు కొల్లగొట్టినాదిరో.. అనసూయ

ప్రముఖ యాంకర్, సినీ నటి అనసూయ సోమవారం బొబ్బిలి పట్టణంలో సందడి చేశారు. ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆమె రావడంతో అభిమానులు, ప్రేక్షకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆమె నృత్యం చేసి అలరించారు. బొబ్బిలి-బాడంగి జీపేట రోడ్డు కిక్కిరిసిపోయింది.

- న్యూస్‌టుడే, బొబ్బిలి

అశోక్ సహకారంతో మంచి పదవులు

మాట్లాడుతున్న నాగార్జున

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ తనపై నమ్మకం ఉంచి రెండోసారి విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని కిమిడి నాగార్జున అన్నారు. అశోక్‌బంగ్లాలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, అదితి గజపతిరాజు సహకారంతో తనకు పలు పదవులు దక్కాయని చెప్పారు. సీనియర్లను కలుపుకొని ముందుకెళ్తానన్నారు. తనకు పెద్ద బాధ్యతను అప్పగించారని జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదువరప్రసాద్ అన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానన్నారు. నాయకులు ఐవీపీ రాజు, కె.త్యాగరాజు, గంటా పోలినాయుడు, ఎ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మలా పెంచుతా.. అనురాగం పంచుతా!

అభాగ్యులకు అండగా శిశుగృహం

☛ ఇటీవల జామి మండలం భీమసింగి వద్ద ముళ్ల పొదల్లో ఆడశిశువును కొందరు వదిలేశారు. బిడ్డ గుక్కపెట్టి ఏడుస్తున్న శబ్దం విన్న స్థానికులు గుర్తించి శిశుగృహానికి అందించారు. సిబ్బంది ఇప్పుడు ఆలనాపాలనా చూస్తున్నారు.

- న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అవాంఛిత గర్భం.. ఆర్థిక సమస్యలు.. కారణం ఏదైనా పొత్తిళ్లలో అమ్మ ప్రేమకు దూరమవుతున్న పసికందులు ఎందరో.. ముక్కు పచ్చలారని వారిని రోడ్ల పక్కన, ముళ్ల పొదల్లో వదిలేస్తున్న దయనీయ ఘటనలు ఇంకా ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి చిన్నారులను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'శిశు గృహం' అక్కున చేర్చుకుంటోంది. బిడ్డలు కావాలనుకునే తల్లిదండ్రుల వద్దకు చట్టబద్ధంగా చేర్చి.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

పాపకు భోజనం తినిపిస్తున్న ఆయా

గొప్పంగా వివరాలు..

- ప్రస్తుతం శిశుగృహంలో ఉన్న పిల్లల సంఖ్య: 4
- బాలికలు: 3
- బాలురు: 1
- దత్తతల సంఖ్య: 51
- దేశంలో..: 48
- ఇతర దేశాల్లో..: 3

2011లో విజయనగరంలో 'శిశుగృహం' ప్రారంభమైంది. ఇక్కడ బిడ్డను అప్పగించొచ్చు. కుటుంబ వివరాలను గోప్యంగా ఉంచుతారు. ★ పిల్లలు వద్దనుకున్న వారి కోసం శిశుగృహ, వన్‌స్టాప్ కేంద్రం, ఘోషాసుపత్రిలో ప్రత్యేక ఊయలలను ఏర్పాటు చేశారు. అక్కడ శిశువును ఉంచి, వెళ్లిపోవచ్చు. పిల్లలు ఎక్కడ కనిపించినా.. తమకు సమాచారం ఇవ్వాలని, దత్తత తీసుకోవాలంటే సంప్రదించాలని బాలల సంరక్షణ జిల్లా అధికారిణి బీహెచ్ లక్ష్మి చెప్పారు.

చిన్నారులతో సిబ్బంది

"గృహానికి అప్పగించండి: పిల్లల సంరక్షణ అందరి బాధ్యత. అనాథ పిల్లలు కనిపిస్తే శిశుగృహానికి అప్పగించండి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం."

- టి.విమలారాణి, ఐసీడీఎస్ పథక సంచాలకురాలు

మెనూ ప్రకారం ఆహారం

చిన్న పిల్లల వైద్యులు సూచించిన మెనూ ప్రకారం శిశుగృహంలో భోజనం పెడుతున్నారు. ఆరునెలల లోపు పిల్లలకు పాలు, ఆరునెలల నుంచి ఆరేళ్ల లోపు వారికి వయసుకు తగ్గట్టు పాలతోపాటు ఇడ్లీ, గుడ్డు, తృణ ధాన్యాల జావ, కాయగూరలు, పండ్లు పెడుతున్నారు.

అనాథలుగా కనిపిస్తే.. ఫోన్ చేయండి

- డీసీపీవో అధికారిణి నంబరు: 94947 75411
- చైల్డ్ లైన్: 1098

ఆరేళ్ల వరకు ఇక్కడే..

శిశుగృహంలో ఆరేళ్లలోపు చిన్నారులు ఉంటారు. వీరికి భోజనం తినిపించడం, స్నానం చేయించడం, సంరక్షించడానికి ఆరుగురు ఆయాలున్నారు. అనారోగ్య సమస్య వస్తే ఆసుపత్రిలో ఉండి మరీ సపర్యలు చేస్తారు. ఆరేళ్లలోపు దత్తతకు వెళ్లకపోతే.. బాలికలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని బాలసదన్‌లో, బాలురను జేజే చట్టం పరిధిలో నడుపుతున్న ప్రైవేటు సంరక్షణ గృహాలకు అప్పగిస్తారు.

క్రిస్మస్ వెలుగులు

విజయనగరంలో క్రిస్మస్ సందడి రెట్టింపు అయ్యింది. 15 రోజులుగా నగరంలోని ప్రధాన చర్చిలన్నీ ప్రార్థనలతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్నాయి. ఇప్పుడు నగరంలోని బాప్టిస్ట్, సెయింట్ పాల్స్ లూథరన్, సిమ్స్ ప్లాటినమ్, ఆర్సీఎం చర్చిలు విద్యుత్తు కాంతులతో కళకళలాడుతున్నాయి.

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

'పీఎంఏజీవై'కి 4 గ్రామాల ఎంపిక

ప్రధాన మంత్రి గ్రామీణ ఆదర్శ యోజన(పీఎంఏజీవై) పథకానికి జిల్లాలో మెరకముడిదాం, వంగర, తెర్లాం, రేగిడి మండలాల నుంచి ఒక్కో గ్రామాన్ని ప్రతిపాదించినట్లు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. సాంఘిక సంక్షేమశాఖ సమన్వయంతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఒక్కో గ్రామానికి కేంద్రమిచ్చే రూ.20 లక్షలతోపాటు, కన్వర్జెన్సీ విధానంలో శాఖల ద్వారా నిధులు సమీకరించి ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు..

ఉత్తమ ఫలితాలు సాధించేలా పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. వంద రోజుల ప్రత్యేక ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. వారాంతపు, నమూనా పరీక్షలు నిర్వహించాలన్నారు. పీజీఆర్ఎస్ వినతుల విషయంలో అర్జీదారుల సంతృప్తిస్థాయి పెరగాలని, మండల ప్రత్యేకాధికారులు, ఆర్డీవోలు, పురపాలక కమిషనర్లు వారానికి నాలుగుసార్లు సచివాలయాలను తనిఖీ చేయాలన్నారు. జేసీ సేధుమాధవన్, డీఆర్వో మురళీ, సాంఘిక సంక్షేమశాఖ డీడీ ఎం.అన్నపూర్ణమ్మ, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, జడ్పీ సీఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

బండి తడబడితే.. నీటి అడుగుకే

సంతకవిటి మండలం చిత్తారపురం పంచాయతీ గార్నాయుడుపేట సమీపంలోని సాయన్నగెడ్డపై ఉన్న వంతెన ఇది. చిత్తాపురం, గార్నాయుడుపేట, గుజ్జన్నపేట, పోడలి, పనసపేట, వాల్తేరు తదితర గ్రామాల ప్రజలు దీనిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ఈ గెడ్డపై ఉన్న ఇనుప వంతెన వరదలకు కొట్టుకుపోవడంతో మూడేళ్ల కిందట దీన్ని నిర్మించారు. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయకుండా నిర్మాణాన్ని మధ్యలోనే వదిలేశారు. దీనిపై నుంచి వెళ్లాలంటే భయంగా ఉంటోందని వాపోతున్నారు. రూ.4.50 కోట్లతో ప్రతిపాదనలు పంపామని ర.భ.శాఖ ఏఈ సతీష్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

- న్యూస్‌టుడే, సంతకవిటి

శిక్షణకు హాజరైన మహిళా కానిస్టేబుళ్లు

ప్రసంగిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

సాధనతో విజయం సాధ్యం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సాధనతో విజయం సాధ్యమవుతుందని, కష్టమైనా ఇష్టపడి పనిచేస్తే జీవితంలో ఎదుగుతారని విశాఖ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. విజయనగరంలోని పోలీసు శిక్షణ కళాశాలలో మహిళా కానిస్టేబుళ్ల శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. హాజరైన 478 మందిలో 165 మంది అధిక బరువు, 35 మంది ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తరగతులు పూర్తయ్యేసరికి సాధారణ స్థితికి చేరుకోవాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఏ సమస్య ఉన్నా అధికారులకు చెప్పాలన్నారు. ప్రిన్సిపల్ డి.రామచంద్రరాజు, వైస్ ప్రిన్సిపల్ పీవీ అప్పారావు, డీఎస్పీలు పి.శ్రీకాంత్, ఎం.మహేష్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కనిపెంచిన ప్రాణం కాసులకు బేరం

నవమాసాలు మోసిన కన్నబిడ్డ లేకుంటే అమ్మ ప్రాణం విలవిల్లాడిపోతుంది. ఒక్క క్షణం దూరమైనా కన్నీరు ఏరులై పారుతుంది. అలాంటిది కొందరు కనిపెంచిన ప్రాణాలనే అమ్మేస్తున్నారు. కాసుల కోసం అంగట్లో బేరానికి పెడుతున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈ తంతు సాగుతోంది. కొన్నేళ్లుగా వినిపిస్తున్న ఆరోపణలకు.. తాజాగా జరిగిన కొన్ని ఘటనలు బలాన్ని చేకూర్చుతున్నాయి.

ఆటోలో వచ్చిన వారితో బిడ్డ

వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా కేంద్రంలోని పాత దుకాణ సముదాయం వద్ద సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఆడబిడ్డ అమ్మకానికి బేరసారాలు జరిగాయి. ఓ ఆటోలో మహిళతోపాటు ముగ్గురు పురుషులు పసిబిడ్డను తీసుకొచ్చారు. స్థానికంగా ఉన్న మరో వ్యక్తికి అమ్మాలని భావించారు. రూ.3.75 లక్షలు డిమాండు చేశారు. అప్పటికే చుట్టుపక్కలున్నవారు గమనించి, నిలదీసేసరికి అక్కడి నుంచి పరారయ్యారు. వారికి సంబంధించిన బిడ్డా.. లేకుంటే ఎక్కడి నుంచైనా ఎత్తుకొచ్చారా అన్నది తెలియాల్సి ఉంది. ★ ఇటీవల ఇలాంటి ఘటనే మరొకటి జరిగింది. ఐడీఎస్ఎంటీ సముదాయం వద్ద పూసలు అమ్ముకునే ఓ మహిళ నుంచి బిడ్డను కొనేందుకు కొందరు నగరానికి వచ్చారు. రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారు. తల్లి అంగీకరించక పోవడం, చుట్టుపక్కల వారు నిలదీయడంతో జారుకున్నారు.

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నచ్చినట్లు తిట్టడం.. వస్తువులు విసరడం!

ఈనాడు, విజయనగరం

హింసకు గురైన మహిళలకు సాయం అందించాల్సిన ఐసీడీఎస్ విభాగంలోనే ఉద్యోగినులు వేధింపులకు గురవుతున్నారు. నిత్యం అరుపులు.. తిట్లు.. ఎదురు సమాధానం చెబుతారా. అంటూ నీళ్ల సీసాలు విసిరి కొట్టడం పరిపాటిగా మారింది. కళ్లెదుట ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం స్పందించడం లేదు. శనివారం ఈ కార్యాలయంలో జరిగిన ఒక సంఘటన దీనికి అద్దం పడుతోంది. కలెక్టర్ కార్యాలయానికి 50 మీటర్ల దూరంలోనే జరగడం గమనార్హం.

జీజీహెచ్‌లో శ్రావణికుమారి

ఐసీడీఎస్ విభాగంలో పరిస్థితి

మహిళ అపస్మారక స్థితికెళ్లినా పట్టని అధికారులు

విధుల నుంచి ఆసుపత్రికి..

వంగర మండలం కొట్టిశ గ్రామానికి చెందిన పాలవలస శంకరరావు విశాఖలో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేసేవారు. రెండేళ్ల క్రితం ప్రమాదవశాత్తూ తుపాకీ పేలి మృతిచెందారు. డిగ్రీ చదువుకున్న ఆయన భార్య శ్రావణికుమారి(34)ని ప్రభుత్వం కారుణ్య నియామకం కింద ఐసీడీఎస్‌లో టైపిస్ట్‌గా నియమించింది. ఈ ఏడాది జులై 25న ఆమె విధుల్లో చేరారు. అప్పటినుంచి ఈ కార్యాలయంలో పనిచేసే ఓ అధికారి వేధిస్తున్నాడు. శనివారం రాత్రి 7.15 గంటల సమయంలో గట్టిగా అరిచాడు. నీళ్ల సీసా విసిరేశాడు. ఈ హఠాత్ పరిణామంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన శ్రావణిని సహోద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఒంటరిగా ఉన్నారన్న భయంతో ఇంటికి వెళ్లిపోయారు. సోమవారానికీ కోలుకోలేదు.

వేధిస్తున్నారు..

బాధిత మహిళతో 'ఈనాడు' మాట్లాడగా.. కొన్నినెలలుగా వేధింపులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఏసీడీపీవో బిగ్గరగా అరుస్తూ బెదిరిస్తున్నారని వాపోయారు. తాను కారుణ్య నియామకం కింద వచ్చానని, ఇప్పుడిప్పుడే అన్నీ నేర్చుకుంటున్నానని చెప్పినా వినిపించుకోలేదని కన్నీటిపర్యంతమయ్యారు. పిల్లల కోసం ఉద్యోగం చేయాల్సి వస్తోందని, అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు.

బంగారంలాంటి మనసు

ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావుతో విద్యార్థి యశ్వంత్‌కుమార్

పోగొట్టుకున్న ఆభరణాన్ని అధికారిణికి అందించిన విద్యార్థి

ఆ విద్యార్థి వయసు 13 ఏళ్లు. అయితేనేం తల్లిదండ్రుల పెంపకం, ఉపాధ్యాయుల అడుగుజాడల్లో నడుస్తూ నిజాయితీని చాటాడు. రూ. లక్షల విలువైన బంగారు ఆభరణాన్ని పోగొట్టుకున్న ఓ అధికారిణి అభినందనలు అందుకున్నాడు. ఈనెల 20న చెల్లూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ర్యాలీ, మానవహారం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న ఓ అధికారిణి రూ.2 లక్షల విలువైన బంగారం చెవిదిద్దులను పోగొట్టుకున్నారు. చెల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న డొప్పా యశ్వంత్‌కుమార్‌కు అవి దొరికాయి. నేరుగా తీసుకెళ్లి ప్రధానోపాధ్యాయుడు డి.కామేశ్వరరావుకు అందించాడు. అప్పటికే ఆందోళనలో ఉన్న అధికారిణి దగ్గరికి విద్యార్థితో కలిసి వెళ్లి అందించారు. బాలుడి తండ్రి సూరిబాబు తాపీమేస్త్రీ. తల్లి సత్యవతి గృహిణి. తమ బిడ్డ చేసిన పనికి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

గెలుపు నీదా.. నాదా సై

పాలిటెక్నిక్ అంతర కళాశాలల 28వ క్రీడోత్సవాలు విజయనగరంలోని పూల్‌బాగ్‌లో ఉన్న ఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టరు(టెక్) బి.నాగేశ్వరరావు జ్యోతిని వెలిగించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. వివిధ విద్యాలయాల నుంచి 650 మంది క్రీడాకారులు తరలివచ్చి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, డిస్కస్‌త్రో తదితర విభాగాల్లో తలపడ్డారు. వారందరికీ భోజనం, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ జె.ఆశారమణ చెప్పారు. బుధవారం వరకు జరుగుతాయన్నారు.

- న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

చెత్త ఇవ్వండి.. కానుకలు తీసుకోండి

న్యూస్‌టుడే- రాజాం

ఇంట్లో ఉత్పత్తవుతున్న చెత్తను మురుగు కాలువలు, రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తున్నారా? పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నారా? ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం ప్రారంభించనుంది. స్వచ్ఛ రథాలు మీ ఇంటి ముందుకే వచ్చి ఆగుతాయి. చెత్తను వారికిస్తే. తూకం వేసి, సరిపడా నిత్యావసరాలు మీకు ఇస్తారు. బియ్యం, కొబ్బరి నూనె, సబ్బు, షాంపు ప్యాకెట్లు, పప్పులు, గోధుమ, జొన్న, రాగి పిండి, చక్కెర, ఉప్పు, బెల్లం వంటి సరకులు తీసుకోవచ్చు.

ఉమ్మడి జిల్లాకు రానున్న స్వచ్ఛ రథాలు

రాష్ట్ర వ్యాప్తంగా 100 స్వచ్ఛ రథాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఉమ్మడి జిల్లాకు ఆరు వాహనాలను కేటాయించారు. త్వరలోనే పంచాయతీల్లో తిరిగి, చెత్తను సేకరిస్తాయి. ఉమ్మడి జిల్లాలో 1,227 పంచాయతీలు ఉన్నాయి. స్వచ్ఛ రథాలు త్వరలో వస్తాయని, చెత్త సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని డీపీవో డీవీ మల్లికార్జునరావు 'న్యూస్‌టుడే'తో అన్నారు. ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.

ఇదీ ప్రయోజనం.

★ కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్, ఇతర ఘన వ్యర్థాలు తగ్గుతాయి. ★ పంచాయతీలకు నిర్వహణ భారం నుంచి ఉపశమనం కలుగుతుంది. ★ దోమల బెడద తగ్గుతుంది. ★ చెత్త పరిమాణం ప్రకారం కానుకలు ఇవ్వనుండడంతో దాచి మరీ అప్పగిస్తారు. ★ ఇనుము, అల్యూమినియం, పాడైన ప్లాస్టిక్ వస్తువులు, పాత పుస్తకాలు, పేపర్లు, కాపర్ వంటి వాటికి వేర్వేరుగా విలువ కట్టి వస్తువులు ఇస్తారు.

గుత్తేదారుకు బాధ్యత..

ఒప్పందం చేసుకున్న ఆపరేటర్ చెత్తను తీసుకుని నిత్యావసరాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాహనానికి జీపీఎస్ పరికరం అమర్చకపోతే రోజుకు రూ.వెయ్యి, చెత్తను సేకరించకపోయినా.. తక్కువ సేకరించినా ఒక్కో తప్పునకు రూ.5 నుంచి రూ.10 వేలు.. నెలలో ఆరు రోజులు వరుసగా నడపకపోయినా, 25 రోజులకు తక్కువగా వాహనం నడిపితే రోజుకు రూ.2 వేలు, సరిగా చెత్తను తరలించకపోతే ఒక్కో తప్పునకు రూ.100 నుంచి రూ.వెయ్యి జరిమానా విధిస్తారు.

రైల్వే వంతెనతో ఇళ్లు కోల్పోతాం

- న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

రైల్వే వంతెన నిర్మాణంతో తామంతా ఇళ్లు కోల్పోతామని, అధికారులు స్పందించి ఆదుకోవాలని గరివిడి మండలం కొండలక్ష్మీపురం గ్రామస్థులు వాపోయారు. తమ ప్రాంతంలో పనులు చేపట్టొద్దని సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందించారు.

కలెక్టరేట్ ఎదుట కొండలక్ష్మీపురం గ్రామస్థులు

కుట్టు యంత్రాలు కావాలి..

కుట్టు శిక్షణ పొందిన తమకు నాలుగు నెలలైనా నేటికీ యంత్రాలు, ధ్రువపత్రాలు ఇవ్వలేదని డి.కల్యాణి, ఎం.సహృదయ కుమారి, రమ్య తదితరులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది మే నుంచి ఆగస్టు వరకు జిల్లాలో 2,310 మందికి శిక్షణ ఇచ్చారని తెలిపారు.

257 అర్జీలు..

కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు వినతులు పోటెత్తాయి. 257 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 70 వరకు ఉన్నాయి. డీఆర్డీఏ- 82, పంచాయతీ- 28, వైద్యారోగ్య విభాగం- 16, మిగిలినవి ఇతర శాఖలకు అందాయి. కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, జేసీ సేధుమాధవన్, డీఆర్వో మురళీ, ప్రత్యేక ఉప కలెక్టర్లు డి.వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, ప్రమీలగాంధీ, బి.శాంతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

జనవరి 5న ఏపీఎన్జీవో సంఘం ఎన్నిక

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వోద్యోగుల సంఘానికి జనవరి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న విజయనగరం జిల్లా అధ్యక్షుడు టి.శ్రీధర్, కార్యదర్శి ఎ.సురేష్ తెలిపారు. జిల్లా సంఘం ఎన్నికలకు శ్రీధర్ ఎన్నికల అధికారిగా, సురేష్ సహాయాధికారిగా వ్యవహరించనున్నారు. పోటీకి ఆసక్తి ఉన్న వారు ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పార్వతీపురం ఎన్జీవో హోంలో నామినేషన్లు దాఖలు చేయవచ్చని శ్రీధర్ తెలిపారు.

స్మార్ట్ సాగు.. బహు బాగు

అందుబాటులోకి చాట్ ఫార్మర్ యాప్

బొబ్బిలి, న్యూస్‌టుడే: డిజిటల్ ఇండియాలో భాగంగా వ్యవసాయంలో ఆధునికత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం 'చాట్ ఫార్మర్' పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, మేకలు, కోళ్ల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాలను తెలుసుకునే అవకాశం ఉంది.

ఇవీ ఉపయోగాలు..

★ చరవాణిలో లోకేషన్ ఆధారంగా రాబోయే నాలుగైదు రోజుల వాతావరణ పరిస్థితులు ఎలా ఉండబోతున్నాయో తెలుసుకోవచ్చు. ★ పంటల సాగుకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం, పంట చిత్రాలను పంపి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. ★ ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి. నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందిస్తుంది. ★ డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉండి అన్ని రకాల సందేహాలను నివృత్తి చేస్తారు. ★ ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందవచ్చు. ★ తెగుళ్ల నివారణ వీడియోలు వీక్షించవచ్చు. ★ మార్కెట్ సమాచారం తెలుసుకోవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం..

ఈ యాప్ రైతులకు ఎంతో ప్రయోజనకరం. అన్ని రకాల పంటలకు సూచనలు ఇస్తారు. రైతులు యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం.

- వీటీ రామారావు, జిల్లా వ్యవసాయాధికారి

రైతేరాజు 6లో

(c) eenadu

లోభం గెలిచింది.. బంధం ఓడింది

వృద్ధురాలి హత్య కేసులో మనవడే నిందితుడు

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అమ్మలా అల్లారు ముద్దుగా పెంచింది.. నాన్నలాగే లాలించింది.. మిగిలిన బిడ్డల్లాగే సాకింది.. ఇవేవీ పట్టని ఆ మనవడు డబ్బుల కోసం ఆమెను చంపేశాడు.. నిలువ దోపిడీ చేసి పరారయ్యాడు.. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నానా తంటాలు పడ్డాడు.. కానీ అతడి వేషాలు ఎన్నిరోజులూ సాగలేదు.. పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు.. భోగాపురం మండలం ముడసలపేట గ్రామంలో ఈనెల 12న జరిగిన వృద్ధురాలి హత్య కేసును 10 రోజుల్లోనే ఛేదించారు. మనవడే నిందితుడిగా తేల్చారు. ఈ కేసు వివరాలను ఎస్పీ దామోదర్ సోమవారం విజయనగరంలో వెల్లడించారు.

జాగిలాలు పట్టేశాయ్..

ఈ ఘటనపై భోగాపురం స్టేషన్‌లో ఈనెల 13న కేసు నమోదైంది. విజయనగరం ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు, సీఐ కె.దుర్గాప్రసాద్, ఎస్సై పాపారావు, సీసీఎస్ ఎస్సై కె.లక్ష్మణరావు తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడ్డారు.

వ్యక్తిగత కక్షతోనే..

గ్రామానికి చెందిన అప్పయ్యమ్మ(70)కు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమార్తె, చిన్న కుమారుడి కుటుంబాలకు నగదు ఇస్తోందని పెద్ద కుమారుడి కొడుకైన గౌరి కక్ష పెంచుకున్నాడు. మద్యం మత్తులో ఆమె వద్దకు వెళ్లాడు. ద్విచక్రవాహనానికి సంబంధించి ఫైనాన్స్ చెల్లించేందుకు డబ్బులు అడిగాడు. ఆమె లేవని చెప్పడంతో తలగడ అదిమిపెట్టి చంపేశాడు. ఒంటిపై ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లాడు. గ్రామస్థులు, పోలీసులు గుర్తు పట్టకుండా ఉండేందుకు.. ఎవరో దోపిడీ చేసి, చంపేసినట్లు మృతదేహాన్ని కొంతదూరం తీసుకెళ్లి వదిలేశాడు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

గౌరిపై అనుమానం రావడం, అతడి చుట్టూ పోలీసులు జాగిలాలు తిరగడంతో నిఘా ఉంచారు. దొంగిలించిన ఆభరణాలను అమ్మేందుకు నిందితుడు బయటకు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. నేరం ఒప్పుకోవడంతో 18.25 గ్రాముల బంగారం, 106 గ్రా. వెండిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

108 చోదకుడి ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మృతి

పార్వతీపురం పట్టణం: గడ్డి మందు తాగిన 108 వాహన చోదకుడు గిరి ప్రసాద్ విజయనగరంలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశాడు. పోలీసుల వివరాల మేరకు.. పట్టణంలోని ఇందిరా కాలనీలో నివాసం ఉంటున్న హరికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆదివారం రాత్రి పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రి వద్ద గడ్డి మందు తాగాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇక మాకు దిక్కెవరంటూ కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తోటి ఉద్యోగులు రూ.10 వేలు అందజేశారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

భోగాపురం, న్యూస్‌టుడే: మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భోగాపురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సూర్యకుమారి వివరాల మేరకు.. ఏ.రావివలస పంచాయతీకి చెందిన జక్కా వెంకటరావు(61) ఏడాది క్రితం ఇంటి వద్ద మెట్లు ఎక్కుతుండగా జారి పడిపోయారు. వెన్నెముకకు గాయం కావడంతో వైద్యులు మద్యం తాగొద్దని సూచించారు. కొన్ని రోజుల నుంచి మళ్లీ మందు తాగుతుండడంతో కుటుంబీకులు మందలించారు. దీంతో మనస్తాపానికి గురై పురుగు మందు తాగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వెంటనే సుందరంపేట ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈయనకు భార్య, కుమారుడు, పెళ్లైన కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృత్యువాత

పార్వతీపురం పట్టణం, మక్కువ, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు సోమవారం మృతి చెందినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. ఆయన వివరాల మేరకు.. మక్కువ మండలం కొయ్యన్నపేటకు చెందిన సీతంనాయుడు మూల వ్యాధితో బాధపడుతున్నాడు. మందులు వాడినా తగ్గకపోవడంతో మనస్తాపం చెంది ఈనెల 15న గడ్డి మందుతాగాడు. కుటుంబీకులు వెంటనే అతన్ని జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.

E.P. No.20/2024 in O.S.No.52/2017

Between:
Sri Darisi Bhaskara Rao ... Decree Holder.
And:
Smt. Jinna Ramnamma ... Judgment Debtor.

Take notice that as per the order of this Honourable Court, the below mentioned schedule mentioned property will be auctioned on 20.01.2026 in between 10.30 a.m. to 05.00 P.M. before the Honourable Court and if anybody participate in the auction, please attend before the Honourable Court on that day and participate in the said auction. If any further information, approach the Amin of this Honourable Court.

SCHEDULE FILED BY THE ABOVE NAMED DECREE HOLDER.

Vizianagaram District, Vizianagaram Sub-Registration District Vizianagaram Municipality and Town: Ground and First Floor R.C.C. Slab Building is situated in Town Survey No.1048 Part, Eastern row of the lane leading to the Door No.8-10-58, Santhapeta South Ward, M.C. Ward No.8, Gadhikhana Street, having the following measurements and boundaries.
Measurements:- East to West: 160 feet (48.76 mtrs), North to South: 19 feet (5.79 mtrs)
Total Extent: 337.77 Sq. Yards.
Boundaries:- East: Pedda Cheruvu, South: Vacant site and thereafter the property belongs to Smt. Dara Appala Narasamma, West: Railway station Road, North : Wall belongs to Smt. Abothula Bangaramma.
Amin Value: Rs.20,00,0000/-
Decree Holder Value: Rs. 10,00,000/-

Advocate for Decree Holder
N.Ramesh Kumar, Advocate,
MIG-1-160, Phase-II, Vuda Colony,Cantorment, Vizianagaram.

బొబ్బిలిలో ఎస్‌ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలో సోమవారం ఎస్‌ఆర్ షాపింగ్ మాల్ 14వ బ్రాంచి ప్రారంభమైంది. ప్రముఖ సినీ నటి అనసూయ, మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, లోకబందు విద్యా సంస్థల అధినేత తూముల భాస్కరరావు, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ అధినేత వేణుగోపాలనాయుడు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్ షాపింగ్ మాల్స్ అధినేతలు గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సరసమైన ధరలకే దుస్తులు లభిస్తాయన్నారు.

జ్యోతిని వెలిగిస్తున్న సుజయ్‌కృష్ణ రంగారావు తదితరులు

కొత్త చట్టంతో తీవ్ర నష్టం: కిశోర్‌చంద్ర

పార్వతీపురం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల పేదలు, రైతు కూలీలు, ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి కిశోర్‌చంద్ర దేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహార భద్రత, వలసల నివారణే లక్ష్యంగా ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యం వహించడం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కష్టసాధ్యమన్నారు. కేంద్రం ఈ చట్టంపై తీసుకున్న నిర్ణయంతో పేదలకు నష్టం జరుగుతుందన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 09.01.2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 09.01.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత : M/s. Arar స్టీల్స్, డి.నెం 45-58-18-1/10, ఫ్లాట్ నెం. 302, రాజేశ్వరి ప్లాజా, నరసింహా నగర్, విశాఖపట్నం-530016. మేనేజింగ్ పార్ట్నర్ : శ్రీ కొల్లి రాజేష్, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. పార్ట్నర్ : శ్రీమతి చిన్నారి శ్రీ రమ్య, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. పార్ట్నర్ : శ్రీ వట్టికూటి పార్థసారథి, డి.నెం 10-58/5, జి-5 డిఎస్ఆర్ మెరైన్, విశాలాక్షి నగర్, విశాఖపట్నం-530040. హామీదారు : శ్రీ కొల్లి రాజేష్, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. హామీదారు : శ్రీమతి చిన్నారి శ్రీ రమ్య, డి.నెం 8-3-8, ఫ్లాట్ నెం. 4, సాయి రామ కృష్ణ ఎన్‌క్లేవ్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. హామీదారు: శ్రీ వట్టికూటి పార్థసారథి, డి.నెం 10-58/5, జి-5 డిఎస్ఆర్ మెరైన్, విశాలాక్షి నగర్, విశాఖపట్నం-530040.
బకాయి మొత్తం : తేది.31.10.2025 నాటికి బకాయి రూ. 2,69,25,744/- (అక్షరాల రెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
విజయనగరం జిల్లా & ఎస్ఆర్ఓ, విజయనగరం టౌన్ & మున్సిపాలిటీ, సంతపేట దక్షిణం వార్డు, MC వార్డు నెం.8, P.W. మార్కెట్ (ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మార్కెట్) నందు ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.024333 మరియు అసెస్‌మెంట్ నెం.1093015859, డి నెం.8-2-33 భాగం, డోర్ నెం. 8-2-150 వద్ద టి ఎస్ నెం.1044 భాగం నందు విస్తీర్ణం 107.76 చ॥గ॥లు లేదా 90.51 చ॥మీ॥లులోని భూమితో పాటు ప్లింత్ ఏరియా 970.00 చ॥అ॥లుతో ఆర్‌సిసి స్లాబ్ కమర్షియల్ షాప్ శ్రీమతి చిన్నారి శ్రీ రమ్య, భర్త : రాజేష్ గారికి చెందినది. ఆస్తి హద్దులు : తూర్పు: చిన్నారి వీరస్వామి ఆస్తి, దక్షిణం: ఇతరుల షాప్, పడమర: చిన్నారి శ్రీ సాయి మహా లక్ష్మి మరియు శ్రీ సాయి మధుస్మిత గార్ల ఆస్తి, ఉత్తరం: పిడబ్ల్యూ మార్కెట్ రోడ్డు. స్వాధీనత యొక్క స్వభావం : నిర్మాణాత్మకంగా (గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2896/2014 తేది.18.06.2014 & రెక్టిఫికేషన్ డాక్యుమెంట్ నెం.3219/2014 తేది 02.07.2014).
* బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. విశాఖపట్నంలోని గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్‌లో SA/640/2024 ద్వారా హామీదారులు దాఖలు చేసిన సెక్యూరిటైజేషన్ దరఖాస్తు మరియు అది పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉంది.
రిజర్వు ధర: రూ. 1,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

2 ఋణగ్రహీతలు : 1) M/s. శ్రీ గణేష్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్నర్ : శ్రీ ఎ.వి. వరప్రసాద్, డి నెం.2-142, నల్లమిల్లి, రంగంపేట మండలం, తూర్పు గోదావరి-533343. 2) శ్రీ అంపలం వెంకట వరప్రసాద్ (మేనేజింగ్ పార్ట్నర్), తండ్రి : వెంకట రమణ, డి నెం. 3-270/3, జువ్వల వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 3) శ్రీ అంబటి సూరెడ్డి (పార్ట్నర్), తండ్రి : సత్తియ్య, డి.నెం.17-11, వంగవారి వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. హామీదారులు : 1) శ్రీ అంపలం వెంకట వరప్రసాద్, తండ్రి : వెంకట రమణ, డి నెం.3-270/3, జువ్వల వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 2) శ్రీ అంబటి సూరెడ్డి, తండ్రి : సత్తియ్య, డి నెం.17-11, వంగవారి వీధి, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 3) శ్రీ అంబటి వీర వెంకట సత్య రాజేష్ రెడ్డి, తండ్రి : సత్తిరెడ్డి, డి నెం.11-8-1/C, రామారావుపేట, కాకినాడ-533006. 4) శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి : నూకరాజు, డి నెం.5-117, బిక్కవోలు, తూర్పు గోదావరి-533343. 5) శ్రీ సబ్బెళ్ల మోహన్ మురళీ వెంకట శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి, ధ్వజస్తంభం వీధి, జి. మామిడాడ, కాకినాడ జిల్లా-533344.
బకాయి మొత్తం: తేది. 30.11.2025 నాటికి బకాయి రూ.1,35,74,029/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు
ఆస్తి నెం.1: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 340.00 చ॥గ॥లులోని ప్లాట్ నెం.226 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి : నూకరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.225, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.227, ఉత్తరం: ప్లాట్ నెం.221. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా
రిజర్వు ధర: రూ. 7,81,000/- ధరావత్తు సొమ్ము: రూ. 78,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 8,000/-
ఆస్తి నెం.2: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 310.00 చ॥గ॥లులోని ప్లాట్ నెం.225 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి: నూకరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.224, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.226, ఉత్తరం: ప్లాట్ నెం.222. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా
రిజర్వు ధర: రూ. 7,60,000/- ధరావత్తు సొమ్ము: రూ. 76,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 8,000/-
ఆస్తి నెం.3: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 293.00 చ॥గ॥లులోని ప్లాట్ నెం.224 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ మారోజు శ్రీనివాస్, తండ్రి : నూకరాజు గారికి చెందినది. ఆస్తి హద్దులు : తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.225, ఉత్తరం: ప్లాట్ నెం.223. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా
రిజర్వు ధర: రూ. 7,17,000/- ధరావత్తు సొమ్ము: రూ. 71,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 7,500/-
ఆస్తి నెం.4: విజయనగరం జిల్లా, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 201.60 చ॥గ॥లులోని ప్లాట్ నెం.190 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ S.M.M.V.శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి గారికి చెందినది. ఆస్తి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.191, దక్షిణం: ప్లాట్ నెం.209, పడమర: ప్లాట్ నెం.189, ఉత్తరం: రోడ్డు. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా
రిజర్వు ధర: రూ. 4,95,000/- ధరావత్తు సొమ్ము: రూ. 49,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,000/-
ఆస్తి నెం.5: విజయనగరం జిల్లా, శృంగవరపుకోట సబ్-రిజిస్ట్రీ, జామి మండలం, భీమసింగి గ్రామం, L.P. నెం.6/2005/V, సర్వే నెంలు. 415, 416, 417, 419, 420, 421, 422, 431, 432, 433, 434 నందు విస్తీర్ణం 201.60 చ॥గ॥లులోని ప్లాట్ నెం.179 తో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం శ్రీ S.M.M.V.శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి : వీర రాఘవ రెడ్డి గారికి చెందినది. ఆస్తి హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: ఇతరుల ఆస్తి, పడమర: ప్లాట్ నెం.180, ఉత్తరం: ప్లాట్ నెం.178. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా
రిజర్వు ధర: రూ. 4,95,000/- ధరావత్తు సొమ్ము: రూ. 49,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,000/-

ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లో లభిస్తాయి.

తేది : 23.12.2025, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్పనాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి. ● సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సహ్యాద్రి సిందూర బియ్యం

నల్లి నివారణ చర్యలు ఇలా..!

కొబ్బరి చెట్లను ఆశించే ఇరియోఫిడ్ నల్లి నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని కురుపాం ఉద్యానాధికారిణి సీహెచ్.గిరిజ సూచించారు. నల్లి ఆశించిన కొబ్బరికాయలు, పిందెలను తోట నుంచి ఏరివేసి నాశనం చేయాలి. ఏడాదికోసారి ఒక్కో చెట్టుకు 5-10 కిలోల వేప పిండిని పాదుల్లో వేయాలి. అంతర పంటలుగా కోకో, అరటి, కంద, పసుపు వేయాలి. దీంతో నల్లి ఉద్ధృతిని తగ్గించవచ్చు. వేప నూనెను లీటరు నీటికి 5.0 మి.లీ. కలిపి గెలలపై పడేలా పిచికారీ చేయాలి. 10 మి.లీ. వేప రసాయనానికి 10 మి.లీ. నీరు కలిపి వేరు ద్వారా మొక్కకు అందించాలి. వేరు ద్వారా ఏడాదికి మూడుసార్లు మందును మొక్కలకు పెట్టాలి.

-న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

రైతేరాజు

జీవాల్లో బొబ్బ రోగం వస్తే జాగ్రత్తలు తప్పనిసరి..!

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: సూక్ష్మాతి సూక్ష్మక్రిముల వల్ల జీవాల్లో బొబ్బ రోగం సోకి ఐదు నుంచి ఆరు రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. మండలంలో ప్రవేశించి రెండు నుంచి మూడు నెలల్లో 80 శాతం గొర్రెలకు సోకి 50 శాతం వరకు చనిపోతాయి. ఇది నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో అధికంగా సోకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కురుపాం పశు వైద్యురాలు కె.శైలజ ఇలా వివరించారు. ● వ్యాధి సోకిన 1-2 రోజుల్లో కంటి రెప్పలు చెవులు, తొడలు, పొదుగు, జననేంద్రియాలపై ఎరుపు రంగు దద్దుర్లు ఏర్పడి క్రమేపి బొబ్బలుగా మారి చీము కట్టడం లేక నల్లగా మారతాయి. ● శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాయి. ● జ్వర తీవ్రత 106 డిగ్రీల ఎఫ్ నుంచి 108 డిగ్రీల ఎఫ్ వరకు ఉంటుంది. ● ముడుచుకొని గుంపులు గుంపులుగా పొదల మధ్య చెట్ల కింద నిలబడతాయి. ● మేత మేయని జీవాలకు ఉప్పు, బెల్లం నీరు కలిపిన అంబలి లేక గంజి 1-2 లీటర్ల చొప్పున రోజుకు రెండు సార్లు తాగించాలి. ● వ్యాధి సోకిన జీవాలని మంద నుంచి వేరు చేసి, చికిత్స చేయించాలి. ● చనిపోయిన వాటిని గుంత తీసి సున్నం చల్లి పాతి పెట్టాలి. ● ఆరోగ్యంగా ఉన్న వాటికి ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.

యాజమాన్య పద్ధతులతో లాభాలు బాగు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రబీలో తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్ తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

డా.కె.లక్ష్మణ్

ప్రశ్న: రబీలో వరి నారుమడి వేసి వారం అయింది. ఎదుగుదల లేదు ఏం చేయాలి? - బి.సత్తిబాబు, బొండపల్లి మండలం

సమాధానం: చలి ఎక్కువగా ఉండడం వల్ల నారుమడి రబీ కాలంలో ఎదుగుదల తక్కువగా ఉంటుంది. లీటరు నీటికి రెండు గ్రాములు చొప్పున కలిపి జింక్ సల్ఫేట్‌ను వారం రోజుల్లో రెండుసార్లు వేయాలి. నారు వేసిన 15 రోజుల తర్వాత కిలో యూరియా పైపాటుగా వేయాలి.

ప్రశ్న: మొక్కజొన్న వేసి 15 రోజులైంది. వెడల్పాటి, గడ్డిజాతి కలుపు ఉంది. ఎలా తొలగించాలి? - ఎల్.సూర్యనారాయణ, కందిశ, ఆముదాలవలస మండలం

సమాధానం: మొక్కజొన్న విత్తిన 15 నుంచి 25 రోజుల లోపు టెంబోట్రయాన్ మందును 115 మిల్లీలీటర్లు, అట్రాజిన్ 50 శాతం 500 గ్రాములు ఎకరా పొలంలో పిచికారీ చేయాలి.

ప్రశ్న: దోడి పంటలో ఏ రకాలు మంచివి? ఎకరకు ఎన్ని విత్తనాలు వేయాలి? - బల్ల గోవింద, మానాపురం

సమాధానం: దోడి పంటలో ఐదేళ్లలో విడుదలైన ఇంద్రావతి, సువర్ణముఖి, వేగవతి రకాల్లో విత్తుకోవాలి. ఇవి రబీలో 110 రోజుల్లో కోతకు వచ్చి సుమారు 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఎకరకు కిలోల విత్తనాలు అవసరం.

ప్రశ్న: మొక్కజొన్న పంటకు ఎరువుల యాజమాన్యం ఎలా? - కోల సత్యం, పెద్దమానాపురం

సమాధానం: ఎకరా మొక్కజొన్న పంటలో 80 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్ అవసరం.

స్త్రీనిధి రుణాలు పక్కదారి?

వివరాలు సేకరిస్తున్న స్త్రీనిధి మేనేజర్, ఏపీఎం

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం బాగెమ్మపేట, పట్టువర్ధనం గ్రామాల్లో స్త్రీ నిధి రుణాల బకాయిలు 90 రోజులుగా చెల్లించకపోవడంతో డీఆర్డీ పీడీ శ్రీనివాస్ పాణి ఆదేశాల మేరకు అధికారులు సోమవారం తనిఖీ చేపట్టారు. బాగెమ్మపేట, పటువర్ధనం గ్రామాల్లో స్త్రీనిధి మేనేజర్ సుధాకర్, ఏపీఎం మంగమ్మతో పాటు పలువురు సిబ్బంది, సీఏలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. గతంలో ఆ రెండు గ్రామాల్లో సీఏలుగా పని చేసిన భాగ్యలక్ష్మి, దివ్య ఇటీవల కాలంలో విధులు మానేశారు. బాగెమ్మపేటలో రూ.9.32 లక్షలు, పట్టువర్ధనంలో రూ.6.10 లక్షల బకాయిలు ఉన్నాయని, రుణాలు తీసుకున్న కొంతమంది చెల్లించినప్పటికీ సీఏలు ఆన్‌లైన్‌లో పొందుపర్చకపోవడంతో తనిఖీ చేసేందుకు వచ్చినట్లు స్త్రీనిధి మేనేజర్ సుధాకర్ తెలిపారు. సభ్యుల వద్ద బ్యాంకు స్టేట్‌మెంట్లు లేకపోవడంతో మరో రోజు తనిఖీ నిర్వహించి, పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

నేరాల నియంత్రణలో చురుగ్గా ఉండాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సమాజం బాగు, నేరాల నియంత్రణలో పోలీసుల గురుతరమైన బాధ్యత ఉందని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. సోమవారం విజయనగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్లకు సోమవారం శిక్షణ ప్రారంభించారు. శిక్షణలో సాధించిన నైపుణ్యం ద్వారా నేరాలను ఎదుర్కోవాలన్నారు. సాంకేతిక పరంగా ముందుండాలని, అన్ని విషయాల్లో చురుగ్గా వ్యవహరించాలన్నారు. ఎస్పీ ఏఆర్.దామోదర్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు పి.నారాయణరావు, ఎం.వీరకుమార్, ఆర్.గోవిందరావు, ఎ.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఐజీ గోపీనాథ్

మర్యాదపూర్వక కలయిక.. జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు శత్రుచర్ల విజయరామరాజును బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విశాఖలోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పలువురు నాయకులున్నారు.

గుర్లగెడ్డ జలాశయాన్ని పూర్తిచేయాలి

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: మెంటాడ మండల పరిధిలోని గుర్లగెడ్డ జలాశయానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని రైతు, కౌలు రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు బి.రాంబాబు, రాకోటి రాములు డిమాండు చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. 2001లో ప్రాజెక్టు కోసం 2,978 ఎకరాలు కేటాయించారని, ఏళ్లు గడుస్తున్నా నేటికీ అందుబాటులోకి రాలేదన్నారు. ఎడమ, కుడి కాలువల పనులను పూర్తి చేయాలన్నారు. జలాశయం కింద భాగంలో గిరిజనుల భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గంట్రేటి లక్ష్మణరావు, కృష్ణమూర్తి, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

పీజీఆర్‌ఎస్‌కు 27 వినతుల రాక


అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించి, త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశించారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. భూ తగాదాలపై 11, కుటుంబ కలహాలపై 3, నగదు వ్యవహారాలపై 2, మోసాలపై 1, ఇతర అంశాలపై 10 వినతులు వచ్చాయన్నారు. ఏఎస్పీ పి.సౌమ్యలత, సీఐలు కె.కుమారస్వామి, ఏవీ.లీలారావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రైతుల నుంచి భూములను లాక్కోవద్దని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసిందని ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. సోమవారం బొడ్డవరలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జిందాల్ నిర్వాసితులు వేసిన మూడో కేసుకు సంబంధించి శనివారం ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు న్యాయవాది తెలిపారన్నారు. జీవోలో లేని 213 ఎకరాల భూమిని తీసుకున్నారని, దెప్పూరు గ్రామాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. బందవలసలో గిరిజనులకిచ్చిన ఇళ్ల పట్టాలను వెనక్కి తీసుకున్నారని, 18 ఏళ్లుగా పరిశ్రమ పెట్టని జిందాల్ భూములను ఎందుకు తీసుకోలేదన్నారు. సంస్థ చెప్పిన మాటలను అధికారులు నమ్మొద్దని, అన్నదాతలకు న్యాయం చేయాలని కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

Individual Houses, అపార్ట్‌మెంట్ 2 BHK, 3 BHK flats, VUDA Plots బ్యాంకులోన్స్ చేయబడును. C:7207307421.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నుముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

REAL ESTATE

FLAT FOR SALE
3 BHK Flat for Sale, E/F G2 1st floor 1380 Sft. Bhagyalaxmi Enclave, Easy buy Showroom backside, Ring Rd., VZM ✆ 9182650432

PREMIUM FLATS FOR SALE
satya
WWW. SATYABUILDERS.COM
Site Address: CTO OFFICE LANE, NEAR RTC COMPLEX, VIZIANAGARAM
9346445777
9959812354

TO LET

COMMERCIAL

VZM గుమ్చీ దగ్గర 2 అంతస్తుల బిల్డింగ్ (6200 Sft) కోచింగ్ సెంటర్స్‌కు, ఆఫీస్‌లకు అద్దెకు కలదు. Con: 9246667144.

JOBS

వైజాగ్ ప్రముఖ షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువకులు కావలెను. జీతం:10000 - 12000 + ఫుడ్, రూము. 9030588502, 9704637370

టోల్‌గేట్ కాంట్రాక్టర్స్ వద్దకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ స్టాఫ్ ఇన్‌ఛార్జ్, ఫైర్ & సేఫ్టీ కావలెను. 10th- డిగ్రీ, ITI, B. టెక్, జీ: 18K-25K. ✆ 9121044796, 9573635594.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

?: ఆంధ్ర నుంచి పనసలవలస మీదుగా కుంబి వలసకు వెళ్లే మార్గం అధ్వానంగా దర్శనమిస్తోంది. - **రామన్నదొర, స్థానికుడు** ★ ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. - **గౌతమ్, మండల ఇంజినీరింగ్ అధికారి - మెంటాడ**

?: పనసల ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. కూలిపోయే ప్రమాదముంది. - **స్థానికులు** ★ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. భవనాలు తొలగించేందుకు చర్యలు చేపడతాం. - **వెంకటరావు, ఎంఈవో-2 - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం**

?: కొండకెంగువ గ్రామంలో కాలువలు పాడైపోయాయి. మురుగు, వరద నీరు వీధుల్లోకి వస్తోంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ - న్యూస్‌టుడే, రామభద్రపురం**

?: మగ్గూరు గ్రామంలో తాగునీటి కుళాయిలకు ట్యాప్‌లు లేవు. నీరు వృథాగా పోతోంది. మద్దివలసలో ఇదే పరిస్థితి నెలకొంది. - **స్థానికులు** ★ ట్యాప్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. వృథా అరికడతాం. - **చిన్నయ్య, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ - న్యూస్‌టుడే, వంగర**

పూడికల తొలగింపు

స్పందనకు వందనం

తెర్లాం, న్యూస్‌టుడే: ఎన్.బూర్జివలసలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈనెల 16న 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. ఉప ఎంపీడీవో ఆర్.నీలిమ ఆదేశాలతో కార్యదర్శి రెండు రోజుల పాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించారు.

మురుగు ఇబ్బంది తీరింది

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గొడియాడ గ్రామంలోని సచివాలయ వీధిలో రహదారిపై మురుగు పేరుకుపోయింది. కాలువల్లేక ఇళ్లలోని వాడుకనీరు రోడ్డుపైకి వస్తోంది. ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి సోమవారం మురుగు, వ్యర్థాలను తొలగింపజేశారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో సోమవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో) ★ టమాటా: 50 ★ వంకాయలు: 40 ★ దొండ: 40 ★ బీర: 66 ★ బెండ: 60 ★ కాకర: 50 ★ చిక్కుడు: 45 ★ ఆనపకాయ (ఒకటి): 30 ★ అరటి (జత): 20 ★ మునగ: 100 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంప: 30 ★ అల్లం: 70 ★ వెల్లుల్లి: 100 ★ పచ్చిమిర్చి: 52 ★ క్యాబేజీ: 30 - న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

యూరియా.. ఏదయా?

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం కోటగండ్రేడులో ఎరువుల దుకాణంలో యూరియా విక్రయిస్తున్నారనే సమాచారంతో సోమవారం స్థానిక రైతులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో రైతులు చేరుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒకరినొకరు తోసుకున్నారు. ఒక లోడు మాత్రమే వచ్చిందని, ఒక్కో రైతుకు ఒక బస్తా మాత్రమే ఇస్తామని గుర్ల ఏవో తిరుపతిరావు తెలిపారు. అవసరమైన యూరియా వస్తుందని, ఆందోళన చెందొద్దని చెప్పారు.

సమస్యలు చూశారు పరిష్కారం చూపారు

'ఈనాడు' ఆధ్వర్యంలో కమిషనర్ వార్డుల పర్యటన

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి 'ఈనాడు' నడుంబిగించింది. స్వయంగా పరిశీలించి, పరిష్కారం చూపేందుకు కమిషనర్ ఆకుల రామచంద్రరావును సంప్రదించింది. సోమవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజల సమస్యలు విన్నారు. చాలాచోట్ల అక్కడికక్కడే పరిష్కారం చూపారు. నిధులతో ముడిపడిన అంశాలను గుర్తించి, అంచనాలు రూపొందిస్తామని భరోసా ఇచ్చారు.

చిన్న చెరువుగట్టు, ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల్లో..

చిన్నచెరువుగట్టుపై రహదారి ఆక్రమణలు కమిషనర్ దృష్టికి వచ్చాయి. రహదారిపైనే ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీళ్లు నిల్వ చేయడం, అక్కడే కట్టెల పొయ్యిలతో వంటలు చేయడాన్ని గుర్తించారు. రాజాం- శ్యాంపురం ప్రధాన రహదారి కావడంతో వెంటనే వాటిని తొలగించాలని సూచించారు. ప్రధాన బావిలో ప్లాస్టిక్ సీసాలు, ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించాలని సిబ్బందికి సూచించారు. ❖ ఇందిరమ్మకాలనీలో కాలువలపై సిమెంట్ పలకలు ఏర్పాటు చేయడానికి వెంటనే అంచనాలు వేసి, పనులు చేపడతామన్నారు. విషసర్పాలు

మేదరవీధి, ఆంజనేయపురం, చిన్నవీధిలో..

మేదరవీధిలో ప్రధాన రహదారిపై చేస్తున్న వెదురుబుట్టల తయారీ కొంచెం లోపలకు జరిగి చేసుకోవాలని సూచించారు. సీతాలక్ష్మి కాలనీలో రహదారిపై పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ★ ఆంజనేయపురంలో కాలువల్లో పూడికలు తీసి, శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పారు. ★ చిన్నవీధిలో చాలా ఇరుకుగా ఉన్న రహదారిలో ఇరువైపులా ఆక్రమణలు ఉండటాన్ని గుర్తించారు. రహదారిపై ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను వెంటనే తీయాలని ఆదేశించారు. వీధి వెనుక ఉన్న కోనేరు పూర్తిగా కలుషితమవుతోందని చెప్పడంతో పరిశీలించారు. మురుగు జలాలు రంగస్థ చెరువుకు చేరేలా చర్యలు చేపడతామన్నారు. చెత్త బండి రావటానికి వీధి చిన్నదిగా ఉండటంతో రోజూ రావడంలేదని స్థానికులు తెలిపారు. దీనిపై సిబ్బందితో మాట్లాడారు.

చెత్త సేకరణపై సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్

రాకుండా పరిసరాలను శుభ్రం చేయిస్తామని, అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. నిధుల వెసులుబాటును బట్టి వెనుకవీధిలో రహదారి నిర్మాణం చేపడతామన్నారు.

సారధిలో..

★ సారధి ప్రాంతంలో ప్రధాన రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని గుత్తేదారుకు చెప్పారు. ★ జీఎంఆర్ ఐటీ కాలనీలో ప్రధాన మురుగునీటి కాలువ అవుట్‌లెట్ ఏర్పాటు చేయాలని కోరడంతో పొక్లెయిన్ తెప్పించి కాలువ ఏర్పాటు చేయాలని వార్డు సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శిని ఆదేశించారు. ప్రధాన దారిలో విద్యుత్తు స్తంభం వద్ద మట్టి పేరుకుపోవడంతో తొలగించాలని ఆదేశించారు. ★ ఇంటింటి చెత్త సేకరణ వ్యర్థాలు వెంటనే వాహనంలోకి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. ★ చిన్నవీధి- పెద్దవీధి మధ్యనున్న కాలువ మిగిలిన పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ★ పోటన్నూరు వారి వీధిలో కాలువ ప్రారంభంలో బిస్మాన్ని స్పష్టం చేశారు.

పార్టీ బలోపేతానికి కృషి

రాజాం, న్యూస్‌టుడే: పనితీరు మెచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ రెండోసారి తెదేపా విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా కిమిడి నాగార్జునకు అవకాశం కల్పించారని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. సోమవారం రాజాంలోని పార్టీ కార్యాలయంలో నాగార్జునను సత్కరించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధ్యక్షుడిగా కార్యకర్తల్లో మనో ధైర్యం నింపారని కొనియాడారు. పార్టీ పటిష్ఠానికి సమిష్టిగా కృషి చేద్దామని నాగార్జున పిలుపునిచ్చారు. నాయకులు గురవాన నారాయణరావు, కిమిడి ఆశోక్‌కుమార్ పాల్గొన్నారు. ❖ స్వర్ణాంధ్ర విజన్‌పై ఎమ్మెల్యే కోండ్రు సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ విజన్ ప్రణాళికపై చర్చించారు.

నాగార్జునను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

జిల్లా సారథులకు అభినందన

గంట్యాడ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా కిమిడి నాగార్జునను, కార్యదర్శిగా ప్రసాదుల వరప్రసాద్‌ను నియమించడంపై గజపతినగరం నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో వారిని కలిసి అభినందించారు. నాయకులు కొండపల్లి కొండలరావు, శీర గోపాలరావు, అల్లు విజయకుమార్ తదితరులు సత్కరించారు. అందరి సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామని, నాయకులంతా సహకరించాలని వారు కోరారు.

రాజాం: బహుమతులు ప్రదానం చేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

గజపతినగరం: విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రతిభలో మేటి.. మాకు మేమే సాటి

రాజాం పట్టణంలోని జడ్పీ బాలికోన్నత, గజపతినగరం మండలం మరుపల్లి ఏపీ ఆదర్శ పాఠశాలల్లో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా క్విజ్ పోటీల్లో పాల్గొని, ప్రతిభ కనబర్చారు. రాజాంలో కె.దీపిక (8వ తరగతి), జి.యమున (8వ తరగతి), డి.గౌతమి (9వ తరగతి).. మరుపల్లిలో ఎ.యశ్వంత్ (7వ తరగతి), కె.వెంకటరమణ (10వ తరగతి), ఎల్.సంజయ్ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. రాజాం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొంతు మాధురి, ఉపాధ్యాయులు ఎస్.రేణుకాదేవి, అప్పలరాం, భారతి.. మరుపల్లి ఏపీ ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యులు జి.ఈశ్వరరావు, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, రాజాం, గజపతినగరం

గజపతినగరం: పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ చూపారు.. ప్రశంస పొందారు

బొబ్బిలి పట్టణంలోని రఘు జూనియర్ కళాశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఏడాదుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఎన్.అపర్ణ (ద్వితీయ ఏడాది), ఎస్.పవన్ (మొదటి ఏడాది), వై.హర్షవర్ధన్ (ద్వితీయ ఏడాది) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల కరస్పాండెంట్ రఘు, అధ్యాపకుడు డి.శంకరరావు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

నాలుగేళ్లుగా పునాదుల్లోనే..!

గుర్ల మండలం తెట్టంగిలో పశువుల ఆసుపత్రి నిర్మాణానికి నాలుగేళ్ల క్రితం రూ.30 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణం ప్రారంభించి, పునాదుల వరకు చేసి నిలిపివేశారు. ప్రస్తుతం సమీపంలో ఉన్న శిథిల భవనంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్త భవన నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు. సమస్యను పశుసంవర్ధకశాఖ ఏడీ రమణాచలం వద్ద ప్రస్తావించగా.. జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. - న్యూస్‌టుడే, గుర్ల

పనులు పూర్తయ్యేదెన్నడో?

రామభద్రపురం మండలం బూసాయవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడు పథకంలో 8 గదుల నిర్మాణానికి రూ.85 లక్షలు మంజూరయ్యాయి. నిధుల కొరత కారణంగా రెండేళ్లుగా పనులు నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడంలేదు. సమస్యను నాడు- నేడు డీఈ సన్యాసయ్య వద్ద ప్రస్తావించగా.. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, రామభద్రపురం

షట్టర్లు ఇలా.. నీరు నిలిచేదెలా?

ఆంధ్ర జలాశయం నుంచి బీవీ చానల్ ద్వారా సాగునీరు పారే కాలువల మదుముల మధ్యలో షట్టర్లు మరమ్మతులకు గురై ఉన్నాయి. నీరు వచ్చే సమయంలో వృథాగా పోతోందని దిగువ ప్రాంత రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కొత్త షట్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. విషయం నీటిపారుదల శాఖ ఏఈ ఎ.సూరీడు వద్ద ప్రస్తావించగా.. ప్రభుత్వానికి నివేదిక పంపామని, నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, బొండపల్లి

ముస్తాబుతో మురిసిన చిన్నారులు

గజపతినగరం, న్యూస్‌టుడే: ముస్తాబు కార్యక్రమంతో చిన్నారుల్లో నూతన ఉత్సాహం వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం ఈ కార్యక్రమానికి ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పాతబగ్గాం రెండో అంగన్‌వాడీలో సోమవారం కార్యకర్త కనకదుర్గ చిన్నారులను ముస్తాబు చేశారు. కేంద్రంలో ఒక ప్రదేశాన్ని ఏర్పాటు చేసి అద్దం, దువ్వెన, పౌడర్ తదితరాలను ఏర్పాటు చేశారు. గజపతినగరం ప్రాజెక్టు పరిధిలో పలు కేంద్రాల్లో కార్యక్రమం అమలవుతోందని పీవో రాజేశ్వరి తెలిపారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారిణి సూర్యకుమారి హెచ్చరించారు. మండలంలోని ఎరువుల దుకాణాల డీలర్లతో సోమవారం చీపురుపల్లిలోని వ్యవసాయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రైతులకు ఇష్టం లేకపోయినా యూరియాతో పాటు ఏమైనా అంటగట్టాలని చూస్తే లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

192 మందికి వైద్య సేవలు

గంట్యాడ గ్రామీణం: ఉచిత వైద్యశిబిరాల నిర్వహణతో వ్యాధులు నివారించవచ్చని నేచర్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త బంగారుబాబు అన్నారు. సోమవారం కిర్తుబర్తి గ్రామంలో స్వచ్ఛంద సంస్థ, స్టేట్‌బ్యాంకు జనరల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 192 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ గంట వ్యాయామం చేయాలని సూచించారు. సర్పంచి అప్పలనాయుడు, వైద్యులు నీరజ్ పాల్గొన్నారు.

చిన్నారులందరికీ చుక్కలు వేయాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: దిబ్బగుడివలసలో ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు సోమవారం పరిశీలించారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: సీబీఎం కాంపౌండులోని చర్చిలో సోమవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చి నిర్వాహకులు వి.విజయకుమార్ దంపతులు హాజరై, కేకు కోశారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రేజేటి శివ, ప్రవీణ్‌కుమార్, కృష్ణదాసు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తాగునీటి సమస్య తీరింది

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలం పణుకువలస పంచాయతీ సోమిదవలసలో ఇంటింటి కుళాయిలు ఉన్నా.. సక్రమంగా నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని ఇటీవల ఎమ్మెల్యే బేబీనాయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తన సొంత నిధులతో తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. సాయం చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ❖ నందిగాం గ్రామానికి చెందిన బండి లక్ష్మి తెర్లాంలోని ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఫీజు చెల్లించలేని పరిస్థితిలో చదువు మాన్పించాలని తల్లి సుందరమ్మ నిర్ణయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలం లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లాస్థాయిలో జరిగిన క్రాస్‌కంట్రీ క్రీడల్లో ప్రతిభ కనబర్చారు. పోటీల్లో సత్తాచాటి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్-16 విభాగంలో కె.సురేఖ, ఎస్.రాధిక, ఎ.నీలిమ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఈనెల 24న కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థినులను సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థినులు

గణితంపై పట్టు.. భవితకు మెట్టు

న్యూస్‌టుడే, బృందం: గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం బొబ్బిలి, రాజాం, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణిత దినోత్సవం నిర్వహించారు. ఎంఈవోలు, ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ❖ రాజాం పట్టణంలోని సన్, విద్యానికేతన్ పాఠశాలల్లో విద్యార్థులు తీర్చిదిద్దిన గణిత ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. గణిత ప్రాముఖ్యతపై నాటికలు నిర్వహించారు. ❖ రామభద్రపురం, ఆరికతోట ఉన్నత పాఠశాల్లో 200, రేగిడి మండలం లక్ష్మీపురంలో 101 గణిత ప్రాజెక్టులు ప్రదర్శించారు. ❖ బొబ్బిలి మండలం పెంట, పిరిడి పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ❖ గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ జె.బాల భాస్కరరావు రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ❖ సంతకవిటి, చీపురుపల్లి, వంగర, తెర్లాం మండలాల్లో కార్యక్రమం జరిగింది.

రాజాం: విద్యానికేతన్ పాఠశాలలో ప్రాజెక్టుల ప్రదర్శన

నిలిచిన వాహనాలు.. రాకపోకలకు తిప్పలు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.కోట- విజయనగరం ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. సోమవారం మిల్లుల నుంచి విజయనగరం తరలిస్తున్న బియ్యం లారీ కొటారుబిల్లి కూడలి నుంచి రామవరంలో మధ్యలో, ధాన్యం ట్రాక్టర్ కిర్తుబర్తి కూడలిలో మరమ్మతులతో నిలిచిపోయాయి. దీంతో సుమారు అయిదు గంటలపాలు రాకపోకలు స్తంభించిపోయాయి. వాహనదారులు అవస్థలు పడ్డారు. చివరికి క్రేన్ సాయంతో వాటిని తప్పించడంతో రాకపోకలకు వీలు కలిగింది. సమస్య పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయికృష్ణ తెలిపారు.

నిజాయితీ చాటుకున్న రైతు

గంట్యాడ, న్యూస్‌టుడే: రామవరం గ్రామానికి చెందిన రైతు కొల్లు అప్పారావు రహదారిపై దొరికిన బ్యాగును పోలీసుల సమక్షంలో బాధితులకు అందజేసి నిజాయితీని చాటుకున్నారు. గంట్యాడ పీహెచ్‌సీ లక్కిడాం ఎమ్ఎల్‌హెచ్‌పీగా పనిచేస్తున్న గీత సోమవారం విధులు ముగించుకొని విజయనగరం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. బ్యాగు పడిపోయింది. దానిలోని ట్యాబ్, చరవాణి అప్పారావుకు దొరికాయి. పోలీసులకు సమాచారం ఇచ్చి, ఎస్సై సాయికృష్ణ సమక్షంలో బాధితురాలికి అప్పగించారు.

పవర్ లిఫ్టింగ్‌లో పతకాలు

గరివిడి, న్యూస్‌టుడే: విశాఖపట్నం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న తగరపువలసలో జరిగిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గరివిడికి చెందిన జి.శ్వేత, ఆర్.రమాప్రియ బంగారు, ఆర్.రాకేష్, బి.రవి రజత, పి.రవికిరణ్ కాంస్య పతకాలు సాధించారు. వీరిని శిక్షకుడు ప్రసాద్ తదితరులు అభినందించారు. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రతిభ చూపిన విద్యార్థినికి అభినందన

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయనగరంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో లక్కిడాం ఉన్నత పాఠశాల విద్యార్థిని వాసిరెడ్డి దీక్షిత సత్తాచాటింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. సోమవారం పాఠశాలలో హెచ్‌ఎం విజయలక్ష్మి అభినందించారు. గైడ్ ఉపాధ్యాయుడు హరికృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,SAMATAM SRINIVASARAO (Old Name) S/O SAMATAM SWAMI BABU resident of Samatham Swami Babu Street, Mandavakuriti Vill & PO, Santhakaviti Mandalam, Vizianagaram Dist in A.P-532168 Change my name from **SAMATAM SRINIVASARAO** (Old Name) to **SAMATHAM SRINIVASARAO** (New Name) hence forth I am being called as **SAMATHAM SRINIVASARAO** (New Name) S/O SAMATAM SWAMI BABU for all purposes.

CHANGE OF NAME

I,SAMATAM DURGABHAVANI (Old Name) W/O SAMATHAM SRINIVASARAO resident of D.no. 6-10, Samatham Swami Babu Street, Mandavakuriti Vill & PO, Santhakaviti Mandalam, Vizianagaram Dist in A.P-532168 Change my name from **SAMATAM DURGABHAVANI** (Old Name) to **SAMATHAM DURGABHAVANI** (New Name) hence forth I am being called as **SAMATHAM DURGABHAVANI** (New Name) W/o SAMATHAM SRINIVASARAO for all purposes.

తెంటు కుటుంబానికి మంత్రి పరామర్శ

బాడంగి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాశ్ భార్య, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు తల్లి సత్యవతమ్మ ఇటీవల మృతిచెందారు. సోమవారం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బాడంగి మండలం ముగడ గ్రామంలో తెంటు కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెదేపా మండలాధ్యక్షుడు తెంటు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మంనాయుడుతో మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

గ్రామీణ విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

న్యూస్‌టుడే- సంతకవిటి, రేగిడి

మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ బడుల్లో చదువుతూ.. క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. సంతకవిటి, రేగిడి, వంగర మండలాల్లోని పలు పాఠశాలల చిన్నారులు చదువుతో పాటు ఆటల్లో రాణిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా..

సంతకవిటి మండలం వాల్తేరు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వై.ఇందు షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటుతోంది. నవంబరులో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచింది. మరిన్ని పతకాలు సాధించేందుకు సాధన చేస్తోంది.

జాతీయస్థాయికి సన్నద్ధం..

రేగిడి మండలం లింగాలవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎల్.రజని ఈ ఏడాది నవంబరులో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అండర్-14 విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతోంది.

ఆల్‌రౌండర్‌గా రాణింపు..

వాల్తేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న టి.అర్చన కబడ్డీలో ఆల్‌రౌండర్‌గా సత్తా చాటుతోంది. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచింది. జాతీయస్థాయిలో రాణించడమే లక్ష్యమని, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ముందుకెళ్తున్నానని చెబుతోంది.

ఈతలో పతకాలు..

రేగిడి మండలం లింగాలవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న జి.జ్యోతిక జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతోంది. నవంబరులో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో స్విమ్మింగ్‌లో రెండో స్థానంలో నిలిచింది. మరిన్ని పోటీల్లో రాణించడమే లక్ష్యమని చెబుతోంది.

'పథకాన్ని రద్దు చేయడం అన్యాయం'

బొబ్బిలి, న్యూస్‌టుడే: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసి, దాని స్థానంలో జీ రామ్ జీ తీసుకురావడం అన్యాయమని వామపక్షాల నాయకులు అన్నారు. సోమవారం బొబ్బిలిలోని గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై భారం పడుతుందన్నారు. కేంద్రం దశలవారీగా ఈ పథకాన్ని రద్దు చేయాలనే ఆలోచనలో ఉందన్నారు. నాయకులు మునకాల శ్రీనివాసరావు, కోట అప్పన్న, పొట్నూరు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన దావా సమను

మహారాజశ్రీ, హై కోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి సముఖమునకు
CRP.No.2522/2025

మధ్య:
కెంబూరు అప్పలనాయుడు ... వాది
మరియు:
సురవరపు కృష్ణారావు ... రెండవ ప్రతివాది

నా క్లెంటు అయిన కెంబూరు సత్యం కుమారుడు అయిన కెంబూరు అప్పలనాయుడు, ముకుందపురం గ్రామం కాపురస్థుడు, సంతకవిటి మండలం, విజయనగరం జిల్లా వారు ఇచ్చిన కోరికపై ఇచ్చినటువంటి బహిరంగ ప్రకటన ... కెంబూరు సత్యం కుమారుడు అయిన కెంబూరు అప్పలనాయుడు, ముకుందపురం గ్రామం కాపురస్థుడు, వావిలపల్లి బలరామస్వామి నాయుడు కుమారుడు అయిన వావిలపల్లి రామకృష్ణ మరియు సురవరపు సుందరరావు కుమారుడు అయిన సురవరపు కృష్ణారావుపై గౌరవనీయులైన ... సీనియర్ సివిల్ జడ్జ్, రాజాం వారు జారీ చేసిన ఉత్తర్వులు తేదీ. 21-8-2025పై గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో కేసు నెంబరు సి.ఆర్.పి నెంబరు 2522/2025 వేసి ఉన్నారు. ... తేదీ 26-09-2025 ప్రతివాది అయిన సురవరపు కృష్ణారావుకు నోటీసులు పంపమని ఆదేశాలు ... తేదీ 29-09-2025న పంపించడం జరిగింది. ... 'డోర్ లాక్ ఉండడం' వలన నోటీసు తిరిగి వెనక్కి వచ్చినది. ... తేదీ. 17-11-2025న మరల రెండవ ప్రతివాది అయిన సురవరపు కృష్ణారావుకు నోటీసులు పంపమని ఆదేశాలు ... తేదీ. 18-11-2025న ... "అదర్ లెఫ్ట్ విత్‌అవుట్ ఇన్‌స్ట్రక్షన్స్" అను ఎండార్స్‌మెంటుతో తిరిగి వెనక్కి నోటీసు రావడం జరిగినది. ... తేదీ. 12-12-2025న రెండవ ప్రతివాది అయిన సురవరపు కృష్ణారావుకు నోటీసు జారీ చేయుటకు ... తేదీ. 23-01-2026న వాయిదా వేసి ఉన్నారు. మీరు అనగా సురవరపు కృష్ణారావు అను మీరు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ... తేదీ. 23-01-2026న ... గౌరవ ఉన్నత న్యాయస్థానం, ఆంధ్రప్రదేశ్, అమరావతి ముందు తేదీ. 23-01-2026న ఉదయం 10:30 గంటలకు హాజరు ... బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

ఇట్లు శ్రీనివాస్ అంబటి
న్యాయవాది, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి, మొబైల్ నెంబర్: 9493044980

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? సుంకరిపేటలో వీధి దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** ★ పరిశీలించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసరావు, ఈవో పీఆర్డీ** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

? డాబాలుగెడ్డను ఆనుకొని వెంకటశివనగర్‌లో త్రీఫేజ్ విద్యుత్తు లైను లేక ఇబ్బంది పడుతున్నాం. - **సీహెచ్.సాధూరావు** ★ ఏర్పాటుకు చర్యలు తీసుకుటాం. - **సీహెచ్. సూరిబాబు, ఏఈ** – న్యూస్‌టుడే, కొత్తవలస

? ఎస్.కోటలోని పుణ్యగిరి రోడ్డు నుంచి జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నాం. - **స్థానికులు** ★ పరిశీలించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. - **చంద్రశేఖర్, ఈవో** – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

తెరపై ఈనాడు

✦ ఎన్సీఎస్: **అవతార్** ✦ శ్రీకృష్ణ: **మోగ్లీ** ✦ ఆదిత్య: **ఫైటర్ శివ** ✦ లీలామహల్: **గుర్రం పాపిరెడ్డి** ✦ రంజనీ స్క్రీన్- 1: **అవతార్** ✦ శివ రంజనీ స్క్రీన్-2: **అఖండ 2, ఫెయిల్యూర్ బాయ్స్** ✦ హిమగిరి: **అవతార్** ✦ సప్తగిరి: **అఖండ 2.** – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

యువతకు ప్రాధాన్యతివ్వాలి

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉపాధి కల్పనలో జిల్లా యువతకు, భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ దీనిద్వారా 30 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.

తక్షణ పరిష్కారం

విజయనగరం పట్టణం: ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, సేవలను మెరుగుపరుస్తున్నట్లు కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు.

ఇక రైట్ రైట్..!

● ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

నగరంలో ట్రాఫిక్ సమస్య అంతకంతకు పెరుగుతూ నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్ని అధిగమించేందుకు నగర పాలక సంస్థ, ట్రాఫిక్ సేఫ్టీ కమిటీ, పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టాయి. ఆయా కూడళ్లలో వేగనియంత్రికలు, ట్రాఫిక్ సిగ్నళ్లు వేసేందుకు ఇటీవల కౌన్సిల్ సాధారణ సమావేశంలో పరిపాలనా ఆమోదం తీసుకున్నారు.

నగరంలో ఇటీవల ఏర్పాటు చేసిన వేగ నియంత్రిక

ఇవీ ప్రతిపాదనలు

నగరంలోని వివిధ ప్రాంతాల్లో వేగ నియంత్రికలు, జీబ్రా క్రాసింగ్ గీతలు వేసేందుకు అయ్యే వ్యయం మున్సిపల్ సాధారణ నిధులు, ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ కోసం పద్దు నుంచి ప్రతిపాదించారు. ● బిట్యూమినస్ సామగ్రితో వేగ నియంత్రికలకు 1 నుంచి 15 డివిజన్ల పరిధిలో రూ.23.50 లక్షలు, 16-35 వరకు రూ.26.07 లక్షలు, 36- 50 వరకు రూ.19.97 లక్షలతో వేస్తారు. ● జీబ్రాక్రాసింగ్ లైన్లు, స్టడ్స్‌ను 1-15 డివిజన్ల పరిధిలో రూ.9.80 లక్షలు, 16 నుంచి 35 వరకు రూ.22.34 లక్షలు, 36 నుంచి 50 డివిజన్ల పరిధిలో రూ.7.49 లక్షలతో అంచనా వేశారు.

రూ.1.50 కోట్లతో సిగ్నల్ లైట్లు

ఎనిమిది కూడళ్లలో రూ.1.50 కోట్లతో కొత్త సిగ్నల్ లైట్లు వేసేందుకు మెస్సర్స్ ఎస్పీఎల్ నెట్‌వర్క్స్ హైదరాబాద్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇందుకు నగర పాలక సంస్థ సాధారణ నిధులు, ర.భ. శాఖ నుంచి రీయింబర్స్‌మెంట్‌కు లోబడి ఖర్చు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ● బాబామెట్ట పెట్రోల్ బంకు వద్ద రూ.18.71 లక్షలు, సీఎంఆర్ కూడలిలో రూ.16.71 లక్షలు, కలెక్టరేట్ కూడలిలో రూ.22.28 లక్షలు, కొత్తపేట ట్యాంకు కూడలి రూ.18.71 లక్షలు, ఎంఆర్ ఆసుపత్రి వద్ద రూ.16.71 లక్షలు, న్యూపూర్ణ థియేటర్ వద్ద రూ.22.28 లక్షలు, ఆర్‌అండ్‌బీ కూడలి రూ.22.28 లక్షలు, వీటీ అగ్రహారం కూడలి రూ.16.71 లక్షలతో వేయనున్నారు.

ప్రాధాన్యతాక్రమంలో చేస్తాం..

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. ప్రాధాన్యతాక్రమంలో వేగనియంత్రికలు, జీబ్రాక్రాసింగ్ లైన్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయనున్నాం. మెస్సర్స్ ఎస్పీటీ నెట్‌వర్క్స్ హైదరాబాద్ ప్రతినిధులతో సోమవారం చర్చించాం. కౌన్సిల్ ఆమోదం తీసుకున్నాం. – పి.నల్లనయ్య, కమిషనర్

క్విజ్ పోటీల్లో సత్తా

విజయనగరంలోని పల్లవి విద్యామందిర్‌లో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.ప్రేమ్‌కుమార్(తొమ్మిదో తరగతి), డి.బంగారుబాబు(ఎనిమిదో తరగతి), జి.రామ్‌చరణ్ సాయి(ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. డైరెక్టర్లు ఎస్.శేఖర్, పావని, ప్రధానాచార్యుడు ఎన్.సుబ్రహ్మణ్యం విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.
– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు అన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రచారం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ముస్తాబు కార్యక్రమాలను కలెక్టరేట్‌లో సోమవారం ప్రారంభించారు. శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ కార్యకర్తల పేరును అంగన్‌వాడీ టీచర్లుగా మార్పు, జీతాల పెంపు, డీఎస్సీలో వెయిటేజీ మార్కులు ఇచ్చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్, మహిళా శిశు సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ జి.హిమబిందు, డీఈవో యు.మాణిక్యం నాయుడు, ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు శ్రీనివాసులనాయుడు, రఘురాజు తదితరులు

పీవీ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

లేఖలను విడుదల చేస్తున్న బాబ్జీ తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: సంస్కరణల పితామహుడు, దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక కీలక మార్పులు తెచ్చిన పీవీ నరసింహారావు విగ్రహాలను రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. ఈమేరకు రెండు రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు లేఖలు రాశానని చెప్పారు. సోమవారం నగరంలోని కార్యాలయంలో వాటిని విడుదల చేశారు. నాయకులు నాగభూషణం, రాజారావు, రమేష్, నాగరాజు, ఈశ్వరప్రసాద్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రామరాజు కోరారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. డీఎంహెచ్‌వో జీవనరాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అకారణంగా తొలగించిన ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. సంఘం కార్యదర్శి డి.జగన్మోహన్, ఎన్.జ్యోతి, బి.మహాలక్ష్మి, కె.ఇందు, రవికిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న 104 ఉద్యోగులు

పోలీసు వ్యవస్థలో కానిస్టేబుల్ పాత్ర కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ గోపీనాథ్ జెట్టి

నెల్లిమర్ల(డెంకాడ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ శిక్షణ కాలంలో అంకితభావం, క్రమశిక్షణ, నిజాయతీ, నైతిక విలువలతో కూడిన శిక్షణ పొందాలని విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లకు చింతలవలస ఐదో బెటాలియన్‌లో శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ల పాత్ర కీలకమన్నారు. సమయపాలన పాటించాలన్నారు. అయిదు, ఒకటో బెటాలియన్ కమాండెంట్‌లు వై.రవిశంకర్‌రెడ్డి, ఆరున్‌బోష్, సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో భోగాపురం ద్వితీయం

భోగాపురం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో భోగాపురం ఉపాధ్యాయుల జట్టు రన్నర్‌గా నిలిచింది. విజయనగరంలో సోమవారం తెర్లాం జట్టుతో హోరాహోరీగా జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో 3 పరుగుల తేడాతో భోగాపురం జట్టు పరాజయం పొందింది. ప్రతిభ చూపిన భోగాపురం మండల ఉపాధ్యాయుల్లో ఐదుగురిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు జిల్లా విద్యాశాఖ అధికారులు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

భోగాపురం జట్టు ఉపాధ్యాయ క్రీడాకారులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

విజేతలకు బహుమతి అందజేస్తున్న రిజిస్ట్రార్ పల్లవి

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న జిల్లాస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్, త్రోబాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. క్రికెట్‌లో బొబ్బిలి డివిజన్ ప్రథమ స్థానంలో నిలవగా, విజయనగరం జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో విజయనగరం, చీపురుపల్లి డివిజన్, బొబ్బిలి డివిజన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఆమె అన్నారు.

కోర్టు భవనాలకు రూ.8.50 కోట్ల మంజూరు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.8.50కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే లలితకుమారి తెలిపారు. పాతవి శిథిలావస్థకు చేరుకోవడంతో అద్దె భవనంలో కోర్టు నడుస్తుంది. కొత్త వాటికి నిధులివ్వాలని న్యాయవాదులు ఎమ్మెల్యేను కోరడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొత్తవలస కోర్టుకూ కేటాయించాలని కోరామన్నారు.

స్వచ్ఛంద రక్తదానం

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: క్రిస్మస్ పురస్కరించుకుని జరజాపుపేటలో హార్ట్ బాప్టిస్ట్ చర్చిలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 20 మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పాస్టర్ ఎం.కిరణ్‌కుమార్, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ జయంతి వేడుకలు

కస్పా పాఠశాల ఆవరణలోని రామానుజన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

ఎస్.కోటలో 1729 ఆకారంలో కూర్చొన్న విద్యార్థులు

పూసపాటిరేగ: గణిత ఆకృతుల్లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

వేపాడ: సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సోమవారం రామానుజన్ జయంతి వేడుక నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు గణిత ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని డిప్యూటీ డీఈవో కేవీ.రమణ సూచించారు. నగరంలోని కస్పా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఉల్లి విశాలక్ష్మి, ఉపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యంలో జరిగాయి. ★ రాజీవ్‌నగర్ కాలనీలో నగర పాలక సంస్థ ఆదర్శ పాఠశాల విద్యార్థులు 1729 సంఖ్యలను ప్రదర్శించారు.
- న్యూస్‌టుడే బృందం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపవిద్యాశాఖాధికారి రమణ

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

లక్కవరపుకోట: మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు జి.వెంకటసత్యారావు చెప్పారు. గొల్జాం, కళ్లెంపూడి, సీతారాంపురం, వేపాడ మండలం పాటూరు, బొద్దాం, కొత్త బొద్దాం, ఓబలయ్యపాలెం, ముకుందపురం, ఎల్.కోట, ఖాసాపేట, తలారి, రంగరాయపురం, సంతపేటకు ఉండదన్నారు. ★ **నెల్లిమర్ల:** సతివాడ, రామతీర్థం విద్యుత్తు ఉప కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఈఈ పి.త్రినాథరావు తెలిపారు.

జాతీయ పోటీలకు ఎంపిక

నెల్లిమర్ల: రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలకు చెందిన గణేష్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కె.కస్తూరి తెలిపారు. పలువురు అభినందించారు.

మిస్టర్ ఇండియాకు.. ఎస్.కోట: పట్టణానికి చెందిన కోన రమణ మిస్టర్ ఇండియా శరీర సౌష్ఠవ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం విశాఖ జిల్లా తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్ర పోటీల్లో అయిదో స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి అర్హత సాధించారు.



అయ్యన్నపేట.. సమస్యల కోట

నగరపాలక సంస్థలో అయ్యన్నపేట విలీనమైనప్పటికీ సమస్యలు వీడటంలేదు. డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. ఎస్సీ కాలనీలో కాలువలపై పలకలు లేవు. మట్టిదారులు కావడంతో వర్షమొస్తే బురదగా మారుతున్నాయి. జడ్పీ ఉన్నత పాఠశాలలో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వసతి చాలక పాత మండల పరిషత్తు పాఠశాలలోనే నిర్వహిస్తున్నారు. గదులు చాలక ఆరుబయట తరగతులు చేపడుతున్నారు. చిన్నవీధి కృష్ణుడి మందిరం వద్ద స్థానికులకు తాగునీటి కోసం దూరం నడిచి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి. కుళాయిలు వేయాలని కోరుతున్నారు. రెండు రేషన్ డిపోలు ఉన్నా గత రెండు నెలల నుంచి ఒక దాని ద్వారానే సరకులు పంపిణీ చేస్తున్నారు. డిపో దూరంగా ఉండడంతో ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతున్నారు. పరిశీలించి చర్యలు చేపడతామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. పాఠశాల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఎంఈవో లలితకుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఇరు పార్టీల మధ్య రాజకీయ వేడి

విజయనగరం: రెల్లివలసలో కొత్తగా నిర్మిస్తున్న స్వర్గధామం పనులపై జనసేన, వైకాపా నాయకుల మధ్య రాజకీయ వేడి రాజుకుంటోంది. సోమవారం మండలాభివృద్ధి కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే లోకంమాధవి భర్త ప్రసాద్ ఎంపీపీ మహంతి కళ్యాణితో మాట్లాడుతూ స్వర్గధామం అభివృద్ధి పనులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఎంపీపీ భర్త శ్రీనివాసరావు స్పందిస్తూ అందరికీ ఉపయోగ పడే అంశమని, శవ రాజకీయాలు తగదన్నారు. అందుకే గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమయ్యారని ప్రసాద్ విమర్శించారు.

ఆలయంలో చోరీపై కేసు నమోదు

కొత్తవలస: మంగళపాలెం సమీపంలోని అన్నపూర్ణ సహిత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి జరిగిన దొంగతనంపై ప్రధానార్చకుడు రాపర్తి సాహిత్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ సీహెచ్. షణ్ముఖరావు తెలిపారు. కేసు దర్యాప్తు బాధ్యతను ఎస్సై ప్రసాదరావుకు అప్పగించామన్నారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకోండి

ఉడాకాలనీ: నాయీ బ్రాహ్మణులు కుల వివక్షతకు గురవుతున్నారని, ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ జేఏసీ నాయకులు దిమిలి పైడిరాజు, దుర్గారావు, అప్పారావు కోరారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. కులం పేరుతో దూషిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎస్.కోట: ఆర్టీసీ(పీటీడీ) ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు అన్నారు. సంఘ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అశోక్, రాష్ట్ర అధ్యక్షుడు టి.ముత్యాలరావు పాల్గొన్నారు.

నాగార్జునకు శుభాకాంక్షలు

విజయనగరం అర్బన్: తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగార్జున, ప్రసాదుల వరప్రసాద్‌ను సోమవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయం, అశోక్‌బంగ్లాలో వేర్వేరుగా పార్టీ నాయకులు సన్మానించారు. కె.కొండలరావు, భాస్కరనాయుడు, ఐవీపీ.రాజు, జి.శ్రీదేవి, గోపాలరాజు పాల్గొన్నారు. ★ **కొత్తవలస:** విశాఖ పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు లెంక శ్రీను నాగార్జునను సత్కరించారు.

స్మార్ట్ మీటర్ తిరస్కరణ

కొత్తవలస: తుమ్మికాపల్లిగేటు వద్ద గల అంగన్‌వాడీ కేంద్రానికి స్మార్ట్ మీటరు బిగించడానికి విద్యుత్తు శాఖ సిబ్బంది ప్రయత్నించగా కార్యకర్త సీహెచ్.తులసి తిరస్కరించారు. ఈ మీటర్ల వల్ల అధిక బిల్లులు వస్తున్నాయన్నారు.

విచారణాధికారి నియామకం

ఎస్.కోట: పట్టణానికి చెందిన వైద్యుడు ఎస్వీ సత్యశేఖర్‌పై వచ్చిన అభియోగాల విచారణకు కృష్ణా జిల్లా అవనిగడ్డ సామాజిక ఆసుపత్రి ఈఎన్‌టీ వైద్యుడ్ని నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్‌గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధులకు గైర్హాజరు, భార్య పేరున నర్సింగ్‌హోమ్ నిర్వహణ, రోగులను అక్కడికి తీసుకెళ్లడం వంటి ఆరోపణలపై విచారించనున్నట్లు తెలిపారు. మూడేళ్ల క్రితమే గజపతినగరం బదిలీ అయ్యి, అక్కడే విధులు నిర్వర్తిస్తున్నా ఉత్తర్వుల్లో మాత్రం ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రి వైద్యుడిగా పేర్కొనడం గమనార్హం.

బాబామెట్టలో దోమల బెడద

నగరపాలక సంస్థ పరిధిలోని బాబామెట్ట ప్రాంతం సమస్యలతో సతమతమవుతుంది. డ్రైనేజీ నిర్మాణాలకు నోచుకోక దోమల బెడద ఎక్కువైంది. బాబామెట్ట, ద్వారకానగర్ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు మురికి కూపాలను తలపిస్తున్నాయి. చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. కుక్కలు, పందులు సంచరిస్తుండటంతో దోమల బెడద ఎక్కువై వ్యాధుల బారిన పడుతున్నారు. డబ్బారీ వేడుక కేంద్రం వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాణిజ్య భవనాలకు పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలను నిలుపుతున్నారు. అక్కడ వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. విజ్జీ స్టేడియం దారిలోని ఉద్యానవనం అందుబాటులోనికి తీసుకురావాల్సిన కోరుతున్నారు. సమస్యలను కమిషనరు పి.నల్లనయ్య వద్ద ప్రస్తావించగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పొదల్లో పార్కు.. ఆహ్లాదం అడక్కు

భోగాపురం మండలంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన పార్కు అధ్వానంగా మారింది. నిర్వహణ లేక పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. పార్కులోని క్రీడా పరికరాలు పాడై మూలకు చేరాయి. ప్రజలు కూర్చొనేందుకు ఏర్పాటు చేసిన బెంచీలు విరిగిపోయాయి. దీంతో స్థానికులకు ఆహ్లాదం లేకుండా పోతోంది. కాస్త సేదతీరదామంటే స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ గాయత్రి మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, భోగాపురం

ఇదేం దారండోయ్ బాబు..!

ఎల్.కోట మండలంలోని మార్లపల్లి నుంచి కళ్లేపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. మార్లపల్లి నుంచి లింగంపేట, పూడివానిపాలెం, సీతారాంపురం మీదుగా పలువురు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడి, రాళ్లు తేలిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల ఇంజినీరింగ్ అధికారి మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపించామని, నిధులొస్తే మరమ్మతులు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

మూడు రోజులుగా అంధకారం

జామి ప్రధాన రహదారిలో గత మూడు రోజులుగా అంధకారం అలముకుంది. వీధి దీపాలు పాడై వెలగడం లేదు. నిత్యం వందలాది వాహనాలు ఇటువైపు నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. చీకట్లో రోడ్డు కనిపించక ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు కుక్కలు వెంబడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి బాగు చేయాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ ఈవో ప్రసాదరావు మాట్లాడుతూ వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, జామి

ఉపాధి చట్టాన్ని కొనసాగించాలి

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని వామపక్షాల నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, వి.రమణ, జెహరా శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ చట్టాన్ని రద్దు చేయడం తగదన్నారు. నిధుల తగ్గింపుతో కూలీలు పనులు కోల్పోతున్నారు. రెడ్డి శంకరరావు, పి.రమణమ్మ, జగన్మోహనరావు పాల్గొన్నారు. ● నెల్లిమర్ల: నెల్లిమర్లలో నాయకులు ఎం.పాపారావు, కె.రామారావు, కె.పద్మనాభం తదితరులు నిరసన తెలిపారు.

పంచాయతీ ఏర్పాటుకు డిమాండ్

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలోని తాళ్లపేట గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. సోమవారం నిరసన తెలిపి, గ్రీవెన్స్‌లో ఎంపీడీవో ఎం.రాధికకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి పంచాయతీ కేంద్రం 4 కి.మీ. దూరంలో ఉండటంతో ఆయా పనులపై అక్కడికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సభ నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు పి.వెన్నం నాయుడు, వి.లక్ష్మనాయుడు, కె.నారాయణరావు, సత్యం, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న తాళ్లపేట గ్రామస్థులు

(c) eenadu

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

అర్జీదారులతో కిక్కిరిసిన కలెక్టరేట్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆడిట్ చేస్తామని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ఆయన ప్రజల నుంచి అర్జీలు అందుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని, క్షేత్రస్థాయి అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొత్తం 265 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల ట్రైబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ✦ పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారులతో కలెక్టరేట్ కిక్కిరిసిపోయింది. వారికి దాత సహకారంతో భోజనాలు ఏర్పాటు చేశారు. పీజీఆర్ఎస్ హాలు బయట అర్జీలను పరిశీలించేందుకు కొంత మంది అధికారులను ప్రత్యేకంగా నియమించారు. వ్యక్తిగతం, ప్రైవేటు సమస్యలైతే వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవచ్చో సలహా ఇచ్చి పంపించారు.

యూరియా కొరత లేదు: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో యూరియా కొరత లేదని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. అక్టోబరు ఒకటి నాటికి 7,009 టన్నులు నిల్వ ఉండగా డిసెంబరు 22 నాటికి 7,668 టన్నులు విక్రయించారన్నారు. రానున్న 21 రోజులకు 467 టన్నులు అవసరం ఉండగా.. ప్రస్తుతం 9,109 టన్నుల ఉందన్నారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమించినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల లభ్యతలో ఇబ్బందులు ఎదురైతే రైతులు 83310 56742 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు.

మింగుడు పడని గుడ్డు

తణుకు, న్యూస్‌టుడే: రోజుకో గుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే దాని ధర సామాన్యుడిని బెంబేలెత్తిస్తోంది. మార్కెట్లో గుడ్డు ధర గత నెలతో పోలిస్తే ఈ నెల రూపాయి వరకు పెరిగింది. నెక్ ధరల ప్రకారం నవంబరులో అత్యల్పంగా రూ.5.80 దగ్గర మొదలవగా సోమవారం నాటికి రూ.6.90కి చేరింది. ప్రస్తుతం హోల్‌సేల్‌గా 30 గుడ్లు రూ.220కు విక్రయిస్తున్నారు. విడిగా రూ.8.50 నుంచి రూ.9ల వరకు అమ్ముతున్నారు.

పెరిగిన డిమాండ్.. ఉమ్మడి జిల్లాలో 1.30 లక్షల కోళ్ల పెంపకంతో రోజుకు రూ.1.05 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. ఇందులో 70 శాతం ఎగుమతి అవ్వగా 30 శాతం స్థానిక వినియోగం ఉండేది. కొద్ది నెలలుగా కోళ్లు వ్యాధులతో మృతి చెందడంతో కోళ్ల పెంపకం తగ్గిపోయింది. దీంతో ప్రస్తుతం రోజుకు 80లక్షల వరకు మాత్రమే గుడ్ల ఉత్పత్తి అవుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలకు ఎగుమతి పెరిగిందని ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ఛైర్మన్ కోమటపల్లి వెంకట సుబ్బారావు తెలిపారు.

పుంజుకుంటున్న పరిశ్రమ.. మొన్నటి వరకు గడ్డు కాలం ఎదుర్కొన్న పౌల్ట్రీ పరిశ్రమకు ప్రస్తుత ధరలు ఊరటనిస్తున్నాయి. గతంలో మొక్కజొన్న కిలో రూ.25 ఉండగా ప్రస్తుతం రూ.19, సోయా రూ.47 ఉండగా రూ.40కు వచ్చింది.

ప్రమాదంతో సెల్‌గాటం

ఫోన్ చూస్తూ డ్రైవింగ్

జిల్లాలో రహదారుల పొడవు 1568.65 కి.మీ.

✳ తణుకు జాతీయ రహదారి 216ఏ మీద లారీ, బస్సు ఒక దాని వెనుక ఒకటి సమాంతరంగా వెళ్తున్నాయి. లారీ డ్రైవర్ ఫోన్ చూస్తూ ఒక్కసారిగా కుడి వైపునకు తిప్పడంతో వెనుకనున్న బస్సు బలంగా ఢీకొట్టింది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

✳ తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ కాలనీ నుంచి శేషమహల్‌కు వెళ్లే దారి నిత్యం రద్దీగా ఉంటోంది. ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలన్నా ఇదే ప్రధాన మార్గం. ఇటీవల ఓ ద్విచక్ర వాహనదారుడు 'సెల్'తో మాట్లాడుతూ ఒక్కసారిగా పక్కకు తిప్పడంతో వెనుకనున్న వాహనదారుడు ఢీకొట్టాడు. ఆతను చిన్న గాయాలతో బయటపడటంతో ప్రాణాపాయం తప్పింది.

ఈనాడు డిజిటల్, తాడేపల్లిగూడెం, తణుకు, న్యూస్‌టుడే: అతివేగం, నిబంధనల ఉల్లంఘనల కారణంగా గతంలో ప్రమాదాలు ఎక్కువ జరిగితే, గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూస్తూ.. చాటింగ్ చేస్తూ, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల చోటు చేసుకుంటున్నాయి.

● దూర ప్రాంతాలకు వెళ్లాలి. వెళ్లిన చోట పని అవుతుందా? లేదా? కార్యాలయాలు, పనులు ఆలస్యంగా వెళ్తే ఏమంటారో.. ఇంటి వద్ద తమవారు ఎలా ఉన్నారో.. పిల్లలు ఏం చేస్తున్నారో, ఆలస్యంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఏమంటారో ఇలా ఆలోచిస్తూ ఎదురుగా, పక్క నుంచి, వెనుక వైపు నుంచి వచ్చే వాహనాల గురించి పట్టించుకోకుండా ప్రయాణికులూ ప్రమాదాలకు గురవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. మరో వైపు వీడియోలు, రీల్స్ చూస్తూ, నిర్లిప్తంగా చాలామంది వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని అంటున్నారు.

సెల్‌ఫోన్‌లో చాటింగ్ చేస్తూ వాహనం నడుపుతున్న దృశ్యం

నిర్లక్ష్యం కూడా.. కొందరు వాహనదారులు ద్విచక్ర వాహనాలు నిర్లక్ష్యంగా నడుపుతూ ప్రయాణికుల ప్రాణాల మీదకు తెస్తోంది. మార్గనిర్దేశంలో చరవాణిలో మ్యాప్ వెతుకుతూ, మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారు. కార్లలో క్యాబిన్, ద్విచక్ర, ఆటోల్లో హోల్డర్‌కు ఫోన్లు బిగిస్తున్నారు. వాటిలో క్రికెట్, సినిమాలు, సామాజిక మాధ్యమాలు చూస్తూ నడుపుతున్నారు.

ప్రాణాంతకం

	మరణాలు		గాయాలు
2023	204	207	536
2024	223	231	552
2025	111	116	205

(జూన్ వరకు)

అనర్థాలివీ.. వాహనం నడుపుతూ ఫోన్ వినియోగించడంతో దృష్టి మళ్లుతుంది. వెనుక, ఇరువైపుల నుంచి వచ్చే వాహనాలను గమనించలేరు. ఫోన్ వినియోగిస్తూ ఒకే చేతితో డ్రైవింగ్ చేసినపుడు స్పీడ్ బ్రేకర్లు, ఎదురుగా ఏదైనా వస్తే ఆపలేకపోతున్నారు. కాల్స్ వచ్చినపుడు ఎవరు చేశారో తొందరలో ఒంటి చేత్తో నడుపుతూ కింద పడిపోతున్నారు. తెరను చూసే సమయంలో వాహనం అదుపుతప్పి వెళ్తుంది. ఇది ఇతర వాహనదారుల్నీ కూడా ప్రమాదంలో పడేస్తుంది. వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని, వారు కూడా జాగ్రత్త పాటించాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పేర్కొన్నారు.

వాజ్‌పేయితోనే భారత్‌కు గ్లోబల్ గుర్తింపు

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ప్రతిమను అందిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నేటి భారత్ గ్లోబల్ గుర్తింపునకు బీజం వేసింది మాజీ ప్రధాని వాజ్‌పేయి అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు అన్నారు. భీమవరంలోని జైపాల్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. అటల్-మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు నిరంతరం సేవ చేయడమే రాజకీయమని ఆచరించి చూపిన నేత వాజ్‌పేయి అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ గతంలో దుష్ట కాంగ్రెస్ పాలనను అంతం చేసేందుకు అనేక పార్టీలను ఏకం చేసిన ఘనత వాజ్‌పేయిదే అన్నారు. రాష్ట్ర మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యుడు పాకా వెంకటసత్యనారాయణ, ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణ, పితాని సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బోగిరెడ్డి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

✦ ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను కేంద్ర మంత్రులు ప్రారంభించారు. ✦ వేదికపై నుంచి దిగుతున్న సమయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట గంగరాజు అస్వస్థతకు గురయ్యారు. నాయకులు ఆయనకు సపర్యలు చేశారు.

✦ భీమవరం వచ్చిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయిం అస్మి తదితరులు స్వాగతం పలికారు. యాత్ర విస్సాకోడేరు వంతెన దగ్గర నుంచి పండగలా సాగింది.

'దనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ (ప్రజెంట్స్) 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్ - 2025)' భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యింది.

6లో

పోలీసులు.. సామాజిక సేవకులు: ఐజీ

పెదవేగి, న్యూస్‌టుడే: పోలీసులంటే ఉద్యోగులు కాదని.. సామాజిక సేవకులని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ అన్నారు. పెదవేగి డీటీసీ శిక్షణ కేంద్రానికి తొమ్మిది జిల్లాల నుంచి 142 మంది పోలీసు కానిస్టేబుళ్లు ఎంపికయ్యారు. శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ఐజీతోపాటు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఏఎస్పీలు సూర్యచంద్రరావు, సుస్మిత ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. ఎవరికైనా ఆపద వస్తే, తొలుత పోలీసులు గుర్తొస్తారని.. ఆ నమ్మకాన్ని మరింత నిలబెట్టాలన్నారు. తొమ్మిది నెలల శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసి.. పోలీసు సిబ్బందిగా బయటకెళ్లాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ఏవో షేక్ మస్తాన్, డీఎస్పీలు ఎం.వెంకటేశ్వరరావు(పోలవరం), యు.రవిచంద్ర(ఏలూరు మహిళా పోలీసు స్టేషన్), డి.శ్రావణ్ కుమార్(ఏలూరు) తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న అశోక్ కుమార్, ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, ఏఎస్పీలు సూర్యచంద్రరావు, సుస్మిత

సంక్రాంతికి.. పప్పు బువ్వ ఉంటుందా!

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వైకాపా పాలకులు ఐదేళ్ల పాటు రేషన్ పంపిణీని అస్తవ్యస్తం చేశారు. కూటమి ప్రభుత్వం దాన్ని గాడిన పెట్టే ప్రయత్నం చేసింది. బియ్యం, పంచదారతో పాటు కందిపప్పును కొన్ని నెలలు ఇచ్చింది. సంక్రాంతికి పప్పు ఇస్తారో లేదో అనుమానంగా ఉంది. జిల్లాలో 1062 రేషన్ దుకాణాలు ఉండగా వాటి పరిధిలో 5,67,651 లక్షల కార్డులున్నాయి. ప్రతి నెలా 567 టన్నుల కందిపప్పు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో ధర రూ.120-140 పలుకుతోంది. రేషన్ దుకాణాల్లో అయితే కిలో రూ.67కే ఇస్తారు. పప్పు ఎప్పటి నుంచి ఇస్తారనే సమాచారం లేదని, ఆ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇబ్రహీం తెలిపారు.

ఊరికినే రాలేదు పేర్లు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహార అలవాట్లు, వారి జీవన శైలి విభిన్నంగా ఉన్నట్లే అక్కడి గ్రామాల పేర్లు అంతే విచిత్రంగా ఉన్నాయి. ఏలూరు జిల్లా వేలేరుపాడు గిరిజన ప్రాంతంలో బండలు, పండ్ల చెట్లు, దిక్కుల పేర్లతో పలు గ్రామాలు వెలిశాయి. పూర్వీకులు పెట్టిన పేర్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

చింతలపాడు గ్రామంలో పెద్ద చింత చెట్లు ఉన్నాయి. వాటిని ఆనుకుని గిరిజనులు ఇళ్లు నిర్మించుకున్నారు. ఆ గ్రామంలో చింత చెట్లు అధికంగా ఉండటంతో చింతలపాడనే పేరును పెద్దలు పెట్టారు. అంతే కాకుండా ఇప్పలగుంపులో ఇలాగే ఇప్ప(విప్ప) చెట్లు ఉండేవి. అడవి మధ్యలో ఉండే కుంకుడు పాకలు అనే గ్రామంలో కుంకుడు చెట్లు అధికంగా ఉంటాయి. ఇలా చెట్లు ఉన్న గ్రామాలకు ఆ పేర్లే ఖాయం అయ్యాయి.

➤ తూర్పు మెట్ట, పడమర మెట్ట గ్రామాల చరిత్ర ఆసక్తికరం. ఈ రెండు గ్రామాలు మెట్ట ప్రాంతంలో ఉంటాయి. మెట్ట ప్రాంతంలో తూర్పున ఓ గ్రామం పడమరన మరో గ్రామం ఉంటాయి. అందుకే వాటికి ఆ పేర్లు వచ్చాయట.

➤ ఓ వ్యక్తి తొలుత నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లి స్థిర నివాసం ఏర్పర్చుకున్న వారి పేర్లతో కొన్ని పల్లెలు ఏర్పడ్డాయి. కన్నాయిగుట్ట, రెడ్డిగూడెం, జగన్నాథపురం ఇలా వచ్చినవే.

బండబోరు గ్రామంలో మొత్తం పెద్ద పెద్ద బండలు ఉండేవి. గతంలో కొన్ని కుటుంబాలే ఇక్కడ ఉండేవి. ప్రస్తుతం వంద కుటుంబాలు ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. బండలు కూడా వారి ఇళ్లలో ఓ భాగం అయ్యాయి. దీంతో దానికి ఆ పేరు వచ్చింది.

మార్పు.. సమగ్ర కూర్పు!

కొత్త విధానంలో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: గతంలో వైకాపా సర్కారు విధానాలతో అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. ఇప్పటికే పదో తరగతి పరీక్షల్లో కీలక మార్పులు చేసింది. తాజాగా ఇంటర్ విద్యలోనూ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఇంటర్మీడియట్ తొలి సంవత్సర పరీక్షలను కొత్త విధానంలో నిర్వహించేలా చర్యలు చేపట్టింది. దీనిపై జిల్లాలో జూనియర్ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ పూర్తయింది.

ఇంటర్మీడియట్ విద్యార్థులు

ప్రశ్న పత్రాలు ఇలా.. గతంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో 4, 8 మార్కుల ప్రశ్నలు మాత్రమే ఉండేవి. కొత్త విధానంలో 1, 2 మార్కుల ప్రశ్నలు ప్రవేశపెట్టారు. భౌతిక, రసాయన శాస్త్రాల్లో 85 మార్కులకు ప్రశ్న పత్రం ఉంటుంది. చరిత్ర, రాజనీతి, ఆర్థిక శాస్త్ర పరీక్షలకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. గతంలో బుక్‌లెట్‌లో 24 పేజీలు మాత్రమే ఉండేవి. బైపీసీలో గతంలో వేర్వేరుగా ఉన్న వృక్ష, జంతుశాస్త్రాలను కలిపి జీవశాస్త్రంగా (ఒకే సబ్జెక్టు) పరిగణిస్తారు. దీనిలో 85 మార్కుల పరీక్షకు 24 పేజీల బుక్‌లెట్‌లను రెండు చొప్పున అందిస్తారు. ఒకేరోజు పరీక్ష రాయాలి. 85కు 29 మార్కులొస్తే ఉత్తీర్ణత సాధించినట్లే. గణితంలోనూ రెండు పేపర్ల స్థానంలో వంద మార్కులకు ఒకే పరీక్ష నిర్వహిస్తారు.

అధ్యయనంతో మేలు కొత్త విధానంలో 1, 2 మార్కుల ప్రశ్నలు ప్రవేశ పెట్టడం విద్యార్థులకు మేలు చేస్తుందని అధ్యాపకులు చెబుతున్నారు. ఈ విధానంలో విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తే మంచి మార్కులు సాధించవచ్చని పాలకొల్లులోని కోకోనట్ మర్చంట్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థులు పోటీ పరీక్షల్లో బాగా రాణించే అవకాశం ఉంటుందన్నారు. నూతన విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా అదే నమూనాలో కళాశాలల్లో సాధారణ పరీక్షలు, అసైన్‌మెంట్లు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ విద్య జిల్లా అధికారి ప్రభాకర్ చెప్పారు.

జిల్లాలో ● ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 15 ● హైస్కూల్ ప్లస్ పాఠశాలలు 16 ● ప్రైవేటు కళాశాలలు 83 ● మొత్తం విద్యార్థులు 19,703

కూడళ్లలో అపాయం
ఆలోచిస్తారా ఉపాయం?

తేతలి గ్రామ కూడలి వద్ద

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పలు కూడళ్లు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. తణుకు 216 ఏ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో ఆయా కూడళ్ల వద్ద రహదారికి అనుసంధాన మార్గాలకు మధ్య సరిపడా స్థలం లేకపోవడంతో వాహనాలు మలుపు తిరిగే సమయంలో తరచూ ప్రమాదాలకు గురై చోదకులు గాయాలపాలవుతున్నారు. పలు రోడ్లకు విభాగినులు లేకపోవడంతో సమస్య మరింత జటిలమవుతోంది.

✪ ప్రధానంగా జాతీయ రహదారిని అనుకుని ఉన్న దువ్వ, తేతలి గ్రామ కూడలి, తేతలి వైజంక్షన్, షర్మిష్ఠ, ఉండ్రాజవరం, మహిళా కళాశాల జంక్షన్ల వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఉండ్రాజవరం, తేతలి వైజంక్షన్లను 2019లో బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి పైవంతెన నిర్మాణాలు చేపట్టారు. తేతలి వైజంక్షన్ వద్ద నిర్మాణం కోర్టు కేసు నేపథ్యంలో పిల్లర్ల దశలో నిలిచిపోగా, ఉండ్రాజవరం జంక్షన్ వద్ద మాత్రం మూడేళ్లుగా పనులు నత్తనడకన సాగుతున్నాయి.

✪ తేతలి కూడలి వద్ద ఫిబ్రవరిలో రెండు ద్విచక్రవాహనాలు బలంగా ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు.

✪ ఫిబ్రవరిలో శర్మిష్ఠ కూడలి వద్ద రహదారి దాటుతున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ముగ్గురి గాయాలయ్యాయి.

✪ శుక్రవారం పాత టోల్‌గేట్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సు లారీని బలంగా ఢీకొట్టింది.

✪ ఈ పరిస్థితిపై ట్రాఫిక్ ఎస్సై ఆదినారాయణ మాట్లాడుతూ కూడళ్ల వద్ద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పర్యాటకుల రక్షణకు డ్రోన్

మొగల్తూరు, న్యూస్‌టుడే: సముద్ర అలల్లో చిక్కుకుని మునిగిపోతున్న వారిని రక్షించే పేరుపాలెం తీరంలో డ్రోన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రాంతంలో తరచూ పర్యాటకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కళ్లెదుటే మిత్రులు, కుటుంబ సభ్యులు సముద్రంలో మునిగిపోతుంటే ఒడ్డునే ఉన్న వారు నిస్సహాయంగా చూస్తుండటం తప్ప రక్షించే పరిస్థితి లేదు. ఈ క్రమంలో పర్యాటకుల ప్రాణాలు గాలిలో కలిసి పోకూడదనే యోచనలతో డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద చొరవ చూపి దాతల సౌజన్యంతో డ్రోన్‌ను సమకూర్చారు. ఈ రంగంలో విశేష అనుభవం ఉన్న హైదరాబాద్‌కు చెందిన నీర్ ఇంటరాక్టివ్ సంస్థ నుంచి కొనుగోలు చేసిన డ్రోన్‌ను సోమవారం తీరంలో ప్రయోగాత్మకంగా వినియోగించారు. బీచ్‌లో వాచ్ టవర్ నుంచి శిక్షణ పొందిన లైఫ్‌గార్డు(పోలీసు) నిరంతరం పర్యవేక్షిస్తారు. ఎవరైనా సముద్ర అలల్లో కొట్టుకుపోతున్నట్లు గమనిస్తే తక్షణమే డ్రోన్‌ను ప్రయోగిస్తారు. అది క్షణాల వ్యవధిలో ప్రమాదానికి గురైన వ్యక్తి సమీపానికి వెళ్లి దానికి అమర్చిన పొడవైన తాడుతో పాటు నీటిపై తేలాయాడే ట్యూబ్‌ను కిందకు వదులుతుంది. బాధిత వ్యక్తి దాన్ని అందుకున్న వెంటనే ఒడ్డున ఉన్న సిబ్బంది తాడును లాగి అతడిని రక్షిస్తారు. ఈ ప్రక్రియను సోమవారం డీఎస్పీ ఆధ్వర్యంలో తయారీ సంస్థ నిపుణులు, ఎస్సై జి.వాసు, సిబ్బంది ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు.

శ్రీవారి క్షేత్ర ఆదాయం రూ.1.75 కోట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రానికి హుండీల ఆదాయం అధిక మొత్తంలో లభించింది. దేవస్థానం కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు, సిబ్బంది సోమవారం హుండీలు తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 18 రోజులకు గాను నగదు రూ.1,75,47,176, బంగారం 138 గ్రాములు, వెండి 4.574 కిలోలు లభించినట్లు ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. చెల్లని పాత నోట్లతో పాటు పలు దేశాల విదేశీ కరెన్సీ కూడా వచ్చినట్లు ఆయన చెప్పారు.

లెక్కిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది

ఆరుగురు వ్రత పురోహితుల సస్పెన్షన్

అన్నవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్రత పురోహితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో త్రినాథరావు సోమవారం ఆదేశాలిచ్చారు. పాలకొల్లులో నిర్వహించిన సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తుల నుంచి దానాల పేరుతో సొమ్ములు వసూలు చేశారనే అభియోగాల కింద వీరిని విధుల నుంచి తప్పించారు. మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్సుతో ధర్మప్రచారంలో భాగంగా పాలకొల్లులో గోవింద మాల భక్త సంఘం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు ఆదివారం ఉదయం నిర్వహించారు. అన్నవరం నుంచి ఆరుగురు పురోహితులు వెళ్లి వ్రత పూజ నిర్వహించారు. వ్రత కథ పూర్తైన తర్వాత అన్నదానం, వస్త్రదానం పేరుతో భక్తుల నుంచి దక్షిణగా సొమ్ములు వసూలు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో విచారించి నిర్ధారణ కావడంతో పురోహితులు మంతా శ్రీరామమూర్తి, ప్రయాగ ఆంజనేయులు, తొయ్యేటి వెంకట నరసింహ హరనాథ సుబ్రహ్మణ్యం, మల్లాది గురుమూర్తి, పాలంకి సోమేశ్వరరావు, మొక్కరాల సతీష్‌లను సస్పెండ్ చేశారు. వ్రత గుమస్తా బీఎస్ఎన్ రాజుకు ఛార్జిమెమో ఇచ్చి 10 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : లెవల్ -3, ఓక్ హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051.
ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, గుండి, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్ & ఆథరైజ్డ్ ఆఫీసర్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్ పేట, ఏలూరు - 534002.
ఏలూరు జిల్లా, మరియు అధీకృత అధికారి చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లి., 3-1-18, 1వ అంతస్తు, రిలయన్స్ మార్ట్ పైన, కోవెల వీధి, నర్సాపూర్, పశ్చిమ గోదావరి జిల్లా మరియు బ్రాంచి : నర్సాపూర్

శ్రీమతి తల్లూరి లక్ష్మి గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) 9 (1) నందలి నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ది. 13-10-2022 తేదీ నాటి డిమాండ్ నోటీసు ప్రకారం, సర్ఫేసీ చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూరిటీ క్రెడిటార్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 7,88,62,532/- లను తిరిగి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తుల మొత్తాన్ని ది. 27-01-2026న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల మధ్య "ఎక్కడ ఏది "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా తనఖాదారునికి మరియు హామీదారునికి నోటీసు ఇవ్వబడుతోంది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారునికి సర్ఫేసి చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌లకు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా వడ్డీలో చెల్లించగలరు.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు/హామీదారులు / తనఖాదారు పేరు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	శ్రీమతి తల్లూరి లక్ష్మి గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) తల్లూరి వెంకట సత్య సుబ్బారావు, తండ్రి : పుల్లారావు, డి.నెం. 25-5-3/6, సూర్య తేజ నగర్, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా. 2) తల్లూరి లక్ష్మి, భర్త : వెంకట సత్య సుబ్బారావు, డి.నెం. 26-5-3/6, సూర్య తేజ నగర్, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా. 3) మేడికొండ శ్రీనివాసరావు, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం. 11-1-15, శ్రీరామ్ పేట, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా.	డిమాండ్ నోటీసు తేది:13-10-2022 నాటికి చెల్లించాల్సిన మొత్తం రూ. 7,88,62,532/- (అక్షరాలా ఏడు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఐదు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన ఛార్జీల తోపాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. NRSPRTF1703140001, NRSPRTF1803050001, NRSPRTF1808290003 & NRSPRTF1904230002	షెడ్యూల్ నెం. 01 : (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 636/2008) పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు రెవిన్యూ మండలం, పాలకొల్లు సబ్ డిస్ట్రిక్ట్, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, జిరాయితీ వెట్ ల్యాండ్ ఆర్.ఎస్.నెం. 201, టి.ఎస్.నెం. 955 వద్ద ఎకరా 3.79 సెంట్లు, అందలి మధ్యగల ఎకరా 1.07 2/3 సెంట్లు దానికి దక్షిణ భాగాన ఎకరా 0.55 1/4 సెంట్లు లేదా 2674.1 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి. హద్దులు : సమీప డి.నెం. 26-5-3/6 : తూర్పు : షేక్ మీరా సాహెబ్ నుండి కొనుగోలు చేసిన ఆస్తి, దక్షిణం : ఈ సర్వే నెం.కి చెందిన పేరాబత్తుల సత్యనారాయణ గారి భూమి, పడమర : ఈ సర్వే నెం.కి చెందిన గడె సింధు అలేఖ్య తదితరుల భూమి, ఉత్తరం : ఈ సర్వే నెం.కి చెందిన గడె సింధు అలేఖ్య తదితరుల భూమి. రిజర్వుధర (ఐటమ్ నెం. 1) : రూ. 3,31,29,000/- (అక్షరాలా మూడు కోట్ల ముప్పై ఒక్క లక్ష ఇరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) (రెండవ అమ్మకపు నోటీసులో మునుపటి రిజర్వుధర : రూ. 3,68,10,000/- పై 10% తగ్గింపుకు) ఇ.యం.డి. : రూ. 33,12,900/- (అక్షరాలా ముప్పై మూడు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) (రిజర్వుధరలో 10%)	క్రింద ఇవ్వబడిన వివరించిన ఖాతా వివరాలకు DD ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి : బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి (MH) అకౌంట్ నెం. 230010200005265, IFSC CODE. UTIB0000230	27-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : శ్రీ సత్యనారాయణ రెడ్డి, కాంటాక్ట్ నెం. 9177722514 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 22-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు
		షెడ్యూల్ నెం. 02 : (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1059/2008) పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు సబ్ డిస్ట్రిక్ట్, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, జిరాయితీ వెట్ ల్యాండ్ ఆర్.ఎస్.నెం. 201, టి.ఎస్.నెం. 955 వద్ద ఎకరా 3.79 సెంట్లు, అందలి ఎకరా 0.30 సెంట్లు లేదా 1452 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి. హద్దులు : సమీప డి.నెం. 26-5-3/6 : తూర్పు : ఎస్.నెం. 956 కి చెందిన జి. సుబ్బారావు తదితరులకు చెందిన భూమి, దక్షిణం : ఈ సర్వే నెం.కి చెందిన టి. లక్ష్మి గారి భూమి, పడమర : ఈ సర్వే నెం.కి చెందిన గడె సింధు అలేఖ్య తదితరుల భూమి, ఉత్తరం : ఈ సర్వే నెం.కి చెందిన పేరాబత్తుల సత్యనారాయణ గారి భూమి, రిజర్వుధర (ఐటమ్ నెం. 2) : రూ. 1,79,94,636/- (అక్షరాలా ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) (రెండవ అమ్మకపు నోటీసులో మునుపటి రిజర్వుధర : రూ. 1,99,94,040/- పై 10% తగ్గింపుకు) ఇ.యం.డి. : రూ. 17,99,463/- (అక్షరాలా పదిహేడు లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) (రిజర్వుధరలో 10%) ఇతర ఋణబాధలు : లేవు			

ఆస్తికి చెందిన ఐటమ్ నెం. 1 & 2 లు కలిపి మొత్తం రిజర్వుధర
రిజర్వుధర : రూ. 5,11,23,636/- (ఐదు కోట్ల పదకొండు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)
ఇ.యం.డి. అమౌంట్ : రూ. 51,12,363/- (యాభై ఒక్క లక్ష పన్నెండు వేల మూడు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)
ఇ.యం.డి. సమర్పించుటకు చివరతేది : 24-01-2026, సమయం : ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు
బిడ్ పెంపుదల : రూ. 50,000/- మరియు అలాంటి గుణిజాలలో

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 27-01-2026 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.
ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి మొబైల్ నెం. 9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, కె. సత్యనారాయణరెడ్డి, మొబైల్ నెం. 9177722514 నందు సంప్రదించగలరు.
బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు)
ప్రదేశం : ఏలూరు, తేది : 22-12-2025 సం/- (అధీకృత అధికారి)

(c) eenadu

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

విజేతలు వరుసగా డీఎన్నార్, స్వర్ణాంధ్ర, శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలల జట్లు

ఉత్సాహభరితంగా క్రికెట్ పండగ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్, 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ 2025' భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ జీఎం ఎలిశెట్టి శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణంరాజు ప్రారంభించారు. యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. 15 ఏళ్లుగా 'ఈనాడు' క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడా స్ఫూర్తితో యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలి రోజు పలు జట్ల క్రీడాకారులు బంతిని బౌండరీ లైన్లు దాటిస్తూ ప్రతిభ చాటారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.సత్యనారాయణరాజు, సహాయ ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ హరిమోహన్ పాల్గొన్నారు.

హోరాహోరీగా మ్యాచ్‌లు

● తొలి మ్యాచ్ డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల-తాడేపల్లిగూడెం శశి ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరగాలి. శశి జట్టు నిర్ణీత సమయానికి రాకపోవడంతో డీఎన్నార్‌కు విజయం వరించింది. ● రెండో మ్యాచ్ స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల, డాక్టర్ బీవీ రాజు డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్వర్ణాంధ్ర జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేయగా బీవీ రాజు జట్టు 8 వికెట్ల నష్టానికి 63 పరుగులే చేసింది. రెండు వికెట్లు తీసి, 23 పరుగులు చేసిన పి.రాజేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. ● మూడో మ్యాచ్ పాలకొల్లులోని ఆదిత్య డిగ్రీ, తాడేపల్లిగూడెంలోని శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవాసవి జట్టు 4 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య జట్టు 7 వికెట్లకు 72 పరుగులకే పరిమితమైంది. విజేత జట్టులో రవిశంకర్ అత్యధికంగా 37 పరుగులు చేశారు. పి.ఫణి 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించారు.

మ్యాచ్‌ల వివరాలు

23-12-2025 (మంగళవారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: ఎ.ఎస్.ఎన్.ఎం. డిగ్రీ కాలేజ్, పాలకొల్లు X విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం

ఉదయం 11.00 గం॥లకు: బి.ఆర్.ఆర్. & జి.కె.ఆర్. ఛాంబర్ డిగ్రీ కాలేజ్, పాలకొల్లు X ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం

మధ్యాహ్నం 2 గం॥లకు: భీమవరం ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం X ఎస్.వి.కె.పి. & డా॥ కె.ఎస్.రాజు డిగ్రీ కాలేజ్, పెనుగొండ

24-12-2025 (బుధవారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: కె.జి.ఆర్.ఎల్. డిగ్రీ కాలేజ్, భీమవరం X శ్రీవిష్ణు ఫార్మసీ కాలేజ్, భీమవరం

ఉదయం 11.00 గం॥లకు: డీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్, భీమవరం X ఎస్.సీ.ఐ.ఎం. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, తణుకు

మధ్యాహ్నం 2 గం॥లకు: డీఎన్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం X 23వ తేదీ మధ్యాహ్నం గెలిచిన టీమ్‌తో

Title Sponsor
Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

సమీక్షిస్తున్న కలెక్టర్ నాగరాణి, పితాని

పట్టాలు ఇప్పిస్తానని మోసగించిన వారిపై కేసు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మార్టేరులో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానంటూ ప్రజల్ని మోసం చేసిన నాయకుడిపై కేసు నమోదు చేయాలని కలెక్టర్ నాగరాణి అక్కడ తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆచంట నియోజకవర్గానికి సంబంధించి కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై అధికారులతో మాట్లాడారు. కొడమంచిలిలో నకిలీ పట్టాల పంపిణీపై చర్యలు తీసుకోవాలన్నారు. 2014-19, 2024-25 మధ్య నిర్మించిన గోకులం షెడ్లు, సీసీ రోడ్ల బిల్లులు రాలేదని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటికి సంబంధించిన నివేదికను అందించాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆర్డీవో, మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ అధికారులతో ఆయన సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన బృందాలు రోజూ క్షేత్రస్థాయిలో తిరిగి మైక్ ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. రోడ్ల వెంట ఆక్రమణల్ని వెంటనే తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ రావి రాంబాబు, సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హోరాహోరీగా పురోహిత క్రికెట్ పోటీలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరంలోని గన్నాబత్తుల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీలు రెండో రోజైన సోమవారం హోరాహోరీగా జరిగాయి. తొలి మ్యాచ్‌లో ఆదోని జట్టు 58 పరుగులు చేయగా ఐ.భీమవరం జట్టు 59 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో గుడివాడ జట్టు 79 పరుగులు సాధించగా శ్రీకాకుళం 21 పరుగుల తేడాతో ఓడిపోయింది. మూడో మ్యాచ్‌లో హైదరాబాద్ 73 పరుగులు చేయగా భీమవరం జట్టు 15 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఆఖరి మ్యాచ్‌లో ఐ.భీమవరం జట్టు 80 పరుగులు చేయగా నర్సీపట్నం 5 పరుగుల తేడాతో పరాజయం చెందింది. నిర్వాహక ఆర్గనైజర్లు బి.సుబ్రహ్మణ్యశర్మ, ప్రసాద్‌శర్మ, సీహెచ్.కామేశ్వరశర్మ పాల్గొన్నారు.

పేదలకు ఉపయోగపడే ఆవిష్కరణలు అవసరం

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

వీరవాసరం, న్యూస్‌టుడే: పేదలకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు రూపొందించాల్సిన బాధ్యత నిపుణులపై ఉందని ఎమ్మెల్సీలు బొర్రా గోపీమూర్తి, కవురు శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను సోమవారం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభమైంది. కలెక్టర్ చదలవాడ నాగరాణి సైన్సు ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్‌నాయుడు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, సర్పంచి చికిలే మంగతాయారు, డీవైఈవో నారగన రమేష్, ఎస్ఎస్ఏ ఏఎంవో శ్యాంసుందర్, జిల్లా సైన్సు అధికారి వి.పూర్ణచంద్రరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజేతలు.. విద్యార్థి గ్రూప్ విభాగంలో.. కేవీఎన్ఎల్.దీక్షిత, జీజేఎస్ఎస్.సుజిత (బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల, తణుకు), ఎంబీఆర్.పవన్‌రిషిక్, వి.రుద్రవికాస్ (జడ్పీ ఉన్నత పాఠశాల, పెనుమదం), ఎం.ఉమాశంకర్, వి.రేశ్వంత్ (జడ్పీ ఉన్నత పాఠశాల, దువ్వ), వి.భానుప్రకాశ్, పి.రాకేష్‌కుమార్ (బాలిక జడ్పీ ఉన్నత పాఠశాల, తణుకు), పి.పవన్‌కళ్యాణ్, పి.శ్రీవిద్య (జడ్పీ ఉన్నత పాఠశాల, పెనుమంట్ర), వి.వినోద్‌కుమార్, ఎం.అజయ (శ్రీఏవీఎస్ ఎన్ఎం ఉన్నత పాఠశాల, పాలకొల్లు), ఎం.వినయభాస్కర్, ఎం.లక్ష్మణ శ్రీసాయికుమార్ (జడ్పీ ఉన్నత పాఠశాల, రాయకుదురు)

విద్యార్థి వ్యక్తిగత విభాగంలో.. ఎంఎస్‌వీ ప్రసాద్ (జడ్పీ ఉన్నత పాఠశాల, వేల్పూరు), ఎన్.హేమలక్ష్మి (ఎంజేపీఏపీడబ్ల్యూఆర్ఎస్‌డబ్ల్యూ పాఠశాల, నరసాపురం)

ఉపాధ్యాయ వ్యక్తిగత విభాగంలో.. ఎ.వీరభద్రరావు (జడ్పీ ఉన్నత పాఠశాల, దువ్వ), ఎండీ.షర్మిలాసుల్తానా (బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల, తణుకు)

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

రూ.5లక్షలు విలువైన బంగారు హారం సమర్పణ



తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం చిన్నవంతెన దగ్గర ఉన్న శంకరమఠంలో కొలువైవున్న సర్వమంగళ అమ్మవారికి లండన్‌లో స్థిరపడిన నూతలపాటి కోదండరామ శర్మ దంపతులు రూ.5లక్షల విలువైన బంగారు హారాన్ని సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేమూరి రామం ఈ విషయాన్ని వెల్లడించారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

మదర్ హోంకేర్ సర్వీస్: Hyd. లేడీ టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, 2వీలర్ లైసెన్స్ కల్గి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన 40సం॥ వారు కావలెను. జీ: 18-20K. భో+వసతి. ✆ 9618300688, 9666314488.

AUTO
VEHICLES FOR SALE
వెహికల్ ఫర్ సేల్ in as is where is condition 2022 model AP39 UJ 4768 Leyland SCV bada Dost 14. సుందరం ఫైనాన్స్ లి., హనుమాన్ జంక్షన్. ✆ 94409 09792.

TO LET
COMMERCIAL
తాడేపల్లిగూడెం కొత్తఫ్లైఓవర్ దగ్గర కొండయ్య చెరువు రోడ్‌లో 400 అ॥ (28 లోతు X 18 అ॥వెడల్పు) 2 షటర్ల షాప్ అద్దెకు ఇవ్వబడును. ✆ 98668 42853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

JOBS
Wanted Plant Supervisors for Kakatiya Coir Industries. Experience: 0-2 Years. Location: Vijayarai, Eluru. Contact: 79813 18373.

WANTED Chief Managers, Good Salaries/ Incentives/ Marketing/ Networking/ Retired/ Age above 30 yrs. Cont. Cell: 98494 21277.

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు (Ex Service only) జీతం: 28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50సం॥లోపు, PF&ESI W/H, 8 గం॥ డ్యూటీ ✆ 95818 58667

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.95 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

REAL ESTATE
FLAT FOR SALE
తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట ఓమ్ సాయి అపార్ట్‌మెంట్‌లో 2 BHK ఫ్లాట్ (తూర్పు ఫేసింగ్) అమ్మకం. ✆ 81798 64836.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in
APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
ఇ-వేలం తేదీ & సమయం: 09.01.2026, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
తేది: 23.12.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : లెవల్-3, ఓక్ హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై - 600032.
శ్రీ సిద్దాని శివకోట గంగాధర్ గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన
ప్రదేశం: ఏలూరు, తేది : 22-12-2025 సం/- (అధీకృత అధికారి)

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : లెవల్-3, ఓక్ హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in/auction.
అనుబంధం - IV-A - (రూల్ 8 (6) మరియు 9 (1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
శ్రీ కొత్తపల్లి శ్రీనివాస్ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద చట్టబద్ధ ప్రకటన
ప్రదేశం : ఏలూరు, తేది: 22.12.2025. సం/- (అధీకృత అధికారి)

భీమవరం

● భీమవరం ● ఉండి

కాలువ భూమి పూడ్చివేత

సీసలి (కాళ్ల), న్యూస్‌టుడే: సీసలి రెవెన్యూ పరిధిలోని మొగదిండి కాలువను ఆనుకుని సుమారు 15 సెంట్ల భూమిని ఓ వ్యక్తి పూడ్చేశారు. ఈ విషయం తెలుసుకున్న వీఆర్వో చిట్టిబాబు సోమవారం ఆ ప్రాంతానికి సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పూడ్చినట్లు నిర్ధారించి దాన్ని అడ్డుకున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వీఆర్వో చెప్పారు.

ఐటీఐ ప్రిన్సిపల్‌గా జయలక్ష్మి

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్‌గా సీహెచ్ జయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి.ఆనంద్ వేణుగోపాల్, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. ఆనంద్ వేణుగోపాల్ తన పూర్వ స్థానమైన గుడివాడ ప్రభుత్వ ఐటీఐకి బదిలీ అయ్యారు. జయలక్ష్మి విశాఖ పాత ఐటీఐలో శిక్షణ అధికారిణిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఉండికి బదిలీపై వచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? భీమవరం రెస్ట్‌హౌస్‌రోడ్డు కూడలిలో రహదారిపై చెత్త వేస్తున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంది.
- రామచంద్రరావు, వ్యాపారి

? కొమరాడ రోడ్డు పక్కన ఉన్న ప్రధాన డ్రెయిన్‌ను శుభ్రం చేయండి. మురుగు, దోమలతో అనారోగ్యాల బారిన పడుతున్నాం.
- లక్ష్మి, విజయ, స్థానికులు

✔ చెత్తతో పాటు డ్రెయిన్‌ను వెంటనే శుభ్రం చేయిస్తాను. **- ఎ.రాంబాబు, పురపాలక సహాయ కమిషనర్**

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే

? పట్టణంలో 16, 17 వార్డులకు అనుసంధానంగా ఉన్న కల్వర్టుకు ఇరువైపులా గుంతలతో ప్రమాదకరంగా ఉంది. మరమ్మతులు చేయాలి. **- 16, 17 వార్డుల నివాసితులు**

✔ ఆ ప్రాంతం పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- వి.మణి, పురపాలక ఏఈ**

స్పందనకు వందనం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి రాజుల పేటలో సీసీ రహదారిపైకి చేరుతున్న మురుగు ముందుకెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం ఈనాడులో ప్రచురితమైన వార్తకు పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ స్పందించి ఆ ప్రాంతంలో కచ్చా డ్రెయిన్ తవ్వించారు.

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ● గొల్లవానితిప్ప వద్ద పంట కాలువ వెంబడి చెత్త వేస్తున్నారంటూ ఈ నెల 1న ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి శివ స్పందించి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.
● కొత్తపుసుమూరులో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందంటూ ఈ నెల 4న ప్రచురితమైన వార్తకు పంచాయతీ విస్తరణాధికారి రామాంజనేయప్రసాద్ స్పందించి సమస్య పరిష్కరించారు.
● కొవ్వాడ పుంత రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదంటూ ఈ నెల 14న ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి శ్యాం స్పందించి వెలుగులు పంచారు.

రైతు ఇంట.. పంట పండగ

తుది దశకు ఖరీఫ్ మాసూళ్లు

ఉండి, న్యూస్‌టుడే

ఖరీఫ్ పంట మాసూళ్లు తుది దశకు చేరాయి. ఉండి, భీమవరం నియోజకవర్గాల్లోని ఆరు మండలాలకు గానూ ఒక్క పాలకోడేరులోనే నూరుశాతం వరి కోతలు పూర్తయ్యాయి. మిగిలిన మండలాల్లో అక్కడక్కడా స్వల్ప విస్తీర్ణంలో ధాన్యం ఒడ్డుకు చేరాల్సి ఉందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరో మూడు, నాలుగు రోజుల్లో ఆఖరు ఎకరంలోని పంట కూడా చేతికొచ్చే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

ఉప్పులూరులో ధాన్యం తరలిస్తున్న రైతులు

రెండు నియోజకవర్గాల్లో పరిస్థితి ఇదీ..

మండలం	సాగైన విస్తీర్ణం (ఎకరాల్లో)	కోసిన పంట	ఉత్పత్తి (టన్నుల్లో)	విక్రయం
ఆకివీడు	4,056	3,423	8,713. 82	6,266. 00
భీమవరం	6,050	5,792	8,550. 01	8,342. 16
పాలకోడేరు	11,400	11,400	25,174. 25	22,584. 24
వీరవాసరం	12,120	11,750	22,740. 00	24,549. 72
కాళ్ల	3,822	3,728	8,400. 15	5,970. 60
ఉండి	10,815	10,795	23,073. 65	22,085. 68

ఈ ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో కురిసిన అధిక వర్షాలు ఖరీఫ్ పంట దిగుబడిని భారీగా తగ్గించేశాయి. ఆకివీడు మండలం కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగైన భీమవరం మండలంలో వచ్చిన దిగుబడిని పరిశీలిస్తే అక్కడ ఉత్పత్తి బాగా పడిపోయింది. పల్లపు ప్రాంతాల్లోని పొలాల్లో ముంపు నీరు సకాలంలో ముందుకెళ్లకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని రైతులు వాపోతున్నారు. గతంతో పోల్చి చూస్తే అన్ని ప్రాంతాల్లో పంట తగ్గిపోయింది. ఎకరాకు 13-15 బస్తాల మధ్య మక్తా చెల్లించేలా కౌలు రైతులు ఒప్పందం చేసుకున్నారు. వారిలో అధిక శాతం మంది ఎకరానికి రూ.10-12 వేల మధ్య అప్పులు పాలయ్యారు. ఆ నష్టం కళ్ల ముందే కనిపిస్తున్నప్పటికీ రబీపై ఆశలు పెట్టుకుని నారుమడులు నూరుశాతం పూర్తి చేసుకునే పనిలో అన్నదాతలు నిమగ్నమయ్యారు. రబీ కలిసొస్తే కనీసం ఖరీఫ్ అప్పులైనా తీరుతాయని ముందుకు సాగుతున్నారు.

నాడు అధ్వానంగా.. నేడు అందంగా

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేండ్ర మార్కెట్ సెంటర్‌లోని పంచాయతీ చెరువు ఎట్టకేలకు బాగు పడింది. ఈ మధ్యలో ఉన్న ఈ చెరువు గతంలో మురుగు కూపంగా దర్శనం ఇచ్చేది. స్థానిక నివాసాల నుంచి వచ్చే మురుగు నీరు అందులోకి వదిలేయడంతో నీరు కలుషితమై నిరుపయోగంగా మారింది. దీనిపై గతంలో 'ఈనాడు'లో పలు కథనాలు వచ్చాయి. సుమారు ఆరు నెలల కిందట ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు స్పందించి చెరువు ప్రక్షాళనతో పాటు ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. మే నెలలో ఆక్రమణలు తొలగించడంతో పాటు సుమారు రూ.5 లక్షల వ్యయంతో చెరువు ప్రక్షాళన, మట్టి తీత పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం గట్టుపై వరుసగా మొక్కలు నాటి, ఉద్యానం ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు.

ఆలోచన అదుర్స్

ప్రేరణ రగిల్చిన ఆవిష్కరణలు

ప్రాజెక్టు: గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఉత్పత్తి
పేరు: ఎం. ఉమాశంకర్, వి. రేష్మత్ జడ్పీ ఉన్నత పాఠశాల, దువ్వ

రోజు రోజుకూ ఇంధన అవసరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాలు, ఇంటిపై కప్పులపై సోలార్ పలకలు, పవన విద్యుత్తు పరికరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంధన అవసరాలు తీర్చుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోచ్చు.

వీరవాసరం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆవిష్కరణలు అబ్బురపరిచాయి. వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. 20 మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు 146 ప్రాజెక్టులను ప్రదర్శించారు.

యాంటీ సూసైడ్ ఫ్యాన్
పి.సింధూజ, సీహెచ్.మేఘన
బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, పెనుగొండ

వసతి గృహాలు, ఇళ్లలో ఫ్యాన్లకు ఉరేసుకుని ఎంతో మంది మృతి చెందుతున్నారు. వాటిని అరికట్టేందుకు యాంటీ సూసైడ్ ఫ్యాన్‌ను రూపొందించారు. ఫ్యాన్‌కు బరువైన వస్తువు వేలాడితే వెంటనే అలారం మోగుతుంది.

కార్బన్ అబ్జర్వర్
● పి.గణేష్, బి.అభిషేక్, వి.వసీకర్, పి.మణికంఠ, అజయ్‌కుమార్
● ఎంపీహెచ్‌ఎల్ పాఠశాల నరసాపురం

పెద్దపెద్ద పరిశ్రమల నుంచి వచ్చే కర్బన ఉద్గారాలను ప్రత్యేక పద్ధతిలో శుద్ధి చేసి వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి రూపొందించిన ప్రాజెక్టు ఆలోచింపజేసింది. పరిశ్రమల నుంచి వచ్చిన నల్లటి పొగను గొట్టాల ద్వారా శుద్ధి యంత్రంలోకి పంపి కార్బన్‌ను తగ్గిస్తే పర్యావరణానికి మేలు కలుగుతుందని చూపించారు.

సోలార్ హౌస్ జి.దిలీప్, డి.జోసఫ్‌రాజు
జడ్పీ ఉన్నత పాఠశాల, చెరుకువాడ

కేంద్రం పీఎం సూర్యఘర్‌లో సోలార్ యూనిట్లను రాయితీపై అందిస్తోంది. సోలార్ పలకల ఏర్పాటు ద్వారా గృహ అవసరాలు తీర్చుకోవడంతో పాటు మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు పంపి ఆదాయం ఎలా పొందవచ్చు.. సూర్యుడి గమనానికి అనుగుణంగా పలకల కదలికపై రూపొందించిన ప్రాజెక్టు ఆకట్టుకుంది.

క్విజ్‌లో మెరిశారు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. క్విజ్ పోటీలో ఇ.మోదశ్రీ(9వ తరగతి), పి.శ్రీకర్ (7వ తరగతి), జి.నవ్యశ్రీ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా ప్రిన్సిపల్ జి.రామకృష్ణ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు

బాస్కెట్‌బాల్‌లో ద్వితీయస్థానం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 19, 20 తేదీల్లో విశాఖలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన పోటీల్లో భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు ద్వితీయస్థానంలో నిలిచిందని పీడీ యం.శ్రీనివాసరావు తెలిపారు. విజేత జట్టు సభ్యులను ప్రిన్సిపల్ మంగం వేణు, వైస్ ప్రిన్సిపల్ యం.శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జక్కరం (కాళ్ల), న్యూస్‌టుడే: జక్కరం ఉపకేంద్రంలో 11 కేవీ లైన్లు, బ్రేకర్ నిర్మాణం నిమిత్తం మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎల్ఎన్ పురం, గాంధీనగరం, ఎల్‌వీఎన్ పురం, జక్కరం, బొండాడ, బొండాడ పేట, వాండ్రం గ్రామాలతో పాటు సీసలిలో పరిశ్రమలకు సరఫరా ఉండదని ఏఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆకివీడు: చినకాపవరం విద్యుత్తు ఉపకేంద్రంలో 11 కేవీ లైన్ల మరమ్మతుల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పెదకాపవరం, క్షత్రియపురం, చినకాపవరంతో పాటు వాటి పరిధిలోని ఆక్వా చెరువులకు సరఫరా ఉండదని ఆ శాఖ ఈఈ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాబురావు తెలిపారు.

పెరగని పేదల జీవన ప్రమాణాలు

ఉండి, న్యూస్‌టుడే: రూపాయి విలువ దిగజారి కొనుగోలు శక్తి లేక పేదల జీవన ప్రమాణాలు రోజురోజుకీ తగ్గిపోతున్నాయని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య ఆవేదన చెందారు. ఉండిలో సీపీఐ జిల్లా సమితి సమావేశం జిల్లా కార్యదర్శి కోనాల బీమారావు అధ్యక్షతన జరిగింది. ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు దోచుపెడుతోందని ఆరోపించారు.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్రం కొత్త చట్టం తీసుకువచ్చి గ్రామీణ కూలీలకు ఉపాధి భరోసా లేకుండా చేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం అన్నారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెంటేవారితోట సుందరయ్య భవనంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ.గోపాలన్ అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఉండి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఉండి మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట మహాధర్నా, నిరసన సోమవారం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రత్నకుమార్‌కు వినతిపత్రం నాయకులతో కలిసి అందించారు.

ఉండిలో నిరసన తెలుపుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, శ్రేణులు

ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలి

పాలకోడేరు, న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఆస్తుల సంరక్షణ బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపై ఉందని పాలకోడేరు ఎంపీడీవో వి. రెడ్డియ్య తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఆర్‌జీఎస్‌ఏ ప్రణాళిక అమలుపై శిక్షణ తరగతులు నిర్వహించారు. స్వమిత్వ సర్వే, ఆస్తుల విభజన, హక్కుపత్రాల జారీ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీ పరిధిలోని సొంత వనరులను అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచే మార్గాల గురించి వివరించారు. ఈవోపీఆర్డీ రామప్రసాద్ పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని నిరసన

ఉండి, న్యూస్‌టుడే: తమపై పెంచిన పనిభారాన్ని తగ్గించాలని వీఆర్వోలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు సైలాడ చిన్నారావు మాట్లాడుతూ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ తీరిక లేని విధంగా పని ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో యునైటెడ్ ఫ్యామిలీ సర్వే నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రత్నకుమార్‌కు వినతిపత్రం అందించారు.

మెరుగైన సేవలకు స్మార్ట్ ఫోన్లు

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంగన్‌వాడీలు, కో-ఆర్డినేటర్లకు స్మార్ట్‌ఫోన్లు అందిస్తున్నట్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు బొర్రా సుజాత తెలిపారు. ఆకివీడు మండలంలోని 46 మందికి మండల తెదేపా మహిళా అధ్యక్షురాలు బి.సరళకుమారితో కలిసి అందజేశారు.

క్రీడలతో ఒత్తిడి మాయం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రీడల వల్ల శారీరక, మానసిక ఒత్తిడి ఉండవని జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లాస్థాయి గోదావరి క్రీడోత్సవాలపై ఆయన అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ నెల 27, 28 తేదీల్లో భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న ప్రారంభ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా పోటీల్లో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి అధికారులంతా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, గ్రామవార్డు సచివాలయాల అధికారి దోసిరెడ్డి, డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

మహాసభలను విజయవంతం చేయాలి

కాళ్ల, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకూ జరిగే ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్ల రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ నుంచి కొత్తపేట వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కార్మిక వ్యతిరేక చట్టాల కోడ్‌ను, ఉపాధి హామీ చట్టం సవరణ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఖాతాదారులకు విశేష సేవలు

కలవపూడి (కాళ్ల), న్యూస్‌టుడే: కలవపూడి సొసైటీ ద్వారా రైతులకు, ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తున్నామని ఛైర్మన్ మంతెన చిన్ననర్సింహరాజు అన్నారు. సోమవారం బ్యాంకులో 2026 క్యాలెండర్‌ను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఏటా మాదిరిగానే వినియోగదారులకు క్యాలెండర్‌తో పాటు హాట్ ప్లాస్క్ బహుమతిగా అందిస్తున్నామని తెలిపారు. సీఈవో కనుమూరి నర్సింహరాజు, త్రిసభ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సొసైటీ ఛైర్మన్, సీఈవో, సభ్యులు

ప్రార్థనలో పాల్గొన్న పాస్టర్లు, దైవజనులు

క్రీస్తు మార్గం అనుసరణీయం

పాలకోడేరు, న్యూస్‌టుడే: క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పాస్టర్లు వైజీ.ముల్లర్, ఎం.రాజకుమారి తెలిపారు. మోగల్లు గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యునైటెడ్ సండే స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఉండిలో విందు

ఉండి, న్యూస్‌టుడే: భీమవరంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు హాజరైన ప్రముఖులకు ఉండి కోట్ల ఫంక్షన్ హాలులో విందు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఆచంట, తణుకు ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, భాజపా జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, నాయకులు భోజనాలు చేశారు.

చెత్తలోకే.. ఈ-రిక్షాలు

మరమ్మతులు వస్తే మూలకే

గొల్లలకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యంతో ఆశించిన ఫలితాలు రావడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో సేకరించిన చెత్త, వ్యర్థాలను తరలించేందుకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గతంలో పంచాయతీలకు ఈ-రిక్షాలు, రిక్షాలు అందజేసింది. ఈ రిక్షా ధర సుమారు రూ.3 నుంచి రూ.5 లక్షలు ఉంటుంది.

రెండేళ్ల కిందట ఉండి నియోజకవర్గ పరిధిలోని 45 పంచాయతీలకు ఈ-రిక్షాలను అందజేశారు. అవి సుమారు ఏడాది పాటు బాగానే పనిచేసిన అనంతరం కొద్దిపాటి మరమ్మతులు తలెత్తడంతో చాలా చోట్ల మూలన పెట్టేశారు. పాలకోడేరు మండలం పాలకోడేరు, గొల్లలకోడేరు, మోగల్లు, శృంగవృక్షం, విస్సాకోడేరు తదితర చోట్ల మూలకు చేరి తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి. వాటికి కొద్దిపాటి మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తాయి.

పాలకోడేరు పంచాయతీ కార్యాలయం వద్ద ఇలా..

ప్రైవేటు ఏజెన్సీలతో.. ప్రభుత్వం అందించిన రిక్షాలు పలు చోట్ల అలంకారప్రాయంగానే నిలుస్తున్నాయి. వీటిని పక్కన పెట్టి గొల్లలకోడేరు, విస్సాకోడేరు తదితర చోట్ల చెత్త సేకరణ, శానిటేషన్ పనులను పంచాయతీలు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాయి. ఇందుకు ఏడాదికి సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు చెల్లిస్తున్నారు. రిక్షాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ రామప్రసాద్ తెలిపారు.

కలెక్టరేట్ మార్గంలో సౌర వెలుగులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తు వినియోగం పెంపుపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. దానిలో భాగంగా కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి విస్సాకోడేరు వంతెన వద్ద ప్రధాన రహదారి నుంచి కలెక్టరేట్ వరకు సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు.

సోమేశ్వరాయ నమః

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పుష్య మాసం సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు చేశారు. సాయంత్రం వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, సహస్రనామ పూజలు, అమ్మవార్లకు సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

రామానుజన్ నేటితరానికి ఆదర్శం

ఆకివీడు, న్యూస్‌టుడే: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ నేటితరానికి ఆదర్శమని ప్రిన్సిపల్ కె. సుజాత అన్నారు. దుంపగడప వి.వి.గిరి ప్రభుత్వ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం సోమవారం నిర్వహించారు. రామానుజన్ పరిశోధనలు ఎందరికో మార్గదర్శకమని కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి.ఓగేశ్వరరావు అన్నారు. అధ్యాపకులు సీహెచ్.అనిల్‌దాయ్, ఎ.ఇందిర పాల్గొన్నారు.

బహుమతులతో విద్యార్థులు

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

సీసలి (కాళ్ల): సీసలి ఎంపీపీ పాఠశాలలో టీఎల్ఎం ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని యాజమాన్య కమిటీ ఛైర్మన్ తెనాలి అశోక్‌బాబు అన్నారు. హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చిన్న అమిరం బ్రాంచ్-15839, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204

[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఋణగ్రహీత : శ్రీమతి పైలా శ్రీదేవి, భర్త : నరసింహారావు, సహ-ఋణగ్రహీత : శ్రీ పైలా నరసింహారావు తండ్రి : బోసు
Home Loan Account No: 39760682670, Int Top-Up Account No: 42333152330

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిన్నఅమిరం బ్రాంచ్ (15839), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)) ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 సందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13 (2) ప్రకారము సంక్రమించిన అధికారములతో 1. ఋణగ్రహీతలు : శ్రీమతి పైలా శ్రీదేవి భర్త : నరసింహారావు, డోర్ నెం.8-2-6/6, 5వ వార్డు, నరసయ్య అగ్రహారం, భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా-534201 2. సహ-ఋణగ్రహీతలు : శ్రీ పైలా నరసింహారావు తండ్రి: బోసు, డోర్ నెం.8-2-6/6, 5వ వార్డు, నరసయ్య అగ్రహారం, భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా-534201 వారి బకాయి మొత్తం తేది.23-09-2025 నాటికి రూ.33,71,111.00 (అక్షరాలా ముప్పై మూడు లక్షల డబ్బై ఒక్క వేల నూట పదకొండు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.10.10.2025న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్సు సందలి రూల్ 8లతో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము ది.19.12.2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకామునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత & హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా రూ.33,71,111.00 మరియు తేది.23.09.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిన్న అమిరం బ్రాంచ్ (15839), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లావారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతల/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

స్థలం: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, గునుపూడి ఎస్.ఆర్.ఓ. భీమవరం మునిసిపల్ ఏరియాలో ఉన్న ఆర్.ఎస్. నెం.324/1లోని 458.23 చదరపు గజాల స్థలంలో, అవిభక్త 43 చదరపు గజాల లేదా 35.952 చదరపు మీటర్ల స్థలం.శ్రీమతి పైలా శ్రీదేవి భర్త : నరసింహారావు, డా.నం.4088/2020కి చెందినది. తేదీ:31.10.2020. హద్దులు : తూర్పు: భూపతిరాజు సత్యనారాయణ వర్మ స్థలం-80'-8". దక్షిణం: ఇతరుల స్థలం-51'-6". పడమర : భూపతిరాజు రవిరాజు మరియు ఇతరుల స్థలం-79'-6". ఉత్తరం: 40 అడుగుల వెడల్పు గల రహదారి - 51'-6".

ఫ్లాట్:- మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.202 కలిగిన రెండు బెడ్ రూమ్ ఫ్లాట్, 1240 చదరపు అడుగుల విస్తీర్ణం(ప్లింత్ ఏరియా 992 చదరపు అడుగులు మరియు కామన్ ఏరియా 248 చదరపు అడుగులు) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం "సత్యనారాయణ రాజు ఎన్‌క్లేవ్" అని పిలువబడే బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ భవనంలో, పైన పేర్కొన్న 458.23 చదరపు గజాల స్థలంలో నిర్మించబడింది. శ్రీమతి పైలా శ్రీదేవికి చెందినది, డాక్టర్ నెం.4088/2020. తేదీ:31.10.2020., హద్దులు : తూర్పు: కారిడార్, దక్షిణం: కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై

తేది : 19.12.2025
ప్రదేశం : చిన్న అమిరం
సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ట్రాఫిక్‌తో ఉక్కిరిబిక్కిరి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సాధారణ రోజుల్లోనే భీమవరంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ. సోమవారం మరింత అధికం. కొన్ని మార్గాల్లో సీసీ రహదారుల నిర్మాణం జరుగుతుండటంతో ప్రధాన రహదారిలో వెళ్లాల్సిన ద్విచక్ర వాహనచోదకులు పెద్ద ఎత్తున చినవంతెన వైపు రావడంతో ట్రాఫిక్ ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

ఇన్నాళ్లకు దారి చూపారు

ఉండి, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తోంది. ఏమాత్రం చినుకుపడినా చెరువులా కనిపించే ఉండి బస్టాండ్‌లో ప్రధాన రహదారికి ఇన్నాళ్లకు మోక్షం దొరికింది. వీటి పనులకు ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ నెల ఒకటో తేదీన శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి సీసీ రహదారిని నిర్మిస్తామని, ప్రయాణికుల కష్టాలు తీరుస్తామని అప్పట్లో స్పష్టం చేశారు. పనులు వేగంగా జరుగుతున్నాయని పంచాయతీరాజ్ శాఖ ఆకివీడు డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

అర్జీలకు సత్వర పరిష్కారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసంలో ఏడు అర్జీలు వచ్చాయని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి తెలిపారు. వాటిని చట్టపరిధిలో పరిశీలించి ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని పోలీస్‌స్టేషన్ల అధికారులను ఆదేశించారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో రెండు ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో బాబురావు తెలిపారు. ఐ.భీమవరంలోని శ్మశాన ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్త వేయడం వల్ల రెండు వార్డుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చిన్నమిల్లిపాడులో ఆర్వో ప్లాంట్ మూసివేశారని, దానిని వెంటనే తెరవాలని కోరుతూ వినతులు ఇచ్చారు.

కైలాస వాసికి స్మృత్యంజలి

మా నాన్నగారు పరమపదం పొంది నేటికి మూడు దశాబ్దాలు అయ్యింది
మా తండ్రి కథావశేషులు నాచు వెంకట్రామయ్య గారు
శాసనసభ్యులుగా - మునిసిపల్ ఛైర్మన్‌గా ప్రజాక్షేత్రంలో
పనిచేసి ప్రజాభిమానం పొందారు. పురపాలక సంఘం
అద్దె భవనం నుండి శాశ్వత స్థల సేకరణ చేసి
భవన నిర్మాణం చేసిన మహనీయులు.
హౌసింగు బోర్డు కాలనీ నిర్మాణానికి భూసేకరణ చేసిన మాన్యులు
కె.జి.ఆర్. కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులుగా విద్యా రంగానికీ
వరుణా సూపర్‌బజార్ వ్యవస్థాపక అధ్యక్షులుగా జన సౌభాగ్యానికి
సేవలందించి ధన్యత పొందారు.
ఎందరెందరికో జీవన సౌభాగ్యమునకు ఉద్యోగ అవకాశములు
కల్పించి జీవన ప్రదాతలయ్యారు. భూదానోద్యమ సారథి,
ఆచార్య వినోభావే భీమవరం వచ్చినప్పుడు సుక్షేత్రమైన
పంట భూమి 5 ఎకరాలు దానం చేసిన వదాన్యులు,
మా నాన్నగారి సేవలు జనహృదయాలలో నిలిచివున్నవి.
నిరాడంబరతకు, నీతి, నిజాయితీకి నిలువెత్తు సంతకం.
మా నాన్నగారికి హృదయపూర్వక నివాళి సమర్పిస్తున్నాము.

కథావశేషులు
శ్రీ నాచు వెంకట్రామయ్య గారు
మాజీ శాసనసభ్యులు,
మాజీ మున్సిపల్ ఛైర్మన్, భీమవరం
జననం: 22-9-1914 మరణం: 23-12-1995

నాచు శేషగిరిరావు
మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ఉత్తమ వైద్య సేవలే లక్ష్యం

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని, ట్రైనింగ్ రోగ పరీక్షల ద్వారా తెలుసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకులు ఎస్. మల్లేశ్వరి సూచించారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో, ఇంటింటి సర్వేల తీరును సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో దస్త్రాలను పరిశీలించారు.

ఆదాయ వనరుల పెంపుపై దృష్టి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆస్తి, కుళాయి పన్నులకే పరిమితం కాకుండా గ్రామంలో ఇతర ఆదాయ వనరులపై కూడా దృష్టి సారించాలని ఎంపీడీవో ఎం.నాసరరెడ్డి సిబ్బందికి సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇళ్లు, ఖాళీ స్థలాలపై పన్నులు వేయడంతో పాటు వ్యాపార సముదాయాలు నిర్మించి ఆదాయం పెంచుకునే దిశగా దృష్టి సారించాలన్నారు. ఈవోపీఆర్డీ కె.నాగేంద్ర కుమార్, గ్రామ సచివాలయాల పర్యవేక్షణాధికారి బి.ఆనందబాబు మాట్లాడుతూ పంచాయతీ రికార్డుల నిర్వహణలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆలోచన అదుర్స్

ప్రేరణ రగిల్చిన ఆవిష్కరణలు

వీరవాసరం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆవిష్కరణలు అబ్బురపరిచాయి. వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. 20 మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు 146 ప్రాజెక్టులను ప్రదర్శించారు.

ప్రాజెక్టు: యాంటీ స్లీప్ ఫ్యాన్
పేరు: పి.సింధూజ, సీహెచ్.మేఘన, బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, పెనుగొండ

వసతి గృహాలు, ఇళ్లలో ఫ్యాన్లకు ఉరేసుకుని ఎంతో మంది మృతి చెందుతున్నారు. వాటిని అరికట్టేందుకు యాంటీ స్లీప్ ఫ్యాన్‌ను రూపొందించారు. ఫ్యాన్‌కు బరువైన వస్తువు వేలాడితే వెంటనే అలారం మోగుతుంది.

కార్బన్ అబ్సర్బర్
పి.గణేష్, జి.అభిషేక్, వి.వసీకర్, పి.మణికంఠ, అజయ్‌కుమార్
ఎంపీహెచ్ఎల్ పాఠశాల నరసాపురం

పెద్దపెద్ద పరిశ్రమల నుంచి వచ్చే కర్బన ఉద్గారాలను ప్రత్యేక పద్ధతిలో శుద్ధి చేసి వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి రూపొందించిన ప్రాజెక్టు ఆలోచింపజేసింది. పరిశ్రమల నుంచి వచ్చిన నల్లటి పొగను గొట్టాల ద్వారా శక్తి యంత్రంలోకి పంపి కార్బన్‌ను తగ్గిస్తే పర్యావరణానికి మేలు కలుగుతుందని చూపించారు.

మూణ్నాళ్ల ముచ్చటే!

అలంకార ప్రాయంగా ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఈ- వ్యర్థాలను సేకరించి సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్ చేసేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. దీనిలో భాగంగా మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ- వ్యర్థాల సేకరణ కేంద్రాలు ప్రస్తుతం ఎక్కడా పనిచేయడం లేదు. కొన్ని చోట్ల సేకరించిన వ్యర్థాలను సైతం తీసుకెళ్లకుండా అక్కడే వదిలేశారు. దీంతో ఈ కార్యక్రమం లక్ష్యం నెరవేరకుండా పోయింది.

పెనుగొండ మండలం రామన్నపాలెంలో రహదారి వెంబడి ఈ- వ్యర్థాలను ఇలా గుట్టలుగా పడేశారు. ఈ గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల పక్కనే ఇలాంటి వ్యర్థాలు భారీగా దర్శనమిస్తున్నాయి. పెనుమంట్ర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ- వ్యర్థాల సేకరణ కేంద్రం అలంకారప్రాయంగా మారింది. పోడూరు, పెనుగొండ, నరసాపురం, మొగల్తూరులలోనూ ఈ కేంద్రాల నిర్వహణ ముక్కుబడి తంతుగా మారింది.

కాలుష్య నియంత్రణకు..

ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఉండే కాడ్మియం, క్రోమియం, లెడ్ వంటి మూలకాలు కాలుష్య కారకాలు. ప్రస్తుత కాలంలో ప్రతి ఇంటి నుంచి ఈ- వ్యర్థాలు వెలువడటం సర్వ సాధారణంగా మారింది. వీటిని సేకరించి సురక్షిత పద్ధతుల్లో రీ సైక్లింగ్ చేయడం ద్వారా సంపద సృష్టించాలనేది ప్రభుత్వ లక్ష్యం. వ్యర్థాల రీసైక్లింగ్‌కు పలు చోట్ల ప్రైవేటు సంస్థలు ముందుకొచ్చాయి. ఈ క్రమంలో మండల కేంద్రాల్లో గతంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ముక్కుబడిగా మారి.. ఆరంభంలో కొన్ని మండలాల్లో పాడైన టీవీలు, కంప్యూటర్లు, చరవాణుల ఛార్జర్లు, అనేక రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రజలు ఈ కేంద్రాల్లో అందజేశారు. కొన్ని రోజుల తర్వాత సిబ్బంది వాటిని తీసుకురావడం మానేశారు. యంత్రాంగం సైతం శ్రద్ధ చూపకపోవడంతో ఇలాంటి వ్యర్థాలను సైతం చెత్త సేకరణ వాహనాల్లో వేసి గ్రామ శివారులో పడేస్తున్నారు. దీనికి తోడు సరైన ప్రచారం లేకపోవడం, ప్రజల్లో అవగాహన లోపంతో ఇలాంటి కేంద్రాల నిర్వహణ ముక్కుబడి తంతుగా మారిపోయింది. ఈ అంశంపై జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి స్పందిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

నరసాపురం :80085 74504	ఆచంట :90631 44737
పాలకొల్లు :80085 74510	పెనుగొండ :80085 74469
పోడూరు :90631 44741	పెనుమంట్ర :91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? జోన్సులు వారి వీధిలో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. - రామారావు
✔ చర్యలు తీసుకుంటాం. - అంజయ్య, పురపాలక కమిషనర్

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ శివారు చిన్నంవారిపాలెం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - సి.రామారెడ్డి
✔ మరమ్మతులు చేయిస్తాం. -సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? పుంతపర్తివారితోట వంతెన సమీపాన రహదారి పక్కన చెత్తవేసి నిప్పుపెడుతున్నారు. ఆ ప్రాంతంలోని చెట్లు దెబ్బతింటున్నాయి. - వీరాస్వామి
✔ చర్యలు తీసుకుంటాం.- నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

దోమల మందు పిచికారీ.. **పెనుగొండ, న్యూస్‌టుడే:** వెంకట్రామపురంలో దోమల బెడదపై ఈ నెల 18న 'ఈనాడు- మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి పి.ఆంజనేయులు స్పందించి గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు.

స్పందనకు వందనం

★ పెనుగొండ బస్టాండ్ వద్ద డ్రెయిన్ దుస్థితిపై ఈ నెల 10న ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని స్పందించి పారిశుద్ధ్య పనులు చేయించారు.

రబీ సాగుకు సన్నద్ధం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: రబీ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. నారుమడులు వేసేందుకు పొలాలను దమ్ము చేసి విత్తనాలు చల్లుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. విత్తనంత త్వరగా నాట్లు వేసే ప్రక్రియ పరిత్యాల బారిన పడకుండా పంటలను కాపాడుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. పెనుగొండ మండలంలో 12 వేల ఎకరాల్లో రబీ వరి సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు.

వడలిపూడి వద్ద పొలాన్ని దమ్ము చేస్తున్న రైతు

అవగాహనతో హక్కుల పరిరక్షణ

పాలకొల్లు, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పాలకొల్లులోని ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.రాజరాజేశ్వరి అన్నారు. వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థులకు హక్కులు-బాధ్యత అనే అంశంపై సోమవారం పోస్టర్ ప్రజంటేషన్ పోటీలను నిర్వహించారు. తొలుత వక్తలు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లులు తీసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి లోపాలుంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

గడువులోపు వినతుల పరిష్కారం

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి అందిన వినతులను జాప్యం లేకుండా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆర్డీవో దాసి రాజు అధికారులకు సూచించారు. పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 46 మంది వినతులు అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. కారుణ్య నియామకంలో ఉద్యోగం పొందిన పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఏడాది నుంచి వేతనం ఇవ్వడంలేదని మాజీకల చిననంజీవమ్మ వినతిపత్రం అందించారు. పలువురు సంక్షేమ పింఛన్లు మంజూరు, భూముల రీ సర్వే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు.

సమస్య తెలుసుకుంటున్న ఆర్డీవో రాజు

కులగణనతో బీసీలకు న్యాయం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: జన గణనతో పాటు కుల గణన చేస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాస్ అన్నారు. నరసాపురం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో ఆ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు మోకా శంకర్ అధ్యక్షతన సమావేశం సోమవారం జరిగింది. శ్రీనివాస్‌తోపాటు రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ రేవు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం సంఘం పట్టణ అధ్యక్షుడిగా సాకేటి జగదీశ్, యూత్ అధ్యక్షుడిగా చింతా రాజా సురేష్, ఉపాధ్యక్షుడిగా కొప్పాడి ప్రభు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా గుడాల సునీత, కార్యదర్శిగా పాల దుర్గా భవాని, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సందక రామకృష్ణలను ఎన్నుకున్నారు.

వివిధ కమిటీలకు ఎన్నికైన సంఘ నాయకులు

మీరైనా గోడు వింటారని..!

రుస్తుంబాద, (నరసాపురం), న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులైన తమ గోడు ఆలకించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతారనే ఆశతో జిల్లా, డివిజనల్ స్థాయిలో నిర్వహిస్తున్న 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'కు వస్తున్నట్లు చెబుతున్నారు. పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం వచ్చిన పలువురు 'న్యూస్‌టుడే' వద్ద తమ సమస్యలను ఇలా వివరించారు.

తొలగని ఆక్రమణలు.. సరిపల్లి కాలువ గట్టును కొందరు ఆక్రమించి నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసినా కాలువ గట్టుపైనే ఉంటూ జలాలు కలుషితం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఆక్రమణలు తొలగించే దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

- అందె రామకృష్ణ, రుస్తుంబాద నీటి సంఘం అధ్యక్షుడు

పట్టణం మధ్యలో చెత్త.. నరసాపురం పట్టణంలో కొత్త వేణుగోపాల్ పురపాలక కాంప్లెక్సు సమీపాన చెత్త వేస్తున్నారు. దాని నుంచి వస్తున్న దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఆ కాంప్లెక్సులో వ్యాపారులు, సమీప నివాసితులకు అసౌకర్యంగా ఉంది. దీనిపై పురపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. **- టి.శ్రీనివాస్, నరసాపురం**

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ సోమవారం భీమవరం వెళ్తూ పాలకొల్లులో కొద్దిసేపు ఆగారు. స్థానిక నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. పూలపల్లి బైపాస్‌లో ఉన్న కల్యాణ మండపంలో వారు అల్పాహారం చేసి స్థానిక నాయకులతో మాట్లాడారు. అనంతరం భీమవరం బయలుదేరి వెళ్లారు.

స్థానిక నాయకులతో మాధవ్

పల్స్‌పోలియోపై ఇంటింటి సర్వే

పోడూరు, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని 16 గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు. పలు ప్రాంతాల్లో వ్యాక్సిన్ పొందని 249 మంది చిన్నారులను గుర్తించి వారికి చుక్కల మందు వేయించినట్లు వైద్యాధికారి సుప్రజ చెప్పారు. మండలంలో 5,155 మంది చిన్నారులకు గాను 4,906 మందికి చుక్కల మందు వేసినట్లు చెప్పారు. మంగళవారం నాటికి నూరుశాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు.

హామీలన్నీ నెరవేర్చండి: జోగయ్య

పాలకొల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు కాకపోవడం దురదృష్టకరమని మాజీ ఎంపీ, రాష్ట్రీయ జన సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి వెంకట హరిరామ జోగయ్య పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు రాసిన లేఖను ఆయన సోమవారం పాలకొల్లులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నీ ఐదేళ్ల పాలన కాలంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అనంతరం సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌తో కలిసి 45 అంశాలతో ఉన్న లేఖను విడుదల చేశారు.

క్షీరారామలింగేశ్వరుడికి అభిషేకాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని నాగాభరణం, రుద్రాక్షలు, పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సప్త సోమవార దీక్ష చేపట్టిన భక్తులు సాయంత్రం ఆలయ మాడవీధుల్లో ప్రదక్షిణలు చేశారు.

ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో.. నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో క్షీరాభిషేకాలు చేసి పంచ హారతులు ఇచ్చారు.

నేత్రపర్వం.. వేంకన్న గ్రామోత్సవం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులోని ఆర్ఆర్ రైసుమిల్లు ప్రాంగణంలో గోవిందమాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అలివేలు మంగ, పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడోరోజైన సోమవారం ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

ఆదికేశవ అలంకరణలో లక్ష్మీనారాయణుడు.. పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లులోని అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామిని ఆదికేశవుడి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

ఛాంబర్స్‌లో క్రిస్మస్ వేడుకలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు కేకు కోశారు. అనంతరం ఆయనతో పాటు ప్రిన్సిపల్ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కుల మతాలకు అతీతంగా శాంతి సామరస్యాలు పెంపొందించేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఏసుక్రీస్తు జీవిత చరిత్రపై విద్యార్థులు లఘు నాటిక ప్రదర్శించారు. కళాశాల కార్యదర్శి కె.సీతారామరాజు, కోశాధికారి ప్రవీణ్‌భాను, అకడమిక్ డైరెక్టర్ ఏబీఎస్ మూర్తి పాల్గొన్నారు.

శాంతాక్లాజ్ వేషధారణలో విద్యార్థి సందడి

ఆకతాయిల అడ్డాగా సంపద కేంద్రాలు

పోడూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో వినియోగంలోలేని సంపద కేంద్రాలు ఆకతాయిలకు అడ్డాగా మారాయి. ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్తతో ఎరువుల తయారీ నిమిత్తం గతంలో ప్రతి గ్రామంలో శివారు ప్రాంతాల్లో సంపద కేంద్రాలు నిర్మించారు. వీటికి సమీపాన గ్రామంలో సేకరించిన చెత్తను పోగు చేస్తున్నారు. వీటిపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రి వేళ మందుబాబులు ఈ కేంద్రాల్లో తిష్ఠ వేస్తున్నారు. మద్యం తాగాక ఖాళీ సీసాలను పగుల గొడుతున్నారు. దీంతో చెత్త సేకరణ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుమ్మలూరు నుంచి పైడావ వెళ్లే పుంత మార్గంలో సంపద కేంద్రాన్ని నిర్మించారు. ఈ ప్రాంతంలో మందుబాబుల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ అంశంపై డిప్యూటీ ఎంపీడీవో పడాల నాగిరెడ్డి స్పందిస్తూ దీనిపై తగు చర్యలు చేపట్టేలా అన్ని పంచాయతీల కార్యదర్శులకు ఆదేశాలిస్తామని, సంపద కేంద్రాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు.

పాలకొల్లు: రూపొందించిన నమూనాలతో విద్యార్థులు

గణితంపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిత

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు గణితంపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని నరసాపురం డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి డి.మురళీ సత్యనారాయణ పేర్కొన్నారు. లంకలకోడేరు, ఉల్లంపర్రు పాఠశాలల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత పాఠ్యాంశాలపై రూపొందించిన నమూనాలను ఆయన పరిశీలించి విజేతలకు బహుమతులు అందించారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: గణితశాస్త్ర దినోత్సవాన్ని పాలకొల్లు బీవీఆర్ఎం బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం యు.రాజశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు.

28న హిందూ సమ్మేళనం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కమిటీ సమావేశం సోమవారం జరిగింది. అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవానీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతవసంతోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న స్థానిక క్షత్రియ కల్యాణ మండపంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ మీసాల రాము, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, సభ్యులు గాది వెంకన్న, తొట్టెంపూడి సునీతాదేవి, అర్చకులు పాల్గొన్నారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి చేయూత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు ఎంఎంకేఎన్ఎం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి జె. శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియడంతో ఈ పాఠశాలకు చెందిన 1989-1994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.లక్ష నగదును అతడి కుమార్తె పేరిట బ్యాంకులో డిపాజిట్ చేశారు. దీనికి సంబంధించిన పత్రాన్ని సోమవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించారు.

డిపాజిట్ పత్రాన్ని అందిస్తున్న పూర్వ విద్యార్థులు

సంఘం సభ్యులు పోలిశెట్టి శ్రీశ్రీ, దిరిశాల హరగోపాల్, వేగిరాతి భాస్కర్, అన్నం బాబ్జి, పబ్బా విజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ అంతర్జాతీయ పరిపాలన కార్యదర్శిగా గుప్తా

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్ అంతర్జాతీయ పరిపాలనా కార్యదర్శిగా పాలకొల్లుకు చెందిన దరిసి శ్రీనివాసరావు గుప్తా నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్ధ సూర్యప్రకాశరావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసినట్లు ఆయన సోమవారం తెలిపారు.

కళాశాలకు నీటి ట్యాంకు వితరణ

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లులో డీఎన్నార్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నూతన భవనానికి యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ సభ్యులు నీటి ట్యాంకును సోమవారం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కానూరి ప్రభాకరరావు, సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగిన హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రుస్తుంబాదలోని అంతర్జాతీయ లేసు ట్రేడ్ సెంటర్‌లో హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన సోమవారం సందర్శకులు, కొనుగోలుదారులతో కిటకిటలాడింది. పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హస్తకళా రూపాలు, బొమ్మలు కొనుగోలు చేశారు. జాతీయ హస్తకళల ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ సభ్యుడు కల్వకొలను నాగ తులసీరావు, ఈపీసీహెచ్ ఈడీ రాకేశ్ శర్మలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

యలమంచిలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తోందని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లి పెద్దిరాజు పేర్కొన్నారు. పాలకొల్లు మండలం వెలివెలలో ఆక్వాచెరువు వద్ద పనికి వెళ్లిన యలమంచిలి మండలం లక్ష్మీపాలేనికి చెందిన మత్స్యకారుడు పొన్నమండ జయరాజు ఆదివారం విద్యుదాఘాతంతో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని పెద్దిరాజు సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం అందేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. నాయకులు బెజవాడ శ్రీనివాస్, పొన్నమండ నాగరాజు, ముత్యాలరావు పాల్గొన్నారు.

ఎండుగడ్డికి గిరాకీ

ఆచంట, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కొన్ని గ్రామాల్లో ఖరీఫ్ వరి సాగు చేయకపోవడం, నెల క్రితం మాసూళ్ల సమయంలో భారీ వర్షాలు పడడంతో పశ్చిమడెల్టాలో ఎండు గడ్డికి డిమాండ్ ఏర్పడింది. ఆచంట, వేమవరం తదితర ప్రాంతాల్లో ఆలస్యంగా మాసూళ్లు చేసిన చేలలో వరి గడ్డిని యంత్రాలతో సేకరించి దూర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ కొందరు ఉపాధి పొందుతున్నారు. గడ్డిని సేకరించి గట్టుకు చేర్చడానికి ఒక్కో కట్టకు రూ.70 వరకు ఖర్చవుతోందని వీటి ద్వారా ఉపాధి పొందుతున్న వారు తెలిపారు. కోనసీమ గ్రామాలకు ట్రాక్టర్‌పై రవాణాకు కట్టకు రూ.50 చొప్పున వసూలు చేస్తున్నారు.

కలుపు మందు తాగి ఆత్మహత్య

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం పెనుమంచిలికి చెందిన సిరిగినీడి నాగేంద్ర ప్రసాద్ (45) కలుపు నివారణ మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆచంట ఎస్సై కె.వెంకటరమణ కథనం ప్రకారం.. నాగబాబు గ్రామంలో సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన మనస్తాపానికి గురై ఆదివారం రాత్రి కలుపునివారణ మందు తాగారు. కుటుంబ సభ్యులు అతడిని ఆచంట సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే అతడి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కారు ఢీకొట్టడంతో గాయాలపాలైన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పాలకొల్లు మండలం దిగమర్రుకు చెందిన కె.శివశంకరుడు (66) ఆదివారం ఉదయం గ్రామంలో సైకిల్‌పై వెళ్తూ రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయనను భీమవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

దొంగరావిపాలెం వద్ద పేదల కాలనీలో అంతర్గత మార్గం ఇలా..

ఇంటికి చేరే దారేదీ!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: దొంగరావిపాలెంలోని పేదల కాలనీలో అంతర్గత మార్గాలు సక్రమంగా లేక నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ పేదలకు స్థలాలు కేటాయించగా కొందరు ఇళ్లు నిర్మించుకున్నారు. ఏళ్ల తరబడి మౌలిక వసతులు కల్పించకపోవడంతో వీరంతా నిత్యం నరకం అనుభవిస్తున్నారు. మోటారు సైకిళ్లు వెళ్లడానికి కూడా అవకాశం లేని విధంగా మార్గాలు ఉన్నాయని, వర్షం పడితే బురదలోంచి రాకపోకలు సాగించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ విషయమై హౌసింగ్ ఏఈ లక్ష్మణ్ స్పందిస్తూ కాలనీల్లో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

క్రీడలతో ఒత్తిడి మాయం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రీడల వల్ల శారీరక, మానసిక ఒత్తిడి ఉండవని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లాస్థాయి గోదావరి క్రీడోత్సవాలపై ఆయన అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ నెల 27, 28 తేదీల్లో భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న ప్రారంభ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా పోటీల్లో పాల్గొంటారన్నారు.

జూదరుల అరెస్టు

పాలకొల్లు మార్కెట్, నరసాపురం, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం బూరుగుపల్లిలో, నరసాపురం పట్టణ పరిధి పాలపర్తివారి తోటలో నిర్వహిస్తున్న జూద స్థావరాలపై సోమవారం దాడులు చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శిథిలస్థితిలో వంతెన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మల్లవరం- మల్లవరం పెదలంక గ్రామాల మధ్య జిన్నూరు పంట కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఈ వంతెన మీదుగా మల్లవరం, మల్లవరం పెదలంక, వెలివెలి, తిల్లపూడి, కొప్పర్రు, మత్స్యపురి తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వంతెన రక్షణ గోడలు గతంలో దెబ్బతిన్నాయి. ఈ అంశంపై ఆర్అండ్‌బీ డీఈ జీవీ కిరణ్‌కుమార్ స్పందిస్తూ వంతెన మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

•తాడేపల్లిగూడెం •తణుకు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తణుకు, న్యూస్‌టుడే: ఇరగవరం, అత్తిలి మండలం కొమ్మర విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో లైన్ల మరమ్మతుల కోసం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఇరగవరం మండలంలోని ఇరగవరం, అనుమాజిపాలెం, వేండ్రవారిపాలెం, చినరామునిపేరు, గొల్లగుంటవారిపాలెం, గొల్లమాలపల్లి, అత్తిలి మండలంలో, ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అత్తిలి గ్రామంలోని వేణుగోపాలస్వామి గుడి వీధి, మసీదు ప్రాంతం, ఓల్డ్ సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM	
తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? హౌసింగ్‌బోర్డు కాలనీలో పండుగ సందర్భంగా పరిసరాలు కాలుష్యం అవుతున్నాయి. - వెంకట్, స్థానికుడు.

✔ చర్యలు చేపడతాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డీఈవో నారాయణ

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపిక

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీలకు స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రాజెక్టు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరవాసరంలో జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో గైడ్ టీచర్ సిహెచ్ పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులు కె.వి.ఎస్.ఎల్.దీక్షిత, జి.జి.ఎస్.ఎస్.సృజితలు ప్రదర్శించిన ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ఫార్మింగ్ అనే ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైందన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నాగసాయి భార్గవ్ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని తోట వరలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ, నరసాపురం సబ్‌డివిజన్ డీవైఈవో మురళి సత్యనారాయణ ప్రశంసాపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ ఉపాధ్యాయిని, విద్యార్థులను వరలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యక్తిత్వ వికాసంతో ఉజ్వల భవిత

గణపవరం, న్యూస్‌టుడే: వ్యక్తిత్వ వికాసంతో ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని ఆక్షయ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రసాద్‌దుడు కొండేటి గణేష్ అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు మోహనరావు విద్యార్థుల్లో ప్రేరణ నింపారు. అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని వీరవేణి, సంస్థ ప్రతినిధులు వినాయక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట ఆధారిత విద్య

అత్తిలి(గ్రామీణం), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆట, పాటలతో చదువు నేర్పుతున్నాయి. ఉత్తేజకర వాతావరణంలో వారు ఉత్సాహంగా, ఉల్లాసంగా నేర్చుకునేలా ఆట వస్తువులతో బోధన సాగిస్తున్నారు. ఈ ఆటల ఆధారిత విద్య ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో ఒక్కో విధంగా లేకుండా ఏకరూపత ఉండేలా రిమోట్ లెర్నింగ్ మెనేజ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. దీని ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక రోజు ఒక అంశం పైనే బోధన ఉంటుంది.

పెంపొందించే సామర్థ్యాలు

శారీరక అభివృద్ధి, నైతిక, మేధ, భాష, సాంస్కృతిక వృద్ధి, ఆత్మస్థైర్య అలవాట్లు ★ 13 రకాల నైపుణ్యాలను పిల్లల్లో పెంపొందించాలనేది ప్రధాన లక్ష్యం.

ఆసక్తికరంగా బోధన

పిల్లలకు ఆసక్తికరంగా బోధించేందుకు 130 కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. తద్వారా చిన్నారుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి. - డి.శ్రీలక్ష్మి, ప్రాజెక్టు డైరెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా

ప్రత్యేక క్యాలెండర్.. జిల్లా వ్యాప్తంగా 1626 అంగన్‌వాడీ కేంద్రాల్లో 6 నెలల నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు 60435 మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధనకు గాను కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం ప్రకారం ఆధార్ శిల పేరుతో ప్రత్యేక సిలబస్‌ను రూపొందించింది. ఏరోజు, ఏ వారం, ఏ నెల ఏం చెప్పాలనేది వివరిస్తూ ప్రత్యేక క్యాలెండర్ రూపొందించారు.

క్విజ్‌లో మెరిసి బహుమతులు గెలిచి

కడకట్ల, గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కడకట్లలోని కోడె వెంకట్రావు మున్సిపల్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన టి.సురేశ్‌కుమార్, ఎ.శ్రీవల్లి, వి.సుమిత్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఈవీ కృష్ణవేణి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని బహుమతులు అందజేశారు.

విజేతలతో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని

'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం గణేష్‌నగర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన టి.విజయతేజ, యు.దీప్తి, జె.సుమాంజలిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి.సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

తణుకు, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ప్రస్తుత వ్యవహారాలకు సంబంధించి ఈనాడు పత్రికలో అక్టోబరు, నవంబరు నెలల్లో ప్రచురించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన నాగకృష్ణ మనోహర్, సంజీవ్ వర్మ, శ్రీనివాస్‌రెడ్డి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ జి.ఆది శేషు బహుమతులు అందజేశారు.

మెరుగైన సేవలు అందించాలి: ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: బాలింతలు, పిల్లలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడంతో పాటు సాంకేతికతను అనుసంధానం చేసే విధంగా సేవలను మరింత విస్తృతం చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. సోమవారం స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం నూతనంగా అందించిన చరవాణులను అందజేసి మాట్లాడారు. నియోజకవర్గంలో 251 చరవాణులను అందజేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58వేల స్మార్ట్ ఫోన్‌లను పంపిణీ చేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సేవలు పిల్లలు సక్రమంగా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చరవాణులు అందుకున్న వారితో రాధాకృష్ణ

మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

పంచాయతీలు ఆదాయ వనరులు పెంచుకోవాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: పంచాయతీలు సొంత ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని కార్యదర్శుల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఇరగవరం ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు అన్నారు. 'పంచాయతీల ఆదాయాన్ని మెరుగుపరుచుకోవడం, సాంకేతికతను వినియోగించడం' అనే అంశంపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సాంకేతికతను ఉపయోగించుకుని ప్రజలకు పారదర్శకమైన సత్వర సేవలందించాలన్నారు. కార్యక్రమంలో ఉప ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

నేడు తణుకులో హిందూ సమ్మేళనం

తణుకు, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక బొగ్గుల బాపయ్య అన్నపూర్ణమ్మ కల్యాణ మండపంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు డా ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ (హరిబాబు) పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం తణుకులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హిందువులంతా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న హరిబాబు

సమయానికి పన్నులు చెల్లించండి - రాయితీలు పొందండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలు వారి కుళాయిలు, ఆస్తి పన్ను సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం నుంచి పన్ను రాయితీ పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారవేదికను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటం వల్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఇంజినీరు వెంకటరమణ, మేనేజర్ రవి సుదాకర్, ఎ.సి.పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ ఏసుబాబు

చర్చిల్లో క్రిస్మస్ కాంతులు

తణుకు, న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగకు పట్టణ, గ్రామాల్లో చర్చిలు ముస్తాబయ్యాయి. చర్చిలకు రంగులు అద్ది, రంగు రంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ప్రార్థనా మందిరాల వద్ద ఏర్పాటు చేసిన భారీ నక్షత్రాలు, క్రిస్మస్ చెట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. క్రీస్తు పుట్టుకను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన పశువుల పాకలు ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని వస్త్ర దుకాణాలు, ఫ్యాన్సీ, తదితర దుకాణాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది.

పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి

8 మంది కార్యదర్శులకు ఉద్యోన్నతి

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండలంలో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 8మంది కార్యదర్శులు ఉద్యోగోన్నతి పొందినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన కార్యదర్శులను ఎంపీడీవో అభినందించారు.

ఆదాయ వనరులపై ప్రత్యేక శ్రద్ధ

తణుకు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి పంచాయతీలు సొంత ఆదాయ వనరులు సమకూర్చుకునే విధంగా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి పేర్కొన్నారు. ఆదాయ వనరుల పెంపుదల సాంకేతిక వ్యూహాలు 2025-26పై సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆర్.లోహిత్ జయ సాగర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మూలాధారంగా ఆదాయ వనరులు సృష్టించేందుకు తీసుకోవాల్సిన అంశాల వాటిపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని పెదతాడేపల్లిలోని భద్రకాళి సమేత వీరేశ్వర స్వామివారి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారాన్ని పలువురు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా బండి వెంకటరత్నం, సభ్యులు మేడికొండ నాగేశ్వరరావు, ఆలపాటి వెంకటేశ్వరరావు, ఉడతా బాలజీ, పసుమర్తి సుబ్బలక్ష్మి, పడమట గోపాల కృష్ణ, వెదుళ్ల మధువాణి, కూనపాముల ప్రసాద్, రుద్రపాక రాంబాబు ప్రమాణ స్వీకారం చేశారు.

వీరేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని కొండ్రుప్రోలు గ్రామంలోని భద్రకాళి సమేత వీరేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామిని విశేషంగా అలంకరించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గ్యాస్ లీకై గాయాలు

ఆరుగొలను (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వంటగదిలో గ్యాస్ లీకై తల్లీకుమార్తెలకు గాయాలైన ఘటన మండలంలోని ఆరుగొలనుతో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిక్కాల వెంకటనాగ రామ ధనలక్ష్మి తన కుమార్తె లహరి రామదుర్గ(4)తో కలసి పాలు వేడి చేయడానికి వంట గదిలోకి వెళ్లింది. ఈ క్రమంలో పొయ్యి వెలిగించడానికి గ్యాస్ వదలగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో తల్లి, కుమార్తెకు గాయాలయ్యాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో ప్రాణాలతో బయట పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తాడేపల్లిగూడెం గ్రామీణ ఎస్సై జేవీఎన్ ప్రసాద్ తెలిపారు.

బీటలు వారి ప్రమాదకరంగా మారి

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం ప్రధాన రహదారి నుంచి గోటేరు వెళ్లే సీసీ రహదారి బీటలు తీయడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. బీటలు వెడల్పుగా, కొన్ని చోట్ల లోతుగా గోతులుండటంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. గోతులు పూడ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నారు.

ముమ్మరంగా రబీ పనులు

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలో వరి నారుమడులు ముమ్మరంగా సాగుతున్నాయి. రబీ సీజన్‌లో 14వేల ఎకరాల్లో వరి సాగు చేయనున్నారు. దీనికి సంబంధించి 700 ఎకరాల్లో వేసిన వరి నారు అవసరం కాగా, ఇప్పటి వరకు 610 ఎకరాల్లో రైతులు నారుమళ్లు వేశారు. నాట్లు వేయడానికి వారం రోజుల ముందుగా మొదటి దమ్ములోనే 100కిలోల సూపర్‌ఫాస్ఫేట్, 15 కిలోల యూరియా వేయడం ద్వారా కోత కోయగా మిగిలిన వరి మోడులు బాగా కుళ్లి నాట్లు వేసేందుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు సూచించారు. కె.ఇల్లిందలపర్రు రైతు సేవా కేంద్రంలో ఈ నెల 23న రబీ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, సాగుదారులు హాజరుకావాలని కోరారు.

రూ.లక్షలు పోసి నిరుపయోగంగా వదిలేసి

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు అత్యవసర సేవలు అందించేందుకు జిల్లాలోని రెవెన్యూ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లు నిరుపయోగంగా మారాయి. ఒక్కో దానికి రూ.13 లక్షల వరకు ఖర్చు చేశారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వర్షానికి తడవడంతో కొన్నాళ్లకే మూలకు చేరాయి. జిల్లాలో పలు రెవెన్యూ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో వివిధ పనులపై వచ్చిన ప్రజలు విద్యుత్తు సరఫరా లేని సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. అంతరాయం కారణంగా సిబ్బంది పలు పనులను వాయిదా వేస్తున్నారు. మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు సమయాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది. ఆ సమయంలో సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. అద్దెకు జనరేటర్లు తెచ్చుకుంటున్న ఘటనలు ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తే ప్రజలకు సేవలు సకాలంలో అందుతాయి.

CHANGE OF NAME

I, **NASIB AHMAD,** S/o. Abdul Hamid, Resident of 14-46-24/2, Ungaralavari Street, 27th ward, Ramarao peta, Tadepalligudem , W.G.Dist. A.P. have changed my Name from **NASIB AHAMAD** (OLD NAME) to **NASIB AHMAD** (NEW NAME) Hence forth I am being called as **NASIB AHMAD** (NEW NAME) for all purposes.

CHANGE OF NAME

I, **SARIPELLA PURNA VENKATA TRINATHA RAJU,** S/o. Venkata Somaraju, Resident of 4-157/2, Near Vignan Public School, Alampuram Village, Pentapadu Mandal, W.G.Dist. A.P. have changed my Name from **SARIPELLA PURNA VENKATA TRINADA RAJU** (OLD NAME) to **SARIPELLA PURNA VENKATA TRINATHA RAJU** (NEW NAME) Hence forth I am being called as **SARIPELLA PURNA VENKATA TRINATHA RAJU** (NEW NAME) for all purposes.

క్రాస్ కంట్రీ రోడ్ రన్‌లో సత్తా

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ (రోడ్ రన్) పోటీలకు మండపాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వి.సుష్మ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.ఫణిశ్రీ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 8న తణుకులో జరిగిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో అండర్-18 విభాగంలో 4కి.మీ పరుగులో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ నెల 24న పెద్దాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఆమె వివరించారు.

అన్ని శాస్త్రాలకు గణితమే మూలం

తణుకు, న్యూస్‌టుడే: అన్ని శాస్త్రాలను గణితమే ముందుండి నడిపిస్తుందని, అటువంటి గణితంలో అద్భుతాలు సృష్టించిన వ్యక్తే శ్రీనివాసరామానుజన్ అని తాడేపల్లిగూడెం గణిత శాస్త్ర అధ్యాపకులు వి.రామబ్రహ్మం అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీఐఎం డిగ్రీ కళాశాలలో ప్రధానాధ్యాపకుడు సీహెచ్.ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

★ సజ్జాపురంలోని రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల నెం:14లో ప్రధానోపాధ్యాయిని పట్టెం సుజాత ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ★ జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఏకేటీపీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.రామకృష్ణ అధ్యక్షతన విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ★ పైడిపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు గణితంలో ప్రతిభ చూపి సాధన చేస్తే మేధోసంపత్తికి, మానసికోల్లాసానికి దోహదపడుతుందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత వాణీకృష్ణ అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138 జయంతి సందర్భంగా స్థానిక వాణీ పబ్లిక్ స్కూల్లో జరిగిన గణితదినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు.

నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని వీరంపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన గణిత దినోత్సవానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డి లోకానంద రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థినిలకు బహుమతులు అందిస్తున్న లోకానంద రెడ్డి

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), తాడేపల్లిగూడెం

I.P.No. 49/2025

Between:

పిటిషనరు: ప్రగడ శ్రీనివాసరావు, S/o. లేటు వీరరాఘవులు, పైడిపర్రు, తణుకు మండలం.

మరియు

రెస్పాండెంట్లు: 1. శానం లక్ష్మణరావు, S/o. సూరిబాబు, కైకరం.
2. బోడపాటి రాజకుమార్, S/o. కృష్ణమూర్తి, కైకరం.
3. అఫీషియల్ రిసీవర్, ఏలూరు

పై నెంబరు గ్రంథములో 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు పేరున వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు క్రియ దస్తావేజు ది. 21-07-2025, Doc. No. 5631/2025 SRO భీమడోలు ఆఫీసులో చేయించిన దస్తావేజు రద్దు చేయమని మరియు పిటిషను షెడ్యూలు ఆస్తిని నిర్వహించుటకు Official Receiver, ఏలూరును appoint చేయమని కోరుచూ పై పిటిషను దాఖలు చేయగా ది. 30-12-2025కు వాయిదా అయివున్నది.

కావున యావన్మంది ప్రజానీకానికి మరియు 1, 2 రెస్పాండెంట్లుకు ఎటువంటి అభ్యంతరము ఉన్నయెడల శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా కాని ది. 30-12-2025 ఉదయం 10.30 ని॥లకు అభ్యంతరములు ఉన్నయెడల తెలియచేయవలెను.

తాడేపల్లిగూడెం 21-12-2025

Sd/- **N.V.S.S.P.RAMA MOHAN**
N.V.S.RAMANUJUM
Advocates, Tanuku, Cell: 98483 69653

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), తాడేపల్లిగూడెం

I.P.No. 48/2025

Between:

పిటిషనరు: ప్రగడ శ్రీనివాసరావు, S/o. లేటు వీరరాఘవులు, పైడిపర్రు, తణుకు మండలం.

మరియు

రెస్పాండెంట్లు: 1. శానం లక్ష్మణరావు, S/o. సూరిబాబు, కైకరం.
2. దిరిశాల సత్యనారాయణ, S/o. మునేశ్వరరావు, అత్తిలి.
3. అఫీషియల్ రిసీవర్, ఏలూరు

పై నెంబరు గ్రంథములో 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు పేరున వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు క్రియ దస్తావేజు ది. 18-07-2025, Doc. No. 5571/2025 SRO భీమడోలు ఆఫీసులో చేయించిన దస్తావేజు రద్దు చేయమని మరియు పిటిషను షెడ్యూలు ఆస్తిని నిర్వహించుటకు Official Receiver, ఏలూరును appoint చేయమని కోరుచూ పై పిటిషను దాఖలు చేయగా ది. 29-12-2025కు వాయిదా అయివున్నది.

కావున యావన్మంది ప్రజానీకానికి మరియు 1, 2 రెస్పాండెంట్లుకు ఎటువంటి అభ్యంతరము ఉన్నయెడల సదరు శ్రీ కోర్టు వారి ఎదుట ది. 29-12-2025 ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా కాని అభ్యంతరములు తెలియచేయవలెను.

తాడేపల్లిగూడెం 21-12-2025

Sd/- **N.V.S.S.P.RAMA MOHAN**
N.V.S.RAMANUJUM
Advocates, Tanuku, Cell: 98483 69653

ఉపాధి హామీ పథకంలోని సవరణలు నిలిపివేయాలి

తణుకు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలోని సవరణలను నిలుపుదల చేయాలని సీపీఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఉపాధిహామీ కూలీలతో నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. ఉపాధిహామీ పథకం ప్రజలు సాధించుకున్న హక్కు చట్టం అన్నారు. ఈ పథకాన్ని నీరుగార్చాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. సవరణ చేసి చట్టం అమలు నిలుపుదల చేసే వరకు కార్మికులు పోరాటాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్ రావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి.. తణుకు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్ల ద్వారా కనీస వేతనం రూ.26వేలు అమలు చేస్తారా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ ప్రశ్నించారు. లేబర్ కోడ్ల రద్దు కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టి మాట్లాడారు. ప్రతాప్, మండల కన్వీనర్ గుబ్బల గోపి మాట్లాడుతూ 18వ అఖిల భారత మహా సభలు విశాఖలో నిర్వహిస్తున్నామన్నారు. మహాసభలలో మోదీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు చర్చించి పోరాటాలు ఉద్ధృతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ కుమారి, రంగరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం.. తణుకు, న్యూస్‌టుడే: పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ నాయకుడు ఇల్లందుపర్తి సత్యనారాయణ హెచ్చరించారు. సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభల ప్రచార కార్యక్రమాన్ని సోమవారం ఇరగవరం మండలం రేలంగిలో నిర్వహించి మాట్లాడారు. భాజపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ సంస్థను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగులపై పనిభారాన్ని పెంచుతున్నారని విమర్శించారు.

బైక్ ర్యాలీలో సీఐటీయూ నాయకులు

దోపిడీ లేని రాజ్యం కోసం.. తణుకు, న్యూస్‌టుడే: వివక్ష, దోపిడి లేని రాజ్యం కోసం తలపెట్టిన ప్రజా రిపబ్లిక్ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని దారిదీపం సంపాదకులు డీవీవీఎన్. వర్మ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని దువ్వలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదరికానికి వివక్ష, దోపిడీలే కారణమన్నారు. మన దేశంలో కుల, మత, లింగ భేదాలకు తావు లేకుండా అందరూ సమాన హక్కుదారులన్నారు. రాజ్యాంగంలోని లౌకిక వాదాన్ని ఆచరణలో అమలు కోసం సాగించే ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మహాజన సభ విజయవంతం చేద్దాం

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా జనవరి 4న నిర్వహిస్తున్న సీఐటీయూ అఖిల భారత మహాజన సభను విజయవంతం చేయాలని ఆ సంఘ మండల కార్యదర్శి సిర్రా అప్పారావు పిలుపునిచ్చారు. చేబ్రోలులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గోడపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు.

స.హ.చట్టంపై అవగాహన

ఉంగుటూరు, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరమని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో స.హ. చట్టంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా ఈ చట్టం దోహదపడుతుందని చెప్పారు.

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
మంగళవారం డిసెంబరు 23, 2025 5

మాట్లాడుతున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్.. చిత్రంలో 'ఈనాడు' కడప యూనిట్ మేనేజర్ వెంకటేశులు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఏజీఎం శ్రీనివాసులరెడ్డి, రవికుమార్

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రెజెంట్స్' ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025 క్రికెట్ పండగకు కడప నగర శివార్లలోని కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం కళాశాల మైదానాలు వేదికలయ్యాయి. రెండు జిల్లాల నుంచి పోటీపడుతున్న క్రీడాకారుల మధ్య పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరై ప్రారంభించగా.. 'ఈనాడు' కడప యూనిట్ మేనేజర్ కె.వెంకటేశులు, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులరెడ్డి, ప్రతినిధి రవికుమార్, మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.సుబ్బరాయుడు, జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కడప క్రీడలు... (వివరాలు 6లో)

భూముల మాయంపై విచారణకు ఆదేశం

ఈనాడు, కడప: మాజీ మంత్రి వివేకానంద రెడ్డి భార్య వైఎస్.సౌభాగ్యమ్మ పేరిట ఉన్న భూములు వెబ్‌ల్యాండ్‌లో కనిపించకపోవడంపై కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై వెంటనే ఫోరెన్సిక్, డిజిటల్ ఆడిటింగ్‌లు నిర్వహించి మంగళవారం నివేదిక ఇవ్వాలని ఆయా విభాగాలను పేర్కొన్నారు. సౌభాగ్యమ్మ పేరిట ఉన్న భూములు సగిలి వెంకట సౌభాగ్యలక్ష్మి పేరిట బదలాయింపుపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులను గుర్తించి నివేదిక ఇవ్వాలని అందులో సూచించారు. ఈ నేపథ్యంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్యతో పాటు కలెక్టర్ కార్యాలయంలో వివిధ విభాగాలు ప్రత్యేక దృష్టి పెట్టాయి.

ఆ గుడిలో రెండు గర్భాలయాలు

పూజలందుకుంటున్న భైరవేశ్వరుడు.. భైరవేశ్వరాలయ ముఖచిత్రం

వేముల, న్యూస్‌టుడే: వేముల మండలం నల్లచెరువుపల్లె సమీపంలోని కొండపై ఉన్న భైరవేశ్వరుని ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఇక్కడి మోపూరి క్షేత్రంలో భైరవేశ్వరుడు పదహారు అడుగుల ఎత్తు.. పదమూడు అడుగుల వెడల్పుతో రాతిగా మాత్రమే భక్తులకు దర్శనమిస్తారు. గర్భ గుడి కూడా రెండుగా ఉంటుంది. భైరవేశ్వరుడిని కింద గర్భాలయంలో సగం, పై అంతస్తులోని మరో గర్భాలయంలో మిగిలిన సగ భాగాన్ని దర్శించుకోగలం. రెండు అంతస్తులు కలిగిన గర్భాలయడం కావడం క్షేత్రం ప్రత్యేకత. ఇక్కడికి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలతో పాటు కర్ణాటకలోని బళ్లారి నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి భైరవేశ్వరున్ని మనసారా కొలుస్తారు.

పోలీస్ స్థలానికే టోపీ

- టెండర్ నిబంధన మార్చి దందా
- తిరిగి దుకాణాలు తెరిచిన వైకాపా

పోలీసు శాఖ భవనంలో తెరుచుకున్న దుకాణం

ఈనాడు, కడప: కడప నగరం నడిబొడ్డున ఉన్న పోలీసు శాఖ స్థలమది. విలువైన జాగా కాస్తా చేతులు మారింది. కడప కార్పొరేషన్‌లో ద్వితీయ శ్రేణి వైకాపా ప్రజాప్రతినిధి అందులో నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు కన్నెర్ర చేశారు. తెదేపా కీలక నేతలు కూడా స్పందించారు. అందులో చేపట్టిన నిర్మాణాలు ఆపేయించారు. వాణిజ్య దుకాణాలు తెరవకుండా అడ్డుకోగలిగారు. ఇంతవరకు బాగానే ఉంది. ఆ తర్వాత ఎత్తు లేశారు. దుకాణాలు తిరిగి తెరిచారు. ఇతరత్రా కార్యకలాపాలు సాగించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఇదీ విషయం: కడప రాజారెడ్డి వీధికి సమీపంలో పోలీసు శాఖ పెట్రోల్ బంకు నడిస్తోంది. పక్కనే 70 సెంట్ల స్థలముంది. దీనిపై కార్పొరేషన్‌లోని వైకాపా ప్రజాప్రతినిధి కన్నేశారు. ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో ఓ ఎస్పీ ద్వారా అక్రమంగా లీజుకు పొందారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి స్థలం కేటాయింపుపై ప్రశ్నించారు. డీజీపీని కలిసి కూడా ఫిర్యాదు చేశారు. పోలీసు శాఖ స్థలాలను ఎక్కడా లీజుకిచ్చిన దాఖలాలు లేవని, కడపలో ఇవ్వడంపై అధికారులను ప్రశ్నిస్తూ కార్యకలాపాలను ఆపేయించారు. దీంతో దుకాణం మూతపడటంతో పాటు పైభాగంలో నిర్మాణాలు ఆగిపోయాయి.

● ఏకంగా నిర్మాణాలు చేపట్టి: అంతటితో వ్యవహారం ఆగిపోయిందనుకున్నారు. తాజాగా వైకాపా ప్రజాప్రతినిధి పోలీసు శాఖ స్థలంలో మళ్లీ కార్యకలాపాలు సాగించడం ప్రారంభించారు. భవన సముదాయంలో నాలుగు గదులు నిర్మించి హోటళ్లు, ఇతరత్రా వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నిర్మాణానికి కడప నగర పాలక సంస్థ నుంచి అనుమతే తీసుకోకపోవడం గమనార్హం.

పక్కదారి పట్టించారు ఇలా..

జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో 2018 నుంచి నిర్వహిస్తున్న అమృత్ ఫుడ్ కోర్టును పెట్రోల్ బంక్ కుడి వైపున ఉన్న జిల్లా పోలీసు శాఖకు చెందిన ఖాళీ స్థలంలోకి మార్చాలని నిర్ణయించారు. సదరు ఖాళీ స్థలాన్ని నిర్వాహకులే అభివృద్ధి చేసుకుని.. స్థలానికి నెలవారీ అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి సీల్డ్ టెండర్ ఆహ్వానించారు. కేవలం ఏడాది కాలానికి మాత్రమే అద్దెకు ఇస్తామని అందులో స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎత్తుకు పై ఎత్తులతో దందాలు నడిపారు. ఏడాది పాటే లీజని ప్రకటనలో ఉండగా.. ఆ తర్వాత 13 సంవత్సరాల 6 నెలల పాటు వినియోగించుకునేలా అక్రమంగా మార్పులు చేశారు. తిరిగి ఈ వ్యవధిని 33 సంవత్సరాలకు పొడిగించుకుంటూ మరో అగ్రిమెంట్ పత్రాన్నీ సృష్టించారు. వీటితో సదరు వైకాపా నేత ఆ స్థలంలో పాగా వేశారు. ఈ అక్రమాన్ని అడ్డుకోవడంలో పోలీసు శాఖ వైఫల్యం తీవ్ర విమర్శలకు గురవుతోంది.

జగదభి రాముడికి వేద పండితుల పారాయణం నీరాజనం

రామయ్య రూపం.. సుమ మనోహరం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: అధ్యయనోత్సవాలు ఒంటిమిట్ట కోదండ రామాలయంలో నాలుగో రోజైన సోమవారం శాస్త్రోక్తంగా సాగాయి. తొలుత సీతారామలక్ష్మణమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యపు ఆభరణాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి రంగ మండపంలో కొలువుదీర్చారు. రుత్వికులు వేదాలను పారాయణం చేశారు. రామయ్య రూపం సుమ మనోహరంగా ఉండటంతో భక్తులు దర్శించి దివ్యానుభూతి పొందారు.

శ్రీరామచంద్రమూర్తికి చేతులెత్తి మొక్కుతున్న భక్తులు

హైసెక్యూరిటీ ప్లేటు.. ఇలా పొందొచ్చు

మీకోసం

కమలాపురం, న్యూస్‌టుడే: ప్రతి వాహనానికి హైసెక్యూరిటీ నంబరు ప్లేటును కేంద్ర రవాణా శాఖ తప్పనిసరి చేసింది. 2019 ఏప్రిల్‌కు ముందు రిజిస్ట్రేషన్ చేసిన వాహనాలకు కూడా వీటిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు రవాణా శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. 15 ఏళ్లలోపు రిజిస్ట్రేషన్ అయిన ద్విచక్ర, నాలుగు చక్రాలు, ఇతర వాహనాలకు వెబ్‌సైట్ ద్వారా ఈ తరహా నంబర్ ప్లేటు పొందేందుకు అవకాశం కల్పించారు.

బుకింగ్ ఇలా

- www.siam.in వెబ్‌సైట్‌లో బుక్ హెచ్ఎస్ఆర్‌పీపై క్లిక్ చేయాలి.
- అనంతరం పేరు, ఈ-మెయిల్, రాష్ట్రం, వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, ఫోన్ నెంబరు, జిల్లా వివరాలను నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి.
- ఆ తర్వాత కోరిన వివరాలు నింపాలి.
- కంపెనీలను బట్టి నంబరు ప్లేట్లు ద్విచక్ర వాహనాలకు రూ. 320 నుంచి రూ. 500 వరకు, నాలుగు చక్రాల వాహనాలకు రూ. 600 నుంచి రూ. 3 వేల వరకు ఉన్నాయి. వీటిలో కావాల్సిన ఎంపిక చేసుకుని ఓటీపీ ద్వారా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాలి.
- 15 రోజుల తర్వాత ఎంపిక చేసిన షోరూంకు వెళ్తే నంబర్ ప్లేటును వాహనానికి బిగిస్తారు.

అభినవ రామానుజెమ్‌లు

జాతీయ గణిత దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మెలకువలు తెలుసుకుంటే గణితంలో విద్యార్థులు రాణిస్తారని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ నేటితరానికి ఆదర్శం అని కొనియాడారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే మరింత మంది రామాను'జెమ్'లు తయారవుతారని ఉద్బోధించారు. ఈ సందర్భంగా పలు చోట్ల విద్యార్థులు 'మ్యాథ్స్ డే- 1729' అనే ఆంగ్ల అక్షరమాల ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు. - న్యూస్‌టుడే, కొండాపురం

జనంబాట పట్టనున్న కరెంటోళ్లు

- నేటి నుంచి కార్యక్రమం అమలు

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ

కడప గ్రామీణ, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాయలసీమ జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు పరంగా ప్రమాదాలు లేకుండా చేసేందుకు ఎస్పీడీసీఎల్ కంపెనీ తొలిసారిగా 'కరెంటోళ్ల జనబాట' పేరుతో మంగళవారం నుంచి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. వారంలో రెండు సార్లు(మంగళ, శుక్ర) అమలు చేయనుంది. ఇందుకుగాను అధికారులు, సిబ్బంది సుమారు రెండు నెలల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలు తెలుసుకుంటారు.

● 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమానికి సంబంధించిన ప్రచార గోడపత్రాలను కడప కలెక్టరేట్‌లో కలెక్టర్ శ్రీధర్.. ఎస్ఈ రమణతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. తొలుత ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆవిష్కరించారు.

● **ఇవీ పరిశీలన అంశాలు.. పరిష్కారాలు:** ● కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి మండలానికి చెందిన సెక్షన్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు. ● ఆయా ప్రాంతాల్లోని 11 కేవీఏ సహా ఎల్‌టీ లైన్ల వెంట యంత్రాంగం తనిఖీ చేస్తుంది. ● పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వార్డులు లేదా వీధుల్లో లేదా పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగి పోవడం, కూలి పోయేలా ఉండటం, తీగలు వేలాడటం, పాతవి కావడం, ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు పగిలి పోవడం, రక్షణ కంచె లేక పోవడం, చేతికందేలా తీగలు ఉండటం వంటి వాటిని పరిశీలిస్తారు. ● ఫొటో తీసి కంపెనీ సీఎండీకి పంపుతారు. సేకరించిన సమస్యల్లో తక్షణం పరిష్కరించేవి ఉంటే అక్కడికక్కడే చేస్తారు. ● ఆలస్యమయ్యే పనులుంటే సీఎండీ పరిశీలించి తగు చర్యలకు అధికారులను ఆదేశిస్తారు.

పోలియో చుక్కలకు హైలెస్సో..

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలంలోని సోమశిల ముంపు గ్రామాల శివారులో వెనుక జలాల ఒడ్డున కొందరు వలస మత్స్యకారులు తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వీరి పిల్లలకు చుక్కల మందు వేసేందుకు వైద్యాధికారులు, సిబ్బంది నాటు పడవలో సోమవారం ప్రయాణం చేశారు. కుడమలూరు గ్రామానికి దారి లేకపోవడంతో చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సి.భావనరెడ్డి, పర్యవేక్షకుడు భాస్కర్‌రెడ్డి, సీహెచ్‌వో అక్ష, ఆరోగ్య కార్యకర్త శశికళ మత్స్యకారులు చేపల వేటకు వినియోగించే పడవలో వెళ్లారు.



పత్రాన్ని చిత్రంగా మలుస్తున్న శ్రీచరణ్.. ఆకులపై మలిచిన చిత్రాలు

ఆకులే బొమ్మలై...

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: సాధారణంగా బొమ్మలను గోడలు, కాగితాలపై చిత్రాకరిస్తుంటారు. కడప నగరం చిన్నచౌకు ప్రాంతానికి చెందిన శ్రీచరణ్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి మాత్రం చెట్ల ఆకులనే ఆ యువకుడు కాన్వాస్‌గా ఎంచుకున్నాడు. తనకున్న ఆసక్తితో ఆకులను చూడచక్కని బొమ్మలుగా మలుస్తున్నాడు. గతంలో సరదాగా ఆడుకునే క్యూబ్స్‌ను వివిధ రకాల బొమ్మలుగా మలిచేవాడు. అందులో పలు రికార్డులు కూడా సాధించాడు. ఆకులను బొమ్మలుగా మలచడాన్నీ స్వతహాగా నేర్చుకున్నాడు. ఆసక్తి ఉన్న ఇతర పిల్లలకూ నేర్పుతున్నాడు.

దొరికిన ఎర్రచందనం కూలీలు

రాయచోటి, సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి మండలం గువ్వలదిన్నె వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీలలో ఎర్రచందనం పట్టుబడినట్లు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్ తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురు వ్యక్తులను వెంబడించి ఇద్దరు కూలీలను పట్టుకోగా మరో నలుగురు పరారయ్యారన్నారు. దొరికిన వారిలో వీరబల్లి మండలం మాడేవాండ్లపల్లెకు చెందిన శ్రీనివాసులునాయుడు, సుండుపల్లి మండలం అక్కంపల్లికి చెందిన ముద్దిని మల్లికార్జున ఉన్నారని చెప్పారు.

కాబోయే కానిస్టేబుళ్లకు శిక్షణ మొదలు

శిక్షణకు హాజరైన కానిస్టేబుల్ అభ్యర్థులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నియామక పత్రాలు అందుకున్న కానిస్టేబుళ్లకు కడపలో సోమవారం నుంచి శిక్షణ ప్రారంభమైంది. కడప పోలీసు శిక్షణ కేంద్రంలో 330 మంది తొమ్మిది నెలల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా వీరినుద్దేశించి ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడారు. క్రమశిక్షణ, నిజాయతీ, చిత్తశుద్ధితో శిక్షణ పూర్తిచేసుకుని జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. సైబర్, ఆర్థిక నేరాల దర్యాప్తుపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ కానిస్టేబుళ్ల సౌకర్యార్థం 'సలహా పెట్టె' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా నిర్దేశిత ప్రమాణాలతో నిర్వహించే మిడ్‌టర్మ్, ఫైనల్ పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో 11వ బెటాలియన్ కె.ఆనందరెడ్డి, అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీంతో పాటు సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

అనపకాయకు మనమే అడ్డా

రామసముద్రం, న్యూస్‌టుడే: అనపకాయ ఎగుమతులకు రామసముద్రం మండలంలోని చెంబకూరు పేరొందింది. ఈ గ్రామం నుంచి రోజూ పది టన్నుల వరకు ఎగుమతి అవుతున్నాయి. వాస్తవానికి ఇది ఇక్కడ ప్రధాన పంట కాదు. వేరుసెనగ సాగులో అంతరంగా అయిదు వేల ఎకరాలు, ప్రధాన పంటగా మరో అయిదు వేల ఎకరాల్లో సాగవుతుంది. వ్యాపారులు తోటల పైనే దిగుబడులను కొనుగోలు చేస్తున్నారు. బెంగళూరు, చెన్నై, విజయవాడ, రాజమహేంద్రవరం, హైదరాబాద్ మార్కెట్లకు తరలిస్తున్నారు. జిల్లా నుంచి రోజువారీ నలభై టన్నుల వరకు ఎగుమతి చేస్తున్నట్లు అంచనా. ఆ మేరకు రూ. 1.5 కోట్లు వరకు లావాదేవీలు సాగుతున్నాయి.

విద్యుత్తు శాఖలో అసత్యమూర్తి

ఏసీబీకి చిక్కిన ఉద్యోగి

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: రైతు లంచం ఇవ్వలేదనే కారణంతో ఏడాది పాటు పనులు చేయకుండా వేధించిన ఓ ఇంజినీరింగ్ అధికారి ఎట్టకేలకు అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ సీతారామారావు తెలిపిన మేరకు.. గాలివీడు మండలం ఎగువగొట్టివీడు గ్రామం కుమ్మరపల్లెకు చెందిన రైతు నాగేశ్వరరావు 2024లో విద్యుత్తు నియంత్రిక కోసం ఎస్పీడీసీఎల్ శాఖకు దరఖాస్తు చేసి డిపాజిట్ చెల్లించారు. రసీదులు చూపించి మండల ఎస్పీడీసీఎల్ ఏఈ సత్యమూర్తిని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వచ్చారు. తనకు రూ. 15,000 ఇస్తేనే ఏర్పాటు చేస్తామని అతను చెప్పారు. అంత డబ్బులు ఇవ్వలేనంటూ ఏఈ చుట్టూ తిరుగుతూ రైతు బతిమలాడినా కనికరించలేదు. విసుగు చెందిన నాగేశ్వరరావు కడప ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు ఏఈ సత్యమూర్తి సోమవారం సాయంత్రం రైతు ఫోన్ చేసి డబ్బులిస్తానని చెప్పారు. దీంతో ఆయన తన కారు డ్రైవరు శ్రీనివాసులును రాయచోటి పట్టణంలోని శివాలయం కూడలి వద్ద ఉన్న పెట్రోల్ బంక్ వద్దకు పంపారు. రైతు నుంచి అతను రూ.15 వేలు తీసుకుంటూండగా అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తర్వాత ఏఈని అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలోని ఎస్పీఎం కార్యాలయానికి తరలించి రాత్రి పొద్దుపోయే వరకు సోదాలు చేశారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి డ్రైవర్ శ్రీనివాసులు, ఏఈ సత్యమూర్తిలను అరెస్టు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

ప్రక్షాళన పట్టదేం!

- ఓటరు జాబితా మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం
- కడప నగరానికి దక్కిన చిట్టచివరి స్థానం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఓటరు మ్యాపింగ్ ప్రక్షాళన రాష్ట్రమంతా జోరుగా సాగుతుంటే కడప నగరంలో మాత్రం నత్తనడకన సాగుతోంది. జిల్లాలో కడప అసెంబ్లీ నియోజకవర్గం చిట్టచివరిస్థానంలో నిలిచింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒక వ్యక్తికి ఓకే చోట ఓటు ఉండేలా చూసేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) చేపట్టింది. పోలింగ్ బూత్ అధికారులు క్షేత్రస్థాయిలో కేంద్రాల వారీగా ఇంటింటికీ వెళ్లి జాబితాలోని ఓటర్ల వివరాలు మ్యాపింగ్ చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది (2026)జనవరి నాటికి 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలన్నది కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం. కడప అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ దిశగా కదలడం లేదు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనే అత్యధికంగా ఓటర్లున్న కడపలో కేవలం 18 శాతం మాత్రమే మ్యాపింగ్ అయింది.

నియోజకవర్గం	ప్రస్తుత ఓటర్లు	మ్యాపింగ్ ఓటర్ల వివరాలు (ఈ నెల 11వ వరకు)
మైదుకూరు	2,12,846	74,879(35.18)
ప్రొద్దుటూరు	2,49,560	46,558(18.66)
జమ్మలమడుగు	2,43,833	9,4384(38.71)
కమలాపురం	2,05,802	7,5941(36.90)
బద్వేలు	2,21,126	93,492 (42.28 శాతం)
కడప	2,85,450	51,761 (18.13)
పులివెందుల	2,30,490	86,670 (37.60)

చెరువు.. అక్రమార్కులకు కల్పతరువు

చుట్టూ తవ్వకాలతో ప్రమాదకరంగా కనిపిస్తున్న చెరువులోని విద్యుత్తు స్తంభం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అక్రమార్కులు పలుచోట్ల బరితెగిస్తూనే ఉన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తున్నారు. వీరి ఆగడాలతో ప్రభుత్వ భూములు గోతులుగా మారుతున్నాయి. కొండలు, గుట్టలు కనుమరుగవుతున్నాయి. తాజాగా జమ్మలమడుగు మండలంలోని గూడాదేవి చెరువులోనూ ఇదే తంతు సాగుతోంది. అక్రమ లేఅవుట్లు, రహదారులకు చెరువులోని మట్టిని ఇష్టారీతిన తవ్వి తరలించుకుపోతున్నారు.

● ఆయకట్టుకు అదే ఆధారం: ప్రొద్దుటూరు చిన్న నీటిపారుదల శాఖ పరిధిలో గూడాదేవి చెరువు, కొర్లకుంట, వేమగుంటపల్లె, కొత్తగుంటపల్లె, సున్నపురాళ్లపల్లె, బొమ్మేపల్లె చెరువులు ఉన్నాయి. జమ్మలమడుగు నుంచి పర్యాటక కేంద్రమైన గండికోటకు వెళ్లే దారిలో గూడాదేవి చెరువు ఉంటుంది. అయిదు వందల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. రైతులు ఈ చెరువు నీటి పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తుంటారు. అటువంటి చెరువు ఇప్పుడు అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. అక్రమ తవ్వకాలతో రూపురేఖలు కోల్పోయింది.

తవ్వకాలతో ప్రమాదకరం

తవ్వకాలకుగాను ఎలాంటి అనుమతులు లేవు. అయినా యంత్రాలతో తవ్వి ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ నింపేందుకు రూ. 500 వరకు తీసుకుంటుండగా.. పట్టణంలో డిమాండ్‌ను బట్టి మట్టిని రూ.1,000 నుంచి రూ.1,500 వరకు విక్రయిస్తున్నారు. చెరువులో ఉన్న విద్యుత్తు స్తంభాల చుట్టూ మట్టిని తవ్వడంతో ప్రమాదకరంగా మారాయి. ఫలితంగా ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేసి ప్రకృతి వనరుల్ని కాపాడాలని కోరుతున్నారు. త్వకాలపై తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.

బస్తాల్.. గుమిగూడిన కష్టాల్

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రామసముద్రం, మున్నెల్లి, ఐత్రంపేట రైతు సేవా కేంద్రాలకు సోమవారం వెయ్యి బస్తాల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కొందరు ట్రాక్టర్లు, ఆటోలు, కార్లలోనూ వెళ్లి బస్తాల కోసం గుమిగూడారు. ప్రస్తుతం అన్ని చెరువుల్లో నీరు పుష్కలంగా ఉన్నందున వరి, మొక్కజొన్న, సజ్జ పంటలు ఎక్కువగా సాగు చేశారు. ఈ నేపథ్యంలో యూరియాకు డిమాండ్ పెరిగింది. బహిరంగ మార్కెట్‌లో బస్తా రూ. 450 నుంచి రూ. 500 వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో రూ. 268కే లభ్యమవుతోంది. దీంతో రైతులు ఇక్కడ పొందేందుకు మొగ్గు చూపుతున్నారు. గంటలోపే బస్తాలు అయిపోవడంతో చాలా మంది ఈసురోమంటూ వెనుదిరగాల్సి వచ్చింది.

(c) eenadu

రైతు ప్రశ్న - శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: మినుము పంట సాగు చేయాలి. మేలైన విత్తన రకాలు తెలపగలరు? - ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మణపల్లి రైతు

సమాధానం: ఎల్.బి.జి 787, ఎల్.బి.జి 884, టి.బి.జి 104 వంటివి పల్లాకు తెగులును తట్టుకునే అధిక దిగుబడులిచ్చే మినుము రకాలు. పంట విత్తుకునే 24 నుంచి 48 గంటల ముందు కిలో విత్తనాలకి ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ., మాంకోజెబ్ 2.5 గ్రాముల మందు కలుపుకొని విత్తనశుద్ధి చేసుకోవాలి. అనంతరం విత్తనాలు విత్తుకోవడంతో ప్రారంభ దశలో ఆశించే చీడపీడల నుంచి పంటను రక్షించుకోవచ్చు. - నాగలక్ష్మి, ఏవో, రాజంపేట

- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుష్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

- సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగునుప్రోత్సహించనున్నారు.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

రైతేరాజు

స్ఫూర్తి

మినుములో తెగుళ్లు.. కట్టడి చేద్దామిలా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో మినుము పంటను రైతులు విస్తారంగా సాగు చేస్తూ ఉంటారు. వాతావరణంలో వచ్చిన అనూహ్య మార్పులతో తెగుళ్లు ఆశించి పైరు ఎదుగులపై ప్రభావం చూపి దిగుబడి తగ్గిపోతోంది. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చునని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కె.అంకయ్యకుమార్, టి.మహేష్‌బాబు సూచించారు. ఆకుపచ్చ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడి ఎండి రాలిపోతాయి. నివారణకు మాంకోజెబ్ 3 గ్రాములు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 2 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులు మార్పు చేసి పిచికారీ చేయాలి. పక్షి కన్ను తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్న చిన్న గోధుమ రంగు మచ్చలు కన్పిస్తాయి. అదుపు చేయాలంటే మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ లేదా ప్రొఫికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. తుప్పు/కుంకుమ చీడ పంట పూత దశ నుంచి ఈ లక్షణాలు ఉంటాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణంలో గుండ్రని చిన్న మంటలు ఉంటాయి. కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/ తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ చీడ నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు+డైనోకాప్ 1 మి.లీ లేదా బైలాటాన్ 1 గ్రాములు లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులను మార్పు చేసి పిచికారీ చేయాలి. పల్లాకు జెమిని వైరస్‌తో వ్యాప్తి చెందుతుంది. కలుపు మొక్కలు, తెగులు సోకిన ఇతర పంట మొక్కల నుంచి తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెంది అధిక నష్టం కలుగుతుంది. ఇది సోకిన మొక్కల్లోని ఆకులపై పసుపు, ఆకుపచ్చ రంగు మచ్చలు కనిపిస్తాయి.

పల్లాకు తెగులు సోకిన ఆకులు

చిట్కా

కంది సాగు.. లాభాలు బాగు

అంతర పంటగా సాగు చేసిన కంది.. విరగ్గాసిన కాయలు (అంతర చిత్రం)

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన రైతు అన్వర్‌బాషా అర ఎకరా విస్తీర్ణంలో మిరపసాగు చేపట్టారు. అందులో అంతర పంటగా ఐసీపీఎల్ 13698 కొత్తరకం హైబ్రిడ్ కంది సాగు చేశారు. మిరప సాగులో మధ్యలోని బెడ్లకు కిలో కంది విత్తనాలను విత్తారు. మొక్కల ఎదుగుదలకు కంపోస్ట్ ఎరువులను అందించారు. పైపోతగా పోషకాలు ఇచ్చారు. మూడు నెలల కాలానికి మొక్కలు బాగా ఎదిగి పూత దశకు చేరాయి. పూతదశలో క్రిమికీటకాలు ఆశించకుండా తక్కువ మోతాదులో పురుగుమందును పిచికారీ చేశారు. పూత రాలకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మూడున్నర నెలల కాలానికి మొక్కల్లో కాయలు విరగ్గాశాయి. సాగుకు కేవలం రూ.5 వేలు ఖర్చు చేశారు. వారానికోసారి 100 కిలోల దిగుబడి అందుతోంది. కిలో కందికాయలు మార్కెట్‌లో రూ.60 నుంచి రూ.70 పలుకుతోంది. ఇలా రెండు నెలల వరకు దిగుబడి వస్తుందని రైతు తెలిపారు. పంట కాలానికి ఎనిమిది క్వింటాళ్ల దిగుబడితో రూ.60 వేల ఆదాయం సమకూరినట్లు రైతు తెలిపారు.

ఉత్సాహభరితంగా ఈనాడు మెగా క్రికెట్ పోటీలు

కడప (క్రీడలు), న్యూస్‌టుడే: ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ పోటీలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. టోర్నీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు ఈనాడు సంస్థ క్రీడలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. క్రీడలు దేహదారుఢ్యం కోసమే కాకుండా మానసికంగా బలోపేతం కావడానికి దోహదపడతాయని స్పష్టం చేశారు. ఈనాడు కడప యూనిట్ మేనేజర్ కె.వెంకటేశులు మాట్లాడుతూ తెలుగు పాఠకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈనాడు సంస్థ ప్రతిభా విశ్వసనీయ వార్తలు అందిస్తూనే యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలను కొన్నేళ్లుగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా క్రికెట్ పోటీలను జిల్లా, ప్రాంతీయ, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయిలో పురుషుల జూనియర్స్, సీనియర్స్ విభాగాలకు సంబంధించిన విజేతలకు రూ.1,00,000, రన్నర్సుకు రూ.50,000 నగదు బహుమతి అందిస్తారని వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో పురుషుల జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కించుకున్న వారికి ద్విచక్ర వాహనాలు అందిస్తున్నామన్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో 20 బ్రాంచ్‌లు, దేశవ్యాప్తంగా 100 బ్రాంచ్‌లు కలిగి ఉందన్నారు. ఎంతో విశ్వసనీయత కలిగిన వార్తలను అందిస్తున్న ఈనాడు సంస్థతో కలిసి క్రికెట్ పోటీలను నిర్వహిస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆపై బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధి రవికుమార్, జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

★ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 జిల్లా స్థాయి పోటీలు సోమవారం ఉత్సాహభరితంగా సాగాయి. కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో పురుషుల సీనియర్స్ విభాగంలో, కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో మహిళల క్రికెట్ పోటీలు జరిగాయి. రిమ్స్ క్రికెట్ మైదానంలో స్టార్ ఆఫ్ ది క్రికెటర్‌గా నితిన్‌కుమార్, కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో స్టార్ ఆఫ్ ది ఉమెన్స్ క్రికెటర్‌గా రహీంబీ నిలిచారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

బ్యాటింగ్ చేస్తూ..

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Beverage Partner: CMR Shopping Mall – The joy of life

Regional Sponsor: MITS Deemed to be University – Madanapalle Institute of Technology & Science

Gift Partner: KL (Deemed to be University)

Digital Partner: ఈనాడు.నెట్ – TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ది డే

నితిన్‌కుమార్

పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ది డే

రహీంబీ

విజేతలు వీరే..

కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో సీనియర్స్ పురుషుల విభాగంలో ఎస్వీ డిగ్రీ కళాశాల(కడప)పై ఫాతిమా మెడికల్ కళాశాల(కడప), సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల (జమ్మలమడుగు)పై ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల (రాయచోటి), శ్రీ జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల(మదనపల్లె)పై అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల(రాజంపేట), కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో మహిళల విభాగంలో కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల(కడప)పై ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల(ప్రొద్దుటూరు), ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాల(మైదుకూరు)పై కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల(కడప), ఎస్‌బీఎస్‌వైఎం జూనియర్ కళాశాల (మైదుకూరు)పై ఎస్ఆర్ఐటీ డిప్లొమో కళాశాల (ప్రొద్దుటూరు) జట్లు విజేతలుగా నిలిచారు.

నేటి మ్యాచ్‌లు (23-12-2025)

జూనియర్ మెన్స్ (KSRM Ground)	
VR జూనియర్ కాలేజి, కడప x KORM డిప్లొమా, కడప	7.30 A.M.
ప్రభుత్వ ఐటిఐ, చక్రాయపేట, కడప x CBIT డిప్లొమా, ప్రొద్దుటూరు	10.00 A.M.
ప్రభుత్వ జూనియర్ కాలేజి, రాజంపేట x ప్రతిభ జూనియర్ కాలేజి, ములకలచెరువు	1.00 P.M.
జూనియర్ మెన్స్ (KORM)	
విజ్ఞాన్ జూనియర్ కాలేజి, కడప x SRIT డిప్లొమా, ప్రొద్దుటూరు	7.30 A.M.
శ్రీ చైతన్య జూనియర్ కాలేజి, కడప x RES జూనియర్ కాలేజి, మైదుకూరు	10.00 A.M.
శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కాలేజి, మదనపల్లి x MANUU డిప్లొమా, కడప	1.00 P.M.

హతురాలి ఆచూకీ గుర్తింపు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని కోనరాజుపల్లె పంచాయతీ గుంటికాడిపల్లె శివారులో మామిడి తోటలో ఆదివారం హత్యకు గురైన మహిళ సమాచారాన్ని పోలీసులు సోమవారం గుర్తించారు. రాజంపేట మండలం కొల్లావారిపల్లెకు చెందిన ఈశ్వరమ్మ (40) వెంకటంపల్లెలో నివాసం ఉంటున్నారు. ఆమె మొదటి భర్త వెంకటసుబ్బయ్య మృతి చెందగా నాలుగేళ్ల కిందట నెల్లూరు జిల్లా పొదలకూరుకు చెందిన వెంకటేశ్‌తో సహజీవనం చేస్తున్నారు. ఈ నెల 5న వారిద్దరూ మామిడి తోటలో కాపలా కోసం ఇద్దరూ వచ్చారు. గుడిసెలో ఉన్న ఈశ్వరమ్మ హత్యకు గురైనట్లు ఎస్.ఐ.శ్రీనివాసులు వివరించారు.

సుద్దపల్లెలో భారీ ర్యాలీగా సాగుతున్న భూపేశ్‌రెడ్డి, నాయకులు

తెదేపా కడప పార్లమెంట్ నూతన అధ్యక్షుడు భూపేష్‌రెడ్డికి ఘన స్వాగతం

జమ్మలమడుగు, పెద్దముడియం, న్యూస్‌టుడే: తెదేపా కడప పార్లమెంట్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికై తొలిసారిగా సొంత నియోజకవర్గంలో రావడంతో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం రాత్రి వరకు భారీ ర్యాలీ కొనసాగింది. సాయంత్రం 4.45 గంటలకు పెద్దముడియం మండలం సుద్దపల్లెలో ప్రారంభమైన ర్యాలీ జమ్మలమడుగు చేరుకునేసరికి రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. అడుగడుగునా పూల వర్షాన్ని అభిమానులు కురిపించారు. అంబేడ్కర్ కూడలిలో భారీ గజమాలతో ముస్లిం సోదరులు స్వాగతం పలికారు. గాంధీ కూడలి నుంచి కన్నెలూరు మోటు వరకు వెళ్లారు. అనంతరం పార్టీ ఆఫీసుకు చేరుకున్నారు.

యూటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మాదన విజయకుమార్ పాలెం మహేష్‌బాబు

కడప విద్య, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. మైదుకూరు పట్టణంలో ఆదివారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా నాగార్జునరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా మాదన విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలెం మహేష్‌బాబు, జిల్లా సహాధ్యక్షులుగా రవికుమార్, సుజాతరాణి, కోశాధికారిగా నరసింహారావు, కార్యదర్శులుగా చెన్నయ్య, రమణ, ఏజాస్‌అహ్మద్, మురళీకృష్ణ, శ్రీనివాసులు, సుధాకర్, ప్రసాద్, షకీలాబేగం, సుబ్బారావు, గోపీనాథ్, ఫయాజుద్దీన్, సుదర్శన్, దేవదత్తం, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, కంబగిరి, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ఎన్నికల పరిశీలకులుగా, ప్రచురణల విభాగం రాష్ట్ర ఛైర్మన్ హనుమంతరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సహకార ఉద్యోగుల పోరుబాట

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు డీసీసీబీ వద్ద ఆందోళన చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండయ్య, కార్యదర్శి రత్నం, తదితరులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీసీసీబీ అధికారులకు అందచేశారు.

మహాత్ముడి ఆలోచనలకు కేంద్రం సమాధి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ ఆలోచనలకు కేంద్ర ప్రభుత్వం సమాధి కట్టిందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర ఆరోపించారు. కడప కలెక్టరేట్ ఎదుట సోమవారం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా వామపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేసి కొత్త పేరుతో ఉపాధి కూలీల కడుపు కొట్టి గుత్తేదారుల కడుపు నింపేలా చేస్తోందన్నారు. కొత్త చట్టాన్ని రద్దు చేసేలా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్), ఆర్‌ఎస్పీ, వామపక్షనేతలు ఓబయ్య, రమణయ్య, సుబ్బరాయుడు, వెంకటశివ, రామ్మోహన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, వీరశేఖర్, అన్వేష్, శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్, కేసీబాదుల్లా, విజయలక్ష్మీ, భాగల్యక్ష్మి, మద్దిలేటి, గంగాసురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

జిల్లా పోలీసులకు పురస్కారాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: శాంతిభద్రతల నేర పరిశోధనలో అత్యుత్తమ సేవలందించిన పోలీసులకు ప్రతి ఏడాది డీజీపీ డిస్క్ కమెండేషన్ అవార్డులు ఇస్తున్నారు. 2025 ఏడాదికి సంబంధించి డీజీపీ హరీష్‌గుప్తా జిల్లాలో ఎంపికైన పోలీసుల వివరాలు సోమవారం ప్రకటించారు. ★ సిల్వర్ డిస్క్ అవార్డులకు పి.మురళీకృష్ణుడు (ఏఎస్సై, ఎస్బీ, కడప), ఆర్.రాచరాయుడు (ఏఎస్సై, రిమ్స్). ★ భాకరాపేట 11వ బెటాలియన్‌కు చెందిన వి.శ్రీనివాసులు (ఏఆర్ఎస్సై), బి.కృష్ణారెడ్డి(ఏఆర్ఎస్సై)లు ఎంపికయ్యారు. ★ కాంస్యం అవార్డులకు ఎ.అబ్రహం(ఎస్సై, మహిళా ఠాణా, కడప), బి.శివమోహన్‌రెడ్డి(హెచ్‌సి, ఎస్బీ, కడప), జి.నాగేంద్ర(పీసీ, కొండాపురం), ఎ.వినోద్‌కుమార్ (పీసీ, మైదుకూరు), సి.సుబ్బయ్య (పీసీ, చిన్నచౌకు), ఎస్.శ్రీహరి (పీసీ, ఐటీ కోర్ కడప). భాకరాపేట 11వ బెటాలియన్‌కు సి.నాగసుబ్బారెడ్డి (ఏఆర్ఎస్సై), పి.మణి (హెచ్‌సీ), సి.రవీంద్రనాథ్‌రెడ్డి(హెచ్‌సీ). ★ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగంలో పి.రామకృష్ణ(హెచ్‌సీ, కడప), రైల్వేలో కె.విజయనరసింహులు (ఆర్ఎస్సై, కడప) ఎంపికయ్యారు.

జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

కడప (క్రీడలు), న్యూస్‌టుడే: నెట్‌బాల్ సీనియర్స్ జిల్లాస్థాయి ఎంపికలు కడప నగరంలోని జెఎంజె జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామని నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రెడ్డయ్య తెలిపారు. ★ ఎంపికైంది వీరే: శ్రీనివాసులు, సాయిదుర్గా, నిత్యసాయిరెడ్డి, రవికుమార్, శివకృష్ణ, పల్లి, మదన్‌మోహన్‌రెడ్డి, సుభాష్, గౌతమ్, గోవర్ధన్, మహమ్మద్ ఇబ్రహీం, చిన్నికృష్ణ, స్టాండ్‌బైలుగా సందీప్‌కుమార్, చక్రి, చెన్నకేశవలు ఎంపికయ్యారు.

గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఎంపిక

వైవీయూ, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగే రిపబ్లిక్‌డే పరేడ్‌కు వైవీయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ బొగ్గవరపు ఈశ్వర్ ఎంపికైనట్లు ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. స్థానిక వీసీ కార్యాలయంలో విద్యార్థిని సోమవారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, అధ్యాపకులతో కలిసి అభినందించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఈశ్వర్‌ను అభినందిస్తున్న వైవీయూ వీసీ బెల్లంకొండ రాజశేఖర్, ఆచార్యులు

భూ వివాదాలపై విచారణకు డిమాండ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని భూ వివాదాలపై ఉన్నత స్థాయి విచారణకు ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆర్సీపీ నాయకులు పలువురు బాధితులతో కలిసి కడప కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. పేదల భూములను రక్షించాల్సిన తహసీల్దార్లు అక్రమాలకు పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోరుమామిళ్ల తహసీల్దారు, పోలీసులతో కలిసి బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. సమస్యలు సృష్టిస్తూ కోర్టుకు వెళ్లాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. పాత కడప దళితులకు అన్ని రకాల పత్రాలున్నా వాటిని కొంత మంది ఆక్రమించుకున్నారని వాటిని విడిపించాలని ఐదేళ్ల నుంచి కోరుతున్నా పట్టించుకునే వారే లేరన్నారు. ప్రజలకు జవాబుదారీతనంతో ఉండాల్సిన తహసీల్దార్లు పెత్తందార్లకు వత్తాసుగా ఉంటున్న వారిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు మేలు చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య, నాయకులు ముడగల ప్రసాద్, సుబ్బరాయుడు, తస్లీం, లక్ష్మీదేవి, వెంకటేశ్, ప్రతాప్‌రెడ్డి, మునిరెడ్డి, విజయ్‌కుమార్, ఓబులేసు బాధితులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆర్సీపీ నాయకులు

SHRIRAM Finance – శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in. జోనల్ కార్యాలయం: డి.నెం. 42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, జయనగర్ కాలనీ, కడప-516002

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఉద్దేశిత అమ్మకం ప్రకటన)

రుణగ్రహీతలు / గ్యారంటర్ల వివరాలు:-

1) **శ్రీ సిద్ధేశ్వర వైష్ణవి ఫిలిమ్స్** ప్రొప్రయిటర్ శ్రీ పూల మధుబాబు, తండ్రి సిద్ధయ్య డి.నెం.6/425, మెయిన్‌రోడ్డు, రైల్వేకోడూరు కడప జిల్లా - 516101
2) **పూలమధుబాబు,** తండ్రి పూల సిద్ధయ్య, డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వేకోడూరు, కడప జిల్లా - 516101
3) **పూలసునందా దేవి** భర్త పూల మధు డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వేకోడూరు, కడప జిల్లా - 516101
4) **కుప్పం సూర్యప్రకాష్ రావు** తండ్రి కుప్పం వెంకటసుబ్బయ్య, డి.నె.24/8, రెసిడెన్షియల్ కాలనీ, తిరుపతి - 517501

సర్/ మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదువబడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కి రావలసిన మొత్తం రాబట్టుకొనుటకు **రుణగ్రహీత శ్రీ సిద్ధేశ్వర వైష్ణవి ఫిలిమ్స్ ప్రొప్రయిటర్ శ్రీ పూలమధు బాబు తండ్రి సిద్ధయ్య గార్లకు** చెందిన ఆస్తుల అమ్మకం గురించి ఉద్దేశిత అమ్మకం ప్రకటన

సూచిక : ఋణ అగ్రిమెంటు నెం. KODR2TF2302020001

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ (ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్"గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిష్టర్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై -600032 మరియు **జోనల్ కార్యాలయం డి.నెం. 42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, జయనగర్ కాలనీ, కడప-516002** మరియు **బ్రాంచి కార్యాలయం రైల్వేకోడూరులో** కలదు(ఇక నుంచి కంపెనీగా/ ఋణదాతగా పిలువబడేది)

సెక్యూర్డ్ ఋణదాత - శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది: 21.01.2025న** జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది: **21.01.2025** నాటికి బకాయి **రూ.1,47,30,566/- (ఒక కోటి నలభై ఏడు లక్షల ముప్పై వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) తోపాటు** ఇటీవల వడ్డీ/ ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితి లోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేటి సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది: 18.06.2025**న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది: 22.11.2025న** భౌతికంగా స్వాధీనం చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేది నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేది మరియు సమయంతో పాతటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీస్ ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

కావున శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ, ఖర్చులు, వ్యయాలతో సహా విక్రయ ప్రకటన ప్రచురితమయ్యేలోపు చెల్లించిన యెడల విక్రయానికి సంబంధించిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా రుణగ్రహీత చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించవమైనదని గమనించగలరు.

పుల్లంపేట ఎస్.ఆర్.ఓ లో రిజిష్టరు కాబడిన పూల సునందాదేవి పేరున వున్న పత్రం నెం. 290/2023 లోని స్థిరాస్తి వివరములు

అన్నమయ్య జిల్లా, మునుపటి వైయస్ఆర్ కడప జిల్లా పుల్లంపేట సబ్ జిల్లా, కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా సర్వేనెంబర్లు 641 మరియు 642 వార్డునెం.6 వసంత నగర్‌కు సమీపంలో, కడప-తిరుపతి హైవే రోడ్డుకు తూర్పువైపు, డి.నెం.6/392కు సమీపంలోని ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: విక్రయదారుని స్థలం, పి.సుబ్బలక్షుమమ్మ, పడమరం పి.మధుబాబు స్థలం, ఉత్తరం:.పి.శ్రీధర్ స్థలం, దక్షిణం: 20అ. వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 130 అ. లేదా 39.63మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.19మీ. వెరశి మొత్తం 577.77 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్రదేశం: కడప
తేది: 22.12.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

JOBS

కడప, అప్సర సర్కిల్ మా హోటల్ నందు పనిచేయడానికి టిఫిన్ మాస్టర్ & సర్వింగ్ స్టాఫ్ వెంటనే కావలెను. ✆ 9505522723.

కడప, ఈనాడు ప్రక్కన, ఆలంఖాన్‌పల్లెలో సుకున్ ఫర్నిచర్స్‌లో పనిచేయుటకు ఆటోడ్రైవర్స్, అసిస్టెంట్ మేనేజర్ లేడీస్ కావలెను. 10th పాస్. ✆ 9949237857

ప్రముఖ కంపెనీలో ఫుడ్ డెలివరీ జాబ్స్, డ్రైవర్స్ కార్ & బైక్ నడుపుటకు అర్జెంటుగా కావలెను. Ph: 8978670153.

FACULTY/ TEACHERS

Wanted Teachers, Watchman (Husband & Wife), Caretakers for Hostel. Teachers for Pre-Primary, Primary and High School for a School in Kadapa. Wardens for Hostel, PET, Music Teacher. For details Contact: 9963970766.

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

ఆదిలోనే అంధత్వాన్ని నివారించాలి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: నవజాత శిశువుల్లో అంధత్వాన్ని సకాలంలో గుర్తిస్తే నివారించవచ్చని, 'రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ ఓరియంటేషన్ స్క్రీనింగ్ దీనికి ఎంతో తోడ్పాటునిస్తుందని ఎన్‌ఈహెచ్‌పీ డైరెక్టర్, ఎల్వీప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ స్పెషలిస్ట్ డాక్టర్ సుభద్రా జలాలి అన్నారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో సోమవారం ఆర్‌ఓపీ ఓరియంటేషన్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డాక్టర్ జయప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు, బద్వేల్ ఆసుపత్రుల్లో నెలకు ఒకసారి ఈ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాత, ఆర్‌బీఎస్‌కే ప్రాజెక్టు మేనేజరు నవీన్‌కుమార్, ఆర్‌ఎంవో శివరాం, వైద్యులు రూపానంద్, వాసంతి, సమీర్ పాల్గొన్నారు.

గ్రామాల విభజనకు భిన్నాభిప్రాయం

ప్రొద్దుటూరు గ్రామీణ: పెద్దశెట్టిపల్లె పంచాయతీలోని శంకరాపురం, కొత్తపేట, నరసింహాపురంలను విభజించి ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించడానికి వేర్వేరుగా ఆమోదం తెలిపారు. సోమవారం పెద్దశెట్టిపల్లె-1 గ్రామ సచివాలయంలో సర్పంచి మధుసూదన్ అధ్యక్షతన 13 మంది వార్డు సభ్యులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అజెండాలోని అంశాలను మినిట్ పుస్తకంలో వివరాలను కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి నమోదు చేశారు. శంకరాపురం విభజనతోపాటు మిగిలిన కొత్తపేట, నరసింహాపురం ప్రజల అభిప్రాయ సేకరణకు వేర్వేరుగా గ్రామ సభలను డీఎల్‌పీవో నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయరెడ్డి పర్యవేక్షించారు. అనుకూల, వ్యతిరేకతపై గ్రామాల ప్రజలతో సంతకాల సేకరణకు సంబంధించి తెదేపాలోని రెండు వర్గాలకు చెందిన నాయకుల మధ్య వాగ్వాదాలపై గ్రామీణ ఎస్సైలు అరుణ్‌రెడ్డి, రాజు జోక్యం చేసుకొని పోలీసు సిబ్బందితో సర్దుబాటు చేశారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

జమ్మలమడుగు: కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం జమ్మలమడుగులో చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ.200 కోట్లు ఏ మాత్రం సరిపోదన్నారు. సభకు ముందు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివనారాయణ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, మనోహర్, సత్యనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

ముద్దనూరు, న్యూస్‌టుడే: ఓబులాపురంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఎల్డీవో రామాంజనేయులు, ఎంపీడీవో రాధాకృష్ణవేణి పరిశీలించారు. సీఈవో మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. సేంద్రియ ఎరువు తయారు చేయాలని కార్యదర్శిని సూచించారు.

విద్యార్థులకు వ్యాకరణ పుస్తకాల అందజేత

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: దివంగత జాన్ ఎంతో ఉన్నతమైన ఆశయాలున్న వ్యక్తని డీఈవో షంషుద్దీన్ కొనియాడారు. పీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లం, గణితం బోధించేవారని గుర్తుచేసుకున్నారు. సోమవారం స్థానిక పీఆర్ ప్రభుత్వ పాఠశాలలో 1980-81 పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాన్ రచించిన ఇంగ్లిషు గ్రామర్ పుస్తకాన్ని గురు దక్షిణగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారు. ఎంఈవో చంద్రశేఖర్, హెచ్ఎం శశికళ ఉపాధ్యాయులు గురుకుమార్, రవిశేఖర్, విజయభాస్కర్‌రెడ్డి, భాస్కర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టౌన్ బ్యాంకు ఛైర్మన్ బి.వి.సుబ్బారెడ్డి, సీఈవో నిరంజన్‌రెడ్డి

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మన్ బి.వి.సుబ్బారెడ్డి ఆ బ్యాంకు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన సిబ్బందికి, బ్యాంకు పాలక వర్గ సభ్యులకు ప్రతులను అందజేశారు. సీఈవో నిరంజన్‌రెడ్డి, ఉప ఛైర్మన్ మహమ్మద్ గౌస్, సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీల పునర్విభజనకు గ్రామసభ

కొండాపురం, న్యూస్‌టుడే: గండికోట జలాశయం పరిధిలో ముంపునకు గురైన పంచాయతీల పునర్విభజనకు దత్తాపురం కమ్యూనిటీ హాల్‌లో డిప్యూటీ ఎంపీడీవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వాసితులతో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సుగుమంచిపల్లె పంచాయతీ నుంచి దత్తాపురం, బుక్కపట్నం, బొమ్మేపల్లెను వేరు చేయాలని ప్రజలు కోరారు. బుక్కపట్నం పంచాయతీ ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్థులు కోరారు. అలాగే ఆర్‌అండ్ఆర్ కాలనీ మొత్తాన్ని దత్తాపురం పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎక్కువ మంది ప్రజలు కోరారు. పంచాయతీల కార్యదర్శులు సువర్ణ, లోకేశ్వరరెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వృద్ధుడి వేడుకోలు

ఆర్డీవో సాయిశ్రీకి తన సమస్యను విన్నవించుకుంటున్న రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు గ్రామీణ: ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన 87 ఏళ్ల గంగవరం రామసుబ్బారెడ్డి తనని పట్టించుకునేవారు కరవయ్యారని సోమవారం జమ్మలమడుగు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో సాయిశ్రీ ఎదుట కంటతడి పెట్టారు. రామసుబ్బారెడ్డికి భార్య లక్ష్మీదేవమ్మ, శివరామిరెడ్డి, విజయభాస్కర్‌డ్డి కుమారులు. తన తండ్రి నుంచి సంక్రమించిన సుమారు 12 ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారు. పెద్దకుమారుడు ప్రేమ వివాహం చేసుకోగా ఇంటి నుంచి పంపేశారు. 15 ఏళ్ల కిందట భార్య మృతిచెందగా చిన్న కుమారుడి వద్ద ఉంటూ తనకున్న పొలంలో మూడెకరాలు రాసిచ్చారు. వృద్ధాప్యంలో అండగా ఉంటాడన్న నమ్మకంతో సోదరుడి కుమారుడైన రాహుల్‌రెడ్డికి 6.85 ఎకరాలు రాసిచ్చారు. పదేళ్ల కిందట చిన్నకుమారుడు మృతిచెందారు. తనకు వృద్ధాప్యం రాగా ఆదుకునేవారెవరూ లేకుండా పోయారని ఆర్డీవోకు చెప్పారు.

బంధువులు భూమి ఆక్రమించారని ఫిర్యాదు

జిల్లా సచివాలయం: తమకున్న రెండున్నర ఎకరాల భూమిని మా బంధువులే ఆక్రమించారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఆన్‌లైన్ చేశారని పోరుమామిళ్లకు గౌర రవణమ్మ కలెక్టరేట్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు సోమవారం డీఆర్వో విశ్వేశ్వరనాయుడికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆక్రమణ విషయమై ప్రశ్నిస్తే తమ భూమిని అమ్మేయాలని రెవెన్యూ అధికారులు ఉచిత సలహాలు ఇస్తున్నారని వాపోయారు. పోలీసులను ఆశ్రయిస్తే ఒకరిపైనే ఫిర్యాదు చేయాలని చెబుతున్నారని ఆరోపించారు. రూ.లక్షల విలువైన భూమిని రెవెన్యూ, పోలీసు అధికారులు కలిసి ఆక్రమణదారులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

సీఎంపై కేసీఆర్ వ్యాఖ్యలు సరికాదు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం బద్వేలు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

సొంత గదుల్లేక.. అద్దె చెల్లించలేక

✶ ఆర్థిక భారంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ✶ అసంపూర్తిగా వదిలేసిన గత వైకాపా ప్రభుత్వం

–న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ప్రొద్దుటూరులోని నరసింహాపురంలో అలంకారప్రాయంగా అంగన్‌వాడీ కేంద్రం

ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలో వేర్వేరుగా 9 చొప్పున మొత్తం 18 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు గత వైకాపా ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసింది. ఉపాధిహామీ పథకం, రెండో దశలోని నాడు-నేడు నిధుల కొరత కారణంగా ఈ దుస్థితి నెలకొంది. దీంతో సొంత గదులు లేక నెలకు రూ.2 వేలు చొప్పున చెల్లిస్తున్న అద్దె సర్కారుకు ఆర్థిక భారంగా మారుతోంది. కూటమి ప్రభుత్వంలో జడ్పీ నిధులతో ప్రొద్దుటూరు మండలంలోని పెద్దశెట్టిపల్లె, నరసింహాపురం, మూలవారిపల్లెలో గదులు పూర్తి చేసినా బిల్లులు జమ కాలేదని ఆ కేంద్రాలను గుత్తేదారులు ప్రభుత్వానికి స్వాధీనం చేయడంలేదు. స్థానిక వివేకానందనగర్, అమృతానగర్- 1, 4, సోములవారిపల్లె, మత్స్యకాలనీ, ఖాదరాబాదు-3లో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. దీంతో ఇరుకైన అద్దె గదుల్లో అసౌకర్యాల మధ్య కేంద్రాలను కొనసాగిస్తున్నారు. రాజుపాళెం మండల పరిధిలోని అర్కటవేముల- 3, 4, వెల్లాల, గాదెగూడూరు-2, దద్దనాల, కొర్రపాడు- 2, 4, వెలువలి-3, టంగుటూరు-3లో నిధుల కొరత కనిపిస్తోంది. ఈ విషయమై గ్రామీణ ఐసీడీఎస్ సీడీపీవో అరుణకుమారిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి వివరాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. పెద్దశెట్టిపల్లె, నరసింహాపురం, మూలవారిపల్లెలో కట్టడాలు పూర్తికాగా బిల్లులు చెల్లించని కారణంగా వీటిని తమకు అప్పగించలేదన్నారు. ఈ విషయమై పీఆర్ డీఈ లక్ష్మీనారాయణరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పూర్తి చేసిన మూడు అంగన్‌వాడీ కేంద్రాలు వినియోగంలోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అభివృద్ధికి సహరించాలని మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యేల వినతి

మంత్రి నారా లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు వరదరాజులురెడ్డి, సుధాకర్ యాదవ్

ప్రొద్దుటూరు వైద్యం, మైదుకూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల అభివృద్ధికి సహకరించాలని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజులురెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం మంత్రి నారా లోకేశ్‌కు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డితోపాటు వెళ్లిన ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ ప్రొద్దుటూరులోని యోగివేమన ఇంజినీరింగ్ కళాశాల భవనాలకు, పాలిటెక్నిక్ కళాశాల భవనాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. పాత బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం స్థానిక రాజకీయాలపై పలు విషయాలు చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ● ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలతోపాటు బ్రహ్మంగారిమఠంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై చేపట్టిన సర్వేను వివరించారు. మండలానికి మంజూరు చేసిన నవోదయ పాఠశాలకు అనుమతులొచ్చేలా చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వనిపెంట బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్య అందించేలా ఉన్నతీకరణ చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇష్టంతో అభ్యసిస్తే గణితంలో అద్భుతాలు

జమ్మలమడుగులో ఆటలతో రేఖా గణితాన్ని వివరిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు ఇష్టంతో గణితాన్ని అభ్యసిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని వక్తలు అన్నారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు సోమవారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితంపై మక్కువ చూపడంతో పాటు పట్టు సాధిస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు పలు నమూనాలు తయారు చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జి.రమణారెడ్డి ఆధ్వర్యంలో కలసపాడులోని కరణంవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. **-న్యూస్‌టుడే, క్లస్టర్ బృందం**

శివాలయంలో తేలని దేవతామూర్తుల ఆభరణాల లెక్క

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణంలోని శివాలయంలో సోమవారం దేవతామూర్తులకు చెందిన బంగారు, వెండి ఆభరణాలను కర్నూలు దేవాదాయశాఖ ప్రాంతీయ కార్యాలయ జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి పాండురంగారెడ్డి సమక్షంలో అధికారులు పరిశీలించారు. ఆలయంలో దేవతామూర్తులకు కేటాయించిన బంగారం, వెండి ఆభరణాలు కొన్ని కనబడడం లేదని ఆరోపణలు వచ్చాయి. కొద్ది మాసాల కిందట ఈవోగా ఉద్యోగ విరమణ చేసిన రామచంద్రాచార్యులు నుంచి బాధ్యతలు తీసుకున్న వెంకటసుబ్బయ్య తానూ రానున్న జనవరిలో రిటైర్డ్ అవుతున్న కారణంగా ఆయనను దేవతామూర్తుల ఆభరణాల జాబితాను కోరలేదు. అధికారుల సమక్షంలో ఆభరణాలు తీసుకోవాలని ప్రాంతీయ కార్యాలయానికి లేఖ రాశారు. ఈక్రమంలో సోమవారం పరిశీలన జరిగింది. స్వామి, అమ్మవారికి చెందిన తాళిబొట్లు, కవచాలు, బంగారం దండలు, పాదాలు తదితర వస్తువులను అధికారి పరిశీలించి తూకాలు వేశారు. ఇవి బంగారం ఆభరణాలా? లేక నకిలీవా? అని తేల్చేందుకు నాణ్యత పరిశీలనకు పంపారు. కాగా.. బంగారం, వెండి ఆభరణాల్లో 2 కిలోల 200 గ్రాముల వరకు లెక్క తేలక పోవడంతో వాటి రసీదులు మంగళవారం తీసుకురావాలని ఇరువురిని ప్రాంతీయ వెరిఫికేషన్ అధికారి ఆదేశించారు. ఈ పరిశీలన సమాచారం ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డికి ఇవ్వకపోవడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆభరణాల అప్రైజర్ మాధవస్వామి, దేవాదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం... మీకు తోడుగా...

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు గ్రామీణ: 94942 94241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

కాలువల్లో పూడికతీత : ప్రొద్దుటూరు గ్రామీణ: మండలంలోని కొత్తపల్లె పంచాయతీలోని వివేకానందనగర్ ఎంపీపీ పాఠశాలకు సమీపంలోని కాలువల్లో పూడికతీత పనులను చేపట్టారు. దీనిపై ఈ నెల 16న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో కొత్తపల్లె కార్యదర్శి నరసింహులు స్పందించి తమ సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగింపును పర్యవేక్షించారు.

చెత్త తొలగింపు : మైదుకూరు: పట్టణంలో బద్వేలురోడ్డులోని గిరిజన పాఠశాల వద్ద పేరుకున్న చెత్తను పారిశుధ్య కార్మికులు తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

?: పీహెచ్‌సీ సమీప వీధిలో కాలువల నిర్వహణ సరిగా లేక మురుగు రహదారిపై చేరుతుంది. దోమలు పెరిగాయి. **-స్థానికుడు, మల్లేష్**

✓: వీధులను పరిశీలించి మురుగు రహదారిపై చేరకుండా చర్యలు తీసుకుంటాం. సిబ్బంది పంపించి సమస్య పరిష్కరిస్తాం **-పంచాయతీ కార్యదర్శి, వెంకటసుబ్బయ్య** **-న్యూస్‌టుడే, బ్రహ్మంగారిమఠం**

?: గోపవరం మండలం బ్రాహ్మణపల్లెలో కొన్ని వీధి దీపాలు వెలగకపోవడంతో చీకటి పడితే ఇబ్బందిగా ఉంది. **-పెంచలయ్య, స్థానికుడు**

✓: వీధి దీపాలను రిపేరు చేయిస్తాం. **-మోసే, పంచాయతీ కార్యదర్శి**

?: గోపవరం మండలం బెడుసుపల్లెలోని కాలువల్లో మురుగు నిల్వ చేరింది. తరచూ దుర్వాసన వస్తోంది. **-వేణుగోపాల్‌రెడ్డి, బెడుసుపల్లె**

✓: కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగిస్తాం. బ్లీచింగ్ చేయిస్తాం. **-విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి, -న్యూస్‌టుడే, గోపవరం**

?: బద్వేలు పురపాలకలోని విద్యానగర్‌లో వీధి దీపాలు కొన్ని స్తంభాలకు లేవు. చీకటి పడితే అంధకారం నెలకొంటోంది. అధికారులకు తెలిపాం. స్పందనలేదు. ఇప్పటికైనా వీధి దీపాలు అమర్చాలి. **-విద్యానగర్ వాసులు**

✓: విద్యానగర్‌లో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

?: బద్వేలు పురపాలకలోని మైదుకూరు, సిద్దవటం, నెల్లూరు, పోరుమామిళ్ల ప్రధాన వీధుల్లో నడక దారులు ఆక్రమణలతో కనుమరుగయ్యాయి. ఇరుకు దారుల్లో వెళ్లే సమయంలో తరచూ పాదచారులు, ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- పట్టణ వాసులు**

✓: ప్రధాన వీధుల్లో ఆక్రమణలు తొలగిస్తాం.

(పై సమస్యలకు బద్వేలు పురపాలక సంఘ కమిషనర్ నరసింహారెడ్డి సమాధానాలు ఇచ్చారు.) -న్యూస్‌టుడే, బద్వేలు

బద్వేలులో 28 అర్జీల స్వీకరణ

అర్జీలు పరిశీలిస్తున్న ఆర్డీవో చంద్రమోహన్

కాశినాయన, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. కాశినాయన మండలంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. 28 సమస్యలపై ఆర్డీవోకు వినతి పత్రాలు అందాయి. రంపాడు పంచాయతీలో రంపాడు గ్రామాన్ని తొలగించడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేశారు.

జమ్మలమడుగు గ్రామీణ: వినతులను త్వరితగతిన పరిశీలించి.. అర్జీదారులకు భరోసా కల్పించాలని ఆర్డీవో సాయిశ్రీ ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఆమె పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

హత్య కేసులో ప్రొద్దుటూరు వాసికి యావజ్జీవ కారాగార శిక్ష

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీకి చెందిన యువకుడు వెంకట మహేశ్వర్‌రెడ్డి (31)ని హత్య చేసిన కేసులో పట్టణానికి చెందిన ముద్దాయి భూమిరెడ్డి రామచంద్రారెడ్డి అనే వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.3 లక్షలు జరిమానా విధిస్తూ రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.సత్యకుమారి తీర్పు వెల్లడించారు. పట్టణానికి చెందిన నాగరత్నమ్మ అనే మహిళకు 35 ఏళ్ల కిందట శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తితో వివాహం అయింది. వీరికి వెంకట మహేశ్వర్‌రెడ్డి అనే కుమారుడు ఉన్నారు. ఈమె భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో 15 ఏళ్ల కిందట భూమిరెడ్డి రామచంద్రారెడ్డి వద్దకు స్వీట్ల తయారీ పనికి వెళ్లేవారు. ఈ క్రమంలో వారి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. దీంతో ఆమె కుమారుడితోపాటు రామచంద్రారెడ్డి వద్దనే ముగ్గురూ ఒకే ఇంట్లో ఉండేవారు. ఈక్రమంలో ఆమె రామచంద్రారెడ్డికి రూ.3 లక్షలు అప్పు ఇచ్చారు. ఈ విషయంలో రామచంద్రారెడ్డి, మహేశ్వర్‌రెడ్డికి మధ్య తరచూ గొడవలు జరిగేవి. 2024 జూన్ 23న మహేశ్వర్‌రెడ్డి తనకు రూ.120 కావాలని రామచంద్రారెడ్డిని అడగ్గా అతను లేదనడంతో పరస్పరం గొడవపడ్డారు. దీంతో ఈ విషయాన్ని రామచంద్రారెడ్డి మనసులో పెట్టుకుని మహేశ్వర్ రెడ్డిని చంపాలని పథకం పన్నాడు. ఈక్రమంలోనే ఇంట్లో నిద్రిస్తున్న మహేశ్వర్‌రెడ్డి తలపై ఇనుప రాడ్డుతో 10 సార్లు కొట్టాడు. అయినప్పటికీ అతను కదులుతుండటంతో కత్తితో దాడి చేసి హత్య చేశాడు. శరీరాన్ని మూడు భాగాలుగా చేసి సంచిలో మూటకట్టి మరుసటి రోజు ఉదయం ద్విచక్రవాహనంలో తీసుకెళ్లి పట్టణ శివారు ప్రాంతంలో పడేశాడు. ఈ ఘటనపై నాగరత్నమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయి రామచంద్రారెడ్డికి శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. కేసులో అడిషినల్ పీపీ మార్తల సుధాకర్‌రెడ్డి బలమైన వాదనలు వినిపించి శిక్ష పడేలా చేశారు. డీఎస్పీ భావన పర్యవేక్షణలో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచిన పోలీస్ సిబ్బంది నాగరాజు, పవన్‌కుమార్‌రెడ్డిలను జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

20 తులాల బంగారు నగల చోరీ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో రమేష్ శ్రేష్ఠి అనే వ్యక్తి నివాసంలో 20 తులాల బంగారం నగలు చోరీకి గురైనట్లు సోమవారం ఎర్రగుంట్ల పోలీసులు తెలిపారు. చిలమకూరు గ్రామంలో సానానగర్‌లో నివాసం ఉండే రమేష్ శ్రేష్ఠి నాలుగురోడ్ల కూడలిలో కిరాణాషాపు నిర్వహిస్తున్నారు. రమేష్ భార్య లక్ష్మీచంద్రకళ ఆదివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కిరాణాషాపు వద్దకు వెళ్లారు. రాత్రి తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపు తాళాలు తెరచి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇంటిలో 20 తులాలు నగలు చోరీ అయినట్లు బాధితులు తెలిపారు. జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మద్యం దుకాణంలో రూ. 2.30 లక్షల నగదు

కలసపాడు, న్యూస్‌టుడే: స్థానిక వేంకటేశ్వర మద్యం దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు రూ.2.30 లక్షల నగదు, కంప్యూటర్ హార్డ్ డిస్కును చోరీ చేశారు. ఆదివారం రాత్రి దుకాణం పైన రేకును తొలగించి లోనికి ప్రవేశించారని దుకాణదారు పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలాన్ని సోమవారం సీఐ హేమసుందర్‌రావు, ఎస్సై సుభాన్, వేలిముద్రల నిపుణులు పరిశీలించారు. చోరీ తీరుపై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇల్లు నిర్మిస్తుండగా విద్యుదాఘాతంతో బేల్దారీ మృతి

శివప్రసాద్ (పాత చిత్రం)

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని నాగపట్నం పంట పొలాల్లో ఇల్లు నిర్మిస్తుండగా విద్యుదాఘాతంతో బేల్దార కార్మికుడు సుంకేసుల గ్రామానికి చెందిన చెన్నూరు శివప్రసాద్‌రెడ్డి (34) మృతిచెందిన ఘటన సోమవారం జరిగింది. ఇరగంరెడ్డి ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి నాగపట్నం పంట పొలాల్లో ఫామ్ హౌస్ నిర్మాణంలో స్లాబు మూస అలుకుతుండగా సమీపంలో ఉన్న స్తంభానికి చెందిన ప్రధాన లైన్ విద్యుత్తు తీగలు తగలడంతో తీవ్రంగా గాయపడ్డారు. సహ కార్మికులు ఘటనా స్థలానికి చేరుకుని చూడగా అప్పటికే శివ ప్రసాద్ రెడ్డి మృతి చెందినట్లు గుర్తించారు.

వరకట్న వేధింపులపై కేసు

పోరుమామిళ్ల: సిద్దవరం గ్రామానికి చెందిన అంబవరం సావిత్రిని ఆమె భర్త సుబ్బారెడ్డి అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. సావిత్రికి బద్వేలు మండలం సిద్దుగారిపల్లికి చెందిన సుబ్బారెడ్డితో 2018లో పెళ్లైంది. ఆ సమయంలో ఇచ్చిన కట్నం సొమ్ము సుబ్బారెడ్డి ఉపాధి కోసం ఏటా కువైట్‌కు వెళ్లే క్రమంలో ఖర్చు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బైక్, ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బి.కోడూరు: బద్వేలు - పోరుమామిళ్ల ప్రధాన రహదారి ఎర్రిఓబన్న బావి దగ్గర ద్విచక్ర వాహనం, ఆటో ఢీ కొన్న ఘటనలో బైక్‌పై వస్తున్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. మలికేపల్లికి చెందిన తిప్పని వెంకటనాయుడు బైక్‌పై సోమవారం రాత్రి బ్రహ్మంగారిమఠం కమ్మవారిపల్లెకు వచి వెళుతుండగా పాయలకుంట్లలోని రామచంద్రాపురానికి చెందిన సుంకర యాదగిరి ఆటోలో వస్తూ బైక్‌ను వెనుక వైపు ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని 108 సిబ్బంది బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

లక్ష్యం నెరవేరక రూ.లక్షలు వృథా

చెత్తకుండీలుగా మారిన ఈ-ఆటోలు

రెండేళ్లుగా కదలని వాహనాలు

–న్యూస్‌టుడే, మైదుకూరు

అంకాలమ్మ దేవత ఆలయం వద్ద పెట్టిన ఈ-ఆటో

రూ.లక్షల వ్యయంతో పురపాలక సంఘానికి సమకూర్చిన పర్యావరణ రహిత ఈ-ఆటోలు మైదుకూరులో నిరుపయోగంగా మారాయి. దీంతో తోపుడు బండ్ల సహాయంతో ఇంటింటి చెత్తసేకరణ చేస్తున్నారు. పూర్తిస్థాయి లక్ష్యం నెరవేరలేదు. ఈ పరిస్థితుల్లో ఆటోలను చెత్తకుండీలుగా వినియోగించుకునే దుస్థితి ఏర్పడింది. ఈ ప్రక్రియను క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 2023 జూన్‌లో ప్రారంభించారు. వేగంగా ఇంటింటి చెత్తసేకరణ చేపట్టేందుకు వీలుగా పనిచేయాల్సిన ఈ వాహనాలు రెండు సంవత్సరాలుగా పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణానికే పరిమితం చేశారు. బ్యాటరీలు పూర్తిస్థాయిలో పని చేయక పోవడంతో ఈ వాహనాలు అలంకారప్రాయంగా మారాయి. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పుర అధికారులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్న ఈ-ఆటోల్ని చెత్త ఎక్కువగా పోగవుతున్న కూరగాయల మార్కెట్ వద్ద రెండు ఆటోలు, మైదుకూరు ఆర్టీసీ బస్టాండు, ఎల్లంపల్లె, కృష్ణాపురంలో ఒకటి ఏర్పాటు చేశారు. ఆటోలో వేసిన చెత్తను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ట్రాక్టరు సహాయంలో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. మరో ఆటో పురపాలక కార్యాలయానికి పరితమైంది. రాజధాని అమరావతి గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణకు పర్యావరణహిత ఆటోలను సీఆర్‌డీఏ అందుబాటులోకి తెస్తూ ఉండగా అందుబాటులో ఉన్న ఆటోల విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకుంది. ఈ విషయమై పురపాలక ఏఈ నిరంజన్‌రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఈ-ఆటోలను నడిపే పరిస్థితి లేక పోవడంతో వాటిని చెత్తకుండీలుగా వినియోగిస్తున్నట్లు తెలిపారు.



(c) eenadu

కడప
• కడప • పులివెందుల • కమలాపురం

విద్యార్థులకు స్వీట్లు అందిస్తున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మాధవి

ఎమ్మెల్యే చొరవతో పాఠశాలకు కొత్తరూపు

అరవిందనగర్: నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలకు కొత్త రూపు వచ్చేలా ఎమ్మెల్యే మాధవి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇటీవల స్వచ్ఛకడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి 14వ డివిజన్‌లో పర్యటించారు. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కోరిక మేరకు భవనానికి రంగులు వేయించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సోమవారం దంపతులు ఇద్దరూ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వారితో ముచ్చటించారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ట్రిపుల్‌ఐటీలో హాజరైన విద్యార్థులు

ఒంటిమిట్ట, కడప విద్య, వేంపల్లె, న్యూస్‌టుడే: గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఒంటిమిట్ట మండలం రాచపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎల్.జమాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. కడప నగరం అక్కాయపల్లెలోని సాయిబాబా ఉన్నత పాఠశాలలో వేదిక్ మ్యాథ మేటిక్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సీఈవో, కార్పొరేటర్ ఎంపీ శ్రీదేవి మెడల్స్ అందజేశారు. ట్రిపుల్ ఐటీలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు.

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని నగరపాలక ప్రధాన ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో సి.వెంకట నాగఅక్షయ (8వ తరగతి), జి.తరుణ్ కుమార్ (8వ తరగతి), ఎ.నవ్యదీప్తి (9వ తరగతి) నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని షేక్‌ముబీనా రెహానా, ఉపాధ్యాయులు సుభాషిణి, భరణిప్రసాద్, గురుబాబు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ● నగరంలోని అక్కాయపల్లె సాయిబాబా ఉన్నత పాఠశాలలో సోమవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో షేక్ మెహక్ ముస్కాన్ (8వ తరగతి), కె.యశ్వేశ్వర్ రెడ్డి (7వ తరగతి), వి.జెస్సికా (7వ తరగతి) నిలిచారు. విజేతలకు సాయిబాబా విద్యాసంస్థల వైస్ ప్రిన్సిపల్ ఎంపీ సాయి సుధీర్ కుమార్‌రెడ్డి, సీఈవో ఎంపీ శ్రీదేవి, ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు, అనిత ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలతో నగరపాలక ప్రధాన ఉన్నత పాఠశాల హెచ్ఎం షేక్ ముబీనా రెహానా, ఉపాధ్యాయులు సుభాషిణి, భరణిప్రసాద్, గురుబాబు

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో సాయిబాబా విద్యాసంస్థల సీఈవో ఎంపీ శ్రీదేవి, ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు, అనిత

వినతులివి.. పరిష్కారం చూపండి
పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదుల వెల్లువ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన వినతులను అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కడప కలెక్టరేట్‌లోని సభా భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. అధికారులతో కలిసి ఆయన వినతులు స్వీకరించారు. మొత్తం 413 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, జిల్లా ఉపాధి అధికారి సురేష్ కుమార్, ఎస్ఎస్ఏ ఏపీసీ ప్రేమంత్‌కుమార్, కోఆపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్య వింటున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

దివ్యాంగ పింఛను మంజూరు చేయించండి

దివ్యాంగ పింఛను మంజూరుకు నాలుగు సార్లు కలెక్టరేట్‌కు వచ్చి అర్జీలు ఇచ్చాను. అయినా ఫలితం లేదు. సచివాలయానికి వెళ్తే కలెక్టరేట్‌కు వెళ్లమన్నారు. వీరు అక్కడికి వెళ్లమని సమాధానమిస్తున్నారు. అధికారులు స్పందించి పింఛను మంజూరు చేసేలా చూడాలి
- మంజునాథ్, రామాంజనేయపురం, కడప

అసంపూర్తి పనులు పూర్తిచేయండి



మా వీధిలో కాలువ పనుల కోసం గుంతలు తవ్వారు. ఇంటి ముంగిట పనులు జరగకుండా నిలిపేశారు. ఇంట్లోకి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. కన్నాళ్లుగా అధికారులను విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో ఆరు నెలలుగా అద్దె ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి మా ఇంటి వద్ద నిలిచిన పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.
- నాగరాజు, ఏఆర్‌బీ కాలనీ, ప్రకాశ్‌నగర్, కడప

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ఒంటిమిట్ట: మండలంలోని పెన్నపేరూరు రెవెన్యూ గ్రామంలో ఎకరా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు కలెక్టరేట్‌లో డీఆర్వో విశ్వేశ్వరనాయుడికి ఫిర్యాదు చేసినట్లు తప్పెట వారిపల్లెకు చెందిన సుబ్బారెడ్డి తెలిపారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

మారుతీనగర్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. నగర నాయకులు తారకరామారావు, రెడ్డెయ్య, మల్లికార్జున, హుస్సేన్, శ్రీనివాసులు, అహ్మద్, సునీల్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, BADVEL
I.P. No. 8/2025

M.Mallikarjuna, S/o Narayana, Business, D.No. 5/22, Near Anjaneya Swamy Gudi, Madhavaram, Sidhout Mandal, Kadapa-516247. - Petitioner
V/s
K.Obuleshu, S/o Not known, aged about 57 years, R/at Near T.V.Tower, Kotha Madhavaram, Vontimitta Mandal, Kadapa-516247 and 114 others. - Respondents

ప్రకటన
యిందుమూలంగా తెలియజేయడం ఏమనగా పై తెలిపిన పిటీషనరు Insolvent గా డిక్లేర్ చేయమని పై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. ఎవరికైనా అభ్యంతరమున్న పై కోర్టునందున 09-01-2026 ఉ॥ 10.30 గం॥ హాజరై తెలుపుకోవలసినది.

By Order of the Court
K.Masthanaiah
Advocate for Petitioner, Kadapa.

వీబీ-జీ రామ్ జీ చట్టం రద్దు చేయండి

జిల్లా సచివాలయం : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలీఖాన్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం డీఆర్వోకు వినతి పత్రం అందించారు. యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తేవడం దారుణమన్నారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రహ్మతుల్లాఖాన్, నాయకులు హమీద్, కమల్‌బాషా, రఫీఖాన్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయండి : ఎస్పీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: న్యాయం కోసం ఠాణాకు వచ్చే ప్రతి ఒక్క బాధితునికి న్యాయం చేయాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీసులను సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 127 మంది బాధితులు వచ్చి వారి సమస్యలను ఎస్పీకి వినతుల రూపంలో అందజేశారు. వాటిని ఆయన పరిశీలించి సంబంధిత ఠాణాలకు బదలాయించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, ఎస్బీ డీఎస్పీ సుధాకర్, మహిళా ఠాణా డీఎస్పీ బాలస్వామిరెడ్డి, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఇంటర్ పాలిటెక్నిక్ 28వ స్పోర్ట్స్ మీట్‌ను సోమవారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. జడ్పీ సీఈవో ఓబులమ్మ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జెండా ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. జిల్లాలోని 15 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 220 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ఎప్‌బీటీఈటీ జాయింట్ సెక్రటరీ శేఖర్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ

ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను జిల్లాలో కొనసాగించండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడాన్ని నిరసిస్తూ ఆ ప్రాంతవాసులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. రెండు మండలాలను కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోనే ఉంచాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఈ మండలాలకు చెందిన ప్రజలు నగరంలో ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు వెళ్లారు. అక్కడ నిరసన తెలిపి కలెక్టరేట్‌లోకి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. అనంతరం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఐకాస కన్వీనర్ బండారు రాజగోపాలయ్య, నాయకులు దశరథరామనాయుడు, మోహన్‌రెడ్డి, జవహర్ బాషా, రాందాస్, లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు కలెక్టర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందించి సమస్యను వివరించారు.

కలెక్టర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందిస్తున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల ప్రజలు

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KADAPA
Succession O.P. No.17/2025

1. G.B.Jaya Sidda Reddy
2. G.B.Pavani
3. G.B.Sarada Reddy
4. G.B.Siva Bhavani
5. G.B.Sidda Umamaheswara Reddy ...Petitioners

Vs
Nil ...Respondent

GENERAL NOTICE
ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా పిటీషనర్లు అయిన G.B.పెద్ద సిద్దారెడ్డి, కుమారుడు అయిన G.B.జయసిద్దారెడ్డి మరియు ఆతని కుమార్తెలు & కుమారుడు అయిన G.B.పావని, G.B.శారదారెడ్డి, G.B.శివభవాని, మరియు G.B.సిద్దాఉమామహేశ్వరరెడ్డి అనే వారు, మొదటి పిటీషనరు భార్య, 2 to 5 పిటీషనర్ల తల్లిగారైన లేట్ సిద్దవటం చిన్న రెడ్డమ్మ గారు జీవితకాలంలో తను ఇచ్చిన బాకీలను ఆమె తరపున రాబట్టుకొనుటకు పిటీషనర్లపైన తెలిపిన సక్సెషన్ O.P.ని దాఖలు చేసి ఉన్నారు. కావున పైన తెలిపిన సక్సెషన్ O.P. జనరల్ నోటీసుకు గాను 20.01.2026 తేదీన వాయిదా ఉన్నది. కావున పైన తెలిపిన పిటీషన్లు దాఖలు చేసిన S.O.P. గురించి ఏవైనా, ఎవ్వరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల అట్టి ఆక్షేపణలు 20.01.2026 తేదీన ఉ॥ 10.00 గం॥లకు పై కోర్టులో హాజరు అయ్యి వారి ఆక్షేపణలు తెలియజేయవలెనని కోరుచున్నాము. అట్లు ఆక్షేపణలు తెలియజేయని యెడల రాజశ్రీ కోర్టు వారు ఎటువంటి ఆక్షేపణలు లేవు అని తీర్మానించెదరు.

// By Order of the Court //
S.S.D.Rama Swamy, LL.M.,
S.Rakhaib Basha,
Y.S.Akhil Reddy,
Advocates for the Petitioners,
Kadapa City, Cell: 9849410091.

చెట్టు పైనుంచి పడి కూలీ మృతి

రెడ్డెయ్య (పాత చిత్రం)

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని మూలపల్లెలో చెట్టుపై నుంచి కిందపడి పెద్దపిల్లోల రెడ్డెయ్య (40) అనే కూలీ మృతి చెందారు. వల్లూరు మండలం పెద్ద లేబాక హరిజనవాడకు చెందిన రెడ్డెయ్య కడపకు చెందిన ఓ వ్యాపారి వద్ద చెట్లు నరికే పనికి వెళ్లేవారు. ఈ నేపథ్యంలో సోమవారం సిద్దవటం మండలం మూలపల్లెలో చింతచెట్టు నరికేందుకు కూలీలతో పాటు రెడ్డెయ్య వెళ్లారు. చెట్టుపై కూర్చొని యంత్రంతో కోస్తుండగా అదుపు తప్పి కింద పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు.

పోలీసుల విధులకు ఆటంకం.. కేసు నమోదు

చెన్నూరు : మద్యం మత్తులో పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. చెన్నూరులోని కొత్తరోడ్డుపై కొందరు గొడవ పడుతుండగా సమాచారం అందుకున్న కానిస్టేబుల్ పుల్లయ్య అక్కడి వెళ్లి విచారించారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న శివ శంకర్ నాయక్ పోలీసుల విధులకు ఆటంకం కల్గించాడు. ఆ మేరకు అతనిపై కేసు నమోదు చేశారు.

నిరుపేదలకు దుప్పట్ల అందజేత

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో తెదేపా నాయకుడు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక సేవల్లో భాగంగా ఆదరణ నిరాశ్రయుల వసతిగృహం, పాత కలెక్టరేట్ వద్ద ఉన్న అనాథలు, నిరుపేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

వాసవీ మాత ఆలయంలో ధనుర్మాస పూజలు

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె అమ్మవారిశాలలో సోమవారం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ధనుర్మాస పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రాకారోత్సవం చేపట్టారు. అమ్మవారిని పల్లకీపై ఆర్యవైశ్యులు ఊరేగించారు. సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన వినతులు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు. సోమవారం పెండ్లిమర్రి తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తహసీల్దారు అనురాధ, అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

కడప విద్య: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యసమితి సభ్యుడిగా జిల్లాకు చెందిన పవన్‌కుమార్ ఎన్నికయ్యారు. ఒంగోలులో ఈ నెల 19, 20, 21 తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభలలో ఈ ఎన్నిక నిర్వహించారు. విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తానని పవన్‌కుమార్ తెలిపారు.

ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు

వేముల, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలందించాలని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖాధికారి ఖాజామొయినుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆశా కార్యకర్తలకు పుస్తకాలను పంపిణీచేశారు. మలేరియా ఉప విభాగపు అధికారి సిద్దయ్య, వైద్యాధికారి శరణ్యరెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి

పులివెందుల, న్యూస్‌టుడే: పేదల ఆపన్న హస్తం సీఎం సహాయనిధి అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఆయన సతీమణి ఉమాదేవి అన్నారు. సోమవారం పులివెందులలోని తమ నివాసంలో 47 మంది లబ్ధిదారులకు రూ.22.57 లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. తెదేపా కడప పార్లమెంటరీ కార్యదర్శి మైసూరారెడ్డి, జ్ఞానేశ్వరనాయుడు, తాళ్లపల్లె వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లెల శ్రీను, ముచ్చుమర్రి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి దంపతులు

కడప ప్రగతికి కృషి చేయండి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: జిల్లాలో పార్టీ ప్రగతికి, కడప నగర అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. కడపలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ఇందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వివిధ అంశాలపై చర్చించారు.


సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న గోవర్ధన్‌రెడ్డి

ఇబ్రహీంపేటలో గ్రామసభ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని గంగపేరూరు పంచాయతీ నుంచి విభజన చేసి ఇబ్రహీంపేటను కొత్తగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై సోమవారం గ్రామసభ నిర్వహించారు. గంగపేరూరు పంచాయతీలో గంగపేరూరు, చిన్న కొత్తపల్లి, ఇబ్రహీంపేట గ్రామాలున్నాయి. సోమశిల జలాశయంలో 65 టీఎంసీల నీరు ఉంటే గ్రామ సచివాలయానికి వెళ్లే దారిలేక ఇబ్రహీంపేట గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల విభజనకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో డీపీవో కార్యాలయంలో ఇబ్రహీంపేటకు చెందిన తెదేపా నాయకుడు జయసింహారెడ్డి అర్జీ అందజేశారు. విచారణ కోసం ఎంపీడీవో జె.సుజాతమ్మ, కార్యదర్శి బాలకృష్ణ ఇబ్రహీంపేట ప్రాథమిక పాఠశాలలో గ్రామసభను నిర్వహించారు. గంగపేరూరు నుంచి విభజన చేసి ఇబ్రహీంపేటను కొత్తగా పంచాయతీ చేయాలనే ప్రతిపాదనకు మెజార్టీ సభ్యులు అనుకూలంగా మద్దతు పలికారు. తీర్మానాన్ని జిల్లా అధికారులకు పంపిస్తామని ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు.

నగరాభివృద్ధికి నిధులు కేటాయించండి

ఎంపీ అవినాష్‌రెడ్డికి మొక్క అందజేస్తున్న మేయర్ పాకా సురేష్

బిల్టప్,కడప న్యూస్‌టుడే: నగరంలో వివిధ సమస్యల పరిష్కారానికి ఎంపీ నిధుల నుంచి నిధులు కేటాయించాలని మేయర్ పాకా సురేష్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు ఎంపీ అవినాష్‌రెడ్డిని కోరారు. ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు. నగర కార్పొరేషన్ అభివృద్ధికితన వంతు సహకారం అందిస్తామన్నారు.

విద్యార్థినులకు అభినందనలు

వేంపల్లె, న్యూస్‌టుడే : జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో వేంపల్లె జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల కమలాపురంలో నిర్వహించిన ప్రదర్శనలో విద్యార్థినులు లక్ష్మిసాయి, రెడ్డినందనలు తయారు చేసిన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగాంజనేయులు, ఉషారాణి, శ్రీనివాస్, అభినందించారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగాంజనేయులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మహిళల జట్టు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : కడప డీఎస్ఏ స్టేడియంలో సోమవారం పురుషులు, మహిళల కబడ్డీ జిల్లా స్థాయి ఎంపికలు చేపట్టారు. ప్రతిభ చాటిన వారిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.

● **పురుషుల జట్టు :** బ్రహ్మయ్య, అభిలాష్‌రెడ్డి, హుస్సేన్, వేణుసాయి, బి.వంశీ, పవన్, మల్లికార్జున, ధనుష్‌రెడ్డి, వి.వంశీ, వంశీధర్‌రెడ్డి, నరేంద్ర, యశ్వంత్, నిఖిల్, కల్యాణ్‌కుమార్, మహమ్మద్ హుస్సేన్‌లు ఎంపికయ్యారు.

● **మహిళల జట్టు ఇదే:** శ్రీవారిణి, అపర్ణ, లీలావతి, పూజ, జోష్నా, ఇందు, నీలమహేశ్వరి, విష్ణుప్రియ, జ్యోతి, అక్షయ, అశ్విత, తేజ, అమూల్య, దివ్యలను ఎంపిక చేశారు.

అంతర్ రాష్ట్ర క్రీడా పోటీలకు ఎంపిక

వేంపల్లె : అంతర్ రాష్ట్ర క్రీడా పోటీలకు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులు ఇటీవల నిర్వహించిన అంతర్ యూనివర్సిటీ క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, ఏవో రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

అథ్లెటిక్స్ లీగ్‌లో ప్రతిభ

ప్రతిభ చాటిన బాలికలను అభినందిస్తున్న డీఎస్‌డీవో గౌస్‌బాషా

కడప క్రీడలు, న్యూస్‌టుడే : నగరానికి చెందిన బాలికలు రుషిత, సాయి నిహారిక, సంజనలు ఈ నెల 21న జరిగిన అస్మిత ఖేలో ఇండియా అథ్లెటిక్స్ లీగ్‌లో ప్రతిభ చాటినట్లు ఈనాడు లక్ష్యా కోచ్ పుత్తా వివేకానందరెడ్డి. తెలిపారు. ఈ మేరకు బాలికలను సోమవారం డీఎస్‌డీవో గౌస్‌బాషా అభినందించారు.

మహిళల బాక్సింగ్ పోటీల్లో సత్తా

కడప క్రీడలు, న్యూస్‌టుడే : పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిసెంబరు 20, 21 తేదీల్లో జరిగిన ఏపీ స్టేట్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారిణి ఆవుల లావణ్య కాంస్య పతకం సాధించినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు ఆమెను అభినందించారు.

చదరంగంలో బాలిక రాణింపు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : గుంటూరులో ఈ నెల 21న జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో కడప నగరానికి చెందిన అమీనా అండర్-9 బాలికల విభాగంలో రెండో స్థానంలో నిలిచిందని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీష్‌దర్బారీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ అమీనాకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందజేశారు.

కాలమానిని ఆవిష్కరణ

వీరపునాయునిపల్లె: సంగాలపల్లె శివకృష్ణ గోశాల నిర్వాహకుడు కల్లూరు రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కాలమానిని-2026ను మాజీ ఎంపీ నర్రెడ్డి తులసిరెడ్డి స్వగృహంలో ఆవిష్కరించారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT, KADAPA
I.P. No. 78/2025

చింతల వెంకట రమణ, తండ్రి వెంకటయ్య, వయసు 43 సం॥లు, కూలీ, నివాసం డోర్ నెం. 10/182, బెస్త కాలనీ, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా. - Petitioner/Debtor

Vs

1. పాతకుంట రమేష్ రెడ్డి, తండ్రి పిచ్చి రెడ్డి, వయసు 42 సం॥లు, బిజినెస్, నివాసం పాత గాంధీనగర్, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
2. పాతకుంట కార్తిక్ రెడ్డి, తండ్రి అచ్చి రెడ్డి, వయసు 35 సం॥లు, బిజినెస్, నివాసం పాత గాంధీనగర్, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
3. దేవరశెట్టి నరేష్, తండ్రి నరసింహులు, వయసు 38 సం॥లు, బిజినెస్, నివాసం చౌడమ్మ వీధి, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
4. గాలిచెర్ల రామచంద్ర రాజు, తండ్రి సాంబ రాజు, వయసు 54 సం॥లు, బిజినెస్, నివాసం యస్.బి.ఐ. బ్యాంక్ వీధి, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
5. వెంకట రమణా రెడ్డి, తండ్రి పేరు తెలియదు, వయసు 55 సం॥లు, బిజినెస్, నివాసం శ్రీరామ్ నగర్, కొత్తరోడ్డు, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
6. బైరాగి సుధాకర్ రెడ్డి, తండ్రి పేరు తెలియదు, వయసు 50 సం॥లు, బిజినెస్, నివాసం నియర్ అంజనేయ స్వామి గుడి, బుడ్డాయపల్లె, చెన్నూరు మండలం, కడప జిల్లా.
7. బిజ్జం సుధాకర్ రెడ్డి, తండ్రి చంద్రా రెడ్డి, వయసు 46 సం॥లు, రామ గిరిషా మెడికల్ షాప్ కొత్త రోడ్డు చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
8. భోలా కుమారి, భర్త భోలా మస్తాన్, వయసు 45 సం॥లు, గృహిణి, నివాసం బెస్త కాలనీ, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
9. జింకా వెంకట సుబ్బయ్య, తండ్రి పేరు తెలియదు, వయసు 55 సం॥లు, బిజినెస్, నివాసం బెస్త కాలనీ, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
10. సానం వెంకటేశ్వర్లు, తండ్రి వెంకటేశ్వర్లు, వయసు 52 సం॥లు, బిజినెస్, నివాసం బెస్త కాలనీ, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
11. రాశి శివ రామ్, తండ్రి లక్ష్మయ్య, వయసు 36 సం॥లు, బిజినెస్, నివాసం బెస్త కాలనీ, చెన్నూరు గ్రామం & మండలం, కడప జిల్లా.
12. వర్ధి ఫిన్‌సర్వ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, 39-622-80, యస్.నెం. 885, పటేల్ రోడ్డు జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్డు, నియర్ న్యూ ఆర్.టి.సి. బస్టాండ్, యస్.యల్.బి. ఎన్‌క్లేవ్, నాగరాజుపేట, కడప టౌన్ & జిల్లా.
13. పొట్టు రమణమయ్య, తండ్రి నారాయణ, వయసు 46 సం॥లు, వ్యవసాయం, నివాసం గంగవరం గ్రామం, కమలాపురం మండలం, కడప జిల్లా.
14. లక్కి ఓంకార్ శివ కుమార్, తండ్రి రామ సుబ్బయ్య, వయసు 30 సం॥లు, ఎలక్ట్రీషియన్, నివాసం పత్తూరు బెస్త కాలనీ, ఖాజీపేట గ్రామం & మండలం, కడప జిల్లా. -Respondents /Creditors

జనరల్ నోటీసు
పై తెలిపిన పిటీషనర్/డెబిటార్ తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ రాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐ.పి.నెం. 78/2025 పై రెస్పాండెంట్స్/క్రెడిటార్స్‌పైన దావా దాఖలు చేసినాడు. సదరు కేసు 30-12-2025వ తేదీన ఉదయం 10:30 గం॥లకు హాజరై ఎవరికైనా ఏవైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట ప్రత్యక్షముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవాలని, లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
జె.వి. ప్రత్యూష కుమారి, అడ్వకేట్, కడప.

రైతుబజారులో కూరగాయల ధరలు..

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజీ-28, క్యారెట్-68, బీన్స్-65, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-60, ముల్లంగి-35, అల్లం-60, 80, కాలీఫ్లవర్-38, క్యాప్సికం-70, టమాట-35, మిరపకాయలు 40, వంకాయలు-30, బెండకాయలు-40, బీర-45, నాటు కాకర-55, హెచ్‌బీ కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-35, అలసందకాయలు-45, అనపకాయలు-50, ఉల్లిపాయలు-20, 25

పనిచేయని నీటిశుద్ధి కేంద్రం

నగరంలోని గౌస్‌నగర్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో నీటి శుద్ధి కేంద్రం నిరుపయోగంగా మారింది. దీంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కడప గౌస్‌నగర్‌లోని ఉర్దూ పాఠశాలలో సుమారు200 మంది విద్యార్థులున్నారు. ఇక్కడున్న నీటి శుద్ధి కేంద్రం మరమ్మతులకు గురికావడంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో స్పందించి శుద్ధికేంద్రానికి మరమ్మతులు చేసి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అరవిందనగర్ (కడప)

గుంత.. ప్రయాణికులకు చింత

పులివెందులలోని ముద్దనూరు రింగ్‌రోడ్డు కూడలిలో పెద్ద గుంత ఏర్పడటంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ రహదారిపై వెళ్లాలంటే ఎక్కడ కింద పడి ప్రమాదాలకు గురవుతామని భయపడుతున్నారు. ఇక్కడ పదుల సంఖ్యలో రాత్రి వేళల్లో కింద పడి గాయపడిన వారున్నారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పులివెందుల

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468